ఈనాడు
అల్లూరి సీతారామరాజు
బుధవారం 14 జనవరి 2026


## వేడుకగా రామ్‌డోలీ ఉత్సవం

**వేలాదిగా హాజరైన గిరిజనం**

**అరకులోయ, న్యూస్‌టుడే:** అరకులోయ మండలం బస్కి గ్రామంలో మంగళవారం రామ్‌డోలీ ఉత్సవం అంగరంగ వైభవంగా సాగింది. రామ్‌డోలీ ఏర్పాటు చేసిన ప్రాంగణం జైశ్రీరామ్ నినాదంతో మార్మోగింది. గిరిజన ఆచార, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ వేడుకకు వేలాది మంది హాజరై ఉయ్యాలలో ఊగిన బాలలను చూసి కేరింతలు కొట్టారు. నలుగురు చిన్నారులను రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులుగా అలంకరించి.. వారిని మేళతాళాలతో ఊరేగింపుగా వేడుక నిర్వహించే ప్రాంగణానికి తీసుకు వచ్చారు. వారికి పూజలుచేసి, కాళ్లు కడిగారు. అంతకుముందు గిరిజన పూజారులు భక్తిశ్రద్ధలతో రామ్‌డోలీకి పూజలు చేశారు. నలుగురు బాలలను కొందరు పెద్దలు తాడుతో వీపునకు కట్టుకొని సుమారు 60 అడుగుల ఎత్తున కట్టిన ఊయలలోకి చేర్చారు. వేలాదిగా హాజరైన గిరిజనం హర్షధ్వానాల మధ్య నలుగురిని ఊయలలో కూర్చోబెట్టి పలుమార్లు ఊపారు. అనంతరం వారిని జాగ్రత్తగా కిందకి తీసుకువచ్చారు. ఈ తతంగం అంతా చాలా క్లిష్టంగా సాగింది. ఉత్సవం సందర్భంగా తరలివచ్చిన గిరిజన యువత థింసా నృత్యంతో సందడి చేశారు. అరకులోయ పరిసర ప్రాంతాలతోపాటు ఒడిశా సమీప గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో గిరిజనులు హాజరయ్యారు.

రామ్‌డోలీలో ఊగుతున్న చిన్నారులు

ఉత్సవానికి హాజరైన గిరిజనులు

## నిలకడగా ఉష్ణోగ్రతలు

చింతపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో ఉష్ణోగ్రతలు నిలకడగా కొనసాగుతున్నాయి. ముంచంగిపుట్టులో మంగళవారం 10.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి చెప్పారు. అరకులోయలో 10.5, జి.మాడుగులలో 11.2, పెదబయలు 11.4, హుకుంపేట 11.5, చింతపల్లి 12.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు. మంచు ప్రభావం తగ్గినా చలి తీవ్రత కొనసాగుతోంది.

## బైపాస్ రోడ్డు పనులు ప్రారంభం

స్పందనకు వందనం

**పాడేరు పట్టణం, న్యూస్‌టుడే:** పాడేరు శివారు డొ.గొందూరు నుంచి సుండ్రుపుట్టు, నక్కలపుట్టు, ఉబ్బుడిపుట్టు, బర్మంగూడ మీదుగా 13 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారి 516ఈ నిర్మాణం జరుగుతోంది. నేషనల్ హైవే అథారిటీ రూ.113 కోట్లు ఖర్చు చేస్తోంది. ఏడాదిగా ప్రాథమిక పనులు పూర్తయినా భూసేకరణ పూర్తి స్థాయిలో జరగకపోవడం, సాంకేతిక కారణాలతో రోడ్డు నిర్మాణం నిలిచిపోయింది. దీనిపై ‘బైపాస్ తుస్’ శీర్షికన ఈ నెల 7న ‘ఈనాడు’లో కథనం ప్రచురితమైంది. స్పందించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులు రెండు రోజుల కిందట నిర్మాణ పనులు ప్రారంభించారు.

## అత్యవసర సమయం.. సత్వర సాయం

**ఒక్క ఘటనతో అంబులెన్స్ వ్యవస్థలో మార్పు**

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

ఓ ఆలోచన జీవితాన్నే మార్చేస్తుంది. అదే ఆలోచన నిండు జీవితాలను కాపాడుతోంది. అత్యవసర సమయంలో రోగులను తరలించే అంబులెన్స్ సేవల విభాగంలో చోటుచేసుకున్న ఓ ఘటన వ్యవస్థలో సమూల మార్పునకు కారణమైంది.

మూడు నెలల కిందట పాడేరు ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తిని మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కింగ్‌జార్జి ఆసుపత్రికి తరలించాలని వైద్యులు రిఫర్ చేశారు. ఈ సమాచారాన్ని 108 వాహనంతోపాటు అందుబాటులో ఉన్న వాహన డ్రైవర్లకు అందించారు. అంబులెన్స్ డ్రైవర్ ఆలస్యంగా రావడంతో రోగిని కేజీహెచ్‌కు తరలించడంలో జాప్యం జరిగింది. ఫలితంగా మార్గమధ్యంలోనే రోగి మృతి చెందాడు. ఈ ఘటన అప్పట్లో సంచలనమైంది. వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణం పోయిందంటూ మృతుడి బంధువులు ఆందోళనకు దిగారు.

పాడేరు నుంచి విశాఖకు రోగిని తరలిస్తున్న అంబులెన్స్

★ 108, 104 సేవలు సక్రమంగా అందడం లేదని ముందునుంచి ఫిర్యాదులున్నాయి. ఐటీడీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న అంబులెన్సులు తరచూ మరమ్మతుకు గురవుతుండటం, వాటి నిర్వహణ సక్రమంగా లేక షెడ్లకే పరిమితం అవుతున్నాయి. అత్యవసర సమయాల్లో అందుబాటులో లేకపోవడంతో రోగులను తరలించేందుకు డోలి మోతలు తప్పడం లేదు. విశాఖ కేజీహెచ్‌కు తీసుకువెళ్లాలంటే ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. తద్వారా రోగి కుటుంబ సభ్యులపై ఆర్థికంగా భారం పడుతోంది.

★ అంబులెన్సు సేవలను మరింత విస్తృతం చేసేందుకు డిజిటల్ ప్లాట్‌ఫాం అవసరమని అధికారులు గుర్తించారు. జిల్లావ్యాప్తంగా అందుబాటులో ఉన్న అంబులెన్సులు, 104, 108 వాహన సేవలు, తల్లీబిడ్డల సేవలతోపాటు ఐటీడీఏ పరిధిలోని అంబులెన్సుల సిబ్బందితో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేశారు. 24 గంటలూ అంబులెన్సుల స్థితిని ఈ గ్రూపులో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తున్నారు.

★ పదకొండు మండలాల పరిధిలోని 36 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు పాడేరు జిల్లా ఆసుపత్రి, అరకులోయ, హుకుంపేట, ముంచంగిపుట్టు, చింతపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో 75 వరకు అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెండు చొప్పున కేటాయించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పర్యవేక్షణలో అవి సేవలు అందిస్తుంటాయి. పరిస్థితి విషమంగా ఉన్న వారిని పాడేరు జిల్లా ఆసుపత్రికి, విశాఖ కేజీహెచ్‌కు తరలించాల్సి ఉంటుంది. వాట్సాప్ గ్రూప్ ద్వారా ఏ అంబులెన్స్ ఎక్కడ ఉందనే సమాచారం తెలుస్తోంది. సత్వర సాయం అందిస్తుండటంతో గతం కంటే ప్రస్తుతం రోగుల నుంచి ఫిర్యాదులు తగ్గాయి.

| | |
|---|---|
| మండలాలు | 11 |
| పంచాయతీలు | 244 |
| రెవెన్యూ గ్రామాలు | 3750 |
| జనాభా | 6 లక్షలు |
| పీహెచ్‌సీలు | 36 |
| 108 వాహనాలు | 10 |
| 104 వాహనాలు | 6 |
| ఫీడర్ అంబులెన్స్‌లు | 60 |

## ధర తక్కువ.. దిగులెక్కువ!

**పిప్పళ్ల వాణిజ్యానికి కష్టకాలం**

పాడేరు, న్యూస్‌టుడే

గిరిపుత్రులు పండించే వాణిజ్య, ఔషధ గుణాలు ఉన్న పంటల్లో ప్రధానమైనది పిప్పళ్లు. ఔషధాల తయారీలో ఇది ఎంతో కీలకం. మన్యంలో విస్తారంగా పండే ఈ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదు. ప్రైవేటు వ్యాపారులే దిక్కవటంతో గిరి రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. పదేళ్లుగా వరస నష్టాలను ఎదుర్కొన్న సాగుదారులకు ఈ ఏడాదే కాస్త ఊరట లభిస్తోంది.

మన్యంలో గుత్తులపుట్టు, పెదబయలు, హుకుంపేట, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, డుంబ్రిగుడ మండలాల్లో సుమారు 15 వేల ఎకరాల విస్తీర్ణంలో పిప్పళ్లు సాగవుతోంది. హుకుంపేట, పెదబయలు మండలాల్లో ఈ పంట అధికం. ఏటా డిసెంబర్ మొదటి వారం నుంచి అమ్మకాలు ప్రారంభిస్తారు. పిప్పళ్లు ఎంతకాలం భూమిలో ఉంచితే అంత నాణ్యత ఉంటుంది. కనీసం రెండేళ్ల నుంచి మొదలుకొని ఐదేళ్ల వరకు ఉంచుతారు. గతంలో ఈ పంట సాగుచేసే గిరి రైతులకు లాభాల పంట పండేది. వడ్డాది, మాడుగుల వ్యాపారులు ఇక్కడి పంట కొనుగోలు చేసి ముంబయికి తరలిస్తుంటారు.

సాగుదారుల నుంచి వ్యాపారులు నేరుగా కొనుగోలు చేసే పరిస్థితులు లేకపోవడంతో పిప్పళ్ల క్రయవిక్రయాల్లో దళారులు చక్రం తిప్పుతున్నారు. స్ప్రింగ్ త్రాసులు, బెట్టు కాటాలతో బురిడీ కొట్టిస్తున్నారు. దీంతో రైతులకు శ్రమకు తగ్గ ఫలితం ఉండటం లేదు. ప్రభుత్వపరంగా ధరలు నిర్ణయించే యంత్రాంగం లేకపోవడంతో దళారులు చెప్పిందే ధరగా చెల్లుబాటవుతోంది. సరకు ఎక్కువగా వస్తే అమాంతం ధరలు తగ్గించేస్తున్నారు. గిరిజన సహకార సంస్థ (జీసీసీ) పిప్పళ్ల కొనుగోలులో చేతులెత్తేయడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. మన్యంలో వారపు సంతలే కేంద్రంగా పిప్పళ్ల లావాదేవీలు జరుగుతుంటాయి. రైతులు ఉండటానికి తీసుకొచ్చిన సరకుకు ఎండావానల నుంచి రక్షణ లభించేలా కనీసం షెడ్లు లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు.

గుత్తులపుట్టు సంతలో ఆరుబయట పిప్పళ్లు

★ పదేళ్ల క్రితం పిప్పళ్లు మొదటి రకం కేజీ రూ. 800 నుంచి రూ. 500.. రెండోరకం రూ. 500 నుంచి రూ. 300, మూడోరకం రూ. 300 నుంచి రూ. 280 పలికేవి. ఆ తరవాత ఏటేటా ధరలు తగ్గుతూ వచ్చాయి. మూడేళ్ల క్రితం కనిష్ఠ స్థాయికి మొదటిరకం కేజీ రూ. 350 స్థాయికి పడిపోయింది. ఈ ఏడాది కొద్దిగా ధర పెరిగింది. ప్రస్తుతం మొదటిరకం కేజీ రూ. 400 లోపు ,రెండోరకం రూ. 320 లోపు, మూడోరకం రూ. 190 లోపు కొనుగోలు చేస్తున్నారు.

### నష్టం వస్తున్నా మానలేదు

పిప్పళ్ల వల్ల తొమ్మిదేళ్లుగా పెద్దగా లాభాలు లేవు. అలవాటు పడ్డాం కాబట్టి వ్యాపారం చేస్తున్నాం. ఒక వారం లాభం వస్తే మరో వారం నష్టం వస్తోంది. దీంతో చాలా ఇబ్బందులు పడి వ్యాపారం చేస్తున్నాం.

**– ముత్యంగి డేగన్న, తడిగిరి, హుకుంపేట మండలం**

### శ్రమకు తగిన ఫలితం లేదు

పిప్పళ్లను సాగు చేస్తున్నా శ్రమకు తగ్గ ఫలితం లేకుండా పోయింది. ఒక వారం ధరలు పెరిగితే మరో వారం తగ్గుతున్నాయి. ఎప్పుడు లాభం వస్తుందో, ఎప్పుడు నష్టం వస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది ధరలు పెరగడం కొంత ఆనందం.

**– కొండబాబు, ఇరడాపల్లి, పాడేరు మండలం**

## తారుమారు సంత... జనసంద్రమే అంతా!

జి.మాడుగుల సంతకు తరలివచ్చిన ప్రజలు

జి.మాడుగులలో తారుమారు సంత జనసంద్రంలా మారింది. ఏజెన్సీలోని పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలిరావడంతో పండగ వాతావరణం నెలకొంది. గత వారంతో పోలిస్తే ఈ వారం సంతకు వచ్చిన వారి సంఖ్య అధికంగా ఉంది. కుటుంబ సమేతంగా వచ్చి పండగకు కావాల్సిన సరకులు, దుస్తులు, గృహోపకరణాలు కొనుగోలు చేశారు. సర్పంచి రాంబాబు, సంత నిర్వాహకుడు నాగరాజు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాంపడాల్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

సామగ్రి కొనుగోలు చేస్తున్న మాజీ మంత్రి మణికుమారి

– న్యూస్‌టుడే, జి.మాడుగుల

## రంగవల్లులు.. సంప్రదాయ పరవళ్లు

**అరకులోయ, న్యూస్‌టుడే:** సంక్రాంతిని పురస్కరించుకుని అరకులోయలో పోలీస్‌శాఖ ఆధ్వర్యాన మంగళవారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ఈ పోటీల్లో మండలంలోని పలు గిరిజన గ్రామాల నుంచి మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు ఏర్పర్చుకునేందుకు పోలీస్‌శాఖ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామాల్లో గంజాయిని నివారించేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన థింసా నృత్యంలో ఎస్పీ అమిత్ బర్దార్ పాల్గొని అలరించారు. ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దొన్నుదొర, సీఐ హిమగిరి, ఎస్‌ఐలు గోపాలరావు, సురేష్ తదతరులు పాల్గొన్నారు.

రంగవల్లులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ తదితరులు

## పండగకు 50 ప్రత్యేక బస్సులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగకు జిల్లా నుంచి ఆర్టీసీ 50 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. మంగళవారం నుంచి వారం రోజులపాటు ఈ బస్సులు రాకపోకలు సాగిస్తాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వీటిని ఏర్పాటు చేశారు. పండగ పేరుతో ధరలు పెంచకుండా సాధారణ ఛార్జీలనే ఆర్టీసీ వసూలు చేస్తోంది. ప్రత్యేక బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోంది.

అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, నర్సీపట్నం ఆర్టీసీ డిపోలున్నాయి. ఈ రెండు డిపోల నుంచి హైదరాబాద్, విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నంకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. ఎక్కువ హైదరాబాద్‌కు నడుపుతున్నారు.

విశాఖ బస్టాండులో రద్దీ

ప్రైవేటు ఆపరేటర్లు పండగ పురస్కరించుకుని ఛార్జీలు పెంచేయడంతో ప్రయాణికులకు ప్రత్యేక బస్సులతో ఊరట లభించింది. వీటిలో ప్రయాణానికి ముందుగా టికెట్లు బుక్ చేసుకునే సదుపాయం కల్పించారు.

### ఛార్జీలు పెంచలేదు

సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలు పెంచలేదు. రోజువారీ ఛార్జీలనే వసూలు చేస్తున్నాం. డిమాండ్ ఉన్న ప్రాంతాలకు ఎక్కువ సర్వీసులు నడుపుతున్నాం. ఎక్స్‌ప్రెస్ బస్సుల వరకూ మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కొనసాగుతోంది.

**– వి.ప్రవీణ, జిల్లా ప్రజారవాణా అధికారి**

| డిపో | బస్సుల సంఖ్య |
|---|---|
| అనకాపల్లి | 30 |
| నర్సీపట్నం | 20 |

## విద్యుత్తు ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

**అనకాపల్లి, న్యూస్‌టుడే:** విద్యుత్తు ఛార్జీలపై ఈనెల 20 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) పర్యవేక్షక ఇంజినీర్ గొప్పు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 20న తిరుపతిలో, 22, 23 తేదీల్లో విజయవాడ, 27న కర్నూలులో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వ్యక్తిగతంగా.. మధ్యాహ్నం 2 నుంచి సాయంకాలం 4.30 గంటల వరకు వర్చువల్ విధానంలో అభిప్రాయాలు తీసుకుంటారన్నారు. జిల్లా వినియోగదారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకోసం ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణను ప్రత్యక్ష ప్రసారం చేస్తామన్నారు. దీనిలో పాల్గొనదలచిన వారు జిల్లా కార్యాలయంతోపాటు కశింకోట, నర్సీపట్నంలోని కార్యనిర్వాహక ఇంజినీరు కార్యాలయాల్లో సంప్రదించవచ్చని వివరించారు.

## గిరిజనాభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**అరకులోయ, న్యూస్‌టుడే:** గిరిజనాభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెదేపా అరకు లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షురాలు మోజోరు తేజోవతి అన్నారు. బస్కి గ్రామాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. గిరిజనులతో మాట్లాడారు. గిరి గ్రామాల్లో కనీస సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రగతి కరవైన గిరి పల్లెలను అభివృద్ధి దిశలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఆమెతోపాటు ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దొన్నుదొర తదితరులు పాల్గొన్నారు.

బస్కి గ్రామాన్ని సందర్శించిన తెదేపా లోక్‌సభ అధ్యక్షురాలు తేజోవతి, ఆర్టీసీ ప్రాంతీయ ఛైర్మన్ దొన్నుదొర

## వినతుల పరిష్కారంలో అలసత్వం వద్దు

**పాడేరు, న్యూస్‌టుడే:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే వినతులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించడంలో అలసత్వం వహించవద్దని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో మాన్యువల్‌గా రికార్డుల నిర్వహణకు స్వస్తి పలకాలని సూచించారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ-ఆఫీస్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, పింఛన్లు, వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, డబ్బులు డిమాండ్ చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా శాఖలకు సంబంధించిన జీవోలు, మెమోలు, సర్క్యులర్లు, అన్ని రకాల ఉత్తర ప్రత్యుత్తరాలను ఈ-పీటీఎస్ పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో తహసీల్దార్లు పట్టాదారు పాసుపుస్తకాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తర్వాత రైతులకు అందజేయాలన్నారు. మండల, డివిజన్, జిల్లాస్థాయిలో అన్ని శాఖలు పెర్ఫార్మింగ్, ఇండికేటింగ్ నివేదికలను ప్రతి నెలా తొమ్మిదో తేదీలోగా అందజేయాలని స్పష్టం చేశారు.

(c) eenadu

## అప్పన్న సన్నిధిలో పట్నా హైకోర్టు న్యాయమూర్తి

సింహాచలం, న్యూస్‌టుడే: పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి దంపతులు మంగళవారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ డిప్యూటీ ఈవో సింగం రాధ, అధికారులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. డిప్యూటీ ఈవో రాధ స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.

కప్పస్తంభం వద్ద మొక్కుతున్న పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి దంపతులు

## ఈ 'యమలోకం' వినోదాత్మకం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: పాపాలు చేసిన వారు యమలోకానికి పోతారంటారు. అక్కడ వేసే శిక్షలు భరించలేనివని చెబుతారు. ఈ మేరకు కొన్ని సినిమాలు కూడా వచ్చాయి. బీచ్‌రోడ్డులోని ఏయూ ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన 'యమలోకం' మాత్రం వినోదాన్ని పంచుతోంది. గరుడ పురాణంలో పేర్కొన్న వివిధ నరకలోక శిక్షలు, యమలోకం సెట్టింగులు, రోబోటిక్ యానిమేట్స్, పిల్లలను, పెద్దలను అలరించేలా భారీ ఎమ్యూజ్‌మెంట్ ఏర్పాటు చేశారు. వైజాగ్ ఎక్స్‌పో-2026 సంస్థ నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్ ప్రతి రోజు సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10గంటల వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఆకట్టుకుంటున్న ప్రవేశ ద్వారం

## వేణ్నీళ్లు లేక వెతలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: గడిచిన మూడేళ్లతో పోల్చితే ఈ ఏడాది చలితీవ్రత విపరీతంగా పెరిగినట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అన్ని వర్గాలతోపాటు చంటి పిల్లలు, వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు. ఇందులో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది బాలింతల కోసమే. కాన్పుకోసం ఆసుపత్రులకు వచ్చిన వారికి వేడినీరు అందుబాటులో లేక వీరు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం.

▸ వైద్య విధాన పరిషత్ పరిధిలో జిల్లాలో ఎనిమిది ఆసుపత్రులు ఉన్నాయి. ఇందులో ఒకటి జిల్లా ఆసుపత్రి కాగా, మరొకటి ఏరియా ఆసుపత్రి. మిగిలినవన్నీ 30, 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాలు. నిత్యం ఆయా వైద్యాలయాలకు వేలాది మంది వైద్యం కోసం వస్తుంటారు. ఇక నెలకు కాన్పులు వందల సంఖ్యలో జరుగుతుంటాయి. సాధారణ కాన్పు అయితే రెండు, మూడు రోజులపాటు, శస్త్రచికిత్స జరిగిన వారిని వారం రోజులపాటు ఆసుపత్రిలోనే ఉంచి పర్యవేక్షిస్తారు. వీరికి కుటుంబ సభ్యులు కేవలం వేడినీటిని మాత్రమే ఇస్తుంటారు.

▸ ప్రస్తుతం చలితీవ్రత అధికంగా ఉండటంతో ఆసుపత్రుల్లో ఉన్న నీరు అధిక చల్లదనంతో ఉంటున్నాయి. దీంతో వీటిని వినియోగించడానికి బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. అవకాశం లేక చాలాచోట్ల ఇదే నీటిని వాడుతూ అవస్థలు పడుతున్నారు. ఆసుపత్రుల్లో గీజర్, హీటర్ సదుపాయం ఉంటే వారికి వేడి నీరు అందుబాటులో ఉంటుంది. తాగేందుకు వేడి నీరు లభించడం లేదు.

ఇంటినుంచి తెచ్చిన నీటిని చూపుతున్న సహాయకులు

▸ దూర ప్రాంతాల నుంచి వచ్చే వారంతా తమ గ్రామాల నుంచి నీటిని సీసాలతో తెచ్చి ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసుపత్రుల అభివృద్ధిపై దృష్టి సారిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో వేడినీరు అందించగలిగేలా అధికార యంత్రాంగం దృష్టి చేస్తే ఈ చలికాలంలో చాలామందికి మేలు జరుగుతుంది.

గడిచిన మూడు నెలల్లో కాన్పుల వివరాలు

| ఆసుపత్రి | కాన్పులు |
|---|---|
| అనకాపల్లి | 1114 |
| నర్సీపట్నం | 917 |
| కె.కోటపాడు | 86 |
| కోటవురట్ల | 68 |
| నక్కపల్లి | 102 |
| ఎలమంచిలి | 97 |
| వి.మాడుగుల | 21 |
| చోడవరం | 88 |

నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు..: అనకాపల్లి ఆసుపత్రిలో వాడుకోడానికి, తాగడానికి వేడి నీటి కోసం అవసరమైన ఏర్పాట్లు చేశాం. అన్ని ఆసుపత్రుల్లోనూ ఇదే తరహాలో గీజర్లు, తాగేందుకు వేడినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని సూచనలు చేశాం. దీనిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయి. నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు. వేడినీటి సదుపాయం విషయాన్ని కాన్పు గదిలో ఉన్న వారికి తెలియజేయాలి. - ఎస్.శ్రీనివాసరావు, డీసీహెచ్

## నేటి నుంచి హోంమంత్రి పర్యటన

పాయకరావుపేట, న్యూస్‌టుడే: హోంమంత్రి వంగలపూడి అనిత నియోజకవర్గంలో మూడు రోజులపాటు ఉండనున్నారు. తన నివాసం వద్దే సంక్రాంతి సంబరాలు జరుపనున్నారు. ఈ మేరకు నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలో మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద వేడుకలకు ఏర్పాట్లు చేశారు. భోగి రోజున ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. పాయకరావుపేటలో అన్న క్యాంటీన్‌ను గురువారం ప్రారంభించనున్నారు. కనుమ రోజు శుక్రవారం కోటవురట్ల మండలం అణుకులో గ్రామస్థులతో కలిసి సామూహిక భోజనాలు చేయనున్నారు.

## పెట్రోలు దొంగలు

పైపులాగి పెట్రోలు చోరీ చేసి..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో ద్విచక్ర వాహనాల్లో పెట్రోలు చోరీ పెరుగుతోంది. ఇంటి ముందు నిలిపిన వాహనాల నుంచి రాత్రి సమయాల్లో పెట్రోలు చోరీకి పాల్పడుతున్నారు. సాధారణంగా ఇళ్ల ముందు వాహనాలు నిలుపుతుంటారు. స్థలాభావ సమస్యతో ఖాళీ ప్రదేశాల్లో పార్కింగ్ చేసే వాహనాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలు చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. మద్యం, గంజాయికి అలవాటు పడిన కొందరు యువకులు పెట్రోలు చోరీ చేస్తున్నారు. నెయ్యలవీధిలో సోమవారం రాత్రి మూడు ద్విచక్రవాహనాల నుంచి పెట్రోలు చోరీచేశారు. గవరపాలెం, విజయరామరాజుపేట, లక్ష్మీదేవిపేట, మళ్లవీధిలో ఈ సమస్య ఉంది. లీటరు పెట్రోలు రూ.110 వరకు ఉండగా సగం ధరకే దీనిని అమ్ముతున్నారు. ఈ చోరీలపై పోలీసులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి వీటిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## కరాటేలో ప్రతిభతో 'బ్లాక్ బెల్ట్'

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: కరాటేలో ప్రతిభ చూపిన వారికి సెవెన్‌డాన్ బ్లాక్‌బెల్టు వస్తాయని సినీనటుడు, అఖిల భారత కరాటే సంఘం ప్రెసిడెంట్ సుమన్ అన్నారు. మంగళవారం హెవెన్‌లీ డ్రాగన్ ఫోర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, బెల్ట్ సాధించిన సి.హెచ్.సతీష్‌కుమార్‌ను సత్కరించారు. ప్రతి ఒక్కరూ మార్షల్‌ఆర్ట్స్ నేర్చుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. త్వరలో నగరంలో జరిగే రాష్ట్రస్థాయి కరాటే పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చి, పోటీల గోడపత్రిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, నర్సింగరావు, బి.సురేష్, జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, ఇతరులు ఉషారాణి, అనిల్ పాల్గొన్నారు.

సతీష్‌కుమార్‌ను సత్కరిస్తున్న సినీనటుడు సుమన్ తదితరులు

## కోడి పందేల బరుల తొలగింపు

స్పందనకు స్పందన

టెంట్లు తీయిస్తున్న ఎస్సై విభీషణరావు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: అడ్డురోడ్డులో ఏర్పాటుచేసిన కోడి పందేల బరుల తొలగింపునకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఇక్కడ వీటి నిర్వహణకు ముందస్తుగా బరులు ఏర్పాటు చేస్తున్నారని 'ఈనాడు' లో ఈ నెల 12న 'కోడిపందేలకు బరులు సిద్ధం' అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో మంగళవారం సీఐ రామకృష్ణ, ఎస్సై విభీషణరావు బరుల వద్దకు వెళ్లి టెంట్లు తొలగించారు. కోడి పందేలు, జూదాల నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేవని, ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రామకృష్ణ హెచ్చరించారు.

## సింహగిరిపై గోదా శ్రీరంగనాథుల కల్యాణం నేడు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై నెల రోజులుగా జరుగుతున్న ధనుర్మాసోత్సవాలు బుధవారం గోదా శ్రీరంగనాథుల పరిణయోత్సవంతో వైభవోపేతంగా పరిసమాప్తం కానున్నాయి. భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం జరిగే గోదా కల్యాణానికి అధికారులు ఆలయంలో విశేష ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు దేవదేవుడితో వేణుగోపాలుడి అలంకరణలో స్వామివారు, ఆళ్వారాచార్యలతో గోదాదేవి అమ్మవారు వేర్వేరు పల్లకిలో సింహగిరి మాడవీధుల్లో తిరువీధిగా వస్తారు. పడమర మాడవీధిలోని జోడుభద్రాల వద్ద స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు ఉత్సవం వేడుకగా జరుగుతుంది. అనంతరం గ్రామ తిరువీధిలో దేవతామూర్తులు ఆలయంలోకి చేరుకుంటారు. సాయంత్రం 5 గంటల నుంచి ఆలయంలో గోదా శ్రీరంగనాథుల కల్యాణోత్సవం ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. కల్యాణంలో పాల్గొనే భక్తులు రూ.వెయ్యి టికెట్టు కొనుగోలు చేసి భాగస్వాములు కావొచ్చని తెలిపారు. టికెట్లు తీసుకున్న భక్తులు సాయంత్రం 4.30 గంటలకు ముందే ఆలయం వద్దకు చేరుకోవాలని సూచించారు.

ఆలయంలో పుష్పాలంకరణ

❐ భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాచలం క్షేత్రంలో బుధవారం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన రాజగోపురం ఎదురుగా భారీఎత్తున భోగి మంట ఏర్పాటు చేశారు. మాడవీధుల్లో గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా పూరిళ్లు, పశువుల పాకలు, మేలుజాతి పశువుల ప్రదర్శన, జానపద కళారూపాల ప్రదర్శనలకు ఏర్పాట్లు చేశారు. అప్పన్న స్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలు, పుష్పాలతో అలంకరించారు. సంక్రాంతి శోభ వెల్లివిరిసేలా మాడవీధులను అలంకరించారు.

❐ భక్తుల రద్దీ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు నీలాద్రి ద్వారం వద్ద నుంచి లఘు దర్శనాలు మాత్రమే కల్పిస్తామని ఈవో తెలిపారు. మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల వరకు పవళింపు నేపథ్యంలో భక్తులకు దర్శనాలు నిలిపివేస్తామని తెలియజేశారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు పదోన్నతి

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని 29 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్పు చేశారు. ఆయా కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యకర్తలకు పదోన్నతి కల్పించారు. మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మంగళవారం వారికి పదోన్నతి పత్రాలు అందజేశారు. వీరి వేతనం రూ.7 వేల నుంచి రూ. 11,500కి పెరిగింది. నాతవరం మండల తెదేపా అధ్యక్షుడు వెంకటరమణ, సీడీపీవోలు రమణి, శ్రీగౌరి పాల్గొన్నారు.

పదోన్నతి పత్రాలు అందజేస్తున్న కౌన్సిలర్ పద్మావతి

## న్యాయం చేయాలని వివాహిత బైఠాయింపు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మాకవరపాలెంకు చెందిన ఓ వివాహిత న్యాయం చేయాలంటూ మంగళవారం ఇంటి ముందు బైఠాయించారు. ఇంట్లో 11 తులాల బంగారం పోవడంతో తనను అనుమానించి కుటుంబ సభ్యులు బయటకు పంపారంటూ ఆమె ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్)లో అధికారులకు ఫిర్యాదు చేశారు. బంగారం దొరికే వరకు ఇంట్లోకి రావద్దంటూ 15 రోజుల కిందట భర్త తిరపతయ్యగుప్త బయటకు పంపడంతోపాటు చెడుగా ప్రచారం చేస్తున్నారని వాపోయారు. జీవితంపై విరక్తి చెంది మూడు రోజుల కిందట బలవన్మరణానికి యత్నించినట్లు పేర్కొన్నారు. బంగారం దొంగ ఎవరో తెలిసే వరకు ఇంట్లో ఉంటానని చెప్పినా పట్టించుకోకుండా తలుపులు మూసి తాళం వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. సమాచారం అందుకున్న ఎస్సై దామోదరనాయుడు అక్కడకు చేరుకుని ఆమెతోపాటు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పెద్దల సమక్షంలో పరిష్కరిస్తామని, కొంత సమయం కావాలని వారు గడువు కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే కేసు నమోదు చేసి విచారణ చేపడతామని ఎస్సై స్పష్టం చేశారు.

ఇంటి ముందు బైఠాయించిన రజిని

## వనం.. తీరానికి రక్షణహారం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: సముద్రం నుంచి వీచే బలమైన గాలులకు తీరప్రాంతం తరచూ చిగురుటాకులా వణికిపోతుంది. తుపానుల సమయంలో గంటకు 100 కి.మీ. పైగా వేగంతో ఈదురుగాలులు వీస్తుంటాయి. వీటితో గ్రామాల్లో తీవ్ర నష్టం వాటిల్లుతుంది. గాలుల తీవ్రతకు అడ్డుకట్ట వేసే దిశగా రాష్ట్రప్రభుత్వం దృష్టి సారించింది. ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీరప్రాంతంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

ఉమ్మడి విశాఖ జిల్లాలో పాయకరావుపేట మండలంలోని పాల్మన్‌పేట నుంచి భీమునిపట్నం వరకు సుమారు 132 కి.మీ. తీరప్రాంతం విస్తరించి ఉంది. సముద్రం చెంతనే 65కి పైగా గ్రామాలున్నాయి.

గాలుల నుంచి రక్షణకు 15 ఏళ్లక్రితం పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, రాంబిల్లి, అచ్యుతాపురం తదితర మండలాల పరిధిలోని గ్రామాల్లో వనాల పెంపకం చేపట్టారు. ఇందుకోసం వన సంరక్షణ సమితులు (వీఎస్ఎస్) ఏర్పాటు చేసి దీనిలో మత్స్యకారులకు ప్రాధాన్యమిచ్చారు. పాల్మన్‌పేట, రత్నాయంపేట, రాజవరం, గజపతినగరం, వెంకటనగరం సహా తీరప్రాంత మండలాల పరిధిలో షెల్టర్ బెల్టు భూముల్లో సరుగుడు మొక్కల పెంపకం చేపట్టారు. కొన్నిచోట్ల తీరం వెంబడి తాటి వనాలు నాటారు. ఎస్.రాయవరం పరిధిలో ఇప్పటికీ మడ మొక్కలు కనిపిస్తాయి. ఇవన్నీ తీరప్రాంతం కోతకు గురికాకుండా రక్షణగా నిలుస్తున్నాయి. సముద్రం నుంచి వీచే గాలుల తీవ్రతను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. చెట్ల పెంపకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని కొంత ప్రభుత్వం, మరికొంత సభ్యులకు ఇవ్వాలని నిర్ణయించారు. అయితే ఈ లక్ష్యం నెరవేరలేదు. తోటలు ఎదిగినా సకాలంలో వేలం వేయలేదు. వీటిపై అక్రమార్కుల కన్ను పడి తరిగిపోయాయి. ఆదాయం రాకపోవడంతో వనసంరక్షణ సమితులు నిస్తేజంగా తయారయ్యాయి. తీరంలో సహజరక్షణ వ్యవస్థ ప్రాధాన్యాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం మళ్లీ సరుగుడు, తాటి వనాలు, మడ అడవుల పెంపకంపై దృష్టి సారించాలని నిర్ణయం తీసుకుంది. దీనికోసం ఏయే ప్రాంతాల్లో వనాలు చేపట్టాలనే దానిపై త్వరలోనే ప్రతిపాదనలు తీసుకోనున్నారు.

రాజానగరం వద్ద తీరప్రాంతంలో తాటిచెట్లు

## కిల్కారీ.. అమ్మలకు ఉపకారి

నర్సీపట్నం, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతోపాటు ప్రజారోగ్యంపై దృష్టిసారించింది. మాతా శిశుమరణాలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలంటే గర్భిణులుగా నమోదైన దగ్గర నుంచి ప్రసవం వరకు వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీస్తూ అవసరమైన సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కిల్కారీ (చిన్నారి చిరునవ్వు) కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ప్రస్తుతం ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా చురుగ్గా సాగుతోంది.

✦ గర్భిణులు, బాలింతలకు చరవాణి ద్వారా ఆరోగ్య సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పథకానికి సంబంధించిన వివరాలను మాతృభాషలో వాయిస్ సందేశం ద్వారా వినిపిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది దీనిపై అవగాహన కల్పిస్తున్నారు.

✦ జిల్లాలో 16,657 మంది గర్భిణులు, 10,981 మంది బాలింతలు ఉన్నారు. వీరందరికీ కిల్కారీతో ఎంతో మేలు చేకూరుతుంది. ఆయా నెలల్లో వీరు తీసుకోవల్సిన జాగ్రత్తలు, వాడాల్సిన మందులు, చేయించుకోవల్సిన పరీక్షలు, శిశువులకు ఇవ్వాల్సిన వ్యాక్సిన్ల వివరాలు తెలుసుకోవచ్చు. పాటించాల్సిన ఆహార నియమాలు తెలుస్తాయి. జిల్లాలో ఇప్పటివరకు 95 శాతం మంది ఫోన్ కాల్స్ ద్వారా సమాచారం తెలుసుకుంటున్నారని కిల్కారి ప్రాంతీయ ప్రోగ్రాం అధికారిణి మౌనిక పేర్కొన్నారు.

✦ గర్భం దాల్చిన నాటి నుంచి బిడ్డ పుట్టిన ఏడాది వరకు పలు రకాల వైద్య సేవలు అవసరమవుతాయి. గర్భిణులు, బాలింతలు చరవాణిలో కిల్కారీ పథకంలో చరవాణి నంబరును సేవ్ చేసుకోవాలి. ఏడాదిపాటు వారు ఎంచుకున్న భాషలో వాయిస్ సందేశం వస్తుంది. 18 నెలల్లో ప్రతి నెలా ఒకటి చొప్పున 18 ఫోన్ కాల్స్ ద్వారా సమాచారం అందుతుంది. ఏ కారణం చేతనైనా ఆ నెల ఫోన్‌కు దూరమైతే పలుమార్లు రీడయల్‌తో వివరాలు చెప్పేందుకు ఐవీఆర్ఎస్ ప్రయత్నిస్తుంది. 14423 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేసి సంబంధిత నెల వివరాలను తెలుసుకోవచ్చు. సందేహాలుంటే ఏఎన్ఎం, ఆశ కార్యకర్తల నుంచి సమాచారం పొందవచ్చు. సమస్యలుంటే ముందుగానే గుర్తించి వైద్య సేవలు పొందవచ్చు. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అందరికీ అవగాహన కల్పిస్తున్నారు.

బాలింతకు అవగాహన కల్పిస్తున్న ప్రాంతీయ ప్రోగ్రాం అధికారి మౌనిక

## గూగుల్ డేటా సెంటర్ భూసేకరణపై సమ్మతి లేఖలు

భీమిలి, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం తర్లువాడలో ఈ ఏడాది మార్చిలో గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభంకానున్న నేపథ్యంలో భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. తర్లువాడ రైతులు భీమిలి రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి మంగళవారం వచ్చి ఆర్డీవో కె.సంగీత్‌మాధుర్‌కి సమ్మతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గూగుల్ కోసం సేకరిస్తున్న మొత్తం 308 ఎకరాల్లో దాదాపు వంద ఎకరాలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలం కాగా, 111 ఎకరాలు రైతులకు సంబంధించిన డి.పట్టా భూములు, మిగిలినది ఆక్రమణల్లో ఉందన్నారు. గతంలో భూములు ఇవ్వని కొందరు డి.పట్టా రైతులు కూడా దాదాపు 40 ఎకరాల తమ స్థలాలను డేటా సెంటర్‌కు ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు.

## నోరూరించే చిలక!

తీర్థాల్లో ప్రత్యేక ఆకర్షణ

న్యూస్‌టుడే, కశింకోట

సంక్రాంతి వచ్చిందంటే చాలు గ్రామాల్లో నెలరోజుల ముందు నుంచి సందడే! భోగి పండగ నుంచి తీర్థాలు మొదలవుతాయి. వీటిలో ప్రత్యేక ఆకర్షణ పంచదార చిలకలే! పిల్లల నుంచి పెద్దల వరకు వీటిని చూసి ముచ్చటపడని వారుండరు. సంక్రాంతి సీజన్‌లో వీటికి విపరీతమైన గిరాకీ!

జిల్లాలో కశింకోట, వడ్డాది, చోడవరం గ్రామాల్లో పంచదార చిలకలను తయారుచేసే కుటుంబాలు ఉన్నాయి. కశింకోట వడ్డివీధికి చెందిన కొన్ని కుటుంబాలు దశాబ్దాలుగా సంప్రదాయ పిండివంటలు చేసి సంతల్లో, సంబరాలలో అమ్ముతుంటాయి. ధనుర్మాసం వచ్చిందంటే చాలు వీరంతా మిగతా పనులు పక్కనపెట్టి చిలకల తయారీలో నిమగ్నమవుతాయి. వీటిలో తెలుపు, గులాబీ రంగులకు డిమాండ్ ఉండటంతో వీటినే ఎక్కువగా తయారుచేస్తారు. తీర్థాల్లోనే కాకుండా వివాహం, ఉపనయనం, బారసాల తదితర వేడుకల్లో పెద్ద చిలకలను ఆర్డర్లపై తయారు చేయడం వీరి ప్రత్యేకత. సంక్రాంతికి మాత్రమే ఈ కుటుంబాలకు చేతినిండా పని దొరుకుతుంది. వీటి తయారీకి ప్రధానంగా పంచదారను వినియోగిస్తారు. కట్టెల పొయ్యిపై పాకం తీసి దానిలో రంగులు కలిపి ఈ పాకాన్ని అచ్చుల్లో వేసి చల్లారుస్తారు. తరవాత వాటిని బయటకు తీస్తారు. ఏమాత్రం శ్రద్ధ పెట్టకపోయినా పగిలిపోతుంటాయి. వీటిని పదిలంగా బుట్టల్లో పేర్చి అమ్మకానికి సిద్ధం చేస్తారు. కేజీ పంచదారకు పరిమాణాన్ని ఒకటి నుంచి 40 చిలకల వరకు తయారు చేస్తారు. ఒక్కో చిలక రూ. 10 నుంచి రూ. 100 వరకు అమ్ముతుంటారు. తరాలు మారుతున్నా సంప్రదాయం మారలేదని.. అందుకే ఈ వృత్తిని వదలడం లేదని చెబుతున్నారు. తమ బతుకుల్లో తీపిదనం లేదని తయారీదారులు శ్రీకాకుళపు సత్య గణపతి, శ్రీదేవి, బొజ్జమ్మ తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు చౌకడిపోల ద్వారా రాయితీపై పంచదార ఇప్పించాలని, పెట్టుబడి రుణం అందించాలని కోరుతున్నారు.

అచ్చుల నుంచి చిలకలు తీస్తున్న తయారీదారు

## మేహాద్రి రిజర్వాయర్‌లో పడి బస్సు డ్రైవర్ మృతి

వేపగుంట, న్యూస్‌టుడే: మేహాద్రి రిజర్వాయరులో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం.. చింతలగ్రహారం గ్రామానికి చెందిన కర్రి లక్ష్మీనారాయణ (37) ఓ ప్రైవేటు ఇంజినీరింగు కళాశాలలో బస్ డ్రైవరుగా పని చేసేవారు. కొద్ది రోజులుగా మానసిక పరిస్థితి బాగోలేక కుటుంబీకులు వైద్య పరీక్షలు చేయిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు అంతా వెతికారు. అయినా ఫలితం లేదు. మంగళవారం ఉదయం జాలర్లు చేపల వేటకు వెళ్లేసరికి రిజర్వాయరు ఒడ్డున మృతదేహం కనిపించింది. వెంటనే కుటుంబీకులకు సమాచారం అందించారు. ఎస్సై స్వామినాయుడు సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకున్నారు. స్నానం చేస్తుండగా మునిగి చనిపోయినట్లు భావిస్తున్నారు. మృతుడికి భార్య శాంతి, కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు.

## 'పది'ంతల ఫలితాలు.. ప్రోత్సహించేలా 'నక్షత్రాలు'

నర్సీపట్నం, న్యూస్‌టుడే

పదో తరగతి పరీక్షలు కీలకంగా మారాయి. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. ఈ దిశగా విద్యార్థులకు సానబెడుతున్నారు. తాజాగా స్టార్స్ (నక్షత్రాల) బిరుదులతోనూ ప్రోత్సహిస్తూ ఫలితాల మెరుగుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ఉన్న గ్రేడ్ల స్థానంలో ఈ స్టార్లతో విద్యార్థుల్లో ప్రేరణ కలిగిస్తున్నారు.

■ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎ, బి, సి, డి గ్రేడ్లుగా విభజించారు. శత శాతం ఉత్తీర్ణత కోసం డిసెంబర్ 6 నుంచి మార్చి 15 వరకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు

సంక్రాంతి పండగ సెలవుల్లోనూ విద్యార్థుల చదువులను పర్యవేక్షించేలా అధికారులకు బాధ్యతలు అప్పగించారు. జిల్లా వ్యాప్తంగా 266 పాఠశాలల నుంచి 18 వేల మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో ఏ ఒక్కరు ఉత్తీర్ణత సాధించకపోయినా సంబంధిత ఉపాధ్యాయులు, అధికారులు బాధ్యులవుతారని హెచ్చరికలు జారీ అయ్యాయి. పరీక్షలకు సిద్ధమవుతున్న వారి మధ్య పోటీతత్వం పెంచి చదువులో ఏ ఒక్కరూ వెనుకబడకుండా ఉండేందుకు స్టార్స్ విధానం అమల్లోకి తెచ్చారు.

■ ఎ, బి గ్రేడులో ఉన్న వారిని ప్రస్తుతం షైనింగ్ స్టార్స్‌గా, సి, డి గ్రేడ్లలో ఉన్న వారిని రైజింగ్ స్టార్స్‌గా పిలుస్తున్నారు. గతం నుంచి సి, డి గ్రేడుల్లోని విద్యార్థుల్లో న్యూనతాభావం నెలకొంది. అందరూ చిన్నచూపు చూస్తున్నారని ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం వీరిని రైజింగ్ స్టార్స్‌గా పిలుస్తుండటంతో అభద్రతా భావం తొలగి ఎ, బి గ్రేడ్లలోకి వచ్చేందుకు కష్టపడతారని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

■ పరీక్షలకు హాజరయ్యే 18 వేల మంది విద్యార్థుల్లో 25 శాతం మంది షైనింగ్ స్టార్లుగా కొనసాగుతున్నారు. మిగతా 75 శాతం మందినీ బాగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. రోజూ పరీక్షలు నిర్వహించడంతోపాటు వాటిలోని తప్పులను సరిదిద్దుకునేలా తీర్చిదిద్దుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

పాడేరు: ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు గాయపడ్డారు. పాడేరు మండలం గబ్బంగి పోతురాజు గుడి సమీపంలో మంగళవారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గుడివాడ గడ్డి కాలనీకి చెందిన కార్పెంటర్ దార్ల రామన్న గుత్తులపుట్టు నుంచి స్కూటీపై పాడేరు వస్తుండగా గబ్బంగి సమీపంలో ఎదురుగా బైక్ వస్తున్న ఇద్దరు వేగంగా ఢీకొట్టారు. రామన్న కుడి చేయి, కుడి కాలు విరిగిపోయాయి. బైక్‌పై ఉన్న పెదబయలు మండలం పెద్దకోడాపల్లి పంచాయతీ మొండికోటకు చెందిన మానికి శ్రీనుబాబు, రేగం మత్స్యరాజుకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిద్దరూ మద్యం మత్తులో ఉన్నారు. క్షతగాత్రులను 108 వాహనంలో పాడేరు ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన రామన్నను ప్రథమ చికిత్స అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల మండలం సింగర్భ పంచాయతీ ఎం.నిట్టాపుట్టు గ్రామ సమీపంలో ద్విచక్రవాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో చింతపల్లి మండలం తమ్మెంగుల పంచాయతీ కిలిమిసింగి గ్రామానికి చెందిన కె.అరుణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని అంబులెన్సులో జి.మాడుగుల పీహెచ్‌సీకి, పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.

## చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

| | వెన్‌కాబ్ | బ్యాగ్ |
|---|---|---|
| ఫారం గేటు | 143 | 140 |
| లైవ్ | 170 | 160 |
| డ్రెస్డ్ | 247 | 290 |
| స్కిన్‌లెస్ | 281 | 300 |

(c) eenadu

## సంప్రదాయాలను గౌరవిద్దాం: ఏఎస్పీ

ముగ్గులు వేస్తున్న మహిళలు

చింతపల్లి, సీలేరు, న్యూస్‌టుడే: గిరిజన యువత సంప్రదాయాలను వారసత్వ సంపదగా భావించి వాటిని గౌరవించాలని ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా సూచించారు. సంక్రాంతి సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు జరిగాయి. ప్రధానోపాధ్యాయుడు రామ రాజుపడాల్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ పోటీల్లో సీఆర్‌పీఎఫ్ బి-234 బెటాలియన్‌కు చెందిన సహాయ కమాండెంట్ డి.వినీత పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసి రంగులు అద్దారు. ఈ పోటీల్లో గూడెంకొత్తవీధి మండలం రింతాడ మహిళలు విజేతలుగా నిలిచారు. మన్యపుత్ర యువజన సంఘం తరఫున పోటీల్లో మహిళలు మొదటి బహుమతిని ఏఎస్పీ నవజ్యోత్‌మిశ్రా చేతులమీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో సీఐ వినోద్‌బాబు, ఎస్సైలు వీరబాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పీ నవజ్యోతిమిశ్రా నుంచి బహుమతి అందుకుంటున్న రింతాడ మహిళలు

## ఆరుగాలం కష్టం.. అమ్ముకోలేక నష్టం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

చింతపల్లిలో పాత బస్టాండు రహదారిపై గిరిజన రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించేందుకు అవస్థలు తప్పడం లేదు. దూర ప్రాంతాల నుంచి వేకువజామున 4 గంటలకు సైకిళ్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలపై చింతపల్లి చేరుకుంటున్నారు. ఉదయం 7 గంటల వరకు ప్రధాన రహదారిపై నిలబడి విక్రయాలు చేస్తున్నారు. దళారుల దెబ్బతో కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ ఇబ్బందులు.. మరోవైపు అధిక మంచు వల్ల వారి ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది.

★ దళారులు సిండికేట్‌గా మారి దోచేస్తున్నారు. గిరి రైతులు వచ్చిన గంట వరకు సరకు కొనుగోలు చేయడంలేదు. పొలం పనులకు సమయం అవుతుండటంతో వచ్చిన ధరకు విక్రయించాల్సిన పరిస్థితి. రైతు వద్ద క్యాబేజీ, టమాటా, బీరకాయలు, ఆకుకూరలను తట్టలు, బుట్టల లెక్కన గుత్తగా కొనుగోలు చేస్తారు. బయట దుకాణాలు, మార్కెట్లో అధిక మొత్తానికి విక్రయిస్తారు. ఈ సీజన్‌లో గిరిజనులు పండించిన బస్తరు పిక్కలు అధికంగా వస్తాయి. మార్కెట్‌లో వీటికి డిమాండ్ అధికంగా ఉంది. వ్యాపారులు తూకంలో మోసం చేస్తూ తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు.

★ తుని, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో ధర లేదని చెప్పి రైతుల వద్ద తక్కువ రేటుకు కొనుగోలు చేసి.. ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. గ్రామాల్లో పనులు ఉండటంతో త్వరగా వెళ్లిపోవాలని రైతులు పంటను దళారులు చెప్పిన ధరకు ఇస్తున్నారు. చింతపల్లి, అన్నవరం, లోతుగెడ్డ కూడలి, లంబసింగి, పెదవలస తదితర వారాంతపు సంతల్లో గిరిజనులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు.

చింతపల్లిలో గిరిజనులు తీసుకువచ్చిన బస్తరు పిక్కలు

## ఛత్రమే వేదిక

గొడుగును వినియోగించి కృత్రిమ పూలను విక్రయిస్తున్న వ్యాపారులు

చిరు వ్యాపారులు తోపుడు బళ్లను ఏర్పాటు చేసుకుని నీడగా గొడుగును పెట్టి వ్యాపారాలు సాగిస్తుంటారు. జి.మాడుగుల వారాంతపు సంతలో ఓ వ్యాపారి కృత్రిమ పూల విక్రయానికి గొడుగునే వేదికగా చేసుకున్నాడు. ఛత్రాన్ని తలకిందులుగా ఏర్పాటు చేసి అందులో రంగురంగుల పూలు ఉంచడంతో అటుగా వచ్చిన వారంతా ఆసక్తిగా తిలకించారు. – న్యూస్‌టుడే, జి.మాడుగుల

## పర్యాటక ప్రాంతంలో స్వచ్ఛభారత్

చెరువులవేనం దిగువన చెత్తను తొలగిస్తున్న యువకులు

పర్యాటక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు లంబసింగి పెసా కమిటీ ఉపాధ్యక్షుడు బలరామ్, చెరువులవేనం వ్యూపాయింట్ సంఘ అధ్యక్షుడు రాంబాబు పేర్కొన్నారు. లంబసింగి సమీపంలోని చెరువులవేనం వ్యూపాయింట్ సంఘ సభ్యులు మంగళవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. పర్యాటకులు వదిలేసిన చెత్త, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. శ్రీను, రమణ, లేబు, భీమరాజు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, చింతపల్లి గ్రామీణం

## జనన నిరీక్షణ కేంద్రం సిద్ధం

యు.చీడిపాలెం పీహెచ్‌సీకి అనుబంధంగా జనన నిరీక్షణ కేంద్రం మంజూరైంది. ప్రసవ తేదీకి ముందే గర్భిణులను ఈ కేంద్రంలో ఉంచి వైద్య సేవలు అందించనున్నారు. భవన నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు కావడంతో గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులు గతేడాది పనులు ప్రారంభించి పూర్తిచేశారు. త్వరలోనే ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కొయ్యూరు

## నిరుపయోగంగా నీటి పథకం

జోలాపుట్టు పంచాయతీ బొంద్రుగుడ గ్రామంలో నిర్మించిన నీటి పథకం మూలకు చేరింది. సౌర విద్యుత్తు ఆధారంగా గ్రామంలో రక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో రూ.ఏడు లక్షలు ఖర్చుచేసి ఈ పథకం నిర్మించారు. బోరు తవ్వి సౌర ఫలకలు అమర్చారు. నీటి ట్యాంకు ఏర్పాటు చేసి నీరందించే పథకం పని చేయక గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీటి పథకానికి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

## రోడ్డు బాగుపడేదెన్నడో!

కొయ్యూరు మండల కేంద్రానికి దూరంగా ఉన్న యు.చీడిపాలెంకు వెళ్లే రహదారి ఇది. రేవళ్ల కంఠారం సమీపంలో ఉమ్మడి అల్లూరి జిల్లాలోని బందమామిళ్ల నుంచి దుచ్చర్తి మధ్య పలుచోట్ల రాళ్లు తేలి అధ్వానంగా ఉంది. కొన్నిచోట్ల రోడ్డు కోతకు గురైంది. ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించే క్రమంలో చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. దుచ్చర్తి నుంచి ఏనుగుకొమ్ము కూడలి వరకు వైకాపా ప్రభుత్వ హయాంలో మెటల్ వేసి వదిలేశారు. వై.రామవరం మండలం వెదురునగరం నుంచి యు.చీడిపాలెం మధ్య పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. యు.చీడిపాలెం నుంచి కొయ్యూరు మండల కేంద్రానికి వచ్చే వారంతా ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం దృష్టిసారించి రహదారి మరమ్మతుకు నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొయ్యూరు

అధ్వానంగా యు.చీడిపాలెం రహదారి

## అవీ ఇవీ

### నేడు గోదా కల్యాణం

సీలేరు, న్యూస్‌టుడే: స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అర్చకుడు రామాచారి చెప్పారు.

### 19 నుంచి పశువైద్య శిబిరాలు

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 19 నుంచి 31 వరకు పశువైద్య శిబిరాలు జరగనున్నాయి. వీటికి సంబంధించిన గోడ పత్రికలను పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి జయరాజ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### వీధి దీపాల్లేక అంధకారం

అనంతగిరి, న్యూస్‌టుడే: కాశీపట్నం పంచాయతీలోని పలు గ్రామాల్లో వీధి దీపాలు లేక రాత్రుళ్లు అంధకారంలో బయటకు వచ్చేందుకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారని సీపీఎం నాయకుడు సింగులు పేర్కొన్నారు. పంచాయతీ సిబ్బంది స్పందించి వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు.

### గిరి మహిళలకు దుస్తుల పంపిణీ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా మనం సేవా సొసైటీ అధ్యక్షుడు పెదిరెడ్ల గౌతమ్ నరేంద్ర మహర్షి చింతపల్లి పంచాయతీ చుంచెంపూడి గ్రామంలో మంగళవారం వేడుక నిర్వహించారు. స్థానిక వృద్ధులు, యువకులు, మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. పిల్లలు, యువతకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం గిరిజనులతో కలిసి థింసా నృత్యం చేశారు. సంఘ ఉపాధ్యక్షుడు హరి, సభ్యులు పుష్ప, అనుదీపిక, భాను, రూపేష్, గీత, జస్వంత్ పాల్గొన్నారు.

### నాటుకోళ్లకు గిరాకీ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో నాటుకోళ్లకు గిరాకీ పెరిగింది. లోతుగెడ్డ కూడలిలో మంగళవారం వారాంతపు సంతలో ఒక్కో కోడిపుంజు రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు పలికింది. పందెం కోళ్ల విక్రయాలు అధికంగా జరిగాయి.

### చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా చట్టవిరుద్ధమైన పనులు చేస్తే చర్యలు తప్పవని ఎస్సై వెంకటేష్ హెచ్చరించారు. గ్రామాల్లో జూదాలు, కోడి పందేలు, చిత్తులాట, నాటు సారా విక్రయాలు వంటివి చేయరాదని స్పష్టం చేశారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పండగ చేసుకోవాలన్నారు.

### లాభదాయక పంటల సాగు మేలు

చింతపల్లి, న్యూస్‌టుడే: గంజాయికి ప్రత్యామ్నాయంగా అధిక ఆదాయాన్నిచ్చే లాభదాయక పంటలు సాగు చేయడం మేలని మండల వ్యవసాయాధికారి మధుసూదనరావు రైతులకు సూచించారు. బలపం పంచాయతీ రాళ్లగెడ్డలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గంజాయి సాగు నిర్మూలనపై రైతులకు అవగాహన కల్పించారు. ఎగుమతికి అనువైన లాభదాయక పంటలను వివరించారు. వీహెచ్‌ఏ బాలరాజు, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

### అసంపూర్తిగా ప్రహరీ

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలులోని ఉపాధ్యాయుల నివాసగృహాలకు మూడేళ్ల క్రితం ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికి అది పూర్తికాలేదు. కేవలం చిన్న స్తంభాలు నిర్మించి వదిలేశారు. దీంతో అసంపూర్తిగా దర్శనమిస్తోంది. అధికారులు స్పందించి తక్షణమే ప్రహరీ పూర్తిచేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## దీనావస్థలో పశువైద్యశాల

పెదబయలు, న్యూస్‌టుడే: గంపరాయిలో పశు వైద్యశాల భవనం శిథిలావస్థలో ఉంది. ఎప్పుడో నిర్మించిన ఈ భవనానికి కనీస మరమ్మతులు చేయించలేదు. కొత్త భవనం మంజూరుచేయాలని పలుమార్లు రైతులు కోరినా ప్రయోజనం లేదు. దీంతో పూర్తిస్థాయిలో వైద్య సేవలు దక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది కూడా ఇక్కడ విధి నిర్వహణకు ఇబ్బంది పడుతున్నారు. పశు వైద్యశాలల భవనాల నిర్మాణాలు, మరమ్మతుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుండడంతో ఇక్కడ పశువైద్యశాలకి అధికారులు నిధులు చేయాలని రైతులు కోరుతున్నారు.

శిథిలస్థితిలో పశువైద్యశాల భవనం

## బాల్య వివాహాలతో అనర్థాలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు భవిష్యత్తుకు అనర్థదాయకమని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ విమలాకుమారి అన్నారు. ప్రాజెక్టు సిబ్బంది, కిలగాడ పీహెచ్‌సీ వైద్యులు, చర్చి పాస్టర్లు, బాల్య వివాహాల నిర్మూలించాలని కోరుతూ మంగళవారం ముంచంగిపుట్టులో ర్యాలీ చేశారు. చర్చిలు, దేవాలయాల వద్ద అవగాహన కల్పించారు. బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నారు. కుముడిపుట్టు సెక్టార్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మార్చి చివరి వరకు బాల్యవివాహాల నిర్మూలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి చెప్పారు. వైద్యాధికారి, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టులో ఐసీడీఎస్, వైద్య సిబ్బంది ర్యాలీ

## మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570, అరకులోయ: 63034 86346, చింతపల్లి: 94404 07658, అనంతగిరి 63001 38372

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: అరకులోయ నుంచి పెదబయలు వెళ్లే మార్గంలో బొంజంగిపుట్టు వద్ద కల్వర్టు కుంగి ప్రమాదకరంగా ఉంది. కల్వర్టుకు రక్షణ గోడలు లేవు. – ముకుంద, స్థానికుడు

✓: కల్వర్టును పరిశీలించి మరమ్మతు చేపట్టేందుకు చర్యలు చేపడతాం. – శ్రీదేవి, ఏఈ, ర.భ.శాఖ, ముంచంగిపుట్టు

## నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థకు చెందిన పెట్రోలు బంకుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని జీసీసీ డీఎం సింహాచలం స్పష్టం చేశారు. జీసీసీ ఆధ్వర్యంలో చింతపల్లిలో నిర్వహిస్తున్న బంకులో మంగళవారం తనిఖీలు చేశారు. వినియోగదారులు సంతృప్తి చెందేలా సేవలను మెరుగుపరచాలన్నారు. జీసీసీ బ్రాంచి మేనేజరు సుగునాథం, బంకు పర్యవేక్షకులు సత్యనారాయణ, సూపర్‌వైజర్ ఈశ్వరి పాల్గొన్నారు.

జీసీసీ బంకులో తనిఖీ చేస్తున్న డీఎం సింహాచలం

## సంక్రాంతి సందడి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో భోగి మంటలువేసి సందడి చేశారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర సంబరాల్లో పాల్గొని సందడి చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వివేక్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో థింసా నృత్యం చేశారు. భోగి పండగ అందరికీ భోగభాగ్యాలు ఇవ్వాలని, సంక్రాంతి ప్రతి ఇంటా సిరులు కురిపించాలని ఛైర్‌పర్సన్ ఆకాంక్షించారు. రోగులకు భోజనం అందించారు.

ముంచంగిపుట్టు సీహెచ్‌సీ ఎదుట భోగి వేడుకలో జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, సిబ్బంది

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు సతకం పట్టు సమీపంలోని రహదారిపై భోగి మంట వేశారు. లోచలిపుట్టు, గుడివాడ, పాత పాడేరు, కొత్త పాడేరు, చింతలవీధి, బక్కల పనుకు, పీఎంఆర్‌సీ కాలనీ వీధుల్లో భోగి మంటలు వేసి స్థానికులు సంబరాల్లో మునిగితేలారు. యువతీ యువకులు థింసా నృత్యాలతో సందడి చేశారు.

పాడేరులో భోగి మంటలు వేసిన స్థానికులు

## నిబంధనలు కొందరికే..!

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: పర్యాటక సీజన్ సందడిగా కొనసాగుతోంది. అరకులోయకు వేర్వేరు ప్రాంతాలతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాల్లో పర్యాటకులు వస్తున్నారు. అతి వేగం, ఇతరత్రా కారణాలతో తరచూ ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు పర్యాటకుల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇలాంటి వారిపై దృష్టిసారించేందుకు పోలీసు శాఖ ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నట్లు చెబుతున్నా.. వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉంటున్నాయి. వాహనాల అద్దాలను బ్లాక్ ఫిల్మ్‌తో కవర్ చేయకుండా ఉండటం, నంబరు ప్లేట్లు తప్పనిసరి వంటి నిబంధనలు ఉన్నా.. అరకులోయకు వచ్చే పలు వాహనాలకు ఇవేవీ కనిపించడం లేదు. పోలీసు పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో వాహనదారులు నిబంధనలు పాటించడం లేదు. అనుకోని సమయాల్లో వాహనాలను గుర్తించేందుకు ఈ నిబంధనలు పాటించడం తప్పనిసరి. వీటిపై దృష్టి సారించకపోవడంతో ఇతర ప్రాంతాలకు చెందిన నంబరు ప్లేట్లు లేని వాహనాలు ఎక్కువగా వస్తున్నాయి. పోలీసు అధికారులు స్పందించి తనిఖీలు పక్కాగా జరిగేలా చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

నంబరు ప్లేట్ లేని కారు

## బియ్యం కార్డు ఇలా సులభంగా పొందండి..!

చీడికాడ, న్యూస్‌టుడే: గతంలో కొత్త బియ్యం కార్డు కావాలన్నా.. పిల్లల పేర్లు చేర్చాలన్నా కాళ్లరిగేలా అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఈ ఇక్కట్లకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా సచివాలయాల్లో కొత్త వ్యవస్థను తీసుకొచ్చారు. ఇందుకు సంబంధించిన బాధ్యతలను డిజిటల్ సహాయకులకు అప్పగించారు. జనవరి నుంచి జూన్ వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జులైలో.. జులై నుంచి డిసెంబరు వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జనవరిలో కొత్త కార్డులను అందజేయనున్నారు.

**కొత్తగా వివాహమైన వారు..:** నూతన దంపతులు బియ్యం కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే గతంలో పెద్ద ప్రక్రియ ఉండేది. తొలుత ఆ మహిళను తల్లిదండ్రుల కార్డు నుంచి తొలగించి తదుపరి ప్రక్రియ చేపట్టేవారు. ఈ క్రమంలో కొద్ది కాలం లబ్ధి పొందలేకపోయేవారు. ఇకపై ఇలాంటి ఇబ్బందులు ఉండవు. భార్యభర్తల ఇద్దరి ఆధార్, భర్త పాత బియ్యం కార్డు, వివాహ ధ్రువీకరణ పత్రం తీసుకుని సచివాలయానికి వెళ్తే ప్రభుత్వ వెబ్‌సైటులో మ్యారేజీ స్ప్లిట్ ఐచ్ఛికలో నమోదు చేస్తారు. వారికో నంబరు కేటాయించి తద్వారా ఈకేవైసీ పూర్తి చేస్తారు. తర్వాత వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. అక్కడి నుంచి అనుమతి పొందగానే కార్డు మంజూరు చేస్తారు.

**పిల్లల పేర్లు చేర్చాలంటే..**

పిల్లల ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు, తల్లిదండ్రుల బియ్యం కార్డు వివరాలు నమోదు చేసి వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. వారు అనుమతించగానే కార్డులో పేర్లు చేర్చుతారు. మరిన్ని వివరాలకు సచివాలయాల్లో సంప్రదించాలని పౌరసరఫరాల జిల్లా అధికారి నరసింహమూర్తి తెలిపారు. కార్డులో చిరునామా మార్పులకు అవకాశం ఉందన్నారు. అర్హులైన లబ్ధిదారులు గ్రామ, వార్డు సచివాలయాలు, వీఆర్వోలను సంప్రదించాలి.

## మార్కెట్ ఉన్నతీకరణ ఎప్పుడో?

### ఆదాయ పరిమితి దాటినా మీనమేషాలు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఆదాయ పరిమితిని ఎప్పుడో దాటేసినా ప్రథమ శ్రేణి నుంచి ఉన్నత శ్రేణికి మార్పు చేయడంలో ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. శ్రేణి పెరిగితే ఇక్కడ డిప్యూటీ డైరెక్టర్ హోదాతో అధికారి నియమితులవుతారు. పర్యవేక్షణ పెరిగి సెస్సు రూపేణా ఆదాయం పెరుగుతుంది. మౌలిక వసతులు మరింతగా మెరుగుపడతాయి. ఆదాయం రూ.55 లక్షల్లోపు ఉంటే ప్రథమ శ్రేణిగా, రూ.కోటి దాటితే ఉన్నత శ్రేణిగా గుర్తిస్తారు. ఐదేళ్లుగా రూ.కోటికిపైగా ఆదాయం వస్తున్నా స్థాయి పెంపునకు అధికారులు చర్యలు చేపట్టడం లేదు. మార్కెట్ కమిటీ పాలకవర్గం తీర్మానం చేసి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు పంపినా స్పందన లేదు.

▼ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఏడాది జూన్‌లో పాలకవర్గం ఏర్పాటైంది. యార్డ్ ఛైర్మన్ ఆదాయం పెంపుపై దృష్టిసారించారు. పాత నిల్వతో కలిపి ప్రస్తుతం ఖజానాలో రూ.3.87 కోట్లున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే రూ.1.13 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ మొత్తం మార్చి నెలాఖరుకు ఇంకా పెరుగుతుంది. ఇటీవల రూ.54 లక్షలతో భవనాలు, రహదారుల మరమ్మతు చేయించారు. దాతల సాయంతో శుద్ధజల ప్లాంటును వినియోగంలోకి తీసుకువచ్చారు. యార్డుకు వచ్చే వారు చెట్ల కింద కూర్చునేందుకు చప్టాలు నిర్మించారు. 12 ఎకరాల యార్డు ఆవరణను శుభ్రం చేయించి పలుచోట్ల సుందరీకరణ పనులు చేపట్టారు.

పెదబొడ్డేపల్లి మార్కెట్‌యార్డులో దుకాణాల సముదాయం

ఆదాయం ఇలా...

| సంవత్సరం | రాబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 2021–22 | 1.34 |
| 2022–23 | 1.55 |
| 2023–24 | 1.56 |
| 2024–25 | 2.04 |
| 2025–26 | 1.13 (ఇప్పటి వరకు) |

▼ యార్డులో 24 దుకాణాలను వ్యాపారులకు అద్దెకు ఇచ్చారు. వారంతా కాఫీ గింజలు, పసుపు, మిరియాలు, మొక్కజొన్న గ్రేడింగ్ పనులు చేయిస్తుంటారు. తద్వారా కూలీలకు ఉపాధి లభిస్తోంది. రైతు బజారును ఆధునికీకరించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ బజారును ఆనుకుని ఐదు దుకాణాలు నిర్మించేందుకు రూ.95 లక్షల అంచనాతో ప్రతిపాదనలు పంపినట్లు యార్డు ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ చెప్పారు.

## తుప్పపట్టి కనుమరుగవుతున్నాయ్..

వివిధ సందర్భాల్లో ప్రమాదాలకు గురైన వాహనాలు, గంజాయి రవాణాలో పోలీసులకు చిక్కినవి ఇక్కడి పోలీసుస్టేషను వద్ద గుట్టలు గుట్టలుగా ఉన్నాయి. వీటిని భద్రపరచడం పోలీసులకు ఇబ్బందిగా మారింది. వీటిని పోలీసుస్టేషన్ ఆవరణ సరిపోక విద్యా రెవెన్యూ కార్యాలయాల స్థలాల్లోనూ నిల్వ చేశారు. గత 25 ఏళ్లగా ఉన్న వాహనాలు ఇక్కడున్నాయి. వందల సంఖ్యలో ఉన్న ఈ వాహనాలు తుప్పపట్టి నాశనమవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో కేసులు ఓ కొలిక్కివచ్చినా వాహనాలకు మాత్రం విముక్తి కలగడం లేదని పలువురు చెబుతున్నారు. వీటి విషయమై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – నాతవరం, న్యూస్‌టుడే

కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు ఇలా..

ర్యాలీలో ఆర్టీవో రమేష్ తదితరులు

## శిరస్త్రాణం లేకనే అధికంగా మరణాలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: శిరస్త్రాణం ధరించకపోవడం వల్లే ప్రమాదాల్లో అధిక శాతం మంది మరణిస్తున్నారని ఆర్టీవో రమేష్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రశాంతి నగర్‌లో అవగాహన ర్యాలీ చేశారు. బైకులపై ఇద్దరు ప్రయాణిస్తే ఇద్దరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. నాణ్యత కలిగిన వాటినే వినియోగించాలని సూచించారు. ఎంవీఐ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాంటివని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మండలంలోని శంకరం పంచాయతీ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో పని చేస్తుందన్నారు. శంకరం పంచాయతీ నుంచి మామిడిపాలెం వరకు రూ.50 లక్షలతో తారురోడ్డు, రాజాంపేట నుంచి రావులపాలెం వరకు రూ.50 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మామిడిపాలెం, కృష్ణపాలెం, శంకరం, మామిడిపాలెం, రాజంపేట, రావిపాలెం, సాగరం పంచాయతీల్లో అభివృద్ధిని పనులను ప్రారంభించారు. ఆయా గ్రామాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందారపు సన్యాసిరావు, పెద్దేరు జలాశయం ఛైర్మన్ అద్దెపల్లి జగ్గారావు, మండల పార్టీ కార్యదర్శి పుప్పాల రమేష్, శంకరం పంచాయతీ సర్పంచి సోలం రమేష్, భాజపా మండల అధ్యక్షుడు మెలిపాక స్వామి, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు, అవురువాడ తెదేపా సీనియర్ నాయకులు కల్యాణ చక్రవర్తి, శంకరం పంచాయతీ తెదేపా సీనియర్ నాయకులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే బండారు తదితరులు

(c) eenadu

## ప్రైవేటు బస్సుల నిర్వాహకులపై కేసులు

**పట్టాభిపురం, న్యూస్‌టుడే:** సంక్రాంతి రద్దీని అవకాశంగా తీసుకుని అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న 54 బస్సుల నిర్వాహకులపై రవాణాశాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. రూ.2.18 లక్షలు అపరాధ రుసుం విధించారు. పర్మిట్ తీసుకోకుండా, పన్నులు చెల్లించకుండా నిబంధనలు ఉల్లంఘించినందుకు మరో ఏడు బస్సులపై కేసులు నమోదు చేసి రూ.70 వేల జరిమానా విధించారు. గత ఐదు రోజులుగా తనిఖీలు చేస్తున్నామని గుంటూరు ఇన్‌ఛార్జి ఉప రవాణా కమిషనర్ శ్రీహరి చెప్పారు. అధిక ఛార్జీలు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 18 వరకు ప్రత్యేక తనిఖీలుంటాయని తెలిపారు.

## అరిసెలు బాగున్నాయమ్మా..!

**తెనాలి టౌన్, న్యూస్‌టుడే:** తెనాలి మండలం ఖాజీపేట గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనులను మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను ఆప్యాయంగా పలకరించిన మహిళతో మాట్లాడుతూ ఆమె ఇంటి అరుగుపై కూర్చున్నారు. ఆమె లోపలకు వెళ్లి అరిసెలు తీసుకురాగా తిని చాలా బాగున్నాయమ్మా, పాత రోజుల్లో కట్టెల పొయ్యి మీద నెయ్యితో వండే వారు కదా? అంటూ ఏదైనా సంక్రాంతి అంటే అరిసెలు తప్పకుండా గుర్తుకు వస్తాయన్నారు. ఈ సందర్భంగా మహిళ కుటుంబ సభ్యులతో, గ్రామస్థులతో మాట్లాడారు.

## హైదరాబాద్‌కు 10 ప్రత్యేక బస్సులు

**పట్నంబజారు, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం తెలిపారు. మంగళవారం ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ హైదరాబాదు నుంచి గుంటూరుకు వచ్చే ప్రయాణికుల కోసం 10 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. అవి బుధవారం ఉదయం గుంటూరు నుంచి హైదరాబాదుకు చేరుకొని, అదే రోజు సాయంత్రం ప్రయాణికులతో గుంటూరుకు వస్తాయన్నారు. ప్రయాణికుల రద్దీనిబట్టి ప్రత్యేక బస్సుల సంఖ్య పెంచుతామని చెప్పారు.

## వహ్వా.. కశ్మీరీ తేనీరు

గుంటూరులో ఏర్పాటు చేసిన సరస్ మేళాలో కశ్మీరీ హెర్బల్ తేనీటి రుచులు నగరవాసులను మైమరపిస్తున్నాయి. గుల్మామ్ కొండ ప్రాంతాల్లో పండించే తేయాకు, యాలకులు, మిరియాలు, లవంగాలు, కుంకుమపువ్వు వంటి 9 సుగంధ ద్రవ్యాలతో సంప్రదాయ పద్ధతిలో కాపర్ సామోవర్‌లో తయారు చేసే గసగసాలు, బెల్లం, డ్రైఫ్రూట్స్ కలిపి అందిస్తారు. కశ్మీర్ పర్వత శ్రేణుల్లో నివసించే వారు పూర్వకాలం నుంచి ఈ సుగంధ వాసియాన్ని తాగుతుంటున్నారు. అదే పద్ధతిలో తయారు చేసిన ఈ తేనీటిని ఇక్కడ సరస్ మేళాలో గుంటూరు వాసులకు రుచి చూపిస్తున్నామని, ప్రతి ఒక్కరు ఆస్వాదిస్తున్నారని కశ్మీర్ రాష్ట్రం కుప్వారా జిల్లా గుల్గామ్ గ్రామ మహిళ రుక్సానా తెలిపారు.

– ఈనాడు, అమరావతి

# నిరంతరం వెలుగుల వర్షం

- విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక
- రాజధాని ప్రాంతంలో కొత్తగా 132కేవీ కేంద్రాలు

రాజధాని ప్రాంతంలో ప్రస్తుత డిమాండ్: 30 మెగావాట్లు
2026 డిసెంబరు నాటికి అంచనా : 60 మెగావాట్లు

ఈనాడు, అమరావతి

**న**వ్యాంధ్ర రాజధాని అమరావతిలో నిర్మాణాలు ఊపందుకోవడంతో విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. ప్రభుత్వ అధికారుల భవనాలు, ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలు సిద్ధమవుతున్నాయి. విద్యుత్తు వాహనాలు పెరిగాయి. వేల మంది కార్మికుల అవసరాలకు కరెంటు తప్పనిసరి. అదనంగా 9 మెగావాట్ల విద్యుత్తు కావాలని ఇటీవల ఓ గుత్తేదారు దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది పెరగనున్న డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ వ్యవస్థ బలోపేతానికి విద్యుత్తుశాఖ ప్రణాళికలు రూపొందించింది.

**ఏం చేయబోతున్నారంటే..**

- 132 కేవీ కేంద్రాలు నాలుగు నిర్మించాలని అధికారులు నిర్ణయించారు.
- తుళ్లూరు, నేలపాడు, కృష్ణాయపాలెంలో నిర్మిస్తారు.
- తాడికొండ 220 కేవీ విద్యుత్తు కేంద్రం నుంచి నేలపాడు కేంద్రానికి సరఫరా ఇస్తారు.
- కృష్ణాయపాలెం కేంద్రానికి తాళ్లాయపాలెం 220కేవీ ద్వారా సరఫరా చేస్తారు. ఎయిమ్స్ విద్యుత్తు కేంద్రం నుంచి ఒక సర్క్యూట్ ద్వారా ఇస్తారు.
- తాళ్లాయపాలెం 220కేవీ కేంద్రం నుంచి 33కేవీ పీడర్లకు తాత్కాలికంగా ఆరు బేలు ఏర్పాటు చేస్తారు. వీటి ద్వారా అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు వాడుకోవచ్చు.
- భవిష్యత్తులో మరింత లోడ్ పెరిగితే మరో రెండు 132 కేవీ కేంద్రాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

**ఒక్కో కేంద్రం నిర్మాణానికి రూ.60 కోట్లు..** ఒక్కో 132 కేవీ కేంద్రం నిర్మాణానికి రూ.60కోట్లు అవసరమని అంచనా. ఒక్కోదానికి ఐదెకరాల స్థలం కావాలి. సీఆర్‌డీఏ పరిధిలో ఉన్నందున స్థల సేకరణకు ఇబ్బందుల్లేవు. కృష్ణాయపాలెం, నేలపాడుల్లో ఇప్పటికే స్థలాలు కేటాయించారు.

★ భూగర్భ విద్యుత్తు తీగల ద్వారా కేంద్రాల నుంచి విద్యుత్తు సరఫరా ఉంటుంది.

★ సాధారణంగా 132 కేవీ కేంద్రం ఏర్పాటు చేసేటప్పుడు 16ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టి తర్వాత సామర్థ్యం పెంచుతుంటారు. ఇందుకు భిన్నంగా ఒక్కో కేంద్రంలో 50ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్, 31.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తారు.

★ కొత్తగా ఏర్పాటు చేసే రెండు కేంద్రాలవల్ల రాజధాని ప్రాంతానికి అంతరాయాల్లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా అవుతుంది. డిమాండ్ మరింతగా పెరిగితే తాళ్లాయపాలెంలో ప్రస్తుతం ఉన్న 220 కేవీ కేంద్రంలోనే మరో 132 కేవీ ఏర్పాటుకు వెసులుబాటు ఉంది. అవసరాన్నిబట్టి నాలుగోది నిర్మిస్తారు.

★ ఈ ఏడాది నుంచి కొన్ని ప్రభుత్వ కార్యకలాపాలు రాజధాని ప్రాంతం నుంచి కొనసాగే అవకాశం ఉన్నందున విద్యుత్తుశాఖ సమాయత్తమవుతోందని ఆ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

# జమాబందీ ఏదీ?

## అటకెక్కిన రెవెన్యూ రికార్డుల నిర్వహణ

ఈనాడు – అమరావతి

గ్రామస్థాయిలో భూమి శిస్తు వసూలు, సర్వే నంబర్లవారీగా సాగు వివరాల నమోదు, ఆక్రమణల్లో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు.. యంత్రాంగం తీసుకున్న చర్యలు.. ఇలా ప్రతి అంశాన్నీ రికార్డుల్లో నమోదు చేసే ఏటా జమాబంది చేసేవారు. దీనివల్ల ఏటా రెవెన్యూ రికార్డుల నవీకరణ సహా ప్రభుత్వ యంత్రాంగం వద్ద కచ్చితమైన సమాచారం అందుబాటులో ఉండేది. రాష్ట్ర విభజన తరువాత జమాబంది విధానం అటకెక్కింది. న్యాయస్థానాల్లో కేసులు, భూయజమానుల మధ్య వివాదాలు తలెత్తినప్పుడు రికార్డులు అందుబాటులో లేక పరిష్కారానికి జాప్యం జరుగుతోంది. ఫలితంగా బాధితులకు న్యాయం జరగని పరిస్థితి. ఏటా సాగునీటి పన్ను, భూమి శిస్తు వసూలు చేయకపోవడం, వసూలు చేసినా.. ప్రభుత్వానికి జమ చేయకపోవడం వంటివి చోటుచేసుకుంటున్నాయి. అంతేకాదు.. ఆక్రమణలకు పాల్పడిన క్షేత్రస్థాయి యంత్రాంగంపైనా సకాలంలో చర్యలు తీసుకోలేని పరిస్థితి.

★ గ్రామాల్లో ఆర్‌ఎస్‌ఆర్‌లో విస్తీర్ణానికి అడంగల్‌లో ఉన్న విస్తీర్ణానికి భారీగా తేడాలుంటున్నాయి. భూమి కొలతల్లో 5 శాతానికి మించి తప్పులు ఉంటే మళ్లీ సర్వే చేయాలి.

★ ఒక గ్రామంలో అడంగల్ విస్తీర్ణం.. ఆర్‌ఎస్‌ఆర్ దాఖలా విస్తీర్ణానికి సమానమైతేనే రికార్డుల నమోదు సక్రమంగా ఉన్నట్లు. దీనిని గ్రామ గుడికట్టు అంటారు. గ్రామ రికార్డులు, కొన్ని రెవెన్యూ పదాలపై కొంతమంది వీఆర్వోలకు అవగాహన ఉండటం లేదు.

★ జమాబందీలో ఎంత విస్తీర్ణానికి ఎంత పన్ను చెల్లించారన్న వివరాలు ఉండడం వల్ల యజమానులకు ప్రామాణిక పత్రంగా ఉపయోగపడేది.

**పక్కాగా లేక..** గ్రామస్థాయిలో ప్రభుత్వ భూములు, ఆర్‌ఎస్‌ఆర్, అడంగల్, రెవెన్యూ డిమాండ్, సాగునీటి పన్ను, ప్రభుత్వ భూముల ఆక్రమణ, వసూలు చేసిన సొమ్ము, బకాయిలు, రోజువారీ పన్ను వసూలు, జలవనరుల రికార్డు, జనన, మరణ నమోదు.. ఇలా ఒక్కో అంశానికి ఒక్కో రికార్డులో వివరాలు నమోదు చేయాలి. వీటిని ఏటా నవీకరణ చేస్తుండాలి. వీటిని తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టరేట్ అధికారులు తనిఖీ చేస్తుంటారు. ఇది ఏటా జరగాల్సిన ప్రక్రియ. కొన్నాళ్లుగా ఆగిపోవడంతో రికార్డుల నవీకరణ చేయడం లేదు. కొన్నైతే మాయమైపోవడంతో ప్రభుత్వ భూముల సమాచారం లభించని పరిస్థితి. రికార్డు అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉండడంతో నిర్వహణ లోపించింది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం దృష్టి సారించి ఏటా జమాబందీ కచ్చితంగా జరిగేలా చూడాల్సి ఉంది.

# నెలకు రూ.లక్ష.. ఖజానాకు శిక్ష

ఏఎన్‌యూలో టోనర్ల మార్పిడి పేరుతో మాయాజాలం

ఈనాడు, అమరావతి

**కా**దేదీ అక్రమాలకు అనర్హం అని నిరూపిస్తున్నారు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కొంత మంది ఉద్యోగులు. అవకాశం ఉన్నచోటల్లా అడ్డగోలుగా కథ నడిపిస్తున్నారు. పరికరాల కొనుగోళ్ల నుంచి పరీక్షల నిర్వహణ వరకు ఎక్కడికక్కడ చక్రం తిప్పుతున్నారు. తాజాగా టోనర్ల మార్పిడి పేరుతో ఏటా రూ.14 లక్షలకు బిల్లులు పెడుతున్నట్టు వెల్లడైంది. నెలకు రూ.లక్షకుపైగానే కోట్ చేస్తున్నారు.

ఏఎన్‌యూలో అన్ని విభాగాల్లో ప్రింటింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 52 జిరాక్స్ యంత్రాలున్నాయి. పరీక్షల సమయాల్లో మినహాయిస్తే మిగిలిన వేళల్లో వీటి వినియోగం తక్కువగానే ఉంటోంది. కానీ.. ప్రతి నెలా టోనర్ల కొనుగోలు పేరుతో రూ.లక్షకుపైగా కోట్ చేస్తూ బిల్లులు పెడుతున్నారు. కొన్నింటికి మరమ్మతుల పేరుతో అదనపు ఖర్చు చూపుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ఆరా తీయగా.. ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకొచ్చాయి.

**సరఫరాదారుతో కుమ్మక్కు**

టోనర్లు సరఫరా చేస్తున్న గుత్తేదారు నుంచి కమీషన్లకు కక్కుర్తి పడి కొంత మంది ఉద్యోగులు రాయితీ కింద తీసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఇలా ఏళ్ల తరబడి ఏఎన్‌యూ ఖజానా నుంచి నిధులు దోచిపెట్టారు. దీంతో అధికారులు గుత్తేదారుతో చర్చించి రూ.10 లక్షల్లోపు మొత్తానికే సరఫరా చేసేలా ఒప్పించినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. ఫలితంగా రూ.4 లక్షల మేర ఆదా అయినట్లయింది.

**బిల్లుల్లో వింతలెన్నో..**

ఏఎన్‌యూలో కొన్ని విభాగాలకు సంబంధించి బిల్లుల్లో వింత లెక్కలు కనిపిస్తున్నాయి. దుకాణాల తరహాలో ప్రత్యేక ఆఫర్ల మాదిరిగా.. ఇక్కడ కూడా రూ.99, రూ.999, రూ.9999.... ఇలా బిల్లులు పెడుతుండడం గమనార్హం. విశ్వవిద్యాలయ ఆర్థిక విభాగం సైతం పూర్తిస్థాయిలో తనిఖీలు చేయకపోవడం, పెట్టిందే తడవుగా బిల్లులను ఆమోదించేయడంతో అక్రమాలకు అడ్డుకట్ట పడడం లేదు.

# పచ్చదనం హరీ.. పరికరాలకు ఘోరీ

## జీఎంసీ ఉద్యానవనాలపై అంతులేని నిర్లక్ష్యం

ఈనాడు – అమరావతి

దెబ్బతిన్న వ్యాయామ పరికరాలు

**అం**గట్లో అన్నీ ఉన్నా... అన్నట్టుగా తయారైంది గుంటూరు నగరపాలక సంస్థలోని ఉద్యానవనాల పరిస్థితి. నిధులు పుష్కలంగా ఉన్నా క్షేత్రస్థాయిలో నిర్వహణ కొండెక్కడంతో సమస్య ఏర్పడుతోంది. నీటి సరఫరా సరిగా లేక మొక్కలు ఎండిపోతున్నాయి. పర్యవేక్షణ లేమితో వ్యాయామ, క్రీడా పరికరాలు మూలకు చేరుతున్నాయి.

**ఇదీ పరిస్థితి....**

నగరవాసి ఆటవిడుపునకు కేవలం ఉద్యానవనాలే దిక్కు. జీఎంసీ పరిధిలో 32 పార్కులు ఉండగా.. మరో 53 కుంటలు, చెరువులు లెక్కల్లో ఉన్నాయి. కొన్ని కుంటల వద్ద ఇప్పటికే అభివృద్ధి పనులు, పచ్చదనం వృద్ధి చేసి.. సందర్శకులకు అనువుగా మార్చారు. వీటి నిర్వహణలోనే సమస్యలొస్తున్నాయి.

★ నగరపాలక సంస్థ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న గాంధీపార్కులో దుర్భర పరిస్థితి కనిపిస్తోంది. అనేకచోట్ల మొక్కలు ఎండిపోయాయి. నడక మార్గాలు పాడైపోయాయి. వాటర్ ఫౌంటైన్లు అంతంతమాత్రంగానే పని చేస్తున్నాయి. రూ.కోట్లతో నిర్మిస్తున్న డైనోసార్ ఆడిటోరియం చుట్టూ పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి.

★ నగరంలోని సగానికిపైగా పార్కుల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

★ మిషన్ గ్రీన్ గుంటూరు కార్యాక్రమానికి తెచ్చిన మొక్కలను గాంధీ పార్కులో పడేయడంతో జీవం కోల్పోతున్నాయి. డివైడర్లపై నాటినవి సైతం పాడైపోతున్నాయి.

**ఊడిన బోల్టులు..**

పార్కుల్లో ఏర్పాటు చేసిన వ్యాయామ, క్రీడా పరికరాల సంగతి సరేసరి. నిర్వహణ లోపం కారణంగా గొలుసులు జారిపోయి బోల్టులు ఊడి పట్టు తప్పి కనిపిస్తున్నాయి. ప్రధాన పార్కుల్లో సందర్శకుల నుంచి టికెట్ల రుసుం వసూలు చేస్తున్న నిర్వాహకులు.. ఆ మేరకు సౌకర్యాలు కల్పించకపోవడంపై విమర్శలొస్తున్నాయి.

**మంత్రి హామీతో ఆశలు**

ఉద్యానవనాలను అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని ఇటీవల కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆశలు చిగురిస్తున్నాయి. కొవిడ్ లాక్‌డౌన్ నుంచి మూసేసిన మానస సరోవరాన్ని తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టారు. కేంద్ర ప్రభుత్వ సాస్కీ పథకం నిధుల మంజూరుకు రూ.18.35 కోట్లతో చేసిన ప్రతిపాదనలను ఇటీవల కౌన్సిల్ ఆమోదించింది.

# స్పందించని ఏజెంట్లు

- అద్విక కేసులో నత్తనడకన రికవరీ
- ఈనెలాఖరు లోపు ఛార్జిషీట్ దాఖలు

ఈనాడు, అమరావతి

**అ**ద్విక ట్రేడింగ్ మోసం కేసులో ఎక్కువ లబ్ధి పొందిన ఏజెంట్లు తిరిగి చెల్లించడం లేదు. పోలీసుల నోటీసులకు స్పందించడం లేదు. తమకు కొంత సమయం కావాలంటూ సాగదీస్తున్నారు. ఫలితంగా డిపాజిటర్లకు న్యాయం జరగడం లేదు. మొత్తం 62 మంది ఏజెంట్లలో 32 మంది ఎక్కువ ప్రయోజనం పొందారు. వీరందరికీ పోలీసులు నోటీసులిచ్చారు. స్పందించని కొందరిని అరెస్టు చేశారు. వీరి ఆస్తులు గుర్తించి అటాచ్ చేయనున్నారు. ఈ కేసులో నిందితులను అక్టోబరు 28న అరెస్టు చేశారు. కోర్టులో ఛార్జిషీట్ దాఖలుకు గడువు సమీపిస్తోంది. ఈనెలాఖరున వేసేందుకు పోలీసులు సన్నద్ధం అవుతున్నారు.

**రూ.70 కోట్లు లబ్ధి**

62 మంది ఏజెంట్లలో 32 మంది ఎక్కువ ప్రయోజనం పొందారు. రూ.54 కోట్లు పెట్టుబడి పెట్టి రూ.105కోట్లు లబ్ధి పొందారు. వారికి దక్కాల్సిన దానికంటే రూ.49కోట్లు అనుచితంగా పొందారు. కొందరు డిపాజిటర్లకూ ఇలా ప్రయోజనం దక్కింది. 204 డిపాజిటర్లు రూ.35కోట్లు పెట్టుబడి పెట్టగా రూ.56కోట్లు వచ్చింది. ఈ రెండు వర్గాల నుంచి అదనంగా రూ.70కోట్లు వరకు అనుచితంగా ప్రయోజనం పొందారు. ఇప్పటివరకు ప్రధాన నిందితుడు ఆదిత్య, అతని భార్య సుజాత సహా మొత్తం 10 మందిని అరెస్టు చేశారు. అదనపు సొమ్ము తిరిగి చెల్లించాలని, లేని పక్షంలో నిందితులుగా చేర్చి అరెస్టు చేస్తామని హెచ్చరిస్తున్నారు. చెల్లిస్తే సాక్షులుగా పరిగణిస్తామని చెబుతున్నారు.

**ప్రత్యేక ఖాతా**

లబ్ధి పొందిన సొమ్ము తిరిగి రాబట్టేందుకు ప్రత్యేక బ్యాంకు ఖాతా ఒకటి, రెండు రోజుల్లో తెరవనున్నారు. దర్యాప్తు అధికారి అయిన సెంట్రల్ ఏసీపీ దామోదర్ పేరున ప్రారంభిస్తారు. రావాల్సిన దాని కంటే ఎక్కువ దక్కించుకున్న సొమ్ము చెల్లించేందుకు ముందుకొచ్చే ఏజెంట్లు, డిపాజిటర్ల కోసం దీనిని ఉద్దేశించారు. ఈ ఖాతాలో జమ అయిన తర్వాత సొమ్ము డిపాజిటర్లకు చెల్లింపులు చేయనున్నారు.

**త్వరలో ఆస్తుల అటాచ్‌మెంట్**

ఏజెంట్లు, వారి కుటుంబీకుల పేరున ఉన్న ఆస్తులను గుర్తించి అటాచ్ చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. రిజిస్ట్రేషన్ల శాఖకు ఆస్తుల కోసం సిట్ అధికారులు లేఖ రాశారు. వారి నుంచి నిందితుల ఆస్తుల చిట్టా వచ్చింది. ఏపీతో పాటు తెలంగాణ రాష్ట్రాల్లోని ఉన్న పలు ఆస్తులను సిట్ అటాచ్ చేయనుంది. పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు ఇటీవల డీజీపీకి లేఖ రాశారు. త్వరలో హోంశాఖ నుంచి ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

# ఆకర్షణీయంగా 64 గళ్ల వేదిక..

**తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే:** తెనాలిలో ఎన్టీఆర్ పైకస్ పార్కు నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ ఉద్యానంలో మంత్రి నాదెండ్ల మనోహర్ సూచన మేరకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. దీనిపై 12x12 అడుగుల భారీ చదరంగం గడుల ఆకృతిలో నలుపు, తెలుపు రంగుల టైల్స్ వేయించారు. ఒకటిన్నర అడుగుల ఎత్తు ఉన్న హార్డ్ ప్లాస్టిక్ పావులు ఉంచారు. వినూత్నంగా రూపొందించిన ఈ చదరంగం వేదిక సందర్శకులను ఆకర్షిస్తోంది. ఈ వేదిక చుట్టూ స్టీల్ రాడ్లతో గ్రిల్ ఏర్పాటు చేశారు. ఇరువురు ఆటగాళ్లు గ్రిల్ లోపల ఉండి చదరంగం ఆడుతుండగా, వీక్షకులు బయట నుంచి తిలకించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## 19 నుంచి పశువైద్య శిబిరాలు

**కలెక్టరేట్, న్యూస్‌టుడే:** జిల్లాలో ఈ నెల 19 నుంచి 31వరకు ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని మండలాల్లో పశువైద్యాధికారుల సారథ్యంలో రెండు బృందాలను ఏర్పాటుచేసి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గొర్రెలు, మేకలు, పెద్ద పశువులు, లేగ దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు వేస్తారన్నారు. గొర్రెలకు బొబ్బ వ్యాధి నిరోధక టీకాలు, కోళ్లలో కొక్కెర తెగులు నివారణ టీకాలు వేస్తారని తెలిపారు.

# అయిదు దశాబ్దాల సేవ

## ఏటా 41 రోజులు దీక్షాపరులకు అన్నవితరణ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే

సంపత్‌నగర్‌లో అన్న సంతర్పణ

**అ**యిదు దశాబ్దాల కిందట గుంటూరులో అయ్యప్ప స్వామి దీక్షాపరుల సేవకు శ్రీకారం చుట్టారు క్రేన్ సంస్థ వ్యవస్థాపకుడు గ్రంధి సుబ్బారావు. అయ్యప్ప దీక్ష తీసుకున్నవారు ఆహారం విషయంలో నిష్ఠగా వ్యవహరించాలి. ఇంటి దగ్గర మడితో వంట వండించుకోవడానికి ఇబ్బందిగా ఉండేది. ఈ విషయాన్ని గమనించిన గ్రంధి సుబ్బారావు దీక్షాపరులకు ఏటా 41 రోజుల పాటు గుంటూరు సంపత్‌నగర్‌లో నిర్మించిన హరిహరసుత అయ్యప్ప ఆలయం దగ్గర నియమాలను అనుసరించి శుచిగా, శుభ్రంగా పవిత్ర వాతావరణంలో అన్న వితరణ ప్రారంభించారు. శాస్త్ర విధిగా వండించి ఆలయంలో నివేదన చేయించి.. భక్తిగా హారతులిచ్చి అన్నవితరణ చేస్తుంటారు. నాడు వందల సంఖ్యతో మొదలై నేడు నాలుగు వేల మంది ఇక్కడ ప్రసాదం తీసుకునే స్థాయికి చేరింది.

**నాన్న అడుగు జాడల్లో..**

గ్రంధి సుబ్బారావు దివంగతులయ్యాక ఆయన కుమారుడు గ్రంధి వెంకటసత్యలక్ష్మీ కాంతారావు క్రేన్ సంస్థలకు అధిపతి అయ్యారు. ఆయన ప్రస్తుతం ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. కేవలం అయ్యప్ప దీక్ష తీసుకున్నవారే కాదు, ఇతర దేవతల దీక్షలు తీసుకున్నవారు, కొందరు సామాన్యులు కూడా రోజూ తృప్తిగా భోజనం చేస్తుంటారిక్కడ. చివరగా వచ్చిన వ్యక్తి కూడా అన్ని పదార్థాలను తృప్తిగా తిని వెళ్లేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**నేడు మకర జ్యోతి దర్శనం**

తండ్రి సేవాభావాన్ని కొనసాగిస్తున్నా. ఏటా అయ్యప్ప దీక్షలు విరమించాక కర్పూర మకర జ్యోతి దర్శనాన్ని భక్తులకు కలిగిస్తుంటాం. ఈ ఏడాది 14న సాయంత్రం జ్యోతి దర్శనం కల్పిస్తాం. భజనలు, భక్తి సంగీతాలాపనలు, క్రేన్ సంస్థ నుంచి ఆలయం వరకు తిరువాభరణాల ఊరేగింపు ఉంటుంది.

– గ్రంధి వెంకటసత్యలక్ష్మీ కాంతారావు, క్రేన్ రిలీజియస్ ట్రస్టు, క్రేన్ సంస్థల ఛైర్మన్

## ఖేలో ఇండియా గేమ్స్-2026కు మంగళగిరి బాలిక

**తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే:** గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన బాల పురస్కార అవార్డు గ్రహీత, అంతర్జాతీయ స్కేటర్ **జెస్సీరాజ్** మాత్రపు మరో ఘనత సాధించింది. ఖేలో ఇండియా గేమ్స్-2026కు ఎంపికైంది. ఐస్ స్కేటింగ్ బాలికల విభాగంలో విభాగంలో ఈమె ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ నెల 20 నుంచి 27 వరకు లద్దాఖ్‌లో జరిగే ఈ పోటీల్లో ఆమె పాల్గొంటుందని, ఇది రాష్ట్రంలోని యువ అథ్లెట్స్‌కు ప్రేరణగా నిలుస్తుందని ఏపీ ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ ఖాజా మంగళవారం తెలిపారు. స్కేటింగ్‌లో బాలికల నైపుణ్యం దేశానికి కీర్తి తెస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జెస్సీరాజ్ విజయవాడలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతోంది.

## క్లోరిన్ గ్యాస్, బ్లీచింగ్ కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ

**నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే:** గుంటూరు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగంలో 2010కు ముందు క్లోరిన్ గ్యాస్, బ్లీచింగ్ కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడినట్టు నాటి ఏఈ ఎ.శ్రీనివాసరావుపై వచ్చిన ఆరోపణలపై విచారణాధికారిగా ప్రజారోగ్య సాంకేతిక విభాగం ఎస్ఈ డి.శ్రీనివాసరావును నియమిస్తూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. విచారణకు జీఎంసీ డీఈఈ (డ్రాఫ్ట్‌మెన్) పూర్తిగా సహకరించాలని, నివేదికను నెల రోజుల్లో ఇవ్వాలని ఆదేశించారు.

# మురిసింది ప్రకృతి.. మెరిసింది ఆకృతి..

- తామర తూడు, గడ్డి, వెదురుతో విభిన్న కళాఖండాలు
- ఉత్పత్తులతో ఆకట్టుకుంటోన్న స్వయం సహాయక సంఘాలు

ఈనాడు, అమరావతి

'**కా**దేదీ కవితకనర్హం' అన్నారు మహాకవి శ్రీశ్రీ. 'కాదేదీ కళాఖండాల ఉత్పత్తికి అనర్హం' అని నిరూపిస్తున్నారు ఆ మహిళలు. ప్రకృతిలో సులభంగా దొరికే తామరతూడు, గడ్డి, వెదురు, ఖర్జూరపు ఆకులు వంటి వృక్ష, తీగ సంపద నుంచి వైవిధ్యమైన కళాఖండాలు, కట్టిపడేసే ఉత్పత్తులతో భళా అనిపిస్తున్నారు. స్వయం కృషి, ప్రభుత్వ ప్రోత్సాహం.. వెరసి రూ.వేలల్లో వ్యాపారాలు ప్రారంభించి రూ.లక్షల టర్నోవర్‌తో ఆకట్టుకుంటున్నారు. గుంటూరు సరస్ జాతీయ మేళా వేదికగా తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు ఇతర రాష్ట్రాల వనితలు. పర్యావరణ హితం కోసం కృషి చేస్తున్నామంటున్న ఆ మహిళల కృషి ఇప్పుడు తెలుసుకుదాం.

**మా ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో డిమాండ్**

**నా పేరు సీత్రా బుసముతారి.** మాది అసోం రాష్ట్రంలోని గోలాఘాట్ జిల్లా. మా ప్రాంతంలోని అడవిలో పామ్ చెట్ల ఆకులు, పైన్ గుత్తులు, మొక్కజొన్న ఆకులు, జొన్న కాండం, తామర తూడులు.. ఇలా వివిధ రకాల ముడిసరకు సేకరించాం. వాటి ద్వారా విభిన్న ఆకృతుల్లో గృహాలంకరణ పుష్పాల ఉత్పత్తి ప్రారంభించాం. సహజసిద్ధ రంగులు వినియోగిస్తున్నాం. మా ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. ఈ సరస్ వేదికగానూ మా ఉత్పత్తుల కొనుగోళ్లకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

**ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా..**

**నా పేరు పింకీ మొజుందార్.** త్రిపుర రాష్ట్రంలోని గోమతి జిల్లా మాది. మా ప్రాంతంలో వెదురు చెట్లు ఎక్కువ. వాటి ద్వారా పర్యావరణ హితంగా ఉత్పత్తులు చేయాలనుకున్నాం. అలా ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా ప్రజల అవసరాల మేరకు మొత్తం 35 రకాల బ్యాంబూ ఉత్పత్తులు అందుబాటులోకి తెచ్చాం. టేబుల్ ల్యాంప్స్, బాస్కెట్స్, జ్యువెలరీ, కీచైన్, టోస్టర్, ఫ్లవర్‌వాజ్.. ఇలా అనేకం ఉన్నాయి. రూ.50 వేలతో వ్యాపారం ప్రారంభించాం. ఇప్పుడు మంచి టర్నోవర్ జరుగుతోంది. 17 మంది పని చేస్తున్నాం. వెదురు ఉత్పత్తులు ఈ సరస్ వేదికగా విక్రయించడానికి వచ్చాం.

**పర్యావరణానికి మేలు**

నా పేరు లిల్లీరాణి, పక్కన సుకంతీరావు. మాది ఒడిశాలోని బాలాసోర్. అరుదైన ఉత్పత్తులతో మేం వ్యాపారంలో రాణించాలని ఖర్జూరపు చెట్టు ఆకులు, మా ప్రాంతంలో దొరికే సబయ్ గ్రాస్‌తో ప్రజలకు పనికొచ్చేలా ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఉత్పత్తులు తయారుచేయాలనుకున్నాం. అలా పుట్టుకొచ్చిన ఉత్పత్తులే ఇవి. పెన్‌స్టాండ్, రోటీబాక్స్, ఫ్రూట్‌బాస్కెట్, డైనింగ్ టేబుల్ పుస్టర్, బ్యాగ్.. ఇలా 100 రకాల ఉత్పత్తులు ఉన్నాయి. రూ.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టాం. ప్రస్తుతం ఆదాయం బాగుంది. పర్యావరణానికి మేలు చేస్తున్నామన్న సంతృప్తి ఉంది.

ఖర్జూరపు ఆకులు, సబయ్ గ్రాస్‌తో చేసిన ఉత్పత్తులు

మకరజ్యోతి దర్శనం

క్రేన్ రిలీజియస్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో శబరిమలైలో స్వామి వారు జ్యోతిరూపంలో దర్శనం ఇచ్చే రోజే గుంటూరు సంపత్‌నగర్‌లో వేంచేసియున్న "శ్రీ హరి హరసుత అయ్యప్పస్వామి వారి దేవస్థానము" నందు

ది.14-01-2026 (ఈరోజు), బుధవారము సా॥గం॥ 6-36 ని॥లకు షుమారు

"మకరజ్యోతి" ని దర్శించి స్వామివారి విశేష పూజా కార్యక్రమములు, భజన కార్యక్రమములలో పాల్గొని తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసినదిగా ప్రార్థన. శ్రీ అయ్యప్పస్వామి భక్తిగీతాల ఆలాపన జరుగును.

స్వామివారి తిరువాభరణములు ఊరేగింపు సా॥గం॥ 5-01 ని॥లకు క్రేన్ ఫ్యాక్టరీ నుండి బయలుదేరును.

శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానం, సంపత్‌నగర్, గుంటూరు-4. ఫోన్: 2222558

క్రేన్ రిలీజియస్ ట్రస్టు
ట్రస్టు ఛైర్మన్ : G.V.S.L కాంతారావు
Space Sponsored by : క్రేన్ బెటల్ నట్ పౌడర్ వర్క్స్

KALYANI ADS

(c) eenadu

## ధ్రువపత్రాలు సమర్పించని పాటదారుల లీజులు రద్దు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాపరిషత్తు యాజమాన్య పరిధిలోని కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో పడవలు, ఐలకట్ట తిప్పుకొనడానికి వేలంలో ఎక్కువ మొత్తంలో పాట పాడి సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించని లీజులను రద్దు చేస్తున్నట్లు జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025, డిసెంబరు 31న జరిగిన బహిరంగ వేలంపాటలో హెచ్చు పాటదారుల పాటలను రద్దు చేశామన్నారు.


SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600032

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని, తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

సూచిక: రుణ ఒప్పందం నెం. VIJA8TF1507110001.

[illegible]

ప్రదేశం: విజయవాడ
తేదీ: 13-01-2026
అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# కూటమి పాలనలో రైతులకు మేలు

## మంత్రి మనోహర్

**తెనాలి టౌన్, న్యూస్‌టుడే:** వైకాపా వారు కనీస పరిశీలన లేకుండా రైతులకు మంచి జరిగినా జీర్ణించుకోలేక తమకు తోచినట్లు మాట్లాడుతున్నారని, వారి పాలనా కాలంలో ధాన్యం కొనుగోలు పేరిట రైతులను నానా ఇబ్బందులు పెట్టారని, రైతులకు రూ.1674 కోట్లు బకాయిలు పెట్టారని, 70- 80 కిలోమీటర్ల దూరంలోని తాము చెప్పిన రైసు మిల్లుకే ధాన్యం చేర్చాలని పెత్తనం చెలాయించారని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. తెనాలిలోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో అనేక సంస్కరణలతో, పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించామన్నారు. ఇవిగో గణాంకాలంటూ పక్కా లెక్కలతో వైకాపా విమర్శలను తిప్పికొట్టారు. గుంటూరు జిల్లాలో వైకాపా పాలనలో చివరి ఏడాది 552 మంది రైతుల నుంచి 5,913 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారని, కూటమి ప్రభుత్వం ఈ ఏడాది 11,773 రైతుల వద్ద నుంచి 76 వేల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసిందని వివరించారు. తెనాలి నియోజకవర్గంలో గత వైకాపా పాలనలో చివరి ఏడాది కేవలం 29 మంది రైతుల వద్ద నుంచి 288 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే సేకరించారని, ఇందుకు రూ.63 లక్షలు మాత్రమే వెచ్చించారన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది ఇప్పటివరకు 3,884 మంది రైతుల వద్ద నుంచి 23,463 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 24 గంటల్లోనే వారి ఖాతాల్లో రూ.51.76 కోట్లు జమ చేసిందన్నారు. ఈ లెక్కలే ఆనాటి పాలనకు, ఇప్పటి ప్రభుత్వానికి ఉన్న తేడాను స్పష్టం చేస్తున్నాయన్నారు. అవగాహన లేని ముఖ్యమంత్రిగా జగన్ పాలనలో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనుకబడిందని, ఇప్పటికీ రాజధాని అమరావతిపై వెళ్లగక్కుతున్న అక్కసు, పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తున్న తీరును ప్రజలందరూ విశ్లేషించాలని కోరారు. సమర్థ నాయకత్వంతో, కేంద్రం సహకారంతో అవాంతరాలను అధిగమించి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నిలుపుతామని స్పష్టం చేశారు.

# సామగ్రి సరఫరాలో జాప్యం ఉండకూడదు

**కలెక్టరేట్, న్యూస్‌టుడే:** రాజధాని ప్రాంత అభివృద్ధి పనులకు అవసరమయ్యే గ్రావెల్, కంకర, ఇతర సామగ్రికి సంబంధించి ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో రాజధాని ప్రాంత అభివృద్ధి పనులపై మంగళవారం సమీక్షించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావాలన్నారు. సామగ్రి సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలని మైనింగ్ శాఖ అధికారులకు సూచించారు. అనుమతుల మంజూరును నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**జనగణనకు సిద్ధం :** జిల్లాలో జనగణన కార్యక్రమానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లా ప్రధాన జనాభా లెక్కల అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తారని, అదనపు ప్రధాన జనాభా లెక్కల అధికారిగా సంయుక్త కలెక్టర్‌గా నియమించినట్లు తెలిపారు. జిల్లా జనాభా లెక్కల అధికారిగా డీఆర్వో, అదనపు జిల్లా జనాభా లెక్కల అధికారులుగా సీపీవో, డీఈవో, జడ్పీ సీఈవో, సర్వే శాఖ ఏడీ, పంచాయతీరాజ్ అధికారి, అటవీశాఖ అధికారులను

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

నియమించినట్లు తెలిపారు. సమావేశంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు, జీఎస్ షేక్ సలీం బాషా, కలెక్టర్ నియంత్రణ మండలి ఈఈ నటరాజన్, గనుల శాఖ డీడీ చంద్రశేఖర్, సీపీవో శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.


SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600032

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని, తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

సూచిక: రుణ ఒప్పందం నెం. VIJA3TF1906150003.

[illegible]

ప్రదేశం: విజయవాడ
తేదీ: 13-01-2026
అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


## రాజధాని అమరావతిపై జగన్‌కు అవగాహన లేదు: ఎమ్మెల్యే ధూళిపాళ్ల

**పెదకాకాని, న్యూస్‌టుడే:** 'ప్రపంచ చరిత్రలో నదుల వద్ద నాగరికత పుట్టిందని వైకాపా నాయకుల తెలుసుకోవాలి. నది ఒడ్డున ఏర్పాటు చేసిన రాజధాని అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు అవగాహన లేదని..' పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. మంగళవారం గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో నిర్మించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. "అధికారంలో ఉన్నప్పుడు.. తాడేపల్లిలో జగన్ ఇల్లు కట్టుకున్నప్పుడు.. అమరావతికి అనుకూలంగా ఉన్నట్లు వైకాపా నేతలు రోజా, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు చెప్పారు. వైకాపా వద్దే పాలనలో రాజధాని గురించి మూడు ముక్కలాట ఆడారు. ఆ సమయంలో అమరావతి ప్రాంత రైతులు చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. రాజధానిని కోరుకునే వారి పోరాట ఫలితంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అమరావతికి కావాల్సిన సాంకేతిక, చట్టపరమైన అంశాలను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుంది. అధికారం కోల్పోవడంతో జగన్ కొత్త నాటకం మొదలెట్టారు. దీనిలో భాగంగా జగన్ ఒకటి చెబితే సజ్జల రామకృష్ణారెడ్డి మరొకటి మాట్లాడుతున్నారని'.. ఎమ్మెల్యే ధూళిపాళ్ల విమర్శించారు.

# జాతీయ రహదారిపై రాకపోకలు

**తాడేపల్లి, మంగళగిరి:** 16వ నంబరు జాతీయ రహదారిపై చినకాకాని వద్ద రాకపోకలు యథావిధిగా మొదలయ్యాయి. ఇప్పటి వరకు ఈ రహదారిని పశ్చిమ బైపాస్‌కు అనుసంధానించే పనుల

రాకపోకలు సాగిస్తున్న వాహనాలు

నిమిత్తం ప్రత్యామ్నాయ మార్గంలోకి వాహనాలను మళ్లించారు. ఆ పనులు దాదాపు పూర్తి కావడంతో ప్రస్తుతం వాహనాలను అనుమతిస్తున్నారు. గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలను పశ్చిమ బైపాస్‌కు మళ్లించేలా చేపట్టిన పనులు మరో వారం రోజుల్లో పూర్తి చేసేందుకు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ చర్యలు తీసుకుంటోంది. మరో నాలుగు రోజుల్లో పశ్చిమ బైపాస్‌లో వాహనాల ట్రయల్ రన్ నిర్వహణకు చర్యలు చేపట్టబోతున్నారు.

# 'తెలుగును ప్రేమించండి.. విరివిగా వాడండి'

**మేడికొండూరు, న్యూస్‌టుడే:** 'తెలుగు భాషను ప్రేమించండి.. విరివిగా వాడండి.. పరిరక్షించండి' అన్న నినాదంతో సిరిపురం సేవా సమితి సభ్యులు వినూత్నంగా సంక్రాంతి పోటీలు నిర్వహించారు. తెలు

**బ్రాయిలర్ ధరలు** (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 159, రిటైల్ ధర - 186, చికెన్ విత్‌స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్ - 307.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 173, 182, 193 చికెన్ విత్ స్కిన్ - 336 చికెన్ స్కిన్‌లెస్ - 346.

## సిరిపురంలో వినూత్నంగా సంక్రాంతి పోటీలు

గుదనం ఉట్టిపడేలా.. సంప్రదాయాల విలువ భవిష్యత్తు తరాలకు తెలిసేలా వీటిని రూపొందించారు. మంగళవారం ఉదయం 6 నుంచి పదో తరగతి విద్యార్థులతో దినపత్రికలు చదివించారు. తెలుగు సినిమాల్లో హాస్య సన్నివేశాలు వినిపించి ఆ సంభాషణలను రాయించారు.

పాల్గొన్న చిన్నారులు

15 ఏళ్లు దాటిన వారికి చరవాణుల్లో తెలుగు సందేశాల టైపింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.

# విద్యుత్తు విజిలెన్స్ దాడుల్లో రూ.5.63 లక్షల జరిమానా

**గుంటూరు నగరం, న్యూస్‌టుడే:** విద్యుత్తు అక్రమ వినియోగంపై మంగళవారం పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేసినట్టు విద్యుత్తుశాఖ విజిలెన్స్ విభాగం అధికారులు తెలిపారు. విద్యుత్తు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎస్ఈ రమేష్ ఆధ్వర్యంలో చేబ్రోలు సెక్షన్‌లో గొవర్రు, మంచాల, సేలపాడు, వడ్లమూడి, వేజెండ్ల, సుద్దపల్లి, గుండవరం, కొత్తరెడ్డిపాలెం, నారాకోడూరులో తనిఖీలు చేసి.. మీటర్లు లేకుండా కరెంటు వినియోగిస్తున్న ఐదుగురు, అనుమతించిన కేటగిరీలో కాకుండా ఇతర కేటగిరీలో వాడుతున్న ఏడుగురు, అనుమతించిన లోడు కంటే అదనంగా ఉపయోగిస్తున్న 111 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. రూ.5.63 లక్షల అపరాధ రుసుం విధించామని చెప్పారు. డీఈఈలు రాజశేఖర్, రవికుమార్, మల్లికార్జున ప్రసాద్, శ్రీనివాసరావు, బి. శ్రీనివాసరావు, ఏఈలు కరీమ్, సుందరబాబు, సత్యనారాయణ, సతీష్‌కుమార్, శివశంకర్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.

# కోడిపందేలపై డ్రోన్లతో నిఘా

**గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** కోడిపందేలను అడ్డుకోవడానికి డ్రోన్ కెమెరాలను వినియోగించాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. రహస్య ప్రాంతాల్లో చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకుండా చూడడానికి ప్రతీ పోలీస్ సబ్ డివిజన్‌కు వాటిని అందించారు. ఇప్పటికే కోడిపందేలు నిర్వహించేవారిని, కోళ్లకు కత్తులు కట్టేవారిని, వాటి పెంపకందార్లను గుర్తించారు. వారిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి బైండోవర్ కేసులు నమోదు చేశారు. కోర్టు ఉత్తర్వులను కఠినంగా అమలు చేస్తున్నామని, డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు.

డ్రోన్ ఎగరవేసి స్క్రీన్‌లో పరిశీలిస్తున్న పోలీసులు

## మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

| | |
|---|---|
| వచ్చిన బస్తాలు: | 44,140 |
| అమ్మకాలు: | 50,136 |
| నిల్వలు: | 7,187 |

**నాన్ ఏసీ కామన్ వెరైటీ** (క్వింటా రూ..ల్లో)

| | |
|---|---|
| 334 | 12,000-18,400 |
| నంబర్ 5 | 13,000-18,000 |
| 341 | 14,000-19,000 |
| సూపర్ 10 | 13,500-18.800 |

**నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ**

| | |
|---|---|
| తేజ | 11,000-15,000 |
| బాడిగ | 12,000-17.500 |
| దేవనూరు డీలక్స్ | 13,500-20,500 |
| ఆర్మూర్ | 12,000-14,000 |

**ఏసీ కామన్ వెరైటీ**

| | |
|---|---|
| 334 | 12,000-18,500 |
| నంబర్ 5 | 13,000-18,000 |
| 341 | 13,000-19,500 |
| సూపర్ 10 | 13,000-18,200 |

**ఏసీ స్పెషల్ వెరైటీ**

| | |
|---|---|
| తేజ | 11,000-15,000 |
| బాడిగ | 12,000-17,500 |
| తాలు | 5,500-8,700 |

- న్యూస్‌టుడే, మిర్చియార్డు


91.9FM Vijayawada 91.9 Mee FM

**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**

సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 - ఉ. 11 |
| నువ్వా నేనా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| లైట్ తీస్కో | సా. 5 - రా. 9 |
| సరదాగా కాసేపు | రా. 9 - రా. 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 12 - తె. 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297


# మాజీ మేయర్ ఏసురత్నం మృతి

**నగరపాలక సంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే:** గుంటూరు నగరపాలక సంస్థ మాజీ మేయర్ చుక్కా ఏసురత్నం (82) మంగళవారం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. తొలుత ఆయన జువాలజీ అధ్యాపకుడిగా పని చేశారు. అనంతరం కార్పొరేషన్ ఎన్నికల్లో తెదేపా తరపున ఎన్నికై 1999 - 2004 మధ్యకాలంలో మేయర్‌గా సేవలందించారు. 2002లో ఓ అనధికార భవన నిర్మాణం కూల్చివేత విషయంలో నాటి కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్‌తో విభేదించి ప్రణాళిక సిబ్బందిని అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పుడు పోలీసులు అరెస్టు చేశారు. నాటి ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. మేయర్‌గా బాధ్యతలు పూర్తయ్యాక ఓ ప్రైవేటు విద్యాసంస్థను నడిపారు. ఎంసెట్‌తోపాటు పలు పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఆయన వద్ద చదువుకున్న అనేకమంది ఉన్నత స్థానాలను అలంకరించారు.

# భార్య వేధింపులు తాళలేక భర్త ఆత్మహత్య

**గుంటూరు రూరల్, న్యూస్‌టుడే:** భార్య వేధింపులు తాళలేక భర్త ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. నల్లపాడు పోలీసుల వివరాల మేరకు.. తక్కెళ్లపాడు పరిధిలోని టిడ్కో గృహసముదాయంలో నివాసం ఉంటున్న జిట్టబోయిన వెంకటేశ్వర్లు (55) గతంలో ఓ ప్రైవేటు సంస్థలో పనిచేసేవారు. ప్రస్తుతం ఇంటి వద్దే ఉంటున్నారు. 11 ఏళ్ల కిందట మొదటి భార్య క్యాన్సర్‌తో మృతి చెందగా.. వెంకటరమణ అనే మహిళను రెండో వివాహం చేసుకున్నారు. కొన్నేళ్ల కిందట భార్యాభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. ఓ ఆస్తి విషయంలో 2024లో భార్య కేసు పెట్టగా.. వెంకటేశ్వర్లు 50 రోజుల పాటు జైలులో ఉన్నారు. బయటకు వచ్చిన తర్వాత వెంకటరమణకు రూ.20 లక్షలు నగదు ముట్టజెప్పి. . దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఈ నెల 12న తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.

## సెల్ఫీ వీడియో తీసి.. స్టేటస్ పెట్టి..

దానికి ముందు వెంకటేశ్వర్లు..తనను రెండో భార్య, ఆమె కూతురు, ఓ న్యాయవాది డబ్బు కోసం వేధిస్తున్నారని, ఇవ్వకపోతే మళ్లీ జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని, అందుకే ఆత్మహత్యకు పాల్పడుతున్నానని సెల్ఫీ వీడియో తీసి ఓ సామాజిక మాధ్యమం స్టేటస్‌లో పెట్టారు. దాన్ని చూసిన మొదటి భార్య కుమారుడు మణికంఠసాయి, మరో ఇద్దరు ఆయన నివాసం వద్దకు చేరుకుని తలుపులు పగలకొట్టి చూడగా అప్పటికే ఉరివేసుకుని మృతి చెంది ఉన్నారు. నల్లపాడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600032

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని, తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

సూచిక: రుణ ఒప్పందం నెం. VIJA3TF1701200001

[illegible]

ప్రదేశం: విజయవాడ
తేదీ: 13-01-2026
అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



EENADU Classifieds

BUSINESS SERVICES

HEALTH & CARE

REAL ESTATE

FLAT FOR SALE

INNER RING ROAD

VIDYANAGAR

GENERAL



సంక్రాంతి శుభాకాంక్షలతో... అతితక్కువ ధరలకే గృహప్రవేశానికి సిద్ధంగా 2&3 BHK FLATS Sri Sai Fortune Heights 9440 777 999, 99499 29060

LAND FOR SALE

GENERAL

PLOT FOR SALE

INNER RING ROAD

SATTENAPALLI

TENALI

GENERAL

LEASE/ RENT

GENERAL

HOSPITALITY

JOBS

Wanted Counselors, Psychologists (Jr & Sr) to Work in NGO @ Benj Circle, Vijayawada. Contact: 6304328479.

Walk-In Interviews for Sales relationship Managers Fresher/Exp. Jayalakshmi Nexa Auto Nagar, Guntur, Whatsapp: 9100787054.

గమనిక

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం 8008510541

[illegible]

# మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

## మద్యం దుకాణాలపై నిరంతర నిఘా

**తాడేపల్లి, న్యూస్‌టుడే:** మద్యం గొలుసు దుకాణాల కట్టడికి నిరంతర నిఘా కొనసాగుతోందని ఎక్సైజ్ సీఐ వీరాంజనేయులు తెలిపారు. మంగళవారం ఆయన మంగళగిరిలో విలేకరులతో మాట్లాడారు. మద్యం దుకాణాలు, బార్ల సమయపాలన పాటించాలని, నిత్యం సిబ్బంది ఆయా దుకాణాలను సందర్శించి అక్కడి పరిస్థితులను ఏపీ ఎక్సైజ్ ఐ యాప్‌లో నమోదు చేస్తున్నామని చెప్పారు. గొలుసు దుకాణాలు, గంజాయి, మాదకద్రవ్యాల విక్రయాలు నిర్వహిస్తుంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గతేడాది 51 గొలుసు దుకాణాలపై కేసులు నమోదు చేసి 51 మందిని అరెస్టు చేశామని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 90 మంది నిందితులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు చెప్పారు.

నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

## కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి

**తాడేపల్లి, న్యూస్‌టుడే:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం సరికాదని సీఐటీయూ నాయకులు తాడేపల్లి సుందరయ్యనగర్ కూడలిలో ఆందోళన చేపట్టారు. ఆ సంక్షేమ బోర్డు నిధులు కార్మికులకే వినియోగించాలని డిమాండ్ చేశారు. నాయకులు వేముల దుర్గారావు, చంద్రశేఖర్, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

**మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM**
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

**స్పందనలు: తాడికొండ, న్యూస్‌టుడే:** మోతడక గ్రామ శివారు రహదారి వెంబడి రాళ్ల గుట్టలుగా పడేశారు. దీంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాహనదారులు గ్రామ కార్యదర్శి అనిల్ దృష్టికి తీసుకెళ్లారు.. ఆయన స్పందించి జేసీబీ సాయంతో వాటిని తీయించారు.

**మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** నీరుకొండ గ్రామంలో పూడిక తీసి రోడ్డు వెంబడి వేయడంతో ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యసాయికి 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా స్థానికులు తెలిపారు. ఆయన స్పందించి పూడిక వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులతో తీయించారు.

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** ? తుళ్లూరు గ్రామంలోని తూర్పు వీధిలో సైడు కాలువలపై నిర్మాణాలు చేయడంతో నీరు [illegible] దోమలు పెరుగుతున్నాయి. ఫాగింగ్ చేయించాలి. -బండ్ల శ్రీను
✔ పారిశుద్ధ్య కార్మికులతో కాలువలను శుభ్రం చేయిస్తాం. -ఆర్.రమణ, పంచాయతీ కార్యదర్శి

## స్పందించి.. సమస్యలు పరిష్కరించి..

**మంగళగిరి గ్రామీణ, న్యూస్‌టుడే:** కురగల్లు గ్రామంలోని సమస్యలపై ఈ నెల 7వ తేదీన 'ఈనాడు'లో 'ఇక్కట్లు తీర్చండి.. మహాప్రభో..' అనే శీర్షిక కథనం ప్రచురితమైంది. పంచాయతీ అభివృద్ధి అధికారి దూళిపాళ్ల శేఖర్ స్పందించి ఇక్కడి లైబ్రరీ సెంటర్‌లో రోడ్డుపై మురుగు నీరు నిలబడకుండా చర్యలు తీసుకున్నారు. కాలువలో కార్మికులతో పూడిక తీయించారు. రోడ్డుపై ఏర్పడిన గుంతలను చదును చేయించారు.

# వసతులు ఉండవు.. వెతలు తీరవు

### గ్రామాల్లో అధ్వానంగా బస్టాండ్లు, షెల్టర్లు

**పెదనందిపాడు, ప్రత్తిపాడు, మేడికొండూరు, న్యూస్‌టుడే:** గ్రామాల్లో బస్టాండ్లు, షెల్టర్లు ఉన్నాయన్న మాటే కాని ప్రయాణికులకు ఉపయోగపడడం లేదు. పెదనందిపాడులోని ప్రాంగణం కంపచెట్లు మొక్కలు పెరిగి చిట్టడివిని తలపిస్తోంది. దీన్ని 1989లో నిర్మించారు. కానీ కొన్నేళ్లుగా పూర్తిస్థాయిలో బస్సులు వచ్చి ఆగిన దాఖలాలు లేవు. రోడ్డుపైనే ఆపి ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తుంటాయి. దీంతో ఆవరణను కొందరు బహిర్భూమిగా వాడుకుంటున్నారు. మరికొందరు గేదెలను మేపుతున్నారు. గ్రామానికి రోజూ గుంటూరు, బాపట్ల, చిలకలూరిపేట, పొన్నూరు.. ఒంగోలు డిపోలకు చెందిన సర్వీసులు వస్తుంటాయి. వాటికి ప్రయాణికుల తాకిడి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిన తర్వాత మహిళల సంఖ్య మరింత పెరిగింది. తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టేషన్‌కు ఒకవైపు స్లాబు లేదు. దీంతో మధ్యాహ్నం ఎండ బెడద తప్పడం లేదు.

పెదనందిపాడు బస్టేషన్ ఆవరణలో కంప చెట్లు మొలిచి ఇలా..

**వానొస్తే చెరువే..** ప్రత్తిపాడు బస్టేషన్ ప్రాంగణం కొద్దిపాటి వర్షం కురిసినా చెరువును తలపిస్తోంది. ఇక్కడ కూడా రోడ్డు పక్కనే ఎండలో ప్రయాణికులు వేచి ఉండి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి ఆయా ప్రాంగణాలను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**అంచనాలు పంపించాం..**
**-రామకృష్ణారావు, గుంటూరు-2డిపో మేనేజర్**
పెదనందిపాడు బస్టేషన్ బాగు చేసేందుకు రూ. 5 లక్షలతో అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు నిర్వహిస్తాం. ప్రత్తిపాడులోనూ ఆధునికీకరణ చర్యలు చేపడతాం.

మేడికొండూరు: సిరిపురంలో విరిగిన కుర్చీలు

**మేడికొండూరు, న్యూస్‌టుడే:** మేడికొండూరులోని ప్రయాణ ప్రాంగణం లోపలి భాగంలో సిమెంట్ పెచ్చులూడుతోంది. సిరిపురంలో కుర్చీలు విరిగిపోయాయి. ★ ఫిరంగిపురం బస్‌స్టాండ్ ఆవరణ గోతులమయంగా మారింది. వర్షం కురిస్తే తటాకాన్ని తలపిస్తోంది. ఈ కారణంగా బస్సులు లోపలికి రావడం లేదు. ఒకవేళ వచ్చినా చక్రాలు ఆ గోతుల్లో ఇరుక్కుని నిలిచిపోతున్నాయి. దీంతో రోడ్డు పక్కనే నిలబడి జనం బస్సులు ఎక్కుతున్నారు. రాత్రి వేళల్లో అవి మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయి. మరో పక్క మరుగుదొడ్ల వసతి లేకపోవడంతో మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటిని అందుబాటులోకి తీసుకువచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు సంక్రాంతి పోటీలు

**కాకుమాను, న్యూస్‌టుడే:** కాకుమానులో సంక్రాంతి సంబరాల 14,15,16 తేదీల్లో మహిళలకు, చిన్నారులకు వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం కొండపాటూరు పోలేరమ్మ తల్లి ఆలయం వద్ద సంక్రాంతి వేడుకలు బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి మొదలవుతాయన్నారు.

**మోటార్ సైకిల్ స్లో పందేలు నేడు...** పెదనందిపాడు: సంక్రాంతి సంబరాల్లో భాగంగా అబ్బినేనిగుంటపాలెంలో తెలుగు యువత ఆధ్వర్యంలో మోటార్ బైక్ స్లో రేస్ పోటీలు బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు కమిటీ తెలిపింది. మధ్యాహ్నం 3 గంటలకు ట్రాక్టర్ రివర్స్ పోటీలు ఉంటాయని, పాల్గొనదలచిన వారు 96424 94455 నంబరులో సంప్రదించాలని వారు తెలిపారు.

## 'ఆ స్థలంలో వైద్య కేంద్రం నిర్మించొద్దు'

**చిలువూరు(దుగ్గిరాల):** చిలువూరులో మాదిగలు వివాహాది కార్యక్రమాలు నిర్వహించేందుకు కేటాయించిన 'ఆదిజాంబవ కన్వెన్షన్ హాలు' స్థలంలో వైద్య ఉప కేంద్రం నిర్మించడం తగదని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. మంగళవారం ఈ మేరకు [illegible] వినతిపత్రం ఇచ్చినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పు దుర్గారావు, ఏటుకూరి విజయకుమార్, చిలువూరు నాగరాజులు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఫిరంగిపురం న్యూస్‌టుడే:** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. పల్లె పండగ 2.0లో భాగంగా చేపట్టిన పలు నిర్మాణాలకు ఆయన మంగళవారం శ్రీకారం చుట్టారు. ఫిరంగిపురంలో రూ.40 లక్షలు, అమీనాబాద్‌లో రూ.15 లక్షలు నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఆయా గ్రామాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగు పరచాలని స్థానికులు ఆయనకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఫిరంగిపురం పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని సందర్శించారు. పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, నాయకులు

# పంట నమోదు చేయించుకోండి

**శృంగారపురం(దుగ్గిరాల), న్యూస్‌టుడే:** శృంగారపురం, పెదపాలెంలో మంగళవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఏవో, తెనాలి ఇన్‌ఛార్జి ఏడీఏ ఆర్.విజయ్‌బాబు పాల్గొని మొక్కజొన్న పంటలో సమగ్ర పోషక యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.

దుగ్గిరాల: రైతులతో మాట్లాడుతున్న ఏవో, ఇన్‌ఛార్జి ఏడీఏ విజయ్‌బాబు

**తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే:** రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మంగళగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి శైలజారాణి తెలిపారు. కాజలో వ్యవసాయశాఖ ఆధ్వర్యాన మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. పంట వివరాలు నమోదు చేస్తేనే ప్రభుత్వం ఇచ్చే లబ్ధి అందుతుందని, ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని చెప్పారు.

# చరవాణుల్లో కాదు.. మైదానంలో ఆడాలి

**దుగ్గిరాల, న్యూస్‌టుడే:** విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల కోసం సమయాన్ని కేటాయించాలని, చరవాణుల్లో కాదు.. మైదానాల్లో ఎక్కువ సమయం గడపాలని సీసీఎల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చల్లా రాజేంద్రప్రసాద్, పలువురు వక్తలు పేర్కొన్నారు. దుగ్గిరాలలో 'దోస్త్' ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలను మంగళవారం [illegible] ఈదర పూర్ణచంద్రరావు ప్రారంభించారు. దుగ్గిరాలకు ప్రజలు కోరితే క్రీడా వసతులు కల్పించేందుకు సీసీఎల్ సిద్ధంగా ఉందని రాజేంద్రప్రసాద్ తెలిపారు. బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం, స్పెల్‌బీ, క్విజ్ పోటీలు నిర్వహించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి రావి కృష్ణమోహన్, ఎంపీపీ షేక్ జబీన్, సర్పంచి కుషీబాయి తదితరులు పాల్గొన్నారు. బుధవారం భోగి మంటలు, ముగ్గులు, పిండి వంటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్, పక్కన అతిథులు, ప్రజాప్రతినిధులు

రసవత్తరంగా కబడ్డీ పోటీ

# సంబరాల పండగ.. సంతోషాలు నిండుగా..

**మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్మలా ఫార్మసీ కళాశాల ఆవరణలో మంగళవారం ముత్యాలముగ్గులు, గొబ్బెమ్మలు, జానపద నృత్యాలు, హరిదాసుల వేషధారణలతో వేడుకలు జరుపుకొన్నారు. 'సంక్రాంతి ఒక దృశ్య రూపకం' శీర్షికతో ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రతినిధులు [illegible] పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాల విద్యార్థుల సందడి

**ఉత్సాహంగా ముగ్గుల పోటీలు**

**చింతలపూడి(దుగ్గిరాల):** చింతలపూడి శివాలయం వద్ద మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్పంచి రామకృష్ణ, వైస్ ఎంపీపీ సాయిచైతన్య, [illegible], తోట భూలక్ష్మి, పట్టెల శ్రీనివాసరావు, కార్యదర్శి మణికంఠ తదితరులు బహుమతులు అందజేశారు. దుగ్గిరాల రామాలయం, నాగేంద్రనగర్‌లో [illegible] రామస్వామి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

మంగళగిరి: శివాలయ ఆవరణలో...

**తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే:** మంగళగిరి శ్రీగంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సంక్రాంతి పురస్కరించుకుని మహిళలకు, బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

దుగ్గిరాల: చింతలపూడిలో విజేతకు బహుమతి అందిస్తున్న సర్పంచి తదితరులు

# దుమ్మే.. దుమ్ము

**చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే:** చిలువూరు-తుమ్మపూడి మధ్య ఉన్న వాగు పక్క నుంచి కాలనీకి వెళ్లే రోడ్డు దయనీయంగా తయారైంది. కొంత కాలం కిందట వరకు రోడ్డంతా గుంతలమయంగా ఉండేది. దీంతో కొందరు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మొదట్లో సిమెంట్ దువ్వ వేశారు. బూడిదలాగా ఉండడం, వర్షం వస్తే బురదమయంగా మారడంతో వాహన రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. దీంతో మళ్లీ గ్రావెల్ పరిచారు. ఇప్పుడు పరిస్థితి మరీ ఘోరంగా మారింది. ద్విచక్రవాహనం వెళ్లినా చాలు.. దుమ్ము విపరీతంగా లేస్తోంది. కొన్నిసార్లు బైకులు అదుపు తప్పుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అడ్డంగా ఆపేస్తూ.. అవస్థలు తెస్తూ..

**మేడికొండూరు, న్యూస్‌టుడే:** మండలంలోని పేరేచర్ల కూడలిలో ప్రధాన రోడ్డుపై ఆటోలు వరుసగా అడ్డంగా నిలుపుతున్నారు. ప్రతి రోజూ వాహనాల రాకపోకలతో కూడలి నిత్యం రద్దీగా ఉంటుంది. ఆటోలు కారణంగా ఒక్కోసారి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఎవరైనా ఏదైనా ప్రశ్నిస్తే ఆటో వాలాలు దురుసుగా మాట్లాడుతున్నారు. ఎవరూ పట్టించుకోవడం లేదు. పోలీసు అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం

అన్నపర్రు- కొప్పర్రు రహదారిపై గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో అటుగా ప్రయాణించే వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వాహనాల ప్రయాణిస్తే కుంగడం ఖాయమని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.
**-న్యూస్‌టుడే పెదనందిపాడు**

# కదలని మురుగు

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** వెంకటపాలెంలోని రైస్ మిల్లు బజారులో ఉన్న మురుగు కాలువలో కొండ రాళ్లు పడి మురుగు తిష్ఠ వేస్తోంది. ఇటీవల లారీలో రాళ్ల లోడు తీసుకురాగా.. వాటిలో కొన్ని కాలువలో పడ్డాయి. దీని వల్ల దుర్వాసన, దోమలు వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్మికులు వాటిని తీసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. సీఆర్డీఏ అధికారులు స్పందించి యంత్రం సాయంతో వీటిని బయటకు తీయాలని ప్రజలు కోరుతున్నారు.

రాళ్లు బయటకు తీయడానికి యత్నిస్తున్న కార్మికులు

## విద్యుత్తు ఉప కేంద్రం ఏర్పాటుకు అడ్డంకి

**మేడికొండూరు, న్యూస్‌టుడే:** సిరిపురంలో విద్యుత్తు ఉప కేంద్రం ఏర్పాటుకు స్థల సమస్య అడ్డంకిగా మారింది. ఆ శాఖ మంత్రి రవికుమార్ ప్రత్యేక చొరవతో రూ.5 కోట్ల వ్యయంతో 5 వేలు కేవీ సామర్థ్యంతో ఉప కేంద్రం మంజూరైంది. దీనికి అరెకరం స్థలం అవసరం అవుతుండగా.. స్థలం సరిపడా లేకపోవడంతో మూడు నెలలుగా అడుగు ముందుకు పడడం లేదు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల గ్రామాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు అందించవచ్చు. ఈ సమస్యను స్థానిక నాయకులు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాజధానిలో కొనుగోళ్ల సందడి

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** అమరావతి పనుల కోసం వచ్చిన కార్మికులతో రాజధాని ప్రాంతం కళకళలాడుతోంది. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో వారంతా తుళ్లూరు వచ్చి కావాల్సిన నిత్యావసరాలు, కొత్త దుస్తులు, ఫ్యాన్సీ వస్తువులు వంటివి కొనుగోలు చేస్తున్నారు. దీంతో మంగళవారం దుకాణాలన్నీ కొనుగోలుదారులతో కళకళలాడాయి. దీంతో రాజధానికి కళ వచ్చిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## సందేశాత్మకం.. వినోదభరితం

**పెదనందిపాడు, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ సందర్భంగా అబ్బినేనిగుంటపాలెంలో మంగళవారం రాత్రి ఏబీ పాలెం కళా పరిషత్ ఆధ్వర్యంలో మదమంచి కళావేదికపై నాటకోత్సవాన్ని నిర్వహించారు. దీన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటక రంగం ద్వారా సమాజంలో దురాచారాలు రూపు మాపి చైతన్యం నింపవచ్చని పేర్కొన్నారు. నిర్వాహకులు ఎం.బాపారావు సోదరులు, ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వరరావు, రంగస్థల నటుడు, దర్శకుడు పి. శివరామకృష్ణ, జె. రామారావు, పద్మారావు, పారిశ్రామికవేత్తలు ఎం.వాసు తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడు: నాటకోత్సవాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణతో అతిథులు

★ కళాహారతి - తిరుమాలి కాకినాడ వారు ప్రదర్శించిన 'ప్రియమైన శత్రువు' నాటిక ఆకట్టుకుంది. మానవతా యడ్లపాడు వారి 'అందరూ మంచి వారే కానీ..' నాటిక మంచి వాళ్లు ఒక్కోసారి చెడుగా ప్రవర్తించే పరిస్థితి ఎందుకు వస్తుంది అనే విషయాన్ని నటులు ప్రేక్షకులకు వివరించారు.

### నాటికలు సమాజంలో స్ఫూర్తినింపాలి

**ఫిరంగిపురం న్యూస్‌టుడే:** సమాజంలో స్ఫూర్తి నింపేదే నాటకం అని, వాటిని ప్రతి ఒక్కరూ ఆదరించాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. అభినయ నాటక పరిషత్ 20వ జాతీయస్థాయి నాటిక పోటీలకు అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అభినయ శ్రీనివాస్ గత 20 సంవత్సరాలుగా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విజయనగరం నటరత్న నాటక పరిషత్ కార్యదర్శి గెద్ద వరప్రసాద్‌కు 'అభినయ రంగస్థల పురస్కారం 2026'ను అందజేసి ఘనంగా సత్కరించారు. మంచి మనసులు, గేమ్ అనే నాటికలు అలరించాయి.

'మంచి మనసులు' నాటికలో సన్నివేశం

## జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

**మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** చినకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.జాహ్నవి జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పెండెం రామారావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 21 వరకు భువనేశ్వర్‌లో జరిగే పోటీల్లో ఆమె పాల్గొంటారని, కర్నూల్లో గత నెల 29న జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి ఈ ఘనత సాధించినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, కాకుమాను సునీత ఆమెను అభినందించారు.

జాహ్నవితో ఉపాధ్యాయులు

# కిసాన్ సభలు జయప్రదం చేయండి

**దుగ్గిరాల, న్యూస్‌టుడే:** గుంటూరులో ఈ నెల 29 నుంచి నిర్వహించే కిసాన్ సభలను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్న శివశంకర్ అన్నారు. స్థానిక శివాలయం కూడలి వద్ద ఈ మేరకు కరపత్రాలను వ్యకాసం రాష్ట్ర నాయకులు ఈమని అప్పారావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. రైతు ఉద్యమాలతో నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్న కేంద్రం.. మళ్లీ వాటిని అమలు చేయాలని చూస్తుందన్నారు. వ్యకాసం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

## మట్టి లారీ స్వాధీనం

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** కృష్ణాయపాలెం, వెంకటపాలెం మధ్య నల్లమట్టిని అక్రమంగా విజయవాడకు చెందిన మిరియాల శ్రీను లారీలో తరలిస్తుండగా వెంకటపాలెం సమీపంలోని పశ్చిమబైపాస్ వద్ద మంగళవారం తెల్లవారుజామున అడ్డుకున్నట్లు తుళ్లూరు పోలీసులు తెలిపారు. లారీ యజమాని వెంకటేశ్వరరావు సూచనల మేరకు మట్టిని తీసుకెళుతున్నట్లు శ్రీను చెప్పడంతో, లారీ సీజ్ చేసి.. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సి.ఐ కె.శ్రీనివాసరావు తెలిపారు.

## ఆటో డ్రైవర్ మృతి

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** అనారోగ్యానికి గురైన ఆటో డ్రైవర్.. ఇంటికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఉద్దండరాయునిపాలేనికి చెందిన పూల మధు (40) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య మౌనిక, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కడుపునొప్పితో, ఎడమ చెయ్యి లాగుతూ ఇబ్బంది పడుతున్న ఆయన మంగళవారం ఉదయం గ్యాస్ ట్యాబ్లెట్ వేసుకుని ఆటో నడుపుతూ మందడం వెళ్లారు. ఉపశమనం లేకపోవడంతో వెలగపూడిలోని ఆర్‌ఎంపీ డాక్టర్‌ను సంప్రదించారు. విశ్రాంతి తీసుకునేందుకు తిరిగి ఇంటికి వచ్చేస్తుండగా ఎన్-9 రహదారిపై ఆటో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. కింద పడిపోయిన మధుకు గాయాలు కావడంతో తుళ్లూరు ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తుళ్లూరు సి.ఐ కె.శ్రీనివాసరావు తెలిపారు.

# డ్రగ్స్‌కు బానిసలైతే జీవితం అంధకారం

**తాడికొండ, న్యూస్‌టుడే:** యువత డ్రగ్స్‌కు బానిసలైతే జీవితం అంధకారమవుతుందని డీఎస్పీ మురళీకృష్ణ పేర్కొన్నారు. తాతిరెడ్డిపాలెంలో మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఆయన ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. 70 మంది బృందాలుగా ఏర్పడి ఇళ్లను తనిఖీ చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 33 బైక్‌లు, రెండు ఆటోలు, ఓ కారు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్థానిక యువతకు డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించారు. సీఐ వాసు, ఎస్‌లు, పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు లేని వాహనాలను పరిశీలిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ వాసు

## ఉద్యోగులకు తాఖీదుల జారీ

**పెదనందిపాడు:** రావిపాడులోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో కాలం చెల్లేంతవరకు ఔషధాలను వినియోగించకుండా వృథా చేయడంపై సోమవారం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇక్కడి సిబ్బంది చెన్నయ్య, అరుంధతి, ఎంఎల్‌హెచ్‌పీ విజయకుమారి, ఏఎన్‌ఎం ప్రభావతిలకు మంగళవారం తాఖీదులు జారీ చేసినట్లు మండల వైద్య ఆరోగ్య అధికారి ప్రియంవద తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

**మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చట్టపరమైన చర్యలు తప్పవని మంగళగిరి గ్రామీణం ఎస్సై వెంకట్ హెచ్చరించారు. మంగళవారం నవులూరు, యర్రబాలెం ఇండస్ట్రియల్ ఏరియా పరిధిలో మద్యం తాగుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. మద్యం తాగి ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## విధులకు ఆటంకంపై కేసు

**మేడికొండూరు, న్యూస్‌టుడే:** అధికారి విధులకు ఆటంకం కలిగించారని మంగళవారం సాయంత్రం కేసు నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కొర్రపాడు గ్రామ రెవెన్యూ అధికారిగా విజయశ్రీ పని చేస్తున్నారు. ఈనెల 12వ తేదీ గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద పొలం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సమయంలో గ్రామానికి చెందిన రామకోటి అక్కడికి వచ్చారు. తనకు పాస్‌పుస్తకం ఇవ్వాలని వాదనకు దిగారు. ఈ నేపథ్యంలో తమ విధులకు ఆటంకం కలిగించారని విజయశ్రీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

## ఉత్కంఠభరితంగా వాలీబాల్ టోర్నీ

**మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** నూతక్కి బీఆర్ అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని మంగళవారం వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేశారు. వీటిని రూరల్ ఎస్సై సురేష్, రవితేజలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువత చదువుతో క్రీడల్లో రాణించాలని వారు సూచించారు. డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలన్నారు. ఈమని స్టూడెంట్స్ టీంపై మంగళగిరి వీటీజేఎం డిగ్రీ కళాశాల జట్టు, ఆత్మకూరు పౌల్ రాజు జట్టుపై నిడమర్రు కిషోర్ టీ జట్టు, బాబు జగ్జీవన్‌రామ్ బీజేఆర్ యూత్‌పై ఈమని సతీష్ యూత్ విజయం సాధించాయి. పోటీల ఆర్గనైజర్ సెక్రటరీ నూతక్కి మాధవి, నూతక్కి హరికృష్ణ, ఏఎస్.ఐ రమేష్ పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభించిన ఎస్సై సురేష్ తదితరులు

## ముగ్గుల పోటీలు

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** అనంతవరంలోని సాయిబాబా ఆలయం పక్కన రామానుజ మఠంలో మంగళవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. రాజధాని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలకు గ్రైండర్, రైస్ కుక్కర్లు బహుమతులుగా అందించారు.

(c) eenadu

# తెనాలి
•తెనాలి •పొన్నూరు

**తెనాలి మార్కెట్ యార్డులో..**

**నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)**

అత్యధికం:4000
అత్యల్పం: 2500
సగటు: 3500

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

## వివరాలు లేకుండా గదులు ఇవ్వొద్దు

**తెనాలి టౌన్:** త్రీ టౌన్ పరిధిలోని లాడ్జిలు, అతిథిగృహాలను సీఐ సాంబశివరావు, సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పండగల నేపథ్యంలో గదులు అద్దెకు తీసుకుని జూదం, ఇతర అసాంఘిక పనులకు పాల్పడే అవకాశం ఉందని, సమగ్ర సమాచారం లేకుండా అద్దెకు ఇవ్వవద్దని నిర్వాహకులకు సూచించారు. ప్రవేశద్వారాల వద్ద కెమెరాల ఏర్పాటుతో రిజిస్టర్ నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

**పొన్నూరు, న్యూస్‌టుడే** ? పొన్నూరు పట్టణ పరిధిలోని 12వ వార్డు ప్రధాన రహదారిలో వీధి దీపం వెలగట్లేదని స్థానికుడు పి.అనంద్‌బాబు 'మేమున్నాం..మీకు తోడు'గా ద్వారా పురపాలక సంఘం సహాయ ఇంజినీరు షేక్ హసీనా దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి పాడైపోయిన వీధి దీపాన్ని సిబ్బందిని పంపి బాగు చేయిస్తానని అన్నారు.

? పొన్నూరు పట్టణం భావనగర్ కాలనీలోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్గంధం వస్తోందని స్థానికురాలు పి.కల్యాణి సమస్యను ప్రజారోగ్య శాఖ అధికారి పోతురాజు దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని పంపి వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

**స్పందన:** పొన్నూరు శ్రీనగర్ కాలనీలో మూడు రోజులుగా పేరుకుపోయిన చెత్తను కార్మికులు తొలగించారు.

## డిగ్రీ పరీక్షల షెడ్యూల్ విడుదల

**ఏఎన్‌యూ, న్యూస్‌టుడే:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలలో 4వ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను ఏసీఈ వెంకటేశ్వర్లు మంగళవారం విడుదల చేశారు. 4వ సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు ఫిబ్రవరి 20 రూ.100 అపరాధ రుసుంతో ఈనెల 23వ తేదీలోపు చెల్లించాలన్నారు. 2015 నుంచి 2018 వరకు డిగ్రీ చదివిన విద్యార్థులు 4వ సెమిస్టర్ పరీక్షలు రాసే అవకాశం కల్పించామని ఏసీఈ తెలిపారు. మార్చి 16 నుంచి ప్రాక్టికల్స్, మార్చి 23 నుంచి పరీక్షలు జరుగుతాయని ఏసీఈ చెప్పారు.

### ఎల్ఎల్ఎం రెండో సెమిస్టర్ ఫలితాలు

ఏఎన్‌యూ పరిధిలోని న్యాయ కళాశాలలో గతేడాది ఆక్టోబరులో నిర్వహించిన ఎల్ఎల్ఎం రెండో సెమిస్టర్ ఫలితాలు సీఈ ఆలపాటి శివప్రసాద్ మంగళవారం విడుదల చేశారు. మొత్తం 165 మంది పరీక్ష రాయగా 146 మంది ఉత్తీర్ణత సాధించారు. జవాబు పత్రాల పునఃమూల్యాంకన కోసం ఈ నెల 28వ తేదీలోపు ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించాలని సీఈ తెలిపారు.

### యూనివర్సిటీకి గుంటూరు ఛానల్ నీరు కేటాయింపు

**పెదకాకాని, న్యూస్‌టుడే:** నంబూరులోని వీవీఐటీ యూకు షరతులతో గుంటూరు ఛానల్ నీటిని కేటాయిస్తూ మంగళవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులిచ్చారు. తొమ్మిది నెలలు గుంటూరు ఛానల్ ద్వారా 0.40 క్యూసెక్కుల నీరు తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. వీవీఐటీయూ తాగు, వాడకపు అవసరాలకు కాలువ నీరు కేటాయించాలని ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. దీనితో జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. దీని ఆధారంగా షరతులతో అనుమతి ఇచ్చారు.

# వద్దన్నా వినరు.. ఫ్లెక్సీలు ఆపరు

**తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే:**

ఓ వార్డు కౌన్సిలర్ తరఫున అనధికార ఫ్లెక్సీలు పట్టణ వహాబ్ చౌక్ వద్ద మున్సిపల్ స్థలంలో ఏర్పాటు చేశారు. స్వచ్ఛందంగా తొలగించాలని సూచించినా స్పందించకపోవడంతో సిబ్బంది తీసేందుకు ఉపక్రమించగా వద్దని అడ్డుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో సిబ్బందిపై దాడి చేసిన వారిపై కేసు పెట్టినట్లు పేర్కొన్నారు.

తమ అభిమానులు మున్సిపల్ స్థలాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని తెలిసిన నేతలు. .కొన్ని రోజులే కదా ఏమవుతుంది? అని సరిపుచ్చుకోవడం ఆందోళన కలిగిస్తుంది. ఎవరికి తోచిన ఎత్తుల్లో వారు తయారు చేయించిన వాటిని మున్సిపల్ భవనాలు, డివైడర్లపై వేలాడదీయడం పరిపాటి అయింది. ఇవి పాదచారులు, వాహన చోదకులను ప్రమాదంలోకి నెడుతున్నాయి. వేలాడుతున్నవి అధిక లోడు లారీలు, పెను

మున్సిపల్ కార్యాలయానికి కట్టిన ఫ్లెక్సీలు

గాలులకు తెగి ప్రయాణికులు, వాహనచోదకులపై పడిన సందర్భాలు అనేకం.

**కౌన్సిల్‌లో ఆమోదించి..** ఫ్లెక్సీ రహిత తెనాలి అంశానికి అధికార, ప్రతిపక్ష సభ్యులు కౌన్సిల్‌లో ఆమోదం తెలిపారు. తీరా వాటిని ఏర్పాటు చేస్తే తొలగింపునకు ఒప్పుకోవడం లేదు. గత ప్రభుత్వంలో శిక్షణ కలెక్టర్ ఆదేశాలతో సిబ్బంది చిట్టి ఆంజనేయ స్వామి గుడి వద్ద ఫ్లెక్సీలు తొలగింపునకు ఉపక్రమించగా అధికార, ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం తెలిపి దుర్భాషలాడారు. మున్సిపల్ కూరగాయల మార్కెట్ భవనంపై ఫ్లెక్సీ రహిత తెనాలి వీరంగం చేశారు. కమిషనర్‌పై ధ్వజమెత్తి, నిరసనలు, ధర్నాలకు దిగారు. వినతిపత్రాలు సమర్పించి, చూసీ చూడనట్లు ఉండాలని కౌన్సిల్‌లో పట్టుబట్టారు.

**ఇతర ప్రాంతాల అనుభవం అదే..** వ్యాపారులు, ఫ్లెక్సీ రహిత ఉద్దేశం పలు కార్పొరేషన్లు, పురపాలక సంఘాల కొన్నింటి, కమిషనర్లు సందర్భంలో అధ్యయనం చేశారు. వీటిలో ఒక్క తెనాలి మున్సిపల్ కమిషనర్ మేడికొండ జస్వంతరావు రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సహకరిస్తేనే ఫ్లెక్సీ, వ్యర్థాలు లేని తెనాలి ఆవిష్కృతమవుతుందని అప్పట్లో స్పష్టం చేశారు. అనుభవపూర్వకంగా తెలిపారు. ప్రజా సహకారంతోనే ఫ్లెక్సీలు లేని పట్టణం సాకారమవుతుందని ప్రస్తుత కమిషనర్ జె.రామఅప్పలనాయుడు తెలిపారు.

## గ్రామాల్లో ప్రగతితో పండగ వాతావరణం

**తెనాలి టౌన్, న్యూస్‌టుడే:** అధ్వానంగా ఉన్న రోడ్లు, ఇతర సమస్యలతో ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రగతి పనులు మొదలుకావడంతో సంతోషంగా ఉన్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తెనాలి మండలంలోని ఖాజీపేట, కొలకలూరు, నందివెలుగు గ్రామాలకు సంబంధించి రూ.8.8 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన మంగళవారం ప్రారంభించారు. పల్లె పండగ-2లో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెనాలి నియోజకవర్గానికి రూ.36 కోట్లు మంజూరు చేశారని, ఈ క్రమంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో అభివృద్ధిని కళ్ల ముందు నిలుపుతామని, ప్రగతితో పండగ సందడికి వన్నె చేకూరిందన్నారు. పలు చోట్ల కార్యక్రమాలను రైతులు, స్థానికులతో ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా తీర్చిదిద్దిన రంగవల్లికలు ఆకట్టుకున్నాయి.

తెనాలి మండలంలో పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**కొల్లిపర, న్యూస్‌టుడే:** వ్యవసాయ రంగంలో సమూల మార్పులకు చర్యలు చేపడదామని మంత్రి నాదెండ్లమనోహర్ అన్నారు. మంగళవారం కొల్లిపర, తూములూరు గ్రామాల్లో పర్యటించారు. రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన అనంతరం తూములూరులో ఆయన మాట్లాడారు. ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. ఆయిల్‌పామ్‌సాగు లాభసాటిగా ఉందన్నారు. రూ.3 కోట్ల నిధులతో జలజీవన్ మిషన్‌లో పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రతి మూడు మాసాలకు వైద్య శిబిరాలు నిర్వహిస్తామని, వైద్య కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల జీవితాల్లో వెలుగు

**తక్కెళ్లపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే:** కొత్త ఏడాది నియోజకవర్గంలోని తక్కెళ్లపాడులో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగు నింపేలా ఉంటాయని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. గ్రామంలో రూ.2 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, వాకింగ్ ట్రాక్, వంతెన, చంద్రశేఖర స్వామి దేవస్థాన ముఖద్వారాన్ని మంగళవారం పెదకాకాని తెదేపా మండలాధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ఐదేళ్ల పాలనలో గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. జనసేన నాయకుడు వడ్రాణం మార్కండేయబాబు, తహసీల్దార్ కృష్ణకాంత్, ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచి రత్నకుమారి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తదితరులు

**ఎదురు చూపులకు పరిష్కారం.**

తక్కెళ్లపాడులో హిందూ శ్మశాన వాటిక వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో కొందరు ఎస్టీలు ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాలనీకి వెళ్లినప్పుడు తమకు ఇళ్ల పట్టాలు కావాలని వారు కోరగా ధూళిపాళ్ల నరేంద్రకుమార్ హామీ ఇచ్చారు. దీంతో 19 ఎస్టీ కుటుంబాలకు, తంగెళ్లమూడిలోని 6 ఎస్సీ కుటుంబాలకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో పేదలకు ఇళ్ల పటాల పండగ మొదలైనట్లు ఆయన చెప్పారు.


**In The Court of the Hon'ble Spl. Judl. Magistrate of 1st Class for Mobile Court:: Guntur**

**I.A. No. 61/2025 in O.S. No. 254/2025**

Mallampalli Venkata Naga Lakshmi ...Petitioner/ Plaintiff
Vs
Mallampalli Venkata Naga Varaprasad ...Respondent/ Defendant

**NOTICE TO THE RESPONDENT/ DEFENDANT**

Mallampalli Venkata Naga Varaprasad, S/o. Late Mallampalli Gopal Rao, Hindu, Aged 41 Years, R/o. F. No. 501, AVR Paradise, Kokarari Street, Salipet, Ramalingeswarapet, Tenali - 522 201.

పై నెంబరు గల కేసులో ప్రతివాది అయిన మీ పై Mallampalli Venkata Naga Lakshmi గారు దావా దాఖలు చేసియున్నారు. పై కేసులో మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల రాజశ్రీ పై కోర్టు నందు 02/02/2026వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

// By Order of the Court //

**Dr. SAYYED BABU SHAIK**
Advocate, Guntur, Cell: 99851 79494


## ఆకట్టుకున్న 'ద్వారబంధాల చంద్రయ్య నాయుడు'

**తక్కెళ్లపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే:** అల్లూరి సీతారామరాజు కంటే నాలుగు దశాబ్దాల ముందే దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారితో యుద్ధం చేసి అమరుడైన అజ్ఞాత మహాయోధుడు.. దేశ భక్తిని ప్రబోధించిన సమరయోధుడి పేరుతో 'ద్వారబంధాల చంద్రయ్యనాయుడు' నాటిక ప్రదర్శించారు. తక్కెళ్లపాడులో డాక్టర్ కాసరనేని సదాశివరావు నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో లలిత కళానికేతన్ నిర్వహిస్తున్న 15వ జాతీయ స్థాయి నాటిక పోటీలు డాక్టర్ యర్రా నాగేశ్వరరావు, డాక్టర్ పాతూరి ఉషాబాల జ్యోతి వెలిగించి ప్రారంభించారు. మూడు నాటికలు ప్రదర్శించారు. వారు మాట్లాడుతూ నాటక రంగానికి డాక్టర్ కాసరనేని సదాశివరావు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. తొలి రోజు ప్రదర్శించిన 'వన్ ప్లస్ వన్' నాటికలో వేల మంది త్యాగ ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చింది. వారిని స్మరించుకుంటూ దేశభక్తిని చాటుకోవాలని దర్శకుడు పెద్దబోయిన కృష్ణహితేష్ చెప్పారు. అవయవదానం ఆవశ్యకతను 'సూక్తం' చూపరులను ఆలోచింపజేసింది. లలిత కళానికేతన్ కార్యవర్గ వ్యవస్థాపకుడు మోపర్తి నాగేశ్వరరావు, అధ్యక్షుడు అప్పసాని నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి ప్రసాద్, ఉప కార్యదర్శి షేక్.మీరావలి, యడ్లపలి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాటికలోని ఓ సన్నివేశం

## కోడిపందేలు నిర్వహించే ప్రాంతాలపై నిఘా

**పొన్నూరు:** సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలు నిర్వహించే ప్రాంతాలపై డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించి వాటిని అరికట్టాలని తహసీల్దారు మహ్మహద్ జియావుల్‌హక్ పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో పోలీసు, మండల అధికారులతో ఆయన మాట్లాడారు. కోడి పందేలు నిర్వహించే ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, లభించిన నగదు సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఉత్కంఠభరితంగా వాలీబాల్ టోర్నీ

**మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** నూతక్కి బీఆర్ అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని మంగళవారం వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేశారు. వీటిని రూరల్ ఎస్సై సురేష్, రవితేజలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువత చదువుతో క్రీడల్లో రాణించాలని వారు సూచించారు. డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలన్నారు. ఈమని స్టూడెంట్స్ టీంపై మంగళగిరి వీటీజేఎం డిగ్రీ కళాశాల జట్టు, ఆత్మకూరు పౌల్ రాజు జట్టుపై నిడమర్రు కిషోర్ టీ జట్టు, బాబు జగ్జీవన్‌రామ్ బీజేఆర్ యూత్‌పై ఈమని సతీష్ యూత్ విజయం సాధించాయి. పోటీల ఆర్గనైజర్ సెక్రటరీ నూతక్కి మాధవి, నూతక్కి హరికృష్ణ, ఏఎస్.ఐ రమేష్ పాల్గొన్నారు.

## సొంతిల్లు ఏర్పాటుచేసుకోండి

**తెనాలి టౌన్, న్యూస్‌టుడే:** రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండీ పి.అరుణ్ బాబు మంగళవారం తెనాలి మండలం బుర్రిపాలెంలో పర్యటించి గ్రామస్థులతో మాట్లాడారు. పీఎమ్ ఏవై పథకం ద్వారా సొంత పక్కా ఇంటి కలను సాకారం చేసుకోవాలని, ఆధునిక సాంకేతిక ద్వారా సంస్థ అండగా ఉంటుందని వివరించారు. అవగాహన కలిగించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అధికారులు జయరామాచారి, ప్రసాద్, భాస్కర్, బాలాజీ తదితరులు ఉన్నారు.

అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న అరుణ్‌బాబు

సంక్రాంతి శుభాకాంక్షలు

**గరుడాద్రి టవర్స్**

శివయ్య రైస్ మిల్ రోడ్, హెచ్.టి. కాన్వెంట్ ఆపోజిట్, పొన్నూరు

★ సిఆర్‌డి అప్రూవల్ మరియు రేరా
★ బ్రాండెడ్ మెటీరియల్స్‌తో వైజాగ్ స్టీల్స్ అండ్ అల్ట్రాటెక్ సిమెంట్
★ 25 ఇయర్స్ ఎక్స్‌పీరియన్స్ బిల్డర్
★ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్స్
★ మార్చిలో ఆక్యుపెన్సీ

**వుయ్యూరు కన్‌స్ట్రక్షన్స్**

సెల్: 98490 49842, 80961 25678


# ఈసారైనా.. పచ్చజెండా ఊపుతారా?

### ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల కోసం నిరీక్షణ ✤ ఆశలన్నీ బడ్జెట్ పైనే..

**పొన్నూరు, న్యూస్‌టుడే**

నిడుబ్రోలు రైల్వే స్టేషన్ నుంచి ఏడాదికి సుమారు 55 నుంచి 65 వేల మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఏడాదికి ప్రయాణికుల ద్వారా సుమారు రూ.3.75 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని అధికారులు వెల్లడించారు. నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌లో మచిలీపట్నం-తిరుపతికి వెళ్లే సింహపురి ఎక్స్‌ప్రెస్, గూడూరు- సికింద్రాబాద్‌కు వెళ్లే శేషాద్రి ఎక్స్‌ప్రెస్ నిలపాలని కొన్ని ఏళ్లుగా ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రయాణికులు ఆయా రైళ్లు ఎక్కాలంటే తెనాలి, బాపట్ల వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారి కోరిక మేరకు ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు, పార్లమెంటు సభ్యులకు ప్రయాణికుల సంఘ నేతలు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించారు.

✤ ఆదాయం మాత్రం రూ.కోట్లలో వస్తున్నప్పటికీ రైలు నిలుపుదలపై ఉన్నతాధికారులు పట్టించుకోవట్లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఇందులోనైనా నిడుబ్రోలు రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుతారని ప్రయాణికులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

**అనేకసార్లు వినతిపత్రాలు అందజేశాం**



ఈ ప్రాంతం నుంచి బెంగళూరుకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉన్నారు. శేషాద్రి ఎక్స్‌ప్రెస్ నిలుపుదలకు చర్యలు తీసుకోవాలని పలుమార్లు ప్రజా ప్రతినిధులకు, రైల్వేశాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేశాం. కానీ ఫలితం శూన్యం. **- షేక్ యాసీన్‌బాబా, పట్టణ అభివృద్ధి కమిటీ సమన్వయకర్త**

## ఖాతాలోని రూ.1.73 లక్షలు మాయం

**పెదకాకాని, న్యూస్‌టుడే:** ఓ వ్యక్తి బ్యాంకు ఖాతాలో రూ.1.73 లక్షలు సైబర్ నేరగాళ్లు మాయం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మిరాజ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు..అగతవరప్పాడు గ్రామానికి చెందిన మహమ్మద్ రౌఫ్ ఓ ప్రైవేటు బ్యాంకు క్రెడిట్ కార్డు వినియోగిస్తున్నారు. గతేడాది డిసెంబర్ 24వ తేదీన సైబర్ నేరగాడు ఫోన్ చేసి క్రెడిట్ కార్డు పరిమితి ఎక్కువ పెంచుతామని చెప్పడంతో అతడు అంగీకరించారు. సైబర్ నేరగాడు పంపిన లింక్‌ను తెరవడంతో ఖాతాలో ఉన్న నగదు మాయమైంది. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నగదు, బంగారం చోరీపై ఫిర్యాదు

**పొన్నూరు, న్యూస్‌టుడే:** పట్టణ పరిధిలోని షరాఫ్ బజారుకు చెందిన షేక్ జానీబాషా ఇంట్లో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి రూ.1.25 లక్షలు నగదు, 12 గ్రాముల బంగారం చోరీ చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు సీఐ వీరనాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బంగారపు గొలుసు అపహరణ

**తెనాలి టౌన్, న్యూస్‌టుడే:** తెనాలికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి సంక్రాంతి పండగ నేపథ్యంలో తమ స్వగ్రామం మున్నంగి వెళ్లడానికి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం తెనాలి బస్టాండ్‌కు వచ్చారు. రద్దీగా ఉన్న బస్సు ఎక్కే సమయంలో గుర్తు తెలియని దుండగుడు ఆయన కుమార్తె మెడ నుంచి బంగారపు గొలుసు లాక్కొని పరారయ్యాడు. గొలుసు విలువ సుమారు రూ.1.80 లక్షలు ఉంటుందని చంద్రశేఖర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ పోలీసులు తెలిపారు.

## కొలిక్కి వచ్చిన హత్య కేసు

**తెనాలి టౌన్, న్యూస్‌టుడే:** తెనాలి పట్టణ శివారులో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఏసీ మెకానిక్ హత్య కేసు కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. కేసులో మహిళతోసహా మరో నలుగురు నిందితులను పోలీసులు గుర్తించి తుది దశ విచారణ నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## సాహితీ రంగానికి దుర్గాప్రసాద్ విశేష సేవలు

**తెనాలి(కొత్తపేట):** ప్రజ్వలిత సాహితీ సంస్థ వ్యవస్థాపకులు, పట్టణ రంగస్థల కళాకారుల సంఘం మాజీ అధ్యక్షుడు నాగళ్ళ వెంకట దుర్గాప్రసాద్ సాహితీ, నాటకరంగాల అభివృద్ధికి విశేష కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు. వెంకటదుర్గాప్రసాద్ వర్ధంతి సందర్భంగా మంగళవారం బుర్రిపాలెంరోడ్డులోని ఆయన విగ్రహం వద్ద అభిమానులు, కళాకారులు నివాళులర్పించారు. కార్యక్రమంలో గరికపాటి సుబ్బారావు, కొండముది రమేష్, రామరాజు, సీతారామయ్య, డేవిడ్, కృష్ణారావు, వెంకట్, హకీంజానీ, బోసు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దుర్గాప్రసాద్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కళాకారులు

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్పీ జనార్దనరావు

**చేబ్రోలు, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెనాలి డీఎస్పీ జనార్దనరావు అన్నారు. మంగళవారం కేకే స్పిన్నింగ్ మిల్లులో నిర్బంధ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వద్ద మాదకద్రవ్యాలు ఉన్నాయా అనే కోణంలో తనిఖీలు నిర్వహించారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మహిళలతో గౌరవంగా ప్రవర్తించాలని చెప్పారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్టు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పొన్నూరు సీఐ కృష్ణయ్య, చేబ్రోలు ఎస్సైలు వీరనారాయణ, ఈశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సందడిగా సంక్రాంతి సంబరాలు

**న్యూస్‌టుడే బృందం:** సంక్రాంతి పండగ సందర్భంగా తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో మంగళవారం ముగ్గుల పోటీలు జరిగాయి. సంప్రదాయ సంబరాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు బహుమతులు అందించారు.

తెనాలి టౌన్: విజేతలకు బహుమతులు అందిస్తున్న మాధవి, రాజకుమారి తదితరులు

తెనాలి: మహిళా కళాశాలలో బొమ్మల కొలువు

పెదకాకాని: కోడి పుంజులతో ధూళిపాళ్ల

కొల్లిపర: మహిళలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు, అధికారులు

భాజపా ఆధ్వర్యంలో..

## మంత్రి మనోహర్‌కు అభినందన

**తెనాలి టౌన్, న్యూస్‌టుడే:** ధాన్యం కొనుగోళ్ల విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు కూటమి ప్రభుత్వంలో న్యాయం జరిగిందని, ఇందులో కీలక పాత్ర పోషించినందుకు రైతుల తరపున మంత్రి నాదెండ్ల మనోహర్‌ను సత్కరించినట్లు అంగలకుదురు గణేష్ యూత్ ప్రతినిధి వీరవల్లి మురళి తెలిపారు. తెనాలిలోని కార్యాలయంలో మంగళవారం మనోహర్‌ను అభినందించిన వారిలో కనగాల నాగభూషణం, కన్నెగంటి మురళి, సలాం, సాంబశివరావు ఉన్నారు.

## కిసాన్ సభలు జయప్రదం చేయండి

**దుగ్గిరాల, న్యూస్‌టుడే:** గుంటూరులో ఈ నెల 29 నుంచి నిర్వహించే కిసాన్ సభలను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్న శివశంకర్ అన్నారు. స్థానిక శివాలయం కూడలి వద్ద ఈ మేరకు కరపత్రాలను వ్యకాసం రాష్ట్ర నాయకులు ఈమని అప్పారావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. రైతు ఉద్యమాలతో నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్న కేంద్రం.. మళ్లీ వాటిని అమలు చేయాలని చూస్తుందన్నారు. వ్యకాసం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఆటో డ్రైవర్‌పై దాడి

### నిందితుల అరెస్ట్, రౌడీషీట్లు తెరిచిన పోలీసులు

**తెనాలి టౌన్, న్యూస్‌టుడే:** మద్యం మత్తులో ఆటో డ్రైవర్‌పై దాడి చేసిన కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన తెనాలి పోలీసులు వారిపై రౌడీషీట్లు తెరిచారు. తెనాలి త్రీటౌన్ పోలీస్ స్టేషన్లో మంగళవారం సీఐ సాంబశివరావు తెలిపిన వివరాల మేరకు..ఈనెల 8వ తేదీ సాయంత్రం స్థానిక రేపల్లె గేటు సమీపంలో భానుప్రసాద్, చంద్రమౌళి, భువనేశ్వర్, వెంకటరమణ అధికంగా మద్యం తాగి రోడ్డుపై తూలుతూ హడావుడి చేస్తున్నారు. అదే సమయంలో తన ఆటోతో అటుగా వచ్చిన భవానీశంకర్ ఈ నలుగురు ఆటోపై పడబోతుండగా కొంచెం పక్కకు వెళ్లండంటూ కోరాడు. దాంతో ఈ నలుగురు ఆటో డ్రైవర్‌ను దుర్భాషలాడి, అతనిని తీవ్రంగా కొట్టి, రూ.5 వేల నగదు, చరవాణి లాక్కుని, అతని ఆటో బలవంతంగా తీసుకుని, దానిలోనే అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. వీరిపై రౌడీషీట్లు తెరుస్తున్నామని, నిందితుల్లో భానుప్రసాద్‌పై గతంలోనూ కొట్లాట కేసు ఉందని సీఐ వివరించారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ సాంబశివరావు


**జన్మదిన శుభాకాంక్షలు**

CMD (ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్)

**శ్రీ కీర్తి హాస్పిటల్**
పొన్నూరు

**డా. శివ కుమార్. ఎం.**
MBBS, MD (Gen-Med), PGDCC, FCD
జనరల్ ఫిజీషియన్ & క్లినికల్ కార్డియాలజి

డాక్టర్ గారికి జన్మదిన శుభ సందర్భంగా
మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.
ప్రజల ఆరోగ్యమే పరమావధిగా, నిరంతరంగా సేవలందిస్తూ,
మానవతా విలువలతో వైద్య వృత్తికి ఆదర్శంగా
నిలుస్తున్న మీ సేవలు ప్రశంసనీయమైనవి.
మధుమేహం మరియు గుండె జబ్బుల చికిత్సల్లో
మీరు అందిస్తున్న నాణ్యమైన వైద్యం ద్వారా అనేక కుటుంబాలకు
మీరు ఆశ, ధైర్యం, ఆరోగ్యం ప్రసాదించారు.

మీరు చూపుతున్న:
* ప్రజల పట్ల మీ సేవాభావం
* రోగుల పట్ల మీ కరుణామయమైన దృక్పథం
* నైతికతతో కూడిన వైద్య విధానం
* సమాజ ఆరోగ్యం కోసం మీ అంకితభావం
అనేక మందికి ప్రేరణగా నిలుస్తున్నాయి.

ఈ జన్మదిన సందర్భంగా దేవుడు మీకు దీర్ఘాయుష్షు,
ఉత్తమ ఆరోగ్యం, ఇంకా ఎన్నో విజయాలు ప్రసాదించాలని,
ఇదే విధంగా మీరు మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో ముందుండి,
సమాజానికి వెలుగుగా నిలవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము.

*With warm regards*
**DR. KEERTHY.C**
MBBS, MS (GEN-SURG) FIAGES, FCD, LAPAROSCOPIC SURGEON
"ALL STAFF MEMBERS"
SRI KEERTHY HOSPITAL - PONNUR

# గుంటూరు తూర్పు

## మాతృశ్రీ చిల్డ్రన్స్ హోమ్‌లో అన్నదానం

**పట్నంబజారు, న్యూస్‌టుడే:** పేదల అభ్యున్నతికి సేవా సంస్థలు ముందుకు రావాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జుజ్జూరు శ్రీనివాసరావు అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పింఛనుదారుల సేవా సంఘంతో కలిసి మంగళవారం రవీంద్రనగర్‌లోని మాతృశ్రీ చిల్డ్రన్స్ హోమ్‌లో పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కేవీ నారాయణ, ఇ.ఉమామహేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, సుజాత, ఎం.వినయ్‌కుమార్, ఎస్.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..** 10 AM to 1 PM
94406 38515, 80085 73097

**స్పందన:** ★ గాంధీనగర్ ప్రధాన రోడ్డు కాలువల్లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు నాగూర్‌మీరా 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఐకాజ్‌కు తెలియజేయడంతో కాలువల్లో పూడికలు తీయించారు. ★ వెంగళరావునగర్ మూడోలైన్‌లో వీధుల్లో చెత్తకుప్పలు తొలగించకపోవడంతో అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు అనిల్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారులకు తెలియజేయడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

## ఆకట్టుకున్న సాంస్కృతిక సంబరాలు

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** జీఎంసీ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం బృందావన్‌గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు మంగళవారం ఆకట్టుకున్నాయి. సాయంత్రం పిల్లలు గాలిపటాలు ఎగరేశారు. మహిళల కోలాటం, మిమిక్రీ, రెయిన్‌బో డాన్స్ అకాడమీ వారి నృత్యాలు, ఆర్కెస్ట్రా, తంబోలా గేమ్‌లు అలరించాయి.

## ఏఐఎస్ఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న అజయ్‌కుమార్, మాల్యాద్రి, అరుణ్‌కుమార్, హనుమంతరావు, రంగారెడ్డి, చైతన్య

**గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 2026 సంవత్సర కాలమానిని మంగళవారం కొత్తపేటలోని కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్, జిల్లా, నగర కార్యదర్శులు మాల్యాద్రి, అరుణ్‌కుమార్, నాయకులు హనుమంతరావు, రంగారెడ్డి, శ్రీనివాసరావు, చైతన్య, యశ్వంత్, ప్రణీత్, అజయ్, సాయి, వెంకట్ పాల్గొన్నారు.

## సీఐటీయూ నాయకుల నిరసన

నిరసన తెలుపుతున్న లక్ష్మీనారాయణ, ముత్యాలరావు, శ్రీనివాసరావు, దీవెనరావు, ఖాసిం

**నెహ్రూనగర్, న్యూస్‌టుడే:** సీఐటీయూ నాయకులు మంగళవారం కార్మిక శాఖ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను ఆ విభాగ కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలన్నారు. అలా కాకుండా ప్రభుత్వ ప్రచారానికి ఖర్చు చేయాలని నిర్ణయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాలరావు, శ్రీనివాసరావు, దీవెనరావు, ఖాసింవలి, కోటేశ్వరరావు, హసన్, రాము, నారాయణ పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ మార్గాలున్నాయిగా...

న్యూస్‌టుడే - పట్నంబజారు

**ట్రాఫిక్ రద్దీ తప్పించుకునేందుకు ఉపయోగిస్తే మేలు**

**శం**కర్‌విలాస్ పైవంతెన నిర్మాణ పనుల నేపథ్యంలో తూర్పు నియోజకవర్గ పరిధిలోని బస్టాండ్ సెంటర్, నాజ్ సెంటర్, పాతబస్టాండ్ సెంటర్, పట్నంబజారు, ఏటుకూరు రోడ్డు, కొత్తపేట, మూడువంతెనల సెంటర్ ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తోంది. వాహనాల రాకపోకల క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపడుతున్నా ఫలితం ఉండడం లేదు. గుంటూరు నగరంలో వస్త్ర దుకాణాలు, ఆసుపత్రులు, సినిమా థియేటర్లు, హోటళ్లు, హోల్‌సేల్ వ్యాపార సముదాయాలు ఎక్కువ. ఈ ప్రాంతాలన్నీ నిత్యం రద్దీగా ఉంటాయి. ఒకే దారిలో రాకపోకల వల్ల సమస్యలొస్తున్నాయని సాక్షాత్తూ ట్రాఫిక్ పోలీసులే చెబుతున్నారు.

★ **బస్టాండు సెంటర్ నుంచి కొత్తపేట వెళ్లేందుకు** వాహనదారులంతా ఓల్డ్‌క్లబ్ రోడ్డు వైపు నుంచి రాకపోకలు కొనసాగిస్తున్నారు. బస్టాండు వద్ద నుంచి గుంటూరు వారితోట, పొత్తూరివారితోట, మాయాబజారు, గౌరీమఠం సెంటర్ల మీదుగా కొత్తపేటకు చేరుకోవచ్చు.

★ **పాతబస్టాండు సెంటర్ నుంచి నాజ్ సెంటర్ వెళ్లేందుకు** వాహనచోదకులు మార్కెట్ మీదుగా రాకపోకలు చేయటంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభిస్తోంది. హిమని సెంటర్ నుంచి కృష్ణమహల్ రోడ్డు మీదుగా నాజ్ సెంటర్‌కు చేరుకోవచ్చు.

★ బస్టాండు సెంటర్ నుంచి పొత్తూరివారితోటలో నుంచి నాజ్‌సెంటర్‌కు వెళ్లవచ్చు.

★ **ఎత్తురోడ్డు సెంటర్ నుంచి మూడువంతెనల సెంటర్‌కు** వెళ్లేందుకు ప్రజలంతా రాజీవ్‌గాంధీభవన్ సెంటర్ మీదుగా వెళ్లటంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎత్తు రోడ్డు సెంటర్ నుంచి నగరంపాలెం సెంటర్ మీదుగా రమేష్ ఆసుపత్రి వైపు నుంచి నాజ్ సెంటర్‌కు చేరుకోవచ్చు. ఎత్తురోడ్డు సెంటర్ నుంచి కోనేరురోడ్డు మీదుగా హిమనిసెంటర్ వైపు నుంచి జిన్నాటవర్ సెంటర్ మీదుగా నాజ్‌సెంటర్‌కు వెళ్లవచ్చు.

★ ప్రత్యామ్నాయ దారుల్లో వెళ్తే ప్రధాన రహదారుల్లో కొంతమేర ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని తూర్పు విభాగపు ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ చెప్పారు.

## సంక్రాంతి సందడి... సంబరాల సిరి

సంక్రాంతి సంబరాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నసీర్, కోవెలమూడి రవీంద్ర, గాదె వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** జీఎంసీ ఆధ్వర్యంలో తొలిసారిగా తూర్పు నియోజకవర్గంలోని కాకుమానువారి తోట వెల్ఫేర్ సెంటర్ (నారా చంద్రబాబునాయుడు క్రీడా ప్రాంగణం)లో సంక్రాంతి సంబరాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. వీటిని మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. తొలిరోజు వేడుకలను ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. కర్రాబిళ్ల, ఏడు పెంకులాట, గాలిపటాలను ఎగరేసేందుకు వంటి క్రీడల్లో పాల్గొని స్థానికులను ఉత్సాహపరిచారు. ముగ్గుల పోటీల్లో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మ్యాజికల్ నైట్ నిర్వహించగా సినీ గీతాలతో గాయకులు అలరించారు. ★ **ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ..** 40 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న వెల్ఫేర్ సెంటర్ స్థలాన్ని శుభ్రం చేసి మన గుంటూరు - మన సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని చెప్పారు. ★ **మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ..** అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉన్న వెల్ఫేర్ సెంటర్ ప్రాంగణాన్ని సంక్రాంతి సంబరాల కోసం శుభ్రం చేయించామన్నారు. రానున్న కాలంలో వాకింగ్ ట్రాక్, ఇతర క్రీడా సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంప్రదాయాలను నేటితరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ★ జీఎంసీ సంక్రాంతి సంబరాల్లో భాగంగా బీఆర్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. మొత్తం ఎనిమిది జట్లు రాగా నాలుగు నాకౌట్ మ్యాచ్‌లు నిర్వహించారు. గెలుపొందిన వారికి బుధవారం సెమీఫైనల్, ఫైనల్స్ ఉంటాయి.

ముగ్గుల పోటీల్లో మహిళలు

### ముగ్గుల పోటీలకు విశేష స్పందన

**నెహ్రూనగర్, న్యూస్‌టుడే:** ఆయుశెట్టి సీతారామయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంగళవారం నెహ్రూనగర్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. పోటీల్లో ప్రతిభ చూపిన వారికి డిప్యూటీ మేయర్ సజీల, ట్రస్ట్ వ్యవస్థాపకుడు, కార్పొరేటర్ ఆయుశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

బహుమతులు అందిస్తున్న డిప్యూటీ మేయర్ సజీల

**ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో)** టమాట 27, వంగ 24, బెండ 39, పచ్చిమిర్చి 30, కాకర 35, క్యాబేజీ 23, బీర 42, దొండ 40, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 27, గోరుచిక్కుళ్లు 39, దోస 38, పొట్ల 30, చామ 23, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర రూ.5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 35, క్యారెట్ 50, ఆలూ 75, ఫ్రెంచ్ బీన్స్ 55, సొర 15, అరటి 8. - న్యూస్‌టుడే, పట్నంబజారు

## నెహ్రూనగర్‌లో కట్టడి... ముట్టడి

మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్. పక్కన సీఐలు వీరయ్యచౌదరి, వెంకటప్రసాద్ తదితరులు

**నెహ్రూనగర్, న్యూస్‌టుడే:** నెహ్రూనగర్‌లో మంగళవారం ఉదయం పోలీసులు కట్టడి.. ముట్టడి (కార్డన్ సెర్చ్) నిర్వహించారు. తూర్పు డీఎస్పీ అబ్దుల్ అజీజ్, కొత్తపేట, పాతగుంటూరు సీఐలు వీరయ్య చౌదరి, వెంకటప్రసాద్, ఎస్సైలు, సుమారు 50 మంది పోలీసులు ఆయా ప్రాంతాల్లోని అనుమానిత నివాసాల్లో తనిఖీలు చేశారు. పాత నేరస్థులు, రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్ల కార్యకలాపాలపై ఆరా తీశారు. సరైన పత్రాల్లేని 41 వాహనాలను జప్తు చేశారు. అనంతరం సంకల్పంలో భాగంగా స్థానికులు, వాహనదారులతో సమావేశం నిర్వహించారు. డీఎస్పీ అజీజ్ మాట్లాడుతూ గంజాయి, మత్తుపదార్థాలు వినియోగించినా.. రవాణా చేసినా.. అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తపేట సీఐ వీరయ్యచౌదరి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టిసారించాలని సూచించారు. పాతగుంటూరు సీఐ వెంకటప్రసాద్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ ఎవరైనా అమ్ముతుంటే 112కు లేదా టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

## బస్టాండు కిటకిట

**పట్నంబజారు, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండుగ నేపథ్యంలో మంగళవారం బస్టాండు ప్రాంగణం ప్రయాణికులతో కిటకిటలాడింది. రద్దీ దృష్ట్యా ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. మాచర్ల, పిడుగురాళ్ల, నరసరావుపేట, విజయవాడ, బాపట్ల, చీరాల, తెనాలి ప్రాంతాలకు వెళ్లే వారు తగినన్ని బస్సులు లేక ఇబ్బందులకు గురయ్యారు. కొన్ని రూట్లలో తగినన్ని బస్సుల్లేక కొంతమంది ప్రయాణికులు రైల్వే స్టేషన్‌కు పరుగులు తీశారు. గుంటూరులోని హోల్‌సేల్ వస్త్ర సముదాయంలో వస్త్రాలు కొనుగోలు చేసేందుకు మహిళలు పెద్దసంఖ్యలో ఉచిత బస్సుల్లో గుంటూరుకు చేరుకున్నారు. దీంతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళల రద్దీ గణనీయంగా పెరిగింది. మంగళవారం 90వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

## కనులపండువగా గోదాదేవి కల్యాణోత్సవం

**నెహ్రూనగర్, న్యూస్‌టుడే:** అగ్రహారంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గోదాదేవి కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఈవో ఆంజనేయాచార్యులు ఉత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## మహిళలకు ఆటల పోటీలు

**గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** దేవాదాయ శాఖకు చెందిన అన్నదాన సమాజం ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. లెమన్‌స్పూన్, మ్యూజికల్‌ఛైర్ తదితర పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ఈవో శ్రీనివాస్, యోగా శిక్షకులు కోటేశ్వరరావు బహుమతులు అందించారు.

## ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ ఏదీ?

పాతగుంటూరు వినోభనగర్ రైల్వే క్యాబిన్ రోడ్డులో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. దీనిచుట్టూ ఫెన్సింగ్ లేకపోవటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే విద్యుత్తు అధికారులు స్పందించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పట్నంబజారు

## అధిక వడ్డీలకు ఆశపడి మోసపోవద్దు

మాట్లాడుతున్న సీఐడీ డీఎస్పీ సునీల్, డీఎస్పీ గోలి లక్ష్మయ్య, ఏపీపీ సుకుమార్

**నెహ్రూనగర్, న్యూస్‌టుడే:** అధిక వడ్డీ ఆశతో అనధికారిక కంపెనీల్లో పెట్టుబడులు పెట్టొద్దని సీఐడీ గుంటూరు రీజియన్ డీఎస్పీలు సునీల్, గోలి లక్ష్మయ్య మహిళలకు సూచించారు. సీఐడీ డీజీ రవిశంకర్ ఆదేశాలతో మంగళవారం గుంటూరులోని ఆ శాఖ కార్యాలయంలో పొదుపు సంఘాలు, వివిధ రంగాల మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీలు మాట్లాడుతూ... డిపాజిట్ చేసిన మొత్తం కొద్దికాలంలోనే రెట్టింపు అవుతుందని ఎవరైనా చెబితే నమ్మొద్దన్నారు. అభయ, అక్షయ, అగ్రిగోల్డు తదితర సంస్థలు తక్కువ సమయంలో ఎక్కువ వడ్డీ ఇస్తామంటూ మోసగించిన ఉదంతాలను గుర్తు చేశారు. ప్రభుత్వ అనుమతి ఉన్న సంస్థలు, బ్యాంకుల్లోనే నగదును భద్రపరచుకోవాలని తెలియజేశారు. ఏపీ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల పరిరక్షణ చట్టం గురించి సీఐడీ ఏపీపీ సుకుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో సీఐలు సంజీవకుమార్, తిరుమలరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆటోలో నగల బ్యాగ్.. భద్రంగా యజమాని చెంతకు

మహిళకు బంగారు నగలు అందిస్తున్న సీఐ వీరయ్య చౌదరి

**నెహ్రూనగర్, న్యూస్‌టుడే:** ఆటోలో మరచిపోయిన బంగారు నగలను కొత్తపేట పోలీసులు మూడు గంటల్లో గుర్తించి మంగళవారం బాధిత మహిళకు అందించారు. పట్టాభిపురంలో ఆటో ఎక్కిన ఓ మహిళ గాంధీ పార్కు వద్ద దిగారు. బంగారు నగలు ఉన్న బ్యాగ్‌ను ఆటోలో మర్చిపోయారు. అప్పటికే ఆటో వెళ్లిపోయింది. బ్యాగ్‌లో రూ. 5 లక్షల విలువైన నగలు ఉన్నాయని ఆ మహిళ కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ వీరయ్యచౌదరి వెంటనే స్పందించారు. క్రైం పోలీసులు జానీబాషా, శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, డేగల కోటేశ్వరరావు సీసీ కెమెరాలను పరిశీలించి ఆటోను గుర్తించారు. అందులోని బ్యాగ్ స్వాధీనం పరచుకొని ఆ మహిళకు అందించడంతో ఆమె పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో ఢీకొని వృద్ధుడి మృతి

**గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** ఆటో ఢీకొన్న ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందినట్టు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 12న రాత్రి ఏటీ అగ్రహారం 13వ వీధిలో ఈ ప్రమాదం జరిగినట్టు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు పశ్చిమ ట్రాఫిక్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

## ఆటవిడుపు @ సరస్

### సెలవులతో తరలివస్తున్న నగరవాసులు

**కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ. దూర ప్రాంతాల్లో ఉన్న బంధువులు సైతం సొంతూళ్లకు తిరిగొచ్చారు. అందులోనూ పిల్లలకు సెలవు లభించడంతో గుంటూరు నల్లపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన సరస్ ప్రదర్శనకు నగరవాసులు ఆటవిడుపుగా తరలివస్తున్నారు. ప్రదర్శన తిలకించేందుకు మాత్రమే కాకుండా అక్కడి ఆహార పదార్థాల రుచి చూసేందుకు, పిల్లలను కాసేపు ఆటలాడించేందుకు, ప్రశాంత వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించేందుకు నగరవాసులు సరస్ ప్రదర్శన వేదికగా నిలిచింది. ముందుగా సరస్ ప్రదర్శనలో నచ్చిన వస్తువులను కొనుగోలు చేసిన అనంతరం పిల్లలను అమ్యూజియం పార్కులో కాసేపు ఆటలాడించి.. చివరిగా ఫుడ్‌కోర్టులో ఆహార పదార్థాల సంగతి తెలుస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా తోడవ్వడంతో సాయంత్రం వేళ సరస్ ప్రదర్శన ప్రజలతో సందడిగా మారుతోంది.

చిల్డ్రన్ హోం చిన్నారులతో కలెక్టర్ తమీమ్ అన్సారియా

**చిల్డ్రన్ హోం పిల్లలు..** జిల్లా పాలనాధికారి సూచనలతో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ హోంలోని చిన్నారులను మంగళవారం సరస్ ప్రదర్శనకు తీసుకొచ్చారు. వారికి కావాల్సిన ఆట వస్తువులను ఇప్పించిన అనంతరం అక్కడే ఉన్న పార్కులో ఆటలాడించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం సాయంత్రం ప్రదర్శన వద్ద పరిస్థితులు పరిశీలించారు. ప్రదర్శన నిర్వహిస్తున్న వారికి అందుతున్న సదుపాయాలతో పాటు సందర్శకులకు ఇబ్బందులు లేకుండా ఉండేలా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని డీఆర్డీఏ అధికారులకు సూచించారు. పండగ రోజులు కావడంతో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జనవరి 18వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగుతుందని తెలిపారు.

డప్పు ప్రదర్శనలో కర్నూలు జిల్లా కళాకారులు

### ప్రేక్షకులను కట్టిపడేసిన జానపద నృత్యాలు

సరస్ వేదికగా రోజూ సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు సాగుతున్నాయి. తెలంగాణ డక్కలి మంగళవారి బాలమురళీకృష్ణ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో నాదస్వరం ప్రదర్శించారు. కర్నూలు జిల్లా నుంచి వచ్చిన డప్పు కళాకారుల విన్యాసాలు, విశాఖపట్నం రేడియో జాకీ సత్య, అనూష, జక్కీ, సినీ, జానపద గీతాలు ఆలపించారు. ఆలూరు కళాకారుల కూచిపూడి జానపద నృత్యాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి.

## పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించండి

మాట్లాడుతున్న సత్యనారాయణ

**గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి 46 వేల క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తపేటలోని కార్యాలయంలో జిల్లా నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. సంక్షేమ బోర్డు నిధులను ప్రచార ఆర్భాటానికి వాడుకోవడం సరికాదన్నారు. జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర అధ్యక్షుడు రావుల అంజిబాబు పాల్గొన్నారు.

## విద్యుత్తు ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

కార్యక్రమంలో ఎస్ఈ రమేష్ తదితరులు

**గుంటూరు నగరం, న్యూస్‌టుడే:** ఏపీఎస్ ఈబీసీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను మంగళవారం ఆవిష్కరించారు. సంగడిగుంటలోని విద్యుత్తు భవన్‌లో ఎస్ఈ రమేష్ వాటిని ఆవిష్కరించారు. జిల్లా రీజినల్ సెక్రటరీ చంద్రశేఖర్, ప్రెసిడెంట్ సారథి, వైస్ ప్రెసిడెంట్ రాజమోహన్, టౌన్ అధ్యక్షుడు రామ్ ప్రభాకర్, కార్యదర్శి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆపరేటర్ల ఇష్టారాజ్యం

పట్టాభిపురం, న్యూస్‌టుడే



**తె**లుగు ప్రజలు ఇంటిల్లిపాదీ ఆనందంగా చేసుకునే పెద్ద పండగ సంక్రాంతి. ఎక్కడున్నా.. సొంతూరు వచ్చి సందడి చేస్తారు. దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు బస్సుల ఆపరేటర్లు ఇష్టారాజ్యంగా ఛార్జీలు పెంచేసి ప్రయాణికులను నిలువు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాలకు రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. సంక్రాంతి కావడం.. గుంటూరు వచ్చేవారు ఎక్కువగా ఉండటంతో డిమాండ్ అదే స్థాయిలో ఉంది. రైళ్లల్లో బెర్తులు ఎప్పుడో నిండిపోవడంతో ప్రత్యామ్నాయంగా బస్సుల్నే ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించి ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులు ఛార్జీలు అమాంతం పెంచేసి అడ్డగోలుగా వసూళ్లు చేస్తున్నారు.

**అదనపు భారమే....**

పొరుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో జిల్లాకు చెందిన ఎంతో మంది వివిధ రకాల ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. అదేవిధంగా ఉన్నత చదువుల నిమిత్తం విద్యార్థులు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం వంటి నగరాలకు వెళ్లారు. పండగకు ఇంటికొచ్చి బంధుమిత్రులతో సరదాగా గడుపుదామని వివిధ నగరాల నుంచి పయనమవుతున్న వారిని ట్రావెల్స్ బస్సుల ఆపరేటర్లు ఛార్జీల రూపంలో దండుకుంటున్నారు. ఆర్టీసీ బస్సులతో పోలిస్తే కొంత మేరకు సౌకర్యాలు మెరుగ్గా ఉండడంతో ఛార్జీలు అదనంగా వసూలు చేస్తుంటారు.

**గుంటూరుకు ట్రావెల్స్ బస్సు ఛార్జీలు (రూ.ల్లో) ఇలా..**

| ఎక్కడి నుంచి | సాధారణ రోజుల్లో | సంక్రాంతి సందర్భంగా |
|---|---|---|
| హైదరాబాద్ | 700- 900 | 1000-2000 |
| విశాఖ | 1000 -1500 | 2000-3000 |
| చెన్నై | 1400-1600 | 2000-3500 |
| బెంగళూరు | 1800-2200 | 3000-4000 |

రూ.100, రూ.200 అదనంగా వసూలు చేసినా ఇబ్బంది లేదని, దాదాపు రెట్టింపు అడుగుతున్నారంటున్నారు. సొంత ఊరికి రావాలనే ఉత్సుకతతో అడిగినంత సొమ్ము ముట్టజెప్పి టిక్కెట్లు బుక్ చేసుకుంటున్నారు. తిరిగే వెళ్లే సమయంలో టిక్కెట్లు దొరుకుతాయో.. లేదోనని ఇప్పుడే బుక్ చేసుకుంటున్నట్లు ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తెలిపారు. సాధారణంగా ఆదివారాల్లో డిమాండ్ బాగా ఉంటుంది. సంక్రాంతి తర్వాత తిరుగు ప్రయాణం ఆదివారం కలిసి రావడంతో డిమాండ్ మరీ ఎక్కువైంది. దీంతో ప్రైవేటు బస్సు ఆపరేటర్ల వ్యవహారం ఆడిందే ఆట.. పాడిందే పాటగా తయారైంది. అధికారులు దాడులు చేస్తున్నా.. మళ్లీ షరా మామూలుగానే మారిపోతుంది. అదనపు ఛార్జీల వసూళ్లు భారంగా మారిందని చెన్నైలో ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థి ఒకరు వాపోయారు.

## అవసరం మేరకే భూమిని సేకరించాలి

**గోరంట్ల, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ఔటర్ రింగ్‌రోడ్డుకు సేకరిస్తున్న భూమిలో అవసరం మేరకే తీసుకోవాలని వైకాపా పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని వైకాపా జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అధినేత జగన్ రాజధానికి, అందుకు అనుసంధానంగా నిర్మిస్తున్న రోడ్లకు వ్యతిరేకం కాదన్నారు. రైతులను ఎక్కువ నష్టపెట్టకుండా ఎంత అవసరమో అంతే భూమిని తీసుకుని నిర్మించాలని తెలిపారన్నారు. కనీసం గ్రామసభలు నిర్వహించకుండా, ఎటువంటి నోటీసులు లేకుండా 80 ఎకరాలు అవసరమైన ప్రాంతంలో 650 ఎకరాలకు మార్కింగ్ చేయడం సరికాదన్నారు. ఇదే విషయంలో రైతులు జగన్‌ను కలిసేందుకు ముందుకొస్తే సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు.

## బంగారు గొలుసుల దొంగ అరెస్టు

**గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** బంగారు గొలుసులు తెంచుకెళ్లే దొంగ (చైన్ స్నాచర్)ను కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం నిందితుని వివరాలను సీఐ వీరయ్యచౌదరి తెలిపారు. చేబ్రోలు మండలం వేజండ్లకు చెందిన బొజ్జ గోపి చెడు వ్యసనాలకు బానిసై అప్పులు చేశాడు. క్రమేణా దొంగతనాలకు అలవాటుపడ్డాడు. ఈ నెల 7న రాత్రి కొత్తపేట మెడికల్ కాంప్లెక్స్ వద్ద, 9న రాత్రి శీలంవారి వీధిలో మహిళల మెడల్లో బంగారు గొలుసులు తెంచుకెళ్లిన ఘటనలపై బాధితులు కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ అజీజ్ ఆధ్వర్యంలో సీఐ వీరయ్యచౌదరి కేసులు దర్యాప్తు చేశారు. ఎస్సై రమేష్, సిబ్బంది నిఘా నేత్రాల్లోని దృశ్యాల ఆధారంగా నిందితుడు గోపిగా గుర్తించారు. మంగళవారం కొత్తపేటలో అతన్ని అరెస్టు చేసి 40 గ్రాముల బంగారు చైను, 2 గ్రాముల మంగళసూత్రం జప్తు చేసినట్లు సీఐ తెలిపారు.


**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**
**తాడికొండ బ్రాంచి**
డోర్ నెం.16-121, రావిచెట్టు సెంటర్ దగ్గర, తాడికొండ గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా, ఏ.పి., 522236, మెయిల్: vjtako@bankofbaroda.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తిపై)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 8(1)వ నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **బ్యాంక్ ఆఫ్ బరోడా, అరండల్‌పేట బ్రాంచి, గుంటూరు** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, సెక్షన్ 13(12) లోని రూలు 3 ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు: శ్రీ పూషడపు వెంకట సురేష్ బాబు, తండ్రి: శ్రీ నారాయణరావు,** ఫ్లాట్ నెం.ఎ, 2వ అంతస్తు, శ్రీ మాత్రేనమహ అపార్ట్‌మెంట్స్, 4వ లైను, సంపత్‌నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004, వారికి నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.05.10.2025 నాటికి రూ.75,37,946.63 (అక్షరాల డెబ్బైఐదు లక్షల ముప్పైఏడు వేల తొమ్మిది వందల నలభైఆరు రూపాయలు మరియు పైసలు అరవై మూడు మాత్రమే) ప్లస్ ది.06.10.2025 నుండి వర్తించని వడ్డీ ప్లస్ చెల్లించునాటికి వర్తించు ఇతర ఛార్జీలు** మొ॥నవి నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.10.10.2025 న డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

సదరు మొత్తాన్ని ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారు చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలనువినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.08-01-2026**న **స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా బకాయిసొమ్ము **తేది.05.10.2025 నాటికి రూ.75,37,946.63 (అక్షరాల డెబ్బైఐదు లక్షల ముప్పైఏడు వేల తొమ్మిది వందల నలభైఆరు రూపాయలు మరియు పైసలు అరవై మూడు మాత్రమే) ప్లస్ ది.06.10.2025 నుండి వర్తించని వడ్డీ ప్లస్ చెల్లించునాటికి వర్తించు ఇతర ఛార్జీలు బ్యాంక్ ఆఫ్ బరోడా, తాడికొండ బ్రాంచి** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీత, హామీదారు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

**స్థిరాస్తి వివరణ**

**షెడ్యూలు-ఎ :** గుంటూరు జిల్లా, రేపల్లె సబ్ జిల్లా, బేతపూడి గ్రామము, బేతపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని డి.నెం.455/2 లోని ఎ.1-64 సెంట్ల విస్తీర్ణము అందులోని 210 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలము నందు అన్ని ఉపకరణములతో నిర్మించిన గ్రౌండ్, 1వ మరియు 2వ అంతస్థులు గల ఆర్.సి.సి. రూఫ్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు :** షేక్ జబీవుల్లాకు చెందిన భూమి -63'-10", **దక్షిణం** : 12 అ॥ల ఉమ్మడి వెడల్పు గల రోడ్డు -30'-8", **పడమర :** పఠాన్ మహబూబ్ ఖాన్‌కు చెందిన భూమి-63'-0", **ఉత్తరం** : 12 అ॥ల ఉమ్మడి వెడల్పుగల రోడ్డు -29'-6".
**ఈ హద్దుల మధ్యగల 210 చ॥గ॥లు లేదా 176-4 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము అందులో నిర్మించిన డి.నెం.7-777 లోని గ్రౌండ్, 1వ మరియు 2వ అంతస్థులు గల ఆర్.సి.సి. రూఫ్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ అందులోని అన్ని ఫిక్చర్స్‌తో సహా ఆస్తి.**

స్థలం : తాడికొండ
తేది: 08-01-2026

సం/- చీఫ్‌మేనేజర్ & అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ బరోడా, తాడికొండ బ్రాంచి, గుంటూరు జిల్లా.


(c) eenadu

# గుంటూరు పశ్చిమ

## ప్రైవేటు ఆపరేటర్ల ఇష్టారాజ్యం

### ప్రయాణికుల నుంచి అడ్డగోలు వసూళ్లు

**పట్టాభిపురం, న్యూస్‌టుడే:** తెలుగు ప్రజలు ఇంటిల్లిపాదీ ఆనందంగా చేసుకునే పెద్ద పండగ సంక్రాంతి. ఎక్కడున్నా.. సొంతూరు వచ్చి సందడి చేస్తారు. దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు బస్సుల ఆపరేటర్లు ఇష్టారాజ్యంగా ఛార్జీలు పెంచేసి ప్రయాణికులను నిలువు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాలకు రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. సంక్రాంతి కావడం.. గుంటూరు వచ్చేవారు ఎక్కువగా ఉండటంతో డిమాండ్ అదే స్థాయిలో ఉంది. రైళ్లల్లో బెర్తులు ఎప్పుడో నిండిపోవడంతో ప్రత్యామ్నాయంగా బస్సుల్నే ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించి ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులు ఛార్జీలు అమాంతం పెంచేసి అడ్డగోలుగా వసూళ్లు చేస్తున్నారు.

**అదనపు భారమే..**

పొరుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో జిల్లాకు చెందిన ఎంతో మంది వివిధ రకాల ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. అదేవిధంగా ఉన్నత చదువుల నిమిత్తం విద్యార్థులు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం వంటి నగరాలకు వెళ్లారు. పండగకు ఇంటికొచ్చి బంధుమిత్రులతో సరదాగా గడుపుదామని వివిధ నగరాల నుంచి పయనమవుతున్న వారిని ట్రావెల్స్ బస్సుల ఆపరేటర్లు ఛార్జీల రూపంలో దండుకుంటున్నారు. ఆర్టీసీ బస్సులతో పోలిస్తే కొంత మేరకు సౌకర్యాలు మెరుగ్గా ఉండడంతో ఛార్జీలు అదనంగా వసూలు చేస్తుంటారు. రూ.100, రూ.200 అదనంగా వసూలు చేసినా ఇబ్బంది లేదని, దాదాపు రెట్టింపు అడుగుతున్నారంటున్నారు. సొంత ఊరికి రావాలనే ఉత్సుకతతో అడిగినంత సొమ్ము ముట్టజెప్పి టిక్కెట్లు బుక్ చేసుకుంటున్నారు. తిరిగే వెళ్లే సమయంలో టిక్కెట్లు దొరుకుతాయో.. లేదోనని ఇప్పుడే బుక్ చేసుకుంటున్నట్లు ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తెలిపారు. సాధారణంగా ఆదివారాల్లో డిమాండ్ బాగా ఉంటుంది. సంక్రాంతి తర్వాత తిరుగు ప్రయాణం ఆదివారం కలిసి రావడంతో డిమాండ్ మరీ ఎక్కువైంది. దీంతో ప్రైవేటు బస్సు ఆపరేటర్ల వ్యవహారం ఆడిందే ఆట.. పాడిందే పాటగా తయారైంది. అధికారులు దాడులు చేస్తున్నా.. మళ్లీ షరా మామూలుగానే మారిపోతుంది. అదనపు ఛార్జీల వసూళ్లు భారంగా మారిందని చెన్నైలో ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థి ఒకరు వాపోయారు.

గుంటూరుకు ట్రావెల్స్ బస్సు ఛార్జీలు (రూ.ల్లో) ఇలా..

| ఎక్కడి నుంచి | సాధారణ రోజుల్లో | సంక్రాంతి సందర్భంగా |
|---|---|---|
| హైదరాబాద్ | 700- 900 | 1000-2000 |
| విశాఖ | 1000 -1500 | 2000-3000 |
| చెన్నై | 1400-1600 | 2000-3500 |
| బెంగుళూరు | 1800-2200 | 3000-4000 |

**కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో):** టమాట 22, వంగ 23, బెండ 39, పచ్చిమిర్చి 34, కాకర 34, బీర 38, క్యాలీఫ్లవర్ 27, క్యాబేజీ 23, క్యారెట్ 34, దొండ 40, బంగాళదుంప 23, ఉల్లిపాయలు 26, గోరుచిక్కుళ్లు 38, దోస 36, సొర 19, పొట్ల 25, అరటికాయ 10, పెద్ద చిక్కుళ్లు 40, చామదుంప 22, బీట్‌రూట్ 25, కీరదోసకాయ 29, బీన్స్ 49, క్యాప్సికమ్ 54, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 20, అల్లం 76, వెల్లుల్లి 160. -న్యూస్‌టుడే, పట్టాభిపురం

## ఉషు.. పతకాలు షురూ..

✦ జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల సత్తా

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే

ఆత్మరక్షణ కోసం యుద్ధ విద్య ఉషు నేర్చుకుంటున్న ఆ బాలబాలికలు పోటీల్లోనూ ప్రతిభ చాటుతున్నారు. బీఆర్ స్టేడియంలోని ఆంధ్రప్రదేశ్ ఉషు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.నరసింహారావు ప్రోత్సాహంతో ఎన్ఐఎస్ డిప్లొమా కోచ్ బండి సాయిమోహన్‌కుమార్ వారికి శిక్షణ అందిస్తున్నారు. గత నెలలో ఛత్తీస్‌గఢ్‌లో ఉషు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ ఫెడరేషన్ కప్ జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొని పతకాలు సాధించారు. ప్రతిభ చాటిన నగర విద్యార్థుల గురించి తెలుసుకుందాం..

**తల్లిదండ్రుల ప్రోత్సాహంతో.. - సాయిరేష్మి, నల్లపాడు**

నాన్న ప్రవీణ్‌కుమార్ ప్రింటింగ్ వర్క్స్, అమ్మ రమ్యకృష్ణ గృహిణి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో రెండేళ్లుగా ఉషులో శిక్షణ పొందుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఎనిమిది పతకాలు సాధించా. ఖేలో ఇండియాలోనూ ప్రతిభ చాటా. రోజూ ఉదయం రెండు గంటలు సాధన చేస్తా. జాతీయ ఉషు ఛాంపియన్‌షిప్ పోటీల్లో అండర్-12 విభాగంలో కాంస్య పతకం సాధించా. క్రీడా కోటాలో మంచి ఉద్యోగం సాధించడమే లక్ష్యం.

**అంతర్జాతీయంగా సత్తా చాటాలని.. - ఆర్.కులేశ్వర్‌సింగ్, మంగళదాస్‌నగర్**

తండ్రి సుజన్‌సింగ్ వ్యాపారి, తల్లి రూప్సీబాయి గృహిణి. ఆత్మరక్షణ కోసం ఎనిమిదేళ్ల నుంచి ఈ క్రీడ నేర్చుకుంటున్నా. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో 20 బంగారు పతకాలు సాధించా. గత నెలలో ఛత్తీస్‌గఢ్‌లో నిర్వహించిన జాతీయ ఉషు ఛాంపియన్‌షిప్ పోటీల్లో అండర్-14 విభాగంలో కాంస్య పతకం సాధించా. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నా. ఆర్మీలో ఉద్యోగం సాధించడమే లక్ష్యం.

**ఎంతో ధైర్యాన్నిస్తుంది.. - మాచర్ల తన్మయి, సీతారాంనగర్**

నాన్న అనిల్‌కుమార్ ప్రైవేట్ ఉద్యోగం, అమ్మ నాగపావని గృహిణి. తాత నరసింహారావు ఉషు కోచ్, రాష్ట్ర కార్యదర్శి కావడంతో ఆయనతో మైదానానికి వెళ్లేదాన్ని. ఉషుపై ఆసక్తి కలగడంతో ఆరో సంవత్సరం నుంచే సాధన చేస్తున్నా. ఆత్మరక్షణ విద్య కావడంతో ఎంతో ధైర్యాన్నిస్తుంది. ఇప్పటికి జిల్లాలో మూడు, రాష్ట్ర స్థాయిలో రెండు, ఖేలో ఇండియా సౌత్‌జోన్, గత నెలలో తమిళనాడులో నిర్వహించిన 25వ సబ్‌జూనియర్ జాతీయ స్థాయి ఉషు ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు సాధించా. భవిష్యత్తులో రైల్వే ఉద్యోగం సాధించాలన్నదే లక్ష్యం.

## అధిక వడ్డీలకు ఆశపడి మోసపోవద్దు

మాట్లాడుతున్న సీఐడీ డీఎస్పీ సునీల్, డీఎస్పీ గోలి లక్ష్మయ్య, ఏపీపీ సుకుమార్

**నెహ్రూనగర్, న్యూస్‌టుడే:** అధిక వడ్డీ ఆశతో అనధికారిక కంపెనీలలో పెట్టుబడులు పెట్టొద్దని సీఐడీ గుంటూరు రీజియన్ డీఎస్పీలు సునీల్, గోలి లక్ష్మయ్య మహిళలకు సూచించారు. సీఐడీ డీజీ రవిశంకర్ ఆదేశాలతో మంగళవారం గుంటూరులోని ఆ శాఖ కార్యాలయంలో పొదుపు సంఘాలు, వివిధ రంగాల మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీలు మాట్లాడుతూ... డిపాజిట్ చేసిన మొత్తం కొద్ది కాలంలోనే రెట్టింపు అవుతుందని ఎవరైనా చెబితే నమ్మొద్దన్నారు. అభయ, అక్షయ, అగ్రిగోల్డు తదితర సంస్థలు తక్కువ సమయంలో ఎక్కువ వడ్డీ ఇస్తామంటూ మోసగించిన ఉదంతాలను గుర్తు చేశారు. ప్రభుత్వ అనుమతి ఉన్న సంస్థలు, బ్యాంకుల్లోనే నగదును భద్రపరచుకోవాలని తెలియజేశారు. ఏపీ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల పరిరక్షణ చట్టం గురించి సీఐడీ ఏపీపీ సుకుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో సీఐలు సంజీవకుమార్, తిరుమలరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల పోటీలు

**గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** దేవాదాయ శాఖకు చెందిన అన్నదాన సమాజం ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. లెమన్‌స్పూన్, మ్యూజికల్ ఛైర్స్ తదితర పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ఈవో శ్రీనివాస్, యోగా శిక్షకులు కోటేశ్వరరావు బహుమతులు అందించారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..** 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

**వ్యర్థాల తొలగింపు:** నగరంపాలెం మస్తాన్‌దర్గా సమీపంలోని ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజలి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త, వ్యర్థాలు తొలగించారు.

**కాలువల్లో పూడికతీత:** బ్రాడీపేట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి పూడిక తీయించారు. -న్యూస్‌టుడే, నగరంపాలెం

## బస్టాండు కిటకిట

**పట్నంబజారు, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండుగ నేపథ్యంలో మంగళవారం బస్టాండు ప్రాంగణం ప్రయాణికులతో కిటకిటలాడింది. రద్దీ దృష్ట్యా ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. మాచర్ల, పిడుగురాళ్ల, నరసరావుపేట, విజయవాడ, బాపట్ల, చీరాల, తెనాలి ప్రాంతాలకు వెళ్లే వారు తగినన్ని బస్సులు లేక ఇబ్బందులకు గురయ్యారు. కొన్ని రూట్లలో తగినన్ని బస్సుల్లేక కొంతమంది ప్రయాణికులు రైల్వే స్టేషన్‌కు పరుగులు తీశారు. గుంటూరులోని హోల్‌సేల్ వస్త్ర సముదాయంలో నూతన వస్త్రాలు కొనుగోలు చేసేందుకు మహిళలు పెద్దసంఖ్యలో ఉచిత బస్సుల్లో గుంటూరుకు చేరుకున్నారు. దీంతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళల రద్దీ గణనీయంగా పెరిగింది. మంగళవారం 90 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

## విద్యుత్తు ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎస్ఈ రమేష్ తదితరులు

**గుంటూరు నగరం, న్యూస్‌టుడే:** ఏపీఎస్ఈబీసీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను మంగళవారం ఆవిష్కరించారు. సంగడిగుంటలోని విద్యుత్తు భవన్‌లో ఎస్ఈ రమేష్ వాటిని ఆవిష్కరించారు. జిల్లా ప్రాంతీయ కార్యదర్శి చంద్రశేఖర్, అధ్యక్షుడు సారథి, ఉపాధ్యక్షుడు రాజమోహన్, టౌన్ అధ్యక్షుడు రామ్ ప్రభాకర్, కార్యదర్శి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

**తాడేపల్లి, మంగళగిరి:** చినకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.జాహ్నవి జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పెండెం రామారావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 21 వరకు భువనేశ్వర్‌లో జరిగే పోటీల్లో ఆమె పాల్గొంటారని, కర్నూలులో గత నెల 29న జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి ఈ ఘనత సాధించినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, కాకుమాను సునీత ఆమెను అభినందించారు.

## మురుగు వెతలు.. చోదకులకు తిప్పలు..

అరండల్‌పేట పదో లైన్‌లో కాలువల్లో వ్యర్థాలు అడ్డుపడి మురుగునీరు రోడ్డుపైకి చేరింది. దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహనచోదకులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే అరండల్‌పేటలోని అంతర్గత వీధుల్లో చేపట్టిన అభివృద్ధి పనులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్మాణ సామగ్రి రోడ్లపైన నిల్వ చేయడం, పనులు పూర్తయినా వ్యర్థాలు తొలగించకుండా వదిలేయడం తదితర సమస్యలతో నిత్యం ప్రజా జీవనానికి ఆటంకం కలుగుతోంది. పదో లైన్‌లో మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గుంటూరు నగరం

## స్తంభం తొలగించకుండానే రోడ్డేస్తారా..!



నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయంగా మారిన బ్రాడీపేట 1వ లైను చివరన కంకరగుంట ఆర్‌యూబీ వద్దకు వెళ్లే రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఓ వైపున స్తంభాలను తొలగించారు. మరోవైపు ఇప్పటికే కాలువ వరకు రోడ్డు నిర్మించినా మధ్యలో ఉన్న స్తంభాన్ని మాత్రం తొలగించకుండా వదిలేశారు. మరికొద్ది రోజుల్లో విస్తరించిన రోడ్డును వినియోగంలోకి తీసుకొస్తే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పవు. ఇప్పటికైనా రోడ్డుపైకి ఉన్న స్తంభాన్ని పక్కకు జరపాలని స్థానికులు, చోదకులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గోరంట్ల

## చెత్త తొలగదు.. దుర్వాసన వీడదు

స్వచ్ఛతకు పెద్దపీట వేస్తున్నామని పాలకులు, అధికారులు పదే పదే చెబుతున్నా క్షేత్ర స్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. రోడ్లపైన, కాలువల్లోనే వ్యర్థాలను ఇష్టారీతిన పడేస్తున్నారు. దీంతో ఈగలు, దోమలకు నిలయంగా మారింది. నగరంలోని కొరిటెపాడు నుంచి సాయిబాబా రోడ్డుకు వెళ్లే దారిలో నార్నె టవర్స్ దగ్గరున్న డ్రెయిన్ ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తతో నిండిపోయింది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

## 19న పల్నాడు దిశ కమిటీ సమావేశం

**జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే:** పల్నాడు జిల్లా దిశ కమిటీ సమావేశం ఈనెల 19వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలోని బి.ఆర్.అంబేడ్కర్ స్పందన హాలులో నిర్వహించనున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు మంగళవారం తెలిపారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈనెల 20న దిశ సమావేశం నిర్వహించాల్సి ఉండగా.. పరిపాలన కారణాలతో ఒక రోజు ముందుకు జరిపి 19న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా అధికారులు ఆయా శాఖల కార్యక్రమాల అమలు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అధ్యక్షతన దిశ కమిటీ సమావేశం జరగనుంది.

## పల్నాడు గురుకులాల సిబ్బందికి శిక్షణ

**జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే:** పల్నాడు జిల్లాలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల వంట సిబ్బందికి నాణ్యమైన పోషకాహారం తయారుచేయడంపై విజయవాడలో శిక్షణ ఇచ్చినట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా సమన్వయకర్త ఎస్.శ్రీదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయ వాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ న్యూట్రిషన్ సీనియర్ మేనేజర్ కె.సుబ్రహ్మణ్యం, ప్రజారోగ్య విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ రాజేష్‌కుమార్ పోషకాహారం తయారీపై శిక్షణ ఇచ్చారన్నారు. గురుకులాల ప్రిన్సిపల్స్, కేర్ టేకర్లు, వంట సిబ్బంది శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారని వివరించారు.

## అవసరం మేరకే భూమిని సేకరించాలి

**గోరంట్ల, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ఔటర్ రింగ్‌రోడ్డుకు సేకరిస్తున్న భూమిలో అవసరం మేరకే తీసుకోవాలని వైకాపా పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని వైకాపా జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అధినేత జగన్ రాజధానికి, అందుకు అనుసంధానంగా నిర్మిస్తున్న రోడ్లకు వ్యతిరేకం కాదన్నారు. రైతులను ఎక్కువ నష్టపెట్టకుండా ఎంత భూమి అవసరమో.. అంతే తీసుకుని నిర్మించాలని తెలిపారన్నారు. కనీసం గ్రామసభలు నిర్వహించకుండా, ఎటువంటి నోటీసులు లేకుండా 80 ఎకరాలు అవసరమైన ప్రాంతంలో 650 ఎకరాలకు మార్కింగ్ చేయడం సరికాదన్నారు. ఇదే విషయంలో రైతులు జగన్‌ను కలిసేందుకు ముందుకొస్తే సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు.

## ఆటవిడుపు @ సరస్

### సెలవులతో తరలివస్తున్న నగరవాసులు

**కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ. దూర ప్రాంతాల్లో ఉన్న బంధువులు సైతం సొంతూళ్లకు తిరిగొచ్చారు. అందులోనూ పిల్లలకు సెలవు లభించడంతో గుంటూరు నల్లపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన సరస్ ప్రదర్శనకు నగరవాసులు ఆటవిడుపునకు తరలివస్తున్నారు. ప్రదర్శన తిలకించేందుకు మాత్రమే కాకుండా అక్కడి ఆహార పదార్థాల రుచి చూసేందుకు, పిల్లలను కాసేపు ఆటలాడించేందుకు, ప్రశాంత వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించేందుకు నగరవాసులు సరస్ ప్రదర్శన వేదికగా నిలిచింది. ముందుగా సరస్ ప్రదర్శనలో నచ్చిన వస్తువులను కొనుగోలు చేసిన అనంతరం పిల్లలను అమ్యూజియం పార్కులో కాసేపు ఆటలాడించి.. చివరిగా ఫుడ్‌కోర్టులో ఆహార పదార్థాల సంగతి తేలుస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా తోడవ్వడంతో సాయంత్రం వేళ సరస్ ప్రదర్శన ప్రజలతో సందడిగా మారుతోంది.

చిన్నారులతో కలెక్టర్ తమీమ్ అన్సారియా

**చిల్డ్రన్స్ హోమ్ పిల్లలు..** జిల్లా పాలనాధికారి సూచనలతో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ హోంలోని చిన్నారులను మంగళవారం సరస్ ప్రదర్శనకు తీసుకొచ్చారు. వారికి కావాల్సిన ఆట వస్తువులను ఇప్పించిన అనంతరం అక్కడే ఉన్న పార్కులో ఆటలాడించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం సాయంత్రం ప్రదర్శన వద్ద పరిస్థితులు పరిశీలించారు. ప్రదర్శన నిర్వహిస్తున్న వారికి అందుతున్న సదుపాయాలతో పాటు సందర్శకులకు ఇబ్బందులు లేకుండా ఉండేలా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని డీఆర్డీఏ అధికారులకు సూచించారు. పండగ రోజులు కావడంతో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జనవరి 18వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగుతుందని తెలిపారు.

డప్పు ప్రదర్శనలతో కర్నూలు జిల్లా కళాకారులు

**ప్రేక్షకులను కట్టిపడేసిన జానపద నృత్యాలు**

సరస్ వేదికగా రోజూ సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు సాగుతున్నాయి. తొలుత డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో నాదస్వరం శ్రవణానందంగా సాగింది. కర్నూలు జిల్లా నుంచి వచ్చిన డప్పు కళాకారుల విన్యాసాలు, విశాఖపట్నం రేడియో జాకీ సత్య, అనూష భక్తి, సినీ, జానపద గీతాలు ఆలపించారు. అసోం కళాకారుల బిహు జానపద నృత్యాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి.

## ప్రకటన

మా క్లయింటు విజయక్రిష్ణ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, గుంటూరు పట్టణము, యస్.వి.యన్. కాలనీ, బి-86రు కాపురస్తులు వట్టికూటి పూర్ణ చంద్రరావు గారి కుమారుడు జయచంద్ర గారి సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయడమేమనగా:-

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ప్రప్రథమంగా మా క్లయింటు విజయక్రిష్ణ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వట్టికూటి జయచంద్ర గారు, గుంటూరు సిటి, నవభారత్ నగర్, 1/3వ లైను, ది వరండాస్, ఫ్లాట్ నెం.1రు కాపురస్తులు, మదమంచి విజ్ఞానేశ్వరరావుగారి కుమారుడు మదమంచి రాజశేఖరరావు గారి నుండి దిగువ షెడ్యూలు దాఖల భూమిని డి.15.06.2020న 1125/2020 దస్తావేజు ద్వారా కొనుగోలు చేసి వారి అవిచ్ఛిన్న స్వాధీన అనుభవాలలో అనుభవించుచున్నారు. ఇట్టి సమయములో నా క్లయింటు సదరు ఓరిజినల్ విక్రయ దస్తావేజు నెం.1125/2020రుకు లింకు దస్తావేజులు ఓరిజినల్ విక్రయ దస్తావేజు నెం.2217/1999 తేది:25.10.1999, అరండల్‌పేట వైపునుండి యస్.వి.యన్.కాలని వచ్చుచున్న మార్గంలో ఓరిజినల్ లింకు విక్రయ దస్తావేజు అయిన విక్రయ దస్తావేజు నెం.2217/1999 పోయినది. కావున ఎవ్వరికైన దొరికిన ఎడల క్రింది చిరునామాలో అందచేయగలరు.

**షెడ్యూలు:** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా ఫిరంగిపురం సబ్.డి యిలాకా డోకిపర్రు గ్రామ పంచాయితీలో చేరిన దస్తావేజు దాఖలా డోకిపర్రు గ్రామము తాలూకు డీ.నెం.103/జి య.2.27శెంట్లు, డి.నెం.105/హెచరులో య.2-68శెంట్లు, డి.నెం.105/ఎఫ్, య.1.21 శెంట్లు వెరశి అన్ని నెంబర్లు ఏకఖండముగా యున్న య.6-16శెంట్లు మింజుమలె అయినప్పటికి అడంగల్ దాఖలా డోకిపర్రు గ్రామము తాలూకు డి.నెం.105-H2రు య.0.50 శెంట్లున్నూ మరియు డి.నెం.105-F1రు దాఖలా య.0.50 శెంట్లున్నూ, వెరశి య.1-00శెంట్లు మింజుమల్లె విక్రయాస్తికి భూమికి **హద్దులు: తూర్పు:** మదమంచి హనుమంతరావు భూమి, **దక్షిణం:** బైరపనేని సూర్యనారాయణ వగైరాల భూమి, **పడమర:** మదమంచి వెంకటేశ్వరరావు భూమి, **పడమర:** కాకుమాను సీతయ్య భూమి. యీ హద్దుల మధ్య య.1-00శెంట్లు లేక 0.405 హెక్టార్సు శేరి మెరక భూమికి విక్రయ దస్తావేజు.

**ప్రస్తుత హద్దులు: తూర్పు:** మదమంచి హనుమంతరావు గారి భూమి హద్దు **దక్షిణం:** శ్రీ విజయ వెంకటేశ్వర కాటన్ మిల్స్ వారి భూమి హద్దు **పడమర:** Vijaya Krishna Ingredients Pvt Ltd మరియు మదమంచి హనుమంతరావు వగైరాల భూమి హద్దు **ఉత్తరం:** అ 33లు వెడల్పు గల రోడ్డు మరియు యితరుల భూమి హద్దు

న్యాయవాదులు: **జె.వి.పవన్,** M.C.A.,LL.B, **Karumuri Prasad** Advocates, 6/15, Brodipet, Flat No. 001, Annapurna Residency, Guntur. Ph: 9440308981

## ఉత్సాహంగా సంక్రాంతి పోటీలు

రంగోలి పోటీలు పరిశీలిస్తున్న నిర్వాహకులు, న్యాయ నిర్ణేతలు

వంటల పోటీల విజేతలతో నిర్వాహకులు, న్యాయ నిర్ణేతలు

**గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే:** స్థానిక కొరిటెపాడులోని ఎల్వీఆర్ అండ్ సన్స్ రీడింగ్ రూం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజున రంగోలి, వంటల పోటీలు నిర్వహించారు. క్లబ్ సాంస్కృతిక విభాగం నిర్వాహకుడు డాక్టర్ చిట్టినేని శివకోటేశ్వరరావు కార్యక్రమాలను నిర్వహించారు. రంగోలి పోటీలో జి.మంజుల, గ్రంధి దేవి, అరుణ కుమారి వరుస స్థానాల్లో నిలిచారు. ఎ.లీలారాణి, ఎ.లక్ష్మి ప్రత్యేక బహుమతులు కైవసం చేసుకున్నారు. వంటల పోటీలో సీహెచ్.వి.రమణి (అరిసెలు) ప్రథమ, జి.కాశీవిశాలాక్షి (పాలతాలికలు)ద్వితీయ, జి.వసుంధరాదేవి (ఉగ్గాణి) తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. టి.హెచ్.పద్మశ్రీ (అరిసెలు), కొత్త జ్యోతి (పాయసం) ప్రత్యేక బహుమతులు గెలుచుకున్నారు. క్లబ్ అధ్యక్షుడు నూకవరపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి యర్రమనేని రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పతంగి జనార్దనరావు, సంయుక్త కార్యదర్శి కొండ్ర బుచ్చిబాబు, మాజీ కార్యదర్శి మొవ్వా చంద్రమౌళి తదితర కార్యవర్గ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక సంబరాలు**

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** జీఎంసీ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం బృందావన్‌గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు మంగళవారం ఆకట్టుకున్నాయి. సాయంత్రం పిల్లలు గాలిపటాలు ఎగరేశారు. మహిళల కోలాటం, మిమిక్రీ, రైయిన్‌బో డ్యాన్స్ అకాడమీ వారి నృత్యాలు, ఆర్కెస్ట్రా, తంబోలా గేమ్‌లు అలరించాయి. మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు హాజరయ్యారు. గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు.

మహిళల కోలాటం

## ఆటోలో నగల బ్యాగ్.. భద్రంగా యజమాని చెంతకు

**నెహ్రూనగర్, న్యూస్‌టుడే:** ఆటోలో మరచిపోయిన బంగారు నగలను కొత్తపేట పోలీసులు మూడు గంటల్లో గుర్తించి మంగళవారం బాధిత మహిళకు అందించారు. పట్టాభిపురంలో ఆటో ఎక్కిన ఓ మహిళ గాంధీ పార్కు వద్ద దిగారు. బంగారు నగలు ఉన్న బ్యాగ్‌ను ఆటోలో మర్చిపోయారు. అప్పటికే ఆటో వెళ్లిపోయింది. బ్యాగ్‌లో రూ.5 లక్షల విలువైన నగలు ఉన్నాయని ఆ మహిళ కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ వీరయ్యచౌదరి వెంటనే స్పందించారు. క్రైం పోలీసులు జానీబాషా, శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, డేగల కోటేశ్వరరావు సీసీ కెమెరాలను పరిశీలించి ఆటోను గుర్తించారు. అందులోని బ్యాగ్ స్వాధీనం చేసుకుని ఆ మహిళకు అందించడంతో ఆమె పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళకు బంగారు నగలు అందిస్తున్న సీఐ వీరయ్య చౌదరి

## ఆటో ఢీకొని వృద్ధుడి మృతి

**గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** ఆటో ఢీకొన్న ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందినట్లు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 12న రాత్రి ఏటీ అగ్రహారం 13వ వీధిలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు పశ్చిమ ట్రాఫిక్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

## 15, 19 తేదీల్లో కవుల జయంత్యుత్సవాలు

**జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 15న కవి త్రిపురనేని రామస్వామి చౌదరి జయంతి, 19న యోగి వేమన జయంతిని ప్రభుత్వం రాష్ట్ర కార్యక్రమాలుగా నిర్ణయించడంతో జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో జయంత్యుత్సవాలు నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు పేర్కొన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 11 గంటలకు జడ్పీలో జరిగే కార్యక్రమాల్లో సిబ్బంది పాల్గొనాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## పీకలవాగు సమస్యకు త్వరితగతిన పరిష్కారం

పీకలవాగు కట్టపై నివసిస్తున్న ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి

**పట్టాభిపురం, న్యూస్‌టుడే:** పీకలవాగు సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. 20వ డివిజన్‌లోని పీకలవాగు కట్టపై నివసిస్తున్న ప్రజలు రాకపోకలకు కనీస రహదారి సదుపాయం కల్పించాలని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవి ఆ ప్రాంతానికి వెళ్లి స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యల్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు. పీకలవాగు కట్టపై నివసించే తాము నిత్యావసరాలు, పాఠశాలలు, వైద్య సేవలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాధవి కార్పొరేషన్ అధికారులతో మాట్లాడారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమస్యను పరిష్కరించాలని సూచించారు. పీకలవాగు సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని తెలియజేశారు.

☛ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్ నిర్వహించారు. పలువురు మహిళలు సమస్యల్ని ఎమ్మెల్యే మాధవికి విన్నవించారు. కుటుంబ, ఆర్థిక, వ్యక్తిగత, సామాజిక సమస్యల్ని మహిళలు ఆమెకు విన్నవించారు. ☛ హీరో చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు చిత్రం విజయోత్సవం జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ల హరి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి కేకు కోసి అభిమానులకు తినిపించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ స్వయంకృషితో చిరంజీవి ఉన్నత స్థానానికి ఎదిగారన్నారు. ఆయన మరిన్ని విజయవంతమైన చిత్రాల్లో నటించాలని ఆకాంక్షించారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**తాడికొండ బ్రాంచి**
డోర్ నెం.16-121, రావిచెట్టు సెంటర్ దగ్గర, తాడికొండ గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా, ఎ.పి., 522236,
మెయిల్: vjtako@bankofbaroda.com

## స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తిపై)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 8(1)వ నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **బ్యాంక్ ఆఫ్ బరోడా, అరండల్‌పేట బ్రాంచి, గుంటూరు** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, సెక్షన్ 13(12) లోని రూలు 3 ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు: శ్రీ పూషడపు వెంకట సురేష్ బాబు, తండ్రి: శ్రీ నారాయణరావు,** ఫ్లాట్ నెం.ఎ, 2వ అంతస్తు, శ్రీ మాత్రేనమహ అపార్ట్‌మెంట్స్, 4వ లైను, సంపత్‌నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004, వారికి నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.05.10.2025 నాటికి రూ.75,37,946.63 (అక్షరాల డెబ్భైఐదు లక్షల ముప్పైఏడు వేల తొమ్మిది వందల నలభైఆరు రూపాయలు మరియు పైసలు అరవై మూడు మాత్రమే) ప్లస్ ది.06.10.2025 నుండి వర్తించని పడ్డీ ప్లస్ చెల్లించునాటికి వర్తించు ఇతర ఛార్జీలు** మొ॥నవి నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.10.10.2025 న డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

సదరు మొత్తాన్ని ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారు చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలనువినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.08-01-2026న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా బకాయిసొమ్ము **తేది.05.10.2025 నాటికి రూ.75,37,946.63 (అక్షరాల డెబ్భైఐదు లక్షల ముప్పైఏడు వేల తొమ్మిది వందల నలభైఆరు రూపాయలు మరియు పైసలు అరవై మూడు మాత్రమే) ప్లస్ ది.06.10.2025 నుండి వర్తించని వడ్డీ ప్లస్ చెల్లించునాటికి వర్తించు ఇతర ఛార్జీలు బ్యాంక్ ఆఫ్ బరోడా, తాడికొండ** బ్రాంచి వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీత, హామీదారు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

**స్థిరాస్తి వివరణ**

**షెడ్యూలు-ఎ :** గుంటూరు జిల్లా, రేపల్లె సబ్ జిల్లా, బేతపూడి గ్రామము, బేతపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని డి.నెం.455/2 లోని ఎ.1-64 సెంట్ల విస్తీర్ణము అందులోని 210 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలము నందు అన్ని ఉపకరణములతో నిర్మించిన గ్రౌండ్, 1వ మరియు 2వ అంతస్థులు గల ఆర్.సి.సి. రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు :** షేక్ జబీవుల్లారు చెందిన భూమి -63'-10", **దక్షిణం :** 12 అ॥ల ఉమ్మడి వెడల్పు గల రోడ్డు -30'-8", **పడమర :** పఠాన్ మహబూబ్ ఖాన్‌కు చెందిన భూమి-63'-0", **ఉత్తరం :** 12 అ॥ల ఉమ్మడి వెడల్పుగల రోడ్డు -29'-6".

**ఈ హద్దుల మధ్యగల 210 చ॥గ॥లు లేదా 176-4 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము అందులో నిర్మించిన డి.నెం.7-777 లోని గ్రౌండ్, 1వ మరియు 2వ అంతస్థులు గల ఆర్.సి.సి. రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ అందులోని అన్ని ఫిక్చర్స్‌తో సహా ఆస్తి.**

స్థలం : తాడికొండ
తేది: 08-01-2026

సం/- చీఫ్‌మేనేజర్ & అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ బరోడా, తాడికొండ బ్రాంచి, గుంటూరు జిల్లా.

## భోగి మంటలు.. భోగభాగ్యాలు

విజయవాడ నగర సాయుధ విభాగం మైదానం మంగళవారం సంక్రాంతి శోభను సంతరించుకుంది. పోలీస్ కానిస్టేబుల్ మొదలు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా వరకు కుటుంబ సమేతంగా కలిసి పండగ చేసుకున్నారు. పోలీస్ అధికారులు, వారి సతీమణులు సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. భోగిమంటలు వెలిగించారు.
- విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే

తాళ్లపాలెంలో రంగవల్లుల పోటీలను తిలకిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర – మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే

# నగరాభివృద్ధికి డీపీఆర్ తయారీ

**సిద్ధమైన వెంటనే నిధులు: మంత్రి**

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, కానూరు: విజయవాడ నగరాభివృద్ధి కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక(డీపీఆర్) సిద్ధమవుతోందని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. డీపీఆర్ సిద్ధమైన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. సమగ్ర నివేదిక తయారయ్యాకే ఎన్ని నిధులు అవసరమవుతాయనే అంచనా వస్తుందన్నారు. ఆ తర్వాతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. విజయవాడలోని పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్షించేందుకు సుజనాచౌదరి క్యాంపు కార్యాలయంలో పెనమలూరు, నగరానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. నగరంలోని ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. ✪ విజయవాడ సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక తయారు చేసే బాధ్యతను చెన్నై ఐఐటీకి చెందిన నిపుణులకు అప్పగించినట్టు సమీక్షలో పాల్గొన్న నగరపాలక సంస్థ అధికారులు వివరించారు. విజయవాడలోని అన్ని అవసరాలు తీర్చేలా డీపీఆర్ తయారవుతోందన్నారు. ప్రధానంగా వంతెనలు ఎక్కడెక్కడ నిర్మించాలి?, రహదారులు ఎక్కడ విస్తరించాలి?, మురుగునీటి కాలువలు, ఆర్‌వోబీలు, పైవంతెనలు, వర్షపు నీటి కాలువల నిర్మాణం.. సహా అన్నీ డీపీఆర్‌లో ఉంటాయన్నారు. డీపీఆర్ పూర్తికావడానికి.. కొంత సమయం పడుతుందని మంత్రి, ఎమ్మెల్యేలకు అధికారులు తెలియజేశారు.

సమీక్షలో మంత్రి నారాయణ, సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బొండా ఉమా, బోడే ప్రసాద్

**దుర్గగుడికి పార్కింగ్ స్థలం..** నగరపాలక సంస్థ కార్యాలయం, హెడ్‌వాటర్ వర్క్స్ వద్ద ఏర్పాటు చేసిన సౌర విద్యుత్తు ప్యానెళ్ల ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నట్టే.. మరి కొన్ని ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి మంత్రిని కోరారు. దుర్గగుడికి చెందిన పార్కింగ్ కోసం నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాన్ని కేటాయించాలంటూ విజ్ఞప్తి చేశారు. ✪ అమరావతికి ముఖద్వారంగా ఉన్న విజయవాడ నగరాభివృద్ధికి ఎన్ని వేల కోట్లరూపాయిలైనా కేటాయించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని, దానికి తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించాలంటూ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కోరారు. ✪ కొండలపై ఉండే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఎమ్మెల్యేలు కోరారు. ✪ సంక్రాంతి తర్వాత పూర్తి స్థాయిలో నగరాభివృద్ధిపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

## నందిగామ వద్ద అత్యవసర రాకపోకలకు ఫ్లైఓవర్ సిద్ధం

**నందిగామ, న్యూస్‌టుడే:** విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నందిగామ వైజంక్షన్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అత్యవసర పరిస్థితుల్లో తాత్కాలిక రాకపోకలకు అనుగుణంగా ఫ్లైఓవర్ సిద్ధం చేశారు. ఫ్లైఓవర్, అప్రోచ్ రోడ్ల నిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనాలు రాకపోకలకు ఇప్పటి వరకు అనుమతించలేదు. దీనివల్ల ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. సంక్రాంతికి హైదరాబాద్ నుంచి వచ్చే వారి వాహనాలతో మూడు రోజుల క్రితం ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడింది. దీనిని దృష్టిలో ఉంచుకుని విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్వయంగా పరిశీలించారు. ఆయన ఆదేశాల మేరకు ఫ్లైఓవర్‌పై తాత్కాలిక రాకపోకలకు అనుగుణంగా పనులు చేశారు. దీంతోపాటు ప్రత్యేకంగా దీపాలు ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి నందిగామ ఏసీపీ తిలక్, సీఐ లచ్చునాయుడు పరిశీలించారు. ఏసీపీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఫ్లైఓవర్ వంతెనపై వాహనాలకు అనుమతిస్తామని తెలిపారు.

# కోడ్డీ.. సిద్ధం..!

**హైటెక్ బరుల్లో పందేలు, మందు, విందు ఏర్పాట్లు**

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే గన్నవరం

సంక్రాంతికి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో హైటెక్ హంగులతో బరులు సిద్ధం అయ్యాయి. సంప్రదాయం ముసుగులో భారీగా జూద క్రీడలు నిర్వహించేందుకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా ఏసీ గదులు, శిబిరాలు, ఫ్లడ్‌లైట్ల వెలుగులు, కార్డ్స్ పంచే, డబ్బులు లెక్కపెట్టే యంత్రాలు, సకల సౌకర్యాలతో వేదికలు, టేబుళ్లు, కూర్చున్నచోటకే కావాల్సిన బ్రాండ్ మద్యం, ఆహారం అందించేందుకు సిద్ధం చేశారు. ఎవరైనా అడ్డుకుంటే స్వయంగా తామే వచ్చి శిబిరాల్లో కూర్చుంటామని నిర్వాహకులకు నేతలు హామీ ఇచ్చారని తెలిసింది. బుధవారం నుంచి జిల్లాలో పందేలు, జూద క్రీడల్లో కోళ్లతో పాటు రూ.కోట్లు ఎగరనున్నాయి.

“రామవరప్పాడు వద్ద పోటాపోటీగా రెండు బరులు రెడీ అయ్యాయి. పైవంతెనకు ముందు వైపు ఒకటి, దాటిన తర్వాత మరొకటి సిద్ధమయ్యాయి. నగరానికి ఆనుకునే ఉన్న వీటిల్లో మంగళవారం రాత్రి నుంచే పందేల సందడి మొదలైంది.”

రామవరప్పాడు సమీపంలో ఓ బరి వద్ద ఏర్పాటు చేసిన కోడి కటౌట్.. యనమలకుదురు వద్ద భారీ ఏర్పాట్లు

కేసరపల్లిలో జూదం కోసం వేసిన టేబుళ్లు

☛ గన్నవరం పరిధిలోని కేసరపల్లిలో 30 ఎకరాల్లో జూద శిబిరం ఏర్పాటు చేశారు. క్యాసినో, ఇతర రాష్ట్రాల నుంచి చీర్‌గర్ల్స్, కార్డ్స్ ఆడేందుకు వందల టేబుళ్లు, పందెం ఆటగాళ్లను ఆకట్టుకునేందుకు మూడు కార్లు.. ద్విచక్ర వాహనాలు బహుమతిగా ఇస్తున్నట్టు ఆహ్వానపత్రాలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. లోపలికి వెళ్లేందుకు రూ.25 వేలు ప్రవేశ రుసుం.. కూర్చున్నచోటకే మందు.. విందు, ఏసీ గదులు.. అన్ని రకాల జూద క్రీడలు నిర్వహించనున్నారు. ☛ మచిలీపట్నం నుంచి మంగినపూడి మార్గంలో ప్రధాన పార్టీలకు చెందిన నేతలు పెద్ద బరులు సిద్ధం చేశారు. ప్రతిపక్ష నేతలతో పాటు సొంత పార్టీల్లోనూ జూద క్రీడలు నిర్వహించేందుకు పోటాపోటీగా శిబిరాలు వేశారు. రుద్రవరం, చిన్నాపురం తదితర చోట్లా పెద్దబరులు వచ్చాయి. ☛ పెనమలూరు నియోజవర్గం ఉప్పులూరులో 16 ఎకరాల్లో బరి ఉండగా.. క్యాసినో తరహా ఏర్పాట్లు చేశారు. కంకిపాడు 8, ఈడ్పుగల్లు 15, గొడవర్రు 20 ఎకరాల్లో బరులు సిద్ధం చేశారు. ముసుగు పందేలు నిర్వహించనున్నారు. ఒక్కో పందెం రూ.1-10లక్షల ఉండనుంది. ☛ అవనిగడ్డ, పులిగడ్డ, కోడూరు, నాగాయలంక, కూచిపూడి, పామర్రు తదితర చోట్ల కోడి పందేలకు బరులు, జూద క్రీడలు నిర్వహిస్తున్నారు.

☛ గుడివాడ బైపాస్ రోడ్డు, గుడ్లవల్లేరు, నందివాడల్లో హైటెక్ బరులు సిద్ధమయ్యాయి. వీఐపీ గ్యాలరీలు, స్టేజ్ డ్యాన్సులు, ప్రత్యేక జూద శిబిరాలు, కార్డ్స్, గుండాట, చిత్తులాటకు ఎంట్రీ ఫీజులు పెడుతున్నారు.

గుడివాడలో ఏర్పాట్లు ఇలా..

### నేతలు.. అధికారులకు భారీగా ముడుపులు

☛ కోడి పందేలు.. ఇతర జూద క్రీడల అనుమతుల కోసం బరుల సామర్థ్యాన్ని బట్టి.. వచ్చేలాభాల్లో కొందరు నేతలు రూ.లక్షలు, మరికొందరు రూ.కోట్లు అందుకున్నట్టు పెద్దఎత్తున ప్రచారం సాగుతోంది. పెనమలూరు, గన్నవరం, పామర్రు, అవనిగడ్డ తదితర నియోజకవర్గాల నుంచి కొందరు అధికారులకు భారీగా ముడుపులు అందినట్లు సమాచారం.

# అడ్డగోలు దోపిడీ

**ఆర్‌డబ్ల్యూఎస్‌లో పనులు చేయకుండానే నిధుల స్వాహా**

ఈనాడు, అమరావతి

ఉమ్మడి జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్ ఓఅండ్‌ఎం(ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్)లో అడ్డగోలు దోపిడీ జరుగుతోంది. గ్రామీణ నీటి సరఫరాకు ఆయువుపట్టు లాంటి నిర్వహణ పనుల్లో కొందరు గుత్తేదారులు మాయాజాలం చేస్తున్నారు. కూలీల నిర్వహణ నుంచి పరికరాల కొనుగోలు లెక్కల వరకు అన్నింటా అక్రమాలే. అసలు పనులే చేయకుండా చేసినట్లు బిల్లులు చేసుకుని జేబులు నింపుకొంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో యథేచ్ఛగా అక్రమాలు జరుగుతున్నాయి.

**ఎందెందు వెతికినా..**

☛ పైపుల లీకులు బాగు చేయడం, మోటార్ల సర్వీసింగ్, ట్యాంకులు, పంపుహౌస్ శుభ్రం, లీకులు పడినచోట గుంతలు తవ్వేందుకు వేతనదారులను ఏర్పాటు చేయాలి. పరికరాలు కొనుగోలు చేసినందుకు అదనంగా బిల్లులు ఇస్తారు. ☛ విజయవాడకు కూతవేటు దూరంలో ఉన్న ఓ పంచాయతీలో నిర్వహణ పనులు మొత్తం ఇద్దరే చేస్తున్నారు. వేతనాలు మాత్రం 8-14 మంది పేరు చెప్పి సొమ్ము చేసుకుంటున్నారు. గన్నవరం నియోజకవర్గంలో రెండు పంచాయతీల్లోని సీపీడబ్ల్యూఎస్ పథకాల నిర్వహణకు ఒక్కో చోట ఇద్దరు చేస్తున్నారు. సొమ్ములు మాత్రం ఒక్కోచోట 4-6 మందికి తీసుకుంటున్నారు. ఈ వ్యవహారం ఒకటి రెండు ప్రాంతాల్లో కాదు.. ఉమ్మడి జిల్లాల్లో అధిక పంచాయతీల్లో జరుగుతోంది. ఒక్కో పంచాయతీ నుంచి ఏటా రూ.లక్షల్లో మింగేస్తున్నారు.

☛ ఒక పైపు లీక్ అయితే నాలుగైదు చోట్ల అయినట్లు మాయ చేసి దానికి వేతనం చెల్లించినట్లు, పరికరాలు కొనుగోలు చేసినట్లు చూపించి బిల్లులు చేసుకుంటున్నారు. వేతనదారుల వివరాలు, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలన్నీ ఎంబుక్‌లో నమోదు చేయాలి. ఇచ్చిన బ్యాంకు ఖాతాలోనే నగదు జమ చేయాలి. ఎక్కువ చోట్ల అసలు ఈ రికార్డులే నమోదు చేయడం లేదు.

**పట్టించుకుంటే కదా..**

☛ 2023లో రాజశేఖర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నపుడు ఇబ్రహీంపట్నం హెడ్‌వర్క్స్‌లో జరుగుతున్న నిర్వహణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుత్తేదారుడు 90 మంది వేతనదారులు పని చేస్తున్నట్టు చూపించి వేతనాలు తీసుకుంటున్నారు. అక్కడ మాత్రం 54 మంది వేతనదారులే ఉన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకున్నారు. ☛ ఉన్నతాధికారులు ఈ పనులను పట్టించుకున్న దాఖలాలు లేవు. దస్త్రాల నిర్వహణ అధ్వానంగా ఉన్నా.. దానిపై కనీస చర్యల్లేవ్. దీంతో గుత్తేదారులు అడ్డగోలుగా దోచుకుంటున్నారు.

**నిఘా పెంచుతాం..**

దీనిపై కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ..నిర్వహణ పనులపై నిఘా పెంచుతాం..విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రౌడీషీటర్లకు ఖాకీ మార్క్ ట్రీట్‌మెంట్

★ 6 కి.మీ నడిరోడ్డుపై నడిపించిన పోలీసులు
★ 'కారుతో బీభత్సం' కేసులో నలుగురి అరెస్టు

రౌడీషీటర్లను చెప్పులు లేకుండా నడిపిస్తూ..

**భవానీపురం, న్యూస్‌టుడే:** మద్యం మత్తులో కారును నిర్లక్ష్యంగా నడిపి బీభత్సం సృష్టించిన కేసులో అరెస్టు అయిన రౌడీషీటర్లు సహా నలుగురికి పోలీసులు తమ మార్కు ట్రీట్‌మెంట్ ఇచ్చారు. ఆదివారం రాత్రి అతివేగంగా కారుతో రౌండ్లు వేస్తుండడంతో పాటు అదేమని అడిగిన వారిపైకి కారును నడిపి గాయాలపాలు చేసిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ సమయంలో కారులో ఉన్న ఐదుగురిలో నలుగురిని అరెస్టు చేశారు. మాజీ రౌడీషీటర్ దినేష్ పరారవడంతో అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. అరెస్టు అయిన నలుగురిని మంగళవారం మధ్యాహ్నం నగరంలోని భవానీపురం చర్చిసెంటర్ నుంచి రాఘవయ్య పార్క్ వరకు రోడ్డుపై చెప్పులు లేకుండా 6 కి.మీ మేర నడిపించుకుని తీసుకెళ్లారు.

**ఆ ఇద్దరిపై 60 కేసులు:** ఈనెల 11న భవానీపురంలోని బబ్బూరి మైదానం వద్ద రౌడీషీటర్లు కొండా యోహోవా అలియాస్ పెద్ద చిచ్చా, కొండా రమేష్ అలియాస్ చిన్న చిచ్చా, అతని స్నేహితులు వెంకట భార్గవ్ రామ్ సింగ్ అలియాస్ భార్గవ్, వీర్ల మహేష్, దినేష్‌లు మద్యం తాగి వేరొకరి కారును నడుపుతూ అరాచకం సృష్టించారు. పెద్ద చిచ్చాపై వివిధ స్టేషన్లలో 18 కేసులు, చిన్న చిచ్చాపై 42 కేసులు ఉన్నాయి. వీరిద్దరిపై రెండో పట్టణ స్టేషన్‌లో రౌడీషీట్లు ఉన్నాయి. దినేష్‌పై రౌడీషీట్ ఉన్నప్పటికీ హైకోర్టు ఆదేశాల మేరకు గతేడాది నవంబరులో పోలీసులు తొలగించారు. పెద్ద చిచ్చా కారును వేగంగా నడుపుతూ చక్కర్లు కొడుతూ రిహాన్ పఠాన్ ఖాన్(9) అనే బాలుడితో పాటు మరో ముగ్గురిని ఢీకొట్టాడు. ఈ ఘటనలో బాలుడి తలకు తీవ్రగాయమై విజయవాడలోని ఆంధ్రా ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. భవానీపురం పోలీసులు విచారణ చేసి పెద్ద చిచ్చా, చిన్న చిచ్చా, భార్గవ్, మహేష్‌లను అదుపులోకి తీసుకున్నారు.


## శ్రద్ధాంజలి

బెనారస్ యూనివర్సిటీలో ఉన్నత విద్య అభ్యసించి ఉపాధ్యాయులుగా, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విద్యారంగానికి మంచి సేవలు అందించి ఎంతో మంది విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దిన మీరు మమ్మలను విడిచి దైవ సన్నిధికి చేరినారు. కుటుంబ పెద్దగా ఎంతో గంభీరంగా మంచి క్రమశిక్షణకు మారు పేరుగా మంచి మనస్సుతో ఆప్యాయత అనురాగాలతో మంచి కుటుంబ విలువలను నేర్పిస్తూ మా అందరి హృదయాలలో నిలిచి మీరు భౌతికంగా మా నుండి దూరమైనా, మీ మధురస్మృతులు మా మదిలో సదా పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ కొండూరి రాధాకృష్ణమూర్తి గారు
Retd. High School Head Master
జననం: 4.8.1932 మరణం: 4.1.2026

కుటుంబ సభ్యులు
కుమారులు - కోడళ్ళు, కుమార్తెలు - అల్లుళ్ళు
మనవళ్ళు - మనుమరాళ్ళు
మునిమనవళ్ళు - మునిమనవరాళ్ళు
Cell: 9848727727



SHRIRAM Finance

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎస్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా జోనల్ కార్యాలయం చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : గుడివాడ వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

| ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు | ఎన్‌పిఎ తేది 08.07.2025 | డిమాండ్ నోటీసు తేది 19.12.2025 |
|---|---|---|
| ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. GUDVDTF2406290013<br>1. నూరపనేని మనోజ్, తండ్రి : వెంకటేశ్వరరావు, నివాస డి నెం.13-266-A1, పాటిమీద, జగన్నాథపురం, గుడివాడ, కృష్ణా జిల్లా-521301.<br>2. నూరపనేని దేవికా రాణి, భర్త : అప్పారావు, నివాస డి నెం.13/323, పాటిమీద, జగన్నాథపురం, గుడివాడ, కృష్ణా జిల్లా-521301.<br>3. నూరపనేని శరత్ కుమార్, తండ్రి : అప్పారావు, నివాస డి నెం.13/323-2, పాటిమీద, జగన్నాథపురం, గుడివాడ, కృష్ణా జిల్లా-521301. | రుణం మొత్తం రూ. 60,00,000/- (అరవై లక్షల రూపాయలు మాత్రమే) | మొత్తం బకాయి: రూ.55,02,197/- (అక్షరాల యాభై ఐదు లక్షల రెండు వేల నూట తొంభై ఏడు రూపాయలు మాత్రమే) తేది 19.12.2025 నాటికి |

**నూరపనేని దేవికా రాణి గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:**
ఎన్‌టిఆర్ జిల్లా, గుణదల సబ్-జిల్లా, నిడమానూరు గ్రామ పంచాయితీ ఏరియా, నిడమానూరు గ్రామం, ఆర్ ఎస్ నెం. 183/1 నందు విస్తీర్ణం ఎ. 1.28 సెంట్లు భూమిని ఇంటి ప్లాట్లు విభజించబడినది. ప్లాట్ నెం.320 మరియు 321 నందు విస్తీర్ణం 423 చ॥గ॥లు లేదా 353.68 చ॥మీ॥లులోని ఖాళీ ఇంటి స్థలం. హద్దులు : తూర్పు : 60 అ॥ల వెడల్పు రోడ్డు - 66.0 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.319 లోని స్థలం - 56.6 అ॥లు, పడమర : గ్రామ పొలిమేర - 66.0 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.322 లోని స్థలం - 59.0 అ॥లు.
పైన చెప్పబడిన విస్తీర్ణం 423 చ॥గ॥లు లేదా 353.68 చ॥మీ॥లులోని ఖాళీ ఇంటి స్థలం ప్లాట్ నెం.320 మరియు 321 తో కలదు. (డోర్ నెం.11-97 తో కలదు). (ఈ ఆస్తి గుణదల ఎస్.ఆర్.ఓ, డాక్యుమెంట్ నెం.2578/2007 కు సంబంధించినది).

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 19.12.2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


## పండగ ప్రయాణం.. చూపింది నరకం

ఈ చిత్రాలు చూస్తుంటే ఇదేదో జనరల్ బోగీ అనుకునేరు. ఇది రిజర్వేషన్ బోగీలోనిది. కానీ సంక్రాంతి పండగ రద్దీ కారణంగా రిజర్వేషన్ బోగీలో సైతం ప్రయాణికులు కిక్కిరిసిపోవడంతో లోపలకు వెళ్లడానికి వీల్లేని పరిస్థితి. రైలు దిగేందుకు తోటి ప్రయాణికులు ఓ మహిళ దిగిపోవడంతో చేయి.. బ్యాగు పట్టుకుని సహాయం చేశారు. మరోవైపు రైల్వే టీటీలు సైతం లోపల వెళ్లలేక ఇలా బయట నిలబడే టికెట్టు తనిఖీలు చేసి జరిమానాలు విధిస్తున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలులో కనిపించిన దృశ్యాలివి. -ఈనాడు, అమరావతి

# స్పందించని ఏజెంట్లు

**అధిక్ కేసులో నత్తనడకన రికవరీ**

ఈనాడు, అమరావతి

అధిక ట్రేడింగ్ మోసం కేసులో ఎక్కువ లబ్ధి పొందిన ఏజెంట్లు తిరిగి చెల్లించడం లేదు. పోలీసు నోటీసులకు స్పందించడం లేదు. తమకు కొంత సమయం కావాలంటూ సాగదీస్తున్నారు. ఫలితంగా డిపాజిటర్లకు న్యాయం జరగడం లేదు. మొత్తం 62 మంది ఏజెంట్లలో 32 మంది ఎక్కువ ప్రయోజనం పొందారు. వీరందరికీ పోలీసులు నోటీసులిచ్చారు. స్పందించని వారిని అరెస్టు చేశారు. వీరి ఆస్తులు అటాచ్ చేయనున్నారు. ఈ కేసులో నిందితులపై 28న అభియోగపత్రం దాఖలుకు గడువు సమీపిస్తోంది. ఈ నెలాఖరులో వేసేందుకు పోలీసులు సన్నద్ధం అవుతున్నారు.

★ ఏజెంట్లలో 32 మంది రూ.54 కోట్లు పెట్టుబడి పెట్టి ఏకంగా రూ.105కోట్లు లబ్ధి పొందారు. మరికొందరు దక్కించుకున్నారు రూ.49 కోట్లు అదనంగా పొందారు. కొందరు డిపాజిటర్లకు ఇలా ప్రయోజనం దక్కింది. 204 డిపాజిటర్లు రూ.35కోట్లు పెట్టుబడి పెట్టగా రూ.56కోట్లు వచ్చింది. ఈ రెండు వర్గాల నుంచి అదనంగా రూ.70కోట్లు వరకు అనుచితంగా ప్రయోజనం పొందారు. ఇప్పటివరకు ప్రధాన నిందితుడు అధిక్ సుజాత సహా మొత్తం 10 మందిని అరెస్టు చేశారు. అదనపు సొమ్మును తిరిగి చెల్లించాలని, లేనిపక్షంలో నిందితులుగా చేర్చి అరెస్టు చేస్తామని హెచ్చరిస్తున్నారు. చెల్లిస్తే సాక్షులుగా పరిగణిస్తామని చెబుతున్నారు.

**రూ.70కోట్లు లబ్ధి**

**త్వరలో ఆస్తుల అటాచ్‌మెంట్:** ఏజెంట్లు, వారి కుటుంబీకుల పేరున ఉన్న ఆస్తులను గుర్తించి అటాచ్ చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. రిజిస్ట్రేషన్ శాఖకు సిట్ అధికారులు లేఖ రాశారు. వారి నుంచి నివేదిక అందిన వెంటనే ఆస్తులు అటాచ్ చేయనున్నారు. ఏపీతో పాటు తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న వారి ఆస్తులను అటాచ్ చేయనున్నారు. దీనికి సంబంధించి పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు ఇటీవల డీజీపీకి లేఖ రాశారు. త్వరలో హోంశాఖ నుంచి ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

**ప్రత్యేక ఖాతా:** లబ్ధి పొందిన సొమ్ము తిరిగి రాబట్టేందుకు ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరిచారు. దర్యాప్తు అధికారి సెంట్రల్ ఏసీపీ దామోదర్ పేరున ప్రారంభించారు. రావాల్సిన దాని కంటే ఎక్కువ దక్కించుకున్న సొమ్ము చెల్లించేందుకు ముందుకొచ్చే ఏజెంట్లు, డిపాజిటర్లు అందులో జమ చేయాలి. ఈ ఖాతాలో జమ అయిన సొమ్మును డిపాజిటర్లకు చెల్లిస్తున్నారు.


SHRIRAM Finance

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా జోనల్ కార్యాలయం చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచ్ & అధీకృత అధికారి యొక్క చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి నెం.25/300, 301, ICICI బ్యాంక్ ఎదురుగా, బుట్టయిపేట, మచిలీపట్నం-521001 కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

| ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు | ఎన్‌పిఎ తేది 31.05.2018 |
|---|---|
| ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. MCLPMTF1705120001<br>1. మాదాసు వెంకటేశ్వరరావు, తండ్రి : లేటు మాదాసు పోతురాజు, వయస్సు 49 సం॥, నివాస డి.నెం.1-3-2-డి, వల్లమన్నాడు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా-521331.<br>2. మందా వెంకటేశ్వరరావు, తండ్రి : సుదర్శన రావు, వయస్సు 57 సంవత్సరాలు, నివాస డి.నెం.3, వల్లమన్నాడు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా-521331.<br>3. మాదాసు జయలక్ష్మి, భర్త: లేటు మాదాసు పోతురాజు, వయస్సు 74 సం॥, నివాస డి.నెం.1-3-2-డి, వల్లమన్నాడు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా-521331.<br>4. మాదాసు శ్రీనివాసరావు, తండ్రి: లేటు మాదాసు పోతురాజు, వయస్సు 46 సం॥, నివాస డి.నెం.1-3-2-డి, వల్లమన్నాడు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా-521331.<br>5. మాదాసు అశోక్, తండ్రి: లేటు మాదాసు పోతురాజు, వయస్సు 43 సం॥, నివాస డి.నెం.1-3-2-డి, వల్లమన్నాడు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా-521331.<br>6. యాదవ విజయ లక్ష్మి, తండ్రి: లేటు మాదాసు పోతురాజు, వయస్సు 45 సం॥, నివాస డి.నెం.1-3-2-డి, వల్లమన్నాడు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా-521331.<br>(మీలో నెం.1 మరియు నెం.3 నుండి నెం.6 వరకు ఉన్నవారు మరణించిన హామీదారు మదాసు పోతురాజు యొక్క చట్టపరమైన వారసులు). | రుణం మొత్తం రూ. 12,00,000/- (పన్నెండు లక్షల రూపాయలు మాత్రమే)<br>డిమాండ్ నోటీసు తేది 30.12.2025<br>మొత్తం బకాయి: రూ.29,62,907.49/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల ఏడు రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే) తేది 30.12.2025 నాటికి |

**లేటు మాదాసు పోతురాజు గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:**
కృష్ణా జిల్లా, కవుతరం సబ్-జిల్లా గుడ్లవల్లేరు మండలం, వల్లమన్నాడు గ్రామ పంచాయితీ ఏరియా, వల్లమన్నాడు గ్రామం, ఆర్ ఎస్ నెం.463/2 నందు విస్తీర్ణం ఎకరా 0.46 సెంట్లులోని విస్తీర్ణం 205 చ॥గ॥లు లేదా 172.2 చ॥మీ॥లులోని ఇంటి స్థలం మరియు నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనం డోర్ నెం.5-27-1 మరియు అసెస్‌మెంట్ నెం.818 తో కలదు. హద్దులు : తూర్పు : రోడ్డు - 40.6 అ॥లు, దక్షిణం : ఆడపాల సహదేవ రావు కుటుంబం యొక్క ప్రహరీ గోడ - 45.6 అ॥లు, పడమర : మాదాసు నరసింహా రావు గారి స్థలం - 40.6 అ॥లు, ఉత్తరం : మాదాసు లావయ్య గారి స్థలం - 45.6 అ॥లు.
పైన చెప్పబడిన విస్తీర్ణం 205 చ॥గ॥లు లేదా 172.2 చ॥మీ॥లులోని ఇంటి స్థలం మరియు నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనం డోర్ నెం.5-27-1 మరియు అసెస్‌మెంట్ నెం.818 తో కలదు. (ఈ ఆస్తి కవుతరం ఎస్.ఆర్.ఓ, డాక్యుమెంట్ నెం.2318/2010 కు సంబంధించినది).

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 30.12.2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


(c) eenadu

## మంత్రి, కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు

**కలెక్టరేట్(మచిలీపట్నం):** జిల్లా ప్రజలకు మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డీకే బాలాజీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లి విరియాలని, రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబింపజేసే అచ్చ తెలుగు పండగ సంక్రాంతిని అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. స్నేహ భావం, ఆనందోత్సాహాలను ద్విగుణీకృతం చేసే ఈ పండగ అందరికీ భోగ భాగ్యాలను ప్రసాదించాలని కలెక్టర్ అభిలషించారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆదాయం రూ.9.84 లక్షలు

**మోపిదేవి:** మోపిదేవి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. 15 వేలమంది వచ్చినట్లు అంచనా. సుబ్రహ్మణ్య స్వామికి తలనీలాలు సమర్పించారు. వివిధ సేవల ద్వారా 9.84 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు వివరించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ స్వామిని దర్శించారు.

# అంబరాన్ని అంటిన సంబరం

### సంక్రాంతికి ఆకట్టుకుంటున్న పోటీలు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, ఉయ్యూరు గ్రామీణం

**జి**ల్లాలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. సంక్రాంతి అనగానే రంగవల్లులు, కోలాటం.. కోడి పందేలే ఎక్కువ మందికి తెలుసు. మేకపోతులు, గోవుల అందాలు, పూటీలాగుడు పోటీలు, పొట్టేల పందేలు ఇలా అనేక రకాల పోటీలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. విదేశాల్లోని మన ఎన్‌ఆర్ఐలు, ఇతర రాష్ట్రాలు.. జిల్లాల నుంచి వీటిని చూడటానికి పెద్దఎత్తున వస్తున్నారు. మహిళలు, యువతులు ముగ్గుల పోటీలు.. యువకులకు క్రికెట్, కబడ్డీ తదితర టోర్నమెంట్లు.. వంటి అనేక రకాల పోటీలు జరుగుతున్నాయి.

**ఢీ కొడుతున్న పొట్టేళ్లు:** కూచిపూడిలో ఈ ఏడాది ప్రత్యేకంగా జాతీయ స్థాయి పొట్టేల పందేలు నిర్వహించారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున పందేల్లో పాల్గొనేందుకు వచ్చారు. పోటీలో గెలిచిన పొట్టేళ్లకు రూ.లక్షల్లో నగదు బహుమతులు ఇస్తున్నారు. వీటిని చూసేందుకు పక్క జిల్లాల నుంచి తరలివస్తున్నారు.

### బాడీబిల్డర్‌లా చేస్తాం...

ఒక్కో పొట్టేలును బాడీ బిల్డర్‌లా తయారు చేస్తాం. పాలు, గుడ్లు, ఉలవలు, డ్రైఫ్రూట్స్ పెడతాం. నడక, ఈత ఇతర శిక్షణ ఉంటుంది. రోజూ రూ.400 ఒక్కోదాని తిండికే ఖర్చు అవుతుంది. మా తాతల కాలం నుంచి ఇదే వృత్తిలో ఉన్నాం. నేను 15 ఏళ్ల నుంచి రాంపురి, కర్ణాటక రకం పొట్టేళ్లను పందేలకు తయారు చేస్తున్నా. గత ఏడాది మా పొట్టేలు ఐదు పొట్టేళ్లపై గెలిచింది.- **శ్రీధర్, హైదరాబాద్**

### ఎడ్ల పూటీలాగుడు పోటీలు

జిల్లాలో ఎడ్ల పూటీ లాగుడు పోటీలు సందడిగా జరుగుతున్నాయి. బండి చక్రాలకు తాళ్లు కట్టి అవి తిరగకుండా చేస్తారు. వేగంగా వెళ్లి సత్తాచాటిన ఎద్దులకు బహుమతులు ఇస్తున్నారు. ఉయ్యూరులోని ఆకునూరు, ఘంటసాల తదితర ప్రాంతాల్లో పోటీలు జరుగుతున్నాయి.

### ఆకట్టుకునే గోవులు.. మేకపోతులు

గన్నవరంలో గోవులు, మేకపోతుల అందాల పోటీలు నిర్వహించారు. ఇతర జిల్లాల నుంచి వివిధ రకాల జాతుల గోవులు.. మేకపోతులు ఆకట్టుకున్నాయి. భారీ ఆకారాలతో ఉండేవి కొన్నయితే.. చిట్టి పొట్టి ముద్దు ముద్దుగా ఉండే గోవులు.. పొడవాటి వంకర తిరిగిన కొమ్ములు.. నిండా గుబురు జుట్టుతో మేక పోతులు కట్టిపడేశాయి.

## జగన్ కుట్రలను భగ్నం చేస్తాం : మంత్రి కొల్లు

**మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే:** దేవాలయాలపై జగన్, వైకాపా చేస్తున్న కుట్రలను భగ్నం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ జగన్‌రెడ్డి, వైకాపా నాయకులు చేస్తున్న అరాచక ప్రచారం, చర్యలపై మండిపడ్డారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా వైకాపా నాయకులు నీచ చర్యలకు పాల్పడటం హేయమన్నారు. ప్రభుత్వంపై విష ప్రచారం, హిందువుల మనోభావాలను దెబ్బతీసేందుకు కౌస్తుభం గెస్ట్‌హౌస్ వద్ద మద్యం సీసాలను పడేయడం సిగ్గుమాలిన చర్యగా పేర్కొన్నారు. సీసీ ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాల పరంగా సాక్షి పత్రిక రిపోర్టర్, టీటీడీ మాజీ ఛైర్మన్ కరుణాకరరెడ్డి అనుచరుడిని బాధ్యులుగా గుర్తించారన్నారు. దేవునిపై విశ్వాసం లేని జగన్ జమానాలో అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ కల్తీ చేశారని, రాముడి విగ్రహంలో తల తీసుకుపోయారని, రథాలు తగలబెట్టారన్నారు. భక్తుల తలనీలాలను అక్రమంగా దారి మళ్లించి రూ.కోట్లలో అవినీతికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. శాలువాల్లో దోపిడీ చేశారని, గోవిందరాజుల స్వామి ఆలయానికి తాపడం కోసం ఇచ్చిన 50 కిలోల బంగారాన్ని మాయం చేశారని ఆరోపించారు. గోశాలలో గోవులు మృతిచెందాయని, దేవుని విగ్రహాలను బయట పారవేశారంటూ కరుణాకరరెడ్డి విష ప్రచారం చేశారన్నారు. భగవంతుని పేరుతో రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ముఖ్యమంత్రి హోదాలో కుటుంబసభ్యులతో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించని జగన్‌రెడ్డికి తిరుమల పేరెత్తే అర్హతే లేదని పేర్కొన్నారు.

**బ్రాయిలర్ ధరలు** (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

# పర్యాటకానికి కేంద్ర బిందువుగా మచిలీపట్నం

**మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే:** చారిత్రక నగరి మచిలీపట్నాన్ని కీలక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు మసులా బే పార్క్ కమిటీ ఛైర్మన్ గొర్రెపాటి శ్రీనివాస్‌చంద్ స్పష్టం చేశారు. మచిలీపట్నంలోని స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య గృహంలో మంగళవారం కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్ చంద్, కమిటీ ఉపాధ్యక్షులు చల్లపల్లి రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ వారసులు రామేశ్వరప్రసాద్, ఇతర సభ్యులు కమిటీ లక్ష్యాలను వివరించారు. మచిలీపట్నం మీద ఉన్న ప్రత్యేక అభిమానంతో సముద్ర తీర ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దడంతో పాటు నగర సర్వతోముఖాభివృద్ధి కోసం కమిటీ కృషి చేస్తుందన్నారు. వివిధ రంగాల్లో నిపుణులైన 11 మంది సభ్యులతో కూడిన మసులా బే పార్క్ కమిటీ ప్రభుత్వ, ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తామన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికలు, ఆర్థిక వనరులు సిద్ధం చేసుకుంటున్నట్టు వివరించారు. సముద్ర క్రీడలు, స్కూబా, బీచ్‌ల అభివృద్ధి, రిసార్ట్‌ల నిర్వహణ, సేవా కార్యక్రమాలు తదితరాల్లో విశేష అనుభవం ఉన్న శ్రీనివాస్‌చంద్, రామేశ్వరప్రసాద్, చలమలశెట్టి నరసింహారావు, నిఖిత, ప్రకాష్, రామ్‌నితీష్, కిరణ్‌పాల్, విజయలక్ష్మి, శ్రీనివాసవర్మ, తదితరులతో కూడిన కమిటీ బీచ్ అభివృద్ధిలో భాగంగా శుభ్రత, లైటింగ్, పార్కులు, ఆహార కేంద్రాలు, సాంస్కృతిక వేదికలు, స్పోర్ట్స్ వంటి అంశాలను అమలు చేస్తుందన్నారు. దాదాపు 15 లక్షల మందికి మధురానుభూతులను అందజేసిన మసులా బీచ్ ఫెస్టివల్ స్ఫూర్తితో ఏటా మరింత అద్భుతంగా కార్యక్రమాల నిర్వహణలో భాగస్వాములం కానున్నట్టు తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న మసులా బే పార్క్ కమిటీ సభ్యులు

## జీవ వైవిధ్య పరిరక్షణకు చర్యలు

**కలెక్టరేట్(మచిలీపట్నం):** జిల్లాలో జీవ వైవిధ్యానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ డీకే బాలాజీ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్యకు తెలిపారు. కొల్లేరు సరస్సు పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై కృష్ణయ్య మంగళవారం కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీసీ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీక్షలో కొల్లేరు సరస్సులో కాలుష్యాన్ని అరికట్టడం, నీటి నాణ్యతను మెరుగుపర్చడం, పూడిక నివారణ, జీవవైవిధ్యాన్ని కాపాడటం వంటి చర్యలపై చర్చించారు. ఆయా జిల్లాల పరిధిలో తీసుకుంటున్న చర్యలను కలెక్టర్లు వివరించారు. కలెక్టర్‌తోపాటు కైకలూరు వైల్డ్ లైఫ్ మేనేజ్‌మెంట్ ఫారెస్ట్ రేంజ్ అధికారి కేవీ రామలింగాచార్యులు, గుడివాడ డీఎల్‌పీవో సంపత్‌కుమారి తదితరులు వీసీలో పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే:** గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం అధికారులతో గూగుల్‌మీట్ నిర్వహించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ నెల 26న పోలీస్ పరేడ్ మైదానాన్ని వేడుకల కోసం సిద్ధం చేయాలన్నారు. జిల్లా ప్రగతిని ప్రతిబింబించే విధంగా అన్ని ప్రభుత్వ శాఖలు శకటాలు, ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలన్నారు. అవార్డులు ఇచ్చే వారి జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. శాఖల వారీ ప్రగతి నివేదికలు వెంటనే సమర్పించాలన్నారు. ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జిల్లా అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

**పీఎఫ్ఎంఎస్ లాగిన్ ఇవ్వండి**

యుపీఐ చెల్లింపుల కోసం ప్రత్యేకంగా పీఎఫ్ఎంఎస్ లాగిన్ ఇవ్వాలని కలెక్టర్ డీకే బాలాజీ కేంద్ర జనాభా లెక్కల సేకరణ డైరెక్టర్ జె.నివాస్‌ను కోరారు. నివాస్ మంగళవారం కలెక్టర్లతో నిర్వహించిన వీసీకి కలెక్టర్ హాజరయ్యారు. లాగిన్ విషయాన్ని కలెక్టర్ ప్రస్తావించగా ఆయన సానుకూలంగా స్పందించారు. కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ గోపాలరావు, సీపీవో కార్యాలయ ఏఎస్‌వో పద్మజ, తదితరులు వీసీలో పాల్గొన్నారు.

## పోటాపోటీగా పొట్టేళ్ల పందేలు

**కూచిపూడి, న్యూస్‌టుడే :** కూచిపూడిలో నన్నపనేని యువసేన ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ స్థాయి పొట్టేళ్ల పందేలు పోటాపోటీగా సాగాయి. రాంపూర్ జాతి పొట్టేళ్ల పోటీలను ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తిలకించారు. తెదేపా మచిలీపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో కర్ణాటక జాతి పొట్టేళ్ల యజమానులకు రూ.లక్ష, రూ.50 వేలు, రూ.25 వేలు చొప్పున బహుమతులు అందించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, మొవ్వ ఏఎంసీ ఛైర్మన్ దోనేపూడి శివరామయ్య, తెదేపా మండల కార్యదర్శి వీరంకి తులసిదాసు, మొవ్వ మాజీ సర్పంచి మండవ పిచ్చేశ్వరరావు (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

పోటీలను చూస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, రామలింగేశ్వరరావు తదితరులు

## 15న పెరిశేపల్లిలో ముఖద్వారం ప్రారంభం

**పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే :** పామర్రు మండలం పెరిశేపల్లిలో దాతలతో నిర్మించిన గ్రామ ముఖద్వారం ప్రారంభోత్సవం 15న నిర్వహిస్తున్నామని గ్రామ ప్రముఖుడు, మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీదాస్ మంగళవారం తెలిపారు. గ్రామ ప్రముఖుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త విష్ణు కెమికల్స్ అధినేత చెరుకూరి కృష్ణమూర్తి, మంజుల దంపతులు దివంగత చెరుకూరి సుబ్బారావు, పుష్పావతి జ్ఞాపకార్థం సుమారు రూ.25 లక్షలతో గ్రామ ముఖద్వారం నిర్మించినట్లు చెప్పారు. ప్రముఖులు హాజరవుతారని పేర్కొన్నారు.

## ఘంటసాలలో నేటి నుంచి రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు

**ఘంటసాల, న్యూస్‌టుడే :** మన ఊరు- మన సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఘంటసాలలో ఈనెల 14, 15, 16 తేదీల్లో రాష్ట్రస్థాయి బంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఘంటసాల పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ బండి పరాత్పరరావు తెలిపారు. మంగళవారం ఘంటసాలలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 14న 6 పళ్ల విభాగం, 15న న్యూ కేటగిరి, 16న రెండు పళ్ల విభాగంలో పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు భారీస్థాయిలో బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు వేమూరి రాజేంద్రప్రసాద్ 99124 30945 నంబరులో సంప్రదించాలని సూచించారు.

## మొదలైన పేరంటాలమ్మ ఉత్సవాలు

**రామవరప్పాడు, న్యూస్‌టుడే:** రామవరప్పాడు శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ వారి దేవస్థానంలో సంక్రాంతి జాతర మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. భోగి పండగ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భోగి మంటలు వెలిగించారు. అనంతరం గణపతి పూజ చేసి అమ్మవారికి అష్టోతర శతనామావళి పూజలు నిర్వహించారు. అమ్మవారికి పుట్టింటి వారసులు భోగి పళ్లతో అభిషేకం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవ ఏర్పాట్లను ఈవో పి.ప్రియాంక, ఆలయ ఛైర్మన్ పట్టపు వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవార్లు

## అధిక ఛార్జీలు వసూలు చేస్తే ఫిర్యాదు చేయండి

**గుడివాడ, న్యూస్‌టుడే :** సంక్రాంతి సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రజల నుంచి ప్రైవేటు బస్సులు, వాహనాల వారు అధిక ఛార్జీలు వసూలు చేస్తే సహించేది లేదని జిల్లా రవాణా అధికారి నిమ్మగడ్డ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఆర్టీవో కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అధిక ధరలు వసూలు చేసే వారిని నియంత్రించడానికి రవాణా శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఐదు రోజులుగా ఆర్టీజీఎస్ పర్యవేక్షణ, ప్రత్యేక బృందాల ద్వారా అన్ని ఆన్‌లైన్ యాప్‌ల బుకింగులపై, బస్సు ఛార్జీల వసూళ్లపై నిరంతరం నిఘా పెట్టామని చెప్పారు. అధిక ధరలు వసూలు చేస్తే సంబంధిత యాజమాన్యాలతో అధికారులు చర్చించి వెంటనే ఛార్జీలను నియంత్రిస్తామని తెలిపారు. ఆర్టీసీ వారు నిర్ణయించిన ఛార్జీలపై 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని.. అంత కన్నా ఎక్కువ చేస్తే బస్సుల యాజమాన్యంపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రయాణికుల సంక్షేమం దృష్ట్యా 24 గంటల పాటు 92816 07001 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబరు అందుబాటులో ఉంచామని చెప్పారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాలు

**విజయవాడ సిటీ, న్యూస్‌టుడే:** ప్రత్యేక అవసరాల పిల్లలు ఎవరి సాయం లేకుండా బతికేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం భవిత కేంద్రాల్లో ఫిజియోథెరపీ తదితర సేవలు అందుతున్న నేపథ్యంలో వారి విద్యాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. అందుకు అవసరమైన ఉపకరణాలు అందించేందుకు అధికారులు శిబిరాలు నిర్వహించారు. నిర్ధారణ పరీక్షలు చేశారు. లబ్ధిదారులను గుర్తించారు.

**ఐదు రోజుల పాటు నిర్వహణ..** ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉచితంగా ఉపకరణాలు అందించేందుకు సమగ్ర శిక్ష జిల్లా సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడతో పాటు మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో శిబిరాలు నిర్వహించారు. 600 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారికి భోజన సదుపాయం కల్పించి రవాణా భత్యం కూడా ఇచ్చినట్లు జిల్లా సమగ్రశిక్ష సహిత విద్యా సమన్వయకర్త కె.నారాయణ తెలిపారు.


**91.9FM Vijayawada** 91.9 Mee FM

**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**

సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 - ఉ. 11 |
| నువ్వా నేనా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| లైట్ తీస్కో | సా. 5 - రా. 9 |
| సరదాగా కాసేపు | రా. 9 - రా. 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 12 - తె. 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297



**SHRIRAM Finance** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

ప్రదేశం : విజయవాడ తేది : 13-01-2026 అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**SHRIRAM Finance** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

ప్రదేశం : విజయవాడ తేది : 13-01-2026 అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**SHRIRAM Finance** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

[illegible]

తేది: 17.12.2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**SHRIRAM Finance** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

[illegible]

తేది: 30-12-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

## రూ.కోటితో మరమ్మతులకు ప్రతిపాదన

**పెడన గ్రామీణం:** ఉప్పలకలువగుంట (యూజేకే) సామూహిక రక్షిత మంచినీటి పథకం నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. 14 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువులో పూడు, గుర్రపు డెక్క పెరిగిపోయింది. ఫెన్సింగ్ లేని కారణంగా పశువులు తటాకంలోకి దిగుతున్నాయి. 29 గ్రామాలకు తాగు నీరు అందిస్తున్న చెరువుకు మైక్రోవాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసినప్పటికీ నిర్వహణ మరిచారు. కోటి రూపాయల వ్యయంతో మరమ్మతులు చేయాలని ప్రతిపాదనలు పంపినట్లు ఇన్‌ఛార్జి ఏఈ వేణు తెలిపారు. చెరువు తవ్వడం, గట్ల బలోపేతం, ఫెన్సింగ్ ఏర్పాటుకు సీఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని బందరు ఎంపీ బాలశౌరికి విన్నవించినట్లు పేర్కొన్నారు.

టమాట 23, వంగ 23, బెండ 42, పచ్చి మిర్చి 30, కాకర 40, క్యాబేజీ 22, క్యారెట్ 36, దొండ 42, బంగాళదుంప 21, ఉల్లిపాయలు 26, గోరుచిక్కుడు 32, దోస 40, సొర 15, అరటికాయ 7,8, చిక్కుళ్లు 40,బీర 26, చామదుంప 26,మునగ 08/10, కంద 42, బీట్‌రూట్ 26, కీరదోస 28, బీన్స్ 55, క్యాప్సికం 55, అలసందలు 34, చిలకడదుంప 32, కొత్తిమీర 12/06, పుదీనా 15/05 మంగళవారం ఉదయం 7 గంటలవరకు ఈ ధరల వర్తిస్తాయి. సమస్యలుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తిని 91823 61295 నంబరులో సంప్రదించొచ్చు. - మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే

### సినిమాలు

రేవతి: భర్త మహాశయులకు విజ్ఞప్తి (రెండు షోలు), మన శంకరవరప్రసాద్ గారు (రెండుషోలు), మినీ రేవతి: అనగనగా ఒక రాజు, సిరికృష్ణ: మన శంకరవరప్రసాద్ గారు సిరివెంకట్: రాజాసాబ్

### మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

? ఉరివి శివారు నరసప్ప చెరువు మైక్రోవాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరించాలి. - స్థానికులు

✔ ప్రతిపాదనలు పంపాం. మంజూరు కాగానే నిర్మిస్తాం. - వేణు, ఇన్‌ఛార్జి ఏఈ. -పెడన గ్రామీణం, న్యూస్‌టుడే

**స్పందన:** ★ నగరంలోని బొబ్బిల్లిపేటలో రహదారి పక్కన వేసిన చెత్తను తొలగించకపోవడంతో స్థానికులతోపాటు ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సమస్యను స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ★ నగరంలోని ఇంగ్లిషుపాలెంలో అంతర్గత డ్రెయిన్ పూడికతో మురుగు పారక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈసమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ★ గూడూరు మండలం ఆకులమన్నాడులో రహదారుల పక్కన ఉన్న పొదలు, చెట్లకొమ్మల వ్యర్థాలతో ఎదురవుతున్న ఇబ్బందులను గ్రామస్థులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచి మహ్మద్ రఫీకి వివరించడంతో స్పందించిన ఆయన యంత్రాలతో వాటిని తొలగించి శుభ్రంచేయించారు. పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. - మచిలీపట్నం కార్పొరేషన్, గూడూరు, న్యూస్‌టుడే

## 5న చలో దిల్లీ

**మచిలీపట్నం(గొడుగుపేట):** ఫిబ్రవరి 5న చేపట్టే చలో దిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యూవీ కృష్ణమూర్తి ఒక ప్రకటనలో కోరారు. విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ అఖిల భారత జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా సంఘ నాయకులు, సభ్యులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## సంక్రాంతికి వస్తున్నాం!

### భోగిపండ్ల వేడుక

న్యూస్‌టుడే, మచిలీపట్నం

సంక్రాంతి అంటేనే బంధాలు, అనుబంధాలు ముడివేసుకున్న అద్భుతమైన తెలుగింటి పండగ. పల్లెలన్నీ బంధుమిత్రుల కలయికతో కోలాహలంగా కనిపిస్తాయి. అందరూ కలుసుకునేందుకు ప్రత్యేక వేదికగా నిలిచే ఈ పండగకు రెండు నియోజకవర్గాల మీద ఏటా రెండు లక్షల మంది వస్తుంటారు. ఇప్పటికే లక్షన్నర మంది వచ్చి ఉంటారని అంచనా.. ఈ రెండు రోజుల్లో మరో 50 వేల మంది వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో బందరు, ఇతర ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాలు, వాటి ప్రత్యేకతపై కథనం.

ముక్కోటి దేవతలు **బొమ్మల కొలువులో** కొలువుదీరుతారన్నది భక్తుల విశ్వాసం. వివిధ రకాల బొమ్మలను వరుసల్లో నిలబెట్టి ప్రతిరోజూ ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రసాదం పంపిణీ చేస్తారు. చివరి రోజున బొమ్మలను నిద్రపుచ్చే క్రతువుతో కార్యక్రమం పూర్తవుతుంది. బొమ్మల కొలువు పెట్టడానికి ఎక్కడెక్కడో ఉన్న ఆయా కుటుంబీకులు ఉత్సాహంతో వస్తుంటారు. ఇందుకనుగుణంగా బందరు, ఇతర ప్రాంతాల్లో బొమ్మల దుకాణాలు వెలిశాయి.

రైతుల వైభోగాన్ని చాటే పండగ. పొలం పనులు ముగిసి ఈ పండగ నాటికి ధాన్యం ఇంటికి వచ్చేస్తాయి. నిత్య నూతన జీవితం ప్రారంభించడానికి గుర్తుగా ఈ రోజున చీకటితోనే భోగిమంట వేస్తారు. మరోవైపు పిల్లలకు తలపై భోగి పండ్లు పోస్తుంటారు. మనుమలు, మనుమరాండ్ర ఆయురారోగ్యాలతో ఉండాలని, వారికి నరదృష్టి తొలగిపోవాలని పెద్దలు దూరంగా ఉన్న వారిని పిలుస్తుంటారు. ఈ వేడుక చేసుకునేందుకు తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకొని పల్లెలకు ఇప్పటికే వచ్చేశారు.

### పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు

అందరూ కలిసి చదువుకున్న ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారంతా కలుసుకునేది సంక్రాంతి సమయంలోనే. ఏదిలేని ఎక్కువ శాతం ప్రాంతాల్లో సమ్మేళనాలు జరిగేది ఇప్పుడే. మచిలీపట్నం, గూడూరు, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను ఇలా వివిధ ప్రాంతాల్లో పలు పాఠశాలల్లో ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనాలు ప్రారంభమయ్యాయి. ఒకే ఇంటిపేరు ఉన్నవారు కలిసేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇలాంటి సమ్మేళనాలకు దాదాపు 10 వేల మంది వచ్చి ఉంటారని అంచనా.

### రంగవల్లులు.. గొబ్బెమ్మలు

ఇది మగువల ముగ్గుల పండగ. వాకిళ్లలో కళ్లాపి చల్లి, రంగవల్లులు వేసి, ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలు పెడతారు. గొబ్బెమ్మలు అంటే కృష్ణుని భక్తురాళ్లైన గోపికలకు సంకేతం. సంక్రాంతి రోజుల్లో వీటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతుంటారు. తమ ఇళ్ల ముందు అందమైన ముగ్గులు వేసేందుకు ఎంత దూరంలో ఉన్నా యువతులు పరుగులు తీస్తుంటారు. మరోవైపు అందమైన ముగ్గులేసే ప్రతిభ చాటేలా పోటీలకు, యువతులు ఉవ్విళ్లూరుతుంటారు. ఇదువరకే వారి కోసం ఇప్పటికే బందరు, పెడన, గూడూరు మండలాలు ముగ్గుల పోటీలకు సిద్ధమయ్యాయి. దాదాపు లక్షన్నర మంది వచ్చి ఉంటారని భావిస్తున్నారు.

## సంక్రాంతి కళ.. విక్రయాలు భళా

కొనుగోలుదారులతో నిండిన వస్త్రదుకాణం

**పెడన, న్యూస్‌టుడే:** పెడనలో సంక్రాంతి కళ కన్పిస్తోంది. వర్తక కేంద్రంగా ఉన్న పెడనలో వ్యాపార సంస్థలు రద్దీగా కనిపించాయి. ప్రధానంగా వస్త్రదుకాణాలు కొనుగోలుదారులతో నిండాయి. గత రెండు రోజులుగా ఈ పరిస్థితి ఉండగా మంగళవారం మరింతగా పెరిగింది. స్వీట్లు, పూలు, పచారీ షాపుల్లోనూ రద్దీ కనిపించింది. కలంకారీకి ప్రసిద్ధి చెందిన పెడనలో ఈ హస్తకళలను తిలకించేందుకు ఇతర ప్రాంతాల నుంచి సందర్శకులు తరలివస్తున్నారు. ఫలితంగా పెడన పుర వీధులు రద్దీగా మారాయి. ప్రధాన రహదారిపై పలుమార్లు ట్రాఫిక్ స్తంభించింది.

## మంగినపూడి బీచ్ అభివృద్ధికి ప్రణాళికలు



విజేతకు బహుమతి అందజేస్తున్న మంత్రి రవీంద్ర

**మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే:** మంగినపూడి బీచ్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం తాళ్లపాలెంలో సంక్రాంతి సంబరాలను సందర్శించి విజేతలకు బహుమతులు అందచేశారు. మంత్రి మాట్లాడుతూ తీరంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించామన్నారు. రంగవల్లుల పోటీలను తిలకించిన మంత్రి రవీంద్ర మహిళలను ప్రశంసించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. తెదేపా నాయకుడు కొనకళ్ల నాగరాజు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరగ్గా, కూటమి నేతలు కుంచె నాని, కాగిత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగుల బదిలీ

**పెడన, న్యూస్‌టుడే:** మున్సిపల్ కార్యాలయంలో ఒకేసారి ముగ్గురు ఉద్యోగులను బదిలీచేస్తూ డీఎంఎ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. మేనేజర్ ఎంఆర్‌వీఆర్ ప్రసాద్‌ను పదోన్నతిపై గుడివాడ మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్‌గా నియమించారు. సీనియర్ అసిస్టెంట్‌లు సూదాబత్తుల వెంకట కృష్ణయ్య, ఐ.రాధికలకు పదోన్నతి కల్పించి జగ్గయ్యపేట, రేపల్లె జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులుగా నియమించారు. పెడన మున్సిపల్ మేనేజర్‌గా తాడిగడప సీనియర్ అసిస్టెంట్ కేడీఎస్ సుందరంను పదోన్నతిపై నియమించారు. గతంలో ఈయన పెడనలో దాదాపు 15 సంవత్సరాలు వివిధ విభాగాల్లో పనిచేశారు.

## సంప్రదాయ క్రీడలతో సందడి

మ్యూజికల్ చైర్స్ పోటీలో విద్యార్థులు

తొక్కుడు బిళ్ల ఆడుతున్న యువతి

తాడులాగే పోటీల్లో..

**మచిలీపట్నం (గొడుగుపేట):** జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ఈడేపల్లి ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో మంగళవారం సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహించారు. వివిధ రకాల క్రీడలతోపాటు తొక్కుడుబిళ్ల, పెంకులు ఆట, తాడు లాగడం, పతంగులు ఎగరవేయడం వంటి వివిధ రకాల సంప్రదాయ క్రీడలు కూడా నిర్వహించారు. ఈ పోటీల్లో చిన్నా, పెద్దా అనే తేడాలేకుండా అనేక మంది పోటీల్లో పాల్గొని సందడి చేశారు. పోటీలను అనేకమంది ఆసక్తిగా తిలకించడంతోపాటు తమ బాల్య స్మృతులను నెమరేసుకున్నారు.

## కత్తులు దూసిన కోళ్లు

పెడన: కొంకేపూడిలో..

**పెడన, న్యూస్‌టుడే:** పెడనలో సంక్రాంతి కోడి పందేలు ముందుగానే మొదలయ్యాయి. కొంకేపూడి, పల్లోటి కాలనీ బరుల్లో పందేలను మంగళవారం ముహూర్తం పెట్టి మొదలుపెట్టారు. రూ.50వేల పందెంతో మొదటి పందేన్ని వేశారు. ఏటా భోగి నుంచి కనుమ వరకు పందేలను నిర్వహించటం ఆనవాయితీ. పోలీసు శాఖ కూడా అనధికారికంగా అనుమతులిస్తుంది. ఈఏడాది కొంకేపూడి బరిలో గోదావరి జిల్లాల రీతిలో ఏర్పాట్లు చేశారు. బుల్లెట్, యాక్టివా వాహనాలను విజేతలకు అందజేస్తామని ఇప్పటికే ప్రకటించారు. బుధవారం ఉదయం నుంచి పందేలు, జూదాల కోలాహలం ప్రారంభం కానుంది. ఈసారి తొలిగా గుండాటను పెడనకు తీసుకొచ్చారు.

**భారీగా అనుమతులు:** పెడనలో ఈసారి భారీగా కోడిపందేలు, జూదాలకు నిర్వాహకులు అనుమతులు పొందారు. ఈక్రమంలో రూ.లక్షలు చేతులు మారినట్లు సమాచారం. పెడన సర్కిల్ పరిధిలో ఉన్న నాలుగు పోలీసు స్టేషన్ల పరిధిలో రూ.కోట్లలో లావాదేవీలు జరగనున్నాయి. కొంతమంది స్టేషన్ అధికారులు ముడుపులు భారీగా తీసుకొన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెడన నియోజకవర్గ పరిధిలో ఈసారి దాదాపు రూ. 25 కోట్లకు పైగా లావాదేవీలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు.

## ఏఎస్పీతో ఎన్జీవో నాయకుల భేటీ

**మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే:** ఏపీ ఎన్జీవోస్ నూతన జిల్లా కార్యవర్గ సభ్యులు మంగళవారం ఏఎస్పీ వీవీ నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఆకూరి శ్రీనివాసరావు, కోశాధికారి పి.శోభన్‌బాబు, నగర కార్యదర్శి చాపరాల శ్రీధర్, ఉపాధ్యక్షుడు అరవింద్ తదితరులు ఏఎస్పీకి సంఘ కాలమానిని, దైనందిని అందజేశారు.

## వసతి గృహాల్లో దోమల నివారణ..

మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

**పెడన:** సంక్షేమ హాస్టళ్లలో దోమల నివారణకు జిల్లా మలేరియా అధికారులు చర్యలు చేపట్టారు. ఆ శాఖ మచిలీపట్నం సబ్ యూనిట్ అధికారి పామర్తి మురళి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని బ్రహ్మపురం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఉన్న రెండు బీసీ బాలుర హాస్టళ్లు, బల్లిపర్రు బాలికల గురుకులంలో మలాథియాన్ చల్లించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరికిషోర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**గూడూరు:** బీసీ బాలికల వసతి గృహంలో పంచాయతీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మంగళవారం దోమల మందు పిచికారీ చేయించారు. సర్పంచి లింగం సులోచనారాణి, వార్డెన్ మేరీ శోభలత, ఎంపీహెచ్ఈవో వీరయ్య తదితరులు పర్యవేక్షించారు.

## కోళ్లకు కత్తి కట్టడం అమానుషం

**మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే:** కోళ్లకు కత్తికట్టడం అమానుషమని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎన్‌సీహెచ్ నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. కోడి పందేలు నిర్వహించడం చట్ట విరుద్ధమని అన్నారు. జంతు క్రూరత్వ నివారణ చట్టం, హైకోర్టు, ఆంధ్రప్రదేశ్ జంతు సంక్షేమ సంఘ మార్గదర్శకాల ప్రకారం కోడి పందేలు నిర్వహించడం నేరమన్నారు. జిల్లా పోలీసు, రెవెన్యూ శాఖలు, జంతు సంక్షేమ సంఘం, ఇతర శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలోనూ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిస్తే సమీప పోలీస్ స్టేషన్, తహసీల్దారు, మండల పశువైద్యాధికారికి తెలియజేయాలని కోరారు.

## బైక్‌లో ఉంచిన నగదు చోరీ

**మచిలీపట్నం క్రైం:** బైక్‌లో ఉంచిన నగదు చోరీకి గురైన సంఘటన స్థానిక నాయర్‌బడ్డీ సెంటరులో మంగళవారం చోటు చేసుకుంది. అవనిగడ్డ మండలం వేకనూరుకు చెందిన సురేష్‌కుమార్ జిల్లా కోర్టు సెంటరులోని ఓ బ్యాంకులో నగదు డ్రా చేసుకుని బైక్‌లో పెట్టుకున్నారు. నాయర్‌బడ్డీ సెంటరుల్లో బైక్ ఆపి టిఫిన్ చేసేందుకు వెళ్లి తిరిగి వచ్చి చూడగా అందులో ఉంచిన రూ.1.60 లక్షలు అపహరణకు గురైనట్టు గుర్తించారు. చిలకలపూడి స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్నేహధర్మం చాటుతూ..

**భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే:** స్నేహధర్మంగా డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ మంగళవారం పాడె మోశారు. స్థానిక శారదానగర్‌లో జనసేన నాయకుడు ఉడుముల బుజ్జి తండ్రి వెంకటరత్నం మృతిచెందారు. వెంకటరత్నం పాడె మోసి రామకృష్ణ స్నేహం గొప్పదనాన్ని చాటారు. అంతిమయాత్రలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు

స్థానికుల సమస్యలను తెలుసుకుంటున్న కమిషనర్

**పెడన, న్యూస్‌టుడే:** స్థానిక రామలక్ష్మి కాలనీ వాసుల్ని తీవ్రంగా వేధిస్తోన్న మురుగు సమస్యపై ఈనెల 5న ఈనాడులో 'రాళ్లబాటే శరణ్యం' శీర్షికన కథనం ప్రచురితమైంది. రోడ్లపై మురుగు నిలిచి ఇబ్బందిగా మారిన వైనాన్ని ఈనాడు వెలుగులోకి తీసుకొచ్చింది. దీనిపై స్పందించిన అధికారులు మంగళవారం ఆప్రాంతంలో అదనపు పారిశుద్ధ్య సిబ్బందితో ప్రత్యేక పరిశుభ్రత చర్యలు చేపట్టారు. డ్రెయిన్ అవుట్‌లెట్‌లో పూడిక తీయించి మురుగు ప్రవాహానికి అవరోధాన్ని తొలగించటంతో మురుగు సమస్య తాత్కాలికంగా పరిష్కారమైంది. కమిషనర్ కొండయ్య మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించామని త్వరలో శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. కౌన్సిలర్లు కటకం ప్రసాద్, చిరువెళ్ల జయేష్, శానిటరీ కార్యదర్శి మల్లెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట

ప్రశంసాపత్రాలు అందుకున్న వారితో గోపీచంద్ తదితరులు

**మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే:** కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని తెదేపా రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మచిలీపట్నం ఇండోర్ స్టేడియంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన సంప్రదాయ క్రీడా పోటీల్లో పాల్గొన్న విజేతలకు మంగళవారం సాయంత్రం ఆయనతోపాటు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్ అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నంలో అన్ని వసతులతో కూడిన స్టేడియం నిర్మాణానికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి ఝాన్సీ తదితరులు ప్రసంగించారు. జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బొమ్మిశెట్టి ప్రభు, కృష్ణవేణి ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ కొత్తగుండు రమేష్, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు.. అన్నసమారాధన

అలంకరణలో ఈడేపల్లి ప్రసన్నాంజనేయస్వామి

పూజలు అందుకున్న అయ్యప్పస్వామి

దేవతామూర్తులు

**మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే:** నగరంలోని పలు దేవాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరాసుపేట సువర్చలా సమేత ఆంజనేయస్వామి ఆలయంతోపాటు వలందపాలెం ఆంజనేయస్వామి ఆలయాల్లో విశేషపూజలు, అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈడేపల్లి ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో స్వామివారిని తమలపాకులు, వివిధ రకాల పుష్పాలు, వడమాలలతో అలంకరించి పూజా క్రతువులు జరిపించారు. చెమ్మనగిరిపేట అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. శిడింబి అగ్రహారం కోదండరామాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మహిళలు భగవద్గీత పారాయణం చేశారు.

### గోదా దేవికి లక్ష తులసీదళాల అర్చన

పూజా క్రతువుల్లో సువాసినులు

**మచిలీపట్నం (గొడుగుపేట):** నగరంలోని బలరామునిపేట యతిరాజభవన ప్రాంగణంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గోదాదేవికి లక్ష తులసీదళాలతో అర్చన చేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా క్రతువుల్లో సువాసినులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు

బహుమతులు అందుకుంటున్న మహిళలు

**మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే:** నగరంలోని రాజుపేట ఎస్సీ కాలనీలో స్థానికులంతా కలిసి మంగళవారం సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల రంగవల్లులు తీర్చిదిద్ది ఆకట్టుకున్నారు. విజేతలకు బహుమతులు పంపిణీచేశారు. ఉపాధ్యాయిని నగరాజకుమారి పోటీలకు న్యాయనిర్ణేతగావ్యవహరించారు. తెదేపా 36వ డివిజన్ ఇన్‌ఛార్జి కొడాలి అంజయ్య సమక్షంలో వెంకటేశ్వరమ్మ, స్రవంతి, చిన్నారి తదితరులు పర్యవేక్షించారు.

చిన ఆకులమన్నాడులో..

**గూడూరు:** మండల పరిధిలోని చిన ఆకులమన్నాడులో అభయ కోదండరామస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

## ఎల్పీ నంబరు ఉపయోగించుకోవాలి

**కృత్తివెన్ను, న్యూస్‌టుడే:** రీసర్వే అనంతరం రైతులు తమ భూములకు ఎల్పీ నంబరు ఉపయోగించుకోవాలని తహసీల్దార్ లక్కాప్రగడ శశికుమార్ అన్నారు. లక్ష్మీపురం రెవెన్యూ పంచాయతీలో(లక్ష్మీపురం, పల్లెపాలెం) రీసర్వే పూర్తయిన సందర్భంగా మంగళవారం గ్రామసభ నిర్వహించారు. రీసర్వేలో ఏవైనా తప్పులుంటే సరిదిద్దుతామని తహసీల్దార్ తెలిపారు. సర్వేయర్ శ్రీనివాసరావులు, సర్పంచి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

### బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా, మచిలీపట్నం మండలం, తాళ్లపాలెం గ్రామం, తాళ్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రెవెన్యూ సర్వే నెం. 110/13C & 110/13D లో ఎకరం. 0.42 సెంట్లు వ్యవసాయ భూమి యావత్తును కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు.

| క్రమ సంఖ్య | అమ్మకం దారుడు లేదా విక్రేత పేరు | రీ సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| 1 | శ్రీ పోసిన వెంకటేశ్వర్లు | 110/13C | ఎకరం 0.14 సెంట్లు |
| 2 | శ్రీమతి పోసిన శివపార్వతి | 110/13D | ఎకరం 0.28 సెంట్లు |

సదరు ఆస్తిపై అమ్మకం, మార్ట్గేజి, లీజు, లైసెన్సు, ట్రస్టు, ధారణాధికారం, అనుభవ హక్కు, వారసత్వం, స్వాధీనత జప్తు, తనఖా, ఛార్జ్, కానుక, లిస్పెండెన్స్ లేదా మరేదైనా రూపంలో ఎవరికైనా ఏదేని క్లెయిం ఉన్నచో నేటి నుండి 15 రోజులలోపు దిగువ తెలిపిన కార్యాలయ చిరునామాలోని దిగువ సంతకందారుకు అన్ని మద్దతు డాక్యుమెంట్ల కాపీలతో వ్రాతపూర్వకంగా తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి. లేనిచో, అలాంటి క్లెయింలు ఏవీ లేవని భావించబడుతుంది మరియు అట్టి క్లెయిం ఏదైనా ఉన్నప్పటికీ క్లెయిందారులు అట్టి క్లెయింను వదులుకున్నట్టుగా మరియు/లేదా అట్టి క్లెయింను వినియోగించుకొను హక్కులు రద్దయినట్టుగా భావించబడును మరియు అట్టి క్లెయిం నా క్లయింటును బద్ధుడిని చేయజాలదు మరియు నా క్లయింటు రిజిస్టర్డ్ సేల్ డీడ్ కుదుర్చుకొనడం ద్వారా సదరు ఆస్తి యొక్క ప్రతిపాదిత కొనుగోలుకు ముందుకు సాగుతారు. 30-01-2026 తర్వాత ఎలాంటి క్లెయింలు స్వీకరించబడవు.

శిర్విశెట్టి నగదర్‌నాథ్
అడ్వకేట్, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్

## ఆర్థికసాయం అందజేత

**రామవరపుమోడి (బంటుమిల్లి), న్యూస్‌టుడే:** రామవరపుమోడికి చెందిన కట్టా రాకేష్ ఇటీవల మరణించగా పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు. మంగళవారం తెదేపా మండల కన్వీనర్ కూనపురెడ్డి వీరబాబు, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ, తదితరులు బాధిత కుటుంబానికి అందించారు.

## పెడనలో భారీగా ట్రాఫిక్ జామ్

గుడివాడ-మచిలీపట్నం రోడ్డుపై నిలిచిన వాహనాలు

**పెడన, న్యూస్‌టుడే:** పెడనలో మంగళవారం రాత్రి ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించింది. మచిలీపట్నం- గుడివాడ రోడ్డుపై దాదాపు రెండు గంటలు వాహనాలు నిల్చి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంక్రాంతి పండగ కొనుగోళ్లకు ఒక్కసారిగా ప్రజలు రోడ్లపైకి రావటం ట్రాఫిక్ జామ్‌కు దారితీసింది. రాత్రి 8గంటలు దాటిన తర్వాత వాహనాలు మెల్లగా కదిలాయి. ప్రధాన రహదారితోపాటు గూడూరు, బంగ్లాస్కూలు రోడ్లపై కూడా వాహనాలు బారులు తీరాయి. ఆటోలు, ఇతర వాహనాలను రోడ్లపై పార్క్ చేసి షాపింగ్‌కు వెళ్లటం కూడా ఒక కారణంగా మారింది. గంటల కొద్దీ వాహనాలు నిలిచినా పోలీసులు రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టక పోవటం విమర్శలకు దారితీసింది.

## స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్న అతిథులు, సంస్థ ప్రతినిధులు

**గూడూరు,న్యూస్‌టుడే:** స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని కప్పలదొడ్డి గ్రామంలో వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న 50 నేత కార్మికుల కుటుంబాలకు 25 కేజీల చొప్పున బియ్యం, నిత్యావసర సరకులు అందజేశారు. కలనేత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆకులమన్నాడు సర్పంచి మహ్మద్‌రఫీ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పెడన అధ్యక్షుడు పేరిశెట్టి నాగరవి, ఎస్సైలు కేఎన్‌వీ సత్యనారాయణ, సత్యప్రకాష్ తదితరులు పాల్గొని సంస్థ ప్రతినిధులను అభినందించారు. బూసం లోకనాథం, ఆదివిష్ణు, రమేష్, గోని, రాము తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మా కస్టమర్లకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు మచిలీపట్నం ప్రజలందరికీ భోగి, సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు
VNR SINCE 1976
VNR జ్యూయలరీ మాన్యుఫాక్చరర్స్
శ్రీకాంత్ వీడి
కొబ్బరితోట, మచిలీపట్నం

(c) eenadu

# పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

## ఎమ్మెల్యే చొరవతో వీధి దీపాలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: రేమల్లెలో దీర్ఘకాలంగా ఉన్న వీధి దీపాల సమస్య ఎట్టకేలకు తీరింది. ఇటీవల ప్రజా దర్బార్ నిర్వహణ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు స్థానికులు వీధి దీపాలు ఏర్పాటు చేయకుండా అధికారులు తాత్సారం చేస్తున్న సంగతిపై ఫిర్యాదు చేశారు. రోజుల వ్యవధిలో సమస్య పరిష్కారం కావాలని లేకుంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హెచ్చరించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, విద్యుత్తు ఏఈ మురళీకృష్ణ సమన్వయం చేసుకుని మంగళవారం వీధి దీపాలు ఏర్పాటు చేశారు.

## వైభవంగా కల్యాణోత్సవం

పోరంకి, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకులు అనుమోలు ప్రభాకరరావు దంపతుల నేతృత్వంలో సంక్రాంతి పండగ పురస్కరించుకుని మంగళవారం గోదారంగనాథుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..** 10 AM to 1 PM
కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

❖ కానూరులోని సనత్‌నగర్‌లో కొన్ని రోజులుగా చెత్త తీయటల్లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడు'గా ద్వారా సమస్యను కమిషనర్ షేక్‌నజీర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి చెత్తను తొలగించి సమస్య పరిష్కరించారు. –న్యూస్‌టుడే, కానూరు

## ఆక్రమణల తొలగింపు

రామవరప్పాడు, న్యూస్‌టుడే: రహదారులపై ఆక్రమణలు తొలగించి.. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు టాక్టికల్ అర్బనిజం విధానాన్ని చేపడుతున్నామని ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం పేర్కొన్నారు. మంగళవారం రామవరప్పాడులోని చిన్న వంతెన రోడ్డును ఇరువైపులా ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించి రోడ్లపై ఆక్రమణలు తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారుల రాకపోకలకు ఆటంకం కలిగించే ప్రతి అంశంపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని పేర్కొన్నారు. పేరంటాలమ్మ వారి ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాల్గో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్, పేరంటాలమ్మ ఈవో ప్రియాంక పాల్గొన్నారు.

వ్యాపారులతో మాట్లాడుతున్న డీసీపీ షిరీన్ బేగం

## జూదాల జోలికి వెళ్లొద్దు

కడవకొల్లు(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా కోడిపందేలు నిర్వహించినా..పాల్గొన్నా చట్టరీత్యా నేరమని తెలియజేస్తూ ఉయ్యూరు ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు ఆధ్వర్యంలో కడవకొల్లులో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కోడిపందేలు, జూద క్రీడల జోలికి వెళ్లవద్దని సూచించారు.

కడవకొల్లులో అవగాహన ర్యాలీ

## కోడి పందేల బరుల ధ్వంసం

నున్న(అంబాపురం), న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం ఇన్‌ఛార్జి ఎమ్మార్వో పద్మ, 2వ పట్టణ పోలీసు స్టేషన్ సెక్టార్ ఎస్సై హరిప్రసాద్ సారథ్యంలోని మంగళవారం అంబాపురం పాముల కాలువ వద్ద కోడి పందేల కోసం ఏర్పాటు చేస్తున్న బరులు ధ్వంసం చేశారు. కోడి పందేలు, జూదం వంటివి చట్టరీత్యా నేరమని, నిబంధనలను అతి క్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆ ప్రాంతంలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు.

## మకరజ్యోతి దర్శనం నేడు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పెరికీడు అయ్యప్పస్వామి ఆలయం వద్ద బుధవారం సాయంత్రం మకర జ్యోతి దర్శన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. శబరిమల అయ్యప్ప దేవస్థానంలో జ్యోతి దర్శనం జరిగే సమయంలోనే ఇక్కడ కూడా ఆ తరహా దర్శనం ఏర్పాటు చేయడం గత మూడు దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తుందని ఆలయ ట్రస్టీనూలు నరసింహారావు తెలిపారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు.

## జాతీయ కబడ్డీ క్రీడాకారులకు అభినందన

గుడివాడ, న్యూస్‌టుడే : గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో 19 నుంచి జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర రాష్ట్ర జట్టును గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభినందించారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఈ జట్టుకు శిక్షణ ఇస్తున్న జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి మత్తే అరుణ, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## బరులు సిద్ధం.. చర్యలు శూన్యం

హనుమాన్‌జంక్షన్, ఉయ్యూరు గ్రామీణం, కంకిపాడు, న్యూస్‌టుడే

సంక్రాంతి సంబరాల పేరుతో గన్నవరం, పెనమలూరు నియోజకవర్గంలో కోడి పందేలు, కోతముక్క శిబిరాలు గత పదేళ్లుగా యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇందుకోసం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేకంగా బరులు, వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ రహదారిని ఆనుకుని, ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లలో బహిరంగంగా వీటిని సిద్ధం చేయడం గమనార్హం. గతాని కంటే మరింత భారీగా అన్నట్లుగా సంక్రాంతి జూదం జోరుగా నిర్వహించేలా సన్నాహాలు జోరందుకున్నాయి. బుధవారం నుంచి వీటి నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. పోలీసులకు పట్టడం లేదు.

కంకిపాడు: బరిలో గ్యాలరీ

కాటూరులో..

★ బాపులపాడు మండలం.. అంపాపురం కేంద్రంగా నియోజకవర్గంలో భారీ జూద శిబిరం నిర్వహించడం గత 12 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది మాత్రం ఇక్కడ నిలిపివేసి గన్నవరం మండలం కేసరపల్లికి మార్చారు. ఇక్కడ రకరకాల విభాగాల్లో బరుల నిర్వహణకు వీలుగా ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరం చేశారు. రామవరప్పాడు, ఎనికేపాడు, సూరంపల్లి, గన్నవరం, ఉంగుటూరు, వేలేరు, సింగన్నగూడెం, బిళ్లనపల్లి, నున్న తదితర ప్రాంతాల్లో జూదం నిర్వహణ దాదాపు ఏర్పాట్లు పూర్తి చేశారు.

పెదఓగిరాల సెంటర్‌కు సమీపంలో బరుల వద్ద ఇలా

కంకిపాడు మండలంలో..సంక్రాంతి సంబరాల పేరుతో కోడి పందేలు, ఇతర జూద కార్యకలాపాల నిర్వహణకు కంకిపాడు, ఉప్పులూరు, ఈడుపుగల్లు, గొడవర్రులో బరులు సిద్ధంగా చేశారు. జనాలను ఆకర్షించేందుకు స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు, కటౌట్లు, ఆకాశంలో బెలూన్లు ఏర్పాటు చేశారు. కొన్ని బరుల వద్ద పార్కింగ్‌కు ద్విచక్ర వాహనానికి రూ.50, కారుకు రూ.100 వసూలుకు తీర్మానించారు. నాలుగు శిబిరాలు ప్రధాన రహదారుల పక్కనే ఏర్పాటుచేయడం ప్రస్తావనీయం.

## దాతల సాయం సద్వినియోగం చేసుకోండి

తెన్నేరు(కంకిపాడు), న్యూస్‌టుడే: దాతల సాయం సద్వినియోగం చేసుకుని బాలలు ఉన్నత స్థితికి ఎదగాలని దేవినేని సీతారామయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, విశ్వవిద్యాలయ దేవినేని మధుసూదనరావు ఆకాంక్షించారు. తెన్నేరు శాఖ గ్రంథాలయానికి శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధులు స్వాతి, రాజారావు మంగళవారం రెండు కంప్యూటర్లు, టీవీ, స్మార్ట్ ఫోనులు బహూకరించారు. శ్రీదేవి, చంద్రశేఖరరావు, నాదెండ్ల సాయిలీల, సుమిత్ర, గ్రంథ పాలకురాలు సునీత తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

## సంక్రాంతి కానుకల అందజేత

కంకిపాడు గ్రామీణం: కంకిపాడు, పునాదిపాడు గ్రామ శివారుల్లో నివసించే పేదలకు కూటమి నాయకులు విజయవాడలో కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేశారు. తెదేపా అధికార ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ, మండల అధ్యక్షుడు జంపాని వెంకటేశ్వరరావు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీతిరుపతమ్మకు పూజలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పాతగన్నవరంలో కొలువైన శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో మండల దీక్ష పారాయణం పూజలు మంగళవారం ఘనంగా కొనసాగాయి. మాతృమండలి సభ్యులతో లలిత సహస్రనామ పారాయణం, లక్ష్మీ అష్టోత్తర పారాయణం చేశారు. కాసరనేని రంగబాబు ప్రభుప్రియ దంపతులు సౌజన్యంతో అమ్మవారికి నూతన వస్త్ర అలంకరణ చేశారు. ఫిబ్రవరి ఒకటో తేదీ అమ్మవారి వార్షిక కల్యాణాన్ని నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ తెలిపారు.

### సామూహిక వ్రతాలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కాకాని బాబు, అరుణ దంపతులు భక్తులకు అవసరమైన పూజా సామగ్రిని ఉచితంగా అందించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్చకులు చక్రవాదానుల సీతారామాచార్యుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

వ్రతంలో పాల్గొన్న భక్తులు

### భక్తులకు అన్నదానం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. ప్రవాస భారతీయుడు రవికాంత్ ఆధ్వర్యంలో 350 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ట్రెజరర్ వేమూరి శ్రీనివాసరావు, ఈవో పి.తారకేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఐక్యతతో ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఉయ్యూరులోని ఆయన కార్యాలయంలో స్థానిక ఆటోమోటివ్ టైర్స్ అండ్ బ్యాటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం వైవీబీని కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సంఘం అధ్యక్షుడు పజులుల్ మజీద్, కార్యదర్శి అబ్దుల్ మజీద్, కోశాధికారి ప్రవీణ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

వైవీబీ రాజేంద్రప్రసాద్‌ను సత్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

## సైబర్ మోసానికి యత్నం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్‌కు చెందిన వేగిరెడ్డి బాలాజీ అనే వ్యక్తిని మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నించారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని నంబరు నుంచి ఆయన చరవాణికి ఫోన్ వచ్చింది. ఆయనతో పాటు, కుటుంబ సభ్యులు, సోదరుల వివరాలు, వారి బ్యాంకు ఖాతాల నంబర్లు కూడా కచ్చితంగా చెప్పిన ఆగంతకుడు, మీ అందరూ హామీగా ఉండి ప్రైవేటు బ్యాంకులో రూ.4 కోట్లు రుణం తీసుకున్నారని, వాయిదాలు చెల్లించడం లేదంటూ బెదిరించారు. బ్యాంకు ఖాతాల నంబర్లు కచ్చితంగా చెప్పడంతో ఆందోళనకు గురైన బాలాజీ తాము ఏ రుణం తీసుకోలేదని, ఎక్కడా ఎవరికీ సంతకాలు చేయలేదని చెప్పారు. వాయిదా చెల్లించాలంటూ సదరు వ్యక్తి హెచ్చరిస్తుండడంతో ఫోన్ కట్ చేసిన బాలాజీ వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జరిగిన సంగతి వివరించి, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## వాహనాలు వేగంగా నడపొద్దు

కానూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళుతున్న వాహనచోదకులు పరిమిత వేగంతో వాహనం నడుపుతూ ప్రమాదాలకు గురికాకుండా గమ్యం చేరాలని పెనమలూరు ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ అన్నారు. మంగళవారం బందరు రోడ్డులో వాహనదారులను అప్రమత్తం చేసేలా బ్యానర్లు ఏర్పాటు చేశారు.

## నేడు బుల్లితెర నటులతో మ్యూజికల్ నైట్

కూచిపూడి, న్యూస్‌టుడే : సంక్రాంతి సంబరాల్లో భాగంగా గొట్టిపాటి సాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుల్లితెర నటులతో మ్యూజికల్ నైట్ బుధవారం సాయంత్రం 6 గంటలకు అయ్యంకి అడ్డరోడ్డు వద్ద నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జబర్దస్త్ కార్యక్రమ నటులు బుల్లెట్ భాస్కర్, సునామీ సుధాకర్, ఫైమా, నరేష్, జీతు, మిమిక్రీ ఆర్టిస్ట్ డాక్టర్ కాసుల కృష్ణంరాజు, సింగర్ సునంద, యాంకర్ అనూష, యాంకర్ అండ్ సింగర్ సుమంత్ పాల్గొంటున్నట్లు చెప్పారు.

కేసరపల్లిలో..

వేలేరు గ్రామ కూడలిలో ..

కానూరు కేసీపీ కాలనీలో..

## సందడిగా సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి పండుగ సందర్భంగా పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో మంగళవారం వివిధ ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు జరిగాయి. సంప్రదాయ సంబరాలు నిర్వహించారు. ఇందులో మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు నాయకులు, ఆయా సంస్థల ప్రతినిధులు బహుమతులు అందజేశారు.

– న్యూస్‌టుడే బృందం

నున్న: విజేతలతో గ్రామస్థులు

కంకిపాడు గ్రామీణం: తెలుగు మహిళలకు సంక్రాంతి కానుకలు అందజేస్తున్న నాయకులు

ఆకునూరులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న సర్పంచి వసంత్‌కుమార్

రంగన్నగూడెంలో మహిళలకు బహుమతి ఇస్తున్న గోపాలకృష్ణ

చినఓగిరాలలో విజేతలతో అతిథులు

హనుమాన్‌జంక్షన్‌లో..

సింగన్నగూడెంలో ముగ్గుల పోటీలు

**SIDDHARTHA**
ACADEMY OF HIGHER EDUCATION
An Institution DEEMED TO BE UNIVERSITY
(Under Section 3 of UGC Act, 1956)
Sponsored by Siddhartha Academy of General & Technical Education, Vijayawada 10, AP

**INVITING TENDERS**

Tenders are invited from reputed and experienced building contractors/builders for the construction of Admin & Academic Block (Cellar + Ground + 5 Upper Floors) at Siddhartha Academy of Higher Education, Kanuru, Vijayawada, with a total slab area of 3,84,896 Sq. Feet. All construction materials shall be supplied by Siddhartha Academy of Higher Education. Interested bidders may obtain the tender document guidelines from the website: https://www.siddhartha.edu.in. Tenders Should be Submited on or Before 30-01-2026 upto 05.00 PM

**ప్ర క ట న**

నా క్లయింట్లు ఎన్.టి.ఆర్.జిల్లా,విజయవాడ,మధురానగర్,మెయిన్ రోడ్,డోర్ నెం.21-9-3/1రు కాపురస్తులు సుంకర రామినాయుడు గారి కుమారుడు శ్రీనివాసరావు వీరి భార్య శరణ్య గార్ల సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా,విజయవాడ కాపురస్తులు చిట్టిబొమ్మ క్రిష్ణ గారి కుమారుడు సీతారాం,కుమార్తె మాదు వెంకటరమణ గార్లకు చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనదలచి కొంత పైకము బయనాగా చెల్లించియున్నారు.ఈ దిగువ షెడ్యూలు ఆస్తి చిట్టిబొమ్మ క్రిష్ణ గారికి క్రయ దస్తావేజు నెం.2396/1984 రు రిత్యా పాతపాడు గ్రామ ఆర్.ఎస్. నెం.374/2రు నందు య.1-00 సెంట్లు సంక్రమించగా తదుపరి వారు కొంత భాగము అనగా య.0-68 సెంట్లు రోడ్ల విస్తీర్ణ నిమిత్తము దఖలు పరచగా ఇంకను మిగిలిన య.0-32 సెంట్లు లో య.0-16 సెంట్లు భూమిని పూస్కూర్ శ్రీలత గారికి విక్రయించి వారి పేరున విక్రయ దస్తావేజు నెం.1835/2014 రుగా రిజిస్టరు చేయించగా పోను ఇంకనూ మిగిలిన య.0-16 సెంట్లు భూమిని గురించి ఏవిధములైన లిఖిత పూర్వకములైన ఏర్పాట్లు చేయకుండానే ది.26-11-2016 వతేదీన, వీరి భార్య గారైన పద్మ గారు ది.02-05-2021 వతేదీన పరమపదించినారనియు,వీరల మరణానంతరము ముఖ్య సన్నిహిత వారసులు మేమే అని వేరెవ్వరు లేరని తెలుపుతూ కుమారుడు సీతారాం,కుమార్తె మాదు వెంకటరమణ గార్లు జాయింటుగా స్వాధీనపరచుకొని నాక్లయింట్లుకు విక్రయించదలచి యున్నారని తెలియచేయుచున్నారు.కనుక ఈదిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనను ఏవిధములైన చెల్లదగు అభ్యంతరములు.కోర్టు జప్తులు, ఇంజక్షన్లు, భాగలబ్ధ తగాదాలు వగైరాలు ఏదైనా వున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు ఈదిగువ తెలిపిన అడ్రస్‌నకు రిజిష్టరు పోస్టు తిరుగుటపా ద్వారా పంపవలసినది,లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నాక్లయింట్లు పైన తెలిపిన వారికి పూర్తి క్రయధనమును చెల్లించి వారిచే సంబంధిత రిజిస్ట్రారు వారి ఆఫీసులో క్రమమైన విక్రయ దస్తావేజును నా క్లయింట్లు రిజిస్టరు చేయించుకొనగలరు.తదుపరి వచ్చు క్లయిములు, అభ్యంతరములు నాక్లయింట్లును ఏవిధముగాను బైండు చేయజాలవు. ఆస్తిషెడ్యూలు: ఎన్.టి.ఆర్.జిల్లా,విజయవాడ,పాతపాడు గ్రామ ఆర్.ఎస్.నెం.374/2,సబ్ డివిజన్ రిత్యా 374-2-బి1 రు దాఖలా స్థిరాస్తికి హద్దులు తూర్పు:ఇతరులచే వేయబడిన ప్లాట్లు, దక్షిణము:నేషనల్ హైవే రోడ్డు,పడమర:శ్రీనివాసరెడ్డి గారి ఆస్తి,ఉత్తరము:మునింగి వెంకటరెడ్డి గారి ఆస్తి. పై నాలుగు హద్దుల మధ్య య.0-16 సెంట్లు నివేశన భూమి అందలి యావత్తు ఈజ్ మెంటు హక్కులతో సహా.

పి. రామమోహనరావు, దామ లక్ష్మణ కుమార్, అడ్వకేట్స్,
డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922

**ప్రకటన**

నా క్లయింట్ M/s .Shriram Finance Ltd, VJA - 3 (1 TOWN) బ్రాంచ్, విజయవాడ వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా ...
ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ కాపురస్తులు ఇల్లిపిల్లి ఆనందరావు గారి కుమారుడు ఇల్లిపిల్లి వెంకట రమణ గారు విక్రయ దస్తావేజు నెంబర్ 2286/2025 (SRO-నున్న) ద్వారా పొందిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్ కు మార్టుగేజు చేసుకుని ఇల్లిపిల్లి వెంకటరమణ గారి పేరు మీద లోన్ పొందనున్నారు. సదరు ఇల్లిపిల్లి వెంకటరమణ గారికి లోన్ ఇచ్చుటకు ఎవరికైనను ఎటువంటి కోర్టు అటాచ్మెంట్స్ గాని, క్లెయిమ్స్ గాని మరియు ఏ ఇతర అభ్యంతరములు ఉన్న యెడల వారి అభ్యంతరములను ఈ క్రింది అడ్రస్ కు 7 రోజులలో Regd. Post with ack due ద్వారా తెలియజేయుగలరు. ఆ పై వచ్చు క్లెయిమ్ లు గాని, అభ్యంతరములు గాని నా క్లయింట్ ను బైండ్ చేయజాలవని యావన్మందికి తెలియజేయడమైనది .
షెడ్యూలు: ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రి. డి, నున్న సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా, విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన జక్కంపూడి గ్రామ ఆర్. ఎస్.నెం. 232/3 మరియు 232/4ర్లు, ప్లాట్ నెం.18 రు దాఖలా చ.గ.200.22 లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. తూర్పు: ప్లాట్ నెం. 18 పార్టు దాఖలా ఆస్తి, దక్షిణం : ప్లాట్ నెం.17రు దాఖలా ఆస్తి, పడమర : అ. 33.0లు వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.19రు దాఖలా దాట్ల సావిత్రి గారి వలన లోగడ మీరు (ఇల్లిపిల్లి వెంకటరమణ) క్రయమును పొందిన ఆస్తి.

T.V.N.VASUDEVARAO - Advocate
# 11-52-48, Gudivadavari Street,
Vijayawada - 520 001. Ph. 9849431432

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

## రైతుల సంక్షేమమే ధ్యేయం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఉంగుటూరు మండలం తేలప్రోలు శ్రీరామ ప్రాథమిక సహకార పరపతి సంఘం పనిచేస్తోందని సంఘ అధ్యక్షుడు ఆరుమళ్ల కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక సొసైటీలో 2020-21 నుంచి 2024-25 వరకు ఐదేళ్ల సంఘ లాభాలను సభ్యులకు డివిడెంట్‌లను మంగళవారం పంపిణీ చేశారు. సభ్యుల షేర్ల ఆధారంగా 800 మంది రైతులకు రూ.20 లక్షల విలువైన డివిడెంట్లను అందజేశారు. కేంద్రం నుంచి వచ్చిన రూ.7.13 లక్షల ఆదాయాన్ని కూడా రైతులకు అందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఎస్.రాము, సీహెచ్.రాణి, కేడీసీసీబీ తేలప్రోలు బ్రాంచ్ మేనేజర్ ఎం.వి.ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు చెక్కులు అందజేస్తున్న సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అతిథులు

## పెనమలూరు ఎస్సై బదిలీ

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు ఎస్సై ఫిరోజ్ బదిలీ అయ్యారు. ఈమేరకు మంగళవారం పోలీస్‌స్టేషన్‌కు ఉత్తర్వులు అందాయి. ఆయన మచిలీపట్నం సీసీఎస్‌కు బదిలీ కాగా, ఫిరోజ్ స్థానంలో కంకిపాడు ఎస్సై తాతాచార్యులు పెనమలూరు స్టేషన్‌కు బదిలీపై రానున్నారు.

## సొంతింటి కల.. ఎంఆర్ఎస్ ఆర్కాడియాతో సాధ్యం

పటమట, న్యూస్‌టుడే: విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారి పక్కన వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో అందుబాటు ధరలో సొంతింటి కల నెరవేర్చుకునే అవకాశం కల్పిస్తున్నామని ఎంఆర్ ఎస్టేట్స్ అండ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ బి.అప్పారావు తెలిపారు. మంగళవారం పటమటలోని సంస్థ కార్యాలయంలో ఎంఆర్ఎస్ ఆర్కాడియా వెంచర్ గోడప్రతులు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత మార్కెట్ ధరలతో పోలిస్తే కంకిపాడు- ఉయ్యూరు మధ్యలో బందర్ రోడ్డుకు కేవలం 200 మీటర్ల దూరంలో అతి తక్కువ ధరలకే ఓపెన్ ప్లాట్లు, విల్లాలు, ఇండిపెండెంట్ గృహాలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. విద్య, వైద్యం సులభంగా లభించే ప్రాంతంలో వెంచర్ ఉందని పేర్కొన్నారు. 30 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విజయవాడ పరిసర ప్రాంతాల్లో అనేక ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు. కంపెనీ సీఈవోలు విఠల్, శంకర్ ప్రసాద్, రాజశేఖర్, జీఎంలు మనోజ్, మోహన్ పాల్గొన్నారు.

గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న ఎండీ అప్పారావు, సీఈవోలు, జీఎంలు

## కేసరపల్లిలో వ్యక్తి అనుమానాస్పద మృతి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం కేసరపల్లి శివారు ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల ఆవరణలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన డొక్కు ప్రవీణ్‌కుమార్(37) ఆరో తరగతి వరకు చదివి మతిస్థిమితం సరిగా లేక ఇంటి వద్దనే తల్లి దండ్రులతో కలిసి ఉంటున్నాడు. ఈనెల 9వ తేదీ సాయంత్రం 5గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రవీణ్ ఆచూకీ కనిపించలేదు. పరిసరాల్లో వెతకగా మరుసటి రోజు ఎన్టీఆర్ కళాశాల బాలుర వసతి గృహం వెనుక ఉన్న బావిలో ఒంటిపై దుస్తులు లేకుండా చనిపోయి కనిపించాడు. అదే ప్రదేశంలో ఓ చీర, ఇతర వస్తువులు కనిపించాయి. ప్రవీణ్ మృతిపై అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు లేదని జిల్లా పోలీసు శాఖ ఉన్నతాధికారిని ఆశ్రయించారు. పోలీసులు విషయాన్ని గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## 5న చలో దిల్లీ

మచిలీపట్నం(గొడుగుపేట): ఫిబ్రవరి 5న చేపట్టే చలో దిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యూవీ కృష్ణమూర్తి ఒక ప్రకటనలో కోరారు. విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ అఖిల భారత జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
**శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మవారి దేవస్థానము**
రామవరప్పాడు, విజయవాడ (రూరల్), NTR జిల్లా

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర పుష్య మాస బహుళ దశమి మంగళవారం అనగా ది. 13-01-2026 నుండి పుష్య బహుళ అమావాస్య, ఆదివారము అనగా ది.18-01-2026 వరకు

"శ్రీశ్రీశ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మవారి సంక్రాంతి జాతర మహోత్సవములు"

ఆలయ కమిటీ వారు, గ్రామస్థులు మరియు భక్తుల సహకారముతో మహా వైభవముగా జరుగును. కావున భక్తులెల్లరూ విచ్చేసి శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదములను స్వీకరించి శ్రీ అమ్మవార్ల అనుగ్రహ పాత్రులు కాగోరుచున్నాము.

అమ్మవారి సేవలో.. పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు
పి.ప్రియాంక, M.A., LLB కార్యనిర్వహణాధికారిణి

(c) eenadu

# గుడివాడ

●గుడివాడ ●పామర్రు ●అవనిగడ్డ

## నేడు బుల్లితెర నటులతో మ్యూజికల్ నైట్

**కూచిపూడి, న్యూస్‌టుడే :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా గొట్టిపాటి సాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుల్లితెర నటులతో మ్యూజికల్ నైట్ బుధవారం సాయంత్రం 6 గంటలకు అయ్యంకి అడ్డరోడ్డు వద్ద నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జబర్దస్త్ కార్యక్రమ నటులు బుల్లెట్ భాస్కర్, సునామీ సుధాకర్, ఫైమా, నరేష్, జీతు, మిమిక్రీ ఆర్టిస్ట్ డాక్టర్ కాసుల కృష్ణంరాజు, సింగర్ సునంద, యాంకర్ అనూష, యాంకర్ అండ్ సింగర్ సుమంత్ పాల్గొంటున్నట్లు చెప్పారు.

## గ్రేడ్- I కార్యదర్శిగా అంకబాబు

**కూచిపూడి, న్యూస్‌టుడే :** మొవ్వ మండలం కూచిపూడి గ్రేడ్- 1 కార్యదర్శిగా కె.పి.వి.అంకబాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

## ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

గుడివాడ బ్రాంచి, డి.నెం.9/292, గౌరిశంకరపురం, ఎల్‌కెహెచ్ బాబా గుడి దగ్గర, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. ఫోన్: 8925951282, E-mail: iob1282@iob.in

### స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గుడివాడ బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు **తేది:28-12-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.6,05,980.74/-** (అక్షరాల ఆరు లక్షల ఐదు వేల తొమ్మిది వందల ఎనభై రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గుడివాడ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి వారిచే **స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** మరియు **"అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై **తేది.28-01-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

**సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము.** ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ **https://baanknet.com** నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: **1. శ్రీమతి సూరపనేని కనక దుర్గా రాణి,** భర్త: శ్రీ ఎస్. అజయ్ కుమార్ (లేటు), డి.నెం.10/154-బి5-2, బాలాజీ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.5/ఇ, రాజేంద్ర నగర్, గుడివాడ, కృష్ణాజిల్లా - 521301 **(ఋణగ్రహీత మరియు తనఖాదారు). కరెస్పాండెంట్ చిరునామా: శ్రీమతి సూరపనేని కనక దుర్గా రాణి,** భర్త : శ్రీ ఎస్. అజయ్ కుమార్ (లేటు), దోసపాడు గ్రామం, పెద్దపారపూడి మండలం, కృష్ణాజిల్లా - 521321 **(ఋణగ్రహీత మరియు తనఖాదారు). 2. లేటు శ్రీ సూరపనేని అజయ్ కుమార్,** తండ్రి : భాస్కరరావు గారి లీగల్ వారసులు, డి.నెం.10/154-బి5-2, బాలాజీ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.5/ఇ, రాజేంద్ర నగర్, గుడివాడ, కృష్ణాజిల్లా - 521301 **(ఋణగ్రహీత యొక్క లీగల్ వారసులు).**

**NPA తేది. 30.11.2020** | **డిమాండ్ నోటీసు తేది : 19.04.2021**

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : **తేది.18-04-2021** నాటికి **రూ.5,37,519/-** + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: **14.06.2022.**

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: **తేది.14-06-2022** నాటికి **రూ.6,16,529/-** + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: **ఐటమ్ నెం.1:** గుడివాడ, వలివర్తిపాడు గ్రామం, 10వ వార్డు, డి.నెం.10/154-బి5-1, 10/154-బి5-2, ఆర్.ఎస్.నెం.220/2ఎ వద్ద **1104** చ॥గ॥ల మొత్తంలో 25 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో గల యావత్తు ఆస్తి గుడివాడ ఎస్ఆర్ఓ యొక్క డీడ్ నెం.2030/2010 ప్రకారం శ్రీమతి సూరపనేని కనక దుర్గా రాణి, భర్త : అజయ్ కుమార్ (లేటు) గారి పేరున కలదు. **ఆస్తికి హద్దులు: తూర్పు:** బయ్యా మోహనరావు గారికి చెందిన ఇల్లు మరియు ఇంటి స్థలం, **దక్షిణం :** గుడివాడ మున్సిపాలిటీకి చెందిన రిజర్వుడు స్థలం, **పడమర :** తుమ్మల గోపిచంద్ గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** గుడివాడ మున్సిపాలిటీకి చెందిన స్థలం.

**ఐటమ్ నెం.2:** గుడివాడ, వలివర్తిపాడు గ్రామం, 10వ వార్డు, ఆర్.ఎస్.నెం.220/2ఎ, డి.నెం.10/154-బి5-1, 10/154-బి5-2 లోని బాలాజీ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్ యొక్క 5వ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.5ఇ యావత్తు ఆస్తి గుడివాడ ఎస్ఆర్ఓ, గుడివాడ యొక్క డీడ్ నెం.2030/2010 ప్రకారం శ్రీమతి సూరపనేని కనక దుర్గా రాణి, భర్త : అజయ్ కుమార్ (లేటు) గారి పేరున కలదు. **ఆస్తికి హద్దులు: తూర్పు:** బాల్కనీ, **దక్షిణం :** ఓపెన్ టు స్కై కొంతమేర, బాల్కనీ, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

**రిజర్వుధర: రూ.22,00,000/-, ధరావత్తు ధర : రూ.2,20,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-**

**ఇ-వేలం తేది మరియు సమయం: తేది.28-01-2026, ఉ॥ 10.30 గం॥ల నుండి మ॥ 12.30 గం॥ల వరకు** మరియు **https://baanknet.com** ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

**ధరావత్తు చెల్లించువిధానం :** ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి **https://baanknet.com** పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని **28-01-2026, మధ్యాహ్నం 12.30** గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో **తేది.15-01-2026** నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: **తేది:15-01-2026** నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి **తేది.28-01-2026, మ॥ 12.30 గం॥ల వరకు**

*** ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.**

*** చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.**

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : **https://baanknet.com** లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : **www.iob.in** మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గుడివాడ బ్రాంచి, డి.నెం.9/292, గౌరిశంకరపురం, ఎల్‌కెహెచ్ బాబా గుడి దగ్గర, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. ఫోన్ : 8925951282. బ్రాంచి మేనేజర్ : 7708698222. లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్-1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

**తేది : 14-01-2026, ప్రదేశం : గుడివాడ** | **సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**

## గ్రామాలు సంక్రాంతి శోభతో విలసిల్లాలి

మాచవరంలో ముగ్గును తిలకిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తదితరులు

**మాచవరం (కోడూరు), న్యూస్‌టుడే :** గ్రామాలు సంక్రాంతి శోభతో విలసిల్లాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని మాచవరంలో జనసేన పార్టీ నాయకుడు రెడ్రౌతు కృష్ణబాబు ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై.. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించారు. గ్రామీణ వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు, మత్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. వి.కొత్తపాలెంలో జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అతిథులుగా మత్తి శ్రీనివారావు, మర్రే గంగయ్య, కాగిత రామారావు, అవనిగడ్డ సీఐ యువకుమార్, మత్తి శ్రీనివాసరావు, ఎస్సై కె.చాణక్య, రేపల్లె పిచ్చేశ్వరరావు, యలవర్తి నాంచారయ్య, వెంకటేశ్వరరావు, కోట రాంబాబు, సనకా నరేంద్ర (ఆదిశేషు) తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యం అభినందనీయం

పోటీలను ప్రారంభిస్తున్న అవనిగడ్డ డీఎస్పీ విద్యాశ్రీ

నాగాయలంక- పెదగౌడపాలెం జట్ల మధ్య పోటీ

**వేకనూరు (అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే :** గ్రామీణ క్రీడ కబడ్డీ పోటీలకు నిర్వాహకులు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని, సంప్రదాయ క్రీడలు సంస్కృతికి అద్దం పడతాయని అవనిగడ్డ డీఎస్పీ విద్యాశ్రీ అన్నారు. అవనిగడ్డ మండలం వేకనూరులో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని విశ్వనాథుని శ్రీనివాసులు మెమోరియల్ జడ్పీ పాఠశాల దాతల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను డీఎస్పీ మంగళవారం ప్రారంభించారు. పోటీలకు 22 జట్లు రాగా తొలిపోటీలో నాగాయలంక- పెదగౌడపాలెం జట్లు తలబడ్డాయి. నిర్వాహకుడు విశ్వనాథుని వాసుదేవ, సర్పంచి తుంగల శ్రీలక్ష్మి, భాజపా నాయకులు జీవీ నగరాయలు, భోగాది చంద్రశేఖర్, ఉపాధ్యాయులు జీవీఎస్ పెరుమాళ్లు, టి.పాండు రంగారావు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ క్రీడాకారులకు అభినందన

**గుడివాడ, న్యూస్‌టుడే :** గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో 19 నుంచి జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర రాష్ట్ర జట్టును గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభినందించారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఈ జట్టుకు శిక్షణ ఇస్తున్న జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి మత్తే అరుణ, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## నేటి నుంచి సంబరాలు

**నాగాయలంక, న్యూస్‌టుడే :** సంక్రాంతి పురస్కరించుకుని స్థానిక శ్రీరామపాద క్షేత్రం పుష్కర్‌ఘాట్ కృష్ణా తీరాన మండవ వెంకట్రామయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 14న సాయంత్రం నంగేగడ్డకు చెందిన శ్రీకృష్ణ గోపికల కోలాట సమాజం వారి కోలాట ప్రదర్శన, అనంతరం మహిళలతో విభిన్న మిఠాయిల తయారీ పోటీలు నిర్వహిస్తున్నారు. విజేతలకు, పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేయనున్నారు. 15న సాయంత్రం నటరాజ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, క్యాంప్ ఫైర్ ఏర్పాటు చేస్తున్నారు.

**పామర్రు :** పామర్రులో బుధవారం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సారథ్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి మంగళవారం తెలిపారు.

## పదిమందికి సాయం చేసే పండగిది

విజేతకు బీరువా అందిస్తున్న ఎమ్మెల్యే రాము

**గుడివాడ, న్యూస్‌టుడే :** సంక్రాంతి సంబరాల పండగని.. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతూ పదిమందికి సాయం చేసే పండగని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు మంగళవారంతో ముగిశాయి. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో స్టేడియం వారు పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. వివిధ రకాల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, సభ్యులు వల్లభనేని లక్ష్మీకృష్ణ వరప్రసాద్, మున్నలూరి లక్ష్మణరావు, పిన్నమనేని సాంబశివరావు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు కంచె ఏర్పాటు

సిమెంటు స్తంభాలకు అమర్చిన ఇనుప తీగల జల్లెడ

**అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే :** పులిగడ్డలోని చౌరస్తా మలుపు వద్ద ప్రమాదాల నివారణకు పంచాయతీ రక్షణ చర్యలు చేపట్టింది. సర్పంచి దాసరి విజయ్‌కుమార్, ఈవో బట్టు అనిత మలుపు వద్ద చెత్తా చెదారం తొలగించి శుభ్రం చేయించారు. మలుపు వద్ద సిమెంటు స్తంభాలు పాతించి.. ఇనుప తీగ అమర్చారు.

## శ్రద్ధాంజలి

నిష్కల్మష హృదయం, ఉన్నత వ్యక్తిత్వంతో
మీ జీవనం మాకు ఆదర్శం, స్ఫూర్తిదాయకం.
మీ మరణం మాకు తీరని లోటు.
మీ ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: స్వరాజ్యలక్ష్మి (లేటు)

కుమారుడు - కోడలు:
శ్రీరామకృష్ణ - పద్మలత

కుమార్తెలు - అల్లుళ్ళు:
డా॥ శ్రీబాల-డా॥ బి.ఆర్.ఆర్.ఎ.ప్రసాద్
శ్రీప్రభ - వసంత్ మోహన్

కీ॥శే॥ గొట్టిపాటి శంకర సుబ్రహ్మణ్యేశ్వరరావు గారు అంగలూరు
రిటైర్డ్ ప్రిన్సిపాల్, S.E.R.M.జూనియర్ కాలేజ్, గుడ్లవల్లేరు
23-05-1941 05-01-2026

మనుమలు, మనుమరాండ్రు: సాత్విక - రాజా రమేష్, ఆదర్శ-విజయమోహన్
తబిత, అభినవ్, అయాన్, స్వాంతన, వినూత్న

పెద్దకార్యం: ది.17-01-2026, శనివారం, కొవ్వూరు మండలం, వాడపల్లి వశిష్ట స్కూల్ వద్ద జరుపబడును. సెల్: 94411 02192

(c) eenadu

గుడివాడ
•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

## వేణు గోపాలుడికి చందన అలంకరణ

**నాగాయలంక, న్యూస్‌టుడే :** స్థానిక పురాతన దేవాలయమైన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసం ఉత్సవాల సందర్భంగా మంగళవారం స్వామిని గంధంతో అలంకరణ చేశారు. అనంతరం వేణుగోపాల స్వామి, గోదాదేవికి అర్చకులు బ్రహ్మశ్రీ సత్యప్రసాద్ విశేష పూజలు నిర్వహించగా, భక్తులు పాల్గొన్నారు.

గంధం అలంకరణలో స్వామి

## విద్యుత్తు తీగలతో జాగ్రత్త

**అవనిగడ్డ, న్యూస్‌టుడే :** అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాల్లో సంక్రాంతి సందర్భంగా గాలిపటాలు ఎగరవేసేవారు విద్యుత్తు తీగలకు తగలకుండా మైదాన ప్రాంతాల్లో వాటిని ఎగర వేయాలని విద్యుత్తు శాఖ ఏడీఈ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు సూచించారు. ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

**నాగాయలంక, న్యూస్‌టుడే :** మండలంలోని వక్కపట్లవారిపాలెం శివారు బ్రాహ్మనందపురం, నాగాయలంక 2, 4 అంగన్‌వాడీ కేంద్రాలను మచిలీపట్నం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎన్ రాణి మంగళవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించి మాట్లాడుతూ ప్రీస్కూల్ పిల్లల నమోదు పెంచి హాజరయ్యేలా చూడాలని, ఎఫ్ఆర్ఎస్, ఈకేవైసీ, ఆధార్ మ్యాచింగ్, విద్యార్థుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ 100 శాతం ఉండేలా చూసుకోవాలని చెప్పారు.

## పేద విద్యార్థినికి చేయూత

**పామర్రు, న్యూస్‌టుడే :** కొడాలికి చెందిన డీఎస్సీ అభ్యర్థి ఝాన్సీకి కోచింగ్‌కు అవసరమైన రూ.20 వేలు చెల్లించి పామర్రులోని ప్రగతి కోచింగ్ సెంటర్‌లో చేర్పించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్‌బాబు ఆమెకు నగదు అందజేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు జీతాల చెల్లింపు

**తోట్లవల్లూరు :** రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి సహకారంతో సంక్రాంతి పండగ పురస్కరించుకుని తోట్లవల్లూరు పారిశుద్ధ్య కార్మికులు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.70 వేలు పంచాయతీ సిబ్బంది మంగళవారం జీతాలుగా అందజేశారు.

## ఎమ్మెల్యే చొరవతో వాహనం బహూకరణ

**పామర్రు, న్యూస్‌టుడే :** పామర్రు పోలీస్ స్టేషన్‌కు ఎమ్మెల్యే కుమార్ రాజా చొరవతో నూతన బొలెరో వాహనం సమకూరిందని ఎస్సై రాజేంద్రప్రసాద్ మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ లిఖిత ఇన్‌ఫ్రా ప్రైవేటు సంస్థ సహకారంతో జిల్లాకు నాలుగు మహేంద్ర బొలెరో వాహనాలు మొదటి దశలో అందించారన్నారు. వాటిలో ఒకటి పామర్రు పోలీస్ స్టేషన్‌కి కేటాయించినట్లు చెప్పారు. తద్వారా ప్రజలకు సులభంగా సేవలు అందించేందుకు ఆస్కారం ఏర్పడిందని పేర్కొన్నారు.

## అలరించిన కబడ్డీ పోటీలు

**తోట్లవల్లూరు, న్యూస్‌టుడే :** మండలంలోని పెనమకూరులో భారత యువజన సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను సర్పంచి గుంజాపల్లి మంగళవారం ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు మధుబాబు, మాజీ సర్పంచి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బరులు సిద్ధం.. చర్యలు శూన్యం

పోలీసుల ప్రేక్షకపాత్ర

### ➤ సకల హంగులతో కోడి పందేలు, జూదాల నిర్వహణకు ఏర్పాట్లు

గుడివాడ, న్యూస్‌టుడే

గుడివాడ బైపాస్ రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన కోడి పందేల బరి

గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి జూదాలకు గతంలో ఎన్నడూ చూడని విధంగా కోడి పందేలు, జూదాల బరులను నిర్వాహకులు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పోలీసుల హెచ్చరికలను పెడచెవిన పెట్టి.. బరులు సిద్ధం చేశారు. దీంతో పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. రాజకీయ నేతల నుంచి సూచనలు వస్తుండటంతో మిన్నకుండిపోయారు. ఈ నేపథ్యంలో నిర్వాహకులు రాత్రి, పగలు విద్యుత్తు దీపాల వెలుగుల్లో జూదాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కారు, ద్విచక్ర వాహనాలు నిలిపే స్థలాలు సిద్ధం చేశారు. గుడివాడ నియోజకవర్గంలో తెదేపా, జనసేన పార్టీల నేతల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో సుమారు 15 ఎకరాల్లో సుమారు 13 ప్రాంతాల్లో జూదాల బరులను సిద్ధం చేశారు. కోతముక్క, ఫుల్ గేమ్, గుండాట వంటి 16 రకాల ఆటలు ఏర్పాటు చేశారు.

**» గుడివాడ నియోజకవర్గంలో ఇక్కడే..**

గుడివాడలోని బైపాస్ రోడ్డులో కోడి పందేలు, జూదాల బరులను ఓ యువ నాయకుడు నిత్య నూతనంగా రూపొందించారు. ఇక్కడ పందేలను చూడటానికి వివిధ రకాల ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. గుడివాడ శివారు టిడ్కో కాలనీ వద్ద పార్టీ మండల నేతలు కోడి పందేలు, జూదాల బరులను సిద్ధం చేయగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారు పలు రకాల జూదాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. అలాగే రామనపూడిలో భారీ బరి శిబిరాన్ని అధికార పార్టీ యువనేతలు ఏర్పాటు చేశారు. ఇందులో కోడిపందేలు, గుండాట, ఇతర జూదాలు ఆడేందుకు ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని దనియాలపేట వద్ద కోతముక్క, ఫుల్‌గేమ్‌కు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. గుడివాడ నియోజకవర్గంలోని గుడ్లవల్లేరు మండలంలో గుడ్లవల్లేరు, డోకిపర్రు, వేమవరం, కవుతరం, కూరాడ తదితర గ్రామాల్లో, నందివాడ మండలంలో పోలుకొండ, పుట్టగుంట, నందివాడ గ్రామాల్లో భారీగా సంక్రాంతి జూదాలకు నేతలు సన్నాహాలు చేస్తున్నారు.

**» పదింట ఆరు గెలిస్తే బుల్లెట్**

గుడివాడ నియోజకవర్గంలో బైపాస్ రోడ్డు వద్ద గల బరిలో పది కోడి పందేల్లో 6 ఆటలు గెలిస్తే బుల్లెట్ లాంటి వాహనాలు, పలు రకాల వస్తువులు, మరికొన్ని బరుల్లో ఇలాగే బహుమతులు ఇవ్వనున్నారు.

**పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే :** పామర్రు మండలంలో జూద క్రీడలు నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. పామర్రు-దిగమర్రు జాతీయ రహదారి పక్కనే కొత్త పెదమద్దాలిలో ఇటుక రాళ్ల తయారీ ప్రాంతాన్ని జూదాలకు వేదికగా చేసుకున్నారు. అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు రాత్రింబవళ్లు నిర్వహించేందుకు అనువుగా అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే బరులను వివిధ కేటగిరీల్లో ఉంచి కోడి పందేలు, జూదాలు, ఆహారం, మద్యం, ఇతర వాటికి వేలం వేసి దాదాపు రూ.25 లక్షలకు పైగా నిర్వాహకులు సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తోంది.

**తోట్లవల్లూరు :** ఉమ్మడి కృష్ణా జిల్లాలో నేతల అండతో భారీ బరులు సిద్ధం చేశారు. పెద్ద బరుల్లో రూ.25 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు, మధ్యస్థ బరుల్లో రూ.లక్ష నుంచి రూ.5 లక్షలు, చిన్న బరుల్లో రూ.10 వేల నుంచి రూ.50 వేల పందేలు నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఒక్కొక్క బరిలో రోజుకు 40 నుంచి 50 పందేలు జరుగుతాయని చెబుతున్నారు. బరులకు సమీపంలోనే గుండాట, ఇతర జూద క్రీడలు నిర్వహించనున్నారు.

## ఉద్యోగులకు సత్కారం

**గుడివాడ, న్యూస్‌టుడే :** ఉత్తమ సేవలందిస్తున్న ఉద్యోగులు ఏవో నాయుడు, సిటీ ప్లానర్ ఏసుబాబును గుడివాడ పురపాలక సంఘం సంక్రాంతి సంబరాల్లో పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్ మంగళవారం ఘనంగా సత్కరించారు.

## ట్రస్టుకు రూ.10 వేల విరాళం

**చల్లపల్లి :** స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనలో భాగంగా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న మనకోసం మనం ట్రస్టుకు స్వచ్ఛ కార్యకర్త మల్లంపాటి ప్రేమానందం రూ.10 వేలు విరాళం అందజేశారు.

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600032
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002
2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.
ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: [illegible]
రుణ ఒప్పందం నెం. VIJA2TF1606280002.
[illegible]
ప్రదేశం : విజయవాడ
తేది : 13-01-2026
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600032
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002
2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.
ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: [illegible]
రుణ ఒప్పందం నెం. VIJA9TF1210310017.
[illegible]
ప్రదేశం : విజయవాడ
తేది : 13-01-2026
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సందడిగా ముగ్గుల పోటీలు

**పమిడిముక్కల:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంగళవారం హనుమంతపురంలో లింగమనేని యువత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. వీరంకి సరస్వతి ప్రథమ, మోదుగ మూడి గీతిక ద్వితీయ, వీరంకి శ్రీమౌనిక తృతీయ, జోగి సాయినంది నాలుగో స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. మూడు రోజులుగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో 22 జట్లు పాల్గొనగా అంబేడ్కర్ యూత్ కపిలేశ్వరపురం ప్రథమ, వాలీ లవర్స్ మర్రివాడ ద్వితీయ, ముస్లిం యూత్ కపిలేశ్వరపురం తృతీయ, లింగమనేని యూత్ నాలుగో స్థానాల్లో నిలిచాయని లింగమనేని బాబూరావు తెలిపారు. ప్రసాద్, రామాంజనేయ ప్రసాద్, పిచ్చేశ్వరరావు, మల్లికార్జునరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హనుమంతపురంలో బహుమతి ప్రదానం

చంద్రాలలో బహుమతి అందజేస్తున్న తెదేపా నేత రాము తదితరులు

◆ నవభారత్ యూత్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీరంకిలాకులో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మండలాభివృద్ధి అధికారి సీతారామరాజు బహుమతులు అందజేశారు. రాంబాబు, నాగరాజు పాల్గొన్నారు.

**చంద్రాల (గుడ్లవల్లేరు) :** మండలంలోని చంద్రాలలో మంగళవారం సింజెంటా కంపెనీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు కంపెనీ బీఎం ప్రవీణ్, టీఎం ఎం.శ్రీనివాస్, తెదేపా నేతలు అడుసుమిల్లి చిట్టిబాబు, రాము, సర్పంచి కాలిశెట్టి అర్జునరావు, నిమ్మగడ్డ కుటుంబరావు బహుమతులు అందజేశారు. కంపెనీ ఎండీవోలు వి.దుర్గారావు, బి.వరుణ్, వి.ఏడుకొండలు పాల్గొన్నారు.

కుమ్మమూరులో సీఐ చిట్టిబాబు, కుటుంబయ్య..

**తోట్లవల్లూరు :** మండలంలోని కుమ్మమూరులో తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షుడు రామినేని కుటుంబయ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు సీఐ చిట్టిబాబు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు రామినేని రాజా తదితరులు పాల్గొన్నారు.

**పామర్రు గ్రామీణం :** మండలంలోని జుఝువరంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు, కిశోర బాలికలు వివిధ రకాల ముగ్గులు వేశారు. ఏఎంసీ ఛైర్మన్ శోభన్‌బాబు విజేతలకు బహుమతులు అందించారు. గ్రామస్థులు పలువురు పాల్గొన్నారు.

## క్రీడల నిర్వహణ అభినందనీయం

బహుమతులకు ఎంపికైన ముగ్గులను తిలకిస్తున్న అతిథులు, చిత్రంలో సర్పంచి, భాజపా నేతలు, ఎస్సై, విజేతలు

**చల్లపల్లి, న్యూస్‌టుడే :** ప్రాచీన సంప్రదాయ ముగ్గుల పోటీల నిర్వహణ అభినందనీయమని భాజపా కృష్ణా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బూరగడ్డ శ్రీనాథ్ అన్నారు. చల్లపల్లి రాజావారి కోటలో శ్రీమంతు రాజా యార్లగడ్డ రామేశ్వరప్రసాద్ ప్రోత్సాహంతో చల్లపల్లి సొసైటీ ఛైర్మన్ బొందలపాటి వీరబాబు, భాజపా మండల అధ్యక్షుడు అడపా రవి ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో 35 మంది మహిళలు పాల్గొని చక్కటి రంగవల్లులను తీర్చిదిద్దారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచి పైడిపాముల కృష్ణకుమారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై కె.వై.దాస్, ఈవో పి.వి.మాధవేంద్రరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం..!

విజేతకు బహుమతి అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

**కూచిపూడి, న్యూస్‌టుడే:** తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మొవ్వ మండలం కూచిపూడిలో నన్నపనేని యువసేన ఆధ్వర్యంలో 'మన ఊరు మన సంక్రాంతి' వేడుకల్లో భాగంగా జాతీయ స్థాయి పొట్టేళ్ల పందేలను రెండు రోజులుగా నిర్వహిచారు. ముగింపు రోజైన మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు చెందిన విజేతలకు కప్పుతో పాటు నగదు బహుమతులను ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాతో కలసి మంత్రి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెదేపా నాయకుడు నన్నపనేని వీరేంద్ర కృష్ణా జిల్లాలో ఇలాంటి సంక్రాంతి వేడుకలను నిర్వహించటం అభినందనీయమని ప్రశంసించారు. నన్నపనేని వీరేంద్ర, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, మొవ్వ ఏఎంసీ ఛైర్మన్ దోనేపూడి శివరామయ్య, తెలుగు వన్ ఫౌండేషన్ నేత కంఠంనేని రవిశంకర్, కృష్ణా కెమికల్స్ అధినేత కృష్ణమూర్తి, తెదేపా నాయకులు తాతా ప్రభాకరరావు, మండవ బుజ్జికోటేశ్వరరావు, వీరంకి తులసిదాసు, మొవ్వ మాజీ సర్పంచి మండవ పిచ్చేశ్వరరావు (చిన్ని), పెడసనగల్లు నీటి సంఘ అధ్యక్షుడు యద్దనపూడి రాఘశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో అలరించిన వేడుక

కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు

**గుడివాడ :** పట్టణంలోని వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు కనుల పండువగా నిర్వహించారు. భోగి మంటలు, చెరకు గడలు, పాల పొంగళ్లు, భోగిపండ్లు, గంగిరెద్దుల ఆటలతో కళాశాలలో సందడి నెలకొంది. సరదాగా కోడి పందేలు నిర్వహించి ఆనందించారు. కళాశాల విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి.. సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, అకడమిక్ డైరెక్టర్ బి.కల్యాణ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌హెచ్‌వి.ప్రసాదరావు ఆధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదాదేవి కల్యాణం



**అవనిగడ్డ గ్రామీణం :** మండలంలోని వేకనూరు కొత్తూరు రామాలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గోదాదేవి కల్యాణం వైభవంగా జరిగింది. సర్పంచి తుంగల శ్రీలక్ష్మి- రాజేష్‌తో పాటు 150 మంది మహిళలు కల్యాణోత్సవం చేశారు. అద్దంకికి చెందిన స్వర్ణ వెంకట సుబ్బారావు బ్రహ్మత్వంలో కల్యాణ కమనీయంగా సాగింది. గోదాదేవి కల్యాణోత్సవంతో ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాలకు ముగింపు పలికారు. గ్రామస్థుల సహకారంతో అన్న సంతర్పణ చేశారు.

**కోడూరు, న్యూస్‌టుడే :** ధనుర్మాసం సందర్భంగా కోడూరు వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం గోదాదేవికి మహిళలు సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

EENADU eClassifieds

**HEALTH & CARE**

**మద్యపానం మానేయడం** ఎలా? బరువు పెరుగుట, జాయింట్ పెయిన్స్‌కు. విజయవాడ- శ్రీ శరణం లాడ్జి, పాత బస్టాండ్ ఎదురుగా, బందర్ రోడ్; ప్రతీ నెల 2,16 తేదీల్లో మందులు

**REAL ESTATE**

**FLAT FOR SALE**

**మన శ్రీసిటీ** కన్‌స్ట్రక్షన్స్ వారి తాడేపల్లి బైపాస్‌లోని ప్రైమ్ లొకేషన్ నందు 9 ఫ్లోర్స్ లగ్జరీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు విజయవాడ క్లబ్ రోడ్‌లో రివర్ వ్యూ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ కొరకు సంప్ర: 98493 03315, 84494 58449.

2 BHK Deluxe FLATS FOR SALE
GNR టవర్స్
గూడవల్లిలో NH-5 కి ఎయిర్‌పోర్ట్‌కి అతి సమీపంలో...
కొద్ది ఫ్లాట్లు మాత్రమే త్వరపడండి
అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న అపార్ట్‌మెంట్ నందు 2BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్మకానికి కలవు. గృహప్రవేశానికి సిద్ధం.
శ్రీ సుచిత్ర ఎస్టేట్స్
✆ 99635 41111 99665 31111

Poranki, 4BHK Luxury, East Face, North East Site Floor Wise Individual 2700SFt, 2Car Parking, CRDA. ✆ 8341678727, 76740 82458

**పోరంకి NH65** సమీపంలో ఈస్ట్& నార్త్ ఫేసింగ్ ఫ్లోర్‌కి 1 3BHK 2000& 1700SFt ఫ్లాట్స్& ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకము పవన్ ✆ 6301055574

4 BED ROOM LUXURY FLATS
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 Sq FEET
UDS 137 YARDS
(INCLOUD 3 CAR PARKINGS)
20X15 BED ROOMS 4
10X15 &10X8 BATH ROOMS 4
20X15 KITCHAN
20X15 DINNING HALL
20X15 DRAWINING HALL
20X10 HOME THEATER
60X17 LIVING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road,Tadeplli
CONTACT
gn-fab DOORS&WINDOWS
92464 95788 / 99

**అశోక్ నగర్** టైం హాస్పిటల్ ఎదురుగా బందరురోడ్డుకి అతి సమీపమున నిర్మించిన 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 73829 81107.

**నందిగామ రైతుపేట** సెంటర్ నందు నిర్మించిన ★ విష్ణుప్లాజా నందు కమర్షియల్ షాప్స్ & 2BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు ✆ 93939 59907

**తాడిగడప- యనమలకుదురు** డొంక రోడ్డు వెలగపూడి బృందావనం హై క్వాలిటి 2,3 BHK ఫ్లాట్స్, టాప్ బ్రాండెడ్ మెటీరియల్స్, గుడ్ లొకేషన్. ✆ 76740 82458.

**HOUSE FOR SALE**

**విజయవాడ 1-టౌన్,** వించిపేట TSP వీధిలో, ముత్యాలు భవన్ బిల్డింగ్ G+2 70 చ॥గ॥లో కలది (నెలకు 30,000 అద్దె వచ్చును) అమ్మకం. Cell: 93914 89207, 94413 46129.

**PLOT FOR SALE**

For Sale: 150Yards Commercial Bit, North East Corner, Main Road, PVP Mall Beside GRT Hotel, Labbipeta, VJA. ✆ 98853 51555

CRDA Layout Open Plots Gudivada NH165 (Pamarru To Digamarru) Sea Corridor Facing. Cont: Raja ✆ 99598 50405.

**మన శ్రీసిటీ** వారి గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్స్ బందరురోడ్, వెస్ట్ బైపాస్‌లలో ఓపెన్ ప్లాట్స్, విల్లాలు LP నంబర్‌తో అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 98493 03315, 84494 58449

**రిజి. ప్లీ** కంచికచర్ల దగ్గర - చెవిటికల్లు రోడ్డులో- HYD హైవేకి 500 మీ॥ పరిటాల రైల్వేహాల్ట్‌కి, ఐకాన్ బ్రిడ్జికి దగ్గరలో CRDA ప్లాట్లు. లోన్ కలదు. ✆78427 58859

For Sale : 253 SqYds West Facing Site in Srinivasa nagar bank Colony Near Novotel, VJA ✆ 98490 02025, 93460 02025

PLOTS FOR SALE
వణుకూరులో యం.ఎ. డెవలపర్స్ వారి వెంచర్లో గజం రూ॥13000/- రేటు మాట్లాడుకోవచ్చు
9492581977

**VJA, కంచికచర్ల,** ఔటర్‌రింగ్ రోడ్డు DTCP & APCRDA ఇళ్ళ మధ్య ప్లాట్స్ చ॥గ॥ 3,900/- నుండి 7,900/-. ✆ 99085 66079.

**NH-65, బెల్** కంపెనీ, మచిలీపట్నం పోర్ట్, గన్నవరం ఎయిర్ పోర్ట్, ORR లకు దగ్గరలో పామర్రు కార్పొరేషన్ పరిధిలో, బందర్ రోడ్, గంగూరులలోను CRDA అప్రూవ్డ్ వెంచర్లో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు & పరిటాల హైవే ఫేసింగ్‌లో మరో నూతన CRDA వెంచర్ త్వరలో ప్రారంభం. ✆ 77993 34555.

**VJA బందర్** హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ఫ్లాట్స్ & 195గ॥ 2BHK, 67L నుండి సేల్. ✆ 95427 56666

**ప్లాట్స్ అమ్మబడును.** డి.టి.సి.పి. లేఔట్‌లో మచిలీపట్నంలో మంచి నీటి కాలువ దగ్గర వాసవినగర్‌లో ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆79817 81688, 78158 50952

**మచిలీపట్నం, ఈడేపల్లి** బాలభాను విద్యాలయం రోడ్‌లో 265 గజాలు కమర్షియల్ ప్లాట్ అమ్మకం కలదు. PH.No: 98482 10397, 95559 93366.

3,999/-, 6,999/- గన్నవరం, మల్లవల్లి 4వేల ఎకరాల ఇండస్ట్రీ దగ్గర, K. తాడేపల్లి, G. కొండూరు, ఆగిరిపల్లి, బందరు రోడ్, EMI కలదు. ✆ 83749 36634

**విజయవాడ** - హైదరాబాద్ హైవేను ఆనుకొని పరిటాలవద్ద, బందర్ హైవేకి దగ్గరలో రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్స్ మరియు అమరావతి రాజధానిలో లామ్,తాడికొండ, కంతేరు,కాజాలలో రీజనబుల్ ధరలో ప్లాట్స్. 70366 39849.

**VJA-HYD నేషనల్‌హైవే** ఫేసింగ్‌తో నందిగామ సమీపంలో DTCP& 80% బ్యాంకులోన్‌తో ప్లాట్లు కలవు. గజం: 7999/- ✆90307 46514, 78936 74352

**PROPERTY FOR SALE**

3BHK Flat at HRT Plaza near Benz Circle & 275 Sq.Yds. Open Plot Bharathi Nagar behind Novatel, 5000 Sq.Yds. Vadeswaram. Sale. ✆ 90043 77068.

**TO LET**

**COMMERCIAL**

TO-LET FOR OFFICE Accomodation 2000 Sft.
in 1st Floor Suitable For Banks / Offices
Facing At Eluru Road, Kodandaramireddy St, Vijayawada.
98851 11144
70132 81881

**JOBS**

**ప్రముఖ ఎడ్యుకేషనల్** కన్సల్టెన్సీకి టెలీకాలర్స్ మరియు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ. జీ : 10K - 30K ✆ 89777 96932

Wanted Counselors, Psychologists (Jr & Sr) to Work in NGO @ Benj Circle, Vijayawada. Contact: 63043 28479.

Wanted Electrician for a Manufacturing Unit in Kabela Vijayawada. Contact ✆ 83091 58488

**ప్రముఖ రియల్** ఎస్టేట్ కంపెనీలో ప్రాజెక్టు మేనేజర్స్, మార్కెటింగ్ అసోసియేట్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కావలెను. (ఇంటర్/ డిగ్రీ) ✆ 90143 18756.

**AP యమహా** షోరూమ్ VJA నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మేల్ / ఫిమేల్, టెలికాలర్స్ ఫిమేల్, సర్వీస్ టెక్నీషియన్స్ కావలెను. ✆ 96400 56756

**HOSPITALITY**

**గుజరాత్ బరోడా** సిటీలో ఆంధ్ర హోటల్ కొరకు ఆంధ్ర టిఫిన్స్ & మీల్స్ వంట అనుభవం ఉన్న కుక్ కావలెను. ఫోన్: 070691 01665

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఎవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాంగ్‌రూట్‌లో వస్తున్న యువకుడు

ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్నాడిలా..

# ప్రమాదానికి అడ్డదారి

చుట్టూ తిరిగి రోడ్డు దాటాలంటే దూరం అవుతుందని రాంగ్‌రూటులో వచ్చి రహదారి మధ్యలో ఉన్న డివైడర్ పై నుంచి ద్విచక్ర వాహనాన్ని దాటిస్తున్నాడీ యువకుడు. వాహనం డివడైర్ ఎక్కించే సమయంలో లేదా దించే సమయంలో ఏదైనా వాహనం వచ్చి ఢీకొడితే ప్రాణాలు అంతే సంగతులు. విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిలో పెనమలూరు వద్ద కనిపించిన దృశ్యాలివి. -ఈనాడు, అమరావతి

# బోధన ఇంపు.. విద్యా సామర్థ్యాల పెంపు

## జాదూయి పిటార కిట్లతో పాఠాలు ● 1, 2 తరగతి విద్యార్థులకు ప్రయోజనం

విజయవాడ సిటీ, ఉయ్యూరు గ్రామీణం న్యూస్‌టుడే

ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే పిల్లలకు ప్రాథమిక స్థాయిలోనే విద్యా సామర్థ్యాలు పెంచాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. విద్యార్థులకు పాఠ్యాంశాలు బోర్డు మీద రాసి బోధించడమే కాకుండా.. బొమ్మలు, మాస్కులు, పజిల్స్, తోలు బొమ్మల వంటి పిల్లలు ఇష్టపడే వస్తువులు వినియోగించి ఉపాధ్యాయులు చెప్పేలా చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఒకటి, రెండు తరగతులు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఒక్కొక్కటి రూ.16 వేల విలువ చేసే జాదూయి పిటార కిట్లను పాఠశాలలకు అందజేశారు. ఆ విధానంలో బోధన వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి, భాషాభివృద్ధి, విద్యా నైపుణ్యాలు మెరుగుపడతాయని విద్యావేత్తలు చెబుతున్నారు.

కిట్ వినియోగించి పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయిని

### రెండు జిల్లాల్లో..

● ఎన్టీఆర్ జిల్లాలో ఒకటి, రెండు తరగతుల విద్యార్థులు 42,378 మంది ఉన్నారు. అందులో బాలురు 20,425 మంది, బాలికలు 21,953 మంది. జిల్లాలో 284 పాఠశాలలకు చొప్పున కిట్లు పాఠశాలలకు అందించినట్లు సమగ్ర శిక్ష జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.రజనీకుమారి వెల్లడించారు. ● కృష్ణా జిల్లాలో ఒకటో తరగతిలో 18,865 మంది, రెండో తరగతిలో 19,634 మంది మొత్తం 38,499 మంది విద్యార్థులు చదువుతున్నారు. జిల్లాలోని 219 పాఠశాలలకు కిట్లు పంపిణీ చేసినట్లు డీఈవో యు.వి. సుబ్బారావు తెలిపారు. ● కిట్‌లో 62 రకాల ఆట వస్తువులు ఉంటాయి. రంగు రంగుల బొమ్మలు, వివిధ రకాల బోధనోపకరణాలు, తెలుగు ఆంగ్ల భాషలోని అక్షరాలు, గణిత ఆకారాలు, రంగుల పెన్సిళ్లు, తోలుబొమ్మలు, మాస్కులు ఉంటాయి.

### పిల్లలు ఆసక్తితో నేర్చుకుంటారు

పిల్లలు ఇష్టపడే, వారు కోరుకునే ఆహ్లాదకర వాతావరణంలో బోధన చేయడం వల్ల ఆసక్తితో నేర్చుకుంటారు. విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడతాయి. హాజరు శాతం పెరుగుతుంది.

- శ్రీకాకుళపు అశోక్‌బాబు, ఏఎంఓ, సమగ్ర శిక్షా ఎన్టీఆర్ జిల్లా

### నైపుణ్యాలు మెరుగుపడతాయి

ప్రాథమిక విద్య నుంచే పిల్లల విద్యాప్రమాణాలు పెంపొందించడానికి కిట్లు దోహదపడతాయి. కథలు చెప్పడం, తోలు బొమ్మలతో మాట్లాడించడం వల్ల ఊహాశక్తి, పఠనాసక్తి పెరుగుతుంది. ధారణ సామర్థ్యం వృద్ధి చెందుతుంది.

- యు.వి.సుబ్బారావు, కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి


SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

ప్రదేశం : విజయవాడ
తేదీ : 13-01-2026
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


## అన్నప్రసాద పంపిణీ పరిశీలన

భక్తులతో మాట్లాడుతున్న ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న భక్తులకు పంపిణీ చేసే అన్నప్రసాద నాణ్యతను దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ మంగళవారం పరిశీలించారు. భక్తులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. అయితే కొందరు భక్తులు రెండో సారి కూరలు వడ్డించాలని అడగడంతో ఆ విధంగా చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, వై.సుబ్రహ్మణ్యకుమార్, సుకాసి సరిత, ప్రత్యేక ఆహ్వానితులు బ్రహ్మం పాల్గొన్నారు.

# సంక్రాంతి వేడుకలకు ఇంద్రకీలాద్రి ముస్తాబు

## గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు

సిద్ధమైన బొమ్మల కొలువు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఈనెల 14 నుంచి 16 వరకు ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న సంక్రాంతి వేడుకలకు సర్వం సిద్ధమైంది. గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా రాజగోపురం ప్రాంగణంలో మహిళలు రంగవల్లులు తీర్చిదిద్దారు. బుధవారం ఉదయం 5 గంటలకు లక్ష్మీ గణపతి ఆలయం వద్ద శాస్త్రోక్తంగా భోగిమంటలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. చిన్నారులకు దిష్టి పోయే విధంగా భోగి పండ్లు పోసి, వేదపండితుల ఆశీర్వచనం ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. బొమ్మల కొలువులో దేవతామూర్తుల విగ్రహాలతోపాటు కొండపల్లి బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పల్లెటూళ్లలో పూరిపాకలు, గంగిరెద్దుల విన్యాసాలు, ఎడ్ల బండ్లు సెట్టింగులు భక్తుల కోసం ఏర్పాటు చేశారు. 15న సంక్రాంతి బొమ్మల కొలువు, హరిదాసుల సంకీర్తన భక్తులు వీక్షించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

రాజగోపురం ప్రాంగణంలో రంగవల్లులు వేస్తున్న మహిళలు

గ్రామీణ సంస్కృతికి చిహ్నమైన ఎడ్లబండి

# ఏపీ భవన్‌లో ప్రత్యేక పూజలు

కనకదుర్గమ్మ ప్రతిరూప ఆలయంలో అలంకరణ చేస్తున్న సిబ్బంది

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దిల్లీలోని ఏపీ భవన్‌లో కనకదుర్గమ్మ ప్రతిరూప ఆలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజల కోసం మంగళవారం సర్వం సిద్ధం చేశారు. ఆలయ ప్రాంగణాన్ని పూలతో అలంకరించారు. ఈనెల 14, 15, 16 తేదీల్లో ప్రతిరూప ఆలయంలో అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. దుర్గమ్మ ఆలయంతోపాటు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలు ద్వారకాతిరుమల, అన్నవరం, శ్రీకాళహస్తి, శ్రీశైలం, కాణిపాకం ఆలయాలకు సంబంధించిన స్టాల్స్ కూడా ఏపీ భవన్‌లో ఏర్పాటు చేశారు. వీటిల్లో సంబంధిత ఆలయాల ప్రసాదాలు, క్యాలెండర్లు, చిత్రపటాలను అందుబాటులో ఉంచారు. ప్రతిరూప ఆలయంలో కూడా పూజ చేసేందుకు అర్చకుడు, సూపరింటెండెంట్ జగదీష్, మరో ఇద్దరు సహాయకులను మూడు రోజుల పాటు విధులు నిర్వర్తించేందుకు నియమించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ఇంద్రకీలాద్రి తరహాలో పూజలు చేయించుకునేందుకు అందుబాటులో ఉంచామని దుర్గగుడి ఈవో శీనానాయక్ తెలిపారు. దుర్గమ్మ భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# బ్రదర్ జోసఫ్ తంబి ప్రతి ఒక్కరికీ ఆదర్శం

## ఘనంగా పెద్దఅవుటపల్లి తిరునాళ్ల ప్రారంభం

బ్రదర్ జోసఫ్ తంబి సమాధి వద్ద నివాళి అర్పిస్తున్న కథోలిక గురువులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: క్రీస్తు బాటలో నడిచి తన జీవితాన్ని దేవునికి అంకితం చేసిన దైవసేవకుడు బ్రదర్ జోసఫ్ తంబి ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని మేరీమాతా కపూచియన్ ప్రావిన్స్ ఆంధ్రా, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల ప్రొవిన్షియల్ రెవ.ఫాదర్ మరియదాసు ప్రత్తిపాటి తెలిపారు. ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లి బ్రదర్ జోసఫ్ తంబి 81వ వర్ధంతి మహోత్సవాలను ఫా.మరియదాసు జ్యోతి వెలిగించి ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీస్తు బోధనలతో జీవితాన్ని సార్థకం చేసుకున్న బ్రదర్ తంబి తనకు విన్నవించిన మధ్యస్థ ప్రార్థనల ద్వారా భక్తుల కోరికలు తీర్చే దైవసేవకునిగా మంచి పేరు పొందారని చెప్పారు. అనంతరం ఫాదర్లు ప్రేమ్‌కుమార్, దాసరి జోసఫ్‌తంబి, ఉదయమీన వరప్రసాద్, మేరీమాతా కపూచియన్ ప్రావిన్స్ బృందాలు వివిధ సమయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జ్ఞానసుందరీ, భక్తపాలు, ఇతర నాటకాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. డీఎస్పీ శ్రీనివాసరావు నేతృత్వంలోని సీఐ రమేష్ బృందం బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏర్పాట్లను పుణ్యక్షేత్ర రెక్టర్ ఫా.పాలడుగు జోసఫ్ పర్యవేక్షించగా సంఘ పెద్దలు, మఠకన్యలు, విశ్వాసులు పాల్గొన్నారు.

# ప్రతిభకు జాతీయ పురస్కారం

తిరుమలైకుమార్‌కు పురస్కారం అందజేస్తున్న డీఆర్ఎం మోహిత్ సొనాకియా, డీసీఎం ప్రశాంతకుమార్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : ద.మ.రైల్వే విజయవాడ డివిజన్‌లో చీఫ్ కమర్షియల్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న ఎస్.తిరుమలైకుమార్‌కు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'అతి విశిష్ఠ రైల్ సేవా పురస్కార్' అందజేశారని మంగళవారం డీఆర్ఎం కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. తిరుమలైకుమార్ 2001 నుంచి తన విధులతో పాటు ఏటా క్రీడల్లో అత్యుత్తమంగా రాణిస్తున్నారు. 22 అంతర్జాతీయ పారా ఈవెంట్లలో తలపడి 20 పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ క్రమంలో జాతీయ రైల్వే అందించే ఈ అత్యుత్తమ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ నెల 9వ తేదీన దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో రైల్వే మంత్రి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారని వెల్లడించింది. డీఆర్ఎం మోహిత్ సొనాకియా, ఏడీఆర్ఎం పీఈ ఎడ్విన్ (ఇన్‌ఫ్రా), ఏడీఆర్ఎం (ఆపరేషన్స్)కొండా శ్రీనివాసరావు, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ బి.ప్రశాంత కుమార్, పలు శాఖాధికారులు తిరుమలైకుమార్‌ను అభినందించారు.


SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

ప్రదేశం : విజయవాడ
తేదీ : 13-01-2026
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# కీసరలో పొట్టేళ్ల పందేలు

తలపడుతున్న పొట్టేళ్లు

కంచికచర్ల: సంక్రాంతి సంబరాల్లో భాగంగా కీసర జాతీయ రహదారికి సమీపంలో మంగళవారం పొట్టేళ్ల పందేలు నిర్వహించారు. వీటిని చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చారు. మరోపక్క మండలంలో 14వ తేదీ నుంచి భారీ స్థాయిలో కోడి పందేలు నిర్వహించేందుకు రంగం సిద్ధమయ్యింది. ముఖ్యంగా గండేపల్లి వద్ద క్యాసినో తరహా భారీ జూద శిబిరానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇక్కడకు తరలి వచ్చే వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా పోలీసులు బరులు ధ్వంసం చేశామని ప్రకటించినప్పటికీ క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కన్పిస్తున్నాయి.

# కృష్ణానదిలో యువకుడి గల్లంతు

చరవాణిలో ఉన్నతాధికారులకు వివరాలు తెలియజేస్తున్న ఎస్సై ధర్మరాజు

చందర్లపాడు, న్యూస్‌టుడే: సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చిన ఓ యువకుడు కృష్ణా నదిలో స్నానానికి దిగి గల్లంతైన ఘటన పల్నాడు జిల్లా దిడుగు రేవు వద్ద మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన సమాచారం ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ఏటూరుకు చెందిన పల్లె కంటి మోక్షానందరావు, సంతోషం దంపతుల పెద్ద కుమారుడైన సద్గుణ్(23) బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. సంక్రాంతి సెలవులకు సోమవారం స్వగ్రామం వచ్చాడు. మంగళవారం సాయంత్రం సద్గుణ్.. స్నేహితులు కామా విజయ్, ఆదూరి అభిలతో కలిసి గ్రామానికి సమీపంలో పల్నాడు జిల్లా దిడుగు రేవు వద్ద కృష్ణా నదిలో దిగి నడుస్తుండగా అకస్మాత్తుగా గుంతలోకి పడిపోయారు. విజయ్, అభిలకు ఒడ్డు అందడంతో వారు సురక్షితంగా బయటకు వచ్చారు. సద్గుణ్ నీటిలో మునిగి గల్లంతయ్యాడు. స్నేహితులు ఈ విషయాన్ని గ్రామస్థులకు తెలియజేయగా ఈతగాళ్లను రప్పించి గాలించారు. చీకటి పడడంతో గాలింపు నిలిపివేశారు. ఎస్సై ధర్మరాజు సంఘటనా స్థలానికి చేరుకుని సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందజేశారు.

☛ ఆందోళనలో తల్లిదండ్రులు: సద్గుణ్ తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి వారిది. సంక్రాంతి వేళ సరదాగా గడుపుదామని ఇంటికి వచ్చిన కుమారుడు కృష్ణా నదిలో గల్లంతవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. చిన్న కుమారుడు కారు డ్రైవరుగా పనిచేస్తున్నాడు.

# 15 నుంచి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి నాలుగు రోజుల పాటు ఈడుపుగల్లులోని సీతారామ గార్డెన్స్‌లో 51వ జాతీయ జూనియర్ (అండర్-20) బాలుర కబడ్డీ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని ప్రధాన కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్ తెలిపారు. 29 రాష్ట్రాలకు చెందిన జాతీయ అమెచ్యూర్ కబడ్డీ సమాఖ్య (ఏకేఎఫ్ఐ) అనుబంధ సంస్థలతో పాటు జాతీయ క్రీడాప్రాధికార సంస్థ (శాయ్)తో కలిపి మొత్తం 30 జట్లు తలపడతాయని పేర్కొన్నారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించే పోటీల్లో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో పాటు ప్రో-కబడ్డీలో పాల్గొన్న పలువురు క్రీడాకారులు తమ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ జట్టుకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఏర్పాట్లను సంఘ ప్రతినిధులు ఎన్.అర్జునరావు, కేవీ నాంచారయ్య, సుబ్బరాజు పర్యవేక్షిస్తున్నారని ఆయన తెలిపారు.


EENADU Classifieds

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుట, జాయింట్ పెయిన్స్‌కు. విజయవాడ:- శ్రీ శరణం లాడ్జి, పాత బస్టాండ్ ఎదురుగా, బందర్ రోడ్; ప్రతీ నెల 2,16 తేదీల్లో మందులు

REAL ESTATE

FLAT FOR SALE

మన శ్రీసిటీ కన్‌స్ట్రక్షన్స్ వారి తాడేపల్లి బైపాస్‌లోని ప్రైమ్ లొకేషన్ నందు 9 ఫ్లోర్స్ లగ్జరీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు విజయవాడ క్లబ్ రోడ్‌లో రివర్ వ్యూ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ కొరకు సంప్ర: 98493 03315, 84494 58449.

2 BHK Deluxe FLATS FOR SALE
GNR టవర్స్
గూడవల్లిలో NH-5 కి ఎయిర్‌పోర్ట్‌కి అతి సమీపంలో...
కొద్ది ప్లాట్లు మాత్రమే త్వరపడండి
అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న అపార్ట్‌మెంట్ నందు 2BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్మకానికి కలవు. గృహప్రవేశానికి సిద్ధం.
శ్రీ సుచిత్ర ఎస్టేట్స్
✆ 99635 41111, 99665 31111

Poranki, 4BHK Luxury, East Face, North East Site Floor Wise Individual 2700SFt, 2Car Parking, CRDA. ✆ 8341678727, 76740 82458

పోరంకి NH65 సమీపంలో ఈస్ట్& నార్త్ ఫేసింగ్ ఫ్లోర్‌కి 1 3BHK 2000& 1700SFt ఫ్లాట్స్& ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకము పవన్ ✆ 6301055574

4 BED ROOM LUXURY FLATS
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 Sq FEET
UDS 137 YARDS (INCLOUD 3 CAR PARKINGS)
20X15 BED ROOMS 4
10X15 &10X8 BATH ROOMS 4
20X15 KITCHAN
20X15 DINNING HALL
20X15 DRAWINING HALL
20X10 HOME THEATER
60X17 LIVING HALL
Prime Locality Beside SIT Office Prathuru Road,Tadeplli
CONTACT gn-fab DOORS&WINDOWS 92464 95788 / 99

అశోక్ నగర్ టైం హాస్పిటల్ ఎదురుగా బందరురోడ్డుకి అతి సమీపమున నిర్మించిన 3BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 73829 81107.

నందిగామ రైతుపేట సెంటర్ నందు నిర్మించిన ★ విష్ణుమేష్ ప్లాజా నందు కమర్షియల్ షాప్స్ & 2BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు ✆ 93939 59907

తాడిగడప- యనమలకుదురు డొంక రోడ్డు వెలగపూడి బృందావనం హై క్వాలిటి 2,3 BHK ఫ్లాట్స్, టాప్ బ్రాండెడ్ మెటీరియల్స్, గుడ్ లొకేషన్. ✆ 76740 82458.

HOUSE FOR SALE

విజయవాడ 1-టౌన్, విద్యాధరపురం పేట TSP వీధిలో, ముత్యాలు భవన్ బిల్డింగ్ G+2 70 చ||గ||లో కలది (నెలకు 30,000 అద్దె వచ్చును) అమ్మకం. Cell: 93914 89207, 94413 46129.

PLOT FOR SALE

For Sale: 150Yards Commercial Bit, North East Corner, Main Road, PVP Mall Beside GRT Hotel, Labbipeta, VJA. ✆ 98853 51555

CRDA Layout Open Plots Gudivada NH165 (Pamarru To Digamarru) Sea Corridor Facing. Cont: Raja ✆ 99598 50405.

మన శ్రీసిటీ వారి గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్స్ బందరురోడ్, వెస్ట్ బైపాస్‌లలో ఓపెన్ ప్లాట్స్, విల్లాలు LP నంబర్‌తో అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 98493 03315, 84494 58449

రిజి. శ్రీ కంచికచర్ల దగ్గర - చెవిటికల్లు రోడ్డులో- HYD హైవేకి 500 మీ|| పరిటాల రైల్వేహబ్‌కి, ఐకాన్ బ్రిడ్జికి దగ్గరలో CRDA ప్లాట్లు. లోన్ కలదు. ✆78427 58859

For Sale : 253 SqYds West Facing Site in Srinivasa nagar bank Colony Near Novotel, VJA ✆ 98490 02025, 93460 02025

PLOTS FOR SALE
వణుకూరులో యం.ఎ. డెవలపర్స్ వారి వెంచర్లో గజం రూ||13000/- రేటు మాట్లాడుకోవచ్చు
9492581977

VJA, కంచికచర్ల, ఔటర్‌రింగ్ రోడ్డు DTCP & APCRDA ఇళ్ళ మధ్య ప్లాట్స్ చ||గ|| 3,900/- నుండి 7,900/-. ✆ 99085 66079.

NH-65, బెల్ కంపెనీ, మచిలీపట్నం పోర్ట్, గన్నవరం ఎయిర్ పోర్ట్, ORR లకు దగ్గరలో పామర్రు కార్పోరేషన్ పరిధిలో, బందర్ రోడ్, గంగూరులలోను CRDA అప్రూవ్డ్ వెంచర్లో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు & పరిటాల హైవే ఫేసింగ్‌లో మరో నూతన CRDA వెంచర్ త్వరలో ప్రారంభం. ✆ 77993 34555.

VJA బందర్ హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ప్లాట్స్ & 195గ|| 2BHK, 67L నుండి సేల్. ✆ 95427 56666

ప్లాట్స్ అమ్మబడును. డి.టి.సి.పి. లేఅవుట్‌లో మచిలీపట్నంలో మంచి సీటి కాలువ దగ్గర వాసవినగర్‌లో ప్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆79817 81688, 78158 50952

మచిలీపట్నం, ఈడేపల్లి బాలభాను విద్యాలయం రోడ్‌లో 265 గజాలు కమర్షియల్ ప్లాట్ అమ్మకం కలదు. PH.No: 98482 10397, 95559 93366.

3,999/-, 6,999/- గన్నవరం, మల్లవల్లి 4వేల ఎకరాల ఇండస్ట్రీ దగ్గర, K. తాడేపల్లి, G. కొండూరు, ఆగిరిపల్లి, బందరు రోడ్, EMI కలదు. ✆ 83749 36634

విజయవాడ - హైదరాబాద్ హైవేను అనుకొని పరిటాలవద్ద, బందర్ హైవేకి దగ్గరలో రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్స్ మరియు అమరావతి రాజధానిలో లామ్,తాడికొండ, కంతేరు,కాజాలలో రీజనబుల్ ధరలో ప్లాట్స్. 70366 39849.

VJA-HYD నేషనల్‌హైవే ఫేసింగ్‌తో నందిగామ సమీపంలో DTCP& 80% బ్యాంకులోన్‌తో ప్లాట్లు కలవు. గజం 7999/- ✆90307 46514, 78936 74352

PROPERTY FOR SALE

3BHK Flat at HRT Plaza near Benz Circle & 275 Sq.Yds. Open Plot Bharathi Nagar behind Novatel, 5000 Sq.Yds. Vadeswaram. Sale. ✆ 90043 77068.

TO LET

COMMERCIAL

TO-LET FOR OFFICE Accomodation 2000 Sft. in 1st Floor Suitable For Banks / Offices
Facing At Eluru Road, Kodandaramireddy St, Vijayawada.
98851 11144
70132 81881

JOBS

ప్రముఖ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీకి టెలీకాలర్స్ మరియు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ. జీ : 10K - 30K ✆ 89777 96932

Wanted Counselors, Psychologists (Jr & Sr) to Work in NGO @ Benj Circle, Vijayawada. Contact: 63043 28479.

Wanted Electrician for a Manufacturing Unit in Kabela Vijayawada. Contact ✆ 83091 58488

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ప్రాజెక్టు మేనేజర్స్, మార్కెటింగ్ అసోసియేట్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కావలెను. (ఇంటర్/ డిగ్రీ) ✆ 90143 18756.

AP యమహా షోరూమ్ VJA నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మేల్ / ఫీమేల్, టెలికాలర్స్ ఫీమేల్, సర్వీస్ టెక్నీషియన్స్ కావలెను. ✆ 96400 56756

HOSPITALITY

గుజరాత్ బరోడా సిటీలో ఆంధ్ర హోటల్ కొరకు ఆంధ్ర టిఫిన్స్ & మీల్స్ వంట అనుభవం ఉన్న కుక్ కావలెను. ఫోన్: 070691 01665

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


(c) eenadu

## భోగి మంటలు.. భోగభాగ్యాలు

విజయవాడ నగర సాయుధ విభాగం మైదానం మంగళవారం సంక్రాంతి శోభను సంతరించుకుంది. పోలీస్ కమిషనర్ మొదలు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా వరకు కుటుంబ సమేతంగా కలిసి పండగ చేసుకున్నారు. పోలీస్ అధికారులు, వారి సతీమణులు సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. రంగవల్లులు తీర్చిదిద్ది భోగిమంటలు వెలిగించారు.

- విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే

# నగరాభివృద్ధికి డీపీఆర్ తయారీ

**సిద్ధమైన వెంటనే నిధులు: మంత్రి**

సమీక్షలో మంత్రి నారాయణ, సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బొండా ఉమా, బోడే ప్రసాద్

**ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, కానూరు:** విజయవాడ నగరాభివృద్ధి కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక(డీపీఆర్) సిద్ధమవుతోందని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. డీపీఆర్ సిద్ధమైన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. సమగ్ర నివేదిక తయారయ్యాకే ఎన్ని నిధులు అవసరమవుతాయనే అంచనా వస్తుందన్నారు. ఆ తర్వాతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. విజయవాడలోని పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్షించేందుకు సుజనాచౌదరి క్యాంపు కార్యాలయంలో పెనమలూరు, నగరానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. నగరంలోని ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు.
✪ విజయవాడ సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక తయారు చేసే బాధ్యతను చెన్నై ఐఐటీకి చెందిన నిపుణులకు అప్పగించినట్టు సమీక్షలో పాల్గొన్న నగరపాలక సంస్థ అధికారులు వివరించారు. విజయవాడలోని అన్ని అవసరాలు తీర్చేలా డీపీఆర్ తయారవుతోందన్నారు. ప్రధానంగా వంతెనలు ఎక్కడెక్కడ నిర్మించాలి?, రహదారులు ఎక్కడ విస్తరించాలి?, మురుగునీటి కాలువలు, ఆర్‌వోబీలు, పైవంతెనలు, వర్షపు నీటి కాలువల నిర్మాణం.. సహా అన్నీ డీపీఆర్‌లో ఉంటాయన్నారు. డీపీఆర్ పూర్తికావడానికి.. కొంత సమయం పడుతుందని మంత్రి, ఎమ్మెల్యేలకు అధికారులు తెలియజేశారు.

**దుర్గగుడికి పార్కింగ్ స్థలం..** నగరపాలక సంస్థ కార్యాలయం, హెడ్‌వాటర్ వర్క్స్ వద్ద ఏర్పాటు చేసిన సౌర విద్యుత్తు ప్యానెళ్ల ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నట్టే.. మరి కొన్ని ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి మంత్రిని కోరారు. దుర్గగుడికి చెందిన పార్కింగ్ కోసం నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాన్ని కేటాయించాలంటూ విజ్ఞప్తి చేశారు. ✪ అమరావతికి ముఖద్వారంగా ఉన్న విజయవాడ నగరాభివృద్ధికి ఎన్ని వేల కోట్లరూపాయిలైనా కేటాయించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని, దానికి తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించాలంటూ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కోరారు. ✪ కొండలపై ఉండే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఎమ్మెల్యేలు కోరారు. ✪ సంక్రాంతి తర్వాత పూర్తి స్థాయిలో నగరాభివృద్ధిపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

## నందిగామ వద్ద అత్యవసర రాకపోకలకు ఫ్లైఓవర్ సిద్ధం

**నందిగామ, న్యూస్‌టుడే:** విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నందిగామ వైజంక్షన్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అత్యవసర పరిస్థితుల్లో తాత్కాలిక రాకపోకలకు అనుగుణంగా ఫ్లైఓవర్ సిద్ధం చేశారు. ఫ్లైఓవర్, అప్రోచ్ రోడ్ల నిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనాలు రాకపోకలకు ఇప్పటి వరకు అనుమతించలేదు. దీనివల్ల ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. సంక్రాంతికి హైదరాబాద్ నుంచి వచ్చే వారి వాహనాలతో మూడు రోజుల క్రితం ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడింది. దీనిని దృష్టిలో ఉంచుకుని విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్వయంగా పరిశీలించారు. ఆయన ఆదేశాల మేరకు ఫ్లైఓవర్‌పై తాత్కాలిక రాకపోకలకు అనుగుణంగా పనులు చేశారు. దీంతోపాటు ప్రత్యేకంగా దీపాలు ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి నందిగామ ఏసీపీ తిలక్, సీఐ లచ్చునాయుడు పరిశీలించారు. ఏసీపీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఫ్లైఓవర్ వంతెనపై వాహనాలకు అనుమతిస్తామని తెలిపారు.

# కోడి.. సిద్ధం..!

రామవరప్పాడు సమీపంలో ఓ బరి వద్ద ఏర్పాటు చేసిన కోడి కటౌట్.. యనమలకుదురు వద్ద భారీ ఏర్పాట్లు

☛ రామవరప్పాడు వద్ద పోటాపోటీగా రెండు బరులు రెడీ అయ్యాయి. పైవంతెనకు ముందు వైపు ఒకటి, దాటిన తర్వాత మరొకటి సిద్ధమయ్యాయి. నగరానికి ఆనుకునే ఉన్న వీటిల్లో మంగళవారం రాత్రి నుంచే పందేల సందడి మొదలైంది. - ఈనాడు, అమరావతి

విస్సన్నపేటలోని తాతకుంట్లలో పది ఎకరాల్లో, కంచికచర్ల పరిధిలోని గండేపల్లిలో 30 ఎకరాల్లో హైటెక్ బరులు సిద్ధమయ్యాయి. జిల్లాలోని రెడ్డిగూడెం, తిరువూరు, పెనుగంచిప్రోలు, లింగాల, విజయవాడ శివారు రామవరప్పాడు వద్ద హైటెక్ బరులను కోడి పందేలు, జూదానికి సకల హంగులతో సిద్ధం చేశారు.

వీటిని క్రీడా మైదానాల్లా తయారు చేశారు. ఇక్కడ పందెం ఆడేవారికి కల్పిస్తున్న అతిథి మర్యాదలు చూస్తే మతిపోతుంది. మద్యం, ఆహారం, విశ్రాంతి ప్రదేశాలు అన్నీ సిద్ధం చేశారు. ఫ్లడ్‌లైట్లు కూడా బిగించారు. బుధ, గురు, శుక్రవారాలు రాత్రిపూట తేడాలేకుండా పోటీలు నిర్వహించడానికి సన్నాహాలు చేశారు. మధ్యలో బేరాలు, కోడిపందేల బరులు, చుట్టూ రాత్రుల పాటు కూర్చునేలా గ్యాలరీలు, ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

**హైటెక్ బరుల్లో పందేలు, మందు, విందు ఏర్పాట్లు**

రామవరప్పాడు: బరి చుట్టూ కుర్చీలు వేసి...

☛ తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండలం తాతకుంట్లలోని బరిని ఈసారి చాలా పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాతో వీడియోలు తీయించి మరీ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు.

☛ మైలవరం నియోజకవర్గంలోని రెడ్డిగూడెం మండలం రంగాపురంలోని నూజివీడు రోడ్డులో హైటెక్ బరి ఏర్పాటు చేశారు. చుట్టూ గ్యాలరీలతో మూడు ఎకరాల్లో నెలకొల్పారు. మధ్యలో కోడిపందేలు, జూద శిబిరాలు, మందు, విందు సహా సమస్తం దొరుకుతున్నాయి.

రెడ్డిగూడెం మండలం రంగాపురంలో...

☛ జి.కొండూరు పరిధిలోనూ ఒక హైటెక్ బరి ఏర్పాటైంది. ☛ జగ్గయ్యపేట పరిధిలోని పెనుగంచిప్రోలులో ఏసీ ఫంక్షన్ హాలు వద్ద జూదానికి ఏర్పాట్లు భారీగా చేశారు. లింగాల, జగ్గయ్యపేట పట్టణ పరిధిలో కోడిపందేల బరులు సిద్ధమయ్యాయి. ☛ కంచికచర్ల మండలం గండేపల్లిలో మామిడితోటల్లో 30 ఎకరాల్లో హైటెక్ బరి ఏర్పాటు చేశారు. ఇక్కడ క్యాసినో తరహాలో.. సకల సౌకర్యాలతో సన్నాహాలు చేశారు.

**చుట్టుపక్కల జిల్లాల నుంచి..**

☛ విస్సన్నపేట, నందిగామ సహా చుట్టుపక్కల బరులకు ఖమ్మం, మధిరతో పాటు ఏలూరు, కృష్ణా నుంచి కూడా భారీగా జూదం ఆడేవారు మంగళవారం రాత్రి నుంచే తరలిరావడం ఆరంభించారు. వచ్చినోళ్లు మూడు రోజులూ ఇక్కడే ఉండి ఆడుకుని.. వెళ్లేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు.

# అడ్డగోలు దోపిడీ

**ఆర్‌డబ్ల్యూఎస్‌లో పనులు చేయకుండానే నిధుల స్వాహా**

ఈనాడు, అమరావతి

**ఉ**మ్మడి జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్ ఓఅండ్‌ఎం(ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్)లో అడ్డగోలు దోపిడీ జరుగుతోంది. గ్రామీణ నీటి సరఫరాకు ఆయువుపట్టు లాంటి నిర్వహణ పనుల్లో కొందరు గుత్తేదారులు మాయాజాలం చేస్తున్నారు. కుళాయి నిర్వహణ నుంచి పరికరాల కొనుగోలు బిల్లుల వరకు అన్నింటా అక్రమాలే. అసలు పనులే చేయకుండా చేసినట్లు బిల్లులు పెట్టుకుని జేబులు నింపుకొంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో యథేచ్ఛగా అక్రమాలు జరుగుతున్నాయి.

**ఎందెందు వెతికినా..**

☛ పైపుల లీకులు బాగు చేయడం, మోటార్ల సర్వీసింగ్, ట్యాంకులు, పంపుహౌస్ శుభ్రం, లీకులు పడినచోట గుంతలు తవ్వేందుకు వేతనదారులను ఏర్పాటు చేయాలి. పరికరాలు కొనుగోలు చేసినందుకు అదనంగా బిల్లులు ఇస్తారు. ☛ విజయవాడకు కూతవేటు దూరంలో ఉన్న ఓ పంచాయతీలో నిర్వహణ పనులు మొత్తం ఇద్దరే చేస్తున్నారు. వేతనాలు మాత్రం 8-14 మంది పేరు చెప్పి సొమ్ము చేసుకుంటున్నారు. గన్నవరం నియోజకవర్గంలో రెండు పంచాయతీల్లోని సీపీడబ్ల్యూఎస్ పథకాల నిర్వహణ ఒక్కో చోట ఇద్దరు చేస్తున్నారు. సొమ్ములు మాత్రం ఒక్కోచోట 4-6 మందికి తీసుకుంటున్నారు. ఈ వ్యవహారం ఒకటి రెండు ప్రాంతాల్లో కాదు.. ఉమ్మడి జిల్లాలో అధిక పంచాయతీల్లో జరుగుతోంది. ఒక్కో పంచాయతీ నుంచి ఏటా రూ.లక్షల్లో మింగేస్తున్నారు.

☛ ఒక పైపు లీక్ అయితే నాలుగైదు చోట్ల అయినట్లు మాయ చేసి దానికి వేతనం చెల్లించినట్లు, పరికరాలు కొనుగోలు చేసినట్లు చూపించి బిల్లులు చేసుకుంటున్నారు. వేతనదారుల వివరాలు, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలన్నీ ఎంబుక్‌లో నమోదు చేయాలి. ఇచ్చిన బ్యాంకు ఖాతాలోనే నగదు జమ చేయాలి. ఎక్కువ చోట్ల అసలు ఈ రికార్డులే నమోదు చేయడం లేదు.

**పట్టించుకుంటే కదా..**

☛ 2023లో రాజశేఖర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నప్పుడు ఇబ్రహీంపట్నం హెడ్‌వర్క్స్‌లో జరుగుతున్న నిర్వహణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుత్తేదారుడు 90 మంది వేతనదారులు పని చేస్తున్నట్లు చూపించి వేతనాలు తీసుకుంటున్నారు. అక్కడ మాత్రం 54 మంది వేతనదారులే ఉన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకున్నారు. ☛ ఉన్నతాధికారులు ఈ పనులను పట్టించుకున్న దాఖలాలు లేవు. దస్త్రాల నిర్వహణ అధ్వానంగా ఉన్నా.. దానిపై కనీస దర్యాప్తే లేదు. దీంతో గుత్తేదారులు అడ్డగోలుగా దోచుకుంటున్నారు.

**నిఘా పెంచుతాం..**

దీనిపై కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. నిర్వహణ పనులపై నిఘా పెంచుతాం.. విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రౌడీషీటర్లకు ఖాకీ మార్క్ ట్రీట్‌మెంట్

★ 6 కి.మీ నడిరోడ్డుపై నడిపించిన పోలీసులు
★ 'కారుతో బీభత్సం' కేసులో నలుగురి అరెస్టు

రౌడీషీటర్లను చెప్పులు లేకుండా నడిపిస్తూ...

**భవానీపురం, న్యూస్‌టుడే:** మద్యం మత్తులో కారును నిర్లక్ష్యంగా నడిపి బీభత్సం సృష్టించిన కేసులో అరెస్టు అయిన రౌడీషీటర్లకు పోలీసులు తమ మార్క్ ట్రీట్‌మెంట్ ఇచ్చారు. ఆదివారం రాత్రి అతివేగంగా కారుతో రౌండ్లు వేస్తుండటంతో పాటు ఆటోను ఢీకొని వారిపైకి కారును నడిపి గాయపరిచారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేశారు. ఆ సమయంలో కారులో ఉన్న ఐదుగురిలో నలుగురిని అరెస్టు చేశారు. మాజీ రౌడీషీటర్ దినేష్ పరారీలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. అరెస్టు అయిన నలుగురిని మంగళవారం మధ్యాహ్నం నగరంలోని భవానీపురం చర్చి సెంటర్ నుంచి రావడయ్య పార్క్ వరకు రోడ్డుపై చెప్పులు లేకుండా 6 కి.మీ మేర నడిపించుకుని తీసుకెళ్లారు.

**ఆ ఇద్దరిపై 60 కేసులు:** ఈనెల 11న భవానీపురంలోని బబ్బూరి మైదానం వద్ద రౌడీషీటర్లు కొండా యోహోవా అలియాస్ పెద్ద చిచ్చా, కొండా రమేష్ అలియాస్ చిన్న చిచ్చా, అతని స్నేహితులు వెంకట భార్గవ్ రామ్ సింగ్ అలియాస్ భార్గవ్, వీర్ల మహేష్, దినేష్‌లు మద్యం తాగి వేగంగా కారును నడుపుతూ ఆరాచకం సృష్టించారు. పెద్ద చిచ్చాపై ఇప్పటికే 18 కేసులు, చిన్న చిచ్చాపై 42 కేసులు ఉన్నాయి. వీరిద్దరిపై రెండు పట్టణ స్టేషన్లలో రౌడీషీట్ ఉన్నప్పటికీ హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు తొలగించారు. పెద్ద చిచ్చా కారును వేగంగా నడుపుతూ చక్కర్లు కొడుతూ రమేష్ పడావీజన్(9) అనే బాలుడితో పాటు మరో ముగ్గురిని ఢీకొట్టారు. ఈ ఘటనలో బాలుడి తలకు తీవ్రగాయమై విజయవాడలోని ఆంధ్రా ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. భవానీపురం పోలీసులు విచారణ చేసి పెద్ద చిచ్చా, చిన్న చిచ్చా, భార్గవ్, మహేష్‌లను అదుపులోకి తీసుకున్నారు.

## పండగ ప్రయాణం.. చూపింది నరకం

**ఈ** చిత్రాలు చూస్తుంటే ఇదేదో జనరల్ బోగీ అనుకునేరు. ఇది రిజర్వేషన్ బోగీనేనండి. కానీ సంక్రాంతి పండగ రద్దీ కారణంగా రిజర్వేషన్ బోగీలో సైతం ప్రయాణికులు కిక్కిరిసిపోవడంతో లోపలకు వెళ్లడానికీ వీల్లేని పరిస్థితి. రైలు కదిలిపోవడంతో తోటి ప్రయాణికులు ఓ మహిళ పడిపోకుండా చేయి, బ్యాగు పట్టుకుని సహాయం చేశారు. మరోవైపు రైల్వే టీటీలు సైతం లోపలకు వెళ్లలేక ఇలా బయట నిలబడే టికెట్లు తనిఖీలు చేసి జరిమానాలు విధిస్తున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలులో కనిపించిన దృశ్యాలివి. **-ఈనాడు, అమరావతి**

# స్పందించని ఏజెంట్లు

**అద్వైక కేసులో నత్తనడకన రికవరీ**

ఈనాడు, అమరావతి

**అ**ద్వైక ట్రేడింగ్ మోసం కేసులో ఎక్కువ లబ్ధి పొందిన ఏజెంట్లు తిరిగి చెల్లించడం లేదు. పోలీసుల నోటీసులకు స్పందించడం లేదు. తమకు కొంత సమయం కావాలంటూ సాగదీస్తున్నారు. ఫలితంగా డిపాజిటర్లకు న్యాయం జరగడం లేదు. మొత్తం 62 మంది ఏజెంట్లలో 32 మంది ఎక్కువ ప్రయోజనం పొందారు. వీరందరికీ పోలీసులు నోటీసులిచ్చారు. స్పందించని కొందరిని అరెస్టు చేశారు. వీరి ఆస్తులు అటాచ్ చేయనున్నారు. ఈ కేసులో నిందితులను అక్టోబరు 28న అరెస్టు చేశారు. కోర్టులో ఛార్జిషీట్ దాఖలుకు గడువు సమీపిస్తోంది. ఈ నెలాఖరులో వేసేందుకు పోలీసులు సన్నద్ధం అవుతున్నారు.
★ ఏజెంట్లలో 32 మంది రూ.54 కోట్లు పెట్టుబడి పెట్టి ఏకంగా రూ.105కోట్లు లబ్ధి పొందారు. వారికి దక్కాల్సిన దానికంటే రూ.49 కోట్లు అనుచితంగా పొందారు. కొందరు డిపాజిటర్లకూ ఇలా ప్రయోజనం దక్కింది. 204 డిపాజిటర్లు రూ.35కోట్లు పెట్టుబడి పెట్టగా రూ.56కోట్లు వచ్చింది. ఈ రెండు వర్గాల నుంచి అదనంగా రూ.70కోట్లు వరకు అనుచితంగా ప్రయోజనం పొందారు. ఇప్పటివరకు ప్రధాన నిందితుడు ఆదిత్య, అతని భార్య సుజాత సహా మొత్తం 10 మందిని అరెస్టు చేశారు. అదనపు సొమ్ము తిరిగి చెల్లించాలని, లేనిపక్షంలో నిందితులుగా చేర్చి అరెస్టు చేస్తామని హెచ్చరిస్తున్నారు. చెల్లిస్తే సాక్షులుగా పరిగణిస్తామని చెబుతున్నారు.

**రూ.70కోట్లు లబ్ధి**

**త్వరలో ఆస్తుల అటాచ్‌మెంట్:** ఏజెంట్లు, వారి కుటుంబీకుల పేరున ఉన్న ఆస్తులను గుర్తించి అటాచ్ చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. రిజిస్ట్రేషన్ల శాఖకు ఆస్తుల కోసం సిట్ అధికారులు లేఖ రాశారు. వారి నుంచి నిందితుల ఆస్తుల చిట్టా వచ్చింది. ఏపీతో పాటు తెలంగాణ రాష్ట్రాల్లోని ఉన్న పలు ఆస్తులను సిట్ అటాచ్ చేయనుంది. దీనికి సంబంధించి పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు ఇటీవల డీజీపీకి లేఖ రాశారు. త్వరలో హోంశాఖ నుంచి ఉత్తర్వులు వెలవడే అవకాశం ఉంది.

**ప్రత్యేక ఖాతా:** లబ్ధి పొందిన సొమ్ము తిరిగి రాబట్టేందుకు ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవనున్నారు. దర్యాప్తు అధికారి సెంట్రల్ ఏసీపీ దామోదర్ పేరున ప్రారంభిస్తారు. రావాల్సిన దాని కంటే ఎక్కువ దక్కించుకున్న సొమ్ము చెల్లించేందుకు ముందుకొచ్చే ఏజెంట్లు, డిపాజిటర్ల కోసం దీనిని ఉద్దేశించారు. ఈ ఖాతాలో జమ అయిన సొమ్ము డిపాజిటర్లకు చెల్లింపులు చేయనున్నారు.

# ప్రైవేటు బస్సులపై కేసులు

**నిబంధనల ఉల్లంఘనలపై జరిమానా**

**సూర్యారావుపేట, న్యూస్‌టుడే :** సంక్రాంతి పండగ రద్దీని అవకాశంగా తీసుకుని అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ట్రావెల్స్ బస్సులపై రవాణాశాఖ అధికారులు చర్యలకు శ్రీకారం చుట్టారు. గత 5 రోజులుగా నిర్వహించిన తనిఖీల్లో.. రెండు బస్సులపై కేసులు నమోదు చేశారు. రూ.20వేలు జరిమానా విధించారు. పన్ను, వర్క్ పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించిన మరో 92 బస్సులపై కేసులు నమోదు చేసి.. రూ.3.43 లక్షలు జరిమానా విధించినట్లు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎ.మోహన్ తెలిపారు.

**ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబరు:** అధిక ఛార్జీలు, సౌకర్యాల లేమి తదితర అంశాలపై ఫిర్యాదు చేసేందుకు రవాణాశాఖ టోల్‌ఫ్రీ నంబరును విడుదల చేసింది. ఆర్టీసీ ఛార్జీలపై గరిష్ఠంగా 50 శాతం మాత్రమే అదనంగా ఛార్జీలు వసూలు చేయాలని అధికారులు ప్రకటించారు. ఈ నిబంధనను ఉల్లంఘించి అధికంగా వసూలు చేస్తే 92816 07001 నంబరుకు ఫిర్యాదు చేయాలని కోరారు. 24×7 ఇది పని చేస్తుందని తెలిపారు. బస్సు ఛార్జీలు, ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ టోల్ ఫ్రీ నంబరును ప్రతి బస్సులో ప్రదర్శించాలని యజమానులను ఆదేశించారు. పర్యవేక్షణ కమిటీ సభ్యులు ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్మ్‌లోని బస్సు ఛార్జీలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని.. ఈ నెల 18 వరకు ఈ పర్యవేక్షణ ఉంటుందని జేటీసీ ఎ.మోహన్ తెలిపారు.

రికార్డులు పరిశీలిస్తున్న రవాణా శాఖాధికారులు


SHRIRAM Finance

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా జోనల్ కార్యాలయం చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : జగ్గయ్యపేట వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు ఋణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖాదారుగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

| ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు | ఎన్‌పిఏ తేది 08.12.2023 | డిమాండ్ నోటీసు తేది 27.12.2025 |
|---|---|---|
| ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. JAGPTTF2303270007<br>1. తోట దేవి వీర వెంకట సాయి, తండ్రి : వెంకట భాను ప్రసాద్, నివాస హెచ్ నెం.4-160/2, రైతు పేట, నందిగామ, కృష్ణా జిల్లా-521185.<br>2. తోట వెంకట భాను ప్రసాద్, తండ్రి : తోట వీర స్వామి, నివాస హెచ్ నెం.4-160/2, రైతు పేట, నందిగామ, కృష్ణా జిల్లా-521185.<br>3. కొత్త మల్లికార్జునరావు, తండ్రి : కొత్త ప్రభాకరరావు, నివాస హెచ్ నెం.7-120, SF-02, గ్రీన్‌ల్యాండ్, గీతా మందిరం, నందిగామ, కృష్ణా జిల్లా-521185. | ఋణం మొత్తం రూ. 18,00,000/- (పద్దెనిమిది లక్షల రూపాయలు మాత్రమే) | మొత్తం బకాయి: రూ.37,78,159/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) తేది 27.12.2025 నాటికి |

శ్రీ తోట వెంకట భాను ప్రసాద్ గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:
ఎన్‌టిఆర్ జిల్లా, నందిగామ సబ్-రిజిష్ట్రీ, నందిగామ, నగర పంచాయితీ ఏరియా వద్ద అసెస్‌మెంట్ నెం.1145008812, డోర్ నెం.31-189, ఆర్.ఎస్ నెం.517 ప్రకారం విస్తీర్ణం 132 చ॥గ॥లలోని స్థలంతో పాటు ఆర్‌సిసి భవనం కలదు. హద్దులు : తూర్పు : తోట కొండలు గారి ఆస్తి, దక్షిణం : పల్లపరపు శ్రీను గారి ఆస్తి, పడమర : బజార్, ఉత్తరం : NH-65.

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 27.12.2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



SHRIRAM Finance

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా జోనల్ కార్యాలయం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచ్ విజయవాడ II వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు ఋణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖాదారుగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

| ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు | ఎన్‌పిఏ తేది 07.09.2025 | డిమాండ్ నోటీసు తేది 23-12-2025 |
|---|---|---|
| ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. VIJA9TF2411160006<br>1. గొల్ల నారాయణ రావు, తండ్రి: రాధాకృష్ణమూర్తి, R/O డి.నెం. 32-15/1-67, ఎఫ్-4, విజయ శారద టవర్స్, దాసరి లింగయ్య వీధి, మొగల్రాజపురం, విజయవాడ, కృష్ణా జిల్లా-520010.<br>2. గొల్ల వాణి, భర్త: నారాయణ రావు, డి.నెం. 32-15/1-67, ఎఫ్-4, విజయ శారద టవర్స్, దాసరి లింగయ్య వీధి, మొగల్రాజపురం, విజయవాడ, కృష్ణా జిల్లా-520010.<br>3. MD. కమల్ ఖాన్, తండ్రి: అకిమ్ ఖాన్, R/O డి.నెం. 9-66-19, సయకం వారి వీధి, కొత్తపేట, విజయవాడ, కృష్ణా జిల్లా-520001. | ఋణం మొత్తం రూ. 20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే) | మొత్తం బకాయి: రూ.22,77,649.68/- (అక్షరాల ఇరవై రెండు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే) తేది 23-12-2025 నాటికి |

శ్రీ గొల్ల నారాయణరావు గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:
ఐటమ్ నెం-1: కృష్ణా జిల్లా, గుణదల సబ్-రిజిస్ట్రీ, విజయవాడ, ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, రెవెన్యూ వార్డ్ నెం.9, బ్లాక్ నెం.5, ఎన్.టి.ఎస్. నెం.182, ప్రస్తుత డిజిటల్ అసెస్‌మెంట్ నెం. 1073086186, అసెస్‌మెంట్ నెం. 178225, మునిసిపల్ పాత డోర్ నెం. 20/278, ప్రస్తుత డోర్ నెం. 27-13-9, మొత్తం విస్తీర్ణం 360 చ॥గ॥ లేదా 301.006 చ॥మీ॥ల విస్తీర్ణంలో అవిభాజ్యపు వాటా 20 చ॥గ॥లలో అవిభాజ్యపు వాటా 10 చ॥గ॥ల విస్తీర్ణంతో సీత మనోజ్ టవర్స్‌లో నాల్గవ అంతస్తులో 50 చ॥అ॥ x 12 చ॥అ॥ల కొలతలతో షాపు నెం. 8 కలదు. హద్దులు: స్థలం: తూర్పు: డి.టి.రావు రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: పల్లూరి కేశవరావు మొదలైన వారి యొక్క ఆస్తి, ఉత్తరం: సూరి కృష్ణ మూర్తి మొదలైన వారి యొక్క ఆస్తి, షాప్: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం మరియు షాప్ నెం.9, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం.
ఐటమ్ నెం-2: కృష్ణా జిల్లా, గుణదల సబ్-రిజిస్ట్రీ, విజయవాడ, ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, రెవెన్యూ వార్డ్ నెం.9, బ్లాక్ నెం.5, ఎన్.టి.ఎస్. నెం.182, ప్రస్తుత డిజిటల్ అసెస్‌మెంట్ నెం. 1073086186, అసెస్‌మెంట్ నెం. 178225, మునిసిపల్ పాత డోర్ నెం. 20/278, ప్రస్తుత డోర్ నెం. 27-13-9, మొత్తం విస్తీర్ణం 360 చ॥గ॥ లేదా 301.006 చ॥మీ॥ల విస్తీర్ణంలో మొత్తం అవిభాజ్యపు వాటా 20 చ॥గ॥లలో అవిభాజ్యపు వాటా 3.5 చ॥గ॥ల విస్తీర్ణంతో సీత మనోజ్ టవర్స్ నాల్గవ అంతస్తులో 14 చ॥అ॥ x 9 చ॥అ॥ల కొలతలతో షాపు నెం. 9 కలదు. హద్దులు: స్థలం: తూర్పు: డి.టి.రావు రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: పల్లూరి కేశవరావు మొదలైన వారి యొక్క ఆస్తి, ఉత్తరం: సూరి కృష్ణ మూర్తి మొదలైన వారి యొక్క ఆస్తి, షాప్: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: షాప్ నెం.8.

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 23-12-2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


(c) eenadu

## సెలవుల్లోనూ విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

**సూర్యారావుపేట :** సంక్రాంతి సెలవుల్లోనూ జిల్లాలోని అన్ని విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు తెరిచి ఉంటాయని ఎస్ఈ యు. హనుమయ్య తెలిపారు. వినియోగదారులు బిల్లులు చెల్లించవచ్చని ఆయన తెలిపారు.

### బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

# రుసుము సగమే.. సంస్థకు లాభమే..!

## విద్యుత్తు శాఖకు రూ.7.11 కోట్ల ఆదాయం

**సూర్యారావుపేట, న్యూస్‌టుడే**

విద్యుత్తు లోడ్ స్వచ్ఛంద క్రమబద్ధీకరణకు గృహ విద్యుత్తు వినియోగదారుల నుంచి అనూహ్యమైన స్పందన వచ్చింది. విజయవాడ సర్కిల్ పరిధిలో 32,275 మంది తమ సర్వీసుల లోడ్‌ను సగం రుసుముతో క్రమబద్ధీకరించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలో సంస్థకు రూ. 7,11,38,660 ఆదాయం వచ్చింది. విజయవాడ రూరల్ డివిజన్‌లో ఎక్కువ మంది వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు.

**అవకాశం సద్వినియోగం..** సగం రుసుము కట్టి విద్యుత్తు లోడ్‌ను క్రమబద్ధీకరించుకునే వెసులుబాటును ప్రభుత్వం గత ఏడాది మార్చి 1 నుంచి కల్పించింది. మొదట్లో జూన్ 30 గడువు విధించగా.. వినియోగదారుల నుంచి స్పందన బాగుండడంతో దాన్ని డిసెంబరు 31వ తేదీ వరకు పొడిగించారు. ఒక కిలోవాట్‌కు రూ. 2వేలతో పాటు యూజర్ ఛార్జీలు చెల్లించాలి. వినియోగదారులు స్వచ్ఛందంగా ముందుకు వస్తే.. దాన్ని సగానికి తగ్గిస్తూ రూ. 1000లు కడితే సరిపోతుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకున్నారు. గత పది నెలల కాలంలో 58,018 కిలోవాట్ల విద్యుత్తుకు రుసుములు చెల్లించి క్రమబద్ధీకరించుకున్నారు.

| డివిజన్ | దరఖాస్తులు | కట్టిన రుసుము (రూ.) |
|---|---|---|
| గుణదల | 9,987 | 2,36,34,100 |
| నూజివీడు | 2,832 | 65,87,610 |
| వి. రూరల్ | 12,301 | 2,52,38,100 |
| వి. టౌన్ | 7,155 | 1,56,78,850 |

### విజయవాడ రూరల్‌లో అధికం..

జిల్లాలో 4 డివిజన్ల పరిధిలో విజయవాడ రూరల్ వినియోగదారులు ఎక్కువ మంది వినియోగించుకున్నారు. తర్వాత స్థానం గుణదల డివిజన్‌కు వచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశంపై వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# వయోలిన్‌కు ప్రాచుర్యం కల్పించిన వెంకటస్వామి నాయుడు

వయోలిన్ వాయిస్తున్న శ్రీకృష్ణ

హాజరైన ఇన్‌టాక్ సభ్యులు, ఔత్సాహికులు

**భవానీపురం, న్యూస్‌టుడే:** ఆహ్లాదకరమైన వాతావరణంలో... చల్లటి గాలుల మధ్య... కృష్ణానదిపై బోటు విహారం చేస్తూ మృదువైన వయోలిన్ వాయిద్యం విశేషాలను ఆలకిస్తూ రచయితలు, కవులు, విద్యార్థులు సంతోషంగా గడిపారు. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్(ఐఎన్‌టీఏసీహెచ్)విజయవాడ ఆధ్వర్యంలో జల తరంగాలపై వాయు లీన వాయిద్య కార్యక్రమాన్ని బోధిసిరి బోటులో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. భవానీపురంలోని పున్నమిఘాట్ వద్ద బోటులో రచయితలు, కవులు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా వయోలిన్ ఆచార్యుడు బి.వి.ఎస్.కృష్ణ మాట్లాడుతూ.. వయోలిన్‌ను బాలస్వామి దీక్షితులు కనిపెట్టారని.. దక్షిణ భారతదేశంలో వయోలిన్ వాయిద్యానికి ఆద్యుడు ద్వారం వెంకటస్వామి నాయుడని పేర్కొన్నారు. ఎన్నో కొత్త స్వరాలు ప్రయోగాలు చేసి సంగీతానికి నూతన ఉత్సాహాన్ని తీసుకొచ్చారని తెలిపారు. 19వ శతాబ్దంలో పాశ్చాత్య దేశాల్లో వయోలిన్ వాయిద్యం చేసే వారని, ఆపై కర్ణాటక సంగీతంలో ప్రధాన వాయిద్యంగా మారిందని తెలిపారు. విజయనగరానికి చెందిన ద్వారం వెంకటస్వామి నాయుడు వయోలిన్‌కు ఎంతో ప్రాచుర్యం తీసుకొచ్చారని వెల్లడించారు. సాధారణంగా నాలుగు తీగల వయోలిన్‌పై వాయిస్తారని.. మైసూరుకు చెందిన టి.చౌడయ్య ఏడు తీగల వయోలిన్‌పై వాయించేవారని తెలిపారు. ద్వారం వెంకటస్వామి నాయుడు, టి. చౌడయ్య, ఎం.ఎస్.గోపాలకృష్ణన్‌లు సంగీత రంగంలో వయోలిన్ వాయిద్యంలో అనేక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ఏదైనా ఒక పాటను గాయకుడు పాడినట్లు వయోలిన్ ద్వారా పలికించవచ్చని వెల్లడించారు. ఐఎన్‌టీఏసీహెచ్ కన్వీనర్ సాయి పాపినేని మాట్లాడుతూ.. వయోలిన్ కర్ణాటక సంగీతంలోకి ఏవిధంగా వచ్చింది, ద్వారం వెంకట స్వామినాయుడు గొప్పతనాన్ని తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మాజీ ఐపీఎస్ అధికారి ఎ.బి.వెంకటేశ్వరరావు, ఐఎన్‌టీఏసీహెచ్ సభ్యులు పాల్గొన్నారు.

## అటు ఇటైతే.. నీటిలోకే..

కేసరపల్లి నుంచి ఉప్పులూరు వెళ్లే మార్గంలో ఉన్న వంతెన రెయిలింగ్ కూలిపోయి ప్రమాదకరంగా మారింది. బుడమేరు వరదల సమయంలో రెయిలింగ్ కొట్టుకుపోవడంతో అప్పటి నుంచి వంతెనపై ప్రమాదసూచికగా సిమెంటు మూటలు అడ్డుగా పెట్టి వదిలేశారు. నిత్యం వాహనాల రాకపోకలు సాగే ఈ వంతెనపై ఏమాత్రం అదుపు తప్పిన కాల్వలో పడిపోవడం ఖాయం. రాత్రివేళ ఈ వంతెనపై వెళ్లాలంటేనే భయపడుతున్నారు. **-ఈనాడు, అమరావతి**


**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT**

**E-PROCUREMENT SHORT TENDER NOTICE**

**Nit No. SE/AE2/APEWIDC/67, 68/2025-26, Dated: 13.01.2026 (2nd Call)**

Downloading commencement on 20.01.2026 and closing date may be viewed in e-procurement.gov.in

Tenders are invited for certain Civil Works & Furniture works in NTR District with an Estimate cost ranging from Rs. 50.00 Lakhs to Rs. 80.00 Lakhs

Further details may be viewed at **http://tender.apeprocurement.gov.in.**

Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9703336838

**Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.**

**Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.**


# జిల్లాలో జనాభా లెక్కల సేకరణకు ఏర్పాట్లు

## తొలిసారిగా డిజిటల్ విధానంలో గణన

వీసీలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ, డీఆర్వో లక్ష్మీనరసింహం

**ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే :** జిల్లాలో జనాభా లెక్కల సేకరణకు ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (జీఏడీ అండ్ ఏపీఆర్) ఎస్.ఎస్. రావత్ అమరావతి నుంచి జన గణనపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ (వీసీ) నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పాల్గొని జిల్లాలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. జన గణన రెండు దశల్లో జరగనున్న క్రమంలో గృహాల జాబితాల తయారీకి, ఇంటింటా సర్వే నిర్వహణకు సంబంధించి ఇప్పటికే ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర, జిల్లా, డివిజన్, మున్సిపల్ స్థాయి అధికారుల నియామకానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జనాభా లెక్కల సేకరణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రావత్ పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. తొలిసారిగా డిజిటల్ విధానంలో గణన జరుగుతుందన్నారు. పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రత్యేక ప్రణాళికలతో సరైన కార్యాచరణ ద్వారా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.

### ముఖ్య జన గణన అధికారిగా కలెక్టర్

జిల్లాలో ముఖ్య జన గణన అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తారు. అదనపు ముఖ్య జన గణన అధికారిగా జాయింట్ కలెక్టర్ (జేసీ), జిల్లా జన గణన అధికారిగా జిల్లా రెవెన్యూ శాఖ అధికారి (డీఆర్వో) ఉంటారు. ఈనేపథ్యంలో ఆయా అధికారుల స్థాయిలో గల బాధ్యతలతో ముందడుగు వేయనున్నట్టు లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయనున్నట్టు వివరించారు. డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

# భక్తి పేరుతో వ్యాపారం

## విభజించి కొబ్బరికాయల విక్రయం..!

దేవస్థానం కౌంటరులో కొబ్బరికాయలు

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయం శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం. నిత్యం 30 వేల నుంచి 40 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. శుక్ర, ఆదివారాల్లో 70 వేల మంది భక్తులు వస్తుంటారు. అమ్మవారి దర్శనం చేసుకున్న భక్తుల్లో కనీసం 10 వేల మంది దేవస్థానం రెండు కౌంటర్లలో కొబ్బరికాయలు కొనుగోలు చేస్తారు. దుకాణాల్లో వీటికి అదనంగా అగర్‌బత్తీలు, పూలు చేర్చి మరింత అధికంగా రూ. 50 చొప్పున భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. దేవస్థానం కౌంటరులో గుత్తేదారు రూ. 20 పెద్ద కొబ్బరికాయను విక్రయిస్తున్నట్లు బోర్డు ఏర్పాటు చేశారు. కానీ ఆచరణలో మాత్రం వాటిని రెండు రకాలుగా విభజించి విక్రయిస్తున్నారు. రోజుకు సుమారు 3 వేల కొబ్బరికాయలు అమ్ముతున్నారు. వీటిల్లో మూడు వంతులు చిన్నవి, మిగతావి కొద్దిగా పెద్దవి సరఫరా చేస్తున్న అధికారులు పట్టించుకోని పరిస్థితి. దీనికి గుత్తేదారు నుంచి పెద్దమొత్తంలో నెలవారీ మామూళ్లు స్టోరులోని అధికారులకు ఇస్తున్నట్లు సమాచారం.

**కౌంటర్లలో చేతి వాటం:** దేవస్థానం కౌంటర్లలో సిబ్బంది టెండరు నిబంధనల ప్రకారం చిన్నసైజు కొబ్బరి కాయలను తిరిగి తిప్పి పంపాల్సి ఉంది. కానీ చిన్నవి, పెద్దవిగా విభజించి రూ. 20, రూ. 30 చొప్పున భక్తులకు విక్రయిస్తున్నారు. దేవస్థానానికి మాత్రం సిబ్బంది రూ. 20 చొప్పున మాత్రమే చెల్లిస్తున్నారు. మిగతా రూ. 10 వారి అనధికార లెక్కలో చేరుతోంది. పర్యవేక్షించాల్సిన స్టోర్ అధికారులు పట్టించుకోవడం మానేశారు. దీనికి అధికారుల సహకారం కూడా ఉందని భక్తులు వాపోతున్నారు. ● ఈ విషయంపై ఏఈవో వెంకటరెడ్డిని సంప్రదించగా.. టెండరు నిబంధనల ప్రకారం గుత్తేదారు పెద్ద కాయలను సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. నాసిరకం కాయలను సరఫరా చేయడం, అధిక రేట్లకు విక్రయించడంపై భక్తుల నుంచి వచ్చే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. ఈవో దృష్టిలో పెట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.


**SHRIRAM Finance**

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**ఆఫీస్ చిరునామా : 29-37-141, 2వ ఫ్లోర్, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002**

(రూల్ 8(3) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారము మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (జోనల్ ఆఫీసు):** డి.నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు **అధీకృత అధికారి యొక్క చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,** డి.నెం. 25/300, 301, ఐసిఐసిఐ బ్యాంకు ఎదురుగా, బుట్టాయిపేట, మచిలీపట్నం-521001, కృష్ణా జిల్లా మరియు **మా శాఖలలో ఒకటి: గుడివాడ** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13 (12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1.నూక గోపాల కృష్ణ,** తండ్రి: సూర్యనారాయణ, హిందు, డి.నెం. 12-24, పల్లపోతు రాఘవమ్మ వీధి, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **2.నూక సూర్యనారాయణ,** తండ్రి: కోటేశ్వరరావు, డి.నెం. 12-24, పల్లపోతు రాఘవమ్మ వీధి, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **3.నూక కుసుమ కుమారి,** తండ్రి: సూర్యనారాయణ, డి.నెం. 12-24, పల్లపోతు రాఘవమ్మ వీధి, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **4.నూక సీతారామాంజనేయ ప్రసాద్,** డి.నెం. 12-24, పల్లపోతు రాఘవమ్మ వీధి, కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **(Ref: Loan Account No. GUDVDTF2111290007)** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 29,83,568/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల ఎనభై మూడు వేల అయిదు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.28-08-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4) ప్రకారం తేది. 17.12.2025న స్వాధీనత తీసుకోవడమైనది మరియు అధీకృత అధికారి సదరు రూల్సు నందలి రూలు 9తో చదువబడే రూల్ 8(1) ప్రకారము మా యొక్క కార్యనిర్వాహకుల సహాయంతో దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 13-01-2026న భౌతికంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు భూమి ఖాళీగా ఉన్నందున, అధీకృత అధికారి నేరుగా ఆ ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 29,83,568/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల ఎనభై మూడు వేల అయిదు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలతో కలిపి **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**నూక కుసుమ కుమారి గారికి చెందిన స్థిరాస్తి షెడ్యూలు**

కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా, సమీప డోర్ నెం. 28-15, ఆర్ఎస్ నెం. 388/2లోని 1355.2 చ॥గ॥లు లేదా 1133.12 చ॥మీ॥ల ఖాళీ నివాస స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** ఉయ్యాల ఝాన్సీ గారి ఆస్తి కొంతమేర, కొండ్రకొండ గురవయ్య గారి ఆస్తి కొంతమేర, 25 అ॥లు, **దక్షిణం :** ఉయ్యాల శ్రీనివాసరావు గారి ఆస్తి, **పడమర :** ఉయ్యాల విజయకుమారి గారి ఆస్తి, **ఉత్తరం :** మేడ ప్రభాకరరావు గారి ఆస్తి కొంతమేర, కంతి చిన సోములు గారి ఆస్తి కొంతమేర మరియు 18 అ॥ల వెడల్పు రోడ్డు కొంతమేర.

ప్రదేశం : మచిలీపట్నం
తేది : 13-01-2026

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాలు

శిబిరం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు

ప్రత్యేక అవసరాల పిల్లలు ఎవరి సాయం లేకుండా బతికేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం భవిత కేంద్రాల్లో ఫిజియోథెరపీ తదితర సేవలు అందుతున్న నేపథ్యంలో వారి విద్యాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. అందుకు అవసరమైన ఉపకరణాలు అందించేందుకు అధికారులు శిబిరాలు నిర్వహించారు. నిర్ధారణ పరీక్షలు చేశారు. లబ్ధిదారులను గుర్తించారు.

**ఐదు రోజుల పాటు నిర్వహణ..** ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉచితంగా ఉపకరణాలు అందించేందుకు సమగ్ర శిక్ష జిల్లా సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడతో పాటు మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో శిబిరాలు నిర్వహించారు. 600 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారికి భోజన సదుపాయం కల్పించి రవాణా భత్యం కూడా ఇచ్చినట్లు జిల్లా సమగ్రశిక్ష సహిత విద్యా సమన్వయకర్త కె.నారాయణ తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించిన అనంతరం రూ. 40 లక్షల విలువైన ఉపకరణాలు అవసరం ఉంటుందని నిర్ధారించారు. మూడు నెలల్లో వాటిని అందిస్తామని తెలిపారు.

**- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే**

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : కలెక్టర్

**ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే :** కలెక్టర్ జి.లక్ష్మీశ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాలతో భోగి, సిరి సంపదలతో మకర సంక్రాంతి, కనువిందుగా కనుమ పండగను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో ఆనందంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. రైతులకు ఇచ్చే గౌరవానికి సంక్రాంతి ప్రతీక అని, అన్నదాత ఇంట సంతోషాలు వెల్లివిరియాలని ఆయన పేర్కొన్నారు.

# మద్యం మత్తులో వైకాపా కార్యకర్త దాడి

## ఇరువర్గాలకు చెందిన నలుగురికి గాయాలు

జుజ్జూరులో పరిస్థితులను పర్యవేక్షిస్తున్న ఏసీపీ తిలక్, సీఐ చవాన్

**జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే:** వైకాపా కార్యకర్త ఎండీ ఫయాజ్ మద్యం మత్తులో తెదేపా కార్యకర్తలపై దాడి చేసిన ఘటన మండల పరిధి జుజ్జూరు గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామంలోని ముత్యాలమ్మ దేవస్థానం సమీపంలోని అరుగు వద్ద తెదేపా కార్యకర్తలు అనుమల రాకేష్, ఓర్సు హుస్సేన్, అనుమల తరుణ్, సిరి తరుణ్, షేక్ నాగులు బాషాలు కూర్చొని ఉన్నారు. అదే సమయానికి అటుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఫయాజ్.. అక్కడ అరుగుపై కూర్చున్న తెదేపా కార్యకర్తలను చూసి తన తమ్ముడు ఇంటి ముందు బైక్ ఆపి పదేపదే హారన్ మోగిస్తూ వారిపై దూషణకు దిగాడు. దీంతో తమను ఎందుకు తిడుతున్నావని అడిగిన తెదేపా కార్యకర్తలపై ఫయాజ్ దాడి చేశాడు. ఈ క్రమంలో విషయం తెలుసుకోవడానికి అక్కడకు వచ్చిన గోపి, కొమ్మూరు శేషులపై కూడా ఫయాజ్ దాడి చేశాడు. ఈ ఘర్షణలో తెదేపాకు చెందిన రాకేష్, హుస్సేన్‌లకు, అలాగే వైకాపాకు చెందిన ఫయాజ్, అతని భార్యకు గాయాలు కాగా.. వారికి చికిత్స నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. ఏసీపీ బాలగంగాధర్ తిలక్, రూరల్ సీఐ చవాన్ గ్రామంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఇరువర్గాల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు పలువురికిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై అభిమన్యు తెలిపారు.

## ధర వరలు

వంకాయలు- 22/26, టమాటా -22, బెండ-42, పచ్చిమిర్చి-30, కాకర-40, బీర-26, క్యాలీ ఫ్లవర్-25/20, క్యాబేజి-22, క్యారెట్-36, దొండ-40, బంగాళదుంప-20, ఉల్లిపాయలు-26, గోరుచిక్కుళ్లు-32, దోస-30/40, సొర-15, పొట్ల-30, అరటికాయ-7/8, చామదుంప-24, అల్లం-74, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-42, బీట్ రూట్-26, కీరదోస-28, బీన్స్-55/60, క్యాప్సికమ్-56, చింతకాయలు-60, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 **(నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.**

**- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

# 'చమురు నిక్షేపాలు దోచుకునేందుకే అమెరికా దాడులు'

మాట్లాడుతున్న లక్ష్మణరావు. పక్కన క్రాంతి, జమిందార్, అంజిరెడ్డి

**రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే :** వెనెజువెలా అధ్యక్షుడి అరెస్ట్.. అమెరికా అహంకారపూరిత ధోరణికి నిదర్శనమని పలువురు వక్తలు పేర్కొన్నారు. 'వెనెజువెలా పరిణామాలు-ప్రపంచంపై ప్రభావం' అనే అంశంపై ఎంబీ విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఆలిండియా ప్రోగ్రెసివ్ ఫోరం, సోషల్ సైన్స్ ట్రస్టులు సంయుక్తంగా సదస్సు నిర్వహించాయి. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ సార్వభౌమాధికారం కలిగిన దేశంలో అక్రమంగా చొరబడి.. ఆ దేశాధ్యక్షుడిని, ఆయన భార్యను అరెస్ట్ చేయడం అమెరికా దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. తామే వెనెజువెలాలో ఆయిల్ అమ్మకాలు, తవ్వకాలు చేపడతామని చెప్పడం దారుణమన్నారు. చమురు నిక్షేపాలున్న దేశాలపై అమెరికా దాడులకు పాల్పడుతోందన్నారు. ప్రపంచంలో తన ఆధిపత్యాన్ని కొనసాగించే క్రమంలో.. మాట వినని.. వ్యతిరేకించే దేశాలపై 150 శాతం టారిఫ్‌లను విధించిందన్నారు. వెనెజువెలా అధ్యక్షుడిపై దాడిని ప్రపంచ దేశాలు ఖండిస్తే.. మోదీ ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని చెప్పడం అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగినట్లుగా ఉందన్నారు. ఆలిండియా ప్రోగ్రెసివ్ ఫోరం నాయకుడు ప్రొఫెసర్ బుడ్డిగ జమిందార్ మాట్లాడుతూ.. ప్రపంచ పోలీస్ వేషం వేసుకున్న అమెరికా.. ఆయిల్ నిక్షేపాలు దోచుకునేందుకే దాడులకు పాల్పడుతోందన్నారు. సామ్రాజ్యవాద ధోరణిని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. సోషల్ సైన్స్ ట్రస్టు నాయకుడు ప్రొఫెసర్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. క్యూబా, మెక్సికో, కొలంబియాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ట్రంప్ చెప్పడం.. దురాక్రమణ తత్వాన్ని తెలియజేస్తోందన్నారు. ఎంబీవీకే బాధ్యుడు యు.వి. రామరాజు, తాజారావు తదితరులు పాల్గొన్నారు.


**91.9FM Vijayawada** 91.9 Mee FM

**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**

సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 - ఉ. 11 |
| నువ్వా నేనా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| లైట్ తీస్కో | సా. 5 - రా. 9 |
| సరదాగా కాసేపు | రా. 9 - రా. 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 12 - తె. 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact **8008003297**



**SHRIRAM Finance**

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032**
**జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002**

**2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.**

[illegible]

ప్రదేశం : విజయవాడ
తేది : 13-01-2026

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**SHRIRAM Finance**

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032**
**జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002**

**2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.**

[illegible]

ప్రదేశం : విజయవాడ
తేది : 13-01-2026

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**SHRIRAM Finance**

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032**
**జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002**

**2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.**

[illegible]

ప్రదేశం : విజయవాడ
తేది : 13-01-2026

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


(c) eenadu

# తిరువూరు

• తిరువూరు • మైలవరం

## సత్యమ్మతల్లి సేవలో సినీ దర్శకుడు వినాయక్

**నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలో అంబారుపేట సత్యమ్మ తల్లిని సినీ దర్శకుడు వీవీ వినాయక్ మంగళవారం దర్శించుకున్నారు. సంక్రాంతి పండగకు హైదరాబాద్ నుంచి ఆయన స్వగ్రామం తూర్పుగోదావరి జిల్లా చాగల్లుకు వెళుతూ మార్గమధ్యంలో అంబారుపేట వద్ద జాతీయ రహదారి పక్కనే కొలువైన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వెంకటసుబ్బారావు వినాయక్‌ను అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించారు.

## కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా అత్తలూరి

**పరిటాల(కంచికచర్ల), న్యూస్‌టుడే :** భారతీయ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పరిటాల గ్రామానికి చెందిన అత్తలూరి రవి ఎంపికయ్యారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు ఆయన మంగళవారం తెలిపారు. రైతు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. రవి గతంలో అత్తలూరి కమల ఛారిటబుల్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అత్తలూరిని పలువురు నాయకులు అభినందించారు.

## కొండపల్లి కళాకారునికి వివేకానంద ప్రతిభా పురస్కారం

**కొండపల్లి, న్యూస్‌టుడే :** కొండపల్లి బొమ్మల తయారీలో ప్రత్యేకత చాటుకున్న స్థానిక కళాకారుడు కె.వెంకటాచారికి వివేకానంద జాతీయ ప్రతిభా పురస్కారోత్సవ అవార్డును నిర్వాహకులు అందజేశారు. విజయవాడ ఐలాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కోమటి జయరాం ఆధ్వర్యంలో ఈ పురస్కారాలను సోమవారం ఇచ్చారు.

## మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

**స్పందన:** తిరువూరు పట్టణం 13వ వార్డులోని డ్రెయిన్లలో పూడిక పేరుకుందని స్థానికుడు ప్రభాకర్‌రావు 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా సమస్యను మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన శానిటరీ అధికారి సంతోష్ పారిశుద్ధ్య కార్మికులను పంపించి డ్రెయిన్లను శుభ్రం చేయించారు. ★ తిరువూరు పట్టణం 18వ వార్డులోని డ్రెయిన్లలో వ్యర్థాలు పేరుకున్నాయని స్థానికుడు రాజశేఖర్‌రావు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా సమస్యను మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ పారిశుద్ధ్య కార్మికులను పంపించి కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. ★ తిరువూరు 3వ వార్డులోని డ్రెయిన్లలో చెత్త, మురుగు పేరుకుందని స్థానికుడు గిరిధర్‌బాబు సమస్యను 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, తిరువూరు**

## 'ఫార్మా కంపెనీల ఆగడాలను అడ్డుకోవాలి'

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** ప్రజల ప్రాణాలు లెక్కలేని విధంగా ఫార్మా కంపెనీలు కెమికల్ దాడులు చేస్తున్నాయని జేఏసీ సభ్యులు పేర్కొన్నారు. పట్టణంలోని 26 సంఘాల సభ్యులందరూ కలిసి కమిటీగా ఏర్పడ్డారు. మంగళవారం స్థానిక టీచర్స్ కో-ఆపరేటివ్ భవనంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు. జేఏసీ ఛైర్మన్ ధరణికోట వెంకటరమణ మాట్లాడుతూ మనుషులు నివసించలేని ప్రాంతంగా చేస్తున్న ఫార్మా కంపెనీల దుర్మార్గాలను ఆపాలని కోరారు. ఈ సమస్యను ఇప్పటికే ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు వివరించామని తెలిపారు. జేఏసీ సెక్రటరీ మందడపు శ్రీనివాస్, బొజ్జ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వహణ లోపం.. నీటి సరఫరా ప్రశ్నార్థకం

**జి.కొండూరు, న్యూస్‌టుడే**

మండలంలోని సున్నంపాడు, పినపాక మైనర్లకు సాగర్ జలాలు సరఫరా కాకపోవడంతో రబీ సాగు ప్రశ్నార్థకంగా మారిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వైకాపా పాలనలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు కాలువలను(ఎన్నెస్పీ) నిర్వహణ చేపట్టకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర- తెలంగాణ సరిహద్దులో రెండేళ్ల కిందటే ఎన్నెస్పీ కాలువకు చెందిన అండర్ టన్నెల్ కుంగిపోవడంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచాయి. దీంతో గ్రావెల్‌తో దాన్ని పూర్తిగా పూడ్చారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం, కొండపల్లి, సున్నంపాడు, పినపాక మైనర్లకు సాగర్ జలాలు వచ్చే పరిస్థితి లేదు. దీంతో కాలువ వెంబడి బోర్లు ఉన్న రైతులు మాత్రమే ప్రస్తుతం సాగు చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎన్నెస్పీ కాలువ అండర్ టన్నెల్ నిర్మాణం చేపట్టి సాగర్ జలాలనందిస్తే సాగుకు ఆమోదం యోగ్యంగా ఉంటుందని పలువురు కోరుతున్నారు.

**• వరదల కారణంగా..**

ఈ ఏడాది వరదల కారణంగా ఖరీఫ్ సీజన్ అంత ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు పొలాలను దున్ని నీటి అదను ఉన్న వారు మొక్కజొన్న, మిరప, వాణిజ్య పంటలను సాగు చేపట్టారు. సాగర్ జలాలపై ఆధారపడిన వారు దుగ్గిరాలపాడు నుంచి ప్రారంభమై కట్టుబడిపాలెం వరకు ఉన్న ఎన్నెస్పీ కాలువ వెంబడి దాదాపు 800 సాగు చేపట్టడానికి ఆందోళన చెందుతున్నారు. దుగ్గిరాలపాడు సమీపంలోని ఇబ్రహీంపట్నం, కొండపల్లి మేజర్ గేట్లు నిర్వహణ లేక తుప్పు పట్టి దర్శనమిస్తున్నాయి. సాగర్ జలాలు వచ్చి గేట్లు తెరుచుకోకపోతే నీరు దిగువకు వెళ్లే పరిస్థితి లేకుండా పోతోందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గేట్లకు మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.

ఆంధ్ర- తెలంగాణ సరిహద్దులో పూడిపోయిన ఎన్నెస్పీ అండర్ టన్నెల్

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం**

కాలువల మొత్తం సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు నివేదికలు అందించాం. అండర్ టన్నెల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపట్టి పూర్తి చేస్తాం - **శివనాగిరెడ్డి, ఎన్నెస్పీ సహాయక ఇంజినీరు**

## దైనందిని ఆవిష్కరణ

**ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే :** ఏపీ విద్యుత్తు శక్తి ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ హెచ్-155 దైనందిని, కాలమానిని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ మంగళవారం ఆవిష్కరించారు. విజయవాడ విద్యుత్తు సౌధ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్.శ్రీనివాసులు, సిద్దేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిపోతున్న దోమల బెడద

**తిరువూరు, న్యూస్‌టుడే :** తిరువూరు పట్టణంలో వీధి కుక్కలు, కోతులు, దోమల బెడద రోజురోజుకు పెరిగిపోతోందని సీపీఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కె.మనోజకు ఫిర్యాదు అందజేశారు. నాయకులు నాగేంద్రప్రసాద్, భద్ర, వెంకటేశ్వరరావు, రవి, సురేష్, నాగుల్‌మీరా, శ్రీనివాసరావు, వెంకటరత్నం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి సేవలు అభినందనీయం

కార్యక్రమంలో శ్రీదేవి, దాత గిరిబాబు తదితరులు

**విస్సన్నపేట, న్యూస్‌టుడే :** సమాజానికి ఎన్నారై వల్లభనేని గిరి బాబు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. మండల విద్యా శాఖ కార్యాలయానికి 100 కుర్చీలు, కంప్యూటర్, నియోజకవర్గంలోని పలు పాఠశాలలు, వసతిగృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, పేద విద్యార్థుల చదువులకు, ప్రతిభ చాటిన వారికి స్కాలర్‌షిప్‌ల కోసం రూ. 10,00,000లు గిరిబాబు వితరణ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ఉండవల్లి శ్రీదేవి హాజరై మాట్లాడారు. గిరిబాబు మాతృభూమి, తెలుగు ప్రజలపై ఉన్న ప్రేమతో సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషమన్నారు. ఎంఈవో- 1 శంకరరావు, ప్రముఖ సంఘ సేవకుడు ఎన్‌టీ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా సౌకర్యాలు మెరుగుపరచడమే లక్ష్యం

కోకిలంపాడులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

**తిరువూరు, న్యూస్‌టుడే :** తిరువూరు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత అభివృద్ధికి వేగవంతం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మండలంలోని కోకిలంపాడు, ఎరుకపాడు గ్రామాల్లో మంగళవారం సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. కోకిలంపాడులోని రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.17 లక్షల నిధులను కేటాయించిందని చెప్పారు. అనంతరం ఎరుకపాడులోని రహదారుల అభివృద్ధికి రూ.18 లక్షలు కేటాయించినందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**గంపలగూడెం, న్యూస్‌టుడే :** మండల కేంద్రంలోని పలు వీధుల్లో సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు మంగళవారం భూమిపూజ నిర్వహించినట్లు ఎంపీడీవో టి.సరస్వతి తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో రూ.40 లక్షలు మంజూరు కాగా ఆ నిధులతో ఎన్టీఆర్ కాలనీ, గంపలగూడెం ఎస్సీ, బీసీ కాలనీల్లోని రోడ్లను అభివృద్ధి చేయనున్నారు.

## నెమలి కృష్ణాలయంలో కల్యాణం నేడు

**నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే :** ధనుర్మాసోత్సవంలో భాగంగా మండలంలోని నెమలి వేణుగోపాల స్వామి గుడిలో గోదారంగనాయక స్వామి కల్యాణం బుధవారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

**నగర సంకీర్తన :** గంపలగూడెం మండలంలోని వైష్ణవాలయాల్లో మంగళవారం ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహించారు. గంపలగూడెంలో సీతా రామ చంద్రస్వామి ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో నగర సంకీర్తన చేశారు.

**ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే :** ఎన్టీటీపీఎస్ ఏ కాలనీ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవికి వివాహ మహోత్సవం నిర్వహించారు. అమ్మవారిని పెండ్లి కుమార్తెగా అలంకరించి వివిధ హారతులు ఇచ్చారు.

నెమలి: ముస్తాబైన ఉత్సవమూర్తులు

గంపలగూడెం రామాలయం వద్ద భక్తులు

ఎన్టీటీపీఎస్ ఏ కాలనీలో..

## అధిక ధరలకు యూరియా విక్రయిస్తే చర్యలు

పెద్దవరం రైతు సేవా కేంద్రంలో సిబ్బందితో మాట్లాడుతున్న మాధురి

**తిరువూరు, న్యూస్‌టుడే :** తిరువూరు మండలంలోని పెద్దవరం, ముష్టికుంట్లలోని రైతు సేవా కేంద్రాలను తిరువూరు ఆర్డీవో కె. మాధురి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా కొరత లేకుండా ప్రతి రైతుకు ప్రభుత్వ ధరకే అందించాలని అధికారులను సూచించారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులున్న వెంటనే వ్యవసాయాధికారికి సమాచారం అందించాలని తెలిపారు. తహసీల్దార్ నాగమణి, ఎస్సై శాతకర్ణి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## జలాలు వినియోగించుకోండి

**గంపలగూడెం, న్యూస్‌టుడే :** ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు మంగళవారం ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక నుంచి 1200 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు ఏఈ మహేష్ బాబు తెలిపారు. గంపలగూడెం మండలం సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 497 క్యూసెక్కులు చేరగా దిగువన మేజర్ల వారీగా గంపలగూడెం 30, ఊటుకూరు-1కరి 60, పెదకొమిర 30, మధిర 50, నిదానపురం 60 క్యూసెక్కులు చొప్పున సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఆయకట్టు రైతులు మిరప, ఆరుతడి పంటలకు నీటి తడులు అందించేందుకు సాగర్ జలాలు వినియోగించుకోవాలని సూచించారు.

## సంక్రాంతి సంప్రదాయ విలువలకు ప్రతీక

కాచవరం: క్రికెట్ విజేతలకు ట్రోఫీ అందిస్తున్న అప్పారావు, ప్రసాద్

తాతకుంట్ల: ముగ్గుల పోటీలో మహిళలు

కొండపల్లి: ఐద్వా ఆధ్వర్యంలో..

**విస్సన్నపేట, న్యూస్‌టుడే :** విస్సన్నపేట మండలంలో కూటమి పార్టీల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. తాతకుంట్లలో జరిగిన పలు రకాల పోటీలు చూపరులను ఆకట్టుకున్నాయి. విస్సన్నపేట- నూజివీడు రోడ్డులో తెదేపా మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో జరుగుతున్న సంబరాల్లో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పాల్గొని ముగ్గుల పోటీలను తిలకించారు. ఎన్నారై గిరిబాబు, తెదేపా సీనియర్ నాయకుడు ఎన్‌టీ వెంకటేశ్వరరావు, డాబా శ్రీను, బుడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే :** సంక్రాంతి సంప్రదాయ విలువలను పెంపొందిస్తుందని, గ్రామాల్లో ఐక్యత తీసుకువస్తోందని పారిశ్రామిక వేత్త బోడెపూడి అప్పారావు అన్నారు. ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలం కాచవరంలో మంగళవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పాల్గొని సందడి చేశారు. గ్రామ యువత కోసం నిర్వహించిన క్రికెట్ పోటీలో అయిదు జట్లు పాల్గొన్నాయి. అనంతరం ప్రథమ స్థానం సాధించిన యంగ్‌స్టర్స్ జట్టుకు రూ.30 వేలు, ద్వితీయ స్థానం పొందిన ఎస్ఎస్ఎస్ జట్టుకు రూ.15 వేలు అందించారు. ముగ్గుల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ఇచ్చారు. సర్పంచి రాజేంద్ర ప్రసాద్, కూటమి నాయకులు రంగస్వామి, కందుల భాస్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**కొండపల్లి, న్యూస్‌టుడే :** ఐద్వా, సీఐటీయూ ప్రజా సంఘాలు సంయుక్తంగా కొండపల్లి మోహనరావు నగర్‌లో రంగవల్లుల పోటీలను మంగళవారం నిర్వహించాయి. బేబీ, పార్వతి, రాజేశ్వరి, వెంకటరావమ్మ పర్యవేక్షించారు.

● పశ్చిమ ఇబ్రహీంపట్నంలోని రామాలయం వీధిలో ఫణి ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

విస్సన్నపేట: రోడ్డు శుభ్రం చేస్తున్న కార్మికులు

**విస్సన్నపేట, న్యూస్‌టుడే :** స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ సంక్రాంతిలో భాగంగా మండల కేంద్రంలోని రోడ్లు, వీధులు శుభ్రం చేయడంతో పండగ వాతావరణం నెలకొంది. డీఎల్‌డీవో ఏవీ రమణ, తహసీల్దార్ కె. లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో చేకు చిన్నరాట్నాలు పర్యవేక్షణలో పంచాయతీ, సచివాలయ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు బృందాలుగా ఏర్పడి ఆయా పనులు చేపట్టారు.

## కోడి పందేల పోరు.. అదే జోరు

రంగాపురంలో సిద్ధమైన భారీ బరి

ట్రక్ టెర్మినల్ ప్రాంతంలో.

**మైలవరం, న్యూస్‌టుడే :** సంక్రాంతి సంప్రదాయం పేరిట మంగళవారం రాత్రి వేళలో తొలి కోడి పందేలను నిర్వాహకులు మొదలెట్టారు. నియోజకవర్గ పరిధిలో రెడ్డిగూడెం మండలం రంగాపురంలో, జి.కొండూరులో భారీ ఏర్పాట్లు చేశారు. వీటితో పాటు మండలానికి కనీసం 4 నుంచి 6 గ్రామాల వరకు పందేల నిర్వహణకు అనధికార అనుమతులు తెచ్చుకున్నామని కొందరు ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా ప్రతి బరిలో రోజుకు పది పందేల చొప్పున ఖరారు చేసుకోగా, ఇతర పందేలు వాటిని ఐదింతలు అదనంగా వేయనున్నారు. రంగాపురం, పొందుగల తదితర గ్రామాల్లో మూడ్రోజుల పందేల్లో విజేతలకు అందజేసేందుకు ఇప్పటికే బుల్లెట్లను కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచారు. ఆయా పందేల శిబిరాల వద్ద నిరంతరాయంగా జూదం నిర్వహించేందుకూ సిద్ధమయ్యారు. సోమవారం జూద నిర్వాహకులను పిలిపించుకున్న పలు గ్రామాల్లోని నాయకులు వాటాలను విభజించుకున్నట్లు ప్రచారం సాగుతోంది.

★ **బైండోవర్ : ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే :** కోడి పందేలు, జూద శిబిరాలు నిర్వహించకుండా ఇబ్రహీంపట్నం పోలీసులు 21 మందిని తహసీల్దారు వెంకటేశ్వర్లు ఎదుట బైండోవర్ చేశారు.

**ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే :** కోడి పందేల నిర్వహణకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ ఆవరణలో భారీ ఎత్తున బరులు సిద్ధమయ్యాయి. పందేం రాయుళ్లకు ఇబ్బంది లేకుండా టెంట్లు, కుర్చీలు, ఎల్ఈడీ తెరలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

## విజయవంతంగా కబడ్డీ పోటీలు

ప్రథమ బహుమతి సాధించిన జట్టుతో తెదేపా నాయకులు, నిర్వాహకులు

**రెడ్డిగూడెం, న్యూస్‌టుడే :** మండల కేంద్రంలో ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం ముగిశాయి. మొదటి బహుమతి ఎల్ఆర్‌డీ స్పోర్ట్స్ అకాడమీ నూజివీడు జట్టు, రెండో బహుమతి డాక్టర్. బీఆర్. అంబేడ్కర్ యూత్ సూరంపాలెం, మూడో బహుమతి రెడ్డిగూడెం యూత్, నాలుగో బహుమతి జగ్జీవన్‌రాం, అయిదో బహుమతిని జగ్జీవన్‌రాం జూనియర్స్ జట్లు గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు బహుమతుల పంపిణీలో తెదేపా మండల అధ్యక్షుడు జె.వేణుగోపాలరెడ్డి, కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్. వి. అంజిరెడ్డి, తెదేపా నాయకులు ఎం.నాగేశ్వర రెడ్డి, బి.కోటేశ్వరరావు, పి.కిరణ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గానగర్ పార్కింగ్ వద్ద గొడవ

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

భక్తులకు నచ్చజెబుతున్న ఆలయ సెక్యూరిటీ సిబ్బంది

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** విజయవాడ దుర్గగుడిలో పార్కింగ్ నిర్వహించే ప్రైవేటు గుత్తేదారుకు చెందిన ఓ యువకుడు.. భక్తుడిపై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కనకదుర్గానగర్‌లో వారం కిందట ఓ భక్తుడి వాహనాన్ని నిలిపే విషయంలో.. పార్కింగ్‌కు చెందిన యువకుడితో గొడవ జరిగింది. ఒకరినొకరు నెట్టుకున్నారు. దీంతో యువకుడు ఓ భక్తుడిపై దాడి చేశాడు. ఇదే సమయంలో అక్కడికి వచ్చిన ఇద్దరు దుర్గగుడికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది కల్పించుకుని భక్తులు, సెక్యూరిటీ సిబ్బందిని అడ్డుకుని నచ్చజెప్పారు. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ★ ఈ ఘటనపై దేవస్థానం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది ఇప్పుడు జరిగింది కాదని, తమ సెక్యూరిటీ సిబ్బంది ఆ ఘటన జరిగినప్పుడే స్పందించి.. ఇద్దరినీ సముదాయించి, సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించారని తెలిపారు. అందుకే ఇరువర్గాల నుంచి దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఆలయ వర్గాలు స్పష్టం చేశాయి.

## మరమ్మతులు కరవు.. సమస్యలకు నెలవు

శిథిలావస్థలో వంతెన

**ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే**

శిథిలావస్థకు చేరుకుంటున్న వంతెన పునర్నిర్మాణ హామీ అమలు చేయాలని తుమ్మలపాలెం గ్రామస్థులు కోరుతున్నారు. దాదాపు 50 ఏళ్ల కిందట నిర్మించిన వంతెనకు వార్షిక నిర్వహణ మరమ్మతులు చేయకపోవడంతో దాని పునాదులకు, స్తంభాలకు పగుళ్లు వచ్చినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఎన్టీటీపీఎస్ నిర్మాణ సమయంలో విద్యుత్తు ఉత్పాదనకు అవసరమైన నీటి సరఫరా కోసం భవానీపురం కృష్ణా నదీతీరం నుంచి ఎన్టీటీపీఎస్ వరకు కాలువ తవ్వారు.

**కొరవడిన పర్యవేక్షణ**

జాతీయ రహదారిని గ్రామానికి అనుసంధానిస్తూ తక్కువ సామర్థ్యంతో కాలువపై వంతెన నిర్మాణం చేశారు. దీంతో గ్రామంలో అత్యధికంగా నివాసించే లారీ యజమానులు తమ లారీలను జాతీయ రహదారి పక్కనే నిలుపుతున్నారు. ఇటీవల కాలంలో తరచుగా తమ్మలపాలెం గ్రామం వద్ద జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాలకు ఇది ఒక కారణంగా పోలీసులు చెబుతున్నారు. గ్రామంలోకి లారీలు రాకపోకలు సాగించే విధంగా వంతెన పునర్నిర్మాణం చేయాలని ఇటీవల గ్రామస్థులు ఎన్టీటీపీఎస్ ఎదుట నిరసన దీక్షలు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెనను నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

## విద్యుత్తు విజిలెన్సు అధికారుల తనిఖీలు

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే :** జగ్గయ్యపేట మండలంలోని విద్యుత్తు వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాలపై విజిలెన్సు అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈఈ పి. విజయకుమారి, విజయవాడ రూరల్ ఈఈ టి.రవిచంద్ర, డిప్యూటీ ఈఈ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

## గ్రామాల్లో కోతుల బెడద...

కోతులు దాడి చేయడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గ్రామాల్లో గుంపులుగా ప్రవేశించి ఆహార పదార్థాలు ఎత్తుకెళ్తున్నాయి. ద్విచక్ర వాహన చోదకులపైకి దూకి దాడులు చేస్తున్నాయి. రెడ్డిగూడెం, రంగాపురం, మద్దులపర్వ, కూనపరాజుపర్వ, నాగులూరు, అన్నేరావుపేటలో పెద్దఎత్తున కోతులు గుంపులుగా ఉంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

## కాలువ లేదు.. అంతా మురుగే

మండలంలోని కీర్తిరాయుని గూడెం ఎస్సీ ప్రాంతంలో నిర్మించిన సీసీ రహదారులకు అనుబంధంగా మురుగు కాలువల నిర్మాణం చేయకపోవడంతో, మురుగంతా రోడ్డు పక్కనే పేరుకుంటోంది. నివాసాల నుంచి వచ్చి చేరే వ్యర్థాలతో దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మైలవరం**

## ప్రోత్సాహం.. అంతర పంటలతో ఆదాయం

**రెడ్డిగూడెం, న్యూస్‌టుడే**

| మండలం | హెక్టార్లు |
|---|---|
| మైలవరం | 220 |
| రెడ్డిగూడెం | 270 |
| జి.కొండూరు | 42 |
| రూరల్‌లో.. | 12 |
| విస్సన్నపేట | 400 |
| ఎ.కొండూరు | 330 |
| గంపలగూడెం | 120 |

రుద్రవరంలో సాగవుతున్న పామాయిల్ తోట

మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లోని అన్నదాతలు పామాయిల్ సాగుకు ఆసక్తి చూపుతున్నారు. మామిడి, మిర్చి, పత్తి పంటల సాగుకు నష్టాలబారిన పడుతున్న వేళ.. ప్రత్యామ్నాయంగా దీన్ని ఎంచుకుంటున్నారు. మద్దతు ధర రూ.13,650 ఉండడంతో సాగుకు సిద్ధమవుతున్నారు. కూటమి ప్రభుత్వం పంట సాగుకు ప్రోత్సాహం ఇస్తుండడం.. అంతర పంటల సాగుకు రాయితీపై సేద్యం పరికరాలు అందించడంతో సాగు చేస్తున్నామని రైతులు చెబుతున్నారు. పామాయిల్ దిగుబడులు వచ్చే వరకు అంతర పంటలు చిరుధాన్యాలు, మొక్కజొన్న వంటి పంటలతో ఆదాయం పొందవచ్చన్న తలంపుతో దీన్ని వేస్తున్నామని అన్నదాతలు వెల్లడిస్తున్నారు.

(c) eenadu

# నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

**స్పందన:** ★ సోమవరం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా బోరు మరమ్మతుకు గురై నీటి కోసం ఇబ్బంది పడుతున్నామని స్థానికులు పంచాయతీ కార్యదర్శి సీతారామిరెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన ఆయన మెకానిక్‌తో బోరుకు మరమ్మతులు చేయించి నీటి సమస్య పరిష్కరించారు.★ రాఘవాపురం ఎస్సీ కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు పంచాయతీ కార్యదర్శి ఆకుల హనుమంతరావు దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన ఆయన ఎల్ఈడీ దీపాలకు మరమ్మతులు చేయించారు.★ కమ్మవారిపాలెం ఎస్సీ కాలనీ వద్ద ఆర్అండ్‌బీ రహదారి వెంట పశువుల వ్యర్థాలతో అసౌకర్యంగా ఉందని స్థానికులు పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన ఆయన కార్మికులతో వ్యర్థాలను తొలగించారు. - న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

## నిత్యావసర సరకుల పంపిణీ

**నందిగామ, న్యూస్‌టుడే:** నందిగామలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా పేద ఆర్యవైశ్యులకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. మండల ఆర్యవైశ్య సంఘ నాయకుడు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో జవ్వాజి మాధవరావు జన్మదినం సందర్భంగా ఆయన భార్య రంగనాయకమ్మ వితరణతో పది ఆర్యవైశ్య కుటుంబాలకు 16 రకాల సరకులు అందజేశారు. ఆర్యవైశ్య సంఘ నాయకుడు పబ్బతి జనార్దనరావు పాల్గొన్నారు.

## రహదారి వెంట గ్రీన్‌మ్యాట్ ఏర్పాటు

**నందిగామ గ్రామీణం:** మండలంలో మాగల్లు కూచివాగు సిమెంటు రహదారి వెంట చెత్త కుప్పలు వేయకుండా గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేశారు. 'రహదారి వెంట చెత్త కుప్పలు' శీర్షికన ఈ నెల 12న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి కనకపూడి నాగరాణి స్పందించారు. పంచాయతీ కార్మికులను పంపి రహదారి వెంట చెత్త పడేయకుండా గ్రీన్ మ్యాట్ కట్టించారు. ఘన వ్యర్థాల నిర్వహణ షెడ్‌ను వినియోగంలోకి తీసుకొస్తామని చెప్పారు.

## భారీ బరులకు రంగం సిద్ధం

**జూద క్రీడలకు ఏర్పాట్లు**

**నందిగామ, పెనుగంచిప్రోలు (న్యూస్‌టుడే), కంచికచర్ల, జగ్గయ్యపేట గ్రామీణం:** సంక్రాంతి సందర్భంగా భారీగా స్థాయిలో జూద క్రీడల నిర్వహణకు రంగం సిద్ధం అయ్యింది. హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా సంప్రదాయం ముసుగులో కోడి పందేలకు ఏర్పాట్లు చేస్తున్నారు. భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులూ రాత్రి, పగలు జూద క్రీడలకు నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేశారు. నందిగామ డివిజన్‌లోని ఏడు మండలాల్లో కోడి పందేల బరులు సిద్ధం చేశారు. ఇందుకు పోలీస్, రెవెన్యూ అధికారులతో పాటు కొంతమంది పెద్దలను నిర్వాహకులు ప్రసన్నం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో మామూళ్లు ముట్ట చెప్పినట్లు తెలుస్తోంది. మరోపక్క ఆయా శాఖల అధికారులు మొక్కుబడిగా బరులను ధ్వంసం చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
◆ కంచికచర్ల మండలం గండేపల్లి, కీసర వద్ద భారీ ఎత్తున జూద శిబిరం నిర్వహణకు సిద్ధం చేశారు. గండేపల్లిలో క్యాసినో తరహాలో కోత ముక్క ఆడించేందుకు మామిడితోటల్లో భారీ టెంట్లు వేశారు. వీటిల్లో గంటల వ్యవధిలోనే రూ.లక్షల్లో చేతులు మారనుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి జూదం ఆడేందుకు ఇక్కడకు వస్తున్నట్లు సమాచారం. వీటితో పాటు కోడి పందేలు, గుండాటలు నిర్వహించనున్నారు.
◆ పెనుగంచిప్రోలులో మామిడితోటల్లోని ఫంక్షన్ హాలులో, నందిగామ మండలం జొన్నలగడ్డ గట్టు వద్ద మామిడి తోటలో జూద శిబిరాలకు వేర్వేరు ప్రాంతాల నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.
◆ నందిగామ, ఐతవరం, చందాపురం అడ్డరోడ్డు వద్ద, చందర్లపాడు, వత్సవాయి మండలం మంగోల్లు, లింగాల, వత్సవాయి, జగ్గయ్యపేట మండలంలో షేర్‌మహ్మద్‌పేట, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలం నవాబుపేటలో బరులు ఏర్పాటు చేస్తున్నారు. కోడి పందేలకు వీలుగా ఇనుప మెస్‌లతో బరులు పెట్టారు.
◆ గతంలో నందిగామ మండలం రాఘవాపురం గట్టు సమీపంలో బరుల వద్ద పెద్దఎత్తున ఘర్షణ జరిగింది. దీనిలో పలువురికి గాయాలయ్యాయి. ఈసారి కూడా ఆయా బరుల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

### తూతూమంత్రంగా పోలీసుల దాడులు

నందిగామలో మామిడితోటల్లో ఏర్పాటు చేసిన బరులు

## సత్యమ్మతల్లి సేవలో సినీ దర్శకుడు వినాయక్

**నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలో అంబారుపేట సత్యమ్మ తల్లిని మంగళవారం సినీ దర్శకుడు వీవీ వినాయక్ దర్శించుకున్నారు. సంక్రాంతి పండగకు హైదరాబాద్ నుంచి ఆయన స్వగ్రామం తూర్పుగోదావరి జిల్లా చాగల్లుకు వెళుతూ మార్గమధ్యంలో అంబారుపేట వద్ద జాతీయ రహదారి పక్కనే కొలువైన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వెంకటసుబ్బారావు వినాయక్‌ను అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించారు. ఆయన అభిమానులు పారుపల్లి హరిబాబు, గొట్టుముక్కల లక్ష్మణ్, వెలగా సత్యనారాయణ, ఐలపోగు రాంబాబు, తోట నరసింహారావు, ఎం.సత్యనారాయణ, ముత్యం శ్రీనివాసరావు, భార్గవ్, గంజి వెంకటేశ్వరరావు తదితరులు స్వాగతం పలికారు.

## యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ ధ్యేయం

గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలోని పోచంపల్లిలో పల్లె పండగ 2.0లో భాగంగా రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్.. రూ.8 లక్షలతో నిర్మించిన 4 గోకులం షెడ్లను మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధితో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, లక్ష్మి, కట్టా వెంకట నరసింహారావు, మల్లేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనచోదకులకు శిరస్త్రాణం తప్పనిసరి

**నందిగామ, న్యూస్‌టుడే:** శిరస్త్రాణం ధరించి ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల ప్రాణాలకు రక్షణ ఉంటుందని స్థానిక ప్రాంతీయ రవాణా శాఖాధికారిణి ఎం. పద్మావతి తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు సందర్భంగా మంగళవారం స్థానిక ఆర్టీవో కార్యాలయం వద్ద 'హెల్మెట్ ధరించండి-ప్రాణాలు కాపాడుకోండి' అనే నినాదంతో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఆర్టీవో మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని కోరారు. ఎంవీఐ ఎ.పూర్ణిమ మాట్లాడుతూ రోడ్డు భద్రత అందరి బాధ్యత అని చెప్పారు. ద్విచక్ర వాహనాలకు హెడ్ లైట్లు, బ్రేకులు సక్రమంగా పని చేస్తున్నాయో చూసుకోవాలని కోరారు. ఏవో ప్రభాకరరావు, ఆటో వాహనాల విక్రయాల డీలర్లు, ప్రైవేట్ డ్రైవింగ్ స్కూల్ ట్రైనీలు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్న ఆర్టీవో పద్మావతి పక్కన ఎంవీఐ పూర్ణిమ తదితరులు

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** జాతీయ రహదారిపై ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై ఆర్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఎస్సై ఆర్.శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదా కృష్ణుల కల్యాణోత్సవం

**పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే:** రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో గోదా కృష్ణుల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకులు పరాంకుశం బాలకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ క్రతువు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా ఆలయ ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్త కొమరగిరి రఘు రామారావు, కమిటీ సభ్యులు కాకాని శ్రీనివాసరావు, రేగండ్ల రవికుమార్, నలమాల శివరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** పట్టణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర నివాసంలో ధనుర్మాస పర్వదినాలను పురస్కరించుకుని మంగళవారం గోదాదేవి-రంగనాథస్వామి వార్ల కల్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

క్రతువులో అర్చకులు, ధర్మకర్త రఘురామారావు దంపతులు

## జలాలు వినియోగించుకోండి

**గంపలగూడెం:** ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు మంగళవారం ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక నుంచి 1200 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు ఏఈ మహేష్ బాబు తెలిపారు. గంపలగూడెం మండలం సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 497 క్యూసెక్కులు చేరగా దిగువన మేజర్ వారీగా గంపలగూడెం 30, ఊటుకూరు-1కి 60, పెదకొమిర 30, మదిర 50, నిడమనూరు 60 క్యూసెక్కులు చొప్పున సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. రైతులు మితంగా, ఆరుతడి పంటలకు నీటి తడులు అందించేందుకు సాగర్ జలాలు వినియోగించుకోవాలని సూచించారు.

## దుకాణాలకు వేలం

**జగ్గయ్యపేట గ్రామీణం:** శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో మంగళవారం నందిగామ డివిజన్ తనిఖీ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో దుకాణాల లైసెన్స్‌లకు(రెండేళ్లకు) స్థలం టెండర్ బహిరంగ వేలం నిర్వహించారు. ఆలయానికి రూ.16 లక్షలు ఆదాయం వచ్చింది. గత ఏడాది కన్నా రూ.2.10 లక్షలు అదనంగా వచ్చిందని ఆలయ కార్య నిర్వహణాధికారి సురేష్‌బాబు తెలిపారు.

## పాఠశాల రోడ్డు బాగు చేయరూ..

**నందిగామ, న్యూస్‌టుడే:** నందిగామ పదో వార్డులో సీసీ రోడ్డు నుంచి కాకతీయ- అపోలో స్కూలుకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. నందిగామ మేజర్ పంచాయతీగా ఉన్నప్పుడు పట్టణంలో మొదటిగా ఆ సిమెంట్ రోడ్డునే నిర్మించారు. భూమి కుంగి పోయి రోడ్డు బీటలిచ్చి స్వరూపం కోల్పోయింది. దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గుంతల్లో పడి పలువురు గాయాల బారినపడుతున్నారు. వెంటనే రోడ్డు అభివృద్ధి చేయాలని స్థానికుడు శ్రీధర్ కోరారు.

## సేవలు అభినందనీయం

**విస్సన్నపేట, న్యూస్‌టుడే :** సమాజానికి ఎన్నారై వల్లభనేని గిరిబాబు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. మండల విద్యా శాఖ కార్యాలయానికి 100 కుర్చీలు, కంప్యూటర్, నియోజకవర్గంలోని పలు పాఠశాలలు, వసతిగృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, పేద విద్యార్థుల చదువులకు, ప్రతిభ చాటిన వారికి స్కాలర్‌షిప్‌ల కోసం రూ.10,00,000లు గిరిబాబు వితరణ చేశారు.

## ఉత్సాహంగా అపూర్వ సమ్మేళనం

1989-90 బ్యాచ్ విద్యార్థులు

**జయంతి (వీరులపాడు), న్యూస్‌టుడే:** జయంతి మండల పరిధి జయంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక జడ్పీ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. 1975-2025 వరకు పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులంతా ఒకే చోట కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులందరూ తమ కుటుంబాలతో సహా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని గత మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ పాఠశాలలో చదివి ప్రస్తుతం ఉన్నత హోదాల్లో ఉన్న పూర్వ విద్యార్థులను గ్రామస్థులు సాదరంగా ఆహ్వానించారు. చిన్న, పెద్ద అందరూ ఆటపాటలతో సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి సత్కరించారు. సంక్రాంతి శోభ ఉట్టిపడేలా భోగి మంటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. పూర్వ విద్యార్థులు పీఏసీఎస్ అధ్యక్షుడు చీదిరాల భారతరెడ్డి, ఇప్పల నాగిరెడ్డి, మిట్ల కోటిరెడ్డి, కొణతం సుబ్బారావు, దొడ్డా నారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ చిక్కులు

కీసర- గండేపల్లి దారి వాహనదారులకు తీవ్ర అవస్థలపాలు చేస్తోంది. ఆక్రమణలతో రహదారి ఇరుకుగా మారడంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చే సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గండేపల్లి సమీపంలో ఉన్న ప్రైవేటు కర్మాగారానికి భారీ వాహనాలు ఈ దారిలోనే వస్తుండడంతో ఇతర వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతలతో అసలే అధ్వానంగా ఉంటే ఆక్రమణలు మరింత ఇబ్బందులు కలుగజేస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, కంచికచర్ల

## కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా అత్తలూరి


రవి

**పరిటాల(కంచికచర్ల), న్యూస్‌టుడే:** భారతీయ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పరిటాల గ్రామానికి చెందిన అత్తలూరి రవి ఎంపికయ్యారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు ఆయన మంగళవారం తెలిపారు. రైతు సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రవి గతంలో అత్తలూరి కమల ఛారిటబుల్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అత్తలూరిని పలువురు నాయకులు అభినందించారు.

## 'ఫార్మా కంపెనీల ఆగడాలను అడ్డుకోండి'

మాట్లాడుతున్న జేఏసీ ఛైర్మన్ వెంకటరమణ, సభ్యులు

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** ప్రజల ప్రాణాలు లెక్కలేని విధంగా ఫార్మా కంపెనీలు కెమికల్ దాడులు చేస్తున్నాయని జేఏసీ సభ్యులు పేర్కొన్నారు. పట్టణంలోని 26 సంఘాల సభ్యులందరూ కలిసి కమిటీగా ఏర్పడ్డారు. మంగళవారం స్థానిక టీచర్స్ కో-ఆపరేటివ్ భవనంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు. జేఏసీ ఛైర్మన్ ధరణికోట వెంకటరమణ మాట్లాడుతూ మనుషులు నివసించలేని ప్రాంతంగా చేస్తున్న ఫార్మా కంపెనీల దుర్మార్గాలను ఆపాలని కోరారు. ఈ సమస్యను ఇప్పటికే ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు వివరించామని తెలిపారు. జేఏసీ సెక్రటరీ మండదపు శ్రీనివాస్, బొజ్జ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక పూజలు

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలోని శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. భోగిమంటలు, బొమ్మల కొలువు అనంతరం రమణ గురుదేవుల అనుగ్రహ భాషణం చేస్తున్నట్లు శ్రీ శివానంద గురు ఎడ్యుకేషనల్ అండ్ కల్చర్ ట్రస్ట్ వారు తెలిపారు. ★ పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం లక్ష్మీగణపతి హోమం, పంచామృత రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు స్వామివారి తులాభారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.

## నెమలి కృష్ణాలయంలో కల్యాణం

**నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే :** ధనుర్మాసోత్సవంలో భాగంగా మండలంలోని నెమలి వేణుగోపాల స్వామి గుడిలో గోదారంగనాయక స్వామి కల్యాణోత్సవాన్ని బుధవారం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.
**నగర సంకీర్తన :** గంపలగూడెం మండలంలోని వైష్ణవాలయాల్లో మంగళవారం ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహించారు. గంపలగూడెంలో సీతారామ చంద్రస్వామి ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో నగర సంకీర్తన చేశారు.
**ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే :** ఎన్టీటీపీఎస్ ఏ కాలనీ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవికి వివాహ ముందస్తు పూజలు నిర్వహించారు. అమ్మవారిని పెండ్లి కుమారైగా అలంకరించి వివిధ హారతులు ఇచ్చారు.

## శివాలయానికి కొత్త శోభ

### చురుగ్గా అభివృద్ధి పనులు

**నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:** పంచలింగ క్షేత్రమైన నందిగామ శివాలయం అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. సీజీఎఫ్ నిధులు రూ.1.30 కోట్లతో చేపట్టిన పనులు ఏడాదిన్నరయినా పూర్తికాలేదు. ఇటీవల ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య శివాలయాన్ని సందర్శించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈమేరకు గుత్తేదారు పనులను ముమ్మరం చేశారు. నందిగామ శుకశ్యామలాంబ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయానికి శతాబ్దాల చరిత్ర ఉంది. రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు ఈ దేవాలయాన్ని పునర్నిర్మించి పోషణకు వందలాది ఎకరాల మాన్యం కేటాయించారు. పురాతన దేవాలయంలో నలువైపులా రామేశ్వర, భీమేశ్వర, సోమేశ్వర, చంద్రమౌళీశ్వర స్వామి ఉపాలయాలను పూర్తిగా తొలగించి పునర్నిర్మిస్తున్నారు. శివాలయ ముఖమండపాన్ని అభివృద్ధి చేశారు. తుది మెరుగులు దిద్దుతున్నారు. గర్భాలయంలో గోడలు, స్తంభాలపై ఉన్న రంగులను శాండ్ టెక్నాలజీతో సహజత్వం కోల్పోకుండా తొలగించారు. దీనివల్ల స్తంభాలపై పూర్వం చెక్కిన పేర్లు కనిపిస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన శిల్ప కళాకారులు ఉపాలయాలపై దేవతల విగ్రహాలను అందంగా మలిచారు. గర్భాలయంలో నీరు బయటకుపోయే పనులు చేపట్టారు. మరోవైపు శివాలయం చుట్టూ ఉన్న పాత ప్రహరీలను కూల్చారు. వీటి స్థానంలో దేవాలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీరాఘవకుమార్ సొంత నిధులతో ప్రహరీ నిర్మించాల్సి ఉంది.
**రథం తిరునాళ్లకు పూర్తయ్యేనా..:** ఏటా మాఘమాసంలో స్వామివారి కల్యాణం, రథం తిరునాళ్ల నిర్వహిస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివస్తారు. ప్రస్తుతం దేవాలయంలో పనులు కొనసాగుతుండటంతో గర్భాలయంలో స్వామివారి దర్శనానికి వీలుపడని పరిస్థితి. ప్రస్తుతం మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులను దర్శించుకుంటున్నారు. కల్యాణ మహోత్సవాల నాటికి పనులు పూర్తయితే భక్తులకు సౌకర్యంగా మారుతుంది. దేవాలయ అధికారులు ఈమేరకు దృష్టిపెట్టాలని భక్తులు కోరుతున్నారు.

శివాలయ ముఖ మండపం

## ఆక్రమణలను అడ్డుకోరేం?

ఆర్‌డబ్ల్యూఎస్ పైపు లైన్‌ను కలుపుకొని కంచికచర్ల-జుజ్జూరు రహదారిలో ఏర్పాటు చేసిన వెంచరు

**తకంచికచర్ల, న్యూస్‌టుడే:** కంచికచర్లతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో స్థిరాస్థి వ్యాపారం పుంజుకోవడంతో వ్యాపారులు యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాలపై కన్నేశారు. ఔటర్ రింగు రోడ్డు, రైల్వే లైను జాతీయ రహదారి విస్తరణ, పరిటాల వద్ద లాజిస్టిక్ హబ్ వంటివి వస్తాయన్న ప్రచార నేపథ్యంలో స్థిరాస్తి వ్యాపారులు పలుచోట్ల ఎటువంటి నిబంధనలు పాటించకుండానే వెంచర్లు ఏర్పాటు చేస్తూ కొనుగోలుదారులకు అంటగడుతున్నారు. పలు వాగులు, వంకలు సైతం వెంచర్లలో కలిపేస్తూ విక్రయిస్తున్నారు. కంచికచర్ల - జుజ్జూరు రహదారి పక్కనే చెవిటికల్లు వద్ద కృష్ణా నది నుంచి వీరులపాడు మండలంలోని పలు గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేసేందుకు గతంలో పైపు లైను ఏర్పాటు చేశారు. ఇటీవల ఈ రహదారిలో ఏర్పాటు చేసిన ఒక వెంచరులో పైపు లైను ఉన్న ప్రాంతాన్ని సైతం వెంచరులో కలిపేసి విక్రయించారు.
పైపు లైను వెంచరులో కలిసిపోయిన విషయం తెలిసినా సదరు అధికారులు మిన్నకుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. పైపు లైనును అక్కడి నుంచి మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే ఎటువంటి అనుమతులు లేవంటూ ఇటీవల సీఆర్డీయే అధికారులు దారులు ధ్వంసం చేసిన పలు వెంచర్లలో సైతం స్థానిక వాగులు, ఎన్నెస్పీ కాలువలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## రూ.8.67 లక్షల అపరాధ రుసుము విధింపు

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** జగ్గయ్యపేట మండలంలోని విద్యుత్తు వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాలపై విజిలెన్సు అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈఈ పి.విజయకుమారి, విజయవాడ రూరల్ ఈఈ టి.రవిచంద్ర, డిప్యూటీ ఈఈ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 2352 గృహ సర్వీసులు, 218 వాణిజ్య సముదాయాల్లో తనిఖీ నిర్వహించారు. 299 సర్వీసులకు అదనపు లోడు వినియోగిస్తున్నట్టు అధికారులు గుర్తించి రూ.8.67 లక్షలు అపరాధ రుసుము విధించారు. విద్యుత్తు చౌర్యం సామాజిక నేరమని.. చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తనిఖీ చేస్తున్న విద్యుత్తు అధికారులు

## దైనందిని ఆవిష్కరణ

**ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే :** ఏపీ విద్యుత్తు శక్తి ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ హెచ్-155 దైనందిని, కాలమానిని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ మంగళవారం ఆవిష్కరించారు. విజయవాడ విద్యుత్తు సౌధ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్.శ్రీనివాసులు, సిద్దేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా సంక్రాంతి సందడి

నందిగామ: ముగ్గులు వేస్తున్న మహిళలు

విజేతకు బహుమతి అందజేస్తు న్న శ్రీదేవి, జ్వాలాప్రసాద్

**న్యూస్‌టుడే బృందం:** నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో వాడవాడలా సంక్రాంతి సందడి నెలకొంది. ఇందులో భాగంగా మంగళవారం వివిధ విద్యా సంస్థలు, పల్లెల్లో సంబరాలు నిర్వహించారు. పాఠశాలల ఆవరణల్లో భోగి మంటలు ఏర్పాటు చేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోశారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మరోపక్క దూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులు, స్నేహితులతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. ★ నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో భాజపా ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. యార్డు ఛైర్‌పర్సన్ శ్రీదేవి, వైస్ ఛైర్మన్ జ్వాలాప్రసాద్‌ల వితరణతో ఏర్పాటు చేసిన పోటీలను ఛైర్‌పర్సన్ ప్రారంభించారు. మహిళలు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. భాజపా నాయకులు మునగంటి కామేశ్వరరావు, పోరుగంటి నరసింహారావు, కేదారేశ్వరశర్మ, తొర్లికొండ సీతారామయ్య, తుటారి కృష్ణ, లక్ష్మణ్, మౌనిక, రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం: పల్లగిరి మరియ నివాస్ పాఠశాలలో చిన్నారులకు భోగి పండ్లు పోస్తున్న ఉపాధ్యాయినులు

## కోడి పందేలు నిర్వహిస్తే సహించం

**నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలో చందాపురం వద్ద పంట పొలాల్లో ఏర్పాటు చేసిన కోడి పందేల బరులను మంగళవారం పోలీసులు ధ్వంసం చేశారు. ఎస్సై మోహనరావు ఆధ్వర్యంలో పోలీసులు ట్రాక్టరు డోజరుతో రాళ్లు, షామియానాలను తొలగించారు. కోడి పందేలు నిర్వహిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని నిర్వాహకులను హెచ్చరించారు. ఒకపక్క పోలీసులు బరులను ధ్వంసం చేస్తున్నా పల్లగిరి శివారు, రామిరెడ్డిపల్లి మామిడి తోటల్లో సంక్రాంతి సంబరాల పేరిట భారీ స్థాయిలో కోడి పందేలు, జూదం నిర్వహించడానికి నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారని సమాచారం.

చందాపురం వద్ద బరిని ధ్వంసం చేస్తున్న పోలీసులు

**పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే:** నవాబుపేట జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన కోడి పందేల బరులను అధికారులు మంగళవారం ధ్వంసం చేశారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు, తహసీల్దారు శాంతలక్ష్మి, ఎస్సై అర్జున్‌లు ఆ స్థలాన్ని ట్రాక్టర్‌తో దున్నించి ధ్వంసం చేశారు. సంప్రదాయం పేరుతో కోడి పందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు, తహసీల్దారు శాంతలక్ష్మి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

## పబ్లిక్ నోటీసు

మా క్లయింటున్నూ యన్.టి.ఆర్. జిల్లా కంచికచర్ల మండలం కంచికచర్ల గ్రామ కాపురస్తులు నన్నపనేని అప్పారావు కుమారుడు నన్నపనేని నరసింహారావు గారి సంజాయిషీ పొంది తెలియజేయునది.

మా క్లయింటు పువ్వాడ రత్తయ్య గారి కుమారుడు అప్పారావు గారి వద్ద నుంచి ఈ నోటీసు షెడ్యూలు దాఖలా అయిటం నం.1 ఆస్తిని కొనుగోలు చేయుటకు అంగీకరించుచూ ది. 3.1.2026 న మా క్లయింటున్నూ సదరు పువ్వాడ రత్తయ్య గారి కుమారుడు అప్పారావు అగ్రిమెంటు వ్రాసుకున్నారు. అదే రోజున మా క్లయింటు పువ్వాడ రత్తయ్య గారి కుమారుడు రమేష్ బాబు గారి నుంచి ఈ నోటీసు షెడ్యూలు దాఖలా అయిటం నం. 2 ఆస్తిని కొనుగోలు చేయుటకు అంగీకరించుచూ ది.3.1.2026న మా క్లయింటును సదరు పువ్వాడ రత్తయ్య గారి కుమారుడు రమేష్‌బాబు మరియొక అగ్రిమెంటు వ్రాసుకున్నారు. అంతేకాక మరియొక ఆస్తిని 1. పువ్వాడ కోటేశ్వరరావు గారి భార్య సరోజిని, వీరి కుమారులు 2. పువ్వాడ రవికాంత్ మరియు 3. అనిల్‌కాంత్ గార్ల నుంచి ఈ నోటీసు షెడ్యూలు దాఖలా అయిటం నం.3 ఆస్తిని కొనుగోలు చేయుటకు అంగీకరించుచూ ది. 3.1.2026న మా క్లయింటును సదరు 1. పువ్వాడ కోటేశ్వరరావు గారి భార్య సరోజిని, వీరి కుమారులు 2. పువ్వాడ రవికాంత్ మరియు 3. అనిల్‌కాంత్ అగ్రిమెంటు వ్రాసుకున్నారు. సదరు కొనుగోలు వ్యవహారములకు సంబంధించి వేరెవ్వరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ, ఈ పబ్లిక్ నోటీసు తేది లగాయతు 7 దినములలోగా మాకు గానీ, మా క్లయింట్లకు గానీ తెలియచేయమని కోరుచున్నాము. సదరు గడువు లోగా ఏ అభ్యంతరములు లేనియెడల, సదరు ఆస్తిని మా క్లయింటు రిజిస్టరు పొందగలడనియు, దరిమిలా లేవనెత్తిన అభ్యంతరములు ఏదియు మా క్లయింటుకు హక్కులకు భంగము కలుగచేయవని యిందుములముగా తెలియచేయడమైనది.

**షెడ్యూలు: అయిటం నం.1 :** కృష్ణా జిల్లా (ప్రస్తుతం యన్.టి.ఆర్ జిల్లా), కంచికచర్ల స॥రి॥ యిలాకా, కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామం తాలూకు ఆర్.యస్.నెం. 514/1సి లో య.0.04 సెం॥లు లేదా 194 చ॥గ॥ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: **తూర్పు:** ఈస్టు ఇండియా కంపెనీ కాంపౌండు, **దక్షిణం:** పువ్వాడ కోటేశ్వరరావు గారి స్థలము, **పడమర:** 24 అడుగుల వెడల్పు గల రాకపోకల దారి, **ఉత్తరం:** పువ్వాడ రాధా మనోహరి గారి స్థలము, ఇల్లు.

**అయిటం నం.2 :** కృష్ణా జిల్లా (ప్రస్తుతం యన్.టి.ఆర్. జిల్లా), కంచికచర్ల స॥రి॥ యిలాకా, కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామం తాలూకు ఆర్.యస్.నెం. 514/1సి లో 266 చ॥గ॥ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: **తూర్పు :** కుర్రా గంగాధరరావు వగైరాల స్థలము, **దక్షిణం:** పువ్వాడ అప్పారావు గారి ఇల్లు, **పడమర:** బజారు, **ఉత్తరం:** దొడ్డపనేని జగన్మోహనరావు గారి ఇల్లు.

**అయిటం నం.3 :** కృష్ణా జిల్లా (ప్రస్తుతం యన్.టి.ఆర్ జిల్లా), కంచికచర్ల స॥రి॥ యిలాకా కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామం తాలూకు ఆర్.యస్.నెం. 514/1సి లో 217.8 చ॥గ॥ ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: **తూర్పు:** - కుర్రా గంగాధరరావు గారి స్థలము, **దక్షిణం:** అబ్బూరి నాగేశ్వరరావు గారి ఇల్లు, **పడమర:** బజారు, **ఉత్తరం:** పువ్వాడ అప్పారావు గారి ఇల్లు.

**టి.వి.వి.సంగమేశ్వర శర్మ,** న్యాయవాది, నందిగామ. సెల్: 99851 45299

(c) eenadu

# విజయవాడ తూర్పు

## నిత్యాన్నదాన పథకానికి విరాళం

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి చీరాల కొత్తపేటకు చెందిన ఎం.యశస్విని రూ.2 లక్షలు విరాళాన్ని మంగళవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

### శతాబ్ది ఉత్సవాల విజయవంతానికి పిలుపు

**చుట్టుగుంట, న్యూస్‌టుడే :** ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో నిర్వహించే సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో జిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రజా జాతా నగరంలో వివిధ ప్రాంతాల్లో సాగుతూ హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌కు చేరుకుంది. విశాలాంధ్ర వద్ద సభలో శంకర్ మాట్లాడారు. సంఘ్ పరివార శక్తుల ఆట కట్టించడానికి ఖమ్మంలో జరిగే మహా ప్రదర్శన నాందీ ప్రస్తావన కానుందన్నారు. నాయకులు పాల్గొన్నారు.

### మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

**స్పందన:** • మూడో డివిజన్ కరెన్సీనగర్, కామినేని నగర్ ప్రాంతాల్లో దోమలు విజృంభిస్తున్నాయని స్థానిక నివాసి రవి కుమార్ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపించి దోమల మందులు పిచికారీ చేయించారు. • నాలుగో డివిజన్ గురునానక్ రోడ్డు కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ వద్ద భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి లక్ష్మీతులసి మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు. • 5వ డివిజన్ క్రీస్తురాజపురం ఫిలిం కాలనీ వద్ద 5-18/108 విద్యుత్ స్తంభానికున్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి అంబేడ్కర్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

## ప్రచారం చేయరు.. పరిష్కారం చూపరు!

**దగ్గర పడుతున్న ఎల్ఆర్ఎస్, బీపీఎస్ గడువు**

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవనం

**ల్యాండ్** రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) అమలు పట్ల నగర పాలక సంస్థ అధికారులు సరైన శ్రద్ధ చూపడం లేదు. ఆ పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తగిన ప్రచారం చేయడం లేదు. పథకాల ప్రయోజనాలు, క్రమబద్ధీకరణ చేసుకోకపోతే జరిగే నష్టాలపై అవగాహన కల్పించడం లేదు. ఫలితంగా ఆశించిన దరఖాస్తులు రాకపోగా, వచ్చినవీ సకాలంలో పరిష్కరించడం లేదు.

☛ అనుమతి లేని లేఅవుట్లలో భవనాలు నిర్మించాలంటే.. ఆ లేఅవుట్ విలువలో 14.5 శాతం సొమ్ము ఓపెన్ స్పేస్ కాస్టు చెల్లించాలి. దాంతో పాటు భవన నిర్మాణ అనుమతుల ఫీజులు చెల్లించాలి. అనుమతి ఉన్న లేఅవుట్‌లోని నిర్మాణాలైతే.. నిర్దేశిత భవన ఫీజులు చెల్లిస్తే సరిపోతుంది. ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్ధీకరించుకుంటే సులువుగా నిర్మాణ ప్లాను మంజూరవుతుంది.

☛ ప్లాను లేకుండా అక్రమంగా నిర్మించే కట్టడాలను బీపీఎస్ కింద క్రమబద్ధీకరించుకుంటే అనేక ప్రయోజనాలు ఉంటాయి. ఆస్తి పన్ను విధింపులో 25-100 శాతం భారం తప్పుతుంది. పథకాల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గతంలో పెద్దఎత్తున ప్రచారం చేసేవారు. ఇంటింటికీ వెళ్లి నోటీసులు జారీ ఇచ్చేవారు. రహదార్లు, కూడళ్లలో హోర్డింగ్‌లు ఏర్పాటు అమర్చేవారు. ఫలితంగా ఆశించిన స్థాయిలో దరఖాస్తులు వచ్చేవి. ఆదాయం కూడా సమకూరేది. ఈ సారి అలాంటి ప్రచారం చేయడం లేదు. అధికారులు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు. దాఖలైన దరఖాస్తులు స్వర్ణ వార్డు కార్యదర్శుల లాగిన్లలోనే మగ్గుతున్నాయి. కొన్ని ఉన్నతాధికారుల లాగిన్లకు వెళ్లినా సకాలంలో డిమాండ్ నోటీసుల జారీ, పీనలైజేషన్ ఫీజు స్వీకరణ ప్రక్రియ వేగవంతంగా సాగడం లేదు.

### స్పందిస్తే.. కార్పొరేషన్‌కు ఆదాయం

☛ ఎల్ఆర్ఎస్ గడువు ఈ నెల 23వ తేదీతో ముగుస్తుంది. ఇప్పటికి ఆ పథకం కింద 1422 దరఖాస్తులు అందగా.. 95 పరిష్కారం అయ్యాయి. రూ.12.06 కోట్ల ఆదాయం లభించినా, మిగిలిన 1327 దరఖాస్తులు కూడా పరిష్కారమైతే రూ.కోట్ల సొమ్ము సమకూరుతుంది.

☛ బీపీఎస్ గడువు మార్చి 12తో ముగుస్తుంది. దీని కింద ఇప్పటికి 1385 దరఖాస్తులు దాఖలు కాగా, సుమారు 95 శాతం స్వర్ణ వార్డు ప్లానింగ్ కార్యదర్శుల లాగిన్లలోనే ఉన్నాయి. కేవలం 25 దరఖాస్తులే పరిష్కారం కాగా, ఆదాయంగా రూ.2.24 కోట్లు వచ్చింది. ఇంకా 1360 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

## వృత్తి నైపుణ్యాల మెరుగుతో ప్రయోజనం

మాట్లాడుతున్న జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, పక్కన విద్యాకన్నా

**మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే :** ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ శిక్షకులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. జన శిక్షణ సంస్థాన్‌లో విధులు నిర్వహించే శిక్షకులకు మంగళవారం వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శిక్షణ సమర్థంగా ఇవ్వడం వల్ల ఆయా వృత్తి విద్యలపై శిక్షణార్థులు పూర్తి పట్టు సాధిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బడి మానేసిన పిల్లలకు చేతి వృత్తులపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. జన శిక్షణ సంస్థాన్ ఛైర్‌పర్సన్ ఎస్.విద్యాకన్నా మాట్లాడుతూ.. చేతి వృత్తి విద్యల్లో శిక్షకులదే కీలక పాత్రని అన్నారు. అనుభవజ్ఞులైన శిక్షకులు ఉండడం వల్లే ఇక్కడ నేర్చుకున్న ఎంతో మంది మహిళలు, యువతులు చేతి వృత్తుల్లో రాణిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందారని వివరించారు.

## వైభవంగా సంక్రాంతి సమైక్యత సంబరాలు

వేడుకలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారూక్ షిబ్లీ తదితరులు

**మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే :** మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారూఖ్ షిబ్లీ ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని కార్యాలయం వద్ద సంక్రాంతి సమైక్యత సంబరాలను మంగళవారం రాత్రి నిర్వహించారు. గంగిరెద్దుల ప్రదర్శన, రంగవల్లుల పోటీలు, కోలాటం, చిన్నారులకు ఆటల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షిబ్లీ మాట్లాడుతూ.. సంక్రాంతి పండగ ఒక కులం, మతానికే పరిమితం కాదని, తెలుగు వారందరి పండగ అని అన్నారు. ప్రతిఒక్కరి ఇళ్లలో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, సాహిత్య కళా రంగ పోషకుడు గోళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. వేడుకలో ముస్లింలు, హిందువులు పాల్గొన్నారు.

## 28 వేల మొక్కల పంపిణీ

**విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే :** నగరంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు ఇప్పటిదాకా 28 వేల వరకు వివిధ రకాల మొక్కలు పంపిణీ చేసినట్లు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ చంద్రశేఖర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పించిన హరిత ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 50 వేల పండ్లు, పూల మొక్కలు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 6 వేల మామిడి, 6 వేల నిమ్మ, 6 వేల జామ, 10 వేల నూరు వరహాల మొక్కలు పంపిణీ చేసినట్లు చెప్పారు. సంక్రాంతి పండగ తర్వాత నగర ప్రజలకు గులాబీ, మందారం మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన వివరించారు. ఉచితంగా మొక్కలు పంపిణీ చేసి సంరక్షించడం ద్వారా నగరంలో కాలుష్యాన్ని నిలువరించేందుకు వీలు కలుగుతుందని అన్నారు.

### అయ్యప్ప దేవస్థానంలో మకరజ్యోతి దర్శనం నేడు

**భవానీపురం, న్యూస్‌టుడే:** జక్కంపూడి పాలాడలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవస్థానంలో మకరజ్యోతి దర్శనం బుధవారం సాయంత్రం ఉంటుందని ఆలయ అధ్యక్షుడు టి.హెచ్.వి.ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. జక్కంపూడిలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా అయ్యప్ప ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శబరిమలలో మాదిరిగా మకర జ్యోతి దర్శనం ఉంటుందని వెల్లడించారు. స్వామి వారికి ద్రవ్యాభిషేకం, పూలాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు పాల్గొనాలని కోరారు. అనంతరం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఆలయ కమిటీ కార్యదర్శి వై.సాంబశివరావు, కోశాధికారి టి.వి.ఎస్.మల్లేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లించండి.. అభివృద్ధికి సహకరించండి

**విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** యజమానులు తమ ఖాళీ స్థలాల పన్ను (వీఎల్‌టీ) బకాయిలు వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సృజన హెచ్చరించారు. ఆమె ఆదేశాలతో మూడు నియోజకవర్గాల్లోని అసిస్టెంట్ కమిషనర్ల (ఏసీ) ఆధ్వర్యంలో ఖాళీ స్థలాల పన్ను బకాయిలపై మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జోజి నగర్, విద్యాధరపురం, వెటర్నరీ కాలనీ, కండ్రిక, క్రీస్తురాజపురం తదితర ప్రాంతాల్లో పన్ను చెల్లించని ఖాళీ స్థలాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు పాతారు. ఆయా స్థల యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో గుర్తించిన ఖాళీ స్థలాలపై పన్నులు విధిస్తున్నామని, ఇప్పటికే ఉన్న పన్ను బకాయిలు వసూలు చేస్తున్నామని అన్నారు. వీఎల్‌టీ బకాయిలు చెల్లించని పక్షంలో న్యాయపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నెలలో ఇప్పటి వరకు వివిధ ప్రాంతాల్లో 50 ఖాళీ స్థలాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు పాతడంతో పాటు, యజమానులకు నోటీసులు జారీ చేశామని వెల్లడించారు. ఖాళీ స్థలాల యజమానులు పన్ను బకాయిలు చెల్లించి, నగర అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.

ఖాళీ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారులు

## ప్రశ్నించారని హత్యాయత్నం

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీసీపీ రామకృష్ణ

**భవానీపురం, న్యూస్‌టుడే:** భవానీపురం బబ్బూరి మైదానం వద్ద కారుతో వేగంగా చక్కర్లు ఎందుకు కొడుతున్నారంటూ ప్రశ్నించిన వారిని నిందితులు చంపాలనే ప్రయత్నం చేసినట్లు పశ్చిమ జోన్ ఏడీసీపీ జి.రామకృష్ణ పేర్కొన్నారు. భవానీపురంలోని బబ్బూరి మైదానం వద్ద కారును వేగంగా నడిపి నలుగురు గాయపడడానికి కారణమైన నిందితుల వివరాలను మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఏడీసీపీ రామకృష్ణ మాట్లాడుతూ.. ఈనెల 11న రాత్రి బబ్బూరి మైదానం వద్ద పెద్ద చిచ్చా, భార్గవ్, చిన్న చిచ్చా, దినేష్, మహేష్‌లు కారును వేగంగా చక్కర్లు కొట్టించడంతో తొమ్మిదేళ్ల బాలుడి సహా మరో ముగ్గురు గాయపడ్డారని తెలిపారు. రోడ్డు నిమిత్తం వచ్చిన కారును నిందితులు వారి జల్సాలకు వినియోగించారని చెప్పారు. బబ్బూరి మైదానం వద్దకు వచ్చి కారును వేగంగా నడుపుతూ అక్కడ ప్రశ్నించిన వారి మీదకు దూసుకు వెళ్లినట్లు వెల్లడించారు. కారుతో వారిని ఢీకొట్టించి అక్కడి నుంచి పరారయ్యారని తెలిపారు. సీసీ కెమెరాల ఆధారంగా కారు, నిందితులను గుర్తించినట్లు పేర్కొన్నారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 13వ తేదీన గొల్లపూడి వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. రౌడీషీటర్లు పెద్ద చిచ్చా, చిన్న చిచ్చా, భార్గవ్, మహేష్‌లను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. పెద్ద చిచ్చాపై 18 కేసులు, చిన్న చిచ్చాపై 42 కేసులు వివిధ స్టేషన్లలో ఉన్నట్లు తెలిపారు. చిన్న చిచ్చా గతంలో పది నెలల జైలు శిక్ష అనుభవించాడని చెప్పారు. మరో నిందితుడు దినేష్ పరారీలో ఉన్నాడని చెప్పారు. సమావేశంలో ఏసీపీ దుర్గారావు, సీఐ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్డుపై పార్కింగ్‌తో ఇబ్బందులు

**మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే:** చెన్నై - కోల్‌కతా జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై వాహనాలు నిలపడం వల్ల రాకపోకలను కొనసాగించే ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బెంజి సర్కిల్, గాయత్రి నగర్, స్టెల్లా కళాశాల ప్రాంతాల్లో వర్తక, వ్యాపార, వాణిజ్య సంస్థలు నెలకొన్నాయి. నిత్యం రద్దీ ఉంటుంది. అలాంటి చోట కూడా రహదారిపైన వాహనాలు పార్కింగ్ చేసి వెళ్లిపోతున్నారు. వాటి వల్ల తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. రాకపోకలకు అసౌకర్యంగా ఉందని, ట్రాఫిక్ పోలీసులు స్పందించి సమస్య పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

## వ్యర్థాలు తీయరు.. మురుగు పారదు

**ఆటో** నగర్‌లోని ఎగ్జిబిషన్ హాల్ ఎదుట మురుగు కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. ఫలితంగా మురుగు ముందుకు సాగడం లేదు. తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు కూడా వృద్ధి చెందుతున్నాయి. పారిశుద్ధ్య విభాగం అధికారులు వెంటనే స్పందించి కాలువలో వ్యర్థాలు తొలగించి, మురుగు పారేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- ఆటోనగర్, న్యూస్‌టుడే**

## చెత్త తొలగించక ఇక్కట్లు

**నా**లుగో డివిజన్ శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ 8వ రోడ్డు పార్కు మూలన, 5వ రోడ్డులో చెట్ల కొమ్మలు, ఇతర వ్యర్థాలు దర్శనమిస్తున్నా పారిశుద్ధ్య విభాగం అధికారులు తొలగించడం లేదు. ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. అధికారులు వెంటనే స్పందించి వ్యర్థాలను అక్కడ నుంచి తొలగించి సమస్య పరిష్కరించాలని ఆయా ప్రాంత వాసులు కోరుతున్నారు. **- కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

## అధ్వాన రహదారితో అవస్థలు

**బెం**జి సర్కిల్ నుంచి పకీర్ గూడెం వైపు వెళ్లే సర్వీస్ రహదారి కొంత మేర అభివృద్ధి చేయకుండా వదిలేశారు. ఆ ప్రాంతం అధ్వానంగా మారింది. రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

**- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే**

## అసంపూర్తిగా కాలువ నిర్మాణం



**క**రెన్సీనగర్ కృష్ణా ఎన్‌క్లేవ్ నుంచి బాయన బాబూజీ రహదారికి వెళ్లే మార్గంలో డ్రెయిన్ అసంపూర్తిగా ఉంది. ఎల్అండ్‌టీ సంస్థ కాలువ నిర్మించినప్పుడే ఆ ప్రాంతంలో కొంత వదిలేశారు. అక్కడే చెత్త చేరి మురుగు పారుదలకు ఆటంకం కలుగుతోంది. పిచ్చితీగలు పెరిగిపోయాయి. అధికారులు స్పందించి డ్రెయిన్ నిర్మించి చెత్త తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

**- కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

### ఉత్తర్‌ప్రదేశ్ ఘటనపై నిరసన

**గవర్నర్‌పేట:** ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరిపై ఉత్తర్‌ప్రదేశ్ పోలీసుల దాడిని ఎన్ఎస్‌యూఐ, ఐక్య విద్యార్థి యువజన సంఘాలు ఖండించాయి. మంగళవారం లెనిన్‌కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. సంఘాల నాయకులు వేముల శ్రీనివాస్, పరుచూరి రాజేంద్రబాబు, బందెల నాజర్‌జీ, ఐ.రాజేష్ తదితరులు మాట్లాడారు.

## సొంతింటి కల.. ఎంఆర్ఎస్ ఆర్కాడియాతో సాధ్యం

గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న ఎండీ అప్పారావు, సీఈవోలు, జీఎంలు

**పటమట, న్యూస్‌టుడే:** విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారి పక్కన వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో అందుబాటు ధరలో సొంతింటి కల నెరవేర్చుకునే అవకాశం కల్పిస్తున్నామని ఎంఆర్ ఎస్టేట్స్ అండ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ బి.అప్పారావు తెలిపారు. మంగళవారం పటమటలోని సంస్థ కార్యాలయంలో ఎంఆర్ఎస్ ఆర్కాడియా వెంచర్ గోడప్రతులు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత మార్కెట్ ధరలతో పోలిస్తే కంకిపాడు-ఉయ్యూరు మధ్యలో బందర్ రోడ్డుకు కేవలం 200 మీటర్ల దూరంలో అతి తక్కువ ధరలకే ఓపెన్ ప్లాట్లు, విల్లాలు, ఇండిపెండెంట్ గృహాలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. విద్య, వైద్యం సులభంగా లభించే ప్రాంతంలో వెంచర్ ఉందని పేర్కొన్నారు. 30 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విజయవాడ పరిసర ప్రాంతాల్లో అనేక ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు. కంపెనీ సీఈవోలు విఠల్, శంకర్ ప్రసాద్, రాజశేఖర్, జీఎంలు మనోజ్, మోహన్ పాల్గొన్నారు.

## రాకపోకలకు భారీ వాహనాలు అడ్డు

**కృష్ణలంక, న్యూస్‌టుడే:** రాణిగారితోట సబ్‌వే ద్వారా 17, 18 డివిజన్ల ప్రజలు రోజువారీ రాకపోకలు సాగిస్తూ ఉంటారు. సబ్‌వే పరిసరాల్లో ఇటీవల భారీ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. ఫలితంగా రాకపోకల విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వాటిని నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు ఆ ప్రాంతంలో నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## నాట్స్ ఛైర్మన్‌కు సత్కారం

నందకిషోర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఛైర్మన్ ఆంజనేయులు, గజల్ శ్రీనివాస్

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** అంకితభావం, నాయకత్వ పటిమకు గుర్తింపుగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) నూతన ఛైర్మన్‌గా నందకిషోర్ కంచర్ల గౌరవం దక్కిందని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. మంగళవారం విజయ డెయిరీకి నందకిశోర్ రాగా శాలువా కప్పి, ఎన్టీఆర్ ప్రతిమను, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. నందకిషోర్ మాట్లాడుతూ.. కృష్ణామిల్క్ యూనియన్‌కు ఉత్తర అమెరికా తెలుగు సంఘం ద్వారా తమ వంతు సహకారాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహారం

**గాంధీనగర్:** బావాజీపేటలోని నవజీవన్ బాలభవన్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఐవీ బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పౌష్టికాహారం పంపిణీ చేశారు. డాక్టర్ గౌతమ్ అంబేడ్కర్, ఫాదర్ మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రకటన

**నా క్లయింటు, యలమంచిలి కౌశల్, తండ్రి: రవి గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా..**

**ఈ దిగువ షెడ్యూలు ఆస్తి నిమ్మగడ్డ ఝాన్సీలక్ష్మి గారికి, వారి అమ్మమ్మ గారైన కోనేరు ఈశ్వరమ్మ గారు దఖలు పరచి, ది.18-09-1978న శ్రీ విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో దస్తావేజు నెం.4748/1978 రుగా** రిజిస్ట్రేషన్ చేసి, సర్వ హక్కులతో యిచ్చివున్నారు. తదుపరి నిమ్మగడ్డ ఝాన్సీలక్ష్మి గారు ది.19-02-2001న వీలునామాను వ్రాయించి, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో నెం. 25/2001 రుగా రిజిస్ట్రేషన్ చేయించి, తదుపరి ది 03-08-2022న మరణించియున్నారు. సదరు వీలునామా ప్రకారము శ్రీమతి కోనేరు సుధారాణి గారు ఆస్తిని పొందియున్నారని, సర్వహక్కులతో అనుభవించుచున్నానని తెలిపియున్నారు. సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు నెం.4748/1978రు కోనేరు సుధారాణి గారి చేతి నుండి ఎక్కడో జారిపోయినది. సదరు విషయమును వెంటనే పటమట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా వారు సోదించి, సదరు దస్తావేజు యింకనూ దొరకనట్లుగా నాట్ ట్రేస్డ్ సర్టిఫికేటును యిచ్చివున్నారు. సదరు వీలునామా ప్రకారము శ్రీమతి కోనేరు సుధారాణి గారు సదరాస్తిని అనుభవించుచూ, నా క్లయింటుకు అమ్మచూపినారు. సదరు షెడ్యూలు ఆస్తిని క్రయము పొందుటకు నా క్లయింటు నిర్ణయించుకొని, ది.12-01-2026 న అస్వాధీన విక్రయ ఖరారు అగ్రిమెంటును పొందియున్నారు. కావున సదరాస్తిపై, ఎవరికి ఎటువంటి ఆక్షేపణలు గాని, వాజ్యములు గాని, వివాదములు గాని, మరియే యితర అభ్యంతరములు యున్ననూ, యీ ప్రకటన తేదీ నుండి 10 రోజులలోగా వ్రాతపూర్వకముగా రిజిష్టరు పోస్టు ద్వారా యీ క్రింది చిరునామాకు తెలియచేయవలెను. ఆపై వచ్చు క్లయిములు నా క్లయింటును బైండు చేయజాలవు.

**షెడ్యూలు:** యన్.టి.ఆర్. జిల్లా, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, పటమట రీ. సర్వే నెం. 97/1రు, అసెస్మెంట్ నెం.1073130782రు, డోరు నెం.70-3-2 రు దాఖలా చ.గ.208-0 లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి కట్టడములకు **హద్దులు: తూర్పు:** యలమంచిలి నాగేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం:** చలసాని ప్రభాకరరావు గారి ఆస్తి, **పడమర:** యన్.యస్.యం. స్కూల్ రోడ్డు, **ఉత్తరం:** జాయింటు గల్లీ. యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.208-0 లు లేక చ.మీ. 173-909ర్లుగా గల స్థిరాస్తి స్థలము మరియు అందలి ఆర్.సి.సి. బిల్డింగ్‌తో సహా మరియు అందలి యావత్తు యీజ్‌మెంటు హక్కులతో సహా.

ఇట్లు: **V.V.P. DHARMA RAYUDU,** Advocate
Lotus Land Mark, Sector- 1, Road No. 6, House No. 38, Ayodhya Nagar, Vijayawada- 520 003, Cell: 98499 64983

## ఫైరింజన్‌కు దారేదీ?

- ఇరుకు ప్రాంతాల్లో బహుళ అంతస్తులు
- అగ్ని ప్రమాదాల సమయంలో ఇబ్బంది

కృష్ణలంక, న్యూస్‌టుడే

అంతర్గత వీధిలో నిలిపిన ద్విచక్ర వాహనాలు

✷ ఇటీవల సంగుల పేరయ్య వీధిలోని ఓ ఇంట్లో ఈ నెల 9న విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం తలెత్తింది. అంతర్గత వీధుల్లో నిలిపిన ఆటోలు, ద్విచక్ర వాహనాల వల్ల అగ్నిమాపక వాహనం సకాలంలో అక్కడికి వెళ్లలేదు. గృహోపకరణాలు కాలిపోయి ఆస్తి నష్టం వాటిల్లింది.

✷ కరెంటు ఆఫీసు పరిసరాల్లోని వీధిలో 2016లో గ్యాస్ సిలిండర్ పేలింది. ఒకరు మృత్యువాత పడ్డారు. ఆ సమయంలో ఘటన స్థలానికి ఫైరింజిన్ చేరుకోవడానికి ఇబ్బందులు తలెత్తాయి.

✷ తారకరామానగర్ కరకట్ట పరిధిలో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు చాలా ప్రయాస పడాల్సిన పరిస్థితి నెలకొంది.

✷ సిద్ధం కృష్ణారెడ్డి వీధిలో 2018లో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం తలెత్తింది. ఫైరింజిన్ అక్కడికి చేరుకునే దారి లేక 500 మీటర్ల దూరంలో ఆపి, అక్కడ నుంచి పైపులు తీసుకొచ్చి మంటలు అదుపు చేశారు.

✷ పైవన్నీ రాణిగారితోట ప్రాంతంలో గతంలో చోటుచేసుకున్న ఘటనలు. వాస్తవానికి రాణిగారితోట నగరానికి అత్యంత చేరువైన ప్రాంతం. ఇంటి అద్దెలు మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉంటాయి కనుక ఎక్కువ మంది ఇక్కడ ఉండడానికి ఆసక్తి కనబరుస్తున్నారు.

✷ స్థలా భావంతో రాణిగారితోట ఇరుగ్గా ఉంటుంది. అంతర్గత వీధులు కనీసం పది అడుగులు కూడా ఉండడం లేదు. కొన్ని వీధుల్లో కనీసం ద్విచక్ర వాహనాలు తప్పుకొనే పరిస్థితి కూడా ఉండదు.

**నగరానికి చేరువైన ప్రాంతం..**

✷ ఇరుకు ప్రాంతంలో బహుళ అంతస్తుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. భవన నిర్మాణాల అనుమతుల విషయంలో నిబంధనలు పాటించడం లేదు. పర్యవేక్షించాల్సిన పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు పట్టించుకోవడం లేదు.

✷ బహుళ అంతస్తుల భవనాల్లో ఎక్కువ కుటుంబాలు ఉంటున్నాయి. వాటికి కనీసం పార్కింగ్ ఉండదు. అందులోని వారు తమ వాహనాలను రహదారిపైనే నిలుపుతున్నారు. ఫలితంగా ప్రమాదాల సమయంలో అగ్నిమాపక వాహనం ఘటన స్థలం వరకు రావడం లేదు.

✷ భవనాల నిర్మాణానికి అనుమతి ఇచ్చినప్పుడు.. ఆ ప్రాంతం విస్తీర్ణం.. పార్కింగ్ గురించి అధికారులు ఆరా తీసి అనుమతులు ఇవ్వాలి. ద్విచక్రవాహనాలు వీధి చివర పెట్టుకొనేలా అవగాహన కల్పించాలి. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

## కనకదుర్గానగర్ పార్కింగ్ వద్ద గొడవ

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** విజయవాడ దుర్గగుడిలో పార్కింగ్ నిర్వహించే ప్రైవేటు గుత్తేదారుకు చెందిన ఓ యువకుడు.. భక్తుడిపై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కనకదుర్గానగర్‌లో వారం కిందట ఓ భక్తుడి వాహనాన్ని నిలిపే విషయంలో.. పార్కింగ్‌కు చెందిన యువకుడితో గొడవ జరిగింది. ఒకరినొకరు నెట్టుకున్నారు. దీంతో యువకుడు ఓ భక్తుడిపై దాడి చేశాడు. ఇదే సమయంలో అక్కడికి వచ్చిన ఇద్దరు దుర్గగుడికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది కల్పించుకుని భక్తులు, సెక్యూరిటీ సిబ్బందిని అడ్డుకుని నచ్చజెప్పారు. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ✦ ఈ ఘటనపై దేవస్థానం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది ఇప్పుడు జరిగింది కాదని, తమ సెక్యూరిటీ సిబ్బంది ఆ ఘటన జరిగినప్పుడే స్పందించి.. ఇద్దరినీ సముదాయించి, సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించారని తెలిపారు. అందుకే ఇరువర్గాల నుంచి దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఆలయ వర్గాలు స్పష్టం చేశాయి.

భక్తులకు నచ్చజెబుతున్న ఆలయ సెక్యూరిటీ సిబ్బంది

## వ్యర్థాల గుట్టలు తొలగించండి

19వ డివిజన్ లబ్బీపేటలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో కాలువ కట్టపై వ్యర్థాలు పడేస్తున్నారు. ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. రహదారి పక్క వరకు వ్యర్థాలు విస్తరించాయి. చాలా ఇబ్బందికరంగా ఉందని, నగర పాలక సంస్థ అధికారులు వెంటనే స్పందించి వ్యర్థాలను అక్కడ నుంచి తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. **- లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే**


**SIDDHARTHA**
ACADEMY OF HIGHER EDUCATION
An Institution DEEMED TO BE UNIVERSITY
(Under Section 3 of UGC Act, 1956)
Sponsored by Siddhartha Academy of General & Technical Education, Vijayawada 10, AP

**INVITING TENDERS**

Tenders are invited from reputed and experienced building contractors/builders for the construction of Admin & Academic Block (Cellar + Ground + 5 Upper Floors) at Siddhartha Academy of Higher Education, Kanuru, Vijayawada, with a total slab area of 3,84,896 Sq. Feet. All construction materials shall be supplied by Siddhartha Academy of Higher Education. Interested bidders may obtain the tender document guidelines from the website: https://www.siddhartha.edu.in. Tenders Should be Submited on or Before 30-01-2026 upto 05.00 PM


(c) eenadu

# విజయవాడ పశ్చిమ

## పన్ను చెల్లించి.. అభివృద్ధికి సహకరించండి

ఖాళీ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: యజమానులు తమ ఖాళీ స్థలాల పన్ను (వీఎల్‌టీ) బకాయిలు వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సృజన హెచ్చరించారు. ఆమె ఆదేశాలతో మూడు నియోజకవర్గాల్లోని అసిస్టెంట్ కమిషనర్ల (ఏసీ) ఆధ్వర్యంలో ఖాళీ స్థలాల పన్ను వసూళ్లపై మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జోజి నగర్, విద్యాధరపురం, వెటర్నరీ కాలనీ, కండ్రిక, క్రీస్తురాజుపురం తదితర ప్రాంతాల్లో పన్ను చెల్లించని ఖాళీ స్థలాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు పాతారు. ఆయా స్థల యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో గుర్తించిన ఖాళీ స్థలాలపై పన్నులు విధిస్తున్నామని, ఇప్పటికే ఉన్న పన్ను బకాయిలు వసూలు చేస్తున్నామని అన్నారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..** 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

**స్పందనకు వందనం:** ● ఎర్రకట్ట వైవంతెన మార్గంలో సీఎస్ఐ చర్చి పక్క వీధిలో కాలువలో పూడిక తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ● బ్రాహ్మణవీధి వాటర్‌ప్లాంట్ రోడ్డు మార్గంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు కుక్కలను పట్టారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? శివాలయం వీధిలోని పార్క్ వెనుకవైపు ఉన్న మురుగు కాలువలో పూడిక పేరుకుంది. **- రాజేంద్ర, స్థానికుడు.** ✔ పూడిక తీయిస్తాం. **- బ్రహ్మయ్య, స్థానిక శానిటరీ అధికారి**

? జక్కంపూడి కాలనీ నుంచి పెట్రోల్ బంక్‌కు వచ్చే రహదారి మార్గం గుంతలమయంగా మారింది. **- రాము, స్థానికుడు.** ✔ చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాస్, సర్కిల్-I, ఈఈ**

**- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

## ప్రచారం చేయరు.. పరిష్కారం చూపరు!

### దగ్గర పడుతున్న ఎల్ఆర్ఎస్, బీపీఎస్ గడువు

విజయవాడ నగరపాలక సంస్థ, భవానీపురం, న్యూస్‌టుడే

ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) అమలు పట్ల నగర పాలక సంస్థ అధికారులు సరైన శ్రద్ధ చూపడం లేదు. ఆ పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తగిన ప్రచారం చేయడం లేదు. పథకాల ప్రయోజనాలు, క్రమబద్ధీకరణ చేసుకోకపోతే జరిగే నష్టాలపై అవగాహన కల్పించడం లేదు. ఫలితంగా ఆశించిన దరఖాస్తులు రాకపోగా, వచ్చినవీ సకాలంలో పరిష్కరించడం లేదు.

● అనుమతి లేని లేఅవుట్లలో భవనాలు నిర్మించాలంటే.. ఆ లేఅవుట్ విలువలో 14.5 శాతం సొమ్ము ఓపెన్ స్పేస్ కాస్టు చెల్లించాలి. దాంతో పాటు భవన నిర్మాణ అనుమతుల ఫీజులు చెల్లించాలి. అనుమతి ఉన్న లేఅవుట్‌లోని నిర్మాణాలైతే.. నిర్దేశిత భవన ఫీజులు చెల్లిస్తే సరిపోతుంది. ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్ధీకరించుకుంటే సులువుగా నిర్మాణ ప్లాను మంజూరవుతుంది.

● ప్లాను లేకుండా అక్రమంగా నిర్మించే కట్టడాలను బీపీఎస్ కింద క్రమబద్ధీకరించుకుంటే అనేక ప్రయోజనాలు ఉంటాయి. ఆస్తి పన్ను విధింపులో 25-100 శాతం భారం తప్పుతుంది. పథకాల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గతంలో పెద్దఎత్తున ప్రచారం చేసేవారు. ఇంటింటికీ వెళ్లి నోటీసులు జారీ ఇచ్చేవారు. రహదార్లు, కూడళ్లలో హోర్డింగ్‌లు ఏర్పాటు అమర్చేవారు. ఫలితంగా ఆశించిన స్థాయిలో దరఖాస్తులు వచ్చేవి. ఆదాయం కూడా సమకూరేది. ఈ సారి అలాంటి ప్రచారం చేయడం లేదు. అధికారులు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు. దాఖలైన దరఖాస్తులు స్వర్ణ వార్డు కార్యదర్శుల లాగిన్లలోనే మగ్గుతున్నాయి. కొన్ని ఉన్నతాధికారుల లాగిన్లకు వెళ్లినా సకాలంలో డిమాండ్ నోటీసుల జారీ, పీనలైజేషన్ ఫీజు స్వీకరణ ప్రక్రియ వేగవంతంగా సాగడం లేదు.

నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవనం

**పరిష్కరిస్తే.. కార్పొరేషన్‌కు ఆదాయం**

● ఎల్ఆర్ఎస్ గడువు ఈ నెల 23వ తేదీతో ముగుస్తుంది. ఇప్పటికి ఆ పథకం కింద 1422 దరఖాస్తులు అందగా.. 95 పరిష్కారం అయ్యాయి. రూ.12.06 కోట్ల ఆదాయం లభించినా, మిగిలిన 1327 దరఖాస్తులు కూడా పరిష్కారమైతే రూ.కోట్ల సొమ్ము సమకూరుతుంది. ● బీపీఎస్ గడువు మార్చి 12తో ముగుస్తుంది. దీని కింద ఇప్పటికి 1385 దరఖాస్తులు దాఖలు కాగా, సుమారు 95 శాతం స్వర్ణ వార్డు ప్లానింగ్ కార్యదర్శుల లాగిన్లలోనే ఉన్నాయి. కేవలం 25 దరఖాస్తులే పరిష్కారం కాగా, ఆదాయంగా రూ.2.24 కోట్లు వచ్చింది. ఇంకా 1360 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

## తెలుగు సంప్రదాయాలను కొనసాగించాలి

మహిళకు బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే సుజనాచౌదరి

భవానీపురం, న్యూస్‌టుడే: పూర్వకాలం నుంచి వస్తున్న తెలుగు సంప్రదాయాలను కొనసాగించాలని, నేటితరం వారికి తెలియజేయాలని ఎమ్మెల్యే సుజనాచౌదరి పేర్కొన్నారు. జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ ఆధ్వర్యంలో భవానీపురంలోని పున్నమి ఘాట్ వద్ద సంక్రాంతి సంబరాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ.. దేశంలో కుల మతాలకు అతీతంగా పండగలు నిర్వహించుకోవడం సంప్రదాయంగా వస్తుందని తెలిపారు. పండగ శోభ ఉట్టి పడేలా కార్యక్రమాన్ని నిర్వహించారని వెల్లడించారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్పొరేటర్లు రాజేష్, అప్పాజీ, నాయకులు అడ్డూరి శ్రీరాం, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాల వితరణ

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్రరత్నభవన్‌లో పని చేసే మహిళా సిబ్బందికి పార్టీ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు నూతన వస్త్రాలను అందించారు. తెలుగు వారి పండుగ ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లివిరియాలన్న ఆలోచనతో సిబ్బందికి నూతన వస్త్రాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వి.గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## నాట్స్ ఛైర్మన్‌కు సత్కారం

నందకిషోర్‌కి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఛైర్మన్ ఆంజనేయులు, గజల్ శ్రీనివాస్

చిట్టినగర్, న్యూస్‌టుడే: అంకితభావం, నాయకత్వ పటిమకు గుర్తింపుగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) నూతన ఛైర్మన్‌గా నందకిషోర్ కంచర్లకు గౌరవం దక్కిందని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. విజయ డెయిరీకి నందకిశోర్ రాగా శాలువా కప్పి, ఎన్టీఆర్ ప్రతిమను, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. నందకిషోర్ మాట్లాడుతూ.. కృష్ణామిల్క్ యూనియన్‌కు ఉత్తర అమెరికా తెలుగు సంఘం ద్వారా తమ వంతు సహకారాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గజల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి దేశాభ్యున్నతికి కృషి చేయాలి

మహిళలకు దుప్పట్లు పంచుతున్న పాఠశాల డైరెక్టర్ ఎన్.వి.రావు, వైస్ ప్రిన్సిపల్ రేణుకాదేవి

చిట్టినగర్, న్యూస్‌టుడే: భారత దేశ తొలి అంతరిక్ష వ్యోమగామి రాకేశ్ శర్మ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశాభ్యున్నతికి పాటు పడేలా ఎదగాలని రాకేశ్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎన్.వి.రావు సూచించారు. [illegible] కాలనీలోని ఆ పాఠశాలలో రాకేశ్ శర్మ 77వ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1984లో భారత ప్రభుత్వం రష్యా సహకారంతో అంతరిక్షంలోకి రాకేశ్‌శర్మను పంపించిందని పేర్కొన్నారు. ఆ స్ఫూర్తితోనే తమ పాఠశాలను 1985లో స్థాపించి ఆయన పేరు పెట్టామని అన్నారు. 2012లో తమ పాఠశాలకు వచ్చి విద్యార్థులతో ముచ్చటించి వారితో మమేకం అయ్యారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో నాటి నుంచి నేటి వరకు ఆయన పేరిట అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రేణుకాదేవి, పాఠశాల సమన్వయకర్త రమేష్, డాక్టర్ నీరజ, భోగవల్లి ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత యశస్వినికి విరాళం రసీదు అందజేస్తున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి చీరాల కొత్తపేటకు చెందిన ఎం.యశస్విని రూ.2 లక్షలు విరాళాన్ని మంగళవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మహిళలకు మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రత్నకుమారి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచడమే పరిష్కారం అని కార్పొరేటరు రత్నకుమారి అన్నారు. లేబరు కాలనీలోని కమ్యూనిటీ హాల్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పూలు, పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నగరంలో కాలుష్యం తగ్గించేందుకు నగర పాలక సంస్థ ఉచితంగా ఇస్తున్న మొక్కలను నగర వాసులు వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో ఏడాదికి ఒక మొక్క నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మైలవరపు దుర్గారావు, డ్వాక్రా గ్రూప్ సీవో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించారని హత్యాయత్నం

మాట్లాడుతున్న ఏడీసీపీ రామకృష్ణ, పక్కన పోలీసు అధికారులు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం బబ్బూరి మైదానం వద్ద కారుతో వేగంగా చక్కర్లు ఎందుకు కొడుతున్నారంటూ ప్రశ్నించిన వారిని నిందితులు చంపాలనే ప్రయత్నం చేసినట్లు పశ్చిమ జోన్ ఏడీసీపీ జి.రామకృష్ణ పేర్కొన్నారు. భవానీపురంలోని బబ్బూరి మైదానం వద్ద కారును వేగంగా నడిపి నలుగురు గాయ పడడానికి కారణమైన నిందితుల వివరాలను మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఏడీసీపీ రామకృష్ణ మాట్లాడుతూ.. ఈనెల 11న రాత్రి బబ్బూరి మైదానం వద్ద పెద్ద చిచ్చా, భార్గవ్, చిన్న చిచ్చా, దినేష్, మహేష్‌లు కారును వేగంగా చక్కర్లు కొట్టించడంతో తొమ్మిదేళ్ల బాలుడి సహా మరో ముగ్గురు గాయపడ్డారని తెలిపారు. రిపేరు నిమిత్తం వచ్చిన కారును నిందితులు వారి జల్సాలకు వినియోగించారని చెప్పారు. బబ్బూరి మైదానం వద్దకు వచ్చి కారును వేగంగా నడుపుతూ అక్కడ ప్రశ్నించిన వారి మీదకు దూసుకు వెళ్లినట్లు వెల్లడించారు. కారుతో వారిని ఢీకొట్టించి అక్కడ నుంచి పరారయ్యారని తెలిపారు. సీసీ కెమెరాల ఆధారంగా కారు, నిందితులను గుర్తించినట్లు పేర్కొన్నారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 13వ తేదీన గొల్లపూడి వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. రౌడీషీటర్లు పెద్ద చిచ్చా, చిన్న చిచ్చా, భార్గవ్, మహేష్‌లను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. పెద్ద చిచ్చాపై 18 కేసులు, చిన్న చిచ్చాపై 42 కేసులు వివిధ స్టేషన్‌ల్లో ఉన్నట్లు తెలిపారు. చిన్న చిచ్చా గతంలో పది నెలల జైలు శిక్ష అనుభవించాడని చెప్పారు. మరో నిందితుడు దినేష్ పరారీలో ఉన్నాడని చెప్పారు. సమావేశంలో ఏసీపీ దుర్గారావు, సీఐ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందేల బరుల ధ్వంసం.. మళ్లీ సిద్ధం

వై.వి.రావ్ రింగు సెంటర్ నుంచి పాముల కాలువ రోడ్డులో రైవస్ భవనం వెనుక భాగంలో సిద్ధం చేస్తున్న బరి

చిట్టినగర్, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో కోడి పందేలు వేసేందుకు బరులు సిద్ధం చేస్తున్న తరుణంలో పోలీసులు వాటిని ధ్వంసం చేస్తున్నా.. నిర్వాహకులు వాటిని తిరిగి సిద్ధం చేస్తున్నారు. కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో కొత్తూరు తాడేపల్లి, పాముల కాలువ, 60/40 ఫ్లాట్స్ ప్రాంతం, పైపుల రోడ్డులో 2, వై.వి.రావ్ రింగు సెంటర్ నుంచి పాముల కాలువ రోడ్డులో రైవస్ భవనం వెనుక మొత్తం 6 బరులు కాగా, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఊర్మిళానగర్ సమీపంలోని హెచ్‌వో కల్యాణ మండపం వద్ద బరులు సిద్ధం చేస్తున్నారు. బరుల నిర్వాహణలో కొందరు వైకాపా నాయకుల హవా సాగిస్తున్నారని సమాచారం.

## ప్రజారోగ్యాన్ని రక్షించండి

సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రజారోగ్య పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. 50వ డివిజన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో మురుగు సక్రమంగా పారక దోమలు ప్రబలుతున్నాయని పేర్కొన్నారు. ఫాగింగ్ సక్రమంగా జరగడం లేదన్నారు. దోమల నివారణకు ఎం.ఎల్ ఆయిల్ 5 నెలలుగా అందుబాటులోకి లేకపోవడం దోమల ఉద్ధృతి పెరిగిందన్నారు. తాగునీరు కూడా కలుషితం అవుతున్నట్లు ప్రజలు తమ దృష్టికి తెచ్చినట్లు వివరించారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను కోరారు. పర్యటనలో శానిటరీ అధికారి దుర్గాప్రసాద్, మలేరియా సూపర్‌వైజర్ ప్రసాద్, హెల్త్ కార్యదర్శి అలీ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గానగర్ పార్కింగ్ వద్ద గొడవ

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

భక్తులకు నచ్చజెబుతున్న ఆలయ సెక్యూరిటీ సిబ్బంది

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: విజయవాడ దుర్గగుడిలో పార్కింగ్ నిర్వహించే ప్రైవేటు గుత్తేదారుకు చెందిన ఓ యువకుడు.. భక్తుడిపై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కనకదుర్గానగర్‌లో వారం కిందట ఓ భక్తుడి వాహనాన్ని నిలిపే విషయంలో.. పార్కింగ్‌కు చెందిన యువకుడితో గొడవ జరిగింది. ఒకరినొకరు నెట్టుకున్నారు. దీంతో యువకుడు ఓ భక్తుడిపై దాడి చేశాడు. ఇదే సమయంలో అక్కడికి వచ్చిన ఇద్దరు దుర్గగుడికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది కల్పించుకుని భక్తులు, సెక్యూరిటీ సిబ్బందిని అడ్డుకుని నచ్చజెప్పారు. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ✦ ఈ ఘటనపై దేవస్థానం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది ఇప్పుడు జరిగింది కాదని, తమ సెక్యూరిటీ సిబ్బంది ఆ ఘటన జరిగినప్పుడే స్పందించి.. ఇద్దరినీ సముదాయించి, సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించారని తెలిపారు. అందుకే ఇరు వర్గాల నుంచి దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఆలయ వర్గాలు స్పష్టం చేశాయి.

## అయ్యప్ప దేవస్థానంలో మకరజ్యోతి దర్శనం నేడు

ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

భవానీపురం, న్యూస్‌టుడే: జక్కంపూడి షాబాదలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో మకరజ్యోతి దర్శనం బుధవారం సాయంత్రం ఉంటుందని ఆలయ అధ్యక్షుడు టి.హెచ్.వి.ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. జక్కంపూడిలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా అయ్యప్ప ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శబరిమలలో మాదిరిగా మకర జ్యోతి దర్శనం ఉంటుందని వెల్లడించారు. స్వామి వారికి ద్రవ్యాభిషేకం, పూలాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు పాల్గొనాలని కోరారు. అనంతరం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఆలయ కమిటీ కార్యదర్శి వై.సాంబశివరావు, కోశాధికారి టి.వి.ఎస్.మల్లేశ్వరరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 28 వేల మొక్కల పంపిణీ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు ఇప్పటిదాకా 28 వేల వరకు వివిధ రకాల మొక్కలు పంపిణీ చేసినట్లు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ చంద్రశేఖర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పించిన హరిత ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 50 వేల పండ్లు, పూల మొక్కలు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 6 వేల మామిడి, 6 వేల నిమ్మ, 6 వేల జామ, 10 వేల నూరు వరహాల మొక్కలు పంపిణీ చేసినట్లు చెప్పారు. సంక్రాంతి పండగ తర్వాత నగర ప్రజలకు గులాబీ, మందారం మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన వివరించారు. ఉచితంగా మొక్కలు పంపిణీ చేసి సంరక్షించడం ద్వారా నగరంలో కాలుష్యాన్ని నిలువరించేందుకు వీలు కలుగుతుందని అన్నారు.

## నమూనా అయోధ్య రామమందిరం సందర్శన

భవానీపురం: భవానీపురం బబ్బూరి మైదానంలో ఏర్పాటు చేసిన అయోధ్య రామమందిరం నమూనాను సినీ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్‌లు మంగళవారం సందర్శించారు. ఆలయంలో పూజలు నిర్వహించారు.

## సినిమాలు

**నారీ నారీ నడుమ మురారి, ది రాజాసాబ్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). **ది రాజాసాబ్:** తారా స్క్రీన్స్, స్వాతి(భవానీపురం). **అనగనగా ఒకరాజు, మన శంకరవరప్రసాద్‌గారు:** అలంకార్, జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). **భర్త మహాశయులకు విజ్ఞప్తి:** జీ-3 (రాజ్-యువరాజ్). **మన శంకరవరప్రసాద్‌గారు:** నవరంగ్, సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), **భర్త మహాశయులకు విజ్ఞప్తి:** జీ-3(రాజ్-యువరాజ్).

**- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

## ప్రయాణం.. ప్రహసనం

నగరంలో సంక్రాంతి ప్రభావం

బీసెంట్ రోడ్డు వద్ద అప్సర కూడలి వరకు నిలిచిపోయిన వాహనాలను నియంత్రిస్తున్న పోలీసులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ ప్రభావంతో నగరంలోని ప్రధాన రహదారులు వాహనాలతో నిండిపోతున్నాయి. ప్రధానంగా ప్రముఖ వ్యాపార ప్రాంతం గవర్నర్‌పేట పరిసరాల్లో చోదకులు అసహనానికి గురవుతున్నారు. వాహనాలను నియంత్రించలేక పోలీసులు వ్యయప్రయాసలకు లోనవుతున్నారు. బీసెంట్‌రోడ్డులోకి ఒకేసారి వందలాది జనం రావడంతో ఈ పరిస్థితి నెలకొంటోంది.

**కూడలిలో అష్టకష్టాలు**

లెనిన్‌సెంటరు వైపు నుంచి జనం బీసెంట్‌రోడ్డులోకి వెళుతుంటారు. పండగ సందర్భంగా సాధారణం కన్నా దాదాపు 4 రెట్లు జనం వస్తున్నారు. వీరంతా సెంట్రల్ డివైడర్ ఎక్కి కారల్‌మార్క్స్ రోడ్డు దాటి బీసెంట్‌రోడ్డులోకి వెళ్లాల్సి ఉంటుంది. ఇదే సమస్యలకు కారణమవుతోంది. పెద్ద ఎత్తున జనం వస్తుండటంతో ఎక్కువ సేపు వాహనాలను ఆపాల్సి వస్తోంది. దీంతో వాహనాలు బారులుగా నిలిచిపోతున్నాయి. పైగా ఆటోలు అక్కడే ఆపేస్తుండడంతో దారుణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా నిలుపుతుండడంతో సమస్య మరింత జటిలం అవుతోంది.

**అన్ని వైపులా దిగ్బంధనం**

బీసెంట్‌రోడ్డు కూడలికి మూడు వైపులా వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఒక వైపు రామమందిరం వరకు, మరో వైపు అప్సర కూడలి వరకు, ఇంకో వైపు లెనిన్‌సెంటరులోని విజయ డెయిరీ వరకు మంగళవారం వాహనాలు ఆగిపోయాయి. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ఇదే పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు రంగంలోకి దిగారు. రోడ్డు దాటుతున్న జనాలను, వాహనాలను నియంత్రిస్తున్నారు. అయితే వాహనాలు ఏ మాత్రం తగ్గకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణ రోజుల్లో ఒక ద్విచక్రవాహనం బీసెంట్‌రోడ్డును కూడలిని దాటేందుకు 2 నుంచి 3 నిమిషాలు పడితే.. ప్రస్తుతం 10 నుంచి 15 నిమిషాలు పడుతుండటంతో పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను మళ్లిస్తున్నారు.

**బీసెంట్‌రోడ్డు వద్ద పరిస్థితి**

| వాహనాలు | సాధారణ రోజుల్లో | సంక్రాంతి సందర్భంగా |
|---|---|---|
| ద్విచక్ర వాహనాలు | 500 | 1200 |
| కార్లు | 300 | 1000 |
| జనం | 3000 | 12,000 |

## వృత్తి నైపుణ్యాల మెరుగుతో ప్రయోజనం

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ శిక్షకులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. జన శిక్షణ సంస్థాన్‌లో విధులు నిర్వహించే శిక్షకులకు మంగళవారం వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శిక్షణ సమర్థంగా ఇవ్వడం వల్ల ఆయా వృత్తి విద్యలపై శిక్షణార్థులు పూర్తి పట్టు సాధిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బడి మానేసిన పిల్లలకు చేతి వృత్తులపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. జన శిక్షణ సంస్థాన్ ఛైర్‌పర్సన్ ఎన్.విద్యాకన్నా మాట్లాడుతూ.. చేతి వృత్తి విద్యలో శిక్షకులదే కీలక పాత్రని అన్నారు. అనుభవజ్ఞులైన శిక్షకులు ఉండడం వల్లే ఇక్కడ నేర్చుకున్న ఎంతో మంది మహిళలు, యువతులు చేతి వృత్తుల్లో రాణిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందారని వివరించారు.

## వైభవంగా సంక్రాంతి సమైక్యత సంబరాలు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారూఖ్ షిబ్లీ ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని కార్యాలయం వద్ద సంక్రాంతి సమైక్యత సంబరాలు మంగళవారం రాత్రి నిర్వహించారు. గంగిరెద్దుల ప్రదర్శన, రంగవల్లుల పోటీలు, కోలాటం, చిన్నారులకు ఆటల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షిబ్లీ మాట్లాడుతూ... సంక్రాంతి పండగ ఒక కులం, మతానికే పరిమితం కాదని, తెలుగు వారందరి పండగ అని అన్నారు. ప్రతిఒక్కరి ఇళ్లలో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, సాహిత్య కళా రంగ పోషకుడు గోళ్ల నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు. వేడుకలో ముస్లింలు, హిందువులు పాల్గొన్నారు.

**ప్రకటన**

నా క్లయింటు అయిన కెనరా బ్యాంక్, యన్.టి.ఆర్. సర్కిల్ బ్రాంచ్, విజయవాడ, రిప్రజెంటెడ్‌బై బ్రాంచ్ మేనేజర్ వారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, ఇందిరానగర్-2, కార్తికేయా యన్‌క్లేవ్, 2వ ఫ్లోర్ కాపురస్తులు మొహమ్మద్ గౌస్ గారి కుమారుడు మొహమ్మద్ జబీబుల్లా గారు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొని నా క్లయింట్లు బ్యాంక్‌ను ఋణ సదుపాయము కోరియున్నారు. సదరు మొహమ్మద్ జబీబుల్లా గారు ఈ దిగువ షెడ్యూలు [illegible]

[illegible]

సెల్: 94401 74135.

SIDDHARTHA ACADEMY OF HIGHER EDUCATION
An Institution DEEMED TO BE UNIVERSITY
(Under Section 3 of UGC Act, 1956)
Sponsored by Siddhartha Academy of General & Technical Education, Vijayawada-10, AP

**INVITING TENDERS**

Tenders are invited from reputed and experienced building contractors/builders for the construction of Admin & Academic Block (Cellar + Ground + 5 Upper Floors) at Siddhartha Academy of Higher Education, Kanuru, Vijayawada, with a total slab area of 3,84,896 Sq. Feet. All construction materials shall be supplied by Siddhartha Academy of Higher Education. Interested bidders may obtain the tender document guidelines from the website: https://www.siddhartha.edu.in. Tenders Should be Submited on or Before 30-01-2026 upto 05.00 PM

(c) eenadu

# విజయవాడ మధ్య

## మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

**స్పందనకు వందనం:** పాయకాపురం, న్యూస్‌టుడే : ప్రకాష్‌నగర్ పుచ్చలపల్లి సుందరయ్య హైస్కూల్ పక్కవీధిలో రోడ్డుపై చెత్త దర్శనమిస్తోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై మంగళవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు.. కార్మికులతో చెత్త తరలించారు.

? డాబాకొట్లు సెంటర్ హార్వెస్ట్ సూపర్ మార్కెట్ వీధిలో గత ఐదు రోజులుగా రంగుమారిన మంచి నీరు సరఫరా అవుతోంది. - **చంద్రశేఖర్, స్థానికుడు** ✔ మంచినీటి పరీక్షలు నిర్వహిస్తాం. - **సతీష్, ఏఈ, సర్కిల్-2**

? కొత్తరాజరాజేశ్వరీపేటలోని యూజీడీలో మురుగు తీసి రెండు నెలలు అవుతోంది. దీనివల్ల మురుగు రోడ్డుపై పొంగిపొర్లుతోంది. - **సాయి, స్థానికుడు** ✔ మురుగు తీయించేందుకు చర్యలు తీసుకుంటాం. - **బాబూ శ్రీనివాసన్, ఏఎంవోహెచ్** - న్యూస్‌టుడే, పాయకాపురం

? 25వ డివిజన్ సీతారాంపురం కాల్వ గట్టు, చాపరాలవారి వీధి, నెహ్రూ వీధి, కోటిలింగం వీధుల్లో కోతుల బెడద ఎక్కువగా ఉంది. అవి ఇళ్లలోకి ప్రవేశించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. - **స్థానికులు, సీతారాంపురం** ✔ కోతుల నివారణకు తగిన చర్యలు చేపడతాం.
- **డాక్టర్ సోమశేఖరరెడ్డి, వీపీఎస్, వీఎంసీ**
- న్యూస్‌టుడే, సీతారాంపురం

## అభివృద్ధికి సహకరించండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: యజమానులు తమ ఖాళీ స్థలాల పన్ను (వీఎల్‌టీ) బకాయిలు వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సృజన హెచ్చరించారు. ఆమె ఆదేశాలతో మూడు నియోజకవర్గాల్లోని అసిస్టెంట్ కమిషనర్ల (ఏసీ) ఆధ్వర్యంలో ఖాళీ స్థలాల పన్ను వసూళ్లపై మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జోజి నగర్, విద్యాధరపురం, వెటర్నరీ కాలనీ, కండ్రిక, క్రీస్తురాజుపురం తదితర ప్రాంతాల్లో పన్ను చెల్లించని ఖాళీ స్థలాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు పాతారు. ఆయా స్థల యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో గుర్తించిన ఖాళీ స్థలాలపై పన్నులు విధిస్తున్నామని, ఇప్పటికే ఉన్న పన్ను బకాయిలు వసూలు చేస్తున్నామని అన్నారు. వీఎల్‌టీ బకాయిలు చెల్లించని పక్షంలో న్యాయపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నెలలో ఇప్పటి వరకు వివిధ ప్రాంతాల్లోని 50 ఖాళీ స్థలాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు పాతడంతో పాటు, యజమానులకు నోటీసులు జారీ చేశామని వెల్లడించారు.

## ప్రయాణం.. ప్రహసనం

### నగరంలో పండగ ప్రభావం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

సంక్రాంతి పండగ ప్రభావంతో నగరంలోని ప్రధాన రహదారులు వాహనాలతో నిండిపోతున్నాయి. ప్రధానంగా ప్రముఖ వ్యాపార ప్రాంతం గవర్నర్‌పేట పరిసరాల్లో చోదకులు అసహనానికి గురవుతున్నారు. వాహనాలను నియంత్రించలేక పోలీసులు వ్యయప్రయాసలకు లోనవుతున్నారు. బీసెంట్‌రోడ్డులోకి ఒకేసారి వందలాది జనం రావడంతో ఈ పరిస్థితి నెలకొంటోంది.

బీసెంట్‌రోడ్డు వద్ద అప్సర కూడలి వరకు నిలిచిపోయిన వాహనాలు.. నియంత్రిస్తున్న పోలీసులు

**బీసెంట్‌రోడ్డు వద్ద పరిస్థితి ఇలా...**

| వాహనాలు | సాధారణ రోజుల్లో | సంక్రాంతి సందర్భంగా |
|---|---|---|
| ద్విచక్రవాహనాలు | 500 | 1200 |
| కార్లు | 300 | 1000 |
| జనం | 3000 | 12,000 |

### కూడలిలో అష్టకష్టాలు

లెనిన్‌సెంటరు వైపు నుంచి జనం బీసెంట్‌రోడ్డులోకి వెళుతుంటారు. పండగ సందర్భంగా సాధారణం కన్నా దాదాపు 4 రెట్లు జనం వస్తున్నారు. వీరంతా సెంట్రల్ డివైడర్ ఎక్కి కారల్‌మార్క్స్ రోడ్డు దాటి బీసెంట్ రోడ్డులోకి వెళ్లాల్సి ఉంటుంది. ఇదే సమస్యలకు కారణమవుతోంది. పెద్ద ఎత్తున జనం వస్తుండటంతో ఎక్కువ సేపు వాహనాలను ఆపాల్సి వస్తోంది. దీంతో వాహనాలు బారులుగా నిలిచిపోతున్నాయి. పైగా ఆటోలు అక్కడే ఆపేస్తుండడంతో దారుణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా నిలుపుతుండడంతో సమస్య మరింత జటిలం అవుతోంది.

### అన్ని వైపులా దిగ్బంధనం

బీసెంట్‌రోడ్డు కూడలికి మూడు వైపులా వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఒక వైపు రామమందిరం వరకు, మరో వైపు అప్సర కూడలి వరకు, ఇంకో వైపు లెనిన్‌సెంటరులోని విజయ డెయిరీ వరకు మంగళవారం వాహనాలు ఆగిపోయాయి. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి పొద్దుపోయే వరకు ఇదే పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు రంగంలోకి దిగారు. రోడ్డు దాటుతున్న జనాలను, వాహనాలను నియంత్రిస్తున్నారు. అయితే వాహనాలు ఏ మాత్రం తగ్గకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణ రోజుల్లో ఒక ద్విచక్రవాహనం బీసెంట్‌రోడ్డును కూడలిని దాటేందుకు 2 నుంచి 3 నిమిషాలు పడితే.. ప్రస్తుతం 10 నుంచి 15 నిమిషాలు పడుతుండటంతో పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను మళ్లిస్తున్నారు.

## ఫొటో క్యాలెండర్ ఉచితం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : మహాత్మా గాంధీ రోడ్డులోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ బంక్ పైలట్ సర్వీస్ స్టేషన్‌లో సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15న వినియోగదారులకు ఉచితంగా ఫొటోతో కూడిన క్యాలెండర్‌ను అందిస్తున్నట్లు మేనేజర్ కె.వెంకటప్పయ్య తెలిపారు. 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు పెట్రోల్ బంక్‌కు వచ్చిన వినియోగదారుల కుటుంబ సభ్యులను గ్రూప్ ఫొటో తీసి, దాంతో 2026 సంవత్సర క్యాలెండర్‌ను ముద్రించి ఇస్తారు. వినియోగదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ప్రజలకు వరం సీఎం సహాయ నిధి

గాంధీనగర్, న్యూస్‌టుడే : నగరంలోని బీఆర్టీఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం దుర్గాపురం, గులాబీతోట, బావాజీపేటకు చెందిన లబ్ధిదారులకు రూ.11.35 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు నిజంగా ఒక వరంలా మారిందన్నారు. అనేక కుటుంబాలకు ఊరట కలుగుతోందని చెప్పారు. ఇప్పటి వరకు రూ.3 కోట్లకు పైగా సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, 27 డివిజన్ అధ్యక్షుడు జయరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్, మస్తాన్, దీపక్, శివ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

## పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : విజయవాడ మధ్య నియోజకవర్గంలోని 58వ డివిజన్ నందమూరి నగర్‌లో నాలుగు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పేదల ఇళ్ల పట్టాల కల సంక్రాంతి వేళ నెరవేరింది. నందమూరి నగర్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఆర్టీసీ వైస్ చైర్మన్ [illegible] పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించారు. ఈ మేరకు లక్ష్మీశ మాట్లాడుతూ ఆక్రమణ స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పేదల ఆర్థిక భద్రత పెరుగుతుందని చెప్పారు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మహిళల కళ్లలో ఆనందం, లబ్ధిదారుల హర్షధ్వానాల నడుమ సభలో [illegible] తెలిపారు. [illegible] తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, రాష్ట్ర నాగవంశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎలిజబెత్ రమణ రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పట్టాలు అందిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు తదితరులు

## 15 నుంచి జయంతి మహోత్సవాలు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : శృంగేరి జగద్గురువులు శ్రీభారతీ తీర్థ మహాస్వామి 78వ జన్మదిన సందర్భంగా ఈ నెల 15 నుంచి శివరామకృష్ణ క్షేత్రంలో 76 రోజుల పాటు జయంతి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు క్షేత్ర ధర్మాధికారి శిష్ట్లా హనుమత్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం దుర్గాపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరించారు. వేదపండితులు వీరుభొట్ల ఫణిశర్మ, విశ్వమాతా ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు నిడుమోలు రమాసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న హనుమత్ ప్రసాద్, ఫణి శర్మ, రమాసత్యనారాయణ

## సందడిగా సంక్రాంతి సంబరాలు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : సంక్రాంతి సంబరాల్లో భాగంగా భాజపా ఎన్టీఆర్ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో [illegible] ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆయా తరం విజేతలైన మహిళలకు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి బహుమతులు అందజేశారు. భాజపా ఎన్టీఆర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎం.వి.పద్మజ, మోర్చా నాయకురాళ్లు బొడ్డు నాగలక్ష్మి, రత్న కుమారి, భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

మధురానగర్, న్యూస్‌టుడే : 30వ డివిజన్ దేవీనగర్ వద్ద బుడి సోమ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు పెట్టారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు సతీమణి బొండా సుజాత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై భోగి మంటలు వెలిగించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు.

భోగి మంటలు వెలిగిస్తున్న బొండా సుజాత

విజేతలకు బహుమతులు ఇస్తున్న సుజనా చౌదరి, శ్రీరామ్ తదితరులు

## ఈగల్ బృందం కార్యక్రమాలు అభినందనీయం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : మాదక ద్రవ్యాలు, ఈగల్ కాల్ సెంటర్ 1972 గురించి విస్తృతంగా ప్రచారం చేసేందుకు విజయవాడ పుస్తక మహోత్సవంలో ఏర్పాటు చేసిన ఈగల్ స్టాల్‌ను 50 వేల మంది సందర్శించారు. ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ ఆదేశాల మేరకు దీన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 4 నుంచి 12 వరకు స్టాల్‌కు విచ్చేసిన సందర్శకులకు రాష్ట్రంలో ఈగల్ బృందం చేపట్టిన కార్యకలాపాలను వివరించారు. మందుల దుకాణాలపై నిర్వహించిన ఆపరేషన్ గరుడ, ఒడిశా నుంచి వచ్చే రైళ్లలో చేపట్టిన తనిఖీలు, విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాల్లో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం, గంజాయి సాగుపై ఉక్కుపాదం తదితర అంశాల గురించి తెలిపారు. మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ లక్ష్మీశ, ఐపీఎస్ అధికారులు కృష్ణకాంత్ పటేల్, కె.ఎం.మహేశ్వర రాజు, ఈగల్ ఎస్పీ నాగేష్ బాబు తదితరులు స్టాల్‌ను సందర్శించి ఈగల్ బృందం కార్యక్రమాలను అభినందించారు.

## ప్రశ్నించారని హత్యాయత్నం

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం బబ్బూరి మైదానం వద్ద కారుతో వేగంగా చక్కర్లు ఎందుకు కొడుతున్నారంటూ ప్రశ్నించిన వారిని నిందితులు చంపాలనే ప్రయత్నం చేసినట్లు పశ్చిమ జోన్ ఏడీసీపీ జి.రామకృష్ణ పేర్కొన్నారు. భవానీపురంలోని బబ్బూరి మైదానం వద్ద కారును వేగంగా నడిపి నలుగురు గాయపడటానికి కారణమైన నిందితుల వివరాలను మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఏడీసీపీ రామకృష్ణ మాట్లాడుతూ.. ఈనెల 11న రాత్రి బబ్బూరి మైదానం వద్ద పెద్ద చిచ్చా, చిన్న చిచ్చా, దినేష్, మహేష్‌లు కారును వేగంగా చక్కర్లు కొట్టించడంతో తొమ్మిదేళ్ల బాలుడి సహా మరో ముగ్గురు గాయపడ్డారని తెలిపారు. [illegible] సీసీ కెమెరాల ఆధారంగా కారు, నిందితులను గుర్తించినట్లు పేర్కొన్నారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 13వ తేదీన గొల్లపూడి వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. రౌడీషీటర్లు పెద్ద చిచ్చా, చిన్న చిచ్చా, భార్గవ్, మహేష్‌లను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. పెద్ద చిచ్చాపై 18 కేసులు, చిన్న చిచ్చాపై 42 కేసులు వివిధ స్టేషన్లలో ఉన్నట్లు తెలిపారు. చిన్న చిచ్చా గతంలో పది నెలల జైలు శిక్ష అనుభవించాడని చెప్పారు. మరో నిందితుడు దినేష్ పరారీలో ఉన్నాడని చెప్పారు. సమావేశంలో ఏసీపీ దుర్గారావు, సీఐ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఏడీసీపీ రామకృష్ణ

## హెచ్‌ఐవీ బాధితులకు పౌష్టికాహారం

గాంధీనగర్, న్యూస్‌టుడే : బావాజీపేటలోని నవజీవన్ బాలభవన్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఐవీ బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. నవజీవన్ బాలభవన్ సంస్థలో బాధితులకు పౌష్టికాహారంతో పాటు బాలల చదువుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం శుభ పరిణామం అన్నారు. వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమ్ అంబేడ్కర్, ఫాదర్ మరెడ్డి, గోళ్ళమూడి శేఖర్ బాబు, నజ్మా, జాకబ్ రాజు, దేవమణి, డి.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాల అందజేత

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్నభవన్‌లో పని చేసే మహిళా సిబ్బందికి పార్టీ నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు నూతన వస్త్రాలను అందించారు. తెలుగు వారి పండుగ ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లివిరియాలన్న ఆలోచనతో సిబ్బందికి నూతన వస్త్రాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వి.గురునాథం తదితరులు పాల్గొన్నారు.

వస్త్రాలు అందిస్తున్న నరసింహారావు, గురునాథం

## సైబర్ నేరాలపై అవగాహన

మధురానగర్, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అపార్ట్‌మెంట్ వాసులకు మంగళవారం సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైం ఎస్సై లోవరాజు, మహిళా ఎస్సై విజయలక్ష్మి, అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై పి.రాధిక తదితరులు సైబర్ నేరాలు జరిగే విధానాల గురించి వివరించారు. సైబర్ నేరగాళ్లు మాటలతో భయపెట్టి, బురిడీ కొట్టించి ఏ విధంగా మోసం చేస్తారో తెలిపారు. సీబీఐ, ఈడీ, పోలీస్ అంటూ ఎవరైనా ఫోన్ చేసి అరెస్టు చేస్తామంటే భయపడవద్దని సూచించారు. అలా ఎవరైనా ఫోన్ చేస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరానికి గురైన తక్షణం 1930 నంబరుకు సమాచారం అందించాలన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

గవర్నర్‌పేట: బందరు కాలువలో ఆర్టీసీ డిపో వద్ద గుర్తు తెలియని మహిళ (55) మృతదేహాన్ని గవర్నర్‌పేట పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. మృతదేహంపై నీలి రంగు జాకెట్, నీలి, ఎరుపు రంగు పువ్వుల చీర ఉన్నాయి. తెల్లని శరీరఛాయ, నలుపు, తెలుపు రంగు జుట్టు ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రచారం చేయరు.. పరిష్కారం చూపరు!

### దగ్గర పడుతున్న ఎల్ఆర్ఎస్, బీపీఎస్ గడువు

విజయవాడ నగరపాలక సంస్థ, మధురానగర్

ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) అమలు పట్ల నగర పాలక సంస్థ అధికారులు సరైన శ్రద్ధ చూపడం లేదు. ఆ పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తగిన ప్రచారం చేయడం లేదు. పథకాల ప్రయోజనాలు, క్రమబద్ధీకరణ చేసుకోకపోతే జరిగే నష్టాలపై అవగాహన కల్పించడం లేదు. ఫలితంగా ఆశించిన దరఖాస్తులు రాకపోగా, వచ్చినవీ సకాలంలో పరిష్కరించడం లేదు.

☛ అనుమతి లేని లేఅవుట్లలో భవనాలు నిర్మించాలంటే.. ఆ లేఅవుట్ విలువలో 14.5 శాతం సొమ్ము ఓపెన్ స్పేస్ కాస్టు చెల్లించాలి. దాంతో పాటు భవన నిర్మాణ అనుమతుల ఫీజులు చెల్లించాలి. అనుమతి ఉన్న లేఅవుట్‌లోని నిర్మాణాలైతే.. నిర్దేశిత భవన ఫీజులు చెల్లిస్తే సరిపోతుంది. ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్ధీకరించుకుంటే సులువుగా నిర్మాణ ప్లాను మంజూరవుతుంది.

☛ ప్లాను లేకుండా అక్రమంగా నిర్మించే కట్టడాలను బీపీఎస్ కింద క్రమబద్ధీకరించుకుంటే అనేక ప్రయోజనాలు ఉంటాయి. ఆస్తి పన్ను విధింపులో 25-100 శాతం భారం తప్పుతుంది. పథకాల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గతంలో పెద్దఎత్తున ప్రచారం చేసేవారు. ఇంటింటికీ వెళ్లి నోటీసులు జారీ ఇచ్చేవారు. రహదార్లు, కూడళ్లలో హోర్డింగ్‌లు ఏర్పాటు అమర్చేవారు. ఫలితంగా ఆశించిన స్థాయిలో దరఖాస్తులు వచ్చేవి. ఆదాయం కూడా సమకూరేది. ఈ సారి అలాంటి ప్రచారం చేయడం లేదు. అధికారులు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు. దాఖలైన దరఖాస్తులు స్వర్ణ వార్డు కార్యదర్శుల లాగిన్లలోనే మగ్గుతున్నాయి. కొన్ని ఉన్నతాధికారుల లాగిన్లకు వెళ్లినా సకాలంలో డిమాండ్ నోటీసుల జారీ, పీనలైజేషన్ ఫీజు స్వీకరణ ప్రక్రియ వేగవంతంగా సాగడం లేదు.

నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవనం

### స్పందిస్తే.. కార్పొరేషన్‌కు ఆదాయం

☛ ఎల్ఆర్ఎస్ గడువు ఈ నెల 23వ తేదీతో ముగుస్తుంది. ఇప్పటికి ఆ పథకం కింద 1422 దరఖాస్తులు అందగా.. 95 పరిష్కారం అయ్యాయి. రూ.12.06 కోట్ల ఆదాయం లభించినా, మిగిలిన 1327 దరఖాస్తులు కూడా పరిష్కారమైతే రూ.కోట్ల సొమ్ము సమకూరుతుంది.

☛ బీపీఎస్ గడువు మార్చి 12తో ముగుస్తుంది. దీని కింద ఇప్పటికి 1385 దరఖాస్తులు దాఖలు కాగా, సుమారు 95 శాతం స్వర్ణ వార్డు ప్లానింగ్ కార్యదర్శుల లాగిన్లలోనే ఉన్నాయి. కేవలం 25 దరఖాస్తులే పరిష్కారం కాగా, ఆదాయంగా రూ.2.24 కోట్లు వచ్చింది. ఇంకా 1360 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

## ఉత్తర్‌ప్రదేశ్ ఘటనపై నిరసన

ఐక్య విద్యార్థి, యువజన సంఘాల నినాదాలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరిపై ఉత్తర్‌ప్రదేశ్ పోలీసుల దాడిని ఎన్ఎస్‌యూఐ, ఐక్య విద్యార్థి యువజన సంఘాలు ఖండించాయి. మంగళవారం లెనిన్‌కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. సంఘాల నాయకులు వేముల శ్రీనివాస్, పరుచూరి రాజేంద్రబాబు, బందెల నాజర్‌జీ, ఐ.రాజేష్ తదితరులు మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులపై అక్రమ కేసులు బనాయించడం, విచక్షణారహిత దాడులు చేయడం భాజపా పాలిత ప్రభుత్వాలకు పరిపాటిగా మారిందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలన్న కుట్రతోనే భాజపా ప్రభుత్వం కేవలం 5 రోజుల వ్యవధిలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించారని ఆరోపించారు. దీని వెనుక కుట్రకోణం దాగి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్‌చౌదరి తదితరులపై పోలీసులు దాడి చేయడాన్ని ఖండించారు. నిరసన కార్యక్రమంలో లంకా గోవిందరాజులు, సింగంశెట్టి మోహన్, శీరం రవికుమార్, రాచర్ల సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా

గాంధీనగర్, న్యూస్‌టుడే : రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై మంగళవారం మూడో ట్రాఫిక్ సీఐ కొత్తూరు కిశోర్ బాబు ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రహదారి ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, వేగ నియంత్రణతో పాటు మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా, జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తామని వారితో ప్రతిజ్ఞ చేయించారు.

## 18న ఉచిత వైద్య శిబిరం

పాయకాపురం, న్యూస్‌టుడే : పాయకాపురం లహరి విద్యామందిర్‌లో ఈ నెల 18న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ప్రజా ఆరోగ్య వేదిక కమిటీ కోఆర్డినేటర్ జి.విజయ్ ప్రకాష్ మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. పక్షవాతం, ఫిట్స్ ఉన్న వారు వైద్య రిపోర్టులను తీసుకొస్తే వాటిని పరిశీలించి మందులు రాయడమే కాకుండా రెండు నెలలకు అవసరమైన మందులను కేవలం రూ.200కే ఇస్తామని చెప్పారు. పాయకాపురం ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శతాబ్ది ఉత్సవాల విజయవంతానికి పిలుపు

చుట్టుగుంట, న్యూస్‌టుడే : ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో నిర్వహించే సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో జిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రజా జాతా చుట్టుగుంటలోని విశాలాంధ్ర వద్ద ముగిసింది. మంగళవారం భవానీపురం స్వాతి కూడలి నుంచి ప్రారంభమై.. కుమ్మరిపాలెం, సితార సెంటర్, చిట్టినగర్ సొరంగం మీదుగా పంజా సెంటర్‌కు చేరుకుంది. తర్వాత కాళేశ్వరరావు మార్కెట్ మీదుగా కేదారేశ్వరపేట, అజిత్‌సింగ్‌నగర్, ప్రకాశ్‌నగర్ మీదుగా హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌కు చేరుకుంది. విశాలాంధ్ర వద్ద సభలో శంకర్ మాట్లాడారు. సంఘ్ పరివార శక్తుల ఆట కట్టించడానికి ఖమ్మంలో జరిగే మహా ప్రదర్శన నాంది ప్రస్తావన కానుందన్నారు. కమ్యూనిస్టులు, వామపక్ష శ్రేణులంతా ఐక్యమయ్యే సమయం ఆసన్నమైందన్నారు. ఖమ్మం మహాసభ దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా మారనుందన్నారు. జిల్లా ప్రజా నాట్యమండలి నిర్మాణ బాధ్యుడు లంకా దుర్గారావు మాట్లాడుతూ.. భవిష్యత్తులో సంఘ్ పరివార్ శక్తులపై సాగించే పోరాటానికి కళాకారులు, తమ కళారూపాల ద్వారా సన్నద్ధం కావాలని కోరారు. సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడయ్య, కొట్టు రమణారావు, అప్పురబోతు రాము, కె.వి.భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ, మూలి సాంబశివరావు, పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

## 28 వేల మొక్కల పంపిణీ

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు ఇప్పటిదాకా 28 వేల వరకు వివిధ రకాల మొక్కలు పంపిణీ చేసినట్లు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ చంద్రశేఖర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పించిన హరిత ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 50 వేల పండ్లు, పూల మొక్కలు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 6 వేల మామిడి, 6 వేల నిమ్మ, 6 వేల జామ, 10 వేల నూరు వరహాల మొక్కలు పంపిణీ చేసినట్లు చెప్పారు. సంక్రాంతి పండగ తర్వాత నగర ప్రజలకు గులాబీ, మందారం మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన వివరించారు. ఉచితంగా మొక్కలు పంపిణీ చేసి సంరక్షించడం ద్వారా నగరంలో కాలుష్యాన్ని నిలువరించేందుకు వీలు కలుగుతుందని అన్నారు.

## వృత్తి నైపుణ్యాల మెరుగుతో ప్రయోజనం

మొగల్రాజపురం(విజయవాడ సిటీ): ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ శిక్షకులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. జన శిక్షణ సంస్థాన్‌లో విధులు నిర్వహించే శిక్షకులకు మంగళవారం వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శిక్షణ సమర్థంగా ఇవ్వడం వల్ల ఆయా వృత్తి విద్యలపై శిక్షణార్థులు పూర్తి పట్టు సాధిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బడి మానేసిన పిల్లలకు చేతి వృత్తులపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. జన శిక్షణ సంస్థాన్ ఛైర్‌పర్సన్ ఎన్.విద్యాకన్నా మాట్లాడుతూ.. చేతి వృత్తి విద్యలో శిక్షకులదే కీలక పాత్రని అన్నారు. అనుభవజ్ఞులైన శిక్షకులు ఉండడం వల్లే ఇక్కడ నేర్చుకున్న ఎంతో మంది మహిళలు, యువతులు చేతి వృత్తుల్లో రాణిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందారని వివరించారు.


**ఈనాడు**

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616


## ఆదమరిస్తే.. ప్రమాదమే..!

సీతారాంపురంలోని పాత ఉపాధి కల్పన కార్యాలయం రోడ్డు నుంచి లాల్‌బహదూర్‌శాస్త్రి రోడ్డు మలుపులో కల్వర్టుపై మూత ప్రమాదకరంగా ఉంది. ఇనుప మూతను దొంగలు దోచుకోవడంతో.. తాత్కాలికంగా సిమెంటు పలక ఏర్పాటు చేశారు. అది ప్రమాదకరంగా ఉంది. వీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సీతారాంపురం

## మురుగుతో ఇక్కట్లు

స్థానిక రవీంద్ర థియేటర్ వెనుక ప్రాంతంలోని పార్క్ వీధిలో డ్రైనేజీలో మురుగు పారడం లేదు. మట్టి, వ్యర్థాలతో పూడిపోయింది. డ్రెయిన్‌ను వెడల్పు చేయాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేసినా స్పందన లేదని వాపోతున్నారు. తీవ్ర దుర్వాసనతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల బెడద అధికంగా ఉంటోందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పాయకాపురం

**నమూనా అయోధ్య రామమందిరం సందర్శన**

భవానీపురం: భవానీపురం బబ్బూరి మైదానంలో ఏర్పాటు చేసిన అయోధ్య రామ మందిరం నమూనాను సినీ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్‌లు మంగళవారం సందర్శించారు.


**SIDDHARTHA ACADEMY OF HIGHER EDUCATION**
An Institution DEEMED TO BE UNIVERSITY
(Under Section 3 of UGC Act, 1956)
Sponsored by Siddhartha Academy of General & Technical Education, Vijayawada 10, AP

**INVITING TENDERS**

Tenders are invited from reputed and experienced building contractors/builders for the construction of Admin & Academic Block (Cellar + Ground + 5 Upper Floors) at Siddhartha Academy of Higher Education, Kanuru, Vijayawada, with a total slab area of 3,84,896 Sq. Feet. All construction materials shall be supplied by Siddhartha Academy of Higher Education. Interested bidders may obtain the tender document guidelines from the website: https://www.siddhartha.edu.in. Tenders Should be Submited on or Before 30-01-2026 upto 05.00 PM


(c) eenadu

రాంగ్‌రూట్‌లో వస్తున్న యువకుడు

ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్నాడిలా..

# ప్రమాదానికి అడ్డదారి

చుట్టూ తిరిగి రోడ్డు దాటాలంటే దూరం అవుతుందని రాంగ్‌రూటులో వచ్చి రహదారి మధ్యలో ఉన్న డివైడర్ పై నుంచి ద్విచక్ర వాహనాన్ని దాటిస్తున్నాడీ యువకుడు. వాహనం డివైడర్ ఎక్కించే సమయంలో లేదా దించే సమయంలో ఏదైనా వాహనం వచ్చి ఢీకొడితే ప్రాణాలు అంతే సంగతులు. విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిలో పెనమలూరు వద్ద కనిపించిన దృశ్యాలివి. -ఈనాడు, అమరావతి

# బోధన ఇంపు.. విద్యా సామర్థ్యాల పెంపు

## జాదూయి పిటార కిట్లతో పాఠాలు ● 1, 2 తరగతి విద్యార్థులకు ప్రయోజనం

విజయవాడ సిటీ, ఉయ్యూరు గ్రామీణం న్యూస్‌టుడే

ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే పిల్లలకు ప్రాథమిక స్థాయిలోనే విద్యా సామర్థ్యాలు పెంచాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. విద్యార్థులకు పాఠ్యాంశాలు బోర్డు మీద రాసి బోధించడమే కాకుండా.. బొమ్మలు, మాస్కులు, పజిల్స్, తోలు బొమ్మల వంటి పిల్లలు ఇష్టపడే వస్తువులు వినియోగించి ఉపాధ్యాయులు చెప్పేలా చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఒకటి, రెండు తరగతులు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఒక్కొక్కటి రూ.16 వేల విలువ చేసే జాదూయి పిటార కిట్లను పాఠశాలలకు అందజేశారు. ఆ విధానంలో బోధన వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి, భాషాభివృద్ధి, విద్యా నైపుణ్యాలు మెరుగుపడతాయని విద్యావేత్తలు చెబుతున్నారు.

కిట్ వినియోగించి పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయిని

### రెండు జిల్లాల్లో..

● ఎన్టీఆర్ జిల్లాలో ఒకటి, రెండు తరగతుల విద్యార్థులు 42,378 మంది ఉన్నారు. అందులో బాలురు 20,425 మంది, బాలికలు 21,953 మంది. జిల్లాలో 284 పాఠశాలలకు చొప్పున కిట్లు పాఠశాలలకు అందించినట్లు సమగ్ర శిక్ష జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.రజనీకుమారి వెల్లడించారు. ● కృష్ణా జిల్లాలో ఒకటో తరగతిలో 18,865 మంది, రెండో తరగతిలో 19,634 మంది మొత్తం 38,499 మంది విద్యార్థులు చదువుతున్నారు. జిల్లాలోని 219 పాఠశాలలకు కిట్లు పంపిణీ చేసినట్లు డీఈవో యు.వి. సుబ్బారావు తెలిపారు. ● కిట్‌లో 62 రకాల ఆట వస్తువులు ఉంటాయి. రంగు రంగుల బొమ్మలు, వివిధ రకాల బోధనోపకరణాలు, తెలుగు ఆంగ్ల భాషలోని అక్షరాలు, గణిత ఆకారాలు, రంగుల పెన్సిళ్లు, తోలుబొమ్మలు, మాస్కులు ఉంటాయి.

### పిల్లలు ఆసక్తితో నేర్చుకుంటారు

పిల్లలు ఇష్టపడే, వారు కోరుకునే ఆహ్లాదకర వాతావరణంలో బోధన చేయడం వల్ల ఆసక్తితో నేర్చుకుంటారు. విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడతాయి. హాజరు శాతం పెరుగుతుంది.

- శ్రీకాకుళపు అశోక్‌బాబు, ఏఎంఓ, సమగ్ర శిక్షా ఎన్టీఆర్ జిల్లా

### నైపుణ్యాలు మెరుగుపడతాయి

ప్రాథమిక విద్య నుంచే పిల్లల విద్యాప్రమాణాలు పెంపొందించడానికి కిట్లు దోహదపడతాయి. కథలు చెప్పడం, తోలు బొమ్మలతో మాట్లాడించడం వల్ల ఊహాశక్తి, పఠనాసక్తి పెరుగుతుంది. ధారణ సామర్థ్యం వృద్ధి చెందుతుంది.

- యు.వి.సుబ్బారావు, కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి

# అన్నప్రసాద పంపిణీ పరిశీలన

భక్తులతో మాట్లాడుతున్న ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న భక్తులకు పంపిణీ చేసే అన్నప్రసాద నాణ్యతను దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ మంగళవారం పరిశీలించారు. భక్తులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. అయితే కొందరు భక్తులు రెండో సారి కూరలు వడ్డించాలని అడగడంతో ఆ విధంగా చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, వై.సుబ్రహ్మణ్యకుమార్, సుకాసి సరిత, ప్రత్యేక ఆహ్వానితులు బ్రహ్మం పాల్గొన్నారు.

# సంక్రాంతి వేడుకలకు ఇంద్రకీలాద్రి ముస్తాబు

## గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు



సిద్ధమైన బొమ్మల కొలువు

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** ఈనెల 14 నుంచి 16 వరకు ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న సంక్రాంతి వేడుకలకు సర్వం సిద్ధమైంది. గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా రాజగోపురం ప్రాంగణంలో మహిళలు రంగవల్లులు తీర్చిదిద్దారు. బుధవారం ఉదయం 5 గంటలకు లక్ష్మీ గణపతి ఆలయం వద్ద శాస్త్రోక్తంగా భోగిమంటలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. చిన్నారులకు దిష్టి పోయే విధంగా భోగి పండ్లు పోసి, వేదపండితుల ఆశీర్వచనం ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. బొమ్మల కొలువులో దేవతామూర్తుల విగ్రహాలతోపాటు కొండపల్లి బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పల్లెటూళ్లలో పూరిపాకలు, గంగిరెద్దుల విన్యాసాలు, ఎడ్ల బండ్లు సెట్టింగులు భక్తుల కోసం ఏర్పాటు చేశారు. 15న సంక్రాంతి బొమ్మల కొలువు, హరిదాసుల సంకీర్తన భక్తులు వీక్షించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

రాజగోపురం ప్రాంగణంలో రంగవల్లులు వేస్తున్న మహిళలు

గ్రామీణ సంస్కృతికి చిహ్నమైన ఎడ్లబండి

# ఏపీ భవన్‌లో ప్రత్యేక పూజలు

కనకదుర్గమ్మ ప్రతిరూప ఆలయంలో అలంకరణ చేస్తున్న సిబ్బంది

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** దిల్లీలోని ఏపీ భవన్‌లో కనకదుర్గమ్మ ప్రతిరూప ఆలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజల కోసం మంగళవారం సర్వం సిద్ధం చేశారు. ఆలయ ప్రాంగణాన్ని పూలతో అలంకరించారు. ఈనెల 14, 15, 16 తేదీల్లో ప్రతిరూప ఆలయంలో అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. దుర్గమ్మ ఆలయంతోపాటు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలు ద్వారకాతిరుమల, అన్నవరం, శ్రీకాళహస్తి, శ్రీశైలం, కాణిపాకం ఆలయాలకు సంబంధించిన స్టాల్స్ కూడా ఏపీ భవన్‌లో ఏర్పాటు చేశారు. వీటిల్లో సంబంధిత ఆలయాల ప్రసాదాలు, క్యాలెండర్లు, చిత్రపటాలను అందుబాటులో ఉంచారు. ప్రతిరూప ఆలయంలో కూడా పూజ చేసేందుకు అర్చకుడు, సూపరింటెండెంట్ జగదీష్, మరో ఇద్దరు సహాయకులను మూడు రోజుల పాటు విధులు నిర్వర్తించేందుకు నియమించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ఇంద్రకీలాద్రి తరహాలో పూజలు చేయించుకునేందుకు అందుబాటులో ఉంచామని దుర్గగుడి ఈవో శీనానాయక్ తెలిపారు. దుర్గమ్మ భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# బ్రదర్ జోసఫ్ తంబి ప్రతి ఒక్కరికీ ఆదర్శం

## ఘనంగా పెద్దఅవుటపల్లి తిరునాళ్ల ప్రారంభం

**గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే:** క్రీస్తు బాటలో నడిచి తన జీవితాన్ని దేవునికి అంకితం చేసిన దైవసేవకుడు బ్రదర్ జోసఫ్ తంబి ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని మేరీమాతా కపూచియన్ ప్రావిన్స్ ఆంధ్రా, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల ప్రొవిన్షియల్ రెవ.ఫాదర్ మరియదాసు ప్రత్తిపాటి తెలిపారు. ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లి బ్రదర్ జోసఫ్ తంబి 81వ వర్ధంతి మహోత్సవాలను ఫా.మరియదాసు జ్యోతి వెలిగించి ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీస్తు బోధనలతో జీవితాన్ని సార్థకం చేసుకున్న బ్రదర్ తంబి తనకు విన్నవించిన మధ్యస్థ ప్రార్థనల ద్వారా భక్తుల కోరికలు తీర్చే దైవసేవకునిగా మంచి పేరు పొందారని చెప్పారు. అనంతరం ఫాదర్లు ప్రేమ్‌కుమార్, దాసరి జోసఫ్‌తంబి, ఉదయమీన వరప్రసాద్, మేరీమాతా కపూచియన్ ప్రావిన్స్ బృందాలు వివిధ సమయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జ్ఞానసుందరీ, భక్తపాలు, ఇతర నాటకాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. డీఎస్పీ శ్రీనివాసరావు నేతృత్వంలోని సీఐ రమేష్ బృందం బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏర్పాట్లను పుణ్యక్షేత్ర రెక్టర్ ఫా.పాలడుగు జోసఫ్ పర్యవేక్షించగా సంఘ పెద్దలు, మఠకన్యలు, విశ్వాసులు పాల్గొన్నారు.

బ్రదర్ జోసఫ్ తంబి సమాధి వద్ద నివాళి అర్పిస్తున్న కథోలిక గురువులు

# ప్రతిభకు జాతీయ పురస్కారం

తిరుమలైకుమార్‌కు పురస్కారం అందజేస్తున్న డీఆర్ఎం మోహిత్ సొనాకియా, డీసీఎం ప్రశాంతకుమార్

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే :** ద.మ.రైల్వే విజయవాడ డివిజన్‌లో చీఫ్ కమర్షియల్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న ఎస్.తిరుమలైకుమార్‌కు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'అతి విశిష్ఠ రైల్ సేవా పురస్కార్' అందజేశారని మంగళవారం డీఆర్ఎం కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. తిరుమలైకుమార్ 2001 నుంచి తన విధులతో పాటు ఏటా క్రీడల్లో అత్యుత్తమంగా రాణిస్తున్నారు. 22 అంతర్జాతీయ పారా ఈవెంట్లలో తలపడి 20 పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ క్రమంలో జాతీయ రైల్వే అందించే ఈ అత్యుత్తమ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ నెల 9వ తేదీన దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో రైల్వే మంత్రి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారని వెల్లడించింది. డీఆర్ఎం మోహిత్ సొనాకియా, ఏడీఆర్ఎం పీఈ ఎడ్విన్ (ఇన్‌ఫ్రా), ఏడీఆర్ఎం (ఆపరేషన్స్)కొండా శ్రీనివాసరావు, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ బి.ప్రశాంత కుమార్, పలు శాఖాధికారులు తిరుమలైకుమార్‌ను అభినందించారు.

# కీసరలో పొట్టేళ్ల పందేలు

తలపడుతున్న పొట్టేళ్లు

**కంచికచర్ల:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా కీసర జాతీయ రహదారికి సమీపంలో మంగళవారం పొట్టేళ్ల పందేలు నిర్వహించారు. వీటిని చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చారు. మరోపక్క మండలంలో 14వ తేదీ నుంచి భారీ స్థాయిలో కోడి పందేలు నిర్వహించేందుకు రంగం సిద్ధమయ్యింది. ముఖ్యంగా గండేపల్లి వద్ద క్యాసినో తరహా భారీ జూద శిబిరానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇక్కడకు తరలి వచ్చే వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా పోలీసులు బరులు ధ్వంసం చేశామని ప్రకటించినప్పటికీ క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కన్పిస్తున్నాయి.

# కృష్ణానదిలో యువకుడి గల్లంతు

చరవాణిలో ఉన్నతాధికారులకు వివరాలు తెలియజేస్తున్న ఎస్సై ధర్మరాజు

**చందర్లపాడు, న్యూస్‌టుడే:** సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చిన ఓ యువకుడు కృష్ణానదిలో స్నానానికి దిగి గల్లంతైన ఘటన పల్నాడు జిల్లా దిడుగు రేవు వద్ద మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన సమాచారం ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ఏటూరుకు చెందిన పల్లెకంటి మోక్షానందరావు, సంతోషం దంపతుల పెద్ద కుమారుడైన సద్గుణ్(23) బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. సంక్రాంతి సెలవులకు సోమవారం స్వగ్రామం వచ్చాడు. మంగళవారం సాయంత్రం సద్గుణ్.. స్నేహితులు కామా విజయ్, ఆదూరి అభిలతో కలిసి గ్రామానికి సమీపంలో పల్నాడు జిల్లా దిడుగు రేవు వద్ద కృష్ణా నదిలో దిగి నడుస్తుండగా అకస్మాత్తుగా గుంతలోకి పడిపోయారు. విజయ్, అభిలకు ఒడ్డు అందడంతో వారు సురక్షితంగా బయటకు వచ్చారు. సద్గుణ్ నీటిలో మునిగి గల్లంతయ్యాడు. స్నేహితులు ఈ విషయాన్ని గ్రామస్థులకు తెలియజేయగా ఈతగాళ్లను రప్పించి గాలించారు. చీకటి పడడంతో గాలింపు నిలిపివేశారు. ఎస్సై ధర్మరాజు సంఘటనా స్థలానికి చేరుకుని సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందజేశారు.

☛ ఆందోళనలో తల్లిదండ్రులు: సద్గుణ్ తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి వారిది. సంక్రాంతి వేళ సరదాగా గడుపుదామని ఇంటికి వచ్చిన కుమారుడు కృష్ణా నదిలో గల్లంతవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. చిన్న కుమారుడు కారు డ్రైవరుగా పనిచేస్తున్నాడు.

# 15 నుంచి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి నాలుగు రోజుల పాటు ఈడుపుగల్లులోని సీతారామ గార్డెన్స్‌లో 51వ జాతీయ జూనియర్ (అండర్-20) బాలుర కబడ్డీ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని ప్రధాన కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్ తెలిపారు. 29 రాష్ట్రాలకు చెందిన జాతీయ అమెచ్యూర్ కబడ్డీ సమాఖ్య (ఏకేఎఫ్ఐ) అనుబంధ సంస్థలతో పాటు జాతీయ క్రీడాప్రాధికార సంస్థ (శాయ్)తో కలిపి మొత్తం 30 జట్లు తలపడతాయని పేర్కొన్నారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించే పోటీల్లో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో పాటు ప్రో-కబడ్డీలో పాల్గొన్న పలువురు క్రీడాకారులు తమ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ జట్టుకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఏర్పాట్లను సంఘ ప్రతినిధులు ఎన్.అర్జునరావు, కేవీ నాంచారయ్య, సుబ్బరాజు పర్యవేక్షిస్తున్నారని ఆయన తెలిపారు.


SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

లోన్ అగ్రిమెంట్ నెం. VIJA2TF1606280002.

ప్రదేశం : విజయవాడ
తేదీ : 13-01-2026
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నిబంధనలలోని రూల్ 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

లోన్ అగ్రిమెంట్ నెం. VIJA9TF1210310017.

ప్రదేశం : విజయవాడ
తేదీ : 13-01-2026
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



EENADU Classifieds

HEALTH & CARE

REAL ESTATE

FLAT FOR SALE

4 BED ROOM LUXURY FLATS
SITE 1477 YARDS
TOTAL FLATS 16 ONLY
EACH FLAT 4260 Sq FEET
UDS 137 YARDS
20X15 BED ROOMS 4
20X15 KITCHEN
20X15 DINNING HALL
20X15 DRAWINING HALL
20X10 HOME THEATER
60X17 LIVING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road, Tadepalli
92464 95788 / 99

2 BHK Deluxe FLATS FOR SALE
GNR టవర్స్
శ్రీ సుచిత్ర ఎస్టేట్స్
99635 41111
99665 31111

HOUSE FOR SALE

PLOT FOR SALE

PLOTS FOR SALE
యం.ఎ. దేవరపల్లి వారి వెంచర్లో గజం రూ.13000/- రేటు మాట్లాడుకోవచ్చు
9492581977

PROPERTY FOR SALE

TO LET

COMMERCIAL

TO-LET FOR OFFICE Accomodation 2000 Sft. in 1st Floor Suitable For Banks / Offices
Facing At Eluru Road, Kodandaramireddy St, Vijayawada.
98851 11144
70132 81881

JOBS

Wanted Counselors, Psychologists (Jr & Sr) to Work in NGO @ Benz Circle, Vijayawada. Contact: 63043 28479.

Wanted Electrician for a Manufacturing Unit in Kabela Vijayawada. Contact ✆ 83091 58488

HOSPITALITY

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616

## లక్ష్యసాధనలో పోటాపోటీ!

### రిజిస్ట్రేషన్లకు కాసుల కళ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

జిల్లాలో లక్ష్యానికి మించి రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాను పరిశ్రమల హబ్‌గా మార్చడంతో భూముల కొనుగోలు, అమ్మకాలు పెరుగుతున్నాయి. జిల్లాలో అనకాపల్లి, చోడవరం. కె.కోటపాడు, కోటవురట్ల, లంకెలపాలెం, మాడుగుల, నక్కపల్లి, నర్సీపట్నం, సబ్బవరం, ఎలమంచిలిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటికి గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు రూ. 246.54 కోట్లు లక్ష్యం కాగా రూ. 268.35 కోట్లు సాధించాయి. వీటిలో అనకాపల్లి, ఎలమంచిలి, మాడుగుల వెనుకబడగా.. మిగిలిన కార్యాలయాలన్నీ ముందంజలో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో భూముల క్రయ విక్రయాలు తగ్గడంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు అనుకున్న లక్ష్యాలను చేరుకోలేకపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశ్రమలు రావడం నక్కపల్లి, అచ్యుతాపురం, పరవాడ, రాంబిల్లి ప్రాంతాల్లో భారీ పరిశ్రములు రావడంతో లక్ష్యానికి మించి రిజిస్ట్రేషన్లు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. రాబోయే రోజుల్లో మరింత పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు

మన్మథరావు, జిల్లా రిజిస్ట్రార్

**కార్యాలయాల వారీగా ప్రగతి ఇలా (రూ. కోట్లలో)**

| కార్యాలయం | లక్ష్యం | ఆదాయం |
|---|---|---|
| అనకాపల్లి | 59.74 | 53.17 |
| చోడవరం | 13.78 | 16.38 |
| కె.కోటపాడు | 7.28 | 10.21 |
| కోటవురట్ల | 10.95 | 13.48 |
| లంకెలపాలెం | 42.36 | 45.57 |
| మాడుగుల | 6.26 | 5.57 |
| నక్కపల్లి | 25.65 | 32.47 |
| నర్సీపట్నం | 17.64 | 22.65 |
| సబ్బవరం | 24.84 | 33.60 |
| ఎలమంచిలి | 38.04 | 34.27 |

**మెరుగైన సేవలు...** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సేవలను సులభంగా వేగంగా అందిస్తున్నాం. లక్ష్యం కంటే అధికంగానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. గతంలో కంటే ఇప్పుడు ఆదాయం పెరుగుతోంది. మెరుగైన సేవలు ప్రజలకు అందిస్తాం. - మన్మథరావు, జిల్లా రిజిస్ట్రార్

## కల్కి అవతార.. గోవిందా!

ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా కశింకోట శ్రీవేంకటేశ్వర ధ్యాన మందిరంలో మంగళవారం స్వామివారు కల్కి అవతారంలో పూజలు అందుకున్నారు. స్వామివారికి తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్కిఅవతారంలో స్వామిని దర్శించుకొని భక్తులు గోవింద నామాలను పఠించారు. - కశింకోట, న్యూస్‌టుడే

## నూకాలమ్మ ఆలయానికి నాలుగు రహదారులు

**అనకాపల్లి, న్యూస్‌టుడే:** అనకాపల్లి నూకాలమ్మ ఆలయానికి నూతనంగా నాలుగు రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. వాటిని మంగళవారం జీవీఎంసీ జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి, ప్రణాళికా విభాగం అధికారి వరప్రసాద్ పరిశీలించారు. మరిడిమాంబ కోవెల నుంచి జాతీయ రహదారి, పూల్‌బాగ్ నుంచి ఆశీలుమెట్ట కూడలి, కొత్తపేట రామాలయం నుంచి జాతీయ రహదారి, ఇందిరమ్మ కాలనీ నుంచి ఆశీలుమెట్ట రహదారులను అభివృద్ధి చేస్తారు. ఎమ్మెల్యే రామకృష్ణ సూచన మేరకు ఈ రహదారులను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు.

## వద్దన్నా.. 'బరి'తెగింపే!

### జిల్లాల్లో కోడిపందేలకు ముమ్మరంగా ఏర్పాట్లు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి
అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

ఒకప్పుడు గోదావరి జిల్లాలకు పరిమితమైన కోడిపందేలు ఇప్పుడు జిల్లాలోనూ ఏర్పాటు చేస్తున్నారు. గతేడాది జిల్లాలో అక్కడక్కడ నిర్వహించగా.. ఈసారి పెద్దసంఖ్యలో బరులు ఏర్పాటు చేస్తున్నారు. సంప్రదాయం ముసుగులో కోడి పందేలు నిర్వహించడం నేరమని, నిబంధలకు విరుద్ధంగా ఎక్కడైనా నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో పాలు పందేలు నిర్వహిస్తే కేసులు పెడతామని

వేంపాడులో కోడిపందేలకు సిద్ధం చేసిన బరి

పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల బుచ్చెయ్యపేట మండలం బంగారయ్యపేటలో సన్నాహక కోడిపందేలపై పోలీసులు దాడి చేసి పందెంరాయుళ్లను, కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. జూద శిబిరంపై దాడి నలుగురిని అరెస్టు చేసి రూ. 72 వేలు స్వాధీనం చేసుకున్నారు. అయినా.. పందెంరాయుళ్ల నేతల అండదండలతో జిల్లాలో బరులు సిద్ధం చేస్తున్నారు. దీంతోపాటు గుండాట, పిక్కాటకు ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. పాస్‌లు, స్టాళ్లకు వేలం సైతం నిర్వహించారు. పందెం శిబిరాల ఆవరణలో గొలుసు దుకాణాల నిర్వహణకు రోజుకు రూ. 7 వేల నుంచి రూ. 10 వేల వరకు ధర నిర్ణయించినట్లు సమాచారం.

● జిల్లాలో భోగి మొదలుకొని కనుమ వరకు మూడురోజులపాటు పందేలు నిర్వహించడానికి బరులు సిద్ధం చేస్తున్నారు. బారికేడ్లు, వీవీపీ గ్యాలరీలు, ఫ్లడ్ లైట్లు, మైక్ అనౌన్స్‌మెంట్లు, స్టేజీలు వంటి అన్ని వసతులు బరుల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. రూ. 5 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు పందేలు కాసేలా బరులు సిద్ధమవుతున్నాయి. కొన్నిచోట్ల వినోద కార్యక్రమాలు సైతం నిర్వహించడానికి సన్నాహాలు చేసినట్లు సమాచారం. ఇక్కడ లోపలికి వెళ్లేందుకు డబ్బులు పెట్టి పాస్‌లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పందేల కోసం పుంజులను ఒడిశా, తమిళనాడు, తెలంగాణతోపాటు ఉభయ గోదావరి జిల్లాల నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చారు.

**ఎక్కడెక్కడంటే..** ✦ పాయకరావుపేట మండలంలోని శ్రీరాంపురం, వెంకట నగరం, సత్యవరం, పాల్మన్‌పేట, కుమారపురం, నామవరం, పి.ఎల్.పురంలో బరులు సిద్ధం చేస్తున్నారు.

✦ నక్కపల్లి మండలం వేంపాడులో భారీ స్థాయిలో ఫ్లడ్‌లైట్లు, స్టేజీలు, ఎల్ఈడీ దీపాలు, షామియానాతో ఏర్పాట్లు చేస్తున్నారు.

✦ ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు, రాయవరం, లింగరాజుపాలెం, కోటవురట్ల, వెంకటాపురంలో పోటీలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

✦ అచ్యుతాపురం మండలం చోడపల్లి, రాంబిల్లి మండలం వెంకటాపురంలో అన్ని హంగులతో బరులను తీర్చిదిద్దుతున్నారు.

**చట్టవ్యతిరేక కార్యకలాపాలు సహించం...** సంక్రాంతి ముసుగులో కోడిపందేలు, జూదం నిర్వహించరాదు. ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్ల ద్వారా హెచ్చరికలు పంపాం. మారుమూల ప్రాంతాలు, పొలాలపై నిరంతరం డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెడతాం. తనిఖీలకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశాం. పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు. - తుహిన్‌సిన్హా, ఎస్పీ, అనకాపల్లి

## కిల్కారీ.. అమ్మలకు ఉపకారి

నర్సీపట్నం, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు ప్రజారోగ్యంపై దృష్టిసారించింది. మాతాశిశుమరణాలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలంటే గర్భిణులుగా నమోదైన దగ్గర నుంచి ప్రసవం వరకు వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీస్తూ అవసరమైన సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కిల్కారీ (చిన్నారి చిరునవ్వు) కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ప్రస్తుతం ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా చురుగ్గా సాగుతోంది.

✦ గర్భిణులు, బాలింతలకు చరవాణి ద్వారా ఆరోగ్య సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పథకానికి సంబంధించిన వివరాలను మాతృభాషలో వాయిస్ సందేశం ద్వారా వినిపిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది దీనిపై అవగాహన కల్పిస్తున్నారు.

✦ జిల్లాలో 16,657 మంది గర్భిణులు, 10,981 మంది బాలింతలు ఉన్నారు. వీరందరికీ కిల్కారీతో ఎంతో మేలు చేకూరుతుంది. ఆయా నెలల్లో వీరు తీసుకోవల్సిన జాగ్రత్తలు, వాడాల్సిన మందులు, చేయించుకోవల్సిన పరీక్షలు , శిశువులకు ఇవ్వాల్సిన వ్యాక్సిన్ల వివరాలు తెలుసుకోవచ్చు. పాటించాల్సిన ఆహార నియమాలు తెలుస్తాయి. జిల్లాలో ఇప్పటివరకు 95 శాతం మంది ఫోన్ కాల్స్ ద్వారా సమాచారం తెలుసుకుంటున్నారని కిల్కారి ప్రాంతీయ ప్రోగ్రాం అధికారిణి మౌనిక పేర్కొన్నారు.

✦ గర్భం దాల్చిన నాటి నుంచి బిడ్డ పుట్టిన ఏడాది వరకు పలు రకాల వైద్య సేవలు అవసరమవుతాయి. గర్భిణులు, బాలింతలు చరవాణిలో కిల్కారీ పథకంలో చరవాణి నంబరును సేవ్ చేసుకోవాలి. ఏడాది పాటు వారు ఎంచుకున్న భాషలో వాయిస్ సందేశం వస్తుంది. 18 నెలల్లో ప్రతి నెలా ఒకటి చొప్పున 18 ఫోన్ కాల్స్ ద్వారా సమాచారం అందుతుంది. ఏ కారణం చేతనైనా ఆ నెల ఫోన్‌కు దూరమైతే పలుమార్లు రీడయల్‌తో వివరాలు చెప్పేందుకు ఐవీఆర్ఎస్ ప్రయత్నిస్తుంది. 14423 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేసి సంబంధిత నెల వివరాలను తెలుసుకోవచ్చు. సందేహాలుంటే ఏఎన్ఎం, ఆశ కార్యకర్తల నుంచి సమాచారం పొందవచ్చు. సమస్యలుంటే ముందుగానే గుర్తించి వైద్య సేవలు పొందవచ్చు. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అందరికీ అవగాహన కల్పిస్తున్నారు.

బాలింతకు అవగాహన కల్పిస్తున్న ప్రాంతీయ ప్రోగ్రాం అధికారి మౌనిక

## విద్యుత్తు ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

**అనకాపల్లి, న్యూస్‌టుడే:** ఈనెల 20 నుంచి విద్యుత్తు ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు తూర్పుప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజినీర్ గొప్పు ప్రసాద్ తెలిపారు. 20న తిరుపతిలో, 22, 23 తేదీల్లో విజయవాడ, 27న కర్నూలులో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వ్యక్తిగతంగా.. మధ్యాహ్నం 2 నుంచి సాయంకాలం 4.30 గంటల వరకు వర్చువల్‌గా అభిప్రాయాలు తీసుకుంటారన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు చెప్పదలచిన వినియోగదారులు అనకాపల్లి, కశింకోట, నర్సీపట్నంలోని ఈఈ కార్యాలయాల్లో సంప్రదించాలి.

## స్వల్పంగా ఉష్ణోగ్రతల పెరుగుదల

**అనకాపల్లి, న్యూస్‌టుడే:** జిల్లాలో చలి తగ్గవచ్చని వాతావరణ విభాగం శాస్త్రవేత్తలు తెలిపారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో మంగళవారం వాతావరణ ఆధారిత సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఏడీఆర్ డాక్టర్ సీహెచ్ ముకుందరావు మాట్లాడుతూ రాబోయే అయిదు రోజులు రాత్రి, పగటి అత్యధిక ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వివరించారు. పగటి అత్యధిక ఉష్ణోగ్రతలు 28.4 సెల్సియస్ డిగ్రీల నుంచి 29.1లకు, రాత్రి ఉష్ణోగ్రతలు 16.2 నుంచి 18.1లకు చేరుకుంటాయన్నారు.

హోరాహోరీగా కబడ్డీ

సంక్రాంతిని పురస్కరించుకుని నర్సీపట్నం పోలీసు మైదానంలో రుత్తల లచ్చాపాత్రుడు స్మారక కబడ్డీ పోటీలు రెండోరోజు మంగళవారం హోరాహోరీగా జరిగాయి. 'బి' పూల్‌లో గురంధరపాలెం, నర్సీపట్నం, కృష్ణదేవిపేట, గొలుగొండకు చెందిన 11 జట్లు తలపడ్డాయి. - నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే

## నోరూరించే చిలక!

### తీర్థాల్లో ప్రత్యేక ఆకర్షణ

న్యూస్‌టుడే, కశింకోట

సంక్రాంతి వచ్చిందంటే చాలు గ్రామాల్లో నెలరోజుల ముందు నుంచి సందడే! భోగి పండగ నుంచి తీర్థాలు మొదలవుతాయి. వీటిలో ప్రత్యేక ఆకర్షణ పంచదార చిలకలే! పిల్లల నుంచి పెద్దల వరకు వీటిని చూసి ముచ్చటపడని వారుండరు. సంక్రాంతి సీజన్‌లో వీటికి విపరీతమైన గిరాకీ!

జిల్లాలో కశింకోట, వడ్డాది, చోడవరం గ్రామాల్లో పంచదార చిలకలను తయారుచేసే కుటుంబాలు ఉన్నాయి. కశింకోట వడ్డివీధికి చెందిన కొన్ని కుటుంబాలు దశాబ్దాలుగా సంప్రదాయ పిండి వంటలు చేసి సంతల్లో, సంబరాలలో అమ్ముతుంటాయి. ధనుర్మాసం వచ్చిందంటే చాలు వీరంతా మిగతా పనులు పక్కనపెట్టి చిలకల తయారీలో నిమగ్నమవుతాయి. వీటిలో తెలుపు, గులాబీ రంగులకు డిమాండ్ ఉండటంతో వీటినే ఎక్కువగా తయారుచేస్తారు. తీర్థాల్లోనే కాకుండా వివాహం, ఉపనయనం, బారసాల తదితర వేడుకల్లో పెద్ద చిలకలను ఆర్డర్లపై తయారు చేయడం వీరి ప్రత్యేకత. సంక్రాంతికి మాత్రమే ఈ కుటుంబాలకు చేతినిండా పని దొరుకుతుంది. వీటి తయారీకి ప్రధానంగా పంచదారను వినియోగిస్తారు. కట్టెల పొయ్యిపై పాకం తీసి దానిలో రంగులు కలిపి ఈ పాకాన్ని అచ్చుల్లో వేసి చల్లారుస్తారు. తరవాత వాటిని బయటకు తీస్తారు. ఏమాత్రం శ్రద్ధ పెట్టకపోయినా పగిలిపోతుంటాయి. వీటిని పదిలంగా బుట్టల్లో పేర్చి అమ్మకానికి సిద్ధం చేస్తారు. కేజీ పంచదారకు పరిమాణాన్ని ఒకటి నుంచి 40 చిలకల వరకు తయారు చేస్తారు. ఒక్కో చిలక రూ. 10 నుంచి రూ. 100 వరకు అమ్ముతుంటారు. తరాలు మారుతున్నా సంప్రదాయం మారలేదని.. అందుకే ఈ వృత్తిని వదలడం లేదని చెబుతున్నారు. తమ బతుకుల్లో తీపిదనం లేదని తయారీదారులు శ్రీకాకుళపు సత్య గణపతి, శ్రీదేవి, బొజ్జమ్మ తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు చౌకడిపోల ద్వారా రాయితీపై పంచదార ఇప్పించాలని, పెట్టుబడి రుణం అందించాలని కోరుతున్నారు.

అచ్చుల నుంచి చిలకలు తీస్తున్న తయారీదారు

## 'పది'ంతల ఫలితాలు.. ప్రోత్సహించేలా 'నక్షత్రాలు'

నర్సీపట్నం, న్యూస్‌టుడే

పదో తరగతి పరీక్షలు కీలకంగా మారాయి. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. ఈ దిశగా విద్యార్థులకు సానబెడుతున్నారు. తాజాగా స్టార్స్ (నక్షత్రాల) బిరుదులతోనూ ప్రోత్సహిస్తూ ఫలితాల మెరుగుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ఉన్న గ్రేడ్ల స్థానంలో ఈ స్టార్లతో విద్యార్థుల్లో ప్రేరణ కలిగిస్తున్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు

■ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎ, బి, సి, డి గ్రేడ్లుగా విభజించారు. శత శాతం ఉత్తీర్ణత కోసం డిసెంబర్ 6 నుంచి మార్చి 15 వరకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు.

■ ఎ, బి గ్రేడులో ఉన్న వారిని ప్రస్తుతం షైనింగ్ స్టార్స్‌గా, సి, డి గ్రేడ్లలో ఉన్న వారిని రైజింగ్ స్టార్స్‌గా పిలుస్తున్నారు. గతం నుంచి సి, డి గ్రేడుల్లోని విద్యార్థుల్లో న్యూనతాభావం నెలకొంది. అందరూ చిన్నచూపు చూస్తున్నారని ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం వీరిని రైజింగ్ స్టార్స్‌గా పిలుస్తుండటంతో అభద్రతా భావం తొలగి ఎ, బి గ్రేడ్లులోకి వచ్చేందుకు కష్టపడతారని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

■ పరీక్షలకు హాజరయ్యే 18 వేల మంది విద్యార్థుల్లో 25 శాతం మంది షైనింగ్ స్టార్లుగా కొనసాగుతున్నారు. మిగతా 75 శాతం మందినీ బాగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. రోజూ పరీక్షలు నిర్వహించడంతోపాటు వాటిలోని తప్పులను సరిదిద్దుకునేలా తీర్చిదిద్దుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు పేర్కొన్నారు.

సంక్రాంతి పండగ సెలవుల్లోనూ విద్యార్థుల చదువులను పర్యవేక్షించేలా అధికారులకు బాధ్యతలు అప్పగించారు. జిల్లా వ్యాప్తంగా 266 పాఠశాలల నుంచి 18 వేల మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో ఏ ఒక్కరు ఉత్తీర్ణత సాధించకపోయినా సంబంధిత ఉపాధ్యాయులు, అధికారులు బాధ్యులవుతారని హెచ్చరికలు జారీ అయ్యాయి. పరీక్షలకు సిద్ధమవుతున్న వారి మధ్య పోటీతత్వం పెంచి చదువులో ఏ ఒక్కరూ వెనుకబడకుండా ఉండేందుకు స్టార్స్ విధానం అమల్లోకి తెచ్చారు.

## పండగకు 50 ప్రత్యేక బస్సులు

**ఎలమంచిలి, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగకు ఆర్టీసీ జిల్లా నుంచి 50 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. మంగళవారం నుంచి వారం రోజులపాటు ఈ బస్సులు రాకపోకలు సాగిస్తాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వీటిని ఏర్పాటు చేశారు. పండగ పేరుతో ధరలు పెంచకుండా సాధారణ ఛార్జీలనే ఆర్టీసీ వసూలు చేస్తోంది. ప్రత్యేక బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోంది.

జిల్లాలో అనకాపల్లి, నర్సీపట్నం ఆర్టీసీ డిపోలున్నాయి. ఈ రెండు డిపోల నుంచి హైదరాబాద్, విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నంకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. ఎక్కువ హైదరాబాద్‌కు నడుపుతున్నారు. ప్రైవేటు ఆపరేటర్లు పండగ పురస్కరించుకుని ఛార్జీలు పెంచేయడంతో ప్రయాణికులకు ప్రత్యేక బస్సులతో ఊరట లభించింది. వీటిలో ప్రయాణానికి ముందుగా టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

| డిపో | బస్సులు |
|---|---|
| అనకాపల్లి | 30 |
| నర్సీపట్నం | 20 |

**ఛార్జీలు పెంచలేదు...** సంక్రాంతి పండగ పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలు పెంచలేదు. రోజువారీ ఛార్జీలనే వసూలు చేస్తున్నాం. డిమాండ్ ఉన్న ప్రాంతాలకు ఎక్కువ సర్వీసులు నడుపుతున్నాం. ఎక్స్‌ప్రెస్ బస్సుల వరకూ మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కొనసాగుతోంది. - వి.ప్రవీణ, జిల్లా ప్రజారవాణా అధికారి

## వీబీ జీరామ్‌జీ భారం.. రూ.160 కోట్లు

నక్కపల్లి, న్యూస్‌టుడే

ఉపాధి హామీ పథకం పేరు మార్పు జరుగుతుండగా.. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వ వాటా భారం పెరగనుంది. నిన్నటి వరకు పదిశాతం ఉన్న వాటా..నలభై శాతానికి కేంద్రం పెంచనుంది. దీని ద్వారా జిల్లాలో కూడా అదనపు భారం పడనుంది. ఉపాధి హామీ పథకం ద్వారా శ్రామికులకు వందరోజులపాటు పని కల్పిస్తుండగా, తాజాగా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టంలో సమూల మార్పులు చేసింది. ఉపాధి హామీ పథకానికి (నరేగా) బదులు వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజవిక్ మిషన్ (వీబీ జీ రామ్ జీ)గా చేశారు. ఇప్పటికే పథకం అమలుకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల అయిదున గ్రామసభలు నిర్వహించారు. తద్వారా శ్రామికులకు అవగాహన కల్పించారు. రానున్న ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త పథకం అమలు చేస్తుండగా, ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వ

ఉపాధి పనిలో శ్రామికులు

వాటాను గణనీయంగా పెంచారు. దీంతో పథక నిర్వహణలో రాష్ట్రంపై అదనపు భారం పడనుంది.

✦ జిల్లాలో ఏటా మూడు లక్షల మందికి పైగా కూలీలు పనిలోకి వస్తున్నారు. ఇందులో చెరువులు, పంట కాలువల పూడికతీతలు, కందకాలు, జలసంరక్షణతోపాటు అభివృద్ధి పనులు చేస్తుంటారు. జిల్లాలో రోజు కూలి సగటున రూ. 307 గా ఉంది.

✦ జిల్లావ్యాప్తంగా ఉపాధి హామీ పనుల కోసం ఏడాదికి సగటున దాదాపు రూ. 400 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాకింద రూ. 40 కోట్లు మాత్రమే చెల్లిస్తుంది. తాజా మార్పులతో ఈ భారం రూ. 160 కోట్లకు పెరగనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి ఇది భారం కానుంది.

**జిల్లాలో ఉపాధి నిధుల వినియోగం ఇలా...**

| సంవత్సరం | నిధులు (రూ. కోట్లలో) |
|---|---|
| 2022 | 359 |
| 2023 | 411 |
| 2024 | 425 |
| 2025 | 177 (ఇంతవరకు) |

**Authorised Main Dealers: OLIVE TVS:** VISHAKAPATNAM, Cell: 8142299966, **DHARMANA TVS:** GAJUWAKA, Cell: 7989851681, **OLIVE TVS:** N.A.D, Cell: 9182472619, **OLIVE TVS:** MVP COLONY, Cell: 8142299923, **OLIVE TVS:** MURALINAGAR, Cell: 8142299924, **OLIVE TVS:** PENDURTHY, Cell: 8142299970, **OLIVE TVS:** MADHURAWADA, Cell: 8142299972, **DHARMANA TVS:** MALKAPURAM, Cell: 9398656775, **DHARMANA TVS:** ANAKAPALLE, Cell: 8341546429, **Authorised Dealer: JHANVI TVS:** PADERU, Cell: 8341123619.



(c) eenadu

## అప్పన్న సన్నిధిలో పట్నా హైకోర్టు న్యాయమూర్తి

సింహాచలం, న్యూస్‌టుడే: పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి దంపతులు మంగళవారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ డిప్యూటీ ఈవో సింగం రాధ, అధికారులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. డిప్యూటీ ఈవో రాధ స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.

కప్పస్తంభం వద్ద మొక్కుతున్న పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి దంపతులు

## ఈ 'యమలోకం' వినోదాత్మకం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: పాపాలు చేసిన వారు యమలోకానికి పోతారంటారు. అక్కడ వేసే శిక్షలు భరించలేనివని చెబుతారు. ఈ మేరకు కొన్ని సినిమాలు కూడా వచ్చాయి. బీచ్‌రోడ్డులోని ఏయూ ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన 'యమలోకం' మాత్రం వినోదాన్ని పంచుతోంది. గరుడ పురాణంలో పేర్కొన్న వివిధ నరకలోక శిక్షలు, యమలోకం సెట్టింగులు, రోబోటిక్ యానిమేట్స్, పిల్లలను, పెద్దలను అలరించేలా భారీ ఎమ్యూజ్‌మెంట్ ఏర్పాటు చేశారు. వైజాగ్ ఎక్స్‌పో-2026 సంస్థ నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్ ప్రతి రోజు సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10గంటల వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఆకట్టుకుంటున్న ప్రవేశ ద్వారం

## కరాటేలో ప్రతిభతో 'బ్లాక్ బెల్ట్'

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: కరాటేలో ప్రతిభ చూపిన వారికే సెవెన్త్‌డాన్ బ్లాక్‌బెల్ట్‌లు వస్తాయని సినీనటుడు, అఖిల భారత కరాటే సంఘం ఛైర్మన్ సుమన్ అన్నారు. మంగళవారం హెచ్‌బీకాలనీ డ్రాగన్ ఫోర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, బెల్ట్ సాధించిన సీహెచ్.సతీష్‌కుమార్‌ను సత్కరించారు. ప్రతి ఒక్కరూ మార్షల్‌ఆర్ట్స్ నేర్చుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. త్వరలో నగరంలో జరిగే రాష్ట్రస్థాయి కరాటే పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చి, పోటీల గోడపత్రిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు, బి.సురేష్, జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, ఇతరులు ఉషారాణి, అనిల్ పాల్గొన్నారు.

సతీష్‌కుమార్‌ను సత్కరిస్తున్న సినీనటుడు సుమన్ తదితరులు

## వేణ్నీళ్లు లేక వెతలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: గడిచిన మూడేళ్లతో పోల్చితే ఈ ఏడాది చలితీవ్రత విపరీతంగా పెరిగినట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అన్ని వర్గాలతోపాటు చంటి పిల్లలు, వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు. ఇందులో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది బాలింతల కోసమే. కాన్పుకోసం ఆసుపత్రులకు వచ్చిన వారికి వేడినీరు అందుబాటులో లేక వీరు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం.

ప్రస్తుతం చలితీవ్రత అధికంగా ఉండటంతో ఆసుపత్రుల్లో ఉన్న నీరు అధిక చల్లదనంతో ఉంటున్నాయి. దీంతో వీటిని వినియోగించడానికి బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. అవకాశం లేక చాలాచోట్ల ఇదే నీటిని వాడుతూ అవస్థలు పడుతున్నారు. ఆసుపత్రుల్లో గీజర్, హీటర్ సదుపాయం ఉంటే వారికి వేడి నీరు అందుబాటులో ఉంటుంది. తాగేందుకు వేడి నీరు లభించడం లేదు.

ఇంటినుంచి తెచ్చిన నీటిని చూపుతున్న సహాయకులు

వైద్య విధాన పరిషత్ పరిధిలో జిల్లాలో ఎనిమిది ఆసుపత్రులు ఉన్నాయి. ఇందులో ఒకటి జిల్లా ఆసుపత్రి కాగా, మరొకటి ఏరియా ఆసుపత్రి. మిగిలినవన్నీ 30, 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాలు. నిత్యం ఆయా వైద్యాలయాలకు వేలాది మంది వైద్యం కోసం వస్తుంటారు. ఇక నెలకు కాన్పులు వందల సంఖ్యలో జరుగుతుంటాయి. సాధారణ కాన్పు అయితే రెండు, మూడు రోజులపాటు, శస్త్రచికిత్స జరిగిన వారిని వారం రోజులపాటు ఆసుపత్రిలోనే ఉంచి పర్యవేక్షిస్తారు. వీరికి కుటుంబ సభ్యులు కేవలం వేడినీటిని మాత్రమే ఇస్తుంటారు.

దూర ప్రాంతాల నుంచి వచ్చే వారంతా తమ గ్రామాల నుంచి నీటిని సీసాలతో తెచ్చి ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసుపత్రుల అభివృద్ధిపై దృష్టి సారిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆసుపత్రుల్లో వేడినీరు అందించగలిగేలా అధికార యంత్రాంగం దృష్టి చేస్తే ఈ చలికాలంలో చాలామందికి మేలు జరుగుతుంది.

**గడిచిన మూడు నెలల్లో కాన్పుల వివరాలు**

| ఆసుపత్రి | కాన్పులు |
|---|---|
| అనకాపల్లి | 1114 |
| నర్సీపట్నం | 917 |
| కె.కోటపాడు | 86 |
| కోటవురట్ల | 68 |
| నక్కపల్లి | 102 |
| ఎలమంచిలి | 97 |
| వి.మాడుగుల | 21 |
| చోడవరం | 88 |

**నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు..:** అనకాపల్లి ఆసుపత్రిలో వాడుకోడానికి, తాగడానికి వేడి నీటి కోసం అవసరమైన ఏర్పాట్లు చేశాం. అన్ని ఆసుపత్రుల్లోనూ ఇదే తరహాలో గీజర్లు, తాగేందుకు వేడినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని సూచనలు చేశాం. దీనిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయి. నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు. వేడినీటి సదుపాయం విషయాన్ని కాన్పు గదిలో ఉన్న వారికి తెలియజేయాలి. – ఎస్.శ్రీనివాసరావు, డీసీహెచ్

## నేటి నుంచి హోంమంత్రి పర్యటన

పాయకరావుపేట, న్యూస్‌టుడే: హోంమంత్రి వంగలపూడి అనిత నియోజకవర్గంలో మూడు రోజులపాటు ఉండనున్నారు. తన నివాసం వద్దే సంక్రాంతి సంబరాలు జరుపనున్నారు. ఈ మేరకు నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలో మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద వేడుకలకు ఏర్పాట్లు చేశారు. భోగి రోజున ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. పాయకరావుపేటలో అన్న క్యాంటీన్‌ను గురువారం ప్రారంభించనున్నారు. కనుమ రోజు శుక్రవారం కోటవురట్ల మండలం అణుకులో గ్రామస్థులతో కలిసి సామూహిక భోజనాలు చేయనున్నారు.

## పెట్రోలు దొంగలు

పైపులాగి పెట్రోలు చోరీ చేసి..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో ద్విచక్ర వాహనాల్లో పెట్రోలు చోరీ పెరుగుతోంది. ఇంటి ముందు నిలిపిన వాహనాల నుంచి రాత్రి సమయాల్లో పెట్రోలు చోరీకి పాల్పడుతున్నారు. సాధారణంగా ఇళ్ల ముందు వాహనాలు నిలుపుతుంటారు. స్థలాభావ సమస్యతో ఖాళీ ప్రదేశాల్లో పార్కింగ్ చేసే వాహనాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలు చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. మద్యం, గంజాయికి అలవాటు పడిన కొందరు యువకులు పెట్రోలు చోరీ చేస్తున్నారు. నెహ్రూచౌక్ దిలో సోమవారం రాత్రి మూడు ద్విచక్రవాహనాల నుంచి పెట్రోలు చోరీచేశారు. గవరపాలెం. విజయరామరాజుపేట, లక్ష్మీదేవిపేట, మళ్లవీధిలో ఈ సమస్య ఉంది. లీటరు పెట్రోలు రూ.110 వరకు ఉండగా సగం ధరకే దీనిని అమ్ముతున్నారు. ఈ చోరీలపై పోలీసులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి వీటిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## కోడి పందేల బరుల తొలగింపు

స్పందనకు వందనం

టెంట్లు తీయిస్తున్న ఎస్సై విభీషణరావు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: అడ్డురోడ్డులో ఏర్పాటుచేసిన కోడి పందేల బరుల తొలగింపునకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఇక్కడ వీటి నిర్వహణకు ముందస్తుగా బరులు ఏర్పాటు చేస్తున్నారని 'ఈనాడు' లో ఈ నెల 12న 'కోడిపందేలకు బరులు సిద్ధం' అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో మంగళవారం సీఐ రామకృష్ణ, ఎస్సై విభీషణరావు బరుల వద్దకు వెళ్లి టెంట్లు తొలగించారు. కోడి పందేలు, జూదాల నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేవని, ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రామకృష్ణ హెచ్చరించారు.

## సింహగిరిపై గోదా శ్రీరంగనాథుల కల్యాణం నేడు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై నెల రోజులుగా జరుగుతున్న ధనుర్మాసోత్సవాలు బుధవారం గోదా శ్రీరంగనాథుల పరిణయోత్సవంతో వైభవోపేతంగా పరిసమాప్తం కానున్నాయి. భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం జరిగే గోదా కల్యాణానికి అధికారులు ఆలయంలో విశేష ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు దేవేరులతో వేణుగోపాలుడి అలంకరణలో స్వామివారు, ఆళ్వారాచార్యులతో గోదాదేవి అమ్మవారు వేర్వేరు పల్లకిలో సింహగిరి మాడవీధుల్లో తిరువీధిగా వస్తారు. పడమర మాడవీధిలోని జోడుభద్రాల వద్ద స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు ఉత్సవం వేడుకగా జరుగుతుంది. అనంతరం గ్రామ తిరువీధిలో దేవతామూర్తులు ఆలయంలోకి చేరుకుంటారు. సాయంత్రం 5 గంటల నుంచి ఆలయంలో గోదా శ్రీరంగనాథుల కల్యాణోత్సవం ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. కల్యాణంలో పాల్గొనే భక్తులు రూ.వెయ్యి టికెట్లు కొనుగోలు చేసి భాగస్వాములు కావొచ్చని తెలిపారు. టికెట్లు తీసుకున్న భక్తులు సాయంత్రం 4.30 గంటలకు ముందే ఆలయం వద్దకు చేరుకోవాలని సూచించారు.

ఆలయంలో పుష్పాలంకరణ

- భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాచలం క్షేత్రంలో బుధవారం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన రాజగోపురం ఎదురుగా భారీఎత్తున భోగి మంట ఏర్పాటు చేశారు. మాడవీధుల్లో గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా పూరిళ్లు, పశువుల పాకలు, మేలుజాతి పశువుల ప్రదర్శన, జానపద కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అప్పన్న స్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలు, పుష్పాలతో అలంకరించారు. సంక్రాంతి శోభ వెల్లివిరిసేలా మాడవీధులను అలంకరించారు.
- భక్తుల రద్దీ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు నీలాద్రి ద్వారం వద్ద నుంచి లఘు దర్శనాలు మాత్రమే కల్పిస్తామని ఈవో తెలిపారు. మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల వరకు పవళింపు నేపథ్యంలో భక్తులకు దర్శనాలు నిలిపివేస్తామని తెలియజేశారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు పదోన్నతి

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని 29 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్పు చేశారు. ఆయా కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యకర్తలకు పదోన్నతి కల్పించారు. మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మంగళవారం వారికి పదోన్నతి పత్రాలు అందజేశారు. వీరి వేతనం రూ.7 వేల నుంచి రూ.11,500కి పెరిగింది. నాతవరం మండల తెదేపా అధ్యక్షుడు వెంకటరమణ, సీడీపీవోలు రమణి, శ్రీగౌరి పాల్గొన్నారు.

పదోన్నతి పత్రాలు అందజేస్తున్న కౌన్సిలర్ పద్మావతి


**APS RTC**

పల్లె వెలుగు

**టెండరు ప్రకటన**

అనకాపల్లి జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు, ఖాళీ స్థలములలో వ్యాపారములు చేసుకొనుటకు అనుభవం, ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు/ సంస్థల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.17-01-2026 నుండి తేది.23-01-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. మరియు తేది.24-01-2026న మ॥12.00 గం॥ల వరకు అనకాపల్లి డిపో నందు మాత్రమే అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.24-01-2026న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, అనకాపల్లి నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం. JA/797(01)/2026-DPTO/AKP, తేది: 13-01-2026 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, అనకాపల్లి.


## వనం.. తీరానికి రక్షణహారం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: సముద్రం నుంచి వీచే బలమైన గాలులకు తీరప్రాంతం తరచూ చిగురుటాకులా వణికిపోతుంది. తుపానుల సమయంలో గంటకు 100 కి.మీ.పైగా వేగంతో ఈదురుగాలులు వీస్తుంటాయి. వీటితో గ్రామాల్లో తీవ్ర నష్టం వాటిల్లుతుంది. గాలుల తీవ్రతకు అడ్డుకట్ట వేసే దిశగా రాష్ట్రప్రభుత్వం దృష్టి సారించింది. ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీరప్రాంతంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

ఉమ్మడి విశాఖ జిల్లాలో పాయకరావుపేట మండలంలోని పాల్మన్‌పేట నుంచి భీమునిపట్నం వరకు సుమారు 132 కి.మీ. తీర ప్రాంతం విస్తరించి ఉంది. సముద్రం చెంతనే 65కి పైగా గ్రామాలున్నాయి. గాలుల నుంచి రక్షణకు 15 ఏళ్లక్రితం పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, రాంబిల్లి, అచ్యుతాపురం తదితర మండలాల పరిధిలోని గ్రామాల్లో వనాల పెంపకం చేపట్టారు. ఇందుకోసం వన సంరక్షణ సమితులు (వీఎస్ఎస్) ఏర్పాటు చేసి దీనిలో మత్స్యకారులకు ప్రాధాన్యమిచ్చారు. పాల్మన్‌పేట, రత్నాయంపేట, రాజవరం, గజపతినగరం, వెంకటనగరం సహా తీరప్రాంత మండలాల పరిధిలో షెల్టర్ బెల్టు భూముల్లో సరుగుడు మొక్కల పెంపకం చేపట్టారు. కొన్ని చోట్ల తీరం వెంబడి తాటి వనాలు నాటారు. ఎస్.రాయవరం పరిధిలో ఇప్పటికీ మడ మొక్కలు కనిపిస్తాయి. ఇవన్నీ తీరప్రాంతం కోతకు గురికాకుండా రక్షణగా నిలుస్తున్నాయి. సముద్రం నుంచి వీచే గాలుల తీవ్రతను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. చెట్ల పెంపకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని కొంత ప్రభుత్వం, మరికొంత సభ్యులకు ఇవ్వాలని నిర్ణయించారు. అయితే ఈ లక్ష్యం నెరవేరలేదు. తోటలు ఎదిగినా సకాలంలో వేలం వేయలేదు. వీటిపై అక్రమార్కుల కన్ను పడి తరిగిపోయాయి. ఆదాయం రాకపోవడంతో వనసంరక్షణ సమితులు నిస్తేజంగా తయారయ్యాయి. తీరంలో సహజరక్షణ వ్యవస్థ ప్రాధాన్యాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం మళ్లీ సరుగుడు, తాటి వనాలు, మడ అడవుల పెంపకంపై దృష్టి సారించాలని నిర్ణయం తీసుకుంది. దీనికోసం ఏయే ప్రాంతాల్లో వనాలు చేపట్టాలనే దానిపై త్వరలోనే ప్రతిపాదనలు తీసుకోనున్నారు.

రాజానగరం వద్ద తీరప్రాంతంలో తాటిచెట్లు

## నేతల పేర్లతో జాతరలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాల్లో దివంగతులైన పెద్దలను తలుచుకోవడం ఆనవాయితీ. మాజీ రాజ్యసభ సభ్యులు వీవీ రమణ రైతు బాంధవునిగా పేరు పొందారు. తుమ్మపాల చక్కెర కర్మాగారం సహకార రంగంలో ఏర్పాటు చేసింది అయనే. స్థానిక చినరామస్వామి కోవెల ప్రాంతంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఏటా కనుమ రోజున ఆయన పేరున ఇక్కడ జాతర నిర్వహిస్తారు.

- సంక్రాంతి సందర్భంగా సత్తెమ్మతల్లి ఆర్చి వద్ద మునసబు బంగ్లా ప్రాంతంలో రావుబహదూర్ బుద్ద మహాలక్ష్మినాయుడు పేరుతో జాతరను నిర్వహిస్తారు. ఈయన పురపాలక సంఘం ఛైర్మన్‌గా, గౌరీ సేవా సంఘం జాతీయ అధ్యక్షునిగా పనిచేశారు. ఆయన హయాంలో అనేక ప్రాంతాల్లో సిమెంటు రహదారులు ఏర్పాటు చేశారు. పురపాలక సంఘం అధ్యక్షునిగా పనిచేసిన దాడి భోగలింగేశ్వరరావు, గ్రామ పెద్ద కొణతాల జగన్నాథం నాయుడు పేర్లతో భోగి రోజుతీర్థాలు నిర్వహిస్తారు. పండగ మూడు రోజులు నేతల పేర్లతోనే పట్టణంలో జాతర్లు నిర్వహించడం ఆనవాయితీ.

వీవీ రమణ

దాడి భోగలింగం

## చలిమంటలో గాయపడిన వృద్ధురాలి మృతి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: చలిమంటకాగుతూ గాయపడిన చోడిపల్లికి చెందిన అంజల సింహాచలం (71) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. డిసెంబర్ 18న ఇంటి వద్ద చలిమంట కాగుతున్న సమయంలో మంటలు చీరకు అంటుకోవడంతో ఈమె తీవ్రంగా గాయపడింది. బంధువులు విశాఖ కేజీహెచ్‌లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఈమె కుమారుడు అంజల గౌరీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ కె.నర్సింగరావు తెలిపారు.

సింహాచలం

### మేహాద్రి రిజర్వాయర్‌లో..

చింతల అగ్రహారం (వేపగుంట), న్యూస్‌టుడే: మేహాద్రి రిజర్వాయరులో మునిగిపోయి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పెందుర్తి పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చింతలగ్రహారం గ్రామానికి చెందిన కర్రి లక్ష్మీనారాయణ(37) ఓ ప్రైవేటు ఇంజినీరింగు కళాశాలలో బస్ డ్రైవరుగా పని చేసేవారు. కొద్ది రోజులుగా మానసిక పరిస్థితి బాగోలేక కుటుంబీకులు వైద్య పరీక్షలు చేయిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు అంతా వెతికారు. అయినా ఫలితం లేదు. మంగళవారం ఉదయం జాలర్లు చేపల వేటకు వెళ్లేసరికి రిజర్వాయరు ఒడ్డున మృతదేహం కనిపించింది. వెంటనే కుటుంబీకులకు సమాచారం అందించారు. ఎస్ఐ స్వామినాయుడు సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. స్నానం చేస్తుండగా మునిగి చనిపోయినట్లు భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుడికి భార్య శాంతి, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కర్రి లక్ష్మీనారాయణ

## న్యాయం చేయాలని వివాహిత బైఠాయింపు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మాకవరపాలెంకు చెందిన ఓ వివాహిత న్యాయం చేయాలంటూ మంగళవారం ఇంటి ముందు బైఠాయించారు. ఇంట్లో 11 తులాల బంగారం పోవడంతో తనను అనుమానించి కుటుంబ సభ్యులు బయటకు పంపారంటూ ఆమె ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో అధికారులకు ఫిర్యాదు చేశారు. బంగారం దొరికే వరకు ఇంట్లోకి రావద్దంటూ 15 రోజుల కిందట భర్త తిరపతయ్య గుప్త బయటకు పంపడంతోపాటు చెడుగా ప్రచారం చేస్తున్నారని వాపోయారు. జీవితంపై విరక్తి చెంది మూడు రోజుల కిందట బలవన్మరణానికి యత్నించినట్లు పేర్కొన్నారు. బంగారం దొంగ ఎవరో తెలిసే వరకు ఇంట్లో ఉంటానని చెప్పినా పట్టించుకోకుండా తలుపులు మూసి తాళం వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. సమాచారం అందుకున్న ఎస్సై దామోదరనాయుడు అక్కడకు చేరుకుని ఆమెతోపాటు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పెద్దల సమక్షంలో పరిష్కరిస్తామని, కొంత సమయం కావాలని వారు గడువు కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే కేసు నమోదు చేసి విచారణ చేపడతామని ఎస్సై స్పష్టం చేశారు.

ఇంటి ముందు బైఠాయించిన రజిని

## ద్విచక్ర వాహనాల చోరీ.. ముగ్గురి అరెస్టు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. పెనుగొల్లులో గత నెలలో ద్విచక్ర వాహనం చోరీకి గురైందన్న ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తుండగా, రాజమహేంద్రవరానికి చెందిన కొసిరెడ్డి ప్రేమ్ కుమార్, మరో బాలుడితో కలిసి దొంగలించిన ద్విచక్ర వాహనంపై ఉండగా అడురోడ్డులో పట్టుకున్నట్లు తెలిపారు. వీరిద్దరూ ఎలమంచిలిలో ఒక ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసి, వస్తూ పెనుగొల్లులో మరో ద్విచక్ర వాహనాన్ని చోరీ చేశారని తెలిపారు. వీటిని ఏజెన్సీ ప్రాంతంలో విక్రయించి, గంజాయి కొనేందుకు వెళ్తుండగా అడ్డురోడ్డులో పట్టుబడ్డారని తెలిపారు. ప్రేమ్ కుమార్‌పై పది, మైనర్ బాలుడిపై 18 కేసులు ఉన్నట్లు గుర్తించామని సీఐ తెలిపారు.

### అనకాపల్లిలో..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ద్విచక్ర వాహనం చోరీ చేసిన విజయనగరం జిల్లా జామి మండలం అలమండ గ్రామానికి చెందిన ఎ.కుమార్‌ను మంగళవారం అరెస్ట్ చేసినట్లు పట్టణ ఎస్సై అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. గత ఏడాది జూన్ 17న ఇక్కడి ఎన్టీఆర్ క్రీడా మైదానం వద్ద ద్విచక్ర వాహనాన్ని చోరీ చేశాడన్నారు.

**చికెన్ ధరలు** (కిలోకి - రూ.లలో)

| | వెన్‌కాబ్ | బ్యాగ్ |
|---|---|---|
| ఫారం గేటు | 143 | 140 |
| లైవ్ | 170 | 160 |
| డ్రెస్‌డ్ | 247 | 290 |
| స్కిన్‌లెస్ | 281 | 300 |

**EENADU Classifieds**

**BUSINESS SERVICES**

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

**PEOPLE CARE**

**OLD AGE HOME**

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

శ్రీనిజ ఓల్డ్‌ఏజ్ హోమ్:వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్‌ఏసీ రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు రామటాకీస్. PG for Ladies also ✆8919106992, 9059595022

**REAL ESTATE**

**FLAT FOR SALE**

**GAJUWAKA**

Gajuwaka & Aganampudi Flat for Sale 2 BHK & 3 BHK Available East & West Facing. Contact: 9100682263.

**3 BHK IN GAJUWAKA READY TO MOVE CHINNAGANTYADA NEAR CMR CENTRAL ✆8977999861**

**PENDURTHI**

2BHK 1000 Sft. & 3BHK 1260 Sft. Police Station, Pendurthi Jn. Zudio Backside Brundavan Garden. 8886216096, 9393108858.

**SEETHAMMADHARA**

East Facing 3BHK 5th floor fully furnished 2000 SFT, car parking & all amenities. Near Alluri Statue. Ph: 8639774647

Rs.7,500/sft 3BHK Smart Flat 2450sft Google Automation, Touch Swiches, Glass lift, Generator, 2 parking. Ph: 7893126804

**GENERAL**

Chinawaltair Road Opp. 3Town Police Station 3BHK E/W 1539 Sft. Ready to Occupy in 3 Months Contact: 9573493811.

**FLAT FOR SALE 1225 SFT (UDS-60 SQ. YDS) 2 BHK S/F, 1st FLOOR @ BALAJINAGAR OPP: AU 9959577800, 9492121361**

**HOUSE FOR SALE**

**SIMHACHALAM**

New 3BHK Duplex House W/F Ready to occupy @ 89,50,000/- 1KM from Simhachalam, Towards Koneru Rd. 9550234666; 8019141014.

**LAND FOR SALE**

**BHOGAPURAM**

భోగాపురం ఇంటర్నేషనల్‌ఎయిర్‌పోర్ట్ మరియు తర్లువాడ గూగుల్‌డేటా సంస్థ ఏరియాలలో ఓపెన్ ప్లాట్స్, ఎకరాల్లో భూములకు సంప్రదించండి 9666530999, 9494359689

**TUNI**

తుని డిగ్రీ కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 9611600611, 9848582586.

**GENERAL**

పూసపాటిరేగా 'మం' గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తారోడ్డుఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట & 4ఎకరాలు కొబ్బరితోట అమ్మకం ✆ 9440255187

**PLOT FOR SALE**

**ANAKAPALLI**

Rebaka (Anakapalli to Sabbavaram Highway) Just 300 Meters, 800 Sq.yds. Cost: 12,000/- per Sq.yard. Negotiable. ✆ 9100682263.

**BHOGAPURAM**

CMR Gold Fields @ Savaravilli-Jn towards Sun-ray resort road premium Plots E/N facing 251, 267, 402, 533 Sq.yds 8309646918.

Rs.19000/- Per Sqy Bhogapuram Airport Highway Facing Layout 267 Syd. N/W Corner App. Plot Urgent Sale. ✆ 9348738659.

**HOUSE PLOTS FOR SALE** SQYD 7500/-10 KM TO BHOGAPURAM AIRPORT, 2KM TO JONNADA RINGROAD, NEAR 4 ENG COLLAGES,BT ROAD APPROACH,GVMC LIMITS, BHEEMIL SRO VIZAG DISTRICT DIRECT OWNER SALE 8009777977

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ & NH16కి అతి చేరువలో క్లబ్ హౌస్, స్విమింగ్‌పూల్ సదుపాయాలతో VMRDA ఇళ్ల స్థలాలు తక్కువ ధరలో 9949135149.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

Rs.13999/- Per Syd భోగాపురం ఎయిర్‌పోర్ట్ టోల్‌గేట్ దగ్గర హైవే ఫేసింగ్ లేఅవుట్లో 202 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకం. ✆ 7780354216

**KOTHAVALASA**

Rs.8999/- చ॥గ॥ కొత్తవలస SUB రిజిస్ట్రార్ ఆఫీసుకి 2KMలో గూగుల్ సెంటర్‌కి వెళ్లే రోడ్డులో 222 చ॥గ॥ N/E కార్నర్ VUDA ప్లాట్ అమ్మకం. 9603434344

**TAGARAPUVALASA**

విశాఖజిల్లా, తగరపువలస రఘు ఇంజినీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

**TUNI**

తుని డి.మార్ట్‌కి ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆96116 00611, 98485 82586.

**GENERAL**

200 Sq.y. East Facing Plot in SVN Layout Near Saraswati Temple, Vizianagaram. Direct Parties only. ✆ 9121782266.

**HOUSE PLOTS FOR SALE** SQYD 7500/-10 KM TO BHOGAPURAM AIRPORT, 2KM TO JONNADA RINGROAD, NEAR 4 ENG COLLAGES,BT ROAD APPROACH,GVMC LIMITS, BHEEMIL SRO VIZAG DISTRICT DIRECT OWNER SALE 9114911473

తుని డి.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

**CONSULTANCY**

**GENERAL**

VZM, VSP, SKLM పరిసర ప్రాంతాలలో ఇండ్లు, ఇండ్ల స్థలములు, పొలములు అమ్మాలన్నా/ కొనాలన్నా సం॥ ✆ 9949039539, 9440316862.

**TO LET**

**COMMERCIAL**

**MADDILAPALEM**

3BHK commercial flat for rent at prime locality JSR residency, Maddilapalem High way, Nr.Satyam Jn., ✆ 8500340656.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

# అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

### తెరపై ఈనాడు

రాజా: **రాజాసాబ్**, రామచంద్ర, పర్తిసాయి: **మనశంకర వరప్రసాద్‌గారు,** వెంకటేశ్వర: **భర్త మహాశయులకు విజ్ఞప్తి,** సత్యనారాయణ స్క్రీన్‌1: **అనగనగా ఒకరాజు,** స్క్రీన్‌2: **మన శంకర వరప్రసాద్‌గారు,** షిర్డిసాయి: **నారీనారీ నడుమమురారి**
**అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **మన శంకర వర ప్రసాద్‌గారు** స్క్రీన్-2:**రాజాసాబ్**

## డీఏ బకాయిల చెల్లింపుతో ఉద్యోగులకు ప్రయోజనం

**పాయకరావుపేట, న్యూస్‌టుడే:** ప్రభుత్వం సంక్రాంతి కానుకగా ఉద్యోగులకు డీఏ బకాయిల చెల్లింపు వల్ల ఎంతో ప్రయోజనం చేకూరిందని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దడాల శ్రీదేవి పేర్కొన్నారు. ఆమె ఇక్కడ నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉపాధ్యాయుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. పీఆర్‌సీ ముగిసి రెండున్నర ఏళ్లు అవుతోందని, కొత్తది అమలు చేయాలని కోరారు. 30 శాతం మధ్యంతర భృతిని అందించాలని శ్రీదేవి కోరారు.

## అందుబాటులోకి అన్న క్యాంటీన్

**పాయకరావుపేట, న్యూస్‌టుడే:** అన్న క్యాంటీన్ సంక్రాంతి కానుకగా అందుబాటులోకి రానుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హోంమంత్రి వంగలపూడి అనిత రూ.61 లక్షల నిధులతో దీన్ని నిర్మించారు. పనులను శరవేగంగా పూర్తి చేశారు. అన్ని వసతలు సమకూరాయి. సంక్రాంతి రోజు గురువారం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. క్యాంటీన్ అందుబాటులోకి వస్తే పేదలకు రూ.అయిదుకే భోజనం అందనుంది.

పేటలో నిర్మించిన అన్నక్యాంటీన్

## అవీఇవీ

### జిల్లాస్థాయి డ్యాన్స్ పోటీలకు ఆహ్వానం

**అచ్యుతాపురం, న్యూస్‌టుడే:** కనుమ పండగ సందర్భంగా పూడిమడకలో జిల్లాస్థాయి డ్యాన్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మేరుగు శంకర్ తెలిపారు. 16 ఏళ్లలోపు వయస్సు ఉండేవారు ఈ పోటీలకు హాజరుకావచ్చన్నారు. గ్రూప్, సోలో డ్యాన్స్ పోటీలను నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందిస్తామన్నారు. ఆసక్తిగలవారు 98497 20914, 95503 56821 నంబర్లకు ఫోనుచేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

### సరకుల పంపిణీ

**ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే:** ఎయిడ్స్‌తో బాధపడుతున్న రోగులకు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ రాజాన శేషు సరకులు అందచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో కొండలరావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

**కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే:** కుంచంగి, దిబ్బపాలెం, పిసినికాడ పంచాయతీల పరిధిలో సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కర్రి బాబి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాము పంపిణీ చేశారు. నాయకులు గణేష్, సూరి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

### బాధితుడికి చేయూత

**ఎలమంచిలి, న్యూస్‌టుడే:** చెట్టు నుంచి జారిపడి మంచాన పడిన పెటికెప్పలకు చెందిన పందిరి రమణకు జిల్లా యాదవ సంక్షేమ సంఘం నిత్యావసర సరకులతో పాటు నగదును మంగళవారం రాష్ట్ర యాదవకార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు, జిల్లా అధ్యక్షులు భీశెట్టి నిశాన బాబూరావు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వియ్యపు సత్తిబాబు, గోపి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### కూండ్రంలో ఎడ్ల బళ్ల పరుగు పోటీలు

**కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే:** కూండ్రం గ్రామంలో చిన రామాలయ తీర్థంలో భాగంగా గురువారం జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల పరుగు పోటీలు జరుగుతాయని కమిటీ ప్రతినిధులు నందారపు సూరిబాబు, పచ్చికూర రాము, జెట్టి అప్పారావు తెలిపారు. విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామన్నారు.

### గడ్డి ట్రాక్టర్ బోల్తా.. నిలిచిన ట్రాఫిక్

**అచ్యుతాపురం, న్యూస్‌టుడే:** కొండకర్ల-చూచుకొండ రోడ్డులో ఉప్పవరం వద్ద మంగళవారం గడ్డి రవాణా చేసే ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో కిలోమీటర్ వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. సెజ్ ఉద్యోగుల బస్సులు, మహిళా కార్మికుల వాహనాలు నిలిచిపోయి ఇబ్బందిపడ్డారు. ట్రాక్టర్‌ను పొక్లెయిన్ ద్వారా తొలగించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించడానికి గంటకుపైగా సమయం పట్టింది.

### 11 మంది జూదరుల అరెస్టు

**రాంబిల్లి:** లోవపాలెం, వాడపాలెం గ్రామాల్లో మంగళవారం జూద శిబిరాలపై దాడి చేసి 11 మందిని అరెస్టు చేశామని సీఐ సీహెచ్ నరసింగరావు తెలిపారు. వీరి నుంచి రూ.20,380 నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

### పంచాయతీ కార్మికులకు వితరణ

**మునగపాక:** మునగపాక పంచాయితీ కార్మికులకు, సిబ్బందికి సామాజిక కార్యకర్త ఆడారి సన్యాసిరావు మంగళవారం సంక్రాంతి కానుకలు అందజేశారు. 20 మంది కార్మికులకు వీటిని పంపిణీ చేశారు.

### పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం

**రాంబిల్లి:** పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాడనర్సాపురంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా పాస్టర్ ఎం.సుధీర్, కార్యదర్శిగా వి.సుదర్శన్, కోశాధికారిగా కె.విజయ్‌లను ఎన్నుకున్నారు.

### గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

**ఎస్.రాయవరం:** కొరుప్రోలు జడ్పీ ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు పడాల నానాజీ (54) మంగళవారం తెల్లవారుజామున విశాఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. నానాజీ మృతదేహానికి డిప్యూటీ డీఈఓ అప్పారావు, ఏపీటీఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## సంపద వట్టిమాటే..

**పాయకరావుపేట, న్యూస్‌టుడే**

చెత్త నుంచి సంపద తయారు చేయాలనే ఉదాత్తమైన లక్ష్యానికి అధికారుల ఉదాసీనత తూట్లు పొడుస్తోంది. ప్రభుత్వం దీని ప్రాధ్యానం తెలియజేసేందుకు నిరంతరం అప్రమత్తం చేస్తున్నా అధికారులు ఆచరణలో విఫలమవుతున్నారు. దీంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా రోడ్లపై చెత్త తాండవిస్తోంది. మరో పక్క సంపద కేంద్రాలు ఉత్సవ విగ్రహాలుగా మిగులుతున్నాయి.

గోపాలపట్నంలోని సంపద తయారీ కేంద్రం

నియోజకవర్గంలోని పాయకరావుపేట, కోటవురట్ల, నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల పరిధిలో సుమారు 75 సంపద తయారీ కేంద్రాలను సుమారు రూ.8 కోట్లు వెచ్చించి నిర్మించారు. గ్రామాల్లో చెత్త సేకరణకు ప్రతి వెయ్యి మంది జనా

**ఏది స్ఫూర్తి..**

భాకు ఒక హరిత రాయబారిని నియమించారు. మేజర్ పంచాయతీ పాయకరావుపేటలో వంద మందికిపైగా పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు. నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల తదితర గ్రామాల్లోనూ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

✦ తడి, పొడి చెత్తను నిల్వ చేసేందుకు వీలుగా కేంద్రాల వద్ద తొట్టెలు ఏర్పాటు చేశారు. వీటిద్వారా వర్మీకంపోస్టు తయారీకి శ్రీకారం చుట్టారు. ఆదిలో అక్కడక్కడ పని చేసినా క్రమేపీ నెలకోసారి కేంద్రాలకు వెళ్లి ఫొటోలు తీసుకోవడానికే అధికార యంత్రాంగం పరిమితమైంది. వేంపాడు, నక్కపల్లి, ఎస్.రాయవరం వంటి చోట్ల కేంద్రాల నిర్వహణ సక్రమంగానే చేపట్టారు. అయితే వర్మీకంపోస్టు కొనుగోలుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఈ కేంద్రాలు క్రమేణా మూలకు చేరాయి. ఎక్కడ చూసినా తొట్టెలు, సంపద తయారీకేంద్రాలు నిరుపయోగంగా మారాయి. పాయకరావుపేటలో చెత్త సేకరణ వాహనాలు, రిక్షాలు, ప్లాస్టిక్ కటింగు యంత్రాలు పాడయ్యాయి. చెత్త నుంచి సంపద వట్టిమాటగానే మిగిలింది.

## పొంచి ఉన్న ముప్పు

మండలంలోని అమలాపురం-బోయపాడు మార్గంలో ప్రధాన రహదారిపై భారీ గుంత ఏర్పడటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దీంతో వాహన రాకపోకలు పెరిగాయి. ఈ క్రమంలోనే తమ్మయ్యపేట వద్ద కల్వర్టు దెబ్బతింది. కల్వర్టు ప్రాంతంలో రోడ్డుకు ఓ వైపు అంచున భారీ గుంత పడింది. ఇది దగ్గరకు వస్తే తప్ప ఎవరికీ కనిపించడంలేదు. రోడ్డులో పగలు, రాత్రుళ్లు వాహన రాకపోకలు సాగుతుంటాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఇందులో పడి గాయపడ్డ సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇక ప్రయాణికులతో వెళ్లే ఆటోలు, భారీ వాహనాలు ఇందులో పడితే ప్రమాద తీవ్రత పెరిగి జరిగే నష్టం అధికంగా ఉంటుందనడంలో సందేహంలేదు. ఈ గుంత వద్ద హెచ్చరిక బోర్డులు లేవు. అధికారులు ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నక్కపల్లి

రహదారి అంచునే భారీ గుంత

## వాల్వ్ నుంచి వృథాగా తాగునీరు

గోపాలపట్నం నుంచి పెంటకోట గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే పైపులైను వాల్వ్ నుంచి నిత్యం తాగునీరు వృథాగా పోతోంది. ఈ కారణంగా వాల్వ్ పరిసరాలు నాచుపట్టి అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. ఈ నీటినే పశువులు తాగుతున్నాయి. దీంతో జలాలు కలుషితం అవుతున్నాయి. రోగాల ముప్పు పొంచి ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. అధికారులు సమస్యపై దృష్టిసారించి నీటి వృథాను అరికట్టి వాల్వ్ వద్ద శుభ్రం చేయించాలని సమీప గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పాయకరావుపేట గ్రామీణం

## స్తంభాలపై అల్లుకుంటున్న నిర్లక్ష్యం

విద్యుత్తు స్తంభాలపై పిచ్చిమొక్కలు, పాదులు అల్లుకుంటున్నాయి. పట్టణంలోని పాత పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న సరయ్య చెరువు పక్క ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్తు స్తంభాలపైకి పాదులు పెరిగిపోయాయి. చిన్న సైజు చిట్టడివిని తలపిస్తోంది. దీనివల్ల స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి జంగిల్ క్లియరెన్సు చేపట్టాలి. – న్యూస్‌టుడే, పాయకరావుపేట

## నిధుల్లేక.. కొలిక్కిరాక

బయ్యవరంలో నిలిచిపోయిన రైతుసేవా కేంద్రం

బయ్యవరంలో రైతు సేవా కేంద్రం పనులు నిధుల్లేక నిలిచిపోయాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ. 20 లక్షలతో ఈ భవన నిర్మాణాన్ని చేపట్టారు. నిధులు మంజూరు కాకపోవడంతో మధ్యలోనే పనులను ఆపేశారు. ఇదే పరిస్థితి లైనుకొత్తూరు, ఏటికొప్పాకలో ఉంది. ఈ విషయమై ఏఈ శశి స్పందిస్తూ నిధులు మంజూరుకాగానే వీటిని పూర్తి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఎలమంచిలి గ్రామీణం

## వీధి రోడ్ల నిర్వహణ ఇలాగేనా?

నియోజకవర్గ కేంద్రం పేటలో వీధి రోడ్ల నిర్వహణ మేడిపండు చందంగా మారింది. సిమెంట్ రోడ్లపై ప్రయాణం పట్టణ వాసులకు నరకాన్ని చూపిస్తోంది. పట్టణంలోని ముస్లింవీధి, శెట్టిబలిజపేట, దుర్గానగర్, రాజీవ్‌నగర్‌కాలనీ తదితర చోట్ల రోడ్లు అధ్వానంగా మారాయి. ముస్లిం వీధిలో మురుగు పోయేందుకు రోడ్డు మధ్యలోనే తవ్వేశారు. దీంతో మురుగు రోడ్డుపైకి చేరుతోంది. గుంత దాటేందుకు వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి మురుగుగుంట ఇళ్ల చుట్టూ చేరుతోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో తవ్విన కాలువ స్థానంలో పైపు ఏర్పాటు చేయాల్సి ఉంది.
– న్యూస్‌టుడే, పాయకరావుపేట,

ముస్లిం వీధిలో రోడ్డు

## స్టీల్‌ప్లాంటుతో తిరుగులేని అభివృద్ధి

**నక్కపల్లి, న్యూస్‌టుడే:** నక్కపల్లి మండలంలో ఏర్పాటు కానున్న ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంటుతో ఇక్కడ తిరుగులేని అభివృద్ధి జరుగుతుందని తహసీల్దార్ ఆర్.నరసింహమూర్తి, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు తదితరులు వెల్లడించారు. సూరత్‌లోని ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంటు సందర్శించి వచ్చిన వీరంతా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం పర్యటన వివరాలను తెలిపారు. చుట్టుపక్కల ఎక్కడా పెద్దగా కాలుష్యం లేదన్నారు. టౌన్ షిప్‌లో విద్యం, వైద్య సదుపాయాలున్నాయని తెలిపారు. తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పీఏసీఎస్ ఛైర్మన్ బుజ్జి పాల్గొన్నారు.

### చేతిపంపుల నిర్మాణం

**నక్కపల్లి:** వేంపాడులో రెండు చేతిపంపుల నిర్మాణం చేపట్టారు. ఎంపీటీసీ సభ్యుడు కుంచె మధు మండల పరిషత్ నిధుల నుంచి వీటిని ఏర్పాటు చేశారు. తెదేపా నాయకులతో కలిసి వీటిని ప్రారంభించారు. ఉప సర్పంచి అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, కళ్లేపల్లి వెంకటపతిరాజు, కోన సాయి పాల్గొన్నారు.

## పార్కు అభివృద్ధి ఎప్పుడో..

పట్టణంలోని ఇందిరా కాలనీలోని ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న పార్కులో పచ్చదనం కరవైంది. విశాలమైన స్థలం ఉన్నప్పటికీ మొక్కల పెంపకంపై పంచాయతీ దృష్టి సారించడం లేదు. దీనిలో పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు ఏర్పాటు చేయలేదు. పెద్దలకు వాకింగు ట్రాక్ నిర్మించాల్సి ఉంది. ప్రహరీ లేకపోవడంతో దీనిలోకి మురుగు చేరుతోంది. పాలకవర్గం స్పందించి పార్కులో మొక్కలు పెంపకం చేపట్టాల్సి ఉంది. సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. దీని పక్కనే ఉన్న కాలువలోకి మురుగు చేరుతోంది. దీనివల్ల కాలనీ వాసులకు ఇక్కట్లు తప్పడం లేదు. వర్షాల సమయంలో ముంపు బారిన పడుతోంది. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పాయకరావుపేట

పచ్చదనం కరవైన ఇందిరాకాలనీలో పార్కు

## రైళ్లు.. రోడ్లు కిటకిట

**కలెక్టరేట్, నక్కపల్లి:** సంక్రాంతిని పురస్కరించుకుని అనకాపల్లి రైల్వేస్టేషన్ మంగళవారం ప్రయాణికులతో రద్దీగా మారింది. సింహాద్రి, జన్మభూమి, రత్నాచల్, తిరుమల, విశాఖ ఇలా రైళ్లు అన్నీ ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. ఆర్పీఎఫ్ పోలీసులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. వాహనాలతో నక్కపల్లి మండలం కాగిత టోల్‌ప్లాజా వద్ద రద్దీ ఏర్పడింది. రెండు మార్గాల్లోనూ సాయంత్రం వేళ కార్లు, బస్సులు అధిక సంఖ్యలో పరుగులు తీశాయి. కూడళ్లలో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పలేదు.

## ఉపాధి హామీ పథకంలో మార్పులతో పేదలకు మేలు

**పాయకరావుపేట, న్యూస్‌టుడే:** ఉపాధి హామీ పథకంలో మార్పులతో పేదలకు ఎంతో మేలు చేకూరనుందని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.రత్నభరత్ పేర్కొన్నారు. పట్టణంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలో లోపాలను సరిదిద్ది సరికొత్తగా అందుబాటులోకి తెచ్చారని చెప్పారు. దీనిపై గ్రామాల్లో విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టాలని సూచించారు. జనతా వారధి, మన ఊరు, మన జెండా కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని వివరించారు. జిల్లా పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వేముల రమణ, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పి.రాంబాబు, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గారా నాగేంద్ర, కలిగట్ల మూలాస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రత్నభరత్

**అచ్యుతాపురం, న్యూస్‌టుడే:** జగ్గన్నపేటలో మంగళవారం భాజపా మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజాన సన్యాసినాయుడు, షేక్ ఇబ్రహీం, షేక్ బాలాజీ, బొడ్డేటా నాగేశ్వరరావు, ఈశ్వర్‌ప్రసాద్, యర్ర వెంకటేశ్వర్, తురాయి శ్రీరాములు పాల్గొన్నారు.

## కుక్కలు.. బాబోయ్ కుక్కలు

ఎలమంచిలిలో వీధి కుక్కలు పెరిగిపోయాయి. ఓరుగంటి వారి వీధి, తులసీనగర్, పాత వీధి, ఎర్రవరం, పెదపల్లి గ్రామాల్లో వీటి బెడద పెరిఇంది. బాలికోన్నత పాఠశాల వీధిలో విద్యార్థులపై దాడి చేస్తున్నాయి. పలుమార్లు ఈ సమస్యలను పాలకవర్గ సమావేశంలో కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని వెంబడించి భయపెడుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఎలమంచిలి

ఎలమంచిలి బాలికోన్నత పాఠశాల వీధిలో..

మాట్లాడుతున్న సీనియర్ శాస్త్రవేత్త శైలజ

### నువ్వు సాగుపై రైతులకు శిక్షణ

**రాంబిల్లి:** నువ్వుల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని బీసీటీ-కేవీకే సీనియర్ శాస్త్రవేత్త శైలజ కుర్రా సూచించారు. హరిపురం బీసీటీ-కేవీకేలో మంగళవారం రబీ నువ్వుల సాగుపై మునగపా, రోలుగుంట మండలాల రైతులకు శిక్షణ ఇచ్చారు. సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్ రూపంలో భాస్వరాన్ని ఎకరాకు 50 కేజీలు ఆఖరి దుక్కిలో వేసుకోవాలని భూసార శాస్త్రవేత్త బుర్ల శ్రీహరిరావు సూచించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ హాజరయ్యారు.

## బూడిదతో ఇబ్బందులు

**నక్కపల్లి, న్యూస్‌టుడే:** జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం నుంచి పడిన బూడిదతో చోదకులకు ఇబ్బందులు తప్పడంలేదు. అడ్డురోడ్డు నుంచి నక్కపల్లి వచ్చే మార్గంలో మండల పరిషత్తు దాటిన తర్వాత ఓ లారీ నుంచి కొద్దిరోజుల కిందట భారీగా బూడిద పడింది. దీంతో ఇటుగా వెళ్లే వాహనాల కారణంగా ఇదంతా రోడ్డు మొత్తం పరుచుకుంది. ఫలితంగా వాహనాల గాలికి ధూళి రేగడంతో చోదకులు, ప్రయాణికుల కళ్లల్లో పడుతోంది. అధికారులు దీనిపై దృష్టి సారించి తక్షణం సమస్య పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

## గ్రామాల్లో ఉత్సాహంగా మేలు కొలుపు

గవరపాలెం జాతర గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**నక్కపల్లి, న్యూస్‌టుడే:** గ్రామాల్లో మేలు కొలుపు కార్యక్రమం ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో సాగుతోంది. దోసలపాడు, చినదొడ్డిగల్లు, రమణయ్యపేట, కాగిత, ఉద్దండపురం, ముకుందరాజుపేట, రేబాక తదితర గ్రామాల్లో భక్తులు తెల్లవారుజామునే లేచి వీధుల్లో హరినామ సంకీర్తనలు చేస్తున్నారు. ఉపమాక వెంకన్న ఆలయం వద్ద బుధవారం గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నారు. సతీసమేతుడైన స్వామివారిని మంగళవారం ఆంజనేయ వాహనంలో తిరువీధుల్లో ఊరేగించారు.

**కోటవురట్ల:** రాజుపేట రామాలయ ఆవరణలో మేలుకొలుపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని, ఛత్రపతి శివాజీ హిందూ సేన మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిపారు. పలు గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులకు, హిందూ సంప్రదాయాలపై శ్రావణ చైతన్యానంద చిన్న స్వామిజీ ప్రసంగించారు. సర్పంచి వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు కుమార్‌రాజా పాల్గొన్నారు.

**లక్ష్మీదేవిపేట (అనకాపల్లి):** గవరపాలెం గౌరీ పరమేశ్వరుల జాతర ఈనెల 31న నిర్వహించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన గోడప్రతులను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పట్టణంలోని రింగురోడ్డు జనసేన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొణతాల సంతోష్ అప్పారావు, పాల్గొన్నారు.

**ఎలమంచిలి:** కృష్ణాపురంలో సర్పంచి వర్రే గాంధీ ఆధ్వర్యంలో భక్తులు మేలుకొలుపు చేశారు. రాయాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినిధులు రఘురాజు, గణేష్, నరసింగరావు, ప్రసాదరావు పాల్గొన్నారు.

**రాంబిల్లి, అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** దిమిలిలో వల్లభనారాయణస్వామి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు జరిగాయి. అభయాంజనేయస్వామికి పూజలు నిర్వహించారు.

✦ అనకాపల్లిలోని విజయరామరాజుపేటలో విజయ వినాయక ఆలయం వద్ద హరిదాసు అప్పారావును హిందూ దేవాలయాలు సాంప్రదాయాల పరిరక్షణ సమితి సభ్యులు ఆడారి కుమారస్వామి సత్కరించారు.

దోసలపాడులో భక్తుల భజనలు

కోటవురట్ల మండలం రాజుపేటలో ప్రసంగిస్తున్న చైతన్యానంద స్వామిజీ

కృష్ణాపురంలో నగర సంకీర్తనలో భక్తులు

## మేమున్నాం.. మీకు తోడుగా

| | |
|---|---|
| అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750 |
| ఎలమంచిలి- 80085 74726 | |

**అనకాపల్లి, న్యూస్‌టుడే:** రైల్వే స్టేషన్ రహదారిలో తరచు మురుగునీరు నిలిచిపోతుంది. – **సబ్బవరపు రాము, అనకాపల్లి,**
✓: రహదారికి ఇరువైపులా కాలువలు నిర్మిస్తాం. – **కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్**

**అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** పట్టణంలో పండ్ల మార్కెట్‌వద్ద వ్యర్థాలను తొలగించడం లేదు. – **పరదేశినాయుడు, అనకాపల్లి**, ✓: వెంటనే తొలగించి సమస్యను పరిష్కరిస్తాం. – **రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్**

**ఎలమంచిలి, న్యూస్‌టుడే:** ఎలమంచిలి రాజీవ్ క్రీడామైదానం తుప్పలు పెరిగిపోయి అధ్వానంగా మారింది. – **నరేష్, ఎలమంచిలి,** ✓: క్రీడామైదానం శుభ్రం చేయిస్తాం. తుప్పలు తొలగిస్తాం. – **ప్రసాదరాజు, కమిషనర్**

**ఎలమంచిలి, న్యూస్‌టుడే:** పెదపల్లి అండర్ బ్రిడ్జి వద్ద లైట్లు వెలగడంలేదు. రాత్రి పూట ఈ మార్గంలో వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. – **గణేష్, పెదపల్లి,** ✓: ఇక్కడ దీపాలు వెలిగేలా చేస్తాం. – **నానాజీ, ఏఈ**

**పాయకరావుపేట, న్యూస్‌టుడే:** పాయకరావుపేటలోని ముస్లింవీధి శివారులో రోడ్డుపైనే చెత్తకుప్పలు పేరుకుపోయాయి. కొన్ని రోజుల నుంచి వీటిని తొలగించడం లేదు. – **లోవప్రసాద్, పాయకరావుపేట,** ✓: చెత్త తీయించి పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. క్రమం తప్పకుండా చెత్త తొలగించేలా చర్యలు చేపడతాం. – **కె.డేవిడ్, ఈవో**

**పాయకరావుపేట, న్యూస్‌టుడే:** పాయకరావుపేటలో పందుల బెడద ఎక్కువగా ఉంది. ఇళ్ల వద్ద గుంపులుగా తిరుగుతున్నాయి. ద్విచక్ర వాహనాలకు ఉంచిన సంచులను లాగేస్తున్నాయి. – **విష్ణు, పాయకరావుపేట,** ✓: పందుల సంచారం అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం. యజమానులకు తాఖీదులు జారీ చేస్తాం. – **కె.డేవిడ్, ఈవో**

**అనకాపల్లి, న్యూస్‌టుడే:** సబ్బవరం రహదారిలో చెత్త పేరుకుపోయింది. – **బుద్ధ రాందాసు, అనకాపల్లి,** ✓: కార్మికులను పంపించి చెత్త తొలగిస్తాం. – **రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్**

**అచ్యుతాపురం, న్యూస్‌టుడే:** మోసయ్యపేటలో దోమలు పెరిగిపోయాయి. వీటి నివారణకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి. – **సుజాతమ్మ, మోసయ్యపేట,** ✓: దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. – **శ్రీను, పంచాయతీ కార్యదర్శి**

### సులభ్ కాంప్లెక్స్‌లు శుభ్రం

**స్పందనకు వందనం**

**పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** పాయకరావుపేట పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న సులభ్ కాంప్లెక్స్ వద్ద అపరిశుభ్రత, అధ్వాన నిర్వహణ తీరుపై ఈ నెల ఆరున 'ఈనాడు'లో సులభ్ కాంప్లెక్స్‌లు నిర్వహణ ఇలాగేనా? శీర్షికతో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పంచాయతీ ఈవో డేవిడ్ మరుగు దొడ్ల వద్ద బ్లీచింగ్ చల్లించి శుభ్రం చేయించారు. నిర్వాహణకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఈ సమస్య తీరడంతో ఆయా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కార్యాలయాల్లో సంక్రాంతి సంబరాలు

**పాయకరావుపేట, ఎస్.రాయవరం, నక్కపల్లి, కోటవురట్ల, న్యూస్‌టుడే:** మండల పరిషత్ కార్యాలయాల్లో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పేట మండల కాంప్లెక్స్ ఆవరణలో అధికారులు మహిళలకు ముగ్గులు, పాటల పోటీలు ఏర్పాటు చేశారు. భోగి మంట వేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పిండివంటల పోటీలు నిర్వహించారు. తెదేపా మండలశాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీఓ కె.డేవిడ్, తెదేపా పట్టణ శాఖ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు తదితరులు పాల్గొన్నారు. ఎస్.రాయవరం మండల పరిషత్తు కార్యాలయం వద్ద మహిళలు ముగ్గులు వేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు భోగి మంట వెలిగించారు. ఎంపీపీ కేసుబోయిన వెంకటలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు కాకర దేవి, ఎంపీడీఓ మీనా కుమారి తహసీల్దార్ రమేష్‌బాబు, ఉప ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, తెదేపా మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం పాల్గొన్నారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి భోగి మంటలు వేశారు. కోటవురట్ల మండల కాంప్లెక్స్ ఆవరణలో ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ తిరుమలబాబు ఆధ్వర్యంలో ముగ్గులు, మ్యూజికల్ ఛైర్, వాలీబాల్, షెటిల్ పోటీలను నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పిండి వంటల స్టాల్స్‌ను, కూటమి నాయకులు కాశీనాయుడు, లింగన్ననాయుడు, జానకీ శ్రీను, పరిశీలించారు.

**అచ్యుతాపురం, న్యూస్‌టుడే:** చోడపల్లి వద్ద సంక్రాంతి సంబరాలకు తెదేపా ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాలను రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు బుధవారం ప్రారంభించనున్నారు.

ఎస్.రాయవరంలో బాలికల కోలాటం

పాయకరావుపేట మండల కాంప్లెక్స్ ఆవరణలో..

కోటవురట్లలో పిండివంటల స్టాల్...

(c) eenadu

# నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

## తాగునీటికి తప్పని పాట్లు

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట శివారు గవిరంపేట రహదారి పక్కనున్న పది కుటుంబాలు తాగునీటికి అవస్థలు పడాల్సి వస్తోంది. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన కుళాయి రెండేళ్ల కిందట ట్రాక్టరు ఢీకొనడంతో విరిగిపోయింది. సమస్యను పంచాయతీ పాలకవర్గంతోపాటు సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని స్థానికులు చెబుతున్నారు. పైపునకు ట్యూబ్ ఏర్పాటు చేసి నీటిని పట్టుకోవాల్సి వస్తోందని, అధికారులు స్పందించి కుళాయి ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు.

కుళాయి లేక పైపుతో నీటిని పట్టుకుంటున్న మహిళలు

## తెరపై ఈనాడు

**నర్సీపట్నం:** శ్రీకన్య **ఆడి1, ఆడి2:** మన శంకర వర ప్రసాద్ గారు, **ఆడి3:** మన శంకర వర ప్రసాద్ గారు, రాజాసాబ్, **ఆడి4:** భర్తమహాశయులకు విజ్ఞప్తి, **రాజు:** మన శంకర వరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, **బంగార్రాజు:** రాజాసాబ్ **చోడవరం: సాయిలక్ష్మి:** భక్త మహాశయులకు విజ్ఞప్తి **శ్రీ సాయిలక్ష్మి:** రాజాసాబ్, అనగా అనగా ఓ రాజు **పూర్ణా:** మన శంకర వర ప్రసాదు

## కాశీపురంలో 15న వైద్యశిబిరం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కాశీపురంలో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15న జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో వివిధ కార్యక్రమాలు జరగనున్నాయి. న్యూరో ఫిజిషియన్ బొడ్డు దేముడు ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరగనుంది. ఆదిరెడ్డి సుష్మ కళ్యాణి, పూడి శివాజీ తదితర వైద్యులు ఉచిత వైద్య సేవలందిస్తారు. మండలంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మండలస్థాయి ప్రతిభా పరీక్ష ఈనెల 15న కాశీపురంలో నిర్వహిస్తారు.

## పారదర్శకంగా సామాజిక తనిఖీ

రోలుగుంట, న్యూస్‌టుడే: జీరామ్‌జీ పథకానికి సంబంధించి గతంలో చేపట్టిన పనులకుగానూ త్వరలో చేపట్టనున్న సామాజిక తనిఖీ పారదర్శకంగా జరిగేలా సిబ్బంది సహకరిచాలని పథకం స్టేట్ రీసోర్స్‌పర్సన్ రామచంద్రరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశపు మందిరంలో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన 'ఉపాధి' సిబ్బందితో సమన్వయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 2024 ఏప్రిల్ నుంచి 2025మార్చి వరకు మండలంలో చేపట్టిన పనులపై తనిఖీ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఏపీఓ పి. ఈశ్వరరావు, పూర్వపు ఏపీఓ సూర్యమణి తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాల ఏర్పాటు

గొలుగొండ, న్యూస్‌టుడే: జోగుంపేటలో వీధి దీపాలు వెలగక స్థానికులు రాత్రిపూట ఇబ్బందులు పడేవారు. సమస్య పంచాయతీ పాలకవర్గం దృష్టికి వెళ్లడంతో సర్పంచి లక్ష్మి స్పందించి స్తంభాలకు దీపాలు ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించారు.

# మార్కెట్ ఉన్నతీకరణ ఎప్పుడో?

### ఆదాయ పరిమితి దాటినా మీనమేషాలు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఆదాయ పరిమితిని ఎప్పుడో దాటేసినా ప్రథమ శ్రేణి నుంచి ఉన్నత శ్రేణికి మార్పు చేయడంలో ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. శ్రేణి పెరిగితే ఇక్కడ డిప్యూటీ డైరెక్టర్ హోదాతో అధికారి నియమితులవుతారు. పర్యవేక్షణ పెరిగి సెస్సు రూపేణా ఆదాయం పెరుగుతుంది. మౌలిక వసతులు మరింతగా మెరుగుపడతాయి. ఆదాయం రూ.55 లక్షల్లోపు ఉంటే ప్రథమ శ్రేణిగా, రూ.కోటి దాటితే ఉన్నత శ్రేణిగా గుర్తిస్తారు. ఐదేళ్లుగా రూ.కోటికిపైగా ఆదాయం వస్తున్నా స్థాయి పెంపునకు అధికారులు చర్యలు చేపట్టడం లేదు. మార్కెట్ కమిటీ పాలకవర్గం తీర్మానం చేసి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు పంపినా స్పందన లేదు.

▼ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఏడాది జూన్‌లో పాలకవర్గం ఏర్పాటైంది. యార్డ్ ఛైర్మన్ ఆదాయం పెంపుపై దృష్టిసారించారు. పాత నిల్వతో కలిపి ప్రస్తుతం ఖజానాలో రూ.3.87 కోట్లున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే రూ.1.13 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ మొత్తం మార్చి నెలాఖరుకు ఇంకా పెరుగుతుంది. ఇటీవల రూ.54 లక్షలతో భవనాలు, రహదారుల మరమ్మతు చేయించారు. దాతల సాయంతో శుద్ధజల ప్లాంటును వినియోగంలోకి తీసుకువచ్చారు. యార్డుకు వచ్చే వారు చెట్ల కింద కూర్చునేందుకు చప్టాలు నిర్మించారు. 12 ఎకరాల యార్డు ఆవరణను శుభ్రం చేయించి పలుచోట్ల సుందరీకరణ పనులు చేపట్టారు.

ఆదాయం ఇలా...

| సంవత్సరం | రాబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 2021–22 | 1.34 |
| 2022–23 | 1.55 |
| 2023–24 | 1.56 |
| 2024–25 | 2.04 |
| 2025–26 | 1.13 (ఇప్పటి వరకు) |

▼ యార్డులో 24 దుకాణాలను వ్యాపారులకు అద్దెకు ఇచ్చారు. వారంతా కాఫీ గింజలు, పసుపు, మిరియాలు, మొక్కజొన్న గ్రేడింగ్ పనులు చేయిస్తుంటారు. తద్వారా కూలీలకు ఉపాధి లభిస్తోంది. రైతుబజారును ఆధునికీకరించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ బజారును ఆనుకుని ఐదు దుకాణాలు నిర్మించేందుకు రూ.95 లక్షల అంచనాతో ప్రతిపాదనలు పంపినట్లు యార్డు ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ చెప్పారు.

పెదబొడ్డేపల్లి మార్కెట్‌యార్డులో దుకాణాల సముదాయం

## బియ్యంకార్డు సులభంగా పొందండి ఇలా..!

చీడికాడ, న్యూస్‌టుడే: గతంలో కొత్త బియ్యం కార్డు కావాలన్నా.. పిల్లల పేర్లు చేర్చాలన్నా కాళ్లరిగేలా అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఈ ఇక్కట్లకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా సచివాలయాల్లో కొత్త వ్యవస్థను తీసుకొచ్చారు. ఇందుకు సంబంధించిన బాధ్యతలను డిజిటల్ సహాయకులకు అప్పగించారు. జనవరి నుంచి జూన్ వరకు దరఖాస్తు చేసుకున్నవారికి జులైలో.. జులై నుంచి డిసెంబరు వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జనవరిలో కొత్త కార్డులను అందజేయనున్నారు.

**కొత్తగా వివాహమైన వారు..:** వివాహమైన దంపతులు బియ్యం కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే గతంలో పెద్ద ప్రక్రియ ఉండేది. తొలుత ఆ మహిళను తల్లిదండ్రుల కార్డు నుంచి తొలగించి తదుపరి ప్రక్రియ చేపట్టేవారు. ఈ క్రమంలో కొద్ది కాలం లబ్ధి పొందలేకపోయేవారు. ఇకపై ఇలాంటి ఇబ్బందులు ఉండవు. భార్యభర్తల ఇద్దరి ఆధార్, భర్త పాత బియ్యం కార్డు, వివాహ ధ్రువీకరణ పత్రం తీసుకుని సచివాలయానికి వెళ్తే ప్రభుత్వ వెబ్‌సైటులో మ్యారేజీ స్ప్లిట్ ఐచ్ఛికలో నమోదు చేస్తారు. వారికో నంబరు కేటాయించి తద్వారా ఈకేవైసీ పూర్తి చేస్తారు. తర్వాత వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. అక్కడి నుంచి అనుమతి పొందగానే కార్డు మంజూరు చేస్తారు.

### పిల్లల పేర్లు చేర్చాలంటే..

పిల్లల ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు, తల్లిదండ్రుల బియ్యం కార్డు వివరాలు నమోదు చేసి వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. వారు అనుమతించగానే కార్డులో పేర్లు చేర్చుతారు. మరిన్ని వివరాలకు సచివాలయాల్లో సంప్రదించాలని పౌరసరఫరాల జిల్లా అధికారి నరసింహమూర్తి తెలిపారు. కార్డులో చిరునామా మార్పులకు అవకాశం ఉందన్నారు. అర్హులైన లబ్ధిదారులు గ్రామ, వార్డు సచివాలయాలు, వీఆర్వోలను సంప్రదించాలి.

## అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

శిలాఫలకం ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే, కూటమి నాయకులు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాంటివని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని శంకరం పంచాయతీ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో పని చేస్తోందన్నారు. శంకరం పంచాయతీ నుంచి మామిడిపాలెం వరకు రూ.50 లక్షలతో తారురోడ్డు, రాజాంపేట నుంచి రావులపాలెం వరకు రూ.50 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మామిడిపాలెం, కృష్ణాపాలెం, శంకరం, మామిడిపాలెం, రాజుపేట, రావిపాలెం, సాగరం పంచాయతీల్లో పనులు ప్రారంభించారు. టీడీపీ మండల అధ్యక్షుడు నందారపు సత్యనారాయణ, పెద్దేరు జలాశయం ఛైర్మన్ అడ్డెపల్లి జగ్గారావు, మండల పార్టీ కార్యదర్శి పుప్పాల రమేష్, సోలం రమేష్, భాజపా మండల అధ్యక్షుడు మెరిపాక స్వామి, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్చుతరావు, కల్యాణ చక్రవర్తి, కుపా బాలరాజు పాల్గొన్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఐసీడీఎస్ కార్యాలయ పరిధి కె.కోటపాడు, దేవరాపల్లి మండలాలకు చెందిన 8 మంది మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రధాన అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి లభించింది. వారికి మంగళవారం మాడుగుల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అందచేశారు.

## మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించాలి

చోడవరం, న్యూస్‌టుడే: మహిళలు వ్యాపార రంగంలోకి దిగితే చక్కటి ఆలోచనలతో రాణిస్తారని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు అన్నారు. చోడవరం పట్టణంలోని పీఎం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఆధ్వర్యంలో అంబేరుపురం పంచాయతీ గోవిందమ్మకాలనీకి చెందిన వెంకటలక్ష్మి ఏర్పాటు చేసిన నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని ఎమ్మెల్యే రాజు మంగళవారం ప్రారంభించారు. డీఆర్‌డీఏ అధికారి శ్రీనివాస్, ఏఎంసీ తిలక్, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, భాజపా నాయకుడు కందర్ప వెంకట రమణమూర్తి, పెదబాబు, గూనూరు కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

చోడవరంలో నేటివ్ అరకు కాఫీ కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు

రావికమతం: తట్టబంద, మరుపాక, గుడ్డిప, తోటకూరపాలెం గ్రామాల్లో ఏడుగురికి సీఎం రిలీఫ్‌ఫండ్ కింద రూ.3.65 లక్షల ఆర్థికసాయాన్ని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు మంగళవారం అందజేశారు. మండల తెదేపా అధ్యక్షుడు కామేశ్ శంకర్రావు, ఎంపీటీసీ శేషుబాబు, సర్పంచి గోకివాడ రమణ, సింహాద్రినాయుడు, గల్లా నానిబాబు పాల్గొన్నారు.

రోలుగుంట: కొండపాలెం గ్రామానికి చెందిన పోతునూకరత్నం, నిండుగొండకు చెందిన లాలం హిమబిందు, రోలుగుంటకు చెందిన రత్తల జమీలు, యర్రవరపు నాగరాజు, జగ్గంపేటకు దాడి వెంకటలక్ష్మికి సుమారు రూ.3లక్షలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గేదెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం కోసం నిధులు ఖర్చు పెట్టొద్దు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఏడేళ్లుగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోయినా ప్రచారం కోసం మంచా బోర్డు నుంచి రూ.20 కోట్లు తీసుకోవడం తగదని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రామకృష్ణ పేర్కొన్నారు. కార్మికులతో కలిసి మంగళవారం మాట్లాడుతూ వైకాపా, కూటమి ప్రభుత్వాలు రెండూ కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలేశాయని విమర్శించారు. నిర్మాణదారులు చెల్లించిన ఒక శాతం సెస్సు నుంచి గతంలో కార్మికుల కుటుంబాల్లోని పిల్లలకు ఉపకార వేతనాలు ఇచ్చేవారని, బీమా కల్పించే వారని గుర్తు చేశారు.

## ఏటీఎం ఎప్పుడు పనిచేస్తుందో..!

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు ఏటీఎం నెలలు తరబడి పనిచేయట్లేదు. సేవలు నిలిపివేయడంతో షట్టరు మూసివేశారు. మండలంలో అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ఖాతాదారులు ఉన్న కెనరా బ్యాంకు ఏటీఎం పని చేయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రూ.వంద అవసరమైనా.. బ్యాంకులో విత్‌డ్రా ఫారం పూరించి క్యాష్ కౌంటర్ వద్ద వరుసలో ఉండాల్సి వస్తుందని పలువురు ఖాతాదారులు వాపోతున్నారు. సంక్రాంతి పండగైనా సంబంధిత బ్యాంకు అధికారులు స్పందించి ఏటీఎంను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. దీనిపై కెనరా బ్యాంకు మేనేజర్ ప్రమోద్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. ఏటీఎం యంత్రం పాడైందని, ప్రధాన కార్యాలయం నుంచి రావాల్సి ఉందన్నారు.

## గోవిందా.. పంథా మారిందా..?

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: ధనుర్మాసమంతా తెలవారుతూనే హరిదాసు గానం నిద్రలేపుతుంది. తలపై పాత్ర, ఓ చేతిలో చిడతలు, మరొక చేతిలో తంబూరా మీటుతూ హరినామ సంకీర్తనలు చేస్తుంటారు. అయితే గతంలో నడుచుకుంటూ ఇంటింటికి వెళ్లే హరిదాసులు కాలానికి కాలనుగుణంగా పంథా మార్చుకొని ద్విచక్రవాహనంపై అక్షయపాత్రతోపాటు ఆడియో సంకీర్తనలు ఆడియో వినిపిస్తున్నారు. ఈ విధంగా పట్టణంలో ఓ హరిదాసు వాహనంపై తిరగడాన్ని న్యూస్‌టుడే క్లిక్‌మనిపించింది.

## శిరస్త్రాణం లేకనే అధికంగా మరణాలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: శిరస్త్రాణం ధరించకపోవడం వల్లే ప్రమాదాల్లో అధిక శాతం మంది మరణిస్తున్నారని ఆర్టీవో రమేష్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రశాంతి నగర్‌లో అవగాహన ర్యాలీ చేశారు. బైకులపై ఇద్దరు ప్రయాణిస్తే ఇద్దరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. నాణ్యత కలిగిన వాటినే వినియోగించాలని సూచించారు. ఎంవీఐ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో ఆర్టీవో రమేష్ తదితరులు

## ముగిసిన మేలుకొలుపులు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: గతేడాది డిసెంబర్‌లో నెలగంట నాటినుంచి గ్రామాల్లో ప్రారంభమైన మేలుకొలుపు కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి. చౌడువాడలో తెల్లవారు జామున మేలుకొలుపు జరిపారు. సీతారాములు విగ్రహాలతో ఇంటింటికి తిరిగి భక్తిగీతాలు ఆలపించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని నాగయ్యపేటలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో 101 భజన పాటల కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి అప్పలనాయుడు, జోన్ కన్వీనరు రవిశంకర్, పెంటారావు, చిన కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు నిత్యావసర సరకుల పంపిణీ

మాకవరపాలెం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఉపమాశంకర్ గణేష్ అన్నారు. లచ్చన్నపాలెంలో పోలిరెడ్డి శ్రీరామ్మూర్తి 150 మంది పేదలకు పంపిణీ చేసేందుకు మంగళవారం నిత్యావసర సరకులు సమకూర్చారు. ఎంపీపీ సర్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, రమణ, గోవింద, నాయుడు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ఏఎల్‌పురం బీసీ కాలనీలో వాసవీ క్లబ్, సంతూర్ కంపెనీ సంయుక్తంగా సీతారామస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించాయి. విజేతలకు సంతూర్ కంపెనీ ప్రతినిధి దినేష్, వాసవీ క్లబ్ సభ్యులు సంతోష్, నాగేశ్వరరావు, పాపారావు బహుమతులు అందజేశారు.

చీడికాడ, న్యూస్‌టుడే: భోగి రోజున అప్పలరాజుపురం రామాలయం వద్ద ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. సంక్రాంతి రోజున తురువోలులో లోకల్ బాయ్స్ ఆధ్వర్యంలో, ఖండివరం నంది విగ్రహం వద్ద ముగ్గుల పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగులలో మోదమాంబ అమ్మవారి సతకంపట్టు వద్ద సంక్రాంతి మూడు రోజుల వేడుకలు భారత నిర్మాణ సేవా ట్రస్ట్, సమరశత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోగి నుంచి కనుమ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ముకుందపురం సమీపంలోని సృజన వాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి కార్యాలయం వద్ద విద్యార్థులు రంగవల్లికలు వేసి రంగులు అద్దారు.

కృష్ణదేవిపేటలో బహుమతులు అందజేత

### తొలి తీర్థం గణపయ్యదే..

చోడవరం, న్యూస్‌టుడే: స్వయంభూ విఘ్నేశ్వర ఆలయం వద్ద భోగి సందర్భంగా తొలి తీర్థం ప్రారంభమవుతుంది. ఆలయం వద్ద ఉదయం పేదలకు వస్త్రదానం చేస్తారు. సువ్వాడ విజయలక్ష్మి, దొడ్డి వరహ శ్రీనివాసరావు, సుంకరి సత్యనారాయణ, బిలిరెడ్డి నాగేశ్వరరావు, తోట వీరబాబు నూతన వస్త్రాలను సమకూర్చుతున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

## తుప్పపట్టి కనుమరుగవుతున్నాయ్..

వివిధ సందర్భాల్లో ప్రమాదాలకు గురైన వాహనాలు, గంజాయి రవాణాలో పోలీసులకు చిక్కినవి ఇక్కడి పోలీసుస్టేషను వద్ద గుట్టలు గుట్టలుగా ఉన్నాయి. వీటిని భద్రపరచడం పోలీసులకు ఇబ్బందిగా మారింది. వీటిని పోలీసుస్టేషన్ ఆవరణ సరిపోక విద్యా రెవెన్యూ కార్యాలయాల స్థలాల్లోనూ నిల్వ చేశారు. గత 25 ఏళ్లగా ఉన్న వాహనాలు ఇక్కడున్నాయి. వందల సంఖ్యలో ఉన్న ఈ వాహనాలు తుప్పపట్టి నాశనమవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో కేసులు ఓ కొలిక్కివచ్చినా వాహనాలకు మాత్రం విముక్తి కలగడం లేదని పలువురు చెబుతున్నారు. వీటి విషయమై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. **– నాతవరం, న్యూస్‌టుడే**

## వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ఏపీ బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవాసంఘం తరపున మంగళవారం రూ.30 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. భీమవరానికి చెందిన కోండూరు సత్యవతి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురవడంతో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంఘ అధ్యక్షుడు దూర్వాసుల రామశాస్త్రి, కోశాధికారి దంతుర్తి కల్యాణ్, మీడియా ఇన్‌ఛార్జి కాశీ విశ్వనాథం, పెంటశేషుబాబు, గంటి భాస్కర్ స్పందించి రూ.30 వేలను అందచేశారు.

## బెల్లం పులుపు ధ్వంసం

నర్సీపట్నం గ్రామీణం: సారా తయారీకి సిద్ధం చేసిన 400 లీటర్ల బెల్లం పులుపును నర్సీపట్నం ఎక్సైజ్ పోలీసులు మంగళవారం ధ్వంసం చేశారు. గురందరపాలెం, గడబపాలెం గ్రామాల్లోని జీడితోటల్లో దాచిన పులుపును గుర్తించి పారబోసినట్లు సీఐ సునీల్‌కుమార్ చెప్పారు.

## రంగస్థల నటుడి కన్నుమూత

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: రంగస్థలం నటుడు నూకరాజు (82) మంగళవారం ఉదయం అనారోగ్యంతో మాడుగులలో కన్నుమూశారు. ఈయన సత్యహరిశ్చంద్ర నాటకంలో మాతంగ కన్య, కలహకంటి పాత్రల పోషించి పరిసర ప్రాంతాల్లో పేరుపొందారు. నూకరాజు మృతికి నియోజకవర్గ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, భాజపా సీనియర్ నాయకులు పుట్టా గంగయ్య, దంగేటి సూర్యారావు, వైకాపా నాయకులు బి.శ్రీనివాసరావు, కోట్ని శ్రీరామూర్తి స్థానిక రంగస్థల నటులు, ఉపాధ్యాయ సంఘాలు సంతాపం తెలిపారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ఎరువులను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవని అనకాపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. కృష్ణదేవిపేటలో మంగళవారం ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేశారు. ధరల వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారులను ఆదేశించారు. ఎరువులు కొనుగోలుకు సంబంధించి రైతులకు రసీదులు ఇవ్వాలన్నారు. రైతులు సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టిసారించాలని సూచించారు. ఏఎల్‌పురం, జోగుంపేట, చీడిగుమ్మల, చోద్యం గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లోనూ తనిఖీలు చేశారు. వ్యవసాయాధికారిణి సుధారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

## మేమున్నాం.. మీకు తోడుగా

| | |
|---|---|
| నర్సీపట్నం - 80085 74743 | చోడవరం - 80085 74732 |
| మాడుగుల - 80085 74740 | చీడికాడ - 80085 74742 |

రోలుగుంట, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సీకాలనీకి చెందిన 10వేల లీటర్ల సామర్థ్యంగల ట్యాంకు పూర్తిగా శిథిలమైపోయింది. నీరు కూడా లీకవుతూ వృథాగా పోతోంది. పాలకులు తక్షణమే చర్యలు చేపట్టాలి. **– రాజారావు, రోలుగుంట.** ✓: రోలుగుంటతో పాటు మరోపదికిపైగా మినీట్యాంకులను నూతనంగా నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం. వచ్చిన వెంటనే కొత్తవి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. **– యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీపీ, రోలుగుంట**

## స్పందనకు వందనం

### తాగునీటి వృథాకు అడ్డకట్టు

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట శివారు గవిరంపేట వద్ద ప్రధాన రహదారి పక్కన పైపులైను దెబ్బతిని తాగునీరు వృథాగా పోయేది. దీంతో రోడ్డు బురదగా మారడంతో వాహన చోదకులు ఇబ్బంది ఎదుర్కొనేవారు. దీనిపై గతేడాది డిసెంబరు 30న 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. సచివాలయ యంత్రాంగం దెబ్బతిన్న పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి వృథాకు అడ్డకట్టు వేశారు.

## బాలపసు దేవాలయ వార్షికోత్సవం

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోట బాలయేసు దేవాలయం వార్షికోత్సవం, పండగ కార్యక్రమాలు మంగళవారం వేడుకగా నిర్వహించారు. పాస్టర్ అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఉత్తరాంధ్ర జిల్లాల అగ్రపీఠం బిషప్ ఉడుమల బాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశాఖ, అనకాపల్లి, మాడుగుల, చోడవరం, పెదబొడ్డేపల్లి చర్చి పాస్టర్లు 30 మంది వరకూ పాల్గొన్నారు. దాతల ఆర్థిక సహకారం రూ.2 లక్షలతో నిర్మించిన ఆర్‌సీఎం చర్చి ముఖద్వారాన్ని బిషప్ ఉడుమల బాల ప్రారంభించారు. విజయభాస్కర్, కె.రత్నాకర్, మరియదాస్, ప్రసాద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రీస్తు ఆరాధకులు

## దేవరాపల్లి శ్మశానం అభివృద్ధికి నిధుల మంజూరు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి శ్మశాన వాటిక అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి రూ.21 లక్షలు మంజూరు చేశారని సర్పంచి సబ్బవరపు పెంటమ్మ, ఉప సర్పంచి కిలపర్తి భాస్కరరావు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి మాట్లాడారు. జీరామ్‌జీ నిధులు రూ.15 లక్షలతో శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ, బోరు ఏర్పాటు, రూ.6 లక్షలతో విశ్రాంతి భవనం నిర్మిస్తామన్నారు. మార్కెట్ కమిటీ సభ్యుడు బంధం అప్పలరాజు, నీటి సంఘం అధ్యక్షుడు గుల్లిపల్లి మురళి, అల్లు అబద్ధం, ఈశ్వరరావు, శంకరరావు, జ్వాల పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

## నీళ్లు రావు.. నిధులు వృథా

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది కొత్తూరు శ్మశానవాటిక వద్ద మినీ నీటి ట్యాంకు నిరుపయోగంగా ఉంది. మండల పరిషత్తు నిధులు రూ. 2 లక్షల ఖర్చుతో దీన్ని నిర్మించారు. అంత్యక్రియులు నిర్వహించడానికి వచ్చేవారు స్నానాలు చేయడానికి నీటిసదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారు. పెద్దేరులో రాళ్లుతేలి, నీరు కలుషితం కావడంతో స్నానాలు చేయలేకపోతున్నారు. దీంతో మండల పరిషత్తు నిధులు కేటాయించి పనులు చేపట్టారు. మినీ ట్యాంకును ఏర్పాటు చేసి చుట్టూ కుళాయిలను బిగించారు. విద్యుత్తు కనెక్షన్ లేకపోవడంతో ఇది వినియోగంలోకి రాలేదు. స్థానిక ఎంపీటీసీ సభ్యులు పలుమార్లు మండల పరిషత్తు సమావేశంలో ప్రస్తావించినప్పటికీ విద్యుత్తు కనెక్షన్లు సదుపాయం కల్పించలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ నీటిపథకాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


10వ వర్ధంతి
కీ॥శే॥ స్వర్గీయ చేకూరి సత్యనారాయణ రాజు గారు
శ్రీ వెంకట సత్యనారాయణ టింబర్ డిపో, వినాయకుని ఆలయం ఎదురుగా, చోడవరం
అజాత శత్రువు, మాకు మార్గదర్శకులుగా మా వెన్నంటి ఉండి ముందుకు నడిపిన మీరు మానుండి దూరమై నేటికి 10 సం॥లు గడిచినమూ మీ ఆత్మీయతానురాగాలు, మధురస్మృతులు మా మదిలో మెదులుతూనే ఉంటాయి. ఆ భగవంతుని సన్నిధిలో మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ..
కుమారులు: చేకూరి తమ్మిరాజు, చేకూరి వెంకట శ్రీరామమూర్తి రాజు
మరియు కుటుంబ సభ్యులు
ప్రొప్రయిటర్ : చిన్ని హార్డ్‌వేర్, చిన్ని ట్రేడర్స్, శ్రీ వెంకట సత్యనారాయణ ఎంటర్‌ప్రైజెస్
వినాయక టెంపుల్ ఎదురుగా, చోడవరం


(c) eenadu

# పెందుర్తి

**తెరపై ఈనాడు**

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 **రాజాసాబ్**
స్క్రీన్-2 - **అనగనగా ఒక రాజు** (మార్నింగ్, ఫస్ట్ షో), **భర్త మహాశయులకు విజ్ఞప్తి** (మ్యాట్నీ, సెకండ్ షో)

## కోడి పందేల శిబిరంపై దాడి

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో కోడి పందేలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా.. వేపగుంట దరి అప్పన్నపాలెం పంచాయతీ కాలనీలో కోడి పందేలు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సీఐ సతీశ్‌కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పందేలలో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు పందెం కోళ్లు, రూ.3,140 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

## ‘ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కేసులు’

పెందుర్తి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు పెడతామని పెందుర్తి తహసీల్దార్ వెంకట అప్పారావు హెచ్చరించారు. ఇటీవల మండలంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న భూ ఆక్రమణలు, రెవెన్యూ అధికారులపై దాడుల నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కొండ పోరంబోకు, వాగులు, గెడ్డలు, గయాలు, చెరువులు తదితర ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ రెవెన్యూ, పోలీసు శాఖలు నిరంతరం నిఘా ఉంచడంతో పాటు ప్రత్యేక తనిఖీలు చేస్తామని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

**80085 74978** సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: గంగిరెడ్ల కాలనీ నీళ్ల ట్యాంకు సమీపంలో ఉన్న గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నాం – జి.అప్పలనాయుడు, పాత సబ్బవరం. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలు తొలగించే ఏర్పాటు చేస్తాం. – పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం.

?: సబ్బవరం రైవాడ కాలువ డీఎంకే కాలేజీ ఆనుకుని వ్యర్థాలు పేరుకుపోయాయి. – పి. వెంకటేశ్. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలను వెంటనే తొలగించే ఏర్పాటు చేస్తాం. – డి. ప్రసాదరావు, గ్రామ సర్పంచి, సబ్బవరం.

వేపగుంట, న్యూస్‌టుడే: ?: పాత గోశాల నుంచి వేపగుంటకు వచ్చే రహదారిలో వీధి దీపాలు సక్రమంగా వెలగక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – రామారావు. ✓: వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటాం. – శంకరరావు, జోనల్ కమిషనరు, జోన్–8.

పరవాడ, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రం పరవాడ నుంచి భరణికం వెళ్లే మార్గంలో వీధి దీపాలు లేవు. రాత్రి సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – చిన్నారావు ✓: పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి దీపాలను ఏర్పాటు చేసేవిధంగా కృషి చేస్తాం. – మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ

## గ్రామాల్లో మూతపడిన ఆర్వో ప్లాంట్లు

పరవాడ, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు మూలకు చేరాయి. ప్రజలకు శుద్ధి నీటిని అందించాలనే లక్ష్యంతో వీటిని సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు వెచ్చించి ఏర్పాటు చేశారు. ఒక్కో ప్లాంటును సుమారు రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షలు వెచ్చించి నిర్మించారు. వీటి నిర్మాణ పనులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చేపట్టారు. వీటిని ప్రారంభోత్సవం చేసిన అనంతరం నిర్వహణను గ్రామీణ పరిధిలో పంచాయతీలకు, పట్టణ పరిధిలో జీవీఎంసీ అధికారులకు అప్పగించారు. ఇవి తొలుత కొన్నాళ్ల పాటు బాగా పనిచేశాయి. ప్రజలు 20 లీటర్ల కేన్లతో ఇక్కడ శుద్ధి నీటిని పట్టుకుని ఇంటికి తీసుకెళ్లేవారు. గత కొన్నాళ్లుగా వీటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో మరమ్మతులకు గురై నిరుపయోగంగా మూతపడి ఉన్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

దేశపాత్రునిపాలెంలో మూతపడిన ఆర్వోప్లాంటు

### ఎక్కడెక్కడ ఇలా ఉన్నాయంటే..:

మండలంలోని కలపాక, ముత్యాలమ్మపాలెం, వెన్నెలపాలెం గ్రామాల్లోని నీటి శుద్ధి ప్లాంటులు మూతపడి ఉన్నాయి. జీవీఎంసీ పరిధిలో దేవాడ, పిట్టవానిపాలెం, చినపాలెం.. 79వ వార్డులోని దేశపాత్రునిపాలెంలో ప్లాంటులను మూసివేశారు. ఇవి గత కొన్నాళ్లుగా మూలకు చేరి నిరుపయోగంగా పడి ఉన్నా పట్టించుకునేవారే కరవయ్యారని స్థానికులు వాపోతున్నారు. ప్లాంటులను తెరవకపోవడంతో ఆర్వో యంత్ర సామగ్రి తుప్పు పడుతోందని చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొన్నాళ్లు కొనసాగితే సామగ్రి కనీసం పనికిరాకుండా పోతుందంటున్నారు.

### శుద్ధి నీటికి తప్పని ప్రయాసలు..

ప్లాంట్లు గ్రామాల్లో ఉన్నప్పటికీ వినియోగంలో లేకపోవడంతో శుద్ధి నీటికి ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి శుద్ధి నీటిని తెచ్చుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచి లక్ష్యంతో ఏర్పాటు చేసిన ప్లాంటులు పని చేయకపోవడంతో సీఎస్ఆర్ నిధులు వృథా అవుతున్నాయని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని చెబుతున్నారు. ఇకనైనా ఎన్టీపీసీ, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్లాంట్లను వినియోగంలోకి తీసుకొచ్చి శుద్ధినీటి కష్టాలను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రధాన రహదారుల నిర్మాణంపై దృష్టి

ఆస్తులు కోల్పోయిన బాధితులకు పరిహారం అందిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రానున్న నేపథ్యంలో ఈ ఏడాది మే నెల నాటికి విమానాశ్రయాన్ని అనుసంధానించేలా ప్రధాన రహదారుల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు స్పష్టం చేశారు. వేపగుంట - పినగాడి రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న భవన యజమానులకు పరిహారం పంపిణీ మంగళవారం జరిగింది. స్థానిక రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు చేతులమీదుగా బాధితులకు పరిహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రహదారుల విస్తరణలో ఆస్తులను కోల్పోయిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదన్నారు. ఆలయాలు, వివిధ మతాల ప్రార్థనా మందిరాలకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో పరిష్కారం చూపుతామన్నారు. వేపగుంట-పినగాడి రోడ్డులో ఆస్తులు కోల్పోతున్న వారికి త్వరలోనే టీడీఆర్‌లు జారీ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. వేపగుంట నుంచి పినగాడి, గుల్లేపల్లి మీదుగా మాడుగుల వరకు రహదారి నిర్మాణానికి డీపీఆర్ సిద్ధమవుతోందన్నారు. ఆ క్రమంలో మరోసారి విస్తరణ ఉంటుందన్నారు. పెందుర్తి కూడలిలో బీఆర్టీఎస్ రహదారి విస్తరణ, సరిపల్లి వద్ద ఎన్‌హెచ్-16 రహదారి నిర్మాణాలను పూర్తి చేయాలని ఇటీవల డీడీఆర్‌సీ సమావేశంలో కోరినట్లు తెలిపారు. అలాగే బీఆర్టీఎస్ మధ్య దారి వల్ల ప్రయోజనం లేని నేపథ్యంలో రెండు వరుసల రహదారిగా మార్చాలని సూచించినట్లు పేర్కొన్నారు. వేపగుంట - పినగాడి రహదారి నిర్మాణాన్ని గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసినా ఎమ్మెల్యే పంచకర్ల నేతృత్వంలో కార్పొరేటర్లతో కలిసికట్టుగా పని చేసినట్లు మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో పెందుర్తి జెడ్సీ శంకర్రావు, 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, సహాయ ప్రణాళికాధికారి రామలింగేశ్వర్‌రెడ్డి, టీపీఎస్ గోపన్న, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పంచకర్లను సత్కరిస్తున్న మహిళా సంఘం సభ్యులు

శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వద్ద..

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

వేపగుంట, న్యూస్‌టుడే: ముందస్తు సంక్రాంతి సంబరాలు మంగళవారం పలుచోట్ల ఘనంగా జరిగాయి. 98వ వార్డు లక్ష్మీనరసింహనగర్ మహిళా అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళా సంఘం సభ్యులు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, కార్పొరేటర్ పీవీ నరసింహం కార్యాలయాలకు వెళ్లి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీసాయి మాధవ నగర్‌లో గల శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ప్రజా సంబంధాల అధికారి కె.బంగార్రాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. భోగి మంటలు, గొబ్బెమ్మలు, సంప్రదాయం ఉట్టిపడేలా మహిళల వస్త్రధారణ, రంగవల్లికలతో ప్రాంగణంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఆకాశాన్నంటిన పూజాసామగ్రి ధరలు

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడలోని మంగళవారం నిర్వహించిన వారపు సంతలో సంక్రాంతి శోభ నెలకొంది. మండల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కొనుగోలు, అమ్మకం దారులు తరలిరావడంతో దుకాణాలు రద్దీగా మారాయి. దుస్తులు, పూజా సామగ్రి ధరలు ఎక్కువగా ఉండటంతో కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నారు. రహదారిని ఆనుకుని దుకాణాలు వేయడంతో పాటు వాహనాల పార్కింగ్ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి.

పరవాడ సంతలో రద్దీ..

## కుటుంబం కాదంది.. పోలీసులు ఆదరించారు

పెందుర్తి, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యుల నిరాదరణకు గురైన సుమారు వందేళ్ల వయసున్న ఓ వృద్ధుడుని పెందుర్తి పోలీసులు ఆదరించి ఆశ్రయం కల్పించారు. ఆ వివరాలిలా.. రాజమహేంద్రవరం లాలాచెరువు ప్రాంతానికి చెందిన శ్రీమత్ తిరుమల కృష్ణమాచార్య స్వామి కుటుంబ సభ్యుల నిరాదరణకు గురవడంతో విశాఖ వచ్చేశారు. పెందుర్తి పోలీస్‌స్టేషన్ దిగువ ప్రాంతంలో ఓ దిక్కు లేకుండా సంచరిస్తున్న ఆయనను సీఐ కె.వి.సతీశ్‌కుమార్ గమనించారు. ఆయనకు ఆశ్రయం కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆ మేరకు బ్లూకోల్ట్ కానిస్టేబుల్ లెక్కల చంద్రశేఖర్ వృద్ధుడిని పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో చేర్పించారు.

వృద్ధుడిని ఆశ్రమం నిర్వాహకులకు అప్పగిస్తున్న కానిస్టేబుల్ చంద్రశేఖర్

అ వీ ఇ వీ

## యువకుడి అదృశ్యంపై ఫిర్యాదు

కల్యాణ్ (పాతచిత్రం)

పెందుర్తి, న్యూస్‌టుడే: ఇంటి నుంచి వెళ్లిన కుమారుడు తిరిగి రాలేదని ఓ తండ్రి పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా.. పెందుర్తి దరి మల్లెవీడు కాలనీకి చెందిన గనివాడ కల్యాణ్(26) ఈ నెల 10న ద్విచక్రవాహనంపై ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పలుచోట్ల వెతికినా ఆచూకీ దొరకలేదు. యువకుడి తండ్రి ఈశ్వరరావు మంగళవారం పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ సతీశ్‌కుమార్ అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహారాష్ట్రలో విశాఖ అధికారుల అధ్యయనం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ మహానగర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా తీర్చిదిద్దే దిశగా అడుగులు పడుతున్నట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఈనెల 12, 13 తేదీల్లో విశాఖ నుంచి ఉన్నత స్థాయి అధికారుల బృందం ముంబయిలో పర్యటించి అక్కడి మెట్రోపాలిటన్ రీజియన్‌ను, అక్కడి కీలక వ్యవస్థలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని అధికారులతో సమావేశమయ్యారని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్, ఇతర ఉన్నతాధికారులు కె.రమేష్, భవానీశంకర్, శిల్ప, విద్యుల్లత, వరప్రసాద్ తదితరులు సంబంధిత బృందంలో ఉన్నారు.

పర్యటనకు వెళ్లిన అధికారుల బృందం

## ‘ద్వారకా’లో రద్దీ తగ్గింది..!

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని ద్వారకా బస్‌స్టేషన్‌లో మంగళవారం ప్రయాణికుల రద్దీ తగ్గింది. ఉదయం కాస్త ఎక్కువ మంది ప్రయాణికులు వచ్చినా, మధ్యాహ్నం నుంచి రద్దీ బాగా తగ్గింది. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగానే అధికారులు సర్వీసులు నడిపారు. ఆర్ఎం అప్పలనాయుడు, డిప్యూటీ సీటీఎం పద్మావతి, ఇతర సిబ్బంది బస్‌స్టాండ్‌లో పరిస్థితిని సమీక్షించారు. విజయనగరం, శ్రీకాకుళం, పాలకొండ, పార్వతీపురం తదితర ప్రాంతాలకు కొన్ని సర్వీసులు నడిచాయి.

## భవిత కేంద్రం పూర్తయ్యేదెన్నడో?

సబ్బవరం, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ రకాల అంగవైకల్యంతో ఉన్న దివ్యాంగులను ఒక చోటుకు చేర్చి వారికి విద్యాబుద్ధులు నేర్పించడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసేందుకు తలపెట్టిన భవిత కేంద్రం నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. సుమారు 8 ఏళ్ల కిందట ఈ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేశారు. దీంతో గుత్తేదారు పునాదులు వేసి స్తంభాలు నిలబెట్టారు. అసమగ్రంగా నిలిచిపోయిన పరిస్థితిని పలుమార్లు ‘ఈనాడు’లో కథనాలు వచ్చాయి. దీంతో సబ్బవరం మండల పరిషత్ నిధుల నుంచి మరో రూ.3 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు గుత్తేదారు స్లాబ్ వేసి నిధులు చాలలేదని చేతులెత్తేశారు. మొత్తం మీద సుమారు 8 ఏళ్లుగా దివ్యాంగులకు సబ్బవరం ప్రాథమిక పాఠశాలలోని ఒక గదిలో భవిత కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. పూర్తి వసతి సదుపాయం, సొంత భవనం లేక దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ భవనాన్ని పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అసంపూర్తిగా ఉన్న భవనం

## సింహగిరి ఘాట్ రోడ్డులో ప్రమాదం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం ఘాట్‌రోడ్డులో మంగళవారం సాయంత్రం ఒక కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. స్థానికులు, గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలిలా.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న దుర్గాప్రసాద్ పండగ నేపథ్యంలో గాజువాకలోని బంధువుల ఇంటికి వచ్చారు. మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి అప్పన్న స్వామి దర్శనానికి వెళ్లారు. దర్శనం పూర్తయి తిరిగి వస్తున్న సమయంలో ఎగువ ఘాట్‌రోడ్డులోని పెద్ద మలుపు వద్ద టైర్ పేలిపోయింది. ఈ ఘటనలో కారు కొండవైపు దూసుకుపోవడంతో బోల్తాపడింది. దీంతో వాహనం నడుపుతున్న దుర్గాప్రసాద్ తలకు గాయం కాగా ఇద్దరు మహిళలకు చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. కారులో ఇద్దరు చిన్నారులతో పాటు ముగ్గురు మహిళలున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే దేవస్థానం అంబులెన్సులో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు దేవస్థానం ట్రాన్స్‌పోర్టు విభాగం ఏఈ గోవర్ధన్ తెలిపారు.

## మురికివాడల నివాసితులకు పక్కాగృహాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: నగరంలోని మురికివాడల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ఆయా ప్రాంతాల్లో ఉంటూ అర్హత కలిగిన వారికి పక్కా గృహాలు నిర్మిస్తామని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన 42వ వార్డు రైల్వేన్యూకాలనీ సమీప ఇందిరాకాలనీలో పర్యటించి, స్థానికులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలతో పాటు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు... తదితర అంశాలపై ఆరా తీశారు. కాలనీలో నివాసం ఉంటున్న 66 కుటుంబాలకు స్థానికంగానే గృహాలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని మహిళలు కోరారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, టీపీఓ ప్రవీణ్‌కుమార్, సీసీపీ ప్రభాకర్ ఇతర ప్రతినిధులు, నాయకులు ఆళ్ల లీలావతి, అక్కిరెడ్డి జగదీశ్, లక్ష్మి, రవి, గురుగోవిందసింగ్ పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్

## భవనం పైనుంచి పడి వృద్ధురాలి మృతి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: భవనం పైనుంచి పడి వృద్ధురాలు మృతిచెందిన సంఘటన దువ్వాడ పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూర్మన్నపాలెం ఎంవీవీ అండ్ ఎంకే పార్కు బహుళ అంతస్తు భవనం 9వ ఫ్లోర్‌లో రామలక్ష్మి (71) కుమారుడితో కలిసి ఉంటున్నారు. కొంతకాలంగా మానసిక సమస్యతో బాధపడుతూ పీలాగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే మంగళవారం నివాసముంటున్న ఇంటి పోర్టికో నుంచి ప్రమాదవశాత్తు పడిపోవడంతో తలకు బలమైన గాయమై ఘటనా స్థలంలోనే మృతిచెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. కుమారుడు ఎం.గిరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రైవేటు బస్సుల్లో ముమ్మర తనిఖీలు

మాధవధార, న్యూస్‌టుడే: నగరం మీదుగా రాకపోకలు సాగిస్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సుల్లో రవాణాశాఖ బృందాలు మంగళవారం ముమ్మర తనిఖీలు నిర్వహించాయి. నిబంధనలు పాటించని 13 బస్సులపై అధికారులు కేసులు నమోదు చేశారు. గత అయిదు రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీల్లో మొత్తం 33 బస్సులపై కేసులు నమోదు చేసి, రూ.90,100 జరిమానా వసూలు చేసినట్లు రవాణాశాఖ డీటీఓ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా... వెంటనే 92816 07001 నంబరులో సంప్రదించాలని సూచించారు.

## ఫిబ్రవరి 2 నుంచి పాసు పుస్తకాల జారీ

వివరాలు సరిచూస్తున్న తహసీల్దార్ చిన్నికృష్ణ, రెవెన్యూ సిబ్బంది

సబ్బవరం, న్యూస్‌టుడే: తప్పులు లేని పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు జరుగుతుందని సబ్బవరం తహసీల్దారు బి.చిన్నికృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా సబ్బవరం మండలంలో రెండు గ్రామాలను గొట్టివాడ, పైడివాడలను ఎంపిక చేశామన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఇంటింటికీ వెళ్లి భూముల రైతులను కలిసి అక్షర దోషాలు, భూ కొలతల్లో తప్పిదాలు జరగకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

## పేదలు, వృద్ధులకు బియ్యం పంపిణీ

సబ్బవరం, న్యూస్‌టుడే: మండలంలో 13 ఏళ్లుగా సేవలు అందిస్తున్న మదర్ ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు వి.సత్య గంగరాజు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా మండలంలో ఎంపిక చేసిన నిరు పేదలు, వృద్ధులకు బియ్యం అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. సంస్థకు అన్ని విధాల సహకారం అందిస్తున్న చొక్కాకుల వెంకట్రావు సోదరుడు అంతకాపల్లి ఎంపీటీసీ సభ్యుడు చొక్కాకుల గోవింద, సబ్బవరం సర్పంచి దెడ్డం ప్రసాదరావు చేతుల మీదుగా మంగళవారం ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున 50 మందికి బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ట్రస్టు ద్వారా టైలరింగ్ నేర్చుకుంటున్న మహిళలకు యోగ్యతాపత్రాలు అందించారు. కార్యక్రమంలో జి.కిశోర్‌కుమార్, వరలక్ష్మి, గ్రీష్మ, మౌనిక పాల్గొన్నారు.

పంపిణీలో పాల్గొన్న ఎంపీటీసీ గోవింద, సర్పంచి ప్రసాదరావు

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: భోగి, సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఎన్టీపీసీ దీపాంజలినగర్ టౌన్‌షిప్‌లో మంగళవారం రాత్రి సాగరిక రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. తొలుత పోటీలను ఎన్టీపీసీ జీఎం పద్మప్రియ ప్రారంభించారు. అనంతరం మహిళలు ఉత్సాహంగా పాల్గొని పల్లె వాతావరణం, సంక్రాంతి శోభ ఉట్టిపడే అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. ముగ్గులను జీఎం తదితరులు పరిశీలించారు. విజేతలకు సంక్రాంతి రోజున బహుమతులు అందజేస్తామన్నారు. దీపికా లేడీస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ముగ్గులను పరిశీలిస్తున్న ఎన్టీపీసీ జీఎం పద్మప్రియ తదితరులు

## పదవీ విరమణ ప్రయోజనాలు విడుదల చేయాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: పదవీ విరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పెందుర్తి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇవి విడుదల కాకపోవడం వల్ల ఒక్కొక్క పింఛనుదారుడు సుమారు రూ.30 వేలు ప్రతినెలా నష్టపోతున్నట్లు వాపోయారు. పదవీ విరమణ అనంతరం ప్రణాళికలు తారుమారవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయా ప్రయోజనాలను విడుదల చేయాలని కోరారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మదాయ శాఖ
**శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం**
అప్పికొండ (V), పెదగంట్యాడ (M), విశాఖపట్నం జిల్లా
**టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన**
ఆర్.సి.నెం. 4/2026 తేది: 13-01-2026
ఈ క్రింద విషయములు గూర్చి టెండరు కమ్ బహిరంగ వేలం తేది: 23-01-2026 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు దేవస్థానం వద్ద నిర్వహించబడును. సీల్డ్ టెండర్లు మరియు కొటేషన్లు తేది: 23-01-2026 శుక్రవారం ఉదయం 10.00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ తేది. 14-01-2026 నుండి 23-01-2026 ఉదయం 08:00 గంటల వరకు విక్రయించబడును.

| వ.నెం: | వివరములు | లైసెన్సు కాలపరిమితి |
| --- | --- | --- |
| 1 | భక్తులచే స్వామివారికి సమర్పించి వదిలివేయబడిన కొబ్బరిచెక్కలు సగభాగం ప్రోగు చేసుకొనుటకు మరియు వివిధ రకాల ఐటమ్స్‌కు | తేది: 15-02-2026 & తేది: 16-02-2026 |

మరిన్ని సీల్డ్ టెండర్ల వివరముల కొరకు దేవస్థానం పనివేళలలో కార్యాలయము నందు సంప్రదించగలరు. మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయము నందు పనివేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును. దేవస్థానం కార్యాలయము ఫోన్ నెం: 8328319532, 9989184474
విశాఖపట్నం,
తేది: 13-01-2026
కె.పద్మావతి, కార్యనిర్వహణాధికారి



**మహారాజశ్రీ విశాఖపట్నం 11 కోర్టు (SC, ST Court) లో**
EP 61/2016 OS 270/2012
**Between**
R. Srinivasa Rao & Others ...D.Hr.
**And**
A. Apparao ...J.Dr.
**వేలం ప్రకటన**
పై నెంబరు EP నందు D.Hr. తన బాకీ సొమ్ము రాబట్టుకొనుటకు J.Dr.కి చెందిన దిగువ షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు కోరగా, కోర్టువారు ఉత్తర్వుల మేరకు దిగువ షెడ్యూలు ఆస్తిని **తేది. 27-01-2026**న కోర్టువారి సమక్షమున **ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి సాయంత్రం 4 గంటలు లోపు** వేలం వేయుదురు. వేలంలో పాల్గొనదలచినవారు షెడ్యూలు ఆస్తిని సరిచూసుకొని **తేది. 27-01-2026**న జరుగు వేలంలో పాల్గొనవచ్చును.
**ఆస్తి వివరములు:** విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, సరిపల్లి గ్రామంలోని సర్వే నెం. 197/13లో నున్న రెండు అంతస్థుల శ్లాబ్ ఇల్లు డోర్ నెం. 1-152కు హద్దులు: **తూర్పు:** విశాఖ - అరకు రోడ్, **దక్షిణం:** 8 అడుగుల రోడ్డు, **పడమర:** డి. ముత్యాలు గారి స్థలం, **ఉత్తరం:** డి. ముత్యాలు గారి స్థలం.
**D.Hr. Value:** Rs. 20,18,918/- **Amin Value:** Rs. 40,25,000/-
**J.Dr. Value:** Nor Furnished
**వేలం తేది. 27-01-2026 ఉ॥ 10.30 ని॥లకు**
(కోర్టువారి ఆర్డర్ ప్రకారం)
**V.V. RAMANA PRASAD,** Advocate (AP 375/88)
B.Com, M.A.B.L., PMIR & LW
# 14-142, Venkatadri, Sarada Nagar, Opp. Raithu Bazar, Pendurthi, Vizag-531173. **Cell: 9346650651**
విశాఖపట్నం
తేది. 13-01-2026


## శోభాయమానంగా ఆండాళ్ తిరువీధి వైభవం

పెందుర్తి, న్యూస్‌టుడే: భోగి పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం వేంకటాద్రిపై జరగనున్న గోదా శ్రీరంగనాథుల కల్యాణోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి ఆండాళ్ అమ్మవారి తిరువీధి శోభాయమానంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు ఆండాళ్ అమ్మవారిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి పుష్పాలంకరణ చేసిన వాహనంపై అధిష్ఠింపజేశారు. గరిడీ బృందాల సంకీర్తనలు, కోలాటం నృత్యాలు నడుమ పెందుర్తి కూడలి నుంచి వేంకటాద్రి వరకు ఊరేగింపు నిర్వహించారు. మహిళలు పిండి వంటలు సారెతో తరలివచ్చారు. వేంకటాద్రి ఘాట్‌రోడ్డు ప్రవేశమార్గం వద్ద స్వామి, అమ్మవార్ల ఎదురు సన్నాహం ఉత్సవం సంప్రదాయబద్ధంగా జరిగింది. బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి వేంకటాద్రిపై జరిగే గోదా శ్రీరంగనాథుల కల్యాణోత్సవంతో నెల రోజుల పాటు జరిగిన ధనుర్మాసోత్సవాలు పరిసమాప్తమవుతాయి.

పెందుర్తిలో అమ్మవారి ఊరేగింపు

కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## గోదాదేవికి సారె సమర్పణ

వేపగుంట, న్యూస్‌టుడే: ధనుర్మాసం పూజల్లో భాగంగా లక్ష్మీపురం పోర్టు కాలనీలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణోత్సవం పురస్కరించుకుని భక్తులు సారె సమర్పించారు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరంగనాథాచార్యులు పర్యవేక్షణలో అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున పువ్వులు, అరటిపళ్ల గెలలు, స్వీట్లు, లడ్డూలు, పొంగడాలు, చీర రవికెలు వంటి వస్తువులతో ఊరేగించారు. బుధవారం గోదా రంగనాథుల కల్యాణోత్సవం ఘనంగా జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

గోదాదేవికి సారె తీసుకువెళ్తున్న భక్తులు

వాడచీపురుపల్లిలో భక్తుల ర్యాలీ

## భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు

పరవాడ, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో భాగంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పరవాడ, వాడచీపురుపల్లి, బొద్దపువానిపాలెం, నాయుడుపాలెం, కలపాక, లంకెలపాలెం, తానాం తదితర గ్రామాల్లో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో అధిష్ఠింపజేసి పుర వీధుల్లో ఊరేగించారు. నగర సంకీర్తనలతో పాటు భజనలు చేశారు. ధనుర్మాసంలో ప్రారంభమైన మేలుకొలుపు భోగి రోజున ముగుస్తుందని గ్రామపెద్దలు తెలిపారు.

వెన్నెలపాలెంలో...

## శ్రీనివాసుడి సన్నిధి.. ఆధ్యాత్మిక పెన్నిధి

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై శ్రీనివాసుడి సన్నిధిలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాలు ముగింపు దశకు చేరుకోవడంతో ఆధ్యాత్మికత ద్విగుణీకృతమైంది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చక పరివారం మంగళవారం వేకువజామున శ్రీవారికి ప్రాతఃకాల పూజలు జరిపారు. ఆండాళ్ సన్నిధిలో ధూపదీప సేవలు నిర్వహించి తిరుప్పావై సేవాకాలంలో భాగంగా 29వ పాశురాన్ని విన్నపం చేశారు. అశేష భక్తజనం పాల్గొని సామూహిక పాశుర పారాయణం చేశారు. అర్చకులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి ప్రసాద వితరణ నిర్వహించారు.

వేంకటాద్రిపై..

హారతి స్వీకరిస్తున్న భక్తజనం

## సింహగిరిపై వైభవంగా అమ్మవార్ల నీరాట్టోత్సవం

సింహాచలం, న్యూస్‌టుడే: ధనుర్మాస ప్రయుక్తంగా సింహగిరిపై జరుగుతున్న ధారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం అమ్మవార్ల నీరాట్టోత్సవం ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో సంప్రదాయబద్ధంగా జరిగింది. ఉత్సవం అనంతరం దేవతామూర్తులను ఊరేగింపుగా ఆలయంలోకి చేర్చారు. బుధవారం ధారోత్సవాలు ముగింపు నేపథ్యంలో స్వామివారు అమ్మవార్లు, ఆళ్వారాచార్యులు, చక్రపెరుమాళ్ సహితంగా సపరివార సమేతంగా గంగధార వద్ద ఆరాధనల్లో పాల్గొంటారు.

(c) eenadu

ఈనాడు
అనంతపురం
బుధవారం జనవరి 14, 2026


# ఆరు నెలలపాటు అరటి ఎగుమతులు

వీసీలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ శివనారాయణ శర్మ

**జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే:** అరటి సీజన్‌లో ఎగుమతులు సకాలంలో రవాణా కావడం లేదు. దీనికి రైల్వేశాఖ తగిన శ్రద్ధ తీసుకోవాలి. దానితోపాటు ప్రతి ఏటా కనీసం

## కలెక్టర్, ఇన్‌ఛార్జి కలెక్టర్ వెల్లడి

ఆరు మాసాలపాటు అరటి ఎగుమతులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్, ఇన్‌ఛార్జి కలెక్టర్ శివనారాయణ శర్మ వేర్వేరుగా పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు, ఉద్యాన సంచాలకుడు శ్రీనివాసులు వీసీ నిర్వహించారు. సంస్థాగత శిక్షణలో ఉన్న కలెక్టర్ ఆనంద్ జూమ్ వీడియో ద్వారా పాల్గొనగా.. అనంత కలెక్టరేట్ నుంచి ఇన్‌ఛార్జి కలెక్టర్ హాజరై పైవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అరటి సీజన్ మొదలయ్యే నాటికి రైళ్ల రవాణా సకాలంలో అందుబాటులోకి రావడం లేదన్నారు. రైళ్లు నిరంతరంగా నడిపేలా చూడాలన్నారు. ప్రతి ఏటా 3 మాసాలే ఎగుమతుల ప్రక్రియ నడుస్తోంది. ఆరు నుంచి ఏడు మాసాలు తప్పనిసరిగా ఉంటేనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. లాజిస్టిక్ సమస్యల మూలంగా రవాణా ఖర్చులు పెరగడంతో ఎగుమతిదారులు ఇబ్బంది పడుతున్నారు. తాడిపత్రి, ప్రసన్నాయపల్లి, జంగాలపల్లి రైల్వేస్టేషన్లల్లో తగిన సౌకర్యాలు కల్పిస్తే ఎగుమతులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ వీసీలో ఉద్యాన డీడీ పద్మావతి, గుంతకల్లు రైల్వే డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, పలువురు ఎగుమతిదారులు, ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

# హైటెక్ చౌర్యం..
# కట్టడికేదీ వ్యూహం

**2024, 2025లో జరిగిన రకరకాల చోరీల సంఖ్య..**

| చోరీ రకం | 2024 | 2025 |
|---|---|---|
| డెకాయిటీ | 1 | 3 |
| రాబరీ | 4 | 5 |
| రాత్రివేళల్లో | 128 | 155 |
| పగటిపూట | 35 | 40 |
| చైన్ స్నాచింగ్ | 36 | 35 |
| సాధారణ చోరీలు | 322 | 325 |

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే

- అనంతలో రెచ్చిపోతున్న దొంగలు
- సీసీ కెమెరాలున్నా ఆగని చోరీలు

అనంతపురం జిల్లాలో దొంగలు రెచ్చిపోతున్నారు. రాత్రింబవళ్లనే తేడా లేకుండా జిల్లా నలుమూలలా చోరీలు చేస్తున్నారు. సీసీ కెమెరాలున్నా వాటిని దాటుకొని మరీ దొంగతనాలకు పాల్పడుతుండటం గమనార్హం. ఓవైపు దొంగలు హైటెక్‌గా చోరీలు చేస్తుంటే, పోలీసులకు సాంకేతికత అండ ఉన్నా నియంత్రించలేకపోతుండటం బాధాకరం. 2024తో పోలిస్తే 2025లో దొంగతనాలు పెరగడం ఆందోళనకరం.

### గతేడాది జరిగిన దొంగతనాల్లో కొన్ని..

● అనంతపురంలోని రుద్రంపేట పంచాయతీ డీమార్ట్ సమీపంలోని ఓ ఇంట్లో విశ్రాంత అంగన్‌వాడీ టీచర్ ఒంటరిగా నివసించేది. ఆమె కదలికలను గమనించిన పాతూరుకు చెందిన నిందితుడు ఇల్లు అద్దెకు కావాలంటూ వచ్చాడు. ఆమె తలుపులు తెరవగానే కత్తితో పొడిచి హత్యచేసి, ఒంటిపై బంగారు నగలు, పర్సులో నగదు, చరవాణి ఎత్తుకెళ్లి పోయాడు. ఈ ఘటన 2025 జనవరిలో చోటుచేసుకుంది.

● నగరంలోని నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి శ్రీనగర్‌కాలనీ సమీపంలోని ఓ వెంచరులో గతేడాది ఫిబ్రవరిలో దొంగలు పడి రూ.3 కోట్లు విలువచేసే కేజీపైన బంగారం, వెండి నగలు, వస్తువులు, నగదు ఎత్తుకెళ్లారు.

● ఇటీవల అనంత ఆర్టీసీ బస్టాండులో దొంగలు అధికమయ్యారు. ఉచిత బస్సుల నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రయాణికులు బస్టాండుకు వస్తున్నారు. రద్దీని అవకాశంగా తీసుకుని చోరులు హస్తలాఘవం చూపుతున్నారు. ప్రయాణికులతో కలిసిపోయి విలువైన బంగారు నగలు, నగదు కొట్టేస్తున్నారు. ఇటీవల కర్నూలు జిల్లాకు చెందిన ఓ మహిళ శుభకార్యం నిమిత్తం నగరానికి వచ్చింది. బస్సు దిగే సమయంలో ఆమె నగల బ్యాగు చోరీకి గురైంది.

**రెండేళ్లలో 1053 ఘటనలు**

దొంగలు ఎక్కువగా తాళాలు వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడ్డారు. ఆలయాలు, దుకాణాలనూ వదిలిపెట్టలేదు. ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని ద్విచక్ర వాహనాలపై వచ్చి వారి మెడల్లోని బంగారు నగలు దోచుకుంటున్నారు. 2024లో 526, 2025లో 563 చొప్పున రెండేళ్లలో 1089 దొంగతనాలు జరగడం గమనార్హం.

### నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

గతేడాదితో పోల్చుకుంటే చోరీ కేసులు నియంత్రణలోనే ఉన్నాయి. అడ్డుకట్టకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నాం. దొంగతనాలకు అవకాశమున్న ప్రాంతాల్లో రాత్రి గస్తీలు పెంచాం. విజిబుల్ పోలీసింగ్ కొనసాగుతోంది. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ఇప్పటికే కాలనీవాసులు, పౌరులకు అవగాహన కల్పించాం. చాలాచోట్ల మా శాఖ ఆధ్వర్యంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాం.

-పి.జగదీశ్, ఎస్పీ, అనంతపురం

# బతుకు దైన్యం.. సాగు గగనం!

## ఏటికేడు తగ్గుతున్న రబీ పంటల విస్తీర్ణం

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే

**సాగులో స్థానం :** రబీలో పంటల సాగు విస్తీర్ణం ఐదేళ్లలో పరిశీలిస్తే ఏటా తగ్గుతూనే ఉంది. ప్రధాన పంటగా ఉన్న పప్పుసెనగ విస్తీర్ణం సైతం బాగా పడిపోతూ ఉంది.

**కారణాలు :** జిల్లాలో రబీ సీజన్ నల్లరేగడి నేలల్లో ప్రధాన పంట పప్పుసెనగ. వర్షాధార పంట కూడా. మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం, ధరలు తగ్గడం, విపరీతంగా తెగుళ్లు ఆశించడం, పెట్టుబడి ఖర్చులు పెరగడం వంటివి రైతులను కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయి. పప్పుసెనగ పంటకు ప్రత్యామ్నాయంగా తెల్ల, పచ్చ జొన్నతోపాటు గత ఖరీఫ్‌లో కంది వంటి పంటలను అధికంగా సాగయ్యాయని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

● ఎర్రనేలల్లో బోర్ల కింద మాత్రమే పంటలు సాగు చేస్తారు. ఇక్కడ కూడా రానురాను వ్యవసాయంలో నష్టాలు

**ఐదేళ్లలో రబీ పంటల సాగు తీరు ఇలా..**

| సంవత్సరం | సాధారణ సాగు (హెక్టార్లలో..) | ప్రస్తుతం |
|---|---|---|
| 2021 | 1,29,463 | 1,51,150 |
| 2022 | 1,22,379 | 1,07,184 |
| 2023 | 1,23,174 | 82,640 |
| 2024 | 1,18,310 | 80,750 |
| 2025 | 1,07,261 | 70,632 |

విడపనకల్లు మండలంలో పప్పుసెనగ పంట

| సంవత్సరం | పప్పుసెనగ (హెక్టార్లు) |
|---|---|
| 2021 | 82,642 |
| 2022 | 60,631 |
| 2023 | 49,401 |
| 2024 | 51,113 |
| 2025 | 47,524 |

పెరుగుతుండటంతో రైతులు సాగును వదిలేస్తున్నాయి. జిల్లాలో. . రబీలో పప్పుసెనగ సాధారణ సాగు లక్ష్యం 75 వేల హెక్టార్లు. ఏటా పప్పుసెనగ సాగు తగ్గుతూనే ఉంది. దాని స్థానంలో ఇతర పంటలు సాగులోకి వచ్చాయని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

### నల్లనేలల్లో ప్రత్యామ్నాయ పంటలు

- రవి, జేడీఏ (అనంతపురం)

ఈ ఏడాది రబీలో రేగడి భూముల్లో పప్పుసెనగ పంట సాగుకు బదులుగా పత్తి, జొన్న, ఖరీఫ్‌లో కంది పంటలు సాగు చేశారు. గత అక్టోబరు, నవంబరులోనే పత్తి, జొన్న, కుసుమ వంటి పంటలు సాగయ్యాయి. బోర్ల కింద ఎర్రనేలల్లో మొక్కజొన్న సాగు పెరిగింది. ఖరీఫ్‌లో నల్లనేలల్లో కంది సాగులోకి రావడంతో పప్పుసెనగ సాగు కొంత మేరకు తగ్గింది వాస్తవమే.

## అడగలేక.. అడుగేయలేక

మురుగు కాలువ నిర్మాణం పనులను చేపట్టి ఒకటిన్నర నెలకిందట పనులను నిలిపివేయడంతో షికారీలు ఇబ్బందులు పడుతున్నారు. గుంతకల్లులోని భాగ్యనగర్‌లో షికారీ కాలనీ ఉంది. మురుగు మధ్యలో ఇళ్లు ఉండడంతో ఇబ్బందుల నుంచి విముక్తి కలుగజేయడానికి అధికారులు కాలవల నిర్మాణం కోసం రూ. 20లక్షలు కేటాయించి గుత్తేదారుకు అప్పగించారు. నిర్లక్ష్యంతో పనులను అర్ధాంతరంగా ఆపేశారు. ఇళ్లలోకి వెళ్లడానికి, బయటకు రావడానికి అడుగేయలేక నరకం అనుభవిస్తున్నారు. - **న్యూస్‌టుడే, గుంతకల్లు**

# రేపు హెచ్చెల్సీకి నీరు బంద్

## 6 నెలలు.. 28.843 టీఎంసీలు

హెచ్చెల్సీ ప్రధాన కాలువలో నీటి ప్రవాహం

**అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే:** ఈనెల 15న తుంగభద్ర ప్రధాన ఎగువ కాలువకు (టీబీ హెచ్చెల్సీ) పూర్తిగా నీటి సరఫరా నిలుపుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించి హెచ్చెల్సీ అధికారులకు వర్తమానం వచ్చింది. ఇదే విషయంపై టీబీ మండలి ఎస్ఈ నారాయణ నాయక్ స్పష్టత ఇచ్చారు. 2025-26 నీటి సీజన్ రెండు రోజుల్లో ముగియనుంది. గతేడాది జులై 17న టీబీ డ్యాం వద్ద హెచ్చెల్సీ ప్రధాన కాలువకు నీరు విడుదల చేయగా.. అదే నెల 19న జిల్లా సరిహద్దుకు (105కి.మీ.) చేరాయి. నీటి విడుదల తేదీతో లెక్కిస్తే 180 రోజులు ఏకధాటిగా నీటి సరఫరా కొనసాగడం విశేషం.

**హెచ్చెల్సీకి నీటి కేటాయింపు వివరాలు**

| అంశం | రావాల్సినవి | వచ్చినవి |
|---|---|---|
| హెచ్చెల్సీ వాటా | 25.755 | 25.843 |
| కేసీ కాలువ మళ్లింపు | 3.000 | 3.000 |
| మొత్తం | 28.755 | 28.843 |

● సీజన్‌లో నీటి లభ్యత ఆధారంగా హెచ్చెల్సీ వాటాగా 25.755 టీఎంసీలు, కేసీ కాలువ మళ్లింపు కోటా కింద మరో 3 టీఎంసీలు కలిపి 28.755 టీఎంసీలు కేటాయింపు చేయగా.. మంగళవారం నాటికి 28.843 టీఎంసీలు సరఫరా అయ్యాయి. జిల్లా సరిహద్దుకు 25.978 టీఎంసీలు చేరాయి.

### నిండుగా జలాశయాలు

ప్రస్తుత చిత్రావతిని (సీబీఆర్) మినహాయిస్తే.. హెచ్చెల్సీ ప్రాజెక్టుపై 7 జలాశయాలు ఆధారపడ్డాయి. ఇవన్నీ జలాలతో నిండుగా కనిపిస్తున్నాయి. కణేకల్లు చెరువులో 0.265 టీఎంసీలు, పీఏబీఆర్‌లో 5.072, ఎమ్పీఆర్‌లో 4.525, చాగల్లులో 0.832, పెండేకల్లులో 0.398, సుబ్బరాయసాగర్‌లో 0.129, ముచ్చుకోటలో 0.110 టీఎంసీల ప్రకారం నిల్వ ఉన్నాయి. ఇవే కాకుండా.. ప్రధాన కాలువ, జీబీసీ, పీఏబీఆర్ కుడి కాలువ, లింకు కాలువ, ఎమ్పీఆర్ దక్షిణ, ఉత్తర కాలువలు, టీబీసీ, పీబీసీ. . వంటి కాలువల్లో ఇప్పటికీ ప్రవాహాలు కొనసాగుతున్నాయి. ప్రధాన కాలువ కింద ఉన్న పంట కాలువలకు నీటి సరఫరాను ఆపేశారు.

**హెచ్చెల్సీ పరిధిలో జలాశయాల్లో నీటి నిల్వ (టీఎంసీలు)**

| | |
|---|---|
| కణేకల్లు | : 0.265 |
| పీఏబీఆర్ | : 5.072 |
| ఎమ్పీఆర్ | : 4.525 |
| చాగల్లు | : 0.832 |
| పెండేకల్లు | : 0.398 |
| సుబ్బరాయసాగర్ | : 0.129 |
| ముచ్చుకోట | : 0.110 |
| మొత్తం నిల్వ | : 11.331 |

### తప్పని బ్రేకులు

ఎప్పటిలాగే ఈ దఫా కూడా నీటి ప్రవాహానికి అపుడప్పుడు బ్రేకులు తప్పలేదు. ప్రధాన కాలువ, పీఏబీఆర్ కుడి కాలువ, ఎమ్పీఆర్ ఉత్తర, దక్షిణ, సుబ్బరాయసాగర్.. వంటి కాలువల గేట్లు శిథిలావస్థలో ఉండటమే కారణం. ప్రధాన కాలువ పరిధిలో రెండు చోట్ల గండ్లుపడినా మరమ్మతులు చేయించారు. ఎమ్పీఆర్ దక్షిణ కాలువ, పీఏబీఆర్ కుడి కాలువ, సుబ్బరాయసాగర్ గేట్లు పూర్తిగా మొండికేశాయి. పీఏబీఆర్ కుడి కాలువ మొదట్లోనే తెగిపోయింది. రూ. 90 లక్షలతో శాశ్వత మరమ్మతు చేస్తున్నారు.




# వస్తున్నాయ్.. ఈ-ఆటోలు

**అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే:**

వైకాపా హయాంలో క్లాప్ ఆటోలను తీసుకొచ్చి ఆ భారాన్ని నగర, పురపాలికలపై పడేయడంతోపాటు ప్రజలపై కూడా ఆఖరికి చెత్త పన్ను వేసి అపవాదును మూటగట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెత్త పన్ను రద్దు చేశారు. డీజిల్ ఆటోల స్థానంలో కాలుష్య రహితంగా ఉండాలని నగర, పురపాలికల్లో ఈ-ఆటోలు తీసుకొస్తున్నారు. దీంతో వ్యయ భారం, కాలుష్యం తగ్గనుంది.

అనంతపురం నగరంలో పడేసిన చెత్త

### వెయ్యి నివాసాలకు ఒకటి..

నగర, పురపాలికల్లో ఈ-ఆటోలు ఆయా నివాసాలకు వెళ్లి చెత్తను సేకరిస్తారు. వెయ్యి నివాసాలకు ఒకటి వెళ్లే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయి. ఐదేళ్ల పాటు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. చెత్త సేకరణ కోసం నగర, పురపాలికల్లో డీజిల్ బిల్లులు ఇష్టారాజ్యంగా పెట్టే విధానానికి కళ్లెం పడనుంది.

| నగర, పురపాలిక | నివాసాలు | ఈ-ఆటోలు |
|---|---|---|
| అనంతపురం | 62,000 | 62 |
| గుంతకల్లు | 20,000 | 20 |
| రాయదుర్గం | 9,000 | 9 |
| గుత్తి | 5,000 | 5 |
| కళ్యాణదుర్గం | 7,000 | 7 |
| ధర్మవరం | 39,000 | 39 |
| కదిరి | 15,000 | 15 |
| హిందూపురం | 22,000 | 22 |

# ధరల్లో వ్యత్యాసం.. దక్కని ఆదాయం!

## సరిహద్దు గ్రామాల్లో హద్దుమీరుతున్న మద్యం గొలుసు దుకాణాలు

మడకశిర గ్రామీణం, గుడిబండ, న్యూస్‌టుడే

**అక్రమ వ్యవహారం :** సరిహద్దు గ్రామాల్లో కర్ణాటక మద్యం జోరందుకుంది. మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల చుట్టూ 100 పైగా సరిహద్దు గ్రామాలున్నాయి. కర్ణాటకలో ఎక్సైజ్ శాఖ బార్లు, హోల్‌సెల్ అంగళ్ల నిర్వహణకు అనుమతులు ఇవ్వడంతో నిర్వాహకులు ప్రారంభించారు. ఆంధ్రా గ్రామాలకు సమీపంలో 30 బార్లు, మద్యం దుకాణాలు ఉన్నాయి. కర్ణాటక భూభాగంలో వాటిని ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో కొనేందుకు ఆంధ్రా నుంచి బారులు తీరుతుండడంతో కర్ణాటక వ్యాపారులు గుట్టుగా వ్యవహారం సాగిస్తున్నారు.

● ఆంధ్ర, కర్ణాటక మద్యం ధరలలో వ్యత్యాసం ఉండడంతో నియోజకవర్గంలోని మద్యం ప్రియులు కర్ణాటకకు వెళ్తున్నారు. అక్కడి మద్యం అంగళ్ల నిర్వాహకులు గుడిబండ, అమరాపురం, అగళి, రొళ్ల, మడకశిర మండలాల్లోని గ్రామాలకు రాత్రి వేళల్లో వాహనాల్లో సరఫరా చేస్తున్నారు. దీంతో ఆంధ్రా ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతోంది.

విద్యార్థినుల సంగీత కచేరి

# వాయిద్యం.. పరవశం

**పుట్టపర్తి, న్యూస్‌టుడే:** మంగళవాయిద్యాల నడుమ సత్యసాయి కీర్తనలతో సాయికుల్వంత్ మందిరం మంగళవారం ఓలలాడింది. అనంతపురం క్యాంపస్ విద్యార్థినులు క్రీడా సమ్మేళనం సందర్భంగా ప్రదర్శించిన నృత్య నాటిక ఆకట్టుకుంది. సత్యసాయి అందజేసిన ఆధ్యాత్మికత, విలువలతో కూడిన విద్య బోధనతో సమాజ సేవలో భాగస్వాములు అవుతామని, ఉన్నత స్థాయికి చేరుకుంటామన్న సందేశాన్ని నాటిక ద్వారా వివరించారు. అనంతరం సత్యసాయి భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. వేలాది మంది భక్తులు మహాసమాధిని దర్శించుకున్నారు.

ఎంజి బ్రదర్స్ టీవీఎస్-అనంతపురం: 9581225568 | పిఎంకెఆర్ టీవీఎస్-అనంతపురం: 8548929555 | ఎంకెఆర్ టీవీఎస్-ధర్మవరం: 8333929555 | ఈశ్వర్ టీవీఎస్-హిందూపూర్: 9440732710 | ఎస్ఎల్ఎన్ టీవీఎస్-తాడిపత్రి 8886611915 | పిఎంకెఆర్ టీవీఎస్- రామ్‌నగర్: 9391002523 | పిఎంకెఆర్ టీవీఎస్-గుంతకల్: 9963292974 | ఎంకెఆర్ టీవీఎస్-కదిరి: 8332929555 | ఎస్ఎల్ఎన్ టీవీఎస్-గుత్తి: 8886611912 | శ్రీ రంగనాథస్వామి ఎంటర్‌ప్రైజెస్-రాయదుర్గం: 9533447686 | ఎస్‌బిఆర్ఎస్ మోటార్స్-పామిడి: 9848267272 | శ్రీ సాయి బాలాజీ మోటార్స్-కళ్యాణదుర్గం: 8331929555 | శ్రీ గౌరీ శంకర్ మోటార్స్- ఉరవకొండ: 9705254454 | ఎంఎన్ఆర్ మోటార్స్-కణేకల్: 9550798884 | కర్ల ఆటోమొబైల్స్-ఓబులదేవర చెరువు: 9666564848 | శ్రీ వాసవి ఆటోస్-గోరంట్ల: 9440255553 | పద్మనాభ మోటార్స్-మడకశిర: 8500293449 | సాయిగీతా మోటార్స్-పెనుకొండ: 9493420477 | శ్రీ బాలాజీ ఆటోమోటివ్స్-యాడికి: 7396755194.

(c) eenadu

## ఉప ఎంపీడీవో, కార్యదర్శికి తాఖీదులు

**తపోవనం (గ్రామీణం):** గుంతకల్లు మండలం నెలగొండ గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగానికి సంబంధించి ఉప ఎంపీడీవో పి.నాగభూషణ, గ్రామ కార్యదర్శి రమావత్ రమేష్ నాయక్‌కు డీపీఓ నాగరాజు నాయుడు తాఖీదులు జారీ చేశారు. ఇటీవల డీపీఓ ఆ గ్రామాన్ని సందర్శించి దస్త్రాలు తనిఖీ చేశారు. పంచాయతీ ఆమోదం లేకుండా నిధులు ఉపసంహరించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకుండా తప్పుడు దస్త్రాలతో నిధులు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారించారు. ఈ అక్రమాలపై నిర్లక్ష్యం వహించిన ఉప ఎంపీడీఓ తగు సమాధానం వారం రోజుల్లోగా రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని, లేకుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## సిబ్బందిపై ఔదార్యం
# 11 ఏళ్లుగా సహకారం

**చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే:** సాధారణంగా ఏదైనా కంపెనీలైనా, సంస్థలైనా చాలావరకు ఉద్యోగులను, సిబ్బందితో పని చేయించుకుని వేతనాలు అందించడం వరకే ఉంటాయి. కొన్ని కంపెనీలు, సంస్థలు సిబ్బందికి అంతో ఇంతో ఆసరాగా నిలుస్తుంటాయి. టింబక్టు కలెక్టివ్ సంస్థ అలా కాదు. కుటుంబ ఫౌండేషన్ ద్వారా తమ సంస్థలో పని చేస్తున్న అన్ని స్థాయిల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది కోసం సంస్థకు చెందిన భూమిలో సేంద్రియ వ్యవసాయం చేస్తోంది. పొలంలో వచ్చే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను వారంలో ఒక రోజు విక్రయించి వారి ఆరోగ్య పరిరక్షణ కోసం పాటుపడుతోంది.

వ్యవసాయ తోటలో సేంద్రియ సాగు చేస్తున్న వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు

### నాలుగెకరాల్లో సేంద్రియ సాగు

టింబక్టు సంస్థ కేంద్ర కార్యాలయం చెన్నేకొత్తపల్లి చింతవనతోపాటు పెనుకొండ మండలం శ్రీకైలాసం వద్ద ఉన్న సంస్థ భూముల్లో నాలుగెకరాల విస్తీర్ణంలో సేంద్రియ సాగు చేపట్టింది. 2015లో ప్రారంభమైన సాగు.. ఉద్యోగులు, సిబ్బందికి ఆసరాగా ఉంటోంది. సేంద్రియ ఉత్పత్తులను అందిస్తోంది. ప్రణాళికబద్ధంగా సాగు కార్యాచరణ అమలు చేస్తున్నారు. శ్రీకైలాసం వద్ద ఉన్న మూడెకరాల పొలంలో టమాట, మిరప, క్యారెట్, ముల్లంగి, బెండ, ఉల్లి, తంబకాయలు, బీట్‌రూట్, సొర ఇలా 24 రకాల కూరగాయలను పండిస్తున్నారు. ఐదారు రకాల ఆకుకూరలను సైతం పండిస్తున్నారు. వీటితోపాటు బొప్పాయి, సపోటా, మామిడి, ఉసిరి తదితర కాలానుగుణ పండ్లను పండిస్తున్నారు. ప్రతి శనివారం వీటిని చెన్నేకొత్తపల్లిలోని కేంద్ర కార్యాలయానికి తరలించి సిబ్బందికి విక్రయిస్తుంటారు. వీటితోపాటు సంస్థకు చెందిన సేంద్రియ మహిళా రైతులు పండించే వివిధ కూరగాయలు, ఆకుకూరలను సైతం తీసుకువస్తారు.

### 400 మంది ఉద్యోగులకు

చెన్నేకొత్తపల్లిలో ఉన్న నమూనా వ్యవసాయ క్షేత్రంలో తీగజాతి కూరగాయలను సాగు చేస్తున్నారు. సంస్థలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న 400 మంది ఉద్యోగులు ఉండగా చాలామంది వీటిని కొనుగోలు చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో కన్నా తక్కువ ధరకు విక్రయిస్తుంటారు. ధరణి సొసైటీ రైతులు పండించిన చిరుధాన్యాలను ఆహార ఉత్పత్తులుగా మార్చి విక్రయిస్తున్నారు.

### లాభ నష్టాలతో సంబంధం లేకుండా..

సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ కార్యకలాపాలు సాఫీగా సాగుతాయన్న సంస్థ వ్యవస్థాపకులు మేరీవట్టముట్టం, బబ్లూ గంగూలీ ఆలోచన మేరకు సేంద్రియ సాగు చేపడుతున్నాం. లాభనష్టాలతో సంబంధం లేకుండా సిబ్బందికి 11 ఏళ్లుగా ఆహార ఉత్పత్తులు అందిస్తున్నాం.

\- రమేశ్, ప్రోగ్రామ్ మేనేజర్

## రాయలసీమ అభివృద్ధిపై విషం కక్కుతున్న జగన్ : మంత్రి సవిత

**పెనుకొండ, న్యూస్‌టుడే:** రాయలసీమను సస్యశ్యామలం చేయాలని సీఎం చంద్రబాబు కృషి చేస్తుంటే, సీమ బిడ్డగా సహకరించడం మానేసి జగన్ విషం కక్కుతున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత విమర్శించారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వార్థరాజకీయాల కోసం అన్నదమ్ముల్లా ఉండాల్సిన ఏపీ, తెలంగాణ ప్రజల మధ్య బీఆర్‌ఎస్ నేతలతో కలిసి జగన్ విద్వేషం రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. కోర్టులో కేసులు వేసి రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపించింది బీఆర్‌ఎస్ నాయకుడు హరీశ్‌రావు అంటే వైకాపా నాయకులు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్‌తో వైకాపా చీకటి ఒప్పందం ఏమిటో కుట్ర రాజకీయాలకు పాల్పడితే ప్రజలు ఇప్పటికే 11సీట్లు ఇచ్చారని భవిష్యత్తులో గల్లంతు చేసేలా సున్నా పెట్టడం ఖాయమని హెచ్చరించారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసును ఏసీబీ కోర్టు కొట్టివేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధితోపాటు భవిష్యత్తు చంద్రబాబుతో సాధ్యమని నమ్మిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారని గుర్తుచేశారు. ప్రజల నమ్మకం నిలబెట్టుకుంటూ సమర్థవంతమైన పాలనతో ఏపీని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు.

వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలు చూపుతున్న మంత్రి సవిత

## ఎన్‌ఎంఎంఎస్ విద్యార్థులు ధ్రువపత్రాలు సిద్ధం చేసుకోవాలి

**అనంతపురం విద్య:** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్ష రాసిన విద్యార్థులు ఈ నెల 20వ తేదీలోపు ధ్రువపత్రాలు సిద్ధం చేసుకోవాలని డీఈవో ప్రసాద్‌బాబు తెలిపారు. కుల, ఆదాయ ధ్రువపత్రాలు, 7వ తరగతి మార్కుల జాబితా, ఎస్సీ విద్యార్థులు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పత్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఫలితాలు విడుదల చేసే సమయానికి అన్నీ ఉండాలన్నారు. కోరిన వెంటనే ఆయా ధ్రువపత్రాలను ప్రధానోపాధ్యాయుల సహకారంతో వెబ్‌సైట్‌లో సమర్పించాలన్నారు.

## ఈ-పంట నమోదు వేగవంతం చేయండి : జేడీఏ

**అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే:** జిల్లాలో రబీలో సాగైన పంటలన్నీ ఈ-పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని వ్యవసాయ సంయుక్త సంచాలకులు రవి ఆదేశించారు. మంగళవారం అనంతపురం జిల్లాలోని పలు మండలాల్లో ఈ-పంట నమోదు ప్రక్రియను జేడీఏ పర్యవేక్షించారు. నమోదులో సాంకేతికంగా ఏమైనా ఇబ్బందులున్నాయా? అని ఆర్‌ఎస్‌కే సిబ్బంది, ఏఈఓలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం మండల వ్యవసాయాధికారులు, డివిజన్ ఏడీఏలు ఈ-పంట నమోదు పర్యవేక్షించాలన్నారు. గత డిసెంబరు 20న ఈ-పంట నమోదు మొదలైదన్నారు. అయితే కొద్దిగా వెనకబడిందన్నారు. జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటలు కలిపి మొత్తం 2.50 లక్షల హెక్టార్లు ఉండగా ఇప్పటి వరకు 94 వేల హెక్టార్లు పూర్తి చేశారు. ఇంకా 1.56 లక్షల హెక్టార్లు చేయాల్సి ఉందన్నారు. ఈ-పంట నమోదును రైతులకు ముందుగా సమాచారం చెప్పాలన్నారు. పొలంలో పంట, రైతు ఫొటో తప్పనిసరి అన్నారు. సర్వే నంబర్లు వారీగా ఏయే పంటలు ఎంతెంత వేశారన్నది యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఫిబ్రవరి 25 వరకు ఆఖరి గడువు విధించారన్నారు. సమాచారం పక్కాగా ఉండాలని జేడీఏ ఆదేశించారు.

ఈ-పంట నమోదును పర్యవేక్షిస్తున్న జేడీఏ రవి

## వసతిగృహ నిర్వహణకు దరఖాస్తులు

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** జిల్లా నుంచి వలస వెళ్లిన కుటుంబాల పిల్లలు బడికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఆయా పిల్లల కోసం కాలానుగుణ వసతి గృహం నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షా ఏపీసీ శైలజ తెలిపారు. కుందుర్పి మండలం, ఎనుములదొడ్డి గ్రామంలో వసతి గృహం మంజూరైందన్నారు. 51 మంది పిల్లలకు వసతి గృహం నిర్వహించాల్సి ఉందన్నారు. దీని నిర్వహణకు స్వచ్ఛందసంస్థలు, పొదుపు సంఘాలు దరఖాస్తు చేసుకోవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 17వ తేదీలోపు సమగ్రశిక్షా కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు.

## ప్రైవేట్ బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

**అనంతపురం (రవాణా):** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రయాణికులతో ఎడాపెడా ఛార్జీలు వసూలు చేస్తున్న బస్సు యజమానులపై రవాణా శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. అత్యధిక ఛార్జీలు వసూలు చేస్తున్న బస్సులను తనిఖీ చేసి జరిమానా విధించారు. ఐదు రోజులుగా వరుసగా 'ఫేర్ మానిటరింగ్' బృందాల ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు పరిశీలించారు. అభిబస్, రెడ్‌బస్ తదితర యాప్‌లను కూడా పరిశీలించి ఛార్జీల వడ్డనను గుర్తించారు. ఆర్టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్ఠంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని రవాణా శాఖ ఉప కమిషనర్ ఎం. వీర్రాజు తెలిపారు. ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రైవేటు బస్సుల దోపిడీని అరికట్టడానికి అనేక చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. అధిక ఛార్జీలు వసూలు చేసిన రెండు బస్సులపై రూ.20వేల జరిమానా, పన్ను, ఇతర పర్మిట్లు సరిగాలేని 14 బస్సులపై కేసు నమోదు చేసి రూ.1.96 లక్షలు జరిమానా విధించామని ఆయన తెలిపారు. ఈ తరహా తనిఖీలు ఈ నెల 18వరకు నిరంతరం కొనసాగుతాయన్నారు. తిరుగు ప్రయాణాల్లో కూడా అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఫిర్యాదులకు ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామన్నారు. ఫిర్యాదులను 92816-07001 నంబరుకు తెలియజేయాలన్నారు.

బస్సు తనిఖీ చేస్తున్న అధికారి

## పీఎంశ్రీ బడుల్లో ప్రగతి పనులు

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** పీఎంశ్రీ పథకం కింద మంజూరైన నిధులు బిల్లులు వెంటనే అప్‌లోడ్ చేస్తే, మళ్లీ నిధులు మంజూరవుతాయని సమగ్రశిక్షా పథకం అదనపు సమన్వయకర్త శైలజ పేర్కొన్నారు. పీఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏపీసీ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు సమగ్రశిక్షా పథకం రాష్ట్రసంచాలకులు వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అనంతరం శైలజ మాట్లాడుతూ 44 పాఠశాలలకు రూ.82.75 లక్షలు నిధులు ఇటీవల మంజూరయ్యాయన్నారు. యోగా, క్రీడా దినోత్సవాలు, ఏక్‌భారత్, శ్రేష్ఠభారత్, బాల్‌సదన్, స్కౌట్స్‌అండ్‌గైడ్స్, జాతీయదినోత్సవాలు, గ్రీన్‌స్కూల్ తదితర కార్యక్రమాలకు వినియోగించిన నిధుల వివరాలు అప్‌లోడ్ చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పీఎంశ్రీ పాఠశాలల్లో అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సమగ్రశిక్షా ఏపీసీ శైలజ

## రెవెన్యూ ఉద్యోగులకు మెగా వైద్య శిబిరం

**అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే:** జిల్లా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, ఉద్యోగులకు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నాం. ఈనెల 20, 21వ తేదీల్లో కలెక్టరేట్ ఆవరణలో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఇన్‌ఛార్జి కలెక్టర్ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆ తర్వాత డీఆర్‌ఓ మాలోల, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వైద్యపర్యవేక్షకురాలు ఆచార్య మల్లీశ్వరి, ప్రభుత్వ వైద్య కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆచార్య శంకర్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ గంగాధర్‌రెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, సీనియర్ తహసీల్దార్లు హరికుమార్, అలెగ్జాండర్, యుగేశ్వరిదేవి, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దివాకర్‌రావు, తదితరులు కలిసి ఏర్పాట్లపై కలెక్టరేట్ ఆవరణలోనే చర్చించారు. విధి నిర్వహణలో రెవెన్యూ, సర్వే శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు మానసిక ఒత్తిడి, సమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి వారికి ఈ వైద్య శిబిరం ఉపయుక్తంగా ఉంటుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ తెలిపారు. ఉచిత మెగా సూపర్ స్పెషాల్టీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మెగా వైద్య శిబిరంపై చర్చిస్తున్న డీఆర్‌ఓ మాలోల, సర్వజనాస్పత్రి పర్యవేక్షకురాలు మల్లీశ్వరి, వైద్య కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శంకర్, తదితరులు

## 'అనుమతి లేకుండా డివిజన్ వదిలి వెళ్లొద్దు'

**అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే :** జిల్లాలో వ్యవసాయ సబ్ డివిజన్లలో పనిచేసే ఏడీఏలు అనుమతిలేకుండా డివిజన్ వదిలివెళ్లేందుకు వీల్లేదని జిల్లా వ్యవసాయాధికారి రవి హెచ్చరించారు. ఇటీవల అదనపు బాధ్యతలు తీసుకుని జేడీఏ రవి మంగళవారం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలోని పరిపాలనా, ప్రణాళిక, అకౌంట్, సమాచార చట్టం, పథకాలకు సంబంధించిన వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఆయా విభాగాల్లో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏడీఏలు సెలవుల్లో వెళ్లాలంటే జేడీఏ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కొందరు జేడీఏ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా వెళ్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. జిల్లాలో ఒకరిద్దరు ఏడీఏలు కార్యాలయాలకు వెళ్లడంలేదని తమకు ఫిర్యాదులు అందాయన్నారు. ఆ పని ఎవరు చేయవద్దన్నారు. జేడీఏ వెంట కార్యాలయ పర్యవేక్షుడు అహమ్మద్, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

సెలవుల రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న జేడీఏ రవి

## బహుమతుల పంపిణీలో ఘర్షణ

**యాడికి, న్యూస్‌టుడే :** ముగ్గుల పోటీల్లో బహుమతుల పంపిణీ విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారితీసింది. యాడికిలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల పంపిణీ విషయం ఆలస్యం కాగా, అక్కడే ఉన్న భాజపా కన్వీనర్ రాజశేఖర్ ఉదయం నుంచి మహిళలు వేచి ఉన్నారని త్వరగా ముగించాలని సూచించారు. అంతలో తెదేపా నాయకుడు నారాయణ స్వామి కలగజేసుకోగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈక్రమంలో రాజశేఖర్‌పై దాడి చేశారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, మండల నాయకులు సర్దిచెప్పడంతో వివాదం సమసిపోయింది.

## వైభవంగా మారెమ్మ జాతర

**ముదిగుబ్బ, న్యూస్‌టుడే:** తరతరాల సంప్రదాయాలు, ఆచారాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని అడవిబ్రాహ్మణపల్లి తండాలో వైభవంగా జరిగిన మారెమ్మ తల్లి జాతరకు హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి పల్లకీ సేవలో భాగమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. జాతరలు గ్రామాల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని, యువతకు మన సంప్రదాయ మూలాలను తెలియజేస్తాయన్నారు. అధిక సంఖ్యలో అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు ముదిగుబ్బలో కస్తూర్బా కాలనీ ప్రజలు, సీఐటీయూ మండల కార్యదర్శి పెద్దన్న కలిసి ఇళ్లకు డోర్ నంబర్లు కేటాయించాలని, వీధి దీపాలు, సీసీ రోడ్లు నిర్మించాలని, చౌకదుకాణం ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చారు.

అమ్మవారి పల్లకీ మోస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్ తదితరులు

## ఎగ్జిబిషన్ నిర్వాహకులపై దాడి కేసులో 10 మందిపై కేసు

**అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే :** నగరంలోని ఎగ్జిబిషన్ నిర్వాహకులపై దాడి కేసులో పది మందిపై కేసు నమోదు చేశారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఫకృద్దీన్, జహరూల్ బాషా, ఫయాజ్‌లపై సోమవారం రాత్రి ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అనుచరులు దాడి చేసిన విషయం విదితమే. బాధితుడు ఫకృద్దీన్ సోమవారం ఎస్పీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. ఈక్రమంలో నిర్వాహకుడిని ఫోన్‌లో బెదిరించిన ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు గంగారామ్‌ను ఏ1 నిందితుడిగా చేర్చారు. అతనితో పాటు అనుచరులు హరి, వీరా, ఎమ్మెల్యే గన్‌మెన్ షేక్షావలి, మరో ఆరుగురిపై కేసు నమోదు చేశారు.

## 'అడవులను రక్షించే బాధ్యత మనదే'

**జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే:** అటవీ ప్రాంతాలను నిత్యం పరిరక్షించే బాధ్యత మనదేనని ఇన్‌ఛార్జి కలెక్టర్ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. 'అడవికి నిప్పు..మానవాళికి ముప్పు' అన్న ప్రచార పత్రాలను మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో అటవీ శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఆ తర్వాత ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ అడవులను కాపాడితే.. మానవళికి అన్ని విధాల రక్షణ ఇస్తాయన్నారు. అడవి కాలిపోతే ఎన్నో రకాల నష్టాలు, ఇబ్బందులు వస్తాయన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేపట్టాలని ఆయన సూచించారు. అటవీ జిల్లా అధికారి చక్రపాణి, సామాజిక వన విభాగం డీఎఫ్‌ఓ గురుప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ శివనారాయణ శర్మ, అటవీ అధికారులు

**జేసీకి సత్కారం :** జేసీ శివనారాయణ శర్మ అన్నమయ్య జిల్లా జేసీగా బదిలీ కావడంతో రాప్తాడు తెదేపా నేత పరిటాల శ్రీరామ్ కలిశారు. మంగళవారం జేసీ క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో మూడు మండలాల అభివృద్ధికి అన్ని విధాలా తోడ్పాటు, సహకరించారని శ్రీరామ్ జేసీతో అన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి గన్‌మెన్ సస్పెన్షన్

**అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ వద్ద గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్షావలిని జిల్లా ఎస్పీ జగదీశ్ సస్పెండ్ చేశారు. రెండు రోజుల క్రితం ఎగ్జిబిషన్‌లో గొడవ, నిర్వాహకులపై దాడి ఘటనలో గన్‌మెన్ ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలడంతో ఈ చర్యలు తీసుకున్నారు. అతనిపై క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశించారు. తన అనుమతి లేకుండా జిల్లా వదిలి వెళ్లరాదని గన్‌మెన్‌ను ఉత్తర్వుల్లో ఆదేశించారు. కాగా సోమవారం బాధితులు ఫకృద్దీన్, జహరూల్ బాషాలు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దాడికి సంబంధించిన సీసీ ఫుటేజీలను ఎస్పీకి అందజేశారు.

## ఆటో బోల్తా.. ఇద్దరి పరిస్థితి విషమం

### మరో 18 మందికి తీవ్ర గాయాలు

**కళ్యాణదుర్గం గ్రామీణం:** కూలీలతో వెళ్తున్న ఆటోకు శునకాలు అడ్డురావడంతో అదుపు తప్పి పడిపోయిన ఘటన ఒంటిమిద్ది గ్రామం సమీపంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరి కూలీల పరిస్థితి విషమంగా ఉంది. మరో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల మేరకు పట్టణంలోని వడ్డేకాలనీ, బోయ కాలనీలకు చెందిన 20 మంది కూలీలు ఆటోలో కాలువపల్లికి కూలీ పనుల నిమిత్తం మంగళవారం ఉదయం బయలుదేరారు. ఒంటిమిద్ది గ్రామం వద్ద కుక్క అడ్డు రావడంతో ఆటో అదుపు తప్పి బోల్తాపడింది. ప్రమాదంలో కూలీలు చెల్లాచెదురుగా పడిపోయారు. స్థానికులు గమనించి వారిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిలో నాగమణి, నాగలక్ష్మి పరిస్థితి విషమంగా ఉంది. మరో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స అనంతరం నాగమణి, నాగలక్ష్మిలతో పాటు మరో ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు. పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద విషయాలు ఆరా తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న కూలీలు

## ఉరేసుకొని కార్మికుడి ఆత్మహత్య

**పెనుకొండ, న్యూస్‌టుడే:** ఆర్థిక ఇబ్బందులు ఓవైపు, ప్రేమ వైఫల్యం మరోవైపు చుట్టుముట్టడంతో ఒత్తిడిని తట్టుకోలేక ఓ కార్మికుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పెనుకొండలో చోటుచేసుకుంది. మంగళవారం ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల మేరకు.. కాకినాడ జిల్లా తుని మండలం కొత్తపాళ్యం గ్రామానికి చెందిన మనోజ్(23) కొన్ని నెలలుగా కియా అనుబంధ పరిశ్రమ దువాన్‌లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. పెనుకొండలోని వజ్రాలపేటలో మిత్రుడితో కలిసి ఉంటున్నాడు. సోమవారం ఉదయం తోటి మిత్రుడు విధులకు వెళ్లగా మనోజ్ డ్యూటీ షిఫ్ట్ లేకపోవడంతో గదిలోనే ఉండిపోయాడు. ఇటీవల క్రెడిట్‌కార్డులో నగదు తీసుకోవడంతో ఆర్థిక ఇబ్బందులు, యువతితో ప్రేమ విఫలమవ్వడం ఒకేసారి జరగడంతో మనస్తాపం చెంది తాను అద్దెకున్న గదిలో పైకప్పునకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని శవపరీక్షల కోసం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## యువకుడి బలవన్మరణం

**పెద్దవడుగూరు, న్యూస్‌టుడే:** మండలంలోని నాగలాపురం గ్రామానికి చెందిన నవీన్‌కుమార్(19) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. వివరాలిలా..గ్రామంలో లక్ష్మీ, ప్రసాద్ దంపతుల కుమారుడైన నవీన్‌కుమార్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సంక్రాంతి సెలవుల కోసం సొంతూరికి వచ్చాడు. తల్లిదండ్రులు కుమారుడిని కూలి పనులకు వెళితే పండగ ఖర్చుకు డబ్బు వస్తుందని అన్నారు. దీంతో మనస్తాపానికి గురై సోమవారం పొలానికి వెళ్లి, అక్కడ పంటకు పిచికారీ చేసే పురుగుల మందును తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన బంధువులు సమాచారం ఇవ్వగా వెంటనే పామిడి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు

**అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే :** ఈ నెల 8న తాడిపత్రి బస్టాండు సమీపంలో జరిగిన గ్యాంగ్ కూలీ బోయ ఆంజనేయులు హత్య కేసులో నిందితుడు మేకల వంశీని వన్‌టౌన్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కాగా రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు కొట్టాలకు చెందిన హతుడు ఆంజనేయులు మున్సిపాలిటీలో గ్యాంగ్ కూలీగా పని చేస్తూ, పాతూరులోని వాటర్ ట్యాంకు వద్ద వాచ్‌మెన్ విధులు నిర్వహించేవాడు. అదే చోట వాల్వ్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వంశీతో గత కొంతకాలంగా మనస్పర్థలు ఉండేవి. ఈ క్రమంలో ఈ నెల 8న అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. కోపోద్రిక్తుడైన ఆంజనేయులుపై రాయితో తలపై బలంగా కొట్టాడు. తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని కలెక్టరేటు వద్ద ఉన్న ఫెర్రర్ విగ్రహం వద్ద అరెస్టు చేశారు. కోర్టు ఎదుట హాజరుపరచగా, కోర్టు నిందితుడికి రిమాండ్ విధించింది.

## హెచ్చెల్సీలో జారిపడి వృద్ధురాలి మృతి

**అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే :** మతిస్థిమితం లేని ఓ వృద్ధురాలు మంగళవారం హెచ్చెల్సీలోకి పడి మృతి చెందారు. గార్లదిన్నె మండలం కనంపల్లి గ్రామానికి చెందిన శంకరమ్మ (60) భర్తతో కలిసి ఇరవై రోజుల క్రితం నగర శివారులోని నవయుగ కాలనీలో ఉంటున్న కుమారుడి వద్దకు వచ్చారు. భర్త కాలనీకి సమీపంలోని కాలువ వద్ద దుస్తులు శుభ్రపరచడానికి వెళ్లాడు. అతని వద్దకు వెళ్తూ పక్కనే ఉన్న కాలువలోకి ప్రమాదవశాత్తు జారి పడింది. కొంత సేపటికి మృతదేహం కాలువలో తేలియాడుతుండటం గమనించిన స్థానికులు డయల్-100 ద్వారా పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలికి చేరుకున్న నాలుగో పట్టణ పోలీసులు ఆరా తీశారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు నమోదు చేశారు.

### హంద్రీనీవా కాలువలో విద్యార్థి గల్లంతు

**కనగానపల్లి, న్యూస్‌టుడే :** హంద్రీనీవా కాలువలో జారిపడి విద్యార్థి గల్లంతైన ఘటన కనగానపల్లి మండలంలోని బద్దలాపురం వద్ద మంగళవారం సాయంత్రం జరిగింది. రామగిరి సర్కిల్ సీఐ శ్రీధర్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు అనంతపురంలోని ఎర్నాలకొట్టాలకు చెందిన బాషా, షకీల దంపతుల కుమారుడు షాహిల్(17) అనంతపురంలోని నారాయణ కళాశాలలో ఇంటర్ ద్వితీయ ఏడాది ఎంపీసీ చదువుతున్నాడు. సంక్రాంతి పండగకు సెలవులు రావడంతో ఈ నెల 12న మిత్రులతో కలిసి ఆటోలో రామగిరి మండలంలోని నసనకోట ముత్యాలమ్మ అమ్మవారి దర్శనానికి వెళ్లి ఆ రోజు రాత్రి అక్కడే నిద్రించారు. మరుసటి రోజు మంగళవారం మరోసారి అమ్మవారిని దర్శించుకొని ఇంటికి వెళుతున్న సమయంలో బద్దలాపురం సమీపంలో ప్రవహిస్తున్న హంద్రీనీవా కాలువలో ఈత కొట్టడానికి షాహిల్ దిగుతుండగా కాలు జారి నీటిలో పడటంతో కొట్టుకుపోయాడు. మిత్రులు కాపాడటానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. గాలింపు చర్యలు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

షాహిల్


EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బులతో విడిపించబడును. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

FLAT FOR SALE

సంక్రాంతి స్పెషల్ ఆఫర్ 3 BHK, 2 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబొడ్డున గల మీనాక్షి అపార్ట్‌మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111.

PLOT FOR SALE

హిందూపురంలో కిరికెర ఇంద్రప్రస్థ లేఅవుట్ ఎదురుగా Saz Gardensలో ప్లాట్స్ కలవు. Ready to Registration సం: 8143917999.

ATPలోని కిమ్స్ సవేరా హాస్పిటల్ దగ్గర గల SVRS హైట్స్‌లో 2BHK & 3 BHK అన్ని ఫ్లాట్స్ అందుబాటు ధరలో అమ్మకానికి కలవు. Ready to Occupy. ✆ 9502639928, 8897568499.

ప్లాట్ ఫర్ సేల్ ప్లాట్ సం.28, 5 సెంట్లు అమ్మకానికి కలదు. సర్వే నం: 94/1, East Facing ఉప్పరపల్లి(V), నియర్ TV టవర్, అనంతపురము 9440944517

JOBS

మయూరి టైల్స్ & శానిటరీ షోరూంలో పనిచేయుటకు అనుభవంకల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (మేల్) కావలెను. జీతం: 16,000/- + ఇన్సెంటివ్స్. బళ్లారి రోడ్, సాయిబాబా గుడి దగ్గర, ATP. 9848189744.

ATP క్యూర్ కైరో ప్రాక్టిక్ సెంటర్ నందు మసాజర్లుగా పనిచేయడానికి స్త్రీలు, పురుషులు కావలెను. # 2-224, 4వ క్రాస్, 2వరోడ్, ATP. Cell 7780544424

FACULTY/ TEACHERS

Wanted Experienced Female Staff For Science Subject (3 to 5 Classes) to Work in Blossoms School, Aravind Nagar, ATP. MOB: 9030777676

Junior & Senior Lecturers in Maths, Physics, Chemistry, Botany, Zoology, English, Sanskrit Anantapur. Cell: 6302037812

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును



**STATE BANK OF INDIA**
Region 4, RBO Dharmavaram, D.No 27/1965-1966, 1st Floor, Pothukunta Road, Near Laxmi IOCL Petrol Station, Dharmavaram-515 671

**PUBLIC NOTICE**

To, Sri Manjula Ashok, JMGS I, Officer (Under Suspension), PF No. 4478037, D No. Nil, S/o Vadde Kondanna, Plot No 18, Near D.No. 5-30, Opp: APIIC Zonal Office, Lalitha Nagar, Bellary Road, Narayanapuram GP, Anantapur-515 001.
In continuation to our earlier paper publication dated 07-01-2026, it is informed that no reply has been received from you till date. In this regard you are hereby giving one more opportunity to submit your reply if any, on or before 17-01-2026, otherwise the Bank will proceed accordingly in the matter.

Regional Manager, State Bank of india, Region 4, RBO Dharmavaram

# రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

## దళితుల భూములకు రక్షణ కల్పించాలి

**కణేకల్లు, న్యూస్‌టుడే:** దళితుల భూములు, ఇళ్ల స్థలాలను కబ్జా చేసి ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ సాకే హరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బాధితులతో కలిసి తహసీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. మండలంలోని మాల్యం, బెణికల్లు గ్రామాల్లో దళితులకు చెందిన భూములు, స్థలాలు ఆక్రమించుకొని బెదిరించడం అన్యాయమన్నారు. దివ్యాంగుల హక్కుల పోరాట సమితి వసంతకుమార్, జేఏసీ నాయకులు గోవిందు, అనిల్ రాజు, పక్కీరప్ప, రామన్న, రామకృష్ణ, నారాయణస్వామి పాల్గొన్నారు.

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న వికాస నాయకులు

## కేజీబీవీ పాఠశాలలో ఖాళీల భర్తీకి ఆహ్వానం

**బొమ్మనహాళ్, కణేకల్లు, న్యూస్‌టుడే:** కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న బోధనేతర పోస్టులకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో ఈరన్న తెలిపారు. అనంతపురం సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ ఆదేశాల మేరకు ఒప్పంద ప్రాతిపదికన ప్రభుత్వం నియమిస్తున్నట్లు తెలిపారు. స్థానిక కేజీబీవీలో హెడ్ కుక్, స్కావెంజర్ వార్డెన్, పార్ట్ టైమ్, ఇన్‌స్ట్రక్టర్, చౌకీదార్, హెడ్‌కుక్, పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు, వార్డెన్ పోస్టుల దరఖాస్తులను అనంతపురం సమగ్ర శిక్ష కార్యాలయంలో ఈనెల 23 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఆకతాయిల చేష్టలు.. ఆందోళనలో ప్రజలు

**రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:** పట్టణంలో ఇటీవల ఆకతాయి చేష్టలు పెరిగిపోతున్నాయి. ద్విచక్ర వాహనాల్లో ముగ్గురు, నలుగురు కూర్చొని అధిక శబ్దంతో స్థానికులు, పాదచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాత్రి పూట పాదచారుల పక్కనే వాహనాలు పోనిస్తూ వారిపై దాడులకు దిగుతున్నారు. పోలీసుల కళ్లు గప్పి వీధుల్లో వాహనాలు తిప్పుతూ కాలనీ వాసులను ముప్పుతిప్పలు పెడుతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వెళ్తున్నారిలా

### రహదారిపై స్టంట్లు

ఆకతాయిలు ద్విచక్ర వాహనాలకు అమర్చిన సైలెన్సర్లను తొలగించి అధిక శబ్దం చేస్తూ విన్యాసాలు చేస్తున్నారు. యువకులు గుంపులుగా ఏర్పడి ఒక్కో వాహనంపై ముగ్గురు, నలుగురూ కూర్చొని ప్రమాదకరంగా బండ్లను నడుపుతున్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు దిగుతున్నారు. పాఠశాలలు వదిలే సమయంలో రహదారులపై యువకులు కేరింతలు పిల్లలను భయాందోళనలకు గురిచేస్తున్నారు.

### నిఘా పెంచుతాం

పట్టణంలో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్న యువకులను ఇప్పటికే స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. రద్దీగా ఉన్న ప్రాంతాల్లో నిఘాను పెంచి వాహనాలు అడ్డదిడ్డంగా నడుపుతున్న యువకుల తల్లిదండ్రులకు సమాచారం ఇస్తున్నాం. - ప్రసాద్, ఎస్సై, రాయదుర్గం

### రెచ్చిపోతున్నారిలా

నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్న యువకులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇచ్చినా మార్పు కనిపించడం లేదు. సాయంత్రం పూట పోలీసులు దారులపై ఉన్న సమయంలో అప్రమత్తంగా వాహనాలు నడిపి, వారు వెళ్లిన వెంటనే రెచ్చిపోతున్నారు. సంబంధిత అధికారులు పట్టణంలో ఆకతాయిల చేష్టలను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.

### జరిగిన సంఘటనలివే

● సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో లక్ష్మీబజారు నుంచి వినాయక సర్కిల్ వైపు ద్విచక్ర వాహనంలో ముగ్గురు యువకులు మెరుపు వేగంతో వచ్చి రోడ్డుపై నడుస్తున్న దంపతులను ఢీకొట్టారు. దాంతో వారు కిందపడి గాయాలపాలయ్యారు.

● రెండు రోజుల క్రితం కణేకల్లు దారిలో ఒకే వాహనంపై నలుగురు యువకులు అధిక వేగంతో వాహనాన్ని నడుపుతూ ప్రమాదకరంగా విన్యాసాలు చేశారు. అందరినీ భయాందోళనకు గురిచేశారు.

విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

మురడి అంగన్‌వాడీ-2 కేంద్రంలో చిన్నారుల వేషధారణ

## ముందస్తు సంబరం.. తాకింది అంబరం

**రాయదుర్గం, న్యూస్‌టుడే:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కాలవ ఫౌండేషన్, తరపున మంగళవారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ 150 మంది మహిళలు భాగస్వామ్యం కావటం ఆనందంగా ఉందన్నారు. ప్రథమ బహుమతి పొందిన యువచంద్రికకు రూ.20 వేలు, ద్వితీయ బహుమతి గ్రహీత పి.స్వాతికి రూ.15వేలు, తృతీయ బహుమతి గెలుపొందిన ఎన్.నాగవేణికి రూ.10 వేలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

**డి.హీరేహాళ్:** మురడి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీడీపీవో ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రం-2 లో చిన్నారులతో కలిసి అంగన్‌వాడీ సిబ్బంది మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. చిన్నారుల హరిదాసుల వేషధారణ ఆకట్టుకుంది.

**వజ్రకరూరు:** మండల కేంద్రంలో సంతూర్ డిస్ట్రిబ్యూటర్ అల్లాబకాష్ ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ బహుమతులను జ్యోతిక, భావన కైవసం చేసుకున్నారు.

**బెళుగుప్ప:** స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ముందస్తు సంక్రాంతి సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళా వీఆర్ఏ, వీఆర్వోలకు ముగ్గుల పోటీలు జరిపారు.

## నిత్యావసర సరకుల పంపిణీ

**రాయదుర్గం, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండుగ సందర్భంగా 3వ వార్డు కౌన్సిలర్ కరేగౌడ ప్రశాంతి, ఆమె భర్త ప్రసాద్‌లు పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. 10 క్వింటాళ్ల సజ్జలు, 3 క్వింటాళ్ల వేరుసెనగ విత్తనాలు మంగళవారం పేదలకు అందజేశారు.

## మురుగు తొలగించరూ...?

రాయదుర్గం పట్టణంలోని కొలిమి వీధిలో పాత మీసేవ కార్యాలయం సమీపంలో మురుగు ముందుకు కదలకపోవడంతో దుర్వాసన వస్తోంది. సాయంత్రం దోమలు విపరీతంగా వస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు పది రోజులుగా మురుగు ఇక్కడే నిలుస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. వీటిల్లో పందులు దొర్లుతూ.. రోడ్డుపైకి వస్తున్నాయి. సంబంధిత అధికారులు మురుగును తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కార్మికులను పంపి మురుగు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. - **న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం**

## ఆగిన పనులు.. విద్యార్థులకు ఇక్కట్లు

కుందుర్పి ఉన్నత పాఠశాల ఆవరణలో రెండేళ్ల కిందట వైకాపా పాలనలో విద్యార్థుల సౌకర్యార్థం 'నాడు- నేడు' పథకంలో చేపట్టిన మరుగుదొడ్ల పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. తదుపరి వీటిని పట్టించుకునే నాథుడే కరవయ్యారు. పాఠశాలలోని 480 మంది విద్యార్థులు పదేళ్ల కిందట నిర్మించిన మరుగుదొడ్లనే నేటికీ వినియోగిస్తున్నారు. ఇవి అధ్వానస్థితికి తయారయ్యాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి నిర్మాణం ఆగిపోయిన మరుగుదొడ్ల పనులు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని విద్యార్థులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, కుందుర్పి**

## పాదచారుల తిప్పలు పట్టవా?

బొమ్మనహాళ్ మండలంలోని ఉప్పరహాళ్ క్రాస్ నుంచి ఉప్పరహాళ్-శ్రీధరఘట్ట వెళ్లే ఆర్అండ్‌బీ దారి గుంతలు పడటంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నాళ్లుగా ఈ దారినుంచి భారీ టిప్పర్లు తిరుగుతుండటంతో రోడ్డు అధ్వానంగా మారింది. ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి గాయాలపాలైన ఘటనలు అనేకం. ఇప్పటికైనా అధికారులు స్పందించి దారికి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై డీఈఈ రవిశంకర్‌రెడ్డి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
- **న్యూస్‌టుడే, బొమ్మనహాళ్**

## దారిపై మురుగు.. నడిచేదెలా..?

ఉరవకొండ మండలం ఆమిద్యాల ఎస్సీ కాలనీ ఆర్డీటీ పాఠశాల కూడలిలో ప్రధాన దారిపై మురుగు అస్తవ్యస్తంగా ఉంది. వీధిలో మురుగు కాలువలు లేక ఇలా దారిపై ప్రవహిస్తోంది. దీంతో పాదచారులు నడవాలంటే కష్టంగా మారింది. ఇక వాహనదారులు మురుగు మధ్యనే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి, కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.
- **న్యూస్‌టుడే, ఉరవకొండ**

## సూచిక.. తికమక

ఉరవకొండ నుంచి కళ్యాణదుర్గం వెళ్లే ప్రధాన రహదారిలో ఆమిద్యాల సమీపంలో పెద్ద మలుపు ఉంది. అక్కడ భారీగా వివిధ చెట్లు, ముళ్లపొదలు పెరిగాయి. మలుపును సూచించే సూచికలు సైతం వాటిలో కలిసిపోయాయి. దీంతో ఈ ప్రదేశంలో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటుండేవి. ఈ మార్గంలో వెళ్లాలంటే చోదకులు బెంబెలెత్తి పోయేవారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి వాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.
- **న్యూస్‌టుడే, ఉరవకొండ**

## కోటేగుడ్డ మారెమ్మ ఉత్సవాలు

ఆర్బీవంకలో కోటేగుడ్డ మారెమ్మ

**రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే:** ఆర్బీవంక గ్రామ సమీపంలో వెలసిన కోటేగుడ్డ మారెమ్మ దేవత ఉత్సవాలు మంగళవారం భక్త జనసందోహం నడుమ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి పవిత్ర జలాలతో గంగపూజ, అభిషేకం, అర్చన, ఆకుల పూజ, నూతన వస్త్రాలు, వెండి ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

**శెట్టూరు, న్యూస్‌టుడే:** శెట్టూరు మండలం కైరేవులో సంక్రాంతిని పురస్కరించుకుని పురాతన శివాలయంలో మంగళవారం శివమాల దారులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

## ఆంజనేయస్వామికి పుష్పాలంకరణ

**కుందుర్పి, న్యూస్‌టుడే:** మండలంలోని అపిలేపల్లి గ్రామంలో బొబ్బలకుంట ఆంజనేయ స్వామికి కర్ణాటక నుంచి వచ్చిన భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని శ్రీఆంజనేయ స్వామి వారి మూలమూర్తికి ఉదయం నుంచి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. స్వామివారికి అభిషేకాలు, పూజలు చేశారు.

ప్రత్యేక అలంకరణలో బొబ్బల కుంట ఆంజనేయస్వామి

## నేత్రపర్వంగా గ్రామోత్సవం

విశేష అలంకరణలో కొల్లాపురమ్మ

**బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే:** మండలంలోని పాలవెంకటాపురం గ్రామంలో మంగళవారం శ్రీ కొల్లాపురమ్మ దేవి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయంలోని అమ్మవారి విగ్రహానికి వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు.

## కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**కుందుర్పి, న్యూస్‌టుడే:** మండలంలోని గ్రామాల్లో ఎక్కడైనా కోడి పందేల నిర్వహణ, జూదం నిర్వహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై మహేష్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడారు. సంక్రాంతి పండగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.

## చెత్త సంపద కేంద్రాల పరిశీలన

**బొమ్మనహాళ్, న్యూస్‌టుడే:** చెత్తతో సంపద తయారీ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించడం వల్ల పంచాయతీలకు ఆదాయం చేకూరనున్నట్లు ఎల్‌టీసీ సెంటర్ జిల్లా సమన్వయ కర్త సౌజన్య, ఎంపీడీవో విజయ భాస్కర్ అన్నారు. మంగళవారం ఉంతకల్లు గ్రామంలో చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈనెల 22 నుంచి 24 వరకు చెత్త సంపద తయారీ కేంద్రాల వద్ద శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఉప ఎంపీడీవో వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి పల్లవి, సర్పంచి ముక్కన్న పాల్గొన్నారు.

## అనుమానితులు సంచరిస్తే తెలియజేయండి

**డి.హీరేహాళ్, న్యూస్‌టుడే:** కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా ఊళ్లకు వెళ్తున్నట్లయితే అవసరమైన వస్తువులు వెంట తీసుకెళ్లాలని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి మండల ప్రజలకు సూచించారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు.

## రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

**కణేకల్లు, న్యూస్‌టుడే:** రైతులకు ఇబ్బందులు కలిగించకుండా గ్రామాల్లోని ఆర్‌ఎస్‌కేల వద్దనే కందులు కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం, అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వరి విత్తనోత్పత్తి క్షేత్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. కొనుగోలు చేసిన మూడు రోజుల్లో రైతుల ఖాతాలలో సొమ్ము చెల్లించేలా చర్యలు చేపట్టాలని ఆర్‌ఎస్‌కే నిర్వాహకుడు చాంద్ బాషాకు వినతిపత్రం సమర్పించారు.

## మహిళలకు టైలరింగ్‌పై శిక్షణ

**విడపనకల్లు, న్యూస్‌టుడే:** గడేకల్లు గ్రామంలో సీడీపీఓ శ్రీదేవి ఆధ్యక్షతన 'జన శిక్షణ టైలరింగ్' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పీడీ అరుణకుమారి హాజరయ్యారు. మొదటి విడతలో ఈ సంస్థ 20 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారని సీడీపీఓ తెలిపారు. ఇందులో భాగంగా 'బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. జన శిక్షణ అధికారి రషీద్, సూపర్‌వైజర్ విజయ కుమారి, పద్మా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న పీడీ అరుణకుమారి, సీడీపీవో శ్రీదేవి

## ఆర్థిక సాయం

**వజ్రకరూరు:** ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పొట్టిపాడు గ్రామంలోని సుంకన్న కుమార్తె సుభద్రకు రూ.16 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆమె కొంతకాలంగా గుండె జబ్బుతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మానవతా దృక్పథంతో స్పందించిన సేవా సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, సలహాదారుడు రంగయ్య, ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, సభ్యులు సుధాకర్, గురుప్రసాద్, శివప్రసాద్ బాధితురాలి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందించారు.

## తెరుచుకోని కందుల కొనుగోలు కేంద్రం

**విడపనకల్లు, న్యూస్‌టుడే:** మండలంలోని రైతు సేవ కేంద్రంలో కందుల కొనుగోలు కేంద్రం మంగళవారం తెరుచుకోలేదు. కందుల శ్యాంపుల్స్‌తో వచ్చిన అన్నదాతలు కొనుగోలు కేంద్రం వద్ద మధ్యాహ్నం వరకు పడిగాపులు కాచారు. రెండోరోజు కూడా తెరుచుకోకపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేశారు. దీంతో రైతన్నలు సమస్యను తహసీల్దార్ రమాదేవి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మండల వ్యవసాయ అధికారి పెన్నయ్యను 'న్యూస్‌టుడే' అడగ్గా కందుల తేమ శాతాన్ని పరిశీలించడానికి గ్రామాలకు వెళ్లారన్నారు. రైతులకు అందుబాటులో అధికారులు ఉండేలా చర్యలు చేపడతామని పెన్నయ్య తెలిపారు.

క్రైమ్.. కార్నర్

## ద్విచక్ర వాహనం అపహరణ

**రాయదుర్గం గ్రామీణం:** మండలంలోని బొమ్మక్కపల్లి గ్రామానికి చెందిన శశికుమార్ అనే వ్యక్తి తన ఇంటి ముందు ఉంచిన మోటర్‌సైకిల్‌ను సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకొని వెళ్లారు. బాధితుడు దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** పట్టణ శివారులోని అనంతపురం జాతీయ రహదారిలో మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనం ఢీకొని రాకెట్ల గ్రామానికి చెందిన మంజులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఓబులేసు, శంకరమ్మ గాయాల పాలయ్యారు.

## ఆటో బోల్తా పడిన ఘటనలో ..

**కణేకల్లు, న్యూస్‌టుడే:** మండలంలోని కణేకల్లు క్రాసింగు సమీపంలో అయోధ్య వద్ద మంగళవారం రాత్రి ఆటో అదుపు తప్పి బోల్తాపడిన ఘటనలో ముగ్గురు స్వల్ప గాయాలతో బయపడ్డారు. స్థానికులు తెలిపిన మేరకు కణేకల్లుకు చెందిన ఆటో డ్రైవర్ తమ్మరాజు గోనేహాళ్ క్రాస్‌కు సరకులు తీసుకెళ్తుండగా బ్రేక్ డ్రమ్ విరిగి ప్రమాదం చోటుచేసుకుంది.

## మహిళ మెడలోని గొలుసు చోరీ

**రాయదుర్గం గ్రామీణం:** దుకాణ నిర్వాహకురాలి మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన మండలంలోని 74ఉడేగోళం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు గ్రామంలోని ప్రధాన రోడ్డులో సునితమ్మ కిరాణా కొట్టు నడుపుతున్నారు. మంగళవారం ఉదయం ద్విచక్రవాహనంపై హెల్మెట్ ధరించిన వచ్చిన ఇద్దరు దుకాణంలో సిగరెట్లు, కూల్ డ్రింక్స్ కొనుగోలు చేశారు. వారికి ఆమె చిల్లర ఇస్తుండగా దుండగులు ఆమె మెడలోని 4.50 తులాల బంగారు గొలుసును లాక్కొని బైక్‌పై ఉడాయించారు. గొలుసు చోరీ చేస్తున్నప్పుడు జరిగిన పెనుగులాటలో ఆమె వద్దే 3.50 తులాల బంగారం ఉండిపోయింది. మిగిలిన గొలుసును బైక్‌పై వచ్చిన వారు చోరీ చేశారు. విషయం తెలిసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సైలు ప్రసాద్, సురేష్ తమ సిబ్బందితో సంఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. దొంగలు కర్ణాటకలోని మొలకాల్మూరు వైపు వెళ్లినట్లు పోలీసులు సీసీ ఫుటేజీలో గుర్తించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## కౌన్సిలర్‌కు తీవ్రగాయాలు

**రాయదుర్గం, న్యూస్‌టుడే:** పట్టణానికి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ ఐనాపురం మంజునాథ మంగళవారం సాయంత్రం పైతోట వద్ద ద్విచక్రవాహనం నుంచి కిందపడి తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికులు గుర్తించి చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించటంతో అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవల నిమిత్తం బళ్ళారికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

**రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలోని ఓ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న బాలిక ఈ నెల 11 అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తాళం వేసిన ఇంట్లో దొంగతనం

**రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని కుంబారు గుండ కాలనీలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు తోఫిక్ వివరాల మేరకు రెండు రోజుల క్రితం వ్యక్తిగత పని మీద బంధువుల ఇంటికి వెళ్లి, సోమవారం రాత్రి ఇంటికి వచ్చారు. తలుపులు తెరచి ఉండటంలో అనుమానం వచ్చి చూడగా బీరువాలోని రూ.1.5 లక్షల నగదు, రూ.50వేలు విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు అపహరణలకు గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై సురేశ్ దర్యాప్తు చేస్తున్నారు.

## దాతృత్వం.. అయ్యప్పల భక్తిమార్గం

**న్యూస్‌టుడే, ఉరవకొండ, కళ్యాణదుర్గం**

అయ్యప్పస్వామి మాలధారణ అనగానే ఎన్నో నియమ నిష్ఠలు గుర్తుకొస్తాయి. అలాంటి వారికి భక్తులు ఆధ్యాత్మిక, మానవత్వంతో అండగా నిస్తున్నారు. ఉరవకొండ, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో ఏటా అన్నప్రసాద వితరణతో వారి భక్తిని చాటుకుంటున్నారు. ఈ ప్రాంతాల్లో మాల ధారణ కార్యక్రమాన్ని భక్తులు పెద్దసంఖ్యలో స్వీకరిస్తారు. ఈ ఏడాది ఉరవకొండ నియోజకవర్గంలో సుమారు వెయ్యి మందికిపైగా మాల ధరించారు. వీరిలో వివిధ పనులు చేసుకొంటూ జీవనం సాగించే వారే అధికం. మాల నియమ నిష్ఠల్లో భాగంగా మధ్యాహ్నం, రాత్రివేళ బయటి ప్రాంతాల్లో భోజనం చేయడం కష్టంగా మారింది. ఇలాంటి వారికి 'ఉచిత అన్న ప్రసాదం'తో పలువురు దాతలు తోడ్పాటును ఇస్తున్నారు.

ఉరవకొండ అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానాన్ని స్వీకరిస్తున్న మాలధారులు

### 20 ఏళ్లుగా కొనసాగింపు

ఉరవకొండ అయ్యప్పస్వామి ఆలయంలో 2006 నుంచి 'అన్నదానసేవా సమితి' దాతల సహకారంతో ప్రసాద వితరణ కొనసాగిస్తోంది. ఐదుగురు అయ్యప్పలతో మొదలైన 'మధ్యాహ్నం అన్నదానం' కార్యక్రమం ప్రస్తుతం 200 మందికి చేరింది. దాతల సహకారంతో ప్రతిఏటా నవంబరు 16 నుంచి జనవరి 15 వరకు దీనిని కొనసాగిస్తున్నట్లు కమిటీ ప్రతినిధి డీఈఈ వెంకటేశ్ పేర్కొన్నారు. రాత్రిపూట 'అయ్యప్ప సేవాసమితి' గురుస్వామి గోవర్ధన్ పర్యవేక్షణలో ఈ క్రతువు కొనసాగిస్తున్నారు.

### కళ్యాణదుర్గంలోనూ...

కళ్యాణదుర్గం పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలోనూ మధ్యాహ్నం అన్నదానాన్ని ఆలయ కమిటీ సభ్యులు దాతల సహకారంతో అన్నదానాన్ని చేపడుతున్నారు. ఇక్కడ ఈ ఏడాది 700 మంది వరకు మాలధారులున్నారు. నిత్యం సుమారు 500 మంది వరకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు. కమిటీ చేపడుతున్న ఈ అవకాశం ద్వారా వారు ఇబ్బందులు లేకుండా తమ నియమాన్ని కొనసాగిస్తున్నారు.

## లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడి జయంతి

**ఉరవకొండ:** పేదలకు సేవలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, వేదమూర్తి, రీజియన్ ఛైర్మన్ గణేశ్‌బాబు పేర్కొన్నారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెల్విన్‌జోన్స్ జయంతిని మంగళవారం ఉరవకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ప్రాంగణంలో అన్నదానం చేశారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ప్రభాకర్ నాయుడు, ఎంసీ నాగభూషణ, శ్రీధర్, నాగేశ్వర రావు, శ్రీరాములు, షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో దోమల నివారణకు చర్యలు

**బొమ్మనహాళ్, న్యూస్‌టుడే:** బొమ్మనహాళ్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహం, బీసీ బాలుర వసతి గృహాల్లో మంగళవారం ఎంపీడీవో విజయ భాస్కర్, ఉప ఎంపీడీవో రమణ, సీహెచ్‌వో ఈశ్వర్య ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది దోమల నివారణకు మందును పిచికారీ చేయించారు. వసతిగృహాల్లో విద్యార్థులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

## ఆందోళన వద్దు.. తప్పులు సరిచేస్తాం

**శెట్టూరు, న్యూస్‌టుడే:** రాజముద్రతో కొత్తగా పంపిణీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాల్లో పొరపాట్లపై రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తహసీల్దార్ ఈశ్వరమ్మ తెలిపారు. వాటిని మరలా సవరించి తప్పులు లేని పాస్‌బుక్‌లను ఇస్తామని ఆమె పేర్కొన్నారు. శెట్టూరు మండలం కైరేవులో జరుగుతున్న రీ సర్వేను ఆమె మంగళవారం పరిశీలించారు. అనంతరం అయ్యగార్లపల్లి సచివాలయాన్ని సందర్శించారు. ఉప తహసీల్దారు అనిల్ కుమార్‌రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరాలో సమస్య లేకుండా చూస్తాం

**కళ్యాణదుర్గం:** విద్యుత్తు సరఫరాలో ఎలాంటి సమస్య రాకుండా చూసుకుంటామని విద్యుత్తు శాఖ ఎల్ఐలు ప్రసాద్, రవిశంకర్ తెలిపారు. మంగళవారం పురపాలిక పరిధిలోని ముదిగల్లు గ్రామంలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్తుశాఖ అధికారులు, సిబ్బంది గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. విద్యుత్తుకు సంబంధించిన సమస్యలను గుర్తించారు.

## అపరిశుభ్రంగా నీటితొట్టె..

వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంలో కొట్టాల కాలనీకి వెళ్లేదారి పక్కన ఉన్న నీటితొట్టె అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. అపరిశుభ్రమైన నీటి మూగజీవాలు తాగడం వల్ల రోగాల బారిన పడుతున్నాయని పశువుల కాపరులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటితొట్టెను శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.
- **న్యూస్‌టుడే, వజ్రకరూరు**

(c) eenadu

స్వామి సేవలో అధికారులు, భక్తులు

## వైభవంగా అంజన్న ప్రాకారోత్సవం

**గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే:** కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ప్రాకారోత్సవం మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. భక్తులు ఉత్సవమూర్తిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఉదయం నుంచి ఆలయంలో స్వామి మూలవిరాట్‌కు విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. రాత్రి పల్లకిలో ఉత్సవమూర్తిని ఉంచి ఆలయం చుట్టూ ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయాధికారులు, వేదపండితులు, అర్చకులు, భక్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# గుంతకల్లు

• గుంతకల్లు • శింగనమల • తాడిపత్రి

## ఘనంగా గ్రామ దేవర

భక్తులతో కిటకిటలాడుతున్న గ్రామ వీధులు

**బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని రేకులకుంట గ్రామంలో 56 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పెద్దమ్మతల్లి దేవర కనుల పండువగా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే అర్చకులు పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. దేవరకు వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో గ్రామ వీధులు భక్తులతో కిటకిటలాడాయి. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ పుల్లయ్య బందోబస్తు ఏర్పాటు చేశారు.

### మేమున్నాం....మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

**సమస్య:** గుంతకల్లులో ఆర్టీసీ బస్టాండు ఆవరణలో మూత్ర విసర్జనతో అపరిశుభ్రంతో దుర్వాసన వస్తోంది- **వన్నూరుస్వామి, ప్రయాణికుడు**

**సమాధానం:** బస్టాండు ఆవరణలో చెత్తను తొలగించి శుభ్రం చేయిస్తున్నాం - **కృష్ణానాయక్, ఆర్టీసీ అధికారి**

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే:

**బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే:**

**సమస్య:** బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలో ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఏటీఎం పక్కన ఉన్న మురుగు కాలువలో పెద్దఎత్తున పూడిక, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మురుగు ముందుకు కదలడం లేదు. - **నరసింహులు, బుక్కరాయసముద్రం**

**సమాధానం:** పంచాయతీ సిబ్బందితో మాట్లాడి మురుగు కాలువలను శుభ్రం చేయిస్తాం -**సదాశివ, డిప్యూటీ ఎంపీడీవో**

## పల్లెదారులు.. మారేదెన్నడో!

గుంతలతో వరదాయపల్లికి వెళ్లే దారి దుస్థితి

**తాడిపత్రి, న్యూస్‌టుడే:** పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు..అవి బాగుంటే దేశం శుభీక్షంగా ఉంటుందని పెద్దలు చెప్పారు. కానీ పల్లెదారులు మాత్రం అధ్వానంగా మారి పల్లెవాసుల్ని తీవ్ర అవస్థలకి గురిచేస్తున్నాయి. తాడిపత్రి నుంచి పలు గ్రామాలకు వెళ్లే రహదారులు గుంతలుపడ్డాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాడిపత్రి మండలంలో 26 పంచాయతీలు, 52 గ్రామాలున్నాయి. ఆయా గ్రామాలలో ఉన్న పల్లెదారులను గత వైకాపా ప్రభుత్వం నుంచి పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితికి చేరాయి. ఫలితంగా రైతులు పంటలను పట్టణానికి తీసుకొచ్చేందుకు అవస్థలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు.

### ➤ గుంతలతో తీవ్ర ఇబ్బందులు

**సమస్యలు ఎక్కడంటే**

★ తాడిపత్రి మండలంలోని చుక్కలూరు నుంచి వరదాయపల్లి, కావేటి సముద్రానికి వెళ్లే దారిలో అడుగడుగునా గుంతలపడ్డాయి. ఆయా గ్రామాల నుంచి నిత్యం వందలాది మంది కార్మికులు తాడిపత్రికి రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి బాగోలేక పలువురు ప్రమాదానికి గురౌతున్నారు. ఇటీవల ఓ యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. చుక్కలూరు వద్ద కల్వర్టు లేకపోవడంతో వానకాలంలో రాకపోకలు బంద్ అవుతున్నాయి.

★ తాడిపత్రి నుంచి చల్లవారిపల్లి, కొండేపల్లి, వంగనూరుకు వెళ్లే రహదారులు కూడా దుస్థితికి చేరాయి. ఆయా గ్రామాల్లోని చాలామంది రైతులు పంటలను అమ్ముకునేందుకు పట్టణానికి తీసుకొస్తారు. దారి బాగోలేకపోవడంతో అగచాట్లు పడుతున్నారు. అంతేకాకుండా అక్కడక్కడ కంకర తేలడంతో ప్రమాదాలకు గురౌతున్నారు.

★ మండలంలోని తేరన్నపల్లి, దిగువపల్లి, చిన్నపల్లి నుంచి పెద్దపొలమడ, రావివెంకటాంపల్లి గ్రామాలకు వెళ్లే దారిలో పెద్దఎత్తున గుంతలుపడ్డాయి. ఆయా దారుల్లో పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, పాఠశాలు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు నిత్యం పెద్దసంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. గుంతల వల్ల తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**నివేదికలు పంపాం**

తాడిపత్రి మండలంలోని పలు గ్రామీణ రహదారులు గుంతలు పడ్డాయి. వీటిపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపాం. నిధులు మంజూరు అయిన వెంటనే రోడ్లు వేసి సమస్యలు పరిష్కరిస్తాం. అంతేకాకుండా ఎస్‌ఏ ఎస్‌సీఐ నిధుల కింద తేరన్నపల్లి, ఇగుడూరు, బ్రాహ్మణపల్లి దారులు మంజూరయ్యాయి. వీటి నిర్మాణానికి త్వరలోనే చర్యలు తీసుకుంటాం.

**- సురేష్‌రెడ్డి, పంచాయతీ ఏఈ, తాడిపత్రి**

## 16 నుంచి హజరత్ సయ్యద్ ఉరుసు

**శింగనమల, న్యూస్‌టుడే :** మండల కేంద్రంలో వెలసిన హజరత్ సయ్యద్ మసుద్ గాజి దర్గా మతసామరస్యానికి ప్రతీక. 750ఏళ్ల చరిత్ర కలిగిన ఈ దర్గా కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఉరుసులో పాల్గొంటారు. స్థానికులే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని గ్రామస్థులు తెలిపారు. ఈనెల 16నుంచి మూడు రోజుల పాటు ఉంటుందని ఉరుసు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన శిక్షణ కలెక్టర్

దస్త్రాలను పరిశీలిస్తున్న శిక్షణ కలెక్టర్ సచిన్ రహర్

**యాడికి, న్యూస్‌టుడే:** యాడికి ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం శిక్షణ కలెక్టర్ సచిన్ రహర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది విధుల నిర్వహణ, కార్యకలాపాలు, దస్త్రాలను పరిశీలించారు. అలాగే గర్భిణులకు అందుతున్న సేవలు, ఓపీ, ప్రభుత్వ పథకాల అమలు తీరు, తదితర వివరాలను వైద్యుడు పరమేశ్వర్‌ను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సాయి సుమంత్‌రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యుత్తు తీగల చోరీపై కేసు నమోదు

**యాడికి, న్యూస్‌టుడే:** విద్యుత్తు తీగల చోరీ ఘటనపై మంగళవారం యాడికి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. యాడికి మండలంలోని పచ్చారు మేకలపల్లి, రాయలచెరువు, చందన, దైవాలమడుగు గ్రామాల్లో సాగవుతున్న తోటల్లో బోరు బావి నుంచి స్తంభం వరకు ఏర్పాటు చేసుకున్న విద్యుత్తు తీగలను గుర్తు తెలియని దొంగలు కత్తిరించి ఎత్తుకెళ్తున్నారు. ఘటనపై రాయలచెరువుకు చెందిన గణపర్తి గోపాల్ తన తోటలో నాలుగు సార్లు తీగలు ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే పరిమి చరణ్, వేలూరి జగదీశ్వర్, చింతలపల్లి సుబ్బారెడ్డి, మద్ద వెంకటరెడ్డితో పాటు పలు రైతులకు చెందిన దాదాపు రూ.1.10 లక్షల విలువ గల తీగలను చోరీకి గురయ్యాయని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సీఐ కె.శ్రీనివాసులు తెలిపారు.

### పోలీసుల అదుపులో దొంగలు..

విద్యుత్తు తీగలను ఎత్తుకెళ్తున్న పలువురు దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాయలచెరువు, చందన, కోనాపురం గ్రామాలకు చెందిన నలుగురు అనుమానితులను విచారిస్తున్నారు. ఓ గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులో తీసుకున్నారన్న సమాచారం అందుకున్న కుటుంబీకులు, సన్నిహితులు తరలివచ్చి ఆందోళన చేసేందుకు సిద్ధం అయ్యారు. దీనిపై విచారిస్తున్నారని, అరెస్టు చేయలేదని తెలుసుకుని మిన్నకుండిపోయారు.

## ఎమ్మెల్సీ విచారిస్తేనే గుడ్లు ఇస్తారా?

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎంపీడీవో గోపాల్

**గార్లదిన్నె, న్యూస్‌టుడే:** ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి వచ్చి పాఠశాలను సందర్శించి విచారిస్తేనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్లు ఇస్తారా? అని మండల కోఆప్షన్ సభ్యుడు యూనిస్, బూదేడు ఎంపీటీసీ సభ్యుడు విశ్వనాథ్ అధికారులను ప్రశ్నించారు. ఎంపీపీ వెంకటనారాయణ అధ్యక్షతన మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఉపాధ్యక్షుడు రామమోహనరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే మండల విద్యాధికారి తారాచంద్రనా

### సర్వసభ్య సమావేశంలో సభ్యులు

యక్ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులతోపాటు మౌలిక సదుపాయాలపై వివరిస్తుండగా కోడిగుడ్ల పంపిణీ విషయం ఆయన దృష్టికి తెచ్చారు. ఎంఈవో స్పందిస్తూ ఏజెన్సీ నిర్వాహకులు పంపిణీలో జాప్యం చేయడం వాస్తవమే. ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటాం అన్నారు. చిన్నసైజు గుడ్లను ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్నారని సభ్యులు చెప్పడంతో అలాంటి గుడ్లను వెనక్కి పంపమని నిర్వాహకులకు తెలియజేస్తామన్నారు. వ్యవసాయ పొలాలకు రైతులు వెళ్లే రోడ్లకు ఇరువైపుల కంపచెట్లు పెరడమే కాకుండా ఏర్పడిన గుంతలను ఉపాధిహామీ పథకం కింద పూడ్చాలని ఉపాధ్యక్షుడు రామమోహనరెడ్డి కోరారు. వ్యవసాయాధికారి సోమశేఖర, ఉద్యానశాఖ అధికారిణి రత్నకుమారి ఆయాశాఖల అధికారులు రైతులకు అందిస్తున్న పథకాలను వివరించారు. తహసీల్దారు ఈరమ్మ ప్రస్తుతం రైతుల పొలాల్లో జరుగుతున్న రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాల గురించి తెలియజేశారు. సర్వసభ్య సమావేశం ప్రారంభం కాగానే కల్లూరు ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి మృతిపట్ల పదినిమిషాల పాటు మౌనం పాటించారు.

## రంగనాథస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే:** బొలికొండ రంగనాథ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన రంగనాథ స్వామి ఆలయంలో మంగళవారం బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో శోభ మాట్లాడుతూ ఈనెల 26 నుంచి ఉత్సవాలు ప్రారంభం అవుతాయని అన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బొలికొండ రంగనాథస్వామి భక్తులు ఎక్కడెక్కడ ఉన్నారో వివరాలు సేకరించి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. గ్రామంలో రూ.8లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు. పల్లెపండుగ 2.0లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు ఈశ్వర్, మార్కెట్ యార్డు ఛైర్మన్ సూర్యప్రతాప్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కళాశాల భవనాలు వినియోగంలోకి తెస్తాం

**గుంతకల్లు, న్యూస్‌టుడే:** ఐదు సంవత్సరాల కిందట నిర్మించిన ప్రభుత్వ ఉర్దూ మహిళా జూనియర్ కళాశాల భవనాలను వినియోగంలోకి తెస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. కళాశాల మరమ్మతుల కోసం ఎమ్మెల్యే ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షలు కేటాయించారు. ఎమ్మెల్యే కృషికి అంజుమన్ కమిటీ నాయకులు, ముస్లిం పెద్దలు మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. గదుల మరమ్మతు పనులు పూర్తి అయిన తరువాత కళాశాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామన్నారు. అలాగే ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న 41 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ. 21.08 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి, పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ నోటిఫికేషన్ ఉపసంహరణ

**గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే:** గుంతకల్లులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ద్వారా 2024, ఫిబ్రవరిలో జారీ చేసిన ఔట్‌సోర్సింగ్ నియామక నోటిఫికేషన్ అధికారుల అనుమతితో ఉపసంహరించుకున్నట్లు ప్రిన్సిపల్ పీఎస్.వెంకట రమణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో కొన్ని పోస్టులకు నిర్దేశించిన విద్యార్హతలు సవరణ అవసరం ఉండటంతో గణనీయమైన కాలం గడిచిన తర్వాత నోటిఫికేషన్ ఉపసంహరణ జరిగిందని తెలిపారు. త్వరలో కొత్త నియామక నోటిఫికేషన్ జారీ అవుతుందని ప్రిన్సిపల్ తెలిపారు.

## దారి పక్కన పొంచి ఉన్న ప్రమాదం

**తా**డిపత్రిలోని నందలపాడు వద్ద పెద్దపప్పూరుకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే విద్యుత్తు నియంత్రిక ఫ్యూజులు తక్కువ ఎత్తులో ఉన్నాయి. దారిలో నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. చోదకులు ఆదమరిచి అటు వైపు వెళ్తే ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. దీనిపై ఏఈ వీరాంజనేయరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ ఫ్యూజులను ఎక్కువ ఎత్తులో అమర్చి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

**- న్యూస్‌టుడే, తాడిపత్రి**

## బోరుకు మరమ్మతులు చేయండి

**గుం**తకల్లులో భాగ్యనగర్‌లో ఈద్గా మసీదు దగ్గర పవరు బోరు మరమ్మతులకు గురికావడంతో సింటెక్స్ ట్యాంకు వృథాగా ఉంది. గత అయిదేళ్ల నుంచి అలాగే ఉందని స్థానికులు తెలిపారు. కుళాయిలకు తాగునీరు ఆలస్యం అయినప్పుడు సింటెక్స్ నీరు ఉపయోగకరంగా ఉండేదని అన్నారు. అలాగే స్టార్టర్ పెట్టె శిథిలావస్థకు చేరింది. వాటికి మరమ్మతు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

**- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం**

## అసంపూర్తి పనులతో అగచాట్లు

**గు**త్తిలోని పత్తికొండ రోడ్డులో నెలన్నర కిందట రోడ్డు నిర్మాణం చేపట్టారు. గుత్తి ఆర్ఎస్ నుంచి శ్రీసాయి డిగ్రీ కళాశాల వరకు పాత రోడ్డుపై తార వేశారు. రెండు వరుసల రోడ్డు ఉన్నా.. ఒకవైపే వేశారు. మధ్య మధ్యలో రోడ్డు వేయకపోవడంతో హెచ్చు తగ్గులు ఏర్పడ్డాయి. రాత్రి సమయంలో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే ఎన్టీఆర్ కూడలి, సత్ర మిట్ట వద్ద రోడ్డు శిథిలమైంది. అర్అండ్‌బీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**- న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం**

## సారూ.. ఇటు వైపు చూడరూ!

**నా**ర్పల మండలం పరిధిలోని దుర్గం గ్రామం నుండి పప్పూరు వెళ్లే ప్రధాన రహదారి దెబ్బతింది. వాహనాల రాకపోకలతో కంకర తేలి, గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. పలు గ్రామాలు కలిసే రోడ్డు కావడంతో ఎక్కువ మంది ప్రయాణిస్తుంటారు. ఎదురుగా వచ్చే వాహనాలు వచ్చే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు, గ్రామస్థులు కోరుతున్నారు.

**- న్యూస్‌టుడే, నార్పల**

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**శింగనమల:** శింగనమల మండల వైకాపా మండల కన్వీనర్ పూల ప్రసాద్(47) చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. మూడు రోజుల కిందట గుండెపోటు రావడంతో అనంతపురం ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న వైకాపా నాయకులు వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భౌతికాయానికి పూలదండ వేసి నివాళులర్పించారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకె శైలజనాథ్, ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీలకు అతీతంగా తెదేపా నాయకులు మారుతీ నాయుడు, దండు శ్రీనివాసులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నార్పలలో.. సర్పంచి శిరీష తదితరులు

బహుమతి అందిస్తున్న ఉపాధ్యాయుడు ఫక్కీరప్ప

పెద్దవడుగూరులో..

## ముగ్గుల పోటీలు.. సంక్రాంతి సంబరాలు

ముగ్గులను తిలకిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేశ్, తదితరులు

**సం**స్కృతి, సంప్రదాయాలు పండుగ విశిష్టతలను తెలుపుతూ గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మంగళవారం పలు పార్టీ నాయకులు, సంఘాలు ఈ పోటీలు పెట్టారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. జేసీ అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లిక పోటీల్లో 167 మంది మహిళలు పాల్గొన్నారు. 17మంది వరకు బహుమతులు ఇచ్చి వారికి ప్రశంసలు తెలిపారు. అలాగే పలు క్రీడలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహం నగదును అందించారు. **- న్యూస్‌టుడే బృందం**

మాట్లాడుతున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి

## రహదారి నిబంధనలు పాటించాలి: ఏఎస్పీ

**తాడిపత్రి, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం సాగించాలని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పేర్కొన్నారు. పట్టణ పరిసరాల్లోని అర్జాస్ ఉక్కు పరిశ్రమలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కువశాతం రోడ్డు ప్రమాదాలకు కారణం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడమే నన్నారు. నిబంధనలు పాటించి విలువైన ప్రాణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంవీఐ శ్రీనివాసులు, గ్రామీణ సీఐ శివగంగాధర్‌రెడ్డి, అర్జాస్ పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ల ఆవిష్కరణ

**గుత్తి, న్యూస్‌టుడే:** గుత్తిలో మంగళవారం సాయంత్రం జన విజ్ఞాన వేదిక క్యాలెండర్లను ఆవిష్కరించారు. జిల్లా మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, స్థానిక నాయకులు రామాంజనేయులు, రంగనాథ్, రమేశ్ తదితరులు ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలేందుకు జన విజ్ఞాన వేదిక పాటుపడుతోందన్నారు.

## కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

**పెద్దవడుగూరు, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాలైన మేడిమాకులపల్లి, కోనాపురం, రావులుడికి, భీమునిపల్లి, కొండుపల్లి, అప్పేచెర్ల కండ్లగూడూరు తదితర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా పందేలు నిర్వహిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.

## ఆక్రమణకు గురైన శ్మశాన స్థలం స్వాధీనం

**పెద్దవడుగూరు, న్యూస్‌టుడే:** మండలంలోని చిన్నవడుగూరులో శ్మశాన స్థలాన్ని కొందరు ఆక్రమించుకుని గడ్డివాములు వేయడంతో రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తహసీల్దారు ఉషారాణి, ఎస్సై ఆంజనేయులు, మండల సర్వేయర్ ప్రసాద్, వీఆర్వోలు రామకృష్ణ తదితరులు మంగళవారం ఇక్కడ ఆక్రమించిన సర్వేనెంబరు 111లో 3.33 ఎకరాలను పొక్లెయిన్ సాయంతో కంపచెట్లను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా కబ్జాచేయాలని చూస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దారు హెచ్చరించారు.

## అనుమతులు ఒకలా... నిర్మాణాలు మరోలా!

**పురపాలికల్లో యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన**

**గుత్తి, గుంతకల్లు, న్యూస్‌టుడే:** గుత్తి పురపాలిక పరిధిలోని గుత్తి, గుత్తిఆర్.ఎస్, చెట్నేపల్లి, సూరశింగనపల్లితోపాటు గుంతకల్లులోని పలుకాలనీల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో పురపాలిక ఆదాయానికి పెద్దఎత్తున గండి పడుతోంది. రూ.కోట్ల ఆదాయం చేజారిపోతున్నా అధికారులు మొద్దునిద్ర వీడటంలేదు. చాలామంది ఒక అంతస్తుకు అనుమతులు తీసుకుని బహుళ అంతస్తులను నిర్మించుకుంటున్నారు. కొంత లేఅవుట్ రుసుము చెల్లించి నిర్మాణాలను చేపడుతున్నారు. దీంతో పురపాలికలు ఆదాయాన్ని కోల్పోతున్నాయి. గుత్తి, గుంతకల్లు పట్టణాల్లోని ప్రధాన వ్యాపారకూడళ్ల వద్ద రోడ్లకు ఇరువైపులా పెద్దపెద్ద భవనాల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అనేక మంది జీ-ప్లస్2కి అనుమతులు తీసుకుని జీ-ప్లస్3 భవనాలను నిర్మిస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసే అధికారాలను పురపాలికలకే ఇచ్చింది.

### అనధికారికంగా...

అనంతపురంరోడ్డులో అనుమతి ఒకదానికి తీసుకుని బహుళ అంతస్తును నిర్మించారిలా..

పురపాలికల్లో ఉద్యోగులు ఇళ్లు, బహుళ అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్న భవనాల వద్దకు వెళ్తూ కాసులు దండుకుంటున్నారు. అధికారులు అనధికారికంగా భవన నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారన్న విమర్శలు న్నాయి. మూడు సెంట్ల స్థలంలో జీ-2 భవనం నిర్మించుకోవాలంటే పురపాలికకు రూ.1.20లక్షలు దాకా లేఅవుట్ రుసుం చెల్లించాలి. బ్యాంకుల్లో ఇంటి రుణాలను పొందే వారు మాత్రమే కచ్చితంగా లేఅవుట్ రుసుమును చెల్లిస్తూ అప్రూవల్ పొందుతున్నారు. అనుమతులు తీసుకుంటే రూ.లక్షల రుసుము చెల్లించాల్సి వస్తుందని అనేక మంది సిబ్బంది చేతులు తడుపుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అనంతపురం రోడ్డు, తాడిపత్రిరోడ్డు, ఆర్టీసీ బస్టాండు సమీపంలోనూ అక్రమంగా బహుళ అంతస్తులు నిర్మించారు. అయినా అధికారులు నోరుమెదపడంలేదు. గుత్తిలోనే సుమారు 250 భవనాలకు అనుమతులు సక్రమంగాలేవని అంచనా. దీంతో పురపాలికకు రూ.2.40కోట్ల రుసుము చేజారుతోంది. గుంతకల్లులో దాదాపు 200దాకా అనుమతులులేనివి ఉన్నాయి.

### కేసులు వేశాం - మారుతీ ప్రసాద్, టీపీఎస్, గుత్తి

అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే 21కేసులు పెట్టాం. కోర్టుల్లో ఛార్జిషీట్లు కూడా వేశాం. ఇప్పటికే చాలామంది బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లకు వస్తున్నారు. పురపాలికకు రుసుము చెల్లిస్తున్నారు. ఎల్ఆర్ఎస్ కింద రూ.20లక్షలు, బీపీఎస్‌కింద రూ.3.70లక్షలు రుసుము వసూలు అయింది.

## పుర సమస్యలపై ఏకరవు

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ పవన్‌కుమార్ గౌడ్

**గుంతకల్లు, న్యూస్‌టుడే:** పారిశుద్ధ్య పనులు మెరుగు పర్చడానికి తీసుకున్న 40 మంది కార్మికుల్లో 20 మంది మాత్రమే పనులకు హాజరవుతున్నారు. మిగిలిన 20 మంది కార్మికుల జీతాల డబ్బు ఎవరు తీసుకుంటున్నారో తేల్చాలని కౌన్సిలర్ పవన్‌కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ కార్యాలయంలో అధ్యక్షురాలు భవానీ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. పురపాలిక నిధుల విషయంలో అన్యాయం జరుగుతోంది దీన్ని నిలువరించాలని ఆయన డిమాండ్ చేశారు. రైల్వే జంక్షన్ రోడ్డును విస్తరించాలన్నారు. కృపాకర్ మాట్లాడుతూ అధ్వాన్నంగా ఉన్న మున్సిపల్ షాపింగ్ గదులకు మరమ్మతులు చేయాలని, ఖాళీగా ఉన్న గదుల ముందు బోర్డులు పెట్టాలన్నారు. పట్టణంలో కుక్కల, పందుల బెడదను నిలువరించాలన్నారు. ప్రతిపాదనలో ఉన్న టవర్ క్లాక్‌ను నిర్మించాలని కోరారు. విద్యారాణి మాట్లాడుతూ బడ్జెట్‌ను కేటాయించడం సరే కాలనీల్లో పనులు జరగడంలేదని ప్రస్తావించారు. పార్కును వినియోగంలోకి తేవాలని అన్నారు. అలాగే బెంచికొట్టాలోని 60 అడుగుల రోడ్డులో ఆక్రమణలను తొలగించి విస్తరించాలన్నారు. టెండర్లు నిర్వహించినా పనులు చేయడంలేదని లింగన్న, వన్‌వే ట్రాఫిక్ రోడ్డులో రైల్వే మోరీవద్ద మరమ్మతులు చేయాలని రంగమ్మ విజ్ఞప్తిచేశారు. కౌన్సిలర్లకు గౌరవవేతనాన్ని అందజేయాలని లింగన్న అన్నారు. సమావేశంలో కమిషనర్ నయీం అహమ్మద్, మున్సిపల్ ఈఈ ఇంతియాజ్, డీఈ షబానా, ఏసీపీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

### మిగులు బడ్జెట్ ఆమోదించిన కౌన్సిల్

మిగులు బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదించింది. 2026- 27 సంవత్సరానికి సంబంధించిన మున్సిపాలిటీ బడ్జెట్‌కు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మిగులు బడ్జెట్ రూ. 32,61,42,620తో కలుపుకుని మొత్తం రూ. 80,76,26,620 కాగా ఇందులో రూ. 58,03,30,000 ఖర్చు అయితే రూ. 22,72,96,620 మిగులు ఉంటుందని బడ్జెట్‌లో పొందుపరిచారు. ఇందులో రోడ్ల మరమ్మతుకు రూ. 40 లక్షలు, బ్లీచింగ్ పౌడరు, క్లోరిన్ గ్యాస్‌కోసం రూ. 50 లక్షలు, మురుగు కాలువల నిర్వహణకు రూ. 1.25 కోట్లు, తాగు నీటి నిర్వహణకు రూ. 10.34 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు.

(c) eenadu

# అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

## నిందితులను కఠినంగా శిక్షించాలి

ఐక్యత చాటుతున్న నాయకులు

**కమలానగర్:** కూడేరు మండల పరిధిలో క్రిస్టియన్‌లపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం వ్యవస్థాపక అధ్యక్షుడు అబినయ దర్శన్, ప్రవీణ్, ఎంహెచ్‌పీఎస్ బందారు కుళ్లాయప్ప, మాల మహానాడు ఆనంద్, నరేంద్ర, దేవవరం డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ క్రిస్టియన్ల బస్సును ధ్వంసం చేసి దాడులు చేస్తే పోలీసులు సాధారణ కేసులు పెట్టి వదిలేశారన్నారు. ఇలాంటివి పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయని, కఠినమైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు

## సమస్యల పరిష్కారానికి ఉద్యమం

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈఓ ప్రసాద్‌బాబు, ఎన్‌టీఏ నాయకులు

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) జిల్లా అధ్యక్షుడు జయరామనాయక్ పేర్కొన్నారు. ఎన్‌టీఏ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను డీఈఓ ప్రసాద్‌బాబు మంగళవారం విడుదల చేశారు. ఎన్‌టీఏ నాయకులు రవీంద్రబాబు, రాజునాయక్, బాలసుబ్రహ్మణ్యం, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వరాలయానికి రూ.3.82 లక్షల విరాళం

**అనంత సాంస్కృతికం:** నగరంలోని మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండరామాలయ పునర్నిర్మాణానికి మంగళవారం పలువురు దాతలు రూ. 3,82,696లు చెక్కుల రూపంలో విరాళం అందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అమిలినేని నరేంద్రచౌదరి, ఈవో నాగేంద్రుడు తెలిపిన మేరకు ఆలం నరసానాయుడు, గొంగడి రామప్ప ఫంక్షన్ హాల్, గణేశం చిన్నరాయుడు, మోహన్‌కృష్ణుడు నలుగురు కలసి రూ. 3,62,348లు, కిరణ్‌కుమార్‌గౌడ్, మాకం విశ్వనాథ్ గుప్తా, ఎల్లప్ప ముగ్గురు కలిసి రూ. 20,348లు విరాళంగా అందించారు. దాతలను కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు.

## 'ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నాలు'

**బళ్లారిరోడ్డు:** అనంత నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందమంది వైకాపా నాయకులు ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని తెదేపా నాయకులు రాయల్ మదు ఆరోపించారు. మంగళవారం బళ్లారిరోడ్డు సమీపంలో ఉన్న తన కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వంలో అనేక అవినీతి అక్రమాలు చేసిన నాయకులు నేడు తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు.

# గోధుమ పిండి.. సగమేనండి!

న్యూస్‌టుడే : అనంతపురం (వ్యవసాయం)

### పంపిణీలో డీలర్ల మతలబు

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జనవరి నెల నుంచి జిల్లా కేంద్రాలకు రాయితీ గోధుమపిండి సరఫరా చేసింది. జిల్లాలో అనంతపురం నగరంకు మాత్రమే సరఫరా చేశారు. కిలో పొట్లం ధర రాయితీతో రూ.20 మాత్రమే. ఒక్కో కార్డుకు ఒక ప్యాకెట్ చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయం చేశారు. అందుకు సంబంధించిన కేటాయింపులు చేసి, పంపిణీ ప్రారంభించారు.

### క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి

అనంతపురం నగరంలో 137 చౌకధరల దుకాణాల పరిధిలో 58,594 మంది కార్డుదారులు ఉన్నారు. ఒక్కొక్క కార్డుదారునికి కిలో చొప్పున 58,594 కిలోలు సరఫరా చేయాలి. కేవలం 70 దుకాణాలకు 43,571 కిలోలు మాత్రమే కేటాయించారు. అందులో 22,813 కిలోలు మాత్రమే సరఫరా చేశారు. డ్యాంట్లో 19,101 కిలోలు, 19,101 మంది కార్డుదారులకు పంపిణీ చేశారు. ఇంకా 3,712 కిలోలు ఇంకా నిల్వ ఉన్నట్లు పౌరసరఫరాల సంస్థ అధికారులు పేర్కొనడం గమనార్హం. అంతే కాకుండా ఈనెల 6వ తేదీనా జిల్లాకు మరో 200 క్వింటాళ్ల గోధుమపిండి గోడౌనుకు రాగా వచ్చే నెల పంపిణీకి చేస్తామని చెప్పడం గమనార్హం.

### అరకొరగానే సరుకులు

చౌకధరల దుకాణాల ద్వారా గోధుమపిండి తొలిసారిగా అనంతపురం నగరానికి సరఫరా చేశారు. ఈ-పాస్ ద్వారా డీలర్లు పంపిణీ చేశారు. అక్కడే దొంగచాటున డీలర్లు గోధుమపిండి నొక్కేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ-పాస్‌లో కార్డుదారుని వేలిముద్ర తీసుకుంటారు. బియ్యం, గోధుమ పిండి, రాగులు, జొన్నలు, పంచదార తీసుకున్నట్లు ఈ-పాస్‌లో చూపుతుంది. అయితే కార్డుదారుడికి బియ్యం, పంచదార మాత్రమే ఇస్తున్నారు. గోధుమపిండి, రాగులు, జొన్నలు ఆడిగితే గోదాము నుంచి రాలేదని, వస్తే ఇస్తామని చెప్పి కార్డుదారులను తిప్పి పంపుతున్నారు.

### క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరవడి..

క్షేత్రస్థాయిలో ఎంత గోధుమ పిండి ఎన్నికార్డులకు పంపిణీ చేశారన్న సమాచారం పౌరసరఫరాలశాఖతో సమాచారం లేదు. అడిగితే సమాచారం ఉండదని సమాధానం చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పౌరసరఫరాలశాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. సగం కార్డుదారులకు కూడా గోధుమ పిండి అందక కార్డుదారులు ఆందోళన చెందుతున్నారు.

### ఎలాంటి సమాచారం లేదు

జిల్లాకు తొలిసారిగా అనంతపురం నగరంలోని కార్డుదారులకు మాత్రమే గోధుమపిండి సరఫరా చేశారు. నగరంలో 58594 మంది కార్డుదారులు ఉన్నారు. 75 శాతం మాత్రమే గోధుమపిండి సరఫరా చేశారు. అయితే గోధుమపిండి ఎన్ని కార్డులకు పంపిణీ చేశారో మావద్ద సమాచారం లేదు. పౌరసరఫరాల సంస్థ ఎంత గోధుమపిండి ఇచ్చిందో ఆదంతా పంపిణీ చేశాం. సమాచారం వారినే అడగండని సున్నితంగా సమాధానం చెప్పారు.

**- వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి**

### మేమున్నాం.. మీకు తోడుగా

శ్రీనివాస్‌నగర్ : 8008573000
మూడోరోడ్డు: 8008573002
ఆజాద్‌నగర్: 9652620265

**సమస్య:** కమలానగర్ డోరు నంబరు 14-172 వద్ద చెత్త పడేయడంతో అపరిశుభ్రంగా ఉంది. **- చుండుపల్లి ప్రసాద్**
**సమాధానం :** వెంటనే శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

**సమస్య :** లక్ష్మీనగర్ చివరలో బైపాస్ వద్ద రోడ్డు పక్కనే కంకర వేయడంతో వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది. **-నరేష్‌కుమార్**
**సమాధానం :** రోడ్డుకు అడ్డంగా ఉన్న కంకరను తొలగిస్తాం.

**(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలు ఇచ్చారు.)** **-న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

**సమస్య :** అనంతపురం రూరల్ కందుకూరు పంచాయతీ జంగాలపల్లి గ్రామంలోని రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తుంది.
**-నరేష్, జంగాలపల్లి**
**సమాధానం :** రోడ్లపై మురుగునీరు ప్రవహించకుండా చర్యలు తీసుకుంటాం.
**-పంచాయతీ కార్యదర్శి, కందుకూరు**
**- న్యూస్‌టుడే: రాప్తాడు**

వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

## తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

**ఆత్మకూరు, న్యూస్‌టుడే:** స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. ఉదయం 10.30గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం ఎంపీటీసీ సభ్యులు లేక ఆలస్యంగా ప్రారంభమైంది. మధ్యాహ్నం 12.30గంటలకు ఎంపీటీసీ సభ్యులు హాజరు కావడంతో సమావేశాన్ని ప్రారంభించి 3గంటలకు ముగించారు. 'చర్యలు ఉండవు..దుమ్ము కొట్టడలే' అనే శీర్షికతో 'ఈనాడు'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఎన్నడూ కన్నెత్తి చూడని ఆర్టీసీ, అటవీశాఖ, రహదారుల శాఖ అధికారులు హాజరయ్యారు. అనంతరం తాగునీటి సమస్యలు ఎక్కడా లేకుండా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. అనంతరం అధికారులు శాఖల వారీగా వివరాలను వెల్లడించారు.

## యువకుడి బలవన్మరణం

**అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే :** మద్యం తాగొద్దని తల్లి, తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురైన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. రుద్రంపేటకు చెందిన తలారి గణేశ్ (26) రెండేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. తరచూ పనికి వెళ్లకుండా నాగారూ జులాయిగా తిరిగేవాడు. ఈ విషయమై తండ్రి నాగరాజు మందలించేవాడు. ఈక్రమంలో సోమవారం రాత్రి కుమారుడిపై కోప్పడ్డాడు. తీవ్ర మనస్తాపానికి గురైన యువకుడు ఇంట్లో పడకగదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడి తండ్రి ఫిర్యాదుతో నాల్గో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

## ప్రాపర్టీ ఎక్స్ పో సద్వినియోగం చేసుకోండి

**అరవిందనగర్(అనంతపురం)న్యూస్‌టుడే:** మీ సొంతింటి కలను సాకారం చేసుకోండి. ఎస్‌బీఐ అందిస్తున్న వివిధ రకాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని బిల్డర్లు, రియల్‌ఎస్టేట్, ప్రజలను ఎస్‌బీఐ అనంతపురం రీజియన్ మేనేజర్ రమేశ్‌బాబు కోరారు. సాయినగర్‌లోని ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయ ఆవరణలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రదర్శనను రీజనల్ మేనేజర్ రమేశ్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాపర్టీ ఎక్స్ పో రెండ్రోజులు కొనసాగుతుందన్నారు. ఎస్‌బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు నందగోపాల్, కాశీ విశ్వనాథం, చీఫ్ మేనేజర్ వెంకటసుబ్బయ్య, ఎస్‌బీఐ అధికారుల సంఘం ప్రతినిధులు తిరుపాల్,చంద్రమోహన్, చంద్రశేఖర్, బిల్డర్స్ వెంకట్రాది, చంద్ర ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్ ఎస్‌బీఐ ఆవరణలో ప్రాపర్టీ ఎక్స్ పోను ఆవిష్కరిస్తున్న ఎస్‌బీఐ ఆర్‌ఎం రమేశ్‌బాబు తదితరులు

## ఇంటికి నిప్పుపెట్టిన నిందితుడి అరెస్టు

**అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే :** భార్య మీద కోపంతో ఆమెకు చెందిన దుస్తులు, సామగ్రికి నిప్పు పెట్టిన భర్తను ఒకటో పట్టణ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. మాల రాజు అలియాస్ రామంజనేయులు భైరవనగర్ 7వ క్రాస్‌లో ఉంటున్నాడు. ఇతడు దాసరి గాయత్రిని కొంతకాలం కిందట వివాహం చేసుకున్నాడు. కొన్ని రోజులుగా అన్యోన్యంగా ఉన్నప్పటికీ, తర్వాత మద్యానికి బానిసై భార్య పోషణ చూడకుండా గొడవ పడుతుండేవాడు. ఆతని వేధింపులు తట్టుకోలేక పుట్టింటికి వెళ్లిపోయింది. ఆమెపై కక్ష తీర్చుకోవాలనే ఉద్దేశంతో నిందితుడు లుంగీకి నిప్పు పెట్టి బాధితురాలి ఇంట్లోకి విసిరాడు. ఇంట్లో ఉన్న దుస్తుల మీద పడి, మంటలు రేగి దుస్తులు, మంచం, రిఫ్రిజిరేటర్ కాలిపోయాయి. బాధితురాలు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితున్ని మంగళవారం స్థానిక సూర్యనగర్ సర్కిల్ వద్ద అరెస్టు చేశారు.

## 'స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైకాపా కనుమరుగు'

వైకాపా నుంచి తెదేపాలో చేరిన నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, న్యూస్‌టుడే:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైకాపా కనుమరుగు అవుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెల గ్రామానికి చెందిన పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు చెందిన 17 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరాయి. వీరంతా మంగళవారం రామగిరి మండలం వెంకటాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి ఎమ్మెల్యే పరిటాల సునీత సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా మోసపూరిత విధానాలతో ప్రజలే కాకుండా ఆ పార్టీ శ్రేణులు విసిగిపోయారన్నారు. దీంతో వైకాపాను వీడి తెదేపాలో వస్తున్నారని, వారందరికీ తెదేపా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మంద ఓబిలేసు, ముత్యాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పొలాల్లో సంక్రాంతి శోభ

రాప్తాడు నియోజకవర్గంలోని రైతుల పొలాల్లో సంక్రాంతి శోభ కనిపిస్తోందని, రైతులు పండించిన పంటలను మార్కెట్‌కు తరలిస్తున్న బిజిబిజీగా కనిపించారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సంక్రాంతిలో భాగమైన అనుకూలాల పర్యటనలు చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల్లో విస్తరంగా సాగుచేశారని, వాటిని తొలగించి పండగ వేళ వాటిని గమనిస్తే బాగుంటుందని తెలిపారు. గంగంపల్లి వద్ద రైతు కురుబ లక్ష్మన్న పొలాలకి వెళ్లి అక్కడ అనపకాయలు కొన్నారు. రైతులతో పంట దిగుబడి, ధరలు గురించి ఆరా తీశారు. అనంతరం కూలీలతో కలిసి అనపకాయలను తొలగించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్సాహంగా జిల్లాస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు

షాట్‌పుట్ విసురుతున్న దివ్యాంగుడు

**అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే :** జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నీలం సంజీవరెడ్డి స్టేడియంలో జిల్లాస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 90 మంది దివ్యాంగులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల ప్రారంభోత్సవానికి రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమశాఖ ఛైర్మన్ జి.నారాయణస్వామి, డైరెక్టర్ అర్జున జెండా ఊపి పోటీలు ప్రారంభించారు. పరుగు, షాట్‌పుట్, లాంగ్‌జంప్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో అంశాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 27న నెల్లూరులో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తారు. పారా స్పోర్ట్స్ సంఘం అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు శివప్ప, కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 'నరిగమ్మ దేవత తరలింపునకు మద్దతు ఇస్తాం'

**ఆజాద్‌నగర్:** నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న మైసూరు నరిగమ్మ ఆలయం తరలింపు విషయంలో మతాన్ని తీసుకురావద్దని, ప్రజాప్రయోజనాల రీత్యా తరలింపు సబబేనని సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, రాజారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం ఆలయం ఉన్న చోట ప్రమాదాలు జరిగి పలువురు చనిపోయారని, రోడ్డుకు ఆలయం అడ్డంగా ఉండటం వల్ల వాహనాల రాకపోకలు అడ్డంకిగా ఉందన్నారు. గుడిని తరలించకూడదని పూజారి హైకోర్టుకు వెళ్లగా, కోర్టు సైతం తరలించాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఆలయం కోసం ప్రభుత్వం ఎంత సెంట్ల స్థలం కేటాయించి, నిధులు సైతం కేటాయించిందని గుర్తు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు గుడిని తరలించేందుకు ప్రయత్నించగా మతతత్వ పార్టీలు, సంఘాలు అడ్డుకుంటున్నాయన్నారు. ఆలయాలు, దేవుళ్లు, మతాలకు తమ పార్టీ వ్యతిరేకం కాదన్నారు. కలెక్టర్, ఎస్పీలు చొరవ చూపి హైకోర్టు ఆదేశాలను పాటించాలని, తమ పార్టీ మద్దతు సంపూర్ణంగా ఉంటుందన్నారు. నగర కార్యదర్శి శ్రీరాములు, నాయకులు రాజేశ్, నరేశ్, రామంజనేయులు పాల్గొన్నారు.

### తెరపై ఈనాడు

**అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే :**
గౌరి : రాజా సాబ్, గాయత్రి, నీలిమ : అనగనగా ఒక రాజు, తరంగిణి, వెంకీస్, శాంతి, త్రివేణి : మన శంకర వరప్రసాద్.. ఎస్వీ సినిమా : భర్త మహాశయులకు విజ్ఞప్తి, గౌతమి, సుధా : నారీ నారీ నడుమ మురారి.

## ముగ్గుల పోటీలకు ఆహ్వానం

**రాప్తాడు:** రాప్తాడు మండలంలోని అయ్యవారిపల్లి, ప్రసన్నాయపల్లి, చిన్మయనగర్‌లో మూడు రోజుల పాటు పంజగల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. బుధవారం అయ్యవారిపల్లి, గురువారం ప్రసన్నాయపల్లి, శుక్రవారం చిన్మయనగర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు. మొదటి బహుమతి 42 ఇంచుల టీవీ, రెండో బహుమతి వాషింగ్‌మిషన్, మూడో బహుమతి గ్రైండర్, నాలుగో బహుమతి మిక్సీ, ఐదో బహుమతి రైస్‌కుక్కర్ తోపాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.

## ఘనంగా గ్రామ దేవర

**బుక్కరాయసముద్రం:** రేకులకుంట గ్రామంలో 56 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పెద్దమ్మతల్లి దేవర మహోత్సవం పండుగవా నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామునుంచే భక్తులు పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

## ఫ్లెక్సీల తొలగింపు ఆరంభ శూరత్వమేనా?

నగరంలో మళ్లీ విచ్చల విడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గత నెలలో బళ్లారి బైపాస్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఇనుప ఫ్రేమ్ గాలికి పైకి ఎగిరి ఇద్దరు వ్యక్తుల మీద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. మళ్లీ తాజాగా కళ్యాణదుర్గం బైపాస్‌లో ఉపరితల వంతెన పైభాగాన ఫ్లెక్సీ ఏర్పాటు చేయగా కింద భారీగా వాహనాలు వెళుతున్నాయి. మళ్లీ ప్రమాదం జరిగితేనే తొలగిస్తారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత నెలలో ఎక్కడా ఫ్లెక్సీలు లేకుండా పట్టణ ప్రణాళిక చేపట్టింది. మళ్లీ పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. **-న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

## కార్మికులపై దాడులను ఉపేక్షించం

**అనంత నగరపాలక, న్యూస్‌టుడే :** పరిశుభ్రత కోసం పాటుపడే కార్మికులపై దాడులను ఉపేక్షించబోమని మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు సంపంగి హెచ్చరించారు. అనంతపురం జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కార్మికులపై దాడులను నిరసిస్తూ మంగళవారం అనంతపురంలో నిరసన వ్యక్తం చేశారు. తాడిపత్రిలో ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న రాముడు, ఒంగోలులో విజయమ్మ పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఏదో ఒక పట్టణంలో దాడులు జరుగుతున్నాయన్నారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక నాయకులు మల్లేశ్, గురురాజా, అరుణమ్మ, నల్లప్ప పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

## ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

విజేతకు బహుమతి అందజేస్తున్న సీపీ శేఖర్

**తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే:** సీపీఐ శత వసంతాల వేడుకలు, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అనంతపురం గ్రామీణ మండలం సజ్జాపురాలపాలెంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సాయంత్రం కాలనీలో నిర్వహించిన పోటీల్లో పలువురు మహిళలు పాల్గొని సంక్రాంతి సంస్కృతి సంప్రదాయాలను ముగ్గుల రూపంలో ప్రతిబింబించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున, మండల కార్యదర్శి జి.నరేశ్ ముఖ్య అతిథులుగా హాజరై కమ్యూనిస్టు పార్టీ పుట్టుక, వందేళ్లలో సాధించిన విజయాలు, పోరాటాలను వివరించారు. అనంతరం అనంతపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ సీఐ శేఖర్ చేతుల మీదుగా ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

## గులగానయ్య ఆలయంలో చోరీకి యత్నం

**కనగానపల్లి, న్యూస్‌టుడే :** కనగానపల్లి మండలంలోని తగరకుంట సమీపంలో వెలసిన గులగానయ్య ఆలయంలో సోమవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి యత్నించినట్లు ఆలయ పెద్దలు పేర్కొన్నారు. ఆలయ ముఖద్వారానికి ఏర్పాటు చేసిన ఇనుప తలుపులను కట్టర్ సాయంతో బద్దలకొట్టేందుకు యత్నించారు. ఇనుప కడ్డీలు తొలగించేందుకు వీలు కాకపోవడంతో అక్కడి నుంచి దుండగులు పారిపోయారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఆలయాన్ని నీటితో శుద్ధి చేసి స్వామికి పూజలు నిర్వహించడానికి ఆలయ పూజారి ఉదయం మంగళవారం ఉదయం ఆలయానికి వెళ్లాడు. ఆలయ ముఖద్వారానికి ఏర్పాటు చేసిన తలుపులను కట్టర్ సాయంతో బద్దలకొట్టడానికి యత్నించిన ఆనవాళ్లను గుర్తించి ఆలయ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ప్రధానోపాధ్యాయుల సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే :** ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సరపు క్యాలెండర్లను మంగళవారం విడుదల చేశారు. స్థానిక ఉపాధ్యాయభవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షుడు లింగస్వామి, ప్రధాన కార్యదర్శి రమణప్రసాద్, గోవిందరెడ్డి, వెంకటరమణ, మల్లిస్వామి, ఈశ్వరయ్య, ఆంజనేయులు, మురళీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లకు నిప్పు

**రుద్రంపేట, న్యూస్‌టుడే :** కొందరు ఆకతాయిలు పచ్చని చెట్లకు నిప్పుపెడుతున్నారు. రుద్రంపేట పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి-44 లో ఏపుగా పెరిగిన పచ్చని చెట్లు, గడ్డికి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టడంతో అవి పూర్తిగా కాలిపోయి రూపాలని పక్షుల బూడిద మిగిలి అందవిహీనంగా మారింది. వేసవి రాకముందే కొందరు దుండగులు పనికట్టుకొని పచ్చని చెట్లకు నిప్పు రాజేస్తూ పర్యావరణానికి హాని చేస్తున్నారు. ఇలాంటి వారిని పట్టుకొని తగిన శిక్ష పడే విధంగా అగ్నిమాపక అధికారులు చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు, ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

## కోర్టు ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం(మూడోరోడ్డు), న్యూస్‌టుడే:** కోర్టులోని డీఎల్ఎస్ఏ కార్యాలయంలో మూడు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, ప్రంటు ఆఫీసు కో-ఆర్డినేటర్, ఒక రికార్డు అసిస్టెంటు పోస్టులకు అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హతలు, ఇతర వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) కార్యాలయంలో తెలుసుకోవచ్చన్నారు. అభ్యర్థులు ఈనెల 27వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు డీఎల్ఎస్ఏకు దరఖాస్తులు పంపాలన్నారు.


మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, అనంతపురం
E.P.No 111/2025 in O.S.No: 1181/2023
Between:
బిల్లే సంపత్ తండ్రి: బిల్లే శేట్ బిల్లే నాగప్ప, వయసు 40 సం., ఇంటి నెం.2-120, జలాడ్ పోస్టు, పెద్దారు, అనంతపురం జిల్లా. ...డిక్రీ హోల్డర్
V/S
చెట్ల రామాంజనేయులు, తండ్రి వెంకటేశులు, ... ...జడ్జిమెంట్ డెటార్
వేలం ప్రకటన
...
SCHEDULE
Property Situated in RD and SRD of Anantapuramu, Within Anantapuramu Municipal Corporation Limits Old Ward No.8, New Ward No.21, Present Ward No.28 in Sy. Nos 312/2 and 302, Plot bearing No.100, House bearing Old No.28-454-414, New D.No.28-2-987. Bounded on East: Plot Nos. 101 and 102, West: Plot No.99, South: Road, North: Plot No.82. Within these site admeasuring East to West 18 ½ feet or 5.58 meters and North to South 35 feet or 10.85 meters comprising a total extent of 71.94 sq. yards of site and in it constructed RCC Building along with all fixtures appurtenants site therein 647.5 sq.ft.
Ameena Value Rs: 20,00,000/-
D.Hr.Value Rs: 30,00,000/-
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.పెద్దయ్య, అడ్వకేట్, అనంతపురం, Cell: 8008337734

కల్యాణ వేడుకలు నిర్వహిస్తున్న అర్చక బృందం

## శోభాయమానంగా గోదాదేవి కల్యాణం

**అనంత సాంస్కృతికం:** నగరంలోని వేణుగోపాలస్వామి సాయినాథ మందిరంలో మంగళవారం రాత్రి గోదాదేవి కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయంలో నిత్యం ధనుర్మాస పూజలు జరుగుతూ, తిరుప్పావై పాశురాల పారాయణం జరిగింది. ఆయా కార్యక్రమాలు ముగింపు నేపథ్యంలో స్వామివారి కల్యాణం జరిపడం జరిపిన ఆలయ అనువంశిక ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రంగ నాయకులు, దండు నగేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు, సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయుడు, శ్రీకృష్ణ సమేత గోదాదేవి ఉత్సవమూర్తులను కల్యాణ వేదికపై కొలువుదీరారు. అర్చకుడు రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో అర్చక బృందం శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛారణ హోరెత్తించింది. కల్యాణం అనంతరం గోదాదేవికి పడిబియ్యం పోశారు.

### సహస్రనామ కోటి కుంకుమార్చన

**అనంత సాంస్కృతికం:** నెల్లూరు జిల్లా పెంచలకోన నరసింహస్వామి సన్నిధి విజయ శ్రీదేవి మాత ఆశ్రమ స్వామికి చెందిన అనంతపురం శాఖ నగరంలోని పలు ఆలయాల్లో లలితా కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. విజయశ్రీదేవి మాత ఆదేశాలతో నగరంలో ఆస్థాపకులు 8 చోట్ల శ్రీలలితా సహస్రనామ కోటి కుంకుమార్చన నిర్వహించారు. ఆ మేరకు మంగళవారం నాటికి ఆరు 32 లక్షల లెక్కల పరిసమాప్తి సంఖ్యతో నమోదు అయింది. నిర్వాహకులు శ్యామల, ప్రమోద్‌స్వామి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంట, ప్రతి వ్యక్తిలోనూ ఆధ్యాత్మికత నెలకొల్పాలన్న విజయశ్రీదేవి సంకల్పం మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం స్థానిక మూడో రోడ్డు శ్రీ సాయినాథ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మందిరం అధ్యక్ష, కార్యదర్శులు గంగప్ప లక్ష్మిరెడ్డి, రఘుమారావు, ఆలయ కమిటీసభ్యులు, పలు సమాజ సభ్యులు పాల్గొన్నారు.

## 'అధైర్యం వద్దు.. అండగా ఉంటాం'

**అనంత నగరపాలక, న్యూస్‌టుడే:** అధైర్య పడొద్దని.. మైనార్టీ యునైటెడ్ జేఏసీ అండగా ఉంటుందని మేయర్ వసీం, యుజేఏసీ కన్వీనర్ జాఫర్ భరోసా కల్పించారు. ఎగ్రిమెంట్ వద్దకు వెళ్లి ఎమ్మెల్యే అనుచరులు దౌర్జన్యం చేసి నిర్బంధించారని, హాకీ కొట్టారని ఇటు సభ్యులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం యూజేసీ ఆధ్వర్యంలో పరామర్శించారు. నేతలు మాట్లాడుతూ అనంతపురం నగరంలో మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయన్నారు. కూడా దాడులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయన్నారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు గంగారాం ఫక్రుద్దీన్‌కు ఫోన్ చేసి రూ.20 లక్షలు డిమాండ్ చేయడం, బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉండే నగరంలో వ్యాపారాలు, సొంత స్థలాలు ఉన్న వారిపై అలజడులు సృష్టిస్తున్నారన్నారు. గతంలో ఎందరో ఎంపీలు, ఎమ్మెల్యేలుగా ఉన్నా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఆఖరికి ఎమ్మెల్యే గన్‌మెన్ ఆయనకు రక్షణగా ఉండటంతో పోయి దౌర్జన్యాలు చేసే వారికి రక్షణగా వెళ్లడం ఇంత కంటే దౌర్భాగ్యం మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సైఫుల్లాబేగ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడు ఫక్రుద్దీన్‌కు ధైర్యం చెబుతున్న మేయర్ వసీం, జాఫర్ ఇతర నేతలు

(c) eenadu

## నారావారిపల్లెలో చంద్రక్రాంతి


బాలల ఆటలపోటీలు చూస్తూ సంబరపడుతూ..

**చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే:** ఆటు పండగ సరదా.. ఇటు ప్రగతి పథం.. వెరసి తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో కొత్త శోభను సంతరించుకుంది. ఏటా సంక్రాంతిని స్వగ్రామంలో జరుపుకోవాలని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంప్రదాయాన్ని కొనసాగించారు. పచ్చని ప్రకృతి.. ఆత్మీయ పలకరింపులు.. పల్లె వాతావరణంలో గ్రామస్థులు, నాయకులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. సతీమణి భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, నందమూరి వసుంధర, ఇతర కుటుంబ సభ్యులు సంక్రాంతి తొలిరోజు సంబరాల్లో పాలుపంచుకున్నారు. చిన్నారుల కేరింతల మధ్య నారావారిపల్లెలో సందడి నెలకొంది. దాదాపు రెండు గంటల పాటు గ్రామస్థులు, పిల్లలతో గడిపిన చంద్రబాబు.. మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి వారిని అభినందించారు. అంగన్‌వాడీ చిన్నారులు 'నమస్తే సార్' అంటూ పలకరించగానే.. వారి వద్దకు వెళ్లి ముచ్చటించి మురిసిపోయారు.

సీఎం చంద్రబాబు నుంచి బహుమతులు అందుకుంటున్న మంత్రి నారా లోకేశ్ కుమారుడు దేవాంశ్, ఎంపీ భరత్ కుమారుడు ఆర్యవీర్

### అభివృద్ధి పనులకు శ్రీకారం

● నారావారిపల్లె, తిరుపతి పరిధిలో రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. మూలపల్లె గ్రామంలోని ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం నారావారిపల్లెలో భోగి వేడుకలు నిర్వహించనున్నారు.

---

■ సంక్రాంతి మధుర జ్ఞాపకాలు పంచేలా
■ సొంతూరి ప్రయాణంలో ఓ కొత్త 'మలుపు'

## ఊరు పిలుస్తోంది.. గుండె తలుపు తడుతోంది..!

పట్టణపు పరుగుల హోరులో.. మర్చిపోయిన బాల్యం ఒక 'జ్ఞాపకం'! సెల్‌ఫోన్ రింగుల మోతలో.. మూగబోయిన పలకరింపు ఒక 'సందేశం'! కానీ.. ఈ సంక్రాంతికి మట్టి పిలుస్తోంది. 'వేర్లను వెతుకుతూ వెళ్లి చూడు.. అక్కడ నువ్వు సంపాదించిన హోదాల కన్నా.. నువ్వు వదిలేసిన 'నువ్వు' ఎక్కడో ఒకచోట ఎదురుపడతావు!

గుమ్మం ముందు ముగ్గు, గొబ్బెమ్మల వాసన.. గాలిపటాల రెపరెపలు.. ఇవేనా పండగంటే? కాదు. ఏడాది పొడవునా ఏసీ గదుల్లో కీబోర్డులతో కుస్తీ పట్టి, నరాలన్నీ బిగుసుకుపోయిన నగరజీవికి.. పల్లెటూరు ఒక 'రీఛార్జింగ్ సెంటర్'. కానీ ఈసారి ప్రయాణం కేవలం వెళ్లి రావడానికి కాదు.. మనం వేళ్లూనిన నేలకు మనం ఏం ఇవ్వగలమో ఆలోచించడానికి. ఈ సంక్రాంతి కేవలం పల్లెటూరును చూడటానికే కాదు.. 'శ్రీమంతుడు' సినిమాలోని స్ఫూర్తిని గుండెల్లో మోస్తూ సొంతూరి మట్టిని ముద్దాడటానికి!



### భుజం తట్టే వేళ..

ఊళ్లోకి అడుగుపెట్టగానే మొదట వెతుక్కునేది చిన్ననాటి నేస్తాలనే. ఈసారి కలయిక 'హాయ్.. బాయ్'లకే పరిమితం కాకూడదు. ఒకే బెంచ్ మీద కూర్చుని, ఒకే పలక మీద రాసుకున్న మిత్రుల్లో.. బతుకు పోరాటంలో వెనకబడిపోయిన వాళ్లు ఉండొచ్చు. వారిని కలుద్దాం. మనం సాధించిన డిగ్రీలు, హోదాలు ఊరి బయటే వదిలేసి.. మిత్రుల భుజం తడదాం. అవసరమైతే వాళ్ల పిల్లల చదువుకో, వాళ్ల కుటుంబానికో అండగా నిలబడదాం. 'స్నేహితుడి కళ్లలో ఆనందం చూస్తే కలిగే తృప్తి.. ఏ కార్పొరేట్ బోనస్‌లోనూ దొరకదు.

### పలకరింపే ఒక పరవశం

● ఊరంటే కేవలం మన ఇల్లు కాదు. ఆ వీధిలో అరుగు మీద కూర్చునే బామ్మ, రచ్చబండ దగ్గర కనిపించే తాత.. వీళ్లందరూ మన బాల్యంలో భాగమే. వాళ్ల దగ్గరకు వెళ్లి, ఆప్యాయంగా చేతులు పట్టుకుని 'బాగున్నావా?' అని పలకరిస్తే చాలు. వాళ్ల కళ్లలో కనిపించే వెలుగు, మనకు వెయ్యి కాంతుల వెలుగుని ఇస్తుంది. మనిషిని మనిషిగా గుర్తించి పలకరించడమే ఈ కాలంలో అసలైన సంపద.

### బడి.. జ్ఞాపకాల గుడి

మన అక్షరాలకు ఓనమాలు దిద్దిన ఆ పాత బడి వైపు అడుగులేద్దాం. చిన్నప్పుడు మనం ఆడుకున్న మైదానం.. ఆ పాత తరగతి గది.. అందులోని నల్లబల్ల. అవి కేవలం నిర్మాణాలు కాదు.. మన భవిష్యత్తుకు పునాదులు. ఆ బడిలో ఇప్పుడు చిన్న మరమ్మతులు అవసరం కావొచ్చేమో? సున్నం వెలిసిపోయిందేమో? పది మంది మిత్రులం కలిసి ఆ బడి రూపురేఖలు మారిస్తే? అది కదా నిజమైన పండగ! మనకు పాఠాలు చెప్పిన గురువులు ఊర్లోనే ఉంటే.. వారి పాదాలకు నమస్కరిద్దాం. వారి ఆశీర్వాదం తీసుకుందాం.

శ్రీమంతుడు సినిమాలో కథానాయకుడు ఊరిని దత్తత తీసుకుంటాడు. మనం ఊరిని దత్తత తీసుకోకపోవచ్చు. కానీ 'గుర్తు పెట్టుకుందాం' చాలు. మన ఎదుగుదల చూసి ఊరు గర్వపడాలి. మన సాయం చూసి మురిసిపోవాలి. ఊరు మనకు ఎంతో ఇచ్చింది.. ఇప్పుడు మన వంతు. మట్టి వాసనలో మమకారాన్ని ఆస్వాదిస్తూ.. బాధ్యత గల బిడ్డగా తిరిగొద్దాం. అదే కదా అసలైన ఆనందాల సంక్రాంతి!

### నిజమైన 'శ్రీమంతుడు'

● ఈసారి ఊరికి వెళ్దాం.. ● జ్ఞాపకాలను నెమరువేసుకుందాం.. ● చిన్ననాటి మిత్రులకు అండగా నిలబడదాం.. ● చదువుకున్న బడి రుణం తీర్చుకుందాం.

- ఈనాడు డిజిటల్, తిరుపతి

---

### జూదం ఆడితే జైలుకే: ఎస్పీ

**మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ సందర్భంగా ఎవరైనా కోడిపందేలు, జూదాలు, గుండాట వంటివి ఆడితే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హెచ్చరించారు. కోడిపందేలు ఆడుతున్నవారిపై, ఆడేందుకు స్థలాలిచ్చిన వారిపై కూడా కేసులు తప్పవన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

**ఫోన్ చేయాల్సిన నంబరు: 112**

### స్విమ్స్ ఓపీ.. ఓటీలకు సెలవు

**తిరుపతి (వైద్యవిభాగం):** మకర సంక్రాంతి సందర్భంగా ఈనెల 15న స్విమ్స్ ఓపీ.. ఓటీలకు సెలవు ప్రకటించినట్లు సంచాలకులు ఆర్.వి.కుమార్ పేర్కొన్నారు. అత్యవసర సేవలు కొనసాగుతాయన్నారు.

---

## ప్రోత్సాహాల బూచోళ్లతో పారాహుషార్!

☛ లింకులు క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతా ఖాళీ

**మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ సందర్భంగా పలు సంస్థలు ఆఫర్ల వర్షం కురిపిస్తున్నాయి. క్లిక్ చేస్తే ఆఫర్లు చూడొచ్చని చరవాణులకు వెబ్‌సైట్ లింకులు వస్తున్నాయి. ఆశపడి వాటిని నొక్కితే చరవాణి హ్యాక్ కావడంతో పాటు బ్యాంకు ఖాతాలు కూడా ఖాళీ అవుతాయి. పర్వదినాల సమయంలో ఉచిత గిఫ్ట్‌కార్డులు, భారీ డిస్కౌంట్ల పేరుతో సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మి లింకులు క్లిక్ చేస్తే మోసపోతారని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

### వీటితో జాగ్రత్త అవసరం..

పండగ సమయంలో ఆన్‌లైన్ షాపింగ్, ట్రావెల్ బుకింగ్‌లు ఎక్కువగా ఉంటాయని సైబర్ కేటుగాళ్లు కంపెనీ పేర్లతో నకిలీ వెబ్‌సైట్లు సృష్టిస్తున్నారు. సంక్రాంతి స్పెషల్ గిఫ్ట్, లిమిటెడ్ టైం ఆఫర్ అంటూ వాట్సప్ ద్వారా లింకులు పంపుతున్నారు. వాటిని క్లిక్ చేస్తే మాల్‌వేర్ చరవాణిలో ఇన్‌స్టాల్ అయి సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత సమచారం దొంగలిస్తున్నారు. ముఖ్యంగా యాప్ డౌన్‌లోడ్ చేయాలని ఏపీకే పేరుతో వచ్చే ఫైల్స్‌తో జాగ్రత్తగా ఉండాలి.

### 1930కు ఫిర్యాదు చేయండి

సైబర్ మోసానికి గురైతే వెంటనే స్పందించడం ద్వారా పోగొట్టుకున్న డబ్బు వెనక్కు తెచ్చుకోవచ్చు. మోసం జరిగిన గంటలోపు 1930కు గాని www.cybercrime. gov.inకు ఫిర్యాదు చేయవచ్చు. సకాలంలో పోలీసులకు సమాచారమిస్తే నేరగాళ్ల ఖాతాలు స్తంభింపజేసి డబ్బు తిరిగి పొందే వెసులుబాటు ఉంది. వ్యక్తిగత, బ్యాంకు వివరాలు ఎవరికి ఇవ్వవద్దు. తెలియని లింకులపై క్లిక్ చేయవద్దు. అధికారిక షాపింగ్ యాప్‌లు మాత్రమే వాడితే ఎలాంటి ఇబ్బందులు ఎదురు కావు.

- ధీరజ్ కునుబిల్లి, ఎస్పీ

---

## ప్రకృతిహితమే మా పథం

● సేంద్రియ సాగుకు రైతుల మొగ్గు ● జిల్లా లక్ష్యం 17 వేల ఎకరాలు

దిగుబడిని పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ శిక్షకురాలు సుధారాణి

**కంభంవారిపల్లి, న్యూస్‌టుడే:** కూటమి ప్రభుత్వం వచ్చాక విద్య, వైద్య, వ్యవసాయ రంగాలపై దృష్టి సారించింది. రసాయనాలు లేని ప్రకృతి సిద్ధమైన ఆరోగ్యకర ఆహారాన్ని అందివ్వాలని నిర్ణయించింది. ప్రకృతి వ్యవసాయాన్ని రాష్ట్ర రైతు సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో ఏపీ సీఎన్ఎఫ్ చేపడుతోంది. ఈ ఏడాది 17 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగా 137 గ్రామాల్లో 17,125 మంది రైతులను ఎంపిక చేశారు. వీరిలో ఒక్కో రైతు కనీసం ఒక ఎకరా ప్రకృతి వ్యవసాయం చేసేలా చర్యలు చేపట్టింది.

### ప్రయోజనాలివీ..

సాగు ఖర్చు తగ్గుతుంది. నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీర్ఘ కాలంగా దిగుబడి స్థిరంగా ఉంటుంది. అంతర పంటలతో ఆదాయం పెరుగుతుంది. జీవ ఎరువుల తయారీ, విత్తన నిల్వ, స్థానిక మార్కెటింగ్ ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

### క్రమేణా పెరుగుతున్న ఆసక్తి

ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో క్రమేణా ఆసక్తి పెరుగుతోంది. ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారానికి అలవాటు పడుతున్నారు. జిల్లాలో లక్ష్యానికి మించి ప్రకృతి వ్యవసాయం చేయాలన్నదే ధ్యేయం. ఆ దిశగా క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.
- వెంకట మోహన్, జిల్లా ప్రాజెక్టు మేనేజరు (ప్రకృతి వ్యవసాయం)

---

## చిన్నారులకు ఆరోగ్యరక్ష

☛ అంగన్‌వాడీ కేంద్రాలకు కిట్లు

కిట్‌లోని మందులు

**మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే:** కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో పునరుజ్జీవం తెచ్చేందుకు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. తాజాగా చిన్నారుల ఆరోగ్యరక్షకు సమగ్ర శిశు అభివృద్ధిసేవా పథకం కింద చికిత్స ప్రీస్కూల్ కిట్లను సరఫరా చేసింది. గత ప్రభుత్వం ప్రథమ చికిత్స కిట్లను నామమాత్రంగా అందించింది. కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సరఫరా చేసింది.

| | |
|---|---|
| జిల్లాలోని ప్రాజెక్టులు: | 8 |
| అంగన్‌వాడీ కేంద్రాలు : | 1792 |
| 3 - 6 ఏళ్ల పిల్లలు: | 36,517 మంది |
| గర్భిణులు: | 7,247 మంది |
| బాలింతలు: | 6,337 మంది |

### ఏమేం ఉన్నాయంటే..

పారాసిటమాల్ సిరప్, జలుబు, దగ్గు నివారణకు క్లోరోఫినరామిన్ మలియాట్ సిరప్, దురదకు బైంజెట్ బెంజోయేట్ ద్రావణం, నీళ్ల విరేచనాలకు పురాజోలిడిన్, చిన్నపాటి గాయమైతే అయోడిన్, నియోమైసిన్ ఆయింట్‌మెంట్, కళ్లు, చెవి పోటుకు సిప్రోఫ్లాక్సిన్ చుక్కల మందు, కాలిన గాయాలకు సిల్వర్ డ్రైజీన్‌తో పాటు శానిటైజర్, దూది రోలర్, బ్యాండేజ్ తదితరాలు. ● అన్ని కేంద్రాల్లో బాలల మేధస్సుకు అవసరమైన 11 రకాల వస్తువులను ప్రీస్కూల్ కిట్లు సరఫరా చేసినట్లు అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. మెడికల్ కిట్‌లను అర్బన్ ప్రాంతాల్లో పంపిణీ చేశారు. కొన్ని కేంద్రాలకు సరఫరా చేయాల్సి ఉంది.

---

## ఉపాధి కూలీలకు టోల్ ఫ్రీ...

వీబీ జీరామ్‌జీ(గ్రామీణ ఉపాధి హామీ) పథకంలో ప్రతి గ్రామం నుంచి ఎక్కువ మంది కూలీలు హాజరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఉన్న రూ.250 కూలీని రూ.307కు ప్రభుత్వం పెంచింది. పని ప్రదేశంలో వసతులు కల్పించకున్నా.. చేసిన పనులకు బిల్లులు చెల్లించకున్నా.. కొత్త జాబ్ కార్డుల జారీ.. తదితర సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబరు 1800 200 1001కు ఫిర్యాదు చేయవచ్చు. ఇది 24 గంటలు అందుబాటులో ఉంటుంది. అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు. ఫిర్యాదు చేసిన తర్వాత అధికారులు సంబంధిత వివరాలు రికార్డు చేస్తారు. ఫిర్యాదుదారుల సమస్యకు పరిష్కారం చూపుతారు.

- న్యూస్‌టుడే, గాలివీడు

---

## కొత్త జిల్లాలో రాచబాటలు

☛ తగ్గిన దూరాభారం.. ప్రయాణం సులభం

**మదనపల్లె నేరవార్తలు, పీలేరు గ్రామీణ, రాయచోటి, న్యూస్‌టుడే:** మదనపల్లె వాసులు తిరుపతి, రాయచోటి, అనంతపురం వెళ్లాలంటే ప్రయాణం ఒకప్పుడు నరకప్రాయంగా ఉండేది. సరైన రహదారి వ్యవస్థ లేక అవస్థలు పడేవారు. ఇప్పుడా పరిస్థితులు మారాయి. మదనపల్లె కేంద్రంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో జాతీయ రహదారులకు మహర్దశ వచ్చింది. కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారులు అద్భుతంగా తయారయ్యాయి.

### రూ.1937 కోట్ల వ్యయంతో..

● మదనపల్లె నుంచి పీలేరుకు 55.90 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.1,577 కోట్లు ఖర్చు చేశారు. పీలేరు నుంచి తిరుపతి సమీపంలోని చెర్లోపల్లె వరకు 38.17 కిలోమీటర్ల దూరం ఉండగా 18.10 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని రూ.360 కోట్లతో పూర్తి చేశారు. ఈ రహదారి పూర్తయినప్పటి నుంచి మదనపల్లె, పరిసర మండలాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి తిరుపతికి వెళ్లే ప్రయాణికులు, వాహనాల సంఖ్య భారీగా పెరిగింది.

### 2.30 గంటల్లో తిరుపతి చేరుకునేలా..

● మదనపల్లె-తిరుపతి రహదారి ప్రారంభం కావడంతో రవాణా సౌలభ్యం పెరిగింది. గతంలో తిరుపతి వెళ్లాలంటే 3.30 గంటల సమయం పట్టేది. ఇప్పుడు 2.30 గంటల్లోనే తిరుపతికి చేరుకునేలా మారింది.

### సత్యసాయి జిల్లాకు సులువుగా..

మదనపల్లె నుంచి ములకలచెరువు రోడ్డు విస్తరణ కోసం 40.46 కిలోమీటర్లకు గాను రూ.342.91 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేశారు. దీంతో మదనపల్లె నుంచి సత్యసాయి జిల్లాకు వెళ్లేందుకు రవాణా సౌలభ్యం పెరిగింది.

### కడపకు మార్గం సుగమం

రాయచోటి నుంచి చాగలమర్రి ప్రాంతానికి జాతీయ రహదారి నిర్మాణానికి రూ.1,250 కోట్లతో పనులు చేపట్టారు. రాయచోటి నుంచి వేంపల్లె వరకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టి రోడ్ల నిర్మాణాలు అద్భుతంగా తీర్చిదిద్దారు. దీంతో వైఎస్సార్ కడప జిల్లాకు వెళ్లే మార్గం పూర్తయింది.

### పర్యాటకులను ఆకర్షిస్తూ..

రాయచోటి నుంచి చిత్తూరు వెళ్లే జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. జిల్లాలోని మదనపల్లె, పీలేరు, రాయచోటి పరిధిలో రాచమార్గాలుగా మారడంతో రవాణా సౌకర్యాలు పెరగడంతో పాటు మదనపల్లెలోని హార్సిలీహిల్స్‌కు కూడా పర్యాటకులు పెరుగుతున్నారు.

---

## ఊరి పేరే చరితం

**లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే:** లక్కిరెడ్డిపల్లె మండలంలోని పాలెంబురుజుపల్లి పేరు వింటేనే రాజుల కాలం నాటి చరిత్ర మొత్తం స్ఫురణకు వస్తుంది. పాలెం అంటే పశువుల పోషణ, వ్యవసాయ ఆధారిత ప్రాంతమని అర్థం. విజయనగర రాజుల కాలంలో గ్రామాల రక్షణకు బురుజులు, వ్యవసాయ అభివృద్ధికి చెరువులు నిర్మించారు. నాడు పాలెంగా ఉన్న ఈ గ్రామంలో బురుజు ఏర్పాటు చేయడంతో పాలెంబురుజుపల్లె అని పేరు వచ్చింది. చోళులు, కాకతీయ, విజయనగర సామ్రాజ్య కాలంలో అభివృద్ధి చెందింది. ఒకప్పుడు కడప రెవెన్యూ వ్యవస్థలో భాగంగా ఉండేది. కరణం, మునసబులతో పాలన జరిగేది. గ్రామ దేవతల పూజలు, జాతరలకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ప్రజల మధ్య పరస్పర సహకారం, ఐకమత్యం ఈ గ్రామానికి ప్రత్యేకత.

---

## 57 గ్రామాల్లో రీ సర్వే

రీసర్వే దస్త్రాలు పరిశీలిస్తున్న ఏడీ భరత్‌కుమార్

**మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే:** జిల్లాలోని 57 గ్రామాల్లో నాలుగో విడత రీసర్వే ప్రారంభమైందని జిల్లా ల్యాండ్, సర్వే రికార్డుల శాఖ ఏడీ భరత్‌కుమార్ తెలిపారు. మంగళవారం మదనపల్లె సర్వే కార్యాలయాన్ని పరిశీలించారు. నాలుగో విడత కింద ఎంపికైన గ్రామాల్లో దస్త్రాలు, క్షేత్రస్థాయిలో భూ కొలతలు పరిశీలించాలని మండల, గ్రామ సర్వేయర్లను ఆదేశించారు. జిల్లాలోని 24 మండలాల్లో నాలుగో విడత కింద 2.15 లక్షల ఎకరాలను రీ సర్వే చేపట్టామని తెలిపారు. కలికిరిలో సర్వే పూర్తయిందని, రామసముద్రంలో పీవోఎల్ఆర్ చేయాల్సి ఉందన్నారు. ప్రతి సర్వే నంబరు, సరిహద్దులు, అనుభవంలో ఉన్న భూములు, దస్త్రాలు పరిశీలించి మార్చిలోపు పూర్తి చేయిస్తామన్నారు. మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం, డీటీలు, సిబ్బంది పాల్గొన్నారు.

---

## తల్లి ప్రేమ.. కంట చెమ్మ

బిడ్డ కళేబరం ముందు కూర్చొని దీనంగా చూస్తున్న తల్లి వానరం ◗ రోడ్డుపై నుంచి లాక్కెళ్తూ.. ◗ హత్తుకుని రోదిస్తూ..

చెంగు చెంగున ఎగురుతూ.. చెట్టు కొమ్మలు.. ఇళ్ల మిద్దెలపై ఆడుతూ ఉత్సాహంగా కనిపించిన బిడ్డ ఒక్కసారిగా పెద్ద శబ్దంతో రోడ్డుపై పడటంతో ఆ తల్లి అల్లాడిపోయింది. పరుగున వెళ్లి అక్కున చేర్చుకొని సపర్యలు చేసినా ఫలితం లేకపోవడంతో కంటతడి పెట్టిందో వానరం. రామసముద్రం మండలం చెంబకూరు బస్టాండులో ఈ హృదయ విదారక ఘటన జరిగింది. పిల్ల వానరం ఆడుకుంటూ పక్కనున్న విద్యుత్తు తీగలపై పడి షాక్‌తో మృతి చెందింది. నడిరోడ్డుపై ఉన్న కళేబరం ముందు కూర్చొని తల్లి దీనంగా చూడటంతో స్థానికుల కళ్లు చెమర్చాయి. బిడ్డ చనిపోయిందని తెలిసినా కళేబరాన్ని వదలకుండా పక్కకు లాక్కెళ్లి హత్తుకొని రోదించింది.

- న్యూస్‌టుడే, రామసముద్రం

---

## బెంగళూరుకు అదనపు బస్సులు

**మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే:** సంక్రాంతి సందర్భంగా బెంగళూరుకు మదనపల్లె ఒకటో డిపో నుంచి నాలుగు బస్సులు అదనంగా ఏర్పాటు చేశామని మేనేజరు ఎం.వి.రమణారెడ్డి తెలిపారు. వారాంతపు సెలవులతో పాటు సంక్రాంతి పండగ కోసం ఆరు రెగ్యులర్ బస్సులతో పాటు అదనంగా బస్సులను నడపనున్నట్లు చెప్పారు. ఈ నెల 18, 19 తేదీల్లో తిరుగు ప్రయాణం కోసం బెంగళూరు నగరం నుంచి అదనపు బస్సులు నడుస్తాయన్నారు.

## సర్వర్‌తో సంకటం

ప్రసాద విక్రయశాల వద్ద భక్తుల నిరీక్షణ

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** శ్రీకాళహస్తీశ్వరుడి దర్శనార్థం వచ్చే భక్తులు ఆన్‌లైన్ సేవలు, సర్వర్ సమస్యలతో అవస్థలు పడుతున్నారు. వీలైనంత వరకు ప్రస్తుతం ఆన్‌లైన్ చేశారు. కంప్యూటర్ ఆధారిత టికెట్లు జారీ చేస్తున్నారు. తరచూ సర్వర్ సమస్యలు తలెత్తుతుండటంతో ఎక్కువసేపు భక్తులు క్యూలైన్లలో నిరీక్షించాల్సి వస్తోంది. ప్రధానంగా అంతరాలయ దర్శన టికెట్లు, ప్రసాద విక్రయశాలలు, రూ.500, రూ.750 రాహు, కేతు పూజా కౌంటర్లు, శీఘ్రదర్శనం కౌంటర్లలో ఈ తరహా సమస్యలతో భక్తులు అవస్థలు పడుతున్నారు. రాహు కాల సమయంలో మరిన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. సర్వర్ సమస్యలు అధిగమించి, భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

---

## అంతిమ ఘడియల్లోనూ.. అన్యోన్యం

☛ గంటల వ్యవధిలో భార్యాభర్తల మృతి

ఒకటా.. రెండా.. అరవై ఏళ్లకు పైగా అన్యోన్య దాంపత్యం వారిది. ఏనాడు ఒకరినొకరు విడిచి ఉండలేదు. చిన్న చిన్న గొడవలు వస్తే సర్దుకుపోయారు.. పిల్లలు, చుట్టుపక్కల వారికి ఆదర్శంగా నిలిచారు. చివరికి అంతిమ ఘడియల్లోనూ తోడుగా వెళ్లిపోయారు ఆ దంపతులు. కళ్ల ముందే భార్య ప్రాణం పోవడం చూసి ఆ భర్త తట్టుకోలేకపోయారు. చివరివరకు తోడుగా ఉంటానని పెళ్లినాడు ఇచ్చిన మాట ప్రకారం ఇల్లాలు మృతి చెందిన రెండు గంటల్లోనే తానూ కన్ను మూసిన ఘటన బి.కొత్తకోట మండలంలో చోటుచేసుకుంది.

శ్రీరాములు, అంజమ్మ (పాతచిత్రం)

● కోటావూరు పంచాయతీ అమరనారాయణపురానికి చెందిన అంజమ్మ (85), శ్రీరాములు (90) భార్యాభర్తలు. వారు అన్యోన్యంగా జీవించే వాళ్లు. అంజమ్మకు పక్షవాతం రావడంతో కొన్నాళ్లుగా మంచానికే పరిమితం అయ్యారు. వృద్ధాప్యంలోనూ ఆమె బాగోగులు శ్రీరాములు చూసుకునేవారు. ఈ నెల 5న మదనపల్లె- ములకలచెరువు జాతీయ రహదారిని శ్రీరాములు దాటి వెళ్తుండగా ద్విచక్ర వాహనదారుడు ఢీకొన్నాడు. గాయాలపాలైన ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఇంటికి రెండు రోజుల క్రితం వచ్చిన ఆయన కోలుకున్నారు. మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో అంజమ్మ ఆరోగ్యం విషమించి తుదిశ్వాస విడిచారు. భార్య మరణంతో కుంగిపోయిన పెద్దాయన పది గంటల సమయంలో కుప్పకూలిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. భార్యాభర్తలకు అంత్యక్రియలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, బి.కొత్తకోట

---

## సర్వదర్శనానికి 10 గంటలు

**తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే:** నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. సోమవారం శ్రీవారిని 68,542 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.98 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

## ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట

ఈనాడు కథనానికి స్పందన

**పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే:** మండలంలోని టి.సదుం పంచాయతీలో ఇసుక రవాణా జరిగే పాపాఘ్ని నది ప్రాంతాన్ని జిల్లా మైన్స్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దారు శ్రీరాములు నాయక్ మంగళవారం పరిశీలించారు. 'ఇసుకేస్తే రాలనంత జనం- ఇసుమంతైనా లేదు భయం' శీర్షికన ఈ నెల 6న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన రెవెన్యూ, మైన్స్ విభాగాల అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వారిని చూసి ట్రాక్టరు యజమానులు, కూలీలు పరుగులు పెట్టారు. ఇసుక అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహసీల్దారు హెచ్చరించారు.

(c) eenadu

# పర్యవేక్షణ పెంచుతాం.. గొప్పతనం చాటుతాం

## పదిలో సంపూర్ణ ఉత్తీర్ణతే లక్ష్యం: డీఈవో

సుబ్రహ్మణ్యం, డీఈవో

**మదనపల్లె విద్య, న్యూస్‌టుడే:** మదనపల్లె కేంద్రంగా ఏర్పాటైన అన్నమయ్య జిల్లాలో పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యమని డీఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో ఉన్నత పాఠశాలల్లో మై స్కూల్.. మై ప్రైడ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా ఒక్కో పాఠశాలను ఒక్కో ప్రభుత్వ అధికారికి కేటాయించామన్నారు. విద్యాశాఖ లక్ష్యాల గురించి 'న్యూస్‌టుడే'కు వివరించారు.

**పోర్టల్‌లో వివరాలు..** కేటాయించిన పాఠశాలలకు ఉపాధ్యాయులు వారాంతంలో రెండు రోజులు వెళ్లి పరిశీలించాలి. బోధన ఎలా సాగుతోంది.. నైపుణ్యాల పెంపునకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి మొదలైన అంశాలను కలెక్టర్, డీఈవోకు పోర్టల్ ద్వారా పంపించాలి. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులపై పర్యవేక్షణ పెరుగుతుంది. దీనికి తోడు సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు, స్లిప్ టెస్టులు నిర్వహిస్తున్నారు. వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

**తగ్గిన బడుల సంఖ్య..** అన్నమయ్య జిల్లాలో రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలున్న సమయంలో 2,731 పాఠశాలలు ఉండేవి. జిల్లా విభజన తర్వాత ఆ రెండు కడప జిల్లాలో చేరాయి. ప్రస్తుతం పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం, మండలాలు అన్నమయ్యలో చేరడంతో బడుల సంఖ్య 2,259కి చేరింది. ఉన్నత పాఠశాలలు 278, హైస్కూల్ ప్లస్ 3, ప్రాథమిక పాఠశాలలు 1,483, అప్‌గ్రేడ్ ప్రైమరీ స్కూల్స్ 32 ఉన్నాయి. మిగిలినవి ప్రైవేటు పాఠశాలలు.

**ఉన్న వారిపై దృష్టి..** గతంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1,02,216 మంది బాలురు, 95,899 మంది బాలికలు కలిపి 1,98,115 మంది చదివేవారు. కొత్త జిల్లా వచ్చిన తర్వాత పాఠశాలల సంఖ్య 472 వరకు తగ్గింది. ఈ ప్రభావం విద్యార్థుల సంఖ్య పైనా పడింది. వారి సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో మిగిలిన విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నాం.

# పండగ.. కారాదు విషాదం

ఎక్కడెక్కడ నుంచో వచ్చిన చుట్టాలు, బంధువులు, స్నేహితులతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. పల్లెలు పండగ శోభ సంతరించుకున్నాయి. ఇంకేముంది సంబరాలు చేసుకునే సమయం ఆసన్నమైంది. ముఖ్యంగా చిన్నారులు ఆటపాటల్లో నిమగ్నమవుతారు. భోగి మంటలతో పాటు గాలి పటాలు ఎగురవేసేందుకు పరుగులు పెడుతుంటారు. ఈ సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా కుటుంబాల్లో విషాదాలు నెలకొనే ప్రమాదం ఉంది. అందరూ జాగ్రత్తగా ఉండాల్సి సమయం ఆసన్నమైంది.

**- న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె, మదనపల్లె అర్బన్**

### మంటలతో ప్రమాదం..

● భోగి మంటలు వేసే సమయంలో చాలా మంది నీళ్లు కాచి స్నానం చేయాలని చూస్తారు. అలా చేస్తూ కొందరు ఒళ్లు కాల్చుకుంటున్నారు. పెద్ద మంటల మధ్య నీటి అండాలు ఉంచే సమయంలో జాగ్రత్తలు పాటించాలి. ● పెద్ద పెద్ద వాహనాల టైర్లు, అధికంగా ప్లాస్టిక్ వస్తువులను మంటల్లో వేస్తే కాలుష్యం పెరిగే అవకాశం ఉంది. ● తెల్లవారక ముందే మంటలు వెలిగించే సమయంలో చిన్నారులను దూరంగా ఉంచాలి. లేకపోతే వారు మంటల్లోకి వెళ్లే ప్రమాదముంది.

### గాలిపటంతో అప్రమత్తం..

✷ గాలి పటాలు ఎక్కువగా మేడపైకి వెళ్లి ఎగురవేస్తారు. ఎత్తైన గోడలపైకి వెళ్లకుండా డాబా మధ్యలో నిల్చోవాలి. అంచులకు వెళ్లొద్దు. మైదానానికి వెళ్లడం మంచిది. ✷ గాలి పటాలకు చైనా మాంజా దారం వినియోగిస్తే చాలా ప్రమాదం. అది తెగి ఎవరికి తగిలినా శరీరం కోతకు గురయ్యే ప్రమాదముంది. ✷ విద్యుత్తు తీగలకు దూరంగా ఉండటం మేలు. ఒకవేళ తీగలకు చుట్టుకుంటే వదిలేయడమే మేలు. ✷ ఎండలో సూర్య కిరణాలు నేరుగా కళ్లలోకి పడకుండా కళ్లద్దాలు ధరించాలి.

### అత్యవసరంలో సంప్రదించండి..

కేవలం కాటన్ దారాన్నే గాలి పటాల తయారీకి వినియోగించాలి. ఇతర దారాలు వినియోగిస్తే విద్యుత్తు షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. కర్రలు, రాడ్లు, లోహపు వస్తువులను వినియోగించి తీగలపై ఉన్న గాలిపటాలు తీయాలని చూస్తే ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుంది. ఎక్కడైనా సమస్యలు వస్తే టోల్‌ఫ్రీ నంబరు 1912కు తెలియజేయాలని విద్యుత్తు సంస్థ ఎస్‌ఈ సోమశేఖర్‌రెడ్డి సూచించారు. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

### గతంలో జరిగిన ఘటనలు..

❖ ఓబులవారిపల్లెలో బాలుడు నాని భోగి మంట వద్ద చలి కాచుకుంటుండగా మంటలో కాగుతున్న నీళ్ల అండా జారి పడింది. ఈ ప్రమాదంలో బాలుడు కాళ్లు కాలిపోయి చర్మం ఊడిపోయింది.

❖ అగ్రహారం గ్రామంలో ఏడేళ్ల సుదర్శన్ గాలి పటాలు ఎగురవేసేందుకు మిద్దె పైకి వెళ్లాడు. ఆడుతూ పాడుతూ ధ్యాసంతా గాలి పటంపైనే పెట్టాడు. చివరి అంచుకు వెళ్లి గమనించకుండా కింద పడటంతో కాలు విరిగిపోయింది.

❖ పుల్లంపేట మండలం రెడ్డిపల్లెలో గాలి పటాలు ఎగురవేస్తుండగా విద్యుత్తు తీగలకు చుట్టుకుంది. షార్టు సర్క్యూట్‌తో పూరిళ్లు కాలిపోయాయి.

తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కృష్ణకాంత్, అజయ్‌చౌదరి కుటుంబం

# తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20 లక్షల విరాళం

**తిరుమల, న్యూస్‌టుడే:** తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన తితిదే మాజీ సీవీఎస్‌వో దామోదర్ కుటుంబ సభ్యులు కృష్ణకాంత్ రూ.10 లక్షలు, అజయ్‌చౌదరి రూ.10 లక్షలు విరాళంగా అందించారు. దాతలు మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం డీడీలు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆయన అభినందించారు.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల, న్యూస్‌టుడే:** శ్రీవారిని పలువురు ప్రముఖులు మంగళవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని తమిళ నటుడు విజయ్‌కుమార్, ఆయన కుమార్తె ప్రీతహరి, తమిళ దర్శకుడు హరి, భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్ర దర్శకుడు తిరుమల కిశోర్, హీరోయిన్ ఆషిక రంగనాథ్, మాజీమంత్రి రెడ్డివారి చెంగారెడ్డి, ప్రముఖ ప్రవచనకర్త రామానోహర్ దాస్ తదితరులు దర్శించుకున్నారు. ఆలయం వెలుపల తిరుమల కిశోర్ మాట్లాడుతూ.. నూతన చిత్రం విడుదల సందర్భంగా శ్రీవారి ఆశీస్సులు అందుకునేందుకు వచ్చానని, తిరుమలలో పుట్టిపెరిగి శ్రీవారి ఆశీస్సులు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

దర్శకుడు తిరుమల కిశోర్, హీరోయిన్ ఆషిక రంగనాథ్

# అతిథి భవనం.. పార్కింగ్ కనం

తిరుమలలో పార్కింగ్ సమస్యలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రైవేటు వాహనాల రాక తోడు తితిదే అతిథి గృహాల వద్ద సరైన ఏర్పాట్లు లేకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. తితిదే అతిథి గృహాల విరాళ పథకం కింద పలువురు దాతలు ఎంబీసీ పరిధిలోని అదనపు ఈవో కార్యాలయం పక్కన నూతనంగా పలు భవనాలు నిర్మించారు. వాటిలో నామమాత్రంగా ఒకట్రెండు వాహనాలకే పార్కింగ్ ఏర్పాట్లు ఉండటంతో వీఐపీ భక్తులు తమ వాహనాలను భవనానికి ఎదురుగా ఉన్న రహదారిపైనే ఆపుతున్నారు. దీంతో సమీపంలోని న్యాయస్థానం, ఇతర కార్యాలయాలకు వెళ్లేందుకు సంబంధిత సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు చొరవతీసుకుని సమీపంలో పార్కింగ్ ప్రాంతం చూపడం లేదా భవన నిర్మాణ సమయంలోనే తగిన స్థలం వదిలేలా చూడాలని భక్తులు విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, తిరుమల**

# జర భద్రం.. వేగం తీస్తుంది ప్రాణం

రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. డ్రైవర్ల నిర్లక్ష్యం, రహదారులపై సూచికలు గమనించకపోవడం, వాటిని పాటించకపోవడం తదితర కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని రవాణా శాఖ అధికారులు, పోలీసులు వినూత్న ప్రయోగం చేస్తున్నారు. జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్రమాదాల్లో దెబ్బతిన్న వాహనాలను రోడ్డు పక్కనే ఉంచి, ఎరుపు స్టిక్కర్లు అతికించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. కర్నూలు- బెంగళూరు జాతీయ రహదారిపై రాయచోటిలో ఏజీ గార్డెన్ ఇలా ఏర్పాటు చేశారు.

**– న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ**

# ఏపీ లాసెట్-26 కన్వీనర్‌గా సీతాకుమారి

**తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** ఏపీ లాసెట్ 2026-27 కన్వీనర్‌గా శ్రీపద్మావతి మహిళా వర్సిటీ న్యాయ విభాగం ఆచార్యులు టి.సీతాకుమారి నియమితులయ్యారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి తిరుపతిరావు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. మే 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఏపీ లాసెట్ ఆచార్య సీతాకుమారి పర్యవేక్షణలో జరగనుంది. ఈమె ఇప్పటి వరకు మూడుసార్లు ఏపీ లాసెట్ కన్వీనర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఈ ఏడాది కూడా ఆమెకు అవకాశం రావడంతో వర్సిటీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

విజేతలుగా నిలిచిన విద్యార్థులు

# జాతీయ స్థాయి తైక్వాండోలో సత్తా

**మదనపల్లె విద్య, న్యూస్‌టుడే:** జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో మదనపల్లె విద్యార్థులు ప్రతిభ చూపారని తైక్వాండో మాస్టర్ విఘ్నేష్ తెలిపారు. ఈనెల 10, 11 తేదీల్లో బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్ వీఫా కప్ పోటీల్లో 16 మంది పాల్గొన్నారు. వీరిలో 11 మంది బంగారు పతకాలు, అయిదుగురు రజత పతకాలు సాధించినట్లు చెప్పారు.

# 'జగనే రాయలసీమ ద్రోహి'

మీడియాతో మాట్లాడుతున్న సోమిరెడ్డి. పక్కన రవిచంద్ర, ఎమ్మెల్యేలు రామకృష్ణ, విజయశ్రీ, సునీల్‌కుమార్

**వెంకటగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** జలాశయాల నిర్మాణాలు తెదేపా సృష్టిగా ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. జగనే రాయలసీమ ద్రోహిగా వైకాపా శ్రేణులు గుర్తించాలన్నారు. రాపూరు మండలం కండలేరు జలాశయాన్ని మంగళవారం తెదేపా నెల్లూరు, తిరుపతి జిల్లాల పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు బీద రవిచంద్ర, పనబాక లక్ష్మి, వెంకటగిరి, సర్వేపల్లి, గూడూరు, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పాశిం సునీల్‌కుమార్, నెలవల విజయశ్రీ తదితరులు పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెదేపా ఆవిర్భవించాకే దివంగత ఎన్టీఆర్ సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టులకు కంకణం కట్టుకున్నారని సోమిరెడ్డి పేర్కొన్నారు. ఆ పుణ్యమే రెండు జలాశయాల్లో సామర్థ్యం మేరకు 146 టీఎంసీల నీరు నిల్వ ఉందని వివరించారు. ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ.. గతంలో తమిళనాడు ప్రభుత్వం కండలేరు జలాలను భూమిలో పైపుల ద్వారా పూండి ఆనకట్టకు తీసుకెళ్లాలని భావిస్తే అప్పటి సీఎం ఎన్టీఆర్ తెలుగుగంగ కాలువకు తీర్మానించడం వల్లే నెల్లూరు, తిరుపతి జిల్లాలు నేడు తాగు, సాగునీటికి వినియోగించుకోగలుగుతున్నామనేది వైకాపా గుర్తించాలన్నారు.

# మేడపైకి దారేది..?

**మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే:** విద్యుత్తు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయాలను ప్రభుత్వం ఆలోచిస్తోంది. సంప్రదాయ వనరులను కాపాడటంతో పాటు ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్తు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ యోజన పథకాన్ని తీసుకొచ్చింది. ప్రారంభంలో ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి లాభాలు, రాయితీల గురించి వివరించారు. దీంతో చాలా మంది ముందుకు వచ్చారు. తర్వాత పట్టు సడలడంతో పథకం అమల్లో జాప్యం జరుగుతోంది.

### గృహ వినియోగదారులకే..

పీఎం సూర్యఘర్ యోజన పథకం గృహ వినియోగదారులకు మాత్రమే. దీనిలో భాగంగా ఇళ్లపై సోలార్ పలకలు ఏర్పాటు చేసేందుకు బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకే రుణాలు పొందే వెసులుబాటు కల్పించారు. మొదట దరఖాస్తుదారుడు యూనిట్ ధర చెల్లించాల్సి ఉంటుంది. ఇంటిపై పలకలు ఏర్పాటు చేశాక రాయితీ ఇస్తారు. ఎస్సీ, ఎస్టీలకు పథకం ఉచితంగా మంజూరు చేస్తారు.

| డివిజన్ | వచ్చిన దరఖాస్తులు | ఇన్‌స్టాల్ చేసినవి | అప్పగించిన ప్రాజెక్టులు |
|---|---|---|---|
| మదనపల్లె | 12,217 | 315 | 294 |
| పీలేరు | 5,005 | 255 | 254 |
| రాయచోటి | 10,182 | 372 | 343 |
| పుంగనూరు | 9,717 | 415 | 363 |

### ఒకేసారి చెల్లించాలని చెప్పడంతో..

ఒక కిలోవాట్ సామర్థ్యమున్న పలకలు ఏర్పాటు చేస్తే ప్రభుత్వం రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్‌లకు రూ.78 వేలును ప్రభుత్వం అందిస్తుంది. బీసీలకు అదనపు రాయితీ రూ.20 వేలు ప్రభుత్వం చెల్లిస్తుంది. సోలార్ యూనిట్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును ఇంటికి వినియోగించిన తర్వాత ఏపీఎస్పీడీసీఎల్‌కు అమ్ముకోవచ్చు. దరఖాస్తుదారు ఒకేసారి యూనిట్ ఖర్చు భరించాలని నిబంధన పెట్టడంతో పథకం లక్ష్యం నీరుగారుతోంది. ప్రజలు ముందుకు వస్తే పూర్తి సహకారం అందిస్తామని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సోమశేఖర్‌రెడ్డి తెలిపారు.

### జిల్లాలో పరిస్థితి..

జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పది వేలు చొప్పున సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు.

దస్త్రాలు పరిశీలిస్తున్న దేవాదాయశాఖ అధికారి విశ్వనాథ్

# ఆలయ భూములు ఆక్రమిస్తే చర్యలు

**రామసముద్రం, న్యూస్‌టుడే:** మండలంలోని కురిజలలో ఆక్రమణకు గురైన చంద్రాయస్వామి ఆలయ భూమిని మంగళవారం దేవాదాయశాఖ జిల్లా అధికారి విశ్వనాథ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య స్వాధీనం చేసుకున్నారు. కొంత కాలంగా ఆక్రమణపై హైకోర్టులో వ్యాజ్యం నడుస్తోంది. భూమి ఆలయానిదే అని తీర్పు రావడంతో అధికారులు స్వాధీనం చేసుకొని లీజుదారుడు రెడ్డెప్పకు అప్పగించారు. న్యాయస్థానం ఉత్తర్వులను ఎవరైనా ధిక్కరిస్తే చర్యలు చేపడతామని విశ్వనాథ్ హెచ్చరించారు. జిల్లాలో ఆక్రమణకు గురైన ఆలయ భూములను సేకరిస్తున్నట్లు చెప్పారు. ఇదే మండలంలో వాలీశ్వర స్వామి ఆలయానికి ఉన్న 110 ఎకరాల భూములపైనా సర్వే చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈఈ రమణారెడ్డి, పర్యవేక్షకులు శశికుమార్, ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి, కమిటీ సభ్యులు మునివెంకటస్వామి, నాగరాజ, రెడ్డెప్ప, సి.నాగరాజ, శంకర, వెంకటస్వామి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# శతాయుష్షు.. సడలని తేజస్సు

పుస్తకం చదువుతున్న సుబ్బలక్ష్మమ్మ

బోసినవ్వులతో కనిపిస్తున్న ఈ బామ్మ పేరు ఆలూరు సుబ్బలక్ష్మమ్మ. తిరుపతి నగరం లక్ష్మీపురం కూడలిలోని శ్రీమణి టవర్స్‌లో నివాసం ఉంటున్నారు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలంలోని టి.సదుం స్వగ్రామం. 1926 జనవరి ఒకటిన ఈమె జన్మించారు. తొమ్మిది మంది సంతానం. ప్రస్తుతం ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మనవళ్లు, మనవరాళ్లు, మునిమనమళ్లు కలిపి 130 మంది వరకు ఉన్నారు. ఇప్పటికీ కంటిచూపు బాగా పనిచేస్తుండటంతో శ్రీలలితా, విష్ణు సహస్ర నామాలు పారాయణం చేస్తున్నారు. తులసికోటకు క్రమం తప్పకుండా పూజలు చేస్తున్నారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకపోవడంతో ఒకరిమీద ఆధారపడకుండా తన పనులు తానే చేసుకుంటున్నారని, ఒక కంటిచూపు స్పష్టంగా ఉండటంతోపాటు జ్ఞాపకశక్తి సైతం బాగుందని నాలుగో కుమారుడు రవిశేఖర్‌శర్మ ఈ సందర్భంగా తెలిపారు. భర్త ఆలూరి వెంకటనరసయ్య 2009 డిసెంబరులో మృతిచెందారు. ఇటీవల వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న బామ్మకు ఈనెల 25 తేదీన శతాభిషేక ఆయుష్షు హోమం నిర్వహించనున్నామని, దేశవిదేశాల్లోని కుటుంబ సభ్యులు.. బంధువులు రానున్నట్లు మూడో కుమారుడు గోపినాథశర్మ తెలిపారు. **- ఈనాడు, తిరుపతి**

# రిజిస్ట్రార్‌గా జానకి రామయ్య

**తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే:** ఎస్వీయూ ఎడ్యుకేషన్ విభాగం (ఐఏఎస్‌సీ) ప్రిన్సిపల్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఆచార్య జానకిరామయ్యను రాజమహేంద్రవరంలోని శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా నియమిస్తూ ఉన్నత విద్యామండలి నుంచి ఆదేశాలు అందాయి. ఆయన ఈనెల 19న నూతన బాధ్యతలు చేపట్టనున్నారు.

# రూ.35 లక్షల ఆభరణాలు చోరీ

**రైల్వేకోడూరు, న్యూస్‌టుడే:** పట్టణంలోని చింతంనగర్‌లోని తాళ్లపాక సిద్దారెడ్డి ఇంట్లో మంగళవారం చోరీ జరిగింది. గత శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి, అక్కడి నుంచి శ్రీశైలం వెళ్లారు. తిరిగి మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి తాళాలు పగిలి పోయి ఉండడాన్ని గమనించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని రూ.35 లక్షల విలువైన 250 గ్రాముల బంగారం, అరకిలో వెండి వస్తువులు, రూ.25వేల నగదును దొంగలు దోచుకుపోయినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీఐ చంద్రశేఖర్, ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి విచారణ చేపట్టారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలు సేకరిస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అల్మరాలను చిందరవందర చేసిన దొంగలు

# 'ట్రంప్‌ను ప్రపంచ దేశాలు బహిష్కరించాలి'

**తిరుపతి (నగరం), న్యూస్‌టుడే:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రపంచ దేశాలు బహిష్కరణ చేయాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం తిరుపతిలోని బైరాగిపట్టెడ కూడలి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రంప్ తీరు ప్రపంచాన్ని ఇబ్బందుల్లోకి నెట్టాలా ఉందని, ఓ దేశ అధ్యక్షుడు, ఆయన భార్యను రాత్రికి రాత్రే కిడ్నాప్ చేయడం దారుణమన్నారు. ప్రపంచంలో అత్యధికంగా చమురు ఉత్పత్తులు కలిగిన వెనుజువెలాపై అమెరికా కన్నుపడిందని, అందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. అమెరికా తీరును ప్రధాని నరేంద్రమోదీ ఖండించాలని ఆయన డిమాండ్‌చేశారు. ప్రపంచ దేశాలన్నీ కలిసి ట్రంప్ చర్యలను వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు మురళి, చిన్నం పెంచలయ్య, విశ్వనాథ్, ఉదయ్, బండి చలపతి, జనార్దన్, శివ, రామకృష్ణ, కాళయ్య, రామచంద్రయ్య, విజయ, నాగరాజు, శ్రీరాములు, లాజర్ పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో సీపీఐ నేత నారాయణ, కార్యకర్తలు

# కుమారుడి మృతి తట్టుకోలేక తల్లి ఆత్మహత్యాయత్నం

కడుపున పుట్టిన కుమారుడి అకాల మరణాన్ని తట్టుకోలేకపోయింది ఆ తల్లి. రోజూ తలచుకొని తిండి, నిద్రకు దూరమైంది. కన్నపేగు లేని ప్రపంచంలో తానూ ఉండలేనని కన్నీరు కార్చింది. చివరికి కుమారుడి పుట్టిన రోజు నాడే తల్లి ప్రాణాలు విడిచేందుకు యత్నించిన ఘటన పెద్దతిప్పసముద్రంలో చోటు చేసుకుంది.

పెద్దతిప్పసముద్రం మండలంలోని పిడుంవారిపల్లె గ్రామానికి చెందిన శ్యామల (32), రెడ్డెప్ప దంపతులకు ఇద్దరు కుమారులు. పదో తరగతి చదువుతున్న పెద్ద కుమారుడు భాస్కర్ గతేడాది స్నేహితులతో కలిసి కలిచెర్ల వెళ్లి ఈతకు దిగి ప్రాణాలు కోల్పోయాడు. పది పరీక్షలు రాసి ఉన్నతంగా ఎదుగుతాడనుకున్న కుమారుడు తిరిగి రాడని తెలిసిన శ్యామల ఇప్పటికీ కోలుకోలేకపోయారు. రోజూ అన్యమనస్కంగా ఉండేవారు. చివరికి భాస్కర్ పుట్టిన రోజు మంగళవారం కావడంతో తీవ్ర ఆవేదనకు గురైన శ్యామల ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగు మందు తాగి అపస్మారక స్థితికి వెళ్లిపోయారు. ఇరుగు పొరుగు వారు గమనించి బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ నుంచి మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు.

**- న్యూస్‌టుడే, పెద్దతిప్పసముద్రం**

# గంజాయి విక్రేతల అరెస్టు

నిందితులను చూపుతున్న గ్రామీణ సీఐ రవినాయక్, ఎస్సై మధురామచంద్రుడు

**మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే:** గంజాయి విక్రయిస్తున్న నిందితులను మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ రవినాయక్ తెలిపారు. కురబలకోట మండలం అంగళ్లు సమీపంలోని నాగబండ వద్ద కొందరు గంజాయి విక్రయిస్తున్నట్లు ముదివేడు ఎస్సై మధురామచంద్రుడుకు సమాచారం వచ్చింది. వెళ్లి పరిశీలించగా ముగ్గురు నిందితులు పరారయ్యేందుకు యత్నించగా వెంబడించి పట్టుకున్నారు. వారి నుంచి 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు మదనపల్లె మేదరవీధికి చెందిన తరుణ్, రామారావుకాలనీకి చెందిన సయ్యద్‌బాషా, కురబలకోట మండలం పులుసుగుంతలపల్లెకు చెందిన టెకుమంద నాగరాజును అరెస్టు చేశారు. అరకు నుంచి మదనపల్లెలోని గొల్లపల్లెకు చెందిన ఓ వ్యక్తికి గంజాయి వస్తోందని, ఆయన పలువురికి అందజేసి విక్రయాలు చేయిస్తున్నట్లు తెలిసిందన్నారు. అరకు, గొల్లపల్లెకు చెందిన ప్రధాన నిందితులు పరారీలో ఉన్నారని, వారినీ త్వరలో అరెస్టు చేస్తామని సీఐ చెప్పారు. ఎస్ఐ మధురామచంద్రుడు, సిబ్బందికి రివార్డు అందజేస్తామన్నారు.

# ప్రాణం తీసిన ఈత సరదా

రిజ్వాన్ (పాతచిత్రం)

**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** ఈతకు వెళ్లి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. బి.కొత్తకోట పట్టణంలోని నందిశెట్టివీధికి చెందిన పి.రిజ్వాన్ (18) ద్విచక్ర వాహనాల మెకానిక్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి శెట్టిపల్లె వద్దకు సరదాగా ఈతకు వెళ్లాడు. ఈ ప్రాంతంలో కంకర కోసం తవ్విన గుంతల్లో ఈత కొడుతూ మునిగిపోయాడు. గమనించిన స్నేహితులు అడుగు భాగంలో చేరిన రిజ్వాన్‌ను బయటకు తీశారు. అప్పటికే ప్రాణాలు పోయినట్లు గుర్తించారు. రిజ్వాన్ మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

# పురుగు మందు తాగిన ముగ్గురికి అస్వస్థత

**మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే:** వేర్వేరు కారణాలతో మంగళవారం ముగ్గురు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. పెద్దమండ్యం మండలం వెలిగల్లుకు చెందిన సుస్మిత (29) కుటుంబ సమస్యలతో ఇంట్లోనే పురుగు మందు తాగింది. ● మదనపల్లె పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన మనోజ్ (21) ఇంట్లో సమస్యలతో మనస్తాపానికి గురయ్యాడు. పురుగు మందు తాగి అస్వస్థతకు గురవగా కుటుంబ సభ్యులు గుర్తించారు. ● పట్టణంలోని గౌతమీనగర్‌కు చెందిన పదోతరగతి విద్యార్థిని (16)కి కడుపునొప్పి కారణంగా పురుగు మంది తాగింది. ఇంట్లో వాంతులు చేసుకుంటుండగా గుర్తించారు. వీరి ముగ్గురిని కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స అందిస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

1. తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2. రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3. చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యుంగరా గుడి వద్ద 100 Ft రోడ్డు ఆనుకొన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. ✆95055 02346

JOBS

కడపలో డా॥ పరమేశ్వర రావు ENT (చెవి, ముక్కు, గొంతు) హాస్పిటల్ నందు పని చేయుటకు ఇద్దరు నర్సులు, కాంపౌండర్స్ & ఇంట్లో పని చేయుటకు ఇద్దరు ఆడవారు కావలెను. కడప వారికి ప్రాధాన్యత. ✆ 9492410402

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

## ఆకాశవాణిలో.. కవి సమ్మేళనం

**కలకడ, న్యూస్‌టుడే:** మండలంలోని బాటవారిపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న అవధాని లోకాజగన్నాథశాస్త్రి ఆకాశవాణి కడప కేంద్రంలో కవి సమ్మేళనానికి అధ్యక్షత వ్యవహరించారు. కడప, రాజంపేట, ప్రొద్దుటూరు, రైల్వేకోడూరు ప్రాంతాలకు చెందిన పలువురు కవులు ఇందులో పాల్గొన్నారు. సంక్రాంతి గొప్పతనాన్ని పద్య రూపంలో వివరించారు.

కడప ఆకాశవాణి కేంద్రంలో కవులతో అవధాని లోకాజగన్నాథశాస్త్రి

రాయచోటి
• రాయచోటి • పీలేరు

## ఒక పుంజు, పెట్ట రూ.35 వేలు

పెరూ దేశపు పుంజు

**సంబేపల్లె, న్యూస్‌టుడే:** ఒక పుంజు, ఒక పెట్ట ధర అక్షరాల రూ.35 వేలు. ఇంత ధర ఎందుకంటే ఇవి లాటిన్ అమెరికా దేశమైన పెరూకు చెందినవి. సంబేపల్లెలో పందెంకోళ్ల పెంపకందారుడైన మిరపపల్లె గిరి ప్రసాద్ వీటిని పెంచుతున్నారు. దేశవాళీ కోళ్లతో పోల్చుకుంటే వీటి ముక్కు, కాలి వేళ్లు పొడవుగా ఉంటాయన్నారు. ఈ పుంజులు పందెల్లో పోరాట పటిమ కనబరుస్తాయని వివరించారు. సంతానోత్పత్తికి వీటిని బెంగళూరు వ్యాపారి నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు.

పెట్ట

## ఉత్సాహంగా గ్రామీణ క్రీడలు

**పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే:** ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని ప్రతిభను నిరూపించుకోవాలని పీలేరు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పురం రామ్మూర్తి అన్నారు. గత నాలుగు రోజులుగా జరుగుతున్న పీలేరు ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. మొత్తం 14 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో కావలిపల్లె, కోటపల్లె జట్లు ఫైనల్‌కు చేరాయి. కావలిపల్లె జట్టు విజేతగా నిలిచింది. ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, రన్నర్సుగా నిలిచిన కోటపల్లె జట్టుకు రూ.15 వేలు అందజేశారు. శ్రీనాథరెడ్డి, గోల్డ్ కిశోర్ యువ, చైతన్య రెడ్డి, శ్రీహరి, వెంకటరమణ, సందీప్ రాయల్ పాల్గొన్నారు.

విజేతలకు జ్ఞాపిక అందజేస్తున్న పురం రామ్మూర్తి తదితరులు

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు

**రామాపురం, న్యూస్‌టుడే:** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందిస్తామని లక్కిరెడ్డిపల్లె ఏడీ మునిస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని గువ్వలచెరువు పంచాయతీలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించారు. సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కారం చూపుతామన్నారు. ఏఈ శ్రీనివాసరెడ్డి, కాంట్రాక్టర్ లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. **సమస్యల పరిష్కారానికే జనబాట: కంభంవారిపల్లి (న్యూస్‌టుడే):** గ్రామాల్లోని విద్యుత్తు సమస్యల పరిష్కారానికే కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని విద్యుత్తు శాఖ ఎస్ఈ సోమశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తీతవగుంటపల్లెలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్తు శాఖ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డీఈ అమీర్ బాష, ఏఈ వర ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్తు శాఖ అధికారులు

# వెలిగల్లు పర్యాటకం.. జాగ్రత్తలతోనే ఆనందం

గాలివీడులో పెరిగిన రద్దీ

**గాలివీడు, న్యూస్‌టుడే:** రాయచోటి-కదిరి ప్రధాన మార్గం గాలివీడు సమీపంలో పాపాఘ్ని నదిపై నిర్మించిన వెలిగల్లు జలాశయం పర్యాటకులను ఆకట్టుకుంటోంది. పండుగలు, సెలవు రోజుల్లో ఇక్కడ మరింత సందడి కనిపిస్తుంటుంది. జిల్లాతో పాటు ఇతర జిల్లాల ప్రజలు ఇక్కడకు తరలివస్తున్నారు. జలాశయం ప్రధాన గేట్ల దిగువన గండిమడుగు ఆయువు సమీపంలో నీటి మడుగు సహజ సిద్ధంగా ఏర్పడింది. ఇక్కడ సుడిగుండాలు ఎక్కువగా ఉండటంతో పర్యాటకులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. కొంత కాలంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

### కోతకు గురికావడంతో

స్పిల్‌వే గేట్లు ఎత్తడంతో నీటి ప్రవాహానికి దిగువ నది కోతకు గురైంది. పెద్ద పెద్ద రాళ్లు కొట్టుకు వచ్చాయి. పర్యాటకులు అప్రమత్తంగా ఉంటేనే విహార యాత్ర ఆహ్లాదకరంగా ఉంటుందని జలాశయం అధికారులు సూచిస్తున్నారు. జలాశయం పరిసర ప్రాంతాల్లోని నీటి మడుగులో చిక్కుకొని పలువురు మృతి చెందిన నేపథ్యంలో పర్యాటకులను అప్రమత్తం చేస్తున్నారు.

వెలిగల్లు జలాశయం దిగువన ప్రమాదకర నీటి మడుగు

### తీసుకోవాల్సిన చర్యలు

ప్రమాద ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. జలాశయం ఉద్యాన వనం, స్పిల్‌వే, గేట్ల దిగువ ప్రాంతంలోని పాపాఘ్ని నది నీటి మడుగు, రాయచోటి, గాలివీడు రక్షిత మంచినీటి పథకాల సంపులు ఉన్న ప్రాంతాలకు ఎక్కువగా పర్యాటకులు వెళ్తుంటారు. ఇక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. జలాశయంలో నీటి నిల్వలు పెరిగిన సమయంలో, ప్రధాన గేట్లు ఎత్తిన సమయంలో పెద్ద పెద్ద రాళ్లు కొట్టుకొచ్చి నీటి మడుగును పూడ్చివేస్తాయి. కొందరు ఇందులో ఈత కొట్టేందుకు దిగి ప్రమాదాలలో పడుతున్నారు. గతంలో గండిమడుగులో ఒకేసారి నలుగురు వ్యక్తులు మృతి చెందారు. కాబట్టి ఇక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

### అప్రమత్తంగా ఉండాలి

వెలిగల్లు జలాశయం, గండిమడుగు ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశాం. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నాం. పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలి.

– భరత్‌కుమార్, వెలిగల్లు ఈఈ, గాలివీడు

సంబరాలు చేసుకుంటున్న అధికారులు, పంచాయతీ సిబ్బంది

## తెలుగువారి పెద్ద పండగ సంక్రాంతి.

**కలికిరి, న్యూస్‌టుడే:** తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతి అని వైస్ ఎంపీపీ గాయత్రి, ఈవో అశోక్ అన్నారు. కలికిరి పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం సంక్రాంతి ముందస్తు వేడుకలు జరుపుకొన్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. భోగి మంట వేసి గొబ్బెమ్మల ఆట ఆడారు. పంచాయతీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ యోగేష్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కర్ర, తదితరులు పాల్గొన్నారు.

## బకాయిల విడుదలపై హర్షం

**పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే:** ఏపీ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ, పెండింగ్ బకాయిలు విడుదల చేయడం సంతోషమని ఆపస్ సంఘం జిల్లా సహాధ్యక్షుడు పద్మార్ సుధాకర్ అన్నారు.

## అసౌకర్యంగా విధులు

**కలికిరి, న్యూస్‌టుడే:** మండలంలోని గుండ్లూరు సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యాలయంలో ఇబ్బందికరంగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సచివాలయానికి రూ.34 లక్షలతో నూతనంగా భవనం నిర్మించి ఏడాది అవుతున్నా.. ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదు. సంబంధిత అధికారులు స్పందించి నూతన భవనాన్ని ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

## అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

**రాయచోటి, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ సందర్భంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ తెలిపారు. గత అయిదు రోజులుగా అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న 13 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.1.30 లక్షలు జరిమానా విధించామన్నారు. ప్రయాణికుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటలు హెల్ప్‌లైన్ నెంబరు 9281607001ను ఏర్పాటు చేశారని తెలిపారు.

నిత్యావసరాల పంపిణీ కార్యక్రమంలో ఎస్ఈ సోమశేఖర్‌రెడ్డి

## నిత్యావసర వస్తువుల పంపిణీ

**కంభంవారిపల్లి (న్యూస్‌టుడే):** మండలంలోని తీతవగంటపల్లె పంచాయతీ కుమ్మరపల్లెలో శ్రీనివాస ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి మంగళవారం విద్యుత్తు శాఖ అధికారులు రూ.40వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు వృద్ధులను ఆదుకోవాలని ఎస్ఈ సోమశేఖర్ రెడ్డి అన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రం.. శిథిలం

బాలంవారిపల్లె పంచాయతీ నాలేవాండ్లపల్లె దళితవాడలో అంగన్‌వాడీ కేంద్రం నెర్రెలు చీలి రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంది. ఇక్కడ ఎనిమిది మంది పిల్లలు అంగన్‌వాడీకి వస్తున్నారు. దీంతో కేంద్రం కార్యకర్త నెలకు రూ. వెయ్యి చెల్లించి అద్దె భవనంలో దీన్ని నడుపుతోంది. సమస్యపై ఐసీడీఎస్ క్లస్టర్ అధికారిణి రాజమ్మను వివరణ కోరగా కొత్త భవనాలకు ప్రతిపాదనలు పంపామని, ఇంకా నిధులు మంజూరు కాలేదన్నారు.

- న్యూస్‌టుడే, పీలేరు

### పని చేసిన నెలకే లీకులు

రాయచోటి పురపాలికలో గాలివీడు రోడ్డు మార్గంలో ఇటీవల నెల క్రితం నూతన పైపులైన్ నిర్మాణం చేపట్టారు. పనుల్లో నాణ్యత లేకపోవడంతో వేసిన నెల రోజులకే పైపులైనుకు లీకేజి ఏర్పడి నీటి వృథా జరుగుతోంది. వీధుల్లో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. పనులు సక్రమంగా చేయకపోవడంతో పైపులైన్ల మరమ్మతులకు పురపాలికలో ప్రతి ఏడాది రూ.లక్షల్లో నిధులు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

### నాడు నిర్లక్ష్యం.. కూటమిపై విశ్వాసం



కుంటలకు మరమ్మతులు చేయడంలో గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో వర్షాలకు నీరు చేరినా వృథాగా పోతోంది. పీలేరు మండలం తలపుల పంచాయతీ సాములవారిపల్లె సమీపంలోని కుంట 2020 నవంబరులో కురిసిన వర్షాలతో తెగిపోయింది. దీంతో దిగువన ఉన్న 50 ఎకరాల భూమి నిరుపయోగంగా మారింది. ప్రజాప్రతినిధులు, అధికారులు మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పీలేరు

### తుప్పు పడుతున్నా.. పట్టించుకోరా!

స్వచ్ఛఆంధ్ర.. స్వర్ణఆంధ్ర పేరుతో స్వచ్ఛ గ్రామాలకు ప్రభుత్వం కృషి చేస్తోంది. గ్రామాలలో చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించడానికి మూడు చక్రాల సైకిళ్లు, ఎలక్ట్రిక్ ఆటోలను గత తెదేపా ప్రభుత్వం పంచాయతీలకు పంపిణీ చేసింది. కలకడ మండలానికి వచ్చిన కొన్ని ఆటోలను మాత్రం పంచాయతీలకు తరలించారు. ఒక్కటి మాత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉంచారు. అది ప్రస్తుతం తుప్పు పడుతోంది. అందులో ప్లాస్టిక్ సీసాలను వేశారు. వాహనం వద్దే పారిశుద్ధ్యం అధ్వానంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదు.

- న్యూస్‌టుడే, కలకడ

### బోర్డు మాయం.. నిఘా అంతంత మాత్రం

గాలివీడు తహసీల్దారు కార్యాలయం సమీపంలో సర్వే నంబరు 900-బీ8, బీ9లో 0.40, 1.78 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ భూమి ఉంది. గతంలో హద్దులు గుర్తించి రాతి కూసాలు ఏర్పాటు చేశారు. ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు పెట్టారు. గుర్తుతెలియని వ్యక్తులు హెచ్చరిక బోర్డును తొలగించారు.

- న్యూస్‌టుడే, గాలివీడు

## మకరజ్యోతి పూజలు

**వాల్మీకిపురం, న్యూస్‌టుడే:** పట్టణంలోని కోనేటి వీధిలో వెలసిన శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో నేడు బుధవారం మకర జ్యోతి దర్శనంతో పాటు విశేష పూజలు ఉంటాయని ఆలయ గురుస్వామి రామచంద్ర మంగళవారం తెలిపారు. దీక్షా భక్తులు, ప్రజలు పాల్గొని స్వామివారి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

విశేషాలంకరణలో అయ్యప్పస్వామి

## రేపటి నుంచి పీరయ్యస్వామి ఉత్సవాలు

**చిన్నమండెం, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని చిన్నర్సుపల్లె గ్రామం మఠంలో ఈ నెల 15నుంచి రెండు రోజుల పాటు శ్రీ సద్గురు పీరయ్యస్వామి 220వ ఆరాధనోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి నాగలింగమయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. రాత్రి 8 గంటలకు అఖండ భజన ఉంటుందన్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేశామన్నారు. రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## పశువుల ఆరోగ్య శిబిరాలకు ఏర్పాట్లు

**చిన్నమండెం, న్యూస్‌టుడే:** ఈ నెల 19 నుంచి నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాల కోసం మందులు చేరినట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరక్టరు కె.గుణశేఖరపిళ్లై తెలిపారు. మొత్తం 55 రకాల మందులు రావాల్సి ఉండగా 20 రకాలు వచ్చాయన్నారు. మిగతావి బుధ, గురువారాల్లో వస్తాయన్నారు. ఈ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు క్షేమం

**వాల్మీకిపురం, న్యూస్‌టుడే:** ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం తల్లీబిడ్డకు క్షేమమని నగిరిమడుగు పీహెచ్‌సీ ఆసుపత్రి వైద్యుడు నయూమ్ అన్నారు. మంగళవారం సర్వైకల్ క్యాన్సర్‌పై (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్)పై వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి వైద్యుడు రిచార్డ్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలపై సదస్సు

**పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే:** వాహనచోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పీలేరు ఎంవీఐ విజయ్‌కుమారి అన్నారు. స్థానిక ఎంవీఐ కార్యాలయంలో మంగళవారం వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. యోగా గురువు పీవీఎస్ లక్ష్మీ, రాయల్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎంవీఐ విజయ్‌కుమారి

## చట్టాలు అతిక్రమించవద్దు

**సంబేపల్లె, న్యూస్‌టుడే:** చట్టాలను అతిక్రమిస్తే శిక్షార్హులౌతారని రూరల్ సీఐ రోషన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోటకట్ల గ్రామంలో గ్రామస్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలన్నారు. రహదారి భద్రత నియమాలను పాటించాలన్నారు. ఎస్సై రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. **గుర్రంకొండ, న్యూస్‌టుడే:** అందరూ ట్రాఫిక్ నియమాలను పాటించి, పోలీసులకు సహకరించాలని స్థానిక ఎస్ఐ రవీంద్రబాబు మంగళవారం చెప్పారు. ఆటోలు అడ్డదిడ్డంగా పెట్టద్దని, ద్విచక్రవాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలపవద్దని సూచించారు.

మోటకట్ల గ్రామస్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న రూరల్ సీఐ రోషన్

## శిరస్త్రాణం ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

**లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే:** ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజునాయక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఎస్సై జి.శోభ, పోలీసులతో కలిసి ప్రమాదాల నివారణపై ర్యాలీ నిర్వహించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చే ద్విచక్ర వాహనదారులు అతివేగం లేకుండా వెళ్లాలన్నారు. పోలీసులు బాలరాజు, గంగాధర, ఫయాజ్, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ కృష్ణంరాజునాయక్, సిబ్బంది

## సర్వే సక్రమంగా చేయాలి

**కలకడ, న్యూస్‌టుడే:** పంచాయతీల పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని సక్రమంగా చేయాలని ఉప ఎంపీడీవో చక్రపాణి సూచించారు. మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీలో సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి చేస్తున్న యూఎఫ్ఎస్ సర్వేని తనిఖీ చేశారు.

## రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలి

**రాయచోటి, న్యూస్‌టుడే:** రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా సాధన కమిటీ(జేఏసీ) నాయకులు మంగళవారం రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రాయచోటికి అన్ని వైపులా 40 కిలోమీటర్ల పరిధిలో ఉన్న 14 మండలాలను కలుపుకొని ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల మనోభావాలను కాపాడాలని వారు కోరారు. నియోజకవర్గాల పునర్విభజన సమయంలో రాయచోటికి న్యాయం జరిగేలా చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. జేఏసీ నాయకులు ఈశ్వర్, ఎస్.రామాంజనేయులు, జీవానందం, గిరిబాబుయాదవ్, శ్రీనివాసులు, రమేష్, పల్లం తాతయ్య, శివకుమార్, ఉత్తేజ్‌కుమార్, శ్రీనివాసరాజు, మల్లికార్జున చెన్నకృష్ణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు. **రాయచోటి గ్రామీణ:** రాయచోటిని జిల్లాను ఏర్పాటు చేయాలని పీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ షేక్ అల్లాబకాష్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో రాయచోటికి ఇచ్చిన హామీని నెలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

### క్షేమంగా సొంతూళ్లకు చేరుకోవాలి

**రాయచోటి, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగకు సొంతూళ్లకు చేరుకునే వారు క్షేమంగా చేరుకోవాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాయచోటిలోని క్యాంపు కార్యాలయంలో తెలిపారు. ప్రైవేట్ బస్సుల్లో అక్రమంగా ఛార్జీలు పెంచితే కఠిన చర్యలు తీసుకొంటామని ఆయన హెచ్చరించారు. ప్రయాణికుల భద్రతకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.

### క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్

రాయచోటిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు.

# సోలార్ పథకంతో విద్యుత్తు ఉచితం

◆ పీలేరులో 257 యూనిట్ల ఏర్పాటు ◆ 789.82 కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి

**పీలేరు, న్యూస్‌టుడే:** విద్యుత్తు ఛార్జీలు భారీగా పెరుగుతున్న సమయంలో కేంద్రం అమలు చేస్తున్న 'ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన' పథకం వల్ల వినియోగదారులు భారీగా లబ్ధిపొందుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో సొంతిల్లు ఉన్న వారు చాలా వరకు సోలార్ ఫలకాలు ఏర్పాటు చేసుకున్నారు. ఏడాది నుంచి కేంద్రం ఈ పథకాన్ని గ్రామీణ ప్రజలు కూడా వినియోగించుకోవాలని అవగాహన కల్పిస్తోంది.

### అదనంగా ఆదాయం

మా ఇంటిపై రూ.రెండు లక్షలు వెచ్చించి సోలార్ ఏర్పాటు చేసుకున్నాను. గతంలో నెలకు రూ.రెండు వేల బిల్లు చెల్లించేవాణ్ని. సోలార్ ఏర్పాటు చేసిన తరవాత నెలకు ఒక రూపాయి కూడా చెల్లించడం లేదు. ఉచితంగా వినియోగించుకుంటున్నాను. మిగులు విద్యుత్తును విద్యుత్తు శాఖ గ్రిడ్ అనుసంధానం చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందుతున్నాను.

నాగిరెడ్డి కాలనీ జీవన్‌రెడ్డి ఇంటిపై ఏర్పాటు చేసిన సోలార్

### బ్యాంకుల ద్వారా రుణాలు

సోలార్ ఫలకాలు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక స్థోమత లేని వినియోగదారులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తున్నారు. రుణాలు ఇప్పించే బాధ్యత కూడా విద్యుత్తు శాఖ తీసుకుని బ్యాంకులతో ఒప్పందం చేసుకుంది. బ్యాంకు అధికారులు కూడా యూనిట్ల ఏర్పాటుకు అవసరాన్ని బట్టి రుణం ఇస్తున్నారు. యూనిట్ విలువలో 90శాతం వరకు రుణ సదుపాయం ఉంది. వీటిని ఏర్పాటు చేసుకోవడం వల్ల 25 నుంచి 30 ఏళ్ల వరకు వినియోగదారులు ఉచితంగా విద్యుత్తు పొందే అవకాశం ఉంది. వీటిని నిర్మించుకోవడం ద్వారా విద్యుత్తు బిల్లును పూర్తిగా తగ్గించుకోవచ్చు.

**మండలాల వారిగా ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్లు**

| మండలం | యూనిట్లు | సామర్థ్యం కిలో వాట్స్ |
|---|---|---|
| పీలేరు | 118 | 376.00 |
| కంభంవారిపల్లె | 16 | 49.00 |
| కలికిరి | 43 | 127.00 |
| వాల్మీకిపురం | 35 | 104.50 |
| గుర్రంకొండ | 39 | 116.32 |
| కలకడ | 06 | 17.00 |
| మొత్తం | 257 | 789.82 |

### గ్రామీణులు ఉపయోగించుకోవాలి

ఇప్పటికే ఈ పథకం పట్టణ ప్రాంతాల్లో విజయవంతం అయ్యింది. కేంద్రం దీన్ని గ్రామీణ ప్రాంతాల్లో కూడా అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. కొత్త పథకం గురించి క్షేత్రస్థాయిలో విద్యుత్తు ఉద్యోగులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సొంత ఇల్లు ఉన్న వినియోగదారుడు దీన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం. మేజర్ పంచాయతీల్లో వినియోగదారులు ఆసక్తి కనబరుస్తున్నారు. గ్రామీణ ప్రజలు కూడా వినియోగించుకుంటే విద్యుత్తు ఛార్జీలు భారీగా తగ్గుతాయి.

- వై.చంద్రశేఖరరెడ్డి, ఈఈ, ఎస్పీడీసీఎల్, పీలేరు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన మంగళవారం పీలేరు మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై లోకేశ్ కథనం మేరకు.. కంభంవారిపల్లె మండలం చిన్నకమ్మిరెడ్డిగారిపల్లెకు చెందిన షేక్ అస్లాం, మున్నా ద్విచక్రవాహనంలో మంగళవారం రాత్రి పీలేరు నుంచి స్వగ్రామం వైపు వెళుతున్నారు. పొంతలచెరువు సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని పక్కనే వెళుతున్న కారుపై పడ్డారు. అస్లాం (32) అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ మున్నా(28)ను తిరుపతికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అస్లాం, మున్నా(పాత చిత్రాలు)

## చికిత్స పొందుతూ బాలుడి..

**కంభంవారిపల్లి, న్యూస్‌టుడే:** మండలంలోని గ్యారంపల్లెకు చెందిన విద్యార్థి రేవంత్ (7) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కడప జిల్లా సుండుపల్లె మండలం గొల్లపల్లె రేవంత్ స్వగ్రామం. తల్లిదండ్రులు కువైట్‌కు వెళ్లడంతో రేవంత్ మామగారి ఊరైన గ్యారంపల్లె కస్పాలో ఉంటూ కొత్తపల్లె ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. గత నెల 27న పాఠశాల నుంచి ఇంటికి వెళ్తుండగా, ట్రక్కు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన బాలుణ్ని వేలూరు సీఎంసీకి తీసుకెళ్లారు. తొలుత కోలుకున్నప్పటికీ మళ్లీ అనారోగ్యానికి గురి కావడంతో ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.


రేవంత్ (పాతచిత్రం)

మూరేవాండ్లపల్లెలో అవగాహన కల్పిస్తున్న ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్

## గ్రామాలకే వస్తాం.. సమస్యలు పరిష్కరిస్తాం

**శాఖంవారిపల్లె (వాల్మీకిపురం), న్యూస్‌టుడే:** విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా చూడటంతో పాటు గ్రామంలోని విద్యుత్తు సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని స్థానిక ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్ అన్నారు. 'కరెంటోళ్ల జన బాట' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని శాఖంవారిపల్లెలో ట్రాన్స్‌కో సెక్షన్ బృందం పర్యటించింది. గ్రామంలో విద్యుత్తు సమస్యలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి విద్యుత్తు సమస్యలు పరిష్కరిస్తామని ఏఈ రాజశేఖర్ తెలిపారు.

## ఆటో ఢీకొని బాలుడికి గాయాలు

**గాలివీడు, న్యూస్‌టుడే:** స్థానిక దేవాలయం వీధికి చెందిన కల్యాణి, భద్రయ్య దంపతుల కుమారుణ్ని ఆటో ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. మంగళవారం ఉదయం మంచినీళ్ల క్యాన్లు సరఫరా చేసే ఆటో చక్రాల కింద బాలుడు పడ్డాడు. చోదకుడు ఆటోతో అక్కడి నుంచి చప్పుడు కాకుండా వెళ్లిపోయాడు. సీసీ కెమరాల ద్వారా ప్రమాదాన్ని గుర్తించినట్టు బాధితులు తెలిపారు. చికిత్స నిమిత్తం తిరుపతి ఆసుపత్రికి తరలించామని బంధువులు పేర్కొన్నారు.

(c) eenadu

మదనపల్లె
• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

## శిరస్త్రాణం.. ప్రాణాలకు రక్ష

చిన్నపాటి నిర్లక్ష్యమే నిండు ప్రాణాలు తీస్తుందని... ద్విచక్రవాహనదారులు, ప్రయాణికులు శిరస్త్రాణం విధిగా ధరించాలని ఎమ్వీఐ సుప్రియ కోరారు. మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. పుంగనూరు పురవీధుల్లో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. – న్యూస్‌టుడే, పుంగనూరు

**నగర పంచాయతీ కమిషనరు బదిలీ.. బి.కొత్తకోట:** బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనరు జీవీ పల్లవి బదిలీ అయ్యారు. మదనపల్లె పురపాలక సంఘం రెవెన్యూ అధికారిగా ఈమెకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె ఆర్వోగా ఉంటూ డిప్యుటేషన్‌పై బి.కొత్తకోట కమిషనరుగా కొనసాగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: అభివృద్ధే లక్ష్యంగా పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం పురపాలికలో రూ.2.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అయిదేళ్ల వైకాపా పాలనలో మదనపల్లె పురపాలిక వెనుకబడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. మోతీనగర్, గంగారపు లేఔట్, బెంగళూరు బస్టాండు, వారపుసంత, ప్రశాంత్‌నగర్, నీరుగట్టువారిపల్లె, అనపగుట్టలో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణ పనులు ప్రారంభించారు. వారపు సంతలో రూ.15 లక్షలతో సామూహిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. స్టేడియం నిర్మాణానికి త్వరలో రూ.5 కోట్లు మంజూరు చేయిస్తామన్నారు. కమిషనర్ ప్రమీల, డీఈఈ శ్రావణి, తెదేపా నాయకులు నవీన్‌చౌదరి, ఇంతియాజ్, మల్లికార్జునయుడు, వెంకటరమణారెడ్డి, రాధ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి దృష్టికి సమస్యలు.. మదనపల్లె పట్టణం:** రాష్ట్ర రవాణా, క్రీడలశాఖ మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డిని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు మంగళవారం కలిశారు. రాయచోటిలోని ఆయన నివాసానికి వెళ్లి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు సమస్యలను మంత్రితో చర్చించినట్లు చినబాబు తెలిపారు.

## కుర్చీలు ఖాళీ.. సమస్యల లొల్లి

మదనపల్లె పట్టణం, పుంగనూరు, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంగా మారిన మదనపల్లె పురపాలికను సిబ్బంది లేమి వేధిస్తుంది. 1.80 లక్షల మంది జనాభా ఉన్న పట్టణంలో సేవలందించే సిబ్బంది మాత్రం లేరు. సచివాలయాలు ఖాళీగా ఉండటంతో సమస్యలు పరిష్కారం కావడం లేదు.

మదనపల్లె పుర కార్యాలయం

### మదనపల్లె 102 ఖాళీలు

పురపాలిక కార్యాలయానికి 226 పోస్టులు మంజూరు చేశారు. ప్రస్తుతం 102 ఖాళీగా ఉన్నాయి. కమిషనర్ తర్వాత కీలకమైన మేనేజరు పోస్టు ఆరేళ్లుగా ఖాళీ. మధ్యలో 8 నెలలు మాత్రమే పని చేశారు. ● ఇంజినీరింగ్ విభాగంలో ఈఈ, ఇద్దరు డీఈఈలు, ముగ్గురు ఏఈఈలు ఉండాలి. ఈఈ పోస్టు భర్తీ చేయలేదు. ఏఈ ఒకరు, పర్యావరణ ఇంజినీరు మాత్రమే ఉన్నారు. ● పారిశుద్ధ్యం విభాగంలో శానిటరీ సూపర్‌వైజర్, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, ఏడుగురు పబ్లిక్ హెల్త్ మ్యాట్రిస్‌కు ఇద్దరే ఉన్నారు. ●

పట్టణ ప్రాజెక్టు అధికారి, టౌన్‌సర్వేయర్, ఇద్దరు టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ పోస్టులు ఖాళీ.

### అన్ని శాఖలదీ అదే పరిస్థితి..

రెవెన్యూ అధికారితో పాటు ఆరుగురు బిల్లు కలెక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఒక బిల్లు కలెక్టర్ ఉన్నారు. ❖ జూనియర్, సీనియర్ అకౌంటెంట్లు పోస్టుల్లో ఎవరూ లేరు. ❖ పారిశుద్ధ్య విభాగంలో కార్మికులు 111 మందికి 68 మంది మాత్రమే ఉండటంతో అంతంత మాత్రంగా పనులు జరుగుతున్నాయి. ❖ డ్రాఫ్ట్స్ మెన్, సీఏడీ ఆపరేటర్, సీఏడీ/జీఐఎస్ ఆపరేటర్, సిస్టమ్ మేనేజరు, సిస్టమ్ అసిస్టెంట్, సీనియర్ స్టెనోగ్రాఫర్ పోస్టుల్లోనూ ఎవరూ లేరు.

### పుంగనూరులోనూ అంతే..

ద్వితీయ శ్రేణి స్థాయి పుంగనూరులో సిబ్బంది కొరత ఉంది. 31 వార్డుల్లో 63,532 మంది జనాభా ఉన్నారు. పారిశుద్ధ్య విభాగంలో ఇన్‌స్పెక్టర్ పోస్టు ఖాళీ. పట్టణ ప్రణాళిక విభాగంలో ఒక్కరే ఉన్నారు. జూనియర్ అసిస్టెంట్లు రెండు పోస్టులకు ఒకటి భర్తీ చేశారు. శానిటరీ మేస్త్రీ పోస్టులు నాలుగుకు ఒకటి ఖాళీ. దీంతో సేవల్లో జాప్యం జరుగుతోంది.

### ప్రభుత్వంతో చర్చిస్తాం..

పురపాలికలో సిబ్బంది కొరతపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం. ప్రస్తుతం జిల్లా కేంద్రంగా మారిన నేపథ్యంలో ఇంకా ఎక్కువ మంది అవసరం ఉంటుంది. అన్ని విషయాలపై పురపాలిక కౌన్సిల్‌తో చర్చిస్తాం. - ప్రమీల, కమిషనర్, మదనపల్లె

### మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
మదనపల్లె పట్టణం: 80085 74611
పీలేరు గ్రామీణం: 80085 74958
పుంగనూరు: 80085 74622

? మదనపల్లె మండలంలోని కోళ్లబైలు పంచాయతీ అమ్మచెరువుమిట్ట ఇందిరమ్మ కాలనీకి వెళ్లే మార్గంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - **భాను** ✓ పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - **పవన్‌కుమార్, కార్యదర్శి** ? బయ్యారెడ్డికాలనీ కాట్లాటపల్లె రోడ్డుపై చెత్త వేస్తున్నారు. వాహనాలపైకి ఎగురుతోంది. - **రెడ్డెమ్మ** ✓ రోడ్డు పక్కన చెత్త వేయకుండా చర్యలు చేపడతాం. - **రవి, కార్యదర్శి** ? బసినికొండ పంచాయతీ నిమ్మనపల్లె రహదారిలో పురపాలక సంఘం బోర్డు సమీపంలో అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. దోమలు విజృంభిస్తున్నాయి. - **రమేశ్** ✓ పరిసరాలు శుభ్రం చేయిస్తాం. - **నవాజ్, కార్యదర్శి** ? కొత్తవారిపల్లె న్యూ ఇందిరమ్మకాలనీ, క్రాస్‌రోడ్డు కాలనీల్లో కల్వర్టుల వద్ద మురుగు పేరుకుపోయింది. - **రమణ** ✓ పంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - **నాగరాజ, డీఎల్‌పీవో** – న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణం

### మురుగుకు అడ్డుకట్ట

స్పందనకు వందనం

సోమల, న్యూస్‌టుడే: సోమల-నంజంపేట దారిలోని ఎస్సీకాలనీ సమీపంలో మురుగు రోడ్డుపై పారుతోందని ఈనాడులో వార్త ప్రచురితమైంది. సర్పంచి రాజేశ్వరి, కార్యదర్శి విశ్వమాలిని స్పందించి మురుగు పారకుండా అడ్డుకట్ట వేశారు. ● దిగువకొత్తూరులో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయని ఈనాడులో వార్త ప్రచురితమవగా సర్పంచి కోదండరాజు, పంచాయతీ కార్యదర్శి మునికుమార్ శుభ్రత పనులు చేపట్టారు.

**నియంత్రిక ఏర్పాటు.. మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే:** పట్టణ శివారులోని దేవతానగర్ మూడో క్రాస్ రోడ్డులో కొత్త నియంత్రిక ఏర్పాటు చేశారు. మూడేళ్లుగా పాత నియంత్రిక నిరుపయోగంగా ఉండటంతో ఈనెల 12న ఈనాడులో వార్త ప్రచురితమైంది. సీటీఎం సెక్షన్ ఏఈ రమేష్ స్పందించి ఆ ప్రాంతంలో కొత్త నియంత్రికను ఏర్పాటు చేయించారు.

### ముళ్ల పొదల తొలగింపు

పుంగనూరు, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని చింతలవీధి నుంచి సింగిరిగుంటకు వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభానికి అల్లుకొని ఉన్న లతలను అధికారులు తొలగించారు. ఈనెల 8న ఈనాడులో వార్త ప్రచురితమవగా అధికారులు స్పందించి తొలగించారు. ● మంగళం కాలనీ మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదని వార్త ప్రచురించగా.. డీఈఈ మహేశ్ స్పందించి మరమ్మతులు చేయించారు.

## నిర్మించారు.. వదిలేశారు

సోమల మండలంలోని నెల్లిమంద పంచాయతీ చింతలవారిపల్లె సమీపంలో నీళ్ల ట్యాంకు మూడేళ్ల క్రితం నిర్మించారు. బోరు నుంచి కనెక్షన్ ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా వదిలేశారు. దీంతో స్థానికులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనూష వద్ద ప్రస్తావించగా.. త్వరలో ట్యాంకుకు నీరు సరఫరా అయ్యేలా చూస్తామన్నారు. గ్రామంలో సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.
– న్యూస్‌టుడే, సోమల

## నెల రోజులుగా.. చూస్తున్నారంతే..

మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ గదిపై చెట్టు నెల రోజుల క్రితం పడింది. ఇప్పటి వరకు ఆసుపత్రి అధికారులు తొలగించలేదు. ఎవరైనా చనిపోయి మృతదేహాన్ని మార్చురీలో ఉంచితే బంధువులు కిటికీ నుంచి అయినా చూసి వెళ్లేవారు. ఇప్పుడు కనీసం ఆ పరిస్థితి లేదు. ప్రస్తుతం పాములు లోపలికి వస్తున్నాయని, అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మదనపల్లె వైద్యం

## ప్రహరీ లేక అవస్థలు

రామసముద్రం మండలం ఎలవానెల్లూరు పంచాయతీలోని గజ్జిగంగనపల్లె పాఠశాలకు ప్రహరీ లేదు. విశాలమైన స్థలం ఉన్నా ప్రహరీ లేకపోవడంతో పశువులు లోపలికి వస్తున్నాయి. రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలకు దిగుతున్నారు. ప్రహరీ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విషయం ఎంఈవో హేమలత వద్ద ప్రస్తావించగా.. ప్రహరీ నిర్మాణానికి నివేదిక పంపించామని తెలిపారు. – న్యూస్‌టుడే, రామసముద్రం

## పరిసరాల శుభ్రతపై దృష్టి

సదుం, న్యూస్‌టుడే: దోమకాటుతో డెంగీ, మలేరియా, గన్యా, ఫైలేరియా, మెదడువ్యాపు వ్యాధులు వస్తాయని ఆరోగ్య విద్య ఉప అధికారి రఫీ తెలిపారు. సదుం మండలంలోని పి.గాండ్లపల్లెలో చెరకువారిపల్లె ప్రభుత్వాసుపత్రి డాక్టరు చరణ్, సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యాధుల సంక్రమణ గురించి గ్రామంలో వివరించారు. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించి వ్యాధులు, జ్వరాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

## రైతులకు యూరియా పంపిణీ

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: మండలంలో యూరియా కొరతలేదని వ్యవసాయాధికారి మంజుల అన్నారు. మండలానికి 440 బస్తాల యూరియా వచ్చిందని, అగ్రహారం, నిమ్మనపల్లె రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. కొన్ని రోజుల్లో అన్ని రైతుసేవా కేంద్రాలకు యూరియా అందజేస్తామని తెలియజేశారు.

## డీఆర్‌డీవో ఇంటర్న్‌షిప్‌నకు ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ), డీఆర్‌డీవో, రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే వేసవి శిక్షణ ఇంటర్న్‌షిప్‌నకు మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం నుంచి పది మంది విద్యార్థులు ఎంపికైనట్లు వీసీ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. బీటెక్ చివరి సంవత్సరం సీఏఈ విభాగం నుంచి ముగ్గురు, ఈసీఈ నుంచి నలుగురు, మెకానికల్ విభాగం నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు చెప్పారు. వీరికి ఈనెలలో శిక్షణ మొదలై జూన్ చివరికి పూర్తి అవుతుందన్నారు. విద్యార్థులను వీసీ, ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.ఎం.బాలాజీ తదితరులు అభినందించారు.

### 18 నుంచి ఇంటింటా ఉపాధి ప్రచారం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును జీవీ రామ్ జీ పథకంగా మార్చడాన్ని నిరసిస్తూ ఈనెల 18 నుంచి 21 వరకు ఇంటింటా ఉపాధి ప్రచారం నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 14న జీవీ రామ్ జీ పథకం కాపీలను భోగి మంటల్లో వేసి దహనం చేస్తామని తెలియజేశారు.

### వైద్యుడికి ఐకాన్ ఆఫ్ హెల్త్ కేర్ అవార్డు

మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న గుండె వైద్య నిపుణుడు బాషా

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన గుండె వైద్యనిపుణుడు డాక్టర్ రెడ్డిబాషాకు ఐకాన్‌ఆఫ్ హెల్త్‌కేర్ అవార్డు వచ్చింది. విజయవాడలో టైమ్స్‌ఆఫ్ ఇండియా నిర్వహించిన కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ చేతుల మీదుగా అందుకున్నారు.

### పేదలకు అండగా సహాయనిధి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో ఉన్న బాధితులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థికసాయం అందించి ఇంటికి పెద్దకొడుకులా మారారని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని లబ్ధిదారులు 17 మందికి రూ.15 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధిని వినియోగించుకోవాలని సూచించారు.

### మత్తు పదార్థాలతో భవిష్యత్తు చిత్తు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ జోలికెళ్తే భవిష్యత్తు నాశనం అవుతుందని గ్రామీణ సీఐ రవినాయక్ పేర్కొన్నారు. మంగళవారం రెడ్డివారిపల్లెలో శక్తిటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అందరూ చరవాణుల్లో శక్తియాప్‌ను డౌన్‌లోడ్ చేయాలన్నారు. అత్యవసర సమయాల్లో 1930, 112, 1908లకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు మోసాలకు గురికావద్దని సూచించారు. ఎస్సై రామకృష్ణ, సభ్యులు మునికుమార్ నాయక్, మణికంఠ, వినకుమారి పాల్గొన్నారు.

### పంట పొలాలపై ఒంటరి ఏనుగు దాడి

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని దేవళంపేట పంచాయతీలో సోమవారం రాత్రి గెండోళ్లపల్లె గ్రామంలో రైతు రవికి చెందిన మూడు మామిడి చెట్లు, భానుప్రకాష్- అరటి, కొబ్బరి చెట్లు, కుమారస్వామినాయుడు- అయిదు మామిడి చెట్లు, దిగువమూర్తివారిపల్లె గ్రామంలో నరసింహులుకు చెందిన అయిదు మామిడి చెట్లు, వెంకటరమణ- నాలుగు మామిడి చెట్లు ఏనుగు ధ్వంసం చేసింది.

## ఉత్సాహంగా క్రీడా పోటీలు

క్రికెట్ పోటీల విజేత యర్రప్పల్లె గ్లాడియేటర్స్

చౌడేపల్లె, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా మండలంలోని దుర్గసముద్రం పరిధిలో నిర్వహించిన కేపీఎల్ క్రికెట్, త్రోబాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. క్రికెట్ విజేత యర్రప్పల్లె గ్లాడియేటర్స్ జట్టుకు దివ్యశ్రీ డెవలపర్స్ భాస్కర్‌రాజు రూ.1 లక్ష బహుమతి అందించారు. రన్నర్ ఎంకే వైట్ చీతాస్ జట్టుకు వీరప్పల్లెకు చెందిన ఎన్.పురుషోత్తం రాజు రూ.75 వేలు, తృతీయ స్థానం సాధించిన ఠాణాకొత్తిండ్లు థండర్స్‌కు డి.రాజులూరుకు చెందిన సుదర్శన్‌రాజు రూ.50 వేలు విలువైన బహుమతులు ఇచ్చారు. ● త్రోబాల్ పోటీల్లో బెంగళూరు ఛాలెంజర్స్ విజేతగా నిలిచి రూ.50 వేల బహుమతి పొందింది. నిర్వాహకులు పురుషోత్తంరాజు, కేపీఎల్ మెమోరియల్ సభ్యులు ఉన్నారు. ● కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీ తురకపేటలో నజీర్ యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు జరిగాయి. విజేతగా మంగళంపేట, రన్నర్‌గా తురకపేట నిలిచాయి. వీరికి వరుసగా రూ.12 వేలు, రూ.6 వేలు చొప్పున తెదేపా మండల నాయకుడు అబ్దుల్ నజీర్ అందజేశారు.

విజేతకు నగదు, ట్రోఫీ అందజేస్తున్న అబ్దుల్ నజీర్

### విద్యుత్తు సమస్యలపై వినతులు

సదుం, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యల పరిష్కారానికి మండలంలో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీడీసీఎల్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. సదుం మండలంలోని నడిగడ్డలో మంగళవారం 14 మంది అర్జీలు ఇచ్చారు. నాలుగింటిని వెంటనే పరిష్కరించినట్లు చెప్పారు.

**కలెక్టర్ దృష్టికి సమస్య.. రామసముద్రం:** నారిగానిపల్లెలోని ఏఎన్ఎం కేంద్రాన్ని అక్కడే కొనసాగించాలని కలెక్టర్‌కు గ్రామస్థులు వినతిపత్రం సమర్పించారు. 20 ఏళ్లుగా గ్రామంలో కేంద్రం ఉందన్నారు. భవన నిర్మాణానికి దాతృత్వంగా భూమిని ఇచ్చారు. ప్రస్తుతం కేంద్రాన్ని పక్క గ్రామానికి మార్పు చేస్తున్నట్లు తెలిసిందన్నారు.

**డాక్యుమెంట్ దారిపోయినది**
పి.శివశంకర్‌రెడ్డి, తండ్రి లేట్ పి.రామిరెడ్డి, డి.నెం. 10-35, రంగారెడ్డి కాలనీ, మదనపల్లి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా, ఎ.పి. నాకు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 574/1985 29.12.2025 తేదీన సి.టి.ఎం. రోడ్, శివాజినగర్ మా బంధువుల ఇంటి నుండి మా ఇంటికి వెళ్ళుతున్న సమయంలో దారిపోయినది. ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.
సెల్ : 9705556808

## యువకుడిపై దాడి

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన యువతి, యువకుడు ప్రేమించుకున్నారు. ఇద్దరూ నాలుగు రోజుల క్రితం వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న అమ్మాయి తరపు వారు నక్కబండకు చెందిన ప్రియుడి స్నేహితుడి వద్దకు వచ్చారు. ఆచూకీ తెలియజేయాలని దాడి చేసి తీవ్రంగా కొట్టారు. బాధితుడు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై అశ్వర్థనారాయణ తెలిపారు.

### వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలయ్యాయి. మదనపల్లె పట్టణంలోని బసినికొండకు చెందిన మక్బుల్ మంగళవారం కర్ణాటక వెళ్లి ద్విచక్రవాహనంపై వస్తున్నారు. చీకలబైలు సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి పడిపోవడంతో తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు గుర్తించి మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ● కలకడ మండలం బొంతలవారిపల్లెకు చెందిన ఈశ్వరయ్య గుర్రం కొండ వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా అదుపుతప్పి పడిపోయారు. గాయాలు కావడంతో 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

### రెండు ఆలయాల్లో చోరీ

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని మోటుమల్లెల పంచాయతీ పరిధిలో పెండ్లికనుమ, వంకిరెడ్డిగారిపల్లెలోని ఆలయాల్లో చోరీలు జరిగాయి. పెండ్లికనుమ గంగమ్మ ఆలయంలో హుండీలోని నగదు అపహరించుకుపోయారు. వంకిరెడ్డిగారిపల్లె రామాలయంలో సీతమ్మ మెడలోని ఆరు మంగళ సూత్రాలు చోరీ చేశారు. వీటి విలువ రూ.60 వేలు ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. రెండు ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

## మురుగుతో ముప్పుతిప్పలు

రహదారిపై పారుతున్న మురుగు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని సత్సంగ్ ఫౌండేషన్ ప్రాంతంలో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. శివారు ప్రాంతం కావడంతో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయడం లేదు. వ్యర్థాలు, చెత్త తరలించకపోవడంతో కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది.

**కానరాని కాలువలు..**

నక్కలదిన్నె, సత్సంగ్ ఫౌండేషన్ ప్రాంతాల్లో కాలువలు పూర్తి స్థాయిలో లేవు. దీంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగు రోడ్డుపై పారుతోంది. కొందరు తమ ఇళ్ల వద్ద గుంతలు తవ్వుకొని మురుగును మళ్లిస్తున్నారు. నక్కలదిన్నె విస్తరణ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి ఉంది. కాలువలను నెలల తరబడి శుభ్రం చేయకపోవడంతో సమస్య వస్తోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో పాటు ఇళ్ల చుట్టూ తుప్పలు పెరగడంతో పాములు వీధుల్లోకి వస్తున్నట్లు చెబుతున్నారు. సత్సంగ్ ఫౌండేషన్‌కు వెళ్లే దారిలో ఉన్న పంచవటి, శ్రీవారి కాలనీల్లో ఈ సమస్య ఉంది. వీధి దీపాలు సైతం పూర్తి స్థాయిలో వెలగడం లేదని, రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతామని కమిషనర్ ప్రమీల తెలిపారు.

**బహిరంగ ప్రకటన**
ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా.... మదనపల్లె మండలం, చిప్పిలి H/o పొన్నూటిపాళెం నందు కాపురముండు నా కక్షికర్తలైన నాగిరెడ్డిగారి రెడ్డెప్పరెడ్డి అలియాస్ రెడ్డెప్ప మరియు అతని సోదరుడైన చిన్న రెడ్డెప్పరెడ్డి, తండ్రి నాగిరెడ్డి గారి నారాయణరెడ్డి గార్ల పరము యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖల ఆస్తి నందు నా కక్షికర్తలకు వుండబడిన విస్తీర్ణములకుగాను నా కక్షికర్తలు కొడవలి శివప్రసాద్, S/o రామచంద్రయ్య గారిపైన మదనపల్లె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు భాగ పరిష్కారము కోరుచూ O.S. No. 589 of 2007 అను దావాను దాఖలు చేసినారు. సదరు దావా నా కక్షికర్తలకు అనుకూలముగా పైకోర్టు వారు 22-6-2018వ తేదీన డిక్రీని పాలించినారు. సదరు కోర్టువారు పాలించిన తీర్పును వ్యతిరేకిస్తూ కొడవలి శివప్రసాద్ మదనపల్లె 2వ అదనపు జిల్లా కోర్టు నందు A.S.No. 16 of 2019 అప్పీలును దాఖలు చేసినారు. సదరు అప్పీలును 2వ అదనపు జిల్లా కోర్టు నుండి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టుకు Transfer చేసినారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు పై తెలిపిన అప్పీలు A.S.No. 91/2024 గా renumber గా కాబడి పెండింగులో వున్నది. క్రింది కోర్టు నందు కొడవలి శివప్రసాద్ గారికి వ్యతిరేకముగా తీర్పు వచ్చి, సదరు తీర్పు పై అప్పీలును దాఖలు చేసి, సదరు అప్పీలు Pendingలో వుండగా కొడవలి శివప్రసాదర్ గారు సదరు అప్పీలు Pending విషయమును మరుగుపరచి దావా దాఖలాస్తిని ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నించుచున్నారని తెలిసినది. సదరు కొడవలి శివప్రసాద్ గారికి దావా దాఖలాస్తి నందు ఎటువంటి హక్కు లేదు. ఎవరైనా షెడ్యూలు దాఖలాస్తికి సంబంధించి సదరు కొడవలి శివప్రసాద్ నుండి [illegible]
**షెడ్యూలు**
అన్నమయ్య జిల్లా (పూర్వం చిత్తూరు జిల్లా), మదనపల్లె మండలం [illegible]
Item No. 1 : Sarcar Dry Survey No. 213 Extent : Ac 1-64 cents full paiki 0-03 cents
Item No. 2 : Sarcar Dry Survey No. 214 Extent : Ac 0-06 cents full paiki 0-02 cents
గంగారపు ప్రమనాథ్, B.Sc., B.L.
అడ్వకేట్, మదనపల్లె. ఫోన్: 9030349471

## ఉల్లాసంగా.. సంబరాలు

భోగి మంట చుట్టూ నృత్యం చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో మంగళవారం కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంట వేసి విద్యార్థులు నృత్యం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించారు.

**బహుమతుల పంపిణీ.. పుంగనూరు, న్యూస్‌టుడే:** స్థానిక టిడ్కో ఇళ్ల ఆవరణలో మంగళవారం బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నాలుగు రోజులుగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు, క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ప్రతిభను ప్రదర్శించిన వారికి టిడ్కో ప్రతినిధి రవీన్ రెడ్డి బహుమతులు అందించారు.

## అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

**రాయచోటి, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ సందర్భంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ తెలిపారు. గత అయిదు రోజులుగా అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న 13 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.1.30 లక్షలు జరిమానా విధించామన్నారు.

### రేపటి నుంచి పీరయ్యస్వామి ఉత్సవాలు

**చిన్నమండెం, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని చిన్నర్సుపల్లె గ్రామం మఠంలో ఈ నెల 15నుంచి రెండు రోజుల పాటు శ్రీ సద్గురు పీరయ్యస్వామి 220వ ఆరాధనోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి నాగలింగమయ్య తెలిపారు. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.

## అనధికార లేఔట్ల తొలగింపు

రాళ్లు తొలగిస్తున్న పురపాలక సిబ్బంది

పుంగనూరు, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని అక్రమ లేఔట్లను మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌కు అవకాశమిచ్చినా పలు చోట్ల లేఔట్ దారులు దరఖాస్తు చేసుకోలేదన్నారు. దీంతో శుభారాం ప్రభుత్వ డిగ్రీకళాశాల వెనుక, యూఎన్ఆర్ సర్కిల్, గోకుల్‌వీధి, మేలుపట్ల, చౌడేపల్లె రోడ్డు, రాగానిపల్లె రోడ్డు ప్రాంతాల్లో గల అక్రమ లేఔట్లలో రాళ్లను తొలగించి పురపాలక కార్యాలయానికి తరలించారు. పురపాలక కమిషనరు మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో టీపీఎస్ జగదీశ్వర్‌రెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత

పొక్లెయిన్ సాయంతో నిర్మాణాలు తొలగిస్తున్న ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం, రెవెన్యూ అధికారులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని కోళ్లబైలులో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం వివరాల మేరకు.. కోళ్లబైలు పంచాయతీ బాబుకాలనీలో ఇద్దరు ప్రభుత్వ స్థలంలో తాత్కాలిక నిర్మాణాలు చేపట్టినట్లు తహసీల్దారు కిశోర్‌కుమార్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఆయన ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు దస్త్రాలు పరిశీలించారు. ప్రభుత్వ స్థలం ఆక్రమించినట్లు గుర్తించి పొక్లెయిన్ సాయంతో రేకుల షెడ్లు తొలగించారు. 5 సెంట్ల స్థలం స్వాధీనం చేసుకున్నామని, పత్రాలు లేకుండా నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.

**పెద్దకర్మ**

జననం : 01-01-1948 మరణం : 02-01-2026
కీ॥శే॥ పోకల నాగరత్నమ్మ గారు
బలిజగడ్డ, గుర్రంకొండ మండలం
మా అమ్మ గారు కీ॥శే॥ పోకల నాగరత్నమ్మ గారు 02-01-2026 తేదీన స్వర్గస్తులైనారు. తదుపరి పెద్దకర్మ 14-01-2026 తేదీ ఉదయం 11 గంటలకు మా స్వగ్రామమైన బలిజగడ్డ, గుర్రంకొండ మండలం నందు జరుగునని తెలియజేయడమైనది...
మీ అకాల మరణం మాకు తీరని లోటు. భగవంతుని సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో అంజలి ఘటిస్తూ....
కుమారులు : పోకల పాండురంగయ్య కోడళ్లు : శ్రీమతి రోజారాణి
పోకల రాంప్రసాద్ - శ్రీమతి రూప
కుమార్తె : శ్రీమతి కవిత, అల్లుడు : హరి మరియు కుటుంబ సభ్యులు సెల్ : 8897673804

(c) eenadu

కోలాటం ఆడుతున్న మహిళలు

# పల్లెలకు సంక్రాంతి శోభ

న్యూస్‌టుడే, బాపట్ల, తుమ్మలపాలెం (చెరుకుపల్లి గ్రామీణ) : జిల్లాలో పల్లెలు, పట్టణాలు సంక్రాంతి శోభ సంతరించుకున్నాయి. దేశ, విదేశాల్లో స్థిరపడ్డ జిల్లా వాసులు పండగకు సొంతూళ్లకు తరలి వచ్చారు. మహిళలు, యువతులు ఇంటి ముంగిట పోటీపడి రంగవల్లులు తీర్చిదిద్దుతున్నారు. యువత సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేస్తున్నారు. ఆలయాల్లో ధనుర్మాస పూజలు చేస్తున్నారు. పిండి వంటలు ఘుమఘుమలాడుతున్నాయి. అంతటా తెలుగుదనం, సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడుతున్నాయి.

సంక్రాంతి రంగవల్లిక

గంగిరెద్దు విన్యాసం

❖ భావనారాయణస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో బాలికలు ప్రదర్శిస్తున్న కూచిపూడి నృత్య రూపకాలు అలరిస్తున్నాయి. గోదాదేవి కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. వేమూరులో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పిట్టలవానిపాలెంలో పొట్టేళ్ల పందేలు రైతులను ఆకర్షిస్తున్నాయి. గంగిరెద్దుల విన్యాసాలు, కళాకారుల ప్రదర్శనలు అలరిస్తున్నాయి. ధాన్యం విక్రయాలు బాగా జరగడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. చీరాల, బాపట్ల, రేపల్లెలో వస్త్ర దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. పల్లెల్లో ఏ వీధిని చూసినా సందడి వాతావరణమే కనిపిస్తోంది. బాపట్ల పట్టణంలోని రథంబజారులో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం భోగి మంటలు, సంక్రాంతి రంగల్లుల పోటీల నిర్వహణకు ఏర్పాటుచేశారు.

❖ పర్చూరు మండలం అన్నంభొట్లవారిపాలెంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల ప్రదర్శన, బండ లాగుడు పోటీలు తిలకించడానికి ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల వాసులు తరలివస్తున్నారు. బాపట్లలో బుధవారం రాష్ట్ర స్థాయి ఎడ్లబండి లాగుడు పోటీలు నిర్వహించనున్నారు. గ్రామాలు, పట్టణాల్లో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీల్లో యువత, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. బాపట్ల క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో సంక్రాంతి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు.

పర్చూరు మండలం అన్నంభొట్లవారిపాలెంలో జాతీయస్థాయి ఒంగోలు జాతి గిత్తల బల ప్రదర్శన పోటీలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన 14 ఎడ్ల జతలు ఆరు పళ్ల విభాగంలో పోటీ పడ్డాయి. -న్యూస్‌టుడే, పర్చూరు



## ముద్ర రుణం.. వ్యాపారానికి ఊతం

స్వయం ఉపాధికి చక్కని అవకాశం

న్యూస్‌టుడే, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కంకటపాలెం (బాపట్ల)

ప్రధాన మంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) కింద పలువురు రుణాలు తీసుకుని సద్వినియోగం చేసుకుంటున్నారు. జిల్లాలో ఏటా రూ.వందల కోట్ల రుణాలు మంజూరు చేస్తున్నారు. ముద్ర యోజనలో నాలుగు విభాగాలున్నాయి. శిశు విభాగంలో కొత్తగా వ్యాపారం ప్రారంభించడానికి రూ.50 వేల వరకు రుణాలిస్తారు. కిశోర్ విభాగంలో యంత్రాల కొనుగోలు, వర్కింగ్ కేపిటల్‌కు రూ.5 లక్షల వరకు రుణం మంజూరు చేస్తారు. తరుణ్ విభాగంలో వ్యాపార విస్తరణకు రూ.10 లక్షల వరకు, తరుణ్+ విభాగంలో రూ.20 లక్షల వరకు రుణం పొందవచ్చు. బ్యాంకుకు వెళ్తే డిజిటల్ విధానంలో ఎలా దరఖాస్తు చేయాలో వివరిస్తారు.

❖ బాపట్లకు చెందిన యువతి కోటేశ్వరి బ్యాంకు నుంచి రూ.లక్షన్నర రుణం తీసుకుని ఎలక్ట్రిక్ ఆటో కొనుగోలు చేసింది. సొంతంగా ఆటో నడపడం నేర్చుకుని నెలకు రూ.15 వేల వరకు సంపాదిస్తోంది. బ్యాంకు రుణ వాయిదాల్ని సకాలంలో చెల్లిస్తోంది. కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటోంది.

❖ కంకటపాలేనికి చెందిన రమేష్ కొవ్వొత్తుల తయారీ వ్యాపారం ప్రారంభించారు. అందుకు కావాల్సిన సామగ్రిని ముద్ర రుణంతో కొనుగోలు చేశారు. ఆర్డర్లు పెరిగాయి. వ్యాపార విస్తరణకు బ్యాంకు నుంచి మళ్లీ రుణ సాయం అందింది. పెద్ద మొత్తంలో తయారు చేసి ఆర్డర్లు పొందుతూ లాభాలు అందుకుంటున్నారు.

గత మూడేళ్లుగా మంజూరు ఇలా..

| సంవత్సరం | లబ్ధిదారులు | రుణం (రూ.కోట్లలో) |
|---|---|---|
| 2023–24 | 24,862 | 323.3 |
| 2024–25 | 17,547 | 276.4 |
| 2025–26 | 14,654 | 209.6 (ఇప్పటి వరకు) |

ఆటో నడుపుతున్న కోటేశ్వరి

❖ పథకం కింద రుణం పొందాలనుకునేవారు అప్పటికే ఇదే యూనిట్‌పై మరో బ్యాంకులో రుణం తీసుకుని ఉండకూడదు. ఎంఎస్ఈ యూనిట్లకైతే ఉద్యమ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి. వ్యాపారానికి సంబంధించిన అన్ని రకాల అనుమతులతో పాటు కేవైసీ డాక్యుమెంట్లు ఉంటే రూ.10 లక్షలలోపు రుణాలకు డిజిటల్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. వడ్డీ రేట్లు బ్యాంకు విధానాలపై ఆధారపడి ఉంటాయి. తిరిగి చెల్లించడానికి ఐదేళ్ల వరకు గడువు ఉంటుంది. లక్ష్యం మేరకు ముద్ర రుణాలు మంజూరు చేస్తూ యువత, మహిళలు సొంతంగా వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసుకుని విజయవంతంగా నడిపేలా ప్రోత్సహిస్తున్నట్లు ఎల్‌డీఎం శివకృష్ణ తెలిపారు. వేల మంది స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు.

## ఇక సమయానికి రావాల్సిందే!

ఉడ్‌నగర్, కొత్తపేట, వేటపాలెం (చీరాల అర్బన్), న్యూస్‌టుడే

జిల్లాలో ఇలా..
పంచాయతీలు 359
స్వర్ణ గ్రామాలు 428
స్వర్ణ వార్డులు 59

గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థలో ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొస్తోంది. అందులో భాగంగా వాటి పేర్లను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా మార్చేసింది. గత ప్రభుత్వం ఒక్కో సచివాలయంలో 16 మంది వరకు ఉద్యోగులను నియమించింది. సిబ్బంది చాలామంది సమయపాలన పాటించడం లేదని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. వీటి పర్యవేక్షణకు ప్రత్యేకాధికారులను నియమించింది. ప్రతి మండలానికి ఇద్దరు డిప్యూటీ ఎంపీడీవోలను కేటాయించింది. డివిజన్, జిల్లా స్థాయిలోనూ అధికారులకు బాధ్యతలు అప్పగించింది.

### రెండు పూటలా ముఖహాజరు తప్పనిసరి

స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల సిబ్బంది పనివేళల్లో ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టింది. ఉద్యోగులకు ముఖ హాజరు తప్పనిసరి చేసింది. కార్యాలయంలోనే ఆన్‌లైన్ ద్వారా ఉదయం, సాయంత్రం హాజరు వేయాల్సి ఉంటుంది. హాజరు వేయకపోతే ఆ రోజు విధులకు రానట్లే. అలాగే ఆ రోజు వేతనం నిలిపేలా విధి విధానాలను తయారు చేసింది. ఈ విషయమై జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయకర్త చెరుకూరి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో గతంలో కంటే ఉద్యోగుల్లో మార్పు వచ్చిందని, ప్రతి ఒక్కరు కచ్చితంగా హాజరు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## పేదలకు గృహ యోగం!

జిల్లా వ్యాప్తంగా 21,448 మంది అర్హులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కల సాకారం కానుంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 కింద గత ఏడాది డిసెంబరు 14 వరకు గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఇంటింటా సర్వే చేసి దరఖాస్తులు స్వీకరించి అర్హుల్ని గుర్తించారు. వీరిలో సొంత స్థలం ఉన్నవారు, స్థలం లేని నిరుపేదలు గృహ నిర్మాణ సాయం కోసం ముందుకొచ్చారు. జిల్లా వ్యాప్తంగా 15,987 మంది ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్నారు. పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణానికి రూ.2.50 లక్షల రుణ సాయం అందిస్తుండటంతో దరఖాస్తుదారుల సంఖ్య పెరిగింది. సొంత స్థలమున్న వారితోపాటు స్థలంలేని పేదలు ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపారు. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా దరఖాస్తు చేసిన వారి సంఖ్య 21,698కి చేరింది. సర్వే నిర్వహించిన గృహ నిర్మాణ సంస్థ అధికారులు 21,448 మందిని అర్హులుగా.. 250 మందిని అనర్హులుగా గుర్తించారు.

**గతంలో రూ.1.80 లక్షలే..** వైకాపా ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మాత్రమే సాయంగా అందజేసింది. చాలామంది డబ్బులు సరిపోక ఇంటి నిర్మాణం మధ్యలోనే నిలిపేశారు. కూటమి ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 కింద రూ.2.50 లక్షలు సాయంగా అందిస్తోంది. అర్హుల ఎంపిక దాదాపు పూర్తయిందని గృహ నిర్మాణ సంస్థ జిల్లా పీడీ వెంకటేశ్వరరావు తెలిపారు. స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వం నివేశన స్థలాలు మంజూరు చేసిన తర్వాత దశల వారీగా సొంతింటి కల సాకారం కానుందని వివరించారు.

స్టాళ్ల వద్ద సందర్శకులు

## ఆటవిడుపు @ సరస్

గుంటూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ. దూర ప్రాంతాల్లో ఉన్న బంధువులు సొంతూళ్లకు తిరిగొచ్చారు. అందులోనూ పిల్లలకు సెలవు లభించడంతో గుంటూరు నల్లపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన సరస్ ప్రదర్శనకు నగరవాసులు ఆటవిడుపునకు తరలివస్తున్నారు. ప్రదర్శన తిలకించేందుకు మాత్రమే కాకుండా అక్కడి ఆహార పదార్థాల రుచి చూసేందుకు, పిల్లలను కాసేపు ఆటలాడించేందుకు నగరవాసులకు సరస్ ప్రదర్శన వేదికగా నిలిచింది. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా తోడవ్వడంతో సాయంత్రం వేళ సరస్ ప్రదర్శన ప్రజలతో సందడిగా మారుతోంది. కర్నూలు జిల్లా నుంచి వచ్చిన డప్పు కళాకారుల విన్యాసాలు, విశాఖపట్నం రేడియో జాకీ సత్య, అనూష భక్తి, సినీ, జానపద గీతాలు ఆలపించారు.

**బొమ్మల కొలువు.. సంస్కృతికి నెలవు**

సంక్రాంతి వేడుకల్లో భాగంగా బాపట్లలోని పాపినేని రాధా కృష్ణమూర్తి, నాగ దేవీప్రసాద్ గృహంలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. తిరుమల కొండ, శ్రీకృష్ణ గోకులం, శ్రీరామ చరితం, వైకుంఠ ద్వారదర్శనం, స్వాతంత్ర్య సమరయోధులు, దేశ నేతల బొమ్మలు ఏర్పాటు చేశారు. స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. మూడుదశాబ్దాలుగా బొమ్మలకొలువు నిర్వహిస్తున్నామని, బొమ్మలు ఏర్పాటు చేయడానికి 20 రోజులు పట్టిందని నిర్వాహకులు తెలిపారు. – న్యూస్‌టుడే, బాపట్ల

## ధ్రువపత్రాలు సమర్పించని పాటదారుల లీజులు రద్దు

గుంటూరు, న్యూస్‌టుడే: జిల్లాపరిషత్తు యాజమాన్య పరిధిలోని కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో పడవలు, బల్లకట్లు తిప్పుకోవడానికి వేలంలో ఎక్కువ మొత్తంలో పాట పాడి సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించని లీజులను రద్దు చేస్తున్నట్లు జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025, డిసెంబరు 31న జరిగిన బహిరంగ వేలం పాటలో హెచ్చు పాటదారుల పాటలను రద్దు చేశామని పేర్కొన్నారు.

## కత్తులు కట్టనున్న కోళ్లు!

పందేలకు బరులు సిద్ధం

న్యూస్‌టుడే, బాపట్ల, వేమూరు, కొల్లూరు

సంక్రాంతి వేడుకల పేరుతో బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున కోడి పందేలు నిర్వహించడానికి బరులు సిద్ధం చేశారు. పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం వద్ద స్థానిక ప్రజాప్రతినిధి ఆధ్వర్యంలో భారీ బరి ముస్తాబైంది. వేల మంది కోడి పందేలు తిలకించేలా వేదికలు, టెంట్లు ఏర్పాటు చేశారు. వీవీఐపీలు, వీఐపీల కోసం ప్రత్యేక గ్యాలరీలు సిద్ధం చేశారు. చెరుకుపల్లి మండలం తూర్పుపాలెంలో పెద్ద బరి ఏర్పాటు చేశారు. పందెం పుంజు ధర రూ.50 వేల నుంచి రూ.లక్షన్నర పలుకుతోంది. హైదరాబాద్, చెన్నై, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు నుంచి పందెంరాయుళ్లు విడిది కేంద్రాలకు చేరుకున్నారు. భోగితో పందేలు ప్రారంభమై సంక్రాంతి, కనుమ వరకు అంటూ మూడు రోజులు పగలు, రాత్రులు నిర్వహించనున్నారు. ఇందుకు ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేసి జనరేటర్లు అమర్చారు. కోడి పందేలతో పాటు జూదం, గుండాట, మట్కా తదితర జూద క్రీడలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఎక్కువ పందేలు గెలిచిన కోడి పుంజుల యజమానులకు ద్విచక్ర వాహనాలు, కార్లు బహుమతులుగా ఇస్తామని నిర్వాహకులు ప్రకటించారు. మద్యం అమ్మకాలకూ ఏర్పాటుచేశారు. వేమూరు, చావలి, కొల్లూరు, అనంతవరం, పల్లెకోన, చుండూరులో బరులు సిద్ధం చేశారు.

వేమూరు బరి వద్ద సిద్ధం చేసిన టెంట్లు

కొల్లూరు : బరిలో తలపడుతున్న పుంజులు

### కొల్లూరులో ముందుగానే..

కొల్లూరు శివారులో ఏర్పాటు చేసిన బరిలో మంగళవారం కోడి పందేలు వేశారు. పందేల్లో పాల్గొనే వారితో పాటు వీక్షకులకూ సౌకర్యాలు కల్పిస్తామని 20 రోజుల ముందు నుంచే నిర్వాహకులు ప్రచారం నిర్వహిస్తూ వచ్చారు. కోతముక్క, గుండాట తదితర జూదాలు నిర్వహించేందుకు, మద్యం, బిర్యాని లాంటి ఆహార పదార్థాలను విక్రయించేందుకు భారీ టెంట్లు, ఫ్లడ్ లైట్లతో విడివిడిగా ఏర్పాట్లుచేశారు. పలు ప్రాంతాల్లో మంగళవారం రహస్యంగా పందేలు నిర్వహించారు.

శాసనాలతో వినోద్‌కుమార్, సాయిబాబు, విద్యాభాస్కర్

15వ శతాబ్దం నాటి తామ్ర శాసనం

## అరుదైన శాసనాల్ని సంరక్షిస్తాం : కలెక్టర్

బాపట్ల, న్యూస్‌టుడే: చెరుకుపల్లి మండలం పొన్నపల్లి అగ్రహారానికి 1404 సంవత్సరంలో సూర్య గ్రహణం సందర్భంగా బ్రాహ్మణ పండితులకు కొండవీడు రాజా పెదకోమటి వేమారెడ్డి దానం చేస్తూ తామ్ర శాసనాలు వెలువరించారని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో 15వ శతాబ్దం నాటి తామ్ర శాసనాల్ని కలెక్టర్‌కు పొన్నపల్లి విద్యాభాస్కర్, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పీసీ సాయిబాబు అందజేశారు. శాసనాల విశిష్టత వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల ప్రాంతమంతా 15వ శతాబ్దంలో కొండవీడు రెడ్డి రాజుల సంస్థానంలో ఉండేదన్నారు. పొన్నపల్లి విద్యాభాస్కర్ పూర్వీకులు పురాతన శాసనాల్ని భద్రపరిచారన్నారు. ఇవి తెలుగు, సంస్కృత భాషల్లో లిఖించి ఉన్నాయని, వీటి రచయిత శ్రీనాథుడు కావడం విశేషమన్నారు. అరుదైన శాసనాలను సంరక్షిస్తామన్నారు.

## అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

బాపట్ల, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగకు వచ్చే ప్రయాణికుల నుంచి ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు అధిక ఛార్జీలు వసూలుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీటీవో కె.పరంధామరెడ్డి అన్నారు. యాభై 50 శాతం కన్నా అదనంగా ఛార్జీలు వసూలు చేస్తే ప్రజలు ఫిర్యాదు చేయాలన్నారు. విచారణ జరిపి తక్షణమే చర్యలు చేపడతామని తెలిపారు. ఆర్టీజీఎస్ పర్యవేక్షణలో ప్రైవేటు యాప్‌లలో బస్సు ఛార్జీల్ని పరిశీలిస్తున్నామన్నారు. అధిక ఛార్జీలు, సమస్యలపై 24 గంటలు పనిచేసే హెల్ప్‌లైన్ నంబరు 92816 07001కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రైవేటు బస్సుల్లో భద్రత ప్రమాణాలు పాటిస్తున్నారా.. అగ్నిమాపక పరికరాలు పని చేస్తున్నాయా లేదా అని ఎంవీఐలు రంగారావు, కిషోర్ మంగళవారం తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేటు బస్సుల నిర్వాహకులపై జరిమానాలు విధించారు.

నిబంధనలు ఉల్లంఘనపై కేసులు.. రవాణా శాఖాధికారులు ఐదు రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీల్లో అధిక ఛార్జీలు వసూలు చేసిన రెండు బస్సులపై రూ.20 వేల జరిమానా విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన 19 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.51 వేలు జరిమానా విధించారు. ఈ నెల 18 వరకు తనిఖీలు, ప్రత్యేక పర్యవేక్షణ ప్రక్రియ కొనసాగుతుందని డీటీవో పరంధామరెడ్డి తెలిపారు.


మకరజ్యోతి దర్శనం

క్రేన్ రిలీజియస్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో శబరిమలైలో స్వామి వారు జ్యోతిరూపంలో దర్శనం ఇచ్చే రోజే గుంటూరు సంపత్‌నగర్‌లో వేంచేసియున్న "శ్రీ హరి హరసుత అయ్యప్పస్వామి వారి దేవస్థానము" నందు

ది.14-01-2026 (ఈరోజు), బుధవారము సా॥గం॥ 6-36 ని॥లకు షుమారు

"మకరజ్యోతి" ని దర్శించి స్వామివారి విశేష పూజా కార్యక్రమములు, భజన కార్యక్రమములలో పాల్గొని తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసినదిగా ప్రార్థన.
శ్రీ అయ్యప్పస్వామి భక్తిగీతాల ఆలాపన జరుగును.

స్వామివారి తిరువాభరణములు ఊరేగింపు
సా॥గం॥ 5-01 ని॥లకు క్రేన్ ఫ్యాక్టరీ నుండి బయలుదేరును.

శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానం, సంపత్‌నగర్, గుంటూరు-4. ఫోన్: 2222558

క్రేన్ రిలీజియస్ ట్రస్టు
ట్రస్టు చైర్మన్ : G.V.S.L కాంతారావు
Space Sponsored by : క్రేన్ బెటల్ నట్ పౌడర్ వర్క్స్

KALYANI ADS

ప్రకాశం జిల్లా: విష్ణుప్రియ టివిఎస్, ఒంగోలు: 7799121619 | ఎలైట్ టివిఎస్, ఒంగోలు: 7095559009 | పవిత్ర సాయి టివిఎస్, మార్కపూర్: 9440355913 | శ్రీ సాయి శ్రీనివాస టివిఎస్, గిద్దలూరు: 9394893246 | సుస్మిత టివిఎస్, మేదరమెట్ల: 9632301264 | రాణి టివిఎస్, సింగరాయకొండ: 8341785467 | జెఆర్‌ఆర్ టివిఎస్, కంభం: 7330996544 | తిరుమల సాయి టివిఎస్, దోర్నాల: 9010800500 | శ్రీ బాలాజీ టివిఎస్. పామూరు 9866643264 | వాసవి టివిఎస్, కనిగిరి: 9059723608 | సుగుణ టి.ఎస్, దర్శి 95336225588 | శ్రీ వారాహి టివిఎస్, కందుకూరు: 9010402532 | బాపట్ల జిల్లా: విష్ణు ప్రియ టివిఎస్, చీరాల: 6281023626 | శివ ప్రియ ఆటోమోటివ్స్, అద్దంకి: 9985130799 | గాయత్రి మోటార్స్, ఇంకొల్లు 9573272099 | ఎ & ఎ ఆటోమోటివ్స్, మార్టూరు: 9704663217 | సయ్యద్ మోటార్స్ బాపట్ల: 9701309789 | పవన్ ఆటోమోటివ్స్, రేపల్లె: 9885709107 | విజయ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, చెరుకుపల్లి: 9346128595 | పవన్ మోటార్స్, కొల్లూరు: 9866709107.


(c) eenadu

# ప్రమాద బాధితులకు సాయపడితే రూ.25 వేల నగదు బహుమతి

**బాపట్ల, న్యూస్‌టుడే:** రోడ్డు ప్రమాద బాధితులను తక్షణమే సాయం చేసి ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన రహ్‌వీర్ సన్మాన పత్రంతో పాటు రూ.25 వేల ప్రోత్సాహక నగదు బహుమతి అందజేస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రహ్‌వీర్‌లకు నగదు ప్రోత్సాహం, రక్షణకు సంబంధించి ముద్రించిన కరపత్రాలు, గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సాయం అందించటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రమాదం జరిగిన మొదటి గంట సమయం చాలా విలువైనదన్నారు. ఆ గంటలోపు సమీపంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య సాయం అందేలా చేస్తే ప్రమాద బాధితులను ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చన్నారు. డీటీవో పరంధామరెడ్డి, డీఎస్పీ ప్రభాకర్, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి, ఆర్డీవో విమల, ఎంవీఐలు రంగారావు, ప్రసన్నకుమారి, కిషోర్‌బాబు, వైద్యాధికారి నరేంద్రకుమార్, ఏపీ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, డీటీవో పరంధామరెడ్డి, ఎంవీఐలు రంగారావు, ప్రసన్నకుమారి

### కోడి పందేలపై నిషేధం అమలుకు ప్రత్యేక కమిటీలు

**బాపట్ల, న్యూస్‌టుడే:** హైకోర్టు ఉత్తర్వుల మేరకు సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించే కోడి పందేలపై నిషేధం అమలు చేయటానికి మండలస్థాయిలో తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, జూద క్రీడలు నిర్వహించడానికి అనుమతి లేదన్నారు. కమిటీలో తహసీల్దారుతోపాటు స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్సై, ఇన్‌స్పెక్టర్, జంతు సంక్షేమ బోర్డు ప్రతినిధి, ఇద్దరు కానిస్టేబుళ్లు సభ్యులుగా ఉంటారన్నారు. వీరితో పాటు పందేల చిత్రాలు తీయడానికి ఓ ఫోటోగ్రాఫర్‌ను నియమించుకోవాలన్నారు. కమిటీలు తమ పరిధిలో కోడి పందేలు జరగకుండా హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలన్నారు.

# రసవత్తరంగా ఒంగోలు జాతి గిత్తల బల ప్రదర్శన

**పర్చూరు, న్యూస్‌టుడే:** మండల పరిధి అన్నంబొట్లవారిపాలెంలో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతిగిత్తల బల ప్రదర్శన మంగళవారంతో రెండోరోజుకు చేరాయి. గొరంట్ల రత్తయ్య చౌదరి ప్రాంగణంలో జరుగుతున్న ఈ పోటీల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన సుమారు 14 ఎడ్ల జతలు ఆరు పళ్ల విభాగంలో పోటీపడ్డాయి. సోమవారం 4 పళ్ల విభాగంలో మొదటి బహుమతిని జె.పంగులూరు మండలానికి చెందిన గొట్టిపాటి రవికుమార్ యూత్, టీడీపీ బుల్స్ కర్నూలు జిల్లా వెంకటగిరి ఎడ్ల జత, రెండో బహుమతిని తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా మేళ్ల చెరువుకు చెందిన కొల్లా ప్రణయ్‌రెడ్డి, ప్రవళిక్ రెడ్డి ఎడ్ల జత, మూడో బహుమతిని ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథికి చెందిన బీవీఎల్‌ఎస్ హెచ్ ఎడ్ల జతలు కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన విజేతలకు జె.పంగులూరు మండలం రాంకూరుకు చెందిన కామేపల్లి తులసిబాబు బహుమతులు అందజేశారు.

ఆరు పళ్ల విభాగంలో బండ లాగుతున్న ఎడ్ల జత

## చేపల చెరువులో వృద్ధుడి గల్లంతు

**సి.ఎస్.పురం, న్యూస్‌టుడే:** చెరువులో చేపలకు మేత వేస్తూ.. ఓ వృద్ధుడు గల్లంతైన సంఘటన ప్రకాశం జిల్లా సీఎస్‌పురం మండలంలోని రేగులచెలకలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర నాయక్ తెలిపిన వివరాల మేరకు.. రేగులచెలక చెరువులో తెలాంగి ప్రాంతానికి చెందిన వారు చేప పిల్లలు పెంచుతున్నారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం కూచిపూడికి చెందిన కనుమళ్ల ప్రకాశరావు (60) కూలీగా పనిచేస్తున్నారు. ఆయన సోమవారం చెరువులో చేపలకు మేత వేసేందుకు బోటులో వెళ్లారు. మేత వేస్తున్న సమయంలో పడవకు రంధ్రం పడి మునిగి గల్లంతయ్యారు. ఎస్సై వెంకటేశ్వర్ల నాయక్ చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు.


**రేపల్లె పురపాలక సంఘము**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు**

రేపల్లె పురపాలక సంఘములో BPS & LRS, Grant, SCSP 2024-25, నాన్ ప్లాన్, SFC, మునిసిపల్ సాధారణ నిధుల నుండి 8 పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్ ఫామ్ పై షార్ట్ టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు టెండర్ల సంబంధించిన వివరములు www.apeprocurement.gov.in వెబ్ సైట్ నందు చూడవచ్చును.

| | |
|---|---|
| ఎస్టిమేట్ విలువ | : రూ.150.69 లక్షలు |
| బిడ్ డాక్యుమెంట్లు డౌన్ లోడ్ ప్రారంభం తేది | : ది.13-01-2026 సా॥గం॥03.00ల నుండి |
| బిడ్ డాక్యుమెంట్లు డౌన్ లోడ్ ముగింపు తేది | : ది.27-01-2026 సా॥గం॥03.00ల వరకు |
| బిడ్ దాఖలు ముగింపు తేది | : ది.27-01-2026 సా॥గం॥03.30ల వరకు |
| బిడ్ ఓపెన్ చేయు తేది | : ది.27-01-2026 సా॥గం॥03.40ల నుండి |

(ఆర్.ఓ.సి.నెం.416/2024/ఇ1) సం/- కమీషనర్, రేపల్లె పురపాలక సంఘము


## విద్యుత్తు టారిఫ్‌లపై ప్రజాభిప్రాయ సేకరణ

**బాపట్ల, న్యూస్‌టుడే:** రాష్ట్రంలో 2026-27 సంవత్సరంలో డిస్కమ్‌లు ప్రతిపాదించిన విద్యుత్తు టారిఫ్ ప్రతిపాదనలపై ఏపీఈఆర్సీ ఆధ్వర్యంలో ఈ నెల 20, 22, 23న బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు విద్యుత్తు శాఖ ఎస్‌ఈ ఆంజనేయులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 20న తిరుపతి, 22, 23న విజయవాడ, 27న కర్నూలులో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని వివరించారు. 27న వ్యక్తిగతంగా లేదా వీసీ ద్వారా ప్రజలు అభిప్రాయాలను విద్యుత్తు శాఖ బాపట్ల ఎస్‌ఈ కార్యాలయంలో తెలియజేసే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.

## బీసీ సంక్షేమశాఖ ప్రగతి నివేదిక

**బాపట్లటౌన్:** బీసీ సంక్షేమ శాఖలో 2024 నుంచి 2025 వరకు 9 ప్రీ మెట్రిక్ వసతి గృహాల్లో 301 మంది విద్యార్థులకు, 6 పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో 280 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించినట్లు జిల్లా బీసీ సంక్షేమశాఖ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా 10,085 మంది విద్యార్థులకు రూ.17.98 కోట్లు, 4721మంది ఈబీసీ విద్యార్థులకు రూ.9.25కోట్లు, 2268 కాపు విద్యార్థులకు రూ.4.33 కోట్లు జమ చేశారు. 2024-25 ఏడాదిలో 10వ తరగతి విద్యార్థులు 58 మంది విద్యార్థులను అందరూ ఉత్తీర్ణత సాధించారు. 21 ప్రభుత్వ బీసీ వసతి గృహాల్లో సీసీ కెమెరాలను అమర్చారు. రూ. 57.09 లక్షల విలువైన ప్లేట్లు, గ్లాసులు, రాత్రి దుప్పట్లు, బకెట్లు, కుర్చీలు, వాల్‌క్లాక్‌లు, 21 అంగుళాల టీవీలు, ఎయిర్ కూలర్ వస్తువులను ఆయా వసతి గృహాలకు పంపిణీ చేసినట్లు బీసీ సంక్షేమశాఖ తెలిపింది.

# ఆశాజనకంగా కాకర

**చినగంజాం, న్యూస్‌టుడే:** చినగంజాం మండలంలోని ఇసుక భూముల్లో కాకర సాగు ఆశాజనకంగా ఉంది. పూలవారిపాలెం, కడవకుదురు, మోటుపల్లి, రాజుబంగారుపాలెం, మున్నంవారిపాలెం తదితర గ్రామాల్లో విద్యుత్తు మోటార్ల కింద కొందరు రైతులు ఆయిల్ నుంచి పది సెంట్లు విస్తీర్ణంలో, మరికొందరు 20 సెంట్లు, అరెకరం, ఎకరం విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. 20 సెంట్లలో దుక్కి, విత్తనాలు, పందిరికి కర్రలు, ఇతర ఖర్చులు, విద్యుత్తు చార్జీలు, కుటుంబ కలిసి సుమారు రూ.5 వేల వ్యయం అవుతుంది. తర్వాత పోషణలో భాగంగా ఎరువులు వేస్తారు. విత్తనాలు నాటిన దగ్గర నుంచి 60 రోజులకు కాయలు కాయడం ప్రారంభిస్తాయి. కాయడం నుంచి నాలుగు నెలలపాటు కాయలు కోస్తారు. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే ఆరు నెలల పాటు దిగుబడి వస్తుంది.

### 20 సెంట్లలో..

రైతేరాజు

భూమిని లీజుకు తీసుకొని కాకర సాగు చేస్తున్నాం. మాకున్న 20 సెంట్లలో వేశాం. ఇప్పటికి 60 రోజులైంది. కాయలు కాస్తున్నాయి. ప్రస్తుతం కిలో ధర రూ.40 ఉంది. అన్ని ఖర్చులు పోగా నెలకు రూ.10 వేల ఆదాయం వస్తుంది. వాతావరణం బాగా ఉంటే దిగుబడులు పెరుగుతాయి. సాగు ఆశాజనకంగా, లాభదాయకంగా ఉంటుంది.

– కె.వెంకటేశ్వరమ్మ, మహిళా రైతు, పూలవారిపాలెం

# షేడ్‌నెట్‌లో క్యాబేజీ సాగు.. దిగుబడి బాగు

**మార్టూరు, న్యూస్‌టుడే:** అన్నదాతలకు అండగా నిలిచే షేడ్‌నెట్ సాగులో అంతర్ పంటగా చేపట్టిన ఉద్యాన సాగు లాభదాయకంగా ఉండటంతో రైతుల చూపు ఆ వైపు మళ్లింది. మార్టూరు మండలంలో షేడ్‌నెట్‌లు విస్తారంగా ఉన్నాయి. ఖరీఫ్‌లో మిరప, క్యాప్సికమ్, వంగ, టమాటా వంటి నారు మడులు పెట్టిన రైతులు ప్రస్తుతం నెట్‌లో క్యాబేజీ, కీరదోస రకాలను అంతర్ పంటలుగా సాగు చేస్తున్నారు. అందులో క్యాబేజీ లాభదాయకంగా ఉందంటున్నారు. మొత్తం 120 రోజుల పంట కాలంలో కూలీల వ్యయం, పురుగు మందుల పిచికారీ, ఇతర వాటికి ఎకరాకు రూ.50 వేలు అవుతోంది. రూ.1.50 లక్షల ఆదాయం రానుందని రైతులు చెబుతున్నారు.

### 10 టన్నులకు పైగా దిగుబడి

నారు పెంపకం పూర్తవడంతో నెట్‌ని శుభ్రంగా ఉంచేందుకు అంతర పంట కింద క్యాబేజీ, కీరదోస సాగు చేస్తున్నాను. ఎకరాకు రూ.50 వేలు వెచ్చించగా దిగుబడులు ఆశించిన స్థాయిలో కనిపిస్తున్నాయి. ప్రస్తుతం కిలో క్యాబేజీ ధర మార్కెట్‌లో రూ.15 పలుకుతోంది. పంట 10 టన్నులకు పైగా దిగుబడి వస్తుంది. పంట కాలం 100-120 రోజులకు చేరడంతో కొంతమేర కోతకు వచ్చింది. సాగు ఆశాజనకంగా ఉంది.

– వసంతరావు, షేడ్‌నెట్ రైతు, మార్టూరు

# కొబ్బరి తోటల విస్తరణకు ప్రాధాన్యం

విజయవాడ కేంద్రంగా కొబ్బరి బోర్డు కొనసాగుతున్నా.. తెలంగాణలోనూ కొబ్బరి తోటల విస్తరణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని కొబ్బరి అభివృద్ధి మండలి (సీడీబీ) ఉప సంచాలకుడు డాక్టర్ మంజునాథరెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో కొత్తగా 500 హెక్టార్లలో కొబ్బరి తోటలు విస్తరించాలని ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. అశ్వారావుపేటకు శుక్రవారం వచ్చిన ఆయన 'న్యూస్‌టుడే'తో ముచ్చటించారు. ఆ వివరాలు మీ కోసం..

అశ్వారావుపేట, న్యూస్‌టుడే

సీడీబీ ఉప సంచాలకుడు మంజునాథరెడ్డి

### హెక్టారుకు రూ.56 వేల రాయితీ

కొబ్బరి తోటలు సాగు చేసే రైతులకు హెక్టారుకు రూ.56వేల రాయితీని సీడీబీ అందజేస్తుంది. ఒక్కో రైతుకు రెండు హెక్టార్ల వరకు రాయితీ లభిస్తుంది. ఆరునెలల వయసున్న తోటల నుంచి కొత్తగా తోటల పెంపకానికి సిద్ధమవుతున్న రైతులందరూ అర్హులే. కొత్తగా తోటలు వేసేవారు మొక్కలు నాటి క్షేత్రంలో జియోట్యాగ్ ఫొటోతో దరఖాస్తుకు జతపరచాలి. కొబ్బరి నర్సరీల ఏర్పాటుకూ సీడీబీ రాయితీ ఇస్తుంది. ఒక్కో నర్సరీలో గరిష్ఠంగా 10వేల మొక్కలు పెంచుకోవచ్చు. ఒక్కో మొక్కకు రూ.22 రాయితీ వర్తిస్తుంది.

### అందుబాటులో బీమా పథకం

కొబ్బరి బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. కేరా సురక్ష పథకం కింద రైతుకు రూ.143, కూలీకి రూ.143 కలిపి ప్రమాద బీమా ప్రీమియం చెల్లిస్తే సీడీబీ రూ.813 భరిస్తుంది. ప్రమాదంలో మృతిచెందితే బాధిత కుటుంబాలకు రూ.7లక్షల చొప్పున పరిహారం అందుతుంది. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు రూ.3లక్షలు, పెద్ద పరిశ్రమలకు 25 శాతం లేదా రూ.3కోట్ల వరకు రాయితీ పొందే వీలుంది. ఉద్యాన శాఖ ద్వారా అంతరపంటల సాగు, బిందు సేద్యం పరికరాలకూ సాయం పొందొచ్చు.

## బొప్పాయిలో పండు ఈగ నివారణ



**పొన్నూరు, న్యూస్‌టుడే:** బొప్పాయిలో పండు ఈగ నివారణకు ఉద్యానశాఖ విస్తరణాధికారి ఎం.శ్రేయ సూచనలు చేశారు. బొప్పాయిలో కాయలు పక్వానికి వచ్చాక పండు ఈగ ఆశించి నష్టాన్ని కలగజేస్తుంది. తల్లి ఈగ గోధుమ రంగు కలిగి ఉంటుంది. దానికి పారదర్శకమైన రెక్కలు ఉంటాయి. తల్లి ఈగ సూది లాంటి మొనను కాయల చర్మం కిందకు చొప్పించి గుడ్లను గుంపులు గుంపులుగా పెడుతుంది. ఈ గుడ్లు 3, 4 రోజుల్లో పొదిగి చిన్న లార్వాలుగా వృద్ధి చెందుతాయి. ఇవి కాయలోని గుజ్జును తినేయడంతో అవి మెత్తబడి కుళ్లిపోతాయి. దీని నివారణకు తోటలను శుభ్రంగా ఉంచుకోవాలి. చెట్లపైన మిగిలిన పండ్లను ఏరి నాశనం చేయాలి. మిథైల్ యూజినాల్ ఎర బుట్టను ఉపయోగించి ఆకర్షితమైన మగ పురుగులను నాశనం చేయాలి.

# పశుగ్రాసం పెంచుదాం.. రాయితీ పొందుదాం..

**చర్లగుడిపాడు(గురజాల గ్రామీణ), న్యూస్‌టుడే:** కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధిని ప్రోత్సహిస్తోంది. పశుగ్రాసం కొరత వల్ల పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గి, రైతులు నష్టపోతున్నారు. దీన్ని అధిగమించడానికి బహువార్షిక పశుగ్రాస పథకాన్ని సర్కారు అమలు చేస్తోంది. దీనికి జాతీయ ఉపాధి హామీ జాబ్‌కార్డు, పొలం, నీటి వసతి ఉన్నవారు అర్హులు. ఒక్కో రైతుకు 50 సెంట్ల వరకు పశుగ్రాసం సాగుకు అనుమతి ఉంది. అయిదెకరాల్లోపు భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు అర్హులు. ఆధార్, రేషన్ కార్డు, భూమి పత్రాలు, బ్యాంకు ఖాతా పాసు పుస్తకం ఉండాలి. అవసరమైన సామగ్రి కొనుగోలుకు నగదు, కూలీల వేతనాలను ప్రభుత్వం చెల్లిస్తోంది. ఆసక్తి ఉన్న రైతులు ఎంపీడీవోకు దరఖాస్తు చేసుకోవాలి. అనంతరం ఉపాధి ఏపీవో క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత సాంకేతిక సహాయకుడు అంచనాలు తయారు చేస్తారు. దరఖాస్తుదారుడికి పశువులు ఉన్నదీ లేనిదీ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పనిచేసే సచివాలయ ఉద్యోగి నిర్ధారిస్తారు. అనంతరం నిధులు మంజూరు చేస్తారు. పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దైద పశు వైద్యురాలు ఉమామహేశ్వరి చెప్పారు. పల్నాడు జిల్లాలో గేదెలు, దున్నలు 465046, ఆవులు, ఎద్దులు 65072 ఉన్నాయి.

మాడుగులలో సాగవుతున్న పశుగ్రాసం

**పశుగ్రాసం పెంపకం.. లభించే పూర్తి రాయితీ (రూపాయల్లో)**

| విస్తీర్ణం (సెంట్లలో) | ప్రభుత్వ ఆర్థిక సాయం |
|---|---|
| 50 | 32,992 |
| 40 | 26,394 |
| 30 | 19795 |
| 20 | 13,195 |
| 10 | 6,559 |


EENADU Classifieds

BUSINESS SERVICES

**బంగారం బ్యాంకులలో/** ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

**మద్యపానం మానేయడం** ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. గుంటూరు:- మాధవి గ్రాండ్ లాడ్జి ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 1, 15 తేదీల్లో లాడ్జిలో మందులు.

REAL ESTATE

FLAT FOR SALE

INNER RING ROAD

**ఇన్నర్ రింగ్** రోడ్, ఫేజ్- 2, లోటస్ అపార్ట్‌మెంట్, శ్రీ కన్వెన్షన్ దగ్గర, మెయిన్ రోడ్, 3,000 S.Ft. ఫ్లాట్ అమ్మకం. ఫుల్ ఫినిష్డ్. 94402 60714.

VIDYANAGAR

**విష్ణునగర్ 3వలైను** శ్రీశ్రీనివాసం 3 B/R 2300 sft. శ్రీహరివాసం E-1250 w-1225ఫుల్ ఫినిష్డ్ రెడీటు ఆక్యుపై 9704139333, 9855700115.

GENERAL

సంక్రాంతి శుభాకాంక్షలతో...
అతితక్కువ ధరలకే
గృహప్రవేశానికి సిద్ధంగా
2&3 BHK FLATS

Sri Sai Fortune Heights
❖ క్వాలిటీ కన్‌స్ట్రక్షన్
❖ 100% వాస్తు ❖ 8 లిఫ్టులు
❖ సెమీ & ఫుల్ ఫినిష్డ్
❖ స్పాట్ రిజిస్ట్రేషన్
❖ బ్యాంక్ లోన్ సౌకర్యం
NAVAYUGA ADS
హౌసింగ్ బోర్డ్ కాలనీ ఎదురు, నల్లపాడు రోడ్డు, గుంటూరు.
9440 777 999, 99499 29060

**గుంటూరు బుడంపాడులో** 1074S.Ft. 2 BHK కొత్తఫ్లాట్ 42ల 1000S.Ft కొత్త ఫ్లాట్22ల & కంతేరు CRDA గజం23 వేలు. ✆ 99669 60009.

LAND FOR SALE

GENERAL

**గుంటూరు చిలకలూరుపేట** NH మెయిన్‌రోడ్డు, చౌడవరం, SBI బ్యాంక్‌సైడ్, Nr. RVR ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగా 2 ఎకరాలు అమ్మకం. 8309494629.

PLOT FOR SALE

INNER RING ROAD

**రెసిడెన్షియల్ జోన్‌గా** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మన GMC పరిధిలో ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 నందు భాష్యం ఇంటర్నేషనల్ స్కూల్, నారాయణ, NRI, SR, సంకల్ప కాలేజీలకు అతిచేరువలోను మరియు అమరావతి రోడ్, పొన్నెకల్లు నందు రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు బాగా రీజనబుల్ ధరలో కలవు. ✆ 7799334555.

SATTENAPALLI

**అమరావతి ORR** దగ్గరగా, సత్తెనపల్లి పట్టణంలో CRDA, RERA అప్రూవ్డ్‌తో, మంచినీటి భూగర్భ జలాలలో, 80% లోన్ సౌకర్యంతో కల ప్లాట్లు అమ్మ బడును. Cont: 9912353046.

TENALI

**తెనాలిలో 2** లేదా 3 లక్షలకే స్థలం, 6 లక్షలకే 185 గజాల్లో 2BR ఇల్లు మీసొంతం. మిగిలినది బ్యాంక్ లోన్‌ద్వారా చెల్లించండి. ✆ 76739 30924.

GENERAL

**Plot for** Sale. గుంటూరు సిటీ, గోరంట్ల, తూర్పు బజారు, బృందావనం వెంచర్, వెస్ట్ ఫేసింగ్ చ.గ. 204 లు ప్లాటు అమ్మబడును. సం|| 9000204179.

**తారురోడ్డుని ఆనుకుని** 30అ|| రోడ్లతో వెంచర్ 100 చ||గ|| రూ.1లక్ష మాత్రమే. ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న దొనకొండలో స్పాట్ రిజిస్ట్రేషన్. ✆83175 28192.

**తెనాలి నాజరుపేట** Opp: వార్డు సచివాలయం, N/F 435 Sq.Yds (31X126). Spot Registration. ✆: 99511 29325, 94418 82620.

**VJA బందర్** హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ప్లాట్స్ & 195గ|| 2BHK 67L నుండి సేల్. ✆ 95427 56666.

**అమరావతి రాజధానిలో** 12సె, సె. 2 L 24 L కూలింగ్ పోతే 150గ||, పోకపోతే CRDA నాన్స్ తో 250 గ||, 4 LK కమిషన్ ఎ.32 L. 9490449486.

**సంక్రాంతి బంపర్** ఆఫర్స్ ఇంటిస్థలాలు 111గజాలు 1లక్ష మాత్రమే. ఇండ్లకు అతిదగ్గరలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన ప్రదేశం. ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే. ✆: 63043 73193.

**సంక్రాంతి ఆఫర్:** రిజిస్ట్రేషన్ ఫ్రీ. గుంటూరు-Hyd హైవేఫేసింగ్ మేడికొండూరులో గేటెడ్‌కమ్యూనిటీ వెంచర్‌లో CRDA&RERA అప్రూవ్డ్‌తో రెసిడెన్షియల్ ప్లాట్లు గజం 11వేలకే. 7416161625.

LEASE/ RENT

GENERAL

**గుంటూరు సాంబశివపేట,** 2వలైనులో 1st&2nd ఫ్లోర్ బిల్డింగ్ ప్రతి ఫ్లోర్ 1400 S.Ft. క్లినిక్/ ఆఫీస్‌లకు లీజ్ లేదా అద్దెకు ఇవ్వబడును. 9963865994.

JOBS

**Wanted** Counselors, Psychologists (Jr & Sr) to Work in NGO @ Benj Circle, Vijayawada. Contact: 6304328479.

**Walk-In** Interviews for Sales relationship Managers Fresher/Exp. Jayalakshmi Nexa Auto Nagar, Guntur, Whatsapp: 9100787054.

**ఒంగోలులో రియల్** ఎస్టేట్ అప్రూవల్ వెంచర్‌లో మార్కెటింగ్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్లతోపాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్ 98660 94114.

**లాం, జొన్నలగడ్డ** గ్రామము శ్రీ కృష్ణా లైటింగ్ & DJ దగ్గర పనిచేయుటకు టెక్నీషియన్ కావలెను. రూమ్ వసతి కలదు. 99512 52932.

**గుంటూరు సిటీ,** న్యాయవాది గారి ఆఫీసు నందు ఇంగ్లీష్ మరియు తెలుగు కంప్యూటర్ వర్క్ చేయుటకు స్టాఫ్ కావలెను. సం.90320 61847.

**బుడంపాడు బైపాస్‌లోఉన్న** హాస్పిటల్‌లో పనిచేయుటకు ఆయమ్మలు, వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం 13, 14 వేలు. 4సెలవులు. Ph: 9390304288, 9121014216.

HOSPITALITY

**గుజరాత్ బరోడా** సిటీలో ఆంధ్ర హోటల్ కొరకు ఆంధ్ర టిఫిన్స్ & మీల్స్ వంట అనుభవం ఉన్న కుక్ కావలెను. ఫోన్: 07069101665.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541


# రైతుల పండగ సంక్రాంతి: ఎమ్మెల్సీ

**పర్చూరు, న్యూస్‌టుడే :** సంక్రాంతి అంటేనే రైతుల పండగ అని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. మంగళవారం అన్నంబొట్లవారిపాలెంలో అప్పలనేని రంగయ్య ప్రాంగణంలో గొట్టిపాటి హనుమంతరావు మెమోరియల్ 38వ జాతీయస్థాయి బండ లాగు ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ఆయన ప్రారంభించారు. రైతులు ఎడ్లను ఎంతో ప్రేమ, అభిమానంతో పోషిస్తున్నారన్నారు. ఆరుగాలం శ్రమించి పంట చేతికి వచ్చి ఆనందంతో చేసుకునే అతిపెద్ద పండుగ సంక్రాంతి అని, రైతులను ప్రోత్సహించేందుకు బల ప్రదర్శనలు నిర్వహించటం అభినందనీయమన్నారు. తొలి రోజు రాష్ట్ర నలుమూలల నుంచి సబ్ జూనియర్స్ విభాగంలో 10 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. 18వ తేదీ వరకు పోటీలు జరుగుతాయని సర్పంచి నెల్లూరు రామారావు తెలిపారు.

పోటీలు ప్రారంభిస్తున్న మర్రి రాజశేఖర్

# పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలి

**వాడరేవు (చీరాల గ్రామీణం):** సముద్ర స్నానాలు ఆచరించే సమయంలో హఠాత్తుగా మనుషుల్ని లోపలకు లాక్కెళ్లే రిప్ కరెంట్స్‌తో పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని కొత్తపట్నం మెరైన్ సీఐ రమేష్ హెచ్చరించారు. చీరాల మండలం వాడరేవు, వేటపాలెం మండలం రామాపురం బీచ్‌లను ఆయన తన సిబ్బందితో మంగళవారం పరిశీలించారు. తీరం వద్ద పర్యాటకులతో మాట్లాడుతూ.. లోతుకు వెళ్లకుండా ఒడ్డున, సురక్షితంగా స్నానం పూర్తి చేసి వెనక్కు రావాలన్నారు. చీరాల ప్రాంతంలో ఈమధ్య అధికంగా రిప్ కరెంట్స్ కనిపిస్తున్నాయని, వీటి వల్ల చాలా ప్రమాదం ఉందని హెచ్చరించారు. తరచూ వచ్చే తుపాన్ల వల్ల తీరాల వద్ద గుంతలు ఏర్పడి నీరు సుడులు తిరుగుతూ లోతుకు వెళ్లి స్నానాలు చేసే వారి ప్రాణాలు తీస్తాయని వివరించారు. సెల్ఫీ మోజులో పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని యువతకు సూచించారు. గజ ఈతగాళ్లు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్సై రాజేష్, ఇతర సిబ్బంది ఉన్నారు.

వాడరేవు తీరం వద్ద పర్యాటకులతో మాట్లాడుతున్న మెరైన్ సీఐ రమేష్

# జనగణనకు పక్కాగా ఏర్పాట్లు

**బాపట్ల, న్యూస్‌టుడే:** జిల్లాలో జనగణనకు పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఇన్‌ఛార్జి సీఎస్ ఎస్ఎస్‌రావత్ అమరావతి నుంచి నిర్వహించిన వీసీలో కలెక్టరేట్ నుంచి ఆయన పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ శివారు గ్రామాలను పురపాలక సంఘంలో విలీనం చేయటాన్ని వ్యతిరేకిస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారన్నారు. ప్రస్తుతం పిటిషన్లు కోర్టు విచారణలో ఉన్నాయన్నారు. అలాంటి గ్రామాల్లో జనగణనను మండల పరిధిలోని చేయాలని కలెక్టర్ సూచించారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, సీపీవో షాలెంరాజు పాల్గొన్నారు.

### కేపీఐ డేటా ఎంట్రీలో నిర్లక్ష్యం తగదు

**బాపట్ల, న్యూస్‌టుడే:** కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్లో అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేపీఐ డేటా ఎంట్రీలో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన టైమ్‌లైన్‌ను పాటించని శాఖాధిపతులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుంచి మండలం, డివిజన్, జిల్లా వరకు డేటాను సకాలంలో సక్రమంగా ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రతి నెలా 8 లోపు డేటా నమోదు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

తహసీల్దార్‌తో మాట్లాడుతున్న వినోద్ కుమార్

### కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నగరం, న్యూస్‌టుడే:** కలెక్టర్ వినోద్‌కుమార్ నగరం తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూములకు సంబంధించి రీసర్వే రికార్డులను పరిశీలించారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రికార్డులు భద్రపరచిన గది, రికార్డుల వివరాలను తహసీల్దార్ నాంచారయ్యను అడిగి తెలుసుకున్నారు. మీ సేవ కేంద్రంలో సిబ్బంది పనితీరును నేరుగా పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో రామలక్ష్మి, సీఐ సురేష్, ఎస్సై భార్గవ్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు

**బాపట్ల:** వేమూరు మండలం పెరవలిపాలెంలో రైతు జవ్వాజీ వెంకటేశ్వరరావు భూమి సర్వే చేయటానికి రూ.4 వేలు లంచం తీసుకుంటూ 2023 జులై 1న అప్పటి గ్రామ సర్వేయరు షేక్ షబ్బీర్ హుస్సేన్ అనిశా అధికారులకు చిక్కాడు. రైతు నుంచి లంచం డిమాండ్ చేసిన కేసులో గ్రామ సర్వేయరుతో పాటు అప్పటి మండల సర్వేయరు యేమినేని గోపీచంద్, తహసీల్దారు శ్రవణ్ కుమార్ పాత్ర ఉన్నట్లు తేల్చారు. అనిశా అధికారుల విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ముగ్గురిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవటానికి అనుమతి ఇస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ అధికారులపై క్రమశిక్షణ చర్యల నిమిత్తం విచారణ అథారిటీ ముందు కేసు వివరాలు సమర్పించే బాధ్యతను గుంటూరు అనిశా ఇన్‌స్పెక్టర్ వి.సురేష్‌బాబుకు అప్పగించారు.

## రోడ్డు ప్రమాదంలో విలేకరి దుర్మరణం

ప్రశాంత్

**కర్లపాలెం:** రోడ్డు ప్రమాదంలో ఓ పత్రికలో జిల్లా విలేకరిగా పనిచేస్తున్న కాగిత ప్రశాంత్(38) దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. నర్రావారిపాలేనికి చెందిన ప్రశాంత్ కర్లపాలెం పంచాయతీ ఉమ్మారెడ్డినగర్‌లో ఉంటున్నాడు. ద్విచక్ర వాహనంపై బాపట్ల నుంచి సోమవారం అర్ధరాత్రి ఇంటికి వస్తుండగా నల్లమోతువారిపాలెం సమీపంలో వెనుక నుంచి వస్తున్న కంటెయినర్ ఢీకొంది. ఘటనలో అతనికి తీవ్రగాయాలవగా బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ప్రశాంత్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు.

### బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

**వెన్‌కాబ్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 159, రిటైల్ ధర - 186, చికెన్ విత్‌స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్ - 307.

**కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

**అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 173, 182, 193 చికెన్ విత్ స్కిన్ - 336 చికెన్ స్కిన్‌లెస్ - 346.


91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 - ఉ. 11 |
| నువ్వా నేనా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| లైట్ తీస్కో | సా. 5 - రా. 9 |
| సరదాగా కాసేపు | రా. 9 - రా. 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 12 - తె. 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297


## ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**బాపట్లటౌన్, న్యూస్‌టుడే:** ఒంగోలులోని లీగల్ సర్వీసెస్ అథారిటీ యూనిట్‌లో ఖాళీ పోస్టుల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మొదటి అదనపు జిల్లా జడ్జి రాజ్యలక్ష్మీ తెలిపారు. ఎస్ఎస్‌సీ అర్హతతో రికార్డు అసిస్టెంట్ 3 పోస్టుల్లో ఒకటి ఎస్సీ కేటగిరి, మిగిలిన రెండు ఓసీ కేటగిరి. గ్రాడ్యుయేషన్ అర్హతతో ఫ్రంట్ ఆఫీసర్ కో-ఆర్డినేటర్(ఓసి) ఒక పోస్టు, డేటా ఎంట్రీ ఆపరేటర్ (ఓసీ) పోస్టు ఒకటి ఉన్నట్లు ఆమె తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు గ్రాడ్యుయేషన్ ఉండి కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు టైపింగ్, ఎంఎస్ ఆఫీస్ లాంటి వాటిల్లో మూడేళ్ళ అనుభవం ఉండాలి. అర్హులైన అభ్యర్థులు ఈనెల 27లోపు రిజిస్టర్ పోస్టుద్వారా ఛైర్‌పర్సన్ కమ్ ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రకాశం జిల్లా కోర్టు ఒంగోలుకు పంపాలని ఆమె తెలిపారు.


ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589


(c) eenadu

# బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

## 21న గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరం

**రేపల్లె అర్బన్:** రేపల్లె ఎంసీఏ హాల్లో ఈ నెల 21న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పేర్లు నమోదు చేయించుకున్న బాలికలు ఆధార్‌కార్డుతోపాటు తల్లిదండ్రులను తీసుకురావాలన్నారు. క్రమసంఖ్య 1 నుంచి 550 వరకు ఉదయం, 551 నుంచి 1137 వరకు మధ్యాహ్నం రావాలని సూచించారు.

## నేడు గోదాదేవి కల్యాణోత్సవం

**అల్లూరు(పిట్టలవానిపాలెం):** అల్లూరు శ్రీలక్ష్మీ నరసింహాస్వామి, చందోలు చెన్నకేశవస్వామి, ఖాజీపాలెం కోదండరామస్వామి దేవస్థానం, పిట్టలవానిపాలెం సీతారామాలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం గోదాదేవి అమ్మవారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. అనంతరం గోదాదేవి రంగనాయకుల గ్రామోత్సవం జరుగుతుందన్నారు.

## వెల్లటూరులో బొమ్మల కొలువు

**వెల్లటూరు(భట్టిప్రోలు), న్యూస్‌టుడే:** వెల్లటూరులో సంక్రాంతి పురస్కరించుకొని నంబూరు రామ్మోహన్, పద్మజ గృహంలో మంగళవారం బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. వివిధ రకాల బొమ్మలను అమర్చి ప్రత్యేక పూజలు చేశారు.

### మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: ? ఖాజీపాలెం పంచాయతీ పరిధి మసీదు వీధిలో రహదారి పక్కనే వ్యర్థాలు వేస్తున్నారు. **-కరీముల్లా, ఖాజీపాలెం** ✔ పరిశీలించి వ్యర్థాలను తొలగించి సమస్య లేకుండా చేస్తాం. **-ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి, ఖాజీపాలెం**

## మానవసేవే మాధవసేవ

**బాపట్ల వెస్ట్:** పేదలకు సాయం చేసి ఆదుకోవడం ద్వారా నిజమైన సంతృప్తి లభిస్తుందని బాపట్ల ఎద్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. గొర్ల విక్టరీ సామ్రాజ్యం ట్రస్టు ఆధ్వర్యంలో అధ్యక్షుడు గొర్ల శ్రీనివాసరావు పేదలకు దుప్పట్లు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మానవసేవ మాధవసేవతో సమానమన్నారు. ఎంఈవో ఏడుకొండలు, విశ్రాంత ప్రిన్సిపల్ శ్యామ్ లివింగ్‌స్టన్, సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, మాజీ కౌన్సిలర్ పులి వాసు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

# పండగొచ్చె.. సంబరాలు తెచ్చె..

గూడవల్లిలో భోగి మంట

కనగాల, తుమ్మలపాలెం (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: సంక్రాంతి పురస్కరించుకుని గ్రామాల్లో సందడి నెలకొంది. ఉద్యోగ, వ్యాపార రీత్యా వివిధ ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్న వారు, ఇతర దేశాల్లో నివసిస్తున్న కొందరు తమ సొంతూర్లకు రావడంతో పండగ వాతావరణం కనిపిస్తోంది. హరిదాసుల కీర్తనలు ఆకట్టుకుంటున్నాయి. గంగిరెద్దుల విన్యాసాలు అలరిస్తున్నాయి. ప్రతి ఇంటి ముందు గొబ్బెమ్మలు, రంగవల్లులతో ముంగిళ్లు కనువిందు చేస్తున్నాయి. పూర్వ విద్యార్థులు ఏళ్ల తర్వాత కలుసుకుని ఆత్మీయత చాటుతున్నారు. ముగ్గుల పోటీలు, క్రీడా పోటీలతో గ్రామాల్లో కోలాహలం నెలకొంది. బాలలు గాలిపటాలు ఎగురవేస్తూ సందడి చేస్తున్నారు. పిండి వంటల ఘుమఘుమలు ఆస్వాదిస్తున్నారు. భోగి పురస్కరించుకుని బుధవారం చిన్నారులకు భోగి పండ్లు పోయడానికి తల్లిదండ్రులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**వేమూరు:** వేమూరులో తెదేపా ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలకు ముగ్గులు, పిండివంటల పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మహిళలు కోలాటమాడారు. కోడిపుంజులు, పొటేళ్లను ప్రదర్శనలో ఉంచారు. హరిదాసు పాటలు సంక్రాంతిని గుర్తు చేశాయి. ముందుగా ఎమ్మెల్యే ఆనంద బాబు ప్రధాన కూడలి నుంచి సభావేదిక వద్దకు ఎద్దుల బండిపై వచ్చారు. ఎమ్మెల్యే ముగ్గులను తిలకించి, పిండివంటలు రుచిచూశారు. అంగన్‌వాడీ చిన్నారులకు భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం వేడుకల వద్ద భోగిమంటలు వేశారు. తెదేపా నేత జె.విజయబాబు, వేమూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి.పూర్ణకుమారి, వైస్ ఛైర్మన్ ఎ.కిశోర్, తదితరులున్నారు.

ఎద్దుల బండిపై వస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరులో మహిళల కోలాటం

లక్ష్మీదేవి ముగ్గు

### గాలిపటాలతో చిన్నారుల సందడి

ఆరుంబాక (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: ఏపీ సీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ అధ్యక్షతన గాలిపటాలు పోటీలు నిర్వహించారు. మండలంలోని ఆరుంబాక పంచాయతీ పరిధి, కామినేనివారిపాలెం వద్ద మంగళవారం పోటీలు నిర్వహించగా పరిసర ప్రాంతాల నుంచి బాలలు గాలిపటాలతో హాజరయ్యారు. కె.ఢమరుక్‌నాథ్ ప్రథమ స్థానంలో నిలవగా, జె.ఏడుకొండలు, కె.దినేష్ తరువాతి స్థానాల్లో నిలిచారు. ఏపీ సీపీఎస్ రాష్ట్ర కౌన్సిలర్ ఏ.శ్రీనివాసరావుతో కలిసి మురళీమోహన్ బాలలకు బహుమతులు అందించారు. నేడు చిన్నారులకు స్లో సైక్లింగ్ పోటీలు ఉంటాయని తెలిపారు.

## సంక్రాంతి వేడుకలు నిర్వహించండి

**గుళ్లపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ):** సమరసత సేవా ఫౌండేషన్, తితిదే ఆధ్వర్యంలో బీసీ, ఎస్టీ, మత్స్యకార కాలనీల్లో నిర్మించిన ఆలయాల వద్ద సంక్రాంతి వేడుకలు నిర్వహించాలని ఫౌండేషన్ జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ చెప్పారు. సంక్రాంతి మూడు రోజులు ఆలయాల వద్ద భోగి మంటలు వేయాలని, చిన్నారులకు భోగిపండ్లు పోయాలని సూచించారు. పండగరోజు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించాలన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించాలన్నారు.

## రైతులకు మేలు చేసే యాప్

**నడింపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే:** వ్యవసాయంలో రైతులకు మేలు చేసేలా ప్రభుత్వం నూతనంగా ఏపీఏఐఎంఎస్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని ఏవో ఫరూక్ అన్నారు. పొలం పిలుస్తోందిలో భాగంగా మంగళవారం మండలంలోని పొన్నపల్లి, నడింపల్లిలో ఆయన రైతులతో సమావేశాలు నిర్వహించారు. యాప్ ద్వారా రైతుల వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఎప్పటికప్పుడు పంట దిగబడుల ధరలను తెలుసుకోవచ్చన్నారు. సాగులో పంటలను ఆశించే చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు తెలుసుకునేలా మేలు చేస్తుందన్నారు. ఏఈవో రామకృష్ణ, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## వంతెనపై పేరుకున్న ఇసుక తొలగించండి

**కొండుబొట్లవారిపాలెం (బాపట్లటౌన్):** మండల పరిధిలోని హైదరపేట నల్లమడవాగు వంతెనపై ఇసుక పేరుకుపోయింది. దీంతో ద్విచక్ర వాహనదారులు జారి పడిపోతున్నారు. ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వంతెనపై పేరుకుపోయిన ఇసుకను తొలగించాలని వారు కోరుతున్నారు.

## నాలుగు నెలలుగా రేషన్ ఇవ్వడం లేదు

**నగరం, న్యూస్‌టుడే:** నాలుగు నెలలుగా రేషన్ ఇవ్వడం లేదని నగరం గ్రామానికి చెందిన యరగళ్ల బసవపున్నమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. 80 ఏళ్ల వయసులో రేషన్ కోసం గ్రామంలోని డీలర్ల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని వాపోతోంది. అధికారులు స్పందించి రేషన్ ఇప్పించాలని కోరుతోంది. ఈ విషయమై వీఆర్వో శ్యామ్ మాట్లాడుతూ డీలర్‌తో మాట్లాడి బసవపున్నమ్మ ఇంటికి రేషన్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

యరగళ్ల బసవపున్నమ్మ

## కోడి పందేలు.. బుల్లెట్ బహూకరణ

**కొల్లూరు, న్యూస్‌టుడే:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా కొల్లూరులో ఏర్పాటు చేసిన బరిలో నిర్వాహకులు ముందుగా ప్రకటించిన మేరకు తొమ్మిది కోడి పందేల్లో వరుసగా ఐదు పందేలను మంగళవారం గెలుచుకున్న కృష్ణా జిల్లా కనిగిర్లంకకు చెందిన ఓ వ్యక్తికి బుల్లెట్ బహుమానంగా దక్కింది. ఇదే బరిలో నిర్వాహకులు ఓ కారుతో పాటు రెండు బుల్లెట్లు, యూనికార్న్ ద్విచక్ర వాహనాలను కోడి పందేల్లో విజేతలకు బహుమతులుగా ప్రకటించారు.

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**పొన్నపల్లి (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే:** మండలంలోని పొన్నపల్లిలో పీటా పోతురాజు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దొంతిబోయిన సునీత తొలిస్థానంలో నిలిచి రూ.30వేల వాషింగ్ మెషిన్ దక్కించుకుంది. లక్ష్మి మంగమ్మ, కుక్కల నాగలక్ష్మి ద్వితీయ, తృతీయస్థానంలో నిలిచి మిక్సీ, స్టాండ్ ఫ్యాన్‌లను సొంతం చేసుకున్నారు. నిర్వాహకుడు పీటా మోహన్, నేతలు డి.సుబ్బారెడ్డి, దుండి శ్రీనివాసరెడ్డి, డి.ప్రసాద్‌రెడ్డి, తదితరులు బహుమతులు అందజేశారు.

విజేతలతో మోహన్, సుబ్బారెడ్డి తదితరులు

### భట్టిప్రోలులో..

**భట్టిప్రోలు, న్యూస్‌టుడే:** సంక్రాంతి పురస్కరించుకొని భట్టిప్రోలులో పద్మశాలీయ యువజన సంఘం, కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. మహిళలు రంగురంగులతో ముగ్గులను గీశారు. తెలుగు సంప్రదాయం కనిపించేవిధంగా ముగ్గులను వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు జడ్పీటీసీ సభ్యురాలు ఉదయభాస్కరి బహుమతులు అందించారు. కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీలో వెల్లటూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ యర్రంశెట్టి కర్ణశ్రీనివాసరావు, కాపు సంఘం నాయకులు కలిసి బహుమతులు పంపిణీ చేశారు.

భట్టిప్రోలులో..

**ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం):** సంక్రాంతి సందర్భంగా ఖాజీపాలెం యెన్నాడమ్మ ఆలయం వద్ద బుధవారం భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. భాజపా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పరిమి మనోహరిని విజేతలకు బహుమతులు అందజేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసరాజు, చందోలు లింగోద్భవ క్షేత్రం, చెన్నకేశవస్వామి దేవస్థానం ఛైర్మన్‌లు సాయిబాబా, ఎండూరి సాయిగుప్తా, మాజీ సర్పంచి మంతెన శ్రీదేవి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, సాంబశివరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నా విజయవంతం చేయండి

**భట్టిప్రోలు, న్యూస్‌టుడే:** చేనేత పరిశ్రమ రక్షణ కోసం ఫిబ్రవరి 22న మంగళగిరిలో జరిగే చేనేత మహాధర్నాను విజయవంతం చేయాలని చేనేత సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు కోరారు. మంగళవారం ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలమైందన్నారు. కేంద్రం బడ్జెట్‌లో పరిశ్రమ కోసం రూ.25 వేల కోట్లు, రాష్ట్ర బడ్జెట్‌లో రూ.2 వేలు కోట్లు కేటాయించి సకాలంలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేతన్న భరోసా ద్వారా రూ.25 వేలు ఆర్థిక సహాయం ఎప్పుడు అందిస్తారని ప్రశ్నించారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి పరిశ్రమను రక్షించుకోవాలని మహాధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ, మురుగుడు సత్యనారాయణ, కొడాలి రామకోటేశ్వరరావు, బట్టు నాగమల్లేశ్వరరావు, దీపాల సత్యనారాయణ, కొన్నిపాటి వీరమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చూడాలి

**నగరం, న్యూస్‌టుడే:** వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ శ్రీకృష్ణయ్య అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఉదయం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార విద్యుత్తు కోతలు లేకుండా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. ఎంపీపీ బొర్రా శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అధ్వానంగా రహదారి

**వేమూరు, అమృతలూరు, న్యూస్‌టుడే:** పెదరావూరు నుంచి చందోలు వెళ్లే రహదారి అమృతలూరు మండలం ఇంటూరు శివారు నుంచి కిలోమీటరు మేర దెబ్బతింది. రోడ్డుపై రెండడుగుల లోతున గుంతలు పడ్డాయి. చాలాకాలం నుంచి ఇదే పరిస్థితి ఉన్నా పట్టించుకున్న నాథులు లేరు. ఈ మార్గంలో రాత్రి వేళ ప్రయాణించాలంటే ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకుని గుంతలకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ డీఈ అరుణను వివరణ కోరగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు.

ఇంటూరు నుంచి చందోలు వెళ్లే దారి ఇలా..

## అదుపు తప్పితే అపాయమే

**పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే:** భవనంవారిపాలెం ప్రధాన రహదారి నుంచి చోడిపాలెం వెళ్లే సీసీ రహదారిలో పంట కాలువపై ఉన్న కల్వర్టుకు రక్షణ గోడలు లేక ప్రమాదకరంగా మారింది. ఇక్కడ హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో వాహనచోదకులు ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాపాయం జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## చీరలతో తోటకు రక్ష!

ఖాజీపాలెంలో చేను చుట్టూ కట్టిన చీరలు

**ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే:** రైతులు రహదారి పక్కనే ఉన్న పొలాల్లో వేసిన పంటను కాపాడుకునేందుకు పొలం చుట్టూ కంచె వేస్తారు. పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం, పిట్టువారిపాలెం శివారులో రైతులు ఆకుకూరలు, బెండ, టమాటా తోటను పశువులు, పక్షుల బారి నుంచి కాపాడుకునేందుకు చీరలు కంచెగా ఏర్పాటు చేశారు.


### ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

ప్రభుత్వ సంస్థ - ప్రాయోజిత బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పేటేరు బ్రాంచి, యజ్ఞంగారి వీధి, పేటేరు, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా-522265, ఫోన్: 9394290901.

**బంగారు నగల వేలము నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారునగలను ది.21-01-2026, బుధవారం మధ్యాహ్నం 12-00 గం॥లకు మా బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమ కట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.21-01-2026 ఉదయం 11-00 గం॥లలోపు రూ.5,000/- ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్రసం | అకౌంట్ నెంబరు | ఋణగ్రహీత పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|---|
| 1 | 708830100084735 | గంట దివ్య, తండ్రి: గంట శ్రీనివాసరావు, పేటేరు | 37.2 |
| 2 | 708830100087468 | గంట దివ్య, తండ్రి: గంట శ్రీనివాసరావు, పేటేరు | 19.6 |
| 3 | 708830100087547 | గంట దివ్య, తండ్రి: గంట శ్రీనివాసరావు, పేటేరు | 60.2 |
| 4 | 708830100092026 | గంట దివ్య, తండ్రి: గంట శ్రీనివాసరావు, పేటేరు | 50.6 |
| 5 | 708830100086308 | గంట ఫణికుమార్, తండ్రి: గంట శ్రీనివాసరావు, పేటేరు | 13.1 |
| 6 | 708830100092008 | గంట ఫణికుమార్, తండ్రి: గంట శ్రీనివాసరావు, పేటేరు | 37.6 |
| 7 | 708830100092071 | గంట ఫణికుమార్, తండ్రి: గంట శ్రీనివాసరావు, పేటేరు | 44.1 |
| 8 | 708830100092080 | గంట ఫణికుమార్, తండ్రి: గంట శ్రీనివాసరావు, పేటేరు | 43.8 |

1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసులు (అవి ఏ కారణము చేతనైనను) తిరిగి వచ్చిన దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. 2) విజయవంతమైన పాటదారుడు వేలం తేది సాయంత్రం 4:00 గం॥లలోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. 3) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు. 4) పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికంగా దాఖలు చేయుట తప్పనిసరి.

గమనిక: పైన ప్రచురించిన ప్రకటనలో పత్రికవారి అచ్చుతప్పులకు బ్యాంకువారు బాధ్యులు కాదు.

తేది : 13-01-2026, ప్రదేశం: పేటేరు — ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, పేటేరు బ్రాంచి, బాపట్ల జిల్లా.


## ప్రమాదం వేలాడుతోంది

వేమూరు మార్కెట్ యార్డు ప్రాంగణంలోని రేకుల షెడ్డు రేకులు ఊడి వేలాడుతున్నాయి. వర్షం కురిసినప్పుడు నీరు షెడ్డులోకి చేరుతోంది. దీంతో ఫ్లోరింగ్ దెబ్బతింటుంది. అంతేకాదు యార్డులో పనిచేసే ముఠా కూలీలు భోజనం సమయంలో అదే రేకుల షెడ్డులో కూర్చుంటారు. ఊడి వేలాడే రేకులు వారిపై పడే అవకాశం ఉంది. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి సమస్య లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. యార్డు కార్యదర్శి ఆంజనేయసింగ్ మాట్లాడుతూ మరమ్మతులు చేయిస్తామని సమాధానం ఇచ్చారు. **- న్యూస్‌టుడే, వేమూరు**

## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే:** సంక్రాంతిని సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు హెచ్చరించారు. మంగళవారం చందోలు పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలు, కోడి పందేలు అడ్డుకోవడంలో పోలీసుశాఖకు ప్రజలు సహకరించాలన్నారు. కోళ్లకు కత్తులు కట్టే వారికి, బరుల నిర్వహణకు స్థలాలు ఇచ్చిన వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ సీఐ హరికృష్ణ, ఎస్సై శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ రామాంజనేయులు

**రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కోడిపందేలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు హెచ్చరించారు. రేపల్లె డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పండగ ముసుగులో కోడి పందేలు, పేకాట, గుండాట తదితర జూద క్రీడలు నిర్వహించరాదన్నారు. సొంత గ్రామాలకు వెళ్లే వారు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. తద్వారా ఎలాంటి దొంగతనాలు జరగకుండా సిబ్బంది చర్యలు తీసుకుంటారు. పండగను సంప్రదాయ పద్ధతిలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు నిర్వహించుకోవాలని చెప్పారు.

### జూదం ఆడేవారిపై ..

**బాపట్లటౌన్, న్యూస్‌టుడే:** సంక్రాంతి సందర్భంగా వెదుళ్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జూదం, కోడిపందేలు, గుండాట వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై భాగ్యరాజు తెలిపారు. స్టేషన్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోడి పందేలు, జూదం జరిగే అవకాశమున్న ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచినట్లు చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, తాగి వాహనాలు నడపడం నేరమన్నారు. వెదుళ్లపల్లి స్టేషన్ పరిధిలోని బేతపూడి, స్టూవర్టుపురం, వెదుళ్లపల్లి, కొత్తపాలెం, మురుకొండపాడు, జిల్లెళ్లమూడి గ్రామాల్లో జూదం పూర్తిగా నిషేధించినట్లు చెప్పారు.


### బ్యాంక్ ఆఫ్ బరోడా — తాడికొండ బ్రాంచి

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

డోర్ నెం.16-121, రావిచెట్టు సెంటర్ దగ్గర, తాడికొండ గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా, ఏ.పి., 522236. మెయిల్: vjtako@bankofbaroda.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తిపై)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 8(1)వ నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ బరోడా, అరండల్‌పేట బ్రాంచి, [illegible] రూ.75,37,946.63 [illegible] 05.10.2025 [illegible] 06.10.2025 [illegible] 13(4) [illegible] 08-01-2026 [illegible]

**స్థిరాస్తి వివరణ**

[illegible]

స్థలం : తాడికొండ — సం/- చీఫ్‌మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా, తాడికొండ బ్రాంచి, గుంటూరు జిల్లా.

తేది : 08-01-2026


## హనుమాన్ చాలీసా పారాయణం

**అమృతలూరు, న్యూస్‌టుడే:** ధనుర్మాస పూజల్లో భాగంగా శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామివారికి మంగళవారం విశేష అర్చనలు చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

పూజలందుకున్న శ్రీవేణుగోపాలుడు

చాలీసా పారాయణం చేస్తున్న భక్తులు

## విలేకరి మృతికి సంతాపం

**బాపట్ల, న్యూస్‌టుడే:** కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం వద్ద సోమవారం అర్ధరాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో విలేకరి ప్రశాంత్‌రాజు మృతి చెందటం బాధాకరమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ప్రశాంత్‌రాజు కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామన్నారు. ప్రశాంత్‌రాజు మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్, జనసేన నేత విన్నకోట సురేష్, పీసీసీ కార్యదర్శి గంటా అంజిబాబు సందర్శించి నివాళి అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్దన్‌రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, రాష్ట్ర నేత చావా రవి, జిల్లా అధ్యక్షుడు చెన్నుపాటి రాంబాబు, తదితరులున్నారు. ప్రశాంత్‌రాజు మృతికి కలెక్టర్ వినోద్‌కుమార్, ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, డిప్యూటీ ఎంపీడీవో శ్రీరాములు, వామపక్షాలు, ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాల నేతలు సంతాపం తెలిపారు.

## రహదారులపై మరణ మృదంగం

న్యూస్‌టుడే, కేబీపాలెం, అప్పికట్ల (బాపట్లటౌన్)

**బా**పట్ల పరిసర ప్రాంతాల్లో తరచూ రహదారులపై మృత్యు ఘంటికలు మోగుతున్నాయి. అజాగ్రత్తగా వాహనాలు నడపటంతో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. బాధిత కుటుంబాల్లో అంతులేని శోకం మిగులుతోంది. ప్రమాదాలతో అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి.

◆ కర్లపాలెం మండలం సత్యవతిపేట వద్ద 216ఎ జాతీయ రహదారిపై నవంబరులో అతి వేగంతో లారీ కారును ఢీకొనడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మరణించారు. అదేనెలలో గుంటూరు యువకులు ఏడుగురు సముద్రస్నానానికి బాపట్ల వచ్చారు. ద్విచక్ర వాహనం నడుపుతూ గడియారస్తంభం సమీపంలో అతివేగంతో వారిలో ఇద్దరు లారీని ఢీకొట్టి అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ఇంజినీరింగ్ కళాశాల, మద్దిబోయినవారిపాలెం సమీపంలోనూ ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. జనవరి 6న పిట్టలవానిపాలెం మండలం రెడ్డిపాలెంలో లారీ ఢీకొని శివారెడ్డి అనే వ్యక్తి మృతిచెందాడు. మూడు నెలల్లో కర్లపాలెం నుంచి వెదుళ్లపల్లి వరకు జరిగిన ప్రమాదాల్లో పదులసంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. రోడ్డు ప్రమాదాల్లో అధికంగా 18 నుంచి 40 ఏళ్లలోపు వారు మృత్యువాత పడుతుండటం గమనార్హం. రవాణాశాఖ, పోలీస్‌శాఖలు నిరంతర పర్యవేక్షణతో ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. అలాగే వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిన అవసరం ఉంది.

### జాగ్రత్తలు ఇలా..

కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చని అధికారులు చెబుతున్నారు. అపసవ్య దిశ ప్రయాణం, అధిక వేగం, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారుల్లో ప్రయాణం చేసేవారు సీటుబెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచిస్తున్నారు. డ్రైవింగ్‌లో ఏకాగ్రతతో వాహనం నడపాలి. రోడ్డుకు ఎల్లప్పుడు ఎడమవైపునే ప్రయాణించాలి. జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనదారులు తెల్లలైను వెలుపలే ప్రయాణించాలి. సర్వీస్ రోడ్డును ఎక్కువగా ఉపయోగించాలి. యూటర్న్ తిరిగేటప్పుడు ఆగి చూసుకుని వెళ్లాలి. జాతీయ రహదారిపై భారీ, అతిభారీ వాహనాలు ప్రయాణిస్తాయి వాటిని అద్దంలో గమనిస్తూ ముందుకు పోవాలి. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదు. మద్యం తాగి వాహనం నడపకూడదు. ప్రమాదం జరిగితే ఆర్థికంగా నష్టపోకుండా తప్పనిసరిగా వ్యక్తిగత, వాహన బీమా తీసుకోవాలి.

సత్యవతిపేట వద్ద కారును ఢీకొన్న లారీ

(c) eenadu

# చీరాల

• చీరాల • పర్చూరు

## పండగ సంప్రదాయబద్ధంగా చేసుకుందాం

### ఉచితంగా పిడకలు అందిస్తున్న చీరాల సంస్థ

**న్యూస్‌టుడే - చీరాల గ్రామీణం:** సంక్రాంతి పండగలో తొలి పర్వం భోగి. ఉదయాన్నే భోగి మంటలు చుట్టూ చేరి ఆబాలగోపాలం గంగూట వేడుకలో చలిని తరిమికొడతారు. ఇంట్లో ఉన్న పాత వస్తువులు మంటల్లో వేసి కొత్త జీవితానికి స్వాగతం పలుకుతారు. చీరాల ప్రాంతంలో కొందరు భోగి మంటల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, టైర్లు వేసి కాలుస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు వెలువడుతున్నాయి. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నాయి. చీరాలకు చెందిన గోసంరక్షణ సమితి వారు ఈసారి గోపేడతో తయారు చేసిన పిడకలను ఉచితంగా అందిస్తున్నారు. వీటిని భోగిలో వేస్తే గాలిలో కార్బన్‌డైఆక్సైడ్ తగ్గి ఆక్సీజన్ శాతం పెరుగుతుందని ప్రచారం చేస్తున్నారు. అందుకోసం గోసంరక్షణ కూడిన రెండు వేల గోమయ పిడకలు తయారు చేశారు. పట్టణ పరిధిలో ఆసక్తి ఉన్న వారికి అందించారు. ఇంకా 500 వరకు ఉన్నాయని చెబుతున్నారు ప్రతినిధి గుమ్మా బాలాజీ. చీరాల శివాలయం వద్దకు వస్తే వీటిని అందజేస్తామని తెలిపారు.

## పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

**మార్టూరు, న్యూస్‌టుడే:** గ్రామాల్లోని పశు పోషకులను ప్రోత్సహించేందుకు పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి బి.మురళీకృష్ణ, గుంటూరు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ద్రోణాదులలోని పశు వైద్యశాలలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్, ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. 48పశువులకు గర్భకోశ, 28 దూడలకు నట్టల నివారణ, 15 పశువులకు సాధారణ వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మందులు అందజేస్తున్న ఏడీ శ్రీనివాసరావు, మురళీకృష్ణ

## చెత్త తొలగింపు

**ఈనాడు కథనానికి స్పందన: చీరాల అర్బన్, న్యూస్‌టుడే:** పట్టణంలోని సురేష్ థియేటర్ వద్ద మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తను మంగళవారం పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. కాలువలో చెత్త పేరుకుపోవడంతో 'కొడ్డెక్కిన మురుగు' అనే శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. స్పందించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కాలువ శుభ్రం చేయించారు.

## నేడు గంగవరంలో వైద్య పరీక్షలు

**గంగవరం (ఇంకొల్లు), :** గంగవరం ఆరోగ్య సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో బుధవారం మండల రంగమ్మ వెంకటాయమ్మ కల్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శిబిర నిర్వాహక కమిటీ తెలిపింది. మధుమేహానికి సంబంధించి రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారు.

## అభివృద్ధికి సహకరించండి

**చీరాల, న్యూస్‌టుడే:** చీరాల నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందజేయాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య కలెక్టర్ వినోద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎమ్మెల్యే బాపట్లలో కలెక్టర్‌ను కలిశారు. నియోజకవర్గంలో చేపడుతున్న, చేయాల్సిన పలు అభివృద్ధి పనులను వివరించి వాటికి సహకరించాలన్నారు. అనంతరం ఎస్పీ ఉమామహేశ్వరరావును కలిశారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయం గురించి మాట్లాడారు.

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

## చీకటి పడితే గ్రామాల్లో దోమల మోత!

### ఫాగింగ్ మరిచిన అధికారులు

పందిళ్లపల్లి, వేటపాలెం, దేశాయిపేట, కొత్తపేట, రామకృష్ణాపురం, ఈపూరుపాలెం(చీరాల అర్బన్), **న్యూస్‌టుడే:** గ్రామాల్లో చీకటి పడితే దోమల స్వైరవిహారం చేస్తున్నాయి. ఫలితంగా రాత్రుళ్లు కంటిమీద కునుకు ఉండడం లేదని ఆయా ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడప్పుడు వీటి నివారణకు ఫాగింగ్ చేయించాల్సిన అధికారులు దాని గురించి పట్టించుకోవడంలేదు. ఫలితంగా గ్రామాల్లో గ్రామాల్లో విషజ్వరాలు కూడా వెలుగు చూస్తున్న పరిస్థితి ఎదురవుతోంది.

నిరుపయోగంగా యంత్రం

నియోజకవర్గంలోని 23 పంచాయతీలున్నాయి. వీటిలో వేటపాలెం, పందిళ్లపల్లి, దేశాయిపేట, కొత్తపేట, ఈపురుపాలెం, దేవాంగపురి, రామకృష్ణాపురం, చీరాల నగర్ మేజర్ పంచాయతీలుగా ఉన్నాయి. దాదాపు లక్షకుపైగా జనాభా నివశిస్తున్నారు. మండల కేంద్రమైన వేటపాలెం పంచాయతీలో భూగర్భ కాలువల పేరుతో అసంపూర్తి నిర్మాణాలు చేశారు. దీని వల్ల గృహాల్లో వినియోగించిన నీరు డ్రైనేజీలోకి చేరి పారుదల లేక రోజుల తరబడి నిల్వ ఉంటున్నాయి. చీకటి పడితే చాలు దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీటి దాటికి రోడ్డుపై ఉండాలంటే భయమేస్తోందని ప్రజలు వాపోతున్నారు. మిగిలిన పంచాయతీల్లో మురుగు కాలువలు ఉన్నా నిర్వహణ సక్రమంగా లేదు. చల్లారెడ్డిపాలెం, అక్కాయిపాలెం, గవినివారిపాలెం, వాడరేవు తదితర పంచాయతీలు మైనరు కింద ఉన్నాయి. పశువుల పెంపకాల వల్ల పేడ దిబ్బలు ఉండడంతో దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉంటోంది.

నిధుల సమస్య.. దోమల నివారణకు రాత్రుళ్లు ఫాగింగ్ చేయాలి. అయితే మూడొంతుల పంచాయతీల్లో ఇది చేయడం లేదు. అదేమని అడిగితే ఒక వార్డుకు దీనికోసం రూ. 5వేల వరకు వ్యయం చేయాల్సిన వస్తోందని, ఇప్పటికే పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు నెలల తరబడి వేతనాలు బకాయిలు ఉన్నాయని కార్యదర్శులు చెబుతున్నారు. దీనికితోడు నియోజకవర్గంలో పంచాయతీలకు ఎన్నికలు లేకపోవడంతో ఆర్థిక సంఘ నిధులు మూడేళ్లుగా నిలిచిపోవడంతో ఆర్థిక సమస్య వెంటాడుతోంది. సమస్యపై డీఎల్‌డీవో పద్మావతి మాట్లాడుతూ నియోజవర్గంలోని అన్ని పంచాయతీల్లో నిధుల కొరత ఉందని, 15వ ఆర్థిక సంఘ నిధులు పూర్తిగా నిలిచిపోయాయని, ప్రస్తుతం ఇంటి పన్నుల వసూళ్ల పై దృష్టి సారించామని త్వరలో అన్ని గ్రామాల్లో ఫాగింగ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పోలీసుల విస్తృత గాలింపు

**చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే:** సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కోడి పందేలు, జూద శిబిరాల నిరోధానికి గ్రామీణ పోలీసులు మంగళవారం విస్తృత గాలింపు చేపట్టారు. చీరాల గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈపూరుపాలెం, తోటవారిపాలెం, పిట్టువారిపాలెం, బుర్లవారిపాలెం, వాడరేవు, గవినివారిపాలెం, కాపూరివారిపాపలెం, దేవినూతల, వేటపాలెం మండల పరిధిలోని పాపాయిపాలెం, రామాపురం గ్రామ పంచాయతీలతో పాటు మరో 11 ఆవాస గ్రామాలున్నాయి. వీటి పరిధిలో ప్రతి ఏటా గుట్టుగా జూద శిబిరాలు నిర్వహిస్తున్నారు. రూ.వేలు చేతులు మారుతున్నాయి. ఏడాది పోలీసులు వీటి నిరోధానికి బృందాలను రంగంలోకి దించారు. డ్రోన్ ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. గతంలో కోళ్ల పందెంలో పట్టుబడ్డ నిందితులను ముందు జాగ్రత్త చర్యగా బైండోవర్ చేయించినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## నేటి నుంచి కల్యాణ మహోత్సవాలు

**ఈపూరుపాలెం(చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే:** ఈపూరుపాలెం పద్మనాభునిపేటలోని భావనారుషి స్వామి కల్యాణ మహోత్సవాలు ఈనెల 14 నుంచి 18 వరకు అయిదు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## వృద్ధులకు దుస్తులు వితరణ

**కారంచేడు, న్యూసటుడే:** స్థానిక సిద్ధార్థ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మంగళవారం దాత లారస్ ల్యాబ్ విశ్రాంత ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ గోరంట్ల సీతారామాంజనేయులు దుస్తులు, దుప్పట్లు, పిండివంటలు అందజేశారు. కార్యక్రమంలో గోరంట్ల శశికళ, వెంకటేశ్వరరావు, సరోజిని గ్రామస్థులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ

**వేటపాలెం:** మండలంలోని సాంఘిక, వెనుకబడిన తరగతుల వసతి గృహాల్లో మంగళవారం దోమల నివారణకు మాలాథీన -25శాతం మందు పిచికారీ చేశారు. వైద్యాధికారులు స్వాతికిరణ్, జయకుమార్ జాకబ్, చీరాల మలేరియా సబ్ యూనిట్ అధికారి చింతా శేషుబాబు, సీహెచ్‌వో దయామణి, వైద్య సిబ్బంది పర్యవేక్షించారు.

## తెదేపా నాయకుడి మృతికి నివాళి

**వేటపాలెం, న్యూస్టుడే:** పుల్లరిపాలెం పంచాయతీ బచ్చులవారిపాలేనికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు బచ్చుల సోమయ్య(75) మృతి చెందారు. మృతదేహాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మంగళవారం సందర్శించి నివాళులు అర్పించి రూ.50వేలు సాయం చేశారు.

## మునగకాయలు కిలో రూ.200

**ఇంకొల్లు, న్యూస్‌టుడే:** మునగకాయలకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. గత రెండు నెలలుగా వాతావరణంలో ఏర్పడిన మార్పుల కారణంగా మునగచెట్లకు కాపు రాలేదు. నవంబరులో ఏర్పడిన అల్పపీడనం తుపాను వాతావరణానికి పూత పూర్తిగా నేలరాలింది. ఎక్కువ శాతం చెట్లు పూతను మునగ కాయలు దిగుమతి అవుతాయి. నవంబరు తుపాను కారణంగా అక్కడ కాపు దెబ్బతినటంతో కూరగాయల మార్కెట్టుకు మునగ కాయల దిగుమతులు నిలిచి పోయాయి. దీంతో గత నెల రోజులుగా మార్కెట్‌లో మునగ కాయలు చూద్దామన్నా కనిపించడం లేదు. ఒక సమయంలో కిలో రూ. 300 ధర పలికింది. ప్రస్తుతం కొద్ది మొత్తంలో మాత్రమే మార్కెట్‌కి వస్తున్నందున కిలో రూ.200కిపైగా విక్రయిస్తున్నారు. ప్రస్తుతం మునగ చెట్లు పూత, పిందె దశలో ఉన్నాయి. మరో నెలరోజులు ఆగితేనే అందుబాటులోకి వస్తాయని కూరగాయల దుకాణ నిర్వాహకులు చెబుతున్నారు.

## దగ్గుబాటి కుటుంబ సభ్యుల సందడి

కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలో పర్యటిస్తున్న దగ్గుబాటి సురేష్‌బాబు

**కారంచేడు, న్యూస్‌టుడే :** ప్రముఖ తెలుగు సినిమా నిర్మాత, తెలుగు ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్‌బాబు తన సొంత గ్రామం కారంచేడులో మంగళవారం సందడి చేశారు. గ్రామంలోని శ్రీ కట్టమల్లేశ్వరస్వామి దేవాలయంలో కుమారుడు, కోడలు అభిరాం, ప్రత్యూష, కుమార్తె, అల్లుడు మాళవిక, భరత్, మనవళ్లు, మనవరాళ్లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్లబండిపై మనవళ్లు, మనవరాళ్లను కూర్చోబెట్టి సురేష్‌బాబు కుటుంబ సభ్యులు గ్రామ పురవీధుల్లో నడుచుకుంటూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

## సంక్రాంతి శోభ

### కళకళలాడుతున్న వస్త్ర దుకాణాలు

కొనుగోళ్ల సందడి

**బెస్తపాలెం (చీరాల), న్యూస్‌టుడే:** పట్టణంలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. జిల్లాలోనే వాణిజ్య కేంద్రమైన చీరాలలోని దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. వస్త్ర దుకాణాలు మొదలు, కిరాణా, ఫ్యాన్సీ ఇతర దుకాణాలలో సందడి ఏర్పడింది. దీంతో వ్యాపారుల్లో ఆనందం కనిపిస్తోంది. వస్త్ర వ్యాపారానికి పెట్టింది పేరు చీరాల. ఇక్కడ దాదాపుగా 1200 వరకు వస్త్ర దుకాణాలు ఉన్నాయి. ఇక్కడి వ్యాపారులు వస్త్రాలను నేరుగా సూరత్, కోల్‌కతా వంటి ప్రాంతాలలోని తయారీదారుల నుంచి నేరుగా కొనుగోలు చేయటంతో ఇక్కడ వినియోగదారులకు తక్కువ ధరలకు వస్త్రాలు లభిస్తాయి. సంక్రాంతి అంటే ప్రతిఒక్కరు కొత్త వస్త్రాలు ధరించటం ఆనవాయితీ. దీంతో చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా తెలంగాణ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు వస్తున్నారు. ముక్కోణం పార్కు నుంచి ఆర్ఆర్ రోడ్డు, బెస్తపాలెం, ఎంజీసీ మార్కెట్, కామదేను ఇలా అన్ని చోట్ల దుకాణాల్లో సందడి నెలకొంది.

## 15న భద్రావతి సమేత భావనారుషి కల్యాణం

**వేటపాలెం, న్యూస్‌టుడే:** సంక్రాంతి పురస్కరించుకుని మార్కెట్ సమీపంలోని పద్మశాలీయ రామమందిరం వద్ద 15వ తేదీ రాత్రికి భద్రావతి సమేత భావనారుషి శీల కల్యాణం నిర్వహిస్తున్నట్లు పద్మశాలీయ బహుత్తమ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఊట్ల వెంకటేశ్వర్లు, గాజ్జం నాగరాజు తెలిపారు. 14వ తేదీ రాత్రి కలశస్థాపన, 16న స్వామి నగరోత్సవం ఉంటుందని వివరించారు. భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి చీరాల కొత్తపేటకు చెందిన ఎం. యశస్వినీ రూ. 2 లక్షలు విరాళాన్ని మంగళవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో శీనానాయక్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత యశస్వినికి విరాళం రసీదు అందజేస్తున్న ఈవో శీనానాయక్

## 21న గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరం

**రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే:** రేపల్లె ఎంపీపీ హాల్లో ఈ నెల 21న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పేర్లు నమోదు చేయించుకున్న బాలికలు ఆధార్‌కార్డుతోపాటు తల్లిదండ్రులను తీసుకురావాలన్నారు. క్రమసంఖ్య 1 నుంచి 550 వరకు ఉదయం, 551 నుంచి 1137 వరకు మధ్యాహ్నం రావాలని సూచించారు.

## ధరలో ఆటుపోట్లు.. కర్షకులు దిగాలు

**మార్టూరు, పర్చూరు, న్యూస్‌టుడే:** స్వల్ప పెట్టుబడితో అధిక రాబడి ఆశించి సాగు చేస్తున్న శనగ పంట ధరలో నిత్యం చూపుతున్న ఆటుపోటులు రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం జేజే-11 రకం క్వింటా రూ. 5,300కి చేరింది. మూడు నెలల క్రితం క్వింటా విత్తనాలు రూ. 6,400 ధర లభించడంతో శనగ సాగుకు రైతులు ఉత్సాహం చూపారు. వెంటనే ధర పతనమైంది. అక్టోబరు, నవంబరు మాసాల్లో శనగ విత్తనాల వెదలు ఊపందుకున్నా ధరల్లో ఎలాంటి వ్యత్యాసం కనిపించలేదు. ఓ వైపు శీతల గిడ్డంగుల్లో నిల్వ పేరుకుపోయి, సాగు విస్తీర్ణం రెండింతలు పెరగడంతో ప్రస్తుతం మార్కెట్‌లో శనగ ధరపై ప్రభావం చూపుతోంది. గతంలో రూ. 8 వేలు పలికిన ఎర్ర రకం విత్తనాల ధరల్లో నిలకడ లోపించడం సాగు రైతులను అయోమయానికి గురిచేస్తోంది. ఈ ఏడాది రబీలో సుమారు 70 వేల ఎకరాలకు పైగా ఈ పంటను జిల్లా రైతాంగం సాగుచేస్తున్నారు. ఇప్పటికే పాత సరకు శీతల గిడ్డంగుల్లో మూలుగుతోంది. మళ్లీ కొత్త పంట నూర్పిడులు మరో నెలన్నర రోజుల్లో ప్రారంభం కానున్నాయి. కానీ మార్కెట్‌లో శనగకు ధర మాత్రం పెరగలేదు. మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని రైతులు ఎదురు చూస్తున్నారు.

శనగ సాగు

## కాలువ కట్టపై పొంచిఉన్న ప్రమాదం

ముప్పాళ్ల ఎత్తిపోతల సమీపంలో సాగరు కాలువపై ప్రమాదం పొంచిఉంది. కాలువకు ఉత్తరం వైపు కట్టపై రహదారి పాత చెన్నై రహదారిని కలుపుతోంది. కట్ట మధ్యలో సైఫన్ ఉంది. రహదారిలో సగ భాగం సైఫన్ ఉండటంతో అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

సాగరు కాలువలకు ఆధునీకరణ పనులు జరిగినప్పటికీ సైఫన్ వద్ద జాగ్రత్తలు తీసుకోలేదు. కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. ఈ విషయమై ఎన్నెస్పీ ఏఈ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ సైఫన్ వద్ద ప్రమాదాలు జరగకుండా వంతెన నిర్మాణం జరిగేలా కృషి చేస్తానన్నారు. **-న్యూస్‌టుడే, ఇంకొల్లు**

## డజన్ల కొద్దీ తీగలు.. అంతరాయం కలిగితే ఇబ్బందులు

**ఇంకొల్లు, న్యూస్‌టుడే:** మేజరు పంచాయతీ అయిన ఇంకొల్లులో విద్యుత్తు స్తంభాలు, వాటికి అమర్చిన సర్వీసు తీగలు లోపభూయిష్టంగా మారాయి. రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన నియంత్రికలు, వీధుల అంచున స్తంభాలు పూర్తిగా పాడయ్యాయి. రహదారుల ఎత్తు పెంచడంతో కొన్నిచోట్ల తీగలు కిందికి వేలాడుతున్నాయి. నియంత్రికల వద్ద తుమ్మచెట్లు, తీగజాతి మొక్కలు పెరిగి స్తంభాల మీదుగా తీగలు పైకి ఎగబాకి సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నాయి. ఆక్రమణల కారణంగా స్తంభాలు రహదారి అంచు వరకు వేయకుండా రోడ్డుకు గృహాలకు మధ్యలో ఏర్పాటు చేయటంతో స్తంభాలు ఉన్నంత వరకు గృహస్థులు ఆక్రమంచుకున్నందున రహదారిలో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. గృహాల విద్యుత్తు సరఫరాకు వేసిన సర్వీసు తీగలు గజిబిజిగా మారాయి. ఒక్కో స్తంభం దగ్గర డజన్ల కొద్దీ విద్యుత్తు తీగలు, కేబుల్ వైర్లు ఉన్నందున గృహాల్లో సరఫరాకు అంతరాయం కలిగితే మరమ్మతులకు గంటల సమయం పడుతోంది. ఒకే స్తంభానికి అధిక సంఖ్యలో గృహాలకు సరఫరా తీగలు వేయకుండా ప్రస్తుతం ఉన్న స్తంభం పక్కనే మరో స్తంభం ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఇంకొల్లు విద్యుత్తు ఏఈ రామకృష్ణ మాట్లాడుతూ అవసరమైనచోట నూతన స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని, సర్వీసులు ఎక్కువగా ఉన్న స్తంభాలను గుర్తించి ఇబ్బందులు తొలగేలా చర్యలు తీసుకుంటామన్నారు.



ఒకే స్తంభంపై అధికంగా విద్యుత్తు కేబుల్ కనెక్షన్లు

## పీహెచ్‌డీ ప్రదానం

**వేటపాలెం, న్యూస్‌టుడే:** సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని మెకానికల్ బ్రాంచిలో ఉగ్గిరాల మార్కండేయులు అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. అతడు అన్నామలై విశ్వవిద్యాలయంలో 'కాంపరేటివ్ థర్మల్ పెర్ఫార్మెన్స్ అనాలసిస్ ఆఫ్ సోలార్ వాటర్ హీటర్ విత్ నానో-కోటెడ్ అండ్ హైబ్రిడ్ నానో-కోటెడ్ ప్లేట్ కలెక్టర్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేశారు. ఆయన జనసేన పార్టీ మండల అధ్యక్షుడుగా ఉన్నారు. పీహెచ్‌డీ రావడంతో ఆయన మిత్రులు, పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

## ట్రాక్టర్ స్వాధీనం

**ఈపూరుపాలెం(చీరాల గ్రామీణం):** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఈపూరుపాలెం పోలీసులు మంగళవారం ఆటోనగర్ కూడలి వద్ద స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. దేవినూతలకు చెందిన వల్లు శివయ్య గ్రామం నుంచి చీరాల వస్తుండగా. .గుర్తించిన పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

## జూదరుల అరెస్టు

**చినగంజాం, న్యూస్టుడే:** పల్లెపాలెం పంచాయతీ పరిధిలోని బాపయ్య నగర్‌లో జూదం ఆడుతున్న అయిదుగురిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్సై ఎస్.రమేష్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు.

## విరాళం అందజేత

**మార్టూరు:** స్థానిక అమ్మ ఆశ్రమంలో పై అంతస్తు నిర్మాణానికి తనవంతు సాయంగా జొన్నతాళి గ్రామ పంచాయతీ కార్యదర్శి జాగర్లమూడి సురేష్ రూ. 10,116లను మంగళవారం ఆశ్రమ నిర్వాహకుడు జి.చందుకు అందజేశారు. దాతను ఆశ్రమ నిర్వాహకులు అభినందించారు.

## ముగ్గుల పోటీలు

మార్టూరులో..

యద్దనపూడిలో..

**మార్టూరు, పర్చూరు:** గ్రామాల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది. సుదూర ప్రాంతాల్లో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు వెళ్లి యువత పండగకు గ్రామాలకు చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. మార్టూరు, యద్దనపూడి గ్రామాల్లో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు భోగిపళ్లు పోశారు. మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, కారంచేడు గ్రామాల్లో బుధ, గురువారాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## విజేతలకు జ్ఞాపికలు బహూకరణ

విజేతలతో దగ్గుబాటి హితేష్, నిర్వాహకులు

**కొత్తపేట(వేటపాలెం), న్యూస్‌టుడే:** సంక్రాంతి సందర్భంగా కొత్తపేట రావి జయలక్ష్మి సుబ్బారాయుడు ఇండోర్ స్టేడియంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అండర్-15, 17 విభాగాల్లో బాలబాలికలకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. విజేతలకు మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు తనయుడు హితేష్ జ్ఞాపికలు అందజేశారు. వైద్యులు బాలాజీ, అనుజ, అనిత, హేమంత్, హరి పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

**అమృతలూరు, న్యూస్‌టుడే:** ధనుర్మాస పూజల్లో భాగంగా శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామివారికి మంగళవారం విశేష అర్చనలు చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

పూజలందుకున్న వేణుగోపాలుడు



## కొనసాగుతున్న క్రికెట్ మ్యాచ్‌లు

**చినగంజాం, న్యూస్‌టుడే:** గొనసపూడిలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. ధనిక్ భారత్ విద్యా సంస్థలు, ఆర్యా మీడియా, స్కిన్‌స్కా సౌజన్యంతో జరుగుతున్నాయి. మంగళవారం గొనసపూడి ఫైటర్స్, గొనసపూడి రాయల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఫైటర్స్ జట్టు విజయం సాధించింది. విజేత జట్టులోని క్రీడాకారుడు, ధనిక్ భారత్ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు విక్రం నారాయణరావు 38 బంతుల్లో 59 పరుగులు సాధించి అర్ధ శతకం చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. భోగి రోజు రాష్ట్ర స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంక్రాంతి కమిటీ అధ్యక్షుడు పొద శేషగిరి తెలిపారు.

బ్యాటింగ్ చేస్తున్న క్రీడాకారుడు విక్రం నారాయణరావు

## డివైడర్‌ను ఢీకొని ముగ్గురు యువకులకు గాయాలు

**చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్టుడే :** చిలకలూరిపేట మండలం బొప్పూడి పరిధిలో ఎన్‌హెచ్ 167ఎ రహదారి, ఎన్‌హెచ్ 16లో కలిసే చోట మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన విజయ్, సతీష్, ఎఫ్రాయిము అనే యువకులు కూటమి సభలకు సంబంధించిన గోడ పత్రికలతో ద్విచక్రవాహనంపై చీరాల వెళ్లి అక్కడ అతికించి తిరిగి వస్తూ నిద్రమత్తులో డివైడర్‌ను ఢీకొట్టి కిందపడిపోయారు. ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వారికి ప్రాథమిక చికిత్స అందించి చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.

## గ్రామాలకు తాగునీరు అందేనా..?

**పర్చూరు, న్యూస్‌టుడే:** గ్రామీణ ప్రజలకు దాహార్తిని తీర్చేలా అన్నంభొట్లవారిపాలెంలో 1987లో అప్పటి ముఖ్య మంత్రి ఎన్టీఆర్ రాయల్ నెదర్లాండ్స్ ప్రభుత్వ సహకారంతో సంయుక్త రక్షిత మంచినీటి సరఫరా పథకం కింద మూడు భారీ ఫిల్టర్ బెడ్లతో గ్రామంలో చెరువులు ఏర్పాటు చేశారు. అయితే నాటి నుంచి పనులు ప్రారంభం కాగా 1993లో పనులు పూర్తికావడంతో సుమారు 69 గ్రామాలకు పంచాయతీరాజ్‌శాఖ ద్వారా నీటిని అందించేవారు. అంతేకాకుండా గ్రామంలో సుమారు 20 ఎకరాల్లో మూడు చెరువులు ఉండగా ఒక చెరువును ఈ నెదర్లాండ్స్ వాటర్ స్కీమ్‌కు కేటాయించారు. ఈ చెరువులోని నీటిని పూర్తిస్థాయిలో శుద్ధపరిచి గ్రామాలకు సరఫరా చేసేవారు. కొంతకాలంగా ఈ మూడు ఫిల్టర్‌బెడ్లలో రెండు పూర్తిగా పాడవగా ఒక ఫిల్టర్ బెడ్ ద్వారానే నీటిని సరఫరా చేస్తున్నారు.

మరమ్మతులకు గురైన రాయల్ నెదర్లాండ్స్ నీటి పథకం ఫిల్టర్ బెడ్లు

**రెండేళ్లుగా చెరువుకు చేరని నీరు :** పిడుగురాళ్ల - వాడరేవు జాతీయరహదారి నిర్మాణ పనుల నేపథ్యంలో గతంలో నిర్మించిన పైపు లైన్లను తొలగించారు. కొన్ని ప్రాంతాల్లో పాత రహదారి కింద ఈ పైపు లైన్లు ఉండటంతో అవేమీ పట్టని హైవే అధికారులు రహదారి నిర్మాణ పనులు చేపట్టడంతో రెండేళ్లుగా ఈ చెరువులకు నీటి సరఫరా లేకపోవటంతో వర్షాభావ పరిస్థితులపైనే పలు గ్రామాల ప్రజలు ఆధారపడాల్సి వస్తోంది. సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నాగరాజు మాట్లాడుతూ.. నాగులపాలెం వద్ద రహదారి నిర్మాణ పనులు జరగుతుండటంతో నీటిని సరఫరా చేయలేకపోతున్నామన్నారు. పనులు పూర్తికాగానే చెరువులను పూర్తిస్థాయిలో నింపుతామన్నారు. ఫిల్టర్ బెడ్ల మరమ్మతుల పనులకు నిధులు కోరుతూ నివేదికలు అందించామని, నెదర్లాండ్స్ వాటర్ పథకానికి సంబంధించి నిధులు మంజూరయ్యాయని పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

## రైతులకు మేలు చేసే యాప్

**నడింపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే:** వ్యవసాయంలో రైతులకు మేలు చేసేలా ప్రభుత్వం నూతనంగా ఏపీఏఐఎంఎస్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని ఏవో ఫరూక్ అన్నారు. పొలం పిలుస్తోందిలో భాగంగా మంగళవారం మండలంలోని పొన్నపల్లి, నడింపల్లిలో ఆయన రైతులతో సమావేశాలు నిర్వహించారు. యాప్ ద్వారా రైతుల వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఎప్పటికప్పుడు పంట దిగబడుల ధరలను తెలుసుకోవచ్చన్నారు. సాగులో పంటలను ఆశించే చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు తెలుసుకునేలా మేలు చేస్తుందన్నారు.

## అంచులో అగాధం

కడవకుదురు నుంచి ఇంకొల్లుకు సుమారు 10 కిలోమీటర్ల పరిధిలో ఆర్ అండ్‌బీ రోడ్డు ఉంది. కడవకుదురు గ్రామం నుంచి సుమారు 400 మీటర్ల వద్ద కుందేరు వంతెన ఉంది. ఆ వంతెనకు తూర్పుగా 50 మీటర్ల దూరంలో తారు రోడ్డుపై గుంత పడింది. దీనికి ముందు మలుపు ఉంది. తుమ్మచెట్ల కారణంగా మలుపు దగ్గర వచ్చే వరకు గుంత కన్పించదు. గతంలో ఇక్కడ చాలా రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ట్రాక్టరు, ఆటో ఢీకొని బేల్దారి మేస్త్రీ మృతిచెందారు. అధికారులు స్పందించి ప్రమాదాలకు నిలయంగా ఉన్న గుంతను పూడ్చాలని మండల ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, కడవకుదురు (చినగంజాం)**

(c) eenadu

ఆటలపోటీలు తిలకిస్తున్న సీఎం చంద్రబాబు, ఆయన భార్య భువనేశ్వరి, బాలకృష్ణ భార్య వసుంధర

↑ అర్జీలు ఇవ్వడానికి వచ్చిన జనం

# నారావారిపల్లెలో చంద్రకాంతి

సీఎం సొంతూరిలో సందడిగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

చరవాణితో చిత్రీకరిస్తున్న ఎంపీ శ్రీభరత్, ఆయన భార్య తేజస్విని

స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో ఎమ్మెల్యే నాని, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్

చంద్రబాబు, భువనేశ్వరి చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న దేవాంశ్, విశాఖ ఎంపీ శ్రీభరత్ కుమారుడు ఆర్యవీర్

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: అటు పండగ సరదా.. ఇటు అభివృద్ధి పథం.. వెరసి నారావారిపల్లె కొత్త శోభను సంతరించుకుంది. ఏటా సంక్రాంతిని స్వగ్రామంలో జరుపుకోవాలని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంప్రదాయాన్ని కొనసాగించారు. పచ్చని ప్రకృతి.. ఆత్మీయ పలకరింపులు.. పల్లె వాతావరణంలో గ్రామస్థులు, నాయకులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. సతీమణి భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, నందమూరి వసుంధర ఇతర కుటుంబ సభ్యులు సంక్రాంతి తొలిరోజు సంబరాల్లో పాలుపంచుకున్నారు. దాదాపు రెండుగంటల పాటు గ్రామస్థులు, పిల్లలతో గడిపిన చంద్రబాబు.. ముగ్గులు వేసిన మహిళలను అభినందించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం, మిల్లెట్ ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. అంగన్‌వాడీ చిన్నారులు 'నమస్తే సార్' అంటూ పలకరించగానే.. వారి వద్దకు వెళ్లి ముచ్చటించారు.

● నారావారిపల్లె, తిరుపతి పరిధిలో సుమారు రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. మూలపల్లి గ్రామస్థుల యోగక్షేమాలు తెలుసుకొన్నారు. గ్రామంలోని ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం నారావారిపల్లెలో భోగి వేడుకలు నిర్వహించనున్నారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, డీపీవో సుశీలదేవి, అబ్బూరి కోదండ, నారా ప్రతాప్ నాయుడు, నారా సుబ్రహ్మణ్యం నాయుడు, పులివర్తి వినీల్, సర్పంచి లక్ష్మీగిరి నాయుడు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేశ్

విద్యార్థుల ఆటల సందడి

ముగ్గులను తిలకిస్తున్న నారా బ్రాహ్మణి

## సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభిస్తుంది. సోమవారం శ్రీవారిని 68,542 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.98 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు మంగళవారం 20 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి బుధవారం వేకువ జామున నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు దర్శనం జరగనుంది. మెట్టు మార్గం భక్తులకు మరో రెండు వేల టోకెన్లు జారీ చేశారు.

■ సంక్రాంతి మధుర జ్ఞాపకాలు పంచేలా
■ సొంతూరి ప్రయాణంలో ఓ కొత్త 'మలుపు'

పట్టణపు పరుగుల హోరులో..
మర్చిపోయిన బాల్యం ఒక 'జ్ఞాపకం'!
సెల్‌ఫోన్ రింగుల మోతలో..
మూగబోయిన పలకరింపు ఒక 'సందేశం'!
కానీ.. ఈ సంక్రాంతికి మట్టి మళ్లీ పిలుస్తోంది..
వేళ్లూనిన వోలికి వెళ్లే వేళ చూడు..
అక్కడ నువ్వు సంపాదించిన 'హోదా' కన్నా..
నువ్వు వదిలేసిన 'నువ్వు' ఎక్కడో ఒకచోట ఎదురవుతావు!

గుమ్మం ముందు ముగ్గు, గొబ్బెమ్మల వాసన.. గాలిపటాల రెపరెపలు.. ఇవేనా పండగంటే? కాదు. ఏడాది పొడవునా ఏసీ గదుల్లో కీబోర్డులతో కుస్తీ పట్టి, నరాలన్నీ బిగుసుకుపోయిన సగటు నగర జీవికి.. పల్లెటూరు ఒక 'రీఛార్జింగ్ సెంటర్'. కానీ ఈసారి ప్రయాణం కేవలం వెళ్లి రావడానికి కాదు.. మనం వేళ్లూనిన నేలకు మనం ఏం ఇవ్వగలమో ఆలోచించడానికి. ఈ సంక్రాంతి కేవలం పల్లెటూరును చూడటానికే కాదు.. 'శ్రీమంతుడు' సినిమాలోని స్ఫూర్తిని గుండెల్లో మోస్తూ సొంతూరి మట్టిని ముద్దాడటానికి!

- ఈనాడు డిజిటల్, తిరుపతి

### భుజం తట్టే వేళ..

ఊర్లోకి అడుగుపెట్టగానే మొదట వెతుక్కునేది చిన్ననాటి నేస్తాలనే. ఈసారి కలయిక 'హాయ్.. బాయ్'లకే పరిమితం కాకూడదు. ఒకే బెంచ్ మీద కూర్చుని, ఒకే పలక మీద రాసుకున్న మిత్రుల్లో.. బతుకు పోరాటంలో వెనకబడిపోయిన వాళ్లు ఉండొచ్చు. వారిని కలుద్దాం. మనం సాధించిన డిగ్రీలు, హోదాలు ఊరి బయటే వదిలేసి.. మిత్రుల భుజం తడదాం. అవసరమైతే వాళ్ల పిల్లల చదువుకో, వాళ్ల కుటుంబానికో అండగా నిలుద్దాం. స్నేహితుడి కళ్లలో ఆనందం చూస్తే కలిగే తృప్తి.. ఏ కార్పొరేట్ బోనస్‌లోనూ దొరకదు.

### ఊరు పిలుస్తోంది..

పలకరింపే ఒక పరవశం

● ఊరంటే కేవలం మన ఇల్లు కాదు. ఆ వీధిలో అరుగు మీద కూర్చునే బామ్మ, రచ్చబండ దగ్గర కనిపించే తాత.. వీళ్లందరూ మన బాల్యంలో భాగమే. వాళ్ల దగ్గరకు వెళ్లి, ఆప్యాయంగా చేతులు పట్టుకుని 'బాగున్నావా?' అని పలకరించి చూడు. వాళ్ల కళ్లలో కనిపించే వెలుగు, మనకు వెయ్యి కాంతుల వెలుగునిస్తుంది. మనిషిని మనిషిగా గుర్తించి పలకరించడమే ఈ కాలంలో అసలైన సంపద.

### గుండె తలుపు తడుతోంది..!

బడి.. జ్ఞాపకాల గుడి

మన అక్షరాలకు ఓనమాలు దిద్దిన ఆ పాత బడి వైపు అడుగులేద్దాం. చిన్నప్పుడు మనం ఆడుకున్న మైదానం.. ఆ పాత తరగతి గది.. అందులోని నల్లబల్ల. అవి కేవలం నిర్మాణాలు కాదు.. మన జీవితానికి పునాదులు. ఆ బడిలో ఇప్పుడు చిన్న మరమ్మతులు అవసరం కావొచ్చేమో? సున్నం వెలిసిపోయిందేమో? పది మంది మిత్రులు కలిసి ఆ బడి రూపురేఖలు మారిస్తే? అదే కదా నిజమైన పండగ! మనకు పాఠాలు చెప్పిన గురువులు ఊర్లోనే ఉంటే.. వారి పాదాలకు నమస్కరిద్దాం. వారి ఆశీర్వాదం తీసుకుందాం.

శ్రీమంతుడు సినిమాలో కథానాయకుడు ఊరిని దత్తత తీసుకుంటాడు. మనం ఊరిని దత్తత తీసుకోనక్కర్లేదు.. కాస్త 'గుర్తుపెట్టుకుంటే' చాలు. మన ఎదుగుదల చూసి ఊరు గర్వపడాలి. మన సాయం చూసి మురిసిపోవాలి. ఊరు మనకు ఎంతో ఇచ్చింది. ఇప్పుడు మన వంతు. మట్టి వాసనలో మమకారాన్ని ఆస్వాదిస్తూ.. బాధ్యత గల బిడ్డగా తిరిగొద్దాం. అదే కదా అసలైన ఆనందాల సంక్రాంతి!

**నిజమైన 'శ్రీమంతుడు'**

● ఈసారి ఊరికి వెళ్దాం.. ● జ్ఞాపకాలను నెమరువేసుకుందాం.. ● చిన్ననాటి మిత్రులకు అండగా నిలబడదాం.. ● చదువుకున్న బడి రుణం తీర్చుకుందాం.

# ప్రతీ ప్రాణం విలువైనదే..

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలో రోడ్ల విస్తరణ జరుగుతున్నా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బ్లాక్‌స్పాట్లపై ప్రత్యేక దృష్టిసారించి ప్రమాదాల నివారణే ధ్యేయంగా పని చేస్తున్నామని రవాణాశాఖ ఉప కమిషనర్(డీటీసీ) నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు.. శిరస్త్రాణం విషయంలో ఇకపై ఉపేక్షించేది లేదని.. ప్రాణం విలువైనదని, ఎవరూ నిర్లక్ష్యం వహించొద్దని, నిబంధనలు అతిక్రమిస్తే కేసులు, జరిమానా తప్పవని స్పష్టం చేశారు.. ఆయన 'న్యూస్‌టుడే'తో ముఖాముఖిలో పలు అంశాలపై మాట్లాడారు.

● రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం
● 'న్యూస్‌టుడే'తో డీటీసీ నిరంజన్‌రెడ్డి

ముఖాముఖి

### మూడు అంశాలే కారణం..

నాలుగు, ఆరు వరుసల జాతీయ రహదారులు ఉన్నా ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడుతున్నారు. ఇందులో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే ఉంటున్నారు. శిరస్త్రాణం లేకపోవడం, అతివేగం, మద్యం మత్తే ఇందుకు ప్రధాన కారణమని గుర్తించాం. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో వాటిపైనే ప్రత్యేక దృష్టిసారించాం. ఇప్పటికే ఓవైపు అవగాహన కార్యక్రమాలు చేపడుతూ మరోవైపు తనిఖీలు చేపడుతూ కేసులు నమోదు చేస్తున్నాం.

### శిరస్త్రాణధారణపై దృష్టి..

శిరస్త్రాణం లేకుండా ప్రయాణిస్తూ ప్రమాదాల బారినపడి చాలామంది మృతి చెందుతున్నారు. అలాంటి మరణాలు తగ్గించడానికి అన్ని మండలాల్లో ఎంవీఐలు, ఏఎంవీఐల ద్వారా పాఠశాలలు, కళాశాలలు, రహదారుల్లో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. శిరస్త్రాణ ధారణ ప్రాముఖ్యత, దాన్ని ధరించకపోతే కలిగే నష్టాలు వివరిస్తున్నాం. డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా పెట్టాం. ఎక్కడికక్కడ తనిఖీ చేసి వాహనాలు సీజ్ చేస్తున్నాం.

### రహదారుల్లో అతివేగం..

వాహనాల వేగాన్ని కట్టడి చేయడానికి ఇంట్రా సెప్టార్ వాహనం ద్వారా కేసులు నమోదు చేస్తున్నాం. ఈ వాహనం ద్వారా ఒక కి.మీ దూరంలో వచ్చే వాహన వేగాన్ని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నాం. కొన్ని వాహనాలను వెంబడించి వాటిని నిలువరించి వారికి కౌన్సెలింగ్, ప్రాణం, కుటుంబ విలువ తెలియజేసి పంపుతున్నాం.

### 9 రోజుల్లో.. 64 కేసులు..

రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఒకటో తేదీ నుంచి ఈ నెల తొమ్మిదో తేదీ వరకు 64 కేసులు నమోదు చేశాం. శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడుపుతున్న 16 మంది, మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న 8 మంది, అధిక వేగంతో వాహనాలను నడుపుతున్న 40 మందిపై కేసులు నమోదు చేశాం. ఈ నెల 31 వరకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిలో మార్పు తెచ్చి ప్రమాదాల నివారణకు కృషి చేస్తాం.

## పండగ సందడి

మార్కెట్‌లో సంక్రాంతి సందడి నెలకొంది. కొత్త బట్టలు, రంగులు, పూలు, పూజా సామగ్రి కొనుగోలు చేయడానికి వచ్చినవారితో మంగళవారం వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి జనం చిత్తూరు రావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీ కొనసాగింది. చర్చి వీధిలో జనసందోహాన్ని ఈ చిత్రంలో చూడొచ్చు. - ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, చిత్తూరు(క్రీడలు)

## యూరియా.. ఏదయా..!

యాదమరి, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో జిల్లాలో వరి సాగు పెరిగింది. దీనికి తోడు పశుగ్రాసం పెంపకాన్ని రైతులు చేపట్టారు. వరి, పశుగ్రాసానికి సరిపడా యూరియా రైతులకు అందుబాటులో లేదు. ఈ క్రమంలో మంగళవారం యాదమరి రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ చేయడంతో రైతులు బారులుదీరారు. నిల్వ, ఎంత మందికి ఇస్తారనే సరైన సమాచారం లేకపోవడంతో ఉదయం ఏడు గంటల నుంచే రైతులు అక్కడికి చేరుకుని వేచిఉన్నారు. పోలీసుల పర్యవేక్షణలో పంపిణీ సాగింది. వచ్చిన వారిలో సగానికి పైగా యూరియా అందక నిరాశగా వెనుదిరిగారు.

# సంస్కరిస్తూ.. పరిష్కరిస్తూ..

● కొలిక్కి వచ్చేలా రెవెన్యూ సమస్యలు
● ఆర్డీవోలు, తహసీల్దార్లకు అధికారాలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో పేరుకపోయిన సమస్యలు, దస్త్రాల పరిష్కారానికి ప్రభుత్వం సంస్కరణలు చేపట్టింది.. గతంలో మండల, డివిజన్ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనే అభియోగాల నేపథ్యంలో అనేక అధికారాలను ఆర్డీవో, తహసీల్దార్ల నుంచి జేసీకి బదలాయించారు.. మళ్లీ వీటిని జేసీ నుంచి వీరికి బదలాయిస్తూ మార్గదర్శకాలు వెలువరించారు.. ఆన్‌లైన్‌లో మార్పుల తర్వాత సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టనున్నారు.

**గతేడాది వివరాలు ఇలా..**

● రెవెన్యూ శాఖకు వచ్చిన దరఖాస్తులు: **37,581**
● పరిష్కరించినవి: **31,060**
● పెండింగ్‌లో ఉన్నవి: **6,521**

**తహసీల్దార్లకు..** కోర్టు ఆదేశాల కారణంగా అవసరమైన మార్పులు (సివిల్/రెవెన్యూ కోర్టుల) పరిధిలోనివి. భూసేకరణ, భూ మార్పిడి, ఆధార్ అనుసంధానం, ఒక గ్రామంలో ఒక పట్టాదారుడికి ఎక్కువ ఖాతాలు తొలగించి చట్టబద్ధత ఉన్న వారసుల పేరున బదలాయింపు, నకిలీ సర్వే నంబర్ల తొలగింపు.

● **ఆర్డీవోలకు..:** రీసర్వేలో తప్పులు సరిచేయడం, మ్యుటేషన్, ఆర్‌వోఆర్, ఎల్‌పీఎం ఖాతాల సవరణ, ఆన్‌లైన్‌లో నమోదు కాని సర్వే నంబర్లను చేర్చడం, నిషేధిత జాబితా నుంచి తొలగించడం, వివాద భూములను పరిష్కరించడం తదితర అధికారాలు బదలాయించారు.

● **ఈ-ఆఫీసు నుంచి..:** రెవెన్యూ శాఖలో జరిగే సమస్యల పరిష్కారానికి సంబంధించి దస్త్రాలన్నీ ఇకపై ఈ-ఆఫీసుతోనే కొనసాగాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దస్త్రాల పరిష్కారంలో ఏ తప్పు, అక్రమం జరిగినా, అవినీతికి పాల్పడినా సంబంధిత అధికారిపై నేరుగా చర్యలు తీసుకునే అధికారం కలెక్టర్‌కు అప్పగించారు.

# జిల్లాలో 30 ప్రైవేటు బస్సులు సీజ్

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: 'జిల్లాలో ప్రైవేటు బస్సుల ఛార్జీలపై నిఘా పెట్టాం. గత ఐదు రోజుల్లో అధిక ఛార్జీలు వసూలు చేసిన 30 బస్సులపై కేసులు నమోదు చేశామ'ని ఉప రవాణా శాఖ కమిషనరు నిరంజన్‌రెడ్డి తెలిపారు. చిత్తూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక బృందంతో అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫాంలోని బస్సు ఛార్జీలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఏదైనా బస్సులకు అధిక ఛార్జీలు ఉన్నట్లు గుర్తిస్తే. . వెంటనే సదరు యజమానులతో మాట్లాడి, తగ్గించాలని సూచించామన్నారు. అయినా.. నిబంధనలను అతిక్రమించిన 30 బస్సులపై కేసులు నమోదు చేసి, రూ.3 లక్షలు జరిమానా, పన్ను, పర్మిట్‌లేని 32 బస్సులపై కేసులు నమోదు చేసి, రూ.2,03,510 వసూలు చేశామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే హెల్ప్‌లైన్ నంబర్ 9281607001కు ఫిర్యాదు చేయాలని కోరారు.

## స్విమ్స్ ఓపీ.. ఓటీలకు సెలవు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: మకర సంక్రాంతి సందర్భంగా ఈనెల 15వ తేదీన స్విమ్స్ ఓపీ.. ఓటీలకు సెలవు ప్రకటించినట్లు సంచాలకులు డా. ఆర్. వి. కుమార్ పేర్కొన్నారు. అత్యవసర విభాగం సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు.


**104FM Tirupati** ఈ FM 104 Mee FM

**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**

సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వానేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| లైట్ తీస్కో | సా॥ 5 - రా॥ 9 |
| సరదాగా కాసేపు | రా॥ 9 - రా॥ 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 12 - తె॥ 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499


## పర్యావరణ గీతిక

సూళ్లూరుపేట పట్టణానికి చెందిన వెంకటేశన్, భారతి దంపతుల కుమార్తె గీతికకు పర్యావరణాన్ని కాపాడాలన్న ఆశయం తొమ్మిదేళ్ల ప్రాయంలోనే చిగురించింది. 2019లో యాదుమది ఇంటిగ్రేటెడ్ రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీని స్థాపించడంతో తన ఆశయం కార్యరూపం దాల్చింది. వారాంతపు, సెలవు రోజుల్లో మొక్కలు నాటడం ప్రారంభించింది. ఇప్పటిదాకా వేలాది మొక్కలు నాటింది. అంతేకాదు పర్యావరణాన్ని కాపాడుకోవాలి, ప్లాస్టిక్‌ను విడనాడాలి, వ్యవసాయాన్ని కాపాడుకోవాలి, భూగర్భ జలాలు పెంపొందాలి, నదులు కాలుష్యం బారిన పడకుండా కాపాడాలి వంటి నినాదాలతో విద్యార్థులతో కలిసి ర్యాలీలు, సదస్సులు చేయడం ప్రారంభించింది. ఎక్కడ పది మంది కూడే చోటున్నా అక్కడ తన నినాదం తెలిసేలా ప్లకార్డు ప్రదర్శిస్తూ అవగాహన కల్పిస్తోంది. దేశ, విదేశాల్లో ఎన్నో అవగాహన సదస్సుల్లో పాల్గొని 20కి పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకుంది. పక్షుల పండగలో భీములవారిపాళెం రేవులో ఇలా అందరి దృష్టిలో పడింది.

– న్యూస్‌టుడే, సూళ్లూరుపేట పట్టణం, తడ

# ఆటలకు మంచిరోజులు

● కుప్పంలో రూ.22 కోట్లతో ఎన్టీఆర్ క్రీడా మైదానం
● ఖేలో ఇండియా కింద రూ.14 కోట్లు మంజూరు

మైదానంలో చురుగ్గా జరుగుతున్న పనులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం పట్టణానికి ఏళ్ల కిందట మంజూరైన క్రీడా మైదానం వైకాపా పాలనలో కొండలు, గుట్టలకే పరిమితమైంది. మైదానం అభివృద్ధిని పట్టించుకోకపోవడంతో గ్యాలరీలోని షెడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుప్పం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టిసారించారు. పురపాలిక పరిధిలోని వడ్డేపల్లె వద్ద అధికారులు 'ఎన్టీఆర్ క్రీడా మైదానం' అభివృద్ధికి రూ.76 కోట్లతో ప్రభుత్వానికి అధికారులు ప్రణాళికలు పంపారు. ఇందులో భాగంగా రూ.22 కోట్లు మొదట ప్రత్యేక గ్రాంటు కింద మంజూరు చేయడంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

**శరవేగంగా పనులు**

ప్రస్తుతం ఓపెన్ స్టేడియంతో పాటు ఇండోర్ క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేస్తున్నారు. మంజూరైన రూ.22 కోట్లతో ప్రహరీ, 20 ఎకరాల భూమిని చదును పనులు చేస్తున్నారు. ఖేలో ఇండియా పథకంలో భాగంగా మల్టీ పర్పస్ ఇండోర్ బ్లాకు నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు చేశారు. మరికొన్ని పనులకు ప్రతిపాదనలు పెట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది మార్చి నాటికి మైదానంలోని బండరాళ్లను పూర్తిగా తొలగించి చదును చేస్తామని, తర్వాత స్పోర్ట్స్ కాంప్లెక్స్, క్రీడాకారుల వసతి గృహ నిర్మాణం చేపడతామని పుర కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు.

(c) eenadu

## పీటీసీలో భోగి, సంక్రాంతి సంబరాలు

భోగి మంట వేస్తున్న శిక్షణ కానిస్టేబుళ్లు

**చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే:** నగర పరిధి ప్రశాంత్‌నగర్ కాలనీలోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో మంగళవారం భోగి, సంక్రాంతి పండగ సంబరాలు ఘనంగా జరిగాయి. శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లు భోగి మంట వేసి పండగను ఘనంగా ప్రారంభించారు. పోలీసు అధికారులు శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఐక్యమత్యం పెంపొందించడానికి క్రీడా పోటీలు నిర్వహించారు. వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ ఛైర్స్, షాట్‌పుట్ తదితర సంప్రదాయ ఆటలను నిర్వహించారు. విజేతలకు ఎస్పీ తుషార్‌డూడి బహుమతులు అందజేశారు. శిక్షణ ఎస్పీ తరుణ్ పహ్వా, ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, డీటీసీ డీఎస్పీ రాంబాబు, ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ పాల్గొన్నారు.

## గంజాయి అక్రమార్కులపై పీడీయాక్టు

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** గంజాయి అక్రమ రవాణా, నిల్వ తదితర కేసులకు సంబంధించి ఇద్దరు నిందితులపై జిల్లా పోలీసు ఉన్నతాధికారుల నివేదిక ఆధారంగా పీడీయాక్టు నమోదు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా మంగళవారం ఆదేశాలు ఇచ్చారు. రెండో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని వీఎంపల్లికి చెందిన పరందాము అలియాస్ పరందామయ్యపై ఏడు కేసులు, వేణుగోపాల్‌పై రెండు కేసులు నమోదయ్యాయి. వీరు చేసిన నేరాలకు సంబంధించి కడప కేంద్ర కారాగారంలో శిక్షను అనుభవిస్తున్నారు. కేసులు నమోదై, శిక్ష అనుభవిస్తున్నా వాళ్ల వ్యవహారశైలిలో మార్పు రాక పోవడంతో పీడీయాక్టు వీరిపై నమోదు చేయాలని జిల్లా పోలీసు అధికారులు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# చిన్నారులు.. సంబరాల్లో జాగ్రత్త

★ పుల్లంపేట మండం రెడ్డిపల్లెలో గాలిపటాలు ఎగురవేసేటప్పుడు విద్యుత్తు తీగలకు చుట్టుకుని షార్టు సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైంది.

**పలమనేరు, ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే:** హరిదాసు కీర్తనలు.. గంగిరెద్దుల విన్యాసాలు.. భోగి మంటలు.. బొమ్మల కొలువు, రంగవల్లులతో జిల్లాలో ప్రతి గ్రామంలోనూ సంక్రాంతి సంబరాలు పల్లె సంస్కృతిని అందరి ముందు ఆవిష్కరింపజేస్తాయి. తెలుగుదనం ఉట్టిపడేలా బాలల చిరు అందెల సవ్వడులు.. తెలుగింటి లోగిలి అయిన సంక్రాంతి పర్వదినం ఒకచోటకు చేరడంతో సంబరాల జడి అంబరాన్నంటుతుంది. అక్కడే చిన్నచిన్న పొరపాట్లు చోటుచేసుకుంటున్నాయి. సంబరాల్లో సంతోషంగా ఉన్న కుటుంబాల్లో విషాదాలు చోటుచేసుకోకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. గత సంవత్సరాల్లో చాలాచోట్ల విషాదం నెలకొన్న సందర్భాలు లేక పోలేదు.

### గతంలో ప్రమాదాలు ఇలా..

★ అగ్రహారం గ్రామంలో సుదర్శన్(7) మిద్దెపై నుంచి గాలిపటాలు ఎగురవేస్తూ కింద పడటంతో కాలు విరిగింది.

★ ఓబులవారిపల్లెలో చలికాచుకుంటుండగా మంటలో కాగుతున్న నీళ్లఅండ జారి పడిపోయింది. ఈ ప్రమాదంలో బాలుడి చర్మం ఊడిపోయింది.

### ఇవి తప్పనిసరి..

★ భోగి మంటలు వేసేటప్పుడు చాలామందికి ఆ మంటల్లో నీళ్లు కాంచి స్నానం చేయాలని నమ్మకం. అలా చేసేటప్పుడు చాలామంది ఒళ్లుకాల్చుకుంటారు. పెద్దపెద్ద మంటల మధ్య నీళ్ల అండాలు ఉంచే సమయంలో నిప్పులు, వేడి నీళ్లు మీదపడే అవకాశాలు ఉన్నాయి.

★ పెద్దపెద్ద వాహనాల టైర్లు, అధికంగా ప్లాస్టిక్ వస్తువులను మంటల్లో వేయడంతో కాలుష్యం వెలువడుతుంది.

★ గాలిపటాలు ఎగురవేసే సమయంలో తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మేడపై నుంచి ఎగురవేద్దామంటే ఎదురుగా ఉన్న అడ్డుగోడలతో సాధ్యంకాని పరిస్థితి. అందువల్ల ఎత్తయిన ప్రదేశానికి వెళ్లి ఎగురవేయాలని భావిస్తారు. దీంతో అనుకోని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

★ ఎగురవేసే వారు డాబా మధ్యలోనే నిల్చోవాలి. ఎట్టి పరిస్థితుల్లో అంచుల వద్దకు రాకూడదు.

★ పిట్టగోడ ఉన్నా వాటి వద్దకు రాకూడదు. పిట్ట గోడ తక్కువ ఎత్తులో ఉంటే మరింత జాగ్రత్తగా ఉండాలి. పిట్ట గోడలు లేక పోతే అసలు అక్కడ పతంగులు ఎగురవేయటాన్ని నిషేధించాలి.

★ గాలిపటాలకు వాడే దారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. గాజుపొడి కారణంగా చేతులు తెగి గాయాలయ్యే ప్రమాదముంది.

★ విద్యుత్తు తీగలకు దూరంగా నిల్చుని గాలిపటాలను ఎగురవేయాలి. ప్రధానంగా టవర్లకు సమీపానికి వెళ్లకూడదు.

★ గాలిపటాలు విద్యుత్తు తీగలకు తగిలి అతుక్కుపోతే వాటిని తీసేందుకు ప్రయత్నించవద్దు. దాబాలపై ఇనుపరాడ్లు, పొడవాటి ఇనుప వస్తువులు ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలి. గాలిపటాలను వాటితో తీసేందుకు ప్రయత్నిస్తే మరింత ప్రమాదం. ★ చెట్లకు దూరంగా గాలిపటాలు ఎగురవేయాలి. దారాల వల్ల పక్షులు చనిపోయే ప్రమాదం ఉంది. ★ ఎండలో ఎగురవేసే సమయంలో సూర్యకిరణాలు నేరుగా కళ్లలోకి పడకుండా కళ్లజోడుని వినియోగించాలి.

## పారదర్శకంగా జనగణన ప్రక్రియ

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే:** జనగణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. జనగణన ప్రక్రియపై ప్రభుత్వ ఇన్‌ఛార్జి ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎస్ రావత్ మంగళవారం అమరావతి నుంచి నిర్వహించిన వీసీలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కరుణకుమారి పాల్గొన్నారు.

### సంక్రాంతి సంతోషాలు నింపాలి

**చిత్తూరు కలెక్టరేట్:** సంక్రాంతి పండగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. భోగి పండుగ భోగభాగ్యాలను, సంక్రాంతి ఆనందోత్సాహాలను, కనుమ కమ్మని కనువిందులని అందించాలని కోరారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిమళం వెదజల్లేలా ప్రజలు పండగను నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## జల్లికట్టు, కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు: ఎస్పీ

**చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే:** 'జిల్లాలో ప్రజలందరికి భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు. అందరి ఇళ్లల్లో పండగ సందర్భంగా ఆనందాలు వికసించాలి. జల్లికట్టు, కోడిపందేం నిర్వహించకూడదు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి హెచ్చరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు నిబంధనలు అతిక్రమించకూడదు. పోలీసు అధికారులు వారి వారి పరిధిలో గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మూగ జీవాలపై హింసకు కారణమయ్యే కోడి పందేలు, జల్లికట్టుకు జిల్లాలో స్థానం ఉండకూడదని, అందరూ సహకరించాలని కోరారు. వాటితో పాటు జూద క్రీడలకు కూడా అవకాశం లేదని చెప్పారు. పోలీసులు రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆటలకు స్థలాలు ఇచ్చి, వసతులు కల్పించిన యజమానులపై కూడా చర్యలు తప్పవన్నారు. ఇలాంటి హింసాత్మక క్రీడలపై డయల్-112, పోలీసు వాట్సప్ నంబరు 9440900005కు సమాచారం అందించాలని, వివరాలు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటామన్నారు.

## గణనాథుడి సేవలో దర్శకుడు బాబి

కాణిపాకం: సినీ దర్శకుడు బాబిని ఆశీర్వదిస్తున్న వేదపండితులు

**కాణిపాకం, న్యూస్‌టుడే:** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని సినీ దర్శకుడు బాబి కుటుంబ సభ్యులతో కలసి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శన అనంతరం వారికి స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

దర్శకుడు తిరుమల కిషోర్, హీరోయిన్ ఆషిక రంగనాథ్

**తిరుమల, న్యూస్‌టుడే:** శ్రీవారిని పలువురు ప్రముఖులు మంగళవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని తమిళ నటుడు విజయ్‌కుమార్, ఆయన కుమార్తె ప్రితహరి, తమిళ దర్శకుడు హరి, భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్ర దర్శకుడు తిరుమల కిషోర్, హీరోయిన్ ఆషిక రంగనాథ్, మాజీమంత్రి రెడ్డివారి చెంగారెడ్డి, ప్రముఖ ప్రవచనకర్త రాధామనోహర్ దాస్ తదితరులు దర్శించుకున్నారు. ఆలయం వెలుపల తిరుమల కిషోర్ మాట్లాడుతూ.. నూతన చిత్రం విడుదల సందర్భంగా శ్రీవారి ఆశీస్సులు అందుకునేందుకు వచ్చానని, తిరుమలలో పుట్టిపెరిగి శ్రీవారి ఆశీస్సులు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## 'ట్రంప్‌ను ప్రపంచ దేశాలు బహిష్కరించాలి'

నిరసనలో సీపీఐ నేత నారాయణ, కార్యకర్తలు

**తిరుపతి (నగరం), న్యూస్‌టుడే:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను ప్రపంచ బహిష్కరణ చేయాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం తిరుపతిలోని బైరాగిపట్టెడ కూడలి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రంప్ తీరు ప్రపంచాన్ని ఇబ్బందుల్లో నెట్టాలా ఉందని, ఓ దేశ అధ్యక్షుడు, ఆయన భార్యను రాత్రికి రాత్రే కిడ్నాప్ చేయడం దారుణమన్నారు. ప్రపంచంలో అత్యధికంగా చమురు ఉత్పత్తులు కలిగిన వెనుజువెలాపై అమెరికా కన్నుపడిందని, అందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. అమెరికా తీరును ప్రధాని నరేంద్రమోదీ ఖండించాలని ఆయన డిమాండ్‌చేశారు. ప్రపంచ దేశాలన్నీ కలిసి ట్రంప్ చర్యలను వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు మురళి, చిన్నం పెంచలయ్య, విశ్వనాథ్, ఉదయ్, బండి చలపతి, జనార్దన్, శివ, రామకృష్ణ, కాళయ్య, రామచంద్రయ్య, విజయ, నాగరాజు, శ్రీరాములు, లాజర్ పాల్గొన్నారు.

## క్రీడలతో ఆరోగ్యం-ఆత్మవిశ్వాసం

**చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే:** యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యంతోపాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చని మైభారత్ జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్ అన్నారు. మైభారత్ ఆధ్వర్యంలో చిత్తూరులోని మెసానికల్ మైదానంలో మంగళవారం యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. నగరంలోని సంతపేటకు చెందిన వాలీబాల్ జట్టు విజేతగా, గుడిపాల మండలంలోని 189 కొత్తపల్లి జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. వీరికి ట్రోఫీతోపాటు నగదు బహుమతుల్ని అందజేశారు. డీఎస్‌డీవో ఉదయ్‌భాస్కర్, మైభారత్ గణాంకాధికారి బాబురెడ్డి పాల్గొన్నారు. **నగరి:** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నగరి సహాయ సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు.

విజేతకు ట్రోఫీని అందిస్తున్న అధికారులు

## 19 నుంచి ఉచిత పశువైద్య శిబిరాలు

**చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే:** పాడి రైతుల శ్రేయస్సే లక్ష్యంగా ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు జిల్లాలో ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించనున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ ఉమామహేశ్వరి మంగళవారం తెలిపారు. ఈ శిబిరాల్లో పశువైద్యులు సాధారణ, గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. నూతన పశుపోషణ విధానాలు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## 'కరెంటోళ్ల జనబాట' సమస్యలకు ప్రాధాన్యం

ఎం.వి.గిరిలో వినియోగదారులతో మాట్లాడుతున్న ఏపీఎస్పీడీసీఎల్ సీజీఎం కృష్ణారెడ్డి

**చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే :** 'కరెంటోళ్ల జనబాట'కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. గుర్తిస్తున్న సమస్యల్లో కొన్ని తక్షణమే పరిష్కరించగా.. ఆర్థికపరమైన వాటిని వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఏపీఎస్పీడీసీఎల్ సీజీఎం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బంగారుపాళ్యం మండలం ఎం.వి.గిరిలో జరిగిన జనబాటలో పాల్గొని.. వినియోగదారులతో విద్యుత్తు సరఫరా, సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఎస్ఈ కార్యాలయంలో ఇంజినీర్లతో సమీక్షించారు. సీఎండీ శివశంకర్ సూచనలతో మంగళవారం జిల్లాలో 40 సెక్షన్ల పరిధిలోని గ్రామాల్లో జనబాట నిర్వహించామన్నారు. లో ఓల్టేజి, చేతికందే ఎత్తులో విద్యుత్తు లైన్లు, విద్యుత్తు స్తంభాలు, లైన్లు మార్పు సమస్యలు వస్తున్నాయన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్, ఈఈ మునిచంద్ర, డీఈఈలు ఆనంద్, ప్రసాద్, ఇంజినీర్లు పాల్గొన్నారు.

**పెనుమూరు:** కరంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పులికల్లులో ట్రాన్స్‌కో ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ పాల్గొన్నారు.

## వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శిగా ఉమాపతి

**తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే:** విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) జిల్లా కార్యదర్శిగా బి.ఉమాపతి నియమితులయ్యారు. కర్నూలులోని కేవీ సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వేదికగా ఈనెల 11న జరిగిన వీహెచ్‌పీ దక్షిణాంధ్ర సమావేశంలో ఆయన్ను జిల్లా కార్యదర్శిగా నియమించారు

## విధిగా టిస్ నమోదు చేయాలి: డీఈవో

**చిత్తూరు విద్య, న్యూస్‌టుడే:** జిల్లాలోని ఉపాధ్యాయులందరూ టిస్ తప్పనిసరిగా నమోదు చేయాలని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో ఇంకా 121 మంది నమోదు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే పలుమార్లు చెప్పినా వారు స్పందించడం లేదన్నారు. మధ్యాహ్న భోజనం తాజా కూరగాయలతో అందించాలంటూ ప్రభుత్వం ప్రతి పాఠశాలకు కిచెన్ గార్డెన్ పెంచేందుకు రూ.5వేలు అందజేస్తుందని తెలిపారు. విద్యార్థుల వివరాలు యూడైస్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం బ్యాటరీ సైకిల్‌ను రాయితీకి అందజేస్తుందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. బోధనేతర సిబ్బంది హాజరును యాప్‌లో నమోదు చేయాలన్నారు.

## ఏపీ లాసెట్ కన్వీనర్‌గా సీతాకుమారి

**తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** ఏపీ లాసెట్ 2026-27 కన్వీనర్‌గా శ్రీపద్మావతి మహిళా వర్సిటీ న్యాయవిభాగం ఆచార్యులు టి.సీతాకుమారి నియమితులయ్యారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి తిరుపతిరావు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. మే 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఏపీ లాసెట్ ఆచార్య సీతాకుమారి పర్యవేక్షణలో జరగనుంది. ఈమె ఇప్పటి వరకు మూడుసార్లు ఏపీ లాసెట్ కన్వీనర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఈ ఏడాది కూడా ఆమెకు అవకాశం రావడంతో వర్సిటీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ప్రకృతిని ఆరాధించే పండగ సంక్రాంతి

ఎంపీ ప్రసాదరావు

**చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే:** ప్రకృతిని ఆరాధించే పండగ సంక్రాంతి అని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంక్రాంతి అందరిలోనూ నూతన వెలుగులు తీసుకొస్తుందని ఆయన ఆకాంక్షించారు. సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడంలో, మనిషి మూలాలు, ఉనికికి ఈ పండగలు ప్రతీకలని పేర్కొన్నారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.


SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.13-87, 1వ అంతస్తు, ఎనిసి కాంప్లెక్స్, మదనపల్లిరోడ్డు, పలమనేరు, చిత్తూరు జిల్లా

**లాంఛనంగా స్వాధీనతా ప్రకటన**

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేదీ: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేదీ: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అదికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.09.01.2026న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

**ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:**
1) ఎస్.బషీర్ తండ్రి అబ్దుల్లా సాబ్,డి.నెం.13-191,దండపల్లి రోడ్డు, దర్గా, పలమనేరు, చిత్తూరు జిల్లా- 517408
2) ఎస్.అస్లం, తండ్రి బషీర్, తండ్రి 12-114/3, బసవనకాట వీధి, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408
3) ఎస్.షౌకత్, తండ్రి బషీర్, డి.నెం.13-191, దండపల్లి రోడ్డు, దర్గా, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408
4) ఎస్.నసీం భర్త అస్లం, డి.నెం.12-114/3, బసవనకాట వీధి, పలమనేరు, చిత్తూరుజిల్లా- 517408

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.73,27,527/- (డెబ్బై మూడు లక్షల ఇరవై ఏడు వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేదీ:25.08.2025 ఋణఖాతా నెం.PLMNRTF2311270004
ఋణమొత్తం: రూ.75,00,000/- (డెబ్బై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
స్వాధీనం చేసుకున్న తేదీ: 09.01.2026

**స్థిరాస్తుల వివరములు:-**
చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్ జిల్లా, గంగవరం మండలం, గంగవరం పంచాయతీ, గంగవరం గ్రామ ఫీల్డ్స్, వార్డునెం.5 సల్లగుట్లపల్లి ఏరియా సర్కారు సర్వేనెం.227/1ఎ లో ఎ.0.77 సెంట్లు పైకి 15 సెంట్లు మరియు సర్వేనెం.227/2ఎ లో ఎ.0.77 సెంట్లు పైకి 15 సెంట్లు వెరశి 30 సెంట్లు లేదా 1452 చ.గ. హద్దులు: తూర్పు: ప్రభుత్వ భూమి, పడమర: విక్రయదారులకు చెందిన భూమి, ఉత్తరం: సర్దార్‌కు చెందిన భూమి, దక్షిణం: రోడ్డు.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: పలమనేరు — సం/- అధీకృత అధికారి,
తేదీ: 09.01.2026 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


## అధికంగా యూరియా వాడితే అనర్థాలు

**బంగారుపాళ్యం, న్యూస్‌టుడే:** పంటలకు యూరియా అధికంగా వాడితే చీడలు పీడలు సోకుతాయని జిల్లా వ్యవసాయాధికారి మురళీ తెలిపారు. బంగారుపాళ్యంలో మంగళవారం 'ఆత్మ' ఆధ్వర్యంలో రైతులు, శాస్త్రవేత్తల ముఖాముఖి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంటల సమగ్ర యాజమాన్యం క్రిమసంహారక మందుల వినియోగంపై అవగాహన కల్పించారు. సూక్ష్మపోషకాల ప్రాముఖ్యత తెలిపారు. సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. శాస్త్రవేత్త మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మురళి

## తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20 లక్షల విరాళం

తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కృష్ణకాంత్, అజయ్‌చౌదరి కుటుంబం

**తిరుమల, న్యూస్‌టుడే:** తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన తితిదే మాజీ సీవీఎస్వో దామోదర్ కుటుంబ సభ్యులైన కృష్ణకాంత్ రూ.10 లక్షలు, అజయ్‌చౌదరి రూ.10 లక్షలు విరాళంగా అందించారు. దాతలు మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం డీడీలు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆయన అభినందించారు.

## కుమారుడి మృతి తట్టుకోలేక తల్లి ఆత్మహత్యాయత్నం

కడుపున పుట్టిన కుమారుడి అకాల మరణాన్ని తట్టుకోలేకపోయింది ఆ తల్లి. రోజూ తలచుకొని తిండి, నిద్రకు దూరమైంది. కన్నపేగు లేని ప్రపంచంలో తానూ ఉండలేనని కన్నీరు కార్చింది. చివరికి కుమారుడి పుట్టిన రోజు నాడే తల్లి ప్రాణాలు విడిచేందుకు యత్నించిన ఘటన పెద్దతిప్పసముద్రంలో చోటు చేసుకుంది. పెద్దతిప్పసముద్రం మండలంలోని పిడుంవారిపల్లె గ్రామానికి చెందిన శ్యామల (32), రెడ్డెప్ప దంపతులకు ఇద్దరు కుమారులు. పదో తరగతి చదువుతున్న పెద్ద కుమారుడు భాస్కర్ గతేడాది స్నేహితులతో కలిసి కలిచెర్ల వెళ్లి ఈతకు దిగి ప్రాణాలు కోల్పోయాడు. పది పరీక్షలు రాసి ఉన్నతంగా ఎదుగుతాడనుకున్న కుమారుడు తిరిగి రాడని తెలిసిన శ్యామల ఇప్పటికీ కోలుకోలేకపోయారు. రోజూ అన్యమనస్కంగా ఉండేవారు. చివరికి భాస్కర్ పుట్టిన రోజు మంగళవారం కావడంతో తీవ్ర ఆవేదనకు గురైన శ్యామల ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగు మందు తాగి అపస్మారక స్థితికి వెళ్లిపోయారు. ఇరుగు పొరుగు గమనించి బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ నుంచి మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. **- న్యూస్‌టుడే, పెద్దతిప్పసముద్రం**

## అంతిమ ఘడియల్లోనూ.. అన్యోన్యం

### ✤ గంటల వ్యవధిలో భార్యాభర్తల మృతి

శ్రీరాములు, అంజమ్మ (పాతచిత్రం)

ఒకటా.. రెండా.. అరవై ఏళ్లకు పైగా అన్యోన్య దాంపత్యం వారిది. ఏనాడు ఒకరినొకరు విడిచి ఉండ లేదు. చిన్న చిన్న గొడవలు వస్తే సర్దుకుపోయారు.. పిల్లలు, చుట్టుపక్కల వారికి ఆదర్శంగా నిలిచారు. చివరికి అంతిమ ఘడియల్లోనూ తోడుగా వెళ్లిపోయారు ఆ దంపతులు. కళ్ల ముందే భార్య ప్రాణం పోవడం చూసి ఆ భర్త తట్టుకోలేకపోయారు. చివరివరకు తోడుగా ఉంటానని పెళ్లినాడు ఇచ్చిన మాట ప్రకారం ఇల్లాలు మృతి చెందిన రెండు గంటల్లోనూ తానూ కన్ను మూసిన ఘటన బి.కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. కోటావూరు పంచాయతీ అమరనారాయణపురానికి చెందిన అంజమ్మ (85), శ్రీరాములు (90) భార్యాభర్తలు. వారు అన్యోన్యంగా జీవించేవాళ్లు. అంజమ్మకు పక్షవాతం రావడంతో కొన్నాళ్లుగా మంచానికే పరిమితం అయ్యారు. వృద్ధాప్యంలోనూ ఆమె బాగోగులు శ్రీరాములు చూసుకునేవారు. ఈనెల 5న మదనపల్లె- ములకలచెరువు జాతీయ రహదారిని శ్రీరాములు దాటి వెళ్తుండగా ద్విచక్ర వాహనదారుడు ఢీకొన్నాడు. గాయాలపాలైన ఆయనను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఇంటికి రెండు రోజుల క్రితం వచ్చిన ఆయన కోలుకున్నాడు. మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో అంజమ్మ ఆరోగ్యం విషమించి తుదిశ్వాస విడిచారు. భార్య మరణంతో కుంగిపోయిన పెద్దాయన పది గంటల సమయంలో కుప్పకూలిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. భార్యాభర్తలకు అంత్యక్రియలను నిర్వహించారు. **- న్యూస్‌టుడే, బి.కొత్తకోట**

## సర్వర్ సమస్యతో సంకటం

సర్వర్ సమస్యతో ప్రసాద విక్రయశాల వద్ద నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వరుడి దర్శనార్థం వచ్చే భక్తులు ఆన్‌లైన్ సేవలు, సర్వర్ సమస్యలతో అవస్థలు పడుతున్నారు. వీలైనంత వరకు ప్రస్తుతం ఆన్‌లైన్ చేశారు. కంప్యూటర్ ఆధారిత టికెట్లు అందజేస్తున్నారు. అయితే తరచూ సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో ఎక్కువ సేపు భక్తులు క్యూలైన్లలో నిరీక్షించాల్సి వస్తోంది. ప్రధానంగా అంతరాలయ దర్శన టికెట్లు, ప్రసాద విక్రయ శాలలు, రూ.500, రూ.750 రాహు, కేతు పూజా కౌంటర్లు, శీఘ్రదర్శనం కౌంటర్లలో ఈ తరహా సమస్యలతో భక్తులు అవస్థలు పడుతున్నారు. రాహుకాల సమయంలో మరిన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. సర్వర్ సమస్యలు అధిగమించి, భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.


EENADU Classifieds

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

Festive offer 9,99,999 own 2 bhk flat 1099 sft approved high rental Sricity Tada ready june. ✆ 9963029295

PLOT FOR SALE

GENERAL

1. తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2. రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3. చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యుంగరా గుడి వద్ద 100 Ft రోడ్డు ఆనుకొన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. ✆ 9505502346

TOURS AND TRAVELS

టూర్స్ & ట్రావెల్స్ 10 రోజుల యాత్ర: అహమ్మదాబాద్, రన్‌ఆఫ్‌కచ్, గిర్ అడవులు, డియు, సోమనాథ్ మరియు ద్వారక 10 రోజుల యాత్ర. జైపూర్, ఉదయ్ పూర్, మౌంట్‌అబూ, జైసల్మేర్, బికనేర్, పుష్కర్. 10 రోజుల యాత్ర: గ్వాలియర్, కజురహో, మార్బుల్‌రాక్స్, భోపాల్, మహేశ్వర్, ఉజ్జయిని, ఓంకారేశ్వర్ మరియు ఇండోర్. 7 రోజుల యాత్ర: కోల్‌కత్త, పూరి, కోణార్క్, భువనేశ్వర్ మరియు శక్తిపీఠాలు. 7 రోజుల యాత్ర: కాశీ, గయ, అయోధ్య & ప్రయాగ్‌రాజ్ భోజనము మరియు వసతితో కలుపుకొని ప్రయాణం తేదీలు: మార్చి మరియు ఏప్రిల్ నెలలో మరిన్ని వివరాలకు ✆: 080-26508925/ 9980993631 శ్రీ చైతన్య ట్రావెల్స్, బెంగళూరు.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


(c) eenadu

నగరి నియోజకవర్గ
ప్రజలకు భోగి మరియు
మకర సంక్రాంతి
శుభాకాంక్షలు
ఎస్. సుబ్రమణ్యం రాజు
సీనియర్ తెదేపా నాయకులు
ఎస్. ప్రతాప్ రాజు
మున్సిపల్ మాజీ
వైస్ చైర్మన్
కె. కాశీ
2వ వార్డు ఇన్‌ఛార్జి
సింగరాజు బసంతి
27వ వార్డు కౌన్సిలర్
వి. బాలిరెడ్డి
సీనియర్ తెదేపా నాయకులు
శ్రీ గాలి భానుప్రకాష్ గారు
నగరి శాసనసభ్యులు
27 మరియు 2 వ వార్డు, పుత్తూరు మున్సిపాలిటి.
తెలుగుదేశం పార్టీ

# చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

విజేతలకు బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే థామస్

## క్రీడలతో మానసికోల్లాసం

**శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే:** క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే థామస్ అన్నారు. మంగళవారం మండలంలోని మర్రిపల్లెలో జరిగిన ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్‌ని తిలకించి విజేత పెద్దయ్యారు జట్టుకు కప్, నగదు బహుమతి అందించి మాట్లాడారు. గ్రామీణ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడా స్ఫూర్తిని చాటి ఆదర్శంగా నిలవాలన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు జయశంకర్‌నాయుడు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు క్లీన్‌చిట్ హర్షణీయం

**చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే:** స్కిల్ కార్పొరేషన్ నిధులను దుర్వినియోగం చేశారంటూ గత వైకాపా ప్రభుత్వం చంద్రబాబు సహా 37 మందిపై పెట్టిన అక్రమ కేసులో ఆరోపణలు వాస్తవం కాదని సీఐడీ తుది నివేదికలో పేర్కొనడం హర్షణీయమని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## సంఘ సంక్షేమానికి కృషి

**పుత్తూరు, న్యూస్‌టుడే:** పద్మశాలీల సంక్షేమానికి కృషి చేస్తానని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరులో మంగళవారం చేనేత కార్మికుల యూనియన్ కాలమానిని ఆవిష్కరించి మాట్లాడారు. కేవీ కృష్ణయ్య, ఆకుల వాసు, కందుల బాలాజీ, సంపత్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణాభివృద్ధి

**గుడిపాల:** కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. మంగళవారం మండలంలో రూ.1.07 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లను ప్రారంభించి మాట్లాడారు. తహసీల్దార్ శ్రీనివాసులు, జేజేపీ చైర్మన్ చెన్నకేశవులు నాయుడు పాల్గొన్నారు. **చిత్తూరు (జిల్లా పంచాయతీ):** చిత్తూరు గ్రామీణ మండలం కుర్చివేడు గ్రామానికి చెందిన తెదేపా యూనిట్ ఇన్‌ఛార్జ్ శోభన్‌బాబు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను మంగళవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పరామర్శించారు.

**చెరువు మట్టి తరలిస్తే చర్యలు.. చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే:** చెరువుల నుంచి అక్రమంగా మట్టి తరలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జల వనరుల శాఖ చిత్తూరు ఈఈ మురళీకుమార్‌రాజు పేర్కొన్నారు. చెరువుల మట్టి తరలింపునకు ముందస్తుగా అనుమతులు పొందాలన్నారు. చిత్తూరు, గంగాధరనెల్లూరు, ఎస్ఆర్‌పురం మండలాల్లోని చెరువుల నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తరలింపుదారులపై చర్యలు చేపట్టాలని ఏఈలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అనుమతులు లేకుండా చెరువుల నుంచి మట్టిని తరలిస్తే.. ఆ ప్రాంత ప్రజలు, ఆయకట్టు దారులు తమ దృష్టికి తేవాలని ఆయన సూచించారు.

## చొరవ చూపి.. పరిష్కరించి

ప్రజా సమస్యల పరిష్కారవేదిక 'ఈనాడు' ఆధ్వర్యంలోని 'మేమున్నాం-మీకుతోడుగా' విభాగం ద్వారా అందిన సమస్యలను చిత్తూరు నగరపాలక సంస్థ అధికారులు పరిష్కరించారు. తమ దృష్టికి వచ్చిన పారిశుద్ధ్య సహా ఇతర సమస్యలపై స్పందించేందుకు చొరవ చూపారు. - **న్యూస్‌టుడే, చిత్తూరు నగరం**

✦ స్థానిక మురకంబట్టులోని డ్రైనేజీ కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడంతో.. దుర్వాసన, దోమల బెడదపై స్థానికులు ఫిర్యాదు చేశారు. స్పందించిన ప్రజారోగ్య విభాగం అధికారులు డ్రైనేజీ కాలువల్లో పూడిక తొలగింపజేశారు.

✦ గురునగర్ కాలనీలోని డ్రైనేజీ కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడంతో.. దుర్వాసన, దోమల బెడదపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ప్రజారోగ్య విభాగం అధికారులు కాలువల్లో పూడికతీత పనులు పూర్తి చేశారు. స్థానికులు హర్షం తెలియజేశారు.

✦ శ్రీనివాసనగర్‌లోని డ్రైనేజీ కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయిన సమస్యపై స్పందించి పూడికతీత పనులు పూర్తి చేశారు.

✦ స్థానిక కరుణీకర్ కాలనీలోని డ్రైనేజీ కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన, దోమల బెడద ఎక్కువైంది. దీంతో స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన ప్రజారోగ్య విభాగం అధికారులు డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులు పూర్తిచేశారు. ఇబ్బందులు తొలిగాయి.

### మురుగు కాల్వల శుభ్రం

189 కొత్తపల్లె ఎస్సీ కాలనీలో మురుగుకాల్వల అధ్వాన స్థితిపై ఈవోపీఆర్డీ కృష్ణప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు స్పందించారు. కల్వర్ల్లోని మురుగు తొలగించి బ్లీచింగ్ చల్లారు.
- **న్యూస్‌టుడే, గుడిపాల**

### గ్రానైట్ వ్యర్థాల తొలగింపు

చిత్తూరు-గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారి వెంట ఉన్న గ్రానైట్ వ్యర్థాల సమస్యపై అధికారులు స్పందించి వెంటనే తొలగింపజేశారు.
- **న్యూస్‌టుడే, యాదమరి**

స్పందనకు వందనం

### పరిసరాలు శుభ్రం

ఎస్ఆర్ కండ్రిగ పంచాయతీ తొట్టికండ్రిగ గ్రామంలో చెత్తకుప్పల సమస్యపై పంచాయతీ కార్యదర్శి సుధాకర్ స్పందించారు. చెత్తకుప్పలు తొలగింపజేసి పారిశుద్ధ్యం మెరుగుపరిచారు.
- **న్యూస్‌టుడే, పాలసముద్రం**

### పారిశుద్ధ్య పనులు

ఏకాంబరకుప్పంలో మురుగుకాలువలో పూడిక పేరుకుని దోమల బెడద అధికంగా ఉన్న సమస్యపై పురపాలక సంఘ అధికారులు స్పందించారు. కాలువలో పూడిక తొలగించి దోమల నివారణ చర్యలు చేపట్టారు. - **న్యూస్‌టుడే, నగరి**

### వెలిగిన దీపాలు

అరగొండ బీసీకాలనీలో మురుగునీటి కాలువలోని వ్యర్థాలు తొలగించారు. ✦ కారకంపల్లె, వెంగంపల్లె గ్రామాల్లో వీధి దీపాలు వెలిగేలా చేశారు. ✦ పొన్నేడుపల్లిలో పారిశుద్ధ్యం మెరుగుపరిచారు.
-**న్యూస్‌టుడే, తవణంపల్లె**

## సీఎం చంద్రబాబును కలిసిన షణ్ముగరెడ్డి

**పుత్తూరు, న్యూస్‌టుడే:** సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడానికి నారావారిపల్లెకు విచ్చేసిన సీఎం చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులను చిత్తూరు పార్లమెంటు తెదేపా అధ్యక్షుడు షణ్ముగరెడ్డి మంగళవారం కలిశారు. మంత్రి నారా లోకేశ్ దంపతులతో కలిశారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి, పుత్తూరు తెదేపా నాయకులు ఉన్నారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

## కాలమానిని ఆవిష్కరించిన సీఎస్

**చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే:** రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం 2026 కాలమానిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఆవిష్కరించారు. అమరావతిలో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినాయకం, సురేష్‌కుమార్, భానుప్రకాష్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

## పోటీల్లో గెలుపోటములు సహజం

బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

**వడమాలపేట:** క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో గెలుపు ఓటములను స్వీకరించాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అన్నారు. మండలంలోని ఎనమళపాళ్యంలో టి-10 క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మానసికోల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ధనంజేయులునాయుడు, నాయకులు దామూయాదవ్, శివరాయల్ పాల్గొన్నారు.

## స్తంభాలు వేశారు.. దీపాలు మరిచారు

చిత్తూరు -గుడిపాల మార్గంలోని చీలాపల్లి సీఎంసీ ఆసుపత్రి వద్ద ప్రజల అవసరాల కోసం వీధిదీపాలు వేస్తున్నారు. ఇందుకోసం కొన్ని నెలల క్రితం ఆసుపత్రి వంతెన కింద రోడ్డు వెంట స్తంభాలు వేశారు. కానీ వాటికి విద్యుత్తు దీపాలు అమర్చటం మరిచారు. ఈ మార్గం నుంచి వేలూరు, చెన్నై వంటి ముఖ్య నగరాలకు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి పూట రోగులు, వారి సహాయకులు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో స్తంభాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి.

- **ఈనాడు, చిత్తూరు**

## ప్చ్.. పండగ పూట నిరీక్షణే

సంక్రాంతి పండగ పూట గ్యాస్ వినియోగదారులు సిలిండర్ల కోసం పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. మండల పరిధిలోని ఏకాంబరకుప్పంలో మంగళవారం కనిపించింది ఈ దృశ్యం. పండగ కావడంతో ఇళ్లల్లో పిండి వంటలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో గ్రామంలో సిలిండర్ల కోసం బారులుదీరారు. ఉదయం 8 గంటల నుంచి సుమారు నాలుగు గంటల సేపు ఉండాల్సి వచ్చిందని అయినా అందరికీ గ్యాస్ అందలేదని వాపోయారు. - **న్యూస్‌టుడే, నగరి**

## చెత్త తొలగదేమీ..?

పురపాలిక పరిధి నారాయణవనం రోడ్డులో రోజు వారీ చెత్త తొలగించడంలేదు. స్థానిక ఆర్డీఎం రైల్వేగేటు నుంచి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు నాలుగు చోట్ల చెత్త కుప్పలు నిత్యం దర్శనమిస్తున్నాయి. ఇళ్ల నుంచి సేకరించిన చెత్త రోడ్డు పక్కన పడేస్తున్నారు. వాటిని పశువులు, కుక్కలు చిందర వందర చేస్తున్నాయి. గాలి వీస్తే చెత్తాచెదారాలు రోడ్డుపైకి వస్తున్నాయి. దీంతో ప్రజలకు ఇబ్బందిగా మారింది. చెత్తను తొలగించే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. - **న్యూస్‌టుడే, పుత్తూరు**

## మలుపు.. ప్రమాదానికి పిలుపు

చిత్తూరు-బలిజకండ్రిగ రహదారిలో మహదేవపురం-వీర్లగుడి క్రాస్ రోడ్డు ప్రమాదకర మలుపులు వాహన చోదకులకు ప్రాణసంకటంగా మారాయి. మండలం ఏర్పడ్డ నాటి నుంచి నేటికీ ప్రధాన రహదారి విస్తరణకు నోచుకోలేదు. ఈ ప్రమాదకర మలుపుల్లో పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. గతంలో బంగారుపాళ్యం నుంచి సరిహద్దు తమిళనాడుకు బస్సుల్లో వచ్చిన ఓ పెళ్లి బస్సు ప్రమాదం బారిన పడింది. కొత్తవారు రాత్రిళ్లల్లో కచ్చితంగా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. సంబంధిత శాఖ అధికారులు స్పందించి విస్తరణ చేపట్టాలని కోరుతున్నారు.
- **న్యూస్‌టుడే, పాలసముద్రం**


BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
CHITTOOR TOWN

Arbitration Claim Petition No. 29/2025

**Between :** Shriram Chits India Private Ltd., CHITTOOR Branch, rep by its Asst. Manager/Authorized Person. **- Disputant**

Vs

**And :** Yuva Fabrics, rep by its Proprietor S.Yuva Rani & others. **- Opponents**

To

2) T.Maheswara Rao, S/o T.Sathya narayana, R/at D.No.27-190/3, Srinivasa Nagar, Kajoor-517032, Chittoor Town, Cell No.9963255478.

**NOTICE TO OPPONENT-2**

The above named Disputant filed a case against you No.2 for recovery of amount of Rs.7,56,165/- and the above case is posted to 27.01.2026 for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 AM without fail. In case of your failure to attend before this office, the matter will decided on ex-parte.

**By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S), Chittoor District.**


## ఏనుగుల సంచారంపై అప్రమత్తం

**ఐరాల:** అటవీ ప్రాంతాలకు సమీపంలోని గ్రామాల్లో నివాసిస్తున్న ప్రజలు వన్యమృగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఆర్వో రాకేష్‌కుమార్ సూచించారు. మండలంలోని ఐరాల పంచాయతీ గోవిందరెడ్డిపల్లె ఎస్టీ కాలనీలోని ప్రజలను మంగళవారం అప్రమత్తం చేశారు. అడవుల్లోకి వేటకు వెళ్లకూడదని హెచ్చరించారు.

**గుడిపాల:** చిత్తూరు-వేలూరు మార్గంలో చెన్నై మలుపు వద్ద ఓరియన్ పరిశ్రమ సమీపంలో ఏనుగుల గుంపు సంచరిస్తున్నట్లు బీట్ అధికారి కుసుమ తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.





### హెచ్చరిక నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారుడైన శ్రీ డి.హిమానంద్ తండ్రి డి.క్రిష్ణయ్య చౌదరి, పట్టిరెడ్డిపల్లె గ్రామం, పూతలపట్టు మండలం, చిత్తూరు జిల్లా వారికి పిత్రార్జితమై తన తాతగారైన లేట్ రాఘవులు నాయుడు ద్వారా సంక్రమించి క్రింద కనిన షెడ్యూలు స్థిరాస్తిని ఉమ్మడి కుటుంబమునకు చెందిన సకుటుంబ సభ్యులందరూ 1961 సం॥ నుంచి సమిష్టి స్వాధీనంలో వున్నారు. సదరు షెడ్యూలు భూములు వడ్డేపల్లె మరియు పేట అగ్రహారం గ్రామలెక్కదాఖలా పూతలపట్టు మండలం, చిత్తూరు జిల్లాకి చెందినది. సదరు భూములు విషయమై కుటుంబ తగాదాలు వుండడంతో మా కక్షిదారుడు శ్రీ డి.హిమానంద్ చిత్తూరుజిల్లా కోర్టులో ఓ.యస్.నెం.55/2025 దావాను ప్రతివాదులైన శ్రీ డి.క్రిష్ణయ్య చౌదరి, డి.అరుణ, ఎం.యువరాజులు మరియు ఇతరులపై తన భాగాచార్యం భూములు కొరకు దావావేసి వున్నారు. సదరు కేసు కోర్టులో పెండింగ్‌గా వున్నది.

ప్రతివాదులైన శ్రీ డి.క్రిష్ణయ్య చౌదరి మరియు ఇతరులు సదరు స్థిరాస్తిపై తప్పుడు పత్రములు సృష్టించి క్రయ విక్రయములతో అమ్ముటకు ప్రయత్నిస్తున్నారు. మా కక్షిదారుడైన డి.హిమానంద్ కు ముఖ్యంగా **సర్వే నెం.409/1బి/1లో విస్తీర్ణం ఎ.1.17 సెంట్లులో** తన వాటా మరియు క్రింద కనిన స్థిరాస్తుల్లో వున్నది.. మా కక్షిదారుడు వాటాతో కలిపి ప్రతివాదులు తనకు తెలియకుండా ఇతరులకు సదరు స్థిరాస్తికి అమ్మడం చట్టరీత్యా నేరం. ఈ భూములను ఇతరులు ఎవరైనా కొనిన యెడల నష్టపోవడమే కాకుండా బాధ్యులగురు మరియు భవిష్యత్తులో డి.హిమానంద్ చేపట్టబోయే క్రిమినల్ సివిల్‌చర్యలకు కొన్న వారు బాధ్యులగుదురని ఇందుమూలముగా హెచ్చరించవమైనది.

**షెడ్యూలు:-** చిత్తూరుజిల్లా - శ్రీ బాలాజి రి.డి. - తిరుపతి, పాకాల సబ్ డి., పూతలపట్టు మండలం, పేట అగ్రహారం గ్రామలెక్కదాఖలా, వడ్డేపల్లె గ్రామలెక్కదాఖలా సర్వేనెం.215/1 విస్తీర్ణం ఎ.0.49 శెంట్లు, సర్వేనెం.212/1 విస్తీర్ణం ఎ.0.215 శెంట్లు, సర్వేనెం.216 విస్తీర్ణం ఎ.0.04 శెంట్లు, సర్వేనెం.219/2 విస్తీర్ణం ఎ.0.84 శెంట్లు, సర్వేనెం.207 విస్తీర్ణం ఎ.0.02 శెంట్లు, సర్వేనెం.210 విస్తీర్ణం ఎ.0.195 శెంట్లు, సర్వేనెం.209/2 విస్తీర్ణం ఎ.0.03 శెంట్లు, సర్వేనెం.208 విస్తీర్ణం ఎ.0.16 శెంట్లు, సర్వేనెం.212/3 విస్తీర్ణం ఎ.0.04 శెంట్లు, సర్వేనెం.409/1బి విస్తీర్ణం ఎ.1.17 శెంట్లు, సర్వేనెం.405/2 విస్తీర్ణం ఎ.1.08 శెంట్లు, సర్వేనెం.413/1 విస్తీర్ణం ఎ.0.16 శెంట్లు, సర్వేనెం.413/2 విస్తీర్ణం ఎ.0.22 శెంట్లు, , సర్వేనెం.413/5 విస్తీర్ణం ఎ.0.22 శెంట్లు, , సర్వేనెం.412/ఏ1 విస్తీర్ణం ఎ.0.06 శెంట్లు, సర్వేనెం.394 విస్తీర్ణం ఎ.1.30 శెంట్లు, సర్వేనెం.395 విస్తీర్ణం ఎ.0.83 సెంట్లు, సర్వేనెం.445, విస్తీర్ణం ఎ.0.055 సెంట్లు, సర్వేనెం.444 విస్తీర్ణం ఎ.0.38 సెంట్లు, సర్వేనెం.463/2 విస్తీర్ణం ఎ.0.05 శెంట్లు, సర్వేనెం.461/1లో విస్తీర్ణం ఎ.0.10 శెంట్లు, సర్వేనెం.442/3లో విస్తీర్ణం ఎ.0.16 శెంట్లు, సర్వేనెం.393/1లో విస్తీర్ణం ఎ.0.35 శెంట్లు, సర్వేనెం.393/3లో విస్తీర్ణం ఎ.0.455 శెంట్లు, సర్వేనెం.397/1లో విస్తీర్ణం ఎ.0.27 శెంట్లు, సర్వేనెం.397/3లో విస్తీర్ణం ఎ.0.525 శెంట్లు, సర్వేనెం.398/2లో విస్తీర్ణం ఎ.0.575 శెంట్లు, సర్వేనెం.399/1లో విస్తీర్ణం ఎ.0.495 శెంట్లు, సర్వేనెం.399/3లో విస్తీర్ణం ఎ.0.05 శెంట్లు, సర్వేనెం.400/1లో విస్తీర్ణం ఎ.0.23 శెంట్లు, సర్వేనెం.400/3లో విస్తీర్ణం ఎ.0.245 శెంట్లు, సర్వేనెం.415/1లో విస్తీర్ణం ఎ.0.07 శెంట్లు,

**వి.ఉపేంద్రారెడ్డి, అడ్వకేట్, తిరుపతి**


## పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

**బంగారుపాళ్యం:** పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని తెదేపా మండల అధ్యక్షుడు ధరణీప్రసాద్‌నాయుడు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మంగళవారం పంచాయతీలకు చెత్తసేకరణ తోపుడు బండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు ప్రకాష్‌నాయుడు, హేమచంద్రనాయుడు, కమల్‌నాథ్‌రెడ్డి, లోకనాధనాయుడు, రమేష్, ఎంపీడీవో మహేష్ పాల్గొన్నారు.

## నిందితుడ్ని కఠినంగా శిక్షించాలి

**పుత్తూరు, న్యూస్‌టుడే:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం జార్జీపేట వేంకటేశ్వర స్వామి ఆలయ పూజారిపై కొడవలితో దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ప్రధాన కార్యదర్శి వేదం హరిప్రసాద్, తిరుపతి జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి అధికార ప్రతినిధి బాలాజీ శర్మ, సంయుక్త కార్యదర్శి బాలాజీరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రెడ్డి ప్రకాష్ మంగళవారం కోరారు.

## వివాహిత అదృశ్యం

**యాదమరి:** మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత (18) అదృశ్యమైంది. ఈ మేరకు ఆమె తండ్రి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఆమె వివాహం కాగా.. బెంగళూరులో నివసిస్తోంది. ఈ నెల 11వ తేదీన బెంగళూరు నుంచి గ్రామానికి వచ్చింది. 12 తేదీన ఉదయం టైలరింగ్ దుకాణానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఈశ్వర్ తెలిపారు.

**బాలిక.. శ్రీరంగరాజపురం:** మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక (17) అదృశ్యమైంది. ఆమె సమీపంలోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. రెండురోజులుగా కనిపించకపోవడంతో మంగళవారం కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం స్వాధీనం

మద్యం విక్రయిస్తున్న గొలుసు దుకాణంపై పోలీసులు మంగళవారం దాడి చేశారు. 34 క్వార్టర్ సీసాలు స్వాధీనం చేసుకుని, నిర్వాహకుడు గణేష్‌ను అరెస్టు చేసినట్లు ఎస్సై సుమన్ తెలిపారు.

## అల్లుడిపై దాడి కేసులో మామ అరెస్టు

అర్జునయ్య అరెస్టు చూపుతున్న సీఐ శ్రీనివాసులు, పోలీసులు

**బంగారుపాళ్యం, న్యూస్‌టుడే:** వేరే వారి దగ్గర తీసిచ్చిన అప్పును సకాలంలో చెల్లించలేదని ప్రశ్నించిన అల్లుడిపై మామ కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేసిన కేసులో నిందితుని అరెస్టు చేశామని సీఐ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. బంగారుపాళ్యానికి చెందిన సురేష్‌ను ఈనెల 11న మహాసముద్రం గ్రామంలో అతని మామ అర్జునయ్య (56) కత్తితో దాడి చేసి గాయపర్చాడు. నిందితుడ్ని అరెస్టు చేసి కత్తిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## ఆత్మహత్య కేసులో నిందితుడి..

**బంగారుపాళ్యం:** మహిళలను శారీరకంగా హింసించి, వేధింపులకు గురిచేసిన కేసులో ఓ నిందితుని అరెస్టు చేశామని సీఐ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. మండలంలోని కల్లూరుపల్లెకు చెందిన సెల్వీభారతి(26)తో తవణంపల్లె మండలం టి.పుత్తూరుకు చెందిన గిరి(37) సహ జీవనం చేస్తూ. . వేధించడంతో ఆమె ఆత్మహత్య చేసుకుంది. నిందితుడు గిరిని అరగొండ వంతెన వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

## గోపాల్‌నాయుడు లేని లోటు తీర్చలేనిది

**శ్రీరంగరాజపురం :** పార్టీ పెద్దదిక్కు గోపాల్‌నాయుడు(95) లేని లోటు తీర్చలేనిదని భాజపా రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు గుత్తా నారాయణస్వామినాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని నెళవాయిలో గోపాల్‌నాయుడు మృతదేహానికి నాయకులతో కలిసి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట భాజపా జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రవికుమార్, మణివర్మ ఉన్నారు.

విజేతకు ట్రోఫీ అందిస్తున్న ఆల్‌ఇండియా క్షత్రియ సంఘం కార్యదర్శి చంద్రశేఖర్‌రాజు

## సొంతూరిని మరవొద్దు

**పాలసముద్రం, న్యూస్‌టుడే:** ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారు సొంతూరిని మరవొద్దని ఆల్‌ఇండియా క్షత్రియ సంఘం కార్యదర్శి చంద్రశేఖర్‌రాజు అన్నారు. మంగళవారం మండలంలోని బలిజకండ్రిగలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్షత్రియ క్రికెట్ లీగ్ ఛాంపియన్ ఫైనల్ జరిగింది. విజేత బాలకృష్ణాపురం జట్టుకు ట్రోఫీ అందజేసి మాట్లాడారు. కొత్తూరు జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. నిర్వాహకులు శేఖర్‌నాయుడు, సంజయ్‌రాజు, శంకర్‌రాజు పాల్గొన్నారు.

**డీటీకి వినతి.. పుత్తూరు:** గ్రావెల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి మహేష్, ఎస్సీ, ఎస్టీ జిల్లా కార్యదర్శి నందయ్య డిమాండ్ డిప్యూటీ తహసీల్దార్ అశోక్‌రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు.

## పోటీలు ప్రారంభం

**బంగారుపాళ్యం:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను తెదేపా మండల గౌరవాధ్యక్షులు జయప్రకాష్‌నాయుడు మంగళవారం ప్రారంభించారు.

## అన్నదానం

**నగరి:** మాజీ మంత్రి ఆర్.చెంగారెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక సాయి దివ్యధామంలో వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆయన భార్య సుజాతమ్మ, కుమార్తె ఇందిర, అల్లుడు డా.శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పూలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

## పండగ సందడి.. కిక్కిరిసిన వీధులు

**చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే, ఈనాడు, చిత్తూరు:** సంక్రాంతి పండగ నేపథ్యంలో చిత్తూరు నగరంలో కోలాహలం నెలకొంది. రంగులు, పూలు, కొత్త బట్టలు, నిత్యావసరాల కొనుగోళ్ల కోసం వచ్చిన ప్రజలతో ప్రధాన వీధులన్నీ మంగళవారం కిక్కిరిశాయి. పూజాసామగ్రి, రంగుల కొనుగోళ్లలో మహిళలు సందడిగా కనిపించారు. స్థానిక కొంగారెడ్డిపల్లె లోని బ్రెయిన్ బాక్స్ అకాడమీలో భోగి సంబరాలు నిర్వహించారు.

ముగ్గును పరిశీలిస్తున్న మాజీ మంత్రి గల్లా అరుణకుమారి

**దిగువమాఘంలో.. తవణంపల్లె:** సంక్రాంతి పండుగకు పల్లెలు ముస్తాబవుతున్నాయి. మాజీ మంత్రి గల్లా అరుణకుమారి స్వగ్రామం దిగువమాఘంలో సంబరాలు ఘనంగా నిర్వహిస్తారు. ఇంటి ఆవరణలో వేస్తున్న చలువ పందిళ్లు, రంగవల్లులను అరుణకుమారి మంగళవారం పరిశీలించారు. వెంగంపల్లె నివాసి, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నక్కల ప్రభాకర్‌రెడ్డి సంక్రాంతికి స్వగ్రామానికి విచ్చేసి బుధవారం ఆత్మీయ అభినందన సభ నిర్వహించనున్నారు.

# బలమైన పునాదికి అడుగులు

✦ ప్రాథమిక స్థాయిలోనే మెరుగైన బోధన ✦ ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేక కార్యాచరణ

కుల్లంపల్లెలో.. విద్యార్థులకు జీఎఫ్ఎల్ఎన్ పద్ధతిలో బోధిస్తున్న ఉపాధ్యాయుడు

**తవణంపల్లె, న్యూస్‌టుడే:** పదికి వంద రోజుల ప్రణాళిక, ఇంటర్‌లో సంకల్ప్.. అంటూ వారికేనా ప్రణాళికలు.. మాకూ ఓ లక్ష్యం దానికో ప్రణాళిక ఉందంటున్నారు ప్రాథమిక పాఠశాలల చిన్నారులు. ఐదో తరగతిలోకి ప్రవేశించిన విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ప్రభుత్వం ప్రత్యేక బోధన తరగతులు ఏర్పాటు చేసింది. ఐదో తరగతి విద్యార్థులు సైతం చదవడం, గణితంలో తడబాటు, అక్షరాలు గుర్తించకపోవడాన్ని ఉపాధ్యాయులు గుర్తించారు. దీనికి పరిష్కారంగా అటువంటి వారిని గుర్తించిన విద్యాశాఖ గ్యారంటీడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (జీఎఫ్ఎల్ఎన్) బోధనకు శ్రీకారం చుట్టింది.

### 75 రోజుల పాటు..

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 75 రోజులపాటు ప్రణాళిక అమలు చేస్తోంది. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు అక్షర పరిజ్ఞానం ఉండేలా చూడటమే ప్రధాన ఉద్దేశం. వీరికి ఉదయం ఆ రోజుకు సంబంధించిన పాఠ్యాంశాలు బోధిస్తారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 3:30 వరకు జీఎఫ్ఎల్ఎన్ అమలు చేస్తారు. వీరికి చదవడం, రాయడం అర్థం చేసుకోవడం ప్రాథమిక గణిత అవగాహన చేసుకోవడమే కాకుండా ఆ అంశాల్లో నైపుణ్యాన్ని సాధించేలా శిక్షకులు చూస్తారు.

| మండలాల వారీగా గణాంకాలు | | |
|---|---|---|
| మండలం | పాఠశాలలు | విద్యార్థులు |
| తవణంపల్లె | 63 | 2,283 |
| ఐరాల | 65 | 2,698 |
| పూతలపట్టు | 67 | 3,128 |
| యాదమరి | 68 | 3,205 |
| బంగారుపాళ్యం | 97 | 5846 |
| మొత్తం | 360 | 17,160 |

### ఇదీ షెడ్యూల్..

మధ్యాహ్నం 1 గంట నుంచి పిల్లలకు మానసికంగా ప్రశాంతత, 1:10 నుంచి 1:40 వరకు తెలుగు అక్షరాలు, పదాలు చదివించడం, అంకెలు గుర్తించడం, కృత్యాధార బోధన, చతుర్విధ ప్రక్రియ నేర్పుతారు. 2:55 నుంచి 3:20 వరకు పరీక్షలు. 3:20 నుంచి 3:35 వరకు పునశ్చరణ, హోం వర్క్ ✦ 1, 2 తరగతులకు ఓ విధంగా 3, 4, 5 తరగతులకు మరో విధంగా బోధన ఉంటుంది. సామర్థ్యాన్ని బట్టి ఏ, బీ, సీ గ్రూపులుగా విభజించారు. ప్రారంభంలో అక్షరాలతో మొదలు పెట్టి 75వ రోజు పూర్తయ్యే సరికి పట్టు సాధించేలా చూస్తారు.

### చక్కగా తీర్చిదిద్దడమే లక్ష్యం

అన్ని పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు మార్చి వరకు కార్యక్రమం అమలు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి రోజూ తనిఖీలు నిర్వహిస్తాం. ఎప్పటికప్పుడు పిల్లల పురోగతిని అంచనా వేస్తాం. పూర్తయిన తరవాత విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తాం. **- హేమలత, ఎంఈవో, తవణంపల్లె**

(c) eenadu

## వైభవంగా శ్రీగోదాదేవి కల్యాణోత్సవం

**బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే:** మండలంలోని పెద్దపురంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శ్రీగోదాదేవి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. అర్చకులు మూలవిగ్రహాలకు పంచామృతాభిషేకం, సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించి కల్యాణ మండపంలో కొలువుదీర్చారు. భక్తుల గోవింద నామస్మరణ మధ్య స్వామివారి కల్యాణం కమనీయంగా జరిగింది.

# పలమనేరు

•పలమనేరు • కుప్పం

## నంబర్లు లేక.. రోడ్లపై చక్కర్లు

కుప్పంలో నంబరు ప్లేట్లు లేని వాహనాలు రోడ్లపై చక్కర్లు కొడుతున్నాయి. ప్రమాదాలు జరిగితే ఏ వాహనంపై ఫిర్యాదు చేయాలో... కేసు ఎలా పెట్టాలో తెలియక అటు పోలీసులు ఇటు జనం అయోమయంలో పడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని రోడ్లపై తిరిగే వాహనాలకు నంబరు ప్లేట్లు ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కుప్పం గ్రామీణం

## అమలు కానున్న అమృత్ పథకం

❖ తాగునీటి పరిష్కారానికి అడుగులు

**పలమనేరు, న్యూస్‌టుడే:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అమృత్ పథకం ద్వారా అధికారులు తాగునీటి సరఫరా మెరుగు పరచనున్నారు. మున్సిపల్ పరిధిలో ప్రజల నీటి అవసరాలను తీర్చడానికి ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఇందుకోసం అధికారులు ఇప్పటికే అంచనాలు సిద్ధం చేస్తున్నారు. పట్టణంలో ప్రస్తుతం ఉన్న పైపులైన్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ పథకంలో పైపులైన్లతో పాటు రక్షిత మంచినీటి ట్యాంకులను అవసరం ఉన్న చోట నిర్మించనున్నారు.

| ప్రస్తుత నీటి వనరులు | |
|---|---|
| మొత్తం పవర్ బోర్లు | : 68 |
| పని చేస్తున్నవి | : 58 |
| చేతి పంపులు | : 108 |
| పనిచేస్తున్నవి | : 45 |

| పథకం చేపట్టే పనులు | |
|---|---|
| అమృత్ పథకానికి నిధులు | రూ.8.5 కోట్లు |
| మున్సిపాలిటీ జనాభా | 53 వేలు |
| పైపులైను విస్తరించనున్న దూరం | 59 కి.మీ |
| కొత్తగా నిర్మించనున్న ట్యాంకులు | 3 |

నిరుపయోగంగా ఉన్న మంచినీటి ట్యాంకు

రాబోయే వేసవిలో ప్రజల దాహార్తి తీర్చనుంది. ఇటీవల తవ్విన 11 బోర్ల ద్వారా కూడా నీటిని విస్తరణ ప్రాంతాలకు సరఫరా చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

### // బోర్ల ద్వారా..

పథకం ద్వారా శాశ్వత నీటి సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు అడుగులేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురవడంతో కౌండిన్య ప్రాజెక్టు నీటితో కళకళలాడుతోంది. ఈ నీరు

### రెండు నెలల్లో ప్రారంభం

పథకం టెండర్ల దశలో ఉంది. రెండు, మూడు నెలల్లో పనులు ప్రారంభిస్తాం. ప్రతిపాదించిన అంశాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తాం.

- సురేష్‌కుమార్, డీఈ, మున్సిపల్ కార్యాలయం

## హామీలు.. గాల్లో దీపాలు

✦ నిర్మాణాలపై ఆసక్తి చూపని ప్రజలు ✦ ఇదీ జగనన్న కాలనీల పరిస్థితి

**పలమనేరు, న్యూస్‌టుడే:** పేదలకు గృహవసతి కల్పిస్తున్నామని సభలు, సమావేశాల్లో వైకాపా నాయకులు ప్రకటనలతో ఊదరగొట్టారు. అయితే పథకంపై చిత్తశుద్ధి లేకపోవడంతో పూర్తిగా విఫలమైంది. ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వమే ఇంటిని నిర్మిస్తుందని చెప్పారు. పలమనేరు మున్సిపల్ పరిధిలో 3,200 మందిని ఎంపిక చేశారు. పురపాలికలోని కురప్పల్లె వద్ద ఒక్కొక్కరికి 2 సెంట్ల స్థలం కేటాయించారు. అయితే చివరగా లబ్ధిదారులే గృహాలు నిర్మించుకోవాలని ప్రభుత్వం చేతులెత్తేసింది. ఒక్కొక్క నిర్మాణానికి రూ. 1.8 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజలు నిర్మాణాలు చేపట్టడంపై ఆసక్తి చూపకపోవడంతో పథకం నీరుగారింది.

పలమనేరులోని జగనన్న కాలనీలో అసంపూర్తిగా దర్శనమిస్తున్న నిర్మాణాలు

### అనర్హులకు పట్టాలు

పార్టీకి అనుకూలంగా ఉండే వారికి అప్పటి మున్సిపల్ కౌన్సిలర్లు సిఫారసు చేసిన వారికి పట్టాలు మంజూరు చేశారు. అందులో దాదాపు 10 శాతం అనర్హులే ఉన్నారు. ఇందులో ప్రభుత్వ ఉద్యోగం చేసేవారు కూడా ఉండటం గమనార్హం. పైగా ఒక పట్టాకు రూ. 20 వేలు ఇస్తే నాయకులు మంజూరు చేశారనే ఆరోపణలు లేకపోలేదు.

దాని ప్రతిఫలమే ఇప్పటికీ గృహాలు నిర్మించుకోలేదు.

### శాంతిపురంలో ఇలా..

కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం రాళ్లబూదుగూరు పంచాయతీ రెడ్డివారిపల్లె వద్ద సుమారు 90 కుటుంబాలకు స్థలాలు ఇచ్చారు. ఇందులో 20 స్థలాల దాకా వైకాపా నాయకులే తీసుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. * అలాగే రామాపురం వద్ద 30 కుటుంబాలకు స్థలాలు ఇవ్వగా... 10 స్థలాలను వైకాపా నాయకులు సొంతం చేసుకున్నారు.

### వైకాపా నాయకులే గుత్తేదారులుగా..

అప్పట్లో వైకాపాకు చెందిన వ్యాపారులు రంగంలోకి దిగి ఇసుక అందుబాటులో లేకుండా చేసి అధిక ధరకు విక్రయించారు. అదే పార్టీకి చెందిన మరికొందరు గుత్తేదారులుగా అవతారమెత్తి గృహాలను తామే నిర్మిస్తామని లబ్ధిదారుల నుంచి ప్రభుత్వ సొమ్ములు దండుకున్నారు. ఇలా ఆ పథకాన్ని వైకాపాకు చెందిన వారే తూట్లు పొడిచారు. గృహాలు నిర్మించుకోని వారికి నోటీసులు ఇచ్చి రద్దు చేయడానికి చర్యలు తీసుకుంటామని పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి తెలిపారు.

## పెరిగిన చలి తీవ్రత

✦ అనారోగ్యంతో జనం సతమతం

**రామకుప్పం, న్యూస్‌టుడే:** బారెడు పొద్దెక్కినా మంచు వదలని తీరు. సాయంత్రం 5 గంటలకే వణికిస్తున్న చలి. ప్రస్తుత వాతావరణంతో అన్ని వయస్సుల వారు అనారోగ్యం బారినపడుతున్నారు. రామకుప్పం మండలంలోని విస్తీర్ణంలో సగ భాగం అటవీ ప్రాంతం ఉంది. దీంతో తండా గ్రామాలు, అటవీ పరిసర ప్రాంతాల్లో విపరీతంగా చలి ఉంటోంది. మండలంలో మూడు పీహెచ్‌సీలు ఉన్నాయి. గత నెల రోజులుగా ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య మరింత పెరిగిందని.. చికిత్సకు వచ్చేవారిలో 40 శాతం మంది జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు, శ్వాసకోశ వ్యాధులతో వస్తున్నారని వైద్యులు పేర్కొంటున్నారు.

చిన్నారులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి పూజిత

### న్యూమోనియాపై అవగాహన

చలికాలంలో ఐదేళ్లలోపు చిన్నారులను న్యూమోనియా నుంచి రక్షించేందుకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏ చిన్న సమస్య తలెత్తినా వైద్యులను సంప్రదించాలని విజిలాపురం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి పూజిత చెబుతున్నారు.

## సంక్రాంతి సంబరాల్లో నాయకులు

పలమనేరులోని శ్రీతిరుపతి గంగమ్మ ఆలయం ఎదుట తెదేపా నాయకులు సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. మంగళవారం రాత్రి పెద్ద ఎత్తున భోగి మంటలు వేశారు. నాయకులు బలరామ్‌కుట్టి, గిరిబాబు, జగన్ పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, పలమనేరు

## ఆరోగ్య కేంద్రంలో సహపంక్తి భోజనాలు

**బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే:** మండలంలోని బైరెడ్డిపల్లె, తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం వైద్యాధికారులు, సిబ్బంది ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకొన్నారు. ఆస్పత్రి ఆవరణలో వైద్య సిబ్బంది ముగ్గులు వేశారు. చెరకు గడలు కట్టి పొంగలి పెట్టారు. వైద్యులు, సిబ్బంది సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు విజయ్‌చందర్, శాలిని, అరుణ్‌కుమార్, పద్మావతి, హెచ్‌ఈలు సావిత్రి, కాంతమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సహపంక్తి భోజనాలు చేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

## మహిళాభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

మహిళకు గ్యాస్ పొయ్యి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

**పెద్దపంజాణి:** మహిళాభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయలపేట పంచాయతీ కేంద్రంలో దీపం-2 లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు ఆరోగ్య, సామాజిక, ఆర్థికంగా బాగుండాలనేది సీఎం ముఖ్య ఉద్దేశమన్నారు. రాయలపేట పరిసర ప్రాంతాలకు హంద్రీ-నీవా జలాలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని, సీఎం అంగీకారంతో త్వరలోనే కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం చెత్త సేకరణ బండ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప, ఎంపీడీవో బాలాజీ, మండల నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కుప్పం నాయకులు

**కుప్పం పట్టణం, న్యూస్‌టుడే:** సంక్రాంతి సందర్భంగా నారావారిపల్లెకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌ను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం నాయకులు మంగళవారం కలిశారు. కుప్పంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టాల్సిన పనులపై ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

## రైళ్ల నిలుపుదలకు వినతి

**కుప్పం పట్టణం, న్యూస్‌టుడే:** కుప్పంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని.. ప్రజల సౌకర్యార్థం అదనపు రైళ్లను కుప్పంలో నిలుపుదల చేయాలని దక్షిణ పశ్చిమ రైల్వే డీఆర్‌ఎం అశ్రోత్ కుమార్ సింగ్‌ను సాయి మాతా సేవా ట్రస్టు వ్యవస్థాపకుడు జగదీష్ బాబు కోరారు. బెంగళూరులోని డీఆర్‌ఎం కార్యాలయంలో మంగళవారం ఆయనను కలిసి సమస్యలు విన్నవించారు.

డీఆర్‌ఎంకు వినతిపత్రం ఇస్తున్న జగదీష్ బాబు

### మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

**పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య:** పట్టణంలోని విద్యానగర్‌లోని కాలువల వెంట పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి.

- స్థానికులు

**సమాధానం:** సిబ్బందిని పంపి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

### ఎన్టీఆర్ కాలనీలో శుభ్రత పనులు

స్పందనకు వందనం

**పలమనేరు, న్యూస్‌టుడే:** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలనీలోని కాలువలు అధ్వానంగా ఉండటంతో అధికారులు శుభ్రత పనులు చేయించారు.

## నువ్వు ముందు.. నేను వెనక..!

కుప్పం పురపాలికలో చెత్తసేకరణకు ఈ-ఆటోలను కేటాయించారు. అయితే వీటి నిర్వహణపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో ఈ-ఆటోలు తరచూ మొరాయిస్తున్నాయి. కుప్పం శాంతి లే-అవుట్‌లో చెత్త సేకరణకు వచ్చిన ఈ-ఆటో మరమ్మతులకు గురికావడంతో మరో ఈ-ఆటోకు తాడుకట్టి ఇలా లాక్కెళ్లాల్సి వచ్చింది. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా, పరిశీలించి ఇకపై ఇలా జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు.- **న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

## దుకాణాలు.. తప్పని తిప్పలు

పలమనేరులోని పూల మార్కెట్ వద్ద రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దుకాణాలు రోడ్డును ఆక్రమించి ముందుకు రావడంతో కనీసం నడవటానికి వీలులేకుండా పోతోంది. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పలమనేరు**

## వీధిలో నడిచేదెలా..?

మండలంలోని కొళత్తూరు పంచాయతీ కేంద్రంలో దిగువవీధిలో మురుగునీరు, వృథాగా పోయే తాగునీరు రోడ్డుపై పారడంతో స్థానికులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పైగా వీధిలో నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోందని వాపోతున్నారు. మురుగు నీరు సాఫీగా వెళ్లేందుకు కాలువలు నిర్మించాలని కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

## స్వచ్ఛత వాహనాలు వచ్చేశాయ్..!

'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర' లక్ష్య సాధనలో భాగంగా ఇంటింటా చెత్త సేకరణకు నూతన వాహనాలను ప్రభుత్వం సమకూర్చింది. మండల పరిధిలోని 23 పంచాయతీల్లో చెత్త సేకరణ కోసం సైకిళ్లను కేటాయించారు. కెనమాకులపల్లె, రాళ్లబూదుగూరు పంచాయతీలకు చెత్త సేకరణ తోపుడు బండ్లను మంగళవారం పంపిణీ చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లక్ష్యసాధనకు అన్ని విధాలా ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎంపీడీవో ప్రేమరాజ్‌కుమార్ తెలిపారు. - **న్యూస్‌టుడే, శాంతిపురం**

## ఇదేనా పాల వెల్లువ..?

✦ అర్ధంతరంగా బీఎంసీ భవనాల నిర్మాణం
✦ గత ప్రభుత్వం నిర్వాకంతో ఆగిన పనులు

**శాంతిపురం, న్యూస్‌టుడే:** వైకాపా ప్రభుత్వం జగనన్న పాల వెల్లువ పేరుతో ప్రచార ఆర్భాటంగా బీఎంసీ భవనాలకు రూ. కోట్లలో నిధులు ఖర్చు చేసింది. కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 103 పంచాయతీలుండగా.. దాదాపు 65 పంచాయతీల్లో బీఎంసీ భవనాలను నిర్మించారు. ఒక్కో భవనానికి రూ. 17 లక్షల అంచనాలతో నిధులు వెచ్చించారు. అప్పట్లో బిల్లుల చెల్లింపులో జాప్యంతో పాటు పర్యవేక్షణ లేనందున చాలా చోట్ల ముగింపు దశలో పనులు ఆగిపోయాయి.

పూర్తికి నోచుకోని బీఎంసీ భవనం

✦ శాంతిపురం మండలం కొలమడుగు పంచాయతీలో దాదాపు నాలుగేళ్ల కిందట చేపట్టిన బీఎంసీ భవన నిర్మాణం పూర్తికి నోచుకోలేదు. గుత్తేదారుకు బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల ముగింపు దశ పనులు ఆగిపోయాయి.

### అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా..

నాయకుల ఇష్టారాజ్యం పుణ్యమా అని.. జనావాసాలకు దూరంగా నిర్మించిన భవనాలు అలంకారప్రాయంగా మారాయి. తలుపులు, కిటికీలు లేనందున కొన్నిచోట్ల పశువులు, గొర్రెల పాకలుగా వినియోగిస్తున్నారు. మిగతా చోట్ల అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. భవనాల్లో ఎక్కడ చూసినా ఖాళీ మద్యం సీసాల ఉంటున్నాయి. భవనాల నిర్మాణాలను పూర్తి చేసి సామాజిక అవసరాలకు వినియోగించాల్సిందిగా కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఉత్తమం

**వి.కోట, న్యూస్‌టుడే:** ప్రకృతి సాగును అలవర్చుకొంటే అధిక దిగుబడితో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త రెడ్డిరామ్ కోరారు. మంగళవారం ప్రకృతిసాగు, చిరుధాన్యాల సాగు, ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. తెగుళ్లు, కీటకాలను రసాయన ఎరువులతో కాకుండా జీవరసాయన ఉత్పత్తులతో నియంత్రించడంపై శాస్త్రవేత్త రాజేష్ రైతులకు తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు రాంబాబు, ఏవో అప్పోజీ, సర్పంచి దామోదర్, సింగిల్ విండో డైరెక్టరు హరి పాల్గొన్నారు.

## మహిళ నిజాయతీ

**పలమనేరు, న్యూస్‌టుడే:** పట్టణ సమీపంలోని నాగమంగళం పైవంతెన వద్ద లభించిన నగదు సంచిని శంకరమ్మ అనే మహిళ పోలీసులకు అప్పగించి నిజాయతీ చాటుకున్నారు. పట్టణానికి చెందిన ఆమె మంగళవారం బెంగళూరు-చిత్తూరు జాతీయ రహదారిలోని పైవంతెన వద్ద నిల్చొని ఉండగా... చేతి బ్యాగు కనిపించింది. అందులో రెండు చరవాణులు, రూ. 8 వేల నగదు ఉండటంతో వెంటనే ఆమె పలమనేరు పోలీసుస్టేషన్‌లో అప్పగించారు. బ్యాగులోని చిరునామా ఆధారంగా లక్ష్మి అనే మహిళను పిలిచి బ్యాగును అప్పగించారు. శంకరమ్మను పోలీసులు అభినందించారు.

బాధితురాలికి నగదు అందజేస్తున్న పోలీసులు

## తెదేపా నేతల నివాళి

**రామకుప్పం, న్యూస్‌టుడే:** మండలంలోని పెద్దకురబపల్లికి చెందిన శ్రీనాథ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఆయన మృతికి తెదేపా నాయకులు మంగళవారం నివాళులు అర్పించారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేశ్‌బాబు, తెదేపా మండల అధ్యక్షకార్యదర్శులు వెంకటరమణ, కామరాజనాయక్ తదితరులు పాల్గొన్నారు.

### చెత్తతరలింపులో చిత్తశుద్ధి పాటించాలి

ట్రైసైకిళ్లను పంపిణీ చేస్తున్న సుబ్రహ్మణ్యం, అధికారులు

**గుడుపల్లె:** గ్రామాల్లో సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పారబోయకుండా చిత్తశుద్ధితో సంసద కేంద్రాలకు తరలించాలని ఎంపీడీవో రాధాకృష్ణ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తెదేపా మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో రాధాకృష్ణ పంచాయతీలకు చెత్త తరలింపు ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు.

## ట్యాంకులు శిథిలం.. సరఫరా అస్తవ్యస్తం

● గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు

**బైరెడ్డిపల్లె, పెద్దపంజాణి, న్యూస్‌టుడే:** రక్షిత తాగునీటి సరఫరా ట్యాంకులు శిథిలావస్థకు చేరడంతో నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. 30 ఏళ్ల క్రితం నిర్మించిన ట్యాంకులు పెచ్చులూడి నెర్రెలు ఏర్పడ్డాయి. శిథిలమైన ట్యాంకుల నుంచి నీరు లీకేజీ కావడంతో పాటు ఏ క్షణాన కూలుతాయోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ట్యాంకులను శుభ్రం చేయడానికి కూడా వీలుకాని పరిస్థితి నెలకొంది. పైపులైన్లు దెబ్బతిన్నా పట్టించుకోకపోవడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. పలమనేరు నియోజకవర్గ పరిధిలో 460 రక్షిత తాగునీటి ట్యాంకులు, 200కు పైగా మినీ ట్యాంకులతో నీటి సరఫరా జరుగుతోంది. దాదాపు 100కు పైగా శిథిలావస్థకు చేరాయి.

### పెద్దపంజాణిలో...

మండలం కొళత్తూరులో కూడా తాగునీటి ట్యాంకు దుస్థితికి చేరింది. గ్రామంలో 150 కుటుంబాలకు పైగా వెయ్యి మంది జనాభా ఉన్నారు. ట్యాంకు నిర్మాణం పెచ్చులూడి దెబ్బతినడంతో నీరు లీకేజీ అవుతోంది. నాలుగు నెలలు గడిచినా పంచాయతీ సిబ్బంది ట్యాంకు శుభ్రం చేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. నీటి సరఫరా అయ్యే పైపులైను దెబ్బతినడంతో నీరు కలుషితమవుతోంది.

### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

శిథిలావస్థకు చేరిన తాగునీటి ట్యాంకుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. మరమ్మతు పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే ట్యాంకులు బాగు చేసి రక్షిత నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటాం.

- హేమలత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పెద్దపంజాణి

బైరెడ్డిపల్లె మండలం విరుపాక్షపురంలో తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. 30 ఏళ్ల క్రితం నిర్మించిన ట్యాంకు చుట్టూ గోడలు నెర్రెలు ఏర్పడి సిమెంటు పెచ్చులూడుతోంది. ట్యాంకు శుభ్రం చేయడానికి ఏర్పాటు చేసిన ఇనుప నిచ్చెన కూడా విరిగిపోయింది. ఫలితంగా తాగునీటి క్లోరినేషన్‌కు ఆటంకం కలుగుతోంది. అధికారులు స్పందించి రక్షిత తాగునీటి ట్యాంకు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## గాయపడిన తాపీమేస్త్రీ మృతి

**బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే:** మండలంలోని ఎర్రకదిరేపల్లె హరిజనవాడకు చెందిన తాపీమేస్త్రీ రవి(51) తిరుపతి రుయాలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. శెట్టిపల్లె వద్ద ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా ఈ నెల 10న పైనుంచి జారి కిందపడ్డారు. తీవ్రంగా గాయపడటంతో మెరుగైన వైద్యం కోసం కుప్పం పీఈఎస్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి తిరుపతి రుయాకు తీసుకెళ్లి వైద్యం అందించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రవి (పాతచిత్రం)

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెదేపా కార్యకర్త..

**రామకుప్పం, న్యూస్‌టుడే:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ ఢీకొని తీవ్రంగా గాయపడిన తెదేపా కార్యకర్త చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. మండలంలోని పెద్దకురబపల్లికి చెందిన శ్రీనాథ్(25) విజిలాపురంలోని ఓ పెట్రోలు బంకులో గత నెల 31న విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై తెల్లవారుజామున తిరుగుపయనమయ్యారు. గోవిందపల్లె సమీపంలో ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు.

శ్రీనాథ్ (పాతచిత్రం)

## హార్సిలీహిల్స్ లోయలో పడిన యువకుడికి చికిత్స

**పలమనేరు, న్యూస్‌టుడే:** హార్సిలీహిల్స్‌లో ప్రమాదవశాత్తు లోయలో పడి గాయాలపాలైన పలమనేరుకు చెందిన పురుషోత్తం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన యువకుడు కొండపై నుంచి కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డ విషయం విదితమే. అతడు ప్రస్తుతం వేలూరు సీఎంసీలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ
బుధవారం జనవరి 14, 2026


## సీఎం పర్యటనలో మార్పు

**కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనలో మార్పు చోటుచేసుకుంది. ఈనెల 17న ఆయన కాకినాడ వచ్చి, అక్కడి నుంచి తుని వెళ్లి స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలో పాల్గొంటారని రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టరేట్‌కు తొలుత సమాచారం అందింది. సంక్రాంతి నేపథ్యంలో ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నాలుగో శనివారానికి రాష్ట్ర వ్యాప్తంగా వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో తునిలో సీఎం పర్యటన లేనట్టేనని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 17న సీఎం కాకినాడలో పర్యటిస్తారని, ఇక్కడ గ్రీన్ అమ్మోనియా ప్లాంటును ప్రారంభిస్తారని కలెక్టరేట్ అధికారులు పేర్కొన్నారు. పర్యటనకు సంబంధించిన వివరాలు మంగళవారం సాయంత్రం వరకు ఇంకా చేరలేదు.

## గోదా రంగనాథుల కల్యాణానికి ముస్తాబు

**వా**డపల్లి దివ్యక్షేత్రంలో గోదా రంగనాథుల కల్యాణం ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం శ్రీనివాస ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కల్యాణోత్సవంలో సుమారు పదివేల మంది పైగా పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. **- న్యూస్‌టుడే, వాడపల్లి(ఆత్రేయపురం)**

## మూడు గ్రామాల మీదుగా ఓఎన్జీసీ గ్యాస్ పైపులైన్

**ఈనాడు, అమలాపురం:** మండపేట సమీపంలోని ఓఎన్జీసీ బావి నుంచి గ్యాస్ తరలింపునకు సంబంధించి పైపులైన్ వేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. మండపేట సర్వే నంబర్ 1221-3బి నుంచి కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి, అంగర, ఆలమూరు మండలం పినపల్లు గ్రామాల మీదుగా ఈ పైపులైన్ వేయనున్నారు. ఇందు కోసం భూసేకరణ ఏమీ చేయరు.. వినియోగహక్కు మాత్రమే ఓఎన్జీసీకి ఇవ్వాల్సి ఉంటుంది. చట్టబద్ధంగా పరిహారం చెల్లిస్తారు. ఈ మేరకు పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీచేసింది. అభ్యంతరాలు ఉంటే 21 రోజుల్లో సంబంధిత అధికారులకు రైతులు తెలియజేయాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# గోదారి తీరం.. కొంగొత్త వైభవం

- ఘనంగా ముగిసిన జాతీయస్థాయి పడవ పోటీలు
- అమాత్యులు, జనతాకిడితో సందడి

**ఈనాడు అమలాపురం, న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం:** గోదావరి కాలువలో నువ్వా నేనా అన్నట్లుగా రివ్వున దూసుకెళ్లిన పడవలు.. చేప పిల్లల కంటే వాయువేగంతో ఈత కొట్టిన క్రీడాకారులు.. ఆకాశాన్ని ముద్దాడే పతంగులు.. నేలకు మరింత శోభను తెచ్చిన రంగవల్లులు.. చవులూరించిన సంప్రదాయ వంటలు.. గత మూడురోజులుగా ఆత్రేయపురంలో కొనసాగిన సందడి ఇది. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరిట ప్రభుత్వం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు మంగళవారం సాయంత్రంతో ముగిసాయి.

ప్రసంగిస్తున్న హోంశాఖ మంత్రి అనిత, చిత్రంలో మంత్రులు దుర్గేష్, శ్రీనివాస్, ఎమ్మెల్యేలు బండారు, బుచ్చిబాబు, జోగేశ్వరరావు తదితరులు

### కేరళకు సమాంతరంగా

పడవ పోటీలంటే కేరళ మాత్రమే కాదు.. అతి త్వరలోనే.. ఆత్రేయపురం మారుపేరైన కోనసీమలోనూ నిర్వహించగలమని చాటి చెప్పింది ప్రభుత్వం. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సారథ్యంలో మూడు రోజుల పాటు వేడుకలు సాగాయి. చివరి రోజున కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ఎంపీ హరీష్ మాథుర్, మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, కె.శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు దాట్ల బుచ్చిబాబు, వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.

క్రియా క్వీన్ పోటీలు

### వంటకాలు రుచి చూసి..

లొల్ల లాకుల వద్ద ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్‌లో సంప్రదాయ వంటకాలను ప్రజాప్రతినిధులు రుచి చూశారు. ఆత్రేయపురం పూతరేకులను మెచ్చుకున్నారు. ఎస్పీ రాహుల్ మీనా, ఆకుల రామకృష్ణ, నేతలు బండారు సంజీవ్, చిలువూరి సతీష్‌రాజు, ముదునూరి వెంకట్రాజు పాల్గొన్నారు.

వెయ్యి మీటర్లలో రెండవ స్థానం సాధించిన జట్టుకు ట్రోఫీ అందిస్తున్న కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్సీ రాజశేఖరం, చిత్రంలో ఎమ్మెల్యే బండారు తదితరులు

ఆదివారం ఈత, రంగవల్లుల పోటీలు సాగగా, సోమవారం నుంచి డ్రాగన్ పడవ పోటీలు నిర్వహించారు. పడవ పోటీల్లో కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీలోని పలు ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. దాదాపు 22 జట్లు తలపడ్డాయి. విజేతలకు ట్రోఫీలు, భారీ నగదు పురస్కారాలు అందించారు. చివరి రోజు పతంగులు ఎగురవేసే పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీటిని హోంమంత్రి అనిత ప్రారంభించారు.

500 మీటర్ల డ్రాగన్ పడవ పోటీల్లో తలపడుతున్న జట్లు

### కిటకిటలాడిన మార్గం..

పడవ పోటీలను తిలకించేందుకు జనం భారీ స్థాయిలో రావడంతో ఆత్రేయపురం మార్గం కిక్కిరిసి పోయింది. ఉదయం మంత్రులు వచ్చినప్పుడు ట్రాఫిక్‌పై దృష్టి సారించిన పోలీసులు సాయంత్రానికి చేతులెత్తేయడంతో వాహనదారులు ఇబ్బందిపడ్డారు. ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు శ్రమించారు. ఉచ్చిలి నుంచి ఆత్రేయపురం రేవు వరకు ప్రజలు నిల్చుని తిలకించారు.



## కిక్కిరిసిన రహదారులు

న్యూస్‌టుడే, మలికిపురం

**ఉ**ద్యోగ, ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాల్లో ఉంటున్న కోనసీమ వాసులు సొంతూరు బాట పట్టారు. హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి వచ్చేవారు మచిలీపట్నం, మొగల్తూరు, పాలకొల్లు మీదుగా కొంతమంది జాతీయ రహదారి 216 బాట పడుతుంటే.. మరికొందరు విజయవాడ నుంచి ఏలూరు, గుడివాడ, భీమవరం మీదుగాను, మరికొంత మంది విజయవాడ నుంచి తాడేపల్లిగూడెం, తణుకు, పెరవలి మీదుగా పాలకొల్లు వైపు కార్లలో వస్తున్నారు. రైలు, కార్లలో, బస్సుల్లో వచ్చిన వీరు దిండి-చించినాడ వశిష్ఠ వారధి మీదుగా మలికిపురం, సఖినేటిపల్లి, రాజోలు, మామిడికుదురు తదితర మండలాల్లోని ఇళ్లకు చేరుకుంటున్నారు.

దిండి-చించినాడ వశిష్ఠ వారధిపై కార్లతో ట్రాఫిక్ రద్దీ

ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉంటున్న ఈ ప్రాంత వాసులు ఒకేసారి బయల్దేరడంతో జాతీయ, ఇతర రహదారుల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడి ఆలస్యమవుతున్నట్లు వారంతా చెబుతున్నారు. 14వ తేదీ ఉదయానికి మిగిలిన వారు చేరుకునే అవకాశం ఉంది. హైదరాబాద్, విజయవాడ తదితర నగరాల నుంచి అధిక సంఖ్యలో రావడంతో దిండి-చించినాడ వశిష్ఠ వారధిపై ఇక్కట్లు తప్పడంలేదు.

## జ్యోతిస్వరూపనే అయ్యప్పా..!

నేడు మకరజ్యోతి దర్శనానికి ఏర్పాట్లు

**మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** అయ్యప్పస్వామి మకరజ్యోతి దర్శనానికి ద్వారపూడి అయ్యప్ప దేవాలయంలో ఏర్పాట్లు పూర్తిచేశారు. ఏటా మకర సంక్రాంతి రోజున జ్యోతి స్వరూపంలో దర్శనమిచ్చే అయ్యప్పను కీర్తించడానికి ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. ఈ ఏడాది భోగిపండగ నాడే అంటే బుధవారమే మకరజ్యోతి దర్శనానికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆలయ సముదాయం నుంచి పురవీధుల్లో అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని హంస వాహనంపై ఊరేగిస్తారు. గణపతి హోమంతో ఈ వేడుక ప్రారంభమవుతుంది. అనంతరం అయ్యప్పస్వామికి ఇరుముడి అభిషేకం నిర్వహించి దివ్యాభరణాలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు.

అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో భక్తులు

### ఎన్నో ఆలయాలు..

ద్వారపూడి అయ్యప్పస్వామి దేవాలయంలో 60 అడుగుల ఎత్తయిన రాజగోపురం (ప్రవేశ గోపురం) ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రాంగణంలో ముఖద్వారానికి ఎదురుగా హరిహరుల విగ్రహం దర్శనమిస్తుంది. అయ్యప్పస్వామి విగ్రహం పాదపీఠాన వినాయకమూర్తికి చిన్న విగ్రహం ఉంటుంది వీటితో పాటు ఉపాలయాలు, విగ్రహాలు ఉన్నాయి.

ఎండ్ల బండిపై సందడి చేస్తున్న జేసీ నిశాంతి, డీఆర్వో కె.మాధవి

## బండెడు సందడి

**అమలాపురం కలెక్టరేట్:** సంక్రాంతి పండుగ అంటేనే సంస్కృతి, సంప్రదాయాల కలబోత అని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం జేసీ నిశాంతి, డీఆర్వో కె.మాధవి మహిళా అధికారిణులు కలెక్టరేట్ ప్రాంగణంలో ఎండ్ల బండిపై ప్రయాణించి సందడి చేశారు.

బరిలో రక్తమోడుతూ కోడి కుప్పకూలుతోంది..
వెంటనే రూ.కోట్లు చేతులు మారుతున్నాయి..
ఓడిన వాడు అప్పుల ఊబిలోకి..
గెలిచిన వాడు గొప్పల ఖర్చులోకి..
కొల్లగొట్టేది, లాభపడేది నిర్వాహకులే..
విజేతలు.. పరాజితులు ఇద్దరూ బాధితులే

## కుప్పకూలింది కోడి కాదు.. సామాన్యుల బతుకులు..!

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

**సం**క్రాంతి నేపథ్యంలో గ్రామాల్లో సందడి నెలకొంది. పండగ అంటే కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులంతా ఒక చోట చేరి సరదాగా గడపాల్సిన సమయం. కొంత మంది దీనిని తమ సంపాదనకు మార్గంగా మార్చేశారు. సంప్రదాయం పేరిట కోడి పందేలు, గుండాట నిర్వహిస్తూ రూ.కోట్లు వెనకేసుకుంటున్నారు. సామాన్యులు కష్టార్జితం కోల్పోయి మరింత అప్పుల్లో మునిగిపోతున్నారు. బరిలో ఓ మోస్తరు ఆర్థిక స్థోమత ఉన్నవారు ఉంటుండగా.. బరి బయట ఉన్న వేల మంది సామాన్యులు పందేలు కట్టి ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు.

### మచ్చుకు కొందరు..

- అల్లవరం ప్రాంతానికి చెందిన చిరుద్యోగి జీతం రూ.20వేలు. గత ఏడాది కోడి పందేల్లో రూ.2.60 లక్షలకుపైగా నష్టపోయాడు. ఏడాదంతా కుటుంబం గడవడం కష్టంగా మారింది.
- ఉప్పలగుప్తం మండలానికి చెందిన ఓ వ్యక్తి కుమారుడిని ఇంటర్మీడియట్‌లో చేర్పించాలని రూ.2.50 లక్షలు ఉంచాడు. ఈలోగా సంక్రాంతి కోడి పందేల్లో ఆ డబ్బంతా పోగట్టుకున్నాడు. రాజీపడి చిన్న కళాశాలలో చేర్పించాడు.
- రాజోలుకు చెందిన ఓ వ్యక్తి కోడిపందేల బరుల వద్ద గుండాటలో రూ.2 లక్షలు పోగొట్టుకున్నాడు. ఏడాది గడిచినా వడ్డీ తప్ప అసలు తీరలేదు.

### కుటుంబ కలహాలు

పండగ మూడు రోజులు జిల్లాలో నిర్వహించే కోడి పందేలు, గుండాట వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి. ఒకసారి జూదం ప్రారంభించాక నిండామునిగే వరకు చాలా మంది బయటకు రావడం లేదు. ఇలా రూ.లక్షల్లో పోగొట్టుకుని కష్టాల్లో కూరుకు పోతున్నారు. అప్పులు పెరగడం, ఆస్తులు అమ్మడంతో కుటుంబ కలహాలు ఏర్పడుతున్నాయి.

కుస్తీ పోటీ, రోకలితో చిన్నారి బాలికలు

## చిన్నారులు.. సాంస్కృతిక రాయబారులు

**యా**నాంలోని శ్రీవేద పబ్లిక్‌స్కూల్లో మంగళవారం సంక్రాంతి వేడుకను భారీ ఎత్తున నిర్వహించారు. 'గ్రామీణ సంస్కృతి - తెలుగు వారసత్వం' విద్యార్థులకు తెలియజేసేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. బొమ్మల కొలువు, రంగవల్లులు, కోటాటం, పౌరాణిక పాత్రల్లో వస్త్రధారణ, హరిదాసు కీర్తనలు, చిలకజోస్యం, రచ్చబండ, కర్రసాము, బాబాయి హోటల్, అష్టాచమ్మా వంటి అనేక కార్యక్రమాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. **-న్యూస్‌టుడే, యానాం**

## వెలుగుల అల.. పండగ కళ

సంక్రాంతికి భారీ ఏర్పాట్లు

న్యూస్‌టుడే, పి.గన్నవరం, ఉప్పలగుప్తం

**రా**ష్ట్ర ప్రభుత్వం ఈసారి కోనసీమలో సంక్రాంతి సంబరాలకు పెద్దపీట వేసింది. జగ్గన్నతోట ప్రభల ఉత్సవం, ఆత్రేయపురం వద్ద పడవల పోటీలు, ఎస్.యానాం బీచ్‌లో ఉత్సవాలను ప్రభుత్వ పండగలుగా గుర్తించింది. ఆంధ్రాగోవా కోకో బీచ్‌గా నామకరణం చేసి గత ఏడాది ఇక్కడ బీచ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మూడురోజులపాటు భారీ ఎత్తున సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు ఎమ్మెల్యే ఆనందరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్), ఉపాధి హామీ(ప్రస్తుతం వీబీ జీ రామ్ జీ) పథకాల నిధులు రూ.8.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. అందులో భాగంగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా రూ.3 కోట్లతో 3.50 కిలోమీటర్ల మేర తొమ్మిది సిమెంటు రహదారులు నిర్మించారు. బీచ్ చెంతన వందల సంఖ్యలో వాహనాలు నిలిపేలా రూ.30 లక్షలతో పార్కింగ్ ఏర్పాటు చేశారు. రూ.4 కోట్లతో ఆడిటోరియం నిర్మిస్తున్నారు. 110 అడుగుల వెడల్పు, 330 అడుగుల పొడవు ఉన్న ఇందులో సుమారు 4వేల మంది కూర్చోవచ్చు. రూ.1.20 కోట్లతో బ్లూబే పేరిట రెస్టారెంట్ నిర్మిస్తున్నారు. ఈ పనులు చివరి దశలో ఉన్నాయి.

### మిరుమిట్లు గొలిపే వెలుగులు

బీచ్‌చెంతన సుమారు రెండు కిలోమీటర్లమేర సోలార్, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. బీచ్ వెలుపల బ్యాక్‌వాటర్ ప్రాంతంలో చక్కటి విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. రాత్రిపూట ఆ ప్రాంతం కాంతులీనుతోంది.

బీచ్‌లో విద్యుత్తు వెలుగుల కనువిందు

### ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..

ఎస్.యానాం బీచ్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చి పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనికి ప్రోత్సాహం అందిస్తున్నారు. సంక్రాంతి సంబరాల్లో మహిళలు ఎస్.యానాం నుంచి బీచ్‌కు చేరుకునేలా మూడురోజులపాటు 30 ఉచిత ఆటోలను ఏర్పాటు చేశాం. డ్రోన్ కెమెరాలతో పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు.
**-అయితాబత్తుల ఆనందరావు, ఎమ్మెల్యే, అమలాపురం**

## ప్రతి అరగంటకూ ఎస్.యానాం బస్సు

**అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే:** ఎస్.యానాంలో ఆంధ్రా గోవా కోకో బీచ్ సంక్రాంతి సంబరాలకు ప్రతి అరగంటకూ ఒక ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజారవాణా అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 14 నుంచి 16 వరకు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రత్యేక సర్వీసులు నడుస్తాయన్నారు. ఎస్.యానాం నుంచి అమలాపురానికి ఉదయం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు బస్సు సౌకర్యం ఉంటుందన్నారు.

## ప్రైవేటు సర్వీసులపై పర్యవేక్షణ

**అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే:** సంక్రాంతి నేపథ్యంలో ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు టికెట్ల ధరలు అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఛార్జీలు, ఇతర సమస్యలపై 92816 07001 నంబరుకు తెలియజేయాలని కోరారు. గత అయిదు రోజులుగా 39 బస్సులపై రూ.3.90 లక్షలు, ఇతర నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి 37 బస్సులపై రూ.1.83 లక్షలు జరిమానా విధించినట్లు తెలిపారు.

## అన్నవరంలో మరో రూ.20లక్షలు పక్కదారి?

పురోహితుల పారితోషికం వ్యవహారంలో విచారణ పూర్తి

**అన్నవరం, న్యూస్‌టుడే:** అన్నవరంలో పురోహితులకు చెల్లించే పారితోషికం పక్కదారి పట్టడంపై అధికారుల విచారణ కొలిక్కి వచ్చింది. వేతనాల జాబితా సిద్ధం చేయడం, బ్యాంకుకు పంపడం తదితర వ్యవహారాలు చూసే ఓ పురోహితుడు కొంతకాలంగా సుమారు రూ.28 లక్షలు దారిమళ్లించడం బయటపడింది. ఆయనతో ఆ సొమ్మును పురోహితుల సంక్షేమ నిధికి తిరిగి జమ చేయించారు. తదనంతర కాలంలో ఆయన మృతిచెందారు. 2024 మే నుంచి గతేడాది అక్టోబరు వరకు ఈ పారితోషికం పక్కదారి పట్టినట్లు బయటపడటంతో నాడు విధుల్లో ఉన్న ఆ విభాగ ఉద్యోగులకూ నోటీసులిచ్చారు. దీంతో గత పదేళ్లలో జరిగిన లావాదేవీలు మొత్తం పరిశీలించాలని నలుగురు అధికారులతో ఈవో కమిటీ నియమించారు. ఆ కమిటీ విచారణ దాదాపు పూర్తయింది. మరో రూ.20 లక్షలు సైతం దారిమళ్లినట్లు బయటపడిందని సమాచారం.

తూర్పు గోదావరి (రాజమండ్రి): యూనిటీ టీవీఎస్, రాజమహేంద్రవరం: 8712650810 | శ్రీ ఎస్‌వీఎస్ టీవీఎస్, రాజమహేంద్రవరం: 9281404762 | అమరావతి టీవీఎస్, కాకినాడ: 9396677999 | అమరావతి టీవీఎస్, రమణయ్యపేట: 9399992299 | అమరావతి టీవీఎస్, అమలాపురం: 9133500100 | పద్మిని టీవీఎస్, రావులపాలెం: 8712650832 | యూనిటీ టీవీఎస్, రామచంద్రపురం: 8919785143 | దేవి టీవీఎస్, తాటిపాక: 9985800999 | విరాగ్ టీవీఎస్, గొల్లపాలెం: 8919785143 | శ్రీ కళ్యాణి టీవీఎస్, మండపేట: 9618468555 | యూనిటీ టీవీఎస్, నిడదవోలు: 8712650862 | అమరావతి టీవీఎస్, సామర్లకోట: 9399991199 | శ్రీ లలితా టీవీఎస్, పిఠాపురం: 9848544779 | శ్రీ దేవి టీవీఎస్, ప్రత్తిపాడు : 9966547286 | శ్రీధర్ టీవీఎస్, జగ్గంపేట: 9573620902 | శ్రీ అరవింద టీవీఎస్, పెద్దాపురం : 9491768783 | శ్రీ లక్ష్మీ నరసింహ టీవీఎస్, కోరుకొండ: 9652924555 | అమరావతి టీవీఎస్, సుంకరపాలెం: 8186911116 | శ్రీ సత్య భవానీ టీవీఎస్, అన్నవరం: 9885865527 | కీర్తన టీవీఎస్, తుని: 7013681114 | మారుతీ టీవీఎస్, దేవరపల్లి: 9666991111.

(c) eenadu

## నేటి కవులకు అద్దేపల్లి స్ఫూర్తి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: నేటి కవుల రచనా శైలిపై అద్దేపల్లి ప్రభావం అధికంగా ఉంటుందని, ఆయన వారికి స్ఫూర్తి అని గోదావరి కవి డాక్టర్ ర్యాలి శ్రీనివాసు అన్నారు. అభ్యుదయ కవి అద్దేపల్లి రామ్మోహనరావు పదో వర్ధంతి సభ సాహితీ గోదావరి సంస్థ ఆధ్వర్యంలో రామచంద్రపురం పట్టణంలోని సాయిబాబా ఆలయ సభా మందిరంలో మంగళవారం నిర్వహించారు. సభకు ర్యాలి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీ నిర్వహిస్తున్న నల్లం చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై భాషా సాహిత్యాలకు సాహితీ గోదావరి సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. కవి ఆర్.వి.వి.రాజా మాట్లాడుతూ అద్దేపల్లి రచనా వైభవం అసామాన్యమైనదన్నారు. అనంతరం కవులు కవితలు చదివి వినిపించారు. వారిని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు గరగ ఈశ్వరరావు సత్కరించారు. కవులు గరగ రామకృష్ణ, డా.శ్రీపాద సీతామహాలక్ష్మి పేరుమాంబ, గరిమెళ్ల శ్రీలక్ష్మి, చింతాడ రాంబాబు, మల్లాడి శ్రీనివాస్ కల్లూరి రాజు, బంధకవి శ్రీనివాస రామారావు తదితరులు పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న కవులు


### SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,గిండి,చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్ , కాకినాడ - 533 001

**స్వాధీనత ప్రకటన**

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022న సి.పి నెం.69-76 ఆఫ్ 2022 లో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది .తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది) కంపెనీల చట్టం, క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్‌బిఐ లో కూడా నమోదు చేయబడిన కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు బ్రాంచ్ ఆఫీస్ **రాజోలు** చిరునామా డి.నెం.2-51, 1వ అంతస్తు,కొత్త ఎల్‌ఐసి బిల్డింగ్ మెయిన్ రోడ్, రాజోలు : 534 252. డా॥ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రదేశ్ (ఇకపై సంస్థ/లెండర్‌గా సూచిస్తారు)

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్)యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనరు, కావున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **09 జనవరి 2026 వ తేదీన** స్వాధీనపర్చుకున్నారు.

**ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా**
**1) బొండాడ నిర్మల** భర్త:ప్రసాద్, కిరాణ & జనరల్ స్టోర్, డి.నెం.3-47, జి పల్లిపాలెం,గుడపల్లి, మల్కిపురం మండలం-533244, తూర్పు గోదావరి జిల్లా.
**2)బొండాడ రాజు,** తండ్రి: సత్యనారాయణ, సెల్ఫ్ ఎంప్లాయి , డి.నెం.3-47, జి పల్లిపాలెం,గుడపల్లి, శివకోడు, మల్కిపురం మండలం-533244, తూర్పు గోదావరి జిల్లా.
**3) కలిగితి రాజు,** తండ్రి: మర్ని, కొబ్బరి వ్యాపారం, డి.నెం.3-70, జి పల్లిపాలెం,గుడపల్లి, -533244, తూర్పు గోదావరి జిల్లా.

బకాయిలోన్ అకౌంట్ నెంబరు: **RAZOLTF2107080003** కు రూ. **23,19,917/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల పదిహేడు రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది.28.10.2025
ఆస్తి స్వాధీన పర్చుకోబడిన తేది.09.01.2026

**ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల ఆస్తుల వివరములు**
దస్తావేజు నెం.2209/2021(ఎంఓడి) రాజోలు ఎస్.ఆర్.ఓ వారి ప్రకారం బొండాడ నిర్మల గారు తనఖా ఉంచిన ఆస్తి
**ఆస్తి యొక్క షెడ్యులు**
తూర్పు గోదావరి జిల్లా, మల్కిపురం మండలం ,రాజోలు సబ్ జిల్లా, పల్లిపాలెం గ్రామ పంచాయితీ ఏరియా, గుడపల్లి, గ్రామ ఖాతాలు, జిరాయితీ పోడి భూమి ఆర్. యస్ నెం. 349/12 లోని మొత్తం ఎ॥ 2.50 సెంట్లు లలో ఎ॥ 0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు లేదా 194 చ॥గ॥లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** 20. అ॥ రోడ్డు **దక్షిణం:** ఆర్ & బి రోడ్డు **పడమర:** కుక్కల శ్రీనివాసరావు గారికి అమ్మిన స్థలము, **ఉత్తరం:** మంత్రివాడ పెద్దిరాజు గారికి చెందిన స్థలము.

సాధారణ ప్రజానీకమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవి జరపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం: కాకినాడ
తేది: 09.01.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్



### SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,గిండి,చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్ , కాకినాడ - 533 001

**స్వాధీనత ప్రకటన**

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022న సి.పి నెం.69-76 ఆఫ్ 2022 లో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది .తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది) కంపెనీల చట్టం, క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్‌బిఐ లో కూడా నమోదు చేయబడిన కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032 మరియు బ్రాంచ్ ఆఫీస్ **రాజోలు** చిరునామా డి.నెం.2-51, 1వ అంతస్తు,కొత్త ఎల్‌ఐసి బిల్డింగ్ మెయిన్ రోడ్, రాజోలు : 533 252. డా॥ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రదేశ్ (ఇకపై సంస్థ/లెండర్‌గా సూచిస్తారు)

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్)యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనరు, కావున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **09 జనవరి 2026వ తేదీన** స్వాధీనపర్చుకున్నారు.

**ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా**
**1) బొంతు సత్యనారాయణ,** తండ్రి: నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ & ఫర్నీచర్ వ్యాపారం, డి.నెం.3-135,బి.సి కాలనీ, వాడ్రేవుపల్లి-533 249, తూర్పు గోదావరి జిల్లా.
**2)బొంతు భవానీ,** భర్త:సత్యనారాయణ, గృహిణి, డి.నెం.3-135,బి.సి కాలనీ, వాడ్రేవుపల్లి-533 249, తూర్పు గోదావరి జిల్లా.
**3) బొక్క విజయ దుర్గా వెంకట వర ప్రసాదరావు,** తండ్రి: వీర వెంకట సత్యనారాయణ మూర్తి, కొబ్బరి వ్యాపారం, డి.నెం.3-125, రామాలయం, బి.సి కాలనీ, వాడ్రేవుపల్లి - 533 249, పి.గన్నవరం మండలం, **తూర్పు** గోదావరి జిల్లా.

బకాయిలోన్ అకౌంట్ నెంబరు: **RAZOLTF1905110002** కు రూ. **25,94,068/-**(అక్షరాల ఇరవై ఐదు లక్షల తొంభై నాలుగు వేల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది.28.10.2025
ఆస్తి స్వాధీన పర్చుకోబడిన తేది.09.01.2026

**ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల ఆస్తుల వివరములు**
దస్తావేజు నెం.983/2019(ఎంఓడి) మామిడికుదురు ఎస్.ఆర్.ఓ వారి ప్రకారం బొంతు భవానీగారు తనఖా ఉంచిన ఆస్తి
**ఆస్తి యొక్క షెడ్యులు**
తూర్పు గోదావరి జిల్లా, పి.గన్నవరం మండలం ,మామిడికుదురు సబ్ జిల్లా, వాడ్రేవుపల్లి గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు, జిరాయితీ పోడి భూమి ఆర్. యస్ నెం. 140/1 లోని మొత్తం ఎ॥ 0.28 సెంట్లు లలో ఎ॥ 0.03 సెంట్లు లేదా 145.2 చ॥గ॥లలో నిర్మితమైన ఆర్‌సిసి భవనము పూర్వపు డి.నెం.3-135, ప్రస్తుత డి.నెం.3-130 మరియు అసెస్‌మెంట్ నెం.488 నకు హద్దులు: **తూర్పు:** మామిడిశెట్టి సూర్యనారాయణ గారికి చెందిన స్థలము. **దక్షిణం:** పితాని నాగ మల్లికార్జున రావు గారికి చెందిన స్థలము,**పడమర:** చెల్లుబోయిన కృష్ణమూర్తి గారికి చెందిన స్థలము. **ఉత్తరం:** బోలుతిప్ప కెనాల్.

సాధారణ ప్రజానీకమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవి జరపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం: కాకినాడ
తేది: 09.01.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్


## మది దోచుకునేలా.. మరింతగా దాచుకునేలా..

సంక్రాంతి ముచ్చట్లకోసం ఏర్పాట్లు చేస్తున్న యువకులు

కోనసీమలో జరిగే ప్రతి ఉత్సవం ఎవరినైనా ఇట్టే ఆకట్టుకుంటుంది. ఇన్‌స్టాగ్రామ్ పేజీల ద్వారా కొందరు యువకులు ఓ పక్క ఉద్యోగాలు చేసుకుంటూనే.. సంక్రాంతి సందళ్లకు సరికొత్త హంగులద్దుతున్నారు. చక్కని ఫొటోలు, వీడియోల ద్వారా విశ్వవ్యాప్తం చేస్తున్నారు. రాజోలుకు చెందిన రాజ్‌కుమార్, భీమవరానికి చెందిన భరత్, అమలాపురం వాసి గిరీష్, కేశవదాసుపాలెం యువకుడు శ్రీ కుంపట్ల తమ ఇన్‌స్టాగ్రామ్ పేజీల ద్వారా కోనసీమలోని సంస్కృతీసంప్రదాయాలు, పచ్చని ప్రకృతి అందాలను అందరికీ పంచుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు సహా ఇతర ప్రాంతాల్లో ఆసక్తి ఉన్న 34 మందికి రాజోలు మండలం శివకోటిలో ప్రత్యేకంగా విడిది ఏర్పాటుచేసి మూడు రోజుల పండగ వేడుకలు ఆస్వాదించేలా ఏర్పాట్లు చేశారు. కొర్లగుంట ప్రభల తీర్థం, కోడిపందేలు, సముద్ర తీరంలో గాలిపటాలు, చారిత్రక ఆలయాలు, కట్టడాలు, గ్రామీణ జీవన విధానం పరిచయం చేస్తూ.. ఆ అనుభూతిని ఎప్పటికీ గుర్తుంచుకునేలా వీడియోలుగా మార్చనున్నారు. సంప్రదాయ పిండివంటలతో పాటు నగరంలోని గ్రాజులు, కాస్తాలు, నాన్‌రోటీలు, దిబ్బరొట్టెలు, ఆత్రేయపురం పూతరేకులు, అంబాజీపేట పొట్టిక్కలు లాంటి రుచులు ఆరగింపజేస్తామని చెబుతున్నారు.

- న్యూస్‌టుడే, మామిడికుదురు

## మండువా లోగిలి.. అతిథిగా మెగాస్టార్ సోదరి

సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు మామిడికుదురు మండలం పెదపట్నంలంకలోని ఓ మండువా లోగిలికి విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవి సోదరి డాక్టర్ మాధవి, కుటుంబ సభ్యులకు అభిమాన సంఘ నాయకులు మంగళవారం స్వాగతం పలికారు. మూడు రోజుల పాటు ఇక్కడే ఉండి పండగను ఆస్వాదించనున్నట్లు తెలిపారు. చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి నల్లా చిట్టి, జాతీయ ఉపాధ్యక్షుడు ఏడిద శ్రీను, ఎం.నాగేశ్వరరావు, సూదా చిన్న, సత్తి శ్రీను, ఎం.తేజ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

- న్యూస్‌టుడే, మామిడికుదురు

## సాంస్కృతిక కోన సంక్రాంతి సీమ

● 15న కొత్తపేటలో బాణసంచా కాల్పులు
● కనుమ రోజు జగ్గన్నతోటలో ప్రభల తీర్థం

న్యూస్‌టుడే, అంబాజీపేట, కొత్తపేట

కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న ప్రభల తీర్థాలకు శతాబ్దాల చరిత్ర ఉంది. కోనసీమలో అన్ని చోట్ల ప్రభల ఉత్సవాలు జరుగుతాయి. కొత్తపేటలో మాత్రం కనుమ రోజున కాకుండా సంక్రాంతినాడే నిర్వహిస్తారు. కొత్తపేటలోని జూనియర్ కళాశాల, హైస్కూల్ మైదానం, పాత రామాలయం, కొత్త రామాలయం, బోడిపాలెం ప్రభలు వివిధ రకాల దేవుళ్ల ప్రతి రూపాలతో మంగళవాయిద్యాలు, విచిత్ర వేషధారుల్లో కళాకారుల ప్రదర్శనల నడుమ ఊరేగింపుగా తీసుకువస్తారు. తిలకించేందుకు ఉభయగోదావరి జిల్లాలతోపాటు దేశవిదేశాల నుంచి భారీగా జనం తరలివస్తారు. భగవంతుడి ప్రతిరూపాలగా కొలిచే సంక్రాంతి ప్రభలను వెదురు బొంగులు, కర్రలతో నూతన వస్త్రాలు, పూలదండలు, వరి కంకులు, నెమలి పింఛాలతో ప్రత్యేకంగా అలంకరించి తెస్తారు. ప్రభల ఉత్సవాల్లో రాష్ట్రంలోనే అతిపెద్ద, ఎత్తైన ప్రభలు అంబాజీపేట మండలంలోని తొండవరం, వాకలగరువు, గున్నేపల్లి అగ్రహారం నుంచి వచ్చేవి ఉంటాయి. టన్నుల బరువున్న వీటిని యువకులు తమ భుజాలపై మోసుకుంటూ తీర్థ స్థలికి తీసుకువస్తారు. జిల్లాలో కనుమ రోజున 170 చోట్ల ప్రభల ఉత్సవాలు జరుగుతాయి.

### పండక్కి 'కొత్తపేట' జిగేల్..

సంక్రాంతి రోజున కొత్తపేట హైస్కూల్ మైదానంలో పెద్దఎత్తున బాణసంచా కాల్పులు [illegible] దిరుసులు, చెట్లు, బుసలుకొట్టే పాము ఆకారాలు, గదలు, వివిధ రకాల ధ్వనులతో తారాజువ్వలతో సందడి చేస్తారు. మందపల్లిలో కనుమ రోజున 6 ప్రభలను అంకాలమ్మ అమ్మవారి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆరు దేవుళ్ల ప్రతిరూపాలతో ఊరేగిస్తారు. ఇక్కడ కనుమ రోజున భారీ బాణసంచా కాలుస్తారు.

### గ్రామానికో వాట్సాప్ గ్రూప్

కనుమ రోజున నిర్వహించే జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. దీంతో మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ [illegible]

### ఏకాదశ రుద్రుల దర్శనం..

ఏకాదశరుద్రులు కొలువైన ప్రాంతం కోనసీమ. [illegible]

### శ్రీపాద క్షేత్ర విశిష్టత తెలుసుకుని వచ్చా..

అమెరికన్ వ్యాపారవేత్త డెర్మండ్ బ్రిగ్స్

సంప్రదాయ వస్త్రాలు ధరించి దత్తహోమం చేస్తున్న ఈ వ్యక్తి పేరు డెర్మండ్ బ్రిగ్స్. అమెరికాకు చెందిన ఆయన [illegible] వల్లభ చరితామృతం చదివిన తనకు ఇక్కడకు రావాలనే ఆకాంక్ష ఈ రోజు నెరవేరిందన్నారు. ఈవో సౌజన్య ఆలయ మర్యాదలతో ఆయనను సత్కరించారు. డెర్మండ్ బ్రిగ్స్ అమెరికాలో రొయ్యల ఎగుమతులు, దిగుమతుల వ్యాపారం చేస్తుంటారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

## ప్రజలంతా ఐక్యంగా పండగ చేసుకోవాలి

ఉత్సవ ప్రాంగణాన్ని మంత్రి సుభాష్‌తో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు నల్లమిల్లి, వేగుళ్ల, జనసేన ఇన్‌ఛార్జి చంద్రశేఖర్ తదితరులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలంతా ఐక్యంగా, ఆనందంగా జరుపుకోవాలని మంత్రి సుభాష్ కోరారు. రామచంద్రపురం పట్టణంలోని వి.ఎస్.ఎం. కళాశాల ప్రాంగణంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించే కోనసీమ సంక్రాంతి ఉత్సవ్-2026ను మంగళవారం ఆయన ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రైతులకు పంట చేతికొచ్చాక జరిపే పండగ ఇదన్నారు. లొల్ల లాకులు వద్ద సర్‌ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పడవల పోటీలు చివరి దశకు చేరాయన్నారు. 16న జగ్గన్నతోట ప్రభల తీర్థం జరుగుతుందన్నారు. ఎంపీ హరీష్‌మాథుర్ మాట్లాడుతూ సంప్రదాయాలను నేటి యువతకు పరిచయం చేస్తూ మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం ఆనందకరమన్నారు. కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడారు. ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కోనసీమ జిల్లా తెదేపా కార్యదర్శి గంధం పల్లంరాజు, వాసంశెట్టి సత్యం, ఆర్డీవో అఖిల, డీఎస్పీ రఘువీర్, శ్రీను తదితరులు మాట్లాడారు. అన్నపూర్ణ, మృత్యుంజయరావు, శివ తదితరులు పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి సుభాష్ 'ఐ లవ్ రామచంద్రపురం' లోగోను ప్రారంభించారు. గరిగిపాటి సూర్యనారాయణమూర్తి ఫౌంటెన్‌ను ప్రారంభించారు. పట్టణంలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రాజు, డీఈ శ్రీకాంత్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు ఆలయాల అభివృద్ధి

### దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్

శివాలయ నమూనా, పునర్నిర్మాణానికి రూపొందించిన పటాన్ని చూస్తున్న కమిషనర్ రామచంద్రమోహన్, ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : రానున్న గోదావరి పుష్కరాలకు తీరం వెంట ఉన్న ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల కార్యాచరణ అమలు కానుందని దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ తెలిపారు. కొవ్వూరు గోష్పద క్షేత్రంలోని సుందరేశ్వరస్వామి, పాత ఊరు వరద గోపాలస్వామి ఆలయాలను ఆ శాఖ ఇంజినీరింగు అధికారులు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలసి మంగళవారం పరిశీలించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయాల పునర్మిర్మాణం, పంచాయతనంగా తీర్చిదిద్దడం, అనుసరించాల్సి పద్ధతులపై చర్చించారు. కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో దేవాలయాల ఆధునికీకరణ పనులకు రూ.22 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి, దేవాదాయశాఖ అధికారులకు అందించినట్లు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు తెలిపారు. భక్తులకు పుణ్యస్నానాలు, ఇతర సౌకర్యాల కల్పనతోపాటు దర్శనాలు, పూజా కార్యక్రమాలపై శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఈ క్షేత్రంలోని రేవులో రోజుకు లక్ష మంది పుష్కర స్నానాలు చేస్తారని అంచనా ఉందన్నారు. నిధులు రాగానే త్వరితగతిన పనులు చేపట్టాల్సి ఉందన్నారు. గోష్పద క్షేత్రంలో శివాలయాన్ని పునర్నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నామని, భవిష్యత్తు అవసరాలు, భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని నెల రోజుల్లో టెండర్లు పిలవనున్నామన్నారు. దేవాదాయ శాఖ సీఈ శేఖర్, సహాయ కమిషనర్ ఈవీ సుబ్బారావు, ఈఈ దుర్గేష్‌కుమార్, డీఈ ఉదయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మీయ వేడుక.. ఆనంద వీచిక

మలికిపురం ఏఎఫ్‌డీటీ ఉన్నత పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి అయిన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విద్యార్థి దశ తీపి జ్ఞాపకాలతో జీవితంలో గుర్తుండిపోతుందన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు సినీనటులు బెల్లంకొండ ప్రవీణ్, ఆచంట మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, మలికిపురం

మొగలికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో 1981-82లో పదోతరగతి చదివిన విద్యార్థులు మంగళవారం 44 వసంతాల వేడుకను స్థానిక ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఎవరెవరు ఎక్కడెక్కడ ఉద్యోగాలు చేస్తున్నదీ పరిచయం చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. ఆటపాటలతో కేరింతలు కొడుతూ నాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు.

- న్యూస్‌టుడే, మామిడికుదురు

పూర్వ విద్యార్థులతో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

మురమళ్లలో భారీ బరి

## నిఘా కెమెరాలు.. బౌన్సర్లు

**ఐ.పోలవరం:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం మురమళ్లలో ఏటా భారీ ఎత్తున పందేలు నిర్వహిస్తారు. ఇక్కడ రూ.కోట్లలో జూదం జరుగుతుంది. ఈ ఏడాది సైతం పెద్దఎత్తున షామియానాలు, ఇనుప చట్రాలతో ఏర్పాట్లు చేశారు. పందేలకు తరలి రావాలని తెలుగు రాష్ట్రాల్లోని భారీగా జూదం ఆడేవారికి ఆహ్వానాలు పంపించారు. మిరుమిట్లుగొలిపే విద్యుత్తు దీపాలు, ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. వీవీఐపీ, వీఐపీ గ్యాలరీలను ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి బౌన్సర్లను నియమించారు.

## ఉద్యోగి చేతివాటంపై ఆర్జేసీ విచారణ

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో పొరుగుసేవల ఉద్యోగి చేతివాటం ప్రదర్శించి దేవస్థానం ఆదాయానికి గండికొడుతున్న విషయం బయటపడటంతో దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశాల మేరకు మంగళవారం ఆర్జేసీ త్రినాథరావు విచారణ నిర్వహించారు. ఈవో సూర్యచక్రధరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు నకలు పరిశీలించారు. అనంతరం గోదాదేవి కల్యాణం ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు అందించారు. తొలుతగా స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు.

### ధరవరలు

**అంబాజీపేట కొబ్బరి మార్కెట్**

| కొబ్బరి (క్వింటాళ్లలో) | ధర (రూ॥లలో) |
|---|---|
| కొత్తకొబ్బరి | 18,000 |
| కురిడీ (వెయ్యింటికి): | |
| పాతకాయ: గండేరా | 27,000 |
| గటగట | 25,000 |
| కొత్తకాయ: గండేరా | 26,000 |
| గటగట | 24,000 |
| నీటి కాయ (వెయ్యింటికి): | |
| పాత (ముక్కుడు) కాయ | 16,000-17,000 |
| కొత్త (పచ్చి) కాయ | 15,000-16,000 |
| కొబ్బరినూనె మార్కెట్: | |
| 15 కిలోలు | 5,000 |
| కిలో | 350 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

**వెన్‌కాబ్ చికెన్ ధర** కిలోకు రూ॥లో

| | |
|---|---|
| ఫారంరేటు | 152-00 |
| రిటైల్ లైవ్ | 179-00 |
| డ్రెస్ట్ | 260-00 |
| స్కిన్‌లెస్ | 295-00 |

## వసతిలేక పర్యాటకుల అగచాట్లు

దిండి రిసార్ట్స్‌కు చేరుకొంటున్న పర్యాటకులు

మలికిపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాలను తిలకించేందుకు కోనసీమ వచ్చిన సందర్శకులకు ఇక్కడ వసతి దొరకడం చాలా కష్టంగా మారింది. ఫలితంగా ఈ ప్రాంతంలోని రిసార్ట్స్, లాడ్జిలు, హోటళ్లలో గదుల ఛార్జీలు భారీగా పెంచేశారు. చాలామంది అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడంతో ప్రస్తుతం గదులు దొరకని పరిస్థితి ఉంది. సఖినేటిపల్లి మండలంలో ఏపీటీడీసీ ఆధ్వర్యంలోని హరిత కోకోనట్ కంట్రీ రిసార్ట్స్, దాని సమీపంలో ఉన్న క్లబ్‌మహీంద్రా రిసార్ట్‌లో సుమారు 150 గదులు అందుబాటులో ఉండగా అవి ఈ నెల 17 వరకు పూర్తిగా నిండిపోయాయి. ఇవికాకుండా మలికిపురం, లక్కవరం, రాజోలు, సోంపల్లి, సఖినేటిపల్లి తదితర గ్రామాల్లో ఉన్న లాడ్జిలు, కల్యాణ మండపాలు, ఫంక్షను హాళ్లలో గదులన్నీ నిండిపోయాయి. ఉన్న వాటినే మూడు రోజుల ప్యాకేజీగా విభజించి అధిక రుసుము వసూలు చేస్తున్నారు. కొన్ని ఇళ్లలో కూడా గదులు ఇస్తున్నట్లు చెబుతున్నారు.


**92.7 FM Rajamahendravaram** ఈ FM 92.7 Mee FM

**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**
సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| లైట్ తీస్కో | సా॥ 5 - రా॥ 9 |
| సరదాగా కాసేపు | రా॥ 9 - రా॥ 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 12 - తె॥ 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175



**EENADU Classifieds**

**BUSINESS SERVICES**

**బంగారం బ్యాంకులలో/** ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

**HEALTH & CARE**

**మద్యపానం మానేయడం** ఎలా? బరువు పెరుగుట, జాయింట్ పెయిన్స్‌కు రాజమండ్రి: (ముందు మెట్రోలాడ్జి) ఇప్పుడు అదే కేంప్: శ్రీసాయిలక్ష్మీలాడ్జిలో మందులు. SVG మార్కెట్, ఆర్.టి.సి. కాంప్లెక్ ఎదుట ప్రతీనెల తే: 3, 17

**REAL ESTATE**

**HOUSE FOR SALE**

**GENERAL**

**ఖండపల్లి గ్రామంలో** కాముల్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

**LAND FOR SALE**

**JAGGAMPETA**

**రాజమండ్రికి 30కి.మీ.** దూరం మురారి గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100అ॥ల రోడ్ ఫేసింగ్‌తో 60సెంట్లు భూమి అమ్మకం(నో బ్రోకర్స్) 9032988265

**KAKINADA RURAL**

**1.15ఎకరముల పొలం అమ్మకం** కాకినాడ, కరప మండలం, వేములవాడ రామచంద్రపురం హైవేకు, లేవుట్‌నకు, ఇళ్లకు ఆనుకుని గొడౌన్, ఇండస్ట్రీస్‌కు అనువైనది అమ్మకం. నో బ్రోకర్స్ 9399934499

**TUNI**

**తుని డిగ్రీ** కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 9611600611, 9848582586.

**EENADU for Advertisement Contact: 8008597607**

**PLOT FOR SALE**

**TAGARAPUVALASA**

**విశాఖజిల్లా, తగరపువలస** రఘు ఇంజనీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

**KAKINADA CITY**

**కాకినాడ, సర్పవరం** Bhavanarayana Estates 260 గజాల తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 94946 57244.

★ ★ ★ **కాకినాడ దగ్గరలో** Plot కొనండి, Plot గెలవండి భారీ సంక్రాంతి ఆఫర్లు గజం కేవలం 9,999/- రూ. నుంచి ప్రారంభం. ✆ 8886663196

**కాకినాడకు అతిదగ్గరలో** తక్కువ రేట్లకే సైట్లు, బిల్డింగ్స్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మబడును. ✆ 77806 73892.

**KAKINADA RURAL**

**కాకినాడ బైపాస్‌కు** 1కి.మీ.దూరం మాధవపట్నం-రామేశ్వరం కొత్తూరులో 125, 135, 145, 275 చ॥గ॥లు, 40 అ॥ల రోడ్లతో టీచర్స్, లాయర్స్, బ్యాంకు ఉద్యోగుల ఇళ్లతో అభివృద్ధి చెందిన లేఅవుట్ 9848133799

**RAJAMAHENDRAVARAM CITY**

**రాజమండ్రి, నారాయణపురంలో** KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చ॥గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/ వాట్సాప్: 80748 57055.

RK Township వారి రాజమండ్రి వెంచర్లపై సంక్రాంతి Gold ఆఫర్ కలదు. వివరాలకు: బ్రాంచ్ మేనేజర్, Contact Cell: 99490 91197.

**RAMACHANDRAPURAM**

**కాజులూరు మండలం, తిప్పరాజుపాలెంలో** ఎకరం భూమి అమ్మకం, కరప మండలం, వలసపాకలలో DTCP లేఅవుట్ E/F 183 చ॥గ॥ 9849009801, 9614131999

**TUNI**

**తుని డి.మార్ట్‌కి** ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆96116 00611, 98485 82586.

**GENERAL**

**తుని డి.మార్ట్** ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకమునకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

**రాజమండ్రి తూర్పురైల్వేస్టేషన్** ఎదురుగా KKR గౌతమ్ స్కూల్ దగ్గర 40x55 కొలతలతో W/F 245 చ॥గ॥ స్థలం, GSL హాస్పిటల్ వెనుక సాయినగర్‌లో 202 చ॥గ॥-2 స్థలాలు అమ్మకం. ✆ 9866250279, 9492669079, 9396660652

**PROPERTY FOR SALE**

**GENERAL**

G+1 very strong house @ Sambhunagar, Rajahmundry. Plz contact: 99850 55525, 99850 55515

**నెక్ సూచించిన కోడిగుడ్ల ధర**
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-50** పైౖ
అనపర్తి ఆఫీసు: 08857-226908

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

# రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

## వాసవీమాత ఆలయానికి రావాలని ఆహ్వానం

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేటలోని వాసవీకన్యకాపరమేశ్వరీదేవి ఆలయానికి ఈ నెల 20న రావాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాథుర్‌ను ఆహ్వానించినట్లు వాసవి వైశ్యసంఘం కార్యదర్శి గోకవరపు శివ, ఉపాధ్యక్షుడు నిట్టాల బాలాజీ తెలిపారు. ఎంపీ క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆహ్వాన పత్రిక ఇచ్చినట్లు మంగళవారం వారు చెప్పారు. కూటమి ప్రభుత్వం వాసవీమాత ఉత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో అమ్మవారి ఆత్మార్పణ రోజును స్థానిక ఆలయం వద్ద ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధి శ్రీను, నిట్టాల రమేష్, సాయిప్రసాద్ పాల్గొన్నారు.

## వాడపల్లిలో సంబరాలకు సన్నద్ధం

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి దివ్యక్షేత్రంలో సంక్రాంతి సంబరాలకు సర్వం సిద్ధం చేశారు. బుధవారం వేకువజాము 5.30 గంటలకు వసంత మండపంలో స్వామి, అమ్మవార్లను ఉంచి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం రాజగోపురం ఎదురుగా పెద్దఎత్తున భోగి మంటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

సిద్ధమైన భారీ భోగిదండ

## మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

ఉ॥ 10 - మ॥ 1

స్పందనకు వందనం

### వ్యర్థాల తొలగింపు

రావులపాలెం గ్రామీణం: లక్ష్మీపోలవరం రహదారి చెంత వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు తెలిపిన సమస్యను పంచాయతీ కార్యదర్శి సబిత దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందితో శుభ్రం చేయించారు.

ఆత్రేయపురం: మెర్లపాలెంలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి మెర్ల శ్రీరామచంద్రమూర్తి వద్ద ప్రస్తావించగా సిబ్బందితో శుభ్రం చేయించారు.

### డ్రెయిన్‌లో తొలిగిన మురుగు

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: గోపాలపురం డ్రెయిన్‌లో సకాలంలో పూడిక తీయక మురుగునీరు పారక దుర్వాసన వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారి సమస్యను పంచాయతీ కార్యదర్శి సాయిపట్టాభిరామయ్య దృష్టికి తీసుకుని వెళ్లగా పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీయించారు.

### రహదారికి మరమ్మతులు

మామిడికుదురు: మామిడికుదురు నుంచి మగటపల్లి మీదుగా గోగన్నమఠం వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర ఏడాది క్రితం వేసిన రహదారి పలుచోట్ల కుంగిపోయింది. దీనిపై రాకపోకలకు స్థానికులు, వాహనచోదకులు పడుతున్న యాతనపై నవంబరు 16న 'రహదారి కుంగి.. నెర్రలు తీసి' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఏఈఈ సురేష్ స్పందించి మరమ్మతులు చేయించారు.

అంబాజీపేటలో మైకు ద్వారా పోలీసుల ప్రచారం

## మూడ్రోజుల పండగ.. మదిమదిలో ముచ్చట

– న్యూస్‌టుడే, మామిడికుదురు

సంక్రాంతి పండగొస్తే చాలు ప్రతిఊరి జనాభా మూడు నాలుగు రెట్లు పెరిగిపోతుంది. ఉద్యోగ, ఉపాధి, వ్యాపార రీత్యా ఎక్కడెక్కడో ఉంటున్న కుటుంబ సభ్యులంతా రావడమే కాకుండా వారి బంధువులు, స్నేహితులు పండగ విశేషాలను వీక్షించేందుకు పెద్దఎత్తున తరలిరావడమే ఇందుకు కారణం. ఇందుకే రైళ్లు, బస్సులు, కార్లు, ట్యాక్సీలలో విపరీతమైన రద్దీ. భోగి, సంక్రాంతి, కనుమను ఆనందంగా ఆస్వాదించేందుకు అన్ని గ్రామాల్లోనూ సందడి చోటుచేసుకుంది.

మామిడికుదురు పాఠశాలలో చెట్టు కింద ముచ్చటించుకుంటున్న పూర్వ విద్యార్థులు

### ఒక్కో ప్రాంతంలో..

రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లో సంక్రాంతి పర్వదినంలో వైవిధ్యమైన వేడుకలు మనసు పొరల్లో అనుభూతులుగా నిక్షిప్తమవుతాయి. ఇప్పటికే సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరిట ఆత్రేయపురంలో ఐదురు రాష్ట్రాలకు చెందిన 22 జట్లు డ్రాగన్ పడవల పోటీల్లో పాల్గొని అందర్నీ ఆనందోత్సాహాలతో ఉర్రూతలూగించాయి. ఈత, రంగవల్లుల పోటీలు ఆకట్టుకుంటున్నాయి. రాష్ట్ర పండగగా ప్రాధాన్యం సంతరించుకున్న జగ్గన్నతోట ప్రభల ఉత్సవం ఈసారి మరింత వైభవంగా జరగనుండటంతో అందరి దృష్టి అక్కడే కేంద్రీకృతమైంది. వీటితో పాటు మిగతా మండలాల్లోని పలు గ్రామాల్లోనూ ప్రభల తీర్థాలు ఏర్పాటవుతాయి. సంక్రాంతి రోజున కొత్తపేటలో జరగనున్న భారీ బాణసంచా కాల్పులు విశేష ఆకర్షణగా నిలవనున్నాయి.

### అందర్నీ కలిసేలా..

ఊరికి వచ్చే వారంతా కచ్చితంగా ఇంట్లో ఉన్న పెద్దలను కలుసుకుని వారితో మాట్లాడటానికి ఎక్కువ సమయం కేటాయిస్తారు. బంధువులు, స్నేహితుల ఇళ్లకు వెళ్లి బాల్య స్మృతులను గుర్తు చేసుకుంటారు. వారికి మిఠాయిలు, దుస్తులు తీసుకెళ్లి ఆనందోత్సాహాలు పంచుకుంటారు. వెంట వచ్చే స్నేహితులకు అక్కడి సంప్రదాయాలు, విశేషాలను చూపుతుంటారు.

### జ్ఞాపకాల బడి

సంక్రాంతి వస్తుందంటే పూర్వ విద్యార్థులందరికీ గుర్తుకొచ్చేది ఆత్మీయ కలయికే. ఇప్పటికే రాజోలు, మలికిపురం, మామిడికుదురు, సఖినేటిపల్లి, పి.గన్నవరం, అంబాజీపేట, రావులపాలెం, అయినవిల్లి, కొత్తపేట, ఆత్రేయపురం మండలాల్లోని పలు పాఠశాలల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు జరుగుతున్నాయి. రాజోలు డిగ్రీ కళాశాలలో 1970-77 సంవత్సరాల మధ్య చదివిన వారంతా ఈ నెల 17న కలిసేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

### మార్గదర్శకంగా ఉండేలా..

పలు రంగాల్లో ఉద్యోగ, ఉపాధి పొందుతున్న వారు సంక్రాంతికి వచ్చి జ్ఞాపకాలను మూటకట్టుకోవడమే కాకుండా స్థానికంగా ఉన్న విద్యార్థులు, ఉద్యోగార్థులకు తమవంతు ప్రోత్సాహాన్ని ఇచ్చి మార్గదర్శకంగా నిలిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. వారి చదువుకు తగిన ఉద్యోగాన్ని సాధించడంలో సాయాన్ని అందిస్తూ, జీవితంలో నిలదొక్కుకునేలా ప్రేరణగా నిలవడం, గ్రామాభివృద్ధికి తమవంతు చేయూతనివ్వడంలోనూ చొరవ చూపితే అది అందరికీ స్ఫూర్తిమంతమవుతుంది.

## ఏటా భోగి రోజున వేడుక

21 ఏళ్లుగా కలుస్తున్న పూర్వ విద్యార్థులు





ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

అంబాజీపేట మండల కేంద్రంలోని జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో 1967 సంవత్సరం నుంచి 1972 వరకు ఆరో తరగతి నుంచి పదోతరగతి వరకు చదువుకున్న విద్యార్థులు ఏటా సంక్రాంతి ముందురోజు జరిగే భోగి పండగ రోజున క్రమం తప్పకుండా కలుసుకుంటున్నారు. అప్పట్లో 72 మందితో 1984లో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. వీరి ఆధ్వర్యంలో 2006లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా నేటివరకు భోగి రోజున కలుసుకుంటున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను, వివిధ రంగాల్లో ఉన్న ఆనాటి మిత్రులను సన్మానిస్తున్నారు. ఈ ఏడాది కూడా అదేవిధంగా కలుస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మూరి పణీంద్రనాథ్, నాగాబత్తుల నరసింహమూర్తి, ఇతర సభ్యులు వెల్లడించారు. ఆరోజు ఆనందంగా ఉంటామని వివరించారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

## ప్రభల తయారీతో గ్రామాల్లో సందడి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఏకాదశరుద్రులు కొలువుండే ప్రభల తీర్థాన్ని ఇటీవల ప్రభుత్వం రాష్ట్ర పండగగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈసారి వీటికి మరింత ప్రాచుర్యం లభించింది. దేవతామూర్తులను ఆరాధిస్తూ ప్రభలను యువత, పెద్దలు తీర్థ స్థలాలకు తీసుకెళ్లే మహత్తర ఘట్టాన్ని వీక్షించేందుకు పెద్దఎత్తున జనం తరలివస్తుంటారు. ప్రస్తుతం గ్రామాల్లో యువత, పెద్దలు వీటిని తయారు చేయడంలో నిమగ్నమయ్యారు. తల్లి ప్రభలతో పాటు పిల్లలు కూడా ఊరేగిస్తూ పిల్ల ప్రభలను తీసుకెళ్తారు.

ప్రభను తయారు చేస్తున్న ఉలిసెట్టివారిపాలెం గ్రామస్థులు

## బరితెగింపు.. కొనసాగింపు..

మామిడికుదురు, రాజోలు, రావులపాలెం గ్రామీణం, అయినవిల్లి, పి.గన్నవరం న్యూస్‌టుడే: సంక్రాంతిలో మూడు రోజుల పాటు పలు గ్రామాల్లో కోడిపందేలను భారీగా నిర్వహించేందుకు పక్కాగా ఏర్పాట్లు చేశారు. రాజోలు, మలికిపురం, మామిడికుదురు, సఖినేటిపల్లి మండలాల్లో దాదాపు 30 చోట్ల బరులు సిద్ధమయ్యాయి. ప్రతిచోట కోడిపందేలతో పాటు గుండాటలు నిర్వహించేందుకు గుడారాలు, సరుగుడు కర్రలతో చుట్టూ రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు. వీటితో పాటు రికార్డింగ్ నృత్యాలకు కూడా వేదికలను సిద్ధం చేస్తున్నారు. బరుల ఏర్పాటుకు రూ.లక్షల్లో వ్యయం చేస్తుండగా వీటి నిర్వహణ, పందేలకు భారీగా ఒప్పందాలు జరుగుతున్నాయి. ఒకవైపు పోలీసులు హెచ్చరికలు చేస్తూనే ఉన్నా మరోపక్క నిర్వాహకులు ఎక్కడా తగ్గకుండా మరింత భారీగా వాటిని సిద్ధం చేస్తుండటంతో ఈసారి ఎక్కువ మొత్తంలో పందేలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొమరాడలో పందేల నిర్వాహకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ● రావులపాలెం గ్రామీణంలోని రావులపాడులోని లక్ష్మీపోలవరం, సీతాల్మి రోడ్డులో పామాయిల్ తోటల్లో ఏర్పాటు చేసి ఫ్లడ్ లైట్లు వెలుతురులో బరులు ఏర్పాటు చేస్తున్నారు. ● అయినవిల్లి పోలీస్‌స్టేషన్ ఎదురుగా కొబ్బరితోటలో కోడిపందేలు, గుండాటకు ఏర్పాట్లు చేయడం గమనార్హం. తొత్తరమూడిలో ప్రైవేట్ లేఅవుట్, రావిగుంటచెరువులోను బరులు సిద్ధం చేస్తున్నారు.

కొమరాడలో ఏర్పాటు చేసిన బరి

## వైభవంగా కుంతలేశ్వరి ఉత్సవాలు

రాజోలు, న్యూస్‌టుడే: శివకోడులోని పుంతలో ముసలమ్మ(కుంతలేశ్వరి) అమ్మవారి తీర్థ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించారు. రాత్రి భాగవత నాటకం ప్రదర్శించారు. మంగళవారం నిర్వహించారు. ఈ నెల 20 వరకు ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

కుంతలేశ్వరి

## ఎంపీజే క్యాలెండర్ ఆవిష్కరణ

రావులపాలెం పట్టణం: ఎంపీజే క్యాలెండర్‌ను రావులపాలెంలో మంగళవారం ఆవిష్కరించారు. వైద్యుడు రౌతు కాశీ ఈశ్వరరావు, ఎంపీఈవీ, తహసీల్దార్ చేతుల మీదుగా 2026 క్యాలెండర్‌ను ఆ సంస్థ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి షేక్‌వలియా, రబ్బానీ, గౌస్ మొహిద్దీన్, మహ్మద్ కరీముల్ల తదితరులు పాల్గొన్నారు.

## జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు

అంబాజీపేట, న్యూస్‌టుడే: గుండాట, కోడిపందేలతో పాటు ఇతర జూద క్రీడలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు, ఎస్సై కె.చిరంజీవి హెచ్చరించారు. ఇందుకు సంబంధించి ఆటోలో మైకు ద్వారా ప్రచారాన్ని మంగళవారం ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, ముగ్గుల పోటీలు నిర్వహించుకుని పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు.

## మార్కాపురం కలెక్టర్‌కు సత్కారం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామానికి చెందిన ప్రకాశం, మార్కాపురం జిల్లాల కలెక్టర్ పల్లేటి రాజాబాబు మంగళవారం స్వగ్రామం వచ్చిన సందర్భంగా ఆయనను నీటిసంఘ అధ్యక్షుడు జుజ్జవరపు హరిబాబు, గ్రామ తెదేపా అధ్యక్షుడు పవన్‌కుమార్, గూడపాటి కృష్ణ, ఇతర గ్రామపెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజాబాబు గ్రామస్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తనతో చదువుకున్న స్నేహితులను కలుసుకున్నారు.

రాజాబాబును సత్కరిస్తున్న గ్రామపెద్దలు

## ఆత్మీయ కలయిక

పి.గన్నవరం, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: నరేంద్రపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు మంగళవారం అదే ప్రాంగణంలో కలుసుకుని నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. స్వీయచిత్రాలు తీసుకుని సందడి చేశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

నరేంద్రపురంలో..

● ఆత్రేయపురం మహాత్మాగాంధీ ఉన్నత పాఠశాలలో 2000-2001 బ్యాచ్ పదోతరగతి విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుక మంగళవారం జరిగింది. అంతా ఒక చోట చేరి సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

ఆత్రేయపురంలో..

## నూకాంబిక ఆలయాభివృద్ధికి విరాళం

అల్లవరం, అంతర్వేది, న్యూస్‌టుడే: చింతలూరు నూకాంబికా అమ్మవారి ఆలయంలో నిర్మిస్తున్న రాజగోపురాల తదితర అభివృద్ధి పనుల నిమిత్తం వైట్ల రామ్మూర్తి, వీరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆలమూరు నీటిసంఘం అధ్యక్షుడు, చింతలూరు తెదేపా అధ్యక్షుడు వైట్ల గంగరాజు, జయలక్ష్మి దంపతులు రూ.1,00,116 విరాళం సమర్పించారు. మంగళవారం ఈ మొత్తాన్ని దేవస్థానం ఛైర్మన్ వీర్ల అప్పారావు, ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరికు అందజేశారు. కార్యక్రమంలో గన్ని వెంకట్రావు, వైట్ల శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

దాతలకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఏసీ

విరాళం అందిస్తున్న గంగరాజు కుటుంబ సభ్యులు

### నిత్య సుదర్శన హోమానికి..

అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగే నిత్య సుదర్శన నరసింహ హోమానికి అంతర్వేదిపాలేనికి చెందిన వేగేశ్న రామచంద్రరాజు, వెంకటరామకృష్ణంరాజు రూ.1,00,000, నిత్యాన్నదానానికి మరో రూ.50 వేల విరాళంగా అసిస్టెంట్ కమిషనర్ నాగవరప్రసాద్‌కు అందజేశారు. దాతలకు అర్చకస్వాములు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించారు.

## 'అన్యాయంగా తొలగిస్తున్నారు'

సఖినేటిపల్లి: అంతర్వేదిపల్లెపాలెం ఏటిగట్టు చెంతనున్న ఇళ్లను అన్యాయంగా తొలగించే ఏర్పాట్లు చేస్తున్నారని బాధితులు, ప్రజాసంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. గత 30 ఏళ్లుగా ఇక్కడ ఇళ్లు నిర్మించుకుని జీవిస్తుంటే స్థానిక వశిష్ఠాశ్రమానికి చెందిన వ్యక్తి ప్రోద్బలంతో ఏటిగట్టు, జలవనరులశాఖ అధికారులు తొలగించేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. 2019 వరకు సీలింగ్ భూమిగా ఉన్న.. 2021లో నిబంధనలకు విరుద్ధంగా పట్టాలెలా ఇచ్చారని ప్రశ్నించారు. దీనిపై హెచ్‌ఆర్సీని ఏకతీర్ మార్గాన విచారణ కోరగా ఆక్రమణలు తొలగించడానికి నోటీసులు ఇచ్చామన్నారు.

## 'దళితులపై కేసుల నమోదు దుర్మార్గం'

రాజోలు, న్యూస్‌టుడే: కొత్తపేట నియోజకవర్గం గంటిలో దళిత యువకులపై అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం దుర్మార్గమని దళితవైతన్య వేదిక నాయకులు పేర్కొన్నారు. రాజోలులో మంగళవారం మట్టా సుజాతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పోలీసులు పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దళితులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల మురళీకృష్ణ, చింతపలిశ్రీ, మండపాటి మదు, ఉప్పే జగదీశ్, కారుపల్లి గోపీ, గోగి మోహన్, చొప్పల జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫిషింగ్ హార్బర్ శుభ్రం

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్‌లో సంక్రాంతి సంబరాల సందర్భంగా అధికార పార్టీ ప్రతినిధులు పరిశుభ్రం చేసే చర్యలు చేపట్టారు. పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉండటంతో మురుగుకూపంలో ఉండే చెత్తాచెదారం తొలగించి దుర్వాసన రాకుండా నీళ్లతో కడిగారు. ఇక్కడ స్టాల్‌పాలు, రొయ్య విశాలంగా, బోటింగ్ ఉండటంతో సందర్శకులు వచ్చి వాహనాలను నిలుపుకుని ఫోటోషూట్లు తీసుకుంటూ సందడి చేస్తున్నారు.

## ఉత్సవాల విజయవంతంపై అభినందనలు

● మంత్రులకు కోనసీమ పిండి వంటల బహుకరణ

రావులపాలెం పట్టణం, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు విచ్చేసిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, మంత్రులు అనిత, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో కోనసీమ ప్రత్యేకంగా తయారు చేసే పూతరేకులు, తాండ్ర, పాలకోవ, అరిసెలు, గజ్జికాయలు తదితర ఆహార పదార్థాలను బహూకరించారు. అనంతరం సంబరాలను విజయవంతం చేసిన నేపథ్యంలో మంగళవారం భారీ కేకు కోశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కూనపురెడ్డి రామకృష్ణంరాజు(బాబు), సభ్యులను ఘనంగా సత్కరించారు.

కేకు కోసి కమిటీ సభ్యులను అభినందిస్తున్న కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ఎంపీ హరీష్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

### గాలిపటాల పోటీల విజేతలు..

ఆత్రేయపురం కళాశాల ప్రాంగణంలో జరిగిన గాలిపటాల పోటీల్లో 15 సంవత్సరాల లోపు విభాగంలో రాజమహేంద్రవరానికి చెందిన డి.ఈశ్వరవన్ ప్రథమ, అంకంపాలెంకి చెందిన ఎం.పవన్‌లోహిత్ ద్వితీయ, కాకినాడకు చెందిన పి.కృష్ణచైతన్య తృతీయ స్థానం సాధించారు. 15 ఏళ్ల దాటిన విభాగంలో ఉచ్చిలికి చెందిన ఆర్.చంటి ప్రథమ, ఆత్రేయపురానికి చెందిన టి.జస్వంత్ ద్వితీయ, ఆత్రేయపురానికి చెందిన బి.ప్రసాద్ తృతీయ స్థానాలు సాధించారు. వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్, యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ హరీష్, ఎమ్మెల్యేలు బండారు, బుచ్చిరాజు తదితరులు

## ఐక్యంగా గ్రామాభివృద్ధికి శ్రమించాలి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: అంతా ఐక్యంగా ఉంటూ గ్రామాభివృద్ధికి సహకరించుకోవాలని ఎంపీ హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు హితవు పలికారు. మంగళవారం తాడిపూడిలో నూతనంగా నిర్మించిన క్షత్రియ సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సినిమా సెట్టులా.. ఆకట్టుకునేలా..

సఖినేటిపల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లిలంకలో కోడి పందేల బరిని సినిమా సెట్టింగ్‌ను తలపించేలా తీర్చిదిద్దారు. పందేలు చూసేందుకు వచ్చేవారు సేద తీరేందుకు మాటలు వీసుకునేలా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సఖినేటిపల్లిలో ఏర్పాట్లు ఇలా..

## నేడే అయ్యప్పజ్యోతి ఉత్సవం

– న్యూస్‌టుడే, ఆలమూరు

ఆలమూరు అయ్యప్పస్వామి ఆలయంలో మకరజ్యోతి ఉత్సవాలు బుధవారం(నేడు) జరగనున్నాయి. సుమారు మూడు దశాబ్దాల క్రితం నాగులచెరువు గట్టుపై ఆలయ నిర్మాణం జరిగింది. అప్పటినుంచి ఏటా వ్యవస్థాపకుడు ఎస్ స్వామి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ.

అయ్యప్పస్వామి

### పలు కార్యక్రమాలు

ఈ ఆలయంలో 1993వ సంవత్సరంలో మొదటిసారిగా ఉత్సవాలు నిర్వహించారు. అప్పటినుంచి ఆలమూరుతో పాటు పక్కనున్న మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి వసస్వ పటం. ఇందులో భాగంగా కన్నెపడుపూజ జ్యోతులు, తిరువాభరణాల ఊరేగింపు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

### వైభవంగా తెప్పోత్సవం

మకరజ్యోతి దర్శనం అనంతరం నాగులచెరువులో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని హంస వాహనంపై ఉంచి తెప్పోత్సవం నిర్వహిస్తారు. దీన్ని చూడటానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్పులు నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నిర్వాహకులు పంపిలి శ్రీరామ్‌కుమార్ తెలియజేశారు.

ర్యాలి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ర్యాలి హరిహర సుత అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం 6.39 గంటలకు మకరజ్యోతి దర్శనం ఉంటుంది. ఈ మేరకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. అనంతరం తెప్పోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

## విహారం.. కారాదు విషాదం!

– న్యూస్‌టుడే, అంతర్వేది

సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఒకవైపు బంధువులు, చుట్టాలు, స్నేహితులతో గ్రామాలు కిటకిటలాడుతుంటే మరోవైపు ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ఉన్న అంతర్వేదికి సందర్శకుల తాకిడి పెరిగింది. భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో వేల సంఖ్యలో పర్యాటకులు విచ్చేస్తుంటారు. వీరు ముందుగా లక్ష్మీనరసింహస్వామితో పాటు చుట్టుపక్కల ఆలయాలను దర్శించుకుని అనంతరం ఇక్కడ ఉండే విశాలమైన బీచ్‌లో(బీచ్‌లో) ఉల్లాసంగా గడుపుతుంటారు. ఈ తరుణంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పండగ ఉత్సాహం విషాదంగా మారకూడదని, గట్టి భద్రతా చర్యలు చేపట్టాలని సర్వత్రా కోరుతున్నారు.

### గత ప్రమాదాలిలా..!

ఇటీవల సంభవించిన పలు తుపానుల అంతర్వేది తీరం కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఎక్కడి ఖుడి నుంచో వచ్చిన సందర్శకులకు ఈ విషయం తెలియక స్నానాలు చేస్తూ లోపలికి వెళ్లిపోతున్నారు. గతంలో సంక్రాంతి, కార్తిక మాసంలో అనేక మంది కెరటాల తాకిడికి కొట్టుకుపోయి మృతిచెందిన దాఖలాలు ఉన్నాయి. గల్లంతై ఇప్పటికీ ఆచూకీ తెలియని వారు ఉన్నారు. ఇటీవల నూతన సంవత్సరం వేడుకలు చేసుకుంటూ వచ్చిన పర్యాటకులు రాత్రి సమయంలో తాగి కారులో వేగంగా వెళ్లి సాగర సంగమంలోకి దూసుకుపోయి మృతిచెందారు.

### పటిష్ఠ బందోబస్తు అవసరం

సఖినేటిపల్లి మండలంలో ఒక సివిల్, రెండు మెరైన్ పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. ఇక్కడ వారంతే భద్రతా ఏర్పాట్లు అంతంత మాత్రమేనని విమర్శలు ఉన్నాయి. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ, ఆదివారం రోజుల్లో ఉదయం నుంచి రాత్రి వరకు తీరం వెంబడి ఎక్కువ మంది పోలీసులతో గస్తీ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలి. గతంలో ఎటువంటి దీపాలు వేశారు.

అంతర్వేది బీచ్‌లో పర్యాటకులు

ఇవి పాటైనా ఇప్పటికీ కొత్తవి వేయలేదు. నిషేధాలు ఏర్పాటు చేసిన కొద్ది రోజులకే చోరీకి గురయ్యాయి. వాటి స్థానంలో కొత్తవి పెట్టలేదు. వీటిని ఏర్పాటు చేయాలని సందర్శకులు కోరుతున్నారు.

### గస్తీ ఏర్పాటు చేస్తాం

తీరం వెంబడి గస్తీ ఏర్పాటు చేస్తాం. ప్రమాద హెచ్చరిక బోర్డులు పెడతాం. దీపాలు ఏర్పాటు చేయిస్తాం. సాయంత్రం ఆరు గంటల వరకే అనుమతి ఇస్తాం. గజ ఈతగాళ్లను నియమిస్తాం. లైఫ్‌జాకెట్లు అందుబాటులో ఉంటాయి. ఎవరూ లోపలికి వెళ్లకుండా పర్యాటకులకు అవగాహన కల్పిస్తాం.

– నవీన్ నరసింహమూర్తి, సీఐ, మెరైన్ పోలీస్‌స్టేషన్, అంతర్వేది

– దుర్గాశ్రీనివాస్, ఎస్సై, సివిల్ పోలీస్‌స్టేషన్, సఖినేటిపల్లి

(c) eenadu

# అమలాపురం

● అమలాపురం ● ముమ్మిడివరం ● రామచంద్రపురం


## క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను కలెక్టర్ మహేష్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కారెం వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం: టమాట- 30, వంకాయలు నలుపు- 36, తెలుపు- 30, బెండకాయలు - 52, పచ్చిమిర్చి - 42, కాకరకాయ - 46, బీరకాయలు - 44, కాలీఫ్లవర్ - 26, క్యాబేజీ - 32, క్యారెట్ - 44, దొండకాయలు - 44, బంగాళదుంపలు - 18, ఉల్లిపాయలు - 20, 30, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 26, చిక్కుడుకాయలు - 32, చేమదుంపలు - 43, కంద - 45, బీట్‌రూట్ - 28, కీరదోసకాయలు -35, అల్లం - 75, క్యాప్సికం - 65, చిలకడ దుంపలు -40, గుమ్మడి -34, ఉసిరి - 80, ముల్లంగి - 45, కరివేపాకు -55, నిమ్మకాయలు - 30, మామిడికాయ - 70. ఆనబకాయ - 28, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -20, ఆకుకూరలు కట్ట - 10, 15, కొత్తిమీర కట్ట - 25, కొబ్బరికాయ - 25.

# ఊరూరా పండగ శోభ

ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న రమణబాబు, స్వామినాయుడు, చంద్రమౌళి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో ఊరూరా సందడి వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి జనం సొంతూళ్లకు చేరుకున్నారు. మంగళవారం అమలాపురం పట్టణం జనంతో కిక్కిరిసింది. కార్లు, బస్సులతో రహదారులు రద్దీగా మారాయి. పట్టణంలో గాలిపటాలు, భోగిపిడకలు, రంగుల దుకాణాలు, దుస్తుల దుకాణాల్లో కొనుగోళ్లు పెరిగాయి. అబ్బిరెడ్డివారి వీధి చివరన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దారు. తెదేపా నాయకులు మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళీ, బొర్రా ఈశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు తదితరులు పరిశీలించారు.

**ఉప్పలగుప్తం:** భోగి మంటల కోసం గ్రామాల్లో యువకులు, చిన్నారులు శ్రమిస్తున్నారు. మంగళవారం పలుచోట్ల ఉత్సాహంగా దుంగలు, కర్రలు పోగు చేసి మంటలు వేశారు.

**ముమ్మిడివరం:** అనాతవరంలోని శ్రీసత్యసాయి జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాలలో విద్యార్థినులు రంగవల్లులు వేశారు. భోగి మంటలు, ప్రభల ఊరేగింపుతో కళాశాల ప్రాంగణం కళకళలాడింది. ప్రిన్సిపల్ కె.సుబ్రహ్మణ్యం, కార్యదర్శి వి.గణేష్, డైరెక్టర్ పి.విజయలక్ష్మి, డి.గణపతిరావు, జి.శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

**అమలాపురం పట్టణం:** అమలాపురంలో రాయుడు శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కోనసీమ సైన్సు పరిషత్ అధ్యక్షుడు సీవీ సర్వేశ్వరశర్మ మాట్లాడుతూ అందరూ ఆనందంగా పండగ చేసుకోవాలన్నారు. న్యాయవాది ముషిని రామకృష్ణారావు పాల్గొన్నారు.

అమలాపురం అబ్బిరెడ్డివారి వీధి చివరన వేసిన సెట్టింగ్

అమలాపురంలో మాట్లాడుతున్న సర్వేశ్వరశర్మ

ఎస్.యానాంలో భోగి మంటకు దుంగలు సిద్ధం చేస్తున్న చిన్నారులు

ముమ్మిడివరం: రంగవల్లుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత

## పందెం బరులు సిద్ధం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: మండలంలో కోడి పందేల నిర్వహణకు బరులు సిద్ధమయ్యాయి. చెయ్యేరు, గెద్దనపల్లిలో ప్రధాన బరులను సిద్ధం చేశారు. చెయ్యేరులో వీక్షకులు చూసేలా వేదికను ఏర్పాటు చేశారు. పందెం కాసేవారు మినహా మిగిలిన వారెవరూ లోపలకు రాకుండా ఇనుప ముళ్ల కంచెలతో అడ్డుకట్ట వేసి ఇనుప మెష్ ఏర్పాటు చేశారు. 11 గుండాట బోర్డులు ఏర్పాటు చేశారు. గెద్దనపల్లిలోనూ పెద్ద, చిన్న బరులు సిద్ధం చేశారు. పల్లంకుర్రులో మొల్లతిప్ప, బలుసుతిప్ప, వేట్లపాలెం, నడవపల్లి, కందికుప్ప తదితరచోట్ల చిన్నబరులు ఏర్పాటు చేస్తున్నారు.

చెయ్యేరులో ఇలా..

**కత్తులు దూసిన కోళ్లు**

**అమలాపురం గ్రామీణం:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం కామనగరువులో పండగకు ముందే పందెం కోళ్లు కత్తులు దూశాయి. పట్టణానికి కూతవేటు దూరంలోని ఈ ప్రాంతంలో మంగళవారం పందేలు నిర్వహించడంతో భారీగా తరలి వచ్చారు. అయిదు కోళ్లకు కత్తులు కట్టి రింగ్ పందెం నిర్వహించారు.

కామనగరువులో బరిలో తలపడుతున్న పుంజులు

**పందేలు నిర్వహిస్తే చర్యలు**

**కాట్రేనికోన:** కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అవినాష్, ఎంపీడీవో రాజేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ దుర్గాభవాని హెచ్చరించారు. కాట్రేనికోన తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండాలని తెలిపారు. గుండాట, పందేలు నిర్వహించకుండా టామ్ టామ్ వేయించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

అల్లవరం, న్యూస్‌టుడే: శిరగట్లపల్లిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలిపోయి ఇబ్బందులు పడుతున్న పళ్ల ఏసుబాబు కుటుంబ సభ్యులకు రుద్రరాజు సీతాపతిరాజు, మోసుగంటి గంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, రొక్కాల నాగేశ్వరరావు, సాధనాల చిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ● మాతా రమాబాయి ఫౌండేషన్ సభ్యులు మంగళవారం అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసరాలు అందించారు.

## ఏసీటీ విజేత అయినాపురం రైజర్స్

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: అయినాపురంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామస్థుల ఆధ్వర్యంలో మంగళవారం అయినాపురం క్రికెట్ టోర్నమెంట్ (ఏసీటీ) నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన 6 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నాయి. డీపీ 11తో జరిగిన మ్యాచ్‌లో అయినాపురం రైజర్స్ జట్టు విజయం సాధించి కప్పును గెల్చుకుంది. డీపీ 11 రన్నర్‌గా నిలిచింది. కప్పు గెల్చుకున్న జట్టుకు గ్రామానికి చెందిన చిక్కాల అంజిబాబు రూ.15 వేలు నగదు బహుమతి అందజేయగా.. రన్నర్‌గా నిలిచిన జట్టుకు మట్టపర్తి సురేష్ రూ.7500 అందజేశారు. ఫీల్డ్‌ను బొంతు నాగరాజు అందించారు. టోర్నమెంట్ నిర్వహణకు పెయ్యల చిట్టిబాబు, గ్రామ సర్పంచి మోకా రామారావు రూ.10 వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో మట్ట పణిశేఖర్, పులిమే సాయి గణేష్, కుంచే రమేష్, అయ్యల శ్రీనివాస్, సబ్బతి దేవేంద్రా, కోడిక రాము, మట్ట సత్తిబాబు, సత్తి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

అయినాపురం రైజర్స్ జట్టుకు కప్ అందజేస్తున్న నిర్వాహకులు

## నేటి నుంచి 'గోల్ పండగ'

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సందర్భంగా నేటి నుంచి బాస్కెట్‌బాల్ పోటీలు (గోల్ పండగ) నిర్వహిస్తున్నారు. టోర్నీ ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగుతుందని రామచంద్రపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సి.స్టాలిన్, ప్రధాన కార్యదర్శి గన్నవరపు చక్రవర్తులు మంగళవారం విలేకర్లకు తెలిపారు. పోటీలను బుధవారం సాయంత్రం మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభిస్తారన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు సిద్ధమవుతున్న క్రీడా ప్రాంగణంలోని కోర్టులు

## నియామకపత్రాల అందజేత

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వికాస సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు జేసీ నిశాంతి మంగళవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ ముఖాముఖికి 64 మంది అభ్యర్థులు హాజరు కాగా 22 మంది పలు ఉద్యోగాలకు ఎంపికైనట్లు వికాస సంస్థ ప్రతినిధులు తెలిపారు. జేసీ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో విధులు నిర్వహించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. వికాస సంస్థ మేనేజర్ గోళ్ల రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నియామక పత్రాలను అందజేస్తున్న జేసీ నిశాంతి

## దాడికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలి

**ఐ.పోలవరం:** జగ్గిరెడ్డి వేంకటేశ్వరస్వామి ఆలయ పురోహితుడు ఇంద్రగంటి సుందర సీతారామశర్మపై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పురోహిత సమాఖ్య ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న పురోహితుడు ఇంద్రగంటిని ఆయన ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట పురోహిత సమాఖ్య రాష్ట్ర నాయకులు నాగాభట్ల రవిశర్మ ఉన్నారు.

బుచ్చిబాబుకు వినతిపత్రం అందజేస్తున్న పురోహితులు

## ముమ్మిడివరం తోటల్లో బరులకు ఏర్పాట్లు

ముమ్మిడివరం: నియోజకవర్గంలో కోడి పందేల నిర్వహణకు ముందస్తుగా బరులు సిద్ధమవుతున్నాయి. ఐ.పోలవరం మండలం మురమళ్లలో భారీ ఎత్తున పందేల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం, కొత్తలంక, క్రాపచింతలపూడి, అన్నంపల్లి, గేదెల్లంక గ్రామాల్లో కోడిపందేల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐ.పోలవరం మండలంలో మురమళ్ల, కేశనకుర్రు, ఎదుర్లంక, కొమరగిరి, గుత్తెనదీవి ప్రాంతాల్లో కోడిపందేల నిర్వహణకు బరులు సిద్ధమవుతున్నాయి.

నగర పంచాయతీలోని ఓ ప్రాంతంలో చదును చేసిన కొబ్బరితోట

## ఉత్సాహంగా బాడీబిల్డింగ్ పోటీలు

అమలాపురంలో బాడీబిల్డింగ్ పోటీల విజేతలతో సంఘ నాయకులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురంలోని ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్‌లో నిర్వహించిన రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్ ఉభయగోదావరి జిల్లాల బాడీబిల్డింగ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. 55, 60, 65, 70, 75, 80 కేజీల విభాగాలలో పాటు మాస్టర్స్, ఫిజిక్ స్పోర్ట్స్‌లో రెండు విభాగాలలో పోటీలు నిర్వహించారు. పెద్దాపురానికి చెందిన జి.గణేష్ టైటిల్ విజేతగా, పాలకొల్లుకు చెందిన సాయిగణేష్ రన్నర్‌గా నిలిచారు. విజేతలకు నగదు, ట్రోఫీ, పతకాలు ప్రదానం చేశారు.

### విభాగాల వారీగా..

55 కేజీలు: జి.రమేష్ (తుని), 60: కె.సాయిగణేష్(పాలకొల్లు), 65: జి.గణేష్ (పెద్దాపురం), 70: పి.చంద్రశేఖర్(కాకినాడ), 75: ఎన్.శ్రీనివాస్ (అమలాపురం), 80: ఎం.వెంకటేష్ (రాజమహేంద్రవరం), 80కుపైగా..: సీహెచ్.విశ్వసాయి(కాకినాడ), మాస్టర్: సీహెచ్.వెంకన్నబాబు (జోగయ్యపేట), ఫిజిక్ స్పోర్ట్స్: ఎన్.దత్తసాయి(పెద్దాపురం), ఎం.ధనరాకేష్ (కాకినాడ)

## అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

యానాం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని యానాం ఎస్పీ వరదరాజన్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం తన కార్యాలయంలో పోలీసు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. కోడిపందేలు, జూదం వంటి కార్యకలాపాలు నిర్వహించడం, వాటిలో పాల్గొనడం పూర్తిగా నిషేధమన్నారు. అలాంటి వాటిపై సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో సీఐ షణ్ముగ సుందరం, ఎస్సైలు పునీతరాజా, సుబ్బరాజు, నూకరాజు, రమణమూర్తి, పట్టాభిరామయ్య పాల్గొన్నారు.

**వీధుల్లో ఫుట్ పెట్రోలింగ్..**

యానాంలో శాంతి భద్రతలు సంరక్షణ, ట్రాఫిక్ నిబంధనలు ప్రజలు సక్రమంగా పాటించేలా అప్రమత్తం చేయడం కోసం ఎస్పీ వరదరాజన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ వరదరాజన్ బృందం

## వాసవీమాత ఆలయానికి రావాలని ఆహ్వానం

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేటలోని వాసవీకన్యకాపరమేశ్వరీదేవి ఆలయానికి ఈ నెల 20న రావాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్‌ను ఆహ్వానించినట్లు వాసవి వైశ్య సంఘం కార్యదర్శి గోకవరపు శివ, ఉపాధ్యక్షుడు నిట్టాల బాలాజీ తెలిపారు. ఎంపీ క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆహ్వాన పత్రిక ఇచ్చినట్లు మంగళవారం వారు చెప్పారు. కూటమి ప్రభుత్వం వాసవీమాత ఉత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో అమ్మవారి ఆత్మార్పణ రోజును స్థానిక ఆలయం వద్ద ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధి శ్రీను, నిట్టాల రమేష్, సాయిప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి శ్రమించాలి

ఆత్రేయపురం: అంతా ఐక్యంగా ఉంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎంపీ హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు హితవు పలికారు. మంగళవారం తాడిపూడిలో నూతనంగా నిర్మించిన క్షత్రియ సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతున్నట్లు చెప్పారు. వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ వెంకటరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: అమలాపురం యర్రమిల్లివారి వీధిలో మురుగుకాలువపై చెత్తను వేస్తున్నారు. వెంటనే తొలగించాలి. -ఖన్నా

సమస్య: చేపలమార్కెట్‌లో చేపల, మాంసం వ్యర్థాలను తొలగించకపోవడంతో దుర్వాసన భరించలేకపోతున్నాం. -అనిల్, వ్యాపారి

సమస్య: సినిమారోడ్డు మురుగు కాలువలో తీసిన పూడికను తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. - శేఖర్, వ్యాపారి

సమస్య: ఎత్తురోడ్డు శ్మశానికి వెళ్లేదారిలో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. -నాగేశ్వరరావు

సమస్య: సినిమారోడ్డులో దుమ్ము, ధూళి పేరుకుపోయాయి. వాహనదారులు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. -భీమశంకరం

పరిష్కారం: పట్టణంలో యర్రమిల్లివారి వీధి, చేపలమార్కెట్, సినిమారోడ్డు, ఎత్తురోడ్డు, సినిమారోడ్డులో సమస్యలపై సచివాలయ కార్యదర్శులను అప్రమత్తం చేశాం. వారు సిబ్బందితో వాటిని తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

సమస్య: రామచంద్రపురం పట్టణంలోని పలు వార్డులు పండగ పూట చీకట్లోనే ఉంటున్నాయి. కొన్ని రోజులుగా వార్డుల్లో వీధి దీపాలకు మరమ్మతులు చేయటం లేదు.

- యేసు, 15వ వీధి, రామచంద్రపురం

సమాధానం: వెంటనే మరమ్మతులు చేయిస్తాం. -శ్రీకాంత్, డీఈ

– న్యూస్‌టుడే, రామచంద్రపురం

## 'అపరిచితులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి'

కాజులూరు, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గొల్లపాలెం ఎస్సై మోహన్‌కుమార్ అన్నారు. కాజులూరులో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఇతర గ్రామాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇళ్లలో విలువైన వస్తువులు ఉంచొద్దన్నారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తుంటే సమాచారం అందించాలన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ద్రాక్షారామ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, సబ్బులు, నూనె తదితరాలను పంపిణీ చేశారు. సర్పంచి కొత్తపల్లి అరుణ చేతుల మీదుగా మొత్తం 38మంది కార్మికులకు వీటినందించారు. ఎంపీటీసీ సభ్యురాలు నరాల రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి పెట్టా సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సాగరతీరంలో సందడి

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఎస్.యానాం ఆంధ్రా గోవా కోకో బీచ్‌లో ఏర్పాట్లు చేశారు. రెండు కిలోమీటర్ల మేర పార్కింగ్ ఏర్పాటు చేశారు. నేటి నుంచి మూడు రోజుల పాటు జబర్దస్త్ నటులు, ఢీ డ్యాన్సర్లు, సినీ తారలు, ప్రముఖ గాయనీలతో ప్రత్యేక స్టేజ్ షోలు ఏర్పాటు చేస్తున్నారు. బీచ్‌లో నడిపే బైక్‌లు, గుర్రపుస్వారీ అందుబాటులోకి తెచ్చారు. వీటిపై చిన్నారులు, యువతీ యువకులు ఉత్సాహంగా సముద్రపు ఒడ్డున సవారీ చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం బీచ్‌కు పర్యాటకుల తాకిడి పెరిగింది. సముద్రంలో స్నానాలు చోట ప్రమాదాలు చోటు చేసుకుండా 60 మంది గజ ఈతగాళ్లతో పర్యవేక్షణ ఏర్పాటు చేస్తున్నారు.

ఎస్.యానాం బీచ్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, ఎస్పీ, డీఎస్పీ తదితరులు

ఎస్.యానాం బీచ్‌లో పర్యాటకులు

### ఎస్పీ, ఎమ్మెల్యే పరిశీలన

✦ ఎస్పీ రాహుల్‌మీనా, ఎమ్మెల్యే ఆనందరావు మంగళవారం బీచ్‌లో సంబరాల ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలను చూడటానికి వచ్చే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, గ్రామీణ సీఐ ప్రశాంత్‌కుమార్‌లకు సూచనలు జారీచేశారు.

## ఆధ్యాత్మిక భావన పెంపొందించాలి

అల్లవరం, న్యూస్‌టుడే: అందరిలో ఆధ్యాత్మిక భావన పెంచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీవర్మ తెలిపారు. ఆధ్యాత్మక భావన పెంపొందిస్తున్న పలువురిని కొమరగిరిపట్నంలో నడింపల్లి సీతారామ రాజు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా సీతారామరాజు మాట్లాడుతూ శ్రీవర్మ 155 మార్లు అరుణాచల గిరి ప్రదక్షణ పూర్తి చేశారన్నారు. నడింపల్లి బుజ్జిరాజు దంపతులను, కోడూరుపాడుకు చెందిన నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజును సత్కరించారు.

## పిల్లలకు దుస్తుల అందజేత

**అమలాపురం పట్టణం:** హైదరాబాద్‌లో నివశిస్తున్న పెమ్మరాజు వీరేష్ ప్రసాద్, సుజాత దంపతులు రూ.50వేల విలువైన దుస్తులను అందజేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా అమలాపురంలోని కామాక్షీపీఠం ప్రేమ మందిరంలో పిల్లలకు మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. దాతలను వక్కలంక వాణి, వీరా నాగేశ్వరరావు, సత్యనారాయణలు సత్కరించారు.

## యానాం ఉద్యోగులకు నేటి నుంచి సెలవులు

**యానాం:** పుదుచ్చేరి ప్రభుత్వం సంక్రాంతి పండగ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖలకు బుధవారం నుంచి సెలవులు ప్రకటించింది. సంక్రాంతి, కనుమ పండగలకు ముందుగానే సెలవు ప్రకటించగా, జనవరి 31న ప్రత్యామ్నాయ పనిదినం అమలు చేసే పద్ధతిలో భోగి పండగకు సెలవు ఇచ్చారు. దీనితో అత్యవసర సేవలు మినహాయిస్తే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఐదు రోజుల పాటు సెలవు ఇచ్చినట్లయింది. ఐదు రోజులు సెలవు రావడంతో ఉద్యోగులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బాల్యం మళ్లీ చిగురించింది

యానాం, న్యూస్‌టుడే: స్థానిక కమలా నెహ్రూ బాలికోన్నత పాఠశాలలో 1996-97లో పదో తరగతి చదివిన విద్యార్థినులు మంగళవారం తమ పాఠశాలలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. అప్పట్లో ఏబీ సెక్షన్లలో 150 మంది ఉండగా సమావేశంలో 74 మంది పాల్గొన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన పీఈటీ ఎ.వాణి, ఉపాధ్యాయినులు సుందరి, మల్లేశ్వరి, సుబ్బలక్ష్మి, లోకాంబ, సత్య, జానకి, అనిత, రత్నప్రభ, నళినిలను ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు జరుపుకొన్నారు. దేవిశ్రీదేవి, శ్రీవాత్సవి తదితరులు కార్యక్రమాల్ని నిర్వహించారు.

శ్రీటంగుటూరి ప్రకాశం పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్‌ప్రిన్సిపల్ రత్నప్రభను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థినులు

**అమలాపురం గ్రామీణం:** ఇందుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1987లో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం సమావేశమయ్యారు. రూ.30వేలు విలువైన మైక్ సిస్టమ్‌ను ప్రధానోపాధ్యాయురాలు లంకరాణికి అందజేశారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు. టి.మంగతాయారు, రాళ్లపల్లి సూర్యనారాయణమూర్తి, పుల్లెల ఉమామహేశ్వరరావు, బొక్కా సూర్యనారాయణ, గంటి సూర్య భాస్కరం తదితరులు పాల్గొన్నారు.

✦ పాలగుమ్మి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1988-89 పదో తరగతి పూర్వ విద్యార్థుల కలయిక సందడిగా సాగింది. ముదునూరి సతీష్‌రాజు, రమాకాంత్, కొమ్ముల సత్యనారాయణ, కె.మురళీ తదితరులు పాల్గొన్నారు.

పాలగుమ్మిలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ఇందుపల్లిలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

**ఉప్పలగుప్తం:** భీమనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1991-92లో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు మంగళవారం సందడి చేశారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కరాటం నాగకుమార్, శివనందిని, శారదాదేవి, బుచ్చిబాబు, దుర్గారావు ఉపాధ్యాయులు సలాది దొరయ్యనాయుడు, గరిమెల్ల సోమేశ్వరరావు, శేషగిరిరావు, సుబ్రహ్మణ్యం, స్థానిక నాయకులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

1991-92లో పదవ తరగతి చదివిన భీమనపల్లి పూర్వవిద్యార్థులు

## సంక్రాంతి కానుకగా రూ.3వేలు

**యానాం:** పుదుచ్చేరి వ్యాప్తంగా 30 నియోజకవర్గాలకు చెందిన 3.40 లక్షల కుటుంబాలకు సంక్రాంతి కానుకగా రూ.3వేలు చొప్పున ఖాతాలలో జమ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. మిత్ర పక్షాలు, సొంత పార్టీ నేతలు రూ.5వేల చొప్పున ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎన్.రంగసామిని కోరారు. సీఎం తీవ్ర ప్రయత్నాలు చేసినా నిధుల కొరత కారణంగా పెంపు వీలుకాలేదని తెలిసింది. రూ.3వేలు చొప్పున రూ.110 కోట్లు పండగ తర్వాత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడానికి నిర్ణయించారు. యానాంలో సుమారు 15,500 మందికి నగదు జమ అవుతుంది.

* సంక్రాంతి సందర్భంగా పిండివంటలు తయారీకి బియ్యం, బెల్లం, పెసరపప్పు, నెయ్యి వంటి ఏడు రకాల ఆహార వస్తువుల కిట్ల పంపిణీ యానాం చౌకధరల దుకాణాలలో మంగళవారం మొదలైంది. 15,500 మందికి కిట్లు రాకపోవడంతో దశలవారీగా దుకాణాలకు సరకులు బట్వాడా చేస్తున్నారు. తీర గ్రామాల్లో రూ.750 ఖరీదు చేసే కిట్లు పంపిణీ మొదలైంది.

(c) eenadu

500 మీటర్ల డ్రాగన్ పడవ పోటీల్లో తలపడుతున్న జట్లు

జట్టుకు ట్రోఫీ అందిస్తున్న కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, ఎంపీ హరీష్, ఎమ్మెల్సీ రాజశేఖరం, చిత్రంలో ఎమ్మెల్యే బండారు తదితరులు

## గోదారి తీరం.. కొంగొత్త వైభవం

ఈనాడు రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం: గత మూడురోజులుగా ఆత్రేయపురంలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరిట ప్రభుత్వం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు మంగళవారం సాయంత్రం ముగిసాయి.

కేరళకు సమాంతరంగా: కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సారథ్యంలో మూడు రోజుల పాటు వేడుకలు సాగాయి. చివరిరోజున కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ఎంపీ హరీష్ మాథుర్, మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, కె. శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు దాట్ల బుచ్చిబాబు, వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.

## ప్రయాస ప్రయాణం

పండగ రద్దీ నేపథ్యంలో విజయవాడ, విశాఖపట్నం మధ్య నడిచే లోకల్ రైళ్లతోపాటు జిల్లా మీదుగా వివిధ గమన్యస్థానాలకు వెళ్లే దూర ప్రాంత సర్వీసులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసి నడుస్తున్నాయి. మంగళవారం రాత్రి 8.42 గంటలకు రాజమహేంద్రవరం ప్రధాన రైల్వే స్టేషన్‌లో కన్యాకుమారి నుంచి దిబ్రుఘర్ వెళ్లే వివేక్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు పరిస్థితి ఇలాగే ఉంది. రైలు పదినిమిషాలు ఆగినా.. బోగీల్లో పరిస్థితి చూసి చాలా మంది రైలు ఎక్కకుండా ప్లాట్‌ఫామ్‌పైనే ఆగిపోయారు.

-న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

## భోగి మంటకు సిద్ధం..!

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 3.5 లక్షల ఆవు పిడకలతో దండలు కూర్చారు. కోరుకొండ మండలం కణుపూరు రహదారిలోని ధన్వంతరి సహస్రాయు పీఠంలో ఆయుర్వేద వైద్యులు రవివర్మ ఆధ్వర్యంలో పిడకలు సిద్ధమయ్యాయి. అరకు సమీపంలోని గోశాలలో 500 గోవుల నుంచి సేకరించిన గోమయంతో 3 నెలల పాటు రోజూ 15 మంది చొప్పున శ్రమించి వీటిని దండలుగా కూర్చారు. పీఠం ఆవరణలో మంగళవారం రాత్రి వీటిని కొండలా అమర్చారు.

-న్యూస్‌టుడే, కోరుకొండ

క్రీడాకారిణి కత్తిసాము

## సంప్రదాయ సమరం

నగరంలోని ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జిల్లాస్థాయిలో సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహించారు. తొక్కుడు బిళ్ల, స్కిప్పింగ్, ఏడు పెంకులాట, గాలిపటం, టగ్‌ఆఫ్ వార్, కర్రసాము వంటి అంశాల్లో పోటీలు నిర్వహించారు. సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి డీఎంఎం శేషగిరి తెలిపారు.

-న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్, ఏవీఏ రోడ్

## విరుల శోభితం

ప్రకృతి సౌందర్యానికి పండగ రంగులు అద్దినట్లుగా ప్రత్యేక అలంకరణ ఆకట్టుకుంటోంది. కడియం నర్సరీలో పుష్పాలు, మొక్కలతో 'హ్యాపీ పొంగల్' సందేశంతో సృజనాత్మకంగా తీర్చిదిద్దారు. సుమారు 65 వేల మొక్కలతో ఐదు రోజుల్లో దీన్ని రూపొందించినట్లు నిర్వాహకులు పల్ల సత్యనారాయణమూర్తి కుమారులు వెంకటేష్, వినయ్‌కుమార్ తెలిపారు.

-న్యూస్‌టుడే, కడియం, మోరంపూడి

## ప్రైవేటు బస్సులు అధికంగా వసూలు చేస్తే చర్యలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): సంక్రాంతి సందర్భంగా స్వగ్రామాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులపై ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు అధిక ఛార్జీల భారం మోపితే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణాశాఖ అధికారి సురేష్‌కుమార్ హెచ్చరించారు. గత అయిదు రోజుల నుంచి ఆర్‌టీజీఎస్ పర్యవేక్షణతోపాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేర్ మోనిటరింగ్ బృందాలతో అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫాంలలో బస్సు ఛార్జీలను పరిశీలన చేస్తున్నామన్నారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని బస్సుల్లోనూ హెల్ప్‌లైన్ నంబరు 92816 07001 ప్రదర్శించేలా చర్యలు చేపట్టామని.. ఎలాంటి ఇబ్బంది ఉన్నా దానికి ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందిస్తామన్నారు.

13 బస్సులపై కేసులు: జిల్లాలో గత అయిదు రోజులుగా అధిక ఛార్జీలు వసూలు చేసిన 13 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.1.30 లక్షల జరిమానా విధించామన్నారు.

## పల్లెవించిన నగరం!

### ఆకట్టుకుంటున్న సంక్రాంతి ప్రత్యేక ఆకర్షణలు

న్యూస్‌టుడే, కంబాలచెరువు(రాజమహేంద్రవరం)

సంక్రాంతి అంటేనే సంస్కృతీ, సంప్రదాయాలకు నెలవు. ప్రతి చోటా రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, డూడు బసవన్న, పిండి వంటలు, కోడి పందేల సందడి ఎక్కువగా కనిపిస్తుంది. సాధారణంగా పల్లెటూళ్లలోనే ఈ వాతావరణం ఉంటుంది. ప్రస్తుతం నగరానికి సైతం పల్లె సంప్రదాయాలు తీసుకొస్తున్నారు. గ్రామాల్లో మాత్రమే కనిపించే ఎడ్ల బండ్లు, హరిదాసుల కీర్తనలు, ముగ్గులతో అలంకరించిన తాటాకిళ్లు కొందరు పరిచయం చేస్తున్నారు. దీంతో నగరవాసుల్లో మరింత పండగ జోష్ వస్తోంది. సహజత్వం కోల్పోకుండా సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి సమయంలో ఉండే ఓ చిన్నసైజు పల్లెనే సినిమా సెట్ వేసినట్లు తీర్చి దిద్దుతున్నారు. రాజమహేంద్రవరం నగరంలోని పలు వ్యాపార సంస్థలు, పిండి వంటలు తయారు చేసే ప్రముఖ సంస్థలు ఈ విధమైన ఆకృతులతో వినియోగదారులను ఆకర్షిస్తున్నారు.

నగరంలో ఓ దుకాణం వద్ద సంక్రాంతి అలంకరణ

### రంగవల్లులతో స్వాగతం పలుకుతూ..

మెయిన్‌రోడ్డు, దానవాయిపేట, ప్రకాశంనగర్, ఏవీఏ రోడ్డు, జేఎన్ రోడ్డు, దేవీచౌక్, గోకవరం బస్టాండు, కంబాలచెరువు, టి.నగర్ తదితర ప్రాంతాల్లోని ఆయా దుకాణాల వద్ద వినియోగదారులను, నగరవాసులను ఆకట్టుకునేలా కొత్త ఆలోచనలు చేస్తున్నారు. సంస్థల ప్రాంగణాలను మొక్కలు, పువ్వులతో అలంకరిస్తున్నారు. రంగవల్లులతో స్వాగతం పలుకుతున్నారు. కొందరు ఇంకొంచెం కొత్తగా ప్రయత్నించి భోగి మంటలో తమ సంస్థకు వచ్చిన వారితో భోగి పిడకలు వేయించి హరిదాసు కీర్తనలు వినిపిస్తున్నారు.

## ట్రంపరితనం.. తల్లడిల్లుతున్న బంధం..!

మనసంతా జన్మభూమిపైనే.. | అమెరికా నుంచి రాలేక వెనుకడుగేస్తున్న ఎన్‌ఆర్‌ఐలు

కోరుకొండ, న్యూస్‌టుడే: ఏడాదిలో ఒక్కసారైనా సొంతూరుకు వెళ్లి కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులతో కలిసి సరదాగా గడపాలనే ఆశపడ్డ ఎన్‌ఆర్‌ఐల్లో నిరాశ అవుతోంది. అమెరికా పాటిస్తున్న విధానాలతో వీసా అపాయింట్‌మెంట్ దొరక్క.. ఎక్కడ చిక్కుల్లో పడుతుందా అనే మీమాంస వారిని స్వగ్రామాలకు రాలేని పరిస్థితులకు దారి తీసింది. కొందరు తెగించి రాగా, మరికొందరు లేనిపోని తంటా ఎందుకని అక్కడే ఆగిపోయారు.

### కఠిన ఆంక్షలతో

అమెరికా న్యూజెర్సీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం చేస్తున్నా. అక్కడ నుంచి పండక్కి వచ్చా. నాకు గ్రీన్‌కార్డు ఉండటం వల్ల ఇబ్బంది లేదు. ఇది లేని ఎంతో మంది ఇప్పుడు ఉన్న కఠిన ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని పండగకు రాలేదు. సెక్యూరిటీ, ఇమిగ్రేషన్ ఇలా పలు కారణాలతో వీసాలు రద్దు అవుతున్నాయి.

- మార్ని సుధీర్

### ఉద్యోగం చేస్తున్న వారికి ఇబ్బందే

యూఎస్‌లో మాస్టర్స్ చేస్తున్నా. మా లాంటి వారికి ఎటువంటి ఇబ్బంది లేదు. అక్కడ ఉద్యోగం చేస్తున్న వారు రావడానికి చాలా చిక్కులు ఉన్నాయి. వందల మంది దేశం దాటి రావడానికి ఆగిపోయారు. చాలా మంది ఈసారి వీడియో కాల్స్ ద్వారా సంక్రాంతి వేడుకలను వీక్షిస్తామని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ఇప్పటికే చెప్పడంతో వారు ఆవేదనకు గురవుతున్నారు.

- సూదిన శివ వినీత్

## జ్యోతిస్వరూపనే అయ్యప్పా..!

నేడు మకరజ్యోతి దర్శనానికి ఏర్పాట్లు

అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో భక్తులు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జ్యోతిస్వరూపుడిగా కొలువుదీరి భక్తులను కరుణించే అయ్యప్పస్వామి మకరజ్యోతి దర్శనానికి మండపేట మండలం ద్వారపూడి అయ్యప్ప దేవాలయంలో ఏర్పాట్లు పూర్తిచేశారు. కేరళలోని సన్నిధానం వెళ్లలేని భక్తులు ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయంలోనే మండల దీక్షలు పూర్తిచేసి ఇరుముడులు సమర్పిస్తారు. ఏకశిలతో చెక్కిన పవిత్రమైన పదునెట్టాంబడి (18 మెట్లు) ఈ ఆలయ ప్రత్యేకత. ఎవరైనా ఈ పవిత్రక్షేత్రాన్ని సందర్శించవచ్చు.

ఏటా మకర సంక్రాంతి రోజున జ్యోతి స్వరూపంలో దర్శనమిచ్చే అయ్యప్పను కీర్తించడానికి ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. ఈ ఏడాది భోగిపండగ నాడే అంటే బుధవారమే మకర జ్యోతి దర్శనానికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ సముదాయం నుంచి పురవీధుల్లో అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని హంస వాహనంపై ఊరేగిస్తారు. గణపతి హోమంతో ఈ వేడుక ప్రారంభమవుతుంది. అనంతరం అయ్యప్పస్వామికి ఇరుముడి అభిషేకం నిర్వహించి దివ్యాభరణాలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. ఆలయంలోని అన్ని దేవతామూర్తులకు ఆభరణాలు, పూలతో అలంకరించి మకరజ్యోతిని పోలేలా భారీ స్థాయిలో కర్పూరం వెలిగిస్తారు.

ఎన్నో ఆలయాలు..: ద్వారపూడి అయ్యప్పస్వామి దేవాలయంలో 60 అడుగుల ఎత్తయిన రాజగోపురం (ప్రవేశ గోపురం) ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రాంగణంలో ముఖద్వారానికి ఎదురుగా హరిహరుల విగ్రహం దర్శనమిస్తుంది. అయ్యప్పస్వామి విగ్రహం పాదపీఠాన వినాయకమూర్తికి చిన్న విగ్రహం ఉంటుంది.

## అన్నవరంలో మరో రూ.20లక్షలు పక్కదారి?

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరంలో పురోహితులకు చెల్లించే పారితోషికం పక్కదారి పట్టడంపై అధికారుల విచారణ కొలిక్కి వచ్చింది. వేతనాల జాబితా సిద్ధం చేయడం, బ్యాంకుకు పంపడం తదితర వ్యవహారాలు చూసే ఓ పురోహితుడు కొంతకాలంగా సుమారు రూ.28 లక్షలు దారిమళ్లించడం బయటపడింది. ఆయనతో ఆ సొమ్మును పురోహితుల సంక్షేమ నిధికి తిరిగి జమ చేయించారు. తదనంతర కాలంలో ఆయన మృతిచెందారు. 2024 మే నుంచి గతేడాది అక్టోబరు వరకు ఈ పారితోషికం పక్కదారి పట్టినట్లు బయటపడటంతో నాడు విధుల్లో ఉన్న ఆ విభాగ ఉద్యోగులకూ నోటీసులిచ్చారు. దీంతో గత పదేళ్లలో జరిగిన లావాదేవీలు మొత్తం పరిశీలించాలని నలుగురు అధికారులతో ఈవో కమిటీ నియమించారు. ఆ కమిటీ విచారణ దాదాపు పూర్తయింది. మరో రూ.20 లక్షలు సైతం దారిమళ్లినట్లు బయటపడిందని సమాచారం.

## అడుగు వేసేదెక్కడ..?

### కిటకిటలాడుతున్న మెయిన్ రోడ్డు

న్యూస్‌టుడే, కంబాలచెరువు ఏవీఏ రోడ్డు (రాజమహేంద్రవరం)

కొనుగోలుదారుతో జనసంద్రంగా ఇలా..

ఉభయగోదావరి జిల్లాల వాణిజ్య కేంద్రం రాజమహేంద్రవరం నగరం. చుట్టుపక్కల 50 కి.మీ పరిధిలోని గ్రామాలు, పట్టణాల నుంచి ఇక్కడ వస్త్ర, బంగారం, ఇతర కొనుగోళ్లకు వస్తుంటారు. నిత్యం రూ.కోట్లలో వ్యాపారం జరుగుతుంది. పండగ నేపథ్యంలో నగరంలోని మెయిన్‌రోడ్డు కిటకిటలాడుతోంది. రోడ్డుపైకి వచ్చిన దుకాణాలు, తోపుడుబళ్లతో మెయిన్ రోడ్డు కిక్కిరిసిపోయింది.

ఇదీ పరిస్థితి: కోటగుమ్మం నుంచి కోటిపల్లి బస్టాండు వరకు అన్ని సుమారు 500కు పైగా దుకాణాలు ఉంటాయి. వీటిలో ఒక్క దుకాణానికీ పార్కింగ్ సౌకర్యం లేదు. కార్లకు అనుమతి లేదు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వాహనాల నిలుపుదలకు స్థలం కేటాయించాలన్న ప్రతిపాదన ఉన్నా ఆచరణకు నోచుకోలేదు. కోటగుమ్మం వద్ద స్థలాన్ని బాగు చేయించుకుని కనీసం పెయిడ్ పార్కింగ్ అయినా అమలు చేయాలన్న డిమాండ్ సైతం కార్యరూపం దాల్చడం లేదు.

దాటాలంటే దడే..: కోటగుమ్మం, జెండాపంజారోడ్డు, మెయిన్‌రోడ్డు, దానవాయిపేట, ప్రకాశంనగర్ తదితర ప్రాంతాల్లో రద్దీ ఊహించలేనంతగా పెరిగిపోతోంది. పుష్కర్‌ఘాట్ నుంచి కోటగుమ్మం దాటి జెండా పంజా రోడ్డు వెళ్లాలంటే దడే. ద్విచక్రవాహనాలు, దుకాణాలకు వచ్చిన జనాలతో కదల్లేని పరిస్థితి. మెయిన్‌రోడ్డులో కనీసం నడవాలన్నా కష్టమే.

## మూడు గ్రామాల మీదుగా ఓఎన్జీసీ గ్యాస్ పైపులైన్

ఈనాడు, అమలాపురం: మండపేట సమీపంలోని ఓఎన్జీసీ బావి నుంచి గ్యాస్ తరలింపునకు సంబంధించి పైపులైన్ వేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. మండపేట సర్వే నంబర్ 1221-3బి నుంచి కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి, అంగర, ఆలమూరు మండలం పినపల్లు గ్రామాల మీదుగా ఈ పైపులైన్ వేయనున్నారు. ఇందుకోసం భూసేకరణ ఏమీ చేయరు.. వినియోగహక్కు మాత్రమే ఓఎన్జీసీకి ఇవ్వాల్సి ఉంటుంది. చట్టబద్ధంగా పరిహారం చెల్లిస్తారు. ఈ మేరకు పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీచేసింది. అభ్యంతరాలు ఉంటే 21 రోజుల్లో సంబంధిత అధికారులకు రైతులు తెలియజేయాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గోపాలపురం మండల పరిధిలోని ఓ గ్రామంలో కోడి పందేల బరి

అంతర చిత్రంలో సీసీ కెమెరా

## నిఘా నీడలో బరులు..!

గోపాలపురం, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకుని గోపాలపురం మండల పరిధిలోని ఎనిమిది చోట్ల కోడి పందేలకు బరులు సిద్ధం చేశారు. వేళ్లచింతలగూడెం, వాదాలకుంట, జగన్నాథపురం, గోపాలపురంలో ఏర్పాటు చేసిన బరులు మినీ క్రీడా ప్రాంగణాలను తలపిస్తున్నాయి. బరుల వద్ద ప్రతి ఒక్కరి కదలిక తెలుసుకుందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం గమనార్హం.

బరుల వద్ద బౌన్సర్లు: పందేల వద్ద ప్రైవేటు సెక్యూరిటీ గార్డులనూ నియమిస్తున్నారు. గోపాలపురం నియోజకవర్గ పరిధిలోని బరుల వద్ద సుమారు 50 మంది బౌన్సర్లను హైదరాబాద్, విజయవాడ నుంచి తీసుకొచ్చారు. వారికి రోజుకు రూ.3 వేల నుంచి రూ.4వేలతోపాటు భోజనం, అల్పాహారం, ఇతర ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు.







(c) eenadu

## వీరుల్లమ్మ జాతరపై డాక్యుమెంటరీ

అనపర్తిలోని వీరుల్లమ్మ తల్లి చరిత్ర, జాతర వైభవాన్ని డాక్యుమెంటరీ రూపొందిస్తున్నట్లు దర్శకుడు నవీన్ తెలిపారు. అనపర్తి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. చిన్నతనం నుంచి అమ్మవారి జాతరను చూసేవాడినని, చిత్ర పరిశ్రమలోని పలువురు స్నేహితులు జాతర చూసొచ్చారని కీర్తిగా డాక్యుమెంటరీ తీయాలని నిర్ణయించినట్లు వివరించారు. అంజలీపుత్ర ప్రొడక్షన్‌లో చిత్రాన్ని నిర్మిస్తున్నామని, వంశీకృష్ణ, అనంతలక్ష్మి, నారాయణరెడ్డి నిర్మిస్తున్న చిత్రానికి రక్ష అనే పేరు పెట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం చిత్ర పత్యంలో రక్ష గోడపత్రికలు ఆవిష్కరించారు.

- న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం

## నేత్ర వైద్యశాలకు వాహనం

నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ నేత్ర వైద్యశాలకు లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకుని ఆసాక్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్)కు చెందిన కొత్తపల్లి కిషోర్‌కుమార్ సమకూర్చిన రూ.7.50 లక్షల విలువైన వ్యాన్‌ను పట్టణ ప్రముఖులు బూరుగుపల్లి రాము చేతుల మీదుగా మంగళవారం ఆసుపత్రి ఛైర్మన్ కొత్తపల్లి రవికుమార్‌కు అందించారు. యమ్మర్జి విష్ణురావు జ్ఞాపకార్థం రాజమహేంద్రవరం విష్ణు మోటర్స్ యజమానులు లయన్స్ నేత్రవైద్యశాలకు రూ.10 వేల విరాళం అందించారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మట్టపర్తి చంద్రరావు, కార్యదర్శి గాదిరాజు ...మోహన్, కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, రాజేష్‌కుమార్, కమ్మిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, నిడదవోలు

## రూ.25 లక్షలతో కళాశాలకు ప్రహరీ

గోకవరం, న్యూస్‌టుడే: ఏళ్లుగా గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణం కలగానే మిగిలింది. ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి సమస్యను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లారు. తణుకు దగ్గర దువ్వకు చెందిన డా. కేవీ రావు స్థాపించిన ఇండియా నెట్ వర్క్ ఫౌండేషన్ (యూఎస్ఏ) ద్వారా విద్యాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవల కళాశాలను సందర్శించిన ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రహరీ సమస్యను గుర్తించారు. తమ ఫౌండేషన్ ద్వారా రూ.25లక్షలతో గోడ నిర్మాణ పనులను చేపట్టారు. నాబ్బ తెప్రాణాలలో ... ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.బాల కృష్ణారావు స్వయంగా దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు. కళాశాల చుట్టూ 890 అడుగుల మేర ఈగోడను నిర్మిస్తున్నారు. దీంతో గ్రామస్థుల చిరకాల స్వప్నం నెరవేరనుంది.

గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ పనులు

## జనగణనకు సన్నాహక చర్యలు

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలను అనుసరించి జిల్లాలో జనగణన-2027 చేపట్టేందుకు అధికారులు సన్నాహక చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు జిల్లాలో అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేస్తున్నారు. జనాభాను ఒక క్రమపద్ధతిలో లెక్కించి, ప్రతి పౌరుడి సమగ్ర సమాచారాన్ని సేకరించి నమోదు చేసేందుకు జనగణన పనులు నిర్ణయం, అధికారులు విధులు కేటాయింపు ప్రక్రియను త్వరలో పూర్తి చేయనున్నారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు సెన్సస్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో తహశీల్దార్లను నియమించనున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ (డీఆర్ఓ) మేఘస్వరూప్ తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జి.నివాస్, అమరావతి నుంచి సర్వీసెస్ ప్రత్యేక చీఫ్ కార్యదర్శి ఎస్.కె.రావత్ హాజరుకాగా జిల్లా కలెక్టరేట్ వీసీ మందిరం నుంచి ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘస్వరూప్‌తోపాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. భారత జనగణన 2027 నిర్వహణకు సంబంధించి కేంద్రం హోంశాఖ పరిధిలోని రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖ ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి

## సాంస్కృతిక కోన సంక్రాంతి సీమ

న్యూస్‌టుడే, అంబాజీపేట, కొత్తపేట

- 15న కొత్తపేటలో బాణసంచా కాల్పులు
- కనుమ రోజు జగ్గన్నతోటలో ప్రభల తీర్థం

కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న ప్రభల తీర్థాలకు శతాబ్దాల చరిత్ర ఉంది. కోనసీమలో అన్ని చోట్ల ప్రభల ఉత్సవాలు జరుగుతాయి. కొత్తపేటలో మాత్రం కనుమ రోజున కాకుండా సంక్రాంతినాడే నిర్వహిస్తారు. కొత్తపేటలోని జూనియర్ కళాశాల, హైస్కూల్ మైదానం, పాత రామాలయం, కొత్త రామాలయం, బోడిపాలెం ప్రభలు వివిధ రకాల దేవుళ్ల ప్రతిరూపాలతో మంగళవాయిద్యాలు, వివిధ వేషధారణల్లో కళాకారుల ప్రదర్శన నడుమ ఊరేగింపుగా తీసుకువస్తారు. తిలకించేందుకు ఉభయగోదావరి జిల్లాలతోపాటు దేశవిదేశాల నుంచి భారీగా జనం తరలివస్తారు. భగవంతుడి ప్రతిరూపాలగా కొలిచే సంక్రాంతి ప్రభలను వెదురు బొంగులు, కర్రలతో నూతన వస్త్రాలు, పూలదండలు, వరి కంకులు, నెమలి పింఛాలతో ప్రత్యేకంగా అలంకరించి తెస్తారు. ప్రభల ఉత్సవాల్లో రాష్ట్రంలోనే అతిపెద్ద, ఎత్తైన ప్రభలు అంబాజీపేట మండలంలోని తొండవరం, వాకలగరువు, గున్నేపల్లి అగ్రహారం నుంచి వచ్చే ఉంటాయి. టన్నుల బరువున్న వీటిని యువకులు తమ భుజాలపై మోసుకుంటూ కొబ్బరి స్థలికి తీసుకువస్తారు. జిల్లాలో కనుమ రోజున 170 చోట్ల ప్రభల ఉత్సవాలు జరుగుతాయి.

### పండక్కి 'కొత్తపేట' జిగేల్..

సంక్రాంతి రోజున కొత్తపేట హైస్కూల్ మైదానంలో పెద్దఎత్తున బాణసంచా కాల్పులు ఉంటాయి. కాంతులు విరజిమ్మే టపాసు లతోపాటు రాకెట్లు, మల్లెపందిరులు, చెట్లు, బుసలుకొట్టే పాము ఆకారాలు, గడలు, వివిధ రకాల ధ్వనులతో తారాజువ్వలతో సందడి చేస్తారు. మండపల్లిలో కనుమ రోజున 6 ప్రభలను అలంకరించి అమ్మవారి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆరు దేవుళ్ల ప్రతిరూపాలతో ఊరేగిస్తారు. ఇక్కడ కనుమ రోజున భారీ బాణసంచా కాలుస్తారు.

### గ్రామానికో వాట్సాప్ గ్రూప్

కనుమ రోజున నిర్వహించే జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండగగా గుర్తించింది. దీంతో మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ చానళ్లలో మూడు నెలలుగా వివిధ రకాల వీడియోలు ప్రసారం అవుతున్నాయి. 'అద్భుతం, ఏకాదశ రుద్రుల ప్రభల తీర్థం' పేరుతో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపుల్లో ఈ ఉత్సవం విశిష్టతను వివరిస్తున్నారు.

### ఏకాదశ రుద్రుల దర్శనం..

ఏకాదశరుద్రులు కొలువైన ప్రాంతం కోనసీమ. ఈ జిల్లాలోని అంబాజీపేట మండలంలో 9 గ్రామాల్లో కొలువైన త్రినేత్రుడి ఆలయాలు, అయినవిల్లి మండలం నేదునూరు, అమలాపురం గ్రామీణ మండలం పాలగుమ్మి గ్రామాల్లోని ఈశ్వరులను కలిపి ఏకాదశ రుద్రులు అని పిలుస్తారు. ఈ ప్రభలను జగ్గన్నతోటలో దర్శించుకోవడం ఆనవాయితీ.

రైల్వే సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

## జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్‌పై ఎమ్మెల్యే ఆరా

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తిలో జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ సూపర్‌హిట్ అయిందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనపర్తి రైల్వేస్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించి అధికారులతో మాట్లాడారు. జన్మభూమి రైలులో ఇక్కడి నుంచి విశాఖ, సికింద్రాబాద్ మార్గాల్లో రోజూ ఎంత మంది ప్రయాణిస్తున్నారని ఆరా తీశారు. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో 400 మంది వరకు రైలు ఎక్కుతున్నారని రైల్వే సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


### పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

రికవరీ డిపార్ట్‌మెంట్, సర్కిల్ ఆఫీస్
డి.నెం. 9-1-45/2/9/1, 8వ అంతస్తు, ఎవిఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, సిబిఎమ్ కాంపౌండ్, విశాఖపట్నం-530003 (ఆం.ప్ర), E Mail: covizagsam@pnb.bank.in

**స్వాధీనత ప్రకటన**

**Annexure-13 (Revised SI-10 )** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ వేల్పుకొండ వి వెంకట సత్యనారాయణ** వారు **తేది. 27-02-2025** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం (**హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.388800NC00052553** నకు **రూ.14,82,429.82** పై + **OD లోన్ అకౌంట్ నెం. 388009900000111** నకు **రూ.3,56,627.57** పై) మొత్తం **రూ.18,39,057.39/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల యాభై ఏడు రూపాయల ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 27-02-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది (**తేది.24-02-2025న ఎన్.పి.ఏ అయినది**).

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 09-01-2026న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.27-02-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.18,39,057.39/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల యాభై ఏడు రూపాయల ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) + **తేది.28-02-2025** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

శ్రీ వేల్పుకొండ వీర వెంకట సత్యనారాయణ గారి పేరున గల ఆస్తి: ఆంధ్రప్రదేశ్ - 534112, పశ్చిమగోదావరి జిల్లా, పుల్లపాడు గ్రామ పంచాయితీ ఏరియా & గ్రామం, నల్లజర్ల మండలం, సమీప డోర్ నెం.1-95, ఆర్.ఎస్.నెం.928/1 లోని 144.1/2 చ॥అ॥ల విస్తీర్ణంతో కూడిన ఆర్‌సిసి భవనంతో గల నివాస భూమి యావత్తు ఆస్తి. ఆస్తి **హద్దులు : తూర్పు** : ఇమ్మన్ని రామావతారం గారి ప్రహరీ గోడ - 41.50 అ॥లు, **దక్షిణం:** పుంత - 25.00 అ॥లు, **పడమర** : పంచాయితీ రోడ్డు - 41.00 అ॥లు, **ఉత్తరం** : వీల్లి సీతారామ్ బాబు - 32.50 అ॥లు.,

గమనిక : ***** మునుపటి తేది.11.06.2025న జారీ చేసిన 13(4) నోటీసు రద్దు చేయడమైనది.

తేది : 09-01-2026
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



### SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం: 6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

**స్వాధీనత ప్రకటన**

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09.11.2022న సి.పి.నెం: 69-76 ఆఫ్ 2022 లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేశారు. తదనంతరం ది.30.11.2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) కంపెనీల చట్టం క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్.బి.ఐ లో కూడా నమోదు చేయబడిన కంపెనీ. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచ్ ఆఫీస్ **రాజమండ్రి-1**, మరియు చిరునామా డి.నెం.12-22-16, 1వ అంతస్తు, కళావతి కళ్యాణ మండపం ఎదురుగా, మెయిన్ రోడ్డు, ఆర్యాపురం, రాజమహేంద్రవరం-533104, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. (ఇకపై కంపెనీ/లెండర్‌గా సూచిస్తారు).

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **12 జనవరి 2026న** స్వాధీనం చేసుకోవడమైనది.

| ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం: |
|---|---|
| **1. మహ్మద్ నజీర్ అహ్మద్,** తండ్రి: షరీఫ్, రిజ్వానా డెకరేషన్స్ బిజినెస్, డి.నెం. 12-2-1, బషీర్ హంజా అలీ వీధి, శేషయ్యమెట్ట, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా. **2. మహ్మద్ రిజ్వానా,** భర్త: నజీర్ అహ్మద్, గృహిణి, డి.నెం. 12-2-1, బషీర్ హంజా అలీ వీధి, శేషయ్యమెట్ట, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా. **3. పిల్లి కిషోర్,** తండ్రి: స్వామి దాస్, కాంట్రాక్ట్ వర్క్స్ బిజినెస్, డి.నెం. 59-12-4, పి & టి కాలనీ, రాజమహేంద్రవరం - 533104, తూర్పు గోదావరి జిల్లా. | ఋణ ఖాతా నెం. **RAJA2TF2010310001** ద్వారా రూ. **42,27,924/-** (అక్షరాలా నలభై రెండు లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. **డిమాండ్ నోటీసు తేది: 25-09-2025** |

**ఋణగ్రహీతలు లేదా హామీదారులకు చెందిన ఆస్తి వివరములు:**
మహ్మద్ నజీర్ అహ్మద్ గారు తనఖా ఉంచిన సైట్ డాక్యుమెంట్ నెం. 7298/2020 (ఎం.ఓ.డి) ఎస్.ఆర్.ఓ రాజమండ్రి ఆర్.ఓ.
తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, రాజమండ్రి అర్బన్ ఏరియా, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, శేషయ్యమెట్ట ఏరియా, నెం. 11172, టి.ఎస్.నెం. 47 లోని మొత్తం 346 చదరపు గజాల విస్తీర్ణంలో 90 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం మరియు అందులోని డి.నెం. 12-12-1 గల ఆర్‌సిసి భవనం గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు. **హద్దులు: తూర్పు:** పాసర్లపూడి రామారావు గారి ఆస్తి-19 అడుగులు, **దక్షిణం:** ఈ ఆస్తికే మరియు అమ్మకందారుడు అమ్మిన ఆస్తికి మధ్య ఉన్న ఉమ్మడి సందు-42 అడుగులు, **పడమర:** రాజవీధి-19 అడుగులు, **ఉత్తరం:** షేక్ వల్లి గారి ఇంటికి వెళ్లే ఉమ్మడి సందు-42 అడుగులు.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 12.01.2026
ప్రదేశం: రాజమండ్రి

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


## మా ఊరంటే నాకెంతో ఇష్టం

సినీ దర్శకుడు చందు మొండేటి

### త్వరలో కార్తికేయ-3, వాయుపుత్ర సినిమాలు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: 'అవకాశం ఉన్నప్పుడల్లా మా ఊరిలో వాలిపోతాను. అంత ఇష్టం.. రచయితగా సినీ రంగంలోకి ప్రవేశించా. ఇష్టపడి దర్శకుడినయ్యా' అన్నారు సినీ దర్శకుడు చందు మొండేటి. కార్తికేయ-2 చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా జాతీయ స్థాయి అవార్డు అందుకున్న ఆయన సంక్రాంతికి స్వగ్రామం కొవ్వూరు మండలం వేములూరు విచ్చేశారు. 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ తన ప్రాథమిక విద్య వేములూరు, కొవ్వూరులోనే సాగించిన్నారు. తండ్రి సత్యనారాయణ ఉద్యోగ రీత్యా చెన్నై వెళ్లడంతో ఇంజినీరింగ్ అక్కడే చదివి తర్వాత సినిమాలపై ఆసక్తితో హైదరాబాద్ వచ్చినా న్నారు. ప్రారంభంలో రచయితగా, రియాల్టీ షోలలో రాణించానన్నారు. నిఖిల్ హీరోగా నటించిన 'యువత' సినిమాకు రచయితగా తొలి అవకాశం లభించిందన్నారు. కార్తికేయ, సవ్యసాచి, తండేల్ చిత్రాలు తీశానన్నారు. ద్వారకానగరం, కృష్ణుడి జీవనంపై కార్తికేయ-2 సినిమా తీయాగా నంది అవార్డుతోపాటు జాతీయ స్థాయిలో రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవడం సంతృప్తినిచ్చిందన్నారు. త్వరలో కార్తికేయ-3 సినిమా చేస్తున్నారు. వాల్మీకి రామాయణంలో సుందరకాండ ఆధారంగా త్రీడీ యానిమేషన్‌తో వాయుపుత్ర షూటింగ్ జరుగుతోందన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరినీ ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు.

## బోటు షికారు చేద్దామా...!

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ అంటేనే గోదావరి జిల్లాలకు ప్రత్యేకం. ఎక్కడెక్కడి నుంచో వచ్చే అతిథులు, దూర ప్రాంతాల్లో స్థిరపడిన పిల్లలు, స్నేహితులు అందరూ కలుసుకునే సంతోషకర సందర్భం ఇది.

రాజమహేంద్రవరం నగరంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి గోదావరి అందాలను తిలకించేందుకు ఆసక్తి చూపుతారు. ఈ నేపథ్యంలో గోదావరిగట్టున ఏపీ టూరిజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోటు షికారుకు ఎక్కువ మంది పర్యాటకులు వెళ్లడానికి ఇష్టపడతారు. నగరంలోని పద్మావతి, పుష్కరఘాట్‌ల వద్ద పడవలు అందుబాటులో ఉన్నాయి. 'సంక్రాంతికి దూరప్రాంతాల నుంచి నగరానికి వచ్చేవారు, ప్రత్యేకించి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులతో బోటు షికారుకు రద్దీ ఎక్కువగా ఉంటుంది. రెండు వంతెనల మధ్య నుంచి తిరుగుతూ గోదావరి అందాలు తిలకించవచ్చు. విధిగా పర్యాటక శాఖ అందించిన లైఫ్ జాకెట్ ధరించాలి. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి బోటు షికారుకు వెళ్లాలనుకునే పర్యాటకులు బోటు బుక్ చేసుకోవచ్చు. గంటకు రూ.4 వేల వంతున చెల్లించాలి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు బోటు షికారు అందుబాటులో ఉంటుంది.' అని బోటింగ్ మేనేజరు గంగబాబు తెలిపారు.

### ఛార్జీలు ఇలా

- పద్మావతి ఘాట్‌లో మేజువాణి, చిత్రాంగి బోట్లలో ప్రయాణించేందుకు పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.50 చెల్లించాలి.
- స్పీడ్ బోటులో ట్రిప్‌కు రూ.500 టికెట్ ధర చెల్లించి ముగ్గురు ప్రయాణించవచ్చు.
- మేజువాణిలో 18, చిత్రాంగిలో 25 మంది వెళ్లడానికి అవకాశం ఉంటుంది.
- పుష్కరఘాట్‌లో 10 మంది ప్రయాణించేందుకు వీలైన ధరణి బోటులో వెళ్లడానికి పెద్దలకు రూ.150, పిల్లలకు రూ.120 చెల్లించాలి.
- పాంటూన్ బోటులో 18 మంది ఒకేసారి వెళ్లడానికి అవకాశం ఉంది. పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.50 చెల్లించాలి.

గోదావరిలో విహరిస్తున్న పర్యాటకులు

## పుష్కరాలకు ఆలయాల అభివృద్ధి

### దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : రానున్న గోదావరి పుష్కరాలకు తీరం వెంట ఉన్న ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల కార్యాచరణ అమలు కానుందని దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ తెలిపారు. కొవ్వూరు గోష్పద క్షేత్రంలోని సుందరేశ్వరస్వామి, పాత ఊరు వరద గోపాలస్వామి ఆలయాలను ఆ శాఖ ఇంజినీరింగు అధికారులు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలసి మంగళవారం పరిశీలించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయాల పునర్మిర్మాణం, పంచాయతనంగా తీర్చిదిద్దడం, అనుసరించాల్సి పద్ధతులపై చర్చించారు. కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో దేవాలయాల ఆధునికీకరణ పనులకు రూ.22 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి, దేవాదాయశాఖ అధికారులకు అందించినట్లు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు తెలిపారు. భక్తులకు పుణ్యస్నానాలు, ఇతర సౌకర్యాల కల్పనతోపాటు దర్శనాలు, పూజా కార్యక్రమాలపై శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఈ క్షేత్రంలోని రేవులో రోజుకు లక్ష మంది పుష్కర స్నానాలు చేస్తారని అంచనా ఉందన్నారు. నిధులు రాగానే త్వరితగతిన పనులు చేపట్టాల్సి ఉందన్నారు. గోష్పద క్షేత్రంలో శివాలయాన్ని పునర్నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నామని, భవిష్యత్తు అవసరాలు, భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని నెల రోజుల్లో టెండర్లు పిలవనున్నామన్నారు. దేవాదాయ శాఖ సీఈ శేఖర్, సహాయ కమిషనర్ ఈవీ సుబ్బారావు, ఈఈ దుర్గేష్‌కుమార్, డీఈ ఉదయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.



శివాలయ నమూనా, పునర్నిర్మాణానికి రూపొందించిన పటాన్ని చూస్తున్న కమిషనర్ రామచంద్రమోహన్, ఎమ్మెల్యే ముప్పిడి

## ఏడుగురిపై పిచ్చికుక్క దాడి

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లిలోని చంద్రబాబునాయుడు కాలనీ, అంబటి సత్యనారాయణరావు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంతంలో మంగళవారం పిచ్చి కుక్క ఏడుగురిపై దాడి చేసింది. వీరిలో ముగ్గురు చిన్న పిల్లలు, ఇద్దరు చొప్పున మహిళలు, పురుషులు ఉన్నారు. వారికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం నిమిత్తం కొవ్వూరు తరలించారు. పంచాయతీ అధికారులు గ్రామస్థుల సాయంతో పిచ్చి కుక్కను బంధించారు.

దేవరపల్లిలో పిచ్చి కుక్క దాడికి గురైన బాలుడు

ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ తదితరులు

## కోటసత్తెమ్మ క్యాలెండర్ ఆవిష్కరణ

నిడదవోలు, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ వారి క్యాలెండర్‌ను రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఆవిష్కరించారు. దీనిని నిడదవోలుకు చెందిన చిప్పాటి శివకుమార్ ముద్రించి అందించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వి.హరిసూర్యప్రకాష్, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త దేవులపల్లి రవిశంకర్, పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ధరవరలు

**అంబాజీపేట కొబ్బరి మార్కెట్**

| కొబ్బరి (క్వింటాళ్లలో) | ధర (రూ.లలో) |
|---|---|
| కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి): | 18,000 |
| పాతకాయ: గండేరా | 27,000 |
| గటగట | 25,000 |
| కొత్తకాయ: గండేరా | 26,000 |
| గటగట | 24,000 |
| నీటి కాయ (వెయ్యింటికి): | |
| పాత (ముక్కుడు) కాయ | 16,000-17,000 |
| కొత్త (పచ్చి) కాయ | 15,000-16,000 |
| కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు | 5,000 |
| కిలో | 350 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

**వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లో**

| | |
|---|---|
| ఫారంరేటు | 152-00 |
| రిటైల్ లైవ్ | 179-00 |
| డ్రెస్డ్ | 260-00 |
| స్కిన్‌లెస్ | 295-00 |

## వైకాపా కార్యకర్త వేధింపులతో మనస్తాపం

### పురుగుమందు తాగిన చౌక దుకాణం డీలర్ భర్త

గోపాలపురం: వైకాపా కార్యకర్త కావాలని వేధిస్తూ, బెదిరింపులకు పాల్పడుతుండడంతో తట్టుకోలేక పురుగు మందు తాగుతున్నట్లు సెల్ఫీ వీడియో తీసి ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన గోపాలపురం మండలం దొండపూడిలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మండలంలోని దొండపూడి ప్రాంతానికి చెందిన షేక్ మున్నీషా బేగం రేషన్ దుకాణం నడుపుతున్నారు. అదే గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త(గతంలో వాలంటీరు) కె. శ్రీను గతంలో మున్నీసా బేగం భర్త షేక్ మస్తాన్‌ను అప్పుగా రూ.10 వేలు, లేని పక్షంలో పది కిలోల పంచదార ఇవ్వాలని అడిగాడు. అంగీకరించకపోవడంతో ఆ విషయం మనసులో పెట్టుకుని మూడు రోజుల కిందట ఓ మహిళను తీసుకొచ్చి రేషన్ బియ్యం ఇవ్వాలని అడిగాడు. ఆ సమయంలో తూకంలో అవకతవకలు జరుగుతున్నట్లు వీడియో చిత్రీకరించి సామాజిక మాధ్యమంలో పెట్టాడు. అది కాస్తా వైరల్ కావడంతో మనస్తాపానికి గురై తన తండ్రి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు మస్తాన్ కుమారుడు వలీ సాహెబ్ తెలిపారు. దీంతో ఆయనకు పోలవరం పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లామన్నారు. ఈ విషయం ఎస్సై మనోహర్ వద్ద ప్రస్తావించగా దీనిపై తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు.


**92.7 FM Rajamahendravaram** (92.7 Mee FM)

**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**

సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| లైట్ తీస్కో | సా॥ 5 - రా॥ 9 |
| సరదాగా కాసేపు | రా॥ 9 - రా॥ 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 12 - తె॥ 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175



**EENADU Classifieds**

**BUSINESS SERVICES**

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

**HEALTH & CARE**

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుట, జాయింట్ పెయిన్స్‌కు రాజమండ్రి: (ముందు మెట్రోలాడ్జి) ఇప్పుడు అదే కేంప్: శ్రీసాయిలక్ష్మీలాడ్జిలో మందులు. SVG మార్కెట్, ఆర్.టి.సి. కాంప్లెక్ ఎదుట ప్రతినెల తే: 3, 17

**REAL ESTATE**

**HOUSE FOR SALE**

**GENERAL**

ఖండపల్లి గ్రామంలో కాపుల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

**LAND FOR SALE**

**JAGGAMPETA**

రాజమండ్రికి 30కి.మీ. దూరం మురారి గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100అ॥ల రోడ్ పేసింగ్‌తో 60సెంట్లు భూమి అమ్మకం(నో బ్రోకర్స్) 9032988265

**KAKINADA RURAL**

1.15ఎకరముల పొలం అమ్మకం కాకినాడ, కరప మండలం, వేములవాడ రామచంద్రపురం హైవేకు, లేవుట్‌నకు, ఇళ్లకు అనుకుని గొడౌన్, ఇండస్ట్రీస్‌కు అనువైనది అమ్మకం. నో బ్రోకర్స్ 9399934499

**TUNI**

తుని డిగ్రీ కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 9611600611, 9848582586.

**EENADU for Advertisement Contact: 8008597607**

**PLOT FOR SALE**

**TAGARAPUVALASA**

విశాఖజిల్లా, తగరపువలస రఘు ఇంజనీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

**KAKINADA CITY**

కాకినాడ, సర్పవరం Bhavanarayana Estates 260 గజాల తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 94946 57244.

★ ★ ★ కాకినాడ దగ్గరలో Plot కొనండి, Plot గెలవండి భారీ సంక్రాంతి ఆఫర్లు గజం కేవలం 9,999/- రూ. నుంచి ప్రారంభం. ✆ 8886663196

కాకినాడకు అతిదగ్గరలో తక్కువ రేట్లకే సైట్లు, బిల్డింగ్స్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మబడును. ✆ 77806 73892.

**KAKINADA RURAL**

కాకినాడ బైపాస్‌కు 1కి.మీ.దూరం మాధవపట్నం-రామేశ్వరం కొత్తూరులో 125, 135, 145, 275 చ॥గ॥లు, 40 అ॥ల రోడ్లతో టీచర్లు, లాయర్లు, బ్యాంకు ఉద్యోగుల ఇళ్లతో అభివృద్ధి చెందిన లేఅవుట్ 9848133799

**RAJAMAHENDRAVARAM CITY**

రాజమండ్రి నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చ॥గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/ వాట్సాప్: 80748 57055.

RK Township వారి రాజమండ్రి వెంచర్లపై సంక్రాంతి Gold ఆఫర్ కలదు. వివరాలకు: బ్రాంచ్ మేనేజర్, Contact Cell: 99490 91197.

**RAMACHANDRAPURAM**

కాజులూరు మండలం, తిప్పరాజుపాలెంలో ఎకరం భూమి అమ్మకం, కరప మండలం, వలసపాకలలో DTCP లేఅవుట్ E/F 183 చ॥గ॥ 9849009801, 9614131999

**TUNI**

తుని డి.మార్ట్‌కి ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆96116 00611, 98485 82586.

**GENERAL**

తుని డి.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకమునకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

రాజమండ్రి తూర్పురైల్వేస్టేషన్ ఎదురుగా KKR గౌతమ్ స్కూల్ దగ్గర 40x55 కొలతలతో W/F 245 చ॥గ॥ స్థలం, GSL హాస్పిటల్ వెనుక సాయినగర్‌లో 202 చ॥గ॥-2 స్థలాలు అమ్మకం. ✆ 9866250279, 9492669079, 9396660652

**PROPERTY FOR SALE**

**GENERAL**

G+1 very strong house @ Sambhunagar, Rajahmundry. Plz contact: 99850 55525, 99850 55515

**నెక్ సూచించిన కోడిగుడ్ల ధర**
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-50 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


(c) eenadu

# రాజమహేంద్రవరం

## సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష ఫలితాలు వెల్లడి

ఏఎస్ రావునగర్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని డాక్టర్ ఏఎస్ రావు అవార్డ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 9, 10 తరగతి విద్యార్థులకు గత డిసెంబర్ 28న నిర్వహించిన సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష ఫలితాలను సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ జీవీస్వీఆర్కే చౌదరి, వెల్లడించారు. పదో తరగతిలో ద్వితీయ బహుమతికి రాజమహేంద్రవరానికి చెందిన గట్టి జయంత్ యశ్విన్ ఎంపికైనట్లు తెలిపారు. ఫిబ్రవరి 8న నగదు బహుమతులు అందజేస్తామన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను కుటుంబ సమేతంగా నిర్వహించుకోవాలని.. కోడిపందేలు, జూద క్రీడలకు దూరంగా ఉండాలని ఎస్పీ డి. నరసింహకిశోర్ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా డ్రోన్ కెమెరాలు, సోలార్ సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా జూద శిబిరాలు నిర్వహించినా కోడి పందేల ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ మేఘస్వరూప్‌కు సమస్యలు విన్నవిస్తున్న నాయకులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) జిల్లా శాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మంగళవారం జిల్లాలోని ఆయా మండలాల నుంచి కలెక్టరేట్‌కు వచ్చిన ఏఎన్ఎంలు సమస్యలను ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు పి. గిరివరప్రసాద్‌వర్మ ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ మేఘస్వరూప్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా సచివాలయ ఉద్యోగులతో నిర్బంధంగా పనులు చేయిస్తున్న విధానంపై ఏపీజీఈఏ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఏఎన్ఎంలను వారి మాతృశాఖ అయిన వైద్య,ఆరోగ్య శాఖ విధులకే పరిమితం చేయాలని కోరారు. ఏపీజీఈఏ నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విజయ్‌కుమార్, వీఆర్వో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసన్నలక్ష్మి, ఏఎన్ఎంల విభాగం నాయకులు సీతారాఘవులు, జ్యోతి, శైలజ, షేక్ బీబీ, కిరణ్మయి, భార్గవి, మంగ, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ రేస్‌లతో బెంబేలు..!

### మైనర్లకు ఖరీదైన వాహనాలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ● స్థానిక శ్రీరామ్‌నగర్‌లో ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మైనర్ విద్యార్థులకు ఖరీదైన బైక్‌లు రోజుకు రూ.1000 చొప్పున అద్దెకు ఇచ్చారు. దీంతో వారు పాఠశాల పక్కన రేస్ నిర్వహించారు. ఒక విద్యార్థి బైక్ కిందపడి గాయాలపాలై ఆసుపత్రి పాలయ్యాడు. ఆరా తీస్తే ఆనంద్‌నగర్‌లో యువతను ఎర చూపి రేస్ బైక్‌లు వారికి అద్దెకు ఇస్తున్నారు.ఒక గంట, ఒక రోజు చొప్పున అద్దెకు ఇస్తుంటే మైనర్లు వాటికి ఆకర్షితులవుతున్నారు. ●ఏవీఏ రోడ్డు, ఆవ ప్రాంతం, జేఎన్ రోడ్డులలో రాత్రి 11 దాటితే బైక్‌ల రేసింగ్ జరుగుతుంది. ఇటీవల ఆవ రోడ్డులో రేస్‌లో భాగంగా ఘర్షణకు దిగారు. పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులను ఆకర్షించడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. విద్యా సంస్థల వద్ద మాటు వేసి అక్కడే రెండు మూడు రేస్ బైక్‌లు అందుబాటు లో ఉంచుతున్నారు. మైనర్లు గంట, ఒక రోజు చొప్పున తీసుకొని రహదారులపై చక్కర్లు కొడుతున్నారు. ఇవి అధిక బరువు ఉండటంతో కొన్ని సార్లు కింద పడి గాయపడుతున్నారు. నగరంలో రేస్ బైక్‌లు అద్దెకు ఇచ్చే సంస్కృతి నాలుగైదేళ్లుగా నగరంలో పెరుగుతోంది. పాఠశాల, కళాశాల వయస్సులోనే యువత ఎక్కువగా ఆకర్షితులయ్యే అవకాశం ఉండటంతో మాఫియాకు కలిసి వస్తోంది. కొందరు యువత ఇళ్లల్లో అవసరాలకు ఇస్తున్న సొమ్మును బైక్‌లకు ఖర్చు చేస్తున్నారు.

### ఎక్కడెక్కడ అంటే

క్వారీ ఏరియా, మోరంపూడి రోడ్డు, జాంపేట, కోటిపల్లి బస్టాండ్ ప్రాంతాల్లో బైక్‌లను అద్దెకు ఇస్తున్నారు. రోజువారీ రూ. వేలల్లో అద్దె వసూళ్లు చేస్తున్నారు.

### స్థానికుల ఆందోళన

చీకటి పడితే చాలు ఏవీఏ రోడ్డు, జేఎన్ రోడ్డు, ఆవ ప్రాంతం, క్వారీ ఏరియా , నగర శివారుల్లో బైక్ రేస్‌లు జరుగుతున్నాయి. ఏకంగా రూ.పది వేలు నుంచి రూ.లక్ష వరకూ బెట్టింగ్ జరుగుతుంది. నగరంలో సంపన్న వర్గాలు, రాజకీయ కుటుంబాలకు చెందిన వారు కూడా రేసింగ్‌లో పాల్గొనడం గమనార్హం. వారంలో రెండు మూడు రోజులు ఇక్కడ బైక్ రేస్‌లు జరుగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో బిర్యానీ తాత్కాలింగా స్టాల్‌లు ఏర్పాటు చేస్తున్నారు. పందేల విషయంలో గొడవలు సైతం చోటు చేసుకుంటున్నాయి. దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా చుట్టుపక్కల పోలీస్ స్టేషన్‌లలో ఎవరూ స్పందించని పరిస్థితి. స్టేషన్లకు నెలవారీ మామూళ్లు దక్కడంతో వారు మిన్నకుండిపోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

## 20 నుంచి విద్యుత్తు ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

దేవీచౌక్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీలపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి(ఏపీఈఆర్‌సీ) ఈ నెల 20 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు రాజమహేంద్రవరం సర్కిల్ ఎస్ఈ కె. తిలక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న తిరుపతి, 22, 23 తేదీల్లో విజయవాడ, 27న కర్నూలులో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఏపీ విద్యుత్తు పంపిణీ సంస్థలు సమర్పించిన టారిఫ్ పిటిషన్లపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. నాలుగు రోజులు జరిగే ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా వీక్షించడానికి, విద్యుత్తు ఛార్జీలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలు చెప్పడానికి ముందస్తుగా రాజమహేంద్రవరంలోని సర్కిల్ కార్యాలయం, నిడదవోలు, రాజమహేంద్రవరం డివిజన్ల కార్యాలయాల్లో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు వినియోగదారులు, రైతులు, పరిశ్రమల నిర్వాహకులు, వ్యాపారులు, వినియోగదారుల సంఘాలు గోదావరి గట్టున ఉన్న సర్కిల్ కార్యాలయం, డివిజన్ కార్యాలయాల్లో జరిగే వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళల రక్షణకు జిల్లాస్థాయిలో కమిటీ ఏర్పాటు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వరకట్న నిషేధ చట్టం సమర్థంగా అమలు, మహిళలపై వేధింపుల నివారణ, బాధితులకు తక్షణ సహాయం అందించడమే లక్ష్యంగా జిల్లా స్థాయి సలహామండలి(అడ్వైయిజరీ బోర్డు) కమిటీని ఏర్పాటు చేసినట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్, జేసీ మేఘస్వరూప్ తెలిపారు. ఈ కమిటీలో కలెక్టర్ ఛైర్‌పర్సన్‌గా, మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ అధికారి ప్రొహిబిషన్ అధికారిగా, ఎస్పీ, స్వచ్ఛంద సేవాసంస్థల నుంచి అయిదుగురు సామాజిక కార్యకర్తలు(సోషల్ వర్కర్స్)ను సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో వరకట్న నిషేధ చట్టం-1961 అమలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల నుంచి వచ్చిన సూచనలు సలహాలను జేసీ పరిశీలించారు. వరకట్న నిషేధచట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమన్నారు.

## అలరించిన సంక్రాంతి వేడుకలు

చిన్నారులకు భోగి పళ్లు పోస్తున్న అంగన్వాడీలు

టి.నగర్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో సంక్రాంతి సంబరాలు చేశారు. 39వ డివిజన్ పంతం సత్యనారాయణ మున్సిపల్ పాఠశాల, లింగంపేట -2 అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో పండుగ హడావిడి జరిగింది. హితకారిణి సమాజం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ డాక్టర్ యాళ్ల ప్రదీప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

### అమ్మకానికి భోగి పిడకలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: తెలుగింట తొలిపండుగ సంక్రాంతి హడావిడి మొదలైంది. భోగి మంటల కోసం చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్లు వరకూ ఎదురు చూస్తారు. అయితే సాంప్రదాయంగా భోగి మంటల్లో పిడకలు వేస్తారు. ప్రస్తుతం ఆ పిడకలు మార్కెట్‌లో అమ్మకాలు సిద్ధంగా ఉన్నాయి. గతంలో స్వయంగా చేసిన పిడకలను మంటల్లో వేసేవారు. పోటీ ప్రపంచంలో క్షణం తీరిక లేని సందర్భంలో పిడకలను కొనుగోలు చేయడం తప్పడం లేదు. ఆన్‌లైన్‌లో కూడా కొన్ని సంస్థలు పిడకలను అమ్మకాలకు పెట్టారు.

### ఉత్సాహంగా క్రీడా పోటీలు

శ్యామలా సెంటర్, ఏవీఏ రోడ్డు : తూర్పుగోదావరి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాజమహేంద్రవరం ఎస్.కె.వి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహించారు.

గోమాతలు.. కాలుదువ్వే కోడి పుంజులు.. సంప్రదాయ వస్త్రధారణలో ఆడపడుచులు.. సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పడుతున్న ఈ బొమ్మలను ఫైబర్‌తో రూపొందించారు. రాజమహేంద్రవరంలోని తూర్పు రైల్వేస్టేషన్ రోడ్డు ఆవవాంబే కాలనీ వద్ద దర్శనమిస్తున్నాయి. నగరంలో పల్లె వాతావరణాన్ని తలపిస్తున్నాయి. –న్యూస్‌టుడే, వీఎల్‌పురం

రంగుల ముగ్గు

ముగ్గులు వేస్తున్న మహిళలు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: శ్రీ జ్ఞానసరస్వతి పీఠం వారి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం రాజమహేంద్రవరం సరస్వతి ఘాట్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు, యువతులు పాల్గొని రంగవల్లులు వేశారు. * భోగి పండుగకు నగరం ముస్తాబైంది. పాత వస్తువులు, దుంగలను రహదారుల కూడళ్ల వద్ద ఉంచారు.

## పల్లె బాట పట్టిన పట్టణం..!

రాజమహేంద్రవరం ప్రధాన బస్టాండ్ వద్ద రద్దీ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం నగరాలు, పట్టణాల్లో ఉంటున్నవారు కుటుంబ సమేతంగా పల్లె బాట పట్టారు. పట్టణాల్లోని యాంత్రిక జీవనం నుంచి పల్లెలో ఉల్లాసంగా గడిపేందుకు పయనమయ్యారు. సంక్రాంతి పండగకు సొంతూర్లు, గ్రామాల్లో బంధువుల ఇళ్లకు కొత్త ఉత్సాహంతో బయలుదేరేవారితో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కళకళలాడుతున్నాయి. ఇప్పటికే చాలా మంది గ్రామాలకు వెళ్లడంతో మంగళవారం కొంత ప్రయాణికుల రద్దీ తగ్గినప్పటికీ పండగ ప్రయాణాలు కొనసాగాయి. ● జిల్లాలోని నాలుగు డిపోల నుంచి వెళ్లిన 13 ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్ నుంచి మంగళవారం రాత్రి బయలుదేరారని, వీరు బుధవారం ఉదయానికి జిల్లాకు చేరుకుంటారని ఆర్టీసీ అధికారులు తెలిపారు. మళ్లీ బుధవారం ఉదయం జిల్లా కేంద్రం రాజమహేంద్రవరం మరో తొమ్మిది ప్రత్యేక బస్సులు హైదరాబాద్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు.

## ‘ఈ-నారీ’తో మహిళాసంఘాల బలోపేతం

వి.ఎల్.పురం: స్వయం సహాయక మహిళా సంఘాలు (ఎస్‌హెచ్‌జీలు) బలోపేతానికి, జీవనోపాధుల అభివృద్ధికి కొత్తగా ప్రవేశపెట్టిన ఈ-నారీ వ్యవస్థ దోహదపడుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్.మూర్తి అన్నారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఈ-నారీ వ్యవస్థ, కమ్యూనిటీ రిసోర్స్‌పర్సన్స(సీఆర్పీ) విధానంపై జిల్లాలోని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు(ఏపీఎం), కమ్యూనిటీ కో ఆర్డినేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రతి పది మహిళా సంఘాలకు ఒక ఈ-నారీని ఎంపిక చేసి వారికి డీఆర్‌డీఏ ద్వారా అమలవుతున్న పథకాలకు సంబంధించి శిక్షణ అందిస్తామన్నారు.

## కిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

గెయిల్ ఇండియా ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని గెయిల్ ఇండియా సంస్థ కార్యాలయంలో మంగళవారం వెల్‌నెస్ వీక్-2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలోని కిమ్స్ బొల్లినేని ఆసుపత్రి వైద్యులు ఆరోగ్య అవగాహన సదస్సు, ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సుమారు 200 మంది ఉద్యోగులు శిబిరంలో వైద్య సేవలు పొందారు. వైద్య శిబిరానికి సహకరించిన కిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్వర్ణ రామ్మోహన్, సీఈవో డాక్టర్ రామరాజుకు గెయిల్ సంస్థ జీఎం కేవీఎస్‌రావు, డీజీఎం కె.ప్రభాకర రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మార్గం..అధ్వానం

నగరంలో నిత్యం రద్దీగా ఉండే ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఇంటర్ మీడియేట్ కార్యాలయం వద్ద రహదారి మధ్య నీరు నిలిచి బురద, నాచు పట్టడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే కళాశాల, పాఠశాలల ప్రాంతంలో మార్గం అధ్వానంగా ఉంది. ఇక్కడ రోజుల తరబడి నీరు నిలిచి ఉంటోంది. పాదచారులు, వాహనదారులు గమనించకపోతే జారి పడిపోయే ప్రమాదం ఉంది. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

## పొంచి ఉన్న ప్రమాదం

నగరంలోని నిత్యం రద్దీగా ఉండే జనావాసప్రాంతమైన లాలాచెరువు స్పిన్నింగ్ మిల్ కాలనీ-2 రోడ్డు మధ్య మ్యాన్‌హోల్ చుట్టూ శ్లాబు పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. రోడ్డు కుంగి ఊచలతో ప్రమాదకరంగా ఉంది. పాదచారులు, వాహనదారులతో నిత్యం రద్దీగా ఉండే మార్గం కావడంతో అప్రమత్తంగా లేకుంటే ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

## పట్టింపులేని విద్యుత్తు వృథా..!



తాడితోట కూడలిలో మిట్టమధ్యాహ్నం వెలుగుతున్న విద్యుద్దీపాలు ఇవి. నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు దీపాల నిర్వహణ లోపభూయిష్టంగా ఉంది. రాత్రి వేళ వీధి దీపాలు వెలగక ఆయా ప్రాంతాల్లో అంధకారం అలముకుంటోంది. కొన్ని చోట్ల పగలు సైతం దీపాలు వెలుగుతుండటం గమనార్హం. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

## నగరం.. చక్రబంధం

నగరంలోని పలు మార్కెట్‌లు పండగ సందర్భంగా కిటకిటలాడుతున్నాయి. దానవాయిపేట, ఏవీఏ రోడ్డు, కాంప్లెక్స్ మార్గాలు వినియోగదారులతో రద్దీగా మారాయి. ఆయా దుకాణాల ఎదుట వాహనాల నిలుపుదల స్థలం లేక ఇబ్బందులు తప్పలేదు. – న్యూస్‌టుడే, కోటగుమ్మం

## క్రీడా హబ్‌కు నిధుల మంజూరుపై హర్షం

నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

టి.నగర్, న్యూస్‌టుడే: నగరంలో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి నిధులు కేటాయించిన నేపథ్యంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవీ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంస్కృతిక రాజధానిగా విరాజిల్లుతున్న నగరం క్రీడా హబ్‌గా మారబోతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మాట నిలబెట్టుకొన్నారన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ముందుగా పురవీధుల్లో తెలుగు యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

## బధిరుల పాఠశాలకు విరాళం

ధవళేశ్వరం: స్థానిక పలుకు బధిరుల ఆశ్రమ పాఠశాలకు రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి రూ.50 వేల విరాళాన్ని మంగళవారం అందజేశారు. పాఠశాల 15వ వార్షికోత్సవం, సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుకు నిర్వాహకులు చక్కని ప్రణాళికతో ప్రతి అంశాన్ని క్రమశిక్షణతో ముందుకు తీసుకు వెళుతున్నారని కొనియాడారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆత్రేయపురం సర్పంచి గెడ్డం సుధ, రొంపిచర్ల ఆంటోని, అప్పారావు, ఆనందరావు పాల్గొన్నారు.

## ధ్రువపత్రాలు సిద్ధం చేసుకోవాలి

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) గతనెల డిసెంబరు 7న నిర్వహించిన పరీక్షకు హాజరైన విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువ పత్రాలు, 7వ తరగతి మార్కుల జాబితాను ఈ నెల 20లోగా సిద్ధం చేసుకోవాలని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు www.bse.ap.gov.inను సంప్రదించాలన్నారు.

## రిజిస్ట్రార్‌గా జానకి రామయ్య

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ ఎడ్యుకేషన్ విభాగం (ఐఏఎస్‌సీ) ప్రిన్సిపల్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఆచార్య జానకిరామయ్యను రాజమహేంద్రవరంలోని శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా నియమిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నుంచి ఆదేశాలు అందాయి. ఆయన ఈ నెల 19న నూతన బాధ్యతలు చేపట్టనున్నారు.

## కుటుంబం కాదంది.. పోలీసులు ఆదరించారు

వృద్ధుడిని ఆశ్రమం నిర్వాహకులకు అప్పగిస్తున్న కానిస్టేబుల్ చంద్రశేఖర్

### వృద్ధుడికి ఆశ్రయం

పెందుర్తి, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యుల నిరాదరణకు గురైన ఓ వృద్ధుడిని పెందుర్తి పోలీసులు ఆదరించి ఆశ్రయం కల్పించారు. ఆ వివరాలిలా.. రాజమహేంద్రవరం లాలా చెరువు ప్రాంతానికి చెందిన శ్రీమత్ తిరుమల కృష్ణమాచార్య స్వామి కుటుంబ సభ్యుల నిరాదరణకు గురవడంతో విశాఖ వచ్చేశారు. పెందుర్తి పోలీస్‌స్టేషన్ దిగువ ప్రాంతంలో ఓపిక లేకుండా సంచరిస్తున్న ఆయనను సీఐ కె.వి.సతీశ్‌కుమార్ గమనించారు. ఆయనకు ఆశ్రయం కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. బ్లూకోల్ట్ కానిస్టేబుల్ లెక్కల చంద్రశేఖర్ వృద్ధుడిని పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో చేర్పించారు.

## 16న సారంగధరుడి కనుమ తీర్థం

సారంగధరేశ్వరుడి ఆలయం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం నగరం కళలకు, సాహిత్యానికి కేంద్రంగా విరాజిల్లుతోంది. ఎన్నో చారిత్రక ప్రసిద్ధి చెందిన ఆలయాలకు గోదావరి తీరం నెలవు. సంక్రాంతి పండగ వస్తుందంటే ప్రతి ఇల్లు సందడిగా మారుతుంది. అయితే నగరానికి మరో ప్రత్యేకత ఉంది. కోరుకొండ రోడ్డులోని క్వారీ మార్కెట్ సమీపంలోని సారంగధర మెట్టపై కొలువైన సారంధరేశ్వరుడి ఆలయంలో ఈ నెల 16న కనుమ పండగ సందర్భంగా తీర్థం జరుగుతుంది. శుక్రవారం ఉదయం 6 గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, శ్రీబాలా త్రిపుర సుందరికి కుంకుమార్చన, మధ్యాహ్నం 3 గంటలకు త్రయోదశి సందర్భంగా నందీశ్వరుడికి అభిషేకం, సాయంత్రం స్వామి, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ పూజ, నీరాజన మంత్రపుష్పం, వేదాశీర్వాదం ఉంటాయి. తీర్థం సందర్భంగా ఆలయమంతా రంగులు వేసి వివిధ రకాల పూలతో అలంకరిస్తారు. ఆలయ ఆవరణలో సారంగధరుడి చరిత్రకు సంబంధించిన విగ్రహాలు ఉంటాయి. తీర్థానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆలయంలోని సారంగధర చరిత్రకు సంబంధించిన విగ్రహాలు తిలకిస్తారని ఆలయ మేనేజర్ నాగేశ్వరరావు తెలిపారు.

## ద్విచక్ర వాహనాల చోరీ..

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. పెనుగొల్లులో గత నెలలో ద్విచక్ర వాహనం చోరీకి గురైందన్న ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తుండగా, రాజమహేంద్రవరానికి చెందిన కొసిరెడ్డి ప్రేమ్‌కుమార్, మరో బాలుడితో కలిసి దొంగిలించిన ద్విచక్ర వాహనంపై ఉండగా పట్టుకున్నట్లు తెలిపారు. వీరిద్దరూ ఎలమంచిలిలో ఒక ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసి, వస్తూ పెనుగొల్లులో మరో ద్విచక్ర వాహనాన్ని చోరీ చేశారని తెలిపారు. ప్రేమ్ కుమార్‌పై పది, మైనర్ బాలుడిపై 18 కేసులు ఉన్నట్లు గుర్తించామని సీఐ తెలిపారు.

## యువతి అదృశ్యంపై ఫిర్యాదు

కంబాలచెరువు : పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడుకు చెందిన ఓ యువతి(22) తన మేనత్తతో జగ్గంపేట వెళ్లేందుకు మంగళవారం బయల్దేరారు. రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బస్సు మారేందుకు దిగారు. జగ్గంపేట వెళ్లే బస్సు ఎక్కేందుకు చూస్తుండగా యువతి కనిపించడం లేదని ప్రకాశంనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.


## ప్రకటన

మా క్లయింటు కాకినాడ జిల్లా, కాకినాడ సిటీ కాపురస్తులు నూతలపాటి వెంకటేశ్వర్లు గారి కుమారుడు నూతలపాటి పూర్ణచంద్రరావు గారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయు ప్రకటన.

ఈ దిగువ షెడ్యూలులో చూపిన ఆస్తి రాజమహేంద్రవరం, ఆర్యాపురం కాపురస్తులు అయిన బేత అప్పారావుగారి కుమారుడు బేత రాధాకృష్ణ అనే జై రాధాకృష్ణ గారికి వారి తాతగారైన బేత వీరన్నగారు ది.26-11-1998 తేదీన వ్రాయించుకున్న రిజిష్టర్ వీలునామా రీత్యా వారి తదనంతరం దఖలు పడియున్నదని దర్ఖిలా సదరాస్తి మునిసిపల్ రికార్డులో కూడా వారి పేర మార్పబడి వారిచే పన్నులు కూడా చెల్లించుచున్న ఆస్తి అని చెప్పి, వారు అమ్మజూపగా షెడ్యూలు దాఖలా ఆస్తిని సదరు బేత రాధాకృష్ణగారి నుండి మా క్లయింటు క్రయమును పొందుటకు నిర్ణయించుకొని అడ్వాన్సు ఇచ్చి వారిచే క్రియ అగ్రిమెంటు పొందియున్నారు.

కావున షెడ్యూలు దాఖలా ఆస్తి విషయమై మా క్లయింటు చేసుకున్న క్రియ అగ్రిమెంటు విషయమై గాని, షెడ్యూలుదాఖలా ఆస్తిపై ఎవరికైనా ఎట్టి క్లయిములుగాని ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజులలో మాకుగాని, మా క్లయింటుకుగాని లిఖితపూర్వకంగా తెలియజేయవలెను. అట్లు ఎవరి నుండి ఎటువంటి అభ్యంతరములుగాని, క్లయిములుగాని రాని యెడల షెడ్యూలు దాఖలా ఆస్తి నిర్వివాద నిష్పేచీ ఆస్తిగా భావించి మా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్తిని క్రయం పొందెదరని యావన్మందికీ ఈ ప్రకటన ముఖంగా తెలియపర్చడమైనది.

### షెడ్యూలు:

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్ మండలం, రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రారులో చేరిన రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్లో చేరిన రాజమహేంద్రవరం పట్టణం తాలూకు రిసర్వే నెం.37/2 రులో శ్రీరామ్ నగర్, ఎల్.పి.నెం. 98/65లో ప్లాటు నెం.12రు స్థలంలో ఉత్తరం వైపున గల స్థలం అనగా డోరు నెం.28-12-1 రు గల యింటికి ఉత్తరం వైపున గల అనగా అసెస్‌మెంటు నెం.1064083176రు తాలూకు 317.6 చ॥గజములు లేక 265.54 చ॥మీటరులు ఖాళీ నివేశన స్థలము అందలి సర్వం సహా.

మెర్ల సూర్యనారాయణ, అడ్వకేట్
డో నెం.8-15-3, గాంధీ నగర్, కాకినాడ, మొబైల్: 98482 65645


## ఇంటా.. బయటా భయమే..!

### నగరంలో రెచ్చిపోతున్న దొంగలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే : ● నగరంలోని రెండో పట్టణ పోలీసుస్టేషన్ పరిధి ఆల్కాట్‌తోటలో ఇటీవల ఓ కుటుంబ సభ్యులు ఆస్పత్రికి వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆ ఇంటి తాళం పగలగొట్టి బీరువాలోని 20 కాసుల బంగారు ఆభరణాలు అపహరించారు. ● రెండు రోజుల కిందట మూడో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని వీరభద్రపురంలో మూడు గంటల వ్యవధిలో బయటికెళ్లి వచ్చేసరికి తాళం బద్దలుకొట్టి 24 గ్రాముల బంగారు ఆభరణాలు దోచేశారు. చారిత్రక నగరి రాజమహేంద్రవరంలో దొంగలు రెచ్చిపోతున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయాలు చూసి పట్టపగలే తాళాలు పగలగొట్టి దోపిడీ చేస్తున్నారు. నడుచుకుంటూ వెళ్తున్న మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులు లాక్కెళ్తున్న ఘటనలు ఇటీవల కలవరపెడుతున్నాయి. సంక్రాంతి నేపథ్యంలో ప్రతి ఇంట్లో కొత్త వస్త్రాలు కొనుగోళ్లు, పిండి వంటలు, షాపింగ్‌లు, సినిమాలు అంటూ ఎక్కువ మంది వివిధ పనుల నిమిత్తం బయటికెళ్తున్నారు. ఇదే అదనుగా కొందరు కేటుగాళ్లు తాళం వేసి ఉన్న ఇళ్లలో దోపిడీలకు పాల్పడుతున్నారు. ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఉంటే దుండగులను గుర్తించడానికి పోలీసులకు ఉపయుక్తంగా ఉంటుంది.

### నడచి వెళ్తున్న మహిళలే లక్ష్యంగా

కొందరు దుండగులు ద్విచక్రవాహనాలపై వచ్చి ఒంటరిగా నడిచి వెళ్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. చరవాణులు లాక్కెళ్లిపోతున్నారు. గత నెలలో నగరంలోని ప్రకాశంనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో ఇద్దరు దుండగులు ద్విచక్రవాహనంపై వచ్చి రాత్రి తొమ్మిది గంటలకు నడిచివెళ్తున్న ఓ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ చేశారు. పది రోజుల కిందట మూడోపట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని కాతేరులో ఆటో దిగి ఇంటికెళ్తున్న మహిళ మెడలో నుంచి పుస్తెలతాడును దుండగులు లాక్కెళ్లిపోయారు.

# రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

## స్పందించిన యంత్రాంగం

స్పందనకు వందనం

**ధవళేశ్వరం:** పౌరసరఫరాల వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టడంతో పాటు చౌక దుకాణాలకు అధునాతన ఈపోస్ యంత్రాలు సమకూర్చింది. అయినా క్షేత్రస్థాయిలో వ్యవస్థ గాడిలో పడలేదని ఈనెల 12న 'స్మార్ట్ కార్డు సరే- అవస్థలు అవే' శీర్షికన ఈనాడులో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించి దిద్దుబాటు చర్యలు చేపట్టారు. జిల్లావ్యాప్తంగా ఎండీయూ ఆపరేటర్ల వద్ద ఉండిపోయిన 36 ఐరిస్ కిట్లను స్వాధీనం చేసుకోవాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఇవ్వనివారికి రూ.6400 జరిమానా విధిస్తామని తెలిపారు. లబ్ధిదారులకు రేషన్ తీసుకున్న తరువాత వివరాలతో కూడిన రసీదు అందేలా చర్యలు తీసుకుంటామడీఎస్‌వో పార్వతి తెలిపారు.

## మొక్కలతో పచ్చని స్వాగతం

**కడియం:** కడియపులంక శ్రీసత్యదేవా నర్సరీలో మొక్కలతో ఏర్పాటుచేసిన సంక్రాంతి ఆకృతి ఆకట్టుకుంటోంది. మొక్కలతో పండగను ఆనందంగా జరుపుకోవాలనే ఆకాంక్షతో దీన్ని ఏర్పాటుచేసినట్లు నర్సరీ సంఘం మాజీ అధ్యక్షుడు పుల్లా ఆంజనేయులు వివరించారు. సందర్శకులు సెల్ఫీలు దిగుతూ సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారు.

సత్యదేవా నర్సరీలో మొక్కలతో సంక్రాంతి కూర్పు

## మూడు రోజులు ఇటు రావొద్దు..!

### గ్రామీణంలో నిబంధనలు బేఖాతరు

**రాజమహేంద్రవరం గ్రామీణం:** కోడి పందేల నిర్వహణకు అడ్డుకట్ట వేయాలన్న రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం తీర్పును బేఖాతరు చేస్తున్నారు. సంక్రాంతి సమీపిస్తున్న తరుణంలో రాత్రికి రాత్రి గుండాట, ఇతర జూద శిబిరాల ఏర్పాటుకు బరులను సిద్ధం చేసే పనిలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. జూద క్రీడలకు తావు లేదంటూనే మరోవైపు వాటి అడ్డుకట్టకు ముందుకు రాకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదిలా ఉండగా గతేడాది కడియం మండలంలో మూడు నుంచి నాలుగు బరులు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది గ్రామీణ మండలంలో 100 అడుగుల రోడ్డు వద్ద భారీ బరుల ఏర్పాటుకు ఇప్పటికే పనులు చకచకా జరిగిపోతున్నాయి.

**పోలీసుల డ్రోన్లు ఏమయ్యాయి?**

రాజమహేంద్రవరం గ్రామీణ పోలీసుస్టేషన్ల పరిధిలో మందుబాబుల ఆగడాలతో పాటు ఆకతాయిలను పసిగట్టేందుకు ఇటీవల డ్రోన్ల సాయంతో వారిని అదుపులోకి తీసుకోవడం పరిపాటిగా మారింది. ఈ డ్రోన్లు బరుల వైపు ఎందుకు వెళ్లడం లేదంటూ పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. రాజకీయ, ప్రముఖ నేతల ఒత్తిడికి తలొగ్గి చేతులెత్తేశారా అని ప్రశ్నిస్తున్నారు. కోడి పుంజుల కాళ్లకు కత్తులు కట్టి పొందుతున్న రాక్షస ఆనందాన్ని అరికట్టాలని పలువురు హేతువాదులు తమ అభిమతాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**రూ.లక్షలు పలుకుతున్న బరుల పాటలు**

కోడి పందేల నిర్వహణతో పాటు ఇతర జూద క్రీడలుగా పేరుగాంచిన గుండాట, బొమ్మబొరుసు, లోనా బయట వంటి ఆటలకు ప్రత్యేక బరులను సిద్ధం చేస్తున్నారు. వీటిద్వారా రూ.కోట్లలో చేతులు మారే అవకాశముంది. బరులను ఇప్పటికే పాటలతో రూ.10, 20, 30 లక్షల చొప్పున బడా బాబులకు కైంకర్యం చేసినట్లు బాహాటంగానే సమాచారం. ఎల్ఈడీ స్క్రీన్లతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి నోరూరించే రుచులను సైతం అవసరమైన సమయంలో వండి వడ్డించేందుకు ప్రత్యేక స్టాల్స్‌ను కేటాయిస్తున్నారు.

## సంక్రాంతి వచ్చింది ముగ్గులు తెచ్చింది

పోటీలో పాల్గొన్న మహిళ

**కోరుకొండ, న్యూస్‌టుడే:** సంక్రాంతి వచ్చింది అంటే ముగ్గులు తెచ్చిందనే చెప్పాలి. పండగ రోజుల్లో మహిళలు ఉత్సాహంగా తమ ప్రతిభతో ఎన్నో రకాల ముగ్గులు వేసేందుకు ఉత్సాహం చూపుతారు. ముగ్గులు సంప్రదాయంలో ఒక భాగం. పండుగ వస్తుందంటే వీటికి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఇంటి వాకిలి ముందు ముగ్గు వేస్తే లక్ష్మీదేవిని ఆహ్వానించినట్లేనని విశ్వసిస్తారు. సంక్రాంతికి ప్రధాన ఆకర్షణగా నిలిచే దీని ప్రాధాన్యత గురించి కొందరు మహిళలు ఇలా.

**ఒత్తిడిని జయిస్తాయి**

ముగ్గులు వేయడం వల్ల ఒత్తిడి దూరం అవుతుంది. ఇంటి గుమ్మం ముందు ముగ్గులు ఉంటే శుభం కలుగుతుందని, లక్ష్మీదేవికి స్వాగతం పలుకుతున్నట్టేనని ప్రజలు భావిస్తారు. ఇంటికి అందాన్ని తెచ్చి పెడతాయి. సంప్రదాయబద్ధంగా ముగ్గులు వేయడం ఒక కళ. సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ధన, ధాన్యాలకు నిలయంగా ఉంటాయని విశ్వసిస్తారు. అన్ని ప్రాంతాల్లోనూ పండగ రోజుల్లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ రానున్న తరాలకు అవగాహన కల్పించాలి. - ముత్యం లక్ష్మి

**కొత్త శోభ తెస్తాయి**

ముగ్గులు పండగ శోభను తీసుకొస్తాయి. పండగ వచ్చిందంటే ముగ్గుల పోటీలు స్త్రీలకు వేదికగా నిలుస్తున్నాయి. ధనుర్మాసం నెల గంట మోగగానే ఇవి మరింత ప్రాధాన్యత సంతరించుకుంటాయి. అందుకే సంక్రాంతిని పురస్కరించుకుని ఇప్పుడు ఉన్న తరానికి అలవాటు చేయడానికి ముగ్గుల పోటీలు నిర్వహించాం. చిన్నతనం నుంచే ఆడ పిల్లలకు ముగ్గులు నేర్పించాలి. - బద్దిరెడ్డి రామతులసి

### భోగి మంటకు ఏర్పాట్లు

**గోకవరం, న్యూస్‌టుడే:** గ్రామాలలో సంక్రాంతి పండుగ సందడి ప్రారంభమైంది. భోగి పండగను ఘనంగా నిర్వహించుకునేందుకు గ్రామాలలో ఏర్పాట్లు చేస్తున్నారు. పలు కూడళ్లు, ఆలయాల వద్ద ఏటా పెద్దఎత్తున భోగిమంటలను వేస్తారు. ఇందుకోసం ఇప్పటికే పెద్ద దుంగలను సిద్ధం చేశారు.

### మహిళల్లో ఉత్సాహం

**రాజానగరం:** మండలంలోని పాలచర్లలో సంక్రాంతి సందర్భంగా మహిళలు రంగవల్లుల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల ముగ్గులు పోటాపోటీగా అలంకరించారు. సుమారు 50 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్వాహకులు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ☛ కొత్త తుంగపాడులోని అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు మంగళవారం నిర్వహించారు. హరిదాసు వేషధారణతో చిన్నారులు అలరించారు. పలువురు మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. చిన్నారులు, వారి తల్లిదండ్రులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

## వారాహిమాతకు ప్రత్యేక పూజలు

**పెదపూడి:** పెదపూడి మండలం జి.మామిడాడ మణికంఠ ఆలయంలో కొలువైన వారాహిమాతకు మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, విశేష పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు అమ్మవారి సహస్రనామ పారాయణ చేశారు. ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు.

ప్రత్యేక అలంకరణలో జి.మామిడాడలోని వారాహిమాత

## నేటి నుంచి షటిల్ టోర్నమెంట్

**మండపేట:** సంక్రాంతి సందర్భంగా బుధ, గురు, శుక్రవారాల్లో మండపేటలోని బాలబాలికలకు షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తామని నిర్వాహకులు రాంబాబు, శ్రీనివాస్ తెలిపారు. కృష్ణకల్యాణినగర్‌లో బుధవారం నుంచి సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పోటీలు జరుగుతాయని, 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చని కోరారు. పట్టణ పరిధిలోని 15 జట్లు పాల్గొంటున్నట్లు వివరించారు.

## కరాటే విద్యార్థులకు బహుమతుల ప్రదానం

విద్యార్థులతో మున్సిపల్ కమిషనర్ రాహుల్ కుమార్ మీనా తదితరులు

**ధవళేశ్వరం, మోరంపూడి:** కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులకు రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా ప్రశంసాపత్రాలు, పతకాలను అందించారు. అరుణ్ స్పోర్ట్స్ అకాడమీ తరఫున కాకినాడ, సామర్లకోటలో జరిగిన రాష్ట్రీయ, జాతీయ పోటీల్లో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి, వారిని ప్రోత్సహించేందుకు కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు అందించామని కరాటే కోచ్ పి.అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అవార్డులు రాష్ట్రానికి, దేశానికి మరెన్నో సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ అనూష, అఖిల పాల్గొన్నారు.

## బధిరుల పాఠశాలకు విరాళం అందజేత

**ధవళేశ్వరం, న్యూస్‌టుడే:** స్థానిక పలుకు బధిరుల ఆశ్రమ పాఠశాలకు రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి రూ.50 వేల విరాళాన్ని మంగళవారం అందజేశారు. పాఠశాల 15వ వార్షికోత్సవం, సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ చల్లా శంకరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుకు నిర్వాహకులు చక్కని ప్రణాళికతో ప్రతి అంశాన్ని క్రమశిక్షణతో ముందుకు తీసుకు వెళుతున్నారని కొనియాడారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఆత్రేయపురం సర్పంచి గెడ్డం సుధ, రొంపిచర్ల ఆంటోని, పండూరి అప్పారావు, ఆళ్ల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

## మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

**పెదపూడి, న్యూస్‌టుడే:** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దాడ, కుమారప్రియం, శహపురం, కాండ్రేగుల, చింతపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. గ్రామాల్లో అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు ప్రజలను తప్పుదోవపట్టించడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి, నాయకులు పుట్టా గంగాధర చౌదరి, చోడిశెట్టి ఫణీంద్ర, మొర్ల వీరవెంకట ప్రభాకర చౌదరి, టేకుమూడి రాంబాబు, పైణ్ణి వీరవెంకట సత్యనారాయణ, జుత్తుక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి జాతర

**కోరుకొండ:** దోసకాయలపల్లి గ్రామానికి సంక్రాంతి ముందుగానే వచ్చింది. ఏటా భోగి ముందు రోజు గ్రామంలో అభయాంజనేయ స్వామివారి జాతర నిర్వహిస్తారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న గ్రామస్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి జాతరకు తరలివచ్చారు. ఆంజనేయ స్వామివారి విగ్రహాన్ని విశేష పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన సుమారు 4 వేల మంది అన్నసమారాధనలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మార్ని రాము, మార్ని బుజ్జి, సూదిన శ్రీను, కాశీ, నెక్కంటి సీత తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**కోరుకొండ, సీతానగరం, న్యూస్‌టుడే:** కోరుకొండ, సీతానగరం మండలాల్లో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శ్రీకారం చుట్టారు. సీతానగరం మండలం చినకొండేపూడి, చీపురుపల్లి, అచ్చియ్యపాలెం, నాగంపల్లి గ్రామాల్లో ఆయన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. కోరుకొండ మండలం మధురపూడిలో గోకులం షెడ్డును ప్రారంభోత్సవం చేశారు.

## సంబరాలకు స్వాగతం

ప్రకృతి- సంస్కృతి- సంక్రాంతి పేరుతో కోరుకొండ మండలం గాదరాడ సమీపంలోని ధన్వంతరి సహస్రాయు పీఠంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు రవివర్మ ఆధ్వర్యంలో బుధవారం భోగి పండగ నుంచి నాలుగు రోజుల పాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సంప్రదాయానుసారంగా నిర్వహించే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడికి తరలి రానున్నారు. వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు. – కోరుకొండ, న్యూస్‌టుడే

## పండక్కి ఊరెళ్తున్నారా? ఈ జాగ్రత్తలు పాటించండి

**రాజానగరం, న్యూస్‌టుడే :** ఉద్యోగ, వ్యాపార అవసరాల నిమిత్తం పట్టణాల్లో నివసిస్తున్న వారు సంక్రాంతి వేళ కుటుంబాలతో సొంతూళ్ల బాట పడుతున్నారు. గ్రామాల్లో ముగ్గుల పోటీలు, గాలిపటాలు, హరిదాసు గానం, డూడూ బసవన్నల సందడి, భోగి మంటలకు దుంగలు పోగుచేసుకోవడం ఇలా ఎటు చూసినా కోలాహలం కనిపిస్తోంది. ఇదే అదనుగా దొంగలు చెలరేగే అవకాశముంది. ఈ నేపథ్యంలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ విధానం (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను వినియోగించుకోవచ్చు. ఈ యాప్ సాయంతో చోరీలకు చెక్ పెట్టవచ్చని పోలీసులు సూచిస్తున్నారు.

**డౌన్‌లోడ్ ఇలా..** చరవాణి ప్లేస్టోర్ నుంచి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని పేరు, చిరునామా, చరవాణి నంబరు నమోదు చేయాలి. పోలీసులు యూనిక్ నంబరు కేటాయిస్తారు. యాప్ ద్వారా ఊరికి ఎప్పుడు వెళ్తున్నారో పోలీసులకు తెలియజేస్తే వారు స్పందించి వైర్‌లెస్ కెమెరా వ్యవస్థను ఇంటి వద్ద ఏర్పాటు చేస్తారు. అవి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి, స్థానిక పోలీసు స్టేషన్‌కు అనుసంధానమై

**ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను వినియోగించుకోండి**

ఉంటాయి. ఇంట్లో ఎవరైనా దుండగులు ప్రవేశిస్తే అది పసిగట్టి అప్రమత్తం చేస్తుంది. సమీపంలోని పోలీసులు చేరుకుని నష్టం జరగకుండా చూస్తారు. దొంగలను సీసీ ఫుటేజీ ద్వారా గుర్తించొచ్చు. ఈ సాంకేతికత మొబైల్‌కు అనుసంధానమై ఉంటుంది.

**శిరస్త్రాణం తప్పనిసరి**

సంక్రాంతి సమయంలో సొంతూళ్లకు ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని పోలీసులు సూచిస్తున్నారు. వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవాలని, కోడిపందేలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లొద్దని చెబుతున్నారు.

అటువంటి చర్యలకు పాల్పడినవారిపై ఇప్పటికే కేసులు నమోదు చేశామని, పందెం కోళ్లకు కట్టే కత్తులు సుమారు 60 వరకు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సీఐ ఎస్ ప్రసన్న వీరయ్య గౌడ్, ఎస్సైలు సత్యనారాయణ, నారాయణమ్మ తమ సిబ్బందితో గ్రామాలకు వెళ్లి ప్రజలను చైతన్యపరుస్తున్నారు.

**సమాచారం ఇవ్వాలి..**

సంక్రాంతి సందర్భంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. ఇళ్లకు తాళాలు వేయడంతో పాటు ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ఈ యాప్ అందుబాటులో లేని వారు స్థానిక స్టేషన్లలో సమాచారాన్ని అందించాలి. ఇళ్లలో సాధ్యమైనంత వరకు విలువైన వస్తువులను ఉంచవద్దు.

– ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్, సీఐ, రాజానగరం

## ఇన్-స్పేస్ శిక్షణకు హాజరు

**రాజానగరం, న్యూస్‌టుడే:** నన్నయ విశ్వవిద్యాలయంలో ఫిజిక్స్ విభాగాధిపతి శీలం రాజ్యలక్ష్మి భారత ప్రభుత్వ అంతరిక్ష శాఖకు చెందిన ఇన్-స్పేస్ (ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చారు. ఫౌండేషన్ ఆఫ్ మిషన్ డిజైన్ అండ్ ఏవియానిక్స్ డెవలప్‌మెంట్ ఫర్ లాంచ్ వెహికిల్ అనే శిక్షణ కోర్సు ఈ నెల నాలుగు నుంచి తొమ్మిదో తేదీ వరకు బెంగళూరులోని ఇస్రో గెస్ట్ హౌస్, దేవనహళ్లిలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ కోర్సు ద్వారా లాంచ్ వెహికిల్ డిజైన్, మిషన్ ప్లానింగ్, అవియానిక్స్ అభివృద్ధి, గైడెన్స్ -నావిగేషన్-కంట్రోల్ (జీఎన్సీ), టెలిమెట్రీ, ట్రాకింగ్, కమాండ్ వ్యవస్థలపై విస్తృత అవగాహన కల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు ఇన్-స్పేస్ డైరెక్టర్ డా.వినోద్ కుమార్ సర్టిఫికెట్ ప్రదానం చేశారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా నన్నయ వీసీ ఎస్.ప్రసన్న శ్రీ, రిజిస్ట్రార్ కేవీ స్వామి, ప్రిన్సిపల్ పి.విజయ నిర్మల తదితరులు అభినందించారు.

సర్టిఫికెట్‌ను ప్రదర్శిస్తున్న వీసీ, రాజ్యలక్ష్మి

## విమానాశ్రయానికి అలంకరణ

రాజమహేంద్రవరం విమానాశ్రయానికి సంక్రాంతి శోభ సంతరించుకుంది. టెర్మినల్ భవనంతో పాటు పలు చోట్ల విద్యుద్దీపాలతో అలంకరించారు. విద్యుత్తు రంగుల హరివిల్లులతో టెర్మినల్ కాంతులీనుతోంది. ముందు, వెనుక ముఖ ద్వారాలు, ప్రయాణికులు రాకపోకలు సాగించే మార్గంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ఆకట్టుకుంటోంది. మంగళవారం రాత్రి వాటిని ట్రయల్ రన్ వేశారు. బుధవారం భోగి రోజు నుంచి మూడు రోజుల పాటు విద్యుద్దీపాలంకరణ కొనసాగుతుందని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ శ్రీకాంత్, టెర్మినల్ మేనేజర్ కృష్ణ చైతన్య 'న్యూస్‌టుడే'కి తెలిపారు. – కోరుకొండ, న్యూస్‌టుడే

## మహిళల రక్షణకు జిల్లా స్థాయిలో కమిటీ

**కలెక్టరేట్, న్యూస్‌టుడే:** వరకట్న నిషేధ చట్టం సమర్థంగా అమలు, మహిళలపై వేధింపుల నివారణ, బాధితులకు తక్షణ సహాయం అందించడమే లక్ష్యంగా జిల్లా స్థాయి సలహామండలి(అడ్వైయిజరీ బోర్డు) కమిటీని ఏర్పాటు చేసినట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్, జేసీ మేఘస్వరూప్ తెలిపారు. ఈ కమిటీలో కలెక్టర్ ఛైర్‌పర్సన్‌గా, మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ అధికారి ప్రొహిబిషన్ అధికారిగా, ఎస్పీ, స్వచ్ఛంద సేవాసంస్థల నుంచి అయిదుగురు సామాజిక కార్యకర్తలు(సోషల్ వర్కర్స్)ను సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో వరకట్న నిషేధ చట్టం-1961 అమలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల నుంచి వచ్చిన సూచనలు సలహాలను జేసీ పరిశీలించారు. వరకట్న నిషేధచట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమన్నారు.

## రహదారి నిబంధనలతో ప్రమాదాలు దూరం

**దేవరపల్లి :** రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించ వచ్చని ఎంవీఐ వెంకటరమణ తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా దేవరపల్లిలోని శ్రీ విఘ్నేశ్వర లారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద మంగళవారం డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం మత్తులో వాహనం నడపడం, శిరస్త్రాణం ధరించకుండా ద్విచక్రవాహనంపై ప్రయాణం చేయడం, చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్రహ్మణ్యం, ఎంవీఐలు ఎం.రవికుమార్, జి.రామ్ నారాయణ, ఏఎంవీఐ ప్రణీత్‌కుమార్, కైరం అప్పారావు, బళ్ల సూర్యచక్రం, పప్పు వెంకటరామారావు, బండి సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవీఐ వెంకటరమణ

## కిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే:** రాజమహేంద్రవరంలోని గెయిల్ ఇండియా సంస్థ కార్యాలయంలో మంగళవారం వెల్‌నెస్ వీక్-2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలోని కిమ్స్ బొల్లినేని ఆసుపత్రి వైద్యులు ఆరోగ్య అవగాహన సదస్సు, ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సుమారు 200 మంది ఉద్యోగులు శిబిరంలో వైద్యసేవలు పొందారు. వైద్య శిబిరానికి సహకరించిన కిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్వర్ణ రామ్మోహన్, సీఈవో డాక్టర్ రామరాజుకు గెయిల్ సంస్థ జీఎం కేవీఎస్‌రావు, డీజీఎం కె.ప్రభాకరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గెయిల్ ఇండియా ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

## గుండాట, జూదాలపై చర్యలు

**పెదపూడి, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండుగ సందర్భంగా పెదపూడి మండలంలో గుండాట, జూదాలు ఆడితే చర్యలు తీసుకుంటామని ఎస్సై తులసీరామ్ హెచ్చరించారు. మండలంలో ఎక్కడా కోడిపందేలు, జూదాలకు అనుమతులు ఇవ్వలేదన్నారు. అనధికారికంగా నిర్వహించడం, మద్యం విక్రయించడం వంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఎవరి ప్రయత్నాలు వారివే!

### కోడిపందేలకు నిర్వాహకులు... అడ్డుకుంటున్న పోలీసులు

**కోరుకొండ, సీతానగరం, న్యూస్‌టుడే:** రాజానగరం నియోజకవర్గంలో సంక్రాంతి అంటే కోడిపందేలుగా మార్చేస్తున్నారు నిర్వాహకులు. పేరుకే కోడిపందేలు ఆ ముసుగులో రూ.కోట్లలో జూదాలు, గుండాట ఆడించేందుకు ప్రయత్నాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాల్లోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే బరులు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదే సమయంలో పోలీసులూ వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్య నాయకుల ఒత్తిళ్లతో కొన్ని చోట్ల పోలీసులు సైతం చేతులెత్తేస్తున్నారు.

**ఏర్పాట్లు యథావిధిగానే**

నియోజకవర్గంలో ప్రధానంగా కోరుకొండ మండలం కోటి, మధురపూడి, రాజవరం, సీతానగరం పెదకొండేపూడి, రఘుదేవపురం, రాజానగరం లోనూ భారీ ఎత్తున బరులు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోటిలో ఏర్పాటు చేసే బరిలో పందేల్లో గెలుపొందినవారికి బహుమతులుగా ఒక కారు, 8 బుల్లెట్లు అంటూ ఒక వీడియో హల్‌చల్ చేస్తోంది.

సీతానగరం మండలంలో బరులు తొలగిస్తున్న పోలీసులు

ప్రచారం ఎక్కువగా జరగడంతో జనం పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది.

**పోలీసుల ప్రయత్నాలు మమూలే**

ఒకవైపు ఆయా ప్రాంతాల్లో నిర్వాహకులు జోరుగా కోడిపందేల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుండగా, మరోవైపు పోలీసులు పందేల కోసం సిద్ధం చేసిన బరులను ధ్వంసం చేస్తున్నారు. సీతానగరం మండలం పెదకొండేపూడి, రఘుదేవపురం పరిధిలో కోడి పందేల నిర్వహణను ప్రస్తుతం పోలీసులు అడ్డుకున్నారు. కోరుకొండ మండలంలోని కోరుకొండ, కాపవరం, దోసకాయలపల్లి, కోటి, నరసాపురం, రాజవరం, మధురపూడి, రాఘవాపురం, గాదరాడ, శ్రీరంగపట్నం, జంబూపట్నం, మునగాల, కోటి, కేశవరం గ్రామాల పరిధిలో పలు చోట్ల పందేల కోసం సిద్ధం చేసిన బరులను పోలీసులు అడ్డుకుని ఏర్పాట్లను తొలగించే ప్రయత్నాల్లో ఉన్నారు.

**ఎవరికీ అనుమతులు లేవు**

కోరుకొండ ఉత్తర మండల పరిధిలోని కోరుకొండ, రాజానగరం, సీతానగరం, గోకవరం మండలాల పరిధిలో ఎక్కడైనా కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ వై.శ్రీకాంత్ తెలిపారు. అనుమతులు ఇచ్చామంటూ ప్రచారం చేస్తే వారిపైనా చర్యలు తప్పవన్నారు. సంప్రదాయబద్ధంగా సంక్రాంతిని నిర్వహించుకోవాలని సూచించారు.

**ప్రకటన**

మా క్లయింటు కాకినాడ జిల్లా, కాకినాడ సిటీ కాపురస్తులు నూతలపాటి వెంకటేశ్వర్లు గారి కుమారుడు నూతలపాటి పూర్ణచంద్రరావు గారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయు ప్రకటన.

ఈ దిగువ షెడ్యూలులో చూపిన ఆస్తి రాజమహేంద్రవరం, ఆర్యాపురం కాపురస్తులు అయిన బేత అప్పారావుగారి కుమారుడు బేత రాధాకృష్ణ అనే [illegible]

**షెడ్యూలు:**

[illegible]

మెర్ల సూర్యనారాయణ, అడ్వకేట్

డో.నెం.8-15-9, గాంధీ నగర్, కాకినాడ, మొబైల్: 98482 65645

# కొవ్వూరు
•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

## నేటి నుంచి భావనారుషి మహోత్సవాలు

**తాళ్లపూడి :** స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 17వ తేదీ వరకు శ్రీభద్రావతి సమేత భావనారుషి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆలయప్రాంగణం, ప్రధాన వీధులను విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

## సంబరాలకు సర్వం సిద్ధం

**గోపాలపురం :** వేళ్లచింతల గూడెంలో ఆరికంపేటం పొంచె ఫ్ఫ, ఎమ్మెల్యే వెంకటరాజు ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలకు సర్వం సిద్ధమైంది. ప్రస్తుతం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు జరుగుతున్నాయి. 16న సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, సినీ ప్రముఖులు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను దేవరపల్లి సీఐ నాగేశ్వర నాయక్, ఎస్సై మనోహర్ మంగళవారం పరిశీలించారు. కార్లు, ద్విచక్రవాహనాలు నిలిపే ప్రదేశాలు, వీవీఐపీ వాహనాలు వెళ్లే మార్గాల గురించి ఆరా తీశారు.

## వాత్సల్య వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు

**కొవ్వూరు పట్టణం, న్యూస్టుడే :** నిరాశ్రయులకు ఆసరాగా నిలిచి జీవిత చరమాంకంలో ఆనందంగా జీవించేలా చేయాలన్న సంకల్పం ఉన్నతంగా నిలుస్తుందని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దుల సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని వాత్సల్య వృద్ధాశ్రమంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దుల సంజీవ్ (అమెరికా) ఆర్థిక సహకారంతో రూ.20 వేలు విలువైన హార్లిక్స్‌లు, గ్రైండరు, ఇతర సామగ్రి, మద్దుల బుజ్జి ఆధ్వర్యంలో 150 మందికి అందించారు. వారాహి సిల్క్స్ ఎండీ డాక్టర్ మద్దుల విజయ స్పందన ఆశ్రమ నిర్వాహకులు గోరేశాంతి, రవికుమార్‌లను సన్మానించి వృద్ధులకు భోజనాలు వడ్డించారు. బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, పెదమల్లి ఉమా, సత్యవరపు చంద్రశేఖర్, దేవతు ప్రసాద్, పోకల మల్లికాజు, మద్దుల విజయలక్ష్మి, కమల తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

**దుర్వాసనతో అవస్థలు..**

**సమస్య:** దూబచర్ల ప్రధాన రహదారి పక్కనున్న డ్రెయిన్ పూడుకుపోయింది. మురుగు పారడం లేదు. ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. **- స్థానికులు**

**సమాధానం:** డ్రెయిన్‌ను శుభ్రం చేయించి సమస్యను పరిష్కరిస్తాం. **- ఆశా అలేఖ్య, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్టుడే, నల్లజర్ల

విజేత జట్టుకు ట్రోఫీ అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

## అక్రమ తవ్వకాలకు అడ్డేదీ..?

### రెచ్చిపోతున్న మట్టి, గ్రావెల్ మాఫియా

న్యూస్టుడే, గోపాలపురం, దేవరపల్లి, తాళ్లపూడి

మట్టి, గ్రావెల్ మాఫియాకు అడ్డులేకుండా పోతోంది. కొంతమంది అక్రమార్కులు సిండికేట్‌గా ఏర్పడి.. ప్రభుత్వ అవసరాల ముసుగులో కాలువ గట్లు, కొండలను కొల్లగొడుతున్నారు. ట్రాక్టర్లు, లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలించి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రేయి, పగలన్న తేడా లేకుండా సాగుతున్న ఈ అక్రమ వ్యవహారం గురించి తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా అక్రమ దందా యథేచ్ఛగా సాగిపోతోంది.

గోపాలపురం మండలంలోని ఓ లేఅవుట్‌లో వేస్తున్న గ్రావెల్

### ప్రధానంగా ఎక్కడెక్కడంటే..

కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో పోలవరం, తాడిపూడి, చింతలపూడి తదితర పలు చిన్నచిన్న కాలువలున్నాయి. వీటితోపాటు ప్రభుత్వ పోరంబోకు భూముల్లో కొండలు, రైతుల జిరాయితీ భూముల నుంచి మట్టి, గ్రావెల్ తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. దేవరపల్లి మండలంలోని పోలవరం కుడి కాలువ 30 ఎకరాల గట్లనైనా సైతం వదలడం లేదు. దేవరపల్లి, కృష్ణంపాలెం, యర్నగూడెం, గ్రామాల్లోనూ అత్యధికంగా మట్టి రవాణా జరుగుతున్నట్లు రైతులు చెబుతున్నారు. గజ్జరం, గోపవరం మధ్య ఉన్న చింతలపూడి కాలువ గట్టు తవ్వి ఆ మట్టిని రాత్రికి రాత్రే లారీలపై తరలిస్తున్నారు.

### లారీ లోడు రూ. 3 వేల నుంచి రూ. 5 వేలు

మట్టి తవ్వినందుకు జేసీబీకి రూ.200 చెల్లిస్తున్నారు. ట్రాక్టర్ ట్రిప్పు రూ.600, లారీ అయితే రూ.3 వేల నుంచి 5 వేలు చొప్పున అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు దాడులు చేసి జరిమానా విధిస్తున్నా అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట పడడం లేదు. ఇటీవల జరిగిన తనిఖీల తర్వాత రోజు మట్టి తరలింపు మొదలుపెడుతున్నారని ప్రజలు, రైతులు వాపోతున్నారు. ఈ విషయం గోపాలపురం తహసీల్దార్ సాయిప్రసాద్, నీటి పారుదల శాఖ ఏఈ గోపీచంద్ వద్ద ప్రస్తావించగా కాలువ మట్టి, కొండల నుంచి గ్రావెల్ తవ్వకానికి ఎవరికి అనుమతులు లేవన్నారు. ఎవరైనా అక్రమ తవ్వి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పందేలకు స్థలమిచ్చినా నేరమే

**చాగల్లు :** సంప్రదాయబద్ధంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించుకోవాలని తహసీల్దార్ ఎం.మెరికమ్మ పేర్కొన్నారు. చాగల్లులో నిషేధిత జూదం, కోడిపందేలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. కోడి పందేల నిర్వాహకులకు స్థలాలు ఇచ్చినా నేరమే అవుతుందన్నారు. కోడి పందేలు, గుండాట తదితరాలు నిర్వహించినా, ప్రోత్సహించినా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎస్సై కె. నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## చెస్ టోర్నమెంట్‌లో లక్ష్మీప్రసన్నకు ప్రథమ స్థానం

**ఉండ్రాజవరం :** పాలకొల్లులో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ అండర్-7 విభాగంలో ఉండ్రాజవరం మండలం పాలంగికి చెందిన కరణం లక్ష్మీప్రసన్న ప్రథమ స్థానం సాధించినట్లు శిక్షకుడు ఐ.వి. సత్యనారాయణ మంగళవారం తెలిపారు. ఈ మేరకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని పొందినట్లు వివరించారు. ఒకటో తరగతి చదువుతున్న ఆ విద్యార్థిని సర్పంచి బి.శ్రీనివాసు, తెదేపా నాయకులు ఈడ్పుగంటి ఉదయ్‌కుమార్, చిడిపోతు సింహాచలం అభినందించారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**నల్లజర్ల :** సంక్రాంతి సందర్భంగా సంప్రదాయ క్రీడా పోటీలను నిర్వహించాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. తెలికిచెర్లలో ఎన్టీఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేత అన్నవరం జట్టుకు ఎమ్మెల్యే మంగళవారం ట్రోఫీ అందించి, రన్నర్స్‌గా నిలిచిన తాండవ జట్టు సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సంప్రదాయ క్రీడలైన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రికెట్ తదితర క్రీడలపై మక్కువ చూపాలన్నారు. తొలుత ఆయన క్రికెట్ ఆడి అక్కడ ఉన్న వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, సర్పంచి బండి చిట్టియ్య, అడపా నాగభూషణం, బాసంశెట్టి సత్తిపండు, రుద్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాన్ని మరిచి ప్రచారానికి నిధులు

**కొవ్వూరు పట్టణం, న్యూస్టుడే :** కార్మికుల సంక్షేమానికి పథకాలను అమలు చేయకుండా వాటి ప్రచారానికి కోట్లాది రూపాయలను ఖర్చు చేయడాన్ని ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం నిరసన చేపట్టి పరిపాలనాధికారి వినతిపత్రం అందించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య, గౌరవాధ్యక్షుడు మైగాపుల నాగేశ్వరరావు, జొన్నల రాంబాబు, మానికిరెడ్డి హరిబాబు, గోశాల శ్రీను, పలపాల సూర్య చంద్రరావు, జట్టు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రహదారి నిబంధనలతో ప్రమాదాలు దూరం

మాట్లాడుతున్న ఎంవీఐ వెంకటరమణ

**దేవరపల్లి :** రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఎంవీఐ వెంకటరమణ తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా దేవరపల్లిలోని శ్రీ విఘ్నేశ్వర లారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద మంగళవారం డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడపడం, శిరస్త్రాణం ధరించకుండా ద్విచక్రవాహనంపై ప్రయాణం చేయడం, చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్రహ్మణ్యం, ఎంవీఐలు ఎం.రవికుమార్, జి.రామ్ నారాయణ, ఏఎంవీఐ ప్రణీత్‌కుమార్, క్లైరం అప్పారావు, బళ్ల వెంకటరామారావు, బండి సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్లివిరిసిన సంక్రాంతి శోభ

**న్యూస్టుడే బృందం :** భోగి మంటలు, సంప్రదాయ వస్త్రధారణతో చిన్నారుల కోలాట నృత్యాలతో కొవ్వూరు పట్టణం, గ్రామీణంలో సంక్రాంతి శోభ వెల్లివిరిసింది. ● కొవ్వూరు ఐసీడీఎస్ కార్యాలయం, ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో నటరాజ్ డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో క్రీడ, రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఛైర్ పర్సన్ బావన రత్నకుమారి, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ● పెరవలిలో ముగ్గుల పోటీ విజేతలకు మంత్రి కందుల దుర్గేష్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు బహుమతులు అందించారు. ● తాడిపూడిలో సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబు ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి రూ.5 వేలు, రూ. 4 వేలు, రూ. 2 వేలు చొప్పున నగదు, మిగిలిన వారికి బహుమతులు అందించారు. ● దేవరపల్లిలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మండలస్థాయి ముగ్గుల పోటీల్లో యర్నగూడెం, యాదవోలు, దేవరపల్లికి చెందిన పేరూరి లత, సొంటెం గాయత్రి, సుతాపల్లి లక్ష్మీప్రసన్న ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి కూటమి నాయకులు బహుమతులు అందజేశారు. ● ఉండ్రాజవరంలో వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద, కె.సావరం, మోర్త, వడ్లూరు, వేలివెన్ను, సూర్యారావుపాలెం, పసలపూడి తదితర గ్రామాల్లో రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

కొవ్వూరు: సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే ముప్పిడి తదితరులు

తాడిపూడిలో ముగ్గులు వేస్తున్న మహిళలు

దేవరపల్లిలో బహుమతులు అందిస్తున్న కూటమి నాయకులు..

## విజయ గణపతికి చందు మొండేటి పూజలు

చందు దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే :** ప్రముఖ దర్శకుడు, వేములూరుకు చెందిన చందు మొండేటి భార్య, తల్లితండ్రులతో కలసి గ్రామంలోని శ్రీవిజయ గణపతి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశారు. వారికి ఆలయ కమిటీ జ్ఞాపికలు, ప్రసాదం అందించి ఘనంగా సత్కరించింది. కమిటీ ప్రతినిధులు, సంస్కారభారతి రాష్ట్ర అధ్యక్షుడు టీఎన్‌వీ రమణమూర్తి, తాడిమళ్ల విజయవాణి, దేవగుప్తాపు లక్ష్మణరావు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I **UPPULURI SATYA,** W/o Venkateswara Rao, D.No. 1-52/1, Vinayaka Temple Street, Markondapadu, W.G.Dt, A.P. 534301. I have changed my Name from **SATYA SANGULA** (Old Name) to **UPPULURI SATYA** (New Name). Henceforth I am being called as **UPPULURI SATYA** W/o Venkateswara Rao, for all purposes.



**శ్రీ గోలింగేశ్వర స్వామివారి దేవస్థానం నిడదవోలు**
**షాపు నెంబర్ 2, లైసెన్సు హక్కునకు**

**టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన తేదీ:28.01.2026 మధ్యాహ్నం 3.00 గం.లకు**

తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు టౌన్ & మండలంలో వేంచేసియున్న శ్రీ గోలింగేశ్వర స్వామి వారి దేవస్థానంనకు సంపూర్ణ హక్కు భుక్తములలో కలిగిన ఆలయంనకు ఆనుకొనియున్న షాప్ నెంబర్ 2లు 20X10 అడుగులు వేలం ది.28-01-2026 మధ్యహ్నం 3.00 గం.లకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షములో శ్రీ గోలింగేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ ప్రాంగణం నందు టెండర్ కం బహిరంగ వేలం పాట పెట్టబడును. పాట కాలపరిమితి నెలవారి అద్దె చెల్లింపు పద్ధతిపై ది.01-04-2026 నుండి 31-03-2029 వరకు (3 సం॥లు)

| వ. నెం. | వివరములు | లీజు కాలం | ధరావత్తు | పాట జరుగు సమయం, ప్రదేశం |
|---|---|---|---|---|
| 1 | షాపునెంబర్-2 | ది.01-04-2026 నుండి 31-03-2029 వరకు (3 సం॥లు) | 5000/- | ది.28-01-2026 3.00 గం.లకు శ్రీ గోలింగేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ ప్రాంగణం నందు |

**షరతులు:** వేలంపాట షరతులు, ఇతర వివరములకు దేవస్థానం కార్యాలయం వద్ద సంప్రదించవచ్చు మరియు కార్యనిర్వహణాధికారి వారి చరవాణికి ఫోన్ చేసి గాని తెలుసుకొనవచ్చును.

గ్రామం: నిడదవోలు, తేది: 10-01-2026. **ఎన్.సూర్యప్రకాశరావు,** సెల్ నెం. 94412 65809 కార్యనిర్వహణాధికారి

ఉండ్రాజవరంలో....

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఉండ్రాజవరం :** ఉండ్రాజవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని మంగళవారం నిర్వహించారు. ఉద్యో, ఉపాధి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి, సుమారు 27 ఏళ్ల తరువాత కలిసిన వారంతా తొలుత పరిచయం చేసుకున్నారు. అప్పట్లో తమకు చదువుచెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

**పెరవలి :** ఖండవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1996-97వ సంవత్సరం పదో తరగతి విద్యార్థులు మంగళవారం కలిసి సందడి చేశారు. తమకు చదువుకు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేయడానికి ఈ సందర్భంగా నిర్ణయించుకున్నారు.

పెరవలి మండలం ఖండవల్లిలో..

## ఏటిగట్టు మార్గం.. అధ్వానం

తాళ్లపూడి మండలంలోని ప్రక్కిలంక ఏటి గట్టు నుంచి గ్రామంలోకి వెళ్లే సీసీ రహదారి గుంతలతో అధ్వానంగా తయారైంది. రాత్రి వేళల్లో అటుగా రాకపోకలు సాగించే వారు గుంతల్లోపడి ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు పక్కన వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోవడంతో దుర్వాసనతో అటుగా రాకపోకలు సాగించే వారికి అవస్థలు తప్పడం లేదు. ఈ సమస్యను కార్యదర్శి నందిరాజు దృష్టికి తీసుకు వెళ్లగా రహదారికి మరమ్మతులు చేయించి, వ్యర్థాల తొలగింపునకు చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, తాళ్లపూడి

## పదిహేనేళ్లుగా ఇంతే

దేవరపల్లి మండలంలోని యర్నగూడెం-త్యాజంపూడి రహదారి గుంతలు పడి, రాళ్లు తేలడంతో అటుగా ప్రయాణమంటే వాహనదారులు హడలిపోయే పరిస్థితి ఏర్పడింది. యర్నగూడెం నుంచి నిడదవోలు వెళ్లడానికి కీలకమైన మార్గం కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సుమారు 15 ఏళ్ల నుంచి రోడ్డు అధ్వానస్థితిలో ఉండడంతో అవస్థలు పడుతున్నామని వాహనదారులు, స్థానిక రైతులు వాపోతున్నారు. రహదారి దుస్థితిని ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ విజయ్ దృష్టికి తీసుకెళ్లగా ఉన్నతాధికారులకు నివేదించామని, నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

## చేకూరి ఫౌండేషన్ చేయూత

**ఉండ్రాజవరం :** సంక్రాంతి సందర్భంగా వెలగదుర్రుకు చెందిన చేకూరి ఫౌండేషన్ ఛైర్మన్ చేకూరి సత్యనారాయణరాజు(ఎన్నారై) ఆర్థిక సహాయంతో గ్రామంలోని 250 మంది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మంగళవారం దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇందుకూరి కేశవరాజు, సుబ్బరాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కోడి పందేల బరులు ధ్వంసం

**నల్లజర్ల, నిడదవోలు :** మండలంలోని ప్రకాశరావుపాలెంలో కోడి పందేల నిర్వహనకు సిద్ధం చేసిన బరిని రెవెన్యూ, పోలీసులు మంగళవారం ధ్వంసం చేశారు. సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు, గుండాట, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాంబాబు, తహసీల్దార్ కృష్ణారావు ఈ సందర్భంగా హెచ్చరించారు. ● మండలంలోని పలు గ్రామాల్లో కోడి పందేల బరులు సిద్ధం చేస్తుండడంపై ఈనెల 13న 'ఈనాడు'లో 'వద్దన్నా.. బరి తెగింపే!' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి వాటిని ధ్వంసం చేయడంతో పాటు కోడి పందేలు, పేకాట, గుండాట వంటివి నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ ఆ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు నాగరాజు నాయక్, ఎస్సై బాలాజీ సుందరరావు, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెల్విన్ జోన్స్ జయంతి

**నిడదవోలు :** లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కొత్తపల్లి శ్రీరాములు కనకమ్మ లయన్స్ ఆడిటోరియంలో లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతిని మంగళవారం నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గారపాటి మోహన్, కోశాధికారి మట్టపర్తి చంద్రరావు, సభ్యులు పాల్గొన్నారు.

## కోడి కత్తులు, గుండాట సామగ్రి స్వాధీనం

**నల్లజర్ల :** తెలికిచెర్లలో మంగళవారం రాత్రి నాలుగు ఇళ్లలో తనిఖీలు చేసి 34 కోడి కత్తులు, 2 గుండాట బోర్డులు, 18 పాచికలు స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సైలు దుర్గాప్రసాద్, ఆంజనేయులు, శివ తెలిపారు.

## ఆటో అడ్డు తీయమన్నందుకు ఆర్టీసీ కండక్టర్‌పై దాడి

**నిడదవోలు :** రోడ్డుకు అడ్డుగా ఉన్న ఆటో తీయమన్నందుకు ఇద్దరు వ్యక్తులు నిడదవోలులో మంగళవారం రాత్రి ఆర్టీసీ కండక్టర్‌పై దాడికి పాల్పడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం నిడదవోలు డిపో ఆర్టీసీ బస్సు మంగళవారం రాత్రి రాజమహేంద్రవరం బయలుదేరుతుండగా రాజమహేంద్రవరం నుంచి మరో బస్సు నిడదవోలు డిపోకు వస్తోంది. ఆ సమయంలో డిపో సమీపంలో రహదారిపై ఆటో నిలిపి ఉండడంతో డ్రైవర్ హారన్ కొట్టారు. అయినా ఆటో తీయకపోవడంతో కండక్టర్ వర్ధనపు సుధీర్‌కుమార్(బన్ను) కిందకు దిగి రహదారిపై అడ్డు ఉన్న ఆటో తీయాలని సూచించడంతో వివాదం జరిగింది. అనంతరం కండక్టర్ బస్సు ఎక్కగా, వెనుక నుంచి ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆయనను కిందకు లాగి తీవ్రంగా కొట్టారు. బాధితుడు నిడదవోలు సామాజికాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## పండగకు ఇంటికొస్తూ అనంతలోకాలకు..

### రైలు నుంచి జారిపడి యువకుడి మృతి

**ఉండ్రాజవరం, న్యూస్‌టుడే:** మండలంలోని కాల్దరి రైల్వేస్టేషన్ పరిధిలో మంగళవారం రైలు నుంచి జారిపడి ఒండ్రు ప్రకాష్(28) అనే యువకుడు మృతి చెందాడు. ఆయనది నిడదవోలు మండలం సమిశ్రగూడెమని, కూలి పనులకు నెల్లూరు వెళ్లిన ఆయన సంక్రాంతి పండగకు సర్కారు ఎక్స్‌ప్రెస్‌లో వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని తణుకు రైల్వే పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## గాయపడి చికిత్స పొందుతూ...

**కొయ్యలగూడెం :** ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందినట్లు ఎస్సై వి.చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నల్లజర్ల మండలం పోతవరానికి చెందిన జాలాది రాకేశ్(19) ఈ నెల 9న చెల్లి, సోదరుడితో కలిసి ద్విచక్ర వాహనంపై జంగారెడ్డిగూడెం నుంచి వస్తూ ఆరిపాటి దిబ్బలు సమీపంలో ఆగి ఉన్న వ్యాన్‌ను వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా రాజమహేంద్రవరం తీసుకువెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం రాకేశ్‌ను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.


**శ్రద్ధాంజలి**

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలుకరిస్తూ, మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన కీ॥శే॥ నడింపల్లి వెంకట రామరాజు గారి మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ నడింపల్లి వెంకట రామరాజు గారు
మాజీ సర్పంచ్, సత్యవాడ
మరణం: 07-01-2026

తమ్ముడు: నడింపల్లి సుబ్బరాజు (బుల్లిరాజు) మరదలు: చంద్రావతి
తమ్ముడి కుమారులు:
నడింపల్లి ఆంజనేయరాజు (రవి) - జయసుభ
నడింపల్లి కిషోర్ - మాధవి
నడింపల్లి రమేష్‌రాజు - ఉమ
నడింపల్లి శ్రీనివాసరాజు - రాధిక
మనుమలు, మనుమరాండ్రు & కుటుంబసభ్యులు

పెద్దకార్యం: ది.17-01-2026 స్థిరవారం, ఉండ్రాజవరం మండలం, సత్యవాడ గ్రామంలో మా స్వగృహము నందు జరుగును.



**శ్రీ భద్రావతి సమేత భావనాఋషి మహోత్సవములు**

తాళ్ళపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ భద్రావతి సమేత భావనాఋషి మహోత్సవములు సందర్భంగా విచ్చేయు గ్రామ ఆడపడుచులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, భక్తులందరికీ ఇవే మా స్వాగత శుభాకాంక్షలు.

ది.17-01-2026 అంగరంగ వైభవంగా ప్రభ సంబరం జరుగును.

ది.20-01-2026 సాయంత్రం 6 గంటల నుండి భావనాఋషి గుడి వద్ద అన్న సంతర్పణ జరుగును.

VSN MALL — ప్రొ॥ వుడతా రామకృష్ణ, మెయిన్‌రోడ్, తాళ్ళపూడి, Ph: (08813) 296 296, 9492 396 396

నీలి సూర్యనారాయణ & సన్ — నీలి శ్రీనివాస్, తాళ్ళపూడి, సెల్: 90004 07579

మేరేటి శేషు & సన్స్ — ధనలక్ష్మి జ్యూయలర్స్, తాళ్ళపూడి

వుడతా ఆంజనేయ & సన్స్ — రామకృష్ణ & నారాయణ, తాళ్ళపూడి, సెల్: 99496 28019

శ్రీ వరలక్ష్మి జ్యూయలర్స్ — ప్రొ॥ వుడతా వీరేంద్రకుమార్, తాళ్ళపూడి, సెల్: 94401 19317

శ్రీ గురుదత్తా ఏజెన్సీ (ITC డిస్ట్రిబ్యూటర్) — ప్రొ॥ నందం బాబి, తాళ్ళపూడి, సెల్: 99492 55513



**శ్రద్ధాంజలి**



నిష్కల్మష హృదయం, ఉన్నత వ్యక్తిత్వంతో మీ జీవనం మాకు ఆదర్శం, స్ఫూర్తిదాయకం. మీ మరణం మాకు తీరని లోటు. మీ ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ గొట్టిపాటి శంకర సుబ్రహ్మణ్యేశ్వరరావు గారు
వశిష్ట స్కూల్, వాడపల్లి
23-05-1941 05-01-2026

భార్య: స్వరాజ్యలక్ష్మి (లేటు)
కుమారుడు - కోడలు: శ్రీరామకృష్ణ - పద్మలత
కుమార్తెలు - అల్లుళ్ళు: డా॥ శ్రీబాల-డా॥ బి.ఆర్.ఆర్.ఎ.ప్రసాద్, శ్రీప్రభ - వసంత్ మోహన్
మనుమలు, మనుమరాండ్రు: సాత్విక - రాజా రమేష్, ఆదర్శ-విజయమోహన్, తబిత, అభినవ్, అయాన్, స్వాంతన, వినూత్న

పెద్దకార్యం: ది.17-01-2026, శనివారం, కొవ్వూరు మండలం, వాడపల్లి వశిష్ట స్కూల్ వద్ద జరుపబడును. సెల్: 94411 02192


(c) eenadu

# మండపేట

**• మండపేట • అనపర్తి**

## గనిపోతురాజు జాతరకు ఏర్పాట్లు పూర్తి

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే. మండపేట మండలం కేశవరం గ్రామంలో ప్రసిద్ధిచెందిన గనిపోతురాజు స్వామివారి జాతర మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్టు ఆలయ ఈవో ఉండమట్ల రాజేష్ చెప్పారు. మండపేట గ్రామీణ సీఐ పి.దొరరాజు, ఎస్సై వి.కిషోర్ మంగళవారం కమిటీ సభ్యులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈనెల 16న జాతర, 17న తీర్థ మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు బారికేడ్లు ఏర్పాటు చేశామని ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఆళ్ల రాజుబాబు, తెదేపా మండల అధ్యక్షుడు కర్రి తాతారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి కార్మికులకు దుస్తులు, చీరలు అందజేత

మండపేట: మండపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే 20 మంది కార్మికులకు దుస్తులు, చీరలు, దుప్పట్లు, అయిదు కిలోల బియ్యం పంపిణీచేశారు. అంతకు ముందు లయన్స్ క్లబ్ కార్యాలయం వద్ద 150 మంది పేదలకు దుప్పట్లు, చీరలు అందించారు. అధ్యక్షుడు బి.సత్యనారాయణ, చెన్నా రాంబాబు, కురసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులకు పదోన్నతి

మండపేట, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లో పనిచేస్తున్న పలువురికి పదోన్నతులు, బదిలీలు కల్పించారు. మండపేట మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దంటు శ్రీనివాస్‌ని సచివాలయ మేనేజరుగా నియమిస్తూ మున్సిపల్ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీచేసింది. మున్సిపల్ ఆర్ఐగా పనిచేస్తున్న అందే శ్రీనివాస్‌కు రెవెన్యూ ఆఫీసర్‌గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందాయి. ఈయన రామచంద్రపురం మున్సిపాలిటీకి పదోన్నతితో బదిలీపై వెళ్లారు. సీనియర్ అసిస్టెంట్ ఉప్పల శ్రీనివాస్ నెల్లిమర్ల మున్సిపాలిటీ మేనేజరుగా పదోన్నతిపై వెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు, అధికారులు వారిని అభినందించారు.

## సుపరిపాలన అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే

పారిశుద్ధ్య కార్మికురాలికి వస్త్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమాల్ని మేళవించి సుపరిపాలన అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని మంగళవారం అనపర్తి పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు ఆయన నూతన వస్త్రాలు, మిఠాయిలు, నిత్యావసర వస్తువులు అందించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట: నల్లమిల్లి

**అనపర్తి గ్రామీణం:** వైద్య, ఆరోగ్య రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చెప్పారు. రామవరంలో రూ.20 లక్షలతో నిర్మించే ప్రభుత్వ హోమియో వైద్యశాల భవన నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, తహసీల్దారు అనీల్‌కుమార్, డా.దివ్య, రైస్‌మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, కూటమి నాయకులు సురేష్‌రెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల వేడుక
## అనుబంధాల వీచిక

సంక్రాంతి ముగ్గుల పోటీల్లో మహిళ

మండపేట, న్యూస్‌టుడే: తెలుగు ప్రజల సంప్రదాయ పండుగ సంక్రాంతి వచ్చిందంటే మూడు రోజుల పాటు సందడే. స్వగ్రామానికి ఎంత దూరంలో ఉన్నా.. వ్యయప్రయాసలకోర్చి సొంత ఊళ్లకు చేరుకోవాల్సిందే. మూడు రోజుల పాటు జరిగే పండుగలో రోజుకొక ప్రత్యేకత ఉంది. భోగి పండగంటే వెచ్చని మంటతో పాటు కొత్త దుస్తులు, పిండి వంటలు ఉండాల్సిందే. అయితే ఎవరూలేని అనాథలు, పేదరికంలో ఉన్నవారి కోసం కొన్ని స్వచ్ఛంద సంస్థలు దుస్తులు, చీరలు, దుప్పట్లు అందించడానికి ఏర్పాట్లు చేసుకున్నాయి. పట్టణానికి చెందిన యువకులు 46 ఏళ్ల క్రితం స్థాపించిన యువజన సేవా సంస్థ నేటికీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ ద్వారా ఏటా 1500 మందికి దుప్పట్లు, చీరలు అందించనున్నారు. సంస్థ పేరిట నిర్వహించే కార్యక్రమాల్లో వ్యక్తుల పేర్లు ఎక్కడా వెల్లడించరు. రెండో రోజు పట్టణంలోని పాపమ్మ పేరంటాళ్లు తీర్థం ఘనంగా నిర్వహిస్తారు. స్థానిక ఏడిదరోడ్డులోని పేరంటాళ్లమ్మ గుడిలో అమ్మవారు సర్పరూపం దాల్చి పుట్టలోకి వెళ్లడంతో పుట్టపై మందిరం ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. కొప్పిరెడ్డి వారి ఆడపడుచు పేరంటాళ్లమ్మకు పుట్టింటి నుంచి సంక్రాంతి రోజున సారె సమర్పిస్తారు. మేతాళాలు, బాణసంచా కాల్పులతో కావెళ్లతో అమ్మవారి సన్నిధిలో ఉంచుతారు. ఈ సందర్భంగా జరిగే తీర్థానికి పరిసర గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. కనుమ రోజు మాంసాహార ప్రియులకు వివిధ రకాల వంటలు చేసి వడ్డిస్తారు. ఈ మూడు రోజుల పాటు బంధువులతో కలిసి సినిమాలు, సందర్శనీయ ప్రదేశాలు, ఆలయాలకు వెళ్లి ఆనందగా గడుపుతారు. వీటితో పాటు కోడిపందేలు, గుండాట జూద క్రీడల్లో ఎక్కువ మంది ఉత్సాహంగా పాల్గొంటారు.

### భోగిమంటకు సన్నద్ధం

**మండపేట:** భోగి పండుగ సందర్భంగా పట్టణంలోని పలు కూడళ్లలో బుధవారం వేకువజామునే మంట వేసేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. చిన్నాచితకా చెట్లతో పాటు భారీ వృక్షాల మొదళ్లు, దుంగలు తెచ్చి కూడళ్లలో, ఆలయాల వద్ద సిద్ధంగా ఉంచారు. తెల్లవారుజామునే ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్నిప్రతిష్ఠ చేయనున్నారు. అనంతరం పిల్లలు, పెద్దలు పిడకలతో తయారుచేసిన దండలు అందులో వేసి చుట్టూ చేరనున్నారు.

## నేటి నుంచి సంక్రాంతి షటిల్ టోర్నమెంట్

మండపేట, న్యూస్‌టుడే: భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా బుధ, గురు, శుక్రవారాల్లో మండపేట పట్టణంలోని బాలబాలికలకు షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తామని కార్యక్రమ నిర్వాహకులు వంక రాంబాబు, గెడా శ్రీనివాస్ తెలిపారు. కృష్ణకల్యాణినగర్‌లోని సుజి అపార్టుమెంట్ ఆవరణలో బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పోటీలు జరుగుతాయని, 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చని కోరారు. పట్టణ పరిధిలోని 15 జట్లు పాల్గొంటున్నట్లు వివరించారు.

## 52 ఏళ్ల స్నేహ సుగంధం

రంగంపేటలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

రంగంపేట: రంగంపేటలోని వుండవిల్లి సత్యనారాయణ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన స్నేహితులు 52 ఏళ్ల తర్వాత కలిసి సందడి చేశారు. పాఠశాలలో 1973-74 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు ప్రస్తుతం వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో కొనసాగి ప్రస్తుతం విశ్రాంత జీవితం గడుపుతున్నారు. వీరిలో కొందరు ఒకే వేదికపైకి చేరి ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కొద్దిసేపు సరదాగా గడిపారు.

## పిచ్చుకలు రావాలి.. కంకులు తరగాలి

గ్రామీణ ప్రాంతాల్లో తొలి పంటచేతికి అందిన వెంటనే వరికంకులను గుత్తులుగా కట్టి ఇళ్ల ముంగిట్లో వేలాడదీయడం సంప్రదాయంగా వస్తోంది. వరిచేలలో పురుగులను తిని పంటను రక్షిస్తున్న పక్షులకు కృతజ్ఞతగా వీటిని గుత్తులుగా కట్టి ఆహారంగా అందిస్తున్నారు. వీటిని తినేందుకు వచ్చే పక్షులు, పిచ్చుకలు చేసే సందడితో ఇంటి వాతావరణం ఆహ్లాదంగా మారుతోందని గృహస్థులు చెబుతున్నారు. కొంత మంది వీటికి సమీపంలోనే నీటి వసతి కూడా కల్పిస్తున్నారు. మండపేట పట్టణానికి చెందిన పండ్ల వ్యాపారి మల్లిబాబు వరికంకులతో గుత్తులు సిద్ధం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మండపేట

## తెదేపాలో చేరిన వైకాపా నాయకులు

తెదేపాలో చేరిన వారితో మనోజ్‌రెడ్డి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి మండలం కుతుకులూరు గ్రామానికి చెందిన పలువురు వైకాపా నాయకులు మంగళవారం తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. రామవరంలో వైకాపా గ్రామ అధ్యక్షుడు కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, మాజీ ఉపసర్పంచి పడాల శ్రీనివాసరెడ్డి తదితరులు తెదేపాలో చేరారు. వీరికి తెదేపా నేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

**క్రీడలతో మానసికోల్లాసం..: అనపర్తి గ్రామీణం:** క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసం కలిగిస్తాయని తెదేపా నేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి అన్నారు. అనపర్తి శ్రీరామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో అనపర్తి క్రికెట్ లీగ్ (ఏసీఎల్) టోర్నమెంట్‌ను మంగళవారం తూర్పు డెల్టా కమిటీ వైస్ ఛైర్మన్ తమలంపూడి సుధాకర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.

## కాలువలో లారీ బోల్తా

రంగంపేట: రంగంపేట మండలం పెదరాయవరం సమీపంలోని ఏడీబీరోడ్డులో లోడు లారీ బోల్తా పడింది. వెంకటాపురం రోడ్డులోని రైస్‌మిల్లుకి వెళ్లే ప్రయత్నంలో అంతర్గత రోడ్డులోకి చేరుతూ ప్రమాదానికి గురైంది. ఆ రోడ్డు ఇరుకుగా ఉండడంతో డ్రైవర్ హ్యాండ్ బ్రేక్ వేసి కిందకు దిగారు. అది సరిగా పనిచేయకపోవడంతో ఆగిన లారీ నెమ్మదిగా ముందుకు కదిలి పక్కనే ఉన్న కాలువలోకి బోల్తా పడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.

**బిక్కవోలులో బస్సును ఢీకొట్టిన లారీ..: బిక్కవోలు:** బలభద్రపురం ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాలు సమీపంలో మంగళవారం ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. కాకినాడ డిపోనకు చెందిన బస్సు రాజమహేంద్రవరం నుంచి కాకినాడ వెళుతుండగా ఫంక్షన్ హాలు వద్ద దిగేవారి కోసం బస్సుని ఓ పక్కన ఆపారు. అదే సమయంలో వెనుకగా వచ్చిన లారీ ఢీకొంది. ఈ ఘటనతో బస్సులో ఉన్న దాదాపు 70 మంది ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని కండక్టర్ చెప్పారు.

**కోడిపందేల శిబిరంపై దాడి: బిక్కవోలు:** ఆరికిరేవుల పంచాయతీ కార్యాలయం సమీపంలో కోడిపందేలు కాస్తున్న ముగ్గురు వ్యక్తుల్ని మంగళవారం అరెస్టు చేసినట్టు ఎస్సై రవిచంద్రకుమార్ తెలిపారు. స్థానికంగా అందిన సమాచారంతో సిబ్బందితో కలిసి వెళ్లి శిబిరంపై దాడిచేసి నాలుగు కోళ్లు, రెండు కత్తులు, రూ.1240 నగదు స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న బీవోబీ ఆర్ఎం భాస్కర్

## ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

రాయవరం, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకుని బ్యాంక్ ఆఫ్ బరోడా చెల్లూరు శాఖ ఆధ్వర్యంలో డ్వాక్రా సభ్యులకు మంగళవారం రంగవల్లుల పోటీ నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణంలో 200 మంది స్వయం శక్తి సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. విజేతలకు బీవోబీ రాజమహేంద్రవరం ప్రాంతీయ అధికారి భాస్కర్, బీఎం చంద్రశేఖర్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యానిమేటర్ల సంఘం నాయకురాలు ఎం.శ్రీదేవి, మాజీ వైస్ ఎంపీపీ దేవు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందేల బరులు సిద్ధం

గొల్లపుంతలో సిద్ధమవుతున్న కోడిపందేల బరులు

మండపేట, న్యూస్‌టుడే: మండపేట శివారు ప్రాంతాల్లో కోడిపందేల నిర్వహణకు బరులు సిద్ధమయ్యాయి. ఇప్పటికే పోలీసులు హెచ్చరికలు జారీచేసినా ముందస్తుగా ఏర్పాటుచేసిన బరులను రెవెన్యూ అధికారులు సిబ్బందితో కలిసి తొలగించారు. భోగిపండగ ఆసన్నమవడంతో ఈ మూడు రోజుల పాటు ఎవరూ పట్టించుకోరనే ఉద్దేశంతో నిర్వాహకులు మళ్లీ బరుల్లోకి దిగి పోటీలకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

## వారాహిమాతకు ప్రత్యేక పూజలు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం జి.మామిడాడ మణికంఠ ఆలయంలో కొలువైన వారాహిమాతకు మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, విశేష పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు అమ్మవారి సహస్రనామ పారాయణ చేశారు. ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు.

ప్రత్యేక అలంకరణలో జి.మామిడాడలోని వారాహిమాత

## గృహ నిర్మాణాల్లో ఉగాది లక్ష్యం సాధించాలి

ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో చర్చిస్తున్న అధికారులు

బిక్కవోలు, న్యూస్‌టుడే: గృహ నిర్మాణ శాఖ ఉగాది నాటికి లక్ష్యంగా నిర్ణయించిన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని గృహ నిర్మాణ సంస్థ పీడీ నాతి బుజ్జి చెప్పారు. ఎంపీపీ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం ఆమె సమావేశం నిర్వహించారు. మండలంలో ఉగాదికి 1,193 గృహాలు పూర్తిచేయాలన్నది లక్ష్యం కాగా సుదూరంలో ఉన్నామని ఆమె అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు లక్ష్యాలు నిర్దేశించారు. బిక్కవోలు మండల లక్ష్యంలో బిక్కవోలు, బలభద్రపురం గ్రామాలపై దృష్టిసారించాలని సూచించారు. ఈఈ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఈనెలాఖరుకు 30 శాతం లక్ష్యం సాధించాలని చెప్పారు. సమావేశంలో డీఈఈ వనమయ్య, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


అనపర్తి శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామివారి
తిరువాభరణ మహోత్సవ శుభాకాంక్షలు

"అయ్యప్ప భక్తులు" శ్రీ నల్లమిల్లి సూర్యభాస్కరరెడ్డి (గురుస్వామి) గారు, అనపర్తి

మాకు అత్యంత ఆత్మీయ సన్నిహితులు, మా శ్రేయస్సు కోరుకొనే మంచిమనిషి శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామివారి ప్రియ భక్తుడు, గత 26 సం॥రాలుగా శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామివారి మాలధారణ వేస్తూ స్వామివార్కి ఆధ్యాత్మికంగావిశిష్టసేవలు అందిస్తూ "గురుస్వామి"గా పేరుపొందిన శ్రీ నల్లమిల్లి సూర్యభాస్కరరెడ్డి (గురుస్వామి) గారు నేడు శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామివారి తిరువాభరణాలు మ॥ 2 గం॥ నుండి అనపర్తి గ్రామ పురవీధుల మీదుగా గ్రామ సందర్శనం చేసి శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామిగుడి వద్దకు ఊరేగింపు అత్యంత వైభవంగా జరుగును. ఈ శుభసందర్భంగా వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు. వారికి స్వామివారి అనుగ్రహ ప్రాప్తి పొందాలని ఆకాంక్షిస్తూ, భక్తజనావళి యావన్మందికీ ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం.

భార్య: శ్రీమతి మంగయ్యమ్మ

కుమారుడు: వెంకట కృష్ణారెడ్డి, B.Tech. కోడలు: సిరి మహాలక్ష్మి, MBA
కుమార్తె: సత్తి విజయలక్ష్మి అల్లుడు: శ్రీమన్నారాయణరెడ్డి మనుమరాలు: హస్వికరెడ్డి

అక్కలు:
చిన్నం సీతామహాలక్ష్మి - సూర్యనారాయణరెడ్డి
సత్తి మణికుమారి - రామకృష్ణారెడ్డి
పడాల వరలక్ష్మి - వీర్రాఘవరెడ్డి

మేనల్లుడు:
చిన్నం శ్రీనివాసరెడ్డి - లక్ష్మి మైత్రేయి
చిన్నం శ్రీమాన్ సాత్విక్‌రెడ్డి

మేనల్లుడు:
సత్తి వీరవెంకట సత్యనారాయణరెడ్డి- సువర్ణ
సత్తి శివరామకృష్ణారెడ్డి, సత్తి వినయవిహారిక

మేనల్లుడు:
పడాల వెంకట శివకృష్ణారెడ్డి - అలేఖ్య
పడాల విహాన్‌రెడ్డి

మేనకోడలు:
వెలగల లక్ష్మీకుమారి - వెంకట రామకృష్ణారెడ్డి
పడాల లక్ష్మీప్రభ - సుధీర్‌రెడ్డి
వెలగల సాయిభాస్కర్

వియ్యంకులు: / వియ్యపురాలు:
సత్తి సూర్యనారాయణరెడ్డి - అరుణ
సత్తి వెంకటరెడ్డి - నాగలక్ష్మి

మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

పడాల సత్తిరెడ్డి (రాజుగురుస్వామి)
ఛైర్మన్: అయ్యప్పస్వామి దేవస్థానం అన్నదాన కమిటీ
పడాల వెంకటరెడ్డి (వేణు)
అనపర్తి, సెల్: 97019 99933

NCR ఫ్యామిలీ
NCR కాంప్లెక్స్
అనపర్తి, సెల్: 94401 76122

సూర్యశ్రీ రైస్‌మిల్లు, కొప్పవరం
మే॥పా॥ పోతంశెట్టి విశ్వనాథరెడ్డి (ఈశ్వరరెడ్డి), సెల్: 8885 225 225
పద్మశ్రీ రైస్‌మిల్లు, దుప్పలపూడి
మే॥పా॥ పోతంశెట్టి గంగిరెడ్డి (బుజ్జి), సెల్: 98499 28489

శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం కమిటీ, అనపర్తి

తమలంపూడి రామారెడ్డి (గురుస్వామి)
సెల్: 98494 18669
తమలంపూడి చిన్నారెడ్డి, సెల్: 98495 33667
అనపర్తి

కర్రి సత్యనారాయణరెడ్డి
(మిలట్రీరెడ్డి), అనపర్తి

పద్మశ్రీ రైస్‌మిల్లు
దుప్పలపూడి
షణ్ముఖశ్రీ ఏజెన్సీస్
అనపర్తి
GVLN REDDY (చిన్నబ్బు)

సత్తి వెంకటరెడ్డి
శ్యామల ఎంటర్‌ప్రైజెస్
సెల్: 98494 79880

విజయ సాయి ట్రేడర్స్
నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి
అనపర్తి
సెల్: 94401 76559

మేడపాటి చెల్లారెడ్డి
లక్ష్మీప్రసన్న హెడ్డాఫీసు, కొత్తూరు రోడ్, అనపర్తి
సెల్: 98491 36455

తేతల వెంకటరెడ్డి (తాపీమేస్త్రి)
(కొండారెడ్డి గారి శ్రీను)
అనపర్తి

కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను)
అనపర్తి మండల తెదేపా అధ్యక్షులు
అనపర్తి PACS ఛైర్‌పర్సన్
సెల్: 91103 25327

తమలంపూడి అమ్మిరెడ్డి
అనపర్తి, సెల్: 93916 73999

తుమ్మా సత్తిబాబు
శ్రీమతి రాజేశ్వరి
MPTC-1, అనపర్తి

శ్రీ గణపతి సరస్వతి సహిత శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి దేవి ఆలయం
లక్ష్మీదేవి ఆలయ కమిటీ, అనపర్తి

మేడపాటి శ్రీనివాసరెడ్డి
(అద్దాల శ్రీను)
విజయలక్ష్మి ఫైనాన్స్, అనపర్తి కొత్తూరు

శ్రీ అయ్యప్ప కేబుల్ నెట్‌వర్క్
పడాల శ్రీనివాసరెడ్డి, పీరారామచంద్రపురం
సెల్: 98495 78392

చిర్ల వెంకటరెడ్డి
(గురుస్వామి), ధరణికోట, అనపర్తి

MNR విద్యాసంస్థలు
అనపర్తి

చిర్ల శ్రీదేవి
దస్తావేజు లేఖరు, బిందుల భీమరాజు గారి వీధి, అనపర్తి, సెల్: 99491 12690

G.K.రెడ్డి
ధరణికోట సంపత్ వినాయకుని గుడి వీధి, అనపర్తి, సెల్: 92929 05999

కోనాల సత్యనారాయణరెడ్డి
(సక్కు), 98493 91136
పడాల సురేష్‌రెడ్డి, 99491 48999, అనపర్తి

శ్రీ శ్రీనివాస జ్యూయలర్స్
మెయిన్‌రోడ్, అనపర్తి

కర్రి సాంబశివారెడ్డి
(గురుస్వామి)
అనపర్తి, సెల్: 98495 48354

గాలుగూరి ధర్మారెడ్డి
(బీరువాలు కంపెనీ)
అనపర్తి, సెల్: 98491 83399

నల్లమిల్లి కోటిరెడ్డి ILTD
N.V.సందీప్‌రెడ్డి
అనపర్తి, సెల్: 99593 55678

శ్రీ వెంకటేశ్వర రైస్‌స్టోర్స్, అనపర్తి
సత్తి వెంకటరెడ్డి,
కర్రి వీరవెంకట సత్యనారాయణరెడ్డి

కర్రి నీలకంఠారెడ్డి
అనపర్తి

శ్రీమన్నారాయణ మెడికల్ & జనరల్ స్టోర్స్
శ్రీమన్నారాయణ ఘుమార్ట్, అనపర్తి

పోతంశెట్టి రామారెడ్డి
పోతంశెట్టి అనంత వెంకటేశ్వరరెడ్డి
ధరణికోట వీధి, అనపర్తి


(c) eenadu

ఈనాడు కర్ణాటక

బుధవారం జనవరి 14, 2026




# బాష్ ప్రాంగణంలో ఫ్రెడ్రిక్ సందడి

ఫ్రెడ్రిక్ మెర్జ్‌ను ఆహ్వానిస్తున్న మంత్రి ఎంబి పాటిల్ తదితరులు

**ఈనాడు, బెంగళూరు :** భారత పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ మంగళవారం బెంగళూరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జర్మనీ టెక్ దిగ్గజ సంస్థ బాష్ ఇండియా, భారతీయ విజ్ఞాన సంస్థలను సందర్శించారు. బోష్ గ్రూప్ ఇండియా అధ్యక్షుడు ముద్లాపూర్ గురుప్రసాద్ ఫ్రెడ్రిక్‌కు స్వాగతం పలికారు. బాష్ సంస్థ తయారు చేసిన హైడ్రోజన్ ఇంటర్నల్ కంబ్యూషన్ ఇంజిన్ (హెచ్2ఐసీఈ) ట్రక్ పనితీరును పరిశీలించిన ఫ్రెడ్రిక్ అనంతరం ఇక్కడి ఏఐ షీల్డ్, ఏఐ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ వ్యవస్థలను పరిశీలించారు. ఫ్రెడ్రిక్ పర్యటన కేవలం బాష్ సాంకేతికతల పరిశీలన కోసం కాకుండా భారత్, జర్మనీ దేశాల భాగస్వామ్యాల ప్రగతికి అద్దం పట్టిందని గురుప్రసాద్ తెలిపారు. భారత రవాణా, ఉత్పాదన, నవ్యాలోచనల ప్రగతిలో జర్మనీ సంస్థల భాగస్వామ్యం కీలకంగా మారిందన్నారు. అనంతరం బెంగళూరులోని ఐఐఎస్‌సీ ఆవరణను సందర్శించిన ఫ్రెడ్రిక్ ఇక్కడి సెంటర్ ఫర్ నానో సైన్స్ ఇంజినీరింగ్‌లో ఆధునిక ఆవిష్కరణలపై ఆరా తీశారు. ఈ పర్యటన కోసం బెంగళూరుకు చేరుకున్న ఫ్రెడ్రిక్ మెర్జ్‌కు కర్ణాటక భారీ పరిశ్రమలు, వాణిజ్య మంత్రి ఎంబి.పాటిల్ స్వాగతం పలికారు.



బాష్ ఆవరణలో ఫ్రెడ్రిక్ మెర్జ్, ఎం.గురుప్రసాద్ తదితరులు

## మంచి మాటలు చెబితే.. పొడిచేసిన కుమారుడు

**బెళగావి, న్యూస్‌టుడే :** చక్కని నడవడిక ఉంటేనే అందరూ మెచ్చుకుంటారని మనవళ్లకు తన తండ్రి హితవు చెప్పడం విజయ్ ఏణగిమఠ (40)కు రుచించలేదు. పిల్లలను ఆడించమని చెబితే వాళ్లకు నీతి పాఠాలు చెబుతావా అని మంగళవారం గొడవకు దిగాడు. ఒక దశలో సహనాన్ని కోల్పోయి కత్తితో తండ్రిపై దాడి చేశారు. కొడుకు దాడిలో బసవయ్య ఏణగిమఠ (62) తీవ్రంగా గాయపడ్డారు. బాధితుడ్ని చికిత్స కోసం బిమ్స్‌లో చేర్పించగా, ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. హత్యాయత్నం కింద విజయ్‌ను బైలహొంగల ఠాణా పోలీసులు అరెస్టు చేశారు.

## చిరువ్యాపారి దారుణహత్య

**బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే :** పదవీవిరమణ చేసిన ఏఎస్ఐ కుమారుడు సబీర్ (29) సోమవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటన బండేపాళ్య పోలీసుఠాణా పరిధిలో దిగ్భ్రాంతికి గురిచేసింది. హోసూరు రోడ్డులో పాత సామాన్ల వ్యాపారం చేస్తున్న సబీర్ ఆటోలో ఇంటికి వెళ్తున్న సమయంలో మంగమ్మనపాళ్య వద్ద ఎనిమిది మంది అడ్డగించారు. కత్తులతో దాడి చేసి హత్య చేసి పరారయ్యారు. పాతకక్షలే హత్యకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

## నైజీరియన్లకు కటకటాలు

**బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే :** వీసా గడువు ముగిసినా అక్రమంగా నగరంలోనే ఉంటోన్న ఇద్దరు నైజీరియన్లను పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. డోనారో, ఇమ్మాన్యుయేల్ అనే ఆ ఇద్దరినీ జిగణీ పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థి వీసాపై 2016లో వారిక్కడికి వచ్చారు. గడువు ముగిసినా తిరిగి వెళ్లకుండా బాణసవాడి, కె.ఆర్.పురం తదితర ప్రాంతాల్లో కాలం వెళ్లదీస్తూ మూడునెలల కిందటే జిగణిలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నట్లు గుర్తించారు.

# రాజకీయ సంక్రమణం

- రాచనగరిలో ముచ్చట్లు
- రాహుల్‌తో సిద్ధు, డీకే భేటీ



రాహుల్‌కు స్వాగతం పలుకుతున్న సిద్ధరామయ్య, డీకే శివకుమార్ తదితరులు

**ఈనాడు, మైసూరు :** కాంగ్రెస్‌లో రాజకీయాలు సంక్రాంతి పండుగ ముందు వేగం పుంజుకున్నాయి. ఏ క్షణంలోనైనా దిల్లీ నుంచి పిలుపు, ఆపై రాజకీయాలు కీలక మలుపు తిరుగుతాయని సిద్ధు, డీకే శిబిరంలోని నేతలు అంచనా వేస్తుండగా పార్టీ అగ్రనేత, లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ మంగళవారం మైసూరు రాకతో ఆసక్తి రెట్టింపైంది. పార్టీ, వ్యక్తిగత పర్యటన నిమిత్తం తమిళనాడుకు వెళ్తూ మధ్యలో మైసూరు విమానాశ్రయంలో దిగిన రాహుల్‌గాంధీ.. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇతర నేతలతో కాసేపు మాట్లాడారు. తమిళనాడుకు వెళ్తూ, తిరిగి వస్తూ ఓ పదేసి నిమిషాల పాటు రాష్ట్ర నేతలతో ముచ్చటించటంతో పార్టీలో ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ కాసేపు రాహుల్‌తో ఏం మాట్లాడారో అధికారికంగా బహిర్గతం కాకున్నా చాలా రోజుల తర్వాత పార్టీ అగ్రనేతతో మాట్లాడే అవకాశం దక్కటంతో అధికార పంపిణీ వ్యవహారంపై ప్రస్తావించేందుకు సిద్ధు, డీకే ప్రయత్నించారని సమాచారం.

### కీలక చర్చలే!

గత నవంబరు 20తో సిద్ధరామయ్య సర్కారుకు రెండున్నరేళ్ల గడువు ముగిసింది. ఆపై రాష్ట్ర రాజకీయాల్లో అలజడి రేగింది. సిద్ధు, డీకే మద్దతుదారులు అదే పనిగా దిల్లీకి వెళ్లి రావటం, బృందాల వారీగా హస్తినలో సమావేశమవటం పార్టీలో ఉత్కంఠను రేకెత్తించింది. మధ్యలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు దిల్లీకి వెళ్లినా వీరంతా ఏఐసీసీ అగ్రనేతలతో ఏకకాలంలో చర్చించింది లేదు. బిహార్ ఎన్నికలు, ఆపై విదేశీ పర్యటన కారణంగా రాహుల్ గాంధీ ఎవరికీ అందుబాటులోకి రాలేదు. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చినా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులతో ప్రత్యేక భేటీకి అవకాశం ఇవ్వలేదు. రాష్ట్ర రాజకీయాలపై తన అభిప్రాయాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో వినిమయం చేసినా అది నిర్ణయాత్మకంగా పరిణమించలేదు. మధ్యలో పార్టీ వ్యవస్థాపక కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇక్కడి రాజకీయాలపై సోనియాగాంధీతో ఓసారి చర్చించామని చెప్పినా ఆ చర్చల ముఖ్యాంశాలు బయటపడలేదు. ఆపై అల్పాహార భేటీ, శీతాకాల సమావేశాలు, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సుదీర్ఘకాల సీఎం మైలురాయి దాటడం.. చకచకా సాగిపోయాయి. ఇక చర్చించాల్సింది నాయకత్వ మార్పు గురించే అంటుండగానే రాహుల్‌గాంధీ మైసూరుకు రావటంతో ఆయనతో మాట్లాడేందుకు నేతలు పోటీపడ్డారు. అంతకు కొద్దిగంటల ముందు బెంగళూరులోని డీకే ఇంటికి హోం మంత్రి జి.పరమేశ్వర్, ప్రియాంక్ ఖర్గే వచ్చి చర్చించి వెళ్లడం ఆసక్తికరమే. మైసూరు విమానాశ్రయంలో రాహుల్‌తో కాసేపు ఏకాంతంగా మాట్లాడినా ఆ కొద్ది సేపట్లో తన అభిప్రాయాన్ని డీకే స్పష్టపరిచినట్లు తెలుస్తోంది. రాహుల్‌తో భేటీ తర్వాత డీకే మౌనంగా ఉండటం ఆసక్తిగొలిపే పరిణామం.

రాహుల్‌తో విడిగా ముచ్చటిస్తున్న డీకే

డీకే ఇంట్లో పరమేశ్వర్ చర్చలు

### అంతా మర్యాద కోసమే..

రాహుల్‌గాంధీతో మర్యాదపూర్వక భేటీ తప్ప రాజకీయాలేవీ మాట్లాడలేదని సిద్ధరామయ్య మైసూరులో చెప్పారు. అందరూ ఊహిస్తున్నట్లు ప్రస్తుతం అధికార పంపిణీ చర్చ లేనేలేదన్నారు. ఇదంతా మాధ్యమాలు సృష్టించిందేనన్నారు. 'ఏదైనా ముఖ్య విషయం ఉంటే అధిష్ఠానం నుంచి సమాచారం అందుతుంది. వారి నిర్ణయమే కీలకం. అధిష్ఠానం, మేము, ఎమ్మెల్యేలు ఎవరూ మాట్లాడకున్నా మాధ్యమాలే కథనాలు సృష్టిస్తున్నాయి' అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. 'నాకు, డీకే మధ్య ఎలాంటి సమస్యా లేదు. మా మధ్య స్పష్టత ఉంది. త్వరలో అత్యవసర మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయటం వెనుక రాజకీయ ఆంతర్యం లేదు. జీ రామ్ జీపై రెండు రోజుల విధానసభ సమావేశాలు నిర్వహించటం, మార్చి మొదటి వారంలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం కీలకం. ఇదే సమావేశంలో ఫిబ్రవరి 13న హావేరిలో నిర్వహించే వెయ్యి రోజుల సాధనా సమావేశం, రానున్న స్థానిక ఎన్నికలపైనా చర్చిస్తాం. ఈ ఎన్నికల్లో భాజపా, జేడీఎస్ స్వతంత్ర్యంగా పోటీ చేసినా మాకు నష్టం లేదు. కేంద్ర మంత్రి కుమారస్వామి రాష్ట్ర రాజకీయాలపై ఆసక్తి గురించి అంతగా చర్చించాల్సిన అవసరం లేదు' అని సిద్ధు ముక్తాయించారు.

### అలా.. ఎలా వెళతారు?

**బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే :** రాష్ట్రానికి జర్మన్ ఫెడరల్ ఛాన్సలర్ వచ్చినపుడు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇద్దరూ మైసూరులో రాహుల్‌ను కలిసేందుకు వెళ్లడం సరికాదని విపక్ష నేత ఆర్.అశోక్ అభ్యంతరం తెలిపారు. కర్ణాటకలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగం, దీర్ఘకాలిక అభివృద్ధికి ఉన్న అవకాశాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని దుయ్యబట్టారు. అధికారం కోసం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మధ్య తెరవెనుక యుద్ధం జరుగుతోందని ఆరోపించారు. పార్టీ అధిష్ఠానాన్ని మెప్పించేందుకు పోటీ పడుతూ వారిద్దరూ మైసూరుకు వెళ్లారని ఆయన ఎద్దేవా చేశారు. ● పశ్చిమ బంగాల్, అసోం ఎన్నికలకు కర్ణాటక నుంచి ఎంత నగదు పంపిస్తారో తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలను రాహుల్‌గాంధీ మైసూరుకు పిలిపించుకున్నారని ఎమ్మెల్సీ సీటీ రవి (భాజపా) ఆరోపించారు. కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోమని, కన్నడిగుల హితాన్ని తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## ఏనుగు దాడిలో మహిళ మృతి

శోభ (పాతచిత్రం)

**హాసన, న్యూస్‌టుడే :** హాసన తాలూకా, మోగలి గ్రామంలో అడవి ఏనుగు దాడిలో శోభ (40) అనే మహిళ మరణించింది. మంగళవారం ఉదయం తోటకు వెళుతున్న సమయంలో హఠాత్తుగా ఎదురుగా వచ్చి దాడి చేసిన ఏనుగు కాళ్ల కింద పడి ఆమె మరణించింది. శోభ ఒకటిన్నర ఎకరంలో కాఫీ సాగు చేస్తుండగా, తల్లి రాజమ్మతో కలిసి తోటకు వెళుతున్న సమయంలో ఈ ఘటన సంభవించింది. శోభకు దూరంగా రాజమ్మ నడుస్తూ ఉండడంతో ఏనుగు దాడి నుంచి తప్పించుకుంది. బెళగోడు గ్రామ పంచాయతీకి రాజమ్మ మాజీ అధ్యక్షురాలు. ఆమె ఫిర్యాదుతో అటవీశాఖ సిబ్బంది, హాసన గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ధర్మస్థలపై మీరేమంటారు?

**బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే :** ధర్మస్థల పరిధిలో 74 అసహజ మరణాల దర్యాప్తునకు సంబంధించి మీ అభిప్రాయం చెప్పాలని ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వానికి సూచించింది. ఒకటిన్నర దశాబ్దం పరిధిలో ధర్మస్థల చుట్టుపక్కల గ్రామాల్లో 74 మంది అనుమానాస్పదంగా మరణించారు. ఈ మరణాలకు సంబంధించి స్థానిక ఠాణాలో కేసు నమోదైంది. విచారణ చేయకుండానే కేసు మూసివేశారని ఒక విద్యార్థిని తల్లి కుసుమావతి వేసుకున్న అర్జీని జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సీఎం పుణచ్ఛల పీఠం విచారణ చేపట్టింది. మరణాలకు సంబంధించి అత్యాధునిక సాంకేతికత సలహా తీసుకోవాలని ధర్మాసనం ప్రభుత్వానికి మంగళవారం సూచించింది.

## సతీశ్‌కు కోర్టులో ఊరట

**బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే :** బెలెకేరి పోర్టు నుంచి అక్రమంగా ఇనుప ఖనిజాన్ని విదేశాలకు ఎగుమతి చేసిన ఆరోపణల్లో ఈడీ నమోదు చేసిన కేసులో కాంగ్రెస్ ఎమ్మెల్యే సతీశ్ శైల్ వేసుకున్న బెయిలును ఫిబ్రవరి 5 వరకు ఉన్నత న్యాయస్థానం విస్తరించింది. గతంలో అరెస్టయిన శైల్ బెయిలుపై బయటకు వచ్చారు. మళ్లీ ఈడీ అరెస్టు చేసే అవకాశం ఉండడంతో ఆరోగ్య సమస్య ఉందని, చికిత్స కోసం బెయిలు తీసుకున్నారు. తాను చికిత్స పొందుతున్నానని బెయిలు అవధి విస్తరించాలని కోరుతూ వేసుకున్న అర్జీని పరిగణనలోకి తీసుకుని న్యాయమూర్తి ఈ ఆదేశాలు ఇచ్చారు. చికిత్సకు సంబంధించిన వివరాలు కోర్టుకు అందించాలని ఎయిమ్స్ వైద్యులకు న్యాయస్థానం సూచించింది.

## ముడా తీర్పు రిజర్వు

**బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే :** మైసూరు నగరాభివృద్ధి ప్రాధికార (ముడా) నుంచి భూమికి ప్రత్యామ్నాయంగా.. 14 ఇంటి పట్టాలు పొందిన ఆరోపణలకు సంబంధించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతిపై నమోదైన కేసు విచారణను చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం పూర్తి చేసింది. తీర్పును రిజర్వు చేశామని న్యాయమూర్తి ప్రకటించారు. ఈ కేసులో లోకాయుక్త పోలీసులు బి-రిపోర్టును దాఖలు చేయగా, దాన్ని ప్రశ్నిస్తూ సహ కార్యకర్త స్నేహమయి కృష్ణ అప్పీలుకు వెళ్లారు. ఈ నెల 22న తీర్పు ప్రకటిస్తామని న్యాయమూర్తి గజానన సంతోశ్ హెగ్డే తెలిపారు.

**చలి.. వాన:** ఓ వైపు వణికించే చలి. మరోవైపు.. కుండపోత వాన. కర్ణాటకలో ఈ విపరీత పరిస్థితికి ప్రజలు వణికిపోతున్నారు. మంగళవారం ఉదయం నుంచి వివిధ ప్రాంతాల్లో విడతల వారీ వాన కురుస్తోంది. సోమవారం హాసన, తుమకూరు, బెంగళూరు గ్రామీణ విభాగాల్లో ఏడు మిల్లీమీటర్ల వాన నమోదైంది. మంగళవారం బెళగావిలో కుండపోతతో వీధులన్నీ నిర్మానుష్యమే. (న్యూస్‌టుడే, బెళగావి)

**నిరసన హోరు :** రాష్ట్రంలోని వివిధ రహదారి రవాణా సంస్థ (ఆర్టీసీ)లోల విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమకు రావాల్సిన వెసులుబాట్ల కోసం మంగళవారం బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో ధర్నాకు దిగి.. నినదిస్తున్న దృశ్యం.. (న్యూస్‌టుడే, బెంగళూరు)

# శిరూరు.. సంబరాల తేరు!

పర్యాయోత్సవానికి వేళాయె

శిరూరు మఠం ప్రధాన భవంతి (ఎడమ), వేదవర్ధన తీర్థ (కుడివైపు)

**ఉడుపి, న్యూస్‌టుడే :** శ్రీకృష్ణక్షేత్రం.. ఉడుపి పర్యాయోత్సవాలకు సర్వసన్నద్ధమవుతోంది. శనివారం అర్ధరాత్రి (17వ తేదీ) దాటాక మూడు గంటల నుంచి ఉడుపి జోడుకట్టె నుంచి పర్యాయ మహోత్సవం ఊరేగింపు ప్రారంభిస్తారు. వామనతీర్థ పరంపరకు చెందిన శిరూరు మఠం మఠాధిపతి వేదవర్ధన తీర్థ రెండేళ్ల పాటు కృష్ణుని పూజలు, ఆలయం నిర్వహణను చేపట్టనున్నారు. శిరూరు మఠానికి ఇప్పటికే పండగ కళ వచ్చింది. సంప్రదాయానికి అనుగుణంగా వేదవర్ధన తీర్థ ఇప్పటికే తీర్థయాత్రలు ముగించుకుని ఉడుపికి చేరుకోగా ఐదు వేల మంది భక్తులతో స్వాగత సమితి ప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కృష్ణుని ఆలయం చుట్టూ ఎనిమిది మఠాలు ఉన్నాయి. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఒక మఠానికి ఆలయం నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తారు. సోదె మఠానికి చెందిన వాదిరాజ స్వామి 16వ శతాబ్దంలో ఈ సంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు. పర్యాయ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఉడుపి నగర సభ రూ.50 లక్షల ఖర్చుతో విద్యుత్తు దీపాలతో అలంకరణను చేపడుతోంది. కిన్నిముల్కి నుంచి మఠం వరకు, పర్యాయ ఊరేగింపు కొనసాగే మార్గంలో విద్యుత్తు దీపాలతో అలంకరణ చేస్తున్నామని నగర సభ కమిషనర్ మహంతేశ హంగరగి తెలిపారు. స్వచ్ఛతకు పెద్ద పీట వేస్తూ, భక్తుల రద్దీకి అనుగుణంగా వారికి తాగునీరు, అంబులెన్సు, వాహనాలను నిలుపుకొనేందుకు పార్కింగ్ సదుపాయాలను కల్పిస్తున్నామని ఆయన వివరించారు. అష్ట మఠాలు, ఇతర మఠాలకు వెళ్లే మార్గాలను రూ.30 లక్షల ఖర్చుతో మరమ్మతులు చేసే పనులు గురువారానికి పూర్తవుతాయని చెప్పారు.

ఉడుపి చిన్నికృష్ణుని కోవెల ముఖద్వారం

## శబరిమలలో భక్తుల ధర్నా

**బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే :** కర్ణాటక నుంచి శబరిమల వెళ్లిన తమతో అక్కడి పోలీసులు, సిబ్బంది అనుచితంగా వ్యవహరిస్తున్నారని అయ్యప్ప భక్తులు ఆరోపించారు. కర్ణాటక రిజిస్ట్రేషన్ వాహనాలను ఎరుమలె వద్ద అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ మంగళవారం సాయంత్రం ధర్నాకు దిగారు. ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాలను అనుమతిస్తూ కన్నడ భక్తులతో అనుచితంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ రహదారి పక్కన బైఠాయించారు.

శబరిమలలో ధర్నా చేస్తున్న కర్ణాటక భక్తులు

## సర్కారుకు మహిళా కమిషన్ లేఖ

**బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే :** ధర్మస్థల ఆలయ పరిధిలో అనుమానాస్పదంగా వందలాది మృతదేహాలను ఖననం చేశానని ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు చిన్నయ్య చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు దళం ఇప్పటికే దర్యాప్తు పూర్తి చేసింది. దర్యాప్తు అనంతరం నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్‌కు రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మిచౌదరి మంగళవారం లేఖ రాశారు. ధర్మస్థల పరిధిలో అనుమానాస్పదంగా మరణించిన మహిళలు, యువతులకు సంబంధించిన వివరాలు, దర్యాప్తునకు తీసుకుంటున్న చర్యలను తెలియజేయాలని ఆమె ఆ లేఖలో సూచించారు.

## ఆచార్యులపై వేటు

**బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే :** చందాపురలోని దంత వైద్య కళాశాలలో బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థిని యశస్విని కేసులో ఆరుగురు ఆచార్యులను విధుల నుంచి తప్పించారు. కులం, శరీర వర్ణం పేరిట దూషించి, అవమానించడంతోనే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని యశస్విని తల్లిదండ్రులు సూర్యనగర ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఆచార్యులు, వైద్యులు అనిమోల్, శబానా, ఫైకా, సింధు, సుష్మిని, అల్బాలను విధుల నుంచి తప్పించామని కళాశాల యాజమాన్య ప్రకటించింది. ఈ నెల 8న యశస్విని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.

# ఆమె ఎవరు?

ప్రశ్నించిన భార్యను కడతేర్చాడు

**హాసన, న్యూస్‌టుడే :** ఆమె చేసిన తప్పల్లా.. 'ఆమె ఎవరు?' అని ప్రశ్నించడమే. దేవుడి సన్నిధిలో పూజలు చేసే సమయంలో భార్యను నేనుండగా వేరొకరిని ఎలా కూర్చోబెట్టుకుంటారని ఆమె సంధించిన ప్రశ్న పెను శాపంగా మారింది. శబరిమల యాత్ర నుంచి తిరిగి వచ్చిన కుమార్ (42) అనే వ్యక్తి భార్య రాధ (40)పై దాడి చేసి కడతేర్చాడు. ఆలూరు తాలూకా యడూరు గ్రామం సమీపంలోని యగచి నదిలో మృతదేహాన్ని పడేశాడు. వివరాల్లోకి వెళితే.. కుమార్- రాధకు 22 ఏళ్ల కిందట వివాహమైంది. ఇద్దరూ 8 ఏళ్ల నుంచి వేర్వేరు ఇళ్లలో ఉంటున్నారు. మరో మహిళతో కుమార్ వివాహేతర సంబంధాన్ని పెట్టుకున్నాడనేది రాధ ఆగ్రహానికి కారణం. జనవరి మొదటివారం శబరిమలకు వెళుతూ చేసిన పూజల్లో భార్య స్థానంలో ఆ మహిళను కూర్చోబెట్టాడు. శబరిమల నుంచి కుమార్ ఈ నెల 10న తిరిగి వచ్చాడు. భార్య స్థానంలో మరో మహిళను ఎందుకు కూర్చోబెట్టావని ప్రశ్నించిన భార్యపై దాడి చేసి హత్య చేశాడు. తన భార్యను హత్య చేశానని పోలీసు ఠాణాకు మంగళవారం ఉదయం వెళ్లి లొంగిపోయాడు. మృతదేహం కోసం నదిలో గాలింపు చేపట్టామని ఆలూరు ఠాణా పోలీసులు తెలిపారు.

# బళ్లారిలో గూండారాజ్యం

మండిపడిన విజయేంద్ర

విలేకరుల సమావేశంలో విజయేంద్ర, శెట్టర్, కారజోళ

**బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే :** వీబీ జీ రామ్ జీ పథకానికి సంబంధించి ప్రజా జాగృతిని ముమ్మరం చేస్తున్నామని భాజపా ప్రకటించింది. పండగ అనంతరం బళ్లారిలో 17న భారీ పోరాటాన్ని చేస్తున్నామని పార్టీ రాష్ట్రాధ్యక్షుడు విజయేంద్ర వెల్లడించారు. బెంగళూరులోని పార్టీ ప్రధాన కార్యాలయం జగన్నాథ భవన్‌లో మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్, మాజీ ఉప ముఖ్యమంత్రి గోవింద కారజోళతో కలిసి ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని 39 సంఘటనాత్మక ప్రాంతాల్లో వరుస సభలను నిర్వహిస్తుండగా, ఇప్పటికే 35 ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు పూర్తయ్యాయని చెప్పారు. రానున్న రోజుల్లో ఓటరు జాబితా ప్రత్యేక పరిష్కరణ (సర్)కు సంబంధించి ప్రజా జాగృతిని ముమ్మరం చేస్తామని చెప్పారు. జిల్లా, తాలూకా పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామన్న భయంతో ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేస్తూ వస్తోందని ఆరోపించారు. బళ్లారిలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఆగడాలను ఖండిస్తూ రానున్న రోజుల్లో పోరాటాన్ని తీవ్రం చేస్తామని చెప్పారు. అక్కడ గూండారాజ్యం కొనసాగుతోందని ఆరోపించారు. కోర్ కమిటీ సమావేశంలోనూ ప్రభుత్వ వైఫల్యాలపై చేయవలసిన పోరాటం గురించి ఇప్పటికే సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు.

# నగరానికి సంక్రాంతి కళ!

కేఆర్ మార్కెట్‌లో చెరకు లోడు దించుతున్న కార్మికులు

**బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే :** సంక్రాంతి పండగ నేపథ్యంలో నగరంలోని అన్ని మార్కెట్లకు పండగ కళ వచ్చింది. చెరకు, పసుపు కొమ్ములు, వేరుసెనగ, పుట్నాల పప్పు, బెల్లం, చిలకడదుంప, నువ్వులు, అవరేకాయ, కంది కాయలు, చక్కెర అచ్చులు, అరటి బోదెలు, రేగుపండ్లు కొనుగోలుకు వినియోగదారులు తరలి వచ్చారు. పుట్నాల పప్పు, బెల్లం ముక్కలు, నువ్వులు ఇచ్చేందుకు ప్లాస్టిక్, స్టీలు డబ్బాలు కొనుగోలు చేసుకున్నారు. పండగకు సెలవులు ఉన్న వారు ఇప్పటికే తమ ఊళ్లకు తరలి వెళ్లగా, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లకు వెళ్లే మార్గాల్లో రాత్రి వరకు రద్దీ కొనసాగింది. మార్కెట్ల చుట్టుపక్కల రద్దీని నియంత్రించేందుకు పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఐదు గణుపులు ఉన్న చెరకు రూ.100, వేరుసెనగ కిలో రూ.170, చిలకడదుంప కిలో రూ.70, పుట్నాల పప్పు కిలో రూ.140తో పాటు పండ్లు, కూరగాయల ధరలు కూడా చుక్కల్ని అంటుతున్నా, వినియోగదారులు ఉత్సాహంగా కొనుగోళ్లు చేసుకున్నారు.


ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9121167525

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 9945050116


(c) eenadu

# దర్యాప్తు వేగం పెంచిన సీఐడీ అధికారులు

ఘర్షణ జరిగిన ప్రదేశంలో పోలీసుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న సీఐడీ ఏడీజీపీ బి.కె.సింగ్, చిత్రంలో సీఐడీ అధికారులు

**బళ్లారి, న్యూస్‌టుడే:** నూతన సంవత్సరం మొదటి రోజు బళ్లారి నగరంలోని సిరుగుప్ప రహదారి హవంబావిలో జరిగిన ఘర్షణపై దర్యాప్తు చేస్తున్న సీఐడీ అధికారులు వేగం పెంచారు. సీఐడీ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీపీ) బి.కె.సింగ్ మంగళవారం బళ్లారికి చేరుకున్నారు. మొదట సీఐడీ ఎస్పీ డా.హర్ష ప్రియంవద నేతృత్వంలో బ్రూస్‌పేటె సీఐ మహంతేష్, ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ పోలీస్ స్టేషన్ సీఐ రఫీక్‌లతో స్థానిక సిరుగుప్ప రహదారిలో ఘర్షణ జరిగిన ప్రదేశంతో పాటు, బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించిన ప్రదేశాన్ని పరిశీలించి స్థానిక అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అక్కడి నుంచి జిల్లా పోలీస్ అధికారి కార్యాలయానికి సీఐడీ ఏడీజీపీ బి.కె.సింగ్, ఇతర అధికారులు చేరుకుని ఈ కేసుకు సంబంధించి విడిగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బళ్లారి పోలీస్ విభాగం ఐజీపీ డా.పి.ఎస్.హర్ష, బళ్లారి పోలీస్ అధికారి డా.డి.సుమన్ పెన్నేకర్, ఏఎస్పీలు రవికుమార్, నవీన్‌కుమార్‌లను దూరంగా ఉంచారు. ఈ సంఘటన జరిగిన పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఐలు మహంతేష్, రఫీక్‌లు మాత్రమే సమావేశంలో పాల్గొన్నారు. దీంతో ఈ ఘటనపై సీఐడీ అధికారులు మూడో రోజు మంగళవారం విచారణ వేగం పెంచారు.

**సేకరించిన వీడియోలు, చిత్రాల పరిశీలన**

సీఐడీ ఏడీజీపీ బి.కె.సింగ్ నేతృత్వంలో ఎస్పీ డా.హర్ష ప్రియాంవదతో ఇద్దరు డీఎస్పీలు, సీఐలు సమావేశంలో పాల్గొన్నారు. రెండు రోజులుగా స్థానిక పోలీసుల నుంచి సేకరించిన వీడియోలు, చిత్రాలను సమావేశంలో క్షుణ్ణంగా పరిశీలించారు. వాల్మీకి కూడలి నుంచి మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి నివాసం ముందు రహదారి వద్దకు వెళ్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, అనుచరులను అడ్డుకోవడానికి మఫ్టీలో ఉన్న కౌల్‌బజార్ సీఐ సుభాష్‌చంద్రను ముందుకు తోసుకుని వెళ్లడం, పరిస్థితి చేయిదాటిపోతున్న సమయంలో పోలీసులు లాఠీలకు పనిచెప్పడం, ప్రైవేట్ గన్‌మెన్ జరిపిన కాల్పులు, పోలీసులు ఘర్షణ నియంత్రణ కోసం గాల్లోకి కాల్పులు, రాళ్లు, కారంపొడి విసురుకోవడం వంటి దృశ్యాలను సీఐడీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ఘటనకు పాల్పడిన చిత్రాలను క్లోజప్‌లో చూసి, స్థానిక పోలీస్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. బ్రూస్‌పేటె పోలీసులు నమోదు చేసిన ఆరు కేసుల్లో నాలుగు కేసులు మాత్రమే సీఐడీ విచారిస్తోంది. ఈ సందర్భంగా ఏడీజీపీ బి.కె.సింగ్ మాట్లాడుతూ విచారణకు సహకరించాలి. విచారణ అనంతరం పూర్తి వివరాలు మీడియాతో పంచుకుంటాం. అంత వరకు సహకరించాలని ప్రజలను కోరారు.

## ప్రత్యేక కారిడార్ అవసరమేంటి?

**బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే :** బెంగళూరు- మైసూరు, మౌలిక సదుపాయాల కారిడార్ (బీఎంఐసీ) పథకాన్ని మరోసారి పరిశీలించి తదుపరి నిర్ణయాన్ని తీసుకోవాలని ప్రభుత్వానికి జస్టిస్ డీకే సింగ్, జస్టిస్ టి వెంకటేశ్ నాయక్ సూచించారు. ఈ పాతికేళ్లలో ఒక కి.మీ. రహదారి మాత్రమే పూర్తయింది. ఈ కారిడార్ మార్గానికి చేరుకునే క్రమంలో టోల్‌ప్లాజాలు ఏర్పాటు చేశారు. కారిడార్ నిర్మాణానికి రైతుల నుంచి భూమిని స్వాధీనపరుచుకున్నప్పటికీ పనులు మాత్రం చేయలేదు. దీన్ని ప్రశ్నిస్తూ బెంగళూరులోని మారప్ప గార్డెన్ నివాసి చంద్రిక వేసిన అర్జీ హైకోర్టు ధర్మాసనం ముందుకు వచ్చింది. ఇప్పటికే బెంగళూరు-మైసూరు ఎక్స్‌ప్రెస్ వే పూర్తయి, ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక కారిడార్ అవసరం లేదని ఆమె తన అర్జీలో పేర్కొన్నారు. ఈ పథకాన్ని రద్దు చేసి, నేటి నగర జనాభాకు అనుగుణంగా కొత్త పథకాన్ని రూపొందించే అంశాన్ని పరిశీలించాలని ధర్మాసనం ప్రభుత్వానికి సూచించింది.

## నాగేంద్ర బెయిల్ పిటిషన్‌పై విచారణ

**బెంగళూరు (రామమూర్తినగర):** మహర్షి వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్‌లో అక్రమాలకు పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి బి.నాగేంద్ర బెయిలు కోసం వేసుకున్న అర్జీపై చట్ట సభ ప్రతినిధుల న్యాయస్థానం విచారణను పూర్తి చేసింది. తీర్పును రిజర్వు చేశామని న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే ప్రకటించారు. గురువారం తీర్పును వెలువరించే అవకాశం ఉందని నాగేంద్ర తరపు న్యాయవాది తెలిపారు. ఈ కేసులో ఈడీ అధికారులు ఇదివరకే ఆయనను అరెస్టు చేయగా, సుదీర్ఘకాలం విచారణ ఖైదీగా కారాగారంలో ఉన్నారు. ఇప్పుడు సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేయడంతో ముందస్తు బెయిలు కోసం చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

మాట్లాడుతున్న డీసీ నాగేంద్రప్రసాద్, చిత్రంలో జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, ఏడీసీ మహమ్మద్ ఝుభేర, ఏఎస్పీ నవీన్‌కుమార్

# పకడ్బందీగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**● అధికారులకు డీసీ ఆదేశం**

**బళ్లారి, న్యూస్‌టుడే:** జనవరి 26న నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్ వివిధ శాఖాధికారులకు సూచించారు. మంగళవారం నూతన డీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీ మొదట వివిధశాఖాధికారుల నుంచి వివరాలు సేకరించి మాట్లాడారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ నెల 26న కంటోన్మెంట్‌లోని బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రం (బీఎంసీఆర్‌సీ) క్రీడామైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రి రహీమ్‌ఖాన్ ఆ రోజు ఉదయం 9 గంటలకు జెండాను ఎగురవేస్తారు. గణతంత్ర దినోత్సవానికి నిబంధనల ప్రకారం ఆహ్వాన పత్రికను ముద్రించి ఆహ్వానించాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం స్వాగతం, మర్యాదలు, ఆహ్వానం, వేదిక కమిటీ, గౌరవ కమిటీ, పరేడ్ కమిటీ, సాంస్కృతిక కార్యక్రమాలు కమిటీతో సహా వివిధ కమిటీలను ఏర్పాటు చేస్తున్నాం. అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని డీసీ సూచించారు. వేదికను ఏర్పాటు చేసి క్రీడామైదానం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలి. తాగునీటి వ్యవస్థ, దుమ్మును నివారించడానికి నీరు చల్లడంతో సహా మొబైల్ టాయిలెట్లు, విద్యుత్తు లైటింగ్ తదితర వాటిని సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్తు దీపాలను అలంకరించాలి. నగరంలో ఏకశిల కొండను విద్యుత్తు దీపాలతో అలంకరించాలన్నారు. జిల్లాలో వివిధ రంగాల్లో సాధించిన అర్హులైన వారిని గుర్తించి సన్మానించాలన్నారు. జెండా వందనం స్వీకరించిన అనంతరం పోలీసులు, హోంగార్డులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, వివిధ పాఠశాలల విద్యార్థులు కవాతు నిర్వహించాలని, ఈ సమయంలో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమం చివరిలో వివిధ పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేలా చూడాలన్నారు. బళ్లారి నగర పాలికెలో బ్యానర్లు, ఫ్లెక్సీలు, తదితర వాటిని ఏర్పాటు చేయడానికి ముందు నగర పాలికె అనుమతి తీసుకోవాలన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలను పరిశీలించి అనుమతి లేకుండా వేసిన వాటిని తొలగించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, ఏడీసీ మహమ్మద్ ఝుభేర, డీఎంఎఫ్ అధికారి లోకేష్, ఏఎస్పీ నవీన్‌కుమార్ వివిధశాఖాధికారులు, భారతసైన్యం, ఎన్‌సీసీ అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

# బూచాడు.. ప్రమాదంలో చిక్కాడు

**ధార్వాడ, న్యూస్‌టుడే :** కమలాపుర ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదేళ్ల వయసున్న ఇద్దరు బాలలు అపహరణకు గురయ్యారు. పాఠశాల వద్దకు వచ్చిన ఒక వ్యక్తి తన బైకుపై వారిద్దరినీ కూర్చోబెట్టుకుని వెళ్లడాన్ని సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా గుర్తించారు. ఉత్తర కన్నడ జిల్లా దాండేలి సమీపంలోని జోయిడా హోటెలి క్రాస్ వద్ద వెళుతూ నిందితుడు ప్రమాదం బారినపడ్డాడు. ప్రమాదం విషయం తెలుసుకుని దాండేలి ఠాణా పోలీసులు అక్కడకు వెళ్లగా.. గాయపడిన కరీం మేస్త్రి (49), చిన్న పాటి గాయాల పాలైన ఇద్దరు బాలలు కనిపించారు. కరీంను చికిత్స కోసం కిమ్స్‌కు తరలించారు. బాలలను ప్రశ్నించగా అతనికి తమకు సంబంధం లేదని చెప్పడంతో వారు అపహరణకు గురయ్యారని గుర్తించారు. తక్షణమే ధార్వాడ పోలీసులకు సమాచారం అందించారు. కార్వార జిల్లా పోలీసుల సహకారంతో బాలలను కమలానగరకు సురక్షితంగా పంపించారు. కాలు విరిగిన బాధితుడిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని కమిషనర్ ఎన్.శశికుమార్ తెలిపారు. ధార్వాడకు చెందిన అబ్దుల్ కరీం వృత్తి రీత్యా భవన నిర్మాణ కార్మికుడు. ఒక బాలుడ్ని అడవిలోకి తీసుకువెళ్లి నగదు కోసం వారి తల్లిదండ్రులను బెదిరించిన ఆరోపణలపై 2018లో కేసు నమోదైంది. హళియాళలో రౌడీషీటు కూడా తెరిచారు. బాలలను అతను ఎందుకు అపహరించాడో విచారణలో తెలుసుకుంటామని ఆయన చెప్పారు.

# రూ.కోటి పరిహారం చెక్కు అందజేత

మృతుడి సతీమణికి రూ.కోటి చెక్కును అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి, జెస్కాం, బ్యాంకు అధికారులు

**బళ్లారి, న్యూస్‌టుడే:** విధి నిర్వహణలో మృతిచెందిన జెస్కాం లైన్ మ్యాన్ హళ్లి నాగరాజు భార్య కల్పాడి లక్ష్మికి రూ.కోటి చెక్కును మంగళవారం అందజేశారు. జెస్కాం ఎస్.బి.ఐ.తో గ్రూపు ఇన్సూరెన్స్ ఒప్పందం చేసుకుంది. జెస్కాం ఉద్యోగులు, సిబ్బంది విధుల్లో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో మృతి చెందితే రూ.కోటి పరిహారం, దివ్యాంగులుగా మారితే ఇంత పరిహారం ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కార్పొరేట్ సంబళ ప్యాకేజీ కింద మృతుడి సతీమణి కల్పాడి లక్ష్మికి రూ.కోటి చెక్కును బుడా మాజీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, జెస్కాం సీఈ మౌనేశ్ పత్తార్, ఎస్ఈ మహమ్మద్ షరీఫ్, ఈఈ హుసేన్ సాబ్, అధికారులు జగదీశ్, వీరేశ్, తిమ్మణ్ణ, ఎస్.బి.ఐ. బ్యాంకు అధికారులు రవి మోహ్రమ్, మితేశ్‌కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆటపాటల్లోనూ రాణించాలి

కలశాల ఊరేగింపులో ఎమ్మెల్యే బాదర్లి, యద్దలదొడ్డి స్వామీజీ

**సింధనూరు, న్యూస్‌టుడే:** కాలం మారింది..నేడు యువతకు అనేక మార్గాల్లో కొలువులకు అవకాశాలు వస్తున్నాయి, అందుకే చదువులతో సమానంగా ఆటపాటల్లో రాణించడం ముఖ్యంగా మారిందని ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడ విద్యార్థులకు హితవు పలికారు. తాలూకాలోని పగడదిన్ని గ్రామంలో విద్యాశాఖ ఏర్పాటు చేసిన ప్రాథమిక, హైస్కూలు విద్యార్థుల ప్రతిభా కారంజీ-కళోత్సవం 2025-26 పోటీల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఒకప్పుడు అంతగా ఆదరణ లేని మహిళల క్రికెట్‌కు ఇప్పుడు డిమాండ్ ఏర్పడింది. కబడ్డీ ఆటకు కూడా ఆదరణ అధికమైందని ఉదహరించారు. పోటీలకు ముందు అధికారులు, నాయకులతో కలిసి గ్రామస్థులు కలశాలతో గ్రామంలో ఊరేగింపు జరిపారు. కార్యక్రమంలో యద్దలదొడ్డి, బంగారిక్యాంపు స్వామీజీలు, భాజపా నాయకుడు ఎం.దొడ్డబసవరాజ్ పాల్గొన్నారు.

# 'బంగ్లా' సుజీబ్‌కు చుక్కెదురు

**బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే :** నకిలీ ఆధార్ కార్డు సహాయంతో పాస్‌పోర్టు చేయించుకుని, ఐదుసార్లు బంగ్లాదేశ్‌కు వెళ్లివచ్చిన అమోల్‌చంద్రదాస్ అలియాస్ సుజీబ్ అనే వ్యక్తికి బెయిలు ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. తన బెయిలు అర్జీని ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం తిరస్కరించడాన్ని ప్రశ్నిస్తూ నిందితుడు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అసోంలో నకిలీ ఆధార్ కార్డు చేయించుకుని, చిరునామా మార్పు పేరిట కర్ణాటకలో కొత్త కార్డును చేసుకున్నాడు.

# రాకపోకలకు అనుగుణంగా రహదారుల నిర్మాణం

సమావేశంలో సమాధానం ఇస్తున్న ట్రాఫిక్ సీఐ అయ్యన్న గౌడ పాటీల్, చిత్రంలో డీసీ, ఏఎస్పీలు ఇతరశాఖాధికారులు

**బళ్లారి, న్యూస్‌టుడే:** వాహనాల రాకపోకలకు అనుగుణంగా రహదారులు వేయాలి. మరమ్మతులు కూడా అదే స్థాయిలో ఉండాలి. ప్రమాదాలను నివారించడానికి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పాలనాధికారి, జిల్లా రోడ్డు భద్రత కమిటీ ఛైర్మన్ కె.నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా పాలనాధికారి కార్యాలయంలో మంగళవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశానికి డీసీ అధ్యక్షత వహించి మాట్లాడారు. నగరం శివార్లలో ప్రజలు ఉపయోగించే సర్వీస్ రహదారులకు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. అవసరమైనవిగా గుర్తించి రోడ్డుకు టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని నాణ్యత లోపించకుండా నిర్దిష్ట సమయంలోపు పూర్తి చేయించాలన్నారు. పాఠశాల, కళాశాల, ఆసుపత్రులు, ప్రార్థన మందిరాల ముందు వాహనాల వేగ పరిమితిని నియంత్రణ చేయడానికి నోటీసు బోర్డులను ఏర్పాటు చేయాలి. బళ్లారి నగరంలో అక్రమాలకు గురైన ఫుట్‌పాత్ రోడ్లను నిర్ణీత సమయంలోపు తొలగించాలన్నారు. లేకుంటే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నగరంలోకి ప్రవేశించే, బయలుదేరే వాహనాలను పర్యవేక్షించాలి. నగరంలోకి భారీ వాహనాల కదలికపై ఆంక్షలు విధించాలి. అలాంటి వాహనాలు కనిపిస్తే వాటిని తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లకు సొంత స్థలాలను గుర్తించి అనుకూలమైన ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలి. దీని వల్ల రవాణాకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. జిల్లాలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాలు, చెట్లను నాటడానికి, రోడ్లను తవ్వడానికి ప్రజా పనులశాఖాధికారులు అనుమతి పొందాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ రవికుమార్, బుడా కమిషనర్ ఖలీల్‌సాబ్, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

# 'కొప్పళ పరిస్థితిపై ముఖ్యమంత్రికి వివరిస్తా'

కొప్పళలో ఉక్కు కార్ఖానాల విస్తరణ వ్యతిరేక దీక్షలో ప్రసంగిస్తున్న రచయిత కేఎస్ భగవాన్

**గంగావతి,న్యూస్‌టుడే:** ఉక్కు కార్ఖానాల విస్తరణతో కొప్పళ ప్రజలు ఎదుర్కొనే పరిస్థితులను ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు వివరిస్తానని ప్రముఖ రచయిత ఆచార్య కేఎస్ భగవాన్ భరోసా ఇచ్చారు. బల్డోటా, కిర్లోస్కర్, ముకుంద సుమి, కల్యాణి, ఎక్స్ ఇండియా, తుష్, ధృవదేశ్ కార్ఖానాల విస్తరణను వ్యతిరేకిస్తూ కొప్పళ జిల్లా బచావో ఆందోళన్ చేపట్టిన దీక్ష మంగళవారం 75 రోజులకు చేరుకున్న సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆందోళనకారులు సైతం సీఎంను కలిసి నచ్చజెప్పే ప్రయత్నం చేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రజల పక్షపాతి అంటూ తప్పక న్యాయం జరుగుతుందన్నారు. రైతులు పొగ, బూడిదల మధ్య ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న కార్ఖానాలనే ప్రజలు భరించలేక పోతున్నారు. మరికొన్ని స్థాపిస్తే పరిస్థితి దారుణంగా తయారవుతుందన్నారు. స్థానికుల పోరాటం బెంగళూరు దాకా చేరడం లేదంటూ దీన్ని శాసనసభ దాకా తీసుకెళ్లాల్సి ఉందన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరల కమిషన్ సభ్యుడు డీహెచ్ పూజార్, న్యాయవాది రాజు బాకళే, రైతు మహిళ గిరియమ్మ కుణికేరి, మార్కండేయ హిరేమఠ, అల్లమప్రభు బెట్టదూరు, మల్లికార్జున గోనాళ, జ్యోతి గొండబాళ పాల్గొన్నారు.

# స్టీలు పళ్లేలు ఆరోగ్యానికి మేలు

ఉడుపి పర్యాయ ఉత్సవాలకు స్టీలు పళ్లేలను సిద్ధం చేస్తున్న సిబ్బంది

**చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే:** తిరునాళ్లు, ఉత్సవాలు, వివాహాల వంటి కార్యక్రమాల్లో భోజనానికి ఉపయోగించి పారవేసే ప్లాస్టిక్, ఇతర తట్టలు, గ్లాసులతో టన్నుల కొద్దీ చెత్తాచెదారం పేరుకుపోయి పరిసరాలు అపరిశుభ్రంగా మారుతాయని, అలాంటి చోట్ల స్టీలు తట్టలను వాడటానికి బెంగళూరులోని అదమ్య చేతన స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తోందని అధ్యక్షులు తేజస్విని అనంతకుమార్ తెలిపారు. ఉడిపి శ్రీ కృష్ణ మఠంలో ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే పర్యాయ ఉత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు పాల్గొనే కార్యక్రమానికి 12 వేల స్టీలు పళ్లేలను ఉచితంగా పంపుతున్నట్లు ఆమె వివరించారు. పళ్లేలు అవసరమున్న వారు తమ సంస్థ ప్రతినిధులను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. ఇప్పటి వరకు 26 చోట్ల ఇలాంటి స్టీలు పళ్లేల బ్యాంకులను ఏర్పాటు చేశామని, త్వరలో 50కు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో పెనుమార్పులు అవసరం

**● స్వామి నిర్భయానంద సరస్వతి**



మాట్లాడుతున్న స్వామి నిర్భయానంద సరస్వతి

**బళ్లారి, న్యూస్‌టుడే:** విద్యారంగంలో పెనుమార్పులు వచ్చినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉన్నత స్థానంలో ఉంటుందని గదగ, విజయపుర రామకృష్ణ - స్వామి వివేకానంద ఆశ్రమ అధ్యక్షుడు స్వామి నిర్భయానంద సరస్వతి పేర్కొన్నారు. కర్ణాటక కార్యనిరత పత్రికర్తర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పత్రికా భవనంలో ఏర్పాటు చేసిన సంవాద కార్యక్రమంలో స్వామి నిర్భయానంద సరస్వతి మాట్లాడారు. అమెరికాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ర్యాంకులు సాధించిన 10 మంది విద్యార్థుల్లో 7 నుంచి 8 మంది భారతీయ సంతతికి చెందిన వారే ఉంటున్నారు. భారతీయ జీన్స్ ఆ విధంగా ఉన్నాయి. ఇలాంటి జీన్స్‌కు విద్యారంగంలో మరింత మార్పులు తీసుకుని వస్తే ప్రపంచంలోనే మన విద్యార్థులు మొదటి వరుసలో ఉంటారు. ఇంటికో శాస్త్రవేత్త తయారవుతారని తెలిపారు. భారతీయుల బుద్ధి బలం ఎక్కువగా ఉంది. వారిని సరైన మార్గంలో తీసుకెళ్లడం లేదన్నారు. దేశంలో శాస్త్రవేత్తల సంఖ్య పెరగాలన్నారు. అనంతరం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను వివరించారు. వివేకాతోరణ సభ్యులు రాజశేఖర్, సిద్ధరామేశ్వరగౌడ, ప్రభుదేవ కప్పగల్లు, సంఘం అధ్యక్షుడు వీరభద్రగౌడ, కార్యదర్శి నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు గురుశాంత, మల్లయ్య, సభ్యులు కె.ఎం.మంజునాథ, హరిశంకర్, మారుతి పాల్గొన్నారు.

# సహకార సంఘంలో అవినీతిపై సీఐడీ దర్యాప్తు

హరపనహళ్లి తాలూకా హొసకోటె సహకార సంఘంలో సిబ్బందిని విచారణ చేస్తున్న సీఐడీ అధికారి హితేంద్ర

**హొసపేటె, న్యూస్‌టుడే:** విజయనగర జిల్లా హరపనహళ్లి తాలూకా హొసకోటె లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిందంటున్న అవినీతిపై మంగళవారం సీఐడీ అధికారులు విచారణ ప్రారంభించారు. సుమారు రూ.4కోట్లదాకా వినియోగదారుల డబ్బు దుర్వినియోగమైనట్లు అరసీకెరె పోలీస్ స్టేషన్లో కేసు కూడా దాఖలైంది. విచారణ చేపట్టిన పోలీసులు అవినీతి జరగడం నిజమని తేలడంతో సీఐడీ దర్యాప్తునకు అప్పగించారు. సీఐడీ అధికారి హితేంద్ర నేతృత్వంలో సిబ్బంది సహకార సంఘం కార్యాలయానికి చేరుకుని సిబ్బందిని విచారించారు. సంఘ కార్యదర్శిగా ఉన్న భీమప్ప అనే ఉద్యోగి రూ.4 కోట్ల వరకు దుర్వినియోగం చేశారని అధ్యక్షుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐడీ దృష్టి సారించింది.

# మల్నాడు దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

గణపయ్యకు పెరుగన్నంతో అలంకరణ

ఓబుళాపురం మహాలక్ష్మీదేవికి విశేష ముస్తాబు

**బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే:** ధనుర్మాసం చివరి మంగళవారం పురస్కరించుకుని మిల్లరుపేట మల్నాడుదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పూరిజగన్నాథ ఆలయంలోని కృష్ణయ్య, బలరామ, సుభద్రదేవిల రూపంలో అలంకరించారు. సామూహిక లలిత సహస్రనామ పఠనం చేశారు. నాగేశ్వర ఆలయంలోని గణపయ్యకు పెరుగన్నంతో చూడముచ్చటగా అలంకరించారు. సరిహద్దులోని ఓబుళాపురం మహాలక్ష్మీదేవికి విశేష పూజలు జరిపారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# బళ్లారిలో సంక్రాంతి సందడి షురూ

బిర్లా ఓపెన్ మైండ్ పాఠశాలలో సంక్రాంతి పండగ ఆచరణలో డైరెక్టర్, ప్రధానాచార్యులు, విద్యార్థులు

**బళ్లారి, న్యూస్‌టుడే:** ఏడాది పాటు రైతన్న చెమటోడ్చి కష్టపడడంతో ధాన్యాలు ఇంటికి చేరి, ఇంట్లో సిరిసంపదలతో కళకళలాడుతూ... రైతన్న ముఖంలో ఆనందం కనిపించే వేళ సంక్రాంతి పండగ వస్తుంది.. బళ్లారితో పాటు చుట్టుపక్కల క్యాంపుల్లో ప్రవాసాంధ్రులు స్థిరపడ్డారు. ఈ ప్రాంతాల్లో సంక్రాంతి పండగ కళ వచ్చింది. ఇందులో భాగంగా నగర శివారు ప్రాంతమైన సంగనకల్లు బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మంగళవారం సంక్రాంతి పండగను నిర్వహించారు. హరిదాసు, గంగిరెద్దులు, సిరిధాన్యాల రాశుల మధ్యలో సంప్రదాయ దుస్తులతో చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ ఆరతి సిరివార్, ప్రధాన ఆచార్యులు వాణి, ఇతర ఉపాధ్యాయుల నేతృత్వంలో పండగ ఆచరించారు. నగరం మిల్లర్‌పేటె కణేకల్లు బస్సు ప్రాంగణం సమీపంలోని గోల్డెన్ కిడ్స్ పాఠశాలలో మంగళవారం సాయంత్రం సంక్రాంతి పండగను నిర్వహించారు.

**గాంధీనగర్ (సింధనూరు):** సింధనూరు తాలూకా గాంధీనగర్‌లో బుధవారం నాటి భోగి పర్వదినానికి క్యాంపు ప్రజలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్యాంపులోని ప్రసిద్ధ పంచాయతన క్షేత్రం ఆధ్వర్యంలో ఏటా భోగి పర్వదినాన్ని క్యాంపు ప్రజలంతా చేరి ఒక్కటిగా సామూహికంగా ఆచరిస్తారు. ఏర్పాట్లలో భాగంగా మంగళవారం మహిళలు ఆలయం ప్రాంగణం అంతటా రంగవల్లులు వేయగా, మరోవైపు భోగి పిడకల్ని, చెక్కల్ని గుంపుగా పేర్చి భోగి మంటకు సిద్ధం చేశారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు గోపూజతో కార్యక్రమాలు మొదలౌతాయని ఆలయ పెద్ద ముళ్లపూడి భాస్కరరావు తెలిపారు. అనంతరం భోగి మంటలు, కోలాటం, కోడి పందేలు, చిన్న పిల్లలకు భోగి పండ్లు..వాళ్లకు పండితులతో వేద ఆశీర్వాదం, ముగ్గుల పోటీలు..అనంతరం తొలిసారిగా గోదాదేవి కల్యాణం జరుపనున్నామని వివరించారు.

సింధనూరు : సామూహిక భోగి మంటకు ఏర్పాట్లు చేస్తున్న క్యాంపు ప్రజలు

## భోగి పండగకు ఏర్పాట్లు

సిరుగుప్ప: మహావీర్ నగర్ కాలనీ రాఘవేంద్ర టవర్స్ ముందు ముగ్గులు వేస్తున్న చిన్నారులు, మహిళలు

**సిరుగుప్ప, న్యూస్‌టుడే:** సిరుగుప్ప తాలూకా వ్యాప్తంగా భోగి, సంక్రాంతి పండగలను సరదా, సంతోషాలతో గడిపేందుకు ఇంటిల్లిపాది ఏర్పాట్లు చేసుకున్నారు. సిరుగుప్ప పట్టణం, తెలుగు క్యాంపుల్లో పండుగను పురస్కరించుకుని వారం రోజుల ముందు నుంచే ఇళ్లను శుభ్రం చేసుకున్నారు. పిల్లల చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలు నిమిత్తం బెంగళూరు, హైదరాబాద్ వంటి చోట్ల స్థిరపడి పండగ కోసం వస్తున్నారు. కూతుళ్లు, అల్లుళ్లు క్యాంపులకు చేరుకోవడంతో పండగ వాతావరణం నెలకొంది. ఇళ్ల ముందు రంగు, రంగుల ముగ్గులు వేస్తున్నారు. పట్టణంలోని మహావీర్ నగర్ కాలనీలో మంగళవారం రాత్రి కాలనీతో పాటు అపార్ట్‌మెంట్ల ముందు ముగ్గులు వేశారు.

# ప్రయాణికులతో కిక్కిరిసిన రైల్వేస్టేషన్

రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల తాకిడి

**బళ్లారి, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ నేపథ్యంలో రైల్వే స్టేషన్ కిక్కిరిసిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పండగను ఉత్సాహంగా జరుపుకొంటున్నారు. చదువులు, ఉపాధి, ఉద్యోగాల కోసం బళ్లారి జిల్లాలో స్థిరపడిన పలువురు ప్రవాసాంధ్రులు సొంత ఊళ్లకు కుటుంబ సమేతంగా బళ్లారి రైల్వే స్టేషన్‌కు రావడంతో సందడిగా మారింది. సాయంత్రం అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలుకు వెళ్లడానికి భారీగా ప్రయాణికులు తరలిరావడంతో రైల్వే స్టేషన్ నిండిపోయింది. అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు రెండో ప్లాట్‌ఫాం వద్ద నిలబడిపోవడంతో ప్రయాణికులు మెట్లు ఎక్కి వెళ్లడానికి ఇబ్బందులు పడ్డారు. జనరల్ బోగీలో కింద, తలుపు వద్ద కూర్చుని వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి.

# వారం రోజుల్లో జొన్న కొనుగోలు చేయాల్సిందే

విలేకరులకు జొన్న రైతుల కష్టాలు వివరిస్తున్న జేడీఎస్ నాయకులు

**సింధనూరు:** రాష్ట్రంలో అత్యధికంగా జొన్నపంట సాగయ్యింది రాయచూరు జిల్లాలోనే..పంట నూర్పిళ్లు ప్రారంభమై వేగంగా సాగుతున్నాయి. ప్రభుత్వం కిందటేడాది మాదిరిగానే ఈ ఏడాది తాత్సారం ప్రదర్శిస్తూ..నేటికీ రైతుల జొన్న ఉత్పత్తుల రిజిస్ట్రేషన్ ఆరంభించలేదు. రిజిస్ట్రేషన్లు ఎప్పుడు పూర్తి చేస్తారో..కొనుగోళ్లు ఏనాటికి ఆరంభిస్తారో..రైతులకు పైకం ఎప్పుడు చెల్లిస్తారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని సింధనూరు జేడీఎస్ నాయకులు అన్నారు. జేడీఎస్ తాలూకా అధ్యక్షుడు బసవరాజ్ నాడగౌడ విలేకరులతో మాట్లాడుతూ..వారం రోజులలోగా కొనుగోలు కేంద్రాలు తెరిచి జొన్న రైతుల నుంచి ఉత్పత్తులు తీసుకోకుంటే రైతులను వెంటబెట్టుకుని తీవ్రస్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. కిందటేడాది కూడా ఇలాగే తాత్సారం చేసి రైతుల్ని నట్టేట ముంచారు. అనేక మంది రైతులు తమ వద్ద ఉన్న జొన్నలకు పురుగు పట్టేయగా వాటిని తీసుకోమని అధికారులు చెప్పడంతో ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. జేడీఎస్ సీనియర్ నాయకులు అశోక్, జి.సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు దాసరి సత్యనారాయణ, జిలానీపాషా, రవి పన్నూరు, వెంకటేశ్ నంజలదిన్ని, ఆసిఫ్ పాల్గొన్నారు.

(c) eenadu

# బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

## నేడు జిల్లా మంత్రి జమీర్ బళ్లారికి రాక

**బళ్లారి, న్యూస్‌టుడే:** గృహ వక్ఫ్, అల్పసంఖ్యాక కల్యాణ శాఖ మంత్రి, జిల్లా బాధ్య మంత్రి బి.జెడ్. జమీర్ అహ్మద్ ఖాన్ బుధవారం ఉదయం బళ్లారికి రానున్నారు. 9.30 గంటలకు బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో తోరణగల్లు సమీపంలోని జిందాల్ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గాన ఉదయం 11.40 గంటలకు బళ్లారికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు విలేకరుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం రోడ్డు మార్గాన విజయనగర జిల్లా హొసపేటకు మధ్యాహ్నం 3 గంటలకు వెళ్తున్నట్లు వ్యక్తిగత కార్యదర్శి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## కంప్లి విద్యాభివృద్ధికి రూ.300 కోట్లు: ఎమ్మెల్యే గణేశ్

కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గణేశ్

**కంప్లి, న్యూస్‌టుడే:** కంప్లి విధానసభ క్షేత్రంలో విద్యాభివృద్ధికి రూ.300 కోట్ల నిధులు కేటాయించామని ఎమ్మెల్యే గణేశ్ తెలిపారు. కంప్లి విద్యానగర ఇంటర్నేషనల్ పాఠశాల 23వ వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. పరీక్షల్లో అధిక మార్కుల కోసం ఉపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి తేవొద్దు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన జరగాలన్నారు. నవ భారత విద్యావర్ధక సంఘం కార్యదర్శి పి.నాగేశ్వర రావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, సాహిత్యం, సంగీతం తదితర రంగాల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులు రూపొందించిన 'విజన్-2026' రోబోటిక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే గణేశ్‌కు నూతన కంప్లి రూప శిల్పి పురస్కారాన్ని ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బీఈఓ సిద్ధలింగ మూర్తి, జెస్కాం ఏఈఈ శ్రీనివాస ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.శ్రీనివాస రావు, పాఠశాల ప్రిన్సిపల్ సాయి కిషోర్, నాయకులు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు ఫిర్యాదుల స్వీకరణ

**బళ్లారి, న్యూస్‌టుడే:** ఈనెల 14న సాయుధ దళాలు, మాజీ సైనికుల దినోత్సవ వేడుకల్లో భాగంగా బెంగళూరు డైరెక్టరేట్ ఆఫ్ సైనికుల సంక్షేమ, పునరావాస మాజీ సైనికులపై ఆధారపడిన వారి కోసం ఫోన్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సంబంధిత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ సైనికులు ఫిర్యాదులు ఉంటే 080-25589459, 8105233863లో సంప్రదించాలని కోరారు.

## 16న కుడతిని పట్టణ పంచాయతీ బడ్జెట్‌పై సమావేశం

**బళ్లారి, న్యూస్‌టుడే:** కుడతిని పట్టణ పంచాయతీ 2026-27 ఏడాది ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై అభిప్రాయాల సేకరణ సమావేశం ఈ నెల 16న మధ్యాహ్నం 3.30 గంటలకు కార్యాలయ సభాభవనంలో నిర్వహిస్తున్నట్లు ముఖ్య అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో స్థానిక ప్రజలు మాజీ అధ్యక్షులు, సభ్యులు తదితరులు హాజరై బడ్జెట్‌పై సలహాలు ఇవ్వాలని కోరారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

**బళ్లారి, న్యూస్‌టుడే:** బళ్లారి నగర జెస్కాం ఉప విభాగం-2 వ్యాప్తిలోని విద్యుత్తు లైన్ల మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 14న ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం వ్యాప్తిలోకి వచ్చే సంగనకల్లు రహదారి, ఎన్.ఎన్.పేట, జిల్లా ఆసుపత్రి, రాఘవ కళామందిరం, అనంతపురం రహదారి, వడ్డరబండ, ఆగడి మారెప్ప కాంపౌండ్, రూపనగుడి రహదారి, బాలాజీనగర్ రహదారి, కె.సి.రహదారి, మీనాక్షి కూడలి ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని పేర్కొన్నారు.

## చదువుల పండగతో ఉత్తమ ఫలితాలు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీఎస్ఎస్ఎన్ అధ్యక్షుడు గుండప్పగౌడ

**మాన్వి,న్యూస్‌టుడే:** చదువులో వెనుకబడుతున్న విద్యార్థులకు జాగృతి కల్పించే చదువుల పండగ (కలికా హబ్బ) ఎంతో ఉపయోగకరమని వీఎస్ఎస్ఎన్ అధ్యక్షుడు గుండప్పగౌడ పేర్కొన్నారు. కల్లూరులోని ప్రాథమికోన్నత పాఠశాల్లో చదువుల పండగ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పిల్లలకు అర్థమయ్యే విధంగా కథలు, సాంస్కృతిక అంశాలు జోడించి చెప్పటంతో పాఠాలు బాగా గుర్తుండిపోతాయన్నారు. ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని చెప్పారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు సంగప్పగౌడ, సీఆర్‌పీ శివకుమార్, ప్రధానోపాధ్యాయుడు మహిబూబ్, పంచాయతీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం

ఉరుకుంద నాయక్

**మాన్వి,న్యూస్‌టుడే:** కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం జిల్లా శాఖ ఉపాధ్యక్షుడిగా ఉరుకుంద నాయక్ నియమితులయ్యారు. మంగళవారం స్థానిక ఐబీలో రైతు సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్ష స్థానానికి ఉరుకుందని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా శాఖ అధ్యక్షుడు కె.వై.బసవరాజ్ నాయక్ నియామకపత్రాన్ని ఉరుకుంద నాయక్‌కు అందించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు ..
# ఇద్దరు దుర్మరణం

**చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే:** వేగంగా వెళ్తున్న ప్రైవేటు బస్సు ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని రోడ్డు మలుపులో ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరూ ప్రమాద స్థలంలోనే మృతి చెందిన ఘటన బెలగట్ట వద్ద మంగళవారం సాయంత్రం 7.30 గంటల సమయంలో జరిగిందని పోలీసులు తెలిపారు. పోలీసు అధికారులు తెలిపిన వివరాల మేరకు..జగళూరు నుంచి చిత్రదుర్గం వస్తున్న ప్రైవేటు బస్సు ఎదురుగా తురువనూరు వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న భీమగొండనహళ్లి గ్రామానికి చెందిన తిప్పేస్వామి (30), ప్రభునాయక (40)లను ఢీకొనడంతో ఇద్దరూ తీవ్ర గాయాలతో మృతి చెందారు. తురువనూరు పోలీసు ఠాణా అధికారులు ఘటనా స్థలానికి విచ్చేసి సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసును నమోదు చేసుకొన్నారు.

### కారు ఢీకొని చోదకుడు..

**చెళ్లకెర(చిత్రదుర్గ):** మొలకాల్మూరు తాలూకా కెళగలహట్టి గ్రామం వద్ద బళ్లారి- బెంగళూరు రహదారిలో ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి చోదకుని నియంత్రణ తప్పిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహన చోదకుడు, రాంపుర కొరచరహట్టి నివాసి కాంతరాజ్ (30) అనే వ్యక్తి మృతి చెందినట్లు మంగళవారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ నంబరు గల కారును నిర్లక్ష్యంగా నడిపిన చోదకుడు హేమచరణ్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ద్విచక్ర వాహనంతో పాటు రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డారు. కాంతరాజ్‌ను వెంటనే మరో వాహనంలో మొలకాల్మూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ప్రకటించారు. మొలకాల్మూరు పోలీసు ఠాణాలో కేసు నమోదు చేసుకొన్నారు.

## తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

| 13-01-2026 (ఉ॥ 8 గంటలకు) | ప్రస్తుతం | గత సంవత్సరం |
|---|---|---|
| నీటిమట్టం (అడుగుల్లో) | 1604.93 | 1623.34 |
| ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో) | 000 | 000 |
| అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో) | 3,383 | 10,198 |
| నీటి నిల్వ (టి.ఎం.సి) | 28.596 | 71.202 |

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

## వర్సిటీలో క్రీడామైదానం నిర్మాణానికి చర్యలు

మాట్లాడుతున్న వర్సిటీ వీసీ డాక్టర్ డి.వి.పరమశివమూర్తి

**హొసపేటె:** హంపీ కన్నడ వర్సిటీ ఆవరణలో ఉత్తమమైన క్రీడామైదానం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఉపకులపతి డాక్టర్ డి.వి.పరమశివమూర్తి తెలిపారు. నమ్మహబ్బ నేపథ్యంలో మంగళవారం వర్సిటీ సిబ్బంది, విద్యార్థులకు ఏర్పాటు చేసిన క్రీడాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడామైదానం నిర్మాణానికి చాలా స్థలం అందుబాటులో ఉంది, నిధుల కొరతతో సాధ్యం కాలేదన్నారు. కులసచివుడు డాక్టర్ విజయ్‌పూణచ్చ పూజారహళ్లి మాట్లాడుతూ క్రీడల్లో రాణించినవారికి ప్రభుత్వం ఉద్యోగాల్లో ప్రత్యేక కోటా ఉందని గుర్తుచేశారు. జిందాల్ క్రీడాకారి మహ్మద్ రఫీక్, ఆచార్యులు వెంకటగిరి దళవాయి, అమరేశ్ యతగల్, ఎస్.వై.సోమశేఖర్ పాల్గొన్నారు.

# పాదయాత్రా? ప్రదర్శనా?

◆ సందిగ్ధంలో జిల్లా నేతలు ◆ కుదుటపడని గనినాడు

బళ్లారి నగర విహంగ వీక్షణం

**బళ్లారి, న్యూస్‌టుడే:** బళ్లారి నగరంలో ఇటీవల మర్షన దృష్ట్యా నగరంలో నిరసన ర్యాలీ నిర్వహించాలా? బళ్లారి నుంచి బెంగళూరుకు పాదయాత్ర నిర్వహించాలా? అనేది భాజపా రాష్ట్ర, జిల్లా నేతల మధ్య నెలకొన్న పెద్ద ప్రశ్న..జిల్లా, రాష్ట్ర నేతల మధ్య స్పష్టమైన సమాధానం లేకపోవడంతో జాతీయ నేతలు మౌనంగా ఉంటున్నారు. రాష్ట్ర భాజపా నేతలు పాదయాత్ర నిర్వహించడానికి ఆసక్తిగా ఉన్నారు. దీనికి జిల్లా నాయకుల ఉత్సాహం చూపుతున్నారు. ఈ విషయంపై జిల్లా నేతలు, రాష్ట్ర నాయకుల వైపు చూస్తుండగా, రాష్ట్ర నాయకులు కేంద్రం నాయకుల వైపు ఎదురు చూస్తున్నారు. నూతన సంవత్సరం మొదటి రోజు బళ్లారి నగరం హవంబావిలోని మాజీ మంత్రి గాలి జనార్దనరెడ్డి నివాసం సమీపంలో జరిగిన మర్షన, కాల్పుల్లో ఓ కార్యకర్త మృతిచెందారు. దీన్ని భాజపా రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడానికి కేంద్ర, రాష్ట్ర నేతలు వద్దారు. ఇప్పటి నుంచి బెంగళూరుకు పాదయాత్ర నిర్వహిస్తామని చెప్పారు. వారం ముందు బెంగళూరులో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చింది. తుది నిర్ణయం తీసుకోలేకపోయారు. ఈ నెల 17న ర్యాలీ నిర్వహిస్తామని రాష్ట్ర నాయకులు ప్రకటించారు. కేంద్రం నుంచి అనుమతి వచ్చే పాదయాత్ర నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారు.

### 17న నిరసన ర్యాలీ జరిగేనా

బళ్లారి నగరంలో జనవరి 17న ర్యాలీ నిర్వహిస్తామని జిల్లా భాజపా జిల్లా యంత్రాంగానికి మూడు చోట్ల చూపించింది. హెచ్.ఆర్.గవియప్ప కూడలి (మోతి), గడిగి చెన్నప్ప కూడలి (రాయల్), రెండు చోట్ల ట్రాఫిక్ అంతరాయం కలిగితే డా.రాజ్‌కుమార్ రహదారిలోని ప్రభుత్వ మున్సిపల్ కళాశాల క్రీడామైదానంలో నిర్వహిస్తాం. దీనికి అనుమతి ఇవ్వాలని కోరింది. ఈ మూడు చోట్ల 3వేల నుంచి 10వేల మంది కార్యకర్తలు, అభిమానులు, నేతలు చేరే అవకాశాలు ఉన్నాయని అనుమతి పత్రంలో పేర్కొన్నారు. ర్యాలీకి కేవలం మూడు రోజులు మాత్రమే మిగిలింది. నేటి వరకు ఏర్పాట్లు కూడా చేసుకోలేదని పార్టీ నేతలు అంటున్నారు. ఎమ్మెల్సీ రవికుమార్ మంగళవారం బళ్లారి నగరంలో ర్యాలీ నిర్వహణపై చర్చించారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సంప్రదించారు. బళ్లారి, విజయనగర జిల్లా ప్రజలు నుంచి ప్రతి బూత్ నుంచి ప్రజలను సమావేశానికి (ర్యాలీకి) తీసుకురావాలని సూచించినట్లు తెలిసింది. పార్టీ నేతలు పాదయాత్ర నిర్వహించడానికి ఎదురు చూస్తున్నారు. భాజపా పాదయాత్ర నిర్వహించడానికి ఇది మంచి అవకాశం..ఇలాంటి అవకాశం భవిష్యత్తులో లభించడం కష్టమే..దీని కోసం జిల్లా, రాష్ట్ర నేతలు కేంద్రం వైపు ఎదురుచూస్తున్నారు. పాదయాత్ర నిర్వహిస్తే పార్టీ కంటే మాజీ మంత్రులు గాలి జనార్దనరెడ్డి, బి.శ్రీరాములుకు ఎక్కువ ప్రచారం లభిస్తుందని కేంద్ర, రాష్ట్ర నాయకులు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. గతంలో యడియూరప్ప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రెడ్డి బ్రదర్స్‌పై పార్టీ అధిష్ఠానం అన్ని విషయాలూ దగ్గర ఉండి గమనించింది. భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు రాకుండా చూసుకోడం ఉత్తమని భావిస్తున్నారు.

### పోలీసుల నివేదిక ఆధారంగా ముందుకెళ్తాం

శాంతిభద్రతలు, భద్రతకు సంబంధించి పోలీసు శాఖ ఇచ్చే నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటాం. నిషేధాజ్ఞలు వంటి చర్యలు అవసరమైతే దానికి కూడా మేము సిద్ధంగా ఉన్నాం. అన్ని పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటాం.

- నాగేంద్రప్రసాద్, జిల్లా పాలనాధికారి

### నేడే కార్యాచరణ ప్రకటిస్తాం

జిల్లా యంత్రాంగం సమావేశం నిర్వహించాలని అభ్యర్థన అందింది. బుధవారం నిర్ణయం వెల్లడవుతుంది. పాదయాత్ర నిర్వహించాలనే అభిప్రాయం కార్యకర్తల్లో ఉన్నప్పటికీ ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం అంతిమ నిర్ణయం తీసుకుంటుంది.

- అనిల్‌కుమార్ మోకా, జిల్లా అధ్యక్షుడు

స్ఫూర్తినడె సమావేశంలో మాట్లాడుతున్న పాలనాధికారి సురేశ్ హిట్నాళ

## వసతి నిలయాల విద్యార్థుల ఉత్తీర్ణత పెంచాలి

**గంగావతి,న్యూస్‌టుడే:** సంక్షేమ వసతి నిలయాల విద్యార్థుల ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలని కొప్పళ పాలనాధికారి సురేశ్ ఇట్నాళ పేర్కొన్నారు. ఉత్తీర్ణత పెంచేందుకు నిర్వహించతలపెట్టిన స్ఫూర్తినడే కార్యక్రమం నేపథ్య సమావేశంలో ఆయన మంగళవారం పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని 82 వసతి నిలయాల విద్యార్థుల కోసం ఈ వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. సాయంత్రం ఆరు నుంచి రాత్రి ఎనిమిది దాకా వసతి నిలయాల్లో విశేష ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనుభవం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులను ఎంపిక చేసుకుని పాఠాలు చెప్పించాలన్నారు. ఆంగ్లం, విజ్ఞానం, గణితం బోధించే ఉపాధ్యాయులకు రోజుకు రూ.300 చెల్లిస్తామన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తీర్ణత పెంచే ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు అజ్జప్ప సొగలద, జడ్పీ ఉప కార్యదర్శి కృష్ణమూర్తి, బీసీ సంక్షేమశాఖ అధికారిణి నాగమణి పాల్గొన్నారు.

## బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీహెచ్‌వో డా.యల్లా రమేష్‌బాబు, ఇతర వైద్యులు

**బళ్లారి, న్యూస్‌టుడే:** జిల్లాలో 9- 14 ఏళ్ల మధ్య వయస్సు గల పాఠశాల బాలికలకు ఉచిత హ్యూమన్ ప్యాపిలోమ వైరస్ (హెచ్.పి.వి.) వ్యాక్సిన్‌పై పాఠశాల స్థాయిలో విస్తృత సమాచారం అందించాలని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి డాక్టర్ యల్లా రమేష్‌బాబు సూచించారు. మంగళవారం నగరంలో జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం డీహెచ్‌వో ప్రారంభించి మాట్లాడారు. గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేతమైన చర్య తీసుకుందన్నారు. ఇది బాలికల జీవితాల్లో తీవ్రమైన సమస్యలను కలిగిస్తుందన్నారు. దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జిల్లా ఆర్‌సీహెచ్ అధికారి డాక్టర్ హనుమంతప్ప మాట్లాడుతూ లైంగిక సంపర్కం గర్భాశయ క్యాన్సర్‌కు కారణమవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యానికి ప్రాణాంతకం కాకుండా నిరోధించడానికి హెచ్‌పీవీ వ్యాక్సిన్ చాలా ముఖ్యమన్నారు. మార్గదర్శకాల ప్రకారం 9 నుంచి 14 ఏళ్ల మధ్య వయస్సు గల బాలికలకు ఉచితంగా టీకాలు వేయాలని పాఠశాల స్థాయిలో తల్లిదండ్రులకు కూడా సమాచారాన్ని ఇవ్వాలన్నారు. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ సూక్ష్మ కార్యాచరణ ప్రణాళిక, టీకా గురించి అవగాహన సురక్షితమైన టీకా పద్ధతులు, టీకా ప్రతికూల ప్రభావాల నిర్వహణపై వివరించారు. వైద్యులు వీరేంద్రకుమార్, మరియంబి, ఇంద్రాణి, వీరేంద్రకుమార్, భారత్, అరుణ్‌కుమార్, ఖుర్షీద్‌బేగం, తదితర వైద్యులు పాల్గొన్నారు.

## సంఘటితంగా ముందుకు సాగుదాం

హిందూ సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న స్వామీజీలు

**కంప్లి, న్యూస్‌టుడే:** హిందువులందరం సంఘటితంగా ముందుకు సాగుదామని బెళ్లావి కారదేశ్వర మఠ వీరభద్ర స్వామీజీ సూచించారు. కంప్లిలోని కేఎస్ భవనం ఎదురుగా సోమవారం రాత్రి జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. పిల్లలకు హిందూ ధర్మ సంస్కృతితో పాటు సంస్కారం నేర్పాల్సిన అవసరం ఉంది. మనిషిని మహనీయుడిగా తీర్చిదిద్దడమే హిందూ ధర్మ లక్ష్యమన్నారు. ఎమ్మిగనూరు హంపీ సావిరదేవర మఠ వామదేవ స్వామీజీ మాట్లాడుతూ ధార్మిక క్షేత్రాలు, ఆలయాల్లో సమానత కల్పించడం, సహపంక్తి భోజనాలు తదితర వంటి వాటితోనే హిందువులను ఒక్కటి చేయొచ్చన్నారు. ఉపన్యాసకుడు పాండురంగ అప్ప మాట్లాడుతూ హిందువులు సమైక్యంగా లేకపోవడంతోనే ఆంగ్లేయులు, ముస్లింలు మన దేశంపై దాడి చేశారు. భాష, నీరు, సరిహద్దుల గొడవలుమాని హిందువులందరం ఒక్కటవుదామన్నారు. కంప్లి కల్మఠ అభినవ ప్రభుస్వామి మాట్లాడారు. కె.ఎం.బసవరాజ శాస్త్రి, సిద్ధరామేశ్వర శాస్త్రి వేదఘోష పఠించారు. సమ్మేళన అధ్యక్షుడు పత్రయ్య స్వామి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డి.వి.సత్యనారాయణ, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## కృత్రిమ కాళ్లు, పాదాల వితరణకు చర్యలు

కృత్రిమ కాళ్ల కోసం కొలతలు తీస్తున్న సిబ్బంది. చిత్రంలో పాలా రాధాకృష్ణ, ట్రస్ట్ అధ్యక్షుడు గోపాలకృష్ణ తదితరులు

**బళ్లారి, న్యూస్‌టుడే:** శిర్డీ సాయి సేవా సత్సంగ్ ట్రస్ట్, రాజీవ్‌గాంధీ స్మారక ట్రస్ట్, మహావీర్ లింబ్ సెంటర్ (హుబ్బళ్లి) సంయుక్తంగా మంగళవారం రాజీవ్‌గాంధీ స్మారక ట్రస్ట్ భవనంలో నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్లు, పాదాల పంపిణీ శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ అధ్యక్షుడు గోపాలకృష్ణ, ముఖ్య అతిథిగా పాలా రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు కె.హెచ్.రమేష్, కార్యదర్శి నాగబాలాజీ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. శిర్డీ సాయి సేవా సత్సంగ్ ట్రస్ట్ చేస్తున్న సేవలు చిరస్మరణీయమన్నారు. మహిళలకు టైలరింగ్, బ్యూటీ పార్లర్, బేసిక్ కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నామన్నారు. దివ్యాంగులను ఇబ్బందులను గుర్తించి ఉచితంగా కృత్రిమ కాళ్లు, పాదాల వితరణ శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం 40మందికిపైగా దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ కాళ్లు, పాదాలను అమర్చారు. కోశాధికారి గోవిందరాజులు, సహాయ కార్యదర్శులు కొండయ్య, ఎం.రమేష్ ట్రస్ట్, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

## హడగలి కళాకారుడికి బయలాట అకాడమీ పురస్కారం



హొళెయాచె కొట్రప్ప

**హొసపేటె, న్యూస్‌టుడే:** విజయనగర జిల్లా హడగలి తాలూకా సోగికి చెందిన కళాకారుడు హొళెయాచె కొట్రప్ప 2025వ సంవత్సరానికిగాను కర్ణాటక బయలాట అకాడమీ పురస్కారానికి ఎంపికయ్యారు. విజయనగర, బళ్లారి జిల్లాల్లో బయలాట కళను ఇంకా కాపాడుకుంటూ, పలు ప్రదర్శనలు ఇస్తూ, కళాకారులను తయారు చేస్తున్న ఆయన కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. బాల్యంలోనే ఈ కళపై మక్కువ పెంచుకున్న కొట్రప్ప సుమారు 150 ప్రదర్శనల్లో పాల్గొన్నారు. గిరిజా కల్యాణ, శివభక్త మార్కండేయ బయలాటలో ఆయన అభినయం అమోఘమని గ్రామస్థులు కొనియాడుతున్నారు. వీరేశ్వర బయలాట సంఘం ప్రారంభించి స్వస్థలంలో ఆసక్తి గల యువ కళాకారులకు శిక్షణ ఇస్తున్నారు.

## గ్రామీణ క్రీడల్ని ఆదరిద్దాం

ప్రోకబడ్డీలో గెలుపొందిన క్రీడాకారులకు స్మరణిక అందిస్తున్న గ్రామ ప్రముఖులు

**సిరుగుప్ప, న్యూస్‌టుడే:** గ్రామీణ క్రీడలు నేడు అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందాయని ఎం.సూగూరు గ్రామ ప్రముఖుడు సిద్ధరామగౌడ పేర్కొన్నారు. సంక్రాంతి పండగ పురస్కరించుకుని ఎం.సూగూరు గ్రామంలో జైభీమ్ బళగ, గ్రామ పంచాయతీ సహకారంతో రెండు రోజులపాటు నిర్వహించిన ప్రోకబడ్డీ ముగింపు వేడుకలను సోమవారం రాత్రి నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేడు పిల్లలు, యువత, పెద్దలు చరవాణుల్లో సమయం వృథా చేసుకుంటూ డబ్బు, సమయాన్ని, ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంత ఆటలైన కబడ్డీ, ఖోఖో, పరుగు పందెం, వాలీబాల్, త్రోబాల్ వంటి ఆటలు ఆడితే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. వివిధ గ్రామాల నుంచి 20 జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రథమ బహుమతి కుమారనాయక్ జట్టు, ద్వితీయ, జైభీమ్ బళగ జట్టుకు స్మరణిక, ప్రమాణ పత్రాలను గ్రామ పంచాయతీ అధ్యక్షుడు బసవరాజ్, ఉపాధ్యక్షురాలు శారదమ్మ చేతుల మీదుగా అందజేశారు. జైభీమ్ బళగ సంఘం అధ్యక్షుడు మారప్ప ఎం. సభ్యులు వసంత్‌కుమార్, భీమేశ్, మర్రిస్వామి, గంగాధర, రవికుమార్, హనుమంత పాల్గొన్నారు.

## ఎదుగుదలకు క్రమశిక్షణ, సహనం అవసరం



హూవయ్యగౌడను సత్కరించిన పూర్వ విద్యార్థులు

**చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే:** విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, సహనం, సమయప్రజ్ఞను అలవర్చుకొంటే సమాజంలో ఉన్నత స్థానాలను అధిగమించవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యుడు హూవయ్యగౌడ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ కళాశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన గురువందన, 5వ వార్షిక సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివిన అనేక మంది పూర్వ విద్యార్థులు వివిధ శాఖల్లో ఉన్నత స్థానాలను పొంది పదవీ విరమణ చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. కళాశాలలో పనిచేసిన కాలావధిలో గడించిన అనేక అనుభవాలు, జ్ఞాపకాలు చిరకాలం గుర్తుకు వస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విశ్రాంత ప్రధానాచార్యులు అశోక్ కుమార్, లింగప్ప, సి.కె. మహేశ్, మంజణ్ణ, కంపళ రంగ గెళయర బలగ అధ్యక్షుడు, విశ్రాంత జె.డి. రేవణ సిద్ధప్ప, కార్యదర్శి, జిల్లా అధ్యాపకుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మణ తదితరులు మాట్లాడారు. అనంతరం పూర్వ విద్యార్థులు హూవయ్యగౌడను పట్టుశాలువాతో సత్కరించారు.

## తెలుగు పాఠశాలల్లో సంక్రాంతి సందడి

పండగ సంబరాల్లో పాల్గొన్న తెలుగు కుటుంబాలు

**మాన్వి, న్యూస్‌టుడే:** పట్టణంలోని తెలుగు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ పాఠశాలల్లో సంక్రాంతిపండగను ముందస్తుగా నిర్వహించారు. బీవీఆర్ శిక్షణ సంస్థలో తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు జరిగాయి. సంక్రాంతి ముగ్గులు, హరిదాసులు, గంగిరెద్దులరాక, భోగి మంటలు, భోగి పండ్లు పోయటం, తీపివంటకాలు, కోళ్లపందేలు కళ్లకు కట్టినట్లు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులతో బాటు వచ్చిన అతిథులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు బి.వి.రెడ్డి, కార్యదర్శి పద్మావతి ఇతర యాజమాన్యం పాల్గొన్నారు.

## వివేకానంద జీవితం యువతకు ఆదర్శం

హుబ్బళ్లిలో జ్యోతి వెలిగించి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చిగురుపాటి ప్రసాద్

**హుబ్బళ్లి (కారటగి), న్యూస్‌టుడే:** స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శమని హుబ్బళ్లి స్వర్ణ సమూహ సంస్థల అధిపతి డాక్టర్ చిగురుపాటి వి.ఎస్.వి.ప్రసాద్ తెలిపారు. హుబ్బళ్లిలో స్వామి వివేకానంద రక్తదాన ఫౌండేషన్ వివేకానంద జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి వివేక రత్న పురస్కార ప్రదానం సోమవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నగరంలో వివేకానంద రక్తదాన ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. జనతా శిక్షణ సమితి నిర్దేశకుడు అజిత్ ప్రసాద్, డాక్టర్ దాక్షాయణి సి.రామనగౌడ, అక్కి ఆలూరు రక్త సైనిక కరె బసప్ప గొంది, డాక్టర్ హనుమంత వి.డంబళ, డాక్టర్ ఎం.బి.దళపతి, డాక్టర్ నాగలింగలకు నవలగుంది శారదేశ్వరి ఆశ్రమ అధ్యక్షురాలు అనన్యమయి మాతాజీ వివేక రత్న పురస్కారాలను ప్రదానం చేశారు. భరత మాత, స్వామి వివేకానంద చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. ఫౌండేషన్ సంస్థాపకుడు శివ కుమార్ రట్టిహళ్లి, అధ్యక్షుడు డాక్టర్ జి.ఎస్.ఆదర్శ, ఉపాధ్యక్షుడు విద్యానంద స్థావర మఠ, ఇతర సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

● **శ్రీరామనగర్‌లో:** శ్రీరామనగర్‌లోని స్వామి వివేకానంద పాఠశాలలో మంగళవారం ఆనందోత్సవ శీర్షికన వివేకానంద జయంతి, పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. స్వామి వివేకానంద జీవితం గురించి పలువురు వివరించారు. వ్యవహార జ్ఞానం కోసం విద్యార్థుల ద్వారా ఆహార మేళా జరిపారు. విద్యా సంస్థ అధ్యక్షుడు చెన్నుపాటి ప్రభాకర్, ఉపాధ్యక్షురాలు ప్రియా కుమారి, సంస్థాపకుడు పార్థసారథి, పూర్వ విద్యార్థులు డాక్టర్ పవన్ సాయి, డాక్టర్ శివనారాయణ, ఇబ్రహీం, రంజని ఆలంపల్లి, కృష్ణమూర్తి, పి.వెంకటకృష్ణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీరామనగర్: కార్యక్రమంలో పాల్గొన్న విద్యా సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

## 18న ఉచిత సామూహిక వివాహాలు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హంపయ్యనాయక్ కాంగ్రెస్ యువ నాయకుడు రవి బోసురాజు

**మాన్వి,న్యూస్‌టుడే:** ఈ నెల 18న రాష్ట్ర మంత్రులు పట్టణానికి విచ్చేయనున్నారు. ప్రముఖ సమాజ సేవకుడు సయ్యద్ అక్బర్ పాషా సాహెబ్ 201 జంటలకు ఉచిత సామూహిక వివాహాలు జరిపిస్తున్న క్రమంలో కరిడిగుడ్డ రోడ్డు వద్ద ఉన్న షాదీమహాల్‌లో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర విధానపరిషత్ సభాపతి యు.టి.ఖాదర్, మంత్రులు సతీష్ జార్కిహొళి, ఎన్.ఎస్.బోసురాజు, జమీర్ అహ్మద్‌ఖాన్, జిల్లాకు చెందిన శాసనసభ్యులు, విధాన పరిషత్ సభ్యులు హాజరవుతారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే హంపయ్యనాయక్, కాంగ్రెస్ యువ నాయకుడు రవి బోసురాజు షాదీమహల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

(c) eenadu

# 'కణ్వ' విహారం.. మనోహారం!

నీటి అలలపై బోట్ హౌస్ కాంతులు

రామనగర, న్యూస్‌టుడే : రామనగర సమీపంలోని కణ్వ జలాశయంలో కర్ణాటక పర్యాటక అభివృద్ధి మండలి జలక్రీడలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. రామనగర నుంచి చెన్నపట్టణ వెళ్లే మార్గంలో కనిపించే కణ్వ జలాశయంలో విహరించేందుకు వివిధ రకాల బోట్లను ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చారు. బెంగళూరు దక్షిణ జిల్లాగా పేరు మార్పు అనంతరం ఇక్కడికి వచ్చే పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని కయాక్, బిగ్ బోట్, వాటర్ బైక్, వాటర్ బోట్, పెడల్ బోట్, స్పీడ్ బోట్, ఫ్లైయింగ్ బోట్లను నడిపేందుకు మురుడేశ్వర అడ్వెంచర్ సంస్థతో మండలి ఇప్పటికే ఒప్పందాన్ని కుదుర్చుకుంది. చెన్నపట్టణ ఎమ్మెల్యే సీపీ యోగేశ్వర్ వెల్లడించారు. వేసవి నాటికి అన్ని జల క్రీడలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు పర్యాటకులు ఇక్కడ గడిపే వెళ్లేలా సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని ఆయన వివరించారు.

## చలనచిత్ర వాణిజ్య మండలి ఎన్నికల బరిలో మునిరత్న

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : కర్ణాటక చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు, ఇతర స్థానాలకు ఈ నెల 31న ఎన్నికలు నిర్వహించనున్నారు. అధ్యక్ష స్థానానికి జయమాల, భామా హరీశ్ పోటీ పడుతుండగా, నేనూ పోటీకి సిద్ధమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మునిరత్న ప్రకటించారు. ఛాంబర్ ఎన్నికలు బాజపా, కాంగ్రెస్ నేతల మధ్య పోటీగా మారిపోయాయి. హరీశ్‌కు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మద్దతు పలకగా, జయమాల కాంగ్రెస్ నుంచి గతంలో ఎమ్మెల్సీగా సేవలు అందించారు. మునిరత్న బాజపా అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యే అయిన విషయం తెలిసిందే.

# మహాత్ముడంటేనే వారికి మంట

## భాజపా నేతలపై సిద్దు మండిపాటు

వేదికపై చేతులు కలిపి సంఘీభావాన్ని ప్రకటిస్తున్న సిద్ధరామయ్య, డీకే శివకుమార్, ఏఐసీసీ కార్యదర్శులు గోపీనాథ్ పళనియప్పన్, మయూర్ జైకుమార్ తదితరులు

సదాశివనగర, యశ్వంతపుర, న్యూస్‌టుడే : భాజపా నాయకులకు మహాత్ముని పేరంటేనే అలర్జీ అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ధ్వజమెత్తారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరును అందుకే కేంద్రం మార్చివేసిందని దుయ్యబట్టారు. ఆ పథకం పేరు మార్పును ఖండిస్తూ బెంగళూరు ప్యాలెస్ మైదానంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పార్టీ నాయకులు, మంత్రులు, ఉప ముఖ్యమంత్రితో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. 'నరేగా బచావ్' అనేది ప్రజా ఉద్యమం కావలసిన అవసరం ఉందన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రారంభమైన పథకంలో 12.61 కోట్ల మంది లబ్ధి పొందారని అందులో 6.21 కోట్ల మంది మహిళలు ఉన్నారని గుర్తు చేశారు. ఆహార భద్రత, ఉపాధి హామీలు, విద్య, అటవీ ప్రాంతవాసుల హక్కుల రక్షణ తదితరాలన్నీ కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఆ పథకాలను దశల వారీగా రద్దు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కొత్త చట్టం ప్రకారం ఈ పథకంలో 40 శాతాన్ని (దాదాపు రూ.2500 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వం భరించవలసి ఉంటుందన్నారు. జీఎస్టీ పన్నుల వాటా, ఇతర పథకాలకు నిధుల మంజూరు విషయంలోనూ కాంగ్రెసేతర రాష్ట్రాలకు కేంద్రం మొండి చేయి చూపిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు.

సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

● దేశంలో గాడ్సే సిద్ధాంతాలు ప్రమాదకర బలోపేతం కావడం ఆందోళన కలిగిస్తోందని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు సూచించిన గడువులోగా గ్రేటర్ బెంగళూరు ఎన్నికల నిర్వహణను పూర్తి చేస్తామని తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా, గ్యారంటీ పథకాలు తమకు విజయాన్ని తీసుకువస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలకు సహాయకారిగా ఉన్న ఉపాధి పథకాన్ని కేంద్ర భాజపా ప్రభుత్వం సమాధి చేస్తోందని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా ఈనెల 27 నుంచి ఫిబ్రవరి 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేపడతామని ప్రకటించారు. ఈనెల 26 నుంచి విధానసభ నియోజకవర్గాల స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఐదు కిలోమీటర్ల వరకు పాదయాత్ర నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేస్తారన్నారు. శిబిరాలలో నిర్వహించే పాదయాత్రలో నేనూ పాల్గొంటానని వెల్లడించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఏఐసీసీ కార్యదర్శులు గోపీనాథ్ పళనియప్పన్, మయూర్ జైకుమార్, పీసీసీ కార్యాధ్యక్షుడు చంద్రశేఖర్, మంత్రులు కేజే జార్జి, కె. హెచ్. మునియప్ప, ప్రియాంక్‌ఖర్గే, రామలింగారెడ్డి, కృష్ణభైరేగౌడ, చెలువరాయస్వామి, ఎమ్మెల్సీ సలీం అహ్మద్, మాజీ డీసీఎం లక్ష్మణ్ సవది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ ప్రేమికులకు 'పూలబాట'

## నేటి నుంచి ఫలపుష్ప ప్రదర్శన



ప్రధాన వేదికపై కళాకారుడు పూర్ణచంద్రతేజస్వి రూపం..

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని లాల్‌బాగ్ ఉద్యానవనంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు 219వ ఫలపుష్ప ప్రదర్శన ప్రారంభం కానుంది. గురువారం నుంచి పూర్తి స్థాయిలో సందర్శకులను అనుమతించనున్నారు. 'పర్యావరణ పరిరక్షణ కేవలం జ్ఞానం మాత్రమే కాదు. జ్ఞానానికి సంబంధించిన అన్ని శాఖల అద్భుత సమ్మేళనం' అని ప్రతిపాదించిన ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు పూర్ణచంద్ర తేజస్వి జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకుని ఈ ఏడాది ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు. ఔత్సాహికుల కోసం డాక్టర్ ఎంహెచ్ మరిగౌడ ఆడిటోరియంలో పూల మొక్కల అలంకరణ, థాయ్ ఆర్ట్, కూరగాయల కార్వింగ్, పూల రంగోలి పోటీలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. ఔత్సాహికులు బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా రూ.100 రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఉత్తమ ప్రదర్శనకు గణతంత్రదినోత్సవం రోజు బహుమతులు ప్రదానం చేస్తారు. సంక్రాంతికి మూడు రోజులు, గణతంత్ర దినోత్సవ సమయంలో మరో మూడు రోజులు వరుసగా సెలవులు రావడంతో ఈసారి కనీసం ఆరు లక్షల మంది సందర్శకులు ప్రదర్శనకు వస్తారని ఉద్యానవనశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

స్వీయ చిత్రాలు తీసుకునేందుకు ప్రేమమార్గం!

సహ్యాద్రి బెట్ట నమూనాకు తుది మెరుగులు

# అందమైన శునకాల ప్రదర్శన

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా పెట్‌ఫెడ్ ఇండియా నేతృత్వంలో ఈనెల17న వైట్‌ఫీల్డ్‌లో అందమైన శునకాల ప్రదర్శన ప్రారంభం కానుంది. దేశంలోనే అతి పెద్ద శునకాల ప్రదర్శన ఉత్సవాలు నిర్వహిస్తామని లిమ్కా పుస్తకంలో కార్యక్రమం నమోదు సిద్ధవుతుందని నిర్వాహకుడు అక్షయ్ గుప్తా తెలిపారు. ఆధునిక సమాజంలో వివిధ కుటుంబాల్లో పెంపుడు జంతువుల పట్ల మమకారం పెరుగుతుందని, అందులో అందమైన శునకాల పెంపకం పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పెంపుడు జంతువుల ప్రేమికులు తాము సాకుతున్న కుక్కలను తెచ్చి ప్రదర్శిస్తారు. రెండు రోజులు పాటు జరిగే ఉత్సవాలు చరిత్రలో నిలిచిపోతాయని తెలిపారు. ప్రపంచంలో అన్ని రకాల జాతుల శునకాలు బెంగళూరులోని ఇళ్లలో ఉన్నాయని వాటిని ప్రదర్శనకు తీసుకువస్తారని ఆయన చెప్పారు. ప్రదర్శన ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందన్నారు.

ప్రదర్శనలో పాల్గొనడానికి వచ్చిన పెంపుడు శునకంతో కుటుంబం

అందమైన పెంపుడు కుక్క

## ప్రత్యేక కారిడార్ అవసరమేంటి?

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : బెంగళూరు-మైసూరు, మౌలికసదుపాయాల కారిడార్ (బీఎంఐసీ) పథకాన్ని మరోసారి పరిశీలించి తదుపరి నిర్ణయాన్ని తీసుకోవాలని ప్రభుత్వానికి జస్టిస్ డీకే సింగ్, జస్టిస్ టి వెంకటేశ్ నాయక్ సూచించారు. ఈ పాతికేళ్లలో ఒక కి.మీ. రహదారి మాత్రమే పూర్తయింది. ఈ కారిడార్ మార్గానికి చేరుకునే క్రమంలో టోల్‌ప్లాజాలు ఏర్పాటు చేశారు. కారిడార్ నిర్మాణానికి రైతుల నుంచి భూమిని స్వాధీనపరుచుకున్నప్పటికీ పనులు మాత్రం చేయలేదు. దీన్ని ప్రశ్నిస్తూ బెంగళూరులోని మారప్ప గార్డెన్ నివాసి చంద్రిక వేసిన అర్జీ హైకోర్టు ధర్మాసనం ముందుకు వచ్చింది. ఇప్పటికే బెంగళూరు-మైసూరు ఎక్స్‌ప్రెస్ వే పూర్తయి, ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక కారిడార్ అవసరం లేదని ఆమె తన అర్జీలో పేర్కొన్నారు. ఈ పథకాన్ని రద్దు చేసి, నేటి నగర జనాభాకు అనుగుణంగా కొత్త పథకాన్ని రూపొందించే అంశాన్ని పరిశీలించాలని ధర్మాసనం ప్రభుత్వానికి సూచించింది.

## నాగేంద్ర బెయిల్ పిటిషన్ విచారణ

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : మహర్షి వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్‌లో అక్రమాలకు పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి బి.నాగేంద్ర బెయిలు కోసం వేసుకున్న అర్జీపై చట్ట సభ ప్రతినిధుల న్యాయస్థానం విచారణను పూర్తి చేసింది. తీర్పును రిజర్వు చేశామని న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే ప్రకటించారు. గురువారం తీర్పును వెలువరించే అవకాశం ఉందని నాగేంద్ర తరపు న్యాయవాది తెలిపారు. ఈ కేసులో ఈడీ అధికారులు ఇదివరకే ఆయనను అరెస్టు చేయగా, సుదీర్ఘ కాలం విచారణ ఖైదీగా కారాగారంలో ఉన్నారు. ఇప్పుడు సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేయడంతో ముందస్తు బెయిలు కోసం చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## 'బంగ్లా' సుజీబ్‌కు చుక్కెదురు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : నకిలీ ఆధార్ కార్డు సాయంతో పాస్‌పోర్టు చేయించుకుని, ఐదుసార్లు బంగ్లాదేశ్‌కు వెళ్లివచ్చిన అమోల్‌చంద్రదాస్ అలియాస్ సుజీబ్ అనే వ్యక్తికి బెయిలు ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. తన బెయిలు అర్జీని ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం తిరస్కరించడాన్ని ప్రశ్నిస్తూ నిందితుడు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అసోంలో నకిలీ ఆధార్ కార్డు చేయించుకుని, చిరునామా మార్పు పేరిట కర్ణాటకలో కొత్త కార్డును చేసుకున్నాడు. దాని ఆధారంగా చేసుకున్న పాస్‌పోర్టుతో ఐదుసార్లు బంగ్లాదేశ్‌కు వెళ్లి వచ్చి, చివరకు జాతీయ దర్యాప్తు దళం అధికారులకు దొరికిపోయాడు.

## బూచాడు.. ప్రమాదంలో చిక్కాడు

ధార్వాడ, న్యూస్‌టుడే : కమలాపుర ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదేళ్ల వయసున్న ఇద్దరు బాలలు అపహరణకు గురయ్యారు. పాఠశాల వద్దకు వచ్చిన ఒక వ్యక్తి తన బైకుపై వారిద్దరినీ కూర్చోబెట్టుకుని వెళ్లడాన్ని సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా గుర్తించారు. ఉత్తర కన్నడ జిల్లా దాండేలి సమీపంలోని జోయిడా హోటెలి క్రాస్ వద్ద వెళుతూ నిందితుడు ప్రమాదం బారినపడ్డాడు. ప్రమాదం విషయం తెలుసుకుని దాండేలి ఠాణా పోలీసులు అక్కడకు వెళ్లగా.. గాయపడిన కరీం మేస్త్రి (49), చిన్నపాటి గాయాల పాలైన ఇద్దరు బాలలు కనిపించారు. కరీంను చికిత్స కోసం కిమ్స్‌కు తరలించారు. బాలలను ప్రశ్నించగా అతనికి తమకు సంబంధం లేదని చెప్పడంతో వారు అపహరణకు గురయ్యారని గుర్తించారు. తక్షణమే ధార్వాడ పోలీసులకు సమాచారం అందించారు. కార్వార జిల్లా పోలీసుల సహకారంతో బాలలను కమలానగరకు సురక్షితంగా పంపించారు. కాలికి ఫ్రాక్చర్ అయిన బాధితుడిని త్వరలో అదుపులోనికి తీసుకుంటామని కమిషనర్ ఎన్.శశికుమార్ తెలిపారు. ధార్వాడకు చెందిన అబ్దుల్ కరీం వృత్తి రిత్యా భవన నిర్మాణ కార్మికుడు. ఒక బాలుడ్ని అడవిలోకి తీసుకువెళ్లి నగదు కోసం వారి తల్లిదండ్రులను బెదిరించిన ఆరోపణలపై 2018లో కేసు నమోదైంది. హళియాళలో రౌడీషీటు కూడా తెరిచారు. బాలలను అతను ఎందుకు అపహరించాడో విచారణలో తెలుసుకుంటామని ఆయన చెప్పారు.

# ఘన నివాళి

ఇస్లాం మతగురువు మౌలానా సగీర్ అహ్మద్ భౌతిక కాయానికి బెంగళూరు నాగవారలోని అరబిక్ కళాశాల పరిధిలోని ముస్లిం శ్మశానవాటికలో మంగళవారం అంత్యక్రియలు ముగిశాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య (చిత్రంలో), ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్, మాజీ మంత్రి సీఎం ఇబ్రహీం, ముఖ్యమంత్రికి రాజకీయ కార్యదర్శి నసీర్ అహ్మద్, పలువురు ముస్లిం నేతలు సగీర్ అహ్మద్‌కు నివాళులు అర్పించారు.

-న్యూస్‌టుడే, రామమూర్తినగర

# సాహసాల అడ్డా

సంక్రాంతి సెలవుల నేపథ్యంలో మధ్యకర్ణాటకలోని చారిత్రక బాదామి, పట్టదకల్, ఐహోళే గిరిధామాల వీక్షణకు యువత ఆసక్తి చూపుతోంది. ప్రత్యేకించి బాదామిలోని అనేకానేక గుహాలయాల వలయాల్లో విస్తరించిన అద్భుత కొండరాళ్ల ఆధారంగా పర్వతారోహణ సాహస ఘట్టంలో ఉత్సాహంగా పాల్గొనేవారే ఎక్కువ. నాలుగైదు రోజులపాటు యువత ఇక్కడే విశ్రమించి ఈ సాహస విద్య అభ్యసించడానికి శ్రమిస్తున్నారు. వారికి స్థానికంగా శిక్షణ నిచ్చేవారికీ చక్కని ఉపాధి సమకూరుతోంది

- న్యూస్‌టుడే, బాగల్‌కోటె





## బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

| | |
|---|---|
| బీన్స్- | 55 |
| క్యారెట్- | 60 |
| బీరకాయలు- | 50 |
| క్యాబేజి- | 35 |
| క్యాలీఫ్లవర్(ఒక్కోటి)- | 30 |
| సొరకాయ- | 55 |
| దొండకాయలు- | 45 |
| పొట్లకాయ- | 45 |
| పచ్చి మిరపకాయలు- | 72 |
| కాకర కాయలు- | 55 |
| టమాటా(సాధారణ)- | 55 |
| టమాటా- | 45 |
| గుమ్మడి- | 35 |
| ఆలుగడ్డ- | 45 |
| ఉల్లి(మేలురకం)- | 40 |
| ఉల్లి(సాధారణ)- | 35 |
| వెల్లుల్లి- | 180 |
| సాంబారు ఉల్లి- | 165 |
| బీట్‌రూట్- | 55 |
| వంకాయలు- | 55 |
| బెండకాయలు- | 55 |
| ముల్లంగి- | 55 |
| నిమ్మకాయ- | 110 |
| **పండ్లు, ఫలాలు ధరలు** | |
| వాషింగ్టన్ ఆపిల్- | 395 |
| సిమ్లా ఆపిల్- | 285 |
| గ్రీన్ ఆపిల్- | 345 |
| అరటి కాయలు- | 35 |
| సపోటా- | 65 |
| పైనాపిల్- | 65 |
| బొప్పాయి- | 35 |
| ఆరంజి- | 95 |
| బత్తాయి- | 65 |

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

# ఆహార సంస్కరణపై ప్రత్యేక ప్రదర్శన

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : రాజధాని నగర ప్యాలెస్ మైదానం త్రిపురవాసిని విభాగంలో ఆహారం, పానీయం, హోటల్, బేకరీ, డెయిరీ సాంకేతిక ఎక్స్‌పో-2026ను ఈ నెల 20 నుంచి 22 వరకు నిర్వహిస్తామని సినర్జీ ఎక్స్‌పోజర్స్ సంస్థ ప్రకటించింది. దేశంలోని భారీ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ ఫుడ్ ప్యాక్ ఎక్స్‌పోలో ఆహార సంస్కరణ, హోటల్ రంగంలో అందుబాటులోకి వచ్చి అధునాతన సాంకేతికత, ప్యాకేజింగ్‌కు ఉపయుక్తమైన యంత్రోపకరణాలను ప్రదర్శించనున్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ సహకారంతో ఈ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నామని సంస్థ ఉపాధ్యక్షుడు జి.శశికుమార్ తెలిపారు. ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టరును మంగళవారం ఇక్కడ విడుదల చేశారు. పలు రాష్ట్రాల హోటళ్ల సంఘాలు, ఆహార పరిశ్రమలో ఉన్న సంస్థలు, సమాఖ్యలు, ఆతిథ్య రంగానికి చెందిన దిగ్గజాలు 150కు పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తారని చెప్పారు. భారత్‌తో కలిసి 35 దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ మూడు రోజుల కార్యక్రమానికి 15 వేల మంది ఔత్సాహికులు వస్తారని అంచనా. నలభీములకు వంటల పోటీలు, బీ2బీ చర్చలు ఎక్స్‌పోలో భాగంగా ఉంటాయని ఆయన వివరించారు.

గోడపత్రికలను ప్రదర్శిస్తున్న నిర్వాహకులు, నలభీములు

## చాముండికి ప్రత్యేక పూజలు

మైసూరు, న్యూస్‌టుడే : సంక్రాంతి సెలవులు ఉండడంతో వివిధ రాష్ట్రాల నుంచి మైసూరుకు వచ్చిన పర్యాటకులు శక్తిమాత చాముండి అమ్మవారిని మంగళవారం పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బెంగళూరు నుంచి పర్యాటకుల కోసం టూర్ ఆపరేటర్లు ప్రత్యేక ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకువచ్చారు. చాముండి బెట్ట, నంజనగూడు, జంతు ప్రదర్శనశాల, ప్యాలెస్ మైదానం, సెయింట్ ఫిలోమినా చర్చి, బృందావన్ గార్డెన్, శ్రీరంగపట్టణం, సంగమం, తదితర ప్రాంతాల్లో భక్తులు, పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

చాముండేశ్వరికి అలంకరణ

## సహకార సంఘంలో అవినీతిపై సీఐడీ దర్యాప్తు

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా హరపనహళ్లి తాలూకా హొసకోటెలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిందంటున్న అవినీతిపై మంగళవారం సీఐడీ అధికారులు విచారణ ప్రారంభించారు. సుమారు రూ.4కోట్లదాకా వినియోగదారుల డబ్బు దుర్వినియోగమైనట్లు అరసీకెరె పోలీస్ స్టేషన్లో కేసు కూడా దాఖలైంది.

## హుబ్బళ్లి ఘటనలో మరో వ్యక్తి అరెస్టు

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : వాణిజ్యనగరి హుబ్బళ్లి ఇండిహంప కూడలి వద్ద గత శుక్రవారం రాత్రి ఒక మహిళకు బలవంతంగా సారాయి తాగించి, అత్యాచారానికి పాల్పడిన మరో నిందితుడినీ అరెస్టు చేశామని నగర పోలీసు కమిషనర్ శశికుమార్ తెలిపారు. అత్యాచారం చేస్తున్న వీడియోను నిందితులు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఆటో డ్రైవరు శివానంద కానన, అతని స్నేహితులు గణేశ్ గిడ్డణ్ణ, ప్రదీప్ దొడ్డమనిలను నిందితులుగా గుర్తించామని చెప్పారు. మొదట ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు, విచారణ అనంతరం మూడో నిందితుడ్ని అరెస్టు చేశారు. నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించి, విచారణ చేపట్టామని కొత్వాలు తెలిపారు. మహిళ భర్త శివమొగ్గ కారాగారంలో ఉన్నాడు. ఉపాధి కోసం ఆమె నెలన్నర కిందట హుబ్బళ్లికి వచ్చి కార్మికురాలిగా పని చేసుకుంటోంది. సిద్ధారూఢ మఠంలో నిత్యం భోజనం చేసి వెళ్లేది. ఆమె రాకపోకలను గుర్తించి, కాపుకాసి నిందితులు అకృత్యానికి పాల్పడ్డారని ప్రాథమిక విచారణలో గుర్తించారు.

# రామనామ మహాయజ్ఞం!

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : హిరేమగళూరు శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు కన్నడలోనే మంత్రఘోష వినిపిస్తుంది. కన్నడలోనే మంత్రాలు పఠిస్తారు. ఇక్కడకు వచ్చే భక్తులు కాగితంపై 108 సార్లు రామనామం రాసి ఆంజనేయుని విగ్రహం ముందు పెట్టి వెళుతుంటారు. 'జై శ్రీరాం.. రామ రామాయ సీతాయ' అని భక్తులు నమ్మకంతో, శ్రద్ధగా రాస్తుంటారు. చిక్కమగళూరుతో పాటు రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. జాతర, పౌర్ణమి, పండగల సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రామనామాన్ని లిఖిత జపం రూపంలో తాము ఆంజనేయునికి అర్పించుకుంటామని భక్తులు తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా భక్తులు ఇలా లిఖిత జపం చేసుకుంటున్నారని ఆలయం అర్చకులు తెలిపారు.

పూల అలంకరణలో ఆంజనేయుడు

# 'కొప్పళ పరిస్థితిపై ముఖ్యమంత్రికి వివరిస్తా'

గంగావతి,న్యూస్‌టుడే: ఉక్కు కార్ఖానాల విస్తరణతో కొప్పళ ప్రజలు ఎదుర్కొనే పరిస్థితులను ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు వివరిస్తానని ప్రముఖ రచయిత ఆచార్య కేఎస్ భగవాన్ భరోసా ఇచ్చారు. బల్డోటా, కిర్లోస్కర్, ముకుంద సుమి, కల్యాణి, ఎక్స్ ఇండియా, తుష్, ధృవదేశ్ కార్ఖానాల విస్తరణను వ్యతిరేకిస్తూ కొప్పళ జిల్లా బచావో ఆందోళన్ చేపట్టిన దీక్ష మంగళవారం 75 రోజులకు చేరుకున్న సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆందోళనకారులు సైతం సీఎంను కలిసి నచ్చజెప్పే ప్రయత్నం చేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రజల పక్షపాతి అంటూ తప్పక న్యాయం జరుగుతుందన్నారు. రైతులు పొగ, బూడిదల మధ్య ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న కార్ఖానాలనే ప్రజలు భరించలేక పోతున్నాన్నారు. మరికొన్ని స్థాపిస్తే పరిస్థితి దారుణంగా తయారవుతుందన్నారు. స్థానికుల పోరాటం బెంగళూరు దాకా చేరడం లేదంటూ దీన్ని శాసనసభ దాకా తీసుకెళ్లాల్సి ఉందన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరల కమిషన్ సభ్యుడు డీహెచ్ పూజార్, న్యాయవాది రాజు బాకళే, రైతు మహిళ గిరియమ్మ కుణికేరి, మార్కండేయ హిరేమఠ, అల్లమప్రభు బెట్టదూరు, మల్లికార్జున గోనాళ, జ్యోతి గొండబాళ పాల్గొన్నారు.

కొప్పళలో ఉక్కు కార్ఖానాల విస్తరణ వ్యతిరేక దీక్షలో ప్రసంగిస్తున్న రచయిత కేఎస్ భగవాన్

(c) eenadu

స్వామిదాసును సత్కరిస్తున్న బెంజిమన్, మోసెస్, శామ్యూల్

## క్రైస్తవుల సమస్యలను పరిష్కరించాలి

**బెంగళూరు (మత్తికెరె), న్యూస్‌టుడే :** సమాజంలో క్రైస్తవులు అన్ని మతాలను గౌరవిస్తూ సన్మార్గంలో పయనిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ తెదేపా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు తెలిపారు. మంగళవారం కోరమంగలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి బెంగళూరుకు వచ్చి స్థిరపడిన వారి అభ్యున్నతికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా స్వామిదాస్‌ను డాక్టర్ ఎం. బెంజిమన్, ఎంబీ మోసెస్, ఇశ్రాయేల్, కర్రా శామ్యూల్ ఘనంగా సత్కరించారు.

# బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

## సంతోషంగా సంక్రాంతి సంబరాలు

**బెంగళూరు (మత్తికెరె), న్యూస్‌టుడే :** ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పండగను సంతోషంగా జరుపుకోవాలని రాజరాజేశ్వరి నగర ఎమ్మెల్యే మునిరత్న పేర్కొన్నారు. మంగళవారం ఇక్కడ లక్ష్మీదేవినగరలోని పేద కుటుంబాలకు ఆయన తన స్వంత నిధులతో సంక్రాంతి కానుకల కింద దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ ఆర్.నారాయణస్వామి, భాజపా నాయకులు, కోదండరామ్, గోవిందరాజు, శోభా తదితరులు పాల్గొన్నారు

కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే మునిరత్న

## హోసూరు కబుర్లు

### ఘనంగా పొంగల్ పండగ

**హోసూరు, న్యూస్‌టుడే :** పొంగల్ (సంక్రాంతి) పండగ సందర్భంగా కృష్ణగిరి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చక్రపాణి మంగళవారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక డి.ఎం.కె. కార్యాలయం ఎదుట ద్రావిడ పొంగల్ పండగ ఘనంగా ఆచరించారు. మంత్రి చక్రపాణి, ఎమ్మెల్యే వై. ప్రకాశ్, ఉప మేయర్ సి.ఆనందయ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. జానపద నృత్యాలు, మహిళలకు ముగ్గుల పోటీలు, పాటల పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చర్చి ఫాదరు, ముస్లిం, హిందూ మత పెద్దలు పాల్గొన్నారు. మేయర్ సత్య వీరికి జ్ఞాపికలు అందజేశారు. విజేతలకు బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అరసనట్టి రవి, ఎన్.ఎస్.మాదేశ్వరన్, నాగరాజు, ఎల్లో రమణి, సునంద, డి.ఎం.కె. నాయకులు సుకుమార్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మంత్రి చక్రపాణి, ఎమ్మెల్యే ప్రకాశ్, మేయరు సత్య

### హోసూరుకు మెట్రో కావాలి

**హోసూరు, న్యూస్‌టుడే :** బెంగళూరు నుంచి బొమ్మసంద్ర వరకు మెట్రో నడుపుతున్నారు. అక్కడి నుంచి అత్తిపల్లి మార్గంలో హోసూరుకు మెట్రో నడపాలని డీఎంకే కూటమి నేతలు కోరారు. మత్తిగెరి రోడ్డులోని ప్రైవేటు కల్యాణ మంటపంలో మంగళవారం సి.పి.ఎం. సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి డి.ఎం.కె. కూటమి ప్రతినిధులు హాజరయ్యారు. నాయకుడు నాగేష్‌బాబు నేతృత్వం వహించారు. కాంగ్రెస్ నుంచి నీలకంఠన్, ద్రావిడ కజగం వనవేందన్, సి.పి.ఎం.నాయకులు సేతుమాధవన్, దేవరాజన్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. హోసూరు నుంచి బెంగళూరు, బెంగళూరు నుంచి హోసూరుకు నిత్యం వేలాది మంది ప్రయాణిస్తున్నారు. కార్మికులు, వ్యాపారులు, విద్యార్థుల సౌకర్యం కోసం మెట్రో రైలును హోసూరు వరకు పొడిగించాలని, కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న సి.పి.ఎం, కాంగ్రెస్, ద్రావిడ కజగం నాయకులు

### విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

**డెంకణీకోట, న్యూస్‌టుడే :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రపంచం మీ చేతుల్లో పథకం కింద డెంకణీకోట కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే రామచంద్రన్ ఉచితంగా లాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి, ఆర్థికాభివృద్ధికి మూల కారణం విద్యే కాబట్టి అందరూ విద్యాభ్యాసంతో ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ కలైవాణి పట్టణ పంచాయతీ అధ్యక్షుడు శ్రీనివాసన్, తళి యూనియన్ కౌన్సిలర్ ప్రశాంత్, కళాశాల అధికారి శరవణన్, శిక్షణాధికారి నారాయణన్ తదితరులు హాజరయ్యారు.

విద్యార్థులతో అధ్యాపకులు తదితరులు

### ఆసుపత్రిలో పండగ శోభ

సమానత్వ పొంగల్ చేస్తున్న దృశ్యం...

**కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం కెలమంగలం ప్రభుత్వ ఆసుపత్రిలో సమానత్వ పొంగల్ (ద్రావిడ పొంగల్)ను ఘనంగా ఆచరించారు. ఆసుపత్రి ఆవరణలో శుభ్రం చేసి, అలంకరించి, ముగ్గులు వేశారు. వాటి మధ్య మూడు చెరకులను నిలిపి మధ్యలో కుండ ఉంచి చక్కెర, బెల్లం, పాలు పోసి పొంగల్ వండారు. కార్యక్రమంలో యూనియన్ ఆరోగ్యాధికారి రాజేశ్‌కుమార్ సూపరింటెండెంట్ రాజ, వైద్యులు సంజయ్‌కాంత్, అజయ్, బహిమా, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

### ఒంటరి ఏనుగుతో జాగ్రత్త!

**డెంకణీకోట, న్యూస్‌టుడే :** కర్ణాటకలోని బన్నేరుగట్ట అడవి నుంచి వచ్చిన 100కి పైగా ఏనుగులు అక్కడక్కడ గుంపులు, గుంపులుగా విడిపోయి సంచరిస్తున్నాయి. పగలు అడవిలో ఉంటూ రాత్రి పంటలను తిని, తొక్కి నాశనం చేస్తున్నాయి. గుంపుల నుంచి విడిపోయిన ఒక ఒంటరి ఏనుగు డెంకణీకోట నుంచి పంజపల్లి వెళ్లే రహదారిలో సంచరిస్తోంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, చీకట్లో ఎవరూ బయటకు రావద్దని, ఒంటరి ఏనుగును చూస్తే దానిమీద దాడి చేయక అధికారులకు సమాచారం ఇవ్వాలని అటవీశాఖాధికారులు హెచ్చరించారు.

భయభ్రాంతులకు గురిచేస్తున్న ఏనుగు ఇదే...

### లగుమప్పస్వాములు కన్నుమూత

**యళచేపల్లి, (బేరికె), న్యూస్‌టుడే:** శూలగిరి యూనియన్ యళచేపల్లి గ్రామంలోని ప్రసిద్ధి చెందిన పార్వతీ పుట్టలింగేశ్వర స్వామి దేవాలయ సంస్థాపకుడు సాధు గురుస్వామి లగుమప్ప స్వాములు (92) పరమపదించారు. కొద్దిరోజులుగా అనారోగ్యం బారిన పడిన స్వామి దేవాలయం వద్దే అంతిమ శ్వాస విడిచారు. ఆలయ ధర్మకర్త సాధుమాత వెంకటమ్మ ప్రజల సాయంతో దేవాలయం ప్రాంగణంలోనే స్వామి పార్థివదేహాన్ని సమాధి చేసి అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామస్థులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు, వివిధ పార్టీల నాయకులు, ఆశ్రమాల సాధువులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

లగుమప్పస్వాముల మృతదేహం

## 'వివేకానందుడే యువతకు ఆదర్శం'

**బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే :** స్వామి వివేకానందను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని హుబ్బళ్లి స్వర్ణ సామూహిక సంస్థల ఎండీ డాక్టర్ సి.హెచ్.వి.ఎస్.వి. ప్రసాద్ పిలుపునిచ్చారు. వివేకానంద జయంతి సందర్భంగా జేఎస్ఎస్ కళాశాల ఉత్సవ సమావేశమందిరంలో వివేకానంద రక్తదాన ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివకుమార్ రట్టిహళ్లి, జనతా శిక్షణ ట్రస్టు డైరెక్టర్లు అజిత్ ప్రసాద్, దాక్షాయణి రామనగౌడ తదితరులు పాల్గొన్నారు.

బాలలతో కలిసి ప్రారంభిస్తున్న ప్రసాద్ తదితరులు

**బెంగళూరు (కెంగేరి) :** కర్ణాటక ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెంగేరి ఉపనగరం రామకృష్ణ పాఠశాలలో మంగళవారం వివేకానంద జయంత్యుత్సవం నిర్వహించారు. ఎమ్మెల్సీ కేశవప్రసాద్, జానపద కళాకారుడు అప్పగెరె తిమ్మరాజు, భాజపా నాయకుడు ఆత్మానంద హెచ్.అందానీ తదితర ప్రముఖులు ప్రారంభించారు. కెంగేరి పీఎస్ఐ సురేఖ, దీపక్, పరిశోధక విద్యార్థి ఈశ్వర్‌లకు వివేకానంద యువ పురస్కారాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో కేశవమూర్తి, సుధీంద్రకుమార్, సరోజా ఆత్మానంద, అరుణ్‌కుమార్, దీపక్, అరుణ్‌హానగల్ తదితరులు పాల్గొన్నారు.

**బెంగళూరు (కెంగేరి) న్యూస్‌టుడే :** కర్ణాటక పాత్రికేయుల సమాఖ్య ఆధ్వర్యంలో వసంతపురలోని ప్రభుత్వ పాఠశాలలో వివేకానంద జయంతి, యువజన దినోత్సవం నిర్వహించారు. వీరసంగయ్య, ప్రముఖులు ఆర్.దీపక్, సి.అంబిక, బాబణ్ణనాగేశ్వరరావు, పడల్కర్, శమంత, శశికళ, గాయత్రి, రమేశ్, భాస్కర్‌రామగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాగలకోటెకు చెందిన సంపాదకుడు కౌసల్యా దత్తాత్రేయ విద్యార్థులకు పుస్తకాలను అందించారు.

**బెంగళూరు (జాలహళ్లి) :** దేశాభివృద్ధికి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని పారిశ్రామికవేత్త సంఘటి సుబ్బారెడ్డి సూచించారు. చిక్కసంద్రలో భారత్ యువ కేంద్రంలో యువజన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘటి సుబ్బారెడ్డి, రమేశ్‌లను నిర్వాహకులు సత్కరించి వివేకానంద స్వామి చిత్రపటాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖులు సోమశేఖర్, వినోద్‌గౌడ, బసప్ప బిరాదార్, టి.సుధాకర్‌రెడ్డి, మోహన్, నవీన్, రఘుసూర్య, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలతో తిమ్మరాజు, కేశవప్రసాద్ తదితరులు

ప్రశంసా పత్రాలను అందుకున్న విద్యార్థులు

సుబ్బారెడ్డి, రమేశ్‌ను సత్కరిస్తున్న నాయకులు

## జూన్‌లో ఐదు పాలికెలకు ఎన్నికలు

**బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే :** గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) పరిధిలో ఉన్న ఐదు నగర పాలికెల్లోని 369 వార్డులకు జూన్ లోగా ఎన్నికలు నిర్వహించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించడంతో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చింది. నగరాభివృద్ధి శాఖ అధికారులు ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సమావేశమై చర్చించారు. జూన్‌లో ఐదు పాలికెలకు ఎన్నికలు నిర్వహించి తీరుతామని డీకే శివకుమార్ ప్రకటించారు. వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ ప్రారంభించి రిజర్వేషన్ల జాబితాను ప్రకటించి ప్రజల నుంచి అభ్యంతరాలు తెలిపేందుకు ఈనెల 22 వరకు అవకాశం ఇచ్చారు. అభ్యంతరాలు వచ్చిన తరువాత వాటిని పరిశీలించి అవసరమైతే మార్పులు, చేర్పులు చేస్తారు. ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల ప్రక్రియలను పూర్తి చేశామని రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానానికి తెలియజేసింది. మార్చి, ఏప్రిల్‌లో విద్యార్థులకు పరీక్షలు జరిగే అవకాశాలు ఉన్నందున ఎన్నికలు నిర్వహించేందుకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉండరని.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. మే నెలలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించేందుకు సిద్ధమని ప్రకటించింది. అందుకు అంగీకరించిన సర్వోన్నత న్యాయస్థానం జూన్ ఆఖరి కల్లా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. దీంతో కాంగ్రెస్, భాజపా, జేడీఎస్ ఇతర రాజకీయ పార్టీల్లో ఎన్నికల కోలాహలం మొదలైంది. పోటీ చేసే అభ్యర్థులు ఆయా పార్టీల టికెట్ల కోసం ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే పోటీ చేసే అభ్యర్థుల నుంచి కాంగ్రెస్ దరఖాస్తులు ఆహ్వానించగా, ఇప్పటి వరకు 920 మంది దరఖాస్తులు చేసుకున్నారు. భాజపా, జేడీఎస్ కలిసి పోటీ చేసే అవకాశాలు తక్కువ. ఇప్పటికే ఆవిషయాన్ని మాజీ ప్రధాని దేవేగౌడ ప్రకటించారు. రెండు పార్టీల నేతలు వార్డుల స్థాయిలో పొత్తు పెట్టుకునే ఆలోచనలో ఉన్నారు. అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఐదు పాలికెల వారీగా భాజపా ఎన్నికల సమితులను ఏర్పాటు చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం, ఎంపిక సమితి ఏర్పాటు చేసేందుకు ఈనెల 16న జేడీఎస్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనుంది.

నగర పాలికెల మ్యాప్

## ఒలింపిక్ క్రీడల్ని విజయవంతం చేద్దాం

**తుమకూరు, న్యూస్‌టుడే:** నగరంలోని మహాత్మాగాంధీ స్టేడియంలో ఈనెల 16నుంచి 22 వరకు 2025-26 రాష్ట్ర స్థాయి ఒలింపిక్ క్రీడలు కొనసాగనున్నందున స్థానిక క్రీడాకారులు, ప్రజలు, క్రీడాభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా రాష్ట్ర హోంమంత్రి జి.పరమేశ్వర్ పిలుపునిచ్చారు. ఇండోర్ స్టేడియం అభివృద్ధికి శిలాఫలకాన్ని రాష్ట్ర ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ గోవిందరాజుతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బెంగళూరుకు చేరువలో ఉన్న తుమకూరు శివారులో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం 40 ఎకరాలు కేటాయించి ఇప్పటికే శంకుస్థాపన చేశామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాష్ట్ర ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు గోవిందరాజు మాట్లాడుతూ ఈనెల16న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ ఒలింపిక్ క్రీడలు ప్రారంభిస్తారన్నారు.

ఇండోర్ స్టేడియం పునరుద్ధరణకు నామఫలకం ఆవిష్కరిస్తున్న గోవిందరాజు, మంత్రి పరమేశ్వర్ తదితరులు

## పనులు త్వరగా పూర్తి చేయాలి

**బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే :** నగరంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన వైట్ టాపింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు అధికారులకు సూచించారు. మంగళవారం ఇక్కడ విజయనగర ఆర్‌సీపీ లేఅవుట్‌లోని వివిధ రహదారుల్లో సాగుతున్న వైట్ టాపింగ్ పనులను పరిశీలించి పనుల్లో నాణ్యత ఉండాలని అధికారులకు సూచించారు. పనులను త్వరగా పూర్తి చేసి వాహన సంచారానికి అవకాశం కల్పించాలని తెలియజేశారు. రహదారిలో పడిన వాననీరు భూమిలో ఇంకే విధంగా గుంతలు నిర్మించాలని, నీరు ఆగుంతల్లోకి వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వైట్‌టాపింగ్ పనులతో పాటు ఇరువైపులా పాదచారి మార్గాలను నిర్మించాలని తెలిపారు. పాలికె కమిషనర్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న చీఫ్ కమిషనర్, అధికారులు

### పది పీజీల మూసివేత

**బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే :** శుభ్రత, సురక్షిత, మరుగుదొడ్లు తదితర నిబంధనలను ఉల్లంఘించిన పది పేయింగ్ గెస్ట్ (పీజీ)లకు బెంగళూరు దక్షిణ నగరపాలికె ఆరోగ్యాధికారులు తాళాలు వేసి మూసి వేశారు. జయనగర, బెంగళూరు దక్షిణ, బీటీఎం లేఅవుట్, బొమ్మనహళ్లి విధానసభ నియోజకవర్గాల పరిధిలోని 66 పీజీలను అధికారులు తనిఖీ చేపట్టారు. స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రత లేక పోవడం, వంట గదిలో శుభ్రత పాటించకపోవడం, ఉత్తమ మరుగుదొడ్లు, అగ్నిమాపక సాధనాలు ఏర్పాటు, సీసీ కెమెరాలు లేక పోవడం తదితర సురక్షిత చర్యలు లేని, నిబంధనలు ఉల్లంఘించిన పది పీజీలకు తాళాలు వేశారు. యజమానులకు రూ.22,500 జరిమానా విధించి వసూలు చేసినట్లు ఆరోగ్యాధికారి డాక్టర్ బాలసుందర్ తెలిపారు. పరిసరాల సురక్షిత, తాగునీరు, మరుగుదొడ్లు తదితరులు సురక్షితంగా ఉంచేందుకు పది రోజులు గడువు విధించారు.

## చికిత్స చేయలేదని గ్రామస్థుల ఆందోళన

**పావగడ, న్యూస్‌టుడే :** పెన్నోబనహళ్లి గ్రామానికి చెందిన రైతు నరసారెడ్డి (65)ని మంగళవారం ఉదయం పాము కాటు వేసింది. వెంటనే గ్రామస్థులు సమీపంలోని లింగదహళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యుడు లేక పోవడంతో అంబులెన్సుకు సమాచారం అందించగా గంట వరకు రాలేదు. గ్రామస్థులు కోపోద్రిక్తులై ఆసుపత్రికి తాళాలు వేసి ఆందోళన చేపట్టారు. అక్కడకు చేరుకొన్న తాలూకా ఆరోగ్యాధికారి నగేశ్‌నాయక్‌ను ఆందోళనకారులు నిలదీశారు. అనంతరం ప్రైవేటు వాహనంలో పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స అందించడంలో మా సిబ్బంది అలసత్వం వహించారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపి సమస్యలు తీర్చడానికి ప్రయత్నిస్తానని తెలుపడంతో ఆందోళనకారులు శాంతించారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు జయరామరెడ్డి, గ్రామస్థులు నరసింహనాయక్, రవి, సతీష్, ఈరలింగారెడ్డి, గురుమూర్తి, శివన్న, రాఘవేంద్ర రెడ్డి,దేద్యప్ప, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనకారులతో మాట్లాడుతున్న వైద్యాధికారి నగేశ్‌నాయక్

## చిక్కలో భారీ వర్షం

**చిక్కమగళూరు, న్యూస్‌టుడే :** చిక్కబళ్లాపుర వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు భారీ వర్షం కురిసింది. హఠాత్తుగా కురిసిన వర్షంతో ఎండకు ఆరబెట్టిన కాఫీ గింజలు నానిపోయాయి. కాఫీ కోత సమయంలో కురిసిన భారీ వర్షంతో తమకు నష్టం వాటిల్లుతుందని సాగుదారులు ఆక్రోశించారు. కళస, కుదురెముఖ, మూడిగెరె, హొరనాడు, శృంగేరి, చిక్కమగళూరుల్లో సుమారు రెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది.

## సంక్రాంతి సందడి షురూ..

సంక్రాంతి పండగ సందర్భంగా బుధవారం భోగి, గురువారం మకర సంక్రాంతి కోసం అనపకాయలు, చెరకుగడలు, వేరుసెనగ, చిలగడదుంపలు కొనడానికి మంగళవారం సాయంత్రం శనిమహాత్మ కూడలి ప్రాంతమంతా చిన్న సంతగా మారి రద్దీ నెలకొంది. ప్రజల రద్దీ పెరగడంతో వ్యాపారులు వేరుసెనగ కిలో రూ.100, చెరకుగడ రూ.100, చిలగడ దుంపలు కిలో రూ.100, అనపకాయలు కిలో 50 రూపాయల ధరలు పెంచి అమ్మారు. వినియోగదారులు వాటిని కొనడానికి ఎగబడ్డారు. **- న్యూస్‌టుడే, పావగడ**

## క్రైం కార్నర్

### రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

**బెంగళూరు (యలహంక) :** నగరంలోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. హుళిమావు పోలీసు ఠాణా పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హుళిమావు నివాసి ఆంతోణి (43), అనుగూండనహళ్లి ప్రాంతంలో బాగూరు క్రాస్‌వద్ద వేగంగా వచ్చిన కారు ఢీకొనటంతో కూలీ కార్మికుడు వెంకటేశ్ (40) మృతి చెందారు. జిగణి పోలీసు ఠాణా పరిధిలో లారీ.. బైక్‌ను ఢీకొన్న సంఘటనలో ప్రైవేట్ కంపెనీ ఉద్యోగి దిలీప్ (23) చనిపోయాడు.

### భార్యను వేధించిన టెక్కీ అరెస్టు

**బెంగళూరు (యశ్వంతపుర) :** కులం పేరుతో భార్యను దూషించడంతో పాటు వేధింపులకు గురిచేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీరు యాకోబ్‌ను నగర డీసీఆర్ఐ పడమటి విభాగం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సీ కులానికి చెందిన యువతిని అతడు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారికి కుమారుడు ఉన్నారు. ఆమె సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తూ.. కుమారుడి కోసం ఉద్యోగం మానేశారు. అప్పటి నుంచి భర్త వేధింపులు ప్రారంభమయ్యాయి. మరో యువతితో అక్రమ సంబంధం పెట్టుకుని ఆమె వద్ద కాపురం పెట్టాడు ఆమె నాగరిక హక్కుల రక్షణ డైరెక్టరేట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల దౌర్జన్యాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.

### ఇంటి యజమాని..

**బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే :** ఇంట్లో అద్దెకు ఉన్న మహిళను లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడనే ఆరోపణపై హొసపాళ్య నివాసి ఇంటి యజమాని మధును బండేపాళ్య పోలీసులు అరెస్టు చేశారు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. ఏదో ఒక నెపంతో ఇంట్లోకి వచ్చి అసభ్యంగా ప్రవర్తించడం, శరీరాన్ని ముట్టుకునేందుకు ప్రయత్నిస్తుండటంతో వేధింపులకు తట్టుకోలేక ఆమె పోలీసులను ఆశ్రయించారు.

### ఎమ్మెల్యేపై అశ్లీల వ్యాఖ్యలు

**చిక్కమగళూరు, న్యూస్‌టుడే :** మూడిగెరె ఎమ్మెల్యే నయనా మోటమ్మను లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమాల్లో అశ్లీల వ్యాఖ్యలు చేసిన యక్షిత్‌రాజ్ అనే యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. రామనగరకు చెందిన నిందితుడు బెంగళూరులోని ఒక ప్రైవేటు కంపెనీ ఉద్యోగి. నయనా మోటమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో మూడిగెరె సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి నిందితుడ్ని అరెస్టు చేశారు.

### నలుగురిపై కేసు నమోదు

**మంగళూరు, న్యూస్‌టుడే :** అక్రమ వలసదారుడు అని అనుమానించి జార్ఖండ్‌కు చెందిన ఒక కార్మికునిపై దాడి చేసిన ఆరోపణలపై నలుగురిపై నగర పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఒకటిన్నర దశాబ్దంగా బాధితుడు నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో కార్మికునిగా పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి కులూరు వద్ద విధులు ముగించుకుని వెళుతున్న అతనిని నిందితులు అడ్డగించి ఎక్కడివాడివని ప్రశ్నించారు. వివరాలు చెపుతున్నప్పటికీ దాడి చేశారు.

### పోలీసుల అదుపులో నలుగురు

**ముళబాగిలు, న్యూస్‌టుడే :** బార్‌లో జరిగిన దొంగతనం కేసులో క్యాసంబళ్లి పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ. 29,700 స్వాధీనం చేసుకున్నారు. 2025 నవంబర్ 11న జేకేపురం బార్‌లో రూ.1.08 లక్షల నగదు, రూ.35 వేల విలువైన మద్యం బాటిళ్ల చోరీకి గురైనట్లు క్యాషియర్ టి.శశిధర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చందిన రాజకుట్టి, తిరుమలబాయి, గంగప్ప, మురుగేశ్‌లను అరెస్టు చేశారు.

**ఇద్దరు దొంగలు..** ఒక వ్యక్తిని కత్తితో బెదిరించి అతని వద్ద ఉన్న రూ.40 వేల నగదు, ఒక ఉంగరం దోచుకున్న బెంగళూరు డీజీహళ్లికి చెందిన మహ్మద్ నదీమ్, షబ్బీర్‌పాషను నగర పోలీసులు అరెస్టు చేశారు. ఉరుసు చూడ్డానికి వెళ్లిన వ్యక్తిని వెంబడించి చోరీ చేశారని పోలీసులు తెలిపారు.

### వీరేంద్రతో ముతాలిక్ భేటీ

**బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే :** కాంగ్రెస్ ఎమ్మెల్యే, వ్యాపారవేత్త వీరేంద్ర పప్పిని శ్రీరామసేన వ్యవస్థాపకుడు ప్రమోద్ ముతాలిక్ మంగళవారం భేటీ అయ్యారు. క్యాసినోలు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించి ఈడీ అధికారులు కేసు నమోదు చేయడంతో ఆయన కారాగారానికి వెళ్లారు. కారాగారం నుంచి ఇటీవలే బెయిలుపై బయటకు వచ్చారు. సిద్ధాంతపరంగా మొదటి నుంచి కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ వచ్చిన ముతాలిక్ హఠాత్తుగా పప్పిని భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది.

## శతాయుషి రాజమ్మ కన్నుమూత

**బెంగళూరు (మల్లేశ్వరం) :** ఆర్ఎస్ఎస్ నేత వి.నాగరాజ్ తల్లి, శతాయుషి కేవీ రాజమ్మ మంగళవారం కన్నుమూశారు. మాజీ ముఖ్యమంత్రులు యడియూరప్ప, జగదీశ్‌శెట్టర్, బసవరాజబొమ్మై, డీవీ సదానందగౌడ, విజయేంద్ర తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. రాజమ్మ కుమార్తె వి.శాంతక్క, కుమారులు మంజునాథ్, నాగరాజ్‌లు సంఘ పరివార్‌లో సేవలందిస్తున్నారు. రాజమ్మ భౌతికకాయానికి ఎమ్మెల్యేలు ఉదయ్ గరుడాచార్, సీఎన్ అశ్వత్థనారాయణ నివాళులర్పించారు.

## కోరాలో సంక్రాంతి జాతర

**తుమకూరు, న్యూస్‌టుడే :** కోరా హోబళీ పరిధిలోని చిక్కతొట్లుకెరె అటవీ సుక్షేత్రంలో గురువారం మకర సంక్రాంతి జాతర మహోత్సవం, లింగైక్య అటవీ సిద్ధలింగ స్వాముల వర్ధంతి నిర్వహించనున్నట్లు అటవీ మఠం చిన్న స్వాములైన మల్లికార్జున స్వామీజీ తెలిపారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం సభాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యక్రమ వివరాలు వెల్లడించారు. రైతులు తమ కష్టాలను మరవడానికి జాతరలు, పండగలు తోడ్పడతాయన్నారు. సమావేశంలో అటవీ సుక్షేత్ర కార్యాధ్యక్షుడు టి.బి. శేఖర్, జగదీశచంద్ర, బెట్టయ్య మహదేవప్ప, విశ్వనాథ్, అప్పాజప్ప, బెట్టలింగయ్య అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న మఠం స్వాములు శేఖర్, మహదేవప్ప తదితరులు

## ఆటల పోటీల్లో గ్రీన్‌ఉడ్ విద్యార్థుల సత్తా

**బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే :** యంగ్‌స్టర్స్ ప్రమోటర్స్ ట్రస్టు ఆధ్వర్యంలో జయనగర కిత్తూరు రాణి చెన్నమ్మ క్రీడాప్రాంగణంలో మంగళవారం జరిగిన 17వ రాష్ట్రస్థాయి బెంగళూరు స్కూల్ ఒలింపిక్స్ అథ్లెటిక్స్ పోటీల్లో గ్రీన్‌ఉడ్ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభతో పతకాలను సాధించారు. 40 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న పోటీల్లో ఆరో తరగతి విద్యార్థిని అరియామాన్ జావెలిన్‌త్రో పోటీలో బంగారు పతకం, 60 మీటర్ల హర్డల్స్‌లో అన్‌సందీప్ వెండి పతకం, 400 మీటర్ల రిలేలో రోహిణీసింధు, హన్వితా కొనేరు, ఇలారియా, ఆయుషికర్నాత్ రజత పతకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపక ట్రస్టీ నీరు అగర్వాల్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించడం అభినందనీయమన్నారు.

పతకాలను సాధించిన విద్యార్థులు

## అవగాహన లేమితో చిన్నారులకు అన్యాయం

**చిత్రదుర్గం, న్యూస్‌టుడే :** పిల్లల హక్కుల సంరక్షణ చట్టాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన లేక పోవడంతో అర్హులైన పిల్లలు, దివ్యాంగులు లబ్ధిపొందలేకపోతున్నారని రాష్ట్ర పిల్లల హక్కుల రక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఇక్కడ జడ్పీ కార్యాలయంలో పిల్లల హక్కులు, రక్షణపై పునర్వసతి కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ జిల్లాలో 10,884 మంది దివ్యాంగ పిల్లలు ఉన్నారని, వారికి సదుపాయాలను అందించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ డీడీ విజయకుమార్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి వైశాలి, యూనిసెఫ్ ప్రతినిధి రాఘవేంద్ర, అధికారులు గంగప్ప, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సును ప్రారంభిస్తున్న తిప్పేస్వామి, అధికారులు

## చలనచిత్ర నిర్మాతల సంఘం అధ్యక్షుడిగా రామమూర్తి

**బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే :** కన్నడ చలనచిత్ర నిర్మాతల సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎం.జి.రామమూర్తి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు సంజీవ్, సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాస్ రామమూర్తికి ప్రమాణపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రామమూర్తి మాట్లాడుతూ కన్నడ చలనచిత్రం మేరునటుడు రాజ్‌కుమార్ నిర్మాతలను అన్నదాతలుగా అభివర్ణించేవారని గుర్తు చేసుకున్నారు. నిర్మాతలు ఉంటేనే కన్నడ చిత్రపరిశ్రమ ఉంటుందని, కొందరు నిర్మాతలు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారని, వారికి ఆర్థిక సాయం చేయాలనే ఆలోచన ఉందన్నారు. అభిమానులు నిర్మాతలు, నటులు, కళాకారులను ప్రోత్సహించాలన్నారు.

ప్రమాణపత్రాన్ని అందుకుంటున్న రామమూర్తి

(c) eenadu

# బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

## విద్యార్థులు ఆటపాటల్లోనూ రాణించాలి

పగడదిన్నిలో గ్రామస్థుల కలశాల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే బాదర్లి, యద్దలదొడ్డి స్వామీజీ

**సింధనూరు, న్యూస్‌టుడే:** కాలం మారింది. నేడు యువతకు అనేక మార్గాల్లో కొలువులకు అవకాశాలు వస్తున్నాయి, అందుకే చదువులతో సమానంగా ఆటపాటల్లో రాణించడం ముఖ్యంగా మారిందని ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడ విద్యార్థులకు హితవు పలికారు. తాలూకాలోని పగడదిన్ని గ్రామంలో విద్యాశాఖ ఏర్పాటు చేసిన ప్రాథమిక, హైస్కూలు విద్యార్థుల ప్రతిభా కారంజి-కలోత్సవం 2025-26 పోటీల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఒకప్పుడు అంతగా ఆదరణ లేని మహిళల క్రికెట్‌కు ఇప్పుడు డిమాండ్ ఏర్పడింది. కబడ్డీ ఆటకు కూడా ఆదరణ అధికమైందని ఉదహరించారు. ప్రతిభా కారంజి వంటి ప్రాథమిక స్థాయి పోటీల్లో పాల్గొనడం ద్వారా మీ ప్రతిభకు చిన్నప్పటి నుంచే సాన పట్టడం వంటిదన్నారు. వీటికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. పోటీలకు ముందు అధికారులు, నాయకులతో కలిసి గ్రామస్థుల కలశాలతో గ్రామంలో ఊరేగింపు జరిపారు. కార్యక్రమంలో యద్దలదొడ్డి, బంగారిక్యాంపు స్వామీజీలు, భాజపా నాయకుడు ఎ.దొడ్డబసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యల్లమ్మ ఆలయానికి నూతన రథం

కలశాలతో మహిళల స్వాగతం

**రాయచూరు:** నగరంలోని జ్యోతి కాలనీ అల్లం ప్రభు లే అవుట్‌లోని హుత్తిన ఉద్భవ సౌదత్తి యల్లమ్మ దేవస్థానం కోసం తయారు చేసిన రథాన్ని ఆలయానికి అంకితం చేశారు. తొలుత విడి బాగాలను ట్రాక్టర్‌లో ఉంచి రామలింగేశ్వర గుడి వద్ద నుంచి ఊరేగింపుగా యల్లమ్మ దేవస్థానం వద్దకు తీసుకొచ్చారు. మహిళలు కలశాలతో స్వాగతం పలికారు. శిల్పి మనోహర్ బృందం విడి బాగాలను జోడించడంతో రథంగా రూపుదిద్దుకుంది. అర్చకుడు రాజశేఖరయ్య పూజలు చేశారు. ఆలయ సమితి అధ్యక్షురాలు రాజేశ్వరి మాట్లాడుతూ భక్తుల సహాయ, సహకారం, అమ్మ వారి ఆశీర్వాద బలంతో కొత్త రథం తయారైందని తెలిపారు.

# మహాత్ముడంటేనే వారికి మంట

## భాజపా నేతలపై సిద్ధు మండిపాటు

వేదికపై చేతులు కలిపి సంఘీభావాన్ని ప్రకటిస్తున్న సిద్ధరామయ్య, డీకే శివకుమార్, ఏఐసీసీ కార్యదర్శులు గోపీనాథ్ పళనియప్పన్, మయూర్ జైకుమార్ తదితరులు

**సదాశివనగర, యశ్వంతపుర, న్యూస్‌టుడే:** భాజపా నాయకులకు మహాత్ముని పేరంటేనే అలర్జీ అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ధ్వజమెత్తారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరును అందుకే కేంద్రం మార్చివేసిందని దుయ్యబట్టారు. ఆ పథకం పేరు మార్పును ఖండిస్తూ బెంగళూరు ప్యాలెస్ మైదానంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పార్టీ నాయకులు, మంత్రులు, ఉప ముఖ్యమంత్రితో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. 'నరేగా బచావ్' అనేది ప్రజా ఉద్యమం కావలసిన అవసరం ఉందన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రారంభమైన పథకంలో 12.61 కోట్ల మంది లబ్ధి పొందగా అందులో 6.21 కోట్ల మంది మహిళలు ఉన్నారని గుర్తు చేశారు. ఆహార భద్రత, ఉపాధి హామీలు, విద్యా, అటవీ ప్రాంత వాసుల హక్కుల రక్షణ తదితరాలన్నీ కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఆ పథకాలను దశల వారీగా రద్దు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కొత్త చట్టం ప్రకారం ఈ పథకంలో 40 శాతాన్ని (దాదాపు రూ.2500 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వం భరించవలసి ఉంటుందన్నారు. జీఎస్టీ పన్నుల వాటా, ఇతర పథకాలకు నిధుల మంజూరు విషయంలోనూ కాంగ్రెసేతర రాష్ట్రాలకు కేంద్రం మొండి చేయి చూపిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు.

సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

● దేశంలో గాడ్సే సిద్ధాంతాలు క్రమేపీ బలోపేతం కావడం ఆందోళన కలిగిస్తోందని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు సూచించిన గడువులోగా గ్రేటర్ బెంగళూరు ఎన్నికల నిర్వహణను పూర్తి చేస్తామని తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా, గ్యారంటీ పథకాలు తమకు విజయాన్ని తీసుకువస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలకు సహాయకారిగా ఉన్న ఉపాధి పథకాన్ని కేంద్ర భాజపా ప్రభుత్వం సమాధి చేస్తోందని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా ఈనెల 27 నుంచి ఫిబ్రవరి 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేపడతామని ప్రకటించారు. ఈనెల 26 నుంచి విధానసభ నియోజకవర్గాల స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఐదు కిలోమీటర్ల వరకు పాదయాత్ర నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేస్తారన్నారు. శికారిపురలో నిర్వహించే పాదయాత్రలో నేనూ పాల్గొంటానని వెల్లడించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఏఐసీసీ కార్యదర్శులు గోపీనాథ్ పళనియప్పన్, మయూర్ జైకుమార్, పీసీసీ కార్యాధ్యక్షుడు చంద్రశేఖర్, మంత్రులు కేజే జార్జి, కె.హెచ్. మునియప్ప, ప్రియాంక్‌ఖర్గే, రామలింగారెడ్డి, కృష్ణభైరేగౌడ, చెలువరాయస్వామి, ఎమ్మెల్సీ సలీం అహ్మద్, మాజీ డీసీఎం లక్ష్మణ్ సవది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో వేడుకలు షురూ

సామూహిక భోగి మంటకు ఏర్పాట్లు చేస్తున్న క్యాంపు ప్రజలు

ఆలయం ఎదుట రంగవల్లులు వేస్తున్న మహిళలు

**గాంధీనగర్ (సింధనూరు), న్యూస్‌టుడే:** సింధనూరు తాలూకా గాంధీనగర్‌లో బుధవారం నాటి భోగి పర్వదినానికి క్యాంపు ప్రజలు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్యాంపులోని ప్రసిద్ధ పంచాయతన క్షేత్రం ఆధ్వర్యంలో ఏటా భోగి పర్వదినాన్ని క్యాంపు ప్రజలంతా చేరి ఒక్కటిగా సామూహికంగా ఆచరిస్తారు. ఏర్పాట్లలో భాగంగా మంగళవారం మహిళలు ఆలయ ప్రాంగణం అంతటా రంగవల్లులు వేయగా, మరోవైపు భోగి పిడకల్ని, చెక్కల్ని గుంపుగా పేర్చి భోగి మంటకు సిద్ధం చేశారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు గోపూజతో కార్యక్రమాలు మొదలౌతాయని ఆలయ పెద్ద ముళ్లపూడి భాస్కరరావు తెలిపారు. అనంతరం భోగి మంటలు, కోలాటం, కోడి పందాలు, చిన్న పిల్లలకు భోగి పళ్లు..వాళ్లకు పండితులతో వేద ఆశీర్వాదం, ముగ్గుల పోటీలు..అనంతరం తొలిసారిగా గోదాదేవి కల్యాణం జరుపనున్నామని వివరించారు.

## ఉద్యానవనంలో శ్రమదానం

శుభ్రత పనులు చేపట్టిన స్థానికులు

**రాయచూరు, న్యూస్‌టుడే:** స్థానిక కృష్ణదేవరాయ కాలనీ, వార్డు నంబరు 21లోని బిల్వ మందిరం ఉద్యానవనంలో స్థానికులు మంగళవారం శ్రమదానం చేశారు. పెద్దలు, మహిళలు, చిన్నారులు తలా చేయి వేసి వ్యర్థాలు, వృథా వస్తువులు, ప్లాస్టిక్ సామగ్రి ఏరేశారు. ఏపుగా పెరిగిన గడ్డిని తొలగించారు. వీటిని ట్రాక్టర్ ద్వారా దూరంగా తరలించారు. అనంతరం చీపుళ్లతో పార్కును శుభ్రం చేశారు. బిల్వ మందిరం సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ నగర పాలక సంస్థ చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామం కావాలని పిలుపు ఇచ్చారు. కాలనీ ప్రముఖులు వెంకటేష్, లలితా రాణి, సుమా, రవి శంకర్, రాజశేఖర్ పాటిల్, అనసూయ తదితరులు స్వచ్ఛత పనుల్లో పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ లావణ్య

**రాయచూరు, న్యూస్‌టుడే:** ఈదల మాణిక్యమ్మ కాకతీయ వసతి పాఠశాల 27వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. వీవీఆర్ చైతన్య ఆసుపత్రి గైనకాలజిస్టు డాక్టర్ లావణ్య వైట్ల జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాయచూరు తాలూకా కమ్మవారి సంఘం అధ్యక్షుడు బూరుగుపల్లి ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు పాలిట పెనుభూతంగా మారిన చరవాణికి దూరంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యక్షుడు సీ. హెచ్.నాగేశ్వరరావు (చంద్రు నాగేశ్వరరావు), కార్యదర్శి వైట్ల ప్రసాద్, సభ్యులు మద్దిపాటి శ్రీనివాస్, వాసు, అజయ్, నాగేష్, వైట్ల రాము, గొడవర్తి శ్రీనివాస్, పరిపాలనాధికారి వైట్ల ధనలక్ష్మి, ప్రముఖులు సూర్యదేవర నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జొన్న రైతుల పేర్లు నమోదు చేయరూ!

**మాన్వి,న్యూస్‌టుడే:** తాలూకాలో జొన్న పంటను సాగు చేస్తున్న రైతుల వివరాలను వ్యవసాయ శాఖ ముందుగానే గుర్తించి చివరి క్షణంలో నెలకొనే గందరగోళాన్ని నివారించాలని కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం జిల్లాధ్యక్షుడు కె.వై.బసవరాజ్ నాయక్ డిమాండ్ చేశారు. ఆయన స్థానిక పత్రికా భవనంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గతేడాది జరిగిన పొరపాట్లు మరోసారి పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటి నుంచి జొన్న రైతుల పేర్ల నమోదు ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తాలూకాలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం దళారులకు అనుకూలంగా మారిందని ఆరోపించారు.. అధికారులు, నాయకులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అధికారులకు వారం రోజుల గడువు ఇస్తున్నామని ఆలోగా చర్యలు తీసుకోకుంటే రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తాలూకా శాఖ అధ్యక్షుడు హొళెప్ప ఉటకనూరు, ఉపాధ్యక్షుడు చంద్ర జగ్గీ, హనుమంత, శ్రీధర్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రాలేదని గొంతు కోసుకున్న భర్త

**గద్వాల కలెక్టరేట్:** భార్య కాపురానికి రాలేదని భర్త గొంతు కోసుకున్న ఘటన తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పట్టణ రెండో ఎస్సై సతీష్‌రెడ్డి కథనం ప్రకారం.. పట్టణంలోని వడ్డెవీధికి చెందిన రాధమ్మను కర్ణాటకలోని రాయచూరుకు చెందిన రాజుతో వివాహం జరిగింది. కొంత కాలం బాగానే ఉన్న తర్వాత వీరి ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. రాజు ప్రతిరోజు మద్యం తాగి భార్యతో గొడవ పడుతుండటంతో ఆమె పుట్టింటికి వెళ్లారు. కాపురానికి రావాలని భర్త కోరినా అతను మద్యం తాగుడును చూసి నిరాకరించింది. ఈ క్రమంలో మంగళవారం రాజు గద్వాలకు వెళ్లి కాపురానికి రావాలని భార్యను కోరారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అతను ఆవేశంతో ఆమె ఇంటి ముందే గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. భార్య పోలీసులకు ఫిర్యాదు చేయగా అతన్ని జిల్లా ఆసుపత్రికి తరలించామని ఎస్సై తెలిపారు. ఎలాంటి ప్రాణాపాయం లేదని, మెరుగైన వైద్యం అందించడానికి కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలిస్తామని డా. మాలకొండయ్య తెలిపారు.

**తుంగభద్ర జలాశయం నీటిమట్టం**

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

| 13-01-2026 (ఉ. 8 గంటలకు) | ప్రస్తుతం | గత సంవత్సరం |
|---|---|---|
| నీటిమట్టం (అడుగుల్లో) | 1604.93 | 1623.34 |
| ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో) | 000 | 000 |
| అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో) | 3,383 | 10,198 |
| నీటి నిల్వ (టి.ఎం.సి) | 28.596 | 71.202 |

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

## సంబరాల సంక్రాంతి..సందడే సందడి

• జనంతో మార్కెట్లు కళకళ

ఉస్మానియా మార్కెట్‌లో నెలకొన్న రద్దీ

**రాయచూరు, న్యూస్‌టుడే:** తెల్లారితే భోగి. మరుసటి రోజు మకర సంక్రాంతి ఆ తర్వాత కనుమ..వరుస పండగల నేపథ్యంలో రాయచూరు మార్కెట్లు కొనుగోలుదారులతో కళకళలాడాయి. పండగ పూజల్లో ప్రధానంగా గుమ్మడి కాయ, చెరకు గడలు, రేగుపండ్లు, ముగ్గులు వేయటానికి రంగులు, ఇతర పూజా సామగ్రి, దుస్తులు కొనటానికి వచ్చిన వారితో ఉదయం నుంచి అన్ని విపణులు రద్దీగా మారిపోయాయి. సాయంత్రమైతే ఆయా దుకాణాలు కిక్కిరిసిపోయాయి. మొన్నటి వరకు వినియోగదారులు రాక బోసిపోయిన ఉస్మానియా కూరగాయల మార్కెట్ రద్దీగా మారింది. ధరలు అందుబాటులో ఉండడంతో ఎక్కువ మొత్తాన్ని కొనుగోలు చేశారు. వ్యాపారుల్లో జోష్ కన్పించింది. మాల్స్ రావడంతో గత కొన్ని నెలలుగా దుస్తుల దుకాణాల వ్యాపారం మందగించింది. పండగ పూట కొనుగోళ్లు ఊపందుకోవడంతో వస్త్ర వ్యాపారుల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. సీజన్ లేక అమ్మకాలు పడిపోయిన దుస్తుల మాల్స్‌లో రద్దీ నెలకొంది. ఇతర వ్యాపార సంస్థలు ప్రజలను ఆకట్టుకునేందుకు రాయితీలు ప్రకటించాయి. అతివృష్టితో దిగుబడులు తగ్గినా, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేకున్నా ఘనంగా పండగను చేసుకునేందుకు అన్నదాతలు వెనుకంజ వేయడం లేదు.

ప్రయాణికులతో నిండిన ప్లాట్‌ఫారాలు

**కిటకిటలాడుతున్న బస్టాండ్, రైల్వేస్టేషన్లు**

జిల్లా కేంద్రం ఆర్టీసీ బస్టాండ్‌లో రద్దీ అనూహ్యంగా పెరిగింది. వేరే ఊర్లలో ఉద్యోగం చేస్తున్న వారు పండగకు సొంతూళ్లకు వస్తుండడం, యాత్రలకు బయలుదేరే వారితో అన్ని ప్లాట్‌ఫారాలు ప్రయాణికులతో నిండిపోతున్నాయి. పొరుగు జిల్లాల బస్సులు బస్టాండ్‌లో నిలబడక ముందే సీటు కోసం పరుగులు తీస్తున్నారు. దాదాపు బస్సులన్నీ రద్దీగానే వెళ్తున్నాయి. రాయచూరు రైల్వేస్టేషన్ రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. రిజర్వేషన్ బెర్తు లభించకున్నా సరే సొంత ఊరిలో సంక్రాంతిని చేసుకొనేందుకు కాలు పెట్టేందుకు చోటు లేని జనరల్ బోగీలను ఆశ్రయిస్తున్నారు.

## రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం

ఉరుకుంద నాయక్

**మాన్వి, న్యూస్‌టుడే:** కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం జిల్లా శాఖ ఉపాధ్యక్షుడిగా ఉరుకుంద నాయక్ నియమితులయ్యారు. మంగళవారం స్థానిక ఐబీలో రైతు సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్ష స్థానానికి ఉరుకుందని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా శాఖ అధ్యక్షుడు కె.వై.బసవరాజ్ నాయక్ నియామకపత్రాన్ని ఉరుకుందనాయక్‌కు అందించారు.

## మారథాన్‌కు అనూహ్య స్పందన

ఉత్సాహంగా పాల్గొన్న యువత

**రాయచూరు, న్యూస్‌టుడే:** వివేకానందుడి జయంతి, రాయచూరు ఉత్సవ్‌ను పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం పచ్చదన నగరం నినాదంతో జిల్లా కేంద్రంలో నిర్వహించిన మారథాన్‌కు అనూహ్య స్పందన లభించింది. విద్యార్థులు, యువకులు, వృద్ధులు, ఉద్యోగులు, సంఘాలు, సంస్థల ప్రతినిధులు పరుగు పందెంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహాత్మాగాంధీ మైదానం వద్ద ఎంపీ కుమార నాయక్ మారథాన్ ప్రారంభించారు. బసవేశ్వర కూడలి, జిల్లా పాలనాధికారి నివాసం మీదుగా వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం వరకు పరిగెత్తారు. తిరిగి ఇదే మార్గంలో మైదానంలోకి ప్రవేశించారు. అంతకుముందు ఎంపీ ప్రసంగిస్తూ పరుగు పందెంతో ఉత్సవ్‌కు విస్తృత ప్రచారం లభిస్తుందని, స్వచ్ఛతపై ప్రజల్లో ప్రేరణ కల్గిస్తుందని తెలిపారు. వివేకానందుడు చూపిన మార్గంలో అంతా నడవాలని, ఆయన పుస్తకాలను చదవాలని కోరారు. విలువలను పాటిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా పాలనాధికారి నీతిశ్, ఎస్పీ అరుణాంక్షు గిరి, జిల్లా అదనపు పాలనాధికారి శివానంద, నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర, తహసీల్దార్ సురేష్ వర్మ, యువ సబలీకరణ క్రీడా శాఖాధికారి వీరేశ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రవి బోసురాజు, జయణ్ణ హాజరయ్యారు.

## అలరించేలా రాయచూరు ఉత్సవ్

సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బసనగౌడ

**రాయచూరు, న్యూస్‌టుడే:** రాయచూరు ఉత్సవ్‌లో అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలకు రూపకల్పన చేయాలని గ్రామీణ నియోజకవర్గం శాసనసభ్యుడు బసనగౌడ దద్దల్ అధికారులకు సూచించారు. రెండు దశాబ్దాల తర్వాత ఉత్సవ్ జరుపుకొంటున్న నేపథ్యంలో ప్రజలు మెచ్చుకునే విధంగా, కలకాలం గుర్తుండిపోయేలా నిర్వహించాలని నిర్దేశించారు. ఆయన తాలూకా పంచాయతీ సభా భవనంలో కార్యక్రమాల ప్రగతిని సమీక్షిస్తూ మాట్లాడారు. జిల్లాలోని కళాకారులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రముఖ కళాకారులు, కళా బృందాలు, సాహితీవేత్తలు, విద్వాంసులు, రచయితలు, క్రీడాకారులతో సమావేశమై వారి సలహాలు తీసుకోవాలన్నారు. జిల్లా వైభవాన్ని చాటి చెప్పేలా ఎంపిక జరగాలని ఆకాంక్షించారు. రాయచూరు విభాగం సహాయక కమిషనర్ డాక్టర్ పంపణ్ణ సజ్జన్, డీఎస్పీ శాంతవీర, తహసీల్దార్ సురేష్ వర్మ, ఈవో చంద్రశేఖర్ పవార్, ఏపీఎంసీ అధ్యక్షుడు మల్లికార్జున గౌడ, రాయచూరు తాలూకా గ్యారంటీ పథకాల అమలు సమితి అధ్యక్షుడు పవన్ పాటిల్ వేదిక మీద ఆసీనులయ్యారు.

## దాస సాహిత్య కార్యక్రమాలకు వినతి

ఏడీసీని అభ్యర్థిస్తున్న మహాసభ ప్రతినిధులు

**రాయచూరు, న్యూస్‌టుడే:** రాయచూరు ఉత్సవ్‌లో దాస సాహిత్యాన్ని ఇనుమడింపజేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా బ్రాహ్మణ మహాసభ జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం జిల్లా ప్రతినిధి రమేష్ కులకర్ణి నాయకత్వంలో సామాజిక వర్గం ముఖ్యులు నరసింగరావు దేశ్‌పాండే, జయకుమార్, ప్రవీణకుమార్, జయకుమార్ దేశాయి, రామారావు కులకర్ణి, ఇతరులు జిల్లా అదనపు పాలనాధికారి శివానందకు వినతిపత్రాన్ని అందజేశారు. దాసర నాడుగా పేరుగాంచిన రాయచూరు జిల్లాలో దాసవాణి, విచార సదస్సులు, చర్చా వేదికలు నిర్వహించాలని, సంకీర్తనలు ఆలపించేందుకు అవకాశం కల్పించాలని, ఆయా ద్వారాలకు దాస సాహిత్య మహనీయుల పేర్లను పెట్టాలని కోరారు.

## తెలుగు లోగిళ్లలో ఆనందహేల

పండగ సంబరాల్లో పాల్గొన్న తెలుగు కుటుంబాలు

**మాన్వి, న్యూస్‌టుడే:** పట్టణంలోని తెలుగు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ పాఠశాలల్లో సంక్రాంతి పండగను ఘనంగా నిర్వహించారు. బీవీఆర్ శిక్షణ సంస్థలో తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు జరిగాయి. సంక్రాంతి ముగ్గులు, హరిదాసులు, గంగిరెద్దుల రాక, భోగి మంటలు, భోగి పండ్లుపోయటం, తీపి వంటకాలు, కోళ్లపందేలు కళ్లకు కట్టినట్లు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులతో బాటు వచ్చిన అతిథులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు బి.వి.రెడ్డి, కార్యదర్శి పద్మావతి ఇతర యాజమాన్యం పాల్గొన్నారు.

## 18న ఉచిత సామూహిక వివాహాలు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హంపయ్యనాయక్ కాంగ్రెస్ యువ నాయకుడు రవి బోసురాజు

**మాన్వి,న్యూస్‌టుడే:** ఈ నెల 18న రాష్ట్ర మంత్రులు పట్టణానికి విచ్చేయనున్నారు. ప్రముఖ సమాజ సేవకుడు సయ్యద్ అక్బర్ పాషా సాహెబ్ 201 జంటలకు ఉచిత సామూహిక వివాహాలు జరిపిస్తున్న క్రమంలో కరిడిగుడ్డ రోడ్డు వద్ద ఉన్న షాదీ మహల్‌లో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర విధానపరిషత్ సభాపతి యు.టి. ఖాదర్, మంత్రులు సతీష్ జార్కిహొళి, ఎన్.ఎస్.బోసురాజు, జమీర్ అహ్మద్‌ఖాన్, జిల్లాకు చెందిన శాసనసభ్యులు, విధాన పరిషత్ సభ్యులు హాజరవుతారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే హంపయ్యనాయక్, కాంగ్రెస్ యువ నాయకుడు రవిబోసురాజు షాదీ మహల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో జొన్న కొనుగోళ్లు చేయాల్సిందే

విలేకరులకు జొన్న రైతుల కష్టాలు వివరిస్తున్న జేడీఎస్ నాయకులు

**సింధనూరు, న్యూస్‌టుడే:** రాష్ట్రంలో అత్యధికంగా జొన్న పంట సాగయ్యింది రాయచూరు జిల్లాలోనే..పంట నూర్పిళ్లు ప్రారంభమై వేగంగా సాగుతున్నాయి. ప్రభుత్వం కిందటేడాది మాదిరిగానే ఈ ఏడాది తాత్సారం ప్రదర్శిస్తూ.. నేటికీ రైతుల జొన్న ఉత్పత్తుల రిజిస్ట్రేషన్ ఆరంభించలేదు. రిజిస్ట్రేషన్లు ఎప్పుడు పూర్తి చేస్తారో. .కొనుగోళ్లు ఏనాటికి ఆరంభిస్తారో..రైతులకు పైకం ఎప్పుడు చెల్లిస్తారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని సింధనూరు జేడీఎస్ నాయకులు అన్నారు. జేడీఎస్ తాలూకా అధ్యక్షుడు బసవరాజ్ నాడగౌడ విలేకరులతో మాట్లాడుతూ..వారం రోజులలోగా కొనుగోలు కేంద్రాలు తెరిచి జొన్న రైతుల నుంచి ఉత్పత్తులు తీసుకోకుంటే రైతులను వెంటబెట్టుకుని తీవ్రస్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. కిందటేడాది కూడా ఇలాగే తాత్సారం చేసి రైతుల్ని నట్టేట ముంచారు. అనేక మంది రైతులు తమ వద్ద గల జొన్నలకు పురుగులు పట్టేయగా వాటిని తీసుకోమని అధికారులు చెప్పడంతో ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. అధికారులు ఈ ఏడాది ముందుగానే మేల్కొనాలని డిమాండ్ చేశారు. జేడీఎస్ సీనియర్ నాయకులు అశోక్, జి.సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు దాసరి సత్యనారాయణ, జిలానీ పాషా, రవి పన్నూరు, వెంకటేశ్ నంజలదిన్ని, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు దాడిలో మహిళ మృతి

**హాసన, న్యూస్‌టుడే :** హాసన తాలూకా, మోగలి గ్రామంలో అడవి ఏనుగు దాడిలో శోభ (40) అనే మహిళ మరణించింది. మంగళవారం ఉదయం తోటకు వెళుతున్న సమయంలో హఠాత్తుగా ఎదురుగా వచ్చి దాడి చేసిన ఏనుగు కాళ్ల కింద పడి ఆమె మరణించింది. శోభ ఒకటిన్నర ఎకరంలో కాఫీ సాగు చేస్తుండగా, తల్లి రాజమ్మతో కలిసి తోటకు వెళుతున్న సమయంలో ఈ ఘటన సంభవించింది. శోభకు దూరంగా రాజమ్మ నడుస్తూ ఉండడంతో ఏనుగు దాడి నుంచి తప్పించుకుంది. బెళగోడు గ్రామ పంచాయతీకి రాజమ్మ మాజీ అధ్యక్షురాలు. ఆమె ఫిర్యాదుతో అటవీశాఖ సిబ్బంది, హాసన గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## శబరిమలలో భక్తుల ధర్నా

**బెంగళూరు (గ్రామీణం) :** కర్ణాటక నుంచి శబరిమల వెళ్లిన తమతో అక్కడి పోలీసులు, సిబ్బంది అనుచితంగా వ్యవహరిస్తున్నారని అయ్యప్ప భక్తులు ఆరోపించారు. కర్ణాటక రిజిస్ట్రేషన్ వాహనాలను ఎరుమలె వద్ద అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ మంగళవారం సాయంత్రం ధర్నాకు దిగారు. ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాలను అనుమతిస్తూ కన్నడ భక్తులతో అనుచితంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ రహదారి పక్కన బైఠాయించారు.

## చదువుల పండగ ఎంతో ఉపయోగకరం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీఎస్ఎస్ఎన్ అధ్యక్షుడు గుండప్పగౌడ

**మాన్వి,న్యూస్‌టుడే:** చదువులో వెనుకబడుతున్న విద్యార్థులకు జాగృతి కల్పించే చదువుల పండగ (కలికా హబ్బ) ఎంతో ఉపయోగకరమని వీఎస్ఎస్ఎన్ అధ్యక్షుడు గుండప్పగౌడ పేర్కొన్నారు. కల్లూరులోని ప్రాథమికోన్నత పాఠశాల్లో చదువుల పండగ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పిల్లలకు అర్థమయ్యే విధంగా కథలు, సాంస్కృతిక అంశాలు జోడించి చెప్పటంతో పాఠాలు బాగా గుర్తుండిపోతాయన్నారు. ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని చెప్పారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు సంగప్పగౌడ, సీఆర్‌పీ శివకుమార్, ప్రధానోపాధ్యాయుడు మహిబూబ్, పంచాయతీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలను అణచివేస్తా

విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ అరుణాంగ్షు గిరి

**రాయచూరు, న్యూస్‌టుడే:** అసాంఘిక కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని ఎస్పీ అరుణాంగ్షు గిరి వెల్లడించారు. జిల్లాలో గంజాయి, కల్లు విక్రేతలు, మట్కా, పేకాట నిర్వాహకుల భరతం పట్టేందుకు ప్రతి పోలీస్ ఠాణా పరిధిలో ప్రత్యేక కార్యాచరణ చేపడతామని తెలిపారు. ఆయన మంగళవారం ఎస్పీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. శాంతి భద్రతల రక్షణకు అత్యధిక ప్రాధాన్యమిస్తామని, అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో పారదర్శకంగా పనిచేయాలని ఆదేశించినట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని ఠాణాల్లో పర్యటించి నేరాలు, కేసులు, శిక్షల గురించి సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. సీసీ టీవీల్లో పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని స్పష్టం చేశానన్నారు. మొత్తం 1300 మంది పోలీసులు అవసరం కాగా. . 200 మంది కొరత ఉందని చెప్పారు. నేర ప్రవృత్తిని వీడని నిందితుల జాబితాను తయారు చేస్తామని, వీరి కదలికలను, చరవాణి కాల్స్‌పై నిఘా ఉంచుతామన్నారు. సమావేశంలో డీవైఎస్పీ శాంతవీర, సైబర్ క్రైమ్ డీవైఎస్పీ వెంకటేష్ ఊగిబండి, సీఐలు నింగప్ప, ఉమేశ్ కాంబ్లె, ఎస్సైలు సణ్ణ వీరేశ్ నాయక్, మహేశ్ పాటిల్, మంజునాథ్ ఉన్నారు.

# సంక్రాంతి సంబరాలకు విస్తృత ఏర్పాట్లు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజం ఆధ్వర్యంలో నగరంలోని తెలుగు కళ, సాహితీ, సాంస్కృతిక, సేవా తదితర సంస్థల సహకారంతో బుధవారం భారీ ఎత్తున నిర్వహించనున్న 'సంక్రాంతి సంబరాలు-2026'కు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. గిరి మార్కెట్ రోడ్డులో సమాజం ఆధీనంలోని ప్రకాశం హాలు, దాని ఎదురుగా ఉన్న ఆంధ్ర మహిళా సమాజం ఆవరణలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ పండగలోని విశిష్టతలు ప్రతిబింబించేలా కార్యక్రమాలు జరుగుతాయని సంబరాల కమిటీ వైస్ ఛైర్మన్ పూడిపెద్ది సత్యనారాయణ (బాబు) మంగళవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. సంబరాల్లో బ్రహ్మపురలోని వివిధ తెలుగు సంస్థలు, ఇతరులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ వారంతా ప్రకాశం హాల్లో ఆయా ప్రదర్శనలకు సాధన చేశారు. ప్రకాశం హాలు, మహిళా సమాజం ఆవరణలో మహిళలు రంగవల్లులతో అలంకరించారు.

ప్రకాశం హాల్లో రంగవల్లులు తీర్చిదిద్దుతున్న మహిళలు

## ఊరేగింపుతో ప్రారంభం

బుధవారం ఉదయం స్థానిక సత్యనారాయణ స్వామి దేవస్థానం నుంచి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో ఊరేగింపు జరుగుతుంది. గంగిరెద్దుల విన్యాసాలు, తప్పెట గుళ్లు, అక్షయ పాత్ర, కోలాటం తదితరాలు ఇందులో పాల్గొంటాయి. ప్రకాశం హాల్లో పూర్ణకుంభంతో సంక్రాంతి లక్ష్మీకి స్వాగతంతో ఉత్సవాలు మొదలవుతాయి. మహిళా సమాజం ఆవరణలో భోగి మంటలు, కొత్త బియ్యంతో పాయసం వండటంతోపాటు మహిళలు గొబ్బెమ్మలు పెడతారు. అనంతరం ప్రకాశం హాల్లో మధ్యాహ్నం వరకూ సాంస్కృతికోత్సవాలు జరుగుతాయని బాబు పేర్కొన్నారు. స్థానిక కళా బృందాలతోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల సాంస్కృతిక శాఖల సౌజన్యంతో సినీ నేపథ్య గాయిని సురేఖా మూర్తి దివాకర్ల (సినీ సంగీత విభావరి), డి.ప్రకాష్ బృందం (హైదరాబాదు) 'పేరిణి నాట్యం' వంటి ప్రత్యేక ప్రదర్శనలు జరుగుతాయని బాబు వెల్లడించారు.

సంక్రాంతి పాటలకు నృత్యం సాధన చేస్తున్న ప్రశాంతి బృందం

# కనుమనాడు మత్స్యకారుల పెద్దపండగ

గోపాలపూర్, న్యూస్‌టుడే: తెలుగు ప్రజల పెద్దపండగ మకర సంక్రాంతి. దీన్ని అంతా వేడుకగా జరుపుకుంటారు. గంజాం జిల్లాలోని గోపాల్‌పూర్, మరో 25 తీర గ్రామాల తెలుగు మత్స్యకారులు పెద్దపండగ కనుమ రోజున నిర్వహించుకుంటారు. తల, పితృదేవతలకు పేరుపేరునా మడపల్లు వేస్తారు. పూజ సమయంలో కొన్నిళ్లలోని పురుషులు జోరు పేరిట కొన్ని మద్యం చుక్కలు మడపల్ల వద్ద వేస్తారు. దివంగతులు బతికి ఉన్నపుడు చుట్టలు కాల్చే అలవాటు ఉంటే అవి కూడా అక్కడ ఉంచి నీటి ధార వేసి ప్రార్థిస్తారు.

## పెద్దలకు ముద్ద

పెద్దలకు ముద్ద పేరిట మత్స్యకారులు కనుమనాడు సంతర్పణలిస్తారు. భోగి పండగ ముందుగా ఇళ్లను శుభ్రం చేస్తారు. కనుమనాడు అందరూ కొత్త వస్త్రాలు ధరించి పెద్దలను స్మరిస్తారు. అరిసెలు, పొంగడాలు తప్పనిసరిగా బంధువులు, స్నేహితులకు పంచిపెడతారు. వీటితోపాటు అన్నం, తీపి పులుసు, కోడికూర, కూరగాయల ఇగురు వండుతారు. పూజా గదుల్లో తమ ఆరాధ్య దేవ

## పొగిడించడం తప్పనిసరి

మత్స్యకారులు కనుమనాడు గంగిరెద్దు వారితో తమ పెద్దలందర్నీ పొగిడించడం తప్పనిసరి. గంగిరెద్దు వారు దివంగతులను గొప్పగా పొగిడితే పైలోకాల్లో ఉన్నవారంతా సంతోషించి ఆశీర్వదిస్తారన్న నమ్మకం మత్స్యకారుల్లో ఉంది. కొత్తగా వివాహమైన కుమార్తెలు, అల్లుళ్లను కనుమ పండగకు రావాలని ఆహ్వానించి మర్యాదలు చేస్తారు. ప్రతి ఇల్లు సందడిగా ఉంటుంది. అరిసెలు, పొంగడాలు, కోడికూర వంటకాలతో ఘుమఘుమలాడుతుంది.

మత్స్యకారుల వాడలో గంగిరెద్దు సందడి (పాత చిత్రం)

# చిలికా ముఖద్వారం తవ్వకం పనులిక ముమ్మరం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన చిలికా సరస్సు పరిరక్షణకు యంత్రాంగం చిత్తశుద్ధి కనబరచాలని సముద్రంతో అనుసంధానంగా ఉన్న ముఖద్వారం తవ్వకాల పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో చిలికా సరస్సు సంరక్షణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి గణేశ్ సింగ్ ఖుంటియా, న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనూగార్గ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో చిలికా ముఖద్వారం విస్తరణ, షిల్ట్యాండింగ్, విహంగాల భద్రత, పర్యాటక అంశాలు, సౌకర్యాల కల్పనకు చిలికా అభివృద్ధి సంస్థ రూపకల్పన చేసిన నివేదికను పరిశీలించారు. సరస్సు తవ్వకం పనులు అయిదేళ్ల వరకు కొనసాగే సూచనలున్నందున త్వరగా ప్రారంభించాలని మోహన్ ఆదేశించారు.

సమీక్షా సమావేశంలో సీఎం మోహన్, ఇతర ప్రముఖులు

# ఢెంకనాల్‌లో కామెర్ల కలకలం

- బిశ్వనాథ్‌పూర్ ఆదర్శ విద్యాలయంలో 10 కేసులు నమోదు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఢెంకనాల్ జిల్లాలోని ఓ పాఠశాలలో కామెర్ల వ్యాధి కలకలం రేపింది. పదిమందికిపైగా విద్యార్థులు వ్యాధి బారిన పడటంతో తల్లిదండ్రులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. గొండియా సమితి బిశ్వనాథ్‌పూర్ ఆదర్శ విద్యాలయానికి చెందిన విద్యార్థులకు కామెర్ల వ్యాధి సోకింది. సమాచారం అందుకున్న వైద్యవర్గాలు శ్రీరామ్‌చంద్రపూర్ సీహెచ్‌సీ నుంచి ప్రత్యేక వైద్య బృందాన్ని పాఠశాలకు పంపించి పరిస్థితి సమీక్షిస్తున్నారు. మరోవైపు పాఠశాల పరిసరాలు అపరిశుభ్ర వాతావరణం కారణంగా వ్యాధి సోకినట్లు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొద్దిరోజుల కిందట ఖుర్దా జిల్లాలోనూ పదుల సంఖ్యలో కేసులు నమోదైన నేపథ్యంలో పాఠశాలకు సెలవులు ప్రకటించి విద్యార్థులను వారి ఇళ్లకు పంపించిన విషయం తెలిసిందే.

బిశ్వనాథ్‌పూర్ ఆదర్శ విద్యాలయం

# అదరహో బారాబటి వేడుకలు

'శేషతల్పంపై నారాయణుడు' నృత్యరూపకం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రసిద్ధ కటక్ బారాబటి నృత్యోత్సవాలు-2026 సందర్శకులకు ఓలలాడించాయి. మూడు రోజులపాటు ఈ వేడుకలు జరగ్గా, సోమవారం రాత్రి ఏర్పాటైన ముగింపు కార్యక్రమంలో ప్రముఖ నృత్య గురువు డాక్టర్ చిత్తరంజన్ నిహాన్ పర్యవేక్షణలో తారలు ప్రదర్శించిన 'ఆహోనీలోశైలో' జగన్నాథుని నృత్యం కోణార్క్ శిల్ప కళామం విశిష్టత, శివతాండవం, రాధారమణుల ప్రణయ ఘట్టాలు మైమరపించాయి. ఈ సందర్భంగా కటక్ ఒడిస్సీ నృత్య గురువులు డాక్టర్ సహానీ, ఆశీష్‌కుమార్ దాస్‌లను సత్కరించారు. వేడుకల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన అనసూయ బరిక, ప్రియదర్శిన మల్లిక, రుతుపర్ణానాయక్, సజాత మహాపాత్ర్, సస్మితాపండాలను అభినందించారు. ఈ వేడుకల్లో కటక్ నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# సీవీరామన్ విద్యార్థులకు సీఎం ప్రశంస

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని సి.వి. రామన్ విశ్వవిద్యాలయం విద్యార్థుల్ని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 10వ తేదీ వరకు చేపట్టిన నైపుణ్యాభివృద్ధి పోటీల్లో రామన్ వర్సిటీ విద్యార్థులు అగ్రగామిగా నిలిచారు. 23 మంది పసిడి, 19 మంది వెండి, 21 మంది కాంస్య పతకాలు సాధించారు. వీరంతా వర్సిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ కుమార్ రౌత్, ఇతర అధికారులు, ఆచార్యులు సోమవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో సీఎంను కలిశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలశాఖ మంత్రి సంపద్ స్వయిన్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవ్‌కు జ్ఞాపిక అందజేసి మోహన్ అభినందించారు.

సంజీవ్‌కు షీల్డు అందజేస్తున్న సీఎం మోహన్

# 18న రూ.250 కోట్ల సుభద్ర సొమ్ము జమ

రాయగడ, భువనేశ్వర్, న్యూస్‌టుడే: సుభద్ర యోజన కింద జనవరి 18న లబ్ధిదారుల ఖాతాలకు సుభద్ర సొమ్ము జమ చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి ప్రభాతి పరిడ తెలిపారు. మంగళవారం ఈ విషయమై ఆమె మీడియాతో మాట్లాడుతూ 4,57,681 మంది మహిళలకు రూ.250 కోట్లు జమకానుందన్నారు. 1,78,389 మంది కొత్త లబ్ధిదారులతోపాటు గతంలో మినహాయించిన మరో 2,55,265 మందికి రెండు వాయిదాల సొమ్ము జమ కానున్నట్లు చెప్పారు. వీరితో పాటు వినతుల స్వీకరణ నేపథ్యంలో అదనంగా మరో 24 వేల మందికిపైగా లబ్ధిదారులకు ఆమె స్పష్టం చేశారు. కొత్తగా ఎంపికైన లబ్ధిదారులకు మొదటి వాయిదా కింద మాత్రమే నగదు జమ కానుందని పరిడా పేర్కొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ప్రభాతి

## సాంకేతిక ఇబ్బందులు

కేవైసీ చేయించుకోకపోవడం, ఆధార్ నెంబరు లేదా ఇతర వివరాలు తప్పులుండటంతో పలువురు మహిళలకు ఈ పథకం కింద నగదు జమకాలేదు. చాలా అవకాశాలు ఇచ్చినా వివరాలు నమోదు చేసుకోలేకపోయారు. దీని కోసం పలువురు మహిళలు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు.

# 20 రోజుల పసికందు విక్రయం అభియోగం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భద్రక్ జిల్లా బొండారిపొఖరి సమితిలోని బయాబనపూర్‌లో 20 రోజుల పసికందును తల్లిదండ్రులు విక్రయించారని సొంత నానమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. గ్రామానికి చెందిన వృద్ధురాలు సావిత్రిదాస్ మంగళవారం భొండారి పొఖరి ఠాణాలో చేసిన ఫిర్యాదులోని అంశాల మేరకు... ఆమె కుమారుడు సిపుదాస్ దంపతులు ఇటీవల వారికి పుట్టిన 20 రోజుల బిడ్డను వైద్యునికి చూపించడానికి బొండారి పొఖరి వెళ్లారు. సాయంత్రం ఇద్దరే ఇంటికి తిరిగి వచ్చారు. పాప గురించి అడిగితే తనపై కోపం ప్రదర్శిస్తున్నారని ఆమె పోలీసులకు తెలిపింది. పసికందును తన కొడుకు, కోడలు రూ.20 వేలకు విక్రయించినట్లు తెలిసిందని పేర్కొంది. ఈ ఘటన గ్రామంలో చర్చనీయాంశం కాగా, వెంటనే రంగంలోకి దిగిన ఠాణా ఐఐసీ రాజలక్ష్మి నాయక్ ముగ్గుర్ని ఠాణాకు పిలిపించి వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో ఛైల్డ్‌లైన్ యంత్రాంగం జోక్యం చేసుకుంది. ప్రాథమిక వివరాల మేరకు సిపుదాస్ దంపతులు పాపను కటక్‌కు చెందిన ఒక కుటుంబానికి విక్రయించారు. భద్రక్ అదనపు ఎస్పీ అరూప్ అభిషేక్ బెహర విలేకరులతో మాట్లాడుతూ ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని చెప్పారు.

# టాటా పవర్‌కు హైకోర్టు శ్రీముఖం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: టాటాపవర్ సంస్థకు హైకోర్టు మంగళవారం శ్రీముఖం (నోటీసు) జారీచేసింది. అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్ల పేరిట వినియోగదారుల నుంచి అడ్డగోలుగా టాటా విద్యుత్తు సరఫరా సంస్థ సొమ్ము వసూలు చేస్తోందని, దీన్ని రద్దు చేయాలని కోరుతూ న్యాయస్థానంలో రాష్ట్ర విద్యుత్తు వినియోగదారుల సంఘం ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీన్ని పరిశీలించిన హైకోర్టు రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని టాటా పవర్ సంస్థకు శ్రీముఖం జారీచేసింది. రాష్ట్ర విద్యుత్తు రెగ్యులేటరీ కమిషన్, విద్యుత్తు శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శికి దీనిపై నోటీసులు పంపింది. మూడు వారాల తర్వాత దీనిపై విచారణ జరుగుతుందని న్యాయస్థానం పేర్కొంది.

# పెరిగిన సరకు రవాణా

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: తూర్పుకోస్తా రైల్వేజోన్ పరిధిలో గత ఏడాదితో పోలిస్తే ఈసారి సరకు రవాణా మరింత పెరిగింది. రైల్వేవర్గాల సమాచారం మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ వరకు 209.97 మిలియన్ టన్నుల సరకు రవాణా అయింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే సమయంలో పోలిస్తే 11 శాతం పెరగడం గమనార్హం. నిర్దేశించిన లక్ష్యాన్ని మించి 4 శాతం అధికంగా రవాణా పూర్తిచేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. వీటిలో ఎరువులు, బొగ్గు, ఉక్కు, ఆహార పదార్థాలు తదితర సామగ్రిని రవాణాచేశారు. జోన్‌పరిధిలో చాలాచోట్ల డబుల్ లైన్, మరికొన్నిచోట్ల మూడు నాలుగు చొప్పున రైలు మార్గాలు పూర్తికావడంతో రవాణ పెరుగుదలకు దోహద పడినట్లు రైల్వేవర్గాలు వెల్లడించాయి.

# సాంకేతిక ఆవిష్కరణల ప్రోత్సాహమే లక్ష్యం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: టెక్ ఎండోమెంట్ ఫండ్‌ను రూ.75 కోట్లతో ప్రారంభించినట్లు ఐఐటీ ఖరగ్‌పూర్ ఓ ప్రకటనలో తెలిపింది. 2001 పూర్వ విద్యార్థుల సహకారంతో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా సుస్థిర, సాంకేతిక ఆవిష్కరణలు ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది.

# స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 2027 సంవత్సరారంభంలో స్థానిక సంస్థల (పంచాయతీ, మున్సిపల్) ఎన్నికలు జరుగుతాయి. ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికల సంఘం తేదీలు ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం సంబల్‌పూర్‌లోని ఆర్డీసీ కార్యాలయంలో పశ్చిమ ఒడిశాలోని 11 జిల్లాల పాలనాధికారులు, సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఎన్నికల అధికారి మధుసూదన్‌పాఢి, ఆర్డీసీ సబినా రామచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నగల దుకాణంలో దొంగతనం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్రపడ సదర్ ఠాణా పరిధిలోని మార్కెట్‌లో సోమవారం రాత్రి ఒక నగల దుకాణంలో దొంగతనం జరిగింది. గ్యాస్ కట్టర్లతో షట్టరు కోసి లోపలికి ప్రవేశించిన దొంగలు 22 గ్రాముల బంగారం, 12 కిలోల వెండి, ఇతర సామగ్రి తస్కరించారు. వీటి విలువ రూ.50 లక్షలు ఉంటుందని అంచనా. దుకాణం యజమాని దీప్తిరంజన్ సాహు మంగళవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోని దిగిన పోలీసులు, సైంటిఫిక్ నిపుణులు సీసీకెమెరాల పుటేజీ పరిశీలించి దొంగల కోసం గాలిస్తున్నారు.

# గురు పద్మ సంభవునికి ప్రార్థనలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: జాజ్‌పూర్ జిల్లాలోని ఉదయగిరిలో జరుగుతున్న అంతర్జాతీయ బౌద్ధ సమ్మేళనంలో భాగంగా మంగళవారం గురు పద్మసంభవుని పూజలు చేపట్టారు. ఇక్కడ ఈ నెల 16 వరకు కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఈ క్రమంలో మూడోరోజు బౌద్ధ గురువులు ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించారు. సర్వధర్మాల గురించి వివరించిన వారంతా జగన్నాథుని సంస్కృతి విలక్షణమైనదిగా పేర్కొన్నారు. పండగలు, యాత్రలు హిందూ, బౌద్ధ ధర్మాల్లో అంతర్భాగమని పేర్కొన్నారు. గౌతమ బుద్ధుని జీవన ప్రస్థానం గురించి వివరించారు. సోమవారం రాత్రి సమ్మేళనం వేదికపై సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. జాజ్‌పూర్ పాలనాధికారి అంబర్‌కుమార్ కొరొ, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రార్థన చేస్తున్న బౌద్ధ గురువులు

రాధామాధవుల ప్రణయ ఘట్టం

# డ్రగ్స్ మాఫియాపై పోలీసుల ఉక్కుపాదం

- రూ.8 కోట్లకుపైగా విలువైన ఆస్తులు 'ఫ్రీజ్'

స్వాధీనం చేసుకున్న ఇళ్లు, స్థలాలు, ఇతరత్రా ఆస్తుల పత్రాలు తదితరాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కొంధమాల్ జిల్లా పోలీసు యంత్రాంగం డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపింది. మాదక ద్రవ్యాల సిండికేట్ నడుపుతున్న గంజాం జిల్లాకు చెందిన దిలీప్ కుమార్ గౌడపై బలిగుడ ఠాణాలో, కొంధమాల్ జిల్లాకు చెందిన ఆశీష్ కుమార్ దిగాల్‌పై పుల్బాణీ సదర్ పోలీసు స్టేషన్‌లో గత ఏడాది కేసులు నమోదయ్యాయి. ఎన్‌డీపీఎస్ చట్టం కింద ఆ ఇద్దరికి చెందిన సుమారు రూ.8 కోట్లకుపైగా విలువైన ఆస్తుల్ని స్తంభింపజేశామని కొంధమాల్ ఎస్పీ కార్యాలయం అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిందితులు గౌడకు చెందిన రూ.3.60 కోట్లు, దిగాల్‌కు చెందిన రూ.4.59 కోట్లు ఆస్తులు స్తంభింపజేశామని వారు పేర్కొన్నారు. కొంధమాల్ ఎస్పీ హరీష్ బి.సి. పర్యవేక్షణలో పోలీసు, రెవెన్యూ, పన్నులు, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల అధికారుల సమన్వయంతో వారి ఆస్తులపై దాడులు చేశారు. ఇద్దరు నిందితులకు చెందిన బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశామని, పలు భవనాలు, ఇళ్ల స్థలాల పట్టాలు, నాలుగు, ద్విచక్ర వాహనాలు, నగదు, బంగారం ఆభరణాలు తదితరాలు స్వాధీనం చేసుకున్నామని ఆ ప్రకటనలో తెలిపారు.

# పరదీప్‌లో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పరదీప్ ప్రభుత్వ కళాశాలలో మంగళవారం పరిశ్రమల శాఖ మంత్రి సంపద్ స్వయిన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికరంగం విస్తరిస్తున్న తరుణంలో నైపుణ్యంలో యువతీయువకుల ముందజవేయాలన్న ధ్యేయంతో ప్రభుత్వం కళాశాలల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని, ఈ క్రమంలో పరదీప్‌లో తొలికేంద్రం ప్రారంభమైందని చెప్పారు. ఐటీ సెమీకండక్టర్ రంగాల్లోనూ యువతీ యువకులకు శిక్షణ కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పరదీప్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బసంతకుమార్ బిశ్వాల్, అదనపు కలెక్టరు నిరంజన్ బెహర, కళాశాల ప్రిన్సిపల్ సస్మితా శత్పథి తదితర అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సంపద్

# నేడు శ్రీక్షేత్రంలో మకర ఉత్సవాలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: విశ్వప్రసిద్ధ పూరీక్షేత్రంలో బుధవారం మకర సంక్రాంతి వేడుకలు జరగనున్నాయి. పురుషోత్తముడు మకర చవురాసి అవతారంలో భక్తులకు దర్శనమిస్తాడు. ప్రత్యేక సేవలు జరుగుతాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి దర్శనానికి పూరీ చేరుకోనుండగా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.

గోవిందుని దివ్యమంగళరూపం

## దుదోమిలోనో సేవలు

సంక్రాంతి పండగ మూడోరోజు జగన్నాథ సన్నిధిలో 'దుదోమిలోనో' సేవలు చేపట్టడం ఆనవాయితీ. మంగళవారం స్వామి సన్నిధిలోని గోవింద, శ్రీదేవి ఉత్సవ విగ్రహాలను అలంకరించిన సేవాయత్‌లు పూజలు చేసి మహోదధి వరకు తిరువీధి వేడుక ఉదయం చేపట్టారు. గర్భగుడిలో జగన్నాథ, బలభద్ర, సుభద్రల సన్నిధిలో మాసొంతా సేవలు నిర్వహించారు.

## స్వామి సన్నిధికి మహాలక్ష్మి రాక

కన్నవారింటికి వెళ్లిన మహాలక్ష్మి సంక్రాంతి నాడు శ్రీక్షేత్రానికి వస్తుంది. మకర చవులో తయారుచేసి పురోషోత్తమునికి తెస్తుంది. ఇది స్వామికి ప్రీతికరమైనదిగా భక్తులు చెబుతారు. ఏడాదికోసారి స్వామికి నైవేద్యమయ్యే ఈ ప్రసాదం మహత్తరమైనదిగా శ్రీక్షేత్ర పురాణంలో ఉంది.

## పచ్చి బియ్యంతో మధుర ప్రసాదం

సంక్రాంతి అన్నదాతలు పండగ కాగా పచ్చి బియ్యం, నెయ్యి, జున్ను, కొబ్బరికోరు, పాలమీగడ, బెల్లం, పరిమళాలు వెదజల్లే సామగ్రితో మకర చవులో తయారుచేస్తారు. దీన్ని మహాలక్ష్మి పాకంగా పేర్కొంటారు. సంక్రాంతి పండగనాడు గోపాలవల్లభ సేవల సమయంలో పురుషోత్తమునికిది అర్పణ చేయడం ఆనవాయితీగా వస్తోంది. భక్తులకు దీన్ని ఉచితంగా ఇస్తారు. సంక్రాంతినాడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైష్ణవ, శైవ క్షేత్రాల్లో ఇలవేల్పులకు దీన్ని నైవేద్యంగా అర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

## ఉత్తరాయణం ప్రారంభం

ఏడాదిలో 12 రాశుల్లో సంచరించే సూర్యుడు మకరంలో ప్రవేశిస్తాడు దీంతో ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. వివాహాది శుభకార్యాలకు తెరలేస్తుంది. ఒడియా ప్రజలకు పౌర్ణమి నుంచి మాఘ ప్రారంభంకాగా మకర సంక్రాంతితో అన్ని రకాల ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. మకర రాశిలో ఆదిత్యుని ప్రవేశంతో ఆలస్యంగా చీకటి పడుతుంది. చలి తగ్గుతుంది. ఎండల కాస్తాయన్న నమ్మకం ఉంది. శ్రీక్షేత్ర పండితుడు సూర్యనారాయణ రథశర్మ మంగళవారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 12 నెలల్లో 13 యాత్రలు జరిపించుకునే జగన్నాథుడు మకర సంక్రాంతి పండగ ప్రత్యేకమైనదిగా చెప్పారు. మకర చవురాసి అవతారంలో నేడు స్వామి భక్తులకు దర్శనమిస్తాడని, ఈ వేడుక తిలకింత అత్యంత శుభకరమని తెలిపారు.

మంగళవారం ఉదయం పల్లకిలో దేవదేవుల ఊరేగింపు

(c) eenadu

## పట్టించుకోని కుటుంబం.. ఆదుకున్న అధికారులు

ఎమ్మెసీజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక గుసానినువాగాం ప్రాంతంలోని చారిబజార వీధిలో రహదారి పక్కన అరుగుల మీద కొన్ని రోజులుగా ఎముకలు కొరికే చలిలో సుమారు ఎనభై ఏళ్ల వృద్ధురాలు నరకయాతన అనుభవిస్తోంది. వీధి ప్రజలు ఇచ్చింది తింటూ బతుకీడుస్తోంది. బ్రహ్మపురలోనే ఆమె కొడుకు, కూతురు, ఇతర బంధువులున్నా.. ఎవరూ పట్టించుకోలేదు. గంజాం పాలనాధికారి వి.కీర్తివాసన్, బ్రహ్మపుర సబ్‌కలెక్టర్ అవినాష్ కుమార్‌లకు సోమవారం వృద్ధురాలి దీనస్థితి గురించి తెలిసింది. ఆమెను కాపాడేందుకు వారు చొరవ తీసుకున్నారు. బ్రహ్మపుర సబ్‌కలెక్టర్ అవినాష్ కుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో సబ్‌కలెక్టర్ కార్యాలయం, బీఈఎంసీ బృందం సాయంత్రం వీధికి చేరుకుని వృద్ధురాలిని కాపాడారు. తొలుత ఆమెకు ఆరోగ్య పరీక్షలు ఎమ్మెసీజీ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి కొజిలిలోని వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పిస్తామని అధికారులు పేర్కొన్నారు.

## యువతే దేశభవిత

● ఉత్కళ వర్సిటీ వేడుకల్లో సీఎం మోహన్

పండిత అభిమన్యు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం మోహన్, మంత్రి సూర్యవంశీ తదితరులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: యువతపైనే దేశ భవిత ఆధారపడి ఉందని, ఉన్నత విద్యావంతులు వికసిత్ భారత్-2047, వికసిత్ ఒడిశా-2036 ధ్యేయం నెరవేర్చడానికి ముందుకు రావాలని ముఖ్యమంత్రి మోహన్ చరణ్ కోరారు. సోమవారం రాత్రి భువనేశ్వర్‌లోని ఉత్కళ విశ్వవిద్యాలయంలో జరిగిన యువ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిలో వర్సిటీల పాత్ర కీలకమన్నారు. జనహితం ధ్యేయంగా పరిశోధనలు ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, భువనేశ్వర్-ఏకామ్ర ఎమ్మెల్యే బాబూసింగ్, వర్సిటీ వీసీ ఆచార్య యశోధర్ దండసేన్, ఇతర అధికారులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ముఖ్యమంత్రి సత్కారం

తన్నీపురిని సత్కరిస్తున్న సీఎం మాఝి. చిత్రంలో మంత్రి సూర్యవంశీ, ఎమ్మెల్యే బాబుసింగ్ తదితరులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన పలువురు రాష్ట్ర క్రీడాకారులను ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి సత్కరించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం భువనేశ్వర్‌లోని ఉత్కళ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులు తన్నీపురి (బ్యాడ్మింటన్), జ్యోత్స్న సబర్ (వెయిట్‌లిఫ్టింగ్), ప్రదీప్ మహరణా (అథ్లెటిక్స్)లను సీఎం మాఝి సత్కరించి అభినందించారు.



సత్కారం అందుకుంటున్న జ్యోత్స్న సబర్

## శిథిల భవనాలనే తొలగిస్తాం: మంత్రి హరిచందన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నూతన అసెంబ్లీ, లోక్‌సేవా భవన్ నిర్మాణాలు రెండేళ్ల వ్యవధిలో పూర్తిచేయాలన్నది ప్రభుత్వ ధ్యేయంగా కొత్త భవనాలు ప్రారంభమయ్యాక పాత శాసనసభను మ్యూజియంగా తీర్చిదిద్దుతామని ప్రజాపనులు, న్యాయశాఖల మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ చెప్పారు. మంగళవారం భువనేశ్వర్‌లో మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత లోక్ సేవాభవన్ వెనుక వైపు నూతన నిర్మాణాలు జరుగుతున్నాయని, జీర్ణావస్థలో ఉన్న భవనాలనే తొలగిస్తామన్నారు.

## కొదలా ఎన్ఏసీ అవినీతిపై దర్యాప్తు చేయాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సమృద్ధి మహంతి, ఇతర ప్రతినిధులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కొదలా నగర పంచాయతీ (ఎన్ఏసీ) పరిధిలో జరుగుతున్న అవినీతి, టెండర్ ఫిక్సింగ్‌లపై దర్యాప్తు చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బీ) డిమాండు చేసింది. ఆ పార్టీ గంజాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గంజాం కళా పరిషత్ ఆవరణలో విలేకరుల సమావేశం జరిగింది. ఇందులో సమృద్ధి మహంతి, సచ్చిశ్వర పాణిగ్రాహి, అజయ కుమార్ పండా పాల్గొని మాట్లాడారు.

## జిల్లా అభివృద్ధికి కృషి చేయండి..

కలెక్టర్ అక్షయ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే రూపేష్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి కలెక్టర్‌గా అక్షయ్ సునీల్ అగర్వాల్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి కలెక్టర్ కార్యాలయంలో అక్షయ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయనతో మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని, అభివృద్ధి కోసం తాను ఎప్పుడూ సహకారం అందజేస్తానని తెలిపినట్లు వివరించారు.

## బాల్య వివాహాలు చేయొద్దు

మాతృభాషలో పిల్లల్ని చదివించండి: ప్రభాతి

సమావేశంలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ, అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయొద్దని, ఇది ఘోర తప్పిదమని, తల్లిదండ్రులు పిల్లల్ని తొలుత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఉప ముఖ్యమంత్రి ప్రభాతి పరిడ కోరారు. మంగళవారం సాయంత్రం భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో బాల్య వివాహాలపై జనచైతన్య కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృభాషలో చదువుకుంటే పిల్లలు రాణిస్తారన్నారు. పైలట్ ప్రాజెక్టు ప్రారంభించారు. కొందమాల్ జిల్లాలో ఐసీడీఎస్ సిబ్బంది వసతి గృహాలు వర్చువల్ మాధ్యమంలో ప్రారంభించారు. బరగఢ్ జిల్లా బరపల్లిలో మహిళా శిశుసంక్షేమ కార్యాలయ భవనాన్ని శుభారంభం చేశారు.

## ఉపాధి హామీ పథకం కోసం ఆందోళన చేస్తాం: కాంగ్రెస్

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

నవరంగపూర్, న్యూస్‌టుడే: ఎమ్‌జీఎన్ఆర్ఈజీఏని వెనక్కి తీసుకురావాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తూ జిల్లాలో బుధవారం గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ తరఫున ఆందోళన చేయనున్నట్టు మంగళవారం కాంగ్రెస్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు డా.లిపికా మాఝి తెలిపారు.

## మంచినీటి సంరక్షణ అందరి బాధ్యత

వేదికపై శోభాశర్మ, ఇతర అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మంచినీటి సంరక్షణ మనందరి బాధ్యత అని, రేపటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని చుక్క కూడా వృథా కాకుండా చూడాలని జలవనరులశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శోభాశర్మ చెప్పారు. భువనేశ్వర్‌లోని రవీంద్రమండపం వేదికగా రాష్ట్ర జలసాంస్కృతిక పరిషత్ 22వ వార్షిక రెండురోజుల ఉత్సవాలు సోమవారం రాత్రి ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శర్మ మాట్లాడుతూ సాగునీటి పథకాలు, మంచినీటి సరఫరా ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బ్రహ్మపురలో సుభద్ర శక్తి బజారు కాంప్లెక్స్ నిర్మాణం

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) పరిధిలోని సుభద్ర శక్తి బజారు కాంప్లెక్స్ భవన నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్థానిక కొమ్మాపల్లి - టాటా బెంజి కూడలి ప్రాంతం మధ్యలో నిర్మాణమవుతున్న ఇందులో ఎస్‌హెచ్‌జీ మహిళా బృందాల ఉత్పత్తులు, దుకాణాలు, మార్కెటింగ్, ఇతర సౌకర్యాలు సమకూరుస్తున్నారు. ఇందుకోసం నాటి ప్రభుత్వ హయాంలో మిషన్ శక్తి బజారు పేరిట నిర్మాణం చేసేందుకు డీపీఆర్, ఊహా చిత్రాలు సిద్ధమయ్యాయి.

## భువనేశ్వర్‌లో 16 నుంచి జాతీయ రగ్బీ పోటీలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రగ్బీ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం, ఒడిశా రగ్బీ ఫుట్‌బాల్ సంఘం (ఓఆర్ఎఫ్‌ఏ)లు సంయుక్తంగా 10వ సబ్‌జూనియర్ జాతీయ రగ్బీ 7ఎస్ పోటీలు నిర్వహించనున్నాయి. భువనేశ్వర్‌లోని కళింగ మైదానంలో ఈ నెల 16 నుంచి 21 వరకు నిర్వహించనున్నారు.

## శోభాయమానంగా సంక్రాంతి ముగ్గుల పోటీ

ముగ్గులు వేస్తున్న మహిళలు

రాయగడ, న్యూస్‌టుడే: పోటాపోటీగా మగువలు వేసిన ముగ్గులు పుడమిపై హరివిల్లును తలపించాయి. మంగళవారం వై.కొండబాబు ఆధ్వర్యంలో రాజీగడ పారం ముఖ్యజగోపాలా కమిటీవారు నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు మంచి స్పందన లభించింది. పూజాకమిటీ సభ్యులు హాజరయ్యారు.

### కల్యాణం..చూతము రారండి

రాయగడ, న్యూస్‌టుడే: బాలాజీనగర్ కల్యాణ వేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా గోదా రంగనాథ కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. బుధవారం ఉదయం వందలాది మంది భక్తులు శోభాయాత్రగా అమ్మవారికి చీర, సారె సమర్పించనున్నారు.

### రబీ సాగుకు నీరు విడుదల

సతీగూడ వద్ద విడిచిపెట్టిన సాగునీరు

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎగువ కొలాబ్ నుంచి రబీ సాగుకు గాను మంగళవారం సాగునీరు విడిచిపెట్టినట్టు ఎస్‌ఈ శక్తిశంకర్ భుయే తెలిపారు. మొదటి రోజున సతీగూడ డ్యాం నుంచి నీటిని విడుదల చేసినట్లు ఈ కాలువ నుంచి దాదాపు 25వేల హెక్టర్ల భూమికి నీరు సరఫరా చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

### చలి దుస్తుల పంపిణీ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: రాష్ట్రేతర తెలుగు సమాఖ్య ఆగ్నేయజోన్ అధ్యక్షుడు కె.నాగేశ్వర రావు, ఇతరులు చలి దుస్తులు 100 మందికి పంపిణీ చేశారు. కార్యక్రమం టిటాఘర్‌లో జరిగిందని మంగళవారం సంస్థ అధ్యక్షుడు రాళ్లపల్లి సుందరరావు తెలిపారు

### గొడపాదరలో బిరిపాణి ఉత్సవం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం సమితి గొడపాదర పంచాయతీలో బిరిపాణి అమ్మవారి ఉత్సవాలు మంగళవారం జరిగాయి. పాలిగూడ పుత్రనది వద్ద పూజలు నిర్వహించి పవిత్ర జలాన్ని సేకరించి ఊరేగింపుగా తీసుకొని ఆలయానికి చేరుకున్నారు. హిందూ సమాజ్ అధ్యక్షుడు విష్ణు పట్నాయక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

### భక్తిశ్రద్ధలలో భగవద్గీత ప్రవచనం

కార్యక్రమంలో గీతా ప్రవచనం చేస్తున్న ఇస్కాన్ ప్రబోధకులు

జయపురం, న్యూస్‌టుడే: ఇస్కాన్ మత ప్రబోధకుల నేతృత్వంలో జయపురం విక్రమ్ దేవ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం డైరెక్టర్ మహేశ్వర్ నాయక్ అధ్యక్షతన మాయపూర్ నుంచి వచ్చిన ధర్మ ప్రవచన బోధకులు భగవద్గీత పారాయణం చేశారు.

### ఇంకుడు గుంతలతో నీటి సంరక్షణ..

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి శిక్షణ భవనంలో జలవనరుల శాఖ ఆధ్వర్యంలో నీటి పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయి అధికారులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి, అతిథులుగా జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతి రావు, రెవెన్యూ ఏడీఎం మునీంద్రా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.ప్రకాశరావు, కాశీనగర్ సమితి అధ్యక్షురాలు బల్ల సాయమ్మ తదిత

## ఆన్‌లైన్‌లో ప్లస్‌టూ జవాబు పత్రాల మూల్యాంకనం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఫిబ్రవరిలో ప్లస్‌టూ పరీక్షలు జరగనుండగా జవాబు పత్రాల మూల్యాంకనం ఆన్‌లైన్‌లో చేపట్టాలన్న ధ్యేయంతో ఉన్నామని, దీనికి సంబంధించి ప్రణాళిక సిద్ధం చేసి ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ఆమోదానికి పంపించినట్లు విద్యాశాఖ మంత్రి నిత్యానంద గొండ్ చెప్పారు.

## నవీన్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నవీన్ నివాసంలో సోమవారం రాత్రి 10 మంది బిజద ఎమ్మెల్యేలు పార్టీ అధినేత నవీన్ పట్నాయక్‌ను కలిశారు. కొద్ది సేపు వారితో మాట్లాడిన నవీన్ బిజద పక్షాన ప్రజల ఆదరణ ఉందని, వారితో మమేకమై ఉండాలని, అభివృద్ధి పనులపై దృష్టి సారించి ఉండాలని కోరారు. అనంతరం బిజద ఓబీసీ ప్రముఖ మల్లిక్ విలేకరులతో మాట్లాడుతూ తాము మర్యాదపూర్వకంగా అధినేతను కలిశామన్నారు.

బ్రహ్మపురతో పాటు గంజాం జిల్లాలో 'ఆధార్' సేవలు అందిస్తున్న ఓ ప్రైవేటు సంస్థ అధికారుల అవినీతి, మానసిక వేధింపులు అధికమయ్యాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తూ గంజాం జిల్లా ఆధార్ ఆపరేటర్ల సంఘం మంగళవారం బ్రహ్మపుర సబ్‌కలెక్టర్ కార్యాలయం, బి.ఎన్.పూర్ పోలీసు స్టేషన్ బయట నిరసన ప్రదర్శన చేపట్టారు. - న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

### కాపు వీధిలో వెలసిన విఘ్నహర్తపురం

రాయగడ, న్యూస్‌టుడే: పట్టణంలోని కాపు వీధిలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా తొలిసారిగా వినూత్నంగా ఓ పల్లెను రూపొందించారు. విఘ్నహర్తపురంగా పేరుపెట్టి పల్లె వాతావరణం ఏర్పాటుచేశారు. పట్టణ ప్రజలు తరలి

## కలెక్టరేట్ వద్ద బిజద నేతల ఆందోళన

రహదారిపై రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎంపీ

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని కలెక్టరేట్ వద్ద మంగళవారం బిజద నేతలు మండీల వద్ద ఉన్న ధాన్యం త్వరగా మిల్లర్లు కొనుగోలు చేయాలని నినాదాలు చేశారు. రహదారిపై ఎమ్మెల్యే మనోహర్ రంధారి, మాజీ ఎంపీ రమేష్ చంద్రమాఝి తదితర బిజద నేతలు బైఠాయించి వాహనాల రాకపోకలను 12 గంటల పాటు అడ్డుకొని బంద్‌ను విజయవంతం చేశారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి

రాయగడ, న్యూస్‌టుడే: దేశంలో ఎక్కువ శాతం యువత ఉన్నారని, వారు రాజకీయాల్లోకి రావాలని పార్లమెంట్ సభ్యుడు సప్తగిరి ఉలక అన్నారు. సోమవారం రాత్రి స్థానిక మహరుషి విద్యామందిర్ 33వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రిన్సిపల్ రంజన్‌కుమార్ సాహు అధ్యక్షతన సీనియర్ న్యాయవాది బ్రజసుందర్ నాయక్ ముఖ్యవక్తగా పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న సప్తగిరి, వేదికపై అతిథులు

## గణతంత్ర దినోత్సవంపై సమీక్షా సమావేశం

సమావేశంలో పాల్గొన్న అధికారులు, పోలీసులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం సబ్‌డివిజన్ పరిధిలో స్థానిక దసరా పొడియా మైదానంలో జరగనున్న గణతంత్ర దినోత్సవాలకు సంబంధించి సోమవారం రాత్రి పురపాలిక కార్యాలయంలో సబ్‌కలెక్టర్ సస్యరెడ్డి నేతృత్వంలో సమీక్షా సమావేశం జరిగింది. గణతంత్ర దినోత్సవంలో ఈ ఏడాది కవాతులో 44 బృందాలు పాల్గొనున్నాయని తెలిపారు.

## విద్యార్థుల ప్రయోజనమే ప్రభుత్వ ధ్యేయం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: భాజపా ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కడం అన్నారు. కొరాపుట్ సమితి లమతపుట్‌లోని మాలుశాంత ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ పథకం కింద పాఠశాలల ఎంపిక మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కడం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు

ప్రదర్శన చూస్తున్న ఎమ్మెల్యే కడం

## బావిలో దొరికిన జింక పిల్ల

జింకకు చికిత్స చేస్తున్న దృశ్యం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితి మాలిబెల్‌గాం గ్రామపంచాయతీకి చెందిన కుజెల్ గ్రామంలో బావిలో పడిన జింక పిల్లను అటవీ శాఖ అధికారులు రక్షించారు. మంగళవారం ఉదయం పాడుబడిన బావిలో జింకను గుర్తించి స్థానికులు అటవీ శాఖకు సమాచారం అందించగా అధికారులు వచ్చి దానిని స్వాధీనం చేసుకున్నారు.

## మిల్లర్లు, రైతుల మధ్య ఒప్పందం

సమావేశంలో పాల్గొన్న రైతులు, మిల్లర్లు, అధికారులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని జోరిగావ్ మండీల వద్ద ధాన్యం తూకంలో కోతలకు సంబంధించిన వివాదం ముగిసింది. మంగళవారం రైతులు, మిల్లర్లు, అధికారులు మధ్య సమావేశం జరిగింది. రైతులు క్వింటాకు 5 కిలోల కోతకు రాజీ పడడంతో మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేశారు.

## రహదారి నిర్మించాలంటూ రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న స్థానికులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: రహదారి నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నువాబంద్ సాహి వాసులు రాస్తారోకో చేశారు. విషయం తెలుసుకున్న పురపాలిక ఇంజినీర్ ధనేశ్వర్ మాఘ ఘటనా స్థలానికి చేరుకొని ఫిబ్రవరి 20 లోపు పనులు పూర్తిచేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు నిరసన విరమించారు.


EENADU Classifieds

MARRIAGE SERVICES

ఆర్యవైశ్య & అన్నికులాల అమ్మాయిలకు వ్యాపారం, ఉద్యోగం, ఆస్తులు గల కొన్ని వేల ప్రొఫైల్స్ రెండు తెలుగు రాష్ట్రాలలో కలవు. RK మ్యారేజ్ కన్సల్టెన్సీ - 8332000801 (వాట్సాప్)

REAL ESTATE

HOUSE FOR SALE

శ్రీకాకుళం పట్టణంలో ప్రశాంతమైన గేటెడ్ కమ్యూనిటీ, స్వగృహ టీచర్స్ కాలనీలో 2BHK ఇండిపెండెంట్ ఇల్లు (26x50) మరియు ఖాళీస్థలములు అమ్మకమునకు కలవు. Cont:9440168546.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
కేవలం 315 /-
(GST 5% అదనం)
మాత్రమే
సంప్రదించండి:
8008597609


## బాధితులకు చోరీ సొత్తు అందజేత

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పోలీసు జిల్లా ఆధీనంలోని నిమ్మఖండి ఠాణా పరిధిలో ఇటీవల జరిగిన ఆరు చోరీ కేసుల్ని ఛేదించిన పోలీసులు పెద్దమొత్తంలో నగదు, బంగారం, వెండి సామగ్రి స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆయా ఘటనల్లో స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తును సోమవారం బ్రహ్మపుర ఎస్పీ కార్యాలయంలో ఆరుగురు బాధితులకు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. అందించారు.

## అంగన్‌వాడీ ఉద్యోగిని బదిలీ చేయాలంటూ ఆందోళన



కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని రాయ్‌ఘర్ సమితి తుముడా గ్రామంలో అంగన్‌వాడీ ఉద్యోగిని బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గ్రామస్థులు కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. విధులు సక్రమంగా నిర్వహించనందున గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237


## లారీ ఢీకొని వ్యక్తి మృతి

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా మునిగుడ సమితి అంబోదల పోలీసుస్టేషన్ ఇందిరపడ కూడలి వద్ద ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొంది. దాంతో ఘటనా స్థలంలో ఆయన మృతి చెందాడు. మంగళవారం జరిగిన ఈ ఘటనకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మునిగుడ నుంచి రాయ్‌పూర్ వెళ్తున్న లారీ అంబోదల వద్ద రహదారి దాటుతున్న వ్యక్తిని ఢీకొంది. తీవ్రంగా గాయపడటంతో ఘటన స్థలంలో మృతి చెందాడు. మృతుడికి 30సంవత్సరాల వయసు ఉంటుందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### రహదారి ప్రమాదంలో ఒకరు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా దిగపాహండి ఠాణా పరిధిలో 326వ నెంబరు జాతీయ రహదారిపై పత్తి మండీ సమీపాన సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ అంబులెన్స్, మరో బొలెరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో బొలెరోలో ఉన్న లలితా నాయక్ (45) మృతిచెందగా, ఆమె బంధువులు కుమారి నాయక్ (30), బునా నాయక్ (20)లు తీవ్రంగా గాయపడ్డారు. మృతురాలు, క్షతగాత్రులు రాయగడ జిల్లా కాశీపూర్ ప్రాంతానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. అస్వస్థతకు గురైన లలితా నాయక్‌కు కుటుంబ సభ్యులు ఇటీవల కటక్ ఎస్సీబీ ఆసుపత్రిలో చేర్పించారు. కోలుకున్న ఆమెను కుటుంబ సభ్యులు బొలెరో వాహనంలో సొంతూరు తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పత్తి మండీ వద్ద అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు రెండు గంటల ప్రాంతంలో ఎదురుగా వస్తున్న అంబులెన్స్ వీరి వాహనాన్ని ఢీకొంది. దిగపాహండి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడ్డ ముగ్గుర్నీ దిగపాహండిలోని ఆరోగ్య కేంద్రంలో చేర్పించగా, అప్పటికే లలితా మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

## చెరువులో పడి యువకుడి మృత్యువాత

నవరంగపూర్, న్యూస్‌టుడే: చెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన నవరంగ్‌పూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ పురపాలిక పరిధిలోని మూడో వార్డులో జరిగింది. ఎస్సై సోమేంద్ర సెఠి తెలిపిన వివరాల ప్రకారం, **అశోక్‌పూజారి**(28) మంగళవారం గ్రామ శివారులో ఉన్న చెరువుకు స్నానానికి వెళ్లి లోతు అంచనా వేయలేక మునిగిపోయాడు. కుటుంబ సభ్యులు గాలించి తేలుతూ ఉన్న అశోక్‌ను గుర్తించి బయటకు తీశారు. పరీక్షలు అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## పశ్చిమబెంగాల్ వాసి మృతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ఐఐటీ విద్యార్థి శంఖశుభ్ర చక్రవర్తి సోమవారం రాత్రి బయటికి వెళ్లి స్కూటరుతో క్యాంపస్‌కు వస్తూ రోడ్డు డివైడర్‌కు తగిలి తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను ఆసుపత్రిలో చేర్పించారు. మంగళవారం ఉదయం మృతిచెందినట్లు చికిత్స చేస్తున్న వైద్యులు పేర్కొన్నారు. మృతుడు పశ్చిమబెంగాల్ వాసిగా తెలిసింది.

## బొలెరో ఢీకొని వృద్ధురాలి దుర్మరణం

స్థలంలో మృతదేహంతో పాటు క్షతగాత్రులు

రాయగడ గ్రామీణం, మునిగుడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా బిసంకటక్ పోలీసుస్టేషన్ రేగలబుడిని గ్రామ సమీపంలో మంగళవారం ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీకొంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న రమాదేవి(65) మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్వగ్రామం రేగలబుడిన నుంచి బైక్‌తో వస్తున్న మహేశ్వర్ అతని తల్లి, సోదరిలతో బిసంకటక్ వస్తున్నాడు. ప్రధాన రహదారి దాటుతుండగా ఎదురుగా గుణుపురం నుంచి వస్తున్న బోలేరో ఢీకొంది. దాంతో రమాదేవి మృతి చెందింది. పోలీసులు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. వాహన చోదకుని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆటో బోల్తా: ఏడుగురు మహిళా కార్మికులకు గాయాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా పురుషోత్తంపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని నువాపల్లి కూడలి వద్ద మంగళవారం ఓ ఆటో అదుపుతప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఏడుగురు మహిళా కార్మికులు గాయపడ్డారు. వారిని చికిత్సకు భట్టకుమరడాలోని ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. వీరిలో ముగ్గురు మహిళల పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని స్థానిక ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. ఛత్రపురం ఠాణా పరిధిలోని దువానపల్లికి చెందిన ఏడుగురు మహిళలు కూలి పని కోసం ఓ ప్రాంతానికి ఆటోలో వెళుతూ ప్రమాదానికి గురయ్యారు.

## దోపిడీ నేరంపై ఒకరి అరెస్టు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: డ్రైవర్‌ను బెదిరించి నగదు, మొబైల్ ఫోన్ దోచుకున్న సంఘటనపై పోలీసులు ఒకరిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం గత డిసెంబర్ 28వ తేదీన నందపూర్ సమితి రాణిడుడుమా -సెర్పటీ ప్రాంతంలో బలభద్ర హంటల్, హెల్పెర్ విజయ్‌లు ద్విచక్ర వాహనంపై నందపూర్‌కు వస్తుండగా మార్గంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి బలభద్ర, విజయ్‌లను బెదిరించి మూడు మొబైల్ ఫోన్లు, నగదు దోచుకుని వెళ్లిపోయారు. బాధితులు నందపూర్ పోలీసులను ఆశ్రయించారు. బలభద్ర తీవ్రంగా గాయపడడంతో పోలీసులు దీనిపై దర్యాప్తు జరిపి దోపిడీకి పాల్పడిన వారిలో మంగలిగుడకు చెందిన సునీల్‌కిలోను సోమవారం అరెస్ట్ చేసి రాత్రికోర్టుకు తరలించారు. దోపిడీ సంఘటనలో మరో బాలనేరస్తుడిని అదుపులోకి తీసుకున్నారు. ముఖ్య నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## ఝార్సుగుడ రైల్వేస్టేషన్‌లో అగ్ని ప్రమాదం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఝార్సుగుడ రైల్వేస్టేషన్‌లో మంగళవారం అగ్నిప్రమాదం జరిగింది. స్టేషన్ మాస్టరు కార్యాలయం టికెట్ బుకింగ్ కౌంటర్‌లలో పొగలు కమ్ముకోగా, అగ్నిమాపక జవానులు పరిస్థితిని నియంత్రణలో తెచ్చారు. కేబుల్ లైనులో షార్ట్‌సర్క్యూట్ మూలంగా ప్రమాదం జరిగిందని అధికారులు చెప్పారు.

## 160 కిలోల గంజాయి స్వాధీనం

స్వాధీనం చేసుకున్న గంజాయితో ఆబ్కారీ సిబ్బంది

రాయగడ పట్టణం, భువనేశ్వర్, న్యూస్‌టుడే: తాగునీటి సీసాలు మాటున అక్రమంగా తరలిస్తున్న 160 కిలోల గంజాయిని జాజ్‌పూర్ పోలీసులు స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఆబ్కారీ శాఖ వర్గాల సమాచారం మేరకు వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు తాగునీరు సీసాల లోడు వాహనంలో రూ.16 లక్షల విలువ చేసే 160 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ కేసుకు సంబంధించి బౌద్ధ్ జిల్లాకు చెందిన ఆనంద్‌బోయి, అనుగుల్‌కు చెందిన అనిల్ బెహరాలను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు బౌద్ధ్ జిల్లానుంచి జాజ్‌పూర్‌లోని పలు ప్రాంతాలకు గంజాయిని రవాణా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

## ఎస్పీ జేకే పండాకు డీజీపీ డిస్క్ అవార్డు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఒడిశా పోలీసు 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కటక్‌లోని రిజర్వు పోలీసు లైనులోని సీనియర్ ఆఫీసర్స్ మెస్ సమీపాన ఆర్.కె.పాఢి స్మారక భవనంలో డీజీపీ ఖురానియా ఎస్పీ జె.కె పండాకు డీజీపీ డిస్క్ అవార్డు అందజేశారు.

(c) eenadu

రామ్‌డోలీలో ఊగుతున్న చిన్నారులు

# వేడుకగా రామ్‌డోలీ ఉత్సవం | వేలాదిగా హాజరైన గిరిజనం

అరకులోయ, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం బస్కి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రామ్‌డోలీ ఉత్సవం అంగరంగ వైభవంగా సాగింది. గ్రామంలో రామ్‌డోలీ ఏర్పాటు చేసిన ప్రాంగణం జైశ్రీరామ్ నినాదంతో మార్మోగింది. గిరిజన ఆచార, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ వేడుకకు వేలాది మంది హాజరై ఉయ్యాలలో ఊగిన బాలలను చూసి కేరింతలు కొట్టారు. నలుగురు చిన్నారులను రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులుగా అలంకరించి.. వారిని మేళతాళాలతో ఊరేగింపుగా వేడుక నిర్వహించే ప్రాంగణానికి తీసుకు వచ్చారు. వారికి పూజలుచేసి, కాళ్లు కడిగారు. అంతకుముందు గిరిజన పూజారులు భక్తిశ్రద్ధలతో రామ్‌డోలీకి పూజలు చేశారు. నలుగురు బాలలను కొందరు పెద్దలు తాడుతో వీపునకు కట్టుకొని సుమారు 60 అడుగుల ఎత్తున కట్టిన ఊయలలోకి చేర్చారు. వేలాదిగా హాజరైన గిరిజనం హర్షధ్వానాల మధ్య నలుగురిని ఊయలలో కూర్చోబెట్టి పలుమార్లు ఊపారు. అనంతరం వారిని జాగ్రత్తగా కిందకి తీసుకువచ్చారు. ఈ తతంగం అంతా చాలా క్లిష్టంగా సాగింది. ఉత్సవం సందర్భంగా తరలివచ్చిన గిరిజన యువత థింసా నృత్యంతో సందడి చేశారు. అరకులోయ పరిసర ప్రాంతాలతోపాటు ఒడిశా సమీప గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో గిరిజనులు హాజరయ్యారు.

ఉత్సవంలో థింసా నృత్యంలో గిరిజనం

## భవనాలు కట్టారు.. అలానే వదిలేశారు

ఇచ్ఛాపురం పురపాలకసంఘంలోని వార్డుకో సామాజిక భవనాన్ని సుమారు రెండు దశాబ్దాల కిందట నాటి ఎంపీ కింజరాపు ఎర్రన్నాయుడు నిర్మించారు. స్థానికుల చొరవతో కొన్ని వినియోగానికి రాగా, మిగిలినవి పనికిరాకుండా వదిలేశారు. సంతపేట వద్ద భవన రూపురేఖలు ఎవరో మార్చేశారు. దాని తాళం ఎవరివద్ద ఉందో అధికారులకూ తెలియదు. కౌన్సిల్ ద్వారా చర్యలకు ప్రతిపాదిస్తామని కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

## బాలికపై అత్యాచారం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆదర్శ ఠాణా పరిధిలో బాలికపై అత్యాచారం చేసిన ఘటన మంగళవారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. ఠాణా అధికారి ప్రశాంత్ భూపతి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఆరో వార్డు జంగం వీధికి చెందిన పైల రవి (35) పదేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు.

## ఆత్మీయులతో పండగ చేసుకోండి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాలను ఆత్మీయులతో జరుపుకోవాలని ఎస్సై పి.రమేష్‌బాబు సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ద్విచక్రవాహనంపై ప్రయాణించే వారు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, ప్రతి గ్రామంలో పోలీస్ నిఘా ఉంటుందని తెలిపారు.

# రారాజు మామిడి..!

జలుమూరు, న్యూస్‌టుడే: మెట్ట ప్రాంతంలో ఉద్యాన పంటలపై ఆసక్తి కనబరిచి ఆదర్శంగా నిలుస్తున్నారు రామచంద్రాపురం గ్రామానికి చెందిన రైతు బోర ఆదినారాయణ. రెండెకరాల విస్తీర్ణంలో మామిడి పంట వేయగా ప్రస్తుతం పూత దశకు చేరుకుంది. ఏడాదికి ఐదు ఎకరాల్లో మొక్కలు నాటేందుకు రూ.15 వేల వరకు పెట్టుబడి అవుతుందని, ఎకరా విస్తీర్ణంలో నాటిన చెట్ల నుంచి 3 వేల కిలోల దిగుబడి వస్తుందన్నారు బోర ఆదినారాయణ కిలో మామిడి రూ.25 చొప్పున రూ.75 వేలకు వస్తుందని పెట్టుబడి మినహా రూ.60 వేల ఆదాయం రావొచ్చన్నారు.

★ జిల్లాలో 15 వేల ఎకరాల వరకు మామిడి సాగవుతోంది. నందిగాం, టెక్కలి, ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి, మెళియాపుట్టి తదితర మండలాల్లో ఎక్కువగా పండిస్తున్నారు. ఇక్కడి సరకును విశాఖ, రాజమండ్రి, పక్కనే ఒడిశా ప్రాంతాలకు తరలించి విక్రయిస్తారు.

చెట్టుకు వేలాడుతున్న మామిడి కాయలు

**సస్యరక్షణ చర్యలు ఇలా:** ★ మొగ్గదశలో క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ, లెబిసెల్ సల్ఫర్ 3 గ్రాములు, బోరాన్ 2 గ్రాములు, జింక్ 2 గ్రాములు కలిపి ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ★ కాండం దశలో ఇమిడా క్లోప్రిడ్ 1.25 మి.లీ, ఆంత్రకాల్ 2 గ్రాములు, పిందె దశలో లార్విన్ 2 మి.లీ, కార్బండైజిమ్ 1 గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే దిగుబడులు దరి చేరవని, అధిక దిగుబడులు సాధించొచ్చని ఉద్యాన శాఖ అధికారి కర్రి సునీత తెలిపారు.

# కొబ్బరి తోటల విస్తరణకు ప్రాధాన్యం

విజయవాడ కేంద్రంగా కొబ్బరి బోర్డు కొనసాగుతున్నా.. తెలంగాణలోనూ కొబ్బరి తోటల విస్తరణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని కొబ్బరి అభివృద్ధి మండలి (సీడీబీ) ఉప సంచాలకుడు డాక్టర్ మంజునాథరెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో కొత్తగా 500 హెక్టార్లలో కొబ్బరి తోటలు విస్తరించాలని ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. అశ్వారావుపేటకు శుక్రవారం వచ్చిన ఆయన 'ఈనాడు'తో ముచ్చటించారు. ఆ వివరాలు మీ కోసం. – న్యూస్‌టుడే, అశ్వారావుపేట

**హెక్టారుకు రూ.56 వేల రాయితీ**

కొబ్బరి తోటలు సాగు చేసే రైతులకు హెక్టారుకు రూ.56వేల రాయితీని సీడీబీ అందజేస్తుంది. ఒక్కో హెక్టారుకు రెండు విడతలుగా రాయితీ లభిస్తుంది. ఆరునెలల వయసున్న తోటల నుంచి కొత్తగా తోటలు పెంపకానికి సిద్ధమవుతున్న రైతులందరూ అర్హులే. కొత్తగా తోటలు వేసేవారు మొక్కలు నాటి క్షేత్రంలో జియోట్యాగ్ ఫొటోతో దరఖాస్తు చేసుకోవాలి. కొబ్బరి నర్సరీల ఏర్పాటుకూ సీడీబీ రాయితీ ఇస్తుంది. ఒక్కో నర్సరీలో గరిష్ఠంగా 10వేల మొక్కలు పెంచుకోవచ్చు. ఒక్కో మొక్కకు రూ.22 రాయితీ వర్తిస్తుంది.

సీడీబీ ఉప సంచాలకుడు మంజునాథరెడ్డి

**అందుబాటులో బీమా పథకం**

కొబ్బరి బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. కేర సురక్ష పథకం కింద రైతుకు రూ.143, కూలీకి రూ.143 ప్రీమియం చెల్లిస్తే సీడీబీ రూ.813 భరిస్తుంది. ప్రమాదంలో మృతిచెందితే బాధిత కుటుంబాలకు రూ.7లక్షల చొప్పున పరిహారం అందుతుంది. చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుకు రూ.1లక్షలు, పెద్ద పరిశ్రమలకు 25 శాతం లేదా రూ.3కోట్ల వరకు రాయితీ పొందే వీలుంది. ఉద్యాన శాఖ ద్వారా అంతరపంటల సాగు, బిందు సేద్యం పరికరాలకూ సాయం పొందొచ్చు.

రైతేరాజు

# చేతి'కంది'న లాభాలు..!

సారవకోట, న్యూస్‌టుడే: గత కొన్నేళ్లుగా సారవకోట, పరిసర మండలాలకు చెందిన రైతులు కంది సాగు చేసి ఆదాయం సంపాదిస్తున్నారు. తొలకరిలో వరి పొలాల గట్లపై విత్తనాలు వేసి.. వరి చేనుకు ఎరువులు వేసే సమయంలో కంది మొక్కలకు కూడా కొద్దిపాటిగా వేశారు. ప్రస్తుతం ఏపుగా పెరిగాయి. పచ్చి కాయలను కిలో రూ.40 నుంచి రూ.50లు చొప్పున విక్రయిస్తుండగా ఎండిన తరువాత గింజలను రూ.70 నుంచి రూ.80లకు అమ్ముతున్నారు. పూతదశలో కాయ తొలిచే పురుగు ఆశిస్తే మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ప్రొఫినోఫాస్ 2 మి.లీ. ఒక లీటరు నీటిలో పిచికారీ చేయాలి. కార్బండిజం మేంకోజబ్ లీటరు నీటికి 2గ్రా.లు చొప్పున కలిపి పంటకు కొడితే ఫలితం ఉంటుందని ఏవో కేసీ హెచ్.వెంకటరావు తెలిపారు.

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: ముందే మేల్కొని సాగులో పురుగు, తెగుళ్లు, కలుపు నివారించుకుంటే దిగుబడి కష్టమేనని ఆమదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం సీనియర్ కీటక శాస్త్రవేత్త డాక్టర్ **జి.చిట్టిబాబు** అన్నారు. పంట సంరక్షణకు రైతులు చరవాణిలో అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు.

## మొక్కజొన్న ఆకులకు ఆ రంగు ఎందుకు ?

**? : ప్రశ్న:** మొక్కజొన్నలో ఆకులు వంగపండు రంగులో కనిపిస్తున్నాయి.

**- జి.శ్రీనివాస్, చిగురువలస**

**☛ : సమాధానం:** జీరో టిల్లేజీ విధానంలో మొక్కజొన్న విత్తినప్పుడు భాస్వరం లోపం కారణంగా ఆకులు ఊదా రంగులో కనిపిస్తాయి. నివారణకు ఎకరాకు 50 కిలోల డీఏపీ 200 లీటర్ల నీటిలో కరిగించి మొక్క మొదలు వద్ద పోయాలి. లేదా పైపాటుగా 19-19-19 ఒక కిలో 200లీటర్ల నీటిలో కలిపి ఎకరా పొలానికి పిచికారీ చేసుకుంటే ఆకులు పచ్చగా మారుతాయి.

**? :** వరి పైరు పసుపు రంగుగా మారి ఎదుగుదల లేదు.

**-బి.తేజేశ్వరరావు, ఆమదాలవలస**

**☛ :** చలి ఎక్కువ కావడంతో జింక్ లోపించి పసుపు రంగుగా మారి ఉంటుంది. ఉదయాన్నే పొలానికి కొత్తనీరు అందించి పైపాటుగా 15 కిలోల యూరియా, 20 కిలోల జింక్‌ను వేసుకుంటే సమస్య పరిష్కారమవుతుంది.

**? :** కట్టె జనుము అధిక దిగుబడి సాధించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.

**-కె.రమణమూర్తి, యలమంచిలి**

**☛ :** కట్టె జనుముకు పూత దశలో పురుగు ఆశించడంతో పంట దిగుబడి తగ్గిపోయి నష్టం కలుగుతుంది. వేప నూనె 5 మి.లీ.+ప్రొపినోఫాస్ 2 మి.లీ చొప్పున ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. కాయ ఎదుగుదలకు 13-0-45 మందు ఒక కిలో 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారీ చేసుకోవాలి.

ట్రోఫీతో జట్ల క్రీడాకారులు. చిత్రంలో క్రీడా శాఖ అధికారులు

## రాష్ట్ర సెపక్ తక్రా, సాకర్ జట్లకు ఘన స్వాగతం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: దియోలో జరిగిన రెండో ఖేలో ఇండియా బీచ్ గేమ్స్-2026 పోటీల్లో ఒడిశా సెపక్ తక్రా, బీచ్‌సాకర్ జట్లు పసిడి, రజత పతకాలు, ట్రోఫీ గెలుచుకున్నాయి. ఈమేరకు సోమవారం రాష్ట్రానికి చేరుకున్న జట్ల క్రీడాకారులు, కోచ్‌లకు భువనేశ్వర్‌లోని బిజు పట్నాయక్ విమానాశ్రయంలో రాష్ట్ర క్రీడా శాఖ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికి అభినందించారు.

## ఆత్మీయ కలయికలో అపూర్వ సాయం

పాతపట్నం, న్యూస్‌టుడే: కొరసవాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1994-95లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సోమవారం జరిగింది. తోటి విద్యార్థిని టి.రాజ్యలక్ష్మి మృతి చెందడంతో సంతాపం తెలిపారు. ఆమె నలుగురు పిల్లలకు సాయంగా మిత్రులంతా కలిసి రూ.50 వేలు కుటుంబ సభ్యులకు అందించారు.

# గిరిశిఖరంలో విరిసిన విద్యా కుసుమం

ఈనాడు, పార్వతీపురం మన్యం

ప్రపంచంలోనే అత్యుత్తమ వంద విశ్వవిద్యాలయాల్లో ఒకటి. అలాంటిచోట చదివే అవకాశం అందిపుచ్చుకుంది జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామానికి చెందిన ఓ యువతి. వ్యవసాయ శాస్త్రవేత్త కావాలనే లక్ష్యంగా సీటు సాధించినా.. కోర్సులో చేరేందుకు ఆర్థిక స్థోమత చాలక తల్లడిల్లుతోంది. కురుపాం మండలం సప్పగొత్తిలికి చెందిన గేదెల సత్యనారాయణ, కొత్తమ్మ దంపతు పెద్ద కుమార్తె భువనేశ్వరి వ్యవసాయ ఇంజినీరింగ్ పూర్తి చేసింది. ఉన్నత విద్య చదవాలనే కోరికతో చదివి.. యూనివర్సిటీ ఆఫ్ క్వీన్స్‌ల్యాండ్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్‌లో ప్రవేశానికి అర్హత సాధించింది.

పాఠాలు చెబుతున్న భువనేశ్వరి

**అక్షరం విలువ తెలిసి..**

'కోర్సు పూర్తికి సుమారు రూ.70 లక్షలు ఖర్చవుతుంది. ఉపాధ్యాయుడిగా నాన్నకు వచ్చే వేతనం తప్ప ప్రత్యేక ఆస్తులు లేవు. విద్యారుణానికి బ్యాంకులను సంప్రదించా. విశాఖ నగరానికి వంద కిలోమీటర్ల దూరానికి పైగా ఉన్న గ్రామ విద్యార్థికి విద్యా రుణం మంజూరు చేయలేమని బ్యాంకు అధికారులు చెప్పారు. పలు మార్లు విన్నవిస్తే.. రుణం మంజూరుకు పరిశీలిస్తామన్నారు. ఫిబ్రవరి 23లోగా అన్నీ పూర్తి చేసుకుని విశ్వవిద్యాలయంలో చేరాలి. సమయం సమీపిస్తుండటంతో ఆందోళన కలుగుతోంది. ప్రభుత్వం ఆదుకుని ఆర్థిక సాయం అందించాలని కోరేందుకు ప్రయత్నిస్తున్నాం. బ్యాంకు రుణం మంజూరైతే విదేశీ చదువు పూర్తి చేయగలను' అని భువనేశ్వరి చెప్పారు. ప్రస్తుతం ఖాళీగా ఉండకుండా గుమ్మలక్ష్మీపురంలోని ప్రైవేటు విద్యా సంస్థలో వృత్తి విద్య విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు.

# సంక్రాంతి వస్తున్నా.. స్వచ్ఛత కానరాదా!

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

సంక్రాంతి సమీపిస్తున్న నేపథ్యంలో బయట ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు, ఉద్యోగులు, పొట్టకూటి కోసం దూర ప్రాంతాలకు వలస వెళ్లిన కార్మికులు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి నాటికి పల్లెలతోపాటు పట్టణాలను శుభ్రం చేయాలని ఉన్నతాధికారుల నుంచి జిల్లా అధికారులకు ఇదివరకే ఆదేశాలొచ్చాయి. అయితే క్షేత్రస్థాయి అధికారులు వాటిని లెక్కచేయకుండా ఎలాంటి పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదు. దీంతో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఈ నేపథ్యంలో బయట నుంచి వస్తున్న వాళ్లు ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ గ్రామాల పరిస్థితి ఇంతే అని అనుకుంటున్నారు.

మురుగు నిల్వలతో ప్రజలు అవస్థలు

మండపల్లిలో ప్రధాన కూడలిలో మురుగు

**దుర్వాసన, దోమల బెడదతో..**

ఇచ్ఛాపురం మండలం మండపల్లి, బుడ్డెపుపేట, ఎం.తోటూరు, భవానీపురం, సోంపేట మండలం ఎకువూరు, నడుమూరు, గొల్లవూరు, కవిటి మండలం పెద్దకర్రివానిపాలెం, బొరివంక గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. ఆయా గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలతోపాటు మురుగు నిల్వలు తిష్ఠ వేశాయి. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం నుంచి తమ పల్లెల్లో పారిశుద్ధ్య పనులు జరగడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండగ పూట కూడా ఇంతేనా అని బయట ప్రాంతాల నుంచి ఊర్లకు వచ్చేవాళ్లు సైతం వాపోతున్నారు. అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

✤ ఇప్పటికే అన్ని పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య పనులు చేస్తున్నాం. గ్రామాల్లో త్వరలో పనులు చేపట్టి మురుగు, చెత్త సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాం.– **వై.ప్రభాకరరావు, ఎంపీడీవో, ఇచ్ఛాపురం**

# పట్టాలపై ప్రాణం.. పురుడు పోసింది మానవత్వం

న్యూస్‌టుడే, పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం

ఒకరు వైద్య సహాయకురాలికి ఫోన్ చేస్తే.. మరొకరు అధికారులకు సమాచారం ఇచ్చారు.. ఇంకొకరు దుప్పట్లు తెచ్చి తెరచాటుగా నిలిచారు.. పట్టాలపై పురిటి నొప్పులు పడుతున్న ఓ గర్భిణికి మానవత్వం కొండంత అండగా నిలిచింది. ఇంతమంది సాయం ఊరికే పోతుందా.. ఓ పండంటి బిడ్డ ప్రాణం పోసుకుంది. అమ్మ మనసు మురిసింది.

ప్రసవం.. తల్లి జీవితాన్ని ఒడ్డి, కొత్త సృష్టికి పోసే ప్రాణం. బిడ్డను ఎంతో సురక్షితంగా ఈ లోకానికి పరిచయం చేయాలని మాతృమూర్తి అనుకుంటుంది. ఆ సమయంలో భర్త పక్కన ఉంటే కొండంత ధైర్యం. అందుకే నిండు గర్భిణి ప్రియాపాత్రో భర్త దగ్గరకు ప్రయాణమైంది. కన్నవారిల్లు ఒడిశాలోని బరంపురం నుంచి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లో మంగళవారం వారణాశి బయలుదేరింది. పార్వతీపురం సమీపిస్తున్న వేళ పురిటినొప్పులు మొదలు కావడంతో ఆసుపత్రికని స్టేషన్‌లో దిగారు. కాలినడక వంతెన ఎక్కలేని పరిస్థితిలో.. రైలు పట్టాలు దాటించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నించారు. అంతలోనే పట్టాలపై ప్రియ పురుడు పోసుకుంది. మగ శిశువునకు జన్మనిచ్చింది.

ప్రియాపాత్రోకు సేవలు అందిస్తున్న ఏఎన్ఎం శిక్షణ పొందిన నాగమణి

**అందరి సహకారంతో..:** అటవీ శాఖలో ఉద్యోగి సత్యనారాయణ భార్యను రైలు ఎక్కించడానికి స్టేషనుకు వచ్చారు. గర్భిణి బాధ గమనించి, తనకు తెలిసిన వైద్య సహాయకురాలు నాగమణికి ఫోను చేసి పిలిపించారు. ఆమె వెంటనే వచ్చారు. అప్పటికే ప్రియా బిడ్డకు జన్మనిచ్చింది. నాగమణి ప్రసవానంతర సేవలు అందించి, తల్లీబిడ్డను సంరక్షించారు. రైల్వే పోలీసులు అందుబాటులో ఉన్న దుప్పట్లు వంటివి సమకూర్చారు. ఆర్పీఎఫ్ ఏఎస్సై హెచ్‌కే పాణిగ్రహి, జీఆర్పీ హెచ్‌సీ రత్నకుమార్ వారికి సహకరించారు. తల్లీబిడ్డను ఆటోలో ఆసుపత్రికి పంపించి, వైద్యసేవలు అందించారు.

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, నేరవార్తావిభాగం

# ఎదురొస్తే పొడిచేస్తాం.. ఎదిరిస్తే పేల్చేస్తాం..!

ప్రశాంత సిక్కోలులో రౌడీమూకలు మళ్లీ చెలరేగుతున్నాయి. కక్షలు, కార్పణ్యాలతో కొందరు సంఘ విద్రోహశక్తులుగా మారి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారు. మారణాయుధాలు, తుపాకులతో హడలెత్తిస్తున్నారు. హత్యలు, దాడులు, బెదిరింపులతో బెంబేలెత్తిస్తున్నారు. వీరి ఆగడాలకు కొందరు బలైపోతుండగా.. మరికొన్ని కేసులను పోలీసులు చాకచక్యంగా ఛేదిస్తున్నారు.

జిల్లాలో 2024లో 17 హత్యలు జరగ్గా.. గతేడాది ఆ సంఖ్య 26గా నమోదైంది. ఏడాది కాలంలో ఏకంగా 53 శాతం హత్యానేరాలు పెరిగాయి. గడిచిన రెండేళ్లలో 44 హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. ఈ తరహా ఘటనల్లో వైకాపా నేతలే కీలక సూత్రధారులుగా ఉంటున్నారు. కాశీబుగ్గలో ఇటీవల జరిగిన ఘటనతో పాటు గతేడాది పలాసలో తెదేపా నేత హత్యాయత్నం ఉదంతంలోనూ వారే వెనకుండి అంతా నడిపించినట్లు తెలిసింది.

జిల్లాలో మళ్లీ చెలరేగుతున్న రౌడీమూకలు

తుపాకులు, మారణాయుధాలతో బెదిరింపులు

**ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి..**

రాష్ట్రంలో బహిరంగ మార్కెట్లో తుపాకుల క్రయవిక్రయాలకు అనుమతి లేదు. నేరగాళ్లు ఉత్తరాది రాష్ట్రాల్లోని తయారీ ముఠాలతో సంప్రదింపులు జరిపి ఇక్కడికి తీసుకొస్తున్నారు. బిహార్, పశ్చిమబెంగాల్, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా నుంచి కొనుగోలు చేస్తున్నారు. గతంలో సుపారీ గ్యాంగులతో సంబంధాలు ఉన్న వ్యక్తులే వీటిని జిల్లాకు రప్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి.

కాశీబుగ్గ రైల్వే కాలనీలో ద్విచక్ర వాహనాల పార్కింగ్ టెండర్ ప్రక్రియ విషయమై ఈ నెల 11న వివాదం జరిగింది. ఘటనలో పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు సురేష్‌బాబు మరికొందరితో కలిసి ఓ వ్యక్తిని బెదిరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుల నుంచి మారణాయుధాలు, తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

**కొన్ని ఉదాహరణలు..**

- గతేడాది డిసెంబరు 21న శ్రీకాకుళం నగరంలోని ఎల్‌బీఎస్ కాలనీకి చెందిన దండాశి కార్తీక్ నుంచి తుపాకీ, బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసులో అతనితో పాటు మరో నలుగుర్ని అరెస్టు చేశారు.
- 2024లో ఎన్నికల సమయంలో పొందూరు మండలంలో చేపట్టిన తనిఖీల్లో ఓ వైకాపా నేత వద్ద తుపాకీని పోలీసులు గుర్తించారు.
- గతేడాది పలాస పట్టణ తెదేపా నేత బడ్డ నాగరాజు హత్యకు కొందరు ప్రయత్నించారు. పోలీసులు ముందుగా గుర్తించి దుండగుల నుంచి తుపాకులు, బుల్లెట్లు, కత్తులు, ఇతర మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. వైకాపాకు చెందిన వ్యక్తులతో పాటు 17 మందిని అదుపులోకి తీసుకున్నారు.

**ఉపేక్షించేది లేదు..**

జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేశాం. తరచూ సమస్యలు సృష్టించే వారిపై పీడీ చట్టం ఉపయోగించేలా చర్యలు తీసుకుంటాం.
– కె.వి.మహేశ్వర రెడ్డి, ఎస్పీ

# ప్రోత్సహిస్తే రాణిస్తారు..

న్యూస్‌టుడే, పాతపట్నం, నరసన్నపేట, టెక్కలి పట్టణం

మహిళల ఆర్థికాభ్యున్నతికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతుంది. వ్యక్తిగత రుణాలతో పాటు సమష్టి రుణాలు అందజేస్తూ సంఘాల బలోపేతానికి కృషిచేస్తోంది. ఇందులో భాగంగా గ్రామీణ ప్రజల ఆరోగ్యం పరిరక్షణ కోసం చౌక ధరలకు మందులను అందించి, అతివలు సొంతంగా దుకాణాలను నిర్వహించేలా సంకల్పించింది. కానీ 2025-26 ఆర్థిక ఏడాది ముగిసేలోపు జిల్లాలో కనీసం నియోజకవర్గానికి ఒక జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేయాలన్న అధికారుల ప్రతిపాదనలు అమలకు నోచుకోలేదు.

❖ సౌభాగ్య పథకం కింద జన ఔషధి స్టోర్ పేరిట రూ.3 లక్షలు వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో దుకాణాలను నిర్వహించాల్సి ఉంది. జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతం కావడం, నిరక్షరాస్యత అధికంగా ఉండడంతో మహిళల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కొరవడింది. ఇలాంటి సమయాల్లో మందుల కొనుగోలు చేసే వారికి ఆర్థిక భారంగా మారింది. చౌకధరలకు మందులు దొరికితే ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

❖ జనరిక్ ఔషధ స్టోర్‌లను ప్రారంభించేందుకు ప్రభుత్వం నిబంధనల్లో వెసులుబాటు కల్పించింది. గతంలో బీఫార్మసీ, ఎంఫార్మసీ చదువుకున్నవారికే అవకాశం ఉండేది. ప్రస్తుతం నిబంధనలు సవరిస్తూ మార్పులు చేయడంతో సంఘం సభ్యుల కుటుంబీకులు, స్నేహితులు, బంధువులకు సంబంధించిన వారు కూడా దరఖాస్తుకు అర్హులే. ధ్రువపత్రాలతో ఐదేళ్ల పాటు లీజుకు తీసుకుని నడిపించేందుకు అవకాశం కల్పించారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు అనంతరం మండల కేంద్రాలపై దృష్టి సారించాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు.

మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుకాని జనరిక్ మందుల దుకాణాలు

ప్రతిపాదనలకు పరిమితమైన అధికారులు

| మండలాలు | గ్రామ పంచాయతీలు | గ్రామ సమైఖ్య సంఘాలు | పొదుపు సంఘాలు | సంఘ సభ్యులు |
|---|---|---|---|---|
| 30 | 912 | 1,300 | 48,771 | 5,34,292 |

**ఏర్పాటుకు కృషి చేస్తాం..**

జిల్లాలో డీఆర్‌డీఏ ద్వారా మంజూరైన జనరిక్ దుకాణాలు ఏర్పాటు కాలేదు. భవిష్యత్తులో ప్రభుత్వ ఆదేశాలు విడుదలైన తరువాత ప్రత్యేకంగా మందుల దుకాణాలు ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుంది.
– పి.కిరణ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ, శ్రీకాకుళం

## ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్‌లో మౌసుమికి రెండు స్వర్ణాలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: మోదీనగర్ (ఉత్తరప్రదేశ్)లో జరిగిన అశ్మిత ఖేలో ఇండియా జాతీయ మహిళా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రాష్ట్ర లిఫ్టరు మౌసుమి దాస్ సత్తా చాటింది. సోమవారం నిర్వహించిన 77, 86 కిలోల శరీరబరువు కేటగిరీలలో యువ, సీనియర్ విభాగాలలో ఆమె స్నాచ్‌లో 70 కిలోలు, క్లీన్‌జర్క్‌లో 94 కిలోలు బరువులెత్తి రెండు స్వర్ణాలు గెలుచుకుంది. జట్టు కోచ్ యజ్ఞనారాయణ నందొ మంగళవారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పోటీల్లో ఒడిశా జూనియర్ జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిందని, సీనియర్, యూత్ విభాగాలలో ద్వితీయ స్థానం దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు.

పసిడి పతకాలతో మౌసుమి దాస్. చిత్రంలో కోచ్ నందొ

## కార్మికుడికి ఆర్థిక సాయం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: ఏపీలోని శ్రీకాకుళం జిల్లా టెక్కలిలోని చిన్న నారాయణపురానికి చెందిన ఇప్పిలి నానికి అభయం యువజన సేవా సంఘం సోమవారం రూ.10 వేల ఆర్థికసాయం అందించింది. బాధితుడు విజయవాడలో కూలి పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మూడో అంతస్తు పైనుంచి జారి పడి తీవ్రంగా గాయపడ్డారు. వైద్య ఖర్చుల కోసం ఈ మొత్తాన్ని అందించినట్లు సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. సభ్యులు చేసిన ఈ సాయాన్ని పలువురు అభినందించారు.



## చల్లంగ చూడు చంద్రశేఖరా..

**తిరువణ్ణామలై, న్యూస్‌టుడే:** తిరువణ్ణామలై అరుణాచలేశ్వరాలయంలో జరుగుతున్న ఉత్తరాయణ పుణ్యకాల ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజైన మంగళవారం ఆలయంలో ఉన్న మూలవర్లకు సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించారు. తర్వాత వినాయకుడికి వెండి కవచం తొడిగి ఊరేగించారు. అనంతరం ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామిని, పరాశక్తి అమ్మవారిని మాడ వీధుల్లో ఊరేగించారు.

అలంకరణలో ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి

## హిజాబ్ నిషేధ వార్తలు అవాస్తవం

**చెన్నై, న్యూస్‌టుడే:** రాష్ట్రంలోని నగల దుకాణాలకు మహిళలు హిజాబ్ ధరించి రావడాన్ని నిషేధించినట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను రాష్ట్ర ప్రభుత్వం ఖండించింది. ఆభరణాల చోరీ, దోపిడీ వంటి ఘటనలను అరికట్టే ఉద్దేశంతో రాష్ట్రంలోని నగల దుకాణాల్లోకి మహిళలు హిజాబ్ ధరించి రావడాన్ని నిషేధించినట్లు సామాజిక మాధ్యమాల్లో ఓ వార్త వైరలవుతోంది. దానిని రాష్ట్ర ప్రభుత్వం ఖండించింది. హిజాబ్ ధరించి నగల దుకాణాలకు మహిళలు వచ్చేందుకు నిషేధం తమిళనాడులో కాదంటూ తమిళనాడు ఫ్యాక్ట్ చెక్ వెల్లడించింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించే కోడిగుడ్లలో పురుగులు ఉన్నట్లు ప్రాథమిక విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేశ్ పొయ్యామొళి వెల్లడించినట్లు, ఉచిత ల్యాప్‌టాప్‌ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న వార్తలు కూడా అవాస్తవమని వెల్లడించింది.

# ఆకరికి ఒక్కటీ మిగలదేమో..!

- ఏనుగుల్ని భారీఎత్తున కోల్పోతున్న రాష్ట్రం
- ప్రమాదాల్లో మరణించేవే ఎక్కువ
- నియంత్రణకు అటవీశాఖ చర్యలు

పొలంలో విద్యుత్తు స్తంభం మీదపడి షాకుతో చనిపోయిన ఏనుగు (పాతచిత్రం)

| సంవత్సరాల వారీగా మరణాలు | |
|---|---|
| 2010 | 93 |
| 2011 | 82 |
| 2012 | 111 |
| 2013 | 152 |
| 2014 | 115 |
| 2015 | 84 |
| 2016 | 115 |
| 2017 | 136 |
| 2018 | 92 |
| 2019 | 118 |
| 2020 | 119 |
| 2021 | 115 |
| 2022 | 117 |
| 2023 | 129 |
| 2024 | 136 |
| 2025 | 92 |

అడవిలో సంచరించే ప్రధానమైన జంతువు ఏనుగు. దీన్ని తమిళనాడులో పవిత్రంగానూ చూస్తారు. అలాంటి ఏనుగులు ఏటా మృత్యువాతపడుతున్నాయి. ఈ మారణహోమం కొనసాగుతూనే ఉంది. కొన్ని సహజంగా చనిపోతుండగా, మరికొన్ని ఇతరత్రా కారణాలతో అకాల మరణం పొందుతున్నాయి. ఈ పరిస్థితులు ఆందోళనకు గురిచేస్తున్నాయి.

**ఈనాడు-చెన్నై, న్యూస్‌టుడే-ట్రిప్లికేన్**

2010 నుంచి 2025 మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 1806 ఏనుగులు మృతిచెందాయి. రాష్ట్ర అటవీశాఖ గణాంకాల ద్వారా ఇది స్పష్టమవుతోంది. శాస్త్రీయంగా చూస్తే.. 1,615 ఏనుగులు సహజంగా మృతిచెందినట్లు చెబుతుండగా, మరో 191 ఏనుగులు అసహజంగా ప్రాణాలు కోల్పోయాయని వెల్లడవుతోంది. ఎక్కువ ఏనుగులు మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే అధికంగా చనిపోవడం కనిపించింది.

- **పరీక్షించలేని విధంగా కళేబరాలు..** గణనలో మరో బాధాకర విషయం వెలుగుచూసింది. సుమారు 180 ఏనుగుల మరణాలు ఎలా సంభవించాయి, ఎవరు కారణమనేదానిపై స్పష్టత ఇవ్వలేకపోయారు. వాటి కళేబరాలు పోస్టుమార్టానికి అనువుగా లేనంతగా తయారవడమే ఇందుకు కారణంగా వెల్లడిస్తున్నారు.

### 23 నెలలుగా తగ్గిన రైలు ప్రమాదాలు

గతంతో పోలిస్తే అసహజ మరణాల్ని నియంత్రించగలిగామని అటవీశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. అడవుల సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామంటున్నారు. ఫలితంగా వేటాడేవారిని అదుపుచేస్తున్నామన్నారు. అసహజ మరణాలపై కేసులు పెట్టి బాధ్యులకు శిక్ష పడేలా చేస్తున్నామని వివరిస్తున్నారు. ఏఐ కెమెరాలు, కంట్రోల్ రూమ్ సేవల ద్వారా మదుక్కరై అడవుల్లో గత 23 నెలలుగా రైలు ప్రమాదాలు జరగకుండా నియంత్రిస్తున్నట్లు పేర్కొన్నారు.

### ఏయే కారణాలతో ఎన్ని..

| | |
|---|---|
| వృద్ధాప్యం | 43 |
| విద్యుదాఘాతం | 84 |
| వేట | 14 |
| విషాహారం | 2 |
| తుపాకీ కాల్పులు | 13 |
| రైలు ప్రమాదాలు | 8 |
| రోడ్డు ప్రమాదాలు | 4 |
| జారిపడి, లోయలో పడి | 86 |
| ఏనుగల మధ్య పోరాటం | 107 |
| జంతువుల దాడి | 32 |
| ఆకలి చావులు | 26 |
| నీటిలో మునిగి | 27 |
| పిడుగుపడ | 2 |
| కాలిపోయి | 1 |
| బెల్టు బాంబు | 6 |

### గ్రామాల్లో అవగాహన

ఇప్పటికీ పలు గ్రామాల్లోకి ఏనుగులు ప్రవేశిస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆస్తినష్టాలు సంభవిస్తున్నాయి. ఈ తరహా ఇబ్బందులను నియంత్రిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు స్పష్టత ఇచ్చారు. ఏనుగులు గ్రామాల్లోకి రాకుండా ప్రత్యేక సిబ్బందితో పహారా కాస్తున్నట్లు చెబుతున్నారు. వాటిపై పేలుడు పదార్థాలు వినియగించకుండా, విద్యుత్తు కంచెలు వాడకుండా హెచ్చరికలు చేస్తున్నట్లు వివరించారు. అటవీశాఖ, గ్రామస్థుల మధ్య మంచి సంబంధాలు మెరుగుపరచడంతో పాటు వారిని అటవీ ప్రేమికులుగా మార్చేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు స్పష్టత ఇచ్చారు. ఎక్కడైనా ఆస్తినష్టం సంభవిస్తే వారికి పరిహారాన్ని ఇప్పిస్తున్నామని వివరించారు.

### మొత్తం 3వేలకు పైనే..

తాజా నివేదిక ప్రకారం తమిళనాడులోని వివిధ అడవుల్లో ఏనుగుల సంఖ్య 3,170కి మించి ఉన్నట్లు వివరించారు. గత కొన్నేళ్లుగా వీటి పెరుగుదల కనిపిస్తోందని తెలిపారు. వీటి సంతతి.. పశ్చిమ కనుమల అడవుల్లో 1,777గా ఉండగా, తూర్పు కనుమల ప్రాంతాల్లో 1,345గా ఉన్నట్లు స్పష్టత ఇస్తున్నారు.

గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న రాహుల్ గాంధీ

## నానమ్మ నుంచి చాలా మంచి విషయాలు నేర్చుకున్నా: రాహుల్ గాంధీ

**విల్లివాక్కం, న్యూస్‌టుడే:** తన బాల్యంలో నానమ్మ ఇందిరా గాంధీ నుంచి చాలా మంచి విషయాలు నేర్చుకున్నానని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. నీలగిరి జిల్లా గూడలూర్‌లోని సెయింట్ థామస్ ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం స్వర్ణోత్సవ వేడుకలు జరిగాయి. ఇందులో పాల్గొన్న ఆయన తోడర్ జాతి గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేశారు. విద్యార్థులతో కలిసి పొంగల్ వేడుల జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతికత పెరుగుతున్న సమయంలో ఉద్యోగావకాశాలు అంతంత మాత్రమేనని పెదవి విరిచారు. అక్కడ వర్షం కురుస్తున్నా తడుస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల ప్రశ్నలకు ఓపికగా సమాధానం ఇచ్చారు. అనంతరం పాఠశాల సమీపంలో టీఎన్‌సీసీ తరఫున ఏర్పాటు చేసిన పొంగల్ వేడుకల్లో పాల్గొన్నారు.

### 'జన నాయగన్'ను అడ్డుకోవడం తమిళ సంస్కృతిపై దాడే

**చెన్నై, న్యూస్‌టుడే:** విజయ్ నటించిన 'జన నాయగన్' చిత్రం విడుదలను అడ్డుకోవడం తమిళ సంస్కృతిపై దాడేనంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఆయన తన 'ఎక్స్‌'లో... 'జన నాయగన్' చిత్రాన్ని అడ్డుకుంటున్న కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ప్రయత్నం తమిళ సంస్కృతిపై దాడేనని విమర్శించారు. తమిళుల గళాన్ని నొక్కే మోదీ ఎన్నటికీ గెలవరని తెలిపారు. గతంలో విజయ్ నటించిన 'మెర్సల్' చిత్రం వ్యవహారంలోనూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ గళం విప్పడం గమనార్హం.

నియామక ఉత్తర్వులు అందజేస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

## ఉద్యోగ నియామక ఉత్తర్వుల అందజేత

**చెన్నై, న్యూస్‌టుడే:** రాష్ట్ర కార్మిక సంక్షేమం, నైపుణ్యాభివృద్ధిశాఖ కింద కొనసాగుతున్న ఉపాధికల్పన, శిక్షణశాఖ తరఫున ప్రైవేటు రంగాల్లో ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రైవేట్ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. 2021 నుంచి ఈ ఏడాది జనవరి వరకు రాష్ట్రంలో జరిగిన 2,437 ప్రైవేట్ జాబ్ మేళాల ద్వారా 5,099 మంది దివ్యాంగులు సహా 2,99,999 మందికి పలు సంస్థల్లో ఉద్యోగ నియామక ఉత్తర్వులు లభించాయి. అదే క్రమంలో 3వ లక్ష వ్యక్తికి, మరో 10 మందికి సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి ఉద్యోగ నియామక ఉత్వర్వులు అందజేశారు.

## విజయ్‌కి మళ్లీ సీబీఐ సమన్లు

**ప్యారిస్, న్యూస్‌టుడే:** కరూర్ తొక్కిసలాట దుర్ఘటన వ్యవహారమై టీవీకే అధ్యక్షుడు విజయ్ మళ్లీ జనవరి 19వ తేదీ దర్యాప్తునకు హాజరవ్వాలని సీబీఐ సమన్లు జారీ చేసినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ఆయన దిల్లీలోని సీబీఐ కార్యాలయంలో సోమవారం దర్యాప్తునకు హాజరయ్యారు. సుమారు 6 గంటలపాటు దర్యాప్తు చేశారు. మంగళవారం దర్యాప్తు కొనసాగనున్న నేపథ్యంలో పొంగల్ ముగిసిన తర్వాత దర్యాప్తు చేయాలని విజయ్ సీబీఐని కోరినట్లు తెలుస్తోంది. దీంతో జనవరి 19వ తేదీ మళ్లీ దర్యాప్తునకు హాజరవ్వాలని సమన్లు జారీచేసినట్లు సమాచారం. విజయ్‌ను దర్యాప్తు చేసిన సమయంలోనే సాయుధదళ డీజీపీ డేవిడ్సన్ దేవాశీర్వాదం, ఐజీ నిర్మల్‌కుమార్ జోషి తదితరులను కూడా అధికారులు దర్యాప్తు చేశారు.

## శుభ్రతా కార్మికులతో చర్చలు సఫలం.. సమ్మె విరమణ

చర్చల అనంతరం భారతితో కరచాలనం చేస్తున్న మంత్రి శేఖర్‌బాబు

**చెన్నై, న్యూస్‌టుడే:** శుభ్రతా కార్మికులతో జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మె ముగిసింది. చెన్నై మహానగర పాలక సంస్థలోని రాయపురం, తిరు.వి.క జోన్లలోని పారిశుద్ధ్య పనులను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ ఆయా జోన్లలోని తాత్కాలిక శుభ్రతా కార్మికులు గత ఆగస్టు నుంచి వరుస ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. వారికి విధి నిర్వహణలో మూడు పూటలు ఆహారం, నివాస వసతి, వైద్య బీమా తదితర 7 ప్రకటనలను ముఖ్యమంత్రి చేయడంతో ఓ వర్గం విధులకు మళ్లింది. మరో వర్గం మాత్రం తమ సమ్మెను కొనసాగించింది. ఈ నేపథ్యంలో శుభ్రతా కార్మికులు, 'ఉళైప్పోర్ ఉరిమై ఇయక్కం' ప్రతినిధి భారతి తదితరులతో మంత్రి పి.కె.శేఖర్‌బాబు మంగళవారం చర్చలు నిర్వహించారు. సయోధ్య కుదరడంతో శుభ్రతా కార్మికులకు పండ్ల రసం అందించి సమ్మెను మంత్రి విరమింపజేశారు.

### పాఠశాలలకు ఐదురోజుల సెలవులు

**ఆర్కేనగర్:** పొంగల్ పర్వదినం సందర్భంగా జనవరి 14 నుంచి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు పాఠశాల విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. 15, 16, 17 తేదీలు ప్రభుత్వ సెలవుకాగా అదనంగా భోగికి 14న ఐచ్ఛిక సెలవు ఇచ్చారు. అదేవిధంగా ఆదివారం కలిసొచ్చింది.

విరుగంబాక్కంలోని బాలలోక్ పాఠశాలలో మంగళవారం జరిగిన పొంగల్ వేడుకల్లో కళ్లకు గంతలు కట్టుకొని ఆడుతున్న విద్యార్థినులు ● మార్గళి మాసం ముగిసి తై మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆండాళ్ వేషధారణలో ఓ విద్యార్థిని ●కోయంబేడు మార్కెట్‌లో పొంగల్ కోసం ఏర్పాటైన ప్రత్యేక సంతకు చెరకు గడలు, పసుపు మొక్కలతో వచ్చిన లారీలు

## కోవలంలో హెలికాప్టర్ పర్యాటకం ప్రారంభం

**మమాల్లపురం, న్యూస్‌టుడే:** చెంగల్పట్టు జిల్లా తిరుప్పోరూర్ సమీపం కోవలం-ఈసీఆర్ జంక్షన్ రోడ్డులో కంబోడియాకు చెందిన ఏరోడాన్ ప్రైవేట్ సంస్థ హెలికాప్టర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. గత ఏడాది జనవరి 10వ తేదీ ఇక్కడ హెలికాప్టర్ సేవలు మొదటిసారిగా ప్రారంభమవగా కొన్ని ధ్రువపత్రాలు పొందడంలో జాప్యం జరగడంతో సేవలను నిలిపేశారు. ప్రస్తుతం ఏరోడాన్ సంస్థ, పర్యాటకశాఖ సంయుక్త నిర్వహణలో హెలికాప్టర్ పర్యాటక సేవలను సోమవారం మంత్రి టీఎం అన్బరసన్ ప్రారంభించారు. హెలికాప్టర్‌లో ఆరుగురు పయనించడానికి వీలుంది. 5 నిమిషాల ప్రయాణానికి ఒక్కొక్కరికి రూ.6 వేలు ఛార్జీ వసూలు చేస్తారు. ఈ క్రమంలో రోజుకు 50 రైడ్‌లు చేయడానికి ఏర్పాట్లు చేశారు. కోవలం నుంచి పర్యాటకులను హెలికాప్టర్ ద్వారా తీసుకెళ్లి కోవలం, తిరువిడందై, కేళంబాక్కం, ముట్టుక్కాడు తీర ప్రాంతం, చుట్టూ 20కి.మీ దూరాన్ని 1000 మీటర్ల ఎత్తు నుంచి చూపిస్తారు.

హెలికాప్టర్ సేవలను ప్రారంభించిన మంత్రి అన్బరసన్

## కానుం పొంగల్‌కు 16 వేల మంది పోలీసులతో భద్రత

**ప్యారిస్, న్యూస్‌టుడే:** కానుం పొంగల్ సందర్భంగా చెన్నైలో 16 వేల మంది పోలీసులు భద్రతా విధులు చేపట్టనున్నారు. ఈ నెల 17వ తేదీ కానుం పొంగల్ జరుపుకోనున్నారు. ఆ రోజు ప్రజలు బీచ్‌లు, పార్కులు మొదలైన వినోద ప్రాంతాలకు వెళ్తారు. ప్రజలు అధికంగా గుమిగూడే ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చెన్నై పోలీసు కమిషనరు అరుణ్ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా నగర వ్యాప్తంగా 16 వేల మంది పోలీసులను భద్రతా విధులకు నియమించారు. వారితో పాటు 1500 మంది హోంగార్డులు కలిసి పనిచేయనున్నారు. మెరినా బీచ్‌కే సుమారు 3 లక్షల మంది వచ్చే అవకాశం ఉండటంతో శ్రామికుల విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు 3 తాత్కాలిక పోలీసు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం వైద్య బృందంతో 8 అంబులెన్స్‌లు, అగ్నిమాపక సిబ్బందితో కూడిన అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచనున్నారు. అంతేకాకుండా సహాయక చర్యలకు 200 మందికి పైగా ఈత తెలిసిన వాలంటీర్లను నియమించనున్నారు.

### సముద్రంలో స్నానాలకు నిషేధం

శ్రామికుల విగ్రహం నుంచి లైట్‌హౌస్ వరకు 13 తాత్కాలిక వాచ్ టవర్లు, 12 ముఖ్యమైన ప్రాంతాల్లో అదనంగా 13 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. కానుం పొంగల్ రోజున మెరినా తీరంలో స్నానం చేసేందుకు నిషేధం విధించారు. బీచ్‌కు తల్లిదండ్రులతో వచ్చే పిల్లలు రద్దీలో చిక్కుకుని అదృశ్యమైతే వారిని వెంటనే గుర్తించేందుకు చేతులకు ప్రత్యేక ట్యాగ్‌లను ఏర్పాటు చేయనున్నారు. మెరినా బీచ్‌లో నాలుగు, బెసెంట్ నగర్ ఎలియెట్స్ బీచ్‌లో నాలుగు మొత్తం 8 డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచనున్నారు. అదేవిధంగా ఏఐ డ్రోన్‌లను ఉపయోగించనున్నారు. గిండి చిల్డ్రన్స్ పార్క్, ఐలాండ్ గ్రౌండ్స్ మొదలైన ప్రాంతాల్లో ప్రజలు సంతోషంగా పండుగను జరుపుకునేలా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. బైక్ రేస్‌లను అడ్డుకునేలా గిండి, అడయారు, తరమణి, నీలాంగరై, దురైప్పాక్కం, మదురవాయల్ మొదలైన ప్రాంతాల్లో నిఘా ఉంచి వాహనాల తనిఖీ చేపట్టనున్నారు.

## దురై మురుగన్‌కు అన్నా పురస్కారం

- మాజీ సీఎస్ ఇరైయన్బుకు తిరు.వి.క
- ముఖ్యమంత్రి ప్రకటన

దురైమురుగన్

చిందనై సెల్వన్



ఇరైయన్బు

**చెన్నై, న్యూస్‌టుడే:** రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దురైమురుగన్‌కు 2025 ఏడాదికిగాను అన్నా పురస్కారాన్ని, ప్రభుత్వ మాజీ ప్రధానకార్యదర్శి ఇరైయన్బుకు తిరు.వి.క పురస్కారాలను ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. 2026 ఏడాదికిగాను తిరువళ్లువర్ పురస్కారం, 2025 ఏడాదికిగాను తంథై పెరియార్, అంబేడ్కర్, అన్నా, కామరాజర్, మహాకవి భారతియార్, పావేందర్ భారతిదాసన్, తిరు.వి.క, కి.ఆ.పె.విశ్వనాథన్, కలైజ్ఞర్ పురస్కారాలను ప్రదానం చేయాలని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశించారు. ఆ మేరకు తిరువళ్లువర్ పురస్కారాన్ని సత్యవేల్ మురుగనార్, తంథై పెరియార్ పురస్కారాన్ని అరుళ్‌మొళి, అంబేడ్కర్ పురస్కారాన్ని ఎమ్మెల్యే చిందనై సెల్వన్, అన్నా పురస్కారాన్ని మంత్రి దురైమురుగన్, కామరాజర్ పురస్కారాన్ని ఎస్.ఎం.ఇదయతుల్లా, మహాకవి భారతియార్ పురస్కారాన్ని కవి నెల్లై జయకాంతన్, పావేందర్ భారతిదాసన్ పురస్కారాన్ని కవి యుగభారతి, తిరు.వి.క పురస్కారాన్ని ప్రభుత్వ మాజీ ప్రధానకార్యదర్శి ఇరైయన్బు, కి.ఆ.పె.విశ్వనాథన్ పురస్కారాన్ని చెల్లప్ప, కలైజ్ఞర్ పురస్కారాన్ని విడుతలై విరుంబికి ప్రకటించారు. పురస్కార గ్రహీతలకు రూ.5లక్షల నగదు, ఒక సవరు స్వర్ణపతకం, అర్హతాపత్రం ప్రదానం చేసి శాలువాతో సత్కరించనున్నారు. పురస్కారాలను తిరువళ్లువర్ దినం సందర్భంగా ఈ నెల 16న ముఖ్యమంత్రి ప్రదానం చేయనున్నారు.

### మరో 3 అవార్డుల ప్రకటన

**చెన్నై:** తమిళాభివృద్ధిశాఖ తరఫున 2025 ఏడాదికిగాను 'ఇలక్కియ మామణి' పురస్కారాలకు సంప్రదాయ తమిళ విభాగంలో సుదర్ రామలింగం, పరిశోధనా తమిళ విభాగంలో మహేంద్రన్, సృజన తమిళ విభాగంలో నరేంద్రకుమార్‌లను ఎంపిక చేశారు. వారికి రూ.5లక్షల నగదు, ఒక సవరు స్వర్ణపతకం, అర్హతాపత్రం అందించి శాలువాతో సత్కరించనున్నారు. తిరువళ్లువర్ దినోత్సవం సందర్భంగా వారికి కూడా 16న ముఖ్యమంత్రి పురస్కారాలు ప్రదానం చేస్తారు.

## వీరోచిత క్రీడ.. వినండి హిజ్రా గాథ

- జల్లికట్టు ఎద్దులు పెంచుతూ పోటీలకు హాజరు
- విజయాలతో సత్తా చాటుతున్న నటి కీర్తన

**- న్యూస్‌టుడే, ఆర్కేనగర్**

జల్లికట్టు పోటీలకు మదురై జిల్లా పెట్టింది పేరు. అవనియాపురం, పాలమేడు, అలంగానల్లూర్ పోటీలకు దేశవ్యాప్తంగా ప్రత్యేకత స్థానం ఉంది. అందులో పాల్గొనే ఎద్దులూ ప్రత్యేకమైనవే. కాబట్టి వాటిని అత్యంత జాగ్రత్తగా చూసుకుంటారు. మదురై తిరుప్పరకుండ్రంలో నివసిస్తున్న హిజ్రా కీర్తన కూడా జల్లికట్టు ఎద్దులను తన పిల్లల్లా పెంచుతున్నారు. తొలిసారిగా తాను పెంచిన ఎద్దును 2021లో పోటీలోకి దించారు. తొలిసారే ఆ ఎద్దు విజయాన్ని అందుకోవడంతో కీర్తన పేరు మారుమోగింది. అదే ఏడాది చిన్నకట్టలై ప్రాంతంలో జరిగిన పోటీలో మరో ఎద్దు ఉత్తమ ప్రతిభ కనబర్చి అవార్డు తెచ్చిపెట్టింది.

### బాలా సినిమాలో అవకాశం

దర్శకుడు బాలా తీసిన 'నాన్ కడవుల్' చిత్రంలో నటించిన కీర్తన పాత్రకు చాలా పేరొచ్చింది. ప్రస్తుతం ఆమె ఎనిమిది ఎద్దులను పెంచుతున్నారు. తనలాంటి ఇద్దరు నిరాశ్రయ హిజ్రాలను చేరదీసి సొంత బిడ్డల్లా చూసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆమెను చూసి మదురై జిల్లాలో 20 మంది ఎద్దులను పెంచుతున్నారు. పలువురు ఆమెను సంప్రదించి ఎద్దుల పెంపకం గురించి సూచనలు తీసుకుంటున్నారు.

హిజ్రా కీర్తన

పెంచుతున్న ఎద్దులు

### హేళన చేసినవారు ఆశ్చర్యపడేలా..

దీని గురించి కీర్తన మాట్లాడుతూ... మా ఇంట్లో ఆవులను పెంచేవారు. అందుకే నాకు చిన్నతనం నుంచి వాటిపై ప్రేమ అధికం. హిజ్రాగా మారిన తర్వాత ఇంటి నుంచి బయటకు వచ్చేశాను. జల్లికట్టు పోటీలో పాల్గొన్నప్పుడు ఎద్దులను పెంచాలన్న ఆశ కలిగింది. పోటీ తర్వాత ఇంటికి వచ్చి స్నేహితుడి సాయంతో ఎద్దుని కొన్నాను. దానికి ప్రతిరోజూ వ్యాహ్యాళి, మట్టిని ఢీకొట్టడం, ఈత లాంటి శిక్షణలు ఇచ్చేదాన్ని. 2021లో తొలిసారి నేను పెంచిన ఎద్దు పోటీలో పాల్గొని విజయం సాధించింది. తర్వాత ఆరు ఎద్దులు పలు పోటీల్లో పాల్గొని బైక్, బీరువా తదితర బహుతులు తీసుకొచ్చాయి. మొదట్లో నేను జల్లికట్టు ఎద్దులను పెంచడాన్ని చూసి కొందరు ఎగతాళి చేశారు. తర్వాత నా విజయం చూసి ఆశ్చర్యపోయారు.

### ఆ సాంప్రదాయం మార్చాను

జల్లికట్టు పోటీల్లో పురుషులు మాత్రమే పాల్గొంటారనే సంప్రదాయాన్ని మార్చి మహిళలు, హిజ్రాలు కూడా తలపడగలరని నిరూపించాను. వీరోచిత క్రీడలు కేవలం పురుషులకే కాదు. అందరికీ సమాన అవకాశం ఉంది. నాలాగా ఎద్దుల పెంపకంపై ఆసక్తి చూపుతున్న హిజ్రాలకు సలహాలు, సూచనలు ఇస్తున్నాను. దేశీయ ఎద్దుల జాతులను కాపాడలేకపోవడం తీరని వేదనగా ఉంది. ఎద్దుల పెంపకంలో మాలాంటి వాళ్లను ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఇతరులకు అవకాశాలు ఇచ్చినట్లే మాకు జల్లికట్టు వడివాసల్ నుంచి ఎద్దులను వదిలేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడే మేమూ సమాజంతో సామరస్యంగా జీవిస్తున్నామని భావిస్తాము. ఇదే నా అభ్యర్థన. ఈసారి మదురై జిల్లాలోని వడివాసల్‌లో తన ఎద్దులు బరిలోకి దిగుతాయి.

## జల్లికట్టు పోటీలకు సర్వం సిద్ధం

**ప్యారిస్, న్యూస్‌టుడే:** తమిళుల సంప్రదాయ, విరోచిత క్రీడ అయిన జల్లికట్టు పోటీలు మదురై జిల్లా అవనియాపురంలో ఈనెల 15, పాలమేడు 16, అలంగానల్లూర్‌లో 17వ తేదీ జరుగనున్నాయి. పాలమేడు పోటీలో గెలుపొందే క్రీడాకారులకి కారు, ట్రాక్టరు, బుల్లెట్ ద్విచక్ర వాహనం, ఎల్ఈడీ టీవీ, బంగారు నాణెం మొదలైన వాటిని బహుమతులుగా ఇవ్వనున్నారు. ఈ పోటీని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, అలంగానల్లూర్‌లో ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో పాలమేడు జల్లికట్టు ఉత్సవ కమిటీ కార్యదర్శి ప్రభు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... వీక్షకులకు అన్ని ఏర్పాట్లు చేశామని, పోటీలు ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు. సుమారు 1,200 ఎద్దులు, 500 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. అదేవిధంగా అలంగానల్లూర్, పాలమేడు పోటీలు జరిగే ప్రాంతంలో వాడివాసల్ ఏర్పాటు చేసే పని, ప్రేక్షకులు కూర్చునే ప్రాంతం మొదలైన ఏర్పాట్లు 80శాతం పూర్తయినట్లు చెప్పారు.

పాలమేడు పోటీకి ఏర్పాటు చేసిన వాడివాసల్

సిద్ధం చేసిన బహుమతులు

## ఫలించిన వ్యవసాయ వర్సిటీ శాస్త్రవేత్తల కృషి.. 18 కొత్త వంగడాల అభివృద్ధి

**టీనగర్, న్యూస్‌టుడే:** తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు తమ పరిశోధనలతో 18 కొత్త విత్తన రకాలను అభివృద్ధి చేశారు. వీటిని దేశవ్యాప్తంగా సాగులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నారు. ఈ 18 రకాల్లో వరి, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, ఉద్యానవన పంటల విత్తనాలు ఉన్నాయి. ఇవి తక్కువ నీటితో తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తాయి. కేంద్ర విత్తన కమిటీ ఆమోదం పొందిన వెంటనే ఈ వంగడాలు రైతులకు అందుబాటులోకి రానున్నాయి. ఈ కొత్త విత్తనాల ద్వారా సాగు ఖర్చు తగ్గి, రైతుల ఆదాయం పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. సంప్రదాయ రకాల కంటే ఇవి 10 నుంచి 15 శాతం వరకు అదనపు దిగుబడిని ఇస్తాయి.

(c) eenadu

## సెన్సార్ బోర్డు ఏకపక్ష నిర్ణయాలు సరికాదు

మాట్లాడుతున్న కనల్ కన్నన్

**కాంచీపురం, న్యూస్‌టుడే:** జన నాయగన్ చిత్రం విడుదల కాకపోవడానికి సెన్సార్ బోర్డు ఏకపక్ష నిర్ణయమే కారణమని సినీ స్టంట్ మాస్టర్ కనల్ కన్నన్ ఆరోపించారు. కాంచీపురం సమీప ఓరిగైలోని ఓ ప్రైవేట్ పాఠశాల వార్షికోత్సవం సోమవారం రాత్రి జరిగింది. ఇందులో ముఖ్య అతిథులుగా స్టంట్ మాస్టర్ కనల్ కన్నన్, సినీనటి నళిని, ప్రముఖ పాత్రికేయుడు రంగరాజ్ పాండే సహా అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనల్ కన్నన్‌ను ఇటీవల విడుదలైన పరాశక్తి చిత్రంలోని సన్నివేశాల గురించి విలేకరులు ప్రశ్నించగా బదులిచ్చారు. ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ఈ ప్రశ్న అడిగి ఉండాల్సిందన్నారు. తిరుప్పరంకుండ్రం కేసులో తీర్పు ఇచ్చిన న్యాయమూర్తి గురించి తప్పుడు అభిప్రాయాలను పంచుకున్నందుకు మంత్రి శేఖర్‌బాబు కొంతమందిని విమర్శించారని, ఇది కుటిల రాజకీయమని ఆరోపించారు. విజయ్ నటించిన జన నాయగన్ చిత్రం విడుదల కానందుకు సెన్సార్ బోర్డు ఏకపక్ష నిర్ణయమే కారణమన్నారు. ఇందులో భాజపా హస్తం లేదన్నారు.

## నేడు ఐఐటీఎంలో పొంగల్ వేడుకలు

**వడపళని, న్యూస్‌టుడే:** ఐఐటీ మద్రాస్.. స్టాఫ్ క్లబ్, ముత్తమిళ్ మండ్రం ఆధ్వర్యంలో బుధవారం పొంగల్ వేడుకలు జరుగనున్నాయి. ఐఐటీ మద్రాస్ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే వేడుకల్లో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాల్గొంటారని ఐఐటీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

## విమానాశ్రయంలో కస్టమ్స్ తనిఖీలు పటిష్టం

**అధికారులకు బాడీ కెమెరాలు**

- న్యూస్‌టుడే, వడపళని

బాడీ కెమెరాతో కస్టమ్స్ అధికారి

విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల వద్ద మరింత క్షుణ్ణంగా తనిఖీ చేసే నిమిత్తం విమానాశ్రయ కస్టమ్స్ విభాగం అధికారులకు బాడీ కెమెరాలను అందజేసింది. ప్రయాణికులను తనిఖీ చేసే సమయంలో పారదర్శకత, జవాబుదారీతనం, గౌరవప్రదమైన ప్రవర్తనకు బాడీ కెమెరాలు ఉపయోగకరంగా ఉండగలవని అధికారులంటున్నారు. ఈ కెమెరాలు ఆడియో, వీడియోలను రికార్డు చేస్తాయి. తనిఖీల సమయంలో ఫిర్యాదులు, వివాదాలను పరిష్కరించేందుకు సాయపడతాయి.

### కేంద్ర ఆర్థికశాఖ ఆదేశాలు

కేంద్ర ఆర్థికశాఖ నుంచి జారీ అయిన ఆదేశాల మేరకు జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడానికి, ప్రయాణికులను స్క్రీనింగ్ చేసే కస్టమ్స్ అధికారులు.. వారి చొక్కా జేబుల దగ్గర కెమెరాలను ధరించి తనిఖీలు నిర్వహిస్తారు. విమానాశ్రయానికి చేరుకున్న తేదీ, సమయం, స్టాంపులతో పాటు డిజిటల్‌గా రికార్డు చేస్తారు. ఈ చర్యతో వివాదాల సమయంలో సీనియర్ అధికారులు రికార్డు అయిన సమాచారాన్ని సమీక్షించే వీలుంటుందని కస్టమ్స్ విభాగం పేర్కొంది. చెన్నై విమానాశ్రయంలో ప్రస్తుతం ఎనిమిది బాడీ వోర్న్ కెమెరాలు అందుబాటులో ఉన్నాయి. త్వరలో మరో 24 కెమెరాలు అందుబాటులోకి రాగలవు. అరైవల్ టెర్మినల్‌లోని గ్రీన్, రెడ్ ఛానల్స్ రెండింటిలోనూ విధుల్లో ఉన్న అధికారులు ప్రయాణికులను ప్రశ్నించే సమయంలో, తనిఖీలు జరిపేటప్పుడు చొక్కాల జేబులకు కెమెరాను తప్పనిసరిగా ధరిస్తారు.

### క్రమేపీ ఇతర ప్రాంతాలకు..

కెమెరాలు మొదట బెంగళూరు విమానాశ్రయంలో ప్రవేశపెట్టి, ఇప్పుడు చెన్నైలో అమల్లోకి తెచ్చారు. త్వరలోనే హైదరాబాద్, కొచ్చి, విజయవాడకు విస్తరిస్తామని అధికారులు తెలుపుతున్నారు. రాష్ట్రంలోని తిరుచ్చి, కోయంబత్తూర్, మదురైలోని అంతర్జాతీయ విమానాశ్రయాలకు విస్తరించడానికి ప్రణాళికలు జరుగుతున్నాయి. గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న అధికారులు వృత్తి రీత్యా తనిఖీలు నిర్వహించాలని కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయినప్పటికీ గతంలో కొన్ని విమానాశ్రయాలలో వేధింపులు, అనుచిత పదజాలం ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు తలెత్తాయి. ఇలాంటి వివాదాలు చెన్నైలోనూ జరిగాయి. రెండేళ్ల క్రితం తనిఖీల సమయంలో తన తాళిబొట్టును తీసేయమని చెప్పారని ఓ మహిళా ప్రయాణికురాలు ఆరోపించిన సంఘటన కూడా ఉంది. అనంతరం విచారణలో అది అవాస్తవమని తెలిసినప్పటికీ, దర్యాప్తు సమయంలో ఆధారాలు కావాలన్న నేపథ్యంలో కెమెరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. అధికారులు నిజాయతీగా తమ విధులను నిర్వహిస్తున్నప్పుడు కూడా తప్పుడు ఆరోపణలు ఎదురయ్యే సందర్భాలుంటాయని, అలాంటి పరిస్థితుల్ని నివారించేనందుకు కేంద్రం తీసుకున్న కొత్త చొరవ ఉపయోగకరంగా ఉండగలదని కస్టమ్స్ అధికారి ఒకరన్నారు.

## మాదంపట్టి పాకశాల పోస్టులు తొలగించేందుకు జాయ్ క్రిజిల్డా అంగీకారం

**ప్యారిస్:** మాదంపట్టి రంగరాజ్‌కు వ్యతిరేకంగా జాయ్ క్రిజిల్డా సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులలో మాదంపట్టి పాకశాలను కూడా చేర్చారు. దీంతో పాకశాల తరఫున దాఖలైన పిటిషన్‌ను విచారించిన మద్రాసు హైకోర్టు.. జాయ్ క్రిజిల్డా పోస్టులు చేయకూడదని మధ్యంతర స్టే విధించింది. ఈ నేపథ్యంలో మాదంపట్టి పాకశాల పిటిషన్ జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి ఎదుట విచారణకు రాగా పాకశాల డైరెక్టర్‌లలో ఒకరైన రంగరాజ్‌కు వ్యతిరేకమైన పోస్టులలో అనవసరంగా తమ సంస్థ పేరుని చేర్చడంతో భారీ నష్టం ఏర్పడిందని, కావున ఆ పోస్టులు తొలగించాలని తెలిపారు. అదేవిధంగా తనకు వ్యతిరేకంగా జాయ్ క్రిజిల్డా అనుచిత పోస్టులు చేయకుండా మధ్యంతర స్టే విధించాలని రంగరాజ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ అప్పీల్ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జాయ్ క్రిజిల్డా తరఫున.. పాకశాల గురించి చేసిన పోస్టులను రెండు వారాల్లోగా తొలగిస్తామని తెలిపారు. దీంతో న్యాయమూర్తి.. పాకశాల పిటిషన్ విచారణను ముగించేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అదేవిధంగా ఇద్దరి మధ్య ఉన్న సమస్యను పరిష్కరించేలా మధ్యవర్తిని నియమించేందుకు మద్రాసు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి లేదా సీనియరు న్యాయవాది పేరుని సిఫారసు చేయాలని ఇరు తరఫులవారికి ఉత్తర్వులు ఇచ్చిన న్యాయమూర్తి.. జాయ్ క్రిజిల్డాకు వ్యతిరేకంగా మాదంపట్టి రంగరాజ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 9కి వాయిదా వేశారు.

## పారిశ్రామికవాడలో పనుల పరిశీలన

**అరక్కోణం, న్యూస్‌టుడే:** రాణిపేట జిల్లా నెమిలి పంచాయతీ యూనియన్ పనపాకం వద్ద 470 ఎకరాల విస్తీర్ణంలోని సిప్కాట్ పారిశ్రామికవాడలో టాటా మోటార్స్ పరిశ్రమ నిర్మాణానికి ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న పనులను మంగళవారం రాష్ట్ర మంత్రి ఆర్. గాంధీ పరిశీలించారు. వెంట జిల్లా కలెక్టర్ చంద్రకళ, ఎస్పీ అయ్యమాన్ జమాల్, జిల్లా రెవెన్యూశాఖ అధికారి దనలింగం, పలువురు అధికారులు ఉన్నారు.

పనుల వివరాలను మ్యాప్ ద్వారా మంత్రికి వివరిస్తున్న కలెక్టర్ చంద్రకళ

## దివంగత మాజీ గవర్నర్ రోశయ్య సతీమణి మృతికి సంతాపం

**విల్లివాక్కం, న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య సతీమణి శివలక్ష్మి మృతికి అఖిల భారత తెలుగు సమాఖ్య తరఫున అధ్యక్షుడు సీఎంకే రెడ్డి మంగళవారం సంతాపం తెలియజేశారు. 2014లో అప్పటి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్ సమక్షంలో చెన్నై నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన 'ముప్పెరుం విళా'లో ఆమెను సత్కరించే భాగ్యం తమకు లభించిందని గుర్తు చేశారు. ఆమెను కోల్పోయి బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పొంగల్ కానుకగా రూ.5వేలు ఇవ్వాలి

**పుదుచ్చేరిలో అన్నాడీఎంకే ఆందోళన**

ఆందోళనలో నిర్వాహకులు, కార్యకర్తలు

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** పొంగల్ కానుకగా రేషన్‌కార్డుదారులకు రూ.5వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పుదుచ్చేరిలో అన్నాడీఎంకే తరఫున మంగళవారం ఆందోళన జరిగింది. ఇందుకు సంబంధించి ముందుగా అన్నాడీఎంకే రాష్ట్ర కార్యదర్శి అన్బళగన్ ముఖ్యమంత్రి రంగసామిని కలిసి వినతి పత్రం అందించారు. ఇదిలా ఉండగా పొంగల్ కానుకగా రూ.3,500 ఇచ్చేందుకు ఫైల్ తయారుచేసి రంగసామి ఎల్జీకి సోమవారం రాత్రి పంపారు. ఈ క్రమంలో రూ.5వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అన్బళగన్ నేతృత్వంలో మంగళవారం అన్నాసాలైలో ఆందోళన జరిగింది. ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు ఒక్కో కుటుంబానికి రూ.5వేలు అందించాలని 10రోజుల క్రితమే ముఖ్యమంత్రిని కోరామని, వెంటనే ఇందుకు సంబంధించిన నిధులను కేంద్రం విడుదల చేయాలన్నారు.

## ఆస్పత్రుల్లో అదనపు భద్రత కల్పించండి

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రులలో అదనంగా భద్రతను పెంచాలని డీన్‌లకు ఆరోగ్యశాఖ కార్యదర్శి సెంథిల్‌కుమార్ సూచించారు. చెన్నై కీల్పాక్కం ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో రెండు రోజుల క్రితం రౌడీషీటర్ హత్య జరిగిన విషయం రాష్ట్రంలో కలకలం రేపింది. దీంతో రోగులు, వారి బంధువుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. దీంతో అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల డీన్‌లతో ఆరోగ్యశాఖ కార్యదర్శి సెంథిల్‌కుమార్ సోమవారం వీసీ ద్వారా సమీక్ష నిర్వహించారు. అన్ని ఆస్పత్రుల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించాలని, అవసరమైతే అదనపు కెమెరాలను ఏర్పాటు చేసి 24గంటలు పర్యవేక్షించాలని తెలిపారు. సేలం ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి వచ్చే రోగులు, సందర్శకులు 'ట్యాగ్' ధరింపజేసి అనుమతించే విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. దీనిని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అమలు చేయాలన్నారు. ఆస్పత్రి భద్రతా విధుల్లో ఉన్న కాపలాదారులు, పోలీసులతో సమీక్ష నిర్వహించి భద్రతను నిర్ధారించాలని తెలిపారు. ఆస్పత్రి చుట్టూ ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## ప్రతి గ్రామంలో ఆధ్యాత్మిక జెండా ఎగరాలి

**కోయంబత్తూరు, న్యూస్‌టుడే:** ప్రతి గ్రామంలో ఆధ్యాత్మిక జెండా ఎగరాలని మాజీ గవర్నర్ షణ్ముగనాథన్ పేర్కొన్నారు. కోయంబత్తూరులో మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఆలయాలు కేవలం ప్రార్థన స్థలాలే కాదని, అవి వేదాలు, జ్ఞానాన్ని బోధించే ప్రదేశాలని తెలిపారు. విపత్తుల సమయాల్లో ప్రజలకు ఆశ్రయం కల్పించి ఆకలి తీర్చే విద్యా స్థలు కూడా దేవాలయాలేనని పేర్కొన్నారు. ధర్మానికి పునాదిగా, సమాజాన్ని అభివృద్ధి చేయడానికి దేవాలయాలు నిర్మించారని తెలిపారు. కావున ప్రతి గ్రామంలోనూ ఆధ్యాత్మిక జెండా ఎగురవేయాలని సూచించారు.

## బాలిక ప్రాణాలు కాపాడిన హెడ్ కానిస్టేబుల్

**వేళచ్చేరి, న్యూస్‌టుడే:** కడలూర్ జిల్లా వృద్ధాచలం పెరియార్‌నగర్‌లోని ఓ దుకాణంలో ఓ మహిళ తన ఏడాదిన్నర వయసున్న కుమార్తెతో మంగళవారం టీ తాగుతుండగా చిన్నారి ఉన్నట్టుండి కుప్పకూలింది. అప్పుడు అక్కడే ఉన్న హెడ్ కానిస్టేబుల్ శరవణన్ చిన్నారిని భుజంపై వేసుకొని సుమారు కి.మీ దూరంలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి పరుగులు తీశారు. వెంటనే అక్కడి వైద్యులు బాలికకు ప్రథమ చికిత్స అందించడంతో స్పృహలోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో జిల్లా ఎస్పీ జయకుమార్ హెడ్ కానిస్టేబుల్ శరవణన్‌ను ఫోన్ ద్వారా అభినందించారు.

## 'ఓట్లు కొనాలన్నదే డీఎంకే ఉద్దేశం'

ప్రసంగిస్తున్న సౌమ్యా అన్బుమణి

**తిరువణ్ణామలై, న్యూస్‌టుడే:** నోటుతో ఓటు కొనాలన్నదే డీఎంకే ఉద్దేశంగా ఉందని పసుమై తాయగం అధ్యక్షురాలు సౌమ్యా అన్బుమణి ఆరోపించారు. 'సింగపెన్నే ఎళుందువా' పేరుతో సౌమ్యా అన్బుమణి రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా తిరువణ్ణామలై జిల్లా చెయ్యారు నియోజకవర్గం బ్రహ్మదేశం గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆమె ప్రసంగిస్తూ.. చెయ్యారు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఈ ప్రాంతంలో వర్షపు నీటిని నిల్వ చేయడానికి చెక్‌డ్యాములు నిర్మించాలని కోరారు. సిప్కాట్ పారిశ్రామికవాడ కోసం భూములిచ్చిన వారికి ఉద్యోగాలు కల్పించలేదని ఆరోపించారు. డబ్బులు ఇచ్చి ఓట్లు పొందవచ్చని డీఎంకే భావిస్తోందని విమర్శించారు.

## రాష్ట్ర జాలర్లు 10 మంది అరెస్టు

**చెన్నై, న్యూస్‌టుడే:** తమ సముద్ర జలాల్లోకి చొరబడి చేపలు పడుతున్నారన్న అభియోగంపై రాష్ట్రానికి చెందిన 10మంది జాలర్లను శ్రీలంక నావికాదళం అరెస్టు చేసింది. రామేశ్వరం ఫిషింగ్ హార్బరు నుంచి చేపలు పట్టేందుకు పలువురు జాలర్లు ఫిషింగ్ బోట్లలో సముద్రంలోకి వెళ్లారు. ఓ బోటులోని 10మంది జాలర్లు నెడుతీవు వద్ద మంగళవారం చేపలు పడుతుండగా తమ సముద్ర జలాల్లోకి చొరబడ్డారనే అభియోగంపై వారిని శ్రీలంక నావికాదళం అరెస్టు చేసి బోటును స్వాధీనం చేసుకుంది. అరెస్టయిన జాలర్లకు ఈనెల 27వ తేదీ వరకు శ్రీలంక కోర్టు రిమాండు విధించింది.

### విడిపించాలని కేంద్రానికి స్టాలిన్ లేఖ

**చెన్నై:** శ్రీలంక నావికాదళం అరెస్టు చేసిన తమిళ జాలర్లను విడిపించడానికి అవసరమైన దౌత్యపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌ను ముఖ్యమంత్రి స్టాలిన్ ఓ లేఖలో కోరారు. తమిళ జాలర్లను అరెస్టు చేయడం విషాద ఘటన అని, ఇప్పటివరకు 83 మంది జాలర్లు, 252 ఫిషింగ్ బోట్లు శ్రీలంక ఆధీనంలో ఉన్నట్లు తెలిపారు. ఆ జాలర్లను, వారి ఫిషింగ్ బోట్లను విడిపించడానికి కూడా త్వరగా చర్యలు చేపట్టాలని కోరారు.

## రైలు పట్టాల వెంబడి గాలిపటాలు ఎగురేయొద్దు

పిల్లలకు అవగాహన కల్పిస్తున్న ఆర్పీఎఫ్ సిబ్బంది

**వడపళని, న్యూస్‌టుడే:** పొంగల్‌కు రైలు పట్టాల వెంబడి గాలిపటాలు ఎగురవేసే పిల్లలకు విల్లివాక్కం ఆర్పీఎఫ్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. విల్లివాక్కం చిట్టిబాబు వంతెన సమీపంలో ఉన్న చిల్డ్రన్స్ పార్కులో జరిగిన కార్యక్రమంలో గాలిపటాలు ఎగురవేసేటప్పుడు చైనా మాంజా వాడకూడదని, ఆ దారం విద్యుత్తు తీగలకు తగిలితే సమస్యలు తలెత్తి రైళ్లు ఆగిపోయే ప్రమాదముందని హెచ్చరించారు. దారం వాడేవారికి కూడా చేతులు, గొంతు తెగుతాయని, రైలు ప్రయాణికులు, ఇతరులకు కూడా ప్రమాదాలు జరుగుతాయని సూచించారు.

## ఫిర్యాదుదారుడి సెల్‌ఫోన్ లాక్కున్న పోలీసు అధికారి

- అతని భార్య ఫోన్‌కు అశ్లీల వీడియోలు
- కలెక్టరు వద్ద బాధితురాలు ఆవేదన

**గిండి, న్యూస్‌టుడే:** పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన ఓ వ్యక్తి సెల్‌ఫోన్ లాక్కోవడంతో పాటు అందులో ఉన్న అతని భార్య ఫోన్ నంబర్ తీసుకున్న ఓ పోలీసు అధికారి.. తరచూ అశ్లీల వీడియోలు పంపుతున్న సంఘటన తెన్‌కాశి జిల్లాలో చోటుచేసుకుంది. దీని గురించి ఆమె తన భర్తతో కలిసి కలెక్టర్ కమల్ కిశోర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేశారు. విరుదునగర్‌కు చెందిన ఓ యువతి (33) తన భర్తతో కలిసి తెన్‌కాశి జిల్లా పులియంగుడిలో నివాసం ఉంటున్నారు. 2023లో ఓ సమస్యపై ఫిర్యాదు చేసేందుకు తన భర్త అక్కడి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ఆ సమయంలో అతని సెల్‌ఫోన్‌ను అక్కడి ఓ పోలీసు అధికారి లాక్కున్నారు. ఆ తర్వాత అందులోని అతని భార్య ఫోన్ నంబరు తీసుకుని.. పలుమార్లు 29 అశ్లీల వీడియోలు పంపినట్లు ఫిర్యాదులో బాధితురాలు తెలిపింది. రెండేళ్లుగా ఇది కొనసాగుతుండగా ఈ విషయాన్ని భర్త దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే చర్యలు తీసుకోకపోగా, బెదిరించి వెనక్కి పంపారు. ఆ తర్వాత కూడా అశ్లీల వీడియోలు రావడంతో విసిగిపోయిన ఆమె.. తన భర్తతో కలిసి తెన్‌కాశి కలెక్టర్‌ను సంప్రదించి తమ ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తామని చెప్పిన కలెక్టర్.. తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

తై పొంగల్‌ను పురస్కరించుకొని చెన్నై జోన్‌లో ఏకకాల పూజా పథకం కింద చెన్నై పురసైవాక్కంలోని గంగాధరేశ్వరాలయంలో దైవ పారాయణం చేసేవారికి దేవాదాయ శాఖ తరఫున చీర, ధోవతులతో కూడిన కిట్‌లను మంగళవారం అందజేస్తున్న మంత్రి శేఖర్‌బాబు - వేళచ్చేరి, న్యూస్‌టుడే

## నేడు విమానాల రాకపోకలు ఆలస్యం

**వడపళని, న్యూస్‌టుడే:** భోగి సందర్భంగా బుధవారం తెల్లవారుజామున మంటలు వేయడంతో దట్టమైన పొగ, మంచు ఉంటుంది. ఈ కారణంగా ఎయిర్ అరేబియా అబుధాబి, గల్ఫ్ ఎయిర్, ఎయిర్ ఏసియా, ఎతిహాడ్ ఎయిర్‌వేస్, ఇండిగో వంటి సంస్థల విమానాలు ఆలస్యంగా నడవనున్నాయి. ప్రయాణికులు ఆయా సంస్థలను సంప్రదించి బయలుదేరే వేళలు తెలుసుకోవాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## వా వాత్తియార్ సినిమా విడుదలకు నిషేధం కుదరదు

**మద్రాసు హైకోర్టు**

**ప్యారిస్, న్యూస్‌టుడే:** 'వా వాత్తియార్' సినిమా విడుదలకు నిషేధం విధించడం కుదరదని మద్రాసు హైకోర్టు తెలిపింది. దివాలా తీసిన వ్యక్తి అని ప్రకటించిన అర్జున్‌లాల్ సుందర్‌దాస్ వద్ద స్టూడియో గ్రీన్ సినీ నిర్మాణ సంస్థ తీసుకున్న రూ.10.35 కోట్ల అప్పుని వడ్డీతో కలిపి రూ.21.78 కోట్లు చెల్లించాలని జ్ఞానవేల్‌రాజాని ఆదేశించాలని, అలాగే స్టూడియో గ్రీన్ సంస్థ నిర్మించిన 'వా వాత్తియార్' సినిమా విడుదలకు నిషేధం విధించాలని కోరుతూ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారించిన న్యాయస్థానం... డబ్బులు తిరిగిచ్చే వరకు 'వా వాత్తియార్' సినిమాను విడుదల చేసేందుకు నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో ఈ కేసు జస్టిస్ ఎస్ఎం సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని ధర్మాసనంలో విచారణకు రాగా స్టూడియో గ్రీన్ సంస్థ తరఫున.. రూ.3.75 కోట్ల డీడీని కోర్టులో దాఖలు చేశారు. మిగిలిన మొత్తాన్ని చెల్లిస్తే పొంగల్‌కి సినిమాను విడుదల చేయొచ్చని న్యాయమూర్తులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు మిగిలిన డబ్బులు చెల్లించకపోవడంతో సినిమా విడుదలకు నిషేధం విధించాలని ధనేష్ అసోసియేట్స్ తరఫున దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి.. చిత్రం విడుదలపై నిషేధం విధించేందుకు నిరాకరించారు. జ్ఞానవేల్‌రాజా సమాధానం ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చి విచారణను వాయిదా వేశారు.

## వెళ్లియంగిరి కొండపై పూజల విషయంలో కోర్టు జోక్యం చేసుకోదు

**ప్యారిస్, న్యూస్‌టుడే:** కోయంబత్తూరు జిల్లాలోని వెళ్లియంగిరి కొండపైకి ఎక్కి పూజలు చేసేందుకు అనుమతివ్వాలని దాఖలైన పిటిషన్‌పై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేమని మద్రాసు హైకోర్టు తెలిపింది. వెళ్లియంగిరి కొండపైన కార్తిక మాసంలో 48 రోజులపాటు బస చేసి పూజలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈశ్వరమూర్తి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ జస్టిస్ భరతచక్రవర్తి ఎదుట సోమవారం విచారణకు వచ్చింది. అప్పుడు పిటిషనరు తరఫున.. కార్తిక మాసం 48 రోజులు కొండపైకి ఎక్కి సెమ్మేడు ప్రజలు పూజలు చేయడాన్ని దేవాదాయశాఖ అడ్డుకుంటోందని తెలిపారు. ఇందుకు దేవాదాయశాఖ తరఫున.. ఏటా ఫిబ్రవరి నుంచి మే వరకు ఆలయాన్ని తెరుస్తారని, అప్పుడు లక్షలాది మంది భక్తులు పూజలు చేస్తారని తెలిపారు. జూన్ నుంచి జనవరి వరకు అక్కడ తీవ్రమైన చలి, వర్షం కురుస్తుంటుందని, భక్తుల భద్రత దృష్ట్యా కొండపైకి వెళ్లడానికి అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. పిటిషనరు చెబుతున్న కార్తిక మాసం 48 రోజులు పూజలు చేసేందుకు దేవాదాయశాఖ జాయింట్ కమిషనరుకు విన్నవించి అనుమతి పొందవచ్చని సూచించారు. ఇరు తరఫు వాదనలు విన్న న్యాయమూర్తి.. దేవాదాయశాఖ జాయింట్ కమిషనరుకి వినతిపత్రం ఇవ్వాలని, దానిపై మూడు నెలల్లో ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు. అదేవిధంగా ఇలాంటి కేసులో కోర్టు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని పేర్కొన్నారు.

**ఆస్పత్రిలో రౌడీషీటర్ హత్య వ్యవహారం**

## నలుగురు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

**ప్యారిస్, న్యూస్‌టుడే:** కీల్పాక్కం ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో రౌడీషీటర్ హత్యకు సంబంధించి నలుగురు పోలీసు కానిస్టేబుళ్లు సస్పెండయ్యారు. చెన్నై కొళత్తూర్‌కి చెందిన ఆది రౌడీషీటర్. ఇతను ఆదివారం కీల్పాక్కం ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో హత్యకు గురైన ఘటన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఘటన జరిగినప్పుడు ఆస్పత్రి వద్ద విధుల్లో ఉన్న పోలీసులను ఉన్నతాధికారులు దర్యాప్తు చేశారు. అనంతరం విధుల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు మహిళా కానిస్టేబుళ్లు సహా నలుగురిని సస్పెండ చేశారు.

### మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన మరొకరు...

**వేళచ్చేరి:** కళ్లకురిచ్చి ప్రాంతానికి చెందిన 32ఏళ్ల మహిళ భర్త విదేశాల్లో పనిచేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఓ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆ మహిళ ఉళుందూర్‌పేట సమీపం పాలయం కుంచారం గ్రామానికి చెందిన షేక్ సలీంను కలిసింది. అతను కళ్లకురిచ్చి పోలీస్ స్టేషన్‌లో గ్రేడ్-1 కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. తరువాత ఇద్దరూ సెల్‌ఫోన్లో మాట్లాడుకోవడం ప్రారంభించారు. ఈ క్రమంలో షేక్ సలీం మహిళ ఇంటికి తరచూ వెళ్లి వస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఓ రోజు ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడటంతో ఆమె కేకలు వేసింది. అతను పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కళ్లకురిచ్చి పోలీసులు సలీంను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో అతన్ని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ అరవింద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## అలరించిన నృత్య ప్రదర్శన

**టీనగర్, న్యూస్‌టుడే:** చెన్నైలోని ప్రఖ్యాత కృష్ణగానసభ వేదికగా మంగళవారం యువ నృత్య కళాకారిణి విజి ప్రణతి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను రంజింపజేసింది. 'ఇళమయిల్ తిరమై 2026' వేడుకల్లో భాగంగా జరిగిన ఈ ప్రదర్శన ఏర్పాటైంది. ప్రసిద్ధ నాట్యాచారిణి ఊర్మిళా సత్యనారాయణన్ శిష్యురాలైన ప్రణతి వేదికపై తన అభినయంతో ఆకట్టుకుంది. నట్టువాంగంపై సాయికృప ప్రసన్న, మృదంగంపై గురుభరద్వాజ్, వయోలిన్‌పై ఈశ్వర్, ఫ్లూట్‌పై దేవరాజ్ వాద్య సహకారం అందించారు. బిను వేణుగోపాల్ గానం ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా పద్మశ్రీ నల్లికుప్పుస్వామి శెట్టి, అళగప్ప పాఠశాలల ఛైర్మన్ రామ్ వైరవన్, ప్రముఖ నృత్య గురువు మేలట్టూర్ కుమార్, ప్రణతి తల్లిదండ్రులైన ప్రముఖ వ్యాపారవేత్త గోకుల కృష్ణన్, గీత పాల్గొన్నారు.

ప్రణతి నృత్య ప్రదర్శన

EENADU eClassifieds
MARRIAGE SERVICES
ఆర్యవైశ్య & అన్నికులాల అమ్మాయిలకు వ్యాపారం, ఉద్యోగం, ఆస్తులు గల కొన్ని వేల ప్రొఫైల్స్ రెండు తెలుగు రాష్ట్రాలలో కలవు. RK మ్యారేజ్ కన్సల్టెన్సీ -8332000801 (వాట్సాప్)

టీనగర్: మహర్షి విద్యా మందిర్‌లో జరిగిన వేడుకల్లో విద్యార్థులు, అతిథులు, ఉపాధ్యాయులు ● గిండి: 'శ్రీ రామచంద్ర'లో ఎడ్లబండిపై ఉపాధ్యాయినులు, విద్యార్థులు

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**టీనగర్, న్యూస్‌టుడే:** శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం, ఛారిటీస్ ఆధ్వర్యంలో చెన్నై చూళైలోని మహర్షి విద్యామందిర్ పాఠశాలలో మంగళవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తమిళ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన జానపద కళా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ టీవీ రామకుమార్ పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సుబ్రమణి, అడ్మిన్ మేనేజరు శ్రీలత, కాలేజ్ మెంబర్ చిన్ని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

### 'శ్రీరామచంద్ర'లో...

**గిండి:** చెన్నై పోరూర్‌లోని శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఎస్ఆర్ఐహెచ్ఈఆర్)లో మంగళవారం సంక్రాంతి వేడుకలు జరిగాయి. విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. ఆటపాటలతో సందడి చేశారు. ఉత్సాహంగా ముగ్గులు వేశారు. పొంగళ్లు పెట్టి పూజలు చేశారు. కొందరు ఎడ్ల బండ్లలో షికారు చేశారు.

చెన్నై టీనగర్‌లోని కేసరి మహోన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు నాగుల గోపాలయ్యతో పాటు ముఖ్య అతిథులుగా కార్యవర్గ సభ్యులు సుభద్రా దేవి, పీఎస్‌వీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. హరిదాసు వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

- టీనగర్, న్యూస్‌టుడే

## పొదనూరు-చెన్నై సెంట్రల్ ప్రత్యేక రైలు

**వడపళని, న్యూస్‌టుడే:** పొంగల్ పండుగకు ప్రయాణికుల సౌకర్యార్థం పొదనూరు - డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ వరకు ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు దక్షిణ రైల్వే మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

- **06144** పొదనూరులో 18న 07.40కి బయలుదేరి అదే రోజు 16.45 గంటలకు చెన్నై సెంట్రల్ వచ్చి చేరుతుంది. బుధవారం నుంచి రిజర్వేషన్లు ప్రారంభమవుతాయి.

## వృద్ధుడి వింత అలవాటు

### 69 ఏళ్లుగా నోటిలో రాయితోనే జీవనం

గోవిందస్వామి

**టీనగర్, న్యూస్‌టుడే:** సాధారణంగా ఎవరైనా పొరపాటున నోటిలో రాయి పడితేనే విలవిల్లాడిపోతారు. అలాంటిది తమిళనాడులోని తిరునెల్వేలి జిల్లా ముక్కూడల్‌కు చెందిన ఓ వృద్ధుడు మాత్రం ఏకంగా 69 ఏళ్లుగా నోటిలో ఒక రాయిని ఉంచుకుని అందరినీ విస్మయానికి గురి చేస్తున్నాడు. బాలగన్‌వీధికి చెందిన గోవిందస్వామి(80) అనే వృద్ధుడు తన 11వ ఏట నుంచి నోటిలో ఒక చిన్న గులకరాయి పెట్టుకోవడం ప్రారంభించాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అది ఆయన నోటిలోనే ఉంది. ఈ వింత అలవాటు ఎలా వచ్చిందని ఆయన్ను ప్రశ్నించగా. . చిన్నతనంలో తాను చదువుకుంటున్న పాఠశాలలో సహ విద్యార్థి మాటలు తడబడుతుండగా అతనికి నోట్లో గులకరాయి ఉంచమని ఉపాధ్యాయుడు చెప్పారన్నారు. అదే విధానాన్ని తనతోపాటు మరో 11 మంది అనుసరించామని చెప్పాడు. వారందరూ కొద్దికాలానికే రాయి తొలగించుకోగా తానుమాత్రం సంవత్సరాల తరబడి ఉంచుకున్నట్లు తెలిపాడు. అది అలవాటుగా మారిపోయిందన్నాడు. భోజనం చేసేటప్పుడు రాయిని నోట్లో ఒక పక్కకు నెట్టి ఉంచుకుంటానని పేర్కొన్నాడు. నిద్రపోయేటప్పుడు, పనులు చేసేటప్పుడు రాయి నోట్లోనే ఉంటుందని తెలిపాడు. ఇన్నేళ్లలో ఆ రాయి కారణంగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాలేదని చెప్పాడు. చిన్నతనంలో ప్రారంభమైన అలవాటు జీవితంలో భాగమైపోయిందని, రాయి నోటిలో లేకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుందన్నారు.

## కీల్పాక్కం ఆస్పత్రిలో గుర్తింపు కార్డుల విధానం అమలు

అందజేసిన గుర్తింపు కార్డులు

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** చెన్నై కీల్పాక్కం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులు, వారి బంధువులు లోపలికి ప్రవేశించడానికి గుర్తింపుకార్డులు అందజేసే విధానం ప్రారంభమైంది. ఆస్పత్రి ప్రాంగణంలో రెండు రోజుల క్రితం రౌడీషీటర్ దారుణహత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనతో రోగుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. దీంతో రాష్ట్ర ఆరోగ్యశాఖ అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ముందస్తు జాగ్రత్త చర్యలకు ఆదేశించింది. అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య కళాశాల ఆస్పత్రుల్లో ఇకపై 24గంటలు పర్యవేక్షించాలని, వచ్చే రోగులకు, బంధువులకు గుర్తింపుకార్డులు (ట్యాగ్) అందించాలని తదితర పలు సూచనలు ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ చేశారు. ఇదిలా ఉండగా కీల్పాక్కం ఆస్పత్రికి వచ్చే రోగులు, బంధువులకు గుర్తింపుకార్డులు అందజేస్తున్నారు. ఆస్పత్రిలో 30కుపైగా విభాగాలు ఉండగా రోగులు, వారి బంధువులు ఆయా విభాగాలకు ఎలా వెళ్లాలో సూచించే మ్యాప్‌తో కూడిన కోడెడ్ ఐడీ కార్డులను డీన్ కవిత మంగళవారం అందజేశారు. కార్డులో రోగి పేరు, వారితో సంబంధం, ఫోన్‌నెంబర్, వారిని చేర్పించిన వార్డు వివరాలు ఉంటాయి.

(c) eenadu

## 24 మందిని చూసిన తర్వాతే హీరోయిన్ ఎంపిక

**మోహన్ జి**

**చెన్నై, న్యూస్‌టుడే:** మోహన్ జి దర్శకత్వంలో రిచర్డ్ రిషి కథానాయకుడిగా నటించిన చారిత్రక యాక్షన్ చిత్రం 'ద్రౌపతి-2' ముందస్తు విడుదల కార్యక్రమాన్ని చెన్నైలో నిర్వహించారు. వై.జి. మహేంద్రన్ మాట్లాడుతూ... చిత్రంలో తన కథాపాత్ర నిడివి తక్కువగా ఉన్నా ఆసక్తికరంగా ఉందన్నారు. నేటి యువ తరం తెలుసుకోవాల్సిన చారిత్రక రుజువులతో కూడిన అద్భుత చిత్రమిదని తెలిపారు. జాతీయ భావాలతో వారసత్వాన్ని ఈ చిత్రం చెబుతోందన్నారు. పలు అధ్యయనాలు చేసి ఈ చిత్రాన్ని తెరకెక్కించారని తెలిపారు. దర్శకుడు మోహన్ జి మాట్లాడుతూ... సాంకేతిక కళాకారుల సహకారం లేకుండా అనుకున్న బడ్జెట్‌లో 31 రోజుల్లోపు చిత్రాన్ని తీయడం అసాధ్యమన్నారు. చిత్రం కోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధం వంటివాటిలో ఏడాది పాటు రిచర్డ్ రిషి శిక్షణ పొందారని, రోజుకు 16 గంటలు శ్రమించారని తెలిపారు. 24 మంది హీరోయిన్లను చూసిన తర్వాత రక్షణను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎడిటర్ దేవరాజ్, ఆర్ట్ డైరెక్టర్ కమల్, ఛాయాగ్రాహకుడు ఫిలిప్ కె.సుందర్, స్క్రిప్టు రైటర్ పద్మ చంద్రశేఖర్, నృత్య దర్శకుడు తణికో టోని, గేయ రచయిత మీరా, నటీనటులు రిచర్డ్ రిషి, జయంతిమాల, గణేశ్, ఆల్బర్ట్, మారుతి, అరుణోదయన్, దినేశ్ లంబా, భరణి, వేలరామమూర్తి, నట్టి, రక్షణ, సంగీత దర్శకుడు జిబ్రాన్, దర్శకుడు శరవణ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో చిత్రబృందం

## పుదుచ్చేరిలో ఆల్మండ్ కిడ్ సిరప్‌కు నిషేధం

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** బిహార్ రాష్ట్రం హాజీపూర్‌లో ట్రిడస్ రెమెడీస్ అనే కంపెనీ తయారు చేసిన ఆల్మండ్ కిడ్ సిరప్‌లో అధిక స్థాయిలో ఇథలిన్ గ్లైకాల్ ఉన్నట్లు కనుగొన్నారు. ఇది మూత్రపిండాలకు హాని కలిగిస్తుంది. సెంట్రల్ ఈస్ట్ జోన్ డ్రగ్ కంట్రోల్ విభాగం ఆ ఔషధాన్ని నిషేధించి అన్ని రాష్ట్రాల ఔషధ నియంత్రణ విభాగాలకు ఓ లేఖ పంపింది. కోల్‌కతా, తెలంగాణలో ఈ సిరప్ అమ్మకాలకు వెంటనే నిషేధం విధించారు. ఈ నేపథ్యంలో పుదుచ్చేరి లోనూ నిషేధం విధించారు. దీని గురించి పుదుచ్చేరి డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారి ఆనంద్‌కృష్ణన్ జారీ చేసిన ఆదేశాల్లో... ఆల్మండ్ కిడ్ సిరప్‌లో ఇథలిన్ గ్లైకాల్ ఉన్నట్లు తేలిందని, కావున ప్రజలు ఆ సిరప్‌ను ఉపయోగించకూడదని, పంపిణీదారులు, మందుల దుకాణాల యజమానులు దానిని అమ్మకూడదని పేర్కొన్నారు. స్టాక్‌లో ఉన్న మందులను కంపెనీకి తిరిగి పంపివ్వాలని సూచించారు.

## మకరవిళక్కు ప్రత్యేక రైలు

**వడపళని, న్యూస్‌టుడే:** శబరిమలై మకరవిళక్కు దర్శించుకునే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు దక్షిణ రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. ● 06065 కొల్లంలో 15న 03.30కి బయలుదేరి కాకినాడ టౌన్‌కు మరుసటి రోజు 12.00కి చేరుతుంది. ● 06000 కాకినాడ టౌన్‌లో 16న 18.00కి బయలుదేరి మరుసటి రోజు 22.30 గంటలకు కొల్లం వస్తుంది. ఈ రైలు కాట్పాడి, పెరంబూరు, గూడూరు, నెల్లూరు మీదుగా వెళ్తుంది.

## విత్ లవ్ పాట విడుదల

చిత్రంలోని ఓ సన్నివేశ దృశ్యం

**చెన్నై:** 'టూరిస్ట్ ఫ్యామిలీ' దర్శకుడు అభిషన్ జీవింత్ కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'విత్ లవ్'. అనస్వర రాజన్ నాయిక. 'టూరిస్ట్ ఫ్యామిలీ' సహ దర్శకుడు మదన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 6న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రం నుంచి 'మరందు పోచ్చే' పాటను చిత్రబృందం విడుదల చేసింది.

## ఎంజీఆర్‌కు వా వాత్తియార్ బృందం నివాళి

**చెన్నై:** కార్తిక్, కృతి శెట్టి జంటగా నటించిన 'వా వాత్తియార్' బుధవారం విడుదల కానుంది. ఈ సందర్భంగా కార్తిక్, సత్యరాజ్, ఆనంద్ రాజ్ తదితరులతో కూడిన చిత్రబృందం మంగళవారం దివంగత ముఖ్యమంత్రి ఎంజీఆర్ సమాధిని సందర్శించి పుష్పాంజలి ఘటించింది.

ఎంజీఆర్ సమాధి వద్ద కార్తి, సత్యరాజ్, ఆనంద్ రాజ్ తదితరులు

## కలుసుకున్న కరగాట్టకారన్ జంట

**చెన్నై:** మూడు దశాబ్దాల కిందట విడుదలైన సూపర్‌హిట్ చిత్రం 'కరగాట్టకారన్' ద్వారా రామరాజ్, కనక జంట హిట్ ఫెయిర్‌గా గుర్తింపు పొందింది. తర్వాత కొన్ని చిత్రాల్లో వేర్వేరుగా నటించిన వీరిద్దరూ అనివార్య కారణాలతో నెమ్మదిగా చిత్ర పరిశ్రమకు దూరమయ్యారు. ఈ నేపథ్యంలో అడ్డైయారులోని నివాసంలో ఉన్న కనకను రామరాజ్ కలిసి అక్కడే మధ్యాహ్న భోజనం కూడా చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి.

రామరాజ్, కనక

## అన్నాడీఎంకే ఆశావహులకు కొనసాగిన ముఖాముఖి

కార్యాలయానికి వస్తున్న పళనిసామి

**సైదాపేట, న్యూస్‌టుడే:** రానున్న ఎన్నికల్లో అన్నాడీఎంకే తరఫున పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్న ఆశావహులకు ముఖాముఖి జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం కూడా ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి, ఉప ప్రధాన కార్యదర్శి కేపీ మునుసామి, కోశాధికారి దిండుక్కల్ శీనివాసన్‌లు పాల్గొని ముఖాముఖి నిర్వహించారు. పుదుచ్చేరి, కేరళ, చెన్నై సబర్బన్, చెన్నైలో నాలుగు నియోజకవర్గాలకు ముఖాముఖి జరిగింది. ఇందులో మాజీ మంత్రి జయకుమార్, ఉత్తర చెన్నై జిల్లా కార్యదర్శి రాజేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా కార్యాలయానికి వచ్చిన పళనిసామికి నిర్వాహకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

## ఆలయ విశ్రాంత ఉద్యోగులకు పొంగల్ ఎక్స్‌గ్రేషియా

**చెన్నై, న్యూస్‌టుడే:** హిందూ దేవాదాయ, ధర్మాదాయశాఖ నిర్వహణలోని ఆలయాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ చెందినవారికి, కుటుంబ పింఛనుదారులకు పెంచిన పొంగల్ ఎక్స్‌గ్రేషియా రూ.2వేలను, ఈపీఎఫ్ ద్వారా పింఛను, కుటుంబ పింఛను పొందేవారికి తొలిసారిగా పొంగల్ ఎక్స్‌గ్రేషియా రూ.2వేలును అందజేసే కార్యక్రమం సచివాలయంలో మంగళవారం జరిగింది. సూచనప్రాయంగా 12 మందికి పొంగల్ ఎక్స్‌గ్రేషియాకు సంబంధించిన బ్యాంకు చెక్‌లను ముఖ్యమంత్రి అందించారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కు అందిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

### పాడి పరిశ్రమశాఖ ప్రాజెక్టులు ప్రారంభం

**చెన్నై:** పాడి పరిశ్రమశాఖ కింద కొనసాగుతున్న తమిళనాడు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం తరఫున తంజావూర్ జిల్లా పుదుకుడి, ఈరోడు జిల్లా సత్యమంగళం, తిరుచ్చి జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల యూనియన్‌లో ఐస్ క్రీమ్ తయారీ కేంద్రం, పాల నాణ్యతను నిర్ధారించేలా తిరువణ్ణామలై, కడలూర్, కరూర్, ధర్మపురి, కోయంబత్తూర్ జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల యూనియన్‌లలో మైక్రోబయోలజీ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. ఈ పనులు ప్రస్తుతం ముగిసిన నేపథ్యంలో వాటిని సచివాలయం నుంచి మంగళవారం వీసీ ద్వారా ముఖ్యమంత్రి ప్రారంభించారు.

## నేడు ఎల్.మురుగన్ ఇంట్లో పొంగల్ వేడుకలు

**సైదాపేట, న్యూస్‌టుడే:** దిల్లీలోని కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్ నివాసంలో బుధవారం జరగనున్న పొంగల్ వేడుకల్లో ప్రధాని మోదీ ప్రత్యేక అతిథిగా పాల్గొననున్నట్లు సమాచారం. ఎల్.మురుగన్ ప్రేటా దిల్లీలోని తన నివాసంలో పొంగల్ వేడుకలు నిర్వహిస్తారు. ఆ ప్రకారం ఈ ఏడాది బుధవారం జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు సంప్రదాయ కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్‌కుమార్ సంగీత కార్యక్రమం కూడా జరగనుంది. ఇందులో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొనున్నారు.



ధనుర్మాస చివరి మంగళవారం సందర్భంగా శ్రీ పెరుంబుదూర్ సమీపం వల్లకోట మురుగన్ ఆలయంలో మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంకరణలో ఉత్సవమూర్తులు భక్తులకు దర్శనమిచ్చారు.
– శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే

## ఆకట్టుకున్న పాతకాలం కార్ల ప్రదర్శన

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** దిండుగల్ జిల్లా కొడైకెనాల్‌లో తొలిసారిగా పాత కాలం కార్ల ప్రదర్శన మంగళవారం జరిగింది. కొడైకెనాల్ విన్సెంట్ ఆటో గ్యారేజ్, ట్రిప్లిన్ ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ తరఫున కొడైకెనాల్ ప్రభుత్వ మహోన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శన ఏర్పాటైంది. ప్రదర్శనను మున్సిపల్ మాజీ ఛైర్మన్ కేసీఏ కురియన్ అబ్రహం, మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్ చెల్లదురై, డిప్యూటీ ఛైర్మన్ మాయకన్నన్ ప్రారంభించారు. సందర్శకులు కార్ల వద్ద ఫొటోలు, సెల్ఫీలు దిగి ఆనందించారు.

ప్రదర్శనలో ఉంచిన జీపులు

చెన్నై మణలి చెరువులో ఏర్పాటు చేసిన బోట్ హౌస్‌ను మంగళవారం మంత్రి కె.ఎన్. నెహ్రూ ప్రారంభించి సరదాగా రైడ్ చేస్తున్న దృశ్యం – న్యూస్‌టుడే, చెన్నై

## 'సర్వం ఏఐ' సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

**సైదాపేట, న్యూస్‌టుడే:** రాష్ట్రంలో ఏఐ సాంకేతికతను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'సర్వం ఏఐ' సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో మంగళవారం ఒప్పందం కుదిరింది. చెన్నై సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐఐటీ మద్రాసు డైరెక్టర్ కామకోటి పాల్గొని ఒప్పంద ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీఆర్బీ రాజా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

స్టాలిన్ సమక్షంలో ఒప్పందపత్రాలు చూపుతున్న అధికారులు

## రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేదు: గౌతమి

**సైదాపేట, న్యూస్‌టుడే:** రాష్ట్రంలో మహిళలకు మాత్రమే కాకుండా ఎవరికీ భద్రత లేదని ప్రముఖ సినీనటి, అన్నాడీఎంకే నాయకురాలు గౌతమి ఆరోపించారు. తిరువళ్లూర్ జిల్లా పొన్నేరి సమీపం అరివువాక్కం గ్రామంలో తమిళనాడు జాలర్ల పేరవై తరఫున పొంగల్ వేడుకలు మంగళవారం జరిగాయి. ఇందులో గౌతమి, నటి మధువంతి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతమి మాట్లాడుతూ... జాలర్ల గురించి పట్టించుకునేది ప్రస్తుతం ప్రధాని మాత్రమేనని చెప్పారు. మరో మూడు నెలల తర్వాత రాష్ట్రంలో మంచి జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు మాత్రమే కాకుండా రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేదని విమర్శించారు.

← స్త్రీ వేషాల్లో పురుషులు

## స్త్రీ వేషధారణలో పురుషుల పూజలు

**పొన్నేరి, న్యూస్‌టుడే:** తిరువళ్లూర్ జిల్లా పొన్నేరి సమీపం వెళ్లివాయల్‌చావడిలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉంది. ఏటా ఆలయంలో మార్గళి మాసం సందర్భంగా స్త్రీ వేషధారణలో పురుషులు ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఆ మేరకు మంగళవారం స్త్రీ వేషాలు ధరించిన పురుషులు తిరుప్పావై పాశురాలు ఆలపిస్తూ ఊరేగింపు నిర్వహించారు.

## విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

**సైదాపేట, న్యూస్‌టుడే:** చెన్నైలోని క్వాయిదే మిల్లత్ కళాశాలలో 'ఉలగం ఉంగళ్ కైయిల్' పథకం కింద విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు అందజేసే కార్యక్రమం మంగళవారం జరిగింది. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పాల్గొని మొత్తం 898 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు అందజేసే కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ దయానిధి మారన్, కళాశాల విద్యాశాఖ కమిషనర్ సుందరవల్లి, కళాశాల ప్రిన్సిపల్ ఎన్.రమ పాల్గొన్నారు.

ఓ విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందిస్తున్న ఉదయనిధి స్టాలిన్

అడయారులోని ఎంజీఆర్ జానకి కళాశాలలో మంగళవారం జరిగిన పొంగల్ వేడుకల్లో విద్యార్థినుల సంప్రదాయ నృత్యాలు, కావడి ఆట్టం, కరగాట్టం ప్రదర్శనలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**వేలూర్, న్యూస్‌టుడే:** తిరువణ్ణామలై జిల్లా పోలూరు తాలూకా రెడ్డితోపు గ్రామానికి చెందిన దామోదరన్(34) హోసూరు ప్రాంతంలోని ఓ ప్రైవేటు కంపెనీకి లారీలను అద్దెకు తిప్పుతున్నారు. సోమవారం రాత్రి ఆయన ద్విచక్ర వాహనంపై హోసూరు వెళ్లి తిరిగి వస్తుండగా శెట్టియప్పనూరు జాతీయ రహదారిపై అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని కిందపడ్డాడు. తలకు తీవ్ర గాయమవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం మేరకు వాణియంబాడి తాలూకా పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

### విద్యుదాఘాతంతో వృద్ధురాలు...

**పళ్లిపట్టు:** తిరువళ్లూర్ జిల్లా ఆర్కేపేట యూనియన్ వేడియంగాడు గ్రామానికి చెందిన వల్లియమ్మాళ్(75) కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో కూలీ పనులు చేస్తోంది. పొంగల్ కావడంతో సొంతూరికి రావడానికి బెంగళూరులో బస్సు ఎక్కింది. మంగళవారం వేకువజామున 5.30 గంటలకు పుదూర్ గ్రామానికి చేరుకుంది. అక్కడి నుంచి ఊరికి అడ్డదారిలో పొలాల్లో గుండా నడిచి వెళ్లింది. మార్గంమధ్యలో తెగి కింద పడి ఉన్న విద్యుత్ తీగను గమనించకుండా తొక్కింది. విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఘటనపై ఆర్కేపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### వృద్ధురాలి ఆత్మహత్య

**రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే:** తిరువళ్లూర్ సమీపం కాక్కళూరు మదర్ థెరిసా నగర్‌కు చెందిన కుప్పమ్మాళ్(59) ఏళ్ల తరబడి అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తితో సోమవారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏనుగు మృతి వ్యవహారంలో రైతు అరెస్టు

అరెస్టయిన కాళిముత్తు

**విల్లివాక్కం:** ఈరోడ్ జిల్లా సత్యమంగళం పులుల అభయారణ్యం పరిధిలోని కడంబూర్ సర్కిల్ అటవీశాఖ సిబ్బంది ఈ నెల 10వ తేదీ గస్తీ నిర్వహించారు. అప్పుడు ఓ గున్న ఏనుగు కళేబరం కనిపించింది. పశు వైద్యుడు కళేబరానికి పోస్టుమార్టం చేశారు. నాటు బాంబు పేలడంతో ఏడాదిన్నర వయసున్న గున్న ఏనుగు మృతి చెందినట్టు తెలిసింది. దర్యాప్తులో కడంబూర్ సమీపం తొండూర్ ప్రాంతానికి చెందిన రైతు కాళిముత్తు(43) వన్యప్రాణులను వేటాడటానికి నాటు బాంబు పెట్టాడని, దానిని కొరకడంతో ఏనుగు మృతిచెందినట్లు తెలిసింది. దీంతో కాళిముత్తును అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు.

### కత్తులతో దాడికి పాల్పడిన ముగ్గురు...

**రెడ్‌హిల్స్:** తిరువళ్లూర్ జిల్లా పూందమల్లి సమీపం సెన్నీర్‌కుప్పానికి చెందిన చంద్రు అనే వ్యక్తి వివిధ కేసుల్లో నిందితుడు. ఇతను సోమవారం స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నాడు. ఈ సందర్భంగా అతని స్నేహితులు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించారు. మందలించిన ఆరుగురిపై కత్తులతో దాడి చేశారు. క్షతగాత్రులు పూందమల్లి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి చంద్రు, అరవింద్, సెల్వరాజు అనే వ్యక్తులను మంగళవారం అరెస్టు చేశారు. 5 కత్తులను స్వాధీనం చేసుకున్నారు.

### నగలు చోరీ చేసిన నర్సు...

నాన్సి నిషా

**ప్యారిస్:** చెన్నై ఆదంబాక్కానికి చెందిన సునంద అనే మహిళ ఎగ్మూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. అక్కడే నర్సుగా పనిచేస్తున్న నాన్సి నిషా, సునంద మంచి స్నేహితులు. ఇదిలా ఉండగా గతేడాది అక్టోబరు 10వ తేదీ సునందను సైదాపేటలోని తన ఇంటికి నాన్సి నిషా తీసుకెళ్లింది. ఆమె ఇచ్చిన సూప్ తాగిన సునంద స్పృహకోల్పోయింది. రాత్రి స్పృహలోకి వచ్చాక హడావుడిగా ఆమెను బయటకు తీసుకొచ్చి రైల్వేస్టేషన్‌లో వదిలిపెట్టి నాన్సి నిషా వెళ్లిపోయింది. సునంద ఇంటికి వెళ్లి చూసుకోగా ఆమె మెడలో ఉన్న ఆరు సవర్ల బంగారు తాళి గొలుసు కనిపించలేదు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూప్‌లో నాన్సి నిషా నిద్రమాత్రలు కలిపి ఇచ్చి, గొలుసు కాజేసినట్లు తెలిసింది. అనంతరం నాన్సి నిషా తాకట్టు పెట్టిన 48గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఆమె గత నవంబరులో అదే ఆస్పత్రిలో పనిచేసే నర్సు తంగమ్మాళ్‌ను కూడా ఇలానే మోసగించి నాలుగు సవర్ల నగలు చోరీ చేసినట్లు తెలిసింది. దర్యాప్తు అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరిచి సోమవారం రిమాండ్‌కి తరలించారు.

### నగదు మోసం కేసులో ఇద్దరు మహిళలు...

అరెస్టయిన ఇందిర, పార్వతి

**ప్యారిస్:** అధికలాభం పేరుతో నగదు మోసానికి పాల్పడిన కేసులో మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు... చెన్నై విరుగంబాక్కంకి చెందిన రోహిత్ కిమ్ ఓ ప్రైవేటు బ్యాంకులో సీనియర్ మేనేజరుగా పనిచేస్తున్నారు. ఈయనకు 2023లో పరిచయమైన రాజశేఖర్ అనే వ్యక్తి ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభం వస్తుందని చెప్పాడు. రోహిత్ కిమ్ తనకు ఆసక్తి లేదని చెప్పినా రాజశేఖర్ భార్య, అతని తల్లి నగదుకి పూచీకత్తు ఇవ్వడంతో వారి బ్యాంకు ఖాతాలకు రూ.4 లక్షలు పంపారు. కొన్ని రోజుల తర్వాత ఆయనకు రూ.5 లక్షలు ఇచ్చారు. ఆ తర్వాత ఇంకా డబ్బులు చెల్లిస్తే మరింత లాభం వస్తుందని చెప్పడంతో రోహిత్ కిమ్ రూ.88 లక్షలు రాజశేఖర్‌కి ఇచ్చారు. చెప్పినట్లు లాభం ఇవ్వకుండా ఇచ్చిన నగదుని తిరిగివ్వకపోవడంతో రోహిత్ కిమ్ పోలీసులకి ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేసి ఇదివరకే రాజశేఖర్‌ని అరెస్టు చేసిన నేపథ్యంలో అతని తల్లి ఇందిర, భార్య పవిత్రలను సోమవారం అరెస్టు చేశారు.

### నొప్పి నివారణ మాత్రలతో ఉన్న ఇద్దరు...



ఇమ్మానువేల్

**ప్యారిస్:** చెన్నై పట్టినప్పాక్కంలో సోమవారం పోలీసులు గస్తీ చేపట్టారు. అప్పుడు నొప్పి నివారణ మాత్రలను విక్రయించడానికి యత్నించిన ఇమ్మానువేల్, 17ఏళ్ల బాలుడిని అరెస్టు చేశారు. వారి నుంచి మాత్రలు, సెల్‌ఫోన్లు మొదలైన వాటిని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు అనంతరం ఇమ్మానువేల్‌ని మంగళవారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు. బాలుడిని హోంకి తరలించారు.

## పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

**చెన్నై, న్యూస్‌టుడే:** చెన్నై మహానగర పాలకసంస్థ తరఫున 76వ డివిజన్ ఓట్టేరి చెల్లప్ప ముదలి వీధిలోని చెన్నై ప్రాథమిక పాఠశాలలో రూ.4.58 కోట్ల వ్యయంతో కొత్తగా పాఠశాల భవనాన్ని నిర్మించనున్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో భవన నిర్మాణానికి మంత్రి పి.కె.శేఖర్‌బాబు శంకుస్థాపన చేశారు. 74వ డివిజన్‌లోని కృష్ణదాస్ రోడ్డులో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ట్రాన్స్‌జెండర్లు, 250 మంది డ్రైవర్లు సహా 650 మందికి సమానత్వ పొంగల్ కానుక కిట్లను అందజేశారు. కార్యక్రమంలో మేయర్ ప్రియ, తిరు.వి.క.నగర్ ఎమ్మెల్యే తాయగం కవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు తిరుప్పూర్‌కు ఉప రాష్ట్రపతి రాక

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ బుధవారం తన సొంతూరైన తిరుప్పూర్‌కు విచ్చేస్తున్నారు. దిల్లీ నుంచి విమానం ద్వారా కోవైకు చేరుకునే ఆయన బుధవారం సాయంత్రం కారులో తిరుప్పూర్ పిచ్చంపాళెంలో బంధువు ఇంటికి వెళ్తారు. గురువారం ఉదయం తిరుప్పూర్ పీఎన్ రోడ్డు కనక్కంపాళెం జంక్షన్‌లోని మరో బంధువు ఇంటి శుభకార్యం, పొంగల్ వేడుకలో పాల్గొంటారు. సాయంత్రం విమానం ద్వారా దిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి రాక సందర్భంగా 800మందికి పైగా పోలీసులు భద్రతా విధుల్లో నిమగ్నమయ్యారు. తిరుప్పూర్ నగరంలోని లాడ్జీలు, హోటళ్లలో సోమవారం రాత్రి నుంచి సోదాలు జరుపుతున్నారు. ఉపరాష్ట్రపతి వెళ్లే మార్గంలో డ్రోన్లు ఎగురవేసేందుకు నిషేధం విధించారు.

## 'విజయ్‌తో పొత్తుకు ప్రయత్నిస్తున్న భాజపా'

**కోయంబత్తూరు, న్యూస్‌టుడే:** టీవీకేతో పొత్తుకు భాజపా యత్నిస్తోందని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై ఆరోపించారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... సీబీఐ దర్యాప్తు పేరుతో విజయ్ పార్టీతో భాజపా ఎన్నికల పొత్తు కుదుర్చుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. ఆ ప్రయత్నాలు ఫలించవన్నారు. ఇండియా కూటమి బలంగా ఉందని తెలిపారు.

## బస్సులో చెలరేగిన మంటలు

### తప్పిన పెను ప్రమాదం

పూర్తిగా దగ్ధమైన బస్సు

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** పుదుచ్చేరి నుంచి వెళ్తున్న బస్సులో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. గమనించిన ఆటో డ్రైవర్ బస్సు డ్రైవర్‌ను అప్రమత్తం చేయడంతో 13మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. పోలీసుల కథనం మేరకు... పుదుచ్చేరి నుంచి పొల్లాచ్చికి సోమవారం రాత్రి 10గంటలకు ఓ ప్రైవేటు లగ్జరీ బస్సు బయలుదేరింది. వేల్‌రామ్‌పేటకు చెందిన సెంథిల్‌కుమార్ డ్రైవర్. బస్సు పుదుచ్చేరి ముదలియార్‌పేట 100 అడుగుల రోడ్డులో వెళ్తుండగా వెనుక వస్తున్న ఆటో డ్రైవర్ బస్సు వెనకాల మంటలు రావడాన్ని గమనించాడు. వెంటనే ముందుకొచ్చి డ్రైవర్‌ను అప్రమత్తం చేశాడు. వెంటనే బస్సుని ఆపిన డ్రైవర్ ప్రయాణికులను అప్రమత్తం చేయడంతో అందరూ కిందికి దిగేశారు. క్షణాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పారు. ప్రమాదానికి కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

**క్రైం కార్నర్**

## 1.5 కిలోల బంగారు కడ్డీతో పారిపోయిన బాలుడు

### పోలీసుల గాలింపు

**అరక్కోణం, న్యూస్‌టుడే:** మహారాష్ట్రకు చెందిన సుహాష్(54) గత 30ఏళ్లుగా మయిలాడుతురై బస్టాండ్ సమీపంలో బంగారు నగలు కరిగించే దుకాణం నిర్వహిస్తున్నారు. ఇందులో మహారాష్ట్రకు చెందిన ఓంకార్(17) అనే బాలుడిని వారం రోజుల క్రితం పనిలో పెట్టుకున్నారు. సుహాష్ సోమవారం ఒకటిన్నర కిలోల బంగారు నగలను కరిగించి, కడ్డీగా మార్చారు. దానిని తూకం వేసి తీసుకురావాలని ఓంకార్‌కు ఇచ్చి పంపారు. కడ్డీ తీసుకెళ్లిన బాలుడు తిరిగి రాలేదు. దీంతో సుహాష్ పోలీసులకు సోమవారం రాత్రి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలుడి కోసం గాలిస్తున్నారు.

## గంజాయి విక్రేతలు ఇద్దరిపై గూండా చట్టం

**కాంచీపురం, న్యూస్‌టుడే:** కాంచీపురం ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగ పోలీసులు చెంగల్పట్టు జిల్లా కిళాంబాక్కానికి చెందిన భాస్కరన్, వండలూర్ సమీపం కొత్త ఓటేరి ప్రాంతానికి చెందిన గోపాలకృష్ణన్‌ను గంజాయి విక్రయ కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇద్దరిపై గూండా చట్టం కింద అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ కె.షణ్ముగం జిల్లా కలెక్టరు కలైసెల్వికి సిఫార్సు చేశారు. ఆ మేరకు కలెక్టరు ఇద్దరిపై గూండా చట్టం కింద చర్యలు చేపట్టాలని మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఉత్తర్వుల ప్రతులను వేలూర్ కేంద్ర కారాగార అధికారులకు పోలీసులు అందజేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

### వస్తారనుకున్నాం..

#### ప్రవాసాంధ్రులకు వీసా చిక్కులు

## మేమూ వద్దామనుకున్నాం

**ఉండి, న్యూస్‌టుడే:** తెలుగు ప్రజల పెద్ద పండగ సంక్రాంతి. దేశ విదేశాల్లో ఎక్కడ ఉన్నా ఎగిరి గంతేసి స్వస్థలాలకు కుటుంబ సభ్యులతో వాలిపోతారు. జన్మభూమిలో గుడో.. బడో.. లేక ఏదొక అభివృద్ధి పనులకు తమ వంతుగా ఆర్థిక సాయం చేస్తుంటారు. తల్లిదండ్రులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా గడుపుతారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన వీసా నిబంధనలతో ప్రవాసాంధ్రుల్లో ఎక్కువ మంది ఈసారి తమ స్వస్థలాలకు చేరుకోలేకపోయారు.

● ఎంఎస్ విద్యనభ్యసించేందుకు ఉండి మండలానికి చెందిన ఒక న్యాయవాది తన కుమారుడ్ని అమెరికాకు పంపించారు. విద్యాసంవత్సరం మధ్యలో స్వదేశానికొస్తే తిరిగెళ్లే విషయంలో వీసా నిబంధనలతో ఎక్కడ చిక్కుకుపోతామోననే.. ఆందోళనతో ఆ విద్యార్థి సంక్రాంతికి స్వస్థలానికి రాలేకపోతున్నానని సమాచారమిచ్చాడు.

అమెరికాలో విద్యనభ్యసించే విద్యార్థుల కోసం, వ్యాపారం, టూరిజం, వైద్యం కోసం వీసాలు జారీ చేస్తారు. విద్య పూర్తయిన తర్వాత ఓపీటీ (ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్) ద్వారా కొంతకాలం పనిచేసే అవకాశముంది. నిర్దేశిత గడువు తర్వాత స్వదేశాలకు తిరిగి చేరుకోవాలనేది నిబంధన. వీసా నిబంధనలు మరింత కఠినతరం అయ్యాక అమెరికాలో విద్యనభ్యసించే వారితో పాటు ఉద్యోగులకు కష్టకాలం మొదలైంది.

తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి 'మా పరిస్థితి అర్థం చేసుకోండి. ఈ పండక్కి రావాలని ఉన్నా.. రాలేకపోతున్నామని' ఆవేదనతో చెప్పేశారు.

● అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీలో సుమారు 20 ఏళ్లుగా పనిచేస్తూ గ్రీన్ కార్డున్న ఒక కుటుంబం భీమవరానికి మూడ్రోజుల కిందట వచ్చింది. ఆ ఉద్యోగి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్‌తో పాటు ఇతర కంపెనీలు చెబుతున్న మాట ఏమిటంటే.. వ్యక్తిగత పూచీపై వెళ్తే సరే. నిర్దేశిత గడువు లోపు రావాలి. లేనిపక్షంలో ఉద్యోగ భద్రతపై నమ్మకం కల్పించలేమని చెబుతున్నాయని వివరించారు.

● కలిగొట్లలోని ఓ ప్రవాసాంధ్రుడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డారు. గ్రామంలో ఆయన కొన్ని అభివృద్ధి పనులకు తనవంతు సహకారాన్ని అందించారు. ఈసారి తాను పండక్కి రాలేకపోతున్నాననే వర్తమానాన్ని పంపించారని అతని తల్లిదండ్రులు వివరించారు.

గ్రామోత్సవానికి ముస్తాబు చేసిన వాహనం, లోపల కొలువైన ఉత్సవమూర్తి

### మావుళ్లమ్మ జాతర ప్రారంభం

**భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ వార్షిక మహోత్సవాలు, జాతర మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీ, దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకను అమ్మవారి సన్నిధిలో ఉదయం 5.15 గంటలకు వర్తక సంఘం అధ్యక్షుడు తుటారపు ఏడుకొండలు దంపతులతో ఆలయ ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జునశర్మ కలశస్థాపన చేసి ప్రారంభించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు కళావేదిక ఎదుట ఏర్పాటు చేసిన పుష్పాలతో అలంకరించిన వాహనంపై అమ్మవారి గ్రామోత్సవాన్ని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభించారు. ప్రధాన రహదారుల మీదుగా నృత్యాలు, మేళతాళాలు, బాణసంచా కాల్పులతో ఊరేగింపు సాయంత్రానికి ఆలయానికి చేరుకుంది.

### శేషాచలం.. సర్వం సిద్ధం

**ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** సంక్రాంతి సంబరాలకు శేషాచలం ముస్తాబైంది. సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే శ్రీవారి ఆలయం విద్యుద్దీపాలంకరణలతో శోభాయమానంగా వెలుగొందుతోంది. పండగ రోజు గ్రామీణ ప్రాంతాల్లో దర్శనమిచ్చే సంస్కృతిని గుర్తుచేసేలా షాపింగ్ కాంప్లెక్స్ వెనుక సెట్టింగ్స్ వేశారు. బుధవారం ఉదయం సంబరాలు ప్రారంభం కానున్నాయి.

## పల్లె పండగ.. ప్రగతి నిండుగ!

#### రెండో విడతలో రూ.144 కోట్లతో అభివృద్ధి పనులు

**ఏలూరు వన్‌టౌన్, ఉంగుటూరు- న్యూస్‌టుడే:** గత వైకాపా ప్రభుత్వం రహదారుల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేసింది. కనీస మరమ్మతులూ చేపట్టకపోవడంతో.. చాలా రోడ్లు ఛిద్రంగా మారాయి. కూటమి ప్రభుత్వం దశల వారీగా రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. తొలి విడతలో ప్రధాన రహదారుల బాగుకు నిధులు మంజూరు చేసింది. పంచాయతీరాజ్, డ్వామా శాఖల ఆధ్వర్యాన పల్లెల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించింది.

పెదపాడు మండలం పునుకొల్లులో నిర్మించిన రహదారి

**1,032 పూర్తి..** పల్లె పండగ కింద 1.0లో గతేడాది ఉపాధిహామీ పథకం అనుసంధాన నిధులతో 1,063కు 1,032 పనులు పూర్తి చేశారు. జిల్లాలో రూ.53 కోట్లతో 212 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు మంజూరు చేయగా.. 196 కి.మీ. పైగా పూర్తి చేశారు. 750 మినీ గోకులం షెడ్లకు 675 పూర్తి చేశారు. జిల్లా అంతటా 90 శాతానికి పైగా పనులు పూర్తవడంతో.. గ్రామాల్లో ఎటుచూసినా సిమెంటు దారులు, మినీ గోకులం షెడ్లు కనిపిస్తున్నాయి.

**237 కిలోమీటర్ల మేర..** తాజాగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండగ 2.0 పేరుతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. కొన్ని గ్రామాల్లో ఇంకా అధ్వానంగా ఉన్న రోడ్ల అభివృద్ధికి రూ.144 కోట్లు విడుదల చేసింది. అందులో రూ.117.83 కోట్లతో 237 కిలోమీటర్ల సీసీ, బీటీ, డబ్ల్యూఎం రోడ్లు; రూ.37 కోట్లతో 1,080 మినీ గోకులం షెడ్లు నిర్మించనున్నారు. 'పల్లె పండగ 2.0 పనులు జిల్లాలో వేగంగా సాగుతున్నాయి. పాత బకాయిలూ విడుదలవుతున్నాయి. సీసీ, బీటీ రోడ్లు, మినీ గోకులం పనులను మార్చి నెలాఖరుకు పూర్తి చేస్తాం' అని డ్వామా పీడీ వెంకట సుబ్బారావు తెలిపారు.

## సంబరాల గోదారి!

☛ కాళ్ల మండలానికి చెందిన ప్రముఖుడు ఒకరు రూ.లక్షల్లో కోడి పందేలు కాస్తుంటారు. ఆయన రాక కోసం పెద్ద బరుల నిర్వాహకులంతా పది రోజులు ముందుగానే ఆహ్వానం అందించారు. నూజివీడు పరిధి మీర్జాపురంలో తొలి రోజు, రెండో రోజు భీమవరం ప్రాంతంలో, మూడో రోజు నారాయణపురం బరిలో పందేలు వేసేందుకు ఆయన అంగీకారం తెలిపినట్లు సమాచారం.

☛ దెందులూరు నియోజకవర్గ పరిధి దుగ్గిరాలలో సంక్రాంతి సంబరాల వేదిక జాతీయ స్థాయి స్టేడియంను తలపిస్తోంది. రాత్రి ఫ్లడ్‌లైట్ల వెలుగులోనూ కార్యక్రమాల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు చూడటానికి రెండు కళ్లూ సరిపోవడం లేదని చెబుతున్నారు.

#### పందేలకు భారీగా ఏర్పాట్లు

మీర్జాపురం బరి, చుట్టూ వేసిన కుర్చీలు

**నూజివీడు రూరల్, పాలకొల్లు, న్యూస్‌టుడే:** సంక్రాంతి సంబరాలు, కోడి పందేల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు శాంపిల్ మాత్రమే. పండగ మూడు రోజులూ భారీ జాతరను తలపించేలా సంబరాలు ఉంటాయని ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాల బరుల నిర్వాహకులు చెబుతున్నారు. పాలకొల్లు, నరసాపురం, ఆచంట, భీమవరం, ఉండి నియోజకవర్గాలకు వచ్చే అతిథులకు వచ్చే సంక్రాంతి వరకు గుర్తుండిపోయేలా అన్ని ఏర్పాటు చేశారు. యలమంచిలిలో ఓ నిర్వహణ కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి స్థానికులకు ఆహ్వాన పత్రాలు సైతం అందజేశారు.

**క్యారవాన్లు రాక..** పందేలు, సంబరాలు తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రముఖులు, సినీ తారల కోసం క్యారవాన్లు సిద్ధం చేశారు. బరుల సమీపాన తోటల్లో ఈ వాహనాలను నిలిపి ఆతిథ్యం, విశ్రాంతికి తగిన ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు వస్తున్నట్లు తెలుస్తుంది.

#### సాంస్కృతిక కార్యక్రమాలు

బరుల వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. జబర్దస్త్ బృందాల నుంచి ప్రముఖ మిమిక్రీ కళాకారులు, సినీ నేపథ్య గాయకులు, ఇతర రాష్ట్రాలకు చెందిన కళాకారులతో ఆకట్టుకునే కార్యక్రమాలు నిర్వహిస్తారు. పాలకొల్లులో బుధవారం సాయంత్రం జరిగే సంబరాలకు సినీ గాయని సునీత హాజరవుతున్నారు. ఏ రోజు ఏ కార్యక్రమాలు జరుగుతాయనే వివరాలతో ప్రతి బరి వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు.

### కోడిపందేల అడ్డుకట్టకు కంట్రోలు రూములు

**ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే:** సంక్రాంతి నేపథ్యంలో ఎక్కడైనా కోడి పందేలు, జూదం, గుండాట తదితరాలు నిర్వహిస్తే కంట్రోలు రూముల్లోని నంబర్లకు ఫోను చేసి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు.

ఏలూరు కలెక్టరేట్: 1800 233 1077 (టోల్‌ఫ్రీ నంబరు)
ఏలూరు ఆర్డీవో కార్యాలయం: 08812-232044
నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం: 08656-232717
జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం: 83092 69056

### కళా వేదిక.. కళల వేడుక!

ఏలూరు రామచంద్రారావుపేటలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో.. శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై మంగళవారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకుంటున్నాయి. అభినయ నృత్యభారతి, నాట్య భారతి అకాడమీల కళాకారులిచ్చిన ప్రదర్శనలు మంత్రముగ్ధుల్ని చేశాయి. **- న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం**

● నరసాపురానికి చెందిన ఓ వ్యక్తి తన పెళ్లిరోజున భార్యతో దిగిన ఫొటోను వాట్సాప్ డీపీగా పెట్టుకుని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. కొందరు ఆ చిత్రాన్ని మార్ఫింగ్ చేసి వివాహిత వేరొక వ్యక్తితో సన్నిహితంగా ఉన్నట్లు చిత్రీకరించి భర్తకు పంపించారు. ఫొటో బయటకు వెళ్లకుండా ఉండాలంటే రూ.లక్షలు ఇవ్వాలని డిమాండు చేశారు.

● పాలకోడేరు మండలానికి చెందిన ఓ విద్యార్థినిని ప్రేమపేరుతో వంచించాడు ఓయువకుడు. తాను అడిగినంత ఇవ్వాలని, లేకుంటే సన్నిహితంగా ఉన్న చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించాడు.

**ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, నరసాపురం, న్యూస్‌టుడే:** ఉమ్మడి జిల్లాలో తరచు ఇలాంటి కేసులు వెలుగుచూస్తున్నాయి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, టెలిగ్రామ్‌లో పోస్టుచేసిన చిత్రాలను కొందరు అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్నారు. మహిళలు, బాలికలే లక్ష్యంగా లైంగిక వేధింపులకు దిగి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.

### అవతల వారికి కాదు..

#### లైక్‌ల కోసం ఫొటోలు షేర్ చేయొద్దు

## మనకు కనిపిస్తుంది బొమ్మ

పశ్చిమలో గతేడాది లైంగిక వేధింపులకు పాల్పడిన 68 మందిపై పోలీసులు రౌడీషీట్లు తెరిచారు. చరవాణి డీపీలు, ఇతర మాధ్యమాల్లో ఫొటోలు ప్రమాదాల్ని కొనితెస్తున్నాయి. ఫేక్ ఐడీలు సృష్టించి స్నేహితుల ముసుగులో కొందరు, బంధువులమంటూ మరికొందరు పలు రకాల లింక్‌లు పంపిస్తున్నారు. వాటిని తెరిస్తే ఖాతాలు ఖాళీ అవడంతో పాటు వ్యక్తిగత సమాచారం అవతలి వ్యక్తికి వెళ్లిపోతుంది. వాటిలో ఫొటోలను మార్ఫింగ్ చేస్తూ స్నేహితులు, బంధువులకు షేర్ చేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో కుటుంబ పరువు పోతుందని చాలామంది బయటకు రావడం లేదు.

సైబర్ వేధింపులు, మోసాలపై 1930, 100కి సమాచారం ఇవ్వాలి. బాధితుల చరవాణికి వచ్చిన అసభ్యకర ఫొటోలను తమకు పంపించాలి. వాటిని మెటా డేటా ఆధారంగా సామాజిక మాధ్యమాల్లో తొలగిస్తామని పశ్చిమ ఎస్పీ అద్నాన్ నయిం అస్మి తెలిపారు.

**అంతటితో ఆగడం లేదు..** సమస్య పరిష్కారం అవుతుందని, అడిగినంత డబ్బులిస్తున్నా అంతటితో ఆగడం లేదు. వాటిని బహిర్గతం చేస్తామంటూ తర్వాత కూడా వేధిస్తున్నారు. మోసగాళ్ల బారిన పడుతున్న మహిళలు, బాలికల సంఖ్య పెరుగుతున్నా, ఒకరో ఇద్దరో మాత్రమే పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఇటువంటి వాటి పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.

**ఈ జాగ్రత్తలు పాటించండి..** సామాజిక మాధ్యమాల్లో చిత్రాలు అపరిచితులకు అందుబాటులో ఉండకుండా ఆపేయాలి. పేరు, ఫోన్ నంబరు, చిరునామా, చేసే పని, ఇతర వ్యక్తిగత వివరాల్లో గోప్యత పాటించాలి. ముఖ్యంగా యువతులు, బాలికలు అపరిచితులతో పరిచయం పెంచుకోవద్దు. ఫొటోలు, పోస్టుల్లో లొకేషన్ తెలియకుండా ఫోన్‌లో జియోట్యాగింగ్ ఆప్షన్ డిజేబుల్ చేయాలి. మైనర్లు సోషల్ మీడియాలో చురుగ్గా ఉండకుండా తల్లిదండ్రులు నిఘా ఉంచాలి.

### ఎంఎస్ఎంఈ పార్కుకు 250 ఎకరాలు అవసరం

స్థలం మ్యాప్‌ను పరిశీలిస్తున్న యువరాజ్, కలెక్టర్ వెట్రిసెల్వి

**దెందులూరు, న్యూస్‌టుడే:** దెందులూరు మండలం సోమవరప్పాడులో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించి పంపాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా అధికారులతో కలిసి పార్కుకు భూములు పరిశీలించారు. యువరాజ్ మాట్లాడుతూ రోడ్డు, రైల్వేస్టేషన్, విమానాశ్రయానికి దగ్గరగా ఉన్న సుమారు 250 ఎకరాల భూములను గుర్తించాలని, అది జరిగితే గుర్తిస్తే పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారన్నారు. చింతలపూడిలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో పార్కుల ఏర్పాటుకు త్వరగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. అనంతరం దెందులూరులో ఏర్పాటు చేస్తున్న సాన్నో ఫార్మా పరిశ్రమ నిర్మాణాన్ని పరిశీలించారు.

**బుట్టాయగూడెం, న్యూస్‌టుడే :** కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల పొట్టకొడుతున్నారు కొందరు అక్రమార్కులు. వారికి పోషకాహారాన్ని తయారు చేసి పెట్టేందుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిత్యావసరాలను దారి మళ్లిస్తున్నారు. వేలేరుపాడు మండలం శివకాశీపురం బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి అక్రమంగా కారులో నిత్యావసరాలు తరలిస్తూ పట్టుబడటం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. తరచూ ఏదో ఓ చోట ఇటువంటి ఘటనలు వెలుగుచూస్తున్నాయి.

**మంచాల కింద బియ్యం..** పోలవరం మండలం చేగొండపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో మంచాల కింద అక్రమంగా తరలించేందుకు బియ్యాన్ని దాచినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారికి సమాచారం అందింది. దీంతో జంగారెడ్డిగూడెం సహాయ పౌర సరఫరాల అధికారి తనిఖీ చేయగా ఏడు బస్తాలు (175 కిలోలు) బియ్యం ఉన్నట్లు గుర్తించారు. గిరిజన సంక్షేమ శాఖ డీడీ పరిశీలించి అంతర్గత విచారణ చేస్తామని పేర్కొన్నారు.

### తినేది విద్యార్థులు కాదు.. అక్రమార్కులు

గత నెల 17 నుంచి రెండు రోజుల పాటు పోలవరం, బుట్టాయగూడెం మండలాల్లోని ఆశ్రమ పాఠశాలలను ఎస్టీ కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి సందర్శించి సరకులను పరిశీలించారు. చేగొండపల్లి బాలురు, ఇటుకలకోట బాలికల పాఠశాలల్లో నాణ్యత లేని సరకులు, కూరగాయలు, నాసిరకం కోడిగుడ్లు ఉన్నట్లు గుర్తించారు. వాటిని వండి పెడితే విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరకుల సరఫరా టెండరును రద్దు చేసి కొత్తగా పిలవాలని అధికారులను ఆదేశించారు. అందుకోసం కమిషన్ కార్యదర్శి రామశేషు ఐటీడీఏకు ఉత్తర్వులు జారీ చేశారు.

శివకాశీపురంలో పట్టుకున్న సరకులు

| ఆశ్రమ పాఠశాలలు: | పిల్లల సంఖ్య: |
|---|---|
| బాలురు: 12 | 2,279 |
| బాలికలు: 13 | 3,007 |

#### పాఠశాలల్లో దారిమళ్లుతున్న నిత్యావసరాలు

**కొరవడిన పర్యవేక్షణ..** శివకాశీపురం పాఠశాల నుంచి నిత్యావసరాల అక్రమ రవాణాకు పాల్పడటంపై అధికారులు విచారణ జరిపారు. నాలుగు క్వింటాళ్ల బియ్యం, నిత్యావసరాలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సరైన పర్యవేక్షణ, అజమాయిషీ కొరవడటమే ఇటువంటి ఘటనలకు కారణంగా భావిస్తున్నారు. అక్రమాలు జరగకుండా, లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఐటీడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు.

ఆగిరిపల్లి సచివాలయం-1, 2ను ఒకేచోట నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం 10.45 గంటలకు సచివాలయాన్ని పరిశీలించగా.. ఇద్దరు ఇంజినీరింగ్ సహాయకులు, ఒక వీఆర్వో మాత్రమే ఉన్నారు.

## ఇష్టమైతే వస్తాం.. ఇష్టానుసారం చేస్తాం!

#### సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు

పరిశీలన

**ఉంగుటూరు, ఆగిరిపల్లి- న్యూస్‌టుడే:** గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. అతి తక్కువ మంది మాత్రమే బాధ్యతగా విధులకు వస్తున్నారు. ఫలితంగా చాలా సచివాలయాల్లో ప్రజలకు సకాలంలో సేవలందడం లేదు.

**ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి..** ప్రభుత్వం ఈ నెల 1 నుంచి ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి చేసింది. మొబైల్ యాప్ ద్వారా ఉదయం 9.30 నుంచి 11 గంటల్లోపు, సాయంత్రం 5 నుంచి 5:30 గంటల మధ్య నమోదు చేయొచ్చు. సచివాలయాలకు 250 మీటర్ల దూరంలో ఉంటేనే యాప్ తెరుచుకుంటుంది. జిల్లాలో 605 సచివాలయాలుండగా.. అధికారికంగా మంగళవారం 10 సచివాలయాల్లో ఒక్కరు కూడా హాజరు వేయలేదు. 4,509 మంది ఉద్యోగులకు 2,218 మందే ఉదయం హాజరు సకాలంలో నమోదు వేశారు. 1,383 మంది సెలవు పెట్టారు. హాజరు వేసిన తర్వాత రీసర్వే, ఈ-పంట నమోదు పేరుతో చాలా మంది వీఆర్వోలు, సర్వేయర్లు, వీపీఏలు సచివాలయాలకు రావడం లేదు.

ఉంగుటూరు మండలం నారాయణపురం సచివాలయం-1లో మంగళవారం ఉదయం 10.37 గంటలకు కేవలం ఇంజినీరింగ్, డిజిటల్, సంక్షేమ సహాయకులు మాత్రమే ఉన్నారు. ఏఎన్ఎం 104 సంచార వైద్య విధులకు హాజరయ్యారు. 10.40 గంటలకు పశుసంవర్ధక సహాయకుడు రాగా.. 11 తర్వాత మిగతా ఉద్యోగులు ఒక్కొక్కరుగా వచ్చారు.

#### జిల్లా సమాచారం

నగరపాలక సంస్థ: ఏలూరు
పురపాలికలు: జంగారెడ్డిగూడెం, నూజివీడు
నగర పంచాయతీ: చింతలపూడి
వార్డు సచివాలయాలు: 105
ఉద్యోగులు: 758
గ్రామ సచివాలయాలు: 500
ఉద్యోగులు: 3,751

పశ్చిమ గోదావరి జిల్లా : జ్ఞాపిక టివిఎస్, సత్రంపాడు, ఏలూరు: 7095706969 | జ్ఞాపిక టివిఎస్, పాత బస్టాండ్: 7095701818 | ఈశ్వర టివిఎస్, భీమవరం: 7997993277 | ఈశ్వర టివిఎస్, పాలకొల్లు: 7997998266 | శ్రీకృష్ణ టివిఎస్, తణుకు: 7702511992 | శ్రీదుర్గా టివిఎస్, నరసాపూర్: 7997998256 | జ్ఞాపిక టివిఎస్, తాడేపల్లి గూడెం: 7095705454 | పవిత్రా టివిఎస్, కొయ్యలగూడెం: 9059906703 | ఈశ్వర టివిఎస్, మొగల్తూరు: 7997993268 | వెంకట్ శ్రీ టివిఎస్, జంగారెడ్డిగూడెం: 9492733338 | సన్ టివిఎస్, చింతలపూడి: 9908958794. గురు టివిఎస్, కైకలూరు: 9703014102.



(c) eenadu

## జనగణనకు చర్యలు: కలెక్టర్

**ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో జనగణనకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. దిల్లీ నుంచి కేంద్ర ప్రభుత్వ జనగణన సంచాలకుడు జె.నివాస్, అమరావతి నుంచి సర్వీసెస్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎస్కే రావత్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం దూరదృశ్య సమావేశమయ్యారు. స్థానిక కలెక్టరేట్ నుంచి వెట్రిసెల్వి హాజరై మాట్లాడారు. జనగణన-2027కు జిల్లాలో అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నామన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఛార్జ్ సెన్సెస్ అధికారులుగా పురపాలక కమిషనర్లు, గ్రామాల్లో తహసీల్దార్లను నియమిస్తున్నట్లు తెలిపారు. జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు, సబ్ కలెక్టర్ వి.వినూత్న తదితరులు హాజరయ్యారు.

**ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిద్దాం.. ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే:** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిద్దామని కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో రూ.679 కోట్లతో ఏడు పరిశ్రమల స్థాపనకు దరఖాస్తులు అందాయన్నారు. వాటిని పరిశీలించి అర్హత మేరకు అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సింగిల్ డెస్క్ విధానంలో 793 చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు అనుమతులిచ్చినట్లు పేర్కొన్నారు. పారిశ్రామికాభివృద్ధి పాలసీలో ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు చేసిన వారికి వివిధ రాయితీల కింద రూ.96 లక్షలు మంజూరు చేస్తూ తీర్మానించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం వెంకటరావు, ఐటీడీఏ పీవో రాములు నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**పందేలు జరగకుండా పటిష్ఠ చర్యలు.. ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** జిల్లా అంతటా కోడి పందేలు, జూదం జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, జేసీ అభిషేక్ గౌడతో కలిసి వివిధ శాఖల అధికారులతో మంగళవారం దూరదృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులతో ఉమ్మడి తనిఖీ బృందాలు ఏర్పాటు చేశామన్నారు.

# ఏడిపించేస్తున్నాయ్.. మంజూరు చేయించండి!

ఈనాడు మీతోడు

**ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:** వృద్ధాప్యంలోని తన ఆలనాపాలనా చూసేవారు లేరని ఒకరు.. శారీరక వైకల్యంతో ఏ పని చేయలేక పోతున్నానని మరొకరు.. సదరం ధ్రువపత్రమున్నా తమను పట్టించుకోవడం లేదని ఇంకొకరు.. ఇలా వృద్ధులు, దివ్యాంగులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. అందరిదీ ఒకటే సమస్య.. అందరిదీ పింఛను వ్యథ. 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ ఏడీ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది ఫోను చేసి తమ దీనగాథలు వెల్లబుచ్చారు. విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల, హిజ్రాల సంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ సంచాలకుడు బి.రామ్‌కుమార్ ఆయా సమస్యలు విని సానుకూలంగా స్పందించారు.

సమస్యలు వింటున్న రామ్‌కుమార్

- 'డయల్ యువర్ ఏడీ'కి వెల్లువెత్తిన విజ్ఞప్తులు
- పరిష్కరిస్తామన్న విభిన్న ప్రతిభావంతుల, వయో వృద్ధుల, హిజ్రాల సంక్షేమ శాఖ ఏడీ

**సమస్య:** వృద్ధాప్యంలోని నాకు పింఛను అందడం లేదు. గతేడాది దరఖాస్తు చేసుకున్నా.. అతీగతీ లేదు. బైపాస్ సర్జరీ చేయించుకున్న నాకు మందులు కొనేందుకు డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్నా.- **సీహెచ్ కోట భాస్కరరావు, చేబ్రోలు, ఉంగుటూరు మండలం**

ఆయా సమస్యలను సంబంధిత శాఖాధికారి దృష్టికి తీసుకెళతాం

మా తాతయ్యకు డప్పు కళాకారుల విభాగంలో పింఛను వచ్చేది. ఆయన మరణించారు. నానమ్మకు పింఛను ఇప్పించగలరు. - **టి.సుబ్బారావు, ఎర్రంపేట, కొయ్యలగూడెం మండలం**

దివ్యాంగుడైన నాకు బ్యాటరీ ఆధారిత వాహనం ఇప్పించండి. - **పి.పూర్ణచంద్రరావు, ముండూరు, పెదవేగి మండలం**

ఫిబ్రవరి మొదటి వారంలో 'అలింకో' శిబిరాలు నిర్వహిస్తాం. మీ ప్రాంతంలో జరిగే శిబిరానికి హాజరవ్వండి.

దివ్యాంగుడైన నేను సదరంలో ధ్రువపత్రం పొందాను. గత ప్రభుత్వ హయాంలో పింఛనుకు దరఖాస్తు చేసుకున్నా. ఆన్‌లైన్‌లోనూ నమోదు చేశారు. నేటికీ పింఛను మంజూరు కాలేదు.

75 ఏళ్ల వయసున్న నాకు పింఛను మంజూరు కాలేదు. అంధుడైన నేను దివ్యాంగుల విభాగంలో పింఛను పొందుతుండగా ఇటీవల నిలిపేశారు.- **ఎ.వెంకటేశ్వరరావు(ఆడమిల్లి), ఎం.పాపారావు(వెల్లమిల్లి), పి.బాలకృష్ణారావు, మల్లికార్జున్, పి.ధనలక్ష్మి, కె.లక్ష్మీ దుర్గాప్రసాద్(ఏలూరు), కె.రత్నాకరరావు(చనుబండ), రాజేశ్(నరసింహారావుపాలెం)**

ప్రభుత్వం నుంచి ఆమోదం లభించగానే అర్హులకు పింఛన్లు మంజూరవుతాయి.

మా గ్రామంలో నలుగురు దివ్యాంగులకు చేతికర్రలు, ఇతర ఉపకరణాల్లేక ఇబ్బంది పడుతున్నారు. - **కె.శ్రీను, వీరిశెట్టిగూడెం, కామవరపుకోట మండలం**

ముందుగా వారిని 'యూడీఐడీ'లో నమోదు చేయించండి. ఆ తర్వాత అలింకో శిబిరాలకు హాజరుపరచండి.

## వెదురుతో రైతులకు అధిక ఆదాయం

మాట్లాడుతున్న శాస్త్రవేత్త వెంకట నరసింహారావు

**బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** వెదురు సాగు ద్వారా రైతులు అధిక ఆదాయాన్ని పొందొచ్చని తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం (రాజమహేంద్రవరం) ప్రధాన శాస్త్రవేత్త చల్లా వెంకట నరసింహారావు తెలిపారు. బుట్టాయగూడెం మండలం కేఆర్‌పురంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వెదురు సాగుపై రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ వ్యవసాయ భూముల్లో వెదురును ప్రధాన లేదా చుట్టూ రక్షణ పంటగా వేసుకోవచ్చన్నారు. మొక్క వేసిన మూడో ఏట నుంచి నలభై ఏళ్ల వరకు ఏటా ఆదాయం వస్తుందన్నారు. మొక్క నాటిన రెండేళ్ల వరకు అల్లం, పసుపు, అశ్వగంధ వంటి ఔషధ మొక్కలను అంతర పంటలుగా సాగు చేసి ఆదాయం పొందవచ్చన్నారు. అనంతరం మామిడి, జీడిమామిడి తోటల సాగులో యాజమాన్య పద్ధతులను వివరించారు. ఉద్యాన అధికారిణి ఎన్.ప్రసన్నలక్ష్మి, సర్పంచి ఉయికే బొజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ధ్రువపత్రాలు సిద్ధం చేసుకోండి: డీఈవో

**ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే:** గతేడాది డిసెంబరు 7న నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షకు హాజరైన విద్యార్థులు ఈ నెల 20 నాటికి కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఏడో తరగతి మార్కుల జాబితా సిద్ధం చేసుకోవాలని డీఈవో వెంకట లక్ష్మమ్మ సూచించారు. ధ్రువపత్రాల పరిశీలన తేదీలను త్వరలో ప్రకటిస్తారన్నారు. ఈలోపు పత్రాలన్నింటినీ సిద్ధంగా ఉంచుకోవాలని ఆమె మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## భగవంతుడి ఆశీస్సులతో త్వరలో ప్రభాస్ పెళ్లి

**భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** భగవంతుని ఆశీస్సులతో త్వరలో హీరో ప్రభాస్ వివాహం జరుగుతుందని సినీనటుడు కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి అన్నారు. మంగళవారం మావుళ్లమ్మ దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసి భీమవరంలోని ఆలయానికి వచ్చిన ఆమెను పలువురు విలేకర్లు ప్రభాస్ పెళ్లెప్పుడు అని ప్రశ్నించినప్పుడు పైవిధంగా స్పందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బంగారు చీరతో అలంకరించిన మావుళ్లమ్మను దర్శించుకోవాలని ఉందన్నారు.

మావుళ్లమ్మ సన్నిధిలో శ్యామలాదేవి తదితరులు

## కొనసాగుతున్న బాస్కెట్‌బాల్ పోటీలు

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** నూజివీడులో డీఏఆర్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న బాస్కెట్‌బాల్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో వీటిని నిర్వహిస్తున్నారు. మంగళవారం రెండోరోజు పలు జట్లు పోటీ పడగా కొత్తగూడెం, స్వస్తిక్, సదరన్ కమాండ్, ఎస్ఆర్ఎం(టీఎన్), సందీప్, హెచ్.ఫౌండేషన్, ఎస్ఆర్ఎం(ఏపీ), చిత్తూరు, సీబీసీ రాజమండ్రి, ఆర్‌బీసీ రాజమండ్రి జట్లు విజయం సాధించాయని పీడీ అంజాద్ ఆలీ తెలిపారు. మహిళల విభాగంలో వీటీహెచ్, ఏలూరు, డీఎస్పీ పల్నాడు, నూజివీడు ఏబీఏ, ఎంహెచ్ఎస్.పల్నాడు జట్లు గెలుపొందాయన్నారు.

# ప్రయాణం సవ్యంగా.. సాఫీగా

- కలపర్రు టోల్‌ప్లాజా వద్ద పక్కా ఏర్పాట్లు
- అన్ని గేట్ల నుంచి రాకపోకలు

**ఈనాడు-ఏలూరు:** సంక్రాంతి పండగకు సొంతూళ్లకు చేరుకోవటానికి ఎన్ని కష్టాలకోర్చాల్సి వస్తుందోనని చాలా మంది ప్రయాణికులు ఆందోళన చెందారు. అయితే వారి వాహనాలు ఎక్కడా ఆగకుండా సాఫీగా.. సవ్యంగా సాగేలా ఏలూరు పోలీసులు తీసుకున్న చర్యలు ఫలించాయి. ఈ నెల 9 నుంచే పెద్ద సంఖ్యలో హైదరాబాద్, విజయవాడ వైపు నుంచి వాహనాలు కలపర్రు టోల్‌ప్లాజా మీదుగా ఏలూరు వైపు వెళతాయని అంచనా వేసి ఆ రోజు నుంచే టోల్‌ప్లాజా నిర్వాహకులతో మాట్లాడి తొలుత నాలుగు, తర్వాత 6 ప్రస్తుతం అన్ని గేట్లు తెరిపించి వచ్చిన వాహనం వచ్చినట్లు ఇక్కడ ఆగకుండా వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవటంతో గడిచిన ఐదు రోజుల నుంచి ట్రాఫిక్ సమస్య ఏర్పడలేదు. మొదటి రోజు కీసర టోల్‌ప్లాజా వద్ద ఏర్పడిన ట్రాఫిక్ ఇబ్బందులతో ప్రభుత్వం అన్ని జిల్లాల ఎస్పీలను అప్రమత్తం చేసింది. దీంతో జిల్లా ఎస్పీ కిశోర్ కలపర్రు వద్ద ఎక్కువసేపు కూర్చొని సిబ్బందితో ఎప్పటికప్పుడు వాహన రాకపోకలను అంచనా వేయించి వాటిని సకాలంలో ఆయా మార్గాల వైపు ప్రయాణమయ్యేలా చర్యలు తీసుకున్నారు. అత్యధికంగా ఈనెల 11న 29 వేలకు పైగా వాహనాలు వెళ్లాయి. మంగళవారం బాగా రద్దీ ఉంటుందని భావించారు. అయితే రాత్రి 8 గంటల దాకా పరిశీలిస్తే 19 వేల పైచిలుకు వాహనాలే వచ్చాయని పోలీసు వర్గాలు తెలిపాయి.

ఏలూరు వైపు సాగుతున్న వాహనాలు

వాహనాల రద్దీ ఇలా..

| తేదీ | వాహనాల సంఖ్య |
|---|---|
| 9 | 18082 |
| 10 | 28455 |
| 11 | 29483 |
| 12 | 12384 |
| 13 | 19541 |

అన్నీ తెరిపిస్తే ఇబ్బంది అవుతుందని.. తొలుత అన్ని గేట్లను తెరవటానికి నిర్వాహకులు అంగీకరించలేదు. అన్నీ తెరిస్తే కంప్యూటర్లు, సిబ్బందిని పెట్టాలి. ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని మూడు గేట్ల నుంచే వాహన రాకపోకలు సాగించేవారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు వచ్చేవి. అయితే పండగ ముందు, తర్వాత ఈనెల 20 వరకు అన్ని గేట్లు తెరవాలని అన్నింటి వద్ద టోల్ రుసుములు స్వీకరించాలని ఎస్పీ ఆదేశించటంతో నిర్వాహకులకు తప్పలేదు. టోల్‌గేట్లకు ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే వాహనం వెళ్లిపోయేలా చర్యలు తీసుకున్నారు. గతంలో టోల్‌రుసుములు జమైనట్లు సమాచారం వచ్చే వరకు గేటు తెరిచేవారు కాదు. ప్రస్తుతం ఆ విధానానికి పోలీసులు స్వస్తి చెప్పించటంతో సవ్యంగా వాహనాలు కదులుతున్నాయని అధికారులు వివరించారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT
E-PROCUREMENT SHORT TENDER NOTICE
Nit No. SE/AE2/APEWIDC/65/2025-26, Dated: 13.01.2026 (3rd Call)
Downloading commencement on 20.01.2026 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for certain Civil Works in Eluru District with an Estimate cost Rs. 50.00 Lakhs.
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in. Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9703336838
Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జీఎస్టీ 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

# బంతి వేస్తే.. బుట్టలో పడాల్సిందే!

బాస్కెట్ బాల్‌లో ప్రతిభ చూపుతున్న చిన్నారులు

**ముసునూరు, న్యూస్‌టుడే:** వారంతా గ్రామీణ కుటుంబాలకు చెందిన వారు. క్రీడల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే తపనతో చదువులో రాణిస్తూ ఆటల్లో పతకాల వేట సాగిస్తున్నారు. తమకు ఇష్టమైన క్రీడలను ఎంచుకొని సాధన చేస్తున్నారు. పాఠశాలలో సరైన సౌకర్యాలు లేకున్నా ప్రధానోపాధ్యాయుడు పసుమర్తి రామకృష్ణారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు వాకా నాగరాజు ప్రోత్సాహంతో ముసునూరు మండలం రమణక్కపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు జాతీయ, రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరుస్తూ పతకాలు సాధిస్తున్నారు.

### క్రీడా కోటాలో ఉద్యోగం సాధిస్తా..

చిన్నతనం నుంచే బాస్కెట్ బాల్‌పై మక్కువ ఉండటంతో తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు. గతేడాది చిత్తూరు, నరసరావుపేట, రామచంద్రాపురంలో జరిగిన రాష్ట్రస్థాయిలో ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టులో పాల్గొని ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించడంలో కీలక పాత్ర పోషించా. డిసెంబర్‌లో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచా. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించడమే లక్ష్యం. **- జెస్సీ, రమణక్కపేట**

### పోలీసు అధికారినవుతా

బాస్కెట్‌బాల్ అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. నేను తొమ్మిదో తరగతి చదువుతున్నా. మాది వ్యవసాయ కుటుంబం. అక్టోబర్‌లో డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టు తరపున పాల్గొని ప్రతిభ కనబరిచా. మా పాఠశాలలో ఆటలు ఆడేందుకు మౌలిక వసతులు లేవు. బాస్కెట్ బాల్‌లో శిక్షణ కోసం ప్రతి రోజూ నూజివీడులో వెళ్తున్నాం. పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తే ఆటల్లో మరింత రాణించగలుతాం. భవిష్యత్తులో పోలీసు అధికారినవుతా. **- ఇందుప్రియ దేవెళ్ల**

### జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం

నేను తొమ్మిదో తరగతి చదువుతున్నా. మా పాఠశాల హెచ్.ఎం., వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రోత్సాహంతో పట్టుదలతో ఆడి విజయాలు సాధిస్తున్నా. జిల్లా, రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నా. జాతీయ స్థాయిలో రాణించేందుకు నిత్యం సాధన చేస్తున్నా. **-నాగ అంజలి**

## ఎరువులు ఇస్తున్నా విపక్షం విష ప్రచారం : మంత్రి

రైతులతో మాట్లాడుతున్న పార్థసారథి, చిత్రంలో డీఏవో హబీబ్ బాషా

**చాట్రాయి, న్యూస్‌టుడే:** రాష్ట్రంలో ఆలయాల్లో కార్యక్రమాలపై చేస్తున్న విష ప్రచారం తరహాలోనే రబీలో ఎరువులు సజావుగా పంపిణీ చేస్తున్నా పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారంటూ విపక్షం అటు భక్తులను, ఇటు రైతులను పక్కదోవ పట్టించేలా కూటమి పాలనపై విషం కక్కుతోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నరసింహారావుపాలెంలో యూరియా కొరతపై ఫిర్యాదు రావడంతో మంగళవారం ఆయన సంఘం వద్ద నేరుగా రైతులతో మాట్లాడారు. రబీలో ఎరువుల నిల్వలు, పంటల సాగుపై డీఏవో హబీబ్‌బాషాతో రైతుల సమక్షంలో సమీక్ష చేశారు. రబీలో సాగు చేసిన ప్రతి రైతుకు ఎరువులు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని.. ప్రస్తుతం ఇస్తున్నామని తెలిపారు. మార్చి చివరి వరకూ కొరత లేకుండా నిల్వలు ఉన్నాయని, రైతుల అవసరాల మేరకు ఎరువులు ఇస్తున్నా.. విపక్షం ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టిస్తోందని ఆరోపించారు. తెదేపా జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి, మండల అధ్యక్షుడు ఇజ్జగాని వెంకటేశ్వరరావు, త్రిసభ్య కమిటీ ఛైర్మన్ కట్టా దుర్గారావు, ఏవో బండారు శివశంకర్ రైతులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా సంప్రదాయ క్రీడోత్సవం

తాడు లాగుతున్న బాలికలు, మహిళలు

**ఏలూరు నగరం, న్యూస్‌టుడే:** స్థానిక అల్లూరి సీతారామరాజు క్రీడా మైదానంలో శాప్ ఆధ్వర్యాన మంగళవారం జిల్లా స్థాయి సంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహించారు. స్త్రీ, పురుషుల విభాగాల్లో తాడాట, తొక్కుడు బిళ్ల, కర్రసాము, ఏడు పెంకులాట, గాలిపటాలు ఎగురవేయడం తదితర పోటీలు జరిగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మందికి పైగా క్రీడాకారులు తరలివచ్చారు. అంతకుముందు శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విజేతలకు బహుమతులు జగదీశ్వరి, డీఎస్‌డీవో అజీజ్ తదితరులు బహుమతులు ప్రదానం చేశారు.

## నవదిన ప్రార్థనలు ప్రారంభం

**ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** ఈదర సహాయమాత మహోత్సవాల సందర్భంగా నవదిన ప్రార్థనలు మంగళవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్ర, తెలంగాణ రీజియన్ సుపీరియర్ రోబిన్, లాము జయరాజు ఉత్సవాల పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు దివ్య పూజాబలి నిర్వహించారు. కార్యక్రమంలో విచారణ గురువులు ప్రకాష్, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

## క్రికెట్‌కు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరంలో క్రికెట్‌ను మరింత ప్రోత్సహించడానికి అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ అన్నారు. డీఎన్నార్ కళాశాల ఆవరణలోని గన్నాబత్తుల క్రీడామైదానంలో మూడురోజులుగా జరిగిన 1980 రీయూనియన్ క్రికెట్ టోర్నమెంటు మంగళవారం ముగిసింది. యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ భీమవరంలో క్రికెట్ ఆడినరోజులు గుర్తుచేసుకున్నారు. బాల్యంలో క్రికెట్ ఆడిన క్రీడాకారులు నిర్వహించిన టోర్నీలో ఎమ్మెల్యేగా పాల్గొనడం ఆనందంగా ఉందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో డీఎస్‌రాజు లెవెన్ ట్రోఫీ అందుకుంది. ఈ మ్యాచ్‌లో ఆడిన భీమవరం రెండో పట్టణ సీఐ జి.కాళీచరణ్ అత్యధికంగా 72 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. వైజాగ్ క్రికెట్ స్టేడియం అధ్యక్షుడు పులపర్తి ప్రశాంత్, గ్రంధి చల్లారావు, డీఎస్‌రాజు, బీహెచ్ మంగేశ్, పులగం శేషు తదితరులు పాల్గొన్నారు.

సానా సతీష్, పాకా వెంకట సత్యనారాయణ నుంచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌ను అందుకుంటున్న కాళీచరణ్, చిత్రంలో నాయకర్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002
డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మా జోనల్ కార్యాలయం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచ్ నూజివీడు వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).
దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.
వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

| ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు | ఎన్‌పిఎ తేది 31.12.2020 | డిమాండ్ నోటీసు తేది 03-12-2025 |
|---|---|---|
| ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. NUZVDTF1904150002<br>1. గంటా వెంకట సూర్య నాగ శివ ప్రసాద్, తండ్రి: బాబురావు, వయస్సు 45 సంవత్సరాలు R/O హెచ్.నెం. 2-7, మొరసపూడి, నూజివీడు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్‌కోడ్ - 521111.<br>2. [illegible] - 521325. | రుణం మొత్తం రూ. 12,00,000/- [illegible] | మొత్తం బకాయి: రూ.36,60,283/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల అరవై వేల రెండు వందల ఎనభై మూడు [illegible]) [illegible] 03-12-2025 నాటికి |

శ్రీ గంటా వెంకట సూర్య నాగ శివ ప్రసాద్ గారికి చెందిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు: [illegible]
[illegible]
తేది: 03-12-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# వైకాపా కార్యకర్త వేధింపులతో మనస్తాపం

## పురుగు మందు తాగిన చౌక దుకాణం డీలర్ భర్త

**గోపాలపురం, పోలవరం, న్యూస్‌టుడే:** వైకాపా కార్యకర్త కావాలని వేధిస్తూ, బెదిరింపులకు పాల్పడుతుండడంతో తట్టుకోలేక పురుగు మందు తాగుతున్నట్లు సెల్ఫీ వీడియో తీసి ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం దొండపూడిలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. మండలంలోని దొండపూడికి షేక్ మున్నీషా బేగం రేషన్ దుకాణం(నంబరు 40) నడుపుతున్నారు. అదే గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త(గతంలో వాలంటీరు) కె.శ్రీను గతంలో మున్నీషా బేగం భర్త షేక్ మస్తాన్‌ను అప్పుగా రూ.10 వేలు, లేని పక్షంలో పది కిలోల పంచదార ఇవ్వాలని అడిగాడు. దానికి ఆయన అంగీకరించకపోవడంతో ఆ విషయం మనస్సులో పెట్టుకుని మూడు రోజుల కిందట ఓ మహిళను దుకాణానికి తీసుకొచ్చి రేషన్ బియ్యం ఇవ్వాలని అడిగాడు. ఆ సమయంలో తూకంలో అవకతవకలు జరుగుతున్నట్లు వీడియో చిత్రీకరించి సామాజిక మాధ్యంలో పెట్టాడు. అది కాస్తా వైరల్ కావడంతో మనస్తాపానికి గురైై తన తండ్రి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు మస్తాన్ కుమారుడు వలీ సాహెబ్ తెలిపారు. దీంతో ఆయనకు పోలవరం పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లామన్నారు. ఈ విషయం ఎస్సై పి.మనోహర్ వద్ద ప్రస్తావించగా దీనిపై తమకు ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం లేదన్నారు.

### బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

**వెన్‌కాబ్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.
**అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

## పీత.. చేప అధరహో..!

విక్రయానికి సిద్ధంగా పచ్చపీతలు

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** సంక్రాంతి సందర్భంగా జిల్లాలో ఇళ్లన్నీ దూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధు మిత్రులతో కళకళలాడుతున్నాయి. ఆయా కుటుంబాలు వారు అతిథులకు ఏ లోటు లేకుండా చూడటంతో పాటు ఈ ప్రాంత వంటకాలను వండి వడ్డించేందుకు ఆసక్తి చూపుతుంటారు. దీంతో పండుగకు ముందే పీతలు, చేపలకు డిమాండ్ పెరిగింది. రెండు రోజుల కిందట కిలో రూ.2వేలు పలికిన పచ్చపీతలను మంగళవారం రూ.2500కు విక్రయించారు. కిలో రూ.600 వరకు ఉన్న రెడ్‌బ్రిక్ (మండ) పీతల ధర కూడా రూ.వెయ్యికి చేరింది. సముద్రం, కాలువలు, ఉప్పుటేరుల్లో దొరికే పండుగప్ప చేపలను కిలో రూ.800కు విక్రయిస్తున్నారు.

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| లైట్ తీస్కో | సా॥ 5 - రా॥ 9 |
| సరదాగా కాసేపు | రా॥ 9 - రా॥ 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 12 - తె॥ 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU eClassifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE
HOUSE FOR SALE
G+1 HSC Sale Opp Bhimeswara Swamy Temple Bhimavaram, Mob: 9550523999 ground commercial space
న్యూ హౌస్ 232 sqy, E, 40 అ. రోడ్డు, జంగారెడ్డిగూడెం, సాయి బాలాజీ గ్రాండ్‌లో అమ్మకం. M: 9640879263

LAND FOR SALE
2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559
ఉంగుటూరు మండలం, నాచుగుంట గ్రామంలో 216 జాతీయ రహదారికి 1కి.మీ. దూరంలో రెండు బోరు బావులతో కూడిన 9.17 ఎకరాల వ్యవసాయ భూమి మొత్తముగా గాని, విడిగా గాని అమ్మకానికి కలదు. Cont: 7416587480

PLOT FOR SALE
భీమవరం, PP రోడ్, భారతీయ విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సెల్: 9392122526.
VJA బందర్ హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ప్లాట్స్ & 195గ॥ 2BHK, 67L నుండి సేల్. ✆ 95427 56666
RK Township వారి రాజమండ్రి వెంచర్లపై సంక్రాంతి Gold ఆఫర్ కలదు. వివరాలకు: బ్రాంచ్ మేనేజర్, Contact Cell: 99490 91197.
ఉంగుటూరు మండలం, నాచుగుంట విలేజ్‌లో గేటెడ్ కమ్యూనిటీ ఇండ్ల స్థలములు అమ్మకమునకు కలవు. Cont: 74165 87480.

JOBS
ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ నందు పాలకొల్లు, నరసాపురం ఏరియాలలో పనిచేయుటకు, సెక్యూరిటీ ఆఫీసర్, (Ex. సర్వీస్‌మేన్) సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, 8 గం॥ డ్యూటీ, PF, ESI కలదు. సంప్ర: 83096 50572, 74167 12755, 94937 85599.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.50 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

(c) eenadu

# ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

నిరసన తెలుపుతున్న కార్మికులు

## సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు డిమాండ్

**ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు డీఎన్ వీడీ ప్రసాద్, అధ్యక్షుడు ఎర్ర రాంబాబు డిమాండ్ చేశారు. స్థానిక పైవంతెన కూడలిలో మంగళవారం కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. ఆరేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. సంక్షేమ బోర్డులోని రూ.20 కోట్లను కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని కోరారు. నాయకులు ఎం.ఇస్సాక్, మాధవ, సత్యనారాయణ, కె.సంతోశ్, పరస శ్రీనివాస్, నాగు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి: డీఎస్పీ

ప్రారంభోత్సవంలో క్రీడాకారులు, నిర్వాహకులు

**ఏలూరు నగరం, న్యూస్‌టుడే:** యువత జూదాలు, వ్యసనాలకు దూరంగా ఉంటూ.. సంప్రదాయ క్రీడల్లో రాణించాలని డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ సూచించారు. స్థానిక అల్లూరి సీతారామరాజు క్రీడా మైదానంలో సారెల్ల విజయభాస్కర్ జ్ఞాపకార్థం మంగళవారం ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించారు. శ్రావణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కాసేపు ఫుట్‌బాల్ ఆడి పోటీలు ప్రారంభించారు. డీఎస్‌డీవో అజీజ్, సారెల్ల రామమోహనరావు, రాజేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

| | | | |
|---|---|---|---|
| ఏలూరు అర్బన్: | 80085 74486 | ఏలూరు టూటౌన్: | 80085 74487 |
| దెందులూరు: | 80085 74535 | పెదపాడు, పెదవేగి: | 80085 74483 |
| భీమడోలు: | 80085 74527 | నిడమర్రు గ్రామీణం: | 97040 21765 |
| ఉంగుటూరు: | 94939 90333 | గణపవరం: | 99480 66777 |

**నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే:** ? బావాయిపాలెం పేదల కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ విష పురుగులు, సర్పాలు ఇంట్లోకి వచ్చేస్తున్నాయి. చీకటి పడితే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నాం. **- వెంకన్న, స్థానికుడు**

✔ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తాం. వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం. **- విజయకుమారి, ఎంపీడీవో**

? క్రొవ్విడి మంచినీటి చెరువు సమీపంలో మురుగునీరు రోడ్డు పైకి చేరుతోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు పడుతున్నారు. **- శంకర్, స్థానికుడు**

✔ సమస్య నా దృష్టికి రాలేదు. మురుగు రహదారి పైకి రాకుండా చూస్తాం. **- స్వామి, ఈవోపీఆర్డీ**

## అడ్డుకుంటామని వారు.. అడ్డేవరని వీరు!

కోడి పందేలకు బరులు సిద్ధం

జాలిపూడిలో ఏర్పాటు చేసిన భారీ బరి

**చాటపర్రు(ఏలూరు గ్రామీణ), న్యూస్‌టుడే:** సంక్రాంతి నేపథ్యంలో కోడి పందేలు నిర్వహణకు బరులు సిద్ధమయ్యాయి. పందేలను అడ్డుకుంటామని పోలీసులు చెబుతుండగా- ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించి తీరుతామంటూ నిర్వాహకులు పేర్కొంటున్నారు. జిల్లా కేంద్రం ఏలూరు నగరంతో పాటు పెదవేగి, దెందులూరు, పెదపాడు మండలాల్లో కోడి పందేలు, జూదం, గుండాట తదితరాల నిర్వహణకు రంగం సిద్ధం చేశారు. ఏలూరు నగరం కొమడవోలు రోడ్డులో బరులు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి షామియానాలు వేశారు. వెంకటాపురం పరిధి మాదేపల్లి

### అక్కడక్కడా తొలగిస్తున్న పోలీసులు

రోడ్డు, జాలిపూడి, చాటపర్రులోనూ భారీ బరులు తీర్చిదిద్దారు.

**మూడ్రోజులపాటు..** పండగ సందర్భంగా మూడ్రోజులపాటు రాత్రింబవళ్లు తేడా లేకుండా కోడి పందేలు, జూదం నిర్వహణకు భారీ ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు. ఏలూరు గ్రామీణ మండలం గుడివాకలంక, ప్రత్తికోళ్లలంక, పైడిచింతపాడు, శ్రీపర్రులో పందేలకు వేళయ్యింది. శ్రీపర్రులో కోదండ రామాలయం వద్ద బరి ఏర్పాటుకు వేలం నిర్వహించగా.. రూ.60 వేలకు పాడారు. ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం గుండుగొలను, పూళ్ల, భీమడోలు, కురెళ్లగూడెం, పోలసానిపల్లి, అంబరుపేట గ్రామాల్లో పెద్దఎత్తున పందెగాళ్లు పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. రాజకీయ నాయకుల అండదండలతో ఎక్కడా వెనకాడకుండా పెద్ద మొత్తంలో నగదు ఖర్చు చేస్తున్నారు.

దెందులూరులో కోడి పందేలు, జూదం నిర్వహణకు ఏర్పాటు చేసిన బరులను తహసీల్దార్ సుమతి, ఎస్సై శివాజీ తమ సిబ్బందితో కలిసి మంగళవారం తొలగించారు. నిడమర్రు మండలం తోకలపల్లిలో తహసీల్దార్ బి.దుర్గాప్రసాద్, ఎస్సై రమేశ్ పర్యటించి టెంట్లు తొలగింపజేశారు. గణపవరం మండలం మొయ్యేరు, గణపవరం, అగ్రహార గోపవరం, కేశవరం, వరదరాజపురం, చినరామచంద్రపురం గ్రామాల్లో ఎస్సై ఏ.మణికుమార్ పర్యటించారు. బరులను మంగళవారం ధ్వంసం చేసి.. పొక్లెయిన్, ట్రాక్టర్లతో దున్నించారు.

గోడపత్రం ఆవిష్కరిస్తున్న మండలి విప్ హరిప్రసాద్, చిత్రంలో ఎమ్మెల్యే చంటి, ఆర్టీసీ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడు తదితరులు

## హేలాపురితో ఆత్మీయ అనుబంధం: పిడుగు

**ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** హేలాపురితో తనకు ఆత్మీయ అనుబంధముందని మండలి విప్ పిడుగు హరిప్రసాద్ అన్నారు. దక్షిణపు వీధిలోని గంగానమ్మను ఎమ్మెల్యే చంటి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడితో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం జాతర ప్రచార గోడ పత్రాలను ఆవిష్కరించారు. హరిప్రసాద్ మాట్లాడుతూ.. తాను దక్షిణపు వీధిలోనే పుట్టానని, అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## భోగిని సంతోషంగా చేసుకుందాం

**కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే:** భోగి పండగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు ఆకాంక్షించారు. కైకరంలో తెలుగు మహిళా సోషల్ మీడియా జిల్లా సమన్వయకర్త యగ్గిన శ్యామల, కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ చింతల వాసు ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. వీరాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై భోగి మంట వేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం లక్ష్మీ పూజ చేసి.. చిన్నారులకు భోగి పళ్లు పోశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భాజపా నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

భోగి మంటకు నమస్కరిస్తున్న వీరాంజనేయులు తదితరులు

## ఇంటింటికీ స్వచ్ఛ జలాలు: పత్సమట్ల

**నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే:** ఇంటింటికీ స్వచ్ఛ జలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా అడవికొలనులో రూ.80.90 లక్షలు, నిడమర్రులో రూ.138.6 లక్షలతో తాగునీటి కొత్త పైపులైన్ల పనులకు మంగళవారం ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి తొలి ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు. సర్పంచులు పాల వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, మైలవరపు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పూజ చేస్తున్న ధర్మరాజు

## సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి: చింతమనేని

**పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే:** సంక్రాంతి అంటే కోడి పందేలు, జూద క్రీడలని కొందరు వక్రీకరిస్తున్నారని, తెలుగు ప్రజల సంస్కృతీ సంప్రదాయాలకు పండగ ప్రతీకని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతన్నలకు అసలు సిసలైన సంక్రాంతి తెచ్చిందన్నారు. గంటల వ్యవధిలోనే ధాన్యం నగదు చెల్లిస్తూ.. వారి మోములో చిరునవ్వు తెచ్చిందన్నారు. అన్నదాత సుఖీభవ, రాజముద్ర ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసి వారి ఆత్మాభిమానం పెంచిందన్నారు. విజయరాయి, పెదవేగి సొసైటీల త్రిసభ్య కమిటీ ఛైర్మన్లు బొప్పన సుధాకర్, తాతా సత్యనారాయణ, తెదేపా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉప్పలపాటి రాంప్రసాద్, నియోజకవర్గ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

## పెద్దింట్లమ్మ కల్యాణోత్సవాలు ప్రారంభం

**నిడమర్రు, న్యూస్‌టుడే:** పెదనిండ్రకొలను- కొల్లేరు రోడ్‌లోని పెద్దింట్లమ్మ ఆలయంలో కల్యాణ ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మేళ వెంకటరామన్ దంపతులు గోకర్ణేశ్వర స్వామి, పెద్దింట్లమ్మకు నూతన వస్త్రాలు బహూకరించారు. అర్చకుడు వాడపల్లి హనుమంతాచార్యులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

## పండగ వేళ.. పల్లెలు కళకళ!

పెదవేగి: సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో..

ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో సంక్రాంతి పండగ కళ మొదలైంది. పెదవేగి మండలం దుగ్గిరాలలో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు. విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. నిడమర్రు మండలం చానమల్లి, క్రొవ్విడి, బావాయిపాలెంలో జనసేన మండలాధ్యక్షుడు నిమ్మల దొరబాబు ఆధ్వర్యాన సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పాల్గొని వేడుకలను ప్రారంభించారు. రంగవల్లుల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పెదవేగి మండలం దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పెదపాడు మండలం అప్పనవీడులోని ఆశాజ్యోతి మానసిక పాఠశాల విద్యార్థులకు కూటమి నాయకులు భోగిపళ్లు పోసి మిఠాయిలు అందజేశారు. విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఏలూరు అంబేడ్కర్‌నగర్, కబాడీగూడెం, ఎంఆర్‌సీ కాలనీ, భరత్ నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పిల్లలు సంప్రదాయ వేషధారణతో ఆకట్టుకున్నారు.

**- న్యూస్‌టుడే బృందం**

ఏలూరు: అంబేడ్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో..

## అమ్మలగన్న అమ్మ.. శతకోటి ప్రణామాలమ్మా!

**ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** నగరంలో గంగానమ్మ జాతర వైభవంగా కొనసాగుతోంది. పడమర, దక్షిణపు వీధుల్లోని అమ్మవార్లను భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ సతీ సమేతంగా దర్శించుకొని పూజలు చేశారు. మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

● పవరుపేట, దక్షిణపు, పడమర వీధుల్లోని గంగానమ్మను సినీ నటి శరణ్య దర్శించుకున్నారు. ఆదివారపు పేటలోని అమ్మవారి మేడ ఆవరణలో మహిళలు పెద్ద ఎత్తున సామూహిక కుంకుమ పూజలు చేశారు.

సారె తీసుకొస్తున్న సీతారామాంజనేయ చౌదరి దంపతులు

సామూహిక కుంకుమార్చనలో మహిళలు

## రోడ్డు నిర్మాణానికి నిధులు

**నిడమర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే:** పెదనిండ్రకొలను హరిజనపేట సమీప పేదల కాలనీకి మంచి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారు. 'దారుండి.. దారుణమండి!' శీర్షికన ఈ నెల 11న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి పాలకులు, అధికారులు స్పందించారు. మెటల్ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేయించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పంచాయతీ రాజ్ ఏఈ ప్రవీణ్ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రావణ్ కుమార్

## 300 కోడి కత్తులు స్వాధీనం

### తయారీదారుడి అరెస్టు

**గణపవరం, న్యూస్‌టుడే:** కోడి కత్తులు తయారీ చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్ వివరాలు వెల్లడించారు. చినరామచంద్రపురానికి చెందిన మూసినాని శివాజీ కూలి పనులు చేస్తుంటాడు. కులవృత్తి అయిన కత్తులు సాన పెడుతుంటాడు. సంక్రాంతి సందర్భంగా కోడి కత్తులకు గిరాకీ ఉండటంతో.. వాటిని తయారు చేయడం మొదలుపెట్టాడు. సమాచారం అందుకున్న నిడమర్రు సీఐ నక్కా రజినీ కుమార్, గణపవరం ఎస్సై ఏ.మణికుమార్ తమ సిబ్బందితో కలిసి శివాజీని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 300 సానబెట్టిన కత్తులు, 200 కత్తుల తయారీకి వినియోగించే లోహపు ముక్కలు, 16 హెచ్‌పీ సామర్థ్యమున్న విద్యుత్తు మోటార్ స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.

## పది కిలోల గంజాయి..

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** ఒడిశా నుంచి బెంగళూరుకు తరలిస్తున్న గంజాయిని చేబ్రోలు పోలీసులు పట్టుకున్నారు. నారాయణపురం వద్ద మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనాన్ని పరిశీలించగా.. అందులో సుమారు 10 కిలోలున్న గంజాయిని గుర్తించారు. ద్విచక్ర వాహనదారుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## నిడమర్రు ఎఫ్‌డీవో సస్పెన్షన్

**నిడమర్రు, న్యూస్‌టుడే:** మండల ఎఫ్‌డీవో టీవీ రవికుమార్‌ను సస్పెండ్ చేస్తూ మత్స్యశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అడవికొలనుకు చెందిన గంగుల సత్యనారాయణ ఫిర్యాదు మేరకు విచారించిన ఉన్నతాధికారులు.. రెండు నెలల కిందట నోటీసులిచ్చారు. ఆయన సమాధానం ఇవ్వకపోవడంతో సస్పెండ్ చేశారు.

## సమాచారమిద్దాం.. సాఫీగా వెళ్లొద్దాం!

ఎల్‌హెచ్‌ఎంఎస్‌తో ఇంటికి భద్రత

**భీమడోలు, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ వచ్చేసింది. ఇప్పటికే కొందరు సొంతూళ్లకు చేరుకోగా, నేడోరేపో మరికొందరు రానున్నారు. ఇదే అదనుగా దొంగలూ రెచ్చిపోయి అవకాశాలున్నాయి. తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడేందుకు మాటేసుకొని కాచుకొని ఉన్నారు. గత నెలలో భీమడోలు, పరిసర గ్రామాల్లో ఒకేరోజు మూడు చోరీలు జరిగాయి. ఊళ్లకెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ముందస్తు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు. అప్పుడే ఇంటికి భద్రత కల్పించగలమని చెబుతున్నారు.

● భీమడోలు మండలం పోలసానిపల్లిలో తాళం వేసిన ఓ ఇంట్లోకి డిసెంబరు 12వ తేదీ రాత్రి దొంగలు చొరబడ్డారు. అదే రోజు రాత్రి భీమడోలులోని మరో ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. మొత్తం తొమ్మిది కాసుల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు అపహరించుకెళ్లారు.

**దొంగలపాలు కాకుండా..** కష్టపడి రూపాయి, రూపాయి పోగు చేసుకొని దాచుకున్న కష్టార్జితం దొంగల పాలవ్వకుండా పోలీసులు ఎల్‌హెచ్‌ఎంఎస్(లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) విధానానికి శ్రీకారం చుట్టారు. ఈ వ్యవస్థతో తాళమేసి ఊళ్లకెళ్లిన ఇళ్లకు రక్షణ కల్పిస్తున్నారు. పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వడం ద్వారా వారు ఇంటి వద్ద ప్రత్యేక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరా యజమాని సెల్‌ఫోన్‌కు, కమాండ్ కంట్రోలుకు అనుసంధానిస్తారు. ఇది వైఫై ఆధారంగా పని చేస్తుంది. ఎవరైనా చోరీకి ప్రయత్నిస్తే.. వారి కదలికలను సెన్సార్లు ఉన్న కెమెరాలు రికార్డు చేస్తాయి.

● కురెళ్లగూడెంలో గత నెల 17వ తేదీ రాత్రి తాళం వేసిన ఇంటిని లక్ష్యం చేసుకున్న దొంగలు.. నగదు, నగలు దోచుకెళ్లారు.

**అప్రమత్తంగా ఉండాలి..** దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తాళం వేసి ఊరెళ్లే వారు పోలీసులకు సమాచారమివ్వాలి. సొంతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మరింత మంచిది. **- యు.జె.విల్సన్, సీఐ**

## నిబంధనలు అతిక్రమిస్తే కేసులు

'న్యూస్‌టుడే'తో ఎస్సై మాదల

**పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే:** 'సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు నిర్వహించడం.. జూదం, గుండాట ఆడటం చట్ట రీత్యా నేరం.. ఎవరైనా ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తాం' అని పెదవేగి ఎస్సై మాదల హరిప్రసాద్ హెచ్చరించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయన.. సంక్రాంతి కోడి పందేలపై 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

**హైకోర్టు ఆదేశాలతో..** రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశానుసారం కోడి పందేలకు ఎలాంటి అనుమతులు లేవు. సంప్రదాయం పేరుతో జూదం, గుండాట తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. పెదవేగి పోలీసుస్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన బరులను గుర్తించి ఇప్పటికే తొలగించాం. నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేశాం.

**అవగాహన కల్పిస్తున్నాం..** కొందరు అప్పులు తెచ్చి కోడి పందేలు కాస్తున్నారు. ఓడిపోయామన్న బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. యువకులు సరదాగా పందేలు కాస్తారు. కొన్నాళ్లకు అదే వ్యసనంగా మారుతుంది. రూ.లక్షలు పోగొట్టుకుంటూ.. వాటిని తీర్చే మార్గం లేక ప్రాణాలు తీసుకుంటున్నారు. అలాంటివి జరగకుండా గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం.

## ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి భూమి పూజ

**కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** రాజవరం ఆయుర్వేద వైద్యశాలకు ఎట్టకేలకు వసతి సమకూరనుంది. ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.30 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు పంచాయతీ అందించిన స్థలంలో సర్పంచి వై.చినతుక్కయ్య మంగళవారం భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సూదగాని సత్యనారాయణ, కోన కుమార్, రాజేశ్వరరావు, అనంతల శ్రీను, ఉప సర్పంచి అనంతల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. వైద్యశాలకు వసతి లేదన్న విషయమై 'వైద్యుడొచ్చారు.. ఆసుపత్రే లేదు' శీర్షికన గతేడాది జనవరి 29న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే.

## ఉపాధి చట్టం రక్షణకు పోరాటం

**ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పేదల ఉసురు పోసుకుంటోందని.. ఈ చట్టం రక్షణకు పోరాటాలకు సన్నద్ధం కావాలని వ్యకాసం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక అన్నే భవనంలో వ్యకాసం నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు తామా ముత్యాలమ్మ అధ్యక్షత వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాల్సింది పోయి రోజురోజుకూ తగ్గించడం తగదన్నారు. ఈ నిధుల్లోనూ రాష్ట్రాలపై భారం మోపడం తగదని ధ్వజమెత్తారు. నాయకులు ఎ.రవి, జీవరత్నం, వెంకట్రావు, మహంకాళిరావు, సీతామాధవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామకృష్ణ

## వ్యాధుల బారిన పడకుండా చర్యలు

**కైకరం(ఉంగుటూరు), న్యూస్‌టుడే:** ప్రజలు కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని మలేరియా సహాయాధికారి గోవిందరావు తెలిపారు. కైకరం సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో.. పూళ్ల పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యాన మంగళవారం దోమల నివారణ మందు పిచికారీ చేశారు. ఆరోగ్య విస్తరణాధికారి వైవీ లక్ష్మణరావు, వసతి గృహ పర్యవేక్షకుడు గణపతి పర్యవేక్షించారు.

**భీమడోలు:** పరిసరాల శుభ్రతతో ఆరోగ్యంగా జీవించవచ్చని మలేరియా సహాయాధికారి జె.గోవిందరావు అన్నారు. పూళ్లలో పీహెచ్‌సీ వైద్యాధికారులు, సబ్ యూనిట్ సిబ్బంది అవగాహన కల్పించారు. బాలిక వసతి గృహంలో దోమల నివారణకు రసాయనాలు పిచికారీ చేయించారు.

## తల్లిదండ్రులకు పిల్లల అప్పగింత

**ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:** రెండో పట్టణం తాపీమేస్త్రి కాలనీ ఏడో రోడ్డులో నివాసముంటున్న అన్నాచెల్లెళ్లు మంగళవారం ఆడుకుంటూ ఇంటి నుంచి బయటకెళ్లారు. దారి తెలియక తప్పిపోవడంతో.. తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే డయల్ 112 అత్యవసర నంబరుకు ఫోను చేసి సమాచారం అందించారు. డీఎస్పీ శ్రావణ్‌కుమార్, రెండో పట్టణ సీఐ అశోక్‌కుమార్ అప్రమత్తమయ్యారు. మూడు బృందాలు ఏర్పాటు చేసి కాలనీ పరిసరాల్లో గాలించారు. లంకపేట ప్రాంతంలో చిన్నారులను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు.

## ఆ ప్రతులు భోగి మంటల్లో వేయండి

**ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** రైతులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్తు సవరణ బిల్లు, వీబీజీ రామ్ జీ ఉపాధిహామీ, విత్తన చట్టాల ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేయాలని ఏపీ రైతు సంఘ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక అన్నేభవన్‌లో మంగళవారం సంఘ నాయకులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధాంశాలపై చర్చించి తీర్మానాలు ఆమోదించారు. నాయకులు శ్రీనివాసరావు, సీతారామయ్య పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, THOTAKURA SRINIVASARAJU S/o. Kondaraju, Resident of D.No. 7-160, Indian Gas Street, Pippara Ganapavaram Mandalam, Eluru District. A.P. 534197. have changed my Name from THOTAKURA SREENIVASA RAJU to THOTAKURA SRINIVASARAJU (NEW NAME) Hence forth I am being called as THOTAKURA SRINIVASARAJU (NEW NAME) for all purposes.


## కానుక.. తీయని వేడుక..!

ప్రజలు, అధికారులకు అందజేసిన ఎమ్మెల్యేలు

**పెదవేగి, నిడమర్రు- న్యూస్‌టుడే:** తెలుగింటి పెద్ద పండగ సంక్రాంతి సందర్భంగా.. దెందులూరు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలోని అధికారులందరికీ సంక్రాంతి కానుకలు అందజేశారు. నిడమర్రు మండలం పత్తేపురంలోని ఇంట్లో ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు మిఠాయిలు, పచ్చళ్లు తయారు చేయించారు. ఇందుకు 4 రోజులపాటు 25 మంది శ్రమించారు. ఒక్కో కిట్‌లో రూ.3 వేలు విలువైన మిక్స్‌డ్ విజిటబుల్స్, కోడి, రొయ్య, కొరమేను పచ్చళ్లు; పూత రేకులు, కజ్జికాయలు, అరిసెలు, గోరుమిటీలు, జంతికలు, గవ్వలు ఉంచారు.

● పెదవేగి మండలం దుగ్గిరాల విడిది కార్యాలయంలో మంగళవారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సుమారు 2 వేల మంది ప్రభుత్వ సిబ్బందికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సంక్రాంతి కానుకలు అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా గడిచిన ఏడాదిగా కుటుంబ సభ్యులను కోల్పోయిన 4 వేల కుటుంబాలకు చింతమనేని చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇంటింటికీ వెళ్లి అరిసెలు, చెక్కలు తదితరాలు వితరణ చేశారు.

### ఏలూరు సినిమాలు

| | |
|---|---|
| అంబిక డీలక్స్ | మన శంకర వరప్రసాద్ గారు |
| అంబిక మినీ | మన శంకర వరప్రసాద్ గారు |
| సాయి బాలాజీ | మన శంకర వరప్రసాద్ గారు |
| బాలాజీ | రాజాసాబ్ |
| సత్యనారాయణ 1 | మన శంకర వరప్రసాద్ గారు |
| సత్యనారాయణ 2 | అనగనగా ఒక రాజు |
| సత్యనారాయణ 3 | భర్త మహాశయులకు విజ్ఞప్తి |
| విజయలక్ష్మి వీమ్యాక్స్ 1 | మన శంకర వరప్రసాద్ గారు |
| విజయలక్ష్మి వీమ్యాక్స్ 2 | మన శంకర వరప్రసాద్ గారు |
| విజయలక్ష్మి వీమ్యాక్స్ 3 | అనగనగా ఒక రాజు |
| ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1 | భర్త మహాశయులకు విజ్ఞప్తి |
| ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2 | మన శంకర వరప్రసాద్ గారు |
| ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3 | అనగనగా ఒక రాజు |


## శ్రద్ధాంజలి

మా భవిష్యత్‌కు బంగారు బాటలు చూపిన పవిత్ర మూర్తి

శ్రీ యర్రగోగు మృత్యుంజయరావు గారి

మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: కమలాదేవి

కుమారుడు: యర్రగోగు భానుప్రకాష్ కోడలు: లక్ష్మీలలిత (కళ్యాణి యాడ్స్)

కుమార్తెలు: ఆవుల శకుంతలా రాణి అల్లుళ్ళు: దామోదర్

మాగాపు గీతా వాణి M.వీరాస్వామి నాయుడు

చల్లా వీర కళ్యాణి వెంకట సుబ్బారావు

మనుమలు, మనుమరాండ్రు:

శ్రీనాథ్, వరుణ్, శ్రీ మహాలక్ష్మీ రాజా, లలిత, హర్షిత, రిషిత



శ్రీ యర్రగోగు మృత్యుంజయరావు గారు

ఏలూరు

జననం: 19-03-1943, మరణం: 6-01-2026

ప్రొ॥ మూర్తి ఎంటర్‌ప్రైజస్: లూనా & కైనటిక్ హోండా షోరూమ్

పెదకార్యం: ది. 17-1-26, స్థిరవారం ఏలూరులో ఆర్.ఆర్.పేట, శంకర మఠం రోడ్డు, కళ్యాణి హైట్స్ నందు జరుపబడును. కావున తెలియజేయడమైనది.


(c) eenadu

# పోలవరం

•పోలవరం •చింతలపూడి

## ఆత్మీయ వేడుక.. ఆనంద గీతిక

**చింతలపూడి, న్యూస్‌టుడే:** ప్రగడవరం ఉన్నత పాఠశాలలో 2003-04లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో మంగళవారం సమావేశమయ్యారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. స్నేహితులంతా కలిసి ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ పాఠశాలలో గడిపిన క్షణాలను గుర్తుచేసుకున్నారు.

## విధిగా శిరస్త్రాణం ధరించాలి

**జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే:** ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించాలని ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని రద్దీ కూడళ్లు, పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించి నంబర్ ప్లేట్లు, సరైన ధ్రువపత్రాలు లేని 53 ద్విచక్రవాహనాలను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై కుటుంబరావు

## మద్ది క్షేత్రంలో పోటెత్తిన భక్తులు

**జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పోటెత్తారు. స్వామికి ప్రీతికరమైన తమలపాకులతో అష్టోత్తరం వంటి పూజాదికాలను ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళవారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.2,89,600 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.

## టెండర్ల ప్రక్రియ పూర్తి

**జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి దేవస్థానానికి సంబంధించి ఏప్రిల్ 1 నుంచి సంవత్సర కాలానికి పుష్పాలంకరణలు, కిరాణా, పూజా సామగ్రి సరఫరా నిమిత్తం టెండర్ల ప్రక్రియ మంగళవారం నిర్వహించినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు. టెండర్ల నిర్వహణ జంగారెడ్డిగూడెం పరిశీలకులు ఈవో శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగినట్లు ఆమె వెల్లడించారు.

## కాలమానిని అందజేత

**జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే:** జంగారెడ్డిగూడెం ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్‌కు ఏపీఎస్ఈబీ 327 ఐఎన్‌టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కాలమానిని, దైనందినిని యూనియన్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులకు ఈఈ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ డివిజన్ అధ్యక్షుడు చిన్నం శ్యాం, కార్యదర్శి మురళీ, ఏ మనోహర్, రాము, చందు, శ్రీనివాసరావు, రామరాజు, రామలక్ష్మి, పద్మ, కుమారి, రజనీ పాల్గొన్నారు.

## వెలుగునిస్తూ.. ఆదాయం తెచ్చిపెడుతూ..

పీఎం సూర్యఘర్ యోజనతో ఇంటింటా కాంతులు

**జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే:** పీఎం సూర్యఘర్ యోజన మధ్యతరగతి ప్రజలకు ఆదాయ వనరుగా మారనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుంటే ఇంటింటా సౌర కాంతులు వెలగనున్నాయి. దీంతో పాటు అదనంగా ఉత్పత్తయ్యే విద్యుత్తును గ్రిడ్‌కు విక్రయించి ఆదాయం కూడా పొందొచ్చు. ఇప్పటికే ఈ పథకంపై విద్యుత్తు శాఖాధికారులు అవగాహన కల్పిస్తున్నారు. చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల పరిధిలో సోలార్ రూఫ్ టాప్‌ల (సౌర పలకలు) ఏర్పాటుకు ప్రజలు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. జంగారెడ్డిగూడెం డివిజన్ వ్యాప్తంగా 5036 మంది దరఖాస్తు చేసుకోగా.. 1310 మందికి సౌర పలకలను ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

**డివిజన్‌లో వివరాలు**

| సబ్ డివిజన్ | దరఖాస్తులు | పూర్తయినవి |
|---|---|---|
| చింతలపూడి | 647 | 185 |
| జంగారెడ్డిగూడెం | 885 | 426 |
| జీలుగుమిల్లి | 574 | 35 |
| కామవరపుకోట | 1023 | 290 |
| పోలవరం | 1907 | 374 |

**దరఖాస్తు ఇలా..**

ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన గృహ వినియోగదారులకే వర్తిస్తుంది. దరఖాస్తు దారులు ముందుగా WWW.PMSURYAGHAR.GOV.IN/APEP DCL వెబ్‌సైట్ ద్వారా PMSURYAGHAR పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పోర్టల్‌లో సూచించిన విధంగా దరఖాస్తు నింపాలి. అలాగే అందులో నిక్షిప్తం చేసిన వివిధ రకాల సోలార్ రూఫ్ టాప్‌ల కంపెనీలను ఎంచుకోవాల్సి ఉంటుంది. ప్రక్రియ పూర్తయిన తరువాత సదరు కంపెనీ వాళ్లు లబ్ధిదారులను కలిసి వివరాలు వెల్లడిస్తారు.

**ఎంతైతే అవసరమో దానికే..**

ఇంటి అవసరాన్ని బట్టి సోలార్ రూఫ్ టాప్‌లను డాబాలపై ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. దీనికి రాయితీని కూడా ప్రభుత్వం అందిస్తోంది. 1కేవీ సౌర పలకలకు రూ.30వేలు, 2 కేవీకు రూ.60 వేలు, 3 కేవీకి రూ.78వేలు ప్రభుత్వ రాయితీ ఇస్తోంది. నెలవారీ వాడకం కన్నా అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్తు గ్రిడ్‌కు వెళ్తుంది. దానికి ఒక్కో యూనిట్‌కు రూ.2.09 చొప్పున లబ్ధిదారుడి ఖాతాలో జమచేస్తారు. అలాగే సౌర పలకల ఏర్పాటుకు బ్యాంకులు సైతం రుణాలు మంజూరు చేస్తున్నాయి. వీటిని వాయిదాల రూపంలో వినియోగదారుడు చెల్లించాల్సి ఉంటుంది. 'సామాన్యులకు పీఎం సూర్యఘర్ మంచి పథకం. లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి.' అని జంగారెడ్డిగూడెం ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలి: సీపీఎం

ధ్వంసమైన పంటను పరిశీలిస్తున్న బలరాం, నాయకులు

**బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** ఇనుమూరులో గిరిజనులపై దాడి చేసిన అటవీ అధికారులను తక్షణమే విధుల నుంచి తప్పించి చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బి.బలరాం కోరారు. ఇనుమూరు గ్రామాన్ని మంగళవారం ఆయన సందర్శించి బాధితులను పరామర్శించారు. జీలుగ దాడి జరిగిన ఘటనా స్థలి, ధ్వంసమైన మొక్కజొన్న పంటను పరిశీలించారు. జిల్లా కార్యదర్శి ఎ.రవి, మండల కార్యదర్శి టి.రామకృష్ణ, నాయకులు గుడెల్లి వెంకట్రావు, సిరిబత్తుల సీతారామయ్య, కారం ముత్యాలరావు, పోలోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సన్మార్గంతోనే ఉత్తమ భవిత: డీఎస్పీ

**బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** యువత సత్ప్రవర్తనతో సన్మార్గంలో నడుచుకోవడంతో ఉత్తమ భవితను సాధించుకోవాలని పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు సూచించారు. రెడ్డి గణపవరంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఆటల పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు యూత్ ప్రతినిధి జి.పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న వెంకటేశ్వరరావు

**పోలవరం:** ప్రజలు సంప్రదాయ క్రీడల వైపు దృష్టి సారించాలని డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పోలవరం ఏటిగట్టు సెంటర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

**వేలేరుపాడు గ్రామీణ:** ఎస్సై నవీన్‌కుమార్, కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక పోలీసుస్టేషన్ వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు జనసేన మండలాధ్యక్షుడు గణేశుల ఆదినారాయణ బహుమతులు అందజేశారు.

**కుక్కునూరు:** స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. మొదటి బహుమతి లచ్చిగూడెం టీం గెలుచుకుంది. వారికి అప్పలరాజు సహకారంతో రూ.15 వేల నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన బూరుగువాయి టీంకు జనసేన నాయకుడు యుగంధర్ సహకారంతో రూ.10వేలు అందజేశారు. మూడో బహుమతి వంజంవారిగుంపు టీంకు దక్కగా, పులిశ్రీను సహకారంతో వారికి రూ.5వేలు అందజేశారు. సీఐ రమేష్‌బాబు, ఎస్సై రాజారెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉప సర్పంచి పిచ్చుక రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి భూమి పూజ

**కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** రాజవరం ఆయుర్వేద వైద్యశాలకు ఎట్టకేలకు వసతి సమకూరనుంది. ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.30 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు పంచాయతీ అందించిన స్థలంలో సర్పంచి వై.చినతుక్కయ్య మంగళవారం భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సూదగాని సత్యనారాయణ, కోన కుమార్, రాజేశ్వరరావు, అనంతల శ్రీను, ఉప సర్పంచి అనంతల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. వైద్యశాలకు వసతి లేదన్న విషయమై 'వైద్యుడొచ్చారు.. ఆసుపత్రే లేదు' శీర్షికన గతేడాది జనవరి 29న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే.

## ఆట స్థలం అభివృద్ధికి కృషి

విజేతలకు జ్ఞాపిక అందజేస్తున్న బొరగం, జగదీశ్వరి

**పోలవరం, న్యూస్‌టుడే:** పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెనుక భాగంలోని విశాలమైన ఆట స్థలం వచ్చే సంవత్సరానికి క్రీడలకు ఉపయోగ పడేలా అభివృద్ధి చేస్తానని స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. సంక్రాంతి పండగ పురస్కరించుకుని స్థానిక యువకులు, పోలీసుల సహకారంతో నాలుగు రోజుల పాటు పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. చివరి రోజైన మంగళవారం ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి డైరెక్టర్ ప్రథమ విజేతకు రూ.20 వేలు, ద్వితీయ స్థానం సాధించిన జట్టుకు రూ.10 వేలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. బొరగం మాట్లాడుతూ.. సంక్రాంతి పురస్కరించుకుని స్థానిక యువత టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎస్సై పవన్‌కుమార్ ఉత్తమ ఆటగాళ్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

**పోలవరం, న్యూస్‌టుడే:** కొత్తపట్టిసీమ గ్రామానికి చెందిన కోళ్లపెల్లి సత్యవతి అనారోగ్యంతో ఇబ్బంది పడటంతో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ.72,692 చెక్కును మంగళవారం ఆమెకు అందజేసినట్లు ఐటీడీపీ మండల అధ్యక్షుడు కోడి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు పి.వెంకట్రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పతివాడ శ్రీనివాస్, పట్టిసీమ ఆలయ కమిటీ సభ్యుడు దోకల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'పురపాలిక ప్రగతిపై వైకాపా తప్పుడు ప్రచారం'

సమావేశమైన కూటమి నాయకులు

**జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే:** జంగారెడ్డిగూడెం పురపాలక సంఘంలో అభివృద్ధి విషయంలో వైకాపా తప్పుడు ప్రచారాలు చేస్తోందని కూటమి నాయకులు ఆరోపించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో కొండ్రెడ్డి కిశోర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రం నిధులు, పురపాలక సంఘం ఆదాయంతో రోడ్లు, పీహెచ్‌సీ నిర్మాణం చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పురపాలక సంఘం పరిధిలో ప్రతి దానికి ఓ రేటు పెట్టి వైకాపా నాయకులు అవినీతికి పాల్పడిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని విమర్శించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కరుటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి, కొప్పాక శ్రీనివాసరావు, తాటికొండ సుధాకర్, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి బైండోవర్

**బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ పురస్కరించుకుని జూదాలు జరగకుండా అరికట్టేందుకు ముందస్తుగా అయిదుగుర్ని పోలీసులు మంగళవారం బైండోవర్ చేశారు. వీరిని తహసీల్దారు పీవీ చలపతిరావు ముందు హాజరుపరిచారు.

**జంగారెడ్డిగూడెం పట్టణం:** జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో 20 మందిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్ స్లీవజోజి ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు.

## జూదాలు నిర్వహిస్తే చర్యలు

**జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), చింతలపూడి, టి.నరసాపురం, న్యూస్‌టుడే:** ఎవరైనా కోడి పందేలు, జూదాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జీలుగుమిల్లి ఇన్‌ఛార్జి తహసీల్దారు ఉదయ్‌భాస్కర్, చింతలపూడి సీఐ క్రాంతికుమార్, టి.నరసాపురం ఎంపీడీవో మనికుమారి, తహసీల్దార్ సత్యసాయిబాబా, ఎస్సై జయబాబు హెచ్చరించారు.

## కుడి కాలువ పక్కనే గ్రావెల్ తవ్వకాలు

**పోలవరం, న్యూస్‌టుడే:** ప్రాజెక్టు కుడి కాలువ పనుల కోసం గతంలో కొండను తవ్వి పక్కనే ఎత్తుగా గుట్టలు వేశారు. ఆది కాస్తా మరో కొండగా మారింది. అందులోనే గ్రావెల్ తవ్వకాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మండలంలోని ఇటుకలకోట గ్రామానికి కూతవేటు దూరంలోని గ్రావెల్‌ను ప్రభుత్వ, ప్రైవేటు పనుల కోసం తరలిస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. కుడి కాలువ గట్టు వెంబడి పెరుగుతున్న చెట్ల నరికివేత, మట్టి, గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నా.. అధికారులెవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

## ఇళ్లొదిలి వెళ్తున్నారా.. ఇలా చేయండి

**చిన్నపాటి జాగ్రత్తలతో భద్రం**

**జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే:** సంక్రాంతి సెలవుల నేపథ్యంలో స్వగ్రామాలు, విహారయాత్రలు, పుణ్య క్షేత్రాలకు ఇంటిల్లిపాది పయనమవుతుంటారు. అయితే తాళాలు వేసి ఇళ్లను వదిలి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పోలీసులు వెల్లడిస్తున్నారు. జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని జంగారెడ్డిగూడెం, చింతలపూడి పట్టణాలతో పాటు పలు గ్రామాల్లో తాళం వేసిన ఇళ్లను దొంగలు ఎంచుకుని ఏటా చోరీలకు పాల్పడుతూ.. ఇంట్లో బంగారం, వెండి ఇతర విలువైన వస్తువులను కాజేస్తున్నారు. అయితే పండక్కు ఊరెళ్తున్న సమయాల్లో కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఇంటి దొంగతనాలను అరికట్టవచ్చని ఏఎస్పీ సుస్మిత అన్నారు. ఆమె 'న్యూస్‌టుడే'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత

**సూచనలు ఇవీ..**

- సాంకేతికతో కూడిన అత్యాధునిక లాకింగ్ వ్యవస్థను ఇంటి ప్రధాన ద్వారానికి అమర్చుకోవాలి. ముఖం, వేలిముద్రలతో కూడిన లాకింగ్ వ్యవస్థ ఉంటే మరీ మంచిది.
- ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు విధిగా అమర్చుకోవాలి. వీటి ద్వారా ఇంట్లో లేని సమయంలో చరవాణుల్లో ఆన్‌లైన్‌లో వీడియోను తరచూ చూస్తుండాలి.
- ఇంట్లో విలువైన బంగారం, వెండి వస్తువులతో పాటు నగదు ఉంచడం శ్రేయస్కరం కాదు. వాటిని బ్యాంకు లాకర్లలో భద్ర పరుచుకోండి.
- రాత్రి వేళల్లో ఇంటి ఆవరణ చీకటిగా ఉంచకుండా ఓ లైటు వెలిగేలా చూడాలి.
- ఇల్లు వదిలి వెళ్లేటప్పుడు 100 నంబరుకు గానీ లేక సమీప పోలీస్‌స్టేషన్‌కు కాని సమాచారం అందించాలి.
- ఇంటి పక్కన నివాసం ఉండే వారికి లేదా బంధువులకు ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పడం మంచిది.

**ప్రత్యేక చర్యలు**

'జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. రాత్రివేళల్లో బీట్లు పెంచి పోలీసుల గస్తీ పెంచుతాం. ఇళ్లు వదిలి వెళ్లే వాళ్లు అప్రమత్తంగా ఉండాలి. ఊరెళ్లేటప్పుడు మాకు సమాచారం అందించాలి.' అని ఏఎస్పీ సుస్మిత తెలిపారు.

## సీపీఐ శతాబ్ది వేడుకల విజయవంతానికి పిలుపు

**కామవరపుకోట, న్యూస్‌టుడే:** ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న శతాబ్ది వేడుకలను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు పిలుపునిచ్చారు. మంగళవారం కామవరపుకోట చౌతనా సెంటరులో వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నేతలు శ్రీనివాసరావు, స్వామిదాసు, రాములమ్మ తదితరులు ప్రసంగించారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**జంగారెడ్డిగూడెం బ్రాంచ్ (02733)**
సౌభాగ్య థియేటర్ దగ్గర, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-534447

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(1) మరియు 8(2) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగారెడ్డిగూడెం బ్రాంచ్, ఏలూరు జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి తేది 15.10.2025 నాటికి **రూ. 41,47,776.00 (అక్షరాల నలభై ఒక్క లక్ష నలభై ఏడు వేల ఏడు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) (ఎడ్యుకేషన్ లోన్ అకౌంట్ నెం. 41231046083 & కెసిసి అకౌంట్ నెం. 35005168981)** + తేది 15.10.2025 నుండి ఒప్పందపు రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా 1వ ఋణగ్రహీత: శ్రీ వంకా వెంకటేశ్వరరావు, తండ్రి: వి. వసంతరావు, డోర్ నెం. 12-2-242/6, ఫ్లాట్ నెం. ఎఫ్-03, మొదటి అంతస్తు, గాయత్రి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, కెయల్‌ఎస్ రాజు వీధి, రాజుల కాలనీ, జంగారెడ్డిగూడెం గ్రామం & మండలం, ఏలూరు జిల్లా, 2వ ఋణగ్రహీత: శ్రీ వంకా సాయి సత్య పవన్ పండు, తండ్రి: వి. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 12-2-242/6, ఫ్లాట్ నెం. ఎఫ్-03, మొదటి అంతస్తు, గాయత్రి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, కెయల్‌ఎస్ రాజు వీధి, రాజుల కాలనీ, జంగారెడ్డిగూడెం గ్రామం & మండలం, ఏలూరు జిల్లా వారిని కోరుతూ సదరు చట్టం నందలి సెక్షన్ 13(2) ప్రకారం **తేది.14.10.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **08.01.2026న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/హామీదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా తేది 14.10.2025 నాటికి **రూ. 41,47,776.00 (అక్షరాల నలభై ఒక్క లక్ష నలభై ఏడు వేల ఏడు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)** + తేది 15.10.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగారెడ్డిగూడెం బ్రాంచ్, ఏలూరు జిల్లా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించవలసినదిగా శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**
పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం సబ్-డి, జంగారెడ్డిగూడెం గ్రామం & మండలం, వినాయక ఆలయం దగ్గర, కొత్త డోర్ నెం. 11-2-5 (పాత డోర్ నెం. 16-156), ఆర్.యస్.నెం. 447/1 నందు 252 చ॥గ॥ల విస్తీర్ణంలో ఖాళీగా ఉన్న నివాస స్థలం శ్రీ వంకా వెంకటేశ్వరరావు, తండ్రి: వి. వసంతరావు (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 385/2011, తేది: 19.01.2011) గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** 48 అ॥ - వంకా రోజా యొక్క స్థలం, **దక్షిణం:** 36 అ॥ - పంచాయతీ రహదారి, **పడమర:** 75 అ॥ - 1 గజం వెడల్పు దారి, **ఉత్తరం:** 38 అ॥ - అద్దంకి పెద వీరభద్రయ్య యొక్క స్థలం.

తేది : 08.01.2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: జంగారెడ్డిగూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## సంప్రదాయాలకు చిహ్నంగా సంక్రాంతి సంబరాలు

**కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** గ్రామాల్లో సంప్రదాయాలకు చిహ్నంగా సంక్రాంతి సంబరాలు నిలుస్తాయని ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ అన్నారు. రామానుజపురంలో సర్పంచి అడపా నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగి మంటలను వెలిగించి సంబరాలను ఎంపీడీవో ప్రారంభించారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**కొయ్యలగూడెం, న్యూస్‌టుడే:** ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందినట్లు ఎస్సై వి.చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నల్లజర్ల మండలం పోతవరానికి చెందిన జాలాది రాకేశ్(19) ఈ నెల 9న చెల్లి, సోదరుడితో కలిసి ద్విచక్ర వాహనంపై జంగారెడ్డిగూడెం నుంచి వస్తూ ఆరిపాటి దిబ్బలు సమీపంలో ఆగి ఉన్న ఐషర్ వ్యానును వెనుక నుంచి ఢీకొట్టారు. ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా రాజమహేంద్రవరం తీసుకువెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం రాకేశ్‌ను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా.. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

## కుమార్తె మృతికి కారకులపై చర్యలు కోరుతూ ఫిర్యాదు

**పోలవరం, న్యూస్‌టుడే:** కుమార్తె మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. కోయనాగంపాలెం గ్రామానికి చెందిన సవలం బేబిశాంతి (30) జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తూ అక్కడే అద్దెకు ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఆమె ఒంట్లో బాగో లేదంటూ గత నెల 26న ఇంటికి రావడంతో పలు ఆసుపత్రులకు తీసుకెళ్లారు. అప్పటికే ఆమె తొమ్మిది నెలల గర్భిణి అని, రెండు వారాల కిందటే కడుపులో బిడ్డ మృతి చెందినట్లు గుర్తించారు. ఆరోగ్యం క్షీణించడంతో బేబిశాంతి మరణించారు. దానిపై ఆమె తండ్రి సవలం బాలరాజు కుమార్తె గర్భవతి అవడానికి కారకుడైన వ్యక్తి గురించి విచారణ జరిపి న్యాయం చేయాలంటూ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

## ఇక్కడ సిద్ధం.. అక్కడ ధ్వంసం

**కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** కోడి పందేల నిర్వహణకు పందెంరాయుళ్లు సన్నద్ధమవుతున్నారు. మండలంలో గవరవరం, రాజవరం, యర్రంపేట, పొంగుటూరు, బయ్యనగూడెం, రామానుజపురం, అచ్యుతాపురం తదితర ప్రాంతాల్లో పందేల బరులు సిద్ధమవుతున్నాయి. బయ్యనగూడెంలో పెద్దఎత్తున టెంట్లు, వేదికలతో అట్టహాసంగా బరులు ఏర్పాటు చేస్తున్నారు.

బయ్యనగూడెంలో సిద్ధమవుతూ..

**కుక్కునూరు, న్యూస్‌టుడే:** కుక్కునూరు, వేలేరులలో ఏర్పాటు చేసిన కోడి పందేల బరులను రెవెన్యూ, పోలీసు శాఖలు మంగళవారం ధ్వంసం చేశాయి. తహసీల్దార్ రమేష్‌బాబు, ఎస్సై రాజారెడ్డి ఆధ్వర్యంలో దాడులు చేసి, బరులను ట్రాక్టర్లతో దున్నించారు. అయితే అధికారుల చర్యలకు నిర్వాహకులు బెదరడం లేదు. పందేలు బుధవారం ఉదయం 8 గంటలకు ప్రారంభించేందుకు అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ధ్వంసం చేసిన బరులను పొద్దుపోయాక నిర్వాహకులు మళ్లీ యథావిధిగా సిద్ధం చేయడం ప్రారంభించారు. కుక్కునూరు, వేలేరు, శ్రీధర గ్రామాల్లో భారీ స్థాయిలో బరులు ఏర్పాటు చేయగా, దాచారం, చీరవల్లి తదితర గ్రామాల్లో చిన్నస్థాయిలో బరులు సిద్ధం చేస్తున్నారు.

కుక్కునూరు: ట్రాక్టర్లతో బరిని దున్నిస్తున్న అధికారులు

## ముగిసిన బాక్స్ క్రికెట్ టోర్నమెంట్

**ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లిలో జరుగుతున్న బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి మొత్తం 10 జట్లు తలబడ్డాయి. చివరి రోజు జరిగిన ఫైనల్స్‌లో జీఎన్‌పీ సూపర్‌కింగ్స్ జట్టు మీద రాయల్ స్క్వాడ్ జట్టు విజయం సాధించింది. విన్నర్‌గా నిలిచిన రాయల్ స్క్వాడ్ జట్టుకు తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు చాట్రాది శ్రీను రూ.10వేలు బహుమతి, రన్నర్‌గా నిలిచిన జీఎన్‌పీ సూపర్ కింగ్స్ జట్టుకు స్థానిక సొసైటీ ఛైర్మన్ సాయి సుధాకర్ రూ.6వేలు అందజేసినట్లు నిర్వాహకులు అశోక్ కుమార్, శ్యామ్ తెలిపారు. దుక్కిపాటి చరణ్, తూంపాటి జశ్వంత్, ములకలేటి రాజు, కేసిరెడ్డి శ్రీను, పెద్దిరెడ్డి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

విజేతగా నిలిచిన రాయల్ స్క్వాడ్ జట్టు

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**కొయ్యలగూడెం, న్యూస్‌టుడే:** కొయ్యలగూడెంలోని వృద్ధాశ్రమంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మాదేటి సత్యనారాయణ మాట్లాడుతూ పేదలకు అండగా ఉండటమే నిజమైన సేవని పేర్కొన్నారు.

## జూదరుల అరెస్టు

**ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** హనుమాన్‌గూడెంలో జూద స్థావరంపై దాడి చేసి ముగ్గుర్ని అరెస్టు చేసినట్లు ఎస్సై సుధీర్ తెలిపారు.

**జంగారెడ్డిగూడెం పట్టణం:** జంగారెడ్డిగూడెం పట్టణం సుబ్బంపేటలో నిర్వహిస్తున్న జూద స్థావరంపై దాడి చేసి అయిదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు.

## బస్సు రావాలని.. బాధలు పోవాలని..

**వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే:** ఎద్దువాగు వంతెన వద్ద గతేడాది సంభవించిన వరదలకు అంచున ఉన్న మట్టి కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. ఎనిమిది నెలలుగా 18 గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం నిలిచిపోయింది. దీంతో ప్రజలు కాలినడకన బోళ్లపల్లి చేరుకుని మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తున్నారు. సమస్య తెలుసుకున్న కట్కూరు శ్రీఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త బాలస్వామి.. వంతెన ఇరువైపులా ఉన్న రహదారిని సొంత ఖర్చులతో అంచున మట్టి పోయించి యంత్రంతో చదును చేయించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఎద్దువాగు వద్ద దారిని బాగు చేస్తున్న పొక్లెయిన్

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

## భూసార పరీక్ష కార్డుల పంపిణీ

రైతుకు కార్డు అందజేస్తున్న ఏడీఏ వెంకటమణి

**మండవల్లి, న్యూస్‌టుడే:** భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం ఎంతో ఉత్తమమని ఏడీఏ వెంకటమణి పేర్కొన్నారు. మండలంలోని పెరికెగూడెంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భూసార పరీక్ష ఫలితాల కార్డులను పంపిణీ చేశారు. మినుము మొక్కలు వేరు కుళ్లు తెగులుతో చనిపోతున్నాయని తెలిపారు. రైతులంతా కర్బండిమం లీటరు నీటికి ఒక గ్రాము కలిపి మొదళ్ల చుట్టూ భూమి తడిసేలా పిచికారీ చేయాలని సూచించారు. ఏవో శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షుడు ఎలికే రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వేణుగోపాల స్వామి వార్షికోత్సవం

**ఆచవరం(కైకలూరు), న్యూస్‌టుడే:** ఆచవరం వేణుగోపాల స్వామి దేవస్థానం 97వ వార్షిక మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి విశేష పూజలు నిర్వహించి కల్యాణం జరిపారు. గ్రామస్థులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు.

## మేమున్నాం.. మీకు తోడుగా 10 AM to 1 PM

| | |
|---|---|
| నూజివీడు :80085 74698 | ఆగిరిపల్లి: 9121229090 |
| ముసునూరు:93983 81268 | చాట్రాయి: 8008574700 |
| కైకలూరు :73060 88555 | మండవల్లి: 8106099008 |
| కలిదిండి :90594 84862 | ముదినేపల్లి: 8008574693 |

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** ? పల్లెర్లమూడిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కొత్త దారి ఎత్తుగా పాతది పల్లంగా ఉండటంతో వర్షం పడిన ప్రతిసారి మురుగు నీరు రహదారిపైకి వస్తోంది. మురుగు కాల్వ నిర్మించాలి. -కృపారావు, పల్లెర్లమూడి

✔ చర్యలు తీసుకుంటాం. -సీహెచ్.రఘువేంద్రరావ్, ఎంపీడీవో, నూజివీడు

**ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** ? చిన్న ఆగిరిపల్లిలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగు నీరు రహదారిపైకి వస్తోంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -రమేశ్‌బాబు, చిన్నఆగిరిపల్లి

✔ చర్యలు చేపడతాం. -జి.ఆనంద్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో

? తోటపల్లి నుంచి గొల్లనపల్లికి వెళ్లే రహదారిలో రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా తారు వేయకుండా వదిలేశారు. రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. - రవి, తోటపల్లి

✔ చర్యలు తీసుకుంటాం. -సీహెచ్ బాబూరావు, ర.భ.శాఖ డీఈ

? వట్టిగుడిపాడు-పోసానపల్లి గ్రామాల మధ్యలో రహదారి గుంతలతో అధ్వానంగా ఉంది. ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. సమస్యను పరిష్కరించగలరు. -రాంబాబు

✔ త్వరలో రహదారికి మరమ్మతులు నిర్వహిస్తాం. -సీహెచ్ బాబూరావు, ర.భ.శాఖ డీఈ

# అసంపూర్తి భవనాలు.. అవస్థలకు నిలయాలు

నూజివీడు, న్యూస్‌టుడే

ప్రజల చెంతకే సంక్షేమ ఫలాలు అందిస్తామంటూ గత వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్వహణ గాలికొదిలేయడంతో అస్తవ్యస్తంగా తయారైంది. రైతు భరోసా, పాల శీతలీకరణ, గ్రామ ఆరోగ్య కేంద్రాలు, డిజిటల్ గ్రంథాలయాలకు నూతన భవనాలు నిర్మిస్తామని అప్పటి సీఎం జగన్ చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయి. ప్రస్తుతం అవి అసంపూర్తిగా కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వమైనా చొరవ తీసుకుని భవనాలు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చిన్న ఆగిరిపల్లిలో నిలిచిపోయిన రైతు సేవా కేంద్ర భవనం

**పనుల నిలిపివేత**

నిర్మాణాలు చేపట్టిన గుత్తేదారులకు బిల్లులు సక్రమంగా చెల్లించకపోవడంతో పనులు మధ్యలో నిలిపివేశారు. దీంతో ఆయా గ్రామాల్లో భవనాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి.

**వసతులు లేక ఇక్కట్లు**

భవనాల నిర్మాణం పూర్తి కాకపోవడంతో పాత పంచాయతీ కార్యాలయాలు, అద్దె భవనాల్లో ఇరుకైన గదుల్లో సిబ్బంది విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఆయా భవనాల్లో మరుగుదొడ్లు, తాగునీటి వసతులు లేక అవస్థలు పడుతున్నారు. రికార్డుల భద్రతకు చోటు లేకుండా పోయిందని వాపోతున్నారు.

నియోజకవర్గ సమాచారం

| భవనాలు | మంజూరైనవి | పూర్తయినవి | పూర్తికానివి |
|---|---|---|---|
| సచివాలయాలు | 75 | 45 | 30 |
| రైతు సేవా కేంద్రాలు | 77 | 37 | 40 |
| హెల్త్ అండ్ వెలనెస్ సెంటర్లు | 66 | 13 | 53 |

**త్వరలో పూర్తికి చర్యలు**

నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాల జాబితాను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరు కాగానే పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడతాం. -కమల్ కిశోర్, పీఆర్ డీఈ, నూజివీడు

## తెల్ల చేపలకు ప్రత్యామ్నాయం తప్పనిసరి

**కలిదిండి, న్యూస్‌టుడే:** రానున్న రోజుల్లో తెల్ల చేపలకు ప్రత్యామ్నాయ చేపల పెంపకం తప్పనిసరి అని మత్స్యశాఖ జిల్లా అధికారి బి.రాజేశ్ కుమార్, వెంకటరామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ ఎ.దేవీవరప్రసాద్‌రెడ్డి అన్నారు. 'ఈనాడు - మీ తోడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్ ఇన్ కార్యక్రమం'లో భాగంగా కొరమీను, పండుగప్ప, పీతల పెంపకంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు.

రైతులతో మాట్లాడుతున్న మత్స్యశాఖ అధికారులు

? ఎకరం విస్తీర్ణంలో చేపల సాగు చేస్తున్నా. దీనితో పాటు పీతల పెంపకం చేయొచ్చా - పి.శ్రీదేవి, కలిదిండి

» చేపల పెంపకంతో పాటు సిమెంట్ తొట్లలో పీతలు పెంచుకోవచ్చు. ఎకరాకు 200 కిలోల పిల్లలు వేసుకుంటే పట్టుబడి సమయానికి 200 కిలోలు వస్తాయి. దీని వల్ల అదనంగా ఎకరాకు రూ.40-50 వేల ఆదాయం వస్తుంది.

? పండుగప్పలో సీడుకు రాయితీ ఉందా? -ఎం.శేషగిరిరావు, కలిదిండి

» ప్రస్తుతం అలాంటి అవకాశం లేదు.

? కొరమీను సాగు పద్ధతులు ఏ విధంగా ఉంటాయి? - సూర్యనారాయణ, ముదినేపల్లి

» పాక్షిక సాంద్రత, అధిక సాంద్రత పద్ధతుల ద్వారా కొరమీను సాగు చేయొచ్చు. పాక్షిక సాంద్రతలో 10-20 వేలు, అధిక సాంద్రతలో 20-30 వేల వరకు పిల్లలు వేయవచ్చు. నాటిన 40 శాతం, బయోఫ్లాక్ 80 శాతం పిల్ల బతుకుతుంది.

? కొరమీను పెంపకంపై కలిదిండి ప్రాంతంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం సాధ్యమవుతుందా? -షేక్ అలీఅహ్మద్, కొండంగి, కలిదిండి మండలం

» జనవరి నెలాఖరున కలిదిండిలో రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటాం.

? పీతల సాగు విధానం వివరించండి. -నారాయణ, కైకలూరు

» పచ్చ పీతలు, మండ పీతలు ఉంటాయి. 50-100 గ్రాములున్న పీతలు ఎకరాకు 1,000- 1,500 వరకు వేసుకోవచ్చు. పంట కాలం 6- 8 నెలలు. 500 గ్రాముల వరకు పెరుగుతుంది. సుమారు కిలో ధర రూ. 400- 600 వరకు ఉంటుంది.

## పౌర హక్కుల పరిరక్షణకు కృషి

మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ వినూత్న, డీఎస్పీ ప్రసాద్, ఏఎస్‌డబ్ల్యూవో శ్రీనివాసరావు

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** పౌర హక్కుల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న అన్నారు. మంగళవారం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ రైట్స్ డే సమావేశాలు అన్ని మండలాల్లో తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రసాద్, ఏఎస్‌డబ్ల్యూవో శ్రీనివాసరావు, డివిజన్ పరిధిలోని ఎంపీడీవోలు, తహసీల్దార్లు, సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

## హేలాపురితో ఆత్మీయ అనుబంధం: పిడుగు

**ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** హేలాపురితో తనకు ఆత్మీయ అనుబంధముందని మండలి విప్ పిడుగు హరిప్రసాద్ అన్నారు. దక్షిణపు వీధిలోని గంగానమ్మను ఎమ్మెల్యే చంటి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడితో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం జాతర ప్రచార గోడపత్రాలను ఆవిష్కరించారు.

## సకాలంలో సస్యరక్షణతో నష్టనివారణ

**ముదినేపల్లి, న్యూస్‌టుడే:** మినుము సాగులో రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా నష్టనివారణ చేసుకోవచ్చని ఏడీఏ జి.వెంకటమణి తెలిపారు. వడాలిలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పంటలో ఆకుముడత తెగులు లక్షణాలు కనిపిస్తున్నాయని, దీని నివారణకు డైమిథోయేట్ మందును లీటరు నీటికి రెండు ఎం.ఎల్ చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు. అనంతరం మట్టి పరీక్ష కార్డులను పంపిణీ చేశారు. ఏవో వేణుమాధవ్ పాల్గొన్నారు.

**పంట మార్పిడి అవసరం... ముసునూరు:** రైతులు పంట మార్పిడి వైపు దృష్టి పెట్టి.. పొగాకు బదులుగా మొక్కజొన్న, పప్పు జాతి పైర్లు, ఆయిల్‌పామ్ వంటి పంటలను సాగు చేసుకోవాలని ఏవో చాముండేశ్వరి అన్నారు. మంగళవారం ముసునూరు మండలం కొర్లగుంట, ముసునూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పొగాకు తదితర పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులకు మట్టి నమూనా పరీక్ష ఫలితాల కార్డులను అందజేశారు.

## ఉపాధి చట్టం రక్షణకు పోరాటం

**ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పేదల ఉసురు పోసుకుంటోందని.. ఈ చట్టం రక్షణకు పోరాటాలకు సన్నద్ధం కావాలని వ్యకాసం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక అన్నే భవనంలో వ్యకాసం నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు తామా ముత్యాలమ్మ అధ్యక్షత వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకానికి నిధులు పెంచాల్సింది పోయి రోజురోజుకూ తగ్గించడం తగదన్నారు.

## సంప్రదాయాలను అనుసరించాలి: కామినేని

**కైకలూరు, మండవల్లి, ముదినేపల్లి, న్యూస్‌టుడే:** సనాతనమైన తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను నేటి యువత అనుసరించాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో మండలంలోని దొడ్డిపట్ల గ్రామయువత ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కామినేని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో భారీగా మహిళలు పాల్గొని సంప్రదాయం ఉట్టిపడేలా అందమైన ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. అనంతరం గ్రామస్థులు మాచిరాజు, జీవన్‌బాబుల సహకారంతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సీఐ రవికుమార్, తెదేపా మండల అధ్యక్షుడు పి.త్రినాథరాజు, డీసీ ఛైర్మన్ వాసురాజు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, కూటమి నేతలు పాల్గొన్నారు. ● ఇంగిలిపాకలంకలో ముగ్గుల పోటీలు, అనంతరం పెద్దింట్లమ్మ మహిళలకు కోలాటం నిర్వహించారు. చిన్నారులకు భోగిపళ్లు పోశారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ● కలిదిండి నటరాజ్ కళాపరిషత్తు ఆధ్వర్యంలో పేటకలిదిండిలో బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాపరిషత్తు మండల అధ్యక్షురాలు నున్న రమాదేవి, వ్యవస్థాపకుడు పువ్వుల సత్యనారాయణ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందించారు. ● ముదినేపల్లి మండలం చిగురుకోట అంగన్‌వాడీ కేంద్రంలో తెదేపా సమన్వయకర్త కొడాలి రాజా పాల్గొని చిన్నారులకు భోగిపళ్లు పోశారు.

దొడ్డిపట్ల: ముగ్గుల పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

**ముదినేపల్లి, న్యూస్‌టుడే:** వడాలి జగన్నాథస్వామి ఆలయంలో మంగళవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి వీరమల్లు నరసింహారావు, ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**చాట్రాయి, న్యూస్‌టుడే:** జూదాలు, కోడి పందేలతో తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై డి.రామకృష్ణ తెలిపారు. జనార్దనవరంలో ఆయన క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు.

వడాలిలో ముగ్గును పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

పేటకలిదిండి: బహుమతులు అందుకున్న బాలికలతో కళాపరిషత్తు సభ్యులు

## ఏడాదికే కుప్పకూలిన రక్షణగోడ

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** మండలంలోని సీతారామపురంలో ఊర చెరువులో రూ.6 లక్షల వ్యయంతో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన రక్షణ గోడ కుప్పకూలింది. దీనిని నిర్మించి పట్టుమని సంవత్సరం గడవక ముందే పడిపోయింది. దీంతో దీని నాణ్యత, నిర్మాణంపై గ్రామస్థులు పెదవి విరుస్తున్నారు. పనులను పొరుగు గ్రామానికి చెందిన ఒక ప్రజాప్రతినిధి చేపట్టినట్లు చెబుతున్నారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఏఈ విజయ్‌ను వివరణ కోరగా పనులు చేసిన వారికి బిల్లులు చెల్లింపు నిలిపివేశామన్నారు. రక్షణ గోడ సమీపంలో మట్టి తొలగిస్తుండగా పొక్లెయిన్ ముందు భాగం గట్టిగా తగలడంతో పడిపోయిందని చెప్పారు. దీనిని మళ్లీ నిర్మిస్తామని సంబంధిత గుత్తేదారు తెలిపారని అన్నారు.

## సినీ మాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ — అనగనగా ఒక రాజు
సత్యనారాయణ మినీ — రాజాసాబ్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1 — భర్త మహాశయులకు విజ్ఞప్తి
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2 — మన శివశంకరవరప్రసాద్ గారు
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3 — నారీ నారీ నడుమ మురారి
**ఆగిరిపల్లి:** శ్రీఅను డీలక్స్ — మన శివశంకరవరప్రసాద్ గారు
**కైకలూరు:** శ్రీవిజయలక్ష్మి జీ3 — రాజాసాబ్
మాగంటి సినిమాస్ — భర్త మహాశయులకు విజ్ఞప్తి
శ్రీవెంకటరమణ సినిమాస్ — మన శివశంకరవరప్రసాద్ గారు
**ముదినేపల్లి:** పూర్ణిమ — రాజాసాబ్

## సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు డిమాండ్

**ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు డీఎన్‌వీడీ ప్రసాద్, అధ్యక్షుడు ఎర్ర రాంబాబు డిమాండ్ చేశారు. స్థానిక పైవంతెన కూడలిలో మంగళవారం కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. ఆరేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. సంక్షేమ బోర్డులోని రూ.20 కోట్లను కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని కోరారు. నాయకులు ఎం.ఇస్సాక్, మాధవ, సత్యనారాయణ, కె.సంతోశ్, పరస శ్రీనివాస్, నాగు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అసభ్య ప్రవర్తనపై ప్రశ్నించినందుకు దాడి

**ముదినేపల్లి, న్యూస్‌టుడే:** పెదపాలపర్రులోని వివాహిత పట్ల అదే గ్రామానికి చెందిన వ్యక్తి ప్రేమ్‌కుమార్ సోమవారం రాత్రి అసభ్యంగా ప్రవర్తించడంపై ఆమె తల్లి ఏసుమణి ప్రశ్నించారు. దీంతో ప్రేమ్‌కుమార్ ఏసుమణిని, ఆమె కుమార్తెను కొట్టి, వారిద్దరి చరవాణులు పగలగొట్టేశాడు. వారు కేకలు వేయడంతో అక్కడనుంచి పారిపోయాడు. బాధితులను గుడివాడ ప్రాంతీయ ప్రభుత్వవైద్యశాలకు తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సమరానికి సై

### కాలు దూస్తున్న పందెం కోడి...

**కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే:** కైకలూరు నియోజకవర్గంలో కైకలూరు, మండవల్లి, కలిదిండి, ముదినేపల్లి మండలాల్లో భోగి రోజు లాంఛనంగా ప్రారంభించేందుకు కోడి పందేల బరులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. 144వ సెక్షన్ అమల్లో ఉందని, జూద క్రీడలు అడ్డుకుంటామంటూ రెవెన్యూ, పోలీసు శాఖ హెచ్చరికలను నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఇతర రాష్ట్రాల నుంచి ఈ ప్రాంతానికి భారీగా జూదరులు చేరుకోవడంతో హోటళ్లు, లాడ్జిలు కిటకిటలాడుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 42 గ్రామాల్లో పందేల బరులు సిద్ధం చేశారు. భుజబలపట్నం, చావలిపాడు, కలిదిండి, ముదినేపల్లి, పెదపాలపర్రు, వడాలి, పెదగొన్నూరు బరుల్లో భారీ సెట్టింగులతో ఎల్‌సీడీ స్క్రీన్లు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

భారీ సెట్టింగులతో భుజబలపట్నంలో సిద్ధమైన బరి

**తగ్గేదేలే!.. నూజివీడు, న్యూస్‌టుడే:** నూజివీడు నియోజకవర్గంలోని ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి, నూజివీడు మండలాల్లోని అనేక గ్రామాల్లో బరులు ఏర్పాటు చేసి కోడిపందేలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. నూజివీడు మండలం మీర్జాపురంలో రాష్ట్రంలోనే అతి పెద్ద కోడి పందేల బరిని సిద్ధం చేస్తున్నారు. కోడి పందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని నూజివీడు సబ్‌కలెక్టర్ బి.వినూత్న పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

'నూజివీడు సబ్‌డివిజన్‌లో కోడిపందేలు, జూదాలు నిర్వహించకుండా ఇప్పటికే చర్యలు చేపట్టాం. బరులు ధ్వంసం చేస్తున్నాం. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు' అని నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ తెలిపారు.

## ఇనుప చువ్వలు బయట పడ్డా స్పందించరంతే..

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** పట్టిసీమ నుంచి కృష్ణానది వరకు పోలవరం కాలువ నిర్మాణం గత తెదేపా ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేశారు. నీరు అక్కడికి చేరడంతో డెల్టా ప్రాంతమంతా సస్యశ్యామలమైంది. నిర్మాణం పూర్తయి దశాబ్ద కాలం అవుతుండటంతో పలు గ్రామాల వద్ద నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరుతున్నాయి. మండలంలోని సీతారామపురం వంతెనపై పలుచోట్ల ఇనుప చువ్వలు బయటకువచ్చాయి. రోడ్డు గోతులతో వాహనదారులను బెంబేలెత్తిస్తోంది. ఏ క్షణాన ఏ ప్రమాదం ముంచుకొస్తోందోనని సీతారామపురం, పల్లెర్లమూడి గ్రామాలకు వెళ్లే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## త్వరలో వేంపాడు కాలువకు సాగర్ జలాలు

చాట్రాయి సమీపంలో ఎన్నెస్పీ పనులను పరిశీలిస్తున్న ఎస్ఈ మొహిద్దీన్

**చాట్రాయి, న్యూస్‌టుడే:** రబీ సీజన్‌లో వేంపాడు మేజర్ కాలువకు త్వరలోనే సాగర్ జలాలు రానున్నట్లు ఎన్నెస్పీ ఎస్ఈ మొహిద్దీన్ తెలిపారు. చాట్రాయి సమీపంలో వేంపాడు మేజర్ కాలువకు ఇటీవల 1600 మీటర్ల మేర పనులు నిర్వహించారు. వీటిని మంగళవారం ఆయన డీసీ ఛైర్మన్లు రాపర్ల బాలకృష్ణ, కోటేశ్వరరావులతో కలిసి పరిశీలించారు. కాలువ పరిధిలో పంటలు సాగు చేస్తున్న రైతులు సాగర్ జలాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇటీవల ప్రధాన కాలువ 117 కి.మీ. లాకుల వరకు నీరు వచ్చి నిలిచిందన్నారు. తెలంగాణ ఎన్నెస్పీ ఎస్ఈతో మాట్లాడి నీరు విడుదలపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. డీఈ విజయలక్ష్మి, ఈఈ రాందాస్ రైతులు పాల్గొన్నారు.

# పందేల బరుల ధ్వంసం

**చాట్రాయి, నూజివీడు రూరల్, కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, న్యూస్‌టుడే:** జనార్దనవరంలో కోడి పందేల నిర్వహణకు ఏర్పాటు చేసిన పందేలా బరిని నూజివీడు గ్రామీణ సీఐ కె.రామకృష్ణ మంగళవారం ధ్వంసం చేయించారు. ట్రాక్టర్ల సహాయంతో బరి చుట్టూ అమర్చిన సిమెంటు స్తంభాలను తొలగించారు. ఎస్సై డి.రామకృష్ణ పాల్గొన్నారు. ★ నూజివీడు మండలం మీర్జాపురంలో ఏర్పాటు చేసిన కోడిపందేల బరిని, చుట్టూ ఏర్పాటు చేసిన పలు టెంట్‌లను నూజివీడు రూరల్ పోలీసులు తొలగించారు. రూరల్ ఎస్ఐలు లక్ష్మణబాబు, జ్యోతిబాసు పోలీసులు మీర్జాపురం బరిలోకి వెళ్లగానే పలువురు ప్రజాప్రతినిధులు సంప్రదాయ క్రీడలను నిర్వహిస్తున్నామని అధికారులకు వివరించే ప్రయత్నం చేశారు. అయినప్పటికి పోలీసులు వెనకడుగు వేయకుండా పందేల కోసం వేసిన టెంట్‌లను, బరులను తొలగించారు. ★ కైకలూరు మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన జూద క్రీడల బరులను పోలీసులు, రెవెన్యూ అధికారులు మంగళవారం అడ్డుకున్నారు. భుజబలపట్నం, పందిరిపల్లెగూడెం, రాచపట్నం, తదితర గ్రామాల్లో బరులను ధ్వంసం చేశారు. తహసీల్దార్ రామకృష్ణారావు, సీఐలు రవికుమార్, గ్రామీణ ఎస్సై రాంబాబు పాల్గొన్నారు. ★ కలిదిండి, పోతుమర్రు గొల్లగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన జూద శిబిరాలను పోలీసు, రెవెన్యూ అధికారులు తొలగించారు. తహసీల్దారు రామకృష్ణ, ఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ★ ముదినేపల్లి మండలంలోని ఈడేపల్లిలో ఏర్పాటు చేసిన కోడి పందెం బరిని ఎస్సై వీరభద్రరావు, సిబ్బందితో కలిసి ధ్వంసం చేశారు. వేసిన టెంట్లు తొలగించి, ఏర్పాట్లు చేసిన బరిని ట్రాక్టర్లతో దున్నించారు.

జనార్దనవరంలో బరి ధ్వంసం చేయిస్తున్న సీఐ రామకృష్ణ

## మద్ది క్షేత్రంలో పోటెత్తిన భక్తులు

**జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** గురవాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పోటెత్తారు. స్వామికి ప్రీతికరమైన తమలపాకులతో అష్టోత్తరం వంటి పూజాదికాలను ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళవారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.2,89,600 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.

### టెండర్ల ప్రక్రియ పూర్తి

**జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామి దేవస్థానానికి సంబంధించి 01.04.2026 నుంచి 31.03.2027 వరకు పూల దండలు, పుష్పాలంకరణలు, కిరాణా, పూజా సామగ్రి సరఫరా నిమిత్తం టెండర్ల ప్రక్రియ మంగళవారం నిర్వహించినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.

# వంతెనను ఢీ కొన్న కారు

### తప్పిన పెను ప్రమాదం

**కైకలూరు, న్యూస్‌టుడే:** ప్రధాన రహదారి వెంబడి ఉన్న నడక వంతెనను కారు ఢీ కొన్న ఘటన మండలంలోని వదర్లపాడు రైల్వేగేటు సమీపంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు...కైకలూరు వైపు నుంచి వదర్లపాడు వైపు వస్తున్న కారు రైల్వేగేటు సమీపంలోకి వచ్చే సమయానికి అదుపు తప్పి రహదారి చెంతన పంటకాలువపై నిర్మించిన వంతెనను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో వంతెన ఒక వైపు రెయిలింగ్ ధ్వంసమైంది. కారు ఎయిర్ బ్యాగ్‌లు తెరచుకోవడంతో ఎవ్వరికీ ప్రమాదం జరగలేదని తెలుస్తోంది. ప్రమాదం చోటుచేసుకున్న నాలుగడుగుల దూరంలోనే విద్యుత్తు పరివర్తకం ఉండటంతో పెనుప్రమాదం తప్పింది. ప్రమాదం జరిగిన వెంటనే కారును అక్కడే వదిలి వెళ్లడంతో అందులో ఎంతమంది ఉన్నారు...ఎవర్కైనా గాయాలయ్యాయా.. అనే విషయాలు తెలియరాలేదు. కైకలూరు గ్రామీణ పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గురైన కారు కలిదిండి మండలం కొండురు గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలియవచ్చింది. దీనిపై పోలీసు స్టేషన్లో ఎటువంటి కేసు నమోదు కాలేదు.

పాక్షికంగా దెబ్బతిన్న వాహనం

## పబ్లిక్ నోటీసు

నా క్లయింట్లున్నూ, కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, నూజివీడు మండలం, అన్నవరం గ్రామ కాపురస్తులు 1) మల్లూరు మోహిత్ నాగ సాయి సిద్ధార్థ, 2) మల్లూరు మాన్విక్ కుమార్‌లు మైనర్లు అయినందున వారి తరపు నేచురల్ గార్డియన్ తల్లి అయిన మల్లూరు భవాని గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా:-

నా క్లయింట్లు, వారి యొక్క జాయింటు కుటుంబ ఆస్తులయిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తులు విభజించి, వారికి చట్టపరంగా రావలసిన వాటాను తనకు యిప్పించవలసినదిగా కృష్ణాజిల్లా 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - నూజివీడు వారి కోర్టులో ఐ.ఎ.నెం. 668/2024 ఇన్ ఓ.యస్.నెం. 256/2024 అను నెంబరు గల దావాను వారి తండ్రి అయిన మల్లూరు వెంకట నాగ చంద్రశేఖర్, వారి కుటుంబీకులపై దాఖలు చేసి, ప్రిలిమినరీ డిక్రీ పొందియున్నారు. ఇట్లుండగా సదరు దావాలో ప్రతివాదులు, ఇతరులతో కలిసి దావా షెడ్యూలు దాఖలా ఆస్తులకు సంబంధించి అన్యాక్రాంతములు చేయుటకు ప్రయత్నించుచున్నట్లుగా నా క్లయింట్లకు తెలియవచ్చినది. సదరు దావా పెండింగ్‌లో వుండగా దావా ఆస్తులకు సంబంధించి ఎవరైననూ ఏవైననూ విక్రయాది కార్యకలాపములు మరియు ఏ విధమైన ట్రాన్స్‌ఫర్స్ నిర్వహించిన యెడల సదరు లావాదేవీలు ఏమియూ నా క్లయింట్ల యొక్క హక్కులను ఏ విధముగానూ భంగపరచజాలవని ఈ నోటీసు ద్వారా యావన్మందికీ తెలియచేయడమైనది.

**షెడ్యూలు: అయిటం నెం1:** కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, నూజివీడు మండలం, అన్నవరం గ్రామ ఆర్.యస్.నెం. 160/3ఎ దాఖలా య. 0-09 1/2 సెంట్లు లేక 456 చ.గజముల నివేశన స్థలమునకు హద్దులు: **తూర్పు:** మల్లూరు లక్ష్మణరావు గారి ఆస్తి, **దక్షిణం:** 19 అడుగుల వెడల్పు గల జాయింటు దారి, **పడమర:** మల్లూరు లక్ష్మణరావు గారు, యాదాల వెంకట సత్యనారాయణ గారి ఆస్తి, **ఉత్తరం:** మల్లూరు ఆంజనేయులు గారి ఆస్తి.

**అయిటం నెం.2:** కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, నూజివీడు మండలం, అన్నవరం గ్రామ ఆర్.యస్.నెం. 160/3ఎ, డోర్ నెం. 6-60ఎ దాఖలా య. 0-12 1/2 సెంట్లు లేక 605 చ.గజముల నివేశన స్థలము అందలి పెంకుటిల్లుకు హద్దులు: **తూర్పు:** 19 అడుగుల వెడల్పు గల జాయింటు దారి, **దక్షిణం:** నూజివీడు టూ తిరువూరు రోడ్డు, **పడమర:** యాదాల వెంకట సత్యనారాయణ గారి ఆస్తి, **ఉత్తరం:** మల్లూరు లక్ష్మణరావు గారి ప్రహరీ గోడ.

**అయిటం నెం.3:** కృష్ణా జిల్లా, ప్రస్తుత ఏలూరు జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, నూజివీడు మండలం, అన్నవరం గ్రామ ఆర్.యస్.నెం. 160/3ఎఫ్ దాఖలా య. 0-15 సెంట్లు లేక 726 చ.గజముల నివేశన స్థలమునకు హద్దులు: **తూర్పు:** మల్లూరు లక్ష్మణరావు గారి ఆస్తి, **దక్షిణం:** 19 అడుగుల వెడల్పు గల జాయింటు దారి, **పడమర:** యాదాల వెంకట సత్యనారాయణ గారి ఆస్తి, **ఉత్తరం:** కొలుసు రంగారావు గారి ఆస్తి.

నూజివీడు — సం/- బూరుగు దేవదానం
ది. 13-1-2026 — న్యాయవాది, నూజివీడు

## నిర్లక్ష్యం.. నిరుపయోగం

**ముసునూరు, న్యూస్‌టుడే:** ముసునూరు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల సేవలకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం జనరేటర్‌ను ఏర్పాటు చేసింది. అనంతరం నిర్వహణ కొరవడటంతో కొన్నేళ్లకే మరమ్మతులకు గురైంది. ఎండకు ఎండి, వానకు తడిసి తుప్పు పట్టి ఎందుకూ పనికిరాకుండా పోతోంది. పౌర సేవల్లో జాప్యం జరగకుండా ఉండేందుకు దాన్ని బాగు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. దీనిపై తహసీల్దార్ ప్రశాంతిని సంప్రదించగా పరిశీలించి చర్యలు తీసుంటామన్నారు.

## నాలుగేళ్లయినా.. మారని రాతలు

**ముదినేపల్లి, న్యూస్‌టుడే:** జిల్లాల పునర్విభజన జరిగి నాలుగేళ్లు గడుస్తున్నా నేటికీ బోర్డులపై రాతలు మారలేదు. ముదినేపల్లి మండలాన్ని కృష్ణాజిల్లా నుంచి ఏలూరు జిల్లాకు మార్చారు. అయినా ముదినేపల్లిలోని పలుశాఖల బోర్డులపై అదే పేరు కొనసాగుతోంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ముదినేపల్లి పీహెచ్‌సీల బోర్డులపై పాత జిల్లా పేరే నేటికీ దర్శనమిస్తోంది.

## మేటలేస్తోంది!

**కలిదిండి, న్యూస్‌టుడే** ముదినేపల్లి నుంచి ప్రారంభమైన పెదలంక డ్రెయిన్ కోరుకొల్లు మీదుగా సముద్రంలో కలుస్తుంది. దీనికి ఆనుకుని సుమారు లక్ష ఎకరాల ఆయకట్టు ఉంది. కోరుకొల్లు సమీపంలో తూడు, గుర్రపు డెక్క మేటలేస్తుండడంతో నీటి ప్రవాహం మందగిస్తోంది. గతంలో ఇదే సమస్యతో ముదినేపల్లి ప్రాంతంలోని వరి పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ తరవాత ఈ డ్రెయిన్‌కు మరమ్మతులు చేశారు. కొంతకాలం బాగానే ఉన్నా.. ఇటీవల మళ్లీ గుర్రపు డెక్క, తూడు సమస్య మొదలైంది. వీలైనంత త్వరగా తొలగించాలని రైతులు కోరుతున్నారు.

## వంతెన తీరు..హడలిపోయేరు..

**ముదినేపల్లి, న్యూస్‌టుడే:** మండల కేంద్రమైన ముదినేపల్లిలోని పోలరాజ్ కాలువపై ఉన్న వంతెన అధ్వానంగా దర్శనమిస్తోంది. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీనికి ఇరువైపులా రావి, ఇతర పిచ్చిమొక్కలు మొలిచాయి. వంతెన పటిష్ఠత రోజురోజుకీ బలహీనంగా మారుతోంది. మొక్కలు తొలగించకపోవడంతో అవి కాస్తా చెట్లుగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పిచ్చిమొక్కలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

(c) eenadu

## భోగి.. ఇవ్వాలి భాగ్యం

కాకినాడ నాగమల్లితోట జంక్షన్‌లోని డీసీసీబీ కార్యాలయంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంట చుట్టూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉద్యోగినులు సందడి చేశారు. - న్యూస్‌టుడే, గాంధీనగర్

## అన్నవరం.. ఆధ్యాత్మిక సంబరం

అన్నవరం దేవస్థానంలో సంక్రాంతి సంబరాలు బుధవారం నిర్వహించనున్నారు. ధాన్యపు రాశులు, చెరకు గడలు, వరి కంకులు, గుర్రాలు, గంగిరెద్దులు, కోళ్లు ఇలా గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. - న్యూస్‌టుడే, అన్నవరం



# బరులు సిద్ధం.. బహుమతుల పందేరం

**పోటాపోటీగా ఏర్పాట్లు**

ఈనాడు, కాకినాడ: పందెం కోడి కాలు దువ్వుతోంది.. ప్రత్యర్థిని మట్టికరిపించి రూ.కోట్లు కొల్లగొట్టడానికి సై అంటోంది. బుధవారం తెల్లవారుజామున భోగి మంటలతోనే పందెందారులు పోటీలకు సిద్ధమైపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే బరుల ఏర్పాట్లు పూర్తిచేసేశారు. కొన్ని ప్రధాన బరులకు సాంకేతిక హంగులు అద్దారు. ఫ్లడ్‌లైట్లు, ఎల్‌ఈడీ తెరలు, ప్రత్యక్ష ప్రసారం వంటివి కల్పిస్తున్నారు. ప్రైవేటుగా బౌన్సర్లను నియమించుకుంటున్నారు.

ఐ.పోలవరం మండలం మురమళ్ల వద్ద సిద్ధమైన భారీ బరి..

**కత్తులెన్ని సీజ్ చేసినా..**

పోలీసులు వారం రోజుల ముందు నుంచే కోడి పందేలు వద్దంటూ ప్రచారం చేస్తున్నారు. గోకవరం, సామర్లకోట తదితర ప్రాంతాల్లో వందల సంఖ్యలో కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. చాలాచోట్ల బరుల నిర్వాహకులు నెల ముందే భద్రపరుచుకున్నారు. ఒక్కో బరిలో రోజుకు 50 నుంచి 60 పందేలు జరుగుతుంటాయి. నిర్వాహకులు వెయ్యికి పైగా కోడి కత్తులను ముందే సిద్ధం చేసుకున్నారు. వాటిని కట్టే నిపుణులను సైతం ముందే మాట్లాడి నియమించుకున్నారు.

**విజేతలకు విభిన్న బహుమతులతో..**

కోళ్ల పందేలు కొత్తపుంతలు తొక్కుతున్నాయి. గతంలో గెలిస్తే పందెం డబ్బులే ఇచ్చేవారు. రెండేళ్లుగా వరుస విజేతలకు వాహనాలనూ బహుమతులుగా ఇస్తున్నారు. తాళ్లరేవు మండలం గోపులంక బరిలో పది జోడిల పందెంలో ఆరు జోడీలు విజయం సాధించిన వారికి బుల్లెట్‌ను అందజేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. కరప మండలం కొరిపల్లి బరిలో అత్యధిక పందేలు కొట్టిన విజేతకు బుల్లెట్‌ను ఇవ్వబోతున్నారు. అదే మండలం పెనుగుదురు బరిలో ఎక్కువ విజయాలు సాధించినవారికి ఇన్నోవా కారు ఇస్తామని వెల్లడించారు. గతేడాది ఇక్కడ థార్ జీపును ఇచ్చారు.

**మురమళ్ల బరిపైనే గురి..**

ఉమ్మడి జిల్లాలో మురమళ్ల బరిపై పలువురిలో ఆసక్తి నెలకొంది. ఇక్కడ రూ.50 లక్షల నుంచి రూ.కోటి పైనే ఒక్కో పందెంలో పెడుతుంటారు. నగదు లెక్కించే మిషన్లు, ఎల్‌ఈడీ తెరలపై ప్రత్యక్ష ప్రసారం, వీవీపీల కోసం గ్యాలరీ ఆకర్షణ. పెద్ద బరికి అనుబంధంగా మరికొన్ని చిన్న బరులు సిద్ధం చేశారు. బుధవారం ఉదయం నుంచే సందడి కనిపించనుంది. వాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించారు. ముఖ్య నేతలు దగ్గరుండి చూసుకుంటున్నారు.

# గోదారి తీరం.. కొంగొత్త వైభవం

**ఘనంగా ముగిసిన జాతీయస్థాయి పడవ పోటీలు**

ఈనాడు అమలాపురం, న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం: గోదావరి కాలువలో నువ్వా నేనా అన్నట్లుగా రివ్వున దూసుకెళ్లిన పడవలు.. చేప పిల్లల కంటే వాయువేగంతో ఈత కొట్టిన క్రీడాకారులు.. ఆకాశాన్ని ముద్దాడే పతంగులు.. నేలతల్లికి మరింత శోభను తెచ్చిన రంగవల్లులు.. చవులూరించిన సంప్రదాయ వంటలు.. గత మూడురోజులుగా ఆత్రేయపురంలో కొనసాగిన సందడి ఇది. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరిట ప్రభుత్వం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు మంగళవారం సాయంత్రం ముగిసాయి.

డ్రాగన్ పడవ పోటీల్లో తలపడుతున్న జట్లు

వెయ్యి మీటర్లలో రెండో స్థానం సాధించిన జట్టుకు ట్రోఫీ అందిస్తున్న కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్సీ రాజశేఖరం, ఎమ్మెల్యే బండారు తదితరులు

**కేరళకు సమాంతరంగా**

పడవ పోటీలంటే కేరళ మాత్రమే కాదని.. ఆతిథ్యానికీ.. ఆత్మీయతకు మారుపేరైన కోనసీమలోనూ నిర్వహించగలమని చాటి చెప్పింది ప్రభుత్వం. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సారథ్యంలో మూడు రోజుల పాటు వేడుకలు సాగాయి. చివరిరోజున కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ఎంపీ హరీష్ మాథుర్, మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, కె.శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు దాట్ల బుచ్చిబాబు, వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.

# పిడక చేయక్కర్లేదు.. పిండి కలపక్కర్లేదు.. ఏదైనా ఆన్‌లైన్‌లోనే..

గాంధీనగర్, న్యూస్‌టుడే: భోగి సందర్భంగా గోపిడకల దండలు మంటల్లో వేయడం ఆనవాయితీ. గతంలో పేడ సేకరించడం, పిడకలు చేయడం, ఎండబెట్టడం, దండ గుచ్చడం అంతా.. చిన్నారులు ఉత్సాహంగా చేసేవారు.. ఇప్పుడు ఇదంతా చేయకుండానే ఆన్‌లైన్‌లోనూ పిడకల దండలు దొరుకుతున్నాయి. ఈఏడాది సంక్రాంతికి చాలామంది ఈకామర్స్ సంస్థల్లో అమ్ముతున్న పిడకల దండ అమ్మకాల ఆర్డర్లు పెట్టడం విశేషం. హైదరాబాద్ నుంచి కాకినాడ, పరిసర ప్రాంతాల్లో తమ సొంతూళ్లకు వచ్చిన కొందరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఆన్‌లైన్‌లోనే ఒక్కో దండ రూ.175 నుంచి రూ.250 వరకూ పెట్టి కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాకినాడ నగరంలోని పెద్ద మార్కెట్‌తో పాటు మెయిన్‌రోడ్డులోని కొన్ని దుకాణాల్లో వీటిని దండల రూపంలో వేలాడదీసి అమ్మకాలు చేశారు. రూ.50 నుంచి రూ.200 వరకు ధరతో అమ్మకాలు చేశారు. అలాగే పలువురు పిండి వంటలను ఆన్‌లైన్ వేదికగా కొనుగోళ్లు జరిపారు. కొందరు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంల ఆధారంగా ప్రచారం చేసుకోగా, వారికీ ఆర్డర్లు బాగానే వచ్చాయని కాకినాడకు చెందిన మహిళ తెలిపారు. గతంతో పోలిస్తే ఈసారి ఆన్‌లైన్‌లోనూ అమ్మకాల జోరు పెరిగిందని ఆమె పేర్కొన్నారు.

ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయగా వచ్చిన పిడకల దండ

# కాకినాడ కిటకిట

సంక్రాంతి పండగ సందడి మొత్తం కాకినాడ మెయిన్ రోడ్డులోనే మంగళవారం కనిపించింది. వస్త్ర దుకాణాలు, వాటిని ఆనుకుని నిత్యావసరాల మార్కెట్ ఉండడంతో ఈ రహదారి కిటకిటలాడింది. పండగ సమీపిస్తున్న కొద్దీ దుస్తులు కొనుగోలుకోసం వచ్చేవారి వాహనాలతో రద్దీ నెలకొంది. సాయంత్రం పాదచారులు రోడ్డు దాటడానికి సుదీర్ఘ సమయం నిరీక్షించాల్సి వచ్చింది. -ఈనాడు, కాకినాడ

# ప్రకృతి.. సంక్రాంతి

ప్రకృతి సౌందర్యానికి పండగ రంగులు అద్దినట్లుగా ప్రత్యేక అలంకరణ ఆకట్టుకుంటోంది. కడియం నర్సరీలో పుష్పాలు, మొక్కలతో 'హ్యాపీ పొంగల్' సందేశంతో సృజనాత్మకంగా తీర్చిదిద్దారు. సుమారు 65 వేల మొక్కలతో అయిదు రోజుల్లో దీన్ని రూపుదిద్దినట్లు నిర్వాహకుడు పల్ల సత్యనారాయణమూర్తి కుమారులు వెంకటేష్, వినయ్‌కుమార్ తెలిపారు. –న్యూస్‌టుడే, కడియం, మోరంపూడి

# వెలుగుల అల.. పండగ కళ

న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

రాష్ట్ర ప్రభుత్వం ఈసారి కోనసీమలో సంక్రాంతి సంబరాలకు పెద్దపీట వేసింది. ఎస్.యానాం బీచ్‌లో ఉత్సవాలను ప్రభుత్వ పండగలుగా గుర్తించింది. ఆంధ్రాగోవా కోకో బీచ్‌గా నామకరణం చేసి గత ఏడాది ఇక్కడ బీచ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మూడురోజుల పాటు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రూ.8.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. వందల సంఖ్యలో వాహనాలు నిలిపేలా రూ.30 లక్షలతో పార్కింగ్ ఏర్పాటు చేశారు. బీచ్ చెంతన సుమారు 2 కి.మీ. మేర సోలార్, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. వెలుపల బ్యాక్‌వాటర్ ప్రాంతంలో విద్యుత్తుదీపాలు ఏర్పాటు చేశారు. రాత్రి పూట ఆ ప్రాంతం కాంతులీనుతోంది.

బీచ్‌లో విద్యుత్తు వెలుగుల కనువిందు

# చిన్నారులకు ముందస్తు కంటి పరీక్షలు

న్యూస్‌టుడే, మసీదు సెంటర్(కాకినాడ)

ప్రభుత్వ పాఠశాలల్లో కంటి సమస్యలున్న విద్యార్థులకు ప్రభుత్వం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా స్కూల్ హెల్త్ ఐ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తోంది. గతేడాది జులై నుంచి ఇప్పటివరకు కంటి సమస్యలు ఉన్నవారికి కళ్లజోళ్లను ఉచితంగా అందించనుంది. 5 నుంచి 15 ఏళ్లలోపు విద్యార్థులకు ఈ పరీక్షలు చేస్తారు.

- పిల్లల్లో కళ్లలో శుక్లాలు, మెల్ల కన్ను, కళ్ల కలక, కంటి కురుపులు తదితర సమస్యలు గుర్తించేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. హ్రస్వ దృష్టి లోపాన్ని కాన్‌కేవ్ అంటారు. వీరికి కుంభాకార కళ్లజోళ్లు అవసరం. దీర్ఘ దృష్టి లోపాన్ని కాన్‌వెక్స్ అంటారు. వీరికి పుటాకార కళ్లద్దాలు అవసరం.

చిన్నారి కళ్లను పరీక్షిస్తున్న వైద్యురాలు

**3,800 మందికి అవసరం**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటివరకు 58,456 మందికి పరీక్షలు చేసి 3,800 మందికి కళ్లజోళ్లు అవసరమని అధికారులు గుర్తించారు. ఉపాధ్యాయులే దృష్టి లోపాలున్న పిల్లల్ని గుర్తించేలా కొందరికి శిక్షణ ఇచ్చారు. ప్రత్యేకంగా ఒక ఛార్ట్ ఇచ్చి, 6 మీటర్ల దూరంలో ఉంచి విద్యార్థులతో అక్షరాలు చదివించాలి. చదవలేని వారి పేర్లను ఉపాధ్యాయులు నమోదు చేయాలనేది లక్ష్యం.

- రేపటి పౌరులైన నేటి బాలల ఆరోగ్యం బాగుండాలి. అందుకు తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారు అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంటే దేశాభివృద్ధికి మార్గం సుగమం అవుతుంది.

**కానీ..** అటువంటి భావితరంలో జిల్లాకు చెందిన పలువురు కార్నియా, రెటీనా దెబ్బతిని దృష్టి సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులు ఇటీవల అధికమవుతున్నాయి. కళ్లజోళ్లతోనే ఈ సమస్యకు తాత్కాలిక ఉపశమనం కల్పించవచ్చు.

- **కారకాలు ఇవీ..** కొందరికి పుట్టుకతోనే కంటి సమస్యలు ఉంటాయి. మరికొందరికి విటమిన్ ఏ లోపంతో తలెత్తవచ్చు. చరవాణి, టీవీ ఎక్కువగా చూడటం, తగినంత వెలుతురులేని తరగతి గదుల్లో చదవడం వంటివి చిన్నారుల్లో చూపు మందగించేలా చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**త్వరలో కళ్లజోళ్లు అందజేస్తాం..**

ఇప్పటికే అనేక పాఠశాలల్లో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కంటి సమస్యలున్న వారిని గుర్తించి చికిత్స అందిస్తున్నాం. అవసరమైన వారికి కళ్లజోళ్లు త్వరలోనే పంపిణీ చేయనున్నాం.

- డా.శ్రీవిద్య, అంధత్వ నివారణ ప్రోగ్రాం అధికారిణి

# ప్రజాభిప్రాయ సేకరణలో భాగస్వాములు కండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ కమిషనర్(ఏపీఈఆర్సీ) ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యుత్తు ధరల సవరణ టారిఫ్ ధరఖాస్తులపై నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో భాగస్వాములు కావాలని ఏపీఈపీడీసీఎల్ జిల్లా పర్యవేక్షక ఇంజినీరు జి.ప్రసాద్ తెలిపారు. ఈనెల 20న తిరుపతి, 22న విజయవాడ, 27న కర్నూలులో విచారణ చేస్తారని తెలిపారు. వినియోగదారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఆసక్తి ఉన్న ప్రజలు ప్రత్యక్షంగా లేదా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కాకినాడలోని సర్కిల్ కార్యాలయం, పెద్దాపురం, జగ్గంపేటలోని కార్యనిర్వాహక ఇంజినీరు కార్యాలయాల్లో పాల్గొని అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని కోరారు. 9440812372 (కాకినాడ), 8333818099 (పెద్దాపురం), 9440812589 (జగ్గంపేట) ఫోను నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# 45 రోజులు.. రూ.108 కోట్లు.. ఖర్చు చేయకుంటే కష్టమే!

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

**ఉపాధి నిధులు మురిగిపోయే అవకాశం**

జిల్లాలో రానున్న 45 రోజుల్లో ఉపాధి పథకం కింద రూ.108.83 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2025-26 సంవత్సరానికి మెటీరియల్ కాంపోనెంట్ కింద సమకూరిన నిధులు ఫిబ్రవరి నెలాఖరులోగా వినియోగించకపోతే మురిగిపోయే ప్రమాదం ఏర్పడింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఈ పథకం కింద రూ.120 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో పల్లె పండగ-1.0, పల్లె పండగ-2.0 కింద పలు రోడ్లు, గోకులం షెడ్లు, ప్లాంటేషన్, సోక్‌పిట్స్ నిర్మాణాలకు కలెక్టర్ ఆమోదం ఇచ్చారు. ఇప్పటికి రూ.12 కోట్ల విలువైన పనులు పూర్తి చేశారు. వీటిలో అత్యధికం పిఠాపురం నియోజకవర్గంలో ఉన్నాయి. కొన్ని బిల్లులు చెల్లించారు. ఇంకా రూ.3.17 కోట్ల బిల్లులు ఆన్‌లైన్ చేశారు. ఇంకా రూ.108.83 కోట్ల విలువైన పనులను ఫిబ్రవరి నాటికి పూర్తి చేసి, మార్చి 10లోగా బిల్లులు అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి చేయాల్సిన రహదారి

**ఏప్రిల్ నుంచి వీబీ జీ రామ్ జీ..**

ఏప్రిల్ నుంచి దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న ఉపాధిహామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా వీబీ జీ రామ్ జీ పథకం అమల్లోకి తెస్తోంది. ఈ నేపథ్యంలో 2025-26కు మంజూరైన నిధులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఒక ఆర్థిక సంవత్సరంలో పనులు పూర్తి చేయకపోతే, తర్వాత వచ్చే ఏడాది వీటిని చేపట్టే అవకాశం ఉండేది. కొత్త విధానంలో అది లేదు. దీంతో ఫిబ్రవరి నెలాఖరులోగా మొత్తం పూర్తి కావాలని ప్రభుత్వం ఆదేశించింది.

| నియోజకవర్గం | నిధులు (రూ.కోట్లలో) |
| --- | --- |
| జగ్గంపేట | 15.75 |
| కాకినాడ గ్రామీణం | 14.27 |
| పెద్దాపురం | 9.52 |
| పిఠాపురం | 28.78 |
| ప్రత్తిపాడు | 11.35 |
| తుని | 16.56 |
| మండలం.. | |
| పెదపూడి(అనపర్తి) | 2.42 |
| తాళ్లరేవు(ముమ్మిడివరం) | 2.19 |
| కాజులూరు(రామచంద్రపురం) | 8.02 |

**పూర్తిచేసేందుకు చర్యలు**

జిల్లాలోని తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట, పెద్దాపురం, కాకినాడ గ్రామీణం, పిఠాపురం నియోజకవర్గాలతో పాటు పెదపూడి, కాజులూరు, తాళ్లరేవు మండలాల్లోని గ్రామాల్లో మంజూరైన పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి తెలిపారు. పని పూర్తయిన వెంటనే బిల్లులు అప్‌లోడ్ చేసేలా ఏర్పాట్లు చేశామని, నిధులు పూర్తిగా వినియోగించేలా చూస్తామని పేర్కొన్నారు.

# సీఎం పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ బిందుమాధవ్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 17న కాకినాడ పర్యటన సందర్భంగా నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్(ఎన్ఎఫ్‌సీఎల్) ప్రాంగణాన్ని మంగళవారం ఎస్పీ బిందుమాధవ్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. బందోబస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. వారికి పలు సూచనలు చేశారు.

## తునిలో కార్యక్రమం లేనట్లే?

**కాకినాడ కలెక్టరేట్:** ముఖ్యమంత్రి ఈనెల 17న కాకినాడ వచ్చి, అక్కడి నుంచి తుని వెళ్లి స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలో పాల్గొంటారని తొలుత కలెక్టరేట్‌కు సమాచారం అందింది. సంక్రాంతి నేపథ్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నాలుగో శనివారానికి వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో తునిలో సీఎం పర్యటన లేనట్టేనని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 17న సీఎం కాకినాడలో పర్యటించి, ఇక్కడ గ్రీన్ అమ్మోనియా ప్లాంటును ప్రారంభిస్తారని అధికారులు పేర్కొన్నారు. పూర్తి వివరాలు మంగళవారం సాయంత్రం వరకు ఇక్కడకు చేరలేదు. అధికారుల అంతర్గతంగా సీఎం పర్యటన ఏర్పాట్లకు సిద్ధమవుతున్నారు.

# అన్నవరంలో మరో రూ.20 లక్షలు పక్కదారి?

**పురోహితుల పారితోషికం వ్యవహారంలో విచారణ పూర్తి**

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరంలో పురోహితులకు చెల్లించే పారితోషికం పక్కదారి పట్టడంపై అధికారుల విచారణ కొలిక్కి వచ్చింది. గతంలో ఓ పురోహితుడు సుమారు రూ.28 లక్షలు దారిమళ్లించడం బయటపడింది. ఆయనతో ఆ సొమ్మును పురోహితుల సంక్షేమ నిధికి తిరిగి జమ చేయించారు. తదనంతర కాలంలో ఆయన మృతిచెందారు. 2024 మే నుంచి గతేడాది అక్టోబరు వరకు ఈ వ్యవహారం సాగడంతో అప్పట్లో విధుల్లో ఉన్న ఆ విభాగ ఉద్యోగులకూ నోటీసులిచ్చారు. దీంతో గత పదేళ్లలో జరిగిన లావాదేవీలు మొత్తం పరిశీలించాలని నలుగురు అధికారులతో ఈవో కమిటీ నియమించారు. విచారణ దాదాపు పూర్తయింది. మరో రూ.20 లక్షలు సైతం దారిమళ్లినట్లు బయటపడిందని సమాచారం. ఇందులో ఈపీఎఫ్ మొత్తం సుమారు రూ.9 లక్షల వరకు ఉందని తెలుస్తోంది. మిగిలిన మొత్తం కొంతమంది పురోహితుల ఖాతాల్లో జమైనట్లు తేలడంతో వారికీ నోటీసులిచ్చే అవకాశముంది.

తూర్పు గోదావరి (రాజమండ్రి): యూనిటీ టీవీఎస్, రాజమహేంద్రవరం: 8712650810 | శ్రీ ఎస్‌వీఎస్ టీవీఎస్, రాజమహేంద్రవరం: 9281404762 | అమరావతి టీవీఎస్, కాకినాడ: 9396677999 | అమరావతి టీవీఎస్, రమణయ్యపేట: 9399992299 | అమరావతి టీవీఎస్, అమలాపురం: 9133500100 | పద్మిని టీవీఎస్, రావులపాలెం: 8712650832 | యూనిటీ టీవీఎస్, రామచంద్రపురం: 8919785143 | దేవి టీవీఎస్, తాటిపాక: 9985800999 | విరాగ్ టీవీఎస్, గొల్లపాలెం: 8919785143 | శ్రీ కళ్యాణి టీవీఎస్, మండపేట: 9618468555 | యూనిటీ టీవీఎస్, నిడదవోలు: 8712650862 | అమరావతి టీవీఎస్, సామర్లకోట: 9399991199 | శ్రీ లలితా టీవీఎస్, పిఠాపురం: 9848544779 | శ్రీ దేవి టీవీఎస్, ప్రత్తిపాడు : 9966547286 | శ్రీధర్ టీవీఎస్, జగ్గంపేట: 9573620902 | శ్రీ అరవింద టీవీఎస్, పెద్దాపురం : 9491768783 | శ్రీ లక్ష్మీ నరసింహ టీవీఎస్, కోరుకొండ: 9652924555 | అమరావతి టీవీఎస్, సుంకరపాలెం: 8186911116 | శ్రీ సత్య భవానీ టీవీఎస్, అన్నవరం: 9885865527 | కీర్తన టీవీఎస్, తుని: 7013681114 | మారుతీ టీవీఎస్, దేవరపల్లి: 9666991111.


(c) eenadu

## విశాఖ మార్గం.. రద్దీ ప్రయాణం

సంక్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారితో జాతీయ రహదారిపై రద్దీ కొనసాగుతోంది. నాలుగు రోజులుగా హైదరాబాద్, విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. మంగళవారం ఉదయం నుంచి విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాలవైపు నుంచి వచ్చే వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. మంగళవారం ఒక్కరోజులోనే విశాఖవైపు నుంచి వచ్చే వాహనాలు పదివేలకుపైగా పెరిగాయని టోల్‌ప్లాజా అధికారులు పేర్కొన్నారు. పోలీసు అధికారులు, టోల్‌ప్లాజా సిబ్బంది సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. కృష్ణవరం టోల్‌ప్లాజా వద్ద కనిపించిన చిత్రమిది.

- న్యూస్‌టుడే, కిర్లంపూడి

## శ్రీపాద క్షేత్ర విశిష్టత తెలుసుకుని వచ్చా..

### అమెరికన్ వ్యాపారవేత్త డెర్మండ్ బ్రిగ్స్

సంప్రదాయ వస్త్రాలు ధరించి చిత్రహోమం చేస్తున్న ఈ వ్యక్తి పేరు డెర్మండ్ బ్రిగ్స్. అమెరికాకు చెందిన ఆయన భగవద్గీత చదివి హిందూ మతంపై మక్కువ పెంచుకున్నారు. ఇక్కడి విశిష్టతను అమెరికాలో వివరించేందుకు 100 మంది వేద పండితులకు శిక్షణ ఇచ్చి త్వరలో అక్కడికి తీసుకెళ్లాలని యోచనలో ఉన్నట్లు తెలిపారు. మంగళవారం పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానానికి వచ్చి స్వామి దర్శనం చేసుకున్నారు. క్షేత్ర విశిష్టత తెలుసుకుని దత్త హోమం నిర్వహించారు. శ్రీపాద వల్లభ చరితామృతం చదివిన తనకు ఇక్కడికి రావాలనే ఆకాంక్ష ఈ రోజు నెరవేరిందన్నారు. ఈవో సౌజన్య ఆలయ మర్యాదలతో ఆయనను సత్కరించారు. డెర్మండ్ బ్రిగ్స్ అమెరికాలో రొయ్యల ఎగుమతులు, దిగుమతుల వ్యాపారం చేస్తుంటారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

## ప్రకృతికి ప్రణామం

ధాన్యం రాశులు, కొత్త పంటలతో కూడిన పిండి వంటలు తయారు చేయడం తెలుగు ప్రజలకు ఆనవాయితీగా వస్తున్నదే సంక్రాంతి. తాళ్లరేవు మండలం పి.మల్లవరంలో ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహకుడు దూళిపూడి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆవు పిడకలతో ఇల్లు, సంక్రాంతి సంబరాలు, ప్రకృతి వ్యవసాయ అక్షరాలను భోగి పిడకలతో మంగళవారం తయారు చేశారు. పిడకల ఇల్లు చుట్టూ అరటి పండ్లు, చెరకు గడలతో అందంగా అలంకరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ధాన్యాన్ని ప్రత్యేక కుండల్లో నింపారు. సరదాగా కోడి పోటీలు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు విళ్ల సత్యనారాయణను సత్కరించారు. ప్రతినిధులు శుభ, సుబ్బారావు, కాశీ, సుబ్రహ్మణ్యం, ధనలక్ష్మి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, తాళ్లరేవు

## సత్యదేవుని దర్శించుకున్న పట్నా హైకోర్టు న్యాయమూర్తి

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యనారాయణ స్వామిని పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి మంగళవారం దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా వచ్చిన ఆమెకు ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. వేదపండితులు ఆశీర్వచనం గావించారు. స్వామి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

స్వామి దర్శనం అనంతరం తూర్పురాజగోపురం వద్ద న్యాయమూర్తి, కుటుంబసభ్యులు

## కిడ్నీ ఆకారంలో టమాటా

పెద్దాపురం పట్టణం నాగేశ్వరరావుపేటకి చెందిన బలిజేపల్లి వేణుగోపాలరావు ఇంటి మిద్దెపై పండిస్తున్న కాశీ టమాట మొక్కకు కిడ్నీ ఆకారంలో కాసిన టమాటా ఆకట్టుకుంటోంది. హైదరాబాద్‌లోని మిత్రుడు విత్తనాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కాయ ఎదిగే క్రమంలో నొక్కుకు పోయినప్పుడు ఇలా ఆకారాల్లోకి వస్తాయని పెద్దాపురం ఉద్యాన శాఖాధికారిణి కె.సత్యశైలజ తెలిపారు.

- న్యూస్‌టుడే, పెద్దాపురం

# సాంస్కృతిక కోన సంక్రాంతి సీమ

- 15న కొత్తపేటలో బాణసంచా కాల్పులు
- కనుమ రోజు జగ్గన్నతోటలో ప్రభల తీర్థం

న్యూస్‌టుడే, అంబాజీపేట, కొత్తపేట

కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న ప్రభల తీర్థాలకు శతాబ్దాల చరిత్ర ఉంది. కోనసీమలో అన్ని చోట్లా ప్రభల ఉత్సవాలు జరుగుతాయి. కొత్తపేటలో మాత్రం కనుమ రోజున కాకుండా సంక్రాంతినాడే నిర్వహిస్తారు. కొత్తపేటలోని జూనియర్ కళాశాల, హైస్కూల్ మైదానం, పాత రామాలయం, కొత్త రామాలయం, బోడిపాలెం ప్రభలు వివిధ రకాల దేవుళ్ల ప్రతిరూపాలతో మంగళవాయిద్యాలు, విచిత్ర వేషధారణల్లో కళాకారుల ప్రదర్శనల నడుమ ఊరేగింపుగా తీసుకువస్తారు. తిలకించేందుకు ఉభయగోదావరి జిల్లాలతోపాటు దేశవిదేశాల నుంచీ భారీగా జనం తరలివస్తారు. భగవంతుడి ప్రతిరూపంగా కొలిచే సంక్రాంతి ప్రభలను వెదురు బొంగులు, కర్రలతో నూతన వస్త్రాలు, పూలదండలు, వరి కంకులు, నెమలి పించాలతో ప్రత్యేకంగా అలంకరించి తెస్తారు. ప్రభల ఉత్సవాల్లో రాష్ట్రంలోనే అతిపెద్ద, ఎత్తైన ప్రభలు అంబాజీపేట మండలంలోని తొండవరం, వాకలగరువు, గున్నేపల్లి అగ్రహారం నుంచి వచ్చేవి ఉంటాయి. టన్నుల బరువున్న వీటిని యువకులు తమ భుజాలపై మోసుకుంటూ తీర్థ స్థలికి తీసుకువస్తారు. జిల్లాలో కనుమ రోజున 170 చోట్ల ప్రభల ఉత్సవాలు జరుగుతాయి.

### పండక్కి 'కొత్తపేట' జిగేల్..

సంక్రాంతి రోజున కొత్తపేట హైస్కూల్ మైదానంలో పెద్దఎత్తున బాణసంచా కాల్చుతారు. కాంతులు విరజిల్లే టపాసు రకాలైన మల్లెపం దిరులు, చెట్లు, బుసలుకొట్టే పాము ఆకారాలు, గదలు, వివిధ రకాల ధ్వనులతో తారాజువ్వలతో సందడి చేస్తారు. మందపల్లిలో కనుమ రోజున 6 ప్రభలను అంకాలమ్మ అమ్మవారి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆరు దేవుళ్ల ప్రతిరూపాలతో ఊరేగిస్తారు. ఇక్కడ కనుమ రోజున భారీ బాణసంచా కాలుస్తారు.

### గ్రామానికో వాట్సాప్ గ్రూప్

కనుమ రోజున నిర్వహించే జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. దీంతో మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ఛానళ్లలో మూడు నెలలుగా వివిధ రకాల వీడియోలు ప్రసారం అవుతున్నాయి. 'ఆధ్యాత్మికం, ఏకాదశరుద్రీయం' పేరుతో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులలో ఈ ఉత్సవం విశిష్టతను వివరిస్తున్నారు.

### ఏకాదశ రుద్రుల దర్శనం..

ఏకాదశరుద్రులు కొలువైన ప్రాంతం కోనసీమ. ఈ జిల్లాలోని అంబాజీపేట మండలంలో 9 గ్రామాల్లో కొలువైన త్రినేత్రుడి ఆలయాలు, అయినవిల్లి మండలం నేదునూరు, అమలాపురం గ్రామీణ మండలం పాలగుమ్మి గ్రామాల్లోని ఈశ్వరులను కలిపి ఏకాదశ రుద్రులు అని పిలుస్తారు. ఈ ప్రభలను జగ్గన్నతోటలో దర్శించుకోవడం ఆనవాయితీ.

పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్

## మాస్టర్‌ప్లాన్ తయారీపై దృష్టిపెట్టండి

పిఠాపురం: పిఠాపురం పట్టణ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ తయారీపై అధికారులు దృష్టి సారించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ సూచించారు. మంగళవారం పట్టణంలోని మోహన్‌నగర్, ఉప్పాడ రైల్వే గేటు, కుంతీమాధవస్వామి కొనేరు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. రైల్వే స్టేషన్ వెనుక మోహన్‌నగర్ రోడ్డు పొడవునా ఫెన్సింగ్ వేయాలని, అక్కడ చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రాంతం ముంపునకు గురికాకుండా అవుట్‌లెట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. కుంతీమాధవస్వామి కొనేరు చుట్టూ ఆక్రమణలు తొలగించి రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ఉప్పాడ రైల్వేగేటు వద్ద మురుగునీరు పోయేలా అడ్డంకులు లేకుండా శుభ్రం చేయించాలని కమిషనర్ కనకారావుకు సూచించారు. కౌన్సిలర్లు శ్రీనుబాబు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పండగ సంబరం.. ప్రయాణం నరకం

జన్మభూమి రైలు బోగీలో ప్రయాణికులు

సామర్లకోట, న్యూస్‌టుడే: దూర ప్రాంతాల నుంచి సంక్రాంతి పండగకు స్వగ్రామాలకు బయలుదేరిన ప్రయాణికులు బస్సులు, రైళ్లలో రద్దీ కారణంగా నరకయాతన పడుతున్నారు. రైళ్లు, బస్సుల్లో రిజర్వేషన్‌లు దొరక్క ఇబ్బంది పడ్డారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అధికారులు అదనపు రైళ్లు వేసినా సరిపోక కిక్కిరిసి ప్రయాణాలు సాగించారు. రిజర్వేషన్ బోగీల్లో సైతం సాధారణ ప్రయాణికులు ప్రయాణించారు. సామర్లకోట రైల్వే స్టేషన్‌లో జన్మభూమి రైలు కిటకిటలాడింది.

## పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోండి

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలోని ఇందిరానగర్, మోహన్‌నగర్ ప్రాంతాలతోపాటు ఇతర కాలనీల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం రాత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించిన ప్రాంతాల్లో అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకున్నారో డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, జనసేన నేతలతో కలిసి పరిశీలించారు. ఇందిరానగర్ ప్రాంత ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వంతెన నిర్మించి, అనుసంధాన రోడ్డు నిర్మించకపోవడంతో ఆ ప్రాంతాన్ని ఎలా పరిశుభ్రం చేయిస్తున్నారని కమిషనర్ కనకారావును ప్రశ్నించారు. కాలువల శుభ్రత, వీధుల్లో చెత్తకుప్పలు లేకుండా చూస్తామన్నారు. ఆక్రమణలపై కూడా దృష్టి సారించాలని ఎంపీ సూచించారు. నాయకులు చల్లా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాలువను పరిశీలిస్తున్న ఎంపీ ఉదయ్, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి

## వేడుకల్లో పాల్గొనడం ఆనందదాయకం

సామర్లకోట గ్రామీణం: అందరితో కలిసి సంక్రాంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని కోర్టు సినిమా కథానాయకి శ్రీదేవి అన్నారు. మంగళవారం ఉండూరులో కూటమి నాయకులు బత్సల వెంకటరమణమూర్తి, యర్రంశెట్టి శివ, మడగల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ముగ్గుల పోటీలు, సంక్రాంతి సంబరాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ పండుగను సంతోషంగా చేసుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ వెనుక సైన్స్ నిక్షిప్తమై ఉందన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచి ధనలక్ష్మి, జేసీ కన్‌స్ట్రక్షన్స్ ఎండీ ప్రభాకరరావు, సత్యకుమారి, జనసేన నాయకులు సరోజ్ వాసు, పిట్టా జానకిరామారావు, బత్సల గంగాధర్, కొప్పిరెడ్డి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉండూరులో పోటీల వేదికపై మాట్లాడుతున్న సినీనటి శ్రీదేవి

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT
E-PROCUREMENT SHORT TENDER NOTICE
Nit No. SE/AE2/APEWIDC/66/2025-26, Dated: 13.01.2026 (3rd Call)
Downloading commencement on 20.01.2026 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for certain Civil Works in Kakinada District with an Estimate cost Rs. 50.00 Lakhs.
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in. Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9/03336838
Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.

## ఆంధ్రా శబరిమలలో రేపు జ్యోతి దర్శనం

శంఖవరం, న్యూస్‌టుడే: మండలంలోని ఉప ప్రణాళికా ప్రాంతం సిద్ధివారిపాలెంలో కొలువై ఉన్న ఆంధ్రా శబరిమల అయ్యప్పస్వామి ఆలయం వద్ద జ్యోతి దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఛైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు తెలిపారు. మకర సంక్రాంతి రోజు కేరళలో మాదిరిగా ఇక్కడా జ్యోతి దర్శనం ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప మాలధారులు భక్తులు తరలివస్తారని దానికనుగుణంగా ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## పుష్కరాలకు ఆలయాల అభివృద్ధి

### దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : రానున్న గోదావరి పుష్కరాలకు తీరం వెంట ఉన్న ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల కార్యాచరణ అమలు కానుందని దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ తెలిపారు. కొవ్వూరు గోష్పద క్షేత్రంలోని సుందరేశ్వరస్వామి, పాత ఊరు వరద గోపాలస్వామి ఆలయాలను ఆ శాఖ ఇంజినీరింగు అధికారులు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయాల పునర్నిర్మాణం, పంచాయతనంగా తీర్చిదిద్దడం, అనుసరించాల్సిన పద్ధతులపై చర్చించారు. కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో దేవాలయాల ఆధునికీకరణ పనులకు రూ.22 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి, దేవాదాయ శాఖ అధికారులకు అందించినట్లు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు తెలిపారు. భక్తులకు పుణ్యస్నానాలు, ఇతర సౌకర్యాల కల్పనతోపాటు దర్శనాలు, పూజా కార్యక్రమాలపై శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఈ క్షేత్రంలోని రేవులో రోజుకు లక్ష మంది పుష్కర స్నానాలు చేస్తారని అంచనా ఉందన్నారు. గోష్పద క్షేత్రంలో శివాలయాన్ని పునర్నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నామని, భవిష్యత్తు అవసరాలు, భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని నెల రోజుల్లో టెండర్లు పిలవనున్నామన్నారు. దేవాదాయ శాఖ సీఈ శేఖర్, సహాయ కమిషనర్ ఈవీ సుబ్బారావు, ఈఈ దుర్గేష్‌కుమార్, డీఈ ఉదయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.



శివాలయ నమూనా, పునర్నిర్మాణానికి రూపొందించిన పటాన్ని చూస్తున్న కమిషనర్ రామచంద్రమోహన్, ఎమ్మెల్యే ముప్పిడి

# గూడు చెదిరె.. గుండెకోత మిగిలె..

### ప్రమాద బాధితుల జీవనం అగమ్యగోచరం

రౌతులపూడి, న్యూస్‌టుడే: సార్లంకలో ఎవరిని కదిపినా కన్నీరే.. గ్రామంలో వ్యవసాయం, చిన్నపాటి పనులపై ఆధారపడ్డ శ్రమజీవులే. అగ్ని ఆ ఊరిని బూడిద చేసింది. ఘటన జరిగినప్పటి నుంచి రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సహాయ చర్యల్లో పాల్గొంటున్నాయి. ప్రాణనష్టం లేదుగాని 33 కుటుంబాలకు నీడ దూరమైంది. నూకాలమ్మ అనే వృద్ధురాలు సంతకు వెళ్లి వచ్చేసరికి గుడిసెతో పాటు నగదు, సామాన్లు అగ్నికి ఆహుతయ్యాయి. కళ్లముందే కాలిపోతున్నా..అతని భార్య, కుమారుడికి ఏం చేయాలో పాలుపోలేదు. చల్లా లక్ష్మి, చల్లా రాంబాబు, వెంకట స్వామి ఇలా అందరూ సర్వం కోల్పోయిన వారే.

### వీధినపడ్డ 33 కుటుంబాలు

సార్లంకలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 26 పూరిళ్లు దగ్ధమైనట్టు అధికారులు ప్రకటించారు. ఈఘటనలో 33 కుటుంబాలు నిరాశ్రయులైనట్టు తహసీల్దార్ ఎస్వీనరేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ బృందం ధ్రువీకరించింది. చల్లా నాగేశ్వరరావు ఇంట్లో విద్యుతాఘాతం వల్ల మంటలు వ్యాపించి, గ్యాస్ సిలిండర్లలో గ్యాస్ లీకు వల్ల తాటాకుల ఇళ్లనీ దగ్ధమైనట్లు గుర్తించారు.

ప్రమాదం తర్వాత గ్రామంలో ఇలా...

### అగ్ని ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమా..?

గృహనిర్మాణశాఖ అధికారుల నిర్లక్ష్యమే పెనుముప్పునకు కారణమంటున్నారు. పక్కా ఇళ్లకు అర్హత ఉన్నా.. ఆ పథకం దరిచేరకపోవడంతో పూరి ఇళ్లల్లో జీవనం సాగించాల్సిన పరిస్థితి. పక్కపక్కనే గుడిసెలు ఉండడంతో మంటలు త్వరగా వ్యాప్తి చెందాయి. గృహనిర్మాణ పథకం కోసం వివరించామని, జన్‌మన్ పథకంలో పది మందే నిర్మాణానికి ఆసక్తి చూపారని ఆశాఖ అధికారులు చెబుతున్నారు.

### సపోర్ట్ సార్లంక.. యువత నినాదం

సేవ్ సార్లంక... సపోర్ట్ సార్లంక పేరిట యువత వారికి అపన్నహస్తం అందించేందుకు ముందుకొచ్చారు. అగ్ని ప్రమాదాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. అండగా ఉందాం... ఆదుకుందాం అంటూ సామాజిక చైతన్యం తెస్తూ.. మన్యంలో సహాయక చర్యలకు పిలుపునిచ్చారు. యువత, సంస్థలు సహాయంతో ముందుకొస్తున్నాయి.

### బాధితులకు భరోసా కల్పించారు..!

రౌతులపూడి మండలంలో అగ్నిప్రమాదానికి గురైన గిరిజన గ్రామం సార్లంకలో మంగళవారం నాయకులు పర్యటించారు.

సాయం అందజేస్తున్న ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రమాదంలో నిరాశ్రయులైన 33 కుటుంబాలకు ఆర్డీవో శ్రీరమణి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు సాయం అందించారు. ఎంపీ సానా సతీష్‌బాబు బాధిత కుటుంబాలను కలిసి ప్రమాదకారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సత్యప్రభతో కలిసి దుస్తులు, నిత్యావసరాలను గిరిజనులకు అందించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందించిన రూ.25 వేలు చొప్పున నగదును కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్యే, ఆర్డీవో, అందజేశారు. బాధితులతో మాట్లాడిన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. సీఐ సూర్య అప్పారావు, ఎస్సై వెంకటేశ్వరరావు, సత్రం ఛైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, ఎంపీపీ రాజ్యలక్ష్మి, సర్పంచి లోవరాజు, తదితరులు సహాయచర్యల్లో పాల్గొంటున్నారు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుట, జాయింట్ పెయిన్స్‌కు రాజమండ్రి: (ముందు మెట్రోలాడ్జి) ఇప్పుడు అదే కేంప్: శ్రీసాయిలక్ష్మీలాడ్జిలో మందులు. SVG మార్కెట్, ఆర్.టి.సి. కాంప్లెక్ ఎదుట ప్రతీనెల తే: 3, 17

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

ఖండపల్లి గ్రామంలో కామమట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30కి.మీ. దూరం మురారి గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100అ||ల రోడ్ ఫేసింగ్‌తో 60సెంట్లు భూమి అమ్మకం(నో బ్రోకర్స్) 9032988265

KAKINADA RURAL

1.15ఎకరముల పొలం అమ్మకం కాకినాడ, కరప మండలం, వేములవాడ రామచంద్రపురం హైవేకు, లేవుట్‌నకు, ఇళ్లకు ఆనుకుని గొడౌన్, ఇండస్ట్రీస్‌కు అనువైనది అమ్మకం. నో బ్రోకర్స్ 9399934499

TUNI

తుని డిగ్రీ కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 9611600611, 9848582586.

EENADU for Advertisement Contact: 8008597607

EENADU e Classifieds

PLOT FOR SALE

TAGARAPUVALASA

విశాఖజిల్లా, తగరపువలస రఘు ఇంజినీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

KAKINADA CITY

కాకినాడ, సర్పవరం Bhavanarayana Estates 260 గజాల తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 94946 57244.

★ ★ ★ కాకినాడ దగ్గరలో Plot కొనండి, Plot గెలవండి భారీ సంక్రాంతి ఆఫర్లు గజం కేవలం 9,999/- రూ. నుంచి ప్రారంభం. ✆ 8886663196

కాకినాడకు అతిదగ్గరలో తక్కువ రేట్లకే సైట్లు, బిల్డింగ్స్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మబడును. ✆ 77806 73892.

KAKINADA RURAL

కాకినాడ బైపాస్‌కు 1కి.మీ.దూరం మాధవపట్నం-రామేశ్వరం కొత్తూరులో 125, 135, 145, 275 చ||గ||లు, 40 అ||ల రోడ్లతో టీచర్లు, లాయర్లు, బ్యాంకు ఉద్యోగుల ఇళ్లతో అభివృద్ధి చెందిన లేఅవుట్ 9848133799

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చ||గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/ వాట్సాప్: 80748 57055.

RK Township వారి రాజమండ్రి వెంచర్లపై సంక్రాంతి Gold ఆఫర్ కలదు. వివరాలకు: బ్రాంచ్ మేనేజర్, Contact Cell: 99490 91197.

RAMACHANDRAPURAM

కాజులూరు మండలం, తిప్పరాజుపాలెంలో ఎకరం భూమి అమ్మకం, కరప మండలం, వలసపాకలలో DTCP లేఅవుట్ E/F 183 చ||గ|| 9849009801, 9614131999

TUNI

తుని డి.మార్ట్‌కి ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆96116 00611, 98485 82586.

GENERAL

తుని డి.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

రాజమండ్రి తూర్పురైల్వేస్టేషన్ ఎదురుగా KKR గౌతమ్ స్కూల్ దగ్గర 40x55 కొలతలతో W/F 245 చ||గ|| స్థలం, GSL హాస్పిటల్ వెనుక సాయినగర్‌లో 202 చ||గ||-2 స్థలాలు అమ్మకం. ✆ 9866250279, 9492669079, 9396660652

PROPERTY FOR SALE

GENERAL

G+1 very strong house @ Sambhunagar, Rajahmundry. Plz contact: 99850 55525, 99850 55515

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-50 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

### ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

| కొబ్బరి (క్వింటాళ్లలో) | ధర (రూ॥లలో) |
|---|---|
| కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి): | 18,000 |
| పాతకాయ: గండేరా | 27,000 |
| గటగట | 25,000 |
| కొత్తకాయ: గండేరా | 26,000 |
| గటగట | 24,000 |
| నీటి కాయ (వెయ్యింటికి): | |
| పాత (ముక్కుడు) కాయ | 16,000-17,000 |
| కొత్త (పచ్చి) కాయ | 15,000-16,000 |
| కొబ్బరినూనె మార్కెట్: | |
| 15 కిలోలు | 5,000 |
| కిలో | 350 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

| | |
|---|---|
| ఫారంరేటు | 152-00 |
| రిటైల్ లైవ్ | 179-00 |
| డ్రెస్డ్ | 260-00 |
| స్కిన్‌లెస్ | 295-00 |

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| లైట్ తీస్కో | సా॥ 5 - రా॥ 9 |
| సరదాగా కాసేపు | రా॥ 9 - రా॥ 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 12 - తె॥ 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

## తప్పిపోయిన చిన్నారి తల్లిదండ్రులకు అప్పగింత

సామర్లకోట: సామర్లకోట రైల్వే స్టేషన్ సెంటర్‌లో తప్పిపోయిన మూడేళ్ల బాలుడ్ని ట్రాఫిక్ పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. మంగళవారం విశాఖపట్నం నుంచి కరప మండలం విజయరాయుడుపాలెం వెళ్లేందుకు రైలులో వచ్చిన కొప్పిశెట్టి జానకిరాం, దేవి దంపతులు వారి కుమారుడు, కుమార్తెతో సామర్లకోటలో దిగారు. స్టేషన్ బయట ఆటో కోసం వేచి చూస్తుండగా కుమారుడు తుస్యంత్‌ఆద్య(3) తప్పిపోయాడు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో వెతికినా కనిపించలేదు. అవుట్ పోలీసు స్టేషన్‌లో ట్రాఫిక్ ఎస్సై గరగారావుకు ఫిర్యాదు చేయగా ఆయన తక్షణం స్పందించి సీసీ కెమెరాల ద్వారా పరిశీలించారు. జయలక్ష్మి థియేటర్ రోడ్డులో ఏడుస్తూ తిరుగుతున్న తుస్యంత్‌ఆద్యను పోలీసులు గుర్తించి అవుట్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు. తల్లిదండ్రులకు సమాచారం అందించి బాలుడ్ని అప్పగించారు.

## నిబంధనలు ఉల్లంఘించి ప్రయాణాలు సాగించొద్దు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: రహదారిపై ప్రయాణం చేసే సమయంలో అతివేగం, మితిమీరిన ఆలోచనలు, రక్షణ నిబంధనలు ఉల్లంఘించి ముందుకు సాగడం ఎంత మాత్రం సురక్షితం కాదని ఎన్‌హెచ్ ప్రాజెక్టు డైరెక్టరు కృష్ణమూర్తి పేర్కొన్నారు. కృష్ణవరం ఎన్‌హెచ్ టోల్‌ప్లాజా వద్ద ఎన్‌హెచ్ఏఐ నిర్వహణ భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. దివాన్‌చెరువు టోల్‌వే సంస్థ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం శ్రీకర్ ఆసుపత్రి సహకారంతో మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రహదారి భద్రతా సిబ్బంది, టోల్‌ప్లాజా సిబ్బంది, వాహనచోదకులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సదస్సులో రహదారి భద్రతా అధికారుల బృందనాయకుడు శ్రీనివాసరావు, ప్రాజెక్టు మేనేజర్ నాగేశ్వరరావు, టోల్ మేనేజర్ జీవీ రమణ, ప్లాజా మేనేజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవరం టోల్‌ప్లాజా వద్ద మాట్లాడుతున్న పీడీ కృష్ణమూర్తి

(c) eenadu

# కాకినాడ

## క్రీడాకారులకు అభినందనలు

క్రీడాకారులతో రమణ

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: గత నెల 10 నుంచి 15వ తేదీ వరకు ఒడిశాలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో డీఎస్‌ఏ రైఫిల్ షూటింగ్ కోచ్ మహ్మద్ ఆలీశ షరీఫ్ వద్ద శిక్షణ పొందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. అన్సిక్ బంగారు, వి.చాందిని లక్ష్మి కాంస్యం, చైతన్య రెడ్డి, అనిల్ రజత పతకాలు సాధించారు. వారిని మంగళవారం గిరి జన క్రీడా అధికారి ఎస్వీ రమణ అభినందించారు.

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4(స్క్రీన్)- ది రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, అనగనగా ఒకరాజు, నారీనారీ నడుమ మురారి, దేవీ మల్టీప్లెక్స్ 4(స్క్రీన్)- ది రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, నారీనారీ నడుమ మురారి, లక్ష్మి- ది రాజాసాబ్, అనగనగా ఒకరాజు(ఉ), సత్యగౌరి - మన శంకర వరప్రసాద్ గారు, తిరుమల- మన శంకరవరప్రసాద్ గారు, సీఎండీసీ 1- అనగనగా ఒక రాజు(ఉ,మ), నారీ నారీ నడుమ మురారి(సా,రా), సీఎండీసీ 2- ది రాజాసాబ్, శ్రీప్రియ - ది రాజాసాబ్, పద్మప్రియ- మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒకరాజు (ఉ,మ), సూర్య1(వాకలపూడి) - ది రాజాసాబ్, సూర్య 2- మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒకరాజు(ఉ).

## నగరానికి పండగొచ్చింది..

డీసీసీబీ కార్యాలయం వద్ద సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఛైర్మన్ రామస్వామి, అధికారులు, సిబ్బంది

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడలో సంక్రాంతి సందడి నెలకొంది. పలుచోట్ల సంబరాలు అంబరాన్నంటాయి. ముగ్గుల పోటీలు, బసవన్నల విన్యాసాలు, చిన్నాపెద్దా నృత్యాలతో నగరానికి పండగశోభ వచ్చింది. ✦ నాగమల్లితోట జంక్షన్‌లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రాంగణంలో మంగళవారం బ్యాంకు సీఈవో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఛైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు) ముఖ్య అతిథిగా విచ్చేశారు. గంగిరెద్దులాటలు, హరిదాసు, పిట్టలదొర సందడి చేశారు. భోగి మంటల చుట్టూ ఉద్యోగులు నృత్యాలు చేస్తూ సందడి చేయడంతో పాటు, ఎండ్ల బండిపై బ్యాంకు ఛైర్మన్, సీఈవోలు ఊరేగింపుగా సంబరాలకు మరింత ఉత్సాహం తెచ్చారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. బ్యాంకు డీజీఎం శ్రీధర్‌చౌదరి, బ్యాంకు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: స్థానిక పల్లంపేట టిడ్కో గృహ సముదాయంలో మంగళవారం 'మన ఇల్లు.. మన సంక్రాంతి' కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొని మాట్లాడారు. స్థానికులు, నగరపాలక సంస్థ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గులు, క్రికెట్, నృత్య పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఎమ్మెల్సీ పద్మశ్రీ, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఉప కమిషనర్ శ్రీనివాస్, ఎస్‌ఈ పి.వెంకట్రావు, ఎంహెచ్‌ఓ డా.పృథ్వీచరణ్, టీడీపీ ఆర్వో శైలజ, నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఏపీ ఎన్జీవో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు జి.రామ్మోహనరావు, పి.మూర్తిబాబు, బూరిగ ఆశీర్వాదం, మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కోడి పుంజులతో ఎమ్మెల్యే కొండబాబు, నగర తెదేపా అధ్యక్షుడు వీరు

పోటీలలో విజేతలతో ఎమ్మెల్యే కొండబాబు తదితరులు

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...

ముగ్గులు పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ పద్మశ్రీ

### మహిళా న్యాయవాదులకు ముగ్గుల పోటీలు

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ బార్ అసోసియేషన్‌లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని మహిళా న్యాయవాదులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా మహిళా న్యాయమూర్తులు వి.సావిత్రి, ఎ.నాగమల్లేశ్వరి, షేక్ షిరీన్ వ్యవహరించారు. న్యాయవాదులు పి.మహాలక్ష్మి, గీతిక అండ్ టీం, సునీత అండ్ టీం మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి సుబ్రహ్మణ్యం బహుమతులు అందజేశారు. ✦ కాకినాడ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్షుడు కె.పద్మనాభం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళా సభ్యులకు మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం భోగి మంట వేశారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శాస్త్రి తదితరులు న్నారు. ✦ కాకినాడ మెడ్వే సంజీవి ఆసుపత్రిలో సిబ్బందికి పలు పోటీలు నిర్వహించారు.

బార్ అసోసియేషన్ ఆవరణలో వేసిన రంగవల్లులు

## పంపిణీ పూర్తవకుండానే వెబ్‌సైట్ మూసేశారు!

29,736 మందికి అందని కొత్త పాసుపుస్తకాలు

కాకినాడ కలెక్టరేట్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజముద్రతో అందిస్తున్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ పూర్తవకుండానే వెబ్‌సైట్‌ను మూసేశారు. రైతు ఈకేవైసీ పూర్తి చేసిన తర్వాత ఆ వివరాలన్నీ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి. ఆ తర్వాతే రైతుకు పుస్తకం అందజేస్తారు. ఈ ప్రక్రియ నిలిచిపోవడంతో జిల్లాలో 29,736 పట్టాదారు పాసుపుస్తకాలు అధికారుల వద్దే నిలిచిపోయాయి. జిల్లాలో తొలివిడత రీసర్వే పూర్తయిన 291 గ్రామాల్లోని 1,50,936 మంది రైతులకు సంబంధించి కొత్త పాసుపుస్తకాలు జిల్లాకు చేరాయి. ఈ నెల 2 నుంచి 9 వరకు గ్రామసభల ద్వారా వీటి పంపిణీ చేపట్టారు. తప్పులు దొర్లిన, మరణించిన వ్యక్తుల, జాయింట్ ఎల్‌పీఎంలు జారీ చేసినవి మినహా మిగతా వాటిని గడువులోగా ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికి జిల్లాలో 1,21,200 మందికి వీటిని అందజేశారు. మిగిలిన 29,736 పుస్తకాలపై రెవెన్యూ అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. అధికారుల వద్ద మిగిలిన వీటిలో 50 శాతం వరకు తప్పులు దొర్లినట్లు ప్రాథమికంగా గుర్తించారు. 21 మండలాల నుంచి కలెక్టరేట్‌కు నివేదిక రావాల్సి ఉంది. కొంత మంది విదేశాలు, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు వీటిని పొందలేకపోయారని తెలుస్తోంది. సంక్రాంతి పండగ నేపథ్యంలో వీరు సొంతూళ్లకు వచ్చే అవకాశం ఉండంతో పంపిణీకి ఆస్కారం ఉంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వెబ్‌సైట్ మూసివేయడంతో ఈకేవైసీ, వివరాలు నమోదుకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

## సంక్రాంతి వేళ.. కొనుగోళ్ల కళ

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: పండగ వేళ.. నగరం కిక్కిరిసిపోతోంది. మెయిన్ రోడ్డు, సినిమారోడ్డు, సంతచెరువు, దేవాలయంవీధి, భానుగుడి, పెదమార్కెట్ తదితర ప్రాంతాల్లోని రహదారులు వాహనాలు, నగరవాసులతో రద్దీగా దర్శనమిస్తున్నాయి. మెయిన్‌రోడ్డు, సంతచెరువులో దుకాణాలకు ప్రజలు అధికంగా రావడంతో రహదారులు కిక్కిరిశాయి. దాంతో వాహనాల పార్కింగ్‌కు అవస్థలు ఏర్పడ్డాయి. మూడు, నాలుగు వరుసలుగా రోడ్డుపైనే పెట్టడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. గత రెండు, మూడు రోజుల నుంచి ఇదే పరిస్థితి నెలకొంది. సంక్రాంతి నేపథ్యంలో కొత్త దుస్తులు, ఇతర సామగ్రి, వస్తువులు కొనుగోలు చేసేందుకు నగరంతో పాటు, కరప, కాజులూరు, తాళ్లరేవు, పెదపూడి, కాకినాడ గ్రామీణం, సామర్లకోట, తదితర ప్రాంతాల నుంచి కొనుగోళ్లకు ప్రజలు తరలివస్తున్నారు. మూడు కిలోమీటర్ల మేర గల మెయిన్‌రోడ్డు ప్రయాణించాలంటే సాధారణ రోజుల్లో 10 నిమిషాలు పడితే, ప్రస్తుతం 30 నిమిషాలకు పైన పడుతుంది. పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టి రద్దీని నియంత్రించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

అమ్మకానికి పతంగులు

**అమ్మకాల జోరు...**

ప్రత్యేకంగా భోగిపిడకల దండలు, చెరువు గడలు, రేగిపళ్ల దుకాణాలు పెద మార్కెట్, దేవాలయం వీధి, పిండాలచెరువు, భానుగుడి తదితర ప్రాంతాల్లో రహదారి పక్కన దుకాణాలు వెలిశాయి.. అదేవిధంగా అనేకప్రాంతాల్లోని రహదారుల పక్కన భోగి పంటలు వేసేందుకు యువత దుంగలను ఏర్పాటు చేస్తున్నారు.

## కోడి పందేల కట్టడికి కంట్రోల్ రూం

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు కట్టడికి జిల్లాస్థాయి కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా కోడిపందేల నిషేధాన్ని సమర్థంగా అమలుకు సమన్వయం, పర్యవేక్షణ, సత్వర స్పందనకు వీటిని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13 నుంచి 18 వరకు కంట్రోల్ రూం కొనసాగుతుందని, ఎక్కడైనా కోడిపందేలు జరిగితే 0884-2356801 నెంబరుకు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే రెవెన్యూ, పోలీసు, పశుసంవర్ధక బృందాలు తనిఖీలు చేపట్టి, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### బరులకు స్థలాలు ఇచ్చినవారిపై కేసులు

మసీదుసెంటర్(కాకినాడ): సంక్రాంతి పండుగ సందర్భంగా జూద క్రీడలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ బిందు మాధవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పందేల కోసం స్థలాలు ఇచ్చిన యజమానులకు కూడా నిందితులుగా పరిగణించి కేసులు నమోదు చేస్తామన్నారు. కేసుల్లో ఉంటే ఉద్యోగాలు, పాస్‌పోర్ట్ రావడం కష్టతరమవుతుందని, యువత తమ భవిష్యత్తును పాడుచేసుకోవద్దని సూచించారు. పాత నేర స్థులపై ఇప్పటికే నిఘా ఉంచామని, నిబంధనలు ఉల్లంఘిస్తే అరెస్టులు తప్పవని చెప్పారు. అక్రమ కార్యకలాపాలు జరిగినట్లు గమనిస్తే వెంటనే 112కు సమాచారం అందించాలన్నారు.

## గోదాదేవి పెండ్లికూతురాయెనే....

గాంధీనగర్, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా నగరంలో వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం భోగి పండుగ సందర్భంగా గోదాదేవి కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం టూటౌన్‌లోని కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారిని పెండ్లి కుమార్తెగా ముస్తాబు చేశారు. ముత్తయిదువులు పసుపు దంచి సంప్రదాయ వేడుక నిర్వహించారు. మెయిన్‌రోడ్డులోని సీతారామస్వామి ఆలయంలో భక్తులు అమ్మవారికి సారె సమర్పించారు. గాంధీనగర్, జగన్నాథపురం, వెంకట్‌నగర్ తదితర ప్రాంతాల్లోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

టూటౌన్ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పసుపు దంచుతున్న ముత్తయిదువులు

మెయిన్‌రోడ్డు రామాలయంలో సారె సమర్పిస్తున్న మహిళలు

## నగరంలోనూ బరులు

సంక్రాంతి సందర్భంగా నగరంలోని పలు చోట్ల కోడిపందేలు, గుండాట తదితర వాటికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఖాళీస్థలాల్లో బరులు సిద్ధం చేస్తున్నారు. పోలీసుల ఆంక్షలున్నా ఎవరికీ పట్టడం లేదు. గొడారిగుంట ప్రధాన రహదారి పక్కన ఓ ఖాళీస్థలంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు అండదండలతో ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

## గుంత.. తప్పని చింత

కాకినాడ బాలాత్రిపుర సుందరి గుడి రహదారిలో కోనేరు ప్రహరీ ఆనుకుని కొంతమేర రహదారి శిథిలమై గుంత ఏర్పడింది. దాంతో కాలువలో మురుగంతా గుంతలో చేరి దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోసారి గుంత నిండిపోవడంతో మురుగు రోడ్డుపైకి చేరుతోందని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

## పేరుకుపోయిన వ్యర్థాలు

కాకినాడ శాంతినగర్ ప్రధాన రహదారి పక్కన కాలువలో చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకుపోయి అధ్వానంగా మారింది. దాంతో మురుగు ముందుకు పారక, దుర్వాసనతో పాటు దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

## గాయపడిన వ్యక్తి మృతి

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. కాకినాడ రాజాజీ వీధికి చెందిన కె.రాంబాబు(42) గూడ్స్ ఆటోడ్రైవర్‌గా పని చేస్తాడు. అతనికి వివాహమైంది. ఇద్దరు పిల్లలు సంతానం. ఈ నెల 11న అన్నదానం నిమిత్తం వంటలు చేసేందుకు వెళ్లాడు. తెల్లవారుజామున స్టౌ మీద నుంచి కూర ఉడికిన తరువాత కళాయి దించుతుండగా ప్రమాదవశాత్తూ అందులో పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని జీజీహెచ్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. దీనిపై మృతుని బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

**CHANGE OF NAME**

I, MUNDURI SATYA BHARATHI, W/o Munduri Somasekhara Chandra Subbarao, Residing at 1-3-7, Flat No. FF4, Aravind Enclave, Sriram Nagar, Kakinada, East Godavari District, A.P. I Changing After Marriage My Name from DONTABHAKTUNI SATYA BHARATHI (Old Name) To MUNDURI SATYA BHARATHI (New Name) Hence forth am being Called MUNDURI SATYA BHARATHI (New Name) For all Purpose including PNB met life policy number 20470225 and 21540587.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ప్రమాదాలు నివారించడానికి ఆర్టీసీ డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎం.హరనాథ్‌రెడ్డి, డి.శ్రీకాంత్‌బాబు, ఎన్.సబిత సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కాకినాడ ఆర్టీసీ బస్టాండులో డిపో అసిస్టెంట్ కమిషనర్ ఎంయూవీ మనోహర్ అధ్యక్షతన మంగళవారం డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత డ్రైవర్లదేనన్నారు. హైవేలు, ప్రధాన రహదారులపై మరింత అప్రమత్తంగా నడపాలని సూచించారు. ఏఎంవీఐలు డి.కాశీ విశ్వేశ్వరరావు, డిపో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి నమూనాల తనిఖీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక 41వ డివిజన్‌లోని నందూరివారి వీధి, పూళ్లవారి వీధిలో మంగళవారం సాయంత్రం సరఫరా సమయంలో తాగునీటి నమూనాలను వాటర్‌వర్క్సు అధికారులు తనిఖీ చేశారు. మంగళవారం ఈనాడులో 'స్వచ్ఛమైన తాగునీరివ్వండి సారూ' శీర్షికతో ప్రచురితమైన కథనంపై నగరపాలిక అధికారులు స్పందించారు. డీఈఈ లక్ష్మీనారాయణ, సిబ్బంది తాగునీటి సరఫరాలో ఉన్న లోపాలను సరిదిద్దారు. ఈ రెండు వీధుల్లో సరఫరా అయిన నీటిని పరీక్షించారు. నీరు సురక్షితమేనని, సమస్య ఉంటే వాటర్ వర్క్సు అధికారులకు తెలియజేయాలని కోరారు.

నమూనాలను పరీక్షిస్తున్న అధికారులు

## వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ కార్యవర్గం నియామకం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జగన్నాథపురం వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీకి నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఛైర్మన్‌గా మల్లాడి ఏడుకొండలు, కార్యవర్గ సభ్యులుగా హోతా జానకి, మల్లాడి విమల, చొక్కాలత, పాబోలు పద్మజ, తుమ్మల సత్తిబాబు, నందమూరి సీతాలక్ష్మి, ఉప్పుడు గోపీకృష్ణ, బండి సత్యవేణి, ఓలేటి రాము, సంగాని సత్యం నియమితులయ్యారు. వీరు త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## రెండున్నర గంటలు ఆలస్యంగా మైసూరు రైలు

సాంబమూర్తినగర్(కాకినాడ): సంక్రాంతి పండగ నేపథ్యంలో కాకినాడ టౌన్ నుంచి మైసూరుకు వెళ్లే ప్రత్యేక రైలు రెండున్నర గంటలు ఆలస్యంగా వెళ్లింది. ఈ రైలు మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు బయల్దేరాల్సిన ఉండగా. . 3.30 గంటలకు వెళ్లింది. దీంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. అటునుంచి వచ్చే రైలు ఆలస్యంగా రావడం, మెయింటెనెన్స్ పనులు చేయాల్సి ఉండడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని రైల్వే అధికారులు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణులకు ప్రాధాన్యం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణుల సామాజిక వర్గానికి ప్రాధాన్యం దక్కిందని జిల్లా నాయీబ్రాహ్మణ సేవా సంఘం మాజీ అధ్యక్షుడు కింతాడ సత్యనారాయణ పేర్కొన్నారు. కాకినాడ నగర నియోజకవర్గం పరిధిలోని వివిధ దేవాలయాలకు ట్రస్టు బోర్డు సభ్యులుగా నియమితులైన నాయిబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన బంధార అప్పారావు, అగ్రహారపు శ్రీనివాసరావు, సుందరపల్లి సత్తిబాబు, అందనాపల్లి శ్రీనివాసరావు, కొయ్యాన ఏసుబాబు, కోడూరి రామలక్ష్మిని సంఘ భవన్‌లో మంగళవారం సత్కరించారు. కార్యక్రమంలో స్వయంభారపు శ్రీనివాసరావు, కొవ్వాడ శ్రీనివాసరావు, పైన శ్రీనివాసరావు, ముల్లువలస వీరబాబు, తరగంపూడి వాసు, కొండేటి శ్రీను, పేరూరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టుబోర్డు సభ్యులను సత్కరిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘ ప్రతినిధులు

### పూర్వ విద్యార్థుల సందడి

కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న 2005-08 బీఎస్సీ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కృతజ్ఞ సేవా సంస్థ అధ్యక్షుడు ఆతవ రమేష్ ఆధ్వర్యంలో స్నేహితులంతా ఒక చోటుకు చేరి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరు ఖతార్ నుంచి రాగా.. మరికొందరు రాజస్థాన్ తదితర దూర ప్రాంతాల నుంచి ఇక్కడకు చేరుకున్నారు.

-న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

## సంక్షేమ బోర్డు నిధుల మళ్లింపు దారుణం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులు దారిమళ్లింపు ఆపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ వద్ద ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.శ్రీను, ఆర్.ఈశ్వరరావు మాట్లాడుతూ బోర్డు నిధులను కార్మిక శాఖ ప్రచారానికి వినియోగించే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఏడేళ్ల నుంచి మరణించిన కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించలేదని, వీరంతా రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిధులు రూపాయి ఖర్చు లేకుండా భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిర్వహించే అవకాశం ఉన్నా అమలు చేయడం లేదని ఆరోపించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జీ, ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, యూనియన్ నాయకులు నందీశ్వరుడు, గడిగట్ల సత్తిబాబు, కరణం విశ్వనాథం, కుంచే చిన్న తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

## ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

సాంబమూర్తినగర్(కాకినాడ): సంక్రాంతి పండగ సందర్భంగా ప్రైవేటు బస్సుల యజమానులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ రవాణా శాఖ ఉప కమిషనర్ కె.శ్రీధర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. గత ఐదు రోజులుగా ఆర్టీజీఎస్ పర్యవేక్షణతోపాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేర్ మానటరింగ్ టీమ్స్‌తో అన్ని ఆన్‌లైన్ బుకింగ్ వివరాలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే ఛార్జీలను తక్షణమే తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత ఐదు రోజులుగా జరిపిన తనిఖీల్లో అధిక ఛార్జీలు వసూలు చేసిన 5 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.50 వేలు జరిమానా విధించామన్నారు. అదేవిధంగా పన్నులు, పర్మిట్ వంటి ఇతర నిబంధనలు ఉల్లంఘించి 27 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.లక్ష జరిమానా విధించినట్లు చెప్పారు.

## అధిక శబ్దాలు చేసే సైలెన్సర్ల తొలగింపు

మసీదుసెంటర్: నిబంధనలకు విరుద్ధంగా 52 ద్విచక్రవాహనాలకు అమర్చిన సైలెన్సర్లను తొలగించి ఈ చలానా రూపంలో రూ.76,500 జరిమానా విధించినట్లు కాకినాడ ట్రాఫిక్-2 సీఐ డి.రామారావు మంగళవారం తెలిపారు. సంబంధిత వాహనదారులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు. వారికి ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ కౌన్సెలింగ్ నిర్వహించారు. తయారీదారులు నిర్దేశించిన ప్రమాణాల ప్రకారమే వాహనాలను ఉపయోగించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ ఎస్సైలు రత్నం, అప్పారావు, రాజు, అప్పలరాజు పాల్గొన్నారు.

వాహనదారులకు కౌన్సెలింగ్ చేస్తున్న ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, ట్రాఫిక్ సీఐ డి.రామారావు

## సత్తెమ్మతల్లి తీర్థమహోత్సవం

పి.నాయకంపల్లిలో అమ్మవారు

**గండేపల్లి:** పి.నాయకంపల్లి గ్రామంలోని సత్తెమ్మతల్లి జాతర తీర్థమహోత్సవం 14,15,16 తేదీల్లో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు మల్లిరెడ్డి పాపారావు తెలియజేశారు. ఆలయం వద్ద మూడు రోజులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు.

**నగర సంకీర్తన భక్తులకు సత్కారం శంఖవరం:** ధనుర్మాసం సందర్భంగా శంఖవరంలో నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులను మంగళవారం స్థానిక ఆర్‌ఎమ్‌పీ సభ్యుడు మేకల కృష్ణ సత్కరించి బహుమతులు అందజేశారు. కృష్ణ మాట్లాడుతూ.. సనాతన హిందూ ధర్మాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

## రంగవల్లుల పోటీలు

**తుని పట్టణం:** పట్టణంలోని జిల్లీ బాలికోన్నత పాఠశాల సెంటర్‌లో ఉన్న రామాలయం వద్ద తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు యనుగంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో రంగోలి పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులు అందించారు. బ్యాంకుకాలనీ బాలభవన్ వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. సీడీపీవో కె.శ్రీలత, అంగన్‌వాడీలు చిన్నారులకు భోగి పండ్లు వేశారు. బొమ్మల కొలువు, చిన్నారుల ఆటపాటలు అలరించాయి.

తునిలో ఆకట్టుకున్న బొమ్మల కొలువు

## అప్రమత్తతే రక్ష

**ఏలేశ్వరం, న్యూస్‌టుడే:** చెంతనే ఆర్టీసీ డిపో ఉన్నా.. పండుగ వేళ ప్రయాణికులకు ప్రయాస తప్పడంలేదు. అవసరం మేరకు బస్సులు లేకపోవడంతో రాజమహేంద్రవరం, కాకినాడ, మన్యం ప్రాంతాలకు వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. ఏలేశ్వరం డిపోపై 50 వేల మంది ప్రయాణికులు ఆధారపడి ఉన్నారు. డిపోకు 38కి పైగా బస్సులు ఉన్నాయి. భోగి, సంక్రాంతి వచ్చిందంటే రాకపోకలకు ఇబ్బందే. వివిధ ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు వచ్చేందుకు అనువైన రవాణా సౌకర్యం లేకపోవడంతో అవసరం వేళ బస్సులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

జె.అన్నవరంలో ఆటోలో పరిమితికి మించి వెళ్తున్న ప్రయాణికులు

### ప్రైవేటే భారం.. ప్రమాదం

ఏజెన్సీ ప్రాంతం నుంచి రోజూ ఏలేశ్వరానికి, జాతీయ రహదారికి రావాలంటే ఇక్కట్లు తప్పవు. ప్రధానంగా పలువురు ప్రైవేట్ వాహనాలనే ఆశ్రయిస్తున్నారు. ఆటోలు, వ్యాన్‌లపై ఆధారపడి రావడంతో తమపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ప్రజలు వాపోతున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో ఎక్కిస్తున్నారు. చోదకునికి రెండు వైపులా ప్రయాణికులు కూర్చుంటున్నారు. ఈ క్రమంలో వాహనంపై చోదకుడు నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంది. ఏలేశ్వరం నుంచి మద్దిపేట, జె.అన్నవరం, తూర్పులక్ష్మీపురం, రమణయ్యపేట తదితర గ్రామాలతో పాటు మండలాల్లోని పల్లెలకు ఆటోల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. కాకినాడ, పోలవరం జిల్లాల పరిధిలోని రమణయ్యపేట - జె.అన్నవరం రోడ్డు గోతులతో అధ్వానంగా ఉంది. ఈ మార్గం మీదుగానే పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. పండుగ వేళ వాహనాల రద్దీ మరింత పెరుగుతుంది.

### భద్రతకు ప్రాధాన్యమివ్వాలి

ప్రయాణంలో భద్రతకు ప్రాధాన్యమివ్వాలి. వాహనచోదకులు నిబంధనలను పాటించాల్సిందే. ప్రైవేట్ వాహనాలల్లో పరిమితికి లోబడే ప్రయాణికులను ఎక్కించుకోవాలి. అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం. ప్రయాణంలో రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి. తనిఖీలను ముమ్మరం చేస్తున్నాం.
– బి.సూర్య అప్పారావు, సీఐ, ప్రత్తిపాడు.

## ఊరంతా సంక్రాంతి

• మూడు రోజుల సంబరాలకు సిద్ధం • సొంతూళ్లకు చేరుతున్న జనం

న్యూస్‌టుడే–ప్రత్తిపాడు

మూడు రోజుల పండగకు ఊళ్లన్నీ సిద్ధమయ్యాయి. ఎక్కడెక్కడో ఉన్నవారు, ఉపాధి కోసం వలస వెళ్లిన వారు ఇంటికి చేరుతున్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, కూడళ్లు సందడిగా మారాయి. బిజీగా గడుపుతున్నా సాంకేతికత ఊళ్లను చుట్టుముట్టినా పల్లెదనం మాత్రం పదిలంగా ఉందని నిరూపిస్తూ జనమంతా ఊళ్లలో సంక్రాంతి జరిగే తీరు చెబుతోంది. పంట ఇంటికి వచ్చిన సందడి 35 వేలకు పైగా ఉన్న రైతు లోగిళ్లలో ఉంది. వీధి చివర భోగి మంట నుంచి ఊరికి దూరంగా జరిగే కోడి పందేల వరకు మధ్య ఎన్నో విశేషాలతో గ్రామాలు సిద్ధమయ్యాయి. నాలుగు మండలాల్లోని సంక్రాంతి ప్రత్యేకతలివీ..

### సంప్రదాయంగా..

ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో 9 దశాబ్దాలుగా జరుగుతున్న శ్రీగోవింద రీతలో ఉత్సవాలు జిల్లాలోనే ప్రత్యేకం. పద్యనాటకాలు పెద్ద పండగ చేస్తాయి. ఈ గ్రామంలోని 1500 మందికి పైగా కార్మికులు సంక్రాంతికి సొంతూరు రావడం విశేషం. ప్రత్తిపాడులోని పాదాలమ్మ జాతర కనుమ నాడు నిర్వహించడం తరతరాల సంప్రదాయం. ముగ్గుల పోటీలు నాలుగు మండలాల్లోనూ నిర్వహిస్తున్నారు.

భోగి మంటతో ఉత్సాహం..

### ఆధ్యాత్మికంగా..

ఉత్తరకంచి, ధర్మవరం, ప్రత్తిపాడు, ఒమ్మంగి, బెండపూడి, ఏలేశ్వరం ఇలా పలు ప్రాంతాల్లోని విష్ణ్వాలయాల్లో ధనుర్మాస పూజలు నెల రోజులుగా వైభవంగా జరుగుతున్నాయి. భోగి రోజున గోదాదేవి కల్యాణానికి ఏర్పాట్లు జరిగాయి. రాచపల్లిలోని అరుణాచలేశ్వరస్వామి దేవస్థానంలో కనుమ రోజున నందీశ్వరునికి పిండివంటల నివేదన అలంకరణ విశేషం.

### ఉల్లాసంగా..

యువత భాగస్వామ్యంతో సందడికి కొదవలేదు. ధర్మవరంలో క్రికెట్ టోర్నీ నిర్వహిస్తుండగా ఉప్పలపాడు, మన్యం లోని గ్రామాల్లో కబడ్డీ, వాలీబాల్ పోటీలను యువత ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఏలేశ్వరంలో యువత ఆధ్వర్యంలో ఊరంతా సంక్రాంతి సంబరాలు వేడుకగా జరుగుతున్నాయి.

ముంగిళ్లకు ముగ్గే అందం..

### అరచేతిలోనూ..

సంక్రాంతి సంప్రదాయాలను ఆచరించడం, ఉన్నంతలో వేడుక చేయడంతో పాటు వాటిని సైబర్‌లో పంచడం పల్లెల్లో ట్రెండయ్యింది. పండగ కన్నా ముందే సంబరాలు సామాజిక మాధ్యమాల్లో వేడుకలు జరిపేశారు. ఇంటికి వచ్చే ఏర్పాట్లు, ముగ్గుల పోటీలు, ఆటలపోటీలు, పందేలు, కొత్త వస్తువుల కొనుగోళ్లు.. ఆఖరికి పండగ కోసం ఇంట్లో చేసే పనులు, పిండివంటలు అన్నీ పది మందికి సామాజిక మాధ్యమాల్లో పంచేశారు.

## సంక్రాంతి సంబరాలు

**తొండంగి, న్యూస్‌టుడే:** తొండంగి సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. హరిదాసు, బసవన్న వేషధారణలతో చిన్నారులు అలరించారు. కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

తొండంగి: సంబరాల్లో పాల్గొన్న చిన్నారులు, కార్యకర్తలు

## యువకుల ఉత్సాహం.. భోగిమంటకు సన్నాహం

**తుని గ్రామీణం, న్యూస్‌టుడే:** చదువులబడిలో ఉన్న యువకులు సంక్రాంతి వేడుకలకు స్వగ్రామాలకు తరలివచ్చారు. దీంతో వారు భోగిమంటల కోసం దుంగలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. వి.కొత్తూరు కాలనీలోని యువకులు రహదారి పక్కన పడి ఉన్న చెట్లదుంగలను భోగి మంట వేసేందుకు ట్రాక్టరుపై తరలిస్తూ సందడి చేశారు.

వి.కొత్తూరు కాలనీలో దుంగలు తరలిస్తున్న యువకులు

## పండుగల విశిష్టత తెలుపుతూ ప్రచారం

**రౌతులపూడి, న్యూస్‌టుడే:** రౌతులపూడి, బంగారయ్యపేట గ్రామాల్లో మంగళవారం ఉత్తరాయణం, భోగి, సంక్రాంతి పండుగల విశిష్టతను తెలుపుతూ ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రాముఖ్యతను తెలియజేశారు.

## ప్రమాద సమయంలో రక్షణ చర్యలు చేపట్టాలి

**గండేపల్లి:** సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం తక్షణ స్పందనపై అవగాహన కల్పించినట్లు మేజర్ మహ్మద్ అసిఫ్ అలీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు చాకచక్యంగా వ్యవహరిస్తూ మన ప్రాణాలను కాపాడుకుంటూనే, ఇతరుల ప్రాణాలను కాపాడలన్నారు. క్యాడెట్లకు తుపాకీ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

ఫైరింగ్ శిక్షణలో..

## చేతి వృత్తిదారులకు రుణాలివ్వాలి

**ప్రత్తిపాడు, న్యూస్‌టుడే:** చేతి వృత్తులతో జీవనోపాధి పొందుతున్న వారికి రుణాలు మంజూరు చేయించాలని బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావుకు పీసీసీ సభ్యుడు ధరణాల కోట శ్రీను తదితరులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్ కార్యాలయానికి విచ్చేసిన ఈడీని పలు చేతివృత్తులవారు కలిసి తమ సమస్యలు తెలిపారు. బ్యాంకర్లతో మాట్లాడి రుణాల మంజూరుకు కృషి చేస్తానని ఈడీ వారితో చెప్పారు.

### వృద్ధులకు చీరలు అందజేత

**తొండంగి, న్యూస్‌టుడే:** మండలంలోని యర్రయ్యపేట ఫాదర్స్ హార్ట్ చర్చి పాస్టర్ పాలసన్ సంక్రాంతి దృష్ట్యా గ్రామంలో ఉన్న ఒంటరి మహిళలు, వృద్ధులకు మంగళవారం చీరలు పంపిణీ చేశారు.

## క్రికెట్ విజేత గొల్లు నానాజీ జట్టు

**రౌతులపూడి:** రౌతులపూడిలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. గొల్లు నానాజీ బృందం విజేతగా నిలవగా, కైశర్ల రవి జట్టు రెండో స్థానం సాధించింది. నగదు, జ్ఞాపికలను క్రీడాకారులకు స్థానిక యూత్ నాయకులు ఇటంశెట్టి అశోక్, పులి మధు, పైల దివాణం అందించారు. క్రీడాకారులు సార్లంక అగ్ని ప్రమాద బాధితులకు నగదును విరాళంగా ప్రకటించారు.

బహుమతులు అందుకున్న క్రికెట్ జట్టు

## నేటి నుంచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు

**తొండంగి:** కొత్తపాకలులో బుధ, గురు, శుక్రవారం మూడు రోజుల పాటు దివీస్ సంస్థ సహకారంతో సర్పంచి సుధాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ● అరబిందో ఫౌండేషన్ సహకారంతో తలపంటిపేట యూత్ ఆధ్వర్యంలో టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు జరిగాయి. పోటీల్లో త్రిపుర జట్టు, కేపీపురం, ఒంటిమామిడి, ఎ.కొత్తపల్లి విజయం సాధించాయి.

### ప్రతి చెత్త సంపద కేంద్రం నిర్వహణలో ఉండాలి

## నిరాశ్రయులకు నిత్యావసరాలు అందజేత

**రౌతులపూడి, న్యూస్‌టుడే:** సార్లంకలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 33 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. మంగళవారం వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్రగడ గిరిబాబు ప్రమాద బాధితులను కలిసి దుప్పట్లు, దుస్తులు, బియ్యం, వంట పాత్రలను మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మిశివకుమారి, నాయకులతో కలిసి అందించారు. బాధిత కుటుంబాలకు రూ.రెండు లక్షలు ప్రభుత్వం అందజేయాలని ముద్రగడ గిరిబాబు డిమాండ్ చేశారు.

సాయం అందిస్తున్న గిరిబాబు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి

**గండేపల్లి:** గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఎంపీడీవో హరికృష్ణసత్యరెడ్డి తెలిపారు. జడ్.రాగంపేట గ్రామంలో మంగళవారం చెత్త సంపద కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

### పెన్షనర్స్ సంఘ కార్యదర్శులకు సన్మానం

**తుని పట్టణం:** రాష్ట్ర మున్సిపల్ పెన్షనర్స్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యదర్శి మురళీ, కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సత్యనారాయణలను పట్టణంలోని రాజబాబు పార్కు వద్ద ఉన్న మున్సిపల్ ఎంప్లాయిస్, పెన్షనర్స్ రిక్రియేషన్ హోమ్‌లో సన్మానించారు. చందక ప్రకాశరావు, గాజుల వేణుగోపాల స్వామి, ఎస్‌వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు

**తుని, న్యూస్‌టుడే:** ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. అజెండాలోని ఆయా అంశాలు చర్చించి పలు రకాల సామగ్రి కొనుగోలు, మరమ్మతులకు అనుమతిస్తూ నిర్ణయాలు తీసుకున్నారు. ఖాళీ పోస్టుల భర్తీ, మార్చురీలో ఫ్రీజర్, ఓపీ క్యూలైన్లలో కుర్చీల ఏర్పాటు వంటి పలు సమస్యలు చర్చకు వచ్చాయి. పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, సూపరింటెండెంట్ అన్నపూర్ణ, కమిటీ సభ్యులు తటవర్తి రాజా, ఎన్వీ సుబ్బారావు, విజయ్, పూడి సత్యవేణి వైద్యులు పాల్గొన్నారు.

చర్చిస్తున్న ఎమ్మెల్యే యనమల దివ్య

## తెదేపాలో వైకాపా కార్యకర్తల చేరిక

**తుని గ్రామీణం:** పీఈ చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే యనమల దివ్య సమక్షంలో తెదేపాలోకి చేరారు. తేటగుంట పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆత్మ ఛైర్మన్ నరహరశెట్టి సూర్యప్రకాష్, పార్టీ సీనియర్ నాయకుడు నేతరెడ్డి రాంబాబు ఆధ్వర్యంలో పీఈ చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ఎమ్మెల్యే దివ్య సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆమె పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

## పండగ వేళ రద్దీగా రహదారులు

**జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగను పురస్కరించుకుని జగ్గంపేట మెయిన్ రోడ్డు కళకళలాడింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి మండల కేంద్రానికి నూతన వస్త్రాలు, కిరాణా సామాగ్రి, ఇతర వస్తువులు కొనుగోలు చేసేందుకు ప్రజలు అధికసంఖ్యలో చేరుకోవడంతో రద్దీ నెలకొంది. వస్త్ర దుకాణాలు ఖాళీలేక కొనుగోలు చేసేందుకు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. ధరలు అధికంగా ఉండడంతో సమాన్యులు కొనుగోలు చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అండర్‌పాస్ వంతెన వద్ద వాహనాల రద్దీతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి వాహనదారులు అవస్థలు ఎదుర్కొన్నారు.

అండర్‌పాస్ వంతెన వద్ద నిలిచిన ట్రాఫిక్

## రూ.25లక్షలతో కళాశాలకు ప్రహరీ నిర్మాణం

**గోకవరం, న్యూస్‌టుడే:** ఏళ్లుగా గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మాణం కాలేదు. ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి సమస్యను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లారు. తణుకు దగ్గర దువ్వకు చెందిన డా.కేవీ రావు స్థాపించిన ఇండియా నెట్ వర్క్ ఫౌండేషన్ (యూఎస్‌ఏ) ద్వారా విద్యాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇటీవల కళాశాలను సందర్శించిన ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రహరీ సమస్యను గుర్తించారు. తమ ఫౌండేషన్ ద్వారా రూ.25లక్షలతో గోడ నిర్మాణ పనులను చేపట్టారు. నాణ్యతప్రమాణాలలో రాజీపడకుండా ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.బాలకృష్ణరావు స్వయంగా దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు. కళాశాల చుట్టూ 830 అడుగుల మేర ఈగోడను నిర్మిస్తున్నారు.

గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణ పనులు

## అప్రమత్తమయ్యే సమయం

సంక్రాంతి పండగ నేపథ్యంలో ఎక్కడ చూసినా రద్దీ ఉంటోంది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులు ఇలా ఏ వాహనం చూసినా పరిమితికి మించిన జనంతో ఉండి ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. పండగ వేళ త్వరగా చేరుకోవాలనే ఆత్రుత.. దీంతో ఇలా ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. తొండంగి-అన్నవరం ప్రధాన రహదారిలో మంగళవారం ఆటో, ద్విచక్ర వాహనాలు ఇలా రాకపోకలు సాగిస్తూ కనిపించారు.
– న్యూస్‌టుడే, తొండంగి

## మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

### చెత్త తొలగించారు

స్పందనకు వందనం

**సమస్య:** మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే చెత్త పేరుకుపోయింది.– శ్రీను, స్థానికుడు.

**సమాధానం:** ట్రాక్టర్, జేసీబీని పెట్టి చెత్తను తొలగించాం.
– వీరబాబు, కార్యదర్శి, జి.కొత్తపల్లి. న్యూస్‌టుడే, శంఖవరం

## పేదలకు దుప్పట్లు అందజేత

**ఏలేశ్వరం, జగ్గంపేట గ్రామీణం:** లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతిని మంగళవారం ఏలేశ్వరం, గోకవరం రోడ్డులో లయన్స్ కంటి ఆసుపత్రిలో నిర్వహించారు. లయన్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), ఏలేశ్వరం లయన్స్ అధ్యక్షుడు అనసూరి నాగేశ్వరరావు, మెల్విన్ జోన్స్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పేదలకు దుప్పట్లను అందజేశారు. డా.డయానా వేములపల్లి, గొల్లపూడి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు చిరునామాగా డ్రైవర్స్‌కాలనీ కూడలి

## ట్రాఫిక్ పద్మవ్యూహం ఛేదించేదెలా..?

● పదేళ్లుగా పరిష్కారం దొరకని సమస్య

న్యూస్‌టుడే – తుని, తుని పట్టణం

పదేళ్లుగా పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ పెరుగుతూవస్తోంది. దీన్ని క్రమబద్ధీకరించడానికి కొన్నేళ్లుగా పోలీస్, పురపాలక, ర.భ.శాఖ అధికారులు అనేక చర్యలు తీసుకున్నా పెద్దగా ఫలితం లేదు. గతంలో ఆయా ప్రాంతాలను జోన్లుగా విభజించి వన్‌వే, రోడ్లకు ఇరువైపులా పార్కింగ్, విభాగినుల ఏర్పాటు ఇలా అనేక చర్యలు తీసుకున్నా, అవన్నీ మూణ్నాళ్ల ముచ్చటగానే ముగిశాయి.

### సిగ్నల్ వ్యవస్థతోనూ ఇబ్బందే..

రోజూ పట్టణంలోని ప్రధాన రహదారుల్లో సుమారు 50 వేల మంది పట్టణ, గ్రామీణ ప్రాంతవాసులు వాహనాలు, కాలినడకన రాకపోకలు సాగిస్తున్నారు. బాలికల ఉన్నత పాఠశాల వద్ద తాజాగా రూ.22.28 లక్షలతో పురపాలక సంఘం ప్రతిపాదించిన సిగ్నల్ వ్యవస్థతో మరిన్ని ఇబ్బందులు ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు. నాలుగు వైపులా ఇరుకైన రోడ్లు ఉండగా కొద్దిసేపు వాహనాల రాకపోకలు నిలిపి, మరోవైపు నుంచి అనుమతిస్తే తీవ్ర అవస్థలు తప్పవంటున్నారు. ప్రస్తుతం మెయిన్‌రోడ్డు 40 అడుగులు, బాలాజీరోడ్డు, ప్రకాశంరోడ్డు, పెంటకోట రోడ్డు 30 అడుగులకు మించి లేవు. దీంట్లో మళ్లీ ఆక్రమణలు, పార్కింగ్ పోగా 20 అడుగుల మేర అందుబాటులో ఉంటోంది. ఈ మాత్రం రోడ్డు నుంచి కుడి, ఎడమల నుంచి రాకపోకలు సాగించాలంటే సాధ్యం కాదని పలువురు అంటున్నారు.

### వీటిపై దృష్టిపెట్టండి

హైవేపై రోజూ ప్రమాదాలు జరుగుతున్న డ్రైవర్స్ కాలనీ సెంటర్, తలుపులమ్మ లోవ ఆర్చిగేటు, వెలంపేటకు వెళ్లే జంక్షన్ ప్రాంతాల్లో సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు అవసరం ఉంది. ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలి. వీటిని సీఐ ఎం.గీతా రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు.

## పందెం బరులు ధ్వంసం

**ప్రత్తిపాడు, ఏలేశ్వరం,తుని గ్రామీణం, కోటనందూరు, న్యూస్‌టుడే:** ధర్మవరం, శరభవరం, ఒమ్మంగి, లంపకలోవ గ్రామాల్లో కోడి పందేల కోసం సిద్ధం చేసిన బరులను పోలీసులు, రెవెన్యూ అధికారులు మంగళవారం ధ్వంసం చేశారు. తహసీల్దార్ సూర్యప్రభ, సీఐ బి.సూర్యఅప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం, సిబ్బంది పందేలు జరిగే బరుల వద్దకు వెళ్లి నేలను దున్నించారు. ● జూద క్రీడలకు దూరంగా ఉండాలని ఏలేశ్వరం తహసీల్దార్ కుశరాజు, ఎస్సై ఎన్.రామలింగేశ్వరరావు సూచించారు. ఏలేశ్వరంలో వారు మాట్లాడుతూ.. పెద్ద పండగను సంప్రదాయ రీతిలో జరుపుకోవాలన్నారు. గతంలో కోడి పందేలు జరిగిన బరుల్లో హెచ్చరిక బోర్డులను అమర్చారు. ● కోడిపందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తుని గ్రామీణ తహసీల్దార్ ప్రసాద్ సూచించారు. తేటగుంట, ఎస్.అన్నవరం, వల్లూరు, తదితర గ్రామాల్లో పందెల కోసం సిద్ధం చేసిన బరులను ధ్వంసం చేసి టెంట్లు తొలగించి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. కోడికత్తులు కట్టే 15 మందిపై కేసులు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై కృష్ణామాచారి తెలిపారు. ● పండగను కుటుంబసభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోటనందూరు తహసీల్దార్ సత్యనారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తేటగుంటలో బరులను ధ్వంసం చేయిస్తున్న తహసీల్దార్ ప్రసాద్, పోలీసులు

శరభవరంలో బరులు తొలగిస్తున్న సీఐ, ఎస్సై

## జనగణనకు సమాయత్తం

**కాకినాడ కలెక్టరేట్:** జిల్లాలో జనగణనకు సమాయత్తం కావాలని సెన్సెస్ డైరెక్టర్ జె.నివాస్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి రావత్ సూచించారు. మంగళవారం అమరావతి నుంచి కలెక్టర్లు, అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి డీఆర్వో జె.వెంకటరావు, సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం, అధికారులు హాజరయ్యారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబరులోగా జిల్లాలో గృహాల లెక్కలు తేల్చడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. 2027, ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం అవుతుందని, దీనికి ముందుగా జిల్లాలో ఎన్యుమరేటర్లను నియమించాలని, ఉపాధ్యాయులను వినియోగించాలని సూచించారు. 700 నుంచి 800 జనాభా ఉన్న ప్రాంతాన్ని ఎన్యుమరేషన్ బ్లాక్‌గా నిర్ణయించి, జనాభా లెక్కల ప్రక్రియ చేపట్టాలని చెప్పారు.

## అధిక శబ్దాలు చేసే సైలెన్సర్ల తొలగింపు

**మసీదు సెంటర్:** నిబంధనలకు విరుద్ధంగా 52 ద్విచక్రవాహనాలకు అమర్చిన సైలెన్సర్లను తొలగించి ఈ చలానా రూపంలో రూ.76,500 జరిమానా విధించినట్లు కాకినాడ ట్రాఫిక్-2 సీఐ డి.రామారావు మంగళవారం తెలిపారు. సంబంధిత వాహనదారులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు. వారికి ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ కౌన్సెలింగ్ నిర్వహించారు.

## పల్లెదారులపై రయ్..రయ్..

న్యూస్‌టుడే– జగ్గంపేట గ్రామీణం:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానరోడ్లతోపాటు పల్లెదారులు అద్దంలా మెరుస్తున్నాయి. జగ్గంపేట నియోజకవర్గంలో గండేపల్లి, కిర్లంపూడి, జగ్గంపేట మండలాల్లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో రూ.కోట్లు వెచ్చించి రోడ్లను పూర్తిచేశారు. నియోజకవర్గంలో రూ.32.34 కోట్లతో 63.89 కి.మీ. సీసీ రోడ్లు, రూ.9.05 కోట్లతో 19.91 కి.మీ బీటీ రోడ్లు నిర్మాణం చేపట్టారు. ఉపాధి నిధులతో పల్లెల్లో నిర్మిస్తున్న అంతర్గత రోడ్లు, సీసీ రోడ్లపై గ్రామస్థులు దూసుకుపోతున్నారు.

**నియోజకవర్గంలో రూ.41.39 కోట్లతో పనులు**

ఫేజ్–1, ఫేజ్–2లో రోడ్లు

| మండలం | సీసీ రోడ్ల (కి.మీ) | నిధులు (రూ.కోట్లు) | బీటీ (కి.మీ) | నిధులు (రూ.కోట్లు) |
|---|---|---|---|---|
| జగ్గంపేట | 24.40 | 12.33 | 5.10 | 2.50 |
| కిర్లంపూడి | 24.29 | 12.25 | 9.30 | 4.85 |
| గండేపల్లి | 15.20 | 7.76 | 5.51 | 1.70 |

### నాణ్యతతో రోడ్ల నిర్మాణం

రోడ్ల నిర్మాణాలన్ని అధికారుల పర్యవేక్షణలో నాణ్యతతో జరిగేలా జాగ్రత్తలు తీసుకున్నాం. గ్రామాలను కలుపుతూ వేసిన బీటీ రోడ్లు పటిష్ఠంగా ఉండాలని గుత్తేదారులకు సూచించాం. నిర్మించిన ప్రతిరోడ్డును క్వాలిటీ కంట్రోలుకు చెందిన బృందాలు తనిఖీ చేసి బిల్లులు మంజూరు చేస్తున్నాయి.
– ఉమాశంకర్, డీఈఈ, పంచాయతీరాజ్, జగ్గంపేట.

మన్యంవారిపాలెం: ఉపాధి నిధులతో బీటీ రోడ్డు

## లారీ ఢీకొని వృద్ధుడు మృతి

**గండేపల్లి, న్యూస్‌టుడే:** కాయకష్టం చేసుకుంటూ ముగ్గురు కుమార్తెల వివాహం చేశారు. వృద్ధాప్యంలోనూ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ జీవనసమరం సాగిస్తున్నారు. మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ కుటుంబ పెద్ద మృతితో విషాదం నెలకొంది. ఎస్సై శివనాగబాబు తెలిపిన వివరాలివీ.. మల్లేపల్లి గ్రామానికి చెందిన **శీలం శివరామకృష్ణ**(60) మంగళవారం గ్రామంలోని సంతమార్కెట్ వద్ద సైకిల్‌తో కూడలి దాటుతున్నాడు. అదే సమయంలో జగ్గంపేట వైపు నుంచి రాజమహేంద్రవరం వైపుగా వెళ్తోన్న లారీ బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శివరామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా, మృతదేహాన్ని జడ్.రాగంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శివరామకృష్ణ భార్య, ముగ్గురు కుమార్తెల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉరి వేసుకొని కార్మికుడి ఆత్మహత్య

**పెనుకొండ, న్యూస్‌టుడే:** ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు, ప్రేమ వైఫల్యం మరోవైపు చుట్టుముట్టడంతో ఒత్తిడిని తట్టుకోలేక ఓ కార్మికుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో చోటుచేసుకుంది. మంగళవారం ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాలివీ..కాకినాడ జిల్లా తుని మండలం కొత్తపాళ్యం గ్రామానికి చెందిన మనోజ్(23) కొన్ని నెలలుగా ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. పెనుకొండలోని వజ్రాలపేటలో మిత్రుడితో కలిసి ఉంటున్నాడు. సోమవారం ఉదయం తోటి మిత్రుడు విధులకు వెళ్లగా మనోజ్ డ్యూటీ షిఫ్ట్ లేకపోవడంతో గదిలోనే ఉన్నాడు. ఇటీవల క్రెడిట్ కార్డులో నగదు తీసుకోవడంతో ఆర్థిక ఇబ్బందులు, యువతితో ప్రేమ విఫలమవ్వడం ఒకేసారి జరగడంతో మనస్తాపం చెంది తాను అద్దెకున్న గదిలో పైకప్పునకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని శవ పరీక్షలకు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## కారు ఢీకొని మహిళకు గాయాలు

**తుని, న్యూస్‌టుడే:** పట్టణంలోని శ్రీరామా థియేటర్ సమీపంలో నడిచివెళుతున్న మహిళను ఈనెల 9న వెనుక నుంచి కారు ఢీకొనడంతో గాయాలు అయ్యాయని ఎస్సై విజయబాబు తెలిపారు. గణపతినగర్‌కు చెందిన క్షతగాత్రురాలు ఎం.రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

(c) eenadu

# కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

## నిబంధనలపై అవగాహన పెంచుకోండి

**సర్పవరం:** వలసపాకలలోని కోరమాండల్ ఇంటర్నేషనల్‌లో కార్మికులు, ఉద్యోగులకు కాకినాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్-2 సీఐ రామారావు ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ క్రైం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్సై అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువలపై ఆక్రమణలు తొలగించాలి

**సర్పవరం:** ఆక్రమణలను తొలగించి కాలువలను శుభ్రపరచాలని ఇన్‌ఛార్జి కమిషనర్ సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. బోటుక్లబ్ ఉద్యానం, సర్పవరం జంక్షన్, రమణయ్యపేట కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లోని కాలువలను పరిశీలించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కరప:** వేళంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003లో పదో తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం ఆత్మీయ వేడుకలో కలిశారు. అప్పటి హెచ్‌ఎం శాస్త్రితోపాటు 15 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. సహపంక్తి భోజనాలు చేయడంతోపాటు సెల్ఫీలతో ఉల్లాసంగా గడిపారు. తుమ్మల ప్రసాద్, కరెడ్ల వీరభద్రరావు, శ్రీరామ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


### శ్రీ శృంగార వల్లభ స్వామి వారి దేవస్థానం

దేవదాయ ధర్మదాయ శాఖ, తొలి తిరుపతి గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.

**సీల్డ్ టెండరు కొరకు ప్రకటన**

కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, తొలి తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామి వారి దేవస్థానమునకు 2026 సంవత్సరములో శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవము అనగా ది.29-3-2026 ఆదివారం నుండి ది.3-4-2026 శుక్రవారం వరకు అనగా 6 రోజులు ఈ క్రింది వివరించిన అంశములు సప్లయి చేయుటకు ది.29-1-2026 గురువారం మధ్యాహ్నం 3-00 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడుచున్నవి. సీలు వేసిన టెండర్లు అదేరోజు సాయంత్రం 4:00 గంటలకు దేవదాయ ధర్మదాయశాఖ అధికారుల సమక్షములో తెరువబడును.

| వ.నెం. | వివరం | టెండర్ | కాలపరిమితి | ధరావత్తు | టె.షె. ఖరీదు |
|---|---|---|---|---|---|
| 1. | పూల అలంకరణ | సీల్డ్ టెండర్ | 29-3-2026 టు 3-4-2026 (6 రోజులు) | రూ.5000/- | రూ.300/- |
| 2. | టెంట్ హౌస్ సామాగ్రి | సీల్డ్ టెండర్ | 29-3-2026 టు 3-4-2026 (6 రోజులు) | రూ.5000/- | రూ.300/- |
| 3. | ఎలక్ట్రికల్ డెకరేషన్ | సీల్డ్ టెండర్ | 29-3-2026 టు 3-4-2026 (6 రోజులు) | రూ.5000/- | రూ.300/- |
| 4. | చలువ పందిర్లు | సీల్డ్ టెండర్ | 29-3-2026 టు 3-4-2026 (6 రోజులు) | రూ.5000/- | రూ.300/- |

**ముఖ్య షరతులు:** (1) ఆసక్తి గల టెండరుదారులు టెండరు షెడ్యూలు రూ.300/- నగదు చెల్లించి రశీదు పొందవలెను. (2) టెండరు షెడ్యూలు ది.25-1-2026 ఉ.10-00 గంటల నుండి ది.28-1-2026 సాయంత్రం 5-00 గంటల వరకు దేవస్థానం వద్ద విక్రయించబడును. (3) టెండరు దాఖలు చేయునపుడు టెండరు షెడ్యూలులో తెలిపిన విధముగా ప్రథమ ధరావత్తు వేరువేరుగా ఏదేని జాతీయ బ్యాంకు నందు కార్యనిర్వహణాధికారి, శ్రీ శృంగార వల్లభస్వామి వారి దేవస్థానం, తొలి తిరుపతి వారి పేరున డి.డి. తీసి లేదా నగదు రూపేణ గాని టెండరు షెడ్యూలుతో జతపరిచి పాల్గొనవలెను. (4) టెండరు షెడ్యూలుతోపాటు ఆధార్‌కార్డు కాపీ, ఫరమ్ జి.ఎస్.టి. సర్టిఫికెట్ కాపీ తప్పనిసరిగా జతపరచవలెను. (5) సీల్డు టెండరు ఫారములు ది.29-1-2026 మధ్యాహ్నం 3-00 గంటల లోపు దేవస్థానం వద్ద ఉంచబడిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. (6) ఇతర టెండరు షరతులు మరియు వివరముల కొరకు దేవస్థానం పనివేళల యందు తెలుసు కొనవచ్చును.

తొలి తిరుపతి, ది.14-1-2026. — శ్రీమతి మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి — వడ్డి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి, గ్రేడ్-1

### శ్రీ శృంగార వల్లభ స్వామి వారి దేవస్థానం

దేవదాయ ధర్మదాయ శాఖ, తొలి తిరుపతి గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.

**ఈ-ప్రొక్యూర్మెంట్ / టెండరు-కం-బహిరంగ వేలం కొరకు ప్రకటన**

కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, తొలి తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామివారి దేవస్థానమునకు 2026-2027 సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి ది.31-03-2027 వరకు (12 నెలలకు) దేవస్థానం మరియు అన్నప్రసాదం నిమిత్తం ఈ క్రింది వివరించిన అంశములు సప్లయి చేయుటకు ది.29-01-2026 గురువారం ఉదయం 11-00 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడుచున్నవి. సీలు వేసిన టెండర్లు అదేరోజు ఉదయం 12-00 గంటలకు దేవదాయ ధర్మదాయశాఖ అధికారుల సమక్షములో తెరువబడును.

| వ. నెం. | వివరం | ఈ-ప్రొక్యూర్మెంట్/టెండర్-కం-బహిరంగవేలం | కాలపరిమితి | ధరావత్తు | టె.షె.ఖరీదు |
|---|---|---|---|---|---|
| 1. | కిరాణా సామాగ్రి సప్లయి చేయుటకు | ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్ | 1-4-2026 | రూ.50,000 | రూ.300 |
| 2. | బియ్యం సప్లయి చేయుటకు | ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్ | నుండి | రూ.50,000 | రూ.300 |
| 3. | కూరగాయలు సప్లయి చేయుటకు | ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్ | 31-3-2027 | రూ.50,000 | రూ.300 |
| 4. | పాలు, పెరుగు సప్లయి చేయుటకు | ఈ-ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్ | వరకు | రూ.10,000 | రూ.300 |
| 5. | వంట చెఱుకు సప్లయి చేయుటకు | ఈ- ప్రొక్యూర్మెంట్/సీల్డ్ టెండర్ | (12 నెలలకు) | రూ.10,000 | రూ.300 |
| 6. | N.M.R.లు, సెక్యూరిటీ గార్డుల సప్లయి చేయుటకు | ఈ- ప్రొక్యూర్మెంట్ సీల్డ్ టెండర్ | | రూ.10,000 | రూ.300 |
| 7. | పూలదండలు, ఫ్లవర్ డెకరేషన్ సప్లయిచేయుటకు | ఈ- ప్రొక్యూర్మెంట్, సీల్డ్ టెండర్ | | రూ.10,000 | రూ.300 |
| 8. | ఎలక్ట్రికల్ డెకరేషన్ చేయుటకు | ఈ-ప్రొక్యూర్మెంట్ సీల్డ్ టెండర్ | | రూ.10,000 | రూ.300 |
| 9. | టెంటు సామాగ్రి సప్లయి చేయుటకు | ఈ- ప్రొక్యూర్మెంట్/ సీల్డ్ టెండర్ | | రూ.10,000 | రూ.300 |
| 10. | తలనీలాలు ప్రోగుచేసుకొని తీసుకొనివెళ్లే హక్కునకు | ఈ-ప్రొక్యూర్మెంట్/టెండర్-కం-బహిరంగవేలం | | రూ.50,000 | రూ.300 |

**ముఖ్య షరతులు:** (1) ఆసక్తి గల టెండరుదారులు టెండరు షెడ్యూలు రూ.300/- నగదు చెల్లించి రశీదు పొందవలెను. (2) టెండర్ షెడ్యూల్ ది.25-01-2026 ఉ.10-00 గంటల నుండి ది.28-01-2026 సాయంత్రం 5-00 గంటల వరకు దేవస్థానం వద్ద విక్రయించబడును. (3) టెండరు దాఖలు చేయునపుడు టెండరు షెడ్యూలులో తెలిపిన విధముగా ప్రథమ ధరావత్తు వేరువేరుగా ఏదేని జాతీయ బ్యాంకు నందు కార్య నిర్వహణాధికారి, శ్రీ శృంగార వల్లభస్వామి వారి దేవస్థానం, తొలి తిరుపతి వారి పేరున డి.డి. తీసి లేదా నగదు రూపేణ గాని టెండరు షెడ్యూలుతో జతపరిచి పాల్గొనవలెను. (4) టెండరు షెడ్యూలుతోపాటు ప్రొప్రైటర్ ఆధార్‌కార్డు జిరాక్సు కాపీ, రిజిష్టర్డ్ డీలరు సర్టిఫికెట్ కాపీ మరియు ఫరమ్ జి.ఎస్.టి. సర్టిఫికెట్ కాపీ తప్పనిసరిగా జతపరచవలెను. (5) సీల్డు టెండరు ఫారములు ది.29-01-2026 ఉదయం 11-00గంటల లోపు దేవస్థానం వద్ద ఉంచబడిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు ఉదయం 12-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. (6) ఇతర టెండరు షరతులు మరియు వివరముల కొరకు దేవస్థానం పనివేళల యందు తెలుసు కొనవచ్చును. (7) ఇతర టెండరు వివరములకు http:// tenderprocurement.gov.in చూడవచ్చును. E Tender Bid document download date ది.25-1-2026 ఉ.10:00 గంటల నుండి ది.28-1-2026 ఉ.10:00 గంటల వరకు. Bid document submission closing date ది.29-1-2026 ఉ.11:00 గంటల వరకు.

తొలి తిరుపతి, ది.14-1-2026. — శ్రీమతి మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి — వడ్డి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి, గ్రేడ్-I

కందరాడలో భోగిమంట వద్ద భాజపా నాయకులు

ముగ్గుల పోటీల్లో మహిళలు

పెద్దాపురం: పాఠశాలలో భోగి మంట వద్ద..

## సంక్రాంతికి పల్లెల ముస్తాబు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగకు పల్లెలు సిద్ధమయ్యాయి. మూడు రోజుల పాటు సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. పట్నం నుంచి పల్లెలకు బంధువులు చేరుకోవడంతో సందడి మొదలయ్యింది. బుధవారం భోగి మంటలు వేసేందుకు కలపను సేకరించి సిద్ధం చేశారు. దుర్గాడలోని గో గాయత్రి ప్రకృతి వనరుల కేంద్రంలో దేశవాళి ఆవుపేడతో 30 వేల భోగి పిడకలతో తయారు చేసిన దండలను ఉచితంగా పంపిణీ చేశారు. సంక్రాంతి, కనుమ రోజుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయాలను విద్యుద్దీపాలు, పుష్పాలతో అలంకరించారు. గ్రామాల్లో యువతులు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. చేబ్రోలులో సంక్రాంతి రోజున దేవతా మూర్తుల వేషధారణలతో ఎడ్లబండ్లపై ఊరేగింపు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గొల్లప్రోలు కొత్తపేటలోని రామాలయంలో శ్రీరామ త్రయాహం 72 గంటలపాటు నిరవధికంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

### ముందస్తు వేడుకలు

**పిఠాపురం:** పిఠాపురం మండలం కందరాడలోని శ్రీభారతీ విద్యాలయలో సంక్రాంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. భోగి మంట వేసి, గాలిపటాలు ఎగురవేసి సందడి చేశారు. కోడి పందేలు, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్నారు. విజేతలకు బహుమతులు అందించారు.

### భోగి పిడకల దండలు సిద్ధం

**పిఠాపురం, పెద్దాపురం :** పిఠాపురంలో జైగణేష్ ఆలయం వద్ద భోగి మంట వేసేందుకు ఆలయ ప్రధాన అర్చకుడు మైలవరపు రామకృష్ణ 14 వేల భోగి పిడకల దండలు సిద్ధం చేశారు. బుధవారం ఉదయం 7 గంటలకు భక్తుల సమక్షంలో కోటగుమ్మం సెంటర్‌లో భోగి మంట వేయనున్నట్లు చెప్పారు. ● పెద్దాపురం పట్టణంలో మేదరవీధికి చెందిన చిటికిన వెంకటసుబ్బలక్ష్మితోపాటు ఆ ప్రాంతానికి చెందిన మహిళలు సుమారు 220 అడుగుల పొడవున పిడకల దండను తయారు చేశారు. ఇందుకు సుమారు నెల రోజులు పట్టిందని సుబ్బలక్ష్మి తెలిపారు.

## సంప్రదాయాన్ని కాపాడుకోవాలి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తెలుగు సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కోరంగి ఎస్సై పి.సత్యనారాయణ అన్నారు. తాళ్లరేవు గాంధీనగర్‌లో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను బీమా బాయి మహిళా మండలి అధ్యక్షురాలు వాసంశెట్టి నందివర్ధిని మంగళవారం ప్రారంభించారు. విజేతలకు కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రకుమార్, మాజీ సర్పంచి వాసంశెట్టి శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. నిర్వాహకులు కంచర్ల చిన్న, టేకుమూడి వీరబాబు, కుడుపూడి దుర్గారావు, కాండ్రేకుల శ్రీనివాస్, అద్దేపల్లి సతీష్, పేకేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవులో ముగ్గుల పోటీలో విజేతకు బహుమతి అందజేస్తున్న కోరంగి ఎస్సై సత్యనారాయణ

**గొల్లప్రోలు :** సంక్రాంతి సందర్భంగా తాటిపర్తి పుంత రోడ్డులో గొల్లప్రోలు లీగ్ క్రికెట్ టోర్నమెంట్ రెండో రోజు మంగళవారం కొనసాగింది. 30 జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయి. స్థానిక కరణంగారితోటలోని రైస్‌మిల్లులో నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు మూడో రోజు కొనసాగుతున్నాయి. పడాల దుర్గాజి ఆధ్వర్యంలో జరిగే బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో 70 జట్లు పాల్గొంటున్నాయి. నాలుగు రోజులపాటు కొనసాగే పోటీల్లో విజేతలకు నగదు బహుమతి, ట్రోఫీలు సిద్ధం చేశారు.

### ఆటల పోటీల విజయవంతానికి పిలుపు

**పెద్దాపురం :** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి ఆటల పోటీలను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు ఎస్.శ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానిక వరహాలయ్యపేటలోని యాసలపు సూర్యారావు స్మారక భవనంలో పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. 14న సూర్యారావు స్మారక భవనంలో ముగ్గుల పోటీలు, 15న వరహాలయ్యపేట, నువ్వులగుంట వీధిలో ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. రొంగల వీర్రాజు, అరుణ్, నరసింహమూర్తి, డి. క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

నడకుదురులో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నానాజీ

**కరప:** ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే నానాజీ అన్నారు. నడకుదురులో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు, రూ.36 లక్షలతో ప్రజారోగ్య కేంద్ర నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ పద్మశ్రీ, మాజీ మంత్రి చిక్కాల తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**కరప:** చొల్లంగి అమావాస్య తీర్థం సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఉప్పలంక శివారు మొండిలో సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం ఆయన డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావుతో కలిసి స్నానాల ఘాట్, ఆలయం వద్ద పరిసరాలను శుభ్రం చేయించారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం

పెదపూడి : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దాడ, కుమారప్రియం, శహపురం, కాండ్రేగుల, చింతపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. గ్రామాల్లో అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు ప్రజలను తప్పుదోవపట్టించడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి, నాయకులు పుట్టా గంగాధర చౌదరి, చోడిశెట్టి ఫణీంద్ర, మొర్ల వీరవెంకట ప్రభాకర చౌదరి, టేకుమూడి రాంబాబు, పైణ్ణి వీరవెంకట సత్యనారాయణ, జుత్తుక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శహపురంలో శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

## ‘ప్రజా రాజధానిపై వైకాపా కుట్ర’

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, న్యూస్‌టుడే: ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతిపై వైకాపా కుట్రలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మండిపడ్డారు. మంగళవారం పిఠాపురంలోని తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్, తాడేపల్లి, బెంగళూరు, కడప, ఇడుపులపాయ, చెన్నై, ముంబయి, దిల్లీలో విలాసవంతమైన ప్యాలెస్‌లు ఉండొచ్చుగాని కోట్లాది ప్రజలు ఉండే రాజధానికి మాత్రం విశాలమైన భూమి ఉండకూడదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఎక్కడుంటే అక్కడే రాజధాని అనడం ఆయన అవివేకానికి నిదర్శమన్నారు. కృష్ణా నదీగర్భంలో ఎక్కడా నిర్మాణాలు జరగలేదని, ప్రజలపై ఒక్కరూపాయి భారం వేయకుండా సెల్ఫ్ ఫైనాన్స్‌తో అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. బొజ్జా సతీష్, సకుమళ్ల గంగాధర్, బర్ల అప్పారావు, సోము సత్యనారాయణ, అనిశెట్టి సత్యానందరెడ్డి, పిల్లి చిన్న, మడికి ప్రసాద్, దేవరపల్లి రామారావు పాల్గొన్నారు.




## శ్రీపాద క్షేత్ర విశిష్టత తెలుసుకుని వచ్చా..

### అమెరికన్ వ్యాపారవేత్త డెర్మండ్ బ్రిగ్స్

సంప్రదాయ వస్త్రాలు ధరించి రుద్రహోమం చేస్తున్న ఈ వ్యక్తి పేరు డెర్మండ్ బ్రిగ్స్ అమెరికాకు చెందిన ఆయన భగవద్గీత చదివి హిందూ మతంపై మక్కువ పెంచుకున్నారు. ఇక్కడి విశిష్టతను అమెరికాలో 100 మంది వేద పండితులకు శిక్షణ ఇచ్చి త్వరలో అక్కడికి తీసుకెళ్లాలనే యోచనలో ఉన్నట్లు తెలిపారు. మంగళవారం పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానానికి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. శ్రీపాద విశిష్టతను తెలుసుకుని దత్త హోమం నిర్వహించారు. శ్రీపాద వల్లభ చరితామృతం చదివిన తనకు ఇక్కడ రావాలనే ఆకాంక్ష ఈ రోజు నెరవేరిందన్నారు. ఈవో సౌజన్య ఆలయ మర్యాదలతో ఆయనను సత్కరించారు. డెర్మండ్ బ్రిగ్స్ అమెరికాలో రొయ్యల ఎగుమతులు, దిగుమతుల వ్యాపారం చేస్తుంటారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

## సంక్రాంతి సందడి

ధాన్యం రాశులు, కొత్త పంటలతో కూడిన పిండి వంటలు తయారు చేయడం తెలుగు ప్రజలకు ఆనవాయితీగా వస్తోందే సంక్రాంతి. తాళ్లరేవు మండలం పి.మల్లవరంలో ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహకుడు దూళిపూడి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆవు పిడకలతో ఇల్లు, సంక్రాంతి సంబరాలు, ప్రకృతి వ్యవసాయ ఆకృతులను బొగ్గి పిడకలతో మంగళవారం తయారు చేశారు. పిడకల ఇల్లు చుట్టూ అరటి పండ్లు, చెరకు గడలతో అందంగా అలంకరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ధాన్యాన్ని ప్రత్యేక కుండల్లో నింపారు. సరదాగా కోడి పోటీలు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు విళ్ల సత్యనారాయణను సత్కరించారు. ప్రతినిధులు శుభ, సుబ్బారావు, కాశీ, సుబ్రహ్మణ్యం, ధనలక్ష్మి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, తాళ్లరేవు

## ఊరు (గూడు) చెదిరె.. బూడిద మిగిలె..

రౌతులపూడి: సార్లంకలో ఎవరిని కదిపినా కన్నీరే. గ్రామంలో వ్యవసాయం, చిన్నపాటి పనులపై ఆధారపడ్డ శ్రమజీవుల అగ్ని ఆ దరిని బూడిద చేసింది. ప్రాణనష్టం లేకున్నా 26 పూరిళ్లు దగ్ధమై 33 కుటుంబాలు నిరాశ్రయులైనట్లు తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ బృందం ప్రాథమికంగా గుర్తించింది. చల్లా నాగేశ్వరరావు ఇంట్లో విద్యుదాఘాతం వల్ల మంటలు వ్యాపించి, గ్యాస్ సిలిండర్లు గ్యాస్ లీక్ వల్ల తాటాకుల ఇళ్లకు దగ్ధమైనట్లు గుర్తించారు. నిరాశ్రయులైన కుటుంబాలకు ఆర్డీవో శ్రీరమణి ఆధ్వర్యంలో ప్రభుత్వ తరపున సాయం అందించారు. రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ సత్యప్రభ దుస్తులు, నిత్యావసరాలను గిరిజనులకు అందించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందించిన రూ.25 వేల చొప్పున నగదును కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్యే అందజేశారు. ఎస్టీ కమిషన్ వైస్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు.

సాయం అందజేస్తున్న ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ సత్యప్రభ

## సత్యదేవుని దర్శించుకున్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యనారాయణ స్వామిని పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి మంగళవారం దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా వచ్చిన ఆమెకు ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. వేదపండితులు ఆశీర్వచనం పలికారు. స్వామి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

స్వామి దర్శనం అనంతరం తూర్పురాజగోపురం వద్ద న్యాయమూర్తి, కుటుంబసభ్యులు

## కిడ్నీ ఆకారంలో టమాట

పెద్దాపురం పట్టణం నాగేశ్వరరావువీధికి చెందిన బలిజేపల్లి వేణుగోపాలరావు ఇంటి మిద్దెపై పండిస్తున్న కాశీ టమాట మొక్కకు కిడ్నీ ఆకారంలో కాసిన టమాట ఆకట్టుకుంటోంది. హైదరాబాద్‌లోని మిత్రుడు విత్తనాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కాయ ఎదిగే క్రమంలో నొక్కుకు పోయినప్పుడు ఇలా ఆకారాల్లోకి వస్తాయని పెద్దాపురం ఉద్యాన శాఖాధికారిణి కె.సత్యశైలజ తెలిపారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

# సాంస్కృతిక కోన సంక్రాంతి సీమ

- 15న కొత్తపేటలో బాణసంచా కాల్పులు
- కనుమ రోజు జగ్గన్నతోటలో ప్రభల తీర్థం

న్యూస్‌టుడే, అంబాజీపేట, కొత్తపేట

కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న ప్రభల తీర్థాలకు శతాబ్దాల చరిత్ర ఉంది. కోనసీమలో అన్ని చోట్లా ప్రభల ఉత్సవాలు జరుగుతాయి. కొత్తపేటలో మాత్రం కనుమ రోజున కాకుండా సంక్రాంతినాడే నిర్వహిస్తారు. కొత్తపేటలోని జూనియర్ కళాశాల, హైస్కూల్ మైదానం, పాత రామాలయం, కొత్త రామాలయం, బోడిపాలెం ప్రభలు వివిధ రకాల దేవుళ్ల ప్రతిరూపాలతో మంగళవాయిద్యాలు, వివిధ వేషధారణలు కళాకారుల ప్రదర్శనల నడుమ ఊరేగింపుగా తీసుకువస్తారు. తిలకించేందుకు ఉభయగోదావరి జిల్లాలతో పాటు దేశవిదేశాల నుంచి భారీగా జనం తరలివస్తారు. భగవంతుడి ప్రతిరూపంగా కొలిచే సంక్రాంతి ప్రభలను వెదురు బొంగులు, కర్రలతో నూతన వస్త్రాలు, పూలదండలు, వరి కంకులు, నెమలి పింఛాలతో ప్రత్యేకంగా అలంకరించి తెస్తారు. ప్రభ ఉత్సవాల్లో రాష్ట్రంలోనే అతి పెద్ద, ఎత్తైన ప్రభలు అంబాజీపేట మండలంలోని తొండవరం, వాకలగరువు, గున్నేపల్లి అగ్రహారం నుంచి వచ్చేవి ఉంటాయి. టన్నుల బరువున్న వీటిని యువకులు తమ భుజాలపై మోసుకుంటూ తీర్థస్థలికి తీసుకువస్తారు. జిల్లాలో కనుమ రోజున 170 చోట్ల ప్రభల ఉత్సవాలు జరుగుతాయి.

### పండక్కి 'కొత్తపేట' జిగేల్..

సంక్రాంతి రోజున కొత్తపేట హైస్కూల్ మైదానంలో పెద్దఎత్తున బాణసంచా కాల్పులు చేస్తారు. కాంతులు విరజిల్లే టపాసు రకాలైన మల్లెపూదిరులు, చెట్లు, బుసలుకొట్టే పాము ఆకారాలు, గదలు, వివిధ రకాల ధ్వనులతో తారాజువ్వలతో సందడి చేస్తారు. మందపల్లిలో కనుమ రోజున 6 ప్రభలను అంకాలమ్మ అమ్మవారి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆరు దేవుళ్ల ప్రతిరూపాలతో ఊరేగిస్తారు. ఇక్కడ కనుమ రోజున భారీ బాణసంచా కాలుస్తారు.

### గ్రామానికో వాట్సప్ గ్రూప్

కనుమ రోజున నిర్వహించే జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. దీంతో మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ చానళ్లలో మూడు నెలలుగా వివిధ రకాల వీడియోలు ప్రసారం అవుతున్నాయి. 'ఆధ్యాత్మికం, ఏకాదశ రుద్రులు' పేరుతో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూపులో ఈ ఉత్సవ విశిష్టతను వివరిస్తున్నారు.

### ఏకాదశ రుద్రుల దర్శనం..

ఏకాదశరుద్రులు కొలువైన ప్రాంతం కోనసీమ. ఈ జిల్లాలోని అంబాజీపేట మండలంలో 9 గ్రామాల్లో కొలువైన త్రినేత్రుని ఆలయాలు, అయినవిల్లి మండలం నేదునూరు, అమలాపురం గ్రామీణ మండలం పాలగుమ్మి గ్రామాల్లోని ఈశ్వరులను కలిపి ఏకాదశ రుద్రులు అని పిలుస్తారు. ఈ ప్రభలను జగ్గన్నతోటలో దర్శించుకోవడం ఆనవాయితీ.

పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్

## మాస్టర్‌ప్లాన్ తయారీపై దృష్టిపెట్టండి

పిఠాపురం: పిఠాపురం పట్టణ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ తయారీపై అధికారులు దృష్టి సారించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని మోహన్‌నగర్, ఉప్పాడ రైల్వే గేటు, కుంతీమాధవస్వామి కోనేరు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. రైల్వే స్టేషన్ వెనుక మోహన్‌నగర్ రోడ్డు పొడవునా ఫెన్సింగ్ వేయాలని, అక్కడ చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రాంతం ముంపునకు గురికాకుండా అవుట్‌లెట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. కుంతీమాధవస్వామి కోనేరు చుట్టూ ఆక్రమణలు తొలగించి రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ఉప్పాడ రైల్వేగేటు వద్ద మురుగునీరు పోయేలా అడ్డంకులు లేకుండా శుభ్రం చేయించాలని కమిషనర్ కనకారావుకు సూచించారు. కౌన్సిలర్లు శ్రీను బాబు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరం.. ప్రయాణం నరకం

సామర్లకోట, న్యూస్‌టుడే: దూర ప్రాంతాల నుంచి సంక్రాంతి పండగకు స్వగ్రామాలకు బయలుదేరిన ప్రయాణికులు బస్సులు, రైళ్లలో రద్దీ కారణంగా నరకయాతన పడుతున్నారు. రైళ్లు, బస్సుల్లో రిజర్వేషన్‌లు దొరకక ఇబ్బంది పడ్డారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అధికారులు అదనపు రైళ్లు వేసినా సరిపడక కిక్కిరిసి ప్రయాణాలు సాగించారు. రిజర్వేషన్ బోగీల్లో సైతం సాధారణ ప్రయాణికులు ప్రయాణించారు. సామర్లకోట రైల్వే స్టేషన్‌లో జన్మభూమి రైలు కిటకిటలాడింది.

బోగీలో ప్రయాణికులు

## పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోండి

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలోని ఇందిరానగర్, మోహన్‌నగర్ ప్రాంతాలతోపాటు ఇతర కాలనీల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం రాత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించిన ప్రాంతాల్లో అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకున్నారో డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, జనసేన నేతలతో కలిసి పరిశీలించారు. ఇందిరానగర్ ప్రాంత ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వంతెన నిర్మించి, అనుసంధాన రోడ్డు నిర్మించకపోవడంతో ఆ ప్రాంతాన్ని ఎలా పరిశుభ్రం చేయిస్తున్నారని కమిషనర్ కనకారావును ప్రశ్నించారు. కాలువల శుభ్రత, వీధుల్లో చెత్తకుప్పలు లేకుండా చూస్తామన్నారు. ఆక్రమణలపై కూడా దృష్టి సారించాలని ఎంపీ సూచించారు. నాయకులు చల్లా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాలువను పరిశీలిస్తున్న ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి

## వేడుకల్లో పాల్గొనడం ఆనందదాయకం

సామర్లకోట గ్రామీణం: అందరితో కలిసి సంక్రాంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని కోర్టు సినిమా కథానాయకి శ్రీదేవి అన్నారు. మంగళవారం ఉండూరులో కూటమి నాయకులు బత్సుల వెంకట రమణమూర్తి, యర్రంశెట్టి శివ, మడగల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ముగ్గుల పోటీలు, సంక్రాంతి సంబరాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ పండుగను సంతోషంగా చేసుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ వెనుక సైన్స్ నిక్షిప్తమై ఉందన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచి ధనలక్ష్మి, జేసీ కన్‌స్ట్రక్షన్స్ ఎండీ ప్రభాకరరావు, సత్యకుమారి, జనసేన నాయకులు సరోజ్ వాసు, పిట్టా జానకిరామారావు, బత్సుల గంగాధర్, కొప్పిరెడ్డి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉండూరులో పోటీల వేదికపై మాట్లాడుతున్న సినీనటి శ్రీదేవి

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT
E-PROCUREMENT SHORT TENDER NOTICE
Nit No. SE/AE2/APEWIDC/66/2025-26, Dated: 13.01.2026 (3rd Call)
Downloading commencement on 20.01.2026 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for certain Civil Works in Kakinada District with an Estimate cost Rs. 50.00 Lakhs.
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in.
Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9703336838
Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.

## కాలు దువ్వుతున్న కోడి

పిఠాపురం, సర్పవరం, గొల్లప్రోలు, తాళ్లరేవు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా పిఠాపురం, కాకినాడ గ్రామీణం, పెద్దాపురం నియోజకవర్గాల్లో కోడి పందేలు నిర్వహించేందుకు పెద్దఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎక్కడికక్కడ టెంట్లు, కుర్చీలు, మైకులు, పందేలు వీక్షించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. కోడిపందేలు, జూదాలు వద్దని పోలీసులు ప్రచారం చేశారు. పలుచోట్ల బరులను ధ్వంసం చేసి, బైండోవర్ కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ రాజకీయ పార్టీల నాయకులతో కొందరు బరులు రాత్రికి రాత్రే సిద్ధం చేస్తున్నారు. పిఠాపురంలో వైఎస్సార్ గార్డెన్స్, కందరాడ, చిత్రాడ, పి.దొంతమూరు, విరవ, విరవాడ, మల్లాం, నరసింగపురం, జములపల్లి, కొత్తపల్లిలో కొండెవరం, వాకతిప్ప, ఇసుకపల్లి, గోర్స, పొన్నాడ, రమణక్కపేట, మూలపేట, శ్రీరాంపురం, రావివారిపోడు, గొల్లప్రోలులో ఏ.విజయనగరం, ఏపీ మల్లవరం, ఏకే మల్లవరం తదితర గ్రామాల్లో బరులు సిద్ధమయ్యాయి. ఇక పెద్దాపురంలో కట్టమూరు, పులిమేరు, సామర్లకోటలో పనసపాడు, వేట్లపాలెం, మాధవపట్నం, కరపలో వేములవాడ, కొరిపల్లి, గొర్రిపూడి, పెనుగుదురు, కొంగోడు, విజయరాయుడుపాలెంలో బరులు ఉన్నాయి. గుండాట బోర్డులు ఏర్పాటు చేసేందుకు వేలం నిర్వహించారు. ● కాకినాడ గ్రామీణంలో నేమాం, తిమ్మాపురం, పండూరు, రమణయ్యపేట, వలసపాకల, వాకలపూడి, సర్పవరం, కొవ్వాడ, తూరంగి గ్రామాలు, కాకినాడ అర్బన్ 3, 50వ డివిజన్‌లలో రాత్రి సమయాల్లోనూ కోడి పందేల నిర్వహణకు ఫ్లడ్ లైట్లు తదితర భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ● తాళ్లరేవు మండలం ఇంజరం పంచాయతీ గోపులంకలో ఏటిగట్టు చెంతన సుంకరపాలెంలో రెండు చోట్ల, నీలపల్లి, సీతారామపురం, పటవల, జి.వేమవరం, చొల్లంగి, చివనలసల గ్రామాల్లో కోడి పందేల బరులు ఏర్పాటు చేశారు. పోలీసులు బరులను ధ్వంసం చేసే పనిలో నిమగ్నమయ్యారు.

సర్పవరంలో ఫ్లడ్ లైట్ల వెలుగులో కోడి పందేలకు ఏర్పాట్లు

తాళ్లరేవు మండలం గోపులంకలో బరి

## పందేల బరులు ధ్వంసం

గొల్లప్రోలు, కొత్తపల్లి, న్యూస్‌టుడే: పిఠాపురం నియోజకవర్గంలోని నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో కోడి పందేలు, గుండాట వంటి జూదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. రెవెన్యూ అధికారులతో కలిసి దాడులు చేసి బరులను తొలగించినట్లు చెప్పారు. బరులు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. నాలుగు పోలీస్ స్టేషన్లలో ముందస్తుగా 152 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కోడి పందేలు, జూదాలు జరగకుండా గ్రామాలవారీగా రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ సిబ్బందితో కమిటీలు ఏర్పాటు చేసినట్లు గొల్లప్రోలు తహసీల్దార్ రామ్‌కుమార్ తెలిపారు. యు.కొత్తపల్లి మండలంలోని పలుప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బరులను పిఠాపురం సీఐ శ్రీనివాస్, తహసీల్దార్ చిన్నారావు ధ్వంసం చేయించారు.

వాకతిప్పలో బరి ధ్వంసం చేస్తున్న పోలీస్, రెవెన్యూ అధికారులు

EENADU
Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుట, జాయింట్ పెయిన్స్‌కు రాజమండ్రి: (ముందు మెట్రోలాడ్జి) ఇప్పుడు అదే కేంప్: శ్రీసాయిలక్ష్మీలాడ్జిలో మందులు. SVG మార్కెట్, ఆర్.టీ.సి. కాంప్లెక్ ఎదుట ప్రతీనెల తే: 3, 17

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

ఖండపల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30కి.మీ. దూరం మురారి గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100అ||ల రోడ్ ఫేసింగ్‌తో 60సెంట్లు భూమి అమ్మకం(నో బ్రోకర్స్) 9032988265

KAKINADA RURAL

1.15ఎకరముల పొలం అమ్మకం కాకినాడ, కరప మండలం, వేములవాడ రామచంద్రపురం హైవేకు, లేవుట్‌నకు, ఇళ్లకు అనుకుని గొడౌన్, ఇండస్ట్రీస్‌కు అనువైనది అమ్మకం. నో బ్రోకర్స్ 9399934499

TUNI

తుని డిగ్రీ కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 9611600611, 9848582586.

EENADU for Advertisement Contact: 8008597607

PLOT FOR SALE

TAGARAPUVALASA

విశాఖజిల్లా, తగరపువలస రఘు ఇంజినీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

KAKINADA CITY

కాకినాడ, సర్పవరం Bhavanarayana Estates 260 గజాల తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 94946 57244.

★ ★ ★ కాకినాడ దగ్గరలో Plot కొనండి, Plot గెలవండి భారీ సంక్రాంతి ఆఫర్లు గజం కేవలం 9,999/- రూ. నుంచి ప్రారంభం. ✆ 8886663196

కాకినాడకు అతిదగ్గరలో తక్కువ రేట్లకే సైట్లు, బిల్డింగ్స్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మబడును. ✆ 77806 73892.

KAKINADA RURAL

కాకినాడ బైపాస్‌కు 1కి.మీ.దూరం మాధవపట్నం-రామేశ్వరం కొత్తూరులో 125, 135, 145, 275 చ||గ||లు, 40 అ||ల రోడ్లతో టీచర్స్, లాయర్స్, బ్యాంకు ఉద్యోగుల ఇళ్లతో అభివృద్ధి చెందిన లేఅవుట్ 9848133799

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చ||గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/ వాట్సాప్: 80748 57055.

RK Township వారి రాజమండ్రి వెంచర్లపై సంక్రాంతి Gold ఆఫర్ కలదు. వివరాలకు: బ్రాంచ్ మేనేజర్, Contact Cell: 99490 91197.

RAMACHANDRAPURAM

కాజులూరు మండలం, తిప్పరాజుపాలెంలో ఎకరం భూమి అమ్మకం, కరప మండలం, వలసపాకలలో DTCP లేఅవుట్ E/F 183 చ||గ|| 9849009801, 9614131999

TUNI

తుని డి.మార్ట్‌కి ఎదురుగా NH.16కి అనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆ 96116 00611, 98485 82586.

GENERAL

తుని డి.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

రాజమండ్రి తూర్పురైల్వేస్టేషన్ ఎదురుగా KKR గౌతమ్ స్కూల్ దగ్గర 40x55 కొలతలతో W/F 245 చ||గ|| స్థలం, GSL హాస్పిటల్ వెనుక సాయినగర్‌లో 202 చ||గ||-2 స్థలాలు అమ్మకం. ✆ 9866250279, 9492669079, 9396660652

PROPERTY FOR SALE

GENERAL

G+1 very strong house @ Sambhunagar, Rajahmundry. Plz contact: 99850 55525, 99850 55515

### నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-50 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

### ధరవరలు

**అంబాజీపేట కొబ్బరి మార్కెట్**

| కొబ్బరి (క్వింటాళ్లలో) | ధర (రూ॥లలో) |
|---|---|
| కొత్తకొబ్బరి | 18,000 |
| కురిడీ (వెయ్యింటికి): | |
| పాతకాయ: గండేరా | 27,000 |
| గటగట | 25,000 |
| కొత్తకాయ: గండేరా | 26,000 |
| గటగట | 24,000 |
| నీటి కాయ (వెయ్యింటికి): | |
| పాత (ముక్కుడు) కాయ | 16,000-17,000 |
| కొత్త (పచ్చి) కాయ | 15,000-16,000 |
| కొబ్బరినూనె మార్కెట్: | |
| 15 కిలోలు | 5,000 |
| కిలో | 350 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

**వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో**

| | |
|---|---|
| ఫారంరేటు | 152-00 |
| రిటైల్ లైవ్ | 179-00 |
| డ్రెస్డ్ | 260-00 |
| స్కిన్‌లెస్ | 295-00 |

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| లైట్ తీస్కో | సా॥ 5 - రా॥ 9 |
| సరదాగా కాసేపు | రా॥ 9 - రా॥ 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 12 - తె॥ 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

## వారాహిమాతకు ప్రత్యేక పూజలు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం జి.మామిడాడ మణికంఠ ఆలయంలో కొలువైన వారాహిమాతకు మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, విశేష పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు అమ్మవారి సహస్రనామ పారాయణ చేశారు. ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు.

## ఎట్టకేలకు వ్యర్థాల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: 'ఈపాగ ప్రజారోగ్యాన్ని ముంచెత్తదా..?!' శీర్షికతో మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి నగర పంచాయతీ అధికారులు స్పందించారు. గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎస్సీ కాలనీ మార్గంలో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తను పొక్లెయిన్‌తో తొలగించారు. కమిషనర్ శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ పర్యవేక్షించారు.

## లయన్స్ క్లబ్ ఓపెన్ ఆడిటోరియం

సర్పవరం: రమణయ్యపేట ఏపీఐఐసీకాలనీ వినాయక ఆలయ ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్టార్స్ ఆధ్వర్యంలో కోశాధికారి కొప్పర్తి సాయికృష్ణ రూ.8 లక్షలతో నిర్మించిన ఓపెన్ ఆడిటోరియం, క్రీడా పరికరాలు సమకూర్చారు. వాటిని మంగళవారం క్లబ్ మాజీ గవర్నర్ డా.బాదం బాలకృష్ణ దంపతులు ప్రారంభించారు. లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్‌జోన్స్ జయంతిని పురస్కరించుకుని సేవలు విస్తృతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అధ్యక్షుడు ప్రసాద్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

సాంబమూర్తినగర్(కాకినాడ): సంక్రాంతి పండగ సందర్భంగా ప్రైవేటు బస్సుల యజమానులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ రవాణా శాఖ ఉప కమిషనర్ కె.శ్రీధర్ హెచ్చరించారు. ఆర్టీఏ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేర్ మానటరింగ్ టీమ్స్‌తో అన్ని ఆన్‌లైన్ బుకింగ్ వివరాలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే ఛార్జీలను తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

### దాడిపై ఫిర్యాదు

సర్పవరం : కాకినాడ పరిధిలోని వైకాపా కార్యాలయం వద్ద తనపై ఆ పార్టీ కార్యకర్త ఒకరు దురుసుగా ప్రవర్తిస్తూ దాడి చేయగా సర్పవరం స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు కాకినాడ గ్రామీణానికి చెందిన ప్రకాశరావు పేర్కొన్నారు. దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

## పండగ వేళ కేసుల్లో ఇరుక్కోవద్దు

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను సంతోషంగా నిర్వహించుకోవాలని, అలాకాకుండా అసాంఘిక కార్యకలాపాలు, జూదాలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కోవద్దని సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ యువకులు కేసుల్లో ఇరుక్కుని జీవితాలను పాడుచేసుకోవద్దన్నారు.

తాళ్లరేవు: కోడి పందేలు, పేకాట, గుండాట నిర్వహించినా, ఆడినా చర్యలు తప్పవని తహసీల్దార్ పితాని త్రినాథరావు హెచ్చరించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ, పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. జూదం జరగకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ ఆదేశించారు.

### పందేలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు

పెదపూడి: మండలంలో గుండాట, జూదాలు ఆడితే చర్యలు తీసుకుంటామని ఎస్సై తులసీరామ్ హెచ్చరించారు.

సామర్లకోట: సంక్రాంతి పండగలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సామర్లకోట సీఐ కృష్ణభగవాన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సంక్రాంతికి ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు పోలీసు సహాయం పొందాలన్నారు. సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రయాణాల్లో నగదు, నగలు, బ్యాగులు చోరీకి గురికాకుండా అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## తప్పిపోయిన చిన్నారి తల్లిదండ్రులకు అప్పగింత

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట రైల్వే స్టేషన్ సెంటర్‌లో తప్పిపోయిన మూడేళ్ల బాలుడ్ని ట్రాఫిక్ పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. మంగళవారం విశాఖపట్నం నుంచి కరప మండలం విజయరాయుడుపాలెం వెళ్లేందుకు రైలులో వచ్చిన కొప్పిశెట్టి జానకిరాం, దేవి దంపతులు వారి కుమారుడు, కుమార్తెతో సామర్లకోటలో దిగారు. స్టేషన్ బయట ఆటో కోసం వేచి చూస్తుండగా కుమారుడు తుస్యంత్‌ఆద్య(3) తప్పిపోయాడు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో వెతికినా కనిపించలేదు. అవుట్ పోలీసు స్టేషన్‌లో ట్రాఫిక్ ఎస్సై గరగారావుకు ఫిర్యాదు చేయగా ఆయన తక్షణం స్పందించి సీసీ కెమెరాల ద్వారా పరిశీలించారు. జయలక్ష్మి థియేటర్ రోడ్డులో ఏడుస్తూ తిరుగుతున్న తుస్యంత్‌ఆద్యను పోలీసులు గుర్తించి అవుట్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు. తల్లిదండ్రులకు సమాచారం అందించి బాలుడ్ని అప్పగించారు.

(c) eenadu

# పద్దుమీరిన పద్ధతి

- ఆమోదం పొందని పుర బడ్జెట్
- వైకాపా సభ్యుల మొండిపట్టు
- పట్టణ ప్రగతిపై ప్రభావం

2025-26 ఏడాదికి సంబంధించి రూ.96 కోట్లతో సవరణ బడ్జెట్‌తో పాటు 2026-27 ఏడాదికి రూ.87 కోట్లతో ఆదోని పురపాలక బడ్జెట్ అంచనాలు రూపొందించారు. గత నెల డిసెంబరు 31న సమావేశం నిర్వహించారు. అధికార పక్షమైన వైకాపా సభ్యులు గంట ఆలస్యంగా వచ్చారు. ముందు ప్రజా బడ్జెట్ చర్చ అయ్యాక సాధారణ సమావేశం నిర్వహించుకుందామని పురపాలక కో-ఆప్షన్ సభ్యులు, ఎమ్మెల్సీ బీటీ నాయుడుతో పాటు అధికారులు పదేపదే కోరినా సభ్యులు పట్టించుకోలేదు. ఇతర అంశాలను సభలో ప్రస్తావించి సమావేశం వాయిదా వేసి వెళ్లేలా చేశారు. రెండోసారి మంగళవారం నిర్వహించారు.. వైకాపా సభ్యులెవరూ రాలేదు.. అధికారులు గంట సేపు నిరీక్షించారు.. కోరం లేక సమావేశాన్ని వాయిదా వేశారు.

ఈ ఏడాది మార్చి 17వ తేదీతో పాలకవర్గం కాలం ముగుస్తుంది. ఇక రెండు నెలల సమయం మాత్రమే ఉంది. బడ్జెట్ పద్దుకు ఆమోదం దక్కకపోతే పట్టణాభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపనుంది. అధికారపక్షమైన వైకాపా సభ్యుల తీరుపై పట్టణ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. **– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం**

### అప్పుడు నిమిషాల్లో.. ఇప్పుడు కొర్రీలు

గతంలో వైకాపా ప్రభుత్వ హయాంలో సమావేశం మొదలైన ఐదారు నిమిషాలకే పెట్టిన అంశాలన్నింటికీ ఆమోదం తెలిపి అయిందనిపించేవారు. వైకాపా చేతుల్లో కౌన్సిల్ ఉండటం.. కూటమి ప్రభుత్వం వచ్చిన సభకు సహకరించడం లేదు. ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించిన దాఖలాలు లేవు. వారు చెప్పిన, నచ్చిన అంశాలకు ఆమోదం తెలపడం.. లేకుంటే వాయిదా వేస్తున్నారు.

### పుర చరిత్రలో మొదటిసారి

ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆమోదించకుండా సభ్యులు వెళ్లిపోవడం ఆదోని పురపాలక చరిత్రలో ఇదే మొదటిసారి అని పలువురు పేర్కొన్నారు. పట్టణంలో 42 వార్డులు, రెండు లక్షల జనాభా ఉంది. జనాభాతో పాటు కాలనీలు విస్తరిస్తున్నాయి. ప్రజలకు వసతుల కల్పించడం.. యంత్రాంగానికి కత్తి మీద సాములా మారింది. ఆదాయం మూరెడు.. ఖర్చు బారెడు అన్నట్లుగా పరిస్థితి ఉంది. తమ వార్డు సమస్యలు పరిష్కరిస్తారని జనం ఓట్లేసి కౌన్సిల్‌కు పంపితే.. పాలకులు తమ స్వార్థంతో రాజకీయ వేదికగా మార్చేశారు.

### అధికారులు ఏం చేస్తారో

ఆమోదించిన బడ్జెట్ అంశాలను కలెక్టర్‌కు పంపుతారు.. అక్కడి నుంచి పురపాలక పట్టణాభివృద్ధి శాఖకు చేరుతుంది. రూపొందించిన బడ్జెట్‌లో ప్రజోపయోగ అంశాలు, నిధుల రాబడి, ఖర్చు సవివరంగా ఉంటే వాటికి ఆమోదం తెలుపుతారు. లేకుంటే సవరణకు సూచనలు చేస్తారు. ప్రధానంగా బడ్జెట్‌లో ప్రజారోగ్యం, నీటి పథకాల నిర్వహణ, వీధి దీపాలు, పట్టణాభివృద్ధి అంశాలు, పెండింగ్ బిల్లులు, ఒప్పంద ఉద్యోగుల జీతాలు, కార్యాలయ నిర్వహణ, ప్రత్యేక నిధుల రాక ఖర్చులు తదితరాలుంటాయి. పురపాలక బడ్జెట్‌ను సభ్యులు ఆమోదిస్తారా? లేక.. మొండిపట్టు పడతారో వేచి చూడాలి. ఒకవేళ బడ్జెట్ ఆమోదించకపోతే మార్చి 17వ తేదీ తర్వాత ప్రత్యేకాధికారుల పాలన మొదలవుతుంది. అప్పుడు ఆమోదించుకోవాల్సి ఉంటుంది.

## భృంగి వాహనంపై పార్వతీ పరమేశ్వరులు

ఇల కైలాసమైన శ్రీశైల మహాక్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు మంగళవారం పార్వతీ సమేత పరమేశ్వరులు భృంగి వాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలోని అలంకార మండపంలో స్వామిఅమ్మవార్లు కొలువుదీరిన వేదికను నేత్రశోభితంగా తీర్చిద్దారు. ఉత్సవం ఎదుట కళాకారులు విన్యాసాలతో సందడి చేశారు. గంగాధర మండపం నుంచి నందిమండపం, బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం రమణీయంగా సాగింది.

**– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం**

## జీవన ప్రమాణ పత్రం
# ఎక్కడినుంచైనా అందించొచ్చు

- వచ్చే నెల 28 వరకు గడువు
- పెన్షన్‌దారులకు ఏర్పాట్లు
- 'న్యూస్‌టుడే'తో డీటీఏవో రామచంద్రరావు

ఉద్యోగ విరమణ పొందిన సర్వీసు, ఫ్యామిలీ పెన్షన్‌దారులు తమ వార్షిక జీవన ప్రమాణ పత్రాలు అప్‌లోడ్ చేసేందుకు జీవన్ ప్రమాణ్ పోర్టల్ అందుబాటులోకి వచ్చింది... పింఛనుదారులు ఎక్కడున్నా అక్కడి సబ్ ట్రెజరీ కార్యాలయాల్లోనూ పత్రం అందించొచ్చని కర్నూలు జిల్లా ఖజానా, లెక్కల శాఖ అధికారి (డీటీఏవో) బి.రామచంద్రరావు తెలిపారు.

**– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం**

### ప్రత్యేక కేంద్రాలు

● కొందరు గతేడాది నవంబరు, డిసెంబరులో సమర్పించిన పత్రాలు చెల్లుబాటు కావు. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు జీవన ప్రమాణ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్) అందించేందుకు జిల్లా కేంద్రాలు, ఉప ఖజానా కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశాం.

| జిల్లా | పెన్షన్ దారులు | పత్రాలు అందించినవారు |
|---|---|---|
| కర్నూలు | 17,504 | 6,549 |
| నంద్యాల | 10,962 | 1,500 |

● ఉమ్మడి జిల్లాలో 25 వేల మందికిపైగా పెన్షన్‌దారులున్నారు. ఈనెల 1 నుంచి వార్షిక జీవన ప్రమాణ పత్రాల సేకరణ ప్రక్రియ చేపట్టాం. కర్నూలు డివిజన్ సబ్ ట్రెజరీతోపాటు గూడూరు, ఎమ్మిగనూరు, ఆదోని డివిజన్ సబ్ ట్రెజరీలు, పత్తికొండ, ఆలూరు సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో కౌంటర్లు ఏర్పాటు చేశాం.

మొఖా ముఖి

### ఆన్‌లైన్‌లోనూ నమోదు చేయొచ్చు

● విశ్రాంత ఉద్యోగ సంఘాల కార్యాలయాల్లోనూ సభ్యులు సహకారం అందిస్తున్నారు. పెన్షన్‌దారులు ఆయా ప్రాంతాలకు వెళ్లి ఆధార్, చరవాణి నంబరు, పీపీవో నంబరు, బ్యాంకు ఖాతా సంఖ్యకు అనుసంధానించిన వివరాలతో వెళ్తే ట్రెజరీ సిబ్బంది నమోదు చేస్తారు. ఇంటి వద్ద నుంచే మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

### వీరి ఇంటి వద్దకు సిబ్బందే వస్తారు

ఆరోగ్యం క్షీణించి మంచానికే పరిమితమైనవారు, ఆసుపత్రుల్లో ఉన్నవారి వద్దకు ట్రెజరీ సిబ్బందిని పంపి ముఖ ఆధారిత నమోదు ద్వారా జీవన ప్రమాణ పత్రాలు తీసుకుంటున్నాం. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు అక్కడి తపాలా కార్యాలయాలు, మీసేవ కేంద్రాల్లోనూ ఆన్‌లైన్ ద్వారా పత్రాలు సమర్పించవచ్చు. ఫిబ్రవరి 28వ తేదీలోగా పత్రాలు కచ్చితంగా అందించాలి.

## నాణ్యత గాలికి.. నిధులు జేబులోకి

పెద్దకడబూరు మండలంలో నిర్వహిస్తున్న రహదారి మరమ్మతు పనులు నాసిరకంగా జరుగుతున్నాయని చెప్పడానికి ఈ చిత్రమే నిదర్శనం. మేకడోన రహదారిలో ఎల్లెల్సీ కాల్వ వద్ద పనుల దుస్థితి ఇది. మండల పరిధిలో రహదారుల మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్యాకేజీ-1 కింద రూ.12 లక్షలు, ప్యాకేజీ-2 కింద రూ.10 లక్షలు, మొత్తం రూ.22 లక్షలు మంజూరు చేసింది. ఈ పనులను గుత్తేదారులు గత వారం రోజుల నుంచి నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం పనులు నాణ్యతగా చేపట్టాలి. కానీ ఇక్కడ ఓ పక్క పనులు చేస్తుంటే మరో పక్క తారు లేచిపోతోంది. సంబంధిత అధికారులు, గుత్తేదారులతో చేతులు కలపడంతో నాణ్యత గాలికి, నిధులు జేబులోకి అన్నట్లు కొనసాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**–న్యూస్‌టుడే, పెద్దకడబూరు**

## ప్రైవేటు బస్సుల్లో అధిక ఛార్జీలా

**92816 07001 నంబరుకు ఫోన్ చేయండి**

సంక్రాంతి నేపథ్యంలో ప్రైవేటు బస్సు నిర్వాహకులు దోపిడీకి పాల్పడుతుంటారు. ప్రయాణికులను నిలువునా దోచుకుంటుంటారు. ఈ నేపథ్యంలో బస్సుల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకొనేందుకు జిల్లా రవాణా శాఖ సన్నద్ధమైంది. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా హెల్ప్‌లైన్ నంబరు 92816 07001ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

**– న్యూస్‌టుడే, నంద్యాల నేరవిభాగం**

## 19 నుంచి డీఈడీ పరీక్షలు

డీఈడీ మూడో సెమిస్టర్ పరీక్షలు ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు డీఈవో సుధాకర్ మంగళవారం తెలిపారు. నగరంలోని పాత కంట్రోల్‌రూం వద్ద ఉన్న మున్సిపల్ మెయిన్ స్కూల్‌లో పరీక్ష ఉంటుందన్నారు.

**– న్యూస్‌టుడే, కర్నూలు విద్య**

## నేరాల కట్టడికి క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు

జిల్లాలో నేరాలను కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఇన్‌ఛార్జి ఎస్పీ, డీఐజీ విక్రాంత్‌పాటిల్ ఆదేశించారు. ఈమేరకు సీఐలు, ఎస్సైలు వాహనాల తనిఖీలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడంతో పాటు ట్రాఫిక్ నిబంధనల అమలుకు చర్యలు చేపట్టారు.

**–న్యూస్‌టుడే, కర్నూలు నేరవిభాగం**

## ఖాతాకు చేరని పత్తి సొమ్ము

ఉమ్మడి కర్నూలు జిల్లాలో సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) భారీగా పత్తి కొనుగోలు చేసింది. క్వింటా గరిష్ఠ ధర రూ.8,110, కనిష్ఠ ధర రూ.7,710గా ప్రకటించడం.. ధర ఆశాజనకంగా ఉండటంతో చాలామంది రైతులు సరకు అమ్మారు. నిబంధనల ప్రకారం దిగుబడులు అమ్మిన వారంలో రైతు ఖాతాకు నగదు జమ చేయాల్సి ఉంది. మూడు వారాలవుతున్నా ఇప్పటివరకు నగదు చేతికందకపోవడంతో పలువురు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

### రూ.కోట్లలో సరకు కొనుగోలు

కర్నూలు జిల్లాలో 16 ప్రాంతాల్లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. 23 వేల మంది రైతుల నుంచి 7.70 లక్షల క్వింటాళ్ల వరకు సరకు కొనుగోలు చేసింది. దీని విలువ రూ.550 కోట్ల నుంచి రూ.600 కోట్లు ఉంటుందని అంచనా. నంద్యాల జిల్లాలో 2 కేంద్రాలు ఏర్పాటు చేయగా సుమారు రూ.9 కోట్ల విలువైన పత్తి కొనుగోలు చేశారు. గత నెల 24వ తేదీ నుంచి పత్తి అమ్మిన రైతులకు సీసీఐ ద్వారా డబ్బులు జమ కావాల్సి ఉంది. రోజులు గడుస్తున్నా చాలా మంది ఖాతాల్లో నగదు పడలేదు.

**– న్యూస్‌టుడే, ఆదోని మార్కెట్**

### చేతిలో డబ్బులు లేక..

కొనుగోలు చేసిన సరకుకు సంబంధించిన బిల్లులను ఏరోజుకారోజు అంతర్జాలంలో నమోదు చేయడంతో పాటు కొరియర్ ద్వారా గుంటూరు సీసీఐ ప్రధాన కార్యాలయానికి పంపుతారు. అక్కడ వివరాలు నమోదైతేనే అన్నదాతల ఖాతాల్లో డబ్బులు పడతాయి. తాము బిల్లులన్నీ పంపేశామని.. పైనుంచి నగదు జమ కావాల్సి ఉందని ఆయా సీసీఐ కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం సంక్రాంతి సెలవులు కావడం.. చేతిలో డబ్బులు లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి నగదు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు విన్నవిస్తున్నారు.

## 17న విభిన్న ప్రతిభావంతులకు అథ్లెటిక్స్ పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో ఈనెల 17వ తేదీన జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పారా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్టీఫెన్ హాకింగ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప తెలిపారు. 16 ఏళ్లు పైబడిన వారు ఈ పోటీలకు అర్హులన్నారు. క్రీడాకారులు నేరుగా పాల్గొనాలని సూచించారు.







## పల్లె పండగకు
# వైకాపా ప్రతినిధుల పేచీ

'ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఉపాధి హామీ నిధులతో పనులు చేపట్టాలని నిర్ణయించింది. పల్లె పండగ పేరుతో మొదటి దశను విజయవంతంగా పూర్తి చేసింది. ప్రస్తుతం రెండో దశ కింద పనులు చేపట్టాలని భావించింది. కార్యక్రమానికి సంబంధించి తీర్మానాల నిబంధనలు అడ్డంకిగా మారాయి. ఫలితంగా అభివృద్ధి పనులపై నీలినీడలు కమ్ముకున్నాయి.

**–న్యూస్‌టుడే, కర్నూలు నగరం (జడ్పీ)**

### రూ.16.80 కోట్ల పనులకు వినతి

కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల పరిధిలో రూ.16.80 కోట్ల విలువైన పనులకు సంబంధించిన ప్రతిపాదనలు కర్నూలు పంచాయతీరాజ్ సర్కిల్ కార్యాలయానికి చేరాయి. ఆదోని, మంత్రాలయం, కోడుమూరు నుంచి ప్రతిపాదనలు అందలేదు. స్థానికంగా నెలకొన్న సమస్యలతో పాటు తీర్మానాలు చేయకపోవడంతో ఈ సమస్య నెలకొంది.

### ఇప్పటి వరకు ఇలా...

- ఆలూరు నియోజకవర్గ పరిధిలో ఆలూరు, ఆస్పరి, హొళగుంద, చిప్పగిరి, దేవనకొండ మండలాల నుంచి రూ.6.50 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు వచ్చాయి.
- ఎమ్మిగనూరు నియోజకవర్గం పరిధిలో నందవరం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండలాల నుంచి రూ.4.30 కోట్లు, పత్తికొండ పరిధిలో తుగ్గలి, పత్తికొండ, కృష్ణగిరి, వెల్దుర్తి మండలాల పరిధిలో రూ.6 కోట్ల విలువైన పనులు చేపట్టాలని ప్రతిపాదించారు.
- పీఆర్ ఎస్ఈ నుంచి డ్వామా పీడీ కార్యాలయానికి జాబితా చేరగా జిల్లా కలెక్టర్ అనుమతి కోసం పంపుతారు. అనంతరం తిరిగి పీఆర్ కార్యాలయానికి చేరనున్నాయి.

### వ్యతిరేకిస్తూ.. ఆటంకాలు సృష్టిస్తూ

మండల పరిధిలో రూ.కోటి విలువైన ఉపాధి పనులను స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదించాల్సి ఉంది. గ్రామ పంచాయతీ, మండల పరిషత్ తీర్మానాలు విధిగా ఉండాలన్న నిబంధనలు పెట్టారు. ఫలితంగా కొన్ని మండలాల నుంచి ప్రతిపాదనలు అందడం లేదు. వైకాపాకు చెందిన సర్పంచులు, ఎంపీపీలు కొనసాగుతుండటంతో తీర్మానాలు చేసేందుకు ఆలస్యమవుతోంది. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే ప్రతిపాదించిన పనులను స్థానిక ప్రజాప్రతినిధులు వ్యతిరేకిస్తుండటంతో సమస్యలు ఎదురవుతున్నాయి.




(c) eenadu

## అన్ని వసతులతో టిడ్కో గృహాలు అందిస్తున్నాం

మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు నగర పాలక సంస్థ, న్యూస్‌టుడే: టిడ్కో గృహ సముదాయం సమీపంలో అన్ని వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తున్నామని మంత్రి టీజీ భరత్ చెప్పారు. నగర శివారులోని టిడ్కో గృహ సముదాయంలో మంగళవారం 95 మంది లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో మరో 500 మందికి టిడ్కో గృహాలు అందజేస్తామన్నారు. ఇళ్లవద్ద విద్యుత్తు, తాగునీటి సౌకర్యం కల్పించామని తెలిపారు. త్వరలో బస్సు సౌకర్యం, పోలీసు భద్రత కల్పిస్తామన్నారు. గృహాలు పొందిన లబ్ధిదారులు వాటిలో నివసిస్తే మిగతావారు కూడా వస్తారని పేర్కొన్నారు. ఈ ఇళ్ల సమీపంలో ఉండటంతో ఇక్కడి వారికి రానున్న రోజుల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, టిడ్కో గృహాల ఎదురుగా స్టేడియం నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కమిషనర్ పి.విశ్వనాథ్, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, టిడ్కో అధికారులు పాల్గొన్నారు.

# పరుగులు పెట్టి.. పతకాలు పట్టి

☛ జాతీయ స్థాయిలో రాణిస్తున్న యువకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కృషి, పట్టుదల, కఠోర సాధనతో యువత క్రీడల్లో రాణిస్తున్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో మైదానంలో సాధన చేశారు. ఉద్యోగం లక్ష్యంతో నిరంతరం శ్రమించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో సత్తా చాటారు. ఏకంగా జాతీయ స్థాయిలో పతకాలు సాధించి అబ్బురపరిచారు. అంతర్జాతీయ స్థాయి లక్ష్యంగా నేటికి సాధన చేస్తూ ఆదర్శ్ అనిపించారు. ఎమ్మిగనూరు మైదానంలో యువకులు అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న వారిపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.

### నేషనల్ పోటీల్లో అదుర్స్ - శివలింగప్ప, ఎమ్మిగనూరు

తల్లిదండ్రులు ఎర్రకోట మణెమ్మ, ఈరన్న వ్యవసాయ పనులు చేస్తున్నారు. రోజూ తెల్లవారుజామున ఐదు గంటలకు మైదానంలో నిరంతరం సాధన చేస్తున్నాను. అథ్లెటిక్స్ విభాగంలో 5కి.మీ 1500 పరుగుపందెం, 400 మీటర్ల రిలే పరుగు పందెంలో సాధన చేస్తున్నా. మంత్రాలయంలోని రాఘవేంద్ర కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాను. క్రాస్ కంట్రీ పోటీల విభాగంలో నేషనల్ స్థాయిలో పోటీపడ్డాను. రాయలసీమ వర్సిటీ పరిధిలో నంద్యాలలో జరిగిన పోటీల విభాగంలో 5 కి.మీ పరుగు పందాన్ని 17 నిమిషాలకు పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచాను. 1500 మీటరు పరుగు పందెంలోనూ బంగారు పతకం సాధించాను. 4100 మీటర్ల రిలే పరుగు పందెంలో వెండి పతకం సాధించాను. కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరులో ఈనెల 14వ తేదీ నుంచి జరిగే నేషనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనేది లక్ష్యం.

శివలింగప్ప, బి.నాయుడితో కోచ్ మల్లికార్జున

### నాలుగు గంటల సాధన - బి.నాయుడు

అథ్లెటిక్స్ విభాగంలో రాణించాలన్నదే ఆశయం. అమ్మానాన్నలు నరసన్న, లక్ష్మి కూలీ పనులు చేస్తున్నారు. పోటీల్లో సత్తా చాటేందుకు మైదానంలో రెండు గంటల పాటు సాధన చేస్తున్నాం. ఎమ్మిగనూరు మైదానంలో ఉదయం, సాయంత్రం రెండు గంటల పాటు కఠోర సాధన చేస్తున్నా. ముగతిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ చదివాను. అథ్లెటిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో పాల్గొన్నాను. వైష్ణవి కళాశాలలో డిగ్రీ చదువుతూ అథ్లెటిక్స్‌లో రాణిస్తున్నాను. రాయలసీమ వర్సిటీ పరిధిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీల్లో పాల్గొన్నా. 800 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించాను. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నా.

## ఆదోని క్రీడాకారిణి.. మహిళా క్రికెట్ జట్టు రాణి

అంజలీ శర్మణి

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మహిళా క్రికెట్ ఓడీఐ జట్టు కెప్టెన్‌గా ఆదోని పట్టణానికి చెందిన అంజలీ శర్మణి ఎంపికయ్యారు. ఆదోని క్రీడాకారిణి ఆంధ్రప్రదేశ్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడంపై క్రీడాకారులు, అభిమానులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో అంజలీ శర్మణి మోకాలికి గాయం కావడంతో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ తర్వాత గత మూడు నెలలుగా మైదానంలో దిగి సాధన చేస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ఆడుతున్న ఆమెను నూతన కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఆల్‌రౌండర్ అంజలీ శర్మణి భారత జట్టు తరఫున కొన్ని మ్యాచ్‌లు సైతం ఆడారు.

## ఆదోని జిల్లా అసాధ్యమంటే ఎలా?

★ మంత్రి టీజీ భరత్‌తో ఐకాస నాయకుల వాగ్వాదం

ఎంపీ బస్తిపాటి నాగరాజుకు వినతి పత్రం అందజేస్తున్న ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు

ఆదోని నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా మంత్రి టి.జి.భరత్‌ను ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు మంగళవారం కలిసి విన్నవించారు. ఇందుకు మంత్రి మాట్లాడుతూ.. ఆదోని జిల్లా ఏర్పాటు అసాధ్యమని పేర్కొనడంతో ఐకాస నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. వాగ్వాదానికి దిగారు. మంత్రితో తమకు అవసరం లేదని, ఆదోని జిల్లాయే కావాలని ఐకాస నాయకులు అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు. అంతలోనే మంత్రి స్పందిస్తూ.. ఐకాస నాయకులను లోపలికి పిలిపించారు. ఐకాస నాయకుల నుంచి వినతి పత్రం స్వీకరించి, ఆదోని జిల్లా అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

● ఆదోని జిల్లా అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని ఐకాస నాయకులు ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసి విన్నవించారు. కార్యక్రమంలో ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తి గౌడ, దస్తగిరినాయుడు, నూర్‌అహ్మద్, కేదండ, టి.వీరేశ్, కంకనాల పాల్గొన్నారు.

● ఆదోని జిల్లా కోసం ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 59వ రోజుకు చేరాయి. ఆదోని పట్టణానికి చెందిన గంగపుత్రుల సంఘం సభ్యులు దీక్షలో కూర్చొన్నారు.

## సెలవులో సిబ్బంది.. రోగులకు ఇబ్బంది

ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రే గది మూడు రోజులుగా మూతబడినట్లు మంగళవారం రోగులు తెలిపారు. వంద పడకల ఆసుపత్రి స్థాయి పెరగడంతో ఓపీ 500నుంచి 700వరకు ఉంటోంది. రహదారి ప్రమాదాలు, ఇతర సమస్యలతో రోజు 25 నుంచి 50 మంది ఎక్స్‌రే కోసం ఆసుపత్రికి వస్తారు. ఇద్దరు ఉద్యోగులు ఉన్నా మెడికల్ సెలవుతో వెళ్లడంతో మూతబడినట్లు వైద్యులు చెబుతున్నారు. అత్యవసరమైన వారు ఎక్స్‌రే కోసం బయటకు వెళ్లక తప్పడం లేదు. తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసి ఎక్స్‌రే కోసం వచ్చే రోగులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు నేరవార్తలు

## రెండు చోట్ల యురేనియం హాట్‌స్పాట్లు

ఈనాడు, కర్నూలు: జిల్లాలో రెండుచోట్ల యురేనియం హాట్‌స్పాట్లు ఉన్నాయని కేంద్ర భూగర్భజల బోర్డు(సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్/సీజీడబ్ల్యూబీ) అధికారులు ఇటీవల విడుదల చేసిన ఆ విభాగ వార్షిక భూగర్భ నీటి నాణ్యత నివేదికలో పేర్కొన్నారు. భూగర్భ జలాల్లో యురేనియం 30పీపీబీ(పార్ట్స్ పర్ బిలియన్) వరకు ఉంటే ఇబ్బంది ఉండదని కానీ కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కరిడేముల ప్రాంతంలో 50.7పీపీబీ, ఆదోని-2 మండలం నాగనాథహళ్లి ప్రాంతంలో 63.6పీపీబీగా నమోదైందని పేర్కొన్నారు. అలాంటి భూగర్భజలాలు తాగడం ఆరోగ్యానికి హానికరమని, శరీరంలోని పలు అవయవాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని యురినరీ ట్రాక్ క్యాన్సర్‌తోపాటు కిడ్నీ టాక్సిటీ సమస్య తలెత్తే అవకాశం ఉందని వివరించారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ కట్టుదిట్టంగా నిర్వహించండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహణపై మంగళవారం కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాక్టికల్ పరీక్షలకు అవసరమైన ఉపకరణాలు, రసాయనాలు సమకూర్చుకోవాలని చెప్పారు. పరీక్షల నిర్వహణ గదులు పరిశుభ్రంగా ఉండాలని, సెల్‌ఫోన్లను అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్‌ఐఓ లాలెప్ప మాట్లాడుతూ ఈనెల 27 నుంచి మొదలయ్యే ప్రాక్టికల్ పరీక్షలకు 21,150 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవిందనాయక్, మున్సిపల్ అదనపు కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ డా.ఉమ, విద్యుత్తుశాఖ డీఈ శ్రీధర్, ఎస్‌ఎస్‌ఏ, సామాజిక సంక్షేమశాఖ జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా ఒకేషనల్ అధికారి సురేష్‌బాబు, త్రీటౌన్ సీఐ శేషయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టి కేసీ కెనాల్, తుంగభద్ర దిగువ కాల్వ, ఆర్‌డీఎస్ ఆయకట్టును పరిరక్షించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి కోరారు. ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను వివరిస్తూ ముఖ్యమంత్రికి రాసిన ఉత్తరాన్ని ఆయన మంగళవారం విడుదల చేశారు.

## సంక్రాంతి కానుకగా సురక్ష డిపాజిట్ పథకం

సురక్ష డిపాజిట్ పథకాన్ని ప్రారంభిస్తున్న కేడీసీసీబీ ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి, అధికారులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా ప్రజలకు సంక్రాంతి కానుకగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతనంగా సురక్ష డిపాజిట్ పథకాన్ని ప్రారంభించినట్లు కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. నగరంలోని కేడీసీసీబీ ప్రధాన కార్యాలయంలో బ్యాంకు అధికారులతో కలిసి మంగళవారం ఆయన నూతన డిపాజిట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో 555 రోజుల డిపాజిట్ చేసిన సీనియర్ సిటిజన్లకు 8.55 శాతం, 60 ఏళ్లలోపు వారికి 8 శాతం వడ్డీని బ్యాంకు అందిస్తుందన్నారు. ఈ అవకాశం ఈనెల 13 నుంచి ఫిబ్రవరి 12 వరకు మాత్రమే ఉంటుందని వెల్లడించారు. జిల్లాలోని ఖాతాదారులు, రైతులు, సీనియర్ సిటిజన్లు నూతన పథకంలో డిపాజిట్లు చేసి అధిక వడ్డీ పొందాలని కోరారు. ఈసందర్భంగా సహకార బ్యాంకు క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో పి.రామాంజనేయులు, కర్నూలు, నంద్యాల జిల్లాల సహకార అధికారులు జి.వెంకటకృష్ణ, ఎన్.రామాంజనేయులు, బ్యాంకు జీఎం కె.శివలీల, డీజీఎంలు కె.ఉమామహేశ్వరరెడ్డి, బి.సునీల్‌కుమార్, బీవీ నాగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### సులభంగా మంజూరు చేయాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: బ్యాంకర్లు రైతులకు పంట రుణాలను సులభంగా మంజూరు చేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 2026, రబీ 2026- 27లో కర్నూలు జిల్లాలో పండించే పంటలకు రుణ పరిమితిని నిర్ధారిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో నాబార్డ్ ఏజీఎం సుబ్బారెడ్డి, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈవో పి.రామాంజనేయులు, ఎల్డీఎం రామచంద్రరావు, జిల్లా సహకార అధికారి వెంకటకృష్ణ, వ్యవసాయశాఖ ఏడీఏ అరుణకుమారి, ఉద్యానశాఖ ఏడీ రాజాకృష్ణారెడ్డి, బనవాసి కేవీకే శాస్త్రవేత్త డా.రాఘవేంద్ర, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కర్నూలుకు హైకోర్టు న్యాయమూర్తి రాక

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ మంగళవారం కర్నూలుకు విచ్చేశారు. స్థానిక ప్రభుత్వ అతిథిగృహంలో కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్క అందజేసి స్వాగతం పలికారు.

## బస్టాండులో భయం

కర్నూలు ఆర్టీసీ బస్టాండు పాతబడిపోయింది. నిర్వహణ లోపంతో కట్టడం శిథిలావస్థకు చేరింది. పైకప్పు కాంక్రీటు పెచ్చులూడిపడుతోంది. దీనికి మెరుగులు దిద్దేందుకు చేపట్టిన మరమ్మతులు నెలల తరబడి కొనసాగుతున్నాయి. బస్టాండు ప్రాంగణం ప్రయాణికులతో కిటకిటలాడే పగటి పూటే ఈ పనులు చేస్తున్నారు. ప్రస్తుతం సంక్రాంతి పండగకు ఊళ్లకు వెళ్లే ప్రజలతో విపరీతమైన రద్దీ ఉంటోంది. పనుల కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి మరమ్మతులు త్వరగా పూర్తిచేయించాలని కోరుతున్నారు. – ఈనాడు, కర్నూలు

## తండ్రి చెంతకు శబరిమలలో తప్పిపోయిన బాలుడు

కుమారుడు నితిన్‌తో వెంకటరాముడు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : శబరిమలలో తప్పిపోయిన కర్నూలుకు చెందిన ఓ బాలుడిని అక్కడి పోలీసులు గుర్తించి తండ్రికి అప్పగించారు. కర్నూలుకు చెందిన వెంకటరాముడు అయ్యప్పమాల ధరించి తన ఎనిమిదేళ్ల కుమారుడు నితిన్‌తో కలిసి శబరిమలకు వెళ్లారు. రద్దీలో నితిన్ తప్పిపోయాడు. ఒంటరిగా బిక్కుబిక్కుమంటూ తిరుగుతున్న బాలుడిని మిగతా అయ్యప్ప భక్తులు గుర్తించి శబరిమల పోలీసులకు అప్పగించారు. బాలుడితో మాట్లాడి వివరాలు తెలుసుకున్న కేరళ పోలీసులు కర్నూలు మూడో పట్టణ సీఐ శేషయ్యకు సమాచారం ఇచ్చారు. ఇక్కడి పోలీసులు కుటుంబ సభ్యుల ద్వారా వెంకటరాముడి ఫోన్ నంబరు తెలుసుకుని ఆయనకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన కుమారుడు ఉండే ప్రదేశానికి వెళ్లారు. కేరళ పోలీసులు నితిన్‌ను తన తండ్రికి అప్పగించటంతో కథ సుఖాంతమైంది.

## ప్రైవేటు బస్సులపై కేసుల నమోదు

దస్త్రాలు తనిఖీ చేస్తున్న మోటారు వాహన తనిఖీ అధికారి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ నేపథ్యంలో జిల్లా రవాణా శాఖ అధికారులు ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల తనిఖీలను ముమ్మరం చేశారు. ఈనెల 8 నుంచి పలు బస్సులను తనిఖీ చేశారు. టికెట్ రుసుము అధికంగా వసూలు చేసిన ఆరు బస్సులపై కేసులు నమోదు చేసి రూ.62,850 జరిమానా విధించారు. పన్నులు, పర్మిట్ నిబంధనలు ఉల్లంఘించిన 14 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.73,100 అపరాధ రుసుం విధించారు.

## సైనికుల సంక్షేమానికి కృషి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని సైనిక సంక్షేమ శాఖ ఉమ్మడి కర్నూలు జిల్లా ఉప సంచాలకుడు రత్నరూత్ అన్నారు. ఆలూరులోని రోడ్డు భవనాల అతిథి గృహంలో సైనికుల కుటుంబ సభ్యులతో, మాజీ సైనికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాన కల్పించారు. ప్రభుత్వం సైనికుల కుమార్తెలకు ఇస్తున్న వివాహ ప్రోత్సాహకం రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచారని చెప్పారు. సైనికుల కుటుంబాలకు ఇంటి పన్ను కూడా మినహాయింపు ఇస్తుందన్నారు.

కార్డు పంపిణీ చేస్తున్న సైనిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు రత్నరూత్ తదితరులు

## విచారించి చర్యలు తీసుకుంటాం

స్పందనకు వందనం

కోసిగి, న్యూస్‌టుడే: నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి భాస్కర్ తెలిపారు. కోసిగిలో డా.ఎన్టీఆర్ వైద్య సేవ నిధులు పక్కదారి పట్టడంపై ఈనెల 12వ తేదీన 'ఈనాడు'లో 'వాటంగా పంచుకున్నారు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. మంగళవారం కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీలు చేశారు. శస్త్రచికిత్సలు, ప్రసవాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. గత నాలుగేళ్లలో ఆసుపత్రికి రూ.50లక్షలకు పైగా నిధులు విడుదలయ్యాయని అన్నారు. వైద్యుల వాటా రూ.17,74,133 ఈ మొత్తాన్ని ఐదుగురు వైద్యుల్లో మనోజ్ కుమార్, రజిత, నజీర్, రాజ కిరీటి డబ్బులు తీసుకున్నారని, అభిరూప్ అనే వైద్యునికి డబ్బులు చెల్లించలేదన్న దానిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. నిర్ధరణ అయితే సంబంధిత వైద్యులను సస్పెండ్ చేస్తామన్నారు. ఆసుపత్రిలో గత నాలుగేళ్లలో దాదాపు 5,690 ప్రసవాలు జరిగాయన్నారు. అనంతరం ప్రసవాల గదిని పరిశీలించి బాలింతలతో సమస్యలు తెలుసుకున్నారు. పక్కన ఉన్న మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం నీటి సదుపాయం లేకపోవడంతో మెడికల్ ఆఫీసర్ ఇబ్రహీంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది విధులు, సమయపాలన పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆసుపత్రిలో బాలింతతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో భాస్కర్


## మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్

O/o. పురపాలక సంఘ కార్యాలయం, డోన్

ఆర్.ఓ.సి.నెం.1463/2024-ఏ. తేది: 13.01.2026, డోన్

బహిరంగ వేలం ప్రకటన

డోన్ పురపాలక సంఘ పరిధిలో నూతనముగా నిర్మించిన మున్సిపల్ కూరగాయల మార్కెట్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నందలి ఖాళీగావున్న ఈ దిగువ తెలిపిన షాపు రూములకు మరియు షెడ్‌లకు గుడ్‌విల్ ప్రాతిపదికన నెలసరి బాడుగపై లీజుకు ఇచ్చుటకు తేదీ: 21.01.2026న పురపాలక సంఘ కార్యాలయ ఆవరణము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. ప్రభుత్వము వారి నిబంధనలు షరతులకు లోబడి బహిరంగ వేలము ద్వారా నెలసరి అద్దె ప్రాతిపదికన వేలం నిర్వహించు షాపుల వివరములు.

| వ.నెం. | షాపు రూము/ షెడ్ల వివరములు | సాల్వెన్సీ మొత్తము (ఒక్కొక్క షాపుకు) | ధరావత్తు రూ. (ఒక్కొక్క షాపుకు) (Non Refundable) |
|---|---|---|---|
| 1 | మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు రూములకు | 2,50,000.00 | 1,00,000.00 |
| 2 | మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ షెడ్లకు | 75,000.00 | 10,000.00 |

వేలం వేయు షాపు రూముల వివరములు

| వేలం తేదీ | షాపు రూము నెం. | మొత్తము షాపు రూములు |
|---|---|---|
| 21-01-2026 ఉదయం: 11:30 గం॥లకు | దుర్గమ్మ గుడి ప్రక్కన గల షాపింగ్ కాంప్లెక్స్ నందు షాప్ రూమ్ నెం.36 (రిజర్వేషన్-PH) | (01 రూము) |
| | పాత మున్సిపల్ ఆఫీసు ముందు బాగము నందు గల షాప్ రూమ్ నెం.48 | (01 రూము) |
| | న్యూ మున్సిపల్ మార్కెట్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నందు గ్రౌండ్ ఫ్లోర్ నందలి షాపురూమ్ నెం.24, 25, 26, 28, 31, 32, 35, 41, 43, 46, 47, 48 | (12 రూములు) |
| | న్యూ మున్సిపల్ మార్కెట్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నందు గ్రౌండ్ ఫ్లోర్ స్టాల్ నెం.60 | (01 స్టాల్) |

షరతులు: 1.వేలము నందు పాల్గొను వారు డిపాజిట్ మున్సిపల్ కమిషనరు, డోన్ వారి పేరట పై తెలిపిన మొత్తమునకు డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సాల్వెన్సీ సర్టిఫికేట్ వేలంనకు కనీసం 24 గంటల ముందు సమర్పించవలెను.
2.వేలము నందు పాల్గొను వారు ఇంటి పన్నులు, నీటి కొళాయి పన్నులు మరియు ఏ ఇతరములు పురపాలికకు బకాయి లేకుండా చెల్లించిఉండవలెను.
3.వేలం నందు పాల్గొను వారు లీజు గెజిట్‌లోని నిబంధనలు, షరతులకు బద్ధుడై ఉండవలెను.
4.వేలము వాయిదా వేయుటకు మరియు రద్దు పరచుటకు కమిషనరు గారికి పూర్తి అధికారము కలదు.
ఇతర సమాచారము కొరకు కార్యాలయము పని వేళలలో రెవెన్యూ విభాగము నందు సిబ్బంది/ అధికారులను సంప్రదించగలరు.

సం/- కమిషనరు, డోన్ పురపాలక సంఘం



కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

కర్నూలు మెయిన్ బ్రాంచ్
కర్నూలు, కర్నూలు జిల్లా, ఆం.ప్ర-518001.
ఫోన్ : 08518-222316, సెల్ : 99669 85299

### స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9 నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, కర్నూలు మెయిన్ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): శ్రీమతి సి హెచ్. అపర్ణ, భర్త : సి హెచ్. రవి కుమార్ రెడ్డి, హెచ్ నెం.7/97-129, NTR నగర్, ప్రభుత్వ పాఠశాల, కల్లూరు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518003. (ఋణగ్రహీత) 2) శ్రీ సి హెచ్. రవి కుమార్ రెడ్డి, తండ్రి: సి హెచ్. కోదండ రామి రెడ్డి, హెచ్ నెం.127/7-VHP-54, వంశీ హోమ్స్, ఉల్చల రోడ్, పెద్దపాడు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518003. (ఋణగ్రహీత) వారు చెల్లించవలసిన బకాయి రూ. 15,79,859.22/- (తేదీ. 12-01-2026 నాటికి) + తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, కర్నూలు మెయిన్ బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది.30-01-2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 30-01-2026, ఉ॥ 10.30 గం.లకు**

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 29-01-2026, సా॥ 04:00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

కర్నూలు జిల్లా, కల్లూరు రిజిస్ట్రేషన్ మరియు సబ్-రిజిస్ట్రేషన్ యొక్క అధికార పరిధి, కల్లూరు మండలం, పెద్దపాడు గ్రామ పంచాయితీ రెసిడెన్షియల్ ఏరియా యొక్క పరిధి, పెద్దపాడు గ్రామం యొక్క సర్వే నెం. 59/1, 59/3, 59/5 నందు "వంశీ హోమ్స్" విస్తీర్ణం 133.33 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ ప్లాట్ నెం.54. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.101 యొక్క స్థలం, పడమర : 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.55 యొక్క స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.53 యొక్క స్థలం. కొలతలు : తూర్పు నుండి పడమర : 40 అ॥లు లేదా 12.1920 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం : 30 అ॥లు లేదా 9.1440 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 133.33 చ॥గ॥లు లేదా 1200 చ॥అ॥లు.

**రిజర్వు ధర: రూ. 35,01,000/-     ధరావత్తు సొమ్ము: రూ. 3,50,100/-**

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో పర్చాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, కర్నూలు మెయిన్ బ్రాంచ్ మేనేజర్‌ని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్:99669 85299.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 12.01.2026, ప్రదేశం: కర్నూలు     సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# వివాహేతర బంధంతోనే హత్య

☛ మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో గత ఏడాది అక్టోబరు 22న జరిగిన ఉస్మా అలియాస్ షేక్ మాబున్ని అనే మహిళ వివాహేతర సంబంధం వల్లే హత్యకు గురైందని వెల్దుర్తి సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో హత్య కేసు నిందితుడు షేక్ సులారుద్దిన్ అలియాస్ సుంకం మున్నను అరెస్టు చేసినట్లు మంగళవారం తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ.. మున్న పదేళ్లుగా సుంకం వసూలుచేస్తూ జీవనం సాగించేవాడు. ఎనిమిదేళ్ల కిందట ఉస్మా అలియాస్ షేక్ మాబున్నితో పరిచయం ఏర్పడింది. ఆమెకు నెల ఖర్చుల నిమిత్తం రూ. 30వేలు ఇచ్చేవాడు. ఆరు నెలలుగా కృష్ణగిరి మండలం తొగర్చేడు గ్రామానికి చెందిన జనార్దన్‌తో ఆమె సాన్నిహిత్యంగా ఉండటాన్ని గమనించిన మున్న ఆమెను మందలించాడు. దీంతో జనార్దన్‌తో మున్నను కొట్టించింది. ఉస్మాపై ద్వేషం పెంచుకొని అక్టోబరు 22న ఆమె ఇంటికి వెళ్లాడు. ఇరువురికీ మాటామాట పెరిగి, ఆవేశంతో ఇంట్లో ఉన్న కొడవలితో ఆమెపై దాడిచేసి హతమార్చాడని పోలీసులు పేర్కొన్నారు.

హత్య అనంతరం పరారీలో ఉన్న మున్నను 44వ జాతీయ రహదారిలోని వెల్దుర్తి మండలం మదార్‌పురం గ్రామ సమీపంలో అరెస్టు చేశామన్నారు. పరారీలో ఉన్న అతను గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణం ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకున్నాడన్నారు. గత నెలలో గుంటూరులో గౌండ పనిచేస్తున్న క్రమంలో కిందపడటంతో కాలికి గాయమైంది. దీంతో పనులు చేయలేని పరిస్థితి ఉండటంతో డోన్ నుంచి కర్నూలుకు వెళ్తుండగా గుర్తించి అరెస్టు చేశామన్నారు. అరెస్టుకు కృషిచేసిన ఎస్సై నరేష్, పోలీసు సిబ్బందిని సీఐ అభినందించారు. నిందితుడిని డోన్ న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కుళాయి నీళ్లలో పావురం అవశేషాలు

పైపులోంచి బయటికి వస్తున్న పావురం అవశేషాలు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలంలోని ముచ్చిగేరి గ్రామంలో కుళాయి నీళ్లలో పావురం ఈకలు, మాంసం ముద్దలు బయటికి వచ్చాయి. దీంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఓహెచ్చార్ ట్యాంకులో ఇటీవల పావురం పడి మృతి చెందింది. నీటిని సరఫరా చేసే గొట్టపు మార్గంలో ఇరుక్కు పోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. వాటర్‌మెన్ గొట్టపు ద్వారం వాల్వును ఊడదీయడంతో పావురం ముక్కలు బయటికి వచ్చాయి. నీటి సరఫరా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ట్యాంకులో పావురాలు, కాకులు, పిచ్చుకలు పడి తాగునీరు కలుషితమవుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.


EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

REAL ESTATE

ఓర్వకల్లు ఇండస్ట్రియల్ ఏరియాలో వెంచర్స్ కలవు. కర్నూలు టౌన్ లో హౌసెస్, అపార్ట్‌మెంట్స్, విల్లాస్ కలవు. శివ: 99636 19327.

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలి పసుపుల గ్రామపరిధిలో నూతన వెంచర్‌నందు ప్లాట్లు&ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును.శ్రీరామ్:99853 43829

FLAT FOR SALE

కర్నూలు అమ్మ హాస్పిటల్ వెనుక లైన్ లో G+4 Floors వున్న ఇంటిలో 4th Floor Individual Flat (2200 Sft) అమ్మకానికి కలదు. సెల్: 63029 47836.

HOUSE FOR SALE

కర్నూలు శ్రీరామ్ నగర్, C-క్యాంపు రైతు బజార్ లైన్, శ్రీచైతన్య స్కూలు దగ్గర, శివాలయం వీధిలో 2.75 సెంట్ల ఇల్లు అమ్మబడును. సంప్ర: 99855 45066.

LAND FOR SALE

మామిడితోట అమ్మకమునకు కలదు. విస్తీర్ణం 6 ఎకరాల 27 సెంట్లు ఓర్వకల్లు మండలం, ఉయ్యాలవాడ గ్రామం. సంప్ర: 90000 99494.

JOBS

కర్నూలు జిల్లా కిమ్స్ హాస్పిటల్ నందు మరియు కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఒక హాస్పిటల్ నందు పేషెంట్ దగ్గర హెల్పర్ గా ఉండే వార్డ్ బాయ్ గా పనిచేయుటకు అబ్బాయిలకు 4 పోస్టులు, హౌస్ కీపింగ్ లో మహిళలకి 3 పోస్టులు కలవు. వార్డ్ బాయ్స్ కి చదువు అవసరం లేదు. జీతం: 12,000/- చేతికి వచ్చును. యుగంధర్: 99499 66477.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్/టెలీకాలర్స్ కావలెను. జీతం: 10,000/- నుండి 15,000/- ఫిక్స్‌డ్ సాలరీ, నో టార్గెట్. సంప్ర: 63055 97809.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


(c) eenadu

# ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

## సేంద్రియ ఎరువులు వాడాలి

చిప్పగిరి, న్యూస్‌టుడే: సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని ఏడీఏ చంగల్‌రాయుడు కోరారు. మండలంలోని కుందనగుర్తి శివాలయం వద్ద మంగళవారం జరిగిన సమావేశంలో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కొండా రామాంజనేయులు, సర్పంచి పురుషోత్తం, ఏవో శ్రీరాం ప్రవీణ్, వ్యవసాయ సిబ్బంది ప్రతాప్, జ్యోతి పాల్గొన్నారు.

## ఎద్దుల గిరక లాగు పోటీలు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: నారాయణపురం గ్రామంలో ఈ నెల 15వ తేదీన సంక్రాంతి సందర్భంగా ఎద్దుల గిరక లాగు పోటీలు గ్రామ యువత, పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచి సరళమ్మ పురుషోత్తంరెడ్డి మంగళవారం తెలిపారు. ప్రతిభ కనబరచిన ఎద్దుల యాజమానులకు బహుమతులు అందజేస్తామన్నారు.

## ఆదోనిలో రికార్డు స్థాయిలో పత్తి ధర

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధరలు రోజు రోజుకు పై పైకి ఎగబాకుతున్నాయి. యార్డుకు మంగళవారం 1,148 క్వింటాళ్ల పత్తి అమ్మకానికి వచ్చింది. క్వింటాలు కనిష్ఠంగా రూ.4,209, గరిష్ఠంగా రూ.8,778, మధ్య ధర రూ.7,869 పలికింది. ఈ నెల ఆరంభం నుంచే క్వింటాలు గరిష్ఠంగా రూ.8 వేలు మార్కు అందుకుని, తారాజువ్వలా దూసుకుపోతోంది.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: మండల కార్యాలయం పరిసరాల్లో పశువులు చేరి, అపరిశుభ్రం చేస్తున్నాయి. మొక్కలను తినేస్తున్నాయి. ప్రహరీ నిర్మించాలి. **- కొండా పెద్దన్న, చిప్పగిరి** ✔: ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం. రాగానే పనులు ప్రారంభిస్తాం. **- సోమప్ప, ఏఈ చిప్పగిరి**

కోయిలకొండ(కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: కోయిలకొండ గ్రామంలో కంబాలపాడుకు వెళ్లే ప్రధాన దారిపై మురుగు చేరుతోంది. **- మనోజ్, కోయిలకొండ** ✔: అధికారుల దృష్టికి తీసుకెళ్లి, మురుగు కాల్వ నిర్మాణానికి కృషి చేస్తా. **- లక్ష్మీశ్వరయ్య, సర్పంచి, కోయిలకొండ**

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: రాంజల రహదారిలోని దుబ్బగణపతి ఆలయ ప్రాంతంలో భావాజీ మఠం చుట్టూ చెత్త తెచ్చి పోస్తున్నారు. నిప్పు పెట్టడంతో కాలుష్యం ఏర్పడుతోంది. **- అంజినయ్య, ఆదోని**

✔: సమస్య పరిశీలించి.. పరిష్కరిస్తాం.

**- కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం**

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: ఆలూరు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జాతీయ రహదారికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌పై రంధ్రం పడింది. దాన్ని మూసివేయాలి. - అంజి, కాలనీవాసి

✔: మురుగు పారకపోవడంతో మార్గబిలం తెరిచాం. శుభ్రం చేసిన వెంటనే మూసేస్తాం.

**- జిలాని, పంచాయతీ కార్యదర్శి, ఆలూరు**

## వెండి పుష్పాలతో వాసవిదేవికి పూజలు

వెండి పుష్పాల మధ్య వాసవి దేవి

పూలబజారు(ఆదోని పాతపట్టణం), న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవిదేవికి 108 వెండి పుష్పాలతో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాస సందర్భంగా సామూహికంగా అమ్మవారి నామాలు పఠించి, భజనలు చేశారు. ఉత్సవ విగ్రహాలను ఆలయ ఆవరణలో ఊరేగించారు. నగరేశ్వరస్వామికి కొత్తగా వెండితో ముఖ కవచం, పీఠాన్ని భక్తులు తయారు చేయించి ఆలయ పెద్దలకు అందించారు.

## యార్డుకు మూడు రోజులు సెలవు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు వచ్చాయి. 14న భోగి, 15న సంక్రాంతి, 16న కనుమ ఇలా మూడు రోజులు సెలవులు రావడంతో యార్డులో పంట దిగుబడి క్రయ విక్రయాలు జరగవని యార్డు కార్యదర్శి గోవిందు తెలిపారు. తిరిగి 17న యార్డులో పంట దిగుబడుల వ్యాపారాలు ప్రారంభమవుతాయని, రైతులు గమనించాలని కోరారు.

# బూడిద వర్షం.. జనం చిక్కిశల్యం

◆ ఇంటి మిద్దెలపై పేరుకుపోతున్న నల్లటి పొడి ◆ అనారోగ్యం బారిన ప్రజలు పాలవుతున్న జనం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారు కాలనీ ప్రజలు కాలుష్య భూతం చేతిలో చిక్కి శల్యమవుతున్నారు. చుట్టూ ఉన్న పరిశ్రమల వల్ల అనారోగ్యం బారిన పడుతున్నారు. ప్రధానంగా అమరావతినగర్, న్యూ అమరావతినగర్, దేవి నగర్ కాలనీలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ కాలనీల్లో సుమారు పది వేలకు పైగా జనాభా నివాసం ఉంటున్నారు. చుట్టూ వంట నూనె, పత్తి జిన్నింగ్, రైస్ మిల్లులు, డీగ్రిగేటర్లు, సా మిల్స్.. తదితరాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. వీటి నుంచి నిత్యం దుమ్ము ధూళితో పాటు నల్లటి బూడిద ఇళ్లపై పడుతోంది. గాలుల తీవ్రతకు ధూళి ఇళ్లలోకి ప్రవేశించి నీరు, ఆహారం, దుస్తులు, గోడలపైనా రాలుతోంది. ఈ ప్రాంత గాలి సైతం విషవాయువుగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుబయట కూర్చుంటే చాలు మనుషుల మీద గాలికి బూడిద వచ్చి పడుతోందన్నారు. పీల్చే గాలిలో సైతం కాలుష్యం ఉంటోంది. ధూళి చేరిన నీటిని తాగి, జనం రోగాల బారిన పడుతున్నారు. ప్రధానంగా శ్వాస సంబంధ సమస్యలతో పాటు వాంతులు, విరేచనాలతో పాటు జ్వరాలు, చర్మ సంబంధ వ్యాధుల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని, నాలుగు నెలలుగా ఎదురవుతోందని స్థానికులు చెబుతున్నారు. ఇంటి లోపలి పరిసరాలు తడిగుడ్డతో తుడిస్తే నిరంతరం నల్లరంగులో మారిపోతోందని, వస్త్రాలు ఉతికి ఆరుబయట ఆరేస్తే, వాటిపై పడిన బూడిద జిడ్డులా అతుక్కుపోయి, ఎంత ఉతికినా వదలడం లేదన్నారు. నీరు తాగలేకపోతున్నామని, ఆహారం సైతం తినాలంటే జంకాల్సిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు.

నీటి ట్యాంకుపై పడిన నల్లటి బూడిదను చూపుతున్న కాలనీవాసి

పరిశీలన

### కనిపించని నియంత్రణ చర్యలు

చుట్టూ పరిశ్రమల నుంచే ఈ విష వాయువులు వెలువడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా పరిశ్రమల నిర్వాహకులు సరైన రీతిలో కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని సమాచారం. మండే స్వభావం ఉన్న బూడిదతో పాటు పత్తి జిన్నింగ్‌లో పాటు ఆయా పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను గొట్టంతో గాలిలోకి వదిలేస్తున్నారు.

### ఇక్కడా అంతే..

ఆదోని మార్కెట్ యార్డును ఆనుకుని ఉన్న ఓ పత్తి పరిశ్రమ నుంచి నిత్యం కిలోల కొద్దీ పత్తి దుమ్ము యార్డు పరిసరాల్లో పడుతోంది. దీని వల్ల తాము శ్వాస సంబంధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు నేరుగా యార్డు పాలక వర్గ ఛైర్మన్‌కు సైతం ఫిర్యాదు చేశారు. ఇంత జరుగుతున్నా.. కాలుష్య నియంత్రణ విభాగం ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. పరిశ్రమలను తనిఖీ చేసి, కట్టడి చేస్తేనే ప్రజారోగ్యం మెరుగు పడుతుంది.

### ఇబ్బందులు పడుతున్నాం

– మీనాక్షి, అమరావతినగర్

మూడు నెలలుగా మా ఇళ్లు, పరిసరాల్లో నల్లటి బూడిద పడుతోంది. ఏదో గాలికాలం అనుకున్నాం. రోజూ ఇదే తంతు. ఇది పీల్చి జ్వరాల బారిన పడుతున్నాం. చాలా మందికి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. ఇళ్లు, పరిసరాలు, పైకప్పులపై నల్లటి బూడిద మేట వేసి అతుక్కుపోతోంది. బయట కూర్చోలేక, ఇంట్లో ఉండలేక జీవనం అయోమయంగా మారింది. పక్కనే ఉండే పరిశ్రమల నుంచే ఈ సమస్య ఏర్పడింది. అధికారులు చొరవ చూపి, మా ఆరోగ్యానికి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

### ఫిర్యాదు చేశాం: – లలితామధుసూదన్‌శర్మ, 35వ వార్డు కౌన్సిలర్

మా వార్డులోని అమరావతినగర్, న్యూ అమరావతినగర్‌లో బూడిద కాలుష్యంతో జనం ఆందోళన చెందుతున్నారు. దీనిపై పురపాలక కమిషనర్‌తో పాటు ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం. స్పందించి ఓ యజమాని తన పరిశ్రమకు విరామం ప్రకటించారు. ఏ పరిశ్రమ నుంచి ఈ సమస్య ఉత్పన్నమవుతుందో గుర్తించి, యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ.. కాలుష్య కారకాలుగా చేసిన పరిశ్రమలపై గట్టి చర్యలు తీసుకోవాలి.

## ఇసుక డంప్ పరిశీలన

స్పందనకు వందనం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులో అక్రమంగా ఏర్పాటు చేసిన ఇసుక డంప్‌ను జిల్లా రాయల్టీ అధికారి సాంబశివారెడ్డి తన సిబ్బందితో కలిసి మంగళవారం పరిశీలించారు. పట్టణంలో ఇసుక అక్రమ దందాపై ఈ నెల 13న ఈనాడులో ప్రచురితమైన 'ఉచితానికి చెల్లు చీటీ' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సైతం అసంతృప్తి వ్యక్తమైంది. రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేశ్‌కు సైతం ఫిర్యాదులందాయి. ఇలాంటి సమయంలో జిల్లా రాయల్టీ విభాగాధికారులు పర్యటించి వివరాలు సేకరించారు.

## విశ్రాంత ఉద్యోగులకు సన్మానం 22న

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలు సునయన ఆడిటోరియంలో ఈ నెల 22న నిర్వహించే విశ్రాంత రెవెన్యూ ఉద్యోగుల సన్మాన కార్యక్రమానికి హాజరు కావాలని రెవెన్యూ ఉద్యోగుల పింఛనుదారుల సంక్షేమ సొసైటీ నాయకులు పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం ఆర్డీవోను కలిసి వినతి పత్రం అందజేశారు. 2007 నుంచి 2025 వరకు పదవీ విరమణ పొందిన సుమారు 300 రెవెన్యూ అధికారులు, సిబ్బందికి సన్మానం చేయనున్నట్లు వారు తెలిపారు. ఆర్డీవోను కలిసి ఆహ్వానించిన వారిలో సొసైటీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.అజయ్‌కుమార్, సయ్యద్‌రోషన్‌అలీ, నాగభూషణ్‌రెడ్డి, బురానుద్దీన్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: వివేకానంద జయంతిని పరస్కరించుకొని ఆదోని పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మాతా శిశు ఆస్పత్రిలో రోగుల బంధువులకు అన్నదానం నిర్వహించారు. క్లబ్ ఛైర్మన్లు డాక్టరు గోపీనాథ్, ప్రసాద్‌రావు, అధ్యక్ష, కార్యదర్శులు ధర్మారెడ్డి, శ్రీనాథ్‌గుప్తా మాట్లాడారు. ప్రతి నెలా ఆస్పత్రిలోని రోగుల బంధువులకు 200 మందికి అన్నదానం చేయాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు నీలిమోహన్, ఓంప్రకాశ్, గోవిందరాజమూర్తి, రాజేంద్ర, జితేంద్ర, రహీంబాషా తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన తప్పితే చర్యలు

మద్దికెర, న్యూస్‌టుడే: సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని పత్తికొండ డీఎల్‌డీవో రామచంద్రారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు విజయలక్ష్మి, శివకుమార్ పేర్కొన్నారు. మండలంలోని బసినేపల్లి సచివాలయాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనిచేస్తున్న సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం సంక్రాంతి ముగ్గులతో అందంగా తీర్చిదిద్దిన మద్దికెరలోని చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీవోగా రామకృష్ణ

తుగ్గలి, న్యూస్‌టుడే: జీరామ్‌జీ పథకం ఏపీవోగా రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఆస్పరి మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపీవో హేమసుందర్ ఆస్పరి మండలానికి బదిలీ అయ్యారు. కూలీలకు పనులతో పాటు నీటి నిల్వ పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఆకుమచ్చ తెగులుతో జాగ్రత్త

కృష్ణగిరి, న్యూస్‌టుడే: ప్రస్తుతం వేరుసెనగకు ఆకుమచ్చ తెగులు ఎక్కువగా సోకుతోందని, దీని పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి మహేంద్ర అన్నారు. ఆయన కృష్ణగిరి సమీపంలోని వేరుసెనగ పంట పొలాన్ని మంగళవారం పరిశీలించారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం నేడు

కృష్ణగిరి, న్యూస్‌టుడే: కృష్ణగిరి, ఆలంకొండ గ్రామాల్లో ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని మండల వ్యవసాయాధికారి మహేందర్ తెలిపారు. ఆలంకొండలో బుధవారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండలంలో 261 మంది రైతులు 468 మెట్రిక్ టన్నుల కంది పంటను అమ్మేందుకు రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

## ప్రశాంత జీవనం సాగించాలి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: కక్షలు, కార్పణ్యాలకు దూరంగా ఉంటూ ప్రశాంత జీవనం సాగించాలని ఆదోని కల్లుమఠం పీఠాధిపతి గురుశిద్ధ దేవరు అన్నారు. ఢణాపురం గ్రామంలో మంగళవారం రాత్రి అధ్యాత్మిక కార్యక్రమాల ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ధార్వాడ ప్రవచనకర్త సర్పభూషణ్, భక్తులు పాల్గొన్నారు.

ఢణాపురంలో మాట్లాడుతున్న గురుశిద్ధ దేవరు

## నడిరోడ్డులో యమగండం

హొళగుంద మండలం బీజీ హళ్లి గ్రామంలోకి వెళ్లే ప్రధానదారిలో కల్వర్టుపై ఏర్పాటు చేసిన బండలు విరిగిపోయాయి. కల్వర్టు సైతం దెబ్బతింది. రాత్రిపూట గ్రామానికి వెళ్లే ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజుల కిందట హొళగుంద నుంచి గ్రామానికి వెళ్తున్న ఓ వ్యక్తి ఆ గుంతలో పడ్డారు. ప్రమాదాలు జరగకుండా త్వరగా కల్వర్టును బాగుచేయాలని వారు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆలూరు గ్రామీణం

## 6 కి.మీ... 30 నిమిషాలు

ఆరు కి.మీ. దూరం ఉన్న ఆ దారిలో ప్రయాణించాలంటే.. వాహనదారులకు సుమారు 30 నిమిషాల సమయం పడుతోంది. మద్దికెర మండలం పెరవలి నుంచి బసినేపల్లి గ్రామానికి ఆరు కి.మీ. దూరం ఉంది. ఈ గ్రామం నుంచి తుగ్గలి మండలం రామాపురం, కొట్టాల, జొన్నగిరి, తదితర గ్రామాలకు వెళ్లేందుకు దగ్గరి దారి ఇది. మండలంలోని మదనంతపురంతో పాటు తుగ్గలి మండలంలోని గిరిగెట్లకు మరింత సమీపం అవుతుంది. ఎప్పుడో దశాబ్దాల కిందట వేసిన రహదారి గోతులమయంగా మారింది. వాహనదారులకు నిత్యం నరక యాతన తప్పడం లేదు. – న్యూస్‌టుడే, బసినేపల్లి (మద్దికెర)

## అన్నదాతకు ఆరుబయటే విశ్రాంతి

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు రాష్ట్రంలోనే అతి పెద్ద మార్కెట్ యార్డుల్లో రెండోది. ఏటా పంట దిగుబడుల క్రయ విక్రయాలతో రూ.1800 కోట్ల మేర వ్యాపారాలు సాగుతాయి. సీజన్ సమయంలో రోజు వెయ్యి మంది, మామూలు రోజుల్లో 200 మంది రైతులు వస్తుంటారు. దీంతో రూ.18 కోట్లు సెస్సు రూపంలో యార్డుకు ఆదాయం సమకూరుతోంది. ఇలాంటి చోట కనీసం రైతు విశ్రాంతి భవనాన్ని అందుబాటులోకి తేలేకపోతున్నారు. రైతులు ఆరుబయట షెడ్లు, చెట్ల కింద సేదతీరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని మార్కెట్

## చెత్తకు నిప్పు.. వాహనదారులకు ముప్పు

మండల కేంద్రమైన హాలహర్వి శివారులో జాతీయ రహదారికి ఓ వైపు చెత్తకు నిప్పు అంటించారు. ఇటీవల వరి గడ్డి ట్రాక్టర్లు అధికంగా తిరుగుతున్నాయి. వెళ్తున్న సమయంలో గాలికి వరిగడ్డి కింద పడుతోంది. దీనికి తోడు చిన్నపాటి ముళ్ల కంప ఇటీవల తొలగించి అక్కడే వేశారు. అటువైపుగా వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దట్టమైన పొగ కమ్ముకుంది. జాతీయ రహదారిపై రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు దీనిపై దృష్టిసారించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

## కూటమి పాలనలో మహిళా సంక్షేమానికి పెద్దపీట

గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, తదితరులు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాయని తెదేపా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. ఆదోని పట్టణం కల్లుబావి, శంకర్‌నగర్‌లో మంగళవారం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేపట్టారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ కనెక్షన్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌పీ గ్యాస్ డీలరు రంగనాథ్, తెదేపా నాయకులు మల్లికార్జున, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముగ్గులు సంప్రదాయాలను నిదర్శనం

బహుమతులు అందజేస్తున్న సభ్యులు, నిర్వాహకులు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ముగ్గులు సంక్రాంతి పండగ సంప్రదాయాలను, విశిష్టతను పెంపొందిస్తాయని సమరత సేవ ఫౌండేషన్ సంస్థ మండల ధర్మప్రచారకర్త కొల్లాపురి, మండల కన్వీనరు మాధవకృష్ణ, రామాంజి అన్నారు. మంగళవారం ఆలూరులోని సుంకలాపరమేశ్వరి ఆలయ ఆవరణలో ముగ్గులపోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుతులను విజేతలైన హేమలత, లత, నిర్మలకు అనిల్‌కుమార్‌చౌదరి బహుమతులు అందజేశారు. ఫౌండేషన్ సంస్థ సభ్యులు అనంతలక్ష్మి, సహాయ కన్వీనర్ లీలావతి, నందిని, నిర్వాహకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

## రెండోసారీ.. వాయిదాతోనే సరి

◆ కోరం లేక వెనుదిరిగిన ఛైర్‌పర్సన్

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం బడ్జెట్ సమావేశం రెండోసారీ వాయిదా పడింది. ఛైర్‌పర్సన్ లోకేశ్వరి అధ్యక్షతన బడ్జెట్‌తో పాటు సాధారణ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఇదివరకే గతేడాది డిసెంబరు 31న బడ్జెట్ సమావేశం రసాభాసగా సాగి, వాయిదా పడింది. రెండో సారి బడ్జెట్ సమావేశం 13వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఒక రోజు ముందుగానే ఛైర్‌పర్సన్ ప్రకటన చేశారు. అనుకున్న సమయానికి భాజపాకు మద్దతిస్తున్న నలుగురు వార్డు సభ్యులు తప్ప మిగిలిన వైకాపా సభ్యులెవరూ సభకు రాలేదు. గంట సేపు అధికార యంత్రాంగం ఎదురుచూస్తూ.. కూర్చున్నారు. చివరికి పురపాలక ఛైర్‌పర్సన్ లోకేశ్వరి కౌన్సిల్ హాల్‌కు వచ్చి, కోరం (21 మంది సభ్యులు) లేకపోవడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి, వెనుదిరిగారు. చేసేదిలేక అధికారులు సైతం కౌన్సిల్ హాల్‌ను వీడారు. దీంతో 2025-26 ఏడాదికి సంబంధించి సవరణ బడ్జెట్ రూ.96 కోట్లు, 2026-27 ఏడాదికి సంబంధించి రూ.87 కోట్లు అంచనా బడ్జెట్‌తో పాటు సాధారణ అజెండా కింద ఉంచిన 33 అంశాలకు ఆమోద ముద్ర పడలేదు. దీనిపై భాజపా మద్దతుదారులు తీవ్రంగా మండిపడ్డారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం గమనార్హం.

కౌన్సిల్ హాల్ నుంచి వెళ్లిపోతున్న ఛైర్‌పర్సన్ లోకేశ్వరి | సమావేశానికి హాజరైన భాజపా కౌన్సిలర్లు

## వలస వెళ్లకుండా ఉపాధి కల్పిస్తాం

మాట్లాడుతున్న అధికారులు

హొళగుంద, న్యూస్‌టుడే: గ్రామాల్లో వలస వెళ్లకుండా పనులు కల్పించి, ఉపాధి చూపిస్తామని ఏవో తిమ్మారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల కార్యాలయంలో వైస్ ఎంపీపీ గాదెమ్మ అధ్యక్షతన, ఎంపీడీవో విజయలలిత, జడ్పీ వైస్ ఛైర్మన్ బుజ్జమ్మ ఆధ్వర్యంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామ్‌నీలా మాట్లాడుతూ.. తుంగభద్ర దిగువకాల్వకు నీరు నిలిపివేస్తున్న క్రమంలో మండలంలోని హొళగుంద, హెబ్బటం, సమ్మతగేరిలోని ఎస్ఎస్ ట్యాంకులు నింపి, వేసవిలో ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఉద్యానశాఖ అధికారి రఘువరన్ మాట్లాడుతూ.. మండలంలో ఉల్లి పంటను వేసి, నష్టపోయిన రైతులకు 344 ఎకరాలకు గాను రూ.69 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం అందించారని తెలపారు.

☛ ఉల్లి నష్టపరిహారంలో అవకతవలు జరిగాయని గజ్జహళ్లి గ్రామ ఎంపీటీసీ సభ్యుడి తనయుడు కెంచప్ప ఆరోపించారు. కార్యక్రమంలో మండల అధికారులు డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి, ఏవో ఆనంద్ లోకదళ్, ఎంఈవో కబీర్‌సాబ్, ఎఈ ఓబులమ్మ, పీఆర్ జేఈ యమునప్ప, గృహనిర్మాణ శాఖ హౌసింగ్ ఏఈ గోపీనాథ్ వర్మ, పశుసంవర్ధక శాఖ వైద్యుడు నరేష్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రం

చిప్పగిరి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన చిప్పగిరిలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, సర్పంచి గోవిందరాజు మంగళవారం పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈనాడులో మేమున్నాం-మీకు తోడుగా శీర్షికన ప్రచురితమైన సమస్యపై వారు స్పందించారు. రహదారి పక్కన ఉన్న పేడ దిబ్బెలు, కంపచెట్లు, చెత్తాచెదారాన్ని పొక్లెయిన్‌తో తొలగించి ట్రాక్టర్ల ద్వారా గ్రామంలోని చెత్త సేకరణ కేంద్రాలకు తరలించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కొండా రామాంజనేయులు, పురుషోత్తం పాల్గొన్నారు.

## శిరస్త్రాణం.. రక్షణ కవచం

అవగాహన బైక్ ర్యాలీలో ఎంవీఐ శిశిరదీప్తి, వాహన చోదకులు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం నడిపే ప్రతి వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి తమ ప్రాణాలు రక్షించుకోవాలని ఆదోని ఎంవీఐ శిశిరదీప్తి, సహాయ అధికారి ఆవేజ్‌ఖాన్ అన్నారు. రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆదోని రవాణా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో హెల్మెట్ల వినియోగంపై అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సై లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## నీటి విడుదల కొనసాగించండి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: తుంగభద్ర దిగువ కాల్వ (ఎల్లెల్సీ)కు ఈ నెల ఆఖరు వరకు సాగునీరు అందించి, మిరప రైతులను ఆదుకోవాలని తెదేపా తెలుగు రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబా కోరారు. తుంగభద్ర బోర్డు కార్యదర్శి, ఎస్ఈ నారాయణనాయక్‌ను మంగళవారం కలిసి ఆయన విన్నవించారు. ఆయన మాట్లాడుతూ ఎల్లెల్సీ కింద సుమారు 25వేల ఎకరాల్లో రబీ కింద మిరప సాగు చేశారని, పంట పూత దశలో ఉందన్నారు.

## అయ్యప్పలకు ముస్లింల అన్నదానం

అయ్యప్పస్వామి భక్తులకు అన్నదానం చేస్తున్న ఉమ్మిసలీం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణం ఎస్కేడీ కాలనీలోని ముస్లిం మైనార్టీ నాయకులు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఉమ్మిసలీం స్వగృహంలో అయ్యప్పస్వామి భక్తులకు మంగళవారం అన్నదానం చేశారు. సుమారు వంద మంది అయ్యప్పస్వామి భక్తులను ఇంటికి పిలిపించి, ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించి, స్వయంగా భోజనాలు వడ్డించారు. జాతి, మతం భేదం లేకుండా అందరం కలిసిమెలిసి ఉండాలన్నారు.

## రైతులకు మేలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని మార్కెట్ యార్డులో నాఫెడ్ కంది దిగుబడుల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ జిందే శారద మంగళవారం ప్రారంభించారు.

**CHANGE OF NAME**
I Sagiri Kowsar Parveen Banu (Old Name) R/o. H.No: 1/440/A/A M.F.M.G. Manzil APHB Colony, Adoni, Kurnool Dist., A.P. have changed my Name as **Sagri Kowsar Parveen Banu** (New Name) D/o.Sagri Mohammed Ghouse

# నష్టపరిహారంలో స్వాహా పర్వం

◆ ఉల్లి రైతుల కన్నెర్ర
◆ తహసీల్దారు కార్యాలయానికి తాళం

దేవనకొండ, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో ఉల్లి సాగు చేసిన రైతులను అధిక వర్షాలు నిలువునా ముంచాయి. గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకోవాలని ప్రభుత్వం ఉల్లి రైతులకు నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. దీంతో రైతులకు ఊరట కలిగించింది. ఉల్లి ఈ-క్రాప్ నమోదు విధానం తెలియక కొందరు రైతులు చేయించుకోలేదు. క్షేత్రస్థాయి అధికారులు సరైన సమాచారం పొందపరచడంలో విఫలం చెందారు. దేవనకొండలోని తహసీల్దారు కార్యాలయ ఆవరణలో చెల్లిలచెలిమల, బేతపల్లి, తెర్నేకల్, గుడిమిరాళ్ల తదితర గ్రామాలకు చెందిన రైతులు మంగళవారం మండల కేంద్రానికి భారీగా వచ్చారు. సీపీఎం జిల్లా నాయకులు వీరశేఖర్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆందోళన చేస్తున్న రైతులు

"రైతులకు వారి ఖాతాలో జమ అయినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. చాలా మంది రైతులకు ఉల్లి పరిహారం జమకాలేదు. రైతులకు అవగాహన లేకపోవడం, సచివాలయ ఉద్యోగులు క్షేత్ర పర్యటనలు చేయకపోవడంతో అర్హులకు అందాల్సిన పరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు."

| | |
|---|---|
| మండలం: | దేవనకొండ |
| ఉల్లి సాగు: | 4,279 ఎకరాలు |
| రైతులు: | 2,304 మంది |
| మంజూరైన పరిహారం: | రూ.7.54కోట్లు |

రైతు రాముడు ఖరీఫ్‌లో ఎకరన్నర పొలంలో ఉల్లి సాగు చేశారు. అధిక వర్షాలకు, గిట్టబాటు ధరలు తదితర సమస్యలతో పంట అమ్ముడుపోలేదు. దిగుబడినంతటిని సమీపంలోని వంకలో వేశారు. ఉల్లి రైతులకు పరిహారం ప్రకటించడంతో ఆనందం వ్యక్తం చేశారు. సొమ్ము విడుదలైనా.. తన ఖాతాలో ఒక్కపైసా కూడా జమ కాలేదు. అర్హుడినైనా నాకెందుకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఐదెకరాల్లో సాగు చేశా

– రామకృష్ణారెడ్డి, చెల్లిలచెలిమల

గ్రామంలో బోర్ల కింద ఐదెకరాల్లో ఉల్లి సాగు చేశా. ఈ-క్రాప్ చేయాలని సచివాలయం చుట్టూ తిరిగా. ఈ-క్రాప్ చేశామని చెప్పారన్నారు. ఉల్లి పరిహారం విడుదల కావడంతో అసలు విషయం బయటపడింది. రూ.5లక్షలు పెట్టుబడి పెట్టా. ఒక్కపైసా కూడా పరిహారం రాలేదు. అధికారులు న్యాయం చేయాలి.

(c) eenadu

## సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

చెక్కులు అందుకున్న వారితో ఎమ్మెల్యే

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా ఇస్తుందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. ఎమ్మెల్యే తన స్వగ్రామంలో మంగళవారం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు అందజేశారు. నియోజకవర్గానికి చెందిన సంధ్య పోగు అభిషేక్ రాజుకు రూ.56,209లు, పుల్లారెడ్డికి రూ.1,45,000లు విలువ చేసే చెక్కులు అందజేశారు. ఈ మేరకు బాధితులు సీఎం చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

## వేరుసెనగ క్వింటా రూ.9,050

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వేరుసెనగ ధర పైపైకి ఎగబాకుతోంది. మంగళవారం వ్యవసాయ మార్కెట్‌లో క్వింటా గరిష్ఠ ధర రూ.9,050, మధ్యస్థ ధర రూ.8,490 కనిష్ఠ ధర రూ.4,970కు వ్యాపారులు కొన్నారు. రైతులు అమ్మకానికి 1089 వేరుసెనగ బస్తాలు తెచ్చారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ రూ.6,001, కనిష్ఠ ధర రూ.5,652 పలికింది.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు 8008573824 కోడుమూరు 9885988357 కౌతాళం 8008574913

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని హెచ్.మురవణి గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. -హెచ్.మురవణి, (గ్రామస్థుడు) ✓: గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్లాం. పంచాయతీలో నిధులను అనుసరించి పనులు చేపడతాం. -ప్రభావతీదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు

## బియ్యం బస్తా తూకాల్లో మోసాలు!

50కేజీలకు 46.970 కిలోల బరువు మాత్రమే ఉన్న బస్తా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రభుత్వ చౌక దుకాణాలకు పంపిణీ చేసిన రేషన్ బియ్యం తూకాల్లో ఎంఎల్ఎస్ పాయింట్‌లో ఉన్న గోదాముల్లో కోత విధిస్తున్నారు. డీలర్లకు వస్తున్న కేంద్రంలోనే తూకాలు వేసి పంపిణీ చేయాలి. పట్టణంలో మునిసి వద్ద ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్‌లో నేరుగా బియ్యాన్ని లారీల్లో లోడు చేయడంతో డీలర్లకు తూకాల్లో కోత పెడుతున్నారు. ప్రతి నెలా ఇదే తంతు సాగుతోంది. ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోసిగి, గోనెగండ్ల, నందవరం మండలాలకు సరఫరా చేసే ప్రతి డీలర్లకు ఇదే పరిస్థితి ఉన్నట్లు వారు వాపోయారు. అధికారులు దీనిపై తూకాల మంత్రంగా చర్యలు చేపట్టి వద్ద లేస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఎంఎల్ఎస్ పాయింట్ ద్వారా డీలర్లకు సక్రమంగా తూకాలు చేసి బియ్యం సరఫరా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పైసలందక.. పనులు సాగక..

■ మున్సిపాలిటీ పరిధిలో రూ.5కోట్ల బకాయిలు

పూర్తి చేసినా.. బిల్లులు రాని తీరు

| బకాయిల భారం | |
|---|---|
| సాధారణ నిధుల బిల్లులు: | రూ.3,84,34,185 |
| 15వ ఆర్థిక సంఘం నిధులు: | రూ.39,48,000 |
| సాధారణ నిధులు (కంటింజెంట్): | 1,28,99,000 |

అధ్వానంగా ఉన్న శివారు కాలనీ రోడ్డు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నెలలు గడుస్తున్నా పైసలు చేతికి రాకపోవడంతో పనులు చేసిన గుత్తేదారుల ఆసక్తి సన్నగిల్లుతోంది. సంక్రాంతికి బిల్లులు విడుదల చేస్తున్న ప్రభుత్వం ఆదేశించినా బిల్లులు రాకపోవడంతో మంగళవారం పురపాలక కమిషనర్ గంగిరెడ్డి వద్ద గగ్గోలు పెట్టుకున్నారు. 15 ఆర్థిక సంఘం, సాధారణ నిధులతో చేపడుతున్న పనుల పరిస్థితి అధ్వానంగా ఉంది. కొన్నింటికి టెండర్లు పిలిచిన పనులు సగం చేసి వదిలేశారు. కొన్నింటికి టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు స్పందన కరవవుతోంది. సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా, కాలువల నుంచి పనులు జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మిగనూరు పరిధిలో బిల్లుల బకాయిలు రాకపోవడంతో గుత్తేదారులు పురపాలక కమిషనర్, ప్రభుత్వానికి వినతి పత్రాన్ని అందజేశారు.

### యాప్‌తో చిక్కులు...

మున్సిపాలిటీ పరిధిలో 2025లో చేపట్టిన పనులకు రూ.3 కోట్ల బిల్లులను నిధి పోర్టల్లో నమోదు చేశారు. 21 పనులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు పనులు చేపట్టేందుకు మొగ్గు చూపడం లేదు. మున్సిపల్ నిధుల కింద రూ.1.70 కోట్ల పనులను పూర్తి చేశారు. చిన్నవి, పెద్దవి కలిపి 200కు పైగానే పనులు ఉన్నప్పటికీ మంజూరు చేయలేదు. 15వ ఆర్థిక సంఘం నిధులు ప్రస్తుతానికి పాత బిల్లులు, నాలుగు పనులకు సంబంధించి రూ.40లక్షల మంజూరు చేయలేదు. ఏడాది కావస్తున్నా నేటికి బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు కొత్త పనులను వదిలేశారు.

### త్వరలో మంజూరుకు చర్యలు

- గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

బిల్లుల మంజూరు కోసం ప్రతిపాదనలు పెట్టాం. త్వరలోనే బిల్లులు వస్తాయన్నారు. బిల్లుల మంజూరు కోసం ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నాం.

- సాధారణ నిధుల కింద పట్టణంలో ప్యాచ్ వర్క్ పనుల కోసం, కమిటీ రోడ్డుకు బీటీ రోడ్డు పనుల పూర్తి చేశారు. వీటికి రూ. కోటికి పైగానే బకాయిపడ్డారు.
- వెంకటాపురం రోడ్డులో రూ.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేయలేదు.
- సీతారామనగర్ కాలనీలో సీసీ డ్రైనేజీ, శివన్ననగర్‌లో నిర్మించిన పనులకు, 17వ వార్డులో కురవ కల్యాణ మండపం వద్ద బ్రిడ్జి కోసం రూ.20లక్షలతో పూర్తి చేసిన బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు వదిలేశారు.
- 15వ ఆర్థిక సంఘం నిధుల కింద ఉసేనప్ప కొట్టాల్లో రూ.15లక్షలతో, 14వార్డులో గూడూరు రోడ్డులో రూ.14లక్షలతో చేపట్టిన పనులకు బిల్లులు మంజూరు చేయలేదు. మిలటరీ కాలనీలో సీసీ డ్రైనేజీ పనులు చేపట్టలేదు. గుడేకల్లు రోడ్డులో సీసీ రోడ్డు కోసం రూ.20లక్షల ఖర్చు పెట్టినా నిధులు జమ కాకపోవడంతో వదిలేశారు.

## ముళ్ల పొదల తొలగింపు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్లలోని ఎస్సీ కాలనీలో అద్దె భవనంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలపై 'ఈనాడు'లో ఈనెల 12న తేదీన 'పసితనం కోరుకుంది' శీర్షికతో ఓ కథనం ప్రచురితమైంది. దీనికి డీఎల్‌పీవో, ఎంపీడీవో ఆనందకుమార్ స్పందించారు. మంగళవారం అంగన్‌వాడీ పరిసరాల్లో ఉన్న ముళ్ల పొదలు, మట్టి దిబ్బలు, రాళ్ల కుప్పల తొలగింపు పనులు చేపట్టారు. పరిసరాలు పరిశుభ్రంగా మారడంతో కాలనీవాసులు, పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## బస్టాండులో పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండులో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. ఈనెల 12వ తేదీన 'కొత్త బస్టాండు.. అపరిశుభ్రతకు చూడు' అనే శీర్షికతో 'ఈనాడు'లో సమస్యను ప్రచురించింది. కొత్త బస్టాండులో మూత్రశాలలు, బంకుల వెనక పిచ్చి మొక్కలు పెరిగాయని, చెత్తతో అపరిశుభ్రంగా ఉందని వివరించింది. స్పందించిన పారిశుద్ధ్య అధికారి వెంకటేశ్వర్లు కార్మికులతో చెత్త తరలించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత సహకరించాలన్నారు.

## కల్లుకుంటలో మురుగు శుభ్రం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: కల్లుకుంట గ్రామంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. 'మేమున్నాం మీకు తోడుగా'లో ప్రచురించిన సమస్యపై ఈవోపీఆర్డీ జయరాముడు, గ్రామ కార్యదర్శి శివ, సర్పంచి ఇస్మాయిల్ స్పందించారు. గ్రామంలోని మురుగు కాలువల్లో పూడిక తీయించి ట్రాక్టర్ల ద్వారా ఊరి బయటకు తరలించారు.

## ప్రజాదర్బార్‌తో ప్రజలకు జవాబుదారితనం

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం జవాబుదారీతనంతో పని చేస్తుందని, ప్రజాదర్బార్ ద్వారా సమస్యలు తీరుస్తామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. కుర్ని కల్యాణ మండపంలో మంగళవారం గోనెగండ్ల మండలానికి సంబంధించిన ప్రజలకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు తప్పులు, రోడ్డు, తాగునీటి సమస్య అధికంగా వచ్చాయన్నారు. వైకాపా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి గ్రామంలో సమస్యలు తీర్చేందుకు ప్రజాదర్బార్ ద్వారా పరిష్కార మార్గం చూపిస్తున్నామని పేర్కొన్నారు. వైకాపా హయంలో వ్యవస్థలను సర్వనాశనం చేసిందని ధ్వజమెత్తారు. మండలంలోని 26 గ్రామాల నుంచి దాదాపు మూడు వందలకు పైగానే సమస్యలపై వినతులు వచ్చినట్లు వివరించారు. గోనెగండ్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మించాలని ఆర్‌వైఎస్ఎఫ్ నాయకులు ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో గోనెగండ్ల మండల తెదేపా నాయకులు తిరుపతయ్యనాయుడు, రహంతుల్లా, చంద్ర, గురునాథ్ రెడ్డి, ప్రభాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు

గోనెగండ్లలో 12వ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

ముగ్గులు వేసిన విద్యార్థినులు

గోనెగండ్ల, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ముందస్తు సంక్రాంతి వేడుకలను పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. గోనెగండ్లలోని 12వ అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి పండగ సంప్రదాయ పిల్లలతో వేడుకలు నిర్వహించారు. భోగి మంటలు, హరిదాస్, గంగిరెద్దు తదితర అంశాలపై పిల్లల వేషధారణలతో నిర్వహించిన పండగ సంబరాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఎర్రకోట సెయింట్‌జాన్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినులు, అధ్యాపక బృందం సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఎడ్లబండ్లపై ఊరేగింపు చేశారు. విద్యార్థినులు ముగ్గులు వేసి అలంకరణ చేశారు. ప్రిన్సిపల్ సుధాకర్, అధ్యాపక బృందం పూలవీరేష్, నరసింహారెడ్డి విద్యార్థినులు పాల్గొన్నారు. బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిల్పా కాలనీలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రథమ స్థానంలో నిలిచిన సుష్మకు రూ.20వేలు, ద్వితీయ స్థానంలో కృష్ణవేణికి రూ.15వేలు, మూడో బహుమతి అనురాధకు రూ.10వేలు బహుమతి ప్రదానం చేశారు.

శిల్పా కాలనీలో పోటీల్లో పాల్గొన్న మహిళలు

## మద్యం తాగి వాహనం నడిపితే జరిమానా

మాధవరంలో తనిఖీ చేస్తున్న ఎస్సై విజయకుమార్

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపితే రూ.10వేలు జరిమానా, జైలు శిక్ష తప్పదని ఎస్సై విజయకుమార్ అన్నారు. మంగళవారం రాత్రి జాతీయ రహదారి మాధవరం చెక్ పోస్టు వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. వాహనదారులకు శ్వాస పరీక్షలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వారు ఎంతటి వారైనా శిక్ష తప్పదన్నారు. వాహనదారులకు అవగాహన కల్పించారు.

## నీరు నిలిచి.. అపరిశుభ్రత పెరిగి

మేజరు పంచాయతీ గోనెగండ్లలోని ఎస్సీ కాలనీలో ఓహెచ్‌ఆర్ ట్యాంకు సమీపం వద్ద మురుగు కాల్వలు లేక నీరంతా రహదారిపై ప్రవహిస్తోంది. చిన్నపాటి వర్షాలకు చిత్తడిగా మారుతోంది. అపరిశుభ్ర పరిసరాల వల్ల దోమల బెడద అధికంగా ఉంది. రాకపోకల కోసం కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీతో కూడిన సీసీ రోడ్డు నిర్మించి మురుగు కష్టాలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గోనెగండ్ల

## వేగంగా పనులు.. తీరనున్న ఇబ్బందులు

ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.30లక్షలతో చేపట్టిన ఆయుష్మాన్ ఆసుపత్రి గది నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రెండు నెలల్లో నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు గుత్తేదారుడు ఒప్పందం చేసుకున్నారు. ప్రస్తుతం పునాదులు, పిల్లర్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వెనకాల ఉన్న శిథిలమైన గదిలో ఆయుర్వేద ఆసుపత్రి ఏర్పాటు చేశారు. వైద్యురాలు, సిబ్బంది, ఔషధాలు ఉన్నా.. వెనుక పక్క ఉండటంతో చాలా మంది తెలియక వెళ్లడం లేదు. కొత్త భవనం నిర్మాణం పూర్తయితే ఆయుర్వేద వైద్య సేవలు పెరగనున్నాయి. -న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు నేరవార్తలు

## అసంపూర్తి భవనం.. కష్టాలమయం

మండలంలోని కె.శింగవరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం భవనం పదేళ్లుగా నిరుపయోగంగా మారింది. 2014లో పైకప్పు వేసి వదిలేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పూర్తి చేయలేదు. దీంతో ఇరుకు గదుల్లో కేంద్రాన్ని నడుపుతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అసంపూర్తి అంగన్‌వాడీ కేంద్రం భవనానికి నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కె.శింగవరం(సి.బెళగల్)

## నీడ లేక.. నిలబడ రాక..

ఎమ్మిగనూరు నుంచి బెంగళూరుకు వెళ్లే వారి సంఖ్య పెరిగింది. అందుకు అనుగుణంగా బస్సు సర్వీలు బాగా పెరిగాయి. మంత్రాలయం నుంచి బెంగళూరుకు వెళ్లే బస్సులు వయా ఎమ్మిగనూరు మీదుగా వెళ్తాయి. రోజూ దాదాపు 30 బస్సులు బైపాస్ రహదారి నుంచి వెళ్తాయి. దీంతో ప్రయాణికులు ఓంశాంతి కూడలిలో రహదారిపై బస్సుల కోసం నిరీక్షిస్తారు. బస్సుల రాక ఆలస్యమైనపుడు వర్షాకాలం, చలి కాలంలో రహదారిపై నిరీక్షించాల్సి వస్తోంది. బస్సు షెల్టర్ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

## రోడ్లపై చెత్త.. దోమలతో అవస్థ

చెత్త కుండీలు నిండిపోయి రహదారులపై పడినా.. పట్టించుకునే నాథులే లేరు. ఎమ్మిగనూరు పట్టణంలో గాంధీనగర్ రహదారిలో చెత్తకుండీలు నిండిపోయి మూడు రోజుల అయినా తరలించ లేదని స్థానికులు ఆరోపించారు. చెత్త రోడ్ల పొడవునా పడడంతో దుర్వాసన వస్తోందని వాపోయారు. దోమలతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. అధికారులు స్పందించి చెత్తను తరలించాలని కోరారు. -న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

## మద్దతు ధర అందించేందుకు కృషి

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందించి వారి సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్‌లో నాఫెడ్ కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ మార్కెట్లో ధర పడిపోయినపుడు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా దిగుబడులను మద్దతు ధరకు కొంటుందన్నారు. సీసీఐ ద్వారా పత్తి, నాఫెడ్ ద్వారా కందులు కొంటున్నట్లు చెప్పారు. మద్దతు ధరతో రైతులకు రూ.10వేల నుంచి రూ.20వేల వరకు అదనంగా ఆదాయం వస్తోందన్నారు. మార్కెట్ ఛైర్మన్ మల్లయ్య, శ్రీశైలం పాలకమండలి సభ్యురాలు రేఖాగౌడ్, ఏవో శివశంకర్, ఎర్రిస్వామి, ఉరుకుందయ్యశెట్టి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ మంజూరు చేయాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మంత్రాలయం-ఎమ్మిగనూరు-కర్నూలు రైల్వేలైన్ కోసం గతంలో సర్వే చేసి.. పట్టించుకోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం సహాధ్యక్షులు అబ్దుల్ కరీంసాబ్ అన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు మంగళవారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కరీంసాబ్ మాట్లాడుతూ.. కర్నూలు-మంత్రాలయం రైల్వేలైన్ సర్వేకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సర్వే కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. తర్వాత పనులను పట్టించుకోలేదని వాపోయారు. ప్రభుత్వం స్పందించి మళ్లీ సర్వే పనులు చేపట్టి రైల్వేలైన్ మంజూరు చేయాలని కోరారు. కొత్త రైల్వేలైన్ వస్తే ఎమ్మిగనూరుతో పాటు కర్నూలు జిల్లా ప్రాంతంలోని పశ్చిమ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

## ఎమ్మెల్యేను అడ్డుకున్న విద్యార్థి నాయకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పీడీఎస్‌యూ రాజేష్ డిమాండు చేశారు. కుర్ని కల్యాణ మండపంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బీవీని మంగళవారం అడ్డుకొని నినాదాలు చేశారు. ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంగా ఏర్పడితే అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రానికి అవసరమైన భూములు ఉన్నట్లు వివరించారు. దీనిపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంఘం అధ్యక్షుడు రాఘవరెడ్డికి నివాళి

కె.శింగవరం(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కె.శింగవరం గ్రామంలో ఆంజనేయస్వామి ఎత్తిపోతల రైతు సంఘం అధ్యక్షుడు కె.రాఘవరెడ్డి(88) అనారోగ్యంతో కర్నూలు ఆసుపత్రిలో మంగళవారం మృతిచెందారు. కోడుమూరు ఎమ్మెల్యే బి.దస్తగిరి, మాజీ ఎమ్మెల్యే జె.సుధాకర్, వైకాపా సమన్వయకర్త ఆదిమూలపు సతీష్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డిలు రాఘవరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉపాధి పథకానికి గాంధీ పేరు కొనసాగించాలి

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పేరు మార్పును నిరసిస్తూ మంగళవారం కాంగ్రెస్ నేతలు గాంధీ విగ్రహం ముందు కళ్లకు గంతలు కట్టుకొని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయకర్త కాశీంవలి మాట్లాడుతూ.. గాంధీ, నెహ్రూ ఆనవాళ్లు లేకుండా భాజపా కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి పాత పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. నిరసనలో నాయకులు వీరేష్‌యాదవ్, షబ్బీర్, నరసప్ప, ముస్తఫా, జైపాల్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పీఠాధిపతికి గురు వందన సమర్పణ

సుబుదేంద్ర తీర్థులకు గురువందనం సమర్పిస్తున్న పూర్వ విద్యార్థులు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీగురు రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల స్వామీజీకి మంగళవారం సంస్కృత విద్యాపీఠం పూర్వ విద్యార్థులు గురువందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పీఠాధిపతి వారికి సంగ్రహవ లోకనాలు చేశారు.

## నేడు గూడూరులో ముగ్గుల పోటీలు

గూడూరు, న్యూస్‌టుడే: నగరపంచాయతీలో గొల్లవీధి సమీపంలో ఉన్న శ్రీరాములు దేవాలయ ప్రాంగణంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంజీబీ వారియర్స్ యూత్ నాయకులు నరసింహనాయులు పేర్కొన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కో మహిళకు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన 1, 2, 3 స్థానాల్లో నిలిచిన వారికి రూ.5016, రూ.3016, రూ.2016 అందజేస్తామని.. ఆసక్తి ఉన్న మహిళలు ఉదయం 10 గంటలకు ఆలయం దగ్గరకు రావాలని కోరారు.

## శనగ పంటలో సస్యరక్షణ అవసరం

పోలకల్ (సి.బెళగల్), న్యూస్‌టుడే: శనగ పంటలో రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించి దిగుబడులు పొందాలని ఏవో మల్లేషు కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పోలకల్ గ్రామంలో మంగళవారం ఏఈవో శిరీష అధ్యక్షతన నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతులు అధిక యూరియా వాడకం వల్ల జరిగే అనర్థాలు వివరించారు. ఖరీఫ్‌లో సాగుచేసిన కందులు ప్రభుత్వం ఎకరానికి 5క్వింటాలు మేరకు ధర రూ.8వేల ప్రకారం కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. అమ్ముకునే రైతులు ఆయా గ్రామాల్లో రైతు సేవాకేంద్రంలో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు లలితా శశికాంత్, రైతులు పాల్గొన్నారు.

సస్యరక్షణ పద్ధతులు వివరిస్తున్న ఏవో మల్లేషుకుమార్

## వ్యవసాయ కార్మిక సంఘం బలోపేతం

మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణ

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: వ్యవసాయదారులు, కూలీలు, కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణ, కార్యదర్శి డి.శేషుకుమార్ అన్నారు. బీకేఎంయూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం స్థానిక హమాలీ సంఘం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. రామాంజినేయులు, గిడ్డయ్య, ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు జూదరులపై కేసు

కోసిగి, న్యూస్‌టుడే: జూదం ఆడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌రెడ్డి తెలిపారు. కోసిగి మండలం సజ్జలగూడెం గ్రామంలో ఎస్సై, సిబ్బంది ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. జూదం ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద ఉన్న రూ.4027 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రమేష్‌రెడ్డి తెలిపారు.

## కృష్ణదొడ్డి.. కష్టాలు ఎదురొడ్డి..

◗ రైతుల పాలిట గుదిబండగా మారిన ఎత్తిపోతల పథకం

మరమ్మతులకు గురైన విద్యుత్తు మోటారు

గుండ్రేవుల(సి.బెళగల్, న్యూస్‌టుడే): మండలంలోని గుండ్రేవుల గ్రామంలో తుంగభద్ర నదీ తీరాన కోడుమూరు టీబీపీ దిగువ కాలువ గ్యాప్ ఆయకట్టు 5,000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 2004లో ప్రభుత్వం కృష్ణదొడ్డి ఎత్తిపోతల పథకం నిర్మించింది. ఈ ఎత్తిపోతల పథకం కోసం 1200 హార్స్‌పవర్ల మూడు విద్యుత్తు మోటార్లు ఏర్పాటు చేసి గొట్టం మార్గం ద్వారా రైతు సంఘం ఆధ్వర్యంలో సాగు నీరు అందించారు. ఇప్పటి వరకు ఉమ్మడి రాష్ట్రంలో మంచి గుర్తింపు పొందింది. పలు రాష్ట్రాల నుంచి క్షేత్ర పర్యటనలు చేసి పథకం నడిచే తీరు గురించి పలువురు రైతు సంఘాల సభ్యులు తెలుసుకున్నారు. 2009లో తుంగభద్ర నది వరదలకు మునకకు గురైంది. అప్పుడు ఇచ్చిన రూ.కోటితో ఇంతవరకు రైతు సంఘం నడిపింది.

### ఒకటి మూలనపడి..

గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో పథకానికి ఎలాంటి ఆర్థిక సాయం అందించలేదు. దీంతో గతంలో రైతులు ఎకరానికి రూ.2000 చొప్పున వసూలు చేయడంతో పథకాన్ని అలాగే నడిపించారు. మూడు హార్సుపవర్సు విద్యుత్తు మోటార్లలో ఒకటి పనికి రాకుండా మూలనపడింది. ఈ సంవత్సరం రెండు విద్యుత్తు మోటార్లలో ఒకటి బాగుంది. మరో మోటారు మధ్యలో పని చేయక పోతే పంటలు పండవనే ఉద్దేశంతో పథకానికి ఉన్న డబ్బులు రూ.8లక్షలు వెచ్చించి విద్యుత్తు మోటారు మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచారు.

### ఎలాంటి విపత్తు రాకుండా..

ప్రస్తుతం ఒక విద్యుత్తు మోటారుతోనే నడుపుతున్నట్లు రైతు సంఘం అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప తెలిపారు. కృష్ణదొడ్డి ఎత్తిపోతల పథకం పంపుహౌస్ నిర్వహణ నిమిత్తం నెలకు రూ.60,000 వెచ్చించి ఓ ప్రైవేటు కంపెనీకి అప్పజెప్పారు. విద్యుత్తు మోటారు మరమ్మతులకు చిన్న సామాను కొనాలన్నా గుజరాత్ రాష్ట్రం నుంచి తెప్పించాలి. విద్యుత్తు మోటారు మరమ్మతులు కోసం రెండు నెలల ఆలస్యంగా పథకాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఎలాంటి విపత్తులు రాకుండా పథకం సవ్యంగా సాగి పంటలు చేతికి వస్తే చాలు అని రైతులు ఆందోళనతో అతి కష్టంగా నడిపిస్తున్నారు. రెండు విద్యుత్తు మోటార్లు ఉపయోగిస్తే గొట్టం మార్గం పగిలి నష్టం జరగవచ్చని. కేవలం ఒకే విద్యుత్తు మోటారుతో సాగు నీరు వార బందీ పద్ధతిలో టీబీపీ కాలువల ద్వారా నీటి తడులు అందిస్తున్నారు. ప్రస్తుతం గుదిబండగా మారిన కృష్ణదొడ్డి ఎత్తిపోతల పథకానికి కూటమి ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించి పూర్వ వైభవం తీసుకురావాలని రైతు సంఘం సభ్యులు, ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## చుక్కలు చూపిస్తున్న భూమి

రసీదులు చూపుతున్న రైతు బజారి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: చుక్కల భూమి సమస్య రైతులను తీవ్రంగా వేధిస్తోంది. గతేడాది గోనెగండ్ల తహసీల్దారు కార్యాలయంలో భూసమస్య పరిష్కారం కోసం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అధికారులకు వినతి ఇచ్చారు. కానీ సమస్య పరిష్కారం కాలేదు. రైతు ఆవేదన ఆయన మాటల్లోనే.. నా పేరు బజారి. గోనెగండ్ల మండలంలోని ఎన్నెకండ్ల గ్రామం. 52/1 సర్వే నంబరులో 6.24 ఎకరాల పొలం ఉంది. ఇందులో ఐదు మంది రైతులున్నాం. తనకు ఎకరం పొలం మాత్రమే ఉంది. అది చుక్కల భూమిగా పడింది. 2022 నుంచి ఇప్పటి వరకు ఆరు సార్లు జిల్లా, మండలాధికారులకు వినతులు ఇచ్చాను. అందుకు అధికారులు రసీదులు ఇచ్చారు. సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదు. ప్రతిసారి అర్జీ పెట్టుకోవడానికి ఈసీ పత్రానికి రూ.800, ఆర్‌హెచ్ నకలు రూ.1200, భూమికి సంబంధించి పత్రాల జిరాక్సు కోసం రూ.200 చొప్పున మొత్తం రూ.2200 దాకా ఖర్చులు వస్తున్నాయని వివరించారు. ఆరు సార్లకు రూ.13,200 ఖర్చులు వచ్చాయని పేర్కొన్నారు. వ్యవసాయం, కుటుంబ పోషణ భారం వల్ల పెరిగిన అప్పుల నుంచి బయటపడటానికి భూమి విక్రయించేందుకు నానా అవస్థలు పడుతున్నా సమస్య తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

(c) eenadu

విద్యుత్తు అలంకరణలో మణికంఠ అయ్యప్పస్వామి ఆలయం

## ఆలయాలకు సంక్రాంతి శోభ

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని ఆలయాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. ఈనెల 14న నిర్వహించే భోగి, 15న జరిగే సంక్రాంతి వేడుకలకు పలు ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక మణికంఠ అయ్యప్పస్వామి ఆలయాన్ని విద్యుత్తు దీపాలు, పుష్పాలతో అలంకరించారు. బుధవారం అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

# కర్నూలు

• కర్నూలు • పాణ్యం

## మిర్చి గరిష్ఠ ధర రూ.23,519

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం క్వింటా ఆర్మూర్ రకం ఎండుమిర్చి గరిష్ఠ ధర రూ.23,519 పలికింది. మిర్చి తాలు రకాలు రూ.23,019, సూపర్-10 రూ.22,819, 341 రకాలు రూ.18,786, బ్యాడిగ మిర్చి రకాలు రూ.14,430 ధర పలికాయి. వేరుసెనగకాయలు రూ.8,709, ఆముదాలను రూ.6,084తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..**
(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ?: ముజఫర్‌నగర్‌లో కుక్కల బెడద ఉంది. మనుషులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. – స్థానికులు ?: ఎన్జీవో కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీల్లో మురుగునీటి కాల్వలను శుభ్రం చేయాలి. కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. – సుదర్శన్ ✔: సమస్యను పరిశీలించి పరిష్కరిస్తాం. – నగరపాలక అధికారులు

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ డా.ఎ.సిరి హామీ ఇచ్చారు. ఏపీ ఎన్జీజీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.జవహర్‌లాల్, ఎంసీ కాశన్న, కార్యవర్గ సభ్యులు మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సంఘం నూతన డైరీని, కాలమానినులను కలెక్టర్ డా.ఎ.సిరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, కృష్ణమోహన్, నాగేంద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శులు నాగకిషోర్, ఆర్.వి.రమణ, కృష్ణుడు, నగర కార్యదర్శి రామకృష్ణ, నగర కోశాధికారి హరికృష్ణ గౌడ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మద్దిలేటి, టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీజీవో సంఘం డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డా.సిరి

## మనమిత్ర.. ప్రేక్షకపాత్ర

■ అక్కరకు రాని వాట్సప్ సేవలు ■ ప్రచారం కరవై వినియోగించుకోని ప్రజలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రజలు ప్రతి చిన్న పని కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా.. ఇంటి వద్ద ఉండే స్మార్ట్‌ఫోన్ సాయంతో అవసరమైన సేవలు పొందేలా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సప్ సేవలను ప్రారంభించింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఈ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు, సచివాలయ సిబ్బంది విఫలమయ్యారు. ఫలితంగా 2025 జనవరిలోనే ఈ సేవలు అమలులోకి వచ్చినా చాలామంది ఉపయోగించుకోలేకపోతున్నారు. ఇంట్లో కూర్చుని.. వాట్సప్ ద్వారా పొందాల్సిన సేవల కోసం.. వ్యయప్రయాసలకోర్చి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులుపడుతున్నారు.

### తెలియదంటున్న జనం

మనమిత్ర వాట్సప్ సేవల గురించి మీకు తెలుసా అని ప్రజలను అడిగితే చాలామంది తెలియదనే చెబుతున్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడంలో సచివాలయ ఉద్యోగులు పూర్తిగా విఫలమయ్యారు. వాట్సప్ సేవలపై ఇటీవల ప్రభుత్వం ఐవీఆర్‌ఎస్ ద్వారా సర్వే చేపట్టగా.. జిల్లాలో 32.4 శాతం మంది మాత్రమే తెలుసని చెప్పారు. మూడొంతుల మంది నుంచి తమకు తెలియదన్న సమాధానం వచ్చింది. మనమిత్ర వాట్సప్ సేవలు మంచివే అయినా ప్రచార లోపంతో ప్రజలకు అక్కరకు రావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

☛ కర్నూలు డివిజన్ పరిధిలో ఏడాది కాలంలో మనమిత్ర వాట్సప్‌కు వచ్చిన అర్జీలు..

| మండలం/ పట్టణం | మొత్తం అర్జీలు |
|---|---|
| కర్నూలు అర్బన్ | 430 |
| కర్నూలు రూరల్ | 89 |
| ఓర్వకల్లు | 73 |
| కోడుమూరు | 110 |
| కల్లూరు | 56 |
| గూడూరు రూరల్ | 33 |

### ఇలా ఉపయోగించుకోవాలి

☛ **వాట్సప్ నంబరు :** 95523 00009
☛ **అందుబాటులో ఉండే సేవలు :** 300కు పైగా

మనమిత్ర వాట్సప్ నంబరుకు 'హాయ్' అని మెసేజ్ చేస్తే.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర సహాయ సేవ మనమిత్రకు స్వాగతం. మీకు కావాల్సిన పౌర సేవను ఎంచుకోండి అని వస్తుంది. ఏదైనా సేవపై క్లిక్ చేస్తే దానిని పొందడానికి అవసరమైన సమాచారం అడుగుతుంది. ఆ సమాచారాన్ని నమోదు చేసి సబ్‌మిట్ చేస్తే నిర్ణీత సమయంలో అధికారి సంతకంతో ధ్రువపత్రం పీడీఎఫ్ రూపంలో వాట్సప్‌కు వస్తుంది.

మనమిత్ర వాట్సప్ సేవల ప్రచార బోర్డు

### స్పందన నామమాత్రమే..

ఇంటి నుంచే వాట్సప్ ద్వారా పలు ప్రభుత్వ సేవలు పొందే అవకాశం ఉన్నా చాలామంది వినియోగించుకోవడం లేదు. జిల్లాలో మనమిత్రను వినియోగించుకున్న వారు 23.2 శాతం మంది మాత్రమే ఉండటం గమనార్హం. ఎక్కువమంది ఇప్పటికీ చిన్నచిన్న పనులకు కూడా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

● ఏడాది కాలంలో మనమిత్ర వాట్సప్ సేవల కింద ఒక్కో సచివాలయానికి నెలకు ఒకటి రెండు దరఖాస్తులు కూడా రావడం లేదని అధికారులు చెబుతున్నారు. కర్నూలు అర్బన్‌లోని 137 సచివాలయాల పరిధిలో అన్ని శాఖలకు సంబంధించి 430 దరఖాస్తులు, కోడుమూరు మండలంలో 110 అర్జీలు వచ్చాయి. మిగతా మండలాల్లో వంద కూడా దాటకపోవడం గమనార్హం.

## విద్యుత్తు సమస్యలు పరిష్కరిస్తాం

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఈ

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : విద్యుత్తు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా విద్యుత్తుశాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ చెప్పారు. కరెంటోళ్ల జనబాటలో భాగంగా మంగళవారం ఆయన బుధవారపేటలో పర్యటించారు. వినియోగదారుల సమస్యలను తెలుసుకున్నారు. తక్కువ ఎత్తులో ఉన్న తీగలను ఎత్తులో ఏర్పాటు చేస్తామని, స్తంభాలు, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

## ఉద్యోగాలకు 112 మంది ఎంపిక

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలలో బీటెక్ చదువుతున్న 112 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలోని జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎల్‌టీఐ మైండ్ ట్రీ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు చెప్పారు. 158 మంది విద్యార్థులు ముఖాముఖికి హాజరయ్యారని వెల్లడించారు.

## ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ఈనెల 19న యోగి వేమన జయంతిని అధికారికంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ వార్షిక క్యాలెండర్‌లో ప్రకటించడం హర్షణీయమని రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిర్రు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. నాయకులు రామకృష్ణారెడ్డి, తూముకుంట ప్రతాప్‌రెడ్డి, రాజారెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, చల్లా శేషురెడ్డి, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిర్రు ప్రతాప్‌రెడ్డి, పల్లె శ్రీధర్‌రెడ్డి తదితరులు

## మొక్కుబడిగా సామాజిక తనిఖీ బహిరంగ వేదిక

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: ఓర్వకల్లు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగ వేదిక కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగింది. మండలంలో 19వ విడత సామాజిక తనిఖీలో భాగంగా 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి మధ్య రూ.10.25 కోట్ల వ్యయంతో చేసిన 1539 పనులపై తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. పంచాయతీ రాజ్ కింద రూ.4.93 కోట్ల వ్యయంతో వంద పనులు జరిగాయి. ఆయా పనుల్లో గుర్తించిన అవకతవకలకు సంబంధించి రూ.1.35 లక్షల రికవరీకి ఆదేశించగా రూ.88 వేలు రాబట్టినట్లు ఎంపీడీవో నాగఅనసూయ వెల్లడించారు. సమావేశంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరమణయ్య, ఉద్యానవన శాఖ పీడీ మాధవీలత, ఎంపీపీ తిప్పన్న, ఉపాధిహామీ అంబుడ్స్‌పర్సన్ సురేంద్రకుమార్, డీవీవో షకీలాబేగం, ఏడీపీ పద్మావతి, సీఎల్ఆర్సీ కోర్స్ డైరెక్టర్ నాగ ఎర్రమల, ఎస్సార్పీ రాజు, డీఆర్పీలు మద్దిలేటి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీలేశ్.. లాన్ టెన్నిస్‌లో భేష్

☛ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణిస్తున్న విద్యార్థి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే.. భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని గుర్తించిన విద్యార్థులు ఇష్టమైన ఆటలు నేర్చుకుంటున్నారు. శిక్షణ పొందుతూ.. పట్టుదలతో సాధన చేస్తూ విజయ పథంలో దూసుకెళ్తున్నారు. కర్నూలుకు చెందిన మహంత్ నీలేశ్‌రెడ్డి ఇదే కోవలో లాన్ టెన్నిస్‌లో సత్తాచాటుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపుతూ ప్రశంసలు అందుకుంటున్నాడు.

● కర్నూలు నగరంలోని జొహరాపురానికి చెందిన లావణ్య, నాగేశ్వరరెడ్డి దంపతుల కుమారుడు మహంత్ నీలేశ్‌రెడ్డి ఏడో తరగతి చదువుతున్నాడు. క్రీడలపై ఆసక్తి చూపుతుండటంతో తల్లిదండ్రులు లాన్ టెన్నిస్‌లో శిక్షణ ఇప్పించారు. ● 2024 ఆగస్టు 22న కాకినాడలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-12 లాన్‌టెన్నిస్ పోటీల్లో కర్నూలు జిల్లాకు ప్రాతినిధ్యం వహించి నాలుగో రౌండ్‌కు చేరుకున్నాడు. ● 2025 అక్టోబరు 8వ తేదీన శ్రీకాళహస్తిలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ పోటీల్లో లాన్‌టెన్నిస్ అండర్-12 విభాగంలో జిల్లా తరఫున పోటీపడి క్వార్టర్స్‌కు చేరుకున్నాడు. ● ఈనెల 4వ తేదీన అనంతపురంలో జరిగిన రాయలసీమ లాన్‌టెన్నిస్ పోటీల్లో అండర్-12 సింగిల్స్ విభాగంలో రన్నర్ ట్రోఫీ అందుకున్నాడు. ● ఈనెల 18వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ఓపెన్ ప్రైజ్‌మనీ టోర్నమెంట్‌లో విజేతగా నిలవాలన్న లక్ష్యంతో శిక్షకుడు మహమ్మద్ రఫీ వద్ద మెలకువలు నేర్చుకుంటున్నట్లు నీలేశ్ చెబుతున్నాడు.

## పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు భూముల అప్పగింతను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు చొరవ చూపాలని చెప్పారు. కర్నూలు కలెక్టరేట్‌లో మంగళవారం ఆమె ఎంఎస్ఎంఈ పార్కులకు భూముల అప్పగింతపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పత్తికొండ, కోడుమూరు నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు ఇవ్వాల్సిన స్థలాలకు అన్ని సాంకేతిక ప్రక్రియలు పూర్తి చేసుకుని వెంటనే అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని పత్తికొండ, కర్నూలు ఆర్డీవోలు, ఏపీఐఐసీ జెడ్ఎంలను ఆదేశించారు. ఓర్వకల్లు పారిశ్రామిక వాడ, ఇతర ప్రాంతాల్లో డీపీఆర్ సమర్పించి భూములను స్వాధీనం చేసుకున్న కంపెనీలు భూమిపూజ చేసేలా చూడాలని పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్, ఏపీఐఐసీ జెడ్ఎం, నెడ్‌క్యాప్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, పరిశ్రమలశాఖ జీఎం జవహర్‌బాబు, ఏపీఐఐసీ జెడ్ఎం మధుసూదన్‌రెడ్డి, నెడ్‌క్యాప్ జిల్లా అధికారి వీరేంద్ర, జిల్లా పర్యాటక అధికారి లక్ష్మీనారాయణ, ఎల్డీఎం రామచంద్రరావు, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల్లో సంతృప్త స్థాయి పెంచండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేసి ప్రజల్లో సంతృప్త స్థాయిని మరింత పెంచాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్సు హాల్‌లో మంగళవారం ప్రజల్లో సంతృప్త స్థాయిపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నాటికి రెవెన్యూ క్లినిక్‌లలో వచ్చిన అర్జీలన్నింటినీ పరిష్కరించాలని ఆదేశించారు. హౌసింగ్ పీడీ చిరంజీవి, ఐసీడీఎస్ పీడీ విజయ, డీపీవో భాస్కర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోంది

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్‌లో వార్డు ఇన్‌ఛార్జి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సంక్రాంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో విజేతలకు మంత్రి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఓర్వకల్లులో రూ.10 వేల కోట్ల పెట్టుబడులను తెచ్చామన్నారు. ఇప్పటికే రిలయన్స్, ఇతర కంపెనీలు పనులు ప్రారంభించినట్లు చెప్పారు. ప్రజలందరూ సంక్రాంతి పండగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. అబ్దుల్‌కలాం పాఠశాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు మధు, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్‌సింగ్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు ముంతాజ్, జేమ్స్, మనోజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మారుతీశర్మ, పార్టీ నగర అధ్యక్షుడు కె.రవి, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నరసింహారెడ్డి నగర్‌లో భోగి మంటలు వేస్తున్న మంత్రి టీజీ భరత్

## రోగులకు మెరుగైన సేవలు అందించండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి టీజీ భరత్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లును ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి భరత్, కలెక్టర్ డా.ఎ.సిరి ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆసుపత్రిలో పేపర్ రహిత సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సర్వజన వైద్యశాలలోకి పందులు ప్రవేశించకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆక్సిజన్ కొనుగోలుకు అధిక మొత్తం చెల్లిస్తున్నారని, ఈ విషయాన్ని తాను పలుమార్లు ప్రస్తావించినా మార్పులేదని మంత్రి పేర్కొన్నారు. వెంటనే ఈ ధరలను తగ్గించి ప్రజాధనాన్ని పొదుపు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ మంత్రికి తెలిపారు. కలెక్టర్ డా.సిరి మాట్లాడుతూ.. రోగులు ఓపీ తీసుకున్నప్పటి నుంచి ఏ రోగం ఉంది, ఏ పరీక్షలు, చికిత్సలకు సంబంధించిన వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డా.ప్రవీణ్, రఘునాథ్‌రెడ్డి, జగదీష్, ప్రదీప్, పద్మజ, ఏపీఎంఎస్ఐడీసీ అధికారులు పాల్గొన్నారు.

## ఏఐని ఉపయోగించి ప్రమాదాలు అరికట్టండి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను ఉపయోగించి ప్రమాదాలను అరికట్టాలని మంత్రి టీజీ భరత్ జిల్లా రవాణాశాఖ అధికారులకు సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని మున్సిపల్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి ఆయన శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణ కోసం జిల్లాలో మూడు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రవాణాశాఖ జిల్లా ఉప కమిషనర్ శాంతకుమారి మాట్లాడుతూ డ్రైవర్ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంవీఐ అధికారులు కె.మల్లికార్జున, రవీంద్రకుమార్, మధుసూదన్, సుధాకర్‌రెడ్డి, నాగరాజునాయక్, సహాయ ఎంవీఐ అధికారులు బాబుకిషోర్, గణేష్‌బాబు, వైద్యులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. నగర పరిధిలోని ఎడిఫై పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నటుడు, మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్ కొండపర్తితో పాటు పాఠశాల డైరెక్టర్లు సతీష్, మనోజ్‌కుమార్, గాంధీరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్య నేర్పించాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. క్రీడల్లో రాణించిన విజేతలకు బహుమతులు అందజేశారు.

జ్యోతి వెలిగిస్తున్న ఎంపీ డా.శబరి, ప్రముఖులు

## బాధిత రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి

బాధిత రైతులతో కలిసి నిరసన తెలుపుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : ఓర్వకల్లును పారిశ్రామిక హబ్‌కు భూములు ఇచ్చిన రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఓర్వకల్లు తహసీల్దారు కార్యాలయం ముందు మంగళవారం ఆయన బాధిత రైతులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ.. రిలయన్స్ సంస్థ సమీపంలో ఏర్పాటు చేస్తున్న బైపాస్ రహదారి కాల్వ గ్రామ సమీపంలోని జగనన్న కాలనీలోకి వెళ్లడంతో పేదలు నిరాశ్రయులయ్యే ఆస్కారం ఉందన్నారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ బాధిత రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడ్, నాయకులు వెంగన్న, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలకసంస్థ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బి.క్యాంపులోని శానిటేషన్ స్టోర్ వద్ద రూ.82 లక్షల విలువైన 21 రకాల రక్షణ సామగ్రి, పరికరాలను మంగళవారం ఆయన పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సరైన పరికరాలు, రక్షణ సామగ్రి ఉంటే పని సామర్థ్యం పెరుగుతుందన్నారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ప్రజారోగ్యాధికారి డా.నాగప్రసాద్ పాల్గొన్నారు.

## గండాల బస్టాండు.. సమస్యలు మెండు

■ నత్తనడకన సాగుతున్న ఆధునికీకరణ పనులు ■ అసౌకర్యాలు, అపరిశుభ్రతతో ప్రయాణికుల అవస్థలు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : రాయలసీమ ముఖద్వారమైన కర్నూలు నగరంలోని ఆర్టీసీ బస్టాండు సమస్యల ప్రాంగణంగా మారింది. ఇక్కడి నుంచి ప్రతిరోజు 500- 600 బస్సులు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. సాధారణ రోజుల్లో 15 వేల నుంచి 20 వేల మంది, పండగల సమయంలో 25 వేల నుంచి 30 వేల మంది వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారు. ప్రయాణికుల నుంచి బస్టాండు నిర్వహణకు, సౌకర్యాల కల్పనకు పన్ను వసూలు చేస్తున్నారు. కానీ మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. రూ.60 లక్షలతో చేపట్టిన ఆధునికీకరణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు.

### భయపెడుతున్న స్విచ్‌బోర్డులు.. మార్గబిలాలు

ప్రయాణికులు సెల్‌ఫోన్లు ఛార్జింగ్ పెట్టుకునేందుకు బస్టాండులో మూడు ప్రాంతాల్లో స్విచ్‌బోర్డులు ఏర్పాటు చేశారు. వాటిలో రెండు పూర్తిగా పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. వీటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

● బస్టాండులోని హోటళ్ల నుంచి వచ్చే వ్యర్థాలు, డార్మెటరీల నుంచి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు భూగర్భ కాలువలు ఏర్పాటు చేశారు. వాటిలో పూడిక తొలగించేందుకు ఏర్పాటు చేసిన మార్గబిలాలు ప్రమాదకరంగా మారాయి. వాటిపై అమర్చిన ఇనుప చట్రాలు దెబ్బతిన్నాయి. బస్సులు ఎక్కేందుకు హడావుడిగా పరుగులు తీసే ప్రయాణికులు వీటి కారణంగా ప్రమాదాల్లో పడే ఆస్కారముంది.

సెల్‌ఫోన్లకు ఛార్జింగ్ పెట్టుకునేందుకు ఏర్పాటు చేసిన స్విచ్‌బోర్డు దుస్థితి

ప్రవేశమార్గంలో భయపెడుతున్న మ్యాన్‌హోల్

### భరింపరాని దుర్గంధం

బస్టాండులో పారిశుద్ధ్యం పడకేసింది. మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణ అధ్వానంగా ఉంది. బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన మూత్రశాలల నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. చాలామంది ఎక్కడపడితే అక్కడ మూత్ర విసర్జన చేస్తుండటంతో బస్టాండు పరిసరాల్లో భరించలేని దుర్వాసన వ్యాపిస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### చుట్టూ తిరిగి వెళ్లాలి

కర్నూలు బస్టాండు ప్రవేశ మార్గంలో చేపట్టిన పనులు మందకొడిగా జరుగుతున్నాయి. ఈ మార్గంలో ప్రయాణికులు లోపలికి వెళ్లకుండా.. బయటకు రాకుండా కుర్చీలు అడ్డుగా పెట్టారు. దీంతో బస్టాండ్‌లోకి వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. దీంతో కొన్ని సందర్భాల్లో బస్సులు వెళ్లిపోతున్నాయని చెబుతున్నారు.

## సాయంత్రం వరకు ఓపీ సేవలు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఓపీ వైద్యసేవలు సాయంత్రం వరకు అందించాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.రఘునందన్ సూచించారు. మంగళవారం ఆయన ప్రభుత్వ సర్వజన వైద్యశాలను సందర్శించారు. అనంతరం వైద్య కళాశాలలోని కౌన్సిల్ సమావేశ భవనంలో వివిధ విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.కె.చిట్టినరసమ్మ, సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతిని నేటి తరానికి తెలియజేద్దాం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : మన సంస్కృతి, పండగల గురించి నేటి తరాలకు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందని వైద్యుడు శంకర్‌శర్మ పేర్కొన్నారు. ఏఐవైఎఫ్, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక విఠల్‌నగర్‌లో నాయకులు భారతి, బీసన్న అధ్యక్షతన మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథంతో కలిసి డా.శంకర్‌శర్మ ముగ్గులను తిలకించారు. పోటీల్లో గెలుపొందిన రేవతి, మానస, దివ్య, జానకిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, వెంకటేశు, నాగరాజు, శ్రీనివాసులు, శ్రీకాంత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న కోడుమూరు మండలం ప్యాలకుర్తికి చెందిన లద్దగిరి అలీంబాషాను కర్నూలు మూడో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని పోలీసుస్టేషన్‌లో ఎస్సైలు ఆశాలత, పీరయ్యలతో కలిసి సీఐ శేషయ్య మంగళవారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. అలీంబాషా కర్నూలులో ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. జూదానికి అలవాటుపడి అప్పులపాలైన ఇతను బైకు దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపిన ద్విచక్ర వాహనాలను అపహరించేవాడు. అతని కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. 11 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని వెంకటరమణకాలనీ పరిధిలోని ఓ ప్రార్థనా మందిరం సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయసు 40 ఏళ్లు ఉంటుందని భావిస్తున్నారు. ఆయనకు సంబంధించిన వివరాలేవీ లభించలేదని పోలీసులు తెలిపారు. మృతుడి కుడిచేతిపై శ్రుతి అనే పేరు, ఎడమ చేతిపైన మూడు నక్షత్రాల పచ్చబొట్లు ఉన్నట్లు వెల్లడించారు. మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు మృతుడి వివరాలు ఆరా తీస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని శరీన్‌నగర్‌కు చెందిన వృద్ధుడు రామారావు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. సోమవారం రాత్రి ఆయన కాలనీలో నడుచుకుంటూ వెళ్తుండగా ఆటో ఢీకొట్టింది. గాయపడిన రామారావు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమేరకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.

(c) eenadu

## శ్రీశైలం, హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులు

మార్కాపురం: సంక్రాంతి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం మార్కాపురం ఆర్టీసీ డిపో నుంచి శ్రీశైలం క్షేత్రానికి... ప్రస్తుతం ఉన్న సర్వీసులకు అదనంగా మరో 16 బస్సులు నడుపుతున్నట్లు డీఎం ఎ.ఎస్. నరసింహులు తెలిపారు. హైదరాబాద్‌కు ప్రత్యేకంగా 30 సర్వీసులు వేసినట్లు చెప్పారు. రద్దీని బట్టి మరిన్ని పెంచుతామన్నారు. నిర్దేశిత సంఖ్యలో ప్రయాణికులు ఉండి... ఏదైనా ప్రాంతానికి బస్సు నడపాలని కోరితే సాధారణ ఛార్జీలతోనే సర్వీసు తిప్పుతామన్నారు.

## శ్రీవారి వైభవం

ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం... మార్కాపురంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో అమ్మవారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. పొదిలి, కంభం తదితర ప్రాంతాల్లోని శ్రీవారి ఆలయాల్లో మంగళవారం విశేష కార్యక్రమాలు చేపట్టారు. వేకువజామున పాశురవిన్నపాలు చేశారు. ఈ చిత్రం యర్రగొండపాలెం పట్టణంలోని కొప్పుకొండ వేంకటేశ్వరస్వామి ఆలయం లోనిది.

– న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

## హరిదాసులు.. కనిగిరి వాసులు

హరిదాసుకు స్వయం పాకం ఇస్తున్న గృహిణి

ధనుర్మాసం అంటేనే తొలిగా గుర్తొచ్చేది హరిదాసులే. తలపై అక్షయపాత్ర, ఓ చేతిలో తంబుర, మరో చేతిలో చిడతలు పట్టుకుని... శ్రీహరి కీర్తనలు ఆలపిస్తూ వీధుల్లో నడిచి వస్తుంటే ఆ సందడే వేరు. ఉమ్మడి ప్రకాశంలో అక్కడక్కడా ఈ కుటుంబాలు ఉన్నా... కనిగిరి నియోజకవర్గంలోని గన్నవరం, ఇమ్మడిచెరువు, గుడిపాటిపల్లి, హనుమంతునిపాడు, కోటతిప్పల, అయ్యవారిపల్లి, పాబోలువారిపల్లి, మీరాపురంలో వీరి సంఖ్య ఎక్కువ. సంక్రాంతి సమయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా తదితర రాష్ట్రాలకు వెళ్తుంటారు. మారిన జీవనశైలి నేపథ్యంలో వీరి సందడీ తగ్గుతోంది. ప్రభుత్వం తమను ప్రోత్సహిస్తే తరువాతి తరాలు ఈ సంప్రదాయం కొనసాగించే అవకాశం ఉంటుందని వారు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, కనిగిరి

## కత్తులు రువ్వుతున్న కోళ్లు!

- సంక్రాంతికి సిద్ధమైన బరులు
- జూద శిబిరాలు నిర్వహించొద్దని పోలీసు హెచ్చరికలు

జిల్లాలో ఎటు చూసినా సంక్రాంతి సందడే కనిపిస్తోంది. మరోవైపు కోడి పందేలు, కోతముక్క తదితర జూద శిబిరాల నిర్వహణకు రంగం సిద్ధమైంది. గతంలో గోదావరి జిల్లాలకు మాత్రమే పరిమితమైన ఈ తంతు అయిదారేళ్లుగా ఇక్కడా కొనసాగుతోంది. పోలీసు ఆంక్షలను కాదని కొన్నిచోట్ల ప్రజాప్రతినిధుల చేతుల మీదుగానే బరుల ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తుండడం గమనార్హం.

–న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

ఉలవపాడు మండలం చాకిచర్ల వద్ద బరిని ట్రాక్టర్‌తో దున్నిస్తున్న పోలీసులు

### భారీగా ఏర్పాట్లు...

ప్రధానంగా తీర ప్రాంత మండలాల్లోని శివారు గ్రామాల్లో పోటీల నిర్వహణకు రంగం సిద్ధమైంది. జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నా... రాజకీయ అండదండలతో వాటి నిర్వహణకు కొందరు ఏర్పాట్లు చేశారు. 'గత వైకాపా పాలనలో వాళ్లు నిర్వహించుకోలేదా..? ఇప్పుడు మాకెందుకు అనుమతులు ఇవ్వర'ని పలువురు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఉలవపాడు, గుడ్లూరు, సింగరాయకొండ, టంగుటూరు, కొత్తపట్నం, సంతనూతలపాడు, చీమకుర్తితో పాటు పశ్చిమ ప్రకాశంలోని పలు మండలాల్లో పెద్దఎత్తున బరులు సిద్ధం చేశారు. జిల్లా కేంద్రానికి పొరుగునే ఉన్న నియోజకవర్గంలో కోడిపందేల బరిని స్థానిక ప్రజాప్రతినిధి ప్రారంభిస్తారని ప్రచారం చేస్తున్నారు.

### పందేలు నిర్వహిస్తే చర్యలు...

సంక్రాంతి నేపథ్యంలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ వంటి సంప్రదాయ క్రీడలతో పాటు క్రికెట్ పోటీలు నిర్వహించుకోవచ్చని... జూద శిబిరాలు నిర్వహిస్తే సహించేది లేదని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఇప్పటికే స్పష్టం చేశారు. పోటీల నిర్వహణకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో ఇప్పటికే డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామని... నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ క్రమంలోనే కందుకూరు, ఉలవపాడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బరులను ట్రాక్టర్లతో దున్నించారు. రాజకీయ ప్రాబల్యం కలిగిన వ్యక్తులు నిర్వహించే శిబిరాల పట్ల పోలీసులు ఎలా వ్యవహరిస్తారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## రంగవల్లుల సంబరం

డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు మినీ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం... స్లో సైక్లింగ్, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ ఛైర్ తదితర పోటీలు సందడిగా సాగాయి. సాయంత్రం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో నగర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి... ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, నాగసత్యలత దంపతుల చేతుల మీదుగా వెండి పళ్లెం, ఫ్రిజ్, కలర్ టీవీ బహుమతులుగా అందజేశారు. బుధవారం ఉదయం భోగి మంట, కోలాట ప్రదర్శన; రాత్రి... ప్రముఖ సినీ నేపథ్య గాయని గీతా మాధురి మ్యూజికల్ నైట్ ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. – న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

రంగవల్లులు తీర్చిదిద్దుతున్న మహిళలు... విజేతకు వెండి పళ్లెం అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల దంపతులు

## తోటలకు పరిహారమెలా...!

- సామాజిక మాధ్యమాల్లో అనవసర ప్రచారం
- కరేడు రైతుల్లో ఆందోళన

ఉలవపాడు మండలం కరేడులో ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటుకు చేస్తున్న భూసేకరణకు ఆది నుంచీ కొన్ని చిక్కులు ఎదురవుతూనే ఉన్నాయి. తాజాగా ఆ ప్రాంతంలోని పండ్ల తోటలకు పరిహారం విషయమై రైతుల్లో చర్చ నడుస్తోంది. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం వారిని మరింత ఆందోళనకు గురి చేస్తోంది.

– ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, ఉలవపాడు

కరేడు పంచాయతీ పరిధిలో 4,900 ఎకరాల భూ సేకరణకు నిర్ణయించారు. రైతుల ఆందోళనల అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో జరిగిన చర్చల్లో... ఎకరానికి రూ.20 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించారు. ఇప్పటికే రెండు వేల ఎకరాలకుపైగా భూములిచ్చేందుకు రైతులు ముందుకు రాగా... దాదాపు వెయ్యి ఎకరాలకు సంబంధించిన పరిహారాన్ని జమ చేశారు. ఇక్కడ మాగాణి కంటే తోటలకు ధర ఎక్కువగా ఉన్నందున... సమాన ధర ఇవ్వడంపై రైతుల్లో కొంత అసంతృప్తి ఉంది. అప్పట్లో కొందరు అధికారులు ఎకరా మామిడి తోటకు రూ.25 లక్షలు, సపోటా అయితే రూ.23 లక్షలు ఇస్తామని నోటిమాటగా చెప్పారని రైతులు చెబుతున్నారు. ఈ విషయమై అప్పట్లోనే స్పష్టత ఇవ్వకపోవడంతో ఇప్పుడు సమస్య నెలకొంది.

### చెట్టును బట్టే రేటు...

సాధారణంగా తోటలో ఎన్ని చెట్లు ఉన్నాయో ఉద్యాన శాఖ అధికారులు గుర్తించి వాటి వయసు ఆధారంగా ఒక్కో దానికి రేటు కడతారు. ఉదాహరణకు ఒక చెట్టుకు రూ.5 వేలు ధర నిర్ణయిస్తే దానికి రెట్టింపు అంటే రూ.10 వేలు పరిహారం ఇచ్చేలా నిబంధనలు ఉన్నాయి. బోర్లు, కంచె తదితరాలు ఉంటే వాటికీ ప్రత్యేకంగా చెల్లింపులు ఉంటాయి. ఎకరా తోట రూ.30 లక్షల మేర పలుకుతున్నందున అధికారులు న్యాయబద్ధంగా పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై కందుకూరు ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ నాగిరెడ్డి మాట్లాడుతూ... తోటల్లో చెట్లకు విడిగా పరిహారం ఇస్తామని ఇప్పటికే ప్రకటించామన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రచారాలను రైతులు నమ్మొద్దని... సందేహాలుంటే అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని సూచించారు. రైతుల కోసం ఉలవపాడులోనూ ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## దృష్టి సారిస్తేనే పారిశ్రామిక వికాసం

గిద్దలూరులో పారిశ్రామికవాడ ఏర్పాటై నాలుగు దశాబ్దాలు దాటుతున్నా... కనీస సౌకర్యాలు లేక యూనిట్లు పెట్టేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం మార్కాపురం జిల్లాగా అవతరించిన నేపథ్యంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడే అవకాశం ఉంది.

–న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

పారిశ్రామిక వాడలో అభివృద్ధికి నోచని అంతర్గత దారులు

### వసతులు లేకనే...

1975లోనే ఈ ప్రాంతానికి పారిశ్రామికవాడ మంజూరు చేశారు. గిద్దలూరు - నంద్యాల రహదారిలో మండల పరిషత్ కార్యాలయం వెనుక దీనిని ఏర్పాటు చేశారు. ఇందుకోసం మోడంపల్లె రెవెన్యూ గ్రామంలో రైతుల నుంచి 40.85 ఎకరాలు సేకరించారు. రహదారులు, మౌలిక వసతుల కల్పనకు కొంత స్థలం పోగా మిగిలిన 25.06 ఎకరాల్లో పరిశ్రమల ఏర్పాటుకు 147 ప్లాట్లు వేశారు. 1982లో ప్రారంభించారు. అప్పట్లోనే 73 ప్లాట్లను కేటాయించారు. ఇటీవల మరికొన్నిటిని ఔత్సాహికులకు అందజేసినా... కనీస వసతుల లేక పరిశ్రమల ఏర్పాటుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం పాల డెయిరీ, వాటర్ ప్లాంట్, పప్పుల మిల్లు, కప్‌బోర్డులు తయారు చేసే యూనిట్లు మాత్రమే ఉన్నాయి. కొత్త జిల్లా ఏర్పాటు నేపథ్యంలో ఈ పారిశ్రామిక వాడపై దృష్టి సారిస్తే... కొత్తగా కంపెనీలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఆ దిశగా యంత్రాంగం చొరవ చూపాల్సిన అవసరం ఉంది.

## నమ్మండి... ఇది శ్రీశైలం వెళ్లే బస్టాండే!

శ్రీశైలం క్షేత్రానికి వెళ్లే భక్తులంతా పెద్ద దోర్నాల కూడలిలో ఉన్న ఈ బస్టాండు మీదుగానే రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం వేలాది మంది వస్తుంటారు. ప్రస్తుతం సంక్రాంతి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో రద్దీ మరింతగా ఉంటుంది. ఇంతటి కీలకమైన బస్టాండ్ కనీస వసతులు లేక... చిన్న రేకుల షెడ్‌లో దాతలు సమకూర్చిన సౌకర్యాలపై నడుస్తోంది. స్థలం ఉన్నా ప్రహరీ లేదు. బస్సులు వచ్చినప్పుడు దుమ్ము రేగుతోంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు ఈ కూడలి మీదుగానే.. గుంటూరు, విజయవాడ, కర్నూలు, నెల్లూరు తదితర ప్రాంతాలకు వెళ్తాయి. కొత్త జిల్లా పాలకులైనా ఈ బస్టాండ్‌తో పాటు శ్రీశైల ముఖద్వారం అభివృద్ధి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

– ఈనాడు, ఒంగోలు; న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

## తురిమెళ్లలో విదేశీ విహంగం

దక్షిణ ఐరోపా, ఆసియా, ఉత్తర ఆఫ్రికా ప్రాంతాల్లో ఎక్కువగా కనిపించే బ్లూ రాక్ థ్రష్ పక్షి ఇది. తురిమెళ్ల చెరువు సమీపంలో మంగళవారం కనిపించింది. శీతాకాలంలో దక్షిణ భారతదేశం వైపు ఇవి వస్తుంటాయని బర్డ్ వాచర్ సొసైటీ సభ్యులు తెలిపారు. పర్వతాలు, సముద్రపు కొండలు, క్వారీలు, శిథిల రాళ్ల వద్ద ఎక్కువగా ఉంటుందని వివరించారు.

– న్యూస్‌టుడే, కంభం

## విభజనకు ఎక్సైజ్ కసరత్తు

**న్యూస్‌టుడే - మార్కాపురం:** మార్కాపురం జిల్లా ఏర్పాటుతో ఉమ్మడి ప్రకాశంలోని ఎక్సైజ్ శాఖ విభజనకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కొత్త జిల్లా పరిధిలో మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కంభం, పొదిలి, కనిగిరి ఎక్సైజ్ స్టేషన్లు చేరనున్నాయి. వీటి కింద మొత్తం 21 మండలాలు... 87 వైన్ షాపులు, ఎనిమిది బార్‌లు ఉన్నాయి. మార్కాపురం స్టేషన్ పరిధిలో 13, యర్రగొండపాలెం 14, కనిగిరి 20, గిద్దలూరులో 13, కంభం 11, పొదిలి స్టేషన్ కింద 16 మద్యం దుకాణాలు ఉన్నాయి. బార్ అండ్ రెస్టారెంట్లకు సంబంధించి మార్కాపురంలో 5, గిద్దలూరు, కనిగిరి, పొదిలిలో ఒక్కోటి చొప్పున ఉన్నాయి. మార్కాపురంలో ప్రత్యేకంగా ఎక్సైజ్ అధికారి కార్యాలయం ఏర్పాటు కానుంది. అటు ప్రకాశం జిల్లాలో అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు కొత్తగా చేరడంతో వాటి పరిధిలోని ఎక్సైజ్ స్టేషన్లను ఒంగోలులో చేర్చారు.

### 'మత్తు'కు వేయాలి అడ్డుకట్ట...

పశ్చిమ ప్రకాశంలోని దాదాపు ప్రతి గ్రామంలోనూ మద్యం గొలుసు దుకాణాలు ఉన్నాయి. గోవా, ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం పెద్ద ఎత్తున విక్రయిస్తున్నారన్న విమర్శలున్నాయి. నల్లమల అడవి సమీప ప్రాంతాల్లో నాటుసారా గుప్పుమంటోంది. మార్కాపురం పట్టణంలోని ఎస్టేట్, ఏకలవ్యనగర్ ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు సాగుతున్నాయి. అప్పుడప్పుడూ అధికారులు నిర్వహించిన దాడుల్లోనే ఈ అంశాలు వెలుగు చూశాయి. రైలు మార్గంలో గంజాయి సరఫరా అవుతున్నట్లు తనిఖీల్లో గుర్తించారు. కొత్త జిల్లా కేంద్రంలో యంత్రాంగం కొలువుదీరనున్న నేపథ్యంలో ఈ అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

(c) eenadu

# ఉదయం ఏకపక్షం.. మధ్యాహ్నం హోరాహోరీ

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం రావినూతల గ్రామంలోని ఆర్ఎస్‌సీఏ స్టేడియంలో నిర్వహిస్తున్న సంక్రాంతి కప్-2026 క్రికెట్ మ్యాచ్‌లు ఉత్కంఠగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం మ్యాచ్ ఏకపక్షం కాగా..మధ్యాహ్నం హోరాహోరీగా జరిగాయి.

### టాస్ గెలిచిన విజయవాడ రైల్వే జట్టు

ఉదయం సౌత్ సెంట్రల్ రైల్వేస్ విజయవాడ- జీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్ చెన్నై జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన రైల్వే విజయవాడ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసింది. ఈ జట్టులో సునీల్ కృష్ణ 42, మోహిత్ 34, వివేక్ 34 పరుగులు చేసి రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన రైల్వేస్ విజయవాడ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 92 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలైంది. ఈ జట్టులో శ్రీకాంత్ మాత్రమే 38 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్స్ విఫలమయ్యారు.

### బెంగళూరు జట్టు 20 ఓవర్లలో 162 పరుగులు

మధ్యాహ్నం లయన్ సీసీ బెంగళూరు- సౌత్ సెంట్రల్ రైల్వేస్ సికింద్రాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన బెంగళూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన రైల్వేస్ సికింద్రాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. జట్టులో ధ్రువ 41 బంతుల్లో 59 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన బెంగళూరు జట్టు 19.4 ఓవర్లలో 152 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఈ జట్టులో శేషాద్రినాయుడు 44 బంతుల్లో 58 పరుగుల చేశాడు. రైల్వేస్ సికింద్రాబాద్ జట్టు బౌలర్ షేక్ అకిబ్ 5 వికెట్లు తీసి బెంగళూరు పరాజయానికి కారణమయ్యాడు.

ఎస్.సీ రైల్వేస్ సికింద్రాబాద్- బెంగళూరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్

● **నేటి మ్యాచ్‌ల వివరాలు.. :** నేడు ఉదయం శ్రీ సీసీ చెన్నై- జీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్ చెన్నై జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. మధ్యాహ్నం ఎస్‌కేఎం సీసీ చెన్నై- సౌత్ సెంట్రల్ రైల్వేస్ సికింద్రాబాద్ జట్ల మధ్య మ్యాచ్ ఉంటుందని ఆర్ఎస్‌సీఏ అధ్యక్షులు కారుసాల నాగేశ్వరరావు తెలిపారు.

## శింగరకొండ తెప్పోత్సవానికి ఏర్పాట్లు

న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి): సంక్రాంతి పండుగ అనంతరం కనుమ పండుగ నాడు 16న నిర్వహించే తెప్పోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి, లక్ష్మీనరసింహ స్వామి, ఉత్తర అద్దంకి బలిజపాలెం లక్ష్మీనరసింహ స్వామి, మాధవ స్వామి దేవాలయాల వద్ద ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈనెల 16వ తేదీ సాయంత్రం శింగరకొండ, అద్దంకిలో తెప్పోత్సవం నిర్వహించనున్నారు. ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలకు సాయంత్రం ఊరేగింపు అనంతరం తెప్పోత్సవం జరుగుతుంది. ● **మూడు పడవలను ఏకం చేసి... :** భవనాశి చెరువులోని తూటుకాడ తొలగించే పనుల్లో సిబ్బంది నిమగ్నమై ఉన్నారు. మూడు పడవల్ని ఏకం చేసి, ఉత్సవమూర్తులను అందులో ఉంచి గంట పాటు తెప్పోత్సవం చేస్తారు. ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి దేవాలయాల పాలకమండళ్ల బాధ్యులు, అధికారులు, పూజారులు ఈ ఉత్సవంలో పాల్గొననున్నారు. అలాగే ఉత్తర అద్దంకి లక్ష్మీనరసింహస్వామి, మాధవస్వామి దేవాలయాల్లోని ఉత్సవమూర్తులకు అద్దంకి ఊరచెరువులో తెప్పోత్సవం గావించనున్నారు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం సహాయ కమిషనర్ ఎం.తిమ్మా నాయుడు, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాస్, దేవాలయ ఇన్‌స్పెక్టర్ పి.శైలేంద్రకుమార్‌లు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

భవనాశి చెరువులో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న సిబ్బంది

గోదాదేవి అమ్మవారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

## వైభవంగా గోదాదేవి నీరాటోత్సవం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రముఖ శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో మంగళవారం గోదాదేవి అమ్మవారికి నీరాటోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ మధ్యరంగంలో మహిళా భక్తుల జయజయధ్వానాల మధ్య అభిషేకాలు నిర్వహించి కార్యక్రమాన్ని జరిపించారు. అధిక సంఖ్యలో మహిళలు హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో జి.శ్రీనివాసరెడ్డి, అర్చకులు అప్పనాచార్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న పొన్నూరు జడ్జి రుక్మిణి, కుటుంబ సభ్యులు

## పోలేరమ్మకు న్యాయమూర్తి పూజలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: పొన్నూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గూడూరు రుక్మిణి కుటుంబ సభ్యులతో పాటు చింతపాలెంలోని పోలేరమ్మ అమ్మవారి ఆలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా అత్త వారింటికి వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆమె మామ అరివేముల మాజీ సర్పంచి పెనుబాకల వెంకటయ్య, భర్త రామకృష్ణ (విజయవాడ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం) తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.7వేలు, తృతీయ రూ.5వేలు, నాల్గవ రూ.3వేలు చొప్పున బహుమతులు ఉంటాయన్నారు. దాత ద్వారా ఈ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కోడి పందేలు నిర్వహించడం నేరమని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం కోడి పందేల నిషేధ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి సమయంలో జిల్లాలో చట్ట విరుద్ధమైన కోడి పందేలను నిరోధించే ప్రయత్నాలను ముమ్మరం చేయాలని సూచించారు. వాటి నియంత్రణకు డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటుతోపాటు, అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, పశు వైద్యాధికారులు పారా శ్రీనివాసరావు, కె.అనిల్, భరత్ పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజాబాబు, అధికారులు

**మార్కాపురం కలెక్టర్‌కు ఆత్మీయ సత్కారం :** ఆత్రేయపురం, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామానికి చెందిన ప్రకాశం, మార్కాపురం జిల్లాల కలెక్టర్ పల్లేటి రాజాబాబు మంగళవారం స్వగ్రామం వచ్చిన సందర్భంగా ఆయనను నీటిసంఘ అధ్యక్షుడు జుజ్జవరపు హరిబాబు, గ్రామ తెదేపా అధ్యక్షుడు పవన్‌కుమార్, గూడపాటి కృష్ణ, ఇతర గ్రామపెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజాబాబు గ్రామస్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తనతో చదువుకున్న స్నేహితులను కలుసుకున్నారు.

రైతులకు సూచనలు చేస్తున్న జిల్లా ఉద్యాన అధికారి రమేష్

## సస్యరక్షణతో బత్తాయిలో అధిక దిగుబడి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: బత్తాయిలో నాణ్యమైన ఉత్పత్తి కోసం తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి ఉద్యాన శాఖాధికారి దాసు రమేష్ తెలిపారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా చెన్నరాయునిపల్లి గ్రామంలో పర్యటించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యానశాఖలో ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రాయితీలు అందించి ప్రోత్సహిస్తుందన్నారు. పలురకాల సబ్సిడీలను వివరించారు. రైతులు సమతౌల్యంగా ఎరువులు వాడాలని తెలిపారు. ఒకే మందును పదే పదే వాడకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏవో బుజ్జిబాయి, సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక ఛార్జీలు వసూలు చేస్తే బస్సులు సీజ్ చేస్తాం

రవాణాశాఖ ఇన్‌ఛార్జి అధికారి శ్రీచందన

మార్కాపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులు ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే బస్సులను సీజ్ చేస్తామని రవాణా శాఖ మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి అధికారి వై.శ్రీచందన హెచ్చరించారు. స్థానికంగా ఆమె మంగళవారం మాట్లాడుతూ.. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లో ఉన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ప్రభుత్వం నిర్దేశించిన ఛార్జీలను మాత్రమే వసూలు చేయాలన్నారు. అయిదు రోజుల పాటు ప్రత్యేకంగా అధికారులు పర్యవేక్షణ చేస్తారన్నారు. ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్ ఫార్మ్‌లను పరిశీలించనున్నట్లు తెలిపారు. ● **యజమానులతో మాట్లాడుతున్నాం:** అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత బస్సుల యజమానులతో మాట్లాడి సమన్వయం చేసుకుని, ఛార్జీలను తక్షణమే నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్ఠంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలన్నారు. ప్రయాణికులతో ఆపరేటర్లు దురుసుగా ప్రవర్తించకుండా, బస్సుని కండిషన్‌లో ఉంచుకోవాలన్నారు. అధికారుల పర్యవేక్షణ ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రయాణికులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఫోన్ నం.9281607001లో సంప్రదించాలని కోరారు.

## వచ్చే నెల 7, 8 తేదీల్లో బాలోత్సవం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకాశం బాలోత్సవం, 3వ పిల్లల పండగను ఫిబ్రవరి 7, 8 తేదీల్లో ఒంగోలులోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు బాలోత్సవం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మీనారాయణ, కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో మంగళవారం ఇందుకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. నమోదు ఫారాలను ఆన్‌లైన్ ద్వారా నింపి, ఈ నెల 28లోపు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె.శ్రీనివాసరావు, కిలారి వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్లా, జేవీవీ సీనియర్ నాయకులు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థాన దుకాణ సముదాయం సిద్ధం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: స్థానిక శివపదనంలో శ్రీశైల దేవస్థానం రూ.90 లక్షలతో చేపట్టిన దుకాణాల సముదాయ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. పెద్దదోర్నాలలోని శ్రీశైలం రహదారిలో దేవస్థాన ఉద్యోగులకు ఏర్పాటైన వసతి గృహాలు ఉన్నాయి. వాటి ముందు భాగంలోని ఖాళీ స్థలంలో కల్యాణ మండపం, దుకాణాల సముదాయాల నిర్మాణాలు చేపట్టారు. కల్యాణ మండపం పూర్తి దశలో నిలిచిపోగా.. దుకాణాల సముదాయం నిర్మాణం పూర్తయింది. రెండు అంతస్తుల్లో 16 గదులను ఏర్పాటు చేశారు. త్వరలో వాటిని ప్రారంభించనున్నారు.

## 18 నుంచి ఉపాధిహామీ చట్టం పునరుద్ధరణకు ఉద్యమం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణకు ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు ఇంటింటా ప్రచార రూపంలో ఉద్యమం చేపడుతున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్‌లో మంగళవారం ఇందుకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామీ చట్టం వల్ల గ్రామీణ కూలీలకు పని భరోసా, సమాన వేతనం, మహిళలకు గౌరవం సాధ్యమైందన్నారు. కొత్త చట్టం ద్వారా కేంద్రం వాటా తగ్గించి, రాష్ట్రాలపై భారం మోపడం కారణంగా ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని విమర్శించారు. ఉపాధి కార్డు, ఆధార్ అనుసంధానం పేరుతో కోట్లాది మంది కూలీలను పథకానికి దూరం చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఉపాధిహామీ చట్టం పునరుద్ధరణకు కూలీలు, రైతులు, యువజన సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జీవీ.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, కాలం సుబ్బారావు, బి.రఘురామ్ పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరులో నిర్లక్ష్యం తగదు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరులో నిర్లక్ష్యం తగదని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి సూచించారు. స్థానిక జిల్లా విద్యుత్తు కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి నెలాఖరులోగా ఆర్డీఎస్ఎస్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగించే ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ పలకలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసే దిశగా అందరూ పనిచేయాలని సూచించారు. అనవసరంగా విద్యుత్తు కోతలు విధించరాదన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద గుర్తించిన ప్రాంతాల్లో భూ సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణ, టీవీఎస్ఎన్.మూర్తి, ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి

## ఇంటి పన్ను వసూళ్లలో జాప్యంపై నోటీసులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహించిన 117 మంది గ్రామ కార్యదర్శులతోపాటు, ఆయా మండలాల డిప్యూటీ ఎంపీడీవోలకు సంజాయిషీ నోటీసులు జారీ చేసినట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. పాత బకాయిల వసూలుకు సంబంధించి 5 శాతం ఉన్నందున ఈ నెల 17లోపు పురోగతి లేకుంటే సదరు డిప్యూటీ ఎంపీడీవోలతోపాటు, పంచాయతీ కార్యదర్శులపైనా చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. నోటీసు అందిన మూడు రోజుల్లోపు సంజాయిషీ సమర్పించాలని పేర్కొన్నారు.

## ఇంటింటా చెత్త సేకరణపై ఐవీఆర్ఎస్ సర్వే

● 35 మంది గ్రామ కార్యదర్శులకు నోటీసులు

ఒంగోలు గ్రామీణం: జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో ఇంటింటా చెత్త సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించింది. అందులో 35 గ్రామాల్లో చెత్త సేకరణ సంబంధించి 10 శాతం కంటే తక్కువ పురోగతి ఉంది. ఈ మేరకు ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన 35 మంది కార్యదర్శులకు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు సంజాయిషీ నోటీసులు జారీ చేశారు. అందుకు మూడు రోజుల్లోపు సంజాయిషీ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.

**ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)**

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 159, రిటైల్ లైవ్ - 186, చికెన్ విత్ స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్- 307

సందడి చేస్తున్న సునామీ సుధాకర్, గడ్డం నవీన్

## అలరించిన జబర్దస్త్ కామెడీ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా యర్రగొండపాలెంలో తెదేపా ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి జబర్దస్త్ నటులతో కామెడీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈటీవీలో వచ్చే జబర్దస్త్ కామెడీ నటులైన సునామీ సుధాకర్, గడ్డం నవీన్, వినోదిని, నెమలిరాజులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనేక మంది ప్రేక్షకులు హాజరైన ఈ కార్యక్రమంలో హాస్యం పండించారు. ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమాన్ని తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ముందుగా ప్రారంభించి తిలకించారు. ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు చీదెళ్లనాగేశ్వరరావు, అచ్యుతరావుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడిపై వేటు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని యాదవ మున్సిపల్ స్కూలులో పనిచేస్తున్న శ్రీనివాసరావు అనే సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుడు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నందున డీఈవో సీవీ రేణుక సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. అతడిపై అందిన ఫిర్యాదు మేరకు ఒంగోలు ఎంఈవో కిషోర్‌బాబుతో విచారణ జరిపించిన అనంతరం నిజ నిర్ధారణ కావడంతో ఈ చర్యలు తీసుకున్నామని డీఈవో తెలిపారు. అక్కడ ఏకోపాధ్యాయుడిగా పని చేస్తున్నాడని, విధుల్లో కూడా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. 22 మంది విద్యార్థులు పాఠశాలకు వస్తుండగా 32 మందికి హాజరు వేస్తున్నాడని ఆమె తెలిపారు.

## విధుల నుంచి ఉపాధిహామీ సిబ్బంది తొలగింపు

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: మండలంలోని పాత అన్నసముద్రం పంచాయతీ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి పనుల్లో పలు అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు విచారణ జరిపించారు. జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించారు. పనుల్లో వ్యత్యాసం భారీగా ఉన్నట్లు, పనులు చేయకుండానే బిల్లులు మంజూరు చేసినట్లు గుర్తించారు. ఆ మేరకు విచారణ అధికారులు, ఉన్నతాధికారులకు నివేదికలు అందించారు. ఈ నేపథ్యంలో నలుగురు ఉపాధిహామీ సిబ్బందిని తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తున్నట్లు డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసీ పెద్దయ్య, కంప్యూటర్ ఆపరేటర్ కరుణాకర్, టీఏ పోలయ్య, క్షేత్రసహాయకుడు వెంకటనారాయణను విధుల నుంచి తాత్కాలికంగా తొలగించినట్లు అందులో పేర్కొన్నారు.

## ఎయిడెడ్ టీచర్లకు గ్రాట్యుటీ విడుదల చేయాలి

ఒంగోలు నగరం: ఉద్యోగ విరమణ చేసిన ఎయిడెడ్ టీచర్లకు గ్రాట్యుటీ విడుదల చేయాలని ఎయిడెడ్ ఉపాధ్యాయ సంఘం టీచర్స్ గిల్డ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్రావు, ప్రభాకరరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. డీఏ బకాయిలు, సరండర్ లీవు చెల్లించాలని కోరారు.

## గాలిపటం దారం గొంతుకు చుట్టుకుని తీవ్ర గాయాలు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గాలి పటాలకు ఉపయోగించే నైలాన్ దారం గొంతుకు చుట్టుకొని పోస్టుమేన్‌కు తీవ్ర గాయమైన సంఘటన సింగరాయకొండలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబం కథనం మేరకు.. సంక్రాంతి పండగను పురస్కరించుకుని గ్రామంలో గత పది రోజులుగా పిల్లలు, యువత గాలిపటాలు ఎగరేస్తూ సందడి చేస్తున్నారు. స్థానిక డ్రైవర్‌పేట సమీపంలో ఓ వేప చెట్టులో గాలిపటం ఇర్కుపోయింది. దానికి సంబంధించిన నైలాన్ దారం వేలాడుతోంది. ఈ క్రమంలో ఉత్తరాలను బట్వాడా చేసేందుకు పోస్టుమేన్ గోపీ మంగళవారం ద్విచక్ర వాహనంపై అటుగా వెళుతుండగా.. గాలికి దారం ఒక్కసారిగా అతడి గొంతుకు చుట్టుకోవడంతో తీవ్ర గాయమైంది. చికిత్స నిమిత్తం అతడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాపాయం తప్పిందని బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

గోపీకి చికిత్స అందిస్తున్న డా.ఆయేషా

## మద్యం మత్తులో బలవంతంగా తాళికట్టి..

కంభం, న్యూస్‌టుడే : మద్యం మత్తులో ఓ మహిళకు బలవంతంగా తాళి కట్టిన వ్యక్తిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని రామాలయం ప్రాంతంలో నివాసముంటున్న అవ్వారి మురళి వివాహితుడు. అతనికి భార్య, పిల్లలున్నారు. పట్టణానికి చెందిన ఓ వివాహిత విడాకులు తీసుకుని బిడ్డతో పాటు స్థానికంగా తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఆమెపై మురళి కన్నేశాడు. సోమవారం ఆమె ఓ ఇంట్లో పనిచేస్తుండగా బలవంతంగా తాళి కట్టాడు. మద్యం మత్తులో ఉన్న ఆ వ్యక్తిని ఆమె ప్రతిఘటించి తీవ్రంగా గాయపడింది. బాధితురాలి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం మండలం ముడివేముల సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం ఉదయాన్నే జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. బంధువులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని డీవీఎన్ కాలనీకి చెందిన నల్లబోతుల సత్యనారాయణ, రంగమ్మ ఇద్దరూ ఆటోలో గ్రామాలు తిరుగుతూ కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. కూరగాయలు తెచ్చుకునేందుకు ఉదయాన్నే తమ ఆటోలో వినుకొండ బయలుదేరారు. ఈ క్రమంలో ముడివేముల సమీపంలోకి రాగానే వినుకొండ నుంచి కర్నూలు వెళ్తున్న బొలెరో వాహనం వీరి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో బోల్తా పడగా.. బొలెరో వాహనం పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో దంపతులిద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హైవే అంబులెన్స్ సహాయంతో వినుకొండ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ప్రమాదంలో బోల్తాపడిన ఆటో

## ట్రాక్టర్ ఢీకొని రెండేళ్ల చిన్నారి మృతి

టంగుటూరు, న్యూస్‌టుడే: ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిని ట్రాక్టర్ ఢీకొట్టడంతో మృతిచెందిన సంఘటన టంగుటూరు మండలం మర్లపాడు గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన నేలపాటి సౌమ్య(2) అనే చిన్నారి ఇంటి ముందు రోడ్డుపై ఆడుకుంటోంది. ఆ సమయంలో పొలం పనులకు వెళ్లి వస్తున్న ట్రాక్టర్.. ఆమెను ఢీకొట్టడంతో తలకు గాయమైంది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఒంగోలు రిమ్స్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. ట్రాక్టర్ డ్రైవర్ వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు. చిన్నారి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## చేపల చెరువులో వృద్ధుడి గల్లంతు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: రేగులచెలక చెరువులో చేపలకు మేత వేస్తూ..ఓ వృద్ధుడు గల్లంతైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర నాయక్ తెలిపిన వివరాల మేరకు..రేగులచెలక చెరువులో తెనాలి ప్రాంతానికి చెందిన వారు చేప పిల్లలు పెంచుతున్నారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం కూచిపూడికి చెందిన కనుమళ్ల ప్రకాశరావు (60) కూలీగా పనిచేస్తున్నారు. ఆయన సోమవారం చెరువులో చేపలకు మేత వేసేందుకు బోటులో వెళ్లారు. మేత వేస్తున్న సమయంలో పడవకు రంధ్రం పడి మునిగి గల్లంతయ్యారు. మంగళవారం ఉదయం చెరువు కట్టపై చెప్పులు, చరవాణి ఉండడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై వెంకటేశ్వర నాయక్ రేగులచెలక చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు.

## కారు ఢీకొని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి దుర్మరణం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కారు ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన 16వ నంబరు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. సింగరాయకొండ ఈద్గామిట్టకు చెందిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి **సయ్యద్ సలీంఅబ్దుల్** రెండ్రోజుల కిందట కడప జిల్లా బద్వేల్‌లో బంధువుల ఇంట జరిగిన శుభకార్యానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో కనుమళ్ల రన్వే ప్రాంతంలో బస్సు దిగిన అతడు. . ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా.. నెల్లూరు వైపు వెళుతున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సలీంఅబ్దుల్‌కు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. సమాచారం అందుకున్న హైవే సిబ్బంది అంబులెన్సులో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన కారు చోదకుడు సన్నరెడ్డి వేణుగోపాల్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు. * సింగరాయకొండలో ఆర్టీసీ బస్టాండ్ ఉన్నా.. రాత్రి సమయంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు బైపాస్ మీదుగా వెళ్తున్న కారణంగా ప్రయాణికులు కనుమళ్ల రన్వే వద్ద దిగాల్సి వస్తోందని, ఈ క్రమంలో రోడ్డు దాటుతూ అనేక ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

SBI Colony Kurnoolroad Ongole EASTfacing 364Sq yards site for immediate Sale @RS 90000Sq yard No brokers ✆8328505374

FLAT FOR SALE

ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో ఆనంద్ విహార్ వెంచర్స్‌లో ఓపెన్ సైట్‌తో పాటు 3BHK ఇండివిడ్యువల్ హౌస్ కేవలం 60 లక్షలు మాత్రమే. ✆ 6303004748

PLOT FOR SALE

ఒంగోలు-గుంటూరు హైవే కొప్పోలు సెంటర్ దగ్గర మావెంచర్‌లో ప్లాట్: 6,25,000/- వెంచర్‌చుట్టూ కాంపౌండ్ వాల్‌కరెంటు సదుపాయం కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్.9959862819

VJA బందర్ హైవే, ORR, పోర్టు దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ప్లాట్స్ & 195గ|| 2BHK 67L నుండి సేల్. ✆ 95427 56666

అమరావతి రాజధానిలో 12సె, సె. 2 L 24 L కూలింగ్ పోతే 150గ||, పోకపోతే CRDAనాన్స్‌తో 250 గ||, 4 LK కమిషన్ ఎ. 32 L. 9490449486.

TO LET

COMMERCIAL

ఒంగోలు సౌత్‌బైపాస్ రోడ్ అన్నాబత్తిన రిల యన్స్‌మార్ట్+ SBI పున్న) కాంప్లెక్స్‌లో 3rd ఫ్లోర్(10000SFT) గలది బ్యాంక్, జిమ్, రెస్టారెంట్, హోటల్స్, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 98660 73868, 81421 46612.

JOBS

ఒంగోలులో రియల్ ఎస్టేట్ అప్రూవల్ వెంచర్‌లో మార్కెటింగ్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్లతోపాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్ 98660 94114.

HOSPITALITY

గుజరాత్ బరోడా సిటీలో ఆంధ్ర హోటల్ కొరకు ఆంధ్ర టిఫిన్స్ & మీల్స్ వంట అనుభవం ఉన్న కుక్ కావలెను. ఫోన్: 07069101665

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటన కర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

# కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

## స్వదేశీ వస్తు వినియోగంతో అభివృద్ధి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తు వినియోగంతో దేశం ప్రగతి బాటలో పయనిస్తుందని భాజపా రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం సీఎస్.పురంలో ఇంటింటా స్వదేశీ కార్యక్రమంపై ఆ పార్టీ నాయకులు కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. స్వదేశీ అనేది వస్తువుల ఎంపిక కాదని అది దేశ ఆర్థిక స్వావలంబనకు, భారతీయ కార్మికుల గౌరవానికి, మన సంస్కృతి పరిరక్షణకు పునాది వంటిదని చెప్పారు. కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ భాజపా కన్వీనర్ కేవీ రమణయ్య, మండల అధ్యక్షుడు పి. రామకృష్ణ, నాయకులు ఎన్. శ్రీనివాస్‌రెడ్డి, ఐవీ సత్యం తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలందించి ప్రచారం నిర్వహిస్తున్న భాజపా నాయకులు

## బత్తాయి తోటల్లో పోషణ ముఖ్యం

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బత్తాయి సాగుకు రంగాపూర్ నిమ్మ మీద అంటుకట్టిన మొక్కలను మాత్రమే వాడుకోవాలని ఎన్ఎస్ ఉద్యాన కళాశాల ప్రిన్సిపల్ ఆర్‌వీఎస్‌కే రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పందిళ్లపల్లిలో బత్తాయి సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ విధానాలపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బత్తాయి తోటలకు పోషణ చాలా ముఖ్యమైన అంశమని, లేకుంటే ఎండుపుల్ల సమస్య ఎదురవుతుందన్నారు. పోషణకు నత్రజని, పొటాష్, జింక్, మాంగనీస్, మెగ్నీషియం, బోరన్ వంటి పోషకాలు అవసరమన్నారు. చెట్ల మధ్య ఖాళీ స్థలంలో అంతర పంటగా పెసలు, వేరుసెనగ, మినుము లాంటి పప్పు ధాన్యాలను లాభసాటిగా పండించుకోచ్చని సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారిణి శ్వేత, ఎంపీఈవో రసూల్, రైతులు పాల్గొన్నారు.

పందిళ్లపల్లిలో బత్తాయి రైతులకు సూచనలిస్తున్న ఎన్ఎస్ ఉద్యాన కళాశాల ప్రిన్సిపల్ ఆర్‌వీఎస్‌కే రెడ్డి

**అర్ధవీడు:** బత్తాయిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎన్ఎస్ ఉద్యాన కళాశాల ప్రిన్సిపల్ ఆర్‌వీఎస్‌కే రెడ్డి సూచించారు. అయ్యవారిపల్లి పంచాయతీలోని కొత్తూరులోని బత్తాయి తోటలను మంగళవారం పరిశీలించి సూచనలిచ్చారు. బత్తాయిలో అంతర పంటలు సాగు చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందన్నారు. తెగుళ్లను మొదటి దశలోనే నివారించుకోవడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారిణి శ్వేత, మండల ఉద్యాన సిబ్బంది రంగనాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పండుగ వేళ పుష్ప విలాపం

◗ ధరల్లేక రైతులు, వ్యాపారుల విలవిల

న్యూస్‌టుడే, కనిగిరి

పర్వదినాల వేళ పూల వ్యాపారం జోరుగా సాగుతుంది. అందులోనూ సంక్రాంతి కోసం వ్యాపారులు కోటి ఆశలతో ఎదురు చూస్తుంటారు. అయితే ఈ ఏడాది దిగుబడులు బ్రహ్మాండంగా ఉన్నా కొనుగోళ్లు లేకపోవడంతో రైతులతో పాటు వ్యాపారులు డీలా పడ్డారు.

కనిగిరి ప్రాంతంలో పూల వ్యాపారం పెద్దఎత్తున సాగుతుంటుంది. అయితే ఈ ఏడాది సంక్రాంతి పండుగ సమయంలో పూల రేట్లు నాలుగోవంతుకు పడిపోవడంతో రైతన్నలు కుంగిపోతున్నారు. వాస్తవంగా ఈ సీజన్‌లో కిలో బంతి పూలు రూ.80 పలకాల్సి ఉండగా, రూ.30కు పడిపోయింది. అదే విధంగా చామంతి కిలో రూ. 500కు గానూ రూ.200, కాగడాలు రూ. వెయ్యి ధర ఉండాల్సి ఉండగా రూ.400కి పతనమవ్వడంతో అన్నదాతలు, వ్యాపారులకు దిక్కుతోచడం లేదు. దిగుబడి అధికంగా రావడం, ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు రాకపోవడంతో గిరాకీ లేదని వ్యాపారులంటున్నారు. రూ.200 పలకాల్సిన పూల దండకు రూ. 80 ఇచ్చేవారే కరవయ్యారు.

కొనుగోళ్లు లేక రోడ్లపై పడేసిన బంతిపూలు

మార్కాపురం జిల్లాలో 120 వరకు పూల దుకాణాలున్నాయి. వాటిపై వ్యాపారులతో పాటు మరో ఆరొందల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. పూల వ్యాపారులు బెంగళూరు, హైదరాబాద్, చిక్‌బళ్లాపూర్ తదితర ప్రాంతాల నుంచి బంతి, మల్లె, గులాబీ, లిల్లీ, చామంతి 15 రకాల పూలను సుమారు నాలుగైదు క్వింటాళ్లు దిగుమతి చేసుకుంటారు. ఇక కనకాంబరాలు, బంతిపూలు, చామంతులు ఉమ్మడి ప్రకాశంలోని కనిగిరి, మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కొండపి, దర్శి తదితర ప్రాంతాల్లో సాగు చేశారు. ఈ సారి దిగుబడి అధికంగా రావడంతో గిరాకీ తగ్గి ధరలు గణనీయంగా పడిపోయాయి. అయ్యప్ప మాలలు ధరించిన వారు సైతం శబరిమలకు తరలి వెళ్లారని, దీంతో ఉన్న కొద్దిపాటి వ్యాపారం కూడా మందగించిందని వారంటున్నారు. సంక్రాంతి సీజన్‌లో మంచి ఆదాయం పొందవచ్చనుకునే సమయంలో రేట్లు లేక తీవ్ర నష్టాల పాలయ్యామని రైతులు, వ్యాపారులంటున్నారు. బంతి, ఇతర పూలు అమ్ముడుకాక కొందరు వ్యాపారులు రోడ్ల వెంబడి పారబోస్తున్నారు. సీజన్‌లో ఒక్కో రోజు రూ.10 వేలకు పైగా వ్యాపారం జరిగేదని, నేడు రూ. 2 వేలు కూడా జరగడం లేదని కనిగిరికి చెందిన పూల వ్యాపారి నాగభూషణం ఆవేదన వ్యక్తం చేశారు.

కనిగిరిలో కొనుగోలుదారులు లేక వెలవెల

## గ్రామాల్లో వైద్య శిబిరాలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: హాజీపురం, హనుమంతాపురం గ్రామాల్లోని పీహెచ్‌సీ ఉపకేంద్రాల్లో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్యాధికారులు సందీప్, భార్గవి ఆధ్వర్యంలో 52 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి రోగులకు సూచనలిచ్చారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. క్లోరినేషన్ చేసిన నీటిని వాడుకోవాలని ఆరోగ్య, ఆశ కార్యకర్తలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బొలేరో వాహనం బైక్‌ను ఢీకొన్న దృశ్యం

## మినీవ్యాను ఢీకొని తీవ్రగాయాలు

పామూరు, న్యూస్‌టుడే : తిరగలదిన్నె సమీపంలో ద్విచక్ర వాహనాన్ని మినీ వ్యాను ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు తిరగలదిన్నెకు చెందిన దుద్దేల హరికృష్ణ తిమ్మారెడ్డిపల్లిలో నిత్యావసర సరకులు తీసుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరారు. మార్గంమధ్యలో బొలేరో వాహనం ఢీకొనడంతో దుద్దేల హరికృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు పంపించారు. స్థానిక పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి విచారణ చేస్తున్నారు.

## ఇంట్లో నగదు చోరీ

పామూరు, న్యూస్‌టుడే : పామూరు తూర్పు వీధిలోని పోలేరమ్మ ఆలయ సమీపంలోని ఓ నివాస గృహంలో సోమవారం రాత్రి రూ.1.60 లక్షల నగదు చోరీకి గురైనట్లు బాధితుడు గాజులపల్లి శ్రీకాంత్ తెలిపారు. దీనిపై ఎస్సైని వివరణ కోరగా ఘటనపై విచారణ చేస్తున్నట్లు చెప్పారు.

## జూద శిబిరంపై దాడి

బేస్తవారపేట, న్యూస్‌టుడే: పూసలపాడు సమీపంలోని పొలాల్లో జూద శిబిరం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో మంగళవారం రాత్రి సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ దాడిలో అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.6,590 నగదుతో పాటు 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

## శిథిల వైద్యశాలతో బిక్కుబిక్కు

పిటికాయగుళ్లలో ఏళ్ల క్రితం నిర్మించిన గ్రామీణ పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో సిబ్బందితో పాటు వైద్యం నిమిత్తం పశువులను వెంటబెట్టుకుని వైద్యశాలకు వచ్చే పోషకులు సైతం అనేక అవస్థలు పడుతున్నారు. భవనం ఏ క్షణాన కూలుతుందో తెలియక సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. అక్కడ ఉన్న రెండు గదులు చిన్నపాటి వర్షానికే నీళ్లు లీకవుతున్నాయి. దీంతో గదుల్లోని పలు ముఖ్యమైన దస్త్రాలు, మందులు పూర్తిగా తడిసి ముద్దయిపోతున్నాయి. వివిధ పరికరాలు తుప్పుపట్టిపోతున్నాయి. పశువుల బోను సైతం విరిగిపోవడంతో నిరుపయోగంగా మారింది.

- న్యూస్‌టుడే, బేస్తవారపేట

## మళ్లీ టిడ్కో ఇళ్ల జోరు

కనిగిరి మున్సిపాలిటీ సమీపంలోని చాకిరాల వద్ద నిలిచిపోయిన టిడ్కో గృహాల నిర్మాణం జోరందుకుంది. గత తెదేపా ప్రభుత్వం హయాంలో 19 బ్లాకుల్లో 912 ఇళ్లు రూ.63 కోట్లతో 60 శాతం పనులు పూర్తి చేశారు. మూడు బ్లాకుల్లో 90 శాతం పూర్తయింది. తదనంతరం వైకాపా ప్రభుత్వం రావడంతో పనులన్నీ మూలనపడ్డాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు వేగవంతమయ్యాయి. - కనిగిరి, న్యూస్‌టుడే

## మురికికూపంలా వైద్యశాల ప్రాంగణం

కనిగిరిలోని సామాజిక వైద్యశాల ప్రాంగణంలోని డయాలసిస్ సెంటర్ ప్రాంతం మురికికూపంలా దర్శనమిస్తోంది. అక్కడి ఆర్వో ప్లాంట్ నీటిని బయటకు పంపకుండా కేంద్రం సమీపంలోని ఓ మూలకు వదలడంతో నెలల తరబడి నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. వైద్యాధికారులు స్పందించాలని రోగులు కోరుతున్నారు.

- కనిగిరి, న్యూస్‌టుడే

## ఏళ్లుగా..కంపచెట్ల నడుమ

గత తెదేపా ప్రభుత్వ హయాంలో మండల కార్యాలయాల సముదాయంలో సుమారు రూ.20 లక్షలతో బీసీ భవన నిర్మాణం చేపట్టారు. తదనంతరం వచ్చిన వైకాపా పాలకులు పట్టించుకోకపోవడంతో నిర్మాణం నిలిచిపోయి కంపచెట్ల మధ్య ఇలా ఉంది.

-అర్ధవీడు, న్యూస్‌టుడే:

మాట్లాడుతున్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు

## బ్లడ్ గ్రూపుపై అవగాహన తప్పనిసరి

కంభం, న్యూస్‌టుడే : వాహనచోదకులకు తమ బ్లడ్ గ్రూపుపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని మార్కాపురం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు అన్నారు. స్థానిక ఆల్ఫా ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఆటో, లారీ డ్రైవర్లు, క్లీనర్లకు వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు వారి రక్తం గ్రూపు తెలుసుకొని బ్లడ్ ఎక్కించడం ఆలస్యమవుతుందన్నారు. బ్లడ్ గ్రూపు తెలిసి ఉంటే వెంటనే ఆ రక్తం ఎక్కించి ప్రాణాలు కాపాడవచ్చని చెప్పారు. రక్తపోటు, మధుమేహం, సాధారణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎస్సై శివ కృష్ణారెడ్డి, వైద్యులు వెంకటేశ్వరనాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు ఏర్పాటుకు డిమాండ్

కంభం, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక సహాయ కార్మిక అధికారి కార్యాలయం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఆ సంఘం నాయకుడు అన్వర్, నాసర్‌వలీ మాట్లాడుతూ ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. సహాయ కార్మిక అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శ్రీను, రెహమాన్, కృష్ణారెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సహాయ కార్మికశాఖ అధికారి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

## ఉద్యోగులు వేధిస్తున్నారని ఆవేదన

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి డయాలసిస్ సెంటర్‌లోని కొందరు ఉద్యోగులు వేధిస్తున్నారని అక్కడ నర్సుగా విధులు నిర్వహిస్తున్న బి.విజయదుర్గ ఆరోపించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ..తాము చెప్పిన విధంగా నడుచుకోకుంటే బదిలీ చేయిస్తామని బెదిరిస్తున్నారన్నారు. కేంద్రంలోని విలువైన మందులు బయట విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటున్నారని ఆరోపించారు. కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

## జరిమానా ఆపించి..శిరస్త్రాణం కొనిపించి..

కంభం, న్యూస్‌టుడే : ద్విచక్రవాహనదారులు తప్పక శిరస్త్రాణం ధరించాలని సీఐ మల్లికార్జున అన్నారు. స్థానిక వై జంక్షన్ ప్రాంతంలో మంగళవారం ద్విచక్రవాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. శిరస్త్రాణం లేని సుమారు 15 మందికి జరిమానాలు విధించకుండా, ఆ డబ్బుతో వారి చేత శిరస్త్రాణాలు కొనిపించడంతో వారంతా ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ మల్లికార్జున

ప్రచార పత్రికను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

## పీడీ యాక్టు రద్దు చేయాలి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకులపై పీడీ యాక్టు చట్టాలను ప్రభుత్వం రద్దు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు వి.బాలకోటయ్య డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం గిద్దలూరులో ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ రైతు సంఘం నాయకుడు అప్పలనాయుడుపై పెట్టిన పీడీ యాక్టు కేసును ఎత్తివేయాలని కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పాత విధానంలో కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా ప్రచారపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు టి.ఆవులయ్య, కె.మహేశ్వరరావు, డి.శ్రీను, మూర్తి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇటు ఆటలు..అటు రంగవల్లులు

❖ గ్రామాల్లో సంక్రాంతి సందడి

కంభం, న్యూస్‌టుడే : పల్లెల్లో సంక్రాంతి సందడి మొదలైంది. పట్టణంలోని ఎల్‌బీఎస్ నగర్‌లో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జి.రాజ్యలక్ష్మి, ప్రియాంక, సుబ్బలక్ష్మి మొదటి మూడు బహుమతులు సాధించగా, కత్తి నాగేశ్వరరావు దంపతులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పిచ్చిరెడ్డి, అనిల్‌కుమార్, ఆంజనేయులు, శివపార్వతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

**కొమరోలు గ్రామీణం:** పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. నరసింహునిపల్లెలో చిన్నారులకు వేషధారణ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వసంత కుమారి, కార్యకర్తలు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

**హనుమంతునిపాడు:** హెచ్‌ఎంపాడులో మంగళవారం సీతారాముల దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించారు. తాడాట, కుర్చీలాట, పోటీలు నిర్వహించారు. పలు గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించి బహుమతులు అందజేశారు. తెదేపా నాయకులు ఎస్.తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వీరనారాయణరెడ్డి, పోలిరెడ్డి, ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

కంభం : ముగ్గులు వేస్తున్న మహిళలు

నరసింహునిపల్లెలో చిన్నారుల వేషధారణ

హెచ్‌ఎంపాడు : ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళలు

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

**అర్ధవీడు, న్యూస్‌టుడే:**

?: అయ్యవారిపల్లి పంచాయతీలోని చిలకానగర్ కాలనీలో అంతర్గత రహదారుల పక్కన కంపచెట్ల పెరిగి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి. –పుల్లయ్య, చిలకనగర్.

✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – కాశింపీరా, ఎంపీడీవో, అర్ధవీడు.

**అర్ధవీడు, న్యూస్‌టుడే:**

?: బొమ్మిలింగం చెంచుకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ నానా అవస్థలు పడుతున్నాం. – నాగయ్య, బొమ్మిలింగం

✓: సిబ్బందికి తెలియజేసి..వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. – నరేష్, పంచాయతీ కార్యదర్శి, వెలగలపాయ

# తిరుమలనాథా..నమో నమః

◗ నేటి నుంచి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం :

భక్తుల కోర్కెలు తీర్చే స్వామిగా కోనపల్లి తిరుమలనాథస్వామి ప్రసిద్ధి కెక్కారు. లింగాకారంలో కొలువై ఉండడం ఇక్కడి ప్రత్యేకత. సంక్రాంతి పండగను పురస్కరించుకొని స్వామివారికి నాలుగు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో స్థిరపడిన గ్రామస్థులు పండగకు సొంతూరికి వచ్చి ఆనందోత్సాహాలతో ఉత్సవాల్లో జరుపుకుంటారు. స్వామివారు ఇక్కడ స్వయంభుగా వెలిశారని ప్రతీతి. జనమేజయ మహారాజు కాలం నుంచి స్వామికి పూజలు జరుగుతున్నట్లు భక్తులు చెబుతున్నారు. బ్రిటిష్ కాలంలో కనిగిరి ప్రాంతానికి చెందిన వ్యక్తి కర్నూలు తహసీల్దారుగా విధులు నిర్వహించేవారు. తన కోరిక నెరవేరడంతో ఆయన ఆలయాన్ని నిర్మించారు.

కోనపల్లిలోని ఆలయం

స్వామివారి మూలవిరాట్టు (అంతరచిత్రం)

### లింగాకారంలో స్వామివారు..

విష్ణుమూర్తి అంశ అయిన తిరుమలనాథస్వామి లింగాకారంలో ఉండడం ప్రత్యేకత. స్వామివారికి పూజలు వైష్ణవ సంప్రదాయం ప్రకారం నిర్వహిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఆయన ప్రసిద్ధికెక్కడంతో ఆలయాన్ని భక్తులు, గ్రామస్థులు అభివృద్ధి చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలు, పలు ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామస్థులు, వారి బంధువులు బ్రహ్మోత్సవాలకు ఇక్కడికి వచ్చి స్వామిని దర్శించుకుంటారు. కోనపల్లి, సింగసానిపల్లి గ్రామాల్లో చాలా మంది తిరుమలనాథుడు, తిరుమలయ్య, తిరమలమ్మ, తిరుమల వంటి పేర్లే పెట్టుకోవడం ఎన్నో ఏళ్లుగా వస్తోంది.

### వైభవంగా గ్రామోత్సవం

ఈ నెల 14 నుంచి 18 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. 14న అశ్వవాహనం, 15న గజ, గరుడ 16న శేష, అశ్వవాహనంపై పార్వేట, 17న పూల ఇంద్ర రథం, సాయంత్రం రథోత్సవం 18న వసంతోత్సవం నిర్వహిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

## చెలరేగిన మార్కాపురం జట్టు

కంభం, న్యూస్‌టుడే : ఎన్‌టీఆర్ మెమోరియల్ జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం ఉదయం జరిగిన మొదటి మ్యాచ్‌లో ఆర్‌సీసీ నంద్యాల జట్టు 165 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన గుంటూరు బ్లూస్ టీం 90 పరుగులకు ఆలౌట్ అయ్యింది. విజేత జట్టు సభ్యుడు జయవర్దన్ 28 బంతుల్లో 48 పరుగులతో పాటు బౌలింగ్‌లో ఓ వికెట్ సాధించడంతో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో మార్కాపురం ఎంసీసీ జట్టు 20 ఓవర్లలో 218 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన రాచర్ల జట్టు 140 పరుగులు మాత్రమే చేసింది. మార్కాపురం జట్టు సభ్యుడు ప్రశాంత్ 53 బంతుల్లో 105 పురుగుల చేసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకుంటున్న ప్రశాంత్

## తూనికలు కొలతల అధికారుల తనిఖీలు

కంభం, న్యూస్‌టుడే : పట్టణంలోని పలు దుకాణాలతో పాటు తర్లుపాడు, మార్కాపురంలో మంగళవారం తూనికలు, కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించారు. అధిక ధరలకు విక్రయిస్తున్న, సామగ్రి ప్యాకింగ్‌పై డిక్లరేషన్ లేని వస్తువులు అమ్ముతున్న 10 షాపులపై కేసులు నమోదు చేసినట్లు ఆ శాఖ అధికారి మోహిసిన్ తెలిపారు. రూ. 45 వేల అపరాధ రుసుం వసూలు చేసినట్లు చెప్పారు. తనిఖీల సమాచారం తెలియడంతో పట్టణంలోని పలు షాపులు మూసివేయడంతో కొనుగోలుదారులు ఇబ్బందులు పడ్డారు. కార్యక్రమంలో ఆ శాఖ సహాయకులు కోటిరెడ్డి, నారాయణ, కాశీరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న అధికారులు

(c) eenadu

## అనధికార మందులతో కత్తెర పురుగు తీవ్రత

తర్లుపాడు, న్యూస్‌టుడే: మొక్కజొన్న రైతులు అనధికార ప్రైవేటు కంపెనీల మాటలు నమ్మి గ్రోత్ ప్రమోటర్లనైన బయో మందులను విరివిగా వాడటంతో కత్తెర పురుగు ఉధృతి పెరుగుతుందని ఏవో జ్యోత్స్న దేవి తెలిపారు. మండలంలోని తేళ్లకుడిపి, బుడ్డపల్లె గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. అందులో భాగంగా ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేసిన మొక్క జొన్న పంటను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీలో సాగు చేసిన ప్రతి పంటను రైతులు ఈ క్రాప్ నమోదు తప్పక చేయించుకోవాలన్నారు. 40 రోజులు పూర్తి చేసుకున్న మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు మొదట్లో కార్బోఫ్యురాన్ 3జీ గుళికలను వేయాలన్నారు. కార్యక్రమంలో వీఏఏ మల్లికార్జున, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం

•మార్కాపురం • యర్రగొండపాలెం

## కలెక్టర్‌ను కలిసిన కమిషనరు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి నగర పంచాయతీ కమిషనరు ఎ.మారుతీరావు మంగళవారం మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబును కలిశారు. కమిషనరుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మర్యాదపూర్వకంగా ఉన్నతాధికారులను కలిసినట్లు చెప్పారు. నగర పంచాయతీని అన్నివిధాలా అభివృద్ధి పథంలో నడిపించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారని కమిషనరు తెలిపారు.

కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న కమిషనరు మారుతీరావు

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎరిక్షన్‌బాబు

## సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని నర్సాయపాలెం గ్రామంలో మంగళవారం పల్లె పండగ సందర్భంగా తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డు పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వెంగళరెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

* పుల్లలచెరువు (యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: పల్లెపండగ 2.0తో పల్లెల్లో ముందుగానే సంక్రాంతి పండగ వచ్చిందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. పిడికిటి వారి పల్లెలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రెండో విడత పల్లె పండుగలో నియోజకవర్గానికి రూ..5కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పోట్ల గోవిందు, శనగ నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండగొచ్చింది.. సందడి తెచ్చింది

❖ స్వగ్రామాలకు తరలివస్తున్న ప్రజలు
❖ రద్దీగా మారిన ఆర్టీసీ బస్టాండ్లు

పెద్దదోర్నాల: చిన్నారుల తలపై భోగి పండ్లు పోస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

బ్రహ్మణపల్లి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి వేడుక

న్యూస్‌టుడే, పొదిలి: సంక్రాంతి పండుగ అంటేనే... పల్లె కళకళలాడిపోతుంది. దూరప్రాంతాల నుంచి వచ్చే కుటుంబ సభ్యులు, బంధువులు, చుట్టుపక్కాలతో వాతావరణం సందడిగా మారిపోతుంది. ప్రస్తుతం మార్కాపురం, వై.పాలెం డివిజన్లలో ఎటు చూసినా ఇలాంటి పరిస్థితే నెలకొంది. ❖ స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్లు, రహదారులు రద్దీగా మారుతున్నాయి. ❖ మార్కాపురం పట్టణం: పట్టణంలోని ప్రముఖ శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. భోగి, సంక్రాంతి పండుగను ప్రతిబింబించే విధంగా ముగ్గులను వేసి మహిళలు తమలోని ప్రతిభను చాటారు.

❖ త్రిపురాంతకం (గ్రామీణం): త్రిపురాంతకం బ్రహ్మణపల్లి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సంక్రాంతి వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. కార్యకర్త లక్ష్మీదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రంగు రంగుల ముగ్గులు వేశారు. ఐసీడీఎస్ అధికారులు భోగి పండ్లు పోశారు. ఎంపీడీవో రాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ❖ పెద్దదోర్నాల: జమ్మిదోర్నాల అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త నాగేంద్ర ఆధ్వర్యంలో భోగి కార్యక్రమం ఘనంగా జరిగింది. చిన్నారులు నూతన వస్త్రాలు ధరించారు. ❖ యర్రగొండపాలెం పట్టణం: పట్టణంలో అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీడీపీఓ హేమలత బాస్కర్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పొదిలి బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

పొదిలి నిర్మల కాన్వెంట్‌లో ముందస్తు సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు, హెడ్ సిస్టర్ రాణి, ఉపాధ్యాయులు

మార్కాపురం పట్టణం: చెన్నకేశవ ఆలయంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

వై.పాలెం పట్టణం: అంగన్‌వాడీ కేంద్రంలో ముగ్గుల చెంత చిన్నారులు

వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ రాజేష్‌కుమార్

## లైసెన్సు లేకుండా రోడ్డెక్కితే జరిమానాలు

పొదిలి, న్యూస్‌టుడే: వాహనాలు నడిపే మైనర్లు లైసెన్సు లేకుండా రోడ్డెక్కితే జరిమానాలు తప్పవని పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు కూడళ్లలో వాహనాలను ఆయన తనిఖీచేశారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పలువురు చోదకులకు జరిమానాలు విధించారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలని, శిరస్త్రాణం ధరించాలని, రోడ్డుభద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు.

## పేదలకు దుస్తులు పంపిణీ

పొదిలి, న్యూస్‌టుడే: సొంత గ్రామాన్ని గుర్తుపెట్టుకొని పేదలను గుర్తించి వారికి సహాయం చేయడం అభినందనీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషన్ సభ్యురాలు స్వర్ణ గీత అన్నారు. పొదిలికి చెందిన పి.రవి ఆంజనేయులు ఒంగోలులో ఎక్సైజ్ ఎస్సై, రంగస్థల కళాకారుడుగా పనిచేస్తూ పండుగ సందర్భంగా పొదిలికి వచ్చారు. ఈ సందర్భంగా దుస్తులు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించడంతో ఆమె పాల్గొని మాట్లాడారు. రవి ఆంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు వి.సుబ్బారావు, స్థానిక రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..** (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

**కొనకనమిట్ల, న్యూస్‌టుడే:**

?:సిద్ధవరం ఎస్సీ కాలనీకి సాగర్‌నీరు సరఫరా కావడం లేదు. పైపులైన్ లోపంతో నీరు ఎగువకు రావడంలేదు. పలుమార్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోతోంది. కనీసం ఇప్పుడైనా చర్యలు తీసుకోగలరు. – తిరుపతయ్య, స్థానికుడు

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి పైపులైన్ మరమ్మతులు చేయిస్తాం. సమస్యలు పరిష్కరిస్తాం. – ఈశ్వరమ్మ, ఎంపీడీవో

**మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే:**

?: స్థానిక 7వ వార్డులోని గొర్లగడ్డలో ఉన్న అంగన్‌వాడీ పాఠశాల వద్ద మురుగు కాలువలు తీయడం లేదు. దీంతో నిత్యం తమకు దుర్గంధం తప్పడం లేదు. వెంటనే చర్యలు తీసుకోగలరు. – సాధిక్, స్థానికుడు.

✓: పరిశీలించి కాలువల్లోని మురుగు తీసేలా చర్యలు తీసుకుంటాం. – నారాయణరావు, మున్సిపల్ కమిషనర్.

**మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:**

?: పట్టణంలోని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. గోడ వెంట ఏర్పాటు చేసిన చెత్త డబ్బా నిండి రోజులు గడుస్తున్నా అక్కడి నుంచి తీయకపోవడంతో దుర్వాసన వస్తోంది. ఈ విషయంలో అధికారులు చొరవ చూపాలి. చెత్తను శుభ్రం చేయాలి.
– ఎస్.వెంకటేశ్వర్లు, పట్టణవాసి

✓: సమస్యను పరిశీలించేందుకు వెంటనే పారిశుద్ధ్య కార్మికులను అక్కడకు పంపించి చెత్తను తొలగిస్తాం. ఇతర సమస్యలేమైనా ఉంటే వాటినీ పరిష్కరిస్తాం. – డీవీఎస్. నారాయణరావు, మున్సిపల్ కమిషనర్

## ఉచిత గ్యాస్ కనెక్షన్ల మంజూరు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దబొమ్మలాపురంలో పీఎం ఉజ్వల యోజన పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు మంగళవారం ఉచిత గ్యాస్ కనెక్షన్లు కూటమి నాయకులు అందించారు. మణికంఠ భారత్ గ్యాస్ నిర్వాహకుడు రావికింది లక్ష్మీనరసింహారావు, భాజపా మండల మాజీ అధ్యక్షుడు సురవరం వీరారెడ్డి, తెదేపా నాయకులు అమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్ అందిస్తున్న కూటమి నాయకులు

## పంచాయతీల పరిశుభ్రతకు ప్రాధాన్యం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పండగవేళ గ్రామాల పరిశుభ్రతపై సిబ్బంది అధిక ప్రాధాన్యం చేపట్టాలని మార్కాపురం మండల అభివృద్ధి అధికారి ఎ. బాలచెన్నయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కొండేపల్లి గ్రామపంచాయతీని సందర్శించి, జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాల పరిసరాలు, ప్రార్థన స్థలాల వద్ద శుభ్రతను పాటించాలని పంచాయతీ కార్యదర్శి, క్లాప్‌మిత్రలను ఆదేశాలు జారీచేశారు. అనంతరం చెత్తనుంచి సంపద తయారీకేంద్రాన్ని పరిశీలించి పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులు స్వర్ణలత, గరీబ్‌కాజా, పీడీవో కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

కొండేపల్లిలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో బాలచెన్నయ్య

## వేణుగోపాల స్వామికి ధనుర్మాస పూజలు

పొదిలి, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా పొదిలిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో కూడారై ఉత్సవం నిర్వహించారు. అమ్మవారికి 116 గిన్నెల్లో పాయసం నైవేద్యంగా సమర్పించారు. మహిళలు పెద్దసంఖ్యలో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ శుద్ధ చైతన్యానంద స్వామివారిచే ప్రవచనాలు జరిగాయి. బుధవారం ఆలయం ఆవరణలో గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఒంగోలు గిత్తల సత్తా

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శనలో ఒంగోలు జాతి గిత్తలు కాలుదువ్వుతున్నాయి. మూడో రోజు మంగళవారం న్యూ కేటగిరీ విభాగంలో 13జతల ఎడ్లు పాల్గొన్నాయి. బాపట్ల జిల్లా వేటపాలేనికి చెందిన అత్తోట శిరీషా చౌదరి, శివకృష్ణ చౌదరి ఎడ్లు ఇరవై నిముషాల వ్యవధిలో 4,800 అడుగులు లాగి రూ.లక్ష మొదటి బహుమతిని, ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఎడ్లు 4,663 అడుగులు లాగి రెండో స్థానాన్ని సాధించగా, ప్రకాశం జిల్లా మద్దిరాళ్ల ముప్పాళ్లకు చెందిన పుచ్చకాయల శేషాద్రి చౌదరి ఎడ్లు 4,500 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. తొమ్మిది జతలకు నగదు బహుమతులు ప్రదానం చేశారు.

రూ.లక్ష నగదు బహుమతి జ్ఞాపిక అందుకుంటున్న మొదటి స్థానంలో నిలిచిన ఎడ్ల యజమాని

## పంటకు చీరలే రక్షణ కవచాలు

కొనకనమిట్ల మండలంలోని తువ్వపాడు, గొట్లగట్టు, కొనకనమిట్ల, వింజవర్తిపాడు, నాగంపల్లి, పెదారికట్ల గ్రామాల్లో రైతులు బొబ్బర్లు, శనగ పంటలు ఎక్కువ సాగు చేశారు. వీటిపై అడవి పందులు, జింకల దాడి అధికమైంది. ఇక కోతుల సంగతి సరేసరి. దీంతో పంట రక్షణకు తమకు తోచిన మార్గాలను అన్నదాతలు అన్వేషిస్తున్నారు. కొందరు చేలకు రక్షణ కంచెగా చీరలను కడుతున్నారు. ఇందుకుగాను ఒక్కో చీర రూ.30చొప్పున కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు మైకులు కొని వాటిల్లో జంతువులు అరుపులు పాటలు రికార్డింగ్ చేయించి వినిపిస్తూ జంతువులను తరిమేందుకు ప్రయత్నిస్తున్నారు. - న్యూస్‌టుడే, కొనకనమిట్ల

## వైద్య శాల ఉంది.. వైద్యులే లేరు!

పెద్దదోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఓ గదిలో యునాని కేంద్రం ఉంది. దానిలో ఏడేళ్లుగా వైద్యుడు లేరు. ఎమ్ఎన్‌వోతో నడుపుతున్నారు. వైద్యుడు లేకపోవడంతో రోగులకు అవసరమైన మందులు కూడా ఉండటం లేదు. ఏడేళ్ల క్రితం వైద్యురాలితో పాటు మందులు దండిగా ఉండేవి. దీంతో అధిక సంఖ్యలో రోగులు వచ్చి వైద్యం చేయించుకుని మందులు తీసుకుని వెళ్లేవారు. ప్రత్యేకంగా వైద్యశాల గదుల నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరయ్యాయి. స్థల సేకరణ జరుగుతున్న సమయంలో వైద్యురాలు బదిలీపై వెళ్లారు. తర్వాత వైద్యులను నియమించకపోవడంతో దీని గురించి పట్టించుకునే వారే లేక హోమియోపతికి సంబంధించిన ఎమ్ఎన్‌వోను నియమించారు. అవగాహన లేకున్నా ఆయనే మందులు ఇవ్వాల్సి వస్తోంది. - న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

## తెదేపా 'సంక్రాంతి' పోటీలు

యర్రగొండపాలెం పట్టణంలో తెదేపా ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మంగళవారం వివిధ పోటీలు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో ముందుగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాల పరుగు పందెం నిర్వహించారు. అనంతరం మహిళలతో కోలాటం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రారంభించారు. మహిళల కోలాటాన్ని ప్రజలు ఎక్కువ సంఖ్యలో తిలకించారు. ఈ కార్యక్రమాన్ని తెదేపా నాయకులు ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు చీదెళ్ల నాగేశ్వరరావు, అచ్యుతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.
– న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం

కలుజువ్వలపాడులో పత్రాలు పరిశీలిస్తున్న తహసీల్దార్ కె.కె కిశోర్‌కుమార్, సిబ్బంది

## 'మీ కోసం' అర్జీలపై తక్షణ స్పందన

తర్లుపాడు, న్యూస్‌టుడే: 'మీ కోసం' కార్యక్రమంలో వివిధ భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులపై తర్లుపాడు మండల రెవెన్యూ తహసీల్దార్ కె.కె. కిశోర్ కుమార్ తక్షణమే స్పందిస్తున్నారు. అందులో భాగంగానే మండలంలోని తుమ్మలచెరువు, తర్లుపాడు, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో అర్జీలు పెట్టిన రైతులను మంగళవారం రెవెన్యూ అధికారులు కలిశారు. అనంతరం ఆయా అర్జీదారుల భూముల్లోకి వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారుల ప్రతి న్యాయబద్ధమైన సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు నిరంతరం రెవెన్యూ సిబ్బందితో కలిసి పారదర్శకంగా పని చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామసచివాలయ వీఆర్వోలు, సర్వేర్లు, రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి

పెద్దదోర్నాల: దోర్నాల మండలం గంటవానిపల్లె సమీపంలో జరుగుతున్న వెలిగొండ ఫీడర్ కాలువ ఆధునికీకరణ పనుల్లో పనిచేస్తున్న కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. గంటవానిపల్లెకు చెందిన తాళ్లూరి నాగరాజు(45) మృతి చెందాడు. తెలిసిన వివరాల ప్రకారం నాగరాజు ఇసుకలోని పెద్దరాళ్లను ఏరివేస్తున్నాడు. ఆ సమయంలో ఇసుకను లోడర్‌తో డంప్ చేయడంతో దానిలో ఇరుక్కుని పోయిన అతను అస్వస్థతకు గురయ్యాడు. వైద్యం కోసం పెద్దదోర్నాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న సీఐ అజయ్‌బాబు, ఎస్సై వెంకట రమణయ్యలు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు

పొదిలి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ సందర్భంగా పొదిలి పోలీసు సర్కిల్ పరిధిలో కోడిపందాలు, జూద శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్ హెచ్చరించారు. పండుగను మంచి వాతావరణంలో కుటుంబ సభ్యులతో సంతోషంగా చేసుకోవాలన్నారు. బైక్ రైడ్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలోను గతంలో పందేలు నిర్వహించిన చోట, శిబిరాలు జరిపే చోట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డ్రోన్ల సాయంతో శిబిరాలు నిర్వహించే వారిని గుర్తించనున్నట్లు చెప్పారు. కోడి పందాలు, బైక్‌రైడర్ల పందేలు నిర్వహిస్తే కొత్త చట్టాల ప్రకారం శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

పొదిలి: పొదిలి మండలం మూగచింతలలో, తర్లుపాడు మండలంలో జూద శిబిరాలపై మంగళవారం దాడులు నిర్వహించినట్లు పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్ తెలిపారు. రెండు చోట్ల 12 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 48,210 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

యడవల్లిలో మిరప సాగుపై అవగాహన కల్పిస్తున్న ఏవో జవహర్‌లాల్‌నాయక్

## మిరప సస్యరక్షణ చర్యలపై అవగాహన

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: గంటవానిపల్లె, యడవల్లి గ్రామాల్లో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్‌నాయక్ మిరప పంటను పరిశీలించారు. సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి ఆయన రైతులకు వివరించారు. రబీలో సాగు చేసిన మొక్కజొన్న, జొన్న, మినుము, ఉలవలు, శనగ పంటలను ఈ-పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వీహెచ్‌ఏ కృష్ణవేణి, ఏహెచ్‌ఏ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### మోతాదుకు మించి యూరియా వాడొద్దు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: మొక్కజొన్నలో మోతాదుకు మించి యూరియా వాడొద్దని మండల వ్యవసాయాధికారి బి.సంగమేశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని జి.ఉమ్మడివరం, ముడివేముల గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో పాటు రబీలో సాగు చేసిన పంటలకు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. మొక్కజొన్న పంటను పరిశీలించి నివారణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో వీఏఏ ఎం.బాదుల్లా, రైతులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కండెను పరిశీలిస్తున్న ఏవో సంగమేశ్వరరెడ్డి

## విశ్రాంత ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి తాలూకా పింఛనర్ల సంఘం డైరీని మంగళవారం ఉప ఖజానా అధికారి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన వివిధ రకాల సమాచారంతో కూడిన డైరీని రూపొందించడం మంచి పరిణామమన్నారు. ఎస్టీవో పేర్కొన్నారు. పొదిలి తాలూకా పింఛనర్లు వివిధ రకాలుగా అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీవో కార్యాలయ సిబ్బంది కరీముల్లా, పింఛనర్ల సంఘం నాయకులు మదార్‌వలి, మోహనరావు, సుబ్బారావు, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి తక్కువ.. అవస్థలే ఎక్కువ

❖ 31వ వార్డులో ఇదీ పరిస్థితి

న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్:

మార్కాపురం పురపాలక సంఘం పరిధిలోని 31వ వార్డులో ఏళ్లుగా సమస్యలు నెలకొన్నా పట్టించుకున్న వారే లేకపోయారు. ఆ వార్డులో ఉన్న కందుల మల్లారెడ్డి కాలనీలో 250కి పైగా గృహాలు ఉన్నాయి. అక్కడ సుమారు 700 మందికి పైగా నివసిస్తుంటారు. వారంతా రోజువారీ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటారు.

కాలనీ కష్టాలు

### సొంత భూముల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చారు

2012లో ప్రస్తుత ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తండ్రి నారాయణరెడ్డి పేదలను గుర్తించి సొంత భూముల్లో ఇళ్ల స్థలాలు ఉచితంగా ఇచ్చారు. దీంతో అక్కడ గృహాలు నిర్మించుకొని ఉంటున్నారు. అప్పటి నుంచి వారంతా సమస్యల మధ్యే కాలం వెళ్లదీస్తున్నారు.

మల్లారెడ్డి కాలనీలో అధ్వానంగా ఉన్న రోడ్డు

### కాలనీ మొత్తానికి ఒకటే బోరు

కాలనీ మొత్తానికి కలిపి ఒకటే నీటి బోరు ఉంది. అది కాస్తా మరమ్మతులకు గురైతే నీళ్ల కష్టాలు తప్పవని స్థానికులు వాపోయారు. రాత్రి వేళల్లో విష పురుగులు ఇళ్లలోకి వస్తున్నట్లు తెలిపారు.

**విష పురుగుల మధ్య జీవిస్తున్నాం**

కాలనీ ఏర్పడ్డ దగ్గరినుంచి ఇప్పటి వరకు ఎలాంటి మార్పు లేదు. రాత్రి వేళల్లో పాములు ఇళ్లలోకి వస్తున్నాయి.
– మహలక్ష్మమ్మ, స్థానికురాలు

**ఇంటి పన్నుల వసూలు ఆగడంలేదు**

కాలనీలో ఇంటి మాత్రం పన్నులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. కానీ వసతులు కల్పించడంలో మాత్రం అధికారులు శ్రద్ధ చూపడం లేదు. వీధి దీపాలు కూడా సక్రమంగా వెలగడం లేదు.
– షేక్ నాయబ్ రసూల్, స్థానికుడు

## పండగ వేళ పుష్ప విలాపం

❖ ధరల్లేక రైతులు, వ్యాపారులు విలవిల

న్యూస్‌టుడే, మార్కాపురం: పర్వదినాల వేళ పూల వ్యాపారం జోరుగా సాగుతుంది. అందులోనూ సంక్రాంతి కోసం వ్యాపారులు కోటి ఆశలతో ఎదురు చూస్తుంటారు. అయితే ఈ ఏడాది దిగుబడులు బ్రహ్మాండంగా ఉన్నా కొనుగోళ్లు లేకపోవడంతో రైతులతో పాటు వ్యాపారులు డీలా పడ్డారు. కనిగిరి ప్రాంతంలో పూల వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతుంటుంది. అయితే ఈ ఏడాది సంక్రాంతి పండుగ సమయంలో పూల రేట్లు నాలుగోవంతుకు పడిపోవడంతో రైతన్నలు కుంగిపోతున్నారు. వాస్తవంగా ఈ సీజన్‌లో కిలో బంతి పూలు రూ.80 పలకాల్సి ఉండగా, రూ.30కు పడిపోయింది. అదే విధంగా చామంతి కిలో రూ. 500కు గానూ రూ.200, కాగడాలు రూ. వెయ్యి ధర ఉండాల్సి ఉండగా రూ.400కి పతనమవ్వడంతో అన్నదాతలు, వ్యాపారులకు దిక్కుతోచడం లేదు. మార్కాపురం జిల్లాలో 120 వరకు పూల దుకాణాలున్నాయి. వాటిపై వ్యాపారులతో పాటు మరో ఆరొందల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. పూల వ్యాపారులు బెంగళూరు, హైదరాబాద్, చిక్‌బళ్లాపూర్ తదితర ప్రాంతాల నుంచి బంతి, మల్లె, గులాబీ, లిల్లీ, చామంతి 15 రకాల పూలను సుమారు నాలుగైదు క్వింటాళ్లు దిగుమతి చేసుకుంటారు. ఇక కనకాంబరాలు, బంతిపూలు, చామంతులు ఉమ్మడి ప్రకాశంలోని కనిగిరి, మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కొండపి, దర్శి తదితర ప్రాంతాల్లో సాగు చేశారు. ఈ సారి దిగుబడి అధికంగా రావడంతో గిరాకీ తగ్గి ధరలు గణనీయంగా పడిపోయాయి.

గార్లపేటలో కళకళలాడుతున్న బంతిపూల తోట

(c) eenadu

# తిప్పలకు ఎర్రవేశారు

■ ఇటుక బట్టీలకు తరలింపు ■ ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా తవ్వకాలు

గాజులపల్లెమెట్ట వద్ద ఆగిన ఎర్రమట్టి టిప్పర్లు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : గతేడాది భారీ వర్షాలు కురిశాయి. చెరువులన్నీ నిండాయి. వాగులు, నదుల్లో పెద్దఎత్తున నీరు చేరడంతో మట్టి తవ్వకాలకు ఆటంకం ఏర్పడింది. ప్రస్తుతం ప్రవాహం ఆగిపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. మట్టి, ఇసుకను తవ్వి సొమ్ము చేసుకున్నారు. గత ఆరు నెలలుగా నెమ్మదించిన తవ్వకాలు మళ్లీ ఊపందుకున్నాయి. ప్రత్యేకించి ఇటుక బట్టీలు, లేఅవుట్లు, స్థలాల చదునుకు ఉపయోగపడే ఎర్రమట్టికి గిరాకీ ఎక్కువగా ఉండడంతో వాటిపై కన్నేశారు. యథేచ్ఛగా తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. రాళ్లు, గులకలు, మట్టితో కలిసి ఉండే మొరం కోసం నంద్యాల, ఆళ్లగడ్డ ప్రాంతాల్లోని స్థిరాస్తి వ్యాపారులు అక్రమార్కులను సంప్రదిస్తున్నారు. నంద్యాల పట్టణంలోని కుందూ ఒడ్డు, గాజులపల్లి, గోపవరం తదితర ప్రాంతాల్లోని చెరువులను తవ్వేస్తున్నారు. టిప్పరు ఎర్రమట్టి రూ.10 వేలు, ట్రాక్టరు లోడు రూ.4 వేల వరకు విక్రయిస్తున్నారు. యంత్రాలతో తవ్విన మొరుసును నేరుగా వెంచర్ల వద్దకు తరలిస్తున్నారు. విచ్చలవిడిగా తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ, గనులు, పోలీసు శాఖ అధికారులు చోద్యం చూస్తుండటం గమనార్హం.

## జనం అడ్డుకుంటున్నా..

▸▸ శిరివెళ్ల మండలం మహదేవపురం బంజరు భూములు, చెరువుల్లో ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. పోలేరమ్మ, సర్వ నరసింహస్వామి ఆలయానికి వెళ్లే ప్రాంతాల్లోనూ తవ్వేస్తున్నారు. టిప్పర్లు, ట్రాక్టర్లలో మట్టిని నింపి నంద్యాల పట్టణ శివారులోని అయ్యలూరుమెట్ట, పెద్ద కొట్టాల, పొన్నాపురం ప్రాంతాల్లోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. వాహనాలు అతి వేగంగా వెళుతుండటం.. పరిమితికి మించి మట్టిని తరలిస్తుండటంతో ఆయా ప్రాంత ప్రజలు పలుమార్లు అడ్డుకున్నారు.

▸▸ నంద్యాల-గిద్దలూరు ప్రధాన రహదారిలోని గాజులపల్లె మెట్టపై ఎర్రమట్టిని తరలిస్తున్న టిప్పర్లను ప్రజలు అర్ధరాత్రి వేళ అడ్డుకోవడం చూస్తుంటే పరిస్థితి తీవ్రతను చెప్పకనే చెబుతోంది.

## అనుమతులు లేకనే..

▸ రుద్రవరం మండలం టి.లింగందిన్నె, తువ్వపల్లి, ఆలమూరు ఎర్రమట్టి తిప్పల్లో తవ్వకాలు సాగుతున్నాయి. వీటికి ఎలాంటి అనుమతులు లేవు. తవ్విన మట్టిని ఇటుక బట్టీలతో పాటు స్థిరాస్తి వెంచర్లకు తరలిస్తున్నారు. మరికొంత మట్టిని గుంతలు పూడ్చేందుకు వినియోగిస్తున్నారు.

▸ మహానంది మండలం అంకిరెడ్డిపల్లె చెరువులో పెద్దఎత్తున మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఫలితంగా చెరువు రూపు కోల్పోయింది. శిఖం భూమి.. పెద్దపెద్ద గుంతలతో లోయలను తలపిస్తోంది. చెరువు ఆనుకుని నంద్యాల-ఒంగోలు రహదారి పక్కన భారీగా తవ్వకాలు చేపట్టడంతో కట్టకు ముప్పు పొంచి ఉంది.

▸ మహానంది, రుద్రవరం మండలాల్లో లభ్యమయ్యే ఎర్రమట్టికి మంచి ఆదరణ ఉంది. కుండల తయారీతో పాటు పంట పొలాలు, ఉద్యానవన పంటలకు ఉపయోగిస్తారు. ఫలితంగా ఈ మట్టిపై అక్రమార్కుల కన్ను పడింది.

▸ శిరివెళ్ల మండలం మహదేవపురం గ్రామంలో పంట పొలాలకు ఉపయోగపడే రహదారిని సైతం యంత్రాలతో ఇష్టానుసారంగా తవ్వేయడం గమనార్హం.

## సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలి

బనగానపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మంగళవారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రంగవల్లులు, మధ్యలో గొబ్బెమ్మలు, హరిదాసుల పాటలు, గంగిరెద్దుల ఆటలు, భోగి మంటలతో పండగ సంతోషంగా జరుపుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు.

## భృంగి వాహనంపై పార్వతీ పరమేశ్వరులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: ఇల కైలాసమైన శ్రీశైల మహాక్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజైన మంగళవారం పార్వతీ సమేత పరమేశ్వరులు భృంగి వాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలోని అలంకార మండపంలో స్వామిఅమ్మవార్లు కొలువుదీరిన వేదికను నేత్రశోభితంగా తీర్చిద్దారు. భృంగి వాహనంపై కొలువైన స్వామిఅమ్మవార్లకు ఉభయ దేవాలయాల అర్చకులు, వేదపండితులు సమంత్రకంగా పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవానికి తీసుకువచ్చారు. దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తలు రమణ, దేవకి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు నారికేళ కర్పూర హారతులు సమర్పించారు. ఉత్సవం ఎదుట కళాకారులు విన్యాసాలతో సందడి చేశారు.

### శ్రీశైలంలో నేడు..

సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం భోగి వేడుకలు జరగనున్నాయి. వేకువజామున భోగి మంటలు వెలిగించనున్నారు. 10 గంటలకు అలంకార మండపంలో చిన్నారులను భోగిపండ్లతో అర్చకులు ఆశీర్వదించనున్నారు. రాత్రి 7 గంటలకు కైలాస వాహన సేవ జరగనుంది.

ఆలయం నుంచి గ్రామోత్సవానికి వస్తున్న ఉత్సవమూర్తులు

# జీవన ప్రమాణ పత్రం ఎక్కడినుంచైనా అందించొచ్చు

■ వచ్చే నెల 28 వరకు గడువు
■ పెన్షన్‌దారులకు ఏర్పాట్లు
■ 'న్యూస్‌టుడే'తో డీటీఏవో రామచంద్రరావు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఉద్యోగ విరమణ పొందిన సర్వీసు, ఫ్యామిలీ పెన్షన్‌దారులు తమ వార్షిక జీవన ప్రమాణ పత్రాలు అప్‌లోడ్ చేసేందుకు జీవన్ ప్రమాణ్ పోర్టల్ అందుబాటులోకి వచ్చింది... పింఛనుదారులు ఇతర జిల్లాల్లో ఉన్నా అక్కడి సబ్ ట్రెజరీ కార్యాలయాల్లోనూ పత్రం అందించే వెసులుబాటు కల్పించినట్లు కర్నూలు జిల్లా ఖజానా, లెక్కల శాఖ అధికారి (డీటీఏవో) బి.రామచంద్రరావు పేర్కొన్నారు.

### ప్రత్యేక కేంద్రాలు

| జిల్లా | పెన్షన్ దారులు | పత్రాలు అందించినవారు |
|---|---|---|
| కర్నూలు | 17,504 | 6,549 |
| నంద్యాల | 10,962 | 1,500 |

▸▸ కొందరు గతేడాది నవంబరు, డిసెంబరులో సమర్పించారు. ఇవి చెల్లుబాటు కావు. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు జీవన ప్రమాణ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్) అందించేందుకు జిల్లా కేంద్రాలు, ఉప ఖజానా కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశాం. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానంలోనూ అందించేలా వీలు కల్పించాం.

▸▸ ఉమ్మడి జిల్లాలో 25 వేల మందికిపైగా పెన్షన్‌దారులున్నారు. ఈనెల 1 నుంచి వార్షిక జీవన ప్రమాణ పత్రాల సేకరణ ప్రక్రియ చేపట్టాం. కర్నూలు డివిజన్ సబ్ ట్రెజరీతోపాటు గూడూరు, ఎమ్మిగనూరు, ఆదోని డివిజన్ సబ్ ట్రెజరీలు, పత్తికొండ, ఆలూరు సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశాం. నంద్యాల జిల్లాలో నంద్యాలతోపాటు ఆత్మకూరు, శ్రీశైలం, ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, బనగానపల్లి, డోన్, నందికొట్కూరు సబ్ ట్రెజరీ కార్యాలయాలు ఉన్నాయి.

### ఆన్‌లైన్‌లోనూ నమోదు చేయొచ్చు

విశ్రాంత ఉద్యోగ సంఘాల కార్యాలయాల్లోనూ సభ్యులు సహకారం అందిస్తున్నారు. పెన్షన్‌దారులు ఆయా ప్రాంతాలకు వెళ్లి ఆధార్, చరవాణి నంబరు, పీపీవో నంబరు, బ్యాంకు ఖాతా సంఖ్యకు అనుసంధానించిన వివరాలతో వెళ్తే ట్రెజరీ సిబ్బంది నమోదు చేస్తారు. ఇంటి వద్దనుంచే మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన యాప్‌ను ఆయా ఉప ఖజానా కార్యాలయాల్లో సంప్రదించి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

### వీరి ఇంటి వద్దకు సిబ్బందే వస్తారు

ఆరోగ్యం క్షీణించి మంచానికే పరిమితమైనవారు, ఆసుపత్రుల్లో ఉన్నవారి వద్దకు ట్రెజరీ సిబ్బందిని పంపి ముఖ ఆధారిత నమోదు ద్వారా పత్రాలు తీసుకుంటున్నాం. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు అక్కడి తపాలా కార్యాలయాలు, మీసేవ కేంద్రాల్లోనూ ఆన్‌లైన్ ద్వారా పత్రాలు సమర్పించవచ్చు. ఫిబ్రవరి 28వ తేదీలోగా పత్రాలు అందించకపోతే ఏప్రిల్ నెల పెన్షన్ ఆగిపోతుంది.

# 40 కి.మీ. నరకయాతన

■ ఘాట్‌లో మొరాయిస్తున్న వాహనాలు
■ అడవిలో వణుకుతున్న ప్రయాణికులు

ఆగిన వాహనంలో నుంచి మిరప సంచులు మార్చుతున్న కూలీలు

కర్నూలు జిల్లాకు చెందిన మిరప రైతులు లారీలో మిరప లోడుతో గుంటూరు మార్కెట్‌కు బయల్దేరారు. బైర్లూటి-రోళ్లపెంట ఘాట్ మధ్య అర్ధరాత్రి వేళ లారీ ఇంజిన్ ఫెయిలై నిలిచిపోయింది. తెల్లారేసరికి గుంటూరుకు చేరాల్సిన లారీ ఆగిపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. మరోవైపు అడవి ప్రాంతం కావడంతో భయంభయంగా గడిపారు. మరుసటి రోజు ఆత్మకూరు నుంచి మరో లారీ తెప్పించుకుని లోడ్ మార్చుకున్నారు. ముందు లారీకి రూ.16 వేలతోపాటు మరో వాహనానికి రూ.10 వేలు అదనంగా చెల్లించాల్సి వచ్చింది.

ఆత్మకూరు, న్యూస్‌టుడే : కర్నూలు నుంచి రోడ్డు మార్గంలో రాష్ట్ర రాజధానికి వెళ్లే వాహనదారులను 'ఘాట్' రోడ్డు భయపెడుతోంది. ఒకే వరుస ఉండటం.. చుట్టూ ఎత్తైన కొండలు.. అంతలోనే లోయలు.. అడుగడుగునా ప్రమాదకర మలుపులతో నిండిన ఘాట్ రోడ్డు వాహనదారులకు నిత్యం పరీక్ష పెడుతోంది. సామర్థ్యం లేని వాహనాలు తరచూ మొరాయిస్తున్నాయి. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.

### ఆగిన విస్తరణ పనులు

● కర్నూలు, నంద్యాల వాసులు రాష్ట్ర రాజధానికి, గుంటూరు మార్కెట్‌కు కర్నూలు-గుంటూరు (ఎన్‌హెచ్ 340సీ) రహదారి మీదుగా వెళ్తుంటారు. ఈ రహదారి నుంచే శ్రీశైల దేవస్థానానికి వెళ్లాల్సి ఉంటుంది.

● కర్నూలు శివారు (గార్గేయపురం) నుంచి ఆత్మకూరు మండలం పిన్నాపురం వరకు 73.600 కి.మీ. మేర నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులు 80 శాతం పూర్తయ్యాయి.

● అక్కడి (ఆత్మకూరు) నుంచి దోర్నాల మధ్య 58 కి.మీ.లు అటవీశాఖ అనుమతుల్లేక విస్తరణ ముందుకెళ్లడం లేదు. అందులో దాదాపు 40 కి.మీ.ల మేర ఘాట్ రోడ్డే ఉంటుంది.

### బిక్కుబిక్కుమంటూ గడపాల్సిందే

● ఘాట్‌లో సరకు వాహనాలు ఎక్కువగా వెళ్తుంటాయి. సామర్థ్యానికి మించి సరకును తీసుకెళ్తుండటం.. మధ్యలో అడుగడుగునా మలుపులు ఉండటంతో స్టీరింగ్ తప్పుతోంది. వాహనాలు ఆగిపోతున్నాయి. పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నా సెల్‌ఫోన్ సిగ్నళ్లు అందవు.

● చివరికి ఎవరో ఒకరు కిలోమీటర్ల దూరం ప్రయాణించి సమీపంలోని పోలీసుస్టేషన్‌కు విషయాన్ని చేరవేయాల్సి వస్తోంది. గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోతోంది. దట్టమైన అడవి కావడతో జనం తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఉండాల్సి వస్తోంది.

● లారీల్లో కూరగాయలు, ఇతర సామగ్రిని విజయవాడ, కలకత్తా తదితర విపణులకు ఈ మార్గంలోనే తీసుకెళ్తుంటారు. వాహనాలు మొరాయిస్తుండటంతో సరకును సకాలంలో మార్కెట్లకు తరలించలేని పరిస్థితి ఏర్పడుతోంది.









# 19 నుంచి డీఈడీ పరీక్షలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : డీఈడీ మూడో సెమిస్టర్ పరీక్షలను 19 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు డీఈవో సుధాకర్ మంగళవారం తెలిపారు. నగరంలోని పాత కంట్రోల్‌రూం వద్ద ఉన్న మున్సిపల్ మెయిన్ స్కూల్‌లో పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థులు గమనించాలన్నారు.

# ప్రైవేటు బస్సుల్లో అధిక ఛార్జీలా..

## 92816 07001 నంబరుకు ఫోన్ చేయండి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : సంక్రాంతి నేపథ్యంలో ప్రైవేటు బస్సు నిర్వాహకులు దోపిడీకి పాల్పడుతుంటారు. ప్రయాణికులను నిలువునా దోచుకుంటుంటారు. ఈ నేపథ్యంలో బస్సుల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకొనేందుకు జిల్లా రవాణా శాఖ సన్నద్ధమైంది. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా హెల్ప్‌లైన్ నంబరు 92816 07001ను అందుబాటులోకి తీసుకొచ్చింది. బస్సు ఛార్జీలు, ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. "గత ఐదు రోజులుగా ప్రత్యేక తనిఖీలు చేస్తున్నాం.. అధిక ఛార్జీలు వసూలు చేసిన బస్సులతోపాటు పన్ను, పర్మిట్ వంటి నిబంధనలు ఉల్లంఘించిన నాలుగు బస్సులపై కేసులు నమోదు చేశాం. రూ.2.92 లక్షలు జరిమానా విధించాం" అని జిల్లా రవాణా శాఖ అధికారి శివారెడ్డి తెలిపారు.

# పండగ ప్రయాణంలో విషాద గీతం

■ రోడ్డు ప్రమాదంలో తల్లీకుమార్తె దుర్మరణం

భూత్పూర్, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి సంతోషంగా పండగ చేసుకుందామనుకున్న వారి కుటుంబంలో రోడ్డు ప్రమాదం విషాదం నింపింది. తల్లి, కుమార్తె మృతి చెందగా.. తండ్రి మరో కుమార్తెకు గాయాలయ్యాయి. తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం గాజులపేట స్టేజీ వద్ద 44వ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం.. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన సూర్యం తిరుపతయ్య, వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం బెక్కెం గ్రామానికి చెందిన నాగమణి(26) దంపతులు. వీరికి ప్రియాన్సి, యష్నా(3) కుమార్తెలు. హైదరాబాద్‌లోని అల్వాల్‌లో అద్దె ఇంట్లో ఉంటూ తిరుపతి సెంట్రింగ్ పని చేస్తున్నారు. కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం సంక్రాంతికి సొంతూరు వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. గాజులపేట స్టేజీ వద్ద బైక్ అదుపుతప్పి కిందపడటంతో నాగమణి మృతి చెందారు. చిన్న కుమార్తె యష్నా ఆస్పత్రిలో చనిపోయారు. తిరుపతి, పెద్ద కుమార్తెకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. నాగమణి తల్లి ఊసేనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నాగమణి, యష్నా

ఎస్ఎల్ఎన్ టివిఎస్, కర్నూలు: 8886611412 | అపర్ణ టివిఎస్, కర్నూలు: 9100005936 | పిఆర్ బైక్ జోన్-ఆదోని: 7386221166 | శ్రీ సాయి టివిఎస్, నంద్యాల: 7989726383 | ఎస్ఎల్ఎన్ టివిఎస్, డోన్ : 8886611917 | ఎస్ఎల్ఎన్ టివిఎస్, బనగానపల్లి: 8886611415 | అపర్ణ టివిఎస్, బంగారుపేట : 9573345144 | శ్రీ సాయి టివిఎస్, ఆళ్లగడ్డ: 8247548321 | ముబారక్ మోటార్స్, నందికొట్కూరు: 9885414357 | శ్రీ స్వాతి మోటార్స్, బేతంచెర్ల : 8331904855 | లక్ష్మి మోటార్స్, వెల్దుర్తి : 9581933235 | కమలా నాయని మోటార్స్, కోడుమూరు : 9908699726 | శ్రీ శ్రీ శ్రీ మోటార్స్-ఎమ్మిగనూర్ : 8074937898 | సంతోష్ మోటార్స్, పత్తికొండ: 9848926601 | నిమ్రా మోటార్స్, కోసిగి : 9985799298 | న్యూ ముబారక్ మోటార్స్, ఆత్మకూర్: 9440331414 | వైష్ణో దేవి మోటార్స్, కోయిలకుంట్ల: 9494494776 | మొహ్మదియా ఆటోస్టోర్స్, చాగలమర్రి: 7396109640.

(c) eenadu

## సెలవులో సిబ్బంది.. రోగులకు ఇబ్బంది

ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రే గది మూడు రోజులుగా మూతబడినట్లు మంగళవారం రోగులు తెలిపారు. వంద పడకల ఆసుపత్రి స్థాయి పెరగడంతో ఓపీ 500నుంచి 700వరకు ఉంటోంది. రహదారి ప్రమాదాలు, ఇతర సమస్యలతో రోజు 25 నుంచి 50 మంది ఎక్స్‌రే కోసం ఆసుపత్రికి వస్తారు. ఇద్దరు ఉద్యోగులు ఉన్నా మెడికల్ సెలవుతో వెళ్లడంతో మూతబడినట్లు వైద్యులు చెబుతున్నారు. అత్యవసరమైన వారు ఎక్స్‌రే కోసం బయటకు వెళ్లక తప్పడం లేదు. తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసి ఎక్స్‌రే కోసం వచ్చే రోగులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు నేరవార్తలు

## కంకర తేలి.. అవస్థలు పెరిగి

తుడుమలదిన్నె- కొండసుంకేసులకు వెళ్లే రోడ్డు కంకర తేలి ప్రమాదకరంగా మారింది. గతంలో ఉపాధి హామీ పథకం కింద రూ.6లక్షలు నిధులు ఖర్చు చేసి 3 కి.మీ రహదారి వేశారు. ఆ దారి అధ్వానంగా మారింది. నంద్యాల-కడప జిల్లాల పరిధిలోని గ్రామాలకు అనుసంధానంగా ఉన్న రోడ్డు కంకర లేచి రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా నూతన రహదారిని నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుడుమలదిన్నె(ఉయ్యాలవాడ)

## కొలనుభారతిలో వసంత పంచమికి ఏర్పాట్లు

చర్చలో పాల్గొన్న పురోహితులు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: శ్రీశైల ఆలయ నిబంధనల ప్రకారం కొలనుభారతి క్షేత్రంలో పూజలు జరుగుతాయని శ్రీశైలం భ్రమరాంబిక ఆలయ ప్రధాన అర్చకుడు విజయకుమారశర్మ అన్నారు. శ్రీశైల భ్రమరాంబిక ఆలయ పురోహితుల బృందం మంగళవారం కొలనుభారతి క్షేత్రాన్ని సందర్శించింది. శ్రీశైల ఆలయం దత్తత తీసుకున్న తర్వాత కొలనుభారతిలో చేపట్టాల్సిన పూజా కార్యక్రమాలపై కొలనుభారతి ఆలయ పురోహితులతో చర్చించారు. రాబోవు వసంతపంచమికి వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వారు తెలిపారు.

## సంక్రాంతి కానుకగా సురక్ష డిపాజిట్ పథకం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా ప్రజలకు సంక్రాంతి కానుకగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతనంగా సురక్ష డిపాజిట్ పథకాన్ని ప్రారంభించినట్లు కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. నగరంలోని కేడీసీసీబీ ప్రధాన కార్యాలయంలో బ్యాంకు అధికారులతో కలిసి మంగళవారం ఆయన నూతన డిపాజిట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో 555 రోజుల డిపాజిట్ చేసిన సీనియర్ సిటిజన్లకు 8.55 శాతం, 60 ఏళ్లలోపు వారికి 8 శాతం వడ్డీని బ్యాంకు అందిస్తుందన్నారు. ఈ అవకాశం ఈనెల 13 నుంచి ఫిబ్రవరి 12 వరకు మాత్రమే ఉంటుందని వెల్లడించారు. జిల్లాలోని ఖాతాదారులు, రైతులు, సీనియర్ సిటిజన్లు నూతన పథకంలో డిపాజిట్లు చేసి అధిక వడ్డీ పొందాలని కోరారు. ఈసందర్భంగా సహకార బ్యాంకు క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో పి.రామాంజనేయులు, కర్నూలు, నంద్యాల జిల్లాల సహకార అధికారులు జి.వెంకటకృష్ణ, ఎన్.రామాంజనేయులు, బ్యాంకు జీఎం కె.శివలీల, డీజీఎంలు కె.ఉమామహేశ్వరరెడ్డి, బి.సునీల్‌కుమార్, బీవీ నాగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాచీన ఆలయాల అభివృద్ధికి కృషి

కలెక్టర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు, ఇన్‌ఛార్జి ఈవో

శిరివెళ్ల, మహానంది న్యూస్‌టుడే: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రాచీన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. నంద్యాల ఒంగోలు ప్రధాన రహదారిలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలుగోడు, మహాలక్ష్మి సమేత స్వయంభువుగా వెలసిన సర్వనరసింహస్వామి ఆలయంలో మంగళవారం కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఇన్‌ఛార్జి ఈవో సాయికుమార్ చంద్రారెడ్డి, అర్చకులు రంగనాయకుల శర్మ, పవన్‌కుమార్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఇన్‌ఛార్జి ఈవో, అర్చకులు, గ్రామ పెద్దలు కలెక్టర్ దంపతులను సన్మానించారు. ప్రాచీన ఆలయంలో అసౌకర్యాలు, ఆగిన ఆలయ ప్రహరీ నిర్మాణం, ధ్వజస్తంభం లేక నిలిచిన స్వామివార్ల కల్యాణాలు, అటవీశాఖ అధికారులతో తలెత్తుతున్న పలు విషయాలపై భక్తులు, గ్రామ పెద్దలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# పరుగులు పెట్టి.. పతకాలు పట్టి

☛ జాతీయ స్థాయిలో రాణిస్తున్న యువకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కృషి, పట్టుదల, కఠోర సాధనతో యువత క్రీడల్లో రాణిస్తున్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో మైదానంలో సాధన చేశారు. ఉద్యోగ లక్ష్యంతో నిరంతరం శ్రమించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో సత్తా చాటారు. ఏటా జాతీయ స్థాయిలో పతకాలు సాధించి అబ్బురపరిచారు. అంతర్జాతీయ స్థాయి లక్ష్యంగా నేటికి సాధన చేస్తూ ఆదర్శ్ అనిపించారు. ఎమ్మిగనూరు మైదానంలో యువకులు అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న వారిపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.

### నేషనల్ పోటీల్లో అదుర్స్ - ఎర్రకోట శివలింగప్ప

తల్లిదండ్రులు ఎర్రకోట మణేమ్మ, ఈరన్న వ్యవసాయ పనులు చేస్తున్నారు. రోజూ తెల్లవారుజామున ఐదు గంటలకు మైదానంలో నిరంతరం సాధన చేస్తున్నాను. అథ్లెటిక్స్ విభాగంలో 5కి.మీ 1500 పరుగుపందెం, 400 మీటర్ల రిలే పరుగు పందెంలో సాధన చేస్తున్నా. మంత్రాలయంలోని రాఘవేంద్ర కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాను. క్రాస్ కంట్రీ పోటీల విభాగంలో నేషనల్ స్థాయిలో పోటీపడ్డాను. రాయలసీమ వర్సిటీ పరిధిలో నంద్యాలలో జరిగిన పోటీల విభాగంలో 5 కి.మీ పరుగు పందాన్ని 17 నిమిషాలకు పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచాను. 1500 మీటరు పరుగు పందెంలోనూ బంగారు పతకం సాధించాను. 4100 మీటర్ల రిలే పరుగు పందెంలో వెండి పతకం సాధించాను. కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరులో ఈనెల 14వ తేదీ నుంచి జరిగే నేషనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనేది లక్ష్యం.

శివలింగప్ప, బి.నాయుడితో కోచ్ మల్లికార్జున

### నాలుగు గంటల సాధన - బి.నాయుడు

అథ్లెటిక్స్ విభాగంలో రాణించాలన్నదే ఆశయం. అమ్మనాన్నలు నరసప్ప, లక్ష్మి కూలీ పనులు చేస్తున్నారు. పోటీల్లో సత్తా చాటేందుకు మైదానంలో రెండు గంటల పాటు సాధన చేస్తున్నా. ఎమ్మిగనూరు మైదానంలో ఉదయం, సాయంత్రం రెండు గంటల పాటు కఠోర సాధన చేస్తున్నా. మంత్రాలయంలోని ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ చదివాను. అథ్లెటిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో పాల్గొన్నాను. వైష్ణవి కళాశాలలో డిగ్రీ చదువుతూ అథ్లెటిక్స్‌లో రాణిస్తున్నాను. రాయలసీమ వర్సిటీ పరిధిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీల్లో పాల్గొన్నా. 800 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించాను. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నా.

## డీడీపీ వృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంపును లక్ష్యంగా చేసుకుని స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్లాన్ యూనిట్ల ద్వారా సమగ్రంగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం స్వర్ణాంధ్ర-2047 జిల్లా విజన్ ప్లాన్ యూనిట్లలో స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి, పీ-4 కార్యక్రమం, జిల్లా ప్రగతి సూచికలపై ఆమె సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విజన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేయడంతోపాటు ఏడు నియోజకవర్గాల పరిధిలో కూడా యూనిట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రతి విభాగంలో 15శాతం వృద్ధిని సాధించాల్సి ఉందన్నారు. జిల్లాలో తలసరి ఆదాయం రూ.3లక్షలకు పైగా ఉన్న మండలాల్లో మహానంది ఉండగా, తక్కువగా ఉన్న మండలాల్లో నందికొట్కూరు, పగిడ్యాల ఉన్నాయన్నారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 4,585 మంది మార్గదర్శకులుగా నమోదు కాగా.. 36,767 బంగారు కుటుంబాలు ఉన్నాయన్నారు.

## ఏటీవీఎంతో సులభంగా టికెట్లు పొందండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : రైల్వే ప్రయాణికులకు త్వరగా టికెట్లు అందించేందుకు, ఏటీవీఎం(ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మిషిన్)లను రైల్వే శాఖ అందుబాటులోకి తెచ్చింది. పండగల సమయంలో స్టేషన్‌లలో రద్దీ అధికంగా ఉంటోంది. బుకింగ్ కేంద్రాల వద్ద గంటల తరబడి నిరీక్షించకుండా కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించడానికి ఏటీవీఎంలు ఉపయోగపడతాయి. ప్రయాణికులు సాధారణ టికెట్లను ఈ యంత్రాల ద్వారా తీసుకోవచ్చు.

నంద్యాల రైల్వే స్టేషన్‌లో ఏటీవీఎం యంత్రం

- ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో రోజూ 5వేల మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. ఏటీవీఎంల వీటి ద్వారా ప్లాట్‌ఫాం, సాధారణ టికెట్లు తీసుకోవచ్చు. స్మార్ట్ కార్డులు, యూపీఐ వంటి డిజిటల్ చెల్లింపుల ద్వారా సులభంగా వెంటనే పొందవచ్చు. స్మార్ట్ కార్డు తీసుకోవడంతో బోనస్ వంటి ప్రయోజనాలు ఉంటాయని రైల్వే అధికారులు సూచిస్తున్నారు.

### ఉపయోగం ఇలా..

స్టేషన్‌లో ఉండే ఏటీవీఎం వద్దకు వెళ్లి భాష, టికెట్‌ను ఎంపిక చేసుకోవాలి. తర్వాత ఎక్స్‌ప్రెస్, ప్యాసెంజర్ వంటి రైలు రకాన్ని ఎంచుకొని గమ్యస్థానం స్టేషన్ పేరు, ప్రయాణికుల సంఖ్య, ఇతర వివరాలు నమోదు చేయాలి. యూపీఐ లేదా స్మార్ట్ కార్డు ద్వారా నగదు చెల్లించిన తరువాత యంత్రం నుంచి టికెట్ వస్తుంది. స్మార్ట్ కార్డు కోసం ప్రయాణికులు రైల్వే కౌంటర్‌లో అధికారులను సంప్రదించాలి. స్మార్ట్ కార్డును రీఛార్జి చేసినప్పుడు 3నుంచి 5శాతం బోనస్ లభిస్తుంది.

# ఉద్యోగుల సమస్యలు విన్నవించండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ దైనందినులు, కాలమాన పట్టికలను జిల్లా కలెక్టర్ రాజకుమారి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఉద్యోగులు సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్జీవో సంఘం రాష్ట్ర సహా అధ్యక్షుడు వి.దస్తగిరిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు హుస్సేన్‌రెడ్డి, కార్యదర్శి నర్సారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు మణిశేఖరరెడ్డి, నాగార్జునరెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, దాదబాషా, మునిస్వామి, రమణ, ప్రసాద్, విజాయారెడ్డి, నరసయ్య, అంకిరెడ్డి, గోవిందు, నారాయణ పాల్గొన్నారు.

కాలమాన పట్టికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్

### రైతుల ప్రగతికి దోహదపడాలి

నంద్యాల పట్టణం , న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ అధికారులు రైతుల సేవలో నిబద్ధతతో పనిచేసి వారిని ప్రగతి పథంలో ముందుకు నడిపించాలని కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. స్థానిక తన ఛాంబర్‌లో ఆమె మంగళవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన దైనందిని, కాలమాన పట్టికలను ఆవిష్కరించారు. పంట విత్తనం నుంచి కోత వరకు ఎలుకలతో నష్టం జరుగుతున్నందున సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో పాల్గొని మెరుగైన దిగుబడులు పొందాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, అధికారులు, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లించకుండా వాహనాలు నడిపితే చర్యలు

డోన్ హైవేపై బస్సుకు జరిమానా విధించిన ఎంవీఐ టి.క్రాంతికుమార్

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రోడ్డు పన్ను చెల్లించకుండా వాహనాలను అక్రమంగా రహదారులపై నడిపితే అటువంటి వాహనదారులపై చర్యలు తప్పవని మోటార్ వాహనాల తనిఖీ అధికారి టి.క్రాంతికుమార్ హెచ్చరించారు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు డోన్ హైవేపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఎంవీఐ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. వ్యాపార సంబంధిత సరకులు తరలిస్తున్న (జనరల్ మర్చండైజ్ గూడ్స్) మూడు బస్సులపై రూ. 30వేల జరిమానా విధించారు. హైదరాబాద్ నుంచి కదిరికి వెళ్తున్న నాగాలాండ్ రిజిస్ట్రేషన్ గల బస్సు ఎన్ఎల్-02-బి-5445ఎస్ఎల్వి ట్రావెల్స్ బస్సు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన రోడ్డు పన్ను చెల్లించకుండా అక్రమంగా హైవేపై వెళ్తుండటం పట్ల రూ. 2.62 లక్షలు జరిమానా విధించారు.

## కుళాయి నీళ్లలో పావురం అవశేషాలు

పైపులోంచి వస్తున్న పావురం అవశేషాలు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలంలోని ముచ్చిగేరి గ్రామంలో కుళాయి నీళ్లలో పావురం ఈకలు, మాంసం ముద్దలు బయటికి వచ్చాయి. దీంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఓహెచ్చార్ ట్యాంకులో ఇటీవల పావురం పడి మృతి చెందింది. నీటిని సరఫరా చేసే గొట్టపు మార్గంలో ఇరుక్కుపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. వాటర్‌మెన్ గొట్టపు ద్వారం వాల్వును ఊడదీయడంతో పావురం ముక్కలు బయటికి వచ్చాయి. నీటి సరఫరా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ట్యాంకులో పావురాలు, కాకులు, పిచ్చుకలు పడి తాగునీరు కలుషితమవుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పదిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతిలో మెరుగైన ఫలితాల సాధనే ఎస్టీయూ ప్రధాన లక్ష్యమని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్, అజాంబేగ్ పేర్కొన్నారు. కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రెడ్డి చేతులమీదుగా మంగళవారం పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ నిపుణులైన ఉపాధ్యాయుల ద్వారా ఎస్ఎస్‌సీ స్టడీ మెటీరియల్ రూపొందించామన్నారు. బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు రంగస్వామి, నంద్యాల మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, దేవేంద్రుడు, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

## సైనికుల సంక్షేమానికి కృషి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని సైనిక సంక్షేమ శాఖ ఉమ్మడి కర్నూలు జిల్లా ఉప సంచాలకుడు రత్నరూత్ అన్నారు. ఆలూరులో సంక్షేమ పథకాలపై అవగాన కల్పించారు. ప్రభుత్వం సైనికుల కుమార్తెలకు ఇస్తున్న వివాహ ప్రోత్సాహకం రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచారని చెప్పారు. సైనికుల కుటుంబాలకు ఇంటి పన్ను కూడా మినహాయింపు ఇస్తుందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఐదు వేల మందికి పైగా సైనికులు ఉన్నారని, వీరంతా కుటుంబ సభ్యులకు డిపెండ్ కార్డ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సైనికుల సంఘం ఆలూరు తాలుకా అధ్యక్షులు శివప్రసాద్, కార్యదర్శి గోపాల్, గౌరవ అధ్యక్షులు ఎస్‌బి శ్రీనివాసులు, మహేష్, రంగస్వామి పాల్గొన్నారు.

## మోటార్లు, విద్యుత్తు తీగల చోరీ

ఎ.కోడూరు(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: బండిఆత్మకూరు మండలంలో మోటార్ల దొంగలు రెచ్చిపోతున్నారు. ఈర్నపాడు, చిన్నదేవళాపురం తదితర గ్రామాలకు చెందిన పొలాల వద్ద ఉన్న మోటార్లు, మోటార్ల తీగలు ఎత్తుకెళ్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం అయ్యవారి కోడూరు గ్రామానికి చెందిన నాగిరెడ్డి, రామచంద్రుడు, ఈశ్వర్‌రెడ్డి, మానందిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డితోపాటు మరో 14 మంది రైతులకు చెందిన మద్దిలేరువాగు మోటార్ల తీగలను రాత్రి సమయంలో కత్తిరించుకొని వెళ్లారు. తెల్లవారుజామున గుర్తించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.

## విభజన పత్రాలపై సరళమైన స్టాంపు డ్యూటీ విధానం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూముల విభజనకు సంబంధించి ప్రజలకు మరింత సులభమైన, పారదర్శకమైన విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో ఆధారంగా ఈ మేరకు స్టాంపు డ్యూటీ నిర్ణయించినట్లు మంగళవారం పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ నిబంధనల ప్రకారం విభజనకు లోబడి ఉన్న భూమి మొత్తం మార్కెట్ విలువ రూ.10 లక్షల వరకు ఉంటే కేవలం రూ.100 మాత్రమే వసూలు చేయబడుతుందన్నారు. రూ.10 లక్షలకు మించి ఉంటే రూ.1000 స్థిర స్టాంపు డ్యూటీగా నిర్ణయించబడి ఉంటుందన్నారు. విభజన పత్రాలను రిజిస్ట్రేషన్ చేయించుకుంటే చట్టబద్ధమైన హక్కులతోపాటు భవిష్యత్తు తగాదాలకు చెక్ పడుతుందని వివరించారు.

## జీవితాల్లో సంతోషాలు నింపాలి : ఎస్పీ

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఎస్పీ సునీల్ షొరాణ్ మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా రోడ్లపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై అవగాహన

మాట్లాడుతున్న మహిళా విభాగం వైద్యులు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను గుర్తించకపోతే ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని స్త్రీ వైద్య నిపుణురాలు డా.నర్మదా అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం మహిళా పోలీసు అధికారులకు, సిబ్బందికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. బాలికలకు వ్యాక్సినేషన్ వేయడంతో క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారన్నారు. వైద్యురాలు డా.వసుధ, డా.మాధవి, డా.లక్ష్మీసౌజన్య, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టి కేసీ కెనాల్, తుంగభద్ర దిగువ కాల్వవ, ఆర్డీఎస్ ఆయకట్టును పరిరక్షించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి కోరారు. ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను వివరిస్తూ ముఖ్యమంత్రికి రాసిన ఉత్తరాన్ని ఆయన మంగళవారం విడుదల చేశారు. పశ్చిమ కర్నూలు ప్రాంతం, తెలంగాణలోని కరవు పీడిత ప్రాంతాలకు సాగునీరు, తాగునీటి సమస్యలకు శాశ్వతంగా నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, ఖాసీం మియా, రాముడు, కొమ్మా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయంలో చోరీ

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణం ఎస్‌బీఐ కాలనీ సమీపంలో చెరువు కట్టపై ఉన్న గంగమ్మ ఆలయంలో దొంగలు పూజా సామగ్రిని చోరీ చేసినట్లు నిర్వాహకులు సంజీవరాయుడు మంగళవారం తెలిపారు. ఆలయానికి వేసిన తాళాన్ని పగులగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలో ఉన్న వస్తువులను చోరీ చేసినట్లు తెలిపారు.


## మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్

O/o. పురపాలక సంఘ కార్యాలయం, డోన్

ఆర్.ఓ.సి.నెం.1463/2024-ఏ1, తేదీ: 13.01.2026, డోన్

### బహిరంగ వేలం ప్రకటన

డోన్ పురపాలక సంఘ పరిధిలో నూతనముగా నిర్మించిన మున్సిపల్ కూరగాయల మార్కెట్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నందలి ఖాళీగావున్న ఈ దిగువ తెలిపిన షాపు రూములకు మరియు షెడ్‌లకు గుడ్‌వీల్ ప్రాతిపదికన నెలసరి బాడుగపై లీజుకు ఇచ్చుటకు తేదీ: 21.01.2026న పురపాలక సంఘ కార్యాలయ ఆవరణము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. ప్రభుత్వము వారి నిబంధనలు షరతులకు లోబడి బహిరంగ వేలము ద్వారా నెలసరి అద్దె ప్రాతిపదికన వేలం నిర్వహించు షాపుల వివరములు.

| వ.నెం. | షాపు రూము/ షెడ్ల వివరములు | సాల్వెన్సీ మొత్తము (ఒక్కొక్క షాపుకు) | ధరావత్తు రూ. (ఒక్కొక్క షాపుకు) (Non Refundable) |
|---|---|---|---|
| 1 | మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు రూములకు | 2,50,000.00 | 1,00,000.00 |
| 2 | మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ షెడ్లకు | 75,000.00 | 10,000.00 |

వేలం వేయు షాపు రూముల వివరములు

| వేలం తేదీ | షాపు రూము నెం. | మొత్తము షాపు రూములు |
|---|---|---|
| 21-01-2026 ఉదయం: 11:30 గం॥లకు | దుర్గమ్మ గుడి ప్రక్కన గల షాపింగ్ కాంప్లెక్స్ నందు షాప్ రూమ్ నెం.36 (రిజర్వేషన్-PH) | (01 రూము) |
| | పాత మున్సిపల్ ఆఫీసు ముందు భాగము నందు గల షాప్ రూమ్ నెం.48 | (01 రూము) |
| | న్యూ మున్సిపల్ మార్కెట్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నందు గ్రౌండ్ ఫ్లోర్ నందలి షాపురూమ్ నెం.24, 25, 26, 28, 31, 32, 35, 41, 43, 46, 47, 48 | (12 రూములు) |
| | న్యూ మున్సిపల్ మార్కెట్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నందు గ్రౌండ్ ఫ్లోర్ స్టాల్ నెం.60 | (01 స్టాల్) |

**షరతులు:** 1.వేలము నందు పాల్గొను వారు డిపాజిట్ మున్సిపల్ కమిషనరు, డోన్ వారి పేరిట పై తెలిపిన మొత్తమునకు డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సాల్వెన్సీ సర్టిఫికేట్ వేలంనకు కనీసం 24 గంటల ముందు సమర్పించవలెను.
2.వేలము నందు పాల్గొను వారు ఇంటి పన్నులు, నీటి కొళాయి పన్నులు మరియు ఏ ఇతరములు పురపాలికకు బకాయి లేకుండా చెల్లించిఉండవలెను.
3.వేలం నందు పాల్గొను వారు లీజు గెజిట్‌లోని నిబంధనలు, షరతులకు బద్ధులై ఉండవలెను.
4.వేలము వాయిదా వేయుటకు మరియు రద్దు పరచుటకు కమిషనరు గారికి పూర్తి అధికారము కలదు.
ఇతర సమాచారము కొరకు కార్యాలయము పని వేళలలో రెవెన్యూ విభాగము నందు సిబ్బంది/ అధికారులను సంప్రదించగలరు.

సం/- కమిషనరు, డోన్ పురపాలక సంఘం


## ఆదోని జిల్లా అసాధ్యమంటే ఎలా?

■ మంత్రి టీజీ భరత్‌తో ఐకాస నాయకుల వాగ్వాదం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా మంత్రి టి.జి.భరత్‌ను ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు మంగళవారం కలిసి విన్నవించారు. ఇందుకు మంత్రి మాట్లాడుతూ.. ఆదోని జిల్లా ఏర్పాటు అసాధ్యమని పేర్కొనడంతో ఐకాస నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వాగ్వాదానికి దిగారు. మంత్రితో తమకు అవసరం లేదని, ఆదోని జిల్లాయే కావాలని ఐకాస నాయకులు అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు. అంతలోనే మంత్రి స్పందిస్తూ.. ఐకాస నాయకులను లోపలికి పిలిపించారు. ఐకాస నాయకుల నుంచి వినతి పత్రం స్వీకరించి, ఆదోని జిల్లా అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

- ఆదోని జిల్లా అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని ఐకాస నాయకులు ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసి విన్నవించారు. కార్యక్రమంలో ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, దస్తగిరినాయుడు, నూర్‌అహ్మద్, కోదండ పాల్గొన్నారు.
- ఆదోని జిల్లా కోసం ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహారదీక్షలు మంగళవారం 59వ రోజుకు చేరాయి. దీక్షకు గంగపుత్రుల సంఘం సభ్యులు మద్దతు తెలిపారు.

ఎంపీ బస్తిపాటి నాగరాజుకు వినతి పత్రం అందజేస్తున్న ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు

## ప్రజాభిప్రాయ సేకరణ 20న

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డిస్కం ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాల, విద్యుత్తు ఛార్జీలపై నంద్యాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు కోవెలకుంట్ల విద్యుత్తు శాఖ డీఈ సతీష్‌కుమార్‌రెడ్డి మంగళవారం తెలిపారు. 20న తిరుపతి, 22, 23న విజయవాడ, 27న కర్నూలు నుంచి ఏపీఈఆర్సీ ఉన్నతాధికారులు హైబ్రీడ్ విధానంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తారన్నారు. వినియోగదారులు తప్పకుండా హాజరై అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలపాలన్నారు.


EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

REAL ESTATE

ఓర్వకల్లు ఇండస్ట్రియల్ ఏరియాలో వెంచర్స్ కలవు. కర్నూలు టౌన్ లో హౌసెస్, అపార్ట్‌మెంట్స్, విల్లాస్ కలవు. శివ: 99636 19327.

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలి పసుపుల గ్రామపరిధిలో నూతన వెంచర్‌నందు ప్లాట్లు&ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును.శ్రీరామ్:99853 43829

FLAT FOR SALE

కర్నూలు అమ్మ హాస్పిటల్ వెనుక లైన్ లో G+4 Floors వున్న ఇంటిలో 4th Floor Individual Flat (2200 Sft) అమ్మకానికి కలదు. సెల్: 63029 47836.

HOUSE FOR SALE

కర్నూలు శ్రీరామ్ నగర్, C-క్యాంపు రైతు బజార్ లైన్, శ్రీచైతన్య స్కూలు దగ్గర, శివాలయం వీధిలో 2.75 సెంట్ల ఇల్లు అమ్మబడును. సంప్ర: 99855 45066.

LAND FOR SALE

మామిడితోట అమ్మకమునకు కలదు. విస్తీర్ణం 6 ఎకరాల 27 సెంట్లు ఓర్వకల్లు మండలం, ఉయ్యాలవాడ గ్రామం. సంప్ర: 90000 99494.

JOBS

కర్నూలు జిల్లా కిమ్స్ హాస్పిటల్ నందు మరియు కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఒక హాస్పిటల్ నందు పేషెంట్ దగ్గర హెల్పర్ గా ఉండే వార్డ్ బాయ్ గా పనిచేయుటకు అబ్బాయిలకు 4 పోస్టులు, హౌస్ కీపింగ్ లో మహిళలకి 3 పోస్టులు కలవు. వార్డ్ బాయ్స్ కి చదువు అవసరం లేదు. జీతం: 12,000/- చేతికి వచ్చును. యుగంధర్: 99499 66477.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్/ టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/- నుండి 15,000/- ఫిక్స్ డ్ సాలరీ, నో టార్గెట్, సంప్ర: 63055 97809.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


(c) eenadu

## బస్టాండులో సమస్యలా.. ఫోన్ చేయండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల ఆర్టీసీ బస్టాండులో సమస్యలున్నాయా.. సౌకర్యాల లేక ఇబ్బందులు పడుతున్నారా.. బస్టాండులోని దుకాణాల్లో అధిక ధరలు వసూలు చేస్తున్నారా.. బస్సులు సరైన సమయానికి రావడం లేదా.. బస్సులు ఎక్కే చోట ఆపడం లేదా.. తాగునీరు, మరుగుదొడ్లలో ఇబ్బందులున్నాయా.. ఇలాంటి వాటిని ఆర్టీసీ డిపో మేనేజర్ మాధవీలత దృష్టికి తీసుకురావచ్చు. ఆర్టీసీ డీఎంతో 'ఈనాడు' ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. నేరుగా మీ సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందవచ్చు.

**తేదీ : 14.1.26 సమయం : ఉదయం 10 నుంచి 11 గంటల వరకు**

**ఫోన్ చేయాల్సిన నంబరు: 99592 25800**

# నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

## ఎంఈవో కార్యాలయానికి భూమిపూజ

గోస్పాడు, న్యూస్‌టుడే: మండల కార్యాలయ కూడలిలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ మంగళవారం ఎంఈవో కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రూ.40 లక్షలతో కార్యాలయం మంజూరు చేసిందని, దీంతో మండల స్థాయిలో విద్యా పరిపాలన సులభతరమవుతుందని పేర్కొన్నారు. సర్పంచ్ ప్రమీల, అధికారులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) నందికొట్కూరు: 94403 61729 ఆత్మకూరు: 90149 09024 నంద్యాల: 98853 28120

నంద్యాల పురపాలకం: ?: పట్టణంలోని సలీంనగర్, ఎస్బీఐ కాలనీలోని సాయి అపార్ట్‌మెంట్స్ వద్ద కాల్వలు శుభ్రం చేయడం లేదు. మురుగు చేరి దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. **- బాషా, శశి** ?: ఎన్జీవోస్ కాలనీలో వీధికుక్కలతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. **- రామయ్య** ✔: సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. త్వరలోనే కుక్కల సమస్యలను పరిష్కరిస్తాం. **- లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

మిడుతూరు: ?: మండల కేంద్రం మిడుతూరు కూడలిలో కుక్కల బెడద అధికంగా ఉంది సమస్యను పరిష్కరించాలి. **- శేఖర్, స్థానికుడు** ✔: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- కళ్యాన్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి, మిడుతూరు**

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: నంద్యాల రహదారి మలుపులో కబరస్తాన్ ఎదురుగా ఉన్న చేతిపంపు చాలా రోజులుగా పని చేయటం లేదు. మరమ్మతుల కోసం చేతిపంపు విడి భాగాలు తీసుకువెళ్లి అమర్చలేదు. **- మహ్మద్, ఆత్మకూరు** ✔: చేతిపంపునకు మరమ్మతులు చేయిస్తాం. **- షాహీర్‌బాష, పురపాలక ఏఈ** ?: సాయిబాబానగర్‌లో గుండ్లకమ్మకాల్వలో పూడిక, వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తోంది. **- శ్రీకాంత్, స్థానికుడు.** ✔: మురుగు కాల్వలో పూడిక తొలగిస్తాం. **- జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టరు**

## అభివృద్ధి పథంలో పల్లెలు

మిడుతూరు, న్యూస్‌టుడే: మండలంలోని పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పల్లెపండుగ 2.0తో గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే తారురోడ్డు, సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి కాగా, రెండో విడత సైతం ప్రారంభమైనట్లు వెల్లడించారు. మిడుతూరు మండలం మాసపేట మజరా గ్రామమైన ఉప్పలదియా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మంగళవారం భూమిపూజ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన సోఫియాబీ అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి రూ.63,781 చెక్కును అందజేశారు. మండల తెదేపా అధ్యక్షుడు కాతా రమేష్‌రెడ్డి, కమతం వీరారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే జయసూర్య, నాయకులు

## ఆటల పోటీలు ఐక్యతకు చిహ్నం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహించే ఆటల పోటీలు గ్రామ ఐక్యతకు చిహ్నమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. అల్లూరు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకుని, కొద్దిసేపు ఆట ఆడారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రైతు బజారు.. రైతుల్లేక బేజారు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘంలో నిర్మించిన రైతు బజారు నిరుపయోగంగా మారింది. రైతులు పండించిన కూరగాయలు, ఆకుకూరలను రైతు బజారుకు తరలించి వారు మద్దతు ధర పొందడంతో పాటు కొనుగోలుదారులకు తక్కువ ధరకే లభ్యమయ్యేందుకు దీన్ని ఏర్పాటు చేశారు. కానీ, రైతులు, కొనుగోలు దారుల రాకపోవడంతో అలంకారప్రాయంగా దర్శనమిస్తోంది.

● 2019లో తెదేపా ప్రభుత్వం రైతు బజారు నిర్మాణానికి రూ.65లక్షలు కేటాయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శిలాఫలకం ఆవిష్కరించారు.

● తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మాణ పనులు పూర్తి చేసి 2020లో ప్రారంభించింది. కానీ, రైతులు కూరగాయలను రైతు బజారు వరకు తీసుకొచ్చి అమ్మేందుకు మాత్రం విఫలమైంది. రైతులు తమ ఉత్పత్తులు తీసుకురాకపోవటంతో కొనుగోలుదారులు రాక రైతు బజారుకు తాళం పడింది. కూటమి ప్రభుత్వంలోనైనా రైతు బజారును వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

తాళం వేసిన రైతు బజారు

### కూరగాయల ఉత్పత్తులకు పెద్దపీట

ఆత్మకూరు ప్రాంతంలో కరివేన, వడ్లరామాపురం, బాపనంతాపురం, కురుకుంద, వెంకటాపురం, కొత్తపల్లి మండలంలోని పెద్ద గుమ్మడాపురం, దుద్యాల, లింగాల, కపిలేశ్వరం, మాడుగుల, పాములపాడు మండలంలోని ఇస్కాల, పాములపాడు, కొక్కెరంచ, ఎర్రగూడూరు గ్రామాల్లో పంటలు పండిస్తున్నారు. అన్నదాతలు టమాటా, వంకాయ, పచ్చిమిర్చి, బెండకాయ, వంకాయ, ఉల్లిగడ్డ, గోంగూర, తోటకూర, పాలకూర, కొత్తిమీర, కరివేపాకు పండిస్తున్నారు. రైతులు తాము పండించిన పంటలను మహిళలు తలపై, పురుషులు సైకిళ్లపై గంపల్లో పెట్టుకుని ఆత్మకూరులోని వీధుల్లో తిరుగుతూ అమ్ముతున్నారు. గోంగూర కట్ట రూ.పది, కొత్తిమీర కట్ట రూ.అయిదు చొప్పున అమ్ముతున్నారు. కూరగాయల సాగుపై ఆధారపడి వేలాది మంది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి.

### ★ అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం

**చైతన్య పరచకపోవడంతో..**

రైతు బజారులో మొత్తం 30 దుకాణాలున్నాయి. నిబంధనల ప్రకారం రైతు బజారు అధికారులు, ఉద్యోగులు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించి కూరగాయలను రైతు బజారుకు తీసుకువచ్చేలా చైతన్యపర్చాలి. రైతు బజారుకు తీసుకురావడంతో రుణ వసతి, విక్రయాల్లో రాయితీ వర్తింపజేస్తామని అర్థమయ్యేలా వివరించాలి. రైతు బజారు ప్రారంభంలో నామమాత్రం గ్రామాల్లో పర్యటించినా రైతులను చైతన్యపరచలేకపోయారు. దీంతో రైతులు ఉత్పత్తులు తీసుకురావడం లేదు. తరువాత గుర్రపు బండిపై ప్రచారం నిర్వహించటంతో కొనుగోలుదారులు అధిక సంఖ్యలో వచ్చేవారు. క్రమంగా రైతులు కాకుండా వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేయటంతో కొనుగోలుదారుల సంఖ్య తగ్గిపోయింది. దీంతో ప్రభుత్వ ఉద్దేశం నీరుగారిపోతోంది.

## కాళికాంబకు అష్టాదళ పాదపద్మారాధన

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: పట్టణంలోని గాంధీచౌక్ ఉన్న కాళికాంబా చంద్రశేఖరస్వామి ఆలయంలో మంగళవారం అమ్మవారికి అష్టాదళ పాదపద్మారాధన సేవ నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారి మూలవిరాట్‌కు సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు చేశారు. 108 వెండి పుష్పాలతో అమ్మవారికి ప్రత్యేక పూజ చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## మహానంది దారి.. సమస్యలు తీరి

మహానంది నుంచి మహానందిపారం గ్రామం వరకు(3 కి.మీ) ఏళ్లుగా రాకపోకలకు అంతరాయంగా ఉండేది. వైసీపీ ప్రభుత్వ హయాంలో కనీసం మరమ్మతులూ చేయకపోవడంతో సుమారు 3వేల గోతులు ఏర్పడ్డాయి. మహానంది నుంచి గాజులపల్లె రైల్వేస్టేషన్‌కు, నంద్యాల-గిద్దలూరు ప్రధాన రహదారికి చేరుకునేందుకు గంటల సమయం పట్టేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.7.8లక్షల నిధులు మంజూరయ్యాయి. దీంతో రహదారిని బాగు చేయడంతో పాటు పాలేరు వాగు దిగువ వంతెనకు రక్షణ దిమ్మెలు ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, మహానంది

## చూడకుంటే.. ప్రమాదమే

నంద్యాల పట్టణం సరస్వతీనగర్ నుంచి శ్యాంనగర్‌కు వెళ్లే దారిలో రోడ్డు మధ్యలో మార్గబిలం మూత లేకుండా ప్రమాదకరంగా మారింది. విద్యార్థులు, ఉద్యోగులు వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాల్లో, నడుచుకుంటూ ఈ దారిలో వెళ్తుంటారు. ఈ గుంతను గమనించకుండా ప్రయాణిస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. మార్గబిలానికి మూత ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

## పేరుకున్న వ్యర్థాలు

సున్నిపెంటలోని పెద్ద మసీదు సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. పక్కనే ఈద్గా ఉంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, చిన్నపాటి వర్షానికి దుర్వాసన వెదజల్లుతుందని ఆ ప్రాంతంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెత్తాచెదారాన్ని తొలగించాలని స్థానిక ప్రజలు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, సున్నిపెంట సర్కిల్

## లీకేజీ గుంత... ప్రయాణికుల చింత

కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే మార్గంలో కల్వర్టు వద్ద, కోర్టు మార్గం ఎదురుగా రెండు ప్రాంతాల్లో లీకేజీ మరమ్మతుల కోసం గుంత తవ్వారు. సంగమేశ్వరం సర్కిల్, దుద్యాల రస్తా, ఆర్డీటీకాలనీ, కోర్టు, ప్రభుత్వ ఆసుపత్రి, జగనన్న లేఅవుట్, డిగ్రీ కళాశాల ప్రాంతాలకు ఇదే మార్గంలో వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రధాన రహదారి కావటంతో వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతున్నాయి. ఈ రెండు లీకేజీ గుంతలు రహదారి పక్కనే ఉండటంతో వాహనాలు గుంతలో పడే ప్రమాదం ఉంది. – న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

## మట్టికుప్ప తరలింపు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలో కేంద్ర ప్రభుత్వ గిడ్డంగుల వద్ద ఇటీవల వేసిన కొత్త రోడ్డుపై క్యూరింగ్ కోసం కట్టిన మట్టి కట్టలను తొలగించి అక్కడే పడేశారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యపై సోమవారం 'ఈనాడు'లో 'మట్టి కుప్ప.. వాహనదారులకు తిప్పలు' శీర్షికతో చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు మట్టికుప్పను సిబ్బందితో తొలగించారు.

### షెడ్డు తొలగింపు

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం పద్మావతినగర్ ప్రధాన రహదారిలో మురుగు కాల్వపై షెడ్డు ఏర్పాటు చేసుకున్నారు. కాల్వను ఆక్రమించుకొని షెడ్లు ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నారని, ఈనెల 10వ తేదీన 'ఈనాడు'లో 'బండలు వేసి.. కాల్వను ఆక్రమించి' శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. నంద్యాల పురపాలక కమిషనర్ ఆదేశాల మేరకు కాల్వపై ఉన్న షెడ్డును తొలగించారు.

## దుకాణ సామగ్రి తీసివేత

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణంలోని పలుచోట్ల రహదారులు, మురుగు కాల్వలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. రోడ్లపైనే దుకాణాల సామగ్రి ఉంచుతున్నారు. దీనిపై ఈనెల 8న 'ఈనాడు'లో 'అడ్డంగా ఆక్రముంచేస్తున్నారు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పురపాలక కమిషనర్ శేషన్న బైర్మల్ వీధిలో రహదారులపై దుకాణ సామగ్రి ఉంచిన వారికి తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

## సంక్షిప్త సమాచారం

**కొత్తపల్లి:** వసంత పంచమి వేడుకలతో కొలనుభారతి సమీపంలోని అటవీ ప్రాంతంలో కాలుష్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆత్మకూరు అటవీ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పన్ అటవీశాఖ సిబ్బందికి సూచించారు. కొలనుభారతిలో జరుగుతున్న వసంత పంచమి వేడుకల ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. నిషేధిత ప్లాస్టిక్, ఇతర కాలుష్య పదార్థాలు అటవీ ప్రాంతంలో వేయకుండా చూసుకోవాలన్నారు. ఎఫ్ఆర్వో ప్రణిత, ఎఫ్ఎస్‌వో జ్యోతి స్వరూప్ పాల్గొన్నారు.

**పాణ్యం గ్రామీణం:** శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బోగి మంటలు వేసి విద్యార్థులు నృత్యాలతో సందడి చేశారు.

**నంద్యాల పురపాలకం:** పట్టణంలో ప్రధాన వీధులైన గాంధీచౌక్, బైర్మల్‌వీధి, బంగారు దుకాణాల బజారు తదితర ప్రాంతాల్లో ఉచిత మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి, జనతావారధి సమన్వయకర్త కశెట్టి చంద్రశేఖర్ కోరారు. పురపాలక కమిషనర్ బండి శేషన్నకు వినతిపత్రాన్ని అందజేశారు.

**పాణ్యం గ్రామీణం:** సీపీఐ శత జయంతి ఉత్సవాల్లో చేపట్టిన జీపు జాత మంగళవారం పాణ్యంకు చేరుకుంది. సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయక కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, సోమన్న, నరసింహుడు పాల్గొన్నారు.

**నంద్యాల గాంధీచౌక్:** నారాయణ జపమే ముక్తికి మార్గమని తితిదే బ్రహ్మోత్సవ వ్యాఖ్యాత, ప్రవచనకర్త డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు పేర్కొన్నారు. సంజీవనగర్ రామాలయంలో తిరుప్పావై దివ్య ప్రవచనాలు వివరించారు.

**నంద్యాల రైతునగరం:** పట్టణంలోని బసవతారకనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ బ్యాంకు ఆధ్వర్యంలో 20 కుర్చీలు, 2 కార్పెట్లను అందజేసినట్లు సీడీపీఓ చంద్రకళ తెలిపారు.

**గోస్పాడు:** పబ్లిక్ టాయిలెట్ల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన 7సెంట్ల స్థలంలోనే ఎంఈవో కార్యాలయం నిర్మిస్తున్నారని సీపీఐ నాయకులు జిలానీబాషా, గోకారి ఆరోపించారు. ఎన్ఎండీ ఫిరోజ్‌కు వినతిపత్రం అందజేశారు.

**నంద్యాల పాతపట్టణం:** లయన్స్ క్లబ్ అంతర్జాతీయ సేవాసంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా దివ్యాంగులకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. స్థానిక కార్యాలయంలో లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యులు భవనాశి నాగమహేష్ సౌజన్యంతో 16 మంది దివ్యాంగులకు సరకులు పంపిణీ చేసినట్లు క్లబ్ ఉపాధ్యక్షుడు భవనాశి నాగహితేష్ తెలిపారు.

**మహానంది:** మండలం ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా అబ్దుల్లాను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కరాటే మాబాషా తెలిపారు. నబీనగర్‌లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఉల్లిగడ్డల బొల్లవరం గ్రామానికి చెందిన అబ్దుల్లాను ఎంపిక చేశారన్నారు.

**పగిడ్యాల:** సంక్రాంతి తిరుణాల ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల14న ముగ్గుల పోటీలు, ట్రాక్టర్ రివర్స్ గేమ్, 15న, 16న ఎద్దుల బండ లాగుడు, ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు, పొట్టేళ్ల పందెం కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే బీసీల అభ్యున్నతి

నంద్యాల గాంధీ చౌక్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ రాజకుమారిని కలిసి జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తమకు కార్యాలయ ఏర్పాటుకు స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. నాయకులు పృథ్వీరాజ్ యాదవ్, గోవిందునాయుడు, విజయగౌరీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

## వైభవంగా తిరుణాల ఉత్సవాలు

పగిడ్యాల, న్యూస్‌టుడే: తూర్పు ప్రాతకోట గ్రామంలో సంక్రాంతి తిరుణాలును పురస్కరించుకుని శ్రీగంగాపార్వతి సమేత నందీశ్వరస్వామి ఆలయ ఆవరణలో గ్రామస్థుల ఆధ్వర్యంలో అర్చకులు బాలకృష్ణ శర్మ, వేద పండితులు కలశ పూజ వేడుకలను మంగళవారం నిర్వహించారు. కలశాలలో పవిత్ర జలాలు నింపి, సహస్ర కళాధివాసం, విశ్వక్సేన ఆరాధన, సంకల్పం, రక్షాబంధనం, అంకురార్పణ, తదితర పూజలు చేశారు. పురోహితుడు సోమేశ్వరశర్మ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తూర్పు పడమర ప్రాతకోట గ్రామాలకు సంబంధించిన శ్రీనందీశ్వరస్వామి, శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ఉత్సవ తిరుణాలును మంగళవారం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రారంభించారు. స్వామివార్లకు జలాభిషేకం, పంచామృతాభిషేకాలు, నాగేంద్ర వాహనం ఊరేగింపు వంటి ప్రత్యేక పూజలు చేశారు.

## శిరస్త్రాణం తప్పక ధరించాలి

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శిరస్త్రాణం తప్పక ధరించాలని ఆత్మకూరు డీఎస్పీ రామాంజీ నాయక్ సూచించారు. పాములపాడు మండల కేంద్రంలో మంగళవారం రాత్రి శిరస్త్రాణం వాడకం, జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణం చేయాలన్నారు. ఆత్మకూరు గ్రామీణ సీఐ సురేశ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై తిరుపాలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆత్మకూరు డీఎస్పీ రామాంజీనాయక్

## పట్టణంలో సమస్యలు పరిష్కరిస్తాం

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణంలో సమస్యలను పరిష్కరిస్తామని పురపాలక కమిషనర్ బండి శేషన్న అన్నారు. లలితానగర్, నూనెపల్లె ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. పరిశుభ్రతకు ప్రజలు కృషి చేయాలన్నారు. నూతన పార్కులు ఏర్పాటు చేసేందుకు స్థలాలను పరిశీలించారు. ఇంజినీర్లు గురప్పయాదవ్, పవన్‌కుమార్, హిమబిందు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణశర్మ, అధికారులు శివుడునాయక్, శబరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

పొన్నాపురంలో ముగ్గులను పరిశీలిస్తున్న కమిషనర్ శేషన్న

నంద్యాల పురపాలకం: పొన్నాపురంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను కమిషనర్ పరిశీలించి, శుభ్రం చేయించి ముగ్గులు వేయించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయ శర్మ, మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలు పాటించాలి

నంద్యాల గాంధీచౌక్: సంస్కృతి, సంప్రదాయాలు పాటించాలని ఆరెస్సెస్ జిల్లా సేవా ప్రముఖ్ సంఘ శ్రీనివాసులు పేర్కొన్నారు. చిత్తులూరి వారి వీధిలోని శ్రీకృష్ణభజన మందిరంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 15న కురువపేట రామాలయం వద్ద జరిగే సంక్రాంతి సంబరాల్లో పాల్గొనాలన్నారు. కరపత్రాలు ఆవిష్కరించి పంపిణీ చేశారు. సభ్యులు పరమేశ్వరరావు, వెంకటేష్, మల్లికార్జున, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సభ్యులు

## స్వామిఅమ్మవార్ల కల్యాణం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం గోదాదేవి, రంగనాథ స్వామి కల్యాణం ఉత్సవ విగ్రహాలకు శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు వంగాల శివరామిరెడ్డి, అధ్యక్షుడు ఎన్‌పీ రామయ్య పాల్గొన్నారు.

## పనులు ప్రారంభించాలి

మిడుతూరు: మిడుతూరు మండలంలో ముఖ్యమంత్రి ప్రకటించిన ఎత్తిపోతల పథకానికి చర్యలు చేపట్టాలని సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండు చేశారు. మిడుతూరులో శేఖర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## ముంబయి ఇన్‌ఛార్జిగా మోమిన్ షబానా

ఆత్మకూరు పట్టణం: ముంబయి భాజపా మైనార్టీ మోర్చా ఇన్‌ఛార్జిగా మోమిన్ షబానాను నియమిస్తూ పార్టీ అధిష్ఠానం మంగళవారం ఉత్తర్వులు వెలువరించింది. ప్రస్తుతం మోమిన్ షబానా జాతీయ మైనార్టీ మోర్చా మహిళా విభాగం కార్యవర్గ సభ్యురాలిగా, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ మోర్చా ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు.


**ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, నంద్యాల శాఖ వారి తరుపున తెలియజేయడం ఏమనగా వేల్పుల చిన్న పుల్లయ్య, S/o. వేల్పుల చిన్న పుల్లయ్య, నివాసం ఇంటి నెంబర్: 3-23, రైతునగరం గ్రామము, నంద్యాల మండలం & జిల్లా అనే వారు నా క్లయింట్ బ్యాంకుకు లోను కొరకు సంప్రదించినారు. సదరు లోనుకు సంబంధించి ఒరిజినల్ లింక్ దస్తావేజుల నెంబర్లు 3241/2010, తేదీ 28-04-2010, & 3099/2011, తేదీ 25-04-2011 గల లింక్ విక్రయ దస్తావేజులు పోయినవి అని తెలిపినారు. సదరు దస్తావేజులు క్రింది షెడ్యూల్‌నకు సంబంధించినది. కావున ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పైన పేర్కొన్న ఒరిజినల్ లింక్ దస్తావేజులకు సంబంధించి ఎవ్వరికైనా హక్కులు, అధికారాలు, తాకట్టు ఉన్నయెడల ఈ తేదీ నుండి వారం రోజుల లోపల నాకు తగిన ఆధారములతో మీ అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో ఏలాంటి అభ్యంతరములు లేవని వేల్పుల చిన్న పుల్లయ్య గారికి లోను మంజూరు చేయబడునని తెలియజేయడమైనది.

**షెడ్యూల్:** హౌస్ ప్రాపర్టీ నంద్యాల జిల్లా మరియు మండలం, నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, నూనెపల్లె మజరా, రైతునగరము గ్రామ పంచాయతీ ప్రస్తుతము నంద్యాల మున్సిపాలిటీలో ఉండే ఆస్తికి క్రింది వివరాలు కలిగి ఉంది.

ఇంటి నెంబర్: 33/11-27, 33/11-28, అసెస్‌మెంట్ నెం: 1017046015, 1017046014, సర్వే నెంబర్: 79 పైకి, విస్తీర్ణం: 0-02 సెంట్లు లేక 96.8 చదరపు గజాలు.

**దిక్కులు: తూర్పు:** యాకోబు స్థలము, ఇల్లు, **దక్షిణం:** దస్తగిరి స్థలము, **పడమర:** ఏసుదాసు స్థలము, **ఉత్తరం:** రస్తా

**తాతిరెడ్డి లక్ష్మీ వసంతం రెడ్డి, అడ్వొకేట్**

రూమ్ నెంబర్: 2, S.R.S.C. Complex, Beside: Court Complex, Nandyal town & District. Cell No. 94931 34081.


## నృత్యాభినయం.. ప్రశంసనీయం

### ★ కూచిపూడి నాట్యంలో రాణిస్తున్న కుషశ్రీ

నంద్యాల గాంధీ చౌక్, న్యూస్‌టుడే: చదువుతో పాటు తమకు నచ్చిన అంశంలో శిక్షణ తీసుకొని కళకు జీవం పోస్తున్నారు విద్యార్థులు. ఆ కోవలోనే ప్రతిభ చాటుతుంది నంద్యాలకు చెందిన కుషశ్రీ. కూచిపూడిలో నైపుణ్యం ప్రదర్శిస్తూ అందరితో ప్రశంసలు పొందుతోంది.

● నంద్యాల పట్టణం రెవెన్యూ క్వార్టర్స్‌కు చెందిన బొల్లెద్దుల శ్రీహర్ష, మాధవి దంపతుల కుమార్తె కుషశ్రీ. 5వ తరగతి చదువుతుంది. చిన్నతనం నుంచి నృత్యం అంటే ఆసక్తి. దీన్ని గమనించిన తల్లిదండ్రులు ఆమెను ప్రోత్సహించి స్థానికంగా పల్లంశెట్టి సురేష్ అనే కూచిపూడి గురువు వద్ద శిక్షణ ఇప్పించారు. రెండేళ్లుగా ఇక్కడే నాట్యంలో మెలకువలు నేర్చుకుంటూ చిన్నారి పలు పోటీల్లో ప్రతిభ చాటి పతకాలు సాధిస్తుంది. పుణ్యక్షేత్రాల్లో, ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా ప్రదర్శనలిస్తూ ప్రశంసలు అందుకుంటుంది.

**సాధించిన పురస్కారాలు**

● 2024లో నంద్యాలలోని రామకృష్ణా డిగ్రీ కళాశాలలో జాతీయ స్థాయి జన్ భారత్ రంగ మహోత్సవంలో పాల్గొని ప్రశంసాపత్రం.

● 2025 సెప్టెంబర్‌లో శ్రీశైల దేవస్థానంలో నృత్య ప్రదర్శన చేసి ధర్మపథం ప్రశంసాపత్రం.

● 2025 నవంబర్‌లో అహోబిలంలో నవనరసింహుల నృత్య పోటీల్లో జాతీయ, అంతర్జాతీయ నృత్య పండుగలో పాల్గొని ప్రహ్లాద అభ్యసన పురస్కారం.

● 2025 డిసెంబర్‌లో నంద్యాలలో జరిగిన మువ్వపూజ మహోత్సవంలో అద్భుత నృత్య ప్రదర్శన చేసి ప్రశంసాపత్రం.

**అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి - కుషశ్రీ**

చిన్నతనం నుంచి నృత్యం అంటే ఇష్టం. ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొని ప్రత్యేకతంగా ప్రదర్శిస్తా. కూచిపూడి నృత్యంలో అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి, తల్లిదండ్రులకు, గురువులకు పేరు తీసుకురావాలని నిత్యం సాధన చేస్తున్నా.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు

పగిడ్యాల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో మన గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంపీటీసీ గౌరమ్మ, మాజీ ఉపసర్పంచి గోవిందు, తెదేపా నాయకులు వెంకటేశ్వర్లు, సర్పంచి సుజాత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. గ్రోమోర్ సంస్థ మేనేజర్ సురేష్‌బాబు, గణేష్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

విజేతకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

## 'కార్పొరేట్ సంస్థలకు దేశ భవిష్యత్తు తాకట్టు'

నంద్యాల రైతునగరం: భాజపా ప్రభుత్వం దేశ భవిష్యత్తును కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు ఆరోపించారు. సీపీఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా చేపట్టిన జీపు జాత మంగళవారం నంద్యాల గాంధీచౌక్‌లో మహాసభ అనంతరం ముగిసింది. వారు మాట్లాడుతూ రాయలసీమలో సాగు, తాగు నీటి ప్రాజెక్టులను పాలకులు గాలికొదిలేశారని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను బాబాఫకృద్దీన్, నాగరాముడు, మురళీధర్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదంలో అడవిపంది మృతి

మహానందిఫారం(మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండలం మహానంది ఫారం గ్రామం సమీపంలోని అవధూత కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్ద మంగళవారం యాత్రికుల వాహనం ఢీకొన్న ఘటనలో అడవిపంది మృతి చెందినట్లుగా గ్రామస్థులు తెలిపారు. రహదారిని దాటి వెళుతున్న క్రమంలో యాత్రికుల వాహనానికి ఢీకొని పక్కకు పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. వాహనం స్వల్పంగా ధ్వంసమైందని, అందులోని ఎవరికీ ప్రమాదం జరగలేదని వివరించారు.

## ఉత్తర్‌ప్రదేశ్ వ్యక్తికి విద్యుదాఘాతం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఎన్‌హెచ్ 340సీ విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలకు కొత్తలైన్ లాగే సమయంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన కూలి రాజ్‌కుమార్ విద్యుదాఘాతానికి గురయ్యారు. ఆత్మకూరు 132/33 సబ్ స్టేషన్ నుంచి బానుముక్కల మలుపులోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు కొత్త లైన్ లాగే సమయంలో విద్యుత్ సరఫరా అయి విద్యుదాఘాతానికి గురయ్యారు. ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు.


Indian Bank

**ఇండియన్ బ్యాంక్**

**నంద్యాల బ్రాంచి, పద్మావతీ నగర్, నంద్యాల.**

అనుబంధం-IV {రూల్-8(1)}

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత: శ్రీమతి మల్లె ప్రభావతి (మరణించినారు), భర్త: యమ్.హరిప్రసాద్ (ఋణగ్రహీత కమ్ తనఖాదారు)** నివాసం: హెచ్.నెం.17-144B-4C, చిన్న చెరువుకట్ట, నంద్యాల, నంద్యాల జిల్లా మరియు **సహ-ఋణగ్రహీత: శ్రీ మల్లె రంజిత్ కుమార్, తండ్రి: యమ్.హరి ప్రసాద్,** నివాసం: హెచ్.నెం.17-144B-4C, చిన్న చెరువుకట్ట, నంద్యాల, నంద్యాల జిల్లా వార్లను **IB Home Loan IND AWAS loan No. 6903684389, IB HL PLUS A/c No. 7042444233 and Ind Kavach No. 7107016114** క్రింద **ది.09-09-2025** తేదీ నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.28,24,940/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల నలభై రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీని** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **09-09-2025** తేదీన **డిమాండ్ నోటీసును జారీచేయటమైనది మరియు ఇదే నోటీసును 11-11-2025** తేదీన **దినపత్రికలలో ప్రచురించబడినది.**

పైన పేర్కొన్న ఋణగ్రహీతలు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **13 జనవరి 2026వ తేదీన లాంఛనముగా స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు **IB Home Loan IND AWAS loan No. 6903684389, IB HL PLUS A/c No. 7042444233 and Ind Kavach No. 7107016114** క్రింద **ది.09-09-2025** తేదీ నాటికి చెల్లించవలసిన **బకాయి రూ.28,24,940/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల నలభై రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలకు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరములు**

**తనఖాపుంచిన ఆస్తులు:** నంద్యాల, జగజ్జనని నగర్, డి.నెం.17-144-2-41-A-C, సర్వే నెం.1833/2 నందు **శ్రీమతి మల్లె ప్రభావతీకి** చెందిన 1.446 సెంట్లు లేదా 70 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.14 (నార్త్ పార్ట్) మరియు అందలి నిర్మాణములకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.15; **దక్షిణం:** పఠాన్ అసదుల్లా ఖాన్ యొక్క ప్లాట్; **తూర్పు:** 30 అ॥ వెడల్పుగల రాస్తా; **పడమర:** ప్లాట్ నెం.13.

ప్రదేశం: నంద్యాల, తేది: 13.01.2026, సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్


(c) eenadu

# ఆళ్లగడ్డ
• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

బేతంచెర్ల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెదేపా కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంబాయి గ్రామానికి చెందిన పరమేశ్వర్లు సీతారామపురం గ్రామ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్యతో మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

## నియంత్రికల చుట్టూ కంచె ఏర్పాటు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: శిరివెళ్ల మండలంలో రహదారి పక్కనున్న విద్యుత్తు నియంత్రికలు ప్రమాదకరంగా మారడంతో ఈనెల 10న తేదీన 'ఈనాడు'లో 'విద్యుత్తు నియంత్రిక.. ప్రమాద ఘంటిక' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఇన్‌ఛార్జి ఏఈ మల్లికార్జున విద్యుత్తు నియంత్రికల చుట్టూ సిబ్బందితో కంచె ఏర్పాటు చేయించారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లి: 80085 73763

బనగానపల్లి (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: పలుకూరులోని ఎస్సీ కాలనీలో మురుగు కాల్వలు శుభ్రం చేయాలి. - రమణ, కాలనీవాసి. ✓: మురుగు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. -నాగరాజు, ఎంపీడీవో, బనగానపల్లి

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ?: శ్రీరామనగర్‌లో ఎంతవో గృహం వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. - శేఖర్, విశ్రాంత ఉద్యోగి ✓: దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. -సురేష్, మున్సిపల్ ఏఈ

?: వెంకటేశ్వర డిగ్రీ కళాశాల సమీపంలోని వీధిలో పైపులైన్ లీకేజీతో నీరు వృథా అవుతుంది. - రమేష్, ఇందిరానగర్ ✓: పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం. - సురేష్, మున్సిపల్ ఏఈ

రుద్రవరం, న్యూస్‌టుడే: ?: రుద్రవరంలోని డొంకలోని మురుగు కాల్వ నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేసిన గుంతతో మురుగు నిల్వతో దుర్వాసన వస్తోంది. - శివమ్మ, రుద్రవరం ✓: మురుగు నీరు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. -రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి

సంజామల, న్యూస్‌టుడే: ?: గిద్దలూరు నుంచి సోమయాజుల పల్లె వెళ్లే రహదారి ఇరువైపులా కోతకు గురై ప్రమాదాలకు నిలయంగా మారింది. - వెంకటేశ్వర్లు, గిద్దలూరు ✓: కోతకు గురైన ప్రదేశంలో గ్రావెల్ మట్టి నింపి ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటాం. -రెడ్డి గోవింద్, ఆర్‌అండ్‌బీ ఏఈ

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలో సంజీవనగర్ శ్మశానవాటిక పక్కనున్న కాలువ వర్షాలతో పూడుకుపోయింది. - కాలనీవాసులు ?: సంజీవనగర్‌లోని పబ్లిక్ మరుగుదొడ్డి పక్కనున్న చెత్తను తొలగించాలి. -కాలనీ మహిళలు ✓: కాలువను, చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తాం. -మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఎల్‌డీవో నరసింహారెడ్డి హెచ్చరించారు. బేతంచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో ఫజుల్ రహమాన్, డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో

మాట్లాడుతున్న డీఎల్‌డీవో నరసింహారెడ్డి

స్వామిత్వ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని సెల్ టవర్లు ఉన్నాయి, ఎన్నింటిని గుర్తించారు, ఎంత మందికి ట్రేడ్ లైసెన్సులు ఇచ్చారు, ఎంత మందికి నోటీసులు జారీ చేశారు తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రకరకాల సర్వేలను పెట్టడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని రంగాపురం పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్యాపిలి డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 3 నెలలు.. 60 ప్రమాదాలు

### అస్తవ్యస్తంగా హైవే నిర్వహణ

శిరివెళ్ల, న్యూస్‌టుడే: కడప కర్నూలు 40వ జాతీయ రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ఆళ్లగడ్డలో శిరివెళ్ల మండలం కానాలపల్లె ప్రారంభమై చాగలమర్రి మండలం వద్ద ముగుస్తోంది. మొత్తం 60 కి.మీ. ఉన్న జాతీయ రహదారి నిర్వహణ సరిగా లేక నిత్యం ఎక్కడోచోట ఏదో తరహా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని వాహనదారులు చెబుతున్నారు.

యర్రగుంట్ల వద్ద ప్రమాదకరంగా జాతీయ రహదారి మలుపు

### అసంపూర్తిగా రహదారి

జాతీయ రహదారి 5 మండలాల్లో చాలా వరకు పూర్తిస్థాయికి నోచుకోలేదు. యర్రగుంట్ల, బత్తులూరు, నల్లగట్ల గ్రామాల్లో ఏళ్లు గడుస్తున్నా నేటికి సర్వీస్ రోడ్డు, కల్వర్టు, డ్రైనేజీ నిర్మాణానికి నోచుకోలేదని ప్రజలు వాపోతున్నారు. యర్రగుంట్ల, గోవిందపల్లె, బత్తులూరు, వెంకటాపురం, నల్లగట్ల, పేరాయిపల్లె గ్రామాల్లో బ్లాక్ స్పాట్లు, ప్రమాదకర మలుపులు ఉన్నాయి. నిత్యం ప్రమాదకరంగా ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు రహదారి దాటుతున్నారు.

### ఘటన జరిగితేనే స్పందన

రహదారిపై ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే హైవే ఏజెన్సీ, పోలీసులు స్పందిస్తున్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. జాతీయ రహదారి ప్రమాదాల నివారణకు హైవే పెట్రోలింగ్, పోలీసు బృందాలు 24 గంటలు రహదారిపై ప్రమాదాలు జరగకుండా, జరిగినా తక్షణం స్పందించేందుకు ఉంటాయి. కానీ అరకొరగా గస్తీ కాస్తుంటారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో యర్రగుంట్ల, శిరివెళ్ల, గోవిందపల్లె, పేరాయిపల్లె, ఆళ్లగడ్డ పట్టణం, గ్రామ శివారుల్లోనే వాహనాలు నిలపడంతో సంబంధిత ప్రాంతాల్లోనే ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు.

### 90 రోజుల్లో 15 మంది మృత్యువాత

నియోజకవర్గంలోని జాతీయ రహదారిపై 3 నెలల వ్యవధిలో సుమారు 60 ప్రమాదాల్లో దాదాపు 50 మందికి గాయాలు, 15 మంది మృతి చెందారు. ఇటీవల జరిగిన పలు ప్రమాదాలు

★ శిరివెళ్లమెట్ట వద్ద ద్విచక్ర వాహనాన్ని బస్సు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృత్యువాత పడ్డారు.

★ శిరివెళ్ల మండలం గోవిందపల్లె మెట్ట వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని యర్రగుంట్లకు చెందిన ఓ యువకుడు మృతి చెందారు. ఆటోలోని 5 మంది గాయపడ్డారు.

★ మండలంలోని బత్తులూరు వద్ద ఆగి ఉన్న లారీ ఢీకొని ఇద్దరు మృతి చెందగా మరో 5 మంది గాయపడ్డారు.

★ నల్లగట్ల వద్ద కారు డీసీఎం ఢీకొని 5 మంది మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. ఆగిన కారును లారీ ఢీకొనడంతో ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందారు.

★ ఆళ్లగడ్డ శివారులో ద్విచక్రవాహనాలు ఢీకొని ఓ యువకుడు మృతి చెందగా ఇద్దరు గాయపడ్డారు.

### నివారణకు చర్యలు - దస్తగిరి బాబు, సీఐ, శిరివెళ్ల

ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, వాహన చోదకుల మేల్కొలుపు కార్యక్రమంలో భాగంగా చాగలమర్రి టోల్ ప్లాజా వద్ద నిత్యం ప్రత్యేక పోలీసు, హైవే గస్తీ బృందాలు వాహన డ్రైవర్ల ముఖం శుభ్రం చేసుకునేలా చూసి, అవగాహన కల్పిస్తున్నాం. దీంతో కొంత మేర ప్రమాదాలు నివారించే అవకాశం ఉంటుంది.

## నిర్వహణ లేక.. మరమ్మతులకు నోచుకోక

పట్టణంలోని కొండపేటలో నీటి ట్యాంకు పథకాల పక్కన పంచాయతీ హయాంలో ఓ భవనం నిర్మించారు. అందులో బ్లీచింగ్ పౌడర్, పొడి సున్నం వంటి వాటిని నిల్వ చేస్తుండేవారు. ట్యాంకుల వద్ద ఉన్న సిబ్బంది ఆ గదిలో ఉంటూ పర్యవేక్షణ చేపట్టేవారు. ప్రస్తుతం ఆ భవనం శిథిలావస్థకు చేరుకుంటోంది. అధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు చేపడితే మరికొన్నేళ్ల పాటు మన్నిక ఉండేందుకు వీలుంటోంది. - న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

## బడి దారి.. దిబ్బగా మారి

ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే రహదారి చెత్త దిబ్బను తలపిస్తోంది. స్థానికులు దారి పక్కనే చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పడేస్తున్నారు. ఫలితంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చెత్తను తొలగించి శుభ్రత పనులు చేపట్టి, ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బాచేపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం)

## నియంత్రిక..పట్టించుకోవాలిక

కోవెలకుంట్లలోని ఇందిరమ్మ కాలనీలో విద్యుత్తు నియంత్రిక చుట్టూ ముళ్ల చెట్లు ఏపుగా పెరిగాయి. గాలి వీచినప్పుడల్లా చెట్ల కొమ్మలు తీగలకు రాసుకొని నిప్పులు వస్తుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగకముందే నియంత్రిక చుట్టూ ఉన్న ముళ్ల పొదలు తొలగించి రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

## గణతంత్ర పరేడ్‌కు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

రుద్రవరం, న్యూస్‌టుడే: జనవరి 26వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గణతంత్ర దినోత్సవ పరేడ్ కార్యక్రమానికి ఆదర్శ పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. అమరావతిలో జనవరి 26వ తేదీన నిర్వహించే పరేడ్‌కు 9వ తరగతికి చెందిన చరణ్, బాలాజీ, హారిక, ఆశ్వితలు ఎంపికయ్యారని అన్నారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

## మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి

జనవిజ్ఞాన వేదిక డైరీలు, కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో, జేవీవీ నాయకులు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక 30 ఏళ్లుగా శాస్త్రీయ సమాజ నిర్మాణం, మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషి చేస్తోందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.మాణిక్యంశెట్టి అన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద మంగళవారం జనవిజ్ఞాన వేదిక డోన్ డివిజన్ ఆధ్వర్యంలో జేవీవీ డైరీలు, కాలమానిని ఎంఈవో రఘునాయక్, జేవీవీ నాయకులు ఆవిష్కరించారు. యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షుడు ఎన్. నరసింహుడు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు ఎంపీ సుబ్బారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు బీవై సుబ్బరాయుడు, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ లతీఫ్, డోన్ డివిజన్ అధ్యక్షుడు సర్వజ్ఞమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి కందుల కొనుగోలు ప్రారంభం

డోన్, న్యూస్‌టుడే: ఈనెల 17 నుంచి కందులు కొనుగోలు చేయనున్నట్లు డీసీఎంఎస్ అధికారిణి శరణ్య తెలిపారు. 17 నుంచి 20వ తేదీ వరకు చనుగొండ్ల, చిన్నమల్కాపురం, 21 నుంచి 24 వరకు దేవరబండ, 26 నుంచి 31 వరకు ఎద్దుపెంట, ఫిబ్రవరి 2 నుంచి 5 వరకు కమలాపురం, కామగానికుంట్ల, 6 నుంచి 11వ వరకు కొచ్చెర్వు, కొత్తకోట, కొత్రాయి 12 నుంచి 16 వరకు కొత్తపల్లె, ఉడుములపాడు, 17 నుంచి 20 వరకు ఉంగరానిగుండ్ల, 21 నుంచి 23 వరకు వెంకటనాయునిపల్లె, వెంకటాపురం, 24వ తేదీ వరకు ఎర్రగుంట్ల ఆర్ఎస్‌కేల పరిధిలో కొనుగోళ్లు చేస్తామన్నారు.

## నేడు రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

డోన్, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకొని మండలంలోని కొత్తకోటలో లక్ష్మీచెన్నకేశవస్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి పాలపళ్ల వృషభాల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. రూ.50వేల నుంచి రూ.5వేల వరకు వరుసగా 8 బహుమతులు ఉంటాయన్నారు.

బృందావన కాలనీలో రంగవల్లులు వేస్తున్న మహిళలు

ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

## సంక్రాంతి ముగ్గులు.. సంస్కృతికి ప్రతిబింబాలు

ఆళ్లగడ్డ, డోన్, డోన్‌పట్టణం, నందవరం, వెంకటాపురం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా.. ఆళ్లగడ్డ, బనగానపల్లి, డోన్ నియోజకవర్గాల్లో వివిధ ప్రాంతాల్లో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగు రంగుల ముగ్గులు చూడ ముచ్చటగా ఉన్నాయి. పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.

ఆర్అండ్‌బీ వసతిగృహం వద్ద పోటీల్లో పాల్గొన్న మహిళలు

విజేతలకు చీరలు పంపిణీ చేసిన వీహెచ్‌పీ, సమరసత సేవాసంస్థ సభ్యులు

## రామాలయంలో ధనుర్మాస పూజలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని కూరపాటి వీధిలోని రామాలయంలో మంగళవారం ధనుర్మాస పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన తెదేపా టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

## గ్రామ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే

గాంధీనగరం (శిరివెళ్ల), న్యూస్‌టుడే: సంక్రాంతిని ప్రజలందరూ సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోరారు. మండలంలోని గాంధీనగరంలో తెదేపా నాయకులు మల్లేశ్వరరావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మంగళవారం హాజరై గ్రామ దేవత గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రంలో ధనుర్మాస పూజల్లో భాగంగా ఆండాల్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. గోదాదేవి సన్నిధిలో వేదపండితులు తిరుప్పావైలోని 29వ పాశురాన్ని స్వామికి విన్నవించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## కమనీయంగా గోదారంగనాథుల కల్యాణోత్సవం

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదారంగనాథుల కల్యాణోత్సవం నిర్వహించారు. ఉదయమే ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. 10.30 గంటలకు కల్యాణోత్సవాన్ని అర్చకుల వేదమంత్రోచ్ఛారణలతో నడుమ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

## గుంతలు తవ్వితే పంటలకు నష్టం

గోవిందపల్లె(ఉయ్యాలవాడ): సోలార్ విద్యుత్తు ప్రాజెక్టు పరిధిలో కౌలుకు ఇవ్వని పొలాల్లో కేబుల్ తీగలను తీసుకెళ్లడానికి గుంతలు తవ్వితే పంటలు దెబ్బతింటాయని రైతులు తెలిపారు. గ్రామంలో మంగళవారం సేల్ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. లీజ్‌కు తీసుకొన్న పొలాలకు మొదటి ఏడాది రూ.32 వేలు, కౌలు చెల్లించిన పది మంది రైతులకు రెండో ఏడాది కౌలు ఇవ్వలేదని వెంకటేశ్వరరెడ్డి, దస్తగిరిరెడ్డి, నారాయణరెడ్డి ఆరోపించారు. 19న తిరిగి సమావేశం అవుతామని కంపెనీ ప్రతినిధి బట్టీ, సెక్యూరిటీ అధికారి మాధవరెడ్డి హామీ ఇచ్చారు. ఎస్సై శ్రీకాంత్, ఏఎస్సై ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి

సమస్యలు తెలుసుకుంటున్న రంగనాయుడు, పార్టీ నాయకులు

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండలంలోని కలచట్ల గ్రామంలోని అన్ని వీధుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండు చేశారు. సీపీఐ నాయకులు మంగళవారం గ్రామంలో పర్యటించారు. ప్రజలు మౌలిక వసతుల లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు గ్రామంలో కనీస సౌకర్యాలైన సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. సీపీఐ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: రవాణాశాఖ, పోలీసు, ఆర్అండ్‌బీ, నేషనల్ హైవే శాఖల అధికారులతో పరస్పర సమన్వయంతో రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని మోటారు వాహనాల తనిఖీ అధికారి టి.క్రాంతికుమార్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా డోన్ పరిధిలోని 44వ జాతీయ రహదారిని మంగళవారం ఆయా శాఖల అధికారులు పలుచోట్ల పరిశీలించి చర్చించారు. 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు శాస్త్రీయ విశ్లేషణ సమర్థవంతమైన ఇంజినీరింగ్ పరిష్కారాలు, నిరంతర పర్యవేక్షణ ద్వారా రహదారి భద్రతను పటిష్ఠం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఎంవీఐతో పాటు పట్టణ, గ్రామీణ సీఐలు ఇంతియాజ్‌బాషా, సీఎం రాకేష్, ఆర్అండ్‌బి డీఈ శ్రీనివాసులు, నేషనల్ హైవే రెసిడెంట్ ఇంజినీర్ (ఆర్ఈ) శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## గోకులం షెడ్లను ఏర్పాటు చేసుకోవాలి

సర్వాయిపల్లె(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: పాడి రైతులు గోకులం షెడ్లను ఏర్పాటు చేసుకోవటానికి ఆసక్తి చూపాలని తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖరరెడ్డి సూచించారు. సర్వాయిపల్లెలో మంగళవారం ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన గోకులం షెడ్డును మండల తెదేపా నాయకుడు ఎం.వెంకటేశ్వరరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.

గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న బోరెడ్డి రాజశేఖరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి

## గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు

మందులను పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

రాంపల్లె(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని రాంపల్లె, నేలంపాడు గ్రామాల్లో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పోలేపల్లె సత్యనారాయణ మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు 250 మందికి బీపీ, మధుమేహం, రక్త పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని క్లబ్‌హౌస్ ఆవరణలో బసవతారకం క్యాన్సర్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరం రెండోరోజు కొనసాగింది. మంగళవారం ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి పరిశీలించారు. మొత్తం 470 మంది హాజరయ్యారు. వారిలో 25 మందికి క్యాన్సర్ ప్రాథమిక లక్షణాలు ఉన్నట్లు గుర్తించి వారిని చికిత్సలు, పూర్తి నిర్ధారణ కోసం సంబంధిత ఆసుపత్రులకు పంపించారు.

# కేవీకే చిరు సాయం

◆ శాస్త్రవేత్తల చేయూతతో ఆర్థికాభివృద్ధి

బనగానపల్లి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన ఇద్దరు పొదుపు మహిళలు ఉపాధిలో రాణించేందుకు చిరుధాన్యాల ఉత్పత్తుల కేంద్రం ఎంచుకున్నారు. స్వయం ఉపాధిలో రాణిస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు. సమీపంలోని కేవీకే శాస్త్రవేత్తల సహకారం తీసుకొని పల్లె నుంచి పట్టణాలకు వారు తయారు చేసిన చిరుధాన్యాల ఉత్పత్తులను ఎగుమతులు చేస్తూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. పొదుపు మహిళలు మహేశ్వరమ్మ, బి.రాజేశ్వరమ్మలు బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాన్ని చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని మరి కొందరికి ఉపాధి చూపుతున్నారు.

### కుటుంబానికి ఆసరాగా నిలిచా – మహేశ్వరమ్మ

బనగానపల్లికి చెందిన మహేశ్వరమ్మ సాధారణ గృహిణి. ఆమె కేవీకే శాస్త్రవేత్తల సహకారంతో మొదట చిరుధాన్యాల ప్రాధాన్యం, వాటిలో ఉండే పోషకాలు, ఉత్పత్తుల తయారీ గురించి యాగంటిపల్లె కేవీకేలో తెలుసుకున్నారు. వారు నిర్వహించే ప్రత్యేక శిబిరంలో శిక్షణ తీసుకున్నారు. ఐదేళ్ల క్రితం బ్యాంకు రుణం తీసుకుని సొంతంగా చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. మొదట్లో కొంత నష్టం వచ్చినా ప్రస్తుతం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పట్టణాల్లోని దుకాణాలకు ఉత్పత్తులు ఎగుమతి చేస్తున్నారు. పది మందికి ఉపాధిని చూపుతున్నారు. భవిష్యత్తులో మరో చిరుధాన్యాల తయారీని కేంద్రం విస్తరించే దిశగా ముందుకు సాగుతున్నారు మహేశ్వరమ్మ.

### ఆర్థికంగా నిలదొక్కుకున్నా -బి.రాజేశ్వరమ్మ, యజమాని



యాగంటిపల్లెకు చెందిన బి.రాజేశ్వరమ్మ కేవీకే శాస్త్రవేత్తల సూచన మేరకు చిరుధాన్యాల ఉత్పత్తులు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు కేవీకేలో శిక్షణ తరగతులకు హాజరయ్యారు. కుటుంబ సభ్యులు, బ్యాంకు రుణం తీసుకొని ఇంట్లోనే చిరుధాన్యాలతో లడ్డూలు, బిస్కెట్లు, ఇడ్లీరవ్వ తయారు చేసి స్థానికంగానే విక్రయించడం ప్రారంభించా. ఉత్పత్తులు నాణ్యంగా ఉండటంతో ఇతర ప్రాంతాల వారు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం నష్టాలు రాకుండా తక్కువ పెట్టుబడితో బ్యాంకు రుణాలు చెల్లించి ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయ పనులు చేసుకుంటూనే కేంద్రం నడుపుతున్నారు.

## సంక్షిప్త సమాచారం

అవుకు, న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పలపాడులో వెలసిన కంబగిరిస్వామి ఆలయానికి వైకాపా నాయకుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి విద్యుత్తు నగారా సమకూర్చారు. భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కోవెలకుంట్ల గ్రామీణం: సౌదరదిన్నె, అమడాల గ్రామాల్లో ఈనెల 16న పాండురంగ స్వామి పార్వేట, గ్రామోత్సవం ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు.

ఆర్ఎస్.రంగాపురం (బేతంచెర్ల): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌డ్డి ఆర్ఎస్ రంగాపురంలో సీసీరోడ్ల నిర్మాణానికి సుమారు రూ.30 లక్షలు ఉపాధి నిధులు మంజూరు అవ్వగా సచివాలయం వెళ్లే దారిలో సిమెంట్‌రోడ్డు నిర్మించారు. నీటితో బాగా తడపాలని పీఆర్ ఏఈ మహేష్ తెలిపారు.

చాగలమర్రి: కడప జిల్లా ప్రొద్దుటూరులోని రాయల్‌కౌంటీలో మంగళవారం సినీ నటుడు కిరణ్ అబ్బవరాన్ని చాగలమర్రికి చెందిన లఘు చిత్రాల దర్శకులు పఠాన్‌నాసిర్, కేఎండీ వలి మంగళవారం కలిశారు. జమ్మలమడుగు సమీపంలోని గండికోట ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి సమీపంలోని యాగంటిపల్లె రహదారిలో జరిగిన ప్రమాదంలో మంగళవారం ఇద్దరి యువకులకు గాయాలయ్యాయి. కటికవానికుంట గ్రామానికి చెందిన చరణ్, తిరుమలేష్ బనగానపల్లి నుంచి గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుతుండగా.. ఎదురుగా వచ్చే కారు ఢీకొని గాయ పడగా.. వారిని బనగానపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యానికి కర్నూలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా

నల్లగట్ల(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామ సమీపంలో మంగళవారం గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా పడింది. ఆళ్లగడ్డ నుంచి నంద్యాల వైపు సిలిండర్ల లోడుతో వెళ్తున్న లారీ నల్లగట్ల గ్రామ సమీపంలో అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. హైవే పెట్రోలింగ్ సిబ్బంది క్షతగాత్రుడిని ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## వరిగడ్డి ట్రాక్టరుకు మంటలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని గూటుపల్లె నుంచి తవిశికొండ గ్రామానికి వెళ్తున్న వరిగడ్డి ట్రాక్టరుకు ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తగిలి మంటలు వ్యాపించాయి. గ్రామానికి చెందిన రామాంజనేయులు దగ్గర వెంకటేశ్వర్లు వరిగడ్డి కొనుగోలు చేసి గ్రామానికి తరలిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. ట్రాక్టరు టైర్లు, వరిగడ్డి మంటల్లో కాలిపోయాయి. రైతుకు దాదాపు రూ.లక్ష నష్టం జరిగింది.

## ఆళ్లగడ్డలో దొంగల హల్‌చల్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలోని ఎంవీ నగర్‌లో సోమవారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. జాతీయ రహదారి (బైపాస్) పక్కనే ఉన్న నాలుగు ఇళ్లలోకి ప్రవేశించారు. వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంట్లో బంగారు ఆభరణాలు, ఓ వాటర్ ప్లాంట్‌లో నగదు చోరీ చేశారు. వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం దొంగల వేలిముద్రలను సేకరించే పనిలో పడింది.


**IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION): NANDYAL**
**S.O.P. No. 12/2025**

1) రామిశెట్టి లక్ష్మీనారాయణ, తండ్రి లేట్ రామిశెట్టి వెంకటయ్య, ఇ.నెం. 3-111, బనగానపల్లె టౌన్ & మండలం, నంద్యాల జిల్లా.
2) సానె రమాదేవి, తండ్రి లేట్ రామిశెట్టి వెంకటయ్య, భర్త యస్.మదన్ కుమార్, ఇ.నెం. 3-111, బనగానపల్లె టౌన్ & మండలం, నంద్యాల జిల్లా
3) పాపిశెట్టి లక్ష్మీనరసమ్మ, తండ్రి లేట్ రామిశెట్టి వెంకటయ్య, భర్త పి.సి.కోటేశ్వర రావు, ఇ.నెం. 8-109, ఖాజీవాడ, బనగానపల్లె టౌన్ & మండలం, నంద్యాల జిల్లా.
4) తోట సుజాత, తండ్రి లేట్ రామిశెట్టి వెంకటయ్య, భర్త టి.కె.శివ ప్రసాద్ ఇ.నెం. 40/369-ఎ, మేడపై, విద్యానగర్, మాంటిస్సోరి స్కూల్ దగ్గర, కర్నూలు టౌన్ & మండలం, కర్నూలు జిల్లా. - పిటిషనర్స్

-Vs-

NIL - రెస్పాండెంట్

ప్రకటన

పై నెంబరు అర్జీలోని అర్జీదారులు ఈ క్రింద కనబరచిన షెడ్యూలులో కనపరచిన మొత్తం రాగోరుటకు గాను Succession Certificate కోరి అర్జీదాఖలు చేసియుంటున్నారు. ఇంకా ఎవ్వరైనా ఆక్షేపణదారులున్న యెడల పై కోర్టు వారి ఎదుట 29-1-2026వ తేదీన ఉదయం 10-30 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**షెడ్యూలు:** Suit Amount payable to the Petitioner consequent to the death of Ramisetty Venkataiah due by Shaik Khaja Mohiddin under Promissory note dt. 5-12-2019 in O.S.No. 245/2022 on the file of Honourable Junior Civil Judge Court, Banaganapalli.
**Suit Amount: Rs. 2,06,320/-**
**వాయిదా తేదీ: 29-01-2026**

Sd/- S.RAJAGOPAL REDDY, ADVOCATE, NANDYAL. Cell: 94405 90938


(c) eenadu

## పండగొచ్చింది.. పల్లె నవ్వింది

బెల్లంకొండ: బసవన్న వచ్చాడు

జెట్టిపాలెంలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

సత్తెనపల్లి పార్క్ సెంటర్‌లో బాలికల నృత్య ప్రదర్శన

ఉద్యోగం.. ఉపాధి వేటలో నగరబాట పట్టిన యువత సొంతూళ్లకు చేరారు. సంక్రాంతి సంబరాల్లో మునిగిపోయారు. ముగ్గులు, ఆటల పోటీలు, ఆటపాటలతో సందడి చేస్తున్నారు. మరోవైపు గంగిరెద్దుల సవ్వడి, హరిదాసుల కీర్తనలతో పల్లెకు పండగ కళ వచ్చింది. బుధవారం భోగి పండగ ఘనంగా జరుపుకొనేందుకు అంతా సిద్ధమయ్యారు. – న్యూస్‌టుడే, బృందం

# ప్రతి ఇల్లు... అనుబంధాల పొదరిల్లు

## గ్రామాల్లో సంక్రాంతి సందడి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే - ఈనాడు, నరసరావుపేట

తెలుగింట సప్తవర్ణాల సంక్రాంతి రానే వచ్చింది. ఊరూవాడా సంబరాలను మోసుకొచ్చింది. గ్రామీణ సంస్కృతి నవచైతన్యంతో అణువణువు వెల్లివిరిసే కమనీయ తరుణమిది. సంక్రాంతి పండగ సందర్భంగా ఆత్మీయులు, బంధుమిత్రులు మనసారా సేదతీరేందుకు సొంతూళ్లకు చేరుకుంటున్నారు. పోటీ ప్రపంచంలో ఎవరికివారు కష్టపడి వివిధ వృత్తులు, ఉద్యోగాలు చేసుకుంటూ దూర ప్రాంతాల్లో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం ఒక్కసారైనా స్వగ్రామానికి చేరుకొని అందరితో కలిసిమెలిసి ఆప్యాయత పంచుకునేందుకు సంక్రాంతి వేదికగా మారుతోంది.

**ఘుమఘుమల స్వాగతం..** గ్రామాల్లో ప్రస్తుతం ఏ ఇంటికెళ్లినా నోరూరించే పిండి వంటల ఘుమఘుమలు స్వాగతం పలుకుతున్నాయి. విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల నుంచి వచ్చిన వారితో కళకళలాడుతున్నాయి. పిండి వంటల తయారీలో మహిళలు తీరిక లేకుండా ఉన్నారు. యువతులు, చిన్నారులు ముగ్గులు, పలు రకాల ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

### అరిసెలకు మంచి డిమాండు

సంక్రాంతి అనగానే నోరూరించే పిండి వంటలు గుర్తుకొస్తాయి. ఒకప్పుడు ప్రతి ఇంట్లో అరిసెలు తయారు చేసుకునేవారు. కాలక్రమేణా సొంతంగా చేసుకునే వారు తగ్గిపోతున్నారు. వివిధ కారణాలతో చాలామంది దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టణాల్లో పిండి వంటల ప్రత్యేక దుకాణాలు వెలుస్తున్నాయి. సంక్రాంతి కావడంతో ప్రస్తుతం అరిసెలకు బాగా డిమాండ్ ఏర్పడింది. ముందస్తుగా ఆర్డర్లు ఇచ్చేశారు. వీటిపై ఆధారపడి బతికే వారికి ఉపాధి లభిస్తోంది. ఎక్కువమంది అరిసెలు కొనుగోలు చేస్తున్నారని నరసరావుపేట కోట సెంటర్‌లోని పిండివంటల దుకాణదారు సుగుణ చెప్పారు. వారం రోజుల ముందే ఆర్డర్లు వచ్చాయన్నారు.

# బీమా.. కుటుంబానికి ధీమా!

నరసరావుపేట, న్యూస్‌టుడే

ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని రోజులివి. ఉన్నట్టుండి కుటుంబ యజమాని మృత్యువాత పడితే అతనిపై ఆధారపడిన వయోవృద్ధులు, భార్య, పిల్లల జీవనం దుర్భరమవుతుంది. అదే బీమా పథకంలో నమోదైతే కుటుంబానికి నిండైన భరోసా ఉంటుంది. చాలామంది బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్నా.. బీమా పథకాల్లో నమోదయ్యే అవకాశమున్నా అవగాహన లేమి.. నిర్లక్ష్యంతో అనేక ప్రయోజనాలకు దూరంగా ఉంటున్నారు.
❖ ఒక టీ తాగితే (రకాలను బట్టి) అయ్యే ఖర్చు రూ.20 నుంచి రూ.30 అవుతుంది. అదే కుటుంబ సభ్యుల(ఇద్దరు నుంచి నలుగురు)తో కలిసి రెస్టారెంట్‌కు వెళ్తే రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు అవుతుంది. ❖ ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన(పీఎంఎస్‌బీవై) ప్రీమియం ఏడాదికి కేవలం రూ.20. టీ ఖర్చు కంటే తక్కువ. ఇందులో నమోదైతే రూ.2 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంది. ❖ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన (పీఎంజేజేవై) కింద ఏడాదికి ప్రీమియంగా రూ.436 చెల్లిస్తే రూ.2 లక్షల జీవిత బీమా వర్తిస్తుంది. బ్యాంకుకు వెళ్లి బీమా పథకంలోకి తమ ఖాతాను చేర్చాలని ప్రీమియం చెల్లిస్తే చాలు నిమిషాల్లోనే ఆ ప్రక్రియను పూర్తి చేస్తారు.

అధికారులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో రత్నం

### జిల్లాలో చాలామంది దూరం

పీఎంజేజేవైకి అర్హత ఉన్న బ్యాంకు ఖాతాలు : 22,97,401
జిల్లాలో నమోదైన వారు : 3,85,325
రెన్యువల్ చేయించుకున్నవారు : 2,39,171
పీఎంఎస్‌బీవైకి అర్హత ఉన్న ఖాతాలు : 31,71,196
నమోదైన వారు : 10,58,020
రెన్యువల్ చేయించుకున్నవారు : 9,17,206

### అర్హులకు బీమా అందేలా కలెక్టర్ చర్యలు..

బ్యాంకుల్లో ఖాతాలున్న అర్హులందరినీ పీఎంజేజేవై, పీఎంఎస్‌బీవైలో చేర్చాలని, రెన్యువల్స్ శత శాతం జరిగేలా చూడాలని కలెక్టర్ మండలస్థాయి అధికారుల్ని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు, మెప్మా, సెర్ప్ మండల బాధ్యులతో ఎంపీడీవోలు సమావేశాలు ఏర్పాటుచేసి బీమా పథకాల్లో అందరిని చేర్చేలా చర్యలు తీసుకుంటున్నారు.

## రహదారికి భూముల పరిశీలన

పటాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట సెంట్రల్: నకరికల్లు - వీరుల వాడరేవు (167/ఏ) జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూముల సర్వేపరిహార విషయమై రావిపాడు రైతుల అభ్యంతరాల నేపథ్యంలో కలెక్టర్ కృతికా శుక్లా మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారి నిర్మాణానికి ఎంతమంది రైతులు భూములు ఇస్తున్నారు, ఏయే సర్వే నంబర్లలో ఎంతెంత పొలం ఉందను విషయాలను ఆర్డీవో మధులత, తహసీల్దార్ వేణుగోపాలరావును అడిగి తెలుసుకున్నారు. రావిపాడు గ్రామానికి చెందిన 124 మంది రైతులకు సంబంధించి 45.78 ఎకరాలు, ప్రభుత్వ భూమి 2.30 ఎకరాలని తహసీల్దార్ వివరించారు. రహదారి వెళ్లే పొలాల ధరల వివరాల్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విచారించి తనకు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆమె వెంట వీఆర్వో శ్రీలక్ష్మి, రైతులు ఉన్నారు.

## స్పందన బాగు.. ఆదాయం మెరుగు

### లోడు క్రమబద్ధీకరణ అవకాశం సద్వినియోగం

నరసరావుపేట, న్యూస్‌టుడే: అదనపు లోడు క్రమబద్ధీకరణకు విద్యుత్తుశాఖ కల్పించిన 50 శాతం రాయితీని సద్వినియోగం చేసుకునేందుకు జిల్లాలో చాలామంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. గత సంవత్సరం మార్చి నుంచి డిసెంబరు నెలాఖరు వరకు క్రమబద్ధీకరణకు దరఖాస్తులు స్వీకరించారు. తమ వినియోగిస్తున్న

| డివిజన్ | సర్వీసులు | ఆదాయం (రూపాయల్లో) | కిలోవాట్లు |
|---|---|---|---|
| మాచర్ల | 4,936 | 1,09,60,460 | 8,971 |
| నరసరావుపేట | 18,742 | 4,70,35,060 | 38,623 |

విద్యుత్తు లోడుకు.. ప్రస్తుతమున్న దానికి తేడాను గమనించి చాలామంది క్రమబద్ధీకరణకు ముందుకొచ్చారు. జిల్లాలో విద్యుత్తు శాఖకు రూ.5.79 కోట్ల రాబడి వచ్చింది. ❖ గతంలో 0.5 కిలోవాట్ల సర్వీసుకు దరఖాస్తు చేసుకునేవారు. ప్రస్తుతం ప్రతి అవసరం విద్యుత్తుతో ముడిపడి ఉన్నందున కొత్తగా సర్వీసు తీసుకునేవారు రెండు కిలోవాట్లకు దరఖాస్తు చేస్తున్నారు. సాధారణ రోజుల్లో కిలోవాట్‌కు రూ.2,500 వరకు చెల్లించాల్సి ఉండగా.. 50 శాతం రాయితీతో రూ.1,250కే క్రమబద్ధీకరణ అవకాశం కల్పించారు. ఐదు కిలోవాట్ల వరకు రాయితీ కల్పించడంతో ఎక్కువమంది దరఖాస్తు చేసుకున్నారు.

## రిజిస్ట్రేషన్ల జోరు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు జోరందుకున్నాయి. సంక్రాంతి పండగకు దూర ప్రాంతాల నుంచి సొంత గ్రామాలకు చాలా మంది వచ్చారు. క్రయవిక్రయాలకు సంబంధించి పెండింగులో ఉన్న వ్యవహారాల్ని చక్కదిద్దుకుంటున్నారు. దీనికితోడు మరికొన్ని రోజుల్లో మార్కెట్ విలువలతోపాటు రుసుములు పెరుగుతాయనే సమాచారంతో భూములు, స్థలాల్ని రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి మంగళవారం వివిధ సేవల నిమిత్తం అధిక సంఖ్యలో ప్రజలు రావడంతో సందడి నెలకొంది. జిల్లాలో 10 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనూ సాధారణ రోజుల కంటే రెండు, మూడింతల రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగినట్లు ఉద్యోగులు తెలిపారు.

సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో...

### గురుకులాల సిబ్బందికి శిక్షణ

గుంటూరు: పల్నాడు జిల్లాలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల వంట సిబ్బందికి నాణ్యమైన పోషకాహారం తయారు చేయడంపై విజయవాడలో శిక్షణ ఇచ్చినట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా సమన్వయకర్త ఎస్.శ్రీదేవి మంగళవారం తెలిపారు. విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ న్యూట్రిషన్ సీనియర్ మేనేజర్ కె.సుబ్రహ్మణ్యం, ప్రజారోగ్య విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ రాజేష్‌కుమార్ పోషకాహారం తయారీపై శిక్షణ ఇచ్చారన్నారు. గురుకులాల ప్రిన్సిపల్స్, కేర్ టేకర్లు, వంట సిబ్బంది శిక్షణకు హాజరయ్యారన్నారు.

### పాటదారుల లీజులు రద్దు

గుంటూరు: జిల్లాపరిషత్తు యాజమాన్య పరిధిలోని కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో పడవలు, బల్లకట్టు తిప్పుకోవడానికి వేలంలో ఎక్కువ మొత్తంలో పాట పాడి సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించని లీజులను రద్దు చేస్తున్నట్లు జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025, డిసెంబరు 31న జరిగిన బహిరంగ వేలంపాటలో హెచ్చు పాటదారుల పాటలను రద్దు చేశామన్నారు.

## పోషకాల బియ్యం.. తింటే ఆరోగ్యం

చౌకధరల దుకాణాల్లో పంపిణీ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చౌకధరల దుకాణాల ద్వారా కిలో రూపాయికే పేదలకు బియ్యం అందిస్తుండగా.. చాలామంది కార్డుదారులు కిలో రూ.9, 10కి డీలర్లు, వ్యాపారులకు విక్రయిస్తున్నారు. పోషకాల (ఫోర్టిఫైడ్) బియ్యం తిని ఆరోగ్యంగా ఉండాలని జాతీయ పోషకాహార సంస్థ అవగాహన కల్పిస్తోంది. 'ఈరోజు పోషణ.. రేపటి బలమైన భవిష్యత్తు' అనే నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చౌకధరల దుకాణాల్లో పంపిణీ చేసే బియ్యాన్ని అందరూ తినాలని ప్రచారం చేస్తున్నా చాలా మంది ఆసక్తి చూపడం లేదు.

ప్రభుత్వం సరఫరా చేసే బియ్యంలో ఫోర్టిఫైడ్ గింజలు కలుపుతారు. వీటిలో ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ-12 వంటి సూక్ష్మ పోషకాలుంటాయి. అల్పాదాయ కుటుంబాలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో రక్తహీనతను తరిమికొట్టేందుకు ప్రభుత్వం పోర్టిఫైడ్ బియ్యాన్ని పంపిణీ చేస్తోంది. ❖ కిలో రూపాయికే ఇంటికి చేరే పోషకాల బియ్యాన్ని అమ్ముకుని కిలో రూ.40 నుంచి రూ.50కి తెచ్చుకుని తింటున్నారు. వీరి తెచ్చుకునే బియ్యంతో రోగాలను కొని తెచ్చుకోవద్దని వైద్య నిపుణులు చెబుతున్నారు. పోర్టిఫైడ్ బియ్యం ప్రతినెలా జిల్లాలోని 6.25 లక్షల కుటుంబాలకు అందజేస్తున్నారు. ఆ బియ్యాన్ని సద్వినియోగం చేసుకుంటే పోషకాహార లేమి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రభుత్వం పంపిణీ చేసే పోషకాల బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎస్‌వో ప్రసాద్ కార్డుదారులకు సూచించారు.

## క్షతగాత్రులకు ఉచిత వైద్యం

వారం పాటు రూ. 1.5 లక్షల విలువైన సేవలు

ఎన్జీవో కాలనీ, (నరసరావుపేట అర్బన్): రహదారి ప్రమాదాల్లో గాయపడి సమయానికి చికిత్స అందక మృత్యువాత పడుతున్న అభాగ్యులను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ దేశ వ్యాప్తంగా రహదారి ప్రమాద బాధితులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రోడ్ సేఫ్టీ విక్టిమ్స్- 2025 కార్యక్రమాన్ని అమలుచేస్తోంది. గతేడాది మే నుంచి దీన్ని అందుబాటులోకి తెచ్చింది.

2024లో కొన్ని రాష్ట్రాల్లో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తోంది. దీనిద్వారా బాధితులకు వారం రోజుల పాటు రూ.1.5 లక్షలు విలువైన వైద్యం ఉచితంగా అందుతుంది. ఎలాంటి ప్రమాద బీమా సౌకర్యం లేని వ్యక్తులకూ ఉచిత వైద్యసేవలు అందిస్తారు. ఆయుష్మాన్ భారత్, ఎన్టీఆర్ వైద్యసేవ కింద నమోదైన వైద్యశాలల్లోనూ సేవలు అందుతాయి.

**జిల్లాలో ఇలా..** ఎన్‌హెచ్ఏఐ పల్నాడు జిల్లాలో 300 కి.మీ.కు పైగా జాతీయ రహదారులను నిర్మించింది. వీటిపై 2024లో 612 ప్రమాదాల్లో 265 మంది, 2025లో 678 ప్రమాదాల్లో 303 మంది గాయపడ్డారు. ఇలాంటి వారికి గంటలోగా చికిత్స అందిస్తే ప్రాణహాని తప్పుతుంది.

### పోలీసులకు సమాచారం తప్పనిసరి

జిల్లాలో ఎన్టీఆర్ వైద్యసేవ అందించే వైద్యశాలలు 60 ఉన్నాయి. వీటిలో ఉచిత వైద్య సేవలు పొందేందుకు పోలీసు శాఖకు సమాచారం ఇచ్చి, ఆధార్ కార్డు అందించాల్సి ఉంటుందని ఎన్టీఆర్ వైద్య సేవ సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ప్రమాదం జరిగిన 24 గంటల్లోగా వైద్యశాలల్లో చేరాలన్నారు. తమకు సమాచారం వచ్చిన వెంటనే వైద్యశాలలకు అనుమతులు ఇస్తామని తెలిపారు.

## అమ్మేందుకు కాదు.. అలంకరణకు

ఈ మొక్కల్ని చూస్తుంటే నర్సరీలా అమ్మకానికి పెట్టినవి అనుకుంటే పొరపాటే. ఆ వీధిలో వెళ్లేవారు కూడా మొక్కలు అమ్మే దుకాణమా? అనుకునే రీతిలో వీటిని పెంచుతున్నారు. నరసరావుపేట ప్రకాశ్‌నగర్‌లోని 60 అడుగుల రోడ్డు పక్క వీధిలో పచారీ, తినుబండారాల దుకాణం వారు అలంకరణకు ఇలా వివిధ రకాల మొక్కలు పెంచుతున్నారు. స్థలం లేకపోయినా సరే ఇనుప స్టాండ్లు ఏర్పాటు చేసి ఖాళీ డబ్బాల్లో వీటిని పెంచుతున్నారు. దుకాణ యజమానుల ఆసక్తిని చుట్టుపక్కల వారు మెచ్చుకుంటున్నారు. - ఈనాడు, నరసరావుపేట

# 24 గంటల్లోనే హామీ నెరవేర్చారు

రైతులు అడిగిన మరుసటిరోజే రహదారికి భూమిపూజ

అమరావతి, న్యూస్‌టుడే: రైతులు అడిగిన 24 గంటల్లోనే మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ రహదారి పనులు ప్రారంభించారు. సోమవారం కర్లపూడిలో భూ సమీకరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలు గ్రామ సమస్యలు వివరించారు. కర్లపూడి నుంచి అనంతవరం వెళ్లే రహదారి గోతులమయంగా ఉందని, రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి వెంటనే అధికారులతో మాట్లాడి 2.9 కిలోమీటర్ల రహదారికి రూ.3.9 కోట్లు మంజూరుచేయించారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తో కలిసి దారి నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామంలో పర్యటించి వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలోనే రహదారి పనులు పూర్తి చేస్తామన్నారు. రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా అంతర్జాతీయ క్రీడా నగరం, ఇన్నర్‌రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, రెండో దశలో తీసుకుంటున్న 16,666 ఎకరాలను వాటికి కేటాయిస్తున్నట్లు వివరించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు జానీసైదా, మండల అధ్యక్షుడు రాజ, కిషోర్, శౌరయ్య, వసంతరావు, ఆశీర్వాదం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, తెదేపా జిల్లా అధ్యక్షుడు జానీసైదా

# నిరంతరం వెలుగుల వర్షం

విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళిక

ఈనాడు, అమరావతి

నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో నిర్మాణాలు ఊపందుకోవడంతో విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. ప్రభుత్వ అధికారుల భవనాలు, ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలు సిద్ధమవుతున్నాయి. విద్యుత్తు వాహనాలు పెరిగాయి. వేల మంది కార్మికుల అవసరాలకు కరెంటు తప్పనిసరి. అదనంగా 9 మెగావాట్ల విద్యుత్తు కావాలని ఇటీవల ఓ గుత్తేదారు దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాదిలో పెరగనున్న డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ వ్యవస్థ బలోపేతానికి విద్యుత్తు శాఖ ప్రణాళికలు రూపొందించింది.

### ఏం చేయబోతున్నారంటే..

- 132 కేవీ కేంద్రాలు నాలుగు నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ● తొలుత నేలపాడు, కృష్ణాయపాలెంలో నిర్మిస్తారు.
- తాడికొండ 220 కేవీ విద్యుత్తు కేంద్రం నుంచి నేలపాడు కేంద్రానికి సరఫరా ఇస్తారు.
- కృష్ణాయపాలెం కేంద్రానికి తాళ్లాయపాలెం 220 కేవీ ద్వారా సరఫరా చేస్తారు. ఎయిమ్స్ విద్యుత్తు కేంద్రం నుంచి ఒక సర్క్యూట్ ద్వారా ఇస్తారు.
- తాళ్లాయపాలెం 220కేవీ కేంద్రం నుంచి 33కేవీ ఫీడర్లకు తాత్కాలికంగా ఆరు బేలు ఏర్పాటు చేస్తారు. వీటి ద్వారా అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు వాడుకోవచ్చు. ● భవిష్యత్తులో మరింత లోడ్ పెరిగితే మరో రెండు 132 కేవీ కేంద్రాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

### ఒక్కో కేంద్రం నిర్మాణానికి రూ.60 కోట్లు

ఒక్కో 132 కేవీ కేంద్రం నిర్మాణానికి రూ.60 కోట్లు అవసరమని అంచనా. ఒక్కోదానికి ఐదెకరాల స్థలం కావాల్సి ఉంటుంది. సీఆర్డీఏ పరిధిలో ఉన్నందున స్థల సేకరణకు ఇబ్బందుల్లేవు. కృష్ణాయపాలెం, నేలపాడు గ్రామాల్లో ఇప్పటికే స్థలాలు కేటాయించారు.
★ భూగర్భ విద్యుత్తు తీగల ద్వారా కేంద్రాల నుంచి విద్యుత్తు సరఫరా అవుతుంది. ★ సాధారణంగా 132 కేవీ కేంద్రం ఏర్పాటు చేసేటప్పుడు 16ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టి తరువాత సామర్థ్యం పెంచుతుంటారు. ఇందుకు భిన్నంగా ఒక్కో కేంద్రంలో 50ఏఎంవీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్, 31.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తారు.

రాజధాని ప్రాంతంలో ప్రస్తుత డిమాండ్: 30 మెగావాట్లు
2026 డిసెంబరు నాటికి పెరగనున్న డిమాండ్: 60 మెగావాట్లు

★ కొత్తగా ఏర్పాటు చేసే రెండు కేంద్రాల వల్ల రాజధాని ప్రాంతానికి అంతరాయాల్లేకుండా.. నాణ్యమైన విద్యుత్తు సరఫరా అవుతుంది. డిమాండ్ మరింతగా పెరిగితే తాళ్లాయపాలెంలో ప్రస్తుతం ఉన్న 220 కేవీ కేంద్రంలోనే మరో 132 కేవీ ఏర్పాటుకు వెసులుబాటు ఉంది. అవసరాన్నిబట్టి నాలుగోది నిర్మిస్తారు.

★ వచ్చే ఏడాది నుంచి కొన్ని ప్రభుత్వ కార్యకలాపాలు రాజధాని ప్రాంతం నుంచి కొనసాగే అవకాశం ఉన్నందున విద్యుత్తుశాఖ సమాయత్తమవుతోందని ఆ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

# ఆహార శుద్ధి.. స్వయం సమృద్ధి

### యూనిట్ల ఏర్పాటుకు కేంద్రం ప్రోత్సాహం

ఆహార శుద్ధి పరిశ్రమలతో యువత, మహిళలు స్వయం సమృద్ధిగా సాధించేలా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వమూ ఆహార శుద్ధి యూనిట్ల ఏర్పాటుదిశగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రోత్సాహం అందిస్తోంది. వ్యవసాయ, ఉద్యాన, పాడి రంగాల నుంచి వచ్చే ఉత్పత్తుల్లో కొన్నింటిని వీటికి జత చేసుకుని ఆహార శుద్ధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చు. జిల్లాలోని యువత వీటిపై దృష్టి సారిస్తే మెండుగా ఉపాధి దొరికే అవకాశం ఉంటుంది.

పిడుగురాళ్ల మండలం వీరాపురంలో సునందలక్ష్మి ఏర్పాటుచేసిన పచ్చళ్ల పరిశ్రమ

నరసరావుపేట, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎంఎఫ్ఎంఈని ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థ ద్వారా అమలు చేస్తున్నారు. లబ్ధిదారు ఏర్పాటు చేయాలనుకునే పరిశ్రమను బట్టి యూనిట్ ధర ఉంటుంది. వ్యక్తిగతంగా రూ.10 లక్షల వరకు రుణం పొందవచ్చు. అందులో 35 శాతం కేంద్రం రాయితీగా ఇస్తుంది. బృందంగా అయితే రూ.3 కోట్ల వరకు అందజేస్తారు. ఇందులో 10 శాతం లబ్ధిదారుల వాటా, 55 శాతం బ్యాంకు రుణం, 35 శాతం రాయితీ వర్తింపజేస్తారు.
❖ చిరుధాన్య శుద్ధి యూనిట్లు, పచ్చళ్ల తయారీ, ఫ్లోర్ మిల్, దాల్ మిల్, పుట్టగొడుగుల పెంపకం, నూనె శుద్ధి కేంద్రాలు, ఆహార (ఫుడ్ ప్రాసెసింగ్) శుద్ధి కేంద్రాలను ఉత్పత్తులు, మార్కెటింగ్‌పై అవగాహనతో ఏర్పాటు చేసుకోవచ్చు.
❖ ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటులో పొదుపు మహిళలకు తొలి ప్రాధాన్యమిస్తారు. నిరుద్యోగ యువతతో పాటు ఎవరైనా వీటి ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ❖ సిబిల్ స్కోర్, గ్యారంటీలు, వివిధ సాకులతో కొన్ని బ్యాంకుల అధికారులు రుణాలివ్వకుండా మోకాలడ్డుతున్నారు. బ్యాంకర్లు విరివిగా రుణాలు అందజేస్తే ఎక్కువ మంది స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వ శాఖల అధికారులు చెబుతున్నారు.

### జిల్లాలో ఈ ఏడాది ఇలా..

పరిశ్రమల ఏర్పాటు లక్ష్యం : 168 యూనిట్లు
ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు : 73
రుణాలు మంజూరు చేసినవి : 29
బ్యాంకుల్లో రుణాలు పెండింగులో ఉన్నవి : 26
ఇప్పటివరకు గ్రౌండింగ్ అయినవి : 29

● ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించి యువత, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా ఉద్యానశాఖ అధికారి వెంకట్రావు తెలిపారు.

## పల్నాడు దిశ కమిటీ సమావేశం 19న

గుంటూరు: పల్నాడు జిల్లా దిశ కమిటీ సమావేశం ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని బి.ఆర్.అంబేడ్కర్ స్పందన హాలులో నిర్వహించనున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు మంగళవారం తెలిపారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ నెల 20న దిశ సమావేశం నిర్వహించాల్సి ఉండగా.. పరిపాలన కారణాలతో ఒకరోజు ముందుకు జరిపి 19న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా అధికారులు ఆయా శాఖల కార్యక్రమాల అమలు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అధ్యక్షతన దిశ కమిటీ సమావేశం జరగనుంది.

(c) eenadu

## జగన్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం: మంత్రి నారాయణ

మాట్లాడుతున్న మంత్రి నారాయణ, వేదికపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తదితరులు

**సత్తెనపల్లి, న్యూస్‌టుడే:** జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని, అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పు అందరం పన్నుల రూపంలో తీరుస్తున్నామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. పట్టణంలో అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాల సందర్భంగా తాలుకా సెంటర్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అదే వైకాపా పాలనలో ఏరోజు ఎవరిని అరెస్టు చేద్దాం, జైల్లో వేద్దాం, కేసులు పెడదామనే ఆలోచనే ఉండేదన్నారు. తాము ఇప్పటికే 90 శాతం హామీలు అమలు చేశామన్నారు. రాజధానిపై జగన్ ఎందుకు మాట్లాడుతున్నాడో, ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదన్నారు. ప్రజలు ఛీకొట్టి 11 సీట్లకే పరిమితం చేసినా జ్ఞానోదయం కలగలేదన్నారు. ఇలాగే మాట్లాడితే 11 సీట్లు కాస్తా సున్నా అవుతాయన్నారు. 2014-19లో కేంద్రం నుంచి తాగునీటి పథకాలు, అమృత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు వేల కోట్లు నిధులు తెస్తే రాష్ట్ర వాటా ఇవ్వకుండా వాటిని వెనక్కి మళ్లించిన దుస్థితి జగన్ పాలనలో ఉందన్నారు. కేంద్రానికి వెళ్లి ప్రాజెక్టులు తీసుకురావాలని, రాష్ట్ర వాటా వెంటనే ఇస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారని, అప్పటి.. ఇప్పటి పాలనకు ఉన్న తేడాను ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందితేనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలకు పన్నుల రూపంలో రూ.4 వేల కోట్ల ఆదాయం వస్తుందని, వాటినీ జగన్ పాలనలో దారి మళ్లించారని మండిపడ్డారు. ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ విజ్ఞప్తి మేరకు సత్తెనపల్లిలో పురపాలక సంఘ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నామని, ఈ నెల 17వ తేదీలోపు నిధుల మంజూరు జీవోలను పంపిస్తామని మంత్రి చెప్పారు. ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ రాజధాని నిర్మాణం, రాష్ట్రాభివృద్ధికి మంత్రి నారాయణ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అంతకుముందు రూ.22 కోట్లతో చేపట్టిన పట్టణాభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీతులసి, కమిషనర్ ఆనంద్‌కుమార్, నాయకులు నాగేశ్వరరావు, శౌరయ్య, జయప్రకాష్‌నారాయణ, వెంకటేశ్వరరాజు, వందనాదేవి, శోభారాణి, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, మస్తాన్‌వలి, భవన్నారాయణ, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## చేతి రాత.. మార్చేను భవిత

### గుండ్రని అక్షరాలతో మంచి మార్కుల సాధనకు అవకాశం

కారుమంచి (శావల్యాపురం), న్యూస్‌టుడే

'మా అబ్బాయి బాగా చదివినా ఆ స్థాయిలో మార్కులు రావడం లేదు. ఎందుకో అర్థం కావడం లేదని కొందరు తల్లిదండ్రుల నుంచి వినిపించే మాట. విద్యార్థులైతే పరీక్షల్లో నాకొచ్చినవన్నీ సరిగ్గానే రాశాను కదా.. మార్కులు ఎందుకు తగ్గాయో అంటూ ఆవేదన. ఆశించిన మార్కులు తగ్గడానికి అందంగా రాయకపోవడం,.రాయలేకపోవడం కూడా ఒక కారణమే. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాల్సిన అవసరాన్ని గుర్తించే తరుణమిది. ఎంత బాగా చదివినా చివరకు ఫలితంలో వచ్చిన మార్కులే విద్యార్థి భవితను నిర్ణయిస్తాయి. సరైన సమాధానం రాయడం ఎంత అవసరమో అందమైన చేతి రాత అంతే ముఖ్యం. దస్తూరి సాధన చేస్తే మంచి ఫలితం ఉంటుందని అధికారులు, మంచి మార్కులు సాధించిన విద్యార్థులు చెబుతున్నారు.

చేతిరాతలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

### స్వీయ జాగ్రత్తలు పాటిస్తే....

మొదటి జవాబులో అక్షరాలు గుండ్రంగా రాసి సమయం మించిపోతుందన్న ఆందోళన పడవద్దు ● రెండు పదాల మధ్య ఒక అక్షరం లేదా '0' పట్టేంత ఖాళీ స్థలంతో రాయాలి. రెండు వరుసల మధ్య అరంగుళం దూరం వదలాలి ● ప్రతి అక్షరం ఒకే పరిమాణంలో రాయాలి ● పెన్ను గట్టిగా పట్టుకుని రాయడం మంచిది కాదు. కొట్టి వేసి రాయడం, దిద్దడం వంటివి తగదు. ● చిత్రపటాలు ఉంటే వాటిని ఆకట్టుకునే విధంగా శీర్షికలు, ఉప శీర్షికలు స్పష్టంగా కనిపించాలి. ● గణితంలో సూత్రాలు, సమీకరణాలు కనిపించే విధంగా రాయాలి. ● పేజీ పైభాగంలో ఒక అంగుళం, ఎడమ వైపు అదే స్థాయిలో మార్జిన్లు విడిచిపెట్టాలి

### మూల్యాంకనంలో ఆకట్టుకునేలా....

ఏడాదంతా కష్టపడి చదివిన దానికి ఫలితం పరీక్ష రాయడంతో వస్తోంది. చదవడమే కాకుండా నిర్దేశించిన సమయంలో అక్షరాలను బాగా రాయాలని ఉపాధ్యాయులు పదే పదే చెప్పడంతో ఆ దిశగా బాగా ప్రయత్నిస్తున్నా. మా సమాధానాలకు మార్కులు వేసే వారిని ఆకట్టుకునేలా ప్రయత్నిస్తున్నాం. **- వలేటి ప్రసన్న, పదో తరగతి శావల్యాపురం జడ్పీ పాఠశాల**

### అర్థవంతంగా రాయాలి...

సంగ్రహక శక్తి ఎంత ఉన్న అర్థవంతంగా రాయడమే ప్రధానం. ఎక్కువ రాయాలన్న తపనతో సమయం వృథా కాకుండా చూసుకోవాలి. బాగా వచ్చిన జవాబును అందంగా రాస్తే మంచి మార్కులు సులభంగా వస్తాయి. ఈ విధానం భవిష్యత్తులో పోటీ పరీక్షలకు దోహదపడుతుంది. **- బి.వి.నాగేశ్వరరావు సీనియర్ ఆంగ్ల ఉపాధ్యాయుడు శావల్యాపురం జడ్పీ పాఠశాల**

## పౌర సమస్యకు పరిష్కారం

### ఎక్స్‌లో పోస్టుకు స్పందించిన లోకేశ్, జీవీ

విద్యుత్తు నియంత్రిక ప్రారంభిస్తున్న జీవీ ఆంజనేయులు

**వినుకొండ, న్యూస్‌టుడే:** పౌర సమస్యపై కూటమి నాయకులు స్పందించారు. ఎక్స్ వేదికగా ఓ వ్యక్తి చేసిన అభ్యర్థనపై తక్షణం చర్యలు తీసుకోవడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. వివరాల్లోకెళితే.. పట్టణంలోని 20వ వార్డులో మార్కాపురం రోడ్డులో ఉషా థియేటర్ పక్కన ఇరుకుగా ఉన్న ఓ వీధిలో విద్యుత్తు నియంత్రిక, తాగునీటి సరఫరా పైపులైను అడ్డంగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని సమస్య పరిష్కరించాలని స్థానికుడు [illegible] నారా లోకేశ్‌ను ఉద్దేశించి రెండు నెలల క్రితం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దానిని మంత్రి లోకేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు ట్యాగ్ చేయడంతో వెంటనే ఆయన అధికారులతో ఆ వీధి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్తుశాఖాధికారులు రూ.1.87లక్షల వ్యయంతో కొత్తగా దిమ్మ నిర్మించి ట్రాన్స్‌ఫార్మర్‌ను దానిపై ఏర్పాటు చేయడంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ వీధిలో సిమెంట్ రోడ్ నిర్మిస్తామని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. అనంతరం [illegible] రూ.4లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్, విద్యుత్తు ఏఈ పిచ్చయ్య, తెదేపా పట్టణ అధ్యక్షుడు [illegible], రాష్ట్ర కార్యదర్శి షమీమ్‌ఖాన్, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ [illegible] తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదులో అలసత్వం తగదు

### రబీలో జిల్లా వ్యాప్తంగా 45,650 హెక్టార్లలో సాగు

ఈ-పంట నమోదు వివరాలు తెలుసుకుంటున్న డీఏవో జగ్గారావు, ఏడీఏ, ఏవో

**రొంపిచర్ల, న్యూస్‌టుడే:** జిల్లాలో ఈ పంట నమోదులో అధికారులు, సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు హెచ్చరించారు. రొంపిచర్ల వ్యవసాయాధికారి కార్యాలయంలో మంగళవారం వీఏఏలతో సమావేశం నిర్వహించి ఈ-పంట నమోదు వివరాలపై గ్రామాల వారీగా సమీక్ష చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రబీలో సాధారణ పంటల విస్తీర్ణం 53వేల హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 45,650 హెక్టార్లలో పంటలు వేశారని, అత్యధికంగా మొక్కజొన్న, ఇప్పటి వరకు 6వేల హెక్టార్లలో వరి, 8.5వేల హెక్టార్లలో మంచి శనగ సాగు చేసినట్లు వివరించారు. రబీలో పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంటలో నమోదు చేయించుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రబీ సీజన్‌కు 66వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా ఇప్పటి వరకు జిల్లాకు 54వేల మెట్రిక్ టన్నులు వచ్చాయన్నారు. ఎరువులు ఎక్కువ ధరకు అమ్మితే సంబంధిత వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. రైతులంతా తమ సెల్‌ఫోన్లలో ఫార్మర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. రైతు విశిష్ట సంఖ్య నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు అవసరం మేరకే పురుగు మందులు వినియోగించుకోవాలని సూచించారు. ఏడీఏ కె.వి.శ్రీనివాసరావు, ఏవో శివలలిత తదితరులు పాల్గొన్నారు.

## వరి కోత యంత్రానికి మంటలు

**వినుకొండ గ్రామీణ, న్యూస్‌టుడే:** వరి కోత యంత్రంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించి కాలిపోయిన సంఘటన వినుకొండ మండలం పెదకంచర్ల వద్ద మంగళవారం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ సమీపంలో [illegible] చెందిన చేకూరి రుద్రయ్య చౌదరికి చెందిన వరి కోత యంత్రాన్ని పెదకంచర్ల వద్ద ఉంచి రోజూ కోతలకు పంపుతున్నారు. రోజూ మాదిరిగా నాగులపాటి వరదయ్య పొలంలో వరి పంట కోస్తుండగా ఒక్కసారిగా యంత్రంలో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే కిందకు దూకాడు. అక్కడున్న వారు నీటిని తెచ్చి పోసి మంటలను అదుపుచేశారు. ఈలోపు యంత్రం చాలా వరకు కాలిపోయిందని తెలిపారు.

## 15న ముప్పాళ్లలో రాష్ట్రస్థాయి ముగ్గుల పోటీలు

**ఈపూరు, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ సందర్భంగా మండలంలోని ముప్పాళ్లలో ఈ నెల 15న రాష్ట్రస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ కోఆర్డినేటర్ [illegible] జగ్గారావు తెలిపారు. నందమూరి తారక రామారావు మెమోరియల్, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 21 సంవత్సరాల నుంచి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చుక్కల ముగ్గు, గీతల ముగ్గు విభాగాల్లో పోటీలు ఉంటాయని విజేతలకు ఫ్రిజ్, ఎల్ఈడీ టీవీ, పట్టుచీర, ఇంకా కన్సొలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

## జాతీయ వాలీబాల్ పోటీల విజేత తమిళనాడు

**రొంపిచర్ల, న్యూస్‌టుడే:** మండలంలోని బుచ్చిపాపన్నపాలెంలో నిర్వహిస్తున్న ఫ్లడ్‌లైట్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో తమిళనాడు జట్టు విజేతగా నిలిచింది. మూడ్రోజులుగా నిర్వహిస్తున్న ఈ పోటీలు మంగళవారంతో ముగిశాయి. తమిళనాడు- బేతపూడి జట్లు ఫైనల్‌కు చేరుకోగా [illegible] సాగింది. నువ్వా నేనా అన్నట్లు సాగిన తుది పోరులో తమిళనాడు జట్టు మొదటి బహుమతిగా రూ.50వేలు దక్కించుకుంది. రెండో బహుమతి కింద రూ.40 [illegible] మూడో బహుమతి రూ.30వేలు బేతపూడి ఆర్ఆర్ జట్టు, 4వ బహుమతి కింద రూ.20వేలు మాచర్ల జట్టు, 5వ బహుమతిగా రూ.15వేలు ఆరేపల్లి ముప్పాళ్ల జట్టు సొంతం చేసుకున్నాయి. పోటీల్లో సత్తా చాటిన బెస్ట్ బ్లాకర్, బెస్ట్ సెంటర్, బెస్ట్ స్ట్రైకర్, బెస్ట్ లిబ్రోలకు ప్రత్యేక బహుమతులను మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామపెద్దలు, దాతలు అందజేశారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు సక్రమంగా పనిచేయాలి: కలెక్టర్

**నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే:** రిజిస్ట్రేషన్ సేవలన్నీ డిజిటల్ రూపంలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. జిల్లాలో సబ్ రిజిస్ట్రార్లతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పరిధిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం సేకరిస్తుందని, పనితీరు బాగా లేని కార్యాలయాలు ప్రజల ఆకాంక్షల మేరకు లోపాలను సరిచేసుకోవాలని సూచించారు. జిల్లా పరిధిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు 22ఏ భూములను సకాలంలో రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. అమరావతి మండలం పెద్దమద్దూరు, ఎండ్రాయి, కర్లపూడి, వైకుంఠపురం గ్రామాల్లో రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో అందుబాటులో ఉన్న సేవలు, చెల్లించాల్సిన ప్రభుత్వ రుసుములు, స్లాట్ బుకింగ్ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డీఆర్వో మురళి, గుంటూరు జిల్లా డీఐజీజీ శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT
E-PROCUREMENT SHORT TENDER NOTICE
Nit No. SE/AE2/APEWIDC/69/2025-26, Dated: 13.01.2026 (1st Call)
Downloading commencement on 20.01.2026 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for certain Civil Works & Furniture works in Palnadu District with an Estimate cost Rs. 43.50 Lakhs.
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in. Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9703336838
Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.



సహాయ కమిషనర్ (రాష్ట్ర పన్నులు) వారి కార్యాలయం, పిడుగురాళ్ల సర్కిల్, గుంటూరు-2 డివిజన్
బహిరంగ వేలం ప్రకటన
[illegible]
Cell No. 9949992615, 9494467354, 98493 05282


## కారుమంచిలో నాటక సంబరం

మంచి మనసులు నాటికలోని సన్నివేశం

**కారుమంచి(శావల్యాపురం), న్యూస్‌టుడే:** కారుమంచిలో శ్రీ తారకరామా కళాపరిషత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహిస్తున్న నాటకోత్సవాలు రెండోరోజు మంగళవారం కొనసాగాయి. సంబరాల్లో భాగంగా మధ్యాహ్నం గ్రామంలో మహిళలకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. రాత్రికి ప్రదర్శించిన 'మంచి మనసులు' (ఉషోదయ కళానికేతన్, కాట్రపాడు), 'మా ఇంట్లో మహాభారతం' (మద్దుకూరి ఆర్ట్స్, చిలకలూరిపేట) నాటికలు గ్రామస్థులను అలరించాయి. ఈ సందర్భంగా 'మా ఊరు ప్రతిభావంతుడు' పేరిట జేఎన్‌టీయూ (కే) కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ గడుపూడి చిన్న పున్నయ్యను నిర్వాహకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందచేశారు. కార్యక్రమంలో మాజీ డీఎల్‌డీఏ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు, వినుకొండ రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ అధ్యక్షుడు వై.వి.నారాయణ, కళా విపంచి హైదరాబాద్ అధ్యక్షుడు బొప్పన నరసింహారావు, రవీంద్ర విద్యా సంస్థల అధినేత ఎస్.కె.మహబూబ్ సుభాని, కళా పరిషత్ అధ్యక్షుడు ముప్పా శ్రీనివాసరావు, కూచి రామాంజనేయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాధ్యతగా మెలుగుదాం

**మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం శిరస్త్రాణం వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ శివనాగేశ్వరరావు మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. శిరస్త్రాణం ధరించడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్ మాట్లాడుతూ వాహనదారులు బాధ్యతాయుతంగా మెలగడం వల్ల రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. పిల్లలకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రావిపాడు రోడ్డు నుండి జిల్లా రవాణా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న రవాణాశాఖాధికారులు

## పతంగులు.. ప్రాణాంతకం కారాదు

**మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ పురస్కరించుకుని గాలి పటాలు ఎగరేసే చిన్నారులు, యువకులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్‌ఈ ప్రత్తిపాటి విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు, ప్రజలు ఆనందంగా పండగ నిర్వహించుకోవాలని సూచించారు. ఖాళీ ప్రదేశాలు, మైదానాల్లో మాత్రమే గాలి పటాలు ఎగరేయాలన్నారు. విద్యుత్తు నియంత్రికలు, 33, 11 కేవీ తదితర విద్యుత్తు తీగలున్న ప్రాంతాల్లో పతంగులు ఎగరేయడం ప్రమాదకరమన్నారు. గాలి పటాలు ఎగరేసినప్పుడు పొరపాటున విద్యుత్తు తీగలకు చిక్కుకుంటే.. స్తంభాలు ఎక్కరాదని, స్థానిక ఏఈ, లైన్‌మెన్‌కు సమాచారం అందించాలన్నారు. స్తంభాలు ఉన్న చోట గాలి పటాలు ఇరుక్కుపోతే ఇనుప వస్తువులతో తీసే ప్రయత్నం మంచిది కాదని పేర్కొన్నారు.

## ప్రతి మహిళ పారిశ్రామికవేత్త కావాలి

సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా, పక్కన ఎమ్మెల్యే అరవిందబాబు

**నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే:** ప్రతి మహిళను పారిశ్రామికవేత్తను చేయటమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. పట్టణంలోని వరవకట్టలో డిజి లక్ష్మి ఆన్‌లైన్ సేవా కేంద్రాన్ని కలెక్టర్ కృతికాశుక్లాతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలకు డిజి లక్ష్మి పేరుతో ఆన్‌లైన్ సేవా కేంద్రాలు నిర్వహించే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయటంలో డిజి లక్ష్మి సేవా కేంద్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ మురళి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు బొప్పూడి అరుణ, సిటీ మేనేజర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 159, రిటైల్ ధర - 186, చికెన్ విత్‌స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్ - 307.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 173, 182, 193 చికెన్ విత్ స్కిన్ - 336 చికెన్ స్కిన్‌లెస్ - 346.

## వలస కార్మికురాలి కుమార్తె ఆత్మహత్య

**యడ్లపాడు, న్యూస్‌టుడే:** నూలుమిల్లులోని పనిచేస్తున్న వలస కార్మికురాలి కుమార్తె ప్రేమ వ్యవహారంలో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... ఒడిశా రాష్ట్రం, గంజాం జిల్లా, పురషోత్తంపూర్ తాలూకా, బడబరగాం గ్రామానికి చెందిన మహిళ ఉపాధి నిమిత్తం బోయపాలెంలోని ఓ నూలుమిల్లులో అయిదు నెలలుగా కార్మికురాలిగా పనిచేస్తోంది. ఆమె తన కుమార్తె (16)తో కలిసి మిల్లు నివాస సముదాయంలో జీవనం సాగిస్తోంది. రెండేళ్లుగా కుమార్తె తమ స్వగ్రామానికి చెందిన యువకుడితో ఫోన్‌లో మాట్లాడుతున్న విషయం గమనించింది. ఈ నేపథ్యంలో సోమవారం ఆమె కుమార్తెను మందలించింది. దీంతో కలత చెందిన బాలిక తాము నివాసం ఉండే గదిలో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ మంగళవారం తెలిపారు.

## డిజిటల్ యాప్‌తో జనగణన చేపట్టాలి

**నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే:** జిల్లాలో జనగణన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ కృతికాశుక్లా ఇన్‌ఛార్జి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్‌కు తెలిపారు. జనగణన అమలుపై మంగళవారం జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రావత్ మాట్లాడుతూ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఆరు నెలల నుంచి ఏడాది పాటు జరిగే సర్వే ప్రక్రియ డిజిటల్ ఆధారంగా కాగిత రహితంగా చేయాలని సూచించారు. జిల్లా ముఖ్య అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. అదనపు జిల్లా జనాభా లెక్కల అధికారిగా జేసీని నియమించామన్నారు.


91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 - ఉ. 11 |
| నువ్వా నేనా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| లైట్ తీస్కో | సా. 5 - రా. 9 |
| సరదాగా కాసేపు | రా. 9 - రా. 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 12 - తె. 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297


## అడవిలో కోడిపందేల బరులు ధ్వంసం

బరి తొలగింపు పనులు

**యడ్లపాడు, న్యూస్‌టుడే:** కొండవీడు అటవీ ప్రాంతంలో గుట్టుగా కోడి పందేలు నిర్వహించేందుకు [illegible] రామకృష్ణ ఆధ్వర్యంలో కొండవీడు అటవీ ప్రాంతంలో డ్రోన్ కెమెరాతో మంగళవారం తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కొంత మంది వ్యక్తులు కోడి పందేల బరులు సిద్ధం చేసినట్లు గుర్తించారు. తక్షణమే స్పందించి [illegible] ధ్వంసం చేశారు. కోడి పందేలు నిర్వహించటం చట్టవిరుద్ధమని, అటవీ ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలతో వన్య ప్రాణులు, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా, అందుకు సహకరించినా కఠిన చర్యలు తప్పవన్నారు. అసాంఘిక కార్యక్రమాల గురించి ప్రజలకు [illegible]


ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589



EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలో తాకట్టులో ఉన్నవి విడిపించి [illegible] Ph: 81422 92071.

HEALTH & CARE
[illegible]

REAL ESTATE
FLAT FOR SALE
INNER RING ROAD
[illegible] S.Ft. [illegible] 94402 60714.

VIDYANAGAR
[illegible] 9704139333, 9855700115.

GENERAL
సంక్రాంతి శుభాకాంక్షలతో...
అతితక్కువ ధరలకే గృహప్రవేశానికి సిద్ధంగా 2&3 BHK FLATS

Sri Sai Fortune Heights
9440 777 999, 99499 29060

LAND FOR SALE
GENERAL
[illegible]

PLOT FOR SALE
INNER RING ROAD
[illegible]

SATTENAPALLI
[illegible] 7799334555.

TENALI
[illegible] 76739 30924.

GENERAL
[illegible] 9000204179.

[illegible] 99669 60009.

[illegible] 99511 29325, 94418 82620.
[illegible] 95427 56666.
[illegible] 9490449486.
[illegible] 60043 73199.
[illegible] 7416161625.

LEASE/ RENT
GENERAL
[illegible] 9963365994.

JOBS
Wanted Counselors, Psychologists (Jr & Sr) to Work in NGO @ Benj Circle, Vijayawada. Contact: 6304328479.
Walk-In Interviews for Sales relationship Managers Fresher/Exp. Jayalakshmi Nexa Auto Nagar, Guntur, Whatsapp: 9100787054.
[illegible]

[illegible] 99512 52932.
[illegible] 9390304288, 9121014216.

HOSPITALITY
[illegible] 07069101665.

గమనిక
[illegible]

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

## 15 నుంచి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

**శావల్యాపురం, న్యూస్‌టుడే :** శావల్యాపురం ఎస్సీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర, సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని స్థానిక బాప్టిస్టు ప్రార్థన మందిరం ఆవరణలో మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ (డబుల్స్) టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన జట్లకు రూ.5116, రూ.3116, రూ. 2116 చొప్పున అందిస్తామన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నేడు

**రొంపిచర్ల:** మండలంలో వి. రెడ్డిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని పాఠశాల హెచ్.ఎం కె.శ్రీనివాసరావు తెలిపారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

## సంక్రాంతి కళ.. ఆనందహేల

**చిలకలూరిపేట పట్టణం, కనపర్రు (చిలకలూరిపేట గ్రామీణ), శావల్యాపురం, న్యూస్‌టుడే :** పల్లెలు, పట్టణాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నాదెండ్ల మండలం కనపర్రులో ఉత్సాహభరిత వాతావరణంలో మంగళవారం ప్రారంభించారు. ముందుగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో టిడ్కో గృహ సముదాయంలో వేడుకల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఈ సముదాయ ప్రాంతాన్ని మరో పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు. భోగి మంటలు వేశారు. చిన్నారులకు భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం షటిల్, లెమన్ స్పూన్, పరుగుపందెం, ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఛైర్మన్ ఎస్కే రఫాని, మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఎస్కే కరీముల్లా, కమిషనర్ శ్రీహరిబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, కూటమి నాయకులు నెల్లూరి సదాశివరావు, సమద్‌ఖాన్, మద్దుమాల రవి, పిల్లి కోటి, మురకొండ మల్లిబాబు, మహిళా కౌన్సిలర్లు పాల్గొన్నారు. శావల్యాపురం ఎంపీడీవో కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, వెలుగు సిబ్బంది తదితరులు రంగవల్లి పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు తహసీల్దారు ఎం.అబ్రహాం లింకన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పేరమీన సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శులు బొద్దు యాకోబు, చింతా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కనపర్రులో ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు ఇస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి, పక్కన ఛైర్మన్, కౌన్సిలర్లు

### మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణ శివారున ఏఎంజీ చెక్‌పోస్టు వెనుక జాలయ్య కాలనీ చెరువు వద్ద ముళ్ల కంపలు భారీగా పెరిగాయి. రూత్‌డైక్‌మెన్ కాలనీలో నుంచి పట్టణానికి వచ్చే ప్రాంతంలో అలాగే భావనారుషినగర్, వైఎస్సార్ కాలనీ నుంచి టిడ్కో గృహ సముదాయానికి వెళ్లే మార్గాల వెంట పిచ్చి మొక్కలు మొలిచాయి. రాత్రి సమయంలో ఆయా మార్గాల్లో ప్రయాణం ఇబ్బందిగా ఉంది. **- స్థానికులు**

✔ ముళ్ల, కంపచెట్లను తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. **- ఖాదర్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి**

? పట్టణంలోని రాజీవ్ గృహకల్ప బహుళ అంతస్తుల సముదాయంలో కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపై పారుతోంది. **- రామకృష్ణ** ✔ రాజీవ్ గృహకల్ప బహుళ అంతస్తుల సముదాయంలో త్వరలో కాలువల నిర్మాణం చేపట్టి ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. **- అల్తాఫ్, పురపాలక సంఘ ఏఈ** ? చిలకలూరిపేట - నరసరావుపేట మార్గంలో బైపాస్ వంతెన కింద నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలుపుతున్నారు. దీంతో మలుపు తిరిగే సమయంలో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. **- స్థానికులు** ✔ ఆ ప్రాంతంలో వాహనాలు నిలుపుదల చేయకుండా చర్యలు చేపడతాం. **- నవాజ్‌బాషా, ఏఈ, ఎన్‌హెచ్** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం, గ్రామీణ

★ గతేడాది నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో తూబాటి శేషగిరిరావు పిల్లలు ఆస్ట్రేలియా నుంచి రావడంతో అందరూ కలిసి ఇంటికి తాళాలు వేసి శ్రీశైలం వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంత వరకు ఆ కేసు తేలలేదు.

★ మండల కేంద్రం యడ్లపాడు ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో పోపూరి సాంబశివరావు తరచూ సుదూర ప్రాంతాల్లో ఉన్న పిల్లల వద్దకు వెళ్లి వస్తుంటారు. ఇది గమనించి చోరులు ఇప్పటికే రెండు, మూడు సార్లు అదే ఇంట్లో దొంగతనాలకు పాల్పడ్డారు. విలువైన డాక్యుమెంట్లు, రూ.లక్షల్లో నగదు, బంగారం ఎత్తుకెళ్లారు.

# ఊరెళ్తున్నారా.. దొంగలు ఊడ్చేస్తారేమో!

**గణపవరం (చిలకలూరిపేట గ్రామీణ), యడ్లపాడు, మల్లమ్మ సెంటర్, ఎన్జీవో కాలనీ(నరసరావుపేట), న్యూస్‌టుడే**

తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా పండగల వేళ, వేసవి సెలవుల సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇంటికి తాళం వేసి రెండు, మూడ్రోజులు ఎక్కడికైనా వెళ్లి వచ్చేలోపే సొమ్మును ఊడ్చేస్తున్నారు. ప్రస్తుతం సంక్రాంతి సెలవులు ప్రారంభం అయ్యాయి. చాలామంది పట్టణాల నుంచి పల్లెలకు పయనమవుతున్నారు. ఇంటిని విడిచి వెళ్లే సమయంలో జాగ్రత్తలతో సొత్తు దొంగలపాలు కాకుండా చూసుకోవచ్చని పోలీసు అధికారులు చెబుతున్నారు.

### పోలీసులకు సమాచారమిస్తే చాలు

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్) ద్వారా ఇళ్లల్లో చోరీలు జరగకుండా పోలీసుశాఖ అడ్డుకుంటున్నట్లు ఎస్పీ కృష్ణారావు తెలిపారు. సెలవుల్లో దూరప్రాంతాలకు వెళ్లేవారు సమీప పోలీసు స్టేషన్‌లో సమాచారం అందిస్తే ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌లో వివరాలు నమోదు చేసుకుని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఆ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తామన్నారు. సెల్‌ఫోన్ ద్వారా కూర్చున్న చోటు నుంచే సేవలందుకుని ఇంటికి రక్షణ పొందవచ్చన్నారు.

### రక్షణ ఎలా?

ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో అనుమానాస్పద కదలికలు ఉంటే పోలీసు కంట్రోల్ రూమ్‌కు చేరుతుంది. అలర్ట్ వచ్చిన వెంటనే నిమిషాల వ్యవధిలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తనిఖీ చేస్తారు. మరోవైపు ఆయా ప్రాంతాల్లో పోలీసుల గస్తీని మరింత ముమ్మరం చేస్తారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు. చోరీ, అక్రమ ప్రవేశాలు అరికట్టడానికి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడానికి ఈ వ్యవస్థ ఎంతో దోహదపడుతుంది. నేరాల నివారణలో ప్రజలు పోలీసులకు సహకరించాలి.

### ఎల్‌హెచ్‌ఎంఎస్ వినియోగంతో ఇంటికి రక్ష

| సంవత్సరం | చోరీలు | కోల్పోయిన సొమ్ము |
|---|---|---|
| 2024 | 520 | రూ.6.33 కోట్లు |
| 2025 | 598 | రూ.6.24 కోట్లు |

## ఆలయ పునర్నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

ఈవోకు నగదు అందిస్తున్న బ్రహ్మయ్య

**నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే:** మండలంలోని ఇస్సపాలెంలో శ్రీ మహాంకాళి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి నరసరావుపేట పట్టణంలోని మణికంఠ మోడరన్ రైస్‌మిల్లు అధినేత చలివాది బ్రహ్మయ్య రూ.5లక్షల విరాళాన్ని ఆలయ ఈవో మాధవీదేవికి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ మూడమూడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన నిర్మాణ కార్మికుల కూలి ధరలు

**వినుకొండ, న్యూస్‌టుడే:** తాపీ కార్మికుల కూలి ధరలు పెంచినట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు. ఏబీఎం కాంపౌండ్‌లోని సంఘం కార్యాలయంలో గౌరవ సలహాదారు సంద్రపాటి సైదా అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో పెరిగిన ధరలను ప్రకటించారు. దినసరి కూలి తాపీమేస్త్రీకి రూ.900, సహాయకుడికి (కూలీ) రూ.730గా నిర్ణయించినట్లు తెలిపారు. సంక్రాంతి నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయని చెప్పారు. తాపీ వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, కార్యదర్శి కొండ్రముట్ల చిన్నసుభాని, కోశాధికారి కారుమంచి మీరావలి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## వరుస చోరీలు.. విఠంరాజుపల్లి ప్రజల బెంబేలు

**వినుకొండ రూరల్, న్యూస్‌టుడే:** పట్టణానికి కూతవేటు దూరంలోని విఠంరాజుపల్లిలో రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆటోల్లో వచ్చి దొంగతనాలకు పాల్పడుతున్నారని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి ముగ్గురు వ్యక్తులు ఓ ఆటోలో వచ్చి గొర్రెలను ఎత్తుకుపోవడానికి ప్రయత్నించారు. స్థానికులు అడ్డుకునేందుకు యత్నించగా వారిని తోసేసి ఆటోలో పరారయ్యారు. ఇదే సమయంలో నిద్రలేచిన మరికొందరు స్థానికులు కలిసి ద్విచక్ర వాహనాలపై వెంబడించగా [illegible] వదిలేసి వెళ్లారు. గ్రామస్థులు ఆటోను వినుకొండ పట్టణ పోలీసులకు అప్పగించారు. ఇలా గతంలో కూడా ఓ ఆటో, గొర్రెలు అపహరించారని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలు జరగకుండా చూడాలని పోలీసులను కోరుతున్నారు. ఆటో ఆధారంగా విచారణ చేపట్టి బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటామని సీఐ ప్రభాకర్ తెలిపారు.

## సంక్రాంతిపాడులో అ'పూర్వ' సమ్మేళనం

**సంక్రాంతిపాడు (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే :** నాదెండ్ల మండలం సంక్రాంతిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. సుదూర ప్రాంతాల నుంచి హాజరైన పూర్వ విద్యార్థులు ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకుంటూ బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు. పాఠశాల స్థితిగతులు, అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుపై చర్చించి ప్రణాళికలు రూపొందించుకున్నారు. పాఠశాలలో అనుబంధం, మధుర స్మృతులు పంచుకోవడంతో పాటు పాఠశాల తక్షణ అవసరాల కోసం కొంత నగదు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు మురకుట్ల నాగేశ్వరరావు, కార్యదర్శి తోట శ్రీరాములు, సభ్యులు జెట్టి బొల్లయ్య, పి.రామకృష్ణ, పిన్నెంటి నాగేశ్వరరావు, తమ్మెర వెంకటప్పయ్య, కంభా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

## లింగారావుపాలెంలో క్రీడోత్సవాలు

**యడ్లపాడు, న్యూస్‌టుడే:** మండలంలోని లింగారావుపాలెంలో సంక్రాంతి సందర్భంగా విజన్ ఫౌండేషన్, ప్రవాసాంధ్రుల సహకారంతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌వై) ఆధ్వర్యంలో 46వ సాంస్కృతిక క్రీడోత్సవాలు మంగళవారం స్థానిక జడ్పీహెచ్‌ఎస్ క్రీడా ప్రాంగణంలో సందడిగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు ఇవి సాగనున్నాయి. తొలిరోజు క్రికెట్, స్లో సైకిల్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. యువత ఉల్లాసంగా పాల్గొన్నారు. నిర్వాహక కమిటీ సభ్యులు పోటీలను పర్యవేక్షించారు. యడ్లపాడు జడ్పీహెచ్‌ఎస్ క్రీడా ప్రాంగణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. రాత్రివేళ కూడా పోటీలు నిర్వహించేందుకు వీలుగా నిర్వాహకులు విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు.

## విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

పరుగు పోటీలో విద్యార్థినులు

**చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని పీవీయస్ సాదినేని చౌదరయ్య పాఠశాలలో క్రీడామైదానం, రన్నింగ్ ట్రాక్, పిల్లల పార్కును జనసేన ఇన్‌ఛార్జి తోట రాజా రమేష్‌తో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలు అధునాతన పరికరాలను సమకూర్చడం అభినందనీయమన్నారు. విద్యార్థులు క్రీడా మైదానం ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పరుగు పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దనేఖ్య గ్రూపు సంస్థల డైరెక్టర్ పేర్ని వీరనారాయణ, నన్నపనేని రాఘవరావు, పంగులూరి సుబ్బారావు, సాదినేని హనుమంతరావు, పాఠశాల సీఈవో ప్రత్తిపాటి సురేష్, డైరెక్టర్ రాజేష్, ప్రిన్సిపల్ బాషా, వైస్ ప్రిన్సిపల్ రమ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్రకు పేటలో స్వాగతం

**చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే :** ఖమ్మంలో సీపీఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను విజయవంతం చేయాలని కోరుతూ [illegible] సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ యాత్ర మంగళవారం చిలకలూరిపేట చేరుకుంది. వీరికి సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబూరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సుభాని, నాయకులు చంద్ర కొండలరావు, శ్రీను, మల్లికార్జున్ స్వాగతం పలికారు. వారిని అభినందించారు.

## అన్న క్యాంటీన్ పరిశీలన

**చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే :** పేద ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు అన్నారు. స్థానిక అన్న క్యాంటీన్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆహార పదార్థాల రుచి, నాణ్యతను పరిక్షించి మాట్లాడారు. ప్లేట్లు, క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి షేక్ అబ్దుల్ ఖాదర్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## కాలువలో స్తంభం.. కాదా ఆటంకం

**న**రసరావుపేట పట్టణంలోని ప్రకాశ్ నగర్‌లో ఓ వీధిలో మురుగు కాలువలో విద్యుత్తు స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో మురుగు ముందుకు పారడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రోజుల తరబడి నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయని, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై పారిశుద్ధ్య అధికారి రామకోటయ్యను సంప్రదించగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి, విద్యుత్తు శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని స్తంభం మార్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. మురుగు నిలవకుండా చూస్తామన్నారు.

**- న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్**

## శిథిల స్థితికి జీవధ్వజం



**మం**డలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేటలో చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీరాజ్యలక్ష్మీ సమేత నవనీత బాలకృష్ణ స్వామి పురాతన ఆలయంలో జీవధ్వజం శిథిలావస్థకు చేరుకుంది. ఇది కాలం తీరి పైభాగం ముక్కలుగా విరిగి పడుతోంది. చేత వెన్నముద్దతో దోగాడే భంగిమలో ముగ్ధ మనోహరమైన బాలకృష్ణుడి విగ్రహంతో కొలువైన ఈ ఆలయం శతాబ్దాల చారిత్రక నేపథ్యం సంతరించుకున్న సంగతి తెలిసిందే. శ్రీకృష్ణాష్టమి, ముక్కోటి ఏకాదశి తదితర పర్వదినాల్లో స్వామిని దర్శించుకోవటానికి సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఆలయానికి వందలాది ఎకరాల భూములు ఆదాయ వనరులుగా ఉన్నాయి. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న ఆలయంలో నూతన జీవ ధ్వజం ప్రతిష్ఠించాలని దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులను ప్రజలు ఎంతో కాలంగా కోరుతున్నా పట్టించుకోవటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సమస్యపై ఆలయ ఈవో నెమిలిరెడ్డిని వివరణ కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. **-యడ్లపాడు, న్యూస్‌టుడే**

## గుంతలు.. ప్రయాణానికి పాట్లు

**న్యూస్‌టుడే, నూజండ్ల**

**రో**డ్డుకు అడ్డంగా పెద్ద గుంతలు ఏర్పడటంతో తరచూ ప్రమాదాలకు నిలయంగా మారింది. మండలంలో తలార్లపల్లె- ఉప్పలపాడు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డులో రెండు, మూడు చోట్ల గుంతలు ఏర్పడటంతో రాత్రిళ్లు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు రాత్రిళ్లు ఈ మార్గంలో వేగంగా ప్రయాణిస్తే బోల్తా పడటం ఖాయం. వారంలో కనీసం ఇద్దరు గాయాలపాలవుతున్నారు. పెద్ద వాహనం వేగంగా వచ్చి గుంతలో పడితే కట్టలు విరిగి పోతున్నాయని చోదకులు వాపోతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ నవ్యను సంప్రదించగా రహదారి మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని ఈ నెలాఖరులోగా పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు.

## పీఎం సూర్యఘర్‌తో విద్యుత్తు బిల్లులు ఆదా

**నూజండ్ల, న్యూస్‌టుడే:** పీఎం సూర్యఘర్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటే విద్యుత్తు బిల్లు ఆదా అవుతుందని విద్యుత్తు శాఖ ఈఈ సీహెచ్ రాంబొట్లు అన్నారు. ఉప్పలపాడు, యోగిరెడ్డిపాలెం, ఐనవోలులో విద్యుత్తు సరఫరా అక్కడి లైన్ల పరిస్థితిని ఆయన మంగళవారం పరిశీలించారు. మెరుగైన విద్యుత్తు సరఫరాకు అన్ని గ్రామాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. వోల్టేజీలో హెచ్చుతగ్గులు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన చోట విద్యుత్తు స్తంభాలు, లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒరిగిన, దెబ్బతిన్న స్తంభాలు, వేలాడుతున్న తీగలను సరిచేయిస్తున్నట్లు వివరించారు. సూర్యఘర్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ కల్పించడంతో పాటు బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తున్నందున అందరూ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అందుకు విద్యుత్తు శాఖ సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. డీఈ శ్రీనివాసరావు, ఏడీఈ శ్రీనివాసరావు, ఏఈ సుధాకర్, సిబ్బంది ఉన్నారు.


### నోటీసు

13వ అదనపు జిల్లా కోర్టు, నర్సరావుపేట
**EP No.328/2018/NAOP No. 47/2014**
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పూర్వం M/s. శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ రిప్రజెంటెడ్ బై ఇట్స్ GPA హోల్డర్ షేక్ సైదా, S/o. కొసిమ్, Masim, వయస్సు 39 సంవత్సరాలు, నర్సరావుపేట. ...పిటిషనర్/DHR
V/s
1. పల్లపు సాంబయ్య మరియు తదితరులు
2. T. గురవయ్య, S/o. గురవరాజు
...రెస్పాండెంట్స్/JDR
2వ నంబరు వారి అడ్రస్సు డోరు నెంబరు 12-13-91, వడ్డెరపాలెం, చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా 2వ JDR అయిన మీకు కోర్టు వారు పలు పర్యాయములు నోటీసులు జారీచేసిన మీరు ఉద్దేశపూర్వకంగా వాటిని తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందువలన శ్రీ కోర్టు వారు 2వ JDR అయిన మీకు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసులు జారీ చేయమని ఆదేశించియున్నారు. కావున మీరు ఈ క్రింది ఉదహరించిన తేది మరియు సమయములో శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కాని లేదా మీ లాయరు ద్వారా కాని కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా పై EP నందు తెలియచేయగలరు. అలా హాజరు గాని పక్షములో కోర్టు వారు మీ పరోక్షంలో E.P. నందు తీర్మానించగలరని తెలియచేయడమైనది.
వాయిదా తేదీ: 19-01-2026, ఉదయం 10.30 ని॥
ఇట్లు : U.SATYANARAYANA
D. నాగపూర్ణచంద్రరావు
న్యాయవాదులు, నర్సరావుపేట

### నోటీసు

అదనపు జిల్లా కోర్టు, నర్సరావుపేట
**E.P. No. 107/2020 in AOP No. 288/2019**
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పూర్వం M/s శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, రిప్రెజెంటెడ్ బై ఇట్స్ GPA హోల్డర్ షేక్ సైదా, S/o.కొసిమ్, Mashim, వయస్సు 39 సంవత్సరాలు, నర్సరావుపేట. ...పిటిషనర్/ DHR
V/s
1. చిన్న బాజి పరాన్ 2. లక్ష్మీనారాయణ to తన్నీరు, S/o. నరసింహారావు ...రెస్పాండెంట్స్/ JDRS
2వ నంబరు వారి అడ్రస్సు డోరు నెంబరు 4-99B, పసుమర్రు గ్రామం, చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా, 2వ JDR అయిన మీకు కోర్టు వారు పలు పర్యాయములు నోటీసులు జారీచేసిన మీరు ఉద్దేశపూర్వకంగా వాటిని తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందువల్ల శ్రీ కోర్టు వారు 2వ JDR అయిన మీకు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసులు జారీ చేయమని ఆదేశించియున్నారు. కావున మీరు ఈ క్రింది ఉదహరించిన తేది మరియు సమయములో శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కాని లేదా మీ లాయరు ద్వారా కాని కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఏదైనా పై EP నందు తెలియచేయగలరు. అలా హాజరు గాని పక్షములో కోర్టు వారు, మీ పరోక్షమున పై EP నందు తీర్మానించగలరని తెలియచేయడమైనది.
వాయిదా తేదీ: 12-02-2026 ఉదయం 10.30 ని॥
ఇట్లు : S.శివనాగేంద్రబాబు,
D.నాగపూర్ణచంద్రరావు
న్యాయవాదులు, నర్సరావుపేట


## కారుమంచిలో కార్డన్ సెర్చ్

**కారుమంచి (శావల్యాపురం), న్యూస్‌టుడే :** గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని నరసరావుపేట డీఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు తెలిపారు. మండలంలోని కారుమంచిలో వంద మంది సిబ్బంది, నలుగురు సీఐలు, 15మంది ఎస్సైలతో మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్ని వీధుల్లో కలియదిరిగి క్షుణ్ణంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలిలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగితే అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని, ప్రజలు గొడవలకు దూరంగా ఉండాలన్నారు. తనిఖీల్లో ఎటువంటి అనుమతులు లేని 34 ద్విచక్ర వాహనాలు గుర్తించామని, గొలుసు దుకాణం నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తనిఖీల్లో రూరల్ సీఐ బి.బ్రహ్మయ్య, పట్టణ సీఐ బి.ప్రభాకర్, స్థానిక ఎస్సై మోర్ల వెంకటేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో పర్యటిస్తున్న డీఎస్పీ హనుమంతరావు

## చిత్రకారుడు ప్రసాదరావుకు 'కామధేను' అవార్డు

**వినుకొండ:** పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు బొడ్డుచర్ల ప్రసాదరావు కామధేను అవార్డు అందుకున్నారు. విశ్వగురు వరల్డ్ సంస్థ తిరుపతిలోని కచ్చాపతి ఆడిటోరియంలో మంగళవారం ఏర్పాటు చేసిన సభలో ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఆయనకు అవార్డు, జ్ఞాపిక అందజేశారు.

## డివైడర్‌ను ఢీకొని ముగ్గురు యువకులకు గాయాలు

**చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే :** చిలకలూరిపేట మండలం బొప్పూడి పరిధిలో ఎన్‌హెచ్ 167ఎ రహదారి, ఎన్‌హెచ్ 16లో కలిసే చోట మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన విజయ్, సతీష్, ఎప్రాయిము అనే యువకులు కూటమి సభలకు సంబంధించిన గోడ పత్రికలతో ద్విచక్రవాహనంపై చీరాల వెళ్లి అక్కడ అతికించి తిరిగి వస్తూ నిద్రమత్తులో డివైడర్‌ను ఢీకొట్టి కిందపడిపోయారు. ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వారికి ప్రాథమిక చికిత్స అందించి చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.

## 19 నుంచి ఉచిత పశువైద్య శిబిరాలు

**నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే:** జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈనెల 19 నుంచి 31వ తేదీ వరకు ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. పశువైద్య శిబిరాల ప్రచార, కర పత్రాలను పశుసంవర్ధకశాఖ అధికారులతో కలిసి మంగళవారం ఆమె కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పశువులు, లేగదూడలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ఉచితంగా వేస్తారని చెప్పారు. గొర్రెలకు బొబ్బ వ్యాధి నిరోధక టీకాలు, కోళ్లలో కొక్కెర తెగులు నివారణకు టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు. అనారోగ్య పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వనున్నట్లు వివరించారు. జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, డీడీ డాక్టర్ రామారావు, ఏడీ కోటిరత్నం, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మోతాదుకు మించి కలుపుమందు చల్లొద్దు

**రొంపిచర్ల, న్యూస్‌టుడే:** మొక్కజొన్నలో మోతాదుకు మించి కలుపు మందుల వినియోగంతో ఆకులు వంకర్లు రావడం, టాసెల్ కుచ్చులా మారే సమస్య ఉందని నరసరావుపేట ఏడీఏ కె.వి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గోగులపాడు, కొనకంచివారిపాలెంలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మొక్కజొన్న, మిర్చి పొలాలను స్థానిక ఏవో శివలలితతో కలిసి ఆయన పరిశీలించారు. మినుములో విత్తన శుద్ధిపై రైతులకు వివరించారు. వీఏఏలు గాయత్రి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో ప్రగతి బాట

**నూజండ్ల:** విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని వయోజన విద్యా పర్యవేక్షకుడు వెంకటేశ్వర్లు అన్నారు. నూజండ్ల మండల పరిషత్ కార్యాలయంలో అక్షరాంధ్ర ఉల్లాస్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న కుటుంబాలే అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నట్లు గమనించాలన్నారు. మండలంలో 3,250 మందిని అక్షరాస్యులుగా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు వివరించారు. వాలంటీర్లు 100 రోజులు, 100 గంటల్లో చదువు నేర్పించాల్సి ఉందన్నారు. బాధ్యతగా పనిచేసి లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. ఏపీఎం ఇందిర, ఏపీవో ఆంజనేయరాజు తదితరులున్నారు.

## పల్లెల్లో ప్రత్యేక పారిశుద్ధ్యం

**నూజండ్ల:** స్వచ్ఛ సంక్రాంతిలో భాగంగా చింతలచెరువు, నూజండ్లలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు మంగళవారం నిర్వహించారు. పట్టణాల నుంచి పండగకు బంధువులు స్వగ్రామాలకు వస్తున్న సందర్భంగా వారికి స్వచ్ఛమైన వాతావరణం కల్పించడం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మండల స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య అన్నారు. ఆహ్లాదకర వాతావరణం కల్పించనున్నట్లు తెలిపారు. రహదారుల వెంబడి వేసిన దిబ్బలను పూర్తిగా తొలగిస్తున్నారు. ఎక్కడా చెత్తాచెదారం, మురుగు కనిపించకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సర్పంచి వెంకటస్వామి, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, లాలు సిబ్బంది ఉన్నారు.

# హద్దు దాటితే చర్యలు తప్పవు

**జూద స్థావరాలపై డ్రోన్లతో నిఘా**

**రావిపాడు (నరసరావుపేట సెంట్రల్), న్యూస్‌టుడే**

**తె**లుగు ప్రజలకు ముఖ్యమైన పండగ సంక్రాంతి. ఉద్యోగాలు, కుటుంబ పోషణ నిమిత్తం దూర ప్రాంతాల్లో ఉండే వారు సైతం ఈ పండగకు బంధుమిత్రులతో గడిపేందుకు సొంతూళ్లకు చేరుకుంటారు. పల్లెల్లో ఇళ్లన్నీ బంధువుల సందడి, పిండివంటలు, ముత్యాల ముగ్గులు, పశువుల పూజతో తిరునాళ్లను తలపిస్తుంటాయి. ఇదే అదనుగా కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటారు. వాటిని నియంత్రించేందుకు, పేకాట, కోడిపందేలు జరగకుండా నిలువరించేందుకు పోలీస్‌శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది.

### సమస్యాత్మక ప్రాంతాలపై పర్యవేక్షణ

పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, కోడిపందేలు, జూదం వంటివి నిర్వహించకుండా గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు బృందాలు ఏర్పాటు చేశారు. వీరిలో తహసీల్దార్, వీఆర్వో, ఒక ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉంటారు. వీరు సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుంటారు. బృందాలతో పాటు డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు. గొడవలకు దూరంగా ఉండాలని, కోడిపందేలు వేయరాదని ఇప్పటికే ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. గత ఏడాది నరసరావుపేట మండలం దొండపాడులో కోడిపందేలు యథేచ్ఛగా నిర్వహించటంతో ఈసారి ముందస్తుగా అక్కడ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

### ప్రశాంతతే లక్ష్యం

నరసరావుపేట గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలో కోడిపందేలు, పేకాట వంటి కార్యకలాపాలు అడ్డుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేశాం. డ్రోన్ల పర్యవేక్షణ నిరంతరం ఉంటుంది. ఇప్పటికే గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు మైకు ప్రచారం నిర్వహిస్తున్నాం. హద్దు దాటి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పని గ్రామీణ ఎస్సై కిషోర్ తెలిపారు.

## కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**రొంపిచర్ల, చిలకలూరిపేట గ్రామీణ:** సంక్రాంతి పండగ పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని రొంపిచర్ల, చిలకలూరిపేట గ్రామీణ ఎస్సైలు లోకేశ్వరరావు, అనిల్‌కుమార్ హెచ్చరించారు. రొంపిచర్ల మండలంలో ఎస్సై సిబ్బందితో కలిసి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో గ్రామపెద్దలను కలిసి మాట్లాడారు. జూదం, కోడిపందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సంప్రదాయాల పేరుతో పందేలు నిర్వహించినా, ప్రోత్సహించినా, కోళ్లకు కత్తులు కట్టి జూదాలు నిర్వహించే వారిపై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని కోరారు. చిలకలూరిపేట మండలంలో మంగళవారం మైకు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. పసుమర్రు, గొట్టిపాడు, మానుకొండవారిపాలెం, వేలూరు, మురికిపూడి, కావూరు, బొప్పూడి, యడవల్లి, కట్టుబడివారిపాలెం, పోతవరం, లింగంగుంట్ల తదితర గ్రామాల్లో కూడళ్ల వద్ద ప్రచారం చేశారు.

సత్తెనపల్లి
•సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

## శిరస్త్రాణంతో రక్షణ

భద్రత వారోత్సవాల్లో కార్మికులు, అధికారులు

**రెంటచింతల, న్యూస్‌టుడే:** ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని పరాశక్తి ఉపాధ్యక్షుడు ఎంఎస్ఎన్ రాజు కోరారు. సిమెంట్ పరిశ్రమలో మంగళవారం నిర్వహించిన 37వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జాగ్రత్తగా ఉండండి- సురక్షితంగా ఉండండి అంటూ ప్లకార్డులు పట్టుకుని కార్మికులు నినాదాలు చేశారు. జెండాను ఆవిష్కరించారు.

## బాల్య వివాహాల్ని అడ్డుకుందాం

అవగాహన కల్పిస్తున్న యువజన సంఘం బాధ్యులు

**సత్తెనపల్లి, న్యూస్‌టుడే:** బాలికల భవిష్యత్తును దెబ్బతీసే బాల్య వివాహాల్ని సామాజిక బాధ్యతతో అడ్డుకుందామని అమరావతి సేవా సమితి బాధ్యులు అన్నారు. పట్టణంలో వావిలాల తాత్కాలిక కాలనీలో మంగళవారం బాల్య వివాహాలతో అనర్థాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల్ని అడ్డుకుంటామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. సేవాసంస్థ బాధ్యులు వీరాంజనేయులు, నాగమల్లేశ్వరరావు, గోపి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి హుండీ ఆదాయం రూ.39.46 లక్షలు

కానుకలు లెక్కిస్తున్న అధికారులు

**దుర్గి, న్యూస్‌టుడే:** నిదానంపాటి అమ్మవారి ఆలయంలోని హుండీల్లోని కానుకలను మంగళవారం ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు సమక్షంలో అధికారులు లెక్కించారు. భక్తులు 95 రోజుల్లో కానుకల రూపంలో హుండీల్లో రూ.39,46,887 వేసినట్లు ఈవో కాకర్ల ఆదిశేషనాయుడు తెలిపారు. కోటప్పకొండ ఆలయ ఈవో చంద్రశేఖర్ పర్యవేక్షించారు.

## ఆక్రమణలు తొలగించండి

**మాచర్ల (కారంపూడి):** మాచర్లలో రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో స్వచ్ఛందంగా వ్యాపారులు ఆక్రమణలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. మంగళవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రహదారులపై వ్యాపారాలు చేసేవారు, రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారు వాటిని తొలగించాలన్నారు. అధికారులు ఆక్రమణలు తొలగిస్తే ఎక్కువ మొత్తంలో నష్టం జరుగుతుందని, వ్యాపారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సంక్రాంతి వచ్చె.. సంబరాలు తెచ్చె

నందిగామలో క్రికెట్ పోటీల ప్రారంభోత్సవం

**రఘురామ్‌నగర్(సత్తెనపల్లి), ముప్పాళ్ల, న్యూస్‌టుడే:** సంక్రాంతి వచ్చింది.. సంబరాలు తెచ్చింది. గ్రామాలు, పట్టణాల్లో వేడుకలు మొదలయ్యాయి. సెలవులకు ముందుగానే విద్యాలయాల్లో ఆటపాటలు నిర్వహించారు. ఇప్పుడు పల్లెల వంతు వచ్చింది. యువజన సంఘాలు, సేవాసంస్థలు, గ్రామాభివృద్ధి సంఘాలు వేడుకలకు ఏర్పాట్లు చేశాయి. ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు వేడుకల్లో పాల్గొంటున్నారు.

❖ సత్తెనపల్లి మండలం నందిగామ, ముప్పాళ్ల మండలం చాగంటివారిపాలెం, మాదల, లంకెలకూరపాడు, రాజుపాలెం, నకరికల్లు, సత్తెనపల్లి పట్టణం, క్రోసూరు, పెదకూరపాడు, అమరావతి, అచ్చంపేట, బెల్లంకొండలో సంబరాలు మొదలయ్యాయి. సత్తెనపల్లిలోని కొత్తపేట, గాంధీచౌక్, పార్కు ఏరియా, రఘురామ్‌నగర్‌లో రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి.

❖ సంప్రదాయ క్రీడల్ని కొనసాగించేలా.. మన సంస్కృతిని భావితరాలకు తెలియజేసేలా ప్రభుత్వం ఆధ్వర్యంలోనూ సంబరాలు నిర్వహిస్తున్నారు. రంగవల్లులతోపాటు వివిధ రకాల పోటీలను అధికారులు జరిపి, మహిళలు, చిన్నారులు, యువతకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా వివిధ వర్గాలకు చేరువయ్యేందుకు సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు.

❖ యువజన సంఘం ఆధ్వర్యంలో నకరికల్లు మండలం కండ్లగుంటలో 'పల్లెకు పోదాం' కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నార్నెపాడులో గ్రామాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో మూడ్రోజులు వివిధరకాల పోటీలు జరగనున్నాయి. రెంటపాళ్ల, గణపవరం, నందిగామ, ఫణిదం, మాదలలో గ్రామాభివృద్ధి సంఘాలు, యువత ఆధ్వర్యంలో వివిధ పోటీలు జరుగుతున్నాయి.

## 87 మందికి ఉపకార వేతనాలు

విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న పట్టణ సీఐ వెంకట్రావు

**పిడుగురాళ్ల, న్యూస్‌టుడే:** పట్టణంలోని భవనాసి కల్యాణ మండపంలో క్యూబ్‌రూట్స్ ఫౌండేషన్ నార్కెట్‌పల్లి- అద్దంకి నామ్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ సంయుక్తంగా విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కమ్యూనిటీ డవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా 52 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 87 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున అందించారు. ముఖ్య అతిథిగా పట్టణ సీఐ వెంకట్రావు హాజరై మాట్లాడుతూ చిన్న వయసు పిల్లలకు వాహనాలు ఇవ్వడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. యువత డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. క్యూబ్ రీజనల్ హెడ్ కృష్ణారావు మాట్లాడుతూ 2019 నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కె.శ్రీనివాసరావు, అరుణ్‌చక్రవర్తి, ఎన్.శ్రీకాంత్‌బాబు, టి.ప్రసాద్, రాంబాబు, మల్లేశ్వరరావు, షాహిదుల్లా, రామకృష్ణ, సత్యనారాయణ, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## హాజరు పట్టికలు ఏమయ్యాయ్

సిబ్బందిని విచారిస్తున్న పీడీ సిద్దలింగమూర్తి

**పిడుగురాళ్ల, న్యూస్‌టుడే:** జిల్లాలో ఎక్కడా లేనివిధంగా పిడుగురాళ్ల మండలంలో కూలీల హాజరు పట్టికలు ఎలా మిస్ అయ్యాయని డ్వామా పీడీ సిద్దలింగమూర్తి ఉపాధి హామీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై చేపట్టిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకానికి చెడ్డపేరు తెస్తున్నారని, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. చాలామంది క్షేత్ర సహాయకులు జాబ్‌కార్డు అప్‌డేట్ చేయలేదు. అలాంటి వారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పంచాయతీల వారీగా డీఆర్‌పీలు నివేదికలను చదివి వినిపించారు. రూ.1,13,037 రికవరీకి రాసినట్లు చెప్పారు. రూ.6,61,250లకు పనులు చేయించి, ఫొటోలు పెట్టాలని సూచించారు. రూ.50.32 లక్షల పనులపై విచారణ చేయించాలని అధికారులు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ కె.హీరాలాల్‌నాయక్, ఏపీఈ విజయకుమారి, ఏపీడీ సత్యనారాయణ, ఎంపీడీవో నాగచంద్రకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

మాట్లాడుతున్న డీటీవో సంజీవ్‌కుమార్

**పిడుగురాళ్ల, న్యూస్‌టుడే:** యువకులు హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారినపడుతున్నారని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని రవాణాశాఖ డీటీవో సంజీవ్‌కుమార్ చెప్పారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని రవాణాశాఖ కార్యాలయంలో హెల్మెట్లు ధరించటంపై అవగాహన సదస్సు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 శాతం ప్రమాదాలు ద్విచక్ర వాహనాలతోనే జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. ఎంవీఐ రాంబాబు, ఏఎంవీఐ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## చంద్రయ్య త్యాగం మరువలేం

చంద్రయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి, నాయకులు

**మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే:** తెదేపా కార్యకర్త చంద్రయ్య త్యాగం మరువలేమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం వెల్దుర్తి మండలం గుండ్లపాడులో ప్రత్యర్థుల చేతుల్లో కిరాతకంగా హత్యకు గురైన తోట చంద్రయ్య వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రయ్య వంటి కార్యకర్తను పార్టీ ఉన్నంతకాలం గుర్తుంచుకుంటుందని, ప్రాణం కన్నా పార్టీనే ప్రధానమని ప్రత్యర్థులను ప్రతిఘటించి అమరజీవి అయ్యారన్నారు.

## నేడు ముత్యాలమ్మ తిరునాళ్ల

**అనుపాలెం(రాజుపాలెం):** అనుపాలెం బోడుపై కొలువుదీరిన ముత్యాలమ్మ తిరునాళ్ల బుధవారం జరగనుంది. జంట గ్రామాలైన అనుపాలెం, అంచులవారిపాలెం గ్రామస్థులు ఏటా జనవరి 14న అమ్మవారికి జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా భజనలు, కోలాటాలు, పాట కచేరీలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

★ రాజుపాలెంలో కొలువుదీరిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం జరగనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకట సుబ్బారావు తెలిపారు.

## ఊరంతా వేడుకలు

సత్తెనపల్లి: కుర్చీలాటలో చిన్నారులు

రెంటచింతలలో సందడి

సత్తెనపల్లి: వేడుకల్లో స్థానికులు

అచ్చంపేటలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మాస్టిన్‌పేటలో వాలీబాల్ పోటీలు

**సత్తెనపల్లి, న్యూస్‌టుడే:** ఊరూరా సంక్రాంతి సందడి మొదలైంది. సత్తెనపల్లిలోని 13వ వార్డు సచివాలయం వద్ద పార్క్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, పొంగళ్లు, మహిళలకు రంగవల్లులు, మ్యూజికల్ చైర్‌తోపాటు చిన్నారులకు వివిధ రకాల క్రీడా పోటీలు జరిపారు. మాస్టిన్‌పేటలో చిన్నారులు, యువతకు వాలీబాల్, మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు.

**అచ్చంపేట:** స్థానిక సీతారామాలయంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. వాసవీ క్లబ్ డిస్ట్రిక్ వీ205 గవర్నర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. క్లబ్ సభ్యులు పార్థసారథి, శ్రీనివాసరావు, శేషగిరిరావు, మహేశ్వరరావు పర్యవేక్షించారు.

**రెంటచింతల:** రెంటచింతలలో ముగ్గుల పోటీలు జరిగాయి. 31 మంది మహిళలు రంగవల్లులు తీర్చిదిద్దారు.

**బెల్లంకొండ:** పల్లెల్లో దూడూ బసవన్నల సందడి మొదలైంది. గంగిరెద్దులు, హరిదాసుల ఆటపాటలు అలరించాయి.

**దాచేపల్లి:** సంక్రాంతితోపాటు జాతీయ యువజనోత్సవం పురస్కరించుకుని చెట్టినాడు సిమెంట్స్ యాజమాన్యం గ్రామీణ యువతకు క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పెదగార్లపాడు, తక్కెళ్లపాడు, తుమ్మలచెరువు గ్రామాల యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫైనల్ క్రికెట్ పోటీల్లో పెదగార్లపాడు జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు సీఐ భాస్కర్, ఎస్సై ఖాసివలి, చెట్టినాడు జాయింట్ ప్రెసిడెంట్ సీతారాములు, హెచ్‌ఆర్ హెడ్ రాజు, మైన్స్ హెడ్ బ్రహ్మయ్య బహుమతులు అందజేశారు.

**పిడుగురాళ్ల:** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం కల్యాణ మండపంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో 75 మంది మహిళలు పాల్గొని రంగవల్లులు తీర్చిదిద్దారు. బహుమతి ప్రదానోత్సవంలో కనిగిరి శ్రీనివాసరావు, కొత్త సాంబశివరావు, మద్దాలి సుబ్బయ్య, గుడివాడ కుటుంబరావు, కొత్త వెంకట కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీరు తాగాల్సిందేనా?

అమరేశ్వరఘాట్‌లోని వైకుంఠపురం పైలెట్ ప్రాజెక్టు ద్వారా అమరావతి, ధరణికోట, లింగాపురం, నరుకుళ్లపాడుతో పాటు మరికొన్ని గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. ఘాట్‌లో ఉన్న పంప్‌హౌస్ చుట్టూ మురుగు చేరింది. అందులో పందులు గుంపులుగా సంచరిస్తున్నాయి. దీంతో ఆ ప్రాంతమంతా కలుషితంగా మారుతోంది. పంప్‌హౌస్‌లోకి మురుగు నీరు చేరుతోంది. ఆ నీటిని ప్రజలకు సరఫరా చేస్తుండటంతో ముప్పు పొంచి ఉంది. అధికారులు స్పందించి పందులను అరికట్టకపోతే అతిసారం వంటి జబ్బులు ప్రబలడం ఖాయంగా కనిపిస్తోంది. - న్యూస్‌టుడే, అమరావతి

## రోడ్డు దిగితే.. అంతే

రామాపురం క్యాంపు - మాడుగుల దారిలోని పంట కాలువపై కల్వర్టు వద్ద మట్టి కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. వాహనదారులు రోడ్డు దిగితే పడిపోయే ప్రమాదం ఉంది. రాత్రి సమయాల్లో పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి కల్వర్టు అంచు వద్ద మట్టి వేసి చదును చేయాలని చోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

## శ్రీవారికి విశేష పూజలు

వడ్డవల్లి వేంకటేశ్వరస్వామికి కరెన్సీతో అలంకారం


సీతారామచంద్రులు

**సత్తెనపల్లి, న్యూస్‌టుడే:** పట్టణంలోని వడ్డవల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారికి మంగళవారం కరెన్సీతో అలంకరించి పూజలు చేశారు. రామాలయంలో సీతారామచంద్రులు విశేష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలోని శ్రీవారు మాయప్పిరాన్ అలంకారంలో పూజలందుకున్నారు.

### జగన్మోహినిగా అమ్మవారు

**అచ్చంపేట, న్యూస్‌టుడే:** ధనుర్మాసం సందర్భంగా స్థానిక సీతారామస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అమ్మవారిని జగన్మోహినిగా అలంకరించి గ్రామంలో ఊరేగించారు.

## అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవు

గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ జగదీష్

**గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే:** ప్రశాంతమైన గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ జగదీష్ హెచ్చరించారు. మండలంలోని మాడుగుల ఎస్సీ కాలనీలో మంగళవారం ఉదయం డీఎస్పీ ఆధ్వర్యంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి కాలనీ మొత్తం జల్లెడ పట్టారు. అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ 42 ద్విచక్ర వాహనాలు 11 ఆటోలు, గొడ్డళ్లు తదితరాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సీఐ భాస్కర్, ఎస్సై వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో గౌరవంగా మెలగాలి

సీఆర్డీఏ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**అమరావతి, న్యూస్‌టుడే:** రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చేందుకు వచ్చే రైతుల పట్ల అధికారులు మర్యాదగా, గౌరవంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. మంగళవారం కర్లపూడిలోని సీఆర్డీఏ కాంపిటెంట్ అథారిటీ యూనిట్ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అక్కడి అధికారులతో మాట్లాడారు. రాజధానికి రైతులు భూములు ఇచ్చేందుకు సానుకూలంగా ఉన్నారన్నారు. భూ సమీకరణ పట్ల అవగాహన కల్పించాలన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. డిప్యూటీ కలెక్టర్ రాజగోపాల్, తెదేపా జిల్లా అధ్యక్షుడు జానీసైదా, నాయకులు రాజ, కిషోర్, రాంబాబు, శ్రీనివాసరావు, శౌరయ్య, వసంతరావు పాల్గొన్నారు.

## సీహెచ్‌వోల సమస్యలు పరిష్కరించాలి

డీఎంహెచ్‌వో రవికి జ్ఞాపిక అందజేస్తున్న ఏపీ ఎంసీఏ ప్రతినిధులు

**పెదకూరపాడు, న్యూస్‌టుడే:** దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల (సీహెచ్‌వో) సమస్యలను పరిష్కరించాలని జిల్లా వైద్యాధికారి రవిని ఏపీ ఎంసీఏ జిల్లా అధ్యక్షురాలు అనుపమ కోరారు. మంగళవారం నరసరావుపేట కార్యాలయంలో ఆయనను కలిసి విన్నవించారు. ఉద్యోగ భద్రతతోపాటు, ముఖ హాజరు నుంచి మినహాయింపు, పెండింగ్ అద్దె బకాయిలు, స్థాన చలనం, పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్స్ త్వరగా మంజూరు చేయాలని కోరారు. ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వలి, జిల్లా కోఆర్డినేటర్ సాగర్, ఉపాధ్యక్షుడు రాములు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

చెరుకొంపాలెంలో అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాసరావు

**చెరుకొంపాలెం (అచ్చంపేట), న్యూస్‌టుడే:** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన చెరుకొంపాలెంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జూదం, కోడిపందేలు, మద్యం తాగి వాహనం నడపటం, మాదక ద్రవ్యాల వినియోగం వంటి వాటికి యువత దూరంగా ఉండాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గొడవపై కేసుల నమోదు

**మాచవరం, న్యూస్‌టుడే:** మండలంలోని పిన్నెల్లిలో జరిగిన గొడవపై పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. గ్రామానికి చెందిన మందా స్మాలన్, మోటమర్రి పేతురు మధ్య విభేదాలు ఉన్నాయి. ఈనెల 10న గొడవపడటంతో స్మాలన్ తలకు తీవ్ర గాయం కాగా, పేతురుకు చేతిపై దెబ్బ తగిలింది. ఇరువురి ఫిర్యాదుల మేరకు వేర్వేరుగా నలుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

## నిండుజర్లలో ఘర్షణ

**అచ్చంపేట, న్యూస్‌టుడే:** మండలంలోని నిండుజర్లలో మంగళవారం గోగుల భాగయ్య, బత్తుల నీలయ్య కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో అయిదుగురు గాయపడ్డారు. బావి వద్దకు వెళుతున్న వీరంరాజు భార్యను అదే గ్రామానికి చెందిన బత్తుల నీలయ్య దుర్భాషలాడటంతో గొడవ ప్రారంభమైందని తెలిసింది. దీంతో ఇరు కుటుంబాలు కర్రలతో దాడి చేసుకోవటంతో అయిదుగురు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన గోవిందరాజును గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగతా వారు సత్తెనపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## ఇక సేవలు మెరుగు.. కష్టాలు తొలగు

పెదమక్కెనలో విలేజ్ హెల్త్ క్లినిక్ స్థలం పరిశీలిస్తున్న అధికారులు

**సత్తెనపల్లి, ముప్పాళ్ల, న్యూస్‌టుడే:** పరుల పంచన.. అరకొర వసతులతో అందే ప్రభుత్వ వైద్య సేవలకు ఇక చెల్లుచీటి రాసినట్లే. గ్రామీణ ప్రభుత్వ ఆసుపత్రులకు సొంత భవనాలు సమకూర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. నియోజకవర్గంలో 27 చోట్ల శాశ్వత భవనాల నిర్మాణానికి రూ.7.26 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఇటీవల రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ నుంచి నిధుల మంజూరుకు సంబంధించి వివరాలు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయానికి అందాయి. టెండర్ల దశలో వివిధ పనులు ఉన్నాయి. త్వరితగతిన పనులు పూర్తి చేసి గ్రామీణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టారు.

❖ నకరికల్లు-2లో ప్రధానమంత్రి ఆయుష్మాన్ పథకం కింద రూ.50 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను నిర్మించనున్నారు. నకరికల్లు పీహెచ్‌సీ, ముప్పాళ్ల పీహెచ్‌సీలలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ల నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.కోటి మంజూరయ్యాయి. ❖ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పనులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షించనున్నారు. టెండర్లు పూర్తయిన పనులు వెంటనే చేపడతామని పీఆర్ డీఈ శేఖర్‌బాబు తెలిపారు.

❖ 15వ ఆర్థిక సంఘం నుంచి ముప్పాళ్ల మండలం మాదల-1, తొండపి, లంకెలకూరపాడు, పలుదేవర్లపాడు గ్రామాల్లో, నకరికల్లు మండలం కండ్లగుంట- 1, 2, రాజుపాలెం మండలం బలిజేపల్లి, చౌటపాపాయపాలెం, ఇనిమెట్ల, కుబాద్‌పురం, నెమలిపురి-2, సత్తెనపల్లి మండలం భట్లూరు, కందులవారిపాలెం, కంటెపూడి, నందిగామ, పెదమక్కెన, ఫణిదం-2, కంకణాలపల్లి, నందిగామ-2, 3, భీమవరం, కట్టమూరు, కొమెరపూడి, లక్కరాజుగార్లపాడులో విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు నిధులు మంజూరయ్యాయి. వీటిలో 13 భవనాలకు 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.36 లక్షల చొప్పున, మరో 11 భవనాలకు జాతీయ ఆరోగ్య మిషన్ నుంచి రూ.9.40 లక్షల చొప్పున కేటాయించారు.

## భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నియామకం

**క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే:** భాజపా నియోజకవర్గ కార్యక్రమాల ఇన్‌ఛార్జిగా అమరావతికి చెందిన మేకల హనుమంతరావును నియమించారు. క్రోసూరులో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శశికుమార్ నియామకం చేపట్టినట్లు క్రోసూరు మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. హనుమంతరావు భాజపా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆయనను పలువురు సత్కరించారు.

## బాధిత కుటుంబానికి సాయం

**సత్తెనపల్లి, న్యూస్‌టుడే:** పట్టణంలోని నాగన్నకుంటలో అగ్నిప్రమాదంతో పూరిల్లు దగ్ధమై నష్టపోయిన గోపయ్య కుటుంబానికి తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు దరువూరి నాగేశ్వరరావు తక్షణ ఆర్థిక సహాయంతోపాటు నిత్యావసర సరకులను అందజేశారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరకులు, కూరగాయలను పంపిణీ చేశారు. నాయకులు కమలాకర్, నాగేశ్వరరావు, దస్తగిరి, గోవింద్, శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

**సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే:** రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తెనపల్లి యూనిట్ నూతన డైరీ ఆవిష్కరణ మంగళవారం జరిగింది. సత్తెనపల్లి తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు కె.ఎస్.చక్రవర్తి విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి రంగారెడ్డి, పోతులూరయ్య, లియోరాజు, సుబ్బారావు, మల్లేశ్వరరావు, ఖాదర్‌వలి, సుందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయరూ..

**సత్తెనపల్లి, న్యూస్‌టుడే:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదా ఫణిదం చేనేత సొసైటీ ప్రాంతంలో నూతన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయాలని 1, 2, 30, 31 వార్డుల కూటమి పార్టీల నాయకులు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ కార్మికులు, రోజువారీ కూలీలు, చేనేత కార్మికులు ఎక్కువమంది ఉన్న ప్రాంతంలో పట్టణ ఆరోగ్య కేంద్రం అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులున్నాయన్నారు. నియోజకవర్గంలో 27 నూతన ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించినట్లే, తమ ప్రాంతంలో యూపీహెచ్‌సీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

**రెంటచింతల, న్యూస్‌టుడే:** సంక్రాంతి సందర్భంగా జెట్టిపాలెంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. 14 జట్లు పాల్గొన్నాయి. మంగళవారం జరిగిన పోటీల్లో జెట్టిపాలెం జట్టుపై పశర్లపాడు, తుమృకోట జట్టుపై కేపీగూడెం, గోగులపాడు జట్టుపై తక్కెళ్లపాడు, తుమృకోట జట్టుపై ఎంఎల్‌టీ, శ్యామరాజుపురం టీంపై చిక్కడు జట్టు, గొట్టిముక్కల జట్టుపై జైబాలయ్య పశర్లపాడు జట్టు. దుర్గి జట్టుపై శ్యామరాజుపురం జట్టు గెలిచాయి. పోటీలను తిలకించేందుకు యువత తరలివచ్చింది.

## నకరికల్లులో కలుషిత తాగునీరు సరఫరా

**నకరికల్లు, న్యూస్‌టుడే:** నకరికల్లులో కలుషిత తాగునీరు సరఫరా అవుతోందని, ప్రజలు డయేరియా బారిన పడే అవకాశం ఉందని ఎంపీటీసీ సభ్యులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నకరికల్లులో ఎంపీపీ అనురాధ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీటీసీ సభ్యుడు సలీల్ మాట్లాడుతూ తాగునీరు చెరువు వద్ద మలమూత్ర విసర్జన చేస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బంగ్లాగడ్డ, బ్యాంకు బజారుల్లోని 450 కుటుంబాలకు తాగునీరు సరఫరా కావడం లేదన్నారు. గత సమావేశంలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించినా అధికారులు పట్టించుకోలేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ నీటి కనెక్షన్లు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఫిల్టర్ బెడ్లు మార్చకపోవడం, ట్యాంకులు శుద్ధి చేయకపోవడం, బ్లీచింగ్ చల్లకుండా నీటిని సరఫరా చేస్తున్నారని సభ్యులు తెలిపారు. రూ.22 లక్షల నిధులు ఉన్నా.. ప్రజలు కలుషిత నీరు తాగాల్సి వస్తుందన్నారు.

**బహిరంగ ప్రకటన**

నా క్లయింటు అయిన పల్నాడు జిల్లా, అమరావతి మండలం, లేమల్లెగ్రామ కాపురస్తురాలు షేక్ మస్తాన్ వలి గారి భార్య షేక్ బిబి గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటుకు చెందిన దస్తావేజు నెం.345/2010 లో య.0.70సెంట్లు భూమికి సంబంధించిన దస్తావేజును తీసుకొని అమరావతి రిజిస్ట్రారు ఆఫీసుకు పని నిమిత్తం ది.08-01-2026న ఆటోలో వెళుచుండగా పై దస్తావేజు గల కవరు పోయినది. సదరు దస్తావేజు గల కవరు కోసం ఎంత వెతికిననూ, విచారించిననూ దొరికియుండలేదు. సదరు దస్తావేజు గల కవరు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేసినవారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

ఆర్.కె. శ్రీనివాసమూర్తి,
అడ్వకేట్ 2/11, బ్రాడీపేట, గుంటూరు

## అడవి తల్లి.. అదిగో బాట

**ఏడు ప్రధాన రహదారుల నిర్మాణం పూర్తి**

న్యూస్‌టుడే, పార్వతీపురం

జిల్లాలో 'అడవితల్లి బాట' కింద మంజూరైన రహదారులతో గ్రామాలకు రాకపోకల సౌకర్యం పెరిగింది. ఇప్పటికే అడ్డంకులన్నీ అధిగమించి ఏడు రహదారులు పూర్తయ్యాయి. దీంతో ఆ గ్రామాల్లో సంతోషం వెల్లివిరుస్తోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'అడవితల్లి బాట' పథకం కింద ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్డు పనులు పూర్తి చేయడానికి ప్రాధాన్యం ఇచ్చిన విషయం విదితమే. ప్రగతిలో ఉన్న మిగిలిన రోడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి వీలుగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి వీఎస్ నగేష్ చెప్పారు.

సుమిత్రాపురం-వల్లరిగుడబ రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

**చకచకా ప్రయాణం**

- రూ.కోటి వ్యయంతో పార్వతీపురం మండలం వీరభద్రాపురం నుంచి అంటివలసకు రహదారి నిర్మించారు. ఆరేడు గ్రామాలకు మెరుగైన మార్గం అందుబాటులోకి వచ్చింది.
- సీతానగరం మండలం సుమిత్రాపురం నుంచి, గరుగుబిల్లి మండలం వల్లరిగుడబ గ్రామానికి రూ.1.90 కోట్లతో తారురోడ్డు సౌకర్యం కల్పించారు. గతంలో రాకపోకలకు ఇబ్బంది పడే ఈ ప్రాంత వాసులు, ఇప్పుడు సుఖ ప్రయాణం చేయగలుగుతున్నారు.
- సీతానగరం మండలం నిడగల్లు నుంచి జగన్నాథపురానికి రూ.రెండు కోట్ల వ్యయంతో రహదారి పనులు పూర్తయ్యాయి. తారు రోడ్డును పూర్తిచేశారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పాయి.
- రూ.1.50 కోట్లతో జమదాల నుంచి తాళ్లబురిడి రహదారి రెండో దశ పనులు పూర్తయ్యాయి. దీంతో పార్వతీపురం మండలంలో రెండు ప్రాధాన్యం ఉన్న గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించినట్లయ్యింది.
- బలిజిపేట మండలం కొత్తగలావిల్లికి రూ.2 కోట్లతో బీటీ రోడ్డు నిర్మించారు.
- పాలకొండ మండలం ఓని నుంచి డెప్పిగూడ వరకు రహదారి పూర్తి చేశారు. దీనికి రూ.1.40 కోట్లు ఖర్చయ్యింది.

**71 పనులకు గాను..**

మొత్తం 71 పనులు మంజూరయ్యాయి. అన్ని పనులు వివిధ దశల్లో ఉన్నాయి. రూ.50 లక్షలు పైబడిన బిల్లుల చెల్లింపులో కొంత సందిగ్ధత నెలకొనడంతో పూర్తిచేసేందుకు గుత్తేదారు కాస్త వెనకడుగు వేస్తున్నారు.

**ప్రగతి మెరుగ్గా ఉంది:** పనులన్నీ ప్రారంభమయ్యాయి. ఇప్పటికే ఏడు రోడ్లు పూర్తయ్యాయి. నిర్వాహక సంస్థలు కూడా ముందుకు వస్తున్నాయి. త్వరలోనే అన్ని రహదారులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.- **వీఎస్ నగేష్, డీపీఆర్ఈవో**

## భోగిభాగ్యాల వేడుక

అదిగో ఆనంద కాంతులు
ఇళ్లనిండుగా భోగభాగ్యాలు
ఊరంతా ముత్యాల ముగ్గులు
పరుగులు తీసే పిల్లల దండు
కేరింతల యువ కెరటాలు
పడతుల చేతుల్లో పిండివంటల విందు
రచ్చబండపై పెద్దల మాటల పసందు
మన వాళ్లతో.. మన ఊరిలో..
ఏడాదికోసారి కలిసే వేదిక
అభిమానంతో మురిసే వేడుక
ఆందోళనలన్నీ పక్కన పెడదాం
ఆటలన్నీ ఆస్వాదిద్దాం
అనుబంధాలను పెంచుకుందాం
ఆహ్వానిద్దాం సంక్రాంతి లక్ష్మిని..

## పట్టాలపై ప్రాణం.. పురుడు పోసింది మానవత్వం

న్యూస్‌టుడే, పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం

**ఒకరు వైద్య సహాయకురాలికి ఫోన్ చేస్తే.. మరొకరు అధికారులకు సమాచారం ఇచ్చారు.. ఇంకొకరు దుప్పట్లు తెచ్చి తెరచాటుగా నిలిచారు.. పట్టాలపై పురిటి నొప్పులు పడుతున్న ఓ గర్భిణికి మానవత్వం కొండంత అండగా నిలిచింది. ఇంతమంది సాయం ఊరికే పోతుందా.. ఓ పండంటి బిడ్డ ప్రాణం పోసుకుంది. అమ్మ మనసు మురిసింది.**

ప్రసవం.. తల్లి జీవితాన్ని ఒడ్డి, కొత్త సృష్టికి పోసే ప్రాణం. బిడ్డను ఎంతో సురక్షితంగా ఈ లోకానికి పరిచయం చేయాలని మాతృమూర్తి అనుకుంటుంది. ఆ సమయంలో భర్త పక్కన ఉంటే కొండంత ధైర్యం. అందుకే నిండు గర్భిణి ప్రియాపాత్రో భర్త దగ్గరకు పయనమైంది. కన్నవారిల్లు ఒడిశాలోని బరంపురం నుంచి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లో మంగళవారం వారణాసి బయలుదేరింది. పార్వతీపురం సమీపిస్తున్న వేళ పురిటినొప్పులు మొదలు కావడంతో ఆసుపత్రికని స్టేషన్‌లో దిగారు. కాలినడక వంతెన ఎక్కలేని పరిస్థితిలో.. రైలు పట్టాలు దాటించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నించారు. అంతలోనే పట్టాలపై ప్రియ పురుడు పోసుకుంది. మగ శిశువునకు జన్మనిచ్చింది.

**అందరి సహకారంతో..**

అటవీ శాఖలో ఉద్యోగి సత్యనారాయణ భార్యను రైలు ఎక్కించడానికి స్టేషనుకు వచ్చారు. గర్భిణి బాధ గమనించి, తనకు తెలిసిన వైద్య సహాయకురాలు నాగమణికి ఫోను చేసి పిలిపించారు. ఆమె వెంటనే వచ్చారు. అప్పటికే ప్రియా బిడ్డకు జన్మనిచ్చింది. నాగమణి ప్రసవానంతరం సేవలు అందించి, తల్లీబిడ్డను సంరక్షించారు. రైల్వే పోలీసులు అందుబాటులో ఉన్న దుప్పట్లు వంటివి సమకూర్చారు. ఆర్పీఎఫ్ ఏఎస్సై హెచ్‌కే పాణిగ్రహి, జీఆర్పీ హెచ్‌సీ రత్నకుమార్ వారికి సహకరించారు. తల్లీబిడ్డను ఆటోలో ఆసుపత్రికి పంపించి, వైద్యసేవలు అందించారు.

ప్రియాపాత్రోకు బిడ్డను చూపుతూ..

## రైలైతే 139.. బస్సైతే 149

**మీరు ఫోన్ చేస్తే మాకూ పండగే**

సంక్రాంతి వేళ ఎక్కడ చూసినా ఒకటే సందడి. భోగి మంటలు.. పిండి వంటలు.. ప్రయాణాలు.. ఉరుకులు.. పరుగులు.. ఈ క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే.. అందుకే అప్రమత్తంగా ఉండాల్సిందే. ముప్పు పొంచి ఉన్నా.. ఎలాంటి సమస్య ఎదురైనా సంప్రదించాలని సూచిస్తున్నాయి పలు ప్రభుత్వ శాఖలు. తామున్నామంటూ భరోసానిస్తున్నాయి.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

**బస్సు మిస్ కాకుండా..**

ఆర్టీసీ ప్రయాణంలో ఇబ్బందులు ఎదురైనా, సర్వీసుల గురించి తెలుసుకోవాలన్నా 149ను సంప్రదించవచ్చు. సముదాయాల్లోని దుకాణదారులు అధిక ధరలకు విక్రయించినా, సిబ్బంది పనితీరు సరిగా లేకున్నా.. మరుగుదొడ్డు, తాగునీరు.. తదితర సమస్యలుంటే జిల్లా ప్రజా రవాణాధికారి(99592 55604), విజయనగరం డిపో మేనేజర్(225333)తో నేరుగా మాట్లాడొచ్చు.

**ఇబ్బందులుంటే..**

ప్రస్తుతం రైల్వే ప్రయాణాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సహాయం కోసం 139కు కాల్ చేయొచ్చు. దొంగతనాలు, వేధింపులు, అనారోగ్య సమస్యలు, సౌకర్యాలు, టికెట్ బుకింగ్.. ఇతర వివరాలను సులువుగా తెలుసుకోవచ్చు. తక్షణమే ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది స్పందిస్తారు.

**నిఘా.. పక్కా..** 100/112

ప్రమాదాలు జరిగినా, దొంగతనాలు చోటుచేసుకున్నా.. గొడవలు, మత్తు పదార్థాల రవాణా, గంజాయి బ్యాచ్ ఆగడాలు, జూదరులు.. ఇలా ఒక్కటేమిటి.. ఏ సమాచారమున్నా తమతో పంచుకోవాలని కోరుతోంది పోలీసు శాఖ. 100, 112ను సంప్రదించాలని సూచిస్తోంది. ప్రస్తుతం కాల్‌సెంటర్‌కు రోజుకు 30 వరకు ఫిర్యాదులు వస్తున్నాయని చెబుతోంది.

**మంట రేగితే..** 101

వంటలు, భోగి మంటల సమయంలో అగ్ని ప్రమాదాలు జరిగితే 101కు కాల్ చేయొచ్చు. గడ్డి కుప్పలు, తోటలకు నిప్పు అంటుకుంటే వెంటనే సంప్రదించాలి. మీ కోసం తొమ్మిది వాహనాలు సిద్ధంగా ఉన్నాయి. జిల్లా కేంద్రంలో సమస్య ఏర్పడితే 276101ను సంప్రదించాలి

**వాటితో జాగ్రత్త..** 1930

పండగ వేళ చాలామంది ఆన్‌లైన్ షాపింగ్ చేస్తారు. ఈ క్రమంలో ఆర్థిక మోసాల బారిన పడుతుంటారు. సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం ఫొటోలు పెడితే.. కొందరు అశ్లీలంగా మార్ఫ్ బెదిరించే ప్రమాదముంది. ఇలా ఏం జరిగినా 1930 ఉందని గుర్తుపెట్టుకోవాలి. సైబర్ కేటుగాళ్లకు చిక్కినా కాల్ చేయొచ్చు.

**క్షతగాత్రులను ఆదుకోండి** 108

రద్దీ నేపథ్యంతో ప్రమాదాలు పొంచి చూస్తున్నాయి. కళ్ల ముందే కొందరు ప్రాణాలు కోల్పోతారు. మరికొందరు క్షతగాత్రులుగా మారతారు. ఈ సమయంలో 108ను సద్వినియోగం చేసుకొని, బాధితులను అండగా నిలవొచ్చు. ప్రస్తుతం ఒక్క విజయనగరం జిల్లాలోనే 28 వాహనాలు, 167 మంది సిబ్బంది ఉన్నారు.

**తప్పిపోనివ్వొద్దు..** 1098

జాతర్లు, ఉత్సవాల్లో పిల్లలు తప్పిపోతారు. అందుకే జాగ్రత్తలు తీసుకోండని కోరుతుంది చైల్డ్ లైన్ విభాగం. ఏదైనా జరిగితే 1098 ఉందని చెబుతోంది.
★ మహిళల అక్రమ రవాణా, వేధింపులు, అశ్లీల నృత్యాలు.. ఇలా ఏదైనా కనిపిస్తే వెంటనే 181కు చెప్పాలి. వన్ స్టాప్ కేంద్రం మీకు అండగా ఉంటుంది. ఈ నెలలో ఒక్క విజయనగరం జిల్లాలోనే ఇప్పటికే 25 మంది సద్వినియోగం చేసుకున్నారు.

**ఇంకా కొన్ని..**

- ◆ జాతీయ రహదారులపై సహాయం కోసం: 1033
- ◆ విద్యుత్తుపరంగా ఇబ్బందులు: 1912
- ◆ క్రయవిక్రయాల్లో మోసాల(వినియోగదారుల కేంద్రం)పై: 1915
- ◆ సుమారు 30 శాఖలు వాట్సప్ గవర్నెన్స్ కింద 750 వరకు సేవలు అందిస్తున్నాయి. ఎప్పుడైనా 95523 00009కు హాయ్ అని మేసేజ్ పెడితే వీటి సేవలు పొందవచ్చు.

సంక్రాంతి ప్రత్యేకం

## పిల్లాడు ఎటెళ్తే అటే పండగ

పార్వతీపురం మండలంలోని అడ్డూరివలస, సంగంవలస, గోచెక్క, బుదురువాడ గిరిజన గ్రామాల్లో సంక్రాంతి తర్వాత వచ్చే సోమవారం నుంచి బుధవారం వరకు 'పిల్లి పండగ' నిర్వహిస్తారు. దీన్నే పాండవుల పండగ అని కూడా పిలుస్తారు. రెండో రోజు మంగళవారం గ్రామంలోని అయిదేళ్ల ఓ బాలుడిని తట్టలో కూర్చోబెట్టి.. చుట్టూ ఆకులు చుట్టి వేడుకగా ఊరేగిస్తారు. చివరిగా తట్టలో బాలుడిని వదిలేస్తారు. ఆ పిల్లాడు ఏ దిక్కుగా వెళితే.. అటే యువకులు వేట, అటవీ ఉత్పత్తుల సేకరణ ప్రారంభిస్తారు. గిరిజన పెద్దలు పండగ పూజార్లుగా వ్యవహరిస్తారు. పూర్వీకులు చెవుల పిల్లిని వేటాడి దాన్ని బుట్టలో కూర్చోబెట్టి ఊరేగించే వారని, క్రమంగా పెద్దల సూచనలతో ఆచారంలో మార్పు జరిగిందని వృద్ధులు తెలిపారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

## కొత్త జలతారు లోకం

**మన్యంలో సందడే సందడి**

– న్యూస్‌టుడే, పార్వతీపురం

జిల్లాలో అపార జలరాశులు ఉన్నాయి. సాలూరు, గుమ్మలక్ష్మీపురం, సీతంపేట, కురుపాం ఏజెన్సీలో దివి నుంచి భువికి నిచ్చెన వేసినట్లు జలపాతాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రకృతి చెంత ఇన్నేళ్లుగా గడుపుతున్నా.. ఈ ప్రాంతం నుంచి పర్యాటకాసక్తి ఉన్న వారు అరకు వంటి కేంద్రాలకు పరుగులు తీసేవారు. ఇప్పుడు జిల్లాలోని కొత్త జలదారుల వెంట అడుగులు వేస్తున్నారు. ఆదివారం, సెలవు దినాలు, పండగలు వస్తే మారుమూల గిరిజన ప్రాంతాల్లో సందడి వాతావరణం కనిపిస్తోంది. జలపాతాలకు వెళ్లే మార్గాల్లో వాహనాలు బారులు తీరుతున్నాయి.

సాలూరు మండలం శిఖపరువు జలపాతం వద్ద..

**మహాలొద్దకు మంచి రోజులు**

సాలూరు మండలంలో లొద్ద గ్రామానికి సమీపంలో 'మహా లొద్ద' జలపాతం ఉంది. ఎత్తయిన కొండలపై నుంచి పుడమి ఒడిలోకి దూసుకువచ్చేలా జలధార దిగువకు పడుతుంది. ఇది ఇప్పటివరకు బయట ప్రపంచానికి తెలీదు. కలెక్టర్ ప్రభాకరరెడ్డి జలపాతాల గుర్తింపునకు స్థానిక గిరిజన యువతతో జిల్లా యంత్రాంగాన్ని అనుసంధానించారు. దీంతో ఇప్పటివరకు ఉనికే లేని సుందర ప్రకృతి దృశ్యాలన్నీ వెలుగులోకి వచ్చాయి. వీటికి మెరుగులు దిద్దుతున్నారు. కర్రలతో మార్గాన్ని వేస్తున్నారు. అన్నీ అనుకూలిస్తే సీఎం చంద్రబాబుని తీసుకువచ్చే ప్రయత్నంలో అధికార యంత్రాంగం ఉంది.

**మొగనాలి గెడ్డకు అందాలు**

గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ వద్ద జలపాతాన్ని అభివృద్ధి చేశారు. ★ డీఆర్డీఏ ద్వారా మహిళా సంఘాల సభ్యులైన వారి కుటుంబ సభ్యులకు రూ.50 వేల వరకు రుణాలు అందించారు. ఈ మొత్తం పెట్టుబడిగా పర్యాటక కేంద్రాల్లో తక్కువ ఖర్చుతో దుకాణాలు, తినుబండారాల విక్రయ కేంద్రాలు, పగోడాలు, కుర్చీలు, వంటివి ఏర్పాటు చేశారు.

**స్థానికుల ఆలోచనలకు రూపు**

సాలూరు మండలం దళాయివలస, శిఖపరువు జలపాతాల ఆవరణలను స్థానిక యువత, మహిళా సంఘాల సభ్యులు తమ ఆలోచనలు, ఊహలకు రూపం ఇచ్చి తయారు చేశారు. స్థానిక వస్తువులను వినియోగించి, ప్రభుత్వంపై ఆర్థికభారం లేకుండా అభివృద్ధి చేశారు. రెండు మూడు వందల మంది వస్తే సరిపోతుందని ప్రాథమికంగా అనుకున్నారు. ప్రస్తుతం 1,500 మంది వరకు వచ్చి ఆహ్లాదం పొందుతున్నారు.
★ పాచిపెంట మండలం నీలంవలస జలపాతానికి కూడా ఇదే తరహాలో స్థానికులే కొత్త రూపాన్ని ఇచ్చారు.

**అభివృద్ధి చేసినవి ఇదిగో..**

- ◆ జిల్లాలో మొత్తం 16 జలపాతాలను యంత్రాంగం గుర్తించి, అభివృద్ధి చేస్తోంది.
- ◆ భామిని మండలంలో నల్లరాయిగూడ జలపాతం, పులిహుండా గుహలు
- ◆ గుమ్మలక్ష్మీపురంలో తాడికొండ వద్ద మొగనాలి, పాచిపెంట దగ్గర ఆలూరు, కొదమ, దళాయివలస, తోణాం సమీపంలో జలపాతాలు, మహాలొద్ద వాటర్‌ఫాల్స్
- ◆ సీతంపేట మండలంలో మెట్టుగూడ, కుసిమి, సున్నపుగెడ్డ, పాచిపెంట మండలం నీలంవలస, చిట్టెలాబ జలపాతాలు గుర్తించారు.

- ☛ గతేడాది బొండపల్లి మండలం లోగిశ గ్రామానికి చెందిన దంపతులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లారీ ఢీకొన్న ప్రమాదంలో భర్త తీవ్రంగా గాయపడ్డాడు. సాయానికి ఎవరూ ముందుకు రాక ఘటన భార్య కళ్లెదుటే భర్త మృతిచెందాడు.
- ☛ విజయనగరంలో ఓ వ్యక్తి తల్లితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. తీవ్ర రక్తస్రావం అవుతున్న బిడ్డను ఆసుపత్రికి తీసుకెళ్లాలని, సాయం చేయాలంటూ తల్లి విలపించినా స్పందించేవారు లేక.. సకాలంలో వైద్యమందక అతను మృతిచెందాడు.

## స్పందించే హృదయం మీదే కావచ్చు..

**గోల్డెన్ అవర్‌లో సాయం చేస్తే ప్రోత్సాహకం**

ఇలాంటి ఘటనలు ఉమ్మడి జిల్లాలో తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఆసుపత్రికి తీసుకెళ్తే పోలీసు కేసుల్లో ఇరుక్కుంటామని పలువురు వెనుకంజ వేస్తున్నారు. గోల్డెన్ అవర్‌లో ప్రథమ చికిత్స అందక పలువురు మృత్యువాత పడుతున్నారు. పండగ వేళ రహదారులపై ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సాయానికి మనవంతుగా మానవత్వంతో ముందుకెళ్దాం. – న్యూస్‌టుడే, ఎస్.కోట, భోగాపురం

**కాపాడితే మీరే ఉత్తమ పౌరుడు**

ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన వారిపై కేసులు లేకుండా చూస్తామని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. బాధితులకు సాయం చేసిన వ్యక్తికి ఇచ్చే రూ.5 వేలు నగదు ప్రోత్సాహకాన్ని గతేడాది నుంచి రూ.25 వేలకు పెంచింది. పైగా ఉత్తమ పౌరుడు(గుడ్ సమారిటిన్)గా గుర్తించి పురస్కారం, ప్రశంసాపత్రం ఇస్తామని ప్రకటించింది.

**ఒక్కరూ లేరా**

జిల్లాలో ఏడాదికి సగటున 600 వరకు ప్రమాదాలు జరిగితే, ఇందులో దాదాపు 200 మంది మృతువాత పడుతున్నారు. ఈ కార్యక్రమం అమలైనప్పట్నుంచి జిల్లాలో ఒక్కరూ ప్రోత్సాహక బహుమతులు అందుకోలేదు. అధికారులు చెప్పిన మేరకు ఎవరూ సాయానికి ముందుకు రాలేదు.

**ఎలా పొందాలంటే..**

ప్రాణాపాయంలో ఉన్న వారిని ఆసుపత్రికి తీసుకెళ్లాక సంబంధిత స్టేషన్‌కు సమాచారమిస్తే పోలీసులు ఓ లేఖ ఇస్తారు. దీనికి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, ఆసుపత్రి ధ్రువీకరణ పత్రాలను జత చేసి తహసీల్దారుకు దరఖాస్తు చేయాలి. రవాణా, రెవెన్యూ, పోలీసు, జాతీయ రహదారుల సంస్థ, ర.భ శాఖ, వైద్యశాఖలకు చెందిన అధికారుల కమిటీ గుర్తించి ప్రోత్సాహకానికి ఎంపిక చేస్తుంది. గోల్డెన్ అవర్‌పై ప్రజలకు ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో అవగాహన కల్పిస్తున్నామని డీఎస్పీ ఆర్. గోవిందరావు చెప్పారు.

## ఎస్సీ మహిళలకు ఆర్థిక ఊతం

పార్వతీపురం: రాష్ట్ర ఎస్సీ సహకార ఆర్థిక సంస్థ, దారిద్ర్య నిర్మూలన సంస్థ సంయుక్తంగా ఎస్సీ మహిళలకు ఆర్థికంగా ఊతం అందించేందుకు స్వావలంబన పథకాలను అందిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ సుధారాణి మగళవారం చెప్పారు. పీఎం అనుసూచిత జాతి అభ్యుదయ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరానికి 57 మందికి రూ.28.50 లక్షలు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా మంజూరయ్యాయన్నారు. రూ.50 వేలు చొప్పున రాయితీ లభిస్తుందన్నారు. జీవనోపాధులు కల్పించేందుకు గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు రుణపరపతి కల్పిస్తున్నట్లు తెలిపారు. 20-35 ఏళ్ల మధ్య వయోవర్గానికి చెందిన, గతంలో రుణ బకాయిలు లేని గ్రామీణ ప్రాంతాల ఎస్సీ మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## గుండం.. జ్ఞాపకాలు గుండెల్లో పదిలం

ఇంటికి దీపం ఇల్లాలు అంటారు. కుటుంబంలో మహిళల పాత్ర అపారం. వారు లేకపోయినా వారి జ్ఞాపకాలు పదిలంగా ఉంచుకునేందుకు కుటుంబసభ్యులు గుండం పేరిట చిన్న స్తూపాన్ని నిర్మించడం పల్లె ప్రాంతాల్లో ఆనవాయితీ. దీనిపై తులసిమొక్కను పెంచి ప్రతిరోజూ పూజలు చేస్తారు. పండగ ముందే వీటికి రంగులు వేసి అలంకరిస్తారు. సంక్రాంతి రోజున ఇంటిల్లపాదీ మేళతాళాలతో వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మండలంలో ఇప్పటికే పలువురు వీటిని సిద్ధం చేశారు.

–న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

## జిల్లాలో రెండు పీఏసీఎస్‌లకు అనుమతి

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో కొత్తగా రెండు పీఏసీఎస్‌ల ఏర్పాటుకు ప్రతిపాదన మేరకు అనుమతులు వచ్చాయని జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం తన ఛాంబరులో సహకార సంఘాల ప్రతినిధులతో సమావేశమై, మాట్లాడారు. గుమ్మలక్ష్మీపురం, సీతంపేట కేంద్రాలుగా పీఏసీఎస్‌లు పనిచేయడం ప్రారంభించాయన్నారు. ఆయా సంఘాల పరిధిలో డి.పట్టా భూములను సాగుచేస్తున్న రైతులకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రెండు పాల ఉత్పత్తిదారుల సమాఖ్యలు కూడా రిజిస్టర్ చేసినట్లు చెప్పారు. మహిళ పాడిరైతులను ప్రోత్సహించేందుకు వీలుగా భామిని మండలం కోసలితోపాటు మరో కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. డీసీవో శైలజావాణి, జిల్లా వ్యవసాయాధికారిణి అన్నపూర్ణ, డీసీసీబీ ప్రతినిధులు పాల్గొన్నారు.
◆ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మరింత వేగవంతం చేసేలా సాంకేతిక సమస్యలను అధిగమించే స్థాయికి యంత్రాంగం చేరుకోవడానికి శిక్షణ ఇచ్చినట్లు జేసీ చెప్పారు.

## గిరిజన ఆశ్రమాలకు రూ.93 లక్షల నిధులు

న్యూస్‌టుడే, సాలూరు

గత ప్రభుత్వం గిరిజన ఆశ్రమ వసతి గృహాల సమస్యలను పూర్తిగా విస్మరించింది. మరుగుదొడ్లు లేక.. రక్షిత నీరు అందక బాలలు తీవ్ర అవస్థలు ఎదుర్కొనేవారు. కిటికీలకు మెస్‌లు లేక దోమలు వ్యాపించి రోగాల బారిన పడేవారు. గిరిజన విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఆశ్రమాలు, వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు, మరుగుదొడ్ల నిర్మాణం, మెస్‌ల ఏర్పాటుకు రూ.37.51కోట్లు మంజూరు చేసింది. నియోజకవర్గంలోని సాలూరు, మక్కువ, పాచిపెంట మండలాల్లోని పాఠశాలలకు రూ.93.10 లక్షలు నిధులు కేటాయించింది.

పట్టణంలోని గిరిజన బాలికలు, బాలుర పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాలకు మరుగుదొడ్లు, స్నానపు గదులు, నీటి శుద్ధి యంత్రాలు. పి. కోనవలస బాలికల పాఠశాలలో తొమ్మిది, పాచిపెంట బాలికల మినీ గురుకులంలో తొమ్మిది మరుగుదొడ్లు నిర్మించనున్నారు. బాలురు, బాలికల పాఠశాల, కళాశాలలకు మెస్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఇవి కాకుండా పలు పాఠశాలల్లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఇప్పటికే మరుగుదొడ్లు నిర్మించారు.

బంగారమ్మపేట బాలుర పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌లో నిర్మించిన మరుగుదొడ్లు

**త్వరలో పనులు..**

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశాల వసతి గృహాలలో మరుగుదొడ్ల నిర్మాణం, ఆర్వో ప్లాంట్లు, మెస్‌ల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు పూర్తి చేస్తామని ఐటీడీఏ డీఈ సంతోష్‌కుమార్ తెలిపారు.

## గుత్తేదారులకు సంక్రాంతి

**బకాయిల చెల్లింపునకు అనుమతి**

న్యూస్‌టుడే, పార్వతీపురం

ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను నిర్వహించే గుత్తేదారులకు గతంలో దసరా, సంక్రాంతి, మార్చి 31 వంటి సందర్భాలు ప్రత్యేకంగా ఉండేవి. ఆ రోజుల్లో గుత్తేదారులకు బకాయిలు పడ్డ మొత్తాలను ప్రభుత్వం విడుదల చేసేది. వైకాపా పాలనా కాలంలో కనీసం ఆర్థిక సంవత్సరం ఆఖరి రోజైనా బిల్లులు వస్తాయనే నమ్మకం ఉండేది కాదు. కూటమి ప్రభుత్వం ఈసారి సంక్రాంతి సందర్భంగా గుత్తేదారులకు బకాయిలు మొత్తం విడుదల చేసి, రుణ విముక్తులను చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. దీంతో గుత్తేదారుల్లో ఆశలు మోసులెత్తుతున్నాయి.

**రూ.1,243 కోట్లు విడుదల**

- ■ రాష్ట్రవ్యాప్తంగా వివిధ గ్రాంట్లకు సంబంధించిన పనులు చేపట్టిన గుత్తేదారులకు బకాయిలు చెల్లించేందుకు రూ.1,243 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- ■ జిల్లాలోని రహదారులు, భవనాల శాఖకు సంబంధించి 78 పనులకు రూ.33 కోట్లు చెల్లించాల్సి ఉంది.
- ■ పంచాయతీరాజ్‌శాఖకు సంబంధించి నాబార్డు నిధులతో చేపట్టిన పనులకు రూ.1.40 కోట్లు రావాలి.
- ■ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద రూ.4 కోట్లు చెల్లింపులకు సిద్ధంగా ఉన్నాయి.
- ■ గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి బకాయిలు చెల్లింపునకు అవకాశం కనిపించడం లేదని సంబంధిత ఇంజినీర్లు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రస్తావించిన గ్రాంట్లకు సంబంధించిన పనులేవీ ఈ శాఖ చేపట్టలేదు.
- ■ నీరు-చెట్టు బకాయిలు గతంలోనే విడుదల చేసినప్పటికీ పనులు చేసిన గుత్తేదారులకు జీఎస్టీ ఖాతాలు లేని కారణంగా చెల్లింపులకు అవాంతరాలు ఎదురయ్యాయి. ఈసారి ఏవైనా వెసులుబాటు కల్పిస్తే తప్పా. చెల్లింపులు సాధ్యం కాదని భావిస్తున్నారు.
- ■ సాంకేతిక అడ్డంకులు లేని చెల్లింపులు జరిగే అవకాశం ఉందని ఇంజినీరింగు అధికారులు చెబుతున్నారు.


జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి



మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..

ప్రకటనలపై ఇంకేసి 5% శాతం తగ్గింపు

నిర్యాణం, వర్ధంతి, జయంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ఈనాడు ప్రకటనల విభాగం

9000866020, 8008597609



(c) eenadu

# పెద్ద పండగొచ్చింది.. సంబరాలు తెచ్చింది


విజయనగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన లెమన్ అండ్ స్పూన్ ఆటలో మహిళలు

విజయనగరం: టగ్‌ఆఫ్ వార్‌లో తగ్గేదేలే అంటున్న మహిళా పోలీసులు

పల్లెకు పెద్ద పండగొచ్చింది.. ఊరూవాడా అంబరాన్ని తాకేలా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి.. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఆడిపాడి, అలరిస్తున్నారు.. ముగ్గులేసేవారు ఒకరైతే.. గొబ్బెమ్మలు పెట్టేది మరొకరు.. గాలిపటాల సందడి.. ఎడ్ల పరుగు పోటీలు.. పొట్టేళ్లు, కోడి పుంజుల బరులు.. తాడాట.. పెంకులాట.. హరిదాసుల కీర్తనలు.. గంగిరెద్దుల అందాలు.. ఏ దిక్కు చూసినా.. ఏ వీధికెళ్లినా ఒకటే ఉత్సాహం.. మదిలో సంతోషం.. ఆ సిత్రాలు మీరూ చూడండి..

– న్యూస్‌టుడే, అయ్యన్నపేట, మక్కువ, గంట్యాడ గ్రామీణం

వేడుకలో ఎస్పీ దామోదర్

గంట్యాడ మండలం నరవలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులపై భోగి పళ్లు పోస్తున్న తల్లిదండ్రులు, కార్యకర్తలు

ఎ.వెంకంపేటలో ఎడ్ల పరుగు పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణి

# ఇదిగో కిట్టు.. మేధస్సు పెరిగేట్టు

కేంద్రాలకు చేరిన ఆట వస్తువులు, విద్యా సామగ్రి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తోంది. ఇప్పటికే వివిధ వారీగా వసతులు సమకూర్చుతోంది. తాజాగా పిల్లలకు ఆట వస్తువులు అందిస్తోంది. విజయనగరంలోని జిల్లాలోని 2,499 కేంద్రాలకు ఇటీవల సంబంధిత కిట్లు చేరాయి. దీంతో అన్ని విధాలా ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు.

**పట్టించుకోని వైకాపా..**

వైకాపా హయాంలో కేంద్రాల నిర్వహణను గాలికొదిలేశారు. అభ్యసన, క్రీడా సామగ్రి పంపిణీ ప్రక్రియ ఆగిపోయింది. పౌష్టికాహారం అందజేతలోనూ లోపాలు కనిపించాయి. పాల ప్యాకెట్లు ఉబ్బిపోయేవి. ఇప్పుడా పరిస్థితికి అడ్డుకట్ట పడింది.

**సామగ్రి ఇలా..**

ఒక్కో కిట్టులో ప్లాస్టిక్ బిల్డింగ్ బ్లాక్స్, పజిల్ కార్డులు, రంగు పూసల థ్రెడ్డింగ్, క్రేయాన్స్, డబ్బీ, స్లైడ్స్ కార్డ్స్, రంగు రిబ్బన్లు, ఇతరత్రా ఆట వస్తువులున్నాయి. వీటి వినియోగంతో పిల్లల్లో ఏకాగ్రత పెరుగుతుందని, విద్య పట్ల ఉత్సాహంగా ఉండగలుగుతారని ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి తెలిపారు. బాలలు సంతోషంగా కేంద్రాలకు వస్తున్నారని చెప్పారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, గరివిడి

# ఖో అంటే పతకమే

## జాతీయస్థాయికి మనోళ్లు

**పేదరికాన్ని గెలిచి..**

గుర్ల మండలం చింతలపేటకు చెందిన జమ్ము నితీష్‌కుమార్‌ది పేద కుటుంబం. తండ్రి ఆటో డ్రైవరు. ఒక పూట భోజనం ఆగితే కుటుంబ పోషణ కష్టమవుతుంది. అలాంటి పరిస్థితి నుంచి ఎదిగి, అందరి దృష్టిలో పడ్డాడు. డైవ్ విభాగంలో కీలకంగా వ్యవహరిస్తుంటాడు. ఆరో తరగతి నుంచే శిక్షకుడు శ్రీను వద్ద తర్ఫీదు పొందాడు. ఆతని కాలంలోనే వివిధ కేటగిరీల్లో 14 జాతీయస్థాయి మీట్‌లలో పతకాలు సాధించాడు. ఖేలో ఇండియా, అఖిలభారత యూనివర్సిటీ పోటీల్లో తనదైన శైలితో గుర్తింపు తెచ్చుకున్నాడు. వరుసగా మూడేళ్ల పాటు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. రైల్వేలో ఉద్యోగమే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు చెప్పాడు.

పోటీలో భాగంగా ప్రత్యర్థి వైపు డైవ్ చేస్తున్న నితీష్‌కుమార్

ఒకప్పుడు కబడ్డీ, ఖోఖో అనగానే మొదట గుర్తుకొచ్చేది విజయనగరమే. ఎంతోమంది ఇక్కడి నుంచే మట్టిలో మాణిక్యాలుగా ఎదిగారు. పేదరికాన్ని ఎదురొడ్డి ముందుకు సాగారు. నేటికీ ఎంతో మంది వారి బాటలో నడుస్తూ పతకాలు కొల్లగొడుతున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. గతేడాది జరిగిన వివిధ టోర్నమెంట్లలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి విజయనగరంలోని రాజీవ్ క్రీడా మైదానంలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. తర్ఫీదు అనంతరం రాష్ట్ర జట్టు తరఫున జాతీయస్థాయికి ఎంపికయ్యారు.

– న్యూస్‌టుడే, బాబామెట్ట

**ఉద్యోగ సాధనే లక్ష్యం..**

మెరకముడిదాం మండలం గర్భాంకు చెందిన వలిరెడ్డి భానుప్రసాద్ తండ్రి నైట్ వాచ్ మెన్‌గా పనిచేస్తున్నారు. తల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా. కష్టపడి కుమారుడ్ని పెంచారు. వచ్చిన ఆదాయంలో ఎక్కువ మొత్తాన్ని ఆటకి శిక్షణకే కేటాయించారు. గర్భాం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యనారాయణ వద్ద శిక్షణ ఇప్పించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఉత్తమ క్రీడాకారుడిగా ఎదిగాడు. నేషనల్ గేమ్స్‌లో సత్తా చాటి, గుర్తింపు పొందాడు. ఇప్పటివరకు జాతీయస్థాయిలో 10 పతకాలు సాధించాడు. ఈ క్రీడ ద్వారా ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలన్నదే తన ముందున్న లక్ష్యమన్నాడు.

**అదే అతడి గుర్తింపు..**

భోగాపురం మండలం ముంజేరు గ్రామానికి చెందిన పి.నరసయ్య 2009 నుంచి సాధన చేస్తున్నాడు. ఉత్తమ క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు. జాతీయ, రాష్ట్రస్థాయి మీట్‌లలో 30 వరకు పతకాలు సాధించాడు. అంతర్జాతీయస్థాయిలో నేపాల్‌లో జరిగిన మ్యాచ్‌లో బంగారు పతకం సాధించి, అందరి దృష్టిని ఆకర్షించాడు. గుజరాత్, గోవా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో నిర్వహించిన జాతీయ క్రీడల్లో రాష్ట్రజట్టుకు, అల్టిమేట్ ఖోఖో ప్రీమియర్ లీగ్‌లో చెన్నై, గుజరాత్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ప్రస్తుతం ఇతడిని ఖోఖో నరసయ్యగా పిలుస్తుంటారు. క్రీడా కోటాలో కొలువే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు చెప్పాడు.

# జాతీయస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో సత్తా

పతకాలతో సుస్మిత, రమాదేవి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: భోపాల్‌లోని సేజ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 10 నుంచి నిర్వహిస్తున్న సౌత్ వెస్ట్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాలోని సెంచూరియన్ విశ్వవిద్యాలయం విద్యార్థిని వి.సుస్మిత రజత పతకం సాధించింది. స్నాచ్ 85 కిలోలు, క్లీన్‌అండ్‌జర్క్‌లో 98 కిలోలు ఎత్తింది. మహారాష్ట్రలోని ఛత్రపతి సంబాజీనగర్‌లో జనవరి 5 నుంచి 9 వరకు జరిగిన 69వ జాతీయ పాఠశాల క్రీడల్లో నెల్లిమర్లకు చెందిన వి.రమాదేవి రజతం దక్కించుకుంది. ఈమె 53 కిలోల విభాగంలో 60 కిలోల స్నాచ్, 83 కిలోల క్లీన్‌అండ్‌జర్క్‌తో కలిపి 143 కిలోల బరువులు ఎత్తింది. వీరిని వర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డీఎన్.రావు, ఛాన్సలర్ జీఎస్ఎన్.రాజు, వైస్ ఛాన్సలర్ ప్రశాంత్ కుమార్ మహంతి, రిజిస్ట్రార్ పల్లవి మంగళవారం అభినందించారు.

# పనితీరును మెరుగుపర్చుకోవాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ శాఖలు పనితీరును మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడం ద్వారా 'ఎ' గ్రేడ్ సాధించాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి దూరదృశ్య సమావేశంలో మాట్లాడారు. 31 శాఖలు 'సి' గ్రేడ్‌లో ఉండడంపై మండిపడ్డారు. పోలీసు, గృహనిర్మాణ, ఉద్యాన శాఖలు అప్రమత్తం కావాలని చెప్పారు. జిల్లా స్థూల ఉత్పత్తిలో ఆర్థిక సూచీలపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. సీపీవో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కోసలిలో నేలకొరిగిన చెరకు గడలు

# ఏనుగుల సంచారం.. మన్యంలో పంటల ధ్వంసం

భామిని, న్యూస్‌టుడే: భామిని మండలంలోని కోసలి, ఘనసర గ్రామాల్లో సంచరిస్తున్న గజరాజులు రైతులు పండించిన పంటలను ధ్వంసం చేస్తున్నాయి. సంక్రాంతికి మార్కెట్‌కు తరలించి అమ్ముకుందామనుకున్న తరుణంలో పంట నాశనమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం చెరకు తోటలు దెబ్బతిన్నాయని చెప్పారు. ఆదుకోవాలని కోరారు.

# ఫిబ్రవరి 15న జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న విజయనగరంలోని గురజాడ పాఠశాలలో జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో యు.మాణిక్యంనాయుడు తెలిపారు. మంగళవారం నగరంలోని తన కార్యాలయంలో సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. బాలల మేధస్సుకు పదును పెట్టేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు ఎ.ఆనంద్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు పాల్గొనవచ్చని, విజేతలుగా నిలిచేవారు వచ్చేనెల 27, 28వ తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాల కోసం 83281 30518, 94409 63424, 94927 25339ను సంప్రదించాలని కోరారు. జేవీవీ జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణాజీ, రాష్ట్ర కోశాధికారి రమేష్‌రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, కోశాధికారి షిణగం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న డీఈవో మాణిక్యంనాయుడు, జేవీవీ నాయకులు

# ఇదీసింగ్.. ఇరగదీసెన్

ఇదీసింగ్.. ఎప్పుడైనా ఈ పేరు విన్నారా.. ఆదివాసీ చిత్రలేఖనానికి సంబంధించిన శిక్షణ కార్యక్రమమిది. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఉత్సవాలు, ఆచార వ్యవహారాలను నేటితరానికి తెలియజేసేందుకు పిల్లలతో చిత్రాలు గీయిస్తారు. అందులో భాగంగా వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సీతంపేట మండలం కలవరాయిలో రూపాయి గ్రామానికి చెందిన రిసోర్స్ పర్సన్, ఆదివాసీ సంప్రదాయ చిత్రకారుడు ఆరిక గోపాల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ రకాల బొమ్మలు వేయించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఇలా చిత్రాలు చూపిస్తూ సందడి చేశారు. – న్యూస్‌టుడే, సీతంపేట

**Karur Vysya Bank** Smart way to bank

# ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

సాలూరు బ్రాంచ్, డి.నెం.28-6-335, కన్యకా పరమేశ్వరి గుడి ఎదురుగా, సాలూరు, పార్వతీపురం మన్యం, ఆంధ్రప్రదేశ్ - 535591. ఫోన్ నెం. 9949605302

## సేఫ్ డిపాజిట్ లాకర్ బ్రేక్ ఓపెన్ పబ్లిక్ నోటీసు

కింది అద్దెదారులు మా యొక్క కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, సాలూరు బ్రాంచ్, డి.నెం.28-6-335, కన్యకా పరమేశ్వరి గుడి ఎదురుగా, సాలూరు, పార్వతీపురం మన్యం, ఆంధ్రప్రదేశ్ – 535591 నుండి సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయాన్ని పొందియున్నారు మరియు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారు పదే పదే నోటీసులు వారికి జారీ చేసినప్పటికీ, నిర్ణీత గడువులోగా దానిని పునరుద్ధరించడంలో విఫలమయ్యారు. లాకర్ అద్దె బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున, మేము తేది.29.01.2026న సంబంధిత బ్రాంచ్ ప్రాంగణంలో మధ్యాహ్నం 3.00 గం.లకు పేర్కొన్న లాకర్‌లను తెరిచేందుకు నిర్ణయించినాము. ఈ పబ్లిక్ నోటీసు అద్దెకు తీసుకున్న అద్దెదారులకు/ లీగల్ వారసులకు కూడా వర్తిస్తుంది. ఇంకా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా బ్రేక్ ఓపెనింగ్ తేదీని మార్చే అధికారం ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి కలదు.

| వ.నెం. | అద్దెదారు/వారి పేరు | లాకర్ నెం. | బకాయి మొత్తం (రూ.) |
|---|---|---|---|
| 1 | సరోజ విజయలక్ష్మి గంగిశెట్టి | 1479004F002 | 23,600/- |

తేది: 13-01-2026, స్థలం: విశాఖపట్నం సం/- బ్రాంచ్ మేనేజర్, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, సాలూరు బ్రాంచ్


# అపూర్వ కలయిక.. ఆనందాల వేడుక

రామభద్రపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1999- 2000లో చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం విద్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 100 మంది ఒకచోట కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువులు కేతిరెడ్డి కృష్ణమూర్తి, చప్ప సూర్యనారాయణ, మీసాల రమణమూర్తిలను ఘనంగా సత్కరించారు.

– న్యూస్‌టుడే, రామభద్రపురం

# గుర్తుకొస్తున్నాయి

పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994లో పదో తరగతి చదివిన విద్యార్థులంతా మంగళవారం మళ్లీ కలుసుకున్నారు. పండగకు సొంతూరుకు రావడంతో బాల్యమిత్రులంతా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమతో కలిసి చదివిన మిత్రుడు మృతిచెందడంతో వారి పిల్లల పేరిట రూ.1.20 లక్షలను బ్యాంకులో డిపాజిట్ చేశారు. మరో స్నేహితుడి వైద్య సేవలకు రూ.10 వేలు అందజేశారు. మిత్రబృంద సభ్యులు ఎం.శ్రీధర్, రాజేష్, రామ్‌ప్రసాద్, కె.గున్నా, సౌజన్య, రామకృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

విజయ సంకేతం చూపిస్తున్న పాలకొండ పాఠశాల పూర్వ విద్యార్థులు


# EENADU Classifieds

**REAL ESTATE**

**FLAT FOR SALE**

అయ్యకోనేరు దక్షిణ గట్టు, ఉత్తర గట్టు వద్ద మరియు ధర్మపురి 80Ft. రోడ్డుకు అతి దగ్గరలో ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 7995588192.

VUDA / అయ్యప్పనగర్ - పూల్‌బాగ్ / 2BHK ఫ్లాట్ / నార్త్ ఫేసింగ్ / 1000 sft / ✆ 8374852662

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

**HOUSE FOR SALE**

House for Sale Podavu 121 Vedalpu 141/2 Agraharam Street Veeraghattam Parvathipuram Manyam District ✆ 9440119851.

99 లక్షలు విల్లా/2 ఫ్లోర్స్ ఇల్లులు VZM అమ్మకానికి కలదు. RTC కాంప్లెక్స్‌కి 5.5km జమ్మునారాయణపురం (ఎయిర్‌పోర్ట్ దరి) ఉడా. లోన్‌కలదు ✆ 8349269269

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విజయనగరం ప్రియనగర్ కాలనీ D మార్ట్‌దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మకం. SBI బ్యాంక్‌లోన్ సౌకర్యం ✆ 9441749727.

**LAND FOR SALE**

VZM జిల్లా మానాపురం సినిమా హాల్ సంతతోట దరి ఎ 1.20 సెంట్లు ల్యాండ్ అమ్మకానికి కలదు 85 లక్షలు మాత్రమే ✆ 9949243955.

**PLOT FOR SALE**

గజం 2,700Rs మాత్రమే రోడ్‌ని ఆనుకొని NH-16 రణస్థలంకి కేవలం 9km, 100 గజాలు 2,70,000 మాత్రమే ✆ 8978679512.

200 Sq.y. East Facing Plot in SVN Layout Near Saraswati Temple, Vizianagaram. Direct Parties only. ✆ 9121782266.

విశాఖలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.


# మద్యం అమ్మకాలపై నిఘా

**ముఖాముఖి**

న్యూస్‌టుడే, అయ్యన్నపేట

పండగ నేపథ్యంలో మద్యం విక్రయాలు, అక్రమ రవాణాపై దృష్టిపెట్టామని అబ్కారీశాఖ జిల్లా అధికారి డి.శ్రీనాథుడు తెలిపారు. నాణ్యతతో కూడిన సరకును సరఫరా చేస్తున్నామని, కల్తీ బాటిళ్లు ఎక్కడ కనిపించినా ఫిర్యాదు చేయొచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా 169 దుకాణాలు, 16 బార్లలో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో పలు విషయాలను వెల్లడించారు.

**గొలుసుకు అడ్డుకట్ట..**

గొలుసు దుకాణదారులపై నిఘా పెట్టాం. గ్రామీణ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలోని కిరాణా దుకాణాలు, కొందరు ఇళ్లల్లో అక్రమంగా అమ్ముతున్నట్లు గుర్తించాం. ఈమేరకు గతేడాది 1186 కేసులు నమోదు చేసి, 1188 మందిని అదుపులోకి తీసుకున్నాం. నిందితుల నుంచి 2,156 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నాం. సుమారు 22 వేల సీసాలను సీజ్ చేశాం.

**పోలీసుల సహకారంతో..**

మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా చేసే వారిపై పోలీసులు, నార్కోటిక్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్, ఈగల్ బృందాల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నాం. విజయనగరం రైల్వేస్టేషన్, బొబ్బిలి రైల్వే స్టేషన్, రాజాంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, బొడ్డవర కూడలి తదితర 12 ప్రాంతాలను గుర్తించి, నిత్యం తనిఖీలు చేస్తున్నాం. పట్టుబడే నిందితులకు గరిష్ఠంగా 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడుతోంది.

**సమయానికి మూత..**

ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 వరకు దుకాణాలు, అర్ధరాత్రి 12 వరకు బార్‌లను తెరిచి ఉంచే అవకాశముంది. సమయానికి మూసేలా సూచనలు చేశాం. తెరిచేటప్పుడు, మూసేటప్పుడు ఎక్సైజ్ ఐ యాప్‌లో ఫొటోలు అప్‌లోడ్ చేస్తారు.

**హిస్టరీ షీట్లు తెరుస్తాం..**

గతంలో కొత్తవలస, నెల్లిమర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో నాటుసారా అమ్మేవారు. ఇప్పటి వరకు 26 గ్రామాలను గుర్తించి అమ్మకపుదారులను బైండోవర్ చేసి, వారిపై హిస్టరీ షీట్లు తెరిచాం. వారి కదలికలపై దృష్టి సారిస్తున్నాం. నిందితుల్లో 18 ఏళ్ల కన్నా తక్కువ వయసున్న 11 మందిని గుర్తించి నైపుణ్యాభివృద్ధి సంస్థ పరిధిలోని సీడాప్‌లో చేర్పించాం. నవోదయం 2.0పై పల్లెల్లో అవగాహన కల్పిస్తున్నాం. నాటుసారా వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తున్నాం. దీంతో చాలావరకు అడ్డుకట్ట పడింది.

**అందుబాటులో యాప్..** నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు ప్రభుత్వం సురక్ష యాప్‌ను తీసుకొచ్చింది. సీసా మీదున్న బార్‌కోడ్‌ను స్కాన్ చేస్తే అది ఎప్పుడు, ఎక్కడ తయారైందో తెలుస్తుంది. ఏ డిపో నుంచి వచ్చింది.. ఏ దుకాణంలో అమ్ముడైందోనన్న వివరాలు ఉంటాయి. ఏమాత్రం అనుమానం వచ్చినా మా దృష్టికి తీసుకు రావొచ్చు.

**లైసెన్సు రద్దు..**

ఎంఆర్‌పీ కన్నా అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు. మొదటి సారి దొరికితే రూ.5 లక్షల జరిమానా విధిస్తాం. రెండో సారి పట్టుబడితే జరిమానాతో పాటు లైసెన్సు రద్దు చేస్తాం. ఈమేరకు ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి.

**మూడు సీసాల వరకే..**

ఒక్కొక్కరూ మూడు సీసాలు మాత్రమే కొనుగోలు చేయాలి. అంతకుమించి తీసుకెళ్తే కేసులు పెడతాం. అన్నిచోట్లా క్యూఆర్ కోడ్‌లు ఉన్నాయి. లోపాలుంటే ఫిర్యాదు చేయొచ్చు. లేకుంటే 14405ను సంప్రదించవచ్చు.

# మూడు పూరిళ్లు దగ్ధం

పెదమజ్జిపాలెం(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: మంటలు చెలరేగి మూడు పూరిళ్లు దగ్ధమైన ఘటన గంట్యాడ మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. బోనంగి గ్రామం మధ్యలో నిమ్మకాయల గంగులు, నిమ్మకాయల ప్రసాద్, పల్లా సన్యాసిరావుకు చెందిన మూడు పూరిళ్లు ఉన్నాయి. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఇళ్లపై మంటలు వ్యాపించాయి. స్థానికులు గమనించి అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఎస్.కోట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అప్పటికే మొత్తం దగ్ధమయ్యాయి. కట్టుబట్టలతో మిగిలామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీఆర్వో అజయ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సుమారు రూ.2 లక్షల నష్టం ఉంటుందని అంచనా వేశామన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

# నిషేధిత ఆటలపై డేగ కన్ను: ఎస్పీ మాధవరెడ్డి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో నిషేధిత ఆటలు ఆడిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ మాధవరెడ్డి హెచ్చరించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండగ రోజుల్లో జూదం, కోడి, గొర్రె పందేలు నిర్వహించినా, అందుకు సహకరించినా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. నిషేధిత ఆటలపై ఈ సారి డ్రోన్ల సహాయంతో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. పండగ సందర్భంగా ప్రయాణాలు ఎక్కువగా చేస్తుంటారని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రద్దీ ప్రాంతాల్లో జేబు దొంగలు చెలరేగే అవకాశం ఉందని, పోలీసులతో నిఘా పెట్టామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై 100, 112కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

శంకరరావు (పాతచిత్రం)

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతిచెందిన ఘటన పార్వతీపురం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పెదబొండపల్లికి చెందిన మామిడిపాక శంకరరావు(60) తినుబండారాలు తయారు చేసి అమ్ముకుని జీవనం సాగించేవారు. మంగళవారం సాయంత్రం తాళ్లబురిడి గ్రామంలో సరకు ఇచ్చి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా మరో బైక్‌ను ఢీకొన్నారు. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. శంకరరావుకు భార్య, వివాహమైన ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటిపెద్ద దిక్కును కోల్పోవడంతో విలపిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై రాజేష్ తెలిపారు.

**చికెన్ ధరలు**

| రకం | [illegible] | డ్రెస్డ్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| బ్రాయిలర్ | 160 | 290 | 300 |

## పునాదుల్లోనే ఇంకెన్నాళ్లు?



సంగంవలస సచివాలయం పక్కన ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం స్తంభాలకే పరిమితమైంది. నాలుగేళ్ల క్రితం రూ.20 లక్షల అంచనాతో నిర్మాణం మొదలైంది. పునాదులు, పిల్లర్ల వరకు పనులు జరిగిన తర్వాత బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు మిన్నకుండిపోయారు. ఈ సచివాలయం పరిధిలో 13 గిరిజన గ్రామాలున్నాయి. వీరికి ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. స్థానిక ఇరుకు గదిలో ఆరోగ్య కేంద్రం నిర్వహణకు ఇబ్బందులు తప్పడం లేదు. నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కె. సత్యం అన్నారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

## మురుగునీటి ఇక్కట్లు

పార్వతీపురం ప్రధాన రహదారిలో పాత బస్టాండ్ దగ్గర నుంచి రాజుగారి కోట వరకు మురుగు నిలిచిపోయింది. కాలువలో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించకపోవడం, చెత్త బుట్టలు లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. పండగ రోజులు కావడంతో మురుగునీటితో వ్యాపారాలు సాగక ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు దుకాణాల్లోకి వెళ్లడానికి ఇక్కట్లు పడుతున్నారు. సమస్యని పారిశుద్ధ్య అధికారి దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకువెళ్లగా.. వ్యర్థాలు తొలగించి పరిస్థితిని చక్కదిద్దుతామన్నారు.

- న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

## ట్రాఫిక్ జామ్

పండగ సందర్భంగా వాహనాల రాకపోకలు పెరిగాయి. పాలకొండ పట్టణంలో మంగళవారం రాత్రి ప్రధాన రహదారి మీదుగా భారీ వాహనం వెళ్లడంతో ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అధిక సంఖ్యలో వాహనాలు రోడ్డుపై బారులు తీరాయి. పోలీసులు వాహనాలను క్రమబద్ధీకరించారు. పట్టణంలో తరచూ ఈ సమస్య ఉంటోందని పలువురు వాపోతున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తామని డీఎస్పీ ఎం. రాంబాబు తెలిపారు. -న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

### స్పందనకు వందనం

## స్తంభం తొలగించారు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ వెంకటరాయుడు కోనేరు గట్టు మధ్యలో ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ట్రాన్సుకో అధికారులు సిబ్బంది సాయంతో మంగళవారం తొలగించారు. రహదారి మధ్యలో ప్రమాదకరంగా ఉండడంపై 'ఈనాడు'లో ఈ నెల 13న 'ఇలా ఉంటే ప్రమాదమండీ' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు వెంటనే చర్యలు తీసుకున్నారు.

## కల్వర్టుకు మరమ్మతులు

బలిజిపేట, న్యూస్‌టుడే: గళావల్లి గ్రామం నుంచి వంతరాం వరకు వెళ్లే మార్గంలో ఉన్న కల్వర్టుపై పడ్డ గొయ్యితో ప్రమాదంపై ఇటీవల 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు అధికారులు స్పందించారు. తాత్కాలికంగా గొయ్యి పూడ్చి, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేశారు.

## పైపులైను బాగు

సీతానగరం, న్యూస్‌టుడే: జోగింపేటలో ఇంటింటి కుళాయి ప్రధాన పైపులైను మరమ్మతులకు గురికావడంతో నీటి సరఫరా నిలిచిపోయి స్థానికులు పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో గత నెల 26న వచ్చిన వార్తకు గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ పవన్‌కుమార్ స్పందించారు. మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించారు.

| మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) | |
|---|---|
| పార్వతీపురం | - 8008566244 |
| పాలకొండ | - 8008574299 |
| సాలూరు | - 8008786820 |
| కురుపాం | - 9849044696 |

? పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్సు ఎదురుగా కేబుల్ తీగలపై చెట్టుకొమ్మలు పడి వేలాడుతున్నాయి. -రాజేష్, ప్రయాణికుడు

● చెట్టు కొమ్మలు తొలగిస్తాం. -రత్నరాజ్, నగర పంచాయతీ కమిషనర్ -న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? వీరఘట్టంలో రోడ్డు పక్కనే మురుగు పారుతోంది. స్థానికులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. - రాము, వీరఘట్టం ● కార్యదర్శిని అప్రమత్తం చేస్తాం. - పాపారావు, ఈవోపీఆర్డీ, ఎంపీడీవో - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? సబ్బవ దరి సీతారాంపురానికి రక్షిత మంచినీటి పథకం లేకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. - రామినాయుడు, సారికడు ● ప్రతిపాదనలు పంపించాం.- పవన్‌కుమార్, ఏఈ - న్యూస్‌టుడే, సీతానగరం

# సొమ్ము చేతికొచ్చే... సంతోషం వెల్లివిరిసే

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆరుగాలం పండించిన పంట చేతికి అందితే సంక్రాంతి పండగ సరదా. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం 24 గంటల్లోనే ధాన్యం రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుంది. దీంతో జిల్లాలో ధాన్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. చేతిలో సొమ్ములుండటంతో మార్కెట్లు కళకళలాడుతున్నాయి. జిల్లా కేంద్రంలోని వస్త్ర, కిరాణా, ఇతర వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. ఈ ఏడాది మాత్రం ధాన్యం సేకరణ ప్రక్రియ అందరిలోనూ ఉత్సాహం నింపింది.

● 24 గంటల్లో ధాన్యం సొమ్ము జమ
● కళకళలాడుతున్న మార్కెట్లు

పార్వతీపురంలో మార్కెట్ రద్దీ

జిల్లాలో ఈ ఏడాది 1.76 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ వరి పంట సాగు చేశారు. దాదాపుగా అన్ని చోట్ల కోతలు పూర్తి చేశారు. నూర్పులు 94 శాతం వరకు చేపట్టారు. ధాన్యం విక్రయాలు కూడా నూర్పిన మేరకు విక్రయాలు జరిగాయి. ఈ ఏడాది 2.40 లక్షల టన్నుల వరకు కొనుగోలు లక్ష్యం కాగా దాదాపు పూర్తి చేశారు. ధాన్యం ఇచ్చిన రోజుల్లోనే రైతుకు నగదు జమ కావడంతో సంక్రాంతి పండగను సంతోషంగా నిర్వహించేందుకు ఉత్సాహం చూపుతున్నారు. కొత్త దుస్తుల కొనుగోలు, అల్లుళ్ల ఆహ్వానంతో గ్రామాల్లో సందడి నెలకొంది. ఖర్చులు ధైర్యంగా చేస్తున్నారు.

### దుస్తుల కొనుగోలు.. అల్లుళ్లకు ఆహ్వానాలు

జిల్లాలో 9.23 లక్షల మేర జనాభా ఉండగా ఇందులో 80 శాతం రైతులే. వీరిపై పరోక్షంగా బతికేవారు లక్షల్లో ఉన్నారు. ప్రధానంగా వస్త్ర వ్యాపారం, కిరాణా, కూరగాయలు, మాంసం వ్యాపారాలకు మంచి ఊపు వచ్చింది. గతంతో పోల్చుకుంటే వ్యాపారాలు బాగున్నాయని అంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### గతంలో అప్పులే శరణ్యమై..

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోళ్లు ఇబ్బందిగా ఉండేవి. పంట నూర్పు చేసి రోజుల తరబడి కల్లాలు, రోడ్లపై నిల్వచేసి కాపలా కాసేవారు. ధాన్యం విక్రయించినా నెలల తరబడి సొమ్ము అందని పరిస్థితి. పండగ చేసుకొనేందుకు చేతిలో డబ్బులు లేక వేలాది కుటుంబాలు అప్పులు చేయాల్సి వచ్చేది. కూటమి ప్రభుత్వం వచ్చాక ధాన్యం కొనుగోళ్లు, సొమ్ము చెల్లింపు చకచకా జరిగాయి.

### రైతు బాగుంటేనే...

రైతు బాగుంటే అన్ని వర్గాల వారు బాగుంటారు. గతంతో పోల్చుకుంటే ఈసారి వ్యాపారాలు బాగున్నాయి. సరుకు వేగంగా అమ్ముడుపోతోంది. రైతు ఆదాయం పైనే మార్కెట్ తీరు ఆధారపడి ఉంటుంది. - సత్యనారాయణ, వస్త్ర వ్యాపారి, పార్వతీపురం

### ఒక్క రోజులోనే జమైంది

ధాన్యం విక్రయించిన ఒక్క రోజులోనే సొమ్ము ఖాతాకి జమైంది. ఇప్పటివరకు 100 బస్తాల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా పంపించాను. రూ.90వేల వరకు ఖాతాలో పడింది. ఇంత త్వరగా అందుతుందని అనుకోలేదు. కుటుంబీకులతో సంతోషంగా పండగ చేసుకోవచ్చు. - రామారావు, రైతు, సీతానగరం

## వైభవంగా శ్రీనివాస కల్యాణం

సీతానగరం, న్యూస్‌టుడే: స్థానిక హడ్కో కాలనీలో మంగళవారం ఏకాదశి సందర్భంగా శ్రీనివాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. కాలనీ కమిటీ ఆధ్వర్యంలో రుత్వికులు పవన్‌కుమార్ తంతు చేపట్టారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## పరుగులో ప్రతిభ

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: గరుగుబిల్లి మండల కేంద్రానికి చెందిన వి.శ్రీనివాసరావు, భారతి కుమార్తె రజిని సౌత్‌జోన్ రాష్ట్ర స్థాయి 200 మీటర్ల పరుగు పోటీల్లో కాంస్యం, 400 మీటర్ల పరుగులో వెండి పతకాలు సాధించింది. బాపట్ల జిల్లా చీరాలలో ఇటీవల ఈ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా గరుగుబిల్లి యువకులు ఆమెను సత్కరించారు.

## కార్మికులకు దుస్తుల పంపిణీ

సాలూరు, న్యూస్‌టుడే: పురపాలికలో పని చేస్తున్న కార్మికులకు సంక్రాంతి పండగ సందర్భంగా దుస్తులు తదితర సామగ్రిని పుర అధ్యక్షురాలు పి. ఈశ్వరమ్మ, కమిషనర్ రత్నకుమార్ మంగళవారం పంపిణీ చేశారు. కార్మికుల సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం అందిస్తున్నామని ఛైర్‌పర్సన్ అన్నారు. మేనేజరు శివప్రసాద్, డీఈ ప్రసాద్, టీపీవో యూన్సీ, ఏఈ అలేఖ్‌కుమార్, పారిశుద్ధ్య అధికారి బాలకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ కమిషన్(ఏపీఈఆర్‌సీ) ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటైల్ విద్యుత్తు సరఫరా టారిఫ్ దరఖాస్తులపై ప్రజాభిప్రాయ సేకరణ హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నట్లు ఈపీడీసీఎల్ జిల్లా ఎస్ఈ కె.మల్లికార్జునరావు తెలిపారు. ఈనెల 20న తిరుపతి, 22, 23న విజయవాడ, 27న గుంటూరులో ప్రజా విచారణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్తు వినియోగదారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సంస్థలు, ఆసక్తి ఉన్న ప్రజలు ప్రత్యక్షంగా, లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పార్వతీపురం సర్కిల్, డివిజన్ కార్యాలయాలు, పాలకొండ డివిజన్ కార్యాలయంలో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు 73825 85443 (పార్వతీపురం సర్కిల్ కార్యాలయం), 73825 85686 (పార్వతీపురం డివిజన్ కార్యాలయం), 73825 85575 (పాలకొండ డివిజన్ కార్యాలయం) నంబర్లను సంప్రదించాలన్నారు.

## రెస్పాన్స్ షీట్స్ ఇవ్వాలి

వీరఘట్టం, న్యూస్‌టుడే: శాఖాపరమైన పరీక్షలు రాస్తున్న ఉపాధ్యాయులకు రెస్పాన్స్ షీట్స్ ఇవ్వాలని పీఆర్‌టీయూ మండలశాఖ అధ్యక్షుడు బంకురు అప్పలనాయుడు మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. 2022 నుంచి అమలవుతున్న ఈ విధానం వల్ల పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు స్పష్టత లేకుండా పోతోందని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు తమ బకాయిల చెల్లింపులకు నిధులు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

# సాంకేతికతతో సత్వర సేవలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు శాఖలో సాంకేతికతతో కూడిన సత్వర సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు ఎస్పీ మాధవ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లాకు వచ్చిన అత్యాధునిక రేస్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. మారు మూల ప్రాంతాల వారికి అత్యవసర సమయాల్లో కార్యాచరణ, కమ్యూనికేషన్ సంబంధిత విధుల కోసం ఉన్నతాధికారులు ఈ వాహనాలను సమకూర్చారన్నారు. వీటి సహాయంతో మరింత మెరుగైన సేవలు అందించేలా సిబ్బందిని ఏర్పాటు చేశారన్నారు. అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బీ సీఐ రమణమూర్తి, ఏఆర్ ఆర్ఐలు రాంబాబు, నాయుడు, రూరల్ సీఐ రంగనాథం, కమ్యూనికేషన్ ఉమెన్ ఎస్సై మాలతి, సిబ్బంది పాల్గొన్నారు

వాహనాలను ప్రారంభిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

## కోడి పందేల శిబిరంపై దాడి

పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంట మండలం రాయిగుడ్డివలస పంచాయతీ భీమందొరవలస సమీపంలో ఉన్న తోటలో మంగళవారం కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు ఎస్సై ఎల్. అర్జున్ తెలిపారు. ఎనిమిది కోళ్లు, రూ. 3,560 నగదు, కోడి కత్తులు స్వాధీనం చేసుకుని.. 8 మందిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## రైళ్లలో పోలీసుల సోదాలు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: విశాఖ నుంచి దుర్గ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఎస్సై ప్రయోగమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం సోదాలు నిర్వహించారు. వరుస చోరీలు జరుగుతున్న నేపథ్యంలో పహారా కాస్తున్నారు. బస్సు కాంప్లెక్స్, రైల్వే స్టేషన్లలో రద్దీగా ఉన్న సమయాల్లో దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. లగేజీ ఎత్తుకెళ్లిపోవడం, చైన్ స్నాచింగ్ వంటివి పునరావృతం కాకుండా ప్రయాణికులను అప్రమత్తం చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనం దగ్ధం

కొమరాడ, న్యూస్‌టుడే: మార్కొండపుట్టి గ్రామంలో ఓ వ్యక్తి తన బంధువుల ఇంటి ముందు ఉంచిన ద్విచక్ర వాహనం దగ్ధమైంది. తనతో గతంలో గొడవ పడిన గ్రామస్థుడే ఈ పని చేసి ఉంటాడని బాధితుడు ఆరోపిస్తున్నాడు. ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫోనులో సమాచారం ఇచ్చినట్లు చెప్పాడు.

# గెలుపే లక్ష్యంగా సాధన

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గెలుపే లక్ష్యంగా క్రీడాకారులు సాధన చేయాలని ఎమ్మెల్యే బి.విజయచంద్ర అన్నారు. మంగళవారం పెదబొండపల్లిలో సీయూవీ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో పాల్గొని, మాట్లాడారు. 30 జట్లు తలపడగా.. పెదబొండపల్లి, రాయగడ టీంలు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించాయి. విజేతలకు నిర్వాహకులు జ్ఞాపికలు అందించారు. పీఏసీఎస్ ఛైర్మన్ చంద్రమౌళి, చంటి, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు. ★ బలిజిపేట, గ్రామీణం: అరసాడ గ్రామంలో తెదేపా యువ నాయకుడు రెడ్డి సత్యనారాయణ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన 'ఐ లవ్ యూ అరసాడ' నామ ఫలకాన్ని ఎమ్మెల్యే విజయచంద్ర ప్రారంభించారు. పిల్లల కోసం జారుడు బల్లలు, వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయడంపై అభినందించారు.

విజేతలతో ఎమ్మెల్యే విజయచంద్ర తదితరులు

## స.హ చట్టంపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు, అధికారులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ స.హ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని డీఎంహెచ్‌వో భాస్కరరావు కోరారు. మంగళవారం తన కార్యాలయంలో దీనిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సామాన్యుడికీ అవసరమైన సమాచారాన్ని పొందే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ప్రజలందరూ ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డీఐవో విజయమోహన్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు కె.విజయ పార్వతి, కేవీఎస్ పద్మావతి, ప్రోగ్రాం అధికారులు జగన్మోహనరావు, రఘుకుమార్, వినోద్ కుమార్, సూర్య కౌశిక్, వై.మణి, సూపరింటెండెంట్ కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు పట్టణంలో ర్యాలీ..** పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: డ్రగ్స్‌కు వ్యతిరేకంగా డీఎస్పీ ఎం.రాంబాబు ఆధ్వర్యంలో పాలకొండ యువత బుధవారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తారు.

## రహదారా.. రాళ్ల దారా..?

కురుపాం మండలంలోని పూతికవలస గ్రామానికి వెళ్లే రోడ్డు రాళ్లు తేలి.. బీటలు వారి, గుంతలతో అధ్వానంగా తయారైంది. రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం లేదని వాపోయారు. దీనిపై ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి వద్ద ప్రస్తావించగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, రోడ్డు బాగు చేయిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

## స్నేహితుల వితరణ

పాలకొండ, న్యూస్‌టుడే: బుక్కూరు గ్రామానికి చెందిన వైకుంఠరావు అనారోగ్యానికి గురికావడంతో అతని స్నేహితులు మంగళవారం రూ.37 వేలు ఆర్థిక సహాయం చేశారు. బూర్జ ఉన్నత పాఠశాలలో 2002లో పదో తరగతి చదువుకున్న వారు సంఘంగా ఏర్పడి.. నగదు సేకరించారు. పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మిత్ర బృంద సభ్యులు నందు, రమేష్, ఎస్వీ రమణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతోంది..

వెంగళరాయసాగర్ ప్రస్తుతం

సాలూరు మండలం అన్నంరాజువలస పంచాయతీ కేంద్రానికి వెళ్లే మార్గంలో రహదారికి ఇరువైపులా ఉన్న వెంగళరాయసాగర్ ఎండిపోయింది. వాతావరణ పరిస్థితులు ఒక కారణమైతే డ్యామ్ వద్ద లీకులు ఉండటంతో నిరంతరం నీరు కిందకు పోతోంది. ప్రధాన సాగర్‌లో నీరున్నా.. నీటిమట్టం గతం కంటే తగ్గిపోయింది. ఈ సాగర్‌లో చేపల వేట కోసం వలస పక్షులు వస్తుంటాయి. నీటిమట్టం తగ్గడంతో వాటి జాడ కనపడటం లేదు. ప్రాజెక్టు ఏఈ రాజశేఖర్ మాట్లాడుతూ.. త్వరలో డ్యామ్‌కి మరమ్మతులు చేస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

అక్టోబరు నెలాఖరున ఇలా..

## అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

పాలకొండ, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేస్తే ప్రైవేటు ట్రావెల్స్‌పై కఠిన చర్యలు తప్పవని మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్లు టి. వేణుగోపాలరావు, కె.శ్రీనివాసరావు హెచ్చరించారు. పట్టణంలో పలు ప్రైవేటు బస్సులను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగానే ఛార్జీలు వసూలు చేయాలన్నారు. బస్సులపై అధిక లగేజీలు వద్దని సూచించారు.

బస్సును తనిఖీ చేస్తున్న అధికారులు

# దళిత వాడలు.. సమస్యలకు నిలయాలు

### ఏళ్లుగా తీరని కష్టాలు

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని దళిత వాడల అభివృద్ధి దయనీయంగా మారింది. పాలకులు మారుతున్నా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. పురపాలికలో సుమారు 55 వేల జనాభా ఉంది. 3, 4, 5, 7, 11, 14, 15, 24, 25 వార్డుల్లో సుమారు 10 వేలకు పైగా దళితులు ఉన్నారు. ఆయా వార్డులలో సమస్యల పరిష్కారానికి ఏటా బడ్జెట్‌లో నిధులు కేటాయించడం, అభివృద్ధి పనులకు ప్రతిపాదించడమే కానీ పనులు లేవు. కనీస మౌలిక వసతులు లేక స్థానికులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. సామాజిక మరుగుదొడ్లు పాడయ్యాయి. రోడ్లు, కాలువలు శిథిలావస్థకు చేరాయి. తాగునీరు పూర్తిస్థాయిలో అందటం లేదు. పాలకొండ పట్టణానికి ఎస్సీ, ఎస్టీ నిధులు రూ. 2.50కోట్లు రాగా, సాలూరుకు మొండి చేయి చూపారు.

మూడేళ్లుగా మరమ్మతులకు నోచుకోని మరుగుదొడ్లు

ఎస్సీ కాలనీలో శిథిలమైన రోడ్డు, కాలువ

### ఇదీ పరిస్థితి..

★ బంగారమ్మపేటలో రోడ్లు, కాలువలు పాడయ్యాయి. సామాజిక మరుగుదొడ్లు మరమ్మతులకు గురై మూడేళ్లు దాటింది. ★ పీఎన్ బొడ్డవలస 25వ వార్డులో భాగమే అయినప్పటికీ పట్టణ సౌకర్యాలకు దూరంగా ఉంది. కుళాయిలు, వీధి దీపాల సమస్య ఉంది. ★ 4, 5 వార్డులు పెదహరిజనపేట, రెల్లివీధిలో మరుగుదొడ్లు, కాలువల సమస్య వెంటాడుతోంది. అంబేడ్కర్ విగ్రహం వెనుక 15 ఏళ్ల కిందట మూతపడిన మరుగుదొడ్లను తొలగించక ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు.

★ రెల్లివీధిలో రోడ్లు పాడయ్యాయి. రాత్రివేళ పాదచారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.

★ 11వ వార్డు చిన్నవీధిలో కనీస మౌలిక సదుపాయాలు లేవు.

★ 15, 24 వార్డు ఎరుకలవీధిలో పలు సమస్యలు ఏళ్లుగా ఉన్నాయి.

### అభివృద్ధికి ప్రతిపాదనలు

ఎస్సీ వార్డుల్లో సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు చేస్తాం. పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లి, నిధులు కేటాయించాక పనులు చేపడతామని పుర కమిషనర్ రత్నకుమార్ తెలిపారు.

## గుండెపోటుతో ఎంఈవో మృతి



సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు ఎంఈవో-2 **నల్లా వెంకటరమణ** గుండెపోటుతో మంగళవారం మృతిచెందారు. మధ్యాహ్న భోజనం తర్వాత గుండెనొప్పి రావడంతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## ఉత్సాహంగా ఎడ్లబళ్ల పోటీలు

మక్కువ, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా ఎడ్ల బండి, వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. మక్కువ మండలం ఏ.వెంకంపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే జన్ని ముత్యాలు జ్ఞాపకార్థం నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో వీరఘట్టం మొదటి, ఊటగెడ్డ రెండు, బొబ్బిలి మూడో స్థానాల్లో నిలిచాయి. మంగళవారం ఉదయం ఎడ్లబండి పోటీలను గిరిజన శాఖ మంత్రి జి.సంధ్యారాణి ప్రారంభించారు. ఈ పోటీల్లో కన్నంపేట మొదటి, పాపయ్యవలస రెండు, కడకెల్ల మూడో స్థానాల్లో నిలిచాయి. పోటీల్లో గెలుపొందిన వారికి మంత్రి, బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన బహుమతులు అందించారు. తెదేపా మండల అధ్యక్షుడు గుళ్ల వేణుగోపాలనాయుడు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మూడో నేత్రం.. జరభద్రం

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: పోలీసుశాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటోంది. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్లను వాడుతున్నారు. కొద్ది నెలల కిందట పాలకొండ మండలంలో ఉన్న తోటల్లో జూద శిబిరాన్ని డ్రోన్ సహాయంతో గుర్తించి కేసు నమోదు చేశారు. నేరుగా ఆ ప్రాంతానికి వెళ్లే శ్రమ లేకుండా ఎక్కడ ఏమి జరిగినా ఇట్టే పట్టేస్తున్నారు. పండగ సమయం ఇలాంటి వాటికి దూరంగా ఉండి.. కేసుల్లో చిక్కుకోకుండా ఉండాలని చెబుతున్నారు.



డ్రోన్‌తో పోలీసుల పర్యవేక్షణ

### సరదా కాదండీ..

పండగ సందర్భంగా ప్రజలు తమ సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొని పలువురు సరదా కోసం జూదం ఆడుతుంటారు. ఇదే ఆసరాగా చేసుకుని కొందరు జూద శిబిరాలను ఇళ్లు, షెడ్లు తదితర ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తున్నారు. అర్ధరాత్రి వరకూ శిబిరాల్లో జూదం ఆడుతున్నట్లు సమాచారం. పాలకొండ నుంచి పార్వతీపురం వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఓ గ్రామంలో జూద శిబిరం ఇప్పటికే ఏర్పాటు చేశారు. నిర్వాహకుడు రోజుకు రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం.

### నిరంతర నిఘా ఉంచాం

గ్రామాల్లో జూదం, పందేలపై నిఘా ఉంచాం. ఇప్పటికే పలు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాం. డ్రోన్ల ద్వారా అనుమానిత ప్రాంతాల్లో పరిశీలిస్తున్నాం.

-ఎం.రాంబాబు, డీఎస్పీ

### దూరంగా ఉంటే మేలు

పండగొచ్చిందంటే పొట్టేళ్లు, కోళ్ల పందేలు జోరుగా సాగుతుంటాయి. గతంలో వీరఘట్టం మండలంలో పలుచోట్ల పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. పాలకొండ మండలం యరకరాయపురం సరిహద్దులు, అవంగి, డోలమడ తదితర ప్రాంతాల్లో పందేలు జోరుగా సాగేవి. ప్రజలు ఇకనైనా దూరంగా ఉంటే మేలు.

(c) eenadu

# పండగల వేళ.. పర్యాటక కళ

## మన్యంలో పోటెత్తుతున్న సందర్శకులు

మారేడుమిల్లి, వీఆర్‌పురం, న్యూస్‌టుడే

క్రిస్మస్ మొదలు జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు సందర్శకులతో కళకళలాడుతున్నాయి. నూతన సంవత్సర వేడుకలు, వరుస సెలవులు, సంక్రాంతి పర్వదినాలు.. ఇవన్నీ పర్యాటకానికి ఊపు తెచ్చాయి. తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి నిత్యం వేలమంది తరలి వస్తుండటంతో మన్యంలోని పర్యాటక ప్రాంతాలు కిటకిటలాడిపోతున్నాయి. అటు ప్రభుత్వానికి ఆదాయంతోపాటు, వ్యాపార కార్యకలాపాలు విస్తృతమయ్యాయి. మారేడుమిల్లిలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల ఆధీనంలోని రిసార్టులు ఖాళీ లేకుండా పోయాయి.

నూతన జిల్లాలో మారేడుమిల్లి, రంపచోడవరం, దేవీపట్నం, వీఆర్‌పురం మండలాలు ప్రధాన పర్యాటక ప్రాంతాలు. మారేడుమిల్లిలో జలపాతాలు, ప్రకృతి అందాలకు నెలవైన గుడిస, చావడికోట కొండలు, రంపచోడవరం మండలంలోని రంప శివాలయం, జలపాతం, ఐ.పోలవరం వద్ద వాగు పరీవాహక ప్రదేశాలకు వీక్షకులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. ఇక దేవీపట్నం మండలం పోశమ్మగండి నుంచి ఏపీ వాసులు, వీఆర్‌పురం మండలం పోచారం నుంచి తెలంగాణ వాసులు పాపికొండలు అందాలు తిలకించేందుకు పోటెత్తుతున్నారు. ఈ రద్దీ సందడి మరికొద్ది రోజులుండే అవకాశం ఉంది.

వీఆర్‌పురం మండలం పోచారం వద్ద బోటు ఎక్కుతున్న పర్యాటకులు

1. మారేడుమిల్లిలోని పర్యాటక ప్రదేశాలను అటవీ శాఖ 'కమ్యూనిటీ బేస్డ్ ఎకో-టూరిజం'లో భాగంగా సీబీఈటీ ద్వారా నిర్వహణ చేపట్టింది. సందర్శకుల నుంచి టికెట్ల రూపంలో ఫీజు వసూలు చేస్తోంది.

● ఈ నెల 1నుంచి సగటున రోజుకు 400 మంది పర్యాటకులు తరలివచ్చారు. శుక్ర, శని, ఆదివారాల్లో గరిష్ఠంగా 3వేల మంది 'గుడిస' కొండపైకి వెళ్లి ప్రకృతి అందాలను వీక్షించారు. తద్వారా అటవీ శాఖకు వాహన టోల్ రూపంలో రూ.3 లక్షలు లభించింది. డిసెంబరులో రూ.9 లక్షలు రావటం విశేషం. వ్యక్తిగత వాహనాలకు బదులు కేవలం ట్రావెల్స్ వారికే కొండపైకి వెళ్లేందుకు అనుమతిస్తూ ఒక్కో వాహనం నుంచి అటవీ అధికారులు రూ.500 వసూలు చేస్తున్నారు.

● జలతరంగిణి, అమృతధార జలపాతాల వద్ద రూ.50 రుసుం తీసుకుంటున్నారు. ఈ నెల ప్రారంభం నుంచి రెండుచోట్లా కలిపి అటవీ శాఖకు రూ.లక్ష సమకూరింది.

● గుడిస, చావడికోటకు ప్రైవేటు ట్రావెల్స్ ఖాళీ లేకుండా తిరుగుతున్నాయి. నిర్వాహకులు కొందరు ఇష్టారీతి ధరలు వసూలు చేస్తుండటంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

2. వీఆర్‌పురం మండలం పోచారం బోట్ పాయింట్ ద్వారా క్రిస్మస్ 25 నుంచి జనవరి 13వరకు మొత్తంగా 15వేల మంది పర్యాటకులు పాపికొండలకు తరలివెళ్లారు. మొదటి వారంలో కొంత సందడి తగ్గినా మళ్లీ జోరందుకుంది. దేవీపట్నం నుంచి ఈ వ్యవధిలో 7,793 మంది బోటెక్కి షికారు చేశారు. జిల్లాలో అతి పెద్ద పర్యాటక వనరుగా పాపికొండలు మారిందనటంలో సందేహం లేదు.

## గోదా రంగనాథుల కల్యాణానికి ముస్తాబు

కోనసీమ తిరుమల వాడపల్లి దివ్యక్షేత్రంలో గోదా రంగనాథుల కల్యాణం గురువారం ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇందు కోసం శ్రీనివాస ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కల్యాణోత్సవంలో సుమారు పదివేల మంది పైగా పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. – న్యూస్‌టుడే, వాడపల్లి(ఆత్రేయపురం)

# పల్లెవించిన నగరం..!

## సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి ప్రత్యేక ఆకర్షణలు

న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

సంక్రాంతి అంటేనే సంస్కృతీ, సంప్రదాయాలకు నెలవు. ప్రతి చోటా రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, డూడు బసవన్న, పిండివంటలు, కోడి పందేల సందడి ఎక్కువగా కనిపిస్తుంది. మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే సాధారణంగా పల్లెటూళ్లలోనే ఈ వాతావరణం అధికంగా ఉంటుంది.

ప్రస్తుతం నగరానికి సైతం పల్లె సంప్రదాయాలు, ఆ సందడి తీసుకొస్తున్నారు. గ్రామాల్లో మాత్రమే కనిపించే ఎడ్ల బండ్లు, హరిదాసుల కీర్తనలు, ముగ్గులతో అలంకరించిన తాటాకిళ్లు కొందరు నగరానికి పరిచయం చేస్తున్నారు. దీంతో మరింత పండగ జోష్ వస్తోంది. సహజత్వం కోల్పోకుండా సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి సమయంలో ఉండే ఓ చిన్న సైజు పల్లెనే సినిమా సెట్ వేసినట్లు తీర్చిదిద్దుతున్నారు. రాజమహేంద్రవరం నగరంలోని పలు వ్యాపార సంస్థలు, మిఠాయి దుకాణాలు, పిండి వంటలు తయారు చేసే ప్రముఖ సంస్థలు ఈ విధమైన ఆకృతులతో వినియోగదారులను ఆకర్షిస్తున్నారు.

నగరంలో ఓ దుకాణం వద్ద ఆకట్టుకుంటున్న సంక్రాంతి అలంకరణ

పండగ శోభతెచ్చేలా రంగవల్లులు

### స్వాగతం పలుకుతూ.. ఆకర్షిస్తూ..

మెయిన్‌రోడ్డు, దానవాయిపేట, ప్రకాశంనగర్, ఏవీఏ రోడ్డు, జేఎన్ రోడ్డు, దేవీచౌక్, గోకవరం బస్టాండు, కంబాలచెరువు, టి.నగర్ తదితర ప్రాంతాల్లోని ఆయా దుకాణాల వద్ద వినియోగదారులను, నగరవాసులను ఆకట్టుకునేలా కొత్త ఆలోచనలు చేస్తున్నారు. ఆయా సంస్థల ప్రాంగణాలను మొక్కలు, పువ్వులతో అలంకరిస్తున్నారు. రంగవల్లులతో స్వాగతం పలుకుతున్నారు. కొన్ని సంస్థలు ఇంకొంచెం కొత్తగా ప్రయత్నించి భోగి మంటలో తమ సంస్థకు వచ్చిన వారితో పిడకలు వేయించి హరిదాసు కీర్తనలు వినిపిస్తున్నారు.

## విద్యుత్తు సమస్యలుంటే తెలియజేయండి: ఈఈ

రంపచోడవరం, న్యూస్‌టుడే: పోలవరం జిల్లాలో విద్యుత్ సంబంధ సమస్యలు ఎక్కడైనా ఉంటే దరఖాస్తుల రూపంలో లేదా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేయాలని ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు బి.వెంకటరమణ తెలిపారు. స్థానిక విద్యుత్ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో కరెంటు సమస్యలపై విద్యుత్ నియంత్రణ మండలి తిరుపతి, విజయవాడ, కర్నూలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 20, 22, 23, 27 తేదీల్లో స్థానిక ఐటీడీఏ కార్యాలయం వేదికగా ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఐటీడీఏ పీవోకు జేసీ బాధ్యతలు

బాధ్యతలు స్వీకరించిన స్మరణ్‌రాజ్

రంపచోడవరం, న్యూస్‌టుడే: పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బచ్చు స్మరణ్‌రాజ్ మంగళవారం ఇన్‌ఛార్జి బాధ్యతలు చేపట్టారు. స్మరణ్‌రాజ్ ప్రస్తుతం రంపచోడవరం ఐటీడీఏ పీవోగా విధులు నిర్వహిస్తున్నారు. నూతనంగా పోలవరం జిల్లా ఏర్పాటు కావడంతో ప్రభుత్వం ఉన్నతాధికారుల నియామకం చేపట్టింది. ఇప్పటికే అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఇక్కడ ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా విధుల్లో చేరారు. అలాగే అల్లూరి జిల్లా జేసీ శ్రీపూజనూ పోలవరం జేసీగా నియమించారు. ఆమె సెలవులో ఉండటంతో ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్‌కు జేసీగా బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏపీవో రమణతో పాటు డీడీ రుక్మాంగదయ్య, డీఎంహెచ్‌వో సరిత, ఈఈ శ్రీనివాసరావు, పీహెచ్‌వో దేవదానం తదితరులు మర్యాద పూర్వకంగా అధికారిని కలిశారు.

# ఉత్సాహం లేదు.. ప్రోత్సాహం రాదు

## భారీగా క్షీణించిన జీసీసీ కొనుగోళ్లు

చింతూరు, న్యూస్‌టుడే

ఒకప్పుడు జీసీసీ అంటే గిరిజనుల పాలిట వరదాయిని.. క్వింటాళ్లకొద్దీ ఉత్పత్తుల్ని గిరిజన సహకార సంస్థకు విక్రయించి, ఆదివాసీలు డబ్బుల్ని తెచ్చుకునేవారు. వాటితో అవసరాలు తీర్చుకునేవారు. అటు ప్రభుత్వానికి కూడా ఎంతో ఆదాయాన్ని చేకూర్చే వనరుగా ఉండేది. అలాంటి సంస్థలో అటవీ ఉత్పత్తుల సేకరణ నానాటికీ క్షీణిస్తోంది. సుమారు 40 రకాల అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేసిన సహకార సంస్థ నేడు ఆరేడు రకాలను సేకరించే పరిస్థితికి దిగజారింది.

### ప్రస్తుతం కొనుగోలు చేస్తున్నవి..

చింతూరు ఐటీడీఏ పరిధిలోని జీసీలో చింతపండు, కరక్కాయలు, ముష్టిగింజలు, తానికాయలు, నల్ల జీడిపిక్కలు, కుంకుడు కాయలు, తేనె, చిల్లగింజలు, కొండచీపుర్లు, ఎండు మిరపకాయలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ఇవీ స్వల్ప మొత్తాల్లోనే. రెండేళ్లనుంచీ వీటిలోనూ కొన్ని రకాల కొనుగోళ్లు లేవు.

### ఎందుకిలా?

1. వనాల్లో గతంలో వందల రకాల అటవీ ఉత్పత్తులు దొరికేవి. ప్రస్తుతం అటవీ విస్తీర్ణం తగ్గుదలతో వీటి సంఖ్యా చాలాచోట్ల తగ్గిపోయింది.

ముష్టి గింజలు

తాని కాయలు

2. సేకరణకు పూర్వం ఉన్న ఆసక్తి నేడు గిరిజనులు చూపటం లేదు. గతంలో జీసీసీ ఆధ్వర్యంలో మండలాల్లో ప్రతి వారసంతలో ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవారు. అప్పుడు గిట్టుబాటు ధర బాగా లభించటంతో ఆదివాసీలు చాలా ఆసక్తి చూపేవారు. ప్రస్తుతం అలాంటి ప్రత్యేక కార్యాచరణే ఐటీడీఏలో లేకుండా పోయింది.

**చింతూరు ఐటీడీఏలో నాలుగేళ్ల వ్యవధిలో కొనుగోళ్లు ఇలా.. (క్వింటాళ్లలో)**

| వివరాలు | 2022-23 | 23-34 | 24-25 | 25-26 |
|---|---|---|---|---|
| ముష్టి గింజలు | 83.37 | 6.12 | 52 | 83.05 |
| తానికాయలు | 9.52 | 31.3 | 15 | – |
| కానుగ | 0.6 | – | – | – |
| తేనె | 56.1 | 15 | 8.1 | 7.25 |
| ఎండు మిరప | 568.03 | 128.17 | 1434 | (మొదలు కాలేదు). |

3. సంస్థలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. కొన్నేళ్లుగా నియామకాలు నిలిచిపోవటంతో ఇబ్బందవుతోంది.

4. దళారులే గద్దల్లా వచ్చి కొద్దిపాటి దిగుబడులను తన్నుకుపోతున్నారు. సరైన గిట్టుబాటు ధర కూడా రాక గిరిజనులు కూడా నష్టపోతున్నారు. అడ్డుకోవాల్సిన జీసీసీ చేష్టలుడిగి చూస్తుందన్న విమర్శలున్నాయి.

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే

పిడతమామిడి(గంగవరం), న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మంగళవారం పరామర్శించారు. గంగవరం తెదేపా మండలాధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయం, దుస్తులు, నిత్యావసరాలు అందించారు. ప్రభుత్వం తరఫున అన్నివిధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు.

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న శిరీషాదేవి, కూటమి నాయకులు

### ఫ్లోరైడ్ బాధితులకు రక్షణ

పిడతమామిడి సుబ్బయమ్మ పేటలోని కాలువ వీధిలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. గ్రామంలో తాగునీటిని పరీక్షించి అవసరమైె చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. తహసీల్దార్ చిన్నం శ్రీనివాసరావు, మొల్లేరు సొసైటీ ఛైర్మన్ పాము అర్జున్, రాష్ట్ర రైతు కార్యదర్శి కనిగిరి రాంబాబు, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ సర్పంచి కారం పరమేశుదొర పాల్గొన్నారు.

## 'గుడిస'పై నిబంధనల ఉల్లంఘన

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశం 'గుడిస' కొండపై నిబంధనలు అతిక్రమించడంతోపాటు, దురుసుగా ప్రవర్తించిన పర్యాటకులకు జరిమానా విధించారు. గతంలో రాత్రి సమయాల్లో బస చేసిన పర్యాటకులు క్యాంప్‌ఫైర్ వేయడం ద్వారా కొండపై ఉండే ప్రత్యేక జాతికి చెందిన గడ్డి కాలిపోయేది. దీంతో రాత్రి బస నిషేధించారు. ఈ నేపథ్యంలో కొందరు పర్యాటకులు ఆదివారం తెల్లవారుజామున కొండపైకి వెళ్లి.. మంట వేయడంతోపాటు, ప్రశ్నించిన సిబ్బందిపైనా దురుసుగా వ్యవహరించారు. నిందితులు పూర్వ వరంగల్ జిల్లా మంగపేట మండలానికి చెందిన మంచాల సురేశ్, కరీంనగర్‌కు చెందిన పింగిళి అరవింద్‌లను అదుపులోకి తీసుకుని, భారీగా జరిమానా విధించినట్లు మారేడుమిల్లి రేంజి అధికారి ఆజాద్ వెల్లడించారు. కొండపై రాత్రిబస నిషిద్ధమన్నారు.

## వేడుకగా రామ్‌డోలీ ఉత్సవం

### వేలాదిగా హాజరైన గిరిజనం

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ మండలం బస్కి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రామ్‌డోలీ ఉత్సవం వైభవంగా సాగింది. గ్రామంలో రామ్‌డోలీ ఏర్పాటుచేసిన ప్రాంగణం జైశ్రీరామ్ నినాదంతో మార్మోగింది. గిరిజన ఆచార, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన వేడుకకు వేలాదిమంది హాజరయ్యారు. నలుగురు చిన్నారులను రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులుగా అలంకరించి.. మేళతాళాలతో ఊరేగింపుగా ప్రాంగణానికి తీసుకు వచ్చారు. వారికి పూజలుచేసి, కాళ్లు కడిగారు. అంతకు ముందు గిరిజన పూజారులు భక్తిశ్రద్ధలతో రామ్‌డోలీకి పూజలు చేశారు. నలుగురు బాలలను కొందరు పెద్దలు తాడుతో వీపునకు కట్టుకొని సుమారు 60అడుగుల ఎత్తున కట్టిన ఊయలలోకి చేర్చారు. అందులో కూర్చోబెట్టి పలుమార్లు తర్వాత కిందకు దించారు. ఊపారు. ఈ తతంగం అంతా చాలా క్లిష్టంగా సాగింది.

రామ్‌డోలీలో ఊగుతున్న చిన్నారులు

## కానుక.. లేనట్టేనా ఇక!

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే

రేషన్ కార్డులున్న కుటుంబాలకు తెదేపా ప్రభుత్వ హయాంలో సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండగ రోజుల్లో పౌరసరఫరాల శాఖ ద్వారా 'కానుక', 'తోఫా' పేరుతో కొన్ని రకాల నిత్యావసర సరకులు ఉచితంగా అందించేవారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో అయిదేళ్లపాటూ ఆ కార్యక్రమాన్ని పక్కనబెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరుగుతున్న రెండో సంక్రాంతి ఇది. ఈసారైనా కానుకలు ఇస్తారేమో అని పేదలు ఆశగా ఎదురుచూశారు. ప్రత్యేక పంపిణీ ఊసు లేకపోవడంతో నిరాశ చెందారు.

**జిల్లాలో రేషన్ వివరాలు**

మొత్తం కార్డుదారులు: 1,10,905

చౌకధరల దుకాణాలు: 185

ప్రతి నెలా సరఫరా అవుతున్న బియ్యం: 2 వేల టన్నులు

అందుతున్న పంచదార: 56 టన్నులు

### బియ్యం, పంచదార మాత్రమే..

పండగ కానుకలుగా గతంలో ప్రధానంగా గోధుమపిండి, కందిపప్పు, బెల్లం, వంటనూనె, శనగపప్పు, కొమ్ము శెనగలు పంపిణీ చేసేవారు. ఈసారి గ్రామీణ ప్రాంతాల్లో నెలవారీ కోటాలో భాగంగా బియ్యం, పంచదార మాత్రమే విక్రయించారు. గోధుమ పిండి అదనంగా కిలో రూ.20కు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇస్తున్నా అది మన జిల్లాలో లేదు. కందిపప్పు గతంలో ప్రతి నెలా ఇచ్చినా ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలకు మాత్రమే అందిస్తున్నారు. ధర ఎక్కువగా ఉన్న తరుణంలో రాయితీపై అందించాలని గిరిజనులు కోరుతున్నారు.

## నిలకడగా ఉష్ణోగ్రతలు

చింతపల్లి, న్యూస్‌టుడే: అల్లూరి జిల్లాలో ఉష్ణోగ్రతలు నిలకడగా కొనసాగుతున్నాయి. ముంచంగిపుట్టులో మంగళవారం 10.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి చెప్పారు. అరకులోయలో 10.5, జి.మాడుగులలో 11.2, పెదబయలు 11.4, హుకుంపేట 11.5, చింతపల్లి 12.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు. మంచు ప్రభావం తగ్గినా చలి తీవ్రత కొనసాగుతోంది.

తూర్పు గోదావరి (రాజమండ్రి): యూనిటీ టివిఎస్, రాజమహేంద్రవరం: 8712650810 | శ్రీ ఎస్‌విఎస్ టివిఎస్, రాజమహేంద్రవరం: 9281404762 | అమరావతి టివిఎస్, కాకినాడ: 9396677999 | అమరావతి టివిఎస్, రమణయ్యపేట: 9399992299 | అమరావతి టివిఎస్, అమలాపురం: 9133500100 | పద్మిని టివిఎస్, రావులపాలెం: 8712650832 | యూనిటీ టివిఎస్, రామచంద్రపురం: 8919785143 | దేవి టివిఎస్, తాటిపాక: 9985800999 | విరాగ్ టివిఎస్, గొల్లపాలెం: 8919785143 | శ్రీ కళ్యాణి టివిఎస్, మండపేట: 9618468555 | యూనిటీ టివిఎస్, నిడదవోలు: 8712650862 | అమరావతి టివిఎస్, సామర్లకోట: 9399991199 | శ్రీ లలితా టివిఎస్, పిఠాపురం: 9848544779 | శ్రీ దేవి టివిఎస్, ప్రత్తిపాడు : 9966547286 | శ్రీధర్ టివిఎస్, జగ్గంపేట: 9573620902 | శ్రీ అరవింద టివిఎస్, పెద్దాపురం : 9491768783 | శ్రీ లక్ష్మి నరసింహ టివిఎస్, కోరుకొండ: 9652924555 | అమరావతి టివిఎస్, సుంకరపాలెం: 8186911116 | శ్రీ సత్య భవానీ టివిఎస్, అన్నవరం: 9885865527 | కీర్తన టివిఎస్, తుని: 7013681114 | మారుతీ టివిఎస్, దేవరపల్లి: 9666991111.

(c) eenadu

## వీరుల్లమ్మ జాతరపై డాక్యుమెంటరీ

అనపర్తిలోని వీరుల్లమ్మ తల్లి చరిత్ర, జాతరపై డాక్యుమెంటరీ రూపొందిస్తున్నట్లు దర్శకుడు నవీన్ తెలిపారు. అనపర్తి ప్రెస్‌క్లబ్‌లో

మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. చిన్నతనం నుంచి అమ్మవారి జాతరను చూసేవాడినని, చిత్ర పరిశ్రమలోని పలువురు స్నేహితులు జాతర చూపించాలని కోరగా డాక్యుమెంటరీ తీయాలని నిర్ణయించినట్లు వివరించారు. అంజనీపుత్ర ప్రొడక్షన్ చిత్రాన్ని నిర్మిస్తున్నారని, వంశీకృష్ణ, అనంతలక్ష్మి, నారాయణరెడ్డి నిర్మిస్తున్న చిత్రానికి రక్ష అనే పేరు పెట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం చిత్ర సభ్యులతో కలిసి రక్ష గోడపత్రికలు ఆవిష్కరించారు. - న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం

## నేత్ర వైద్యశాలకు వాహనం

నిడదవోలు రాజేశ్వరీ రామకృష్ణన్ లయన్స్ నేత్ర వైద్యశాలకు లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకుని ఆసాక్ ప్రైవేట్ లిమిటెడ్(హైదరాబాద్)కు చెందిన కొత్తపల్లి కిషోర్‌కుమార్ సుమారు రూ.7.50 లక్షల విలువైన వ్యాన్‌ను పట్టణ ప్రముఖుడు బూరుగుపల్లి రాము చేతుల మీదుగా మంగళవారం ఆసుపత్రి డైరెక్టర్ కొత్తపల్లి రవికుమార్‌కు అందించారు. యువ్వపల్లి విష్ణురావు జ్ఞాపకార్థం రాజమహేంద్రవరం విష్ణు మోటార్స్ యజమానులు లయన్స్ నేత్రవైద్యశాలకు రూ.10 వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి ముప్పవరపు చంద్రరావు, కార్యదర్శి గారపాటి మోహన్, కొత్తపల్లి ఐశ్వర్య, కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, రాకేష్‌కుమార్, కొమ్మిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, నిడదవోలు

## రూ.25 లక్షలతో కళాశాలకు ప్రహరీ

గోకవరం, న్యూస్‌టుడే: ఏళ్లనాటి గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణం మొదలైంది. ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి సమస్యను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లారు. తణుకు దగ్గర దువ్వకు చెందిన డా. కేవీ రావు స్థాపించిన ఇండియా నెట్ వర్క్ ఫౌండేషన్ (యూఎస్ఏ) ద్వారా విద్యాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నారు. ఇటీవల కళాశాలను సందర్శించిన ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రహరీ సమస్యను గుర్తించారు. తమ ఫౌండేషన్ ద్వారా రూ.25లక్షలతో గోడ నిర్మాణ పనులను చేపట్టారు. నాణ్యతప్రమాణాలతో [illegible] ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.బాల కృష్ణారావు స్వయంగా దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు. కళాశాల చుట్టూ 830 అడుగుల మేర ఈగోడను నిర్మిస్తున్నారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ పనులు

## జనగణనకు సన్నాహక చర్యలు

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలను అనుసరించి జిల్లాలో జనగణన-2027 చేపట్టేందుకు అధికారులు సన్నాహక చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు జిల్లాలో అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేస్తున్నారు.

సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి

జనాభాను ఒక క్రమపద్ధతిలో లెక్కించి, ప్రతి పౌరుడి సమగ్ర సమాచారాన్ని సేకరించి నమోదు చేసేందుకు జనగణన [illegible] ప్రక్రియ రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఛార్జి సెన్సస్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో తహసీల్దార్లను నియమించనున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్(ఎఫ్ఏసీ) మేఘాస్వరూప్ తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జె.నివాస్, అమరావతి నుంచి సర్వీసెస్ ప్రత్యేక చీఫ్ కార్యదర్శి ఎస్.కె.రావత్ హాజరుకాగా జిల్లా కలెక్టరేట్ వీసీ మందిరం నుంచి ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్‌తోపాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. భారత జనగణన 2027 నిర్వహణకు సంబంధించి కేంద్రం హోంశాఖ పరిధిలోని రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖ ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

## సాంస్కృతిక కోన సంక్రాంతి సీమ

- 15న కొత్తపేటలో బాణసంచా కాల్పులు
- కనుమ రోజు జగ్గన్నతోటలో ప్రభల తీర్థం

న్యూస్‌టుడే, అంబాజీపేట, కొత్తపేట

కోనసీమ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న ప్రభల తీర్థాలకు శతాబ్దాల చరిత్ర ఉంది. కోనసీమలో అన్ని చోట్లా ప్రభల ఉత్సవాలు జరుగుతాయి. కొత్తపేటలో మాత్రం కనుమ రోజున కాకుండా సంక్రాంతినాడే నిర్వహిస్తారు. కొత్తపేటలోని జూనియర్ కళాశాల, హైస్కూల్ మైదానం, పాత రామాలయం, కొత్త రామాలయం, బోడిపాలెం ప్రభలు వివిధ రకాల దేవుళ్ల ప్రతిరూపాలతో మంగళవాయిద్యాలు, విచిత్ర వేషధారణల్లో కళాకారుల ప్రదర్శనల నడుమ ఊరేగింపుగా తీసుకువస్తారు. తిలకించేందుకు ఉభయగోదావరి జిల్లాలతోపాటు దేశవిదేశాల నుంచీ భారీగా జనం తరలివస్తారు. భగవంతుడి ప్రతిరూపంగా కొలిచే సంక్రాంతి ప్రభలను వెదురు బొంగులు, కర్రలతో నూతన వస్త్రాలు, పూలదండలు, వరి కంకులు, నెమలి పింఛాలతో ప్రత్యేకంగా అలంకరించి తెస్తారు. ప్రభల ఉత్సవాల్లో రాష్ట్రంలోనే అతిపెద్ద, ఎత్తైన ప్రభలు అంబాజీపేట మండలంలోని తొండవరం, వాకలగరువు, గున్నేపల్లి అగ్రహారం నుంచి వచ్చేవి ఉంటాయి. టన్నుల బరువున్న వీటిని యువకులు తమ భూజాలపై మోసుకుంటూ తీర్థస్థలికి తీసుకువస్తారు. జిల్లాలో కనుమ రోజున 170 చోట్ల ప్రభల ఉత్సవాలు జరుగుతాయి.

### పండక్కి 'కొత్తపేట' జిగేల్..

సంక్రాంతి రోజున కొత్తపేట హైస్కూల్ మైదానంలో పెద్దఎత్తున బాణసంచా కాల్చుతారు. కాంతులు విరజిల్లే టపాసు రకాలైన మల్లెపం దిరులు, చెట్లు, బుసలుకొట్టే పాము ఆకారాలు, గదలు, వివిధ రకాల ధ్వనులతో తారాజువ్వలతో సందడి చేస్తారు. మందపల్లిలో కనుమ రోజున 6 ప్రభలను అంకాలమ్మ అమ్మవారి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఆరు దేవుళ్ల ప్రతిరూపాలతో ఊరేగిస్తారు. ఇక్కడ కనుమ రోజున భారీ బాణసంచా కాలుస్తారు.

### గ్రామానికో వాట్సాప్ గ్రూప్

కనుమ రోజున నిర్వహించే జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. దీంతో మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ఛానళ్లలో మూడు నెలలుగా వివిధ రకాల వీడియోలు ప్రసారం అవుతున్నాయి. 'ఆధ్యాత్మికం, ఏకాదశరుద్రీయం' పేరుతో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులలో ఈ ఉత్సవం విశిష్టతను వివరిస్తున్నారు.

### ఏకాదశ రుద్రుల దర్శనం..

ఏకాదశరుద్రులు కొలువైన ప్రాంతం కోనసీమ. ఈ జిల్లాలోని అంబాజీపేట మండలంలో 9 గ్రామాల్లో కొలువైన త్రినేత్రుడి ఆలయాలు, అయినవిల్లి మండలం నేదునూరు, అమలాపురం గ్రామీణ మండలం పాలగుమ్మి గ్రామాల్లోని ఈశ్వరులను కలిపి ఏకాదశ రుద్రులు అని పిలుస్తారు. ఈ ప్రభలను జగ్గన్నతోటలో దర్శించుకోవడం ఆనవాయితీ.

రైల్వే సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

## జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్‌పై ఎమ్మెల్యే ఆరా

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తిలో జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ సూపర్‌హిట్ అయిందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనపర్తి రైల్వేస్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించి అధికారులతో మాట్లాడారు. జన్మభూమి రైలులో ఇక్కడి నుంచి విశాఖ, సికింద్రాబాద్ మార్గాల్లో రోజూ ఎంత మంది ప్రయాణిస్తున్నారని ఆరా తీశారు. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో 400 మంది వరకు రైలు ఎక్కుతున్నారని రైల్వే సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా శబరిమలలో రేపు జ్యోతి దర్శనం

శంఖవరం, న్యూస్‌టుడే: మండలంలోని ఉప ప్రణాళికా ప్రాంతం సిద్ధివారిపాలెంలో కొలువై ఉన్న ఆంధ్రా శబరిమల అయ్యప్పస్వామి ఆలయం వద్ద జ్యోతి దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఛైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు తెలిపారు. మకర సంక్రాంతిరోజు కేరళలో మాదిరిగా ఇక్కడా జ్యోతి దర్శనం ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప మాలధారులు భక్తులు తరలివస్తారని దానికానుగుణంగా ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## ప్రకృతికి ప్రణామం

ధాన్యం రాశులు, కొత్త పంటలతో కూడిన పిండి వంటలు తయారు చేయడం తెలుగు ప్రజలకు అనవాయితీగా వచ్చిందే సంక్రాంతి. తాళ్లరేవు మండలం పి.మల్లవరంలో ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహకుడు ధూళిపూడి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆవు పిడకలతో ఇల్లు, సంక్రాంతి సంబరాలు, ప్రకృతి వ్యవసాయం అక్షరాలను భోగి పిడకలతో మంగళవారం తయారు చేశారు. పిడకల ఇల్లు చుట్టూ అరటి పండ్లు, చెరకు గడలతో అందంగా అలంకరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ధాన్యాన్ని ప్రత్యేక కుండల్లో నింపారు. సరదాగా కోడి పోటీలు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు విళ్ల సత్యనారాయణను సత్కరించారు. ప్రతినిధులు శుభ, సుబ్బారావు, కాశీ, సుబ్రహ్మణ్యం, ధనలక్ష్మి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, తాళ్లరేవు

## శ్రీపాద క్షేత్ర విశిష్టత తెలుసుకుని వచ్చా..

### అమెరికన్ వ్యాపారవేత్త డెర్మండ్ బ్రిగ్స్

సంప్రదాయ వస్త్రాలు ధరించి దత్తహోమం చేస్తున్న ఈ వ్యక్తి పేరు డెర్మండ్ బ్రిగ్స్. అమెరికాకు చెందిన ఆయన భగవద్గీత చదివి హిందూమతంపై మక్కువ పెంచుకున్నారు. ఇక్కడి విశిష్టతను అమెరికాలో వివరించేందుకు 100 మంది వేద పండితులకు శిక్షణ ఇచ్చి త్వరలో అక్కడికి తీసుకెళ్లాలనే యోచనలో ఉన్నట్లు తెలిపారు. మంగళవారం పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానానికి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. క్షేత్ర విశిష్టతను తెలుసుకుని దత్త హోమం నిర్వహించారు. శ్రీపాద వల్లభ చరితామృతం చదివిన తనకు ఇక్కడకు రావాలనే ఆకాంక్ష ఈ రోజు నెరవేరిందన్నారు. ఈవో సౌజన్య ఆలయ మర్యాదలతో ఆయనను సత్కరించారు. డెర్మండ్ బ్రిగ్స్ అమెరికాలో రొయ్యల ఎగుమతులు, దిగుమతుల వ్యాపారం చేస్తుంటారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

## వసతిలేక పర్యాటకుల అగచాట్లు

మలికిపురం, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాలను తిలకించేందుకు కోనసీమ వచ్చిన సందర్శకులకు ఇక్కడ వసతి దొరకడం చాలా కష్టంగా మారింది. ఫలితంగా ఈ ప్రాంతంలోని రిసార్ట్స్, లాడ్జిలు, హోటళ్లలో గదుల ఛార్జీలు భారీగా పెంచేశారు. చాలామంది అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడంతో ప్రస్తుతం గదులు దొరకని పరిస్థితి ఉంది. సఖినేటిపల్లి మండలంలో ఏపీటీడీసీ ఆధ్వర్యంలోని హరిత కోకోనట్ కంట్రీ రిసార్ట్స్, దాని సమీపంలో ఉన్న క్లబ్‌మహీంద్రా రిసార్ట్స్‌లో సుమారు 150 గదులు అందుబాటులో ఉండగా అవి ఈ నెల 17 వరకు పూర్తిగా నిండిపోయాయి. ఇవికాకుండా మలికిపురం, లక్కవరం, రాజోలు, సోంపల్లి, సఖినేటిపల్లి తదితర గ్రామాల్లో ఉన్న లాడ్జిలు, కల్యాణ మండపాలు, ఫంక్షను హాళ్లల్లో గదులన్నీ నిండిపోయాయి. ఉన్న వాటినే మూడు రోజుల ప్యాకేజీగా విభజించి అధిక రుసుము వసూలు చేస్తున్నారు. కొన్ని ఇళ్లలో కూడా గదులు ఇస్తున్నట్లు చెబుతున్నారు.

## మా ఊరంటే నాకెంతో ఇష్టం

### సినీ దర్శకుడు చందు మొండేటి

### త్వరలో కార్తికేయ-3, వాయుపుత్ర సినిమాలు

అతిథితో కాసేపు....

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: 'అవకాశం ఉన్నప్పుడల్లా మా ఊరిలో వాలిపోతుంటాను. అంత ఇష్టం.. రచయితగా సినీ రంగంలోకి ప్రవేశించా.. ఇష్టపడి దర్శకుడిగా మారా' అన్నారు సినీ దర్శకుడు చందు మొండేటి. కార్తికేయ-2 చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా జాతీయ స్థాయి అవార్డు అందుకున్న ఆయన సంక్రాంతికి స్వగ్రామం కొవ్వూరు మండలం వేములూరు విచ్చేశారు. 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ తన ప్రాథమిక విద్య వేములూరు, కొవ్వూరులోనే సాగిందన్నారు. తండ్రి సత్యనారాయణ ఉద్యోగ రీత్యా చెన్నై వెళ్లడంతో ఇంజినీరింగ్ అక్కడ చదివి తర్వాత సినిమాలపై ఆసక్తితో హైదరాబాద్ వచ్చానన్నారు. ప్రారంభంలో రచయితగా, రియాల్టీ షోలలో రాణించానన్నారు. నిఖిల్ హీరోగా నటించిన 'యువత' సినిమాకు రచయితగా అవకాశం రావడంతో ఆయనతో పరిచయం ఏర్పడిందన్నారు. ఆ తర్వాత కార్తికేయ, సవ్యసాచి, తండేల్ చిత్రాలు తీశానన్నారు. ద్వారకా నగరం, కృష్ణుడి జీవనంపై కార్తికేయ-2 సినిమా తీయగా నంది అవార్డుతోపాటు జాతీయ స్థాయిలో రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవడం సంతృప్తినిచ్చిందన్నారు. త్వరలో కార్తికేయ-3 సినిమా చేస్తామన్నారు. వాల్మీకి రామాయణంలో సుందరకాండ ఇతివృత్తంతో త్రీడీ యానిమేషన్‌తో వాయుపుత్ర షూటింగ్ జరుగుతోందన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరినీ ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు.

## బోటు షికారు చేద్దామా...!

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ అంటేనే గోదావరి జిల్లాలకు ప్రత్యేకం. ఎక్కడెక్కడి నుంచో వచ్చే అతిథులు, దూర ప్రాంతాల్లో స్థిరపడిన పిల్లలు, స్నేహితులు అందరూ కలుసుకునే సంతోషకర సందర్భం ఇది.

గోదావరిలో ప్రయాణిస్తున్న బోటు

రాజమహేంద్రవరం నగరంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి గోదావరి అందాలను తిలకించేందుకు ఆసక్తి చూపుతారు. ఈ నేపథ్యంలో గోదావరిగట్టున ఏపీ టూరిజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోటు షికారుకు ఎక్కువ మంది పర్యాటకులు వెళ్లడానికి ఇష్టపడతారు. నగరంలోని పద్మావతి, పుష్కరఘాట్‌ల వద్ద పడవలు అందుబాటులో ఉన్నాయి. 'సంక్రాంతికి దూరప్రాంతాల నుంచి నగరానికి వచ్చేవారు, ప్రత్యేకించి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులతో బోటు షికారుకు రద్దీ ఎక్కువగా ఉంటుంది. రెండు వంతెనల మధ్య నుంచి తిరుగుతూ గోదావరి అందాలు తిలకించవచ్చు. విధిగా పర్యాటక శాఖ అందించిన లైఫ్ జాకెట్ ధరించాలి. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి బోటు షికారుకు వెళ్లాలనుకునే పర్యాటకులు బోటు బుక్ చేసుకోవచ్చు. గంటకు రూ. 4 వేల వంతున చెల్లించాలి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు బోటు షికారు అందుబాటులో ఉంటుంది.' అని బోటింగ్ మేనేజరు గంగబాబు తెలిపారు.

### ఛార్జీలు ఇలా

- పద్మావతి ఘాట్‌లో మేజువాణి, చిత్రాంగి బోట్లలో ప్రయాణించేందుకు పెద్దలకు రూ. 70, పిల్లలకు రూ. 50 చెల్లించాలి.
- స్పీడ్ బోటులో ట్రిప్‌కు రూ. 500 టికెట్ ధర చెల్లించి ముగ్గురు ప్రయాణించవచ్చు.
- మేజువాణిలో 18, చిత్రాంగిలో 25 మంది వెళ్లడానికి అవకాశం ఉంటుంది.
- పుష్కరఘాట్‌లో 10 మంది ప్రయాణించేందుకు వీలైన ధరణి బోటులో వెళ్లడానికి పెద్దలకు రూ. 150, పిల్లలకు రూ. 120 చెల్లించాలి.
- పాంటూన్ బోటులో 18 మంది ఒకేసారి వెళ్లడానికి అవకాశం ఉంది. పెద్దలకు రూ. 70, పిల్లలకు రూ. 50 చెల్లించాలి.

## ఏడుగురిపై పిచ్చికుక్క దాడి

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లిలోని చంద్రబాబునాయుడు కాలనీ, అంబటి సత్యనారాయణరావు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంతంలో మంగళవారం పిచ్చి కుక్క ఏడుగురిపై దాడి చేసింది. వీరిలో ముగ్గురు చిన్న పిల్లలు, ఇద్దరు చొప్పున మహిళలు, పురుషులు ఉన్నారు. వారికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం నిమిత్తం కొవ్వూరు తరలించారు. పంచాయతీ అధికారులు గ్రామస్థుల సాయంతో పిచ్చి కుక్కను బంధించారు.

దేవరపల్లిలో పిచ్చి కుక్క దాడికి గురైన బాలుడు

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి దుర్గేష్

## కోటసత్తెమ్మ క్యాలెండర్ ఆవిష్కరణ

నిడదవోలు, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ వారి క్యాలెండర్‌ను రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఆవిష్కరించారు. దీనిని నిడదవోలుకు చెందిన చిప్పాటి శివకుమార్ ముద్రించి అందించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వి.హరిసూర్యప్రకాష్, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త దేవులపల్లి రవిశంకర్, పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

| కొబ్బరి (క్వింటాళ్లలో) | ధర (రూ॥లలో) |
|---|---|
| కొత్తకొబ్బరి | 18,000 |
| కురిడీ (వెయ్యింటికి): | |
| పాతకాయ: గండేరా | 27,000 |
| గటగట | 25,000 |
| కొత్తకాయ: గండేరా | 26,000 |
| గటగట | 24,000 |
| నీటి కాయ (వెయ్యింటికి): | |
| పాత (ముక్కుడు) కాయ | 16,000-17,000 |
| కొత్త (పచ్చి) కాయ | 15,000-16,000 |
| కొబ్బరినూనె మార్కెట్: | |
| 15 కిలోలు | 5,000 |
| కిలో | 350 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

| | |
|---|---|
| ఫారంరేటు | 152-00 |
| రిటైల్ లైవ్ | 179-00 |
| డ్రెస్డ్ | 260-00 |
| స్కిన్‌లెస్ | 295-00 |

## వైకాపా కార్యకర్త వేధింపులతో మనస్తాపం

### పురుగుమందు తాగిన చౌక దుకాణం డీలర్ భర్త

గోపాలపురం: వైకాపా కార్యకర్త కావాలని వేధిస్తూ, బెదిరింపులకు పాల్పడుతుండడంతో తట్టుకోలేక పురుగు మందు తాగుతున్నట్లు సెల్ఫీ వీడియో తీసి ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన గోపాలపురం మండలం దొండపూడిలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మండలంలోని దొండపూడి ప్రాంతానికి చెందిన షేక్ మున్నీషా బేగం రేషన్ దుకాణం నడుపుతున్నారు. అదే గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త(గతంలో వాలంటీరు) కె. శ్రీను గతంలో మున్నీసా బేగం భర్త షేక్ మస్తాన్‌ను అప్పుగా రూ. 10 వేలు, లేని పక్షంలో పది కిలోల పంచదార ఇవ్వాలని అడిగాడు. అంగీకరించకపోవడంతో ఆ విషయం మనసులో పెట్టుకుని మూడు రోజుల కిందట ఓ మహిళను తీసుకొచ్చి రేషన్ బియ్యం ఇవ్వాలని అడిగాడు. ఆ సమయంలో తూకంలో అవకతవకలు జరుగుతున్నట్లు వీడియో చిత్రీకరించి సామాజిక మాధ్యమంలో పెట్టాడు. అది కాస్తా వైరల్ కావడంతో మనస్తాపానికి గురై తన తండ్రి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు మస్తాన్ కుమారుడు వల్లీ సాహెబ్ తెలిపారు. దీంతో ఆయనకు పోలవరం పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లామన్నారు. ఈ విషయం ఎస్సై మనోహర్ వద్ద ప్రస్తావించగా దీనిపై తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు.

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| లైట్ తీస్కో | సా॥ 5 - రా॥ 9 |
| సరదాగా కాసేపు | రా॥ 9 - రా॥ 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 12 - తె॥ 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

## పుష్కరాలకు ఆలయాల అభివృద్ధి

### దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : రానున్న గోదావరి పుష్కరాలకు తీరం వెంట ఉన్న ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల కార్యాచరణ అమలు కానుందని దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ తెలిపారు. కొవ్వూరు గోష్పద క్షేత్రంలోని సుందరేశ్వరస్వామి, పాత ఊరు వరద గోపాలస్వామి ఆలయాలను ఆ శాఖ ఇంజినీరింగు అధికారులు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలసి మంగళవారం పరిశీలించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయాల పునర్నిర్మాణం, పంచాయతనంగా తీర్చిదిద్దడం, అనుసరించాల్సిన పద్ధతులపై చర్చించారు. కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో దేవాలయాల ఆధునికీకరణ పనులకు రూ. 22 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి, దేవాదాయశాఖ అధికారులకు అందించినట్లు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు తెలిపారు. భక్తులకు పుణ్యస్నానాలు, ఇతర సౌకర్యాల కల్పనతోపాటు దర్శనాలు, పూజా కార్యక్రమాలపై శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఈ క్షేత్రంలోని రేవులో రోజుకు లక్ష మంది పుష్కర స్నానాలు చేస్తారని అంచనా ఉందన్నారు. నిధులు రాగానే త్వరితగతిన పనులు చేపట్టాల్సి ఉందన్నారు. గోష్పద క్షేత్రంలో శివాలయాన్ని పునర్నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నామని, భవిష్యత్తు అవసరాలు, భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని నెల రోజుల్లో టెండర్లు పిలవనున్నామన్నారు. దేవాదాయ శాఖ సీఈ శేఖర్, సహాయ కమిషనర్ ఈవీ సుబ్బారావు, ఈఈ దుర్గేష్‌కుమార్, డీఈ ఉదయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.



శివాలయ నమూనా, పునర్నిర్మాణానికి రూపొందించిన పటాన్ని చూస్తున్న కమిషనర్ రామచంద్రమోహన్, ఎమ్మెల్యే ముప్పిడి

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

HEALTH & CARE
మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుట, జాయింట్ పెయిన్స్‌కు రాజమండ్రి: (ముందు మెట్రోలాడ్జి) ఇప్పుడు అదే కేంప్: శ్రీసాయిలక్ష్మీలాడ్జిలో మందులు. SVG మార్కెట్, ఆర్.టి.సి. కాంప్లెక్ ఎదుట ప్రతినెల తే: 3, 17

REAL ESTATE
HOUSE FOR SALE
GENERAL
ఖండపల్లి గ్రామంలో కాముల్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

LAND FOR SALE
JAGGAMPETA
రాజమండ్రికి 30కి.మీ. దూరం మురారి గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100అ॥ల రోడ్ ఫేసింగ్‌తో 60సెంట్లు భూమి అమ్మకం(నో బ్రోకర్స్) 9032988265

KAKINADA RURAL
1.15ఎకరముల పొలం అమ్మకం కాకినాడ, కరప మండలం, వేములవాడ రామచంద్రపురం హైవేకు, లేవుట్‌సకు, ఇళ్లకు ఆనుకుని గొడౌన్, ఇండస్ట్రీస్‌కు అనువైనది అమ్మకం. నో బ్రోకర్స్ 9399934499

TUNI
తుని డిగ్రీ కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 9611600611, 9848582586.

EENADU for Advertisement Contact: 8008597607

PLOT FOR SALE
TAGARAPUVALASA
విశాఖజిల్లా, తగరపువలస రఘు ఇంజినీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

KAKINADA CITY
కాకినాడ, సర్పవరం Bhavanarayana Estates 260 గజాల తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 94946 57244.

★ ★ ★ కాకినాడ దగ్గరలో Plot కొనండి, Plot గెలవండి భారీ సంక్రాంతి ఆఫర్లు గజం కేవలం 9,999/- రూ. నుంచి ప్రారంభం. ✆ 8886663196

కాకినాడకు అతిదగ్గరలో తక్కువ రేట్లకే సైట్లు, బిల్డింగ్స్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మబడును. ✆ 77806 73892.

KAKINADA RURAL
కాకినాడ బైపాస్‌కు 1కి.మీ.దూరం మాధవపట్నం-రామేశ్వరం కొత్తూరులో 125, 135, 145, 275 చ॥గ॥లు, 40 అ॥ల రోడ్లతో టీచర్లు, లాయర్లు, బ్యాంకు ఉద్యోగుల ఇళ్లతో అభివృద్ధి చెందిన లేఅవుట్ 9848133799

RAJAMAHENDRAVARAM CITY
రాజమండ్రి నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చ॥గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/ వాట్సాప్: 80748 57055.

RK Township వారి రాజమండ్రి వెంచర్లపై సంక్రాంతి Gold ఆఫర్ కలదు. వివరాలకు: బ్రాంచ్ మేనేజర్, Contact Cell: 99490 91197.

RAMACHANDRAPURAM
కాజులూరు మండలం, తిప్పరాజుపాలెంలో ఎకరం భూమి అమ్మకం, కరప మండలం, వలసపాకలలో DTCP లేఅవుట్ E/F 183 చ॥గ॥ 9849009801, 9614131999

TUNI
తుని డి.మార్ట్‌కి ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆96116 00611, 98485 82586.

GENERAL
తుని డి.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

రాజమండ్రి తూర్పురైల్వే స్టేషన్ ఎదురుగా KKR గౌతమ్ స్కూల్ దగ్గర 40x55 కొలతలతో W/F 245 చ॥గ॥ స్థలం, GSL హాస్పిటల్ వెనుక సాయినగర్‌లో 202 చ॥గ॥-2 స్థలాలు అమ్మకం. ✆ 9866250279, 9492669079, 9396660652

PROPERTY FOR SALE
GENERAL
G+1 very strong house @ Sambhunagar, Rajahmundry. Plz contact: 99850 55525, 99850 55515

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-50 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

## మేమున్నాం.. మీకు తోడుగా

రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045
ఉ. 10 - మ. 1 దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

**ఒరిగిన స్తంభం**

సమస్య: రాజవొమ్మంగి నుంచి మొల్లిమెట్ల వెళ్లే మార్గంలో విసీడీఎస్, ఆశ్రమ పాఠశాల సమీపంలో ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగింది. -నాని, రాజవొమ్మంగి

సమాధానం: సమస్య మా దృష్టికి వచ్చింది. త్వరితగతిన పరిష్కరిస్తాం. -అబ్బాయి దొర ఏఈ

- న్యూస్‌టుడే రాజవొమ్మంగి

**పెరిగిన తుప్పలు**

సమస్య: బోలగొండ నుంచి వాడపల్లి వెళ్లే రహదారిలో ఇరువైపు తుప్పలు పెరిగిపోయాయి. దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడంలేదు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. - రవికుమార్, వాడపల్లి

సమాధానం: ఇరువైపుల పెరిగిన తుప్పలను తొలగించేందుకు చర్యలు చేపడతాం. -ప్రదీప్, ఏఈ, ఆర్అండ్‌బీ,

- న్యూస్‌టుడే, రంపచోడవరం

**కోతుల బెడద**

సమస్య: గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. గోకవరం, జగ్గయ్య ప్రాంతాలనుంచి కోతులను పట్టితెచ్చి ఇక్కడ వదిలివేస్తున్నారు. వ్యవసాయం పాడుచేస్తున్నాయి. పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలి. -కట్టం చిన్నాలరావుదొర, గంగవరం

సమాధానం: కోతులు తీసుకువచ్చి విడిచిపెట్టే వారిపై చర్యలు తీసుకుంటాం. గ్రామంలో పంటలు పాడుచేయకుండా, దాడులు చేయకుండా నివారించడానికి, వాటిని పట్టుకొనేందుకు చర్యలు తీసుకొనేందుకు ఉన్నతాధికారులకు తెలిపాం. -ఎం.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, గంగవరం

- న్యూస్‌టుడే, గంగవరం

## అటు ఇటు గుంత.. మధ్యలోనే పోవాలంట..!

దేవీపట్నం, న్యూస్‌టుడే: కొన్ని ప్రాంతాల వాసులకు సరైన రహదారులు నేటికీ కలగానే మిగిలిపోయాయి. రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి. ఇది మండలంలోని వి.రామన్నపాలెం పరిధిలో ఉన్న లక్ష్మీపురం గిరిజనుల దుస్థితి. ఈ ప్రాంత వాసులకు ప్రధాన మార్గం గుంపెన్నపల్లి- లక్ష్మీపురం మధ్య ఉన్న రహదారి కీలకం. అయితే ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు ఇది శిథిలస్థితికి చేరుకుంది. భారీగా గుంతలు ఏర్పడడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న చప్టాను సరిచేసి గుంపెన్నపల్లి- లక్ష్మీపురానికి రహదారి వేయాలని వారంతా కోరుతున్నారు.

**రహదారి వేస్తే ఇదీ ప్రయోజనం..**

పోలవరం ప్రాజెక్టు ముంపు నేపథ్యంలో మండల కార్యాలయాలు ఐందుకూరుపేటలో ఏర్పాటుచేశారు. దీంతో గండిపోశమ్మ ఉన్న వి.రామన్నపాలెం, పాముగండి, చొప్పకొండ, డి.ఎన్.పాలెం, తున్నూరు పంచాయతీ పరిధిలోని 25 గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే రంపచోడవరం మీదుగా గోకవరం వెళ్లి అక్కడ నుంచి ఐందుకూరుపేట చేరుకోవాల్సి వస్తోంది. ఇది దాదాపుగా 75 కిలోమీటర్ల మేర దూరం. లక్ష్మీపురం నుంచి కన్నారం మీదుగా కొత్తవీధికి రహదారి సౌకర్యం కల్పిస్తే ఐందుకూరుపేట వైపునకు 25 నుంచి 30 కిలోమీటర్లలో వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గుంపెన్నపల్లి- లక్ష్మీపురం గ్రామాల మధ్య శిథిలస్థితికి చేరుకున్న చప్టా

అవగాహన ర్యాలీ చేపట్టిన ఎంపీడీవో బాపన్నదొర, తదితరులు

## ప్రతీ ఒక్కరు శిరస్త్రాణం ధరించాలి

వై.రామవరం, న్యూస్‌టుడే: ప్రతీ ఒక్కరు శిరస్త్రాణం ధరించాలని ఎంపీడీవో బాపన్నదొర అన్నారు. మంగళవారం వై.రామవరం గ్రామంలో ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో బాపన్న దొర, పలువురు ప్రజాప్రతినిధులు హెల్మెట్లు ధరించి ద్విచక్రవాహనాలతో ర్యాలీ చేపట్టారు. ఎంపీపీ ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో రాజు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనాభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

అరకులోయ, న్యూస్‌టుడే: గిరిజనాభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెదేపా అరకు లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షురాలు మోజోరు తేజోవతి అన్నారు. బస్కి గ్రామాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. గిరిజనులతో మాట్లాడారు. గిరి గ్రామాల్లో కనీస సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చెందని గిరి పల్లెలను అభివృద్ధి దిశలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు. ఆమె తోపాటు ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దొన్నుదొర తదితరులు పాల్గొన్నారు.

బస్కి గ్రామాన్ని సందర్శించిన తెదేపా లోక్‌సభ అధ్యక్షురాలు తేజోవతి, నాయకులు

## ఆయుర్వేద వైద్యశాల నిర్మాణానికి భూమిపూజ

మోతుగూడెం: చింతూరు మండలం మోతుగూడెం గ్రామ పంచాయతీ వెనక భాగంలో రూ.90 లక్షలతో ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి బుధవారం సర్పంచి ఆకేటి సీత, ఎంపీటీసీ సభ్యుడు వేగి నాగేశ్వరరావు, తెదేపా మండలాధ్యక్షుడు జమాల్‌ఖాన్ భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తర్వాత ఆగిపోయిన ఆయుర్వేద వైద్యశాలను ఏడాది నెల క్రితం ప్రారంభం కావడం శుభ పరిణామమన్నారు. భవన నిర్మాణం మార్చి నెలాఖరు పూర్తి చేయాలని అధికారుల ఆదేశించారు. ఎండీవో శ్రీనివాస దొర, పంచాయతీ అభివృద్ధి అధికారి గుంపెనపల్లి మోహన్‌రావు, సైతా కమిటీ ఉపాధ్యక్షులు ఊలయ్య, వైద్యాధికారులు షేక్ రఫీ, అబిజ్ఞ పాల్గొన్నారు.

భూమిపూజలో ప్రజాప్రతినిధులు, నాయకులు, వైద్యులు, సిబ్బంది

## విమానాశ్రయం.. సంక్రాంతి శోభ

టెర్మినల్ భవనంలో విద్యుత్తు కాంతులు

రాజమహేంద్రవరం విమానాశ్రయానికి సంక్రాంతి శోభ సంతరించుకుంది. టెర్మినల్ భవనంతో పాటు పలు చోట్ల విద్యుద్దీపాలతో అలంకరించారు. విద్యుత్తు రంగుల హరివిల్లులతో టెర్మినల్ కాంతులీనుతోంది. ముందు, వెనుక ముఖ ద్వారాలు, ప్రయాణికులు రాకపోకలు సాగించే మార్గంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ఆకట్టుకుంటోంది. మంగళవారం రాత్రి వాటిని ట్రయల్ రన్ వేశారు. బుధవారం నుంచి మూడు రోజుల పాటు విద్యుద్దీపాలంకరణ కొనసాగుతుందని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ శ్రీకాంత్, టెర్మినల్ మేనేజర్ కృష్ణ చైతన్య 'న్యూస్‌టుడే'కి తెలిపారు. - న్యూస్‌టుడే, కోరుకొండ

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కేంద్రం వద్ద లో (కేబుల్) వంతెన మరమ్మతులకు గురికావడంతో అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేశారు. తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, ఎస్సై శివకుమార్ మంగళవారం వంతెనను పరిశీలించారు. అనంతరం గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

వంతెనను పరిశీలిస్తున్న అధికారులు

## పాపికొండలకు కొనసాగుతున్న రద్దీ

దేవీపట్నం, న్యూస్‌టుడే: పాపికొండల విహారయాత్రకు పర్యాటకుల రద్దీ కొనసాగుతోంది. గండిపోశమ్మ అమ్మవారి ఆలయం నుంచి మంగళవారం ఏడింటి బోట్లలో 601 మంది పర్యాటకులు పాపికొండల అందాలను తిలకించడానికి వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు. పర్యాటక బోట్లకు పోలీసులు తనిఖీలు నిర్వహించి అనుమతించారు.

## బహుమతుల ప్రదానం....

ధవళేశ్వరం, మోరంపూడి: కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులకు రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా (ఐఏఎస్) ప్రశంసా పత్రాలు, పతకాలను అందించారు. అరుణ్ స్పోర్ట్స్ అకాడమీ తరఫున కరాటేలో రాష్ట్రీయ, జాతీయ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## ఇన్-స్పేస్ శిక్షణకు హాజరైన రాజ్యలక్ష్మి

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో ఫిజిక్స్ విభాగాధిపతి శీలం రాజ్యలక్ష్మి భారత ప్రభుత్వ అంతరిక్ష శాఖకు చెందిన ఇన్-స్పేస్ (ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చారు. ఫౌండేషన్ ఆఫ్ మిషన్ డిజైన్ అండ్ ఏవియానిక్స్ డెవలప్‌మెంట్ ఫర్ లాంచ్ వెహికిల్ అనే శిక్షణ కోర్సు ఈ నెల నాలుగు నుంచి తొమ్మిదో తేదీ వరకు బెంగళూరులోని ఇస్రో గెస్ట్ హౌస్, దేవనహళ్లిలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ కోర్సు ద్వారా లాంచ్ వెహికిల్ డిజైన్, మిషన్ ప్లానింగ్, అవియానిక్స్ అభివృద్ధి, గైడెన్స్ -నావిగేషన్-కంట్రోల్ (జీఎన్సీ), టెలీమెట్రి, ట్రాకింగ్, కమాండ్ వ్యవస్థలపై విస్తృత అవగాహన కల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు ఇన్-స్పేస్ డైరెక్టర్ డా.వినోద్ కుమార్ సర్టిఫికెట్ ప్రదానం చేశారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా నన్నయ వీసీ ఎస్. ప్రసన్న శ్రీ, రిజిస్ట్రార్ కేవీ స్వామి, ప్రిన్సిపల్ పి. విజయనిర్మల తదితరులు అభినందించారు.

## వెదురు పెంపకంతో అధిక ఆదాయం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: పొలాల గట్లపై రక్షణ పంటలుగా వెదురు పెంపకం వలన అధిక ఆదాయం పొందవచ్చని ఏవో చక్రధర్ అన్నారు. తక్కువ పెట్టుబడితో మూడు నుంచి 40 సంవత్సరాల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ఉద్యానశాఖ ఆధ్వర్యంలో నర్సరీలో పెంచుతున్నారని ఆసక్తి ఉన్న రైతులు సమీప వ్యవసాయ సహాయకులకు వివరాలను అందజేయాలన్నారు.

## పిడత మామిడిలో వైద్యశిబిరం

వైద్య సేవలందిస్తున్న సిబ్బంది

గంగవరం, న్యూస్‌టుడే: పిడతమామిడిలోని సుబ్బయమ్మపేట వీధిలో మంగళవారం పిడతమామిడి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురిని గుర్తించి వైద్యసేవలందించారు. వైద్యాధికారిణి నిహిత తాగునీటి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానికులు అవగాహన కల్పించారు.

## బైపాస్ రోడ్డు పనులు ప్రారంభం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు శివారు డొ.గొందూరు నుంచి సుండ్రుపుట్టు, నక్కలపుట్టు, ఉబ్బడిపుట్టు, బర్మంగూడ మీదుగా 13 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారి 516ఈ నిర్మాణం జరుగుతోంది. నేషనల్ హైవే అథారిటీ రూ.113 కోట్లు ఖర్చు చేస్తోంది. ఏడాదిగా ప్రాథమిక పనులు పూర్తయినా భూసేకరణ పూర్తి స్థాయిలో జరగకపోవడం, సాంకేతిక కారణాలతో రోడ్డు నిర్మాణం నిలిచిపోయింది. దీనిపై 'బైపాస్ తుస్' శీర్షికన ఈ నెల 7న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులు రెండు రోజుల కిందట నిర్మాణ పనులు ప్రారంభించారు.

## సంత కిటకిట

అడ్డతీగల, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో అడ్డతీగల మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వారపు సంత కిటకిటలాడింది. మారుమూల గ్రామాల నుంచి గిరిజనులు పోటెత్తారు. వస్త్ర దుకాణాలు, కిరాణా షాపులు కిటకిటలాడాయి. ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా పోలీసులు ఏర్పాట్లు చేశారు.

## నిరంతర వెలుగులను ఆపేదెవరో..!

మారేడుపల్లి నుంచి కొత్తకాలనీ వెళ్లే విద్యుత్తు లైనులో పగలు కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్తు వృథా అవుతోంది. వీధి దీపాలు సైతం మరమ్మతులకు గురవుతున్నాయని కాలనీ వాసులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్తు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మారేడుపల్లి

## ఉపయోగానికి రాని కొనుగోలు కేంద్రం

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు అధికంగా జీడిపిక్కలను సాగు చేస్తుంటారు. వీటిని సేకరించేందుకు ఐటీడీఏ అధికారులు నాలుగేళ్ల క్రితం సిరిగిందలపాటులో రూ.30లక్షల నిధులతో జీడిపిక్కల కొనుగోలు కేంద్ర భవన నిర్మాణాన్ని చేపట్టారు. అది ఇప్పటికీ పూర్తికాకపోవడంతో దళారీలకు తక్కువ ధరకు అమ్ముతూ గిరిజనులు నష్టపోతున్నారు. అధికారులు స్పందించి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ప్రాంత వాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రంపచోడవరం

## పొంచి ఉన్న ప్రమాదం

మారేడుమిల్లి శివారులోని శివాలయం(వంతెన) వద్ద సత్యసాయి రక్షిత తాగునీటి పథకం పైపులైను మరమ్మతుల నిమిత్తం గుంత తవ్వారు. దానిని అలాగే వదిలేశారు. నిత్యం ప్రయాణికులు తిరిగే రహదారి కావడంతో వాహనాలు తప్పించే క్రమంలో గుంతలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మారేడుపల్లి

## వేగ నిరోధకం.. ప్రాణ సంకటం

చింతూరు మండలంలోని మోతుగూడెం-సుకుమామిడి మధ్య పెద్దవాగు వంతెన వద్దనున్న ప్రమాదకర మలుపులో ఏర్పాటు చేసిన వేగ నియంత్రికకు రేడియం స్టిక్కర్లు అతికించాలని చోదకులు కోరుతున్నారు. ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందటంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు వేగ నియంత్రిక కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. –న్యూస్‌టుడే, మోతుగూడెం

## ప్రమాదకరంగా చెట్టు.. పట్టించుకుంటే ఒట్టు

మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వెళ్లే ప్రధాన రహదారిలో ఓ చెట్టు ప్రమాదకరంగా మారింది. సున్నంపాడు సమీపంలో రోడ్డు పక్కనే ఉన్న ఈ చెట్టు ఓ పక్కకు వరిగిపోయింది. అంతర్రాష్ట్ర రహదారి కావడంతో వాహన రద్దీ ఉంటుంది. రహదారికి అనుకుని, మలుపుల్లో ఉన్న ఈ వృక్షాన్ని వాహనాలు వేగంగా వచ్చి, ఢీకొట్టే ప్రమాదం పొంచి ఉంది. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

## ముగిసిన క్రికెట్ పోటీలు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: రేఖపల్లిలో నాలుగు రోజుల క్రితం ప్రారంభించిన పూనెం సత్యనారాయణ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా చొక్కనపల్లి జట్టు నిలిచింది. మంగళవారం ఫైనల్ మ్యాచ్‌లో ములకపల్లితో తలపడిన ఈ జట్టు 74 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది.

## ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని జడ్డంగి తెదేపా అధ్యక్షుడు కె.వీరబాబు అన్నారు. జడ్డంగి పీహెచ్‌సీకి వెళ్లి మంగళవారం ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.

## తొమ్మిది మంది బైండోవర్

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గతంలో సారా, ఎక్సైజ్ కేసుల్లో ఉన్న వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మందిని ముందుగానే బైండోవర్ చేసినట్లు ఎస్సై శివకుమార్ మంగళవారం తెలిపారు. వారిని తహసీల్దార్ సత్యనారాయణ ఎదుట హాజరు పరిచినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 28 మందిని బైండోవర్ చేశామన్నారు. ఎస్సై మాట్లాడుతూ భవిష్యత్తులో సారా, ఎక్సైజ్ కేసుల్లో మళ్లీ పాల్గొంటే నిర్ణయించిన బైండోవర్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందన్నారు.

## కారు-బైక్ ఢీ.. ఒకరి మృతి

అడ్డతీగల, న్యూస్‌టుడే: మండలంలో చిన్న ఒడిసికర్ర వద్ద కారు-బైక్ ఢీ కొన్న ఘటనలో బైక్‌పై ఉన్న ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో తీవ్రంగా వెదుళ్లకొండకు చెందిన కె.సూరిబాబు(50)ను అడ్డతీగల ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తుండగా మృతిచెందారు. ప్రమాదంలో అబ్బాయిదొర తల, కాలుకి గాయాలవడంతో మెరుగైన చికిత్స కోసం రాజమహేంద్రవరం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆహా.. రంగోలి

చింతూరులో పోటీల్లో వేస్తున్న ముగ్గు

వరరామచంద్రాపురం, వై. రామవరం, చింతూరు, న్యూస్‌టుడే; తెలుగువారి పెద్ద పండగ అయిన సంక్రాంతి.. ప్రతీ ఇల్లు, గ్రామంలో శోభ తేవాలని తహసీల్దార్ సరస్వతి, ఎస్సై సంతోష్‌కుమార్, ఏఎస్‌డీఎస్ డైరెక్టర్ గాంధీబాబు సూచించారు. మొద్దులగూడెంలో గ్రామస్థులు ఐక్యంగా ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలను వారు మంగళవారం ప్రారంభించారు. ✦ సంక్రాంతిని పురస్కరించుకుని వై. రామవరంలో ఎంపీడీవో బాపన్నదొర ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సచివాలయాల సిబ్బంది పాల్గొని ముగ్గులు వేశారు. ✦ పోలీసుల ఆధ్వర్యంలో చింతూరులో భాస్కర విద్యానికేతన్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఏఎస్పీ హేమంత్, సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేశ్, పాఠశాల కర్స్పాండెంట్ వేణుగోపాల్, ప్రిన్సిపల్ రాంబాబు పాల్గొన్నారు.

ముగ్గులు వేస్తున్న సచివాలయ సిబ్బంది

చింతూరులో బహుమతి అందజేస్తున్న ఏఎస్పీ హేమంత్

## కోడిపందేల బిరులు ధ్వంసం

హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేస్తున్న తహసీల్దార్, ఎస్ఐ

ఎటపాక, న్యూస్‌టుడే: మండలంలో చోడవరం, గుండాల, పురుషోత్తపట్నం గ్రామాల్లో కోడిపందేల కోసం సిద్ధం చేసిన బిరులను తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ అప్పలరాజు ఆధ్వర్యంలో మంగళవారం ధ్వంసం చేశారు. ట్రాక్టర్ ద్వారా దున్ని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ పండుగ పేరుతో కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జూదం జోలికెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని హితవు పలికారు.

## ద్విచక్రవాహన చోరుడి అరెస్టు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడుతున్న నిందితున్ని గుర్తేడు పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి ఐదు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను మారేడుమిల్లి సీఐ గోపీనరేంద్రప్రసాద్ మంగళవారం గుర్తేడు పోలీస్ స్టేషన్‌లో వెల్లడించారు. ఇటీవల స్టేషన్ పరిధిలో ఓ ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. కేసు దర్యాప్తులో భాగంగా రంపచోడవరం మండలం ఇర్లపల్లి కొత్తకాలనీకి చెందిన కుంజం అభినాష్‌దొర ఈ చోరీకి పాల్పడినట్టు నిర్ధారించుకుని మంగళవారం అతన్ని అరెస్టు చేశారు. కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో అపహరించిన మరో నాలుగు ద్విచక్ర వాహనాలనూ స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రాజ్‌కోటి, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుబడిన బైక్‌లు, నిందితుడితో సీఐ, ఎస్సై

## తారుమారు సంత... జనసంద్రమే అంతా!

జి.మాడుగుల సంతకు తరలివచ్చిన ప్రజలు

జి.మాడుగులలో తారుమారు సంత జన సంద్రంలా మారింది. ఏజెన్సీలోని పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలిరావడంతో పండగ వాతావరణం నెలకొంది. గత వారంతో పోలిస్తే ఈ వారం సంతకు వచ్చిన వారి సంఖ్య అధికంగా ఉంది. కుటుంబ సమేతంగా వచ్చి పండగకు కావాల్సిన సరకులు, దుస్తులు, గృహోపకరణాలు కొనుగోలు చేశారు. సర్పంచి రాంబాబు, సంత నిర్వాహకుడు నాగరాజు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాంపడాల్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

– న్యూస్‌టుడే, జి.మాడుగుల

సామగ్రి కొనుగోలు చేస్తున్న మాజీ మంత్రి మణికుమారి

## ఏఎస్సై రజాక్‌కు ఉద్యోగోన్నతి

గంగవరం, న్యూస్‌టుడే: ఏజన్సీలో ఏఎస్సైలుగా బాధ్యతలను నిర్వహిస్తున్న పలువురు ఏఎస్సైలను ప్రభుత్వం ఎస్సైలుగా పదోన్నతులు కల్పించింది. ఇందులో గంగవరం ఏఎస్సైగా పనిచేస్తున్న రజాక్ రంపచోడవరం స్పెషల్‌బ్రాంచ్ ఎస్సైగా పదోన్నతి పొందారు. గంగవరం ఎస్సై బి.వెంకటేష్, సిబ్బంది ఆయనను సన్మానించి అభినందించారు.

## వినతుల పరిష్కారంలో అలసత్వం వద్దు

పాడేరు, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే వినతులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించడంలో అలసత్వం వహించవద్దని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో మాన్యువల్‌గా రికార్డుల నిర్వహణకు స్వస్తి పలకాలని సూచించారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ-ఆఫీస్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, పింఛన్లు, వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, డబ్బులు డిమాండ్ చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయా శాఖలకు సంబంధించిన జీవోలు, మెమోలు, సర్క్యులర్లు, అన్ని రకాల ఉత్తర ప్రత్యుత్తరాలను ఈ-పీటీఎస్ పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో తహసీల్దార్లు పట్టాదారు పాసుపుస్తకాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తర్వాత రైతులకు అందజేయాలన్నారు. మండల, డివిజన్, జిల్లాస్థాయిలో అన్ని శాఖలు పెర్ఫార్మింగ్, ఇండికేటింగ్ నివేదికలను ప్రతి నెలా తొమ్మిదో తేదీలోగా అందజేయాలని స్పష్టం చేశారు.

## కింద్ర సచివాలయం పరిశీలన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మండలంలోని ఉపాధి హామీ పనులను మంగళవారం డ్వామా ఇన్‌ఛార్జి పీడీ కోటేశ్వరరావు పరిశీలించారు. ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఏపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.
✦ డీపీవో కోటేశ్వరరావు మంగళవారం కింద్ర సచివాలయాన్ని పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు సేవలందించిన తీరుపై ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ఫీడ్‌బ్యాక్ సేకరిస్తే.. కొంతమంది ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారని దానిపై దర్యాప్తునకు వచ్చామని తెలిపారు.

## కార్యదర్శులకు నోటీసులు

ఒంగోలు గ్రామీణం: ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించిన 117 మంది గ్రామ కార్యదర్శులతో పాటు... ఆయా మండలాల డిప్యూటీ ఎంపీడీవోలకు సంజాయిషీ నోటీసులు జారీ చేసినట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 17లోగా పురోగతి లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

◗ ఒంగోలు కలెక్టరేట్: ఇంటింటి చెత్త సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఐవీఆర్ ఎస్ సర్వే నిర్వహించింది. 35 గ్రామాల్లో పది శాతం కంటే తక్కువ పురోగతి ఉండడంతో ఆయా గ్రామ కార్యదర్శులకు డీపీవో నోటీసులు జారీ చేశారు.

## గరుడ వాహనంపై వేణుగోపాలుడు

చీమకుర్తిలో కొలువుదీరిన వేణుగోపాల స్వామి వారికి మంగళవారం ఉదయం... విశేష అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. రాత్రి... పరంకుశం సాయికృష్ణాచార్ నేతృత్వంలో నిర్వహించిన గరుడ వాహన సేవ కనులపండువగా సాగింది. ప్రధాన భక్త సేవా సమాజం, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. – న్యూస్‌టుడే, చీమకుర్తి

ఈనాడు ప్రకాశం
బుధవారం 14 జనవరి 2026


## హరిదాసులు.. కనిగిరి వాసులు

హరిదాసుకు స్వయం పాకం ఇస్తున్న గృహిణి

ధనుర్మాసం అంటేనే తొలిగా గుర్తొచ్చేది హరిదాసులే. తలపై అక్షయపాత్ర, ఓ చేతిలో తంబుర, మరో చేతిలో చిడతలు పట్టుకుని... శ్రీహరి కీర్తనలు ఆలపిస్తూ వీధుల్లో నడిచి వస్తుంటే ఆ సందడే వేరు. ఉమ్మడి ప్రకాశంలో అక్కడక్కడా ఈ కుటుంబాలు ఉన్నా... కనిగిరి నియోజకవర్గంలోని గన్నవరం, ఇమ్మడిచెరువు, గుడిపాటిపల్లి, హనుమంతునిపాడు, కోటతిప్పల, అయ్యవారిపల్లి, పాబోలువారిపల్లి, మీరాపురంలో వీరి సంఖ్య ఎక్కువ. సంక్రాంతి సమయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా తదితర రాష్ట్రాలకు వెళ్తుంటారు. మారిన జీవనశైలి నేపథ్యంలో వీరి సందడీ తగ్గుతోంది. ప్రభుత్వం తమను ప్రోత్సహిస్తే తరువాతి తరాలు ఈ సంప్రదాయం కొనసాగించే అవకాశం ఉంటుందని వారు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, కనిగిరి

# కత్తులు దువ్వుతున్న కోళ్లు!

◗ సంక్రాంతికి సిద్ధమైన బరులు

◗ జూద శిబిరాలు నిర్వహించొద్దని పోలీసు హెచ్చరికలు

జిల్లాలో ఎటు చూసినా సంక్రాంతి సందడే కనిపిస్తోంది. మరోవైపు కోడి పందేలు, కోతముక్క, తదితర జూద శిబిరాల నిర్వాహకులు రంగం సిద్ధమైంది. గతంలో గోదావరి జిల్లాలకు మాత్రమే పరిమితమైన ఈ తంతు అయిదారేళ్లుగా ఇక్కడా కొనసాగుతోంది. పోలీసు ఆంక్షలను కాదని కొన్నిచోట్ల ప్రజాప్రతినిధుల చేతుల మీదుగానే బరుల ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తుండడం గమనార్హం. –న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

ఉలవపాడు మండలం చాకిచర్ల వద్ద బరిని ట్రాక్టర్‌తో దున్నిస్తున్న పోలీసులు

**భారీగా ఏర్పాట్లు...** ప్రధానంగా తీర ప్రాంత మండలాల్లోని శివారు గ్రామాల్లో పోటీల నిర్వాహకులు రంగం సిద్ధమైంది. జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నా.. రాజకీయ అండదండలతో వాటి నిర్వాహకులు కొందరు ఏర్పాట్లు చేశారు. 'గత వైకాపా పాలనలో వాళ్లు నిర్వహించుకోలేదా..? ఇప్పుడు మాకెందుకు అనుమతులు ఇవ్వర'ని పలువురు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఉలవపాడు, గుడ్లూరు, సింగరాయకొండ, టంగుటూరు, కొత్తపట్నం, సంతనూతలపాడు, చీమకుర్తితో పాటు పశ్చిమ ప్రకాశంలోని పలు మండలాల్లో పెద్దఎత్తున బరులు సిద్ధం చేశారు. జిల్లా కేంద్రానికి పొరుగునే ఉన్న నియోజకవర్గంలో కోడిపందేల బరిని స్థానిక ప్రజాప్రతినిధి ప్రారంభిస్తారని ప్రచారం చేస్తున్నారు.

**పందేలు నిర్వహిస్తే చర్యలు...** సంక్రాంతి నేపథ్యంలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ వంటి సంప్రదాయ క్రీడలతో పాటు క్రికెట్ పోటీలు నిర్వహించుకోవచ్చని... జూద శిబిరాలు నిర్వహిస్తే సహించేది లేదని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఇప్పటికే స్పష్టం చేశారు. పోటీల నిర్వహణ ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో ఇప్పటికే డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామని... నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ క్రమంలోనే కందుకూరు, ఉలవపాడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బరులను ట్రాక్టర్లతో దున్నిస్తున్నారు. రాజకీయ ప్రాబల్యం కలిగిన వ్యక్తులు నిర్వహించే శిబిరాల పట్ల పోలీసులు ఎలా వ్యవహరిస్తారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## రంగవల్లుల సంబరం

డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు మినీ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన సంక్రాంతి సంబరారాలు అంబరాన్నంటాయి. ఉదయం... స్లో సైక్లింగ్, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ ఛైర్ తదితర పోటీలు సందడిగా సాగాయి. సాయంత్రం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో నగర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి... ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, నాగసత్యలత దంపతుల చేతుల మీదుగా వెండి పళ్లెం, ఫ్రిజ్, కలర్ టీవీ బహుమతులుగా అందజేశారు. బుధవారం ఉదయం భోగి మంట, కోలాట ప్రదర్శన; రాత్రి... ప్రముఖ సినీ నేపథ్య గాయని గీతా మాధురి మ్యూజికల్ నైట్ ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. – న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

రంగవల్లులు తీర్చిదిద్దుతున్న మహిళలు... విజేతకు వెండి పళ్లెం అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల దంపతులు

# తోటలకు పరిహారమెలా...!

◗ సామాజిక మాధ్యమాల్లో అనవసర ప్రచారం

◗ కరేడు రైతుల్లో ఆందోళన

ఉలవపాడు మండలం కరేడులో ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటుకు చేస్తున్న భూసేకరణకు ఆది నుంచీ కొన్ని చిక్కులు ఎదురవుతూనే ఉన్నాయి. తాజాగా ఆ ప్రాంతంలోని పండ్ల తోటలకు పరిహారం విషయమై రైతుల్లో చర్చ నడుస్తోంది. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం వారిని మరింత ఆందోళనకు గురి చేస్తోంది.
– ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, ఉలవపాడు

కరేడు పంచాయతీ పరిధిలో 4,900 ఎకరాల భూ సేకరణకు నిర్ణయించారు. రైతుల ఆందోళనల అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో జరిగిన చర్చల్లో... ఎకరానికి రూ.20 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించారు. ఇప్పటికే రెండు వేల ఎకరాలకుపైగా భూములిచ్చేందుకు రైతులు ముందుకు రాగా... దాదాపు వెయ్యి ఎకరాలకు సంబంధించిన పరిహారాన్ని జమ చేశారు. ఇక్కడ మాగాణి కంటే తోటలకు ధర ఎక్కువగా ఉన్నందున... సమాన ధర ఇవ్వడంపై రైతుల్లో కొంత అసంతృప్తి ఉంది. అప్పట్లో కొందరు అధికారులు ఎకరా మామిడి తోటకు రూ.25 లక్షలు, సపోటా అయితే రూ.23 లక్షలు ఇస్తామని నోటిమాటగా చెప్పారని రైతులు చెబుతున్నారు. ఈ విషయమై అప్పట్లోనే స్పష్టత ఇవ్వకపోవడంతో ఇప్పుడు సమస్య నెలకొంది.

**చెట్టును బట్టే రేటు...** సాధారణంగా తోటలో ఎన్ని చెట్లు ఉన్నాయో ఉద్యాన శాఖ అధికారులు గుర్తించి వాటి వయసు ఆధారంగా ఒక్కో దానికి రేటు కడతారు. ఉదాహరణకు ఒక చెట్టుకు రూ.5 వేలు ధర నిర్ణయిస్తే దానికి రెట్టింపు అంటే రూ.10 వేలు పరిహారం ఇచ్చేలా నిబంధనలు ఉన్నాయి. బోర్లు, కంచె తదితరాలు ఉంటే వాటికీ ప్రత్యేకంగా చెల్లింపులు ఉంటాయి. ఎకరా తోట రూ.30 లక్షల మేర పలుకుతున్నందున అధికారులు న్యాయబద్ధంగా పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై కందుకూరు ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ నాగిరెడ్డి మాట్లాడుతూ... తోటల్లో చెట్లకు విడిగా పరిహారం ఇస్తామని ఇప్పటికే ప్రకటించామన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రచారాలను రైతులు నమ్మొద్దని... సందేహాలుంటే అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని సూచించారు. రైతుల కోసం ఉలవపాడులోనూ ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## భవనాశి... ఎన్నటికో పూర్తి!

న్యూస్‌టుడే– అద్దంకి

భవనాశి రిజర్వాయరు పనులు ఆరేళ్లుగా ముందుకు సాగడం లేదు. ఏటా ప్రాజెక్టు వ్యయం పెరుగుతోందే తప్ప రైతులకు మాత్రం ప్రయోజనం చేకూరడం లేదు. పల్నాడు జిల్లా గోకనకొండ వద్ద గుండ్లకమ్మ నదిపై ఆనకట్ట నిర్మించి... కాలువ ద్వారా భవనాశి చెరువు నింపడం, రెండు వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించాలన్నది లక్ష్యం. రూ.27 కోట్ల అంచనాతో ప్రారంభమైన నిర్మాణానికి... ఆ తరువాత అదనంగా మరో రూ.20 కోట్లు మంజూరు చేసినా లక్ష్యం మాత్రం నెరవేరలేదు. ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తికి మరో రూ.40 కోట్లు అవసరమని అంచనా.

**అన్నీ అడ్డంకులే...**

సీపీఐ నాయకుల పోరాట ఫలితంగా భవనాశి జలాశయం మంజూరైంది. అప్పట్లో కేంద్రమంత్రిగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి సహకరించారు. జలయజ్ఞంలో భాగంగా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2008లో శంకుస్థాపన చేయగా... 2009లో పనులు ప్రారంభమయ్యాయి. నాలుగు భాగాలుగా చేపట్టిన పనుల్లో ఆనకట్ట, అలుగు అభివృద్ధి పూర్తి కాగా... భూములకు పరిహారం, కాలువ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. 12.6 కి.మీ. కాలువ తవ్వాల్సి ఉండగా పాతిక శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. కొండరాళ్లను పేల్చాల్సి ఉండగా అనుమతులు రాలేదు. విద్యుత్తు టవర్ల తొలగింపూ కష్టంగా మారింది. మరోవైపు 190 ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఈ విషయమై నీటిపారుదల శాఖ డీఈ శివరాంప్రసాద్ మాట్లాడుతూ... వ్యయం పెరిగినందున గుత్తేదారు పనులు నిలిపేశారని తెలిపారు. పెరిగిన అంచనా వ్యయంతో గత ఏడాది జూన్‌లో ప్రతిపాదనలు పంపామని... అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## నమ్మండి... ఇది శ్రీశైలం వెళ్లే బస్టాండే!

శ్రీశైలం క్షేత్రానికి వెళ్లే భక్తులంతా పెద్ద దోర్నాల కూడలిలో ఉన్న ఈ బస్టాండు మీదుగానే రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి కీలకమైన బస్టాండ్ కనీస వసతులు లేక... చిన్న రేకుల షెడ్‌లో దాతలు సమకూర్చిన సౌకర్యాలపై నడుస్తోంది. బస్సులు వచ్చినప్పుడు దుమ్ము రేగుతోంది. కొత్త జిల్లా పాలకులైనా ఈ బస్టాండ్‌తో పాటు శ్రీశైల ముఖద్వారం అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.
– ఈనాడు, ఒంగోలు; న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

## విభజనకు ఎక్సైజ్ కసరత్తు

**న్యూస్‌టుడే – మార్కాపురం:** మార్కాపురం జిల్లా ఏర్పాటుతో ఉమ్మడి ప్రకాశంలోని ఎక్సైజ్ శాఖ విభజనకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కొత్త జిల్లా పరిధిలో మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కంభం, పొదిలి, కనిగిరి ఎక్సైజ్ స్టేషన్లు చేరనున్నాయి. వీటి కింద మొత్తం 21 మండలాలు... 87 వైన్ షాపులు, ఎనిమిది బార్‌లు ఉన్నాయి. మార్కాపురంలో ప్రత్యేకంగా ఎక్సైజ్ అధికారి కార్యాలయం ఏర్పాటు కానుంది. ఇటు ప్రకాశం జిల్లాలో అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు కొత్తగా చేరడంతో వాటి పరిధిలోని ఎక్సైజ్ స్టేషన్లను ఒంగోలులో చేర్చారు.

## తురిమెళ్లలో విదేశీ విహంగం

దక్షిణ ఐరోపా, ఆసియా, ఉత్తర ఆఫ్రికా ప్రాంతాల్లో ఎక్కువగా కనిపించే బ్లూ రాక్ థ్రష్ పక్షి ఇది. తురిమెళ్ల చెరువు సమీపంలో మంగళవారం కనిపించింది. శీతాకాలంలో దక్షిణ భారతదేశం వైపు ఇవి వస్తుంటాయని బర్డ్ వాచర్ సొసైటీ సభ్యులు తెలిపారు. పర్వతాలు, సముద్రపు కొండలు, క్వారీలు, శిథిల రాళ్ల వద్ద ఎక్కువగా ఉంటుందని వివరించారు.
– న్యూస్‌టుడే, కంభం

# జన గణనకు కసరత్తు

**ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే:** అధికారికంగా జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ముందస్తు చర్యలపై దృష్టి సారించినట్లు కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్‌ఛార్జి ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, సెన్సస్ డైరెక్టర్ నివాస్... అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లాలో జన గణనకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఇప్పటికే చేపట్టిన పైలట్ ప్రాజెక్టుపై ఆరా తీయడంతో పాటు... పూర్తిస్థాయిలో వివరాల సేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన జరిగిన నేపథ్యంలో వాటి సరిహద్దులను నిర్ధారించడంతో పాటు... సంబంధిత మ్యాప్‌ను ఈ నెల 20 నాటికి దిల్లీ పంపించాలని సూచించారు. డీఆర్వో ఓబులేసు, ఆర్డీవోలు లక్ష్మీప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, డీపీవో ఎం.వెంకటేశ్వరరావు, కందుకూరు ఇన్‌ఛార్జి కలెక్టర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు, జిల్లా అధికారులు




(c) eenadu

# ఉదయం ఏకపక్షం.. మధ్యాహ్నం హోరాహోరీ

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం రావినూతల గ్రామంలోని ఆర్ఎస్‌సీఏ స్టేడియంలో నిర్వహిస్తున్న సంక్రాంతి కప్-2026 క్రికెట్ మ్యాచ్‌లు ఉత్కంఠగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం మ్యాచ్ ఏకపక్షం కాగా..మధ్యాహ్నం హోరాహోరీగా జరిగాయి.

### టాస్ గెలిచిన విజయవాడ రైల్వే జట్టు

ఉదయం సౌత్ సెంట్రల్ రైల్వేస్ విజయవాడ- జీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్ చెన్నై జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన రైల్వే విజయవాడ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసింది. ఈ జట్టులో సునీల్ కృష్ణ 42, మోహిత్ 34, వివేక్ 34 పరుగులు చేసి రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన రైల్వేస్ విజయవాడ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 92 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలైంది. ఈ జట్టులో శ్రీకాంత్ మాత్రమే 38 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్స్ విఫలమయ్యారు.

### బెంగళూరు జట్టు 20 ఓవర్లలో 162 పరుగులు

మధ్యాహ్నం లయన్ సీసీ బెంగళూరు- సౌత్ సెంట్రల్ రైల్వేస్ సికింద్రాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన బెంగళూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన రైల్వేస్ సికింద్రాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. జట్టులో ధృవ 41 బంతుల్లో 59 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన

ఎస్.సీ రైల్వేస్ సికింద్రాబాద్- బెంగళూరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్

బెంగళూరు జట్టు 19.4 ఓవర్లలో 152 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఈ జట్టులో శేషాద్రినాయుడు 44 బంతుల్లో 58 పరుగుల చేశాడు. రైల్వేస్ సికింద్రాబాద్ జట్టు బౌలర్ షేక్ అకిబ్ 5 వికెట్లు తీసి బెంగళూరు పరాజయానికి కారణమయ్యాడు.

● **నేటి మ్యాచ్‌ల వివరాలు.. :** నేడు ఉదయం శ్రీ సీసీ చెన్నై- జీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్ చెన్నై జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. మధ్యాహ్నం ఎస్‌కేఎం సీసీ చెన్నై- సౌత్ సెంట్రల్ రైల్వేస్ సికింద్రాబాద్ జట్ల మధ్య మ్యాచ్ ఉంటుందని ఆర్ఎస్‌సీఏ అధ్యక్షులు కారుసాల నాగేశ్వరరావు తెలిపారు.

## శింగరకొండ తెప్పోత్సవానికి ఏర్పాట్లు

అద్దంకి, శింగరకొండ (అద్దంకి),న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ అనంతరం కనుమ పండుగ నాడు 16న నిర్వహించే తెప్పోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి, లక్ష్మీనరసింహ స్వామి, ఉత్తర అద్దంకి బలిజపాలెం లక్ష్మీనరసింహ స్వామి, మాధవ స్వామి దేవాలయాల వద్ద ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈనెల 16వ తేదీ సాయంత్రం శింగరకొండ, అద్దంకిలో తెప్పోత్సవం నిర్వహించనున్నారు. ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను సాయంత్రం ఊరేగింపు అనంతరం తెప్పోత్సవం జరుగుతుంది. ● **మూడు పడవలను ఏకం చేసి..:** భవనాశి చెరువులో తూటుకాడ తొలగించే పనులు పూర్తి చేశారు. మూడు పడవల్ని ఏకం చేసి, ఉత్సవమూర్తులను అందులో ఉంచి గంట పాటు తెప్పోత్సవం చేస్తారు. ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి దేవాలయాల పాలకమండళ్ల బాధ్యులు, అధికారులు, పూజారులు ఈ ఉత్సవంలో పాల్గొననున్నారు. అలాగే ఉత్తర అద్దంకి లక్ష్మీనరసింహస్వామి, మాధవస్వామి దేవాలయాల ఉత్సవమూర్తులను అద్దంకి ఊరచెరువులో తెప్పోత్సవం గావించనున్నారు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడు, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాస్, దేవాలయ ఇన్‌స్పెక్టర్ పి.త్రినేత్రేంద్రకుమార్‌లు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

భవనాశి చెరువులో పిచ్చి మొక్కల తొలగింపు పనులు

మెరైన్ పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు

## సముద్ర తీరంలో అప్రమత్తత

కొత్తపట్నం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ నేపథ్యంలో సముద్ర తీరానికి వచ్చే సందర్శకుల అప్రమత్తంగా ఉండాలని మెరైన్ ఇన్‌స్పెక్టర్ బి.రమేష్‌బాబు సూచించారు. మంగళవారం కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెం సముద్ర తీరంలో ఆయన పర్యటించారు. మెరైన్ సిబ్బందితో మాట్లాడారు. సందర్శకుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. సముద్రంలో లోతులోకి వెళ్లకుండా ఒడ్డున మాత్రమే స్నానం చేసే విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మహిళలు, చిన్నారులు పట్ల కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, యువత ఒంటరిగా లేదా పెద్దలకు తెలియకుండా బీచ్‌కు రాకూడదని సూచించారు. తీరంలో ఎవరైనా మద్యం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పూజల్లో పాల్గొన్న పొన్నూరు జడ్జి రుక్మిణి, కుటుంబ సభ్యులు

## పోలేరమ్మకు న్యాయమూర్తి పూజలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: పొన్నూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గూడూరు రుక్మిణి కుటుంబ సభ్యులతో పాటు చింతపాలెంలోని పోలేరమ్మ అమ్మవారి ఆలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా అత్త వారింటికి వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆమె మామ అరిమేటి మాజీ సర్పంచి వెంకటేశ్వర్లు, భర్త రామకృష్ణ (విజయవాడ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం) తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన తప్పనిసరి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఒంగోలు డివిజన్ అభివృద్ధి అధికారి సీహెచ్ సువార్త స్పష్టం చేశారు. మంగళవారం సంతనూతలపాడులోని సచివాలయం 1, 2లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పేదలకు అందేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కోడి పందేలు నిర్వహించడం నేరమని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం కోడి పందేల నిషేధ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి సమయంలో జిల్లాలో చట్ట విరుద్ధమైన కోడి పందేలను నిరోధించే ప్రయత్నాలను ముమ్మరం చేయాలని సూచించారు. వాటి నియంత్రణకు డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటుతోపాటు, అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, పశు వైద్యాధికారులు పారా శ్రీనివాసరావు, కె.అనిల్, భరత్ పాల్గొన్నారు.

● **కలెక్టర్‌కు ఆత్మీయ సత్కారం : ఆత్రేయపురం, న్యూస్‌టుడే:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామానికి చెందిన ప్రకాశం, మార్కాపురం జిల్లాల కలెక్టర్ పల్లేటి రాజాబాబు మంగళవారం స్వగ్రామం వచ్చిన సందర్భంగా ఆయనను నీటిసంఘ అధ్యక్షుడు జుజ్జవరపు హరిబాబు, గ్రామ తెదేపా అధ్యక్షుడు పవన్‌కుమార్, గూడపాటి కృష్ణ, ఇతర గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజాబాబు గ్రామస్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తనతో చదువుకున్న స్నేహితులను కలుసుకున్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజాబాబు, అధికారులు

## వైభవంగా తిరుమంజన సేవ

చీమకుర్తి న్యూస్‌టుడే: చీమకుర్తి పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయం, హరిహర క్షేత్రం, మండలంలోని అగ్రహారంలో గల ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో మంగళవారం తిరుమంజన సేవ వైభవంగా నిర్వహించారు. అగ్రహారంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి, గ్రానైట్ యజమానుల సంఘం అధ్యక్షుడు శిద్దా సుధీర్‌కుమార్ శ్రుతి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజల్లో పాల్గొన్నారు. వివిధ రకాల పుష్పాలతో ఉత్సవ మూర్తులను ప్రత్యేక అలంకరించారు. ఈ కార్యక్రమాల్లో శిద్దా హైమావతి, వెంకటేశ్వరరావు సూర్యకుమారి, హనుమంతరావు, సూర్యప్రకాశరావు, పాండురంగారావు వెంకటేశ్వర ప్రసాదు, ప్రధాన అర్చకులు కె.రవిరామానుజా చార్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

## హెచ్‌ఎంల బాధ్యతలపై స్పష్టత

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరంలో కొత్తగా ప్రవేశపెట్టిన పాఠశాలల్లో ఎవరు హెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వర్తించాలనే అంశంపై స్పష్టత నిస్తూ మంగళవారం విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఉత్తర్వులిచ్చారు. అప్పర్ ప్రైమరీ పాఠశాల ఉన్నచోట మోడల్ ప్రైమరీ స్కూలు హెచ్‌ఎం పోస్టు ఉన్నప్పటికీ అక్కడ 6, 7, 8 తరగతులు బోధించే సీనియర్ స్కూలు అసిస్టెంట్ హెచ్‌ఎం బాధ్యతలు నిర్వహించాలి. అప్‌గ్రేడెడ్ హైస్కూలు ఉన్నచోట హెచ్‌ఎం పోస్టు మంజూరుకాని పక్షంలో సీనియర్ స్కూలు అసిస్టెంట్ హెచ్‌ఎంగా వ్యవహరిస్తారు. ఉన్నతపాఠశాల ఉన్నచోట మోడల్ ప్రైమరీ స్కూలు హెచ్‌ఎం పోస్టు ఉన్నప్పటికీ హైస్కూలుకు చెందిన గ్రేడ్-2 హెచ్‌ఎం మొత్తం బాధ్యతలు నిర్వహిస్తారు. మోడల్ ప్రైమరీ స్కూలు హెచ్‌ఎంలు ఇతర ఉపాధ్యాయులతో సమానంగా బోధన విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

## గ్యాస్ సిలిండర్లకు రసీదు మించి వసూలు చేస్తే చర్యలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్యాస్ సిలిండర్ల పంపిణీకి సంబంధించి రసీదుకు మించి నగదు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదని సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ హెచ్చరించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. దీపం-2 పథకంపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ సర్వే ఫీడ్ బ్యాక్‌పై సమీక్షించారు. గ్యాస్ డెలివరీ సమయంలో బాయ్స్ ప్రవర్తనలో మార్పు రావాలని సూచించారు. ఎక్కువ నగదు వసూలు చేస్తే సదరు బాయ్స్ విషయంలో ఏజెన్సీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే వారిని తొలగించి, కొత్తవారిని నియమించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్వో పద్మశ్రీ, ఏఎస్వో అంకయ్యతో పాటు; ప్రకాశం, మార్కాపురం జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 7, 8 తేదీల్లో బాలోత్సవం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకాశం బాలోత్సవం, 3వ పిల్లల పండగను ఫిబ్రవరి 7, 8 తేదీల్లో ఒంగోలులోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు బాలోత్సవం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మీనారాయణ, కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో మంగళవారం ఇందుకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. నమోదు ఫారాలను ఆన్‌లైన్ ద్వారా నింపి, ఈ నెల 28లోపు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె.శ్రీనివాసరావు, కిలారి వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్లా, జేవీవీ సీనియర్ నాయకులు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## శింగయ్య చౌదరి సేవలు చిరస్మరణీయం

శింగయ్య చౌదరి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి, సినీ నటుడు రఘుబాబు

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: రావినూతల సొసైటీకి కారుసాల శింగయ్య చౌదరి అందించిన సేవలు చిరస్మరణీయమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిశపాడు మండలం రావినూతల సొసైటీ ఆవరణలో గ్రామంలో ఏర్పాటు చేసిన శింగయ్య చౌదరి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ..రాష్ట్రంలోనే రావినూతల సొసైటీని ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఆయన ఎంతో శ్రమించారని తెలిపారు. కార్యక్రమంలో సినీనటులు రఘుబాబు, సొసైటీ ఛైర్మన్ పూనాటి వెంకట్రావు, టుబాకో యూనియన్ అధ్యక్షుడు శేషయ్య, జిల్లాసహకారశాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ ఎస్.ప్రసన్నకుమారి, కారుసాల నాగేశ్వరరావు, డాక్టర్ హృదయనాథ్, దశరథరామయ్య, కోటేశ్వరరావు, బి.జి.తిలక్, కుటుంబ సభ్యులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## 18 నుంచి ఉపాధిహామీ చట్టం పునరుద్ధరణకు ఉద్యమం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం పునరుద్ధరణకు ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు ఇంటింటా ప్రచార రూపంలో ఉద్యమం చేపట్టనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్‌లో మంగళవారం ఇందుకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ కూలీలకు పని భరోసా, సమాన వేతనం, వలసల తగ్గింపు సాధ్యమైందన్నారు. కొత్త చట్టం ద్వారా కేంద్రం వాటా తగ్గించి, రాష్ట్రాలపై భారం మోపడం కారణంగా ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని విమర్శించారు. ఉపాధి కార్డు, ఆధార్ ఈకేవైసీ పేరుతో కోట్లాది మంది కూలీలను కుదించే ప్రక్రియ చేపట్టినట్లు ఆరోపించారు. ఉపాధిహామీ చట్టం పునరుద్ధరణకు కూలీలు, రైతులు, యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జీవీ.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, కాలం సుబ్బారావు, బి.రఘురామ్ పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరులో నిర్లక్ష్యం తగదు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరులో నిర్లక్ష్యం తగదని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి సూచించారు. స్థానిక జిల్లా విద్యుత్తు కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి నెలాఖరులోపు ఆర్డీఎస్ఎస్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగించే ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సౌర ఫలకాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసే దిశగా అందరూ పనిచేయాలని సూచించారు. అవసరమైన చోట పరివర్తకాలు ఏర్పాటు చేయాలన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద గుర్తించిన ప్రాంతాల్లో భూ సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణ, టీవీఎస్ఎన్.మూర్తి, ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి

## పల్లెల్లో పరిశుభ్రత తప్పనిసరి

కొత్తపట్నం, న్యూస్‌టుడే: స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా అన్ని వీధులు, కాలువలను పరిశుభ్రం చేయడంతోపాటు, పనిచేయని వీధిలైట్లను వెంటనే మరమ్మతులు చేయించాలని డీపీవో వెంకటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం కొత్తపట్నం, కె.పల్లెపాలెం గ్రామాలను ఆయన పరిశీలించారు. కొత్తపట్నం నుంచి సముద్ర తీరానికి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఇంటింటా చెత్త సేకరణ పరిశీలించి, తడి, పొడి చెత్త వేర్వేరుగా వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాల కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)**

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 159, రిటైల్ లైవ్ - 186, చికెన్ విత్ స్కిన్ - 270, చికెన్ స్కిన్‌లెస్- 307

## మున్సిపల్ కార్మికుల నిరసన

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఒంగోలు నగర పాలక సంస్థలో తొలగించిన టి.విజయమ్మను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, సమ్మెకాలపు ఒప్పందాలను అమలు చేయాలని, వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్మికులు చీమకుర్తి పురపాలక సంఘ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. యూనియన్ కార్యదర్శి పాటిబండ్ల పద్మ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలని ఆందోళన

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీలో మూడు నెలల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోవడంతో మంగళవారం పంచాయతీ కార్యాలయంలోనే వారు బైఠాయించి నిరసన తెలిపారు. స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సి ఉందని, ఒక నెల జీతం చెల్లిస్తామని ఇన్‌ఛార్జి కార్యదర్శి సూర్యనారాయణ కార్మికులను కోరారు. దీంతో మూడు రోజులుగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. తీరా జీతాలు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శిని కోరగా నిధులు లేవని చెతులెత్తేశారు. దీంతో కార్మికులు కార్యాలయంలోనే జీతాలు చెల్లించే వరకు బయటకు వెళ్లేది లేదని బైఠాయించారు.

## ఎయిడెడ్ టీచర్లకు గ్రాట్యుటీ విడుదల చేయాలి

ఒంగోలు నగరం: ఉద్యోగ విరమణ చేసిన ఎయిడెడ్ టీచర్లకు గ్రాట్యుటీ విడుదల చేయాలని ఎయిడెడ్ ఉపాధ్యాయ సంఘం టీచర్స్ గిల్డ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రావు, ప్రభాకరరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. డీఏ బకాయిలు, సరండర్ లీవు చెల్లించాలని కోరారు. సంక్రాంతి కానుకగా రెండు విడతల డీఏ, ఐఆర్ ప్రకటించాలన్నారు. ఎయిడెడ్‌లో చదివే విద్యార్థులకు ఇతర విద్యార్థులకు మాదిరిగానే అన్ని ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడిపై వేటు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని యాదవ మున్సిపల్ స్కూలులో పనిచేస్తున్న శ్రీనివాసరావు అనే సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుడు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నందున డీఈవో సీవీ రేణుక సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. అతడిపై అందిన ఫిర్యాదు మేరకు ఒంగోలు ఎంఈవో కిషోర్‌బాబుతో విచారణ జరిపించిన అనంతరం నిజ నిర్ధారణ కావడంతో ఈ చర్యలు తీసుకున్నామని డీఈవో తెలిపారు. అక్కడ ఏకోపాధ్యాయుడిగా పని చేస్తున్నాడని, విధుల్లో కూడా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. 22 మంది విద్యార్థులు పాఠశాలకు వస్తుండగా 32 మందికి హాజరు వేస్తున్నాడని ఆమె తెలిపారు.

## మహిళ మెడలో గొలుసు చోరీ

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మహిళ మెడలో గొలుసు చోరీ జరిగిన ఉదంతంపై ఒంగోలు ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు.. స్థానిక భాగ్యనగర్ 4వ లైనుకు చెందిన సుబ్బరామలక్ష్మి అనే మహిళ తన అక్క కూతురితో కలిసి సోమవారం రాత్రి నడిచి వెళ్తున్న సమయంలో ఆమె ఇంటికి సమీపంలో హెల్మెట్లు ధరించిన ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోనున్న బంగారు గొలుసులను లాక్కున్నారు. ఈ క్రమంలో కొన్ని గొలుసులు కింద పడిపోయాయి. ఒక గొలుసు వారి చేతికి వచ్చింది. సమీపంలో ఉన్న బైకుమీద నిందితులు పారిపోయారు. ఈ ఉదంతంపై బాధితులు మంగళవారం రాత్రి ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గాలిపటం దారం గొంతుకు చుట్టుకుని తీవ్ర గాయాలు

గోపీకి చికిత్స అందిస్తున్న డా.ఆయేషా

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గాలి పటాలకు ఉపయోగించే నైలాన్ దారం గొంతుకు చుట్టుకొని పోస్టుమేన్‌కు తీవ్ర గాయమైన సంఘటన సింగరాయకొండలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబం కథనం మేరకు.. సంక్రాంతి పండగను పురస్కరించుకుని గ్రామంలో గత పది రోజులుగా పిల్లలు, యువత గాలిపటాలు ఎగరేస్తూ సందడి చేస్తున్నారు. స్థానిక డ్రైవర్‌పేట సమీపంలో ఓ వేప చెట్టులో గాలిపటం ఇర్కుపోయింది. దానికి సంబంధించిన నైలాన్ దారం వేలాడుతోంది. ఈ క్రమంలో ఉత్తరాలను బట్వాడా చేసేందుకు పోస్టుమేన్ గోపీ మంగళవారం ద్విచక్ర వాహనంపై అటుగా వెళుతుండగా.. గాలికి దారం ఒక్కసారిగా అతడి గొంతుకు చుట్టుకోవడంతో తీవ్ర గాయమైంది. చికిత్స నిమిత్తం అతడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాపాయం తప్పిందని బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

## ట్రాక్టర్ ఢీకొని రెండేళ్ల చిన్నారి మృతి

టంగుటూరు, న్యూస్‌టుడే: ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిని ట్రాక్టర్ ఢీకొట్టడంతో మృతిచెందిన సంఘటన టంగుటూరు మండలం మర్లపాడు గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన నేలపాటి సౌమ్య(2) అనే చిన్నారి ఇంటి ముందు రోడ్డుపై ఆడుకుంటోంది. ఆ సమయంలో పొలం పనులకు వెళ్లి వస్తున్న ట్రాక్టర్.. ఆమెను ఢీకొట్టడంతో తలకు గాయమైంది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఒంగోలు రిమ్స్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. ట్రాక్టర్ డ్రైవర్ వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు. చిన్నారి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు...

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన యువకుడు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తాలూకా పోలీసుల కథనం మేరకు.. ఒంగోలుకు చెందిన షేక్ ఇమ్రాన్(18) బుల్లెట్ షోరూమ్‌లో పనిచేస్తుంటాడు. ఈ నెల 12న మధ్యాహ్నం తన ఇంటికి భోజనానికి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో బైక్‌పై నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు హుటాహుటిన జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. తాలూకా సీఐ విజయ్‌కృష్ణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారు ఢీకొని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి దుర్మరణం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కారు ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన 16వ నంబరు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. సింగరాయకొండ ఈద్గామిట్టకు చెందిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి **సయ్యద్ సలీంఅబ్దుల్** రెండ్రోజుల కిందట కడప జిల్లా బద్వేల్‌లో బంధువుల ఇంట జరిగిన శుభకార్యానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో కనుమళ్ల రన్వే ప్రాంతంలో బస్సు దిగిన అతడు. . ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా.. నెల్లూరు వైపు వెళుతున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సలీంఅబ్దుల్‌కు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. సమాచారం అందుకున్న హైవే సిబ్బంది అంబులెన్సులో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన కారు చోదకుడు సన్నరెడ్డి వేణుగోపాల్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు.* సింగరాయకొండలో ఆర్టీసీ బస్టాండ్ ఉన్నా.. రాత్రి సమయంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు బైపాస్ మీదుగా వెళ్తున్న కారణంగా ప్రయాణికులు కనుమళ్ల రన్వే వద్ద దిగాల్సి వస్తోందని, ఈ క్రమంలో రోడ్డు దాటుతూ అనేక ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

**స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్**
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్ : 79016 26759 & 99015 74353

**స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 31.01.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏముస్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యాపన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది: 31.01.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు**
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 30.01.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ స్వర్ణాంధ్ర ఎక్స్‌పోర్ట్స్ ప్రొప్రయిటర్: పెట్లూరి జానకీ దేవి.
తేది. 30.11.2025 నాటికి బకాయి మొత్తం: రూ.3,11,37,767/- + తేది.01.12.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామం, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, సర్వే నెం. 259, ప్లాట్ నెంలు. 257, 258,259, 260 నందు 7014.54 చ॥మీ॥లు లేదా 8389.389 చ॥గ॥ల స్థలం మరియు భవనం యావత్తు. హద్దులు: ఉత్తరం: 30.00 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 20.00 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు: 30.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెంలు. 256 & 261.

రిజర్వు ధర: రూ. 1,65,80,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 16,58,000/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 13.01.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



EENADU Classifieds

**BUSINESS SERVICES**
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

**REAL ESTATE**
SBI Colony Kurnoolroad Ongole EASTfacing 364Sq yards site for immediate Sale @RS 90000Sq yard No brokers ✆8328505374

**FLAT FOR SALE**
ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో ఆనంద్ విహార్ వెంచర్స్‌లో ఓపెన్ సైట్‌తో పాటు 3BHK ఇండివిడ్యువల్ హౌస్ కేవలం 60 లక్షలు మాత్రమే. ✆ 6303004748

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటన కర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**PLOT FOR SALE**
ఒంగోలు-గుంటూరు హైవే కొప్పోలు సెంటర్ దగ్గర మావెంచర్‌లో ప్లాట్: 6,25,000/- వెంచర్‌చుట్టూ కాంపౌండ్ వాల్‌కరెంటు సదుపాయం కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్.9959862819

VJA బందర్ హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ప్లాట్స్ & 195గ॥ 2BHK 67L నుండి సేల్. ✆ 95427 56666

అమరావతి రాజధానిలో 12సె. సె. 2 L 24 L కూలింగ్ పోతే 150గ॥, పోకపోతే CRDAనాన్స్‌తో 250 గ॥, 4 LK కమిషన్ ఎ. 32 L. 9490449486.

**TO LET**
**COMMERCIAL**
ఒంగోలు సౌత్‌బైపాస్ రోడ్ అన్నాబత్తిన రిల యన్స్‌మార్ట్+ SBI వున్న) కాంప్లెక్స్‌లో 3rd ఫ్లోర్(10000SFT) గలది బ్యాంక్, జిమ్, రెస్టారెంట్, హోటల్స్, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 98660 73868, 81421 46612.

**JOBS**
ఒంగోలులో రియల్ ఎస్టేట్ అప్రూవల్ వెంచర్‌లో మార్కెటింగ్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్లతోపాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్ 98660 94114.

**HOSPITALITY**
గుజరాత్ బరోడా సిటీలో ఆంధ్ర హోటల్ కొరకు ఆంధ్ర టిఫిన్స్ & మీల్స్ వంట అనుభవం ఉన్న కుక్ కావలెను. ఫోన్: 07069101665

# కందుకూరు

• కందుకూరు • కొండపి

## శివారు.. సమస్యలతో బేజారు!

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

మక్కామసీదు ప్రాంతంలో అసంపూర్తిగా కాలువ నిర్మాణం

కందుకూరు పురపాలక సంఘ పరిధిలోని శివారు కాలనీల ప్రజలు ఏళ్ల తరబడి మౌలిక వసతుల లేమితో సతమతమవుతున్నారు. పాలకులు, అధికారులు మారుతున్నారే తప్ప.. ఆయా కాలనీల్లో సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదు. ఆరో వార్డు పరిధిలోని కొన్ని ప్రాంతాలు పట్టణ మధ్యలో ఉండగా.. మరికొన్ని శివారు ప్రాంతాలుగా ఉన్నాయి. తహసీల్దారు కార్యాలయ సమీపంలోని కోటకట్టవీధిలో ప్రధాన రోడ్డు ధ్వంసమైంది. దీనిపై దాదాపు 11 వేగ నిరోధకాలు ఉన్నాయి. దీంతో అటుగా రాకపోకలు చేసే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాల పక్కన, కబరస్థాన్‌కు వెళ్లే దారిలో కొందరు చెత్త వేస్తుండటం విద్యార్థులకు సమస్యగా మారిందని స్థానికులు చెబుతున్నారు. బీసీ, ఎస్సీ ప్రభుత్వ వసతి గృహాల సమీపంలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేక వాన నీరు మొత్తం వసతి గృహ సముదాయంలో నిలుస్తోంది. దీంతో చుట్టు పక్కల ఇళ్లలోకి ఊట వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వార్డు: 6
కాలనీలు:
కోటకట్టవీధి, మక్కామసీదు, సుందరయ్యనగర్, లుంబినీవనం, మురుగులనగర్.
నివాసాలు: 600
జనాభా: 2వేలకు పైగా

◗ మక్కామసీదు ప్రాంతంలో అంతర్గత రోడ్డు నిర్మాణానికి టెండరు పిలిచినా.. పనులు మొదలు కాలేదు. దీంతో మట్టి రోడ్డే దిక్కయ్యింది. అలాగే నాలుగు నెలల క్రితం ప్రారంభించిన మురుగు కాలువ నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచాయి. కాలువపై స్లాబు వేయాల్సి ఉన్నా.. కేవలం నాప రాళ్లు పరిచి వదిలేశారు. మక్కామసీదు ప్రాంతం నుంచి ఓవీ రోడ్డుకు వెళ్లే అప్రోచ్ మార్గం ఇబ్బందికరంగా తయారైంది.

◗ ఇక శివారు కాలనీలైన సుందరయ్య నగర్, లుంబినీవనం, మురుగులనగర్ ప్రాంతాల్లో రోడ్లు, కాలువల్లేవు. ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రధాన వీధిలో విక్కిరాల పేట రోడ్డుకు పడమర వైపు కాలువ లేక నీటి పారుదల సక్రమంగా ఉండటం లేదు. వర్షాకాలంలో వెనక్కి తన్ని కాలనీల్లో ఇళ్ల మధ్య నీరు నిలుస్తోంది. దీంతో భారీ వర్షాల సమయంలో ఈ ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాల్సి వస్తోంది. ఆయా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## రసవత్తరంగా క్రికెట్ పోటీలు

గుడ్లూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా గుడ్లూరు ఎంఎస్ఆర్ కళాశాలలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. మొత్తం 32 జట్లు పాల్గొంటున్న ఈ పోటీల్లో మంగళవారం ఉదయం గుడ్లూరు-గుండ్లపాలెం జట్లు తలపడగా.. గుడ్లూరు విజయం సాధించింది. సాయంత్రం జరిగిన పోటీల్లో కొత్తపేట, చెంచిరెడ్డిపాలెం జట్లు గెలుపొందాయి.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624
కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జరుగుమల్లి, మర్రిపూడి, వలేటివారిపాలెం, గుడ్లూరు, లింగసముద్రం, కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే

?: బిట్రగుంటలో పగటి పూట కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయి. –కిషోర్, స్థానికుడు
✓: ఆన్ ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. –షఫీ, పంచాయతీ కార్యదర్శి

?: మండలంలోని శామీరపాలెం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ఎదురు బజారులో వీధి దీపం వెలగడం లేదు. –వెంకటేశ్వర్లు, స్థానికుడు
✓: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. – స్టాన్లీపాల్, పంచాయతీ కార్యదర్శి

?: గుడ్లూరు కళాశాల కాలనీ నుంచి మిట్టపాలేనికి వచ్చే మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. –గంగమ్మ, గృహిణి
✓: పరిశీలించి వెలిగించేందుకు చర్యలు తీసుకుంటాం. –నరేశ్, పంచాయతీ కార్యదర్శి

?: లింగసముద్రంలో కుక్కల బెడద అధికంగా ఉంది. తొలగింపునకు చర్యలు చేపట్టాలి. – మాల్యాద్రి, స్థానికుడు
✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం. –మాధవరావు, పంచాయతీ కార్యదర్శి

?: మోపాడు ప్రధాన వీధిలో దీపాలు వెలగడం లేదు. మరమ్మతులు చేయించగలరు. –కొండయ్య, మోపాడు
✓: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. –సుధాకర్, పంచాయతీ కార్యదర్శి

?: వేమవరం నుంచి గార్లపేటకు వెళ్లే దారిలో చిల్లచెట్లు పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. –గోవర్ధన్, స్థానికుడు
✓: అటవీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం. –నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి

?: కూచిపూడి బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి పూట చీకట్లో రాకపోకలు సాగించాల్సి వస్తోంది. –రమణయ్య, స్థానికుడు
✓: రెండ్రోజుల్లో మరమ్మతులు చేయిస్తాం. –రాజకుమార్, పంచాయతీ కార్యదర్శి

## సురక్షిత జలం.. అందని ఫలం!

లింగసముద్రం, న్యూస్‌టుడే

మనిషి ఆరోగ్యంలో తాగునీరు అత్యంత కీలకమైంది. ఈ నేపథ్యంలో ప్రజలకు సురక్షిత జలం అందించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. అయితే క్షేత్ర స్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో లక్ష్యం నీరుగారుతోంది. గ్రామాల్లో ఉన్న ట్యాంకులను 15 రోజులకోసారి క్లోరినేషన్ చేయాలన్న నిబంధన ఉన్నా.. ఎక్కడా అమలు కావడం లేదు.

### 30 ట్యాంకుల ద్వారా..

మండలంలోని 16 పంచాయతీల పరిధిలోని 21 గ్రామాల్లో 30 ట్యాంకులు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 40 వేల మందికి తాగు నీరు అందిస్తున్నారు. అయితే అవి కలుషితమవడంతో ప్రజలు వినియోగించేందుకు ఇష్టం పడటం లేదు. తద్వారా గొంతు తడుపుకొనేందుకు నానా అవస్థలు పడుతున్నారు.

ఆర్ఆర్‌పాలెంలో శుభ్రం చేయని ట్యాంకు

### ఏళ్ల తరబడి..

ట్యాంక్‌ను నెలలో రెండు పర్యాయాలు శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలన్నది నిబంధన.. కానీ.. ఎక్కడా అమలు కావడం లేదు. వాటి శుభ్రతకు పంచాయతీల నుంచి నిధులు వెచ్చించాల్సి ఉంది. అన్నెబోయిన పల్లి, అంగిరేకులపాడు, ముత్యాలపాడు, యర్రారెడ్డిపాలెం, ఆర్ఆర్‌పాలెం తదితర గ్రామాల్లో ఏళ్ల తరబడి శుభ్రం చేయడం లేదు. దీంతో కలుషిత నీటినే ప్రజలు వినియోగిస్తుండటంతో తరచూ వ్యాధుల బారిన పడుతున్నారు.

### మరమ్మతులకు గురైన పైపులు..

ప్రధాన తాగునీటి పథకాల నుంచి ట్యాంకులకు నీరు సరఫరా చేసే పైపులు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. అక్కడక్కడ పడిన లీకులకు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో అవి పెద్దవై.. నీరు కలుషితమవడానికి కారణమవుతున్నాయి.

### రూ.లక్షలు వెచ్చించి..

ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ప్రభుత్వం రూ.లక్షలు ఖర్చు చేస్తోంది. అయినా సురక్షిత నీరు దొరకడం కష్టంగా మారింది. దీంతో చేసేది లేక ప్రైవేటు కేంద్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రతి కుటుంబం నెలకు రూ.300 చొప్పున ఏడాదికి రూ.1500 ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి స్వచ్ఛమైన నీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి.. 24 గంటలు పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గంలో రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం చెరువుల మరమ్మతులకు రూ.9కోట్లు, పురపాలక సంఘానికి మరో రూ.5కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. రాళ్లపాడు జలాశయంపై తారు రోడ్డు నిర్మాణం, ఇతర పనుల కోసం రూ.1.06 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా 55 మందికి మంజూరైన రూ.59 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సమావేశంలో నాయకులు దామా మల్లేశ్వరరావు, కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహం, చదలవాడ కొండయ్య, రఫీ, రూబి, రమణయ్య పాల్గొన్నారు.

లబ్ధిదారుకు ముఖ్యమంత్రి సహాయ నిధి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

## నిర్మించారు.. నిర్లక్ష్యంగా వదిలేశారు!

ప్రజాధనంతో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారాయి. మండలంలోని కొండముడుసుపాలెం గ్రామంలో పాలవెల్లువ మహిళా డెయిరీ సహకార సంఘం పేరుతో గత ప్రభుత్వంలో నిర్మించిన భవనాలు.. చిల్ల చెట్లు, పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. ఒక్కోదానికి రూ.17.50 లక్షలకు పైగా ఖర్చు చేశారు. -న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

## ప్రభుత్వం చేసే మంచిని తెలియజేయండి

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఐటీని అభివృద్ధి చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం కొండపి గురుకుల పాఠశాల సమీపంలో నియోజకవర్గ స్థాయి మీట్, గ్రీట్ విత్ లీడర్స్ కార్యక్రమం నిర్వహించారు. తెదేపా కొండపి మండల అధ్యక్షుడు పసుపులేటి తరాయుడు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి బాల వీరాంజనేయస్వామి, తెదేపా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు. ముందుగా ఆయా మండలాల్లో నెలకొన్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వామి మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. ఐటీని అభివృద్ధి చేసిన తీరులోనే అమరావతిని కూడా చేసేందుకు ముఖ్యమంత్రి శాయశక్తులా కృషి చేస్తున్నారన్నారు. ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేసే మంచిని నలుగురికి తెలియజేసి, 2029లో కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చేలా సమిష్టిగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. దామచర్ల సత్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల అభివృద్ధికి రూ.30 కోట్లు, ర.భ. పంచాయతీ రహదారులకు రూ.50 కోట్లు మంజూరయ్యాయన్నారు. 2026 చివరికి రామాయపట్నం పోర్టు పనులు పూర్తిచేస్తామని చెప్పారు. తెదేపా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్యచౌదరి, కర్ణ తిరుపతమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉగ్ర.. చిత్రంలో మంత్రి స్వామి తదితరులు

## అథ్లెటిక్స్‌లో ఉపాధ్యాయిని ప్రతిభ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆలిండియా మాస్టర్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన అథ్లెటిక్స్‌లో 55 ఏళ్ల వయసు విభాగంలో పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని కాకాని విజయకుమారి ప్రతిభ చూపారు. లాంగ్ జంప్, డిస్క్‌త్రో ప్రథమ, 100మీ పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజాబాబు.. ఆమెను అభినందించారు. ఏప్రిల్‌లో థాయ్‌లాండ్‌లో జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొననున్నట్లు విజయకుమారి తెలిపారు.

## వాలింది.. కూలిందంటే..!

సింగరాయకొండ గోపాల్‌నగర్‌లో మురుగు కాలువలో ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారడంతో పాటు కూలేందుకు సిద్ధంగా ఉంది. రెండు నెలలుగా ఈ పరిస్థితి ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. సోమవారం అర్ధరాత్రి ఓ భారీ వాహనం తగలడంతో విద్యుత్తు తీగలు ఒకదానికొకటి రాసుకుని మంటలు చెలరేగి సరఫరా నిలిచిపోయింది. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురై నివాసాల్లో నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రాంతంలో రామాలయం, ప్రాథమిక పాఠశాల ఉండటంతో నిత్యం చిన్నారులు, మహిళలు, బాటసారులు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి వెంబడి ప్రమాద సూచిక బోర్డులు, వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని మంత్రి బాలవీరాంజనేయస్వామి.. ర.భ.శాఖ అధికారులను ఆదేశించినా ఫలితం లేదని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. – న్యూస్‌టుడే, సింగరాయకొండ గ్రామీణం

## కదలని మురుగు.. పారిశుద్ధ్యం కనుమరుగు!

మండలంలోని కె.బిట్రగుంట గ్రామంలో నెలల తరబడి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో అవి వ్యర్థాలతో నిండిపోయాయి. దీంతో మురుగు కదలని పరిస్థితి నెలకొంది. మరో వైపు కొంత కాలంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టక పోవడంతో చెత్తాచెదారంతో రహదారులు అపరిశుభ్రంగా మారాయి. ప్రధాన మార్గంలో సమస్య తీవ్రంగా ఉంది. దుర్వాసన, దోమల బెడద అధికంగా ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలను బాగుచేయాలని పలుమార్లు అధికారులను కోరినా. . వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి షఫీ మాట్లాడుతూ కాలువల్లో పూడిక తీయించి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. –జరుగుమల్లి న్యూస్‌టుడే

## జీవజలం నేలపాలు!

చుండి-చెర్లోపాలెం తాగునీటి పథకానికి చెందిన వాల్వు నుంచి తాగునీరు వృథాగా పోతోంది. వాల్వుకు పైపు ఏర్పాటు చేయడంతో నేలపాలవుతోంది. దీంతో ఎగువనున్న గ్రామాలకు సరిగా తాగు నీరు సరఫరా కావడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వృథాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, లింగసముద్రం

## తారు పోయింది.. కంకర తేలింది!

మండలంలోని కేపీఎన్ రహదారి నుంచి నలదలపూరు వరకు సుమారు కిలోమీటరు మేర తారు లేచిపోవడంతో కంకర బయట పడింది. పలుచోట్ల గుంతలు ఏర్పడటంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రస్తుతం అధ్వానంగా మారింది. ఈ విషయమై పీఆర్ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ మరమ్మతుల నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామని చెప్పారు. -న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

## వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి కృషి

టంగుటూరు, న్యూస్‌టుడే: వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం సచివాలయం ఆవరణలో వృద్ధులు, దివ్యాంగులకు సీనియర్ సిటిజన్, యూడీఐడీ, పీఎంజేఏవై కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి తలపనేని రవి కుమార్, పాతూరి వెంకటేశ్వర్లు, దామచర్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరమ్మ వేడుకలకు ఆహ్వానం

టంగుటూరు, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన వల్లూరమ్మ ఆలయంలో సంక్రాంతి రోజు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరుతూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొజ్జా శ్రీనివాసరావు, ఈవో బి.రమేష్ ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం తూర్పు నాయుడుపాలెంలోని మంత్రి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

స్వామి వివేకానంద విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంత్రి బాలవీరాంజనేయస్వామి, దామచర్ల సత్య

## 'జగన్ పాలనలో రాష్ట్రం దివాలా'

టంగుటూరు, న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్ అయిదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. టంగుటూరులో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మూడు సీసీ రోడ్లు, స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఓ వైపు జగన్ చేసిన అప్పులు తీరుస్తూ మరోవైపు ప్రజా సంక్షేమం, అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గానికి సాగర్, వెలిగొండ జలాలను అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సర్పంచి మద్దిరాల మమత, తెదేపా మండల అధ్యక్షుడు చదలవాడ చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, బెల్లం జయంత్‌బాబు, కామని విజయకుమార్, మక్కెన హరిబాబు, తోకల బాబు, స్వాములు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నియమాలు తెలుసుకోండి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు భద్రత నియమాలపై యువత అవగాహన కలిగి ఉండాలని ఆర్టీవో టి.వి.నాగలక్ష్మి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలో ద్విచక్ర వాహనాలపై ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. ఎంవీఐ అనిల్‌కుమార్ మాట్లాడుతూ కందుకూరు ప్రాంతంలో గత నాలుగు నెలల్లో 30 రోడ్డు ప్రమాదాలు జరగ్గా.. అధిక శాతం ద్విచక్ర వాహనదారులే బాధితులని చెప్పారు. కార్యక్రమంలో రవాణా శాఖ ఏవో శివప్రసాద్, ఏఎస్సై కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న ఆర్టీవో నాగలక్ష్మి, ఎంవీఐ అనిల్‌కుమార్

గ్రామస్థులతో చర్చిస్తున్న ఎన్ఆర్ఐ రాములు

## బాస్కెట్‌బాల్ కోర్టు ఏర్పాటుకు సాయం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో రూ.5 లక్షలతో బాస్కెట్‌బాల్ కోర్టు ఏర్పాటుకు జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఉండవల్లి రాములు ముందుకొచ్చారు. ఈ మేరకు పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. పేద రైతు కుటుంబంలో పుట్టిన తాను అమెరికాలో స్థిరపడినట్లు రాములు చెప్పారు. సంక్రాంతికి స్వగ్రామానికి వచ్చినట్లు తెలిపారు. గ్రామంలో రూ.15 లక్షలతో రహదారి విస్తరణ పనులు చేయిస్తున్నట్లు వివరించారు.

## మిరపలో దోమల నివారణపై అవగాహన

జరుగుమల్లి, న్యూస్‌టుడే: మండలంలోని వర్ధినేనివారిపాలెం, రెడ్డిపాలెం గ్రామాల్లో మండల ఏవో కాశీవిశ్వనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాలు నిర్వహించారు. మిరపలో దోమ నివారణ చర్యలను రైతులకు వివరించారు. విధిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వినోద్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో కాశీవిశ్వనాథ్

## సందడిగా సంక్రాంతి సంబరాలు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని చుండి అంగన్‌వాడీ కేంద్రం-2లో ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సునీత ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండగ ప్రాధాన్యం, తెలుగు సంప్రదాయాలను సీడీపీవో ఉషారాణి వివరించారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

◗ మర్రిపూడి: స్థానిక పడమర బజారు అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందమైన ముగ్గులు వేయడంతో పాటు బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. పండగ విశిష్టత వివరించి.. భోగి మంట వేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త హైమావతి, సుదేష్ణ, కామేశ్వరి, గ్రేసమ్మ, వెంకట నరసమ్మ, ప్రభావతి పాల్గొన్నారు.

మర్రిపూడిలో ముగ్గు వద్ద చిన్నారులు

## వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు

గుడ్లూరు, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా మంగళవారం గుడ్లూరు మిట్టపాలెం రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని పుష్పాలతో ప్రత్యేక అలంకరించారు. మహిళా భక్తులు విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. గోదాదేవి పాశురాలు పఠించారు.

విష్ణు సహస్రనామ పారాయణం చేస్తున్న భక్తులు

## కోడి పందేల శిబిరంపై దాడి

ఉలవపాడు, న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణాపురం గ్రామం సమీపంలో కోడి పందేల శిబిరంపై పోలీసులు మంగళవారం దాడి చేశారు. ఈ సందర్భంగా ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని, మూడు కోళ్లు, రూ.5470 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సుబ్బారావు తెలిపారు.

◗ **పత్తిపాటివారిపాలెంలో బరి ధ్వంసం:** కందుకూరు గ్రామీణం: మండలంలోని పలుకూరు పంచాయతీ పరిధి పత్తిపాటివారిపాలెం గ్రామ శివారులో సంక్రాంతికి కోడి పందేలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన బరిని గ్రామీణ ఎస్సై బాలమహేంద్రనాయక్ సమక్షంలో ధ్వంసం చేశారు. జేసీబీతో రాళ్లు, కంచె తొలగించి, ట్రాక్టర్‌తో దున్నించారు. ఎక్కడైనా కోడి పందెం నిర్వహిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్రోన్‌తో నిరంతరం నిఘా ఉంటుందని పేర్కొన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో అయిదుగురికి గాయాలు

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పోట్లూరులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాల మేరకు.. గుడ్లూరుకు చెందిన రామచంద్రారెడ్డి తన భార్య లక్ష్మీతో కలిసి ద్విచక్ర వాహనంపై మంగళవారం ఉలవపాడు వెళుతున్నారు. పోట్లూరు పెట్రోలు బంకు వద్దకు రాగానే.. వలేటివారిపాలెం మండలం కూనిపాలేనికి చెందిన పార్థు, సంతోష్‌లు ద్విచక్ర వాహనంపై వస్తూ ఎదురుగా వచ్చి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నలుగురికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వేర్వేరు ఆసుపత్రులకు తరలించారు.

◗ **ఆగి ఉన్న లారీని ఢీకొని కూలీకి..: టంగుటూరు:** ఆగి ఉన్న లారీని ఢీకొట్టి కూలీకి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన టంగుటూరులో 16వ జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం కండ్రిగ గ్రామానికి చెందిన దేవరపల్లి ఏసురత్నం.. పచ్చాకు పనుల నిమిత్తం కావలి వెళ్లాడు. సంక్రాంతికి ద్విచక్ర వాహనంపై సొంతూరుకు వెళుతూ.. మార్గం మధ్యలో టంగుటూరు వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఏసురత్నం తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు హైవే అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

(c) eenadu

# అద్దంకి

•అద్దంకి • దర్శి

## బాధితులకు అండగా ఉంటాం

ముప్పవరంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి

(ముప్పవరం) జె.పంగులూరు, న్యూస్‌టుడే: పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ముప్పవరం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గంలోని అయిదు మండలాలకు చెందిన 91 మందికి రూ.59లక్షల 52 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నియోజకవర్గంలో 2199 మందికి సుమారు రూ. 21 కోట్ల మేర సాయం అందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు రావూరి రమేష్, చింతల సహదేవుడు, ఏడుకొండలు, కె.వి.సుబ్బారావు, ఓబుల్ రెడ్డి , జగన్మోహనరావు, బ్రహ్మానందస్వామి, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## ఉపకరణాల పంపిణీకి దివ్యాంగుల పేర్లు నమోదు

అద్దంకి, న్యూస్‌టుడే: మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో దివ్యాంగులకు ఉపకరణాలు అందించే వేదిక ఏర్పాటైనట్లు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త తెలిపారు. అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం వద్ద నియోజకవర్గ స్థాయి ఉపకరణాల పంపిణీ కోసం దివ్యాంగుల పేర్ల నమోదుకు ప్రత్యేక శిబిరం మంగళవారం నిర్వహించారు. ఇప్పటికే మార్టూరు, రేపల్లె పురపాలక సంఘాల్లో నమోదు చేసినట్లు ఏడీ తెలిపారు. 80 శాతం వికలాంగత్వంతో బాధపడుతున్న వారికి సిబ్బంది వాహనం నడపగలిగే వారికి బ్యాటరీ సైకిల్ అందిస్తామన్నారు. వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న వారికి ఉపకరించే అన్నిరకాల ఉపకరణాలను అందిస్తామన్నారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఎంపీడీవో బి.వరదరాజు, ఉప ఎంపీడీవో సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా సంక్రాంతి సంబరాలు

దర్శి: విజేతగా నిలిచిన క్రికెట్ జట్టుకు రూ.1.2 లక్షల చెక్కు అందజేస్తున్న గొట్టిపాటి లక్ష్మి తదితరులు

దర్శి, న్యూస్‌టుడే: గ్రామీణ యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయటానికి క్రీడలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెదేపా నియోజకవర్గ బాధ్యులు గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన గొట్టిపాటి - నారపుశెట్టి మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు మంగళవారం డా.లక్ష్మి, డా.లలిత్ సాగర్ మాజీ ఎమ్మెల్యే పాపారావు కలిసి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి అంజి పాండర్స్ జట్టుకు గొట్టిపాటి లక్ష్మి సాయంతో రూ.1.2 లక్షల నగదు, ద్వితీయ స్థానంలో నిలిచిన దర్శి గజేష్ జట్టుకు మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య సహకారంతో రూ.70 వేలు, తృతీయ బహుమతిగా డీ7 జట్టుకు ఏఎంసీ ఛైర్మన్ నాగవేణి సుబ్బారావు సహకారంతో రూ.50 వేలు, నాల్గవ బహుమతిగా రూ.30 వేల నగదును డీసీపీ జట్టుకు డీసీ ఛైర్మన్ కంచుమాటి శ్రీనివాసరావు సాయంతో చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్, సీఐ రామారావు, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, దర్శి, ముండ్లమూరు ఎస్సైలు మురళి, మల్లికార్జునరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ● ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ, ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ● కురిచేడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14న బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మండల స్థాయి ముగ్గుల పోటీలను వస్త్ర దుకాణాల బజార్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. విజేతలకు విలువైన బహుమతులతోపాటు పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకం అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ● సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కురిచేడు యువకుల ఆధ్వర్యంలో వైజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. విజేతలకు రూ.30వేలు, 20వేలు, 10వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో మొత్తం 32 జట్లు పాల్గొంటున్నాయి. మంగళవారం కురిచేడు, కాటంవారిపల్లి గ్రామాల జట్ల మధ్య జరిగిన పోటీలో కాటంవారిపల్లె జట్టు విజేతగా నిలిచింది. ఈ నెల 18వ తేదీన ఫైనల్ పోటీ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ● తాళ్లూరు: బొద్దికూరపాడులో బోగి పండుగ పురస్కరించుకొని రామాలయం వద్ద సరస్వతి గ్రంథాలయం, బీడీఎల్ గ్రంథాలయం ఆధ్వర్యంలో బాలికలకు ముగ్గులు, స్కిప్పింగ్, మ్యూజికల్ ఛైర్ పోటీలను నిర్వహించారు. ● తూర్పుగంగవరంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద బుధవారం పదమటి బజారు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, లెమన్ స్పూన్ పోటీలు నిర్వహిస్తున్నారు. ● దొనకొండ: దొనకొండలోని నాలుగు రోడ్ల సమీపంలో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయం వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా స్థాయి ముగ్గుల పోటీలను ఈనెల 15వ తేదీ సాయంత్రం జరుగుతాయని ఆలయ ధర్మకర్త బాలిరెడ్డి చెప్పారు. విజేతలకు ఆరు బహుమతులు అందిస్తామని, పాల్గొన్న ప్రతి ఒక్కరికి బీరలు ఇస్తామని అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ● జె.పంగులూరు: తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎంపీడీవో కె.స్వరూపరాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు అందంగా ముగ్గులు వేశారు. కుర్చీలాట, తాడుఆట, వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. డిప్యూటీ ఎంపీడీవోలు కె.సుమంత్, పి.శ్రీనివాసరెడ్డి, ఏపీఓ సంతోషం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దర్శిలో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

## ధర ఆశాజనకం.. రైతుకు లాభదాయకం

● పెరుగుతున్న సుబాబుల్ సాగు విస్తీర్ణం

న్యూస్‌టుడే, అద్దంకి, తాళ్లూరు:

సుబాబుల్ కర్రకు డిమాండ్ పెరిగింది. ప్రభుత్వ మద్దతు ధర టన్ను రూ.5,500 లుగా ప్రకటించింది. అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లోనే సుబాబుల్ పంట సాగు చేస్తున్నారు. అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె.పంగులూరు, కొరిశపాడు, తాళ్లూరు, ముండ్లమూరు, దర్శి మండలాల్లో ప్రస్తుతం సుమారు 56,000 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

### నాలుగేళ్ల క్రితం డిమాండే లేదు

నాలుగు సంవత్సరాల క్రితం సుబాబుల్ కర్రకు డిమాండ్ లేదు. ప్రకాశం జిల్లా అద్దంకి, సంతమాగులూరు, దర్శి వ్యవసాయ మార్కెట్‌యార్డుల పరిధిలో సుమారు 80 వేల ఎకరాల్లో సుబాబుల్ చెట్లు పెంచారు. ఏళ్లతరబడి పెంచిన చెట్లు ఉచితంగా తొలగించుకొమ్మన్నా ఎవరూ ముందుకు రాలేదు. కాగిత పరిశ్రమకు సుబాబుల్ కర్ర అవసరం పెరిగిన నేపథ్యంలో మార్కెట్‌లో సుబాబుల్ కర్రకు డిమాండ్ పెరిగింది. దీన్ని ఆసరాగా చేసుకుని ఎప్పుడూ లేని విధంగా ఈసారి సుబాబుల్ పంటకు ఎరువులు అందించడం విశేషం.

గోవాడ వద్ద సుబాబుల్ తోటలు

### మూడేళ్లకు 30 టన్నులు..

సుబాబుల్ మొక్కలు సాగు చేసిన రైతులు మూడు సంవత్సరాల పాటు చెట్లను కాపాడ కోగలిగితే ఎకరాకు సరాసరిన 30 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. కేవలం నీరు అందించగలిగితే చాలు...మొక్కలు ఏపుగా పెరిగి సైజులు తయారవుతాయి. మద్దతు ధర రూ.5,500లుగా నిర్ణయించిన కారణంగా 30 టన్నులకు కలిపి రూ.1.65 లక్షల వరకు రాబడి ఉంటుంది. మూడేళ్ల ఖర్చులు కలిపి సుమారు రూ.30వేల వరకు ఉంటుంది. ఎటాచ్చీ ఎకరాకు గరిష్ఠంగా రూ.1.35 లక్షల ఆదాయం సమకూరుతుండటంతో ఈ పంట పట్ల రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.

### కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే చాలు

జిల్లాలో సుబాబుల్ సాగు అధికంగా ఉంది. ఒక్కసారి మొక్కలు నాటితే చాలు... కొద్దిపాటి జాగ్రత్తలతో పంట చేతికొస్తుంది. రైతులకు అన్ని విధాలుగా మార్కెట్ కమిటీల ద్వారా సహకారం అందిస్తాం.

– సూర్యప్రకాష్‌రెడ్డి, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ

## గోదా కళ్యాణం

నేడు

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని కొండాయపాలెం గ్రామంలోని శ్రీసీతా లక్ష్మణ, హనుమత్ సమేత కోదండరామస్వామి ఆలయంలో నేడు అంగరంగ వైభవంగా గోదా కల్యాణం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కె.మారుతి నరేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో వైభవంగా ధనుర్మాస పూజలు, విశేష సహస్రనామ అర్చనలు నిర్వహిస్తూ భోగి పండుగ పర్వదినాన గోదా సమేత రంగనాథస్వామి కల్యాణం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త కశ్యప అంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పాఠశాల వజ్రోత్సవాలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ముప్పవరం పాటిబండ్ల శ్రీమన్నారాయణ చౌదరి కమిటీ ఉన్నత పాఠశాలలో బుధవారం వజ్రోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు దూళిపాళ్ల వీర నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1965 నుంచి చదువుకున్న పూర్వ విద్యార్థులు, గురువులు హాజరవుతారని తెలిపారు.

## ఆలయ ప్రాకార నిర్మాణానికి విరాళం

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం ప్రాకార మండపాలు, గాలిగోపురం నిర్మాణానికి దాతలు విరాళం అందించారు. ఒంగోలుకు చెందిన కాపుసాల పున్నమ్మ కుమారుడు- కోడలు రామారావు-సుజాత రూ. 1,00,016ల విరాళం అందించారు. ఆమేరకు సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడుకి చెక్కును అందించారు. అనంతరం కుటుంబీకులకు దేవాలయంలో స్వామి వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

పాలకమండలి అధ్యక్షుకి విరాళం అందిస్తున్న దాత కుటుంబీకులు

## వానరాల బెడద తీరింది

ఈనాడు కథనానికి స్పందన

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని తూర్పుగంగవరం గ్రామంలో వానరాల బెడద తీవ్రంగా ఉన్నాయి. గ్రామంలో చాలా మంది ప్రజలను కరిచి గాయపరచటంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో 'ఈనాడు'లో ప్రచురించిన 'గంగవరంలో కిష్కింధకాండ' శీర్షిక కథనం ప్రచురితమైంది. దీంతో డీఎఫ్ఓ ఎం.వెంకటేశ్వర్లు తక్షణం స్పందించి గ్రామంలోకి వచ్చిన కోతులను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదలివేశారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704, దర్శి: 9848 671678 మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. మీసమస్యలను వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

దొనకొండ, న్యూస్‌టుడే:

?: మండలంలోని చందవరం-1 చెరువు నుంచి సరఫరా జరిగే సాగర్ నీరు బురద చేయడం వల్ల పోవటంతో కలుషితంగా నీరు వస్తుంది. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలి.

– వెంకటేశ్వర్లు, దొనకొండ

✓: పిల్లర్ బెడ్ల మరమ్మతులు చేసి పది రోజుల్లో శుద్ధి చేసిన నీరు సరఫరా చేస్తాం.

– కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

## ధనుర్మాస వేడుకలు

తాళ్లూరు: మండలంలోని గ్రామాల్లో ధనుర్మాస ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. తాళ్లూరులోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, బొద్దికూరపాడులోని శ్రీదేవి, భూదేవి సమేత మాధవస్వామి, తూర్పుగంగవరంలోని కోదండ రామాలయం ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. భక్తులందరూ మొక్కులు తీర్చుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఆయా ఆలయాల్లో బుధవారం గోదాదేవి కల్యాణ మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## జాతీయస్థాయి శిక్షణకు దొనకొండ ప్రధానోపాధ్యాయుడు

దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండ జాతీయస్థాయిలో జరిగే కాన్ఫరెన్స్‌కు రాష్ట్రం తరపున ఎంపికైన దొనకొండ జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు ను డీఈవో రేణుక ఒంగోలులోని విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం అభినందించారు. జిల్లాలో అన్ని పాఠశాలల్లో జరిగే కార్యక్రమాలు, బోధన అంశాలపై వీడియో తీసి దిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారికి పంపించగా వాళ్లు ఆయన్ని ఎంపిక చేశారు. ప్రధానోపాధ్యాయుని దిల్లీకి పిలిపించి ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు శిక్షణ ఇస్తారని చెప్పారు. ఈ ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

రామాంజనేయులును అభినందిస్తున్న డీఈవో రేణుక

## ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడి మృతి

తాళ్లూరు, న్యూస్‌టుడే: ఇద్దరు యువకుల ద్విచక్ర వాహనాలు అతివేగంగా నడుపుతూ ఓ వ్యక్తిని ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం తాళ్లూరు శివారున పెట్రోలు బంకు సమీపాన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం తాళ్లూరుకు చెందిన ఇద్దరు యువకులు అతి వేగంగా ఒకరికొకరుగా పోటీగా ద్విచక్ర వాహనాలను నడుపుతూ వెల్లంపల్లి రోడ్డు వైపు వెళుతున్నారు. నడచి వెళుతున్న ఎస్సీ కాలనీకి చెందిన మందా చిన్నయ్య (65) ఓ యువకుడి ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో చిన్నయ్యకు తీవ్ర గాయాలు కావడంతో తాళ్లూరులో ప్రాథమిక చికిత్సలు చేయించిన తదుపరి మెరుగైన వైద్య చికిత్స కోసం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలిస్తుండగా మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

### ఎలుకల మందు తిని యువకుడు..

అద్దంకి, న్యూస్‌టుడే: ప్రేమించిన యువతి వివాహం నిరాకరించినందుకు మనస్తాపానికి గురైన యువకుడు ఎలుకల మందు తిని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. ఈ సంఘటన అద్దంకి పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు బత్తులవారిపాలెంకు చెందిన క్రాంతి(19) ఆటో నడుపుతున్నాడు. నాలుగు సంవత్సరాలుగా పట్టణానికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు. యువతి మైనరు కావటంతో రెండు కుటుంబాల వారు వీరి పెళ్లికి నిరాకరించారు. దీనికి మనస్తాపానికి గురైన యువకుడు ఈనెల 11వ తేదీ సాయంత్రం ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు గమనించి ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ 12వ తేదీ సాయంత్రం ఆసుపత్రిలోనే మరణించాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు అద్దంకి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మృతదేహానికి పోస్టు మార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

### రొటావేటర్ అపహరణపై కేసు నమోదు

గోవాడ(అద్దంకి), న్యూస్‌టుడే: మండలంలోని గోవాడ రైతు ఎం.సత్యనారాయణకు చెందిన రొటావేటర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. దీని విలువ రూ.1.30 లక్షల వరకు ఉంటుందని ఆయన వెల్లడించారు. పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

### ట్రాక్టర్ చోరీ నిందితుల అరెస్టు

బల్లికురవ, న్యూస్‌టుడే: వివిధ చోట్ల ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలను దొంగిలిస్తున్న ముఠాను బల్లికురవ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సుమారు రూ.8 లక్షల విలువ గల పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నాగరాజు తెలిపిన సమాచారం ప్రకారం వినుకొండ మండలం గోకనకొండకు చెందిన నలుగురు వ్యక్తులు ట్రాక్టర్ డ్రైవర్లుగా పని చేస్తూ విలాసాలకు బానిసలై ట్రాక్టర్ల పరికరాలను దొంగలించి చేస్తూ, వాటిని అమ్ముకుని జల్సాలు చేస్తున్నారు. ఇటీవల వెలమవారిపాలెం గ్రామంలో ఇంటి ముందు ఉంచిన ట్రాక్టర్ ట్రాలీని దొంగిలించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేయగా రెండు రోజులుగా నిఘా కొనసాగిస్తూ మంగళవారం వెలమవారిపాలెం చెన్నుపల్లి సమీపంలో నలుగురు దొంగలను అరెస్టు చేశారు. ఈ కార్యక్రమం డీఎస్పీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో, సీఐ కె.వెంకట్రావ్ ఆధ్వర్యంలో కొనసాగింది. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి దొంగలను అరెస్టు చేసిన సీఐ వెంకట్రావ్, బల్లికురవ ఎస్సై వై.నాగరాజును ఎస్పీ హర్షవర్ధన్ అభినందించారు.

నిందితులతో పోలీసులు

## చదువుతోనే ఉన్నత శిఖరాలు

బల్లికురవ, న్యూస్‌టుడే: చదువుతోనే విద్యార్థులు అత్యుత్తమ స్థాయికి వెళ్లగలరని పిడుగురాళ్ల సీఐ వెంకట్రావ్ అన్నారు. మండలంలోని కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.నాగ సాయి చరణ్‌తేజ, మాదాల హేమ ప్రవళి గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో పాఠశాల మొదట రెండు స్థానాలను సాధించినందుకు వారిని క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, రూ.10వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రతినిధులు శ్రీకాంత్, ప్రసాద్, రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బల్లికురవ: ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న సీఐ

## అద్దంకి రైల్వే లైను ఏర్పాటు చేయాలి

అద్దంకి, జె.పంగులూరు, న్యూస్‌టుడే: ముప్పవరం పార్టీ కార్యాలయం వద్ద సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీన్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు అద్దంకికి రైల్వే లైను ఏర్పాటు చేయాలని కోరుతూ అద్దంకి రైల్వే సాధన సమితి సభ్యులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అద్దంకి సాధన సమితి సభ్యులు పిట్టల మధుసూదనరావు, మానికొండ రవి శంకర్ పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచుల్లో వంతెన

మండలంలోని రామకూరు వద్ద అద్దంకి బ్రాంచ్ కెనాల్ మీద నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. ఇరువైపులా నిర్మించిన రక్షణ గోడలలో రెండు వైపుల పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ వంతెన మీద నుంచి ఎపర్ల, పంగులూరు, అద్దంకి, మార్టూరు మండలాలకు చెందిన ప్రజలు ప్రయాణాలు సాగిస్తుంటారు. ప్రమాదాలు సంభవించక ముందే వంతెన నిర్మాణానికి అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, (రామకూరు) జె.పంగులూరు:

## అధ్వానంగా రోడ్డు

దర్శి - పొదిలి ప్రధాన మార్గం గుంతలమయంగా మారటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రివేళల్లో గుంతలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు రహదారికి మరమ్మతులు చేపట్టకపోవటంతో వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ అధికారులను వివరణ కోరగా మరమ్మతులకు ప్రతిపాదనలు పంపగా నిధులు మంజూరు చేసిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, దర్శి

## బాతుల లారీ బోల్తా

బల్లికురవ, (కొప్పెరపాడు): పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంతమాగులూరు అడ్డరోడ్డు నుంచి అద్దంకి వైపు అతి వేగంగా వస్తున్న బాతుల లారీ కొప్పెరపాడు సమీపంలో మంగళవారం రాత్రి ఆదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో చిన్నపాటి గాయాలతో లారీ డ్రైవర్, బాతులు పెంపకదారులు బయటపడ్డారు.

### కారు, లారీ ఢీ.. ప్రయాణికులు క్షేమం

అద్దంకి: అద్దంకి పాతబస్టాండ్ కూడలి వద్ద హైదరాబాద్ నుంచి వస్తున్న కారును అదే రహదారిలో ప్రయాణిస్తున్న లారీ ఢీకొని వెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారెవరికి గాయాలు కాకపోవటంతో ఊపిరి పీల్చుకున్నారు.

## నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ఈ నెల 2వ తేదీ ముప్పవరం పార్టీ కార్యాలయంలో వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ముప్పవరం గ్రామస్థులు సర్వే నంబరు 247లోని భూములు నిషేధిత జాబితాలో నమోదై ఉన్నాయని క్రయవిక్రయాలకు వీలుకావడం లేదని సమస్యను పరిష్కరించాలని కోరారు. తక్షణం స్పందించిన మంత్రి సమస్య పరిష్కరించాలని తహసీల్దారు సింగారావును ఆదేశించారు. తొలగించేందుకు చర్యలు చేపట్టామని పూర్తి వివరాలతో నివేదిక ఉన్నతాధికారులకు అందజేసినట్లు తెలిపారు.

## 6ఏ కేసు నమోదు

దర్శి: దర్శిలోని బియ్యం దుకాణంలో లేకపోవడంతో 6ఏ కేసు నమోదు చేసినట్లు కురిచేడు ఇన్‌ఛార్జి తహసీల్దారు శ్రావణ్‌కుమార్ తెలిపారు. కురిచేడు మండలంలోని పలు రేషన్ దుకాణదారులు పేదలకు ఇవ్వవలసిన బియ్యాన్ని అక్రమంగా తరలించారని సమాచారం రావడంతో మంగళవారం ఆయన మండలంలోని పలు రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. గ్రామంలోని 10వ నెంబర్ దుకాణంలో మిషన్‌లో 1250 కేజీల బియ్యం ఉండగా, దుకాణంలో ఒక్క కేజీ కూడా లేకపోవడంతో 6ఏ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట గ్రామ వీఆర్వో నాగరాజు పాల్గొన్నారు.

### కోడి పందేలు ఆడితే కేసులు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని మండల ప్రజలను ఎస్సై కె.కమలాకర్ సూచించారు. పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందేలు జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. అన్ని గ్రామాలపైన నిఘా కొనసాగుతుందని తెలిపారు.

## బల్లికురవ బస్‌స్టేషన్‌ను వినియోగంలోకి తీసుకొస్తాం

బల్లికురవ: మండల కేంద్రమైన బల్లికురవ స్థానిక కూడలిలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్న ఆర్టీసీ బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకొస్తామని ఒంగోలు ఆర్ఎం సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక బస్ స్టేషన్ అవరణను సత్యనారాయణ పరిశీలించారు. దుకాణాల ఏర్పాటుతో, అక్రమణల గుర్తించి బస్టాండ్‌ను అభివృద్ధి చేసి, రాత్రుళ్లు బస్ స్టేషన్‌లో బస్సులు నిలిపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట అద్దంకి డీఎం వై.పలి, సిబ్బంది ఉన్నారు.

## ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని వి.కొప్పెరపాడు గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఎంతో ఉత్సాహంగా సాగుతున్నాయి. క్రీడాకారులు పోటాపోటీగా తలపడుతున్నారు. మంగళవారం జరిగిన పోటీల్లో కూకట్లపల్లి- కొప్పెరపాడు జెడ్పీహెచ్ఎస్ జట్లు తలపడగా, కొప్పెరపాడు జెడ్పీహెచ్ఎస్ జట్టు, కె.పి.డి.కమాండర్స్- నెహ్రూ నగర్ తలపడగా, కె.పి.డి.కమాండర్స్ జట్టు విజయం సాధించాయి.

పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు, హాజరైన స్థానికులు

## క్యాలెండర్ ఆవిష్కరణ

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: కాకతీయ కమ్మ ఐక్య సేవాసమితి ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను మంగళవారం శింగరకొండ వద్ద ఆవిష్కరించారు. సమితి అధ్యక్షుడు సంగిరెడ్డి శ్రీనివాసరావు నేతృత్వంలో బల్లికురవ మండలం కొండాయపాలెనికి చెందిన దాత దూళిపాళ్ల రామగోవిందు దీనికి అయ్యే ఖర్చు భరించేందుకు ముందుకొచ్చారు. బిక్షపతి రామాంజనేయులు, కొండగుంట హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులకు నోచుకోని నీటి ట్యాంకు

కురిచేడు, న్యూస్‌టుడే: డీపోరు మరమ్మతులను గురవడంతో వారం రోజులుగా పొట్లపాడు గ్రామంలోని బలిజ బజారులోని గ్రామస్తులకు నీరు రాకపోవడంతో నీటి కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రామంలో కొన్నిచోట్ల 500 అడుగుల లోతు వరకు బోరు వేసినా చుక్క నీరు పైకి వచ్చే అవకాశం లేకపోవడంతో పంచాయతీ ఆధ్వర్యంలో సరఫరా చేసే నీటిపైనే గ్రామస్థులు ఆధారపడుతుంటారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' పంచాయతీ కార్యదర్శి వివేకను వివరణ కోరగా, దానికి ఆయన వెంటనే డీపోరుకు మరమ్మతులు చేయించి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూస్తానని తెలిపారు.

## కల్తీపాలు.. మొక్కుబడి తనిఖీలు

న్యూస్‌టుడే, దర్శి:

దర్శి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కల్తీ పాల తయారీ ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నా అధికారుల చర్యలు కరవవుతున్నాయి. ముఖ్యంగా దర్శి నియోజకవర్గంలో దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లోని పలు గ్రామాల్లో కల్తీ పాల తయారీ కుటీర పరిశ్రమల, అక్రమార్కులు ఉన్నాయి.

### ● దర్శిలో కుటీర పరిశ్రమగా నిర్వహణ

దర్శిలో కల్తీ పాలు తయారు చేస్తున్న కేంద్రంలో నూనె ప్యాకెట్లు పరిశీలిస్తున్న అధికారులు

### ● తూతూమంత్రంగా చర్యలు

అధికారుల నిర్లక్ష్యం, మొక్కుబడి తనిఖీలు వంటి కారణాలతో అక్రమార్కులు చెలరేగి పోతున్నారు. విమర్శలు వచ్చినప్పుడు మాత్రమే తప్ప ఇతర సమయాల్లో అధికారులు కల్తీ పాల తయారీ గురించి పట్టించుకోవటం లేదు. దీన్ని ఆసరాగా తీసుకుని అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. దర్శి, కొత్తరెడ్డిపాలెం, లంకోజనపల్లి, చలివేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కల్తీ పాల తయారీ కేంద్రాలపై గతంలో అధికారులు దాడులు నిర్వహించిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవు.

### ● చిక్కగా మారేందుకు పామాయిల్ కలపడం..

పామాయిల్, యూరియా లేదా సల్ఫర్ పొడి వంటి వాటిని మిక్సీల ద్వారా కలిపి అక్రమార్కులు కల్తీ పాలు తయారు చేస్తున్నారు. పాలపొడిలో పామాయిల్ కలపటం ద్వారా చిక్కగా మారి పాల శాతం అధికంగా చూపిస్తున్నారు. శీతలీకరణ కేంద్రాల్లో ల్యాక్టో మీటరు ద్వారా పరిశీలించి తీసుకోవలసిన కేంద్రాల నిర్వాహకులు అక్రమార్కులతో కుమ్మక్కై వారికి సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### ఫలితాలకు నెలల సమయం పడుతోంది

ఆరకొరగా తనిఖీలు చేపడుతున్న ఆహార భద్రతా అధికారులు, కల్తీ పాల నమూనాలను సేకరించి హైదరాబాదులో ఉన్న ల్యాబ్‌కి పంపిస్తున్నారు. వీటి ఫలితాలు రావటానికి నెలల సమయం పడుతోంది.

● కల్తీ పాలు తాగటం వల్ల తీవ్రమైన జ్వరాలు, ఒంటి నొప్పులు రావటంతో పాటు జీర్ణవ్యవస్థకు సంబంధించి రోగాలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కల్తీ పాల తయారీ గురించి ఆహార భద్రతా అధికారి శివతేజను వివరణ కోరగా తనిఖీలు చేపడతామని, ఫలితాలు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.


వజ్రోత్సవ వేడుకల శుభాకాంక్షలు

పాటిబండ్ల శ్రీమన్నారాయణ చౌదరి కమిటీ ఉన్నత పాఠశాల ముప్పవరం

PSNCC HIGH SCHOOL

DIAMOND JUBILEE YEAR 1965-2025

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జనవరి 14, 2026


(c) eenadu

# ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

## రెవెన్యూ సమస్యలపై ఫోన్ చేయండి

చీమకుర్తి, న్యూస్‌టుడే: గ్రామ స్థాయి రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు రైతుల సమస్యలపై తగిన రీతిలో స్పందించకుంటే తమ దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య కోరారు. గ్రామ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తనకు ఫోను ద్వారా తెలియజేసేందుకు ఈ 92810 34445 నంబరుకు కాల్ చేయాలని సూచించారు. నేరుగా కార్యాలయానికి వచ్చి కూడా సంప్రదించాలని కోరారు. మండలంలోని 14 గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తయిందని, 10 గ్రామాలకు చెందిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు రాజముద్రతో అందజేసినట్లు తెలిపారు.

## బీమా చెక్కు అందజేత

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: నగరంలో కొర్ర సెంటర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జి.విశ్వరూపాచారి అనే వ్యక్తి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై) పాలసీ చేసుకున్నారు. ఇటీవల ఆయన ప్రమాదవశాత్తూ మరణించారు. ఆయన కుటుంబ సభ్యులకు మంగళవారం రూ.రెండు లక్షల చెక్కును డిప్యూటీ రీజనల్ హెడ్ బి.శ్రీనివాసరావు అందజేశారు.

# నగరంలో నూతన కాంతులు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

సంక్రాంతికి ఒంగోలు నగరం వెలుగు జిలుగులతో కొత్తశోభ సంతరించుకుంది. ప్రధాన రహదారిలో గతంలో ఉన్న తక్కువ వెలుగునిచ్చే దీపాలు తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. దీంతో రహదారి కొత్త వెలుగు సంతరించుకుంది. పాతమార్కెట్ వద్ద నుంచి పేర్నమిట్ట సమీపంలోని సరస్వతి కళాశాల వరకు రహదారి డివైడర్లపై కొత్త దీపాలు ఏర్పాటు చేశారు. గతంలో 110 వాట్స్ ఎల్‌ఈడీ లైట్లు ఉండగా, ఇప్పుడు 150 వాట్స్ సామర్థ్యం కలిగినవి బిగించారు. దీనికోసం కార్పొరేషన్ సాధారణ నిధుల నుంచి రూ.40 లక్షలు వెచ్చించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు కమిషనర్ ఇటీవల టెండర్లు పిలిచి కొత్త మెటీరియల్ తెప్పించారు. ఆయా స్తంభాలకు ఉన్న లైట్లను మంగమూరురోడ్డు, అంజయ్యరోడ్డులో ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. పండగను పురస్కరించుకొని ప్రధాన రహదారి డివైడర్‌పై రంగురంగుల విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు.

కర్నూలు రోడ్డులో కొత్తగా వేసిన ఎల్‌ఈడీ దీపాల వెలుగులు

# సరదాల సంక్రాంతి.. తెచ్చింది సందడి

ఉప్పుగుండూరులో జరిగిన ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతిగా వాషింగ్ మెషిన్ అందజేస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే

ఒంగోలులోని డ్వామా కార్యాలయంలో మంగళవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులకు ముగ్గులు, కుర్చీలాటతోపాటు, పలు విభాగాల్లో పోటీలు జరిగాయి. అనంతరం విజేతలకు డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి అశ్వినీకుమార్, ఎఫ్ఎం సంజీవరావు, పర్యవేక్షకులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● నాగులుప్పలపాడు: ఉప్పుగుండూరు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నాగులుప్పలపాడు, కొరిశపాడు, చినగంజాం మూడు మండలాల స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి స్థానంలో నిలిచిన కడవకుదురుకు చెందిన జి.విజయశాంతికి వాషింగ్‌మెషిన్‌ను వాసవీక్లబ్ సభ్యులు అందజేశారు. రెండో బహుమతి ఉప్పుగుండూరుకు చెందిన మాలంపాటి చరణ్‌ప్రియకు సైకిల్, మూడో బహుమతి పొడిశెట్టి శ్రీలతకు సూట్‌కేస్ అందజేశారు. నాయని ర్ణేతలుగా ఒంగోలుకు చెందిన కనుమర్లమూడి వాసవి ప్రియదర్శిని, చినగంజాంకు చెందిన పొట్టి శైలజ వ్యవహరించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు కొంజేటి వెంకటసురేష్ బాబు, అమరా వేణు, సుధాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

● మద్దిపాడు: మండలంలోని లింగంగుంటలో సీఐటీయూ ఆధ్వర్యంలో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.. ఉబ్బా ఆదిలక్ష్మి, విమల, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

● ఒంగోలు నగరం: నగరంలోని పాత బైపాస్ రోడ్డులోని శ్రీ భ్రమర టౌన్‌షిప్స్- ది సిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా సాగాయి. ఈ వేడుకలకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గల్లా రామచంద్రరావు, డైరెక్టర్లు, మార్కెటింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డ్వామా పీడీ జోషఫ్‌కుమార్

శ్రీభమర టౌన్‌షిప్ ఆధ్వర్యంలో భోగి మంట

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: 36వ డివిజన్ శంకరనారాయణ ఫంక్షన్ హాలు పరిసరాల్లో నాలుగు రోజులుగా చెత్త సేకరణ చేయడం లేదు. మురుగు కాలువలను సైతం శుభ్రం చేయడం లేదు.
– ఆలా హనుమంతరావు, విశ్రాంత ఉద్యోగి

✓: సిబ్బందిని పంపించి చెత్తసేకరణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. కాలువలనూ శుభ్రం చేయిస్తాం.
– ఎన్.పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

?: రంగారాయుడు చెరువు ఎదుట పీవీ నరసింహారావు విగ్రహం వద్ద నుంచి బండ్లమిట్ట అమ్మవారి గుడివరకు రోడ్డు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – స్థానికులు

✓: నగరంలో రెండో దశ ప్యాచ్‌వర్క్‌లు త్వరలో మొదలవుతాయి. మీ రోడ్డులో గుంతలు పూడ్చిస్తాం. – ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

?: చీమకుర్తి పట్టణంలోని గాంధీనగర్, వెంకటేశ్వర నగర్ శివారు ప్రాంతాల్లో దోమల తీవ్రత ఎక్కువగా ఉంది. స్థానికులు జ్వరాల బారిన పడుతున్నారు. –నరేంద్ర, స్థానికుడు

✓:: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఫాగింగ్ ప్రారంభించాం. గాంధీనగర్, వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లోనూ ఫాగింగ్ చేయించే దిశగా చర్యలు చేపడతాం. –వై.రామకృష్ణయ్య. మున్సిపల్ కమిషనర్

–న్యూస్‌టుడే, ఒంగోలు నగరం, చీమకుర్తి

# పువ్విచ్చి... జాగ్రత్తలు చెప్పి...

ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలని మద్దిపాడు పోలీసులు వినూత్న ప్రయత్నం చేశారు. ఎస్సై వెంకటసూర్య ఆధ్వర్యంలో రహదారి భద్రతా నియమాలను పాటించాలని అవగాహన కల్పించారు. ఎంతో రద్దీగా ఉండే పారిశ్రామిక వాడ కూడలిలో శిరస్త్రాణం ధరించని, ట్రిపుల్ రైడ్‌తో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన చోదకులను ఆపి గులాబి పువ్వు ఇచ్చి శిరస్త్రాణం ధరించకపోతే కలిగే అనర్థాలను వివరించారు. –న్యూస్‌టుడే, మద్దిపాడు

పారిశ్రామిక వాడలో శిరస్త్రాణం ధరించాలని వాహనదారులకు గులాబి పువ్వులు అందజేసి అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## బాల్య స్నేహం.. మధుర జ్ఞాపకం

మద్దిపాడు, న్యూస్‌టుడే: స్థానిక కడియాల యానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం జరిగింది. 1993-94 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులంతా ఒకచోటకు చేరి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. బాపట్ల కిషోర్, పి.హరికృష్ణ, సురేష్, పద్మజ, మస్తాన్‌బీల ఆధ్వర్యంలో తాము చదువుకున్న పాఠశాలలోనే అంతా సమావేశమయ్యారు. నాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సత్కరించి చిన్ననాటి చిలిపి చేష్టలను గుర్తుచేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు రాఘవరావు, కోటిరెడ్డి జోసెఫ్, విజయలక్ష్మి తదితరులను సన్మానించి ఆటపాటలతో సంతోషంగా గడిపారు.

మద్దిపాడు పాఠశాలలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

## తీర్మానం లేకుండా విగ్రహావిష్కరణ

మద్దిపాడు: మద్దిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే ఒక వ్యక్తి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి దానిని ఏకంగా ముసుగు తీసి ఆవిష్కరించారు. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన బత్తుల పున్నయ్య విగ్రహంగా దాన్ని పంచాయతీ అధికారులు గుర్తించారు. దీనికి పంచాయతీ తీర్మానం లేదని అధికారులు తెలిపారు. దీనిపై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

# కొట్టుకుందాం బయటకు రా!

## ● రసాభాసగా మద్దిపాడు మండల సర్వసభ్య సమావేశం

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ వాకా అరుణ అధ్యక్షతన జరిగింది. దీనికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరై గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. విద్యుత్తు శాఖపై సమీక్ష సందర్భంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో వీధి దీపాలు వేయడానికి అనుమతులు ఇవ్వడం లేదని ఘడియాపూడి సర్పంచి రామాంజనేయులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయమై జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు బెజవాడ శ్రీరామ్మూర్తి, డిప్యూటీ ఎంపీడీవో రఘుబాబుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అనంతరం సర్పంచికి సంబంధం లేకుండా సచివాలయ నిర్మాణం చేపడుతున్నారని దొడ్డవరం సర్పంచి పూనూరి సుబ్బారావు పంచాయతీ రాజ్ ఏఈ రవిబాబుని నిలదీశారు. దీంతో ఇద్దరి మధ్య కొట్టుకుందాం బయటకు రా.. అంటూ తీవ్ర వాగ్వాదం నెలకొంది. దీంతో సమావేశం గందరగోళంగా మారడంతో నందిపాడు పీఏసీఎస్ ఛైర్మన్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు ఇద్దరినీ సముదాయించారు. మండలంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయ, రైతు సేవా కేంద్రాల భవనాలను పూర్తిచేసి ప్రారంభోత్సవాలను ప్రస్తుత సర్పంచుల కాలంలోనే పూర్తిచేయాలని పీఆర్ ఏఈకి ఎంపీపీ అరుణ సూచించారు. అధికారులు ప్రతి ఒక్కరూ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులను సమన్వయం చేసుకుని అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో జ్యోతి ఆదేశించారు.

పీఆర్ ఏఈ రవిబాబును నిలదీస్తున్న దొడ్డవరం సర్పంచి సుబ్బారావు, వేదికపై ఎంపీపీ అరుణ, ఎంపీడీవో జ్యోతి

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
భౌతికంగా స్వాధీనత ప్రకటన
విషయము: లోన్ అకౌంట్ నెం. ONGL3TF2312010011
తేది: 12-01-2026
ప్రదేశం: ఒంగోలు
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
భౌతికంగా స్వాధీనత ప్రకటన
విషయము: లోన్ అకౌంట్ నెం. ONGL3TF2305100005
తేది: 12-01-2026
ప్రదేశం: ఒంగోలు
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
భౌతికంగా స్వాధీనత ప్రకటన
విషయము: లోన్ అకౌంట్ నెం. ONGL2TF1903190004
తేది: 12-01-2026
ప్రదేశం: ఒంగోలు
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
భౌతికంగా స్వాధీనత ప్రకటన
విషయము: లోన్ అకౌంట్ నెం. ONGL2TF1708280001
తేది : 12-01-2026
ప్రదేశం: ఒంగోలు
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

విశేషాలంకరణలో మనుబోలమ్మ..

అల్లూరు ఉత్సవంలో జనసందోహం..

ప్రత్యేకాలంకరణలో తాళ్లమ్మ అమ్మవారు

## అమ్మ వైభవం...ఆధ్యాత్మిక తన్మయం

అల్లూరు మండలం అల్లూరుపేటలో పోలేరమ్మ మహోత్సవం.. గూడూరు పట్టణంలో గూడూరు గ్రామదేవత తాళ్లమ్మ తల్లి, మనుబోలులో మనుబోలమ్మ గ్రామోత్సవం. మంగళవారం అద్వితీయ ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చాయి. అల్లూరుపేటలో అమ్మవారు సాయంత్రం బంగారు చీర అలంకరణలో అభయమిచ్చారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, డీఎస్సార్ ట్రస్టు అధినేత సుధాకర్‌రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. గూడూరు పట్టణంలో తొలుత ఆలయ కమిటీ.. అనంతరం డీఎస్పీ గీతాకుమారి తాళ్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. **– న్యూస్‌టుడే, గూడూరు పట్టణం, అల్లూరు, మనుబోలు**

హైలెవల్ కాలువ పంప్ హౌస్

## ఆశలెన్నో.. సవాళ్లన్ని!

**సోమశిల హైలెవల్ కాలువల తీరు**

**ఆత్మకూరు, న్యూస్‌టుడే:** సోమశిల హైలెవల్ కాలువల సాకారానికి భూసేకరణ సమస్యలకు తోడు నిధుల కొరత ప్రధాన ప్రతిబంధకాలుగా మారాయి. గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో భూసేకరణ ప్రక్రియ పెనుభారంగా పరిణమించగా- నిధుల కొరతతో ప్రస్తుతం దశల వారీగా చేపట్టాలనుకున్న పనుల్లోనూ పురోగతి ఆశించిన స్థాయిలో లేదు. భూసేకరణ స్పెషల్ కలెక్టర్ల బదిలీ కూడా సమస్యను జటిలం చేసింది. తాజాగా కలెక్టర్ చేతికి ఆ బాధ్యతలు వెళ్లిన నేపథ్యంలో.. ఇకనైనా మార్గం సుగమం కావాలన్న ఆకాంక్ష వ్యక్తమవుతోంది.

### అందుబాటులో రూ.50 కోట్లే..

హైలెవల్ కాలువ పనులపై సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. దశలవారీగా పూర్తి చేయాలని ఆదేశించారు. దాంతో మొదట పొంగూరు రిజర్వాయరు వరకు పనులు చేయాలని భావించారు. కానీ, భూసేకరణ సమస్యకు తోడు.. మొదటి దశగా 2025-26 సంవత్సరానికి రూ. 50 కోట్లు మాత్రమే కేటాయించారు. దాంతో సోమశిల నుంచి పడమటినాయుడుపల్లి వరకు పూర్తి చేయడంపై దృష్టిసారించారు.

### రూ.500 కోట్లు అవసరం

మొదటి దశ పూర్తికి రూ.500 కోట్లు కావాల్సి ఉంది. ఇందులో భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకే రూ. 286 కోట్లు అవసరం. కానీ, రూ. 50 కోట్లే అందుబాటులోకి వచ్చాయి. దాంతో ఏయే పనులు చేపట్టాలన్న దానిపై అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. సోమశిల నుంచి పడమటినాయుడుపల్లి వరకు ఉన్న గ్రావెటీ కాలువకు సంబంధించి 79.17 ఎకరాల భూసేకరణ పూర్తవగా.. రూ. 9.33 కోట్లు ఎల్‌వోసీ ఇచ్చారు. దాంతో దీని పరిధిలో రూ. 33.80 కోట్ల పనులు చేపట్టనున్నారు. పడమటినాయుడుపల్లి నుంచి పొంగూరు రిజర్వాయరు వరకు 93.92 ఎకరాలు సేకరించనున్నారు. దీనికి రూ. 10.80 కోట్ల ఎల్‌వోసీ విడుదలతో పాటు రూ. 13.59 కోట్లతో పనులు చేపట్టాల్సి ఉంది.

- దీనిపై భూసేకరణ విభాగం ఎస్‌డీసీ వెంకటరెడ్డి మాట్లాడుతూ... సోమశిల హైలెవల్ కాలువ భూసేకరణ చెల్లింపులకు సిద్ధం చేస్తున్నాం. జనవరి ఆఖరుకు ప్రక్రియ కొలిక్కి వస్తుంది. పనులు వేగంగా చేపట్టేందుకు అవసరమైన చర్యలు అన్నీ తీసుకుంటున్నామని తెలిపారు.

## వెంకయ్యనాయుడుకు గ్రంథాల బహూకరణ

**వెంకటాచలం, న్యూస్‌టుడే:** వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో ఉన్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును మంగళవారం పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. కదిరి శాసనసభ్యులు వెంకటప్రసాద్ కలిసి మాట్లాడారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య సంపత్‌కుమార్ పలు గ్రంథాలను అందజేశారు. అధ్యయన కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. వెంకయ్యనాయుడు రాత్రి ట్రస్టులోని అతిథిగృహంలోనే బస చేశారు.

## రాయలసీమ ద్రోహి.. జగనే

**తెదేపా నాయకుల ధ్వజం**

కండలేరు జలాశయం వద్ద చర్చిస్తున్న ఎమ్మెల్యేలు, తెదేపా నాయకులు

**నెల్లూరు(మార్కెట్ సెంటర్), రాపూరు, న్యూస్‌టుడే:** రాయలసీమ ద్రోహి జగనేనని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో రూ. 900 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని ఆరోపించారు. మంగళవారం ఎమ్మెల్యేలు కురుగుండ్ల రామకృష్ణ, పాశిం సునీల్‌కుమార్, నెలవల విజయశ్రీ, నెల్లూరు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల తెదేపా అధ్యక్షులు బీద రవిచంద్ర, పనబాక లక్ష్మి తదితరులతో కలిసి సోమిరెడ్డి కండలేరు జలాశయాన్ని సందర్శించారు. వైకాపా నాయకుల ఆరోపణలను ఖండిస్తూ తెదేపా శ్రేణులు కండలేరుకు గుమ్మడికాయతో దిష్టి తీయగా... సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకం గురించి వివరించారు. దీని పేరుతో కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైకాపా కుట్ర పన్నిందని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయాలని 2020 అక్టోబరులోనే ఎన్జీటీ ఆదేశించిందని.. అప్పుడు ముఖ్యమంత్రి ఎవరని ప్రశ్నించారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం చంద్రబాబునాయుడు రూ. 20వేల కోట్లు ఖర్చుపెడితే.. వైకాపా రూ. 2వేల కోట్లే వెచ్చించిందని తెలిపారు. సోమశిల, కండలేరు సందర్శనల పేరుతో హడావుడి చేసిన వైకాపా నాయకులను పోలీసులు ఎందుకు ఆపారో తమకు తెలియదని, పనులు చేయకుండానే రూ. వందల కోట్లు దోపిడీ చేసిన వైకాపా నాయకులు నిరసనకు దిగడం విడ్డూరమని విమర్శించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు అవసరమైన పనులు చేపట్టేందుకు రూ.95కోట్లతో ప్రతిపాదనలు పంపితే.. విమర్శించడం తగదన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, ఎస్ఎస్ నాయుడు, జనసేన నాయకుడు గునుకుల కిషోర్, రుషికేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నగర డీఎస్పీగా ఐపీఎస్ దీక్ష

**నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే:** నగర డీఎస్పీగా ఐపీఎస్ దీక్షను నియమిస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తూ సెలవులో ఉన్న పి.సింధుప్రియను బదిలీ చేసింది. ఆమెకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. హరియాణా రాష్ట్రం రోహతక్ ప్రాంతానికి చెందిన దీక్ష.. 2016లో యూపీఎస్సీ రాసి ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారిణిగా పీఎంవోలో విధులు నిర్వర్తించారు. 2018లో సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ రాసి దిల్లీలో ఏసీపీగా విధులు నిర్వహించారు. ఐపీఎస్ లక్ష్యంగా ప్రయత్నించి.. 2021లో 208వ ర్యాంకు సాధించి ఎంపికయ్యారు. గుంటూరులో శిక్షణ ఐపీఎస్‌గా విధులు నిర్వర్తించారు. గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్-1గా పనిచేస్తూ నగర డీఎస్పీగా నియమితులయ్యారు. ఆమె భర్త ముకేష్ ఆదాయపు పన్ను శాఖ అధికారిగా పనిచేస్తున్నారు. నగర చరిత్రలో డీఎస్పీగా ఐపీఎస్ అధికారిని నియమించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## మహిళలకు ఆర్థిక భరోసా

**నాటు కోళ్ల పెంపకానికి చేయూత**

**న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)**

అతివలకు అదనపు ఆదాయం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మహిళల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా నాటు కోళ్ల పెంపకానికి చేయూతనివ్వనుంది. డ్వాక్రా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇప్పటికే జిల్లాలో రెండు వేల మంది మహిళలు నాటు కోళ్లను పెంచుతూ ఆదాయాన్ని పొందుతున్నారు.

### తొలి విడత 5వేల యూనిట్లు

జిల్లాలో డ్వాక్రా మహిళలకు నాటు కోళ్ల పంపిణీ చేయనున్నారు. పథకం తొలి విడతలో జిల్లా పరిధిలో అయిదు వేల యూనిట్ల చొప్పున పంపిణీ చేయనున్నారు. ఒక్కో యూనిట్‌లో 10 నుంచి 11 నాటు కోళ్లు ఉంటాయి. దీని ధర సుమారు రూ.4వేల వరకు ఉంటుంది. అవసరమైన మందులు, దాణా కావాలంటే అదనంగా రూ.500 అవుతుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలో ఎలాంటి రాయితీ ఉండదు. వీటిని పెంచుకోవడం ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆసక్తి కలిగిన మహిళలు ముందుకొస్తే ఎన్ని యూనిట్లయినా ఇచ్చేందుకు డీఆర్‌డీఏ అధికారులు సిద్ధంగా ఉన్నారు.

### అవగాహన కల్పిస్తున్నాం

నాటు కోళ్ల పెంపకంపై పొదుపు మహిళలకు అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికే మహిళలు వీటి పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందుతున్నారు. **– నాగరాజ కుమారి, డీఆర్‌డీఏ పీడీ**

## పంచాయతీలకు కాసుల కళ

**న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ) :** సంక్రాంతి వేళ.. పంచాయతీలకు కాసుల కళ వచ్చింది. జిల్లాలోని 722 పంచాయతీల్లో నాలుగింటికి మినహా.. తక్కిన వాటికి 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యాయి. దీంతో ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న చిన్న పంచాయతీలకు ఊరట లభించనుంది.

**2025–26 సంవత్సరానికి...**2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులు విడుదలయ్యాయి. వీటిలో ట్రేడ్ గ్రాంట్ నిధులు వేయి మందిలోపు జనాభా కలిగిన పంచాయతీలకు రూ.2,26,18,582, వేయి మందిపైన జనాభా కలిగిన వాటికి రూ.21,74,38,835 మంజూరయ్యాయి. అన్‌ట్రేడ్ నిధుల కింద కేవలం కేవలం రూ.1,50,79,066 కేటాయించారు. రెండు విభాగాలకు సంబంధించిన మొత్తం రూ.25,51,36,483 వరకు విడుదలయ్యాయి. ఇప్పటికే ఇందుకు సంబంధించిన సమాచారం ఆయా పంచాయతీలకు అందగా.. ఇన్‌ఛార్జి డీపీవో వసుమతి పర్యవేక్షణలో వాటికి ఎంత మొత్తం వచ్చిందనే వివరాలను పంపే ఏర్పాట్లలో జిల్లా అధికారులు నిమగ్నమయ్యారు.

## పల్లెకు పండగొచ్చింది...

ఉదయగిరిలో ఊరికి పయనమవుతూ..

**సంగం, న్యూస్‌టుడే:** పల్లెకు పండగొచ్చింది.. నిన్నమొన్నటి వరకు వరి నాట్లు, ఇతర పంటలతో హడావుడిగా ఉన్న పల్లెసీమకు సంక్రాంతి కళ వచ్చింది. విద్య, ఉద్యోగ, ఉపాధి బాటలో సుదూర ప్రాంతాలకు వెళ్లిన వారంతా సొంతగూటికి చేరుతుంటే.. వేయి కళ్లతో ఎదురుచూడటం ఇక్కడి వారి వంతైంది. ఏడాది పొడవునా. రోజూ వచ్చే పల్లె వెలుగు బస్సులే ఇప్పుడు తమవారిని తీసుకొస్తుండటం.. వాటి కోసం నిరీక్షించడం గ్రామాల్లో మధురానుభూతిని కలిగిస్తోంది. ఏ వాహన శబ్దం వినిపించినా ప్రతి లోగిలి ఉద్విగ్నానికి గురవడం.. తమవారు కనిపించగానే సంబరపడటం గత రెండు రోజులుగా పల్లెల్లో సర్వసాధారణమైంది.

### భోగి మంటల బాల్యం

పల్లె నుంచి పట్టణం వరకు భోగి పండగ ఏర్పాట్లలో.. అందుకు అవసరమైన సామగ్రి సేకరణలో నిమగ్నమయ్యాయి. ఆ క్రమంలో పిల్లలు, యువకుల హడావుడి మొదలవగా- నిన్నటి తరం తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకుంటోంది. ఇప్పటి తరంతో వాటిని పంచుకుంటూ.. భోగికి సంసిద్ధం చేస్తోంది.

### ఆట విడుపు సిద్ధం

సంక్రాంతి ముందు.. వారంతాపు సెలవులు కలిసి రావడంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు.. సెలవులు దొరికిన ఇతర ఉద్యోగులు ఇప్పటికే ఊర్లకు చేరుకున్నారు. తమ రోజువారి జీవితాలను పక్కనపెట్టి కుటుంబ సభ్యులు, స్నేహితులతో సరదాగా గడిపేందుకు మైదానాలను సిద్ధం చేశారు. మరోవైపు పిండి వంటలు, అరిసెల గుమగుమల సంగతి సరేసరి. మొత్తంగా సంక్రాంతి పల్లెకు పండగను.. కొత్త కళను తీసుకొచ్చింది.

(c) eenadu

# అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ సంక్షేమ పథకాలు: మంత్రి

**అనుమసముద్రంపేట, అనంతసాగరం, సంగం, మర్రిపాడు న్యూస్‌టుడే:** గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పులకు సంవత్సరానికి రూ.1.30 లక్షల కోట్లు వడ్డీ చెల్లిస్తూ.. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మర్రిపాడు మండలంలోని రాజుపాలెంలో సీసీ రోడ్లు, వీపీఆర్ అమృతధార రక్షిత నీటి కేంద్రాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఏఎస్‌పేట మండలంలోని కావలియడవల్లిలో ఎంపీ వీపీఆర్ ప్రభాకర్‌రెడ్డితో కలసి వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన వీపీఆర్ అమృతధార మినరల్ వాటర్ ప్లాంటు, మదురుమడుగులో రూ. 22 లక్షలతో చేపట్టిన తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. అనంతసాగరం మండలంలోని ఏగువపల్లిలో వీపీఆర్ అమృత ధార మినరల్ వాటర్ ప్లాంట్, సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో జిల్లాలో రూ.318 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. సంగం, కలిగిరి రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు సీఎం చంద్రబాబునాయుడు అనుమతి ఇచ్చారన్నారు. పోలవరం ప్రాజెక్టు జిల్లాకు వరమని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంగంలో అన్నారు. ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేసేందుకే వీపీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. వీపీఆర్ నేత్ర కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గంలో 14 వేల మందికి కంటి చికిత్స చేశామన్నారు. తెదేపా నాయకులు టి.గిరినాయుడు, జిల్లా టీడీపీ కోశాధికారి కాటంరెడ్డి రమేశ్‌రెడ్డి ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

● చేజర్ల మండలంలోని నూతక్కివారికండ్రికలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.

కావలియడవల్లిలో మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న మంత్రి, ఎంపీ

# యువతరం.. ఊరికి ఉపకారం..

న్యూస్‌టుడే, సంగం, నెల్లూరు(టౌన్)

సంగం, పల్లెల్లో యువత సేవ కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలుస్తున్నారు. వలస వచ్చిన కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న గ్రామంలో మొక్కలు పెంచగా.. అవి ప్రస్తుతం చెట్లుగా మారి పచ్చదనాన్ని ఇస్తున్నాయి. జాతీయ రహదారి నుంచి ఆ ఊరికి వెళ్లే మార్గం నిండి వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. అలాగే నెల్లూరు నగరంలో యువత ఆయువు వేలకు పైగా మొక్కలు నాటి స్ఫూర్తిగా నిలిచారు.

గ్రామానికి వెళ్లే మార్గంలో చెట్టు, వెలుగుతున్న వీధి దీపాలు

## ఊరికి వెలుగులు

నెల్లూరు ముంబయి జాతీయ రహదారికి సుమారు 400 మీటర్ల దూరంలో ఉన్న ఈ ఊరికి వెళ్లే రహదారికి ఇరువైపులా పచ్చదనం పంచే చెట్లు పెంచారు. రాత్రి వేళ చిమ్మచీకటిగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది పడేవారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లయిన బి.ద్రావణ్, జె.వినీల్‌రెడ్డి సమస్యను పరిష్కరించాలనే సంకల్పంతో జాతీయరహదారి నుంచి ఊరివరకు రూ. రెండు లక్షలతో విద్యుత్తు స్తంభాలతో పాటు వాటికి ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేయించడంతో వెలుగులు వచ్చాయి.

## పర్యావరణ హితం

సంగం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన వెంకటేశ్వరపురానికి ప్రత్యేక ఉంది. 1962లో మెట్ట ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు గ్రామాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఊరిలో 30 కుటుంబాలు 125 మంది జనాభా ఉన్నారు. పర్యావరణంపై మక్కువతో వందల సంఖ్యలో టేకు మొక్కలు నాటగా, అవి చెట్లై పచ్చదనంతో ఊరు కళకళలాడుతోంది.

## ఉమ్మడిగా పండగ చేసుకునేందుకు..

ఊరి ప్రారంభంలో వేప వృక్షాన్ని మహాలక్ష్మమ్మ మానుగా పూజిస్తుంటారు. సంక్రాంతి పండగను ఊరంతా కలసి నిర్వహించుకునేందుకు వీలుగా అక్కడ ఉన్న అరుగును సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రాంగణాన్ని విశాలంగా, సౌకర్యవంతంగా చేసేందుకు బి.ప్రసాద్‌రెడ్డి, బి.శ్రీనివాసులురెడ్డి, జె.వినీల్‌రెడ్డి తో పాటు పలువురు యువకులు ముందుకు వచ్చి రూ.లక్షకు పైగా ఖర్చు చేశారు.

## 5వేల మొక్కల పెంపకం

నెల్లూరు నగరానికి చెందిన మాగుంట శరత్‌చంద్రారెడ్డి అనే యువకుడి ఆశయంతో 2015లో ప్రారంభమైన ఎంఎస్ఆర్ సేవా సమితి నేడు 250 మందికి చేరుకుంది. స్నేహితులందరూ కలిసి పర్యావరణ పరిరక్షణకు తమవంతు తోడ్పడుతున్నారు. నగరంలో ఏటా అయిదు వేల మొక్కల వరకు నాటి సంరక్షిస్తున్నారు. సేవా కార్యక్రమాలకు సొంత నిధులు ఖర్చు చేస్తున్నారు.

మొక్కలు నాటుతున్న ఎంఎస్ఆర్ సేవా సమితి సభ్యులు

# అన్ని గ్రామాల్లో 19 నుంచి పశు వైద్యశిబిరాలు

**నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే:** జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈనెల 19 నుంచి 31వ తేదీ వరకు ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఛాంబరులో శిబిరాల నిర్వహణకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పశువులు, లేగ దూడలు, గొర్రెలు, మేకలు నట్టల నిర్మూలన మందులు ఉచితంగా వేస్తారని, గొర్రెలకు బొబ్బర వ్యాధి, కోళ్లలో కొక్కెర వ్యాధి నిరోధక టీకాలు వేస్తారని తెలిపారు. అనారోగ్య పశువులను పరీక్షించి మందులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జేసీ ఎం.వెంకటేశ్వర్లు, పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ కె.రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

# పోలీసు శాఖకు 5 వాహనాలు

**నెల్లూరు(నేర విభాగం):** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మంగళవారం పోలీసు శాఖకు రూ.55 లక్షల విలువచేసే అయిదు బొలెరో వాహనాలను వితరణ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి వాహన తాళాలను ఎస్పీ అజిత వేజెండ్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. వాహనాలను కావలి నియోజకవర్గంలోని అల్లూరు, దగదర్తి, బిట్రగుంట, కావలి గ్రామీణ పోలీసు స్టేషన్, కావలి గ్రామీణ సర్కిల్ కార్యాలయానికి కేటాయిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సౌజన్య కావలి, ఎస్బీ, ఏఆర్, నగర ఇన్‌ఛార్జి డీఎస్పీలు పి.శ్రీధర్, ఎ.శ్రీనివాస రావు, చంద్రమోహన్, గిరిధర్, కావలి సబ్ డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీకి వాహనాల తాళాలు అందిస్తున్న బీద మస్తాన్‌రావు, రవిచంద్ర

# సంక్రాంతి ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలి

**నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే:** ప్రతి కుటుంబంలో సంతోషం నింపే పండగ సంక్రాంతి అని మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా ప్రజలకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపి.. సంతోషంగా జరుపుకోవాలన్నారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా శుభాకాంక్షలు తెలుపుతూ పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## సమాచార స్రవంతి

**బంగారం ధరలు**

గ్రాముడి: రూ.13,992
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)
సవర ధర: రూ.1,07,136
వెండి (గ్రాము: రూ. 275.00

**నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు**

| | |
|---|---|
| బ్రాయిలర్ | 179 |
| లేయర్ | 95 |
| బ్రాయిలర్స్ | 310 |
| బ్రాయిలర్‌స్కిన్‌లెస్ | 340 |
| లేయర్ మాంసం | 162 |

**ఎక్సైజ్ దాడులు**

**బిట్రగుంట:** బోగోలు, కప్పరాళ్లతిప్ప, చెంచులక్ష్మిపురం, నాగులవరం, సోమేశ్వరపురం గ్రామాల పరిధిలో ఆటవీ ప్రాంతాల్లో ఎక్సైజ్ కావలి ఇన్‌ఛార్జి సీఐ కిషోర్ నేతృత్వంలో మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటుసారా తయారీ వస్తు సామగ్రి లభించలేదు.

# ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పిస్తాం

**గూడూరు పట్టణం, న్యూస్‌టుడే:** ఆర్టీసీలో సమస్యలు పరిష్కరించి ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి తెలిపారు. గూడూరులో ఆర్టీసీ డిపోను మంగళవారం పరిశీలించి, కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శిథిలావస్థలో ఉన్న భవనాలు పరిశీలించామని చెప్పారు. రాష్ట్రంలో రెండు, మూడు నెలల్లో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం కార్మికులకు ఆరోగ్యబీమా తొలగించిందని, కూటమి ప్రభుత్వంలో తిరిగి ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు. డీఎం ఆల్ఫ్, ఈశాం కోటేశ్వరరావు, డీఈ వయాజ్, ఎంఈ రమణయ్య, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు అందిస్తున్న ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి

# మద్యం మత్తులో యువకుల హల్‌చల్

**నెల్లూరు (నేర విభాగం):** మద్యం మత్తులో ఇద్దరు యువకులు హల్‌చల్ చేశారు. స్కూటీ నడుపుతూ కారును ఢీకొట్టడంతో పాటు కారు యజమానిపై దాడికి యత్నించారు. మెక్లిన్స్ రోడ్డుకు చెందిన అల్లాబక్షు భార్య, పిల్లలతో సోమవారం రాత్రి కారులో కోటమిట్టకు బయల్దేరారు. ఆది, సందా నిల మద్యం మత్తులో స్కూటీ నడుపుతూ కారును ఢీకొట్టారు. చేతులతో కారు వెనక భాగం కొట్టారు. ఎందుకు ఇలా చేస్తున్నారని అడిగిన అల్లాబక్షుపై దాడికి యత్నించి, కుటుంబ సభ్యులను దుర్భాషలాడారు. స్థానికులు రావడాన్ని గుర్తించి నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. ఈ మేరకు అల్లాబక్షు మంగళవారం చిన్నబజారు పోలీసులకుఫిర్యాదు చేశారు.

# ఖాళీ పోస్టులు.. కదలని దస్త్రాలు

రవాణా శాఖలో అధికారుల కొరత

న్యూస్‌టుడే, నెల్లూరు(రవాణా)

జిల్లాలో రవాణా శాఖ కార్యాలయాల్లో సిబ్బంది కొరత ఉంది. దీంతో ఉన్నవారిపై అదనపు భారం పడటంతో పాటు ప్రజలకు సకాలంలో పనులు జరగని పరిస్థితి నెలకొంది. నలుగురు ఉద్యోగులు చేసే పనిని ఒక్కరే చేయాల్సి వస్తోంది. దీంతో వాహనదారుల పనులు చేయలేకపోతున్నారు.

తనిఖీల్లో భాగంగా వాహనదారులతో మాట్లాడుతున్న రవాణాశాఖ అధికారులు

| | అవసరమైన ఉద్యోగులు | ప్రస్తుతం ఉన్నవారు |
|---|---|---|
| అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు | 14 | 8 |
| పరిపాలనాధికారులు | 5 | 3 |
| సీనియర్ అసిస్టెంట్లు | 12 | 6 |
| జూనియర్ అసిస్టెంట్లు | 9 | 5 |
| అటెండర్లు | 9 | 4 |

## ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

రవాణా శాఖలో సిబ్బంది కొరత విషయాన్ని ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయాం. సిబ్బంది కొరత లేకుండా చేస్తామని వారు తెలిపారు. త్వరలో వారి నియామకం జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో పనులు ఆలస్యం కాకుండా చేస్తున్నాం.

- మదని, జిల్లా ఇన్‌ఛార్జి ఉప రవాణా కమిషనర్

## సరిగా జరగని తనిఖీలు

జిల్లాలో రవాణా శాఖలో అధికారులు, ఉద్యోగుల కొరతతో జిల్లాలో రవాణా శాఖ అధికారులు అనుకున్న లక్ష్యాలను చేరుకోలేక పోతున్నారు. అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు తక్కువగా ఉండటంతో వాహనాల తనిఖీలు సక్రమంగా చేయలేక పోతున్నారు. ఫలితంగా అక్రమ వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయి. వారు నిబంధనలు పాటించకుండా ప్రయాణిస్తున్నారు. పరిపాలనాధికారులు తక్కువగా ఉండడంతో కార్యాలయంలో దస్త్రాలు ముందుకు కదలడం లేదు. సీనియర్ అసిస్టెంట్ల కొరతతో ఇదే సమస్య నెలకొంది. జూనియర్ అసిస్టెంట్లు ఐదుగురు ఉండటంతో ఆఫీసులో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. విషయం ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ఆ శాఖ ఉద్యోగులే చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఖాళీల కొరత తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**మనుబోలు, న్యూస్‌టుడే:** కారులో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మండలంలోని గురివిందపూడి అడ్డరోడ్డు సమీపంలోని ఓ లేఅవుట్ వద్ద మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... తిరుపతి జిల్లా తడ మండలం భీమునివారిపాలెం గ్రామానికి చెందిన సుందరం రాజు(40) సోమవారం ఉదయం కారులో పని నిమిత్తం నెల్లూరుకు బయల్దేరారు. మార్గమధ్యలో గురివిందపూడి సమీపంలోని ఓ లేఅవుట్‌లో కారులోనే మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచార మిచ్చారు. ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. గుండె పోటుతో మరణించి ఉండొచ్చని భావిస్తున్నారు. మృతుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని, గతంలో రెండు సార్లు గుండె పోటుకు గురైనట్లు బంధువులు చెప్పారని ఎస్సై రాకేశ్ తెలిపారు. అయితే మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొండెక్కిన కోడి ధర

**నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), గూడూరు పట్టణం, న్యూస్‌టుడే:** పండగ రోజు కోడి మాంసం ధరలు కొండెక్కాయి..వారం రోజుల వ్యవధిలోనే ట్రిపుల్ సెంచరీ దాటింది. గత కొన్ని నెలలుగా కేజీ బ్రాయిలర్ మాంసం ధర రూ.240 నుంచి రూ.260 మధ్య కొనసాగింది. రెండు వారాల వ్యవధిలోనే రూ.300 దాటింది. గత ఆదివారం నెల్లూరులో బ్రాయిలర్ మాంసం కేజీ రూ.294, స్కిన్‌లెస్ బ్రాయిలర్ రూ.324గా ఉంది. ప్రస్తుతం బ్రాయిలర్ మాంసం కేజీ రూ.310గా, స్కిన్ లెస్ రూ.340గా అమ్ముతున్నారు. కోళ్ల ఉత్పత్తి తగ్గడం ధర పెరుగుదలకు కారణమని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. పెరిగిన మాంసం ధరతో వినియోగదారులు వాపోతున్నారు.

# ఈ-నారీ పేరుతో సరికొత్త వ్యవస్థ

**నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే:** గ్రామాఖ్య సంఘాల్లో ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి తెలిపారు. మంగళవారం డీఆర్‌డీఏ కార్యాలయంలోని సమావేశమందిరంలో ఈ-నారీ, సీఆర్‌పీల విధానంపై ఏపీఎంలు, సీసీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ-నారీ పేరుతో సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పొదుపు సంఘాల సమావేశాలు నిర్వహించడంలో, సభ్యురాలికి అవగాహన కల్పించడంలో సీఆర్‌పీ వ్యవస్థ పని చేస్తుందన్నారు. సీఆర్‌పీలకు ఈనెల 20 నుంచి 25వ తేదీ లోపు మండల స్థాయిలో శిక్షణ పూర్తి చేయాలన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి


## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.16-537, 2వ అంతస్తు, ఇందిరా భవన్ రోడ్డు, నెల్లూరు

### స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం )

గమనిక: ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ ఎన్.సి.ఎల్.టి. చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైనది. అనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తేది: 30.11.2022 నాటి సర్టిఫికెట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్‌కు అనుగుణంగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా తేది:30.11.2022 నుండి మార్చబడినది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అదికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 14తో ప్రకారం సంక్రమించిన అధికారములను దిగువ సంతకం దారు అయిన ఎస్‌ఎఫ్‌ఎల్ అధీకృత అధికారి వారు వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని డి.10.01.2026న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

**రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా**

1) **మేకల సాయి మనోజ్‌కుమార్‌రెడ్డి,** తండ్రి మేకల నరేంద్రారెడ్డి, డి.నెం.25-02-1315, మేకల పార్వతిరెడ్డి వీధి, సాధన పబ్లిక్ స్కూల్, ఎన్.జి.ఓ కాలనీ , నెల్లూరు- 524005, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా
2) **మేకల బిందురెడ్డి,** తండ్రి మేకల నరేంద్రారెడ్డి, డి.నెం.25-02-1315, మేకల పార్వతిరెడ్డి వీధి, సాధన పబ్లిక్ స్కూల్, ఎన్.జి.ఓ కాలనీ, నెల్లూరు- 524005, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా
3) **మేకల నరేంద్రారెడ్డి,** తండ్రి మేకల కోటిరెడ్డి, డి.నెం.25-02-1315, మేకల పార్వతిరెడ్డి వీధి, సాధన పబ్లిక్‌స్కూల్, ఎన్.జి.ఓ కాలనీ, నెల్లూరు- 524005, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా
4) **రోండా శివ జయంత్‌రెడ్డి,** తండ్రి రోండా సుబ్బారెడ్డి, డి.నెం.25-13-549, మేకల పార్వతిరెడ్డి వీది, సాధన ప్రైమరీ స్కూల్, బి.వి.నగర్, నెల్లూరు- 524004, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

డిమాండ్‌నోటీసు ప్రకారం బకాయి మొత్తం రూ.44,18,319/- (నలభైనాలుగు లక్షల పద్దెనిమిది వేల మూడు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే),తదుపరి వడ్డీతో సహా

రుణ ఖాతా నెం. NELL2TF2112010002 డిమాండ్‌నోటీసు తేది: 22.07.2024

**స్థిరాస్తి వివరములు**

**షెడ్యూలు-1:- (పత్రంనెం.2069/2019 ప్రకారం ఆస్తి):-** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, నెల్లూరురిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ జిల్లా, నెల్లూరురూరల్ మండలం, కనుపర్తిపాడు గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా ప్రస్తుత నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెవిన్యూ రికార్డు సర్వేనెం.425/1సి4ఎ లోని ఎ.1.40 సెంట్లు భూమి , ప్రక్కనే వున్న భూమితో పాటు మార్పు చేసి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, నెల్లూరు వారిచే ఎల్‌పి.నెం. 267/2007/ఆర్.ఓ/ నెల్లూరు గా అప్రూవల్ పొంది "సత్యంజి హోమ్ సిటీ" పేరుతో వేసినిలేఔట్ లోని ఎ-బ్లాక్ నందు ప్లాటునెం.71 యొక్క విస్తీర్ణం 27.5 అంకణములు లేదా 220 చ.గ. ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: 33అ. వెడల్పు గల లేఔట్ రోడ్డు-33అ. పడమర:ప్లాటు నెం.44 -33అ. ఉత్తరం: ప్లాటు నెం.70-60అ. దక్షిణం: ప్లాటు నెం.72-60అ. ఈ హద్దుల మధ్య ఖాళీ స్థలం విస్తీర్ణం 27.5 అంకణములు లేదా 220 చ.గ. దారి హక్కు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.

**షెడ్యూలు-2:- (పత్రంనెం.2070/2019 ప్రకారం ఆస్తి):-** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, నెల్లూరురిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ జిల్లా, నెల్లూరురూరల్ మండలం, కనుపర్తిపాడు గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా ప్రస్తుత నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెవిన్యూ రికార్డు సర్వేనెం.425/1సి4ఎ లోని ఎ.1.40 సెంట్లు భూమి , ప్రక్కనే వున్న భూమితో పాటు మార్పు చేసి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, నెల్లూరు వారిచే ఎల్‌పి.నెం. 267/2007/ఆర్.ఓ/ నెల్లూరు గా అప్రూవల్ పొంది "సత్యంజి హోమ్ సిటీ" పేరుతో వేసినిలేఔట్ లోని ఎ-బ్లాక్ నందు ప్లాటునెం.44 యొక్క విస్తీర్ణం 27.5 అంకణములు లేదా 220 చ.గ. ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.71-33అ. పడమర: 33అ. వెడల్పు గల లేఔట్ రోడ్డు-33అ. ఉత్తరం: ప్లాటు నెం.45 - 60అ. దక్షిణం: ప్లాటు నెం.43-60అ. ఈ హద్దుల మధ్య ఖాళీ స్థలం విస్తీర్ణం 27.5 అంకణములు లేదా 220 చ.గ. దారి హక్కు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.

**షెడ్యూలు-3:- (పత్రంనెం.2071/2019 ప్రకారం ఆస్తి):-** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, నెల్లూరురిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ జిల్లా, నెల్లూరురూరల్ మండలం, కనుపర్తిపాడు గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా ప్రస్తుత నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెవిన్యూ రికార్డు సర్వేనెం.425/1సి4ఎ లోని ఎ.1.40 సెంట్లు భూమి , ప్రక్కనే వున్న భూమితో పాటు మార్పు చేసి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, నెల్లూరు వారిచే ఎల్‌పి.నెం. 267/2007/ఆర్.ఓ/ నెల్లూరు గా అప్రూవల్ పొంది "సత్యంజి హోమ్ సిటీ" పేరుతో వేసినిలేఔట్ లోని ఎ-బ్లాక్ నందు ప్లాటునెం.45 యొక్క విస్తీర్ణం 27.5 అంకణములు లేదా 220 చ.గ. ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.70-33అ. పడమర: 33అ. వెడల్పు గల లేఔట్ రోడ్డు-33అ. ఉత్తరం: ప్లాటు నెం.46 - 60అ. దక్షిణం: ప్లాటు నెం.44-60అ. ఈ హద్దుల మధ్య ఖాళీ స్థలం విస్తీర్ణం 27.5 అంకణములు లేదా 220 చ.గ. దారి హక్కు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.

**షెడ్యూలు-4:- (పత్రంనెం.2736/2019 ప్రకారం ఆస్తి):-** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, నెల్లూరురిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ జిల్లా, నెల్లూరురూరల్ మండలం, కనుపర్తిపాడు గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా ప్రస్తుత నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెవిన్యూ రికార్డు సర్వేనెం.425/1సి4ఎ లోని ఎ.1.40 సెంట్లు భూమి , ప్రక్కనే వున్న భూమితో పాటు మార్పు చేసి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, నెల్లూరు వారిచే ఎల్‌పి.నెం. 267/2007/ఆర్.ఓ/ నెల్లూరు గా అప్రూవల్ పొంది "సత్యంజి హోమ్ సిటీ" పేరుతో వేసినిలేఔట్ లోని ఎ-బ్లాక్ నందు ప్లాటునెం.70 యొక్క విస్తీర్ణం 27.5 అంకణములు లేదా 220 చ.గ. ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు:33అ. వెడల్పు గల లేఔట్ రోడ్డు-33అ. పడమర: ప్లాటు నెం.45- 33అ. ఉత్తరం: ప్లాటు నెం.69 - 60అ. దక్షిణం: ప్లాటు నెం.71-60అ. ఈ హద్దుల మధ్య ఖాళీ స్థలం విస్తీర్ణం 27.5 అంకణములు లేదా 220 చ.గ. దారి హక్కు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా(SFL) అధీకృత అధికారిపైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకుగానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం : నెల్లూరు-1
తేది : 10.01.2026

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.16-537, 2వ అంతస్తు, ఇందిరా భవన్ రోడ్డు, నెల్లూరు

### స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం )

గమనిక: ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ ఎన్.సి.ఎల్.టి. చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైనది. అనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తేది: 30.11.2022 నాటి సర్టిఫికెట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్‌కు అనుగుణంగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా తేది:30.11.2022 నుండి మార్చబడినది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అదికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 14తో ప్రకారం సంక్రమించిన అధికారములను దిగువ సంతకం దారు అయిన ఎస్‌ఎఫ్‌ఎల్ అధీకృత అధికారి వారు వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని డి.10.01.2026న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

**రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా**

1) **మేకల సాయి మనోజ్‌కుమార్‌రెడ్డి,** తండ్రి మేకల నరేంద్రారెడ్డి, డి.నెం.25-02-1315, మేకల పార్వతిరెడ్డి వీధి, సాధన పబ్లిక్ స్కూల్, ఎన్.జి.ఓ కాలనీ , నెల్లూరు- 524005, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా
2) **మేకల నరేంద్రారెడ్డి,** తండ్రి మేకల కోటిరెడ్డి, డి.నెం.25-02-1315, మేకల పార్వతిరెడ్డి వీధి, సాధన పబ్లిక్‌స్కూల్, ఎన్.జి.ఓ కాలనీ, నెల్లూరు- 524005, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా
3) **రోండా శివ జయంత్‌రెడ్డి,** తండ్రి రోండా సుబ్బారెడ్డి, డి.నెం.25-13-549, మేకల పార్వతిరెడ్డి వీది, సాధన ప్రైమరీ స్కూల్, బి.వి.నగర్, నెల్లూరు- 524004, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

డిమాండ్‌నోటీసు ప్రకారం బకాయి మొత్తం రూ.90,62,374/- (తొంభై లక్షల అరవై రెండు వేల మూడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే),తదుపరి వడ్డీతో

రుణ ఖాతా నెం. NELL2TF2304040004 డిమాండ్‌నోటీసు తేది: 06.08.2024

**స్థిరాస్తి వివరములు**

**షెడ్యూలు-1:- (పత్రంనెం.135/2023 ప్రకారం ఆస్తి):-** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా బుజబుజ నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ నెల్లూరుమున్సిపల్ కార్పొరేషన్ కనుపర్తిపాడు గ్రామం- సర్వేనెం.311/2లో ఎ.1.30 సెంట్లు,సర్వేనెం.314లో ఎ.0.67సెంట్లు, సర్వేనెం. 323/1ఎ2 లో ఎ.1.55 సెంట్లు, సర్వేనెం.323/2లో ఎ.0.40 సెంట్లు, సర్వేనెం.527లో ఎ.1.64 సెంట్లు వెరశి ఎ.5.56 సెంట్ల భూమిని మార్పుచేసి నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) వారిచే ఎల్‌పి.నెం.6/2022/1031/ఎన్‌ఎంసి/డిపిఎంఎస్‌గా అప్రూవల్ పొంది మేకా గోల్ పేరున వేసిన లేఔట్‌లోని ప్లాటు నెం.6 విస్తీర్ణం 93.92 అంకణములు లేదా 751.36 చ.గ. ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: లేఔట్ రోడ్డు, దక్షిణం: మేకల నరేంద్రారెడ్డికి చెందిన ప్లాటు నెం.7, పడమర: లేఔట్ యొక్క కాంపౌండ్ గోడ, ఉత్తరం: ప్లాటు నెం.4 & 5

**షెడ్యూలు-2:- (పత్రంనెం.134/2023 ప్రకారం ఆస్తి):-** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా బుజబుజ సబ్ రిజిస్ట్రేషన్ నెల్లూరుమున్సిపల్ కార్పొరేషన్ కనుపర్తిపాడు గ్రామం- సర్వే నెం.311/2లో ఎ.1.30 సెంట్లు,సర్వేనెం.314లో ఎ.0.67సెంట్లు, సర్వేనెం. 323/1ఎ2 లో ఎ.1.55 సెంట్లు, సర్వేనెం.323/2లో ఎ.0.40 సెంట్లు, సర్వేనెం.527లో ఎ.1.64 సెంట్లు వెరశి ఎ.5.56 సెంట్ల భూమిని మార్పుచేసి నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) వారిచే ఎల్‌పి.నెం.6/2022/1031/ఎన్‌ఎంసి/డిపిఎంఎస్ గా అప్రూవల్ పొంది మేకా గోల్ పేరున వేసిన లేఔట్‌లోని ప్లాటు నెం.7 విస్తీర్ణం 89.76అంకణములు లేదా 718.08 చ.గ. ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: లేఔట్‌రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.8, పడమర: ఈ లేఔట్ యొక్క కాంపౌండ్ గోడ, ఉత్తరం: మేకల నరేంద్రారెడ్డికి చెందిన ప్లాటు నెం.6

**పై రెండు అయిటంలు 1&2 యొక్క విస్తీర్ణం 1469.44 చ.గ. ఖాళీ స్థలం మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులు, అనుబంధాలతో సహా.**

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా(SFL) అధీకృత అధికారిపైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకుగానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం : నెల్లూరు-1
తేది : 10.01.2026

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



## EENADU Classifieds

**EDUCATION**

**DISTANCE EDUCATION**

B.Tech, M.Tech, MBA, MCA, M.Sc, B.Sc, BCA, BBA, B.Com, B.A, B.Lisc, M.Lisc, Ph.D, Paramedical, B.Voc, M.Voc, RIPS, Nellore. ✆ 80080 10144

**PERSONAL INTEREST COURSES**

**SPORTS AND GAMES**

**లైట్ హౌస్** క్యారమ్స్ కోచింగ్ సెంటర్‌లో మీ పిల్లల భవిష్యత్తు కొరకు జిల్లా, రాష్ట్రస్థాయి అనుభవజ్ఞులచే క్యారం నేర్పబడును. రైల్వే ఫీడర్స్ రోడ్, నెల్లూరు. ✆8466967799

**REAL ESTATE**

**నరుకూరు ప్రాంతాలలో** ఇండ్లు, ప్లాట్లు, స్థలములు, పొలములు కొన, అమ్మదలచిన శ్రీ రేణుకా పుట్టాలమ్మ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ, అన్నం రామచంద్రయ్య. ✆ 9440613669

**ధనలక్ష్మీపురం, కాకుపల్లి** ఎంట్రన్స్‌లో ఫార్చ్యూన్ హైట్స్ లేఅవుట్ నందు 21.5 అం||లలో అద్భుతమైన డూప్లెక్స్ విల్లా & G-1 విల్లా అమ్మబడును. & ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్స్ సౌకర్యం & టెలికాలర్స్ కావలెను. ✆ 93469 48665

**FLAT FOR SALE**

Festive offer 9,99,999 own 2 bhk flat 1099 sft approved high rental Sricity Tada ready june. ✆ 9963029295

**PLOT FOR SALE**

భోగి మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో
**Sri Gowri Preethi Developers & Builders**
Address: 3rd Floor, Ramana Arcade, Opp: Nethaji Statue, Srinivasa Agraharam, Nellore,
**DRR Enclave** (నెల్లూరు కోనసీమ) **Plots for sale**
మన నెల్లూరు నగరం ఆత్మకూరు బస్టాండు నుండి కేవలం 9 కి.మీ. దూరంలో ఇందుకూరుపేట మండలం 7వ మైలు దగ్గర మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న DRR Enclave నందు ఇప్పటికే గృహనిర్మాణాలు జరిగివున్న నెల్లూరు కోనసీమ లాంటి ప్రాంతంలో అతి తక్కువ ధరకే ప్లాట్లు కలవు. ప్రశాంతమైన వాతావరణం, డ్రైనేజి మరియు విద్యుత్ సౌకర్యంతో కలిగిన ప్లాట్లు మీ సొంతం చేసుకునే సువర్ణ అవకాశం.
**Ph.No. 80199 00299**

**నెల్లూరు ముత్తుకూరు** రోడ్ బ్రహ్మదేవిలో NUDA అప్రూవల్‌తో అన్ని డెవలప్‌మెంట్ అం. కేవలం: 44,900 /- మాత్రమే & హరనాథపురంలో అపార్ట్‌మెంట్స్ మధ్యలో కార్నర్ బిట్ 33 అం||లు, 1అం|| 3,50,000/- ✆8523059539

**46 అంకణాల** ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ వరిగొండ నందు నెల్లూరు - ముత్తుకూర్ రోడ్డుకు 100 మీటర్ల దూరంలో 11వ మైలురాయి దగ్గర అమ్మకానికి కలదు. Ph: 9246883568.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**LEASE/ SALE**

**ప్రముఖ** కంపెనీ బ్రాండెడ్ ప్రొవిజన్స్ షాపు ఏరియాల వారీగా లీజ్ లేదా సేల్‌కి ఇవ్వబడును. Contact Number ✆ 90329 29369

**TO LET**

TO-LET: Available Ground Floor Beside Ayush Dental Care for Rent. Ramalingapuram, Nellore. What's app only. Cell: 9052154399

**JOBS**

**నెల్లూరులో ప్రముఖ** సంస్థ నందు పని చేయుటకు క్రింది డిపార్ట్‌మెంట్‌లకు 40 సం||లోపు జెంట్స్ స్టాఫ్ కావలెను. అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, డ్రైవర్లు, ఫోటో షాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. Contact ✆ 8555993478

**కారు** లేదా వ్యాన్ నడుపుటకు లైట్ మోటర్ వెహికల్ లైసెన్స్ ఉన్న డ్రైవర్ కావలెను. జీతం:13,000 to 15,000/-. Cont: 6302451781.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

# కావలి

• కావలి • ఉదయగిరి • ఆత్మకూరు

వింజమూరు: ఎంపీడీవో కార్యాలయంలో భోగి మంటలు

కుర్చీలాటలో మహిళలు

## గ్రామాల్లో ముందస్తు సంబరాలు

వింజమూరు, న్యూస్‌టుడే : పట్టణంలో మంగళవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ముగ్గులు, మ్యూజికల్ ఛైర్, నృత్యాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. భోగిమంటలు వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వనిపెంట హైమావతి, ఎంపీడీవో కె.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కె. రామారావు సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల తోపాటు పలుగ్రామాల్లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. జడ్పీ బాలుర పాఠశాలలో వింజమూరు కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 1.10 లక్షల బహుమతులతో గురువారం నుంచి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో వీరదిమ్మ మనోహర్‌రెడ్డి, బుర్రా వంశీ జ్ఞాపకార్థం బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

### దువ్వూరులో మొక్కల పెంపకం

దువ్వూరు (సంగం): స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా దువ్వూరులో ఎంపీడీవో షాలెట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. గ్రామసర్పంచి ఎం.కృష్ణమ్మ, పంచాయతీ కార్యదర్శి హమీద్, తెదేపా నాయకులు ఎం.శ్రీనివాసులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలో భోగిమంటలు

కావలి: పురపాలక కార్యాలయ ఆవరణలో మంగళవారం భోగి మంటలు వేశారు. కమిషనర్ శ్రావణ్‌కుమార్, డీఈ సాయిరాం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఐడీఎస్ఎంటీ ప్లాట్ల వేలంతో పురపాలకానికి రూ.13 కోట్ల వరకు ఆదాయం సమకూరనుందన్నారు. వీటితో అభివృద్ధి పనులు చేస్తామన్నారు.

**ముగ్గుల పోటీలు :** కొండాపురం: మండలంలోని మక్కెనవారిపాలెంలో అధికారులు, తెదేపా నాయకులు కలిసి సంక్రాంతి సంబరాలు మంగళవారం నిర్వహించారు. టెలికాం అడ్వైజరీ కమిటీ ఉదయగిరి నియోజకవర్గ డైరెక్టర్ తాటికొండ అనూష మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎంపీడీవో ఆదినారాయణ, మాజీ జడ్పీటీసీ దామా మహేశ్వరరావు, తెదేపా మండలాధ్యక్షుడు పోలినేని చంద్రబాబునాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు సంబరాల్లో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాల పంపిణీ

వింజమూరు, న్యూస్‌టుడే : పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి పండగ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ జీతాలకు పనిచేస్తున్న 67 మంది కార్మికులకు పంచాయతీ తరఫున నిత్యావసరాలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వనిపెంట హైమావతి, జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో కె. శ్రీనివాసులురెడ్డి, సర్పంచి ఎన్. సుజన, కార్యదర్శి కె.రామారావు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## పల్లె వాకిళ్లు.. సంక్రాంతి లోగిళ్లు

బస్సుల వద్ద రద్దీ

న్యూస్‌టుడే, ఉదయగిరి

ఇళ్ల ముందు సప్తవర్ణాల రంగవల్లులు.. వాటి మధ్యలో పూలతో గొబ్బెమ్మలు.. ఉదయాన్నే హరిదాసుల కీర్తనలు.. డూడూబసవన్నల ఆటలు.. దూరప్రాంతాల్లో ఉన్న వారి రాకతో ఊరంతా ఒకటే సందడి. ముగ్గులు, ఆటల పోటీలు.. సంక్రాంతితో పల్లెలకు కళ వచ్చింది. ఏ వాడకు వెళ్లినా సంబరాల వాతావరణమే. ఏ ఇంట చూసినా పిల్లాపాపలతో కళకళలాడుతోంది. ఈ పండగను ఆనందంగా చేసుకోవడానికి బతుకుదెరువు కోసం వలసవెళ్లిన పల్లె వాసులు స్వగ్రామాలకు చేరుకున్నారు.

**భోగికి సిద్ధం :** భోగి మంటలు వేసేందుకు అన్నీ సిద్ధం చేసుకున్నారు. మంటలు వేసేందుకు తాటి మట్టలు,. కంప, వృథా కొయ్యలు పోగు చేశారు. ఇళ్ల ముందు బుధవారం వేకువజామునే మంటలు వేయనున్నారు. **బిట్రగుంట:** బోగోలు కుమ్మరవీధి యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా సంక్రాంతి సంబరాలు చేస్తున్నారు. భారీ నజరానాలు ప్రకటించి జిల్లా స్థాయి చెడుగుడు పోటీలకు సిద్ధమైంది. బోగోలు యాదవపాలెం దళితవాడలు, చెంచులక్ష్మీపురంలో కోలాటాలు జరుగుతున్నాయి. విశ్వనాథరావుపేటలోని రామస్వామిపాలెం పరిధిలో.. అంబేద్కర్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంబరాలకు సిద్ధమయ్యారు. ఎస్వీపాలెంలో ఎడ్లపందేలు ఏర్పాటుచేస్తున్నారు. మత్స్యకార గ్రామాల్లో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. మహిళలకు రంగవల్లులు కుర్చీలాట, తాడాట వంటివి ఏర్పాటు చేస్తున్నారు. ఊరూరా సంక్రాంతి సంబరాల కోలాహలం నెలకొంది.

కొండాపురం: మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మడపల్లిలో సంక్రాంతి సంబరాలు

**కోలాహలమే..**

**చేజర్ల:** మండలంలోని మడపల్లిలో పండగ మూడు రోజులు ప్రత్యేకంగా సాగుతాయి. భోగి రోజు ఆలయం ముందు ఊరంతా కలిసి భోగిమంట వేసి భజనలు వేస్తారు. పెద్ద పండగ నాడు అంతా ఆధ్యాత్మిక చింతనే. ఉదయాన్నే కంకణధారులై పూజలు చేస్తారు. రాత్రంతా కోలాట మాడి అగ్ని గుండ ప్రవేశం చేస్తారు. వసంతోత్సవం, పార్వేటతో కనుమ కన్నుల పండువలా సాగుతోంది.

**ఆత్మీయ సమ్మేళనాలు:** చేజర్లలో సంక్రాంతి సంబరాలు పూర్వ విద్యార్థులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా వీరంతా సమావేశమవుతారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు బ్యాచ్‌ల వారీగా సమావేశాలు నిర్వహిస్తారు. యోగ క్షేమాలు తెలుసుకొని అనుబంధాన్ని పంచుకుంటారు. చదువు చెప్పిన ఉపాధ్యాయలను కలిసి ఆశీర్వచనాలు పొందుతారు.

**గ్రామాభివృద్ధి సమావేశాలు:** నడిగడ్డ అగ్రహారం, కాకివాయి గ్రామాల్లో ప్రతి సంక్రాంతికి గ్రామాభివృద్ధి సమావేశాలు నిర్వహిస్తారు. వచ్చే ఏడాది చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. యువత, విద్యావంతులు జన్మభూమికి సేవ చేస్తారు.

### మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

**సమస్య:** సంగంలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై బెజవాడ పాపిరెడ్డికాలువ వంతెన నుంచి తనిఖీ కేంద్రం వరకు మార్జిన్‌లో మట్టి చేరడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – వెంకటేశ్, సంగం

**సమాధానం:** పరిశీలించి మట్టిని తొలగిస్తాం. – పాపారావు, ర.భ శాఖ ఏ.ఈ

? మా గ్రామంలో ఇళ్లలోని వీధుల్లోకి వస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. – రవి, కేతిగుంటలో

✓ మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం.–నాగేశ్వర ప్రసాద్, ఎంపీడీవో.

? మాప్రాంతంలోకోతుల బెడద ఎక్కువగా ఉంది. – శివరామకృష్ణ, వెంగళరావునగర్‌లో

✓ వెంటనే సమస్యను పరిష్కరిస్తాం. – బషీర్, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్, కావలి పురపాలకం

?మా గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇళ్ల వద్ద వ్యర్థాలు వేస్తున్నారు. దుర్వాసన వస్తున్నందున ఇబ్బందులు పడుతున్నాం. – హరి,లింగంగుంట

✓ సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగిస్తాం. – రమణరావు, పంచాయతీ కార్యదర్శి –న్యూస్‌టుడే, అనంతసాగరం

### పెట్టెల్లో భద్రం.. దోమల స్వైరవిహారం

దోమల నివారణకు పంచాయతీలకు ఇచ్చిన ఫాగింగ్ యంత్రాలను మూలనపెట్టారు. యంత్రాలను పెట్టెల్లో భద్రంగా దాచారు. బోడవారిపల్లి పంచాయతీలోని రైతు సేవా కేంద్రంలో అట్టపెట్టెలో నుంచి బయటకు తీసిన దాఖలాల్లేవు. ఈవిషయమై డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున మాట్లాడుతూ వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, దుత్తలూరు

### గోతులమయంగా రహదారి

కలిగిరి- సంగం రోడ్డు నుంచి పాతనాపురం ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి గోతులమయంగా తయారైంది. ప్రజలు నిత్యం ఈ రోడ్డుపైనే రాకపోకలు సాగించాల్సి ఉంది. చిన్న వర్షం కురిసినా గోతుల నిండా నీరు చేరుతుంది. ఈ విషయమై పీఆర్ ఏఈ రవీంద్ర మాట్లాడుతూ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కలిగిరి

### పశువుల సంచారం.. వాహనదారులకు ప్రమాదం

మండలంలోని అనంతసాగరం, మంచాలపల్లి, సోమశిల తదితర గ్రామాల్లో ప్రధాన రహదారులపై ఆవుల సంచారంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అనంతసాగరం

### ఉద్యానవనం.. బాగుచేస్తే ఆహ్లాదం

బిట్రగుంట రైల్వేస్టేషన్‌కు పడమర ఉన్న చిన్నపిల్లల పార్కు అధ్వానంగా తయారైంది. దీంతో రైల్వే కార్మిక, విశ్రాంత ఉద్యోగుల కుటుంబాల్లో పిల్లలు ఆడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే ఉన్నతాధికారులు దీన్ని వినియోగంలోకి తీసుకురావాలని కార్మిక సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, బిట్రగుంట

### కొండచిలువ ఆవాసం.. సిబ్బందికి భయం

సంగం బ్యారేజి నుంచి కనిగిరి జలాశయం, పాపిరెడ్డి కాలువకు నీటిని తరలించే రెగ్యులేటరు షట్టరుపై కొండ చిలువ ఏడాదికిపైగా ఉంటుంది. ఇది తరచూ బయటకు వస్తోంది. ఈ షట్టరు నియంత్రించే సమయంలో సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. –న్యూస్‌టుడే, సంగం

## క్రీడలతో మానసికోల్లాసం

మేకపాటి శాంతకుమారి

క్రీడాకారులతో మాట్లాడుతున్న మేకపాటి శాంతకుమారి, చంద్రశేఖర్‌రెడ్డి

మర్రిపాడు, న్యూస్‌టుడే : క్రీడలతో ఆరోగ్యవంతమైన జీవితం అలవడుతుందని గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మేకపాటి శాంతకుమారి అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆంధ్ర విద్యార్థి సంఘం, ఎంఎస్‌కే ఆధ్వర్యంలో మంగళవారం మర్రిపాడులో జరుగుతున్న కబడ్డీ పోటీలను మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో భాజపా నియోజకవర్గ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

## క్రీడలతో యువతకు ఉత్సాహం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

వరికుంటపాడు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా వరికుంటపాడులో సుంకర, బోయిడి ఆధ్వర్యంలో మంగళవారం క్రికెట్ పోటీలను మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి ప్రారంభించారు. తిమ్మారెడ్డిపల్లెలో జనసేన ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. 33 జట్లు పాల్గొనగా తిమ్మారెడ్డిపల్లెకు చెందిన కిశోర్ జట్టు ప్రథమ స్థానం, వసీమ్ జట్టు ద్వితీయ స్థానంలో నిలవగా.. బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్, జనసేన నియోజక వర్గ పీవోసీ కొట్టే వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పఠాన్ నాయబ్‌రసూల్, సొసైటీ డైరెక్టర్ మేడిద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కూటమి సర్కారు సంకల్పం

### అసంపూర్తి వైద్య భవనాలకు మోక్షం

న్యూస్‌టుడే, దుత్తలూరు

వైద్య సేవలు ప్రతి ఇంటికే అందిస్తామని గత వైకాపా ప్రభుత్వం ఊదరగొట్టి నిర్మించతలపెట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అసంపూర్తిగా మిగిలిపోయాయి. గుత్తేదారులకు సకాలంలో బిల్లులు మంజూరు చేయకపోవడంతో పనులు పూర్తి చేయలేదు. కూటమి ప్రభుత్వం వీటిని పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఉదయగిరి నియోజకవర్గంలో 143 పంచాయతీలుండగా 95 సచివాలయాలను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వైద్యశాలలు ఉన్నచోట్ల తప్ప మిగిలిన సచివాలయాల వద్ద విలేజ్ హెల్త్ క్లినిక్‌లను మంజూరు చేసింది. 82 విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు గాను 57 చోట్ల మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన చోట్ల అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. వీటి ద్వారా పేదలకు ప్రాథమిక స్థాయిలోనే రోగాలను నిర్ధారించి చికిత్స చేయాలన్నదే ధ్యేయం. అప్పట్లో వీటిల్లో పనిచేసేందుకు ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యదర్శులను కూడా నియమించారు. ఈ నేపథ్యంలో ఒక్కో భవన నిర్మాణానికి రూ. 17.05 లక్షల చొప్పున మంజూరు చేసింది. భవన నిర్మాణాలకు ఈ నిధులు సరిపోకపోవడంతో మళ్లీ అప్పట్లోనే ఒక్కో భవనానికి అదనంగా రూ. 3.03 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేసింది. గత వైకాపా ప్రభుత్వం గుత్తేదారులకు సక్రమంగా నిధులు విడుదల చేయకపోవడంతో నిర్మాణాలను అర్ధాంతరంగా నిలిపివేశారు. ఈక్రమంలో వీటిని పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతంలో ఇచ్చిన రూ. 21.08 లక్షలు కాకుండా ఒక్కో భవనానికి రూ.30 లక్షలు అవసరమని గుర్తించారు.

దుత్తలూరు మండలంలో అసంపూర్తిగా ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం

**ప్రతిపాదనలు పంపాం : తిరుమలయ్య, పీఆర్ ఏఈ**

విలేజ్ హెల్త్ క్లినిక్‌లు చాలా అసంపూర్తిగా ఉన్నాయి. నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో గుత్తేదారులు పనులు నిలిపేశారు. వాటిని పూర్తి చేయాలనే లక్ష్యంతో అదనపు నిధుల కోసం ప్రభుత్వం ప్రతిపాదనలు కోరితే మండలాల వారీగా నివేదిక పంపాం. త్వరలో నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. విడుదల కాగానే పనులు ప్రారంభిస్తాం.

### పప్పులవారిపల్లిలో రెవెన్యూ గ్రామసభ

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని ఆర్లపడియ పంచాయతీ పప్పులవారిపల్లిలో మంగళవారం వన్ మంత్- వన్ విలేజ్- ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దారు రామ్మోహన్ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై రైతులు అర్జీలు అందజేశారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని తహసీల్దారు తెలిపారు.కార్యక్రమంలో ఆర్ఐ అబ్బాస్‌అలీ పాల్గొన్నారు.

### విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుక

సంగం, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా సంగంలో మంగళవారం వైకాపా మండల సమన్వయకర్త పి.శంకరరెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. వై.ఎస్.ఆర్. విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు కె.రఘునాథరెడ్డి, జహంగీర్ పాల్గొన్నారు.

### క్రీడలతో మనో వికాసం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: క్రీడలు మనోవికాసానికి బాటలు వేస్తాయని సీపీఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు అన్నారు. మంగళవారం డీవైఎఫ్ఐ ఆటల పోటీలు ప్రారంభించారు. పురపాలక బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం నుంచి క్రీడా ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

### సోమశిలకు 3,697 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయానికి మంగళవారానికి ఎగువ ప్రాంతాల నుంచి 3,697 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 72.065 టీఎంసీల నీరు నిల్వ ఉంది. 17, 18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, క్రస్ట్ గేట్ల లీకేజీల నుంచి 50, పవర్ టన్నెల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 1,500, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 600 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 270 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

### సామూహికంగా ఎలుకల నిర్మూలన

వెంగారెడ్డిపాళెం (సంగం), న్యూస్‌టుడే: ఎలుకలతో పంటకి భారీ నష్టం కలుగుతుందని, వాటిని సామూహికంగా నిర్మూలించాలని వ్యవసాయ శాఖ కోవూరు సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు అనిత సూచించారు. వెంగారెడ్డిపాలెంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రైతులకు సూచనలు చేశారు. మండల వ్యవసాయాధికారి శశిధర్ ప్రయోగాత్మకంగా చేసి అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచి ఆనం ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పండగ పేరుతో జూదాలొద్దు

ఉదయగిరి, న్యూస్‌టుడే : పండగ పేరుతో పేకాట, కోడిపందేల స్థావరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపట్టాలని తహసీల్దారు రామ్మోహన్ సూచించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగను సంప్రదాయబద్ధంగా కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాలతో చేసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పేకాట, కోడి పందేల నిర్మూలనకు సచివాలయాల వారీగా అధికారులతో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఇంద్రసేనారెడ్డి, పశు వైద్యాధికారి రాఘవేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

### స్వాగత బోర్డుల ఏర్పాటు

స్వాగతం పలుకుతూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ

దుత్తలూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పరిశుభ్రత చర్యలు చేపట్టి బయట ప్రాంతాల నుంచి వచ్చే వారికి స్వాగతం పలికేలా బోర్డులు ఏర్పాటుచేస్తున్నట్లు ఎంపీడీవో ఎల్. చెంచమ్మ తెలిపారు. అందులో భాగంగా మంగళవారం దుత్తలూరు పంచాయతీలో మంగళవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున, డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

### 18 న కాశినాయన జయంతి

సీతారామపురం, న్యూస్‌టుడే : మండలంలోని బెడుసుపల్లిలో అవధూత కాశినాయన జయంతి వేడుకలను ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు ఆయన మనవడు మున్నెల్లి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

## రక్తదానంతో మరొకరికి పునర్జన్మ

వరికుంటపాడు, న్యూస్‌టుడే: రక్తదానంతో మరొకరికి పునర్జన్మ కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు కుమ్మిత శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దిరెడ్డిపల్లెలో జనవిజ్ఞాన వేదిక సహకారంతో పచ్చవ లక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాతలకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షుడు పి.మాల్యాచలం, మండలాధ్యక్షుడు కరిముల్లా, మండల తెదేపా అధ్యక్షుడు చంద్రా మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు. **చేజర్ల :** సంకాంత్రి సందర్భంగా మండలంలోని ఏటూరు, ఎన్వీకండ్రిక, గాలిపాలెంలో యువత రక్తదానం చేసింది. రెడ్‌క్రాస్ సంచార వాహనం ద్వారా గ్రామాల్లో నిర్వహించిన శిబిరాల్లో యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో మోటివేటర్లు వెంగబాబు, ప్రతాప్‌రెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చేజర్లలో వైకాపా నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు.

రక్తదాతలకు పత్రాలు ఇస్తున్న నాయకులు

జలదంకి : సంక్రాంతి వేడుకల్లో భాగంగా 18 ఏళ్లుగా జలదంకి ప్రాంత యువకులు క్రమం తప్పకుండా రక్తదానం చేయడం సంతోషమని భాజపా జిల్లా కార్యదర్శి, ఐకేర్ మిషన్ వ్యవస్థాపకుడు వడ్డే శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం జలదంకి పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో జలదంకి జెమ్స్ ఐ కేర్ మిషన్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ కావలి శాఖ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. 22 మంది యువకులు రక్తదానం చేశారు. జలదంకి జెమ్స్ అధ్యక్షుడు వల్లంరెడ్డి బాబుల్‌రెడ్డి, కె.శ్రీనివాసులురెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, పెట్లూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

## ఇందిరమ్మ కాలనీలో కరెంటోళ్ల జనబాట

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో కరెంటోళ్ల జనం బాట కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ ఎస్ఈ రాఘవేంద్రం పాల్గొని స్థానికుల సమస్యలపై ఆరా తీశారు. వాటిని పరిష్కరించాలంటూ స్థానిక ఏఈ చేజర్ల శ్రీనివాసులురెడ్డికి ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ బెనర్జీ, డీఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వాహనం ఢీకొని చుక్కల దుప్పి మృతి

చేజర్ల, న్యూస్‌టుడే: మండలంలోని చిత్తలూరు- ఆదూరుపల్లి మధ్య మంగళవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొని చుక్కల దుప్పి చనిపోయింది. ఉదయాన్నే అటుగా వెళ్లినవారు చూసి అటవీ సిబ్బందికి సమాచారం అందించారు. డీఆర్‌వో ఖాజారసూల్, ఎఫ్‌బీవో సలీం కళేబరాన్ని స్వాధీనం చేసుకుని ఆదూరుపల్లి అటవీ ఠాణాకు తరలించారు. పశువైద్యాధికారి రాజేష్ పంచనామా పరీక్షలు నిర్వహించారు. అనంతరం దుప్పి కళేబరాన్ని ఖననం చేశారు.

### పట్టాలు దాటుతూ మృతి

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని కళుగోళమ్మ ఆలయం వెనుక వైపు నుంచి వైకుంఠపురం ప్రాంతంలోని ఇంటికి రైలు పట్టాలు దాటి వెళుతూ ఒకరు మృతి చెందిన ఉదంతమిది. వడ్రంగి పనిచేసే గట్టుపల్లి బ్రహ్మయ్య (51) మంగళవారం మద్యం మత్తులో పట్టాలు దాటుతూ కంకరరాళ్లపై అదుపు తప్పి పడిపోయారు. తల నుదుటిపై గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

## బస్సులు లేక.. గమ్యానికి చేరుకోలేక

బస్సుల కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, దగదర్తి

మండలంలో బస్సుల కొరతతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 20 పంచాయతీలు, 37,438 మంది జనాభా ఉన్నారు. వీరిలో 17,837 మంది మహిళలు ఉన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినా బస్సుల లేక ఆ సౌకర్యాన్ని వినియోగించుకోలేకపోతున్నారు. ఇంత పెద్ద మండలానికి నాలుగు ఆర్టీసీ బస్సులు మాత్రమే ఉండడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. బస్సు లేని గ్రామాలు మండలంలో మూడొంతులకు పైగా ఉన్నాయి. నెల్లూరుకు వెళ్లే దినసరి కూలీలు ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారు. దీంతో ప్రయాణికులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు..

**విద్యార్థుల అవస్థలు**

పాఠశాలలకు వెళ్లేందుకు సకాలంలో బస్సులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కట్టుబడిపాలెం ఉన్నత పాఠశాలకు తురిమెర్ల, రెడ్డిపాలెం, చెన్నూరు, రంగసముద్రం, మారెళ్లపాడు తదితర ప్రాంతాల విద్యార్థులు వస్తారు. బస్సు సౌకర్యం లేక వీరు నానా అవస్థలు పడుతున్నారు. ఆటోల్లో ప్రమాదకరంగా వస్తున్నారు. దుండిగంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులదీ ఇదే పరిస్థితి. అక్కడికి మనుబోలుపాడు, బోడగుడిపాడు, రంగసముద్రం, కాట్రాయపాడు, ధర్మవరాల నుంచి విద్యార్థులు వస్తుంటారు. అయిదు పంచాయతీలకు అనుకూలంగా ఉన్న వెలుపోడుకు రహదారి సరిగా లేని కారణంగా బస్సు ఎప్పుడు నిలిపివేస్తారో తెలియని పరిస్థితి. దీంతో దగదర్తి ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు నానాఇబ్బందులు పడుతున్నారు. తురిమెర్లకు ఉన్న ఒక్క దాన్ని రద్దు చేయడంతో ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు.

**ఇబ్బందులు లేకుండా చర్యలు**

– వెంకటేశ్వర్లు, ఎంపీడీవో

ప్రయాణికుల ఇబ్బందులను ఆర్టీసీ అధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తాం.


**IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE: NELLORE**

E.P. No. 76 / 2024

O.S. No. 178 / 2017

Kanchamreddy Nagi Reddy, S/o. Pedda Malakonda Reddy - Decree Holder

Vs.

Acholu Pappi Reddy, S/o. Bayyapa Reddy - Judgment Debtor

**వేలం ప్రకటన**

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే. 21-01-2026దిన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొన వచ్చును.

**E.P. SCHEDULE PROPERTY**

SPSR Nellore District Registration - Vinjamuru Sub Registration area - Property is situated at Nadimuru, Kaligiri Village, Kaligiri Mandal- Particulars of immovable properties.

| Item No. | Survey No. | Total extent | Block No. | Door No. | Site ankanams | House |
|---|---|---|---|---|---|---|
| 1 | 489 | Ac.4-98 Cents | 7 | 7/25 | 20 ankanams | House |
| 2 | 489 | Ac.4-98 Cents | 7 | 7/25 | 20 ankanams | House |

bounded by twelve portions house i.e., item 1 & 2. East: Road, South: House site of Noti Subba Rao, West: House site of Shaik Rafi, North: House of Pallikittala Malakondaiah.

DHR Value of Rs. 12,00,000/-

Amin Value of Rs. 40,00,000/-

Test Value of Rs. 70,00,000/-

షేక్ అన్వర్ బాషా, B.Com., L.L.B., డిక్రీహోల్డర్ తరఫు అడ్వకేట్, నెల్లూరు.


(c) eenadu

మా ప్రియమైన పెద్దాయనకు,
వారి కుటుంబ సభ్యులకు అచ్చ తెలుగు
సంక్రాంతి
శుభాకాంక్షలు

శ్రీ ముప్పవరపు
వెంకయ్య నాయుడు గారూ..!

నెల్లూరు జిల్లా సామాన్య రైతు కుటుంబంలో జన్మించి అసమాన ప్రతిభా పాటవాలతో దేశ అత్యున్నత పదవులు అలంకరించారు.
సింహపురి ఖ్యాతిని విశ్వవ్యాప్తపరిచారు.

అచ్చమైన ఆరడుగుల తెలుగుతనం ఉట్టిపడే సాంప్రదాయ పంచ కట్టులో తెలుగుజాతికే మకుటాయమానమయ్యారు.

తెలుగుజాతి గర్వించే నాయకుడిగా, సింహపురి ముద్దుబిడ్డగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో సిద్ధాంతాలకు కట్టుబడి, స్వయంకృషితో దేదీప్యమానమై వెలుగొందారు.

నెల్లూరు జిల్లాకు సుదీర్ఘకాలంగా ఎన్నో అభివృద్ధి ఫలాలు అందించి సువర్ణాక్షర చరితులయ్యారు.

వాక్చాతుర్యంతో, సుకుమారమైన చలోక్తులతో, రాజకీయ ప్రత్యర్థులను సైతం వీరాభిమానులుగా మార్చుకొని, నాడు అసెంబ్లీ టైగర్‌గా పేరుగాంచారు.

తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, ఇంగ్లీష్‌తో పాటు అనేక భాషలలో అనర్గళంగా మాట్లాడుతూ అలుపెరుగని గళంతో దేశవ్యాప్తంగా విరామం ఎరుగని పయనంతో ప్రతి ప్రాంతాన్ని పలకరించారు. మీ గళాన్ని వినిపించారు! జనాన్ని మెప్పించారు!! మహోన్నత విలువలతో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించారు.

సాంప్రదాయ పండుగలు, తెలుగుతనం ఉట్టిపడే వేడుకలు, పదిమందితో పలకరింపులు... అనునిత్యం స్నేహపూర్వక ప్రజా సంబంధాలను నెరుపుతూ అందరినీ అలరించారు.

మహోన్నతమైన వ్యక్తిత్వంతో, సిద్ధాంత నిబద్ధతతో మేమందరం గర్వించే స్థాయిలో భారత 13వ ఉపరాష్ట్రపతిగా విశిష్ట సేవలందించిన మా పెద్దాయనా... మీకు మీ కుటుంబ సభ్యులకు తెలుగు సంస్కృతికి అద్దం పట్టే సంక్రాంతి శుభాకాంక్షలు .

పోతుగుంట శ్రీధర్ నాయుడు
ప్రముఖ పారిశ్రామికవేత్త
P.V.R. ENGINEERS & CONTRACTORS P.V.T., L.T.D.
నెల్లూరు.

HARSHA ADS - 9849188889

# గూడూరు

•గూడూరు • కోవూరు • సర్వేపల్లి

## గ్రావెల్ తవ్వకాలను అడ్డుకున్న అధికారులు?

**బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే:** బుచ్చి పరిధిలోని కట్టలు గ్రామం నాగమాంబాపురంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలను అధికారులు అడ్డుకున్నారు. సోమవారం రాత్రి భారీగా గ్రావెల్ తవ్వకాలు చేయడంపై సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. సమాచారం అందుకున్న మైనింగ్ అధికారులు దాడులు చేసి అడ్డుకొని గ్రావెల్ తవ్వకాలను నిలిపేశారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు పొక్లెయిన్‌ను సీజ్ చేసినట్లు సమాచారం. గ్రావెల్ తవ్వకాలతో టిప్పర్ల రాకపోకలతో స్థానిక ప్రజలు రోడ్డు పైకి రావాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై ఎస్సై సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ అనుమతి లేకుండా మైనింగ్ చేసిన వాహనాలను సంబంధిత అధికారులు అప్పగిస్తే కేసునమోదు చేస్తామన్నారు.

## ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి

**కొడవలూరు, న్యూస్‌టుడే:** రైతులకు సకాలంలో పాసు పుస్తకాలివ్వాలని ఆర్డీవో వంశీకృష్ణ తెలిపారు. కొడవలూరు తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోలతో సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ వీజీఆర్ సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులను 60 రోజుల్లోపు పరిష్కరించాలని పేర్కొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

**సమస్య :** కోట మండలం తిమ్మానాయుడు పాళెం మార్గంలోని ర.భ రోడ్డు గుంతలమయమై అధ్వానంగా ఉంది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – రాజేశ్, వాహనచోదకుడు

**సమాధానం :** త్వరలోనే మరమ్మతులు చేపడతాం. – మల్లికార్జునరావు, ర.భ ఏఈ

? పొదలకూరు రూరల్ పరిధిలోని మర్రిపల్లిలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా వాలి ఉంది. – వెంకటేశ్, స్థానికుడు

✓ సిబ్బందికి చెప్పి సరిచేయిస్తాం. – శ్రీనివాసులు, డిస్కం ఏఈ

? పొదలకూరు మండలం డేగపూడి రాజుపాళెం సమీపంలో ఉన్న కల్వర్టుకు తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేశారు. శాశ్వత కల్వర్టు నిర్మించాలి. – శివయ్య, స్థానికుడు

✓ ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. – శ్రీనివాసులు, ర.భ ఏఈ

## పండగలు.. సంప్రదాయాలకు ప్రతిబింబాలు

ఒండి దంపతులను కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

**విడవలూరు, న్యూస్‌టుడే:** సంప్రదాయ పండగల విశిష్టతను భావితరాలకు అందించాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. విడవలూరు లోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో సామాజిక సంక్రాంతి సంబరాలు మంగళవారం నిర్వహించగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై వారితో కలిసి పాల్గొన్నారు. గాలిపటాలు ఎగురవేసి, కోలాటం ఆడి సందడి చేశారు. స్వయంగా పొంగలి వండి, గరిట పట్టి వంటలు వండారు. భోగి మంటలు వేశారు. గంగిరెద్దుల విన్యాసం, హరిదాసులు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. తెదేపా నాయకులు ఏటూరు హరిరెడ్డి, చెముకుల కృష్ణయ్య, ఆడపాల శ్రీధర్‌రెడ్డి, ఆడపాల జనార్దన్‌రెడ్డి, సత్యంరెడ్డి, శ్రీహరిరెడ్డి, అయ్యప్ప రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల తెదేపా నాయకులు, జనసేన, భాజపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించండి

ఎస్‌ఏకేఆర్‌లో వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థుల బృందం

**కోట, చిల్లకూరు, గూడూరు పట్టణం, న్యూస్‌టుడే:** కోట మండలం విద్యానగర్‌కు చెందిన ఎన్‌బీకేఆర్ ఐసెట్ విద్యార్థులు బహుళ ట్రోఫీలు సాధించినట్లు డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి మంగళవారం తెలిపారు. 13వ జేఎన్‌టీయూఏ ఐసెట్-2025-26 సందర్భంగా వేదికగా నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ టోర్నీ నిర్వహించారు. బాల్ బ్యాడ్మింటన్(మహిళలు), బాస్కెట్ బాల్(పురుషులు) విన్నర్స్‌గా, హ్యాండ్ బాల్(మహిళలు), బాల్ బ్యాడ్మింటన్(పురుషులు) రన్నర్స్‌గా నిలిచారని పేర్కొన్నారు. ● సంక్రాంతి పండగ సందర్భంగా స్వగ్రామాలకు వచ్చే స్నేహితులు అందరూ కలిసి క్రీడా పోటీల్లో పాల్గొనడం సంతోషకరమని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో కనుమూరి హరిచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మాస్టర్ లీగ్ క్రికెట్ పోటీలను ట్రస్టు వ్యవస్థాపకుడు కనుమూరి హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ● ఏరూరు శివగణేశ్ క్రీడా మైదానంలో రామిశెట్టి వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేవూరు చెంచురామయ్య జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు చిల్లకూరులో హోరాహోరీగా సాగుతున్నాయి. కావలిపాళెం, బలిజపాళెం, అల్లీపురం, పుట్టయ్య జట్ల మధ్య పోటీలు జరిగాయి. నిర్ణీత 12 ఓవర్లలో బలిజపాళెం, అల్లీపురం జట్లు విజయం సాధించాయి.

## రైతులకు మెరుగైన విద్యుత్తు అందిస్తాం

**మనుబోలు, న్యూస్‌టుడే:** రైతులకు మెరుగైన విద్యుత్తు అందించడమే లక్ష్యమని ఆ శాఖ టెక్నికల్ ఈఈ బాలచంద్ర పేర్కొన్నారు. మండలంలోని ముద్దమూడి గ్రామంలో మంగళవారం కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా విద్యుత్తు సమస్యలుంటే ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కారం చేసేందుకు కృషిచేస్తామన్నారు. పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పించారు. ఆర్డీఎస్‌ఎస్‌తో దెబ్బతిన్న స్తంభాలు, స్విచ్ కేబుళ్లను మారుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిస్కం ఏఈ అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

● ఈ నెల 7న మనుబోలులో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. బీకేకాలనీలో తాళం వేసిన ఇంట్లో దొంగలు ప్రవేశించి బీరువా ధ్వంసం చేసి అందులోని రూ.50 వేల నగదుతో పాటు అయిదు ఉంగరాలు, వెండి సామగ్రిని అపహరించుకెళ్లారు.

● మనుబోలులో వైఎస్సార్ కూడలి వద్ద ఒక వ్యాపారి ఇంటిని అద్దెకు తీసుకొని సరుకు నిల్వ చేశారు. కిటికీని తొలగించి లోపలికి ప్రవేశించిన రూ.లక్ష విలువైన దుస్తులను అపహరించుకుని ఉడాయించారు. పోలీసులు, క్లూస్ టీం సిబ్బంది వేలిముద్రలను సేకరించారు.

● జాతీయ రహదారుల పక్కనే ఉన్న కోవూరు, బుచ్చి, నార్తురాజుపాళెంలలో గత నెల దాదాపు నవంబరు, డిసెంబరు నెలలో తాళం వేసిన గృహాల్లో చోరీలు, చైన్ స్నాచింగ్ కేసులు అధికంగా నమోదయ్యాయి.

● పొదలకూరులోని కాకుమాను కాలనీలో పలు గృహాల్లో చోరీ ఘటనలు జరిగాయి. మనుబోలులో ఓ ఇంట్లో వృద్ధురాలు మాత్రమే ఉండడం గమనించి దుండగులు బెదిరించి నగలు దోచుకెళ్లారు. కలువాయిలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో దొంగలు పడి అమ్మవారిమెడలో మంగళ సూత్రం అపహరించారు.

## ఊరికెళితే ఊడ్చేస్తున్నారు..!

### ముందస్తు సమాచారం ఇవ్వాలంటున్న పోలీసులు

న్యూస్‌టుడే, కోటవల్లిగూడూరు, వెంకటాచలం

గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో ఇంటికి తాళం వేసి ఊళ్లెళ్లాలంటే హడలిపోతున్నారు. సంక్రాంతి పండగకు ఊరికి వెళుతున్నారా.. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఇల్లు మొత్తం ఊడ్చేస్తున్నారు. పగలూ, రాత్రి తేడా లేకుండా కాలనీల్లో నివాసాలు ఎంచుకొని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. ఉదయం రెక్కీ నిర్వహించి రాత్రి చోరీలకు పాల్పడే ముఠాలు సంచరిస్తున్నాయి. పండగల నేపథ్యంలో చాలా మంది తమ కుటుంబాలతో బంధువుల ఇళ్లకు, తమ స్వగ్రామాలకు వెళుతున్నారు. బుచ్చిరెడ్డిపాళెం, నార్తురాజుపాళెం, విడవలూరు, ఇందుకూరుపేట, కోట, చిల్లకూరు, పొదలకూరు, టీపీ గూడూరు, మనుబోలు, రాపూరు, కలువాయి పోలీసు స్టేషన్ల పరిధిలో రాత్రి సమయాల్లో గస్తీ పెంచాల్సి ఉంది.

మనుబోలులో చోరీ జరిగిన గృహం

### చోరీలకు అడ్డుకట్ట వేయాలంటే...

స్వగ్రామాలకు వెళ్లే కొద్ది రోజులు ఊరెళ్లాలనుకునే వారు తమ ఇళ్ల వద్ద లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది. వారి పరిధిలోని పోలీసు స్టేషన్‌లో వివరాలు చెబితే ఫోన్‌లో రిజిస్టర్ చేస్తారు. ఆ ఇళ్ల వద్ద ప్రత్యేకంగా అత్యాధునిక నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశిస్తే పసిగట్టి పోలీసులకు సమాచారం చేరవేస్తుంది. ఇలా చేస్తే దొంగల ముఠా ఆగడాలను అడ్డుకట్ట వేయొచ్చు.

● కృష్ణపట్నం సర్కిల్ సీఐ రవినాయక్ మాట్లాడుతూ... ఇప్పటికే స్టేషన్ పరిధిలో ప్రాంతాల వారీగా ప్రచారం నిర్వహిస్తున్నామని, ప్రజలు కూడా సహకరించాలని పేర్కొన్నారు.

## గిరిజనులకు అండగా జనసేన

**విడవలూరు, న్యూస్‌టుడే:** జనసేన పార్టీ పేదలకు అండగా ఉంటుందని మండల విడవలూరు మండల నాయకుడు శ్రీనాథ్ అన్నారు. ఎస్టీ కాలనీలో 200 గిరిజన కుటుంబాలకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, వీపీఆర్ ఫౌండేషన్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. **కోట:** కోట పంచాయతీ పరిధిలోని నార్తగిరిజనకాలనీలో మంగళవారం సంక్రాంతి కానుకగా ఆర్‌వీ ఫౌండేషన్ దాతృత్వంతో 120 పేదల కుటుంబాలకు సరకులు, కూరగాయలను తహసీల్దారు జయజయరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటకృష్ణయ్య.. తహసీల్దారును శాలువాతో సన్మానించారు.

## శిరస్త్రాణం ధరిద్దాం.. ప్రాణాలు కాపాడుకుందాం

ద్విచక్రవాహన ర్యాలీలో పాల్గొన్న డీఎస్పీ, ఆర్టీవో

**గూడూరు పట్టణం :** రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గూడూరు డీఎస్పీ గీతాకుమారి, ఆర్టీవో కిశోర్ తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి జాతీయ రహదారి కూడలి వరకు శిరస్త్రాణం ధరించడంపై అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. రవాణాశాఖ అధికారులు ప్రభాకర్, శాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లు డొల్ల.. వాహనాల గుల్ల

న్యూస్‌టుడే, కలువాయి, వెంకటాచలం

గూడూరు, సర్వేపల్లి, కోవూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో అనుసంధాన గ్రామాల రోడ్లు అధ్వానంగా ఉన్నాయి.. వివిధ గ్రామాల్లో రోడ్లు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారడంతో ప్రయాణికులకు నరకప్రాయంగా మారింది. సైదాపురం, రాపూరు, కలువాయి మండలాల్లో ప్రధాన రోడ్లలో అడుగుకో గుంత ఏర్పడింది. పెదగోపవరం, కేసీ గోపవరం మధ్య ఉన్న రోడ్డు ఛిద్రంగా మారడంతో ఆయా గ్రామాలకు నిత్యం అవస్థలు తప్పడం లేదు. చిన్నగోపవరం, కేసీ గోపవరం ప్రజలు నిత్యం కలువాయి, నెల్లూరు, ఆదూరుపల్లి గ్రామాలకు వెళుతుంటారు. వర్షాలు వచ్చినప్పుడు సోమశిల, నెల్లూరు ప్రధాన రహదారి దగ్గరకు రావాలంటే వారి బాధలు వర్ణనాతీతం.

● కలువాయి నుంచి తెలుగురాయపురం వరకు రోడ్డు గుంతలమయంగా ఉండటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. నూకనపల్లి, కొలవపల్లి, తెలుగురాయపురం గ్రామాల వాసులు నిత్యం వివిధ పనులపై మండల కేంద్రమైన కలువాయికి రావాలంటే నరకయాతన తప్పడం లేదు. కొత్త బద్దెవోలు-పాత బద్దెవోలు మధ్య రోడ్డు, కలువాయికి కూత వేటు దూరంలో ఉన్న కుమ్మరిపల్లికి వెళ్లేందుకు ఇప్పటివరకు రోడ్డు వేయకపోవడం గమనార్హం. కూటమి ప్రభుత్వంలో కొత్త రోడ్లు ఏర్పాటు చేస్తారన్న ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం స్పందించి రహదారులు వేయాలని ఆయా గ్రామాల వాసులు కోరుతున్నారు.

● ఆర్‌అండ్‌బి ఏఈ అన్వేష్ మాట్లాడుతూ.. కలువాయి నుంచి తెలుగు రాయపురం రోడ్డు నిర్మాణానికి రూ.2.5 కోట్లు మంజూరయ్యాయన్నారు. నూకనపల్లి- తెలుగురాయపురం మధ్య దెబ్బతిన్న వంతెనకు రూ.58లక్షలు, మరొక వంతెనకు రూ.46 లక్షలతో త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. పెద్దగోపవరం, కేసీ గోపవరం మధ్య రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు.

తెలుగురాయపురం వెళ్లే రోడ్డు దుస్థితి

### అధ్వానంగా వేగూరు రోడ్డు

కోవూరు మండలం వేగూరులో ప్రధాన రహదారి గుంతలు, కంకరతేలి అధ్వానంగా మారింది. గత వైకాపా పాలనలో రోడ్ల నిర్వహణ పట్టించుకోవడం లేదు. కనీసం మరమ్మతులు చేయకపోవడంతో రోడ్లు రూపుకోల్పోయాయి. ఈ మార్గంలో వెళితే వాహనాలతో పాటు ఒళ్లు గుల్లవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, విడవలూరు, కోవూరు

### కాలువ ఇలా.. మురుగు వెళ్లేదెలా..?

పొదలకూరు మండలం నావూరుపల్లిలో నివాసాల వద్ద గల సైడు కాలువల్లో గడ్డి పెరిగిపోయి పూడిపోయింది. మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో దుర్వాసనతో సతమతమవుతున్నామని స్థానికులు చెబుతున్నారు. కాలువల్లో నిల్వ ఉన్న మురుగుపై దోమలు, కీటకాలు స్వైర విహారం చేస్తున్నాయి. పంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

### పార్కు అధ్వానం.. వసతుల్లేక సతమతం

గూడూరు పురపాలక పరిధిలో లక్ష మందికిపైగా జనాభా ఉన్నారు. ఏడు పార్కుల్లో కనీస వసతుల్లేక ఎవరూ వెళ్లడం లేదు. వైఎస్సార్ చిల్డ్రన్ పార్కు వసతులు కల్పించాలని స్థానికులు పలుమార్లు పురపాలక అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇకనైనా పురపాలక అధికారులు స్పందించి పార్కులను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

### మరమ్మతులు చేయరూ..!

కోల్‌కత-చెన్నై రహదారి మీదుగా పడుగుపాడు నుంచి నెల్లూరుకు వెళ్లే మార్గంలో కూడలి వద్ద ఉన్న వీధి దీపాలు కొన్ని వెలగడం లేదు. ప్రస్తుతం పండగ నేపథ్యంలో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారు. కీలక మార్గం కావడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి వెలగని దీపాలను మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

### పూడిపోయిన పంట కాలువ

కోవూరు మండలం వీరారెడ్డిసత్రం సమీపంలోని పంటకాలువ పలు చోట్ల ఆక్రమణలకు గురై పూడిపోయింది. దీంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ కాలువను ఉపాధిహామీ పథకం కింద మరమ్మతులు చేశారు. అయినప్పటికీ మళ్లీ అధ్వానంగా మారింది. ఇరిగేషన్ ఏఈ మునిరత్నం వివరణ కోరగా పరిశీలించి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతామన్నారు.– న్యూస్‌టుడే, కోట

## ఈ-గవర్నెన్స్‌పై పంచాయతీ అధికారులకు శిక్షణ

శిక్షణలో పాల్గొన్న పంచాయతీ అధికారులు

**గూడూరు పట్టణం, న్యూస్‌టుడే:** గూడూరు పట్టణంలోని మండల పరిషత్తు కార్యాలయంలో వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి, చిట్టమూరు, వాకాడు మండలాల సీనియర్ సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు ఈ-గవర్నెన్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో మోహన్ మాట్లాడుతూ కార్యాలయాల్లో దస్త్రాలు అన్నీ కూడా కంప్యూటర్‌లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో పొందుపరచాలని చెప్పారు.

## ఊటుకూరులో క్లోరినేషన్ చర్యలు

**సైదాపురం:** మండలం పరిధిలోని ఊటుకూరులో మంగళవారం స్వచ్ఛసంక్రాంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వీధుల్లో చెత్తను తొలగించి క్లోరినేషన్ చర్యలు చేపట్టారు.

## ఘనంగా ఎదుర్కోల ఉత్సవం

**పొదలకూరు, ముత్తుకూరు, న్యూస్‌టుడే:** ధనుర్మాసం ప్రారంభం నుంచి పొదలకూరు లక్ష్మీ, వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శ్రీకృష్ణుడికి, గోదాదేవి అమ్మవారికి ఎదుర్కోల ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. ముత్తుకూరులో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## గ్రామాల్లో భోగి సంబరాలు

కోటలో ముందస్తు భోగి వేడుకలు

**ముత్తుకూరు, సైదాపురం, కోట, రాపూరు, మనుబోలు, న్యూస్‌టుడే:** ముత్తుకూరు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి ప్రజలు భోగి మంటలు వేశారు. సైదాపురం, చాగణం గ్రామాల్లో ప్రజలు ఇంటి ఎదుట భోగి మంటలు వేశారు. కోట మండలంలోని వాడవాడలా పోటాపోటీగా భోగి మంటలు వేసి మంగళవారం సంబరాలు చేశారు. విద్యా వనరుల భవనం వద్ద ఎంఈవో-1, ఎంఈవో-2 శిరీషా, మస్తానయ్యల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేసి ఆనందోత్సాహాలతో సంబరాలు చేశారు. ●సంక్రాంతి పండగ సందర్భంగా మండలంలోని వీరంపల్లి ఉన్నత పాఠశాల తెలుగు పండిట్, సూక్ష్మ చిత్రకళాకారుడు సోమ పద్మారత్నం పొగతో సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపేలా చిత్రాలు గీశారు. సంక్రాంతి పండగ ఉట్టిపడేలా అట్టముక్కలతో పతంగులు, ఎడ్లబండి, హరిదాసులు వంటివి తీర్చిదిద్ది అందరిని అబ్బురపరిచారు.

### కుంకుడు ఆకుపై హరిదాసు

**పొదలకూరు రూరల్ న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ పురస్కరించుకుని పొదలకూరు మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పచ్చా పెంచలయ్య మంగళవారం కుంకుడు ఆకుపై హరిదాసు చిత్రాన్ని గీసి అబ్బురపరిచారు. దీనిని చూసిన పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

**గూడూరు పట్టణం, న్యూస్‌టుడే:** మహిళలు ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏపీఎం బుజ్జమ్మ తెలిపారు. గూడూరులోని వెలుగు కార్యాలయం వద్ద మహిళలకు పెరటికోళ్లను అందజేశారు. ఆమె మాట్లాడుతూ తక్కువ ధరలకు మహిళలకు కోళ్లను అందించారు. వాటిని పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పశువైద్యాధికారి డాక్టర్ సురేష్, దాముయాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పొలం వివాదంలో తండ్రి, కుమారుడిపై దాడి

**కలువాయి, న్యూస్‌టుడే:** మండలంలోని నూకనపల్లి గ్రామంలో పొలం వివాదంలో ఒక వ్యక్తి తండ్రి, కుమారుడిపై దాడి చేయడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయని ఎస్సై కోటయ్య తెలిపారు గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. దాడి చేసిన వారిపై కేసునమోదు చేస్తామని ఎస్సై పేర్కొన్నారు.

## గ్రామస్థుల ఔదార్యం వృద్ధుడికి అంత్యక్రియలు

**విడవలూరు, న్యూస్‌టుడే:** గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందితే ఆ గ్రామస్థులంతా ఆత్మీయ బంధువులుగా మారి యాచకుడి మృతదేహాన్ని అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్న ఘటన విడవలూరులో జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. విడవలూరు మండలం ఊటుకూరు శంకర్ నగర్ గిరిజన కాలనీ సమీపంలో వృద్ధుడు(70) గత కొన్ని రోజులుగా యాచిస్తూ జీవిస్తున్నారు. రెండు రోజులుగా అనారోగ్యం బారిన పడడంతో వైద్యం అందించారు. ఈ క్రమంలో వృద్ధుడు తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయారు. తహసీల్దారు, ఎస్సైకు సమాచారమివ్వగా వారు గ్రామస్థుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించాలని సూచించారు. సర్పంచి వెంకటశేషమ్మ, స్థానికుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

## గాలిపటం.. అప్రమత్తతే ప్రధానం

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, వెంకటాచలం

సంక్రాంతి పండగ నేపథ్యంలో పాఠశాలలకు సెలవులివ్వడంతో పిల్లలు ఎక్కడ చూసినా గాలి పటాలను ఎగుర వేసేందుకు పోటీ పడుతున్నారు. గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో గ్రామాల్లో పట్టణాల నుంచి వచ్చిన బంధువుల, కుటుంబ సభ్యులతో సందడి నెలకొంది. కొందరు ఖాళీ స్థలాల్లో.. మరి కొందరు తమ ఇంటి మేడపై ఎగురవేస్తున్నారు. రంగుల పతంగులు తెగిపోకుండా చైనా మాంజా దారాన్ని వినియోగిస్తున్నారు. దీని తయారీలో గాజుపొడి, ఆక్సైడ్ లోహపు చూర్ణం, జిగురు మిశ్రమాలు వినియోగించి తయారు చేస్తారు. దీంతో ఇది శరీరం, చేతి వేళ్లపై ఎక్కడైనా తగిలినా రక్తం గాయమవుతుంది. పొరపాటున మెడకు చుట్టుకుంటే ప్రాణాంతకం అని పలువురు చెబుతున్నారు.

### పక్షులకు ప్రమాదం..

చైనా మాంజాతో గాల్లో తిరుగుతున్న వివిధ పక్షులకు ప్రమాదం పొంచి ఉంది. ఆకాశంలో విహరించే సమయంలో మాంజా వాటి మెడ, కాళ్లకు చుట్టుకుంటే మెడ తెగిపోయి చనిపోయే ప్రమాదం ఉంది. ప్రస్తుతం పంట పొలాలు, వివిధ ప్రాంతాల్లో పక్షులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రతి ఏటా సూళ్లూరుపేట సమీపంలోని నేలపట్టుకు విదేశాల నుంచి వివిధ పక్షులు వస్తుంటాయి. ఏ కొంచెం అజాగ్రత్తగా వ్యవహరించినా చైనా మాంజాతో వీటికి ప్రమాదం పొంచి ఉంది.

### పాటించాల్సిన జాగ్రత్తలు..

● గాలి పటాలను నివాసాలు, రహదారులు, విద్యుత్తు తీగలు, నియంత్రికలు ఉన్న చోట ఎగురవేయొద్దు ● మాంజా దారం పొరపాటున విద్యుత్తు తీగలకు తగిలితే ఆ సమయంలో వాటిని తాకేందుకు ప్రయత్నించవద్దు. ● గాలి పటాన్ని తీసేందుకు కర్రలు, ఇనుప రాడ్లు, ఇతర లోహ వస్తువులు ఉపయోగించరాదు. ● దీని వలన ఎగురవేస్తున్న వారికే కాకుండా పక్కన ఉన్న వారికి సైతం షాక్ తగిలే ప్రమాదం ఉంది. ● ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే విద్యుత్తు శాఖ ట్రోల్ ఫ్రీ నంబరు 1912ను సంప్రదించాలని అధికారులు చెబుతున్నారు.

## మూడేళ్లుగా నిషేధిత జాబితాలోనే భూములు

### బ్యాంకు రుణాలందక, విక్రయించ లేకపోతున్నామని ఎలికంటిపాళెం వాసుల ఆవేదన

న్యూస్‌టుడే, పొదలకూరు

గత వైకాపా పాలనలో రీసర్వే పేరుతో గ్రామాల్లోని పొలాలనే నిషేధిత జాబితాలోకి చేర్చారు. అప్పటి నుంచి ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారే తప్ప పట్టించుకునే వారే లేరు. గూడూరు, సర్వేపల్లి, కోవూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో పలు గ్రామాల్లో ఈ సమస్య నెలకొంది. కూటమి ప్రభుత్వం వచ్చాక పలు గ్రామసభలు నిర్వహించి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. అయినా కొన్ని చోట్ల ఇంకా మారలేదని, ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తున్నారు.

| | |
|---|---|
| గ్రామం | : ఎలికంటిపాళెం |
| కుటుంబాలు | : 90 |
| జనాభా | : 800 మంది |
| రైతులు | : 400 " |
| మొత్తం భూములు | : 937 ఎకరాలు |
| మాగాణి | : 330 " |
| మెట్ట | : 606 " |



సాగులో ఉన్న పొలాలు

సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని పొదలకూరు మండలంలో 36 రెవెన్యూ గ్రామాలున్నాయి. 2023లో గత వైకాపా పాలనలో రెవెన్యూ అధికారులు 26 గ్రామాల్లో రీసర్వే చేశారు. ఎలికంటిపాళెం, పార్లపల్లి, మర్రిపల్లి గ్రామాలను నిషేధిత జాబితాలోకి చేర్చారు. అప్పటి నుంచి పొలాల స్వరూపమే మారిపోయిందని రైతులు చెబుతున్నారు. పార్లపలి, మర్రిపల్లి గ్రామాలను కూటమి ప్రభుత్వం వచ్చాక తొలగించడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఎలికంటిపాళెంలో పరిష్కరించ లేదు. ఇక్కడ ఎక్కువ మంది సన్నకారు రైతులే ఉన్నారు. రీసర్వే తరువాత భూమి (22ఏ) నిషిద్ధ భూముల జాబితాలోకి చేరడంతో గయాళ్‌గా నమోదు చేయడంతో దిక్కుతోచని స్థితి నెలకొందని వాపోతున్నారు. అధికారులను ప్రశ్నిస్తే కొన్ని సాంకేతిక కారణాలతో నిషేధిత జాబితాలో నమోదైందని, తొలగిస్తామని చెబుతున్నా ఎలాంటి పురోగతి లేదు. గతంలో పిలిచి రుణాలిచ్చే బ్యాంకులు ప్రస్తుతం ఇవ్వడం లేదని, అమ్ముకోవాలన్నా కొనేవారు ముందుకు రావడం లేదని చెబుతున్నారు. దీనిపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని తెలిపారు.

● తహసీల్దారు శివకృష్ణయ్య మాట్లాడుతూ... రీసర్వేలో కొన్ని సాంకేతిక లోపాలతో కొన్ని గ్రామాలు నిషేధిత జాబితాలో చేరాయన్నారు. ఉన్నతాధికారులకు నివేదించామని త్వరలో పరిష్కారమవుతుందని పేర్కొన్నారు.


### టీసీ సర్టిఫికేట్ పోయింది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోట మండలం, చెందోడు గ్రామానికి చెందిన సరస్వతి హిమజా, తండ్రి రమణ రాజు అనే అమ్మాయికి చెందిన స్కూల్ సర్టిఫికేట్ 2026 జనవరి-9వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో విద్యానగర్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద పడిపోయింది. కావున ఎవరికైనా సర్టిఫికేట్ దొరికితే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని కోరుకుంటున్నాం.

Cell: 89857 00076

### CHANGE OF NAME

I, **HASTAVARAM AJITHA (Old Name)** residing at East Street, Sydapuram Village & Mandal, SPSR Nellore District, AP. Here by declare that I have changed my name as **HASTHAVARAM AJITHA (New Name)**
W/o. HASTHAVARAM JAGANMOHAN REDDY.


(c) eenadu

# నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

వ్రత పూజల్లో పాల్గొన్న భక్తులు

## కనులపండువగా కాత్యాయని వ్రతం

నెల్లూరు(దుర్గామిట్ట),న్యూస్‌టుడే: నెల్లూరు దర్గామిట్టలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం అమ్మవారికి కాత్యాయని వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. అనివేటి మండపంలో పూజలు జరిగాయి. అమ్మవారిని అలంకరించి అర్చకులు భక్తుల చేత పూజలు చేయించారు. ఆలయ ఈవో జనార్దన్ రెడ్డి, ఛైర్‌పర్సన్ శిరీష, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో సందడి

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నెల్లూరు నగర జనసేన పార్టీ కార్యాలయం వద్ద భోగి పండుగ వేడుకగా జరిగింది. నగర అధ్యక్షుడు సుజయ్‌బాబు, జనసేన ఆత్మకూరు ఇన్‌ఛార్జి శ్రీధర్, కోవూరు సమన్వయకర్త సురేష్‌నాయుడు, రీజనల్ కోఆర్డినేటర్లు విజయలక్ష్మి, నాగరత్నం, జిల్లా కార్యదర్శి ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి అజయ్‌బాబు, డివిజన్ ఇంఛార్జులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

**సమస్య:** మూలాపేట రామయ్యబడి ప్రాంతంలో కుక్కలు ఎక్కువగా ఉన్నాయి. ప్రధాన రహదారిపై గుంపులుగా చేరి పాదచారులు, ద్విచక్రవాహనదారులను కరుస్తున్నాయి. – శీనయ్య

**సమాధానం:** సిబ్బందిని పంపి నగరంలో కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? నగరంలోని చంద్రమౌళినగర్ పదో వీధిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. ఇబ్బందులు పడుతున్నాం. –సుకన్య, స్థానికులు

? సప్తగిరి కాలనీలో మొదటి వీధి అడ్డ రోడ్డులో కాలువల్లో పూడికలు పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు. – అప్పలరాజు

✓ కాలువలను వెంటనే శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ కనకాద్రి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

? నెల్లూరు నగరంలోని స్టోన్‌హౌస్‌పేట ప్రాంతంలో తాగునీటి కుళాయిల్లో నీరు సక్రమంగా రావడం లేదు.- లక్ష్మి, స్థానికురాలు

✓ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.- వైవో నందన్, నగరపాలక సంస్థ కమిషనర్

–న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

## 240 పనులకు ఒకేరోజు శంకుస్థాపన

మాట్లాడుతున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరురూరల్ నియోజకవర్గంలో 240 పనులకు ఒకేరోజు స్థానిక ప్రజల చేత శంకుస్థాపనలు చేయించనున్నట్లు తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నెల్లూరులోని రూరల్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లపై జనసేన, భాజపా నాయకులు, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జులు, కో క్లస్టర్ ఇన్‌ఛార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన రూ.27 కోట్లతో 240 పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## యువ సంకల్పం.. దాతల సహకారం

### అభాగ్యులకు అండగా.. సేవలు

యువత తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు. అభాగ్యులను ఆదుకోవాలని చిన్న చిన్న సేవా కార్యక్రమాలు చేపట్టారు. వారికి దాతలు చేయూతనిస్తున్నారు. వారి సహకారంతో మిత్రం బృందం సేవలు కొనసాగిస్తూ.. స్ఫూర్తిగా నిలిచింది. – న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

క్యారీ బ్యాగులపై ప్రజలకు అవగాహన

నెల్లూరు నగరం చాణుక్యపురి కాలనీకి చెందిన షేక్ రసూల్ చిన్న చిన్న సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం రూఫ్స్ ఛారిటబుల్ ట్రస్ట్‌ను ప్రారంభించారు. శాఖవరపు వేణుగోపాల్, రాజేష్, నారాయణ, సుబహాన్, శ్రీధర్‌రావు తదితరులు సభ్యులుగా సేవా కార్యక్రమాలను విస్తరించారు. దాతల సహకారంతో సమాజంలో అనాథలు, అభాగ్యులు, మానసిక వికలాంగులు, వృద్ధులు వంటి వారికి చేయూతనందిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేదలకు దాతల ద్వారా నేరుగా రోగికి సహాయం చేరేలా దాతకు, రోగికి అనుసంధానం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.

**వ్యాధిగ్రస్థుల సేవలో..** బ్లడ్‌క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి రూ.14 లక్షలు అందించారు. నోటి క్యాన్సర్ బాధితుడికి దాతల ద్వారా రూ.4లక్షలు అందించగా.. ఆయన మృతిచెందడంతో ఆ నగదుతో కుటుంబం ఇంటిని నిర్మించుకుంది. కొడవలూరులోని కిడ్నీ బాధితురాలికి దాతల ద్వారా ఆమె బ్యాంకు ఖాతాకు రూ.14లక్షలు అందించారు. కనిగిరికి చెందిన కిడ్నీ బాధితుడికి రూ.లక్ష నగదును అందించారు. గాంధీనగర్‌లో కిడ్నీ బాధితుడు ఖాదర్‌బాషాకు దాతల సహకారంతో రూ.3 లక్షలు బ్యాంకు ఖాతాకు జమచేశారు. ఇదే ప్రాంతానికి చెందిన ఆసిఫ్ వెన్నెముక సమస్యతో బాధపడుతున్నాడు. అతని వైద్య ఖర్చులకు సభ్యులు రూ.3 లక్షలు అందించారు. మహిమలూరులో వెన్నెముక విరిగిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.3 లక్షలు వైద్యం కోసం అందజేశారు.

**మహిళలకు ఉపాధి**

కుట్టు శిక్షణ కేంద్రం నడుపుతూ మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. క్యారీ బ్యాగులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. చలికాలంలో 200 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. భర్తను కోల్పోయిన మహిళకు పిండి మిషన్‌ను అందించారు. భర్తలను కోల్పోయిన మహిళలకు కుట్టు మిషన్లు, జిగ్‌జాగ్, ఎంబ్రాయిడింగ్ మిషన్లను పంపిణీ చేశారు. గాంధీనగర్‌లో కిడ్నీ బాధితుడికి రూ.20వేలతో టిఫిన్ దుకాణం పెట్టించారు. ప్రవాస భారతీయుడు సుబ్బరాజు ద్వారా కిడ్నీ బాధితులు, నోటి క్యాన్సర్ బాధితులకు ఆర్థిక సహాయం, పేద పిల్లలకు నోటు పుస్తకాలు, అంగన్‌వాడీ పిల్లలకు అవసరమైన ప్లేట్లు, గ్లాసులు అందించారు.

ధర్నాలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

## కార్మికుల సంక్షేమానికే నిధులు ఖర్చు చేయాలి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ బోర్డులో నమోదైన కార్మికులు 20 లక్షల మంది ఉన్నారని, బోర్డులోని నిధులను వారి కోసమే ఖర్చు చేయాలని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి డీఆర్వో విజయకుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడేళ్లుగా సంక్షేమ బోర్డు నుంచి ఒక్క రూపాయి కూడా కార్మికులకు చెల్లించలేదన్నారు. నెల్లూరు సంక్షేమ బోర్డులో నమోదైన క్లైమ్‌లు ఆరు వేల ఉన్నాయని, వీటి గురించి పట్టించుకోకుండా ప్రచార ఆర్బాటాలకు నిధులను ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కార్మికులకు నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుందాం సొసైటీ బ్యాంక్ పరిధిని మార్చాలంటూ వినతి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ఉమ్మడి నెల్లూరు జిల్లా ఓజిలి మండలంలోని కుందాం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బ్యాంకు పరిధిని మార్చాలంటూ సొసైటీ ఛైర్మన్ పురుషోత్తమరాజు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డికి వినతి పత్రం అందజేశారు. సొసైటీని నాయుడుపేట బ్రాంచ్‌లో కలపాలని కోరారు.

## సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: నూర్‌బాషా సంఘం నూతన క్యాలెండర్లను మంగళవారం నగరంలో ఎంపీ బీద మస్తాన్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సలీమ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మస్తానమ్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దిల్షాద్, మస్తాన్‌సాహెబ్, యూత్ ప్రధాన కార్యదర్శి షరీఫ్, తిరుపతి జిల్లా నాయకులు రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## భోగిమంటల్లో బంగ్లాదేశ్ జెండా

జెండాను కాల్చివేస్తున్న భాజపా నాయకులు

నెల్లూరు(ప్రభుత్వతిసెంటర్), న్యూస్‌టుడే: బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస హత్యలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్న నేపథ్యంలో అందుకు నిరసనగా ఆ దేశ జెండాను నెల్లూరు నగరంలో మూలపేటలోని నక్షత్ర రోడ్డులో భాజపా నాయకులు భోగి మంటల్లో కాల్చివేశారు. భాజపా నేత మిడతల రమేష్, సుజన, మహాలక్ష్మి, ఆదినారాయణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్‌గా ఉద్యోగోన్నతి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇనమాల చినబాబుకు సూపరింటెండెంట్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ వైవో నందన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం కార్యాలయంలోని ఛాంబరులో ఉత్తర్వులను అందజేశారు.

## నెమలి పింఛంపై సతీష్‌రెడ్డి చిత్రం

సతీష్‌రెడ్డికి చిత్రాన్ని అందజేస్తున్న అమీర్‌జాన్

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: డీఆర్‌డీఓ మాజీ ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారు సతీష్‌రెడ్డి చిత్రాన్ని ప్రముఖ కళాకారుడు అమీర్‌జాన్ నెమలి పింఛంపై అద్భుతంగా రూపొందించారు. ముఖకవళికలు స్పష్టంగా కనిపించేలా యాక్రిలిక్ పెయింటింగ్‌తో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. నెల్లూరులో మంగళవారం సతీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి చిత్రాన్ని బహూకరించారు.

## ఖాతాదారులకు నాణ్యమైన సేవలు

సదస్సులో మాట్లాడుతున్న రీజినల్ మేనేజర్ మురళీనాయక్

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో ముందున్నామని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ మురళీనాయక్ పేర్కొన్నారు. మంగళవారం బారకాస్‌లోని ఎస్‌బీఐ మెయిన్‌బ్రాంచ్‌లో ఖాతాదారులకు బ్యాంక్ సేవలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌బీఐ యూనో యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని వీటిని వినియోగించుకోవాలని తెలిపారు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా పలు సేవలు అందుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ పి.జాన్సీలక్ష్మి, ధరణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది టిడ్కో బోర్డు!

నెల్లూరు వెంకటేశ్వరపురం టిడ్కో గృహ సముదాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా ప్రారంభించగా- అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ లేమితో సముదాయ స్వాగత ద్వారం బోర్డు విరిగిపోయింది. సగానికి పైగా పడిపోయి.. ఇనుపరాడ్లు మాత్రమే కనిపిస్తున్నా.. చక్కదిద్దకుండా అలాగే వదిలేశారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

## ప్రమాదపుటంచున ప్రయాణం

మాగుంట లేఅవుట్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి అండర్ బ్రిడ్జి వద్దకు వెళ్లే దారిలో ఎస్ఆర్‌కే పాఠశాల సమీపంలో రోడ్డు అంచు కాలువలోకి జారిపోతోంది. రద్దీగా ఉండే ఈ మార్గంలో వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు తప్పవన్న ఆందోళన వ్యక్తమవుతోంది. చక్కదిద్దాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (నవాబుపేట)

## వెలగని దీపం.. చీకట్లో సతమతం

నగరంలోని 51వ డివిజన్.. కపాడిపాళెం దండువీధిలో పది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. దీనికి తోడు రాత్రిళ్లు కుక్కల బెడదతో తిరగలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు వెలిగించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (విద్య)

## మ్యాన్‌హోళ్లు అస్తవ్యస్తం

బాలాజీనగర్ నుంచి ఏసీ స్తూపానికి వెళ్లే రహదారిలోని భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు గుంతలను తలపిస్తూ.. వాహనదారులకు ఇబ్బందిగా మారాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని.. స్పందించి సరి చేయించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

## శునకాల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగర వీధుల్లో పశువులు, కోతుల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్‌మోహన్ తెలిపారు. మంగళవారం వాకర్స్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో రోడ్లపై సంచరించే అయిదు పశువులను కల్లూరుపల్లి గోశాలకు, బీవీనగర్, కుక్కలగుంట, వెంగళరావునగర్, హరనాథపురం ప్రాంతాల్లోని పది శునకాలను పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబీసీ సెంటర్‌కు తరలించారు. వెంకటేశ్వరపురం ప్రాంతంలో పట్టుకున్న 20 కోతులను జిల్లా సరిహద్దు ప్రాంతంలోని అడవుల్లో వదిలిపెడతామని వెల్లడించారు. ప్రతిరోజూ కార్యక్రమం నిర్వహించి శునకాలను పట్టి తరలిస్తామని తెలిపారు.

## మహిళకు గాయాలు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నీళ్లు కాస్తుండగా ప్రమాదవశాత్తు నైటీకి నిప్పంటుకుని మహిళకు గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. పెనుబల్లి గ్రామానికి చెందిన శ్రావ్య, శ్రీహరి దంపతులు. వీరు తమ కుటుంబంతో కలిసి పడారుపల్లిలోని ఓ భవన నిర్మాణం వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తూ అక్కడే ఉంటున్నారు. సోమవారం శ్రావ్య కట్టెల పొయ్యిపై నీళ్లు కాస్తుండగా ప్రమాదవశాత్తు నైటీకి నిప్పంటుకోవడంతో ఆమె పెద్దగా కేకలు వేసింది. సమీపంలో పనులు చేస్తున్న ఆమె మామ అక్కడకు చేరుకుని మంటలను ఆర్పారు. అనంతరం చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. శ్రావ్య మంగళవారం వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## బంగారు ఆభరణాలతో ఉడాయింపు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: వృద్ధురాలికి పనులు చేస్తున్నట్లు నటిస్తూ ఆమె బంగారు ఆభరణాలతో వ్యక్తి ఉడాయించిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. రైల్వేకోడూరు మండలానికి చెందిన జి.గోపాల రాజు వెంకటాచలం మండలం కాకుటూరు సమీపంలోని ఓ ఫ్యాక్టరీలో సూపర్‌వైజరుగా పనిచేస్తూ బుజబుజనెల్లూరులో నివాసం ఉంటున్నారు. ఆయన తల్లి రుద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. నెల రోజులుగా కుమారుడి వద్దనే ఉంటోంది. ఆమె బాగోగులను చూసుకునేందుకు గోపాల్ రాజు తన వద్ద పనిచేస్తున్న శీను అలియాస్ రాజేంద్ర ప్రసాద్‌ను సహాయకారిగా ఉంచాడు. ఈ నెల 7న శీను వృద్ధురాలిని ఏమార్చి ఆమె బ్యాగులోని 39 గ్రాముల బంగారు ఆభరణాలను అపహరించుకెళ్లాడు. గోపాలరాజు మంగళవారం వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇరుకళల అమ్మవారి ఆలయంలో వేషధారణలో చిన్నారులు

## ఊరంతా సంక్రాంతి శోభ

రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో లెమన్ స్పూన్ ఆటలు

శ్రీ రంగనాథస్వామి ఆలయంలో ముగ్గుల పోటీలు

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరంలో ముందుగానే సంక్రాంతి సందడి నెలకొంది. మంగళవారం రోజే చాలాచోట్ల భోగి మంటలు వేశారు. ఆలయాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం, శ్రీభువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో పిల్లల వేషధారణలు ఆకట్టుకున్నాయి. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆటల పోటీలు జరిగాయి. రంగనాథస్వామి దేవస్థానంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగిమంటలు వేశారు.

నెల్లూరు (విద్య): రైల్వేఫీడర్స్ రోడ్డులోని నెల్లూరు ఎంఈవో కార్యాలయ ప్రాంగణంలో భోగి మంటలు వేసి, ముగ్గులతో అలంకరించారు. ఎంఈవో తిరుపాలు, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు(నగరపాలకసంస్థ): నెల్లూరులోని తెదేపా జిల్లా కార్యాలయం వద్ద భోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు తెదేపా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, నాయకులు ఉచ్చి భువనేశ్వరిప్రసాద్, జెన్ని రమణయ్య, పనబాక భూలక్ష్మి, కంచి జ్ఞానేంద్ర, దర్శి హరికృష్ణ, దొర్నాల హరిబాబు, షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నెల్లూరు రూరల్ మండలం వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భోగి పండుగకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ అచ్యుత శంకర్‌రెడ్డి, ఈవో గోపి ప్రకటనలో తెలిపారు. గోదా దేవి కల్యాణంతో పాటు చిన్నారులకు భోగి పండ్లు పోసే కార్యక్రమం నిర్వహించి, విద్యా సామగ్రి అందజేస్తామని చెప్పారు.

భోగి సంబరాల్లో అధికారులు, కార్యాలయ సిబ్బంది.. తెదేపా కార్యాలయం ఎదుట..

## ఇరుకు వీధులు రాకపోకలకు ఇక్కట్లు

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

చెత్తతో నిండిపోయిన డస్ట్‌బిన్

కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న రాయాజీ వీధిలో సమస్యలు తిష్ఠ వేశాయి. ఈ ప్రాంతం నగరానికి నడిబొడ్డున, ట్రంకురోడ్డుకు పక్కనే ఉంది. ఇరుకైన సందులు కావడంతో రోడ్డుకు ఎటువైపు చూసినా వాహన పార్కింగ్ బెడద వెంటాడుతోంది. చిన్న ఆటోలు ఆ వీధుల్లోకి వచ్చినా ట్రాఫిక్‌కు అంతరాయమే. ఏ వాహనం అయినా సాఫీగా పోయే పరిస్థితి లేదు. చిన్న సందుల్లో పలుచోట్ల ద్విచక్ర వాహనాలు ఉంచుతున్నారు. దీంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు తప్పడంలేదు. స్థానికంగా ఉన్న విద్యుత్ నియంత్రిక కనీసం రెండు అడుగులు కూడా ఎత్తులేకుండా.. ఎలాంటి రక్షణ తలుపులు లేకుండా ఉంది. ఆదమరిస్తే ప్రమాదం తప్పదు.

**మారని తీరు..**

స్థానికంగా ఒక్కోరోజు ఉదయం 12 గంటల సమయంలో కూడా కొన్ని సందుల్లో చెత్తాచెదారం దర్శనమిస్తోంది. పారిశుద్ధ్య పరిస్థితులపై పర్యవేక్షణ లేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. పాతకాలం నాటి ఇనుప విద్యుత్తు స్తంభాలే ఇంకా పలుచోట్ల కనిపిస్తున్నాయి. కొన్నింటిపై పలు రకాల తీగలు భారంగా మారాయి. దోమలు ఎక్కువగా ఉండి.. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని చెబుతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

**వీధుల్లో అడ్డుగా వాహనాలు**

– మురళి, వ్యాపారి

దుకాణాల ముందు అడ్డంగా వాహనాలు నిలుపుతున్నారు. చిన్నవీధి కావడంతో పాటు కొందరు ఇష్టానుసారంగా వాహనాలు రోడ్డుపైన ఉంచుతున్నారు. దీంతో మిగతా వాహనాల చోదకులు ఇబ్బంది పడుతున్నారు.

**దీపాల సంఖ్య పెంచాలి**

– గోవిందరావు, ప్రయాణికుడు

ఏళ్ల క్రితం వేసిన వీధిలైట్ల సంఖ్యను సంవత్సరాలు గడిచిపోతున్నా పెంచలేదు. వాటి సంఖ్య పెంచాలి. పలు లైట్లు వెలుగులు తగ్గిపోయాయి. వాటి స్థానంలో కొత్తవి వేయాలి. స్థానికంగా విద్యుత్ నియంత్రిక ప్రమాదకరంగా మారింది.

## టవర్ వద్దంటూ ధర్నా

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరునగరం మనుమసిద్ధినగర్ ప్రాంతంలోని ఎంపీనగర్ ఒకటో వీధిలో సెల్ ఫోన్ టవర్ నిర్మాణాన్ని స్థానికులు అడ్డుకున్నారు. మంగళవారం టవర్ నిర్మాణాన్ని ఆపేయాలంటూ విద్యార్థులు, ప్రజలు ధర్నా నిర్వహించారు. ఇళ్లు, పాఠశాలల మధ్యన నిర్మించడం వల్ల రేడియేషన్ ఎక్కువవుతుందని.. టవర్ నిర్మాణాన్ని ఆపేయాలని డిమాండ్ చేశారు. పోలీసు, కార్పొరేషన్, బీఎస్ఎన్ఎల్ అధికారులకు, కలెక్టర్‌కు వినతిపత్రం అందించినా.. చర్యలు తీసుకోకపోవడం అన్యాయన్నారు.

## ఏసీబీ కోర్టు తీర్పు, న్యాయానికి లభించిన విజయం

నెల్లూరు(నగరపాలకసంస్థ) ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఏపీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ కక్షతో గత వైకాపా ప్రభుత్వం, ఎలాంటి ఆధారాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై మోపిన అక్రమ కేసును కోర్టు పూర్తిగా కొట్టివేయడం సత్యానికి, న్యాయానికి లభించిన ఘన విజయమని పేర్కొన్నారు.

## గ్రామదేవతకు ముక్కుపుడక అందజేత

నెల్లూరు(జడ్పీ),న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామదేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారికి దినేష్‌మార్ అనే భక్తుడు మంగళవారం ఎర్ర, తెల్లరాళ్లు పొదిగిన బంగారు ముక్కుపుడకను సమర్పించారు.

## ప్రతి భవనం పన్ను పరిధిలోకి తీసుకురావాలి

మాట్లాడుతున్న కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ప్రతి పరిపాలన కార్యదర్శి సచివాలయ పరిధిలో ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు రెవెన్యూ వసూళ్లలో అందుబాటులో ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. మంగళవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో రెవెన్యూ విభాగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో ప్రతి భవనం, అపార్టుమెంటు, వ్యాపార వాణిజ్య భవనాలు పన్ను పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు. అదనపు కమిషనర్ హిమబిందు మాట్లాడుతూ ఈకేవైసీ సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టీపీఆర్‌వో వాసుబాబు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**పార్క్ సినిమాస్ (ఎం.I) షెడ్యూల్ :** స్క్రీన్ 1..రాజాసాబ్, అనగనగ ఒక రాజు (తెలుగు) స్క్రీన్ 2.. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్ 3. మన శంకర వరప్రసాద్, భర్త మహాశయులకు విజ్ఞప్తి (తెలుగు) **పార్క్ సినిమాస్ (స్పైస్) :** స్క్రీన్..1. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్ 2. అనగనగ ఒక రాజు (తెలుగు) స్క్రీన్ 3. భర్త మహాశయులకు విజ్ఞప్తి, నారి నారి నడుమ మురారి (తెలుగు) స్క్రీన్.4.. రాజాసాబ్ (తెలుగు) స్క్రీన్.5..మన శంకర వరప్రసాద్ (తెలుగు)


## తప్పని నిరీక్షణ

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్‌లో సంక్రాంతి పండుగ రద్దీ కొనసాగుతోంది. సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రయాణికులు పెద్ద సంఖ్యలో బస్టాండ్లకు చేరుతున్నారు. బస్సులు లేక అవస్థలు పడుతున్నారు. సాధారణంగా మంగళవారం ఆర్టీసీలో ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉంటుంది. పండుగ కావడంతో రద్దీ ఎక్కువగా ఉంది. దూరప్రాంత సర్వీసులతోపాటు గ్రామీణ ప్రాంతాల బస్సులకు రద్దీ కొనసాగుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా కొత్త బస్సులు రాకపోవడంతో తగినన్ని ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం ఉన్న సాధారణ సర్వీసులే తిరుగుతుండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

బస్సు ఎక్కేందుకు పోటీ

పల్లెవెలుగు బస్సులు సైతం కిక్కిరిసి వెళుతున్నాయి. కడప, రాజంపేట, పామూరు మార్గాల వైపు రద్దీ కొనసాగుతోంది. బస్సు వచ్చిన వెంటనే అందులో సీటు కోసం పోటీ పడుతున్నారు. రద్దీకి అనుగుణంగా బస్సులు నడపక పోవడంపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రైవేటులో ఇష్టారాజ్యం**

ఆర్టీసీలో సాధారణ ఛార్జీలే తీసుకుంటుండగా.. ప్రైవేటు బస్సుల్లో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. రద్దీని బట్టి ఒక్కో ట్రావెల్ సంస్థ ఒక్కోలా టికెట్ల ధరలు వసూలు చేస్తోంది. నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు మంగళవారం రూ.400 నుంచి రూ.500 వరకు ఉండగా, హైదరాబాద్ నుంచి నెల్లూరుకు రూ.వెయ్యి నుంచి రూ.1200 వరకు తీసుకుంటున్నారు. నెల్లూరు నుంచి బెంగళూరుకు కూడా ఛార్జీలు ఇదే విధంగా ఉన్నాయి. రద్దీ ఎక్కువగా ఉంటే టికెట్ ధరలు అమాంతం పెంచుతున్నారు.

## మహిళా వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నెల్లూరు(క్రీడా విభాగం), న్యూస్‌టుడే: ఏసీ స్టేడియం మహిళా వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం జరిగింది. డిస్ట్రిక్ట్ గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మహిళా వాకర్స్ అధ్యక్షురాలిగా వసుంధర, కార్యదర్శిగా జయరాణి, ట్రెజరర్‌గా మగ్బుల్ ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎ.కొల్లు రాఘవరెడ్డి, జనరల్ సెక్రటరీ అనంత రామారావులు పాల్గొన్నారు.

ఎన్నికైన సభ్యులతో బలరామయ్య తదితరులు

ఈనాడు శ్రీ సత్యసాయి
బుధవారం జనవరి 14, 2026

హెచ్చెల్సీ ప్రధాన కాలువలో నీటి ప్రవాహం

# రేపు హెచ్చెల్సీకి నీరు బంద్

## 6 నెలలు.. 28.843 టీఎంసీలు

**అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే:**

ఈ నెల 15న తుంగభద్ర ప్రధాన ఎగువ కాలువకు (టీబీ హెచ్చెల్సీ) పూర్తిగా నీటి సరఫరా నిలుపుదల చేయనున్నారు. ఇందుకు సంబంధించి హెచ్చెల్సీ అధికారులకు వర్తమానం వచ్చింది. ఇదే విషయంపై టీబీ మండలి ఎస్‌ఈ నారాయణ నాయక్ స్పష్టత ఇచ్చారు. 2025-26 నీటి సీజన్ రెండు రోజుల్లో ముగియనుంది. గతేడాది జులై 17న టీబీ డ్యాం వద్ద హెచ్చెల్సీ ప్రధాన కాలువకు నీరు విడుదల చేయగా.. అదే నెల 19న జిల్లా సరిహద్దుకు (105కి.మీ.) చేరాయి. నీటి విడుదల తేదీతో లెక్కిస్తే 180 రోజులు ఏకధాటిగా నీటి సరఫరా కొనసాగడం విశేషం.

| హెచ్చెల్సీకి నీటి కేటాయింపు వివరాలు (టీఎంసీలు) | | |
|---|---|---|
| అంశం | రావాల్సినవి | వచ్చినవి |
| హెచ్చెల్సీ వాటా | 25.755 | 25.843 |
| కేసీ కాలువ మళ్లింపు | 3.000 | 3.000 |
| మొత్తం | 28.755 | 28.843 |

| హెచ్చెల్సీ పరిధిలో జలాశయాల్లో నీటి నిల్వ (టీఎంసీలు) | |
|---|---|
| కణేకల్లు | : 0.265 |
| పీఏబీఆర్ | : 5.072 |
| ఎమ్పీఆర్ | : 4.525 |
| చాగల్లు | : 0.832 |
| పెండేకల్లు | : 0.398 |
| సుబ్బరాయసాగర్ | : 0.129 |
| ముచ్చుకోట | : 0.110 |
| మొత్తం నిల్వ | : 11.331 |

● సీజన్‌లో నీటి లభ్యత ఆధారంగా హెచ్చెల్సీ వాటాగా 25.755 టీఎంసీలు, కేసీ కాలువ మళ్లింపు కోటా కింద మరో 3 టీఎంసీలు కలిపి 28.755 టీఎంసీలు కేటాయింపు చేయగా.. మంగళవారం నాటికి 28.843 టీఎంసీలు సరఫరా అయ్యాయి. జిల్లా సరిహద్దుకు 25.978 టీఎంసీలు చేరాయి.

### నిండుగా జలాశయాలు

ప్రస్తుత చిత్రావతిని (సీబీఆర్) మినహాయిస్తే.. హెచ్చెల్సీ ప్రాజెక్టుపై 7 జలాశయాలు ఆధారపడ్డాయి. ఇవన్నీ జలాలతో నిండుగా కనిపిస్తున్నాయి. కణేకల్లు చెరువులో 0.265 టీఎంసీలు, పీఏబీఆర్‌లో 5.072, ఎమ్పీఆర్‌లో 4.525, చాగల్లులో 0.832, పెండేకల్లులో 0.398, సుబ్బరాయసాగర్‌లో 0.129, ముచ్చుకోటలో 0.110 టీఎంసీల ప్రకారం నిల్వ ఉన్నాయి. ఇవే కాకుండా.. ప్రధాన కాలువ, జీబీసీ, పీఏబీఆర్ కుడి కాలువ, లింకు కాలువ, ఎమ్పీఆర్ దక్షిణ, ఉత్తర కాలువలు, టీబీసీ, పీబీసీ.. వంటి కాలువల్లో ఇప్పటికీ ప్రవాహాలు కొనసాగుతున్నాయి. ప్రధాన కాలువ కింద ఉన్న పంట కాలువలకు నీటి సరఫరాను ఆపేశారు.

### తప్పని బ్రేకులు

ఎప్పటిలాగే ఈ దఫా కూడా నీటి ప్రవాహానికి అపుడప్పుడు బ్రేకులు తప్పలేదు. ప్రధాన కాలువ, పీఏబీఆర్ కుడి కాలువ, ఎమ్పీఆర్ ఉత్తర, దక్షిణ, సుబ్బరాయసాగర్.. వంటి కాలువల గేట్లు శిథిలావస్థలో ఉండటమే కారణం. ప్రధాన కాలువ పరిధిలో రెండు చోట్ల గండ్లుపడినా మరమ్మతులు చేయించారు. ఎమ్పీఆర్ దక్షిణ కాలువ, పీఏబీఆర్ కుడి కాలువ, సుబ్బరాయసాగర్ గేట్లు పూర్తిగా మొండికేశాయి. పీఏబీఆర్ కుడి కాలువ మొదట్లోనే తెగిపోయింది. రూ.90 లక్షలతో శాశ్వత మరమ్మతు చేస్తున్నారు.

# ఫిబ్రవరి 2 నుంచి పాసుపుస్తకాల పంపిణీ

**పుట్టపర్తి:** జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జేసీ మౌర్యభరద్వాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆయన మంగళవారం కలెక్టరేట్లో జరిగిన వీసీ ద్వారా మండల అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు జరగనున్న పాసుపుస్తకాల పంపిణీ, ముందస్తు ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. గతంలో రీసర్వే పూర్తయినా పాసుపుస్తకాలకు నోచని గ్రామాలను ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు చొప్పున ఎంపిక చేసి పంపిణీలో భాగం చేయాలన్నారు. అర్హులైన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీటిని అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పంపిణీ సమయంలో భూ రికార్డులు, సర్వే వివరాలు సక్రమంగా ఉండేలా ముందుగానే జాగ్రత్తపడాలని, కర్షకులకు సందేహాలు తలెత్తకుండా చూడాలన్నారు. పారదర్శకతకు పెద్దపీట వేయాలని, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జేసీ స్పష్టం చేశారు. వీసీలో డీఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఆనంద్, కలెక్టరేట్ ఏవో సక్సేన, తహసీల్దార్లు పాల్గొన్నారు.

**స్పష్టమైన ఆదేశాలు**
- ★ అర్హులైన రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు
- ★ సర్వే వివరాలు సమగ్రంగా పారదర్శకంగా ఉండాలి

## కాసులిస్తే.. క్రమబద్ధీకరణ!

### ఇష్టారాజ్యంగా పట్టణ ప్రణాళిక విభాగం కార్యదర్శులు

**హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే:**

పట్టణ ప్రణాళిక విభాగం

**కొత్త దందా :** అనుమతి లేని లేఅవుట్లను, భవనాలను క్రమబద్ధీకరించుకోవడానికి ఎల్ఆర్ఎస్, బీపీఎస్ స్కీములను తమకు అనుకూలంగా మలుచుకొని అవినీతికి పాల్పడుతున్నారు. హిందూపురం పట్టణంలోని కొందరు ప్లానింగ్ కార్యదర్శులు వసూల్ రాజాలుగా మారి పట్టణంలో ఎక్కడ నిర్మాణం జరుగుతున్నా వాలి తమ విభాగం అధికారులతో కలిసి బేరాలు సాగిస్తూ అవినీతికి పాల్పడుతున్నారు.

### నిబంధనల ప్రకారమైతే

అనుమతిలేని వాటిని గుర్తించి, వారు క్రమబద్ధీకరణ చేసుకొనేలా చూడాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బందిదే. పట్టణాల్లో భవన నిర్మాణాలకు, క్రమబద్ధీకరణ అనుమతి కోసం మున్సిపాలిటీ గుర్తించి, అనుమతి ఇచ్చిన లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్ (ఎల్.టి.పి.)లు అయిన ప్రైవేటు సివిల్ ఇంజినీర్ల లాగిన్‌ల నుంచి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి. వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్లాన్ గీసి, అనుమతికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి.

### దందా వెలుగులోకి

★ ఇటీవల ఓ కార్యదర్శి లేఅవుట్ క్రమబద్ధీకరణకు దాని యజమాని నుంచి రూ.3 లక్షలు తీసుకొన్నాడు. రూ.2 లక్షలు ఫీజు కట్టి, మరో రూ.లక్ష జేబులో వేసుకున్నాడు. ఎన్ని రోజులు గడిచినా దరఖాస్తు పరిష్కారం కాలేదంటూ యజమాని కార్యాలయానికి రావడంతో ఈ దందా బయటకొచ్చింది. ★ పట్టణంలో పలు ప్రాంతాల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయి. నిబంధనలను పాటించనివారి నుంచి లక్షలు డిమాండ్ చేస్తున్నారు. బెంగళూరు రోడ్డులో భవనాన్ని నిర్మిస్తున్న ఓ వ్యాపారిని రూ.5 లక్షలు అడిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ★ పరిగి రోడ్డులో దుకాణాల పేరుతో షెడ్లు వెలిశాయి. వాటికి తాత్కాలిక నిర్మాణాల కింద రూ.10 వేలు నుంచి రూ.50 వేలు ఫీజు మున్సిపాలిటీకి కట్టిస్తూ.. లక్షలాది రూపాయలను అధికారులు, సిబ్బంది దండుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి.

### వసూళ్లు ఇలా..

హిందూపురంలో కొందరు ఎల్.టి.పి.లు అనుమతులు రావని, అనేక నిబంధనలను భూతద్దంలో చూపి, మున్సిపల్ అధికారుల పేరు చెప్పి పెద్ద మొత్తంలో వసూలు చేశారని విమర్శలున్నాయి. మరి కొందరు ఎల్.టి.పి.లు భవన నిర్మాణ కాంట్రాక్ట్‌ను తమకు ఇస్తే, అనుమతులు సులభంగా వస్తాయని, లేదంటే కష్టమని చెప్పి, నిర్మాణ పనులను తీసుకొని, భారీగా ఆదాయం పొందేవారు. ఇది గుర్తించిన కొందరు అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు, ఇంజినీరింగ్ పూర్తి చేసుకొని, బెంగళూరు లాంటి నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్న, తమ మాట వినేవారిని గుర్తించి, ఎల్.టి.పి.లుగా మార్చారు. క్రమబద్ధీకరించుకోవడానికి వచ్చే యజమానులతో అధికారులు, కార్యదర్శులు మాట్లాడుకొని, తమ బినామీ ఎల్.టి.పి.ల లాగిన్, పాస్‌వర్డులను ఉపయోగించి, దరఖాస్తులు చేయడం, తమ లాగిన్‌ల నుంచి వారికి అనుమతులు వెంటనే మంజూరు చేయిస్తున్నారు. ఇందుకు భారీగా దండుకొంటున్నారు.

ట్రాక్టర్‌లోకి మట్టిని నింపుతున్న పొక్లెయిన్

## మట్టి మాఫియా.. నిఘా ఏదయా?

**రొళ్ల, మడకశిర, న్యూస్‌టుడే:**

**తవ్వకం ఎక్కడ:** రొళ్ల మండలంలోని కొండ ప్రాంతాల్లో..

**నిర్లక్ష్యం:** పలువురు యంత్రాలతో మట్టిని తవ్వి తరలిస్తూ రోజుల కొద్ది మట్టి దోపిడీ చేస్తున్నా అధికారులు కన్నెత్తి చూడడం లేదు. మూడు రోజులుగా రొళ్ల కొండ ప్రాంతం నసేపల్లి గొల్లహట్టి వద్ద 8 ట్రాక్టర్ల ద్వారా పొక్లెయిన్‌తో మట్టిని తరలిస్తున్నారు. కొండ ప్రాంతాలు, చెరువులను ఆసరాగా చేసుకుని ఇటుక బట్టీలు, ఇళ్ల నిర్మాణానికి తరలిస్తున్నారు.

### అనుమతి ఉండాల్సిందే

ఈ విషయంపై తహసీల్దార్ షేక్షావలిని వివరణ కోరగా కొండ ప్రాంతాలు, చెరువుల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ పొలాలకు మట్టి కావాల్సిన వారు సంబంధిత అధికారులతో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

### గుంతలు తవ్విందిక్కడ

రొళ్లకొండ, రత్నగిరి కొండ, దాసప్పపాళ్యం కొండ, అగ్రహారంకొండ, హెచ్.టీ.హళ్లికొండలు, కాకి చెరువు, హులికుంట చెరువు, రొళ్ల చెరువు, హునిసేకుంట చెరువు, సీఎంపట్ట చెరువుల్లో..

### ఆవేదన పట్టదేం?

కొండప్రాంతాలు, చెరువులను ఆసరాగా చేసుకుని ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మట్టిని తరలించడం ఏంటి? మట్టిని తరలించే సమయంలో పొలాలమీదుగా దారి చేసుకుంటూ ఇబ్బంది కలిగిస్తున్నారు. - స్థానికులు

## వస్తున్నాయ్.. ఈ- ఆటోలు

**అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే:**

వైకాపా హయాంలో క్లాప్ ఆటోలను తీసుకొచ్చి ఆ భారాన్ని నగర, పురపాలికలపై పడేయడటంతోపాటు ప్రజలపై చెత్త పన్ను వేసి అపవాదును మూటగట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్ను రద్దు చేశారు. డీజిల్ ఆటోల స్థానంలో కాలుష్య రహితంగా ఉండాలనే ఉద్దేశంతో నగర, పురపాలికల్లో ఈ-ఆటోలు తీసుకొస్తున్నారు. వ్యయభారం, కాలుష్యం తగ్గనుంది.

అనంతపురం నగరంలో పడేసిన చెత్త

### వెయ్యి నివాసాలకు ఒకటి..

నగర, పురపాలికల్లో ఈ-ఆటోలు ఆయా నివాసాలకు వెళ్లి చెత్తను సేకరిస్తారు. వెయ్యి నివాసాలకు ఒకటి వెళ్లే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయి. ఐదేళ్ల పాటు ఒప్పందం కుదుర్చుకున్నారు. చెత్త సేకరణ కోసం నగర, పురపాలికల్లో డీజిల్ బిల్లులు ఇష్టారాజ్యంగా పెట్టే విధానానికి కళ్లెం పడనుంది.

| నగర, పురపాలిక | నివాసాలు | ఈ-ఆటోలు |
|---|---|---|
| అనంతపురం | 62,000 | 62 |
| గుంతకల్లు | 20,000 | 20 |
| రాయదుర్గం | 9,000 | 9 |
| గుత్తి | 5,000 | 5 |
| కళ్యాణదుర్గం | 7,000 | 7 |
| ధర్మవరం | 39,000 | 39 |
| కదిరి | 15,000 | 15 |
| హిందూపురం | 22,000 | 22 |

## ధరల్లో వ్యత్యాసం.. దక్కని ఆదాయం!

### సరిహద్దు గ్రామాల్లో హద్దుమీరుతున్న మద్యం గొలుసు దుకాణాలు

**మడకశిర గ్రామీణం, గుడిబండ, న్యూస్‌టుడే:**

**అక్రమ వ్యవహారం:** సరిహద్దు గ్రామాల్లో కర్ణాటక మద్యం జోరందుకుంది. మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల చుట్టూ 100కు పైగా సరిహద్దు గ్రామాలున్నాయి. కర్ణాటకలో ఎక్సైజ్ శాఖ బార్లు, హోల్‌సెల్ అంగళ్ల నిర్వహణకు అనుమతులు ఇవ్వడంతో నిర్వాహకులు వాటిని ప్రారంభించారు. ఆంధ్రా గ్రామాలకు సమీపంలో 30 బార్లు, మద్యం దుకాణాలు ఉన్నాయి. కర్ణాటక భూభాగంలో వాటిని ఏర్పాటు చేసుకున్నారు. వీటికి ఆంధ్రా నుంచి బారులు తీరుతుండడంతో కర్ణాటక వ్యాపారులు గుట్టుగా వ్యవహారం సాగిస్తున్నారు.

### అంతా రాత్రిపూటే

ఆంధ్ర, కర్ణాటక మద్యం ధరలలో వ్యత్యాసం ఉండడంతో నియోజకవర్గంలోని మద్యం ప్రియులు కర్ణాటకకు వెళ్తున్నారు. అక్కడి మద్యం అంగళ్ల నిర్వాహకులు గుడిబండ, అమరాపురం, అగళి, రొళ్ల, మడకశిర మండలాల్లోని గ్రామాలకు రాత్రి వేళల్లో వాహనాల్లో సరఫరా చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్టుషాపులు ఏర్పాటు చేసుకుని కర్ణాటక మద్యం యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఆంధ్రా మద్యం వ్యాపారం జరగకుండా ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతోంది. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్, సివిల్ పోలీసులు తూతూమంత్రంగా దాడులు నిర్వహిస్తున్నారు. వివరణ అడిగేందుకు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్యను చరవాణిలో సంప్రదించగా స్పందించలేదు.

## ఎస్పీ కార్యాలయంలో.. సంక్రాంతి సంబరం

జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పోలీసులు సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. ఎస్పీ సతీష్‌కుమార్ కర్రాబిల్లా ఆటతో అందరినీ అలరించారు. పోలీసుల భార్యలకు ముగ్గుల పోటీలు జరిపారు. విజేతలు అదనపు ఎస్పీ అంకితా సురాని చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

-న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం

# బతుకు దైన్యం.. సాగు గగనం!

### ఏటికేడు తగ్గుతున్న రబీ పంటల విస్తీర్ణం

**అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే**

**సాగులో స్థానం :** రబీలో పంటల సాగు విస్తీర్ణం ఐదేళ్లలో పరిశీలిస్తే ఏటా తగ్గుతూనే ఉంది. ప్రధాన పంటగా ఉన్న పప్పుసెనగ విస్తీర్ణం సైతం బాగా పడిపోతూ ఉంది.

**కారణాలు :** జిల్లాలో రబీ సీజన్ నల్లరేగడి నేలల్లో ప్రధాన పంట పప్పుసెనగ. వర్షాధార పంట కూడా. మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం, ధరలు తగ్గడం, విపరీతంగా తెగుళ్లు ఆశించడం, పెట్టుబడి ఖర్చులు పెరగడం వంటివి రైతులను కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయి. పప్పుసెనగ పంటకు ప్రత్యామ్నాయంగా తెల్ల, పచ్చజొన్నతోపాటు గత ఖరీఫ్‌లో కంది వంటి పంటలను అధికంగా సాగయ్యాయని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

● ఎర్రనేలల్లో బోర్ల కింద మాత్రమే పంటలు సాగు చేస్తారు. ఇక్కడ కూడా రానురాను వ్యవసాయంలో నష్టాలు పెరుగుతుండటంతో రైతులు సాగును వదిలేస్తున్నాయి. జిల్లాలో.. రబీలో పప్పుసెనగ సాధారణ సాగు లక్ష్యం 75 వేల హెక్టార్లు. ఏటా పప్పుసెనగ సాగు తగ్గుతూనే ఉంది. దాని స్థానంలో ఇతర పంటలు సాగులోకి వచ్చాయని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

**ఐదేళ్లలో మొత్తంగా చూస్తే.. తీరు ఇలా..**

| సంవత్సరం | సాధారణ సాగు | ప్రస్తుతం |
|---|---|---|
| | (హెక్టార్లలో..) | |
| 2021 | 1,29,463 | 1,51,150 |
| 2022 | 1,22,379 | 1,07,184 |
| 2023 | 1,23,174 | 82,640 |
| 2024 | 1,18,310 | 80,750 |
| 2025 | 1,07,261 | 70,632 |

### నల్లనేలల్లో ప్రత్యామ్నాయ పంటలు

**- రవి - జేడీఏ (అనంతపురం)**

ఈ ఏడాది రబీలో రేగడి భూముల్లో పప్పుసెనగ పంటసాగుకు బదులుగా పత్తి, జొన్న, ఖరీఫ్‌లో కంది పంటలు సాగు చేశారు. గత అక్టోబరు, నవంబరులో పత్తి, జొన్న, కుసుమ వంటి పంటలు సాగయ్యాయి. బోర్ల కింద ఎర్రనేలల్లో మొక్కజొన్న సాగు పెరిగింది. ఖరీఫ్‌లో నల్లనేలల్లో కంది సాగులోకి రావడంతో పప్పుసెనగ సాగు కొంత మేరకు తగ్గింది వాస్తవమే.

విడపనకల్లు మండలంలో పప్పుసెనగ పంట

| సంవత్సరం | పప్పు సెనగ (హెక్టార్లు) |
|---|---|
| 2021 | 82,642 |
| 2022 | 60,631 |
| 2023 | 49,401 |
| 2024 | 51,113 |
| 2025 | 47,524 |

విద్యార్థినుల సంగీత కచేరి

## వాయిద్యం.. పరవశం

**పుట్టపర్తి, న్యూస్‌టుడే:** మంగళవాయిద్యాల నడుమ సత్యసాయి కీర్తనలతో సాయికుల్వంత్ మందిరం మంగళవారం ఓలలాడింది. అనంతపురం క్యాంపస్ విద్యార్థినులు క్రీడా సమ్మేళనం సందర్భంగా ప్రదర్శించిన నృత్య నాటిక ఆకట్టుకుంది. సత్యసాయి అందజేసిన ఆధ్యాత్మికత, విలువలతో కూడిన విద్య బోధనతో సమాజ సేవలో భాగస్వాములు అవుతామని, ఉన్నత స్థాయికి చేరుకుంటామన్న సందేశాన్ని నాటిక ద్వారా వివరించారు. అనంతరం సత్యసాయి భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. వేలాది మంది భక్తులు మహాసమాధిని దర్శించుకున్నారు.

# నిరీక్షణ.. రైతుల వేదన

### 716జీ రహదారి నిర్మాణంలో అందని పరిహారం

**గోరంట్ల, సోమందేపల్లి, న్యూస్‌టుడే:**

**ఆవేదన :** 716జీ జాతీయ రహదారి రెండో విడత పనులు గోరంట్ల మండలంలో శరవేగంగా సాగుతున్నాయి. బైపాస్‌లు నిర్మించాల్సిన గోరంట్ల, మల్లాపల్లి, పాల సముద్రం సమీపాల్లో ఇప్పటికే చకచకా పూర్తి చేస్తున్నారు. రహదారి నిర్మాణం కోసం పొలాలు కోల్పోయిన రైతులు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. అన్ని సక్రమంగా ఉన్న వారికి సైతం పరిహారం అందలేదని రైతులు వాపోతున్నారు.

- ✦ జాతీయ రహదారి: 716 జీ
- ■ రెండో విడత పనులు: గోరంట్ల మండలం తిప్పరాజుపల్లి నుంచి హిందూపురం వరకు
- ■ కిలోమీటర్లు: 34
- ■ నిర్మాణ వ్యయం: రూ.809 కోట్లు
- ■ గోరంట్ల సోమందేపల్లి మండలాల్లో సేకరించిన పొలం: 202.50 ఎకరాలు

### రూ.16.66 లక్షలు అందాలి - సుధాకరరావు, గోరంట్ల

మేము ఇద్దరు అన్నదమ్ములం. గోరంట్ల రెవెన్యూ గ్రామపరిధిలోని సర్వేనంబరు 352-3బీలో మాకు 1.07 ఎకరాల పొలం ఉంది. నా పేరు మీద రూ.16.66 లక్షలకు అవార్డు పాసైంది. మా అన్నకు పరిహారం జమైంది. నాకు మాత్రం కాలేదు. మా పొలం విషయంలో సమస్య లేదు. నా భాగానికి 0.535 ఎకరాలు (అరెకర) వచ్చింది. మా అన్నకు గతేడాది ఫిబ్రవరిలో ఒక విడత, జులైలో రెండో విడతగా నగదు ఖాతాల్లో జమ చేశారు. నేను అప్పటి నుంచి తిరుగుతూనే ఉన్నాను. నా విషయంలో తప్పిదం జరిగిందని సరిచేస్తామని అంటున్నారు.

### సమాచారం ఇవ్వరు

నాకు గోరంట్ల మండలం వడిగేపల్లి రెవెన్యూ గ్రామపరిధి సర్వేనంబరు 82-1లో 1.54 ఎకరాల పొలం ఉంది. మొదట 716జీ నిర్మాణం సమయంలో నా పొలం పోలేదన్నారు. నిర్మాణం సందర్భంగా నాకు తెలియకుండా పొలంలో రోడ్డు వేస్తుండగా అడ్డుకున్నా వేస్తున్నారు. ఎంత పొలం, ఎంత పరిహారం అన్నదానిపై సమాచారం ఇవ్వలేదు. **- వెంకటేశ్వరరెడ్డి, కొలిమిపల్లి, సోమందేపల్లి**

### పరిశీలించి చర్యలు

బాధిత రైతులు వారి వద్ద ఉన్న ఆధారాలతో సంప్రదిస్తే చర్యలు తీసుకుంటాం. సమస్యలు లేని రైతులకు సంబంధించి పరిహారం పెండింగ్ కేసులు చాలావరకు లేవు.

**- మారుతిప్రసాద్, తహసీల్దార్, గోరంట్ల, సోమందేపల్లి మండలాలు**

ఎంజి బ్రదర్స్ టీవీఎస్-అనంతపురం: 9581225568 | పిఎంకెఆర్ టీవీఎస్-అనంతపురం: 8548929555 | ఎంకెఆర్ టీవీఎస్-ధర్మవరం: 8333929555 | ఈశ్వర్ టీవీఎస్-హిందూపూర్: 9440732710 | ఎస్ఎల్ఎన్ టీవీఎస్-తాడిపత్రి 8886611915 | పిఎంకెఆర్ టీవీఎస్- రామ్‌నగర్: 9391002523 | పిఎంకెఆర్ టీవీఎస్-గుంతకల్: 9963292974 | ఎంకెఆర్ టీవీఎస్-కదిరి: 8332929555 | ఎస్ఎల్ఎన్ టీవీఎస్-గుత్తి: 8886611912 | శ్రీ రంగనాథస్వామి ఎంటర్‌ప్రైజెస్-రాయదుర్గం: 9533447686 | ఎస్‌బిఆర్ఎస్ మోటార్స్-పామిడి: 9848267272 | శ్రీ సాయి బాలాజీ మోటార్స్-కళ్యాణదుర్గం: 8331929555 | శ్రీ గౌరీ శంకర్ మోటార్స్- ఉరవకొండ: 9705254454 | ఎంఎన్ఆర్ మోటార్స్-కణేకల్: 9550798884 | కర్ల ఆటోమొబైల్స్-ఓబులదేవర చెరువు: 9666564848 | శ్రీ వాసవి ఆటోస్-గోరంట్ల: 9440255553 | పద్మనాభ మోటార్స్-మడకశిర: 8500293449 | సాయిగీతా మోటార్స్-పెనుకొండ: 9493420477 | శ్రీ బాలాజీ ఆటోమోటివ్స్-యాడికి: 7396755194.


(c) eenadu

## ఉప ఎంపీడీవో, కార్యదర్శికి తాఖీదులు

**తపోవనం (అనంత గ్రామీణం):** గుంతకల్లు మండలం నెలగొండ గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగానికి సంబంధించి ఉప ఎంపీడీఓ పి.నాగభూషణ, గ్రామ కార్యదర్శి రమావత్ రమేష్‌నాయక్‌కు డీపీఓ నాగరాజు నాయుడు తాఖీదులు జారీ చేశారు. ఇటీవల డీపీఓ ఆ గ్రామాన్ని సందర్శించి దస్త్రాలు తనిఖీ చేశారు. పంచాయతీ ఆమోదం లేకుండా నిధులు ఉపసంహరించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకుండా తప్పుడు దస్త్రాలతో నిధులు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారించారు. ఈ అక్రమాలపై నిర్లక్ష్యం వహించిన ఉప ఎంపీడీఓ నాగభూషణ వారం రోజుల్లోగా రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని, లేకుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# సిబ్బందిపై ఔదార్యం - 11 ఏళ్లుగా సహకారం

**చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే:** సాధారణంగా ఏదైనా కంపెనీలైనా, సంస్థలైనా చాలావరకు ఉద్యోగులు, సిబ్బందితో పని చేయించుకుని వేతనాలు అందించడం వరకే ఉంటాయి. కొన్ని కంపెనీలు, సంస్థలు సిబ్బందికి అంతో ఇంతో ఆసరాగా నిలుస్తుంటాయి. టింబక్టు కలెక్టివ్ సంస్థ అలా కాదు. కుటుంబ ఫౌండేషన్ ద్వారా తమ సంస్థలో పని చేస్తున్న అన్ని స్థాయిల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది కోసం సంస్థకు చెందిన భూమిలో సేంద్రియ వ్యవసాయం చేయిస్తోంది. పొలంలో వచ్చే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను వారంలో ఒక రోజు విక్రయించి వారి ఆరోగ్య పరిరక్షణ కోసం పాటుపడుతోంది.

వ్యవసాయ తోటలో సేంద్రియ సాగు చేస్తున్న వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు

### నాలుగెకరాల్లో సేంద్రియ సాగు

టింబక్టు సంస్థ కేంద్ర కార్యాలయం చెన్నేకొత్తపల్లి చింతవనంతోపాటు పెనుకొండ మండలం శ్రీకైలాసం వద్ద ఉన్న సంస్థ భూముల్లో నాలుగెకరాల విస్తీర్ణంలో సేంద్రియ సాగు చేపట్టారు. 2015లో ప్రారంభమైన సాగు.. ఉద్యోగులు, సిబ్బందికి అనుగుణంగా సేంద్రియ ఉత్పత్తులను అందిస్తోంది. ప్రణాళికబద్ధంగా సాగు కార్యాచరణ అమలు చేస్తున్నారు. శ్రీకైలాసం వద్ద ఉన్న మూడెకరాల పొలంలో టమాటా, మిరప, క్యారెట్, ముల్లంగి, బెండ, ఉల్లి, తంబకాయలు, బీట్‌రూట్, పసుపు ఇలా 24 రకాల కూరగాయలను పండిస్తున్నారు. ఐదారు రకాల ఆకుకూరలను సైతం పండిస్తున్నారు. వీటితోపాటు బొప్పాయి, సపోటా, మామిడి, ఉసిరి తదితర కాలానుగుణ పండ్లు పండిస్తున్నారు. ప్రతి శనివారం వీటిని చెన్నేకొత్తపల్లిలోని కేంద్ర కారాలయానికి తరలించి సిబ్బందికి విక్రయిస్తుంటారు. వీటితోపాటు సంస్థకు చెందిన సేంద్రియ మహిళా రైతులు పండించే వివిధ కూరగాయలు, ఆకుకూరలను సైతం తీసుకువస్తారు.

### 400 మంది ఉద్యోగులకు

● చెన్నేకొత్తపల్లిలో ఉన్న నమూనా వ్యవసాయ క్షేత్రంలో తీగజాతి కూరగాయలను సైతం పండిస్తారు. సంస్థలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న 400 మంది ఉద్యోగులు ఉండగా చాలామంది వీటిని కొనుగోలు చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో కన్నా తక్కువ ధరకు విక్రయిస్తుంటారు. ధరణి సొసైటీ రైతులు పండించిన చిరుధాన్యాలను ఆహార ఉత్పత్తులుగా మార్చి విక్రయిస్తున్నారు.

### లాభ నష్టాలతో సంబంధం లేకుండా..

సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ కార్యకలాపాలు సాఫీగా సాగుతాయన్న సంస్థ వ్యవస్థాపకులు మేరీవట్టమట్టమ్, బబ్లూ గంగూలి ఆలోచన మేరకు సేంద్రియ సాగు చేపడుతున్నాం. లాభనష్టాలతో సంబంధం లేకుండా సిబ్బందికి 11 ఏళ్లుగా ఆహార ఉత్పత్తులు అందిస్తున్నాం.

- రమేష్, ప్రోగ్రామ్ మేనేజర్

# రాయలసీమ అభివృద్ధిపై విషం కక్కుతున్న జగన్ : మంత్రి సవిత

**పెనుకొండ, న్యూస్‌టుడే:** రాయలసీమను సస్యశ్యామలం చేయాలని సీఎం చంద్రబాబు కృషి చేస్తుంటే, సీమ బిడ్డగా సహకరించడం మానేసి జగన్ విషం కక్కుతున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత విమర్శించారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వార్థరాజకీయాల కోసం అన్నదమ్ముల్లా ఉండాల్సిన ఏపీ, తెలంగాణ ప్రజల మధ్య బీఆర్‌ఎస్ నేతలతో కలిసి జగన్ చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. కోర్టులో కేసులు వేసి రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపించిన బీఆర్‌ఎస్ నాయకులకు హరీశ్‌రావు అంటే వైకాపా నాయకులు ఎందుకు ఉలికిపడుతున్నారని ప్రశ్నించారు. వైకాపా చీకటి ఒప్పందం ఏమిటో కుట్ర రాజకీయాలకు పాల్పడితే ఇప్పుడు వచ్చిన 11సీట్లు భవిష్యత్తులో గల్లంతై సీటులేని సున్నా పెట్టడం ఖాయమని హెచ్చరించారు. స్పిల్‌వే డెవలప్‌మెంట్ కేసును ఏపీటీ కోర్టు కొట్టివేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధితోపాటు తమ భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని నమ్మిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారన్నారు. ప్రజల నమ్మకం నిలబెట్టుకుంటూ సమర్థవంతమైన పాలనతో ఏపీని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు.

వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలు చూపుతున్న మంత్రి సవిత

## ఎన్‌ఎంఎంఎస్ విద్యార్థులు ధ్రువపత్రాలు సిద్ధం చేసుకోవాలి

**అనంతపురం విద్య:** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్ష రాసిన విద్యార్థులు ఈ నెల 20వ తేదీలోపు ధ్రువపత్రాలు సిద్ధం చేసుకోవాలని డీఈవో ప్రసాద్‌బాబు తెలిపారు. కుల, ఆదాయ ధ్రువపత్రాలు, 7వ తరగతి మార్కుల శాతం, ఎస్సీ విద్యార్థులు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పత్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఫలితాలు విడుదల చేసే సమయానికి అన్నీ ఉండాలన్నారు. కోరిన వెంటనే ఆయా ధ్రువపత్రాలను ప్రధానోపాధ్యాయుల సహకారంతో వెబ్‌సైట్‌లో సమర్పించాలన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి గన్‌మెన్ సస్పెన్షన్

**అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ వద్ద గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్షావలిని జిల్లా ఎస్పీ జగదీశ్ సస్పెండ్ చేశారు. రెండు రోజుల క్రితం ఎగ్జిబిషన్‌లో గొడవ, నిర్వాహకులపై దాడి ఘటనలో గన్‌మెన్ ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలడంతో ఈ చర్యలు తీసుకున్నారు. అతనిపై క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశించారు. తన అనుమతి లేకుండా జిల్లా వదిలి వెళ్లరాదని గన్‌మెన్‌ను ఉత్తర్వుల్లో ఆదేశించారు. కాగా సోమవారం బాధితులు వక్మద్దీన్, జహురాల్ బాషాలు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దాడికి సంబంధించిన సీసీ ఫుటేజీలను ఎస్పీకి అందజేశారు.

**STATE BANK OF INDIA**
Region 4, RBO Dharmavaram, D.No 27/1965-1966, 1st Floor, Pothukunta Road, Near Laxmi IOCL Petrol Station, Dharmavaram-515 671

**PUBLIC NOTICE**

To, Sri Manjula Ashok, JMGS I, Officer (Under Suspension), PF No. 4478037, D No. Nil, S/o Vadde Kondanna, Plot No 18, Near D.No. 5-30, Opp: APIIC Zonal Office, Lalitha Nagar, Bellary Road, Narayanapuram GP, Anantapur-515 001.

In continuation to our earlier paper publication dated 07-01-2026, it is informed that no reply has been received from you till date. In this regard you are hereby giving one more opportunity to submit your reply if any, on or before 17-01-2026, otherwise the Bank will proceed accordingly in the matter.

Regional Manager, State Bank of india, Region 4, RBO Dharmavaram

## హాకీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

లోకేశ్



బాల ఓబిలేసు

విశ్వనాథ్

పవన్‌కుమార్

**ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అఖిలభారత బాల్ బ్యాడ్మింటన్, సౌత్‌జోన్ హాకీ పోటీలకు అర్హత సాధించారని ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి, పీడీ ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఇక్కడ మాట్లాడుతూ గత నెల 23న ఎస్కేయూలో బాల్ బ్యాడ్మింటన్, హాకీ పోటీలు ఎంపిక పోటీలు జరిగాయన్నారు. బీకాం ద్వితీయ ఏడాది విద్యార్థి లోకేశ్ అఖిల భారత బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యాడన్నారు. 14న చెన్నైలోని భారతిదాసన్ విశ్వవిద్యాలయంలో జరిగే పోటీల్లో ఎస్కేయూ తరపున ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ హాకీ పోటీల్లో తలపడనున్న ఎస్కేయూ జట్టులో కళాశాల విద్యార్థులు బాల ఓబిలేసు(బీఏ తృతీయ), పవన్‌కుమార్, విశ్వనాథ్ (బీకాం తృతీయ), ఆనంద్(బీకాం ప్రథమ) చోటు దక్కించుకున్నట్లు వివరించారు.

ఆనంద్

# వైభవంగా మారెమ్మ జాతర

**ముదిగుబ్బ, న్యూస్‌టుడే:** తరతరాల సంప్రదాయాలు, ఆచారాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని అడవిబ్రాహ్మణపల్లి తండాలో వైభవంగా జరిగిన మారెమ్మ తల్లి జాతరకు హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి పల్లకీ సేవలో భాగమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. జాతరలు గ్రామాల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని, యువతకు మన సంప్రదాయ మూలాలను తెలియజేస్తాయన్నారు. అధిక సంఖ్యలో అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు ముదిగుబ్బలో కస్తూర్బా కాలనీ ప్రజలు, సీఐటీయూ మండల కార్యదర్శి పెద్దన్న కలిసి ఇళ్లకు డోర్ నంబర్లు కేటాయించాలని, వీధి దీపాలు, సీసీ రోడ్లు నిర్మించాలని, చౌకధర దుకాణం ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చారు.

అమ్మవారి పల్లకీ మోస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్ తదితరులు

## వసతిగృహ నిర్వహణకు దరఖాస్తులు

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** జిల్లా నుంచి వలస వెళ్లిన కుటుంబాల పిల్లలు బడికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఆయా పిల్లల కోసం కాలానుగుణ వసతి గృహం నిర్వహిస్తున్నట్లు సమగ్రశిక్షా ఏపీసీ శైలజ తెలిపారు. కుందుర్పిమండలం, ఎనుమలదొడ్డి గ్రామంలో వసతి గృహం మంజూరైందన్నారు. 51 మంది పిల్లలకు వసతి గృహం నిర్వహించాల్సి ఉందన్నారు. దీని నిర్వహణకు స్వచ్ఛందసంస్థలు, పొదుపు సంఘాలు దరఖాస్తు చేసుకోవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 17వ తేదీలోపు సమగ్రశిక్షా కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు.

**EENADU eClassifieds**

**BUSINESS SERVICES**

**BUSINESS OFFER**

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిప్పింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

**REAL ESTATE**

**FLAT FOR SALE**

**సంక్రాంతి స్పెషల్** ఆఫర్ 3 BHK, 2 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అనంతపురం నడిబొడ్డున గల మీనాక్షి అపార్ట్మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. సెల్: 7416560179, 9515651111.

**PLOT FOR SALE**

**హిందూపురంలో** కిరికెర ఇంద్రప్రస్థ లేఅవుట్ ఎదురుగా Saz Gardensలో ప్లాట్స్ కలవు. Ready to Registration సం: 8143917999.

ATPలోని **కిమ్స్** సవేరా హాస్పిటల్ దగ్గర గల SVRS హైట్స్‌లో 2BHK & 3 BHK అన్ని ఫ్లాట్స్ అందుబాటు ధరలో అమ్మకానికి కలవు. Ready to Occupy. ✆ 9502639928, 8897568499.

**ప్లాట్ ఫర్ సేల్** ప్లాట్ నం.28, 5 సెంట్లు అమ్మకానికి కలదు. సర్వే నం: 94/1, East Facing ఉప్పరపల్లి(V), నియర్ TV టవర్, అనంతపురము 9440944517

**JOBS**

**మయూరి టైల్స్ & శానిటరీ షోరూంలో** పనిచేయుటకు అనుభవంకల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (మేల్) కావలెను. జీతం: 16,000/- + ఇన్సెంటివ్స్. బళ్లారి రోడ్, సాయిబాబా గుడి దగ్గర, ATP. 9848189744.

**ATP క్యూర్** కైరో ప్రాక్టిక్ సెంటర్ నందు మసాజర్సుగా పనిచేయడానికి స్త్రీలు, పురుషులు కావలెను. # 2-224, 4వ క్రాస్, 2వరోడ్, ATP. Cell 7780544424

**FACULTY/ TEACHERS**

**Wanted** Experienced Female Staff For Science Subject (3 to 5 Classes) to Work in Blossoms School, Aravind Nagar, ATP. MOB: 9030777676

**Junior &** Senior Lecturers in Maths, Physics, Chemistry, Botany, Zoology, English, Sanskrit Anantapur. Cell: 6302037812

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

**ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి** LiFE Lifestyle for Environment

ప్రాంతీయ కార్యాలయం, అనంతపురము , డి.నెం.6-3-145, రాంనగర్, రెవిన్యూ వార్డునెం.6, అనంతపురము- 515004, ఫోన్: 08554-226066, ఈమెయిల్:roatp-ee1@appcb.gov.in

**పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన**

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పులు మంత్రిత్వ శాఖ ప్రకటన నెం.యస్.ఓ.1533, తేది:14.09.2006 మరియు తదుపరి సవరణలకు అనుగుణంగా మెస్సర్స్ వరసిద్ధి వినాయక మినరల్స్ వారు శ్రీ సత్యసాయి జిల్లా, గాండ్లపెంట మండలం, మలమిదిపల్లి గ్రామంలో సర్వే నం.1005 నందు 10.0 హెక్టార్ల విస్తీర్ణంలో క్వార్ట్జ్ మైను ఏర్పాటు చేయుట కొరకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారిచే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కొరకు ఈ ప్రకటన జారీ చేయడమైనది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ వివరములు దిగువ పేర్కొనబడినవి:

| | |
|---|---|
| 1. కంపెనీ పేరు, చిరునామా మరియు ఫోన్ నెంబరు | మెస్సర్స్ వరసిద్ధి వినాయక మినరల్స్, సర్వేనెం.1005, మలమిదిపల్లి గ్రామం, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ |
| 2. ప్రతిపాదిత స్థాపన ప్రదేశం సర్వేనెంబర్లతో సహా & భూమి విస్తీర్ణం | సర్వేనెం.1005, మలమిదిపల్లి గ్రామం, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ మొత్తం మైను లీజు విస్తీర్ణం 10.0 హెక్టార్లు |
| 3. సంప్రదించవలసిన వ్యక్తి పేరు, ఫోన్ నెంబరు | శ్రీ పి.మహదేవరెడ్డి, మేనేజింగ్ పార్టనర్, డి.నెం.6-3-197, ఫ్లాట్‌నెం.203, కంఫార్ట్ ఓపెల్ అపార్ట్‌మెంట్స్, రామ్‌నగర్, అనంతపురము జిల్లా - 515004 ఆంధ్రప్రదేశ్, ఫోన్: +91 80743 61365 |
| 4. ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి | రూ.90.0 లక్షలు |
| 5. ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు | 92,036 టిపిఏల ఉత్పత్తి సామర్థ్యం గల క్వార్ట్జ్‌ను వెలికి తీయుట కొరకు |
| 6. ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం | తేది : 18.02.2026 సమయం : మ.12.00 గం॥లకు ప్రదేశం : ప్రతిపాదిత మైను స్థలం దగ్గర, మలమిదిపల్లి గ్రామం, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ |

7. ప్రతిపాదించిన ప్రాజెక్టు యొక్క కార్యనిర్వాహక సారాంశం( తెలుగు & ఇంగ్లీష్) & డ్రాఫ్ట్ EIA సాధారణ ప్రజానీకం పరిశీలన కొరకు అందుబాటులో వుంచిన ప్రదేశాలు.
ఎ) కలెక్టరు & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, శ్రీ సత్యసాయి జిల్లా
బి) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, అనంతపురము జిల్లా, అనంతపురము
సి) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ వారి కార్యాలయం, APPCB, క్షేత్రీయ కార్యాలయం, కర్నూలు
డి) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, పుట్టపర్తి, శ్రీ సత్యసాయిజిల్లా
ఇ) పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, ప్రాంతీయ కార్యాలయం,(ఐఆర్ఓ) గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ - 520010
ఎఫ్) ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, APPCB ప్రాంతీయ కార్యాలయం, అనంతపురము
జి) తహశీల్దార్ వారి కార్యాలయము, గాండ్లపెంట మండలము, శ్రీ సత్యసాయి జిల్లా,
హెచ్) గ్రామ పంచాయతీ వారి కార్యాలయము, మలమిదిపల్లి గ్రామం, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా

ఈ ప్రాజెక్ట్ మూలంగా స్థానికంగా ప్రభావితమగు వ్యక్తులు మరియు ఇతర సంబంధిత వ్యక్తులందరూ (MoE&F నోటిఫికేషన్ నెం.ఎస్.ఓ. 1533, తేది: 14.09.2006 యొక్క వరుస నెం.7III(ii) (ఎ) మరియు (బి)నిర్వచించినట్లుగా) ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 దినములలోగా తమ లిఖిత పూర్వక స్పందనలను క్రింది సంతకం దారునకు దాఖలు చేయవచ్చును. అట్టివారు పైన తెలియపరచిన సమయం, తేది యందు నిర్వహింపబడు పర్యావరణప్రజాభిప్రాయ సేకరణ యందు పాల్గొనవచ్చును.

సం/-
పర్యావరణ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, అనంతపురము

ప్రదేశం : అనంతపురము
తేది :13.01.2026

**ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి** LiFE Lifestyle for Environment

ప్రాంతీయ కార్యాలయం, అనంతపురము , డి.నెం.6-3-145, రాంనగర్, రెవిన్యూ వార్డునెం.6, అనంతపురము- 515004, ఫోన్: 08554-226066, ఈమెయిల్:roatp-ee1@appcb.gov.in

**పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన**

కేంద్ర పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పులు మంత్రిత్వ శాఖ ప్రకటన నెం.యస్.ఓ.1533, తేది:14.09.2006 మరియు తదుపరి సవరణలకు అనుగుణంగా మెస్సర్స్ వరసిద్ధి వినాయక మినరల్స్ వారు శ్రీ సత్యసాయి జిల్లా, గాండ్లపెంట మండలం, మలమిదిపల్లి గ్రామంలో సర్వే నం.1005/పి నందు 8.69 హెక్టార్ల విస్తీర్ణంలో క్వార్ట్జ్ మైను ఏర్పాటు చేయుట కొరకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారిచే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కొరకు ఈ ప్రకటన జారీ చేయడమైనది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ వివరములు దిగువ పేర్కొనబడినవి:

| | |
|---|---|
| 1. కంపెనీ పేరు, చిరునామా మరియు ఫోన్ నెంబరు | మెస్సర్స్ వరసిద్ధి వినాయక మినరల్స్, సర్వేనెం.1005/పి, మలమిదిపల్లి గ్రామం, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ |
| 2. ప్రతిపాదిత స్థాపన ప్రదేశం సర్వేనెంబర్లతో సహా & భూమి విస్తీర్ణం | సర్వేనెం.1005/పి, మలమిదిపల్లి గ్రామం, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ మొత్తం మైను లీజు విస్తీర్ణం 8.69 హెక్టార్లు |
| 3. సంప్రదించవలసిన వ్యక్తి పేరు, ఫోన్ నెంబరు | శ్రీ పి.మహదేవరెడ్డి, మేనేజింగ్ పార్టనర్, డి.నెం.6-3-197, ఫ్లాట్‌నెం.203, కంఫార్ట్ ఓపెల్ అపార్ట్‌మెంట్స్, రామ్‌నగర్, అనంతపురము జిల్లా - 515004 ఆంధ్రప్రదేశ్, ఫోన్: +91 80743 61365 |
| 4. ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి | రూ.70.0 లక్షలు |
| 5. ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు | 48,868 టిపిఏల ఉత్పత్తి సామర్థ్యం గల క్వార్ట్జ్‌ను వెలికితీయుట కొరకు |
| 6. ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం | తేది : 18.02.2026 సమయం : ఉ.10.00 గం॥లకు ప్రదేశం : ప్రతిపాదిత మైను స్థలం దగ్గర, మలమిదిపల్లి గ్రామం, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ |

7. ప్రతిపాదించిన ప్రాజెక్టు యొక్క కార్యనిర్వాహక సారాంశం( తెలుగు & ఇంగ్లీష్) & డ్రాఫ్ట్ EIA సాధారణ ప్రజానీకం పరిశీలన కొరకు అందుబాటులో వుంచిన ప్రదేశాలు.
ఎ) కలెక్టరు & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, శ్రీ సత్యసాయి జిల్లా
బి) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, అనంతపురము జిల్లా, అనంతపురము
సి) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ వారి కార్యాలయం, APPCB, క్షేత్రీయ కార్యాలయం, కర్నూలు
డి) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, పుట్టపర్తి, శ్రీ సత్యసాయిజిల్లా
ఇ) పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, ప్రాంతీయ కార్యాలయం,(ఐఆర్ఓ) గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ - 520010
ఎఫ్) ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, APPCB ప్రాంతీయ కార్యాలయం, అనంతపురము
జి) తహశీల్దార్ వారి కార్యాలయము, గాండ్లపెంట మండలము, శ్రీ సత్యసాయి జిల్లా,
హెచ్) గ్రామ పంచాయతీ వారి కార్యాలయము, మలమిదిపల్లి గ్రామం, గాండ్లపెంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా

ఈ ప్రాజెక్ట్ మూలంగా స్థానికంగా ప్రభావితమగు వ్యక్తులు మరియు ఇతర సంబంధిత వ్యక్తులందరూ (MoE&F నోటిఫికేషన్ నెం.ఎస్.ఓ. 1533, తేది: 14.09.2006 యొక్క వరుస నెం.7III(ii) (ఎ) మరియు (బి)నిర్వచించినట్లుగా) ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 దినములలోగా తమ లిఖిత పూర్వక స్పందనలను క్రింది సంతకం దారునకు దాఖలు చేయవచ్చును. అట్టివారు పైన తెలియపరచిన సమయం, తేది యందు నిర్వహింపబడు పర్యావరణప్రజాభిప్రాయ సేకరణ యందు పాల్గొనవచ్చును.

సం/-
పర్యావరణ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, అనంతపురము

ప్రదేశం : అనంతపురము
తేది : 13.01.2026

# ప్రైవేట్ బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

**అనంతపురం (రవాణా):** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రయాణికులతో ఎడాపెడా ఛార్జీలు వసూలు చేస్తున్న బస్సుల యజమానులపై రవాణా శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. అత్యధిక ఛార్జీలు వసూలు చేస్తున్న బస్సులను తనిఖీ చేసి జరిమానా విధించారు. ఐదు రోజులుగా వరుసగా ఫేర్ మానటరింగ్ బృందాల ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు పరిశీలించారు. అబిబస్, రెడ్‌బస్ తదితర యాప్‌లను కూడా పరిశీలించి ఛార్జీల వడ్డనను గుర్తించారు. ఆర్టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్ఠంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని రవాణా శాఖ ఉప కమిషనర్ ఎం.వీర్రాజు తెలిపారు. ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రైవేటు బస్సుల దోపిడీని అరికట్టడానికి అనేక చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. అధిక ఛార్జీలు వసూలు చేసిన రెండు బస్సులపై రూ.20వేల జరిమానా, పన్ను, ఇతర పర్మిట్లు సరిగాలేని 14 బస్సులపై కేసు నమోదు చేసి రూ.1.96 లక్షలు జరిమానా విధించామని ఆయన తెలిపారు. ఈ తరహా తనిఖీలు ఈ నెల 18వరకు నిరంతరం కొనసాగుతాయన్నారు. తిరుగు ప్రయాణాల్లో కూడా అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఫిర్యాదులకు ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామన్నారు. ఫిర్యాదులను 92816-07001 నంబరుకు తెలియజేయాలన్నారు.

బస్సు తనిఖీ చేస్తున్న అధికారి

## పీఎంశ్రీ బడుల్లో ప్రగతి పనులు

సమావేశంలో మాట్లాడుతున్న సమగ్రశిక్షా ఏపీసీ శైలజ

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** పీఎంశ్రీ పథకం కింద మంజూరైన నిధులు బిల్లులు వెంటనే అప్‌లోడ్ చేస్తే, మళ్లీ నిధులు మంజూరవుతాయని సమగ్రశిక్షా పథకం అదనపు సమన్వకర్త శైలజ పేర్కొన్నారు. పీఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏపీసీ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు సమగ్రశిక్షా పథకం రాష్ట్రసంచాలకులు వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అనంతరం శైలజ మాట్లాడుతూ 44 పాఠశాలలకు రూ.82.75 లక్షలు నిధులు ఇటీవల మంజూరయ్యాయన్నారు. యోగా, క్రీడా దినోత్సవాలు, ఏక్‌భారత్, శ్రేష్ఠభారత్, బాల్‌సదన్, స్కౌట్స్ అండ్‌గైడ్స్, జాతీయదినోత్సవాలు, గ్రీన్‌స్కూల్ తదితర కార్యక్రమాలకు వినియోగించిన నిధుల వివరాలు అప్‌లోడ్ చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పీఎంశ్రీ పాఠశాలల్లో అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు.

# వేమన జయంతి ఆహ్వానపత్రాల ఆవిష్కరణ

**గాండ్లపెంట, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ఈ నెల 19న కటారుపల్లిలోని వేమన సమాధి వద్ద నిర్వహించనున్న యోగి వేమన జయంత్యుత్సవాల ఆహ్వాన పత్రాలను తహసీల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణా, తెదేపా మండల కన్వీనర్ వెంకటప్రసాద్, కూటమి నాయకులు, గ్రామస్థులు మంగళవారం ఆవిష్కరించారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటా వీటిని అందజేయనున్నట్లు తెలిపారు.

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి శ్రీవారి విగ్రహం అందజేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

● వేమన జయంత్యుత్సవానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆహ్వానించారు. ఆయన ఇంటికి వెళ్లి శ్రీవారి విగ్రహాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఎమ్మెల్యే వెంట పాడుతాతీయగా సభ్యుడు సుధాకర్, ఉద్దండం చంద్రశేఖర్ తదితరులున్నారు.

## రెవెన్యూ ఉద్యోగులకు మెగా వైద్య శిబిరం

**అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే:** జిల్లా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, ఉద్యోగులకు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నాం. ఈనెల 20, 21వ తేదీల్లో కలెక్టరేట్ ఆవరణలో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఇన్‌ఛార్జి కలెక్టర్ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆ తర్వాత డీఆర్‌ఓ మాలోల, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వైద్యపర్యవేక్షకురాలు ఆచార్య మల్లీశ్వరి, ప్రభుత్వ వైద్య కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆచార్య శంకర్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ గంగాధర్‌రెడ్డి, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, సీనియర్ తహసీల్దార్లు హరికుమార్, అలెగ్జాండర్, యుగేశ్వరిదేవి, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దివాకర్‌రావు, తదితరులు కలిసి ఏర్పాట్లపై కలెక్టరేట్ ఆవరణలోనే చర్చించారు. విధి నిర్వహణలో రెవెన్యూ, సర్వే శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు మానసిక ఒత్తిడి, సమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి వారికి ఈ వైద్య శిబిరం ఉపయుక్తంగా ఉంటుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ తెలిపారు. ఉచిత మెగా సూపర్ స్పెషాల్టీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఉరేసుకొని కార్మికుడి ఆత్మహత్య

**పెనుకొండ, న్యూస్‌టుడే:** ఆర్థిక ఇబ్బందులు ఓవైపు, ప్రేమ వైఫల్యం మరోవైపు చుట్టుముట్టడంతో ఒత్తిడిని తట్టుకోలేక ఓ కార్మికుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పెనుకొండలో చోటుచేసుకుంది. మంగళవారం ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల మేరకు.. కాకినాడ జిల్లా తుని మండలం కొత్తపాళ్యం గ్రామానికి చెందిన మనోజ్(23) కొన్ని నెలలుగా కియా అనుబంధ పరిశ్రమ దువాన్‌లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. పెనుకొండలోని వజ్రాలపేటలో మిత్రుడితో కలిసి ఉంటున్నాడు. సోమవారం ఉదయం తోటి మిత్రుడు విధులకు వెళ్లగా మనోజ్ డ్యూటీ షిఫ్ట్ లేకపోవడంతో గదిలోనే ఉండిపోయాడు. ఇటీవల క్రెడిట్‌కార్డులో నగదు తీసుకోవడంతో ఆర్థిక ఇబ్బందులు, యువతితో ప్రేమ విఫలమవ్వడం ఒకేసారి జరగడంతో మనస్తాపం చెంది తాను అద్దెకున్న గదిలో పైకప్పునకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని శవపరీక్షల కోసం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## అప్పుల బాధతో రైతు..

**అమరాపురం, న్యూస్‌టుడే:** అమరాపురం మండలం ఉదుగూరు గ్రామంలో పూజారి సిద్దేశ్వరప్ప కుమారుడు వీరేష్(35) అప్పుల బాధతో ఇంటిలో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తనకున్న 4.5 ఎకరాల్లో బోరుబావులు తవ్వించి దానిమ్మ, వక్క పంటలు సాగు చేశాడు. వీటి కోసం రూ.18లక్షలు అప్పు చేసినా పంటలు చేతికందకపోవడంతో వడ్డీలు కట్టేందుకు ఇబ్బందులు పడేవాడని, అప్పులు తీర్చే దారిలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య కావ్య, మూడేళ్ల బాబు ఉన్నారు. కావ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెంకటరమణ తెలిపారు.

వీరేష్

## హంద్రీనీవా కాలువలో విద్యార్థి గల్లంతు

**కనగానపల్లి, న్యూస్‌టుడే :** హంద్రీనీవా కాలువలో జారిపడి విద్యార్థి గల్లంతైన ఘటన కనగానపల్లి మండలంలోని బద్దలాపురం వద్ద మంగళవారం సాయంత్రం జరిగింది. రామగిరి సర్కిల్ సీఐ శ్రీధర్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు అనంతపురంలోని ఎర్నాలకొట్టాలకు చెందిన బాషా, షకీల దంపతుల కుమారుడు షాహిల్(17) అనంతపురంలోని నారాయణ కళాశాలలో ఇంటర్ ద్వితీయ ఏడాది ఎంపీసీ చదువుతున్నాడు. సంక్రాంతి పండగకు సెలవులు రావడంతో ఈ నెల 12న మిత్రులతో కలిసి ఆటోలో రామగిరి మండలంలోని నసనకోట ముత్యాలమ్మ అమ్మవారి దర్శనానికి వెళ్లి ఆ రోజు రాత్రి అక్కడే నిద్రించారు. మరుసటి రోజు మంగళవారం మరోసారి అమ్మవారిని దర్శించుకొని ఇంటికి వెళుతున్న సమయంలో బద్దలాపురం సమీపంలో ప్రవహిస్తున్న హంద్రీనీవా కాలువలో ఈత కొట్టడానికి షాహిల్ దిగుతుండగా కాలు జారి నీటిలో పడటంతో కొట్టుకుపోయాడు. మిత్రులు కాపాడటానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. గాలింపు చర్యలు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

షాహిల్

## హత్య కేసులో నిందితుడి అరెస్టు

**అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే :** ఈ నెల 8న తాడిపత్రి బస్టాండు సమీపంలో జరిగిన గ్యాంగ్ కూలీ బోయ ఆంజనేయులు హత్య కేసులో నిందితుడు మేకల వంశీని వన్‌టౌన్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కాగా రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు కొట్టాలకు చెందిన హతుడు ఆంజనేయులు మున్సిపాలిటీలో గ్యాంగ్ కూలీగా పని చేస్తూ, పాతూరులోని వాటర్ ట్యాంకు వద్ద వాచ్‌మెన్ విధులు నిర్వహించేవాడు. అదే చోట వాల్వ్ ఆపరేటర్‌గా పని చేస్తున్న వంశీతో గత కొంతకాలంగా మనస్పర్ధలు ఉండేవి. ఈ క్రమంలో ఈ నెల 8న అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. కోపోద్రిక్తుడైన ఆంజనేయులుపై రాయితో తలపై బలంగా కొట్టాడు. తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని కలెక్టరేటు వద్ద ఉన్న ఫెర్రర్ విగ్రహం వద్ద అరెస్టు చేశారు. కోర్టు ఎదుట హాజరుపరచగా, కోర్టు నిందితుడికి రిమాండ్ విధించింది.

(c) eenadu

# హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

## భక్తిశ్రద్ధలతో విష్ణుపాదుక వ్రతం

వ్రతంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు

**హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే:** పట్టణంలోని ఎంపీఎస్ రోడ్డులో ఉన్న లక్ష్మీహయగ్రీవ ఆలయంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. రాత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలో మహిళలు విష్ణుపాదుక వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు దాసా సతీశ్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

**సమస్య:** నాచేపల్లి రోడ్డు మీదే మురుగు ప్రవహిస్తోంది. -గంగాధర్
**సమాధానం:** రెండు రోజుల్లో చర్యలు చేపడతాం. -తిప్పేస్వామి, సర్పంచి, మోరుబాగల్
**సమస్య:** కేశవ్ సిటీ ట్యాంక్ కుళాయిలకు బిరడాలు లేక నీరు వృథా అవుతోంది. -లింగరాజు
**సమాధానం:** బిరడాలు బిగించి వృథాను అరికడతాం. -నరసమ్మ, సర్పంచి, జమ్మలబండ
**సమస్య:** సిటీ యూనియన్ బ్యాంకు పక్క వీధిలో చెత్త పేరుకుపోయింది. -నటరాజ్
**సమాధానం:** కార్మికులను పంపి శుభ్రం చేయిస్తా. -శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హిందూపురం.
-న్యూస్‌టుడే, గుడిబండ, హిందూపురం సాంస్కృతికం
**సమస్య:** కగ్గల్లు పంచాయతీలోని సుబ్బిరెడ్డిపల్లిలో నీటి కుళాయిల పైపులు దెబ్బతిని నీరు వదిలినపుడు వృథా అవుతున్నాయి. -వెంకటనారాయణ
**సమాధానం:** ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి రెండురోజుల్లో మరమ్మతులు చేయించి సక్రమంగా నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం. - పద్మావతి, సర్పంచి
-న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

## సమస్యల పరిష్కారం

**గుడిబండ:** మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను 'మేమున్నాం.. మీకుతోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురించగా బాధ్యులు స్పందించారు. జక్కలిచెట్టు, గొల్లపల్లి బీసీ కాలనీలో సర్పంచి రంగస్వామి, కేతేపల్లి బీసీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి అమరేశ్, జేజీఎన్‌పాళ్యంలో సర్పంచి కరుణాకర్‌గౌడ్ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. ఎస్.రాయపురం ఎస్సీ కాలనీలో సర్పంచి రాధమ్మ, శంకరగల్లు ఎస్సీ కాలనీలో సర్పంచి జయమ్మ, బైరేపల్లి ఎస్సీ కాలనీలో డీవీటీ ఎంజారెడ్డి చెత్తాచెదారం, మురుగునీరు ప్రవహించకుండా తొలగించారు. దాసరిపల్లి బీసీ కాలనీలో తాగునీటి సమస్యను ఈఈ.కిరణ్ నాగరాజునాయక్ పరిష్కరించారు. ప్రజలు 'ఈనాడు'కు, స్పందించిన బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

**హిందూపురం గ్రామీణం :** మణేసముద్రంలో డ్రైనేజీలను ఉప ఎంపీడీవో శివకుమార్ స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు. చౌళూరు గ్రామంలో సర్పంచి నంజుండప్ప కుళాయిలకు నీరు సజావుగా సరఫరా చేయించారు.

# పారదర్శకం.. లోపరహితం!

పులమతి గ్రామంలో సర్వే చేస్తున్న ఉద్యోగి

### ఏకీకృత కుటుంబ సర్వేతో అర్హులకు లబ్ధి

**లేపాక్షి, హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే:** గత వైకాపా హయాంలో వాలంటీర్లతో చేయించిన 'హౌస్ హోల్డ్ సర్వే'లో తప్పులు దొర్లాయి. దీంట్లో నమోదైన పొరపాట్లతో అర్హులు కూడా ప్రభుత్వ పథకాల లబ్ధి కోల్పోతున్నారు. సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు సామాజిక ప్రగతికి సోపానం దిశగా ఏకీకృత కుటుంబ (యూనిఫైడ్ ఫ్యామిలీ) సర్వేకు శ్రీకారం చుట్టింది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్‌బీఎంఎస్) పేరిట యాప్‌ను రూపొందించింది. సచివాలయాల ఉద్యోగులు తమకు నిర్దేశించిన ఇళ్లకు వెళ్లి ప్రతి కుటుంబంలోని వ్యక్తులందరి సమాచారం సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. హిందూపురం నియోజకవర్గంలోని 74 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 67,768 కుటుంబాల వివరాలను యాప్‌లో నమోదు చేయాల్సి ఉంది.

| | |
|---|---|
| నియోజకవర్గం | : హిందూపురం |
| సచివాలయాలు | : 74 |
| కుటుంబాలు | : 67,768 |

### ఇంటింటా సర్వే...

హిందూపురం పురపాలక సంఘంతో పాటు మూడు మండలాల పరిధిలోని 146 గ్రామాల్లో క్షేత్రస్థాయిలో కొత్త సర్వే ప్రక్రియ గతేడాది డిసెంబరు చివరి వారంలో ప్రారంభమైంది. డీఎల్‌డీవో పర్యవేక్షణలో జీఎస్ డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. దీనిపై అన్ని గ్రామాల, వార్డు సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులకు శిక్షణ ఇచ్చారు. సర్వేను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థులకు ఇప్పటికే క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కల్పించారు.

### ప్రయోజనాలివి

ఈ సర్వే ఆధారంగా అర్హత ఉన్న కుటుంబాలను గుర్తించి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డులు జారీ చేస్తారు. కుటుంబాల్లో వ్యక్తుల స్థితిగతులు నమోదు చేసి ఎవరెవరికి ఎలాంటి పథకాలు అమలు చేయాలో నిర్ణయిస్తారు. ఎవరి సిఫారసులు అవసరం లేకుండా అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసేలా అధునాతన సాంకేతికను వినియోగిస్తున్నారు. కుటుంబం ఆర్థిక, స్థితిగతులు, వినియోగిస్తున్న వస్తువులను నమోదు చేస్తారు. వేలిముద్ర, ఓటీపీ, ముఖ ఆధారిత గుర్తింపులో ఏదో ఒక దాంతో సమాచారం ధ్రువీకరిస్తున్నారు.

### పథకాల అమలుకు ప్రామాణికం

భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఈ సర్వే ప్రామాణికం అవుతుంది. ప్రజలు కచ్చితంగా తమ వివరాలు నమోదు చేయించుకోవాలి. అన్ని గ్రామాల్లోనూ ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం.
-శ్రీనివాస్, ఎంపీడీవో, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు

**మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరంగా మారిందని ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం 142 మందికి రూ.34,67,837ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో దగాపడ్డ ధ్యేయంగా పని చేయడం జరిగిందని, సీఎం సహాయ నిధిని నిర్వీర్యం చేశారన్నారు. కూటమి అధికారంలోకి రాగానే అర్జీలు పెట్టుకున్న వారందరికీ సకాలంలో సహాయ నిధి చెక్కులను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు, జడ్పీటీసీ సభ్యులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు

**హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే:** పట్టణంలోని గుడ్డం రంగనాథస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కాశీ నాగేంద్రుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతానికి చెందిన మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఫిబ్రవరి 16నే శ్రీకృష్ణదేవరాయల జయంతి

**గోరంట్ల, న్యూస్‌టుడే:** విజయనగర సామ్రాజ్య మహాచక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జయంతి ఫిబ్రవరి 16న మాత్రమే జరుపుకోవాలన్నారు, ఈ విషయంలో ఎలాంటి సందిగ్ధం లేదని గోరంట్లకు చెందిన చారిత్రక పరిశోధకుడు మైనా స్వామి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఆధారాలున్నట్లు మంగళవారం గోరంట్లలో ఓ ప్రకటన ద్వారా చెప్పారు. 1929 నుంచి ఇదే తేదీన జరుపుకొంటున్న రాయలవారి జయంతిని రెండు మూడేళ్ల నుంచి కొందరు జనవరి- 17, మరికొందరు జనవరి- 27న జరుపుకోవడం సరికాదన్నారు.

## మినీ గోకులం షెడ్డు ప్రారంభం

ప్రారంభోత్సవంలో అధికారులు, తెదేపా నాయకులు

**కొడిగెనహళ్లి(పరిగి), న్యూస్‌టుడే:** మండల పరిధిలోని విట్లంపల్లి పంచాయతీలో రూ.2.90లక్షలతో నిర్మించిన మినీ గోకులం షెడ్డును మంగళవారం స్థానిక తెదేపా నాయకులు ప్రారంభించారు. ఎంపీడీవో రెడ్డప్ప, ఏపీడీ శివానందనాయక్, స్థానిక సర్పంచి లక్ష్మమ్మ, తెదేపా హిందూపురం పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వి.హనుమప్ప, పార్టీ మండల కన్వీనర్ ఎస్.ఎన్.గోవిందరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ పాల్గొన్నారు.

## నీటి వృథా పట్టించుకోరా?

పట్టణం ఒకటో పోలీస్ స్టేషన్‌కు వెళ్లే రహదారిలోని న్యాయమూర్తుల నివాసగృహాల వద్ద రోడ్డు తవ్వకాల్లో పైపు దెబ్బతిని నీరు లీకేజీ అవుతోంది. నాలుగు రోజులవుతున్నా మరమ్మతు చేయలేదు. మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్‌ను వివరణ కోరగా వెంటనే పైపులైన్ సరిచేసి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, హిందూపురం

## కుళాయి ఏర్పాటు చేయండి

బుళ్లసముద్రంలోని మోడల్ స్కూల్ పక్కన తాగునీటి కుళాయి లేకపోవడంతో ప్రజలు నీటిని పట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్తు ఉన్న సమయంలో నీరంతా వృథా అవుతోంది. కుళాయి బిగించాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి రమేశ్‌ను వివరణ కోరగా కుళాయి బిగించి వృథాను అరికడతామన్నారు. -న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

## శిథిలం.. కమ్యూనిటీ భవనం

పరిగిలోని బోయపేటలో నిర్మించిన వాల్మీకి కమ్యూనిటీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. భవనం నిర్మించి 40 ఏళ్లవుతోంది. పైకప్పులో ఇనుప చువ్వలు బయటపడ్డాయి. ఎప్పుడు కూలుతుందోనని వాల్మీకి సోదరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, పరిగి

## అపరిశుభ్రంగా శంకర్‌నగర్

పట్టణంలోని 13వ వార్డు శంకర్‌నగర్‌లో ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం పడేయడంతో అపరిశుభ్రంగా మారింది. దానిపై పందులు స్వైర విహారం చేస్తున్నాయి. వెంటనే చెత్తను తొలగించి పందులు పట్టణంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్‌ను వివరణ కోరగా వెంటనే చెత్తను తొలగించేలా చూస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, మడకశిర

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్, గుడ్డం రంగనాథస్వామి మహిళా మండలి సభ్యుల ర్యాంప్ వాక్

**హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే:** పట్టణంలోని గుడ్డం రంగనాథస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు కోలాట ప్రదర్శన, పొంగల్ తయారు చేయడం, మహిళల ప్రదర్శనలు, ప్రాచీన కళలు తెలిసే విధంగా మట్టికుండలు తయారు చేయడం ఎంతో ఆసక్తిగా నిలిచింది. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, రాజ్యలక్ష్మీమోహన్, గుడ్డం రంగనాథస్వామి మహిళా మండలి సభ్యులు సరస్వతి, డా.సంధ్యారాణి, నాగరత్నమ్మ, భారతి, లత, సభ్యులు పాల్గొన్నారు.

### నీలకంఠాపురంలో భోగి

**మడకశిర గ్రామీణం :** మండలంలోని నీలకంఠాపురం దేవస్థానంలో మంగళవారం రాత్రి భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి దంపతులు, గ్రామ ప్రజలు శాస్త్రోక్తంగా భోగిమంటలు వెలిగించారు. తెలుగు ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

భోగిమంటలు వేస్తున్న రఘువీరారెడ్డి దంపతులు, గ్రామ ప్రజలు

మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నింకంపల్లి వాసులు

## మాస్టర్‌ప్లాన్‌పై న్యాయం చేయాలని వినతి

**హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే:** పట్టణంలోని నింకంపల్లి కాలనీ వాసులు తాము నివసిస్తున్న ప్రాంతంలో మాస్టర్‌ప్లాన్‌లో 60అడుగుల రోడ్డు ఉందని అధికారులు తెలపడం ఆశ్చర్యంగా ఉందని తమకు న్యాయం చేయాలని మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ రమేశ్‌కుమార్, కమిషనర్ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. ఇక్కడున్న పరిస్థితులకు అనుగుణంగా రోడ్డు అవసరం లేదని, ఎందుకు మాస్టర్‌ప్లాన్‌లో రూపొందించారో అంతుపట్టడం లేదని వాపోయారు. వారు మాట్లాడుతూ పరిశీలించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, వచ్చే కౌన్సిల్‌లో దీనిని సరిచేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.

## క్రీడలతోనే శారీరక, మానసిక ప్రశాంతత

విజేతలతో తెదేపా నాయకులు

**సోమందేపల్లి, న్యూస్‌టుడే:** క్రీడలతోనే యువత శారీరక, మానసిక ప్రశాంతత పొందవచ్చని తెదేపా నాయకులు సీసీ హరిదాస్, సురేంద్ర తెలిపారు. స్థానిక స్నేహలతానగర్ కాలనీ వద్ద చేనేత కార్మికులు, మరమగ్గాల యజమానులు, యువకులు ఇరు జట్లుగా మారి మంగళవారం కౌంటీ లీగ్ క్రికెట్ మ్యాచ్‌ను చేపట్టారు. మోహన్ జట్టు గెలుపొందగా, సోము టీం రన్నర్స్‌గా నిలిచింది. అతిథులుగా హాజరైన నాయకులు హరిదాస్, సురేంద్ర ఇరు జట్ల క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు, యువకులు చరవాణులకు, ఇతర వ్యసనాలకు బానిస కాకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో తమకు నచ్చిన క్రీడలను ఆడితే చక్కని ఆరోగ్యం, దేహదారుఢ్యం సొంతమవుతుందని వారు పేర్కొన్నారు. మహేంద్ర, మారుతి, ప్రకాశ్, రామకృష్ణనాయక్, రాధాకృష్ణ, వెంకటనారాయణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికురాలిని విధుల్లోకి తీసుకోవాలని నిరసన

**పెనుకొండ,న్యూస్‌టుడే:** ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న విజయమ్మను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఆమెపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక నగరపంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల ఈఎస్ఐ సమస్య పరిష్కారం కోసం కార్యాలయానికి వెళ్లిన విజయమ్మ విధులకు హాజరుకాలేదని శానిటేషన్ మేస్త్రీ, ఆరోగ్యాధికారి ఆమెను అసభ్య పదజాలంతో దుర్భాషలాడి, పని ఆపేశారన్నారు. వెంటనే ఆమెను విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, మండల కన్వీనర్‌బాబావలీ, కార్మికులు చిన్నవెంకటేశ్, నాగమ్మ, నరసమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష

కంపోస్టుయార్డును తనిఖీ చేస్తున్న రీజనల్‌డైరెక్టర్ నాగరాజు, కమిషనర్ సతీశ్‌కుమార్

**పెనుకొండ, న్యూస్‌టుడే:** స్థానిక నగరపంచాయతీలో పన్ను వసూళ్ల పురోగతిపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ జి.నాగరాజు సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం ఆయన నగరపంచాయతీలోని కంపోస్టు యార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పట్టణ పరిధిలోని 7వార్డు సచివాలయాల సిబ్బంది, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మేనేజర్, కమిషనర్‌తో సమావేశమయ్యారు. ఫిబ్రవరి నెలాఖరులోపు 80శాతం వసూళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట కమిషనర్ సతీశ్‌కుమార్, ఏఈరామ్మోహన్ ఉన్నారు.

## అచలేశ్వరుడికి మండలాభిషేకం

రుద్రాభిషేకం చేస్తున్న వేదపండితులు

**హిందూపురం సాంస్కృతికం:** జిల్లాలోనే మొట్టమొదటిసారిగా 'పురం'లో ప్రతిష్ఠించిన అచలేశ్వరుడికి మంగళవారం మండలాభిషేకం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి గణపతి, నవగ్రహ, మృత్యుంజయ హోమాలు చేపట్టారు. సుబ్రహ్మణేశ్వరుడు, వినాయకుడు, అచలేశ్వరుడికి 108 శంకములతో కలశాభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీగురూజీ, పార్వతి, సడియ్యప్పన్, తులసి, సత్యనారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేగనిరోధకాల తొలగింపుతో భయం

పాలసముద్రం కూడలిలో తొలగించిన వేగనిరోధకాలు

**గోరంట్ల, న్యూస్‌టుడే:** దేశంలోనే అత్యంత పొడవైన జాతీయ రహదారి 44. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి ఉంది. శ్రీసత్యసాయి జిల్లాలోని పాలసముద్రం కూడలి మీదుగా వెళ్తుంది. అక్కడ నాలుగు రహదారులు కలుస్తాయి. నాలుగైదేళ్లుగా ఈప్రాంతంలో జరిగిన పారిశ్రామిక అభివృద్ధి, జాతీయ రహదారుల నిర్మాణాలు, వాహనాల సంఖ్య పెరగడం వంటి కారణాలతో కూడలి రాత్రీపగలు తేడాలేకుండా వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటోంది. ఉదయంపూట తొమ్మిది గంటల వరకు రోడ్డు దాటాలంటే పెద్ద యజ్ఞం చేసినట్లే. ఏమాత్రం ఏమరపాటుగా వెళ్లిన ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. ఇతంటి ప్రమాదకర కూడలిలో మొన్నటి వరకు ఉన్న వేగనిరోధకాలు ఇటీవల తొలగించేశారు. అవి ఉన్న సమయంలోనే రోడ్డుదాటడం కష్టంగా ఉంటే ఇప్పుటి పరిస్థితిని ఊహించుకోవచ్చు. కనీసం వాహనం వేగం తగ్గేస్థాయిలో నైనా వేయాలని కోరుతున్నారు. సమస్యను ఎన్‌హెచ్‌ఏఐ పీడీ తరుణ్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

**రామగిరి:** తనను మోసగించి రూ.5 లక్షలు నగదు, ఐదు తులాలు బంగారం తీసుకొని, ఇప్పుడు అడిగితే బెదిరిస్తున్నాడని మనస్తాపానికి గురైన మహిళ పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గేటులో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు రొద్దం మండలం కొత్తూరి గ్రామానికి చెందిన సుబ్బమ్మకు రామగిరి మండలం శేషంపల్లి గ్రామానికి చెందిన పరంధామకు రూ.5 లక్షలు, 5 తులాలు బంగారం ఇచ్చింది. దాన్ని తిరిగి ఇవ్వమని అడిగితే ఎప్పుడు ఇచ్చావని బెదిరించడంతో పురుగుమందు తాగింది. స్థానికులు ధర్మవరంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

## 16, 17న జానపద కళా ఉత్సవాలు

**గోరంట్ల:** సంక్రాంతి పండగను పురస్కరించుకుని విశ్వంభర కల్చరల్ సొసైటీ, ఏపీ సృజనాత్మక సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్లో భాగమైన జానపద కళలపై గోరంట్లలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 16, 17 తేదీల్లో కళా ఉత్సవాల కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తోలుబొమ్మలాట, చెక్కభజన, పండరిభజన, గంగిరెద్దులాట, నామాలసింగడు, భరతనాట్యం, కూచిపూడినాట్యం, ఏకపాత్రాభినయాలు, పద్యాలు, జానపదపాటలు వంటి వాటితో నేటితరం యువతీ యువకులకు ఉత్సాహ పరచే విధంగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు సినీ దర్శకులు రేలంగి నరసింహారావు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నట్లు వివరించారు.

# తప్పుగా గ్రామాల పేర్లు.. పట్టించుకోని అధికారులు?

బ్రాహ్మణపల్లి పేరును ఇలా తప్పుగా రాయించి..

**సోమందేపల్లి, న్యూస్‌టుడే:** హిందూపురం-సోమందేపల్లి ప్రధాన రహదారిలో బ్రాహ్మణపల్లి, గుడ్డంనాగేపల్లి గ్రామాల పేర్లను అధికారులు బాపంపల్లి, గుడ్డంపల్లి అని తప్పుగా రాయించి ఏర్పాటు చేయించారు. బ్రాహ్మణపల్లి పేరును రెండుచోట్ల తప్పుగా రాయించారు. గత ప్రభుత్వ హయాంలో వర్షాల కారణంగా ఈ రహదారి విస్తరణ నిర్మాణ పనులు పూర్తి చేయించారు. అనంతరం రహదారి పక్కన అన్ని గ్రామాల వద్ద ఇలాంటి బోర్డులు ఏర్పాటు చేయగా, రెండు గ్రామాల పేర్లు తప్పుగా రాశారు. ఆ బోర్డులను గమనిస్తున్న వాహనాల చోదకులు, ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నాలుగేళ్లు గడిచినా వీటి గురించి పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై రహదారులు భవనాలశాఖ ఏఈ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## బలవంతపు భూసేకరణ ఆపాలి

**లేపాక్షి, న్యూస్‌టుడే:** పరిశ్రమల ఏర్పాటు పేరుతో మండలంలోని కొండూరు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూసేకరణను వెంటనే ఆపాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములకు ఎంత ధర ఇస్తున్నామని, ఎటువంటి పరిశ్రమలు వస్తున్నాయని, ఎంతమందికి ఉపాధి కల్పిస్తామనే వివరాలు తెలపకుండా సేకరించడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల అంగీకారం లేకుండా భూములు తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదని, పార్టీలకతీతంగా అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, రంగనాయకులు, గంగిరెడ్డి, చలపతి, మీరాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న రైతు సంఘాల ప్రతినిధులు

# వివాదాస్పద స్థలం ఆలయానిదే!

సర్వే చేస్తున్న అధికారులు, సిబ్బంది,

### సర్వేలో తేల్చిన రెవెన్యూ అధికారులు, సిబ్బంది

**సోమందేపల్లి, న్యూస్‌టుడే:** మండలంలోని గుడిపల్లిలో కోనేరు ఎదుట కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన స్థలం సజ్జగంట రంగనాథస్వామి ఆలయానికి చెందినదని సర్వేలో తేలిందని గ్రామ రెవెన్యూ అధికారి నాగరాజు, సర్వే సహాయకులు సంధ్య తెలిపారు. మంగళవారం ఇన్‌ఛార్జి తహసీల్దార్ మారుతిప్రసాద్, ఉప తహసీల్దార్ రెడ్డిశేఖర్ ఆదేశంతో గ్రామానికి చేరుకొని రంగనాథస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ రమాకాంతరెడ్డి, ప్రధాన అర్చకులు శ్రీనివాసమూర్తి, పలువురు గ్రామస్థుల సమక్షంలో వీఆర్వో, సర్వే సహాయకులు వివాదంగా మారిన స్థలానికి కొలతలు వేశారు. అక్కడున్న 83 సెంట్లు ఖాళీ స్థలం, నిర్మించిన గృహం కూడా దేవాలయానికి సంబంధించినదేనని సర్వేలో తేలిందని వారు చెప్పడంతో భక్తులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడి స్థలంలో కొంతమేర తనకు పట్టా ఉందని గ్రామంలో ఓ వ్యక్తి వాదనలకు దిగుతుండగా, దేవాదాయ శాఖ ఈవో ఈశ్వర్‌రెడ్డి వచ్చి ఇది ఆలయ స్థలమని బోర్డు నాటించారు. ఆ బోర్డును గుర్తుతెలియని వ్యక్తులు తొలగించి, దాన్ని మాయం చేయడంతో ఆందోళన వ్యక్తం చేస్తూ పలువురు స్థానికులు సర్వే చేపట్టాలని కోరుతూ తహసీల్దార్, సర్వేయర్ అధికారులకు వినతులు అందించిన విషయం తెలిసిందే. స్థలం సమస్య తొలగిపోవడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




# పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

## నిబంధనలు పాటిద్దాం...ప్రమాదాలు నివారిద్దాం

రహదారి నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారిద్దామని కదిరి ఆర్టీఓ శ్రీనివాసులు కోరారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఓబులేశ్వర డిఫెన్స్ అకాడమీలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన వాహనచోదకులు పాటించాల్సిన నిబంధనల గురించి వివరించారు. వేగం తగ్గించాలని, హెల్మెట్లు ధరించాలని, సీట్లు బెల్టులు పెట్టుకోవాలని కోరారు. తొలుత ఎంవీఐ వరప్రసాద్, డిఫెన్స్ అకాడమీ నిర్వాహకుడు ఓబులేసు ఆధ్వర్యంలో రోడ్డు నిబంధనలు పాటిస్తామని హాజరైన వారు ప్రతిజ్ఞ చేశారు. -న్యూస్‌టుడే, కదిరి పట్టణం

## కార్మికుల సమ్మె జయప్రదానికి పిలుపు

**కదిరి పట్టణం, న్యూస్‌టుడే:** కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న చేపట్టనున్న జాతీయ సమ్మెను జయప్రదం చేద్దామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా చేపట్టనున్న సమ్మెలో కార్మికులు, కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం 24 మంది కార్యవర్గంతో సీఐటీయూ పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా బాబ్జాన్, శ్రామిక మహిళా పట్టణ కన్వీనర్‌గా లక్ష్మీదేవి ఎన్నికైన వారిలో ఉన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

**సమస్య:** కొక్కంటిక్రాస్‌లో 42 జాతీయ రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్లలో చెత్త, దుమ్ము చేరుకొని వాహన చోదకులు కళ్లలో పడుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **-రమేష్, స్థానికుడు**

**సమాధానం:** వెంటనే చెత్తను శుభ్రం చేయించి సమస్యను పరిష్కరిస్తాం. **-మురళీ శ్రీనివాసులు, ఈఓఆర్డీ, తనకల్లు**

**సమస్య:** తనకల్లు-బత్తినవారిపల్లి మార్గంలో కట్టపై పంచాయతీ రోడ్డు గుంతలతో నిండిపోయింది. **-నాగభూషణ, బత్తినవారిపల్లి**

**సమాధానం:** కిలోమీటరు దూరం రోడ్డు పాడైంది. మరమ్మతుల కోసం రూ.48లక్షలతో ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే పనులు చేపడతాం. **-అమర్, పంచాయతీ రాజ్ ఇంజినీర్, తనకల్లు**

**-న్యూస్‌టుడే, తనకల్లు**

## గూడులేని లోకం..అనాథల శోకం

### మూతబడిన ఆశ్రయ కేంద్రం

**ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే:** ధర్మవరం పట్టణంలో నిరాశ్రయులు, అభాగ్యులు, అనాథలకు నీడనిస్తున్న ఆశ్రయ కేంద్రం మూతబడింది. పురపాలిక పరిధి మెప్మా ఆధ్వర్యంలో దుర్గానగర్ కాలనీలో మహాత్మగాంధీ నిరాశ్రయుల వసతి గృహం నడిచేది. జాతీయ పట్టణ జీవనోపాదుల పథకం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో 2009లో ప్రభుత్వ నిధులతో ఈ కేంద్రాన్ని నిర్మించారు. కుటుంబ సభ్యుల నుంచి నిరాదరణకు గురైనవారు, వలసదారులు, బస్సులు, రైళ్లు దొరకనివారు, రోగుల అటెండర్లు, పుట్‌పాత్‌లు, పార్కులు, రైల్వేస్టేషన్, బస్టాండ్లను ఆశ్రయించే వారికి ఈ కేంద్రంలో తాత్కాలిక వసతి దొరికేది. రోజూ 30 నుంచి 40 మంది వరకు ఆశ్రయం పొందేవారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మెప్మా విభాగం పర్యవేక్షణలో కేంద్రం నడిచింది. పురపాలిక సాధారణ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పించారు. మున్సిపాల్టీ నిర్దేశిత మెనూ ప్రకారం నిరాశ్రయులకు భోజనం వడ్డించేవారు. అనంతరం కేంద్రం నిర్వహణ బాధ్యతను ఎన్జీవో సంస్థకు అప్పజెప్పారు.

తాళం వేసిన ఆశ్రయ కేంద్రం, రైల్వే వంతెన కింద ఉంటున్న వృద్ధుడు

**బకాయిలు చెల్లించకపోవడంతో..:** 2019 కరోనా నుంచి 2021 వరకు ఈ కేంద్రం విజయవంతంగా నడిచింది. వైకాపా ప్రభుత్వ హయాంలో ఎన్జీవో సంస్థకు నిర్వహణ బకాయిలు చెల్లించలేదు. రెండేళ్లపాటు నిధులు మంజూరు చేయాలని సంస్థ ప్రతినిధులు సర్కారుకు విన్నవించినా స్పందన లేకపోవడంతో నిర్వాహణ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. భోజనం పెట్టేవారు లేక నిరాశ్రయులు రావడం మానేయడంతో కేంద్రం మూతబడింది. ప్రస్తుతం కేంద్రం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని దుర్గానగర్ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఆకతాయిలు మద్యం తాగి సీసాలు పగలగొట్టి పడేస్తున్నారని, మలమూత్ర విసర్జన చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి నిధులు ఇస్తే తిరిగి అనాథలు, నిరాశ్రయులకు అండ లభిస్తుందని స్థానికులు, సామాజిక సేవకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ప్రభుత్వమే నిధులు ఇవ్వాలి

ఆశ్రయ కేంద్రం మూతబడిన మాట వాస్తవం. దీన్ని నిర్వహించాలంటే ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాల్సి ఉంటుంది. ఉన్నతాధికారులకు పరిస్థితిని నివేదించాం. ఎన్జీవో సంస్థకు బకాయిలు చెల్లించాలి. ఆ మొత్తం ఇస్తే నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

**-విజయ్‌భాస్కర్, పీడీ, మెప్మా**

## ప్రజాసేవతోనే గుర్తింపు సాధ్యం

సంపత్‌కుమార్‌ను సన్మానిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సిబ్బంది

**పుట్టపర్తి:** ప్రజాసేవ పరమావధిగా భావించే ఉద్యోగులకు మంచి గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం సాయిఆరామంలో జరిగిన ఆత్మీయ సభలో జిల్లా ఎస్ఈగా పనిచేస్తూ చీఫ్ జీఎంగా పదోన్నతిపై వెళుతున్న సంపత్‌కుమార్‌ను ఆయన ఘనంగా సత్కరించి మాట్లాడారు. సంపత్‌కుమార్ రైతులకు క్షేత్రస్థాయిలో ఉత్తమ సేవలందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతలకు నాణ్యమైన సేవలందుతున్నాయని గుర్తుచేశారు. సత్యసాయి శత జయంత్యుత్సవంలో సంపత్‌కుమార్ రూ.5కోట్లు విలువైన విద్యుత్తు అదనపు స్తంభాలు, నియంత్రణలు ఏర్పాటు చేశారని కొనియాడారు. అనంతరం తెదేపా ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ సంపత్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్పీ సతీష్‌కుమార్, ఆర్డీవో సువర్ణ, ఉమ్మడి జిల్లాల ఎస్ఈలు మోసెస్, శేషాద్రి, ఈఈలు శివరాముడు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

### పోలీసుల విస్తృత తనిఖీలు

**కదిరి పట్టణం:** పట్టణంలోని పలు లాడ్జీలు, ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో మంగళవారం పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. కదిరి గ్రామీణ పట్టణ, నల్లచెరువు ఎస్సైలు నరసింహుడు, భువనేశ్వరి, మక్బూల్ బాష ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడిన సిబ్బంది ఆయా ప్రాంతాల్లో సోదాలు చేశారు. పండగ నేపథ్యంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని లాడ్జీ యజమానులకు సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## మ్యాన్‌హోల్ శుభ్రం

**పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే:** పట్టణ పురపాలిక పరిధి సర్వధర్మ కాలనీలో మ్యాన్‌హోల్ నిండి మురుగు రోడ్డుపై ప్రవహిస్తుండటంపై ఈనాడులో మంగళవారం 'మురుగు...రోడ్డుపై పరుగు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి సిబ్బంది స్పందించారు. మ్యాన్‌హోల్‌ను శుభ్రం చేయడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## మండల రెవెన్యూ కార్యాలయం మార్పు

**నంబులపూలకుంట, న్యూస్‌టుడే:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ కార్యాలయాన్ని గ్రామ సచివాలయం 2లోకి మార్పినట్లు తహసీల్దార్ దేవేంద్రనాయక్ తెలిపారు. కార్యాలయంలో తాత్కాలిక మరమ్మతులు జరుగుతున్నట్లు చెప్పారు. గ్రామ సచివాలయంలో రెవెన్యూ సేవలు యథావిధిగా కొనసాగుతాయని, ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

## కోడి పందేలు, జూదమాడితే కఠినచర్యలు

**పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే:** పండగ సందర్భంగా కోడి పందేలు, జూదం నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ శివాంజనేయులు హెచ్చరించారు. పురపాలిక పరిధిలోని గ్రామాల్లో ఎవరైనా కోడి పందేలు వేసినా, మూడు ముక్కలాట ఆడినా కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని ఆయన స్పష్టం చేశారు.

## 18న సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవం

**గాండ్లపెంట, న్యూస్‌టుడే:** ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించే సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ మండల కన్వీనర్ శ్రీరాములునాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన రెక్కమానులో నాయకులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఖమ్మంలో జరిగే సభకు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు.

## లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయాభివృద్ధికి కృషి

**ధర్మవరం, న్యూస్‌టుడే:** పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయ వాహన మండపం నిర్మాణానికి మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ భూమిపూజ చేశారు. ధనుర్మాసం పురస్కరించుకొని స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని, తితిదే నుంచి అవసరమైన నిధులు తెస్తామన్నారు. రైతులు సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలన్నారు. రెండు రోజుల పాటు పల్లె వాతావరణం తలపించేలా సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేశ్వర్లు, అడహక్ కమిటీ ఛైర్మన్ జగదీష్, రాష్ట్ర చేనేతాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కటకమయ్య, భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న మంత్రి సత్యకుమార్

## విజయనగర సామ్రాజ్య శిల్పం గుర్తింపు

బుక్కపట్నంలోని చౌడేశ్వరీ ఆలయ సమీపంలో 14వ శతాబ్దానికి చెందిన విజయనగర సామ్రాజ్య కాలం నాటి గరుడ శిల్పాన్ని గుర్తించినట్లు ఉపాధ్యాయుడు గోపి తెలిపారు. సగం మానవ, సగం పక్షిరూపం కలిగి ముకుళిత హస్తాలతో కూడిన గరుడ శిల్పం ఇదన్నారు. ఇలాంటివి హంపీలో ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. బుక్కపట్నం పరిసరాల్లో విజయనగర సామ్రాజ్యానికి సంబంధించిన ఆనవాళ్లు లభ్యమవుతున్నాయని, వీటిని పరిరక్షించి భావితరాలకు తెలిసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. -న్యూస్‌టుడే, బుక్కపట్నం

## రైతుల వ్యతిరేకి జగన్: మంత్రి సత్యకుమార్

**ధర్మవరం, న్యూస్‌టుడే :** వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతులను ఇబ్బందులకు గురిచేశారని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఆయన మంగళవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. ముదిగుబ్బ మండలం జల్లేడుబండ ప్రాజెక్టు కోసం గ్రామ సభలు జరపకుండా అన్నదాతలను నిర్బంధించి భూములు తీసుకున్నారని ఆరోపించారు. రూ.600 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టారన్నారు. జల్లేడుబండను ఆదాయ వనరుగా చేసుకున్నారన్నారు. తాను ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు రైతులు ఈ విషయం తెలిపి ఎంతో బాధపడ్డారన్నారు. కర్షకులకు పరిహారం ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు పనులు ముందుకు తీసుకెళ్తామన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి న్యాయం చేస్తుందన్నారు. పీఏబీఆర్ నుంచి 2023-24లో అప్పటి వైకాపా ప్రభుత్వం చుక్కనీరు ఇవ్వలేదన్నారు. పీఏబీఆర్ జలాశయం గేట్లు ఏర్పాటుకు మంత్రి పయ్యావుల కేశవ్, తాను కృషి చేస్తున్నట్లు చెప్పారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 40 మంది చనిపోతే అధికారంలో ఉన్న జగన్ పట్టించుకోలేదని గుర్తు చేశారు.

## మెరుగైన రెవెన్యూ సేవలే లక్ష్యం

**ధర్మవరం, న్యూస్‌టుడే:** రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకుండా ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలు అందేలా ప్రతి ఉద్యోగి పనిచేయాలని జేసీ మౌర్య భరద్వాజ్ సూచించారు. ఆయన మంగళవారం ధర్మవరం ఆర్డీవో కార్యాలయ సమావేశ భవనంలో రెవెన్యూ డివిజన్‌లోని అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజా వేదిక, రెవెన్యూ క్లినిక్‌కు వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో డీఆర్వో సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో మహేష్, సర్వే శాఖ ఏడీ విజయశాంతి, డీఎస్వో వంశీకృష్ణారెడ్డి, తహసీల్దార్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ మౌర్య భరద్వాజ్

## అలరించిన క్రికెట్ పోటీలు

**ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని ఆర్టీటీ క్రీడా మైదానంలో జరుగుతున్న శ్రీనివాసులు మెమోరియల్ అండర్-12 క్రికెట్ టోర్నీ రసవత్తరంగా సాగుతోంది. మంగళవారం రెండు మ్యాచ్‌లు నిర్వహించారు. ధర్మవరం ఆర్టీటీ, గొట్లూరు ఎంపీపీ జట్లు విజయం సాధించాయి. మొదటి మ్యాచ్ బత్తలపల్లి, గొట్లూరు మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన బత్తలపల్లి జట్టు 71 పరుగులు చేసింది. ప్రత్యర్థి బౌలర్లు సాత్విక్ 3, పరశురాం దత్త 2 వికెట్లు తీశారు. ఛేదనలో గొట్లూరు జట్టు 7 వికెట్ల తేడాతో గెలిచింది. మరో మ్యాచ్‌లో ధర్మవరం ఆర్టీటీ, ఫ్యూచర్ ధర్మవరం జట్లు పోటీపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్టీటీ జట్టు 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 269 భారీ స్కోరు చేసింది. బ్రిజేష్(59), మణికంఠ(57), గౌవర్ధన్(52) అర్ధసెంచరీలతో రాణించారు. తర్వాత బ్యాటింగ్ చేసిన ఫ్యూచర్ జట్టు 13 ఓవర్లలో 54 పరుగులకే ఆలౌట్ అయింది. ఆర్టీటీ జట్టు బౌలర్లు రాజా 4, విక్రమ్ 3, సిద్ధార్థ్ 2 వికెట్లు తీశారు.

**నంబులపూలకుంట, న్యూస్‌టుడే:** మండలంలోని తూర్పునడిమిపల్లిలో క్రికెట్ పోటీలను తెదేపా నాయకుడు పగడాల వేణుగోపాల్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. తొలిరోజు వంకమద్ది, ఎర్రగుడి జట్లు తలపడ్డాయి. వంకమద్ది జట్టు విజయం సాధించింది. దాతల సాయంతో విజేత జట్టుకు రూ.15 వేలు, రన్నరప్‌కు రూ.10వేలు అందజేస్తామన్నారు. పెడబల్లిలో రమేష్‌రెడ్డి జ్ఞాపకార్థం టోర్నీ నిర్వహిస్తున్నారు. విజేతకు రూ.50వేలు, రన్నరప్‌కు రూ.25వేలు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.

## టీఎన్‌యూఎస్ కాలమానిని ఆవిష్కరణ

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం 2026 ఏడాది కొత్త కాలమానిని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా మంగళవారం విడుదల చేశారు. కదిరిలోని ఆర్‌అండ్‌బీ అతిథి భవనంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జైదీన్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, రేపటి పౌరులను ఉత్తమంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొయ్య సూర్యశేఖర్, ఎంఈఓలు గోపాల్‌నాయక్, తిరుపాల్‌నాయక్, సురేష్‌బాబు, చిన్నకేశవులు, ప్రధానోపాధ్యాయులు తిరుపాల్‌నాయక్, కృష్ణానాయక్, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, కదిరి

## సంక్షేమ పథకాల అమలుకు వినూత్న విజ్ఞప్తి

**కదిరి పట్టణం, న్యూస్‌టుడే:** భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటూ ఆయా కార్మిక సంఘాల నాయకులు మంగళవారం కదిరి కార్మిక శాఖ సహాయాధికారి ఖాళీ కుర్చీకి వినతిపత్రం ఇచ్చారు. సీఐటీయూ అనుబంధ సంఘమైన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కార్మిక శాఖ సహాయాధికారికి వినతిపత్రం ఇచ్చేందుకు మధ్యాహ్నం కార్యాలయానికి వెళ్లారు. ఆ సమయంలో అధికారితో పాటు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో కుర్చీకి వినతిపత్రం ఇచ్చినట్లు నాయకులు సాంబశివ, బాబ్జాన్, రామ్మోహన్, ఫాజిల్, బాలకృష్ణ, తిరుపాల్ తెలిపారు.

కుర్చీకి వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘం నాయకులు

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల అందజేత

**బత్తలపల్లి, న్యూస్‌టుడే:** పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి పండగ కానుకగా కొత్త దుస్తులను తెదేపా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మంగళవారం పార్టీ కార్యాలయంలో పంపిణీ చేసి మాట్లాడారు. రోజూ రోడ్లను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ధర్మవరం మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ అయ్యప్ప, రమణ, సదాశివ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డులో పనిచేయని బోరు

**ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే:** మండలంలోని మల్లేనిపల్లి గ్రామ సమీపంలోని పురపాలిక డంపింగ్ యార్డులో తాగునీటి బోరు పనిచేయడం లేదు. వారం క్రితం పాడవడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న కార్మికులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. తాగడానికి ఇళ్ల నుంచి నీటిని సీసాల్లో తెచ్చుకుంటున్నారు. మరోవైపు డంపింగ్‌యార్డులోని మొక్కలకు నీటి తడులు అందించకపోవడంతో ఎండుముఖం పట్టాయి. తడి, పొడి చెత్త సేకరణతో పాటు ఇతర పనులకు నీటి అవసరం చాలాఉంది. బోరు పనిచేయకపోవడంతో యార్డు సమీప గ్రామం నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై పట్టణ శానిటేషన్ అధికారి శ్యామ్‌సన్ దృష్టికి తేగా, రెండుడ రోజుల్లో మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

**రామగిరి, న్యూస్‌టుడే :** తనను మోసగించి రూ.5 లక్షలు నగదు, ఐదు తులాలు బంగారం తీసుకొని, ఇప్పుడు అడిగితే బెదిరిస్తున్నాడని మనస్తాపానికి గురైన మహిళ పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గేటులో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు.. రొద్దం మండలం కొత్తూరి గ్రామానికి చెందిన సుబ్బమ్మకు రామగిరి మండలం శేషంపల్లి గ్రామానికి చెందిన పరంధామకు రూ.5 లక్షలు, 5 తులాలు బంగారం ఇచ్చింది. దాన్ని తిరిగి ఇవ్వమని అడిగితే ఎప్పుడిచ్చావని బెదిరించాడు. ఈ నేపథ్యంలో మంగళవారం బాధితురాలు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో స్థానికులు ధర్మవరంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.

### బాలికతో అనుచిత ప్రవర్తన

**కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలోని ఓ గ్రామానికి చెందిన పదేళ్ల బాలికతో అదే గ్రామానికి చెందిన రమణ అనే వ్యక్తి అనుచితంగా ప్రవర్తించాడు. మంగళవారం బాలిక ఇంటి సమీపంలో మరుగుదొడ్డికి వెళ్లగా, మద్యం మత్తులో ఉన్న రమణ అసభ్యంగా ప్రవర్తించడంతో కేకలు వేసింది. స్థానికులు పరుగున వచ్చి రమణను పట్టుకుని దేహశుద్ధి చేసి కదిరి గ్రామీణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకొని నిందితుడిని స్టేషన్‌కు తరలించారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారిస్తామని ఏఎస్సై రామకృష్ణ తెలిపారు.

### కోళ్ల చోరీపై కేసు నమోదు

క్రైం కార్నర్

**బత్తలపల్లి, న్యూస్‌టుడే:** బత్తలపల్లిలోని వేల్పుమడుగు రోడ్డులో నిర్వహిస్తున్న ఫారంలో నీళ్లడిగి కోళ్లు ఎత్తుకెళ్లిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం డీఎస్పీ హేమంత్‌కుమార్ ఫారం చేరుకొని పరిశీలించారు. బాధితుడు రాజేష్‌తో మాట్లాడి ఎలా జరిగిందో తెలుసుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి ఆరుగురు వ్యక్తులు బొలెరో వాహనంలో ఫారం వద్దకొచ్చి నీళ్లు కావాలని అడిగారని, తెచ్చేందుకు లోపలికి వెళుతుంటే కొందరు వెనుక నుంచి గట్టిగా పట్టుకొని షెడ్‌లో ఉన్న 60 నాటు కోళ్లను ఎత్తుకెళ్లారని బాధితుడు వాపోయారు. త్వరలోనే దుండగులను పట్టుకుంటామని డీఎస్పీ బాధితుడికి హామీ ఇచ్చారు. ఆయన వెంట రామగిరి సీఐ శ్రీధర్, స్థానిక ఎస్సై సోమశేఖర్, సిబ్బంది ఉన్నారు.

## తేలని పరిధి... తీరని సమస్య

### 15 ఏళ్లుగా దుస్థితిలో గుట్టూరు రోడ్డు

**కొత్తచెరువు, న్యూస్‌టుడే:** కొత్తచెరువు నుంచి గుట్టూరు వెళ్లే రోడ్డుకు 15 ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో దారుణంగా మారింది. ఫలితంతా రాకపోకలకు తిప్పలు తప్పడం లేదు. ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలు తమ పరిధి కాదంటూ రోడ్డు నిర్వహణను పట్టించుకోకపోవడమే సమస్యకు కారణం. కొత్తచెరువు కూడలి మీదుగా 10 కి.మీ ప్రయాణిస్తే గుట్టూరు దగ్గరున్న జాతీయ రహదారి 44కు చేరుకుంటాం. గత తెదేపా పాలనలో గుట్టూరు దగ్గర కియా పరిశ్రమ ఏర్పాటుతో ఈ ప్రాంతం మీదుగా వాహనాల సంచారం విపరీతంగా పెరిగింది. మండలంలోని మరకుంటపల్లి మీదుగా పెనుకొండ మండలం మునిమడుగు, గుట్టూరు వరకూ పది కిలోమీటర్ల మేర తారురోడ్డు పూర్తిగా దెబ్బతింది. దీని వల్ల బండ్లపల్లి క్రాస్ మీదుగా 20 కి.మీ ప్రయాణించాల్సి వస్తోంది. 10 కిలోమీటర్ల దూరం వాహనచోదకులకు అదనపు భారంగా మారింది. గుట్టూరు రోడ్డుకు మరమ్మతులు చేయిస్తే బెంగళూరు, అనంతపురం వెళ్లేవారికి వ్యయ ప్రయాసలు తప్పుతాయి. 15 ఏళ్లుగా ఈ మార్గాన్ని బాగు చేయకపోవడంతో ప్రయాణం నరకంగా మారిందని తిప్పాబట్లపల్లికి చెందిన వాహనచోదకులు ఆదిశేషప్ప వాపోయారు. ఇప్పటికైనా అధికారులు పరిధి సమస్యను తేల్చి కొత్త రోడ్డు వేయాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ డీఈ మధుప్రకాష్‌రెడ్డిని వివరణ కోరగా గుట్టూరు రోడ్డు ఆర్‌అండ్‌బీ పరిధికి వస్తుందన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

తారులేచి కంకర తేలి గుంతలుపడి

పుట్టపర్తి పట్టణం: భోగి మంట వేస్తున్న ఎస్పీ సతీష్ కుమార్, అదనపు ఎస్పీ అంకితా సురాని

ధర్మవరం: ఆకట్టుకున్న ముగ్గు

## ఊరూవాడ సంక్రాంతి సంబరం

పుట్టపర్తి, ధర్మవరం, కదిరి, రాప్తాడు నియోజకవర్గాల్లోని పట్టణాలు, గ్రామాలు మంగళవారం ముందస్తు సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. పలుచోట్ల ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ముగ్గులు వేసి బహుమతులు అందుకున్నారు. కొన్ని చోట్ల భోగి మంటలు వేశారు. పిల్లలు, యువతకు ఆటపాటల పోటీలు నిర్వహించారు. గంగిరెద్దుల విన్యాసాలు, సంప్రదాయ క్రీడలు అలరించాయి. -న్యూస్‌టుడే బృందం

ధర్మవరం: రూ.10,016లు అందుకుంటున్న విజేత పద్మావతి

## ఆలస్యమైనా... ఆశాజనకమే

### విరగ్గాసిన మామిడిపూత

**తలుపుల, న్యూస్‌టుడే:** ఆలస్యంగానైనా ఆశాజనకంగా మామిడి పూత వచ్చిందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు చలి మరోవైపు చీడపీడలతో ఈసారి మామిడి పూత ఆలస్యమవుతోంది. కొన్ని తోటల్లో పూత బాగా రాగా, మరికొన్నింట్లో ఇప్పుడిప్పుడే పూస్తోంది. మండలంలో దాదాపు 5వేల ఎకరాల విస్తీర్ణంలో మామిడి తోటలు సాగులో ఉన్నాయి. ఎక్కువగా బంగినపల్లి (బేనీషా), మల్లికా, ఇమాంపసన్, చిన్న, పెద్ద రసాలు, ఖాదర్, పీతర్, తోతాపురి రకాలు సాగులో ఉన్నాయి. పూత బాగా వచ్చిందంటే వ్యాపారులు ఫలసాయం కొనుగోలుకు ఆసక్తి చూపుతారు.

తలుపులలో పూతతో నిండిన మామిడిచెట్టు

### పూత బాగా వస్తోంది

ప్రస్తుత సీజన్‌లో ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులున్నా మామిడి పూత బాగానే వస్తోంది. సంక్రాంతి తర్వాత పూత మరింత పూచి పిందె పట్టే అవకాశం ఉంది. ఇప్పటినుంచే వ్యాపారులు తోటల క్రయవిక్రయాలకు ఆసక్తిని చూపుతుండటంతో రైతన్నలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**-ప్రతాప్‌రెడ్డి, ఉద్యానశాఖ అధికారి, కదిరి**

ఊరూరా మంచుపూల జల్లులు.. ముత్యాల ముగ్గులు.
వీధుల్లో భోగి మంటలు.. పాడి పంటలు..
ఇంటింటా పచ్చని తోరణాలు.. పిండి వంటలు..
సంబరాల వేళ సంతోషాలను స్వాగతిద్దాం..
భోగి మంటల్లో దుఃఖాన్ని దహనం చేద్దాం..
వెలుగులు నిండాలని.. విజయాలు దక్కాలని
భోగభాగ్యాలు పండాలని..
కొత్త ఆశలు.. ఆశయాలతో అడుగులేద్దాం..
సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానిద్దాం..

విరియాలి భోగిభాగ్యాలు..

పలాస రైలు నిలయం నుంచి బయటకు వస్తున్న జిల్లావాసులు

కొత్తూరు: కర్లెమ్మ గ్రామంలో మంగళవారం రాత్రే వెలిగిన భోగిమంట

## సంక్రాంతి వచ్చింది.. పురిటిగడ్డ పిలిచింది..!

● అయినవారి రాకతో పల్లెలన్నీ కళకళ

న్యూస్‌టుడే, టెక్కలి

పల్లెకు.. పెద్ద పండగకు పెద్ద బంధమే ఉంది.. ఎక్కడున్నా సంక్రాంతికి పురిటిగడ్డకు చేరుకోవాలని ఉవ్విళ్లూరనివారంటూ ఉండరేమో. జిల్లాలో ఏడాది పొడవునా పల్లెల్లో తలుపులు వేసిన ఇళ్లన్నీ సంక్రాంతికే తెరచుకుంటాయి.. కూటికోసం వలస వెళ్లినా, వ్యాపార, ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడినా సొంతూరిలో వాలిపోతారు. ఇంటిల్లిపాదీ సందడిగా గడుపుతారు. అందుకు ఏ ఊరూ అతీతం కాదు. జిల్లాలో ఎక్కడ చూసినా పండగ శోభ కనిపిస్తోంది.

### అందరూ రావడమే సంబరం..

వలసలకు పెట్టింది పేరు జిల్లా.. లక్షలాది మంది ప్రపంచ నలుమూలలా జీవనం సాగిస్తున్నారు. వీరంతా ఏడాదికోమారు కుటుంబ సమేతంగా వచ్చేరోజు సంక్రాంతి పండగే. ఈ నేపథ్యంలో దారులన్నీ పల్లెలవైపే సాగుతున్నాయి.. అవకాశమున్న మార్గంలో ప్రయాణం సాగించి సొంత ప్రాంతానికి వచ్చేస్తున్నారు. జిల్లాకొచ్చే, జిల్లా మీదుగా నడిచే ప్రతివాహనం కిక్కిరిసే వస్తోంది. ప్రయాణ ధరలు ఆకాశానంటుతున్నా గమ్యం చేరడమే లక్ష్యంగా తరలివస్తున్నారు.

### ఆటలు, పాటలు అందాల లోగిళ్లు..

పండగ నేపథ్యంలో ఇంటింటా ముత్యాల ముగ్గులు కనువిందు చేస్తున్నాయి. గొబ్బెమ్మలు స్వాగతం పలుకుతున్నాయి. డూడూబసవన్నలు సందడి చేస్తున్నాయి. కోడి బరులు రా రమ్మని పిలుస్తున్నాయి. ఆటలు, పాటలతో.. సంప్రదాయ పోటీలతో ఊరంతా జాతరే కానుంది..

### పెనవేసుకున్న అనుబంధాలు..

సంక్రాంతి అంటే చనిపోయిన పూర్వీకులకు పూజ చేయడం. ముందు తరాలవారిని గౌరవించడం. ఇదే సమయంలో బంధువులు, స్నేహితులతో ఉన్న అనుబంధాలను పంచుకుంటూ కొత్త బంధాలకు ఇప్పుడే తెరలేపుతారు. కనుమరోజున ముహూర్తం అవసరం లేదని ప్రతిపాదన దినంగా నమ్ముతారు. అదే రోజున కొత్త బంధాలు, ఆలోచనలకు ముహూర్తం అవసరం లేని రోజుగా భావిస్తారు. కుటుంబాలతో కలుస్తుంటారు. అయినవారందరూ కలిసి గత స్మృతులు నెమరువేసుకుంటూ సరదాగా గడుపుతున్నారు. ఇందుకోసం ఏడాదంతా ఎదురు చూస్తున్న వారెందరో.

## గురి పెట్టి.. చెరబట్టీ..!

బాహుదా నదీ గర్భాన్ని యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. వంతెనను ఆనుకుని ఉన్న భూములను వ్యవసాయ, వాణిజ్య అవసరాలకు అనుగుణంగా మార్చేస్తున్నారు. లొద్దపుట్టి సమీప ప్రాంతంపై అక్రమార్కుల కబ్జా పర్వమే ఇందుకు ఉదాహరణ. ఇక్కడ ఇప్పటికే 5 ఎకరాల వరకు ఆక్రమించేశారు. తాజాగా ఓ వ్యక్తి ఎలాంటి అనుమతుల్లేకుండానే ఇటుక బట్టీ ఏర్పాటు చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి అనుమతుల్లేకుండా నిర్మాణం జరిగిపోతోంది. 'స్థలాలను ఆక్రమించినా, అనుమతులు లేకుండా ఇటుక బట్టీ ఏర్పాటు చేసినా నోటీసులు అందించి వారిపై చర్యలు తీసుకుంటాం' అని ఇచ్ఛాపురం తహసీల్దార్ వెంకటరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

## కొత్త రైళ్ల నిలుపుదలకు ముహూర్తం ఖరారు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: జిల్లా మీదుగా తిరిగే కొత్త వారపు రైళ్లకు ప్రధాన రైలు నిలయాల్లో హాల్టు కల్పించారు. వీటిని ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. రాధికాపుర్ నుంచి ఎస్ఎంవీటీ బెంగళూరు అమృత్‌భారత్ (రైలు నంబర్ 06224) 17న బయలుదేరి 18 ఉదయం 8.22 గంటలకు ఇచ్ఛాపురం చేరుకుంటుంది. సోంపేట ఆర్ఎస్, పలాస, శ్రీకాకుళం స్టేషన్లలో ఆగుతుంది. సోమవారం మధ్యాహ్నం 1.10 గంటలకు ఎస్ఎంవీటీ బెంగళూరు చేరుతుంది.

● రైలు నంబరు 02603 న్యూజల్పాయ్‌గురి నుంచి నాగర్‌కోయిల్‌కు వెళ్లే అమృత్‌భారత్ వారపు రైలు ఆదివారం ఉదయం 8.28 గంటలకు ఇచ్ఛాపురం చేరుకుంటుంది. సోంపేట, పలాస, శ్రీకాకుళం రోడ్‌లో ఆగుతుంది.

● న్యూజల్పాయ్‌గురి నుంచి తిరుచ్చిరాపల్లికి వెళ్లే అమృత్‌భారత్ వారపు రైలు (02609) 17న ఉదయం 11 గంటలకు న్యూజల్పాయ్‌గురి నుంచి బయలుదేరి 18 ఉదయం 10.30 గంటలకు ఇచ్ఛాపురం చేరుకుంటుంది. సోంపేట, పలాస, శ్రీకాకుళం రోడ్ మీదుగా 19 సాయంత్రం 5 గంటలకు గమ్యం చేరుకుంటుందని డీఆర్‌యూసీసీ సభ్యులు కట్టా సూర్యప్రకాశరావు తెలిపారు.

## ఇక్కడ శిథిలం.. అక్కడ అద్దెభారం..!

గార మండలం రామచంద్రపురంలో వినియోగానికి దూరంగా గోదాం

● దయనీయంగా ఎంఎల్ఎస్ పాయింట్లు

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

నిత్యావసర సరకులు ముందస్తు నిల్వ చేసేందుకు వినియోగించే మండల స్టాక్ పాయింట్లు (ఎంఎల్ఎస్) పరిస్థితి దయనీయంగా ఉంది. సొంత భవనాల నిర్మాణాలు పూర్తయినా ఉపయోగించడం లేదు. ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉండటంతో ఎక్కడికక్కడ శిథిలావస్థకు చేరాయి. టెక్కలి, పలాస, సోంపేట, వజ్రపుకొత్తూరు, సరుబుజ్జిలి మండలాల్లోని నిర్మాణాలు ఉపయోగించడం లేదు. దీంతో ప్రైవేటు గోదాంలకు అద్దె చెల్లించాల్సిన పరిస్థితి.

● జిల్లాలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో 14 ఎంఎల్ఎస్ పాయింట్లున్నాయి. జలుమూరు, లావేరు, మెళియాపుట్టిలో మాత్రమే సొంత భవనాలున్నాయి. మిగిలిన 11 అద్దె ప్రాతిపదికన నిర్వహణలో ఉన్నాయి. అద్దె భారం తగ్గించుకునేందుకు అప్పటి తెదేపా ప్రభుత్వం, తర్వాత వచ్చిన వైకాపా సర్కారులో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సొంత భవనాల నిర్మాణాలను తలపెట్టాయి. ఇందులో టెక్కలి, పలాస, సోంపేట, వజ్రపుకొత్తూరు, సరుబుజ్జిలి మండలాల్లోని ఎంఎల్ఎస్ పాయింట్లు ఉన్నాయి. ఒక్కో గోదాం వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో సుమారు రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించారు.

### చేతికొచ్చి ఏళ్లు గడుస్తున్నాయ్..

కొత్త భవనాలు పౌరసరఫరాల సంస్థకు అప్పగించి ఏళ్లు గడుస్తున్నాయి. ● వెన్నెలవలసలో 2020 జులై 31న, గారలోని రామచంద్రపురం పాయింట్ 2021 ఫిబ్రవరిలో, టెక్కలిలోని లచ్చన్నపేటలో 2022, బెండిలో 2023 అక్టోబరు నెలలో పూర్తిచేశారు. అయినా ఇంతవరకు వినియోగంలోకి తీసుకురాలేదు.

● కంచిలి ఎంఎల్ఎస్ పాయింట్ సోంపేట మండలం పాలవలసలో 2019 జూన్ 1న పూర్తిచేశారు.

### సదుపాయాల కొరత..

భవనాలు పూర్తయినా ఇందుకు కావాల్సిన సదుపాయాలు, చిన్నపాటి మరమ్మతులు చేపడితే వినియోగంలోకి తీసుకురావచ్చు. టెక్కలి, సోంపేట, సరుబుజ్జిలి, గార, వజ్రపుకొత్తూరు మండలాల్లోని ఎంఎల్ఎస్ పాయింట్లకు విద్యుత్తు, రోడ్లు, తాగునీరు, ఇతర మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. ఇందుకు రూ.10.50 లక్షలు అవసరమని ఉన్నతాధికారులకు నివేదించారు.

### ప్రజాధనం వృథా..

అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పరిధిలోని కంచిలి, సరుబుజ్జిలిలో ఉన్న రెండు భవనాలకు ఏడాదికి రూ.4.27 లక్షలు చెల్లించాల్సిన పరిస్థితి. డీసీఎంఎస్‌కి పరిధిలో శ్రీకాకుళం, టెక్కలిలోని భవనాలకు రూ.2.01 లక్షలు, పలాస గోదాంకు రూ.1.01 లక్షలు చెల్లించాల్సిన పరిస్థితి.

### ఉన్నతాధికారులకు నివేదించాం..

పూర్తయిన భవనాలను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కొన్ని మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. వీటికి సంబంధించి అంచనాలను ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టి ఉపయోగంలోకి తీసుకొస్తాం. – వేణుగోపాల్, డీఎం, పౌరసరఫరాల శాఖ

## సిక్కోలు.. కన్నీటి వీడ్కోలు..!

లక్ష్మీదేవిని ఓదార్చుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

● అశేష జనవాహిని నడుమ మాజీ మంత్రి గుండ అంతిమయాత్ర

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే కార్పొరేషన్

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ పార్థివ దేహాన్ని కడసారి చూసేందుకు అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వ లాంఛనాలతో అరసవల్లిలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి కూటమి, వైకాపా నేతలు పెద్దఎత్తున కన్నీటి వీడ్కోలు పలికారు.

### అధికార లాంఛనాలతో..

రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పార్థివ దేహంపై జాతీయ జెండాను ఉంచారు. సాయుధ పోలీసు దళాలు మూడు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం మంత్రి అచ్చెన్న, నేతలు తెదేపా జెండాను భౌతికకాయంపై కప్పారు.

భౌతిక కాయంపై తెదేపా జెండా కప్పుతున్న మంత్రి అచ్చెన్న, ఎమ్మెల్యేలు శంకర్, గోవిందరావు, కళా వెంకటరావు

### నాయకుల కంటతడి

సన్నిహితులైన కళా వెంకటరావు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సూర్యనారాయణ పార్థివ దేహం వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. తన రాజకీయ గురువు లోకాన్ని వీడి వెళ్లిపోవడంతో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కంటతడి పెట్టారు.

### ఫోన్‌లో చంద్రబాబు పరామర్శ...

ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ గుండ కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అన్ని విధాలా కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

### ఘన నివాళి..

కేంద్రమంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కె.అచ్చెన్నాయుడు, ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, ఎమ్మెల్యేలు గొండు శంకర్, కూన రవికుమార్, మామిడి గోవిందరావు, ఎన్.ఈశ్వరరావు, కిమిడి కళా వెంకటరావు, బగ్గు రమణమూర్తి, వైకాపా నేతలు ధర్మాన ప్రసాదరావు, కృష్ణదాస్, తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు మొదలవలస రమేష్, భాజపా జిల్లా అధ్యక్షుడు ఎస్.తేజేశ్వరరావు, జనసేన జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ నివాళులర్పించారు.

## మా దారి అడ్డదారే..

రైల్వే పట్టాలు దాటుకుంటూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ఈ చిత్రం పూండి రైల్వేస్టేషన్ సమీపంలోనిది. పట్టాలు దాటుతూ ఎంతోమంది ప్రాణాలు పోతున్నా కొందరిలో మార్పు రావట్లేదు. రైల్వే అధికారులు రాకపోకలు లేకుండా అడ్డుగా ఇనుప రాడ్లు వేశారు. పక్కనే ఓవైపు అండర్ పాసేజ్, మరోవైపు ఫ్లైఓవర్ వంతెన ఉన్నా తొందరగా గమ్యం చేరాలనే ఆత్రుతతో నిత్యం ఇలా ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

## దోపిడీ ఆగదు.. అధికారులకు పట్టదు..

ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టి బాహుదానది వంతెన సమీపంలో ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఈ దందాను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేదని ఆరోపిస్తున్నారు. చెట్లను తొలగించి మరీ సుమారు పది అడుగుల లోతు వరకు తవ్వకాలు చేపడుతున్నారు. దీంతో గ్రామానికి, వంతెనకు ముప్పు ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై తహసీల్దారు వెంకటరావు మాట్లాడుతూ వీఆర్వోలను పంపి తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

## స్థల సేకరణే అడ్డంకి..!

● విస్తరణకు నోచుకోని పాలకొండ రోడ్డు ● మధ్యలోనే నిలిచిన ప్రక్రియ

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

శ్రీకాకుళం నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం పాలకొండ రోడ్డు. ఈ మార్గంలో డే అండ్ నైట్ కూడలి నుంచి కొత్తరోడ్డు కూడలి వరకు ప్రయాణం చేయాలంటే ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఈ సమస్య పరిష్కారానికి విస్తరణ ప్రక్రియ మొదలైనా క్షేత్రస్థాయిలో అడుగులు ముందుకు పడలేదు. ఏళ్ల తరబడి పురోగతి కనిపించడం లేదు. ఫలితంగా రాకపోకలకు ఇబ్బందులు తప్పలేదు.

డే అండ్ నైట్ ప్రాంతంలోని పాలకొండ రహదారి

● కళింగపట్నం- పార్వతీపురం అంతర్రాష్ట్ర రోడ్డు పరిధిలోని శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస వరకు రహదారి విస్తరణకు తెదేపా హయాంలో శ్రీకారం చుట్టారు. కొంతమేర పనులు చేపట్టిన అనంతరం వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం రాకతో దాదాపు రూ.40 కోట్ల వ్యయంతో ఆమదాలవలస నుంచి కొత్తపేట కూడలి వరకు పనులు చేసింది.

### ప్రారంభం కాని భూసేకరణ

శ్రీకాకుళం నగరం వైపు ఉన్న రోడ్డు విస్తరణలో తీవ్ర జాప్యం జరుగుతోంది. కొత్తరోడ్డు కూడలి నుంచి డే అండ్ నైట్ కూడలి వరకు 80 అడుగుల మేర రహదారి విస్తరణకు అవసరమైన స్థలాన్ని నగరపాలక సంస్థ సేకరించాల్సి ఉంది. ఏళ్లు గడుస్తున్నా నేటికీ ఆ ప్రక్రియ పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. వివిధశాఖల అధికారులు పలుమార్లు క్షేత్రస్థాయి పరిశీలన చేసి సరిపెట్టారు.

● రహదారికి ఇరువైపులా 428 ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు సేకరించాలని గుర్తించారు. స్థలాన్ని ఇచ్చేందుకు ప్రజలు అంగీకరించినా నగరపాలక సంస్థ అధికారులు చొరవ చూపట్లేదు. టీడీఆర్ బాండ్ల జారీకి చర్యలు తీసుకోవట్లేదు. విస్తరణ పనులు పూర్తికావాలంటే రూ.16 కోట్లపైనే అవసరమని అంచనా.

● గతంలో కొందరు స్థల, భవన యజమానుల నుంచి మాత్రమే అంగీకారపత్రాలు, స్థలాల పత్రాలు సేకరించి మిగిలిన వారి నుంచి తీసుకోలేదు.

● విస్తరణ పనుల్లో భాగంగా రూ.కోటి వ్యయంతో నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్సు, తహసీల్దారు కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ప్రహరీగోడలు తొలగించి వాటిని పునరుద్ధరణ పనులు పూర్తి చేశారు. మిగిలిన చోట్ల చేయాల్సి ఉంది.

త్వరలోనే స్థల సేకరణ పూర్తి చేస్తాం స్థల సేకరణకు ప్రైవేటు వ్యక్తుల నుంచి అంగీకారపత్రాలు, ధ్రువపత్రాలు సేకరణ పూర్తిచేస్తాం. అనంతరం ప్రభుత్వ అనుమతితో వారికి టీడీఆర్ బాండ్లు జారీ ప్రక్రియను వేగవంతం చేసి స్థల సేకరణ చేపట్టి ఆర్అండ్‌బీ శాఖకు అప్పగిస్తాం. – కమలాకర్, ఇన్‌ఛార్జి కమిషనర్, శ్రీకాకుళం నగరపాలక సంస్థ

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో ఎస్పీ మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్వో లక్ష్మణమూర్తి

## సామాన్యుల దర్శనానికి పెద్దపీట

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకల్లో సామాన్యుల దర్శనానికి ప్రాధాన్యం ఇస్తామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. కలెక్టరేట్‌లో వేడుకలపై మంగళవారం అధికారులతో సమీక్షించి మాట్లాడారు. 'క్యూలైన్లలో వేచి ఉండే పరిస్థితి ఉండదు. ఆలయ ప్రధాన ద్వారం ఎదురుగా నాలుగు వరుసల్లో దర్శనం కల్పిస్తాం. ప్రతి సెక్టార్‌లోని కీలక శాఖల అధికారులు అందుబాటులో ఉండి పర్యవేక్షించాలి. వీఐపీల రాకతో భక్తులకు అంతరాయం కలగకూడదు. దాతల పాస్‌లు ఉన్నవారికి నేరుగా ప్రవేశం ఉంటుంది' అని కలెక్టర్ పేర్కొన్నారు.

రాజీ పడొద్దు .. కోడిరామ్మూర్తి స్టేడియంలో చిన్నారులకు అమ్యూజ్‌మెంట్ పార్కును సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఆహారం పంపిణీ చేసే దాతల కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు వంటి కనీస సౌకర్యాల విషయంలో రాజీ పడకూడదన్నారు. పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలపాలని, విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందికి భక్తులంతా సహకరించాలని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి కోరారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్వో లక్ష్మణమూర్తి, ఆర్డీవో సాయిప్రత్యూష, డీఎస్పీ వివేకానంద పాల్గొన్నారు.

ధనుర్మాస ఉత్సవాలు చివరి దశకు వచ్చాయి.. ఎటుచూసినా ఆధ్యాత్మికత ఉట్టిపడుతోంది. గోవింద నామస్మరణ మారుమోగుతోంది.. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో గోదారంగనాథుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తిరుప్పావై ప్రవచనాలు వినిపించారు. భక్తులు పెద్దఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీకాకుళం నగరంలోని బ్యాంకర్స్‌కాలనీ శివబాలాజీ ఆలయంలో కల్యాణోత్సవాన్ని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

గోదా కల్యాణం.. భక్తజన పారవశ్యం..

## బ్రాండ్ బజారు.. ఆన్‌లైన్ జోరు..!

● రూ.వందల కోట్లలో సంక్రాంతి వస్త్రవ్యాపారం
● మారిన అభిరుచులకు తగ్గట్టుగా అమ్మకాలు

న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం, టెక్కలి

సంక్రాంతి అంటేనే దుస్తుల పండగ.. పెద్దలకు చూపించే సంప్రదాయ వస్త్రాలు ఓ వైపు. ఇంటిల్లిపాది నూతన వస్త్రాల కలబోతతో సందడి మరోవైపు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల నేపథ్యంలో జరిగే వస్త్రవ్యాపారం జిల్లాలో రూ.వందల కోట్లలో జరుగుతోంది. గత పదేళ్లలో వస్త్రవ్యాపార తీరుతెన్నులు పూర్తిగా మారిపోయాయి. ఎక్కడో నగరాలకు మాత్రమే పరిమితమయ్యే బ్రాండెడ్ షోరూంలు పట్టణాలకొచ్చేశాయి. భారీ షాపింగ్ మాళ్లు కొలువుదీరాయి. వీటికంటే మరో అడుగు ముందు వరసలో ఆన్‌లైన్ వ్యాపారం సాగిపోతోంది.

శ్రీకాకుళం నగరంలో దుస్తుల కొనుగోలుదారులతో కిక్కిరిసిన జీటీ.రోడ్డు

### రూ. 600 కోట్లపైనే వస్త్ర వ్యాపారం..

భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలు, వృద్ధుల కోసం ఎంత తక్కువ ధరల్లో తీసుకున్నా సామాన్య కుటుంబాలు సగటున రూ.7 వేలు నుంచి రూ.9వేలు, మధ్య తరగతి ప్రజలు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. జిల్లాలో సుమారు 7 లక్షల కుటుంబాలుంటే సగటున తక్కువలో తక్కువ ఒక కుటుంబానికి కనీసం రూ.8 నుంచి రూ.9 వేలకు పైగా ఖర్చు అవుతున్నట్లు అంచనా. ఈ లెక్కన జిల్లా ప్రజలు పండగ సందర్భంగా రూ.600 కోట్లకు పైనే దుస్తుల కోసం వ్యయం చేస్తున్నట్లు అంచనా.

### ఆకర్షిస్తున్న బ్రాండెడ్ దుకాణాలు..

ఒకప్పుడు ప్రముఖ బ్రాండ్ల దుస్తులు కావాలంటే విశాఖ వంటి నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు శ్రీకాకుళం, పలాస, టెక్కలి, నరసన్నపేట పట్టణాల్లోనూ జాతీయ, అంతర్జాతీయ బ్రాండెడ్ దుకాణాలు కొలువుదీరాయి. యువతరం వీటికే ప్రాధాన్యం ఇస్తున్నారు. శ్రీకాకుళంలోనే సుమారు 50 వరకు బ్రాండెడ్ దుకాణాలు ఉన్నాయి. ప్రత్యేక డిస్కౌంట్లతో ఒక వర్గం ప్రజలను ఆకర్షిస్తున్నాయి.

### అద్దెలు కట్టలేక.. సిబ్బందికి జీతాలు చెల్లించలేక..

కొన్నేళ్లుగా జిల్లాలో వస్త్రదుకాణాల వ్యాపారం సగానికి పైగా పడిపోయినట్లు యజమానులు చెబుతున్నారు. సామాన్యులు, గ్రామీణులు సైతం షాపింగ్ మాల్స్ వైపే ఆసక్తి చూపుతున్నారు. దీనికితోడు ఆన్‌లైన్ వ్యాపారం శరాఘాతంగా మారింది. జిల్లా వ్యాప్తంగా వెయ్యికి పైగా వస్త్ర దుకాణాలున్నాయి. సంక్రాంతిలో జరిగే వ్యాపారమే ఏడాది పాటు ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం అంతంత మాత్రమే కావడంతో నష్టపోతున్నారు. అద్దెలు చెల్లించుకోలేక, సిబ్బందికి జీతాలు ఇచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నామని వస్త్ర వ్యాపారుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు తెలిపారు.

### ఆన్‌లైన్ కొనుగోళ్లు రెట్టింపు..

జిల్లాలో ఎన్నడూ లేనంతగా ఆన్‌లైన్ కొనుగోళ్ల సంస్కృతి పెరిగింది. గతేడాది కంటే ఈఏడాది రెట్టింపు అయినట్లు ఆయా ఆన్‌లైన్ డెలివరీ ఏజెన్సీ ప్రతినిధులు చెబుతున్న మాట. కొన్నేళ్లుగా ఆన్‌లైన్‌లో దుస్తుల కొనుగోళ్లు నగరాలు, ముఖ్య పట్టణాలకే పరిమితమయ్యేది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు పాకింది. ఆన్‌లైన్‌లో తమకిష్టమైన నచ్చిన డిజైన్లు ఎంచుకుని ఆర్డర్ పెట్టేస్తున్నారు.


జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత.. అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట.. మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.. ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని భావాలను అక్షరరూపంలో నివేదించడం తప్ప..
ప్రకటనలపై జీఎస్టీ 5% శాతం అదనం
నిర్యాణం, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ఈనాడు ప్రకటనల విభాగం
80085 97609



(c) eenadu

భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎంపీ కలిశెట్టి

కళా వెంకట్రావు కంటతడి

కూన రవికుమార్


గొండు శంకర్

ఎన్. ఈశ్వరరావు

## మాజీ మంత్రి గుండకు ఘన నివాళి

తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి గుండ అప్పల సూర్య నారాయణకు కూటమి నేతలు నివాళులర్పించారు. పార్థివదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి ఆయనతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే కళా వెంకటరావు కన్నీటి పర్యంతమయ్యారు. తన రాజకీయ గురువు వెళ్లిపోయా రంటూ ఎమ్మెల్యే గొండు శంకర్ కంటతడి పెట్టుకున్నారు. -న్యూస్‌టుడే, కలెక్టరేట్

## విద్యుత్తు తీగల వద్ద గాలి పటాలు ఎగరేయొద్దు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి వేడుకల్లో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న హైటెన్షన్ విద్యుత్తు తీగల దగ్గర గాలి పటాలను ఎగరవేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని విద్యుత్తు శాఖ సహాయక కార్యనిర్వాహక ఇంజినీరు సురేష్ సూచించారు. మంగళ వారం ప్రకటన విడుదల చేశారు. నిరంతరాయంగా అధిక లోడుతో విద్యుత్తు సరఫరా అవుతున్న ఈ తీగ లకు దారం చుట్టుకుని ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు. అధిక విద్యుత్తు ప్రవహించి గాయా లయ్యే ప్రమాదముందన్నారు. చైనా మాంజా వంటి లోహపు దారాలు తీగలకు తగిలి తెగిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## పెద్ద పండగ.. మది నిండుగా..!

శ్రీకాకుళం నగరంలో ముగ్గులు వేస్తున్న యువతులు

జలుమూరు: సంక్రాంతి వేడుకల్లో బాలికల కోలాటం

హరిదాసు సంకీర్తనలు

తెలి పెద్ద పండగ, ముచ్చటగా మూడురోజులు ఆనందంగా జరుపుకొనే సంక్రాంతి పర్వదినం సంబరాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. పిండి వంటలు, కొత్త వస్త్రాల కొనుగోళ్లు, అల్లుళ్ల రాకతో పల్లెలు కళకళలాడుతు న్నాయి. ఇంటి ముంగిట రంగ వల్లులు గృహా నికి అదనపు అందాన్ని అద్దు తున్నాయి. ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు పెద్దఎత్తున గ్రామా లకు చేరుకోవ డంతో సందడి నెలకొంది. గ్రామాలు కొత్త శోభ సంతరించుకుంది. -న్యూస్‌టుడే, బృందం

## భారీ వాహనాలతో రహదారి ఛిద్రం

తలగాం గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు పూర్తిగా ఛిద్ర మైంది. పోర్టు అనుసంధాన రహదారికి ఈ మార్గం నుంచే భారీ వాహనాలు వెళ్తుండటంతో పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. దీంతో నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నామని, సంబంధిత అధికారులు స్పందించి, మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ డీఈ సుధాకర్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారులకు తెలియజేసి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

### చికెన్ ధరలు

| రకం | (బ్యాగ్)లైవ్ | డ్రెస్డ్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| బ్రాయిలర్ | 180 | 315 | 335 |

## పశు సంపద.. పాత మాట..!

### పశుగణన వివరాల వెల్లడి

పొందూరు, న్యూస్‌టుడే: ఇటీవల పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశుగణన నిర్వహించగా జిల్లాలో గేదెలు, ఆవులు తగ్గుతుండగా, మేకలు, గొర్రెలు, కోళ్లు పెరిగినట్లు వెల్లడైంది. ఐదేళ్లకోసారి గణన చేపడుతుంటారు. ఇటీవల 2025లో చేపట్టిన కార్యక్రమం ఇటీవల పూర్తయింది.

❖ పాడి రైతులు అధికంగా పాల దిగుబడి వచ్చే పశువుల పెంపకంపై దృష్టి సారిస్తున్నారు. ఆవులు, గేదెలు రోజుకు లీటరున్నర పాలు ఇస్తే సంకరజాతి, మేలైన జాతి పశువులు 10 లీటర్లు ఇస్తుండటంతో అటు వైపు మొగ్గు చూపుతున్నారు.

పశుసంపద పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం పాడి రైతులకు పలు కార్యక్ర మాలు అమలు చేస్తోంది. వారి ఆదాయం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నాం. అని పశుసంవ ర్ధకశాఖ జేడీ రాజగోపాల రావు తెలిపారు.

పొందూరులో పశుగణన చేస్తున్న పశువైద్యాధికారులు

❖ సాధారణ ఆవులు, గేదెలు తక్కువ పాలు ఇస్తుండటం.. సంకర, మేలైన జాతివి కొనే స్తోమత లేకపోవడంతో పెంపడం మానుకుంటున్నారు. మేకలు, గొర్రెలు, కోళ్లపై శ్రద్ధ చూపుతున్నారు. అయిదేళ్ల కిందట 4,96,768 ఉండగా తాజాగా 3,65,786 ఉన్నట్లు గణన వివరాలు చెబుతున్నాయి.

❖ పశువులకు వచ్చే వ్యాధుల నిర్మూలనకు సంబంధించి పశువైద్యశిబిరాలు ఈ నెల 19 నుంచి 31 వరకు ప్రతి గ్రామంలో నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం చేస్తున్నారు. చికిత్సలు అందించడంతోపాటు వ్యాధులపై అవగాహన కల్పించేవి ధంగా చర్యలు చేపడుతున్న పశుసంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు.

## ఇతర పార్టీ నేతలకు నో ఎంట్రీ బోర్డులు పెట్టాలి

టెక్కలిలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, నగదు అందిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో నాయకులు, అధికారులు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి గాలికొదిలేసి ఓట్ల కోసం వచ్చే ఇతర పార్టీల నేతలకు గ్రామాల్లో నో ఎంట్రీ బోర్డులు పెట్టాలని రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం టెక్కలి మండలంలో రూ.3 కోట్ల విలువైన పనులు ప్రారంభించి, శిలాఫలకాలు ఆవిష్కరించారు. స్థానిక ఇందిరా కాల నీలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, నగదు అందజేశారు. అంజనా పురం- వెంకటాపురం సీసీ రహదారి ప్రారంభించారు. గ్రామంలో నీటి పథకం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2019లో తాను ప్రారంభిం చిన రహదారి పనులన్నీ వైకాపా ప్రభుత్వం రద్దుచేసిందని, కులం పేరుచెప్పి ఓట్లడిగే నేతలు దద్దమ్మలని నిప్పులు చెరిగారు. తాను కులం, మతం చూడనని, అభివృద్ధే మంత్రంగా పనిచేస్తున్నానన్నారు. అనంతరం గంగాధరపేటలో సీసీ రహదారిని ప్రారంభించారు. పెద్ద సానలో కోత మురళీధర్ కుటుంబసభ్యులను పరామర్శించి ఆయన తండ్రి చిన్నబాబు మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు, నాయకులు హనుమంతు రామకృష్ణ, కోళ్ల లవకుమార్, పినకాన అజయ్‌కుమార్, మామిడి రాము, దల్లి ప్రసాద్ రెడ్డి, దవళ రామచంద్రుడు పాల్గొన్నారు.

## రాజుల చెరువు రగడకు తుది అంకం

### మార్చి 17న తీర్పు

నరసన్నపేట, న్యూస్‌టుడే: రాజుల చెరువు అభి వృద్ధి, ఆక్రమణలపై జాతీయ హరిత ట్రైబ్యునల్ తీర్పు సమయం ఆసన్నమైంది. అన్ని వాదనలు విన్న ఎన్జీటీ మార్చి 17న తీర్పు ఇవ్వనున్నట్లు ప్రకటిం చింది. గొట్టిపల్లి సర్వే సంఖ్య 219లో రాజుల చెరువు విస్తరించి ఉండగా, రెండు దశాబ్దాలుగా చుట్టూ పెద్ద సంఖ్యలో ఆక్రమణలు పేరుకుపోయాయి. దీనిపై హైదరాబాద్‌కు చెందిన సంస్థ గరీబ్‌గైడ్ న్యాయ పోరాటాన్ని 2023 ఆగస్టులో ఆరంభించింది. చెరు వును పరిరక్షించేందుకు జాతీయ హరిత ట్రైబ్యునల్‌కు ఫిర్యాదు చేసింది. ఎట్టకేలకు ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడంతో ఎన్జీటీ ఇరుపక్షాల వాదనలు విని తుది తీర్పు ఇవ్వనున్నట్లు మంగళవారం పేర్కొంది.

గరీబ్ గైడ్ సంస్థ అధ్యక్షురాలు జి.భార్గవి కేసు వేయగా, సంస్థ తరఫున జాతీయ న్యాయ సలహా దారు డీవీ రావు వాదనలు వినిపించారు.

## విద్యార్థి.. వ్యాయామం చెయ్..!

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

- న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ప్రైవేటు పాఠశాలల్లో వ్యాయామ విద్య తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పొద్దున లేచింది మొదలు పుస్తకాలతో కుస్తీ పట్టి మెరుగైన మార్కుల సాధన... ఆపై చరవాణిలో ఆటలు, చదువులు ఇదే ప్రైవేటు పాఠశాల విద్యార్థుల దినచర్య. దీంతో శారీరక శ్రమ లేక పలువురు చిన్నారులు అనా రోగ్యం బారిన పడుతున్నారు. ఈ క్రమంలో బాలల ఆరోగ్యానికి భరోసా కల్పించేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే అమలవుతున్న వ్యాయామ విద్యను ప్రైవేటు బడు ల్లోనూ అమలు చేయాలని ఆదేశాలు జారీచేసింది.

ప్రభుత్వ పాఠశాలల్లో రోజూ ఓ గంట సమయం ఆట లకు కేటాయిస్తున్నారు. ఉదయం, మధ్యాహ్నం అమలు చేసే విరామ సమయాల్లోనూ చాలా మంది పిల్లలు ఆట లాడుతుంటారు. ప్రైవేటు పాఠశాలల్లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. కొన్ని పాఠశాలల్లో వారంలో ఒక రోజు మొక్కుబడిగా వ్యాయామ విద్య అమలు చేస్తుండగా.. మిగిలిన చోట్ల ఆ జాడ కనిపించడం లేదు. దీన్ని దృష్టిలో పెట్టిన కూటమి ప్రభుత్వం ఒకటి నుంచి పదో తరగతి వరకు రోజూ ఆటలు ఆడించాల్సిందేనంటూ విద్యాశాఖ ద్వారా ఉత్త ర్వులు జారీ చేసింది.

పాఠశాలలో ఆటలాడుతున్న విద్యార్థులు

### ఇలా చేయాలి..

❖ ప్రతి విద్యార్థికి వారానికి ఆరు పిరియడ్ల చొప్పున ఆడించాలి.

❖ ఉదయం అసెంబ్లీలో పది నిమిషాలపాటు ధ్యానం చేయించాలి.

❖ ఒక పిరియడు వ్యాయామ విద్యకు కేటాయించాలి. అందులో ఆరోగ్యంపై పిల్లలకు అవగాహన కల్పించాలి.

### కానరాని మైదానాలు

జిల్లాలో 402 ప్రైవేటు పాఠశా లలున్నాయి. అందులో 1,07,317 మంది విద్యార్థులు చదువుతు న్నారు. పలు పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవు. మిగిలిన చోట్ల పూర్తిస్థాయిలో వసతులు కరవ య్యాయి. ఇకపై కచ్చితంగా అన్ని పాఠశాలల్లోనూ ప్రతి విద్యార్థితో ఒక గంటసేపు వివిధ రూపాల్లో శారీరక శ్రమ చేయించాల్సిందే.

### అమలుకు చర్యలు తీసుకుంటాం

ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి వ్యాయామ విద్య అందేలా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యా ర్థులకు ఎంతో మేలు జరగనుంది. వీటిని ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో అమలయ్యేలా జిల్లాలోని డిప్యూటీ విద్యాశాఖాధికారులు, ఎంఈవోలకు ఆదేశాలు జారీ చేశాం. - ఎ.రవిబాబు, డీఈవో, శ్రీకాకుళం

## ఛార్జీలు పెంచితే జరిమానా తప్పదు

ప్రైవేటు బస్సు తనిఖీ చేస్తున్న ఎంవీఐ శిరీష, రవాణాశాఖ సిబ్బంది

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రైవేటు బస్సుల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని జిల్లా రవాణాశాఖ ఉప కమిషనర్ విజయసా రథి హెచ్చరించారు. గత అయిదు రోజులుగా ఆర్టీజీఎస్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఫిర్యాదుల నిమిత్తం 9281607001 హెల్ప్‌లైన్ నంబరును ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. దీనిలో భాగంగా ఎంవీఐ అధికారులతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అధికంగా ఛార్జీలు వసూలు చేసిన బస్సు యాజమానులపై రెండు కేసులు నమోదు చేసి రూ.20వేలు అపరాధ రుసుం, మరో 10 కేసుల్లో రూ. 7,200 జరిమానా విధించినట్లు స్పష్టం చేశారు.

## లారీ డ్రైవర్ అనుమానాస్పద మృతి

లావేరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై బుడుమూరు కూడలి సమీపంలోని లారీ క్యాబిన్‌లో డ్రైవర్ గోవిందరోయ్(54) అనుమానాస్పద స్థితిలో మంగళవారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 11న కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు లారీతో బయలుదేరి సోమవారం రాత్రి బుడుమూరు కూడలికి చేరుకుని ఓ హోటల్ సమీపంలో లారీని పక్కకు తీసి ఉంచినట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్‌కు లారీ యజమాని ఫోన్ చేసినా తీయకపోవడంతో రాజమహేంద్రవరం నుంచి వస్తున్న మరో లారీ డ్రైవర్‌కు సమాచారం అందించాడు. ఆయన మంగళవారం మధ్యాహ్నం చూడగా అప్పటికే గోవిందరోయ్ లారీ క్యాబిన్‌లో మృతి చెంది ఉన్నట్లు గుర్తించి హైవే పోలీసులకు సమాచారం అందించాడు. లావేరు ఎస్సై కె.అప్పలసూరి అక్క డికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఆయన పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యక్తిగా ఎస్సై తెలిపారు.

## కందిరీగల దాడిలో వ్యక్తి మృత్యువాత

చిరంజీవి (పాత చిత్రం)

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం భైరె డ్లపుట్టుగ గ్రామానికి చెందిన బి.చిరంజీవి(50) కందిరీ గలు దాడి చేయడంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిరంజీవి మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో తోటకు వెళ్లగా అక్కడ కందిరీగలు దాడి చేశాయి. వెంటనే కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని కవిటి సామాజిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య దేవి, ఒక కుమా రుడు, కూతురు ఉన్నారు. దీనిపై ఎస్సై రవి వర్మ కేసు నమోదు చేశారు.

## తప్పిన పెను ప్రమాదం

కాశీబుగ్గ-తాళభద్ర మధ్యలో మంగళవారం ఓ ఆర్టీసీ బస్సు గోతిలో దిగింది. రంగోయి-బొడ్డపాడు నుంచి కాశీబుగ్గ వస్తుండగా శాంతినగర్ ప్రాంతంలో నీటి సరఫరాకు పుర సిబ్బంది తీసిన గోతిలో బస్సు చక్రం దిగడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ అప్ర మత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ నేపథ్యంలో కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించింది. పొక్లెయిన్‌తో ముందున్న గోతులు పూడ్చి బస్సును అతికష్టం మీద బయటకు తీశారు.

- న్యూస్‌టుడే, కాశీబుగ్గ

## చురుగ్గా కార్గిల్ పార్కు పనులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోని కార్గిల్ పార్కు పునరుద్ధరణ పనులు శరవేగంగా చేపడతున్నారు. వైకాపా హయాంలో ఎన్నికల ప్రకట నకు ఒకరోజు ముందు మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పార్కు ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. పాత ఆట వస్తువులు, మౌలిక సదుపాయాలు కూల్చివేశారు. స్థానికుల అభ్య ర్థన మేరకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహనరావు ఆదేశాలతో సుడా అధికారులు రూ.80లక్షలతో ఇటీవల ఉద్యానం పనులు ప్రారంభించారు. కొద్ది రోజుల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతున్నట్లు సుడా ఎస్ఈ పి.సుగుణాకరరావు తెలిపారు.

పనులు చేస్తున్న కార్మికులు

## తూనికల్లో తేడాలుంటే చట్టపరమైన చర్యలు తప్పవు

పండ్ల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: తూనికల్లో తేడాలుంటే చట్టప రమైన చర్యలు తప్పవని లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ పి.చిన్నమ్మి, ఇన్‌స్పెక్టర్ ఎ.బలరామకృష్ణ స్పష్టం చేశారు. పీజీఆర్ ఎస్‌లో వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం శ్రీకాకుళం నగరం లోని పాతబస్టాండ్, ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాల్లోని పండ్ల దుకాణాలు, చేపల మార్కెట్‌ల్లో తనిఖీలు చేసి తూనిక యంత్రాలు పరీక్షించారు. వాటిల్లో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించి 15 కేసులు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూనికల్లో అక్రమాలకు పాల్పడిన వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

## సీపీఎస్ రద్దు చేయాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీసీపీఎస్ఈఏ సభ్యులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజే శ్వరరావు డిమాండ్ చేశారు. ఏపీసీపీఎస్ఈఏ 2026 క్యాలెండర్‌ను మంగళవారం జడ్పీ కార్యాలయం వద్ద ఆవి ష్కరించారు. గత ప్రభుత్వం ఉద్యోగ సంఘ నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో ఏపీసీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు సీహెచ్. సింహాచలం, ప్రధాన కార్య దర్శి ఎ.షణ్ముఖరావు, సంఘ నాయకులు పి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్‌కు కన్నీటి వీడ్కోలు

గౌరవ వందనం సమర్పిస్తున్న పోలీసు సిబ్బంది

జలుమూరు, న్యూస్‌టుడే: మండలంలోని యలమంచిలి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ జుత్తు వెంకటరమణ (36) అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిగాయి. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంక టరమణ దిల్లీలో విధులు నిర్వహిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా సెల వులపై ఈనెల 11న ఇంటికి వచ్చారు. మంగళవారం ఉదయం శ్రీకాకుళం వెళ్లి ఇంటికి వస్తున్న సమయంలో ఛాతిలో నొప్పి వస్తుందని చెప్పారు. ఆసుపత్రికి తరలించే లోగా మృతిచెందారు. భార్య విజయ, కుమారుడు, కుమార్తె, తల్లిదండ్రులు, సోదరుడు ఉన్నారు. పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పోస్టుమార్టం అనం తరం అంత్యక్రియలు నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై బి.అశోక్‌బాబు తెలిపారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT
E-PROCUREMENT SHORT TENDER NOTICE
Nit No. SE/AE2/APEWIDC/63,64,70/2025-26, Dated: 13.01.2026
Downloading commencement on 20.01.2026 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for Civil Works in Srikakulam District Est.cost Rs. 50.00 Lakhs.
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in.
Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9703336838
Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.

## డిగ్రీ చదువు.. దూరం.. దూరం..!

- న్యూస్‌టుడే, రణస్థలం

రణస్థలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కల ఇప్పట్లో నెరవేరే సూచ నలు కనిపించడం లేదు. మూడున్నర దశాబ్దాలుగా కళాశాల ఏర్పాటుకు ఎదురుచూపులే మిగులుతున్నాయి. ఈ ప్రాంతంలో రసాయనిక పరిశ్రమలు విరివిగా నెలకొనడంతో సైన్సు సబ్జెక్టులతో కూడిన డిగ్రీకి డిమాండ్ ఉంది.

● కొంతమంది బాలికలు డిగ్రీ చదివేందుకు దూర ప్రాంతాలకు వెళ్లలేక, ఇంజినీరింగ్‌లో చేరలేక ఇంటర్మీ డియట్‌తోనే స్వస్తి పలుకుతున్నారు. రణస్థలంలో రెండు ప్రైవేటు డిగ్రీ కళాశాలలున్నప్పటికీ అక్కడ కొంతమంది మాత్రమే చేరుతున్నారు.

● రణస్థలంలో ఏటా సుమారు రెండు వేలకు పైగా విద్యార్థులు ఇంటర్ చదువుతున్నారు. ఇక్కడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శపాఠశాల, కేజీ బీవీతో పాటు నాలుగు ప్రైవేటు జూనియర్ కళాశా లలున్నాయి. లావేరు మండలంలోనూ మూడు జూనియరు కళాశాలలున్నాయి. వీరంతా డిగ్రీ చది వేందుకు శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాలకు వెళ్తున్నారు. స్థానికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

● డిగ్రీ కళాశాల ఏర్పాటుకు పలు దఫాలు ఆర్జే డీతో కూడిన బృందం పరిశీలిస్తూనే ఉంది. గతం లోనూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కళా శాల తరగతుల నిర్వహణకు వసతి వెసులుబాటు, భవనాల నిర్మాణానికి స్థల ఎంపిక పూర్తయింది. కళాశాల మంజూరైతే స్థానిక పరిశ్రమల సీఎస్ఆర్ నిధులతో భవనాలు నిర్మించొచ్చు. అయినప్పటికీ ప్రభుత్వం కళాశాల మంజూరులో జాప్యం చేస్తోంది. ఇటీవల టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కావడంతో ఈ ప్రాంత విద్యార్థి లోకం నిరాశకు గురైంది.

‘కళాశాల మంజూరైనప్పటికీ ఆర్థిక శాఖ నిధుల మంజూరుకు అనుమతివ్వకపోవడంతో ప్రక్రియ నిలి చింది. ప్రభుతం దృష్టికి తీసుకెళ్లాను. మరోసారి మాట్లా డతాను.’ అని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు.

**నిఘా ఉంచండి..** శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో కోడి పందాలు, జూదం, పిక్కాట, బెట్టింగ్ శిబిరాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవా లని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశించారు. అక్రమ కార్య కలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే జిల్లా ఎస్పీ 6309990800, స్పెషల్ బ్రాంచి సీఐ 6309990886, పోలీసు కంట్రోల్ రూం 112, పోలీసు వాట్సప్ 6309990933 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## శతాధిక వృద్ధురాలి మృతి

అన్నపూర్ణ (పాత చిత్రం)

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం మండలం సన్యాసిపుట్టుగకు చెందిన శతాధిక వృద్ధురాలు మాసుపత్రి అన్నపూర్ణ (102) మంగళవారం మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమారులు న్నారు. కుమారులతోపాటు కోడళ్లు, మనవళ్లు, మనమరాళ్లు, మునిమనవళ్లు కలిపి మొత్తం 34 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు మృతురాలి కుమారుడు వీరాస్వామి రెడ్డి తెలిపారు. వీరి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ దక్కత డిల్లీరావు పరామర్శించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

REAL ESTATE

HOUSE FOR SALE

House for Sale Podavu 121 Vedalpu 141/2 Agraharam Street Veeraghattam Parvathipuram Manyam District ✆ 9440119851.

**శ్రీకాకుళం పట్టణంలో** ప్రశాంతమైన గేటెడ్ కమ్యూనిటీ, స్వగృహ టీచర్స్ కాలనీలో 2BHK ఇండిపెండెంట్ ఇల్లు (26x50) మరియు ఖాళీస్థలములు అమ్మకమునకు కలవు. Cont:9440168546.

PLOT FOR SALE

200 Sq.y. East Facing Plot in SVN Layout Near Saraswati Temple, Vizianagaram. Direct Parties only. ✆ 9121782266.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

**శ్రీకాకుళం నెహ్రూనగర్** కాలనీలో 30x70 సైజుగల N/F ప్లాట్ నెం:65 అమ్మకమునకు కలదు. ✆ 7396563334, 9000017056.

**విశాఖలో భోగాపురం** ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

JOBS

**శ్రీ గణేష్** జెట్ స్ప్రేర్స్, సికింద్రాబాద్. హెల్పర్స్ (M) మాత్రమే కావలెను. 0-10 ఇంటర్ డిగ్రీ, Age: 18 to 25. శ్రీకాకుళం జిల్లా ఉన్న వాళ్లకి ప్రాధాన్యత. ✆ 9246378105.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

# పలాస

• పలాస • ఇచ్ఛాపురం

బెల్లుపడలో మంగళవారం రాత్రి వెలిగిన భోగి మంట

పీఎంపురంలో వేడుకలను ప్రారంభిస్తున్న గ్రామ పెద్దలు

## ముందస్తు సంబరాలు

పల్లెల్లో సంక్రాంతి సందడి మొదలైంది. మంగళవారం పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ముందస్తు వేడుకలు నిర్వహించారు. కంచిలిలో కంచమ్మతల్లి ఆలయ ఆవరణలో కమిటీ పెద్దలు, స్థానిక ప్రముఖుల పూజలు నిర్వహించి భోగి మంటలు వేశారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, కంచిలి, వజ్రపుకొత్తూరు గ్రామీణం

## సంత.. పండగ జనమే అంతా..

పూండి బస్టాండ్‌లో స్తంభించిన ట్రాఫిక్

సంక్రాంతి వేళ పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. పూండిలో ప్రతి గురువారం వారపు సంత జరగాల్సి ఉండగా పండగ సందర్భంగా మంగళవారం నిర్వహించడంతో ఉద్దానం, తీరప్రాంత నాలుగు మండలాల నుంచి వేలాదిగా జనం తరలివచ్చారు. దీంతో పూండి రైల్వేస్టేషన్ రోడ్డు వాహనాలతో కిక్కిరిసింది. పీఎంపురం, సీఎంపురం గ్రామాల్లో సంక్రాంతి ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి.

## చింతలు తీర్చే చింతామణి అమ్మవారు

ఇచ్ఛాపురం సరిహద్దు రవాణారంగ కేంద్రంలో కొలువుదీరిన చింతామణి అమ్మవారు భక్తుల కొంగుబంగారుగా పూజలందుకుంటున్నారు. గ్రామ ముఖద్వారంలో పశ్చిమదిశముఖంతో కొలువుదీరిన అమ్మవారికి ప్రతి ఆది, మంగళవారాల్లో, సంక్రమణ పుణ్యకాల సమయాల్లో విశేష పూజలు చేస్తారు. ఇటీవల ఆలయ జీర్ణోద్ధారణ పనులు చేపట్టడంతో నూతన శోభతో అమ్మవారి ఆలయం ఆకట్టుకుంటోంది. భక్తుల అవసరాలకు తగినట్లుగా అందరి సహకారంతో ఆలయాన్ని తీర్చిదిద్దినట్లు కౌన్సిలర్ పత్రి తవిటయ్య తెలిపారు. సంక్రాంతి సందర్భంగా గురు, శుక్రవారాల్లో పూజల కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

## రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

సోంపేట, న్యూస్‌టుడే: రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలు కాపాడొచ్చని విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ ఇ.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం సోంపేట వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం పరిసరాల్లో ఏపీజే అబ్దుల్‌కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఉద్దానం బ్లడ్‌బ్యాంకు సహకారంతో నిర్వహించిన శిబిరంలో 20 మంది రక్తదానం చేశారు.

రక్తదానం చేస్తున్న యువత

# సంక్రాంతి సరదాగా జరుపుకొందాం

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

'ఈనాడు' ముఖాముఖిలో కాశీబుగ్గ డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్

సంక్రాంతి పండగ కోసం వలస వెళ్లిన వారందరూ ఊళ్లకు చేరుకున్నారు. దీంతో గ్రామాల్లో ఇప్పటికే పండగ సందడి మొదలైంది. ఈ క్రమంలో చిన్న ఏమరపాటు వల్ల కూడా కొన్నిసార్లు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సంక్రాంతిని సరదాగా జరుపుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉందని కాశీబుగ్గ డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్ అన్నారు. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో ఆయన పలు అంశాలు మాట్లాడారు.

### ప్రమాదాల నివారణకు చర్యలు

సంక్రాంతి నేపథ్యంలో రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నాం. డివిజన్ పరిధిలో పలు చోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నాం. పలుమార్లు పట్టుబడితే జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంది. లక్ష్మీపురం, ఇచ్ఛాపురం టోల్‌ప్లాజాలతోపాటు పురుషోత్తపురం చెక్‌పోస్టు వద్ద లారీ డ్రైవర్లు నిద్రమత్తు నుంచి బయటపడేందుకు ముఖం కడుగుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తల్లిదండ్రులు, పెద్దవారు యువతకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని గ్రామాల్లో అవగాహన కల్పించాం.

### ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను వినియోగించుకోవాలి

ఇళ్లు విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) యాప్‌ను వినియోగించుకోవాలి. ఆయా పరిధి పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇస్తే ఇంట్లో సీసీ కెమెరా ఏర్పాటు చేస్తారు. ఏం జరిగినా పోలీసులు అప్రమత్తమవుతారు.

### క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలి

సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారు క్షేమంగా గమ్యస్థానాలకు తిరిగి చేరాలి. ముఖ్యంగా పిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ పరంగా అన్ని ఏర్పాట్లు చేశాం. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతున్నాం.

### చోరీలపై ప్రత్యేక నిఘా

ఈ సమయంలో తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు జరిగే అవకాశం ఉంది. విజిబుల్ పోలీస్, రాత్రి గస్తీని ముమ్మరం చేశాం. అనుమానితులు సంచరిస్తే సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చి ప్రజలు సహకరించాలి.

## మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

?: దినవారీ బజారులో అంగళ్లను దారిలో పెడుతుండటంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. – వి.సంతోష్‌కుమార్, ఇచ్ఛాపురం ★: రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటాం. – పి.ఉపేంద్రకుమార్, ఎంఎస్ఐ, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

?: కమలాపురంలో వీధి దీపాలు నిత్యం వెలుగుతున్నాయి. – స్థానికులు ★: మరమ్మతులు చేపట్టి దీపాలు రాత్రి పూట మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – రవి, పంచాయతీ కార్యదర్శి, టెక్కలిపట్నం – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

### ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి..

కాశీబుగ్గ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు పథకాలు వ్యాపారులు, కార్మికులు వినియోగించుకోవాలని కార్మిక శాఖ ఉప కమిషనర్ అజయ్ కార్తికేయ సూచించారు. పలాసలోని జీడి వ్యాపారుల సంఘ భవనంలో ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన, భవిష్య నిధిపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## పథకం ఘనం.. ఏర్పాటులో విఫలం..

మందస మండలం బుడార్సింగి పాఠశాల ఆవరణలోని శుద్ధజల యంత్రం ఇది. వాటర్ షెడ్ పథకం ద్వారా ఐదేళ్ల కిందట సమకూర్చారు. అమర్చకుండా నిర్లక్ష్యంగా అలానే వదిలేశారు. చాలావరకు విడి భాగాలు పాడవ్వడంతో రూ.లక్షలు విలువ చేసే యంత్రం వృథాగా మారింది. ఈ విషయమై సర్పంచి సురేష్ పాణిగ్రహిని వివరణ కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి వినియోగంలోకి వచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

## ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రికలు

యూఆర్‌కేపురం-సైనూరు మధ్య, పీఎంపురం-కేఆర్‌పేట మధ్య ప్రధాన రహదారులపై తక్కువ ఎత్తులో పొదలతో అల్లుకుని విద్యుత్తు నియంత్రికలు ప్రమాదకరంగా మారాయి. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా వారు స్పందించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ రమణను వివరణ కోరగా పరిశీలించి చర్యలు చేపడతామని చెప్పారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

## వారానికే విరిగిపోతున్నాయి

ఒంకులూరులో మెగా మంచినీటి సరఫరా పథకం కింద ఇటీవల ఇంటింటా కుళాయి ఏర్పాటు చేశారు. వారం రోజులు కాకముందే వాటి పైపులు విరిగిపోతున్నాయి. దీంతో తాగునీరు వృథాగా పోతోంది. కుళాయి పైపుల ఏర్పాటుపై నాణ్యత పాటించే విధంగా చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పైపులకు దిమ్మెలు ఏర్పాటు చేస్తామని, విరిగిన వాటికి మరమ్మతులు చేపడతామని ఎంపీడీవో రమేష్‌నాయుడు తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

## కాలువలు లేక ఇక్కట్లు

ఇచ్ఛాపురం పుర పరిధి మూడోవార్డు ఏఎస్‌పేట పెద్దవీధి ముంగిట దుస్థితి ఇది. వీధిలో కాలువల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో రోడ్డుపైనే మురుగు ప్రవహిస్తోంది. ఆపై పాత జాతీయ రహదారి కూడలికి చేరుకుని, అక్కడే తిష్ఠ వేస్తోంది. పెద్దకాలువను నిర్మించలేని పక్షంలో ఖాళీ స్థలంలో ఇంకుడుగుంతనైనా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

## మదుములు నిర్మించాలి

కణితిపూరు నుంచి పాతటెక్కలి మీదుగా సంతబొమ్మాళి మండలం మర్రిపాడు వరకు ఉన్న వంశధార 60ఆర్ఎల్ కాలువ పరిధిలో లింగాలపాడు, పాతటెక్కలి, సుంకరజగన్నాథపురం వద్ద మూడు చోట్ల సిమెంట్ మదుములు, చెక్‌డ్యాంలు పాడయ్యాయి. గత తిత్లీకి ఇవి పూర్తిగా శిథిలమైనా నేటికీ కొత్తగా పనులు చేపట్టలేదు. దీనిపై వంశధార శాఖ జేఈ భాస్కర్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

## గ్రామీణ ప్రజలకు చేరువలో హోమియో వైద్యం

జగతిలో ఆసుపత్రి పనులకు శంకుస్థాపన చేస్తున్న అశోక్

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు హోమియో వైద్యం చేరువ చేయడమే కూటమి లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. మంగళవారం జగతిలో రూ.30 లక్షలతో మంజూరైన హోమియో ఆసుపత్రి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హోమియో వైద్యం దీర్ఘకాలిక వ్యాధులకు దివ్య ఔషధమన్నారు. ఉద్దానంలో వచ్చే కిడ్నీ, క్యాన్సర్ ఇతర వ్యాధులకు హోమియో మందులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు కృష్ణారావు, సర్పంచి పూడి వరప్రసాద్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బెందాళం రమేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు వై.బాసుదేవు ప్రధాన్, జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాస్ రౌళో, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ చినబాబు పాల్గొన్నారు.

### నిరుపేదలకు సహాయ నిధి అండ

కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్ అశోక్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రూ.10,96,227 చెక్కులు పంపిణీ చేశారు. ఇచ్ఛాపురం పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పత్రి తవిటయ్య, ఎన్.కోటి, శంకర్‌రెడ్డి, లక్ష్మణరెడ్డి, ఆశి లీలారాణి, కాళ్ల జైదేవ్, ఆశి ధర్మరాజు, కూటమి నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుల్లేకుండా పట్టాదారు పాసు పుస్తకాలు

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు ఎలాంటి తప్పులు లేకుండా పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి అన్నారు. వీరభద్రాపురంలో గతంలోనే రీసర్వే పూర్తయినా పాసు పుస్తకాలు ఇంకా రాలేదు. ఆ గ్రామానికి సంబంధించిన రైతుల వివరాలు సరిచూసేందుకు రెవెన్యూ సిబ్బంది మంగళవారం గ్రామానికి వెళ్లారు. తహసీల్దార్ మాట్లాడుతూ వివరాల్లో తప్పులు గుర్తిస్తే తెలియజేయాలని కోరారు. వచ్చే నెల 9న ఎలాంటి తప్పులు లేకుండా పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచి శిరీషకు సమాచారం ఇవ్వలేదని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టగా.. తహసీల్దార్ స్పందిస్తూ ఇది అధికారిక కార్యక్రమం కాదన్నారు. ఆర్ఐ ప్రసాద్, వీఆర్వోలు లీలా, శ్రావణ్ పాల్గొన్నారు.

రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి

## చోడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

కవిటి గ్రామీణం, సోంపేట, న్యూస్‌టుడే: చోడి పంట నారుమళ్లలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ ఏడీఏ భవానీ శంకర్ తెలిపారు. మంగళవారం బట్టివానిపాలెం, పొత్రఖండ, కర్తలిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆరుతడి పంటల్లో కలుపు నివారణకు ఉపయోగపడే సైకిల్ వీడర్‌పై రైతులకు అవగాహన కల్పించారు. కవిటి, సోంపేట ఏవోలు పి.శ్రీదేవి, బి.నరసింహమూర్తి పాల్గొన్నారు.

## నేడు వేణుగోపాలస్వామి కల్యాణం

ధనుర్మాసోత్సవాల్లో ఆఖరి ఘట్టం శ్రీరంగనాథస్వామి, గోదాదేవిల కల్యాణం. దీంతో అన్ని విష్ణు ఆలయాల్లో బుధవారం ఈ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కల్యాణం కోసం వేణుగోపాలస్వామితోపాటు గోదాదేవి, రుక్మిణి, సత్యభామల విగ్రహాలను అలంకరణ చేసి కొలువుదీర్చారు. కనుమ పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం బెల్లుపడ ఉమామహేశ్వరాలయంలో కొలువైన హనుమాన్‌కు దర్శనం ఇచ్చేందుకు లక్ష్మీరథాన్ని తిరువీధిగా బెల్లుపడ గ్రామానికి సాగిస్తారు. అక్కడ పూజల అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటుంది. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

### ఉత్తరాంధ్ర జానపద కళా పండగ...

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా నగరంపల్లిలో గిడుగు రామ్మూర్తి జానపద కళాపీఠం, ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి ఉత్తరాంధ్ర జానపద కళా పండగ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పీహెచ్‌డీ ప్రదానం

సోంపేట, న్యూస్‌టుడే: కంచిలి మండలం మండపల్లికి చెందిన మాదిన ప్రవీణ ఉద్దానం బీల ప్రాంత వైవిధ్యం ప్రత్యేకతపై చేసిన పరిశోధనకు పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి జువాలజీ విభాగంలో పీహెచ్‌డీ పట్టాను ఉప కులపతి జీపీ రాజశేఖర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈమె సోంపేట మండలం బారువాపేట నుంచి కవిటి మండల ఇద్దివానిపాలెం వరకు విస్తరించి ఉన్న బీలలో (చిత్తడినేల) జీవిస్తున్న 37 రకాల చేప జాతులను గుర్తించి, వాటి సమృద్ధి-వైవిధ్యం అంశంపై పరిశోధన చేశారు.

## చెరువుల్లో మత్స్య సంపద ఉత్పత్తి

మత్స్య సంపద ఉత్పత్తితో కూటమి ప్రభుత్వం గిరిజనులకు ఉపాధి కల్పిస్తున్నట్లు తెదేపా రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ దుర్యోధనరావు అన్నారు. ప్రభుత్వం సమకూర్చిన చేప పిల్లలను కళింగదళ్ జలాశయంతోపాటు భోగాపురం, సిరిపురం, సాబకోట చెరువుల్లో మంగళవారం విడిచిపెట్టారు. – న్యూస్‌టుడే, మందస

## సమాజ సేవలో భాగస్వాములు కావాలి

దేశ రక్షణ కోసం ప్రాణాలొడ్డి సేవలందించి విశ్రాంతి తీసుకున్న సైనికులు సమాజ సేవలో కూడా భాగస్వాములు కావాలని తెదేపా నాయకుడు నారాయణ కోరారు. సోంపేట శ్రీశయన సామాజిక భవనంలో మంగళవారం 18 మంది విశ్రాంత సైనికులను ఘనంగా సత్కరించారు. సంఘం ప్రతినిధులు కామేష్, బాబురావు, రాము, హేమచంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

# శివానందగిరిపై కనుమ వేడుకలకు సిద్ధం

నేటి నుంచి మూడురోజులు ఉత్సవాలు

బెల్లుపడ శివానందగిరి క్షేత్రం... అద్భుత శిఖరం.. తోడుగా ప్రకృతి శోయగం.. ఇది ఇచ్ఛాపురానికే కాదు.. ఆంధ్రాకు గేట్ వే అని పర్యాటకులు అంటారు. దీన్ని స్థానిక యువత, పెద్దలు గత 23 ఏళ్లుగా రూ.కోట్లలో వ్యయం చేసి, అద్భుతంగా తీర్చిదిద్దారు. కొండ ఆకృతి దెబ్బతినకుండా, ప్రకృతి వనరులను ధ్వంసం చేయకుండా చేపట్టిన పనులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇక్కడికి వచ్చే పర్యాటకులు రోజంతా కొండపై ఎంతో ఆనందంగా గడుపుతారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

★ ఇక్కడ ఏటా భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల్లో కనుమ వేడుకల పేరిట మూడు రోజులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మూడు రోజులూ ఆలయ కమిటీ దాతల సహకారంతో అన్ని వర్గాలనూ అలరించేలా ఆధ్యాత్మిక, క్రీడ, నైపుణ్య ప్రదర్శనలు నిర్వహిస్తోంది. ఈ మేరకు ఈ ఏడాది బుధవారం ఉదయం ముగ్గుల పోటీలు, గురువారం మధ్యాహ్నం 2 గంటలకు గాలిపటాల పోటీలు, సాయంత్రం సామూహిక త్రినాథ మేళా, శుక్రవారం ఇచ్ఛాపురానికి చెందిన నృత్యకళాకారులతో డాన్స్ ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు ఆలయ యువజన సేవాసంఘ ప్రతినిధులు తెలిపారు.

### చారిత్రాత్మక క్షేత్రం..

ఇచ్ఛాపురం గ్రామం ప్రారంభం నుంచి ఈ క్షేత్రం ఉంది. అడవిలా ఉండే ప్రాంతంలో చిన్న మందిరం ఉండేది. ఏటా కనుమ నాడు పూజలు జరిగేవి. నేడు అదే ఆహ్లాదభరిత ఆధ్యాత్మిక క్షేత్రంగా మారింది. ఇక్కడ మార్పులకు 2003లో తొలిబీజం పడగా, 2024లో కైలాస శిఖరాన కొలువుదీరినట్లు శివానందగిరి శిఖరాగ్రాన 43.5 అడుగుల ఎత్తయిన మహా విగ్రహాలు, మహానందిని ఏర్పాటు చేశారు.

★ దిగువన త్రినాథమందిరంతోపాటు శ్వేతవర్ణ అభయాంజనేయ స్వామి, అనంత పద్మనాభస్వామి, కొలనులో సరస్వతి, నటరాజ స్వామి, వల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామి, గణపతి విగ్రహాలు పూజలందుకుంటున్నాయి. ★ సంక్రాంతి, రథసప్తమి పర్వదినాల్లో కొండపైనే పొంగళ్లు వండటం, సూర్యపూజలు చేస్తుంటారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

కృష్ణవేణికి నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

వజ్రపుకొత్తూరు గ్రామీణం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దమురహరిపురానికి చెందిన గొరకల కృష్ణవేణి అనారోగ్యానికి గురవ్వడంతో ఆమెతోపాటు 2003-04లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూతనందించారు. మంగళవారం ఆమెను పరామర్శించి రూ.67వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మన్మథరావు, రవి, పార్వతి, హేమలత, తిరుపతి, శరత్, రాజశేఖర్, ఉమాపతి పాల్గొన్నారు. ★ తొత్తిడిపుట్టుగలో ఇటీవల కిడ్నీ వ్యాధితో మరణించిన పొడియా పురుషోత్తం కుటుంబానికి రాజపురం ఉన్నత పాఠశాలలో 1987-92 మధ్య చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు నిత్యావసర సరకులతోపాటు రూ.10,400 ఆర్థిక సాయం అందజేశారు.

## వస్త్రాల పంపిణీ..

కవిటి గ్రామీణం, వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి వేడుకలు పురస్కరించుకొని కవిటి మేజర్ పంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచి పూడి లక్ష్మణరావు మంగళవారం వస్త్రాలు, మూడు రోజులకు సరిపడే కిరాణా, కూరగాయాలు అందించారు. ఈవో ఎం.రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ★ వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడు సొండికుల సంఘం మహిళలు 200 మందికి గ్రామదేవత అంబికాదేవి ఆలయ ప్రాంగణంలో చీర, గాజులు పంపిణీ చేశారు. గ్రామదేవత గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలను కండువాలతో సత్కరించారు.

## సచివాలయంలో ఉపకరణాల ఏర్పాటు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: మెట్టూరు సచివాలయం కార్యాలయంలో స్థానిక సర్పంచి లింగాల సంధ్య ఆధ్వర్యంలో ప్రింటర్, ఇన్వర్టర్, జిరాక్స్ ఉపకరణాలు ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, వీఆర్వో షణ్ముఖరావు, అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీమా చెక్కుల అందజేత

కంచిలి గ్రామీణం: పెద్దశ్రీరాంపురానికి చెందిన పాడి రైతులు మార్పు జగ్గయ్య, మాదిన సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఒక్కో పాడి రైతుకు విశాఖ డైరీ రూ.30 వేల చెక్కులు మంజూరు చేసింది. వీటిని మంగళవారం ఎంపీటీసీ సభ్యురాలు మాదిన విమల ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ప్రదీప్, గురుమూర్తి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు

వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మానసిక ఉల్లాసానికి, శారీరక ఉత్తేజానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు, సర్పంచి గొరకల వసంతరావు అన్నారు. చిన్నమురహరిపురంలో మండలస్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం ప్రారంభించారు. మొదటి రోజు సీఎంపురం-'బి'పై దేవునల్తాడ, మర్లపాడుపై రెయ్యిపాడు, పాతటెక్కలిపై మర్లపాడు-'ఏ', దేవునల్తాడపై తాళభద్ర జట్లు గెలుపొందాయి.

దేవునల్తాడ-సీఎంపురం జట్ల మధ్య రసవత్తర పోటీ

## వాలీబాల్ పోటీ విజేత గుడ్డిభద్ర

బాలిగాంలోని ఆదిత్య కళాశాల ఆవరణలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. ఇందులో మందస మండలం గుడ్డిభద్ర జట్టు విజేతగా నిలిచింది. కంచిలి, పలాస జట్లు ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. జి.రమణబాబు, ధర్మ, వంశీ, ప్రవీణ్, హరికృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

## సెమీఫైనల్‌కు ఇచ్ఛాపురం

మకరాంపురంలో శ్రీవృక్ష, ఫిజిక్స్‌వాలా విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర టీ-20 క్రికెట్ పోటీల్లో ఇచ్ఛాపురం ఎఫ్‌సీసీ జట్టు సెమీఫైనల్‌కు చేరింది. మంగళవారం నరసన్నపేట, ఇచ్ఛాపురం ఎఫ్‌సీసీ జట్ల మధ్య మ్యాచ్ జరగగా.. నరసన్నపేట జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. ఇచ్ఛాపురం 19.2 ఓవర్లలో 163 పరుగులు చేయగా.. నరసన్నపేట జట్టు 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసి ఓటమి పాలైంది. విజేత జట్టుకు చెందిన ప్రశాంత్ గౌడకు కవిటి ఎంఈవో-2 రామకృష్ణ, శ్రీవృక్ష విద్యాసంస్థల అధినేత బీవీ రమణమూర్తి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందించారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

## డీఏ బకాయిల చెల్లింపు హర్షణీయం

ఉపఖజానాధికారికి కాలమానిని, దైనందిని అందిస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

ఇచ్ఛాపురం: సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు అన్నారు. ఇచ్ఛాపురం ఉప ఖజానా కార్యాలయంలో ఎస్టీవో రామారావును మంగళవారం కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. సీపీఎస్ ఉద్యోగుల ఖాతాల్లో డీఏ బకాయిలు జమ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌వీ అనంతాచార్యులు కోరారు. ఈ సందర్భంగా ఎస్టీవోకు సంఘ దైనందిని, కాలమానిని అందించి, సత్కరించారు.

## యుద్ధప్రాతిపదికన పైపులైన్ల పనులు

పలాస: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో శాంతినగర్‌కు పైపులైన్ల పనులు యుద్ధప్రాతిపదికన చేపడుతున్నారు. నీటిఎద్దడితో స్థానికులు ఇబ్బంది పడుతుండటంతో ఎమ్మెల్యే గౌతు శిరీష తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేయడంతో రూ.2.50 లక్షలతో పనులు చేపడుతున్నారు. గ్రామానికి వేసిన పైపులైన్లకు అనుసంధాన పనులు మంగళవారం రాత్రి చేపట్టడంతో ఇన్‌ఛార్జి కమిషనర్, డీఈఈ కనకరాజు పరిశీలించారు.

పనులు పరిశీలిస్తున్న డీఈఈ కనకరాజు

(c) eenadu

# టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

## వృద్ధులకు చేయూత

హిరమండలంలోని ప్రేమసాయి వృద్ధాశ్రమంలో ఉంటున్న వారికి శ్రీకాకుళానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులు ఐదు నెలలకు సరిపడా సామగ్రి మంగళవారం అందజేశారు. కోఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ.. ఐదేళ్ల నుంచి ఏటా సంక్రాంతికి సరకులు అందజేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ సాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జనార్దన్‌రావు, గోవిందరాజులు, గోవిందరావు, కృపానంద్, విజయలక్ష్మీ, ఆండాలమ్మ, కృష్ణ, అమృత పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, హిరమండలం

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

చిన్నబాబు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, బాధిత కుటుంబ సభ్యులు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: పార్టీలతో సంబంధం లేకుండా రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిమ్మాడ, హరిశ్చంద్రపురంలో రూ.4 కోట్ల విలువైన పనులు ప్రారంభించారు. మరికొన్నింటికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ గ్రామాలు చూస్తే తెదేపా చేసిన అభివృద్ధే కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని చెప్పారు. ఓట్ల కోసం ఏరోజూ ఆలోచించలేదని తెలిపారు. ఎన్నికల సమయంలో వేరే పార్టీకి ఓట్లు వేయడం పాలిచ్చిన ఆవును వదిలేయడం లాంటిదన్నారు. వైకాపా హయాంలో రూ.12 లక్షల కోట్లు అప్పు తెచ్చి గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని చేయలేదని మంత్రి గుర్తుచేశారు. కార్యక్రమంలో జనసేన టెక్కలి ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్, తెదేపా నేతలు కింజరాపు ప్రసాదరావు, బోయిన రమేష్, విజయలక్ష్మి, పూజారి శైలజ, ఉప్పాడ జయరాం, మక్క లక్ష్మణ, ఆనంద్, ఆర్డీవో కృష్ణమూర్తి పాల్గొన్నారు.

**చిన్నబాబు కుటుంబానికి పరామర్శ:** కొత్తపేటకు చెందిన ధర్మాన చిన్నబాబు మృతి బాధాకరమని రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఇటీవల ఆయన మృతి చెందిన నేపథ్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుమారులు ధర్మాన నాగరాజు, శ్రీనివాసరావుతో మాట్లాడారు. అనంతరం చిన్నబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## యాజమాన్య చర్యలే కీలకం

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో పెసర, మినుము వంటి అపరాల సాగులో యాజమాన్య చర్యలే కీలకమని మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు పేర్కొన్నారు. సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురంలో మంగళవారం ఆయన ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. అభ్యుదయ రైతు తంగి రమణమూర్తి పాల్గొన్నారు.

## హామీలు కల్ల.. అభివృద్ధి కల..!

న్యూస్‌టుడే, టెక్కలి





200 ఎకరాలకు పైగా విస్తీర్ణం. దాదాపు 8 వేల ఎకరాల ఆయకట్టు. వంశధార ఎడమ ప్రధాన కాలువ పరిధిలో ఉన్న ఏకైక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మదనగోపాలసాగరం పరిస్థితి దయనీయంగా మారింది. ఏళ్లుగా అభివృద్ధి ప్రణాళికలు, ప్రతిపాదనలే తప్ప పైసా విదల్చలేదు. పనులు చేపట్టలేదు. గతేడాది రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు జలాశయాన్ని సందర్శించారు. అభివృద్ధి చేయడంతో పాటు పర్యాటకంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. పర్యటన జరిగి ఆరునెలలు దాటింది. ఇప్పటివరకు అడుగు ముందుకు పడలేదు.

### పర్యాటకంగానూ ప్రాధాన్యం

టెక్కలి పట్టణానికి సమీపంలో చుట్టూ కొండల నడుమ ఉన్న ఈ చెరువు జాతీయ రహదారిని ఆనుకుని ఉంది. దీంతో పర్యాటకంగా అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు పలుపురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలన చేశారు. అయితే ఆ దిశగా కార్యరూపం దాల్చడంలో ముందడుగు పడటం లేదు. అభివృద్ధి చేస్తే జిల్లాకు తలమానికంగా నిలుస్తుందని పర్యాటక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

### తగ్గిన నీటి నిల్వ సామర్థ్యం

టెక్కలి, నందిగాం మండలాల్లోని గొలుసుకట్టు కాలువలు, చెరువులకు మదనగోపాలసాగరమే ఆధారం. ఇక్కడి నుంచి మోదుగువలసలోని కోటచెరువు, బన్నువాడలోని పమిడిగాయ, వేములవాడ సమీపంలోని దాలిచెరువులను కలుపుతూ జీవగడ్డ ప్రవహిస్తోంది. అనంతరం తలగాంలోని ఊరచెరువు, కృష్ణసాగరం, చిన్నరోకళ్లపల్లి వద్ద పెద్దచెరువుకు నీరు చేరుతుంది. అక్కడి నుంచి రెండు గెడ్డలు పెద్దరోకళ్లపల్లి వద్ద భద్రాక్షి కాసారానికి చేరుతాయి. తరువాత సీతానగరం మీదుగా సముద్రంలోకి నీరు వెళ్తుంది. మదనగోపాలసాగరం చప్టా నుంచి వచ్చే గెడ్డ కొండభీంపురం, శాసనాం, నర్సిపురం, దేవళభద్ర, జల్లపల్లి, దిమిలాడ చెరువులను కలుపుతూ సందెమ్మగెడ్డకు వెళ్తుంది. ఇలా గొలుసుకట్టు చెరువులకు నీరందించే మదనగోపాలసాగరం ప్రస్తుతం పనికిరాని మొక్కలతో నిండిపోయింది. నీటి నిల్వ సామర్థ్యం పూర్తిగా తగ్గిపోయింది. 2018లో నిధులు మంజూరైనా పనులు జరగలేదు.

### ప్రతిపాదనలు పంపించాం...

జలవనరుల శాఖ మంత్రి పర్యటన సందర్భంగా కోరిన అంశాలను నిర్దేశిస్తూ అంచనాలు తయారుచేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. వేసవిలో పనులు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నాం. – శేఖరరావు, ఈఈ, బీఆర్‌ఆర్ వంశధార శాఖ

## నిత్యావసర సరకుల అందజేత

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం గోవిందపురం, వడ్డివాడ, నరసాపురం గ్రామాల్లో పలు నిరుపేద కుటుంబాలకు మనబడి అసోసియేషన్ సభ్యుడు ముద్దాడ కృష్ణరావు రూ.10 వేలు విలువైన నిత్యావసర సరకుల కిట్లను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సూరిబాబు, గేదెల శివారెడ్డి, అప్పన్న పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలం కొత్తఅగ్రహారం సమీపంలో వంశధార ప్రధాన ఎడమ కాలువపై 1989లో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. దీంతో ప్రయాణికులు భయంభయంగా రాకపోకలు చేస్తున్నారు. కొత్త వారధి నిర్మించాలి. – **బర్ల కృష్ణమ్మ, కొత్తఅగ్రహారం** ★ ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే పనులు చేపడతాం. – **శేఖరరావు, ఈఈ, వంశధార ప్రాజెక్టు, టెక్కలి** – న్యూస్‌టుడే, నందిగాం

## అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

సారవకోట, న్యూస్‌టుడే: మండలంలోని కోదడ్డపనస గ్రామ సమీప కొండపై కొలువైన అయ్యప్పస్వామి సన్నిధిలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. విళక్కు ఉత్సవాల్లో భాగంగా అభిషేకాలు, తులసీ దళార్చనలు, హోమాది కార్యక్రమాలు చేపట్టారు. స్వామి వారిని పూలమాలలతో అలంకరించారు. పరిసర గ్రామాల భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## భవనం.. నిరుపయోగం..!

పాతపట్నం మేజర్ పంచాయతీ నడిబొడ్డున ఉన్న ఆరోగ్య ఉపకేంద్ర భవనం నిరుపయోగంగా మారింది. పదేళ్లుగా పట్టించుకునే వారే లేకుండా పోవడంతో శిథిలావస్థకు చేరింది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేయాలని లేకుంటే, నేలమట్టం చేసి స్థానిక అవసరాలకు అనుగుణంగా కొత్త నిర్మాణాలను కోరుతున్నారు. ఉన్నతాధికారులకు తెలియజేస్తామని పంచాయతీ కార్యదర్శి వి.రామచంద్రరావు అన్నారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

## రహదారి.. అధ్వానంగా మారి

నరసన్నపేట మండలం జగన్నాథపురంలో సిమెంట్ రహదారి కుంగిపోవడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. ఏమాత్రం అదుపుతప్పినా పొలాల్లోకి వాహనాలు దూసుకెళ్లే ప్రమాదముందని చెబుతున్నారు. మార్గం మరింత అధ్వానంగా మారక ముందే అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి గీతాంజలి వద్ద ప్రస్తావించగా.. నిధులు మంజూరైతే అభివృద్ధి చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

## లక్ష్యం..కను'మరుగు'..!

బహిరంగ మలవిసర్జన నివారణే లక్ష్యంగా కోటబొమ్మాళి మండలం జర్జంగిలో సామూహిక మరుగుదొడ్లు నిర్మించారు. 2017లో అప్పటి తహసీల్దారు వంశధార ప్రధాన కాలువ సమీపంలో స్థలం మంజూరు చేయడంతో రూ.2.50 లక్షల వ్యయంతో పనులు చేపట్టారు. అనంతరం వినియోగంలోకి తీసుకురాలేదు. దీంతో నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను పరిష్కరిస్తామని ప్రత్యేకాధికారి గణ్మ్య స్పష్టం చేశారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

## చివరికి గొట్టమే మిగిలింది

పోలాకి మండలం యాట్లబసివలస అంగన్వాడీ కేంద్రం సమీపంలో రోడ్డు పక్కన కొండీ బోరు తీశారు. మోటారు అమర్చకుండా గొట్టాలు వేసి వదిలేశారు. దీన్ని గ్రామస్థుల కోసం తవ్వించారు.. అంగన్వాడీ లబ్ధిదారుల గురించి అనేది స్పష్టత లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ శ్రీనివాసరావును వివరణ కోరగా.. సిబ్బందితో మాట్లాడతామని చెప్పారు. – న్యూస్‌టుడే, పోలాకి

## ఒరిగిన విద్యుత్తు స్తంభం

నందిగాం మండలం నర్సిపురం కూడలి నుంచి లభిదా సుపురం, దిమిలాడ గ్రామాలకు వెళ్లే బీటీ రహదారి పక్కన దిమిలాడ సమీపంలో పంట పొలాల పక్కన విద్యుత్తు స్తంభం ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉంది. దీంతో ఈదురుగాలులకు కూలిపోయే అవకాశం ముందని రైతులు, వాహనదారులు వాపోతున్నారు. విద్యుత్తు శాఖ సిబ్బంది వెంటనే స్తంభాన్ని సరిచేయాలని డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటామని ఆ శాఖ జేఈ నేతాజీ పేర్కొన్నారు – న్యూస్‌టుడే, నందిగాం

టెక్కలి పాతజాతీయ రహదారిపై స్తంభించిన ట్రాఫిక్

కుమ్మరిగుంటలో ముగ్గులు వేస్తున్న యువతులు

## పల్లె గూటికి పండగొచ్చింది

పండగ శోభతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. సంక్రాంతికి వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా స్వగ్రామాలకు చేరుకోవడంతో టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. మంగళవారం ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ స్తంభించింది. బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలతో రద్దీ నెలకొంది. టెక్కలి పరిధి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విజేతలు దువ్వాడ శ్రీనివాస్, మాధురి చేతులమీదుగా రూ.20 వేల విలువైన నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ చీరలు పంపిణీ చేశారు. చల్లవానిపేటలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ సంక్రాంతి వేడుకలు జరిగాయి. కొత్తూరు మండలంలోని కొమ్ముళ్లలో, నరసన్నపేట మండలం బడ్డవానిపేటలో భోగి పండగకు ముందు రోజే నిర్వహించారు. – న్యూస్‌టుడే బృందం

చల్లవానిపేటలో హరిదాసు అక్షయపాత్రలో బియ్యం వేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి, చిత్రంలో కూటమి నాయకులు

బడ్డవానిపేటలో ముందుగానే భోగి సందడి

## బోరు.. బేజారు..!

నందిగాం మండలం కవుతెంబూరు పంచాయతీ లట్టిగాం గ్రామం అంగన్‌వాడీ కేంద్రం ఎదురుగా ఉన్న బోరు మరమ్మతులకు గురై సుమారు మూడేళ్లు అవుతోంది. ఇంతవరకు బాగుచేయక పోవడంతో తాగునీటికి ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందితో మాట్లాడతామని పంచాయతీ కార్యదర్శి వర్ధన్ పేర్కొన్నారు – న్యూస్‌టుడే, నందిగాం

## క్రీడలతో మానసికోల్లాసం

కొత్తూరు, నరసన్నపేట, న్యూస్‌టుడే: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని ఆమదాలవలస, పాతపట్నం, పర్లాకిమిడి (ఒడిశా) ఎమ్మెల్యేలు కూన రవికుమార్, మామిడి గోవిందరావు, రూపేష్ కుమార్ పాణిగ్రాహి అన్నారు. కొత్తూరు మండలంలోని ఒండ్రుజోలలో సామాజికవేత్త బామిడి రాజు తన తల్లి సుశీల జ్ఞాపకార్థం నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నీ మంగళవారంతో ముగిసింది. తుదిపోరులో మెట్టూరు జట్టుపై సింధువాడ విజయం సాధించింది. ద్వితీయ స్థానంలో బామిని జట్టు నిలిచింది. కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యదర్శి ఎ.అరుణ్‌కుమార్, మండలాధ్యక్షుడు మాదపాదపు, ఉప ఎంపీపీ ఎల్.తలసీవరప్రసాద్, ఆడపడుచు పాల్గొన్నారు. ● నరసన్నపేట మండలం తామరాపల్లిలో జరిగిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో సంతబొమ్మాళి మండలం సున్నాపల్లి జట్టు విజయం సాధించింది. శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలు రెండో స్థానంలో నిలిచింది. విజేతలకు గొద్దు జగన్నాథరావు, ముప్ప గణేష్, బైరి తవిటయ్య, కేల గణేష్, కేల రాము, లావేటి వరదరాజులు, చింత మోహన్ బహుమతులు అందజేశారు. నిర్వాహకులు తోట శివ, ధర్మాన తవిటయ్య, అనిల్ పాల్గొన్నారు.

ఒండ్రుజోలలో విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న ఎమ్మెల్యేలు కూన రవికుమార్, మామిడి గోవిందరావు, రూపేష్‌కుమార్ పాణిగ్రాహి

నరసన్నపేట: గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

## బీమాతో ధీమా

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న బ్యాంకు అధికారులు, సిబ్బంది

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: బీమా చేసే కుటుంబాలకు ధీమాగా ఉంటుందని ఎల్ఎన్‌పేట ఏపీజీబీ మేనేజర్ వెంకటనారాయణ అన్నారు. మండలంలోని రావిచెంద్రి గ్రామానికి చెందిన చింతా రామినాయుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈయన ఎల్ఎన్‌పేట ఏపీజీబీలో బీమా చేశారు. దీంతో రూ.20 లక్షలు మంజూరయ్యాయి. మంగళవారం సంబంధిత చెక్కును బ్యాంకు అధికారులు అందించారు. మేనేజర్‌తో పాటు క్షేత్ర అధికారి ఏడుకొండలు, సీఎస్‌పీ పునీత్ పాల్గొన్నారు.

## నేడు భోగి, సంక్రాంతి సంబరాలు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి ప్రధాన రహదారిలో బుధవారం భోగి, సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు స్థానిక తెదేపా కార్యాలయ వర్గాలు తెలిపాయి. రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉదయం 7 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని నేతలు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరాయి.

## రూ.5 లక్షలతో నిర్మాణాలు

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పూర్వీకుల జ్ఞాపకార్థం సుమారు రూ.5 లక్షల వ్యయంతో ప్రయాణికుల విశ్రాంత భవనం, కళావేదిక నిర్మించి సర్పంచి బగ్గు రమణమ్మ, సంతోష్ ఉదారత చాటుకున్నారని పోలాకి జడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య పేర్కొన్నారు. ముద్దాడపేటలో విశ్రాంత భవనం, కొబగాంలో కళావేదికను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీ ఆరంగి మురళీధర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### యువత శ్రమదానం

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: భోగి, మకర సంక్రాంతిని పురస్కరించుకుని కుద్దాం యువత శ్రమదానం చేపట్టారు. మంగళవారం రహదారిపై మట్టితో పాటు ఇరువైపులా పనికిరాని మొక్కలు తొలగించారు. కార్తిక్, రాము, శివ, ప్రవీణ్ ఉన్నారు.

## 750 మందికి దుస్తుల పంపిణీ

ఎల్ఎన్ పేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో నివాసముంటున్న ప్రముఖ అర్చకుడు దుర్గాప్రసాద్‌శర్మ పలు గ్రామాల్లో ఉన్న నిర్వాసితులకు, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. పాడలి, దుగ్గపురం, తులగాం, హిరమండలం వృద్ధాశ్రమం, కోవిలాం గ్రామాలకు చెందిన సుమారు 750 మందికి దుస్తులు పంపిణీ చేశారు. ఏటా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**జాతరకు ఏర్పాట్లు:** రణస్థలం, న్యూస్‌టుడే: కమ్మసిగడాం మహాలక్ష్మీతల్లి జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. మంగళవారం ఆలయం వద్ద జాతర గోడప్రతులను ఆవిష్కరించారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే జాతరకు ఈనెల 25న ఉదయం 10:30 గంటలకు శుభరాట వేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ఉత్తరాంధ్ర జానపద కళా పండగ..:** వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి సంబరాల్లో భాగంగా నగరంపల్లిలో గిడుగు రామ్మూర్తి జానపద కళాపీఠం, ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి ఉత్తరాంధ్ర జానపద కళా పండగ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని నిర్వాహకులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నిర్మాణం పూర్తి.. సేవలకెప్పుడు ప్రాప్తి

జలుమూరు మండలం యలమంచిలి గ్రామంలోని రైతుసేవా కేంద్రం అలంకారప్రాయంగా మారింది. వైకాపా హయాంలో రూ.లక్షలు వెచ్చించి నిర్మాణం పూర్తిచేసి 2024లో ప్రారంభించారు. రెండేళ్లు అవుతున్నా ఇప్పటికీ వినియోగానికి దూరంగానే ఉంది. దీంతో సేవలందక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. సమస్యను వ్యవసాయాధికారి కె.రవికుమార్ వద్ద ప్రస్తావించగా.. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. – న్యూస్‌టుడే, జలుమూరు

## మూగజీవుల వేదన.. పాడిరైతు యాతన

పశువైద్య సిబ్బంది కొరతతో ఇక్కట్లు

– న్యూస్‌టుడే, మెళియాపుట్టి

తెరచుకోని హీరాపురం గ్రామీణ పశువైద్యశాల

పాడి ప్రగతి, శ్వేత విప్లవం అంటూ ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్న పాలకులు హామీల అమలులో మాత్రం చేతులెత్తేస్తున్నారు. సుమారు ఏడేళ్లుగా సిబ్బంది కొరతతో పశువైద్యం.. కడు దైన్యంగా మారింది. నోరులేని జీవులు కదా.. రోగమొచ్చినా చెప్పలేవనే అలుసుతో అధికారులు సైతం పట్టించుకోవడం లేదు. ఆంధ్రా- ఒడిశా సరిహద్దు మెళియాపుట్టి మండలంలో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మృతి చెందిన పాడి పశువులకు పరిహారం సైతం అందని దుస్థితి నెలకొంది.

### ఇదీ పరిస్థితి..

★ మెళియాపుట్టిలో 45 రోజుల కిందట రాయవలస గణేష్‌కు చెందిన పాడి ఆవు ప్రసవించిన మూడు రోజులకే మృతి చెందింది. సుమారు 60 వేలు విలువైన గోవు మృత్యువాత పడటంతో బాధిత రైతు లబోదిబోమన్నారు. ★ మెళియాపుట్టిలోనే ఉల్లాస వైకుంఠరెడ్డికి చెందిన ఆవు ఇటీవల దూడను ప్రసవించింది. 3 రోజులకే అనారోగ్యానికి గురై దూడ చనిపోయింది. ★ రాజవీధిలో రెండు వారాల క్రితం ఓ పాడి రైతుకు చెందిన ఆవు గర్భంలోనే దూడ మృతి చెందింది.

### ఉన్నా ఉపయోగం సున్నా

✦ మెళియాపుట్టి మండల పరిధిలో మెళియాపుట్టి, గొప్పిలి, పెద్దలక్ష్మీపురం గ్రామాల్లో పశు వైద్యశాలలు, హీరాపురం, డబారు ప్రాంతాల్లో గ్రామీణ పశువైద్యశాలలతో పాటు 21 సచివాలయాలున్నాయి. ✦ మెళియాపుట్టి పశువైద్యశాలలో పశువైద్యుడు, పశువైద్య సహాయకుడు, కార్యాలయ సహాయకుడు సేవలందించాల్సి ఉండగా ఒక్కరూ లేరు. ఇక్కడ ఇన్‌ఛార్జి వైద్యుడే దిక్కు. గొప్పిలిలో నిబంధనల ప్రకారం పశువైద్యుడు, పశువైద్య సహాయకుడు, కార్యాలయ సహాయకుడు ఉండాలి. కానీ కేవలం కార్యాలయ సహాయకుడు మాత్రమే ఉన్నారు. ✦ హీరాపురంలో జూనియర్ వెటర్నరీ అధికారి, కార్యాలయ సహాయకుడు ఉండాలి. కానీ జూనియర్ వెటర్నరీ అధికారి ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. డబారు గ్రామీణ పశువైద్యశాలలో వీఎల్‌వో, ఓఎస్‌లు పనిచేయాల్సి ఉండగా.. ఒక వీఎల్‌వో మాత్రమే ఉన్నారు. మండలంలో 21 సచివాలయాల పరిధిలో 9 మంది పశువైద్య సిబ్బంది మాత్రమే ఉన్నారు. పర్యవేక్షణ లేక గతేడాది అక్టోబర్‌లో హీరాపురం గ్రామీణ పశువైద్యశాల ఆవరణలో విలువైన టేకు చెట్లు అనుమతులు లేకుండా తరలించినా నేటికి చర్యలు కానరావడం లేదు.

### ఉన్నతాధికారుల దృష్టికి తీసు

**కెల్లాం:** జిల్లాలో పశువైద్యుల ఖాళీలు భర్తీ చేయక పోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఉన్న సిబ్బందితోనే పశువైద్యశాలలను నిర్వహిస్తున్నాం. – **ఎం.రాజగోపాలరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ సంచాలకుడు**

## సందడిగా క్విజ్ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

సారవకోట, న్యూస్‌టుడే: వెంకటాపురం పంచాయతీ శివరాంపురంలో 'టీం స్పిరిట్ యూత్' సభ్యులు మంగళవారం పదోతరగతి విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. సారవకోట, జలుమూరు మండలాలకు సంబంధించి 11 బృందాలు పాల్గొన్నాయి. జలుమూరు మండలం చల్లవానిపేట విజ్ఞానదుర్గ పాఠశాల జట్టు ప్రథమ, పెద్దదూగాం గ్రామానికి చెందిన రెండు జట్లు ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నాయి. పోటీతత్వాన్ని అలవరచుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. అనంతరం బహుమతులు అందించారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: భోగి, సంక్రాంతి పండగ నేపథ్యంలో గ్రామాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ముసిడిగట్టు, ఉర్లాం, బడ్డవానిపేట, చింతువానిపేట, కుమ్మరిపేట గ్రామాల్లో మంగళవారం కాలువలను శుభ్రం చేయడంతో పాటు రహదారులకు ఇరువైపులా పనికిరాని మొక్కలు తొలగించారు.


## PUBLIC NOTICE

Public are hereby informed that my client **Allu Bhagavan,** S/o **Ramulu** approached **TRUHOME FINANCE LIMITED** for HL-Resale loan for that the intending seller **Smt. Busireddi Neeraja,** W/o **Lanka Kali** executed an Un-Registered Sale Agreement, dt. 24-10-2025 in favour of Allu Bhagavan, S/o Ramulu , the schedule property came from Registered Settlement Deed No. 1907/2019, Dt. 21-12-2019 to Smt. Busireddi Neeraja, W/o Lanka Kali for that the schedule property the link document is Registered Settlement Deed No. 1331/2012, Dt. 21-07-2012, unfortunately in the travelling Smt. Busireddi Neeraja, W/o Lanka Kali lost the Original link document Registered Settlement Deed No. 1331/2012, Dt. 21-07-2012, and the same is not deposited elsewhere. Hence if anybody has found the document shall come forward within 8 days from this date.

**SCHEDULE**

The Slabbed House is Covered in Sy.No. 328-1 is situated at Srikakulam District, Hiramandalam Sub-Divison, Kotturu Mandalam, Parapuram Grama Panchayathi, Parapuram Village, Southern Side of Sali Street of vacant Site measuring **East-West:** 23 feet or 9 inches or 7.24 mtrs, **North-South:** 64 feet or 19.52 mtrs length, Width to an extent of 168.88 Sq.yards or 141.86 Sq.mtrs in which Constructed slabbed House measuring **East-West:** 23 feet or 9 inches or 7.24 mtrs, **North-South:** 33 feet or 10.065 mtrs length, width to an extent of 783.75 Sq.feets or 73.149 Sq.mtrs in which Constructed Tatched House Back Side Part with Door No. 6-32, measuring **East-West:** 7 feet or 2.135 mtrs, **North-South:** 9 feet or 2.745 mtrs, length, width to an extent of 63 Sq.feets or 5.88 Sq.mtrs in which Bathroom and Latrine measuring 46 feet included with Compound wall

**Bounded By: North:** C.C Road; **South:** Sali Veedhi Panchayathi C.C Road; **East:** Vacant site of others **West:** Joint Wall between this property and ACC and RCC house of others.

**GORLE SOWJANYA LAXMI**
Advocate, Srikakulam, 9160764533

శ్రీకాకుళం
●శ్రీకాకుళం ●ఆమదాలవలస ●ఎచ్చెర్ల

## యువతను క్రీడల వైపు మళ్లించాలి

బ్యాటింగ్ చేస్తున్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

రణస్థలం, న్యూస్‌టుడే: యువతను క్రీడల వైపు మళ్లించాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. సంక్రాంతి సందర్భంగా రణస్థలం ఉన్నత పాఠశాల మైదానంలో తాను చదువుకున్న రోజుల్లో క్రికెట్ ఆడిన స్నేహితులతో కలిసి మంగళవారం క్రికెట్ ఆడారు. పిల్లలు గతంలో చదువు, లేకుంటే ఆటల్లో ఉండేవారని, నేడు ఆ పరిస్థితి కొరవడిందని ఎంపీ అన్నారు. పిల్లలు, యువతను మైదానం వైపు ఆకర్షింపజేయాలన్నారు. సహచర స్నేహితులను శాలువాతో సన్మానించారు. ఓపెన్ జిమ్, నడక ట్రాక్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

## రథసప్తమికి జెమ్స్, కిమ్స్ రూ.2 లక్షల విరాళం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు చెక్కు అందిస్తున్న ఆసుపత్రుల ప్రతినిధులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రాష్ట్ర పండగగా నిర్వహిస్తున్న అరసవల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలకు దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విరాళాలు అందించడం అభినందనీయమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జెమ్స్, కిమ్స్ యాజమాన్యాలు రూ.2 లక్షల విరాళాన్ని కలెక్టర్‌కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాతలు ఇచ్చిన విరాళాలను భక్తులకు అవసరమైన వసతుల కల్పనకు వినియోగించనున్నామన్నారు. కిమ్స్ డైరెక్టర్ గూడేన సోమేశ్వరరావు అభినందించారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ కల్యాణ బాబు, జెమ్స్, కిమ్స్ ఆసుపత్రుల ప్రతినిధులు డా. డి.ప్రవీణ్, డా. హేమంత్, డా.రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల ధరలు

శ్రీకాకుళం రైతుబజారులో కూరగాయల నిన్నటి ధరలు(కిలో రూపాయల్లో) ● టమాటాలు 32 ● వంకాయలు 40 ● బెండ 54 ● పచ్చిమిర్చి 70 ● కాకర 46 ● బీర 54 ● క్యాలీఫ్లవర్ 25/30 ● క్యాబేజీ బుట్ట 20 ● క్యారెట్ 46 ● దొండ 40 ● బంగాళదుంపలు 20/22 ● ఉల్లిపాయలు 20/25 ● గోరుచిక్కుడు 60 ● ఆనప 20 ● అరటికాయ(జత) 16 ● గోల్కొండ చిక్కుడు 30 ● అల్లం 90 ● వెల్లుల్లి 140 ● బీట్‌రూట్ 30 ● క్యాప్సికమ్ 70 ● కీరదోస 40 ● కర్రపెండలం 30 ● ముల్లంగి 20

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

## తెరపై ఈనాడు

★ ఎస్‌వీసీ(రామలక్ష్మణ), కీర్తన, సన్‌మ్యాక్స్: మన శంకరవరప్రసాద్ గారు ★ కిన్నెర: భర్తమహాశయులకు విజ్ఞప్తి ★ మారుతి, సూర్యమహల్: అనగనగా ఒక రాజు ★ సరస్వతి, కీర్తన: రాజా సాబ్

– న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం

## పరిసరాలు శుభ్రం..

స్పందనకు వందనం

బూర్జ, న్యూస్‌టుడే: పీఎల్‌దేవిపేటకు వెళ్లే రహదారికి ఆనుకుని ఉన్న శ్రీరామమందిరానికి సమీపంలో చెత్త వేస్తున్నారు. ఈ నేపథ్యంలో దుర్వాసన, దోమలు అధికంగా ఉండటంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులపై మంగళవారం 'వ్యర్థాలతో కష్టాలు..' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

## ఓ వైపు మట్టిదారులు.. మరో వైపు ఆక్రమణలు

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

సమస్యల వలయంలో ఫ్రెండ్స్ కాలనీ

చోద్యం చూస్తున్న అధికారులు

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేసే నగరపాలక సంస్థ కాలనీలో కనీస సౌకర్యాల కల్పనలో విఫలమవుతోందని పలువురు విమర్శిస్తున్నారు. ఈ కాలనీలోని పలు వీధుల్లో సీసీ రహదారులు లేక మట్టి దారులే దిక్కవుతున్నాయి. వర్షాకాలంలో బురదలోనే రాకపోకలు చేయాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. సీసీ కాలువలు లేక వాడుక నీరు ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో చేరి దోమలు, దుర్వాసన వ్యాపిస్తోందని, అధికారులకు ఇవేవీ పట్టడం లేదని మండిపడుతున్నారు.

ఖాళీ స్థలాల మధ్య నిల్వ ఉన్న మురుగు నీరు

### చర్యలు తీసుకుంటాం

కాలనీలో ప్రాధాన్య క్రమంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. నిధుల లభ్యత మేరకు అవసరమైన చోట సీసీ రహదారులు, కాలువల నిర్మాణానికి పనులు చేపడతాం.

- కమలాకరరావు, ఇన్‌ఛార్జి కమిషనర్, శ్రీకాకుళం నగరపాలక సంస్థ

### ఇదీ పరిస్థితి..

◆ ఈ కాలనీలో ఇళ్ల బోర్ల నుంచి వచ్చే నీరు తాగడానికి శుభ్రంగా లేకపోవడంతో కాలనీ వాసులు తమ అవసరాల కోసం ఆర్వో ప్లాంట్లపై ఆధారపడాల్సి వస్తోంది. ◆ నివాసాలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున అనధికార నిర్మాణాలు జరుగుతున్నాయని, రహదారుల పక్కన ఖాళీ స్థలాలను ఆక్రమించి కొందరు షెడ్లు ఏర్పాటు చేస్తుండటంతో రహదారులు ఇరుకుగా మారి వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. ◆ వీధి దీపాల నిర్వహణ అంతంతమాత్రంగా ఉంది. పలు చోట్ల వీధి దీపాలు పనిచేయడం లేదు. కొత్తగా ఏర్పడుతున్న వీధుల్లో పూర్తి స్థాయిలో విద్యుద్దీపాలు లేక ప్రజలు రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. దీంతో పాటు కుక్కలు, పందుల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నా వాటి నివారణకు చర్యలు తీసుకోవడం లేదు.

## మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

? : పద్దిరాం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. - శ్రీను, స్థానికుడు ● : పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - జాన్సన్, పుర ఏఈ, ఆమదాలవలస

? : బీఆర్ నగర్‌లో అమరావతి పార్కులో ముళ్ల పొదలతో అవస్థలు పడుతున్నాం. - రవి, స్థానికుడు ● : పొదలు తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - టి.రవి, పుర కమిషనర్, ఆమదాలవలస

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

? : ఆమదాలవలస మండలం పెద్దజొన్నవలస, చిన్నజొన్నవలస గ్రామాల్లోని కాలువల్లో పూడికలు తీయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. జొన్నవలస గ్రామస్థులు ● : గ్రామాల్లో చెత్తను తొలగించే విధంగా చర్యలు చేపడతాం. - గోపాలరావు, ఈవో పీఆర్డీ, ఆమదాలవలస

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

## కిక్కిరిసిన వారపుసంత

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని కొల్లివలసలో ప్రతి మంగళవారం వారపు సంత నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా జిల్లాతోపాటు పక్క జిల్లాల నుంచి వర్తకులు, కొనుగోలుదారులు వేల సంఖ్యలో అర్ధరాత్రి నుంచే చేరుకున్నారు. దీంతో ప్రధాన రహదారి కొల్లివలస కూడలిలో వాహనాల రాకపోకలు స్తంభించే పరిస్థితి నెలకొంది. ఈ ఒక్క రోజులోనే సుమారు రూ. అర కోటి వ్యాపారం జరిగి ఉంటుందని వర్తకులు అంచనా వేశారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

జి.సిగడాంలో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

జి.సిగడాం, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. జి.సిగడాంలో పంచాయతీ అధికారులు పండగ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీడీవో రామకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తలసీమియా బాధితులకు అండగా ఉంటాం

రక్తదానం చేస్తున్న దంపతులకు అభినందిస్తున్న రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ జగన్మోహనరావు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: తలసీమియా బాధితులకు అండగా నిలిచి రక్తదానం చేయడం అభినందనీయమని రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. శ్రీకాకుళం నగరానికి చెందిన పట్నాల రాహుల్, సునీల్‌కాంతి దంపతులు తలసీమియా బాధిత పిల్లల కోసం రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో మంగళవారం రక్తదానం చేశారు. ప్రతి మంగళవారంతోపాటు అవసరమైన రోజుల్లో ఉచితంగా రక్త మార్పిడి జరుగుతుందని, దాతలు మానవత్వంతో ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఏవో నర్సింగరావు, మేనేజర్ సత్యనారాయణ, పి.సుజాత, జి.రమణ, ఎస్.ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పశువైద్య కేంద్రం

సరుబుజ్జిలి మండలంలోని షళంత్రి గ్రామంలో పశువైద్య కేంద్రం శిథిలావస్థకు చేరింది. శ్లాబ్, గోడలకు బీటలు రావడంతో వర్షాకాలంలో సిబ్బంది విధులు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. మందులు తడిచిపోయి వినియోగించడానికి వీలు లేకుండా పోతోందని, సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. సమస్యను సరుబుజ్జిలి ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ డాక్టర్ ఆనందరావు వద్ద ప్రస్తావించగా ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. –న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

## తీరం.. అధ్వానం

శ్రీకాకుళం గ్రామీణ మండల సముద్రతీర ప్రాంతం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. అలల ద్వారా తీరానికి కొట్టుకొచ్చే వ్యర్థాలు, సందర్శకులు నిర్లక్ష్యంగా పడేస్తున్న ప్లాస్టిక్ వస్తువులు, ఇసుక తిన్నెలపై ఎక్కడికక్కడే గాజు, ప్లాస్టిక్ సీసాలు, పాలిథిన్ కవర్లు పేరుకుపోయాయి. దీంతో సమస్యను పరిష్కరించాలని తీర ప్రాంత గ్రామస్థులు కోరుతున్నారు. దీన్ని శ్రీకాకుళం తహసీల్దారు శిర్ల గణపతి వద్ద ప్రస్తావించగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామన్నారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

## నిర్మించేదెప్పుడు... దాహం తీరేదెప్పుడు.?

పొందూరు మండలం రెడ్డిపేట గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా చేపట్టిన తాగునీటి పథకం నిర్మాణ పనులు సగంలో నిలిచిపోయాయి. రెండేళ్లు కావస్తున్నా తిరిగి పునరుద్ధరించకపోవడంతో తాగునీటికి అవస్థలు తప్పడం లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి ట్యాంకు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని విన్నవిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

## మురుగుతో ఇబ్బందులు..

ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు చింతాడ ఎస్సీ వీధులో కాలువలు మురుగుతో అధ్వానంగా మారాయి. దీంతో దుర్వాసన, దోమలు బెడద ఎక్కువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వ్యాధుల బారిన పడుతున్నామని వాపోతున్నారు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ టి.రవి వద్ద ప్రస్తావించగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

## పునాదుల స్థాయిలోనే నిలిచింది..

సరుబుజ్జిలి మండలంలోని పాలవలస ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం పునాదుల స్థాయిలోనే నిలిపివేశారు. సొంత గూడు లేక విధులు నిర్వహించడానికి, సరకులు భద్రపరచడానికి బడి భవనమే వినియోగించాల్సి వస్తోందని కార్యకర్తలు వాపోతున్నారు. అధికారులు స్పందించి కేంద్రం పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు. సమస్యను బూర్జ ఐసీడీఎస్ ప్రాజెక్టు పీవో గీత వద్ద ప్రస్తావించగా నిధులు మంజూరైన వెంటనే పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

## పేదలకు దుస్తుల పంపిణీ

వస్త్రాలు అందజేస్తున్న శిష్ట కరణ సంఘ అధ్యక్షుడు మూర్తి, సభ్యులు

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస తాలూకా శిష్టకరణ సంఘ అధ్యక్షుడు బి.వి.ఎస్.ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు మండలాల్లో పేదలకు మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంపీడీవో ఎం.రవీంద్రబాబు పాల్గొన్నారు.

## పానీయాల పరిశ్రమ స్థాపించొద్దు..!

శ్రీకాకుళంలో కలెక్టరు స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు

రణస్థలం, న్యూస్‌టుడే: పానీయాల పరిశ్రమ స్థాపించొద్దని నగరపాలెం గ్రామస్థులు సోమవారం కలెక్టరు స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను తన కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. చెరువులకు వెళ్లే నీటి వాగును ఆక్రమించేస్తున్నారని ఇందులో పేర్కొన్నారు. తమ గ్రామ పొలాల్లో ఏర్పాటు చేస్తే కాసారాలు కలుషితమవ్వడమే కాకుండా భూగర్భ జలాలు అడుగంటుతాయని కలెక్టరుకు విన్నవించుకున్నారు.

## అధ్వాన దారి..

పైడిభీమవరం సమీపంలో నారువ రహదారి నుంచి పరిశ్రమలకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. ఈ రహదారిలో అపర్ణ రసాయనిక, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, ఇతర పరిశ్రమల కార్యాలయాలు ఉన్నాయి. ఈ రహదారిలో చినుకు పడితే బురద, ఎండలో ధూళితో ఇబ్బందులు పడుతున్నామని రహదారి నిర్మించాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఏఈ అప్పన్న వద్ద ప్రస్తావించగా రహదారి నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. – న్యూస్‌టుడే, రణస్థలం

## దార్శనికుడు మెల్విన్ జోన్స్

మెల్విన్‌జోన్స్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హారికా ప్రసాద్, జగన్నాథం నాయుడు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి ఆధ్వర్యంలో కార్యాలయంలో మంగళవారం లయన్స్ అంతర్జాతీయ సంస్థల వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి జరిగింది. లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి వ్యవస్థాపకుడు కరణం హారికా ప్రసాద్.. మెల్విన్‌జోన్స్ చిత్రపటానికి నివాళులర్పించారు. 200 దేశాల్లో లయన్స్ సేవలు విస్తరించారని తెలిపారు. తమ క్లబ్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. లయన్స్‌క్లబ్ హర్షవల్లి పూర్వఅధ్యక్షుడు వావిలపల్లి జగన్నాథం నాయుడు మాట్లాడుతూ మెల్విన్‌జోన్స్ అందరికీ ఆదర్శప్రాయుడని తెలిపారు.

## దారిలో ఇలా.. వెళ్లేదెలా..?

గార మండలంలో శ్రీకూర్మం నుంచి పడపానపేట వెళ్లే దారిలో ప్రయాణించాలంటే వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు పంటను రహదారిపైనే వేసి కల్లాలుగా మార్చేస్తున్నారు. ఓ వైపు వరి కుప్పలు.. మరోవైపు వ్యవసాయ వ్యర్థాలతో వేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పీఆర్ ఏఈ మహంతి తెలపారు.

– న్యూస్‌టుడే, గార(శ్రీకూర్మం)

## చెత్త తొలగించరూ..

ఆమదాలవలస మండలం గోపీనగరం కొత్త రోడ్డు నాగావళి వంతెన వద్ద చెత్తను తెచ్చి డంపింగ్ చేస్తున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాలి వేస్తే హైవేపై వెళుతున్న ప్రయాణికులపై చెత్త ఎగిరి పడుతోందని దీంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని రాకపోకలు చేసేవారు ఆందోళన చెందితున్నారు. అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కోరుతున్నారు. వ్యర్థాలను తొలగిస్తామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, గోపీనగరం(ఆమదాలవలస గ్రామీణం)

## భక్తి కీర్తనలతో మేలుకొలుపు

పాలకండ్యాంలో భజనలు చేస్తున్న గ్రామస్థులు

జి.సిగడాం, న్యూస్‌టుడే: మండలంలో వివిధ గ్రామాల్లో ధనుర్మాసం సందర్భంగా మేలుకొలుపు కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున కోదండ రామ భజన బృందంతో పాలకండ్యాంలో భక్తి కీర్తనలు ఆలపించారు. ఈ సందర్భంగా సేకరించిన బియ్యం, నగదుతో చివరి రోజున అన్నసమారాధన చేపడతామన్నారు. మాజీ సర్పంచి పలిశెట్టి సూర్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జూదరుల అరెస్టు

శ్రీకాకుళం నేరవార్త విభాగం: నగరంలోని రాధాకృష్ణనగర్‌లో జూదం ఆడుతున్న అయిదుగురిని రెండో పట్టణ ఎస్సై ఎం.మధుసూదనరావు పట్టుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం తనిఖీలు నిర్వహిస్తుండగా బహిరంగ ప్రదేశంలో జూదమాడుతున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి రూ. 2,520 నగదు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. నగరంలోని సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఎక్కడైనా జూదం, పిక్కాట వంటి ఆటలు ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

భోగి పండుగ శుభాకాంక్షలతో...
LAND FOR SALE
శ్రీకాకుళం చాపురం జంక్షన్ వద్ద హైవే ప్రక్కన 12 సెంటుల భూమి అమ్మకమునకు కలదు.
Cont : 7075863329

## జాతరకు ఏర్పాట్లు చేస్తున్నాం

గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

రణస్థలం, న్యూస్‌టుడే: కమ్మసిగడాం మహాలక్ష్మీతల్లి జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. మంగళవారం ఆలయం వద్ద జాతర గోడప్రతులను ఆవిష్కరించారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే జాతరకు ఈనెల 25న ఉదయం 10.30 గంటలకు శుభరాట కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భక్తులు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిభా పరీక్షకు స్పందన

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలంలోని బురిడికంచరాం గ్రామంలో మంగళవారం ఎస్ఎస్ఆర్ ట్యూషన్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఇందులో 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. 250 మంది చిన్నారులు హాజరయ్యారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో పి.సాయిహాసిని, వి.మనోహర్, ఎ.శరత్ నిలిచారు.

## వాలిన స్తంభాలు.. వాటితోనే ప్రమాదాలు

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

పొందూరు, ఆమదాలవలస మండలాల్లో పలు చోట్ల విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. వాటిని ఏర్పాటు చేసే సమయంలో నిబంధనలు పాటించకపోవడంతో అవి ఒరిగిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

### నియోజకవర్గంలో ఇలా..

గ్రామాల్లో గతంలో ఇష్టానుసారంగా విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయడంతో కొన్ని స్తంభాలు వాలిపోయి, ప్రమాదకర స్థితికి చేరుకున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరంగా ఉన్న ఆ స్తంభాల మార్గంలో రాకపోకలు చేయడానికి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు.

లోలుగు - తానేం మార్గంలో స్తంభం

★ పొందూరు మండలంలో గోకర్లపల్లి, గోరింట, తుంగపేట, లైదాం, వీఆర్.గూడేం, వాలిపల్లిపేట, దల్లిపేట, బానాం తదితర గ్రామాల్లో స్తంభాలు వాలిపోయి ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

★ ఆమదాలవలస మండలంలో వంజంగిపేట, దూసిపేట, బొబ్బిలిపేట, అక్కులపేట, శ్రీనివాసాచార్యులు పేట, జొన్నవలస, మునగవలస తదితర ప్రాంతాల్లో స్తంభాలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి.

★ బూర్జ మండలంలో పెద్ద సవలాపురం, తోటవాడ, దేవిపేట, అన్నంపేట, చీడివలస, మామిడివలస, కాలపర్తి, బూర్జ, ఓవీ.పేట తదితర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి.

★ సరుబుజ్జిలి మండలంలో పెద్ద సవలాపురం, సుబ్బపేట, ఇసకులపాలెం, యరగాం, పెద్దగోనుపాడు, పెద్దపాలెం, పెద్దమాలపేట, తదితర గ్రామాల్లోనూ ఈ సమస్యలు కనిపిస్తున్నాయి.

చర్యలు తీసుకుంటున్నాం.. : గ్రామాల్లో సమాచారం తెలుసుకుని ఎప్పటికప్పుడు స్తంభాలు వాలినచోట కొత్తవి ఏర్పాటు చేస్తున్నాం. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. - సుధీర్, రవికుమార్, మహేశ్వరరావు, పొందూరు, ఆమదాలవలస, సరుబుజ్జిలి విద్యుత్తుశాఖ ఏఈలు

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

రణస్థలం, న్యూస్‌టుడే: మండలంలోని జీరుపాలెంకు చెందిన దుమ్ము సత్తెమ్మ (70) శ్రీకాకుళం సర్వజనా సుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. ఈనెల 11న వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈమెకు వివాహిత కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

(c) eenadu

## స్విమ్స్ ఓపీ.. ఓటీలకు సెలవు

తిరుపతి (వైద్యవిభాగం): సంక్రాంతి సందర్భంగా ఈనెల 15వ తేదీన స్విమ్స్ ఓపీ.. ఓటీలకు సెలవు ప్రకటించినట్లు సంచాలకులు డా. ఆర్. వి. కుమార్ పేర్కొన్నారు. అత్యవసర విభాగం సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు.

## సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది.

# నారావారిపల్లెలో చంద్రకాంతి

సీఎం సొంతూరిలో సందడిగా సంక్రాంతి ముందస్తు వేడుకలు

చరవాణితో చిత్రీకరిస్తున్న ఎంపీ శ్రీభరత్, భార్య తేజస్విని

ఆటలపోటీలు తిలకిస్తున్న సీఎం చంద్రబాబు, భువనేశ్వరి, బాలకృష్ణ సతీమణి వసుంధర

వినతులు స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేశ్

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: అటు పండగ సరదా.. ఇటు అభివృద్ధి పథం.. వెరసి నారావారిపల్లె కొత్త శోభను సంతరించుకుంది. ఏటా సంక్రాంతిని స్వగ్రామంలో జరుపుకోవాలని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంప్రదాయాన్ని కొనసాగించారు. పచ్చని ప్రకృతి.. ఆత్మీయ పలకరింపులు.. పల్లె వాతావరణంలో గ్రామస్థులు, నాయకులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. సతీమణి భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, నందమూరి వసుంధర ఇతర కుటుంబ సభ్యులు సంక్రాంతి తొలి రోజు సంబరాల్లో పాలుపంచుకున్నారు. ?చిన్నారుల కేరింతల మధ్య నారావారిపల్లెలో సందడి నెలకొంది.



స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో ఎమ్మెల్యే నాని, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్

దాదాపు రెండుగంటల పాటు గ్రామస్థులు, పిల్లలతో గడిపిన చంద్రబాబు.. మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి వారిని అభినందించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి అర్జీలు స్వీకరించి తక్షణ పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం, మిల్లెట్ ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. అంగన్‌వాడీ చిన్నారులు 'నమస్తే సార్' అంటూ పలకరించగానే.. వారి వద్దకు వెళ్లి ముచ్చటించి మురిసిపోయారు. కేర్ అండ్ గ్రో చిన్నారుల ఎదుగుదలకు చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు.?



చంద్రబాబు, భువనేశ్వరి చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న దేవాంశ్, విశాఖ ఎంపీ శ్రీభరత్ కుమారుడు ఆర్యవీర్

- నారావారిపల్లె, తిరుపతి పరిధిలో సుమారు రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. మూలపల్లి గ్రామస్థుల యోగక్షేమాలు తెలుసుకొన్నారు. గ్రామంలోని ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం నారావారిపల్లెలో భోగి వేడుకలు నిర్వహించనున్నారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, డీపీవో సుశీలదేవి, పులివర్తి వినీల్, అబ్బూరి కోదండ, నారా ప్రతాప్ నాయుడు, నారా సుబ్రహ్మణ్యం నాయుడు, సర్పంచి లక్ష్మీగిరి నాయుడు పాల్గొన్నారు.

ముగ్గులు తిలకిస్తున్న నారా బ్రాహ్మణి

అర్జీలు ఇవ్వడానికి వచ్చిన జనం

# సంస్కరిస్తూ.. పరిష్కరిస్తూ..

- కొలిక్కి వచ్చేలా రెవెన్యూ సమస్యలు
- ఆర్డీవోలు, తహసీల్దార్లకు అధికారాలు

తిరుపతి కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో పేరుకున్న సమస్యలు, దస్త్రాల పరిష్కారం కోసం ప్రభుత్వం సంస్కరణలు చేపట్టింది.. గతంలో మండల, డివిజన్ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనే అభియోగాల నేపథ్యంలో అనేక అధికారాలను ఆర్డీవో, తహసీల్దార్ల నుంచి జేసీకి బదలాయించారు.. మళ్లీ వీటిని జేసీ నుంచి వీరికి బదలాయిస్తూ మార్గదర్శకాలు వెలువరించారు.. ఆన్‌లైన్‌లో మార్పుల తర్వాత సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టనున్నారు.

**గతేడాది వివరాలు ఇలా..**

- రెవెన్యూ శాఖకు వచ్చిన దరఖాస్తులు: **37,581**
- పరిష్కరించినవి: **31,060**
- పెండింగ్‌లో ఉన్నవి: **6,521**

**తహసీల్దార్లకు..**

కోర్టు ఆదేశాల కారణంగా అవసరమైన మార్పులు (సివిల్/రెవెన్యూ కోర్టుల) పరిధిలోనివి. భూసేకరణ, భూ మార్పిడి, ఆధార్ అనుసంధానం, ఒక గ్రామంలో ఒక పట్టాదారుడికి ఎక్కువ ఖాతాలు తొలగించి చట్టబద్ధత ఉన్న వారసుల పేరున బదలాయింపు, నకిలీ సర్వే నంబర్ల తొలగింపు.

- **ఆర్డీవోలకు..:** రీసర్వేలో తప్పులు సరిచేయడం, మ్యూటేషన్, ఆర్‌వోఆర్, ఎల్‌పీఎం ఖాతాల సవరణ, ఆన్‌లైన్‌లో నమోదు కాని సర్వే నంబర్లను చేర్చడం, నిషేధిత జాబితా నుంచి తొలగించడం, వివాద భూములను పరిష్కరించడం తదితర అధికారాలు బదలాయించారు.

- **ఈ-ఆఫీసు నుంచి..:** రెవెన్యూ శాఖలో జరిగే సమస్యల పరిష్కారానికి సంబంధించి దస్త్రాలన్నీ ఇకపై ఈ-ఆఫీసుతోనే కొనసాగాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దస్త్రాల పరిష్కారంలో ఏ తప్పు, అక్రమం జరిగినా, అవినీతికి పాల్పడినా సంబంధిత అధికారిపై నేరుగా చర్యలు తీసుకునే అధికారం కలెక్టర్‌కు అప్పగించారు.

## తవ్వి‌పోదురుగాక..!

పుదిపట్ల పంచాయతీలో మంచినీటి పైపుల కోసం రోడ్డు తవ్వి వదిలేశారు. ఆరు నెలలుగా మరమ్మతులు చేయకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎక్కడైనా అభివృద్ధి పనులు చేస్తే సంతోషిస్తారు.. కానీ ఆ అభివృద్ధి పనులే ఇబ్బందులు కలిగిస్తున్నాయంటూ గ్రామస్థులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు మట్టిరోడ్డులో రాకపోకలు సాగించలేక అవస్థలు పడ్డారు. సంక్రాంతి పండగ ఉన్నా కనీసం చదును చేయడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, తిరుపతి (గ్రామీణం)

(c) eenadu

## రిజిస్ట్రార్‌గా జానకి రామయ్య

**తిరుపతి(ఎస్వీయూ):** ఎస్వీయూ ఎడ్యుకేషన్ విభాగం ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆచార్య జానకిరామయ్యను రాజమహేంద్రవరంలోని శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమించారు.


**SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము :టి.కె.స్ట్రీట్, తిరుపతి-2

**డిమాండ్ నోటీసు**
**సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు**

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడ మైనది. బ్రాంచ్ కార్యాలయము: తిరుపతి-2

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా [illegible] మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

**రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా**
1) **ఎ.ప్రియాంక,** భర్త ఎ.కళ్యాణ్ కుమార్,ఫ్లాట్ నెం.104, హిల్టన్ టవర్స్, శివజ్యోతినగర్, తిరుపతి, చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ - 517501
2) **ఎ.కళ్యాణ్‌కుమార్,** తండ్రి ఎ.నారాయణస్వామి, డి.నెం.23-15-80/3ఇ, 3వ అంతస్తు, పద్మావతి రెసిడెన్సీ, పద్మావతినగర్, తిరుపతి, చిత్తూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్-517501
3) **ఎన్.మునస్వామి,** తండ్రి ఎన్.కర్రయ్య, 4ఎ, కె.కె.ఆర్.ప్రాపర్టీస్, 6వ క్రాస్, వెంకటరమణ లేఔట్, తిరుపతి, చిత్తూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ -517501

ఎన్‌పిఏ తేది: **08.03.2024** డిమాండ్ నోటీసు తేది: **23.09.2025**
ఋణ మొత్తం రూ.**18,00,000** (పద్దెనిమిది లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: **TRPT2TF2305250012**
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. **25,61,847/-** (ఇరవై ఐదు లక్షల అరవై ఒక్క వేల ఎనిమిది వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే)

**స్థిరాస్తి వివరములు**
చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్‌జిల్లా, కార్వేటినగరం సబ్ జిల్లా, వెదురుకుప్పం మండలం, పచ్చికాపల్లం గ్రామలెక్కదాఖలా సర్వేనెం.215/6లో 448 చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన డి.నెం.6-59, అసెస్‌మెంట్ నెం.904 గల ఇల్లు హద్దులు: తూర్పు: సద్దికూళ్లపల్లి గ్రామానికి వెళ్ళు రోడ్డు, పడమర: విక్రయదారులు ఎ.జాన్‌సుందరం స్థలం, ఉత్తరం:ఎ.వాసయ్య స్థలం, దక్షిణం: విక్రయదారులు ఎ.జాన్‌సుందరం స్థలం, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర:96అ. లేదా 29.260మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 42అ. లేదా 12.801మీ. వెరశి 4032 చ.అ. లేదా 448 చ.గ. స్థలం, ఇందున నిర్మించిన బిల్డింగ్ వాటికి అమర్చియుండు ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంతోసహా.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు [illegible]

స్థలం: తిరుపతి
తేది: 13.01.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము: టి.కె.స్ట్రీట్, తిరుపతి-1

**డిమాండ్ నోటీసు**
**సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు**

[illegible]

**రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా**
1) జబ్బల్ హాడీడ్ షేక్, తండ్రి ఎస్.సాహెబ్, డి.నెం.20-3-120/ఎఫ్,మారుతినగర్, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501, ఆంధ్రప్రదేశ్
2) ఎస్.దిషార్ బీ, భర్త ఎస్.సాహెబ్, డి.నెం.20-3-120/ఎఫ్,మారుతినగర్, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501, ఆంధ్రప్రదేశ్
3) ఎస్.షారీఠా తండ్రి ఎస్.అబ్దుల్ హమీద్, డి.నెం.20-3-120/ఎఫ్,మారుతినగర్, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501, ఆంధ్రప్రదేశ్
4) షేక్ జాఫర్, తండ్రి షేక్ జానిసాహెబ్, డి.నెం.13-20, పడమటివీధి (గ్రామం), [illegible], చిత్తూరు జిల్లా - 517112, ఆంధ్రప్రదేశ్

ఎన్‌పిఏ తేది: **07.09.2024** డిమాండ్ నోటీసు తేది: **23.09.2025**
ఋణ మొత్తం రూ.**18,00,000** (పద్దెనిమిది లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: **TRPT1TF2401230014**
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. **26,19,328/-** (ఇరవై ఆరు లక్షల పంతొమ్మిది వేల మూడు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)

**స్థిరాస్తి వివరములు**
[illegible]

స్థలం: తిరుపతి
తేది: 13.01.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


## శతాయుష్షు.. సడలని తేజస్సు


పుస్తకం చదువుతున్న సుబ్బలక్ష్మమ్మ

బోసినవ్వుతో కనిపిస్తున్న ఈ బామ్మ పేరు ఆలూరు సుబ్బలక్ష్మమ్మ. తిరుపతి నగరం లక్ష్మీపురం కూడలిలోని శ్రీమణి టవర్స్‌లో నివాసం ఉంటున్నారు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలంలోని బి.సదుం స్వగ్రామం కాగా 1926 జనవరి ఒకటిన జన్మించారు. తొమ్మిది మంది సంతానం కాగా ప్రస్తుతం ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మనవళ్లు, మనవరాళ్లు, మునిమనమళ్లు కలిపి 130 మంది వరకు ఉన్నారు. ఇప్పటికీ కంటిచూపు బాగా పనిచేస్తుండటంతో శ్రీ లలిత, విష్ణు సహస్ర నామాలు పారాయణం చేస్తున్నారు. తులసి కోటకు క్రమంతప్పకుండా పూజలు చేస్తున్నారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకపోవడంతో ఒకరిమీద ఆధారపడకుండా తన పనులు తానే చేసుకుంటున్నారని, ఒక కంటిచూపు స్పష్టంగా ఉండటంతోపాటు జ్ఞాపకశక్తి సైతం బాగుందని నాలుగో కుమారుడు రవిశేఖర్‌శర్మ ఈ సందర్భంగా తెలిపారు. భర్త ఆలూరి వెంకటరామయ్య 2009 డిసెంబరులో మృతిచెందారు.. జీవితంలో వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న బామ్మకు ఈనెల 25 తేదీన శతాభిషేక ఆయుష్షు హోమం నిర్వహించనున్నామని, దేశవిదేశాల్లోని కుటుంబ సభ్యులు.. బంధువులు రానున్నట్లు మూడో కుమారుడు గోపినాథశర్మ తెలిపారు.

- ఈనాడు, తిరుపతి

## తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20 లక్షల విరాళం

తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కృష్ణకాంత్, అజయ్‌చౌదరి కుటుంబం

**తిరుమల, న్యూస్‌టుడే:** తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన తితిదే మాజీ సీవీఎస్‌వో దామోదర్ కుటుంబ సభ్యులైన కృష్ణకాంత్ రూ.10 లక్షలు, అజయ్‌చౌదరి రూ.10 లక్షలు విరాళంగా అందించారు. దాతలు మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం డీడీలు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆయన అభినందించారు.

జలాశయం సందర్శనకు విచ్చేసిన ఎమ్మెల్యేలు, తెదేపా నాయకులు

## ‘రాయలసీమ ద్రోహి జగనే’

**వెంకటగిరి గ్రామీణం,** రాపూరు, న్యూస్‌టుడే: రాయలసీమ ద్రోహి జగనేనని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో రూ.900 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని ఆరోపించారు. మంగళవారం సోమిరెడ్డితో కలిసి ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ, నెల్లూరు, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాల తెదేపా అధ్యక్షులు బీద రవిచంద్ర, పనబాక లక్ష్మి కండలేరు జలాశయాన్ని సందర్శించారు. కండలేరుపై వైకాపా నాయకుల ఆరోపణలు ఖండిస్తూ, తెదేపా శ్రేణులు గుమ్మడి కాయతో దిష్టి తీశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం గురించి సోమిరెడ్డి వివరించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పేరుతో కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైకాపా కుట్ర పన్నిందని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయాలని 2020 అక్టోబర్‌లోనే ఎన్జీటీ ఆదేశించిందని, అప్పుడు ముఖ్యమంత్రి ఎవరని ప్రశ్నించారు. రామలసీమ ప్రాజెక్టుల కోసం చంద్రబాబు రూ.20వేల కోట్లు ఖర్చు పెడితే, వైకాపా రూ.2వేల కోట్లే వెచ్చించిందని తెలిపారు. తెదేపా నాయకులు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, ఎస్ఎస్ నాయుడు, జనసేన నాయకుడు గునుకుల కిషోర్, రుషికేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శిగా నియామకం

ఉమాపతి

**తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే:** విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) జిల్లా కార్యదర్శిగా బి.ఉమాపతి నియమితులయ్యారు. కర్నూలులోని కేవీ సుబ్బారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వేదికగా ఈనెల 11న జరిగిన వీహెచ్‌పీ దక్షిణాంధ్ర సమావేశంలో ఆయన్ను జిల్లా కార్యదర్శిగా నియమించారు.


**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి**
రెవిన్యూ విభాగం, తిరుపతి
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Roc.No.Rev4/TTD-47022(37)/09/2024-RevSec-TTD తేది: 12-01-2026
తిరుపతిలోని శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్ మరియు జిఎన్‌సి మాడవీధి, శ్రీ జిటి ప్రక్కన గల ఖాళీ పార్కింగ్ స్థలాలకు ప్రథమంగా ఒక(01) సంవత్సర కాలవ్యవధికి లైసెన్సింగ్ కొరకు ఈ-టెండర్లు ఆహ్వానించడమైనది. వివరాలకొరకు లాగాన్ అవ్వవలసిన వెబ్‌సైట్: https://tender.apeprocurement.gov.in. "తిరుమల తిరుపతి దేవస్థానములు-ఎస్టేట్ ఆఫీసర్ (రెవిన్యూ), తి.తి.దేవస్థానములు, తిరుపతి" విభాగం పేరుక్రింద వివరాలు లభ్యమగును. తదుపరి వివరాల కొరకు ఫోన్ నెం: 0877-2264246 పై తేది:13-01-2026, సా.5-00 గం॥ల నుంచి తేది:28-01-2026, సా.5-00 గం॥ల వరకు సంప్రదించగలరు. వివరాల కొరకు లాగాన్ అవ్వవలసిన వెబ్‌సైట్:http://www.tirumala.org.
TTD-40021/10/2025-PRO SEC (Adv.No.363), Dt: 13.01.2026. కార్యనిర్వహణాధికారి



**శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము, శ్రీకాళహస్తి - తిరుపతి జిల్లా.**
**బహిరంగ వేలము ప్రకటన**
ఆర్.సి.నెం.REV59-C1/9/2025, తేది: 12.01.2026
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం హక్కు భుక్తములలో గల చుక్కలనిడిగల్లు గ్రామములోని తైలము చెట్లు తొలగించిన తదుపరి మిగిలిన fire wood ను స్వాధీనము చేసుకొనుటకు తేది:20.01.2026న బహిరంగ వేలము నిర్వహించుట. ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలములో పాల్గొనవచ్చును.
ఇతర వివరముల కొరకై సెల్ నెం: 70130 14433 ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.
THIPPAREDDY BAPI REDDY, కార్యనిర్వహణాధికారి




**15వ వర్ధంతి**
మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మానవతా విలువలకు స్ఫూర్తిదాయకంగా, ఆత్మీయులకు ఆదర్శవంతంగా నిలిచి మాకు మార్గదర్శిగా వుండిన
కీ॥శే॥ జాలారి రెడ్డెప్పనాయుడు గారి
మధురస్మృతులు, జ్ఞాపకాలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, అశ్రునయనాలతో...
జాలారి రెడ్డెప్పనాయుడు
జననం 11-11-1963 - మరణం 14-1-2011
ఇట్లు భార్య: శ్రీమతి జాలారి లలిత
కుమారుడు: జాలారి రవికుమార్, కోడలు: జాలారి చైతన్య


## సర్వర్ సమస్యతో సంకటం

సర్వర్ సమస్యతో ప్రసాదాల కౌంటర్‌లో నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వరుడి దర్శనార్థం వచ్చే భక్తులు ఆన్‌లైన్ సేవలు, సర్వర్ సమస్యలతో అవస్థలు పడుతున్నారు. వీలైనంత వరకు ప్రస్తుతం ఆన్‌లైన్ చేశారు. కంప్యూటర్ ఆధారిత టికెట్లు అందజేస్తున్నారు. అయితే తరచూ సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో ఎక్కువ సేపు భక్తులు క్యూలైన్లలో నిరీక్షించాల్సి వస్తోంది. ప్రధానంగా అంతరాలయ దర్శన టికెట్లు, ప్రసాద విక్రయ శాలలు, రూ.500, రూ.750 రాహు, కేతు పూజా కౌంటర్లు, శీఘ్రదర్శనం కౌంటర్లలో ఈ తరహా సమస్యలతో భక్తులు అవస్థలు పడుతున్నారు. రాహుకాల సమయంలో మరిన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. సర్వర్ సమస్యలు అధిగమించి, భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

## 216 విద్యుత్తు సమస్యల గుర్తింపు

**చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే:** ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ ఆదేశాలతో జిల్లాలో మంగళవారం నిర్వహించిన ‘కరెంటోళ్ల జనబాట’లో 216 సమస్యలు అధికారులు గుర్తించినట్లు జిల్లా ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. సర్వీసు లైన్లు, 11కేవీ లైన్లు, ఎల్‌టీ లైన్లు మార్పు, సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు గుర్తించామని, 26 సమస్యలను తక్షణమే పరిష్కరించామన్నారు. మిగిలిన 190 సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించనున్నామని ఆయన తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

దర్శకుడు తిరుమల కిషోర్, హీరోయిన్ ఆషిక రంగనాథ్

**తిరుమల, న్యూస్‌టుడే:** శ్రీవారిని పలువురు ప్రముఖులు మంగళవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని తమిళ నటుడు విజయ్‌కుమార్, ఆయన కుమార్తె ప్రీతహరి, తమిళ దర్శకుడు హరి, భర్త మహేశయులకు విజ్ఞప్తి చిత్ర దర్శకుడు తిరుమల కిషోర్, హీరోయిన్ ఆషిక రంగనాథ్, మాజీమంత్రి రెడ్డివారి చెంగారెడ్డి, ప్రముఖ ప్రవచనకర్త రాధామనోహర్ దాస్ తదితరులు దర్శించుకున్నారు. ఆలయం వెలుపల తిరుమల కిషోర్ మాట్లాడుతూ.. నూతన చిత్రం విడుదల సందర్భంగా శ్రీవారి ఆశీస్సులు అందుకునేందుకు వచ్చానని, తిరుమలలో పుట్టిపెరిగి శ్రీవారి ఆశీస్సులు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## ఏపీ లాసెట్-26 కన్వీనర్‌గా సీతాకుమారి

**తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** ఏపీ లాసెట్ 2026-27 కన్వీనర్‌గా శ్రీపద్మావతి మహిళా వర్సిటీ న్యాయవిభాగం ఆచార్యులు టి.సీతాకుమారి నియమితులయ్యారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి తిరుపతిరావు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. మే 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఏపీ లాసెట్ ఆచార్య సీతాకుమారి పర్యవేక్షణలో జరగనుంది. ఈమె ఇప్పటి వరకు మూడుసార్లు ఏపీ లాసెట్ కన్వీనర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఈ ఏడాది కూడా ఆమెకు అవకాశం రావడంతో వర్సిటీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ‘ట్రంప్‌ను ప్రపంచ దేశాలు బహిష్కరించాలి’

నిరసన కార్యక్రమంలో సీపీఐ నేత నారాయణ, కార్యకర్తలు

**తిరుపతి (నగరం), న్యూస్‌టుడే:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను ప్రపంచ బహిష్కరణ చేయాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం తిరుపతిలోని బైరాగిపట్టెడ కూడలి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రంప్ తీరు ప్రపంచాన్ని ఇబ్బందుల్లోనెట్టాలా ఉందని, ఓ దేశ అధ్యక్షుడు, ఆయన భార్యను రాత్రికి రాత్రే కిడ్నాప్ చేయడం దారుణమన్నారు. ప్రపంచంలో అత్యధికంగా చమురు ఉత్పత్తులు కలిగిన వెనుజువెలాపై అమెరికా కన్నుపడిందని, అందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. అమెరికా తీరును ప్రధాని నరేంద్రమోదీ ఖండించాలని ఆయన డిమాండ్‌చేశారు. ప్రపంచ దేశాలన్నీ కలిసి ట్రంప్ చర్యలను వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు మురళి, చిన్నం పెంచలయ్య, విశ్వనాథ్, ఉదయ్, బండి చలపతి, జనార్దన్, శివ, రామకృష్ణ, కాళయ్య, రామచంద్రయ్య, విజయ, నాగరాజు, శ్రీరాములు, లాజర్ పాల్గొన్నారు.

## 20 వేల టోకెన్ల జారీ

**తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే:** తిరుమల శ్రీవారి సర్వ దర్శనానికి సంబంధించి తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు సర్వదర్శన టోకెన్లు మంగళవారం 20 వేలు జారీ చేశారు. వీరికి బుధవారం వేకువ జామున మూడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు దర్శనం జరుగనుంది. అదేవిధంగా శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు రెండు వేల టోకెన్లు జారీ చేశారు. వరుసగా సంక్రాంతి సెలవులు ఉన్నప్పటికీ టోకెన్ల కేంద్రాల వద్ద భక్తుల సంఖ్య పలుచగా కనిపించింది.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం

హర్షవర్ధన్ (పాత చిత్రం)

**నాగలాపురం, న్యూస్‌టుడే:** రోడ్డు ప్రమాదంలో బాలుడు దుర్మరణం పాలైన సంఘటన మండలంలోని కృష్ణాపురంలో చోటు చేసుకుంది. ఎస్సై సునీల్ కథనం మేరకు.. నాగలాపురం దక్షిణపుకోట వీధికి చెందిన టి.హర్షవర్ధన్(13) స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవుల సందర్భంగా తన మామ మునిరంజిత్‌తో కలసి ద్విచక్ర వాహనంపై తిరుపతికి మంగళవారం వెళుతుండగా మార్గమధ్యంలోని కృష్ణాపురం వేగనిరోధకం వద్ద బాలుడు అదుపు తప్పి కిందపడిపోయాడు. ఆ సమయంలో ఎదురుగా వచ్చిన టిప్పర్ బాలుడి తలపై నుంచి వెళ్లడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని మరణోత్తర పరీక్షల నిమిత్తం సత్యవేడుకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. శేఖర్ దంపతుల ఏకైక కుమారుడు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## చట్టవ్యతిరేక క్రీడలు నిషేధం: ఎస్పీ

**తిరుపతి (నేరవిభాగం):** సంక్రాంతి సందర్భంగా సంప్రదాయం పేరుతో కోడి పందేలు, జూదం, మట్కా వంటి చట్టవ్యతిరేక క్రీడలు నిర్వహించినా.. ఆడినా.. సహకరించినా చట్ట రీత్యా నేరమని ఎస్పీ సుబ్బరాయుడు హెచ్చరించారు. జిల్లాలో జీవహింసను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని తెలిపారు. డ్రోన్, సీసీ కెమెరాలతోపాటు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం నిఘా కొనసాగిస్తాయన్నారు. కోడిపందేలు నిర్వహించిన సమాచారం మేరకు కొందరిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. పందేలు గుర్తించిన ప్రజలు డయల్ 112, 80999 99977 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## గంజాయి అక్రమార్కులపై పీడీ యాక్టు

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** గంజాయి అక్రమ రవాణా, నిల్వ తదితర కేసులకు సంబంధించి ఇద్దరు నిందితులపై జిల్లా పోలీసు ఉన్నతాధికారుల నివేదికల ఆధారంగా పీడీయాక్టు నమోదు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం ఆదేశాలు ఇచ్చారు. రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధి లోని వీఎంపల్లికి చెందిన పరందాము అలియాస్ పరందామయ్యపై ఏడు కేసులు, వేణుగోపాల్‌పై రెండు కేసులు నమోదయ్యాయి. వీరు చేసిన నేరాలకు సంబంధించి కడప కేంద్ర కారాగారంలో శిక్షను అనుభవిస్తున్నారు. కేసులు నమోదై, శిక్ష అనుభవిస్తున్నా వాళ్ల వ్యవహారశైలిలో మార్పు రాక పోవడంతో పీడీ యాక్టు వీరిపై నమోదు చేయాలని జిల్లా పోలీసు అధికారులు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.


**SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in/auction. కార్యాలయ చిరునామా:డి.నెం.8-115/1,4వ అంతస్తు, కెనరాబ్యాంక్ మిద్దెపైన, ఎం.ఎం.కాంప్లెక్స్,రాయల్ నగర్, ఆర్.సి.రోడ్డు, తిరుపతి,తిరుపతి జిల్లా- 517501, శాఖ కార్యాలయం: డి.నెం.27, ఆర్.సి.రోడ్డు, తిరుపతి- 1- 517501

**జి.రమ గార్లకు చెందిన స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన**
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 9(1) & 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] ...ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ ... [illegible]

...చిత్తూరు జిల్లా - 517501 2) జి.శాంత భర్త జి.రామ,డి.నెం.22-11-48, పూలవానిగుంట, శెట్టిపల్లి, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501 3) ఎం.నాగరాజు, తండ్రి కదంప్ప, డి.నెం.19-9-41,కెనడీ నగర్, తిరుచానూరు రోడ్డు, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501

**స్థిరాస్తుల యొక్క వివరణ: (జి.రామ పేరున పత్రంనెం.3498/2023లో వున్న ఆస్తి ):-షెడ్యూలు-1:** తిరుపతి జిల్లా, మునుపటి చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, రేణిగుంట సబ్ జిల్లా, తిరుపతి రూరల్ మండలం, నెం.11, తిరుచానూరు గ్రూపు, తిరుచానూరు గ్రామ పంచాయతీ, వార్డునెం.9, దామినేడు, రేణిగుంట రోడ్డు రెసిడెన్షియల్ ఏరియా నెం.22 దామినేడు గ్రామ లెక్కదాఖలా సర్వేనెం.93/2 లో ఎ.0.82 సెంట్లు మరియు ఎ.0.08.2 సెంట్లు లేదా 396.88 చ.గ. ఖాళీ స్థలం హద్దులు: తూర్పు: సర్వేనెం.93/3లోని భూమి, పడమర: జి.రామ, దరఖాస్తుదారుని స్థలం, ఉత్తరం: తిరుపతి - రేణిగుంట రోడ్డు, దక్షిణం: సర్వేనెం.93/3 లోని భూమి. ఈ హద్దుల మధ్య ఖాళీ స్థలం పూర్తి విస్తీర్ణం ఎ.0.08.2 సెంట్లు లేదా 396.88చ.గ.
**షెడ్యూలు-2:** తిరుపతి జిల్లా, మునుపటి చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, రేణిగుంట సబ్ జిల్లా, తిరుపతి రూరల్ మండలం, నెం.11, తిరుచానూరు గ్రూపు, తిరుచానూరు గ్రామ పంచాయతీ, వార్డునెం.9, దామినేడు, రేణిగుంట రోడ్డు రెసిడెన్షియల్ ఏరియా నెం.22 దామినేడు గ్రామ లెక్కదాఖలా సర్వేనెం.93/2 లో ఎ.0.82 సెంట్లు మరియు ఎ.0.08.2 సెంట్లు లేదా 396.88 చ.గ. ఖాళీ స్థలం హద్దులు: తూర్పు: జి.గంగాధర్ వద్దనునండి జి.రామ కొనుగోలు చేసిన స్థలం, పడమర: జి.చంద్రశేఖర్ స్థలం, ఉత్తరం: తిరుపతి - రేణిగుం రోడ్డు, దక్షిణం: సర్వేనెం.93/3 లోని భూమి. ఈ హద్దుల మధ్య ఖాళీ స్థలం పూర్తి విస్తీర్ణం ఎ.0.08.2 సెంట్లు లేదా 396.88చ.గ. , **తాకట్టు రుణభారాలు: లేవు.**

| అగ్రిమెంటు నెంబరు | ఆస్తి యొక్క రిజర్వు ధర | ధరావత్తు | ధరావత్తు సమర్పణ విధానం | బిడ్ ఇంక్రిమెంటు మొత్తము | వేలం తేది | ధరావత్తు సమర్పణ తేది | ఆస్తుల తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|---|
| TRPT1TF 2305270003 | రూ.3,74,94, 292/-(మూడు కోట్ల డెబ్బై నాలుగు లక్షల తొంభై నాలుగు వేల రెండు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) | రూ.37,49,429/-(ముప్పై ఏడు లక్షల నలభై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా | రూ.50,000/- | 25.02.2026 | 24.02.2026 | 23.02.2026 |

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, శ్రీ గౌరవ్ నంబూద్రి సెల్: 9833922941, ఈమెయిల్ <gaurav.n@samil.in> మరియు ఆస్తి సంబంధిత వివరాలకై అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, టి.విజయ్ కుమార్ ఎల్: +91 9949940787 సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేక అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు.
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా “శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ ” ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం “శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్”తో విలీనం కాబడింది. ఇటీవల “శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్” గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది.
ప్రదేశము:తిరుపతి, తేది:13.01.2026 సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**104FM Tirupati** ఈ FM 104 Mee FM
**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**
సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వానేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| లైట్ తీస్కో | సా॥ 5 - రా॥ 9 |
| సరదాగా కాసేపు | రా॥ 9 - రా॥ 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 12 - తె॥ 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499



**EENADU Classifieds**
HEALTH & CARE | REAL ESTATE
**PAEDIATRIC**
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పిల్లల విభాగం బిడ్డలు మరియు పిల్లల వైద్యనిపుణులు. 24X7 ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో. మనోహర హాస్పిటల్ ప్రక్కన, శెట్టిపల్లి కాలనీ, తిరుపతి. ✆ 63035 53359.
**FLAT FOR SALE**
**GENERAL**
Festive offer 9,99,999 own 2 bhk flat 1099 sft approved high rental Sricity Tada ready june. ✆ 9963029295
**PLOT FOR SALE**
**GENERAL**
1. తిరుపతి - సి.రామాపురం క్రాస్ మండలం వద్ద 2. తిరుపతి కాలనీ, యోగానంద కాలేజీ ప్రక్కన 3. చంద్రగిరి టౌన్‌లో ఉద్యోగస్తులకు గుడ్ వద్ద 100 Ft రోడ్డు అనుకొని వెంచర్లో ఉదా ఆఫర్స్‌లో ప్లాట్స్/ విల్లా కట్టబడిన ప్లాట్స్ అమ్మబడును. ✆9505502346
TOURS AND TRAVELS
టూర్స్ & ట్రావెల్స్ 10 రోజుల యాత్ర: ఉమ్మడంగాత, రనంకోర్, గిర్ అడవులు, ద్వారక, సోమనాథ్ మరియు ద్వారక 10 రోజుల యాత్ర: జైపూర్, ఉదయపూర్, మౌంటెబుల్, ప్రైవేట్, బికనీర్, షిమ్లా. 10 రోజుల యాత్ర: గ్వాలియర్, ఖజురహో, మాన్సులోర్, భోపాల్, మహేశ్వర్, ఉజ్జయిని, ఓంకారేశ్వర్ మరియు ఇండోర్. 7 రోజుల యాత్ర: కోల్‌కత్త, పూరీ, కోణార్క్, భువనేశ్వర్ మరియు శక్తిపీఠాలు. 7 రోజుల యాత్ర: కాశీ, గయ, అయోధ్య & ప్రయాగ్‌రాజ్ మరియు పవిత్ర స్నానాలు. ఫుల్ సమాచారం కొరకు: మార్చి మరియు ఏప్రిల్ నెలలో మార్పిడి ప్రకటనలు. ✆ 080-26508925/ 9980993631 శ్రీ చైతన్య ట్రావెల్స్, బెంగళూరు.
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును
**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనల్లో ప్రచురించే ఉత్పత్తులను, సేవలను పాఠకులు క్షుణ్ణంగా పరిశీలించి ఎంచుకోవలసి ఉంటుంది. ప్రకటనకర్తలు చేసిన క్లెయిమ్‌ల వాస్తవికతకు ఈనాడు బాధ్యత వహించదు. [illegible]

# తిరుపతి

•తిరుపతి •చంద్రగిరి

## వేమన విజ్ఞాన కేంద్రం పురస్కారం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రం ఇచ్చే వేమన సాహితీ పురస్కారాన్ని ప్రముఖ సామాజిక విశ్లేషకులు, సాహితీవేత్త, సీనియర్ జర్నలిస్టు తెలకపల్లి రవికి ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున మంగళవారం ప్రకటనలో తెలిపారు. వేమన జయంతి ఉత్సవాల్లో భాగంగా జనవరి 19న రూ.10వేల నగదు, పురస్కార ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

## అమ్మవారి సేవలో సతీష్‌రెడ్డి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారిని మంగళవారం డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సతీష్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయం వద్ద సూపరింటెండెంట్ సురేష్‌బాబు, ఏవీఎస్వో రాధాకృష్ణ, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

## గళం విప్పిన భాషాభిమానం

శ్రీకాళహస్తి: సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుగా నిర్వహించుకునే సంక్రాంతిని పురస్కరించుకుని కవులు తమదైన రచనలతో గళం విప్పారు. ధూర్జటి రసజ్ఞ సమాఖ్య సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఆర్‌పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. భోగి, సంక్రాంతి, కనుమ వైభవాలను ప్రస్ఫుటిస్తూ తమదైన రీతిలో కవులు, రచయితలు వారి రచనలను వినిపించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వేదిక సహాయ కార్యదర్శి తీగల వెంకటయ్య, యువశ్రీ మురళి, సుబ్రహ్మణ్యం, గురునాథం, మునిసుబ్బారెడ్డి, షణ్ముగం, వెంకటస్వామి, చెంచుకృష్ణ పిళ్లై, అమర్‌నాథ్‌రెడ్డి, మంజునాథ్, సహదేవయ్య, రవికుమార్, గోపాలకృష్ణ, గాంధీ, దామోదరగుప్తా, సురేష్‌బాబు, రాధాకృష్ణ, చెంగారెడ్డి, గోవిందస్వామి పాల్గొన్నారు.

నీవా ప్రాజెక్టు గురించి సీఎంకు వివరిస్తున్న జలవనరుల శాఖ అధికారులు

## అభివృద్ధికి నాంది.. నీవాకు దారి

చంద్రగిరి గ్రామీణ, తిరుపతి (ఎస్వీయూ): సీఎం చంద్రబాబు మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కీలకమైన నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్‌తో పాటు మరో నాలుగు చెరువులకు నీటిని తరలించే పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. మహిళలకు ఆటోలను పంపిణీ చేశారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సుమారు రూ.27 కోట్లతో నిర్మించిన నూతన భవనాలు, వివిధ నిర్మాణాలను నారావారి పల్లెలో శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఉపకులపతి నరసింగరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ఇంజినీరు తాండవకృష్ణ పాల్గొన్నారు.

## కొనుగోళ్లతో కిక్కిరిసిన దుకాణాలు

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: నగరంలో పండగ సందడి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పూజా సామగ్రి, కూరగాయలు, పండ్లు, తీపి పదార్థాలు, ముఖ్యంగా అరిసెలు కొనేందుకు ప్రజలు ఆయా దుకాణాల వద్ద మంగళవారం కిక్కిరిసిపోయారు. ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ కొనుగోళ్లకు ఏమాత్రం వెనుకాడటం లేదు. నగరంలోని గాంధీరోడ్డు, రైతుబజారు, తీర్థకట్ట వీధి, బజారు వీధి, ఇందిరా ప్రియదర్శిని మార్కెట్, బాలాజీ కాలనీ కూడలి తదితర ప్రాంతాల్లో ప్రజలు బారులు తీరారు.

## ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా..' శీర్షికన ప్రచురితమవుతున్న ప్రజా సమస్యల్లో అధికారులు ఎక్కువశాతం పరిష్కరిస్తున్నారు. బైరాగిపట్టెడలోని రామానాయుడు నగరపాలిక పాఠశాల వద్ద అధికారులు ఏర్పాటు చేసిన దుకాణాల వద్ద అపరిశుభ్రత తొలగించి సిమెంట్‌తో పనులు చేశారు. ప్రకాశం పార్కు నుంచి ఖాదీకాలనీ వెళ్లే మార్గంలో చిరు వ్యాపారులకు హెచ్చరికలు జారీచేసి పరిసరాలు శుభ్రంగా ఉంచేలా చూశారు. ఉప్పరపల్లి క్రాస్ నుంచి మహిళా వర్సిటీ మార్గంలో విద్యుద్దీపాలు మార్చారు. పద్మావతీనగర్‌లో జీవకోన వల నిర్మించిన రోడ్డు గుంతలు పడటంతో విచారణ చేపట్టి గుత్తేదారుపై చర్యలు చేపట్టనున్నారు. రాయల్ నగర్ ప్రధాన రహదారిని ఆనుకుని మురుగునీటి కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. వివేకానంద కూడలి నుంచి పాత ప్రసూతి ఆసుపత్రి వరకు ఉన్న రోడ్డులో గుంతలు పూడ్చేందుకు త్వరలో పనులు చేపట్టనున్నారు.

# నగరానికి రోడ్డు డాక్టర్ చికిత్స

✦ 1344 గుంతలు పూడ్చేందుకు అధికారులు కసరత్తు ✦ సత్ఫలితాలిస్తోన్న ప్రత్యేక వాహనం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరంలో ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారులు దెబ్బతినడంతో మరమ్మతులపై అధికారులు దృష్టిసారించారు. సిమెంట్, తారు రోడ్లతోపాటు తితిదే రోడ్లను సర్వే చేశారు. తితిదే రోడ్లు మినహా నగర వ్యాప్తంగా 1344 చిన్న, మధ్య తరహా గుంతలు ఏర్పడినట్లు గుర్తించారు. త్వరితగతిన గుంతలకు మరమ్మతులు చేయాల్సి ఉండడంతో సిమెంట్ రోడ్లపై ఏర్పడిన గుంతల్ని ఇటీవల నగరపాలిక కొనుగోలు చేసిన రోడ్ డాక్టర్ (పాత్‌హోల్ బస్టర్)తో మరమ్మతులు చేసే పనులు ప్రారంభించారు. సిమెంట్ రోడ్లపై ఏర్పడిన 300 వరకు గుంతల్ని ఇప్పటికే పూడ్చేశారు. రోజుకు చిన్నపాటి గుంతలు 20, మోస్తరు వెడల్పైన గుంతలైతే 6-7 వరకు పూడ్చగలుగుతున్నారు. సీసీ రోడ్లను పూర్తిగా రోడ్ డాక్టర్‌తో మరమ్మతులు చేయించాలని, తారు రోడ్లను గుత్తేదారులకు అప్పగించి వారితో పూడ్చాలని అధికారులు నిర్ణయించారు. నగరంలోని గుంతల్ని పూడ్చేందుకు ఈ ఏడాది రూ.కోటి వ్యయం చేయాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

రాత్రిపూట గుంతల్ని పూడ్చుతున్న వాహనం

### నిర్వాహకుల అలసత్వంతోనే సమస్య

నగరపాలిక నిధులతో కొనుగోలు చేసిన రోడ్ డాక్టర్ వాహన సేవలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. గుత్తేదారుల తరహాలో ఇష్టారాజ్యంగా కాకుండా సాంకేతికంగా, శాస్త్రీయంగా మరమ్మతులు చేస్తున్నారు. అయితే రోజుకు 20 మించి గుంతల్ని పూడ్చడంలో అధికారులు చొరవ కనిపించడం లేదు. ఈ యంత్రాల ద్వారా రోజుకు వంద వరకు గుంతల్ని పూడ్చవచ్చని అధికారులు భావించినప్పటికీ ఏజెన్సీ ప్రతినిధులు అలసత్వం వహిస్తున్నారు.

| | |
|---|---|
| ఇప్పటికే పూడ్చిన గుంతలు | 300 |
| జి.టి.రోడ్లలో ఏర్పడినవి | 760 |
| పూడ్చేందుకు అనువుకాని పెద్దవి | 10 |
| నగరంలో సీసీ రోడ్లపై ఏర్పడినవి | 584 |
| ఏడాదికి అవసరమైన నిధులు | రూ.కోటి |

### తితిదే రహదారుల్లో..?

తిరుపతిలోని ప్రధాన రహదారులన్నీ తితిదే నిర్వహణలో ఉన్నాయి. సమస్య తితిదేకి అప్పగించిన రోడ్లలోనే ఉంటోంది. నగరంలోని తొమ్మిది రోడ్లను తితిదే నిర్వహిస్తుండగా.. ప్రస్తుతానికి వాటి మరమ్మతులను నగరపాలిక చేపట్టడం లేదు. తితిదే అధికారులతో చర్చించి వారి ద్వారానే మరమ్మతులు పూర్తి చేయాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఇవి కాకుండా ఎక్కువగా రద్దీ ఉన్న ప్రధాన రహదారులకు తారు వేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం ఇప్పటికే పది రోడ్లను ఎంపిక చేసి రూ.20 లక్షలతో పనులు చేపట్టేందుకు త్వరలో టెండర్లు ఆహ్వానించనున్నారు. నగరంలోని మరమ్మతులకు అవకాశం లేని రోడ్లను తారుతో కొత్తగా నిర్మించనున్నారు.

## జిమ్ పరికరాల వితరణ

రేణిగుంట: రేణిగుంట విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్న సీఐఎస్ఎఫ్ యూనిట్‌కు అమరరాజ గ్రూప్ రూ.13 లక్షల విలువైన ఆధునిక జిమ్ పరికరాలను విరాళంగా అందించింది. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమరరాజ సంస్థల సీఎండీ గల్లా జయదేవ్ మాట్లాడుతూ దేశ విమానాశ్రయాల భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఆరోగ్యం దేశ భద్రతకు మూలాధారమని, వారి శారీరక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ జిమ్ పరికరాలను విరాళంగా అందించినట్లు తెలిపారు. విమానాశ్రయ సీఐఎస్ఎఫ్ చీఫ్ అనురాగ్, అమరరాజ ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ హర్షవర్ధన్ గౌరినేని, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు గల్లా అశోక్, గల్లా సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI**

O. E. P. No. 16 of 2024
O. S. No. 14 of 2021
Between: G.Dileep Kumar ... Decree Holder/ Plaintiff
And:
P.Sarada ...Judgment debtor/ Defendant

Notice To The J.Dr

To
P.Sarada, W/o P.Srinivasa Rao, House wife and business, Hindu, aged 35 years, residing at D.No.19-7-104/A.1, Gopal Raju Colony, R. C. Road, Tirupati, Chittoor District.

Decree Holder has filed petition in the above matter. If you have got any objection you may appear before this Court at 10.30 A.M. on 20-01-2026 either in person or through an advocate and file you objection. If you fail to do so, the matter will be decided exparte.

Hearing date: 20-01-2026

M.SIDDA REDDY
Advocate, Tirupati.

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL CIVIL JUDGE [ JUNIOR DIVISION ], TIRUPATI**

O.S No. 594/2025
D.Subramanyam Reddy ...Plaintiff
Vs
A.Gopala krishna ...Defendant

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై దావాలో నెంబరుగల O.S No. 594 / 2025 పై కోర్టు నందు మీ పై దావా దాఖలు చేసియున్నారు. మీకు ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో పై కోర్టు నందు 20.01.2026 వ తేదిన ఉదయం 10.30 గంటలకు స్వయంగానీ లేదా వకీలు ద్వారా గాని హాజరు కావలెను. అట్లు లేనియెడల మీ పరోక్షమున ఎక్స్‌పార్టీ గా తీర్మానించబడును.

(By Order of the Court)
V.BHARGAVI YADAV, B.A LLB.,
Advocate, Tirupati. cell: 9290104511

# సంప్రదాయ సంబరం.. అంబరం

గాంధీరోడ్డు : భోగి మంటలతో తాతానగర్ కాలనీ వాసులు

తిరుపతి బృందం, న్యూస్‌టుడే: సంస్కృతి సంప్రదాయాల సమూహమే సంక్రాంతి అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎయిర్ బైపాస్ రోడ్డులోని రాస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి పండగను నిర్వహించారు. రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, సంయుక్త కార్యదర్శి మమత, సంచాలకులు నాగరాజు, ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని పలు విద్యా సంస్థలు, ప్రైవేటు వేదికల వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి.

రాస్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మహిళలు

బహుమతులతో ఎన్టీఆర్ నగర్‌వాసులు

టగ్ ఆఫ్ వార్‌లో ఎమ్మెల్యే ఆరణి, ఆర్సీ మునికృష్ణ, సామంచి, భానుప్రకాష్‌రెడ్డి

## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి నా కక్షిదారులు రాజా శ్రీనివాసరావు గారి కుమారులు 1)రాజా సాకేత్‌రామ్ 2) రాజా వెంకట అభినవ్ రామ్, డి.నెం.6-7-595, శ్రీపురం కాలనీ, కె.టి.రోడ్డు, తిరుపతి, అనువార్ల తరపున తెలియజేయడం ఏమనగా..

నా కక్షిదారులు క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిని బి.రామచంద్రారెడ్డి గారి కుమారుడు బి.గోపినాథరెడ్డి, డి.నెం. 18-1-680/5, భవాని నగర్, తిరుపతి అనువారి నుండి కొనుగోలు చేయుటకు సమ్మతించి అగ్రిమెంటు చేసుకొని విక్రయ దస్తావేజు పొందగలరు. సదరు బి.గోపినాథ రెడ్డి సదరు ఆస్తిని వి.మధుసూదన నాయుడు గారి ద్వారా డాక్యుమెంట్ నెం.3992/2021, తేది: 30.06.2021 విక్రయము మరియు కె.రాధా ప్రగిరాల ద్వారా తేది: 17.07.2021 పత్రంనెం.4362/2021గా విక్రయము పొందియున్నారు. సదరు గోపినాథ గారు ఇదివరలో ఇతరులకు విక్రయించిన జాగాలు పోను మిగిలిన జాగా రెవిన్యూ వారు జారీ చేసిన అడంగల్ ప్రకారం తన అనుభవంలో ఉన్న ఎ.0.04 సెంట్లు, సర్వేనెం.212/8సి2/ఏ దామినేడు గ్రామలెక్కదాఖలా ఆస్తిని నా కక్షిదారులు కొనుగోలు చేయుటకు నిశ్చయించుకొనియున్నారు.సదరు విషయమై ఎవ్వరికైనా ఏలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల 7 రోజులలోగా నాకు గాని నాక్షిదారులకు గాని తెలియపరచగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా కక్షిదారులు బాధ్యులు కారు.

షెడ్యూలు:- తిరుపతి జిల్లా, రేణిగుంట సబ్‌డి, తిరుపతి రూరల్ మండలం, నెం.11 రు తిరుచానూరు గ్రూపుకు చెరిన తిరుచానూరు గ్రామ పంచాయతీ 9వ వార్డు గజలక్ష్మీ లేఔట్ రెసిడెన్షియల్ ఏరియాలో నెం.22రు దామినేడు గ్రామలెక్కదాఖలా సర్కారు నంజ సర్వేనెం.212 /8సి2/ఏరు పూరా విస్తీర్ణం ఎ.0.23 సెంట్లలో నేను ఇదివరలో మీకు విక్రయించిన విస్తీర్ణం ఎ.0.19 సెంట్లు పోను మిగిలిన ఎ.0.04 సెంట్లకు హద్దులు కొలతల వివరములు:- తూర్పు: మీ యొక్క భూమి, పడమర: బండిబాట, ఉత్తరము: సర్వేనెం.212/7రులో గల బండిబాట, దక్షిణం: నా యొక్క భూమి. ఈ నాలుగు హద్దుల మధ్య ఎ.0.04 సెంట్లు లేక 193.6 చ.గజములు గల జాగా మాత్రం విక్రయం

కె.రమేష్‌బాబు, అడ్వకేట్,
డి.నెం.18-8-17ఎ, మధురానగర్, తిరుపతి,సెల్: 9440095932

## అతిథి భవనం.. పార్కింగ్ కనం

తిరుమలలో పార్కింగ్ సమస్యలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రైవేటు వాహనాల రాక తోడు తితిదే అతిథి గృహాల వద్ద సరైన ఏర్పాట్లు లేకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. తితిదే అతిథి గృహాల విరాళ పథకం కింద పలువురు దాతలు ఎంబీసీ పరిధిలోని అదనపు ఈవో కార్యాలయం పక్కన నూతనంగా పలు భవనాలు నిర్మించారు. వాటిలో నామమాత్రంగా ఒకట్రెండు వాహనాలకే పార్కింగ్ ఏర్పాట్లు ఉండటంతో వీఐపీ భక్తులు తమ వాహనాలను భవనానికి ఎదురుగా ఉన్న రహదారిపైనే ఆపుతున్నారు. దీంతో సమీపంలోని న్యాయస్థానం, ఇతర కార్యాలయాలకు వెళ్లేందుకు సంబంధిత సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు చొరవతీసుకుని సమీపంలో పార్కింగ్ ప్రాంతం చూపడం లేదా భవన నిర్మాణ సమయంలోనే తగిన స్థలం వదిలేలా చూడాలని భక్తులు విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, తిరుమల

## భీష్మయ్య నాయుడు సేవలు చిరస్మరణీయం

తిరుపతి (నగరం), చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: తితిదే మాజీ వైద్యాధికారి భీష్మయ్యానాయుడు సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. చంద్రగిరి మండలం శేషాపురంలో ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం భీష్మయ్యనాయుడు కుటుంబ సభ్యులు బొచ్చా చరణ్, కిరణ్, న్యూరోసర్జన్ చంద్రశేఖర్‌నాయుడు, దీప్తి, శోభాను ముఖ్యమంత్రి పరామర్శించారు.

సీఎంను కలిసిన ప్రణీత్ : నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, సినీనటుడు నారా రోహిత్‌ను ఎడిఫై విద్యాసంస్థల డైరెక్టర్, ప్రణీత్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రణీత్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని సత్కరించారు. ఫౌండేషన్ తరఫున చేపడుతున్న సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు.

భీష్మయ్యనాయుడు కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబు

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: సమస్య: తిరుపతి - పచ్చికాపల్లం ప్రధాన రహదారిలో చిట్టత్తూరు క్రాస్ వద్ద ప్రయాణికులు, విద్యార్థులు వేచి ఉండటానికి ఎలాంటి బస్ షెల్టర్లు లేవు. స్పందించి ఏర్పాటు చేయాలి.

- రమణ, ద్విచక్ర వాహన చోదకుడు

సమాధానం : సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్మాణానికి కృషి చేస్తాం. -పులిరాంసింగ్, ఎంపీడీవో

కానుకలు అందిస్తున్న శివయాదవ్, కృష్ణమూర్తిరెడ్డి

## పంచాయతీ సిబ్బందికి సంక్రాంతి కానుక

తిరుపతి (గ్రామీణం) న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకుని మండలంలోని చిగురువాడ సచివాలయ సిబ్బందికి తెదేపా నాయకుడు వార్తాల శివయాదవ్ సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. మంగళవారం పారిశుద్ధ్య సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లకు నిత్యావసర సరకులు, సచివాలయ సిబ్బందికి పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యదర్శి లక్ష్మి, తెదేపా రైతు నాయకులు క్రిష్ణమూర్తిరెడ్డి, నాగరాజుయాదవ్, కె. గోపాల్, భాస్కర్‌యాదవ్, కృష్ణయ్య, ఖలీల్ సాహెబ్, మునస్వామియాదవ్, చెంచురామయ్య పాల్గొన్నారు.

# పందేలతో నిబంధనల కుదేలు

పోలీసులు వద్దంటున్నా సన్నాహాలు

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: సంక్రాంతి అంటేనే గ్రామీణ వాతావరణం ఉట్టిపడే పండుగ. సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మీయత, అనురాగాలకు నెలవు. దేశవిదేశాల్లో ఉన్న తెలుగువారు తమ సొంత గ్రామాలకు చేరుకోవడం ఆనవాయితీ. ఇటువంటి పెద్ద పండగలో పశువుల జాతర నిర్వహించడం దశాబ్దాలుగా వస్తోంది.

### నెల ముందు నుంచే హడావుడి

చంద్రగిరి, రామచంద్రాపురం, పాకాల మండలాల్లో సంక్రాంతికి నెలరోజుల ముందు నుంచే సందడి మొదలవుతోంది. చంద్రగిరి మండలంలోని రాయలపురం, కొత్తశానంబట్ల, చిన్నరామాపురం పంచాయతీల్లో ఇప్పటికే నిర్వహించారు. జాతర నిర్వహణపై ఇటీవల పలు గ్రామాల్లో ఘర్షణలు సైతం జరిగాయి. చంద్రగిరిలోని రంగంపేటలో నిర్వహించే పరసకు రాష్ట్ర వ్యాప్తంగా పేరుంది. ఎంతో అట్టహాసంగా సాగే ఈ పశువుల పరసను వీక్షించడానికి ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం రానున్నారు. పనపాకంతోపాటు రామచంద్రాపురం మండలంలోని అనుప్పల్లి, వేపకుప్పం, బొప్పరాజుపల్లి, పీపీపురం, పాకాల మండలంలోని గాదంకి, ఇరంగారిపల్లి, కావేటివారిపల్లిలో పండగ తర్వాత నిర్వహించనున్నారు.

చంద్రగిరి : ఇటీవల ఓ గ్రామంలో నిర్వహించిన జాతర

### క్షతగాత్రులవుతూ..

యువత కోడెగిత్తలతో పోటీపడి పలకలు సొంతం చేసుకోవడంలో తరచూ క్షతగాత్రులవుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఈ తరహా వేడుకలు వద్దని ప్రభుత్వం, పోలీసులు ఎంత చెప్పినా సంప్రదాయాలను వదులుకోమంటారా? అంటూ నిబంధనలు లెక్క చేయడం లేదు. పలు పంచాయతీల్లో జాతరను జల్లికట్టు తరహాలో నిర్వహిస్తుండటం, రాజకీయ పార్టీల రంగులు, నేతల చిత్రాలు ప్రదర్శిస్తుండటంతో సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ఇప్పటికే ఆంక్షలు విధించారు.

తిరుపతికి చేరుకున్న తుడా వీసీ గోవిందరావు

## నేడు బాధ్యతల స్వీకరణ

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) ఉపాధ్యక్షులుగా ఆర్.గోవిందరావు బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. మంగళవారం రాత్రి ఆయన తిరుపతికి చేరుకోగా తుడా కార్యదర్శి ఇతర అధికారులు స్వాగతం పలికారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

చంద్రగిరి, న్యూస్‌టుడే: తాటితోపు సమీపంలోని ఇటుకల బట్టీ వద్ద రైలు కిందపడి ఓ వ్యక్తి దుర్మరణం చెందారు. రైల్వే పోలీసుల సమాచారం మేరకు.. సోమవారం రాత్రి పది గంటల సమయంలో ఓ వ్యక్తిని రైలు ఢీకొనడంతో గుర్తుపట్టడానికి వీలులేనంతగా శరీరం ఛిద్రమైంది. మృతుని ఎడమ భుజంపై ఓం, కింద ఆంగ్లంలో కె అక్షరంతో పచ్చబొట్టు ఉంది. చిత్తూరు రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

చంద్రగిరి, న్యూస్‌టుడే: సంక్రాంతి సంప్రదాయం ముసుగులో జీవహింసకు పాల్పడినా కోడిపందేలు, జూదం, మట్కా వంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినమైన కేసులు నమోదు చేస్తామని సీఐ సురేష్‌కుమార్ హెచ్చరించారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, రహస్య పోలీసు బృందాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖో-ఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

## ఆకట్టుకుంటున్న గాంధీ శిల్ప బజారు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో చేనేత, జౌళీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిల భారత హస్తకళల గాంధీ శిల్పబజారు నగరవాసులను ఆకట్టుకుంటోంది. ఈ బజారులో దేశం నలుమూలల నుంచి జాతీయ, రాష్ట్ర అవార్డు గ్రహీతలు అనేకమంది పాల్గొని తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఆభరణాలు, కార్పెట్లు, ఆర్ట్ మెడల్‌వేర్, చేనేత వస్త్రాలు, డ్రైఫ్లవర్ ఉత్పత్తులు, లెదర్ వస్తువులు, జూట్ హస్తకళలు, చెక్క, రాతి శిల్పాలు, కళంకారీ చీరలు అనేక ఉత్పత్తులు నగరవాసులకు అందుబాటులో ఉంచారు. ఈనెల 15 వరకు జరిగే మేళాను సద్వినియోగం చేసుకోవాలని శిల్పారామం ఛైర్‌పర్సన్ మంజులా రెడ్డి, సీఈవో స్వామినాయుడు విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం చేతివృత్తి కళాకారులను ప్రోత్సహించేందుకు తిరుపతిలో జాతీయస్థాయి గాంధీ శిల్పబజారు ఏర్పాటు చేసిందన్నారు.

దహనక్రియలు

మంచికి మారుపేరుగా నిలిచి, అందరికీ ప్రేమానురాగాలు పంచిన మా ఇంటి దైవం శ్రీ బీగాల రామకృష్ణ గారు 11-01-2026వ తేది ఆదివారం మ॥ 2.15 ని॥లకు స్వర్గస్తులైనారు. వీరి దహనక్రియలు 14-01-2026వ తేది బుధవారం ఉ॥ 9గం॥ల నుండి 10గం॥ల మధ్య వారి స్వగృహం డి.నెం. 258, దొడ్డాపురం వీధి, తిరుపతి నుండి అంతిమయాత్ర ప్రారంభమై మా స్వగ్రామం చంద్రగిరి (మం), మల్లయ్యపల్లి లోని మా తోట నందు జరుగునని తెలియజేయడమైనది.

కీ॥శే॥ శ్రీ బీగాల రామకృష్ణ గారు
B.A., B.L., Advocate, తిరుపతి

శోకతప్త హృదయాలతో... కుటుంబ సభ్యులు

# వైమానిక రంగం
# అవకాశాలు అపారం

**వృద్ధిలోకి వచ్చే రంగాన్ని ముందుగానే ఒడిసి పట్టుకున్నవారు విజేతలవుతారు. మన కళ్లెదుటే కనిపిస్తూ శరవేగంగా ఆకాశయాన రంగం విస్తరిస్తోంది. పదేళ్ల ముందు తక్కువ మందే విమానం ఎక్కేవారు. కానీ 2015 తర్వాత కొత్త తరం, పాతతరం అంతా కలిసి తీర్థయాత్రలు, విహార యాత్రలు ఎక్కువగా చేస్తున్నారు. రైల్వేస్టేషన్లు, ఆర్టీసీ కాంప్లెక్స్‌ల మాదిరి ఇటీవలి కాలంలో విమానాశ్రయాలూ ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి.**

### పదేళ్లలో జిగేల్!

2014 ముందు వరకూ నిద్రాణంగా ఉన్న భారత విమానయాన రంగం 2015 నుంచి లేచి జూలు విదిల్చింది. సరళీకృత ఆర్థిక విధానాల కారణంగా దేశంలో ఐటీ, కార్పొరేట్ రంగం విస్తరిస్తుండటంతో ఈ రంగానికి రెక్కలు వచ్చాయి. ఆదాయ మార్గాలు పెరగడంతో విమానం ఎక్కేవారి సంఖ్యా ఎక్కువవుతోంది. పర్యాటకం, ఉద్యోగం, వర్తకం నిమిత్తం ఎక్కువ మంది విమానం ఎక్కడానికే ప్రాధాన్యమిస్తున్నారు. ఇలా ఎన్నో పరిణామాలతో ఈ పదేళ్లలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా భారత విమానయాన రంగం అవతరించింది. 2030 నాటికి గ్లోబల్ ఏవియేషన్ పవర్ హౌస్‌గా ఆవిర్భవించనున్నదని పౌరవిమానయాన మంత్రిత్వశాఖ అంచనా వేస్తోంది.

### ప్రభుత్వ చేయూత

ప్రైవేట్ రంగానికి ప్రభుత్వ సహకారం ఉంటేనే ముందుకెళ్ల గలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ రంగంలో వైమానిక రంగంలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టింది. ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై భారీ పెట్టుబడులు పెడుతోంది. ఇందులోనూ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంతో 2014 వరకు దేశంలో 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండగా 2025 నాటికి వాటి సంఖ్య 175కి పెరిగింది. వీటిని 2047 నాటికి 350 నుంచి 400 వరకు విస్తరించే లక్ష్యంగా పౌర విమానయాన రంగం పనిచేస్తోంది.

ఆ కంపెనీ అతలాకుతలమైంది. ప్రభుత్వ నిబంధనలను వెంటనే అమలు చేయాలంటే 500 మంది పైలట్లు అవసరమని అంచనా వేసింది. కానీ ఇంత మందిని ఒకేసారి సమకూర్చడం కష్టం. కనీసం రెండేళ్లైనా సమయం పడుతుంది. ఈ రంగాన్ని పైలట్ల కొరత తీవ్రంగా వెన్నాడుతోంది. ఒక్క పైలట్లే కాదు.. సుశిక్షితులైన సిబ్బంది కోసం ఈ రంగం ఎదురుచూస్తోంది. వివిధ విభాగాలలో విమానయాన సంస్థలకు సిబ్బంది అవసరం ఉంది.

### మనకేంటి?

ఉపాధి పథం నైపుణ్య సాధనం

యువ ఉద్యోగ ఆశావహులు వైమానిక రంగంలో కెరియర్ అవకాశాలనూ పరిశీలించాలి. ఎయిర్‌పోర్టులు పెరుగుతుండటం, విమానయాన సంస్థలు, విమానాల సంఖ్య రెట్టింపు అవుతుండటం, విమాన ప్రయాణికుల సంఖ్య చాలా ఎక్కువ కావడం..

ఈ పరిణామాల ఆధారంగా ఈ రంగంలో అవకాశాలపై దృష్టి పెట్టాలి. కొద్ది రోజుల కింద ఈ రంగంలో అత్యధిక మార్కెట్ వాటాతో దూసుకెళుతున్న విమానయాన సంస్థపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ (డీజీసీఏ) ఆంక్షలు విధించడంతో

**విమాన సర్వీసుల నిర్వహణ:** ఒక విమానం ఎయిర్‌పోర్టు నుంచి కదలడానికి ముఖ్యమైన సిబ్బంది ఉండాలి. విమానాన్ని నడిపేందుకు పైలట్, కో-పైలట్, ప్రయాణికుల అవసరాలను పర్యవేక్షించే కేబిన్ క్రూ, ఫ్లయిట్ ఎయిర్‌పోర్టును వదిలేందుకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించే ఫ్లయిట్ డిస్పాచర్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విభాగం సిబ్బంది అవసరం.

**టెక్నికల్ పోస్టులు:** ఎయిర్‌పోర్టులో మనకు ప్రత్యక్షంగా కనిపించని కొన్ని టెక్నికల్ పోస్టులున్నాయి. ఎయిర్ క్రాఫ్ట్ సాంకేతిక నిర్వహణను పరిశీలించే ఇంజినీర్, నిబంధనల ప్రకారం ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి ఎయిర్ క్రాఫ్ట్స్ డిజైన్ ఇంజినీర్లు, విమాన సర్వీసుల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పర్యవేక్షించే క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు ప్రతి విమానయాన సంస్థకూ అవసరం.

**ఎయిర్‌పోర్టు, ఎయిర్‌లైన్ నిర్వహణ:** మనం విమానంలోకి ప్రవేశించే ముందు వివిధ హోదాల్లో సిబ్బంది సేవలందిస్తుంటారు. ప్రతి ఎయిర్‌లైన్ సంస్థకూ ఎయిర్‌పోర్ట్ మేనేజర్లూ, సహాయకులూ ఉంటారు. కస్టమర్ సర్వీస్, క్షేత్రస్థాయి సిబ్బంది (గ్రౌండ్ స్టాఫ్), టికెటింగ్ ఎగ్జిక్యూటివ్, ఆపరేషన్స్ మేనేజర్లు ప్రతి ఎయిర్‌లైన్ సంస్థకూ అవసరం.

**ఇతర సిబ్బంది:** కొన్ని విమానయాన సంస్థలు కొన్ని విధుల కోసం కన్సల్టెంట్లను నియమించుకుంటాయి. ఉదాహరణకు విమానంలో నింపే ఇంధనం ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. దీన్ని చూసేందుకు సిబ్బంది ఉన్నప్పటికీ ఉన్నత స్థాయి పర్యవేక్షణకు కన్సల్టెంట్లను ఎయిర్‌లైన్ సంస్థలు తీసుకుంటాయి. భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించే ఎయిర్ క్రాఫ్ట్ సేఫ్టీ అధికారులు, డీజీసీఏ ఆంక్షలను అమలు చేసేలా ఎయిర్ క్రాఫ్ట్ నిర్వహణ కార్యకలాపాలను పర్యవేక్షించే రెగ్యులేటర్ అధికారులుంటారు.

### ఏఐకి దూరంగా..

ఉద్యోగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కబళిస్తున్న వేళ ఆ ప్రభావం నామమాత్రంగా పరిమితమైన రంగం విమానయానం. నాణ్యతా ప్రమాణాల అమలు, ఎయిర్‌లైన్స్ ఆపరేషన్లలో ఇప్పటికీ ఏఐని పరిమితంగానే వినియోగిస్తున్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ రంగంలో ఏఐ ప్రభావం కొన్ని సాంకేతిక విభాగాలకే పరిమితమవుతుంది. కాబట్టి రాబోయే ఐదేళ్ల తర్వాత విమానయానంలోకి ప్రవేశించాలని ఇప్పుడు నిర్ణయించుకున్నా.. భేషుగ్గా ముందుకు వెళ్లవచ్చు. అయితే స్వీయ ఆసక్తి, సాధించాల్సిన నైపుణ్యాలు అందుబాటులో ఉన్న కోర్సులపై అవగాహన ఏర్పర్చుకోవాలి. సుశిక్షితులైన సిబ్బంది కొరతతో ఇబ్బందిపడుతోన్న ఈ రంగంలో ప్రవేశానికి నిర్ణయం తీసుకోవడం మేలు చేసే అంశమే.

**యస్.వి. సురేష్**
సంపాదకుడు, ఉద్యోగ సోపానం

# చదువు

■ **e-mail:** edc@eenadu.in

**సీఈసీ గ్రూపుతో ఇంటర్మీడియట్ చదువుతున్నాను. సీఐఎంఏ, సీఎఫ్‌ఏల్లో ఏ కోర్సు చేస్తే భవిష్యత్తు బాగుంటుంది?**
**- కవిత**

## సీఐఎంఏ, సీఎఫ్‌ఏల్లో ఏది తీసుకోవాలి?

■ ప్రస్తుతం కామర్స్, ఫైనాన్స్ రంగాల్లో అత్యంత గుర్తింపు పొందిన కోర్సులుగా చార్టర్డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ (సీఐఎంఏ), చార్టర్డ్ ఫైనాన్షియల్ అనలిస్ట్ (సీఎఫ్‌ఏ)లు నిలుస్తున్నాయి.

■ సీఐఎంఏ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ ఆధారిత ప్రొఫెషనల్ కోర్సు. ఇది ఒక సంస్థలో ఖర్చుల నియంత్రణ, బడ్జెటింగ్, వ్యూహాత్మక నిర్ణయాలు, వ్యాపార విశ్లేషణ లాంటి అంశాలపై దృష్టి సారిస్తుంది. ఈ కోర్సును ఇంటర్మీడియట్ తర్వాతే ఫౌండేషన్ స్థాయి నుంచి ప్రారంభించవచ్చు. చదువుతూనే ఉద్యోగ అనుభవాన్ని పొందే అవకాశం ఉండటం దీని ప్రత్యేకత. సీఐఎంఏ అర్హతతో భవిష్యత్తులో కార్పొరేట్ సంస్థల్లో ఫైనాన్స్ మేనేజర్, కాస్ట్ కంట్రోలర్, బిజినెస్ అనలిస్ట్ లాంటి బాధ్యతాయుతమైన ఉద్యోగాలు పొందవచ్చు. విదేశాల్లోనూ సీఐఎంఏకు మంచి గుర్తింపు ఉంది.

■ సీఎఫ్‌ఏ పూర్తిగా ఇన్వెస్ట్‌మెంట్, ఫైనాన్షియల్ మార్కెట్లపై కేంద్రీకృతమైన కోర్సు. షేర్ మార్కెట్లు, బాండ్ మార్కెట్లు, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్, రిస్క్ అనాలిసిస్ లాంటి అంశాలు ఇందులో విస్తృతంగా ఉంటాయి. ఇది అకడమిక్‌గా చాలా కఠినమైన కోర్సుగా పేరు పొందింది. బలమైన గణిత నైపుణ్యాలు, విశ్లేషణాత్మక ఆలోచన అవసరం. సాధారణంగా డిగ్రీ చివరి దశలో లేదా డిగ్రీ తర్వాత ఈ కోర్సును ప్రారంభించడం ఉత్తమం. సీఎఫ్‌ఏ పూర్తిచేసిన వారికి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, అసెట్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ రిసెర్చ్ లాంటి ఉన్నతోద్యోగాలు లభిస్తాయి.

■ ఈ రెండు కోర్సులనూ పోలిస్తే సీఈసీ వాళ్లకు ప్రారంభ దశలో సీఐఎంఏ కొంత సులభంగా, ఆచరణాత్మకంగా ఉంటుంది. ఇది ఒక స్థిరమైన కెరియర్ మార్గాన్ని తొలి దశలోనే అందిస్తుంది. సీఎఫ్‌ఏ మాత్రం ఎక్కువ లోతైన జ్ఞానం, దీర్ఘకాలిక లక్ష్యాన్ని కోరుతుంది. కాబట్టి ఫైనాన్స్ మార్కెట్లపై ప్రత్యేక ఆసక్తి ఉన్నవారు, కఠినమైన చదువుకు సిద్ధంగా ఉన్నవారు సీఎఫ్‌ఏ వైపు వెళ్లవచ్చు.

చివరిగా సీఈసీ గ్రూపు వాళ్లు ముందు సీఐఎంఏ పూర్తి చేసుకోవడం మంచిది. అనుభవం పెరిగిన తర్వాత సీఎఫ్‌ఏ వైపు అడుగులు వేస్తే ప్రయోజనం. ఆసక్తి, సామర్థ్యం, దీర్ఘకాల లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకుని నిర్ణయం తీసుకుంటే, ఈ రెండు కోర్సుల్లో ఏదైనా మీ భవిష్యత్తును విజయవంతంగా మలచగలదు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,
కెరియర్ కౌన్సెలర్

## నాల్కోలో మేనేజర్లు

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో), భువనేశ్వర్.. మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ● మేనేజర్: 48 పోస్టులు
**విభాగాలు:** సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్.
**అర్హత:** సంబంధిత విభాగంలో ఇంజినీరింగ్ డిగ్రీతో పాటు అనుభవం ఉండాలి.
**వేతన శ్రేణి:** నెలకు రూ.70,000 నుంచి 2,00,000 వరకు.
**వయసు:** 38 ఏళ్లు మించకూడదు.
**దరఖాస్తు ఫీజు:** రూ.1000, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.500.
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 02.02.2026.
ఎంపిక: పరీక్ష, ఇంటర్వ్యూలతో. **వెబ్‌సైట్:** https://nalcoindia.com/

## ఎన్ఎస్ఐఎల్‌లో కన్సల్టెంట్లు

న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్), బెంగళూరు.. ఒప్పంద ప్రాతిపదికన కన్సల్టెంట్ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
● కన్సల్టెంట్(ఫైనాన్స్): 02 ● యంగ్ కన్సల్టెంట్- గ్రౌండ్ సెగ్మెంట్: 02 ● కన్సల్టెంట్(హెచ్ఆర్): 02
● కన్సల్టెంట్(పర్చేజ్, స్టోర్): 02 ● యంగ్ కన్సల్టెంట్- ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్: 01 ● యంగ్ కన్సల్టెంట్- మెకానికల్: 01 ● కన్సల్టెంట్(ఇతర విభాగాలు): 05
**అర్హత:** పోస్టు ప్రకారం సంబంధిత విభాగంలో సీఏ, డిప్లొమా, డిగ్రీ, బీఈ/బీటెక్, ఎంబీఏతో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
**వేతన శ్రేణి:** నెలకు యంగ్ కన్సల్టెంట్‌కు రూ.40,000-1,40,000; కన్సల్టెంట్‌కు రూ.50,000-1,60,000; సీనియర్ కన్సల్టెంట్‌కు రూ.80,000-2,20,000.
**వయసు:** కన్సల్టెంట్‌కు 35 ఏళ్లు, సీనియర్ కన్సల్టెంట్‌కు 45 ఏళ్లు, యంగ్ కన్సల్టెంట్‌కు 30 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూలతో.
**దరఖాస్తు ఫీజు:** రూ.590. మహిళలు/ ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు లేదు.
**ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 31.01.2026.
**వెబ్‌సైట్:** https://www.nsilindia.co.in/career

## ఈసీఐఎల్‌లో టెక్నీషియన్లు

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఈఎస్ఐఎల్), హైదరాబాద్.. ఒప్పంద ప్రాతిపదికన పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.
● టెక్నీషియన్: 13 ● సూపర్‌వైజర్: 05 ● డ్రాఫ్ట్స్‌మెన్: 02
**అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమాతో పాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** 35 ఏళ్లలోపు ఉండాలి. **వేతనం:** నెలకు రూ.30,000-41,000. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 20.
ఎంపిక: ఇంటర్వ్యూతో **వెబ్‌సైట్:** https://www.ecil.co.in/jobs.html

---

■ సంక్రాంతి మధుర జ్ఞాపకాలు పంచేలా
■ సొంతూరి ప్రయాణంలో ఓ కొత్త 'మలుపు'

పట్టణపు పరుగుల హోరులో..
మర్చిపోయిన బాల్యం ఒక 'జ్ఞాపకం'!
సెల్‌ఫోన్ రింగుల మోతలో..
మూగబోయిన పలకరింపు ఒక 'సందేశం'!
కానీ.. ఈ సంక్రాంతికి మట్టి పిలుస్తోంది..
వేళ్లూనిన చోటికి వెళ్లి చూడు..
అక్కడ నువ్వు సంపాదించిన హోదాల కన్నా..
నువ్వు వదిలేసిన 'నువ్వు' ఎక్కడో ఒకచోట ఎదురవుతావు!

గుమ్మం ముందు ముగ్గు, గొబ్బెమ్మల వాసన.. గాలిపటాల రెపరెపలు.. ఇవేనా పండగంటే? కాదు. ఏడాది పొడవునా ఏసీ గదుల్లో కీబోర్డులతో కుస్తీ పట్టి, నరాలన్నీ బిగుసుకుపోయిన సగటు నగరజీవికి.. పల్లెటూరు ఒక 'రీఛార్జింగ్ సెంటర్'. కానీ ఈసారి ప్రయాణం కేవలం వెళ్లి రావడానికి కాదు.. మనం వేళ్లూనిన నేలకు మనం ఏం ఇవ్వగలమో ఆలోచించడానికి. ఈ సంక్రాంతి కేవలం పల్లెటూరును చూడటానికే కాదు.. 'శ్రీమంతుడు' సినిమాలోని స్ఫూర్తిని గుండెల్లో మోస్తూ సొంతూరి మట్టిని ముద్దాడటానికి!

### భుజం తట్టే వేళ..

ఊర్లోకి అడుగుపెట్టగానే మొదట వెతుక్కునేది చిన్ననాటి నేస్తాలనే. ఈసారి కలయిక 'హాయ్.. బాయ్'లకే పరిమితం కాకూడదు. ఒకే బెంచ్ మీద కూర్చుని, ఒకే పలక మీద రాసుకున్న మిత్రుల్లో.. బతుకు పోరాటంలో వెనకబడిపోయిన వాళ్లు ఉండొచ్చు. వారిని కలుద్దాం. మనం సాధించిన డిగ్రీలు, హోదాలు ఊరి బయటే వదిలేసి.. మిత్రుల భుజం తడదాం. అవసరమైతే వాళ్ల పిల్లల చదువుకో, వాళ్ల కుటుంబానికో అండగా నిలుద్దాం. స్నేహితుడి కళ్లలో ఆనందం చూస్తే కలిగే తృప్తి.. ఏ కార్పొరేట్ బోనస్‌లోనూ దొరకదు.

- ఈనాడు డిజిటల్, తిరుపతి

## ఊరు పిలుస్తోంది..

### పలకరింపే ఒక పరవశం

● ఊరంటే కేవలం మన ఇల్లు కాదు. ఆ వీధిలో అరుగు మీద కూర్చునే బామ్మ, రచ్చబండ దగ్గర కనిపించే తాత.. వీళ్లందరూ మన బాల్యంలో భాగమే. వాళ్ల దగ్గరకు వెళ్లి, ఆప్యాయంగా చేతులు పట్టుకుని 'బాగున్నావా?' అని పలకరిస్తే చాలు. వాళ్ల కళ్లలో కనిపించే వెలుగు, మనకు వెయ్యి కాంతుల వెలుగునిస్తుంది. మనిషిని మనిషిగా గుర్తించి పలకరించడమే ఈ కాలంలో అసలైన సంపద.

## గుండె తలుపు తడుతోంది..!

### బడి.. జ్ఞాపకాల గుడి

మన అక్షరాలకు ఓనమాలు దిద్దిన ఆ పాత బడి వైపు అడుగులేద్దాం. చిన్నప్పుడు మనం ఆడుకున్న మైదానం. ఆ పాత తరగతి గది.. అందులోని నల్లబల్ల. అవి కేవలం నిర్మాణాలు కాదు.. మన జీవితానికి పునాదులు. ఆ బడిలో ఇప్పుడు చిన్న మరమ్మతులు అవసరం కావొచ్చేమో? సున్నం వెలసిపోయిందేమో? పది మంది మిత్రులం కలిసి ఆ బడి రూపురేఖలు మారిస్తే? అది కదా నిజమైన పండగ! మనకు పాఠాలు చెప్పిన గురువులు ఊర్లోనే ఉంటే.. వారి పాదాలకు నమస్కరిద్దాం. వారి ఆశీర్వాదం తీసుకుందాం.

శ్రీమంతుడు సినిమాలో కథానాయకుడు ఊరిని దత్తత తీసుకుంటాడు. మనం ఊరిని దత్తత తీసుకోనక్కర్లేదు.. కాస్త 'గుర్తుపెట్టుకుంటే' చాలు. మన ఎదుగుదల చూసి ఊరు గర్వపడాలి. మన సాయం చూసి మురిసిపోవాలి. ఊరు మనకు ఎంతో ఇచ్చింది.. ఇప్పుడు మన వంతు. మట్టి వాసనలో మమకారాన్ని ఆస్వాదిస్తూ.. బాధ్యత గల బిడ్డగా తిరిగొద్దాం. అదే కదా అసలైన ఆనందాల సంక్రాంతి!

### నిజమైన 'శ్రీమంతుడు'

● ఈసారి ఊరికి వెళ్దాం..
● జ్ఞాపకాలను నెమరువేసుకుందాం..
● చిన్ననాటి మిత్రులకు అండగా నిలబడదాం..
● చదువుకున్న బడి రుణం తీర్చుకుందాం.

### ప్రకృతిని ఆరాధించే పండగ

**చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే:** ప్రకృతిని ఆరాధించే పండగ సంక్రాంతి అని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంక్రాంతి అందరిలోనూ నూతన వెలుగులు తీసుకొస్తుందని ఆయన ఆకాంక్షించారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

### తితిదే ఛైర్మన్, ఈవో సంక్రాంతి శుభాకాంక్షలు

**తిరుమల, న్యూస్‌టుడే:** భక్తులకు తితిదే ధర్మకర్తల మండలి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరిలు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీవేంకటేశ్వర స్వామివారి కటాక్షాలతో ఈ పర్వదినాన్ని భక్తులందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

---

## టీ తాగండి కప్పు తినండి

టీ తాగాక కప్పు తినొచ్చా! ఇదేంటని అనుకుంటున్నారా? ఇటీవల సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పక్షుల పండగ పురస్కరించుకుని వివిధ స్టాళ్లు ఏర్పాటు చేశారు. సెర్ప్-డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ వద్ద ఆర్గానిక్ టీ కప్పులో సందర్శకులు టీ తాగి.. అనంతరం కప్పును తింటూ కనిపించారు. 'స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సూచనలతో ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్‌కు తనవంతు కృషిగా మహిళ టి. లక్ష్మి వినూత్నంగా ఆలోచించి.. ప్రభుత్వ సహకారంతో వీటిని తయారు చేస్తున్నారు. రోజుకు 2 వేల ఆర్గానిక్ కప్పులు తయారు చేస్తున్నట్లు మహిళ తెలిపారు. వీటి తయారీకి రాగిపిండి, జొన్నపిండి, వరిపిండి, మొక్కజొన్న పిండి మిశ్రమాలతో యంత్రాన్ని ఉపయోగించి తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఆర్గానిక్ కప్పులో టీ 20 నిమిషాల వరకు ఉంటుందని తెలిపారు. టీ తాగిన అనంతరం కప్పును తినవచ్చని.. చిరుధాన్యాలు, మిల్లెట్స్‌తో తయారు చేస్తున్న కారణంగా ఆరోగ్యానికి మంచిదని పేర్కొన్నారు.

-ఈనాడు, తిరుపతి

## విధిగా టిస్ నమోదు చేయాలి: డీఈవో

**చిత్తూరు విద్య, న్యూస్‌టుడే:** జిల్లాలోని ఉపాధ్యాయులందరూ టిస్ తప్పనిసరిగా నమోదు చేయాలని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో ఇంకా 121 మంది నమోదు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే పలుమార్లు చెప్పినా వారు స్పందించడం లేదన్నారు. మధ్యాహ్న భోజనం తాజా కూరగాయలతో అందించాలంటూ ప్రభుత్వం ప్రతి పాఠశాలకు కిచెన్ గార్డెన్ పెంచేందుకు రూ.5వేలు అందజేస్తుందని తెలిపారు. విద్యార్థుల వివరాలు యూడైస్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

## గణనాథుడి సేవలో దర్శకుడు బాబీ

**కాణిపాకం, న్యూస్‌టుడే:** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని సినీ దర్శకుడు బాబీ కుటుంబ సభ్యులతో కలసి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శన అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

సినీ దర్శకుడు బాబీని ఆశీర్వదిస్తున్న వేదపండితులు

## సాగునీటి సంఘాలకు ఊరట

నామినేషన్‌పై రూ.10 లక్షల వరకు పనులు

**నాయుడుపేట, న్యూస్‌టుడే:** జిల్లాలో సాగునీటి వినియోగదారుల సంఘాలకు ప్రభుత్వం ఊరట కలిగించింది. నామినేషన్ పద్ధతిలో రూ.10 లక్షల వరకు టెండర్లు లేకుండానే పనులు చేసే అవకాశం కలగనుంది. చెరువులు, కాలువల మరమ్మతులన్నీ ఇప్పటివరకు రూ.5 లక్షల లోపే ఉన్నా సాగునీటి సంఘాలు నామినేషన్ పద్ధతిలో చేస్తున్నాయి. పనుల అంచనాలు, విలువలు మూడింతలు పెరగడంతో ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో నామినేషన్ పద్ధతిలో రూ.10 లక్షల వరకు పనులు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో కొత్త సంఘాలకు కూటమి ప్రభుత్వం కొంత ఊరట కలిగించింది.

**జాప్యాన్ని నివారించేందుకు..** జిల్లాలో చెరువులు, ప్రాజెక్టుల పరిధిలో 610 వరకు నీటి వినియోగదారుల సంఘాలున్నాయి. ఏటా చెరువులు, పంట కాలువలు మరమ్మతులకు గురైనప్పుడు జలవనరుల శాఖ అధికారులు అంచనాలు తయారు చేసి రూ.5 లక్షలు పైగా పనులకు టెండర్లు నిర్వహిస్తారు. దీంతో పనుల్లో జాప్యం జరిగేది. దీన్ని నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నీటి సంఘాల నిర్వహణ గాలికొదిలేసింది. కూటమి ప్రభుత్వం ఇటీవల ఎన్నికలు నిర్వహించి వీరికి బాధ్యతలు అప్పగించి రూ.10 లక్షల వరకు పనులు చేసే వెసులుబాటు కల్పించడంతో జిల్లాలోని నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వైకుంఠ ఏకాదశికి చక్కటి దర్శనం

భారత క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్

**తిరుమల, న్యూస్‌టుడే:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామిని వైకుంఠ ఏకాదశి రోజు దర్శించుకోవడం అద్భుతమైన అనుభూతిని కల్పించిందని భారత క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. జీవితంలో మర్చిపోలేని దర్శన భాగ్యం కల్పించారని, తితిదే ఆధ్వర్యంలో భక్తులకు చక్కటి సౌకర్యాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

తిరుపతి జిల్లా వార్తలు

## యువకుడి అనుమానాస్పద మృతి

**మనుబోలు, న్యూస్‌టుడే:** కారులో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన మనుబోలు మండలం గురివిందపూడి అడ్డరోడ్డు సమీపంలోని ఓ లేఅవుట్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... తిరుపతి జిల్లా తడ మండలం భీములవారిపాళేనికి చెందిన సుందరం రాజు(40) సోమవారం ఉదయం కారులో పని నిమిత్తం నెల్లూరుకు బయల్దేరారు. మార్గమధ్యలో గురివిందపూడి సమీపంలోని ఓ లేఅవుట్‌లో కారులోనే మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. గుండెపోటుతో మరణించి ఉండొచ్చని భావిస్తున్నారు. మృతుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని, గతంలో రెండు సార్లు గుండెపోటుకు గురైనట్లు బంధువులు చెప్పారని ఎస్సై రాకేశ్ తెలిపారు. అయితే మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళ మరణంపై అనుమానాలు

**తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే:** మంగళం పరిధిలోని రణధీరపురం గ్రామ పంచాయతీ బీటీఆర్ కాలనీకి చెందిన జయకూడి(40) అనే మహిళ మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. తిరుచానూరు సీఐ సునీల్ కుమార్, మంగళం క్లస్టర్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల మేరకు.. జయకూడి భవన నిర్మాణ పనులు చేసుకుంటూ జీవనం సాగించేది. భర్త శేఖర్ రెండేళ్ల కిందట అనారోగ్యంతో మృతిచెందారు. కుమారుడు వేలూరులో చదువుతుండగా కుమార్తెకు ఇటీవల వివాహం జరిగింది. ఈమెతోపాటు పనులకు వెళ్లొచ్చే జయకుమార్ అలియాస్ విజయ్ అనే వ్యక్తి సోమవారం అర్ధరాత్రి మృతురాలి ఇంటికి వచ్చాడని, మంగళవారం తెల్లవారు జామున ఇంటిలో నుంచి అనుమానాస్పదంగా పరిగెత్తుతుండగా స్థానికులు పట్టుకొని తమకు సమాచారం ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలోనే అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## అంతిమ ఘడియల్లోనూ.. అన్యోన్యం

### గంటల వ్యవధిలో భార్యాభర్తల మృతి

శ్రీరాములు, అంజమ్మ (పాతచిత్రం)

ఒకటా.. రెండా.. అరవై ఏళ్లకు పైగా అన్యోన్య దాంపత్యం వారిది. ఏనాడు ఒకరినొకరు విడిచి ఉండలేదు. చిన్న చిన్న గొడవలు వస్తే సర్దుకుపోయారు.. పిల్లలు, చుట్టుపక్కల వారికి ఆదర్శంగా నిలిచారు. చివరికి అంతిమ ఘడియల్లోనూ తోడుగా వెళ్లిపోయారు ఆ దంపతులు. కళ్ల ముందే భార్య ప్రాణం పోవడం చూసి ఆ భర్త తట్టుకోలేకపోయారు. చివరివరకు తోడుగా ఉంటానని పెళ్లినాడు ఇచ్చిన మాట ప్రకారం ఇల్లాలు మృతి చెందిన రెండు గంటల్లోనూ తానూ కన్ను మూసిన ఘటన బి.కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది.

కోటావూరు పంచాయతీ అమరనారాయణపురానికి చెందిన అంజమ్మ (85), శ్రీరాములు (90) భార్యాభర్తలు. వారు అన్యోన్యంగా జీవించేవాళ్లు. అంజమ్మకు పక్షవాతం రావడంతో కొన్నాళ్లుగా మంచానికే పరిమితం అయ్యారు. వృద్ధాప్యంలోనూ ఆమె బాగోగులు శ్రీరాములు చూసుకునేవారు. ఈనెల 5న మదనపల్లె- ములకలచెరువు జాతీయ రహదారిని శ్రీరాములు దాటి వెళ్తుండగా ద్విచక్ర వాహనదారుడు ఢీకొన్నాడు. గాయాలపాలైన ఆయనను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఇంటికి రెండు రోజుల క్రితం వచ్చిన ఆయన కోలుకున్నాడు. మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో అంజమ్మ ఆరోగ్యం విషమించి తుదిశ్వాస విడిచారు. భార్య మరణంతో కుంగిపోయిన పెద్దాయన పది గంటల సమయంలో కుప్పకూలిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. భార్యాభర్తలకు అంత్యక్రియలను నిర్వహించారు. **- న్యూస్‌టుడే, బి.కొత్తకోట**

## రూ.35 లక్షల ఆభరణాలు చోరీ

**రైల్వేకోడూరు, న్యూస్‌టుడే:** పట్టణంలోని చింతనగర్‌లోని తాళ్లపాక సిద్దారెడ్డి ఇంట్లో మంగళవారం చోరీ చోటుచేసుకుంది. గత శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి, అక్కడి నుంచి శ్రీశైలం వెళ్లారు. తిరిగి మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి తాళాలు పగిలిపోయి ఉండడాన్ని గమనించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని రూ.35 లక్షల విలువైన 250 గ్రాముల బంగారం, అరకిలో వెండి వస్తువులు, రూ.25వేల నగదును దొంగలు దోచుకుపోయినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీఐ చంద్రశేఖర్, ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి విచారణ చేపట్టారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలు సేకరిస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చిందరవందరగా బీరువాలోని వస్తువులు

(c) eenadu

# శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## చెంగాళమ్మ పరమేశ్వరిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో రాహు, కాల సమయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

కాలభైరవుడికి కర్పూర హారతులు ఇస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు

## కాలభైరవుడికి విశేష అభిషేకాలు

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీకాలభైరవస్వామికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం గోక్షీరంతో పాటు వివిధ పూజా ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. ధూప, దీప, నైవేద్యాల అనంతరం ఉత్సవ మూర్తికి ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు.

మహిళలకు బహుమతులు అందజేస్తున్న యంగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు

## సంప్రదాయాలు పరిరక్షించుకోవాలి

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** పాశ్చాత్య దేశాలు సైతం అనుసరిస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను మనమే పరిరక్షించుకోవాలని యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ అధ్యక్షులు హేమకుమార్, ఎగ్జిక్యూటివ్ వలయాధికారిణి లావణ్య సంయుక్తంగా అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని పట్టణంలోని రాజీవ్‌నగర్ వద్ద మంగళవారం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆకట్టుకునే రీతిలో ముగ్గులు వేసిన మహిళలకు సంస్థ తరఫున బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు అంజయ్య, శ్రీనివాసులు, చంద్రశేఖర్, ప్రదీప్‌కుమార్, సురేష్‌బాబు, తేజస్విని, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ లలిత తదితరులు పాల్గొన్నారు.

కొండను ఇష్టానుసారంగా తవ్వేసిన దృశ్యం

## కొండే కదా... తవ్వేసుకో.. అమ్మేసుకో

✦ అధికారులకే బెదిరింపులు
✦ సహజ వనరులు లూటీ

**రేణిగుంట, న్యూస్‌టుడే:** కొండల కబ్జా దారులు ప్రకృతి సంపదను లూటీ చేస్తున్నారు... ఒకటి కాదు...రెండు కాదు... కొండలను, గుట్టలను స్వాహా చేస్తున్నారు... అడ్డు వచ్చిన అధికారులను బెదిరిస్తున్నారు.

### ఇదే ప్రత్యక్ష సాక్ష్యం

గడిచిన ఏడేళ్లుగా రేణిగుంట మండలంలో ప్రకృతి సంపదను లూటీ చేస్తున్నారు. కరకంబాడి లోని తవ్వకాలే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. ఈ గ్రామంలో శేషాచల పర్వతాల్లో భాగమైన కొండలు ఉన్నాయి. ఇవి అటవీ శాఖ పరిధిలోకి వస్తాయి.

కిందిభాగం రెవెన్యూలో ఉంది. పచ్చని కొండల్లో అప్పట్లో వైకాపా నాయకులు, ప్రస్తుతం కూటమి నాయకుల కన్ను పడింది. వైకాపా హయాంలో ఇక్కడ ప్రారంభమైన సహజ వనరుల దోపిడీ నేటికీ కొనసాగుతోంది. ఏకంగా కొండనే మాయం చేసేశారంటే పరిస్థితి ఎలా ఉందో తేటతెల్లమవుతోంది.

### చర్యలు నామమాత్రం

కరకంబాడి పంచాయతీలోని చింతకోన చివరి భాగం పచ్చదనంతో కలకలలాడుతుంది. దీనిపై నేడు కొందరు రాబందుల్లా వాలిపోతున్నారు. గత నెల రోజుల్లో కొండపై సగభాగం తవ్వేశారు. పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న మార్గంలో వైకాపాలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. అదే దారిలో ప్రస్తుతం స్థానిక అధికార పార్టీ నాయకులు నడుస్తున్నారు. ఈ చిన్న కొండకు ఇటు పక్క ఇళ్ల నిర్మాణం, దాని వెనుక మట్టి తవ్వకాలు చేపట్టారు. ఇప్పటికైనా అటవీశాఖ, రెవెన్యూ శాఖలు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.

### నాయకుల నుంచి ఒత్తిడి

ఇక్కడ తవ్వకాలు చేపట్టిన సంగతి ఆలస్యంగా తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పనులను అడ్డుకున్నారు. వెంటనే స్థానిక నాయకులు అధికారులపై బెదిరింపులకు దిగారు. సరిగ్గా వారం క్రితం ఇలాంటి పరిస్థితే దీని సమీప ప్రాంతంలో ఎదురైంది. ఇక్కడ ఏకంగా అధికారులపై దాడులకు దిగారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన నియోజకవర్గ స్థాయి నాయకుల నుంచి ఒత్తిడి తెచ్చి కేసులు లేకుండా చేస్తున్నారు. ఈ అంశంపై తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డిని వివరణ కోరగా ఇప్పటికే అడ్డుకున్నామని, పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

సంక్రాంతి కవి సమ్మేళనం సందర్భంగా సమావేశమైన కవులు, రచయితలు, భాషాభిమానులు

## గళం విప్పిన భాషాభిమానం

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుగా నిర్వహించుకునే సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కవులు తమ దైన రచనలతో గళం విప్పారు. దూర్జటి రసజ్ఞ సమాఖ్య సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఆర్‌పీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో కవి సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెలుగింటి పండగలుగా ప్రసిద్ధి పొందిన భోగి, సంక్రాంతి, కనుమ వైభవాలను ప్రస్ఫుటిస్తూ తమదైన రీతిలో కవులు, రచయితలు వారి రచనలను వినిపించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వేదిక సహాయ కార్యదర్శి తీగల వెంకయ్య, యువశ్రీ మురళీ, సుబ్రహ్మణ్యం, గురునాథం, మునిసుబ్బారెడ్డి, షణ్ముగం, వెంకటస్వామి, చెంచుకృష్ణ పిళ్లై, అమర్‌నాథ్‌రెడ్డి, మంజునాథ్, సహదేవయ్య, రవికుమార్, గోపాలకృష్ణ, గాంధీ, దామోదరస్వామి, సురేష్‌బాబు, రాధాకృష్ణ, చెంగారెడ్డి, గోవిందస్వామి పాల్గొన్నారు.

### కళా ప్రాంగణ పనులు ప్రారంభం

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు దూర్జటి కళా ప్రాంగణ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. వచ్చే నెల 10వ తేదీ నుంచి ప్రారంభమై 13 రోజుల పాటు జరిగే వార్షికోత్సవాలకు సంబంధించి రోజులు దగ్గరగా ఉండటంతో అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రస్తుతం రాజగోపురానికి ఆనుకుని భారీగా కళా ప్రాంగణం ఏర్పాటు చేయనున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

## నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు

**సత్యవేడు, న్యూస్‌టుడే:** వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందించడమే కరెంటోళ్ల జనబాట లక్ష్యమని విద్యుత్తుశాఖ ఏఈ వాసుదేవయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఆంబాక్కం పంచాయతీ విద్యుత్తుశాఖ అధికారులు, సిబ్బంది పర్యటించి, అంబాక్కం ఎస్సీ కాలనీలో పలు సమస్యలను పరిష్కరించారు. అధికారులు కృష్ణారెడ్డి, చంద్రబాబు, మురగయ్య పాల్గొన్నారు.

## పోలీసులకు సమాచారం ఇవ్వండి

**రైల్వేకోడూరు:** పండగలు, సెలవులకు ఊరికి వెళుతున్న వ్యక్తులు ఆ సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని సీఐ చంద్రశేఖర్, రూరల్ సీఐ శ్రీనివాసులు, ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు సమాచారం ఇస్తే ఆయా ప్రాంతాలను పరిశీలించి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సంక్రాంతి సందర్భంగా ఎక్కడైనా కోడి పందేలు, జూదాలు నిర్వహిస్తే తమకు తెలియజేయాలన్నారు.

పరస్పరం అభివాదం చేసుకుంటున్న ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆదిమూలం

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**నాగలాపురం, న్యూస్‌టుడే:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం నారావారిపల్లెలో కలిశారు. నేతలకు ఆయన పండగ శుభాకాంక్షలతో పాటు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను తెలిపారు.

### గోడ కట్టండి.. అవస్థలు తీర్చండి

మండల కేంద్రంలోని శివకంకరపురంలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చుట్టు పక్కల పరిసరాల్లోని ముళ్ల కంపలు, చెత్తతో చిన్నారులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. రాత్రిళ్లు మందుబాబులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. గేదెలు, కుక్కలు అక్కడకు చేరి దాడులు చేస్తున్నాయి. తారు రోడ్డుకు పక్కనే పాఠశాల ఉండటంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదు. అధికారులు ప్రహరీ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులు, గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె

### మూగజీవాల దాహం కేకలు

పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన నీటి తొట్టెలు నిరుపయోగంగా మారాయి. 2018-19లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సుమారు రూ.25 వేలతో మండలంలోని పూడి గ్రామం శివారులో నిర్మించారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం వీటిని గాలికొదిలేయడంతో ఆనవాళ్లు చెదిరిపోయి దుస్థితికి చేరింది. ఫలితంగా మూగజీవాలు నీళ్ల దొరక్క తల్లడిల్లుతున్నాయి. అధికారులు బాగుచేసి పశువుల దాహార్తి తీర్చాల్సి ఉంది. - న్యూస్‌టుడే, తొట్టంబేడు

## బాధితులకు చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**ఓబులవారిపల్లె, చిట్వేలి:** రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం బాధితులకు పంపిణీ చేశారు. ముక్కావారిపల్లెలోని తెదేపా కార్యాలయంలో చిట్వేలి మండలం, తిమ్మయ్యగారిపల్లె, రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట, నాగవరం, గంగురాజుపోడు, ఉర్లగడ్డపోడు గ్రామాల్లోని అయిదుగురు బాధితులకు మంజూరైన రూ.1.50 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తమదన్నారు. ముక్కా సాయివికాస్ తదితరులు పాల్గొన్నారు.

### సమస్యకు పరిష్కారమేదీ..?

శ్రీకాళహస్తి మండలంలోని జంగిలిపాళెంలో మంచినీటి ట్యాంకు పైపుల నుంచి నీరు వృథా అవుతుంది. ట్యాంకు నుంచి గ్రామానికి నీరు సరఫరాచేసే పైపు పగిలి పోవడంతో నిత్యం ఇలా నీరు కారుతోంది. దీంతో పైపులు చిలుము పట్టడమే కాకుండా ట్యాంకు దిమ్మెలు పాడైపోతున్నాయి. ట్యాంకు చుట్టూ ఏపుగా ముళ్ల పొదలు పెరగడంతో శుభ్రం చేయడం కష్టంగా మారుతోంది. దీనిపై అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సి ఉంది. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి గ్రామీణ(ఏర్పేడు)

## రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితుడిగా గుర్రప్పశెట్టి



**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** ముక్కంటి ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులైన వాకిచర్ల గుర్రప్పశెట్టి శ్రీవాసవీ సేవా సమితి రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సురేష్‌శెట్టి నియామక ఉత్తర్వులను ఆయనకు పంపారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు గుర్రప్పశెట్టికి అభినందనలు తెలిపారు.

జిమ్ పరికరాలను చూస్తున్న హర్షవర్ధన్ గౌరినేని

## జిమ్ పరికరాల వితరణ

**రేణిగుంట:** రేణిగుంట విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్న సీఐఎస్‌ఎఫ్ యూనిట్‌కు అమరరాజ గ్రూప్ రూ.13 లక్షల విలువైన ఆధునిక జిమ్ పరికరాలను విరాళంగా అందించింది. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమరరాజ సంస్థల సీఎండీ గల్లా జయదేవ్ మాట్లాడుతూ దేశ విమానాశ్రయాల భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది ఆరోగ్యం దేశ భద్రతకు మూలాధారమని, వారి శారీరక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ జిమ్ పరికరాలను విరాళంగా అందించినట్లు తెలిపారు. విమానాశ్రయ సీఐఎస్‌ఎఫ్ చీఫ్ అనురాగ్, అమరరాజ ఎనర్జీ అండ్ మొబిలిటి లిమిటెడ్ హర్షవర్ధన్ గౌరినేని, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు గల్లా అశోక్, గల్లా సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యా.. ప్రచార రథం సిద్ధమయ్యా

శ్రీకాళహస్తీశ్వరాలయ ప్రాభవాన్ని దశ, దిశలా వ్యాపింపచేసేందుకు వీలుగా సిద్ధం చేసిన ప్రచార రథం ఇక్కడి ఆలయానికి చేరింది. ఇది వరకు ఉన్న వాహనం దుస్థితికి చేరడం దాని స్థానంలో నూతనంగా తయారు చేయించారు. వాహనం రూ.10 లక్షలతో కొనుగోలు చేశారు. అయితే చుట్టూ డిజైనింగ్ హైదరాబాదులో చేయించారు. దాదాపు రూ.22 లక్షల వ్యయంతో దేవతామూర్తుల విగ్రహాలు, ఆకట్టుకునే విధమైన లైటింగ్ అమరికలు చేపట్టారు. కైలాసగిరి ప్రదక్షిణోత్సవం సందర్భంగా ఈ వాహనాన్ని ప్రారంభించి ఉత్సవానికి ముందు తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేపడుతున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

తహసీల్దారుకు వినతి పత్రం అందిస్తున్న ధర్మయ్య

## భూ ఆక్రమణ అడ్డుకోవాలి

**బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే:** మండలంలోని కనమనంబేడు రెవిన్యూలో భూ ఆక్రమణను అడ్డుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి ధర్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన గ్రామస్థులతో కలిసి తహసీల్దారు లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనమనంబేడు రెవిన్యూలో 11.70 సెంట్ల ప్రభుత్వ అనాధీనం భూమి ఉందన్నారు. ఈ భూమిని చుట్టు పక్కల రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు వినియోగిస్తుంటారని, దీనిలో కొందరు రాత్రి వేళలో యంత్రాలతో చదును చేశారన్నారు. భూ ఆక్రమణను అడ్డుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంపులుగా వద్దు

ఏర్పాట్లపై చర్చిస్తున్న ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** సంక్రాంతి సందర్భంగా ఎక్కువ మంది పితృదేవతలకు తర్పణాలు వదులుతుంటారని, దీంతో సన్నిధివీధి పొడవునా రోడ్లపై గుంపులు వద్దని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ పురోహితులకు సూచనలు చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనల మేరకు సువర్ణముఖి నదీ తీర ప్రాంతంలో మంగళవారం ఏర్పాట్లను పరిశీలించి అక్కడి వారితో చర్చించారు. సంక్రాంతి సందర్భంగా ప్రశాంతమైన వాతావరణంలో పరిశుభ్రమైన ప్రదేశాల్లో ఈ పుణ్యకార్యాలు చేపట్టే విధంగా ఏర్పాట్లు చేస్తామని, ప్రజలందరూ ఓ క్యూ పద్ధతిలో నిరీక్షించి సంతృప్తికరంగా ఈ తర్పణాలు, పిండప్రదానాలు చేసుకునే కార్యక్రమాలు చేపట్టేలా ఏర్పాటు చేస్తామని, ప్రజలందరూ తమకు సహకారం అందించి క్రమపద్ధతిలో ఈ కార్యక్రమాలు చేసుకోవాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

ప్రధానోపాధ్యాయుడికి పదో తరగతి స్టడీ మెటీరియల్ అందిస్తున్న పూర్వ విద్యార్థులు

**పుల్లంపేట, న్యూస్‌టుడే:** పాఠశాల విద్యాభివృద్ధికి 1986-91 బ్యాచ్ తోడ్పడటం అభినందనీయమని ఎస్‌బీవీడీ సభా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎస్‌బీవీడీ సభా ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించినట్లు ఆయన తెలిపారు. పదో తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిస్తే ప్రోత్సాహక బహుమతి అందిస్తామని తెలిపారు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

**వరదయ్యపాళెం, న్యూస్‌టుడే:** సంక్రాంతిని పురస్కరించుకుని బీఈపీసీ ఆధ్వర్యంలో గిరిజన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రస్తుతం చలితీవ్రతతో వృద్ధులు అవస్థలు పడుతున్న నేపథ్యంలో గిరిజన వృద్ధులకు మానవతాదృక్పథంతో బెటర్ ఎడ్యుకేషన్ ఫర్ పూర్ చిల్డ్రన్ అధ్యక్షుడు రియాజ్ దుప్పట్లు అందించారు. మంగళవారం జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి చేతుల మీదుగా పట్టణంలోని హైస్కూల్ గిరిజన కాలనీలోని 25మంది వృద్ధ గిరిజనులకు దుప్పట్లు అందజేశారు. ఉమర్ ఫరూక్, గోవిందమ్మ పాల్గొన్నారు.

## రాగి తీగల అపహరణ

**ఏర్పేడు, న్యూస్‌టుడే:** వ్యవసాయ పొలాల్లోని విద్యుత్తు వలయాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని విలువైన రాగితీగలను అపహరించుకుని వెళ్లిన ఘటన ఏర్పేడు మండలంలోని ముసలిపేడులో మంగళవారం చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి-పాపానాయుడుపేట ప్రధాన రహదారి ఆనుకుని గ్రామానికి చెందిన మధునాయుడు వ్యవసాయ పొలాల్లోని విద్యుత్తు నియంత్రిక పగులకొట్టి రాగితీగలు చోరీ చేశారు. దీనిపై విద్యుత్తు, పోలీసుశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** శ్రీకాళహస్తీశ్వరాలయ సన్నిధివీధిలోని కార్ పార్కింగ్ వద్ద తమిళనాడుకు చెందిన అన్నాదొరై హల్‌చల్ చేశాడు. మంగళవారం ఆలయ పరిసర ప్రాంతాల్లోని నిఘా కెమెరాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడంపై అక్కడున్న భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న బ్యాగులో బ్లేడ్లు, క్రెడిట్, డెబిట్ కార్డులు ఉండటాన్ని గుర్తించి పట్టణ పోలీసులకు అప్పగించారు. పట్టణ ఎస్సై రవి అతని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఇంట్లో గొడవపడి వెళ్లిపోయాడని, అతనికి మతిస్థిమితం సరిగా లేదని చెప్పడంతో అన్నాదొరైకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపినట్లు ఎస్సై తెలిపారు.

## పల్లెల్లో విద్యుత్తు దీపాల ఏర్పాటు

స్పందనకు వందనం

**శ్రీకాళహస్తిగ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే:** పండగ పర్వదినాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్తు స్తంభాలకు దీపాలు లేక పోవడంతో 'అంధకారంలో పల్లెలు' శీర్షికతో ఈనాడులో ఇటీవల సమస్యను తెలియజేసే కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు.

బొంతవారిపల్లె వద్ద చోరీ జరిగిన నివాసంలో బాధితులతో మాట్లాడుతున్న పోలీసులు

## ఊరెళ్తున్నారా.. ఊడ్చేస్తారు జాగ్రత్త

✦ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న పోలీసులు

**ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే:** విద్యా సంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో కుటుంబ సమేతంగా స్వగ్రామాలకు ప్రయాణమవుతున్నారు. ఇదే అదనుగా చోరులు చేతివాటం చూపించే ప్రమాదం పొంచి ఉంది. ప్రజల నుంచి తగిన సహకారం, సమాచారం ఉంటే చోరీలు జరగకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని పోలీసులు సూచిస్తున్నారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం(ఎల్‌ఎహెచ్‌ఎంఎస్) ఇందుకు దోహద పడుతుందని సూచిస్తున్నారు. ఇది పట్టణాల్లో అమలవుతుంది. దీనిపై చాలా కాలంగా ప్రచారం చేస్తున్నా ఉపయోగించుకునే వారి సంఖ్య తక్కువగా ఉంది.

### అంతంతమాత్రంగా తనిఖీలు

చోరీ కేసుల ఛేదనలో నిఘా కెమెరాలు లేకపోవడం ప్రతిబంధకంగా మారుతోంది. అవసరం ఉన్న సీసీ కెమెరాల కంటే 40 శాతం తక్కువగా ఉన్నాయి. అవి ప్రధాన కూడళ్లలోనే అమర్చారు. చాలా ప్రాంతాల్లో ఎలాంటి ఆధారాలు దొరక్క పోవడంతో చివరికి పోలీసులు చేతులెత్తేస్తున్నారు. రాత్రి వేళ గస్తీ, సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు అంతంతమాత్రంగానే జరగడంతో అంతరాష్ట్ర ముఠాలు తెలిగ్గా జిల్లాలో చొరబడుతున్నాయి. గతేడాదిలో నమోదైన కేసుల్లో 180 కేసులు నమోదు కాగా వాటిలో 40 శాతం రికవరీ కాకపోవడం గమనార్హం.

### గస్తీ పటిష్ఠం చేస్తాం

పండగ నేపథ్యంలో పోలీసులంతా పందేలు, జూదాల నిరోధ చర్యల్లో ఉంటారని చోరులు భావిస్తుంటారు. ప్రజల రక్షణ నేపథ్యంలో ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ తోడ్పడుతుంది. ఇంట్లో ఏర్పాటయే కెమెరాల ఆధారంగా చోరుల ఆట కట్టించొచ్చు. ఊరెళ్లే వారు జాగ్రత్తలు విధిగా తీసుకోవాలి.
- శ్రీనివాసరావు, డీఎస్పీ, రేణిగుంట

### ఇవి పాటించండి

● ఇళ్లతో పాటు బహుళ అంతస్తుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ● ఇతర ప్రాంతాలకు ఎక్కువ రోజులు వెళ్తే ముందుగా స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారమివ్వాలి. ● లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం(ఎల్‌హెచ్‌ఎంఎస్) సేవలు వినియోగించుకోవాలి. ● వేసిన తాళాన్ని ఇంటి పరిసరాలు, పూల కుండీలు, కిటికీల్లో పెట్టొద్దు. ● అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు తెలియజేయండి. ● ఇతర రాష్ట్రాలకు చెందిన, ముఖ్యంగా అపరిచిత వ్యక్తులతో వివరాలు పంచుకోవద్దు. ● నగదు, బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్‌లో భద్రపరుచు కోవడం ఉత్తమం.

## విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న కారు.. తప్పిన ప్రమాదం

**పుల్లంపేట:** మండల పరిధిలోని ఉడుమువారిపల్లె సమీపంలో విద్యుత్తు స్తంభాన్ని కారు ఢీ కొనడంతో పెనుప్రమాదం తప్పింది. స్థానికుల కథనం మేరకు.. మంగళవారం తెల్లవారు జామున తిరుపతి నుంచి కడప వైపు ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి విద్యుత స్తంభాన్ని ఢీ కొంది. దీంతో విద్యుత్తు స్తంభం విరిగి తీగలు కారుపై పడ్డాయి. ఆ సమయంలో విద్యుత్తు సరఫరా ఆగిపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది.

## ఇసుక తరలిస్తున్న టిప్పర్ స్వాధీనం

**సత్యవేడు, న్యూస్‌టుడే:** అనుమతి లేకుండా నాగలాపురం నుంచి తమిళనాడుకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ లావణ్య కథనం మేరకు తమిళనాడులోని ఎలాఊరు సాళూరు గ్రామానికి చెందిన ప్రభు మంగళవారం పిచ్చాటూరు మండలం అడివికండ్రిగ నుంచి టిప్పర్‌లో తమిళనాడుకు ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మామిడి చెట్లు కొట్టేశారని ఫిర్యాదు

**రైల్వేకోడూరు, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని శెట్టిగుంటకు చెందిన షేక్ అజీజుల్లా తన పొలంలోని మామిడి చెట్లను కొందరు దుండగులు నరికివేశారని మంగళవారం పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. పొలాల మధ్య దారి విషయంలో నెలకొన్న పరిణామాలతో రాత్రికి రాత్రే ఇరవైఏళ్లనాటి పది మామిడి చెట్లను నరికి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విచారణ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## 11 మంది బైండోవర్

**బీఎన్‌కండ్రిగ:** సంక్రాంతి కోడి పందేల సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ 11 మందిని తహసీల్దారు లక్ష్మీనారాయణ వద్ద బైండోవర్ చేశారు. సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

## నూతన కాలమాన పట్టికల ఆవిష్కరణ

**సత్యవేడు, న్యూస్‌టుడే:** నూతన కాలమాన పట్టికలను ముదిరాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీభూపతేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ముదిరాజ్ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు మురళి, శంకరయ్య, షణ్ముగం, వాసు, ప్రతాప్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తుల పంపిణీ

**వరదయ్యపాళెం, న్యూస్‌టుడే:** సంక్రాంతిని పురస్కరించుకుని మండలంలోని బత్తులవల్లంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక సచివాలయంలో మంగళవారం సర్పంచి లోకేశ్వరి అధ్యక్షతన పారిశుద్ధ్య సిబ్బందికి పంచాయతీ కార్యదర్శి యూసఫ్‌ఖాన్ ఆధ్వర్యంలో దుస్తులను అందజేశారు. పాదరక్షలు, రెండు లీటర్ల వంటనూనె, బియ్యం, నిత్యావసరాలు అందించారు.

**CHANGE OF NAME**
I, MADDINA VENUGOPAL, R/o #302, KARTHIK PARADISE APARTMENT, 3rd CROSS LEFT, NEAR DIYA ACADEMY, ALFA GARDEN, KRISHNARAJAPURAM, BENGALURU. HAVE CHANGED MY FATHER NAME FROM MADDINA VENKATARAMANA (OLD NAME) TO MADDINA SUBBARAMAIAH (NEW NAME). HENCEFORTH, SHALL BE KNOWN AS MADDINA SUBBARAMAIAH (NEW NAME), F/o MADDINA VENUGOPAL.

(c) eenadu

# సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

## పక్షుల పండగ విజయవంతం

**సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే:** సూళ్లూరుపేటలో నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్-2026 విజయవంతమైంది. మూడు రోజులపాటు సందడిగా సాగింది. ఆర్డీవో కిరణ్మయి పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారుల సమష్టి కృషితో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జరిగింది. సూళ్లూరుపేటలో సందర్శకులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. స్టాళ్ల ప్రదర్శన ఆకట్టుకుంది. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. హీరోయిన్లు, సింగర్స్, మిమిక్రీ ఆర్టిస్టులు, జబర్దస్త్ టీం ఆటపాటలతో అలరించారు. అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కార్యక్రమాలను తిలకించి ఆనందించారు.

## భోగి సంబరాలు

**నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** నాయుడుపేట జనసేన కార్యాలయం వద్ద మంగళవారం రాత్రి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు భోగి మంటలేసి సంబరాలు జరుపుకొన్నారు.

భోగి మంట వేస్తున్న ఉయ్యాల ప్రవీణ్, నాయకులు

## రెక్కలు కట్టుకొచ్చారు.. వీక్షించారు

నేలపట్టులో విహంగాలను వీక్షిస్తున్న సందర్శకులు

**దొరవారిసత్రం, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 10 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించిన పక్షుల పండగ నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో విజయవంతమైంది. సందర్శకులు ఈసారి పెద్దఎత్తున పక్షులను వీక్షించేందుకు తరలివచ్చారు. విహంగాలను చూసి ఆనందించారు. విహంగ వీక్షణకు వచ్చిన పాఠశాల విద్యార్థులకు దొరవారిసత్రంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేశారు. పండగ మూడు రోజుల్లో సుమారు 7 వేల మందికి భోజన వసతి కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు.

**నేలపట్టుకు వచ్చిన సందర్శకులు**
- మొదటి రోజు : 25 వేలు
- రెండో రోజు : 50 వేలు
- మూడో రోజు: 35 వేలు

### అధికారుల సమష్టి కృషితో

నేలపట్టులో పండగ ప్రత్యేకాధికారిగా శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. రెవెన్యూ, పోలీసు, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారుల కృషితోనే సందర్శకుల సంఖ్య పెరిగినా ఎక్కడా ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదు. కోటకు చెందిన ఓ బాలిక తప్పిపోగా పోలీసులు సీసీ కెమెరాల సాయంతో తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. రైల్వే వంతెనలో వాహనాలు నిలిచిపోకుండా రెండు మార్గాల్లో రాకపోకలు సాగేలా చేశారు. రెండు చోట్ల పెద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. నేలపట్టుకు సినీ హీరో మంచు విష్ణు, టూరిజం ఛైర్మన్ నూకసాని బాలాజీ మినహా ఇతర రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు రాకపోవడంతో స్థానిక నాయకులు అంటీఅంటనట్టుగా వ్యవహరించారు.

### చేప పిల్లలు వదలండి సారూ..

పక్షుల పండగ సందర్భంగా నేలపట్టు చెరువులో ఆవాసాలు ఏర్పాటు చేసుకున్న విహంగాలకు తగినంత ఆహారం అందించేందుకు ప్రతిసారి వన్యప్రాణి విభాగం అధికారులు వేల సంఖ్యలో చేప పిల్లలను చెరువులో వదిలిపెడతారు. పక్షుల పిల్లలు పెరిగి పెద్దవై వేట నేర్చుకునే సమయానికి ఈ చేప పిల్లలు వాటికి ఆహారంగా ఉపయోగపడతాయి. కానీ ఈ సారి చేప పిల్లలు వదలలేదు.

## హుషారుగా షికారు

- గతం కంటే మెరుగ్గా ఉత్సవాలు
- భీములవారిపాళెంకు పెరిగిన సందర్శకుల రాక

పులికాట్ సరస్సులో బోటు షికారు చేస్తున్న పిల్లలు, పెద్దలు

**తడ, న్యూస్‌టుడే:** సూళ్లూరుపేట కేంద్రంగా దొరవారిసత్రం మండలం నేలపట్టు, తడ మండలం భీములవారిపాళెం ప్రాంతాల్లో మూడు రోజుల పాటు నిర్వహించిన పక్షుల పండగ గతంతో పోల్చితే మరింత మెరుగ్గా సాగింది. సూళ్లూరుపేట జూనియర్ కళాశాల మైదానంలో రోజూ ఉదయం క్రీడల పోటీలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సంక్రాంతి సెలవులు కావడంతో సందర్శకుల రాక పెరిగింది.

### ప్రత్యేకంగా 10 పడవల ఏర్పాటు

తడ మండలం భీములవారిపాళెం రేవులో ఈ దఫా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సైకత శిల్పం, ముగ్గుల పోటీలు ప్రత్యేకంగా నిలిచాయి. పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను అబ్బురపరిచాయి. ఇక బోటు షికారు అంటే చెప్పనక్కర్లేదు. పిల్లలతో పాటు పెద్దలు కూడా పులికాట్ సరస్సులో బోటు షికారు చేసేందుకు సంబర పడ్డారు. పండగ నేపథ్యంలో ఇరకం దీవిని సందర్శించేందుకు ప్రత్యేకంగా 10 పడవలు ఏర్పాటు చేయడం హైలెట్‌గా నిలిచింది.

### ఇరకం దీవి ప్రకృతిని ఆస్వాదించి

ఎక్కువ మంది సందర్శకులు పడవలో ప్రయాణించి ఇరకం దీవికి చేరుకుని అక్కడి ప్రకృతిని ఆస్వాదించారు. అక్కడే ఉన్న శివాలయం, పొన్ని అమ్మ ఆలయాలను సందర్శించి మరపురాని అనుభూతి పొందారు. రేవులో భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా పోలీసులు చక్కగా విధులు నిర్వహించారు. వాహనాల పార్కింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదు.

### పొరపాట్లకు తావులేకుండా వసతులు

రేవులో ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీలో కుటుంబ సభ్యులు, స్నేహితులు ఫొటోలు దిగి మంచి అనుభూతిని మిగుల్చుకున్నారు. శిక్షణ కలెక్టరు సందీప్ రఘువాన్షి, సోషల్ వెల్ఫేర్ డీడీ విక్రమ్‌కుమార్ రెడ్డి, టూరిజం డీవీఎం శ్రీనివాస్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. చిన్నపాటి పొరపాట్లకు తావులేకుండా సందర్శకులకు ప్రత్యేకంగా ర్యాంపులు, తగినన్ని పడవలు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, కూర్చుని సేదతీరేందుకు అనువుగా గ్యాలరీ అందులో కుర్చీలు, తినుబండారాల దుకాణాలు తదితర ఏర్పాట్లన్నీ చక్కగా సాగాయి.

## వరిలో తెగుళ్ల బెడదతో ఆందోళన

**ఓజిలి, న్యూస్‌టుడే:** మండలంలో సుమారు 8500 హెక్టార్లలో వరి, వేరుశనగ, మిరప, పుచ్చ, నిమ్మ, మామిడి తదితర రకాల పంటలను రైతులు సాగుచేస్తున్నారు. ఈ ఏడాది కురిసిన వర్షాలకు స్వర్ణముఖి, మామిడికాలువ పరీవాహక ప్రాంతాల్లో వరి వరద ప్రవాహానికి మునిగి బాగా దెబ్బతింది. కోలుకుంటున్న సమయంలో పొగమంచు అధికంగా కురవడంతో వరిలో తెగుళ్ల బెడద ఎక్కువగా ఉందని రైతులు వాపోతున్నారు. తెగుళ్ల నివారణకు పురుగు మందులను పిచికారీ చేస్తున్నారు.

## 'మట్టి తోలుకున్నా సీనరేజ్ కట్టాలా?'

**చిట్టమూరు, న్యూస్‌టుడే:** రైతులు మట్టిని తమ పంట పొలాల నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే సీనరేజ్ చెల్లించమంటూ వాహనాలను ఓ ప్రైవేటు సంస్థ నిర్వాహకులు అడ్డుకోవడం తగదని చిట్టమూరు మండలంలోని రైతులు మంగళవారం ఆందోళన చేశారు. చిట్టమూరు మండలంలో కొందరు రైతులు పొలాల నుంచి మట్టిని వాహనాల్లో మరోచోటుకు తరలిస్తుండగా సంస్థ నిర్వాహకులు అడ్డుకుని సీనరేజ్ చెల్లించమని పట్టుపట్టడంతో వివాదం జరిగింది.

## రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితుడిగా గుర్రప్పశెట్టి

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** ముక్కంటి ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులైన వాకిచర్ల గుర్రప్పశెట్టి శ్రీవాసవీ సేవా సమితి రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సురేశ్ శెట్టి నియామక ఉత్తర్వులు ఆయనకు పంపారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు గుర్రప్పశెట్టికి అభినందనలు తెలిపారు.

## చెంగాళమ్మ పరమేశ్వరిని దర్శించుకున్న ఎమ్మెల్యే

హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే:** సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో రాహు కాల సమయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## అద్దె గది.. అదే గతి

**సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** చిన్న పిల్లలకు ఆటపాటలతో పాటు పోషకాహారం, విద్య అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. నియోజకవర్గం పరిధిలోని సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల్లోని గ్రామాల్లో నేటికీ అద్దె భవనాల్లోనే కేంద్రాలను కొనసాగిస్తున్నారు. చిన్నారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పెద్ద ఉబ్బలపడవలో కిటికీలు లేని అంగన్‌వాడీ కేంద్రం

### కిటికీలు, ప్రహరీలు ఉండవు

● సూళ్లూరుపేట ప్రాజెక్ట్ పరిధిలో ఎక్కువ భాగం అద్దె భవనాల్లో, అద్దె లేని భవనాల్లో నిర్వహిస్తున్నారు. సరైన సౌకర్యాలు లేవు. కొన్ని గదులకు కిటికీలు ఉండవు. ప్రహరీ లేదు. తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో పైకప్పు నుంచి నీరు కారుతోంది. చలికి పిల్లలు వణికిపోతున్నారు. వసతులు సరిగా లేక చీకటి గదుల్లో ఇబ్బంది పడుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో ప్రాథమిక పాఠశాల భవనంలోనే అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల్లో, పాత పంచాయతీ, భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలకు గ్రామాల్లో ఒక్కో దానికి నెలకు రూ.2 వేలు అద్దె చెల్లిస్తున్నారు. అదే పట్టణంలో రూ.3-6 వేల వరకు చెల్లిస్తున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ● సామంతమలపంలో, మంగళంపాడు తదితర గ్రామాల్లో పిల్లలకు ఒక్కటే భవనం ఉంది. ● నూకలపాళెం, పెద్దపడవ, గ్రామాల్లో తాగునీటి సమస్యలున్నాయి. ఇంటి దగ్గర నుంచి నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. లేదా క్యాన్ వాటర్‌ను డబ్బు పెట్టి కొనాలి. ● కోనేటంబ్బ, రాగన్నపటెడ ప్రాథమిక పాఠశాల భవనాల్లోనే ఇరుకు స్థలంలోనే నిర్వహిస్తున్నారు. ● పెద్ద ఉబ్బలపడవ గ్రామంలో గదికి కిటికీలు లేవు.

| మండలం | కేంద్రాలు | సొంత భవనాలు | అద్దెవి | అద్దె లేనివి |
|---|---|---|---|---|
| సూళ్లూరుపేట | 80 | 29 | 22 | 29 |
| తడ | 78 | 37 | 14 | 27 |
| దొరవారిసత్రం | 47 | 15 | 16 | 15 |

### సౌకర్యాలు కల్పిస్తాం

పనులు ఆగిన రాగన్నపటెడ, వేనగుంట భవనాలకు నిధులొచ్చాయి. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వాటిని పరిశీలిస్తున్నాం. సౌకర్యాలున్న గదులనే అద్దెకు తీసుకుంటాం. **- జ్యోతికిరణ్, సీడీపీవో**

## మేమున్నాం.. మీకు తోడుగా..

సూళ్లూరుపేట: 88979 08890
నాయుడుపేట: 80085 73970
వెంకటగిరి: 80085 73966

**నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** ? ఓవర్ బ్రిడ్జి ఎక్కే చోట చెత్త నిల్వలతో దుర్వాసన వెదజల్లుతోంది. -ప్రయాణికులు ? నాయుడుపేట సమీప జాతీయ రహదారిపై కోళ్ల వ్యర్థాలు వేస్తున్నారు. అపరిశుభ్రంగా మారుతోంది. -ప్రయాణికులు ? విన్నమాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో రోడ్డు కుంగి దెబ్బతింది. ఇబ్బంది పడుతున్నాం. -ప్రతాప్, స్థానికుడు ● చెత్త నిల్వలు తొలగిస్తాం. కోళ్ల అంగళ్ల వ్యాపారులు రాత్రి వేళల్లో వేస్తున్నారు. చర్యలు తీసుకుంటాం. రోడ్డు మరమ్మతులు చేస్తాం. -ఎస్‌కే ఫజుల్లుల్లా, కమిషనర్ సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ? పట్టణంలోని బాహుబలికాలనీ రోడ్డుపై మురుగునీరు చేరడం వల్ల అటుగా రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. దుర్వాసన వస్తోంది. -రంగయ్య, స్థానికుడు ? చాకలి వీధిలోని కాలువలో చెత్త పేరుకుపోయి మురుగు కదలడం లేదు. దోమల బెడద ఎక్కువగా ఉంది. -రమణయ్య, స్థానికుడు ● మురుగును సిబ్బందితో వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటాం. -చిన్నయ్య, కమిషనర్

### నీటి వృథా అరికట్టారు

**నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** అగ్రహారపేటలోని పాఠశాల వద్ద రోడ్డుపై నీటి వృథా కావడంతో స్థానికులు పనులు చేశారు. ఇక్కడి రోడ్డుపై నీరు పోవడంతో ఈనాడులో వార్త ప్రచురితమైంది. స్థానికులు పైపులైను మరమ్మతులు చేశారు.

## నిత్యావసరాలు, దుస్తుల వితరణ

**నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** సంక్రాంతి సంతోషంగా జరుపుకోవాలని నిత్యావసర వస్తువులు, దుస్తులు, స్వీట్లు, పండ్లు, నగదు అందజేస్తున్నట్లు పుర వైస్ ఛైర్మన్ అత్తి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. నాయుడుపేట సంజయ్‌గాంధీ కాలనీలోని మేరీ ఆశ్రమంలోని వృద్ధులకు మంగళవారం ఏటా లాగే సరకులు అందించారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా 14 ఏళ్లుగా పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. తెదేపా నాయకుడు గుంటూరు లక్ష్మయ్య, మాజీ ఉప మండలాధ్యక్షుడు మునిరాజ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న సుబ్రహ్మణ్యం, నాయకులు

**తడ, న్యూస్‌టుడే:** తడ మండలం ఇరకం దీవిలోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చెన్నై కీల్‌పాక్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసరాల వితరణ చేపట్టారు. బియ్యం, పప్పు దినుసులు, నూనె తదితర సరకులు అందజేశారు. సంస్థ కార్యదర్శి సురేష్, ఫౌండర్ మెంబరు హరి రతన్, సభ్యులు సాయి, సునీత పాల్గొన్నారు.

## కుమ్మరిగుంట ఆధునికీకరణకు చర్యలు

**వెంకటగిరి, న్యూస్‌టుడే:** పట్టణ నడిబొడ్డున ఉన్న కుమ్మరిగుంట చెరువును భవిష్యత్తులో ఆధునికీకరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. ఈ నెల 16న నిర్వహించే సాయిబాబా తెప్పోత్సవం ఆహ్వాన పత్రికను నిర్వాహకులు ఎమ్మెల్యేకు మంగళవారం అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుమ్మరిగుంట చెరువు చుట్టూ రక్షణ చర్యలు చేపట్టడం కాకుండా, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు సహా పార్కులు అభివృద్ధి పరిచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. నిర్వాహకులు రమేష్, ఆనంద్, చెంచు, విజయ్, బాల, సాయి తదితరులు పాల్గొన్నారు.

### మొక్కుబడిగా మండల సమావేశం

**నాయుడుపేట, న్యూస్‌టుడే:** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మొక్కుబడిగా సాగింది. సగం మంది ఎంపీటీసీలు, సర్పంచులు సమావేశానికి గైర్హాజరయ్యారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను పాఠం చదివినట్లు చదివి సమావేశం ముగించారు. ఇటీవల 15 ఆర్థిక సంఘం, ఇతర పథకాలకు సంబంధించిన నిధులు మంజూరయ్యాయి. వీటి ద్వారా చేపట్టిన పనుల వివరాలపై ఎలాంటి చర్చ జరగలేదు. సమావేశంలో ఎంపీపీ ధనలక్ష్మి, ఎంపీడీవో సురేష్‌బాబు పాల్గొన్నారు.

### మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ

**వాకాడు, న్యూస్‌టుడే:** మండలంలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళా సభ్యులకు పెరటి కోళ్లను మంగళవారం పంపిణీ చేశారు. తహసీల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్ చేతుల మీదుగా 100 యూనిట్లను మహిళలకు అందించినట్లు అధికారులు తెలిపారు.

### జీవో ప్రతుల దహనం

**నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** సీపీఎం కార్యాలయం వద్ద మంగళవారం నాయకులు, కార్మికులు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం మార్పుల జీవో పత్రాలను మంటల్లో కాల్చి నిరసన తెలిపారు. కొత్త పథకాన్ని రద్దు చేయాలని నినదించారు. కార్యక్రమంలో నాయకులు ముకుంద, అబ్దుల్లా, నరేష్, చంద్రకళ, విజయమ్మలు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో మురుగు

గ్రద్దగుంట గిరిజన కాలనీ ప్రజలకు ఏళ్ల తరబడిగా మురుగు కాలువలు లేవు. దీంతో మురుగంతా ఇలా ఇళ్ల ఎదుట, పాఠశాల ఆవరణలో మడుగులా చేరి దుర్గంధం వెదజల్లుతోంది. కాలనీలో వ్యర్థాలను తీసుకొచ్చి ఇక్కడ పడేయడంతో దోమల బెడద ఎక్కువగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు. కాలనీలో విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని అంటున్నారు. -న్యూస్‌టుడే, ఓజిలి

## కంపలతో వాహనదారుల అవస్థ

నాయుడుపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి రోడ్డుపైకి కంప, పిచ్చిచెట్లు చొచ్చుకురావడంతో వాహనదారుల రాకపోకలకు సమస్యగా ఉంది. అసలే బ్రిడ్జికి ఇరువైపులా కొంత దూరం రోడ్డు ప్రమాదకరంగా ఉంది. దీంతోపాటు చెట్లు, ముళ్లపొదలు రోడ్డు మార్జిన్ దాటి రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి కొమ్మల్ని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

## దుర్వాసన భరించాల్సిందేనా!

సూళ్లూరుపేట పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలోని ఆత్రేయ వీధిలో రహదారి పక్కన చెత్త వేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు మూడు రోజులైనా తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తొలగించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, సూళ్లూరుపేట పట్టణం

## నిబంధనలు పట్టవా?

సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై ఇసుక ట్రాక్టర్లు యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్నాయి. పరిమితికి మించి ఇసుక నింపి అతి వేగంగా వెళ్తుండటంతో ఇసుక జారి రహదారిపై కుప్పగా చేరి ప్రమాదాలకు కారణం అవుతోంది. వాహనదారుల కళ్లల్లోనూ పడుతోంది. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు పేర్కొన్నారు.
-న్యూసటుడే, సూళ్లూరుపేట గ్రామీణం

**CHANGE OF NAME**

I, **KANI PEER MOHIDDIN** (Old Name), S/o. PEER MOHAMMAED KANI Residing at D.No.10-115, Bandaruraja Street, Sullurpeta Town & Mandal, Tirupati District, AP. I changed my name to **KANI PEER MOHIDEEN.** Henceforth I will be known as **KANI PEER MOHIDEEN** (New Name)

**డాక్యుమెంట్ పోయినది**

తిరుపతి జిల్లా, వెంకటగిరి మున్సిపాలిటీ మల్లమ్మగుడి వీధికి చెందిన జూపల్లి మునికుమారి D/o జూపల్లి శంకరయ్యకి చెవిరెడ్డిపల్లి రెవిన్యూకి చెందిన ఖాళీ స్థలంకి సంబంధించిన ఒరిజినల్ రిజిష్టర్ విక్రయ పత్రము Document No:4932/2024, తేది: 05-01-2026న మా ఇంటి నుండి వెంకటగిరి MRO సెంటర్‌లో జిరాక్స్ తీసుకొని వస్తుండగా ఒరిజినల్ డాక్యుమెంట్ పోయింది. దొరికిన వారు ఈక్రింది ఫోన్‌నెంబర్‌కి తెలుపగలరు.

**PH.No: 9003115063**

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**డక్కిలి, న్యూస్‌టుడే:** డక్కిలి మండలం శ్రీపురానికి చెందిన డి.వెంకటేశ్వర్లు(35) రోడ్డు ప్రమాదంలో గాయపడి తిరుపతిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 6న మిట్టపాళెం నుంచి రాపూరు జాతీయ రహదారిపై వెళ్తుండగా తిమ్మాయపాళెం సమీపాన ద్విచక్రవాహనం బోల్తా పడిన ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చేరినట్లు ఇన్‌ఛార్జి ఎస్సై ఏడుకొండలు వివరించారు.

## కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

**బాలాయపల్లి, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ నేపథ్యంలో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై గోపి తెలిపారు. బాధ్యులపై అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగించడానికి ఎస్పీ ఆదేశించినట్లు మంగళవారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

**ఓజిలి, న్యూస్‌టుడే:** మండలంలో ఎవరైనా కోడి పందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు.

## బాబా తెప్పోత్సవానికి జోరుగా ఏర్పాట్లు

ముస్తాబైన కుమ్మరిగుంట చెరువు

**వెంకటగిరి, న్యూస్‌టుడే:** పట్టణంలోని కుమ్మరిగుంటలో 36వ సాయిబాబా తెప్పోత్సవానికి జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. శిర్డీ సాయి ఆశ్రమ ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో 36 సంవత్సరాలుగా బాబా తెప్పోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెల 16న సాయిబాబాను పూలతో తయారు చేసిన తెప్పోత్సవంపై ఊరేగించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు సాగిస్తున్నారు. ఇప్పటికే పాత బస్టాండ్ నుంచి పాలకేంద్రం వరకు రోడ్డుకు ఇరువైపులా విద్యుద్దీపాలతో దేవతామూర్తులు ఆర్చీలు సిద్ధం చేశారు. ఈ ఏడాది కుమ్మరిగుంటలో నీరు పుష్కలంగా ఉండడంతో నిర్వాహకులు ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు. ఆశ్రమంలో సాయి బాబా ఉత్సవమూర్తిని రంగులతో తుది మెరుగులు దిద్దారు. భక్తులు రాకపోకలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. మరోవైపు ఆశ్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అన్నమాచార్య ప్రాజెక్ట్‌తో అన్నమయ్య సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నాయుడుపేట డివిజన్, జిల్లా నుంచి ప్రత్యేక పోలీస్ బలగాలు, స్థానిక ఎన్‌సీసీ బృందంతో బందోబస్తు చర్యలు చేపడతామని సీఐ వెంకటమరమణ తెలిపారు. ఈ మార్గంలో వాహన రాకపోకలు పూర్తిగా నియంత్రించనున్నట్లు వివరించారు.

■ బాబాను ఊరేగించే తెప్పను సిద్ధం చేశారు.

## 'వైకాపావి నిరాధారమైన ఆరోపణలు'

**వాకాడు, న్యూస్‌టుడే:** గూడూరు విభజనతో ప్రజలకు నష్టం జరిగిందన్న వైకాపా ఆరోపణలు నిరాధారమైనవని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి కుంచం దయాకర్ అన్నారు. వైకాపా నేత కొడవలూరు దామోదర్‌రెడ్డి విభజనపై చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. వైకాపా పాలనలో జిల్లాల ఏర్పాటు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం పునర్ వ్యవస్థీకరణ ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు చేరువయ్యేలా చర్యలు తీసుకుందని వివరించారు. వాకాడు, కోట, చిట్టమూరు మండలాల ప్రజలకు సేవలు వేగంగా అందాలన్న ఉద్దేశంతోనే ఈ మార్పులు చేసినట్లు ఆయన చెప్పారు. గూడూరు విశిష్టతను తగ్గించాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఎక్కడా లేదని ఆయన స్పష్టం చేశారు.

## గాలిపటాలతో ప్రమాదాల బారిన పడొద్దు

**నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** నాయుడుపేట విద్యుత్తు డివిజన్ పరిధిలోని వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట ప్రాంతాల్లోని ప్రజలు, పిల్లలు సంక్రాంతికి గాలిపటాలు ఎగురవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్తు శాఖ ఈఈ శ్రీనివాసులు మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. మాంజా, చైనీస్ దారాలను వినియోగించవద్దని చెప్పారు. గాలిపటం తీగలకు చిక్కుకుంటే ఎటువంటి పరిస్థితుల్లోనూ తీగల్ని తాకకూడదన్నారు. ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే టోల్ ఫ్రీ నంబరు 1912ను వినియోగించుకోవాలన్నారు.

**వేలము నోటీసు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డిప్యూటి రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ - నెల్లూరు వారి ఉత్తర్వులు మేరకు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వాకాడు పట్టణము సందలి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, వాకాడు బ్రాంచి నందు ఈ క్రింద తెలుపబడిన బకాయిదారులు తమ కుటుంబ అవసరముల నిమిత్తం అప్పు తీసుకొని ఇంతవరకు పూర్తిగా చెల్లించనందున వారిపై శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, వాకాడు బ్రాంచి వారు డిక్రీ పొందియున్నారు. సదరు డిక్రీ మొత్తములు రాబట్టుకొనుటకుగాను ఈ క్రింద చూపబడిన స్థిరాస్తులను సేల్ ఆఫీసరు, డిఆర్ / ఓయస్‌డి వారి కార్యాలయము, నెల్లూరు వారిచే ఈ క్రింద తెలుపబడిన తేదీన బహిరంగముగా ఆయా ప్రదేశములో వేలము వేయబడును. వేలము పాటకు సంబంధించిన ఇతర షరతులను బ్రాంచ్ మేనేజర్, వాకాడు బ్రాంచ్ వారివద్ద నుండి గాని లేక సేల్ ఆఫీసర్ డిఆర్ / ఓయస్‌డి వారి కార్యాలయము, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, గాంధీబొమ్మ వద్ద, ట్రంకురోడ్డు, నెల్లూరు వారి నుండి గాని పొందవచ్చును.

| వరుస సంఖ్య | తీర్పు, బకాయిదారుని పేరు, చిరునామా | జప్తు పిటీషను నెంబరు | రావలసిన బకాయి మొత్తము | వేలము వేయబడు స్థిరాస్తి వివరములు | | వేలము వేయబడు తేది మరియు సమయము | వేలము వేయబడు స్థలము |
|---|---|---|---|---|---|---|---|
| | | | | సర్వే నెంబరు | విస్తీర్ణం ఎకరాలలో | | |
| 1 | శ్రీ గుండాల శ్యాంసుందర్ రెడ్డి, S/o. దశరథరామిరెడ్డి బాలిరెడ్డిపాళెం గ్రామం, వాకాడు మండలం, SPSR నెల్లూరు జిల్లా. | 101/20-21 | రూ. 22,40,241లు + వడ్డీ + ఇతర ఖర్చులు | 15-2A | 5-06AC | తేది 23-01-2026 ఉదయం 11.00 గంటలకు | గ్రామ సచివాలయం జమీన్ కొత్తపాళెం గ్రామం, వాకాడు మండలం, SPSR నెల్లూరు జిల్లా |

సం/- పి.శ్రీనివాసమూర్తి, సేల్ ఆఫీసర్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు. సెల్: 81219 68859

(c) eenadu

## పాడాలి జోలాలి.. ఎలాగోలా ఊరెళ్లాలి!!

ధన్‌బాద్ నుంచి అలెప్పీ వెళ్లే రైలు మంగళవారం కిటకిటలాడుతూ విశాఖ వచ్చింది. సంక్రాంతి నేపథ్యంలో నగరం నుంచి వెళ్లే ప్రయాణికులు ఎలాగోలా బోగీల్లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. అప్పటికే లోపల ఉన్న చిన్నారులు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఉపశమనం కోసం వారి కుటుంబీకులు ఇలా ఉయ్యాల కట్టి అటూ, ఇటూ ఊపుతూ నిద్రపుచ్చారు. – ఈనాడు, విశాఖపట్నం

## ● పండగొచ్చే... సందడి తెచ్చే

సంక్రాంతి పండగ వేళ.. మహా నగరంలో రహదారులన్నీ కిటకిటలాడుతున్నాయి. ఏ దారిచూసినా ట్రాఫిక్ రద్దీనే. ముఖ్యంగా కొత్త దుస్తులు, పూజా సామగ్రి కొనుగోలుదారులతో మంగళవారం అంతటా సందడి కనిపించింది. జగదాంబ కూడలి-పూర్ణ మార్కెట్ నడుమ పరిస్థితిని చిత్రంలో చూడొచ్చు. – ఈనాడు, విశాఖపట్నం

# ఇదేం గాలో.. ఎలా బతకాలో!!

▸▸ నగరంలో తగ్గిపోతున్న వాయు నాణ్యత
▸▸ ప్రజల్లో పెరుగుతున్న అనారోగ్య సమస్యలు

ఈనాడు, విశాఖపట్నం: ప్రాణికోటి మనుగడకు అవసరమైన ప్రాణవాయువు విషతుల్యమవుతోంది. విశాఖలో గాలి నాణ్యత రోజురోజుకు తగ్గిపోతోంది. శీతాకాలంలో పరిస్థితి మరింత దిగజారుతోంది. కాలుష్యానికి తోడు చలి గాలులు పెరగడంతోపాటు పొగమంచు దట్టంగా కురుస్తోంది. దీంతో నగర వాసులు ఆస్తమా, అలర్జీ, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు (సీఓపీడీ), తదితర సమస్యల బారిన పడుతున్నారు. గాలి కాలుష్యం కారణంగా తరచూ వైరల్ ఇన్‌ఫెక్షన్లు, దగ్గుతో బాధపడుతూ వైద్యులను సంప్రదిస్తున్నారు. ప్రస్తుతం ఆసుపత్రులకు వస్తున్న బాధితుల్లో 50 శాతం ఆస్తమా, సీఓపీడీతో బాధపడుతున్నవారే. విశాఖలోని ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రికి ప్రస్తుతం రోజుకు 150 నుంచి 170 మంది వరకు రోగులు వస్తున్నారు. అక్కడ మిగిలిన నెలల్లో సగటున 3,000 వరకు ఓపీ నమోదవుతుంది. డిసెంబరు నుంచి మార్చి వరకు ఆ సంఖ్య 4,000 దాటుతుండటం గమనార్హం.

**ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రిలో గతేడాది నమోదైన ఓపీ ఇలా**

★ జనవరి: 4,082 ★ ఫిబ్రవరి: 4,227 ★ మార్చి: 5,089 ★ ఏప్రిల్: 3,469 ★ మే : 3,200 ★ జూన్ : 2,887 ★ జులై : 3,661 ★ ఆగస్టు : 3,150 ★ సెప్టెంబరు : 3,813 ★ అక్టోబరు : 3,320 ★ నవంబరు : 3,443 ★ డిసెంబరు : 4,173

**జాగ్రత్తలు తీసుకోవాలి....**

చలిగాలులు, పొగ మంచు, దుమ్ము, ధూళి, పొగ కారణంగా ఊపిరితిత్తుల సమస్యలు పెరిగే అవకాశముంది. ఇప్పటికే సమస్యతో బాధపడుతున్నవారు క్రమం తప్పకుండా ఔషధాలు, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బయట తిరిగేటప్పుడు ముక్కు, నోటి ద్వారా చల్లటి గాలి లోపలకు వెళ్లకుండా మాస్క్ పెట్టుకోవాలి. శీతల పానీయాలు, ఐస్‌క్రీంలు, ఫ్రిజ్‌లో పెట్టిన చల్లటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.

–డా.సతీష్ చంద్ర, పల్మనాలజిస్ట్

**ఎందుకిలా అంటే...**

నగరంలో పెరుగుతున్న కాలుష్యం, దాని పరిణామాలపై బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌కు చెందిన ప్రొఫెసర్లు అధ్యయనం చేశారు. ఆ పరిశోధన పత్రం ఇటీవల ఓ జర్నల్‌లో ప్రచురితమైంది. దాని ప్రకారం నగరంలో ఎక్కువగా కలుషితమవుతున్న ప్రాంతాలు కొన్ని పేర్కొన్నారు.

➤ గాజువాక-మింది-పెదగంట్యాడ ఇండస్ట్రియల్ బెల్ట్: ఉక్కు, ఫ్యాబ్రికేషన్, భారీ ఇంజినీరింగ్ పరికరాల తయారీ

➤ మల్కాపురం-సింధియా-పోర్టు పరిసరాలు: రిఫైనరీ, పెద్ద ఎత్తున కార్గో నిర్వహణ, నౌకల ఉద్గారాలు

➤ ఎన్‌ఏడీ కూడలి-కంచరపాలెం-వన్‌టౌన్/జగదాంబ: ట్రాఫిక్, వాణిజ్య కార్యకలాపాలు

➤ పరవాడ: ఫార్మా కంపెనీల నుంచి విడుదలయ్యే ఉద్గారాలు

➤ పోర్టులు, పారిశ్రామిక ప్రాంతాలను కలిపే రోడ్లు.

## ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

భోగి మంట వద్ద మేయర్ పీలా శ్రీనివాసరావు, విశాఖ లోక్‌సభ నియోజకవర్గ తెదేపా అధ్యక్షులు పట్టాభిరామ్, నాయకులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విశాఖ లోక్‌సభ నియోజకవర్గం అధ్యక్షునిగా నియమితులైన చోడె వెంకటపట్టాభిరామ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నాయకులంతా సంప్రదాయ వస్త్రాలు ధరించి భోగి మంట వద్ద సందడి చేశారు. సీఎం చంద్రబాబు చొరవతో ఈ ఏడాది విశాఖ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, ముక్కా శ్రావణి, గొలగాని మంగవేణి, శ్రీవిద్య, రాజశేఖర్, పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, నాయకులు లొడగల కృష్ణ, బైరెడ్డి పోతనరెడ్డి, బండారు అప్పారావు, బమ్మిడి ఉమ, బొట్టా వెంకటరమణ, ముత్యాలనాయుడు, పొడుగుకుమార్, ఈతల పాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

# చీకటి ఒప్పందాలు.. వెలగని దీపాలు..!

★ అధ్వానంగా వీధి దీపాల నిర్వహణ
★ గుత్తేదారుపై చర్యలకు అధికారుల తాత్సారం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలో వీధి దీపాల నిర్వహణ అధ్వానంగా మారింది. జీవీఎంసీతో ఒప్పందం చేసుకున్న గుత్తేదారు సంస్థ నిర్లక్ష్యంగా ఉండడంతో వీధుల్లో అంధకారం రాజ్యమేలుతోంది. దీంతో ప్రజలు మండిపడుతున్నారు.

**ఏటా రూ.7 కోట్లు:** » దీపాల నిర్వహణకు ఏటా రూ.7 కోట్లు వరకు చెల్లిస్తున్నారు. సకాలంలో బిల్లులు చెల్లించని కారణంగా, ఇటీవల పది రోజుల పాటు నగరంలో దీపాల నిర్వహణ నిలిపివేశారు. స్పందించిన జీవీఎంసీ విద్యుత్తు విభాగం కార్మికులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది. అయినా.. పనులు నిలిపివేసిన గుత్తేదారుకు అధికారులు దాసోహం అంటూ, నిధుల మంజూరుకు అంగీకరించారు. ఆ తర్వాతే కార్మికుల్ని విధుల్లోకి పంపించడానికి గుత్తేదారు ఒప్పుకొన్నారు.

**ఒప్పందం ప్రకారం..:** » జీవీఎంసీ నుంచి బిల్లులు రాకపోవడంతో గుత్తేదారుడు పనులు నిలిపివేశారు. టెండరు నిబంధనల ప్రకారం జీవీఎంసీ వద్ద నిధులు ఉన్నప్పుడే చెల్లిస్తారు. అప్పటి వరకు బిల్లులు పెండింగ్‌లోనే ఉంటాయి. అధికారుల అలుసు, ప్రజాప్రతినిధుల అండదండలతో గుత్తేదారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి.

**రూ.కోటి జరిమానా:** సదరు గుత్తేదారు సంస్థ సరిగ్గా పని చేయకపోవడంతో ఇప్పటి వరకు రూ.కోటి జరిమానా విధించినట్టు ఇంజినీరింగ్ విభాగం అధికారి పేర్కొన్నారు. అయితే ఆయా నిధులు గుత్తేదారు చెల్లిస్తారా..? లేదా..? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**రెండుసార్లు నోటీసులు**

» దీపాల నిర్వహణ పనులను రెండేళ్ల కిందట బ్రిడ్జ్ అండ్ రూఫ్ సంస్థకు జీవీఎంసీ అప్పగించింది. మొత్తం ఎనిమిదేళ్లకు ఒప్పందం కుదిరింది. ఆ మేరకు ప్రతి వార్డుకు ముగ్గురు కార్మికులను నియమించి, దీపాల నిర్వహణ కొనసాగించాలి.

» ఆ ఒప్పందానికి విరుద్ధంగా వ్యవహరించిన గుత్తేదారు సంస్థకు ఇప్పటికే రెండుసార్లు తొలగింపు నోటీసులు జారీ చేశారు. అయినా... పూర్తిస్థాయిలో కార్మికులను ఏర్పాటు చేసుకోకుండా, జీవీఎంసీ నియమించుకున్న 120 మంది కార్మికులను నిర్వహణ పనులకు వినియోగించుకుంటున్నట్లు సమాచారం.

» మరో నోటీసు జారీ చేస్తే జీవీఎంసీతో గుత్తేదారు సంస్థ చేసుకున్న ఒప్పందం రద్దవుతోంది. అయితే అధికారులకు, గుత్తేదారుకు ఉన్న అవగాహనతో కనీస చర్యలు తీసుకోలేకపోతున్నారనే విమర్శలొస్తున్నాయి.

## ఐఐఎంవీతో హెచ్‌ఏఎల్ ఎంవోయూ

అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేస్తున్న హెచ్‌ఏఎల్, ఐఐఎంవీ అధికారులు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంవీ-విశాఖపట్నం)తో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్- బెంగళూర్)కు మధ్య అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది. రక్షణ రంగంలో నాయకత్వం, నిర్వహణ సామర్థ్యాలను బలోపేతం చేసి వ్యూహాత్మక విద్యా సహకారాన్ని అందించడానికి మంగళవారం ఒప్పందపత్రాలపై సంతకాలు చేశారు. ఐఐఎంవీ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ ఒప్పందం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి ఐఐఎంవీ సహకారం మరింత బలోపేతం చేస్తుందన్నారు. భారతీయ రక్షణ అధికారులకు ఎంబీఏ ప్రోగ్రాం జోడించడం ద్వారా నిర్మాణ సామర్థ్యం మరింత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఏఎల్ మేనేజ్‌మెంట్ అకాడమీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరూప్ కుమార్ మల్లిక్, ఐఐఎంవీ ప్రొఫెసర్ విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ పంట.. తింటే వదలరంట

● సింహగిరి కొండవాలులో వ్యవసాయం ● అప్పన్న భక్తులకు రుచికరమైన భోజనం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం కొండకు జల పర్వతంగా పేరు. ఈ కొండపై పండే ఏ పంటైనా అద్భుతంగా ఉంటుందని భక్తులు చెబుతుంటారు. సింహాచలం సంపెంగలకు చారిత్రక నేపథ్యం సైతం ఉంది. ఈ క్రమంలో గతంలో సుమారు వంద ఎకరాల్లో కృష్ణాపురంలోని సింహాచలం దేవస్థానానికి చెందిన స్థలాన్ని అభివృద్ధి చేసి నృసింహవనంగా పేరు పెట్టారు. అతిపెద్ద గోశాలను ఏర్పాటు చేసి 250 పైగా మేలుజాతి గోవులను సంరక్షిస్తున్నారు. కొవిడ్ అనంతరం ముడసర్లోవ సమీపంలోని సుమారు 25 ఎకరాల దేవస్థానం స్థలాన్ని అభివృద్ధి చేశారు. ఇక్కడ పశువులకు గ్రాసం, సేంద్రియ వ్యవసాయం ద్వారా కూరగాయలు పండిస్తున్నారు.

పందిరి విధానంలో సాగు చేస్తున్న ఆనప



నృసింహవనంలో పాలకూర మడులు

➤ **కొండవాలును సారవంతం చేసి..:** సింహాచలం కొండవాలు ప్రాంతాల్లోని భూమి పోడు వ్యవసాయానికి మాత్రమే పనికొస్తుంది. ఎక్కువగా రాళ్లు, బండలు ఉండే ఈ ప్రాంతాన్ని అధికారులు సారవంతంగా మార్చారు. ఇక్కడ పంటలకు వీలుగా మూడు చోట్ల బోర్లు వేసి నీటి కొరత లేకుండా చేశారు.

సుమారు 20 ఎకరాల్లో గోశాలలోని పశువులకు అవసరమయ్యే పచ్చగడ్డిని పెంచుతున్నారు. దీనికి వాటర్ గన్ విధానం ద్వారా నీటిని అందిస్తూ పొదుపు పాటిస్తున్నారు. మరో అయిదు ఎకరాల్లో పదమూడు రకాల కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. దీని కోసం బిందు సేద్యం విధానాన్ని అమలు చేస్తున్నారు. గోశాలలోని పశువుల వ్యర్థాలతో ఎరువులు తయారు చేసి సేంద్రియ విధానంలో పంటలు పండిస్తున్నారు.

★ **9 నెలల్లో.. 32 వేల కిలోలు..:** కొత్తగా అభివృద్ధి చేసిన నృసింహవనంలో గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు తొమ్మిది నెలల్లో 32,479 కిలోల కూరగాయలను పండించారు. దీంతో పాటు 3,700 అరటి గెలలను సరఫరా చేశారు. ఇక్కడ పండించిన కూరగాయలు, ఆకుకూరలను అప్పన్న స్వామి అన్నప్రసాద తయారీలో వినియోగిస్తున్నారు. భక్తులకు సేంద్రియ కూరగాయలతో వండి వడ్డిస్తున్నారు. దేవస్థానానికి చెందిన విద్యార్థుల వసతి గృహాలకు కూడా వీటినే సరఫరా చేస్తున్నారు.

★ ఈ వనంలో డాక్టర్ పీవీజీ రాజు (రాజాసాహెబ్) వ్యవసాయ క్షేత్రం పేరిట సింహాచలానికి ప్రత్యేకమైన సంపెంగ, పనస తోటల పెంపకానికి శ్రీకారం చుట్టారు. ఇటీవల పాత నృసింహవనంతో పాటు ఇక్కడ కూడా ఆయా మొక్కలను నాటించారు. గూగుల్ డేటా సెంటర్‌కు ప్రతిపాదించిన భూమిని ఆనుకుని ఉన్న ఈ వనం ఎంతగానో ఆకట్టుకుంటోంది.

# 'సృజన'తో అందాల కిరీటం సొంతం!

ఫ్యాషన్ రంగంలో యువ వైద్యురాలి ప్రతిభ

ఈనాడు, విశాఖపట్నం: ఓ వైపు వైద్య వృత్తి.. మరోవైపు అందాల పోటీలు! విశాఖకు చెందిన డా.సృజన దేవి యుక్త వయసులోనే ఈ రెండు రంగాల్లోనూ రాణిస్తున్నారు. ఇటీవల జైపుర్‌లో ఫరెవర్ స్టార్ ఇండియా అవార్డ్స్ (ఎఫ్ఎస్ఐఏ) ఆధ్వర్యంలో జరిగిన తుది పోటీల్లో పాల్గొని మిస్ యూనివర్స్ ఇండియా-2025 కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. అందులో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 10 వేల మంది పాల్గొన్నారు. జాతీయ స్థాయి పోటీలకు 105 మంది ఎంపికయ్యారు. తుది పోటీల్లో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వంతో ప్రతిభ చాటి విజేతగా నిలిచారు. అంతకుముందు ఎఫ్ఎస్ఐఏ మిస్ విశాఖపట్నం-ఆంధ్రప్రదేశ్ 2025గా ఎంపికై జాతీయ పోటీలకు అర్హత సాధించారు.

▸▸ **వైద్యుల సమస్యల పరిష్కారానికి:** మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన సృజన దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్య పూర్తి చేశారు. కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాలలో వైద్యవిద్య చదివారు. తమిళనాడులో ఎండీ, ఎమర్జెన్సీ మెడిసిన్‌లో ప్రత్యేక కోర్సు చేశారు. ప్రస్తుతం మెడికవర్ ఆసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్, కన్సల్టెంట్ అనస్థీషియన్‌గా సేవలందిస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో జూనియర్ డాక్టర్స్ నెట్‌వర్క్ (ఐఎంఏ-జేడీఎన్)లో జాతీయ స్థాయిలో సాంస్కృతిక, క్రీడా వ్యవహారాల డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. వైద్యుల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్రంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్‌గానూ పని చేస్తున్నారు.

▸▸ **అవార్డులు.. పురస్కారాలు:** కొవిడ్ విపత్తు సమయంలో దాదాపు 30 వేల మంది రోగులకు ఉచితంగా వైద్యం అందించారు. అందుకుగాను జాతీయ స్థాయిలో భారత్ గౌరవ్ పురస్కార్, జాతీయ అటల్ అవార్డు...అలాగే ఆసియన్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు సాధించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుంచి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు.

**సమాజ సేవకు వేదికగా:** వైద్య విద్య చదువుతున్న సమయంలోనే ప్రాణం, జీవితం విలువ తెలిసింది. అప్పటి నుంచే సమాజ సేవ చేయాలని నిర్ణయించుకున్నా. అందుకు వేదికగా ఫ్యాషన్ రంగాన్ని ఎంచుకున్నా. అందం అంటే ఫ్యాషన్ ఒకటే కాదు. ఆరోగ్యం, పేదరికం, క్యాన్సర్, రక్తహీనత, ఇతర అంశాలపై ప్రజలకు...ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాలన్నదే నా లక్ష్యం. అందాల పోటీల సమయంలో యోగా, వ్యాయామం, డైట్ కోసం ఉదయం రెండు గంటలు కేటాయించా. వారాంతాల్లో వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణపై దృష్టి పెడుతున్నా. –డాక్టర్ సృజన దేవి

## ● సింహగిరిపై నేడు గోదా శ్రీరంగనాథుల కల్యాణం

నేటితో ధనుర్మాసోత్సవాలు పరిసమాప్తం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై నెల రోజులుగా జరుగుతున్న ధనుర్మాసోత్సవాలు బుధవారం గోదా శ్రీరంగనాథుల పరిణయోత్సవంతో వైభవోపేతంగా పరిసమాప్తం కానున్నాయి. భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం జరిగే గోదా కల్యాణానికి అధికారులు ఆలయంలో విశేష ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు దేవేరులతో వేణుగోపాలుడి అలంకరణలో స్వామివారు, ఆళ్వారాచార్యులతో గోదాదేవి అమ్మవారు వేర్వేరు పల్లకిలలో మాడవీధుల్లో తిరువీధిగా వస్తారు. పడమర మాడవీధిలోని జోడుభద్రాల వద్ద స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు ఉత్సవం జరుగుతుంది. అనంతరం గ్రామ తిరువీధిలో దేవతామూర్తులు ఆలయంలోకి చేరుకుంటారు. సాయంత్రం 5 గంటల నుంచి ఆలయంలో గోదా శ్రీరంగనాథుల కల్యాణోత్సవం ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. కల్యాణంలో పాల్గొనే భక్తులు రూ.వెయ్యి టికెట్లు కొనుగోలు చేసి భాగస్వాములు కావొచ్చని తెలిపారు. టికెట్లు తీసుకున్న భక్తులు సాయంత్రం 4.30 గంటలకు ముందే ఆలయానికి చేరుకోవాలని సూచించారు.

ఆలయంలో పుష్పాలంకరణ

## 'జనగణన'కు ప్రణాళికలు సిద్ధం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాలో 'జనగణన' ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ హరేంధిరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం అమరావతి నుంచి జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ కలెక్టర్లతో వీసీలో మాట్లాడారు. జనగణన కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. కాగిత రహితంగా, డిజిటల్ యాప్ ద్వారా గణన వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సెన్సస్ డైరెక్టర్ నివాస్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో అధికారుల పాత్రలు, బాధ్యతలు వివరించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హాజరై పలు అంశాలను వివరించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో గణన ప్రక్రియ చేపడతామన్నారు.

## ఇదిగో.. తాబేళ్ల ఆవాసం

కడలి ఒడ్డున ఇసుక తిన్నెలపై ఇవేంటీ? అనుకుంటున్నారా...సాగర తీరంలో తాబేళ్ల ఆవాసాలను అటవీ శాఖ అధికారులు సిద్ధం చేశారు. ఒడ్డున ఇసుకలో సముద్ర తాబేళ్లు పెట్టే గుడ్లు సేకరించి ఇక్కడ ఉంచుతారు. తరువాత పిల్లలను కడలిలోకి వదులుతారు. అందుకు ఆర్కేబీచ్‌లో ఇదిగో ఇలా సిద్ధం చేశారు. – ఈనాడు, విశాఖపట్నం

## ఎదురుచూపులు ఎన్నాళ్లు..?

పోస్టింగ్‌ల కోసం అభ్యర్థుల డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన నియామక ప్రక్రియను జాప్యం చేస్తుండడంతో ఎంపికైన అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొరుగు సేవల కింద 34 పోస్టులు, ఒప్పంద ప్రాతిపదికన 20 పోస్టుల భర్తీకి అర్హులైన వారిని ఎంపిక చేశారు. ఒప్పంద పద్ధతిలో 20 మందికి పోస్టింగ్‌లు ఇవ్వగా, 14 మంది విధుల్లో చేరారు. పొరుగు సేవల కింద ఎంపికైన 34 మందికి సమాచారం మాత్రమే ఇచ్చారు. అయితే పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వకుండా వ్యూహాత్మకంగానే జాప్యం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎంపికైన వారంతా రోజూ కళాశాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని కళాశాలకు చెందిన ఇద్దరు ఉద్యోగులు ఆయా అభ్యర్థులకు ఫోన్లు చేసి బేరసారాలు చేస్తున్నట్టు సమాచారం. ఆ ఇద్దరు ఉద్యోగులకు పరిపాలన విభాగానికి చెందిన ఓ ఉన్నతాధికారి మద్దతు ఉందని సమాచారం.

**వేతనాలు లేక ఇక్కట్లు:** గతంలో పొరుగు సేవల కింద 44 మంది విధుల్లో చేరారు. వారిలో 39 మంది కేజీహెచ్‌లో, అయిదుగురు మెడికల్ కళాశాలలో పని చేస్తున్నారు. వారి వివరాలను ఏపీ అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో చేర్చాలి. కళాశాల/కేజీహెచ్ నుంచి ఉద్యోగుల వివరాలు ఎంప్లాయిమెంట్ కార్యాలయానికి వెళ్తే, అక్కడ నుంచి కలెక్టర్ ద్వారా పొరుగు సేవల కార్పొరేషన్‌కు వెళ్తాయి. అప్పుడే వేతనాలు మంజూరవుతాయి. గత ఏడు నెలలుగా జీతాలు అందక 44 మంది సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. కళాశాల, కేజీహెచ్ ఉన్నతాధికారులు స్పందించి.. ఈ సమస్యను పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు.

Authorised Main Dealers: OLIVE TVS: VISHAKAPATNAM, Cell: 8142299966, DHARMANA TVS: GAJUWAKA, Cell: 7989851681, OLIVE TVS: N.A.D, Cell: 9182472619, OLIVE TVS: MVP COLONY, Cell: 8142299923, OLIVE TVS: MURALINAGAR, Cell: 8142299924, OLIVE TVS: PENDURTHY, Cell: 8142299970, OLIVE TVS: MADHURAWADA, Cell: 8142299972, DHARMANA TVS: MALKAPURAM, Cell: 9398656775, DHARMANA TVS: ANAKAPALLE, Cell: 8341546429, Authorised Dealer: JHANVI TVS: PADERU, Cell: 8341123619.

(c) eenadu

## 19న వీధి విక్రయదారుల కమిటీ ఎన్నిక

**కార్పొరేషన్, న్యూస్‌టుడే :** విశాఖలోని వీధి విక్ర యదారుల నగర కమిటీ ఎన్నికను 19న నిర్వహిస్తా మని కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో లాటరీ ద్వారా ఎన్నిక ఉంటుందని..., అదనపు కమిష నర్, యూసీడీ పథక సంచాలకులు, జోనల్ కమిషనర్ పర్యవేక్షిస్తారన్నారు. కమిటీలో సభ్యత్వం కోసం దర ఖాస్తు చేసుకున్న వారంతా హాజరుకావాలన్నారు.

## వారసత్వ వ్యవసాయ భూములకు స్థిర స్టాంపు డ్యూటీ

**వన్‌టౌన్, న్యూస్‌టుడే :** ప్రజలకు మేలు చేసేలా పార్టిషన్ (విభజన) డీడ్స్ రిజిస్ట్రేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలి పారు. వారసత్వ వ్యవసాయ భూములపై స్టాంప్ డ్యూటీ విధానాన్ని సవరించిందన్నారు. వీలునామా లేకుండా వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూము లపై పార్టిషన్ డీడ్లు నమోదు చేసే సందర్భంలో మార్కెట్ విలువ రూ.10 లక్షలు మించకపోతే రూ. 100 స్థిర స్టాంపు డ్యూటీ, మార్కెట్ విలువ రూ.10 లక్షలు దాటితే రూ.1000 మాత్రమే స్టాంపు డ్యూటీ వసూలు చేస్తారన్నారు.

## గూగుల్ డేటా సెంటర్ భూసేకరణకు సమ్మతి లేఖలు

### అధికారులకు అందించిన రైతులు

**గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే:** ఆనందపురం మండలం తర్లువాడలో ఈ ఏడాది మార్చిలో గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభంకానున్న నేపథ్యంలో దీనికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా తర్లువాడ గ్రామానికి చెందిన రైతులు భీమిలి రెవెన్యూ డివి జినల్ కార్యాలయానికి మంగళవారం సాయంత్రం వచ్చి ఆర్డీవో కె.సంగీత్‌మాథుర్‌కి సమ్మతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో మాట్లాడుతూ గూగుల్ కోసం సేకరిస్తున్న మొత్తం 308 ఎకరాల్లో దాదాపు వంద ఎకరాలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలం కాగా, 111 ఎకరాలు రైతులకు సంబంధించిన డి.పట్టా భూములు, మిగిలినది ఆక్రమణల్లో ఉందన్నారు. గతంలో భూములు ఇవ్వని కొందరు డి.పట్టా రైతులు కూడా దాదాపు 40 ఎకరాల తమ స్థలాలను డేటా సెంటర్‌కు ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు.

ఆర్డీవో సంగీత్‌మాథుర్‌కు సమ్మతిపత్రాలను అందిస్తున్న తర్లువాడ రైతులు

## సింహగిరిపై సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు

విద్యుద్దీప కాంతుల్లో ఆలయ రాజగోపురం

**సింహాచలం, న్యూస్‌టుడే:** భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాచలం క్షేత్రంలో బుధ వారం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభ వంగా నిర్వహించనున్నారు. ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన రాజ గోపురం ఎదురుగా భారీఎత్తున భోగి మంట ఏర్పాటు చేశారు. మాడవీధుల్లో గ్రామీణ వాతా వరణాన్ని తలపించేలా పూరిళ్లు, పశువుల పాకలు, మేలుజాతి పశువుల ప్రదర్శన, జానపద కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అప్పన్న స్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలు, పుష్పాలతో అలంకరించారు. సంక్రాంతి శోభ వెల్లి విరిసేలా మాడవీధులను అలంకరించారు. భక్తుల రద్దీ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు సిరాథ్ ద్వారా వద్ద నుంచి లఘు దర్శనాలు మాత్రమే కల్పిస్తా మని ఈవో తెలిపారు. మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల వరకు పవళింపు సేవ నేపథ్యంలో భక్తు లకు దర్శనాలు నిలిపివేస్తామని తెలియజేశారు.

### అప్పన్న సన్నిధిలో పట్నా హైకోర్టు న్యాయమూర్తి

**సింహాచలం, న్యూస్‌టుడే:** పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి దంపతులు మంగళవారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ డిప్యూటీ ఈవో సింగం రాధ, అధికారులు స్వాగతం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. డిప్యూటీ ఈవో రాధ స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలు అందజేశారు.

కప్పస్తంభం వద్ద మొక్కుతున్న పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి దంపతులు

## 'ఆత్మ నిర్భర్ సంక్రాంతి' ప్రధాని దార్శనికతకు ప్రతీక

**ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదా నంలో జరుగుతున్న 'ఆత్మ నిర్భర్ సంక్రాంతి' వేడుకలు ప్రధానమంత్రి దార్శనికతకు ప్రతీక అని మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఈ వేడుకల్లో భాగంగా మంగళ వారం నిర్వహించిన 'ఆర్థిక అక్షరాస్యత, సమ్మిళిత' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు విచ్చేసి ప్రజలకు అందు స్తున్న సేవలను వివరించారు. ఈ సంద ర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ సమా జంలో బలహీనవర్గాల ప్రజలకు ఆర్థిక సంస్థలు, బ్యాంకులు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రజ లందరికీ బ్యాంకుల గురించి, ఆర్థిక వ్యవహారాల, సేవల గురించి క్షుణ్ణంగా తెలియజేయా లన్నారు. రిజర్వ్‌బ్యాంకు జన రల్ మేనేజర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ అన్‌క్లెయిమ్ డిపా జిట్ల డబ్బు ఖాతాదారులు తిరిగి పొందడానికి బ్యాంకులు అవగా హన కల్పించాలన్నారు. ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, నాబార్డ్ ప్రతినిధులు ఆయా సంస్థల ద్వారా అందిస్తున్న సేవల గురించి వివరించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు

### ఎన్‌సీసీ కేడెట్ల నమూనాల పరిశీలన

**సింధియా, న్యూస్‌టుడే:** భారత గణతంత్ర వేడుకల సందర్భంగా దిల్లీలో ఎన్‌సీసీ కేడెట్ల శిబిరాన్ని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్‌చౌహాన్ పరిశీలించినట్లు మంగళవారం నేవీ వర్గాలు తెలిపాయి. వింగ్‌ల కేడెట్లు రూపొందించిన పలు రకాల నమూనాలను ఆయన వీక్షించారు. ఈనెల 26న రిపబ్లిక్ పరేడ్‌లో తుది కవాతులో వీరు పాల్గొంటున్నారు.

కేడెట్ల నమూనాలను పరిశీలిస్తున్న సీడీఎస్ అనిల్‌చౌహాన్

## అంగన్‌వాడీల అభివృద్ధికి చేయూత

**వన్‌టౌన్, న్యూస్‌టుడే :** నగరంలో అంగన్‌వాడీల అభివృద్ధికి వేదాంత సంస్థ చేయూత ఇవ్వడం అభినం దనీయమని కలెక్టర్ హరేంధిరప్రసాద్ అన్నారు. వేదాంత లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్య తగా పాతనగరం వెలంపేటలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని 'నందఘర్ ప్రాజెక్టు' కింద అభివృద్ధి చేసి, బాలలకు అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమా నికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారం భించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ కేవీ.రామలక్ష్మి, వీజీసీబీ సీఈఓ గోపాల్, సీఓఓ సుందరి, సీఎస్‌ఆర్ హెడ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్, తదితరులు

## 'జేసీ' దంపతులకు ఆత్మీయ వీడ్కోలు

జేసీ మయూర్ అశోక్, జీసీసీ ఎండీ కల్పనాకుమారిని సత్కరించి జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

జ్ఞాపిక అందిస్తున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, చిత్రంలో ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్

**వన్‌టౌన్, న్యూస్‌టుడే :** విధుల్లో ఉత్తమ సేవలు అందించే వారికి ప్రజల్లో గుర్తింపు ఉంటుందని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. విశాఖ జిల్లా నుంచి బదిలీపై వెళు తున్న జేసీ మయూర్ అశోక్, జీసీసీ ఎండీ కల్పా నాకుమారి దంపతులను మంగళవారం సత్క రించారు. రెవెన్యూ అసోసియేషన్, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నగరంలోని ఓ హోటల్లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యాల సాధనలో, యోగాంధ్ర, సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహణలో జేసీ ఉత్తమ సేవలు అందించారన్నారు. జీసీసీ ఎండీ కల్పనాకుమారి అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొ చ్చారని, బాధ్యతల నిర్వహణలో చురుగ్గా వ్యవ హరించారని కొనియాడారు. కార్యక్రమంలో జీవీ ఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్, ఆర్డీఓలు సంగీత్‌మాథుర్, సుధాసాగర్, హౌసింగ్ పీడీ సత్తిబాబు, కలెక్ట రేట్ ఏఓ రాణి, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసో సియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్.త్రినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గురుపూజోత్సవాలు

**వన్‌టౌన్, న్యూస్‌టుడే :** జడ్పీ కూడలి సమీప అంకోసా సమావేశ మందిరంలో మూడు రోజుల పాటు నిర్వహించిన గురుపూజోత్సవాలు మంగళవారం ముగిశాయి. వివిధ దేశాల నుంచి వచ్చిన మహిళలు, పురుషులు తెలుగు సంప్రదాయ దుస్తుల్లో వేడుకలకు హాజరయ్యారు. సామూహిక కుంకుమార్చన, రుద్రాభిషేకం, హనుమాన్ చాలీసా తదితర కార్యక్రమాలు నిర్వహించారు. హంసధ్వని నిర్వాహకురాలు పప్పు పద్మావతి బృందం, సంగీత జనకులం అధ్యక్షులు ఇంద్రగంటి కాళీప్రసాద్ బృందం ఆలపించిన త్యాగరాజ కీర్తనలు ఆకట్టుకున్నాయి. మాస్టర్ కె.పార్వతీకుమార్ రచించిన పరమగురువు ఏసు పుస్తకాన్ని జగద్గురు పీఠం భౌగోళిక అధ్యక్షులు కె.గురుప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం మాస్టర్ ఈకే నీరాజనంతో గురుపూజోత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో జగద్గురు పీఠం కార్యదర్శి బీఆర్‌కే.రాజు, డైరెక్టర్ చింతల పాటి సత్యదేవ్, ఇతర ప్రతినిధులు సీహెచ్. గోపాలకృష్ణమూర్తి, డాక్టర్ పి.రమణ, ఎన్‌వీ. రమణమూర్తి, దేశ, విదేశాల నుంచి 2500 మంది సాధకులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధ్యక్షులు కె.గురుప్రసాద్, కార్యదర్శి బీఆర్‌కే.రాజు తదితరులు

చీరకట్టులో హాజరైన విదేశీ మహిళలు

అవార్డు అందుకుంటున్న పోర్టు అధికారులు

## ఏజీపీఎల్‌కు పర్యావరణ ఎక్సలెన్సీ అవార్డు

**పెదగంట్యాడ, న్యూస్‌టుడే :** ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ఆధ్వర్యంలో కోల్‌కతాలో మంగళవారం నిర్వహించిన 19వ పర్యావరణ భాగస్వామ్య సదస్సులో అదానీ గంగవరం పోర్టు లిమిటెడ్(ఏజీపీఎల్)కు ఎన్వి రాన్‌మెంటల్ ఎక్సలెన్సీ అవార్డు లభించింది. పోర్టులో పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కినట్లు పోర్టు వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

**NOTICE CALLING FOR OBJECTIONS**

**SCHEDULE**

All that site measuring an extent of 300 sq.yds. or 250.840 sq.mts situated at Plot No. MIG-71 of approved layout of VUDA in its **Resolution No.120/87, L.P.No. 11/88 dated 20-02-1988** covered by Survey Nos. 62/9A, 62/9B, & 74/8 part of Madhurawada Village (As per Survey Report issued by Tahsildhar, Visakhapatnam Rural in pursuance of the Application No. SMDR00014546) within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam and Madhurawada Sub Registration District and the property **bounded by: East:** Plot No.70, **South:** Plot No.68, **West:** Plot No.72, **North:** 30 feet/9.14 m. wide road. **East to west:** 45 feet or 13.71 mtrs., **South to north :** 60 feet or 18.28 mtrs.

Our client intends to purchase the above schedule property from the legal heirs of Sri Y.V. Subba Rao as well as from Professor Annepu Bhujanga Rao. Anyone having any right, title, claim or interest in respect of the above transaction may lodge their objections before the undersigned with supporting proofs within ten days from the date of this publication, failing which it shall be construed that there are no tenable objections and our client shall proceed with the intended transaction.

**TATAVARTHY LAW CHAMBERS**
T.V.S.K. KANAKA RAJU, M.A.S. PRABHA
ADVOCATES
8-44-31, 3rd Cross Road, Vidya Nagar, A.U. Post,
Visakhapatnam. Ph: 0891-2553868

## రూ.15.60 లక్షలతో ఫర్నీచర్ వితరణ

**వన్‌టౌన్, న్యూస్‌టుడే :** కేజీహెచ్ ఆవరణలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు కెనరాబ్యాంకు అను బంధ కెన్‌ఫిన్ హోమ్ ఫైనాన్స్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) కింద రూ.15.60 లక్షలతో ఫర్నీచర్, వెయ్యి లీటర్ల సామర్థ్యం గల ఆర్వోప్లాంట్‌ను మంగళవారం వితరణగా అందిం చింది. కార్యక్రమంలో సంస్థ జోనల్ హెడ్ చింతాడ సంతోష్, బ్రాంచి మేనేజర్ ఎడ్వర్డ్ రాబిన్, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ ఎస్‌ఎం.సంధ్యా దేవి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సత్య వల్లి తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా సమకూర్చిన పడకలను పరిశీలిస్తున్న డాక్టర్ సంధ్యాదేవి, తదితరులు

## ఈ 'యమలోకం' వినోదాత్మకం

**ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే:** పాపాలు చేసిన వారు యమలోకానికి పోతారంటారు. అక్కడ వేసే శిక్షలు భరిం చలేనివని చెబుతారు. ఈ మేరకు కొన్ని సినిమాలు కూడా వచ్చాయి. బీచ్‌రోడ్డు లోని ఏయూ ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన 'యమలోకం' మాత్రం వినోదాన్ని పంచుతోంది. గరుడ పురాణంలో పేర్కొన్న వివిధ నరకలోక శిక్షలు, యమలోకం సెట్టింగులు, రోబోటిక్ యానిమేట్స్, పిల్లలను, పెద్దలను అలరించేలా భారీ ఎమ్యూజ్‌మెంట్ ఏర్పాటు చేశారు.

ఆకట్టుకుంటున్న ప్రవేశ ద్వారం..సభలో యమధర్మరాజు, భటుల నమూనా

### నేటి నుంచి ఏయూ అవుట్ గేట్ మూసివేత

**ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ సెలవుల నేపథ్యంలో ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయం అవుట్ గేట్ మూసివేస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా రోజుల్లో అవసరమైన వారు మెయిన్ గేటు నుంచే రాకపోకలు చేయాలని అందులో పేర్కొన్నారు.

## ఊహించని ప్రమాదం...ఆవేదన అనంతం

**శంషాబాద్(హైదరాబాద్), న్యూస్‌టుడే:** కొన్ని గంటల్లో స్వస్థలానికి చేరుకుంటామని సంతోషపడుతున్న తల్లీకూతురు రోడ్డు ప్రమా దానికి గురయ్యారు. మంగళవారం తెల్లవారు జామున హైదరాబాద్‌లోని శంషాబాద్ విమా నాశ్రయానికి వెళ్లే క్రమంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలను బాధిత కుటుంబీకులు తెలిపారు. విశాఖ జిల్లా పెందుర్తి మండలం రాంపురానికి చెందిన గండి గణపతమ్మ హైద రాబాద్‌లో నివాసం ఉంటున్న తన కుమార్తె తేజస్విని (5 నెలల గర్భిణి)ని సంక్రాంతికి స్వగ్రా మానికి తీసుకెళ్లడానికి నగరానికి వచ్చారు. విశాఖ వెళ్లేందుకు ఉదయం 5.50 గంటల విమానం టికెట్లు తీసుకున్నారు. విమానాశ్రయా నికి వెళ్లడానికి క్యాబ్ బుక్ చేసుకున్నారు. తెల్లవా రుజామున 4.10 గంటలకు ఏటీసీ రోటరీ వద్దకు రాగానే కారు అదుపు తప్పి చెట్టును ఢీకొంది. క్యాబ్ డ్రైవర్ కొల్లి సాయి కేశవ, తల్లీకుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. అటుగా వచ్చిన ప్రయా ణికులు గమనించి అంబులెన్స్ పంపించాలని వెంటనే పోలీసులకు, అధికారులకు సమాచారం ఇచ్చారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. ప్రాణం పోయేలా ఉంది, ఆసుపత్రికి తీసుకెళ్లండి అంటూ గర్భిణి తేజస్విని వేడుకున్న తీరు ప్రయా ణికుల గుండెల్ని పిండేసింది. విమానాశ్ర యంలోని అంబులెన్స్ రావడానికి గంట సమయం తీసుకోవడంపై క్షతగాత్రులు, ప్రయాణి కులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మానవత్వంతో స్పందించిన కొంతమంది ఓ ప్రైవేటు వాహనంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్జీఐఏ పోలీ సులు తెలిపారు. క్షతగాత్రుల పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

గాయపడిన గర్భిణి, ప్రమాదానికి గురైన వాహనం

**EENADU Classifieds**

**BUSINESS SERVICES**

**లోకేష్ గోల్డ్** లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

**PEOPLE CARE**

**OLD AGE HOME**

**అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో** మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

**శ్రీనిజ ఓల్డ్‌ఏజ్** హోమ్:వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్‌ఏసీ రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామటాకీస్. PG for Ladies also ✆8919106992, 9059595022

**REAL ESTATE**

**FLAT FOR SALE**

**GAJUWAKA**

Gajuwaka & Aganampudi Flat for Sale 2 BHK & 3 BHK Available East & West Facing. Contact: 9100682263.

**3 BHK IN GAJUWAKA**
READY TO MOVE
CHINNAGANTYADA
NEAR CMR CENTRAL
✆8977999861

**PENDURTHI**

2BHK 1000 Sft. & 3BHK 1260 Sft. Police Station, Pendurthi Jn. Zudio Backside Brundavan Garden. 8886216096, 9393108858.

**SEETHAMMADHARA**

**East Facing** 3BHK 5th floor fully furnished 2000 SFT, car parking & all amenities. Near Alluri Statue. Ph: 8639774647

**Rs.7,500/sft 3BHK** Smart Flat 2450sft Google Automation, Touch Swiches, Glass lift, Generator, 2 parking. Ph: 7893126804

**GENERAL**

**Chinawaltair Road** Opp. 3Town Police Station 3BHK E/W 1539 Sft. Ready to Occupy in 3 Months Contact: 9573493811.

**FLAT FOR SALE**
1225 SFT
(UDS-60 SQ. YDS)
2 BHK S/F, 1st FLOOR
@ BALAJINAGAR
OPP: AU
9959577800, 9492121361

**HOUSE FOR SALE**

**SIMHACHALAM**

**New 3BHK** Duplex House W/F Ready to occupy @ 89,50,000/- 1KM from Simhachalam, Towards Koneru Rd. 9550234666; 8019141014.

**LAND FOR SALE**

**BHOGAPURAM**

**భోగాపురం ఇంటర్నేషనల్‌ఎయిర్‌పోర్ట్** మరియు తర్లువాడ గూగుల్‌డేటా సంస్థ ఏరియాలలో ఓపెన్ ప్లాట్స్, ఎకరాల్లో భూములకు సంప్ర: 9666530999, 9494359689

**TUNI**

**తుని డిగ్రీ** కాలేజీ ఎదురుగా కమర్షియల్ స్థలము 1 ఎకరం 16 సెంట్లు (200x200) అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్. ✆ 9611600611, 9848582586.

**GENERAL**

**పూసపాటిరేగా 'మం'** గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తారోడ్డుఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట & 4ఎకరాలు కొబ్బరితోట అమ్మకం ✆ 9440255187

**PLOT FOR SALE**

**ANAKAPALLI**

**Rebaka** (Anakapalli to Sabbavaram Highway) Just 300 Meters, 800 Sq.yds. Cost: 12,000/- per Sq.yard. Negotiable. ✆ 9100682263.

**BHOGAPURAM**

**CMR Gold** Fields @ Savaravilli-Jn towards Sun-ray resort road premium Plots E/N facing 251, 267, 402, 533 Sq.yds 8309646918.

**Rs.19000/- Per** Sqy Bhogapuram Airport Highway Facing Layout 267 Syd. N/W Corner App. Plot Urgent Sale. ✆ 9348738659.

**HOUSE PLOTS FOR SALE**
SQYD 7500/-10 KM TO BHOGAPURAM AIRPORT, 2KM TO JONNADA RINGROAD, NEAR 4 ENG COLLAGES,BT ROAD APPROACH,GVMC LIMITS, BHEEMIL SRO VIZAG DISTRICT
DIRECT OWNER SALE
8009777977

**భోగాపురం ఇంటర్నేషనల్** ఎయిర్పోర్ట్ & NH16కి అతి చేరువలో క్లబ్ హౌస్, స్విమ్మింగ్‌పూల్ సదుపాయాలతో VMRDA ఇళ్ళ స్థలాలు తక్కువ ధరలో 9949135149.

**విశాఖలో భోగాపురం** ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

**Rs.13999/- Per** Syd భోగాపురం ఎయిర్‌పోర్ట్ టోల్‌గేట్ దగ్గర హైవే ఫేసింగ్ లేఅవుట్లో 202 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకం. ✆ 7780354216

**KOTHAVALASA**

**Rs.8999/- చ॥గ॥** కొత్తవలస SUB రిజిస్ట్రార్ ఆఫీసుకి 2KMలో గూగుల్ సెంటర్‌కి వెళ్లే రోడ్డులో 222 చ॥గ॥ N/E కార్నర్ VUDA ప్లాట్ అమ్మకం. 9603434344

**TAGARAPUVALASA**

**విశాఖజిల్లా, తగరపువలస** రఘు ఇంజినీరింగ్ కాలేజీకి ఎదురుగా N.S.R. లేఅవుట్‌లో 222 గజముల స్థలము అమ్మకం. ✆ 9611600611, 9848582586

**TUNI**

**తుని డి.మార్ట్‌కి** ఎదురుగా NH.16కి ఆనుకొని 3,500 గజముల (60x600) కమర్షియల్ స్థలము అమ్మబడును. నోబ్రోకర్స్. ✆96116 00611, 98485 82586.

**GENERAL**

**200 Sq.y.** East Facing Plot in SVN Layout Near Saraswati Temple, Vizianagaram. Direct Parties only. ✆ 9121782266.

**HOUSE PLOTS FOR SALE**
SQYD 7500/-10 KM TO BHOGAPURAM AIRPORT, 2KM TO JONNADA RINGROAD, NEAR 4 ENG COLLAGES,BT ROAD APPROACH,GVMC LIMITS, BHEEMIL SRO VIZAG DISTRICT
DIRECT OWNER SALE
9114911473

**తుని డి.మార్ట్** ప్రక్కన మున్సిపల్ లేఅవుట్ నందు (40x60) స్థలములు అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. Cont: 96116 00611, 98485 82586.

**CONSULTANCY**

**GENERAL**

**VZM, VSP,** SKLM పరిసర ప్రాంతాలలో ఇండ్లు, ఇండ్ల స్థలములు, పొలములు అమ్మాలన్నా/ కొనాలన్నా సం॥ ✆ 9949039539, 9440316862.

**TO LET**

**COMMERCIAL**

**MADDILAPALEM**

**3BHK commercial** flat for rent at prime locality JSR residency, Maddilapalem High way, Nr.Satyam Jn., ✆ 8500340656.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

## కరాటేలో ప్రతిభతో 'బ్లాక్ బెల్ట్'

**విశాఖక్రీడలు, న్యూస్‌టుడే :** కరాటేలో ప్రతిభ చూపిన వారికే సెవెన్త్‌డాన్ బ్లాక్‌బెల్ట్‌లు వస్తాయని సినీనటుడు, అఖిల భారత కరాటే సంఘం ఛైర్మన్ సుమన్ అన్నారు. మంగళవారం హెచ్‌బీకాలనీ డ్రాగన్ ఫోర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగరానికి చెందిన సీహెచ్.సతీష్‌కుమార్‌కు వరల్డ్ కరాటే ఫెడరేషన్ ఇచ్చిన బెల్ట్‌ను సుమన్ చేతుల మీదుగా అందించారు. త్వరలో నగరంలో జరిగే రాష్ట్రస్థాయి కరాటే పోటీలను విజయవంతం చేయాలని సుమన్ పిలుపునిచ్చి, పోటీల గోడపత్రిక ఆవిష్క రించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు కర ణంరెడ్డి నర్సింగరావు, బి.సురేష్, జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, ఇత రులు ఉషారాణి, అనిల్ పాల్గొన్నారు.

సతీష్‌కుమార్‌ను సత్కరిస్తున్న సినీనటుడు సుమన్, తదితరులు

## విభజన హామీల అమలుకు డిమాండ్

**జగదాంబకూడలి, న్యూస్‌టుడే :** రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వడంతో పాటు, విభజన హామీలు అమలు చేయాలని... ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక హోదాతో పాటు, విభజన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశాయన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీలు, సంఘాల ప్రతినిధులు గంగారావు, అప్పలనాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో చలసాని శ్రీనివాస్, తదితరులు

### లక్షద్వీప్‌లో నేవీ వైద్య సేవలు

**సింధియా, న్యూస్‌టుడే:** కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్‌లో వైద్య ఆరోగ్య శిబిరాలు కొనసాగుతున్నాయని మంగళవారం నేవీ వర్గాలు తెలిపాయి. ఏటా జరిగే వైద్య శిబిరాల నిర్వహణపై కేంద్ర రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నౌకాదళ అధికారులతో వీడియా కాన్ఫరెన్సులో అభినందనలు తెలి పారన్నారు. శిబిరంలో సదరన్ నేవల్ కమాండు చీఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా, ఆర్మ్‌డ్ దళాల సర్జన్ కమాండ్ వైస్ అడ్మిరల్ ఆర్తిసరన్, సలహాదారుడు దీపక్ తదితరులు శిబిరాలను పర్యవేక్షించారన్నారు.

లక్షద్వీప్‌లో వైద్య శిబిరాల ఏర్పాటుపై వీసీలో మాట్లాడుతున్న కేంద్ర రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

## మేహాద్రి రిజర్వాయర్‌లో పడి వ్యక్తి మృతి

**చింతలగ్రహారం(వేపగుంట), న్యూస్‌టుడే:** మేహాద్రి రిజర్వాయరులో మునిగిపోయి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పెందుర్తి పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చింతలగ్రహారం గ్రామానికి చెందిన కర్రి లక్ష్మీనా రాయణ(37) ఓ ప్రైవేటు ఇంజినీరింగు కళాశా లలో బస్ డ్రైవరుగా పని చేసేవారు. కొద్ది రోజు లుగా మానసిక పరిస్థితి బాగోలేక కుటుంబీకులు వైద్య పరీక్షలు చేయిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు అంతా వెతికారు. అయినా ఫలితం లేదు. మంగళవారం ఉదయం జాలర్లు చేపల వేటకు వెళ్లేసరికి రిజర్వాయరు ఒడ్డున మృతదేహం కని పించింది. వెంటనే కుటుంబీకులకు సమాచారం అందించారు. ఎస్ఐ స్వామినాయుడు సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేక రించారు. స్నానం చేస్తుండగా మునిగి చనిపోయినట్లు భావి స్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీ హెచ్‌కు తరలించారు. మృతు డికి భార్య శాంతి, కుమా రుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

లక్ష్మీనారాయణ (పాతచిత్రం)

### చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

| | వెన్‌కాబ్ | బ్యాగ్ |
|---|---|---|
| ఫారం గేటు | 143 | 140 |
| లైవ్ | 170 | 160 |
| డ్రెస్డ్ | 247 | 290 |
| స్కిన్‌లెస్ | 281 | 300 |

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

# పెందుర్తి

**తెరపై ఈనాడు**
లక్ష్మీకాంత్ థియేటర్-1 రాజాసాబ్
థియేటర్-2 - అనగనగా ఒక రాజు (మార్నింగ్, ఫస్ట్ షో), భర్త మహాశయులకు విజ్ఞప్తి (మ్యాట్నీ, సెకండ్ షో)

## కోడి పందేల శిబిరంపై దాడి

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో కోడి పందేలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా.. వేపగుంట దరి అప్పన్నపాలెం పంచాయతీ కాలనీలో కోడి పందేలు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సీఐ సతీశ్‌కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పందేలలో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు పందెం కోళ్లు, రూ.3,140 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కేసులు

పెందుర్తి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు పెడతామని పెందుర్తి తహసీల్దార్ వెంకట అప్పారావు హెచ్చరించారు. ఇటీవల మండలంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న భూ ఆక్రమణలు, రెవెన్యూ అధికారులపై దాడుల నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కొండ పోరంబోకు, వాగులు, గెడ్డలు, గయాలు, చెరువులు తదితర ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ సెలవు దినాల్లో రెవెన్యూ, పోలీసు శాఖల నిరంతర నిఘా ఉండడంతో పాటు ప్రత్యేక తనిఖీలు చేస్తామని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ.10 నుంచి మ.ఒంటి గంట వరకు

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: గంగిరెడ్ల కాలనీ సిల్క్ ట్యాంకు సమీపంలో ఉన్న గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నాం. - జి.అప్పలనాయుడు, పాత సబ్బవరం. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలు తొలగించే ఏర్పాటు చేస్తాం. - పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం.

?: సబ్బవరం రైవాడ కాలువ డీఎంకే కాలేజీ ఆనుకుని వ్యర్థాలు పేరుకుపోయాయి. - పి. వెంకటేశ్. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలను వెంటనే తొలగించే ఏర్పాటు చేస్తాం. - డి. ప్రసాదరావు, గ్రామ సర్పంచి, సబ్బవరం.

వేపగుంట, న్యూస్‌టుడే: ?: పాత గోశాల నుంచి వేపగుంటకు వచ్చే రహదారిలో వీధి దీపాలు సక్రమంగా వెలగక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. - రామారావు. ✓: వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటాం. - శంకరరావు, జోనల్ కమిషనర్, జోన్-8.

పరవాడ, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రం పరవాడ నుంచి భరణికం వెళ్లే మార్గంలో వీధి దీపాలు లేవు. రాత్రి సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. - చిన్నారావు. ✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి దీపాలను ఏర్పాటు చేసేవిధంగా కృషి చేస్తా. - మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ

## గ్రామాల్లో మూతపడిన ఆర్వో ప్లాంట్లు

పరవాడ, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు మూలకు చేరాయి. ప్రజలకు శుద్ధి నీటిని అందించాలనే లక్ష్యంతో వీటిని సింహాద్రి ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు వెచ్చించి ఏర్పాటు చేశారు. ఒక్కో ప్లాంటుకు సుమారు రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షలు వెచ్చించి నిర్మించారు. వీటి నిర్వహణ పనులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షించేవారు. వీటిని ప్రారంభోత్సవం చేసిన అనంతరం నిర్వహణను గ్రామీణ పరిధిలో పంచాయతీలకు, పట్టణ పరిధిలో జీవీఎంసీ అధికారులకు అప్పగించారు. ఇవి తొలుత కొన్నాళ్ల పాటు బాగా పనిచేశాయి. ప్రజలు 20 లీటర్ల క్యాన్‌తో ఇళ్లకు శుద్ధి నీటిని పట్టుకుని ఇంటికి తీసుకెళ్లేవారు. గత కొన్నాళ్లుగా వీటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో మరమ్మతులకు గురై నిరుపయోగంగా పడి ఉన్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దేశపాత్రునిపాలెంలో మూతపడిన ఆర్వోప్లాంటు

**ఎక్కడెక్కడ ఇలా ఉన్నాయంటే..:** మండలంలోని కలపాక, ముత్యాలమ్మపాలెం, వెన్నెలపాలెం గ్రామాల్లోని నీటి శుద్ధి ప్లాంటులు మూతపడి ఉన్నాయి. జీవీఎంసీ పరిధిలో దేవాడ, పిట్టవానిపాలెం, చిన్నపాలెం.. 79వ వార్డులోని దేశపాత్రునిపాలెంలో ప్లాంటులను మూసివేశారు. ఇవి గత కొన్నాళ్లుగా మూలకు చేరి నిరుపయోగంగా పడి ఉన్నా పట్టించుకునేవారే కరవయ్యారని స్థానికులు వాపోతున్నారు. ప్లాంటులను తెరవకపోవడంతో ఆర్వో యంత్ర సామగ్రి తుప్పు పడుతోందని చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొన్నాళ్లు కొనసాగితే సామగ్రి కనీసం పనికిరాకుండా పోతుందని అన్నారు.

**శుద్ధి నీటికి తప్పని ప్రయాసలు..**

ప్లాంటు గ్రామాల్లో ఉన్నప్పటికీ వినియోగంలో లేకపోవడంతో శుద్ధి నీటికి ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి శుద్ధి నీటిని తెచ్చుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచి లక్ష్యంతో ఏర్పాటు చేసిన ప్లాంటులు పని చేయకపోవడంతో సీఎస్ఆర్ నిధులు వృథా అవుతున్నాయని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని చెబుతున్నారు. ఇకనైనా ఎన్టీపీసీ, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్లాంటును వినియోగంలోకి తీసుకొచ్చి శుద్ధనీటి కష్టాలను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రధాన రహదారుల నిర్మాణంపై దృష్టి

ఆస్తులు కోల్పోయిన బాధితులకు పరిహారం అందిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రానున్న నేపథ్యంలో ఈ ఏడాది మే నెల నాటికి విశాఖ నగరాన్ని అనుసంధానించేలా ప్రధాన రహదారుల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు స్పష్టం చేశారు. వేపగుంట - పినగాడి రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న భవన యజమానులకు పరిహారం పంపిణీ మంగళవారం జరిగింది. స్థానిక రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు చేతులమీదుగా బాధితులకు పరిహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రహదారుల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదన్నారు. ఆలయాలు, వివిధ మతాల ప్రార్థన మందిరాలకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో పారదర్శకంగా చూపుతామన్నారు. వేపగుంట-పినగాడి రోడ్డులో ఆస్తులు కోల్పోతున్న వారికి త్వరలోనే టీడీఆర్‌లు జారీ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. వేపగుంట నుంచి పినగాడి, గుల్లేపల్లి మీదుగా మాడుగుల వరకు రహదారి నిర్మాణానికి డీపీఆర్ సిద్ధమవుతోందన్నారు. ఆ క్రమంలో మరోసారి విస్తరణ ఉంటుందన్నారు. పెందుర్తి కూడలిలో బీఆర్టీఎస్ రహదారి విస్తరణ, సరిపల్లి వద్ద ఎన్‌హెచ్-16 రహదారి నిర్మాణపనులను పూర్తి చేయాలని ఇటీవల డీఆర్‌సీ సమావేశంలో కోరినట్లు తెలిపారు. అలాగే బీఆర్టీఎస్ మధ్య దారి వల్ల ప్రయోజనం లేని నేపథ్యంలో రెండు వరుసల రహదారిగా మార్చాలని సూచించినట్లు పేర్కొన్నారు. వేపగుంట - పినగాడి రహదారి నిర్మాణాన్ని గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఎమ్మెల్యే పంచకర్ల నేతృత్వంలో కార్పొరేటర్లతో కలిసికట్టుగా పని చేసినట్లు మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో పెందుర్తి జెడ్పీటీసీ శంకర్రావు, 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, సహాయ ప్రణాళికాధికారి రామలింగేశ్వరరెడ్డి, టీపీఎస్ గోపన్న, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబం కాదంది.. పోలీసులు ఆదరించారు

పెందుర్తి, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యుల నిరాదరణకు గురైన సుమారు 80ఏళ్ల వయసున్న ఓ వృద్ధుడిని పెందుర్తి పోలీసులు ఆదరించి ఆశ్రయం కల్పించారు. ఆ వివరాలిలా.. రాజమహేంద్రవరం లాలాచెరువు ప్రాంతానికి చెందిన శ్రీమత్ తిరుమల కృష్ణమాచార్య స్వామి కుటుంబ సభ్యుల నిరాదరణకు గురవడంతో విశాఖ వచ్చేశారు. పెందుర్తి పోలీస్‌స్టేషన్ దిగువ ప్రాంతంలో ఓపిక లేకుండా సంచరిస్తున్న ఆయనను సీఐ కె.వి.సతీశ్‌కుమార్ గమనించారు. ఆయనకు ఆశ్రయం కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆ మేరకు బ్లూకోల్ట్ కానిస్టేబుల్ లెక్కల చంద్రశేఖర్ వృద్ధుడిని పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో చేర్పించారు.

వృద్ధుడిని ఆశ్రమం నిర్వాహకులకు అప్పగిస్తున్న కానిస్టేబుల్ చంద్రశేఖర్

ఎమ్మెల్యే పంచకర్లను సత్కరిస్తున్న మహిళా సంఘం సభ్యులు

శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వద్ద..

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

వేపగుంట, న్యూస్‌టుడే: మండలంలో సంక్రాంతి సంబరాలు మంగళవారం పలుచోట్ల ఘనంగా జరిగాయి. 98వ వార్డు లక్ష్మీనరసింహనగర్ మహిళా అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు కాలనీలో జరిపారు. అనంతరం మహిళా సంఘం సభ్యులు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, కార్పొరేటరు పీవీ నరసింహం కార్యాలయాలకు వెళ్లి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీసాయి మాధవ నగర్‌లో గల శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ప్రజా సంబంధాల అధికారి కె.బంగార్రాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. భోగి మంటలు, గొబ్బెమ్మలు, సంప్రదాయం ఉట్టిపడేలా మహిళల వస్త్రధారణ, రంగవల్లికలతో ప్రాంగణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఆకాశాన్నంటిన పూజాసామగ్రి ధరలు

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడలోని మంగళవారం నిర్వహించిన వారపు సంతలో సంక్రాంతి శోభ నెలకొంది. మండల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కొనుగోలుదారులు తరలిరావడంతో దుకాణాలు రద్దీగా మారాయి. దుస్తులు, పూజా సామగ్రి ధరలు ఎక్కువగా ఉండటంతో కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నారు. రహదారిని ఆనుకుని దుకాణాలు వేయడంతో పాటు వాహనాల పార్కింగ్ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి.

పరవాడ సంతలో రద్దీ..

అ వీ ఇ వీ

## యువకుడి అదృశ్యంపై ఫిర్యాదు


కల్యాణ్ (పాతచిత్రం)

పెందుర్తి, న్యూస్‌టుడే: ఇంటి నుంచి వెళ్లిన కుమారుడు తిరిగి రాలేదని ఓ తండ్రి పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా.. పెందుర్తి దరి మగ్గిరెడ్డి కాలనీకి చెందిన గనివాడ కల్యాణ్(26) ఈ నెల 10న ద్విచక్రవాహనంపై ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పలుచోట్ల వెతికినా ఆచూకీ దొరకలేదు. యువకుడి తండ్రి ఈశ్వరరావు మంగళవారం పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ సతీశ్‌కుమార్ అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహారాష్ట్రలో విశాఖ అధికారుల అధ్యయనం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ మహానగర ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా తీర్చిదిద్దే దిశగా అడుగులు పడుతున్నట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఈనెల 12, 13 తేదీల్లో విశాఖ నుంచి ఉన్నత స్థాయి అధికారుల బృందం ముంబయిలో పర్యటించి అక్కడి మెట్రోపాలిటన్ రీజియన్‌ను, అక్కడి కీలక వ్యవస్థలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని అధికారులతో సమావేశమయ్యారని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్, ఇతర ఉన్నతాధికారులు కె.రమేష్, భవానీశంకర్, శిల్ప, విద్యుల్లత, వరప్రసాద్ తదితరులు సంబంధిత బృందంలో ఉన్నారు.

పర్యటనకు వెళ్లిన అధికారుల బృందం

## 'ద్వారకా'లో రద్దీ తగ్గింది..!

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని ద్వారకా బస్‌స్టేషన్‌లో మంగళవారం ప్రయాణికుల రద్దీ తగ్గింది. ఉదయం కాస్త ఎక్కువ మంది ప్రయాణికులు వచ్చినా, మధ్యాహ్నం నుంచి రద్దీ బాగా తగ్గింది. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగానే అధికారులు సర్వీసులు నడిపారు. ఆర్‌ఎం అప్పలనాయుడు, డిప్యూటీ సీటీఎం పద్మావతి, ఇతర సిబ్బంది బస్‌స్టాండ్‌లో పరిస్థితిని సమీక్షించారు. విజయనగరం, శ్రీకాకుళం, పాలకొండ, పార్వతీపురం తదితర ప్రాంతాలకు కొన్ని సర్వీసులు నడిచాయి.

## భవిత కేంద్రం పూర్తయ్యేదెన్నడో?

సబ్బవరం, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ రకాల అంగవైకల్యంతో ఉన్న దివ్యాంగులను ఒక చోటుకు చేర్చి వారికి విద్యాబుద్ధులు నేర్పించడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసేందుకు తలపెట్టిన భవిత కేంద్రం నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. సుమారు 8 ఏళ్ల కిందట ఈ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేశారు. దీంతో గుత్తేదారు పునాదులు వేసి స్తంభాలు నిలబెట్టారు. అసమగ్రంగా నిలిచిపోయిన పరిస్థితిని పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు వచ్చాయి. దీంతో సబ్బవరం మండల పరిషత్ నిధుల నుంచి మరో రూ.3 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు గుత్తేదారు స్లాబ్ వేసి నిధులు చాలలేదని చేతులెత్తేశారు. మొత్తం మీద సుమారు 8 ఏళ్లుగా దివ్యాంగులకు సబ్బవరం ప్రాథమిక పాఠశాలలోని ఒక గదిలో భవిత కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. పూర్తి వసతి సదుపాయం, సొంత భవనం లేక దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ భవనాన్ని పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అసంపూర్తిగా ఉన్న భవనం

## సింహగిరి ఘాట్ రోడ్డులో ప్రమాదం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం ఘాట్‌రోడ్డులో మంగళవారం సాయంత్రం ఒక కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. స్థానికులు, గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలిలా.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న దుర్గాప్రసాద్ పండగ నేపథ్యంలో గాజువాకలోని బంధువుల ఇంటికి వచ్చారు. మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి అప్పన్న స్వామి దర్శనానికి వెళ్లారు. దర్శనం పూర్తయి తిరిగి వస్తున్న సమయంలో ఎగువ ఘాట్‌రోడ్డులోని పెద్ద మలుపు వద్ద టైర్ పేలిపోయింది. ఈ ఘటనలో కారు కొండవైపు దూసుకుపోవడంతో బోల్తాపడింది. దీంతో వాహనం నడుపుతున్న దుర్గాప్రసాద్ తలకు గాయం కాగా ఇద్దరు మహిళలకు చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. కారులో ఇద్దరు చిన్నారులతో పాటు ముగ్గురు మహిళలున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే దేవస్థానం అంబులెన్సులో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు దేవస్థానం ట్రాన్స్‌పోర్టు విభాగం ఏఈ గోవర్ధన్ తెలిపారు.

## మురికివాడల నివాసితులకు పక్కాగృహాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: నగరంలోని మురికివాడల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ఆయా ప్రాంతాల్లో ఉంటూ అర్హత కలిగిన వారికి పక్కా గృహాలు నిర్మిస్తామని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన 42వ వార్డు రైల్వేన్యూకాలనీ సమీప ఇందిరాకాలనీలో పర్యటించి, స్థానికులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలతో పాటు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు... తదితర అంశాలపై ఆరా తీశారు. కాలనీలో నివాసం ఉంటున్న 66 కుటుంబాలకు స్థానికంగానే గృహాలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని మహిళలు కోరారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, టీపీఓ ప్రవీణ్‌కుమార్, సీసీపీ ప్రభాకర్ ఇతర ప్రతినిధులు, నాయకులు ఆళ్ల లీలావతి, అక్కిరెడ్డి జగదీశ్, లక్ష్మి, రవి, గురుగోవిండ్‌సింగ్ పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్

## భవనం పైనుంచి పడి వృద్ధురాలి మృతి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: బహుళ అంతస్తు భవనం పైనుంచి పడి వృద్ధురాలు మృతిచెందిన సంఘటన దువ్వాడ పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కూర్మన్నపాలెం ఎంవీవీ అండ్ ఎంకే పార్కు బహుళ అంతస్తు భవనం 9వ ఫ్లోర్‌లో రామిశెట్టి రామలక్ష్మి (71) కుమారుడితో కలిసి ఉంటున్నారు. కొంతకాలంగా మానసిక సమస్యతో బాధపడుతూ షీలానగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే మంగళవారం నివాసముంటున్న ఇంటి పోర్టికో నుంచి ప్రమాదవశాత్తు పడిపోవడంతో తలకు బలమైన గాయమై ఘటనా స్థలంలోనే మృతిచెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. కుమారుడు ఎం.గిరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రైవేటు బస్సుల్లో ముమ్మర తనిఖీలు

మాధవధార, న్యూస్‌టుడే: నగరం మీదుగా రాకపోకలు సాగిస్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సుల్లో రవాణాశాఖ బృందాలు మంగళవారం ముమ్మర తనిఖీలు నిర్వహించాయి. నిబంధనలు పాటించని 13 బస్సులపై అధికారులు కేసులు నమోదు చేశారు. గత అయిదు రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీల్లో మొత్తం 33 బస్సులపై కేసులు నమోదు చేసి, రూ.90,100 జరిమానా వసూలు చేసినట్లు రవాణాశాఖ డీటీఓ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా... వెంటనే 92816 07001 నంబరులో సంప్రదించాలని సూచించారు.

## ఫిబ్రవరి 2 నుంచి పాసు పుస్తకాల జారీ

వివరాలు సరిచూస్తున్న తహసీల్దార్ చిన్నికృష్ణ, రెవెన్యూ సిబ్బంది

సబ్బవరం, న్యూస్‌టుడే: తప్పులు లేని పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు జరుగుతుందని సబ్బవరం తహసీల్దారు బి.చిన్నికృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా సబ్బవరం మండలంలో రెండు గ్రామాలను గొట్టివాడ, పైడివాడలను ఎంపిక చేశామన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఇంటింటికీ వెళ్లి భూముల రైతులను కలిసి అక్షర దోషాలు, భూ కొలతల్లో తప్పిదాలు జరగకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

## పేదలు, వృద్ధులకు బియ్యం పంపిణీ

సబ్బవరం, న్యూస్‌టుడే: మండలంలో 13 ఏళ్లుగా సేవలు అందిస్తున్న మదర్ ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు వి.సత్య గంగరాజు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా మండలంలో ఎంపిక చేసిన నిరు పేదలు, వృద్ధులకు బియ్యం అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. సంస్థకు అన్ని విధాల సహకారం అందిస్తున్న చొక్కాకుల వెంకట్రావు సోదరుడు అంతకాపల్లి ఎంపీటీసీ సభ్యుడు చొక్కాకుల గోవింద, సబ్బవరం సర్పంచి దెడ్డం ప్రసాదరావు చేతుల మీదుగా మంగళవారం ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున 50 మందికి బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ట్రస్టు ద్వారా టైలరింగ్ నేర్చుకుంటున్న మహిళలకు యోగ్యతాపత్రాలు అందించారు. కార్యక్రమంలో జి.కిశోర్‌కుమార్, వరలక్ష్మి, గ్రీష్మ, మౌనిక పాల్గొన్నారు.

పంపిణీలో పాల్గొన్న ఎంపీటీసీ గోవింద, సర్పంచి ప్రసాదరావు

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: భోగి, సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఎన్టీపీసీ దీపాంజలినగర్ టౌన్‌షిప్‌లో మంగళవారం రాత్రి సాగరిక రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. తొలుత పోటీలను ఎన్టీపీసీ జీఎం పద్మప్రియ ప్రారంభించారు. అనంతరం మహిళలు ఉత్సాహంగా పాల్గొని పల్లె వాతావరణం, సంక్రాంతి శోభ ఉట్టిపడే అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. ముగ్గులను జీఎం తదితరులు పరిశీలించారు. విజేతలకు సంక్రాంతి రోజున బహుమతులు అందజేస్తామన్నారు. దీపికా లేడీస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ముగ్గులను పరిశీలిస్తున్న ఎన్టీపీసీ జీఎం పద్మప్రియ తదితరులు

## పదవీ విరమణ ప్రయోజనాలు విడుదల చేయాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: పదవీ విరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పెందుర్తి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇవి విడుదల కాకపోవడం వల్ల ఒక్కొక్క పింఛనుదారుడు సుమారు రూ.30 వేలు ప్రతినెలా నష్టపోతున్నట్లు వాపోయారు. పదవీ విరమణ అనంతరం ప్రణాళికలు తారుమారవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయా ప్రయోజనాలను విడుదల చేయాలని కోరారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మదాయ శాఖ
**శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం**
అప్పికొండ (V), పెదగంట్యాడ (M), విశాఖపట్నం జిల్లా
**టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన**
ఆర్.సి.నెం. 4/2026 తేది: 13-01-2026
ఈ క్రింద విషయములు గూర్చి టెండరు కమ్ బహిరంగ వేలం తేదీ: 23-01-2026 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు దేవస్థానం వద్ద నిర్వహించబడును. సీల్డ్ టెండర్లు మరియు కొటేషన్లు తేది. 23-01-2026 శుక్రవారం ఉదయం 10.00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ తేదీ. 14-01-2026 నుండి 23-01-2026 ఉదయం 08:00 గంటల వరకు విక్రయించబడును.

| వ.నెం. | వివరములు | లైసెన్సు కాలపరిమితి |
|---|---|---|
| 1 | భక్తులచే స్వామివారికి సమర్పించి వదిలివేయబడిన కొబ్బరిచెక్కలు సగభాగం ప్రోగు చేసుకొనుటకు మరియు వివిధ రకాల ఐటమ్స్‌కు | తేదీ: 15-02-2026 & తేదీ: 16-02-2026 |

మరిన్ని సీల్డ్ టెండర్ల వివరముల కొరకు దేవస్థానం పనివేళలలో కార్యాలయము నందు సంప్రదించగలరు. మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయము నందు పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును. దేవస్థానం కార్యాలయము ఫోన్ నెం: 8328319532, 9989184474
విశాఖపట్నం,
తేది: 13-01-2026
కె.పద్మావతి, కార్యనిర్వహణాధికారి



**మహారాజశ్రీ విశాఖపట్నం 11 కోర్టు (SC, ST Court) లో**
EP 61/2016 OS 270/2012
Between
R. Srinivasa Rao & Others ...D.Hr.
And
A. Apparao ...J.Dr.
**వేలం ప్రకటన**
పై నెంబరు EP నందు D.Hr. తన బాకీ సొమ్ము రాబట్టుకొనుటకు J.Dr.కి చెందిన దిగువ షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు కోరగా, కోర్టువారు ఉత్తర్వుల మేరకు దిగువ షెడ్యూలు ఆస్తిని తేదీ. 27-01-2026న కోర్టువారి సమక్షమున ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి సాయంత్రం 4 గంటలు లోపు వేలం వేయుదురు. వేలంలో పాల్గొనదలచినవారు షెడ్యూలు ఆస్తిని సరిచూసుకొని తేదీ. 27-01-2026న జరుగు వేలంలో పాల్గొనవచ్చును.
**ఆస్తి వివరములు:** విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, సరిపల్లి గ్రామంలోని సర్వే నెం. 197/13లో నున్న రెండు అంతస్థుల శ్లాబ్ ఇల్లు డోర్ నెం. 1-152కు హద్దులు: **తూర్పు:** విశాఖ - అరకు రోడ్, **దక్షిణం:** 8 అడుగుల రోడ్డు, **పడమర:** డి. ముత్యాలు గారి స్థలం, **ఉత్తరం:** డి. ముత్యాలు గారి స్థలం.
**D.Hr. Value:** Rs. 20,18,918/- **Amin Value:** Rs. 40,25,000/-
**J.Dr. Value:** Nor Furnished
వేలం తేది. 27-01-2026 ఉ॥ 10.30 ని॥లకు
(కోర్టువారి ఆర్డర్ ప్రకారం)
**V.V. RAMANA PRASAD,** Advocate (AP 375/88)
B.Com, M.A.B.L., PMIR & LW
# 14-142, Venkatadri, Sarada Nagar,
Opp. Raithu Bazar, Pendurthi,
Vizag-531173. **Cell: 9346650651**
విశాఖపట్నం
తేది. 13-01-2026


## శోభాయమానంగా ఆండాళ్ తిరువీధి వైభవం

పెందుర్తిలో అమ్మవారి ఊరేగింపు

పెందుర్తి, న్యూస్‌టుడే: భోగి పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం వేంకటాద్రిపై జరగనున్న గోదా శ్రీరంగనాథుల కల్యాణోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి ఆండాళ్ అమ్మవారి తిరువీధి శోభాయమానంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు ఆండాళ్ అమ్మవారిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి పుష్పాలంకరణ చేసిన వాహనంపై అధిష్ఠింపజేశారు. గరిడీ బృందాల సంకీర్తనలు, కోలాటం నృత్యాలు నడుమ పెందుర్తి కూడలి నుంచి వేంకటాద్రి వరకు ఊరేగింపు నిర్వహించారు. మహిళలు పిండి వంటలు సారెతో తరలివచ్చారు. వేంకటాద్రి ఘాట్‌రోడ్డు ప్రవేశమార్గం వద్ద స్వామి, అమ్మవార్ల ఎదురు సన్నాహం ఉత్సవం సంప్రదాయబద్ధంగా జరిగింది. బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి వేంకటాద్రిపై జరిగే గోదా శ్రీరంగనాథుల కల్యాణోత్సవంతో నెల రోజుల పాటు జరిగిన ధనుర్మాసోత్సవాలు పరిసమాప్తమవుతాయి.


కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## గోదాదేవికి సారె సమర్పణ

వేపగుంట, న్యూస్‌టుడే: ధనుర్మాసం పూజల్లో భాగంగా లక్ష్మీపురం పోర్టు కాలనీలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణోత్సవం పురస్కరించుకుని భక్తులు సారె సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరంగనాథాచార్యులు పర్యవేక్షణలో అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున పువ్వులు, అరటిపళ్ల గెలలు, స్వీట్లు, లడ్డూలు, పొంగడాలు, చీర రవికెలు వంటి వస్తువులతో ఊరేగించారు. బుధవారం గోదా రంగనాథుల కల్యాణోత్సవం ఘనంగా జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

గోదాదేవికి సారె తీసుకువెళ్తున్న భక్తులు

## శ్రీనివాసుడి సన్నిధి.. ఆధ్యాత్మిక పెన్నిధి

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై శ్రీనివాసుడి సన్నిధిలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాలు ముగింపు దశకు చేరుకోవడంతో ఆధ్యాత్మికత ద్విగుణీకృతమైంది. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చక పరివారం మంగళవారం వేకువజామున శ్రీవారికి ప్రాతఃకాల పూజలు జరిపారు. ఆండాళ్ సన్నిధిలో ధూపదీప సేవలు నిర్వహించి తిరుప్పావై సేవాకాలంలో భాగంగా 29వ పాశురాన్ని విన్నపం చేశారు. అశేష భక్తజనం పాల్గొని సామూహిక పాశుర పారాయణం చేశారు. అర్చకులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి ప్రసాద వితరణ నిర్వహించారు.

వేంకటాద్రిపై..

హారతి స్వీకరిస్తున్న భక్తజనం

## సింహగిరిపై వైభవంగా అమ్మవార్ల నీరాట్టోత్సవం

సింహాచలం, న్యూస్‌టుడే: ధనుర్మాస ప్రయుక్తంగా సింహగిరిపై జరుగుతున్న ధారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం అమ్మవార్ల నీరాట్టోత్సవం ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో సంప్రదాయబద్ధంగా జరిగింది. ఉత్సవం అనంతరం దేవతామూర్తులను ఊరేగింపుగా ఆలయంలోకి చేర్చారు. బుధవారం ధారోత్సవాలు ముగింపు నేపథ్యంలో స్వామివారు అమ్మవార్లు, ఆళ్వారాచార్యులు, చక్రపెరుమాళ్ సహితంగా సపరివార సమేతంగా గంగధార వద్ద ఆరాధనల్లో పాల్గొంటారు.

వాడచీపురుపల్లిలో భక్తుల ర్యాలీ

## భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు

పరవాడ, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో భాగంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పరవాడ, వాడచీపురుపల్లి, బొద్దపువానిపాలెం, నాయుడుపాలెం, కలపాక, లంకెలపాలెం, తానాం తదితర గ్రామాల్లో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో అధిష్ఠింపజేసి పుర వీధుల్లో ఊరేగించారు. నగర సంకీర్తనలతో పాటు భజనలు చేశారు. ధనుర్మాసంలో ప్రారంభమైన మేలుకొలుపు భోగి రోజున ముగుస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు.

వెన్నెలపాలెంలో...

(c) eenadu

# భీమిలి

**సినిమాలు**
చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే
గజేట్ - మన శంకర వరప్రసాద్ గారు
రామలక్ష్మి - భర్త మహాశయులకు విజ్ఞప్తి
తాతా - అనగనగా ఒకరోజు
సప్తగిరి - రాజాసాబ్

## అనంతుని ఆలయం ముస్తాబు

పద్మనాభం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పద్మనాభంలోని శ్రీఅనంత పద్మనాభ స్వామి ఆలయం పరిధి కుంతీమాధవ స్వామి ఆలయం (కొండ దిగువున) సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ధనుర్మాస మొదలైనప్పటి నుంచి ఆలయంలో రోజూ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తుల సహాయ సహకారాలతో ఆలయాన్ని మంగళవారం పూలమాలలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. బుధవారం భోగి పర్వదినం పురస్కరించుకొని గోదాదేవి, రంగనాథస్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు.

## ప్రైవేటు బస్సుల్లో ముమ్మర తనిఖీలు

మధురవాడ, న్యూస్‌టుడే: నగరం మీదుగా రాకపోకలు సాగిస్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సుల్లో రవాణాశాఖ బృందాలు మంగళవారం ముమ్మర తనిఖీలు నిర్వహించాయి. నిబంధనలు పాటించని 13 బస్సులపై అధికారులు కేసులు నమోదు చేశారు. గత అయిదు రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీల్లో మొత్తం 33 బస్సులపై కేసులు నమోదు చేసి, రూ.90,100 జరిమానా వసూలు చేసినట్లు రవాణాశాఖ డీటీసీ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికుల నుంచి అధికంగా ఛార్జీలు వసూలు చేసినా, స్టేజ్ క్యారియర్‌గా బస్సులు నడిపినా, ప్రయాణికుల జాబితా సరిగ్గా లేకపోయినా, ఇతర నిబంధనలు పాటించకపోయినా... కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట వరకు

ఎండాడ, న్యూస్‌టుడే: ?: వివేకానంద నగర్ (ఎండాడ) ప్రధాన దారిలో పలుచోట్ల విద్యుద్దీపాలు వెలగడం లేదు. - చైతన్య
✓: విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపడతాం. - సాయిరాం, ఏఈ

?: పీఎంపాలెంలో బాలా కళాశాల రోడ్డులో శ్మశానవాటికలో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. - స్థానికులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం - సాయికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: కృష్ణా లేఅవుట్(రుషికొండ)లో రోడ్డు అధ్వానంగా ఉన్నాయి. - వెంకట్రావు
✓: త్వరలో తారురోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్, ఏఈ

?: జాతీయ రహదారి(ఎండాడ) కూడలిలో ఆటోలు అడ్డదిడ్డంగా నిలిపేస్తున్నారు. - ప్రయాణికులు ✓: కూడలిలో నిలిపి వేస్తున్న ఆటోలపై కేసులు నమోదు చేస్తాం. - ప్రభాకర్, ఆరిలోవ ట్రాఫిక్ సీఐ

## పరసలతో.. ఊరూరా పండగే..

కొమ్మాది, న్యూస్‌టుడే

పల్లెల్లో తీర్థాలను తలపించేలా పట్టణాల్లో 'పరస' పేరిట ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. సాధారణంగా సంక్రాంతి పండగకు చాలా మంది సొంత ఊళ్లకు పయనమవుతుంటారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, ఉభయగోదావరి జిల్లాలవాసులు దశాబ్దాల నుంచి నియోజకవర్గంలోని మధురవాడ, పీఎంపాలెం, సాగర్‌నగర్, ఎండాడ, కొమ్మాది, మారికవలస రాజీవ్‌గృహకల్ప తదితర ప్రాంతాలకు వలస వచ్చి ఉంటున్నారు. వీరంతా పండగ వేళ సొంతగ్రామాలకు వెళ్లడంతో ఆయా ప్రాంతాలు కళ తప్పి బోసిపోయి దర్శనమిస్తుంటాయి. దీంతో ఆయా ప్రదేశాల్లో నూతన ఉత్తేజం తీసుకొచ్చేందుకు 'పరస (తీర్థం)'లను నిర్వహిస్తుంటారు. ఇవి సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఆధ్యాత్మికత పెంపొందేలా దోహదపడుతున్నాయని పలువురు చెబుతున్నారు. దేవుళ్లు, గ్రామదేవతలు, కుటుంబంలో దివంగతులైన పెద్దల పేరిట పరసలను ఘనంగా నిర్వహిస్తారు.

**పల్లె వాతావరణం తలపించేలా..:** ఉద్యోగులతో పాటు ఉపాధి కోసం వచ్చిన కార్మిక కుటుంబాలు ఇక్కడ స్థిరపడ్డారు. ఎక్కువ మంది మురికివాడ కాలనీల్లో ఉంటున్నారు. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లి వచ్చే సమయంలో నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలు బోసిపోయినట్లు ఉండేవి. ఆ సమయంలో ఇక్కడ ఉండే కొన్ని కుటుంబాలకు పండగ శోభ లేకపోవడంతో సంక్రాంతి నామమాత్రంగానే జరిగేది. ఈ పరిస్థితి గమనించిన గ్రామపెద్దలు పల్లె వాతావరణం తలపించేలా 'పరస' పేరిట పండగను ప్రారంభించారు. కొత్త అల్లుళ్లతో పాటు బంధువులను, స్నేహితులను పిలుచుకోవడం ఆనవాయితీ.

మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద అచ్చియ్యమ్మ పేరంటాల ఆలయం

**సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట**

**ప్రత్యేకతలు ఇవే..:** ఉదయం నుంచి మహిళలు పసుపు, కుంకుమ, చీరతో మొక్కులు చెల్లించుకుంటారు. సాయంత్రం ఉత్సవమూర్తులను ఊరేగించి పరస వద్దకు తీసుకొస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. వందలాది దుకాణాలు, పదుల సంఖ్యలో రంగుల రాట్నాలు, స్టేజ్ కార్యక్రమాలు, పౌరాణిక, పద్యనాటకాలు ఏర్పాటు చేస్తారు. నల్లటి చెరకు, కర్జూరం, చికలు ఈ పరసలో ప్రత్యేకం. సంప్రదాయ గృహ అలంకరణ సామగ్రి, తినుబండారాలు పరసల్లోనే విక్రయిస్తుంటారు. వీటితో పాటు మట్టి, రాగితో తయారు చేసిన వివిధ వస్తువులు లభిస్తాయి.

**నియోజకవర్గంలో ఎక్కడెక్కడ అంటే..**

మధురవాడ ప్రాంత ప్రజల ఆరాధ్యదైవం, కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అచ్చియ్యమ్మ పేరంటాల తీర్థ మహోత్సవాన్ని కనుమ రోజు పెద్ద పండుగగా నిర్వహిస్తారు. ★ 6వ వార్డు పరిధిలో రేవళ్లపాలెంకి వెళ్లే రహదారిలో వైఎంసీఏ సమీపంలో రామాలయం వద్ద ముక్కనుమ రోజున రామపరస ఘనంగా నిర్వహిస్తారు. ★ అలాగే బోయపాలెంలో... ఆనందపురం గ్రామంలో బంగారమ్మతల్లి అమ్మవారి పేరిట.. తగరపువలస దరి భీమిలి మండలం లక్ష్మీపురం గ్రామంలో పేరంటాలమ్మ పరసను ఘనంగా జరుపుతారు.

## 'బకాయిలు చెల్లించండి మహాప్రభో..'

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభంలోని అనంతుని గిరిపై గత ఏడాది చేపట్టిన ఆలయ పునర్నిర్మాణ పనుల బిల్లులు చెల్లించాలని గుత్తేదారు వేడుకుంటున్నారు. సీజీఎఫ్ నిధులు రూ.60 లక్షలు వెచ్చించి ఆలయ శిఖర నిర్మాణ పనులు చేపట్టారు. పనులు పూర్తి కావడంతో గత ఏడాది ఆలయ శిఖర ప్రతిష్ఠాపన కార్యక్రమం సైతం ఘనంగా నిర్వహించారు. అయితే ఇంత వరకు బిల్లులు చెల్లించలేదని గుత్తేదారు వాపోయారు. ఈ విషయమై ఆలయ ఈవో రాజు వద్ద ప్రస్తావించగా బిల్లులు మంజూరుకు అవసరమైన అన్ని క్లియరెన్స్‌లు ఇవ్వడం జరిగిందని, జిల్లా దేవాదాయ శాఖ అధికారుల వద్ద దస్త్రాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

అనంతుని గిరిపై ఉన్న ఆలయం

## స్వచ్ఛ లక్ష్యం.. కనుమరుగు

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడలో స్వచ్ఛభారత్ లక్ష్యం కనుమరుగు తోంది. స్థానిక సీపీఐ కార్యాలయం సమీపంలో తీవ్ర రద్దీ మార్గంలో పారిశుద్ధ్య సిబ్బంది చెత్తకు నిప్పు పెడుతున్నారు. దీంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర వాయు కాలుష్యం వ్యాపిస్తోందని వ్యాపారులు, ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రతి రోజు చెత్తకు మంట పెట్టడం వల్ల అక్కడ జీవీఎంసీ ఏర్పాటు చేసిన స్టీల్ కుండీ మసిబూసి నల్లగా మారుతోంది. దీనిపై పారిశుద్ధ్య విభాగం అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

మధురవాడ సీపీఐ కార్యాలయం సమీపంలో చెత్తకు నిప్పు

## భోగి పిడకలకు పెరిగిన డిమాండ్

మధురవాడ, న్యూస్‌టుడే: నగరంలో ఉంటున్నా గ్రామీణ సంప్రదాయాలకు ప్రాధాన్యమిస్తూ ప్రజలు సంక్రాంతి పండగ నిర్వహించుకొనేందుకు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆవు పేడతో చేసిన పిడకలకు మధురవాడ వర్తకున్న రైతుబజార్, మార్కెట్లలో బాగా డిమాండ్ పెరిగింది. వ్యాపారులు ఒక్కో పిడక రూ.5కు విక్రయిస్తున్నారు. బుధవారం భోగి పర్వదినం సందర్భంగా పిడకలను కాల్చి.. తద్వారా వచ్చిన విభూదిని నుదుటిపై పెట్టుకుంటారు.

మధురవాడ మార్కెట్ వద్ద విక్రయానికి ఉంచిన పిడకలు

## నృత్య ప్రదర్శనలు అదరహో

మధురవాడ శిల్పారామంలో..

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడ శిల్పారామం (జాతర)లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మూడో రోజు సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకుల్లో 'జోష్' నింపాయి. నగరానికి చెందిన జోష్ డాన్స్ అకాడమీ చిన్నారులు శాస్త్రీయ, జానపద గీతాలకు వారి హావభావాలతో నర్తించి ఆకట్టుకున్నారు. ఈ నృత్యాలకు మురళీగోవింద్ దర్శకత్వం వహించగా స్థానిక పరిపాలనాధికారి సి.రమేష్ రెడ్డి చిన్నారులను అభినందించారు. భోగి రోజు సాయంత్రం 6 గంటల నుంచి మీనాక్షి కూచిపూడి డాన్స్ అసోసియేషన్ చిన్నారులచే శాస్త్రీయ, జానపద నృత్యరూపకాల ప్రదర్శన ఉందన్నారు.

## మార్కెట్‌లో సంక్రాంతి రద్దీ

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస మార్కెట్లో మంగళవారం సంక్రాంతి పండగ రద్దీ నెలకొంది. పెద్ద పండగకు అవసరమైన పంచెచాపు, పూలు, పండ్లు, తదితర పూజా సామగ్రి విక్రయాలతో ప్రధాన రోడ్డు కిక్కిరిసింది. ప్రధానరోడ్డు, డివైడర్లపై వ్యాపార లావాదేవీలతో వాహనదారులు రాకపోకలకు అవస్థలు పడ్డారు.

కిక్కిరిసిన తగరపువలస ప్రధానరోడ్డు

## ప్రవచనాలకు ఆహ్వానం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: మహారాష్ట్రపురం జిల్లా పొడిలలో శ్రీ కుసుమ హరనాథ్ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఆనంద యోగశ్వర్యాల్లో ప్రవచనాలు చెప్పేందుకు వీలుగా నగరానికి చెందిన ఎంబీ.రాజశేఖర్‌కు ఆహ్వానం అందింది. 17 నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని రాజశేఖర్ పేర్కొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలం మజ్జివలస గ్రామదేవత రాసపోలమ్మను వివిధ రకాల పూలు, రంగుల ప్యాకెట్లతో మంగళవారం ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా యావన్మంది తెలియజేయునది ఏమనగా నా క్లయింటు కొణాద సునీత భర్త: సుబ్రహ్మణ్యపరమేశ్వర కుమార్, డో.నెం.13-32-21, కృష్ణానగర్, భీమునిపట్నం విశాఖపట్నం జిల్లా వారు ఈ క్రింది షెడ్యూలు స్థిరాస్తిని, సత్యవతి శ్రీరామచంద్రశేఖర్, తండ్రి: లేటు బంగారయ్య, డో.నెం.3-61-96, గ్రామం, భీమునిపట్నం విశాఖపట్నం జిల్లా వారి వద్దనుండి క్రయం చేయదలచినారు. కావున లోకులు ఎవరైనా సదరు స్థిరాస్తిపై తనఖాలు గాని, క్రయ అగ్రిమెంట్లు గాని, హక్కులు మరియు ఇతర ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్ వారికి 7 దినములలోపల మీ అభ్యంతరాలు లిఖితపూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి వచ్చిన ఆక్షేపణలు నా క్లయింటుకు బంధించజాలవు మరియు సదరు స్థిరాస్తి ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి నా క్లయింటు సదరు స్థిరాస్తిని క్రయ దస్తావేజు పొందును.

షెడ్యూలు: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం సబ్‌డి. యిలాకా భీమునిపట్నం మండలం మరియు మున్సిపాలిటీకి చెందిన భీమునిపట్నం టౌన్, పటేల్ వీధి, వార్డు నెం.21, బ్లాక్ నెం.32, డో.నెం. 13-32-19, టౌన్ సర్వే నెం. 920, Asst No. 308997239 గలిగిన 196 చ॥గ॥ ఖాళీ స్థలంలో సుమారు 90 సం॥ క్రితం నిర్మించిన మద్రాస్ టెర్రస్ట్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ అంతస్తు డాబా ఇంటికి హద్దులు :
ఉత్తరం : పటేల్ రోడ్ అనే మున్సిపల్ లైన్,
దక్షిణం : వెరుపండా రామం వగైరాలు పెంకుటిల్లు మరియు ఖాళీ స్థలం
తూర్పు : కొన్నాడా సుబ్రమణ్య పరమేశ్వర కుమార్ గారి ఇల్లు
పడమర : వెరుపండా రామం గారి ఇంటి మార్గం సందు.
శ్రీ జై కృష్ణ పట్నాయిక్ న్యాయవాది
విశాఖపట్నం. ఫోన్ : 94400 43167


## ఘనంగా సంక్రాంతి సంబరాలు

భీమిలి జోనల్ కార్యాలయం ప్రాంగణంలో భోగి మంట వద్ద జెడ్సీ నాగేంద్రకుమార్, తదితరులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జోనల్ కార్యాలయం ఎదుట అర్బన్ కమ్యూనిటీ డిపార్టుమెంట్ (యూసీడీ) ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. జెడ్సీ టి.నాగేంద్రకుమార్ వీటిని ప్రారంభించారు. ఇందులో యూసీడీ రిసోర్స్‌పర్సన్లకు రంగవల్లుల పోటీలు జరిగాయి. ఇందులో ఆకర్షణీయమైన ముగ్గులు వేసి రక్తి కట్టించారు. అనంతరం భోగిమంటలు వేసి చుట్టూ పాటలు పాడుతూ రిసోర్స్‌పర్సన్లు నృత్యం చేశారు. ఇందులో ఆకట్టుకునే ముగ్గులు వేసిన వారికి జెడ్సీ నాగేంద్రకుమార్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో యూసీడీ ఏపీడీ వి.కె.దొర, ప్రజా పనులు ఉప కార్యనిర్వాహక ఇంజనీరు జి.సురేష్, జోనల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ వై.సునీత తదితర ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ విశిష్టత గురించి తెలిపారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో సందడి చేశారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రెస్ క్లబ్, ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి(ఫాబ్) ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక భోగి సంబరాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం బీచ్ పైలాన్ వద్ద మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి 27 మంది తరలివచ్చి అందంగా ముగ్గులు వేశారు. ఇందులో ఆర్.ప్రవీణ (ప్రథమ), జె.దేవి (ద్వితీయ), జి.నీలిమ (తృతీయ) బహుమతులు సాధించారు. న్యాయనిర్ణేతలుగా శ్రీదేవి, శర్వాణి, లావణ్య, అరుణ చేతులమీదుగా బహుమతులు అందించారు. పోటీల నిర్వాహకులు కిశోర్, రమణప్రసాద్, సన్నీ, సాయి, నాయకులు జి.నూకరాజు, ఎం.షణ్ముఖరావు పాల్గొన్నారు.

సింహగిరిపై ఏర్పాటు చేసిన స్వాగత ద్వారం

ముగ్గులను పరిశీలిస్తున్న మహిళలు

## రుషికొండలో నటి సత్యప్రియ సందడి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గతంలో తెలుగుతో పాటు పలు భాషల్లో దాదాపు 350 సినిమాల్లో నటించిన అలనాటి సీనియర్ నటి బి.సత్యప్రియ రుషికొండలోని సాయిప్రియా రిసార్ట్స్‌కు మంగళవారం విచ్చేశారు. ఆమె స్నేహితులతో కలిసి నాటి మధురస్మృతుల్ని గుర్తుచేసుకుని సంతోషాల నడుమ గడిపారు. సత్యప్రియ.. బాషా, రోజా చిత్రాల్లో ప్రముఖ హీరో రజనీకాంత్, అరవింద్‌స్వామికి తల్లిగాను, పలు చిత్రాల్లో కథానాయికగా నటించారు. స్వస్థలం విజయనగరం. ఎంఆర్ కళాశాలలో బీఏ డిగ్రీ విద్యనభ్యసించారు. దాదాపు 50 ఏళ్లుగా రెండేళ్లకోసారి స్నేహితులమంతా ఇలా కలుస్తామని ఆమె పేర్కొన్నారు.

స్నేహితులతో సత్యప్రియ


మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, విశాఖపట్నం
AS 192/2023
Between
V. Aravinda Kumar ...Applicant
And
B. Narasinga Rao & Others ...Respondent

**NOTICE**

R2: Kantubhukta Srinivasa Rao, S/o Late Ramulu, R/at: 7-51, Annamraju Peta, Jami Mandal, Vizianagaram Dist.
R3: Parimi Tatayya Naidu, S/o Siva Rama Krishna Rao, R/at: 1-49-196, Sai Nagar, Tagarapuvalasa, Bheemunipatnam Mandal.

పై నెంబరు అపీలు నందు మీకు కోర్టు ద్వారా నోటీసుల పంపినా మీరు అందుకోనందున కోర్టువారి ఆర్డర్ ప్రకారం ఈ నోటసు జారీచేయడమైనది. పై నెంబరు అప్పీలు తేది. 19-01-2026న వాయిదా అయిఉన్నది. ఆ రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరయి మీ అక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మాణము చేయడమగును.
(కోర్టువారి ఉత్వర్వులు ప్రకారం)
వాయిదా తేది. 19-01-2026

V.V. RAMANA PRASAD, Advocate (AP 375/88)
B.Com, MABL, PMIR & LW
# 14-142, Venkatadri, Sarada Nagar, Opp. Raithu Bazar, Pendurthi, Vizag-531173. Cell: 9346650651
విశాఖపట్నం
తేది. 13-01-2026


## సింహగిరి ఘాట్ రోడ్డులో ప్రమాదం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం ఘాట్‌రోడ్డులో మంగళవారం సాయంత్రం ఒక కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. స్థానికులు, గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలిలా.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న దుర్గాప్రసాద్ పండగ నేపథ్యంలో గాజువాకలోని బంధువుల ఇంటికి వచ్చారు. మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి అప్పన్న స్వామి దర్శనానికి వెళ్లారు. దర్శనం పూర్తయి తిరిగి వస్తున్న సమయంలో ఎగువ ఘాట్‌రోడ్డులోని పెద్ద మలుపు వద్ద టైర్ పేలిపోయింది. ఈ ఘటనలో కారు కొండవైపు దూసుకుపోవడంతో బోల్తాపడింది. దీంతో వాహనం నడుపుతున్న దుర్గాప్రసాద్ తలకు గాయం కాగా ఇద్దరు మహిళలకు చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. కారులో ఇద్దరు చిన్నారులతో పాటు ముగ్గురు మహిళలున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే దేవస్థానం అంబులెన్సులో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు దేవస్థానం ట్రాన్స్‌పోర్టు విభాగం ఏఈ గోవర్ధన్ తెలిపారు.

దెబ్బతిన్న కారు ముందు భాగం

## 'ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతాం'

మధురవాడ, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేసి వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తోందని పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు అన్నారు. ఈ నెల 18న తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరిగే పార్టీ శత వసంతాల ముగింపు వేడుకకు ప్రజా, కార్మిక సంఘాలు స్వచ్ఛందంగా తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. మంగళవారం ఏడోవార్డు మల్లయ్యపాలెంలో కరపత్రం విడుదల చేసి ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.బేగం, ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ, కె.రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ప్రదర్శిస్తున్న సీపీఐ నాయకులు

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ తిరుపతిరావు, సిబ్బంది

## పండగ వేళ ప్రమాదాలకు గురికావొద్దు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: పండగ వేళ స్వస్థలాలకు వెళ్లేవారు ప్రమాదాలకు గురికాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భీమిలి ఎస్ఐ తిరుపతిరావు పేర్కొన్నారు. తగరపువలస జాతీయరహదారి అవంతి కళాశాల కూడలిలో మంగళవారం వాహనాలను తనిఖీ చేస్తూ చోదకులకు అవగాహన కల్పించారు. ఒక్కొక్క ద్విచక్రవాహనంపై పిల్లలు, లగేజీ, భార్యాభర్తలు కిక్కిరిసి ప్రయాణం చేయడం శ్రేయస్కరం కాదన్నారు. ప్రతిఒక్కరూ శిరస్త్రాణం ధరించాలని, మితిమీరిన వేగంతో వెళ్లరాదని సూచించారు. దూర ప్రాంతాలకు బస్సులు, ఇతర ప్రజారవాణాను వినియోగించడం మంచిదని హితవుపలికారు. ట్రాఫిక్ ఏఎస్ఐ అనంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అ'పూర్వ' సమ్మేళనం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వెలంపేట సీబీఎం ఉన్నత పాఠశాలలో 1980-81, 1981-82 సంవత్సరాల్లో పదో తరగతి చదివిన విద్యార్థులంతా మంగళవారం విద్యాలయ ప్రాంగణంలో కలుసుకున్నారు. చదువుకున్న పాఠశాలకు సాయం అందించారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై చర్చించారు. అప్పటి గురువులను సత్కరించారు. సంఘం కమిటీ సభ్యులు కర్రి శ్రీనివాస్, కంబాల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార గ్రామాల్లో మౌలిక వసతులు

చేపలుప్పాడ (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: భీమిలి బీచ్‌రోడ్డులోని మత్స్యకార గ్రామాల్లో ప్రభుత్వం దాదాపు రూ.2 కోట్లను వెచ్చించి మౌలిక వసతులు కల్పిస్తోంది. ఇందులో భాగంగా చేపలుప్పాడ గ్రామంలో ఏడు ఫ్లాట్ ఫారాలను నిర్మిస్తున్నారు. ఈ ప్రాంతం బే ఆఫ్ బెంగాల్, అటవీశాఖ పరిధిలో ఉండటంతో నిధులు మంజూరై మూడేళ్లయినా అనుమతులు లేక అప్పట్లో పనులు ముందుకు సాగలేదు. ప్రస్తుతం ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ ప్రాంతంలో ప్లాట్‌ఫారాలు లేకపోవడంతో మత్స్యకార మహిళలు చేపలను రోడ్లపై ఎండబెట్టుకుంటున్నారు. వీటి నిర్మాణం పూర్తయితే ఆ సమస్య కొద్దిమేర పరిష్కారమైనట్లే. చేపల తిమ్మాపురంలోనూ విశాఖ పోర్టు ట్రస్ట్ నిధులతో డ్రై ఫిష్ ప్లాట్‌ఫారాలు, షెడ్లను నిర్మిస్తోంది. దీనికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. వివిధ మత్స్యకార గ్రామాలకు చెందిన మహిళలు సొసైటీగా ఏర్పడి ఈ గ్రామంలో ఎండుచేపల వ్యాపారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ కూడా ప్రభుత్వపరంగా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు.

చేపలుప్పాడ బీచ్‌లో నిర్మిస్తున్న చేపలు ఎండబెట్టుకునే ప్లాట్‌ఫారాలు

## సింహగిరిపై వైభవంగా అమ్మవార్ల నీరాట్టోత్సవం

సింహాచలం, న్యూస్‌టుడే: ధనుర్మాస ప్రయుక్తంగా సింహగిరిపై జరుగుతున్న ధారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం అమ్మవార్ల నీరాట్టోత్సవం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చక పరివారం శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. గోదాదేవి అమ్మవారు, స్వర్ణలక్ష్మీ అమ్మవారు, చతుర్భుజ తాయార్లను మరో పల్లకిలో అధిష్ఠింపజేసి నాదస్వర మంగళవాయిద్యాల నడుమ తిరువీధిగా గంగధార వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేక వేదికపై అమ్మవార్లకు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం జరిపించారు. ఉత్సవం అనంతరం దేవతామూర్తులను ఊరేగింపుగా ఆలయంలోకి చేర్చారు. బుధవారం ధారోత్సవాలు ముగింపు నేపథ్యంలో స్వామివారు అమ్మవార్లు, ఆళ్వారాచార్యులు, చక్రపెరుమాళ్ సహితంగా సపరివార సమేతంగా గంగధార వద్ద ఆరాధనల్లో పాల్గొంటారు.

స్వామి, అమ్మవార్లు

సింహగిరి మాడవీధుల్లో స్వామివారి తిరువీధి వేడుక

## నేడు గోదాదేవి రంగనాథుల కల్యాణం

తగరపువలస, గ్రామీణ భీమిలి, న్యూస్‌టుడే: భీమిలి మండలం దాకమర్రి లక్ష్మీ వల్లభ నారాయణ స్వామి ఆలయంలో బుధవారం ఉదయం గోదాదేవి రంగనాథుల కల్యాణాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సంకురుభుక్త ప్రకాశ్ తెలిపారు. భక్తులకు మూడు పూటలా అల్పాహారం, అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. ★ బీచ్‌రోడ్డులోని చినజీయర్ స్వామి ఆశ్రమం వారిజాలో బుధవారం ఉదయం గోదారంగనాథుల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు రుగ్వేద పండితులు శ్రీకాంత్‌శర్మ పేర్కొన్నారు. భక్తులంతా హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించాలన్నారు.

# విశాఖ తూర్పు

## పలు రైళ్లకు ప్రయోగాత్మక హాల్టులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తూ.కో.రైల్వే పరిధిలో తిలారు, ఇచ్ఛాపురం, బారువా స్టేషన్లలో పలు రైళ్లకు ప్రయోగాత్మకంగా హాల్టులు కల్పించనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 18 నుంచి బ్రహ్మపుర- విశాఖ (18525/26) రైళ్లకు తిలారు స్టేషన్‌లో, 17 నుంచి అహ్మదాబాద్- పూరీ (12844/43) రైళ్లకు ఇచ్ఛాపురం స్టేషన్‌లో, 18 నుంచి భువనేశ్వర్ న్యూ- విశాఖ (22819/20) రైళ్లకు బారువా స్టేషన్‌లో హాల్టులు ఉంటాయన్నారు. ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు.

## మహారాష్ట్రలో విశాఖ అధికారుల అధ్యయనం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ మహానగర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా తీర్చిదిద్దే దిశగా అడుగులు పడుతున్నట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఈనెల 12, 13 తేదీల్లో విశాఖ నుంచి ఉన్నత స్థాయి అధికారుల బృందం ముంబయిలో పర్యటించి అక్కడి మెట్రోపాలిటన్ రీజియన్‌ను, అక్కడి కీలక వ్యవస్థలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని అధికారులతో సమావేశమయ్యారని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్, ఇతర ఉన్నతాధికారులు కె.రమేష్, భవానీశంకర్, శిల్ప, విద్యుల్లత, వరప్రసాద్ తదితరులు సంబంధిత బృందంలో ఉన్నారు.

పర్యటనకు వెళ్లిన అధికారుల బృందం

## మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 15వ వార్డు ఎంఎంటీసీ కాలనీ రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. -భాస్కరరావు, ఎంఎంటీసీకాలనీ
✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. -కిశోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: పెదవాల్తేరు చేపలబజారు వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. -రామిరెడ్డి, వెంకటరావు, స్థానికులు
✓: రెండు రోజుల్లో సిబ్బందిని పంపించి చెత్త తొలగిస్తాం. -శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 11వ వార్డు పరిధి అంబేడ్కర్ కూడలి, పార్వతీనగర్ కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన, దోమల బెడద వెంటాడుతోంది. -చిట్టిబాబు, పార్వతీనగర్
✓: సిబ్బందితో కాలువల్లో వ్యర్థాలు తీయించి శుభ్రత చర్యలు చేపడతాం. -బంగార్రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

### స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 16వ వార్డు పాతవెంకోజీపాలెంలోని కాలువల్లో కొన్నాళ్లుగా పూడికలు తొలగించడం లేదు. ఈ సమస్యపై మంగళవారం 'ఈనాడు'లో వెలువడిన వార్తాకథనానికి వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ స్పందించారు. సిబ్బందితో కాలువల్లో పూడికలు తీయించి పరిసరాలు శుభ్రత పనులు చేపట్టారు.

## అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలు

### గ్రీన్‌బెల్ట్ పార్కుల్లో పర్యవేక్షణ లోపం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఆహ్లాదం పంచాల్సిన పార్కులు అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయి. ఈ పరిస్థితి మద్దిలపాలెం పరిసరాల్లో అధికంగా ఉంది. ఇసుకతోట నుంచి సత్యం కూడలి వరకు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ ప్రదేశాల్లో నాలుగు వైపులా గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేసి తర్వాత వాటిని పార్కులుగా అభివృద్ధి చేశారు. ఇంత వరకు బాగానే ఉంది. ప్రస్తుతం పర్యవేక్షణ లేకపోవడంతో సంబంధిత పార్కులు మందుబాబులకు అడ్డాగా మారాయి.

✦ పిఠాపురం కాలనీ నుంచి మద్దిలపాలెం సీఎంఆర్ సెంట్రల్ ప్రాంతం, సత్యం కూడలి సమీప ప్రాంత ఖాళీ ప్రదేశాలను పార్కులుగా మార్చారు. ప్రస్తుతం ఆయా పార్కులు చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయి. పార్కుల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంటోంది.

✦ చెట్ల నీడ ఉండడంతో చాలామంది వివిధ రకాల ఆహార ప్యాకెట్లు, మందుబాబులు తెచ్చిన మద్యం సీసాలు పడేసి పార్కుల్లో దర్శనమిస్తున్నాయి. పార్కుల్లో వీధి దీపాలు లేకపోవడం, ప్రవేశ ద్వారాలకు తాళాలు వేయకపోవడం వల్ల మద్యం తాగేవారు అర్ధరాత్రి వరకు పార్కుల్లో తిష్ట వేస్తున్నారని కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నారు. రాత్రి వేళ కొంతమంది గంజాయి మత్తులో గొడవలు పడుతూ భయాందోళనకు గురి చేస్తున్నారని పలువురు వాపోతున్నారు.

పిఠాపురంకాలనీ పార్కులో ఇలా..

✦ పార్కుల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బంది తరలించడం లేదని సాయంత్రం పూట పార్కుల్లో నడక కోసం వచ్చేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పరిశుభ్రత పూర్తిగా కొరవడింది. ఆకతాయిల కారణంగా ఉదయం, సాయంత్రం నడక కోసం వచ్చేవారు, కాస్త సేద తీరేందుకు వచ్చే సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు.

✦ జీవీఎంసీ ఉన్నతాధికారులు స్పందించి గ్రీన్‌బెల్ట్ పార్కుల్లో విద్యుత్తు దీపాలు, పూర్తిస్థాయిలో సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. సాయంత్రం పూట పోలీసులు నిఘా పెట్టి అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఆ'పూర్వ' సమ్మేళనం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: [illegible] సీబీఎం ఉన్నత పాఠశాలలో 1980-81, 1981-82 సంవత్సరాల్లో పదో తరగతి చదివిన విద్యార్థులంతా మంగళవారం విద్యాలయ ప్రాంగణంలో కలుసుకున్నారు. వీరంతా ఓ సంఘంగా ఏర్పడి తాము చదువుకున్న పాఠశాలకు ఏటా ఎంతో కొంత సాయం చేస్తున్నారు. ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడినందున ఏటా సంక్రాంతి రోజుల్లో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై చర్చిస్తుంటారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం చేయడం, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, పాఠశాల టాపర్కు నగదు బహుమతులు, పతకాలు అందిస్తుంటారు. ఈ సమావేశంలో అప్పటి గురువులు జార్జ్ మాస్టర్, సాల్మన్‌రాజు, శ్రీరామమూర్తి తదితరులను ఘనంగా సత్కరించారు. పూర్వవిద్యార్థుల సంఘం కమిటీ సభ్యులు కర్రి శ్రీనివాస్, కంబాల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం పొందిన గురువులతో సీబీఎం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

సామగ్రిని పరిశీలిస్తున్న సీఐ ఎర్రన్నాయుడు

## 'చైనా మాంజా' విక్రయాలపై ఆరా

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చైనా మాంజా విక్రయిస్తున్న 11 మందిని అరెస్టు చేసి, 650 చైనా మాంజా కట్టలు స్వాధీనం చేసుకున్నామని సీపీ శంఖబ్రత బాగ్చి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్టు సమాచారం అందడంతో పలు చోట్ల తనిఖీలు నిర్వహించామన్నారు. చైనా మాంజాతో గాలిపటాలు ఎగురవేస్తే ప్రమాదకరమని, ఈ అంశంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## 'లేబర్‌కోడ్‌లు తక్షణమే రద్దు చేయాలి'

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ డిమాండ్ చేశారు. సిటూ మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పిఠాపురంకాలనీలో భోగి మంటలు వేసి లేబర్‌కోడ్ సంబంధిత పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ సర్కార్ నాలుగు లేబర్‌కోడ్‌లు తీసుకువచ్చిందని, వాటి వల్ల కార్మికుల కంటే కార్పొరేట్ సంస్థలకే లబ్ధి చేకూరుతుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న చేపట్టే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు, నాయకులు డి.అప్పలరాజు, కె.ఎం.కుమార్‌మంగళం తదితరులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంబంధిత పత్రాలను భోగి మంటల్లో వేస్తున్న సిటూ నాయకులు

## అసంపూర్తి యూజీడీ పనులతో అవస్థలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 23వ వార్డు చైతన్యనగర్ నుంచి కనకమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో యూజీడీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ మార్గంలో గోతులు తవ్వి అసంపూర్తిగా విడిచిపెట్టడంతో కాలనీవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మద్దిలపాలెం-చైతన్యనగర్ మార్గంలో రాళ్లకుప్ప..

## ముగింపు సభ విజయవంతానికి కృషి

ఆరిలోవ, న్యూస్‌టుడే: సీపీఐ శత జయంతి ముగింపోత్సవాల సందర్భంగా ఆరిలోవ అంబేడ్కర్ కూడలిలో మంగళవారం జెండా ఆవిష్కరణ, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఖమ్మంలో జరగనున్న శత జయంతి ముగింపు సభ విజయవంతానికి కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు. సీనియర్ నాయకులు కె.లక్ష్మణరావు, కె.సందీప్, ఎ.దేముడమ్మ, కాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ అంబేడ్కర్ కూడలిలో సీపీఐ జెండా ఎగురవేస్తున్న నాయకులు

## ఆకట్టుకున్న రంగవల్లిక

జడ్జీ కూడలిలోని అంకోసా భవన ప్రాంగణంలో మంగళవారం జగద్గురు పీఠం కార్యకర్తలు గురుపూజోత్సవ అలంకరణలో భాగంగా వేసిన ముగ్గులో వివిధ రకాల పుష్పాలతో తీర్చిదిద్దిన శ్రీకృష్ణుడి రూపం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. -న్యూస్‌టుడే, ఆరిలోవ

## 26న గౌరీసేవా సంఘాల సమావేశాలు

హెచ్‌బీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 26న విశాఖ కేంద్ర గౌరీసేవా సంఘం కార్యాలయంలో అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు గౌరీ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.దాస్ అన్నారు. ఈ మేరకు 15వ వార్డులోని పాతవెంకోజీపాలెంలో శ్రీసీతారామా సేవా సంఘం, అనుబంధ సంఘాల సభ్యులకు ఆహ్వాన పత్రాలు అందజేశారు. భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి కీలక విషయాలపై చర్చించనున్న ఈ సమావేశానికి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరు కావాలని కోరారు. సభ్యులు కర్రి వెంకట సూరిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## భవనం పైనుంచి పడి వృద్ధురాలి మృతి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: బహుళ అంతస్తు భవనం పైనుంచి పడి వృద్ధురాలు మృతిచెందిన సంఘటన దువ్వాడ పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కూర్మన్నపాలెం ఎంవీవీ అండ్ ఎంకే పార్కు బహుళ అంతస్తు భవనం 9వ ఫ్లోర్‌లో రామిశెట్టి రామలక్ష్మి (71) కుమారుడితో కలిసి ఉంటున్నారు. కొంతకాలంగా మానసిక సమస్యతో బాధపడుతూ షీలానగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే మంగళవారం నివాసముంటున్న ఇంటి పోర్టికో నుంచి ప్రమాదవశాత్తు పడిపోవడంతో తలకు బలమైన గాయమై ఘటనా స్థలంలోనే మృతిచెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. కుమారుడు ఎం.గిరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ప్రవచనాలకు ఆహ్వానం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మార్కాపురం జిల్లా పొదిలిలో శ్రీ కుసుమ హరనాథ్ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఆనంద మేళాలో ప్రవచనాలు చెప్పేందుకు వీలుగా నగరానికి చెందిన ఎంవీ.రాజశేఖర్‌కు ఆహ్వానం అందింది. 17 నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని రాజశేఖర్ పేర్కొన్నారు.

## సింహగిరి ఘాట్ రోడ్డులో ప్రమాదం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం ఘాట్‌రోడ్డులో మంగళవారం సాయంత్రం ఒక కారు ప్రమాదానికి గురైంది. స్థానికులు, గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలిలా.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న దుర్గాప్రసాద్ పండగ నేపథ్యంలో గాజువాక లోని బంధువుల ఇంటికి వచ్చారు. మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి అప్పన్న స్వామి దర్శనానికి వెళ్లారు. దర్శనం పూర్తయి తిరిగి వస్తున్న సమయంలో ఎగువ ఘాట్‌రోడ్డులోని పెద్ద మలుపు వద్ద టైర్ పేలిపోయింది. ఈ ఘటనలో కారు కొండవైపు దూసుకుపోవడంతో బోల్తాపడింది. దీంతో వాహనం నడుపుతున్న దుర్గాప్రసాద్ తలకు గాయం కాగా ఇద్దరు మహిళలకు చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. కారులో ఇద్దరు చిన్నారులతో పాటు ముగ్గురు మహిళలున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే దేవస్థానం అంబులెన్సులో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు దేవస్థానం ట్రాన్స్‌పోర్టు విభాగం ఏఈ గోవర్ధన్ తెలిపారు.

దెబ్బతిన్న కారు ముందు భాగం

## వాహనదారులకు అవగాహన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సిరిపురం టైకూన్ కూడలి నుంచి మద్దిలపాలెం వరకు మంగళవారం వాహనదారులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈస్టు సర్కిల్ ట్రాఫిక్ సీఐ అమ్మినాయుడు మాట్లాడుతూ నగరంలో వాయు కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి వాహనదారుడు కాలుష్యం ధ్రువపత్రం విధిగా పొందాలన్నారు. అధికారుల ఆదేశాల మేరకు ఈ నెలాఖరు వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తర్వాత 'నో పొల్యూషన్ సర్టిఫికెట్' లేని వాహనాలకు రూ.1535 జరిమానా విధిస్తామన్నారు. ఈ ర్యాలీలో ఎస్.ఐ. ధనుంజయనాయుడు, పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న సీఐ అమ్మినాయుడు తదితరులు

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకొని పెదజాలరిపేటలో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం చేపట్టిన సంబరాల్లో భోగి మంటలు వేయడం, మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. చిన్నారులకు మ్యూజికల్ ఛైర్ తదితర ఆటలు ఆడించారు. వీధుల్లో తోరణాలు కట్టారు. గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన ఈ వేడుకల్లో స్థానిక నాయకులు బాపిరాజు, పోలారావు, జీవీఎంసీ ఏపీడీ రాము, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: మద్దిలపాలెం వైకాపా కార్యాలయంలోనూ మంగళవారం సంక్రాంతి వేడుకలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుపులేటి బాలరాజు, కేకే రాజు, వాసుపల్లి గణేష్‌కుమార్, మళ్ల విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రం ఆవరణలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కేంద్రం ఆవరణలో మహిళా ఉద్యోగులు ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. భవనాన్ని పూలమాలలతో అలంకరించారు. ఉద్యోగులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. భోగి మంట వేసి ఉద్యోగులంతా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు, డిప్యూటీ రిజిస్ట్రార్ పి.వి.ఎస్.ఎస్.వి.సాంబమూర్తి, దూర విద్య కేంద్రంలోని వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

దూర విద్య కేంద్రంలో భోగి మంట చుట్టూ తిరుగుతున్న మహిళలు

### సంక్రాంతి వేడుకల్లో సినీనటుడు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు నిర్వహిస్తున్న ఆత్మనిర్భర్ సంక్రాంతి కార్యక్రమంలో సినీ హీరో సుమన్ సందడి చేశారు. ఈ సందర్భంగా హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైకుంఠం మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు హరేకృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు డాక్టర్ నిష్కించన భక్తదాస తీర్థ ప్రసాదాలు అందజేశారు. జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠం మందిరం వద్ద సినీనటుడు సుమన్, జీవీఎల్ నరసింహారావు తదితరులు

## మహిళా ప్రాంగణంలో వసతిగృహ నిర్మాణం

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు పరిధి పైనాపిల్ కాలనీలోని మహిళా ప్రాంగణం ఆవరణలో నిర్మించనున్న ఉద్యోగినుల వసతి గృహం (వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్) పనులు ప్రారంభమయ్యాయి. పునాదులు వేసేందుకు భూమి లోతుగా తవ్వి మట్టిని మరోచోటకు తరలిస్తున్నారు. రెండెకరాల స్థలంలో రూ.47.73 కోట్ల అంచనా వ్యయంతో దీన్ని నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణానికి డిసెంబరు 6న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. ముడసర్లోవ ప్రాంతంలో రైల్వే జోన్ తదితర సంస్థలు కొత్తగా కార్యాలయాలు నిర్మిస్తున్నందున రానున్న రోజుల్లో మహిళా ఉద్యోగినులకు వసతి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఈ భవన నిర్మాణం చేపట్టారు. 18 నెలల్లో ఇది పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించినట్లు సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు పేర్కొన్నారు.

భవన నిర్మాణానికి చదును చేసిన స్థలం

## పగటి వెలుగులెందుకు?

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు పరిధి పైనాపిల్ కాలనీ, దారపాలెంలలో కొన్నిచోట్ల వీధి దీపాలు రాత్రి, పగలు వెలుగుతుండగా, కొన్ని పూర్తిగా వెలగడం లేదు. నిర్వహణ లోపం వల్ల ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులు అంటున్నారు. నగర శివారు ప్రాంతంలో రాత్రి వేళ అంధకారంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జీవీఎంసీ విద్యుత్తు విభాగం ఏఈ రాజేష్ వద్ద ఈ విషయం ప్రస్తావించగా.. వెంటనే సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

దారపాలెంలో ఇలా..

## గెడ్డలు శుభ్రం చేయరూ..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: చినవాల్తేరు రజకవీధి గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోందని స్థానికులు వాపోతున్నారు. కొంత కాలంగా ఇక్కడ పూడికలు తొలగించకపోవడంతో పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాశరావు వద్ద ఈ విషయం ప్రస్తావించగా రెండు రోజుల్లో సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

రజకవీధి గెడ్డలో పేరుకుపోయిన చెత్త

స్నేహితులతో సత్యప్రియ

## రుషికొండలో నటి సత్యప్రియ సందడి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గతంలో తెలుగుతో పాటు పలు భాషల్లో దాదాపు 350 సినిమాల్లో నటించిన అలనాటి సీనియర్ నటి బి.సత్యప్రియ రుషికొండలోని సాయిప్రియా రిసార్ట్స్‌కు మంగళవారం విచ్చేశారు. ఆమె స్నేహితులతో కలిసి నాటి మధురస్మృతుల్ని గుర్తుచేసుకుని సంతోషాల నడుమ గడిపారు. సత్యప్రియ.. బాషా, రోజా చిత్రాల్లో ప్రముఖ హీరో రజనీకాంత్, అరవింద్‌స్వామికి తల్లిగాను, పలు చిత్రాల్లో కథానాయికగా నటించారు. స్వస్థలం విజయనగరం. ఎంఆర్ కళాశాలలో బీఏ డిగ్రీ విద్యనభ్యసించారు. దాదాపు 50 ఏళ్లుగా రెండేళ్లకోసారి స్నేహితులమంతా ఇలా కలుస్తామని ఆమె పేర్కొన్నారు.

## మురికివాడల నివాసితులకు పక్కాగృహాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : నగరంలోని మురికివాడల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ఆయా ప్రాంతాల్లో ఉంటూ అర్హత కలిగిన వారికి పక్కా గృహాలు నిర్మిస్తామని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన 42వ వార్డు రైల్వేన్యూకాలనీ సమీప ఇందిరాకాలనీలో పర్యటించి, స్థానికులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలతో పాటు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు... తదితర అంశాలపై ఆరా తీశారు. కాలనీలో నివాసం ఉంటున్న 66 కుటుంబాలకు స్థానికంగానే గృహాలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని మహిళలు కోరారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, టీపీఓ ప్రవీణ్‌కుమార్, సీసీపీ ప్రభాకర్ ఇతర ప్రతినిధులు, నాయకులు ఆళ్ల లీలావతి, అక్కిరెడ్డి జగదీశ్, లక్ష్మి, రవి, గురుగోవిందసింగ్ పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

## ప్రైవేటు బస్సుల్లో ముమ్మర తనిఖీలు

మాధవధార, న్యూస్‌టుడే : నగరం మీదుగా రాకపోకలు సాగిస్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సుల్లో రవాణాశాఖ బృందాలు మంగళవారం ముమ్మర తనిఖీలు నిర్వహించాయి. నిబంధనలు పాటించని 13 బస్సులపై అధికారులు కేసులు నమోదు చేశారు. గత అయిదు రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీల్లో మొత్తం 33 బస్సులపై కేసులు నమోదు చేసి, రూ.90,100 జరిమానా వసూలు చేసినట్లు రవాణాశాఖ డీటీఓ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికుల నుంచి అధికంగా ఛార్జీలు వసూలు చేసినా, స్టేజ్ క్యారియర్‌తో బస్సులు నడిపినా, ప్రయాణికుల జాబితా సరిగ్గా లేకపోయినా, ఇతర నిబంధనలు పాటించకపోయినా... కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా... వెంటనే 92816 07001 నంబరులో సంప్రదించాలని సూచించారు.

ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తున్న రవాణాశాఖ అధికారులు

## రాష్ట్ర క్రీడా జట్టుకు ఎంపిక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) మెడికో విశాల్ ఆనంద్ ఎంపికయ్యారు. లద్దాఖ్‌లో ఈనెల 18 నుంచి 28 వరకు జరిగే ఐసీఈ స్కేటింగ్ పోటీల్లో విశాల్ పోటీ పడనున్నారు. మంగళవారం ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం.సంధ్యాదేవి తదితరులు విశాల్‌ను అభినందించారు. కళాశాల క్రీడల విభాగం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సునీల్‌కుమార్, పీడీ డాక్టర్ ఎంఎస్ఎన్.పాత్రుడు పాల్గొన్నారు.


BLESSED ARE THE DEAD WHO DIE IN THE LORD FROM NOW ON... REV. 14:13

18th DEATH ANNIVERSARY

LATE DR. PITTA GEORGE WILHELMS
M.V.SC., MBA, LLB
SUNRISE: 18-11-1938
SUNSET : 14-01-2008

LATE DR. PITTA GEORGE WILHELMS, FORMER JOINT DIRECTOR, ANIMAL HUSBANDRY

A THANKS GIVING SERVICE WILL BE HELD ON 14TH JANUARY 2026 AT 10:30 AM, EMMANUEL LUTHERAN CHURCH, MVP COLONY, VIZAG.

PLEASE TREAT THIS AS PERSONAL INVITATION AND JOIN US FOR FELLOWSHIP LUNCH.

MRS. P. EVELYN RAJASREE
CHILDREN & FAMILY MEMBERS


(c) eenadu

# విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

## రాష్ట్ర క్రీడా జట్టుకు ఎంపిక

ఆనంద్‌ను అభినందిస్తున్న సంధ్యాదేవి, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ) మెడికో విశాల్ ఆనంద్ ఎంపికయ్యారు. లద్దాఖ్‌లో ఈనెల 18 నుంచి 28 వరకు జరిగే ఐసీఈ స్కేటింగ్ పోటీల్లో విశాల్ పోటీ పడనున్నారు. మంగళవారం ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం.సంధ్యాదేవి తదితరులు విశాల్‌ను అభినందించారు. కళాశాల క్రీడల విభాగం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సునీల్‌కుమార్, పీడీ డాక్టర్ ఎంఎస్ఎన్.పాత్రుడు పాల్గొన్నారు.

## ప్రజా సహకారంతో చోరీల నియంత్రణ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సంక్రాంతి పండగ నేపథ్యంలో చోరీల నియంత్రణకు ప్రజలు సహకరించాలని సీపీ శంఖబ్రతబాగ్చీ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. స్వస్థలాలకు వెళ్లే వారంతా స్థానిక పోలీస్‌స్టేషన్లలో సంప్రదించి ఎన్‌హెచ్ఎంఎస్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రయాణ వివరాలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయరాదని, ఇంటి బయట పాలప్యాకెట్లు, దినపత్రికలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఇంట్లో ఎవరూ లేరన్న విషయాన్ని చోరులు గ్రహించి లోపలకు చొరబడే అవకాశాలు ఉన్నాయన్నారు. భోగి మంటల వద్ద తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటూ... పిల్లల్ని పరిరక్షించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, జూదం ఆడకూడదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

న్యూస్‌టుడే, జగదాంబకూడలి: ?: జీవీఎంసీ 29వ వార్డు అంగటిదిబ్బ వీధిలో మురుగు కాలువల నుంచి తీసిన పూడిక వ్యర్థాలను తరలించకపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తుంది. –రమణ, స్థానికుడు ✓: పరిశీలించి తక్షణమే వ్యర్థాలను తరలిస్తాం. –అప్పారావు, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్.

న్యూస్‌టుడే, గురుద్వారా : ?: సీతమ్మధార వినాయకుడి ఆలయం సమీపంలో ఉన్న మద్యం దుకాణం వద్ద కొందరు బహిరంగంగా మద్యం తాగుతున్నారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. –శర్మ, స్థానికుడు. ✓: పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటాం. –డీవీ.రమణ, ద్వారకా స్టేషన్ సీఐ

మాధవధార, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 50వ వార్డు మాధవధార ప్రధాన రహదారిలో గెడ్డ వ్యర్థాలతో నిండిపోయింది. మురుగునీరు ముందుకెళ్లక తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. –ఎస్.రాజేష్, స్థానికుడు. ✓: వెంటనే సిబ్బందిని పంపి, కాలువలను శుభ్రం చేయిస్తాం. –బి.సుధాకర్, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

## అరకొర సేవలు.. తప్పని అవస్థలు..!

### నార్త్ జోనల్ కార్యాలయంలో మొక్కుబడిగా పీజీఆర్ఎస్

మాధవధార, న్యూస్‌టుడే

ఉత్తరం పరిధిలోని ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం నార్త్ జోనల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ‘ప్రజా సమస్యల పరిష్కార వేదిక’ కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన కొరవడుతోంది. నూతనంగా ఏర్పాటు చేసిన జోనల్ కార్యాలయంలో సేవలు, అధికారుల విధులపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన ఏర్పడలేదు. ఆయా అంశాలపై ప్రచారం చేయడంతో పాటు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిన అధికారులు విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు.

జెడ్సీ రాముకు వినతి అందజేస్తున్న వృద్ధుడు

**ఇన్‌ఛార్జి బాధ్యతలతో:** ★ ప్రస్తుతం నార్త్ జోనల్ కమిషనర్‌గా ఉన్న బి.రామును, పశ్చిమం జోనల్ కార్యాలయానికి ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. రెండుచోట్లా పని ఒత్తిడి ఉండడంతో, ప్రజా సమస్యల పరిష్కార వేదికపై జెడ్సీ పూర్తిస్థాయిలో దృష్టి సారించడం లేదు.

★ దీంతో ప్రతి సోమవారం కింది స్థాయి అధికారులు మాత్రమే హాజరై మొక్కుబడిగా వినతులు స్వీకరిస్తున్నారు. పీజీఆర్ఎస్ నిర్వహణ రోజుల్లో కేవలం 5లోపు మాత్రమే అర్జీలు అందాయి.

★ ఎన్ని అర్జీలు వచ్చాయి..? ఎన్ని పరిష్కరించారనే వివరాలను కూడా సిబ్బంది నమోదు చేయడం లేదు.

★ జెడ్సీ పర్యవేక్షణ లేకపోవడంతో కింది స్థాయి సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారు.

**అర్జీకి నంబర్ ఇవ్వట్లేదు.:** ★ వివిధ సమస్యలపై ప్రజలు అందించే ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రత్యేకంగా నంబరు కేటాయించి అర్జీదారులకు ఇవ్వాలి. ఆ నంబరు ఆధారంగా అర్జీ పరిష్కారం ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు. అయితే నార్త్ జోనల్ కార్యాలయంలో అలాంటి విధానం అమలు చేయకుండానే, అర్జీలు తీసుకుని పరిష్కరిస్తామని చెప్పి పంపేస్తున్నారు.

**అరకొరగానే... :** ★ జనవరి 1 నుంచి నార్త్ జోనల్ కార్యాలయాన్ని మాధవధార వుడాకాలనీలో ప్రారంభించారు. రెండు వారాలు గడిచినా..పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించలేదు.

★ అధికారులు ఉదయం 11 గంటలకు వచ్చి, మధ్యాహ్నం 2 గంటలకు వెళ్లిపోతున్నారు. ఆ తర్వాత ఎవరూ అందుబాటులో లేక వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు నిరాశగా వెనుదిరుగుతున్నారు.

★ ఇప్పటికైనా అధికారులు స్పందించి.. పూర్తిస్థాయిలో సేవలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ‘ద్వారకా’లో కాస్త రద్దీ తగ్గింది..!

పార్వతీపురం బస్సు వద్ద ప్రయాణికులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని ద్వారకా బస్‌స్టేషన్‌లో మంగళవారం ప్రయాణికుల రద్దీ తగ్గింది. ఉదయం కాస్త ఎక్కువ మంది ప్రయాణికులు వచ్చినా, మధ్యాహ్నం నుంచి రద్దీ బాగా తగ్గింది. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగానే అధికారులు సర్వీసులు నడిపారు. ఆర్ఎం అప్పలనాయుడు, డిప్యూటీ సీటీఎం పద్మావతి, ఇతర సిబ్బంది బస్‌స్టాండ్‌లో పరిస్థితిని సమీక్షించారు. విజయనగరం, శ్రీకాకుళం, పాలకొండ, పార్వతీపురం తదితర ప్రాంతాలకు కొన్ని సర్వీసులు నడిచాయి.

## ముగిసిన వివేకానంద జయంత్యుత్సవాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాతనగరం లక్ష్మీటాకీస్ సమీప వివేకానంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు నిర్వహించిన వివేకానంద జయంత్యుత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ముగింపు వేడుకల్లో భాగంగా పలువురు చిన్నారులు దేశ భక్తి గీతాలకు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వానపల్లి గణేష్‌కుమార్, వి.వి.రమణమూర్తి, కొండా రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

వేదికపై నృత్యం చేస్తున్న చిన్నారులు

### ● ప్రవచనాలకు ఆహ్వానం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మార్కాపురం జిల్లా పొదిలిలో శ్రీ కుసుమ హరనాథ్ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఆనంద మేళోత్సవాల్లో ప్రవచనాలు చెప్పేందుకు వీలుగా నగరానికి చెందిన ఎంవీ.రాజశేఖర్‌కు ఆహ్వానం అందింది. 17 నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని రాజశేఖర్ పేర్కొన్నారు.

### ● దుకాణాల్లో తనిఖీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చైనా మాంజా విక్రయిస్తున్న 11 మందిని అరెస్టు చేసి, 650 చైనా మాంజా కట్టలు స్వాధీనం చేసుకున్నామని సీపీ శంఖబ్రతబాగ్చీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పలుచోట్ల తనిఖీలు నిర్వహించామన్నారు. చైనా మాంజాతో గాలిపటాలు ఎగురవేస్తే ప్రమాదకరమని, ఈ అంశంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సామగ్రిని పరిశీలిస్తున్న సీఐ ఎర్రన్నాయుడు

### ● భవనం పైనుంచి పడి వృద్ధురాలి మృతి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: బహుళ అంతస్తు భవనం పైనుంచి పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన దువ్వాడ పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... కూర్మన్నపాలెం ఎంవీవీ అండ్ ఎంకే పార్కు బహుళ అంతస్తు భవనం 9వ ఫ్లోర్‌లో రామిశెట్టి రామలక్ష్మి (71) కుమారుడితో కలిసి ఉంటున్నారు. కొంతకాలంగా మానసిక సమస్యతో బాధపడుతూ షీలానగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే మంగళవారం నివాసముంటున్న ఇంటి పోర్టికో నుంచి ప్రమాదవశాత్తు పడిపోవడంతో తలకు బలమైన గాయమై ఘటనా స్థలంలోనే మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. కుమారుడు ఎం.గిరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ● 26న గౌరీసేవా సంఘాల సమావేశాలు

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే : ఈనెల 26న విశాఖ కేంద్ర గౌరీ సేవా సంఘం కార్యాలయంలో అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తామని సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.దాస్ తెలిపారు. మంగళవారం 15వ వార్డు పాతవెంకోజీపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి కీలక విషయాలపై చర్చిస్తామన్నారు.

## ‘కార్మిక సమస్యలు పరిష్కరించాలి’

అక్కయ్యపాలెంలో నిరసన తెలుపుతున్న సీటూ నాయకులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కార్మిక సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీటూ జిల్లా గౌరవ అధ్యక్షుడు బి.వెంకట్రావు, కార్యదర్శి డి.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షురాలు అనసూయ డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం అక్కయ్యపాలెంలోని కార్మిక శాఖ కార్యాలయం వద్ద సీటూ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో వారు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధితో కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చాలని కోరారు. ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారంపైనా దృష్టి సారించాలని కోరారు. అనంతరం కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ రామారావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీటూ నాయకులు బి.శ్రీనివాసరావు, పి.రాజశేఖర్‌నాయుడు, రాజకుమారి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

నార్త్‌ఎక్స్‌టెన్షన్ సమీప సాయిబాబా మందిరంలో..

గురుద్వారా, న్యూస్‌టుడే : సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్షన్ సమీప సాయిబాబా మందిరంలో మంగళవారం ధనుర్మాస పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాల నడుమ స్వామికి పంచామృత, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు జరిపి ప్రత్యేక హారతి ఇచ్చారు. పుష్పాలతో స్వామిని సుందరంగా అలంకరించారు. మహిళలు విష్ణు సహస్రనామాలు పఠించారు.

### నేడు గోదారంగనాథుల కల్యాణం

మురళీనగర్, న్యూస్‌టుడే : జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోట దాసాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం 29వ తిరుప్పావై పాశుర విన్నపంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం ఉదయం 9 గంటలకు ఆలయ ప్రాంగణంలో గోదారంగనాథుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒమ్మి నారాయణరావు, ఎం.అచ్యుతరామరాజు తెలిపారు.

పట్టాభిరెడ్డితోటలో..

## గిరిజనులకు దుస్తుల పంపిణీ

మురళీనగర్, న్యూస్‌టుడే : సంక్రాంతి సందర్భంగా పట్టాభిరెడ్డితోట వానప్రస్థ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో గిరిజనులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం ఎస్.కోట నియోజకవర్గం పరిధి కొండగంగుపూడి గిరిజన గ్రామానికి వెళ్లి వితరణ చేపట్టారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు రొబ్బి శ్రీనివాస్ మాట్లాడుతూ... సమాజంలో పేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

వస్త్రాలు అందిస్తున్న శ్రీనివాస్

## సంక్రాంతి సందడి మొదలయ్యే...!

### ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ

గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో...

మాధవధార, న్యూస్‌టుడే : జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. చిన్నారులు ప్రత్యేక వేషధారణతో అలరించారు. ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగి మంటల వద్ద సందడి చేశారు. అనంతరం బాలలకు భోగిపళ్లు నిర్వహించారు, బహుమతులు అందించారు. అంగన్‌వాడీ టీచర్ మౌలాబీ, తదితరులు పాల్గొన్నారు. ★ రవాణాశాఖ కార్యాలయంలో ఉద్యోగులు వేడుకలు నిర్వహించారు. డీటీఓ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ భోగి మంట వెలిగించారు. మహిళా ఉద్యోగులు రంగవల్లులు వేసి, ఆట, పాటలతో సందడి చేశారు. ఆర్టీఓ దేవి, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 37వ వార్డులో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భోగి మంటలు, ముగ్గులతో స్థానికులు సందడి చేశారు. మాజీ ఎమ్మెల్యే గణేష్‌కుమార్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్పొరేటర్ జానకీరామ్ తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : టౌన్‌కొత్తరోడ్డులోని యూనివర్సల్ పబ్లిక్ పాఠశాలలో మంగళవారం సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. పలువురు విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ శ్రీనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

మురళీనగర్, న్యూస్‌టుడే : జాతీయ రహదారి మురళీనగర్ సమీప గంగా గోదావరి వుడా బహుళ అంతస్తు భవనంలో మంగళవారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. రంగవల్లులు, గాలిపటాలతో మహిళలు, యువత సందడి చేశారు.

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : రైల్వే ప్రయాణికులు ప్రత్యేక రైళ్లను సద్వినియోగం చేసుకుని, రద్దీ లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణం సాగించాలని వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా సూచించారు. రద్దీ దృష్ట్యా జనసాధారణ రైళ్లతో పాటు 50కి పైగా ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మంగళవారం వాల్తేర్ డీఆర్ఎం కార్యాలయంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. రైల్వే ఉద్యోగులకు, ప్రయాణికులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

టౌన్‌కొత్తరోడ్డులోని యూనివర్సల్ పాఠశాలలో...

జీవీఎంసీ 37వ వార్డులో..

మాధవధార రవాణా శాఖ కార్యాలయంలో...

సంబరాల్లో డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

## ‘లఘుచిత్రం ఆకట్టుకుంటుంది’

గోడపత్రిక ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నేపథ్యంలో చిత్రీకరించిన ‘స్టీల్‌ప్లాంట్’ లఘుచిత్రం ఆకట్టుకుంటుందని విశ్వసాహితీ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తివాడ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం పూర్ణమార్కెట్ సమీప శ్రీకాంత్ థియేటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని చిత్ర గోడపత్రికను విడుదల చేశారు. ఎస్.ఎస్.క్రియేషన్ బ్యానర్‌పై నిర్మించిన చిత్రానికి జి.అనిల్ దర్శకుడిగా, వంశీ రచయితగా వ్యవహరించారన్నారు. సంక్రాంతికి విడుదల చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## నెలాఖరులో ‘చలో అమరావతి’

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెలాఖరులో ‘చలో అమరావతి’ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తెలిపారు. మంగళవారం అక్కయ్యపాలెంలోని ఓ హోటల్‌లో వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సంబంధించి త్వరలోనే తేదీ నిర్ణయిస్తామని, ఆ రోజు విజయవాడలో ర్యాలీ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మహాసభ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు. ★ ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన జర్నలిస్టులకు నివాళి అర్పించారు.

## అ‘పూర్వ’ సమ్మేళనం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వెలంపేట సీబీఎం ఉన్నత పాఠశాలలో 1980-81, 1981-82 సంవత్సరాల్లో పదో తరగతి చదివిన విద్యార్థులంతా మంగళవారం విద్యాలయ ప్రాంగణంలో కలుసుకున్నారు. చదువుకున్న పాఠశాలకు సాయం అందించారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై చర్చించారు. అప్పటి గురువులను సత్కరించారు. సంఘం కమిటీ సభ్యులు కర్రి శ్రీనివాస్, కంబాల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ‘మెడికోలు’... ఆటల్లో అదుర్స్..!

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల (ఏఎంసీ)లో ఎంబీబీఎస్ చదువుతున్న మెడికోలు క్రీడా పోటీల్లో రాణిస్తూ, కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడా ప్రతిభ ప్రదర్శిస్తూ, చదువులోనూ ముందంజలో నిలుస్తున్నారు.

★ ఇటీవల రాజమహేంద్రవరం జీఎస్ఎల్ కళాశాల మైదానంలో జరిగిన ఏపీ రాష్ట్ర మెడికల్ అండ్ డెంటల్ అంతర్ కళాశాలల బాస్కెట్‌బాల్ పోటీల్లో ఎస్‌టీవీ.రాఘవరావు, బీహెచ్‌వీకే.ప్రదీప్ (2021 ఎంబీబీఎస్ బ్యాచ్) సత్తా చాటారు. వీరి ప్రతిభను గుర్తించిన ఎన్టీఆర్ ఆరోగ్యశాస్త్రాల విశ్వ విద్యాలయం ప్రతినిధులు చెన్నై కేంద్రంగా జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రీడా పోటీలకు ఎంపిక చేశారు.

రాఘవరావు, ప్రదీప్, విశ్వమ్

★ 2022 బ్యాచ్‌కు చెందిన డాక్టర్ జీఆర్ఆర్.విశ్వమ్ వాలీబాల్ పోటీల్లో రాణించి, సౌత్‌జోన్ అంతర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యారు.

★ ఎంబీబీఎస్ కోర్సు చదువుతున్నప్పటికీ సమయం దొరికినప్పుడల్లా క్రీడల్లో సాధన చేస్తున్నామని, దీంతో రాష్ట్ర స్థాయి, సౌత్‌జోన్ స్థాయి పోటీలకు హాజరవుతున్నామన్నారు. త్వరలో జాతీయస్థాయి పోటీల్లో రాణించి, గుర్తింపు తెచ్చుకుంటామని వారు ఆభావం వ్యక్తం చేశారు.

★ క్రీడా ప్రతిభ చూపిన వారిని ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం.సంధ్యారాణి, క్రీడల విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ ఆర్.సునీల్‌కుమార్, పీడీ డాక్టర్ ఎం.ఎస్.ఎన్.పాత్రుడు అభినందించారు.

## పలు రైళ్లకు ప్రయోగాత్మక హాల్టులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తూ.కో. రైల్వే పరిధిలో తిలారు, ఇచ్ఛాపురం, బారువా స్టేషన్లలో పలు రైళ్లకు ప్రయోగాత్మకంగా హాల్టులు కల్పించనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 18 నుంచి బ్రహ్మపుర- విశాఖ (18525/26) రైళ్లకు తిలారు స్టేషన్‌లో, 17 నుంచి అహ్మదాబాద్- పూరీ (12844/43) రైళ్లకు ఇచ్ఛాపురం స్టేషన్‌లో, 18 నుంచి భువనేశ్వర్ న్యూ- విశాఖ (22819/20) రైళ్లకు బారువా స్టేషన్‌లో హాల్టులు ఉంటాయన్నారు. ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు.

## మహారాష్ట్రలో విశాఖ అధికారుల అధ్యయనం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ మహానగర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా తీర్చిదిద్దే దిశగా అడుగులు పడుతున్నట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఈనెల 12, 13 తేదీల్లో విశాఖ నుంచి ఉన్నత స్థాయి అధికారుల బృందం ముంబయిలో పర్యటించి అక్కడి మెట్రోపాలిటన్ రీజియన్‌ను, అక్కడి కీలక వ్యవస్థలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని అధికారులతో సమావేశమయ్యారని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్, ఇతర ఉన్నతాధికారులు కె.రమేష్, భవానీశంకర్, శిల్ప, విద్యుల్లత, వరప్రసాద్ తదితరులు సంబంధిత బృందంలో ఉన్నారు.

పర్యటనకు వెళ్లిన అధికారుల బృందం

## మురికివాడల నివాసితులకు పక్కాగృహాలు

స్థానికులతో మాట్లాడుతున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : నగరంలోని మురికివాడల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ఆయా ప్రాంతాల్లో ఉంటూ అర్హత కలిగిన వారికి పక్కా గృహాలు నిర్మిస్తామని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన 42వ వార్డు రైల్వేన్యూకాలనీ సమీప ఇందిరాకాలనీలో పర్యటించి, స్థానికులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలతో పాటు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు... తదితర అంశాలపై ఆరా తీశారు. కాలనీలో నివాసం ఉంటున్న 66 కుటుంబాలకు స్థానికంగానే గృహాలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని మహిళలు కోరారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, టీపీఓ ప్రవీణ్‌కుమార్, సీసీపీ ప్రభాకర్ ఇతర ప్రతినిధులు, నాయకులు ఆళ్ల లీలావతి, అక్కిరెడ్డి జగదీశ్, లక్ష్మి, రవి, గురుగోవింద్‌సింగ్ పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సుల్లో ముమ్మర తనిఖీలు

మాధవధార, న్యూస్‌టుడే : నగరం మీదుగా రాకపోకలు సాగిస్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సుల్లో రవాణాశాఖ బృందాలు మంగళవారం ముమ్మర తనిఖీలు నిర్వహించాయి. నిబంధనలు పాటించని 13 బస్సులపై అధికారులు కేసులు నమోదు చేశారు. గత అయిదు రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీల్లో మొత్తం 33 బస్సులపై కేసులు నమోదు చేసి, రూ.90,100 జరిమానా వసూలు చేసినట్లు రవాణాశాఖ డీటీఓ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికుల నుంచి అధికంగా ఛార్జీలు వసూలు చేసినా, స్టేజ్ క్యారియర్‌తో బస్సులు నడిపినా, ప్రయాణికుల జాబితా సరిగ్గా లేకపోయినా, ఇతర నిబంధనలు పాటించకపోయినా... కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా... వెంటనే 92816 07001 నంబరులో సంప్రదించాలని సూచించారు.

ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తున్న రవాణాశాఖ అధికారులు

## సింహగిరి ఘాట్ రోడ్డులో ప్రమాదం

దెబ్బతిన్న కారు ముందు భాగం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం ఘాట్‌రోడ్డులో మంగళవారం సాయంత్రం ఒక కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. స్థానికులు, గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలిలా.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న దుర్గాప్రసాద్ పండగ నేపథ్యంలో గాజువాకలోని బంధువుల ఇంటికి వచ్చారు. మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి అప్పన్న స్వామి దర్శనానికి వెళ్లారు. దర్శనం పూర్తయ్యి తిరిగి వస్తున్న సమయంలో ఎగువ ఘాట్‌రోడ్డులోని పెద్ద మలుపు వద్ద టైర్ పేలిపోయింది. ఈ ఘటనలో కారు కొండవైపు దూసుకుపోవడంతో బోల్తాపడింది. దీంతో వాహనం నడుపుతున్న దుర్గాప్రసాద్ తలకు గాయం కాగా ఇద్దరు మహిళలకు చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. కారులో ఇద్దరు చిన్నారులతో పాటు ముగ్గురు మహిళలున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే దేవస్థానం అంబులెన్సులో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు దేవస్థానం ట్రాన్స్‌పోర్టు విభాగం ఏఈ గోవర్ధన్ తెలిపారు.

(c) eenadu

# గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

## భవనం పైనుంచి పడి వృద్ధురాలి మృతి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: బహుళ అంతస్తు భవనం పైనుంచి పడి వృద్ధురాలు మృతిచెందిన సంఘటన దువ్వాడ పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూర్మన్నపాలెం ఎంవీవీ అండ్ ఎంకే పార్కు, బహుళ అంతస్తు భవనం 9వ ఫ్లోర్‌లో రామిశెట్టి పద్మావతి (71) కుమారుడితో కలిసి ఉంటున్నారు. కొంతకాలంగా మానసిక సమస్యతో బాధపడుతూ షీలానగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే మంగళవారం నివాసముంటున్న ఇంటి పోర్టికో నుంచి ప్రమాదవశాత్తు పడిపోవడంతో తలకు బలమైన గాయమై ఘటనా స్థలంలోనే మృతిచెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. కుమారుడు ఎం.గిరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 18న సేవా కార్యక్రమాలకు ఏర్పాట్లు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 18న 75వ వార్డులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ ప్రకటించింది. మంగళవారం సీతానగరంలో దుర్గమాంబ ఆటోస్టాండ్ సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికలను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా, తదితరులు

## మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ?: జింక్ రోడ్డు మసీదు వజ్ర కాంప్లెక్సు వద్ద కాలువ పూడిక నిండి మురుగు పొంగి వస్తుంది. -వి. బాలరాజు, గాజువాక ✓: సిబ్బందికి తగిన ఆదేశాలిస్తాం. -శివకుమార్, ఏఎంఓహెచ్

?: పాతగాజువాక కూడలిలో ప్రైవేటు బస్సుల పార్కింగ్ వల్ల ఇబ్బందులు పడుతున్నాం. -లక్ష్మణరావు, మెహర్‌నగర్ ✓: తగిన చర్యలు తీసుకుంటాం. -హుస్సేన్, సీఐ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 90వ వార్డు కనకమహాలక్ష్మినగర్‌లో వీధిదీపాల నిర్వహణ బాగోలేదు. -అనురాధ, కనకమహాలక్ష్మినగర్ ✓: మరమ్మతులు చేపడతాం. -గోవిందరావు, విద్యుత్ విభాగం

?: జీవీఎంసీ 91వ వార్డు పాతగోపాలపట్నం ఆర్‌యూబీలో రోడ్డును బాగు చేయాలి. -అప్పలరాజు, పాతగోపాలపట్నం ✓: రోడ్డు మరమ్మతులు చేపడతాం. -ఎస్.వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ

## ఆట..పాటలతో చదువు

అంగన్‌వాడీల్లో ఆర్‌ఎల్‌ఎం విధానంలో బోధన

గోపాలపట్నం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల విద్యాబోధనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేలా, వారిని చదువు పట్ల ఆకర్షించేలా కొత్త మార్పులు తీసుకొచ్చింది. ఇప్పటికే నవచేతన, ఆధార్‌శిల పుస్తకాలు అందించారు. తాజాగా ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు 'రిమోట్ లెర్నింగ్ మెసేజ్' (ఆర్‌ఎల్‌ఎం) విధానం అమలు చేస్తున్నారు.

అంగన్‌వాడీలో చిన్నారులకు బొమ్మలతో పాఠాలు చెప్తున్న కార్యకర్త

### ఎప్పుడు ఏం చెప్పాలో..

మర్రిపాలెం అర్బన్ ఐసీడీఎస్ పరిధిలోని గోపాలపట్నం, ఎన్ఏడీకూడలి, మర్రిపాలెం, కంచరపాలెంలో 32 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో ఏడు మాసాల నుంచి మూడేళ్ల చిన్నారులు 2654 మంది, నాలుగేళ్ల నుంచి ఆరేళ్లలోపు వయసు గల చిన్నారులు 1505 మంది ఉన్నారు. జాతీయ విద్యా విధానం ప్రకారం 'ఆధార్ శిల' పేరుతో ప్రత్యేక సిలబస్‌ను రూపొందించారు. ఏరోజు, ఏవారం, ఏ నెలలో ఏం చెప్పాలనేది నిశితంగా నిర్దేశిస్తూ ప్రత్యేక క్యాలెండర్ తయారు చేశారు. ఇందుకు అనుగుణంగా ఆర్‌ఎల్‌ఎం విధానం అమలు చేస్తున్నారు.

» ఎలా బోధించాలనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తూ రోజువారీ వీడియోలు రూపొందించారు. వాటిని చూసి బోధనకు అవసరమైన వస్తువుల్ని ముందుగానే అంగన్‌వాడీ కార్యకర్తలు సమీకరించుకుంటున్నారు. నిత్యం చిన్నారులు ఆసక్తిగా నేర్చుకునేలా ఆట వస్తువులతో బోధిస్తున్నారు. వారు ఏం నేర్చుకుంటున్నారో తెలుసుకునేందుకు కార్యకర్తలు వీడియోలను వారి తల్లిదండ్రులకు పంపిస్తున్నారు.

» కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాల కోసం కుర్చీలు, బల్లలు తదితర సామగ్రిని సమకూర్చుతోంది. ఈ విధానాన్ని అన్ని కేంద్రాల్లో అమలు చేస్తున్నామని, చిన్నారుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరుగుతున్నట్లు అర్బన్ ఐసీడీఎస్ సీడీపీవో కె.నీలిమా, ఏసీడీపీవో జి.శ్రీలత, సింహాచలం సెక్టార్ సూపర్‌వైజర్ తబిత జ్యోతి పేర్కొన్నారు.

### మారిన మెనూ..

అంగన్‌వాడీ చిన్నారులకు రుచికరమైన భోజనం అందేలా కూటమి ప్రభుత్వం చొరవ చూపించింది. ఇందులో భాగంగా ఇటీవల అంగన్‌వాడీల్లో మెనూ మార్చారు. **సోమవారం** ఉడికించిన కోడిగుడ్డు, అన్నం, దోసకాయ పప్పు, పాలు (100గ్రా.), **మంగళవారం** ఉడికించిన కొమ్ము శనగలు, ఎగ్‌ఫ్రైడ్‌రైస్, పాలు (100గ్రా.), **బుధవారం** ఉడికించిన గుడ్డు, అన్నం, ఆకుకూర పప్పు, పాలు (100గ్రా.), **గురువారం** ఉడికించిన గుడ్డు, అన్నం, కూరగాయల సాంబారు, ఏదో ఒక రకం కూర, పాలు (100గ్రా.), **శుక్రవారం** ఉడికించిన కోడిగుడ్డు, అన్నం, సొరకాయ పప్పు, మునగ/పాలకూర, పాలు (100గ్రా.), **శనివారం** ఉడికించిన కొమ్ము శనగలు, ఎగ్‌ఫ్రైడ్‌రైస్, పాలు (100గ్రా.) ఇస్తున్నారు.

## • నైతిక విలువలకు ప్రాధాన్యం: సీపీ

గాజువాక, న్యూస్‌టుడే: నైతిక విలువలకు ప్రాధాన్యం ఇస్తే ఏ రంగంలోనైనా రాణించవచ్చని నగర సీపీ శంఖబ్రత బాగ్చీ అన్నారు. మంగళవారం సాయంత్రం పూర్ణారోడ్డు భాగ్యశ్రీ ఫంక్షన్ హాల్‌లో ఏపీ యూడబ్ల్యూజే గాజువాక శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సభ్యులకు సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. సంఘ అధ్యక్ష కార్యదర్శులు కాకి రాము, కొయిలాడ పరశురామ్, రామచంద్రరావు, లీలా ప్రసాద్, పలువురు అఖిలపక్ష నాయకులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

## ప్రమాదం కదా..

సింధియా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం-ప్రకాశ్‌నగర్ రోడ్డుపై వీధిదీపాలు వెలిగించేందుకు ఫ్యూజుల బాక్సు ఏర్పాటు చేసినా దీనికి స్విచ్‌ను బిగించలేదు. ఇలా చేయడం వల్ల ప్రమాదం వాటిల్లేందుకు ఆస్కారం ఉంది. తక్షణం బాక్సుకు వైరుపైను బిగించాలని స్థానికులు కోరుతున్నారు.

## • చోరీ సంఘటనలో నిందితుల అరెస్టు

సింధియా, న్యూస్‌టుడే: గత నెల హెచ్‌పీసీఎల్ రిఫైనరీలో దొంగలు ఏసీలు, బ్యాటరీలు చోరీ చేసిన సంఘటనలో మల్కాపురం పోలీసులు నిందితులను ఎట్టకేలకు అరెస్టు చేశారు. గుల్లలపాలెం శ్మశానవాటికలో చోరీకి గురైన ఏసీలు, బ్యాటరీలను స్వాధీనం చేసుకుని నిందితులు బోర సోమేష్, వాడపల్లి కనక, పులి లక్ష్మి, పేంఢ్ర అప్పన్నలను అరెస్టుచేశారు. ఈ కేసుని క్రైం ఎస్సై రమణమూర్తి దర్యాప్తు చేస్తున్నారు.

నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న పరికరాలు

## నేడు గోదా కల్యాణం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: ధనుర్మాసంలో భాగంగా భోగి రోజున బీహెచ్‌పీవీ ప్రసన్నగిరిపై బుధవారం గోదా కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కె.పద్మావతి తెలిపారు. ప్రతి ఏడాది ధనుర్మాసం పూజలు పూర్తయిన చివరి రోజున కల్యాణం వేడుక చేస్తామని పేర్కొన్నారు. షీలానగర్ ఎన్జీవోస్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో గోదా కల్యాణం చేపడుతున్నట్లు ఆలయ ట్రస్టు ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం ఆలయాల్లో ఉత్సవమూర్తులను కాలనీల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరస్వామిని సుందరంగా అలంకరించారు. ఆలయాలకు విద్యుత్తు దీపాలంకరణ ఏర్పాటు చేశారు.

అలంకరణలో ప్రసన్న వేంకటేశ్వరుడు

## పేదలకు రగ్గుల పంపిణీ

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : పేదలకు సాయమందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య కోరారు. మంగళవారం 87వ వార్డు వడ్లపూడి నాయీబ్రాహ్మణవీధిలో ఫ్రెండ్స్ బీసీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు, సొసైటీ సభ్యులకు నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉరుకూటి చందు, నాయకులు కోమటి శ్రీనివాసరావు, బొద్ద గోవింద్, డి.అప్పారావు, జీవీ రమణ, సంపత శ్రీనిధులు వడ్లపూడి ఈశ్వరరావు, నర్సింహామూర్తి, పీవీ రమణ, కణితి గణేష్, అప్పలరాజు, రమ్యవాణి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రగ్గులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వార్డు నాయకులు

## సాయినాథునికి విశేష పూజలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా సనత్‌నగర్‌లోని శిర్డీ సాయి శాంతి ధామంలో మంగళవారం విశేష పూజలు, సామూహిక అర్చనలు జరిగాయి. భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. పురోహితులు బాబాను పట్టువస్త్రాలతో అలంకరించి పూజలు జరిపారు. భోగి పండగ సందర్భంగా బుధవారం కాకడ హారతి, ధుని పూజ, ప్రత్యేక అర్చనలు ఉంటాయని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

అలంకరణలో సాయినాథుడు

## వాలీబాల్ పోటీలు ప్రారంభం

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 86వ వార్డులో వాలీబాల్ పోటీలను వార్డు తెదేపా అధ్యక్షుడు నల్లూరి సూర్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. పెదయతపాలెంలో మహిళలకు ముగ్గుల పోటీలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి రోజున పోటీల విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు రమేష్, నూకలప్పారావు, లక్ష్మణ్, గోవింద్, నాయుడు, వెంకటేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న వార్డు తెదేపా అధ్యక్షులు నల్లూరి సూర్యనారాయణ, నాయకులు

## సింహగిరి ఘాట్ రోడ్డులో ప్రమాదం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం ఘాట్‌రోడ్డులో మంగళవారం సాయంత్రం ఒక కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. స్థానికులు, గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలిలా.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న దుర్గాప్రసాద్ పండగ నేపథ్యంలో గాజువాకలోని బంధువుల ఇంటికి వచ్చారు. మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి అప్పన్న స్వామి దర్శనానికి వెళ్లారు. దర్శనం పూర్తయి తిరిగి వస్తున్న సమయంలో ఎగువ ఘాట్‌రోడ్డులోని పెద్ద మలుపు వద్ద టైర్ పేలిపోయింది. ఈ ఘటనలో కారు కొండవైపు దూసుకుపోవడంతో బోల్తాపడింది. దీంతో వాహనం నడుపుతున్న దుర్గాప్రసాద్ తలకు గాయం కాగా ఇద్దరు మహిళలకు చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. కారులో ఇద్దరు చిన్నారులతో పాటు ముగ్గురు మహిళలున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే దేవస్థానం అంబులెన్సులో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు దేవస్థానం ట్రాన్స్‌పోర్టు విభాగం ఏఈ గోవర్ధన్ తెలిపారు.

## • అలా వదిలేస్తే ఎలా?

దర్పణం

సింధియా(నెహ్రూనగర్), న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం పిలకవానిపాలెం కూడలి పరిసరాల్లో సేవా రహదారిలో భారీ కేబుల్ బండిచక్రాన్ని వదిలేశారు. దాదాపు నెలన్నర రోజులకు పైబడి అక్కడే ఉంచారు. కనీసం భారీ చక్రం పరిసరాల్లో రేడియం స్టిక్కర్లతో కూడిన ఇనుప బారికేడ్లు కూడా ఏర్పాటు చేయలేదు. రాత్రిపూట చక్రం చెంతకు వచ్చినా కనబడదని, అలాగే పరిసరాల్లో తవ్విన గోతులను కూడా పూడ్చలేదని వాపోతున్నారు. తక్షణం భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పిలకవానిపాలెం కూడలి వద్ద సేవా రహదారిలో వదిలేసిన తీగల చక్రం

## పాత గంగవరం తీరం ముస్తాబు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఈనెల 16న కనుమ పండగ సందర్భంగా పాత గంగవరం సముద్రతీరం మాధవస్వామి, మహాలక్ష్మి, సత్యభామ పండగ మహోత్సవానికి ఉత్సవ నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. కొండ శిఖరంపై ఉన్న ఆలయాన్ని ఉత్సవాలకు తీర్చిదిద్దుతున్నారు. ఉక్కు బీసీగేటు నుంచి తీరానికి వెళ్లేంత వరకూ ఉన్న మార్గంలో ముళ్లపొదలు, గుబురుచెట్లను తొలగించి రాకపోకలకు అనువుగా చదును చేస్తున్నారు. డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, వార్డు అధ్యక్షుడు చోడిపల్లి ముసలయ్య ఆయా పనులను పర్యవేక్షించారు. ఉత్సవాలను జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

తుప్పలను తొలగిస్తున్న సిబ్బంది

## బాబోయ్ పందులు.. రోడ్ల మీద గుంపులు..

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే : గాజువాకలో పందుల బెడద రోజురోజుకు తీవ్రమవుతోంది. అంతా పండగ హడావుడిలో ఉండగా నడివీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ కలవరపరుస్తున్నాయి. కణితిరోడ్డు, అజీమాబాద్, ఇందిరాకాలనీలో వీటి బెడద తీవ్రంగా ఉంది. నడిచి వెళ్లేవారిపై దాడి చేయడంతోపాటు, ఇళ్ల గేట్లు తోసుకుని లోనికి వస్తున్నాయని వాపోతున్నారు. పందుల యజమానులు వీటిని వీధుల్లో విడిచిపెట్టి చోద్యం చూస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## ప్రయాణాలు జాగ్రత్త సుమండీ..!

గాజువాక, న్యూస్‌టుడే: ఇళ్లకు తాళాలు సరిగ్గా వేశారా..?, సీసీ కెమెరాలు ఉన్నాయా..? బంగారు ఆభరణాలు లాకర్లలో భద్రపర్చారా..? అంటూ గాజువాక క్రైం పోలీసులు గాజువాక కూడళ్లలో ప్రయాణికులకు మంగళవారం కరపత్రాలు అందజేసి అప్రమత్తం చేశారు. ఇళ్లు ఖాళీ చేసి ఊరెళ్లేవారి చిరునామాలు తీసుకుని మఫ్టీలో నిఘా ఉంచుతామని భరోసా ఇచ్చారు. పండగ సీజన్లో నేరాలకు అవకాశం ఉండడంతో క్రైం బృందాలు విస్తృత అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సౌత్ సబ్ డివిజన్ క్రైం సీఐ కె. శ్రీనివాసరావు, ఎస్ఐ హరికృష్ణ నేతృత్వంలో వాడవాడలా కరపత్రాలను పంచి పెట్టారు.

కరపత్రాలు అందజేస్తున్న క్రైం పోలీసు

## సంక్రాంతి.. సందడి..

గుల్లలపాలెం మార్కెట్ వద్ద రంగవల్లులు

ముగ్గుల పోటీల్లో విజేతకు బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

పాత గాజువాక బస్‌స్టాప్ వద్ద రద్దీ

కబడ్డీ ఆడుతున్న పార్టీ కార్యకర్తలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆధ్వర్యంలో మంగళవారం గోపాలపట్నంలో ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఇందులోభాగంగా నియోజకవర్గంలోని వార్డులవారీగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పోటీల్లో భాగంగా ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదర్శదంపతుల ఎంపికలు నిర్వహించారు. ఎమ్మెల్యే గణబాబుతోపాటు ఆయన సతీమణి మాధవిలత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. గెలిచిన వారికి నగదు బహుమతి అందజేశారు.

రైతుబజార్‌లో భోగిపిడకలు విక్రయిస్తున్న రైతు

న్యూస్‌టుడే, సింధియా : పశ్చిమ జనసేన పార్టీ పశ్చిమ ఇన్‌ఛార్జి దుర్గాప్రశాంతి ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. నగరవ్యాప్తంగా పలువురు జనసేన నాయకులు హాజరై వీక్షించారు.

సింధియా, న్యూస్‌టుడే: శ్రీహరిపురంలో జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఎమ్మెల్యే గణబాబు బహుమతులు అందజేశారు. జనసేన పార్టీ పశ్చిమ ఇన్‌ఛార్జి దుర్గాప్రశాంతి, డిప్యూటీ మేయర్ గోవిందరెడ్డి, బెహ్రా భాస్కరరావు, తెదేపా, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాలపట్నం, న్యూస్‌టుడే : సంక్రాంతి సందర్భంగా గోపాలపట్నం రైతుబజార్‌లో ఎస్టేట్ అధికారి ప్రసాద్, సహాయకుడి శ్రీనాథ్ ఆధ్వర్యంలో రైతులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.

★ గోపాలపట్నం రైతుబజార్‌లో సంప్రదాయపద్ధతిలో నిర్వహించే భోగిపిడకలను విక్రయించారు. మూడు పిడకలు రూ.10చొప్పున అమ్మకాలు చేపట్టారు.

**గాజువాక, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండక్కి సొంతూళ్లకు వెళ్లడానికి గాజువాకలో బస్‌స్టాప్‌ల వద్ద ప్రయాణికులు పోటెత్తారు. అనకాపల్లి బస్‌స్టాప్, నెంబర్లు 38, 400 బస్‌స్టాప్‌లు మంగళవారం సాయంత్రం వరకూ కిక్కిరిసిపోయాయి.

## నిఘా నేత్రాలకు చెట్లు అడ్డు

న్యూస్‌టుడే, సింధియా: పారిశ్రామిక ప్రాంతం జింక్ ఆంజనేయస్వామి గుడి మలుపులో సేవా రహదారి డివైడర్‌పై చెట్లు ఏపుగా పెరిగాయి. మలుపులోనే నాలుగు వీధి దీపాలు కూడా చెట్ల మాటునే చిక్కుకున్నాయి. మలుపులో ఏర్పాటు సీసీ కెమెరాలు సైతం ఈ చెట్ల కొమ్మల చాటునే ఉండిపోయాయి. పెరిగిన చెట్ల కొమ్మలను తక్షణం తొలగించి దీపాల కాంతులను రోడ్డుపై పడేలా చూడాలని వాహన చోదకులు కోరుతున్నారు.

జింక్ ఆంజనేయస్వామి గుడి మలుపులో ఏపుగా పెరిగిన చెట్లు

## క్రీడాస్ఫూర్తిని చాటారు...

సత్కారం అందుకున్న కళాకారులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: బీహెచ్‌పీవీ విశ్రాంత ఉద్యోగుల పిల్లలు, బీహెచ్‌పీవీ హార్ట్‌ఫుల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు భెల్ మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలు సోమవారంతో ముగిశాయి. మంగళవారం పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. అతిథులుగా సినీనటులు ప్రసన్నకుమార్, డ్యాన్స్ మాస్టర్స్ పండు, ఝాన్సీ, రమేశ్‌లు హాజరయ్యారు. వీరిని కూటమి నాయకులు కరణం ముత్యాలనాయుడు చేతుల మీదుగా సత్కరించారు.

## • రక్తదానం చేసి.. ప్రాణం కాపాడి..

రక్తదానం చేస్తున్న శ్రీనివాస్

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కు కర్మాగారంలోని బ్లాస్ట్ ఫర్నెస్ విభాగంలో డిప్యూటీ మేనేజర్‌గా పని చేస్తున్న కర్రి శ్రీనివాస్‌ది ఒ.నెగెటివ్ గ్రూప్. అయితే శ్రీకాకుళం జిల్లాకు చెందిన 55 ఏళ్ల కేశవరెడ్డి అనే వ్యక్తికి బ్రెయిన్‌స్ట్రోక్ బాధితునికి అత్యవసరంగా అదే గ్రూపు రక్తం అవసరం కాగా.. శ్రీనివాస్‌ను సంప్రదించారు. దీంతో ఆయన వెంటనే ఆసుపత్రికి చేరుకొని రక్తదానం చేసి రోగి ప్రాణాలు కాపాడారు.


**IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI**

**C.R.P.No. 800 OF 2025**

**Between:**
**Surisetti Sirisha,** D/o Surisetti Venkata Varaha Satyanarayana & another ......Petitioners

**And:**
**Malla Surya Apparao,** S/o. Late Bapunaidu & others .....Respondents

**NOTICE TO THE 2nd AND 3rd RESPONDENTS BY PUBLICATION IN NEWSPAPER**

To,

1. Surisetti Jagadeeswara Rao @ Naga Appala Jagadeeswara Rao, S/o. Late Satyanarayana, aged 52 years, residing at D.No.12-1-42, Upstairs, Azeemabad, Kanithi Road, Gajuwaka, Visakhapatnam.
2. Surisetti Kala, W/o. Jagadeeswara Rao, aged 47 years, Household duties, residing at D.No.12-1-42, Upstairs, Azeemabad, Kanithi Road, Gajuwaka, Visakhapatnam.

Whereas, Ms. Surisetti Sirisha and another have filed Civil Revision Petition No. 800 of 2025 before the Honourable Court of Andhra Pradesh, aggrieved by the orders dated 09-05-2024 passed in I.A. No. 448/2023 in A.S. No. 25/2023 on the file of the X Additional District & Sessions Judge, Anakapalli, wherein you are arrayed as 2nd and 3rd respondents.

The Honourable High Court vide order dt. 02-01-2026 in I.A. No. 3/2025 in C.R.P. No. 800 of 2025 permitted the petitioners to take out notice on you by substituted service through publication in Eenadu District Edition, Visakhapatnam District.

You are hereby requested to take notice that the above Civil Revision Petition is directed to be listed immediately after Pongal Vacation before the Honourable High Court of Andhra Pradesh for your appearances, failing which the Honourable Court will decide the Civil Revision Petition in your absence.

This notice is being published as per the orders of the Honourable High Court dated 02-01-2026 in I.A.No.3 of 2025 in C.R.P.No. 800 of 2025.

By order of the Hon'ble High Court

Sd/-

10-01-2026 Vijayawada

**Y. SUDHAKAR,** Advocate
Counsel for the Petitioners


## సమ్మెతో ప్రతిఘటిస్తాం

అఖిలపక్ష కార్మిక సంఘాలు

సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కు యాజమాన్యం ఉద్యోగులపై తన వైఖరి మార్చుకోకుంటే సమ్మెతో ప్రతిఘటిస్తామని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. సిటూ కార్యాలయంలో మంగళవారం జె.అయోధ్యరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్, పి.వి.రమణమూర్తి మాట్లాడుతూ.. ఉక్కు కార్మికులకు బకాయి పడిన మూడు నుంచి ఆరు లక్షల వేతనాన్ని తక్షణమే చెల్లించే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్‌చేశారు. ఉక్కు కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోకపోతే ఫిబ్రవరి రెండో వారంలో సమ్మెకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. సమావేశంలో కె.ఎస్.ఎన్.రావు, యు.రామస్వామి, గణపతిరెడ్డి, రమణారెడ్డి, ఎన్.సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## జీవనభృతి చెల్లించాలని వినతి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులకు జీవనభృతి చెల్లించేలా యాజమాన్యంపై ఒత్తిడి తేవాలని పోర్టు నిర్వాసిత కార్మిక సంఘం సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తరపున తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్‌కు వినతులు అందజేశారు. ఉదయం గాజువాక పార్టీ కార్యాలయంలో వీరు తమ గోడును వెళ్లబోసుకున్నారు. పోర్టు కోసం సర్వం త్యాగం చేసిన కుటుంబాలను ఆదుకోవాలని, తగిన ప్యాకేజీని ప్రకటించాలని విన్నవించుకున్నారు.

సమన్వయకర్త శ్రీనివాస్‌కు వినతి అందజేస్తున్న నిర్వాసిత కార్మికులు

## గుర్తుతెలియని వాహనాలతో భయం.. భయం..

మల్కాపురం, న్యూస్‌టుడే : కొన్ని వాహనాలు నెలల తరబడి రోడ్లమీద అలాగే ఉండిపోతున్నాయి. వీటిని తీసుకెళ్లేవారు కనిపించడం లేదు. వీటితో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరోవైపు ఆ వాహనాలు ఎందుకు అక్కడ ఉన్నాయో స్థానికులకు తెలియడం లేదు. ఏదైనా చోరీ చేసి తెచ్చి అక్కడ ఉంచారా? లేక ఇంకేదేమైనా కారణమా? అనేది అర్థం కావడం లేదని అంటున్నారు. ప్రతి వార్డులోనూ ఇలాంటి వాహనాలు కనిపిస్తున్నాయి. త్రినాథపురం, క్రాంతినగర్, యారాడకు వెళ్లేప్రాంతాల్లో ఉన్న గుర్తుతెలియని వాహనాలు అక్కడ నుంచి తరలించాలని స్థానికులు కోరుతున్నారు. ఆ వాహనాలు కూడా ఎండకు ఎండి.. వానకు తడిచి శిథిలమవుతున్నాయి. దీనిపై మల్కాపురం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు వివరణ కోరగా.. వీటిపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని.. వీటి తరలింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి వాహనాలు ఉన్నప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

క్రాంతినగర్‌లో రోడ్డు పక్కన...

యారాడకు వెళ్లే రోడ్డులో..

(c) eenadu

న్యూస్‌టుడే, వేపాడ

ఎడ్ల పరుగు పోటీలు.. ఉత్తరాంధ్రలో ఈ ప్రస్తావన వస్తే ఠక్కున గుర్తొచ్చేది వేపాడ. తిరునాళ్లు జరిగినా.. సంబరాలు జరిపినా.. సంప్రదాయ ఎడ్ల పరుగు పందేలు ఉండాల్సిందే. చుట్టుపక్కల జిల్లాల నుంచి ఈ పోటీలు చూసేందుకు తరలివస్తుంటారు. ముఖ్యంగా సంక్రాంతి సంబరాల్లో ఇవి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అటు రాజమహేంద్రవరం, విశాఖ, అనకాపల్లి, ఇటు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచి వచ్చిన ఎడ్లు పోటీల్లో పాల్గొంటాయి.

# వేపాడ గిత్త రంకెలేస్తోంది..

సంక్రాంతి ప్రత్యేకం

## ఉదయాన్నే జాగింగ్..

పోటీలో పాల్గొనే ఎడ్లకు యజమానులు వేకువ జామున పరుగులో తర్ఫీదు ఇస్తారు. చెరువుల్లో ఈత కొట్టిస్తారు. ఉలవలు, తవుడు, పాలు, గుడ్లు, క్యారట్, ఉల్లిపాయలను తినిపిస్తారు. పోటీ నుంచి వచ్చిన ఎడ్లకు జండు బామ్ రాసి వేడి నీటితో మర్దన చేయిస్తారు. ఒక జత ఎడ్లకు రోజువారీ రూ.500 నుంచి రూ.1000 వరకు వెచ్చిస్తారు.

పోటీల్లో పరుగు పెడుతున్న ఎడ్లు

## పోటీ ఎడ్లకు పెట్టింది పేరు

వేపాడ మండలం పరుగు పోటీల ఎడ్లకు పెట్టింది పేరు. రైతు శానాపతి నాయుడు 23 ఏళ్లుగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో తమ ఎడ్లను పోటీల్లో నిలిపి సుమారు 800 వరకు ప్రథమ బహుమతులను కైవసం చేసుకున్నారు. ఇతనితో పాటు వావిలపాడు గ్రామానికి చెందిన గండి వెంకటరావు, రోమాల దేముళ్లు, కృష్ణారాయుడుపేట నివాసి ఇస్రాపు రవితేజ, ఎం.సింగవరం గ్రామస్థుడు మైచర్ల సత్తిబాబు, వేపాడకు చెందిన వంటాకు సూర్యనారాయణ గత 15 ఏళ్లుగా పోటీ ఎడ్లను పోషిస్తూ అనేక పురస్కారాలను సొంతం చేసుకున్నారు.

## రూ.లక్షల్లో వ్యయం

పోటీ ఎడ్ల కోసం యజమానులు రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. రెండు ఎడ్లను రూ.14 లక్షలు వెచ్చించి కొన్నవారూ ఉన్నారు. పోటీలకు వెళ్లే సమయంలో వీటి రవాణాకు వాహనం, ఎడ్ల బండి కొనుగోలుకు మరో రూ.4, 5 లక్షలు అదనం.

# భోగిభాగ్యాల వేడుక

అదిగో ఆనంద కాంతులు
ఇళ్లనిండుగా భోగభాగ్యాలు
ఊరంతా ముత్యాల ముగ్గులు
పరుగులు తీసే పిల్లల దండు
కేరింతల యువ కెరటాలు
పడతులు చేసే పిండివంటల విందు
రచ్చబండపై పెద్దల మాటల పసందు
మన వాళ్లతో.. మన ఊరిలో..
ఏడాదికోసారి కలిసే వేదిక
అభిమానంతో మురిసే వేడుక
ఆందోళనలన్నీ పక్కన పెడదాం
ఆటలన్నీ ఆస్వాదిద్దాం
అనుబంధాలను పెంచుకుందాం
ఆహ్వానిద్దాం సంక్రాంతి లక్ష్మిని..

## పేరుల ముత్యాల మెడ పెండ్లికూతురు

పట్టుచీర, నగల అలంకరణలో గోదాదేవి

భీమసింగి వెంకన్న పుష్పగిరి వేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం ఉదయం గోదా దేవి, రంగనాయకుల కల్యాణం ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పుష్పగిరి ఆలయంలో గోదాదేవిని పట్టుచీర, నగలతో అందంగా అలంకరించారు. పెళ్లికూతురుగా అలంకరించిన గోదాదేవిని మంగళవారం పురవీధుల్లో ఊరేగించారు. – న్యూస్‌టుడే, జామి

## సీ-మ్యాన్ కొలువన్నాడు రూ.లక్షలు దోచాడు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగ మండలం చింతపల్లి బర్రిపేట గ్రామానికి చెందిన యువకుడిని సీ-మ్యాన్ పోస్టు ఇప్పిస్తానని నమ్మించి రూ.4.40 లక్షల కాజేసిన ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. దీనిపై మంగళవారం ఆయన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బర్రి సువార్తరాజుకు సీ-మ్యాన్ పోస్టు వేయిస్తానని శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం కిస్తాపురానికి చెందిన బడాన చక్రధర్(అలియాస్ చక్రి) నమ్మించాడు. నమ్మిన సువార్త రాజు ఆన్‌లైన్, ఇతర ఖాతాల ద్వారా రూ.4.40 లక్షలను చక్రధర్ ఖాతాలో జమ చేశాడు. తర్వాత దీనిపై ప్రశ్నించగా తప్పించుకుని తిరుగుతున్నాడు.

## ఖతర్నాక్‌లున్నారు.. నిరుద్యోగులూ కాస్త జాగ్రత్త!

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడే ఏజెన్సీల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. డిప్లొమా, ఇంజినీరింగ్, డిగ్రీ, ఇతర టెక్నికల్ కోర్సులు చేసేవారిని లక్ష్యంగా చేసుకుంటున్నారని చెప్పారు. మయన్మార్, కంబోడియా, ఇతర ఆసియా దేశాల్లో ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని రూ.లక్షలు దోచేస్తున్నారని, అక్కడికి తీసుకెళ్లి వేధింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎవరైనా సంప్రదించినా, సామాజిక మాధ్యమాల ద్వారా సందేశాలు పంపినా వెంటనే తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, ధ్రువపత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయొద్దన్నారు.

# రైలైతే 139.. బస్సైతే 149

మీరు ఫోన్ చేస్తే మాకూ పండగే

సంక్రాంతి వేళ ఎక్కడ చూసినా ఒకటే సందడి. భోగి మంటలు.. పిండి వంటలు.. ప్రయాణాలు.. ఉరుకులు.. పరుగులు.. ఈ క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే.. అందుకే అప్రమత్తంగా ఉండాల్సిందే. ముప్పు పొంచి ఉన్నా.. ఎలాంటి సమస్య ఎదురైనా సంప్రదించాలని సూచిస్తున్నాయి పలు ప్రభుత్వ శాఖలు. తామున్నామంటూ భరోసానిస్తున్నాయి.
– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

## బస్సు మిస్ కాకుండా..

ఆర్టీసీ ప్రయాణంలో ఇబ్బందులు ఎదురైనా, సర్వీసుల గురించి తెలుసుకోవాలన్నా 149ను సంప్రదించవచ్చు. సముదాయాల్లోని దుకాణదారులు అధిక ధరలకు విక్రయించినా, సిబ్బంది పనితీరు సరిగా లేకున్నా.. మరుగుదొడ్లు, తాగునీరు.. తదితర సమస్యలుంటే జిల్లా ప్రజారవాణాధికారిణి(99592 55604), విజయనగరం డిపో మేనేజర్(225333)తో నేరుగా మాట్లాడేయొచ్చు.

## ఇబ్బందులుంటే..

ప్రస్తుతం రైల్వే ప్రయాణాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సహాయం కోసం 139కు కాల్ చేయొచ్చు. దొంగతనాలు, వేధింపులు, అనారోగ్య సమస్యలు, సౌకర్యాలు, టికెట్ బుకింగ్.. ఇతర వివరాలను సులువుగా తెలుసుకోవచ్చు. తక్షణమే ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది స్పందిస్తారు.

## నిఘా.. పక్కా.. 100/112

ప్రమాదాలు జరిగినా, దొంగతనాలు చోటుచేసుకున్నా.. గొడవలు, మత్తు పదార్థాల రవాణా, గంజాయి బ్యాచ్ ఆగడాలు, జూదరులు.. ఇలా ఒక్కటేమిటి.. ఏ సమాచారమున్నా తమతో పంచుకోవాలని కోరుతోంది పోలీసు శాఖ. 100, 112ను సంప్రదించాలని సూచిస్తోంది. ప్రస్తుతం కాల్‌సెంటర్‌కు రోజుకు 30 వరకు ఫిర్యాదులు వస్తున్నాయని చెబుతోంది.

## మంట రేగితే.. 101

వంటలు, భోగి మంటల సమయంలో అగ్ని ప్రమాదాలు జరిగితే 101కు కాల్ చేయొచ్చు. గడ్డి కుప్పలు, తోటలకు నిప్పు అంటుకుంటే వెంటనే సంప్రదించాలి. మీ కోసం తొమ్మిది వాహనాలు సిద్ధంగా ఉన్నాయి. జిల్లా కేంద్రంలో సమస్య ఏర్పడితే 276101ను సంప్రదించాలి

## వాటితో జాగ్రత్త.. 1930

పండగ వేళ చాలామంది ఆన్‌లైన్ షాపింగ్ చేస్తారు. ఈ క్రమంలో ఆర్థిక మోసాలు జరుగుతుంటాయి. సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారంగా ఫొటోలు పెడితే.. కొందరు అశ్లీలంగా మార్చి బెదిరించే ప్రమాదముంది. ఇలా ఏం జరిగినా 1930 ఉందని గుర్తుపెట్టుకోవాలి. సైబర్ కేటుగాళ్లకు చిక్కినా కాల్ చేయొచ్చు.

## క్షతగాత్రులను ఆదుకోండి 108

రద్దీ నేపథ్యంతో ప్రమాదాలు పొంచి చూస్తున్నాయి. కళ్ల ముందే కొందరు ప్రాణాలు కోల్పోతారు. మరికొందరు క్షతగాత్రులుగా మారుతారు. ఈ సమయంలో 108ను సద్వినియోగం చేసుకుని, బాధితులకు అండగా నిలవొచ్చు. ప్రస్తుతం ఒక్క విజయనగరం జిల్లాలోనే 28 వాహనాలు, 167 మంది సిబ్బంది ఉన్నారు.

## తప్పిపోనివ్వొద్దు.. 1098

జాతర్లు, ఉత్సవాల్లో పిల్లలు తప్పిపోతారు. అందుకే జాగ్రత్తలు తీసుకోండని కోరుతుంది చైల్డ్ లైన్ విభాగం. ఏదైనా జరిగితే 1098 ఉందని చెబుతోంది.

★ మహిళల అక్రమ రవాణా, వేధింపులు, అశ్లీల నృత్యాలు.. ఇలా ఏదైనా కనిపిస్తే వెంటనే 181కు చెప్పాలి. వన్ స్టాప్ కేంద్రం మీకు అండగా ఉంటుంది. ఈ నెలలో ఒక్క విజయనగరం జిల్లాలోనే ఇప్పటికే 25 మంది సద్వినియోగం చేసుకున్నారు.

ఇంకా కొన్ని..
- జాతీయ రహదారులపై సహాయం కోసం: 1033
- విద్యుత్తుపరంగా ఇబ్బందులు: 1912
- క్రయవిక్రయాల్లో మోసాల(వినియోగదారుల కేంద్రం)పై: 1915
- సుమారు 30 శాఖలు వాట్సప్ గవర్నెన్స్ కింద 750 వరకు సేవలు అందిస్తున్నాయి. ఎప్పుడైనా 95523 00009కు హాయ్ అని మేసేజ్ పెడితే వీటి సేవలు పొందవచ్చు.

# సుప్రతం

## సమాజహిత సుగంధం

గోపిడ కడ్డీలు

– న్యూస్‌టుడే, గంట్యాడ

మన చుట్టూ ఉన్న పశుపక్ష్యాదులను కాపాడుకోవాలని, సకల ప్రాణికోటి సేవే మాధవ సేవ అని శ్రీమాన్ త్రిదండి రామానుజ చినజీయర్ స్వామి అన్న పిలుపును ఓ భక్తురాలు ఆచరించి చూపారు. కుమిలికి చెందిన పడాల పద్మలత గంట్యాడలో మూడు ఎకరాల భూమిని కొనుగోలు చేసి గోశాలను ఏర్పాటు చేశారు. దీనికి సుప్రత ఆశ్రమంగా నామకరణం చేశారు. దేశీయ నాటు ఆవులను సంరక్షించుకోవాలనే ఉద్దేశంతో పలువురు సుమారు 40 ఆవులను కొనుగోలు చేసి ఈ ఆశ్రమానికి అందజేశారు. ఆరేళ్ల నుంచి దీనిని నిర్వహిస్తున్నారు.

▶ గోమూత్రం, పేడతో తయారైన ఉత్పత్తులను బయట విక్రయించగా వచ్చిన ఆదాయంతో ఈ ఆశ్రమ నిర్వహణ చేపడుతున్నారు. గోమూత్రంతో జీవామృతం తయారు చేస్తున్నారు. పలువురు రైతులు సేంద్రియ ఎరువుగా వినియోగించేందుకు దీనిని కొనుగోలు చేస్తున్నారు.

▶ ఏటా రూ.50 వేలు విలువైన భోగి పిడకలను విక్రయిస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. సమాజానికి కలుషితం లేని ఔషధ గుణాలు కలిగిన ఉత్పత్తులు అందించాలనే సంకల్పంతో నామమాత్రపు ధరకు విక్రయిస్తున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

▶ పేడను ప్రత్యేకమైన పరికరంలో వేసి కడ్డీల ఆకారంలో ఉండేటట్లు తయారు చేస్తున్నారు. వీటిని పొయ్యిలోకి కట్టెలుగా, హోమం వంటి క్రతువులు, అంతిమ యాత్రలకు వినియోగిస్తున్నారు.

# సంకురాత్రి వచ్చేనంట.. సందళ్లు తెచ్చేనంట

నిత్యం కేసులు, అరెస్టులు, గస్తీలు, తనిఖీలతో ఖాళీ లేకుండా తిరిగే పోలీసులంతా కుటుంబాలతో ఓచోట కలిసి సందడి చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి, స్టెప్పులేశారు.. రంగుల ముగ్గులను తీర్చిదిద్దారు.. గొబ్బెమ్మలు పెట్టి మురిసిపోయారు.. గాలి పటాలు ఎగుర వేశారు.. పొట్టేళ్లు, కోళ్ల పందేలు నిర్వహించారు.. పోటీల్లో పాల్గొని విజేతలయ్యారు.. విజయనగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం కనిపించిన ఈ సుందర దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.. ఎస్పీ దామోదర్ సతీమణి రూపానాయుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సిబ్బందితో కలిసి నృత్యాలు చేసి అక్కడున్న వారిని ఉత్సాహపరిచారు. వివిధ రకాల పోటీల్లో సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్పీ దామోదర్ భోగి మంట వెలిగించారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డీఎస్పీలు ఆర్.గోవిందరావు, ఎన్.రాఘవులు, జి.భవ్యారెడ్డి, ఆర్.వీర్‌కుమార్, పి.నారాయణరావు, ఇ.కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

స్టెప్పులేస్తున్న ఎస్పీ దామోదర్ సతీమణి రూపానాయుడు, పోలీసు సిబ్బంది

☛ గతేడాది బొండపల్లి మండలం లోగిశ గ్రామానికి చెందిన దంపతులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లారీ ఢీకొన్న ప్రమాదంలో భర్త తీవ్రంగా గాయపడ్డాడు. సాయానికి ఎవరూ ముందుకు రాక ఘటన భార్య కళ్లెదుటే భర్త మృతిచెందాడు.

☛ విజయనగరంలో ఓ వ్యక్తి తల్లితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. తీవ్ర రక్తస్రావం అవుతున్న బిడ్డను ఆసుపత్రికి తీసుకెళ్లాలని, సాయం చేయాలంటూ తల్లి విలపించినా స్పందించేవారు లేక.. సకాలంలో వైద్యమందక అతను మృతిచెందాడు.

# స్పందించే హృదయం మీదే కావచ్చు..

ఇలాంటి ఘటనలు ఉమ్మడి జిల్లాలో తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఆసుపత్రికి తీసుకెళ్తే పోలీసు కేసుల్లో ఇరుక్కుంటామని పలువురు వెనుకంజ వేస్తున్నారు. గోల్డెన్ అవర్‌లో ప్రథమ చికిత్స అందక పలువురు మృత్యువాత పడుతున్నారు. పండగ వేళ రహదారులపై ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సాయానికి మనవంతుగా మానవత్వంతో ముందుకెళ్దాం. – న్యూస్‌టుడే, ఎస్.కోట, భోగాపురం

గోల్డెన్ అవర్‌లో సాయం చేస్తే ప్రోత్సాహకం

## కాపాడితే మీరే ఉత్తమ పౌరుడు

ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన వారిపై కేసులు లేకుండా చూస్తామని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. బాధితులకు సాయం చేసిన వ్యక్తికి ఇచ్చే రూ.5 వేలు నగదు ప్రోత్సాహకాన్ని గతేడాది నుంచి రూ.25 వేలకు పెంచింది. పైగా ఉత్తమ పౌరుడు(గుడ్ సమారిటిన్)గా గుర్తించి పురస్కారం, ప్రశంసాపత్రం ఇస్తామని ప్రకటించింది.

## ఒక్కరూ లేరా

జిల్లాలో ఏడాదికి సగటున 600 వరకు ప్రమాదాలు జరిగితే, ఇందులో దాదాపు 200 మంది మృతువాత పడుతున్నారు. ఈ కార్యక్రమం అమలైనప్పట్నుంచి జిల్లాలో ఒక్కరూ ప్రోత్సాహక బహుమతులు అందుకోలేదు. అధికారులు చెప్పిన మేరకు ఎవరూ సాయానికి ముందుకు రాలేదు.

## ఎలా పొందాలంటే..

ప్రాణాపాయంలో ఉన్న వారిని ఆసుపత్రికి తీసుకెళ్లాక సంబంధిత స్టేషన్‌కు సమాచారమిస్తే పోలీసులు ఓ లేఖ ఇస్తారు. దీనికి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, ఆసుపత్రి ధ్రువీకరణ పత్రాలను జత చేసి తహసీల్దారుకు దరఖాస్తు చేయాలి. రవాణా, రెవెన్యూ, పోలీసు, జాతీయ రహదారుల సంస్థ, ర.భ శాఖ, వైద్యశాఖలకు చెందిన అధికారుల కమిటీ గుర్తించి ప్రోత్సాహకానికి ఎంపిక చేస్తుంది. గోల్డెన్ అవర్‌పై ప్రజలకు ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో అవగాహన కల్పిస్తున్నామని డీఎస్పీ ఆర్.గోవిందరావు చెప్పారు.

# జనగణనకు సిద్ధం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పూర్తిస్థాయి ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ఇన్‌ఛార్జి ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ నిర్వహించిన దూరదృశ్య సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో జనాభా గణన అధికారిగా తాను వ్యవహరిస్తానని, అదనపు అధికారిగా జేసీని నియమించినట్లు తెలిపారు. డీఆర్వో ఇ.మురళీ, సీపీవో బాలాజీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కుయ్.. కుయ్.. ఆధునిక సదుపాయాలతో రయ్.. రయ్..

న్యూస్‌టుడే– గరివిడి, సంతకవిటి

ప్రజలకు అత్యవసర వైద్య సేవలు త్వరితగతిన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 108 వాహనాలు ఇప్పుడు అత్యాధునిక సదుపాయాలతో రహదారులపై పరుగులు తీస్తున్నాయి. అన్ని రకాల అత్యవసర సేవలు ఉండే అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్(ఏఎల్ఎస్) వాహనాల సేవలు జిల్లాలో ప్రారంభమయ్యాయి.

గత ప్రభుత్వ హయాంలో వాహనాలు మరమ్మతులకు గురైనా పట్టించుకోలేదు. కూటమి వచ్చాక సేవలను మెరుగుపర్చారు. పూర్తిగా పాడైన వాహనాల స్థానంలో ఆధునిక సదుపాయాలతో కొత్తవి అందించారు. జిల్లాకు నాలుగు వచ్చాయి. ఆపదలో ఉన్న వారికి మెరుగైన సేవలందించేందుకు ఉపయోగపడతాయని 108 ప్రాంతీయ మేనేజర్ బాలరాజు తెలిపారు.

## నాలుగుచోట్ల ఏఎల్ఎస్ వాహనాలు

విజయనగరం, కొత్తవలస, భోగాపురం, సంతకవిటి మండలాలకు అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు (ఏఎల్ఎస్) వాహనాలను అందించారు. మిగిలినవన్నీ బేసిక్ లైఫ్ సపోర్టు (బీఎల్ఎస్) వాహనాలే. అన్ని వాహనాల్లోనూ ప్రాణవాయువు, బీపీ మిషన్, సెక్షన్ ఆపరేటర్, మోనిటర్, స్ట్రెచర్, వీల్‌ఛైర్ తదితర సదుపాయాలు కల్పించారు.





## కొత్తవాటిలో ప్రత్యేకతలివే..

- ఆపద సమయాల్లో ఇద్దరు రోగులకు ఆక్సిజన్ అందించే సౌకర్యం.
- అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు మానిటర్, వెంటిలేటర్ సదుపాయం.
- ఆటోమేటిక్ డిఫిబ్రిలేటర్ (గుండెపోటుకు గురయ్యే వారిని రక్షించే పరికరం)
- బీపీ ఎక్కువగా ఉన్న రోగుల తల, కాళ్లు, ఎత్తు చేసేందుకు కొలాప్సిబుల్ స్ట్రెచర్, చక్రాల కుర్చీ, రెండు స్ట్రెచర్లు ఉన్నాయి.
- ఏఈడీ పరికరాలు, అత్యవసర ఇంజెక్షన్లు, మందులు, అందుబాటులో పెట్టారు.

లోపల అధునాతన పరికరం

# అయ్యో అంజయ్య..

పాదరక్షలు కుడుతూ కుటుంబాన్ని నెట్టుకొచ్చారు
నలుగురు పిల్లలను పెంచి.. పెళ్లిళ్లు చేశారు..
అందరితో కలిసి పండగ చేసుకోవాలని బయలుదేరితే
ఆ ప్రయాణం మధ్యలోనే ఆగిపోయింది..
బస్సు చక్రమే యమపాశమై
భార్య కళ్లెదుటే ప్రాణాలు నలిగిపోయాయి
నీళ్ల కోసం వెళ్లి కన్నీళ్లు మిగిల్చారు.

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని సంగంవీధికి చెందిన నందక అంజయ్య(63) చర్చిసెంటర్‌లో కాలువపై గొడుగు వేసుకుని పాదరక్షలు కుట్టే పని చేసేవారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. రాజాంలో ఉంటున్న తోడల్లుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మంగళవారం అతని పెద్దకర్మ. దీంతోపాటు అంజయ్య పెద్ద కుమారుడూ రాజాంలోనే ఉన్నాడు. దీంతో భార్య, చిన్నకుమారుడి బిడ్డలతో కలిసి ఉదయం పయనమయ్యారు. బస్టాండుకు వచ్చిన ఆయన నీటి సీసా కోసం ఎదురుగా ఉన్న దుకాణానికి వెళ్లారు. ఇంతలో బస్సు రావడంతో పరిగెత్తుకొచ్చి వాహనం ముందు నుంచి వెళ్లారు. ఇది గమనించని చోదకుడు ముందుకు పోనివ్వడంతో అంజయ్య బస్సు చక్రాల కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య కళ్లెదుటే ఘటన జరగడంతో రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జ్ఞానప్రసాద్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన చోదకుడిని అదుపులోకి తీసుకున్నామన్నారు.

ఘటనాస్థలిలో రోదిస్తున్న భార్య పుష్పమ్మ

బస్సు కింద అంజయ్య మృతదేహం

# ప్రయాణం పచ్చగా.. పదుగురూ మెచ్చగా

'పండగ సరదా విషాదం కావద్దు.. శిరస్త్రాణం శిరోధార్యమవ్వాలి..' అని రాజాం సీఐ కె.అశోక్‌కుమార్ చోదకులకు సూచించారు. సంక్రాంతి వేళ వివిధ పనుల నిమిత్తం పట్టణానికి పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శిరస్త్రాణం ధరించినవారికి మొక్క కానుకగా ఇచ్చి అభినందించారు. మొక్కను జాగ్రత్తగా పెంచితే చెట్టులా మారి మేలు చేస్తుందని.. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబం పచ్చగా ఉంటుందని అన్నారు. రాజాం పర్యావరణ పరిరక్షణ సమితి ఈ మొక్కలను సమకూర్చింది. – న్యూస్‌టుడే, రాజాం

# విద్యుత్తు టారిఫ్‌లపై.. ప్రజాభిప్రాయ సేకరణ

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ కమిషన్(ఏపీఈఆర్సీ) ఆధ్వర్యంలో 2026- 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటైల్ విద్యుత్తు సరఫరా టారిఫ్‌లపై ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ లక్ష్మణరావు తెలిపారు. ఈనెల 20న తిరుపతి, 22, 23వ తేదీల్లో విజయవాడ, 27న కర్నూలులో కార్యక్రమాలు జరుగుతాయని, ఆన్‌లైన్ ద్వారా పాల్గొనవచ్చన్నారు. సామాజిక మాధ్యమాల్లోనూ ప్రసారాలు సాగుతాయని, ఆసక్తిగల వినియోగదారులు తమ అభిప్రాయాలను తెలియజేయొచ్చన్నారు.

(c) eenadu

# పెద్ద పండగొచ్చింది.. సంబరాలు తెచ్చింది

విజయనగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన లెమన్ అండ్ స్పూన్ ఆటలో మహిళలు


విజయనగరం: టగ్‌ఆఫ్ వార్‌లో తగ్గేదేలే అంటున్న మహిళా పోలీసులు

పల్లెకు పెద్ద పండగొచ్చింది.. ఊరూవాడా అంబరాన్ని తాకేలా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి.. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఆడిపాడి, అలరిస్తున్నారు.. ముగ్గులేసేవారు ఒకరైతే.. గొబ్బెమ్మలు పెట్టేది మరొకరు.. గాలిపటాల సందడి.. ఎడ్ల పరుగు పోటీలు.. పొట్టేళ్లు, కోడి పుంజుల బరులు.. తాడాట.. పెంకులాట.. హరిదాసుల కీర్తనలు.. గంగిరెద్దుల అందాలు.. ఏ దిక్కు చూసినా.. ఏ వీధికెళ్లినా ఒకటే ఉత్సాహం.. మదిలో సంతోషం.. ఆ చిత్రాలు మీరూ చూడండి..

– న్యూస్‌టుడే, అయ్యన్నపేట, మక్కువ, గంట్యాడ గ్రామీణం

గంట్యాడ మండలం నరవలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులపై భోగి పళ్లు పోస్తున్న తల్లిదండ్రులు, కార్యకర్తలు

వేడుకలో ఎస్పీ దామోదర్

ఎ.వెంకంపేటలో ఎడ్ల పరుగు పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణి

# ఇదిగో కిట్టు.. మేధస్సు పెరిగేట్టు

కేంద్రాలకు చేరిన ఆట వస్తువులు, విద్యా సామగ్రి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తోంది. ఇప్పటికే విడతల వారీగా వసతులు సమకూర్చుతోంది. తాజాగా పిల్లలకు ఆట వస్తువులు అందిస్తోంది. విజయనగరంలోని జిల్లాలోని 2,499 కేంద్రాలకు ఇటీవల సంబంధిత కిట్లు చేరాయి. దీంతో అన్ని విధాలా ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు.

**పట్టించుకోని వైకాపా..**

వైకాపా హయాంలో కేంద్రాల నిర్వహణను గాలికొదిలేశారు. అభ్యసన, క్రీడా సామగ్రి పంపిణీ ప్రక్రియ ఆగిపోయింది. పౌష్టికాహారం అందజేతలోనూ లోపాలు కనిపించాయి. పాల ప్యాకెట్లు ఉబ్బిపోయేవి. ఇప్పుడా పరిస్థితికి అడ్డుకట్ట పడింది.

**సామగ్రి ఇలా..**

ఒక్కో కిట్టులో ప్లాస్టిక్ బిల్డింగ్ బ్లాక్స్, పజిల్ కార్డులు, రంగు పూజల ట్రెడ్డింగ్, క్రేయాన్స్, డఫ్లీ, స్లైడ్స్, చార్ట్స్, రంగు రిబ్బన్లు, ఇతరత్రా ఆట వస్తువులున్నాయి. వీటి వినియోగంతో పిల్లల్లో ఏకాగ్రత పెరుగుతుందని, రోజంతా ఉత్సాహంగా ఉండగలుగుతారని **ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి** తెలిపారు. బాలలు సంతోషంగా కేంద్రాలకు వస్తున్నారని చెప్పారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, గరివిడి

# ఖో అంటే పతకమే

జాతీయస్థాయికి మనోళ్లు

పోటీలో భాగంగా ప్రత్యర్థి వైపు డైవ్ చేస్తున్న నితీష్‌కుమార్

ఒకప్పుడు కబడ్డీ, ఖోఖో అనగానే మొదట గుర్తుకొచ్చేది విజయనగరమే. ఎంతోమంది ఇక్కడి నుంచే మట్టిలో మాణిక్యాలుగా ఎదిగారు. పేదరికాన్ని ఎదురొడ్డి ముందుకు సాగారు. నేటికీ ఎంతో మంది వారి బాటలో నడుస్తూ పతకాలు కొల్లగొడుతున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. గతేడాది జరిగిన వివిధ టోర్నమెంట్లలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి విజయనగరంలోని రాజీవ్ క్రీడా మైదానంలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. తర్ఫీదు అనంతరం రాష్ట్ర జట్టు తరపున జాతీయస్థాయికి ఎంపికయ్యారు.

– న్యూస్‌టుడే, బాబామెట్ట

**పేదరికాన్ని గెలిచి..**

గుర్ల మండలం చింతలపేటకు చెందిన **జమ్ము నితీష్‌కుమార్**ది పేద కుటుంబం. తండ్రి ఆటో చోదకుడు. ఒక పూట చోదకం ఆగిపోతే కుటుంబ పోషణ కష్టసాధ్యమే. అలాంటి పరిస్థితి నుంచి ఎదిగి, అందరి దృష్టిలో పడ్డాడు. డైవ్ విభాగంలో కీలకంగా వ్యవహరిస్తుంటాడు. ఆరో తరగతి నుంచే శిక్షకుడు శ్రీను వద్ద తర్ఫీదు పొందాడు. అతని కాలంలోనే వివిధ కేటగిరీల్లో 14 జాతీయస్థాయి మీట్‌లలో పతకాలు సాధించాడు. ఖేలో ఇండియా, అఖిలభారత యూనివర్సిటీ పోటీల్లో తనదైన శైలితో గుర్తింపు తెచ్చుకున్నాడు. వరుసగా మూడేళ్ల పాటు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. రైల్వేలో ఉద్యోగమే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు చెప్పాడు.

**ఉద్యోగ సాధనే లక్ష్యం..**

మొరకముడిదాం మండలం గర్బాంకు చెందిన **వలిరెడ్డి భానుప్రసాద్** తండ్రి పాఠశాలలో నైట్ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. తల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా. కష్టపడి కుమారుడ్ని పెంచారు. వచ్చిన ఆదాయంలో ఎక్కువ మొత్తాన్ని అతని శిక్షణకే కేటాయించారు. గర్బాం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యనారాయణ వద్ద శిక్షణ పొందాడు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఉత్తమ క్రీడాకారుడిగా ఎదిగాడు. నేషనల్ గేమ్స్‌లో సత్తా చాటి, గుర్తింపు పొందాడు. ఇప్పటివరకు జాతీయస్థాయిలో 10 పతకాలు సాధించాడు. ఈ క్రీడ ద్వారా ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలన్నదే తన ముందున్న లక్ష్యమన్నాడు.

**అదే అతడి గుర్తింపు..**

భోగాపురం మండలం ముంజేరు గ్రామానికి చెందిన **పి.నరసయ్య** 2009 నుంచి సాధన చేస్తున్నాడు. ఉత్తమ క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు. జాతీయ, రాష్ట్రస్థాయి మీట్‌లలో 30 వరకు పతకాలు సాధించాడు. అంతర్జాతీయస్థాయిలో నేపాల్‌లో జరిగిన మ్యాచ్‌లో బంగారు పతకం సాధించి, అందరి దృష్టిని ఆకర్షించాడు. గుజరాత్, గోవా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో నిర్వహించిన జాతీయ క్రీడల్లో రాష్ట్రజట్టుకు, అల్టిమేట్ ఖోఖో ప్రీమియర్ లీగ్‌లో చెన్నై, గుజరాత్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ప్రస్తుతం ఇతడిని ఖోఖో నరసయ్యగా పిలుస్తుంటారు. క్రీడా కోటాలో కొలువే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు చెప్పాడు.

# జాతీయస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో సత్తా

పతకాలతో సుస్మిత, రమాదేవి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: భోపాల్‌లోని సేజ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 10 నుంచి నిర్వహిస్తున్న సౌత్ వెస్ట్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాలోని సెంచూరియన్ విశ్వవిద్యాలయం విద్యార్థిని వి.సుస్మిత రజత పతకం సాధించింది. స్నాచ్ 85 కిలోలు, క్లీన్‌అండ్‌జర్క్‌లో 98 కిలోలు ఎత్తింది. మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో జనవరి 5 నుంచి 9 వరకు జరిగిన 69వ జాతీయ పాఠశాల క్రీడల్లో నెల్లిమర్లకు చెందిన వి.రమాదేవి రజతం దక్కించుకుంది. ఈమె 53 కిలోల విభాగంలో 60 కిలోల స్నాచ్, 83 కిలోల క్లీన్‌అండ్‌జర్క్‌తో కలిపి 143 కిలోల బరువులు ఎత్తింది. వీరిని వర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డీఎన్.రావు, ఛాన్సలర్ జీఎస్ఎన్.రాజు, వైస్ ఛాన్సలర్ ప్రశాంత్ కుమార్ మహంతి, రిజిస్ట్రార్ పల్లవి మంగళవారం అభినందించారు.

# పనితీరును మెరుగుపర్చుకోవాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ శాఖలు పనితీరును మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడం ద్వారా 'ఎ' గ్రేడ్ సాధించాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి దూరదృశ్య సమావేశంలో మాట్లాడారు. 31 శాఖలు 'సి' గ్రేడ్‌లో ఉండడంపై మండిపడ్డారు. పోలీసు, గృహనిర్మాణ, ఉద్యాన శాఖలు అప్రమత్తం కావాలని చెప్పారు. జిల్లా స్థూల ఉత్పత్తిలో ఆర్థిక సూచీలపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. సీపీవో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కోసలిలో నేలకొరిగిన చెరకు గడలు

# ఏనుగుల సంచారం.. మన్యంలో పంటల ధ్వంసం

భామిని, న్యూస్‌టుడే: భామిని మండలంలోని కోసలి, మనసర గ్రామాల్లో సంచరిస్తున్న గజరాజులు రైతులు పండించిన పంటలను ధ్వంసం చేస్తున్నాయి. సంక్రాంతికి మార్కెట్‌కు తరలించి అమ్ముకుందామనుకున్న తరుణంలో పంట నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం చెరకు తోటలు దెబ్బతిన్నాయని చెప్పారు. ఆదుకోవాలని కోరారు.

# ఫిబ్రవరి 15న జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న విజయనగరంలోని గురజాడ పాఠశాలలో జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో యు.మాణిక్యంనాయుడు తెలిపారు. మంగళవారం నగరంలోని తన కార్యాలయంలో సంబంధిత గోడపత్రులను ఆవిష్కరించారు. బాలల మేధస్సుకు పదును పెట్టేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు ఎ.ఆనంద్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు పాల్గొనవచ్చని, విజేతలుగా నిలిచేవారు వచ్చేనెల 27, 28వ తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాల కోసం 83281 30518, 94409 63424, 94927 25539ను సంప్రదించాలని కోరారు. జేవీవీ జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణాజీ, రాష్ట్ర కోశాధికారి రమేష్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, కోశాధికారి శిఖారంజిత్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రులు ఆవిష్కరిస్తున్న డీఈవో మాణిక్యంనాయుడు, జేవీవీ నాయకులు

IN THE HONORABLE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE CUM MAHILA COURT AT VIZIANAGARAM
E.P.NO. 116/2021 IN A.A.NO.871/2019
Between:
M/s. Shriram Transport Finance Company Ltd., Vizianagaram Rep., by its G.P.A Holder, Mr. Vaddadi Vijay ...DHr
And:
1.Kolla VenkataSairam
2. Kolla Sunitha
3. M.SrinivasaRaju ...JDrs
SALE OF IMMOVABLE PROPERTY
The General Public/Interested bidders are hereby informed that in the above EP, the below mentioned immovable properties belonging to the Judgment Debtors herein are ordered for sale in an open court auction, the said auction is to be held on Dt.30-01-2026 in the premises of THE HONORABLE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE CUM MAHILA COURT AT VIZIANAGARAM, the scheduled time is from 10.30 AM to 5.00 P.M.
PETITION SCHEDULE OF IMMOVABLE PROPERTIES
Vizianagaram District, Gajapathinagaram Mandal, Madhupada Revenue Village, in survey No's: 48/9, 10, 11, 12, 13, 14, 15, 16, 17 Under Registered Sale Deed Document No. 877/2014.
Item No1: Plot No-6, in an extent of 200 Sq.Yards. Or 1800 Sq.Feet.
North: 33 Feet Road, South: Plot No-8
East: Plot No-6, West: Plot No-4
Vizianagaram District, Gajapathinagaram Mandal, Madhupada Revenue Village, in survey No's: 48/9, 10, 11, 12, 13, 14, 15, 16, 17 Under Registered Sale Deed Document No. 877/2014.
Item No 2: Plot No-6, in an extent of 250 Sq.Yards. Or 2250 Sq.feet.
North: 33 Feet Road, South: Plot No-7
East: Plot No-5, West: Plot No-5
D.Hr Value: Not Furnished
Amin Value: Rs.12,50,000/-
Jdrs Value: Not Furnished
Market Value: Plot No 5: Rs.6,00,000/- Plot No 6: Rs.7,50,000/-
(BY ORDER OF THE COURT)
PETER MARTINMURIDI, ADVOCATE
Pedadhadivada, Denkada, Vizianagaram - 535006, Mobile No. 9441567486

# నిషేధిత ఆటలపై డేగ కన్ను

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో నిషేధిత ఆటలు ఆడిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ మాధవరెడ్డి హెచ్చరించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండగ రోజుల్లో జూదం, కోడి, గొర్రె పందేలు నిర్వహించినా, అందుకు సహకరించినా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. నిఘాకోసం ఆయా ప్రాంతాల్లో ఈ సారి డ్రోన్ల సహాయంతో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. పండగ సందర్భంగా ప్రయాణాలు ఎక్కువగా చేస్తుంటారని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రద్దీ ప్రాంతాల్లో జేబు దొంగలు చెలరేగే అవకాశం ఉందని, పోలీసులతో నిఘా పెట్టామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై 100, 112కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

పార్వతీపురం గ్రామీణం: రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతిచెందిన ఘటన పార్వతీపురంలో చోటుచేసుకుంది. పెదబొండపల్లికి చెందిన ఎం.శంకరరావు(60) తినుబండారాలు తయారు చేసి అమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. మంగళవారం సాయంత్రం తాళ్లబురిడి గ్రామంలో సరకు ఇచ్చి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా ... బైకు ఢీకొంది. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై ... తెలిపారు.

**చికెన్ ధరలు**

| రకం | (లైవ్)కిలో | డ్రెస్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| బ్రాయిలర్ | 160 | 290 | 300 |

GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, GUNTUR DISTRICT
E-PROCUREMENT SHORT TENDER NOTICE
Nit No. SE/AE2/APEWIDC/63,64,70/2025-26, Dated: 13.01.2026 (3rd Call)
Downloading commencement on 20.01.2026 and closing date may be viewed in e-procurement.gov.in
Tenders are invited for certain Civil Works in Vizianagaram District with an Estimate cost ranging from Rs. 50.00 Lakhs to Rs.85.50 Lakhs
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in.
Contact APEWIDC Circle Office, Guntur - Mobile No.9703336838
Note: Changes/ amendments if any will only be communicated through above e-procurement platform.
Sd/- Superintending Engineer, APEWIDC, Guntur.

# అపూర్వ కలయిక.. ఆనందాల వేడుక

రామభద్రపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1999- 2000లో చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం విద్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 100 మంది ఒకచోట కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువులు కేతిరెడ్డి కృష్ణమూర్తి, చప్ప సూర్యనారాయణ, మీసాల రమణమూర్తిలను ఘనంగా సత్కరించారు.

– న్యూస్‌టుడే, రామభద్రపురం

# గుర్తుకొస్తున్నాయి

పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994లో పదో తరగతి చదివిన విద్యార్థులంతా మంగళవారం మళ్లీ కలుసుకున్నారు. పండగకు సొంతూరుకు రావడంతో బాల్యమిత్రులంతా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమతో కలిసి చదివిన మిత్రుడు మృతిచెందడంతో వారి పిల్లల పేరిట రూ.1.20 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేశారు. మరో స్నేహితుడి వైద్య ఖర్చులకు రూ.10 వేలు అందజేశారు. మిత్రబృంద సభ్యులు ఎం.శ్రీధర్, రాజేష్, రామ్‌ప్రసాద్, కె.గున్నా, సౌజన్య, రాజ్యలక్ష్మి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

విజయ సంకేతం చూపిస్తున్న పాలకొండ పాఠశాల పూర్వ విద్యార్థులు

EENADU e Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

**ఆయ్యకోనేరు దక్షిణ** గట్టు, ఉత్తర గట్టు వద్ద మరియు ధర్మపురి 80Ft. రోడ్డుకు అతి దగ్గరలో ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 7995588192.

VUDA / అయ్యప్పనగర్ - పూల్‌బాగ్ / 2BHK ఫ్లాట్ / నార్త్ ఫేసింగ్ / 1000 sft / ✆ 8374852662

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

HOUSE FOR SALE

House for Sale Podavu 121 Vedalpu 141/2 Agraharam Street Veeraghattam Parvathipuram Manyam District ✆ 9440119851.

**99 లక్షలు** విల్లా/2 ఫ్లోర్స్ ఇల్లులు VZM అమ్మకానికి కలదు. RTC కాంప్లెక్స్‌కి 5.5km జమ్మునారాయణపురం (ఎయిర్‌పోర్ట్ దిరి) ఉడా. లోన్‌కలదు ✆ 8349269269

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**విజయనగరం ప్రియనగర్** కాలనీ D మార్ట్‌దగ్గర 167 (30x50) గజాలు G+2 ఉత్తరం ఫేస్ ఇల్లు అమ్మకం. SBI బ్యాంక్‌లోన్ సౌకర్యం ✆ 9441749727.

LAND FOR SALE

**VZM జిల్లా** మానాపురం సినిమా హాల్ సంతతోట దరి ఎ 1.20 సెంట్లు ల్యాండ్ అమ్మకానికి కలదు 85 లక్షలు మాత్రమే ✆ 9949243955.

PLOT FOR SALE

**గజం 2,700Rs** మాత్రమే రోడ్‌ని ఆనుకొని NH-16 రణస్థలంకి కేవలం 9km, 100 గజాలు 2,70,000 మాత్రమే ✆ 8978679512.

200 Sq.y. East Facing Plot in SVN Layout Near Saraswati Temple, Vizianagaram. Direct Parties only. ✆ 9121782266.

**విశాఖలో భోగాపురం** ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు బ్యాంక్‌లోన్‌తో అమ్మకం. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600,9246678028.

# మద్యం అమ్మకాలపై నిఘా

ముఖాముఖి

న్యూస్‌టుడే, అయ్యన్నపేట: పండగ నేపథ్యంలో మద్యం విక్రయాలు, అక్రమ రవాణాపై దృష్టిపెట్టామని **అబ్కారీశాఖ జిల్లా అధికారి డి.శ్రీనాథుడు** తెలిపారు. నాణ్యతతో కూడిన సరకును సరఫరా చేస్తున్నామని, కల్తీ బాటిళ్లు ఎక్కడ కనిపించినా ఫిర్యాదు చేయొచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా 169 దుకాణాలు, 16 బార్లలో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో పలు విషయాలను వెల్లడించారు.

**గొలుసుకు అడ్డుకట్ట..**

గొలుసు దుకాణదారులపై నిఘా పెట్టాం. గ్రామీణ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలోని కిరాణా దుకాణాలు, కొందరు ఇళ్లల్లో అక్రమంగా అమ్ముతున్నట్లు గుర్తించాం. ఈమేరకు గతేడాది 1186 కేసులు నమోదు చేసి, 1188 మందిని అదుపులోకి తీసుకున్నాం. నిందితుల నుంచి 2,156 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నాం. సుమారు 22 వేల సీసాలను సీజ్ చేశాం.

**పోలీసుల సహకారంతో..**

మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా చేసే వారిపై పోలీసులు, నార్కోటిక్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్, ఈగల్ బృందాల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నాం. విజయనగరం రైల్వేస్టేషన్, బొబ్బిలి రైల్వే స్టేషన్, రాజాంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, బొడ్డవర కూడలి తదితర 12 ప్రాంతాలను గుర్తించి, నిత్యం తనిఖీలు చేస్తున్నాం. పట్టుబడే నిందితులకు గరిష్ఠంగా 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడుతోంది.

**సమయానికి మూత..**

ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 వరకు దుకాణాలు, అర్ధరాత్రి 12 వరకు బార్‌లను తెరిచి ఉంచే అవకాశముంది. సమయానికి మూసేలా సూచనలు చేశాం. తెరిచేటప్పుడు, మూసేటప్పుడు ఎక్సైజ్ ఐ యాప్‌లో ఫొటోలు అప్‌లోడ్ చేస్తారు.

**హిస్టరీ షీట్లు తెరుస్తాం..**

గతంలో కొత్తవలస, నెల్లిమర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో నాటుసారా అమ్మేవారు. ఇప్పటి వరకు 26 గ్రామాలను గుర్తించి అమ్మకపుదారులను బైండోవర్ చేసి, వారిపై హిస్టరీ షీట్లు తెరిచాం. వారి కదలికలపై దృష్టి సారిస్తున్నాం. నిందితుల్లో 18 ఏళ్ల కన్నా తక్కువ వయసున్న 11 మందిని గుర్తించి నైపుణ్యాభివృద్ధి సంస్థ పరిధిలోని సీడాప్‌లో చేర్పించాం. నవోదయం 2.0పై పల్లెల్లో అవగాహన కల్పిస్తున్నాం. నాటుసారా వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తున్నాం. దీంతో చాలావరకు అడ్డుకట్ట పడింది.

**అందుబాటులో యాప్..** నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు ప్రభుత్వం సురక్ష యాప్‌ను తీసుకొచ్చింది. సీసా మీదున్న బార్‌కోడ్‌ను స్కాన్ చేస్తే అది ఎప్పుడు, ఎక్కడ తయారైందో తెలుస్తుంది. ఏ డిపో నుంచి వచ్చింది.. ఏ దుకాణంలో అమ్ముడైందోనన్న వివరాలు ఉంటాయి. ఏమాత్రం అనుమానం వచ్చినా మా దృష్టికి తీసుకు రావొచ్చు.

**లైసెన్సు రద్దు..**

ఎంఆర్‌పీ కన్నా అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు. మొదటి సారి దొరికితే రూ.5 లక్షల జరిమానా విధిస్తాం. రెండో సారి పట్టుబడితే జరిమానాతో పాటు లైసెన్సు రద్దు చేస్తాం. ఈమేరకు ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి.

**మూడు సీసాల వరకే..**

ఒక్కొక్కరూ మూడు సీసాలు మాత్రమే కొనుగోలు చేయాలి. అంతకుమించి తీసుకెళ్తే కేసులు పెడతాం. అన్నిచోట్లా క్యూఆర్ కోడ్‌లు ఉన్నాయి. లోపాలుంటే ఫిర్యాదు చేయొచ్చు. లేకుంటే 14405ను సంప్రదించవచ్చు.

# మూడు పూరిళ్లు దగ్ధం

పెదమజ్జిపాలెం(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: మంటలు చెలరేగి మూడు పూరిళ్లు దగ్ధమైన ఘటన గంట్యాడ మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. బోనంగి గ్రామం మధ్యలో నిమ్మకాయల గంగులు, నిమ్మకాయల ప్రసాద్, పల్ల సన్యాసిరావుకు చెందిన మూడు పూరిళ్లు ఉన్నాయి. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఇళ్లపై మంటలు వ్యాపించాయి. స్థానికులు గమనించి అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఎస్.కోట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అప్పటికే మొత్తం దగ్ధమయ్యాయి. కట్టుబట్టలతో మిగిలామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీఆర్వో అజయ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సుమారు రూ.2 లక్షల నష్టం ఉంటుందని అంచనా వేశామన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

# అయినవారు ఆదరించక.. గాయం మానక

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: వయసు ఏడుపదులు దాటింది.. ఓ వైపు వేధిస్తున్న గాయాలు.. మరోవైపు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతని బాగోగులు చూసే బంధువులు లేరు.. పంటిబిగువున బాధను అనుభవిస్తూ.. కష్టాన్ని ఎవరికి చెప్పుకోవాలో తెలియక.. చికిత్సకు నిరాకరించి.. ఆసుపత్రి నుంచి వెళ్లిపోయిన వృద్ధుడిని బతిమాలాడి సిబ్బంది తీసుకొచ్చిన ఘటన చూస్తే ఎవరికైనా కళ్లు చమర్చక మానదు. ఈ హృదయవిదారకర ఘటన ఎస్.కోటలోని పుణ్యగిరి రోడ్డులో కనిపించింది.

ఆసుపత్రి వర్గాల వివరాల ప్రకారం.. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని కటిక గ్రామానికి చెందిన 70 ఏళ్ల కోసూరి రామన్న గ్రామంలో ఈనెల 8న చలి మంట కాగుతూ అదుపుతప్పి అందులో పడిపోయారు. తీవ్ర గాయాలు కావడంతో అదే రోజు రాత్రి అతని మనవడు ఎస్.కోట ప్రాంతీయాసుపత్రిలో చేర్చారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. వార్డులో ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మరుసటి రోజు నుంచి మనవడి ఆచూకీ లేదు. దీంతో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆసుపత్రి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లేందుకు యత్నించాడు. సెక్యూరిటీ సిబ్బంది చూసి రమ్మని చెప్పినా వినలేదు. ఇక్కడ ఉండనని, ఇంటికి వెళ్లిపోతానంటూ వాదించాడు. సిబ్బంది మోసుకెళ్లడానికి ప్రయత్నించినా తీవ్రంగా ప్రతిఘటించాడు. చివరకు స్ట్రెచర్ తీసుకొచ్చి దానిపై పడుకోబెట్టి చేతులు, కాళ్లు గట్టిగా పట్టుకొని ఆసుపత్రికి చేర్చారు. కుటుంబ సభ్యులకు ఫోను చేస్తున్నా స్పందించడం లేదని వైద్య సిబ్బంది చెబుతున్నారు.

వృద్ధుడిని తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సిబ్బంది

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? గొలుగువలసలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. కాలువల్లో చెత్త పేరుకుపోయింది. - **స్థానికులు** ★ పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తాం. - **ఎ.మోహనరావు, ఇన్‌ఛార్జి కార్యదర్శి** - న్యూస్‌టుడే, తెర్లాం

? గింజేరులో కాలువల్లో మురుగు పూడుకుపోయింది. - **స్థానికులు** ★ పూడికలు తొలగింపజేస్తాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? ఉత్తరావల్లి పంచాయతీ జీవీపేటలో బోరుబావి మరమ్మతులకు గురైంది. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. - **స్థానికులు** ★ చర్యలు తీసుకుంటాం. - **శ్రీరాములనాయుడు, ఈవోపీఆర్డీ** – న్యూస్‌టుడే, మెరకముడిదాం

? రాజాం పట్టణం పరిధిలోని డోలపేట చెక్‌పోస్టు వద్ద కాలువలో చెత్త పేరుకుపోయింది. - **స్థానికులు** ★ చెత్తను తొలగింపజేస్తాం. ప్రజలు ఇబ్బంది పడకుండా చూస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? రామభద్రపురంలో నాగిరెడ్డి వీధి నుంచి చింతల వీధికి సీసీరోడ్లు, కాలువలు లేవు. - **స్థానికులు** ★ ప్రతిపాదనలు పంపిస్తాం. - **రమేష్, ఏఈ** – న్యూస్‌టుడే, రామభద్రపురం

## తాగునీటి సమస్య తీరింది

రామభద్రపురం: గొల్లలపేటలో కుళాయిలు ఉన్నా.. నీరు రాకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడేవారు. దీనిపై 'ఈనాడు'లో ఈనెల 13న 'కుళాయిలు అలంకారప్రాయం' శీర్షికన వార్త ప్రచురితమైంది. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్‌కుమార్ స్పందించారు. గ్రామానికి వెళ్లి పరిశీలించారు. సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: పెంటశ్రీరాంపురం అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయాయి. చిన్నారులు ఇబ్బందులు పడేవారు. దీనిపై 'ఈనాడు'లో వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించి, పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

# బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

## రూ.2 లక్షలతో క్రీడా ప్రాంగణం ఏర్పాటు

రేగిడి, న్యూస్‌టుడే: రేగిడి మండలం ఉనుకూరులో యువత, విద్యార్థులు కలిసి సుమారు రూ.2 లక్షలతో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని మంగళవారం ప్రారంభించారు. చుట్టూ ఇనుపకంచె ఏర్పాటు చేశారు. వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులు, లాంగ్‌జంప్, హైజంప్, వాకింగ్ ట్రాక్ వంటివి సిద్ధం చేసుకున్నారు. గ్రామ పెద్దలు గేదెల వెంకటేష్, గేదెల బాలమురళీధర్, పాలవలస ధనుంజయరావు తదితరులు హాజరయ్యారు.

## కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో మంగళవారం కూరగాయల ధరలు (కి.లో రూ.లలో) ✦ టమాటా: 42 ✦ వంకాయలు: 48 ✦ దొండ: 42 ✦ బీర: 62 ✦ బెండ: 50 ✦ కాకర: 45 ✦ చిక్కుడు: 30 ✦ ఆనపకాయ (ఒకటి): 25 ✦ అరటి (జత): 20 ✦ మునగ: 85 ✦ ఉల్లి: 36 ✦ బంగాళదుంపలు: 26 ✦ అల్లం: 82 ✦ వెల్లుల్లి: 120 ✦ పచ్చిమిర్చి: 68 ✦ క్యాబేజీ: 30 ✦ క్యారెట్: 40 – న్యూస్‌టుడే, రాజాం

## తెరపై ఈనాడు

● ఎస్‌వీసీ సీతారామా: **రాజాసాబ్** ● ఎస్‌వీసీ సీతారామా మినీ: **మన శంకరవరప్రసాద్‌గారు, నారీ నారీ నడుమ మురారి** ● ఎస్‌వీసీ అప్సర: **మన శంకరవరప్రసాద్‌గారు** – రాజాం ● లక్ష్మీ థియేటర్: **భర్త మహాశయులకు విజ్ఞప్తి** ● వాసవి: **రాజాసాబ్** ● టీబీఆర్ స్క్రీన్-1: **మన శంకర వరప్రసాద్ గారు** – బొబ్బిలి

## ఈ గ్రామాలు భోగి పండగకు దూరం

న్యూస్‌టుడే – సంతకవిటి, తెర్లాం, బొబ్బిలి గ్రామీణం, రేగిడి

**సం**క్రాంతి పండగ మూడు రోజుల్లో భోగి ప్రత్యేకమైనది. నెల రోజుల ముందు నుంచే చిన్నారులు, పెద్దలు పోటీ పడి గ్రామాల్లో భోగి పిడకలు తయారు చేస్తారు. కర్రలు సిద్ధం చేస్తుంటారు. తెల్లవారుజామున అంతా ఒకచోటకు చేరి, గ్రామాల మధ్యలో మంటలు వేసి పండగకు స్వాగతం పలుకుతారు. యువకుల కేరింతలతో పల్లెలు సందడిగా ఉంటాయి. కానీ కొన్ని గ్రామాలు ఏళ్లుగా భోగి పండగకు దూరంగా ఉంటున్నాయి. పూర్వీకుల ఆచారాలను కొనసాగిస్తున్నారు.

వంగర మండలం ఎం.సీతారాంపురం, రేగిడి మండలం ఆడవరం, గోపంపేట, పోరాం, మీసాలడోలపేట, రాజాం మండలం అంతకాపల్లిలో భోగి మంటలు వేయరు. గతంలో ఏదో కీడు జరిగిందని పెద్దలు చెప్పేవారని అంటున్నారు.



భోగి పండగ నిర్వహించని తెర్లాం మండలం తమ్మయ్యవలస గ్రామం

### పూర్వీకులు నిర్ణయం పాటిస్తున్నారు..

తెర్లాం మండలం తమ్మయ్యవలస, కుమ్మరిపేట, పాములవలస, ఎన్.బూర్జివలస, వి.చిన్నయ్యపేట తదితర గ్రామాల్లో పూర్వీకుల నిర్ణయం మేరకు ఇప్పటికీ గ్రామాల్లో భోగి మంట వేయమని పెద్దలు చెబుతున్నారు. మరుసటి రోజు నుంచి యథాతథంగా పండగ నిర్వహిస్తామంటున్నారు. భోగి రోజు తమ గ్రామంలో ఏదో అపశకునం జరిగిందని, తాతల కాలం నాటి నుంచి పండగను నిర్వహించడంలేదంటున్నారు. ● బొబ్బిలి మండలం పిరిడి పంచాయతీ పరిధిలోని కొల్లివలసలో వందేళ్లుగా భోగీ వేయరు. గతంలో అనారోగ్యంతో ఓ వ్యక్తి మృతి చెందడంతో అప్పటినుంచి వేయకూడదని తీర్మానం చేశారని చెబుతున్నారు.

● సంతకవిటి మండలం కాకరాపల్లి, గోళ్లవలస, వాసుదేవపట్నం, శ్రీహరినాయుడుపేట, రంగరాయపురం గ్రామాల్లో ఏళ్ల కిందట భోగి మంటలు వేసే సమయంలో మనుషులు, జంతువులకు మంటలు అంటుకుని మృతి చెందటంతో పండగకు దూరమైనట్లు పెద్దలు చెబుతున్నారు.

### కనుమ రోజు జాతర..

**రే**గిడి మండలం పనసలవలసలో కనుమ రోజు రాజవేణుగోపాలస్వామి జాతర నిర్వహిస్తారు. వేకువజాము నుంచే దర్శనాలకు వెళ్తారు. అనంతరం స్వామివారి తిరువీధి నిర్వహిస్తారు. సమీపంలోని మునకలవలస, కొర్లవలస, బాలకవివలస, పారంపేట, కాగితాపల్లి, రాజాం మండలం గడిముడిదాం తదితర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకుంటారు. ఆలయ అర్చకులు గజేంద్రమోక్షం ఘట్టాన్ని పారాయణం చేస్తారు. ● బొబ్బిలి మండలం చింతాడ సమీపంలో తోటపల్లి ప్రధాన కుడి కాలువ గట్టుపై యాత్ర నిర్వహిస్తారు. చిన్నా పెద్ద కలిసి సందడి చేస్తారు. చీకటి పడేవరకు ఉంటారు.

## క్రమశిక్షణతో ఏదైనా సాధ్యం

సంతకవిటి, న్యూస్‌టుడే: యువత క్రమశిక్షణతో సాధన చేస్తే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని లోలుగు సుశీల మెమోరియల్ ఫౌండేషన్ ఛైర్మన్ లోలుగు మదన్‌మోహన్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో సంతకవిటి జూనియర్ కళాశాల ఆవరణలో 120 మంది యువతకు ఉచితంగా ఆర్మీ ఎంపికలకు శిక్షణ ఇస్తున్నారు. మంగళవారం వారికి రూ.2.50 లక్షలు విలువచేసే స్పోర్ట్స్ వస్త్రాలను ఉచితంగా అందించారు. సంస్థ కన్వీనర్ వి.రామ్మూర్తినాయుడు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి.రామకృష్ణ, జి.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సమస్యలు తలెత్తితే చర్యలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: పండగ రోజుల్లో తాగునీరు, పారిశుద్ధ్యం నిర్వహణలో సమస్యలు తలెత్తితే చర్యలు తప్పవని పురపాలిక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, కమిషనర్ రామలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం ఛైర్మన్ ఛాంబర్‌లో పలు విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్య లేకుండా కుళాయిల నుంచి నిరంతరాయంగా సరఫరా చేయాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలు ఎక్కడా తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన కూడళ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అధికారులకు హెచ్చరించారు.

## ముగిసిన నాటకోత్సవాలు

రాజాం, న్యూస్‌టుడే: పోలిపల్లి పైడితల్లి కళాకారుల సేవా సంఘం ఆధ్వర్యంలో రాజాం పట్టణంలోని గ్రంధి చినసన్యాసిరాజు, సీతామహాలక్ష్మి కళాక్షేత్రంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన నాటకోత్సవాలు మంగళవారం ముగిశాయి. మాయాబజారు నాటకం ఆహూతులను కట్టిపడేసింది. సంఘం అధ్యక్షుడు యడ్ల గోపాలరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు మంతపూడి ప్రసాదరావు, కోశాధికారి గులివిందల ఆదినారాయణ, కళాసాగర్ నాటక సంక్షేమ సంఘం అధ్యక్షుడు మెట్ట దామోదరరావు పాల్గొన్నారు.

## హోరాహోరీగా క్రీడా పోటీలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: పాతబొబ్బిలిలో యువ సంకల్పం అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో నటరాజ్ యూత్ విజేతగా.. యునైటెడ్ 11 ద్వితీయస్థానంలో నిలిచారు. వాలీబాల్ పోటీల్లో కాలనీ కింగ్ బృందం విజేతగా.. నటరాజ్ బృందం ద్వితీయ స్థానంలో నిలిచాయి. యువ సంకల్ప అసోసియేషన్ ప్రతినిధి గొర్లె శంకరరావు తదితరులు బహుమతులు అందజేశారు.

వాలీబాల్ టోర్నీలో విజేతలు

## ఉద్యానంలా చెత్త సంపద కేంద్రం

రాజాం మండలం కొరారిపురం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఉద్యానంలా ఆకట్టుకుంటోంది. ఇక్కడ వ్యర్థాల నుంచి సంపద తయారీతో పాటు పూల మొక్కలు, కూరగాయల సాగు చేస్తుండడంతో ఇలా ఆహ్లాదకరంగా కనిపిస్తోంది. ఇక్కడి సిబ్బంది మొక్కలు పెంచే బాధ్యత తీసుకున్నారు. – న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

## ఇదే ఆర్‌ఎస్‌కే, సచివాలయం

ఇది రాజాం పట్టణంలోని కొత్తవలస వార్డు సచివాలయం. దీని నామఫలకంపై రైతు భరోసా కేంద్రం అని ఉంది. సచివాలయ, ఆర్‌ఎస్‌కే సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. దీని పేరును మార్చ లేదు. ఎవరైనా కొత్తగా వచ్చిన వారు సచివాలయం ఎక్కడ ఉందన్నది తెలియక ఇబ్బందులు పడుతున్నారు. నేమ్‌బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సమస్యను కమిషనర్ రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా.. చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

## ప్రయాణం.. నరకప్రాయం

సంతకవిటి మండలం పనసపేట-గార్లపాడుపేట గ్రామాల మధ్య రహదారి అధ్వానంగా ఉంది. వర్షాకాలంలో మరింత దారుణంగా తయారవుతుంది. ఈ దారిలో ప్రయాణం నరకప్రాయంగా ఉంటుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ర.భ.శాఖ ఏఈ సతీష్‌కుమార్ వద్ద ప్రస్తావించగా.. రూ.4.50 కోట్లతో సాయన్నగెడ్డపై వంతెన, రహదారి నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామన్నారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

## శిథిలావస్థలో తహసీల్దారు కార్యాలయం

మెరకముడిదాం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం శిథిలావస్థకు చేరింది. దీంతో ఏడేళ్లుగా వెలుగు కార్యాలయంలోనే అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారు. సొంత భవనం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని అధికారులు, ప్రజలు కోరుతున్నారు. విషయం తహసీల్దారు సులోచనారాణి వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. – న్యూస్‌టుడే, మెరకముడిదాం

## పెంట కుప్పలతో ఇబ్బందులు

బొబ్బిలి మండలం రంగరాయపురం పంచాయతీ మంగలి వీధిలో ఇళ్ల ముందు పెంటకుప్పలు వేయడంతో నీరు నిల్వ ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన వస్తోందని, దోమల బెడద ఎక్కువైందని వాపోతున్నారు. విషయం ఎంపీడీవో రవికుమార్ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి తొలగింపజేస్తామన్నారు. –న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

## సమస్యలకు కేంద్రం

గంట్యాడ మండలం పెదమజ్జిపాలెం పీహెచ్‌సీలో సమస్యలు తిష్ఠ వేశాయి. రోగులు కూర్చునేందుకు కనీస సౌకర్యాలు లేవు. మరుగుదొడ్లు వినియోగంలో లేవు. వ్యర్థాలు వేసేందుకు చెత్త డబ్బాలు లేకపోవడంతో ఆరుబయట వేస్తున్నారు. దుర్వాసన వస్తోందని, సమస్యలను పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు. విషయాన్ని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పల్లవి వద్ద ప్రస్తావించగా.. చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెడమజ్జిపాలెం (గంట్యాడ గ్రామీణం)

## రక్తదానం.. ప్రాణదానం

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం పక్కి గ్రామంలో సంక్రాంతి, యువజన దినోత్సవం పురస్కరించుకుని యువత మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 62 మంది యువకులు రక్తదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు, వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అయిదెకరాల గడ్డివాము దగ్ధం

వంగర: సంగాం గ్రామానికి చెందిన కె.త్రినాధనాయుడికి చెందిన అయిదెకరాల గడ్డివాము మంగళవారం దగ్ధమయ్యింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు.

## పనితీరు మెరుగుపడాలి

బొబ్బిలి: బొబ్బిలి పట్టణంలోని ముద్దానివీధి 1, 2, నాయుడువీధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి మంగళవారం సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేసి, హాజరును పరిశీలించారు. పనితీరు మరింత మెరుగుపడాలన్నారు. పీవో విజయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారికి అభినందన

బొబ్బిలి: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కూచిపూడి కళావైభవంలో పాల్గొని, ప్రతిభ చూపిన బొబ్బిలి పట్టణంలోని టీఆర్‌కాలనీకి చెందిన నమస్వినిని మంగళవారం ఎమ్మెల్యే బేబినాయన అభినందించారు. నాట్యంలో మరింతగా రాణించాలన్నారు.

## విద్యార్థి తండ్రికి సాయం

చీపురుపల్లి గ్రామీణం: పేరిపి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గులివిందల నవీన్ తండ్రి రెండు నెలల క్రితం అనారోగ్యం పాలయ్యాడు. అప్పటి నుంచి విద్యార్థి పాఠశాలకు రావడంలేదు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు సుధారాణి, ఎం.ఎస్.ప్రసాద్, మీసాల శ్రీనివాసరావు, సతీష్ తమ వంతు సాయం అందజేశారు. రూ.20 వేలు సేకరించి, నవీన్ తండ్రి రమణకు మంగళవారం ఇచ్చారు.

## పండగ సందడి

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం మార్కెట్‌కు పండగ సందడి వచ్చింది. మంగళవారం గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాల ప్రజలతో సందడి నెలకొంది. గజపతినగరం ప్రధాన వీధి, మెంటాడ రోడ్డు, వస్త్రదుకాణాలు కొనుగోలుదారులతో నిండిపోయాయి.

## పేదలకు దుస్తుల అందజేత

రామభద్రపురం, న్యూస్‌టుడే: ఇట్లామామిడిపల్లి పంచాయతీలో తెదేపా మండలాధ్యక్షుడు కరణం భాస్కరరావు రూ.లక్ష విలువైన దుస్తులు, చీరలను 250 మంది నిరుపేదలకు మంగళవారం పంపిణీ చేశారు. సంక్రాంతి పండగను అందరూ ఆనందంగా నిర్వహించుకోవాలన్నారు.

## 20న మండల సర్వసభ్య సమావేశం

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 20న ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అధ్యక్షతన మండల పరిషత్తు కార్యాలయంలో జరగనున్నట్లు ఎంపీడీవో కిషోర్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల అధికారులు, సభ్యులు హాజరుకావాలన్నారు.

## కల్వర్టు ఇలా.. ప్రయాణం ఎలా

సంతకవిటి- చిత్తారపురం ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిలో పీజేపేట వద్ద కల్వర్టు ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ మార్గం గుండా రాకపోకలకు భయపడుతున్నారు. మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. సమస్యను ర.భ.శాఖ ఏఈ సతీష్‌కుమార్ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

## పారిశుద్ధ్య కార్మికులకు సరకుల పంపిణీ

బొబ్బిలి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా బొబ్బిలి పురపాలికలోని 150 మంది పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, నిత్యావసరాలను పురపాలిక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, కమిషనర్ రామలక్ష్మి మంగళవారం అందజేశారు. డీఈ కిరణ్ కుమార్, ఏఈ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీ తదితరులు పాల్గొన్నారు. ✦ పట్టణంలోని గొల్లపల్లిలో రౌతు సునీల్ కుమార్, యడ్ల మోహనరావు ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు అందజేశారు. జన సైనికులు పాల్గొన్నారు.

సరకులు పంపిణీ చేస్తున్న పుర అధ్యక్షుడు, కమిషనర్

## ఆనందం.. కారాదు విషాదం

● డీఎస్పీ ఎస్.రాఘవులు

ముఖాముఖి

న్యూస్‌టుడే – చీపురుపల్లి

'**సం**క్రాంతి మూడు రోజులు చిన్నారులు, పెద్దలు, వృద్ధులు ఆనందంగా గడపాలి. యువత అల్లరి చేష్టలు, అసాంఘిక కార్యకలాపాల జోలికి పోవద్దు. విషాదం నింపొద్దు. పండగ ఏడాదిపాటు గుర్తుండిపోయేలా నిర్వహించుకోవాలి. ఇంటికి తాళాలు వేసి, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు జాగ్రత్తలు వహించాలి.' అని చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు అన్నారు. పండగ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసు శాఖ పరంగా అందిస్తున్న సేవలు గురించి 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మాట్లాడారు.

● చీపురుపల్లి సబ్‌డివిజన్ పరిధిలోని 8 పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు విధుల్లో ఉంటారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తాం. పట్టణాల నుంచి స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి. విద్యుదాఘాతం కాకుండా అన్ని స్విచ్‌లు ఆపాలి. గ్యాస్ పరిశీలించి వెళ్లాలి. బంగారం ఉంటే ఇంట్లో ఉంచి వెళ్లొద్దు. నమ్మకం ఉన్నవారికి అప్పగించాలి. తాళం వేసి, క్యాంపు వెళ్తే తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.

### వాహనాలు ఇష్టారాజ్యంగా నడపొద్దు..

యువత మితిమీరిన వేగంతో, మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దు. మీతో పాటు తప్పుచేయని వ్యక్తులు నష్టపోతారు. ఇరు కుటుంబాలు రోడ్డున పడతాయి. ఆధారపడిన వారిని ఇబ్బంది పెట్టొద్దు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. మద్యం తాగి దొరికితే కఠిన చర్యలు తీసుకుంటాం.

### ప్రత్యేక బృందాలు నిఘా

సబ్‌డివిజన్ పరిధిలో అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో దాదాపు 180 మంది పోలీసులు పండగ విధుల్లో ఉంటారు. ప్రతి స్టేషన్ పరిధిలో అవసరాన్ని బట్టి సిబ్బంది రెండు, మూడు బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో గాలిస్తారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా ఉంచుతాం. ప్రజలు ఇబ్బంది పడకుండా పండుగ చేసుకునేలా చూస్తాం. ● చీపురుపల్లి, రాజాం, గరివిడి పట్టణాలకు అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకంగా సిబ్బందిని పెడతాం. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం.

### అసాంఘిక కార్యకలాపాలు వద్దు..

పండగ పేరుతో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయి. జూదం, కోడి పందేల శిబిరాలు ఎక్కడైనా నిర్వహించినా పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేస్తారు. దీనిపై చీపురుపల్లి, రాజాం నియోజకవర్గాల్లోని పట్టణాలు, గ్రామాల్లో ప్రత్యేక నిఘా పెట్టాం. ఎక్కడైనా జూద శిబిరాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

## ఆత్మీయ కలయిక

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగి మండల కేంద్రంలోని తెంటు లక్ష్మంనాయుడు ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 2004-05లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని, ఆనందంగా గడిపారు. నాటి గురువులను సత్కరించారు.

## కిక్కిరిసిన రైల్వేస్టేషన్

చీపురుపల్లి, న్యూస్‌టుడే: సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో చీపురుపల్లి పట్టణంలోని రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండు మంగళవారం కిక్కిరిసిపోయింది. ఉద్యోగాలు, ఉపాధి, చదువుల నిమిత్తం హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ఉండే వారు తిరిగి తమ స్వగ్రామం రావడంతో స్టేషన్ కోలాహలంగా మారింది.

చీపురుపల్లి స్టేషన్‌లో ప్రయాణికులు

## సంప్రదాయాలను కాపాడేందుకు సంబరాలు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: సంప్రదాయాలను కాపాడేందుకు అంగన్‌వాడీల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు గంట్యాడ ఐసీడీఎస్ సీడీపీవో ఉమాభారతి అన్నారు. మంగళవారం చంద్రంపేట, నరవ గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. ✦ **గజపతినగరం:** కొత్తబగ్గాం అంగన్‌వాడీలో భోగిమంట ఏర్పాటు చేశారు.

నరవ అంగన్‌వాడీ కేంద్రంలో వేడుకలు

## క్రీడా స్ఫూర్తి.. దేశభక్తి చాటేలా వేడుకలు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి మండలం కొండదాడిలో మంగళవారం క్రీడా స్ఫూర్తిని, దేశభక్తిని చాటేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు పాల్గొన్నారు. గరివిడి, మెరకముడిదాం మండలాలకు చెందిన 40 మంది సైనికులను ఘనంగా సత్కరించారు. అనంతరం యువత క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. క్రీడాకారులకు కిట్లు అందజేశారు. నేతలు సాయిరాజు, ప్రసాదరావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ✧ **రేగిడి:** రేగిడి మండలం లచ్చన్నవలస యువత క్రికెట్ పోటీలతో సంక్రాంతి సంబరాలకు శ్రీకారం చుట్టారు. మంగళవారం పోటీలు ప్రారంభించారు. గ్రామ పెద్దలు సత్యంనాయుడు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

జవాన్‌ను సత్కరిస్తున్న రామ్‌మల్లిక్ నాయుడు

## మాజీ సైనికుల దాతృత్వం

తెర్లాం, న్యూస్‌టుడే: మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెర్లాం మండలం యు.గదబవలసలో 60 మంది పేద వృద్ధులకు దుప్పట్లు, చీరలు, టీషర్టులు మంగళవారం అందజేశారు. ఏటా ఏదో ఒక గ్రామంలో దుస్తులు పంపిణీ చేస్తుంటామని సంఘం సభ్యులు తెలిపారు. మాజీ సైనికులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దుస్తులు అందజేస్తున్న మాజీ సైనికులు

## ద్విచక్ర వాహనాలు ఢీ: నలుగురికి గాయాలు

రేగిడి, న్యూస్‌టుడే: ఎదురెదురుగా వచ్చిన ద్విచక్రవాహనాలు ఢీకొని నలుగురు వ్యక్తులు గాయపడిన ఘటన రేగిడి మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. చిన్నయ్యపేటకు చెందిన సవిరిగాన సింహాద్రినాయుడు కుటుంబంతో ద్విచక్రవాహనంపై రాజాం పట్టణానికి పండగ సామగ్రికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో చినశిర్లాం సమీపంలో పాలకొండ నుంచి రాజాం వెళ్తున్న కరణం గౌరునాయుడు ఎదురుగా రావడంతో పరస్పరం ఢీకొన్నారు. సింహాద్రినాయుడు, ఆయన భార్య శ్రీలత, కుమారుడు రోహిత్ కాళ్లకు గాయాలయ్యాయి. గౌరునాయుడు స్వల్పంగా గాయపడ్డారు. రాజాంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చామని, కేసు నమోదు చేస్తామని ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

## గ్రామాల్లో ఫాగింగ్ చేయాలి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలో ఫాగింగ్ చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు యంత్రాలు సిద్ధం చేయాలని డీడీవో కిరణ్‌కుమార్ ఆదేశించారు. చిత్రకోట బొడ్డవలసలో మంగళవారం ఫాగింగ్ ప్రక్రియను పరిశీలించారు. మరమ్మతులకు గురైన యంత్రాలను బాగుచేయించి, వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ✦ జగన్నాథపురంలో 104 వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులతో మాట్లాడి, వైద్య సేవల గురించి అడిగారు. ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో భాస్కరరావు ఉన్నారు.

ఫాగింగ్ ప్రక్రియ పరిశీలిస్తున్న డీడీవో

## అప్రమత్తతతో తెగుళ్ల నివారణ

మెంటాడ, న్యూస్‌టుడే: ప్రస్తుతం పూత దశలో ఉన్న మామిడి పంటకు పలుచోట్ల తేనె మంచు పురుగు, బూడిద తెగుళ్లు ఆశిస్తున్నాయని గజపతినగరం ఉద్యానశాఖ అధికారిణి బి.దీప్తి అన్నారు. మంగళవారం మెంటాడ మండలంలోని పలు గ్రామాల్లో మామిడి పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ★ మామిడి నాణ్యత, మంచి ధర పలికేందుకు రైతులకు ప్రభుత్వం రాయితీతో మైకా కవర్లు అందజేస్తుందని హెచ్‌వో తెలిపారు. నిమ్మకాయ సైజుకు వచ్చాక కాయలకు మైకా కవర్లలో పెడితే తెగుళ్ల బెడద తగ్గి, నాణ్యత పెరుగుతుందన్నారు. కవరు ధర రూ.2 అని, హెక్టారుకు 15 వేల కవర్లు వరకు అవసరం ఉంటుందన్నారు.

**ఎడ్లబళ్ల పోటీలకు సిద్ధం..** **బాడంగి:** బాడంగి మండలం గజరాయునివలస గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఏటా జరిగేలా ఎడ్లబళ్ల పోటీలకు సిద్ధం చేశారు. భోగి రోజు మధ్యాహ్నం 2 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. గెలిచిన వారికి మూడుస్థానాల్లో నగదు బహుమతి అందజేస్తామన్నారు.

(c) eenadu

# విజయనగరం

•విజయనగరం •నెల్లిమర్ల • ఎస్.కోట

## క్రీడలతో నాయకత్వ లక్షణాలు

పోటీలను ప్రారంభిస్తున్న మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, నాయకులు

డెంకాడ: క్రీడలతో యువత మంచి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవచ్చని మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి విద్యాసాగర్ ఆధ్వర్యంలో చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన మండలస్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మన సంస్కృతి, ఐక్యతను గుర్తుచేసే వేడుకలన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, అప్పలనారాయణ, భాస్కరరావు, ప్రదీప్‌రాజు, పద్మ, సుహాసిని పాల్గొన్నారు.

## తెరపై ఈనాడు

★ ఎన్సీఎస్: **మన శంకరవరప్రసాద్‌గారు, ది రాజాసాబ్** ★ శ్రీకృష్ణ: **అనగనగా ఒక రాజు** ★ ఆదిత్య: **నారీ నారీ నడుమ మురారి** ★ లీలామహల్: **మన శంకరవరప్రసాద్‌గారు** ★ రంజనీ స్క్రీన్- 1: **మన శంకరవరప్రసాద్‌గారు** ★ శివరంజనీ స్క్రీన్-2: **నారీ నారీ నడుమ మురారీ, ది రాజాసాబ్** ★ హిమగిరి: **మన శంకరవరప్రసాద్‌గారు** ★ సప్తగిరి: **భర్త మహాశయులకు విజ్ఞప్తి** – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

**మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)**
విజయనగరం పట్టణం- 80089 02900
విజయనగరం గ్రామీణం-80085 74317
ఎస్.కోట - 80085 74326
భోగాపురం - 70959 54646

? కొండకరకం శివారు ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు** ★ వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **పి.రామకృష్ణ, కార్యదర్శి**
– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

## ఊరంతా వేడుక.. ఆనంద వీచిక

విజయనగరంలో కుర్చీలాట..

డీసీసీబీ కార్యాలయం వద్ద సంక్రాంతి ముగ్గులు వేసిన మహిళా ఉద్యోగులు

విజయనగరంలో సందడి

విజయనగరం కంటోన్మెంట్, వేపాడ, జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: రంగవల్లికలు.. గొబ్బెమ్మలు.. భోగిమంటలు.. ఆటలు.. పాటల సందడితో ఊరూ వాడల్లో సంక్రాంతి సందడి నెలకొంది. పలు సంస్థలు, కార్యాలయాలు, గ్రామాల్లో ముందస్తు వేడుకలు నిర్వహించారు. విజయనగరంలోని డీసీసీబీ కార్యాలయంలో మహిళలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వేపాడ మండలంలోని నీలకంఠ రాజాపురం అంగన్‌వాడీ కేంద్రంలో పర్యవేక్షకురాలు భాగ్యవతి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ★ నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఛైర్మన్ బంగారు సరోజిని భోగి మంటను వెలిగించారు. వైస్ ఛైర్మన్ రామారావు, కమిషనరు జనార్దనరావు పాల్గొన్నారు.

విజయనగరంలో ముగ్గులు వేస్తున్న యువతులు

నీలకంఠరాజపురంలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

భోగిమంట వద్ద నాగార్జున తదితరులు

## వ్యర్థాల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

కొత్తవలస, న్యూస్‌టుడే: విశాఖ-అరకు జాతీయ రహదారిని ఆనుకుని రైల్వే స్టేషన్‌కి ఎదురుగా ఉన్న క్వార్టర్స్‌కు వెళ్లే మార్గాల్లో ఉన్న కుండీల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ఎట్టకేలకు తొలగించారు. ఈ సమస్యపై 'ఇదేం చెత్త నిర్వహణ?' శీర్షికతో సోమవారం 'ఈనాడు'లో వచ్చిన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. సిబ్బందితో చెత్త ఎత్తించి సంపద సృష్టి కేంద్రానికి తరలించారు.

## అభివృద్ధికి కీలకం

ఎస్.కోట: గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు ఉపాధి నిధులతోనే సాధ్యమని ఎమ్మెల్సీ రఘురాజు అన్నారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిబ్బంది మధ్య సమన్వయం పెరగాలన్నారు. ఎంపీపీ సోమేశ్వరరావు, ఎంపీడీవో సతీష్, ఎస్ఆర్‌పీ సూర్యనారాయణ, ఏపీవో పాల్గొన్నారు.

## కమనీయం.. గోదాదేవి కల్యాణం

నగరంలోని తోటపాలెం బాలాజీ నగర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం గోదాదేవి కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు సారె సమర్పించారు. అంతకు ముందు తోటపాలెం, బాలాజీనగర్ ప్రధాన వీధుల్లో ఊరేగించారు. - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ఊరేగింపుగా సారె తెస్తున్న భక్తులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణంలో వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పూజల్లో భాగంగా గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన పూజారి దేవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా రైతు, నాటుబండి, నాగలి, వ్యవసాయ పరికరాలు బొమ్మలతో అలంకరించారు. అన్నదాత ఎలాంటి కష్టం రాకూడదని గోదాదేవి చూసుకోవాలని పూజలు చేశారు.

## అధనంగా వసూలు.. అడిగితే ఛీత్కారాలు

రైల్వే స్టేషన్‌లో దుకాణదారులు, నిర్వాహకుల ఇష్టారాజ్యం

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

విజయనగరానికి చెందిన ఓ ఉద్యోగి రైల్వే స్టేషన్‌లో బిస్కెట్ ప్యాకెట్ కొనగా దుకాణదారు రూ.25 విలువైనది రూ.30 తీసుకున్నారు.

నెల్లిమర్లకు చెందిన ఓ మహిళ కాలకృత్యాల కోసం ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంలో ఉన్న మరుగుదొడ్డిని వినియోగించింది. బోర్డుపై రూ.5 చెల్లించాలని రాసి ఉండగా, నిర్వాహకుడు రూ.10 తీసుకున్నాడు.

వీరిద్దరే కాదు. దూర ప్రాంతాలకు రైళ్లలో వెళ్లేందుకు విజయనగరం రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు అందరిదీ ఇదే పరిస్థితి. దుకాణదారులు, సేవలందించే నిర్వాహకులు అధిక ధరలు తీసుకుని జేబులకు చిల్లు పెడుతున్నా.. స్పందన లేదు. అధికారులు దాడులు నామమాత్రపు దాడులతో సరిపెడుతున్నారు.

వాల్తేరు రైల్వే పరిధిలో విజయనగరం రైల్వేస్టేషన్ ఎంతో కీలకమైనది. రోజుకు సుమారు 20 వేలమందికి పైగా ప్రయాణికులు ఇక్కడి నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత ప్రాధాన్యమున్న ఈ స్టేషన్‌లో దుకాణదారులు, వాష్‌రూమ్‌ల నిర్వాహకులు అధిక ధరలను వసూలు చేస్తున్నారు. ఎంఆర్‌పీల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నా, అధికారుల పర్యవేక్షణ లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

రైల్వే స్టేషన్‌లో దుకాణం వద్ద వినియోగదారులు

### నీరు, బిస్కెట్ ప్యాకెట్లు ప్రియం...

మరుగుదొడ్డి వద్ద ధరల పట్టిక

ప్లాట్ ఫాంల్లోని దుకాణాలు, రైళ్లలో అమ్మేవారు రూ.15 ఎంఆర్‌పీ ఉన్న వాటర్ బాటిళ్లను రూ.20 వరకు అమ్ముతున్నారు. మరోవైపు రైళ్లలో నాణ్యత లేని తినుబండారాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. బయట మార్కెట్లో కంటే ఇక్కడ విక్రయిస్తున్న బిస్కెట్ ప్యాకెట్లు ఎంఆర్‌పీకి రూ.5 నుంచి రూ.10 వరకు అదనంగా అమ్ముతున్నారు. వీటిలో చాలావరకు లోకల్ సరకులే.. బ్రాండ్లు మచ్చుకైనా కనపడవు. ధరలు అనధికార ముద్రలే కనిపిస్తాయి.

### ఇతర రాష్ట్రాల వారే లక్ష్యం..

ఇక్కడ ప్రయాణికుల బాడీ లాంగ్వేజ్ బట్టి విక్రయిస్తున్నారు. నిరక్షరాస్యులు, పరభాష ప్రయాణికులే లక్ష్యంగా అదనపు ధరలు వసూలు చేస్తున్నారు. రైలు కదిలే సమయంలో వారి హడావుడిని చూసి సొమ్ము చేసుకుంటున్నారు.

### అత్యవసరమైతే ఇక్కట్లే...

రైల్వేస్టేషన్‌లో ఉన్న అయిదు ప్లాట్‌ఫారాలకూ కేవలం రెండే మరుగుదొడ్లు ఉన్నాయి. అదీ కూడా ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపైనే. ఎవరికైనా అత్యవసరమైతే ఒకటో నంబర్‌కు రావాల్సిందే. ఇక్కడ ధరల బోర్డులు పెట్టినా అధికంగా సొమ్ము వసూలు చేస్తున్నారు.

### ఫిర్యాదులొస్తే చర్యలు

స్టేషన్‌లో వస్తువులపై అధిక ధరలు తీసుకున్నా, తినుబండారాల్లో నాణ్యత లేదని ఫిర్యాదు చేస్తే తక్షణమే దాడులు చేస్తున్నాం. తీవ్రత బట్టి రూ.2 వేల నుంచి రూ.25 వేల వరకు అపరాధ రుసుము వేస్తున్నాం. ఒక దుకాణంపై రెండు కంటే ఎక్కువసార్లు ఫిర్యాదులొస్తే లైసెన్సు రద్దు చేస్తాం. గతేడాది రెండు దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేశాం. రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ 139కి లేదా నేరుగా ఫిర్యాదు చేయొచ్చు.
– ఎస్‌వీబీ.రావు, స్టేషన్ మేనేజర్, విజయనగరం రైల్వే స్టేషన్

## మార్కెట్ కమిటీ ప్రగతికి కృషి

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సభ్యులు, అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే లోకం మాధవి అన్నారు. మంగళవారం ఏఎంసీ కార్యాలయంలో ఛైర్మన్ గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నాలుగు మండలాల్లో అయిదు రైతు బజారులు ఏర్పాటు చేయాలన్నారు. మోదవలసలో ఆక్రమణల్లో ఉన్న మార్కెట్ కమిటీ స్థలం వివాదం తొలగితే కోల్డ్ స్టోరేజీలు, గోదాంలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి చెక్‌పోస్ట్ వద్ద కంటెయినర్ గదులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ దుర్గ, డైరెక్టర్లు వెంకటరమణ, రామునాయుడు పాల్గొన్నారు.

## మేలుకొలుపు

కొత్తవలస: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని రెల్లిలో మేలుకొలుపులు నిర్వహిస్తున్నారు. శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన ఈ మాసంలో ఆనవాయితీగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. తెల్లవారుజామున భజనలు, కీర్తనలతో భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో భక్తితో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారు. వీటితో ప్రజలకు మేలు జరుగుతుందని, ఆధ్యాత్మిక సాఫల్యత లభిస్తుందని విశ్వాసమని తెలిపారు. నెలరోజుల పాటు సీతారాముల చిత్రపటంతో నిర్వహించారు.

## గుంతల రహదారితో అవస్థలు

మండలంలోని మోపాడ నుంచి కొండ్రాజుపేట, బంగార్రాజుపేట వైపు వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో అధ్వానంగా దర్శనమిస్తోంది. అడుగుకో గొయ్యి గజానికో గుంత చొప్పున ఉండడంతో ప్రయాణం కష్టంగా ఉంటోందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో భవానీని వివరణ కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, డెంకాడ

## పేదలకు వాకర్స్ క్లబ్ అండ

చీరలు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరంలోని అయ్యన్నపేట శ్రీసాయికృష్ణ వాకర్స్ క్లబ్ సభ్యులు పేదలకు అండగా నిలిచారు. సంక్రాంతిని పురస్కరించుకుని మంగళవారం నగరపాలిక పరిధిలోని 150 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు వల్లూరి శ్రీనివాసరావు, వాకర్స్ ఇంటర్నేషనల్ 102 డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆరికతోట తిరుపతిరావు, త్యాడ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కమిషనర్ కిల్లాన అప్పలరాజు మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. రూ.25 లక్షల విలువైన ఏకరూప దుస్తులు, తువ్వాళ్లు, చీరలు, రవికలు అందించామని కమిషనర్ చెప్పారు.

దుస్తులు అందిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి

విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

జామి, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులు సిద్ధంగా ఉండాలని తెదేపా మండల అధ్యక్షుడు వర్రి రమణ అన్నారు. ఆ పార్టీ మండల నాయకుల సమావేశం మంగళవారం సాయంత్రం వేంకటేశ్వర ఫంక్షన్ హాలులో పార్టీ నాయకుడు స్వామినాయుడుతో కలిసి నిర్వహించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే లలితకుమారి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో రోడ్డు ట్రాన్స్‌పోర్టు రాష్ట్ర డైరెక్టరు సాయిలక్ష్మి, పైడిరాజు, సూర్యారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు అప్పలరాజు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగం తగదు

ఎస్.కోట, న్యూస్‌టుడే: పట్టణ శివారు పుణ్యగిరి రోడ్డులో ఎస్టీ గిరిజన బాలికల కళాశాల వసతిగృహంలో నిర్మిస్తున్న స్నానాలగది, మరుగుదొడ్లు ఒక్కో యూనిట్‌కు రూ.3లక్షలు చొప్పున అంచనా వేయడం నిధులు దుర్వినియోగమేనని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. మంగళవారం వసతిగృహంలో నిర్మాణాలు పరిశీలించి మాట్లాడారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దీనిపై రక్షిత మంచినీటి పథకం జేఈ సత్యకిశోర్ వద్ద ప్రస్తావించగా ప్రభుత్వం రూపొందించిన నమూనా మేరకు నిర్మిస్తున్నట్లు చెప్పారు.

నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

## రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

కొత్తవలస, న్యూస్‌టుడే: పండగ రోజుల్లో కుటుంబంతో ఆనందంగా గడపాల్సిన ఓ వ్యక్తి ఏ కారణంచేతనో విగతజీవి అయ్యాడు. రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కొత్తవలసలో మంగళవారం చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎం.శ్రీనివాస ప్రసాద్ వివరాల ప్రకారం.. ఈ వ్యక్తి వయసు 30-35 ఏళ్ల మధ్య ఉంటుందన్నారు. లేత నీలం రంగు టీ షర్ట్, ముదురు నీలం రంగు ప్యాంటు ధరించాడని, ఎడమ చేతి దండపై కె.దేముడు అని తెలుగు అక్షరాలతో పచ్చబొట్టు ఉందన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రి శవాగారానికి తరలించామని వెల్లడించారు. సమాచారం తెలిస్తే 9247585742, 9440170317 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

వేపాడ: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని హరిత సొసైటీ వ్యవస్థాపకుడు ఆర్.హరిబాబు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలోని బురిడి కంచరాం గ్రామంలోని రామాలయం ఆవరణలో మొక్కలు నాటారు.

## వన్‌బీలు సమర్పించండి

వేపాడ: సింగరాయిలో నిర్మించిన గోకులం షెడ్లను ఉపాధి ఏపీవో ఆదిలక్ష్మి తనిఖీ చేశారు. షెడ్ల నిర్మాణాలు పూర్తయినా బిల్లులు చెల్లించలేదంటూ గ్రామానికి చెందిన గణేష్ ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆమె క్షేత్ర పరిశీలన చేశారు. నిర్మాణ స్థలాలకు సంబంధించిన వన్‌బీలు సమర్పించాలని లబ్ధిదారులను కోరారు.

## విద్యార్థి ప్రతిభ

జామి: కుమరాం పాఠశాల పదో తరగతి విద్యార్థిని పి.పల్లవి ఈఈఎంటీ పరీక్షలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.బాబుల్ తెలిపారు. డిసెంబర్ 27న నిర్వహించిన ఈ పరీక్ష ఫలితాల్లో ఈమె ఈ స్థానం సాధించినట్లు చెప్పారు. విద్యార్థినికి నిర్వాహకులు రూ.12వేలు పారితోషికం, ప్రశంసాపత్రం అందించినట్లు చెప్పారు. ఎంఈవోలు జయశ్రీ గంగరాజులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## బాధిత కుటుంబానికి చేయూత

పూసపాటిరేగ: నడిపల్లికి చెందిన జనసేన కార్యకర్త పులపా జగదీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవి అతని కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మండలంలో జనసైనికులు సేకరించిన రూ.80వేలు ఆర్థిక సాయాన్ని వారికి అందజేశారు.

## ద్విచక్ర వాహన చోరీ: నిందితుడి అరెస్ట్

అనకాపల్లి పట్టణం: పట్టణంలోని ద్విచక్ర వాహనం చోరీ చేసిన విజయనగరం జిల్లా జామి మండలం అలమండ గ్రామానికి చెందిన ఎ.కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు పట్టణ ఎస్సై అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. గత ఏడాది జూన్ 17న ఇక్కడి ఎన్టీఆర్ క్రీడా మైదానం వద్ద ద్విచక్ర వాహనాన్ని చోరీ చేశాడన్నారు.

## జూద శిబిరాలపై దాడి

ఎల్.కోట: భీమాళి సమీపంలోని తోటలో జూద శిబిరం నిర్వహణపై అందిన సమాచారంతో ఎస్సై నవీన్‌పడాల్ సిబ్బందితో వెళ్లి దాడిచేశారు. జూదమాడుతున్న 15 మందిని పట్టుకుని వారి నుంచి రూ.37,890 స్వాధీనం చేసుకున్నారు.

ఎస్.కోట: ఏవీఎన్ కళాశాల వెనుకు చెరువు గట్టుపై జూదం ఆడుతున్న అయిదుగురిని అరెస్టు చేశామని సీఐ వి.నారాయణమూర్తి తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.10,880 నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు.

## పెట్టుబడులు తగ్గించేలా.. దిగుబడులు పెంచేలా

వేపాడ, న్యూస్‌టుడే

సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులతో పాటు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను అన్నదాతలకు చేరువ చేయడం, తక్కువ పెట్టుబడితో అధిగ దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

బొద్దాంలో రైతులకు విత్తనాలు అందజేస్తున్న వ్యవసాయాధికారులు

అవగాహన సదస్సులతో రైతుకు మేలు

**నియోజకవర్గంలో చోడి, అపరాల సాగు వివరాలు(హెక్టార్లలో)...**

| మండలం | చోడి | | మినుము | | పెసర | |
|---|---|---|---|---|---|---|
| | సాధారణం | వాస్తవం | సాధారణం | వాస్తవం | సాధారణం | వాస్తవం |
| ఎస్.కోట | 3 | 0 | 676 | 803 | 675 | 465 |
| వేపాడ | 0 | 0 | 618 | 554 | 592 | 423 |
| ఎల్.కోట | 1 | 10 | 829 | 670 | 769 | 560 |
| కొత్తవలస | 1 | 0 | 279 | 279 | 30 | 25 |
| జామి | 15 | 6 | 1440 | 1315 | 739 | 190 |

### సదస్సులు.. చైతన్య కార్యక్రమాలు

ఎస్.కోట నియోజకవర్గంలో రబీలో రైతులు అపరాల సాగు చేపట్టారు. వరి కోతల అనంతరం అపరాలు, చోడి పంటల్లో దిగుబడి పెంచే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాలతో సచివాలయాల వారీగా రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ, ఉద్యానాధికారులు పక్కా ప్రణాళికతో గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నారు. పొలాలను సందర్శించి తెగుళ్లు, చీడపీడల నివారణకు జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. యాంత్రీకరణ, సాగులో వస్తున్న మార్పులు, అంతర పంటల ఆవశ్యకతను వివరిస్తున్నారు.

## తుమ్మలపేట పీఏసీఏస్ త్రీమెన్ కమిటీ నియామకం

ఛైర్మన్ డి.అజయ్‌బాబు

పి.గోవిందరావు

ఎల్.శ్రీను

డైరెక్టర్లు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: మండలంలోని తుమ్మలపేట పీఏసీఎస్‌కు త్రీమెన్ కమిటీని నియమించినట్లు మంగళవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు విడుదలయ్యాయి. సతివాడ, మొయిద పీఏసీఎస్‌లకు ఇంకా కమిటీలను ఏర్పాటు చేయలేదు. తుమ్మలపేట ఛైర్మన్‌గా కొండవెలగాడకు చెందిన దంతులూరి అజయ్‌బాబు(తెదేపా), డైరెక్టర్లుగా కొండగుంపాంనకు చెందిన పతివాడ గోవిందరావు(జనసేన), చినబూరడపేటకు చెందిన లోగిశ శ్రీను(తెదేపా)ను నియమించారు. సభ్యులను మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు, ఎమ్మెల్యే నాగమాధవి, నాయకులు రవిశేఖర్, ఆనంద్‌కుమార్, వనజాక్షి, రాజారావు అభినందించారు.

## త్వరితగతిన సమస్యలకు పరిష్కారం

కిత్తన్నపేట సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి శ్రీరామమూర్తి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ప్రతి సోమవారం ప్రజా సమస్యల గురించి వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో అశ్రద్ధ వద్దని త్వరగా పరిష్కారం చూపాలని మండల ప్రత్యేకాధికారి జి.శ్రీరామమూర్తి తెలిపారు. మంగళవారం ఆయన చందులూరు, మార్లాపల్లి, కిత్తన్నపేట గ్రామాల సచివాలయాలను పరిశీలించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవన్నారు. సచివాలయాల్లో దస్త్రాల నిర్వహణ పరిశీలించారు. సంక్షేమ పథకాల అమలు తీరు తెలుసుకున్నారు.

## ఎన్‌హెచ్ స్థలంలో రాత్రికి రాత్రే వెలిసిన విగ్రహం

విగ్రహంపై నోటీసు అంటిస్తున్న ఎన్‌హెచ్ ఉద్యోగి

ఎస్.కోట, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీని ఆనుకొని జాతీయ రహదారి పక్కన రాత్రికి రాత్రి విశ్వకర్మ విగ్రహం ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ స్థలంలో గతంలో వివిధ దుకాణాలు ఉండేవి. వర్షం పడితే ఈ మార్గంలో ట్రాఫిక్ నిలిచిపోయేది. దీంతో అధికారులు ఆక్రమణలు తొలగించి కాలువ నిర్మించారు. శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి ఆ స్థలంలో సిమెంటు దిమ్మ కట్టి విశ్వకర్మ విగ్రహం ఏర్పాటు చేసి, పైన కవరు కప్పారు. విషయం తెలుసుకున్న వార్డు సభ్యుడు శేషగిరి మంగళవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మధ్యాహ్నం ఎన్‌హెచ్ సంస్థ జేఈ సురేష్ విగ్రహం వద్ద నోటీసు అంటించారు. నిర్మాణం తొలగించకపోతే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తహసీల్దార్ డి.శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా రెండు నెలల కిందట విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కొందరు కోరారని, ఆ వినతిపత్రాన్ని కలెక్టరుకు పంపామన్నారు.


మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, విశాఖపట్నం
AS 192/2023
Between
V. Aravinda Kumar ...Applicant
And
B. Narasinga Rao & Others ...Respondent
**NOTICE**
R2: Kantubhukta Srinivasa Rao, S/o Late Ramulu, R/at: 7-51, Annamraju Peta, Jami Mandal, Vizianagaram Dist.
R3: Parimi Tatayya Naidu, S/o Siva Rama Krishna Rao, R/at: 1-49-196, Sai Nagar, Tagarapuvalasa, Bheemunipatnam Mandal.
పై నెంబరు ఆపీలు నందు మీకు కోర్టు ద్వారా నోటీసుల పంపినా మీరు అందుకోనందున కోర్టువారి ఆర్డర్ ప్రకారం ఈ నోటసు జారీచేయడమైనది. పై నెంబరు అప్పీలు తేది. 19-01-2026న వాయిదా అయిఉన్నది. ఆ రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయడమగును.
(కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది. 19-01-2026
V.V. RAMANA PRASAD, Advocate (AP 375/88)
B.Com, MABL, PMIR & LW
# 14-142, Venkatadri, Sarada Nagar, Opp. Raithu Bazar, Pendurthi, Vizag-531173. Cell: 9346650651
విశాఖపట్నం
తేది. 13-01-2026


(c) eenadu

# సంబరాల గోదారి!

## పందేలకు భారీగా ఏర్పాట్లు

ఆకివీడు నుంచి గుమ్ములూరు వెళ్లే రహదారిలో బరి

**పాలకొల్లు, న్యూస్‌టుడే:** సంక్రాంతి సంబరాలు, కోడి పందేల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు శాంపిల్ మాత్రమే. పండగ మూడు రోజులూ భారీ జాతరను తలపించేలా సంబరాలు ఉంటాయని ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాల బరుల నిర్వాహకులు చెబుతున్నారు. పాలకొల్లు, నరసాపురం, ఆచంట, భీమవరం, ఉండి నియోజకవర్గాలకు వచ్చే అతిథులకు వచ్చే సంక్రాంతి వరకు గుర్తుండిపోయేలా అన్ని ఏర్పాటు చేశారు. యలమంచిలిలో ఓ నిర్వహణ కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి స్థానికులకు ఆహ్వాన పత్రాలు సైతం అందజేశారు.

**క్యారవాన్లు రాక..** పందేలు, సంబరాలు తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రముఖులు, సినీ తారల కోసం క్యారవాన్లు సిద్ధం చేశారు. బరుల సమీపాన తోటల్లో ఈ వాహనాలను నిలిపి ఆతిథ్యం, విశ్రాంతికి తగిన ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు వస్తున్నట్లు తెలుస్తుంది.

పెదఅమిరం: ప్రముఖుల కోసం సిద్ధం

☛ కాళ్ల మండలానికి చెందిన ప్రముఖుడు ఒకరు రూ.లక్షల్లో కోడి పందేలు కాస్తుంటారు. ఆయన రాక కోసం పెద్ద బరుల నిర్వాహకులంతా పది రోజులు ముందుగానే ఆహ్వానం అందించారు. నూజివీడు పరిధి మీర్జాపురంలో తొలి రోజు, రెండో రోజు భీమవరం ప్రాంతంలో, మూడో రోజు నారాయణపురం బరిలో పందేలు వేసేందుకు ఆయన అంగీకారం తెలిపినట్లు సమాచారం.

☛ దెందులూరు నియోజకవర్గ పరిధి దుగ్గిరాలలో సంక్రాంతి సంబరాల వేదిక జాతీయ స్థాయి స్టేడియంను తలపిస్తోంది. రాత్రి ఫ్లడ్‌లైట్ల వెలుగులోనూ కార్యక్రమాల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు చూడటానికి రెండు కళ్లూ సరిపోవడం లేదని చెబుతున్నారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు

బరుల వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. జబర్దస్త్ బృందాల నుంచి ప్రముఖ మిమిక్రీ కళాకారులు, సినీ నేపథ్య గాయకులు, ఇతర రాష్ట్రాలకు చెందిన కళాకారులతో ఆకట్టుకునే కార్యక్రమాలు నిర్వహిస్తారు. పాలకొల్లులో బుధవారం సాయంత్రం జరిగే సంబరాలకు సినీ గాయని సునీత హాజరవుతున్నారు. ఏ రోజు ఏ కార్యక్రమాలు జరుగుతాయనే వివరాలతో ప్రతి బరి వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## వైభవంగా మావుళ్లమ్మ జాతర ప్రారంభం

**భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ వార్షిక మహోత్సవాలు, జాతర మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీ, దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకను అమ్మవారి సన్నిధిలో ఉదయం 5.15 గంటలకు వర్తక సంఘం అధ్యక్షుడు తుటారపు ఏడుకొండలు దంపతులతో ఆలయ ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జునశర్మ కలశస్థాపన చేసి ప్రారంభించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు కళా వేదిక ఎదుట ఏర్పాటు చేసిన పుష్పాలతో అలంకరించిన వాహనంపై అమ్మవారి గ్రామోత్సవాన్ని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభించారు. ప్రధాన రహదారుల మీదుగా నృత్యాలు, మేళతాళాలు, బాణసంచా కాల్పులతో ఊరేగింపు సాయంత్రానికి ఆలయానికి చేరుకుంది.

గ్రామోత్సవ రథానికి కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, ఉత్సవ కమిటీ సభ్యులు

తొలి రైడ్ చేస్తున్న కలెక్టర్ నాగరాణి

## అడ్వెంచర్ రైడ్‌పై విహరిద్దాం

**కాళ్ల, న్యూస్‌టుడే:** భీమవరం ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా ఆటవిడుపు కోసం పారామోటర్ ఏరియల్ అడ్వెంచర్ స్కైరైడ్‌ను తీసుకొచ్చినట్లు ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు తెలిపారు. మంగళవారం కాళ్ల మండలం పెదఅమిరంలోని ఖాళీ మైదానంలో కలెక్టర్ నాగరాణి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలసి ఆయన ప్రారంభించారు. కలెక్టర్ నాగరాణి సాహసోపేతంగా తొలి రైడ్ చేసి ఉత్సాహపరిచారు. సంక్రాంతికి భీమవరం వచ్చే అతిథుల కోసం దీనిని పరిచయం చేశామని, ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. భీమవరం అంటే కోడి పందేలు అనే నానుడి ఉందని, ఇందుకు భిన్నంగా రైడ్‌ను తీసుకురావడానికి జిల్లా యంత్రాంగం కృషి చేసినట్లు పేర్కొన్నారు. భూమి నుంచి అత్యధికంగా 600 మీటర్ల ఎత్తులో రైడ్ చేయవచ్చని, నాలుగు స్కై రైడర్స్ అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.

## వస్తారనుకున్నాం.. మేమూ వద్దామనుకున్నాం

### ప్రవాసాంధ్రులకు వీసా చిక్కులు

**ఉండి, న్యూస్‌టుడే:** తెలుగు ప్రజల పెద్ద పండగ సంక్రాంతి. దేశ విదేశాల్లో ఎక్కడ ఉన్నా ఎగిరి గంతేసి స్వస్థలాలకు కుటుంబ సభ్యులతో వాలిపోతారు. జన్మభూమిలో గుడో.. బడో.. లేక ఏదొక అభివృద్ధి పనులకు తమ వంతుగా ఆర్థిక సాయం చేస్తుంటారు. తల్లిదండ్రులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా గడుపుతారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన వీసా నిబంధనలతో ప్రవాసాంధ్రుల్లో ఎక్కువ మంది ఈసారి తమ స్వస్థలాలకు చేరుకోలేకపోయారు.

● ఎంఎస్ విద్యనభ్యసించేందుకు ఉండి మండలానికి చెందిన ఒక న్యాయవాది తన కుమారుడ్ని అమెరికాకు పంపించారు. విద్యాసంవత్సరం మధ్యలో స్వదేశానికొస్తే తిరిగెళ్లే విషయంలో వీసా నిబంధనలతో ఎక్కడ చిక్కుకుపోతామోననే.. ఆందోళనతో ఆ విద్యార్థి సంక్రాంతికి స్వస్థలానికి రాలేకపోతున్నానని సమాచారమిచ్చాడు.

అమెరికాలో విద్యనభ్యసించే విద్యార్థుల కోసం, వ్యాపారం, టూరిజం, వైద్యం కోసం వీసాలు జారీ చేస్తారు. విద్య పూర్తయిన తర్వాత ఓపీటీ (ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్) ద్వారా కొంతకాలం పనిచేసే అవకాశముంది. నిర్దేశిత గడువు తర్వాత స్వదేశాలకు తిరిగి చేరుకోవాలనేది నిబంధన. వీసా నిబంధనలు మరింత కఠినతరం అయ్యాక అమెరికాలో విద్యనభ్యసించే వారితో పాటు ఉద్యోగులకు కష్టకాలం మొదలైంది.

తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి 'మా పరిస్థితి అర్థం చేసుకోండి. ఈ పండక్కి రావాలని ఉన్నా.. రాలేకపోతున్నామని' ఆవేదనతో చెప్పేశారు.

● అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీలో సుమారు 20 ఏళ్లుగా పనిచేస్తూ గ్రీన్ కార్డున్న ఒక కుటుంబం భీమవరానికి మూడ్రోజుల కిందట వచ్చింది. ఆ ఉద్యోగి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్‌తో పాటు ఇతర కంపెనీలు చెబుతున్న మాట ఏమిటంటే.. వ్యక్తిగత పూచీపై వెళ్తే సరే. నిర్దేశిత గడువు లోపు రావాలి. లేనిపక్షంలో ఉద్యోగ భద్రతపై నమ్మకం కల్పించలేమని చెబుతున్నాయని వివరించారు.

● కలిగొట్ల లోని ఓ ప్రవాసాంధ్రుడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డారు. గ్రామంలో ఆయన కొన్ని అభివృద్ధి పనులకు తనవంతు సహకారాన్ని అందించారు. ఈసారి తాను పండక్కి రాలేకపోతున్నాననే వర్తమానాన్ని పంపించారని అతని తల్లిదండ్రులు వివరించారు.

## బ్యాండు ఉంటేనే బరిలోకి..

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** సంక్రాంతి వేళ భారీ అంచనాలతో ఏర్పాటు చేసిన కోడి పందేల బరుల నిర్వాహకులు రద్దీ నియంత్రణకు సాంకేతిక విధానాలను వినియోగిస్తున్నారు. బరుల లోపల, చుట్టూ చిత్రీకరణకు సీసీ కెమెరాలు, డ్రోన్లు ఏర్పాటు చేశారు. సమీపాన ఎల్ఈడీ తెరలు అమర్చారు. భారీ పందేలు జరిగే బరి చుట్టూ రక్షణ వలయాలు ఏర్పాటు చేసి కాపలాకు బౌన్సర్లను నియమించారు. ఇలాంటి బరిలోకి వెళ్లేవారు ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. పందేలకు పుంజులను తీసుకువచ్చేవారికి, పందేల్లో నగదు కాసేవారికి, చూసేందుకు వచ్చేవారికి వేర్వేరుగా చేతి బ్యాండ్లు సిద్ధం చేసి ఇప్పటికే పంపిణీ ప్రారంభించారు.


క్యూఆర్ కోడ్‌తో చేతి బ్యాండ్‌లు

**ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, నరసాపురం, న్యూస్‌టుడే:** ఉమ్మడి జిల్లాలో తరచు ఇలాంటి కేసులు వెలుగుచూస్తున్నాయి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, టెలిగ్రామ్‌లో పోస్టుచేసిన చిత్రాలను కొందరు అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్నారు. మహిళలు, బాలికలే లక్ష్యంగా లైంగిక వేధింపులకు దిగి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.

## అవతల వారికి కాదు.. మనకు కనిపిస్తుంది బొమ్మ

### లైక్‌ల కోసం ఫొటోలు షేర్ చేయొద్దు

● నరసాపురానికి చెందిన ఓ వ్యక్తి తన పెళ్లిరోజున భార్యతో దిగిన ఫొటోను వాట్సాప్ డీపీగా పెట్టుకుని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. కొందరు ఆ చిత్రాన్ని మార్ఫింగ్ చేసి వివాహిత వేరొక వ్యక్తితో సన్నిహితంగా ఉన్నట్లు చిత్రీకరించి భర్తకు పంపించారు. ఫొటో బయటకు వెళ్లకుండా ఉండాలంటే రూ.లక్షలు ఇవ్వాలని డిమాండు చేశారు.

● పాలకోడేరు మండలానికి చెందిన ఓ విద్యార్థినిని ప్రేమపేరుతో వంచించాడు ఓయువకుడు. తాను అడిగినంత ఇవ్వాలని, లేకుంటే సన్నిహితంగా ఉన్న చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించాడు.

పశ్చిమలో గతేడాది లైంగిక వేధింపులకు పాల్పడిన 68 మందిపై పోలీసులు రౌడీషీట్లు తెరిచారు. చరవాణి డీపీలు, ఇతర మాధ్యమాల్లో ఫొటోలు ప్రమాదాల్ని కొనితెస్తున్నాయి. ఫేక్ ఐడీలు సృష్టించి స్నేహితుల ముసుగులో కొందరు, బంధువులమంటూ మరికొందరు పలు రకాల లింక్‌లు పంపిస్తున్నారు. వాటిని తెరిస్తే ఖాతాలు ఖాళీ అవడంతో పాటు వ్యక్తిగత సమాచారం అవతలి వ్యక్తికి వెళ్లిపోతుంది. వాటిలో ఫొటోలను మార్ఫింగ్ చేస్తూ స్నేహితులు, బంధువులకు షేర్ చేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో కుటుంబం పరువు పోతుందని చాలామంది బయటకు రావడం లేదు.

సైబర్ వేధింపులు, మోసాలపై 1930, 100కి సమాచారం ఇవ్వాలి. బాధితుల చరవాణికి వచ్చిన అసభ్యకర ఫొటోలను తమకు పంపించాలి. వాటిని మెటా డేటా ఆధారంగా సామాజిక మాధ్యమాల్లో తొలగిస్తామని పశ్చిమ ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు.

**అంతటితో ఆగడం లేదు..** సమస్య పరిష్కారం అవుతుందని, అడిగినంత డబ్బులిస్తున్నా అంతటితో ఆగడం లేదు. వాటిని బహిర్గతం చేస్తామంటూ తర్వాత కూడా వేధిస్తున్నారు. మోసగాళ్ల బారిన పడుతున్న మహిళలు, బాలికల సంఖ్య పెరుగుతున్నా, ఒకరో ఇద్దరో మాత్రమే పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఇటువంటి వాటి పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.

**ఈ జాగ్రత్తలు పాటించండి..** సామాజిక మాధ్యమాల్లో చిత్రాలు అపరిచితులకు అందుబాటులో ఉండకుండా ఆపేయాలి. పేరు, ఫోన్ నంబరు, చిరునామా, చేసే పని, ఇతర వ్యక్తిగత వివరాల్లో గోప్యత పాటించాలి. ముఖ్యంగా యువతులు, బాలికలు అపరిచితులతో పరిచయం పెంచుకోవద్దు. ఫొటోలు, పోస్టుల్లో లొకేషన్ తెలియకుండా ఫోన్‌లో జియోట్యాగింగ్ ఆప్షన్ డిజేబుల్ చేయాలి. మైనర్లు సోషల్ మీడియాలో చురుగ్గా ఉండకుండా తల్లిదండ్రులు నిఘా ఉంచాలి.

## సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. భీమవరంలోని భాజపా కార్యాలయంలో భోగి మంటవేసి సంక్రాంతి ఉత్సవాలను మంగళవారం ప్రారంభించారు. పండగలు వేడుకలు మాత్రమే కాదని అవి మన మూలాలను, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే సాధనాలు అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు ఐ.శ్రీదేవి, నాయకులు పాల్గొన్నారు.

భోగిమంట వెలిగిస్తున్న కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, నాయకులు

## శేషాచలం.. సర్వం సిద్ధం

**ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** సంక్రాంతి సంబరాలకు శేషాచలం ముస్తాబైంది. సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే శ్రీవారి ఆలయం విద్యుద్దీపాలంకరణలతో శోభాయమానంగా వెలుగొందుతోంది. పండగ రోజు గ్రామీణ ప్రాంతాల్లో దర్శనమిచ్చే సంస్కృతిని గుర్తుచేసేలా షాపింగ్ కాంప్లెక్స్ వెనుక సెట్టింగ్స్ వేశారు. బుధవారం ఉదయం సంబరాలు ప్రారంభం కానున్నాయి.

● ఈ చిత్రంలో కనిపిస్తున్నది వీరవాసరం 1వ వార్డులోని అరుంధతీపేట రహదారి. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోలేదు. పల్లె పండగ 2.0లో డబ్ల్యూబీఎం రహదారిగా అభివృద్ధి చేసేందుకు రూ.12 లక్షలు మంజూరు చేశారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అధికారులు వెల్లడించారు.

## పల్లె మోములో పండగ కళ

**జిల్లాకు రూ.38.65 కోట్లు కేటాయింపు**

**భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే:** సంక్రాంతితో గ్రామాలు కోలాహలంగా ఉన్నాయి. మరో వైపు పల్లె పండగ 2.0తో కొత్త శోభను సంతరించుకున్నాయి. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని రహదారులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో అభివృద్ధి చేస్తున్నారు.

పల్లె పండగ 1.0 కింద గత ఏడాది జిల్లా వ్యాప్తంగా రూ.51.03 కోట్లతో 423 పనులు చేపట్టి సుమారు 55 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు నిర్మించారు. తాజాగా ప్రభుత్వం పల్లె పండగ 2.0లో జిల్లాకు రూ.38.65 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే పలు గ్రామాల్లో పనులు కూడా ప్రారంభమయ్యాయి.

**400 మినీ గోకులాలు:** జిల్లా వ్యాప్తంగా 572 పనులు చేపట్టనున్నారు. వీటిలో రూ.31.67 కోట్లతో పల్లెల్లో 191 పనుల కింద 42 కిలోమీటర్ల పొడవున రహదారులను అభివృద్ధి చేయనున్నారు. రూ.3.56 కోట్లతో 356 పనులుగా అయిదు కిలోమీటర్ల పొడవున సీసీ డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తారు. వీటితో పాటు పాలకోడేరు, వీరవాసరం గ్రామాల్లో రూ.15 లక్షలతో చెరువు గట్లను వాకింగ్ ట్రాక్‌లుగా అభివృద్ధి చేయనున్నారు. రూ.2.50 కోట్లతో 13 శ్మశానవాటికలు బాగు చేయనున్నారు. 400 మినీ గోకులాల నిర్మాణానికి అనుమతులు వచ్చాయని డ్వామా పీడీ కేసీహెచ్.అప్పారావు తెలిపారు. ఈ పనులను వేగంగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

(c) eenadu

హెల్పింగ్ హార్ట్స్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీతారామలక్ష్మి

## సాటి వారికి సాయమందించాలి: తోట

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** అవసరంలో ఉన్నవారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సాయమందించాలని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన కైండ్‌నెస్ వాల్ కేంద్రాన్ని ఆమె మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ఎవరైనా వారికి అవసరం లేని వస్తువులను ఇస్తే వాటిని భద్రపరిచి వాటిని అవసరమైన వారికి అందించేందుకు దీన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి సుజాతరామచంద్రరాజు, తెదేపా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పింఛను కావాలంటే.. డబ్బులడుగుతున్నారు!

- 'డయల్ యువర్ ఏడీ'కి వెల్లువెత్తిన సమస్యలు
- పరిష్కరిస్తామన్న విభిన్న ప్రతిభావంతుల, వయో వృద్ధుల, హిజ్రాల సంక్షేమ శాఖ ఏడీ

సమస్యలు వింటున్న రామ్‌కుమార్

**ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:** వృద్ధాప్యంలోని తన ఆలనాపాలనా చూసేవారు లేరని ఒకరు.. శారీరక వైకల్యంతో ఏ పని చేయలేక పోతున్నానని మరొకరు.. సదరం ధ్రువపత్రమున్నా తమను పట్టించుకోవడం లేదని ఇంకొకరు.. ఇలా వృద్ధులు, దివ్యాంగులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. అందరిదీ ఒకటే సమస్య.. అందరిదీ పింఛను వ్యథ. 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ ఏడీ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది ఫోను చేసి తమ దీనగాథలు వెల్లబుచ్చారు. విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల, హిజ్రాల సంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ సంచాలకుడు బి.రామ్‌కుమార్ ఆయా సమస్యలు విని సానుకూలంగా స్పందించారు.

❓ **సమస్య :** మా అబ్బాయికి దివ్యాంగుల విభాగంలో పింఛను పొందడానికి సచివాలయంలో దరఖాస్తు చేశా. అక్కడి ఉద్యోగి రూ.30 వేలు ఇస్తే పింఛను మంజూరు చేయిస్తానని చెబుతున్నారు. **- పి.రంగారెడ్డి, తణుకు**

✎ సంబంధిత ఉద్యోగిపై చర్యలకు నివేదిస్తాం.

❓ మా అక్క అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యారు. ప్రస్తుతం రూ.6 వేల పింఛను వస్తోంది. వైకల్య శాతం 90 ఉన్నందున.. పింఛను మొత్తాన్ని రూ.15 వేలకు పెంచగలరు.
**- ఎం.సాంబమూర్తి (పాతపాడు), కె.వెంకట లక్ష్మమ్మ(మీనవల్లూరు)**

✎ వైద్యుడి ధ్రువపత్రం పొందాల్సి ఉంటుంది. ఇలాంటి వారి సౌకర్యార్థం త్వరలో భీమవరంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తాం. ఆ వివరాలు మీకు తెలియజేస్తాం.

❓ నా వయసు 78 ఏళ్లు. 2020 వరకు వృద్ధాప్య పింఛను వచ్చేది. నా పేరున రెండు విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయంటూ తొలగించారు. ఒక కనెక్షన్ మాత్రమే ఉన్నట్లు నిర్ధారించుకున్నా. కానీ, పింఛను ఇవ్వడం లేదు. బైపాస్ సర్జరీ చేయించుకున్నా. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా. పింఛను పునరుద్ధరించగలరు.
**- సత్యనారాయణరావు, పాలకొల్లు**

❓ మా అబ్బాయికి 11 ఏళ్లు. అతడికి 75 శాతం వైకల్యమున్నట్లు సదరం ధ్రువపత్రంలో నమోదైంది. పింఛను మాత్రం మంజూరు కావడం లేదు.
**- సత్యనారాయణ, వాసవీ పెనుగొండ**

✎ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

❓ దివ్యాంగుడైన నేను సదరంలో ధ్రువపత్రం పొందాను. గత ప్రభుత్వ హయాంలో పింఛనుకు దరఖాస్తు చేసుకున్నా. ఆన్‌లైన్‌లోనూ నమోదు చేశారు. నేటికీ పింఛను మంజూరు కాలేదు.

❓ 75 ఏళ్ల వయసున్న నాకు పింఛను మంజూరు కాలేదు.
**- ఏ.వీరభద్రరావు, పీవీ సుబ్బారావు(భీమవరం), పి.వెంకన్న(దొడ్లపూడి)**

✎ ప్రభుత్వం నుంచి ఆమోదం లభించగానే అర్హులకు పింఛన్లు మంజూరవుతాయి.

క్రీడాకారులతో మంత్రులు కొండపల్లి, నిమ్మల

## తెలుగువారి సత్తాచాటే క్రీడ కబడ్డీ

**పాలకొల్లు, న్యూస్‌టుడే:** తెలుగువారి సత్తాచాటే క్రీడ కబడ్డీ అని రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యవేక్షణలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను తిలకించేందుకు ఆయన మంగళవారం వచ్చారు. మంత్రి నిమ్మల 11 ఏళ్లుగా ఏటా సంక్రాంతికి జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్‌కు తాను గౌరవ అధ్యక్షుడిగా కొనసాగుతున్నానని చెబుతూ.. పాలకొల్లులో రసవత్తరంగా జరుగుతున్న పోటీలను తిలకించడం సంతృప్తినిచ్చిందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్‌లతో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తెదేపా నాయకులు గండేటి వెంకటేశ్వర్లు, పెచ్చెటి బాబు, పీతల శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్, పర్యవేక్షకులు రావూరి అప్పారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండండి: ఎస్పీ

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** సంక్రాంతిని సంప్రదాయ రీతిలో కుటుంబ సభ్యులతో చేసుకోవాలని ఎస్పీ అద్నాన్ నయిం అస్మి తెలిపారు. భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఆయన అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

# ఎటు చూసినా.. ఎక్కడికెళ్లినా.. రద్దీ

**భీమవరం, భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** సంక్రాంతి వచ్చిందంటే చాలు భీమవరం కిక్కిరిసిపోతోంది. సాధారణ రోజుల్లో ఇక్కడ ట్రాఫిక్ సమస్య సాధారణం. ప్రస్తుతం పండుగ వేళ రాకపోకలు పెరిగి.. ఇతర ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వచ్చేవారు, కోడి పందేలు వీక్షించేందుకు, బంధువులతో సరదాగా గడిపేవారు ఇలా వచ్చి ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నారు. షాపింగ్ మాల్స్ కూడా రద్దీగా కనిపించాయి. బిల్లు చెల్లించడానికి గంటల తరబడి లైన్లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

బస్టాండ్లలోనూ.. పండగ రద్దీ ఆర్టీసీ బస్‌స్టేషన్లలో బాగా కనిపించింది. ఉన్న బస్సులతో పాటు అదనపు సర్వీసులను ఏర్పాటు చేసినా ప్రయాణికుల సంఖ్య రెట్టింపు పెరిగింది. కొందరు వేచి చూడలేక ఆటోలను ఆశ్రయించారు. జిల్లా కేంద్రమైన భీమవరంలోని కొత్త, పాతబస్‌స్టేషన్ల వద్ద మంగళవారం ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంది.

భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్‌లో స్తంభించిన వాహనాలు

పోటీ పడి బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

# ప్రయాణం సవ్యంగా.. సాఫీగా

- కలపర్రు టోల్‌ప్లాజా వద్ద పక్కా ఏర్పాట్లు
- అన్ని గేట్ల నుంచి రాకపోకలు

**ఈనాడు-ఏలూరు:** సంక్రాంతి పండగకు సొంతూళ్లకు చేరుకోవటానికి ఎన్ని కష్టాలకోర్చాల్సి వస్తుందోనని చాలా మంది ప్రయాణికులు ఆందోళన చెందారు. అయితే వారి వాహనాలు ఎక్కడా ఆగకుండా సాఫీగా.. సవ్యంగా సాగేలా ఏలూరు పోలీసులు తీసుకున్న చర్యలు ఫలించాయి. ఈ నెల 9 నుంచే పెద్ద సంఖ్యలో హైదరాబాద్, విజయవాడ వైపు నుంచి వాహనాలు కలపర్రు టోల్‌ప్లాజా మీదుగా ఏలూరు వైపు వెళతాయని అంచనా వేసి ఆ రోజు నుంచే టోల్‌ప్లాజా నిర్వాహకులతో మాట్లాడి తొలుత నాలుగు, తర్వాత 6 ప్రస్తుతం అన్ని గేట్లు తెరిపించి వచ్చిన వాహనం వచ్చినట్లు ఇక్కడ ఆగకుండా వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవటంతో గడిచిన ఐదు రోజుల నుంచి ట్రాఫిక్ సమస్య ఏర్పడలేదు. మొదటి రోజు కీసర టోల్‌ప్లాజా వద్ద ఏర్పడిన ట్రాఫిక్ ఇబ్బందులతో ప్రభుత్వం అన్ని జిల్లాల ఎస్పీలను అప్రమత్తం చేసింది. దీంతో జిల్లా ఎస్పీ కిశోర్ కలపర్రు వద్ద ఎక్కువ [illegible] వాహన రాకపోకలను అంచనా వేసి [illegible] వైపు ప్రయాణమయ్యేలా చర్యలు తీసుకున్నారు. అత్యధికంగా ఈనెల 11న 29 వేలకు పైగా వాహనాలు వెళ్లాయి. మంగళవారం బాగా రద్దీ ఉంటుందని భావించారు. అయితే రాత్రి 8 గంటల దాకా పరిశీలిస్తే 19 వేల పైచిలుకు వాహనాలే వచ్చాయని పోలీసు వర్గాలు తెలిపాయి.

ఏలూరు వైపు సాగుతున్న వాహనాలు

వాహనాల రద్దీ ఇలా..

| తేదీ | వాహనాల సంఖ్య |
|---|---|
| 9 | 18082 |
| 10 | 28455 |
| 11 | 29483 |
| 12 | 12384 |
| 13 | 19541 |

అన్నీ తెరిపిస్తే ఇబ్బంది [illegible].. తొలుత అన్ని గేట్లను తెరవటానికి నిర్వాహకులు అంగీకరించలేదు. [illegible] ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని మూడు గేట్ల నుంచే వాహన రాకపోకలు సాగించేవారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు వచ్చేవి. అయితే పండగ ముందు, తర్వాత ఈనెల 20 వరకు అన్ని గేట్లు తెరవాలని అన్నింటి వద్ద టోల్ రుసుములు స్వీకరించాలని ఎస్పీ ఆదేశించటంతో [illegible] వరకు గేటు తెరిచేవారు కాదు. ప్రస్తుతం ఆ విధానానికి పోలీసులు స్వస్తి చెప్పించటంతో సవ్యంగా వాహనాలు కదులుతున్నాయని అధికారులు వివరించారు.

భీమవరం అర్బన్, వీరవాసరం, పాలకోడేరు, న్యూస్‌టుడే

## భగవంతుడి ఆశీస్సులతో త్వరలో ప్రభాస్ పెళ్లి

**భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** భగవంతుని ఆశీస్సులతో త్వరలో హీరో ప్రభాస్ వివాహం జరుగుతుందని సినీనటుడు కృష్ణంరాజు సతీమణి శ్యామలా దేవి అన్నారు. మంగళవారం మావుళ్లమ్మ దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసి భీమవరంలోని ఆలయానికి వచ్చిన ఆమెను పలువురు విలేకర్లు ప్రభాస్ పెళ్లెప్పుడు అని ప్రశ్నించినపుడు పైవిధంగా స్పందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బంగారు చీరతో అలంకరించిన మావుళ్లమ్మను దర్శించుకోవాలని ఉందన్నారు.

మావుళ్లమ్మ సన్నిధిలో శ్యామలాదేవి తదితరులు

## క్రికెట్ పోటీల నిర్వహణకు మరిన్ని సౌకర్యాలు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరంలో క్రికెట్‌ను మరింత ప్రోత్సహించడానికి అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ అన్నారు. డీఎన్నార్ కళాశాల ఆవరణలోని గన్నాబత్తుల క్రీడామైదానంలో మూడురోజులుగా జరిగిన 1980 రీయూనియన్ క్రికెట్ టోర్నమెంటు మంగళవారం ముగిసింది. యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ భీమవరంలో క్రికెట్ ఆడినరోజులు గుర్తుచేసుకున్నారు. బాల్యంలో క్రికెట్ ఆడిన క్రీడాకారులు నిర్వహించిన టోర్నీలో ఎమ్మెల్యేగా పాల్గొనడం ఆనందంగా ఉందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో డీఎస్ రాజు లెవెన్ ట్రోఫీ అందుకుంది. ఈ మ్యాచ్‌లో ఆడిన భీమవరం రెండో పట్టణ సీఐ జి.కాళీచరణ్ అత్యధికంగా 72 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. వైజాగ్ క్రికెట్ స్టేడియం అధ్యక్షుడు పులపర్తి ప్రశాంత్, గ్రంధి చల్లారావు, డీఎస్‌రాజు, బీహెచ్ మంగేశ్, పులగం శేషు తదితరులు పాల్గొన్నారు.

సానా సతీష్, పాకా వెంకట సత్యనారాయణ నుంచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంటున్న కాళీచరణ్, చిత్రంలో నాయకర్

## వైకాపా కార్యకర్త వేధింపులతో మనస్తాపం

### పురుగు మందు తాగిన చౌక దుకాణం డీలర్ భర్త

**గోపాలపురం, పోలవరం, న్యూస్‌టుడే:** వైకాపా కార్యకర్త కావాలని వేధిస్తూ, బెదిరింపులకు పాల్పడుతుండడంతో తట్టుకోలేక పురుగు మందు తాగుతున్నట్లు సెల్ఫీ వీడియో తీసి ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం దొండపూడిలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. మండలంలోని దొండపూడికి షేక్ మున్నీషా బేగం రేషన్ దుకాణం(నంబరు 40) నడుపుతున్నారు. అదే గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త(గతంలో వాలంటీరు) కె.శ్రీను గతంలో మున్నీషా బేగం భర్త షేక్ మస్తాన్‌ను అప్పుగా రూ.10 వేలు, లేని పక్షంలో పది కిలోల పంచదార ఇవ్వాలని అడిగాడు. దానికి ఆయన అంగీకరించకపోవడంతో ఆ విషయం మనస్సులో పెట్టుకుని మూడు రోజుల కిందట ఓ మహిళను దుకాణానికి తీసుకొచ్చి రేషన్ బియ్యం ఇవ్వాలని అడిగాడు. ఆ సమయంలో తూకంలో అవకతవకలు జరుగుతున్నట్లు వీడియో చిత్రీకరించి సామాజిక మాధ్యంలో పెట్టాడు. అది కాస్తా వైరల్ కావడంతో మనస్తాపానికి గురై తన తండ్రి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు మస్తాన్ కుమారుడు వల్లీ సాహెబ్ తెలిపారు. దీంతో ఆయనకు పోలవరం పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లామన్నారు. ఈ విషయం ఎస్సై పి.మనోహర్ వద్ద ప్రస్తావించగా దీనిపై తమకు ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం లేదన్నారు.

## ఫిబ్రవరి 15లోపు పంట రుణాలు అందించాలి: కలెక్టర్

మాట్లాడుతున్న నాగరాణి

**భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే:** అర్హులైన రైతులందరికీ ఫిబ్రవరి 15 లోగా పంట రుణాలు అందించాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. ఆ అంశంపై సంబంధిత అధికారులతో ఆమె మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. కౌలురైతులందర్నీ జిల్లాలో ఉన్న 128 సహకార సంఘాల్లో సభ్యులుగా నమోదు చేయించే కార్యక్రమం నెలాఖరుకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సభ్యత్వం కోసం రైతు రూ.300 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ✦ పక్కాగా జనగణన: జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇన్‌ఛార్జి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమరావతి నుంచి వర్చువల్‌గా నిర్వహించిన సమావేశాన్ని ఆమె కలెక్టరేట్ నుంచి వీక్షించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ✦ సంక్రాంతి శుభాకాంక్షలు: జిల్లా ప్రజలకు కలెక్టర్ నాగరాణి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

# గోదారి తీరం.. కొంగొత్త వైభవం

### ఘనంగా ముగిసిన జాతీయ సాయి పడవ పోటీలు

**ఈనాడు అమలాపురం, న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం:** గోదావరి కాలువలో నువ్వా నేనా అన్నట్లుగా రివ్వున దూసుకెళ్లిన పడవలు.. చేప పిల్లల కంటే వాయువేగంతో ఈత కొట్టిన క్రీడాకారులు.. ఆకాశాన్ని ముద్దాడే పతంగులు.. నేలతల్లికి మరింత శోభను తెచ్చిన రంగవల్లులు.. చవులూరించిన సంప్రదాయ వంటలు.. గత మూడురోజులుగా ఆత్రేయపురంలో కొనసాగిన సందడి ఇది. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరిట ప్రభుత్వం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు మంగళవారం సాయంత్రం ముగిసాయి.

500 మీటర్ల డ్రాగన్ పడవ పోటీలో తలపడుతున్న జట్లు

పడవ పోటీలంటే కేరళ మాత్రమే కాదని.. ఆతిథ్యానికీ.. ఆత్మీయతకు మారుపేరైన కోనసీమలోనూ నిర్వహించగలమని చాటి చెప్పింది ప్రభుత్వం. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సారథ్యంలో మూడు రోజుల పాటు వేడుకలు సాగాయి. చివరిరోజున కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ఎంపీ హరీష్ మాథుర్, మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, కె.శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు దాట్ల బుచ్చిబాబు, వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.

✦ ఆదివారం ఈత, రంగవల్లుల పోటీలు సాగగా, సోమవారం నుంచి డ్రాగన్ పడవ పోటీలు నిర్వహించారు. పడవ పోటీల్లో కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీలోని పలు ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. దాదాపు 22 జట్లు తలపడ్డాయి. విజేతలకు ట్రోఫీలు, భారీ నగదు పురస్కారాలను అందించారు. చివరి రోజు పతంగులు ఎగురవేసే పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీటిని హోంమంత్రి అనిత ప్రారంభించారు. లొల్ల లాకుల వద్ద ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్‌లో సంప్రదాయ వంటకాలను ప్రజాప్రతినిధులు రుచి చూశారు. ఆత్రేయపురం పూతరేకులను అనేకమంది కొనుగోలుచేశారు.

# తినేది విద్యార్థులు కాదు.. అక్రమార్కులు

### పాఠశాలల్లో దారి మళ్లుతున్న నిత్యావసరాలు

**బుట్టాయగూడెం, న్యూస్‌టుడే :** కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల పొట్ట కొడుతున్నారు కొందరు అక్రమార్కులు. వారికి పోషకాహారాన్ని తయారు చేసి పెట్టేందుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిత్యావసరాలను దారి మళ్లిస్తున్నారు. వేలేరుపాడు మండలం శివకాశీపురం బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి అక్రమంగా కారులో నిత్యావసరాలు తరలిస్తూ పట్టుబడటం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. తరచూ ఏదో ఓ చోట ఇటువంటి ఘటనలు వెలుగుచూస్తున్నాయి.

**మంచాల కింద బియ్యం..** పోలవరం మండలం చేగొండపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో మంచాల కింద అక్రమంగా తరలించేందుకు బియ్యాన్ని దాచినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారికి సమాచారం అందింది. దీంతో జంగారెడ్డిగూడెం సహాయ పౌర సరఫరాల అధికారి తనిఖీ చేయగా ఏడు బస్తాలు (175 కిలోలు) బియ్యం ఉన్నట్లు గుర్తించారు. గిరిజన సంక్షేమ శాఖ డీడీ పరిశీలించి అంతర్గత విచారణ చేస్తామని పేర్కొన్నారు.

గత నెల 17 నుంచి రెండు రోజుల పాటు పోలవరం, బుట్టాయగూడెం మండలాల్లోని ఆశ్రమ పాఠశాలలను ఎస్టీ కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి సందర్శించి సరకులను పరిశీలించారు. చేగొండపల్లి బాలురు, ఇటుకలకోట బాలికల పాఠశాలల్లో నాణ్యత లేని సరకులు, కూరగాయలు, నాసిరకం కోడిగుడ్లు ఉన్నట్లు గుర్తించారు. వాటిని వండి పెడితే విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరకుల సరఫరా టెండరును రద్దు చేసి కొత్తగా పిలవాలని అధికారులను ఆదేశించారు. అందుకోసం కమిషన్ కార్యదర్శి రామశేష ఐటీడీఏకు ఉత్తర్వులు జారీ చేశారు.

శివకాశీపురంలో పట్టుకున్న సరకులు

| ఆశ్రమ పాఠశాలలు: | పిల్లల సంఖ్య: |
|---|---|
| బాలురు: 12 | 2,279 |
| బాలికలు: 13 | 3,007 |

**కొరవడిన పర్యవేక్షణ..** శివకాశీపురం పాఠశాల నుంచి నిత్యావసరాల అక్రమ రవాణాకు పాల్పడటంపై అధికారులు విచారణ జరిపారు. నాలుగు క్వింటాళ్ల బియ్యం, నిత్యావసరాలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సరైన పర్యవేక్షణ, అజమాయిషీ కొరవడటమే ఇటువంటి ఘటనలకు కారణంగా భావిస్తున్నారు. అక్రమాలు జరగకుండా, లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఐటీడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు.

## పీత.. చేప అధరహో..!

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** సంక్రాంతి సందర్భంగా జిల్లాలో ఇళ్లన్నీ దూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధుమిత్రులతో కళకళలాడుతున్నాయి. ఆయా కుటుంబాలు వారు అతిథులకు ఏ లోటు లేకుండా చూడటంతో పాటు ఈ ప్రాంత వంటకాలను వండి వడ్డించేందుకు ఆసక్తి చూపుతుంటారు. దీంతో పండుగకు ముందే పీతలు, చేపలకు డిమాండ్ పెరిగింది. రెండు రోజుల కిందట కిలో రూ.2వేలు పలికిన పచ్చపీతలను మంగళవారం రూ.2500కు విక్రయించారు. కిలో రూ.600 వరకు ఉన్న రెడ్‌బ్రిక్ (మండ) పీతల ధర కూడా రూ.వెయ్యికి చేరింది. సముద్రం, కాలువలు, ఉప్పుటేరుల్లో దొరికే పండుగప్ప చేపలను కిలో రూ.800కు విక్రయిస్తున్నారు.

విక్రయానికి సిద్ధంగా పచ్చపీతలు

**బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)** (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -152 రిటైల్ ధర 179 చికెన్ విత్ స్కిన్ - 260, చికెన్ స్కిన్‌లెస్ - 295. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

## వెదురు సాగుతో రైతులకు అధిక ఆదాయం

**బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** వెదురు సాగు ద్వారా రైతులు అధిక ఆదాయాన్ని పొందొచ్చని తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం (రాజమహేంద్రవరం) ప్రధాన శాస్త్రవేత్త చల్లా వెంకట నరసింహారావు తెలిపారు. బుట్టాయగూడెం మండలం కేఆర్‌పురంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వెదురు సాగుపై రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ వ్యవసాయ భూముల్లో వెదురును ప్రధాన లేదా చుట్టూ రక్షణ పంటగా వేసుకోవచ్చన్నారు. మొక్క వేసిన మూడో ఏట నుంచి నలభై ఏళ్ల వరకు ఏటా ఆదాయం వస్తుందన్నారు. మొక్క నాటిన రెండేళ్ల వరకు అల్లం, పసుపు, అశ్వగంధ వంటి ఔషధ మొక్కలను అంతర పంటలుగా సాగు చేసి ఆదాయం పొందవచ్చన్నారు. అనంతరం మామిడి, జీడిమామిడి తోటల సాగులో యాజమాన్య పద్ధతులను వివరించారు. ఉద్యాన అధికారిణి ఎన్.ప్రసన్నలక్ష్మి, సర్పంచి ఉయికే బొజ్జి తదితరులు పాల్గొన్నారు.

## మద్ది క్షేత్రంలో పోటెత్తిన భక్తులు

**జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పోటెత్తారు. స్వామికి ప్రీతికరమైన తమలపాకులతో అష్టోత్తరం వంటి పూజాదికాలను ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.2,89,600 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.

**APSRTC టెండరు ప్రకటన** పల్లె వెలుగు

పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్లలో స్టాల్స్/ షాపులు, క్యాంటీన్, ఖాళీ స్థలములలో వ్యాపారములు చేసుకొనుటకు సీలు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.17-01-2026 నుండి తేది.27-01-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు మరియు తేది.28-01-2026 మ॥12.00 గం॥ల వరకు భీమవరం డిపో నందు అమ్మబడును. [illegible]

**92.7FM Rajamahendravaram** 92.7 Mee FM

**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**

సోమవారం నుంచి శుక్రవారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| లైట్ తీస్కో | సా॥ 5 - రా॥ 9 |
| సరదాగా కాసేపు | రా॥ 9 - రా॥ 12 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 12 - తె॥ 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

**EENADU Classifieds**

**BUSINESS SERVICES**

బంగారు బ్యాంకులో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

**REAL ESTATE**

**HOUSE FOR SALE**

G+1 HSC Sale Opp Bhimeswara Swamy Temple Bhimavaram, Mob: 9550523999 ground commercial space

న్యూ హౌస్ 232 sqy. E. 40 అ. రోడ్డు, జంగారెడ్డిగూడెం, సాయి బాలాజీ గ్రాండ్‌లో అమ్మకం. M: 9640879263

**LAND FOR SALE**

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

ఉంగుటూరు మండలం, [illegible] కలదు. Cont: 7416587480

**PLOT FOR SALE**

భీమవరం, PP రోడ్, భారతీయ విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సెల్: 9392122526.

VJA బందర్ హైవే, ORR, పోర్ట్ దగ్గర్లో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ పెనమలూరు, గండిగుంట, ప్లాట్స్ & 195గ॥ 2BHK, 67L నుండి సేల్. ✆ 95427 56666

RK Township వారి రాజమండ్రి వెంకటాపై సంక్రాంతి Gold ఆఫర్ కలదు. వివరాలకు: బ్రాంచ్ మేనేజర్, Contact Cell: 99490 91197.

ఉంగుటూరు మండలం, నాచుగుంట విలేజ్‌లో గేటెడ్ కమ్యూనిటీ ఇండ్ల స్థలములు అమ్మకమునకు కలవు. Cont: 74165 87480.

**JOBS**

ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీకి [illegible] సెక్యూరిటీ ఆఫీసర్ (Ex. సర్వీస్‌మెన్) [illegible] Cont: 83096 50572, 74167 12755, 94937 85599.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర**

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.50 పైసా
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

# భీమవరం

• భీమవరం • ఉండి

## గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి : జేసీ

మాట్లాడుతున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

**రాయకుదురు(వీరవాసరం), న్యూస్‌టుడే:** రైతులు పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పులు ఉంటే వాటి పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం రాయకుదురు పంచాయతీలో రైతులను కలిసి మాట్లాడారు. భూముల రీసర్వేలో సమస్యలు, పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పుల సవరణల కోసం ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ రామాంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

## ఆదిలక్ష్మి ఉత్సవాలు ప్రారంభం

గజమాల అలంకరణలో ఆదిలక్ష్మి అమ్మవారు

**భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** గునుపూడి గ్రామ దేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మవారి వార్షిక జాతర మహోత్సవం అమ్మవారికి ఉదయం 9.45 గంటలకు సహస్ర నామ కుంకుమ పూజతో మంగళవారం ప్రారంభించారు. నిర్వాహకులు రజక యూత్ అసోసియేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో అమ్మవారి గరగల ఆలయం నుంచి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మహా నివేదన సమర్పించారు. అనంతరం ఆలయం నుంచి ప్రత్యేక వాహనంలో అమ్మవారి ప్రతిమతో గునుపూడి ప్రధాన రహదారుల మీదుగా ఊరేగింపు బాణసంచా కాల్పులతో సాయంత్రానికి ఆలయానికి చేరుకుంది. ఈనెల 25 వరకు రోజూ అమ్మవారికి కుంకుమ పూజలు, రాత్రి సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించనున్నట్లు రజక యూత్ సభ్యులు తెలిపారు.

## వైభవంగా అష్టదళ పాదపద్మారాధన

**భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** పుష్యమాసం ఆఖరి మంగళవారం సందర్భంగా జువ్వలపాలెం రోడ్డులో ఉన్న పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు. రాత్రి స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన నేత్రపర్వంగా నిర్వహించారు.

## కొనసాగుతున్న మండోదరమ్మ జాతర

అమ్మవారిని దర్శించుకుంటున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

**గుమ్ములూరు(ఆకివీడు), న్యూస్‌టుడే:** మండలంలోని గుమ్ములూరు గ్రామ దేవత మండోదరమ్మ జాతర మహోత్సవాలను మూడేళ్లకోసారి నిర్వహిస్తారు. డిసెంబర్ 24న ప్రారంభమైన ఉత్సవాలు నెల రోజుల పాటు అంటే జనవరి 21 వరకు కొనసాగుతాయి. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారికి రెండో సేవాకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## శ్రీవారి అన్నదాన భవనానికి విరాళం

ఆలయ ఛైర్మన్ శివరామరాజుకు విరాళాన్ని అందిస్తున్న దాత

**కాళ్ల కూరు(కాళ్ల), న్యూస్‌టుడే:** కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నదాన భవనానికి ఏలూరుపాడు గ్రామానికి చెందిన సంకా శ్రీనివాసరావు గుప్త కుటుంబ సభ్యులు రూ.2.50 లక్షలు విరాళం అందించారు. మంగళవారం ఈ మొత్తాన్ని ఛైర్మన్ శివరామరాజుకు అందించారు. దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి ప్రతిమతో సత్కరించామని ఈవో అరుణ్‌కుమార్ తెలిపారు.

## ప్రధానార్చకుడు మల్లికార్జునశర్మ ప్రమాణస్వీకారం

**భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ ధర్మకర్తల మండలి ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా ప్రధానార్చకుడు మల్లికార్జునశర్మతో ఆలయాధికారి నగేష్ మంగళవారం ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయాధికారి, ధర్మకర్తల మండలి ఛైర్మన్, సభ్యుల సమక్షంలో అమ్మవారి సన్నిధిలో ఈ కార్యక్రమం సాగింది.

# సంక్రాంతి వచ్చింది... సరదాలు తెచ్చింది

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** జిల్లాస్థాయి క్రీడా సంబరాలను భీమవరం డీఎన్నార్ కళాశాల ప్రాంగణంలోని గన్నాబత్తుల క్రీడామైదానంలో మంగళవారం నిర్వహించారు. సాంప్రదాయ క్రీడా పోటీల్లో మహిళలు, పురుషులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆనాటి చిన్నారులకు గాలిపటాల పోటీలు నిర్వహించారు. తొక్కుడు బిళ్ల, స్కిప్పింగ్, టగ్ ఆఫ్ వార్, కర్రసాము, ఏడు పెంకులు ఆటల్లో విజేతలకు బహుమతులు అందించినట్లు డీఎస్‌డీవో ఎస్.మోహన్‌దాస్ తెలిపారు.

భీమవరంలో తొక్కుడు బిళ్ల పోటీలో మహిళలు

మోగల్లులో కుర్చీలాట

**వైభవంగా సంబరాలు..** పాలకోడేరు శివారు మోగల్లు గోస్తని తీరం ఆవరణలో క్షత్రియ సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. భోగి మంటలు, గంగిరెద్దులు, డప్పు, తాళ, మేళాలతో సంబరాలను ప్రారంభించారు. మహిళలకు, యువతలకు ముగ్గులు, మ్యూజిక్ ఛైర్స్, తాడాట పోటీలు నిర్వహించారు. చిన్నారులు, పిల్లల నృత్యాలు, గేయాలతో అలరించారు.

**ఆకివీడు, న్యూస్‌టుడే:** ఆకివీడు మాదివాడ, అయిభీమవరం, చినకాపవరం తదితర గ్రామాల్లో మంగళవారం సాయంత్రం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగవల్లులు, లెమన్ స్పూన్, కుర్చీలాట తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి తనయుడు ఆక్వా పారిశ్రామికవేత్త తోట జగదీష్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో మంగళవారం రాత్రి సంబరాలు నిర్వహించారు. సంప్రదాయం ఉట్టిపడేలా చేసిన ఏర్పాట్లు ఆకట్టుకున్నాయి. రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

**తెదేపా ఆధ్వర్యంలో.. భీమవరం అర్బన్:** తెదేపా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భీమవరంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో భోగిమంటను వేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోలాటప్రదర్శనలో తెలుగుమహిళా విభాగం ప్రతినిధులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు.

భోగి మంట వెలిగిస్తున్న సీతారామలక్ష్మి, నాయకులు

## ముగిసిన పోటీలు

**వీరవాసరం, న్యూస్‌టుడే:** సంస్కృతి సంప్రదాయాలకు తెలుగు పండగలు ప్రతీకలని పలువురు వక్తలు అన్నారు. వీరవాసరంలో కొల్లా భాస్కరమ్మ, గుండా లక్ష్మీరత్నావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి క్రీడా పోటీలు ముగిశాయి. మంగళవారం రాష్ట్రస్థాయి కబడ్డీ ఫైనల్ పోటీలో తూర్పు గోదావరి జిల్లా జట్టుపై ఎన్టీఆర్ జిల్లా జట్టు గెలుపొందింది. అలాగే ఇక్కడ నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఇండియన్ క్రికెట్ అసోసియేషన్ మేనేజర్ పులపర్తి ప్రసాంత్, వంగవీటి ఆశ కిరణ్ బహుమతులు అందజేశారు. పోటీలను ప్రముఖ సినీ నటుడు జెమినీ సురేష్ కొద్ది సేపు తిలకించారు. ✦ నవుడూరు, కొణితివాడ గ్రామాల్లో మంగళవారం సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కొణితివాడలో క్షత్రియ కార్పొరేషన్ డైరక్టర్ యరకరాజు హరిహరరాజు, నవుడూరులో కూటమి నాయకులు మన్నే శ్రీనివాస్, మళ్ళ తులసీరాం బాబు, వీరవల్లి చంద్రశేఖర్, వీరవాసరంలో కొల్లా భాస్కరమ్మ, గుండా లక్ష్మీరత్నావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్పీటీసీ సభ్యుడు గుండా జయప్రకాశ్‌నాయుడులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## నేటి నుంచి పెళ్లికూతురమ్మ ఉత్సవాలు

**ఆచంట, న్యూస్‌టుడే:** ఆచంట మండలం శేషమ్మచెరువు వద్ద ఉన్న ఆలయంలో పెళ్లి కూతురమ్మ కల్యాణ మహోత్సవాలు బుధవారం ప్రారంభం కానున్నాయి. తొలిరోజు వధూవరుల ప్రతిమలను పల్లకిలో కొలువుదీర్చి ఆచంట గ్రామంలో ఊరేగిస్తారు. గురు, శుక్ర వారాల్లో ఆచంట- వాసవీ పెనుగొండ మండలాల మధ్య శేషమ్మ చెరువు పరిధిలో తిరునాళ్లు నిర్వహిస్తారు.

## ఉత్సవాలు ప్రారంభించడం నా అదృష్టం

**భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ ఉత్సవాల్లో భాగంగా ఆలయ కళా వేదికపై నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి మంగళవారం రాత్రి ప్రారంభించి మాట్లాడారు. వేడుకలను రెండో సారి ప్రారంభించే అకాశం రావడంతో అమ్మవారి ఆశీస్సులేనని ఆయన అన్నారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు పలువురు పాల్గొని మాట్లాడారు. తొలిగా తుమ్మల నాగమణి భాగవతారిణి (రామచంద్రపురం) వారిచే హరికథ గానం, అనంతరం సాయి కళా స్రవంతి(హైదరాబాద్) వారిచే 'గణపతి మహాత్యం' నాటకం ప్రదర్శించారు.

రిబ్బను కత్తిరిస్తున్న కమిషనర్ రామచంద్రారెడ్డి, కమిటీ ప్రతినిధులు

## ఆత్మీయ కలయిక

**ఆకివీడు, న్యూస్‌టుడే:** ఆకివీడు పులవర్తి లక్ష్మణస్వామి ఉన్నత పాఠశాలలో 1980-81 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులంతా కలిసి సంతోషంగా గడిపారు. మంగళవారం రాత్రి స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మిత్రుల్లో ఒకరైన కెనరా బ్యాంకు విశ్రాంత సీఈవో కలిదిండి సత్యనారాయణరాజు, లక్ష్మీ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు మోటుపల్లి రామవరప్రసాద్, వాడపల్లి జగన్, కె.రామలక్ష్మి, గొంట్లా గణపతి తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణరాజు దంపతులను సత్కరిస్తున్న స్నేహితులు

## చెత్త, వ్యర్థాల తొలగింపు

**ఆకివీడు, న్యూస్‌టుడే:** ఆకివీడు సిద్ధాపురం రైల్వే గేటు పక్క నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే రహదారి పక్కన చెత్త, వ్యర్థాలు గుట్టగా ఉండి దుర్వాసన వెదజల్లుతున్న తీరు, ప్రయాణికుల ఇబ్బందులపై డిసెంబర్ 31వ తేదీన 'ఈనాడు'లో 'ముక్కు మూసుకుని వెళ్లాల్సిందేనా' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సోమ, మంగళవారం జేసీబీ యంత్రం, పారిశుద్ధ్య కార్మికుల సహాయంతో చెత్తను పూర్తిగా తొలగించి, ట్రాక్టర్లతో డంపింగ్ యర్డుకు తరలించారు.

## డైరీ ఆవిష్కరణ

**భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఏపీ వ్యవసాయాధికారుల సంఘం డైరీ-2026ని కలెక్టర్ నాగరాణి మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు, ఆ శాఖ సహాయ సంచాలకులు, మండలాధికారులు పాల్గొన్నారు.

## కొత్త చట్టం రాష్ట్రానికి భారం

**భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే:** మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడంతోపాటు దానికి సవరణల చేయడంతో శ్రామికులకు, రాష్ట్రాలకు నష్టం కలుగుతుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సత్యనారాయణ అన్నారు. పని హక్కును కాపాడుకుందాం.. కొత్త చట్టం రాష్ట్రానికి భారం.. కార్పొరేట్లకు లాభం పేరుతో రూపొందించిన పోస్టర్‌ను సీపీఎం రాష్ట్ర నాయకుడు మంతెన సీతారాం మంగళవారం భీమవరంలో ఆవిష్కరించారు. ఉపాధి హామీ చట్టం మార్పుతో కలిగే నష్టాలను ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం చేయనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు జుత్తిగ నరసింహమూర్తి, ఎం.వైకుంఠరావు, మల్లిపూడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పాందువ్వ శ్రీను ఉన్నత స్థితికి చేరాలి

**మహదేవపట్నం(ఉండి), న్యూస్‌టుడే:** సీఎం చంద్రబాబు నాయుడు కార్యక్రమాల సమన్వయకర్త మంతెన వెంకట సత్యనారాయణరాజు(పాందువ్వ శ్రీను) రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థితికి చేరాలని తాము ఆకాంక్షిస్తున్నామని పలువురు వక్తలు పేర్కొన్నారు. పాందువ్వ శ్రీను పుట్టిన రోజు వేడుకలు మహదేవపట్నంలోని వృద్ధాశ్రమంలో మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు. తెదేపా నాయకుడు దెందుకూరి నాని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలిగొట్ల తెదేపా ఎంపీటీసీ సభ్యుడు రుద్రరాజు యువరాజు తదిరులు వృద్ధులకు భోజనాలు, పండ్లు, బిస్కట్లు అందజేశారు.

## సినీ మాటల రచయిత, నిర్మాతలకు సత్కారం

**భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే:** సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు పొందుతున్న భీమవరానికి చెందిన మాటల రయిత మారోజు నాగ, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణలను మార్నింగ్ కాఫీ క్లబ్ ప్రతినిధులు మంగళవారం సత్కరించారు. సంక్రాంతి పండగకు పట్టణానికి వచ్చిన వారిని క్లబ్ ప్రతినిధులు కలిసి తాడిమళ్ల వారి కాంప్లెక్స్‌లో సత్కరించి మాట్లాడారు. మెగా స్టార్ చిరంజీవి నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రానికి సహాయ మాటల రచయితగా ఒక ప్రత్యేక స్థానాన్ని పొందిన మారోజు నాగ, శత చిత్రాల నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మన భీమవరం వారు కావడం ఎంతో గర్వంగా ఉందని క్లబ్ కన్వీనర్లు బి.రాంబాబు, వి.శ్రీనివాస్, పీఆర్వో బి.శ్రీనివాసరావు తదితరులు అన్నారు.

నాగ, రామసత్యనారాయణతో క్లబ్ ప్రతినిధులు

## పేరడీ పాటలతో సంక్రాంతి కవితా గోష్ఠి

**భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే:** పేరడీ పాటలతో సంక్రాంతి కవితా గోష్ఠిని నర్సయ్యఅగ్రహారంలో ఉన్న శ్రీవిజ్ఞాన వేదిక కార్యాలయంలో నిర్వహించారు. సంక్రాంతి సంబరాల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి వైభవంపై నిర్వహించిన కవితా గోష్ఠిలో సాహితీ వేత్తలు, రచయితలు, కళాకారులు పాల్గొని మాట్లాడారు. సాహితీవేత్త కె.గోపాలశర్మ సంక్రాంతి పాటలను పేరడీలతో చమత్కార రీతిలో ఆలపించగా పలువురు సంక్రాంతి పద్యాలు గానం చేసి అలరించారు. మావుళ్లమ్మ ఆలయ ధర్మకర్త అరసవల్లి సుబ్రహ్మణ్యం, కళాకారులు జె.శ్రీనివాస్, ఎం.సీతారామప్రసాద్, ఛాన్‌బాషా, ఎం.మణికుమార్, సత్యనారాయణరాజు నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.

సత్కారం పొందిన సాహితీ వేత్తలు, రచయితలు, కళాకారులు

## ఉండి బస్టాండ్‌కు కొత్త వెలుగు

**ఉండి, న్యూస్‌టుడే:** ఉండి బస్టాండ్‌కు కొత్త వెలుగొచ్చింది. వర్షమొస్తే చాలు మడుగులా మారిపోయి కనీసం అడుగు పెట్టేందుకు వీల్లేని పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు చవిచూసిన ప్రయాణికులు, వాహనచోదకులకు త్వరలో విముక్తి లభిస్తోంది. ఏడు నెలల కిందట బస్టాండ్‌లోకి అడుగు పెట్టిన ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు సుందరీకరణకు రూపకల్పన చేశారు. చుట్టూ పల్లపు ప్రాంతాన్ని మట్టితో మెరక చేయించారు. మురుగునీటి పారుల సౌకర్యాన్ని కల్పించారు. మరుగుదొడ్లను ఏర్పాటుచేయించారు. కలెక్టర్ నాగరాణితో కలిసి ఇటీవల పరిశీలించిన ఆయన రూ.25 లక్షల నిధులొచ్చాయని, సంక్రాంతికి సీసీ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ప్రయాణికులకు భరోసా కల్పించారు. సీసీ రహదారిపై కూలింగ్ పనులు జరుగుతున్నాయని పంచాయతీ శాఖ డీఈఈ శ్రీనివాసరావు తెలిపారు. రహదారి నిర్మాణంతో ప్రధాన సమస్యకు విముక్తి లభించింది.

ఉపాధి నిధులతో నిర్మించిన రోడ్డు

## చికిత్స పొందుతూ మృతి

**ఆకివీడు, న్యూస్‌టుడే:** మండలంలోని దుంపగడప గ్రామానికి చెందిన కవిటపు మల్లికార్జునరావు(51) అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ, నొప్పిని భరించలేక ఈ నెల 10న గడ్డి మందు తాగాడు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 12వ తేదీ అర్ధరాత్రి మృతి చెందినట్లు అతని భార్య కనకదుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వరరావు తెలిపారు.

## దాడిపై ఫిర్యాదు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరం గునుపూడికి చెందిన జి.నానిబాబుపై 8 మంది దాడి చేశారని ఫిర్యాదు అందినట్లు ఎస్సై బి.వై కిరణ్‌కుమార్ తెలిపారు. పాత గొడవలను పురస్కరించుకుని ఈ నెల 1న దాడి చేయగా మంగళవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## అదనపు కట్నం కేసు నమోదు

**ఉప్పులూరు(ఉండి), న్యూస్‌టుడే:** అదనపు కట్నం తీసుకురావాలని తనను వేధిస్తున్నారని ఒక వివాహిత ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని ఉండి పోలీసులు మంగళవారం తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు వివరాలిలా ఉన్నాయి. ఉప్పులూరు గ్రామానికి చెందిన శాంత కుమారికి గతేడాది జూన్‌లో మాతంగి సాయిబాబాతో వివాహమైంది. అప్పట్లో రూ.మూడు లక్షల నగదు, ఆరు కాసుల బంగారాన్ని పసుపు కుంకుమల కింద ఇచ్చారు. అదనపు కట్నం తీసుకువాలని తన భర్త, అత్త, మరిది, తోటికోడలు వేధిస్తున్నారని శాంతకుమారి ఆరోపిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు వివరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్ల పంపిణీ

**రాయకుదురు(వీరవాసరం), న్యూస్‌టుడే:** లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతిని వీరవాసరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రాయకుదురులో నిర్వహించారు. 53 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ(దాసు), సభ్యులు పి.రామకృష్ణ, పి.ప్రసన్న, పి.శ్రీనివాస్, ఎ.రామారావు, ఎంవీ.సుబ్బారావు, డి.శ్రీనివాస్, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పండక్కొస్తే.. కుక్క కరిచింది

భీమవరంలో శునకాల గుంపు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** జిల్లాలో గత వారం రోజులుగా కుక్క కాటు బాధితుల సంఖ్య పెరిగింది. ఎక్కడ చూసినా గుంపులుగా శునకాలు ఉంటున్నాయి. నడిచి వెళ్తున్నవారితో పాటు వాహన చోదకులను వెంటాడుతున్నాయి. సంక్రాంతి పండగకు వస్తున్న బంధువులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలి.

- హైదరాబాద్‌కు చెందిన సునీత అనే చిన్నారి పాలకోడేరులోని బంధువుల ఇంటికి సంక్రాంతికి వచ్చింది. ఇంటి గుమ్మంలో ఆడుకుంటుండగా కుక్క కరిచింది.
- వీరవాసరంలో ఒక్కరోజులో 8 మంది కుక్కకాటు బాధితులు నమోదయ్యారు.
- భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలో గత మూడురోజులుగా కుక్క కాటు బాధితుల సంఖ్య పెరిగింది. రోజుకు 15కు పైగా నమోదు కాగా వారిలో ఎక్కువమంది ఇతర ప్రాంతాల నుంచి బంధువులు ఇంటికి వచ్చినవారు ఉండటం ఆందోళనకరం.

పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా కుక్కల సంఖ్య పెరిగింది. వాటి సంతానోత్పత్తి నిరోధక శస్త్రచికిత్సలకు పలుచోట్ల ఏర్పాట్లు చేసినా అవి మూతబడ్డాయి. దాంతో ఎక్కడ చూసినా గుంపులుగా ఉంటున్నాయి. వాటిలో ఒక్కటి మొరగడం ఆరంభిస్తే మిగిలినవి వంత పాడతాయి. ఒక్కటి వెంబడించినా సరే మిగిలినవి కూడా సహకరిస్తాయి. అలాంటి స్థితిలో తప్పించుకునే క్రమంలో వాహన చోదకులు పడిపోయి గాయపడటం జరుగుతుంది. కొత్త వ్యక్తులు కనిపించినా వెంబడిస్తాయి, పిల్లల్ని చూడగానే కొన్ని శునకాలు మీద పడతాయని పశు వైద్య చికిత్సా నిపుణులు చెబుతున్నారు. వాటిని చూసి పరిగెడితే వెంబడిస్తాయంటున్నారు. ప్రభుత్వాసుపత్రులన్నింటిలో యాంటీ రేబిస్ వ్యాక్సీన్ అందుబాటులో ఉందని వైద్యాధికారులు తెలిపారు. కుక్క కరిస్తే ఆలస్యం చేయకుండా చికిత్స చేయించాలన్నారు.

## మారుమూల మార్గాలకు మోక్షం

### కలిసొచ్చిన ఉపాధి నిధులు

**ఉండి, న్యూస్‌టుడే:** మారుమూల ప్రాంతాలను కలిపేచోట్ల సిమెంట్ కాంక్రీటు రహదారుల నిర్మాణంతో కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. ఉండి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉపాధి హామీ పథకం నుంచి 18 పనులకు కలెక్టర్ నాగరాణి ఆమోదం తెలిపారు. ఉండి మండలంలో 9, పాలకోడేరులో అయిదు, కాళ్లలో మూడు, ఆకివీడులో ఒక పని ఉన్నాయని, వీటికి రూ.2.93 కోట్ల నిధులు మంజూరయ్యాయని అధికారులు వివరించారు.

**పురోభివృద్ధిలో సీసీ రహదారులు..** ఉండి, పెదపుల్లేరు, ఉణుదుర్రు, మోగల్లు, గొల్లలకోడేరు, విస్సాకోడేరు, పాలకోడేరు, గరగపర్రు, దొడ్డనపూడి, కుప్పనపూడి, కాళ్ల, బొండాడపేటల్లో ఈపనులు ప్రారంభమయ్యాయి. ఉండిలో పంట కాలువ ఎడమ గట్టుపై సీసీ రహదారి నిర్మాణాన్ని పూర్తిచేశారు. ఉండిలో కుంట రైసుమిల్లు నుంచి కొత్త కాలనీ వరకూ ప్రధాన రహదారిని రెండు భాగాలుగా రూ.25 లక్షలతో పక్కా రహదారి నిర్మాణ జరుగుతున్నాయి. ఉండిలో అన్నక్యాంటీన్ వద్ద రహదారి నిర్మాణాన్ని చేపట్టారు.

ఉండిలో కాలువ గట్టుపై సీసీ రహదారి నిర్మాణం

## నూతన వస్త్రాలు అందజేత

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** పురపాలక సంఘంలోని ప్రజారోగ్య విభాగ కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు. యాప్రాన్లు, కొబ్బరి నూనె, సబ్బులు, చేతికి గ్లౌజులు పంపిణీ చేసినట్లు కమిషనర్ రామచంద్రారెడ్డి తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రావణ్ కుమార్

## 300 కోడి కత్తులు స్వాధీనం

### తయారీదారుడి అరెస్టు

**గణపవరం, న్యూస్‌టుడే:** కోడి కత్తులు తయారీ చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్ వివరాలు వెల్లడించారు. చినరామచంద్రపురానికి చెందిన మూసినాని శివాజీ కూలి పనులు చేస్తుంటాడు. కులవృత్తి అయిన కత్తులు సాన పెడుతుంటాడు. సంక్రాంతి సందర్భంగా కోడి కత్తులకు గిరాకీ ఉండటంతో.. వాటిని తయారు చేయడం మొదలుపెట్టాడు. సమాచారం అందుకున్న నిడమర్రు సీఐ నక్కా రజినీ కుమార్, గణపవరం ఎస్సై ఏ.మణికుమార్ తమ సిబ్బందితో కలిసి శివాజీని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 300 సాన బెట్టిన కత్తులు, 200 కత్తుల తయారీకి వినియోగించే లోహపు ముక్కలు, 16 హెచ్‌పీ సామర్థ్యమున్న విద్యుత్తు మోటార్ స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.

## సిద్ధమైన బరులు

**ఉండి, న్యూస్‌టుడే:** సంక్రాంతి.. సంప్రదాయం ముసుగులో కోడిపందేల నిర్వహణకు భారీస్థాయిలో ఏర్పాట్లు జరిగిపోతున్నాయి. ఉండి మండలంలో ఉండి, మహదేవపట్నం ప్రాంతాల్లో పెద్ద పందేలు నిర్వహించేందుకు ఖాళీ ప్రదేశాలను నిర్వాహకులు తీర్చిదిద్దారు. మహదేవపట్నంలో ఒకప్రాంతంలో చుట్టూ పెన్సింగ్ .. మధ్యలో వీఐపీలు, బయట పందేలు వేసే వారు నిలబడి వీక్షించేలా గ్యాలరీని ఏర్పాటుచేశారు. ఒక మాదిరి పందేలకు చెరుకువాడ, పాములపర్రు, ఎన్నారీఅగ్రహారం ప్రాంతాల్లో ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి.

మహదేవపట్నంలో బరి వద్ద ఏర్పాట్లు

పెదఅమిరంలో ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు

**కాళ్ల :** కాళ్ల మండలంలో సంప్రదాయ కోడి పందేల కోసం ఏర్పాటు చేసిన బరుల వద్ద నాలుగు వైపులా ఎల్ఈడీ స్క్రీన్లు, ప్రేక్షకులు వీక్షించేందుకు కుర్చీలు ఏర్పాటు చేశారు. ఇదే ప్రాంతంలో దాదాపు 8 కారవాన్లు సిద్ధంగా ఉంచారు. మండలంలో పలు చోట్ల ఎన్నడూ లేని విధంగా ఆకట్టుకునే ముఖ ద్వారాలు, భారీ సెట్టింగులు.. అధునాతన హంగులతో బరులు తీర్చిదిద్దారు.

**ధ్వంసం.. ఉండి, న్యూస్‌టుడే:** మండలంలో కోడిపందేల బరులను ధ్వంసం చేశామని ఎస్సై నసీరుల్లా తెలిపారు. ఉండి, మహదేవపట్నం గ్రామాల్లోని పందేల బరుల్లో బ్లేడ్ ట్రాక్టర్లలతో ధ్వంసం చేయించామని ఆయన వివరించారు. పాములపర్రు, కోలమూరు, ఉప్పులూరు గ్రామాల్లో జూదాల జోలికెళ్లొద్దని రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు.

### నిర్వాహకులకు నోటీసులు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో కోడి పందేలకు ఏర్పాట్లు చేసిన 12 మందికి నోటీసులు ఇచ్చామని ఎస్సై ఎఫ్ రెహమాన్ తెలిపారు. బరుల స్థల యజమానులు, నిర్వాహకులను పిలిచి నిబంధనలు తెలిపామన్నారు. ఆరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బరులను ధ్వంసం చేశామన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఎసిబి భీమవరం బ్రాంచ్ (05366), జె.పి. రోడ్, భీమవరం, ప. గో.జిల్లా-534202

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(1) క్రింద)

ఎడ్యుకేషన్ లోన్ ఖాతా నెం.37970052064

ఇందుమూలముగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏసిబి భీమవరం బ్రాంచ్ (05366), భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 నందలి రూలు 3తో చదివే సదరు సెక్షన్ 13(2) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు :** శ్రీ గరగ పోశిక్, తండ్రి : వెంకట ఫణి, డోర్ నెం.5-8/8/4, ఇందిరానగర్, మెంటే వారి తోట, రామాలయం దగ్గర, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. **సహ-ఋణగ్రహీత చిరునామా :** శ్రీ గరగ వెంకట ఫణి, తండ్రి : సూర్యనారాయణ, డోర్ నెం.5-8/8/4, ఇందిరానగర్, మెంటే వారి తోట, రామాలయం దగ్గర, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. **హామీదారు :** శ్రీమతి పెంటపాటి ఆదిలక్ష్మి, భర్త : రామారావు, డోర్ నెం.1-25, తాడేరు, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534202 వారి బకాయి మొత్తం **తేది.24-07-2025 నాటికి బకాయి రూ.10,80,278.00** (అక్షరాలా పది లక్షల ఎనభై వేల రెండు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.23.06.2025 న సెక్షన్ 13(2)** ప్రకారం డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీత / హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని రూల్సు నందలి రూల్స్ 8 తో చదివే సదరు సెక్షన్ 13(4) ప్రకారము **ది.07.01.2026న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకామునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **రూ.10,80,278.00** మరియు **తేది.24.07.2025** నుండి పైన సొమ్ముపై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏసిబి భీమవరం బ్రాంచ్ (05366), భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను. ఏసిబి భీమవరం బ్రాంచ్ (05366), భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా.

**స్థిరాస్తి వివరములు**

పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం ఎస్.ఆర్.ఓ, భీమవరం మున్సిపాలిటీ, తాడేరు గ్రామం మరియు గ్రామపంచాయితీ ఏరియా, ఆర్.ఎస్. నెం: 123/1బి లోని మొత్తం 0-17 సెంట్ల విస్తీర్ణంలో 242 చదరపు గజాలు లేదా 0-05 సెంట్లకు సమానమైన 202 చదరపు మీటర్ల స్థలం, అందలి డోర్ నెం: 3-138 తో గల ఆర్.సి.సి గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనం భీమవరం ఎస్.ఆర్.ఓ నందలి తేదీ: 25.05.2005 నాటి డాక్యుమెంట్ నెం. 3344/2005 ప్రకారం 1. శ్రీమతి పెంటపాటి ఆదిలక్ష్మి, భర్త : రామారావు, గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** పెంటపాటి ఆదినారాయణ మరియు పెంటపాటి రామకృష్ణ గోడ, **పడమర :** మంచినీటి ట్యాంక్ మార్గము, **ఉత్తరం :** పంట బోదె, **దక్షిణం :** రాజవీధి.

తేది : 07.01.2026
ప్రదేశం : భీమవరం

సం/-అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


(c) eenadu

# నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

## వైభవంగా గంగాలమ్మ జాతర

అమ్మవారి గరగలతో ఊరేగింపు

**నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** ఎల్బీచర్లలో కొలువైన గంగాలమ్మ జాతర మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. తొలి రోజు అమ్మవారి గరగను మంగళవాద్యాలతో ఊరేగింపుగా పెదమైనవానిలంకలో సముద్ర తీరానికి తీసుకువచ్చారు. దారిపొడవునా మహిళా భక్తులు అమ్మవారికి హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి సముద్ర స్నానం చేయించారు. ఈ సమయంలో భక్తులు కూడా పుణ్య స్నానాలు ఆచరించారు. తరువాత అమ్మవారి గరగను తిరిగి ఆలయానికి తీసుకువచ్చారు.

**పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** పాలకొల్లు పట్టణ పరిధి రామగుండం వద్ద కొలువైన పుంతలోముసలమ్మ 96వ జాతర బుధవారం ప్రారంభమవుతుందని కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. ఈ నెల 18 తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని, తొలిరోజు ఉదయం అమ్మవారికి పూజలు, రాత్రి ఊరేగింపు జరుగుతాయని పేర్కొన్నారు.

## గోదాదేవికి సౌందర్య సేవ

**వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే:** వాసవీ శాంతిధాంలో గోదాదేవికి నిరాట (సౌందర్య సేవ) ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకుడు శిష్ట్లా మణికంఠ గోదాదేవిని పెళ్లికుమార్తెగా అలంకరించి పూజలు, సంకీర్తన సేవ నిర్వహించారు.

**నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే:** ధనుర్మాసోత్సవాలు ముగింపు సందర్భంగా నరసాపురం పట్టణంలోని ఆదికేశవ ఎంబెరు మన్నార్ ఆలయంలో బుధవారం గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు పెద్దింటి రామ్నావాసాచార్యులు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి పూజలు ప్రారంభమవుతాయన్నారు.

## వేంకటేశ్వరస్వామిగా నారాయణుడు

**పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** ధనుర్మాస వ్రత మహోత్సవాలు పాలకొల్లు అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం స్వామిని తిరుమల వేంకటేశ్వరస్వామి రూపంలో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.

### ఆచంటలో త్రిరాత్రి మహోత్సవం

**ఆచంట, న్యూస్‌టుడే:** ఆచంట కోటే కూడలిలో ఉన్న దాసాంజనేయ ఆలయంలో త్రిరాత్రి మహోత్సవాలు బుధవారం కలశ స్థాపన చేస్తారు. ఈ సందర్భంగా నిత్యం తమలపాకుల పూజలు నిర్వహిస్తామని, సోమవారం అన్నసమారాధనతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## భక్తాంజనేయుడికి అభిషేకాలు

**నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే:** నరసాపురం పట్టణ పరిధి మొగల్తూరు రోడ్డులో ఉన్న భక్తాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. రుస్తుంబాదలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పంచామృతాభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు.

## నేటి నుంచి పెళ్లికూతురమ్మ ఉత్సవాలు

**ఆచంట, న్యూస్‌టుడే:** ఆచంట మండలం శేషమ్మచెరువు వద్ద ఉన్న ఆలయంలో పెళ్లికూతురమ్మ కల్యాణ మహోత్సవాలు బుధవారం ప్రారంభం కానున్నాయి. తొలిరోజు వధూవరుల ప్రతిమలను పల్లకిలో కొలువు దీర్చి ఆచంట గ్రామంలో ఊరేగిస్తారు. గురు, శుక్ర వారాల్లో ఆచంట- వాసవీ పెనుగొండ మండలాల మధ్య శేషమ్మ చెరువు పరిధిలో తిరునాళ్లు నిర్వహిస్తారు.

## లఘుచిత్రానికి తృతీయ స్థానం

**పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే:** 'మా ఏపీ తెనాలి' సంస్థ ఆధ్వర్యంలో జీవిత లఘుచిత్రాల పోటీలు జరిగాయి. పాలకొల్లుకు చెందిన యువ దర్శకుడు నవీన్ దర్శకత్వం వహించిన 'అబద్ధం వర్సెస్ నిజం' లఘుచిత్రానికి తృతీయ బహుమతి లభించినట్లు ఆ బృందం సభ్యులు మంగళవారం తెలిపారు. సినీ నటుడు సుమన్ నుంచి రూ.20 వేలు నగదు బహుమతి, ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నట్లు తెలిపారు.

# పల్లెసీమకు పండగొచ్చింది..!

భోగి మంటలతో నేడు సంబరాలు ఆరంభం

మొగల్తూరు: ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద భోగిపండ్ల వేడుక

సిద్ధాంతం: బహుమతులు అందుకున్న వారితో ధర్మపరిరక్షణ సమితి సభ్యులు

**పాలకొల్లు, న్యూస్‌టుడే:** చలి పులి బెదిరిస్తున్నా.. వేకువజామునే ఒళ్లు విరుచుకుంటూ పొగ మంచు తెర కట్టుకుని పల్లెసీమకు తరలివచ్చింది భోగ భాగ్యాల భోగి. భోగి మంటలను, రంగవల్లికలతో ముస్తాబైన వీధులను చూసి మురిసిపోతోంది. హరిదాసుల కీర్తనలు.. డూడూ బసవన్నల విన్యాసాలు, పిల్లలు, యువత సంప్రదాయ వస్త్రధారణ చూసి పరవశిస్తోంది. శ్రమైక జీవన సౌందర్యంతో అలరారుతున్న పల్లెలు మూన్నాళ్లు నిండుగా జరుపుకొనే సంక్రాంతికి తొలిరోజుగా భోగి స్వాగతం పలుకుతోంది.

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** మొగల్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సీడీపీవో బి.ఊర్మిళ చిన్నారులకు భోగిపండ్లు పోశారు. కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రాంగణంలో రంగవల్లులు వేసి బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు.

**వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే:** సిద్ధాంతంలో పుంతలో ముసలమ్మ ఆలయం వద్ద హిందూ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధనుర్మాసంలో తెల్లవారుజామున హరినామ సంకీర్తన చేసిన హరిదాసును కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించారు.

| | |
|---|---|
| మేమున్నాం.. మీకు తోడుగా.. | 10 AM to 1 PM |
| నరసాపురం : 80085 74504 | ఆచంట: 90631 44737 |
| పాలకొల్లు : 80085 74510 | పెనుగొండ: 80085 74469 |
| పోడూరు : 90631 44741 | పెనుమంట్ర: 91212 29087 |

**నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** ? కొత్త నవరసపురం- మేడపాడు ప్రధాన రహదారి అధ్వానం మారింది. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - దాసు, కొత్తనవరసపురం

✔ ఈ రహదారి అభివృద్ధికి ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఈ నెలాఖరుకు పనులు చేపట్టి బీటీ రోడ్డుగా అభివృద్ధి చేస్తాం. - జీవన్ కిరణ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ డీఈ

**నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే:** ? ప్రధాన రహదారి వెంబడి కాలువ ఏర్పాటు చేయకపోవడంతో కొందరు రోడ్డుపైనే చెత్త వేస్తున్నారు. వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. - వెంకటాచారులు

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - పాపారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

### వీధిదీపాలకు మరమ్మతులు

**వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే:** వాసవీ పెనుగొండలోని నగరేశ్వర కాలనీలో వీధి దీపాల సమస్యపై ఈ నెల 5న 'ఈనాడు- మేమున్నాం..మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి శ్యామలారాణి, ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి స్పందించి మరమ్మతులు చేయించారు.

రామన్నపాలెం, మార్టేరులో రంగవల్లులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాయకర్, పితాని వెంకట్, నాయకులు

## సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

**మొగల్తూరు, మార్టేరు, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. రామన్నపాలెం పంచాయతీ పరిధి వీవీ తోటలో మంగళవారం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు బొక్కా సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలకు నిర్వహించిన రంగవల్లుల పోటీలను తిలకించారు. ఎడ్లబండి ప్రదర్శనలో నాయకర్ పాల్గొన్నారు. సర్పంచి బంధిల ఏసేబు, సొసైటీ అధ్యక్షుడు నిప్పులేటి తారకరామారావు తదితరులు పాల్గొన్నారు.

**మార్టేరు, న్యూస్‌టుడే:** మార్టేరులో కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. తెదేపా యువ నాయకుడు పితాని వెంకట్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం చిన్నారులకు మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహించారు.

## పంటు రేవులో రద్దీ

**నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ నేపథ్యంలో రహదారులతో పాటు నరసాపురంలోని గోదావరి పంటు రేవులోనూ రద్దీ పెరిగింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి కార్లలో వచ్చిన వారు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జిల్లాలో రాజోలు, మలికిపురం, అంతర్వేది ప్రాంతాలకు వెళ్లేందుకు పంటు రేవుకు చేరుకున్నారు. రోజంతా మూడు పంట్లు తిరిగినా రద్దీ తగ్గలేదని.. రేవు దాటేందుకు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చిందని ప్రయాణికులు చెప్పారు.

## ఊరూరా బరులు.. భారీగా ఏర్పాట్లు

లక్ష్మణేశ్వరం- పితానిమెరక రోడ్డులో బరి ప్రాంగణంలో వేసిన టెంట్లు

**నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** అధికారులు గత కొద్ది రోజులుగా హెచ్చరికలు జారీ చేస్తున్నా.. పాత నిందితులను బైండోవర్ చేసినా బరుల నిర్వాహకులు ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. పలు గ్రామాల్లో సంక్రాంతి కోడి పందేలు నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. నరసాపురం మండల పరిధిలో లక్ష్మణేశ్వరం, యర్రంశెట్టిపాలెం, తూర్పుతాళ్లు, సీతారాంపురం సౌత్, కొప్పర్రు, లిఖితపూడి, చిట్టవరం, వేములదీవి పడమర తదితర గ్రామాల్లో బరుల చుట్టూ రక్షణ వలయాలు, టెంట్లు వేశారు. రాత్రి వేళ కూడా పందేలు కొనసాగించేలా ఫ్లడ్‌లైట్లు అమర్చుతున్నారు. బరుల్లో మంగళవారం ఉదయం నుంచి జూద క్రీడల నిర్వహణకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయి. ఆయా ప్రాంతాల్లో రాజకీయ నాయకుల చిత్రాలతో ఉన్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

### జిన్నూరు సొసైటీలో మహిళలకు రుణాలు

**పోడూరు, న్యూస్‌టుడే:** సంక్రాంతిని పురస్కరించుకుని జిన్నూరులో సొసైటీ పరిధిలో 500 మంది మహిళలకు రుణాలు అందజేశారు. ఒక్కో మహిళలకు రూ.5 వేల చొప్పున అందజేసినట్లు సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్ చెప్పారు. ఈ మొత్తాన్ని స్వల్ప వడ్డీతో ఈ ఏడాది చివరి నాటికి చెల్లించాలన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే:** రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా పాలకొల్లులోని రవాణాశాఖ కార్యాలయం వద్ద డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తుదారులకు మంగళవారం అవగాహన కల్పించారు. సహాయ మోటారు వాహన ఇన్‌స్పెక్టర్ పి.నరేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు.

## జనవిజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

**పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే:** జనవిజ్ఞాన వేదిక 2026 సైన్స్ క్యాలెండర్‌ను పాలకొల్లులోని ఓ ప్రైవేటు కళాశాలలో వేదిక సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేదిక గౌరవాధ్యక్షుడు కేవీఎస్‌పీఎన్ వర్మ మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణకు వేదిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వేదిక జిల్లా అధ్యక్షుడు రామలక్ష్మణరావు, సభ్యులు ముత్యాల శ్రీనివాస్, ఎం.సిరిచందన తదితరులు పాల్గొన్నారు.

# సాధన చేసి.. సత్తాచాటి

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

**నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** చదువుతో పాటు తమకు ఇష్టమైన క్రీడల్లో ప్రతిభ చూపుతున్నారు నరసాపురం పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు. నరసాపురం మండలం సీతారాంపురం సౌత్‌లోని స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు గత నెల 29, 30 తేదీల్లో తాడేపల్లిగూడెంలో జరిగిన అంతర్ జిల్లాల స్థాయి క్రీడా పోటీల్లో సత్తాచాటారు. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు తిరుపతిలో జరిగే పాలిటెక్నిక్ కళాశాల రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయమే లక్ష్యంగా సాధన కొనసాగిస్తున్నట్లు వీరు చెబుతున్నారు.

**రెండు విభాగాల్లో..** తాడేపల్లిగూడెంలో జరిగిన అంతర్‌జిల్లాల పాలిటెక్నిక్ కళాశాలల క్రీడోత్సవాల్లో లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ విభాగాల్లో విజేతగా నిలిచా. రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడంతో క్రీడల్లో రాణించగలమనే నమ్మకం ఏర్పడింది. కళాశాలలో మాకు ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉత్తమ క్రీడాకారుడిగా గుర్తింపు పొందడమే లక్ష్యం. - లంకే రాజేశ్

**ఉత్తమ గుర్తింపు కోసం..** షాట్‌పుట్, డిస్కస్‌త్రో విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించా. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించేలా సన్నద్ధమవుతున్నా. జాతీయ స్థాయిలో ఉత్తమ క్రీడాకారుడిగా గుర్తింపు పొందడమే నా లక్ష్యం. - శంకరగుప్తం రాకేశ్ వర్మ

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి : జేసీ

మాట్లాడుతున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

**రాయకుదురు(వీరవాసరం), న్యూస్‌టుడే:** రైతులు పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పులు ఉంటే వాటి పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం రాయకుదురు పంచాయతీలో రైతులను కలిసి మాట్లాడారు. భూముల రీసర్వేలో సమస్యలు, పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పుల సవరణల కోసం ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ , సిబ్బంది ఉన్నారు.

# బాల్య స్మృతుల సమ్మేళనం!

**పోడూరు, న్యూస్‌టుడే:** పోడూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1984-85 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం సందడి వాతావరణంలో జరిగింది. ఒడిశా, బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. నడవలేని స్థితిలో ఉన్న తమ గురువులు బీహెచ్‌వీ నరసింహారావు, డీవీ రాఘవులు, తంగిరాల మల్లికార్జునరావు, ఎస్. రంగరాజు, జి.సత్యనారాయణ, కె.ధనలక్ష్మి, వి.కోటేశ్వరరావులను పాఠశాలకు తీసుకువచ్చి గురు సత్కారం చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. పాఠశాలకు మైక్ సెట్ ఇవ్వాలని పూర్వ విద్యార్థులు తీర్మానించుకున్నారు.

**పీఎల్‌కే ఉన్నత పాఠశాలలో..** **పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే:** పాలకొల్లు పీఎల్‌కే ఉన్నత పాఠశాలలో 2000-01 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం జరిగింది. బాల్య మిత్రులంతా రోజంతా పాఠశాల ప్రాంగణంలో ఆటపాటలతో సందడి చేశారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. నాటి ఉపాధ్యాయులను సత్కరించారు.

**శివదేవుని చిక్కాలలో..** **పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే:** పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన 1981-85 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం జరిగింది. నాటి తీపి జ్ఞాపకాలను మననం చేసుకుంటూ చదువు నేర్చుకున్న బడిలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సరదాగా గడిపారు. అనంతరం గురువులను సత్కరించారు.

## పట్టణంలో ట్రాఫిక్ ఇక్కట్లు

**పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండగ నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో వస్తున్న వాహనాలతో పాలకొల్లు పట్టణంలో రహదారులన్నీ మంగళవారం కిక్కిరిసిపోయాయి. పరిసర ప్రాంతాల నుంచి వస్త్రాలు, ఇతర సామగ్రి కొనుగోలుకు వచ్చిన వారి వాహనాలతో మార్కెట్ ప్రాంతంలో వీధుల్లో రద్దీ పెరిగింది. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయి. పోలీసులు అన్ని కూడళ్లలో వాహన రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. మంగళవారం ఇతర ప్రాంతాల నుంచి సుమారు 5వేల వాహనాలు వచ్చాయని.. బుధవారం రద్దీ కొనసాగే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సీఐ రజనీకుమార్ తెలిపారు.

## ఈ దారి బాగుపడదా!

**వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే:** సంక్రాంతి నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పలు రహదారులు కొత్త రూపు సంతరించుకోగా.. దొంగరావిపాలెం- వాసవీ పెనుగొండ ప్రధాన రహదారి మాత్రం ఇప్పటికీ అధ్వానంగా దర్శనమిస్తోంది. దాదాపు పది కిలోమీటర్ల మేర ఉన్న ఈ మార్గంలో దొంగరావిపాలెం, సిద్ధాంతం, రామన్నపాలెం, వడలి, మల్లపదిబ్బ గ్రామాల పరిధిలో భారీ గోతులు ఏర్పాడ్డాయి. కొన్ని చోట్ల కంకర పైకి తేలడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ అంశంపై ఆర్‌అండ్‌బీ ఏఈ ప్రసాద్ మాట్లాడుతూ ఈ మార్గంలో త్వరలోనే మరమ్మతులు చేస్తామన్నారు.

## మార్గం ఇక సుగమం!

**మొగల్తూరు, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** మొగల్తూరు నుంచి కోట, శేరేపాలెం మీదుగా నరసాపురం మండలం కొప్పర్రు వరకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేర ఉన్న పంచాయతీరాజ్ రహదారి అధ్వాన స్థితికి చేరడంతో నిత్యం వేలాది మంది ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కూటమి ప్రభుత్వం ఈ రహదారి అభివృద్ధికి నాబార్డు ద్వారా రూ.3.15 కోట్లు మంజూరు చేసింది. దీంతో ఇటీవల రహదారి అభివృద్ధి పనులు చేపట్టారు. వెట్‌మిక్స్ (డబ్ల్యూఎంఎం) పొర నిర్మాణం పూర్తయింది. జనావాసాల వద్ద కిలోమీటరు మేర సిమెంటు, మిగిలిన ప్రాంతంలో తారుతో రెండో పొర నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ ప్రాజెక్టు ఏఈ సూర్యకుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

## చరవాణి చోరీ చేసి నగదు బదిలీ

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** చోరీకి గురైన చరవాణి నుంచి నగదు బదిలీ చేసిన వ్యవహారంపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.వాసు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జగన్నాథపురం పంచాయతీ పరిధి దారతిప్ప గ్రామానికి చెందిన ఇందుకూరి గాంధీరాజు శీతలపానీయ దుకాణం నిర్వహిస్తున్నారు. గత నెల 18న గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి తాగునీటి సీసా కావాలని అడిగారు. ఆయన దుకాణంలోకి వెళ్లి సీసీ తెచ్చే సరికి దుండగులు గల్లా పెట్టెలో రూ.10 వేల నగదు, చరవాణి అపహరించుకు పోయారు. తరువాత ఆ చరవాణి నుంచి గాంధీరాజు బ్యాంకు ఖాతాలో రూ.73,100 నగదును గుర్తుతెలియని ఖాతాకు మళ్లించారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## సరిహద్దు వివాదంపై కేసు

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** సరిహద్దు వివాదం నేపథ్యంలో ఇద్దరిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కోమటితిప్ప గ్రామానికి చెందిన పాలపర్తి దాసుకు గ్రామంలో ఉన్న 95 సెంట్ల పొలం ఉంది. దాని సరిహద్దును ఈ నెల 4న దిర్సుమర్రు పంచాయతీ పరిధి సంతోషపురానికి చెందిన నేలపూడి విస్సాకు, మరో వ్యక్తితో కలిసి 4న ధ్వంసం చేస్తున్నట్లు దాసు గుర్తించి ప్రశ్నించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిద్దరూ దాసుపై దాడికి పాల్పడ్డారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

యలమంచిలి: బరిని ధ్వంసం చేయిస్తున్న పోలీసులు

## జూదాల జోలికెళ్లొద్దు: సీఐ

**పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే:** జూదాలు ఆడుతూ పట్టుబడితే యువత భవిష్యత్తును కోల్పోతారని పాలకొల్లు గ్రామీణ సీఐ జి.శ్రీనివాస్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో కోడి పందేలు, జూదాల నిర్వహణకు ఏర్పాటు చేసిన ఎనిమిది బరులను మంగళవారం ధ్వంసం చేయించినట్లు ఆయన తెలిపారు. పండగ సంప్రదాయం పేరిట జూదక్రీడలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలో పాలకొల్లు, పోడూరు, యలమంచిలి మండలాల్లోని మొత్తం 242 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

**వాసవీ పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే:** జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని వాసవీ పెనుగొండ ఎస్సై గంగాధర్ హెచ్చరించారు. మంగళవారం పలు గ్రామాల్లో ప్రజలతో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత

**పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే:** క్రీడలతో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలకొల్లు బీఆర్ఎంవీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కలిదిండి రామరాజు పేరిట నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కప్ కబడ్డీ పోటీలు మంగళవారం హోరాహోరీగా సాగాయి. ఈ సందర్భంగా పోటీలను నిమ్మల తిలకించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, పురపాలక కమిషనర్ బి.విజయసారథి, కూటమి నాయకులు పోటీలను తిలకించారు. ★ మంగళవారం జరిగిన పోటీల్లో పురుషుల విభాగంలో ఎస్ఈసీ రైల్వే, సీఆర్‌పీఎఫ్ దిల్లీ, రాజౌరీ ప్లేస్ జట్లు గెలుపొందాయి. అకాడమీ కర్నల్, జేఅండ్‌కే పోలీసు జట్లు సమాన స్కోరు సాధించాయి. ★ మహిళా విభాగంలో హరియాణా, సీఆర్‌పీఎఫ్ దిల్లీ, కోల్‌కతా పోలీసు, జేఅండ్‌కే పోలీసు, సీఆర్‌పీఎఫ్ దిల్లీ జట్లు విజయం సాధించాయి. పురుషుల విభాగంలో 13 రాష్ట్రాల జట్లు, మహిళా విభాగంలో 10 రాష్ట్రాల జట్లు గత మూడు రోజులుగా హోరాహోరీగా తలపడుతున్నాయి.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు.. వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే:** సంక్రాంతి సందర్భంగా వాసవీ పెనుగొండ శివారు చిన్నంవారిపాలెం రహదారిలోని ఎస్టీ కాలనీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ బహుమతులు అందించారు.

## వృద్ధులకు బియ్యం పంపిణీ

**నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** చామకూరిపాలెంలో 180 మంది వృద్ధులకు సర్పంచి బొక్కా రామస్వామి ఆర్థిక సాయంతో మంగళవారం పది కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఉచితంగా బియ్యం అందజేయడం అభినందనీయమని జడ్పీటీసీ సభ్యుడు రాధాకృష్ణ అన్నారు.

## 300 కోడి కత్తులు స్వాధీనం

**గణపవరం, న్యూస్‌టుడే:** కోడి కత్తులు తయారీ చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్ ఈ వివరాలు వెల్లడించారు. చినరామచంద్రపురానికి చెందిన మూసినాని శివాజీ కత్తులకు సాన పెడుతుంటాడు. సంక్రాంతి సందర్భంగా కోడి కత్తులకు గిరాకీ ఉండటంతో.. వాటిని తయారు చేయడం మొదలుపెట్టాడు. సమాచారం అందుకున్న నిడమర్రు సీఐ సిబ్బందితో కలిసి శివాజీని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 300 కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.

## తీరనున్న సాగునీటి వెతలు

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** శేరేపాలెం, కొత్తపాలెం, నవుడూరివానిగరువు గ్రామాలకు చెందిన రైతులకు సాగునీటి వెతలు తీరనున్నాయి. కొప్పర్రు నీటి సంఘం అధ్యక్షుడు కత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిన్నూరు కాలువలో తూడు, నాచు తొలగింపు పనులను ఇటీవల చేపట్టారు. పనులు చివరి దశకు చేరుకున్నాయి.

## జూదమాడుతుండగా అస్వస్థత

ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి

**పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే:** జూదం ఆడేందుకు వెళ్లిన వ్యక్తి అస్వస్థతకు గురై మృతి చెందిన ఘటన పాలకొల్లు పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన రామకృష్ణ మంగళవారం సాయంత్రం స్థానిక క్లబ్‌లో జూదం ఆడుతుండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అక్కడ ఉన్నవారు ఆయనను హుటాహుటిన ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం మరో ఆసుపత్రికి తరలిస్తుండగా ఆయన మృతి చెందినట్లు సమాచారం.

(c) eenadu

# తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

## కాలమానిని ఆవిష్కరణ

భాగ్యలక్ష్మిపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురం తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర కాలమానినిని మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ అధ్యక్షతన భాగ్యలక్ష్మిపేటలోని తెదేపా విభిన్న కార్యాలయంలో ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి మంగళవారం ఆవిష్కరించారు.

ఉన్నత పాఠశాల వద్ద ఎమ్మెల్యే శ్రీనివాస్, కూటమి నాయకులు

## అభివృద్ధిలో భాగస్వాములవ్వండి

పెంటపాడు, తాడేపల్లిగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెంటపాడు వెలమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎడ్లబండిపై ఊరేగారు. అనంతరం పట్టణ సుందరీకరణలో భాగంగా పోలీస్ ఐలాండ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐ లవ్ తాడేపల్లిగూడెం, ఎన్‌వీఆర్ సర్కిల్‌లో స్కైలైన్ ఆయన ప్రారంభించారు. నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. భాజపా నియోజకవర్గ బాధ్యుడు ఈతకోట తాతాజీ, నాయకులు వర్తనపల్లి కాశీ, మద్దాల మణికుమార్, రామలక్ష్మణ్, కొనిరెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రణాళిక' లోపం.. జనానికి శాపం

### పార్కింగ్ స్థలాలు లేక వాహనదారులకు తప్పని తిప్పలు

పట్టణం నడిబొడ్డున గల నరేంద్ర కూడలిలోని ఓ వస్త్ర దుకాణం వద్ద పరిస్థితి ఇది. పార్కింగ్ స్థలం లేక ప్రధాన రహదారిపై, పక్క వీధిలో అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపేస్తున్నారు. పేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో నిత్యం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది.

న్యూస్‌టుడే, తణుకు

పట్టణ ప్రణాళిక అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంలా మారింది. పార్కింగ్‌కు అవకాశం ఉండాల్సిన స్థలాలను ఆక్రమించి వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదు. ఇటు పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మించడంతో జనం అవస్థలు పడుతున్నారు. జనాభాతోపాటు వాణిజ్య సముదాయాలూ పెరుగుతున్న నేపథ్యంలో పెద్ద భవనాలు, బహుళ అంతస్తుల వాణిజ్య సముదాయాలకు సెట్‌బ్యాక్, పార్కింగ్ స్థలాల లేకపోయినా అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. కొనుగోలుదారులు రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో అవస్థలు తప్పడం లేదు.

రహదారులపైనే వాహనాలు.. పట్టణంలో పెద్ద వస్త్ర దుకాణాలతో పాటు వివిధ షాపింగ్ మాల్స్ ప్రధాన రహదారుల పక్కనే నిర్వహిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మించడంతో పార్కింగ్ సమస్య ఏర్పడుతోంది. వినియోగదారులు రోడ్డ పక్కనే వాహనాలు నిలుపాల్సి వస్తోంది. దీంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయి పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు సంక్రాంతి కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కొనుగోలుదారులు పేల సంఖ్యలో వాహనాలతో వస్తుండడంతో పట్టణ దారులు మరింత రద్దీగా మారాయి.

ఇది పట్టణంలోని దొడ్డిపట్ల వారి వీధి. మహిళల దుస్తులు, అలంకార వస్తువులన్నీ ఈ వీధిలో లభిస్తాయి. నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మించడంతో వాహనాలను రహదారికి ఇరువైపులా నిలుపుతున్న దుస్థితి. వాహనాలతోపాటు పాదచారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు.

కానరాని ట్రాఫిక్ నియంత్రణ.. పట్టణంలోని ప్రధాన రహదారులపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపివేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. ప్రధాన కూడళ్ల వద్ద నామమాత్రం పర్యవేక్షణ తప్ప ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు విఫలమవుతున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. దీంతో రహదారుల పక్కన పార్కింగ్ చేస్తున్న ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్న వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు మున్సిపల్, ట్రాఫిక్ పోలీసుల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

| | |
|---|---|
| తాడేపల్లిగూడెం | 99488 53114 |
| తణుకు | 85558 50851 |
| తణుకు గ్రామీణం | 63005 79402 |
| అత్తిలి | 91548 46774 |

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? జువ్వలపాలెం రహదారిలో దుకాణాల ముందు వాహనాలు నిలుపుడల చేస్తున్నారు. దీంతో వాహనచోదకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు - విక్రమ్, వాహన చోదకుడు

✔ రహదారిపై వాహనాలు నిలుపకుండా చర్యలు చేపడతాం - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

? తాడేపల్లిగూడెంలోని ఎన్‌సీసీ కాలనీలో కుళాయి మరమ్మతులకు తవ్విన గుంత సరిగా పూడ్చక స్థానికులు ప్రమాదాలకు గురవుతున్నారు. - విజయ్, స్థానికుడు

✔ చర్యలు చేపడతాం. - వెంకటేశ్వరరావు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్

## నిర్మాణాలు నిలుపుదలకు హెచ్చరిక బోర్డు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి ఐస్తారం కూడలిలో విగ్రహాల ఏర్పాటు కోసం చేస్తున్న నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలంటూ జలవనరుల శాఖాధికారులు మంగళవారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టడం నేరమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విగ్రహాల నిర్మాణ ప్రాంతంలో రెవెన్యూ, పంచాయతీ, పోలీసు, జలవనరుల శాఖ సిబ్బంది పహారా కొనసాగుతోంది.

## విద్వేషాలు రెచ్చగొట్టే సంస్కృతి మీదే: ఎమ్మెల్యే

వైకాపా హయాంలో కారుమూరి వేసిన ఫ్లెక్సీ చూపిస్తున్న రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: అధికార మదంతో 2019 నుంచి 2024 వరకు సామాన్యులు, రైతులను అవహేళన చేస్తూ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తణుకులో విష సంస్కృతికి నాంది పలికింది మీరు కాదా అని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కారుమూరి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వైకాపా అధికారంలో ఉండగా తణుకులో చంద్రబాబు పర్యటన అడ్డుకోవడానికి ప్రయత్నించి, అమరావతి రైతుల పర్యటనలో నల్లబుడగలతో నిరసన తెలియజేసి, చంద్రబాబు ఫొటోపై నల్ల మార్కులు వేసిన సందర్భాలు గుర్తు లేవా అని ప్రశ్నించారు. ఉండ్రాజవరం గ్రామాన్ని ఉత్తర తీసుకున్నామని చెప్పిన మాజీ మంత్రి కారుమూరి గ్రామాన్ని పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు.

### 'ఆ ఫ్లెక్సీ తెదేపా నాయకులే తీసుకెళ్లారు'

తణుకు, న్యూస్‌టుడే: కూటమి పాలనలో అరాచకాలు పెట్రేగిపోతున్నాయని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అత్తిలి మండలం ఉరదాళ్లపాలెంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మనుషులు తొలగించారని, తెదేపా నాయకులే పట్టుకెళ్లారని మండిపడ్డారు. తను ఎలాంటి అభివృద్ధి చేయలేదంటూ విమర్శించే విధంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని విమర్శించారు.

## వాకర్స్ కార్యవర్గం ప్రమాణస్వీకారం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నడకకు ప్రాధాన్యమివ్వాలని వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ వద్దుమ గోపి అన్నారు. నడకతో ఒత్తిడి దూరం అవుతుందన్నారు. తాడేపల్లిగూడెం ఎయిర్‌స్ట్రిప్ మహిళా వాకర్స్ సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షురాలిగా వసపర్ల విజయలక్ష్మి, కార్యదర్శిగా కుంట్ల కనకదుర్గ, కోశాధికారిగా సీహెచ్. ఇందిరాకుమారి, ఉపాధ్యక్షురాలిగా కె.మేరీ వజ్రమ్మ, సహాయ కార్యదర్శిగా ఆర్.ఉదయకుమారి, డైరెక్టర్లుగా కె.వెంకటలక్ష్మి, కె.రామలక్ష్మి, ఎం.చంటమ్మ, టి.అరుణకుమారి, జి.లక్ష్మి ప్రమాణస్వీకారం చేశారు.

అలంకరించిన ముఖమండపం

## నేటి నుంచి గ్రామదేవతల ఉత్సవాలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలిలోని వెంకమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవార్ల ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఆలయాన్ని కమిటీ సభ్యులు శోభాయమానంగా అలంకరించారు. యడపల్లి వంశస్థులు, ఆడపడుచులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం నుంచే అమ్మవార్ల ఉత్సవమూర్తులు ఆలయ ప్రాంగణంలో విశేషంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు. ప్రాంగణమంతా దేవతామూర్తుల ప్రతిమలతో అలంకరించారు. సంక్రాంతి మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. సంక్రాంతి రోజున జాతర నిర్వహిస్తామన్నారు.

## మహంకాళమ్మ జాతర

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కొబ్బరితోటలోని శ్రీదేవి మహంకాళమ్మ 46వ జాతర బుధవారం నుంచి ప్రారంభమై ఈ నెల 23 వరకు కొనసాగుతుందని నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షుడు యెగ్గిన నాగబాబు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ భీమవరం మావుళ్ళమ్మ దేవస్థానం నుంచి వీర, సారె తీసుకొచ్చి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతులమీదుగా కలశ స్థాపన చేసి ఉత్సవాలు ప్రారంభిస్తామని చెప్పారు.

## అయ్యప్పకు ప్రత్యేక పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి రైల్వే స్టేషన్ వెళ్లే మార్గంలో కొలువైన అయ్యప్పస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామిని రకరకాల పువ్వులు, పండ్లతో అలంకరించారు.

## పైడిపర్రులో నగర సంకీర్తన

తణుకు, న్యూస్‌టుడే: ధనుర్మాస సందర్భంగా పైడిపర్రు భూదేవి సమేత వీరభద్రస్వామి శివాలయం ఆవరణలోని కోదండ రామాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నెల రోజులుగా రోజూ తెల్లవారుజామున 4 గంటలకు ఆలయం నుంచి ప్రారంభించి పైడిపర్రులోని వీధుల్లో నగర సంకీర్తన నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## పది కిలోల గంజాయి స్వాధీనం

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి బెంగళూరుకు తరలిస్తున్న గంజాయిని చేబ్రోలు పోలీసులు పట్టుకున్నారు. నారాయణపురం వద్ద మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనాన్ని పరిశీలించగా... అందులో సుమారు 10 కిలోలున్న గంజాయి గుర్తించారు. ద్విచక్ర వాహనదారుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## పెద్ద పండగ.. మది నిండుగ

తాడేపల్లిగూడెం: సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సంక్రాంతి సందడి ప్రారంభమైంది. కోడి పందేల బరులు, గొబ్బెమ్మలు, భోగి మంటలకు ఏర్పాట్లు చేశారు. బరుల వద్ద కోడి పుంజుల బొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామాలు, పట్టణాల్లో ఆడపడుచులు, కొత్త అల్లుళ్లు, దూరప్రాంతాల నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులతో ఆయా ప్రాంతాలు మంగళవారం సందడిగా కనిపించాయి.

జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన భోగి మంట

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా వాణి పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో అలరించారు. 11 రకాల సంప్రదాయ వంటకాలను పాఠశాల పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొమ్మల కొలువు, ముగ్గులు, మెహందీ పోటీలు నిర్వహించారు. పోటీలు నిర్వహించారు. విజేతలకు స్కూల్ ఛైర్మన్ కంగాటి విష్ణుమూర్తి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ సీహెచ్.లవకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సందడిగా ముగ్గుల పోటీలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: డీసీ చెరువు ప్రాంతంలోని సత్యసాయి విద్యాలయంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్: తాడేపల్లిగూడెం మండలం జట్లపాలెంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి పొగాకు అన్నపూర్ణ ఆధ్వర్యంలో స్త్రీలకు రంగవల్లుల తదితర పోటీలు నిర్వహించారు. పెంటపాడు మండలం బి.కొండేపాడులో ఆర్‌ఎంపీ వైద్యుడు ముత్యాల నగేష్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సంక్రాంతి రంగవల్లుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. సీబీయూ జిల్లా అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా వాణి

తాడేపల్లిగూడెం: ఓ బరి వద్ద బొమ్మ కోడి పుంజులు

కొండ్రుప్రోలు: విద్యుద్దీపాలంకరణతో సిద్ధమైన బరి

## వాహనం.. గమనించే లోపే ప్రమాదం

లంగి గ్రామం నుంచి ఇందిరానగర్‌కు వెళ్లే మార్గంలో రెండు చెరువుల మధ్య నిర్మించిన కల్వర్టు వద్ద ఆక్కడ మలుపు తగినట్లుగా రహదారి లేకపోవడంతో అక్కడ తరచూ ప్రమాదాలు కొనసాగుతున్నాయి. దానికి సమీపంలో మలుపు ఉండటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలను గమనించే లోపే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనచోదకులు చెబుతున్నారు. రహదారి అంచులో గ్రావెల్ వేయడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఇరగవరం

## కోడి పందేలు నిర్వహిస్తే సమాచారమివ్వాలి

ఇరగవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో కోడి పందేలు నిర్వహిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఇరగవరం తహసీల్దార్ ఎం.సుందరరాజు ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో వీఆర్వోలకు మంగళవారం సమావేశం నిర్వహించారు. పందేల నిర్వహకులు గ్రామాల్లో బరులు ఏర్పాటు చేస్తే పోలీసు అధికారుల సహాయంతో వాటిని తొలగించాలని సూచించారు. ఉప తహసీల్దార్ మాలతీదేవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలంలోని పలు గ్రామాల్లో కోడి పందేల స్థావరాలపై ఎస్సై స్వామి మంగళవారం మెరుపు దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 67 మంది కోడి పందేల నిర్వాహకులను అదుపులోకి తీసుకుని బైండోవర్ కేసులు నమోదు చేసామన్నారు. పెంటపాడు, ప్రత్తిపాడు, మీనవల్లూరు బరుల ధ్వంసం చేశామని చెప్పారు. పెంటపాడులోని కూనాగరపేటలోని కోడి కత్తుల తయారు చేస్తున్న వ్యక్తి నుంచి 54 కత్తులు స్వాధీనం చేసి కేసు నమోదు చేశామన్నారు.

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పెదతాడేపల్లి, కడియద్ద, పట్టింపాలెం, కొమ్ముగూడెంలోపాటు పట్టణంలో సిద్ధం చేస్తున్న కోడి పందేల బరులపై తహసీల్దార్ ఎం.సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై జేవీఎన్ ప్రసాద్ మంగళవారం దాడులు నిర్వహించి నిర్వాహకులను హెచ్చరించారు.

## అన్నీ సగం సగం పనులే

కె. పెంటపాడు పంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగునీరు అందించే రక్షిత మంచినీటి సరఫరా పథకం ఓవర్ హెడ్ ట్యాంక్ మెట్ల నిర్మాణం అసంపూర్తిగా ఉంది. ప్రతి 15 రోజులకోసారి ట్యాంకును శుభ్రం చేసి, వివరాలను అక్కడున్న బోర్డుపై నమోదు చేయాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు లేవు. అధికారులు స్పందించి అసంపూర్తి మెట్ల నిర్మాణాన్ని పూర్తి చేసి ట్యాంక్ శుభ్రతకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పెంటపాడు(తాడేపల్లిగూడెం టౌన్)

## ముమ్మరంగా వరినాట్లు

ఇరగవరం, న్యూస్‌టుడే: మండలంలో రబీ నాట్లు వేగంగా సాగుతున్నాయి. 14,050 ఎకరాల్లో నాట్లు వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 6 వేల ఎకరాల్లో పూర్తయినట్లు వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు చెప్పారు. నాట్లు వేసిన మూడో రోజున కలుపు నివారణ మందు ఇసుకలో కలిపి చల్లాలని సూచించారు. ఆకుమడి ముదిరితే ఆకు కొనలు తుంచి నాట్లు వేసుకోవాలన్నారు. ఈ నెల 20 కల్లా నాట్లు పూర్తయ్యేలా రైతులు శ్రద్ధ చూపాలన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేత

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా మంగళవారం 50 మంది అత్తిలి పంచాయతీ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు అత్తిలికి చెందిన కూనపూడి మూర్తి నూతన వస్త్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ తన తండ్రి కూనపూడి పెద కాపు పేరిట ఏటా సంక్రాంతికి అత్తిలి రెల్లి పేటలో పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కేకు కోసి పంచారు. అత్తిలి సొసైటీ వైస్ ప్రెసిడెంట్ పొలిశెట్టి గోపి, కాకి నాగరాజు, పోసుగు వినయ్‌బాబు పాల్గొన్నారు.


## కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయం: 27, బికెసి, సి-27, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూర్పు), ముంబయి-400051. శాఖ కార్యాలయం: కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: L65110MH1985PLC038137, www.kotak.com

### స్థిరాస్తుల ఇ-వేలం మరియు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2), 8(6) మరియు 9(1) తో నిబంధనలతో చదువుకోబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. ...

| తనఖా దారు/పేరు | ఇ-వేలంకు ఉంచిన స్థిరాస్తి వివరాలు | అస్సెట్ విక్రయ ప్రతిపాదిత తేది సమయం | ఇ-వేలం తేది మరియు సమయం | రిజర్వు ధర (రూ.) | ధరావతు (ఇఎండి) (రూ.) |
|---|---|---|---|---|---|
| శ్రీ Ch.A.R.K వర్మ | (షెడ్యూల్ - I). (26.06.2003 తేదీ నాటి రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.2455/2003) ... (షెడ్యూల్ - II). (07.07.2004 తేదీ నాటి రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.3287/2004) ... (షెడ్యూల్ - III). (07.07.2004 తేదీ నాటి రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.3285/2004) ... (షెడ్యూల్ - IV). (19.01.2005 తేదీ నాటి రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.210/2005) ... (షెడ్యూల్ - V). (10.11.2005 తేదీ నాటి రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.5826/2005) ... | 28.1.2026 సా.4.00 గం. వరకు | 29.1.2026 ఉ.11.00 గం. నుండి మ.2.00 గం.వరకు | 13,88,00,000.00 | 1,38,80,000.00 |

దిగువ సంతకందారు తన సంపూర్ణ విచక్షణ మేరకు అవసరమైతే ... సదరు అస్తి 20-1-2026 న ఉ.11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య తనిఖీకి ఏర్పాటు చేస్తారు.

ముఖ్య నియమ నిబంధనలు: ...

ప్రదేశం: తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్

తేది: 13-01-2026

సం/- అధీకృత అధికారి, కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ తరఫున.

ప్రధాన వేదికపై యువతుల నృత్యం

ముగింపు కార్యక్రమాలకు హాజరైన అశేష జనం

రాజు వేషధారణలో ఇంటాక్ సభ్యుడు

# గండికోట ఉత్సవాలు సూపర్‌హిట్

జమ్మలమడుగు, జమ్మలమడుగు గ్రామీణ, మైలవరం, న్యూస్‌టుడే: పర్యాటక ప్రాంతమైన గండికోటలో ఆరోసారి నిర్వహించిన వారసత్వ ఉత్సవాలు మంగళవారం రాత్రితో వైభవంగా ముగిశాయి. సాయంత్రం ఐదు గంటలకు ప్రధాన వేదికపై ప్రారంభమైన కార్యక్రమాలు అయిదు గంటలకుపైగా ఏకధాటిగా కొనసాగాయి. చివరి రోజు పెద్ద సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు.

**ముగింపు ఘనం**

పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. చివరిగా సుమారు అరగంట పాటు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, జాతీయ గీతాలాపనతో ఉత్సవాలు ఘనంగా ముగించారు.

ఉత్సవాల ముగింపు వేడుకలో వేదికపై ప్రజాప్రతినిధులు, అధికారులు

● **సాంస్కృతిక సంబరం:** సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ జానపద కార్యక్రమాలు, మహిళల కోలాటం, నృత్యాలు కనువిందు చేశాయి.

● **జోష్ నింపిన కిరణ్ అబ్బవరం:** సినీ నటుడు కిరణ్ అబ్బవరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కేరింతలతో ఆయన్ను వేదిక పైకి ఆహ్వానించారు. తన మాటలతో జోష్ నింపారు.

● **అలరించిన అనుకరణం:** సినీ నటుడు, మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి చేసిన మిమిక్రీ కడుపుబ్బా నవ్వించింది. పెద్దలు, పిల్లలు, యువకులు ఆస్వాదించారు.



● **తెలుసుకో గొప్పతనం:** సంస్కృతి, సంప్రదాయాలతో పాటు దేశ గొప్పతనాన్ని తెలుసుకోవాలని కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డ్ గ్రహీత, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ గంగాధరశాస్త్రి సూచించారు.

● **సౌండ్, లైట్ షో అబ్బురం:** గండికోట వైభవం, చరిత్ర, రాజవంశాలు, నాటి యుద్ధాలు తదితర అంశాలను సౌండ్ అండ్ లైట్ షో ద్వారా వివరించారు.

● **ఉర్రూతలూగించిన శివమణి వాయిద్యం:** శివమణి తన డ్రమ్స్‌తో అద్భుతంగా ఉర్రూతలూగించారు. గుణానిధి పాటతో ప్రారంభమై కాంతార సినిమాలోని థీమ్ సాంగ్‌తో అలరించారు. సుమారు 90 నిమిషాల పాటు డ్రమ్స్ సౌండ్‌తో ఆయన కార్యక్రమం కొనసాగింది.

# పంచాయతీరాజ్‌లో నిధులు బొక్కారు

**విశ్రాంత ఈఈ, టైపిస్టుల బాగోతం**

ఈనాడు, కడప: పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం జమ్మలమడుగు డివిజన్‌లో నిధులు దుర్వినియోగమయ్యాయి. రూ. 5 కోట్ల వరకు దారి మళ్లించిన వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో ఇక్కడ ఈఈగా పనిచేసిన శ్యామ్ సుందర్ రాజు హయాంలో ఈ బాగోతం చోటుచేసుకుందని, ఇందులో టైపిస్ట్ భాస్కర్ కీలక పాత్ర పోషించినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. బిల్లులు, వోచర్లు, ఎంబీ పుస్తకాలు తదితర రికార్డుల్లో మార్పులు చేసి నిధులను దారి మళ్లించినట్లు ఉన్నతాధికారుల దృష్టికె ళ్లింది. ఈ నిధులతో పాటు గుత్తేదారులకు చెల్లించాల్సిన డిపాజిట్ మొత్తం లేకుండా ఖాళీ చేసిన వ్యవహారమూ బహిర్గతమైంది.

**విచారణకు ఆదేశించాం**

జమ్మలమడుగు డివిజన్‌లో నిధుల దుర్వినియోగం నిజమే. ఈ మేరకు అధికారులు నా దృష్టికి తీసుకొచ్చారు. రాత పూర్వకంగా ప్రాథమిక నివేదిక ఇవ్వాలని ఆదేశించాం. ఇదే విషయాన్ని ఈఎన్‌సీ దృష్టికి తీసుకెళ్లాను. సంక్రాంతి పండగ సెలవులు రావడంతో విచారణకు ఆలస్యమైంది. సెలవుల అనంతరం అక్రమాన్ని నిగ్గు తేల్చి చర్యలు తీసుకుంటాం.

\- మద్దన్న, ఎస్‌ఈ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం

**ఖాతాల్లో సొమ్ములు మాయం**

సాధారణంగా పనులు చేసిన గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులో కొంత మొత్తం మిగుల్చుకుని నాణ్యతా ప్రమాణాల పరిశీలన అనంతరం చెల్లిస్తుంటారు. నరేగా నిధులతో పనులు చేసిన వెండర్లకు కూడా 20 శాతం నిధులు రెండో దఫాగా చెల్లించాల్సి ఉంది. గుత్తేదారుల డిపాజిట్లు, వెండర్లకు చెల్లించాల్సిన 20 శాతం నిధులు ఖాతాల్లో లేకపోయాయి. దీంతో విషయాన్ని ఈఎన్‌సీ దృష్టికి జిల్లా అధికారులు తీసుకెళ్లారు. దాదాపు రూ.5 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగమైనట్లు ప్రాథమికంగా గుర్తించారు. దర్యాప్తునకు ఉన్నతాధికారులను జిల్లా అధికారులు కోరారు. ఎర్రగుంట్ల, ముద్దనూరు మండలాలకు చెందిన పంచాయతీరాజ్ శాఖ అధికారి ద్వారా గుత్తేదారు పేరిట దారి మళ్లించినట్లు గుర్తించారు. దీంతో విశ్రాంత ఈఈకి ఉద్యోగ విరమణ తర్వాత అందాల్సిన ప్రయోజనాల్ని నిలిపివేస్తూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. సమగ్ర దర్యాప్తు అనంతరం టైపిస్ట్ భాస్కర్, రెండు మండలాలకు ఏఈగా ఉన్న అధికారిపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

# అతడు సమాజ జీవనానికి అనర్హుడు

దుంపల వినోద్ కుమార్

కడప నేరవార్తలు, చాపాడు, న్యూస్‌టుడే: చాపాడు మండలం పల్లవోలుకు చెందిన దుంపల వినోద్ కుమార్ అలియాస్ వినోద్ అలియాస్ రంగారావు(33)పై సారా తయారీ, దారి దోపిడీ, మాదకద్రవ్యాల రవాణా, భూకబ్జాలకు సంబంధించి జిల్లాలోని వివిధ ఠాణాల్లో మొత్తం ఇరవై ఆరు కేసులున్నాయి. పోలీసులు అతన్ని పలు మార్లు అరెస్టు చేసి జైలుకు పంపినా తీరు మారలేదు. ఈ నేపథ్యంలో వినోద్‌తో సమాజంలోని సాధారణ ప్రజల జీవనానికి హాని ఉంటుందని, అతనికి చట్టంపై ఎలాంటి గౌరవం లేదని, సమాజ జీవనానికి అనర్హుడిగా పోలీసులు గుర్తించారు. వినోద్‌పై పీడీ యాక్ట్ నమోదు చేసి కడప కేంద్ర కారాగారానికి మంగళవారం తరలించారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు.

# సీటు కోసం అక్కర్లేదు పాట్లు

**మీకోసం**

రైల్లో ప్రయాణించేటప్పుడు ఎదురయ్యే ఇబ్బందుల్లో సీట్లకు సంబంధించినవే ఎక్కువ. రిజర్వేషన్ చేసుకున్న సీటులో ఇతరులెవరో వచ్చి కూర్చుంటారు. మనం రిజర్వ్ చేసుకున్నామని చెప్పినా పట్టించుకోరు. గట్టిగా అడిగితే గొడవకు దిగుతుంటారు. ఇలాంటి సమయంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా రైల్వే శాఖ చర్యలు తీసుకుంటుంది. రిజర్వ్ చేసుకున్న సీటు విషయంలో ఇబ్బందులు తలెత్తితే **cseat (pnr number)(seat number) occupied by unknown passengere** అని టైప్ చేసి 139 నంబర్‌కు ఎస్‌ఎంఎస్ చేస్తే టీసీ, రైల్వే పోలీసులకు నోటిఫికేషన్ వెళ్తుంది. వారు మీరు ప్రయాణిస్తున్న బోగిలోకి వచ్చి ఇతరులను పక్కకు తప్పించి మీకు సీటు కేటాయిస్తారు. **- న్యూస్‌టుడే, కొండాపురం**

# దేవతలారా రండి.. దీవెనలందించండి

తెలుగు లోగిళ్లలో ఆనందాల హరివిల్లు మోసుకొచ్చే శుభాల వేళ వచ్చేదే సంక్రాంతి. ముత్యాల ముగ్గులతో మగువల ముచ్చట. హరిదాసుల కీర్తనలు.. డూడూ బసవన్నల ఆటలు. పతంగుల హోరు.. పిండి వంటల ఘుమఘుమలతో మూడు రోజులపాటు పల్లెల్లో సందడి నెలకొననుంది. విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం నిమిత్తం ఇతర ప్రాంతాల్లో స్థిరపడి, నివాసం ఉంటున్న వారిలో సింహభాగం ఇప్పటికే స్వగ్రామాలకు చేరుకున్నారు. తొలిరోజు బుధవారం తెల్లవారుజామున నులివెచ్చని భోగి మంటలతో సంబరాలకు ఆహ్వానం పలికారు. సంబరాల్లో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వేంపల్లె వృషభాచలేశ్వర ఆలయం వద్ద విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన దేవతామూర్తుల వేషధారణ పోటీలు ఆకట్టుకున్నాయి. **- న్యూస్‌టుడే, వేంపల్లె, ఒంటిమిట్ట**

# రామయ్యకు బ్రహ్మోత్సవ ప్రణాళిక

మహిమాన్విత ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు ప్రణాళిక ఖరారు చేశారు. ఈ ఏడాది మార్చి 26 నుంచి ఏప్రిల్ 5 వరకు నిర్వహించేలా అనుమతివ్వాలని తితిదే పాంచరాత్ర ఆగమ సలహాదారు కె. హెచ్. రాజేష్ కుమార్(వరదరాజన్) ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. ● సీతారాముల పెళ్లి వేడుకలో భాగంగా మార్చి 23న పసుపు దంచే కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. ● అదే నెల 26వ తేదీ సాయంత్రం అంకురార్పణ చేస్తారు. ● 27వ తేదీ శుక్రవారం ఉదయం 9.30 నుంచి 10.15 గంటలకు వృషభ లగ్నంలో ధ్వజారోహణం ఉంటుంది. ● 30న హనుమత్సేవ, 31న గరుడ సేవ నిర్వహిస్తారు. ● ఏప్రిల్ 1వ తేదీ సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు హస్తా నక్షత్రంలో జానకీరాముల పరిణయ ఘట్టాన్ని వైభోపేతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

# చలి పులి.. వ్యాధులు ప్రబలి

**గోపవరం, రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే:** జిల్లాలో రోజురోజుకూ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. ఉదయం 9 గంటలు దాటే వరకు సూర్యుడు కనిపించడం లేదు. చలి వాతావరణంతో జలుబు, దగ్గు, అస్తమా, జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రులకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో వాతావరణ మార్పులతో పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

● **ఇవీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** ● అత్యవసరమైతే తప్ప ప్రయాణాలొద్దు. చేయాల్సి వస్తే ఉన్ని దుస్తులు ధరించాలి. ● నిత్యం యోగా, వ్యాయామం చేయడంతో పాటు.. సూర్య కిరణాలు పడేలా 20 నిమిషాల పాటు ఎండలో నడవాలి. ● విటమిన్-సి ఎక్కువగా ఉండే పండ్లు, పండ్ల రసాలు తీసుకోవాలి. ● తగినంత నీరు తాగాలి. వేడిగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలి. ● పిల్లలు, వృద్ధులు చల్లని వాతావరణంలో ఎక్కువ సేపు ఉంచొద్దు.

**చిన్నపాటి వ్యాయామాలు అవసరం:** చలితో జలుబు, దగ్గు, జ్వరం, వృద్ధులకు నొప్పులు, శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. రక్త ప్రసరణ సక్రమంగా లేక అనారోగ్య సమస్యల బారిన పడుతుంటారు. నడక, పరుగు వంటి వ్యాయామాలతో పాటు.. ఉదయం వేడి నీరు తాగటం అలవాటు చేసుకుంటే కొంత ఉపశమనం.

\- నాగరాజు, డీఎంహెచ్‌వో

# సంక్రాంతికి వచ్చేశాం



సైబీరియాకు చెందిన వలస పక్షులు సంతానోత్పత్తికి ఏటా డిసెంబర్, జనవరి మాసాల్లో వేల కిలో మీటర్లు ప్రయాణించి బద్వేలు ప్రాంతానికి వస్తుంటాయి. గోపవరం మండలం బెడుసుపల్లె, బేతాయపల్లె, పోరుమామిళ్ల మండలం రేపల్లె, బి. కోడూరు మండలం పెదుళ్లపల్లె గ్రామాల్లోని చెట్లపై గూళ్లు కట్టుకున్నాయి. ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు, తప్పెటవారిపల్లె, కుడమలూరు, కోటపాడు, బందారుపల్లి, పాత మాధవరం ప్రాంతాల్లోనూ నివాసం ఏర్పరచుకున్నాయి. ఆరు నెలలపాటు ఇక్కడే ఉంటాయి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సోమశిల జలాశయంతో పాటు, ఒంటిమిట్ట మండలంలోని వెనుక జలాలు, చుట్టూ ఉన్న చెరువుల్లో చేపలను వేటాడి పిల్లలకు ఆహారంగా పెడుతుంటాయి. అవి పెరిగి ఎగిరే శక్తిని సంతరించుకున్నాక తిరిగెళ్తుంటాయి. ఆహార అన్వేషణ ముగించుకుని తిరిగి వెళ్తూ నింగిలో పక్షులు ఇలా కనిపించాయి. **- ఈనాడు, కడప, న్యూస్‌టుడే, ఒంటిమిట్ట, బద్వేలు**

# ప్రొద్దుటూరుకు కొత్త పొద్దు!

**ఏఎస్పీగా ఐపీఎస్ అధికారి విభుకృష్ణ**

**ఈనాడు, కడప:** శాంతిభద్రతల పరంగా ప్రొద్దుటూరు పట్టణ ప్రక్షాళన దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ దిశగా అగ్ముట్(అరుణాచల్ ప్రదేశ్- గోవా- మిజోరం- కేంద్ర పాలిత ప్రాంతాలు) క్యాడర్‌కు చెందిన 2021 బ్యాచ్ ఐపీఎస్ అధికారి విభుకృష్ణను ఏఎస్పీగా నియమించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. విభుకృష్ణ సతీమణి ఆర్. సుస్మిత ఏపీ క్యాడర్ అధికారిణి. దీంతో ఆయన్ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ గత ఏడాది ఆగస్టులో ఇక్కడికి బదిలీ చేసింది. ప్రస్తుతం గ్రేహౌండ్స్ విభాగంలో అసాల్ట్ కమాండర్‌గా పని చేస్తున్నారు.

● **డీఎస్పీ భావన బదిలీ:** ఇప్పటి వరకు ప్రొద్దుటూరులో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న భావన బదిలీ అయ్యారు. వైకాపా హయాంలో ప్రొద్దుటూరులో అరాచకాలు నడిచాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితులు కుదుట పడుతున్నాయి. ఈ నేపథ్యంలో వైకాపాతో అంటకాగిన పోలీసు అధికారులు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేసే పరిస్థితులు తీసుకొచ్చారు. ఇటీవల బంగారం వ్యాపారికి సంబంధించిన వ్యవహారంలో కిరాయి గూండాల్లా వ్యవహరించారు. ఈ ఉదంతంపై ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి తీవ్రంగా స్పందించారు. డీఎస్పీ భావన ఒంటెద్దు పోకడలు పోతున్నారని, అరాచకాలను అరికట్టడంలో వైఫల్యం చెందారనే విమర్శలు మూటగట్టుకున్నారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమెను బదిలీ చేసినట్లు సమాచారం. భావనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఆమెను మంగళగిరిలోని హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# పోలో.. సైకిల్‌పై ఆడితే అదిరి పోలా!

జాతీయ స్థాయి సైకిల్ పోలో క్రీడా పోటీలు పులివెందులలో హోరాహోరీగా సాగాయి. గత అయిదు రోజులుగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాలకు చెందిన జట్ల క్రీడాకారులు విజయం కోసం హోరాహోరీ పోరాడారు. మంగళవారం నాటి చివరి మ్యాచ్‌లో కేరళపై ఛత్తీస్‌గఢ్ 14-9 పాయింట్ల తేడాతో నెగ్గి విజేతగా నిలిచింది. **- న్యూస్‌టుడే, పులివెందుల**

# సంబరాల వేళ చెలగాటమొద్దు

తీగలు, మంటలతో జాగ్రత్త

**రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే:** సంక్రాంతి అనగానే గుర్తుకొచ్చేవి పిండివంటలు, భోగి మంటలు, రంగవల్లులు, భోగి పండ్లు. పెద్ద పండగ సంక్రాంతిని ఘనంగా నిర్వహించుకునేందుకు ఎక్కడెక్కడి నుంచో పల్లె జనం ఇంటి బాట పట్టారు. ఇప్పటికే పలువురు స్వగ్రామాలకు చేరుకున్నారు. పండగ మూడు రోజులూ.. ఆటలు, పాటలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఉండనే ఉంటాయి. ఇదే సమయంలో సరదా కోసం చేసే కొన్ని పనులు ప్రాణాల మీదకు తెస్తుంటాయి. అటువంటి అంశాలపై కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సంక్రాంతి ఇంటింటా సంబరాలతో మధుర జ్ఞాపకంగా మిగులుతుంది.

☛ గాలి పటాలు ఎగురవేయడంలో జాగ్రత్తగా ఉండాలని.. విద్యుత్తు తీగలు, పరివర్తకాలకు దూరంగా ఎగురవేయాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

☛ చైనీస్ లోహ పూతలో కూడా ప్లాస్టిక్, నైలాన్, ఉన్ని దారాలు తీగలను తాకితే విద్యుత్తు సరఫరా అయ్యి ప్రమాదం బారిన పడే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

☛ గాలి పటాలు విద్యుత్తు తీగలపై చిక్కినప్పుడు కర్రలు, ఇనుప రాడ్లు, ఇతర వస్తువులతో తీసేందుకు ప్రయత్నించొద్దని చెబుతున్నారు.

☛ భోగి మంటల సమీపంలోకి చిన్నారులు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలి. ఇళ్ల ఎదుట వేసిన రంగవల్లులను ప్రత్యేకంగా చిత్రీకరించేందుకు భవనాల పైకి ఎక్కి ఫొటోలు తీసేందుకు ప్రయత్నించొద్దు.

# నిరంతక్.. అభినవ ఐన్‌స్టీన్

అద్దంకి నిరంతక్ కృష్ణ

**ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే:** ప్రొద్దుటూరు పట్టణం హోమస్‌పేటలోని బాలకృష్ణప్రసాద్, జాహ్నవి దంపతుల కుమారుడు అద్దంకి నిరంతక్ కృష్ణ. మండల పరిధిలోని ఓ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి చురుగ్గా ఉండేవాడు. క్లిష్టమైన అంశాలను కూడా నేర్చుకునేందుకు ఆసక్తి చూపేవాడు. ఈ విషయాన్ని గుర్తించిన తల్లిదండ్రులు అతనికి పలు అంశాలపై శిక్షణ ఇప్పించారు. దీంతో నిరంతక్ స్వతహాగా ప్రయోగాలు చేయడం ప్రారంభించాడు. ఈ క్రమంలో ఇటీవల సీసీ కెమెరాను వినూత్నంగా తయారు చేయడం విశేషం.

**ఇతర కెమెరాలకు భిన్నం**

నిరంతక్ రూపొందించిన సీసీ కెమెరాలో దృశ్యాలు, సమయం, ఫొటోలు రికార్డు కావడంతో పాటు పురుషులు, మహిళల చిత్రాలు వేటికవే వేర్వేరుగా నమోదవుతాయి. ద్విచక్ర వాహనాలు, కార్లు, వస్తువులను ప్రత్యేకంగా రికార్డు చేస్తుంది. ఒకరోజులో ఎంత మంది పురుషులు, మహిళలు రాకపోకలు సాగించారనే గణాంకాలనూ చూపుతుంది. ఏ రకం వాహనాలు ఎన్ని ఎటువైపు వెళ్లాయనే సమాచారాన్నీ అందిస్తుంది.

**జెండాలు చూసి దేశాల పేర్లు**

నిరంతక్ కృష్ణ 'లెర్న్ అబౌట్ అవర్ వరల్డ్' అనే పేరుతో 2020లో ప్రత్యేకంగా ఓ యాప్ రూపొందించాడు. దేశంలోని రాష్ట్రాలు, రాజధానులు, చిహ్నాలు, క్రీడలు, కేంద్రపాలిత ప్రాంతాలు, తదితర సమాచారాన్ని పొందుపరిచాడు. ఇతను స్వయంగా జెండాలను చూసి కేవలం 105 సెకన్లలో 195 దేశాల పేర్లు చెప్పేస్తాడు. ఇందుకుగాను 2022లో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ స్టార్ ఐకాన్ కిడ్ అచీవర్, వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, సూపర్ టాలెంట్ కిడ్ అచీవర్, రైజింగ్ యూత్ సూపర్‌స్టార్, విజన్-27 పురస్కారాలు అందుకున్నాడు.

తయారు చేసిన సీసీ కెమెరా

# ధాన్యలక్ష్మీ.. రావే మా ఇంటికి

**ఊరిస్తున్న వరి సిరులు**

చెన్నూరు పరిధిలోని చిన్నమాచుపల్లె వద్ద వరి నారు తీస్తున్న కూలీలు

**మైదుకూరు, రాజుపాళెం, న్యూస్‌టుడే:** సమృద్ధిగా ఉన్న జలాలతో రబీలోనూ వరి సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. నారు చేతికందిన చోట ఇప్పటికే నాట్లు వేశారు. దీంతో పైరుతో పొలాలు పచ్చగా కనిపిస్తున్నాయి. ఖరీఫ్‌లో పండించిన ధాన్యం పుట్టి రూ. 12 వేల నుంచి రూ. 14 వేలు, 2025 నాటి దిగుబడులను రూ. 16,500 నుంచి రూ. 17 వేలు మధ్య ధర నిర్ణయించి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ధర పెరుగుదలతో రెండో పంటగా వరి సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. దీంతో మైదుకూరు నియోజకవర్గంలోని మైదుకూరు, దువ్వూరు, ఖాజీపేట, బ్రహ్మంగారిమఠం, చాపాడు మండలాల్లో దాదాపు పది వేల ఎకరాల్లో సాగయ్యే అవకాశాలున్నట్లు వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు.

**గోదాములకు నిల్వలు:** పండించిన ధాన్యాన్ని గతంలో ఇంటి లోగిళ్లలో రైతులు నిల్వ చేసేవారు. ఇప్పుడు వాటిని గోదాములకు తరలిస్తున్నారు. రాజుపాళెం మండలంలోని చిన్నశెట్టిపల్లె, పొట్టిపాడు, పర్లపాడు, రాజుపాళెంలో ఎనిమిది వరకు శీతల గిడ్డంగులున్నాయి. వీటిల్లో లక్షల టన్నుల శనగలు, వడ్లు, మినుము, పెసర వంటి దిగుబడులను నిల్వ చేశారు.

రాజుపాళెం: గోదాములో నిల్వ చేసేందుకు ట్రాక్టర్లలో తెచ్చిన ధాన్యం

# ముస్తాబు అదరనుంది

విద్యార్థినికి చేతి శుభ్రత కిట్‌ను అందిస్తున్న హాస్టల్ సిబ్బంది

**అరవింద నగర్(కడప), న్యూస్‌టుడే:** సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. అందుకు అవసరమైన ముస్తాబు కిట్లను అందిస్తోంది.

● **ఇవీ కిట్టులోని సామగ్రి:** కిట్‌లో కొబ్బరి నూనె, టూత్‌పేస్టు, పౌడర్, షాంపూ, సబ్బు, నెయిల్ కట్టర్, హ్యాండ్‌వాష్, దువ్వెన, నాప్‌కిన్స్ వంటి వస్తువులుంటాయి. 5, 6 తరగతులకు 11 రకాలు, ఏడో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 12 రకాల సామగ్రి కిట్‌లో ఉంటాయి. జిల్లాలోని 67 ఎస్సీ వసతి గృహాల్లో 7,328 మంది విద్యార్థులుండగా, 44 బీసీ వసతి గృహాల్లో 3,420 మంది, ఎస్టీ వసతి గృహాల్లో 406 మంది విద్యార్థులకు కిట్లు అందించనుంది. ఈ విషయమై సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు సరస్వతి మాట్లాడుతూ.. ఈ నెల 20 నుంచి సంక్షేమ వసతి గృహాల్లో ముస్తాబు కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.

(c) eenadu

దృశ్యమాధ్యమ సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ శ్రీధర్, చిత్రంలో ఇన్‌ఛార్జి జేసీ విశ్వేశ్వరనాయుడు

## పక్కాగా జనగణన

**జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే :** జన గణన పక్కాగా నిర్వహించాలని ప్రభుత్వ కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశించారు. మంగళవారం ఆయన రాజధాని అమరావతి నుంచి భారత జనగణన-2027పై అధికారులతో దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. పలు అంశాలను నివృత్తి చేసి సూచనలిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ వైఎస్సార్ కడప జిల్లాలో ప్రణాళికాబద్ధంగా జనగణన నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు సంబంధించి సమర్థంగా, పారదర్శకంగా సర్వే నిర్వహణకు ప్రణాళికలతో ముందుకెళ్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జేసీ విశ్వేశ్వరనాయుడు, కమిషనర్ మనోజ్‌రెడ్డి, సీపీవో హాజరత్తయ్య, డీపీవో ఏవో ఖాదర్‌బాషా అధికారులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘాలకు నిధుల మంజూరు

**ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే:** నగర, పురపాలక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన నిధులను మంజూరు చేసింది. జిల్లాలో కడప నగరపాలక సంస్థకు రూ.100 కోట్లు, ప్రొద్దుటూరు పురపాలక సంఘానికి రూ.65.09 కోట్లు, రాజంపేటకు రూ.21.62 కోట్లు, బద్వేలుకు రూ.31.97 కోట్లు, పులివెందులకు రూ.28.91 కోట్లు, జమ్మలమడుగుకు రూ.21.16 కోట్లు కేటాయించారు. వీటితో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

# వారసత్వ ఉత్సవం.. ఉరకలేసిన ఉత్సాహం

**జమ్మలమడుగు, జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే:** దశాబ్దాల చరిత్ర కలిగిన గండికోట ఉత్సవాలకు పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చారు. సంస్కృతి-సాహసం నినాదంతో రాష్ట్ర పండగగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలకు హెలికాప్టర్ రైడ్, పారామోటరింగ్, ఏటీవీ రైడ్, గుర్రపుస్వారీ తదతర సాహస కృత్యాలు పర్యాటకులను ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులు ఆహ్లాదకర వాతావరణంలో పెన్నాలోయను వీక్షిస్తూ సందడి చేశారు.

హెలికాప్టర్ రైడ్

పర్యాటకుల గుర్రపు స్వారీ

### గుర్రపు స్వారీని ఆస్వాదించాం

మూడు రోజుల పాటు గండికోటలో నిర్వహించిన ఉత్సవాలు ఆకట్టుకున్నాయి. మంగ్లీ పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, హెలికాప్టర్ రైడ్, పారామోటరింగ్, గుర్రపుస్వారీలను ఆస్వాదించాం. ఇలాంటి ఉత్సవాలు చూడటం ఇదే మొదటిసారి.

- భారతి, ఎర్రగుంట్ల

### అందాలను వీక్షించాం

దేశంలో ఎక్కడా లేని విధంగా గండికోటలో చాలా అందాలున్నాయి. రాజుల కాలం నాటి కట్టడాలు, దేవాలయాలను చూస్తుంటే ఆశ్చర్యం కలిగించింది. మొట్టమొదటి సారిగా హెలికాప్టర్‌లో నుంచి పెన్నాలోయను చూడటం మరిచిపోలేని అనుభూతి. ఉత్సవాల సందర్భంగా అడ్వెంచర్ చేయడం సంతోషంగా ఉంది.

- శశికళ, ఆళ్లగడ్డ

### ఏర్పాట్లు బాగున్నాయి

గండికోట ఉత్సవాలకు గతంలో కంటే ఈ ఏడాది చాలా మంది వచ్చారు. అలాగే ఏర్పాట్లు కూడా బాగున్నాయి. రెండు కొండల మధ్య ఏర్పడిన పెన్నాలోయలో ప్రవహిస్తున్న జలపాతాలపై ప్రయాణించడం మరిచిపోలేని అనుభూతిని కల్పించింది. ఈ ఏడాది ప్రత్యేకంగా హెలికాప్టర్‌లో గండికోటలో విహరించడం చాలా బాగుంది. - వైభవ్, కడప

### గొప్ప అనుభూతినిచ్చింది

గండికోటలోని అందాలను హెలికాప్టర్‌లో వీక్షించాం. సందడిగా గడిపాం. రెండు సార్లు గుర్రపు స్వారీ చేశాం. అడ్వెంచర్ చేయడం గొప్ప అనుభూతినిచ్చింది. గండికోటకు మొదటి సారి వచ్చాం.

- విక్కీ, నాగరుప్షిక

బైక్ ర్యాలీలో పాల్గొన్న ఆర్టీవో మనీష, అధికారులు, పోలీసులు

## బాధ్యతను తలకెత్తుకున్నారు

**ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే:** ప్రయాణ సమయంలో చోదకులకు శిరస్త్రాణం ప్రాణరక్షణగా నిలుస్తుందని ఆర్టీవో మనీష అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం ప్రొద్దుటూరులో ట్రాఫిక్, పోలీసు అధికారులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో మనీష మాట్లాడుతూ రహదారి నియమాలు ప్రతి ఒక్క వాహనదారుడు పాటించి ప్రయాణాన్ని సురక్షితంగా సాగించాలని కోరారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తప్పక లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంవీఐలు నారాయణనాయక్, హేమకుమార్, రవీంద్రనాయక్, సీఐలు రాజగోపాల్‌రెడ్డి, శ్రీరామ్, వంశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పథకాలకు రూ.2.65 కోట్లు

**ఒంటిమిట్ట, న్యూస్‌టుడే:** జిల్లాలో గ్రామీణులకు రక్షిత జలాలు సరఫరా చేయడానికి ఏర్పాటు చేసిన బృహత్తర తాగునీటి పథకాలకు రూ.2.65 కోట్లు కేటాయించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నుంచి వెళ్లిన ప్రతిపాదనలకు జడ్పీలో ఆమోదముద్ర వేశారు. కమలాపురం, మైదుకూరు, మాధవరం-1, కొత్తమాధవరం, కె.ఎర్రగుడి, పులివెందుల, మైలవరం, కొండాపురం సీపీడబ్ల్యూ పథకాల పరిధిలో మోటార్లు, పంపులు, స్టార్టర్ల మార్పు, విద్యుత్తు, నీట మునిగిన గొట్టాలను గుర్తించి కొత్తగా ఏర్పాటు చేయడం, గాలి, నీటి మరలను బిగించాలని నిర్ణయించారు. మొత్తం 53 పనులకు అనుమతిచ్చారు. ఒక్కో పని విలువ రూ.2.50 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉంది. ఈ ఏడాది వేసవిలో పల్లెల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా శరవేగంగా చేపడతామని ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా బాధ్య ఎస్ఈ ఏడుకొండలు తెలిపారు.

## బరు తెగించిన కోడి

**లింగాల, న్యూస్‌టుడే:** పోలీసుల హెచ్చరికలనూ ఖాతరు చేయకుండా భోగి మొదలు కనుమ వరకు కోడిపందేల నిర్వహణకు పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా బరులు సిద్ధమవుతున్నాయి. లింగాల మండల పరిధిలో 3, పులివెందుల 2, వేములలో ఒకటి చొప్పున పెద్దఎత్తున బరులు ఏర్పాటు చేస్తున్నారు. బరుల వద్ద గ్యాలరీలు సిద్ధం చేశారు.

కోడిపందేల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు

కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం చేస్తున్న అర్చకులు

## రాములోరి సేవలో రైల్వే ఐజీ

**ఒంటిమిట్ట, న్యూస్‌టుడే:** ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే ఐజీ ఆరోమా సింగ్ ఠాకూర్ కుటుంబ సమేతంగా మంగళవారం సందర్శించారు. క్షేత్రానికి వచ్చిన ఆమెను ఆలయ అధికారులు స్వాగతం పలికారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమెను అర్చకులు సత్కరించారు. ఆలయ అధికారులు చారిత్రక వైభవం, శిల్ప సంపద రమణీయత గురించి వివరించారు. కార్యక్రమంలో గుంతకల్లు డీసీవో ఆకాశ్‌కుమార్ జైశ్వాల్, కడప ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఎ.కోటేశ్వరరావు, నందలూరు ఎస్సై త్రివేణి పాల్గొన్నారు.

## ముగిసిన సైకిల్ పోలో
### ఛత్తీస్‌గఢ్ విజయం

**పులివెందుల, న్యూస్‌టుడే:** పులివెందులలో జరుగుతున్న జాతీయ స్థాయి సైకిల్ పోలో పోటీల్లో ఛత్తీస్‌గఢ్ జట్టు విన్నర్‌గా నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్స్‌లో సీనియర్స్ విభాగంలో కేరళపై 14-9 తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది. మొత్తం 17 రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొన్నాయి. కేరళ గట్టి పోటీ ఇచ్చినా చివరలో తడబడటంతో ఓటమి పాలయ్యింది. సబ్ జూనియర్స్, జూనియర్స్ విభాగాలలోనూ ఛత్తీస్‌గఢ్ జట్టు ప్రథమ స్థానం దక్కించుకున్నాయి. సబ్ జూనియర్స్‌లో పశ్చిమ బెంగాల్, కేరళ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. జూనియర్స్ విభాగంలో ద్వితీయ స్థానం ఉత్తరప్రదేశ్, తృతీయ స్థానం కేరళ దక్కించుకున్నాయి. క్రీడాకారులను భాజపా అధికార ప్రతినిధి శశిభూషణ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భానుప్రకాష్ అభినందించారు. నిర్వాహకులు కృషి చేసిన రేవంత్‌ను ప్రశంసించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. సైకిల్ పోలో జాతీయ కార్యదర్శి దినేష్, జాతీయ సాంకేతిక కమిటీ ఛైర్మన్ చంద్రరావు, జాతీయ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ నాయక్, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న భాజపా అధికార ప్రతినిధి శశిభూషణ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భానుప్రకాష్


**మహారాజశ్రీ కడప ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

E.P. No.183/2023
D.R.K. No.1/2022

M/s Sri Sai Anjana Chit Funds Rayalaseema (P) Ltd., Rajampet, Rep by its Manager / Foremen ...D.Hr

-Vs-

Ganjikunta Suhasini, W/o G.Tirumal Kumar, aged 34 years, Hindu, Prop of Anjana Bikes Shop, Kadapa, R/o D.No.21/598, Palempapaiah Street, Kadapa. ...J.Dr.No.1

**వేలము నోటీసు**

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలు ఆస్తిని కోర్టు వారు వేలము వేయడానికి గాను 9.2.2026 తేదీన ఉదయం 10 గం॥ 30 ని॥లకు పై కోర్టులో హాజరై కోర్టు వారి షరతులకు లోబడి వేలము నందు పాల్గొనవచ్చును.

**SCHEDULE**

**THIS PROPERTY BELONGS TO OPPONENT No.1 GANJIKUNTA SUHASINI**

Kadapa District, Kadapa Urban Sub District, Kadapa Municipal Corporation, Akkayapalli Village Fields, House Old Door No.4/234 (Municipality new Door No.59/234), RCC building and vacant site etc. Nabikota, Main Road, Survey No.3/1A1 paiki, **East to West:** 10 ½ feet or 3.20 meters and **North to South:** 28 ½ feet or 5.69 meters, beside this site Eastern side **East to West:** 19.6 feet or 5.97 meters and on Southern side **East to West:** 22 ½ feet or 6.86 meters and **North to South:** Eastern side 34 ½ feet or 10.52 meters and **North to South:** Western side 34 ½ feet or 10.52 meters bounded these measurements R.C.C building and vacant site etc. with following boundaries. **Boundaries:- East:** A.Santhamma / Venders house, **West:** Y.Easwaramma building, **North:** 4 feet sandu Jaga, **South:** Public Road. The above measurements 113.75 square yards site this site **East to West:** 17 feet or 5.33 meters, **North to South:** 30 feet or 9.14 meters, measured 525 square feet ground floor RCC building upstairs **East to West:** 16 feet or 4.88 meters, **North to South:** 20 feet or 6.10 meters, measurements 320 square feet first floor RCC building and site and vacant site doors and windows electrical meter No.5207 meter deposit and water tap and deposit and water motor all four sides wall right and south side road all easement right site extent 113.75 square yards ground floor 525 square feet 1 floor 320 square feet total 845 square feet RCC building aged building nearly 55 years. Property value as per registered sale deed Rs.11,65,000/-. Vide Registered Sale deed No.3905/2015, dated 03.09.2015. S.R.O.: Kadapa Urban, Kadapa.

**Property Value of Rs. 15,00,000/-**

**By Order of the Hon'ble Court**

ఇట్లు: శ్రీ జి.శ్రీనివాసులునాయుడు, ఎ.వి.రమణ
పిటీషనరు తరఫున అడ్వకేట్స్, కడప.


## కమనీయం.. వేంకటేశుని కల్యాణం

**వేంపల్లె, న్యూస్‌టుడే:** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. అర్చకులు మంగళవారం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం గరుడ వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. రాత్రి గోదాదేవి, వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహించారు.



గరుడ వాహనంపై శ్రీవారు

## ఈఆర్‌వోపై చర్యలు ఉపసంహరణ

**ఈనాడు, కడప:** ప్రొద్దుటూరు నియోజకవర్గానికి గత సాధారణ ఎన్నికల నమోదు అధికారి(ఈఆర్‌వో), ప్రత్యేక కలెక్టర్(భూసేకరణ)గా పని చేసిన ఎం.రామ్మోహన్ బోగస్ ఓట్లు తొలగింపులో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై ప్రారంభించిన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. విచారణలో ఆరోపణలు రుజువు కాకపోవడంతో, భవిష్యత్‌లో ఇలాంటి తప్పిదాలు జరగకుండా హెచ్చరికతోనే పరిమితం చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రొద్దుటూరులో ఓటర్ల జాబితాలో ఒకే పేరు పలుమార్లు పునరావృత్తం కావడం, మరణించిన వారి పేర్లను తొలగించడంలో నిర్లక్ష్యం వహించారని, అప్పట్లో వైకాపాకు అనుకూలంగా పని చేశారనే అభియోగాల నేపథ్యంలో జేసీ విచారణ చేపట్టారు. బలమైన ఆధారాలు లభించకపోవడంతో ప్రభుత్వం చర్యలను ఉపసంహరించుకుంది. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 జనవరి 29 వరకు ఉన్న సస్పెన్షన్ కాలాన్ని 'నాట్ ఆన్ డ్యూటీగా' పరిగణిస్తూ నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న సెలవులుగా మార్చుకునే వెసులుబాటు కల్పించింది.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల హామీలు అమలు చేయాలి

మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి

**కమలాపురం, న్యూస్‌టుడే:** ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్లకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆ సంఘ మండల సర్వసభ్య సమావేశం మంగళవారం వేంపల్లిలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అవుతున్నా.. నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందన్నారు. 11వ పీఆర్సీ, కరవు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్‌బాషా, శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్తార్, ఓబుల్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు మాధవ్ పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతలకు బహిరంగ శిక్ష

**వేంపల్లె, న్యూస్‌టుడే :** గంజాయి విక్రేతలను మంగళవారం వేంపల్లెలో పోలీసులు రోడ్లపై నడిపించారు. రాయచోటి నుంచి 1.05 కిలోల గంజాయిని తీసుకొచ్చి వేంపల్లెలో విక్రయిస్తున్న బాబాఫక్రుద్దీన్, షేక్‌ఆదీల్, ఖానాల గణేశ్‌రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐ నరసింహులు వారిని నాలుగురోడ్ల కూడలి నుంచి నడిరోడ్డుపై నడిపిస్తూ తీసుకెళ్లడంతో ప్రజలంతా చూశారు. మరోసారి విక్రయాలకు పాల్పడకూడదనే ఉద్దేశంతో ఈ విధంగా వారిని రోడ్డుపై నడిపిస్తూ తీసుకెళ్లారు. ఇది చూసిన నిందితులు గంజాయి విక్రయం, వినియోగం మానుకోవాలనే సందేశాన్ని పంపారు. గంజాయి విక్రయాలకు, పాల్పడిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో నడిరోడ్డుపై గంజాయి విక్రేతలను నడిపిస్తున్న సీఐ, ఎస్ఐలు

సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్‌ను సత్కరిస్తున్న పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి దంపతులు, తదితరులు

## కష్టపడ్డ కార్యకర్తకు సరైన గుర్తింపు

**అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే :** తెదేపాలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కడప బీసీ భవన్‌లో ఇటీవల సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్ సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవితో కలిసి సత్కరించారు. నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మన్సూర్‌అలీఖాన్, రాజగోపాల్, మల్లికార్జున్, చంద్రమోహన్‌రెడ్డి, చిన్నవెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వివాహం ఇష్టం లేక యువతి బలవన్మరణం

**పెద్దముడియం, న్యూస్‌టుడే:** వివాహం ఇష్టం లేకపోవడంతో మనస్తాపం చెందిన యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెద్దముడియం మండల పరిధిలో చోటుచేసుకుంది. గుండ్లకుంట గ్రామానికి చెందిన ధనిరెడ్డి లక్ష్మీదేవి(21) జమ్మలమడుగు పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతోంది. ఈ నేపథ్యంలో మంచి సంబంధం రావడంతో తల్లిదండ్రులు వివాహం చేసుకోవాలని యువతికి సూచించారు. తనకు అప్పుడే వివాహం వద్దని మనస్తాపం చెందిన ఆమె ఈ నెల 12న రాత్రి అందరూ ఇంటిలో నిద్రిస్తుండగా ఇంటిపైకి వెళ్లి విషద్రావణం తాగింది. మంగళవారం తెల్లవారుజామున తల్లిదండ్రులు గుర్తించి జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో కారు దగ్ధం

**వేంపల్లె, న్యూస్‌టుడే :** వేంపల్లె పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో మంగళవారం కారులోని విద్యుత్తు తీగలు షార్ట్ సర్క్యూట్ అయి కారు దగ్ధమైంది. కాలనీకి చెందిన నాగేంద్ర తన సొంత పనులు ముగిసిన తర్వాత అక్కడ మూత పడిన శుద్ధి నీటికేంద్రం వద్ద పార్కింగ్ చేశారు. ఈ నేపథ్యంలో కారులోని విద్యుత్తు తీగలు షార్ట్ సర్క్యూట్ అయ్యి అందులో మంటలు రేగి కాలిపోయింది. ఈ విషయమై అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చినా వాహనం అందుబాటులో లేకపోవడంతో స్థానికులే కారులో వస్తున్న మంటలను ఆర్పారు. అప్పటికే కారు చాలా వరకు కాలిపోయింది.


**KAMALAPURAM NAGARA PANCHAYAT**

'e' Procurement Tender Notice No.16/2025-26/E1 to 19/2025-26/E1 and 20/2025-26/E1 (2nd call) Dt: 14.01.2026

BPS-2019 & LRS-2020 & KUDA 2024-25 Grants

| |
|---|
| Est.Cost (5 no.of works): 55.64 Lakhs |
| Bid Document Downloading Start Time: 14.01.2026 @ 10.00 AM. |
| Bid document downloading end date: 29.01.2026 @ 4.00 PM. |
| Last date / Time of receipt of Tender: 29.01.2026 @ 5.00 PM. |

Contact: Commissioner, Kamalapuram Nagara Panchayat - 9849574990.
Municipal Assistant Engineer - Contact No.9441096615.
Further details can be seen @ 'e' Procurement market place @ https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner,
Kamalapuram Nagara Panchayat.


## వేర్వేరు రహదారి ప్రమాదాల్లో నలుగురి దుర్మరణం

మదన్ మోహన్ (పాతచిత్రం)

**జమ్మలమడుగు, న్యూస్‌టుడే:** రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందిన ఘటన జమ్మలమడుగు శివారులోని తాడిపత్రి రోడ్డులో చోటుచేసుకుంది. ఎస్సై రామకృష్ణ కథనం మేరకు మైలవరం మండలం బెస్తవేములకు చెందిన డి.మదన్‌మోహన్ (30) లారీ డ్రైవర్‌గా పనిచేసేవారు. భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి దాల్మియా సిమెంటు పరిశ్రమ నుంచి ద్విచక్రవాహనంపై జమ్మలమడుగుకు వస్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

**పోరుమామిళ్ల:** రెండు ద్విచక్రవాహనాలు పరస్పరం ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో ఈదుపల్లి వద్ద చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కలసపాడు మండలం కొండపేటకు చెందిన తప్పెట్ల రఘు(20) ద్విచక్రవాహనంపై పోరుమామిళ్ల నుంచి స్వగ్రామానికి వెళ్తున్నారు. పట్టణానికి చెందిన మాడెం.గురు అభిలాష్‌రెడ్డి, మాడెం.ప్రదీప్‌రెడ్డిలు ద్విచక్రవాహనంపై కాశినాయన మండలం బాలాయపల్లి నుంచి అధిక వేగంతో పోరుమామిళ్లకు వస్తుండగా మార్గం మధ్యలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో రఘు అక్కడికక్కడే మృతి చెందగా అభిలాష్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుర్తించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**మైదుకూరు:** రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని కారు ఢీకొనడంతో ఆమె మృతి చెందిన ఘటన చాపాడు మండలంలో చోటుచేసుకుంది. విశ్వనాథపురానికి చెందిన భూమిరెడ్డి గంగమ్మ (78) గ్రామంలోని హుబ్లీ-కృష్ణపట్నం జాతీయ రహదారిని మంగళవారం రాత్రి దాటుతుండగా ప్రొద్దుటూరు నుంచి మైదుకూరు వైపునకు వెళ్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన కారును సంఘటనా స్థలంలో నిలపకుండా వెళ్లిపోయారు. ఈ ఘటనపై చాపాడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భూమిరెడ్డి గంగమ్మ (పాత చిత్రం)

**సిద్దవటం:** ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఓ మహిళ మృతి చెందిన ఘటన ఎస్.రాజంపేట గ్రామ సమీపంలోని దర్గా వద్ద మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎస్. రాజంపేటకు చెందిన మరియమ్మ(63) పండగ నేపథ్యంలో నిత్యావసర సరకులు కొనడానికి సిద్దవటానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కొత్తపల్లికి చెందిన నారాయణరెడ్డి అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వస్తూ ఉండగా మార్గం మధ్యలో ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మరియమ్మ అక్కడికక్కడే మరణించగా, నారాయణరెడ్డికి తీవ్రగాయాలయ్యాయి.

## గండికొవ్వూరు సర్పంచి అనుమానాస్పద మృతి

**వేంపల్లె, చక్రాయపేట, న్యూస్‌టుడే :** వేంపల్లెలోని షాదీఖానా సమీపంలో నివసిస్తున్న గండికొవ్వూరు సర్పంచి మోపూరి కిరణ్‌కుమార్‌రెడ్డి (34) మంగళవారం అనుమానాస్పదంగా మృతి చెందారు. ఆయన తన ఇంట్లో గుండెపోటుతో మృతి చెందారా..? లేక ఇతర కారణాల వల్ల మృతిచెందారా..? అన్న విషయమై పోలీసులు విచారణ చేపట్టారు. చక్రాయపేట మండలం గండికొవ్వూరుకు చెందిన ఈయన గత కొంతకాలంగా వేంపల్లెలోనే నివసిస్తున్నారు. ఆయన భార్య మాధవి ఇటీవలే ప్రసవం కోసం పుట్టింటి ఊరైన గండికొవ్వూరుకు వెళ్లింది. కిరణ్ తన ఇంట్లోని బాత్రూమ్‌లో అచేతనంగా పడిపోయారు. అతని చరవాణికి ఫోన్ చేస్తే స్పందించకపోవడంతో భార్య తన తండ్రికి నాగిరెడ్డికి చెప్పింది. ఆయన వేంపల్లెకు వచ్చి సదరు ఇంటిపై ఉన్న ఇంటి యజమాని వద్ద అదనపు తాళంచెవి తీసుకుని తలుపులు తీసి చూశారు. బాత్రూమ్‌లో పడి ఉన్న కిరణ్‌ను చూసి మరణించినట్లు గుర్తించారు. మృతదేహాన్ని వెలుపలకు తీసే క్రమంలో చేతులకు గాయాలయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని మామ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మోపూరి కిరణ్‌కుమార్‌రెడ్డికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల డీఎస్పీ మురళీనాయక్, వేంపల్లె సీఐ నరసింహులు, ఎస్ఐ రంగారావులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చుట్టుపక్కల వారిని విచారించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, చక్రాయపేట ఎంపీపీ బాలకృష్ణ, చక్రాయపేట, వేంపల్లె జడ్పీటీసీ సభ్యులు శివప్రసాద్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, వైకాపా కన్వీనర్లు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డిలు కిరణ్‌కుమార్ మృతదేహాన్ని సందర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డి (పాత చిత్రం)

వేంపల్లెలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఇంటి సమీపంలో వారిని విచారిస్తున్న పులివెందుల డీఎస్పీ మురళీ, సీఐ నరసింహులు


इंडियन बैंक Indian Bank ALLAHABAD
**ఇండియన్ బ్యాంక్**
రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప, హౌసింగ్ బోర్డు కాలనీ, మారుతీనగర్, కడప, ఆం.ప్ర

**స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన** "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, దిగువ వివరించబడిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప (సెక్యూర్డ్ క్రెడిటర్)కు తనఖా పెట్టడం జరిగింది. సదరు ఆస్తులను ఇండియన్ బ్యాంక్, రాజీవ్‌పార్కు బ్రాంచ్, కడప (సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. బ్యాంక్‌నకు చెల్లించవలసిన మొత్తాన్ని వసూలు చేయడానికి దిగువ వివరించబడిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.31.01.2026** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

ఋణగ్రహీతలు: 1. మెస్సర్స్ MDH పవర్ గేర్స్ (ఋణగ్రహీత), చిరునామా: 8/184, అల్మాస్‌పేట, కడప, ఆంధ్రప్రదేశ్ -516001.
2. శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్, (ఋణగ్రహీత, పార్టనర్ & తనఖాదారు), తండ్రి : శ్రీ షేక్ అబ్దుల్ సత్తార్, చిరునామా : 8/164, అల్మాస్‌పేట, కడప-516001, ఆంధ్రప్రదేశ్
3. శ్రీమతి షేక్ మల్లిక షహజ్ (పార్టనర్), భర్త : శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్, చిరునామా 1 : డోర్ నెం.8/188-1, అల్మాస్‌పేట, కడప (జిల్లా), ఆంధ్రప్రదేశ్.
4. శ్రీమతి ఫిరోజా షాహీన్ (హామీదారు), భర్త : యస్.అబ్దుల్ సత్తార్, చిరునామా : 8/188-1, అల్మాస్‌పేట, కడప (జిల్లా)-516001, ఆంధ్రప్రదేశ్.
5. శ్రీమతి షేక్ రుబియాన్ (ఋణగ్రహీత), భర్త : మహమ్మద్ సిరాజుద్దీన్, చిరునామా : 39/650-16-3, పక్కీర్ పల్లి, కేశవ రెడ్డి కళాశాల పక్కన, చిన్న చౌక్, కడప (జిల్లా), ఆంధ్రప్రదేశ్-516001.
6. శ్రీమతి షేక్ నవైలా మహీన్, (ఋణగ్రహీత), తండ్రి : షేక్ మహమ్మద్ నవీద్, చిరునామా 1 : 8/188-1, అల్మాస్‌పేట, కడప (జిల్లా)-516001, ఆంధ్రప్రదేశ్

బకాయి మొత్తం: తేది.11-01-2026 నాటికి: రూ.11,80,94,117/- (అక్షరాలా పదకొండు కోట్ల ఎనభై లక్షల తొంభై నాలుగు వేల నూట పదిహేడు రూపాయలు మాత్రమే) + మరియు తేది.12-01-2026 నుండి వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.

స్థిరాస్తుల వివరములు : తెలంగాణా రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కూకట్‌పల్లి మండలం & గ్రామం, కెపిహెచ్‌బి ఫేజ్-5 వద్ద సర్వే నెం.1009(పి), ఇంటి నెం.15-31-ఎల్‌ఎమ్-డి-1001 తో మొత్తం 21,288 చ.గ.లు విస్తీర్ణం గల ఏరియా భూమిలో గల లోధ మెరిడియన్ పేరుతో గల భవనము నందు డి-బ్లాకు (మాజెస్టో బ్లాకు) నందు 10వ అంతస్తులో (సెల్లార్ + టిఎఫ్+34 పై అంతస్తులు) 1629 చ.అ.లు బిల్టప్ ఏరియా కామన్ ఏరియాలతో సహా & ఒక కారు పార్కింగ్ కలిగి, 35.15 చ.గ.లు అవిభాజ్యపు వాటా కలిగిన రెసిడెన్షియల్ 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ యావదాస్తి శ్రీ షేక్ మొహమ్మద్ నవీద్ మరియు శ్రీమతి షేక్ మల్లిక గార్లకు చెందినది.
హద్దులు : తూర్పు : లాబీ స్థలము మరియు యూనిట్ 1002, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.1,91,36,000/- ధరావతు : రూ.19,13,600/- బిడ్ పెంపుదల మొత్తం రూ.1,00,000/- ఆస్తి ఐడి నెం.: IDIB7542767153

పైన పేర్కొన్న ఆస్తులపై ముందస్తు రుణ భారాలు: లేవు

**ఇ-వేలం తేది & సమయం: 31-01-2026 ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం గం.04.00 వరకు**

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నంబర్ 8291220220, ఇమెయిల్ ID : -support.BAANKNET@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చెయ్యగలరు. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి support.BAANKNET@psballiance.com ని సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com సందర్శించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి హెల్ప్‌డెస్క్ నెం.8291220220 ని సంప్రదించండి. బిడ్డర్లు https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నపుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.

సంప్రదించండి: 1) అధీకృత అధికారి, శ్రీ మనీష్‌కుమార్, ఫోన్ నెం.94906 90276, 2) బ్రాంచ్ మేనేజర్: శ్రీ టి.రామ లింగయ్య, ఫోన్: 7901424694

తేది: 12.01.2026, ప్రదేశం: రాజీవ్ పార్క్, కడప సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్



EENADU Classifieds

BUSINESS SERVICES | JOBS

**BUSINESS OFFER**

**మీ బంగారం,** వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారుటు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**Wanted Male** Warden's at Bangalore City Speaking Skills English and Hindi, Attractive Salary to be paid. Cont: 9666567679, 9704209798.

**కడపలో డా||** పరమేశ్వర రావు ENT (చెవి, ముక్కు, గొంతు) హాస్పిటల్ నందు పని చేయుటకు ఇద్దరు నర్సులు, కాంపౌండర్స్ & ఇంట్లోలో పని చేయుటకు ఇద్దరు ఆడవారు కావలెను. కడప వారికి ప్రాధాన్యత. ✆ 9492410402

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 330/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

# రాజంపేట

•రాజంపేట • బద్వేలు

## సచివాలయాల తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న పురపాలక కమిషనర్ లక్ష్మీనారాయణ

**రాజంపేట, న్యూస్‌టుడే:** సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పురపాలక కమిషనర్ లక్ష్మీనారాయణ తెలిపారు. రాజంపేట పట్టణంలోని ఈడిగ పాళెం, అమ్మవారిశాల సచివాలయాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. అక్కడికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడి సేవలు ఎలా అందుతున్నాయి.. సిబ్బంది ఎలా స్పందిస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే:** ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. మండల పరిధి ఆకేపాడు, కారంపల్లి, పులపుత్తూరు, హస్తవరం గ్రామాల పరిధిలోని బాధిత కుటుంబాలకు రూ.5.26 లక్షల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ నగదును తమ కుటుంబ అవసరాలు కోసం ఖర్చు చేసుకోవాలని గుర్తు చేశారు.

లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు

## సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

చెక్కులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేలు, న్యూస్‌టుడే:** సీఎం సహాయ నిధి పేదలకు వరం అని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. బద్వేలు తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆమె ముఖ్యమంత్రి సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా రూ.24.19లక్షల విలువైన చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నిరుపేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సాయం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పురపాలక తెదేపా అధ్యక్షులు వెంగళ్‌రెడ్డి, తెదేపా అట్లూరు మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## 15న ముగ్గుల పోటీలు

**నందలూరు, న్యూస్‌టుడే:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 15న అరవపల్లెలో ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జంబు సూర్యనారాయణ, మాజీ జిల్లా పరిషత్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఆమీర్ మంగళవారం తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు 15వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మంచి నీటి పథకం.. పట్టించుకోక శిథిలం

న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

మండలంలోని ఊటుకూరు, పోలి, మందరం, సీతారాపురం, కొల్లావారిపల్లి, మిట్టమీదపల్లి, ఎస్టీ ఆర్‌కాలనీ, చవనవారిపల్లి ఇలా తొమ్మిది గ్రామా పంచాయతీలకు తాగు నీరందించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2017లో రూ.10 కోట్లు నాబార్డ్ నిధులతో ఊటుకూరు సీపీడబ్ల్యూఎస్ పథకం ప్రారంభించారు. అయితే పనులు దక్కించుకున్న గుత్తేదారుడు మధ్యలోనే వెళ్లిపోయారు. దీంతో మంచి నీటికి ప్రజలు అవస్థలు పడుతున్నారు. అన్నమయ్య జలాశయం ఉన్న సమయంలో భూగర్భ జలాలు అందేవి. 2021లో భారీ వరదలు కారణంగా అన్నమయ్య జలాశయం తెగిపోవడంతో మంచినీటి కొరత మరింత పెరిగింది. దీంతో మండలంలోని మేకవారిపల్లి, కొల్లావారిపల్లి, చవనవారిపల్లి గ్రామాలకు ట్యాంకర్లతో నీరందించే స్థితికి చేరుకుంది. ఇక్కడ సుమారుగా 16 వేలకు పైగా జనాభా నివాసం ఉంటున్నారు.



మందరం చెయ్యేరు వద్ద ఏర్పాటు చేసిన మంచి నీటి బావి

### తాగేందుకు నీరు లేకుండా చేశారు

2017లో అప్పటి తెదేపా ప్రభుత్వంలో ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు మంచి నీరందించడానికి రూ.10 కోట్ల నిధులు కేటాయించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ పథకాన్ని మూలకు చేర్చింది. దీంతో మంచి నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారుల స్పందించి చర్యలు తీసుకుకోవాలని గ్రామస్థులు కోరుతున్నాం. **- చెంగల్‌రాయుడు, ఊటుకూరు**

### ఇదీ సంగతి

కరవు బాధిత గ్రామాలకు నీరందించేందుకు మండలంలోని మందరం చెయ్యేరు వద్ద మంచి నీటి బావిని ఏర్పాటు చేసి భారీ పైపు లైన్ ద్వారా నీరందించడాని ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం మందరం కొండ్లోపల్లి, ఊటుకూరు, మిట్టమీదపల్లి, కొల్లావారిపల్లి వద్ద ఓవర్ హెడ్ ట్యాంకులను కూడా నిర్మించారు. చెయ్యేరులో నిర్మించిన మంచి నీటి పథకం సకాలంలో పూర్తి చేసి ఉంటే ఈ గ్రామాలకు సురక్షిత మంచి నీరందేది. కానీ ట్యాంకులకు నీరందించే పైపు లైను పూర్తి చేయకపోవడంతో ఈ పథకం మాధ్యలోనే నిలిచిపోయింది. అయితే ప్రభుత్వ అధికారులు మాత్రం 90 శాతం పనులు పూర్తి చేశామని చెబుతున్నారు. కేవలం పనులు జరిగినట్లు కాగితాలు ఉన్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పనులు కనబడడం లేదు. ముఖ్యంగా ఊటుకూరు గ్రామం వద్ద ఏర్పాటు చేసిన పైపు లైను పూర్తిగా కొట్టుకుపోయింది అదే విధంగా చెయ్యేరు వద్ద నిర్మించిన మంచి నీటి బావి, విద్యుత్తు నియంత్రికలు, భారీ మోటార్లు, పైపులు కనిపించకుండా పోయాయి.

## మహిళా సంఘాల బలోపేతానికి చర్యలు

పెరటి కోళ్లను పంపిణీ చేస్తున్న అధికారులు

**రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే:** మహిళా సంఘాల సభ్యుల ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై పెరటి కోళ్లను పంపిణీ చేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సహాయక సంచాలకుడు శ్రీనివాసులు, రాజంపేట మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ గన్నే సుబ్బనరసయ్యనాయుడు అన్నారు. స్థానిక బోయనపల్లి మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలో 100 యూనిట్ల కోళ్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి సంఘానికి 11 కోళ్లను అందిస్తున్నట్లు వివరించారు. మన్నూరు సింగిల్ విండో అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, పార్టీ నేతలు బాసినయ్యనాయుడు అధికారులు పాల్గొన్నారు.

**వీరబల్లి:** మహిళా సంఘాల సభ్యులు రుణాలు సద్వినియోగం చేసుకుని జీవనోపాధులు పొందాలని ఏపీఎం ఖాదర్ వలీ అన్నారు. ఈడిగపల్లి గ్రామ సమాఖ్య కార్యవర్గ సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. బ్యాంకుల ద్వారా జీవనోపాధికి ప్రత్యేక రుణాలు ఇప్పిస్తాం అన్నారు. ఆ రుణాలు సక్రమంగా చెల్లించడంతో పదిలక్షల రూపాయల వరకు వడ్డీ మాఫీ ఉంటుందన్నారు. ప్రతి నెలా విధిగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని పుస్తక నిర్వహణ చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పెరటి తోటలు పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీసీలు నాగేంద్ర, కృష్ణయ్య, ఐఎఫ్‌సీ మండల కోఆర్డినేటర్ అనిత, సీఆర్పీ జ్యోతి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం ఖాదర్‌వలీ

## ముందస్తు సంక్రాంతి వేడుకలు

రాజంపేట: ముందస్తు సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు

సిద్దవటం : చిన్నారులను ఆశీర్వదిస్తున్న సీడీపీవో వాణిశ్రీ

**రాజంపేట, న్యూస్‌టుడే:** పట్టణం లోని ఎస్‌వీ మన్నూరు లోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ పార్లమెంటు నాయకుడు యల్లటూరు శ్రీనివాసులురాజు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేసి సంక్రాంతికి స్వాగతం పలికారు.

**సుండుపల్లి:** పట్టణంలోని పశుసంవర్ధక శాఖ ఆసుపత్రి ఆవరణలో ఉద్యోగులు ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పశు వైద్యాధికారి రవికుమార్, కుటుంబాలతో పాటు ఆ శాఖ ఉద్యోగులంతా కలిసి గోపూజ నిర్వహించారు.

**సిద్దవటం:** మాధవరం-1 పరిధిలోని పార్వతీపురం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కడప ఐసీడీఎస్ అర్బన్ సీడీపీవో వాణిశ్రీ హాజరయ్యారు. అనంతరం చిన్నారులను ఆశీర్వదించారు.

**పోరుమామిళ్ల:** ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. చిన్నారులపై రేగి పండ్లను అక్షింతలుగా పోసి దీవించారు.

పోరుమామిళ్ల: బాలరాజుపల్లిలో సంబరాలు

సుండుపల్లి: విజేతలకు బహుమతి అందిస్తున్న అధికారులు

## మహిళలకు చీరల పంపిణీ

**రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని తాళ్లపాక హేమాద్రివారిపల్లి దళిత వాడ, సిద్దులపల్లి, తాళ్లపాక ఇసుకపల్లి, ఇందిరమ్మ కాలనీలకు చెందిన పేద మహిళలకు అన్నమాచార్య కళాశాల వైస్ ఛైర్మన్ ఎల్లారెడ్డి చీరలను పంపిణీ చేశారు. ఆయా కాలనీలకు చెందిన మహిళలకు సిద్దులపల్లిలో ఆయన చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సంక్రాంతి సందర్భంగా ప్రతి ఏడాది చీరల పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## విద్యుదాఘాతంతో దుకాణంలో మంటలు

**బద్వేలు, న్యూస్‌టుడే:** బద్వేలు పురపాలకలోని గాంధీనగర్‌లో కిరాణాషాపు మంగళవారం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం అయింది. గాంధీనగర్‌కు చెందిన సుభద్ర కిరాణా షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రోజులాగే దుకాణానికి తాళం వేసి వెళ్లగా.. విద్యుత్తు ప్రమాదంతో మంటలు చెలరేగాయి. గాలి ఎక్కువగా ఉండటంతో క్షణాల్లో దుకాణంలోని సామన్లు కాలిపోయాయి. దీంతో సుమారు రూ.లక్షకు పైగా నష్టపోయానని బాధితురాలు వాపోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పేశారు.

## వేగంగా వంతెన నిర్మాణ పనులు

**సిద్దవటం, న్యూస్‌టుడే:** సిద్దవటం- అట్లూరు మార్గంలో నూతన వంతెన (కల్వర్టు) పనులు వేగంగా సాగుతున్నాయి. సుమారు రూ.41 లక్షలతో నిర్మాణ పనులు నిర్వహిస్తున్నారు. ఈ మార్గంలోని ప్రధాన రహదారిపై కొన్ని దశాబ్దాల కిందట నిర్మించిన కల్వర్టు శిథిలావస్థకు చేరి మూడు నెలల కిందట వచ్చిన వరద ఉద్ధృతికి నేలకూలింది. దీంతో సిద్దవటం ప్రధాన రహదారి మీదుగా బద్వేలు, నెల్లూరు, కాకినాడ, ఉదయగిరి, విజయవాడ, ఇటు కడప, తిరుపతి, చెన్నై, బెంగళూరు, హైదరాబాదు ప్రాంతాలకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కూలిన వంతెన పక్కన ఆర్అండ్‌బీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలికంగా మట్టి రోడ్డును నిర్మించి రాకపోకలను పునరుద్ధరించారు. అనంతరం వర్షాలు కురవడంతో తాత్కాలిక రోడ్డు దెబ్బతిని గుంతలమయంగా మారింది. దీంతో అటుగా ప్రయాణిస్తున్న వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై స్పందించిన కూటమి ప్రభుత్వం నూతన వంతెన (కల్వర్టు) నిర్మాణానికి రూ.41 లక్షలు నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన ఇటీవలె నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ సందర్భంగా మంగళవారం ఆర్అండ్‌బీ ఏఈఈ రామాంజనేయులు మాట్లాడుతూ.. ఈ రహదారి గుండా వాహనాల రాకపోకలు అధికంగా ఉంటున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని వంతెన నిర్మాణ పనులు వేగంగా నిర్మిస్తున్నామన్నారు. గతంలో వంతెన వెడల్పు నాలుగు మీటర్లు ఉండగా ప్రస్తుతం ఆరు మీటర్ల వరకు విస్తరించి పనులు చేపట్టామన్నారు. అలాగే రహదారి వెడల్పు కూడా గతంలో ఆరు మీటర్లు ఉండగా పది మీటర్లకు పెంచామన్నారు. ఇప్పటికే ముప్పై శాతం పనులు పూర్తి అయ్యాయని మార్చి నాటికి పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

సిద్దవటం- అట్లూరు మార్గంలో నిర్మిస్తున్న నూతన వంతెన

## వంతెనపై ఏపుగా పెరుగుతున్న నిర్లక్ష్యం

ఎక్కడైనా భవనాలు నిర్మించి సంరక్షణ చూడకుండా వదిలేస్తే ఏమవుతుంది? కొత్తదే అయిన కొంత కాలానికే శిథిలమవుతుంది. అయితే కోట్లు వెచ్చించి పట్టణంలో రైల్వేస్టేషన్ వద్ద నిర్మించిన ఓవర్ బ్రిడ్జికి కూడా ఇదే వర్తిస్తుంది. ఈ వంతెనపై అతుకుల భాగంలో మట్టి పేరుకుపోవడంతో మొక్కలు మొలిచాయి. వంతెన నిర్మించి పరివేక్షించాల్సి బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ మొక్కలు వేపుగా పెరిగి వంతెన కూలే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మొక్కలు తొలగించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు చెబుతున్నారు.

**- న్యూస్‌టుడే, రాజంపేట**

## నిత్యాన్నదానం నిర్వహణకు సహకారమందిస్తాం

**ఒంటిమిట్ట, న్యూస్‌టుడే:** ఒంటిమిట్ట కోదండ రామాలయం ప్రాంగణంలో తితిదే ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభించనున్న రామయ్య నిత్యాన్నదానం కార్యక్రమం నిర్వహణకు తమ వంతుగా ఆర్థికంగా సహకారం అందిస్తామని ప్రముఖ పారిశ్రామివేత్తలు పుట్టంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, పుట్టంరెడ్డి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాములోరి సన్నిధికి మంగళవారం సోదరులు, ప్రతాప్‌రెడ్డి సతీమణి లక్ష్మీదేవి విచ్చేశారు. ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణమూర్తులను దర్శించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై డిప్యూటీ ఈవో ఎ.ప్రశాంతితో పుట్టంరెడ్డి సోదరులు మాట్లాడారు. తితిదే నిర్వహించే నిత్యన్నదానం కోసం తమవంతుగా ఆర్థికంగా చేయూత ఇస్తామని వివరించారు. సీతారామలక్ష్మణమూర్తులకు పసిడి ఆభరణాలను తయారు చేస్తున్నామని తెలిపారు.

డిప్యూటీ ఈవో ప్రశాంతితో మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి

## ప్రజలకు మెరుగైన సేవలందించాలి

**వీరబల్లి, న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సేవలను ప్రజలకు మెరుగ్గా అందించాలని ఆర్ఎం నిశాంత్‌కుమార్ స్వారో అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేనేజరు గోవర్ధన్‌రెడ్డితో మాట్లాడి డిపాజిట్లు, రుణాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెలుగు సిబ్బంది ఏపీఎం ఖాదర్‌వలీ, సీసీలతో కలిసి ఆయన డ్వాక్రా సంఘాల రుణాలపై చర్చించారు. రుణాలు సద్వినియోగం చేసుకుని మహిళా సంఘాలు జీవనోపాధి పొందాలని కోరారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు

**సిద్దవటం, న్యూస్‌టుడే:** పట్టణంలోని శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరగనున్న ఐఐటీ, నీట్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రతినిధి బాలుగారి వెంకటసుబ్బయ్య, ఏవో వెంకటేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాదుకు చెందిన అపెక్స్ ఆధ్వర్యంలో గతేడాది డిసెంబరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో రెండు నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులు 41 మంది ప్రతిభ చూపి ఎంపిక అయ్యారన్నారు. వీరు ఈ నెల 24వ తేదీన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## ఆర్టీసీ అప్రెంటిస్‌షిప్ ఫలితాలు విడుదల

**రాజంపేట, న్యూస్‌టుడే:** ఏపీఎస్ ఆర్టీసీలో ఇటీవల నిర్వహించిన అప్రెంటిస్‌షిప్ ఫలితాలు విడుదల అయినట్లు రాజంపేట ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ రామమూర్తి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాల్లో అన్నమయ్య జిల్లాకు సంబంధించి వివిధ ట్రేడులల్లో 27 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజనల్ ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 23న ఉదయం 9 గంటలకు కర్నూలులోని జోనల్ స్టాఫ్ శిక్షణ కళాశాలలో హాజరవ్వాలని చెప్పారు.

## భూముల రీసర్వేకు సహకరించండి

నేకనాపురంలో రీ సర్వేను పరిశీలిస్తున్న మండల సర్వేయర్ సోమశేఖర్, సిబ్బంది

**సిద్దవటం, న్యూస్‌టుడే:** మండలంలో నాల్గో విడతగా జరుగుతున్న భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని రెవెన్యూ మండల సర్వేయర్ సోమశేఖర్ కోరారు. మండలంలోని నేకనాపురం గ్రామంలో కొనసాగుతున్న రీసర్వేలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్ మాట్లాడుతూ.. భూముల వద్ద రీసర్వే నిర్వహించేటప్పు డు సంబంధిత రైతు తప్పనిసరిగా ఉండాలన్నారు. హద్దుల ఏర్పాటులో ఏలాంటి లోపాలకు తావు లేకుండా కచ్చితంగా నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సచివాలయ సర్వేయర్ రవితేజ, వీఆర్వో రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెల్లో వెలుగులు

**అట్లూరు, న్యూస్‌టుడే:** మండలంలోని గ్రామాల్లో విద్యుత్తు సిబ్బంది మంగళవారం వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టారు. ఎంపీడీవో ఆదేశాల మేరకు స్థానిక సర్పంచులు వీధి దీపాల మరమ్మతుల చేపడుతున్నారు. కొన్ని చోట్ల కొత్తవి అమర్చడంతో వీధుల్లో వెలుగులు కనిపిస్తున్నాయి. అట్లూరు, కమలకూరు, వేమలూరు, మాడపూరు, రెడ్డిపల్లె, కుంభగిరి, కామసముద్రం, వరికుంట పంచాయతీల్లో సుమారు 500లకు పైగా మాడపూరు పంచాయతీలో ఈ పనులు చేపట్టారు.

## ‘పెదవి దాటని మాట’ పాట విడుదల

పాటకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

**రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే:** మండల పరిధి ఎర్రబల్లికి చెందిన దొడ్డి పల్లి గిరీష్ అనే యువకుడు రచించిన పెదవి దాటని మాట అనే పాటను ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరీష్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసుకుంటూ నూతన ఆలోచనలతో లఘుచిత్రాలు తీయడం అభినందనీయమన్నారు. ఈ చిత్రాలు తీయాలనే ఆలోచన ఉన్న యువతీ, యువకులకు తనవంతు సహకారం అందిస్తానని గిరీష్ తెలిపారు. కళలపై ఆసక్తితో తన కుమారుడు ప్రజలను ఆలోచింపజేసే ఇలాంటి లఘు చిత్రాలు తీయడం సంతోషంగా ఉందని దొడ్డిపల్లి భాస్కర్‌రాజు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## పండగ వేళ పిల్లలపై అప్రమత్తత అవసరం

**సుండుపల్లి, న్యూస్‌టుడే:** పండగ వేళ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎస్‌కేఎం హుస్సేన్ అన్నారు. మంగళవారం ఆయన గ్రామాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. చెరువులు, వంకలు నీటితో నిండి ఉన్నాయని పిల్లలను జలవనరుల వైపు వెళ్లనీయకుండా అప్రమత్తంగా ఉండి పండుగను ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలన్నారు. జూదాలకు దూరంగా ఉండాలన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్ ) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

## కానరాని కాలిబాట.. బద్వేలు వాసులు నడిచేదెట్టా!

**బద్వేలు, న్యూస్‌టుడే:** బద్వేలు పురపాలక హోదా కలిగి రెండు దశాబ్దాలు కావస్తున్నా పట్టణంలో కాలిబాట (ఫుట్‌పాత్) సౌకర్యం ఏర్పాటు చేయలేదు. ఫలితంగా నిత్యం వాహనాల మధ్యే ప్రమాదకరంగా రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఇలా వెళ్లే సమయంలో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు వణికిపోతున్నారు. బద్వేలు పురపాలక సంఘం పరిధిలో 35 వార్డులున్నాయి. యాభై వేలకు పైగా కుటుంబాలు.. లక్ష పదివేల దాకా జనాభా ఉన్నారు. పట్టణంలో నెల్లూరు, మైదుకూరు, పోరుమామిళ్ల, సిద్దవటం ప్రధాన రహదారులు ఉన్నాయి. ఆక్రమణలతో రోడ్లు కుచించుకుపోయి పాదచారులకు రాకపోకలు సాగించడం కష్టంగా ఉంది. అదేవిధంగా ఆంజనేయనగర్, సుమిత్రానగర్, శివానగర్, మహబుబ్‌నగర్, పూసలవాడ తదితర ప్రాంతాల్లోనూ రహదారులు ఆక్రమణకు గురయ్యాయి. పాదచారులు రాకపోకలు సాగించేందుకు రోడ్డుకు ఇరువైపులా కాలిబాట సౌకర్యం ఏర్పాటు చేయలేదు. దీంతో పాదచారులు రోడ్లపై రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఏర్పడటంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పట్టణ ప్రజలు పలుమార్లు కాలిబాట ఏర్పాటు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోవడం విచారకరం. ప్రజల నుంచి అన్ని రకాల పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తున్న పురపాలక సంఘం కాలిబాట సదుపాయం కల్పించడంలేదు. బద్వేలులో కాలిబాట సౌకర్యం లేని విషయాన్ని పురపాలక కమిషనర్ నరసింహారెడ్డితో ‘న్యూస్‌టుడే’ ప్రస్తావించగా వీటి ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు.

బద్వేలు: సిద్దవటం రోడ్డులోని పరిస్థితి

### చోటు చేసుకుంటున్న ప్రమాదాలు

పట్టణంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ ఎక్కువగా ఉంటోంది. ఆ సమయాల్లో విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులతో రహదారులు రద్దీగా ఉంటున్నాయి. ఆయా వేళల్లో ఇటు జనం.. అటు వాహనాల రద్దీ ఉంటుండటంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల సిద్దవటం రోడ్డులోని అగ్నిమాపక శాఖ కార్యాలయం వద్ద పాఠశాలకు వెళ్తూ ట్రాక్టర్ చక్రాల కింద పడి విద్యార్థిని మృతి చెందింది. విద్యానగర్‌లో ఇద్దరు రైతులు మృత్యుపాలయ్యారు. నెల్లూరు రోడ్డు అంబేడ్కర్ సర్కిల్‌లో భార్యాభర్తలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మైదుకూరు రోడ్డులోని స్టేట్ బ్యాంక్ వద్ద సైకిల్‌పై వస్తూ ఆర్టీసీ బస్సు కింద పడి విద్యార్థి మృతి చెందారు.

(c) eenadu

ప్రొద్దుటూరు
• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

## ఏపీఎన్జీవో కాలమానిని ఆవిష్కరణ

ఏపీఎన్జీవో క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న తహసీల్దారు రాజసింహ నరేంద్ర, సంఘం నాయకులు

**మైదుకూరు, న్యూస్‌టుడే :** ఏపీఎన్జీవో మైదుకూరు తాలూకా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దారు రాజసింహ నరేంద్ర, డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ సంఘం కాలమానిని, డైరీలను వేర్వేరుగా ఆవిష్కరించారు. తాలూకా అధ్యక్షుడు గజ్జల చంద్రమౌళి, కార్యదర్శి మాచనూరు రాఘవయ్య, ఉద్యోగులు వారిని సత్కరించారు. సంఘం ప్రతినిధులు లక్కినేని బాబు, అర్జున్, గురుప్రసాద్, రాజన్న, పెంచల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలువ నిర్మాణంపై రైతులతో సమావేశం

రైతులతో మాట్లాడుతున్న ఎర్రగుంట్ల పురపాలక సంఘం ఛైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ శేషఫణి

**ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే:** ఎర్రగుంట్ల పురపాలక సంఘం పరిధిలోని టిడ్కో నివాసాలు, ఎన్టీఆర్ కాలనీలకు కాలువ, రోడ్డు నిర్మాణాల కోసం ఛైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ శేషఫణి మంగళవారం రైతులతో సమావేశం నిర్వహించారు. టిడ్కో నివాసాల నుంచి నేరుగా ప్రొదుటూరు రోడ్డులోకి 30 అడుగుల రహదారి, 5 అడుగుల వెడల్పుతో కాలువ నిర్మాణం చేపట్టేందుకు భూమి ఉచితంగా ఇచ్చేందుకు రైతులతో సమావేశమయ్యారు. తమ అభిప్రాయాన్ని మూడు రోజుల్లో చెబుతామని రైతులు వివరించారు.

## సంక్రాంతి వైభవం.. ఊరూరా సంబరం

గండికోట ఆంజనేయస్వామి విగ్రహం వద్ద వేడుకల్లో పాల్గొన్న తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, ఐసీడీఎస్ అధికారులు

ముద్దనూరు: వాలీబాల్ ఆడుతున్న యువకులు

**ప్రొద్దుటూరు పట్టణం, ప్రొద్దుటూరు వైద్యం, జమ్మలమడుగు, ముద్దనూరు, న్యూస్‌టుడే :** సంక్రాంతి పండగను ప్రతి ఒక్కరూ సంతోషంగా చేసుకోవాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి ఆకాంక్షించారు. జమ్మలమడుగు మండల పరిధిలోని గండికోట గ్రామం ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. గండికోట వారసత్వ ఉత్సవాలతో జిల్లాలో ముందుగానే పండగ వాతావరణం ఏర్పడిందన్నారు. అనంతరం భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పీడీ రమాదేవి పాల్గొన్నారు.

● సంక్రాంతి సందర్భంగా ముద్దనూరులో వాలీబాల్ ఫైనల్ పోటీలు నిర్వహించారు. ఇందులో కడప జట్టుపై ముద్దనూరు విజయం సాధించింది. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ.30 వేలు, రూ.20 వేల నగదును భాజపా మండల నాయకుడు మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. సాయంత్రం పాత పోలీస్‌స్టేషన్ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

● ప్రొద్దుటూరు పురపాలక మైదానంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి యువసేన నాయకులు రసూల్‌గౌస్ ఆధ్వర్యంలో మంగళవారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ప్రొద్దుటూరు యూత్ క్లబ్ యూనియన్ అధ్యక్షుడు మార్తల సుధాకర్‌రెడ్డి, నాయకులు బద్వేలు శ్రీనివాసులు రెడ్డి, వైఎస్.జబివుల్లా, వంగల నారాయణ రెడ్డి, బచ్చల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

● ప్రొద్దుటూరు శ్రీకృష్ణాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో 45 మంది మహిళలు పాల్గొన్నారు. విజేతలకు నగదు పారితోషకం, బహుమతులను అందజేసినట్లు ఆలయ ఛైర్మన్ డి.బాలసుబ్బరాయుడు యాదవ్ తెలిపారు. కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి వెంకటయ్య, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు రామసుబ్బయ్య, ఆలయ పాలకవర్గసభ్యులు పాల్గొన్నారు.

● ఖాజీపేట మండలం దుంపలగట్టు అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాల్లో చిన్నారులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

విజేతలకు చెక్కు అందజేస్తున్న ప్రొద్దుటూరు శ్రీకృష్ణాలయం ఛైర్మన్ బాలసుబ్బరాయుడు యాదవ్

ఖాజీపేట మండలం దుంపలగట్టు అంగన్‌వాడీ కేంద్రంలో పొంగళ్లు చేస్తున్న చిన్నారులు

## నేటి నుంచి కామనూరులో వేడుకలు

**ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని కామనూరు గ్రామంలోని ప్రసన్న వేణుగోపాలస్వామి, భీమలింగేశ్వర ఆలయాల్లో బుధవారం నుంచి సంక్రాంతి వేడుకలు నిర్వహించనున్నారు. 14న జూనియర్ కబడ్డీ పోటీలు, 15న సీనియర్ కబడ్డీ పోటీలు, 16న గ్రామోత్సవం, పార్వేట, 18న బండలాగుడు కార్యక్రమాలున్నాయని నిర్వాహకులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447

?: తొండలదిన్నెలోని టంగుటూరు రోడ్డులో నిత్యం మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో పాదచారులు, వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు. - బాబునందం, తొండలదిన్నె

✓: రోడ్డుపై మురుగు నీరు పారకుండా చర్యలు తీసుకుంటాం.

?: కొర్రపాడు బీసీ కాలనీలో పలు వీధుల్లో మురుగు కాలువలో పూడిక తీయలేదు. మురుగు పారకపోవడంతో దోమలకు నిలయంగా మారింది. - బాబు, కొర్రపాడు

✓: మురుగు కాలువలో పూడిక తీయించి శుభ్రం చేయిస్తాం.

?: కొర్రపాడులోని కాలువలో సిమెంటు దిమ్మె పడడంతో మురుగు ప్రవాహానికి అడ్డుగా మారింది. - రామ్, కొర్రపాడు

✓: కాలువలో పడిన సిమెంటు దిమ్మెను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. (పై ప్రశ్నలకు రాజుపాళెం డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీఖాన్ సమాధానమిచ్చారు) - న్యూస్‌టుడే, రాజుపాళెం

## జిల్లా ఆసుపత్రికి వైద్య పరికరాల వితరణ

వైద్య పరికరాలు అధికారులకు అందిస్తున్న ఐడీబీఐ బ్యాంకు రీజనల్ మేనేజర్ సాయికృష్ణ

**ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే:** ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి ఐడీబీఐ బ్యాంకు అధికారులు రూ.3 లక్షల విలువైన వైద్య పరికరాలు వితరణగా అందజేశారు. గర్భవతుల పడక కదలికలను గుర్తించే సీటీజీ, గుండె సమస్యలను గుర్తించే మల్టీ పారామీటర్ తదితర పరికరాలను ఐడీబీఐ రీజనల్ మేనేజర్ సాయికృష్ణ మంగళవారం ఆసుపత్రి అధికారులకు అందించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ సుజాత మాట్లాడుతూ ఈ పరికరాలు ఆసుపత్రికి ఎంతో ఉపయోగపడుతాయని, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐడీబీఐ ప్రొద్దుటూరు బ్రాంచ్ మేనేజర్ గణేష్ రాజ్, మేనేజర్ ప్రసన్న, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, ఆర్ఎంవో శివరాం, వైద్యులు రూపానంద్, ఆనంద్ బాబు, సిబ్బంది ప్రసన్నకుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుర రెవెన్యూ అధికారిగా మధుసూదన్‌బాబు

**ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే :** ప్రొద్దుటూరు పురపాలక కార్యాలయానికి రెవెన్యూ విభాగాధికారిగా (ఆర్‌వో) పి.మధుసూదన్‌బాబును నియమిస్తూ పట్టణ పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండు మాసాల కిందట ఇక్కడ పనిచేస్తున్న ఆర్‌వో ఉద్యోగ విరమణ పొందారు. నందలూరు పురపాలక కార్యాలయంలో ఆర్‌వోగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్‌బాబు ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు. జమ్మలమడుగు పురపాలక కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెల్త్ అసిస్టెంట్ జె.ప్రసాద్ ఉద్యోగోన్నతిపై ప్రొద్దుటూరు పురపాలక కార్యాలయ పారిశుద్ధ్య విభాగానికి బదిలీపై వచ్చారు.

## ఎస్సై బాధ్యతల స్వీకరణ

**రాజుపాళెం, న్యూస్‌టుడే:** శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటానని ఎస్సై జి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రాజుపాళెం ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని ఎక్కడైనా గొడవలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## పారదర్శకంగా గదుల వేలం

**ఖాజీపేట, న్యూస్‌టుడే:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న నాలుగు గదులను బాడుగకు ఇవ్వడానికి మంగళవారం ఎంపీడీవో దివిజా సంపతి అధ్యక్షతన వేలం నిర్వహించారు. ఈ వేలంలో పలువురు పాల్గొని గదులను దక్కించుకున్నారు. వేలం ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించినట్లు ఎంపీడీవో దివిజా సంపతి తెలిపారు.

## రక్తదానానికి యువత ముందుకు రావాలి

రక్తదానం చేస్తున్న యువకులు

**కొండాపురం, న్యూస్‌టుడే:** రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడుదామని సుగుమంచిపల్లె యువకులు పేర్కొన్నారు. సంక్రాంతి పురస్కరించుకుని మంగళవారం గ్రామ యువకులు 31 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తనిల్వలను తాడిపత్రిలోని సేవా బ్లడ్ బ్యాంక్‌కు తీసుకెళ్లారు. కార్యక్రమంలో యువకులు రామచంద్రారెడ్డి, నాగార్జునరెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాధవరాయస్వామి ఊరేగింపు ప్రశాంతంగా చేసుకోండి

సూచనలు చేస్తున్న సీఐ రమణారెడ్డి

**మైదుకూరు:** సంక్రాంతి సందర్భంగా మైదుకూరులో కనుమ రోజు నిర్వహించే మాధవరాయస్వామి పార్వేట ఉత్సవాన్ని శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని సీఐ కె.రమణారెడ్డి కోరారు. మంగళవారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ స్వామి ఊరేగింపును సోదరభావంతో నిర్వహించుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఎస్ఐ చిరంజీవి పాల్గొన్నారు.

SHRIRAM శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. వెబ్‌సైట్ www.shriramfinance.in

### లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ... ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేయబడినది ...

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.13.01.2026న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

**ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:**

1) రేపల్లి పుల్లయ్య, తండ్రి ఆర్.లింగమయ్య, డి.నెం.5/106-ఎ-8, నాలుగు రోడ్లు, ముద్దనూరు గ్రామం మరియు మండలం, కడప జిల్లా
2) బి.సౌందర్యం తండ్రి బి.ఆడం డి.నెం.6/61, ఇంకాంపౌండ్, ముద్దనూరు మండలం, కడప జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.51,03,106/- (యాభై ఒక్క లక్షల మూడు వేల ఒక వంద ఆరు రూపాయలు మాత్రమే)
రుణ ఖాతా నెంబరు : PRDTR1303230007 డిమాండ్ నోటీసు తేది:11.10.2025

**స్థిరాస్తుల వివరములు:-**

కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముద్దనూరు సబ్ జిల్లా, ముద్దనూరు గ్రామ పంచాయతీ & గ్రామలెక్కదాఖలా వార్డునెం.6, హరిజనవాడకు సమీపంలోని సర్వేనెం. 385/2 లో స్థలానికి కొలతలు:తూర్పు నుండి పడమర: 12అ. లేదా 3.65మీ. ఉత్తరం నుండి దక్షిణం: 120అ. లేదా 34.18 మీ. వెరశి 160 చ.గ లేదా 145.60చ.మీ. ఇందున డి.నెం.5/106-ఎ/8 గల ఇల్లు హద్దులు: తూర్పు: కె.వి.సుబ్బారెడ్డి ఆస్తి, పడమర: కె.విసుబ్బారెడ్డి ఆస్తి, ఉత్తరం: కడప టు తాడిపత్రి ఆర్&బి రోడ్డు, దక్షిణం: రోడ్డు

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్లించుటకు గానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప/ జోనల్ కార్యాలయం
తేది: 13.01.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## వెలగని దీపాలు.. అంధకారంలో కూడళ్లు

కడప-తాడిపత్రి జాతీయ రహదారిలోని కొండాపురం మండలం పి.అనంతపురం క్రాస్ వద్ద రాత్రివేళ అంధకారం నెలకొంది. కూడలి నుంచి కడప, తాడిపత్రి, పులివెందులకు వెళ్లే మార్గాలున్నాయి. ఇక్కడ దీపాలు వెలగకపోవడంతో రాత్రివేళ వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు స్పందించి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎన్‌హెచ్ ఏఈ సురేంద్రరెడ్డిని వివరణ కోరగా దీపాలు వెలిగేలా చూస్తామన్నారు. - న్యూస్‌టుడే, కొండాపురం

## రోడ్డు పక్కనే మద్యం సీసాలు

గ్రామీణ రహదారుల అనుసంధానంలో భాగంగా ఏర్పాటు చేసిన పెద్దశెట్టిపల్లె-కాకిరేనిపల్లె రోడ్డు మందుబాబులకు అడ్డాగా మారుతోంది. మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో రోడ్డుపై మద్యం తాగడంతో పాటు బీరుసీసాలను పగులగొడుతున్నారు. ఆహార వ్యర్థాలు, ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. చుట్టుపక్కల పొలాల్లోకి వెళ్లాలంటే గాజు పెంకులు కాళ్లకు గుచ్చుకునే ప్రమాదముందని రైతులు భయపడుతున్నారు. రైల్వే అండర్‌పాస్ సమీపంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

## పొంచి ఉన్న ప్రమాదం

మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డుబైపాస్ వద్ద రహదారిపై ప్రమాదకరంగా గ్రిల్స్‌ను వదిలేశారు. జాతీయ రహదారి అధికారులు, పోలీసులు, పురపాలక యంత్రాంగం చర్యలు చేపట్టలేదు. పవన విద్యుత్తు కోసం గాలిమరలను వాహనంలో తరలించేందుకు వీలుగా పదిరోజుల కిందట వాహనదారులు గ్రిల్స్‌ను తొలగించి రోడ్డుపైనే వదిలేశారు. రహదారిపై పడేసిన గ్రిల్స్‌తో ప్రమాదం పొంచి ఉందని చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మైదుకూరు

## గండికోటలో ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే:** ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గండికోటలో ఆరోసారి నిర్వహించిన వారసత్వ ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఏడాది ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు జిల్లా అధికారులు పర్యాటకుల కోసం అడ్వెంచర్ రైడ్‌లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు, ప్రజలు భారీ స్థాయిలో తరలివచ్చారు. కడప డీఎంహెచ్‌వో డాక్టర్ నాగరాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో గీత, జిల్లా మలేరియా అధికారిణి మనోరమ, మోరగుడి పీహెచ్‌సీ వైద్యాధికారిణి తస్మీయా, హేమప్రియాంక ఆధ్వర్యంలో గండికోటలో మూడు రోజుల పాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 2 వేల మందికి పైగా ప్రజలకు మందులను పంపిణీ చేసి, చికిత్స అందించినట్లు వారు తెలిపారు. శిబిరంలో సూపర్‌వైజర్లు శ్రీరాములు, ఓబులేసు, 11 మంది ఏఎన్ఎంలు, 16 మంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యశిబిరంలో ప్రజలు

## కబడ్డీ విజేత గొల్లపల్లె జట్టు

కప్పు అందుకున్న విజేత జట్టుతో నిర్వాహకులు

**మైదుకూరు, న్యూస్‌టుడే :** సంక్రాంతి సంబరాల సందర్భంగా మైదుకూరు ఉన్నత పాఠశాలలో స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇందులో గొల్లపల్లె రాయల్స్ జట్టు విజేతగా నిలవగా, ఖాజీపేట టీ సెవెన్స్ జట్టు రెండోస్థానంలో, దువ్వూరు బాషా జట్టు మూడో స్థానాన్ని దక్కించుకుంది. వీరికి వరుసగా రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.5 వేలతో పాటు కప్పు, పురస్కారాలు అందజేశారు.

## పూడిక తొలగదు.. దుర్వాసన వీడదు

### పట్టించుకోని పారిశుద్ధ్య అధికారులు

**ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే :** ప్రొద్దుటూరు పట్టణం బాలాజీనగర్-1, మోడంపల్లె ప్రధానవీధి, ఆంజనేయ స్వామి దేవాలయం వీధి ప్రాంతాల్లో మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోయింది. కాలువలు కొన్ని చోట్ల మట్టితో పూడిపోయాయి. మోడంపల్లె వీధిలో ప్రధాన రహదారి దెబ్బతింది. కాలువలు ఆక్రమణలకు గురయ్యాయి. కాలువలపై ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. మోడంపల్లెలోని ఓ అపార్టుమెంట్ సమీపంలో కొత్తపల్లె కాలువ వద్ద నిత్యం పూడిక పేరుకుపోతోంది. బాలాజీనగర్‌కు వెళ్లే దారిలో ఖాళీ స్థలంలో ఇష్టానుసారంగా చెత్త వేస్తున్నారు. ఈ చెత్తంతా కాలువల్లో పడటంతో మురుగు సాఫీగా ముందుకు కదలడం లేదు. కాలువల్లో పూడిక తీయడం లేదని బాలాజీనగర్-1 ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులకు ఒకసారి ఇంటింటి చెత్త సేకరిస్తున్నారని వారు వాపోయారు. మైదుకూరు రోడ్డులో పురపాలక హద్దులో ఉన్న గృహాల్లో కూడా సకాలంలో ఇంటింటి చెత్త సేకరణ చేపట్టడం లేదు. మురుగు కాలువల్లో పూడిక తొలగించలేదని, దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పురపాలక కమిషనర్లు, ప్రజాప్రతినిధులు మారుతున్నా సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోక పోవడం లేదు. పూడికతీతకు చర్యలు తీసుకుంటామని పారిశుద్ధ్య అధికారి సుబ్బరాయుడు వివరించారు.

మోడంపల్లెలో అధ్వానంగా రహదారి

బాలాజీనగర్-1లో మురుగు కాలువ దుస్థితి

### దోమలతో అల్లాడుతున్నాం

కాలువల్లో పూడికతీత చేపట్టడం లేదు. దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. సాయంత్రం వేళ ఆరు బయట కూర్చోవాలంటే దోమలతో అల్లాడుతున్నాం. - కుళ్లాయప్ప, స్థానికుడు

## మద్యం సీసాల పట్టివేత

**ప్రొద్దుటూరు వైద్యం:** ప్రొద్దుటూరులో అక్రమ మద్యంపై సమాచారం రావడంతో ఎక్సైజ్ సీఐ సురేంద్రరెడ్డి సిబ్బందితో కలిసి దాడులు చేశారు. స్థానిక శ్రీనివాసపురం సమీపంలోని ఖాళీ ప్రదేశంలో మద్యం సీసాలతో ఉన్న కొప్పేర్ల శివప్రసాద్‌రెడ్డి, షేక్ ఆరిఫ్‌లను అరెస్టు చేశారు. హరియాణా రాష్ట్రానికి చెందిన 12 మద్యం సీసాలు, కారు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సురేంద్ర తెలిపారు.

## యువతి అదృశ్యంపై ఫిర్యాదు

**మైదుకూరు:** రాజుపాళెం మండలానికి చెందిన యువతి ఒకరు మంగళవారం మైదుకూరు బస్టాండులో అదృశ్యమైంది. నెల్లూరు వెళ్లేందుకు కుటుంబసభ్యులతో దువ్వూరు మీదుగా మైదుకూరు బస్టాండు చేరుకున్న యువతి మరుగుదొడ్లకు వెళ్తున్నానని చెప్పి ఆ తర్వాత కనిపించలేదనే తల్లి ఫిర్యాదు మేరకు సీఐ రమణారెడ్డి కేసు నమోదు చేశారు.

## అభాగ్యురాలికి అంత్యక్రియలు

**చాపాడు:** అన్నవరానికి చెందిన వెంకటసుబ్బమ్మ (45) అనారోగ్యంతో మృతిచెందగా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. సోమవారం వెంకటసుబ్బమ్మ మృతి చెందగా అంత్యక్రియలు చేసేందుకు ఆమె బంధువులు ముందుకు రాలేదు. దీంతో మంగళవారం శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేపట్టారు.

తృతీయ వర్ధంతి

జననం 1951 మరణం 14-01-2023
కీ॥శే॥ పోరెడ్డి లక్ష్మినరసమ్మ
బొల్లవరం, ప్రొద్దుటూరు. 1951-2023

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ... కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మా ఇంటి మహాలక్ష్మి కీ॥శే॥ శ్రీమతి పోరెడ్డి లక్ష్మినరసమ్మ గారు దైవసన్నిధికి చేరి 3 సం॥ పూర్తి అయిన సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ... అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాము.

ఇట్లు భర్త : పోరెడ్డి వెంకటనారపురెడ్డి (నారాయణరెడ్డి)

| కుమార్తెలు | అల్లుళ్లు | మనుమళ్లు/మనుమరాండ్రు |
|---|---|---|
| శ్రీమతి వేంపల్లి లక్ష్మిదేవి | వేంపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి (ప్రొద్దుటూరు) | వి.నవీన్‌కుమార్‌రెడ్డి - శ్రీమతి లక్ష్మి సరస్వతి |
| | | వి.అరవిందకుమార్‌రెడ్డి - శ్రీమతి చైతన్యకుమారి |
| శ్రీమతి వేంపల్లి వెంకటసుబ్బమ్మ | వేంపల్లి వెంకటమురళీనాథరెడ్డి (ప్రొద్దుటూరు) | డా॥ వి.శృతిరెడ్డి, వి.కావ్య, (Architect) |
| శ్రీమతి ముక్కమల్ల శ్రీదేవి | ముక్కమల్ల మధుసూదన్‌రెడ్డి (పాలూరు) | ఎం.ద్వారకనాథరెడ్డి, ఎం.రేవంత్‌రెడ్డి |
| శ్రీమతి సిరిగిరెడ్డి అనురాధ | సిరిగిరెడ్డి అమరేశ్వరరెడ్డి (కడప) | ఎస్.హేమలతారెడ్డి, ఎస్.దినేష్‌రెడ్డి |

మరియు మునిమనుమరాలు చి॥ ధరణి

(c) eenadu

# కడప

•కడప •పులివెందుల •కమలాపురం

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

## సీపీఐ ద్విచక్ర వాహన ర్యాలీ

**మారుతీనగర్, న్యూస్‌టుడే:** జనవరి 18న ఖమ్మంలో జరిగే సీపీఐ శత వార్షికోత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. జనవరి 17వ తేదీ సాయంత్రం 5 గంటలకు కడప నుంచి స్పెషల్ ట్రైన్ బయలుదేరుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటశివ, వేణుగోపాల్, బాదుల్లా, మద్దిలేటి, శంకర్‌నాయక్, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని వినతి

**కడప విద్య, న్యూస్‌టుడే:** 2025 జూన్ నెలలో బదిలీ పొందిన రిలీవర్ లేని కారణంగా ఆగిపోయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్‌బాబు కోరారు. స్థానిక డీఈవో కార్యాలయంలో పరిపాలనాధికారి రామకృష్ణను కలిసి నాయకులతో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ రిలీవర్ లేని కారణంతో జిల్లాలోని చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులను పాత స్థానాల్లో కొనసాగిస్తున్నారన్నారు. ఇటీవల ప్రభుత్వం అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించిందని, వారిని తక్షణమే రిలీవ్ చేయాలని కోరారు. జిల్లా పరిషత్ యాజమాన్యంలోని పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను చేర్చిన పాఠశాలలోని బదిలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేసిన కడప నగరపాలక సంస్థ పరిధిలోని ఉపాధ్యాయులను కొనసాగిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సునీల్‌కుమార్, కరీముల్లా, శశిరేఖ, సల్మా పాల్గొన్నారు.

## ట్రాఫిక్ స్తంభిస్తే.. సినిమానే!

**కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే:** కడప పాతబస్టాండులో వంతెన కింద భాగంలో ఉన్న సినిమా థియేటర్‌లో ఏదైనా కొత్త సినిమా వస్తే చాలు సినిమా వదిలిన ప్రతిసారి ట్రాఫిక్ స్తంభించిపోతుంది.

పాతబస్టాండు వంతెన వద్ద నిలిచిన వాహనాల రాకపోకలు

థియేటర్‌లో నుంచి బయటికి వచ్చేందుకు ఒకే దారి ఉంది. ఆ దారి వంతెన పైకి ఉండటంతో వచ్చిపోయే వాహనాలతో ట్రాఫిక్ కిక్కిరిసిపోతోంది. మంగళవారం మధ్యాహ్నం సినిమా వదిలారు. రవీంద్రనగర్‌లోని సినిమా వదిలిన తర్వాత బయటికి వచ్చే ప్రేక్షకులతో వంతెనపై ట్రాఫిక్ స్తంభించింది. ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు ఆగిపోయాయి. ట్రాఫిక్ నుంచి బయట పడేందుకు సినిమా కనిపించిందని ప్రేక్షకులు వాపోయారు. ఈ మార్గంలో అత్యవసరంగా వెళ్లే వారు ఇబ్బందులకు గురవుతున్నారు. సినిమా వదిలే సమయంలో అంబులెన్స్ వస్తే ముందుకు వెళ్లేందుకు కూడా దారి ఉండదు. అడుగు తీసి అడుగు వేసేంత దారి ఉండదు. వంతెన పక్క కొద్ది మేరకు దారి ఉంది. అక్కడ నుంచి ద్విచక్ర వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకుంటే కొద్ది మేరకు ట్రాఫిక్ సమస్య తీరుతుంది. ఆ దిశగా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# నీళ్లు కాదు కాలకూట విషం!

రెండేళ్లుగా మూలకు చేరిన ఎస్‌టీపీ యూనిట్

ప్రమాదమని తెలిసినా పట్టించుకోని రిమ్స్ అధికారులు

**సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే:** రిమ్స్ ఆసుపత్రి, కళాశాల, ప్రాంగణంలో వాడిన బయో వ్యర్థాలు, రక్త పరీక్షలకు వాడిన రసాయనాలు, మరుగుదొడ్ల నుంచి వచ్చే మురుగు, శస్త్రచికిత్స విభాగాల్లో వాడి వదిలేసిన వ్యర్థాల నీరు.. దంత వైద్య కళాశాల ఆసుపత్రి వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలోని కుంటలోకి చేరి రోజుకో రంగు మారుతోంది. ఇది పర్యావరణానికి, ప్రజలకు, జంతు జాతి, ఇతర ప్రాణులకు ప్రమాదం ఏర్పడేలా ఉందని పలువురు రిమ్స్ వైద్యులు, ఇతర ఉద్యోగులు, సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రిమ్స్ ఆసుపత్రిలో వాడి వదిలేసిన బయో వ్యర్థాలు నేరుగా ఏ ప్రదేశంలోనూ నిల్వ ఉంచకూడదు. ఇది చాలా ప్రమాదకరం. ఆసుపత్రిలోని వ్యర్థాలను ప్రత్యేక బయో సెక్యూరిటీ విధానంతో శుద్ధి చేసేందుకు 2017 సంవత్సరంలో దాదాపు రూ.7.5 కోట్లు వెచ్చించి ప్రత్యేక ఎస్‌టీపీ ప్లాంట్‌ను రిమ్స్ ప్రాంగణంలోని శవాగారం వెనుక వైపు ఏర్పాటు చేశారు. దీని ఆపరేటింగ్ కోసం సిబ్బందిని అప్పట్లో నియమించారు. ఏమైందో తెలియదు కానీ గత రెండేళ్లుగా ఈ యూనిట్ మూలకు చేరింది. దీంతో ఆసుపత్రిలో వాడిన అన్ని రకాల బయో వ్యర్థాల నీరు రీసైక్లింగ్ కాకుండానే కాలువల ద్వారా నేరుగా ఇక్కడికి వచ్చి కుంటలో చేరుతున్నాయి. కుంటలో చేరిన నీళ్లు రోజుకో రంగు మారుతూ ఆసుపత్రి వైద్యులు, ఉద్యోగులు, ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ నీటిని తాగితే పశువులు, పక్షులు మృత్యువాత పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీళ్లు సాధారణం కాదని, ఆసుపత్రిలోని శవాగారం, ఇతర విభాగాల నుంచి నేరుగా వచ్చి ఇక్కడ చేరుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయమై ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ యాదవేంద్రరెడ్డిని వివరణ కోరగా.. ఎస్‌టీపీ యూనిట్ పని చేయని మాట వాస్తవమే అని అన్నారు. ఈ సమస్యను గత పది రోజుల కిందట జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వారు ఎస్‌టీపీ యూనిట్‌ను పరిశీలించి త్వరలో టెండర్లు పిలిచి మరమ్మతులు చేయించాలని ఏపీఎంఎస్ఐడీసీ వారికి ఆదేశించారని తెలిపారు.

దంత వైద్య కళాశాల వసతిగృహం వెనుకవైపు కుంటలో ఎరుపు రంగులో నీరు

నిరుపయోగంగా ఎస్‌టీపీ యూనిట్

## రైతుబజారులో కూరగాయల ధరలు

**కడప వ్యవసాయం, న్యూస్‌టుడే:** రైతు బజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటి) ఇలా.. బంగాళదుంప-35, క్యాబేజీ-30, క్యారెట్-50, బీన్స్-50, బీట్‌రూట్-40, కీర-40, దోస-40, దొండకాయలు-55, ముల్లంగి-30, అల్లం-100, కాలీఫ్లవర్-30, క్యాప్సికం-60, టమాట-20, మిరపకాయలు 30, వంకాయలు-20, బెండకాయలు-40, బీర-30, కాకర-40, మటి క్యాయ-35, చిక్కుడు-35, అలసందకాయలు-30, అనపకాయలు-50, పల్లిపాయలు-25.

## దైనందిని ఆవిష్కరణ

**కడప గ్రామీణ:** స్థానిక డీఆర్వో కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ సంఘం నాయకులతో కలిసి డీఆర్వో విశ్వేశ్వరనాయుడు ఆ సంఘ దైనందినిని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, అసోసియేట్ అధ్యక్షుడు రాధాకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగముని రెడ్డి, కోశాధికారి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

**మారుతీనగర్:** స్థానిక పాత రిమ్స్‌లోని జోనల్ మలేరియా కార్యాలయంలో మంగళవారం యునైటెడ్ మెడికల్ హెల్త్ యూనియన్ డైరీని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, మలేరియా జోనల్ ఆఫీసర్ డాక్టర్ అలీ గ్రాండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీఎఫ్ జిల్లా కార్యదర్శి నిత్యపూజయ్య, మహ్మదీనూ స్వేన్, ఓబులేశు, సుబ్బరాయుడు, నరసింహారెడ్డి, మోహన్, నాగరాజు పాల్గొన్నారు.

## గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

**చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే:** క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సీఐ బాలమద్దిలేటి అన్నారు. మండలంలోని ఇసరానగర్‌లో సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలను మంగళవారం ప్రారంభించారు. వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. క్రీడలు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఎస్సై శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

**మారుతీనగర్, న్యూస్‌టుడే:** వీఆర్ఏలను ఉసురుమనిపించడం సరైన విధానం కాదని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లినపోగు నాగేశం, ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదన్నారు.

## మౌలిక వసతుల కల్పనపై దృష్టి

**అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే:** కడప నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కడప ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు.

కుళాయి తిప్పి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవి

మంగళవారం కడప నగరంలోని పాత కడప మోడల్ కాలనీలో నూతనంగా నిర్మించిన నీటి ట్యాంకును ఆమె ప్రారంభించారు. అదేవిధంగా చలమారెడ్డిపల్లెలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ప్రజలకు నీటి ఎద్దడి సమస్య తీర్చాలని నీటి ట్యాంకు నిర్మించామన్నారు. నగర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు మన్సూర్‌అలీఖాన్, నాయకులు జనుకపల్లి చైతన్య, సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, శంకర్, వెంకటసుబ్బయ్య, సునీత, అనిల్ సాగర్, మనోజ్‌కుమార్, నగేశ్, వేను తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

**అరవిందనగర్ (కడప):** నగరంలోని మాసాపేటకు చెందిన పలువురికి కడప ఎమ్మెల్యే మాధవి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. మంగళవారం కడపలోని మాసాపేటలో జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లను కూల్చి వేశారన్నారు. ఆ రోజు తాము ఇంటి పట్టాలు ఇస్తామని మాటిచ్చామని, ఆ మాట ఇప్పుడు నెరవేరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శివ, శంకర్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల నిర్వహణకు సన్నాహాలు

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షిస్తున్న మేయర్ సురేష్

**బిల్టప్, న్యూస్‌టుడే :** దేవుని కడప శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 18 నుంచి మొదలయ్యే సందర్భంగా నగరంలో ప్రత్యేక విద్యుత్తు దీపాలంకరణ చేయాలని మేయర్ పాకా సురేష్ అధికారులకు సూచించారు. ఉత్సవాల ఏర్పాట్లపై మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం శ్రీరాముని శోభ యాత్ర, రిపబ్లిక్ డే సందర్భంగా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. శోభ యాత్ర, రథ సప్తమి వేడుకల సందర్భంగా నగరంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, డీఈ మల్లేశ్వర్, కృష్ణ కుమార్, ఏఈ ప్రశాంత్‌రెడ్డి, కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

**కమలాపురం, న్యూస్‌టుడే:** కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నరలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని కోగటంలో మంగళవారం నిర్వహించిన మన ఊరు- మన పండగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 125 మంది ఎస్సీలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. గ్రామంలో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని.. మరో రూ.3 కోట్లతో తర్వలో పూర్తి కానున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులను వివరించారు. ఎంపీ అవినాష్‌రెడ్డి మామ వీరపత్రాప్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. తహసీల్దారు శివరామిరెడ్డి, ఎంపీడీవో కిజియా, ఏపీవో పార్థసారధి, ఏపీఎం గంగాధర్, నాయకులు ఎల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● **తెదేపా శ్రేణుల సందడి :** తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సోదరుని కుమారుడు, యువ నాయకుడు పుత్తా లక్ష్మీరెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రఘునాథ్, మండల నాయకులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



పట్టా స్థలాల పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి

## భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలు

అమ్మవారి ఆలయంలో రాహుకాల పూజలు చేస్తున్న మహిళలు

**మారుతీనగర్, న్యూస్‌టుడే :** స్థానిక బిల్టప్ సమీపంలో వెలిసిన విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం రాహుకేతు పూజలు ఘనంగా నిర్వహించారు. మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి స్వరూపిణీ అయిన విజయదుర్గాదేవి అమ్మ వారికి తెల్లవారుజాము నుంచి ప్రత్యేకంగా అలంకరణ, పూజలు చేశారు. వేదపండితులు వేదమంత్రాల నడుమ పంచామృతాభిషేకం నిర్వహించి అనంతరం రాహుకాల పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి

**కడప విద్య, న్యూస్‌టుడే :** నేటి యువత సమాజంపై అవగాహనతో రాజకీయాల్లోకి రావాలని ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్సీ కార్యాలయంలో మంగళవారం ప్రగతిశీల విద్యార్థి సంఘం (పీఎస్‌యూ) రూపొందించిన 2027 కాలమానిని నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అవకతవకలపై ప్రశ్నించే దక్షత యువత పెంచుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయం శక్తిమంతమైన సాధనమన్నారు. పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోపి, నాయకులు హరి, సురేంద్ర, అనిల్, వెంకటరమణ, సుధీర్, ప్రణయ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె: దేవుళ్ల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు

పులివెందుల: ముగ్గులను పరిశీలిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి

వేంపల్లె: చిన్నారులకు బహుమతుల అందజేత

# సందడిగా.. సంక్రాంతి ముగ్గుల పోటీలు

**పులివెందుల, వేంపల్లె, చింతకొమ్మదిన్నె న్యూస్‌టుడే:** సంక్రాంతి సంబరాలలో భాగంగా పులివెందుల, వేంపల్లె, సీకేదిన్నె మండలాల్లో మంగళవారం పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించారు. పులివెందులలోని శ్రీకృష్ణ ఆలయం వద్ద జరిగిన పోటీలను జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి ప్రారంభించారు. ప్రథమ బహుమతిగా రూ. 25వేలు, ద్వితీయ రూ. 15వేలు, తృతీయ రూ. 10వేల నగదును విజేతలకు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పులివెందుల నియోజకవర్గ తెదేపా బాధ్యుడు బీటెక్ రవి పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వేంపల్లెలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో విద్యార్థులకు ముగ్గులు, దేవతామూర్తుల వేషధారణ పోటీలు నిర్వహించారు. గెలిచిన వారికి వృషభాచలేశ్వర ఆలయ నిర్వాహకులు బహుమతులు పంపిణీ చేశారు. చిన్నారుల ఆధ్యాత్మిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. ● చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భూసార పరీక్ష కేంద్రం ఏడీ రాధాదేవి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీకేదిన్నె : బహుమతి అందజేస్తున్న భూసార పరీక్ష క్షేంద్రం ఏడీ రాధాదేవి

## నమ్మకం చూరగొంటేనే మన్ననలు

**అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే :** కడపలోని శుభమస్తు షాపింగ్ మాల్‌లో మంగళవారం లక్కీ డ్రా తీశారు. క్రిస్మస్ కార్నివాల్, సంక్రాంతి ఫెస్టివల్ 36వ ఎలక్ట్రికల్ స్కూటర్ కార్యక్రమానికి కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సలీంబాషా హాజరయ్యారు. 1154 కూపన్ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వ్యాపారమైనా నమ్మకం చూరగొంటేనే ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. శుభమస్తు షాపింగ్ మాల్ నిర్వాహకులు వాసు, రవి, మేనేజర్లు రమణ, సాయిప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో కొనుగోలుదారులు, తదితరులు పాల్గొన్నారు.

లక్కీ డ్రా తీస్తున్న కోటిరెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ సలీంబాషా

In the Court of the Hon'ble First Addl. District Judge, Kadapa
I.A.No. 1102 of 2024 in O.S.No. 82 of 2018
Between:
Injeti Venkateswarlu, son of I.Chinnappa, resident of Sankarapuram, Kadapa City
- Petitioner/Plaintiff
And
Aketi Guru Murthy having died his L.Rs., Aketi Ramalakshumma and others
- Respondents
Notice to respondent Nos. 8, 9, 10, 12
(8) Aketi Venkata Subbamma, D/o late A.Guru Murthy, wife of Venkataiah, (9) Yarava Swarnamma, wife of Venkata Ramana, Daughter of late Aketi Guru Murthy, (10) Aketi Renuka, Daughter of late Aketi Guru Murthy, 8, 9, 10 are resident of D.No. 11/693, Habibulla Street, Kadapa City, (12) G.Susmitha, Daughter of A.Suryanarayana, wife of G.Mahindra, resident of H.No. 203, SLV Apartment, Aditya Kalyana Mandapam back side, Chinna Chowk, Kadapa City.
The above named Petitioner/Plaintiff filed the above petition under Order 5 Rule 20 C.P.C. to implead you as a Defendant Nos. 8, 9, 10, 12 to the above suit proceedings. If you are having any objections, appear on 19-01-2026 at about 10.30 A.M. before the above named Hon'ble Court either in person or through your authorized Counsel. Failing which the matter will be decided as exparte.
//By Order of the Court//
V.Harinadha Reddy
Advocate, Kadapa. Mobile No. 7013769140

In the Court of the Hon'ble First Addl. District Judge, Kadapa
I.A.No. 1101 of 2024 in O.S.No. 83 of 2018
Between:
Kosinapalli Rajendra, son of K.Siddaiah, resident of Nadimpalli Village, Galiveedu Mandal, Annamayya District - Petitioner/Plaintiff
And
Aketi Guru Murthy having died his L.Rs., Aketi Ramalakshumma and others
- Respondents/Defendants
Notice to Respondent Nos. 8, 9, 10, 12
(8) Aketi Venkata Subbamma, D/o late A. Guru Murthy, wife of Venkataiah, (9) Yarava Swarnamma, wife of Venkata Ramana, Daughter of late Aketi Guru Murthy, (10) Aketi Renuka, Daughter of late Aketi Guru Murthy, 8, 9, 10 are resident of D.No. 11/693, Habibulla Street, Kadapa City, (12) G.Susmitha, Daughter of A. Suryanarayana, wife of G.Mahindra, resident of H.No. 203, SLV Apartment, Aditya Kalyana Mandapam back side, Chinna Chowk, Kadapa City.
The above named Petitioner/Plaintiff filed the above petition under Order 5 Rule 20 C.P.C. to implead you as a Defendant Nos. 8, 9, 10, 12 to the above suit proceedings. If you are having any objections, appear on 19-01-2026 at about 10.30 A.M. before the above named Hon'ble Court either in person or through your authorized Counsel. Failing which the matter will be decided as exparte.
//By Order of the Court//
V.Harinadha Reddy
Advocate, Kadapa. Mobile No. 7013769140

పులివెందులలోని కదిరి బస్టాప్ వద్ద వేచివున్న ప్రయాణికులు

కడప చిన్నచౌకు : బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

## పట్టణం.. పల్లెకు పయనం

**కడప చిన్నచౌకు, పులివెందుల, కమలాపురం, న్యూస్‌టుడే :** ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో స్వగ్రామాలకు, బంధువుల ఊళ్లకు వెళ్లే వారితో మంగళవారం కడప, పులివెందుల, కమలాపురం ఆర్టీసీ బస్టాండ్లు కిటకిటలాడాయి. ప్రతి ఒక్క బస్సు ప్రయాణికులతో నిండిపోయింది. కర్నూలు, అనంతపురం, చిత్తూరు, పులివెందుల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరుతో పాటు చెన్నై, విజయవాడకు వెళ్లే బస్సులన్నీ ప్రయాణికులతో రద్దీగా కనిపించాయి. సీట్ల కోసం ప్రయాణికులు పరుగులు తీశారు. ఉపాధి తదితర అవసరాల నిమిత్తం వలస వెళ్లిన ప్రజలు, దూర ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు, ఉద్యోగులు స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. దీంతో ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో నిండాయి. ప్రయాణికుల రద్దీ పెరిగే కొద్దీ ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తున్నారు. సంక్రాంతి స్పెషల్ బస్సుల్లో సాధారణ టిక్కెట్లు వసూలు చేయడంతో ఎక్కువ మంది ప్రయాణికులు సాధారణ బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. పులివెందుల, కమలాపురంలో సరిపడా బస్సుల్లేక ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## స్థల విషయమై ఘర్షణ.. ఇద్దరిపై కేసు

**కడప నేరవార్తలు :** కడప రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థల విషయమై జరిగిన ఘర్షణలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కడప మేకలదొడ్డి వీధికి చెందిన రజియాబేగం, ఆమె భర్త మహమ్మద్‌గౌస్, కుమారుడు సయ్యద్, మరో వర్గం హుస్సేన్‌తో పాటు మరొకరి మధ్య స్థల విషయంలో గొడవ జరిగింది. ఈ ఘర్షణలో మహమ్మద్‌గౌస్, సయ్యద్‌కు గాయాలయ్యాయి. బాధితులిచ్చిన ఫిర్యాదు మేరకు హుస్సేన్‌తో పాటు మరొకరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఆరుగురు జూదరుల అరెస్ట్

**వల్లూరు:** చెరువుకిందపల్లె సమీపాన జూదమాడుతున్న ఆరుగురిని మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శివనాగిరెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 5,920 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

గౌస్‌పీర్ చేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న తులసిరెడ్డి

## పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**కడప గ్రామీణ, న్యూస్‌టుడే :** రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కడప నగర పాలక సంస్థ ఎన్నికల్లో సమర్థులైన అభ్యర్థులను పార్టీ నియమిస్తుందన్నారు. అందుకు బాగా పనిచేయాలన్నారు. కష్టపడి పనిచేసిన వారిని పార్టీ తప్పక గుర్తిస్తుందన్నారు. అనంతరం గౌస్‌పీర్ చేత నగర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి, నగర అధ్యక్షుడు గౌస్‌పీర్ తదితరులు మాట్లాడారు. నాయకులు అశోక్‌రెడ్డి, సిరాజుద్దీన్, ప్రసాద్‌గౌడ్, అన్వర్, సుశీల్, రఫీక్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదు

**కడప, చిన్నచౌకు:** రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసేంత వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని వైకాపా రైతు సంఘం నాయకులు ప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కడప ప్రెస్‌క్లబ్‌లో వైకాపా రైతు సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష రైతు సంఘాల ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రాయలసీమ ప్రజలను తీవ్ర మోసం చేశారని పేర్కొన్నారు. రాయలసీమ ప్రజల జీవనాడి అయిన ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని డిమాండు చేశారు. రాయలసీమ ప్రయోజనాలను చంద్రబాబునాయుడు తెలంగాణకు తాకట్టు పెట్టారని విమర్శించారు. ఎత్తిపోతల పథకాన్ని సాధించుకునేంత వరకు రైతులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కొన్ని వేల మంది రైతులు ఈ పథకంపై ఆధారపడి ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో పలు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

## హృదయమే నిజమైన ఆలయం

**అరవిందనగర్ (కడప) :** హృదయమే నిజమైన దేవుని ఆలయమని, ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని దైవ వర్తమానికులు కేజేఎస్ బాబురావు అన్నారు. మంగళవారం కడప నగరంలోని న్యూనేటికృపా ప్రార్థనా మందిరంలో మందిరం ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాబూరావు హాజరై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని, తోటి వారికి సాయం చేయడంలో ముందుండాలన్నారు. అనంతరం నూతనంగా రూపొందించిన భక్తిగీతాల ఆల్బమ్‌ను నగరపాలక అదనపు కమిషనర్ రాకేష్‌చంద్ర, ప్రార్థనా మందిరం నిర్వాహకులు మహేశ్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిస్టర్ శాంతమ్మ, డీఈ మధులత, డాక్టర్ గుర్రప్ప, సుధామాణిక్యం, మీనా, పాస్టర్లు థామస్, రవిబాబు, విజయభాస్కర్, పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తున్న పాస్టర్ మహేష్

12వ వర్ధంతి

కీ॥శే॥ శనివారపు గంగిరెడ్డి గారు
అక్కాయపల్లి, ఐటీఐ సర్కిల్, కడప.
మరణం : 14-01-2014

కీ॥శే॥ శ్రీమతి శనివారపు సుబ్బమ్మ గారు
(కీ॥శే॥ శ్రీ శనివారపు గంగిరెడ్డి గారి ధర్మపత్ని)

మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచిన మీరు మా అందరికీ ఆదర్శం. మీరు మా నుండి దూరమై నేటికి 12 సం॥లు గడిచినను మీ మధురస్మృతులు మా మదిలో పదిలం. దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు: ఎస్.మైసూరారెడ్డి, ఎస్.రఘునాథరెడ్డి
కోడళ్లు: ఎస్.అరుణమ్మ, ఎస్.రమాదేవి
కుమార్తెలు: పెద్దిరెడ్డి అమ్మణ్ణి, పోలు సౌభాగ్యమ్మ
అల్లుళ్లు: పెద్దిరెడ్డి సుభాష్‌రెడ్డి, పోలు శ్రీనివాసులురెడ్డి
మనుమలు : S.ఆనంద్‌రెడ్డి, S.రాజశేఖర్‌రెడ్డి, S.చైతన్యరెడ్డి, S.నందకిషోర్‌రెడ్డి, R.శివప్రసాద్‌రెడ్డి, P.శ్రీనివాసులురెడ్డి, P.శ్రావణ్‌రెడ్డి, P.దుశ్యంత్‌రెడ్డి
మనుమరాండ్రు : S.దీర్షిత, S.లక్ష్మీదేవి, S.మాధురి, R.అఖిల, P.పూర్జిత
మునిమనుమలు : R.లక్షీవ్‌రెడ్డి, S.చంద్రశేఖర్‌రెడ్డి, S.చరితార్థ్‌రెడ్డి, S.వేదాంత్‌రెడ్డి, R.మోక్షిత్‌రెడ్డి
మునిమనుమరాలు : S.షణ్మిత

(c) eenadu